RAMAYANA Tour Package in SRI LANKA.
FIXED GROUP DEPARTURE ON 24 JAN'18.
INR 34,999* Per person . 4Nights / 5Days
1N Dambulla / 2N Kandy / 1N Negambo
Above cost includes:
Airfare ex Hyderabad on Srilankan Airlines / Current Taxes / Visa charges.
Stay for 4N in Budget hotel with Breakfast- Lunch - Dinners / Transfers.
Visit 4 Ramayana Sites & Shankari Devi temple (Shakti Peetam)
City tour of Kandy / City tour of Nuwara Eliya / City tour of Colombo.
*Terms & Conditions Apply :
Valid for booking before 08 DEC'17 Only.
Contact us @ Hyd office :
040 23311495 / 9553304546
SriLankan Holidays

ఆంధ్రభూమి

THAILAND DELIGHT With 1N SRILANKA FREE
GROUP DEPARTURE ON 07JAN'18
INR 27,999* Per Person.
4Nights / 5Days
Above cost includes :
Airfare ex Hyderabad on Srilankan Airlines / Airport Taxes.
Airport transfers / 2N Pattaya - 1N Bangkok - 1N Negambo
Stay in 3* Hotel with Breakfast / Coral island tour with lunch
City tour of Bangkok / City tour of Colombo.
*Terms and conditions apply:
Booking First come basis only / Govt Taxes extra.
Visa charges extra / Rates are subject to change.
Contact us @ Hyd office :
040 23311495 / 9553304546.
SriLankan Holidays

సంపుటి: 29 . సంచిక: 186 | విజయవాడ సిటీ | హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, రాజమహేంద్రవరం, అనంతపురం, కరీంనగర్, నెల్లూరు | www.andhrabhoomi.net | బుధవారం 6 డిసెంబర్, 2017 | 20 పేజీలు | ధర: ₹3.00



తిరుపతి ఈస్ట్ చర్చివద్ద టీటీడీ సంక్షేమ శాఖ డిప్యూటీ ఈఓ స్నేహలత వాహనం పార్క్ చేసివున్న దృశ్యం

టీటీడీ వాహనంలో చర్చికి..

డిప్యూటీ ఈవో ఘనకార్యం

ఉద్యోగం నుంచి తొలగించాలని హైందవ సంస్థల డిమాండ్

ఆంధ్రభూమి బ్యూరో

తిరుపతి, డిసెంబర్ 5: కలియుగ ప్రత్యక్ష దైవంగా విరాజిల్లుతున్న శ్రీ వేంకటేశ్వరుని ఆలనా పాలనా చూసే తిరుమల తిరుపతి దేవస్థానం సంక్షేమ శాఖలో ఉప కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తున్న స్నేహలత టీటీడీ కేటాయించిన వాహనంలో ప్రార్థనలు చేయడానికి చర్చికి వెళ్లడం వివాదాస్పదమైంది. మంగళవారం ఈస్ట్ చర్చి వద్ద టీటీడీ వాహనం ఏపి 03 టీవి 6240 నెంబర్ కలిగిన వాహనం ఉండటాన్ని కొందరు గుర్తించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీంతో ఆ వాహనం ఎవరు వాడుతున్నారన్న అంశంపై మీడియా ఆరా తీసింది. టీటీడీ సంక్షేమ శాఖలో డిప్యూటీ ఈఓగా పనిచేస్తున్న హేమలతకు అధికారులు – మిగతా 7వ పేజీలో

లోపలి పేజీల్లో..



కీలక రేట్లు యథాతథం?

ద్రవ్యోల్బణం కట్టడిపైనే ఆర్బీఐ దృష్టి

6



శ్రీలంక ఎదురీత

విజయ లక్ష్యం 410

మూడు వికెట్లకు 31

8



ఒక్కడే... ఒక్కడే... లోకనాథుడొక్కడే...

అయోధ్య విచారణ ఆపలేం


• తెగేసి చెప్పిన సుప్రీం కోర్టు • కపిల్ సిబల్ అప్పీల్ తిరస్కారం • ఎన్నికలతో సంబంధమేమిటని సుప్రీం ప్రశ్న

• ఫిబ్రవరి 8కి విచారణ వాయిదా • సిబల్ కాంగ్రెస్ తరఫున వాదిస్తున్నారా?: బీజేపీ • ఆ వాదనతో మాకు సంబంధం లేదు: కాంగ్రెస్

ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: అయోధ్య కేసు విచారణను 2019 లోక్‌సభ ఎన్నికలు జరిగిన తరువాతే చేపట్టాలన్న వాదనను సుప్రీం కోర్టు మంగళవారం తిరస్కరించింది. వక్ఫ్ బోర్డుతోపాటు కేసుతో సంబంధం ఉన్న వర్గాల చేసిన వాదనపై సుప్రీం కోర్టు దాగ్రైంతిని, విస్మయాన్ని వ్యక్తం చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 8కి కేసు విచారణను వాయిదా వేసింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా సారథ్యంలోని సుప్రీం బెంచ్ అలహాబాద్ హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను మంగళవారం విచారించింది. బాబ్రీ మసీదు విధ్వంసం జరిగి 25 ఏళ్ల పూర్తవుతున్న తరుణంలో ఈ కేసు సుప్రీం విచారణకు రావడం గమనార్హం. 2010లో అయోధ్య స్థలానికి సంబంధించి మెజార్టీ తీర్పునిచ్చిన అలహాబాద్ హైకోర్టు సున్నీ వక్ఫ్ బోర్డు, నిర్మోహి అకారా, రామ్‌లాలీలా సమానంగా పంచుకోవాలని స్పష్టం చేసింది. దీనికి వ్యతిరేకంగా దాఖలైన అప్పీళ్లను నేడు సుప్రీం కోర్టు విచారించింది. కపిల్ సిబల్, రాజీవ్ ధావన్ సహా పలువురు సీనియర్ లాయర్లు ఈ కేసు విచారణను 2019 ఎన్నికల తరువాత చేపట్టాలన్న వాదనను సుప్రీం బెంచ్ ప్రాథమికంగా తిరస్కరించింది. అయితే, 2019 ఎన్నికల తరువాతే అయోధ్య వివాదంపై విచారణ చేపట్టాలన్న కపిల్ సిబల్ వాదనపై దుమారం రేగింది. కపిల్ సిబల్ మంగళవారం సుప్రీం కోర్టులో సున్నీ వక్ఫ్‌బోర్డు తరపున వాదనలు వినిపిస్తూ రామమందిర వివాదం విచారణ కొనసాగిస్తే దీని ప్రభావం 2019లో జరిగే లోక్‌సభ ఎన్నికలపై పడుతుందన్నారు. అయోధ్యలో రామమందిరాన్ని నిర్మిస్తామని బీజేపీ తమ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది కాబట్టి విచారణను వాయిదా వేయాలని సిబల్ డిమాండ్ చేశారు. అయితే సుప్రీం కోర్టు సిబల్ ప్రతిపాదనను తిరస్కరించింది. కోర్టు విచారణకు లోక్‌సభ ఎన్నికలకు ఉన్న సంబంధమేమిటని ప్రశ్నిస్తూ అయోధ్య రామమందిరం వివాదానికి సంబంధించిన విచారణను 2019 లోక్‌సభ ఎన్నికలు ముగిసేంతవరకు వాయిదా – మిగతా 7వ పేజీలో

వాదులాడువారు వారైరి వైరైరి మూడు ముక్కలాట ముగియునెపుడు రామజన్మభూమి రామునికందునా గుడిని కోరువారి గోడు తీర!



భగ్గుమన్న బీసీలు

కాపు రిజర్వేషన్‌పై బడుగుల కన్నెర్ర • ఆత్మాభిమానం తాకట్టుపెట్టారు

• బీసీ మంత్రులపై తీవ్ర ఆగ్రహం • విరుచుకుపడిన రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌రావు

• కలెక్టరేట్ల ముట్టడి.. ఉద్రిక్తం • భారీగా అరెస్టులు, పోలీసులతో వాగ్వాదం



గుంటూరు కలెక్టరేట్ ఎదుట బీసీ నాయకుల ధర్నా

ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి

అమరావతి, డిసెంబర్ 5: కాపు వర్గాలకు 5 శాతం రిజర్వేషన్లు సిఫార్సు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీసీలు భగ్గుమన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీ సంఘాలు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కలెక్టరేట్ల ముట్టడి విజయవంతమైంది. కాపులకు రిజర్వేషన్‌ను అడ్డుకోవడంలో బీసీ మంత్రులు విఫలమయ్యారని, బీసీ జాతి ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టారంటూ ఆందోళనకారులు ఆగ్రహంతో రగిలిపోయారు. రాష్ట్రంలోని 13 జిల్లాల కలెక్టరేట్లు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు, నిరసనలతో అట్టుడికిపోయాయి. కాపులకు రిజర్వేషన్ వ్యతిరేకిస్తూ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మంగళవారం కలెక్టరేట్ల ముట్టడికి పిలుపు ఇచ్చింది. ఆమేరకు అన్ని జిల్లాల్లో బీసీ సంఘాలు భారీ సంఖ్యలో హాజరై తమ నిరసన వ్యక్తం చేశాయి. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందచేశాయి. గుంటూరులో రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు కేశన శంకర్‌రావు నేతృత్వంలో కార్యకర్తలు, పోలీసులకు ఘర్షణ తలెత్తింది. తాము కలెక్టర్లకు వినతిపత్రాలు ఇస్తామని ముందుగానే ప్రకటించినప్పటికీ అడ్డుకోవడం దారుణమని, ప్రభుత్వం బీసీలను అణచివేసే విధానం అవలంబిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కాపులకు రిజర్వేషన్ ఇచ్చినందున నష్టమేమీ లేదని చెబుతున్న బీసీ మంత్రులు, ఏవిధంగా నష్టం జరగదో వచ్చి చెప్పాలని సవాల్ చేశారు. దీనిపై న్యాయస్థానంతోపాటు ప్రజాక్షేత్రంలో పోరాడతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లా కలెక్టరేట్ల వద్ద మాట్లాడిన పలువురు బీసీ సంఘాల నేతలు, బీసీ మంత్రులు తమ పదవుల కోసం ప్రభుత్వానికి సాగిలబడ్డారని, వారికి ఏమాత్రం ఆత్మాభిమానం ఉన్నా వెంటనే పదవులకు రాజీనామా చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీసీ మంత్రుల చేతకాని తనం వల్లే కాపులకు రిజర్వేషన్లు ఇచ్చారని, ఈ విషయంలో కాపు ప్రజాప్రతినిధులు ఐక్యంగా వ్యవహరిస్తే, బీసీ ప్రజాప్రతినిధులు పదవులు పట్టుకుని పాకులాడినందుకే బీసీ జాతికి నష్టం జరిగిందని విరుచుకుపడ్డారు.

మంజునాథ నివేదికను వెల్లడించాలి: కేశన

గుంటూరు: గుంటూరులో జరిగిన కలెక్టరేట్ ముట్టడిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన మంజునాథ కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ హోదా కలిగిన వైర్మన్ నివేదికను కాకుండా కేవలం సభ్యుల నివేదికను పరిగణలోకి తీసుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. అధికారపార్టీలోని బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులు కాపుల రిజర్వేషన్లతో బీసీలకు ఎటువంటి నష్టం వాటిల్లదని చెప్పున్నారని, ఏవిధంగా నష్టం జరగదో బీసీలకు స్పష్టం చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఎ,బి,సి,డి గ్రూపులకు ఉన్నాయని, అయితే ఈ వర్గీకరణకు చట్టబద్ధత లేదన్నారు. కాపులకు ఎఫ్ అనే గ్రూపు పెట్టి 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తే వారు ఆ 5 శాతంలోనే పోటీ చేస్తారనే గ్యారెంటీ లేదని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ ముస్లింలకు 4 శాతం కేవలం విద్య, ఉద్యోగాల్లో – మిగతా 7వ పేజీలో

తెలుగు ఉప్పొంగేలా..

• ప్రపంచ మహాసభలకు ఘనంగా ఏర్పాట్లు • తెలంగాణపై ప్రత్యేక డాక్యుమెంటరీ


• సభలకు ఖరారైన సూక్ష్మ స్థాయి ప్రణాళిక: ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

• 6900 మంది ప్రతినిధులు నమోదు • 62మంది దిగ్గజాల పేర్లతో తోరణాలు

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 5: తెలంగాణ ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా ప్రపంచ తెలుగు మహాసభలు ఉంటాయని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ జీవన సౌందర్యాన్ని ప్రపంచానికి తెలిపేలా రెండున్నర కోట్లతో ప్రత్యేక డాక్యుమెంటరీ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ తెలుగు మహాసభల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఎల్‌బి స్టేడియంలో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, సాహిత్య అకాడమి చైర్మన్ నందిని సిధారెడ్డి, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, ప్రభుత్వ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎ శ్రీధర్, తెలంగాణ అధికార భాషా సంఘం చైర్మన్ ప్రభాకర రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. 15 నుండి 19వ తేదీ వరకూ జరిగే తెలుగు మహాసభలు ప్రధాన కార్యక్రమాలు ఎల్‌బి స్టేడియంలో జరుగుతాయని మంత్రి వివరించారు.

సభల నిర్వహణకు సీఎం కోర్ కమిటీని నియమించారన్నారు. వచ్చే అతిథులకు, సభా నిర్వహణ, వేదిక, అలంకరణ, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు వివిధ కమిటీలు ఏర్పాటుకావడంతోపాటు పని కూడా మొదలు పెట్టామన్నారు. కమిటీలకు ఇప్పటికే వాటి బాధ్యతలు, జాబ్ చార్ట్, మైక్రో లెవెల్ ప్లానింగ్ ఉన్నాయన్నారు. తెలుగు మహాసభలకు ఇప్పటికే సిఎం కెసిఆర్ 50 కోట్లు మంజూరు చేశారని, ఈ నిధులు వేదికల ఏర్పాటు, అలంకరణ, అతిథుల వసతులు, సౌకర్యాల కోసం ఖర్చు చేస్తామన్నారు. 7న మరోమారు సచివాలయంలో సమావేశం – మిగతా 7వ పేజీలో



ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను పర్యవేక్షించిన అనంతరం మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తదితరులు

చర్చించాకే.. ఏదైనా!

• పోలవరం టెండర్ల పునఃప్రక్రియపై గడ్కరీ

• కాంట్రాక్టర్‌ను మార్చేది లేదని స్పష్టీకరణ

• కేంద్ర జలవనరుల శాఖతో మంత్రి ఉమా భేటీ

• విదేశీ టూర్‌లోవున్న బాబుతోనూ మంతనాలు

ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: పోలవరం పనులు సమీక్షించి, సీఎం చంద్రబాబుతో చర్చించిన తరువాతే టెండర్ల ప్రక్రియ పునఃప్రారంభం, అంచనాల పెంపు తదితర అంశాలపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని జలవనరుల మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేసినట్లు తెలిసింది. పోలవరం వ్యవహారంపై రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉమామహేశ్వరరావు మంగళవారం నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. పోలవరం కాంట్రాక్టర్‌ను మార్చే ప్రసక్తే లేదని ఈ భేటీలో గడ్కరీ మరోసారి స్పష్టం చేశారని అంటున్నారు. ప్రాజెక్టు పనుల పరిశీలనకు గడ్కరీ డిసెంబర్ 22న విజయవాడ వెళ్తున్నారు. కేంద్ర జలవనరుల శాఖ, రాష్ట్ర నీటిపారుదల శాఖ, ట్రాన్స్‌ట్రాయ్‌కు చెందిన సీనియర్ అధికారులతో పోలవరం పనుల తీరును సమీక్షిస్తారు. అనంతరం అమరావతిలో సిఎం చంద్రబాబుతో సమావేశమై టెండర్లు ప్రక్రియ కొనసాగింపు, నిధుల విడుదలపై చర్చించి – మిగతా 7వ పేజీలో



గడ్కరీని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి ఉమా

ఇప్పుడు కోల్గేట్ 100 గ్రా. ప్యాక్
~~₹52~~ ₹46/-*
Colgate Strong Teeth with Cavity Protection
Colgate
*ఎమ్.ఆర్.పి. వన్నులు అన్ని కలుపుకుని. జిఎస్‌టి కారణంగా ధర తగ్గింపు.

చిక్కుల్లో చంద్రులు!

● 'సుప్రీం'మాటతో కేసీఆర్, బాబుకు మోదీ షాక్ ● 50 శాతానికే కట్టుబడ్డామని స్పష్టీకరణ
● ఇక ముస్లిం, కాపు రిజర్వేషన్లకు గండి ● టీఆర్ఎస్, టీడీపీ ఆశలు ఆవిరి
● బంతిని ఇద్దరు చంద్రుల కోర్టులోకే నెట్టిన బీజేపీ

ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి

అమరావతి, డిసెంబర్ 5: 'ముస్లిం మైనారిటీలకు 4 నుంచి 12 శాతం పెంచుతూ చేసిన తీర్మానం ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి చేస్తాం. 9వ షెడ్యూల్‌లో చేర్పించేందుకు అవసరమైతే పోరాడతాం. ప్రధాని కూడా నాకు హామీ ఇచ్చారు' - ముస్లింలకు రిజర్వేషన్లు ఆమోదించిన సందర్భంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 'ఇచ్చిన మాట ప్రకారం కాపు వర్గాలకు 5 శాతం రిజర్వేషన్ల తీర్మానాన్ని కేంద్రానికి పంపుతాం. దానిని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు అందరం కృషి చేద్దాం' - గత వారం అసెంబ్లీ సమావేశాల్లో కాపు రిజర్వేషన్ల తీర్మానం సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. 'సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు భిన్నంగా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రిజర్వేషన్లు 50 శాతానికి దాటకూడదన్న సుప్రీంకోర్టు నిర్ణయాన్ని విస్మరించి కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలిస్తోంది'- తాజా గుజరాత్ ఎన్నికల ప్రచారసభలో ప్రధాని నరేంద్ర మోదీ. ప్రధాని నరేంద్రమోదీ రిజర్వేషన్లపై చేసిన తాజా వ్యాఖ్యల నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రాజకీయంగా చిక్కుల్లో పడినట్లయింది. తెలంగాణలో 4 శాతం ఉన్న ముస్లిం రిజర్వేషన్లను 12 శాతానికి పెంచుతూ కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, కాపులకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఏపీలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, ఆ తీర్మానాన్ని కేంద్రానికి పంపుతూ వాటిని సుప్రీంకోర్టు సమీక్షించేందుకు వీలులేని, 9వ షెడ్యూల్‌లో చేర్చాలంటూ బంతిని బీజేపీ కోర్టులో నెట్టాయి. తాము ఇచ్చిన మాట ప్రకారం ముస్లిం, కాపులకు రిజర్వేషన్లు ఇచ్చినందున, ఇక దానిని ఆమోదించి చట్టం చేయాల్సిన బాధ్యత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిదేనని చంద్రబాబు, చంద్రశేఖర్‌రావు ప్రభుత్వాలు నేర్పుగా, సాంకేతికంగా రిజర్వేషన్ బంతిని బీజేపీ కోర్టులోకి నెట్టడం ద్వారా, రక్షణాత్మక వ్యూహం అనుసరించారు. ఇకపై వాటికి సంబంధించి ఏ డిమాండ్లు వచ్చినా నెపం బీజేపీ వైపు నెట్టే ముందస్తు ప్రణాళిక రచించారు. ఒకవేళ ఆ రెండు రిజర్వేషన్లకు





కేంద్రం ఆమోదముద్ర వేయకపోతే, ముస్లింలు, కాపుల కోసం తాము అంకితభావంతో తీర్మానం చేసి పంపితే బీజేపీ దానిని ఖాతరు చేయనందున తాము నిస్సహాయులమని, వచ్చే ఎన్నికల్లో తమకు అన్ని పార్లమెంటు స్థానాలు కట్టబెడితే, తమ బలం ఉపయోగించి వాటికి ఆమోదముద్ర వేయిస్తామని చెప్పే తిరుగులేని ముందస్తు రాజకీయవ్యూహానికి తెరలేపారు. అయితే, మోదీ వారి ఆశలపై నీళ్లు చల్లడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయింది. ప్రధాని మోదీ రిజర్వేషన్లపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉటంకించడంతో పాటు, కాంగ్రెస్ రిజర్వేషన్ రాజకీయాలు చేస్తోందని విరుచుకుపడ్డారు. దానితోపాటు, 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఎలా పెంచుతారని ప్రశ్నించడం ద్వారా, బాబును, కేసీఆర్‌నూ పరోక్షంగా ఇరుకున పెట్టడం తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త పరిణామాలకు తెరలేచినట్టయింది. దీన్ని బట్టి, కేసీఆర్ ప్రతిపాదించిన ముస్లిం రిజర్వేషన్, బాబు ప్రతిపాదిత కాపు రిజర్వేషన్ గానీ 9వ షెడ్యూల్‌లో చేర్చే సమస్యే లేదన్న విషయం స్పష్టమయిపోయింది. మోదీ తెలుగు రాష్ట్రాలు పెంచిన రిజర్వేషన్ల గురించి నేరుగా మాట్లాడకపోయినప్పటికీ, విధానపరంగానే మాట్లాడినందున అది ఇద్దరు చంద్రులకూ రాజకీయంగా ఇబ్బంది కర పరిణామమేనంటున్నారు. దీనిపై రెండు రాష్ట్రాల్లోని అధికారపార్టీ, ప్రత్యర్థిపార్టీలతోపాటు, రిజర్వేషన్లు పొందుతామన్న ఆశతో ఉన్న వర్గాల నుంచి వ్యతిరేకత, ఒత్తిళ్లకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. టీఆర్ఎస్ కేంద్రంలో భాగస్వామి కానందున ఆ పార్టీకి వచ్చే నష్టం పెద్దగా లేకపోయినా, కేంద్రంలో భాగస్వామిగా ఉన్న టీడీపీకే ఈ అంశం ఇబ్బందికరంగా మారవచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాకపోతే తెలంగాణలో కేసీఆర్ ప్రత్యర్థులు.. ఆచరణ సాధ్యం కాదని తెలిసినా కేసీఆర్ ప్రభుత్వం ముస్లిం ఓట్ల కోసం, వారిని మోసగించారని విరుచుకుపడే అవకాశాలున్నాయంటున్నాయి.

ఇకపై కాపుసంఘాలు తమకు ఇచ్చిన రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చకపోతే, ఎన్డీఏ నుంచి వైదొలుగుతామని కేంద్రాన్ని హెచ్చరించాలని డిమాండ్ చేసే అవకాశాలు లేకపోలేదు. తమపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేంద్రంతో తాడో పేడో తేల్చుకోవాలని, టీడీపీని వ్యతిరేకించే కాపు నేతలు ఇకపై డిమాండ్ చేసి, రాజకీయంగా బాబు సర్కారును ఇబ్బంది పెట్టే అవకాశాలు లేకపోలేదంటున్నారు. ఆ రకంగా రిజర్వేషన్ బంతిని తొలుత ఇద్దరు చంద్రులు నేర్పుగా బీజేపీ కోర్టుకు నెడితే, మోదీ మరింత వ్యూహాత్మకంగా తిరిగి వారి కోర్టుకే నెట్టి, ఇద్దరినీ ఇరికించినట్లు స్పష్టమవుతోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

త్వరితగతిన టెండర్లు

● గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుపై లోకేష్

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ తొలిదశ పనులు ప్రారంభానికి వీలుగా త్వరితగతిన టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో భూగర్భ డ్రైనేజీ అమలుపై సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలిదశలో 157 గ్రామాల్లో ఏర్పాటు చేయనున్నామన్నారు. 1340 గ్రామాల్లో 10 వేల కిలోమీటర్ల మేర భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నాణ్యతతో పాటు 3 సంవత్సరాల పాటు నిర్వహణ బాధ్యతలు ఆయా కంపెనీలే నిర్వహించేలా నిబంధన పొందుపరచాలన్నారు. కనీసం 30 సంవత్సరాల పాటు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండేలా ఈ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. గురువారం లోపుఅనుమతులు, ప్రణాళిక పూర్తి చేయాలన్నారు. అనంతరం అంటువ్యాధులు, క్లోరినేషన్ తదితర అంశాలపై జరిగిన సమీక్షలో మాట్లాడుతూ ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను తరచూ శుభ్రం చేయాలని ఆదేశించారు. దోమలార్వా పెరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూళ్లలో, కళాశాలల్లో మరుగుదొడ్ల శుభ్రం చేసేందుకు వీలుగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు అవసరమైన పరికరాలు కొనుగోలు చేయాలన్నారు.

భారత మూలాలున్న విదేశీ యువత

మంత్రి లోకేష్‌తో భేటీ

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన భారతావనిని తెలుసుకోండి అన్న కార్యక్రమం కింద 9 దేశాల నుంచి భారత మూలాలు కలిగిన ఉన్న 40 మంది యువతీ, యువకులు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి లోకేష్‌ను వెలగపూడి సచివాలయంలో మంగళవారం కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని విజయవాడ, రాజమండ్రి, విశాఖల్లో వీరు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి వారు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానాలు చెప్పారు. రాష్ట్ర విభజన, ఎదుర్కొంటున్న సమస్యలు, రియల్ టైమ్ గవర్నెన్స్, ఫైబర్ గ్రిడ్‌ల గురించి మంత్రి వివరించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు.

మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగింపు

● జీవో జారీ

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం మాత్రమే కొనసాగించేలా గతంలో హడావుడిగా 14వ నెంబరు జీవో జారీ చేసిన ప్రభుత్వం తన తప్పిదాన్ని సరిదిద్దుకుంటూ తెలుగు మీడియం సెక్షన్లు కొనసాగించేలా మున్సిపల్ శాఖ కార్యదర్శి ఆర్ కరికర వాలన్ మంగళవారం జీవో 421ను జారీ చేశారు. 14 నెంబరు జీవోపై ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో అధికార పక్షం నుంచే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయిన నేపథ్యంలో మునిసిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగిస్తూ ప్రభుత్వం తాజా జీవో జారీ చేసింది.

కాపు రిజర్వేషన్లకు నిరసనగా

10న రాష్ట్ర బంద్

● ఏపీ బీసీ సంఘం నిర్ణయం

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: బీసీ కమిషన్ చైర్మన్ జస్టిస్ మంజునాథ నివేదిక అందకుండానే సభ్యుల నివేదికలతో కాపులను బీసీ జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం హడావుడిగా ఉభయ సభల్లో బిల్లును ఆమోదించడాన్ని నిరసిస్తూ ఈ నెల 10వ తేదీన రాష్ట్ర బంద్ పాటించాలని బీసీ సంఘాలు నిర్ణయించాయి. ఈ నెల ఆరోతేదీన 13 జిల్లాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మల దగ్ధం, నిరసన ర్యాలీలు, ధర్నాలు చేపట్టాలని నిర్ణయించినట్లు మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి చక్రవర్తి తెలిపారు. ఈ నెల 10వ తేదీన ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా రాష్ట్ర బంద్ నిర్వహించనున్నామన్నారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ దొడ్డిదారిన వంకరబుద్ధితో బిల్లు ఆమోదించారని అన్నారు. బీసీ వర్గానికి చెందిన వడ్డెర, రజక, కురులు బేస్త, మేదర కులాలను ఎస్టీ జాబితా చేరుస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చి కూడా వారికి మొండిచెయ్యి చూపుతున్నారంటూ చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు.

హజ్ యాత్ర దరఖాస్తుకు రేపటితో ముగియనున్న గడువు

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: 2018 హజ్ యాత్రకు నామమాత్రపు స్పందన లభిస్తోంది. 2017 హజ్ యాత్రకోసం 3 వేల 800 మందికి అవకాశం ఉంటే మంగళవారం సాయంత్రం వరకు కేవలం 690 మంది మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 7వ తేదీతో దరఖాస్తు గడువు ముగియనున్నదని ఈ ఏడాది ఎలాంటి పరిస్థితుల్లోనూ పొడిగింపు ఉండబోదని ఏపీ హజ్ కమిటీ ఇవో మహ్మద్ లియాఖత్ ఆలీ తెలిపారు. ఇప్పటివరకు అత్యధికంగా కర్నూలు నుంచి 143 దరఖాస్తులు రాగా అతి తక్కువగా నెల్లూరు నుంచి మూడు మాత్రమే వచ్చాయన్నారు. హజ్ కమిటీ ద్వారా కేవలం ఒకసారి మాత్రమే హజ్ కెళ్లి అవకాశం ఉంటుందన్నారు. అయితే మరొసారి వెళ్లేందుకు ఎవరైనా అవాస్తవాలతో దరఖాస్తును నింపి హజ్ యాత్ర చేయడానికి ప్రయత్నిస్తే వారు చెల్లించిన సొమ్ము జప్తు అవుతుందని హెచ్చరించారు.

ఆర్టీసీలో లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సర్క్యులర్ విడుదల

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: ఎపిఎస్ ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన 2015 లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌ను గుర్తింపు సంఘం ఎస్ఎంయు విజ్ఞప్తి మేరకు ఈ నెల 20వ తేదీన నగదు రూపంలో చెల్లించేందుకు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మాల కొండయ్య మంగళవారం 7/2017తో సర్క్యులర్ విడుదల చేశారు. ఈ ఆదేశాలు ద్వారా సంస్థలో పని చేస్తున్న 55వేల మందికి లబ్ధిచేకూరనున్నది. ఈ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పొందేందుకు ఉద్యోగి తాను పనిచేసే యూనిట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

సచివాలయంలో పాము కలకలం

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: సచివాలయంలో మంగళవారం పాము కలకలం సృష్టించింది. రెండో బ్లాక్‌లోని హోం శాఖ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులు గదులను శుభ్రం చేస్తుండగా, పామును గమనించి ఒక్కసారిగా ఆందోళన గురయ్యారు. అయితే పామును పారిశుద్ధ్య సిబ్బంది చంపేశారు.

రైతులకు లబ్ధి చేకూర్చటమే లక్ష్యం

● ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై సీఎస్ స్పష్టీకరణ

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: రైతులకు మేలు చేకూర్చటమే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులకు అనుమతితోనే సరిపెట్టకుండా, వాటి నిర్వహణా తీరు, నిబంధనల ప్రకారం ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాలు అమలవుతున్నాయా.. లేదా అని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన అదేశించారు. వెలగపూడి సచివాలయంలోని తన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ (ఏపీఎఫ్ పీఎస్) ఆధ్వర్యంలో అమలవుతున్న ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 2015-20పై మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ఏపీఎఫ్ పీఎస్ అధికారులు, రాష్ట్రంలో ఎన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పారు? ఎంతమేర పెట్టుబడులు పెట్టారు? ఎంత మందికి ఉపాధి కల్పించారు? అనే విషయాలపై సీఎస్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు రాష్ట్రంలో రూ. 3,565 కోట్లతో 194 ప్రాజెక్టులకు అనుమతిచ్చినట్లు అధికారులు తెలిపారు. వాటిలో 126 ప్రాజెక్టుల్లో ఇప్పటికే ఉత్పత్తులు ప్రారంభమయ్యాయని, మిగిలిన 68 ప్రాజెక్టులు నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. 194 ప్రాజెక్టుల ద్వారా 68,016 మందికి ఉపాధి



లభించనుందన్నారు. ఈ 194 ప్రాజెక్టుల్లో కర్నూలులో ఏర్పాటు చేయనున్న అల్ట్రా మెగా ఫుడ్ పార్క్‌తో పాటు పండ్లు, కూరగాయలు, మిర్చి, వ్యవసాయాధారిత, చేపలు, మాంసం, పాలతోపాటు పాలాధారిత పరిశ్రమలు ఉన్నాయన్నారు. వాటితో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టుల్లో తయారయ్యే ఉత్పత్తులను పరీక్షించే 4 నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఆఫ్ టెస్టింగ్, క్యాలిబ్రేషన్ ల్యాబోరేటరీస్‌తోపాటు 31 కోల్డ్ చైన్ల యూనిట్లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ల్యాబోరేటరీల్లో రెండు ఇప్పటికే ప్రారంభమైతే మరో రెండు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. 31 కోల్డ్ చైన్ యూనిట్లకు గానూ 19 ప్రారంభమయ్యాయని, మరో 12 నిర్మాణ దశలో ఉన్నాయని సీఎస్‌కి అధికారులు తెలిపారు. మంచి ధర వచ్చే వరకు టమోటా పంటలను కోల్డ్‌చైన్‌లో నిల్వ చేసుకునే సౌలభ్యం రైతులకు కల్పించాలన్నారు. రైతులకు ఆర్థిక లబ్ధి చేకూర్చే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు అనుమతులతోనే బాధ్యత తీరిపోయిందని భావించకుండా, పెట్టుబడుదారులు ప్రభుత్వంతో కుదుర్చుకున్న హామీలను నెరవేరుస్తున్నారో లేరో? అని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రతి జిల్లాలోనూ కనీసం ఒక మహిళా సంఘానికి ఆహార ఉత్పత్తుల తయారీలో మంచి శిక్షణ ఇచ్చి ఆ సంఘ సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేయాలని ఆదేశించారు.

11న పోలవరంలో సీపీఐ బృందం పర్యటన

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: పోలవరం ప్రాజెక్టుపై పలురకాల వివాదాలు చోటు చేసుకున్న ఈ తరుణంలో ప్రాజెక్టు నిర్మాణ పరిస్థితులను గురించి తెలుసుకునేందుకు సీపీఐ ప్రతినిధి బృందం ఈ నెల 11వ తేదీన పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించనుంది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ నేతృత్వంలో పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్న ప్రతినిధి బృందంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రావుల వెంకయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీ రామచంద్రయ్య, కేవీవీ ప్రసాద్, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పార్టీ కార్యదర్శులు టీ మధు, డేగా ప్రభాకర్, తదితరులు ఉంటారు.

త్వరలో బలవర్ధక బియ్యం!

● పైలట్ ప్రాజెక్టుగా మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల్లో అమలు
● మంత్రి సోమిరెడ్డి వెల్లడి

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు బలవర్ధక బియ్యం (ఫోర్టిఫైడ్ రైస్) సరఫరా చేసేందుకు నిర్ణయించామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. వెలగపూడి సచివాలయంలో టాటా ట్రస్టు ప్రతినిధులతో మంత్రులు సోమిరెడ్డి, నారా లోకేష్ మంగళవారం సమావేశమై ఫోర్టిఫైడ్ రైస్‌పై చర్చించారు. పౌష్టికాహార లోపం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని తెలిపారు. దీనిని అధిగమించేందుకు మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ బియ్యాన్ని పైలట్ ప్రాజెక్టుగా అందచేస్తామన్నారు. దశలవారీగా రేషన్ దుకాణాల్లో ఇచ్చే బియ్యం బదులుగా ఫోర్టిఫైడ్ రైస్ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు కూడా సరఫరా చేస్తామన్నారు. రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొంతమేర పౌష్టికాహార లోపం ఉన్నట్లు అధ్యయనాల్లో వెల్లడైందన్నారు. పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల బాగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరి అన్నారు. ఈ బియ్యం ద్వారా విటమిన్ ఏ, డీ అందించే అవకాశం ఉందన్నారు. రైస్ ఫోర్టిఫికేషన్‌కు రాష్ట్రానికి సహకరించేందుకు టాటా ట్రస్టు ముందుకువచ్చిందన్నారు. బిడ్డ పుట్టిన నాటి నుంచి మొదటి 1000 రోజుల్లో అందించే పౌష్టికాహారంతోనే వారిలో ఎదుగుదల ఉంటుందన్నారు. అధునాతన టెక్నాలజీతో బియ్యాన్ని ఫోర్టిఫికేషన్ చేసి సరఫరా చేస్తామని, దీని వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగయ్యే అవకాశం ఉందన్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మెగాసీడ్ పార్కు కోసం ప్రత్యేక సంస్థ

మెగాసీడ్ పార్కు కోసం ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. వెలగపూడి సచివాలయంలో మెగాసీడ్ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థ ఏర్పాటుకు సంబంధించి మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. దీనికి సమాంతరంగా సీడ్ పార్కులో పని చేసేందుకు వీలుగా శాస్త్రవేత్తలు, ఇతర సిబ్బందికి ఐయోవా వర్సిటీలో శిక్షణ ఇచ్చేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీడ్ పార్క్ నిర్వహణకు సీఈఓను నియమించే అంశంపై కూడా చర్చించారు.

గిరిజన ప్రాంతాల్లో

మౌలిక వసతులకు ప్రాధాన్యత

● రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి సిసోడియా

విజయవాడ (పటమట), డిసెంబర్ 5: గిరిజన ప్రాంతాలలో మౌలిక వసతులు, రవాణా మెరుగుపర్చటం, వసతిగృహాలలో హాజరుశాతం పెంచటంతో పాటు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు తప్పక నిర్వహించాలని, దీనివలన ప్రభుత్వం ఆశించిన గిరిజన సంక్షేమ పథకాలు వంద శాతం వారికే చెందే అవకాశం వుంటుందని, అందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా అధికారులను అదేశించారు. మంగళవారం స్థానిక మెట్రోపాలిటన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షేమ శాఖ సమావేశంలో ఆయన సంచాలకులు గంధం చంద్రుడుతో కలసి అధికారులతో గిరిజన ప్రాంతాలలో అమలు చేయాల్సిన, అమలు చేస్తున్న పథకాలపై సమీక్షించారు. ఇంజనీరింగ్, హెల్త్, ఎడ్యుకేషన్, ట్రైకార్, రవాణా, పరిపాలనా, ఎకౌంట్స్, ఆర్‌వైఎఫ్‌ఆర్, వివిధ పెండింగ్ అంశాలపై సిసోడియా చర్చించారు. ఉపాధి హామీ పథకం కింద సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థల పరిధిలోని రోడ్లు కనెక్టివిటీ లేని గిరిజనావాసాలకు డబ్ల్యుబిఎం లెవల్ వరకు రోడ్డు సౌకర్యం పనులు మొదలుపెట్టామన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరం, చింతూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో 864.32 కోట్లు అంచనావ్యయంలో 1536 పనులు, 2871 కిలో మీటర్లు పొడవు రోడ్లు నిర్మించుటకు చర్యలు చేపట్టామన్నారు. వీటిలో 834.74 కోట్లతో 1488 పనులు, 2745 కిలో మీటర్ల పొడవు రోడ్డు నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయన్నారు. 607.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 2084 కిలోమీటర్ల పొడవుగల 1104 పనులు చేపట్టగా, నవంబర్ 29 నాటికి 323.8 కోట్ల ఖర్చుతో 72.59 శాతం పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ పథకం కింద నవంబర్ 29 తేదీ నాటికి 18 పనులు 1.91 కోట్ల ఖర్చుతో చేపట్టగా 15.75 కిలో మీటర్ల పొడవుగల రోడ్లు పూర్తి కాగా, మిగిలిన పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు 120 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టగా, 3.48 కోట్ల ఖర్చుతో పనులు జరుగుతున్నాయన్నారు. సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు బివి బాలయోగి, 13 జిల్లాలకు చెందిన పీవోలు, డీడీలు, ఐటీడీఏలు, ఈఈలు టీడీడబ్ల్యూవోలు పాల్గొన్నారు.

ముందుగా చర్చించి ఉంటే ఇంత గందరగోళం ఉండేది కాదు

● సీఎంతో మాట్లాడతా: మంత్రి పితాని

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: కాపులకు రిజర్వేషన్ కల్పించే విషయమై ముందుగానీ, నిర్ణయం వెల్లడించిన తరువాత గానీ వెనుకబడిన వర్గాల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి ఉంటే ఇంత గందరగోళం ఉండేది కాదని బీసీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ తెలిపారు. తాను కూడా వారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నానని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అండగా ఉన్న బీసీలకు నష్టం కలిగే విధంగా ముఖ్యమంత్రి వ్యవహరించబోరని, తమకు కూడా బీసీల ప్రయోజనమే ముఖ్యమనే విషయం ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నానన్నారు. వెనుకబడిన వర్గాలకు నష్టం కలిగించే ఉద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, ఎన్నికల హామీలను నెరవేర్చే క్రమంలోనే కాపులకు రిజర్వేషన్ కల్పించామని తెలిపారు. బీసీల మనోభావాలు, ఆందోళన నెలకొన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో వ్యక్తిగతంగా చర్చిస్తానన్నారు. తాను అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అవసరమైతే బీసీ సంఘ ప్రతినిధులతో కూడా చర్చించేందుకు చొరవ తీసుకునే ప్రయత్నం చేస్తానని తెలియజేశారు.

రైళ్ళ నుంచి రోడ్డు మార్గంలోకి!

● గంజాయి సరఫరాకు ఖమ్మం నగరమే కీలకం
● మంగళవారం కోటికి పైగా విలువైన గంజాయి పట్టివేత

ఆంధ్రభూమి బ్యూరో

ఖమ్మం, డిసెంబర్ 5: ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లోని అటవీ ప్రాంతాల నుంచి నిషేధిత గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేసేందుకు ఖమ్మం నగరం కీలకంగా మారింది. ఆ ప్రాంతాల నుంచి హైదరాబాద్, మహారాష్ట్రతో పాటు ఉత్తర భారత దేశానికి గంజాయిని సరఫరా చేయాలంటే ఖమ్మం నగరం మీదుగానే వెళ్ళాల్సి ఉంది. రైలు మార్గమైనా, రోడ్డు మార్గమైనా ఖమ్మం మీదుగానే వెళతారు. దీంతో గంజాయి సరఫరాలు అడ్డుకునేందుకు ఖమ్మం పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతమవుతున్నాయి. రెండునెలల క్రితం వర





ఢిల్లీలోని ట్రాన్స్‌పోర్టు భవన్ ఎదుట ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు రఘువీరా, కేవీపీ, కనుమూరి, జేడీ శీలం, శైలజానాథ్ తదితరులు ★ కేంద్ర మంత్రి గడ్కరీకి వినతి పత్రం ఇస్తున్న నేతలు

పోలవరాన్ని కేంద్రమే పూర్తిచేయాలి

ఢిల్లీలో కాంగ్రెస్ నేతల ధర్నా ○ టీడీపీ, బీజేపీ నాటకాలు కట్టిపెట్టాలని డిమాండ్

ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: జాతీయ ప్రాజెక్టుగా చేపట్టిన పోలవరాన్ని కేంద్ర ప్రభుత్వమే నిర్మించి సకాలంలో పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కేంద్ర జల వనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేసింది. పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి, రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచందర్‌రావు, టీ.సుబ్బిరామిరెడ్డి, కేంద్ర మాజీ మంత్రులు పళ్లంరాజు, పనబాక లక్ష్మి, జేడీ శీలం, రాష్ట్ర మాజీ మంత్రులు శైలజానాథ్, బాలరాజు, కె.మురళి, మాజీ ఎంపీ కె.బాపిరాజు, సీనియర్ నాయకుడు గిడుగు రుద్రరాజు తదితరులు మంగళవారం నితిన్ గడ్కరీని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రఘువీరారెడ్డి మాట్లాడుతూ, దురదృష్టం ఏమిటంటే నితిన్ గడ్కరీ తాము చెప్పిందంతా విన్నారు తప్ప నిర్మాణం విషయంలో ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వలేకపోయారని విమర్శించారు. ప్రాజెక్టు పట్ల తమకు ఎలాంటి బాధ్యత లేదని గడ్కరీ తమకు తేల్చి చెప్పారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు విషయంలో బాధ్యతారహితంగా వ్యవహరిస్తుంటే కేంద్ర ప్రభుత్వం తమకు పట్టదన్నట్లు వ్యవహరించటం సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. తెలుగుదేశం, బీజేపీ పార్టీలు ప్రాజెక్టు విషయంలో నాటకాలు ఆడుతున్నాయి. పంపకాల విషయంలో సర్దుబాట్లకోసం పోలవరాన్ని బలి చేస్తున్నారని ఆరోపించారు. తాము పోలవరాన్ని వడ్డించిన విస్తరిగా ఇస్తే వీళ్లు పంపకాలకోసం కుక్కల మాదిరిగా కొట్లాడుకుంటున్నారని రఘువీరారెడ్డి తీవ్రమైన ఆరోపణలు చేశారు. తెలుగుదేశం, బీజేపీ ప్రభుత్వాల మధ్య డబ్బు పంపకం విషయంలో విభేదాలు వచ్చినట్లు స్పష్టమవుతోంది, ఈ గొడవలో పోలవరం సమాధి అవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గడ్కరీ ఇచ్చిన వివరణ చూస్తుంటే తెలుగుదేశం, బీజేపీ ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేస్తారనే విశ్వాసం తమకు లేదని, అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జల వనరుల శాఖ కార్యాలయం వద్ద ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. రఘువీరారెడ్డి చెప్పినట్లే కాంగ్రెస్ నాయకులు కేంద్ర మంత్రిని కలిసిన అనంతరం జల వనరుల శాఖ కార్యాలయం గేటు వద్ద కొద్దిసేపు నిరసన ప్రదర్శన నిర్వహించారు. తెలుగుదేశం, బీజేపీ ప్రభుత్వాలు మూడున్నర సంవత్సరాలు నిద్రపోయి ఇప్పుడు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని రఘువీరారెడ్డి విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని 2018నాటికి పూర్తి చేయాలని, ఈ లక్ష్య సాధనకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకోవాలని నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశామని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. అందుకు కాంగ్రెస్ నుంచి పూర్తి సహాయ, సహకారాలుంటాయని, దీనికోసం పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీతో చర్చిస్తామని అన్నారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలుమార్లు ప్రకటించినా పనులు మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నాయని వారు కేంద్ర మంత్రికి వివరించారు. 2018నాటికి భూమ్యాకర్షణ ద్వారా జలాలను పంటలకు అందజేయటం సాధ్యమయ్యేలా కనిపించటం లేదని వారు గడ్కరీతో చెప్పారు. కాంగ్రెస్ హయాంలో 2004 నుండి 2014 వరకు 5200కోట్ల రూపాయలు ఖర్చుచేసి 32 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశామని ఆయన తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో దీనిని జాతీయ ప్రాజెక్టుగా కేంద్రంతో ప్రకటించజేసి కేంద్రంద్వారా పూర్తి చేయించాలనుకున్నాం కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టు నిర్మాణం పనిని ఆశించినస్థాయిలో జరగటం లేదని రఘువీరారెడ్డి విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు సకాలంలో పూర్తయి తాగు, సాగు నీటితోపాటు విద్యుత్తు కూడా ప్రజలకు అందాలని ఆయన స్పష్టం చేశారు. ఇంత జాప్యం జరుగుతున్నా చూస్తుంటే నత్త కూడా సిగ్గు పడుతోందన్నారు. ఇది జాతీయ ప్రాజెక్టు అనేది గడ్కరీకి తెలియదా అని ప్రశ్నించారు.

హామీలన్నీ అమలు చేస్తాం

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరరావు



ఆంధ్రభూమి బ్యూరో

కాకినాడ, డిసెంబర్ 5: విభజన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడివుందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి పి మురళీధరరావు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు, విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటు చేస్తుందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నిర్మాణాలనూ పూర్తిచేస్తుందని స్పష్టంచేశారు. తూర్పు గోదావరి జిల్లా కేంద్రం కాకినాడలో మంగళవారం బిజెపి కాకినాడ పార్లమెంట్ పార్టీ బూత్ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన పలు కీలక విషయాలను వెల్లడించారు. పోలవరం ప్రాజెకు నిర్మాణం విషయంలో కేంద్ర ప్రభుత్వం మెలికలు పెడుతోందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించడం ఎంత మాత్రం సరికాదన్నారు. ప్రాజెకు నిర్మాణ స్థితిగతులకు సంబంధించి కేంద్రానికి రాష్ట్రం తగిన వివరాలు ఇవ్వలేకపోయిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అంశాలకు సంబంధించి కేంద్రం కోరిన వివరాలను నివేదించాలని సూచించారు. అలాచేస్తే ప్రాజెక్టు నిర్మాణానికి ఏ విధమైన ఇబ్బంది ఉండదన్నారు. పోలవరాన్ని కేంద్ర ప్రభుత్వమే నిర్మిస్తుందని మురళీధరరావు స్పష్టంచేశారు. పోలవరం నిర్మాణానికి అప్పట్లో అడ్డంకిగా ఉన్న తెలంగాణకు చెందిన ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో చేర్చి, ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమం చేసిన ఘనత ప్రధాని మోదీదేనని గుర్తుచేశారు. పోలవరం విషయమై తెలుగుదేశం నేతలు ఎందుకు ఆందోళన చెందుతున్నారో తమకర్థం కావడంలేదని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో బీజేపీ కార్యకర్తలు కూడా ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. విశాఖలో గిరిజన విశ్వ విద్యాలయం, దుగ్గరాజుపట్నం ఓడరేవు, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ, విశాఖ రైల్వేజోన్ రాష్ట్ర విభజన హామీల్లో ఉన్నాయని, వాటన్నిటినీ పూర్తిచేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. 2019నాటికి రాష్ట్రంలో బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతుందని, కాంగ్రెస్ అడ్రస్ పూర్తిగా గల్లంతవుతుందని మురళీధరరావు పేర్కొన్నారు.

చంద్రబాబు వైఫల్యం వల్లే ప్రాజెక్టు సందిగ్ధం

పోలవరంపై నెల్లూరు ఎంపీ మేకపాటి ధ్వజం

కొండాపురం, డిసెంబర్ 5: బహుళప్రయోజనాలు ఉన్న పోలవరం ప్రాజెక్టు సందిగ్ధంలో ఉండడానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైఖరేనని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. నెల్లూరు జిల్లా కొండాపురం మండలంలోని చింతలదేవి పశుక్షేత్రంలో ఆయన మంగళవారం విలేఖరులతో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని, అయితే దానిని కేంద్ర ప్రభుత్వం నిర్మించాలని భావించి, 16వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను ప్రాజెక్టు నిర్మాణం చేపడతానని కేంద్రానికి హామీ ఇచ్చి ఇప్పుడు చేతులెత్తేశాడని అన్నారు. దీని నిర్మాణానికి 54వేల కోట్లు అవసరమని కేంద్రానికి నివేదిక పంపడంతో అది మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని దీనికి కారకుడు చంద్రబాబే నన్నారు. ఈ నెల 7వతేది తమ పార్టీ తరపున ఎన్నికైన ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు పార్టీ నాయకులు పోలవరాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కాకుండా జన్మభూమి కమిటీలతో పాలన నడుస్తోందని విమర్శించారు. ఇందువల్ల ఎందరో అర్హులైన వారు ఫలితాలు పొందలేకపోతున్నారన్నారు. చివరకు చంద్రబాబు రాష్ట్రాన్నికూడా విడగొట్టడానికి వెనుకాడలేదని ధ్వజమెత్తారు. విభజన సమయంలో తాము అధికారంలోకి వస్తే 5సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని అప్పటి కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు అంటే చంద్రబాబు 15సంవత్సరాలు ప్రత్యేకహోదా ఇచ్చేవిధంగా చేస్తామన్నారని ఇప్పుడు దాని గురించి మాట్లాడితే ఆదేమైనా సంజీవనా? అంటునానన్నడని ఈ విధంగా చంద్రబాబు నాయుడువల్ల రాష్ట్రం ఎంతో నష్టపోయిందన్నారు.



కేంద్ర మంత్రి గడ్కరీకి కొరియా నుంచి సీఎం ఫోన్

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: పోలవరం ప్రాజెక్టుపై ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో దక్షిణ కొరియా బూసాన్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఫోన్‌లో మాట్లాడారు. ఢిల్లీలో రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులతో గడ్కరీ సమావేశం ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఫోన్ చేసిన చంద్రబాబు మాట్లాడుతూ తన కొరియా పర్యటనకు ముందు సంప్రదించేందుకు ప్రయత్నించగా, కేంద్ర మంత్రి లండన్ పర్యటనలో ఉండటంతో వీలుకాలేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి స్పందిస్తూ, 2019 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు తన పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎటువంటి సందేహాలకు తావులేదని హామీ ఇచ్చారు. తనను కాంగ్రెస్ నాయకులు కూడా మంగళవారం కలిశార చెప్పారు.

కొరియా వెళ్తే ఒరిగేదేంటీ?

ముఖ్యమంత్రి విదేశీ పర్యటనపై వైఎస్ జగన్ విమర్శ

ఆంధ్రభూమి బ్యూరో

అనంతపురం, డిసెంబర్ 5: రాష్ట్రంలో ఓపక్క పరిశ్రమలు ఒక్కొక్కటిగా మూతపడుతుంటే వాటిని పట్టించుకోని ముఖ్యమంత్రి విదేశాలకు వెళ్లి పరిశ్రమలు పెట్టండని కోరుతున్నారని, కొరియాకు వెళ్తే పరిశ్రమలు వస్తాయా? అని వైసీపీ అధినేత జగన్ ప్రశ్నించారు. సెలవు కావాలనుకున్నపుడల్లా ప్రభుత్వ ఖర్చులతో పెట్టుబడులంటూ ముఖ్యమంత్రి తరచూ విదేశాలకు వెళుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజా సంకల్పయాత్ర 27వ రోజు మంగళవారం అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా పెద్దవడుగూరులో జరిగిన సభలో జగన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిపై విరుచుకుపడ్డారు. విదేశాలకు వెళ్లాలనిపించినప్పుడల్లా సీఎం ప్రైవేటు విమానంలో తనకిష్టమైన దేశానికి వెళ్తున్నారన్నారు. పరిశ్రమల పేరుతో అక్కడికెళ్లి పెట్టుబడులు పెట్టమంటారు. ఇలాళ చూస్తే దక్షిణ కొరియాలో ఉన్నారు. అమరావతిని రెండో రాజధానిగా చేసుకుని పెట్టుబడులు పెట్టండంటారు. మా రాష్ట్రానికి మీరు రండి అని పిలుస్తున్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కుంటుపడింది. ఉపాధి లేక, ఉన్న పరిశ్రమలు మూత పడుతుంటే పట్టించుకోవడం లేదు అంటూ ధ్వజమెత్తారు.



పెద్దవడుగూరు సభలో ప్రసంగిస్తున్న జగన్

అనంతపురం జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గంలో కడప స్టోన్, గ్రానైట్ పరిశ్రమలు 2 వేలకుపైగా ఉన్నాయి. సగటున 10వేల మందికి ఉపాధి కలిగేది. అయితే వాటికి చేయూతనివ్వకపోవడంతో అవన్నీ మూతపడుతున్నాయన్నారు. గ్రానైట్ చదరపు మీటర్‌కు రాయల్టీని రెండింతలు పెంచేశారు. కరెంటు రూ.8.75 పైసలు చేశారు. దీంతో ఇక్కడ గ్రానైట్, కడప స్టోన్ పరిశ్రమల మనుగడ కష్టమైందన్నారు. పేరెన్నికగన్న బేతంచర్ల నాపరాయి పరిశ్రమలదీ ఇదే పరిస్థితి. అక్కడ పరిశ్రమలన్నీ మూత పడుతున్నాయన్నారు. అసలు ఈ మనిషికి బుద్ధి జ్ఞానం ఉందా? చేసేవన్నీ వెధవ పనులే.. అన్యాయం పనులే.. దిక్కులేనివే.. అని అన్నారు. ఇక్కడ ఇలా ఉంటే దక్షిణ కొరియాకు వెళతారు.. మీరు రండి అంటారు.. ఇంతటి దారుణ పరిస్థితులుంటే ఎవరొస్తారు ఆయన ముఖం చూసి..' అంటూ విరుచుకుపడ్డారు. మరోవైపు రేషన్ షాపుల్ని ఎత్తేసి విలేజ్ మాల్స్ పెడతారంట. రిలయన్స్, హెరిటేడ్‌కు ఇస్తామంటున్నారు. వాటికి దోచిపెట్టడానికే సీఎం కంకణం కట్టుకున్నారని జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో అన్యాయం పాలన సాగుతోందని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ నాలుగేళ్ల పాలనలో పంటలకు గిట్టుబాటు ధర లేకుండా పోయిందని, పత్తి ధర దారుణంగా పడిపోయిందని, వేరుశనగ రూ.3,500 మించి రేటు లేదని, టమోటా, ఉల్లికి కూడా గిట్టుబాటు ధర లేదని అన్నారు. ఎన్నికల ముందు రూ.5000 కోట్లతో ధరలు స్థిరీకరిస్తామన్న హామీని ముఖ్యమంత్రి తప్పారని జగన్ విమర్శించారు. రాష్ట్రంలో న్యాయం లేదు.. ధర్మం లేదు.. అన్నీ అన్యాయాలే.. చంద్రబాబు స్థాయిలో అవినీతి ప్రారంభమై.. గ్రామాల వరకు విస్తరించారన్నారు. గ్రామాల్లో ప్రతి పనికీ లంచం అడుగుతున్నారన్నారు.

విశాఖ రైల్వే జోన్ కోసం పోరు

పార్టీలకు అతీతంగా కలిసిరావాలని ఎంపీ కింజరాపు పిలుపు

ఆంధ్రభూమి బ్యూరో

శ్రీకాకుళం, డిసెంబర్ 5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో కొన్ని అంశాలను పొందుపర్చారని, అందులో అత్యంత ముఖ్యమైనది రైల్వే జోన్ ఏర్పాటు ఒకటని, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు గుర్తుచేశారు. ఇక్కడి ప్రజాసదన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన బిల్లు ఆమోదం పొంది, రాష్ట్రం విడిపోయి మూడేళ్ళు కావస్తున్నా చట్టంలో పొందుపర్చిన అంశాలు చాలా వరకూ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. వాటి సాధన కోసం ఎంపీలుగా తమకున్న రాష్ట్రంలో గల పార్లమెంటు సభ్యులంతా అవకాశాలు అన్నీ వినియోగించామని చెప్పారు. పార్లమెంటు సమావేశాల్లో జీరో హవర్, ప్రశ్నాసమయంలో పలు అంశాల కోసం వాదనలు వినిపించినట్టు తెలిపారు. అక్కడ కేంద్ర మంత్రులను పలు మార్లు కలిశామని చెప్పారు. కానీ, ఇప్పటికీ, సరైన స్పందన కేంద్ర ప్రభుత్వం నుంచి లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనల్లో, ప్రధానమంత్రి మోదీని కలిసినప్పుడు రైల్వేజోన్ అత్యవసరాన్ని వివరించినట్టు తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే జోన్ చాలా అవసరం అంటూ ముఖ్యమంత్రి పేర్కొంటూ, ఉత్తరాంధ్ర ప్రజలు దశాబ్ద కాలంగా పోరాటం చేస్తున్నట్టు అనేక సందర్భాల్లో సీఎంతోపాటు తాను కేంద్రానికి వివరించినట్టు చెప్పారు. సెంటిమెంట్ అంశంగా కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచినప్పటికీ, అనుకూలంగా స్పందించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద మరింత ఒత్తిడి తీసుకురావారన్న నిర్ణయంతోనే ఒక ప్రైవేటు మెంబర్ బిల్లు పొందుపర్చి సమర్పించినట్టు ఎంపీ పేర్కొన్నారు. ఆ బిల్లు సమాచారం అందినట్టు పార్లమెంటు సచివాలం అధికారులు తిరుగు లేఖ పంపారన్నారు. ఇంకా ముందుకు నడిపించాల్సిన బాధ్యత పార్లమెంటుకు ఉందన్నారు. డిప్యూటీ స్పీకర్ తంబిదొరై ఆమోదం ఇంకా వెల్లడించాల్సివుందని, కనుక ఆ అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. శీతకాల సమావేశాల్లో తంబితురై, ఇతర సభ్యులకు ప్రైవేటుమెంబర్ బిల్లు అనుమతించాలంటూ స్వయంగా రాష్ట్ర ఎంపీలంతా కలుస్తామన్నారు. అనుమతులు ఇస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రైవేటు మెంబర్ బిల్లుతో విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు జరుగుతుందా? లేదా? అన్న ప్రశ్నకాదని, భారతదేశం రాజ్యాంగంలో పార్లమెంటులో ఒక చర్చ ఈ అంశంపై జరగాలన్నదే తన ఉద్దేశమని చెప్పారు. అందులో అన్నీ రాష్ట్రాల ఎంపీలు కీలక పాత్ర పోషించి కేంద్ర తరుపున మాట్లాడిస్తే వివరాలు ప్రజలకు తెలుస్తాయన్నదే లక్ష్యమన్నారు. దాని ప్రాతినిధ్యం, ప్రాముఖ్యత ఏమిటన్నది దేశం అంతటా వినిపించేలా గొంతుఎత్తి చెబుతామన్నారు. రాజకీయాలకు అతీతంగా విశాఖ రైల్వే జోన్ కోసం కలిసిరావాలంటూ పిలుపునిచ్చారు.

కానుకల విషయంలో పారదర్శకంగా ఉండాలి

హౌస్ కమిటీ చైర్మన్ రాజేంద్రప్రసాద్

ఆంధ్రభూమి బ్యూరో

తిరుపతి, డిసెంబర్ 5: టీటీడీకి పూర్తిస్థాయి ఆదాయం భక్తుల నుంచి వచ్చేది కనుక కానుకల విషయంలో పూర్తి పారదర్శకత ఉండాలని సభాసమక్షంలో ఉంచే పత్రాల కమిటీ చైర్మన్ వై.వి.రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం ఉదయం టీటీడీ, ఎస్వీబీసీలో ఆడిట్‌పై ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, జేఈఓలు పోలా భాస్కర్, శ్రీనివాసరాజు, ఇతర టీటీడీ అధికారులతో ఆయన స్థానిక పద్మావతి అతిథిగృహంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ టీటీడీలో భక్తుల నుంచి వచ్చే కానుకల విషయంలో పారదర్శకత కోసం ఆడిట్ రిపోర్టు, ఎస్వీబీసీ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలన్నారు. దీనిపై ఈఓ వివరణ ఇస్తూ టీటీడీలో రాష్ట్ర ప్రభుత్వ ఆడిట్ అధికారులు ఆడిట్ చేపట్టి నివేదిక ప్రభుత్వానికి సమర్పిస్తారన్నారు. ధార్మిక సంస్థ అయినప్పటికి ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారమే నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఆర్‌టిఐ పరిధిలో ధార్మిక సంస్థ రాదని, ఈవిషయమై వివరణ కూడా హైకోర్టులో పెండింగ్‌లో ఉందని చెప్పారు. కమిటీ చైర్మన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆడిట్ రిపోర్టును ఆన్‌లైన్లో ఉంచితే పారదర్శకత ఉంటుందని, సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. ఈమధ్య ఎస్వీబీసీలో కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయని వాటిపై దృష్టిసారించాలని ఈ ఓకు తెలిపారు. దీనిపై అనిల్ కుమార్ సింఘాల్ వివరణ ఇస్తూ ఎస్వీబిసి ప్రత్యేక సంస్థ అని ఇందులో టీటీడీ ఇచ్చే మొత్తం తక్కువగా ఉంటుందని మిగిలినవన్నీ దాతల నుంచి సేకరించిందేనని తెలిపారు.

నేతల పక్కచూపులు

మోదీపై జగన్.. పవన్‌పై బాబు గంపెడాశ.. అధికారం కోసం యత్నాలు





ఆంధ్రభూమి బ్యూరో

కర్నూలు, డిసెంబర్ 5: రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోవడానికి ప్రతిపక్ష వైకాపా అధినేత జగన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై, అధికారాన్ని మరోమారు నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సినీనటుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై ఆశలు పెంచుకుంటున్నారు. ఎన్నికలు ముందుగా జరుగుతాయో లేదో ఇంకా స్పష్టత రాకపోయినా మరో ఏడాదిలో ఎన్నికలు తథ్యమని ప్రతిపక్ష నేత జగన్ ప్రజలకు వివరిస్తూ అందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నారు. ప్రజా సంకల్పయాత్ర పేర ఆయన చేపట్టిన పాదయాత్ర ముగిసేలోపు ఎన్నికలపై ఖచ్చితమైన సమాచారం తెలిసే అవకాశముంది. అయితే జగన్ వెల్లడిస్తున్న ప్రకారం 2019 డిసెంబర్‌లో ఎన్నికలు తథ్యమని ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి జగన్ వ్యూహాత్మకంగా బీజేపీకి దగ్గరవుతున్నారు. ఆ పార్టీ అధినేతలతో జగన్ ఇప్పటికే రహస్యంగా సమావేశమయ్యారని ఇందుకు పార్టీ ప్రధానకార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి తోడ్పడ్డారని వార్తలు వచ్చాయి. అంతేగాక ఇటీవల పోలవరం ప్రాజెక్టు వ్యవహారంపై కూడా విజయసాయిరెడ్డి కేంద్ర జల వనరుల శాఖకు అందించిన సమాచారంతో ఆశాఖ అధికారులు వేగంగా స్పందించి టెండర్లను నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు చర్చించుకుంటున్నారు.

తాజాగా జగన్ భార్య భారతి కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుష్మా స్వరాజ్‌తో చర్చలు జరిపారని ప్రచారం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ, తెలుగుదేశం పార్టీల మధ్య పొత్తు ముగిసి కొత్తగా వైకాపాతో జతకట్టడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు ఇటు తెలుగుదేశం, అటు వైకాపా నమ్ముతున్నాయి. తమతో తెగదెంపులు చేసుకోవడానికే బీజేపీ వ్యూహాత్మకంగా అనేక ఆటంకాలు కల్పిస్తోందని ఇందుకు తగ్గట్లుగా తమ అధినేత చంద్రబాబు కూడా కాపు, వాల్మీకి రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రానికి పంపారని టీడీపీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. బీజేపీతో పొత్తు అంశం సరైన దిశలో లేని కారణంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. జగన్ బీజేపీకి దగ్గరైనా రాష్ట్రంలో వారికి జనాదరణ లేకుండా చేయడమే తమ పార్టీ వ్యూహమని ఆయన వెల్లడించారు. బీజేపీతో స్నేహం కొనసాగడం అనుమానమేనన్న ఉద్దేశ్యంతో ఇప్పటికే ఆ పార్టీతో అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్న పవన్‌కళ్యాణ్‌కు టీడీపీ ప్రాధాన్యతనిస్తోందని ప్రస్తుత పరిణామాలను పరిశీలిస్తే అర్థమవుతోంది. పవన్ రాష్ట్రంలోని ఏ సమస్య ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినా స్పందించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో కిడ్నీ సమస్య నుంచి ఇటీవల వ్యవసాయ విద్యార్థుల సమస్య వరకు పవన్ కళ్యాణ్ సీఎంతో చర్చించిన అంశాలకు శరవేగంగా చర్యలు తీసుకున్నట్లు టీడీపీ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం రిజర్వేషన్లపై చేసిన తీర్మానంపై పవన్‌కళ్యాణ్ తన స్పందన తెలియజేయలేదు. వాస్తవానికి ఆయన రిజర్వేషన్లు లేని సమాజాన్ని కోరుకుంటున్నట్లు గతంలో ప్రకటించారని అయితే అది ఇప్పటికిపుడు సాధ్యం కాదన్న విషయం ఆయనకు తెలిసినందునే తాజా రిజర్వేషన్లను వ్యతిరేకించడం, అనుకూలత వ్యక్తం చేయకుండా వౌనం వహించారని వారు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిణామాల దృష్ట్యా రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌తో నేరుగా పొత్తు పెట్టుకోకుండా ప్రత్యేకంగా పోటీ చేయిస్తేనే మంచిదని పార్టీలో కొందరు వాదిస్తున్నారని, మరికొందరు పొత్తు పెట్టుకుని 50 సీట్లు కేటాయించి ఎన్నికలకు వెళ్తే మంచిదని అభిప్రాయపడుతున్నారని సీనియర్ నేత అన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచించడం, సర్వే చేయించడం వంటి చర్యలు పూర్తయ్యాక పవన్ కళ్యాణ్‌తో ప్రయాణం విషయం తేలుతుందని ఆయన తెలిపారు.





ఆంధ్రభూమి
జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ
బుధవారం, 6 డిసెంబర్ 2017

రాహుల్‌గ్రస్తం...

అఖిల భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడుగా రాహుల్ గాంధీ ఎంపిక కావడం సంస్థాగత ప్రజాస్వామ్య వైఫల్యానికి మరో చారిత్రక నిదర్శనం, కుటుంబ వారసత్వ రాజకీయ ద్యూతక్రీడ మరింత విస్తరించిపోతోందనడానికి సరికొత్త ప్రమాణం! ఈ 'క్రీడ', ఈ వారసత్వ చరిత్ర మోతీలాల్ నెహ్రూతో మొదలైంది. కాంగ్రెస్ మహా సంస్థ, స్వాతంత్ర్య ఉద్యమ సంస్థ ఒక ప్రముఖ కుటుంబానికి 'బందీ' కావడానికి 1920వ దశకంలోనే ప్రాతిపదిక ఏర్పడింది! సంస్థాగత ప్రజాస్వామ్య ప్రక్రియ నీరుకారిపోవడం మాత్రమే కాదు, రాజ్యాంగ ప్రక్రియ 'అప్రజాస్వామ్య' కబంధ బంధంలో చిక్కుకుపోవడం కూడ ఈ 'కుటుంబ' ప్రాబల్య విస్తరణ వల్ల సంభవించిన విపరిణామం! మోతీలాల్ నెహ్రూ తన కుమారుడు జవహర్‌లాల్ నెహ్రూ దొడ్డిదారిన 'కాంగ్రెస్ సంస్థ'ను ఆక్రమించడానికి దోహదం చేశాడు! 1929లో కాంగ్రెస్ అధ్యక్షుడుగా జవహర్‌లాల్ నెహ్రూ ఎన్నిక కావడంతో ప్రజాస్వామ్య భారత రాజకీయాలలో కుటుంబ వారసత్వం అంకురించింది. ఈ 'అంకురం' మహా ఆధిపత్య వృక్షంగా మారి కాంగ్రెస్ పార్టీ అస్తిత్వానికి ఏకైక ప్రాతిపదిక కావడం నడుస్తున్న చరిత్ర. జవహర్‌లాల్ నెహ్రూ తరువాత ఆయన కుమార్తె ఇందిరాగాంధీ, ఆమె కుమారుడు రాజీవ్‌గాంధీ, అయన భార్య సోనియాగాంధీ ఇప్పటివరకూ 'కాంగ్రెస్ సర్వస్వం'గా మారడం సంస్థాకత ప్రజాస్వామ్యానికి దాపురించిన గ్రహణం! ఈ కుటుంబ వారసత్వ రాజకీయ గ్రహణం నుంచి కాంగ్రెస్‌కు సమీప భవిష్యత్తులో కూడ విముక్తి కలిగే అవకాశం లేదన్నది స్పష్టం. పంతొమ్మిదేళ్ల పాటు తల్లి సోనియాగాంధీ అధిష్ఠించిన కాంగ్రెస్ అధ్యక్ష పీఠాన్ని తన యుడు రాహుల్‌గాంధీ వారసత్వపు హక్కువలె కైవసం చేసుకొనడం ఇందుకు నిదర్శనం. జవహర్‌లాల్ నెహ్రూ కుటుంబ ఆధిపత్యం కాంగ్రెస్ సంస్థను మాత్రమే కాదు, భారత రాజ్యాంగ వ్యవస్థను కూడ వారసత్వమయ మాయాగ్రస్తం చేసింది. 1946లో మన దేశానికి తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బ్రిటన్ సామ్రాజ్యవాదులు నిర్ణయించినప్పుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ ప్రధానమంత్రి కావాలని కాంగ్రెస్ పార్టీలోని అత్యధిక సంఖ్య ప్రతినిధులు నిర్ణయించారు. దాదాపు అన్ని ప్రాంతాల 'ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు' తీర్మానించాయి. ఈ సంస్థాగత ప్రజాస్వామ్య నిర్ణయానికి వ్యతిరేకంగా జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాని కావడంతో కాంగ్రెస్ సంస్థ క్రమంగా ఆయన కుటుంబ ఆధిపత్యపు 'చట్రం'లో ఇరుక్కుపోవడం మొదలైంది! మహాత్మా గాంధీ నిర్ణయం, పార్టీ అభీష్టానికి వ్యతిరేకంగా, నెహ్రూ ప్రధాని కావడానికి కారణం!! నెహ్రూ కుమార్తె ఇందిరాగాంధీ, ఇందిరమ్మ కుమారుడు రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రులు కావడం ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థను దశాబ్దుల తరబడి ఆవహించిన వారసత్వ రాజకీయం. ఈ వారసత్వ రాజకీయం నుంచి రాజ్యాంగ వ్యవస్థ విముక్తమైంది, ప్రధాని కావడానికి 2004లో సోనియాగాంధీ చేసిన ప్రయత్నం విఫలమైపోయింది...

కానీ నెహ్రూ కుటుంబం నుంచి, నెహ్రూ వారసుల నుంచి 'కాంగ్రెస్' పార్టీ విముక్తి కాకపోవడం కొనసాగుతున్న వైపరీత్యం... రాజ్యాంగ వ్యవస్థను ఈ కుటుంబ వారసత్వపు భల్లూక బంధం నుంచి మోటర్లు విముక్తి చేశారు, రాహుల్‌గాంధీ కానీ నెహ్రూ కుటుంబంలో మరో వారసుడు లేదా వారసురాలు కానీ ప్రధానమంత్రి కారు, కాలేరు... కానీ కాంగ్రెస్‌పై నెహ్రూ సాధించిన పట్టు మాత్రం ఏడు దశాబ్దులుగా వదలడం లేదు, కార్యకర్తలు వదిలించుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు, స్వాతంత్ర్య ఉద్యమం నాటి నీతికి నిజాయితీకి కట్టుబడి ఉండిన కార్యకర్తలు అనేకమంది నెహ్రూ కాలంలోనే పార్టీని వదలిపోయారు! సర్దార్ వల్లభభాయి పటేల్ మరణించిన తరువాత నెహ్రూ పార్టీలో నిరంకుశ నాయకుడిగా మారాడు. ఈ నియంతృత్వ ధోరణిని ప్రతిఫలించిన 'రాజర్షి' పురుషోత్తమదాస్ టాండన్ వంటి వారు క్రమంగా ప్రాధాన్యం కోల్పోయారు, చక్రవర్తుల రాజగోపాలాచారి వంటి వారు కాంగ్రెస్ నుంచి నిష్క్రమించారు!! నెహ్రూ తరువాత పార్టీని అదుపు చేసిన ఆయన దుహిత ఇందిరాగాంధీ పార్టీని రెండు సార్లు, 1969లోను 1977లోను చీల్చివేయడం ద్వారా ప్రత్యర్థులను పార్టీ నుండి వెళ్లగొట్టగలిగింది. ఈ ప్రత్యర్థులలో మురార్జీ దేశాయ్ వంటి మహనీయులు ఉన్నారు, అవకాశవాదులూ ఉన్నారు... అది వేరే సంగతి! కానీ కాంగ్రెస్ పార్టీ పరిధి ఇందిరా గాంధీ ప్రాబల్య మండలానికి పరిమితం కావడం చరిత్ర...

ఇందిరమ్మ తరువాత ఆమె కుమారుడు రాజీవ్ గాంధీ ప్రత్యర్థులు పొటమరించకుండా జాగ్రత్తపడ్డారు. ప్రణవ్ కుమార్ ముఖర్జీ వంటి మేధావిని, ఆర్థిక వేత్తను, నిజాయతీపరుడిని పార్టీ నుంచి గెంటివేసిన 'ఘనత' రాజీవ్‌గాంధీది. ప్రణవ్ కుమార్ ముఖర్జీ పునఃప్రవేశం అనివార్యం కావడం వేరే సంగతి! 1998లో అధ్యక్షుడిగా ఉండిన సీతారామ్ కేసరిని బలవంతంగా గద్దె దించిన రాజీవ్‌గాంధీ భార్య సోనియాగాంధీ పార్టీని మళ్లీ కైవసం చేసుకోగలిగింది. పార్టీకి వారసత్వ ఆధిపత్యం నుంచి విముక్తి కలుగగలదన్న ఆశలు అంతటితో ఆవిరి అయిపోయాయి. పంతొమ్మిది ఏళ్లపాటు ఏకబిగిన కాంగ్రెస్ అధ్యక్ష పదవిని 'అలంకరించిన' సోనియాగాంధీ పార్టీని 'మరుగుజ్జుల' మయంగా మార్చగలిగింది, విచక్షణ వికసించిన ప్రతి కార్యకర్త కాంగ్రెస్ నుండి బయటకు వెళ్లిపోవడం ఈ పంతొమ్మిదేళ్ల చరిత్ర! అవినీతిపరులు, ప్రజల అభిమానం సొంతంగా పొందలేనివారు, నిర్దిష్ట రాజకీయవేత్తలు మాత్రమే కాంగ్రెస్‌లో కొనసాగుతున్నారు. అందువల్ల మానులేని మరుభూమి నందు ఉమ్మెత్త చెట్టువలె మరుగుజ్జుల మధ్య రాహుల్‌గాంధీ మహా నాయకుడైపోయాడు!! రాహుల్ గాంధీ నాయకత్వం వల్ల కాంగ్రెస్ కాని, కాంగ్రెస్ నాయకత్వంలోని కూటమి కాని మళ్లీ కేంద్రంలో అధికారం పొందడం కల్ల.. ఇలా ఒకప్పటి 'మహా సంస్థ' ఇప్పుడు రాహుల్‌గాంధీ వంటి 'ఆషామాషీ' రాజకీయవేత్త అధికారానికి బందీ కావడం ''కుంజర యూథమ్ము దోమ కుత్తుక''లో దిగబడడం వంటిది!!

తాత తండ్రులు సంపాదించిన ఆస్తిని యథేచ్ఛగా అనుభవిస్తూ విశృంఖలంగా విహరించే ఆకతాయి అల్లరి చిల్లర కుర్రవాళ్లవలె రాహుల్‌గాంధీ పదిహేను ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని అనుభవిస్తున్నాడు! ''ఆయన ఏమి చెబుతున్నదో మాకు అర్థం కాలేదు...'' అని కాంగ్రెస్ మిత్రపక్షాలవారు అనేక సార్లు ప్రకటించడం చరిత్ర! పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో విదేశాలకు వెళ్లి విశ్రాంతి తీసుకున్న రాహుల్ గాంధీ 'బాధ్యతా రాహిత్యానికి' సజీవ విగ్రహం.. కాంగ్రెస్ విముక్తి భారత రాజకీయాల గురించి అనేకమంది ప్రచారం చేస్తున్నారు. కానీ ప్రజాస్వామ్య విజయానికి అధికారపక్షంతో దీటైన ప్రతిపక్షం కూడ అత్యవసరం. కానీ నెహ్రూ కుటుంబ కబంధ బంధం నుంచి కాంగ్రెస్ విముక్తి కావడం సంభవమా అన్నది ప్రశ్న.

పెండింగ్ కేసుల పరిష్కారానికి కార్యాచరణ

కోట్లాది కేసులు పేరుకుపోయి పరిష్కారం కాకుండా ఉండిపోతున్నాయన్న విమర్శలనుండి బయటపడేందుకు సుప్రీంకోర్టు చొరవతో వివిధ హైకోర్టులు కార్యాచరణ రూపొందించాయి. వాటికి కేంద్రప్రభుత్వం సైతం ప్రత్యేక పథకం ద్వారా ఊతం అందిస్తోంది. సత్వర న్యాయం ఎంతో దూరం లేదని కోర్టులు చాటిచెబుతున్నాయి. 'భారతదేశాన్ని దేవుడు కూడా రక్షించలేడు, పరిస్థితులు చూసి నిస్సహాయంగా ఉండిపోవడం తప్ప' .... ఇది ఏ రాజకీయ నాయకుడో మరొకరో అన్న వ్యాఖ్యలు కాదు, స్వయంగా సుప్రీంకోర్టు బెంచ్ చేసిన వ్యాఖ్య ఇది. అధికార నివాసాల్లో కొనసాగడానికి సంబంధించి వచ్చిన పిటీషన్‌ను విచారించిన సందర్భంగా జస్టిస్ బిఎన్ అగర్వాల్, జస్టిస్ జిఎస్ సాంఘ్వితో కూడిన డివిజన్ బెంచ్ చేసిన వ్యాఖ్య ఇది. వాస్తవానికి ఈ వ్యాఖ్య న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులకూ వర్తిస్తుందేమో. పెండింగ్ కేసుల వ్యవహారంపై న్యాయస్థానాలనే మనం నిందించలేం. న్యాయ వ్యవస్థలో ఉన్న లోపాలు, అసంపూర్ణ మౌలిక సదుపాయాలు, ఖాళీలు, చట్టాల్లో లోపాలు, ఫిర్యాదుదారుల తెలివితేటలు, స్వాతంత్ర్యానికి పూర్వం వందేళ్లు, రెండు వందల సంవత్సరాల క్రితం నాటి బూజుపట్టిన చట్టాలు ఇలా సవాలక్ష కారణాలున్నాయి. పెండింగ్ కేసుల విషయంలో సర్వోన్నత న్యాయస్థానానికి సైతం మినహాయింపు లేదు. అందుకే మరింత పారదర్శకంగా వ్యవహరిస్తూ అన్ని గణాంకాలను దేశ ప్రజల ముందుంచడం ద్వారా జవాబుదారీతనాన్ని ప్రదర్శిస్తోంది.

1950లో సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తితో పాటు ఏడుగురు మాత్రమే న్యాయమూర్తులు ఉండే వారు. ఆ సంఖ్యను 1956లో 11కు, 1960లో 14కి, 1986లో 26కి, 2008లో 31కి పెంచారు. న్యాయమూర్తుల సంఖ్యను పెంచే అధికారం పార్లమెంటుకు ఉంది. ఒకపుడు ప్రధాన న్యాయమూర్తితో పాటు ఏడుగురు న్యాయమూర్తులు కలిసే అన్ని కేసులను పరిశీలించేవారు, కేసులు పెరిగి, న్యాయమూర్తుల సంఖ్య పెరగడంతో ఇద్దరు లేదా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారణలు జరపడం ప్రారంభించింది. అత్యున్నత న్యాయస్థానంలో సైతం న్యాయమూర్తుల సంఖ్య చాలదనే వాదన వినిపిస్తోంది. పెండింగ్ కేసుల్లో 12 శాతం ముసలి వారికి, మరో 12 శాతం మహిళలకు సంబంధించినవే. వాస్తవానికి పెండింగ్ కేసుల గురించి మాట్లాడుకునే ముందు ఒక విషయం తెలుసుకోవాలి. ఇంత వరకూ హైకోర్టులు 1.12 కోట్ల కేసులను పరిష్కరించాయి. కాకపోతే మరో 29 మిలియన్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవన్నీ పద్ధతి ప్రకారం పరిష్కరించాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో 40 ఏళ్లు పడుతుంది. తొందరగా వీటిని పరిష్కరించాలంటే అత్యవసరంగా కొన్ని చర్యలను తీసుకోకతప్పదు. కేసు విచారణ ఓ దశాబ్దకాలం పాటు ఆలస్యమైనందుకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇటీవల క్షమాపణలు చెప్పింది. ఒక కేసుకు సంబంధించి జిల్లా స్థాయి కోర్టు, ఉత్తరాఖండ్ హైకోర్టు రెండూ పరస్పర విరుద్ధమైన తీర్పులు ఇవ్వడం వల్ల కేసు విచారణ ఆలస్యమైందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫోర్జరీ సంతకాలతో తన సోదరుడు దుకాణాన్ని ఆక్రమించినట్టు 2004లో రూర్కీకి చెందిన శ్యామలత అనే మహిళ హరిద్వార్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసులో జిల్లా స్థాయి కోర్టు ఇచ్చిన వేర్వేరు తీర్పులను సవాలు చేస్తూ వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు కూడా ఎవరు దాఖలు చేసిన కేసులో వారికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో ఈ పంచాయతీ 2009లో సుప్రీంకోర్టుకు చేరింది. ఈ క్రమంలో బాధిత మహిళ చనిపోయింది. విషయం తెలిసి కోర్టు విచారం వ్యక్తం చేసింది. ఈ కేసులో విచారణ కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన మొదటి తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు విచారణ నిలిపివేయాలని ఇచ్చిన రెండో జడ్జీ ఇచ్చిన ఉత్తర్వులు చెల్లవని స్పష్టం చేసింది. దేశంలో న్యాయవ్యవస్థ గురించి ప్రస్తావించినపుడు నిట్టూర్చే వారికి తమ వాదనను బలపరిచే అంశమిది.

పెండింగ్‌లో 2.7 కోట్ల కేసులు

దేశంలోని హైకోర్టుల్లో 2.58 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. లెక్కా పత్రం లేని మరో 15.41 లక్షల కేసులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. దిగువ స్థాయి కోర్టుల్లో ఉన్న కేసులు అదనం.

చట్టాల్లో అస్పష్టతే కారణమా?

చట్టాల్లో అస్పష్టత అధికంగా ఉన్నందునే న్యాయస్థానాల్లో లక్షల సంఖ్యలో కేసులో పెండింగ్‌లో ఉన్నాయని ప్రధాని నరేంద్రమోదీ అభిప్రాయపడ్డారు. చట్టాల్లో పది రకాల వ్యాఖ్యానాలు ఉండటం వల్ల కూడా కేసులు పెండింగ్‌కు మరో ప్రధాన కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. నిపుణుల కొరత వల్ల చట్టాల్లో లోపాలను తగ్గించలేకపోతున్నామని, కీలక విధానాల తయారీకి న్యాయ నిపుణులు సహకరించాల్సి ఉంటుందని కూడా ప్రధాని సూచించారు. ముసాయిదా చట్టాలను ఆన్‌లైన్‌లో పెట్టి, వాటిపై న్యాయ నిపుణుల సలహాలు, అభిప్రాయాలను కూడా తీసుకుంటున్నా ఇంకా ఇబ్బందులు ఉండనే ఉన్నాయి. జడ్జీల కొరత వల్ల, అసలైన నిందితులు సాక్ష్యాలను తారుమారు చేయడం వల్ల, నాయకులు, బడాబాబులు కోర్టు వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం వల్ల చాలా కేసులు కనీసం ఒక్క వాయిదాకు కూడా రావడం లేదు. ఆధారాలు, సాక్ష్యాలు అన్నీ సక్రమంగా ఉంటేనే కోర్టుల్లో తీర్పు రావడానికి ఏళ్లూపూళ్లూ పడుతోంది.



అలాంటిది ఇలాంటి పరిస్థితుల్లో కేసుల పరిష్కారం ఎప్పుడన్నది తేల్చడం కష్టం. దీనివల్ల నిరపరాధులు, అమాయకులు, కేవలం అనుమానాలతో రిమాండ్ అనుభవించే వారు అన్యాయంగా శిక్షను అనుభవిస్తున్నారు. ఈ అంశం దేశ న్యాయవ్యవస్థ ఉనికినే ప్రశ్నిస్తోంది.

దేశవ్యాప్తంగా కారాగారాల్లో 4.19 లక్షల మంది ఉండగా, వారిలో విచారణ ఖైదీలే 2.54 లక్షల మంది ఉన్నారని జస్టిస్ బి ఎస్ చౌహాన్ అందించిన లా కమిషన్ రిపోర్టు(268)లో పేర్కొంది. నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో రూపొందించిన నివేదికలో మొత్తం జైళ్లలో సామర్థ్యం 3.66 లక్షలు కాగా, ప్రస్తుతం ఉన్న వారి సంఖ్య 4.19 లక్షలు. అందులో శిక్ష పడిన వారు 1.34 లక్షల మంది కాగా మిగిలిన వారంతా విచారణ ఖైదీలే. ఇందులో 42.2 శాతం మంది పదో తరగతి లోపు చదివిన వారు. మిగిలిన 28.5 శాతం మంది నిరక్షరాస్యులు. వీరిలో చాలా మంది న్యాయస్థానాలు, బెయిల్ తదితర అంశాల గురించి తెలియదు. కనీసం ఐదేళ్లపైబడి విచారణ ఎదుర్కొంటున్న వారు కూడా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. వాస్తవానికి పలు కేసుల్లో 60 శాతం మేర అరెస్టులు అనవసరం. బెయిల్ జారీలో ఉన్న నిబంధనల కారణంగా వారంతా కారాగారాలకు వెళ్తున్నారు. ఫలితంగా కారాగారాలపై 42.3 శాతం అదనపు ఆర్థిక భారం పడుతోంది. నేరాభియోగాలు రుజువైతే విధించే శిక్షాకాలంలో సగానికి పైగా కారాగారాల్లో మగ్గిపోయిన వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేయాలని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. న్యాయస్థానం గుమ్మం ఎక్కిన వారికి సత్వర న్యాయం లభించాలంటే ఏం చేయాలనే విషయమై ఎప్పటికపుడు అటు న్యాయవ్యవస్థ, ఇటు ప్రభుత్వం మార్గాన్వేషణ చేస్తున్నా లా కమిషన్ చేస్తున్న సిఫార్సులు మాత్రం అటకెక్కుతున్నాయి. 2008 ఉగ్రదాడిలో గాయపడిన బ్రిటిష్ పౌరుడు తాజ్ గ్రూప్ నుండి పరిహారం కోరుతూ పిటీషన్ దాఖలు చేసినపుడు భారత్‌లో కేసు తేలాలంటే కనీసం 20 ఏళ్లు పడుతుందని లండన్ న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు విస్మరించలేం. దేశవ్యాప్తంగా పదేళ్లకు మించి పెండింగ్‌లో ఉన్న కేసులే దాదాపు 23 లక్షలు ఉన్నాయని సుప్రీంకోర్టు తాజాగా పేర్కొంది. కొన్ని న్యాయస్థానాలు వేగంగా కేసులను పరిష్కరిస్తున్నా కేసుల సంఖ్య మరోవైపు పెరుగుతూనే ఉంది.

మెరుగైన పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో ఏం జరిగిందో అధ్యయనం చేసి ఆచరిస్తే పెండింగ్ సమస్య ఉన్న ఇతర రాష్ట్రాల్లోనూ మంచి ఫలితాలు రావడానికి అవకాశం ఉంటుంది. పంజాబ్, హర్యానా హైకోర్టు తన పరిధిలోని చండీగఢ్, పంజాబ్, హర్యానాల్లో ఒక నిర్వహణ వ్యవస్థను రూపొందించింది. ఒక కేసు దాఖలైనప్పటి నుండి పరిష్కరించే వరకూ ప్రతి దశలోనూ పర్యవేక్షణ ఉండే ఈ వ్యవస్థ కేసుల స్వభావాన్నిబట్టి వాటిని వర్గీకరించింది. న్యాయాధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించింది. పాత కేసుల పరిష్కారానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. త్రైమాసిక సమీక్షలు కూడా నిర్వహిస్తూ వచ్చింది. అదే సమయంలో లక్ష్యసాధన పేరుతో కేసు లోతుపాతుల్లోకి పోకుండా హడావుడిగా తీర్పు ఇచ్చే ధోరణులు తలెత్తకుండా చూసింది. క్రిమినల్ కేసులకు సంబంధించినంత వరకూ నిందితులు రెండేళ్లకు మించి కస్టడీలో ఉన్న కేసులకు ప్రాధాన్యత ఇచ్చారు. మాదకద్రవ్య కేసులపై శ్రద్ధ పెట్టారు. క్రియాశీలకంగా వ్యవహరించి కింది కోర్టుల పనితీరును నిశితంగా పర్యవేక్షిస్తే ఎలాంటి అద్భుత ఫలితాలు వస్తాయో చెప్పడానికి పంజాబ్, హైకోర్టు సాధించిన విజయమే ఉదాహరణ. అదే దారిలో హైదరాబాద్ హైకోర్టు సైతం ప్రయత్నించి లక్షలాది కేసులను పరిష్కరించింది. న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్‌లో పడడానికి తగిన సంఖ్యలో న్యాయాధికారుల నియామకం జరగకపోవడం ఒక ప్రధాన కారణం. న్యాయాధికారులకు సహకరించే దిగువ స్థాయి సిబ్బంది నియామకం, మౌలిక సదుపాయాల కల్పన కూడా ఒక సవాలుగా ఉంది. కోర్టులను పెంచకపోవడం, జనాభా ప్రాతిపదికగా న్యాయాధికారులను నియమించకపోవడం, ఏళ్ల తరబడి పాత లెక్కలకు అనుగుణంగా మాత్రమే నియామకాలు జరపడం మరో కారణం. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని న్యాయస్థానాల్లో కేసుల పరిష్కారాన్ని విశ్లేషించినపుడు తమిళనాడు కింది కోర్టుల్లో సగటున ఒక సివిల్ కేసులో విచారణకు 2.95 ఏళ్లు పడుతోంది. అరియళూరు జిల్లాలోని ఒక కోర్టులో సగటు 4.65 ఏళ్లు ఉంటుందని అదే అధ్యయనం తేల్చింది. అలాగే చెన్నైలోని కింది కోర్టులు క్రిమినల్ కేసులను త్వరగా పరిష్కరిస్తుండగా, కోయంబత్తూరులోని కోర్టుల్లో నత్తనడకన నడుస్తున్నాయని ఈ అధ్యయనంలో తేలింది. ఈ కోర్టుల్లో న్యాయాధికారులు సమంగానే ఉన్నారు. కేసుల పెండింగ్ బెడద తీరడానికి లా కమిషన్ తన 230వ నివేదికలో అనేక సూచనలు చేసింది. కేసుల్లో వాయిదాలు ఇవ్వడానికి కూడా నిర్దిష్ట మైన మార్గదర్శకాలు ఉండాలని పేర్కొంది. చట్టానికి సంబంధించి సంక్లిష్టతలున్న సందర్భాల్లో తప్ప మౌలికమైన వాదనలకు ఇచ్చే సమయాన్ని తగ్గించడం, కేసు తిరిగి అప్పీలుకు వెళ్లేందుకు వీలులేని విధంగా విస్పష్టమైన నిర్ణయాత్మకమైన తీర్పు ఇవ్వడం అవసరమని చెప్పింది. ఉన్నత న్యాయవ్యవస్థలో సెలవుల సంఖ్య కూడా తగ్గాలని సూచించింది. ఇవన్నీ చేస్తూనే జనాభా నిష్పత్తికి అనుగుణంగా న్యాయాధికారుల సంఖ్య ఉండేలా చూడటం అవసరం.

న్యాయస్థానాలను పెంచడం, పెద్దవత్తున నియామకాలు, కోర్టు హాళ్ల నిర్మాణం, ఆధునికీకరణ చేపట్టడంతో పాటు బూజుపట్టిన చట్టాలను అటకెక్కించి, వాటి స్థానే ఆధునిక అవసరాలకు అనుగుణంగా తేలికైన చట్టాలను అమలులోకి తేవడం వంటివి కొన్ని సూచనలు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 3320 కోట్ల రూపాయిల వ్యయంతో 'నేషనల్ మిషన్ ఫర్ జస్టిస్ డెలివరీ అండ్ లీగల్ రిఫార్మ్స్' కార్యక్రమం అమలులోకి తెచ్చింది. ఎప్పటికపుడు నిరంతర సమీక్ష ద్వారా పెండింగ్ కేసుల కారణాలను విశ్లేషించి తదనుగుణ దిద్దుబాటు చర్యలు చేపడితే న్యాయవ్యవస్థ గాడిలో పడటం పెద్ద కష్టమేమీ కాదు.

-బి.వి.ప్రసాద్

ఫలితమిచ్చిన వాల్మీకుల పోరాటం

మనదేశంలో ఆర్థిక స్థితిగతుల ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. సామాజికంగా, విద్య, ఆర్థిక అంశాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం సంప్రదాయంగా మారింది. కులవ్యవస్థను కూల్చివేసి ఆర్థిక వెనుకబాటుతనం ఆధారంగా అవకాశాలు, రాయితీలు కల్పించడానికి రాజకీయ పార్టీలు, నాయకులు అంగీకరించరు. అందువల్ల సామాజికంగా దయనీయమైన పరిస్థితుల్లో జీవించే వారు తమ ఉనికిని చాటుకుంటూ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తున్నారు. అటువంటి వారిలో ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి, బోయ తెగలకు చెందినవారు ఉన్నారు. దేశంలోని అత్యధిక రాష్ట్రాలలో వీరిని షెడ్యూల్డ్ కులాలు, తెగలుగా గుర్తించారు. అయితే ఏపీలోని మూడు ప్రాంతాల్లో మూడు రకాలుగా గుర్తించడం అసలు సమస్య. బోయ, వాల్మీకి, వాల్మీకి బోయ, బోయ వాల్మీకి, దొంగ బోయ, దొర, గెంటు, మొండిబోయ, బేదర్, కిరాతక, నిషాద, ఎల్లాపి, చుండు వాళ్లు, పెద్ద బోయ, తలయారి, తలారి, ఎల్లాపు, చుండి నాయకులు, గురికర, కలావతిల బోయ, కావలివారు, శబరి, సుంకులమ్మ బోయ తదితర పేర్లతో పిలవబడే వీరంతా ఒకే తెగకు చెందినవారు. వీరు విభిన్నమైన సంస్కృతితో సాధారణ జనాలతో కలవలేకపోవడం, భౌగోళికంగా ఒంటరి జీవనం, వెనుకబాటుతనం, సాంఘిక పరిస్థితి, జాతరలు, జీవన విధానం, జీవన సామర్థ్యం, శారీరక రూపం, సామాజిక, ఆర్థిక పరిస్థితి, అత్యల్ప అక్షరాస్యత, జనాభా తరుగుదల తదితర లక్షణాల ద్వారా దేశంలోని ఇతర గిరిజన తెగలలో ఒకటిగా అనేక అధ్యయనాల ద్వారా స్పష్టమైంది. బ్రిటిష్ వారి హయాంలో వీరిని సి.టి. (క్రిమినల్ ట్రైబల్ యాక్ట్) 1936 చట్టం కింద నమోదు చేశారు. రోజూ రెండు పూటలా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సంతకాలు చేయాల్సి వచ్చేది. లేదంటే కేసులు నమోదయ్యేవి. ఆ తరువాత వీరిని బ్రిటిష్ ప్రభుత్వం ఎస్‌టిలుగా గుర్తించి రాయితీలు ఇచ్చింది. 1950లో భారత ప్రభుత్వం వీరిని డీఎన్‌టి (డీ నోటిఫైడ్ ట్రైబ్స్)గా నోటిఫై చేసి విముక్తి జాతులుగా గుర్తించింది. అంతేకాకుండా మాజీ క్రిమినల్ ట్రైబ్స్‌గా కూడా గుర్తించారు. ఎస్‌టిలుగా ఉన్న వీరిని ఎస్సీ జాబితాలో చేర్చారు. యుపి, బిహార్, ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్రలలో వారిని అలాగే గుర్తించారు. మాజీ నేరస్తులుగా గుర్తించడంతో వారికి సమాజంలో నిరాదరణ ఎదురైంది. 1956లో ఏపీ ప్రభుత్వం వాల్మీకులను కోస్తా జిల్లాల్లో ఎస్‌టిలుగా, తెలంగాణ జిల్లాల్లో బీసీలుగా, రాయలసీమలో విముక్తి జాతులుగా గుర్తించింది. దీంతో వారికి అన్యాయం జరిగింది. పెళ్లిళ్లు పెద్ద సమస్యగా మారాయి. రాయలసీమలో ఈ పరిస్థితి వారిని ఫ్యాక్షనిస్టుల చెంత చేరేలా చేసింది. అనేక కేసుల్లో ఇరుక్కునేవారు. సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి అన్ని ప్రాంతాలలోని బోయవాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలన్న పోరాటం మొదలైంది. దాదాపు 61 ఏళ్ల పోరాటానికి చివరకు ఫలితం దక్కింది. వీరిని ఎస్‌టి జాబితాలో చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ ఏపీ శాసనసభ తీర్మానం చేసింది. 33 పేర్లతో పిలిచే వీరి ఒకే తెగవారిగా గుర్తించేలా ప్రభుత్వం స్పందించింది. లోకూర్ కమిటీ అర్హతలు అన్నీ ఉన్నందున ఇది కార్యరూపందాల్చే అవకాశం ఉంది. తొలిదశ విజయం సాధించిన బోయ, వాల్మీకులకు కేంద్రం సానుకూలంగా నిర్ణయం తీసుకుంటే అంతిమ విజయం లభిస్తుంది.

-ఎన్.నాగార్జున

అభ్యుదయానికి పెద్దపీట!

హైదరాబాద్‌లో గతవారం రెండు ఘనమైన కార్యక్రమాలు జరిగాయి. ఒకటి ప్రపంచ పారిశ్రామికవేత్తల శిఖరాగ్ర సదస్సు, రెండవది ఎంతోకాలంగా నిరీక్షిస్తున్న హైదరాబాద్ మెట్రో రైలు ప్రారంభోత్సవం. ప్రపంచం ఎటువైపు పయనిస్తున్నదో చూపే సూచికలివి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంక ట్రంప్ పారిశ్రామికవేత్తల శిఖరాగ్ర సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మూడుపదుల ఇవాంక ఆలోచనలకు, అభిప్రాయాలకు ప్రత్యేక గౌరవం, మన్ననలు కనిపించాయి. ట్రంప్ కుమార్తె అయినందువల్ల ఆమెకా గౌరవం, మర్యాద దక్కడం లేదని పత్రికలు ప్రముఖంగా రాసాయి. ఆమె జ్ఞానం, తెలివితేటలు, చొరవ, దృక్పథం, పురోగమనశీల వైఖరి సానుకూల ధోరణి ఇవన్నీ కలిస్తేనే ఇవాంక అంటున్నారు. తన ఉపన్యాసం ద్వారా అది నిజమని రుజువు చేసుకున్నారు. మరి ఇవన్నీ ఆహ్వానించదగ్గ అంశాలేకదా!

ఇక మెట్రోరైలు.. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక టెక్నాలజీ ఆధారంగా, కాలుష్యమనే మాటే ఎరుగని రీతిలో ప్రజా రవాణాను ఒక కొత్త 'లెవల్'కు తీసుకువెళ్లింది. హైదరాబాద్‌లో జట్కాంబడిలో, సైకిల్ రిక్షాలో ప్రయాణించిన తరం ఇప్పటికీ కనిపిస్తుంది. ఆ తరంవారు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో కూడిన రైల్వేస్టేషన్‌కు వెళ్లి ఆకాశంలో తేలిపోయే రీతిలో ప్రయాణం చేసే వీలు కలిగింది. ఎంతలో ఎంత మార్పు? ఎంత పురోభివృద్ధి. ఇది సమాజం ఎదుగుదలకు చిహ్నం. ప్రపంచంతో కలిసి అడుగులేస్తున్న వైనం.. పెద్ద సంరంభం.

ఈ సౌకర్యం, సౌలభ్యం కుబేరులకో, సంపన్నులకో ప్రత్యేకం కాదు. సాధారణ, అతిసాధారణ పౌరుల కోసం రూపొందించినది. ప్రజలు అన్నివిధాలుగా ఎదగాలన్న ఆకాంక్షతోనే వేల కోట్ల రూపాయల

టెంపుల్ పాలి'ట్రిక్స్'!



- గుజరాత్‌లో మళ్లీ ఆలయ రాజకీయం
- పవర్ సెంటర్లుగా పటేదార్ల ఆలయాలు
- కేద్వా, లీయువాల ఆశీస్సులే కీలకం
- 'పటేల్' ప్రసన్నానికి ప్రత్యర్థుల కృషి
- కాంగ్రెస్, బీజేపీ వ్యూహ ప్రతివ్యూహాలు



రాజ్‌కోట్, డిసెంబర్ 5: గుజరాత్‌లో మళ్లీ ఆలయ రాజకీయం తెరపైకి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల రాజకీయం పటేల్ వర్గం సారథ్యంలోని రెండు ప్రధాన ఆలయాల చుట్టూ పరిభ్రమిస్తోంది. అందులో ఒకటి పటేదార్ వర్గంలోని లీయువా కమ్యూనిటీ ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకోట్ జిల్లాలోని కోదల్‌ధామ్ ఆలయం అయితే, రెండోది ఉత్తర గుజరాత్‌లోని మెహ్‌సన్ జిల్లాలో కేద్వా కమ్యూనిటీ నిర్మించిన ఉమియా ధామ్ ఆలయం. గెలుపు మార్గం సుగమం చేయగల పటేల్ వర్గంలోని రెండు ప్రధాన కమ్యూనిటీలు ఈ రెండు ఆలయాలకు ట్రస్టీ బాధ్యతలు నిర్వర్తిస్తున్న నేపథ్యంలో, ఆయా కమ్యూనిటీలను ప్రసన్నం చేసుకోవడానికి ప్రధాన పార్టీలు రెండూ ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నాయి. రెండేళ్ల క్రితమే నిర్మించిన ఈ రెండు ఆలయాలూ ఇప్పుడు పవర్ సెంటర్‌లుగా మారడంతో, ఈ రెండు ఆలయాల చుట్టూనే గుజరాత్ రాజకీయం తిరుగుతోందని రాజకీయ విశ్లేషకుడు గౌరంగ్ జాని వ్యాఖ్యానించారు. బలాన్ని, బలగాన్ని పుణికిపుచ్చుకున్న పటేల్ వర్గంలో ప్రభావితం చేయగల ఆయా కమ్యూనిటీల వ్యక్తులను తమవైపు తిప్పుకునేందుకు అటు కాంగ్రెస్, ఇటు బిజెపి తమవంతు రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నాయని ఆయన అంటున్నాడు. ఇదిలావుంటే, కోదల్‌దాల్ ఆలయ ట్రస్టీల్లో ఇద్దరు దినేష్ కోవాతియా, రవిభాయ్ అంబాలియాలు కాంగ్రెస్ తరపున దక్షిణ రాజ్‌కోట్, జెట్‌పూర్ నియోజకవర్గాల నుంచి బరిలో ఉన్నారు. ఇదే ఆలయానికి చెందిన మరో కీలక ట్రస్టీ గోపాల్‌భాయ్ వాస్తపర బీజేపీ తరపున ఆమ్రేలీ జిల్లా లతి బాబ్రా సెగ్మెంట్ నుంచి బరిలోకి దిగారు.

గుజరాత్‌లో ఆలయ రాజకీయం ఇప్పుడే మొదలైంది కాదు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోరుతూ 1990లో సోమనాథ్ ఆలయం నుంచే ఎల్‌కె అద్వానీ రథయాత్ర ఆరంభించారు. తరువాత 2002లో అయోధ్య నుంచి తిరిగొస్తున్న హిందూ యాత్రీకులు సబర్మతీ ఎక్స్‌ప్రెస్‌లో ఊచకోతకు గురైనపుడూ ఆలయ రాజకీయం తెరపైకి వచ్చింది. ఇప్పుడు మళ్లీ ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ఆలయ రాజకీయమే ప్రాధాన్యత సంతరించుకుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

పటేదార్ ఉద్యమ నాయకుడు హార్దిక్ పటేల్‌ను శ్రీ కోదల్‌ధామ్ ట్రస్ట్ చైర్మన్ నరేష్ భాయ్ పటేల్ గతవారం కలిసి ఎన్నికల పరిస్థితిపై చర్చలు జరిపారు. 'ఎన్నికల వాతావరణానికి సంబంధించి నరేష్‌భాయ్‌కి ఉన్న అనుమానాలన్నీ నివృత్తి చేయడంలో కృతకృత్యుడిని అయ్యా' అని సమావేశం అనంతరం హార్దిక్ పటేల్ ప్రకటించుకుంటే, 'పటేల్ వర్గీయుల జీవన ప్రమాణాలు దారుణంగా ఉన్నాయన్న హార్దిక్ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాం. కానీ, ఎన్నికలకు సంబంధించి ప్రధాన పార్టీల విషయంలో మేం తటస్థంగానే ఉండదల చుకున్నాం' అని కోదల్‌ధామ్ ట్రస్టీ ప్రకటించడం ఇక్కడి రాజకీయ పరిస్థితిని తేట తెల్లం చేస్తోంది. అయితే, ఈ పరిణామాలపై ఓ సీనియర్ రాజకీయ విశ్లేషకుడు స్పందిస్తూ 'నరేష్‌భాయ్ ఏ రోజూ ప్రజల్లోకి రాలేదు. అయితే, ఈసారి మాత్రం హార్దిక్‌తో కలిసి మీడియాకు తన ఫొటో విడుదల చేయడానికి అంగీకరించారు. కోటా డిమాండ్ విషయంలో కోదల్‌ధామ్ ట్రస్ట్ హార్దిక్‌కు మద్దతు పలుకుతుంది. కాని, రాజకీయ విజయంతోనే కోటా సాధ్యమవుతుందని హార్దిక్ భావిస్తున్నాడు. ఇక్కడ మరో విషయం గుర్తు పెట్టుకోవాలి. పటేల్ వర్గంలో 70శాతంగా వున్న లీయువా కమ్యూనిటీకి చెందిన నరేష్‌భాయ్ పటేల్, కోద్వా కమ్యూనిటీకి చెందిన హార్దిక్‌తో కలిసి మీడియాకు ఫొటో విడుదల చేయడం. అంటే, మొత్తంగా పరిణామాలు హార్దిక్‌కు అనుకూలించేవిగానే కనిపిస్తున్నాయి' అంటూ విశ్లేషించాడు. 'ఈ ఒక్క పరిణామం చాలు, గుజరాత్‌లో రాజకీయ గాలులు ఎవరికి అనుకూలంగా వీస్తున్నాయో అర్థం చేసుకోవడానికి' అంటున్నాడు మరో రాజకీయ విశ్లేషకుడు హేమంత్ షా. 'నిన్న మొన్నటి వరకూ బిజెపి అంటేనే పటేదార్ వర్గం. ఆ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన పటేదార్లలో గత రెండేళ్లుగా మార్పు కనిపిస్తోంది. రెండు ప్రధాన ఆలయాలు పవర్ సెంటర్‌లుగా మారడంతో, ఎవరి కమ్యూనిటీని వాళ్లు బలోపేతం చేసుకున్నారు. అంటే, బీజేపీకి ప్రత్యామ్నాయ రాజకీయ కేంద్రంగా పటేదార్లు అవతరించారు' అని విశ్లేషిస్తున్నాడు.

ఇదిలావుంటే, గుజరాత్‌లో నిర్వహించిన విస్తృత ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ రాష్ట్రంలోని అనేక ఆలయాలను సందర్శిస్తూ, వీటినీ సందర్శించారు. ఆయా ఆలయాల ట్రస్టీలతో సమావేశమై రాజకీయ పరిస్థితిని అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన గుజరాత్ సిఎం విజయ్ రూపానీ సైతం కోదల్‌ధామ్ ఆలయాన్ని సందర్శించి ట్రస్ట్ చైర్మన్ నరేష్‌భాయ్ పటేల్‌ను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు.

ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేసేవి ఈ రెండు ఆలయాలే. విజయాన్ని మలుపుతిప్పేవి కూడా ఈ ఆలయాలే అనడంలో ఎలాంటి సందేహం లేదు' అని పేరు చెప్పడానికి ఇష్టపడని సీనియర్ కాంగ్రెస్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. 'బీజేపీ విషయంలో ఇప్పటికే గుజరాతీయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆ పార్టీ అనుసరిస్తున్న వైఖరిపట్ల అసహనంతో ఉన్నారు. భారీఎత్తున నిధులు సమీకరించిన పటేదార్ల మాటను ఈ రెండు ఆలయాల ట్రస్టీలు జవదాటే పరిస్థితి లేదు. ఈ పరిణామాలను చూస్తుంటే, ప్రస్తుత ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు చోటుచోసుకునే పరిస్థితి లేకపోలేదు. అది ఎలా ఉంటుందనేది ఇప్పుడే చెప్పలేం' అని కాంగ్రెస్ నేత వ్యాఖ్యానించడం గమనార్హం. 'ఇదొక్కటే కాదు, ఇటు రాష్ట్రం, అటు కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న విధానాల పట్ల ప్రజలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అభివృద్ధి వైఫల్యాల పట్ల అసంతృప్తితో ఉన్నారు. ఈ పరిణామాలూ ప్రస్తుత ఎన్నికల్లో తీవ్ర ప్రభావాన్ని చూపించకపోవు' అని సీనియర్ కాంగ్రెస్ నేత వ్యాఖ్యానించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయానికి గుజరాత్ పరిస్థితులు అననుకూలంగా మారుతుండటంతో సిఎం విజయ్ రూపానీలో ఆందోళన మొదలైంది. ఎన్నికలను ప్రభావితం చేయగల ఈ రెండు ఆలయాల ట్రస్టీలను ప్రసన్నం చేసుకోవడానికి బీజేపీ కీలక నేతలు రంగంలోకి దిగి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో కేద్వా, లీయువా కమ్యూనిటీలుగా కనిపిస్తున్న పటేదార్లు, 'పటేల్' వర్గంగా ఎలాంటి ప్రభావం చూపిస్తారనేది గుజరాత్ ఎన్నికల తెరపై చూడాలి.

గుజరాత్ భవితపై వ్యూహం లేని మోదీ



అంజార్ (గుజరాత్), డిసెంబర్ 5: 'ఎంతసేపూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తప్ప, గుజరాత్ భవిత విషయమై ప్రధాని మోదీ వద్ద ఎలాంటి వ్యూహం లేదు..' అని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన మంగళవారం కచ్ జిల్లాలో పలు చోట్ల బహిరంగ సభల్లో మాట్లాడుతూ మోదీపై విమర్శలు సంధించారు. గుజరాత్‌కు 'బంగారు భవిష్యత్' ఉండేలా కాంగ్రెస్ కృషి చేస్తుందని ఆయన హామీ ఇస్తూ, ఈ రాష్ట్రంలో తాము అధికారం చేపడితే 'గబ్బర్ సింగ్ టాక్స్' (జిఎస్‌టి), నోట్లరద్దు వంటి నిర్ణయాలను తీసుకోబోమని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడమే మోదీ ప్రసంగాల లక్ష్యంగా కనిపిస్తోందని, ఈ ఎన్నికలు రెండు పార్టీల మధ్య లేదా ఇద్దరు వ్యక్తుల మధ్య కాదని అన్నారు. గుజరాత్ ప్రజల భవిష్యత్‌ను నిర్ణయించే ఈ ఎన్నికలు అత్యంత కీలకమైనవని కాంగ్రెస్ భావిస్తుండగా, ఈ రాష్ట్రం భవిష్యత్ గురించి మోదీ ఎక్కడా మాట్లడడం లేదన్నారు. బీజేపీ నాయకత్వం భవిష్యత్‌లో ఏం చేయాలనుకుంటుందో ప్రజలు గమనించాలన్నారు. 'మోదీ ముద్ర' చెరిగిపోవడం వల్లనే గుజరాత్ భవిత గురించి ప్రధాని ఎక్కడా మాట్లాడడం లేదని రాహుల్ ఆరోపించారు. గుజరాత్‌లో బీజేపీ 22 ఏళ్ల పాలన కొద్దిరోజుల్లో అంతం కానున్నదని తెలిశాకే మోదీ తన ప్రసంగాల్లో అరవై శాతం మేరకు కాంగ్రెస్ గురించే మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ప్రజల ప్రాధాన్యతలు, ఆమోదం మేరకే తాము నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అన్ని వర్గాల వారిని దృష్టిలో ఉంచుకునే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించామన్నారు.


'మిత్రులైన' కొందరు పారిశ్రామికవేత్తలకు నరేంద్ర మోదీ అత్యంత ఉదారంగా భూములను, విద్యుత్‌ను దానం చేస్తున్నారని ఆరోపించారు. అవినీతి గురించి గొప్పగా మాట్లాడే మోదీ బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా కుమారుడి అక్రమ సంపాదన గురించి ఎందుకు ప్రస్తావించడం లేదని రాహుల్ నిలదీశారు. గుజరాత్ గురించి, ఈ దేశం గురించి ఆలోచిస్తే ఎన్నో ప్రశ్నలు మన ముందు కదలాడుతాయని, వాటికి సమాధానం చెప్పే సత్తా బీజేపీ నేతలకు లేదన్నారు.

ప్రచారానికి 'ఓఖి' దెబ్బ!

చలిగాలులు, వణికిస్తున్న వాతావరణం ■ అమిత్‌షా, రాహుల్ ఎన్నికల సభలు రద్దు

అహ్మదాబాద్, డిసెంబర్ 5: హోరాహోరీగా సాగుతున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి 'ఓఖి' తుపాన్ తీవ్ర అటంకంగా మారింది. అరేబియా సముద్ర తీర ప్రాంతంలో తీవ్రమైన చలిగాలు వీస్తున్నాయి. గజగజ లాడిస్తున్న వాతావరణం మధ్య మంగళవారం ఎన్నికల ప్రచారం సాగలేదు. అన్ని ప్రధాన పార్టీల నాయకుల సభలు, ర్యాలీలు రద్దయ్యాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఎన్నికల సభలు రద్దయ్యాయి.

కాగా తుపాన్‌తో నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. అమిత్‌షా సభలు అమ్రేలీలోని రాజుల, మహువ, షిహోర్‌లో జరగాల్సి ఉంది. అలాగే రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీ అంజార్‌లో జరగాల్సి ఉండగా రద్దయింది. అలాగే మోర్బీ,ధరంగధార, సురేంద్రనగర్ సభలు ఆగిపోయాయి. మంగళవారం



ఓఖి తుపాను తీవ్రతకు ముంబయిలోని మెరైన్ డ్రైవ్ వద్ద ఎగసిపడుతున్న అలలు

ఉదయం నుంచే వర్షం పడుతుండడంతో అహ్మదాబాద్‌లోని బాపూనగర్‌లో జరగాల్సి ఉన్న బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ రోడ్‌షో రద్దయింది. సూరత్‌లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం వసుంధర రాజే ప్రెస్ కాన్ఫరెన్స్‌లు రద్దయినట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. మాజీ కాంగ్రెస్ సీనియర్ నేత, జన వికల్ప్ ఫ్రంట్ చీఫ్ శంకర్ సిన్హా వాఘేలా రోడ్‌షోపైనా ఓఖి ప్రభావం పడింది.

అరేబియా సముద్రంలో ఏర్పడ్డ ఓఖి తుపాన్ సూరత్‌కు దక్షిణంగా 390 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.



తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత ప్రథమ వర్ధంతి సందర్భంగా మెరీనా బీచ్‌లోని ఆమె స్మారకం వద్దకు ర్యాలీగా తరలివస్తున్న అభిమానులు

తరలివచ్చిన అభిమానం!

- జయలలితకు ఘన నివాళులు
- ఈపీఎస్, ఓపీఎస్ నేతృత్వంలో మౌన ప్రదర్శన
- మెరీనా బీచ్‌కు పోటెత్తిన జనం

చెన్నై, డిసెంబర్ 5: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత ప్రథమ వర్ధంతి సందర్భంగా ఇక్కడి మెరీనా బీచ్‌లో ఆమె సమాధి వద్దకు మంగళవారం ఉదయం అన్నాడిఎంకె పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో చేరుకుని నివాళులర్పించారు. ముఖ్యమంత్రి కె.పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి ఓ.పన్నీర్ సెల్వమ్ పార్టీ కార్యకర్తలతో మౌన ప్రదర్శనగా 'అమ్మ' సమాధి వద్దకు చేరుకున్నారు. వీరంతా నలుపు రంగు చొక్కాలను ధరించారు. అన్నాడిఎంకె బహిష్కృత నేత టిటివి దినకరన్ కూడా తన మద్దతుదారులతో ర్యాలీ నిర్వహించి జయ సమాధి వద్దకు చేరుకున్నారు. తమిళనాడు ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను ప్రారంభించి 'విప్లవ నాయకి'గా, 'అమ్మ'గా ఆ రాష్ట్ర ప్రజల మనసులలో చెరగని ముద్ర వేసిన జయలలిత అనారోగ్యంతో బాధపడుతూ గత ఏడాది డిసెంబర్ 5న తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి మెరీనా బీచ్‌లో జయ సమాధి వద్దకు నిత్యం ఎంతోమంది వస్తూ 'అమ్మ' పథకాలను, ఆమెతో తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు.

జయలలిత మరణించి అప్పుడే ఏడాది గడచిపోయిందంటూ ఆమె ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నాడిఎంకె నేతలు, కార్యకర్తలు తీవ్ర భావోద్వేగాలకు లోనయ్యారు. జయకు నివాళులర్పించిన తర్వాత అక్కడే ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఎంజి రామచంద్రన్ విగ్రహం వద్ద కూడా ముఖ్యమంత్రి పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వమ్ నివాళులర్పించారు. 'అమ్మ' ఆకాంక్షలను నెరవేర్చేందుకు అంకిత భావంతో కృషి చేస్తామని పళని, పన్నీర్, మంత్రులు ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞ సందర్భంగా ముఖ్యమంత్రి పళనిస్వామి జయలలితను ఉద్దేశించి 'అన్నాడిఎంకె శాశ్వత ప్రధాన కార్యదర్శి' అని పేర్కొనడం గమనార్హం. భవిష్యత్‌లో కూడా తమ పార్టీని పరిరక్షించుకుంటూ 'అమ్మ' ఆశయాలను నెరవేరుస్తామని అన్నాడిఎంకె కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం జయ సమాధి వద్ద రెండు నిమిషాల సేపు మౌనం పాటించారు. తొలి వర్ధంతి కావడంతో జయ సమాధిని సందర్శించేందుకు మెరీనా తీరానికి జనం భారీ సంఖ్యలో చేరుకున్నారు.



జయలలిత స్మారకం వద్ద నివాళులర్పిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి ఇ.పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి ఓ.పన్నీర్ సెల్వమ్ తదితరులు

రాహుల్ సలహాదారుగా ప్రియాంక?



ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి

క్రియాశీల రాజకీయాలకు దూరంగా సోనియా

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించిన అనంతరం సోదరి ప్రియాంకా గాంధీ ఆయనకు అనధికార రాజకీయ సలహాదారుగా పని చేయనున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా గాంధీ సలహా మేరకే ప్రియాంకా గాంధీ సోదరుడు రాహుల్‌కు అనధికార రాజకీయ సలహాదారుగా పని చేసేందుకు సిద్ధమయ్యారని ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి. సోనియా గాంధీ అనారోగ్యం మూలంగా ఇక మీదట కాంగ్రెస్ క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటారు. పార్టీకి సంబంధించిన రాజకీయాలకు సైతం ఆమె దూరంగా ఉంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీకి వెన్నుదన్నుగా ప్రియాంకా ఉండటం మంచిదనే అభిప్రాయం వ్యక్తమైందని అంటున్నారు. సోనియా గాంధీ ఈ విషయం గురించి లోతుగా ఆలోచించిన అనంతరం ప్రియాంకా గాంధీ సోదరుడు రాహుల్ గాంధీకి అనధికార రాజకీయ సలహాదారుగా పనిచేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ప్రియాంకా గాంధీ ఇప్పటికే అమేథీ, రాయబరేలీ లోక్‌సభ నియోజకవర్గాల అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించటం అందరికీ తెలిసిందే. సోనియా, రాహుల్ జాతీయ రాజకీయాల్లో తీరికలేకుండా ఉండటంవలన వారు తమ లోక్‌సభ నియోజకవర్గాల అభివృద్ధిపై సరైన దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారనే అభిప్రాయంతో ప్రియాంకా గాంధీ ఈ రెండు లోక్‌సభ నియోజకవర్గాల బాధ్యతలు తన భుజాన వేసుకోవటం తెలిసిందే.

ఒకే ఒక నామినేషన్

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దాఖలైన 89 నామినేషన్ పత్రాల్లో పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ పేరును మాత్రమే ప్రతిపాదించారు. అన్ని నామినేషన్ పత్రాలు సక్రమంగా ఉన్నాయని కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల ప్రధానాధికారి ముల్లపల్లి రామచంద్రన్ ప్రకటించారు. రామచంద్రన్ మంగళవారం ఏఐసీసీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ నామినేషన్ పత్రాల దాఖలుకు సోమవారం ఆఖరు రోజు. సాయంత్రం మూడు గంటల వరకు దాఖలైన 89 నామినేషన్ పత్రాల్లో కేవలం రాహుల్ గాంధీ పేరు మాత్రమే ఉన్నది. ఇతర నాయకుల పేరును ఏ ఒక్కరు కూడా ప్రతిపాదించలేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కేవలం రాహుల్ గాంధీ మాత్రమే పోటీలో ఉన్నందున ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లేనని రామచంద్రన్ తెలిపారు. నామినేషన్ పత్రాలను పరిశీలించిన అనంతరం రామచంద్రన్ నివేదికను విడుదల చేశారు.

ఉగ్రవాదులపై దాడులు ఆగవు

ఆర్మీ చీఫ్ జనరల్ రావత్

జైపూర్, డిసెంబర్ 5: కాశ్మీర్‌లో ఉగ్రవాదుల అణచివేతకు ప్రారంభించిన 'ఆపరేషన్లు' ఇంకా కొనసాగుతాయని ఆర్మీ అధిపతి జనరల్ బిపిన్ రావత్ మంగళవారం స్పష్టం చేశారు. ఈ 'ఆపరేషన్లు' ఎంత కాలం కొనసాగుతాయన్నది 'పొరుగు దేశం' (పాకిస్తాన్) వైఖరిపై ఆధారపడి ఉంటుందన్నారు. కాశ్మీర్‌లో ఉగ్రవాదులపై తమ 'చర్యలు' కొనసాగుతున్నందున అక్కడి పరిస్థితి ఎంతో మెరుగుపడిందన్నారు.

రాజస్థాన్‌లోని సూరత్‌గఢ్ మిలటరీ కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో రావత్ మాట్లాడారు. ఈ ఏడాది జమ్ము-కాశ్మీర్‌లో దాదాపు వందమంది ఉగ్రవాదులను భారతీయ ఆర్మీ అంతం చేసిందని, 2010 తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులను నిర్మూలించడం గొప్ప విశేషమని ఆయన వివరించారు.

ఆర్కేనగర్ నామినేషన్ల పరిశీలనలో హైడ్రామా

దీపా, విశాల్ నామినేషన్ల తిరస్కృతి ■ తరువాత విశాల్ నామినేషన్ ఒకే

చెన్నై, డిసెంబర్ 5: ఆర్కేనగర్ ఉప ఎన్నికల నామినేషన్ల పరిశీలన ఘట్టంలో అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. తమిళ హీరో విశాల్, దివంగత ముఖ్యమంత్రి జయలలిత మేనకోడలు దీపా జయకుమార్ నామినేషన్లు రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. నామినేషన్ల పత్రాలు అంసపూర్తిగా ఉన్నాయన్న కారణంతో ఇద్దరివీ తిరస్కరిస్తున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికల అఫిడవిట్‌లో కొన్ని కాలమ్స్ దీప పూర్తిచేయలేదని అధికారులు తెలిపారు. అలాగే విశాల్‌ను నామినేషన్‌ను బలపరుస్తూ సంతకాలు చేసిన పది మంది చెన్నై ఆర్కేనగర్ నివాసితులైనట్లు ఎక్కడా చూపలేదు. తరువాత విశాల్ నామినేషన్ సక్రమంగానే ఉందని నిర్ధారించుకున్న అధికారులు దానికి ఆమోదం తెలిపారు. జయలలిత మృతితో ఆర్కేనగర్ ఉప ఎన్నిక జరుగుతోంది. ఇంతకు ముందే ఇక్కడ ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. అయితే విచ్చలవిడిగా ధన ప్రవాహం జరుగుతున్నట్లు నివేదికలు రావడంతో అప్పట్లో ఎన్నికను నిలిపివేశారు. ఇలా ఉండగా తొలుత విశాల్ నామినేషన్ తిరస్కరించినట్లు తెలుసుకున్న అతడి అభిమానులు ఆందోళనకు దిగారు. చెన్నైలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద మంగళవారం సాయంత్రం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఆఫీసు ఎదుట రోడ్డుపై విశాల్ తన మద్దతుదారులతో బైఠాయింపుజరిపారు. చివరికి అతడి నామినేషన్ సక్రమంగా ఉందని రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. మరోపక్క నామినేషన్‌ను తిరస్కరించడం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని జయ మేనకోడలు దీపా జయకుమార్ ఆరోపించారు.

అశ్రునయనాల మధ్య శశికపూర్‌కు వీడ్కోలు

ముంబయి, డిసెంబర్ 5: 70వ దశకం హిందీ రొమాంటిక్ ఐకాన్ శశికపూర్ పార్థీవదేహానికి మంగళవారం నాడిక్కడ శాంతాక్రూజ్ హిందూ స్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి. ప్రభుత్వ అధికార లాంఛనాల మధ్య దివంగత నటుడి అంతిమయాత్ర సాగింది. ఎంతోకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శశికపూర్ ముంబయిలోని కోకిలాబెన్ దీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో సోమవారం కన్నుమూశారు.

అనుసంధానమే ఆదాయమార్గం

- పవర్‌గ్రిడ్ మాదిరిగా నదులనూ కలపాలి
- జల వనరుల మంత్రి గడ్కరీ సూచన
- 'డ్రిప్'పై దృష్టిపెట్టాలని రైతులకు పిలుపు



ఇండియా వాటర్ ఇంపాక్ట్ సదస్సు వేదికపై 'విజన్ గంగా' డాక్యుమెంట్‌ను విడుదల చేస్తున్న కేంద్ర మంత్రి గడ్కరి. చిత్రంలో కేంద్ర మంత్రి ఉమాభారతి, క్లీన్ గంగా మిషన్ డైరెక్టర్ యూపీ సింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: దేశంలో నదుల అనుసంధానంతో జల సంపద ఆదా అవుతుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. దేశంలో పవర్ గ్రిడ్ మాదిరిగానే నదుల అనుసంధానం సాగాలన్నారు. దేశంలో జల వనరులకు ఎలాంటి ఇబ్బందీ లేదని, అయితే వినియోగం, నిర్వహణ పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. జలాల యాజమాన్య నిర్వహణలో ఉత్తమ పద్ధతులు అవలంబించకుంటే, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయాలన్న ప్రభుత్వం ఆశయం నెరవేరే అవకాశం ఉండదని హెచ్చరించారు. డ్రిప్, పైప్ ఇరిగేషన్ విధానాలను రైతులు విస్తృతం చేస్తే సాగు వ్యయ నియంత్రణతోపాటు, జలాల ఆదా సాధ్యమని గడ్కరీ సూచించారు. తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ పంట దిగుబడి సాధించే ఉత్తమ సాంకేతిక విధానాలను రైతాంగం అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. నదుల అనుసంధాన కార్యక్రమంతో తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో నీటి కొరతను అధిగమించవచ్చని సూచించారు. 'ఇండియా వాటర్ ఇంపాక్ట్-2017' సదస్సులో కేంద్ర మంత్రి గడ్కరీ ఈ మేరకు సూచనలు చేశారు. కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి ఉమాభారతి మాట్లాడుతూ ప్రభుత్వ చర్యలతోపాటు, స్థానికుల సంకల్ప బలం కలిస్తేనే గంగా ప్రక్షాళన విజయవంతం అవుతుందని పిలుపునిచ్చారు. గంగా ప్రక్షాళనకు సంబంధించి ఇప్పటి వరకూ చర్చలు, సంప్రదింపులే సాగాయని, ఇక చర్యలు మొదలుపెట్టే సమయం ఆసన్నమైందని, ఫలితాల దిశగా అడుగులు పడాలని పిలుపునిచ్చారు. 2018 అక్టోబర్ నాటికి గంగా ప్రక్షాళనలో భాగమైన అన్ని ప్రాజెక్టులూ మొదలవ్వాలని ఆకాంక్షించారు. దేశంలో తగ్గిపోతున్న భూగర్భ జలమట్టంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని భూగర్భ జలవనరుల శాఖ కార్యదర్శి యూపీ సింగ్ హెచ్చరించారు. ఇటీవలి అధ్యయనాలను పరిశీలిస్తే, భూగర్భ జలాల మట్టం ప్రమాదస్థితి కంటే కిందికి దిగిజారినట్లు తెలుస్తోందని, భూగర్భ జల సంపదను మెరుగుపర్చుకునే చర్యలూ మృగ్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'విజన్ గంగా' పేరిట రూపొందించిన ఒక డాక్యుమెంట్‌ను మంత్రులు విడుదల చేశారు.

బిజినెస్

కీలక రేట్లు యథాతథం?

● ద్రవ్యోల్బణ కట్టడిపైనే ఆర్బీఐ దృష్టి ● నేడు విధాన నిర్ణయ ప్రకటన
● మార్కెట్, పరిశ్రమల్లో ఉత్కంఠ

ముంబయి, డిసెంబర్ 5: తాజా పరిణామాల నేపథ్యంలో కీలక వడ్డీ రేట్లను ఆర్బీఐ ఏమాత్రం తగ్గించే అవకాశం కనిపించడం లేదు. ఆర్బీఐ గవర్నర్ ఉర్జీత్ పటేల్ సారథ్యంలో రెండురోజులపాటు జరిగే ద్రవ్య విధాన కమిటీ సమావేశం మంగళవారం ఇక్కడ మొదలైంది. అయితే నిపుణుల అంచనాల ప్రకారం ఆర్థిక, విత్తపరమైన అనేక అంశాలను ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నప్పటికీ వడ్డీ రేట్లను మాత్రం తగ్గించే అవకాశం కనిపించడం లేదని తెలుస్తోంది. ముఖ్యంగా ద్రవ్యోల్బణాన్ని ఏవిధంగా నియంత్రించాలన్న దానిపైనే ఈ సమావేశంలో భారత సెంట్రల్ బ్యాంక్ ప్రధానంగా దృష్టిపెట్టే అవకాశముందని స్పష్టమవుతోంది. ఈ చర్చల అనంతరం రేపు ఆర్బీఐ తీసుకోబోయే నిర్ణయం ఏవిధంగా ఉంటుందన్న దానిపై ఇటు పారిశ్రామిక రంగంలోనూ, అటు స్టాక్ మార్కెట్‌లోనూ ఉత్కంఠ నెలకొంది. అక్టోబర్‌లో జరిగిన విధాన సమీక్షలో వడ్డీరేట్లను యథాతథంగా ఆర్బీఐ కొనసాగించిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా ఆ నిర్ణయానికి ద్రవ్యోల్బణమే ప్రధాన కారణమైంది. అయితే వృద్ధి అంచనాలు మాత్రం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించినంతవరకు 6.7 శాతానికి కుదించింది. అలాగే లెండింగ్ రేటును కూడా 0.25 శాతాన్ని తగ్గించి 6 శాతానికి కుదించింది. గత ఆరు సంవత్సరాల్లో ఈ రేటు ఈ స్థాయిలో ఉండటం ఇదే మొదటిసారి. కాగా, నేటి సమావేశంలో కూడా రెపో రేటు లేదా స్వల్పకాలిక లెండింగ్ రేటును ఆర్బీఐ యథాతథంగా కొనసాగించే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని, ముఖ్యంగా రానున్న కొన్ని నెలల్లో ద్రవ్యోల్బణం పెరిగే సంకేతాలు బలంగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం కావచ్చునని నిపుణులు స్పష్టం చేశారు. ఏవిధంగా చూసినా యథాతథ స్థితే కొనసాగుతుంది. వ్యవస్థలో ద్రవ్య లభ్యత కూడా తక్కువగానే ఉంది. డిపాజిట్లు క్రమంగా బలపడుతున్నాయి. దీనితోపాటు ద్రవ్యోల్బణ బూచి కూడా పొంచివుంది అని యూనియన్ బ్యాంక్ ఎండి రాజ్‌కిరణ్ పేర్కొన్నారు. రానున్న కాలంలో ద్రవ్యోల్బణం మరింతగా బలపడే అవకాశముందని, క్రెడిట్ రేటింగ్ సంస్థ ఐసిఆర్ఏ కూడా ఇప్పటికే స్పష్టం చేసింది.



పేలవంగా మార్కెట్

ఆర్బీఐ నిర్ణయంపైనే ఉత్కంఠ

మరికొన్ని గంటల్లో ఆర్బీఐ తాజా విధాన ప్రకటన వెలువడనున్న దృష్ట్యా మంగళవారం నాడు స్టాక్ మార్కెట్ లావాదేవీలు మందకొడిగానే సాగాయి. ఆర్బీఐ నిర్ణయం విషయంలో భిన్న సంకేతాలు వ్యక్తీకృతం కావడంతో ఇన్వెస్టర్లు దూకుడును తగ్గించారు. మరోపక్క స్థూల ఆర్థిక సంకేతాలు కూడా నిస్తేజంగా ఉండటం ఇన్వెస్టర్లు అంత ఉత్సహాన్ని కనబరచకపోవడానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. దేశ ఆర్థిక పరిస్థితిని తాజా పరిణామాలను ప్రతిబింబిస్తూ సెన్సెక్స్ వివిధ దశల్లో ఊగిసలాడి 67.28 పాయింట్లు కోల్పోయి 32,802.44 వద్ద ముగిసింది. దాదాపు అన్ని కంపెనీల షేర్లు నష్టాలతోనే మొదలైనప్పటికీ చివరి దశలో భారీ కొనుగోళ్లు జరగడం వల్ల నష్టం తగ్గింది. నిఫ్టీ కూడా 9.50 పాయింట్లు కోల్పోయి 10,118.25 వద్ద ముగిసింది. నేటి లావాదేవీల్లో హీరో హోండా, హీరో మోటార్ కార్ షేర్ విలువ అత్యధిక స్థాయిలో 2.31 శాతం నష్టపోయింది. విప్రో షేర్ విలువ కూడా 2.29 మేర నష్టపోయింది. టాటా స్టీల్, ఎన్టీపీసీ, డాక్టర్ రెడ్డీస్, ఓఎన్జీసీ తదితర కంపెనీలు కూడా నష్టాలను చవిచూశాయి. అయితే దీని ప్రభావం నుంచి ఎస్‌బీఐ తప్పించుకుని షేర్ విలువను 1.92 శాతం మేర పెంచుకోగలిగింది. భారతి ఎయిర్‌టెల్ షేర్ విలువ కూడా 1.18 శాతం మేర పెరిగింది.

ఎల్‌పీజీ వినియోగంలో పేద మహిళల ముందంజ

కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: వంటగ్యాస్ (ఎల్‌పీజీ) కనెక్షన్లను ఉచితంగా పొందుతున్న 3.2 కోట్ల మంది మహిళల్లో దాదాపు 60 శాతం మంది ఏటా సగటున నాలుగేసి సిలిండర్లు తీసుకుంటున్నారని కేంద్ర ఇంధన శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. 2016 మే 1న ప్రారంభించిన 'ప్రధాన మంత్రి ఉజ్వల యోజన' (పిఎంయువై) కింద 3.2 కోట్ల గ్యాస్ కనెక్షన్లను పేద మహిళలకు ఉచితంగా మంజూరు చేశామని చెప్పారు. 5 కోట్ల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించగా, మూడేళ్ల కాల వ్యవధిలోనే సగానికి పైగా లక్ష్యాన్ని సాధించామన్నారు. ఉచిత గ్యాస్ కనెక్షన్లు పొందిన వారిలో సుమారు 60 శాతం మంది లబ్ధిదారులు నాలుగేసి సిలిండర్ల చొప్పున తీసుకుంటున్నారని వివరించారు. ఉచితంగా కనెక్షన్లు పొందిన పేద మహిళలు సిలిండర్లు తీసుకోవడం లేదని వస్తున్న వార్తల్లో నిజం లేదని మంత్రి స్పష్టం చేశారు. కాగా, కొండకోనల్లో నివసించే గిరిజనులు ఇంకా వంట చెరకును వినియోగిస్తున్నందున ఆ ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ల వినియోగం చాలా తక్కువగా ఉందన్నారు. 'ఉమెన్ ఇన్ ఎల్‌పీజీ' చాప్టర్‌ను మంగళవారం ఇక్కడ ప్రారంభించిన సందర్భంగా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, పది కోట్ల మందికి వంట గ్యాస్ అందించడమే 'పిఎంయూవై' పథకం ధ్యేయమన్నారు. వంటచెరకు, బొగ్గు, పిడకలను వాడుతున్నందున వాతావరణం కలుషితం కావడమే గాక, మహిళలు, పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, పరిశుభ్రమైన వంట ఇంధనాన్ని అందించేందుకు 'పిఎంయువై' దోహదం చేస్తుందన్నారు. అపరిశుభ్రమైన ఇంధనాన్ని వంట చేసేందుకు వాడుతున్నందున మహిళలు రోగాలను ఎదుర్కొంటున్నారని 'ప్రపంచ ఆరోగ్య సంస్థ' హెచ్చరించిందని ఆయన గుర్తుచేశారు. ఉచిత గ్యాస్ కనెక్షన్ల పథకానికి 8వేల కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించిందని, గత మూడేళ్లలో వంట గ్యాస్ వినియోగించే కుటుంబాల సంఖ్య 21.4 కోట్లకు చేరిందన్నారు. రాబోయే నాలుగేళ్లలో దేశంలో అన్ని కుటుంబాలూ ఎల్‌పిజి వినియోగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. బాట్లింగ్ ప్లాంట్లను, డిస్ట్రిబ్యూటర్ల సంఖ్యను గణనీయంగా పెంచామని, రాబోయే రెండేళ్లలో 25 కోట్ల మేరకు గ్యాస్ వినియోగదారులను పెంచుతామని తెలిపారు. ఎల్‌పిజి పరిశ్రమపై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. డిమాండ్‌కు తగ్గట్టుగా వంటగ్యాస్ ఉత్పత్తిని పెంచేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామని వివరించారు.



వివో నుంచి కొత్త మోడల్ వీ7ను మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆవిష్కరించారు. రెండు రంగుల్లో విడుదలైన ఈ ఫోన్ ధర 18,990. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఒకేసారి మార్కెట్‌లోకి ప్రవేశపెట్టిన వీ7ను ఆవిష్కరిస్తున్న వివో ఇండియా సిఎంఓ కెన్నీ జెంగ్.

ట్రంప్ 'ట్రావెల్ బ్యాన్'కు గ్రీన్‌సిగ్నల్

● అమెరికా సుప్రీం కోర్టు కీలక తీర్పు
● డొనాల్డ్ ట్రంప్‌కు భారీ విజయం

వాషింగ్టన్, డిసెంబర్ 5: వివాదాస్పద నిర్ణయాలతో దూకుడుగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు భారీ విజయం దక్కింది. ముస్లిం దేశాల నుంచి ప్రజలు అమెరికాకు వలస రాకుండా ట్రంప్ 'ట్రావెల్ బ్యాన్' నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం కొన్ని సడలింపులతో అమలవుతున్న ఆ నిషేధంపై అమెరికా సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును ఇచ్చింది. ముస్లిం దేశాల నుంచి అమెరికాకు వచ్చే ప్రయాణికులపై ఇక పూర్తి స్థాయిలో 'ట్రావెల్ బ్యాన్' అమలు చేసేందుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. కోర్టు వెలువరించిన ఈ కీలక తీర్పుతో ట్రంప్ తన దూకుడును మరింతగా పెంచే అవకాశం ఉంది.



అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టిన కొద్ది రోజులకే ట్రంప్ ఆరు ముస్లిం దేశాలకు సంబంధించి 'ట్రావెల్ బ్యాన్'ను విధించారు. ఇరాన్, లిబియా, సిరియా, యెమన్, సోమాలియా, ఛాద్ దేశాలకు చెందిన ప్రజలెవరూ అమెరికా రాకూడదని ఆయన ఆంక్షలు విధించారు. ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కొందరు ఫెడరల్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన కింది స్థాయి న్యాయస్థానాలు ట్రావెల్ బ్యాన్‌పై కొన్ని సడలింపులకు అనుమతి ఇచ్చాయి. ఆయా దేశాల నుంచి వచ్చే ప్రయాణికుల దగ్గరి బంధువులు అంటే- తల్లి, తండ్రి, కుమారుడు, కుమార్తె తదితర రక్తసంబంధీకులు అమెరికాలో శాశ్వత నివాసం ఉంటే వారిని కలుసుకునేందుకు అనుమతులు మంజూరు చేయాలని కింది కోర్టులు పేర్కొన్నాయి. కింది కోర్టులు ఇచ్చిన ఈ సడలింపులను ఎత్తివేస్తూ సుప్రీం కోర్టు తాజాగా కీలక తీర్పును వెలువరించింది. సుప్రీం కోర్టులో తొమ్మిది మంది న్యాయమూర్తులలో ఏడుగురు న్యాయమూర్తులు ట్రావెల్ బ్యాన్‌పై కింది కోర్టులు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ తమ నిర్ణయం ప్రకటించారు. పూర్తి స్థాయిలో నిషేధాన్ని అమలు చేయాలని సుప్రీం తీర్పు ఇచ్చింది. కాగా, సర్వోన్నత న్యాయస్థానం లోని జస్టిస్ రుథ్ బాదెర్ గిన్సిబర్గ్, జస్టిస్ సోనియా సొటొమేయర్ మాత్రం ప్రభుత్వ నిర్ణయంతో విభేదించారు. కోర్టు తన తీర్పుకు సంబంధించి ప్రత్యేకంగా కారణాలేవీ పేర్కొనకపోయినా, కింది కోర్టులు ఇచ్చిన తీర్పులను సమీక్షించాల్సిందేనని పేర్కొంది. ట్రావెల్ బ్యాన్ నిర్ణయంపై ఆంక్షలను తొలగించినప్పటికీ, ఇందులోని న్యాయపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని తదుపరి కార్యాచరణ ప్రారంభించాలని కోర్టు ఆదేశించింది. దీంతో నిషేధంపై న్యాయపరమైన అంశాలను అధికారులు పరిశీలించే పని మొదలైంది.

విస్మయం చెందలేదు

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన ట్రావెల్ బ్యాన్‌పై ఆంక్షలను తొలగిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తమను ఎంతమాత్రం విస్మయ పరచలేదని, కొన్ని దేశాల నుంచి ఉగ్రవాదం ముప్పును తప్పించేందుకే ట్రంప్ ఈ చారిత్రక నిర్ణయం తీసుకున్నారని వాషింగ్టన్‌లోని 'శ్వేత సౌధం' అధికార ప్రతినిధి హోగన్ గిడ్లే వ్యాఖ్యానించారు. ట్రంప్ విధించిన ట్రావెల్ బ్యాన్‌ను 'హవాయ్', 'అమెరికన్ పౌర స్వేచ్ఛ సంఘం' వంటి సంస్థలు వివిధ కేసుల్లో సవాల్ చేశాయి. ట్రంప్ ఆదేశాలు ముస్లింల పట్ల వివక్ష చూపేలా ఉన్నాయని పలు కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. జాతీయత ఆధారంగా వివక్ష చూపడం తగదని 'హవాయ్' తరపున వాదించిన ఇండో- అమెరికన్ అటార్నీ నీల్ కత్యాల్ వాదించారు. జాతి, మతం ఆధారంగా కొందరిపై వివక్ష చూపడం దారుణమని 'న్యూ యార్క్ ఇమ్మిగ్రేషన్ కొయిలేషన్' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్టీవెన్ చోయ్ విమర్శించారు. భవిష్యత్‌లో కూడా తాము ట్రంప్ జాతి వివక్ష విధానాలపై పోరాడతామని ఆయన ప్రకటించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ తరపున పనిచేసిన మైకేల్ ఎస్ గ్లాస్‌నెర్ ట్రావెల్ బ్యాన్‌ను స్వాగతించారు. అమెరికన్ల భద్రత, స్వేచ్ఛపై దాడులు జరుగకుండా 'ట్రావెల్ బ్యాన్' దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా దేశ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు వల్ల అమెరికాలో ప్రవేశించే వారిపట్ల భద్రతా ప్రమాణాలను పాటించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. అమెరికా ప్రజలంతా సుప్రీం నిర్ణయాన్ని స్వాగతించాలన్నారు. కాగా, సుప్రీం కోర్టు నిర్ణయం దురదృష్టకరమని ఏసిఎల్‌యు ఇమ్మిగ్రెంట్స్ హక్కుల సంఘం డైరెక్టర్ ఒమర్ జడ్వాత్ నిరసన వ్యక్తం చేశారు. ట్రంప్ ఆంక్షలను తొలగించేవరకూ తాము న్యాయ పోరాటం చేస్తామని ఆయన ప్రకటించారు.

దక్షిణ మధ్య రైల్వే, ఐఎస్‌బి మధ్య అవగాహన ఒప్పందం

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 5: పరిశోధనలు, పనితీరు, సామర్థ్యం మెరుగుపరుచుకోవడంపై దక్షిణ మధ్య రైల్వే, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సంస్థలు మంగళవారం అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ అవగాహన పత్రంపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్, బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజేంద్ర శ్రీవాత్సవ రైల్ నిలయంలో జరిగిన కార్యక్రమంలో సంతకాలు చేశారు. నాయకత్వం, వ్యూహాత్మక నిర్వహణ, సంప్రదింపుల నైపుణ్యం, మార్పు నిర్వహణ మొదలైన రైల్వే అధికారులకు క్లిష్టతరమైన విషయాల్లో బిజినెస్ స్కూల్ బోధకుల ఉపన్యాసాలను అవగాహనా ఒప్పందం కింద ఏర్పాటు చేస్తారు. నిర్వహణ పనితీరు, వ్యూహాత్మక నిర్వహణ, మౌలిక సదుపాయాల ప్రాజెక్టు మేనేజిమెంట్, వినియోగదారులతో సంబంధాలు, కార్య నిర్వహణ, రెవెన్యూ మేనేజ మెంట్, నూతన ఆవిష్కరణలు వంటి అనేక విషయాల్లో విషయ పరిజ్ఞానంపై దక్షిణ మధ్య రైల్వే అధికారులకు శిక్షణ ఇస్తారు. రైల్వే సంస్థ నైపుణ్యం, సేవలపై ప్రభావం చూపే వినియోగదారుల సంతృప్తి, కార్యనిర్వహణ సామర్థ్యంలో రెండు సంస్థలు కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఈ సందర్భంగా ఐఎస్‌బి ప్రొఫెసర్ రాజేంద్ర శ్రీవాత్సవ మాట్లాడుతూ పరిశోధన, కార్యనిర్వహణ సామర్థ్యం రంగాల్లో కలిసి పనిచేస్తామన్నారు.





మేక్ ఇన్ ఇండియా కొరియా సెంటర్, ఏపీఐఐసీ మధ్య ఎంఓయూ కుదుర్చుకుంటున్న దృశ్యం.. మేక్ ఇన్ ఇండియా కొరియా సెంటర్‌లో పిల్లలతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం

ఏపీలో 'కొరియా పారిశ్రామిక కాంప్లెక్స్'

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: ఆంధ్రప్రదేశ్‌లో 'కొరియా ఇండస్ట్రియల్ కాంప్లెక్స్' త్వరలో ఏర్పాటు కానుంది. ఈ మేరకు బూసన్‌లో జరిగిన బిజినెస్ సెమినార్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'మేకిన్ ఇండియా కొరియా సెంటర్ (ఎంఐసీ) మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. ఎంఓయూలో భాగంగా బూసన్‌లో ఆంధ్రప్రదేశ్ సెంటర్‌ను కూడా నెలకొల్పుతారు. ఈ ఏడాది ఫిబ్రవరి 17న భారత రాయబార కార్యాలయం, రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సులేట్ జనరల్ అధ్వర్యంలో 'మేకిన్ ఇండియా కొరియా సెంటర్' ఏర్పాటైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్షిణ కొరియా పర్యటన రెండో రోజున మంగళవారం 'బిజినెస్ సెమినార్'లో పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన సమావేశంలో పెట్టుబడిదారులతో ముఖాముఖీ సమావేశమయ్యారు. దక్షిణ కొరియాలోని మత్స్య విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరస్పరం సహకరించుకునేందుకు ఉన్న అవకాశాలపై బూసన్ వైస్ మేయర్ కిమ్ యంగ్‌వాన్‌తో ముఖ్యమంత్రి చర్చించారు. మత్స్య రంగంలో ఏపీతో కలిసి పనిచేసేలా పుక్యంగ్ నేషనల్ యూనివర్శిటీ ప్రెసిడెంట్‌తో సంప్రదింపులు జరుపుతామని ముఖ్యమంత్రికి కిమ్ యంగ్ వాన్ హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి బృందం దక్షిణ కొరియాలో ప్రఖ్యాతి గాంచిన బూసన్ న్యూపోర్టును సందర్శించింది. 2006లో ప్రారంభమైన బూసన్ పోర్టు విశిష్టతలు, సామర్థ్యం వివరాలను పోర్టు వర్గాలు ముఖ్యమంత్రి బృందానికి ప్రెజెంటేషన్ ద్వారా వివరించాయి. ప్రస్తుతం 30 బెర్తులుగా ఉన్న పోర్టు సామర్థ్యాన్ని త్వరలో 45 బెర్తులకు పెంచుతున్నామని, ప్రస్తుతం వంద దేశాల్లోని 500 పోర్టులకు తమ కార్యకలాపాలు సాగిస్తున్నామని తెలిపాయి. బూసన్ పోర్ట్ అథారిటీ వైస్ ప్రెసిడెంట్ కాంగ్ బూ వో ముఖ్యమంత్రి బృందాన్ని స్వయంగా తీసుకెళ్లి పోర్టు కార్యకలపాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఓడరేవులతో కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కాంగ్ బూవోను కోరారు.

కుదిరిన ఒప్పందం

ముఖ్యమంత్రి బృందంలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, వాణిజ్యం, పరిశ్రమలు, ఆహారశుద్ధి శాఖల మంత్రి అమరనాథరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ అరోకియా రాజ్, ఈడీబీ సీఈఓ జాస్తి కృష్ణకిశోర్, ఎపీఐఐసీ ఎండీ అహ్మద్ బాబు ఉన్నారు.

దక్షిణ కొరియాకు అగ్ర ప్రాధాన్యం

● పరిశ్రమల స్థాపనకు ఏపీ ఓపెన్‌డోర్ పాలసీ
● వ్యాపారం ఎంత సులభమో ప్రత్యక్షంగా చూడండి
● తరలిరావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు

ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి

అమరావతి, డిసెంబర్ 5: నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెట్టుబడులతో వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేసే అంశంలో దక్షిణ కొరియాకు అగ్రప్రాధాన్యతనిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఓడరేవులు, ఓడరేవు ఆధారిత పరిశ్రమల్లో ఆంధ్రప్రదేశ్‌కు కొరియా ఆదర్శమని, తమ రాష్ట్రంలో 14 ఓడరేవులను అభివృద్ధి చేస్తున్నట్లు, వీటిలో ఇప్పటికే 6 ఓడరేవులు విస్తృతంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని చంద్రబాబు వివరించారు. మంగళవారం బూసన్ సిటీలో ఏర్పాటు చేసిన బిజినెస్ సెమినార్‌లో మాట్లాడుతూ 'దేశ జనాభాలో నాలుగోశాతం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉందని, విస్తీర్ణంలో ఎనిమిదో పెద్ద రాష్ట్రమని, భారతదేశ తీర ప్రాంతంలో 13 శాతం తమ రాష్ట్ర సొంతమని' ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 'భారతదేశంలో వ్యవసాయ రంగం ఎప్పుడూ ఒక సవాలే. అలాంటి రంగంలో సైతం ఏపీ రెండంకెల వృద్ధి రేటును నమోదు చేస్తున్నదన్నారు. దేశంలో మరే రాష్ట్రానికి సాధ్యం కానంతగా వ్యవసాయ రంగంలో 25.6 శాతం వృద్ధి సాధించిందన్నారు. మేము స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకున్నామన్నారు. 15 ఏళ్లపాటు 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్నదే లక్ష్యమని, 80 శాతం ప్రజా సంతృప్తే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు వచ్చే వారికి 21 రోజులలో సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని అనుమతులను ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. పెట్టుబడులు పెట్టేవారికి పరిశ్రమలకు అనుమతినిచ్చే ప్రక్రియలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఇప్పటివరకు 23,414 అనుమతులు ఇచ్చినట్లు, 6 మాసాలలో 98.06 శాతం, ఈ రెండు నెలలలో నూటికి నూరుశాతం సాఫీగా అనుమతులు అందించి చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. ఏపీలో ఎప్పుడూ పెట్టుబడులకు స్నేహపూర్వక వాతావరణం ఉంటుందని, అందుకే సీఎన్‌బీసీ తమ రాష్ట్రానికి 'స్టేట్ ఆఫ్ ద ఇయర్' పురస్కారం ఇచ్చిందని, ఎఫ్‌డీఐ 3 అగ్రశ్రేణి రాష్ట్రాలలో ఒకటిగా గుర్తించిందని, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో అగ్రస్థానం తమదేనని ముఖ్యమంత్రి చెప్పారు. విద్యుత్ రంగంలో ఏ అవార్డు ఉన్నా అది ఆంధ్రప్రదేశ్‌నే వరిస్తోందని, ఈ మూడేళ్లలో అలా 25 పురస్కారాలు వచ్చాయని వివరించారు.

ఏపీ సమర్థత తెలుసుకోవాలంటే కియోను అడగండి

మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులకు, వ్యాపారాలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ సామర్థ్యాన్ని కియో మోటార్స్ గుర్తించిందని, ఏపీ సమర్థతను తెలుసుకోవాలంటే కియో ప్రతినిధులను అడిగినా చెబుతారన్నారు. రహదారులు, రైలు మార్గాలు, ఓడరేవులు, విమానాశ్రయాలు, ఇతర మౌలిక సదుపాయాలతో అన్ని ప్రాంతాలకు అనుసంధానం కలిగిన రాష్ట్రం దక్షిణాదిన ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ఏపీలో పారిశ్రామికంగా ఉత్తమ విధానం అమలులో ఉందని, పెట్టుబడులకు ముందుకొచ్చే పారిశ్రామిక వేత్తలకు అత్యుత్తమ ప్యాకేజీ ఇస్తామన్నారు. రాష్ట్రంలో కొలువుదీరుతున్న పరిశ్రమల గురించి వివరించారు.

సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకొని అభివృద్ధి

'ఇరవై ఏళ్ల క్రితం నేను ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాను. జంట నగరాలకు సైబరాబాద్ అనే మరొక నగరాన్ని చేర్చాను. ఆ ఫలాలను ఇప్పుడు హైదరాబాద్ అనుభవిస్తోంది. విభజన తరువాత మళ్లీ జీరో నుంచి నా పని మొదలైంది. ఒక సంక్షోభంలో మా ప్రయాణాన్ని ఆరంభించాం. ఐతే అదే సంక్షోభాన్ని అవకాశంగా తీసుకున్నాం. కొరియా కూడా ఈ కష్టాలను ఎదుర్కొంది' అని చంద్రబాబు అన్నారు. 'అయినప్పటికీ అభివృద్ధి అనూహ్యంగా జరిగింది. శరవేగంగా దేశం అభివృద్ధి చెందింది. ఇది ఇక్కడి పాలకులు, అభివృద్ధిలో భాగస్వాములైన మీ అందరివల్లనే సాధ్యమైంది. మేమిప్పుడు ఆ స్ఫూర్తిని తీసుకుని అభివృద్ధి బాటలో ఉన్నాం. నవరాష్ట్రం నవ్యాంధ్రప్రదేశ్‌ను నిర్మించే క్రతువులో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరుతున్నాను' అని ముఖ్యమంత్రి వివరిస్తున్నప్పుడు బిజినెస్ సెమినార్‌లో పాల్గొన్న ప్రతినిధులు శ్రద్ధగా విన్నారు.

రాజధానికి భూసమీకరణ..ప్రజా విశ్వాసానికి నిదర్శనం

రాజధాని నిర్మాణానికి ప్రభుత్వం దగ్గర తగినంత భూమి లేదని, భూముల సేకరణకు తగినన్ని నిధులు కూడా లేని సంక్షోభ పరిస్థితిలో తాను ఇచ్చిన ఒకే ఒక్క పిలుపుతో 33 వేల ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ప్రభుత్వానికి అందించారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అది తమపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ఉదాహరణ అని చెప్పారు. అమరావతిని ప్రపంచంలోని అత్యాధునిక 5 నగరాలలో ఒకటిగా ఉండేలా నిర్మిస్తున్నామని, ప్రపంచం దృష్టిని తమవైపు తిప్పుకోగలిగామన్నారు.

ఐటీ..ఐఓటీతో జవాబుదారీ పరిపాలన

పారదర్శక పాలనకు, పాలనలో జవాబుదారీతనానికి భారత్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక రోల్‌మోడల్‌గా నిలిచిందని ముఖ్యమంత్రి చెప్పారు. ఐటీ, ఐవోటీ పరిజ్ఞానాన్ని వినియోగించుకుని పారదర్శక పాలన అందిస్తున్న ప్రభుత్వం తమది అని అన్నారు. ఇ-ఆఫీసు, డిజిటల్ క్లాసురూమ్స్, డ్రోన్లు ఉపయోగిస్తున్నామని, రియల్ టైమ్ గవర్నెన్స్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పౌరులు ప్రభుత్వంతో నేరుగా మాట్లాడే వ్యవస్థను ఏర్పాటు చేశాం. అవినీతికి తావులేదు. అత్యంత పారదర్శకంగా ఆన్‌లైన్‌లో అన్నీ అందుబాటులో ఉంచుతున్నాం అన్నారు. ఒక్క ఫోన్ కాల్, మెసేజీతో ప్రతి ఒక్కరూ ఒక్కొక్క ప్రాజెక్టుతో మా రాష్ట్రానికి రండి. పెట్టుబడులు పెట్టండి. మేము ఎంత సమర్థులమో, మా రాష్ట్రంలో వ్యాపారం ఎంత సులభమో మా రాష్ట్రానికి వచ్చి మీరే ప్రత్యక్షంగా చూడండి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరిస్తూ ప్రసంగం ముగించారు. కొరియా పర్యటనలో ముఖ్యమంత్రి బృందంలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, వాణిజ్యం, పరిశ్రమలు, ఆహారశుద్ధి శాఖల మంత్రి అమరనాథ్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ అరోకియా రాజ్, ఈడీబీ జాస్తి కిషోర్, ఎపీఐఐసీ అహ్మద్ బాబు ఉన్నారు.

బూసన్, ఏపీ భాయ్ భాయ్!

- కొరియన్ భాషలో పలకరించిన బాబు
- కొరియాలో ఏపీ సీఎం రెండోరోజు పర్యటన
- ఏపీ ప్రభుత్వ రోడ్‌షో, బిజినెస్ సెమినార్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి
- చంద్రబాబు డైనమిక్ లీడర్: బూసన్ సిటీ వైస్ మేయర్ ప్రశంస

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: నవ్యాంధ్రలో పెట్టుబడుల ఆకర్షణే ధ్యేయంగా, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే లక్ష్యంగా ప్రారంభమైన ముఖ్యమంత్రి చంద్రబాబు కొరియా పర్యటన మంగళవారం రెండో రోజుకు చేరింది. దక్షిణ కొరియాలో ఉదయం ఏడున్నరకు (భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున నాలుగు గంటలకు) ముఖ్యమంత్రి కార్యక్రమాలు ఆరంభమయ్యాయి. దక్షిణ కొరియా పారిశ్రామిక నగరం బూసన్ సందర్శనకు సియోల్ నుంచి స్పీడు ట్రైనులో ముఖ్యమంత్రి బృందం బయల్దేరి వెళ్లింది. బూసన్‌లో ఎంబసీతో కలిసి ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన రోడ్ షో/బిజినెస్ సెమినార్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. బూసన్ మెట్రోపాలిటన్ సిటీ వైస్ మేయర్ కిమ్ యంగ్‌వాన్ ప్రసంగిస్తూ ఏపీ ముఖ్యమంత్రి 'డైనమిక్ లీడర్' అని ప్రశంసించారు. కొరియా, ఏపీ మధ్య అనేక సారూప్యతలు ఉన్నాయని చెప్పారు. వైద్య - ఆరోగ్యరంగం, వ్యవసాయం, పునరుత్పాదక విద్యుత్, ఓడరేవులు, నగరాల అభివృద్ధి లాటి అనేక అంశాలలో పరస్పర సహకారం ఆవశ్యకతను వివరించారు. బూసన్, ఏపీ మధ్య పరస్పర అనుబంధం ఉభయులకూ ఉపయుక్తంగా ఉండేలా ప్రయత్నిద్దామన్న కిమ్ మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ స్వాగతించారు. దక్షిణ కొరియాలో భారత రాయబారి దొరైస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్షిణ కొరియాలోని క్రియాశీల నగరమైన బూసన్‌ను సందర్శించడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. క్రియాశీలత, సాంకేతికత, బాహ్య ప్రపంచంతో సంబంధాలు, ఓడరేవుల అభివృద్ధి, తదితర అంశాలలో బూసన్ సిటీకి, ఏపీకి సారూప్యత ఉన్నదని దొరైస్వామి వివరించారు. భారత్‌లో వ్యాపారం చేయాలనుకుంటే ఏపీని మించిన ప్రాంతం మరొకటి లేదని కొరియన్ పారిశ్రామిక వేత్తలకు దొరైస్వామి స్పష్టం చేశారు.

ఏడాది పడుతుందని భావిస్తే 3 నెలల్లోనే పూర్తి

'కియా'కు ఇచ్చిన ఎగుడు దిగుడుగా ఉన్న ప్రాంతాన్ని చదును చేయడానికి కనీసం ఏడాదైనా పడుతుందని భావిస్తే, చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం కేవలం 3 నెలలోనే ఆ పని పూర్తి చేయడం విశేషమని, ఆయన క్రియాశీలతకు, వేగవంతమైన పనివిధానానికి ఇదే నిదర్శనమని దొరైస్వామి ప్రశంసించారు. 'కియా మోటార్స్'కు కేటాయించిన అభివృద్ధి పనుల విశేషాలపై బిజినెస్ సెమినార్‌లో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల సంస్థ లఘుచిత్రాన్ని ప్రదర్శించింది.

కొరియన్ భాషలో పలకరించిన చంద్రబాబు

బిజినెస్ సెమినార్‌కు హాజరైన వారిని కొరియన్ భాషలో 'అన్‌యోంగ్ హాసేసే' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పలకరించడంతో వారు హర్షధ్వానాలు చేశారు. మళ్లీ కొరియా వచ్చేటప్పుడు కొరియన్ భాషలో ఇంతకంటే మెరుగ్గా మాట్లాడుతానని ముఖ్యమంత్రి చెప్పటంతో కరతాళధ్వనులతో స్వాగతించారు. ఇదిలా ఉంటే తర్జుమా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రెజెంటేషన్‌ను బిజినెస్ సెమినార్‌కు హాజరైన పారిశ్రామిక వేత్తలకు కొరియన్ భాషలో అందజేయడం విశేషం. కొరియన్ పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకోవడానికి వారి భాషలోనే ఏపీ సానుకూలాంశాలను వివరించడం ద్వారా పెట్టుబడుల ఆకర్షణకు ముఖ్యమంత్రి తనదైన శైలిలో ప్రయత్నించారు. బిజినెస్ సెమినార్‌లో ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబును కౌన్సిల్ జనరల్ జియోంగ్ డియోక్ మిన్ సాదరంగా స్వాగతించారు. ముఖ్యమంత్రి బృందంలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, వాణిజ్యం, పరిశ్రమలు, ఆహార శుద్ధి శాఖల మంత్రి అమరనాథరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ అరోకియా రాజ్, ఈడీబీ సీఈవో జాస్తి కృష్ణకిశోర్, ఏపీఐఐసీ ఎండీ అహ్మద్ బాబు ఉన్నారు.

చంద్రబాబు పాలన అవినీతిమయం

వైసీపీ పరిశీలకుడు భూమా కరుణాకర్ రెడ్డి

పాచిపెంట, డిసెంబర్ 5: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పాలన అవినీతిమయమని వైసీపీ విజయనగరం, విశాఖ జిల్లాల పరిశీలకుడు భూమన కరుణాకరరెడ్డి విమర్శించారు. విజయనగరం జిల్లా, పాచిపెంట మండలంలోని పాంచాలి గ్రామంలో మంగళవారం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హత్యారాజకీయాలకు ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. రెండునెలల కిందట పత్తికొండ నియోజకవర్గంలో నారాయణరెడ్డిని అతికిరాతంగా చంపించారని ఆరోపించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి అనేక సంక్షేమ పథకాలను పెట్టి ప్రజలు గుండెల్లో చెరగని ముద్రగా నిలిచారన్నారు. రాష్ట్ర అభివృద్ధి జగన్మోహనరెడ్డితోనే సాధ్యమన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నవరత్నాల పథకాలను అమలు చేస్తారని, అమ్మ ఒడి, రైతు రుణమాఫీ, ఫీజురియంబర్స్‌మెంట్ వంటి బృహత్తర పథకాలను అమలు చేయనున్నారని తెలిపారు.

మనస్తాపంతో విద్యార్థిని ఆత్మహత్య!

చోడవరం, డిసెంబర్ 5: విశాఖపట్నం జిల్లాలో పరీక్షలు సక్రమంగా రాయలేదనే మనస్తాపంతో విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. చోడవరం మండలంలోని గాంధీగ్రామ పంచాయతీ, లక్ష్మీనగర్‌కు చెందిన రిట్టా హరిత (19) ఇక్కడి ఒక ప్రైవేట్ కళాశాలలో బీఎస్‌సీ డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతోంది. మంగళవారం కెమిస్ట్రీ పరీక్ష రాసి ఇంటికి వచ్చిన హరిత కుటుంబ సభ్యులతో పరీక్ష సరిగ్గా రాయలేకపోయానని, అందరి ముందు చులకనగా ఉంటుందేమోనని చెప్పి బాధపడింది. తల్లి లక్ష్మీనర్సయ్యమ్మ, సోదరుడు బాలనారాయణలు సర్దిచెప్పారు. చదువు కుంటానని చెప్పి, సాయంత్రం ఐదుగంటలకు సమీపంలోని అక్క బాసర లీలావాణి ఇంటికి వెళ్ళింది. హరిత ఎంతసేపటికీ రాకపోవడంతో అక్క కుమార్తె దేదీప్యను పంపించారు. తలుపులు వేసి ఉండటంతో కిటికీలో నుండి లోనికి చూసింది. ఫ్యాన్‌కు ఉరిపోసుకున్న అక్కను చూసి, దేదీప్య గట్టిగా కేకలు వేస్తూ అమ్మమ్మకు చెప్పింది. హరిత సోదరుడు బాలనారాయణ మంగళవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కర్నాటకలో జేడీఎస్ అధికారంలోకి వస్తుంది

మాజీ ప్రధాని దేవెగౌడ

బళ్ళారి, డిసెంబర్ 5: కర్నాటకలో జేడీయస్ సొంతంగా అధికారంలోకి వస్తుందని మాజీ ప్రధాని, పార్టీ జాతీయ అధ్యక్షుడు దేవెగౌడ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ జాతీయ పార్టీతో పొత్తు పెట్టుకోబోమని ఆయన అన్నారు. బళ్ళారిలో మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో తమ పార్టీ బలంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీకి దీటుగా ఓట్లు సాధించి అధికారం చేజిక్కించుకుంటామన్నారు. అన్ని జిల్లాల్లో పర్యటించి కార్యకర్తలను ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీజేపీ అవినీతి అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని, ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులు, ప్రజలు జేడీఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారన్నారు. సమావేశంలో జేడీఎస్ జాతీయ కార్యాధ్యక్షులు పీజీఆర్.సిద్యా, ప్రధానకార్యదర్శి జప్తుల్లాఖాన్, మాజీ ఎమ్మెల్యే వెంకటరావు నాడగౌడ, జిల్లా అధ్యక్షులు కె.శివప్ప, ప్రతాప్‌రెడ్డి, మీనళ్ళి తాయణ్ణ తదితరులు పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం

విశాఖపట్నం, డిసెంబర్ 5: ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఈ మేరకు ఇక్కడి వాతావరణ కేంద్రం మంగళవారం రాత్రి పేర్కొంది. రానున్న 12 గంటల్లో ఇది వాయిగుండంగా మారే అవకాశం ఉందని, మరో 48 గంటల్లో తీవ్ర వాయిగుండంగా మారి, ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాల మీదుగా దీనిని ప్రభావం చూపనుంది. భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

వచ్చేనెల 27 నుంచి నిరవధిక సమ్మె

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక నిర్ణయం



విజయవాడలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ప్రదర్శన

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, డిసెంబర్ 5: విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు కన్నెర్ర జేశారు. ఉద్యోగాల క్రమబద్ధీకరణ, వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విజయవాడలో చేపట్టిన 'కరెంటోళ్ల సమర భేరి' దద్దరిల్లింది. ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య వేదిక ఆధ్వర్యాన తలపెట్టిన ఆందోళనకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌లలో పని చేస్తున్న వేలాది మంది కార్మిక లోకం తరలివచ్చింది. డిమాండ్ల సాధన కోసం వచ్చే జనవరి 27వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని ఈ సభలో నిర్ణయించారు. అంతకుముందు విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి గాంధీనగర్, అలంకార్ సెంటర్ మీదుగా జింఖానా గ్రౌండ్ వరకు భారీ ప్రదర్శన నడుమ కార్మికులు కదంతొక్కారు. కార్మికులకు మద్దతుగా సీపీఎం, వైసీపీ, సీపీఐ నేతలు, ఏఐటీయుసి, సీఐటీయు, పలు విద్యుత్ కార్మిక, ఉద్యోగ యూనియన్లు ఆందోళనలో పాల్గొన్నారు. జింఖానా గ్రౌండ్‌లో ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య వేదిక చైర్మన్ పీ ఖాసీ మధుబాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో పలు పార్టీల నేతలు, కార్మిక సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. ప్రజలకూ, కార్మికులకూ చంద్రబాబు వాగ్దానాలు చేసి బాకీ పడ్డారని, వాటిని తీర్చాల్సిన బాధ్య త అయనపై ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పీ మధు పేర్కొన్నారు.

కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటూ వారికి వేతనాల్విడంలో అలసత్వం ఏమిటని ప్రశ్నించారు. చంద్రన్న మాల్స్ పేరిట రిలయన్స్‌కు రూ. 8వేల కోట్ల వ్యాపారం అప్పగించి భవిష్యత్‌లో రేషన్ దుకాణాల మూసివేతకు ప్రభుత్వం కుట్ర పన్నిందని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జల్లి విల్సన్ మాట్లాడుతూ వచ్చే జనవరి 27 నుంచి విద్యుత్ కార్మికులు చేపట్టనున్న నిరవధిక సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ ఓబులేసు మాట్లాడుతూ కరెంటోళ్లతో పెట్టుకుంటే కాలిపోతుందని ప్రభుత్వం గుర్తెరగాలని హెచ్చరించారు. సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గఫూర్ మాట్లాడుతూ విద్యుత్ రంగానికి చెందిన ట్రాన్స్‌కో, డిస్కమ్, జెన్‌కోకు చెందిన 24వేల మంది కార్మికులు 15 ఏళ్ళుగా వెట్టిచాకిరీతో శ్రమదోపిడీకి గురువుతున్నారని అన్నారు. కాగా డిసెంబర్ 10 నుంచి 5వ తేదీ వరకు జిల్లా సదస్సులు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. జనవరి 18వ తేదీ నుంచి జిల్లా, డివిజన్ కేంద్రాల్లో రిలే నిరాహారదీక్షలు, 24 నుంచి విజయవాడ కేంద్రంగా నిరవధిక నిరాహార దీక్షలు, 27వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి కాంట్రాక్టు కార్మికులంతా సమ్మెలోకి వెళ్లాలని ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. కాంట్రాక్టు కార్మికులను విద్యుత్ సంస్థల్లో విలీనం చేయాలని, సమాన పనికి సమాన వేతనమివ్వాలని, మరణించిన కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా, సంస్థలో ఉద్యోగమివ్వాలని, సర్వీసు ఔట్‌సోర్సింగ్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

గిరిజన మహిళల ఉపాధి కోసం 'ఉజ్వల'

నర్సింగ్ శిక్షణకు 100 మంది ఎంపిక



శిక్షణకు ఎంపికైన మహిళలు

ఆంధ్రభూమి బ్యూరో

విశాఖపట్నం, డిసెంబర్ 5: గిరిజన మహిళలకు ఉపాధి కల్పించడం ద్వారా వారిని, సమాజ వ్యతిరేక శక్తుల ప్రలోభాలకు లోనుకాకుండా పోలీసులు సరికొత్త పంథాను అనుసరిస్తున్నారు. కేవలం ఉపాధి లేమి కారణంగానే గిరిజనులు ఇతర మార్గాలను ఎంచుకుంటున్నారని భావించిన యంత్రాంగం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగానే టెన్త్ నుంచి డిగ్రీ చదువుకున్న గిరిజన మహిళలకు నర్సింగ్ కోర్సుల్లో శిక్షణ ఇప్పించి ఉద్యోగవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. తొలి విడతగా విశాఖ జిల్లా ఏజెన్సీ మండలాలైన మారుమూల గ్రామాల నుంచి 100 మంది యువతులను ఎంపిక చేశారు. వీరిలో తొలి దశలో 35 మంది యువతులను శ్రీకాకుళం జిల్లా రాజాంలోని జీఎంఆర్ రాజ్యలక్ష్మి ఫౌండేషన్ సహకారంతో ఉచిత నర్సింగ్ శిక్షణ ఇప్పిస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న యువతులకు ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ తరపున హైదరాబాద్‌లో ఉద్యోగాలు కల్పిస్తారు. నెలకు రూ.10 వేల వేతనంతో ఉద్యోగాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తారు. శిక్షణ సందర్భంగా వీరికి జీఎంఆర్ రాజ్యలక్ష్మి ఫౌండేషన్ ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పిస్తారు. ఎంపికైన వీరిని జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) జి.శ్రీకాంత్ మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి తీసుకువచ్చారు. ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, అదనపు ఎస్పీ సిద్ధార్థ కౌసల్ గిరిజన యువతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

1వ పేజీ తరువాయి

అయోధ్య విచారణ ఆపలేం

వేయటం సాధ్యం కాదని స్పష్టం చేసింది. అయోధ్య రామమందిర వివాదానికి సంబంధించిన పత్రాలు సక్రమంగా లేనందున విచారణ వాయిదా వేయాలని సున్ని వక్ఫ్ బోర్డు డిమాండ్ చేసింది. ఈ కేసును 2019 లోక్‌సభ ఎన్నికల తరువాత చేపట్టడం అందరికీ మంచిదని సిబల్ వాదించారు. కపిల్ సిబల్ మంగళవారం సుప్రీం కోర్టులో చేసిన డిమాండ్‌ను బీజేపీ తీవ్రంగా ఖండించింది. సుప్రీం కోర్టులో సున్ని వక్ఫ్ బోర్డు తరపున మాట్లాడకుండా కాంగ్రెస్ తరపున సిబల్ వాదిస్తున్నారని ఆరోపించింది. రామమందిరం నిర్మాణానికి, 2019లో జరిగే లోక్‌సభ ఎన్నికలతో ఉన్న సంబంధమేమిటని బీజేపీ ప్రశ్నించింది. కాంగ్రెస్ మొదటి నుంచీ రామమందిరం అంశాన్ని రాజకీయం చేస్తోందని దుయ్యబట్టింది. కపిల్ సిబల్ సుప్రీం కోర్టులో చేసిన వాదనపై కాంగ్రెస్ నోరు విప్పాలని డిమాండ్ చేసింది. ఆయన సున్ని వక్ఫ్‌బోర్డు తరపున వాదిస్తున్నారా? లేక కాంగ్రెస్ తరపున వాదిస్తున్నారా? అనేది కపిల్ సిబల్ స్పష్టం చేయాలని డిమాండ్ చేసింది. రామమందిరం వివాదంపై ప్రారంభమైన విచారణ 2019లో జరిగే లోక్‌సభ ఎన్నికలను ప్రభావితం చేస్తుందనటం రాజకీయం కాదా? అని బీజేపీ ప్రశ్నించింది. కాంగ్రెస్ మొదటినుంచీ మైనారిటీలను తన రాజకీయం కోసం వాడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదిలావుంటే అయోధ్య వివాదంపై సిబల్ సుప్రీం కోర్టులో చేసిన వాదనతో తమకెలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ ప్రకటించింది.

సిబల్ తాజా ప్రతిపాదన వల్ల తమకు రాజకీయంగా నష్టం కలుగుతుందని కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలిసింది. అందుకే కాంగ్రెస్ ప్రతినిధి అజయ్‌కుమార్ ఏఐసీసీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ కపిల్ సిబల్ ఒక న్యాయవాదిగా సుప్రీం కోర్టులో సున్ని వక్ఫ్ బోర్డు తరపున వాదిస్తున్నారు తప్ప కాంగ్రెస్ తరపున కాదనేది గ్రహించాలని వివరించారు. కపిల్ సిబల్ లాయరుగా కోర్టుల్లో చేసే వాదనలతో కాంగ్రెస్‌కు ఎలాంటి సంబంధం ఉండదని అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. కపిల్ సిబల్ మాదిరిగానే బీజేపీకి సంబంధించిన పలువురు అడ్వకేట్ నాయకులు మంగం ఎగుమతి సంస్థల తరపున వివిధ కోర్టులో వాదించటం లేదా? అని కాంగ్రెస్ ఎదురు ప్రశ్నించింది. బీజేపీ మొదటినుంచీ రామమందిరం నిర్మాణం అంశాన్ని రాజకీయం చేస్తోందని అజయ్‌కుమార్ ఆరోపించారు. సుప్రీం కోర్టులో కపిల్ సిబల్ వాదనలను ఒక అడ్వకేట్ వాదనగా తీసుకోవాలి తప్ప ఒక రాజకీయ పార్టీ వాదనగా తీసుకోరాదని ఆయన స్పష్టం చేశారు.

టీటీడీ వాహనంలో చర్చికి..

ఈ వాహనాన్ని కేటాయించినట్లు తేలింది. టీటీడీ సంస్థలో పనిచేస్తూ హైందవులు హుండీలో సమర్పిస్తున్న కానుకలతో ఒనగూరే నిధులతో వేతనాలు తీసుకుంటూ టీటీడీ వాహనంలోనే చర్చికి వెళ్లడాన్ని సగటు హైందవులు జీర్ణించుకోలేకపోతున్నారు. టీటీడీలో హైందవులతోపాటు వివిధ మతాలకు చెందిన వారు వివిధ స్థాయిల్లో పనిచేస్తున్నారు. హైందవేతరులు తిరుమలలో విధులు నిర్వహించే విధానాన్ని టీటీడీ దాదాపు నిషేధించిందనే చెప్పాలి. టీటీడీకి సంబంధించి తిరుపతితో పాటు వివిధ ప్రాంతాల్లో హిందువులుగా ఉండి క్రైస్తవ మతాన్ని స్వీకరించి వివిధ స్థాయిలో పనిచేస్తున్నారు. తిరుపతిలో పనిచేయడానికి టీటీడీ నుంచి ఎలాంటి నిబంధనలు లేవు. టీటీడీ కేటాయించిన హైర్ వాహనాన్ని డిప్యూటీ స్థాయి అధికారి తన స్వప్రయోజనాల కోసం వినియోగించుకోవడం ఒక ఎత్తయితే, ఆ వాహనాన్ని చర్చికి తీసుకువెళ్లడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆమె ఒక ప్రైవేట్ వాహనంలో వెళ్లి ఉన్నా, లేదా తన వాహనానికి ఉంచుకుని ఉన్న టీటీడీ అనే బోర్డును తీసేసినా ఈ విమర్శలు వచ్చేవి కాదు. తననెవరు ప్రశ్నిస్తారులే అనే ధీమాతో ఆమె ఈ వాహనాన్ని తీసుకువెళ్లడానికి సాహసించిందనే వివరాలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై హిందూ చైతన్య సమితి, తిరుమల తిరుపతి సంరక్షణ సమితిలు మండిపడుతున్నాయి. వెంటనే ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ హిందూ చైతన్య సమితి అధ్యక్షుడు తుమ్మా ఓంకార్ ఆధ్వర్యంలో అలిపిరి వద్ద మంగళవారం ప్లకార్డులు చేతపట్టుకుని నిరసన తెలిపారు. టీటీడీలో 1500 మంది అన్యమతస్థులు పనిచేస్తున్నారని, వెంటనే వారిని తొలగించాలన్నారు. వీరికి సహకరిస్తున్న జేఈఓను బదిలీ చేయాలన్నారు.

తెలుగు ఉప్పొంగేలా..

నిర్వహిస్తామని కడియం వెల్లడించారు.

6.9వేల మంది ప్రతినిధులుగా నమోదు

ప్రపంచ తెలుగు మహాసభలకు 6900 మంది తమ పేర్లను ప్రతినిధులుగా నమోదు చేసుకున్నారని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి తెలిపారు. ప్రతినిధుల నమోదు కార్యక్రమం మంగళవారం రాత్రితో ముగిసిందని, ఆన్‌లైన్ ద్వారా 4,293 మంది, నేరుగా 2,611 మంది పేర్లు నమోదు చేసుకున్నారన్నారు.

రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తామని, మహాసభల ప్రాంగణాల వద్ద ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతినిధులందరికీ మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యాలు ఉచితంగా అందిస్తామన్నారు. బస చేసేందుకు ప్రతినిధులు కోరిన హోటళ్లలో తక్కువ ధరలకు గదులు కేటాయిస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వివిధ కమిటీలను సాహిత్య అకాడమీ ఏర్పాటు చేసిందని సిధారెడ్డి వివరించారు. పద్యకవిత కమిటీ, వచన కవిత కమిటీ, కథాసాహిత్య కమిటీ, సాహిత్య విమర్శ కమిటీలను ఏర్పాటు చేశారు.

62మంది పేర్లతో తోరణాలు

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా 62 మంది ప్రముఖుల పేర్లతో హైదరాబాద్‌లోని వేర్వేరుచోట్ల తోరణాలను ఏర్పాటు చేస్తున్నారు. హాల చక్రవర్తి, పంప మహాకవి, మల్లియ రేచన, విద్యానాథుడు, పాల్కురికి సోమన, బమ్మెర పోతన, గోన బుద్ధారెడ్డి, కవయిత్రి కుప్పాంబిక, గౌరన, మారన, మడికి సింగన, కొరవి గోపరాజు, కామినేని మల్లారెడ్డి, సింహగిరి కృష్ణమాచార్యులు, సర్వజ్ఞసింగభూపాలుడు, చరిగొండ ధర్మన్న, ఏకామ్ర నాథ, మరిగంటి సింగరాచార్యులు, అద్దంకి గంగాధర కవి, పొన్నగంటి తెలగన్న, సారంగుతమ్మయ, సురభి మాధవరాయలు, ఎలకూచి బాలసరస్వతి, భక్తకవి రామదాసు, శేషప్ప కవి, వరకవి సిద్ధప్ప, రాకమచర్ల వేంకటదాసు, దున్న ఈద్దాసు, గడ్డం రామదాసు, సురవరం ప్రతాపరెడ్డి, వట్టికోట ఆళ్వారు స్వామి, రావిచెట్టు రంగారావు, పజాకవి కాళోజి, ఒద్దిరాజు సోదరులు, బండారు అచ్చమాంబ, బూర్గుల రామకృష్ణారావు, పి.వి. నరసింహారావు, దాశరథి కృష్ణమాచార్య, డాక్టర్ సి. నారాయణరెడ్డి, డాక్టర్ బిరుదురాజు రామరాజు, పాకాల యశోదారెడ్డి, నన్నయ, తిక్కన, ఎర్రాప్రగడ, శ్రీనాథ మహాకవి, అల్లసాని పెద్దన, వేమన, తిరుపతి వేంకటకవులు, అన్నమాచార్య, గురజాడ అప్పారావు, శ్రీశ్రీ, గుర్రం జాషువా, గంగుల శాయిరెడ్డి, పల్లా దుర్గయ్య, వానమామలై వరదాచార్యులు, అరిగె రామస్వామి, దైదమేములపల్లి దేవేందర్, అలిశెట్టి ప్రభాకర్, మల్కిభరాముడు, గూడ అంజయ్య పేర్లతో తోరణాలను ఏర్పాటు చేస్తున్నామని నందిని సిధారెడ్డి తెలిపారు.

భగ్గుమన్న బీసీలు

మాత్రమే రిజర్వేషన్లు కల్పించగా వారు స్థానిక సంస్థల్లో 4 శాతం కాకుండా మొత్తం 34 శాతంలో పోటీ చేస్తున్నారన్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం కాపులకు కేవలం విద్య, ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం నూరుశాతం బీసీలను మోసగించడమేనన్నారు. విజయవాడలో ఈనెల 7న బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వైకె, కె క్రాంతికుమార్, ఆది శేషు, కన్న మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

చర్చించాకే.. ఏదైనా!

తగు నిర్ణయం తీసుకుంటారు. మంత్రి దేవినేని ఉమా మంగళవారం రాత్రి నితిన్ గడ్కరీని కలిసి చర్చించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర మంత్రితో చర్చించామన్నారు. పెండింగ్ నిధులు దాదాపు 618 కోట్లు విడుదలకు గడ్కరీ అంగీకరించారన్నారు. తొలుత కేంద్ర జలవనుల శాఖ, రాష్ట్ర జలవనరుల శాఖ సీనియర్ అధికారులు, పోలవరం కాంట్రాక్టర్ ట్రాన్స్‌ట్రాయ్, ఐదుగురు సబ్ కాంట్రాక్టర్లు నిర్మాణ పనుల తీరుపై ఉన్నతస్థాయి సమీక్ష జరిపారు. ఈ సందర్భంలోనే కొరియా టూర్‌లోవున్న చంద్రబాబు గడ్కరీతో పావుగంట ఫోన్‌లో మాట్లాడారని ఉమ వెల్లడించారు. లోయర్ కాపర్ డ్యాం నిర్మాణం, ఎల్ అండ్ టి చెల్లింపులకు సంబంధించి పెండింగ్ సమస్యలను ముగ్గురు సభ్యుల సాంకేతిక కమిటీ పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకుంటుందని గడ్కరీ చెప్పినట్టు ఉమా వెల్లడించారు. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి వీలైనంత త్వరగా నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. పెండింగ్ డ్రాయింగ్‌లనూ త్వరగా పూర్తి చేస్తారన్నారు. 2018నాటికి గ్రావిటీతో నీరిచ్చే లక్ష్యాన్ని సాధించేందుకు అందరం కృషి చేస్తున్నామని దేవినేని ఉమ అన్నారు. అప్పర్ కాపర్ డ్యాం నిర్మాణం ఆలస్యమయ్యేందుకు వీల్లేదని గడ్కరీ స్పష్టం చేశారన్నారు. అప్పర్ కాపర్ డ్యాం నిర్మాణానికి సంబంధించి నిపుణుల కమిటీ ఈనెల 7న రాజమహేంద్రవరంలో సమావేశమవుతోందని దేవినేని ఉమ వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయాన్ని రాజమహేంద్రవరానికి వెంటనే బదిలీ చేయాలని గడ్కరీ ఆదేశించారన్నారు. సీఎం చంద్రబాబు కొరియా పర్యటన నుంచి తిరిగి రాగానే జాయింట్ కమిటీతో సమావేశమై అన్ని అంశాలపై చర్చలు జరుపుతారని ఉమ అన్నారు.

ఏజెన్సీలు, సబ్ ఏజెన్సీలు, పోలవరం అథారిటీ, కేంద్ర జల సంఘం వద్ద డిజైన్లకు సంబంధించి పెండింగ్‌లోవున్న విషయాలు, కాపర్ డ్యాం వ్యవహారం సమస్యలపై దాదాపు రెండున్నర గంటలపాటు చర్చించామన్నారు. నితిన్ గడ్కరీ మరోసారి చంద్రబాబుతో ప్రస్తుత అంశాలపై లోతుగా చర్చిస్తారన్నారు. పోలవరం ప్రాజెక్టు సైట్ వద్దే సమావేశమై అన్ని అంశాలనూ పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకుందామని గడ్కరీ స్పష్టం చేసినట్టు ఉమా వెల్లడించారు. 2018లోగా గ్రావిటీతో నీరు ఇచ్చేందుకు అవసరమైన నిర్ణయాలను ప్రస్తుత భేటీలో తీసుకున్నామన్నారు. కాంక్రీట్ పనులను వేగవంతం చ

క్రీడ

శ్రీలంక ఎదురీత

విజయ లక్ష్యం 410 ● 3 వికెట్లకు 31



న్యూఢిల్లీ, డిసెంబర్ 5: భారత్‌తో ఇక్కడి ఫిరోజ్ షా కోట్లా మైదానంలో జరుగుతున్న చివరి, మూడో టెస్టులో శ్రీలంక ఎదురీదుతోంది. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను ఐదు వికెట్లకు 246 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, 410 పరుగుల విజయలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన లంక నాలుగో రోజు, మంగళవారం ఆట ముగిసే సమయానికి 31 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయింది. చివరి రోజైన బుధవారం ఈ జట్టు భారత్ బౌలింగ్‌ను ఎంత వరకూ సమర్థంగా ఎదుర్కొని, చేతిలో ఉన్న ఏడు వికెట్లకు ఇంకా 379 పరుగులు సాధిస్తుందో చూడాలి. ప్రస్తుత పరిస్థితుల్లో టీమిండియాదే పైచేయిగా కనిపిస్తున్నది. శ్రీలంక విజయం మాట ఎలావున్నా, చివరి రోజు మొత్తం ఆలౌట్ కాకుండా జాగ్రత్త పడి, మ్యాచ్‌ని డ్రా చేసుకుంటే ఒక అద్భుతాన్ని సాధించినట్టే అవుతుంది.

భారత్ తొలి ఇన్నింగ్స్‌ను ఏడు వికెట్లకు 536 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, అందుకు సమాధానంగా మొదటి ఇన్నింగ్స్‌ను మొదలు పెట్టిన శ్రీలంక సోమవారం ఆట ముగిసే సమయానికి తొమ్మిది వికెట్లు కోల్పోయి 356 పరుగులు చేసింది. మంగళవారం ఈ ఓవర్‌నైట్ స్కోరుతో ఆటను కొనసాగించి, 135.3 ఓవర్లలో 373 పరుగులకు ఆలౌటైంది. మూడో రోజు ఆటలోనే సెంచరీ చేసిన కెప్టెన్ దినేష్ చండీమల్ మంగళవారం 150 పరుగుల మైలురాయిని అధిగమించాడు. 361 బంతులు ఎదుర్కొన్న అతను 21 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 164 పరుగులు చేసి, ఇషాంత్ శర్మ బౌలింగ్‌లో శిఖర్ ధావన్ క్యాచ్ పట్టగా పెవిలియన్ చేరాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీతో కదంతొక్కిన కెప్టెన్ విరాట్ కోహ్లీ సరిగ్గా అర్ధ సెంచరీ చేసి వెనుదిరిగాడు. వేగంగా స్కోరును పెంచడమే లక్ష్యంగా ఎంచుకున్న అతను 58 బంతుల్లోనే 50 పరుగులు చేసి, లాహిరు గామగే బౌలింగ్‌లో సురంగ లక్మల్ క్యాచ్ అందుకోగా పెవిలియన్ చేరాడు. చివరిలో రోహిత్ శర్మ (49 బంతుల్లో 50 పరుగులు) అర్ధ శతకం పూర్తయిన వెంటనే ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేస్తున్నట్టు కోహ్లీ ప్రకటించాడు. అప్పటికి భారత్ స్కోరు 62.2 ఓవర్లలో ఐదు వికెట్లకు 246 పరుగులు. రోహిత్‌తోపాటు రవీంద్ర జడేజా (4) నాటౌట్‌గా ఉన్నాడు. బౌలింగ్‌కు దిగిన ఐదుగురు బౌలర్లు, సురంగ లక్మల్, లాహిరు గామగే, దిల్‌రువాన్ పెరెరా, ధనంజయ డిసిల్వా, లక్షన్ సండాకన్, తలా ఒక వికెట్ పంచుకున్నారు.


శిఖర్ ధావన్

భారత కెప్టెన్ కోహ్లీ 410 పరుగుల లక్ష్యాన్ని తమ ముందు ఉంచడం ద్వారా విసిరిన సవాలును స్వీకరించిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌ను ఆచితూచి ఆడేందుకు ప్రయత్నించింది. అయితే, 14 పరుగుల వద్ద సదీర సమరవిక్రమ ఔట్ కావడంతో కంగుతిన్నది. 15 బంతులు ఎదుర్కొని, ఐదు పరుగులు చేసిన అతనిని అజింక్య రహానే క్యాచ్ పట్టగా మహమ్మద్ షమీ పెవిలియన్‌కు పంపాడు. ఆతర్వాత రవీంద్ర జడేజా ఒకే ఓవర్‌లో దిముత్ కరుణరత్నే (13), సురంగ లక్మల్ (0) వికెట్లను కూల్చడంతో శ్రీలంక కష్టాల్లో పడింది. విజయానికి ఆ జట్టు ఇంకా 379 పరుగులు చేయాలి. ఏడు వికెట్లు చేతిలో ఉన్నాయి.

ధావన్, కోహ్లీ, రోహిత్ అర్ధ శతకాలు

మొదటి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టి, 10 పరుగుల స్కోరువద్ద మొదటి వికెట్‌ను మురళీ విజయ్ రూపంలో కోల్పోయింది. అతను తొమ్మిది పరుగులు చేసి, వికెట్‌కీపర్ నిరోషన్ డిక్‌విల్లా క్యాచ్ అందుకోగా, సురంగ లక్మల్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఈ సిరీస్‌లో వరుసగా విఫలమవుతున్న అజింక్య రహానే మరోసారి అభిమానులను నిరాశ పరిచాడు. 37 బంతులు ఎదుర్కొన్న అతను 10 పరుగులు చేసి, దిల్‌రువాన్ పెరెరా బౌలింగ్‌లో లక్షన్ సండాకన్‌కు చిక్కాడు. సెకండ్ డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన చటేశ్వర్ పుజారాతో కలిసి ఓపెనర్ శిఖర్ ధావన్ జట్టు స్కోరు వంద పరుగుల మైలురాయిని దాటించాడు. స్కోరు 106 పరుగుల వద్ద ధనంజయ డిసిల్వా బౌలింగ్‌లో ఏంజెలో మాథ్యూస్‌కు క్యాచ్ ఇచ్చి ఔటైన పుజారా 66 బంతుల్లో 49 పరుగులు చేశాడు. అతని స్కోరులో ఐదు ఫోర్లు ఉన్నాయి. టాప్ స్కోరర్‌గా నిలిచిన ధావన్ 91 బంతుల్లో, ఐదు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 67 పరుగులు సాధించాడు. లక్షన్ సండాకన్ బౌలింగ్‌లో షాట్‌కు ప్రయత్నించిన అతను సకాలంలో క్రీజ్‌లో చేరుకోలేక, వికెట్‌కీపర్ నిరోషన్ డిక్‌విల్లా స్టంప్ చేయడంతో పెవిలియన్ చేరాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీతో కదంతొక్కిన కెప్టెన్ విరాట్ కోహ్లీ సరిగ్గా అర్ధ సెంచరీ చేసి వెనుదిరిగాడు. వేగంగా స్కోరును పెంచడమే లక్ష్యంగా ఎంచుకున్న అతను 58 బంతుల్లోనే 50 పరుగులు చేసి, లాహిరు గామగే బౌలింగ్‌లో సురంగ లక్మల్ క్యాచ్ అందుకోగా పెవిలియన్ చేరాడు. చివరిలో రోహిత్ శర్మ (49 బంతుల్లో 50 పరుగులు) అర్ధ శతకం పూర్తయిన వెంటనే ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేస్తున్నట్టు కోహ్లీ ప్రకటించాడు. అప్పటికి భారత్ స్కోరు 62.2 ఓవర్లలో ఐదు వికెట్లకు 246 పరుగులు. రోహిత్‌తోపాటు రవీంద్ర జడేజా (4) నాటౌట్‌గా ఉన్నాడు. బౌలింగ్‌కు దిగిన ఐదుగురు బౌలర్లు, సురంగ లక్మల్, లాహిరు గామగే, దిల్‌రువాన్ పెరెరా, ధనంజయ డిసిల్వా, లక్షన్ సండాకన్, తలా ఒక వికెట్ పంచుకున్నారు.

భారత కెప్టెన్ కోహ్లీ 410 పరుగుల లక్ష్యాన్ని తమ ముందు ఉంచడం ద్వారా విసిరిన సవాలును స్వీకరించిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌ను ఆచితూచి ఆడేందుకు ప్రయత్నించింది. అయితే, 14 పరుగుల వద్ద సదీర సమరవిక్రమ ఔట్ కావడంతో కంగుతిన్నది. 15 బంతులు ఎదుర్కొని, ఐదు పరుగులు చేసిన అతనిని అజింక్య రహానే క్యాచ్ పట్టగా మహమ్మద్ షమీ పెవిలియన్‌కు పంపాడు. ఆతర్వాత రవీంద్ర జడేజా ఒకే ఓవర్‌లో దిముత్ కరుణరత్నే (13), సురంగ లక్మల్ (0) వికెట్లను కూల్చడంతో శ్రీలంక కష్టాల్లో పడింది. విజయానికి ఆ జట్టు ఇంకా 379 పరుగులు చేయాలి. ఏడు వికెట్లు చేతిలో ఉన్నాయి.

స్కోరుబోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: 127.5 ఓవర్లలో 7 వికెట్లకు 536 డిక్లేర్డ్ (మురళీ విజయ్ 155, విరాట్ కోహ్లీ 243, రోహిత్ శర్మ 65, లాహిరు గామగే 2/95, దిల్‌రువాన్ పెరెరా 1/145, లక్షన్ సండాకన్ 4/167).

శ్రీలంక తొలి ఇన్నింగ్స్ (ఓవర్‌నైట్ స్కోరు 9 వికెట్లకు 356): దిముత్ కరుణరత్నే సి వృద్ధిమాన్ సాహా బి మహమ్మద్ షమీ 0, దిల్‌రువాన్ పెరెరా ఎల్‌బి రవీంద్ర జడేజా 42, ధనంజయ డిసిల్వ ఎల్‌బి ఇషాంత్ శర్మ 1, ఏంజెలో మాథ్యూస్ సి వృద్ధిమాన్ సాహా బి రవిచంద్రన్ అశ్విన్ 111, దినేష్ చండీమల్ సి శిఖర్ ధావన్ బి ఇషాంత్ శర్మ 164, సదీర సమరవిక్రమ సి వృద్ధిమాన్ సాహా బి ఇషాంత్ శర్మ 33, రోషన్ సిల్వ సి శిఖర్ ధావన్ బి రవిచంద్రన్ అశ్విన్ 0, నిరోషన్ డిక్‌విల్లా బి రవిచంద్రన్ అశ్విన్ 0, సురంగ లక్మల్ సి వృద్ధిమాన్ సాహా బి మహమ్మద్ షమీ 5, లాహిరు గామగే ఎల్‌బి రవీంద్ర జడేజా 1, లక్షన్ సండాకన్ 0 నాటౌట్, ఎక్స్‌ట్రాలు 16, **మొత్తం (135.3 ఓవర్లలో ఆలౌట్) 373.**

వికెట్ల పతనం: 1-0, 2-14, 2-75, 3-75, 4-256, 5-317, 6-318, 7-322, 8-331, 9-343, 10-373.

బౌలింగ్: మహమ్మద్ షమీ 26-6-85-2, ఇషాంత్ శర్మ 29.3-7-98-3, రవీంద్ర జడేజా 45-13-86-2, రవిచంద్రన్ అశ్విన్ 36-8-90-3.

భారత్ రెండో ఇన్నింగ్స్: మురళీ విజయ్ సి నిరోషన్ డిక్‌విల్లా బి సురంగ లక్మల్ 9, శిఖర్ ధావన్ స్టంప్డ్ నిరోషన్ డిక్‌విల్లా బి లక్షన్ సండాకన్ 67, అజింక్య రహానే సి లక్షన్ సండాకన్ బి దిల్‌రువాన్ పెరెరా 10, చటేశ్వర్ పుజారా సి ఏంజెలో మాథ్యూస్ బి ధనంజయ డి సిల్వ 49, విరాట్ కోహ్లీ సి సురంగ లక్మల్ బి లాహిరు గామగే 50, రోహిత్ శర్మ 50 నాటౌట్, రవీంద్ర జడేజా 7 నాటౌట్, **మొత్తం (52.2 ఓవర్లలో 5 వికెట్లకు) 246 డిక్లేర్డ్.**

వికెట్ల పతనం: 1-10, 2-29, 3-106, 4-144, 5-234.

బౌలింగ్: సురంగ లక్మల్ 14-3-60-1, లాహిరు గామగే 12.2-1-48-1, దిల్‌రువాన్ పెరెరా 11-0-54-1, ధనంజయ డి సిల్వ 5-0-31-1, లక్షన్ సండాకన్ 10-0-50-1.

శ్రీలంక రెండో ఇన్నింగ్స్: దిముత్ కరుణరత్నే సి వృద్ధిమాన్ సాహా బి రవీంద్ర జడేజా 13, సదీర సమరవిక్రమ సి అజింక్య రహానే బి మహమ్మద్ షమీ 5, ధనంజయ డిసిల్వ 13 నాటౌట్, సురంగ లక్మల్ బి రవీంద్ర జడేజా 0, ఏంజెలో మాథ్యూస్ 0 నాటౌట్, ఎక్స్‌ట్రాలు 0, **మొత్తం (16 ఓవర్లలో 3 వికెట్లకు) 31.**

వికెట్ల పతనం: 1-14, 2-31, 3-31.

బౌలింగ్: ఇషాంత్ శర్మ 3-0-6-0, మహమ్మద్ షమీ 3-1-8-1, రవిచంద్రన్ అశ్విన్ 5-2-12-0, రవీంద్ర జడేజా 5-2-5-2.


మైదానంలోనే వాంతి చేసుకున్న సురంగ లక్మల్‌ను బయటకు తీసుకెళుతున్న సహాయక సిబ్బంది



వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి!

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: న్యూఢిల్లీలో సాధారణ స్థాయికి మించి ఉన్న వాయు కాలుష్యంతో శ్రీలంక క్రికెటర్లు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చివరిదైన మూడో టెస్టులో మొదటి రోజే తమకు ఆడడం కష్టమవుతున్నదని, ఊపిరి కూడా సరిగ్గా అందడం లేదని పదే పదే ఫీల్డ్ అంపైర్లు నిగెల్ లాంగ్, జోల్ విల్సన్‌కు ఫిర్యాదు చేశారు. లంక కెప్టెన్ దినేష్ చండీమల్, ఇతర సభ్యులు ఆటకు మూడు పర్యాయాలు ఆటంకం కలిగించడంతో ఆగ్రహించిన విరాట్ కోహ్లీ తొలి ఇన్నింగ్స్‌ను అర్ధాంతరంగా డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే. రెండు, మూడు రోజుల్లోనూ వాయు కాలుష్యం తమను వేధిస్తున్నదంటూ లంక క్రికెటర్లు ఫిర్యాదు చేశారు. మాస్క్‌లు ధరించి మైదానంలోకి దిగారు. మూడో రోజు ఆటలో చండీమల్ వైద్య సాయం కోరితే, నాలుగో రోజైన మంగళవారం సురంగ లక్మల్ తీవ్ర అసౌకర్యానికి గురయ్యాడు. భారత్ రెండో ఇన్నింగ్స్ ఆడుతున్నప్పుడు, ఐదో ఓవర్ ముగిసిన తర్వాత లంక క్రికెటర్లంతా కాలుష్యం కారణంగా ఆటపై దృష్టి కేంద్రీకరించలేకపోయారు. లక్మల్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. అతను పిచ్‌పైనే వాంతి చేసుకోవడంతో, సహాయక బృందం వెంటనే వచ్చి, అతనిని తీసుకెళ్లారు. లక్మల్ స్థానంలో సబ్‌స్టిట్యూట్‌గా దసున్ షణక మైదానంలోకి దిగాడు. మొత్తం మీద ఢిల్లీలో వాయు కాలుష్యంతో ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్నట్టు శ్రీలంక క్రికెటర్లు పేర్కొనడం కొనసాగుతునే ఉంది. నాలుగో రోజు ఆటలో లక్మల్ వాంతి చేసుకోవడం లంక క్రికెటర్ల పరిస్థితికి అద్దం పడుతున్నదని ఆ జట్టు కోచ్ నిక్ పొథాస్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. వాంతి వస్తున్నట్టు తీవ్రమైన అసౌకర్యం నడుము తమ జట్టులోని ఆటగాళ్లు మైదానంలోకి వెళుతున్నారని అతను రెండు రోజుల క్రితమే పేర్కొన్నాడు. పొథాస్ హెచ్చరించినట్టే లక్మల్ వాంతి చేసుకోవడం ఇటు బీసీసీఐ, అటు శ్రీలంక క్రికెట్ (ఎస్‌ఎల్‌సీ) అధికారులను ఆందోళనకు గురి చేస్తున్నది.

'ఏ' గ్రేడ్ క్రికెటర్లకు జీతం రూ. 12 కోట్లు!

కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ, కోచ్ రవి శాస్త్రి ఇటీవలే బీసీసీఐ పాలనాధికారుల బృందం (సీఓఏ)ను కలిసి క్రికెటర్ల జీతాలు పెంచాల్సిందిగా కోరిన విషయం తెలిసిందే. అందుకు సీఓఏ సానుకూలంగా స్పందించినట్టు అప్పుడే సమాచారం వచ్చింది. బీసీసీఐ పాలక మండలి కొత్త జీతాలపై నిర్ణయం తీసుకుందని, త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తుందని తెలుస్తున్నది.

ప్రస్తుత కాంట్రాక్టులు

గ్రేడ్ 'ఏ' (ఏడాదికి 2 కోట్ల రూపాయలు): విరాట్ కోహ్లీ, మహేంద్ర సింగ్ ధోనీ, రవిచంద్రన్ అశ్విన్, అజింక్య రహానే, చటేశ్వర్ పుజారా, రవీంద్ర జడేజా, మురళీ విజయ్.

గ్రేడ్ 'బి' (ఏడాదికి కోటి రూపాయలు): రోహిత్ శర్మ, లోకేష్ రాహుల్, భువనేశ్వర్ కుమార్, మహమ్మద్ షమీ, ఇషాంత్ శర్మ, ఉమేష్ యాదవ్, వృద్ధిమాన్ సాహా, జస్‌ప్రీత్ బుమ్రా, యువరాజ్ సింగ్.

గ్రేడ్ 'సీ' (ఏడాదికి 50 లక్షల రూపాయలు): శిఖర్ ధావన్, అంబటి రాయుడు, అమిత్ మిశ్రా, మనీష్ పాండే, అక్షర్ పటేల్, కరుణ్ నాయర్, హార్దిక్ పాండ్య, ఆశిష్ నెహ్రా, కేదార్ జాదవ్, యుజువేంద్ర చాహల్, పార్థివ్ పటేల్, జయంత్ యాదవ్, మన్‌దీప్ సింగ్, ధవళ్ కులకర్ణి, శార్దూల్ ఠాకూర్, రిషభ్ పంత్.

ముంబయి, డిసెంబర్ 5: భారత క్రికెటర్ల జీతాన్ని భారీగా పెంచాలని భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) నిర్ణయించినట్టు సమాచారం. బోర్డు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఒక పత్రిక వెల్లడించిన వివరాల ప్రకారం 'ఏ' గ్రేడ్ క్రికెటర్లకు జీతం ఏడాదికి రెండు కోట్ల నుంచి 12 కోట్లకు పెరగనుంది. ప్రస్తుత కాంట్రాక్టులో టీమిండియా కెప్టెన్ సహా మొత్తం ఏడుగురు ఈ జాబితాలో ఉన్నారు. కాగా, 'బీ' గ్రేడ్ కాంట్రాక్టులో ఉన్న క్రికెటర్ల ఇకపై ఏడాదికి 8 కోట్ల రూపాయలు లభిస్తాయి. ప్రస్తుతం వారికి కోటి రూపాయలు ఇస్తున్నారు. అదే విధంగా 'సీ' గ్రేడ్ క్రికెటర్ల జీతం 50 లక్షల నుంచి 4 కోట్ల రూపాయలకు పెరుగుతుంది. ఆస్ట్రేలియా క్రికెటర్లు ఏడాదికి సుమారు 12 కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారని, కాబట్టి వారితో సమానంగా భారత క్రికెటర్లకు కూడా ఇవ్వాలని బీసీసీఐ తీర్మానించిందని సమాచారం. ఈ జీతం కాకుండా క్రికెటర్లు టెస్టుకు 15 లక్షలు, వన్డే మ్యాచ్‌కి 6 ఆరు లక్షలు, టి-20 మ్యాచ్‌కి 3 లక్షల రూపాయలు చొప్పున అదనంగా సంపాదించుకుంటారు. కెప్టెన్ కోహ్లీ, మాజీ

యాషెస్‌లో హోరాహోరీ

ఇంగ్లాండ్ 4 వికెట్లకు 176 ● లక్ష్యం 354

అడిలైడ్, డిసెంబర్ 5: ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య యాషెస్ సిరీస్ రెండో టెస్టు హోరాహోరీగా సాగుతున్నది. ఇంగ్లాండ్‌ను మొదటి ఇన్నింగ్స్‌లో 227 పరుగులకు కట్టడి చేసిన ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 215 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. అయితే, రెండో ఇన్నింగ్స్‌లో దారుణంగా విఫలమైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి నాలుగు వికెట్లు కోల్పోయి 54 పరుగులు చేసిన ఈ జట్టు, మంగళవారం ఈ ఓవర్ నైట్ స్కోరుకు 84 పరుగులు జోడించి, మిగతా ఆరు వికెట్లు కోల్పోయింది. ఉస్మాన్ ఖాగా (20), మిచెల్ మార్ష్ (19), మిచెల్ స్టార్క్ (20) కొద్దిసేపు ఇంగ్లాండ్ బౌలింగ్‌ను ప్రతిఘటించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. 58 ఓవర్లలో 138 పరుగులకే ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌కు తెరపడింది.

ఆస్ట్రేలియాను రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా నిలువరించిన ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 215 పరుగులు వెనుకబడిన కారణంగా, 354 పరుగుల లక్ష్యాన్ని ఛేదించాల్సిన అవసరం ఏర్పడింది. అసాధ్యం కాకపోయినా, కష్టసాధ్యమైన ఈ లక్ష్యాన్ని అందుకోవడానికి రెండో ఇన్నింగ్స్ ఆరంభించి, నాలుగో రోజు, మంగళవారం ఆట ముగిసే సమయానికి 62 ఓవర్లలో నాలుగు వికెట్లకు 176 పరుగులు చేసింది. మాజీ కెప్టెన్ అలస్టర్ కుక్ 16 పరుగులకే ఔటయ్యాడు. మార్క్ స్టోన్‌మన్ 36 పరుగులు చేయగా, కెప్టెన్ జో రూట్ 67 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. దావిద్ మలాన్ 29 పరుగులు చేశాడు.

రూట్‌తోపాటు క్రీజ్‌లో నిలిచిన క్రిస్ వోక్స్ (5 నాటౌట్) చివరి రోజైన బుధవారం ఎంత వరకూ ఆస్ట్రేలియాకు అండగా నిలుస్తాడో చూడాలి. మొత్తం మీద చివరి రోజున ఇంగ్లాండ్ 178 పరుగులు సాధించాలి. ఆరు వికెట్లు చేతిలో ఉన్నాయి. ఆస్ట్రేలియా కోణంలో చూస్తే, ప్రస్తుత భాగస్వామ్యానికి సాధ్యమైనంత త్వరగా తెరదించి, ఆతర్వాత ఆలౌట్ చేసే ప్రయత్నం చేయాలి. ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్, ఆస్ట్రేలియా బౌలర్ల మధ్య చివరి రోజు ఆటలో ఎంతటి ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకుంటాయో, ఎవరు విజేతగా నిలుస్తారో చూడాలి. ఈ హోరాహోరీ పోరు ఎటువైపైనా మొగ్గు చూపడవచ్చన్నది వాస్తవం.

సంక్షిప్త స్కోర్లు

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్: 149 ఓవర్లలో 8 వికెట్లకు 442 డిక్లేర్డ్ (డేవిడ్ వార్నర్ 47, ఉస్మాన్ ఖాజా 53, స్టీవెన్ స్మిత్ 40, పీటర్ హ్యాండ్స్‌కోమ్ 36, షాన్ మార్ష్ 126, టిమ్ పైన్ 57, జేమ్స్ ఆండర్సన్ 1/74, స్టువర్ట్ బ్రాడ్ 2/72, క్రిస్ వోక్స్ 1/84, క్రెగ్ ఓవర్టన్ 3/105).


ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్: 76.1 ఓవర్లలో 227 ఆలౌట్ (అలస్టర్ కుక్ 37, క్రిస్ వోక్స్ 36, క్రెగ్ ఓవర్టన్ 41, నాథన్ లియాన్ 4/60, మిచెల్ స్టార్క్ 3/49, పాట్ కమిన్స్ 2/47).

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: 58 ఓవర్లలో 138 ఆలౌట్ (ఉస్మాన్ ఖాజా 20, మిచెల్ స్టార్క్ 20, షాన్ మార్ష్ 19, జేమ్స్ ఆండర్సన్ 7/43, క్రిస్ వోక్స్ 4/36).

ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ (లక్ష్యం 354): 62 ఓవర్లలో 4 వికెట్లకు 176 (అలస్టర్ కుక్ 16, మార్క్ స్టోన్‌మన్ 35, జో రూట్ 67 నాటౌట్, దావిద్ మలాన్ 29, క్రిస్ వోక్స్ 5 నాటౌట్, మిచెల్ స్టార్క్ 2/65, పాట్ కమిన్స్ 1/29, నాథన్ లియాన్ 1/37).

రొమెయూ కీలక గోల్

అర్జెంటీనాపై స్పెయిన్ విజయం



భువనేశ్వర్, డిసెంబర్ 5: హాకీ వరల్డ్ లీగ్ ఫైనల్ టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం జరిగిన మొదటి మ్యాచ్‌లో అర్జెంటీనాను స్పెయిన్ 2-1 తేడాతో ఓడించింది. రెండు బలమైన జట్ల మధ్య జరిగిన పోరు కావడంతో, ఈ మ్యాచ్ ఆద్యంతరం ఆసక్తికరంగా సాగుతుందని అభిమానులు ఆశించారు. కానీ, వారి అంచనాలకు భిన్నంగా, ఎక్కువ శాతం సమయం ఇరు జట్ల డిఫెన్స్ ప్లేతోనే సరిపోయింది. జొసెప్ రొమెయూ కీలక గోల్ చేసి, స్పెయిన్‌ను గెలిపించడం మినహా ఈ మ్యాచ్ ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. మ్యాచ్ 21వ నిమిషంలోనే మథియాస్ పరెడెస్ ద్వారా గోల్‌ను సంపాదించుకున్న అర్జెంటీనా, ఆ వెంటనే వ్యూహాత్మకంగా డిఫెన్స్‌కు ప్రాధాన్యమిచ్చింది. బంతిని ఎక్కువ సమయం తమ ఆధీనంలోనే ఉంచుకొని, అర్జెంటీనా ఆటగాళ్లు కాలక్షేపం చేశారు. దీనితో ప్రథమార్ధంలో మరో గోల్ నమోదు కాలేదు. ద్వితీయార్ధం మొదట్లో తిరిగి అదే తరహా ఆట కనిపించింది. అయితే, 50వ నిమిషంలో స్పెయిన్ ఆటగాడు పవూ క్యుమెదా ఈక్వెలైజర్‌ను అందించాడు. తర్వాత కొంత సేపు ఇరు జట్లు రక్షణాత్మకంగా ఆడడంతో, మ్యాచ్ డ్రా అవుతుందనే అభిప్రాయం వ్యక్తమైంది. కానీ, 59వ నిమిషంలో రొమెయూ గోల్ చేసి, స్పెయిన్‌ను విజయపథంలో నడిపాడు. ఆరంభంలోనే గోల్ చేసినప్పటికీ, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయిన అర్జెంటీనా పరాజయాన్ని చవిచూసింది.

బెల్జియం ఆధిపత్యం

నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బెల్జియం పూర్తి ఆధిపత్యాన్ని కనబరిచింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన ఈ జట్టుకు 19వ నిమిషంలో లోయిక్ లుపెర్ట్ ద్వారా మొదటి గోల్ లభించింది. 11 నిమిషాల వ్యవధిలో అతను మరో గోల్ చేశాడు. రెండో గోల్ వచ్చిన రెండు నిమిషాల్లో టామ్ బూన్ చేసిన గోల్‌తో బెల్జియం 3-0 ఆధిక్యానికి దూసుకెళ్లింది. ఈ దశలో గోల్స్ కోసం ప్రయత్నించడం కంటే, ప్రత్యర్థి జట్టును నిలువరించడానికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకొని, డిఫెన్స్‌లోకి వెళ్లిపోయింది. అదే వ్యూహాన్ని కొనసాగించి, మ్యాచ్‌ని 3-0గా పూర్తి చేసింది.

గుర్‌ప్రీత్‌పై సస్పెన్షన్ వేటు.. జరిమానా

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్‌ఎల్)లో బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్ తరఫున ఆడుతున్న భారత స్టార్ గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ సంధుపై వేటు పడింది. అతనిని రెండు నెలల పాటు అన్ని స్థాయిల్లోని ఫుట్‌బాల్ మ్యాచ్‌ల నుంచి సస్పెండ్ చేస్తున్నామని, అంతేగాక, మూడు లక్షల రూపాయల జరిమానా విధించామని అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) ఒక ప్రకటనలో తెలిపింది. ఐఎస్‌ఎల్‌లో భాగంగా న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గోవా ఆటగాడు మాన్యుయెల్ లాంజరోట్ బ్రూనోను గుర్‌ప్రీత్ ఉద్దేశపూర్వకంగానే తలతో ఢీకొట్టినట్టు విచారణలో స్పష్టమైనట్టు ఏఐఎఫ్‌ఎఫ్ తన ప్రకటనలో పేర్కొంది. క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడే ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించింది.

వన్డే క్రికెటర్లకు లంక మంత్రి బ్రేక్!

కొలంబో, డిసెంబర్ 5: భారత్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం బయలుదేరిన తొమ్మిది మంది క్రికెటర్ల ప్రయాణానికి శ్రీలంక క్రీడా మంత్రి దయాసిరి జయశేఖర బ్రేక్ వేసినట్టు సమాచారం. పేరు చెప్పడానికి ఇష్టపడని శ్రీలంక క్రికెట్ (ఎస్‌ఎల్‌సీ)కి చెందిన ఒక సభ్యుడు ఎఎఫ్‌పీతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించాడు. తిసర పెరెరా నాయకత్వం వహిస్తున్న వన్డే జట్టును ఎస్‌ఎల్‌సీ ప్రకటించింది. ప్రస్తుతం భారత్‌లో టెస్టు సిరీస్ ఆడుతున్న సభ్యుల్లో కొందరు వన్డే సిరీస్‌కు కూడా ఎంపిక కాగా, తిసర పెరెరా సహా తొమ్మిది మంది క్రికెటర్లు, ఉపుల్ తరంగ, దనుష్క గుణతిలక, అసెల గుణరత్నే, చతురంగ డి సిల్వా, సచిత్ పథిరన, దుష్మంత చమీరా, నవాన్ ప్రదీప్, జెఫ్రీ వాండర్సే మంగళవారం తెల్లవారు ఝామున విమానంలో భారత్‌కు బయలుదేరాల్సి ఉంది. సోమవారం రాత్రి వారు కొలంబో విమానాశ్రయం చేరుకున్న తర్వాత, బయలుదేరవద్దంటూ ప్రభుత్వం నుంచి ఆదేశం రావడంతో, తమ ప్రయాణాన్ని విరమించుకున్నారు. జట్టు ఎంపిక పట్ల జయశేఖర అసంతృప్తితో ఉన్నాడని, అందుకే, అతను ఆటగాళ్లను భారత్‌కు బయలుదేరకుండా ఆపాడని ఎస్‌ఎల్‌సీ సభ్యుడు తెలిపాడు. 1973లో సవరించిన చట్టం ప్రకారం, జాతీయ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసిన జట్టులో మార్పులు చేర్పులు చేసే అధికారం క్రీడా మంత్రికి ఉంటుంది. ఆ అధికారాన్ని ఉపయోగించుకొని, జట్టులో ఒకటిరెండు మార్పులు చేయడానికి జయశేఖర సిద్ధమైనట్టు సమాచారం. అయితే, ఇది నిజమేనా లేక మరేదైనా కారణం వల్ల శ్రీలంక వన్డే క్రికెటర్ల ప్రయాణం వాయిదా పడిందా అన్నది ఇంకా తెలియరాలేదు. దీనిపై ఎస్‌ఎల్‌సీ ఇంత వరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు.

చండీమల్‌కు మొండిచేయి

టెస్టు జట్టు కెప్టెన్ దినేష్ చండీమల్‌కు శ్రీలంక జాతీయ సెలక్టర్లు మొండి చేయి చూపారు. భారత్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు అతనిని ఎంపిక చేయలేదు. చివరిదైన మూడో టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుత సెంచరీతో జట్టును ఆదుకున్నప్పటికీ, అతని పట్ల సెలక్టర్లు మొగ్గు చూపకపోవడం విచిత్రం. ప్రస్తుతం టెస్టు సిరీస్ ఆడుతున్న వారిలో వికెట్‌కీపర్ నిరోషన్ డిక్‌విల్లా, సదీర సమరవిక్రమ, లాహిరు తిరిమాన



భూమిక
bhoomika@andhrabhoomi.net
ఆంధ్రభూమి
బుధవారం 6, డిసెంబర్ 2017

ఆధ్యాత్మిక ఉషోదయం

గురువు అంటే చీకటినుండి వెలుగుకు దారి చూపించేవారు అని అర్థం. 'తమసోమా జ్యోతిర్గమయ' అంటూ శిష్యులకు దారిదీపం అయినవారు డాక్టర్ డి.ఉషారెడ్డి. ఈవిడ మెరీడియన్ స్కూల్స్‌కి ప్రిన్సిపాల్, సిఇఓ. ఎడ్యుకేషనల్ ఫిలాసఫీస్ ఆఫ్ జిడ్డు కృష్ణమూర్తి అండ్ శ్రీ అరబిందో (జిడ్డు కృష్ణమూర్తి, అరబిందో తాత్విక విద్యమీద పరిశోధన చేసి పిహెచ్‌డి పట్టా పొందారు. అనలు అరబిందో, జిడ్డు కృష్ణమూర్తి తత్వం అర్థం చేసుకోవడమే ఎంతో కష్టమైన విషయం. అలాంటిది, ఆ తత్వాలమీద పరిశోధన చేసి పిహెచ్‌డి చేయడమంటే మామూలు విషయం కాదు. ఆధ్యాత్మికంగా, మానసికంగా ఉన్నతమైన ఆలోచనలను సొంతం చేసుకున్నందునే ఆవిడ చేయగలిగారు.

విద్యారంగానికి నిరుపమాన సేవ • కళలకు చేయూత • ఆదర్శ గురువు, మహిళ!

అన్ని రంగాలకూ దారిదీపం

వేలాదిమంది విద్యార్థులకు దారిదీపం అయి, వారికి విద్యతోపాటు సంగీతం, నృత్యం, ఆటలు వంటి అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారు. డా.ఉషా రెడ్డి. ఆమె స్ఫూర్తి, ప్రోత్సాహం వలన విద్యార్థులు బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్, టైక్వాండో తదితర పోటీలలో ప్రాంతీయ, జాతీయ స్థాయిలో ఎన్నో బంగారు పతకాలు సాధించుకున్నారు. సిబిఎస్ పరీక్షల్లోనూ మేటీ అనిపించుకున్నారు. విద్యార్థులకు ఆట, పాట, మాట, సంగీతం, నృత్యం ఎన్నో రంగాలలో విద్వత్తు వస్తోంది. డా।ఉషారెడ్డి నేతృత్వంలో, ఆవిడ శిష్యులకు సిబిఎస్ నేషనల్ సైన్స్ పోటీలలో ఎన్నో అవార్డులు లభించాయి.

సంఘ సేవకురాలు..

కేవలం పరీక్షలు రాసి మార్కులు తెచ్చుకోవడమే కాదు, సంఘసేవ ఎంతో ముఖ్యం అని అంటారు ఉషారెడ్డి. ఈవిడ స్ఫూర్తితో మెరిడియన్ స్కూల్‌కి కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ అవార్డు రాడిసన్ బ్లూవారు ఇచ్చారు. ఈ విధంగా అందరికీ సహాయం చేయడంలోని మానవజన్మ సుకృతమైందని నిరూపించారు. తన వద్ద పనిచేసే అధ్యాపక వర్గాన్ని కూడా ప్రేమతో చూసుకుంటారు. ప్రకృతి వైపరీత్యం, సునామీ, కర్నూలు వరదలలో మునిగిపోయినపుడు స్వయంగా వెళ్లి కొన్ని వేలమందికి సహాయం చేశారు. చెన్నైలో వరదలు వచ్చినపుడు విద్యార్థులతో వెళ్లి కంచి వద్ద ఎన్నో గ్రామాలకు సహాయం చేశారు. ఈ విధంగా ఎంతోమందిని సంఘ సేవకులుగా తీర్చిదిద్దారు.

పల్లెల దత్తత

పల్లెలనుండి పట్నాలు దూరం కాకూడదు, అలా అయితే సామాజిక అసమానత పెరిగిపోతుంది అని నమ్ముతారు డా.ఉషారెడ్డి. అందుకే మహబూబ్‌నగర్‌లో 13 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్నారు. ఈ భాగస్వామ్యం వలన పల్లెలలో విద్యార్థులు ఎంతో లాభం పొందుతున్నారు. ఆమె దత్తతు తీసుకున్న పల్లెలలో విద్యార్థులు విద్యాపరంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుతున్నారు. విద్యార్థుల అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తున్నారు. నిరంతర సంఘ సేవకురాలిగా అలసట ఎరుగని మనిషి ఆమె. తాను చేసే సేవతో ఎంతోమందికి సహాయం చేస్తూ మరెంతోమందికి దారి చూపిస్తున్నారు.

కూచిపూడి నర్తకి

మన తెలుగువారికి మణిమయ కిరీటం కూచిపూడి. చూసేవారికి, చేసేవారికి భక్తి, ముక్తి, రక్తి ఇచ్చి రసగంగలో పావనం చేసే అద్భుత సంప్రదాయ నృత్యం మన కూచిపూడి. డా.ఉషారెడ్డి స్వయంగా కూచిపూడి నృత్యాన్ని అభ్యాసించారు. అందుకే తన విద్యార్థులను సంప్రదాయ నృత్యం, గానంలో ప్రోత్సహిస్తున్నారు. ఇది ఎంతో గొప్ప విషయం. కళను నేర్చుకున్నవారు కళను ప్రోత్సహిస్తారు. ఎంతోమంది విద్యార్థులను కళలలో రుచి, అభిరుచి కల్పించడం ద్వారా మన కళలకు గొప్ప చేయూతనిస్తున్నారు డా. ఉషారెడ్డి.

చదువుల తల్లి

వేల మంది విద్యార్థులకు కొన్ని దశాబ్దాలుగా స్ఫూర్తిని ఇస్తూ వెలుగుకు చూపిస్తున్నారు. ఈవిడ జిడ్డు కృష్ణమూర్తి ఫౌండేషన్ వారి రిషీ వేలీ స్కూల్‌లో చదువుకున్నారు. చెన్నైలో స్టెల్లా మేరీ కాలేజీలో బి.ఏ చేశారు. మన కోహినూర్ వజ్రంలాంటి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ చేశారు. తదుపరి అన్నామలై విశ్వవిద్యాలయంలో బిఇడి చేశారు.



చెన్నైలో ఐఐఎంటిలో ఎడ్యుకేషన్ మానేజ్‌మెంట్‌లో డిప్లొమా చేశారు. అన్నామలై విశ్వవిద్యాలయంలో ఎంఫిల్ చేశారు. అప్పుడు ఆవిడ పరిశోధనాంశం శ్రీఅరమిందోస్ ఇంటిగ్రల్ ఎడ్యుకేషన్ యాజ్ యాన్ ఎక్స్‌పెరిమెంట్ ఇన్ స్కూల్స్. ఆ తరువాత జిడ్డు కృష్ణమూర్తి ఇంకా అరబిందో తత్వం మీద పరిశోధన చేసి పిహెచ్‌డి చేశారు.

ఎన్నో అవార్డులు సొంతం

విద్య, కళా రంగాల్లో ఈమెకు ఎన్నెన్నో అవార్డులు దక్కాయి. 2001లో బెస్ట్‌ప్రిన్సిపాల్ అవార్డు, 2002లో ఒరిస్సా మాజీ గవర్నర్ నుండి ఎమినెంట్ ఎడ్యుకేషనిస్ట్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నుండి మెరిటోరియస్ వర్క్ ఇన్ ద ఫీల్డ్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అవార్డు 2003లో శ్రీ సుర్జీత్‌సింగ్ బర్నాల చేతులమీదుగా, 2004లో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు, 2008లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎన్.డి.తివారి నుండి స్పెషల్ అప్రీసియేషన్ అవార్డ్ ఫర్ ఎడ్యుకేషన్, 2008లో సర్వా చోప్రా మెమోరియల్ అవార్డు, 2008-09లో అవంతికాశిక్ష సమ్మాన్ అవార్డు, 2010లో దక్కన్ క్రానికల్ వారు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డుని ఇచ్చారు. 5 సెప్టెంబర్ 2011 నాడు అప్పటి రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభా దేవిసింగ్ పాటిల్ నుండి నేషనల్ అవార్డు తీసుకున్నారు. బ్రిటీష్ కౌన్సిల్ నుండి అంతర్జాతీయ స్కూలు అవార్డు 2012-15, 2015-18 తీసుకున్నారు. అలాగే ఢిల్లీలో సిబిఎస్‌ఇకి సిసిఈ మాస్టర్ ట్రైనర్, సిబిఎస్ఇ మాస్టర్ ట్రైనర్, 75 సిబిఎస్ఇ స్కూళ్ళకు హైదరాబాద్‌తోసహా స్కూళ్ళకి చైర్ పర్సన్.

2013లో కెఆర్‌డి గ్రూప్ నుండి ఢిల్లీలో క్వాలిటీ ఇనిషియేటివ్ మిషన్ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్ అవార్డు తీసుకున్నారు. 2013లో ఈ ఇండియా హెచ్ ఐసిసి హైదరాబాద్ పానల్‌లో ఉన్నారు. 2014 సెప్టెంబరులో ఈవిడ చేసిన సంఘ సేవకు ఇన్నర్ వీల్ రోటరీ క్లబ్ రోటరీ క్లబ్ నార్త్‌వారు గుర్తించారు. బ్రెయిన్ ఫీడ్ మాగజైన్ 'ఆచార్య దేవోభవ 2015' అవార్డు ఇచ్చారు. 23 ఏప్రిల్ 2016లో రోటరీ క్లబ్ పర్ల్స్ ఆఫ్ హైదరాబాద్ విద్యారంగానికి చేసిన సేవకు అవార్డును ఇచ్చారు.ఇవి కొన్ని మాత్రమే! ఇలా ఎన్నో ఎన్నెన్నో అవార్డులు పొందినా, నిండుకుండ తొణకదు.

ఒకవైపు వ్యక్తిగతంగా బాధ్యతలు నిర్వహిస్తూనే, మరోవైపు నిర్వాహకురాలిగా, విద్యావేత్తగా, గురువుగా, సంఘసేవికగా, పరిశోధకురాలిగా, కళాకారిణిగా సునాయాసంగా నిర్వహిస్తున్నారు.

కళాంజలి
-డా. శ్రీలేఖ కొచ్చెర్లకోట, ఐహెచ్‌డి




పరగడుపునే ఇవి తింటే ముప్పే!




రాత్రి పదిగంటలకు ఇంటిల్లిపాదీ కలసి కూర్చొని భోజనం చేస్తారు. ఆ ఆనందమే వేరు. తరువాత నిద్రకు ఉపక్రమిస్తారు. ఉదయం నిద్ర లేచింది మొదలు ఉరుకులు పరుగుల జీవనమే. పిల్లల్ని బడికి సిద్ధం చేసి, భర్తను ఆఫీసుకు పంపిన తరువాత టైమ్ చూసుకుంటే అపుడు గుర్తుకు వస్తుంది ఆకలి. దాదాపు పది గంటలు పాట్ట ఖాళీగా ఉంటుంది. ఆ సమయంలో ఆమ్లాలు విడుదలవుతూనే ఉంటాయి. ఇవి ఆసిడిటీ, ఇతర జీర్ణ సమస్యలకు దారితీస్తాయి. ఖాళీ కడుపుతో ఉన్నవారు అల్పాహారం కింద ఏదిపడితే అది నోట్లో కుక్కేసుకుని వెళితే జీర్ణాశయం పూర్తిగా నాశనం అవుతుంది. చాలా మంది అమ్మాయిలు, ఉద్యోగినులు ఉదయమే ఏమీ తినకుండానే కాలేజీలకు, ఆఫీసులకు వెళ్లిపోతుంటారు. కాని నిద్రలేచిన తరువాత రెండు గంటల తరువాత అల్పాహారం తీసుకుంటే జీర్ణవ్యవస్థ చక్కగా పనిచేస్తుంది. ఈ అల్పాహారంలో కొన్ని ఆహార పదార్థాల జోలికి అసలు వెళ్లవద్దని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేమిటో తెలుసుకుందాం..

కారంగా ఉండే పదార్థాలు



పచ్చిమిరపకాయలు, మసాలాలతో చేసిన పదార్థాలు అసలు తీసుకోవద్దు. దీనివల్ల ఆసిడిటీ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఇవి అజీర్తిని కలిగిస్తాయి.

పంచదార కలిపిన రసాలు




పంచదార కలిపిన పండ్ల రసాలు ఉదయమే ఒక గ్లాసు తీసుకుంటే మంచిది అనుకుంటారు. కాని ఇందులోని షుగర్ క్లోమం మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. అలాగే పంచదార కాలేయంలో అధిక ఒత్తిడిని కలిగిస్తోంది. కాబట్టి అల్పాహారంలోనూ మితిమీరిన పంచదారను తీసుకోవద్దు.

కూల్ డ్రింక్‌లు అసలే వద్దు


ఉదయమే దాహం వేస్తుందని కూల్ డ్రింక్స్ అసలు తీసుకోవద్దు. వికారం కలుగుతుంది. గ్యాస్ సంబంధిత సమస్యలు ఉత్పన్నమవుతాయి. యాసిడ్స్ విడుదల చేసి కడుపు నొప్పికి దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతోంది.

చల్లని పానీయాలు




చల్లని పానీయాలు అంటే కూల్‌డ్రింక్స్‌గా భావించవద్దు. ఎందుకంటే చాలామంది పరగడపునే మంచినీరు తాగుతారు. ఈ నీరు చల్లగా ఉండకూడదు. గోరువెచ్చగా ఉంటే బాగుంటుంది. చాలామంది తమ దినచర్యను గోరువెచ్చటి నీటిలో తేనె కలుపుకుని తాగటంతో ఆరంభిస్తారు. ఇది మంచిదే అయినప్పటికీ చల్లటి నీటి వల్ల జీర్ణప్రక్రియ దెబ్బతింటుంది.

పుల్లటి పండ్లు



పరగడపునే పుల్లటి పండ్లు తిన్నా ముప్పే. దీనివల్ల యాసిడ్స్ ఉత్పన్నమవుతాయి. ఫైబర్ ఉండటం వల్ల జీర్ణం అవుతుందని అనుకుంటాం. కాని పరగడపునే పుల్లటి పండ్లు తినటం వల్ల జీర్ణవ్యవస్థ దెబ్బతింటుంది. ముఖ్యంగా జామపండు, ఆరంజ్ వంటివాటిని తినకపోవటమే మంచిది.

ముడి కూరగాయలు మంచిది కాదు



ముడి కూరగాయలు కూడా మంచిది కాదు అని ఆహార నిపుణులు చెబుతున్నారు. కూరగాయ ముక్కలతో సలాడ్ వంటివి తయారుచేసుకుని తీసుకున్నా మంచిది కాదు. ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ఇందులో ఉండే ఫైబర్ అధిక భారంగా అనిపించి కడుపు నొప్పి రావచ్చు.

కాఫీ

ఒక కప్పు కాఫీతో ఆ రోజు దినచర్యను ప్రారంభించటం సర్వసాధారణం. ఇలాంటి తేనీరు సేవించటం వల్ల నిద్ర మత్తు వదులుతుంది. కాని ఖాళీ కడుపుతో కాఫీ సేవించటం వల్ల పొట్టలో ఆసిడిటీ ఉత్పన్నం అవుతుంది. అంతేకాదు హైడ్రోక్లోరిక్ యాసిడ్ ఉత్పత్తి అయి గ్యాస్ట్రిక్ సమస్యకు కారణమవుతుంది.

ఆహారం విషయంలో జాగ్రత్తలు..

చలికాలంలో శరీరంలో ఎక్కువ తేమ ఉండదు. చర్మం పొడిబారి పోతుంది. కాబట్టి ఈ కాలంలో మంచినీరు నాలుగు లీటర్లు తీసుకుంటే మంచిది. వేరుశనగ నూనె వంటల్లో వాడటం వల్ల కూడా పొడిబారిన చర్మానికి మంచి ఉపయోగకరంగా ఉంటుంది. విటమిన్లు అధికంగా ఉండే ఖర్జూరం, ద్రాక్ష తీసుకుంటే మంచిది. ఎలర్జీ సమస్యలు అధికంగా ఉండేవారు నిమ్మరసం జోలికి పోవద్దు. దీనివల్ల జలుబు చేస్తుందనేది అపోహ మాత్రమే. దీనికి బదులుగా టమాటా సూప్ తీసుకోవచ్చు. బత్తాయి, ఉసిరి తీసుకోవటం ద్వారా విటమిన్ సి అందుతుంది.



నేర్చుకుందాం

శ్రీ కృష్ణ శతకములోని పద్యము




ఎటువలె కరిమొఱ వింటివి
ఎటు వలె ప్రహ్లాదు కభయమిచ్చితి కరుణన్
అటువలె నను రక్షింపుము
కటకట నిను నమ్మినాడఁగావుము కృష్ణా!

భావం: శరణాగతుడైన గజేంద్రుని ఆర్ద్రాలాపాలను విని, పరుగు పరుగున వచ్చి సుదర్శన చక్రముచే మొసలిని ఖండించి అతనిని ఎట్లా రక్షించినావో ఈ స్తంభంలో నీ దేవుడున్నాడా అని హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని గద్దించినపుడు నీవు సర్వాంతర్యామివై ఆ స్తంభంనుండి ఎట్లు ఆవిర్భవించి రక్షించితివో, ఆవిధంగానే నన్ను రక్షించుము. కష్టాలకొలిమినుండి నన్ను రక్షించి కాపాడుదేవా.

మాటాట : 1506

నిర్వహణ: సుధామ




ఆధారాలు

అడ్డం:
1. న్నుహ, తెలివిడి
3. ముందుమాట
5. గోపాలుడున్న పల్లె
8. యుద్ధము
9. అటుగా కొనుగోళ్ళల్లో స్త్రీలు ఎక్కువగా ఆడేదట
11. గుడము
13. మినప, పెనరకాదు అట్టే మరోటి
14. మాట

నిలువు:
2. తలకిందుగా రాత్రి
3. మూట తోడిది
4. ఎర్ర మందార పుష్పము
6. శిస్తు, దంతము
7. బాబా సాహెబ్
10. అబద్ధం
11. అతిశయము, ఉద్ధతి
12. ముందు , మొదలు

మాటాట - 1505 సమాధానం



పంచాంగం

బుధవారం
6 డిసెంబర్ 2017

శ్రీ చాంద్రమాన హేమలంబ నామ సం।
దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిరమాసం, కృష్ణపక్షం
తిథి: బహుళ తదియ మ.2.57 నక్షత్రం: పునర్వసు రా.3.20
వర్జ్యం: సా.4.09 నుండి 5.38 వరకు
విశేషాలు: సంకష్టహర చతుర్థి
దుర్ముహూర్తం: ఉ.11.36 నుండి 12.24 వరకు
రాహుకాలం: మ.12.00 నుండి 1.30 వరకు



రాశిఫలం

- గౌరీభట్ల దివ్యజ్ఞాన సిద్ధాంతి

● మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1పా.)
చంచలం అధికమవుతుంది. గృహంలో మార్పులు కోరుకుంటారు. స్వల్ప అనారోగ్య కారణంతో నిరుత్సాహంగా ఉంటారు. స్త్రీలతో తగాదాలేర్పడే అవకాశాలుంటాయి. ప్రయత్న కార్యాలు ఫలిస్తాయి.

● వృషభం (కృత్తిక 2, 3, 4పా., రోహిణి, మృగశిర 1, 2పా.)
ధనలాభముంటుంది. నూతన వస్తు, ఆభరణాలను పొందుతారు. కీర్తి, ప్రతిష్ఠలు పెరుగుతాయి. కుటుంబ సభ్యులతో సంతోషంగా కాలక్షేపం చేస్తారు.

● మిథునం (మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3పా.)
విదేశయాన ప్రయత్నం సులభంగా నెరవేరుతుంది. మనోవిచారాన్ని పొందుతారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా వుంటాయి. ఆకస్మిక ధననష్టం పట్ల జాగ్రత్తవహించుట మంచిది.

● కర్కాటకం (పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)
గౌరవ మర్యాదలకు లోపముండదు. వ్యయ ప్రయాసలుంటాయి. మానసికాందోళనతోనే కాలం గడుపవలసి వస్తుంది

● సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)
గొప్పవారి పరిచయం ఏర్పడుతుంది. స్త్రీల మూలకంగా లాభం వుంటుంది. మంచి ఆలోచనలను కలిగివుంటారు. బంధు, మిత్రులు గౌరవిస్తారు. కుటుంబ సౌఖ్యం సంపూర్ణంగా పొందుతారు.

● కన్య (ఉత్తర 2, 3, 4పా., హస్త, చిత్త 1, 2 పా.)
ముఖ్యమైన సమాచారాన్ని అందుకుంటారు. ధనలాభయోగముంటుంది. ప్రయత్న కార్యాల్లో విజయం సాధిస్తారు. బంధు, మిత్రులతో కలుస్తారు.

● తుల (చిత్త 3, 4పా., స్వాతి, విశాఖ 1, 2, 3పా.)
వృత్తి ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి ఉంటుంది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశాలుంటాయి. ఏ విషయంలోను స్థిర నిర్ణయాలు తీసుకోలేకపోతారు.

● వృశ్చికం (విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)
నూతన వ్యక్తులను నమ్మి మోసపోరాదు. సంఘంలో అప్రతిష్ఠ రాకుండా జాగ్రత్తపడుట మంచిది. ప్రయత్న కార్యాలకు ఆటంకాలెదురవడంతో ఇబ్బంది పడతారు. దైవదర్శనానికి ప్రయత్నిస్తారు.

● ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.,)
మనస్సు చంచలంగా వుంటుంది. బంధు, మిత్రులతో విరోధమేర్పడకుండా జాగ్రత్తపడుట మంచిది. అనారోగ్య బాధలనుభవిస్తారు.

● మకరం (ఉత్తరాషాఢ 2, 3,4పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2పా.)
ప్రయత్నం మేరకు స్వల్పలాభముంటుంది. వ్యాపార రంగంలో లాభాలుంటాయి. ఋణప్రయత్నాలు చేయవలసి వస్తుంది.

● కుంభం (ధనిష్ఠ 3, 4పా., శతభిషం, పూర్వాభాద్ర 1,2, 3పా.)
వృత్తిరీత్యా అనుకూల స్థానచలనం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా నుండుట మంచిది. అనారోగ్య బాధ లధిగమించుటకు ఔషధ సేవ తప్పదు.

● మీనం (పూర్వాభాద్ర 4 పా., ఉత్తరాభాద్ర, రేవతి)
ఇతరులకు ఇబ్బందిని కలుగజేసే పనులను మానుకోవాల్సి వస్తుంది. వృత్తిలో ఇబ్బందుల అధిగమిస్తారు. నూతన కార్యాలు ప్రారంభిస్తారు.

సింధు నాగరికతలో ప్రేమకథ

-పులిగడ్డ విశ్వనాథరావు

29

''ఆమెకు మన భవంతి శుభ్రంగా ఉంటేనే సరిపోదు. అలంకరణలతో కళాఖండంగా వెలుగొందాలి. ఎంత డబ్బైనా ఖర్చుచేద్దాం. కొత్త శిల్పాలు, తెరలు, ఆసనాలు, శయ్యలు కొందాం''.

''చిత్రం అలాగే కానీ నాదో మనవి. ఓ చోట సంగీత నాట్య ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నాను. మీ ఆదేశం ఉంటే ఇక్కడ పని ముగించుకుని మధ్యాహ్నం అక్కడ కొద్దిసేపు శిక్షణ ఇస్తూంటా''.

''నువ్వు పని ముగించాక అక్కడికి వెళితే మాకేల ఇబ్బంది అవుతుంది? అలాగే వెళ్ళు'' అన్నాడు అజోడా.

''సరే, మోరీ. రేపటినుంచి ఉదయం పూజలో పాట పాడడంతోపాటు పని ప్రారంభించు'' అంది మాజా.

మర్నాడు పూజ వేళకు వచ్చింది మోరీ. పూజలో పాల్గొన్నాక ''అమ్మగారు, నిన్న భవంతి అంతా తిరిగి చూశా. వెల్ల బాగా వేయలేదు. మళ్లా వేయవలసి ఉంటుంది'' అంది మోరీ.

''అలాగా! ఈ విషయం అబ్బాయిగారితో మాట్లాడు. వెల్ల విషయంలో వాడూ నసుగుతూనే ఉన్నాడు''.

''చిత్తం'' అని అజోడా వద్దకు వచ్చింది. అజోడా గది బైట పంజరంలో రామచిలుకతో సంభాషిస్తున్నాడు. మోరీని చూసి గదిలోకి వచ్చి ఆసనంమీద కూచున్నాడు.

ఆమె దగ్గరకు వచ్చింది. అతడి మందస్వరంలో ''ఇక్కడ నిన్ను నాతోబాటు కూచోమనలేను గదా! నువ్వు క్షమించాలి'' అన్నాడు.

''మిమ్మల్ని క్షమించదగ్గదానినా నేను? సాయంత్రం మాగీర్ గారింటిలో ఆ ముచ్చట తీర్చుకుంటాగా'' అంది మోరీ నెమ్మదిగా.

''చిన్నయ్యగారూ, భవంతిలో వెల్ల బాగా వేయలేదని అమ్మగారికి విన్నవించా. వారు ఈ విషయం మీతో మాట్లాడమన్నారు'' అంది సామాన్య స్వరంతో.

''ఔను. అది నిజమని నాకూ అనిపించింది. ఈ విషయం నువ్వు వచ్చాక తేల్చాలని అనుకున్నా. నీ సలహా ఏమిటి?''

''వెల్ల మరోసారి వేస్తే బాగుంటుంది. ఈసారి చిక్కగా వేయించాలని నా సలహా''.

అజోడా మందహాసం చేసి ''సరే, మరోసారి వెల్ల వేయిద్దాం. నువ్వే వెల్ల చిక్కదనం గట్రా చూడు'' అని నెమ్మదిగా ''మరి ఈ ఇంటిలో ఉండేది నువ్వు కూడా కదా! నీ ఇష్టానుగుణంగా వెల్ల వేయించుకో'' అన్నాడు.

''మీ ఆదేశానుసారమే చేయిస్తా చిన్నయ్యగారూ''

అజోడా నెమ్మదిగా ''వెళ్లే కాదు, గోడలపై చిత్రాలు, అలంకరణ సామాన్లు, నక్షత్రాలు అన్నీ నీ ఇష్టానుసారం జరగనీ'' అన్నాడు.

తర్వాత అజోడాని ''చిన్నయ్యగారూ, కొత్త శిల్పాలు, ప్రదర్శన కళావస్తువులు తయారుచేయించాలి. ఎటువంటివి కొనాలో సెలవిస్తారా?'' అని అడిగింది.

''నీకు నచ్చినవి కొను. నా వద్ద డబ్బు తీసుకో.''



''చిత్తం''

మోరీ వెల్ల వేసే ముఖ్య మేస్త్రీని పిలిపించింది. భవంతిలో వెల్ల ఎక్కడ ఏ రంగులో ఉండాలో నేను చెప్పినట్టు వేయించండి. వెల్ల చిక్కదనం నాకు చూపెట్టి వేయాలి'' అంది.

ఆ తర్వాత ఓ చిత్రకారుడిని పిలిపించి ''గోడల మీద అక్కడక్కడ నేను వేసి ఇచ్చిన చిత్రాలను వివిధ రంగులలో చిత్రించాలి. ఎక్కడా పొరపాటు జరగకూడదు'' అని ఆదేశించింది.

''ప్రవేశద్వారంగుండా లోనికి రాగానే ఓ ఎత్తైన రాతి పీఠంపై పెద్ద కొమ్ములు, పలు ముడతలతో దట్టమైన గంగడోలుగల వృషభం రాతిబొమ్మని పెట్టిద్దామనుకుంటున్నా. ఓ శిల్పి వద్ద అటువంటి బొమ్మని చూశా. నాకు బాగా నచ్చింది. నా ఆలోచన బాగుందంటారా?''

''భేష్.. చాలా బాగుంది. అలాగే మరోపక్క ఎత్తుపీఠంపై ఒక నర్తకి కంచుబొమ్మ ఉంచు. చాలా కళాత్మకంగా ఉంటుంది''.

''ఔను, అదీ బాగుంటుంది చిన్నయ్యగారు. శునకం, ఎడ్లబండి, నౌకలాంటి ఎర్రమట్టి బొమ్మలు కూడా కొందామని అనుకుంటున్నా''.

''శభాష్! అందుకే కదా నీకు ఈ పని అప్పజెప్పింది. అన్నట్టు నా తరపున నువ్వు చక్కని పతకం గల రంగు రంగుల పూసల హారం కొనుక్కో''.

'''నావద్ద బోలెడన్ని అటువంటి హారాలు ఉన్నాయి. వేసుకుంటూంటా చిన్నయ్యగారూ'' అని నెమ్మదిగా 'వాటిని మీరు చూడకపోతే నేనేం చేయను?' అంది.

అతడు రహస్యంగా ''సూర్యచంద్రులను మరిపింపజేసే నీ ముఖ సౌందర్యం ముందు వెలవెల బోయే ఆ హారాలను ఎవడు గమనిస్తాడు'' అన్నాడు అతడు ఆమె దగ్గరకు రాబోతూ.

ఆమె సిగ్గు మిళితమైన చిరుకోపంతో అతణ్ణి సుతారంగా తోసి ''ఇక్కడ మీరు దూరంగానే ఉండాలి. ఎవరైనా చూస్తే కొంప ములుగుతుంది. అంటే నా ఉద్యోగం హాంఫట్'' అంది గది బయటకు నడుస్తూ.

అసలు తాను మోరీని భవంతికి రప్పించింది ఆమెను అక్క చూడాలనే. అక్క స్వయంగా చెప్పుకోదగ్గ సౌందర్యవతి. తెల్లని మేలిమి బంగారు ఛాయ, తామర రేకులవంటి కళ్ళు, కెంపుల వంటి పెదవులు, తుమ్మెద రేకుల వంటి నల్లని కేశరాశి, ఎండాకాలం ఏరువంటి సన్నని నడుముతో కనుల పండువుగా వుంటుంది.

అజోడ బావ ఆమెను కొండమీద ఉత్సవంలో ఓసారి చూసి సమ్మోహితుడయాడట. హడప్పాలో ధనిక కుటుంబానికి చెందిన అతడు మొహంజోదడోలో ఓ నగర ప్రముఖుడి ఇంటికి చుట్టపు చూపుకు వచ్చాడు. అప్పుడు కొండమీద ఉత్సవం జరుగుతోంది. ఆ ఉత్సవానికి వచ్చి గోదాని చూశాడు.

అతడు ఆమె వివరాలు కనుక్కొని హడప్పా తిరిగి వెళ్ళాడు. ఆ చుట్టం ద్వారా గోదాని చేసుకుంటానని కబురు పంపాడు. గోదా తల్లిదండ్రులు ముందు దూరపు సంబంధం అని ఆసక్తి చూపలేదు. బావ మాత్రం పట్టు విడవలేదు. తర్వాత హనోడా మాజా అబ్బాయి అన్ని విధాలా గోదాకి తగినవాడని చేసుకున్నారు.

గోదాలో అన్నింటికంటే విశిష్టమైన గుణం సంగీతం అంటే చెవి కోసుకోవడం. చక్కగా పాడుతుంది కూడా. నృత్యం కూడా చేస్తుంది.

- ఇంకాఉంది

మంచిమాట

శనైశ్చరుడు

నవగ్రహాల్లో శనిగ్రహానికి చాలా ప్రాముఖ్యత ఉంది. సూర్యుని కుమారుడు, యమునికి సోదరుడు శని. మానవులకు శని దేవుడు అంటే భక్తి కన్నా భయమే ఎక్కువగా ఉంది. అందుకు కారణం ఎవరిపైన అయినా శని ప్రభావం అంతో ఇంతో పడే వుంటుంది. వారి ఆ బాధలు అనుభవించే ఉంటారు. సంకటపరిస్థితులు ఎదుర్కోవలసి వస్తేశని పట్టాడని అంటుంటారు. కాని, శని సంచారం జాతకంలో ఉన్నప్పుడు శని శుభఫలితాలను కూడా ఇస్తుంటాడు.

శని మందంగా నెమ్మదిగా సంచరించే గ్రహం. దానివల్లనే శనిని మందుడు అని వ్యవహరిస్తుంటారు. గ్రహసంచారం వల్ల ప్రతి మనిషి జీవితంలో ఉత్తానపాతాలుంటాయి.సుఖదుఃఖాలు కలుగుతుంటాయి. అయితే కష్టానికి భయపడకుండా అననుకూల పరిస్థితులున్నపుడుభక్తితో భగవంతుడిని ప్రార్థిస్తూ ముందుకు అడుగువేసిన వారికి మంచి కాలం వస్తుంది.చీకటి వెనుక వెలుగు తప్పనిసరిగా ప్రసరిస్తూ ఉంటుంది. శని గమనాన్ని బట్టి ఏలినాటి శని,అష్టమ శని, అర్ధాష్టమ శని అంటూ రకరకాలున్నాయి. వాటి ప్రభావాలు కూడా వేర్వేరుగా ఉంటాయి. శనిదోషం వల్ల అనారోగ్య బాధలు కలుగుతుంటాయి. ప్రమాదాలు,పనుల్లో ఆటంకాలు మొదలైనవి జరుగుతాయి శనిని దూషించడంగాని, నిర్లక్ష్యంగా మాట్లాడడం కాని చేయకూడదు. కష్టాలు వచ్చినపుడే మనిషిలో ఉన్న ఓర్పు తెలుస్తుంది. ధైర్యంగా సమస్యలను పరిష్కరించుకునే మార్గం తెలుసుకొని ఆచరించగలగాలి. మహారాష్ట్ర లోని శని సింగణాపూర్ ఆంధ్రలోని మందపల్లి శనికి సంబంధించిన ప్రముఖ క్షేత్రాలుగా ప్రసిద్ధి. ఇతర దేవాలయాల్లో కూడా నవగ్రహాలు ఉంటాయి. శనికి ప్రధానమైన శనివారం నాడు శనికి పూజలు జరిపించి శని బాధల నుండి నివారణ పొందవచ్చు.

శనికి నలుపురంగు అంటే ఇష్టం. ఆయన వాహనం కాకి. నల్లని నువ్వులదానం, నువ్వుల నూనెతో అభిషేకం చేసినల్లని వస్త్రాన్ని ధరింప చేసి వంగపండు రంగుపువ్వులతో పూజించి ధూపదీపాలు ఇవ్వాలి. పండ్లు కొబ్బరి కాయను నైవేద్యంగా ఈవిధంగా పూజలు చేసి ప్రదక్షిణ నమస్కారాలు చేసి శనిపీడ తొలిగించమని ప్రార్థించాలి.

శనికి ఎప్పుడు కూడా ఎదురుగా నిలబడి నమస్కరించకూడదు. ఆయన చూపులు తీక్షణంగా ఉండటం వలన ఆ చూపులను తట్టుకునే శక్తి మనకు ఉండదు. కనుక దుష్పరిణామాలు ఏర్పడటానికి అవకాశం ఉంటుంది. ఎంతటివారయినా శని ప్రభావం నుండి శని పెట్టే బాధల నుండి తప్పించుకోలేరు.

ఆఖరికి శివుడు కూడా శని బారిన పడినవాడే అనే ఐతిహ్యాలు ఉన్నాయి. ఒకసారి శని కైలాసానికి వెళ్లాడు. శివుడు శనితో పరాచికాలు ఆడుతూ నువ్వు అందరినీ ఏమైనా చేయవచ్చు కాని, నన్ను మాత్రం ఏం చేయలేవు అన్నాడు. దాంతో చిన్నచిరునవ్వు నవ్వి చూద్దాం లే శివా ఎందు కన్ని మాటలు అన్నాడట శని.

కబుర్లు అయిపోయి శని వెళ్తూ వెళ్తూ శివా నా ప్రభావం ఏమిటో రేపు చూపిస్తాను. నేను రేపు నీ దగ్గరకు వస్తాను అని చెప్పాడట. ఏం ఫర్లేదు. రేపు కదా నిరభ్యంతరంగా రమ్ము. నీ ప్రభావానికి నేను లోను కాను చూద్దాం అన్నాడట శివుడు. తెల్లవారాక శివుడు 'ఈ శనికి నేను అసలు కనిపించకుండా ఉంటే పోతుంది కదా ఎందుకొచ్చిన గొడవ అనుకొని భూలోకానికి వెళ్లి ఓ చెట్టు తొర్రలోకి వెళ్లి దాక్కున్నాడు. అక్కడికి శని వచ్చాడు.

'ఏం శివా బాగున్నావా'అంటూ అక్కడికి వచ్చాడు శని దేవుడు.

'నాకేం చాలా బాగున్నావు. అయినా నా మీద మీ ప్రభావం ఏమీ లేదు చూశావా'అన్నాడట ఆ కైలాసవాసుడు.

శని మెల్లగా నవ్వుతూ 'పరమశివా! నీవు కైలాసంలో వెండికొండపైన పార్వతీ దేవితో కలసి కూర్చుని ప్రమథగణాలతో పూజింపబడుతూ ఉండే వాడిని. కాని ఇపుడు ఈ చెట్టు తొర్రలో ఉన్నావు. ఇది నా ప్రభావం కాక మరేమిటి? 'అన్నాడు శని.

శని ప్రభావాన్ని స్వయంగా శివుడు మెచ్చుకుని 'శనిదేవా! ఇక నుంచి నిన్ను పూజించినవారికి నీవుచెడుప్రభావం చూపించకు'అని చెప్పాడట.

'శివాజ్ఞలేనిదే చీమైనా కుట్టగలదాపరమశివా! నీవు ఎలా చెప్పితే నేను అట్లా చేస్తాను'అని శనిదేవుడు చెప్పాడట. అందుకే శనిని పూజించుదాం. శని నుంచి శుభఫలితాలను అందుకుందాం.

- అబ్బరాజు జయలక్ష్మి

శ్రీ సాయి లీలామృతం



- జంగం శ్రీనివాసులు 837 489 4743

92

'మీరు నమ్మకంతో వచ్చారు. మీ నమ్మకమే మిమ్ములను బాగుచేసింది. భగవంతుని పైన నమ్మకం వుంటే చాలు. ఆ భగవంతుడే చల్లగా చూస్తాడు. అంతే నేను చేసింది ఏమీ లేదు. మీరు మీపిల్లలతో చల్లగా ఉండండి. అందిరనీ కాపాడేవాడు ఆ భగవంతుడే 'అన్నారు బాబా. అలా భీమాజీపాటిల్ తాను ఏమి చేస్తున్నా బాబా నామస్మరణ మాత్రం మానకుండా ఉండేవాడు.

మరోసారి బూటీ అనే అతనికి అతని జ్యోతిష్కులు గండం ఉందని చెప్పాడు అతడు ఎంతో భయపడిపోయి బాబా దగ్గరకు పరుగెత్తుకు వచ్చాడు.

''బాబా నన్ను నీవు రక్షించాలి. మా జ్యోతిష్కులు నాకు ప్రాణ గండం ఉంది అని చెబుతున్నారు'అని చెప్పాడు.

'నీవు ఆశ్రయించింది ఈ మసీదు తల్లిని. నీవు కూర్చుని ఉంది ద్వారకామాయి. ఏ గండమూ నిన్ను ఏమీ చేయదు. మరేం భయంలేదు నిశ్చంతగా ఉండు'అన్నారు.

అట్లా బాబా దగ్గర అభయం తీసుకొని అతడు ఇంటి దారి పట్టాడు. దారిలో అతని పెద్ద పాము కనిపించింది అతడు వెంటనే భయపడి పోయి ఎలుగెత్తి బాబా అని అరిచాడు. 'నేను ఇక్కడే నీ చెంతనే ఉన్నాను. నీకేమీ భయంలేదు. ఆ పాము నిన్ను ఏమి చేయదు. కళ్లు తెరిచి చూడు'అన్నారు. బూటీ భయంతో మెల్లగా కళ్లు తెరిచి చూసేసరికి పాము వెనుతిరిగి పోతోంది. పక్కనే బాబా చిరునవ్వుతో నిలబడి ఉన్నారు. కొద్దిసేపటికీ అతనిలో భయం తగ్గింది. ఆలోచన వచ్చింది. నేను ఇపుడే కదా బాబాను మసీదులో చూసి వచ్చాను. నాతో కూడ రాలేదు కదా మరి ఇపుడు నా పక్కనే ఎలా ఉన్నారూ అనుకొంటూ మళ్లీ తేరిపారా చూశారు. అక్కడ ఎవరూ కనిపించలేదు. మళ్లీ అతనిలోభయం పొడచూపింది. వెంటనే అతడు వెనుతిరిగి మసీదుకు వెళ్లాడు.


'ఏం బూటీ నీ దగ్గరే నడుస్తుంటే అనుమానంతో చూస్తావు నీవు భయపడుతున్నావు కదా నిన్ను మీ ఇంట్లో దిగబెడుదాం అనుకొని వచ్చాను. ' నువ్వు ఏంటి మళ్లీ తిరిగి వచ్చావు అన్నారు.

అక్కడ కూర్చున్నవారు ఆశ్చర్యంగా చూస్తున్నారు 'బాబా మీరు ఇక్కడ్నుంచి ఎక్కడికీ కదలలేదుకదా. మరి బూటీతో వెళ్లాను అంటారు'అన్నారు.

'కావాలంటే అడగండి 'అన్నాడు బాబా.

'అవును నిజమే. బాబా నాతో పాటే ఉన్నారు. కాని నేను తిరిగి చూసేసరికి లేరు. అందుకే భయంతో వచ్చేశాను. దారిలో పాము ఎదురైంది. ఇక నడక సాగక వచ్చేశాను 'అన్నాడు బూటీ.

'ఆ పాము నీ పూర్వజన్మకర్మానుసారంగా వచ్చింది. కాని నీవు నా దగ్గరకు వచ్చావు కదా. నేను వెళ్లమని చెప్పాను. వెళ్లిపోయింది. ఇంకా నీకు భయమెందుకు''అన్నారు బాబా.



అపుడు అతనికి జ్ఞానోదయం అయింది.

బాబా కనిపించాలనుకొంటే ఎక్కడైనా కనిపిస్తారు. చేయాలనుకొంటే ఏదైనా చేస్తారు. మనుష్యులల్లాగా ఎక్కడో ఒకచోటే ఉండడం, ఒకే పని చేయడం అనేవి ఆయన పనులు కావు బాబా సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మనే అని అనుకొన్నాడు. అతని మనసు ఎంతో నిశ్చలంగా అనిపించింది.

అపుడు అక్కడే దాసుగణు కృష్ణుని గురించిన కథలు చెప్పడానికి ఉపక్రమిస్తున్నాడు. అక్కడే కూర్చున్నాడు బూటీ కూడా.

⁂

బాబాను నమ్ముకొన్నవారిని సదా కాపాడుతూనే ఉండేవాడు. భక్తులు వారి ఆత్రం కొలది బాబా మమ్మల్నితొందరగా రక్షించలేదని అనుకొనేవారు. బాబాను నమ్ముకొన్నవారికి ఎలాంటి జబ్బులైన దూరమైపోయేవి. అయితే జబ్బులు పోయేవిధమైన మందులేవీ ఆయన ఇచ్చేవారు కాదు. విరోచనాలు వచ్చాయి అంటే చారు తాగమని చెప్పేవారు దోసకాయలు తినమనేవారు అట్లానే వినేవారికి అది పథ్యంలాగా మందులాగా అనిపించేది కాదు. ఒకసారి కాకాదీక్షిత్ అనే ఆయనకు బాగా జ్వరం వచ్చింది. కాని, ఆ సమయంలోనే ఆయన బొంబాయి వెళ్లాలని ముందుగా నిశ్చయించుకొని ఉన్నాడు. అపుడు బాబా దగ్గరకు కాకా వచ్చి''బాబా రాత్రినుంచి నాకు బాగా జ్వరం వస్తోంది. నేనుబొంబాయి వెళ్లాలి కదా.నేను నిన్ను విడిచి ఎలా వెళ్లను? ''అని అడిగాడు.

ఆయన ''మరేంఫర్లేదు నువ్వు బొంబాయి కి వెళ్లు'' అన్నారు బాబా.

-ఇంకాఉంది

రచనలు పంపవలసిన చిరునామా: **ఎడిటర్**, ఆంధ్రభూమి దినపత్రిక,
36, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

మిత్రుడికి మొట్టికాయ!

● కారిడార్‌కు సాయం ఆపిన చైనా ● దిక్కుతోచని స్థితిలో పాకిస్తాన్

ఎక్కడైనా మిత్రదేశం గానీ నిధుల దగ్గర కాదంటూ పాక్‌కు చైనా షాక్ ఇచ్చింది. చైనా ఆదుకుంటుందని అన్నివిధాలుగా తమకు వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆశించిన పాక్‌కు ఆశనిపాతమే ఎదురైంది. భారత్‌తో కయ్యానికి పాక్‌ను పావుగా వాడుకుంటున్న చైనా తాజా ధోరణి పాక్ పాలకులకు మింగుడు పడటం లేదు. ఇరు దేశాల మధ్య స్నేహ వారధిగా, అభివృద్ధికి తొలి అడుగుగా చెప్పుకుంటూ వచ్చిన చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ (సిపిఇసి) నిధుల్లో కోత పెట్టాలని చైనా నిర్ణయించడమే ఇందుకు కారణం. దీంతో ఈ కారిడార్‌కు అనుసంధానంగా నిర్మించాల్సిన మూడు రోడ్ల నిర్మాణం అగమ్యగోచరంగా మారింది.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి కొత్త మార్గదర్శకాలను రూపొందిస్తామని చైనా స్పష్టం చేయడంతో పాక్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారింది. ఇచ్చిన నిధులను పాక్ సక్రమంగా వినియోగించుకోవడం లేదనీ, అవినీతి తాండవిస్తోందన్న కథనాలే చైనా వెనకడుగు వేయడానికి ప్రధాన హేతువుగా కనిపిస్తోంది. త్వరలో బీజింగ్ కొత్త మార్గదర్శకాలు వెలువరిస్తుందని, నిధుల విడుదలపైనా స్పష్టత వస్తుందని ఆ సమావేశంలో పాకిస్తాన్‌కు చైనా స్పష్టం చేసినట్లు డాన్ పత్రిక వెల్లడించింది. ముఖ్యంగా గ్వాదర్ పోర్టులో చైనా కరెన్సీని అనుమతించేది లేదని పాకిస్తాన్ భీష్మించడంతో చైనా పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. దీని ప్రభావం మొత్తం చైనా-పాక్ ఆర్థిక కారిడార్ నిర్మాణంపై ప్రత్యక్షంగా పడబోతోంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో నిర్మించబోయే డ్యామ్‌కు చైనా నిధుల విడుదల ప్రశ్నార్థకంగా మారింది. ప్రతీకారంతోనే చైనా నిధుల నిలిపివేత నిర్ణయానికి వచ్చిందా అనే అనుమానాలు బలపడుతున్నాయి. ఇరు దేశాల మధ్య ఈ కారిడార్‌కు సంబంధించి ప్రస్తుతమున్న ఒప్పందంలో మార్పులు జరిగిన పక్షంలో ఆర్థిక కారిడార్ ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావాన్నే చూపుతుందనడంలో ఎలాంటి అనుమానం లేదు. పాకిస్తాన్ అభివృద్ధి సమస్యలకు ఆర్థిక కారిడార్ నిర్మాణమే పరిష్కారమని ఇప్పటివరకూ చెప్పుకుంటూ వచ్చిన విషయం తెలిసిందే. చైనా నిలిపివేసిన మూడు రహదారుల నిర్మాణ ప్రతిపాదన పాకిస్తాన్ ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలో భాగం. వీటిని గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన సమావేశంలో సిపిఇసి గొడుకు కిందికి తెచ్చారు. ఈ మూడు రహదార్ల నిర్మాణానికి సంబంధించిన నిధుల విషయాన్ని అదే నెలాఖరులో జరిగిన సమావేశంలో జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో మంజూరు చేయాలని నిర్ణయించారు కూడా. ఈ మూడు ప్రాజెక్టుల్లో రెండు స్థానికంగా అనుసంధానం చేసే రహదారులు. రాయ్‌కోట్ నుంచి థాకోట్ వరకు 136 కి.మీ కారకోరమ్ హైవే పాకిస్తాన్-చైనా మధ్య అనుసంధానానికి కీలకం. అయితే దీన్ని పూర్తిచేయడంలో పాకిస్తాన్ చూపించిన అలక్ష్యం, ఆలస్యం చైనా సహనాన్నే పరీక్షించింది. అవినీతి ఆరోపణలు, పాకిస్తాన్ ఏజెన్సీలు చూపుతున్న నిర్లక్ష్యం ఇరు దేశాల మధ్య స్నేహానికి బీటలు పడేలా చేశాయి. ఆర్థిక కారిడార్‌కు సంబంధించి చైనా తీసుకున్న తాజా నిర్ణయం పాకిస్తాన్ గొంతులో పచ్చి వెలక్కాయలా మారింది.



ఎస్.మోహన్

యమకూపం.. యెమన్

● దాడులు ఆపని సౌదీ ● తీవ్రత తగ్గని అంతర్యుద్ధం

● మానవీయ సంక్షోభం దిశగా దిగజారుతున్న పరిస్థితులు

ప్రపంచంలోనే అత్యంత భయానకమైన కరవు కాటకాలు తాండవిస్తున్న దేశంగా యెమన్ అణగారిపోతున్నా ప్రపంచ దేశాలకు పట్టించుకునే తీరికగాని, ఈ దేశాన్ని ఆదుకోవాలన్న యోచన గాని ఏ కోశానా కనిపించడం లేదు. గత 33 నెలలుగా పశ్చిమ దేశాలతో కలిసి యెమన్‌పై సౌదీ అరేబియా బాంబు దాడుల పరంపరను కొనసాగిస్తున్నా మానవీయ కోణంలో ఈ దేశ ప్రజల స్థితిగతులను పట్టించుకునే పరిస్థితే కనిపించడం లేదని చెప్పడానికి తాజాగా ఐక్యరాజ్య సమితి కళ్లకు కట్టిన వాస్తవాలే నిదర్శనం. కనీవినీ ఎరుగని రీతిలో యెమన్‌లో అత్యంత ఘోరమైన కరవు కాటక పరిస్థితులు ఏర్పడ్డాయని, ఇప్పటికే ఈ దేశ ప్రజలు పూర్తిగా ఆహార అవసరాలు, మందులకోసం ఇతర దేశాల సహాయంపైనే అణుక్షణం ఆధారపడాల్సి వస్తోందన్న వాస్తవాన్ని తాజా పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల కనీస పక్షంగానైనా మానవీయ కోణంలో ఆదుకోకపోవడం వల్ల దాదాపు 17 మిలియన్ జనాభా కలిగిన యెమన్ అన్నివిధాలుగా అణగారిపోతోంది. ఇప్పటికే కలరా వీరవిహారం చేస్తోంది. 33 నెలలపాటు ఎడతెరిపి లేకుండా బలమైన దేశాలు ఈ చిరుదేశంపై తమ కండబలాన్ని, ఆయుధ శక్తిని ప్రదర్శించడం వల్ల ఈ దేశ ప్రజలు అతలాకుతలమైపోయారు. కనీసపక్షంగా తాగేనీరుగానీ, పౌష్టికాహారం కాని అందుబాటులో లేకుండా పోయాయి. ప్రభుత్వ సేవలు పూర్తిగా గడుగంటిపోయాయి. ఓ పక్క ఎడతెగని రీతిలో బాంబుల వర్షం గుండెలు పిండేస్తోంటే, అంతర్యుద్ధం వల్ల చెలరేగిన భయానక పరిస్థితులు ఇక్కడి ప్రజల దయనీయ జీవనానికి ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇవన్నీ మూకుమ్మడిగా యెమన్‌ను విఫలదేశంగా, అల్‌ఖైదా వంటి ఉగ్రమూకలు వీరవిహారం చేసేందుకు అన్ని విధాలా అనుకూలమైన వేదికగానే మారుస్తాయని చెప్పడం అతిశయోక్తి కాదు. అయితే తాము యెమన్‌పై దాడులు చేయడానికి కారణం న్యాయబద్ధంగా ఎన్నికైన మన్సూర్ హాదీ సారథ్యంలోని యెమన్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలన్న ఆలోచనే అని సౌదీ అరేబియా చెబుతోంది. కాని దీనికి సంబంధించిన వాస్తవాలు మాత్రం గందరగోళమయంగా, ఎవరి వాదన ఏమిటో, వాటిలో నిజమేమిటో తెలియని అయోమయాన్నే కలిగిస్తోంది. 2012లో అధ్యక్ష పదవి నుంచి అబ్దుల్లా సలె రాజీనామా చేసినప్పటిక నుంచీ యెమన్ పరిస్థితి సంక్షుభితంగా మారింది. దాన్ని ఆసరాగా తీసుకున్న హౌతీ తిరుగుబాటుదారులు దేశ రాజధానిని హస్తగతం చేసుకున్నారు. అలాగే దేశంలోని అనేక కీలక భాగాలను తమ పిడికిలో బిగించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అయితే యెమన్‌తో సుదీర్ఘ సరిహద్దు కలిగిన సౌదీ అరేబియాకు ఈ పరిణామాలు ఏమాత్రం మింగుడుపడడం లేదు. షియాలుగా భావిస్తున్న హౌతీల ప్రభావం తమ దేశంపై ఎక్కడ పడుతుందోనన్న ఆందోళనతోపాటు ఈ మిలిటెంట్ కూటమి వెనుక ఇరాన్ హస్తం ఉందన్న అనుమానాన్ని సౌదీ అరేబియా వ్యక్తం చేస్తూ వచ్చింది. ఆ కారణంతోనే హౌతీ వ్యతిరేక సున్నీ గ్రూపులను ఏకంచేసి వారికి అన్ని విధాలుగా ఆయుధాలను, నిధులను అందించడం మొదలుపెట్టింది. అదే క్రమంలో దేశంలోని హౌతీ మిలిటెంట్ స్థావరాలన్నింటిపైనా ఎడతెగని దాడులకు ఒడిగడుతూనే వస్తోంది. 2015లో మొదలైన ఈ దాడి ఇప్పటికవరకూ కొనసాగుతూనే వస్తోంది. అయితే హౌతీ మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకుని తాము చేస్తున్న దాడుల వల్ల యెమన్ ప్రజలు ప్రత్యక్ష నరకాన్నే అనుభవిస్తున్నారన్న వాస్తవాన్ని గ్రహించిన సౌదీ మరో తీవ్ర నిర్ణయానికే ఒడిగట్టే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే అన్ని విధాలుగా ఆహార, వైద్య అవసరాలపై ఇతర దేశాల సాయంకోసం అర్రులు చాస్తున్న యెమన్ ప్రజలపై ఏకంగా ఆర్థిక ఆంక్షలు విధించేందుకూ సమాయత్తం అవుతోంది. మొదట్లో ఈ నిర్ణయాన్ని అమలు చేసినప్పటికీ యెమన్ ప్రజలను మానవీయ దృక్కోణంతో ఆదుకోవాలన్న ఉద్దేశంతో ఇతర దేశాలు సౌదీపై ఒత్తిడి తెచ్చాయి. దాంతో ఈ ఆర్థిక ఆంక్షలను కొంతమేర సౌదీ సడలించింది. కానీ బాంబు దాడులను మాత్రం అవిశ్రాంతంగా కొనసాగిస్తూనే వస్తోంది. ఇలా ఎడతెగని యుద్ధంవల్ల నష్టపోయేది ప్రజలేనన్న వాస్తవాన్ని ఇటు యెమన్ మిలిటెంట్లు, అటు సంకీర్ణ కూటమితో దాడులు చేస్తున్న సౌదీ అరేబియా గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యెమన్ హౌతీలకు షియాల నుంచి బలమైన మద్దతే ఉంది. అదే విధంగా ఇరాన్ నుంచి కూడా సాయం అందుతున్నట్లుగా సంకేతాలు కనిపిస్తున్నాయి. ఎంత మద్దతు ఉన్నా మొత్తం యెమన్‌ను ఈ మిలిటెంట్ గ్రూపు నియంత్రించ గలుగుతుందా? మొత్తం జనాభాను ఒకే తాటిపైకి తేగలుగుతుందా అన్నది అనుమానమే. ఇన్ని నెలలుగా దాడులు చేస్తున్నా కూడా ఇటు పదాతి దళాలతోనూ, అటు వైమానికంగానూ వీరవిహారం చేస్తున్నా హౌతీలను ఏమాత్రం సౌదీ అరేబియా నియంత్రించలేకపోయింది. దీన్నిబట్టి చూస్తే యెమన్ పరిస్థితి మరింతగా చేతులు జారిపోకుండా ప్రపంచ దేశాలు ఉమ్మడిగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత అంతర్యుద్ధం కారణంగా అనేక రకాలుగా పరిస్థితులు క్షీణిస్తున్నాయి. ఎంతటి జటిల సమస్యనైనా శాంతియుత చర్చలతో, దౌత్య ప్రయోజనాలతో పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది కాబట్టి యెమన్ వైరి వర్గాలు ఇందుకు సన్నద్ధం కావాలి. అందుకు సౌదీ అరేబియా కూడా పెద్దరికంతో తనవంతు చేయూతను అందించాలి. ఇప్పటివరకూ ప్రపంచ దేశాలన్నీ యెమన్ సంక్షోభంపై శీతకన్ను వేశాయి. ఇదే ధోరణి కొనసాగితే అత్యంత హేయమైన, అమానుషమైన పరిస్థితుల్లోకి అమాయక యెమన్ ప్రజలు జారుకుంటారని చెప్పడం అతిశయోక్తి కాదు.

మళ్లీ జెరూసలెం సెగ

● ట్రంప్ ప్రకటనతో టర్కీ భగ్గు ● ముస్లిం దేశాలను ఏకం చేస్తామంటూ హెచ్చరిక ● మండిపడ్డ సౌదీ అరేబియా



పాలస్తీనా-ఇజ్రాయెల్ మధ్య రగులుకుంటున్న జెరూసలెం వివాదం ఇప్పుడు టర్కీ-ఇజ్రాయెల్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. జెరూసలేం హోదా విషయంలో ఏమాత్రం ప్రతికూల పరిణామాలు చోటుచేసుకున్నా ఇజ్రాయెల్‌తో తెగతెంపులు చేసుకోవడానికి తాము వెనుకాడేది లేదని టర్కీ ప్రధాని ఎర్డోగన్ చెప్పడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. జెరూసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించాలా లేదా అసే అంశంపై తాము పరిశీలన జరుపుతున్నట్లుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ తీవ్రంగా స్పందించడం ఈ సమస్య సునిశిత స్వభావానికి అద్దం పడుతోంది. జెరూసలేంను ఇజ్రాయెల్ రాజధానిగా చేసే ప్రయత్నంలో డొనాల్డ్ ట్రంప్ ఇతర అంశాలను పట్టించుకోకుండా ఏకపక్షంగా ముందుకు వెళితే మాత్రం తాము సహించేది లేదని, తక్షణ ప్రాతిపదికన ఇస్లాం గ్రూపు లన్నింటినీ సమావేశపరిచి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని ఎర్డోగన్ తెగేసి చెప్పారు. ట్రంప్ ఈ విషయంలో విచక్షణాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతో ఉందని జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ఎర్డోగన్ స్పష్టం చేశారు.

జెరూసలెం ముస్లింలకు రెడ్‌లైన్ వంటిదని స్పష్టం చేసిన ఆయన, ట్రంప్ తన ఆలోచనను మార్చుకోకపోతే నిర్ణయం తీసుకున్న పది రోజుల్లోనే మొత్తం ముస్లిం ప్రపంచాన్ని ఏకం చేస్తానని హెచ్చరించారు. ఏడేళ్ల క్రితం గాజా వెళుతున్న ఓ నౌకపై ఇజ్రాయెల్ బాంబు దాడి జరిపినప్పటి నుంచీ టర్కీతో దాని సంబంధాలు ఎడమొగం పెడమొగంగానే కొనసాగుతూ వస్తున్నాయి. ఆ పరిణామం నేపథ్యంలో ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను టర్కీ కుదించుకుంది. పాలస్తీనా ప్రజల మనోభావాలకు ఏ విధంగానూ విఘాతం కలిగించడానికి వీలు లేదని స్పష్టం చేసిన ఎర్డోగన్ ఈ విషయంలో ఇజ్రాయెల్ అనుసరిస్తున్న విధానంపై తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. అయితే అమెరికా తన పశ్చిమాసియా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ రెండు దేశాల విషయంలో ఆచీతూచీ అడుగులు వేస్తోంది. నాటో కూటమిలో అత్యంత కీలకమైన ముస్లిం సభ్యదేశంగా ఉన్న టర్కీతో సత్సంబంధాలను కొనసాగిస్తూనే పశ్చిమాసియాలో తనకు అత్యంత బలమైన మిత్రదేశంగా ఉన్న ఇజ్రాయెల్‌ను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. జెరూసలేం వ్యవహారం మొదటినుంచీ వివాదాస్పదంగానే కొనసాగినప్పటికీ ట్రంప్ వ్యాఖ్యలతో పరిస్థితి మొదటికొచ్చినట్లయింది. మొదట్నుంచీ కూడా పాలస్తీనా ఉద్యమం పట్ల టర్కీ సానుకూలంగానే స్పందిస్తూ వస్తోంది. ఇటు మిత్రదేశాలను, అటు అరకొర సంబంధాలు కలిగివున్న దేశాలతోనూ అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్న ట్రంప్ జెరూసలేం అంశాన్ని తెరపైకి తేవడం ద్వారా మళ్లీ ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య అగ్నికి ఆజ్యం పోయడమే కాకుండా, అటు టర్కీని కూడా పరోక్షంగా కవ్వించినట్లే అయింది. ఒకపక్క ఉత్తర కొరియా సమస్యతోనూ, ఐసిస్ ఉగ్రవాద మూకల ఆగడాలతోనూ, మరోపక్క సిరియా కొరివితోనూ తలపట్టుకుంటున్న ట్రంప్‌కు ఇప్పుడు టర్కీ హెచ్చరిక మరో గుదిబండగా మారే అవకాశం కనిపిస్తోంది. టర్కీ-ఇజ్రాయెల్ మధ్య అంతంతమాత్రంగా ఉన్న ద్వైపాక్షిక సంబంధాలు బెడిసికొడితే మాత్రం అది నాటో కూటమిపైనే తీవ్ర ప్రభావాన్ని కనబరుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఇదిలావుండగా, ట్రంప్ ప్రతిపాదనపై సౌదీ అరేబియా కూడా తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేయడంతోపాటు ఈ నిర్ణయం వల్ల పాలస్తీనా-ఇజ్రాయెల్ సమస్య మళ్లీ రగులుకునే ప్రమాదం ఉందని కూడా హెచ్చరించింది. జెరూసలేం హోదా ఏమిటనేదానిపై దీర్ఘకాలంగా తన మనసులోని మాటను బయటపెట్టని అమెరికా ఈ వారంలోనే ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉండటంతో అరబ్ ప్రపంచం ఒక్కసారిగా భగ్గుమంటోంది. నిన్న మొన్నటివరకూ జెరూసలెంకు సంబంధించి తటస్థ వైఖరినే అమెరికా అవలంబిస్తూ రావడంవల్ల ఇటు పాలస్తీనాలోగాని, అటు ముస్లిం ప్రపంచంలోగాని ఎలాంటి ప్రతిస్పందనా లేదు. ఇప్పుడు అనూహ్యరీతిలో జెరూసలెం అంశాన్ని రగిలించడం ద్వారా సరికొత్త అంతర్జాతీయ రగడకే ట్రంప్ ఆజ్యం పోసినట్లు అవుతోంది. ఎప్పుడైతే తమ దౌత్య కేంద్రాన్ని జెరూసలెంకు మారుస్తామని ట్రంప్ ప్రకటించాడో ఆ సమయంలోనే జెరూసలెం ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ప్రస్తుతం అనేక దేశాలు సమష్టిగా చేసిన కృషి ఫలితంగా పాలస్తీనా-ఇజ్రాయెల్‌కు మధ్య సంఘర్షణలకు తెరపడి మొత్తం పశ్చిమాసియాలోనే శాంతియుత పరిస్థితులు బలపడే అవకాశం కలిగింది. పాలస్తీనా-ఇజ్రాయెల్ మధ్య ఎడతెగని రీతిలో సాగుతున్న సంఘర్షణలకు మూలకేంద్రంగా జెరూసలేం ఉంది.

బి.రాజేశ్వర ప్రసాద్

కొరుకుడుపడని కిమ్

● హెచ్చరికలు బేఖాతర్ ● అణు సవాళ్లతో కవ్వింపు

ఇటీవలి కాలంలో ఐక్యరాజ్య సమితితోపాటు అగ్రరాజ్యమైన అమెరికా సహా ప్రపంచ దేశాలన్నింటినీ వణికించిన ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్‌కు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ఎవరు ఎంతగా హెచ్చరించినా, ఎన్ని ఆంక్షలు విధించినా, అడుగడుగునా అడ్డుకట్ట వేస్తున్నాసరే.. 'నా పని నాదే' అన్నట్లుగా కిమ్ జోంగ్ అణు పథంలో పరుగులు పెడుతున్నాడు. తాజాగా మరోసారి ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించడం ద్వారా అమెరికాలోని ఏ స్థావరాన్నైనా తాము తుత్తునియలు చేయగలుగుతామని చెప్పడం ద్వారా జోంగ్ తన జోరును మరింతగా పెంచుకున్నాడు. అమెరికాపై దాడిచేయడం ఎవరి తరం కాదని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నప్పటికీ, ఏం చేస్తాడో తెలియని కిమ్ జోంగ్ వంటి నాయకుడు ఉన్నప్పుడు ఏదైనా జరిగేందుకు ఆస్కారం ఉంటుంది. ఉత్తర కొరియా సుప్రీం నాయకుడిగా, రాకెట్ మాన్‌గా తన సొంత జనాల నీరాజనాలు అందుకుంటున్న కిమ్ జోంగ్ అసలు ఉద్దేశం ఏమిటన్నది ఎవరికీ అంతుబట్టడం లేదు. నిజంగా యుద్ధమంటూ జరిగితే అమెరికా శక్తిని తట్టుకునే పాటవం ఉత్తర కొరియాకు ఉందా అనేది అనుమానమే. అయినా వాస్తవాలతో నిమిత్తం లేకుండా అగ్రరాజ్యాన్నే ధిక్కరిస్తూ, దాని అధినేతను కవ్విస్తూ క్షణానికో సంచలన ప్రకటన చేస్తూ కిమ్ జోంగ్ తన దారి తనదే అన్నట్లుగా కవ్వింపు పోకడలకు పోతున్నాడు. అయితే ఇంతకా కవ్విస్తున్న కిమ్ జోంగ్‌ను కేవలం ఆంక్షల ద్వారా ఆర్థిక దిగ్బంధం ద్వారా అడ్డుకునే అవకాశం ఉంటుందా? అసలు ప్రపంచ దేశాలు బెంబేలెత్తుతున్నట్లుగా ఉత్తర కొరియాకు నిజంగా అణ్వాయుధ బలం ఉందా? అన్నది తేలాల్సి ఉంది. గుప్పెట మూసి తానేదో చేసేస్తాను జాగ్రత్త అన్నట్లుగా కిమ్ జోంగ్ వ్యవహార శైలి సాగుతోంది. మొదటినుంచీ ఉత్తర కొరియాను అన్ని విధాలుగా ఆదుకుంటూ వస్తున్న చైనాకు కూడా కిమ్ జోంగ్ ప్రభుత్వం తాజాగా జరిపిన బాలిస్టిక్ క్షిపణి పరీక్ష ఎంతమాత్రం మింగుడుపడడం లేదు. చీటికీ మాటికీ కయ్యానికి కాలు దువ్వుతూ రెచ్చగొట్టడమే తన నైజంగా వ్యవహరిస్తున్న ఉత్తర కొరియాను అదుపు చేయాలంటూ ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా నాయకత్వాన్ని కోరారు. అయితే దేనికీ లొంగని కిమ్ జోంగ్ చైనా ఒత్తిళ్లను సైతం బేఖాతరు చేస్తున్నాడు. దీన్నిబట్టి చూస్తే తమ వద్ద అణ్వాయుధ బలం ఉంది కాబట్టి తమ జోలికొస్తే దాన్ని ప్రయోగించే అవకాశం ఉంది కాబట్టి అమెరికాతోపాటు ఎవరూ తమను ఏమీ చేయలేరన్న తెగింపే కిమ్ జోంగ్‌ను ముందుకు నడిపిస్తున్నట్లుగా స్పష్టమవుతోంది. కేవలం క్షిపణిని పరీక్షించినంత మాత్రాన దానికి అణ్వాయుధాలను జోడించి సుదూర లక్ష్యాలను ఛేదించగలిగే సత్తా కూడా ఉత్తర కొరియాకు లేదని చెప్పలేమని నిపుణులు అంటున్నారు. అత్యంత వేగంగా అణ్వాయుధానికి సంబంధించిన అన్ని అంశాలపైనా పట్టును సాధిస్తున్న ఉత్తర కొరియా అనతి కాలంలోనే భారీ పేలుడుతో క్షిపణులను ప్రయోగించే సత్తానూ సంతరించుకునే అవకాశం లేకపోలేదన్నది వాస్తవం. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం బుజ్జగింపులతోనే ఉత్తర కొరియాను దారికి తీసుకురావాల్సి ఉంటుందే తప్ప దూకుడుగా వ్యవహరించి దాడికి పాల్పడితే మాత్రం అది కచ్చితంగా కిమ్ జోంగ్ రెచ్చిపోవడానికి తమ వద్ద ఉన్నట్లుగా చెబుతున్నట్లుగా అణ్వాయుధాన్ని ప్రయోగించడానికి దారితీసే అవకాశం ఉంటుంది. అందుకే అమెరికా, ఐరాస అన్నీ కూడా చివరికి మిత్రదేశమైన చైనా కూడా సామరస్యంగానే జోంగ్‌కు శాంతి జోలపాట పాడే ప్రయత్నం చేస్తున్నాయి. తాజాగా దక్షిణ కొరియా, అమెరికాలు సంయుక్తంగా మొదలుపెట్టిన అత్యంత భారీ సైనిక విన్యాసం కూడా ఉత్తర కొరియా నాయకత్వంపై మానసికపరమైన ఒత్తిడిని పెంచాలన్నదే అన్నది వాస్తవం. అయితే చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లుగా ప్రత్యక్ష చర్యలకు దిగకుండా పరోక్ష మార్గాల్లో ఎన్ని హెచ్చరికలు చేసినా అవి కిమ్ జోంగ్ చెవికెక్కుతాయా అన్నది అనుమానమే. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచ శాంతిని దృష్టిలో పెట్టుకుని అన్ని దేశాలు ఉమ్మడి శక్తిని ఉపయోగించి ఉత్తర కొరియాను దారికి తేవడం ఒక్కటే మార్గం. దీనికి భిన్నంగా ఎవరు వ్యవహరించినా, ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడినా అది 'కొరివితో తల గోక్కునే' చందమే అవుతుంది. ఇప్పటికే జపాన్ సహా ఉత్తర కొరియా ధోరణిపై అనేక దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. దేనికైనా తెగించే నాయకుడిగా రోజురోజుకూ రాటుదేలుతున్న కిమ్ జోంగ్‌ను రెచ్చగొట్టడం కంటే కూడా కొంత వ్యవధి పట్టినా రాజీ మార్గంలోనే కొరియా కొరివిని దారికి తీసుకురావాలన్న విజ్ఞత సర్వత్రా వ్యక్తమవుతోంది.



గల్ఫ్ కూటమికి కతార్ ఎసరు

36 ఏళ్ల సహకారానికి గండి?

గత మూడున్నర దశాబ్దాలుగా బలమైన ప్రాంతీయ కూటమిగా ఆరు దేశాలతో రాణిస్తున్న గల్ఫ్ సహకార మండలి ఉనికికే ముప్పు వాటిల్లే పరిస్థితులు తీవ్రమవుతున్నాయి. ఈ మండలి శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైన నేపథ్యంలో సౌదీ అరేబియా, దాని మిత్రదేశాలు ఏ వైఖరిని అవలంబించబోతున్నాయన్నది ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ముఖ్యంగా కతార్ వ్యవహారంలో సౌదీ అరేబియా ప్రతికూల వైఖరి అవలంబించడంతో ఈ చర్చలకు ఆ దేశాన్ని ఆహ్వానిస్తారా లేదా అన్నది అనుమానాలు రేకెత్తిస్తోంది. జిసిసిగా పేర్కొనే గల్ఫ్ సహకార మండలిలోని ఆరు దేశాలూ చమురు సమృద్ధమైన దేశాలే. గత కొన్ని నెలలుగా జిసిసి సభ్య దేశమైన కతార్‌కు సౌదీ అరేబియా, దాని మిత్ర దేశాలకు మధ్య తీవ్రస్థాయిలో సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. ఎప్పుడైతే ఈ సమావేశానికి కతార్‌ను ఆహ్వానించారన్న విషయం స్పష్టమైందో సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బెహ్రెయిన్ దేశాల నేతలు ఈ శిఖరాగ్ర సదస్సుకు హాజరవుతారా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇస్లాం ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇస్తోందని ఆరోపిస్తూ కతార్‌తో అన్ని విధాలుగానూ గల్ఫ్ దేశాలు సంబంధాలను తెగతెంపులు చేసుకున్న విషయం తెలిసిందే. అంతేకాదు, షియాల పాలనలో ఉన్న ఇరాన్‌తో కతార్ సన్నిహిత సంబంధాలను పెంపొందించుకోవడం గల్ఫ్ దేశాలకు ఏమాత్రం గిట్టడం లేదు. అయితే తమపై చేస్తున్న ఆరోపణలన్నీ కూడా నిరాధారమైనవేనంటూ గల్ఫ్ సారథ్యంలోని ఈ కూటమిపై ఎదురుదాడికి దిగిన కతార్ తనదైన శైలిలోనే పావులు కదుపుతోంది. ఈ పరిణామాలన్నీ మొత్తం గల్ఫ్ కూటమి భవిత వ్యాన్నే ప్రశ్నార్థకంగా మార్చే సంకేతాలు ప్రస్ఫుటమవుతున్నాయి. ఇదే జరిగితే గల్ఫ్ దేశాల ఆర్థిక ఐక్యత కూడా బలహీనపడే అవకాశం ఉంది. కారణం ఇప్పటికే ఈ దేశాలు ఉమ్మడి యూనియన్, ఉమ్మడి మార్కెట్, సింగిల్ కరెన్సీ, ఒకే బ్యాంక్ ప్రాతిపదికన ముందుకు సాగుతున్నాయి. అయితే ఇవేవీ కూడా పూర్తిస్థాయిలో అమలుకాని పరిస్థితుల్లో ఇప్పుడు కతార్ వ్యవహారం తెరపైకి రావడం సమస్యను మరింత తీవ్రతరం చేసింది.





కళ్యాణకృష్ణ దర్శకత్వంలో..

'రాజా ది గ్రేట్' సినిమాతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన రవితేజ జోరు పెంచేశాడు. ఇప్పటికే 'టచ్ చేసి చూడు' సినిమాను పూర్తిచేసే పనిలో పడ్డాడు. దాంతోపాటు శ్రీనువైట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు మరో వార్త కూడా వినిపిస్తోంది. రవితేజ తరువాతి చిత్రం ఎవరితో అని కూపీ లాస్తే కళ్యాణకృష్ణతో అని వినిపిస్తోంది. అక్కినేని నాగార్జునను సోగ్గాడిగా చూపించి మంచి మార్కులు కొట్టేసిన కళ్యాణకృష్ణ తాజాగా రవితేజకు ఓ కథ చెప్పాడట. దాంతో ఈ స్క్రిప్టు కూడా పూర్తి చేసే పనిలో వున్నాడుట. అన్నీ కుదిరితే ఈ సినిమా జనవరిలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని టాలీవుడ్ వార్త.

వెంకీ సరసన



దేవసేనగా బాహుబలితో మరింత క్రేజ్ పెంచుకున్న అందాల భామ అనుష్క ప్రస్తుతం భాగమతి చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అశోక్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని జనవరి 26న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా అనుష్క వెంకటేష్ సరసన నటించేందుకు ఓకె చెప్పిందట. వెంకటేష్ కథానాయకుడిగా తేజ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఇటీవల హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఆటా నాదే వేటా నాదే పేరుతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హీరోయిన్ ఎవరని చర్చలు జరిగాయి. ముందుగా కాజల్ పేరు వినిపించింది. కాజల్ వేరే సినిమాలతో బిజీగా వుండడంతో అనుష్క పేరు పరిశీలనకు వచ్చింది. వెంకటేష్‌తో చింతకాయల రవి, నాగవల్లి చిత్రాలలో అనుష్క జోడీగా నటించింది. మరోసారి వెంకటేష్‌తో నటించడానికి సిద్ధమైంది. మరోవైపు నాగార్జున రాంగోపాల్‌వర్మ కాంబినేషన్ తెరకెక్కుతున్న సినిమాలో అనుష్క పేరు వినిపించింది. కానీ చివరికి అనుష్క నో చెప్పడంతో మరో ముంబయి భామను పరిచయం చేయనున్నారు.

ప్రేమకై 'ఛలో..'



నాగశౌర్య, రష్మిక జంటగా ఐరా క్రియేషన్స్ పతాకంపై వెంకి కుడుముల దర్శకత్వంలో ఉషా మూల్పూరి, శంకర్ ప్రసాద్ సంయుక్తంగా రూపొందించిన చిత్రం 'ఛలో'. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా కథానాయకుడు నాగశౌర్య మాట్లాడుతూ- ఇటీవల వైజాగ్‌లో ఓ పాటను విడుదల చేయగా యువ తరంనుండి మంచి రెస్పాన్స్ వచ్చిందని, పాటలన్నీ సినిమాలో వైవిధ్యంగా చిత్రీకరించారని తెలిపారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ బోర్డర్‌లో జరిగే కాలేజీ ప్రేమకథగా ఈచిత్రాన్ని వెంకి రూపొందించారని, ప్రతి సన్నివేశం సినిమాలో హైలెట్‌గా వుండేలా స్క్రీన్‌ప్లేలో డిజైన్ చేశారని ఆయన అన్నారు. ఇటీవల విడుదల చేసిన పోస్టర్లకు మంచి రెస్పాన్స్ లభిస్తోందని, అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే అంశాలు ఈ చిత్రంలో ఉన్నాయని ఆయన అన్నారు. టీజర్‌కు మంచి స్పందన వస్తోందని, రెండు గ్రామాలమధ్య జరిగే వైవిధ్యమైన కథనంతో ఈ చిత్రాన్ని రూపొందించామని, ఈనెల 29న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని నిర్మాతలు ఉషా మూల్పూరి, శంకర ప్రసాద్ వివరించారు. ఈ చిత్రానికి సంగీతం: సాగర్ మహతి, కెమెరా: సాయిశ్రీరామ్, దర్శకత్వం: వెంకి కుడుముల.

15న లవర్ ఆఫ్ ఇడియెట్



నవీన్ చంద్ర, నివేదా థామస్ జంటగా అనురాగ్ ప్రొడక్షన్స్ పతాకంపై అజయ్ వద్దిరాల దర్శకత్వంలో రఘుబాబు చౌదరి, కె.పి.చౌదరి సంయుక్తంగా రూపొందిస్తున్న చిత్రం 'జూలియట్ లవర్ ఆఫ్ ఇడియెట్'. ఈ చిత్రం ఈమధ్య సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 15న భారీ ఎత్తున విడుదలకు సిద్ధమైంది. దర్శక నిర్మాతలు మాట్లాడుతూ- మ్యూజికల్‌గా భారీ హిట్ అందుకున్న ఈ చిత్రం అభిమానుల్లో మంచి అంచనాలు పెంచిందని, అలీ, అభిమన్యుసింగ్, తా.రమేష్, జీవా, సుప్రీత్, గిరి, దేవన్, శ్రవణ్, రోహిణి వంటి భారీ తారాగణంతో లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించామని తెలిపారు. వరుస హిట్‌లతో ఫామ్‌లో వున్న నివేదా థామస్ నటన, క్రేజ్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని వారు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం:రతీష్ వేగా, కెమెరా:గిరీష్ గంగాధరన్, ఆథర్ విల్సన్, ఎడిటింగ్:ఎస్.బి.ఉద్ధవ్, దర్శకత్వం:అజయ్ వద్దిరాల.

మాతంగి ట్రైలర్



హారర్, కామెడీ ఎమోషన్ ఎంటర్‌టైనర్‌గా 'మాతంగి' చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిస్తుంది. ఈ చిత్రంలో నేను రెండు షేడ్స్‌లో నటించా. ముఖ్యంగా అమ్మోరు షేడ్స్ లో వున్న పాత్ర ప్రేక్షకులకు గిలిగింతలు పెడుతుంది. గతంలో నేను నటించిన అమ్మోరు చిత్రానికి మించి ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నా. ఈనెల 15న ఈ సినిమా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు అని నటి రమ్యకృష్ణ తెలిపారు. రమ్యకృష్ణ, జయరామ్, సంపత్ ప్రధాన తారాగణంగా శ్రీనివాసా విజువల్స్ ప్రై. లి. పతాకంపై కన్నన్ తామరక్కు శ్ళం దర్శకత్వంలో మలయాళంలో రూపొందించిన చిత్రాన్ని తెలుగులో ఎస్.వేణుగోపాల్ సజ్జు అందిస్తున్నారు. మలయాళంలో రమ్యకృష్ణ సోదరి వినయ కృష్ణన్ రూపొందించారు. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ లాబ్‌లో జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన దర్శకురాలు నందినిరెడ్డి మాట్లాడుతూ- వినయకృష్ణన్‌కు ఎలాంటి కథలు చెప్పినా నచ్చవని, ఒక పట్టాన ఆమెను ఒప్పించలేరని, అలాంటిది ఈ సినిమా కథ నచ్చి ఆమె రూపొందించారు అంటే సమ్‌థింగ్ స్పెషల్ ఉంటుందని నేను నమ్ముతున్నానని తెలిపారు. మాతంగి సినిమా ట్రైలర్ చూస్తుంటే అమ్మోరు సినిమా షేడ్స్ కనిపించాయని, ఈ సినిమా విజయవంతం కావాలని ఆమె కోరుకున్నారు. కార్యక్రమంలో రమ్యకృష్ణ తనయుడు రుత్విక్ పాల్గొని విశేషాలు తెలిపారు. కళాభవన్ మణి, వీణానాయర్, బేబి అక్షర, కిశోర్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం:రతీష్ వేగా, నిర్మాత:వినయకృష్ణన్, దర్శకత్వం:కన్నన్ తామరక్కుళం.

30 రోజుల్లోనే 'మళ్లీ రావా'



ఇప్పటివరకు నేను 22 చిత్రాల్లో నటించా. వాటిలో గోదావరి, గోల్కొండ హైస్కూల్ సినిమాల కథలకు దగ్గరగా వుంటుంది మళ్లీరావా కథనం. 30 రోజుల్లోనే ఈ చిత్రాన్ని చక్కగా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన లభిస్తోంది. కామెడీ సినిమాలో హైలెట్‌గా వుంటుంది అని కథానాయకుడు సుమంత్ తెలిపారు. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై సుమంత్, ఆకాంక్షా సింగ్ జంటగా నటించిన చిత్రం 'మళ్లీ రావా'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్క రూపొందించారు. ఈ సినిమా ఈనెల 8న విడుదలకు సిద్ధమైంది. సినిమా విశేషాలను చిత్రయూనిట్ తెలిపింది. ఇంకా సుమంత్ మాట్లాడుతూ- కామెడీ హైలెట్‌గా సాగే ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌లో ఆ సన్నివేశాలేమీ పెట్టలేదని, అవన్నీ లేకుండానే ట్రైలర్ ప్రేక్షకులకు నచ్చిందని ఆయన అన్నారు. గోదావరి తరువాత నేను చేసిన నిజాయితీ వున్న సినిమా ఇదని ఆయన అన్నారు. మంచి కథతో రూపొందిన ఈ సినిమాను సిన్సియర్‌గా హానెస్టుగా తమ టీమ్ కష్టపడి రూపొందించిందని, దాదాపు పది నెలలు ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరిపామని నిర్మాత రాహుల్ యాదవ్ తెలిపారు. ఈ కథను తాను రెండు సంవత్సరాలు రాసుకున్నానని, అనేకమందికి కథ నచ్చినా సినిమాగా రూపొందించడానికి ముందుకు రాలేదని, నేచురల్ లవ్‌స్టోరీగా రూపొందిన ఈ సినిమాకు అన్ని హంగులు చక్కగా కుదిరాయని దర్శకుడు గౌతమ్ తిన్ననూరి వివరించారు. ఈ చిత్రానికి కెమెరా:సతీష్ ముత్యాల, సంగీతం:శ్రవణ్, దర్శకత్వం:గౌతమ్ తిన్ననూరి.

విజయ్ దేవరకొండ కొత్త చిత్రం

సినిమా రంగంలో మహిళా దర్శకుల సంఖ్య ఎప్పుడూ తక్కువే. ఆ ఉన్నవాళ్ళల్లో కూడా కమర్షియల్ విజయాలు అందుకునేవారు ఇంకా అరుదు. టాలీవుడ్‌లో మహిళా దర్శకురాలుగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నందినిరెడ్డి అలా మొదలైంది చిత్రం తరువాత చేసిన సినిమాలన్నీ పరాజయాలు చవిచూశాయి. అయితే తన ప్రయత్నాలు తాను చేస్తూనే వుంది. తాజాగా విజయ్ దేవరకొండతో ఓ చిత్రాన్ని చేయడానికి సిద్ధమైంది. అర్జున్‌రెడ్డి చిత్రంతో విజయ్ కెరీర్ ఒక్కసారిగా ఊపందుకోవడంతో కథ మార్చమని చెప్పాడట. లేదంటే ఆ సినిమా చేయనని చెప్పడంతో వెంటనే ఆ పనిలో పడిందట నందినిరెడ్డి. ప్రస్తుతం స్క్రిప్ట్ మార్చే పనిలో వున్న ఆమె విజయ్‌తో ఎలాగైనా సినిమా చేయడానికి సిద్ధమవుతోంది.



గోవాలో సూర్య

అల్లు అర్జున్ హీరోగా వక్కంతం వంశీ దర్శకత్వం లో తెరకెక్కుతున్న 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా' చిత్రానికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం గోవాలో జరుగుతోంది. గత నెల 30 నుండి అక్కడే షూటింగ్ జరుగుతుండగా, హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్ కూడా షూటింగ్‌లో చేరింది. హైఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలే ఉన్నాయి. గోవాలో కీలక సన్నివేశాల చిత్రీకరణతోపాటుగా కొన్ని రొమాంటిక్ సీన్లు కూడా షూటింగ్ చేయనున్నారు. మరో నాలుగు రోజులపాటు అక్కడే షూటింగ్ జరిపి హైదరాబాద్ రానున్నారు. నాగబాబు, లగడపాటి శ్రీధర్‌తో కలిసి రూపొందిస్తున్న ఈ చిత్రంలో అర్జున్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. ఏప్రిల్ 27న ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

మరో రీమేక్‌లో!?

తమన్నాకు ఈమధ్య కాలం సరిగ్గా కలిసిరావడంలేదు. బాహుబలి, అభినేత్రి చిత్రాల తరువాత అవకాశాలు కరువైన తమన్నా, ప్రస్తుతం బాలీవుడ్ రీమేక్ క్వీన్ చిత్రంలో మాత్రమే నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా తరువాత మళ్లీ ఆమె ఫోకస్ రీమేక్ చిత్రాలపైనే పడింది. అందుకే పలువురు రీమేక్ సినిమాలతో వస్తే ఆ చిత్రంలో నటించేందుకు ఆసక్తి చూపిస్తోంది. తాజాగా ఓ తమిళ సినిమాను హిందీలో రీమేక్ చేయడానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందామె. ఆ వివరాల్లోకి వెళితే తమిళంలో సూపర్‌హిట్‌గా నిలిచిన జిగర్‌తాండా సినిమాను హిందీలో ఫర్హాన్ అక్తర్ రీమేక్ చేస్తున్నాడు. ఆ సినిమాలో నటించడానికి ఓకె చెప్పింది ఈ మిల్కీ భామ. సిద్ధార్థ్, లక్ష్మీమీనన్ జంటగా నటించిన ఈ సినిమా గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో జరుగుతోంది. ఇందులో లక్ష్మీమీనన్ చేసిన పాత్ర బాగా నచ్చడంతో రీమేక్‌లో నటించడానికి సిద్ధమైందట. ఈ సినిమా తమన్నాకు ఎలాంటి ఆఫర్లు తెచ్చిపెడుతుందో చూడాలి!



ఆంధ్రజ్యోతి

www.andhrajyothy.com



బుధవారం | 6-12-2017 | పేజీలు: 20 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 58 సంచిక: 231 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, బహుళపక్షం; తిథి: తదియ ఉ. 10.19 తదుపరి చవితి; నక్షత్రం: పునర్వసు రా. 9.57 తదుపరి పుష్యమి; వర్జ్యం: ఉ. 11.13-12.38, తె. 5.16కు మొదలు; దుర్ముహూర్తం: ఉ. 11.45-12.29; అమృతఘడియలు: రా. 7.48-9.14; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.37; సూర్యాస్తమయం: 5.37 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

నవ్యాంధ్రకు రండి..

చూడండి

కొరియా చిన్నారులతో...



ఏపీలో అంతా సానుకూలం!

- కియను అడిగితే మీకే తెలుస్తుంది
- పరిశ్రమల స్థాపనకు ఓపెన్ డోర్ పాలసీ
- రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములు కండి
- అభివృద్ధిలో కొరియా మాకు స్ఫూర్తి
- ద.కొరియా పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- బిజినెస్ సెమినార్‌లో సీఎం ప్రసంగం
- ఏపీలో కొరియా పారిశ్రామిక సముదాయం
- ఎంఐసీతో కుదిరిన ఒప్పందం
- రెండో రోజు బిజీబిజీగా సీఎం పర్యటన



ఏపీలో కొరియా పారిశ్రామిక సముదాయం ఏర్పాటుపై సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ

అమరావతి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): "నవ్యాంధ్రకు రండి! మా రాష్ట్ర అభివృద్ధి, నిర్మాణంలో భాగస్వాములు కండి. ఏపీ సామర్థ్యం, పెట్టుబడులకు ఉన్న అనుకూలత గురించి... మీ దేశానికే చెందిన కియ కంపెనీ ప్రతినిధులను అడగండి" అని దక్షిణ కొరియా పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా మంగళవారం కొరియా రేవు నగరం బూసన్‌లో జరిగిన బిజినెస్ సెమినార్‌లో ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లో కొరియా పారిశ్రామిక సముదాయం ఏర్పాటుపై ఇదే కార్యక్రమంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. 'ఏపీ సర్కారు-మేకిన్ ఇండియా కొరియా సెంటర్(ఎంఐసీ)' మధ్య ఈ ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా బూసన్‌లోనూ ఆంధ్రప్రదేశ్ సెంటర్‌ను నెలకొల్పుతారు. పెట్టుబడిదారులతో ముఖ్యమంత్రి ముఖాముఖి చర్చలు జరిపారు. కొరియాలోని మత్స్య విశ్వవిద్యాలయం, ఏపీ సర్కారు పరస్పరం సహకరించుకునేందుకు

మిగతా 6వ పేజీలో...

అమరావతిలో హెచ్‌సీఎల్‌కు 8

20 ఎకరాలు

ఎకరం రూ.50 లక్షలకు కేటాయింపు

ఉపగ్రహ చిత్రాలతో వరి దిగుబడి అంచనా 7

ఇకపై దీనినే అనుసరించాలని నిర్ణయం

'పందెం కోడి'కి షాక్!

నో - ఎస్ - మళ్లీ తిరస్కరణ

విశాల్ నామినేషన్‌పై హైడ్రామా



రాస్తారోకో చేస్తున్న విశాల్

- ఫోర్జరీ చేశారన్న ఇద్దరు మద్దతుదారులు
- నామినేషన్‌ను తోసిపుచ్చిన రిటర్నింగ్ అధికారి
- ఆపై... మలుపు తిప్పిన ఆడియో క్లిప్
- అన్నాడీఎంకే అభ్యర్థి బెదిరించారన్న బంధువు
- సీఈసీతో చర్చించిన విశాల్... నామినేషన్ ఓకే
- రాత్రి 11.10కి మళ్లీ మారిన సీన్.. తిరస్కరణ
- టేపులను పరిగణనలోకి తీసుకోలేమని వ్యాఖ్య

చెన్నై, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తమిళ రాజకీయాల్లో అడుగు పెట్టగానే అదరగొడుతున్న కథానాయకుడు విశాల్‌కు నామినేషన్ దశలోనే చుక్కెదురైంది. పట్టువదలకుండా పోరాడినప్పటికీ... క్లైమాక్స్‌లో మాత్రం ఫలితం తనకు వ్యతిరేకంగా వచ్చింది. ఆయన నామినేషన్ గంటల వ్యవధిలో తిరస్కరణ, స్వీకరణ... మళ్లీ తిరస్కరణకు గురైంది. అమ్మ జయలలిత కన్నుమూతతో ఖాళీ అయిన ఆర్కేనగర్

మిగతా 20వ పేజీలో...



కేంద్ర జలవనరుల మంత్రి గడ్కరీని సత్కరిస్తున్న రాష్ట్ర మంత్రి దేవినేని ఉమ

పోలవరమే!

2018 చివరికి పూర్తి చేయడమే లక్ష్యం

కేంద్రానిదీ, రాష్ట్రానిదీ ఒకటే ఉద్దేశం: గడ్కరీ

- పని చేపడితే అయ్యేదాకా వదలను
- పనుల్లో జాప్యం సహించేది లేదు
- 15 రోజులకోసారి ప్రాజెక్టు వద్దకు
- అప్పర్ కాఫర్‌పై వెంటనే నిర్ణయం
- టెండర్లపై సీఎంతో చర్చించి చెబుతా
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టీకరణ
- టెండర్ల గురించి మాట్లాడొద్దని
- ట్రాన్స్‌ట్రాయ్‌కి చురకలు
- మీ బిల్లులకు నాదీ హామీ..
- సబ్‌కాంట్రాక్టర్లకు మంత్రి భరోసా

కొరియా నుంచి గడ్కరీకి బాబు ఫోన్

న్యూఢిల్లీ/అమరావతి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): "ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, నా లక్ష్యం ఒక్కటే! 2018 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం. దీనిని సాధిస్తాం. దీనిపై ఎలాంటి అపోహలూ వద్దు" అని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. విడిగా పిలిచిన టెండర్లను నిలిపివేయాలంటూ కేంద్రం లేఖ రాయడం, దీనిపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో... ఢిల్లీలో మంగళవారం నితిన్ గడ్కరీ రాష్ట్ర మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు, ఎస్ఈ రమేశ్ బాబు, ప్రధాన కాంట్రాక్టు సంస్థ ఎండీ శ్రీధర్, కెల్లర్, బావర్, ఎల్ అండ్ టీ, త్రివేణీ

మిగతా 6వ పేజీలో...

గుజరాత్‌లో హోరాహోరీ

బీజేపీకో మార్ పడేగా!

- టమాటా రూ.50.. సిలిండర్ 700
- ధరల పెరుగుదలపై అసంతృప్తి
- జీఎస్టీతో నష్టాలంటున్న వ్యాపారులు
- గుజరాత్‌లో కమలానికి ఎదురుగాలి
- కంచుకోట అహ్మదాబాద్‌లో గట్టి పోటీ

(అహ్మదాబాద్ నుంచి ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

అహ్మదాబాద్ వీధుల్లో తిరుగుతుంటే చాలా దుకాణాల్లో ఇవే మాటలు వినిపించాయి. జీఎస్టీ వచ్చిన తర్వాత తమకు చాలా నష్టం జరుగుతోందని అక్కడి చిన్న వ్యాపారులు చాలామంది చెబుతున్నారు. అహ్మదాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీకి కంచుకోట లాంటిది. 2012లో ఇక్కడ ఉన్న 21 సీట్లలో బీజేపీ 17 గెలుచుకుంది. కాంగ్రెస్ నుంచి గెలిచిన నలుగురిలో ఒకరు పార్టీ ఫిరాయించారు. కానీ స్థానికుల మాటలు వింటుంటే ఈసారి ఇక్కడ కాంగ్రెస్ సీట్ల సంఖ్య చెప్పుకోదగ్గ విధంగా

మిగతా 20వ పేజీలో...

'సార్, కావాలంటే కాగితంపై రాసిస్తాను. కానీ నన్ను బిల్లు అడగకండి. నేనింకా జీఎస్టీ తీసుకోలేదు'.. అహ్మదాబాద్‌లో నేను దిగిన హోటల్ యజమాని మాటలివి. 'నాకే కాదు.. ఇక్కడ చాలా మందికి జీఎస్టీ భారంగా మారింది' అని ఆయన చెప్పారు.



గుజరాత్ ప్రచారంలో రాహుల్ గాంధీ

కాంగ్రెస్, బీజేపీ రెంటికీ 43 శాతం ఓట్లు!

- బీజేపీకి 91 నుంచి 99 రావచ్చు
- కాంగ్రెస్‌కు 78- 86 లభించొచ్చు 20
- లోక్‌నీతి - ఏబీపీ సర్వేలో వెల్లడి







కళ తప్పిన క్యాంపస్

ప్లేస్‌మెంట్లలో భారీగా కోత

- తేలిపోయిన టాప్ కాలేజీలు
- గతంలో 500-600 కొలువులు
- ఈ ఏడాది 100-150కే పరిమితం
- వచ్చే ఏడాదీ ఇంతేనంటున్న నిపుణులు
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు



హైదరాబాద్, అమరావతి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): "మా కాలేజీలో చేరాలంటే రూ.7 లక్షలు డొనేషన్ కట్టాలి. మీ అబ్బాయిని మా కాలేజీలో చేర్పిస్తే ఇక అతని భవిష్యత్తుకు ఢోకా ఉండదు. పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో మంచి వేతనాలతో ప్లేస్‌మెంట్స్ ఇప్పిస్తున్నాం. కావాలంటే మా రికార్డులు చూసుకోండి. డొనేషన్ మాత్రం తగ్గించేది లేదు. కావాలంటే మొత్తం చెల్లించి చేర్పించండి లేదంటే వెళ్లిపోండి" ..నాలుగేళ్ల క్రితం

మిగతా 18వ పేజీలో...

ఉద్యోగాలన్నీ రోబోలకే!

- 2030కల్లా 80 కోట్ల కొలువులు వాటికే
- ఆటోమేషన్ ప్రభావంపై మెకిన్సే నివేదిక 18
- ఆందోళనొద్దు.. కొత్త కొలువులొస్తాయి: గేట్స్



సరుకు ఉండీ.. కదలని బండి

- సిబ్బంది లేక ఎగుమతులకు గండి
- వేల కోట్ల విశాఖ ఎయిర్‌పోర్టు ఆదాయం పక్క రాష్ట్రాలకు 7
- తనిఖీ, రక్షణ వ్యవస్థ కరువు
- డ్రగ్‌కంట్రోలర్ పోస్టు ఖాళీతో
- రోడ్డుబాటనే ఫార్మా ఎగుమతులు
- చేసేదిలేక చెన్నైనుంచే రొయ్యలు
- నెలలోపే కార్గో టెర్మినల్‌కు కష్టాలు

ఆర్టీసీ కార్మికులకు తీపి కబురు

- 20న నగదు రూపంలో లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ 7

కారుంటే గ్యాస్ సబ్సిడీ కట్!

2



Paramjyothi
పరంజ్యోతి

ధర్మంతోనే విజయం



సహజీవన సౌందర్యానికి ధర్మమే మూలం. సమాజంలో సమన్వయానికి ధర్మమే ఆధారం. సంతృప్త జీవితానికి ధర్మమే ఆచరణీయ సాధనం. పశుత్వం నుండి పశుపతి తత్వం వైపు మనసు మరలాలంటే ధర్మమే అనుష్ఠాన భూమిక. అజ్ఞానం నుండి జ్ఞానం వైపు అడుగు పడాలంటే ధర్మమే వెలుగుదారి. ధనమే ధర్మంగా చలామణి అవుతున్న వర్తమాన పరిస్థితిలో, కామ, క్రోధ, మద, మాత్సర్యాల వంటి వ్యతిరిక్త శక్తులు, మానవత్వాన్ని మరుగుపరుస్తున్న దుర్భర కాలంలో.. దిక్కేది, దారేది అన్న ఆలోచన వచ్చినప్పుడు ధర్మమే దారి దీపమౌతుంది. ఇంతకీ ధర్మమంటే ఏమిటి? దానిని నిర్వచించడం ఎట్లా? వ్యక్తి ధర్మం, కుటుంబ ధర్మం, సమాజ ధర్మం, దేశ ధర్మం, ప్రపంచ ధర్మం, సృష్టి ధర్మం, రాజ ధర్మం, ఆర్థిక ధర్మం... పలు విధాలుగా ఆవిష్కృత మయ్యే ధర్మం మాటలకు మాత్రమే పరిమితమైనది కాదు. ఆచరించవలసిన కర్మ భూమిక ధర్మం! ఇవన్నీ అనుకోవటానికి బాగుంటాయిగానీ ఆచరించడం ఎట్లా అనుకునే వారికి శ్రీరామచంద్రుడే సమాధానం. తెల్లవారితే పట్టాభిషేకమన్న వారే, తెల్లవారుతూనే అరణ్యవాసానికి బయలుదేరమన్నపుడు, రాముడు ప్రదర్శించిన సంయమనం, ధర్మ సంబంధమే. తండ్రి ఆజ్ఞను పాటించటం కన్నా పుత్రధర్మం మరొకటి ఏమున్నది! రుషుల పట్ల, పెద్దల పట్ల రామునిది సంస్కార ధర్మం. సుగ్రీవాదుల యెడల రాముడిది స్నేహధర్మం. హనుమ, జటాయువు, ఉడుతల పట్ల రాముడిది మానవీయ ధర్మం. ప్రజల పట్ల, రాజ్యం పట్ల, రామునిది రాజ ధర్మం. దుష్ట శిక్షణలో, శిష్ట రక్షణలో రాముడిది క్షాత్రధర్మం. ఈ విధంగా రామాయణ కథంతా, ధర్మాత్మకం. "బంగారంతో నిర్మితమైన లంకానగరం ఎంత సుందరమైనదైనా, మాతృ మూర్తికన్నా మాతృ భూమి కన్నా గొప్పది కాదు! అవి స్వర్గం కంటే గొప్పవి" అంటూ మనది కాని దానిని, ఎవరికో చెందిన దానిని మనం తీసుకోకూడదని రాముడు ధర్మ భూమికను ఆవిష్కరించటం బహు సుందర ధర్మం. నిజానికి కాలమే ధర్మ స్వరూపం. వివిధ కాలాలలో మనిషి అవసరాలు మారవచ్చు గానీ, ధర్మం మారదు. ధర్మానికి హాని, గ్లాని లేవు. ధర్మాన్ని ఆచరించని మానవుడికి మాత్రం ఆ రెండూ తప్పవు. సూర్యచంద్రాది గ్రహతారకలు మింటిని అంటిపెట్టుకుని తమ ధర్మాన్ని.. నిత్యభ్రమణంతో భూమాత వికాస ధర్మాన్ని.. రుతువు వెంట రుతువుగా ప్రకృతి సాగించే సహజ ధర్మాన్ని గమనించకపోవటం మనిషి దురదృష్టం. మనిషి, ధర్మాన్ని ఆశ్రయించి జీవించడం ప్రారంభిస్తే ప్రపంచం సహస్రదళ పద్మమై వెలుగుతుంది. ధర్మాన్ని ఆచరించటంలోనే విజయం ఇమిడి ఉంది!

-వి.ఎస్.ఆర్.మూర్తి, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త

లోకం తీరు



రాముడి గురించి చెప్పమంటే
తాను శివ భక్తుడినని ఇవి పంపించాడు సార్!!

బిట్టు బిట్టుగా నొక్కారు!

విశాఖలో రూ.350 కోట్ల భూమాయ!.. నగరం నడిబొడ్డున 4.5 ఎకరాలు మాయం

అన్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్లతో ఆటలు

అధికారిక రిజిస్ట్రేషన్ కోసం ప్రయత్నాలు


ఆక్రమిత స్థలం సర్వే నెంబర్ 1031లో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్

విశాఖపట్నం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అది... విశాఖ నగరంలో ఖరీదైన సిరిపురం జంక్షన్ ప్రాంతం! అక్కడ ప్రభుత్వానికి నాలుగున్నర ఎకరాల భూమి ఉంది. దాని విలువ సుమారు రూ.350 కోట్లు. ఆ భూమిని కొన్నాళ్లుగా కబ్జాదారులు బిట్టుబిట్టుగా ఆక్రమిస్తూ... అక్రమ నిర్మాణాలు చేస్తూ వచ్చారు. ఇది ప్రభుత్వ భూమిగా పక్కాగా రికార్డుల్లో ఉండటంతో... రిజిస్ట్రేషన్లు మాత్రం కావడం లేదు. ఇప్పుడు 'ఈ అడ్డంకుల'ను తొలగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆ భూమిలోనే ఒక భాగమైన 1074 చదపు గజాల భూమిలో జరుగుతున్న అపార్ట్‌మెంటు నిర్మాణంపై కొంతమంది జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో... మొత్తం నాలుగున్నర ఎకరాల సంగతి బయటికి వచ్చింది. సిరిపురం జంక్షన్ సమీపంలోని రాంనగర్ కేర్ ఆస్పత్రి సమీపంలో... సర్వేనెంబర్ 1031లో నాలుగున్నర ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అయితే... దీనిని ప్రైవేటు భూమిగా పేర్కొంటూ కె.సత్యనారాయణరాజు ఒక అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌ను పట్టుకొచ్చారు. దీనిని 1970లో నాళం రామలింగేశ్వరరావు అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసినట్టు తెలిపారు. అన్ రిజిస్టర్డ్ డీడ్ ఆధారంగా ఆ భూమిని కూర్మన్నపాలేనికి చెందిన బగాది వెంకటనాయుడు, విజయనగరం జిల్లా గంట్యాడ మండలం పెదమజ్జిపాలేనికి చెందిన జంపాన రవికిషోర్‌కు 2015లో విక్రయించినట్టు మరో అన్‌రిజిస్టర్డ్ సేల్‌డీడ్ రాశారు. దీని రిజిస్ట్రేషన్ కోసం అప్పట్లోనే ప్రయత్నించారు. అయితే... అప్పటి ఆనందపురం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కె.రోహన్‌కుమార్ ఆ భూమికి సంబంధించిన సమగ్ర సమాచారం ఇవ్వాలని కోరుతూ విశాఖపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌కు గత ఏడాది మే నెలలో లేఖ రాశారు. అయితే ఆ భూమి సర్వే నంబర్ 1031లోని మిగులు భూముల జాబితాలో ఉందని, అది ప్రభుత్వానికే చెందుతుందని జాయింట్ సబ్ రిజిస్ట్రార్ తిరిగి సమాచారం ఇచ్చారు. వెరసి... ఇది ప్రైవేటు వ్యక్తుల పేరిట రిజిస్టర్ చేయడం కుదరదని ఆనందపురం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ దానిని పెండింగ్‌లో పెట్టేశారు. దీంతో ఆ భూమిని ఎలాగైనా తాను అన్‌రిజిస్టర్డ్ సేల్‌డీడ్ రాసి ఇచ్చిన ఇద్దరు వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ చేసేందుకు కేఎస్ఎన్ రాజు తన వంతు ప్రయత్నాలు చేశారు. అది మిగులు భూమి కాదని, రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూముల జాబితా(22ఏ)లో లేదంటూ 2013లో అప్పటి తహసీల్దార్ మురళీ ఇచ్చిన ఎన్ఓసీ చూపించారు. అయినా పని జరగకపోవడంతో రాజకీయ పలుకుబడితో మంత్రిని సంప్రదించారు. ఆభూమి రిజిస్ట్రేషన్ జరిగేలా సమస్యలను పరిష్కరించాలంటూ సదరు మంత్రి ఏడాది కిందట జిల్లా రెవెన్యూ అధికారికి ఒక లేఖ రాయడం గమనార్హం.

ప్రభుత్వ లొసుగులే ఆసరాగా...

సర్వే నంబర్ 1031లో నాలుగున్నర ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు 'రికార్డుల్లో' కాగితాలపై మాత్రమే ఉంది. కానీ... అక్కడక్కడ చిన్నపాటి ముక్కలు తప్పితే, ఆ నాలుగున్నర ఎకరాల్లో ఎక్కడా ఖాళీ స్థలం లేదు. ఎక్కడికక్కడ భవనాలను నిర్మించేశారు. ఆయా నిర్మాణాలు చేపట్టిన వారు ప్రభుత్వం నుంచి చట్టప్రకారం సెటిల్‌మెంట్ చేయించుకుని కట్టుకున్నారా అనేది తేలాల్సి ఉంది. అయితే... నాళం రామలింగేశ్వరరావు అనే వ్యక్తి పేరిట ఆ భూమి ఉన్నట్టు చెబుతున్న పట్టికే... ఆయన వారసుల ఆచూకీ లభించడంలేదు. 4.5 ఎకరాలను నాళం రామలింగేశ్వరరావు నుంచి తాను కొనుగోలు చేసినట్టు పేర్కొంటున్న కేఎస్ఎన్ రాజు చెబుతున్న వివరాల్లోనూ పొంతన కుదరడంలేదు. 1970లో చేయించుకున్నట్టు చెబుతున్న అన్‌రిజిస్టర్డ్ సేల్‌డీడ్‌లో ఆయన తనది గుంటూరుగా పేర్కొన్నారు. ఎంవీపీ కాలనీ అని మరో డాక్యుమెంట్‌లో, విజయనగరం జిల్లా పూసపాటిరేగ అని ఇంకోచోట రాశారు. అలాగే... 1970లో డాక్యుమెంట్‌లో తన వయస్సు 22 సంవత్సరాలుగా పేర్కొన్న కేఎస్ఎన్‌రాజు 35 సంవత్సరాల తర్వాత 2015లో బగాది వెంకటనాయుడు, జంపాన రవికిషోర్‌లకు రాసిన అన్‌రిజిస్టర్డ్ సేల్‌డీడ్‌లో తన వయస్సు 52 సంవత్సరాలుగా పేర్కొంటూ ఆధార్‌కార్డును జత చేశారు.

ఏసీబీ పేరుతో ఫోనొస్తే చెప్పండి!

ఆధారాలతో నేరుగా ఫిర్యాదు చేయండి

ఏసీబీ డీజీ ఆర్పీ ఠాకూర్



అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): 'మీపై ఫిర్యాదులొచ్చాయ్.. మేం సాయం చేస్తాం.." అని ఎవరైనా ఏసీబీ పేరుతో ఫోన్లు చేస్తే నేరుగా తమకు ఫిర్యాదు చేయాలని ఏసీబీ డీజీ ఆర్పీ ఠాకూర్ తెలిపారు. సొంత శాఖలో ఓ ఉద్యోగి సమాచారం లీక్ చేయడాన్ని సీరియస్‌గా తీసుకున్న ఆయన అంతర్గత నిఘాను మరింత పటిష్ఠం చేశారు. స్పెషల్ బ్రాంచి మేనేజర్ శోభన్ బాబుపై కేసు నమోదు చేశామని, దర్యాప్తులో వెల్లడయ్యే అంశాల ఆధారంగా చట్టపరమైన చర్య తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ శాఖల్లో అవినీతి, అక్రమాల గురించి నిఘా పెట్టే తాము.. ఇంటిని శుభ్రంగా ఉంచుకోకుండా ఎలా ఉంటామన్నారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల్లోనూ అవినీతిని అరికట్టాల్సిన బాధ్యత ఏసీబీపై ఉందని, అవినీతి విషయంలో మిగతా శాఖలతో పోల్చితే ఏసీబీ విషయంలో మరింత సీరియస్‌గా ఉంటామని పేర్కొన్నారు. ఏ తప్పూ చేయని ప్రభుత్వ ఉద్యోగులకు ఏసీబీ నుంచి ఏవైనా ఫోన్లు వచ్చినా.. ఏదైనా అడిగినా వెంటనే తనకు చెప్పాలన్నారు.

సమాచారం ఇలా ఇవ్వండి!

ఏసీబీ డీజీకి నేరుగా తెలియజేసేందుకు 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1100కు డయల్ చేయవచ్చు. వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వాలనుకుంటే 8333 99 5858కు సమాచారం పంపవచ్చు. ఫిర్యాదుతో పాటు ఏవైనా ఆధారాలు(ఫొటో, కాల్ డేటా, వాయిస్ రికార్డ్) పంపితే బాగుంటుందని ఠాకూర్ సూచించారు.


భాను చైతన్య (ఫైల్)

తాను మరణించి ఆరుగురిని బతికించాడు

రోడ్డు ప్రమాదంలో యువకుడి బ్రెయిన్ డెడ్

అవయవదానానికి కుటుంబం ఓకే

గుంటూరు(సంగడిగుంట), డిసెంబరు 5: బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి సేకరించిన అవయవాలు మరో వ్యక్తికి అమర్చి ప్రాణాన్ని కాపాడే ప్రక్రియకు మరోసారి గుంటూరు వేదిక అయ్యింది. మంగళవారం జరిగిన ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో విజయవంతం అయినట్లు సిటీ హాస్పటల్ ఎండీ డాక్టర్ శివరామకృష్ణ తెలిపారు. గుంటూరు జిల్లా ఏటుకూరుకు చెందిన నిశ్శంకరరావు భాను చైతన్య(32) ఈ నెల 3న రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి 4న బ్రెయిన్ డెడ్ అయ్యాడు. ఆయన కుటుంబసభ్యుల అంగీకారంతో గుండెను చెన్నైకు తరలించగా లివర్‌ను విజయవాడ ఆయుష్ హాస్పటల్‌కు, కిడ్నీలు విజయవాడలో ఒకటి, మరొకటి గుంటూరు సిటీ హాస్పటల్‌లో అమర్చారు. రెండు కార్నియాలను గుంటూరు అగర్వాల్ ఆసుపత్రికి అందజేశారు. అవయవాల తరలింపునకు మంగళవారం గుంటూరు నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టు వరకు గ్రీన్ కారిడార్‌ను ఏర్పాటు చేశారు. గన్నవరం నుంచి ప్రత్యేక విమానం ద్వారా చెన్నైకు గుండెను తరలించారు. చైతన్య భార్య నాగజ్యోతి మాట్లాడుతూ తన భర్త మృతి చెందినప్పటికీ మరో ఆరుగురికి ప్రాణదానం చేసినందుకు తాను తృప్తి పడుతున్నానన్నారు.

పౌష్టికాహార సమస్యకు చెక్!

మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల్లో ఫోర్టిఫైడ్ రైస్

టాటా ట్రస్ట్ సహకారంతో పైలట్ ప్రాజెక్టు

దశలవారీగా రేషన్ దుకాణాల్లోకి : లోకేశ్

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): పిల్లల్లో పౌష్టికాహార సమస్యల వల్ల రక్తహీనత వంటి సమస్యలు వస్తున్నందున మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫోర్టిఫైడ్ రైస్ అందిస్తామని ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. బియ్యం ఫోర్టిఫికేషన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందించేందుకు వచ్చిన టాటా ట్రస్ట్ ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులతో వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డితో కలిసి లోకేశ్ సచివాలయంలో మంగళవారంచర్చించారు. లోకేశ్ మాట్లాడుతూ ఫోర్టిఫైడ్ రైస్‌ను పైలట్ ప్రాజెక్టుగా ముందుగా మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేస్తామన్నారు. అలాగే పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉన్న గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు ఫోర్టిఫైడ్ రైస్ అందిస్తామని చెప్పారు. రేషన్ డిపోల ద్వారా కూడా దశలవారీగా ఫోర్టిఫైడ్ రైస్ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఫోర్టిఫైడ్ రైస్ ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగయ్యే అవకాశం ఉందని, తద్వారా అనారోగ్యం బారిన పడే అవకాశాలు తగ్గుతాయని అధికారులు చెప్పారు. ఫోర్టిఫికేషన్ ద్వారా విటమిన్ ఏ, డీ అందించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో కొంత మేర పౌష్టికాహార లోపం ఉన్నట్లు కొన్ని అధ్యయనాల్లో తేలిందని, బిడ్డ పుట్టిన నాటి నుంచి మొదటి వెయ్యి రోజుల్లో అందించే పౌష్టికాహారాన్ని బట్టి పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల ఉంటుందని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రైస్ ఫోర్టిఫికేషన్ చేసి, ప్రజలకు అందించే అవకాశం ఉందని టాటా ట్రస్ట్ ప్రతినిధులు చెప్పారు.

...నరుకుతా!

జమ్మలమడుగు బాంబులతో చంపుతా

'అనంత'లో డీఈపై 'కాంట్రాక్టర్' వీరంగం

నడిరోడ్డుపై కింద పడేసి దాడి


అనంతపురంలో నడి రోడ్డుపై డీఈ కిష్టప్పను కాలితో తంతున్న కాంట్రాక్టర్ నరసింహారెడ్డి

అనంతపురం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): "కొడవలియం డ్రా.. నా కొడుకును నరికేస్తా! కొడకా.. నేనెవరో తెలుసా! మాది ప్రొద్దుటూరు. జమ్మలమడుగు బాంబులతో చంపుతా ఏమనుకున్నావో! కర్నూలు జిల్లాలో ఎంపీలు, ఎమ్మెల్యేల కొడుకులు నాకు ఫ్రెండ్స్ ఏమనుకున్నార్రా.. నాకు రావాల్సిన బిల్లు చేయమని అడిగితే.. నీకే మిరా కొడకా! నాకు అడ్డం పడతావా.. నీకు దిక్కెవర్రా! చంపేస్తా నా కొడకా"... ఇవేవో ముఠా కక్షల నేపథ్యంతో తెరకెక్కిన సినిమాలోని డైలాగులు కాదు! అనంతపురం నగరంలో నట్టినడి రోడ్డుపై నరసింహా రెడ్డి అనే 'అనధికారిక' కాంట్రాక్టర్ మునిసిపల్ కార్పొరేషన్ డీఈ కిష్టప్పను కిందపడేసి తంతూ, బెదిరిస్తూ, ప్రయోగించిన బూతులు! సోమవారం రాత్రి జరిగిన ఈ దాడి దృశ్యాలు మంగళవారం బయటికి వచ్చాయి. బాధితుడు, పోలీసు వర్గాల సమాచారం ప్రకారం... అనంతపురం మునిసిపాలిటీలో రోడ్లు ఊడ్చేందుకు ఏడాదిగా ఒక యంత్రాన్ని ఉపయోగిస్తున్నారు. దీని కాంట్రాక్టర్ వినయ్ కుమార్. ఆయన తరపున నరసింహా రెడ్డి మునిసిపల్ కార్యాలయానికి వచ్చేవారు. వారం రోజుల నుంచీ బిల్లుకు సంబంధించిన పత్రాలపై సంతకాల కోసం నరసింహా రెడ్డి ఆఫీసుకు తిరుగుతున్నాడు. సోమవారం సాయంత్రం ఏతా మహదేవను కలిసేందుకు నరసింహా రెడ్డి డీఈ కార్యాలయానికి వచ్చాడు. ఏతాతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో అక్కడే ఉన్న వాటర్ వర్క్స్ డీఈ కిష్టప్ప జోక్యం చేసుకున్నారు. ఆఫీసులో గొడవ చేయొద్దని నరసింహా రెడ్డికి సూచించారు. నరసింహా రెడ్డి తిట్టుకుంటూ అక్కణ్నుంచి వెళ్లిపోయారు. అంతలోనే కార్యాలయం లో పని ముగించుకుని ఇంటికి వెళుతున్న డీఈ కిష్టప్పను నరసింహా రెడ్డి తన అనుచరులతో వెంబడించారు. నామా టవర్స్ వద్ద ద్విచక్ర వాహనంపై వెళుతున్న డీఈని నరసింహా రెడ్డి కారులో వెళుతూ మెడపై కొట్టాడు. అక్కడితో ఆగకుండా... మళ్లీ వెంబడించి రఘువీరా టవర్స్ వద్ద ఆపి కిందికి తోశాడు. కాలితో పదేపదే కొట్టాడు. బూతులు తిట్టాడు. కొడవలితో నరికేస్తానని బెదిరించాడు.

పోలీసులకు ఫిర్యాదు... అరెస్టు

తనపై దాడికి సంబంధించి డీఈ కిష్టప్ప పోలీసులకు ఫిర్యాదు చేశారు. 'కాంట్రాక్టర్ నరసింహారెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. దాడి ఘటనకు నిరసనగా మంగళవారం మునిసిపల్ సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. వీరికి మేయర్ స్వరూప, ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి సంఘీభావం ప్రకటించారు. గతంలో ఇన్‌చార్జి మునిసిపల్ కమిషనర్ సురేంద్రబాబుపైనా కార్యాలయంలోనే దాడి జరిగింది. కిష్టప్పపై కాంట్రాక్టర్ దాడిని ఏపీ అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. అనంతపురంలో ఉద్యోగులపై వరుస దాడులు జరుగుతున్నాయన్నారు.

కారుంటే గ్యాస్ సబ్సిడీ కట్!

త్వరలోనే అమల్లోకి.. ఆర్టీయే సమాచారం సేకరిస్తున్న కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబరు 5: మీకు కారుందా? అయితే, త్వరలో మీరు వంటగ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీని వదులుకోవాల్సి రావొచ్చు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సబ్సిడీ చెల్లింపునకు 'నేరుగా నగదు బదిలీ' విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా దేశవ్యాప్తంగా 3.6 కోట్ల నకిలీ గ్యాస్ కనెక్షన్లను ఏరేసింది. ఇది తొలిదశ మాత్రమే. రెండో దశలో కారు ఓనర్లకు సబ్సిడీ ఎత్తేస్తారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ఆర్టీయే కార్యాలయాల నుంచి కారు యజమానుల సమాచారాన్ని తెప్పించారు. వార్షిక ఆదాయం పది లక్షలు దాటిందా లేదా చూస్తున్నారు. ఈ లెక్కల్లో ఎక్కువ మంది ఆదాయాలు పది లక్షలు దాటినట్లయితే విధాన నిర్ణయం తీసుకొని కారు యజమానులందరికీ ఒక్కవేటున గ్యాస్ సబ్సిడీని ఎత్తేస్తారు. తమకు అంత ఆదాయం లేదని ఎవరైనా నిరూపించుకుంటే మళ్లీ సబ్సిడీని పునరుద్ధరిస్తారు.

గుంటూరు వైద్యుడికి అరుదైన గౌరవం

కోపెన్‌హాగన్ సదస్సుకు ఆహ్వానం



గుంటూరు(సంగడిగుంట), డిసెంబరు 5: గొంతుకు సంబంధించిన అరుదైన శస్త్ర చికిత్సను అత్యంత సులువుగా చేసే పద్ధతిపై పరిశోధన చేసేందుకు గాను గుంటూరుకు చెందిన వాయిస్ సర్జన్ డాక్టర్ ఫణీంద్రకుమార్‌కు అరుదైన అవకాశం లభించింది. ఈ నెల 7న డెన్మార్క్ రాజధాని కోపెన్‌హాగన్ సదస్సుకు రావాలని ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా బ్రాడీపేటలోని ఆయన ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడా రు. రెండు స్వరనాడులు పక్షవాతానికి గురైనప్పుడు కాని, ఊపిరి అందక స్వరం కోల్పోయినప్పుడు కాని.. తాను ప్రవేశపెట్టిన ఎవేక్ లేజర్ కార్టాడమి అనే నూతన చికిత్సా విధానం ద్వారా చికిత్స అందించడంపై తాను ఈ సభలో ప్రసంగించనున్నట్లు తెలిపారు. రెండు స్వరనాడులు పక్షవాతానికి గురి కావడం, ముఖ్యంగా వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు, థైరాయిడ్ ఆపరేషన్ల వలన జరుగుతాయని చెప్పారు. ఇటువంటి సమస్యకు గతంలో ఉన్న శస్త్ర చికిత్స రోగి కోలుకునేందుకు ఎక్కువ సమయం తీసుకునేదని, తాను ప్రవేశ పెట్టిన ఎవేక్ లేజర్ కార్టాడమి ద్వారా పూర్తి మత్తుమందు అవసరం లేకుండానే అత్యంత సురక్షితంగా ఈ సర్జరీ నిర్వహించవచ్చన్నారు.


చింతపల్లి: విశాఖ మన్యం వణికిపోతుంది. చలి తీవ్రత మళ్లీ పెరిగింది. ఉదయం, సాయంత్రం మంచు దట్టంగా కురుస్తోంది. మంగళవారం లంబసింగిలో 5, చింతపల్లిలో 7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శీతల గాలుల ప్రభావం కూడా అధికంగా ఉంది. స్థానిక ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. కాగా మంచు అందాలను తిలకించేందుకు ప్రకృతి ప్రేమికులు పెద్ద సంఖ్యలో లంబసింగి, చింతపల్లి ప్రాంతాలకు వస్తున్నారు.

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
విశాఖపట్నం	16.0	27.8
హైదరాబాద్	18.6	28.6
కర్నూలు	19.5	30.4
నెల్లూరు	23.3	29.5
విజయవాడ	22.1	29.5

నేటి ఉదయానికి వాయుగుండం

విశాఖపట్నం, డిసెంబర్ 5 (ఆంధ్రజ్యోతి): ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం బలపడి బుధవారం ఉదయానికి వాయుగుండంగా మారనుంది. ఆ తరువాత రెండురోజుల్లో తీవ్ర వాయుగుండంగా మారి దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు దిశగా రానుందని వాతావరణ శాఖ తెలిపింది. తీరం దిశగా వచ్చే సమయంలో ఉత్తర కోస్తా, దానికి అనుకుని వున్న జిల్లాలపై ప్రభావం చూపే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం వైపుగా భూఉపరితలం నుంచి గాలులు వీస్తున్నాయి. దీంతో మధ్య భారతం నుంచి వస్తున్న పొడి గాలులతో తెలుగు రాష్ట్రాల్లో చలి పెరిగింది. ఇదే పరిస్థితి మరో రెండు రోజుల వరకు కొనసాగే అవకాశముందని అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని చాలాచోట్ల ఉష్ణోగ్రతలు రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. ఇక వచ్చే 24 గంటల్లో రెండు రాష్ట్రాల్లో పొడి వాతావరణం నెలకొంటుందని వాతావరణ శాఖ తెలిపింది.

వేలెత్తి చూపే విధంగా వెంకయ్య నిర్ణయం



రాజ్యసభ చైర్మన్ నిర్ణయాధికారం ప్రశ్నించడానికి వీలు లేకుండా ఉండాలి.. కానీ, శరద్ యాదవ్, అన్వర్ అలీలపై అనర్హత వేటు నిర్ణయం వేలెత్తి చూపే విధంగా ఉన్నది. వారి అనర్హత కోరుతూ దాఖలైన పిటిషన్ వంటివే మరిన్ని ఏడాదికిపైగా పెండింగ్‌లో ఉన్నాయి, కానీ, వీరి విషయంలో కేవలం 3 నెలల్లోనే నిర్ణయం తీసుకున్నారు. రాజకీయ అనుబంధమే ఇందుకు ప్రాతిపదికా..?

ట్విటర్‌లో సీతారాం ఏచూరి

(రాజ్యసభకు శరద్, అలీని అనర్హులుగా ప్రకటించిన నేపథ్యంలో)

తెలుగు రాష్ట్రాల్లో ఫిరాయింపుల సంగతేంటీ?



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనూ పార్టీ ఫిరాయింపుదారులున్నారు. బహిరంగంగానే పార్టీలు మారుతున్నారు. అలాంటి వారిలో కొందరు మంత్రి పదవులు సైతం అనుభవిస్తున్నారు. ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ఈ విషయాలన్నీ తెలుసు. మరి ఈ ఫిరాయింపులపై చర్యలేమీ ఉండవా?

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

(ఎంపీ శరద్‌యాదవ్‌పై అనర్హత వేటు వేసిన సందర్భంలో)

బీపీ ఔషధంతో చర్మ కేన్సర్!



లండన్, డిసెంబరు 5: రక్తపోటుకు సాధారణంగా వాడే ఔషధంతో చర్మకేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. హైడ్రోక్లోరోథయాజైడ్ కలిగి ఉండే రక్తపోటును తగ్గించే మందులతో పెదవి కేన్సర్ వస్తుందని గతంలోనే తేల్చగా.. తాజాగా, దాంతో చర్మ కేన్సర్ కూడా వచ్చే అవకాశం ఉందని యూనివర్సిటీ ఆఫ్ సౌతర్న్ డెన్మార్క్ శాస్త్రవేత్తలు తెలిపారు. తాము జరిపిన పరిశోధనల్లో రక్తపోటు మందుకు, చర్మకేన్సర్‌కు లింకు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. దాదాపు 80వేల చర్మకేన్సర్ కేసుల్లో మార్పులను గమనించినట్లు వివరించారు. కాగా, వృద్ధులు చనిపోయేకంటే 14ఏళ్ల ముందునుంచే వారిలో బీపీ తగ్గుతూ ఉంటుందని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కనెక్టికట్ శాస్త్రవేత్తలు తెలిపారు. దాదాపు 46వేల మంది బీపీ రోగుల రికార్డుల్ని పరిశీలించగా బీపీ 60 ఏళ్ల పైబడి బీపీ తగ్గినవారు 14 ఏళ్ల గడువుతో చనిపోయినట్లు గుర్తించామని పేర్కొన్నారు.

తెలుగు సెక్షన్ల కొనసాగింపు

మున్సిపల్ స్కూళ్లకు ఉత్తర్వులు

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకూ తెలుగు మాధ్యమ సెక్షన్లను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపల్ స్కూళ్ల విద్యార్థులు సైతం ప్రస్తుత పోటీ ప్రపంచంలో దూసుకుపోవాలంటే ఇంగ్లిష్ మీడియం అవసరమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ, ఇతర ఉన్నతాధికారులు అభిప్రాయపడడంతో ఈ ఏడాది జనవరి 2వ తేదీన ఈ పాఠశాలల్లో 1 నుంచి 10 తరగతుల వరకూ ఉన్న తెలుగు మాధ్యమ సెక్షన్లన్నింటినీ ఆంగ్ల మాధ్యమానికి మార్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. విద్యార్థుల సంఖ్య లేదా ఉపాధ్యాయుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొంది. 2016-17 విద్యా సంవత్సరానికి మాత్రం అప్పటికే 10వ తరగతి తెలుగు చదువుతున్న విద్యార్థులకు ఈ విషయంలో మినహాయింపునిచ్చింది. అయితే.. తెలుగు సెక్షన్లను ఉన్నఫళంగా ఇంగ్లిష్ మీడియంగా మార్చాలన్న ప్రభుత్వ నిర్ణయంపై వివిధ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. తెలుగు భాషకు ఇది తీవ్ర చేటు చేస్తుందని, మాతృభాషలో విద్యాభ్యాసం వల్ల కలిగే ప్రయోజనాలను మున్సిపల్ స్కూళ్ల విద్యార్థులు కోల్పోతారని భాషాభిమానులు, విద్యావేత్తలు వాదించారు. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ఈ అంశాలన్నింటినీ కొందరు సభ్యులు లేవనెత్తడంతో తెలుగు మాధ్యమ సెక్షన్ల పునరుద్ధరణకు సంబంధించిన ఉత్తర్వులను త్వరలోనే జారీ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. ఆ ప్రకారమే.. మంగళవారం ఈమేరకు ఉత్తర్వులు విడుదలయ్యాయి. రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ పాఠశాలల్లో 1 నుంచి 10 తరగతుల వరకూ తెలుగు, ఇంగ్లిష్ మీడియం సెక్షన్లకు సమాంతరంగా కొనసాగించనున్నట్లు ప్రకటించింది.


నెల్లూరులో పాఠశాలను తనిఖీ చేస్తున్న మంత్రి నారాయణ

25వేల కోట్లతో మౌలిక వసతులు: నారాయణ

నెల్లూరు (క్యాంపస్) రాష్ట్రంలోని మున్సిపల్ పాఠశాలల్లో రూ.25వేల కోట్లతో మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నామని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరులోని కార్పొరేషన్ పాఠశాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎస్ఆర్ ఫండ్‌తో రాష్ట్రంలోని మున్సిపల్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

పందుల దాడితో పసిపాప విలవిల

విశాఖలో వరుసగా రెండో ఘటన

గాజువాక, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): మంగళవారం ఉదయం తొమ్మిది గంటల సమయం. ఓ ఇంటి బయట నాలుగేళ్ల చిన్నారి శ్రావణి ఆడుకుంటోంది. అంతే అటుగా వెళుతున్న పందుల గుంపు ఆ బాలికపై పడింది. చిన్నారి భయంతో కేకలు వేయడంతో ఆమె తల్లిదండ్రులు వచ్చి పందుల గుంపు నుంచి కుమార్తెను రక్షించుకున్నారు. ఆస్పత్రికి తరలించగా.. బాలికకు ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పడంతో ఊపిరిపీల్చుకున్నారు. మహా విశాఖ 52వ వార్డు వాంబే కాలనీలో ఈ ఘటన జరిగింది. విశాఖలో నగరంలో చిన్నారులపై కుక్కలు, పందుల దాడి పెరిగిపోతోంది. స్వతంత్ర నగర్‌లో గత నెల 25న వెంకటేశ్ అనే 11ఏళ్ల బాలుడిపైనా పంది దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దీంతో కుక్కలు, పందులను చూసి స్థానికులు హడలిపోతున్నారు.



అప్పులు ఉన్నా వైద్యం కోసం
7 వేల కోట్లు: కామినేని

రాయదుర్గం, డిసెంబరు 5 : రాష్ట్ర విభజనతో అప్పుల్లో ఉన్నప్పటికీ వైద్యశాఖకు బడ్జెట్‌లో ఈసారి రూ.7వేల కోట్లు కేటాయిస్తున్నారని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం అనంతపురం జిల్లా కణేకల్లులో నాబార్డు నిధులతో నిర్మించిన నూతన ఆస్పత్రి భవనాన్ని.. సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులుతో కలిసి ప్రారంభించారు. అనంతరం కామినేని మాట్లాడుతూ ఇప్పటివరకు వైద్యఆరోగ్యశాఖకు రూ.4 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించే వారని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.7 వేల కోట్లు కేటాయిస్తున్నారన్నారు. గత పదేళ్ల కాలంలో ప్రజల ఆరోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని, తమ ప్రభుత్వంలో అధిక బడ్జెట్ కేటాయించి 1400 ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.

శ్రీవారి హుండీలో చోరీ చేసిన వ్యక్తి అరెస్టు

తిరుమల, డిసెంబరు 5: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీలో చోరీ చేసిన వ్యక్తిని మంగళవారం తిరుమల పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడుకు చెందిన జి.ఆనంద్ మంగళవారం ఉదయం హుండీలో రూ.7,130 అపహరించాడు. సీసీ ఫుటేజ్ ఆధారంగా ఆనంద్‌ను విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

పీడీసీసీబీ అధ్యక్ష ఎన్నిక వాయిదా

ఒంగోలు: ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్ష పదవికి మంగళవారం నిర్వహించాల్సిన ఎన్నికను వాయిదావేసినట్టు ఎన్నికల అధికారి బి.రాజేశ్వరరావు తెలిపారు. నలుగురు డైరెక్టర్లు ఎన్నికల్లో తాము స్వేచ్ఛగా పాల్గొనలేమని కలెక్టర్‌కు లేఖ రాయడంతో వాయిదా వేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

ఏవోబీలో పేలిన మందుపాతర

పాడేరు, డిసెంబరు 5: ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ననబరి గ్రామ సమీపంలో మంగళవారం మందుపాతర పేలింది. పీఎల్‌జీఏ వారోత్సవాల నేపథ్యంలో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు ఈ మందుపాతర పేల్చి ఉంటారని భావిస్తున్నారు.



ఉత్తమ ప్రదర్శనగా గోవుమాలచ్చిమి

అనపర్తి, డిసెంబరు 5: తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరంలో నాలుగు రోజులపాటు ఘనంగా జరిగిన నల్లమిల్లి మూలా రెడ్డి కళాపరిషత్ 27వ జాతీయస్థాయి నాటక పోటీలు సోమవారంతో ముగిశాయి. ఉత్తమ ప్రదర్శనగా ఉషోదయా కళానికేతన్ కట్రపాడు వారి గోవుమాలచ్చిమి నిలిచింది.

కేంద్రం నుంచి స్పందనలేకనే
ప్రైవేట్ బిల్లు

రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విభజన జరిగి నాలుగేళ్లు కావస్తున్నా కేంద్రం నుంచి సరైన స్పందన లేనందునే విశాఖకు రైల్వేజోన్ కేటాయించాలంటూ లోక్‌సభలో ప్రైవేట్ మెంబర్ బిల్లు కోసం దరఖాస్తు చేశానని ఎంపీ రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విశాఖకు రైల్వేజోన్ అంశం రాష్ట్ర విభజన బిల్లులోనే ఉందని చెప్పారు. మంగళవారం ఆయన శ్రీకాకుళంలో విలేకరులతో మాట్లాడారు. రైల్వే జోన్‌పై ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు పలుమార్లు చర్చించారని, అయినా ప్రధాని సరిగా స్పందించలేదన్నారు. అందుకే ప్రైవేటు మెంబర్ బిల్లు లేఖను సమర్పించానన్నారు. ఇప్పటికైనా కేంద్రం నుంచి సరైన సమాధానం లభిస్తుందని ఆశిస్తున్నానని చెప్పారు. రైల్వేజోన్ ఏర్పాటుకు అవసరమైన భూమి, ఇతర సౌకర్యాలు విశాఖలో ఉన్నాయని తెలిపారు. జోన్ ఏర్పాటైతే ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని అన్నారు.

రేషన్ బియ్యం లీసైక్లింగ్‌ను సహించం

ప్రత్తిపాటి పుల్లారావు

మొయ్యేరు (గణపవరం): పేద వర్గాలకు పంపిణీ చేస్తున్న రేషన్‌బియ్యాన్ని రీసైక్లింగ్ చేసే రైస్‌మిల్లర్లను బ్లాక్‌లిస్టులో పెట్టడంతో పాటు అరెస్ట్‌చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా మొయ్యేరులో మంగళవారం పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లులను మంత్రి తనిఖీ చేశారు. మొయ్యేరు కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి కనీస ధరకు కొనుగోలుచేసిన ధాన్యం వివరాలు, సంబంధిత రిజిస్టర్లను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఉన్న సత్యనారాయణ రైస్‌మిల్లును మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా రైస్‌మిల్లులో ఏ.బి రిజిస్టర్లు నిర్వహించకపోవడాన్ని ఆయన గుర్తించి, జిల్లాలో అన్ని రైస్‌మిల్లర్స్‌లో ఏ.బి రిజిస్టర్లు వారంరోజుల్లో సిద్ధంచేయాలన్నారు. ప్రస్తుతం ఏ గ్రేడ్ ధాన్యానికి 75కిలోల బస్తాకు రూ.1192, కామన్ రకానికి రూ.1162, 100కేజీల బస్తాకు ఎగ్రేడ్‌కు రూ.1590, కామన్ రకానికి రూ.1580లు అందిస్తున్నామన్నారు.

ఎ.పి. స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
2వ అంతస్తు, SP రివర్‌వ్యూ బిల్డింగ్, తాడేపల్లి, గుంటూరు-522 501

టెండరు ప్రకటన

No.2490/APSHCL/E&P/NIT/Publication/HO/2017, తేది:04.12.2017
ప్రకాశం, తూర్పుగోదావరి, కర్నూలు, విజయనగరం, కృష్ణా, పశ్చిమ గోదావరి & అనంతపురము జిల్లాలలో దిగువ పనులకు టెండర్లు కోరబడుచున్నవి.

క్ర.సం.	IFB నం.	ప్రదేశం పేరు	ECV (రూ.లక్షలలో)
1	1st Call/3264/APSHCL/ /SAAP /PKSM/ 2017	ప్రకాశం జిల్లాలో కారంచేడు వద్ద ప్రస్తుత మున్న స్టేడియంకు మరమ్మతులు & పునరుద్ధరణ	12.03
2	1st Call/4894/I/ APSHCL/ R&R/EG/2017	ప్యాకేజ్-I, తూర్పు గోదావరి జిల్లాలోని దేవిపట్నం (మం)లో ఇందుకూరు-I, వద్ద R&R పోలవరం క్రింద ఇన్‌ఫ్రా పనులతో 306 ఇండివిడ్యువల్ ఇళ్ల నిర్మాణం	2117.63
3	1st Call/4894/II/ APSHCL/ R&R/EG/2017	ప్యాకేజ్-II, తూర్పు గోదావరి జిల్లాలోని దేవిపట్నం మండలంలో ఇందుకూరు-II, వద్ద R&R పోలవరం క్రింద ఇన్‌ఫ్రా పనులతో 117 ఇండివిడ్యువల్ ఇళ్ల నిర్మాణం	875.37
4	1st Call/4874/ APSHCL/ SAAP/ Adoni/ KNL/2017	కర్నూలు జిల్లా, ఆదోని మండలంలోని ఆదోని వద్ద KVK నిర్మాణం	144.87
5	1st Call/4875/APSHCL/ SAAP/Kovelakuntla/KNL 2017	కర్నూలు జిల్లా, బనగానపల్లి మండలంలోని కోవెలకుంట్ల వద్ద KVK నిర్మాణం	144.70
6	1st Call/4876/APSHCL/SAAP/Indor/KNL/2017	కర్నూలు జిల్లాలో కర్నూలు వద్ద ఇండోర్ స్టేడియం ఆధునికీకరణ నిర్మాణం.	107.26
7	1st Call/3915/APSHCL/ Hud-hud/Bellam/ VZM/2017	విజయనగరం జిల్లా, దెంకాడ మండలం, బెల్లాం వద్ద Hud-hud క్రింద G+1 పద్ధతిలో 16 ఇళ్ల నిర్మాణం.	54.47
8	1st Call/2490/ APSHCL/E&P/NIT/ VJA/2017-18	కృష్ణా జిల్లా, విజయవాడలోని ఆటోనగర్, ప్లాట్ నం.లు 11 & 12 వద్ద ఉన్న సైట్‌లో విజయవాడలో APSHCL కార్యాలయ భవన నిర్మాణం.	1288.17
9	2nd call/3584/P-III/APSHCL/R&R/ W.G./2017	ప్యాకేజ్-III, పశ్చిమగోదావరి జిల్లాలోని స్వర్ణవారిగూడెం (720), దొరమామిడి-I (60) & దొరమామిడి-II (712) వద్ద R&R లేఅవుట్స్ క్రింద ఇన్‌ఫ్రా పనులతో 1492 ఇండివిడ్యువల్ ఇళ్ల నిర్మాణం	5674.78
10	2nd call/4277/ SAAP/KVK/Hindupur/ATP/2017	అనంతపురం జిల్లాలోని హిందూపూర్ వద్ద KVK నిర్మాణం	128.15
11	2nd call/4278/ SAAP/KVK/Tadipatri/ATP/2017	అనంతపురం జిల్లాలోని తాడిపత్రి వద్ద KVK నిర్మాణం	130.69
12	2nd call/4279/ SAAP/KVK/Rayadurg/ATP/2017	అనంతపురం జిల్లాలోని రాయదుర్గ్ వద్ద KVK నిర్మాణం	128.02
13	2nd call/2851/ SAAP/PKSM/ (Ardhaveedu)/2017	ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలంలోని అర్ధవీడు వద్ద ఇండోర్ స్పోర్ట్స్ హాల్ నిర్మాణం	108.01
14	3rd call/3200/ APSHCL/SAAP/J.R.Gudem/WG/2017	పశ్చిమగోదావరి జిల్లా, జగ్గారెడ్డి గూడెం మండలం, ఎర్రకాలువ వద్ద వాటర్ స్పోర్ట్స్, అకాడమి (50) సామర్థ్యం (SAAP) నిర్మాణం	231.20

వివరాలను **08.12.2017** నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.apeprocurment.gov.inలో చూడవచ్చును.

తేది: 04.12.2017
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్
(CE అధికారాల ప్రతినిధి)
DIPR Ro No.483PP/CL/ADVT/1/1/2017-18 Dt: 05.12.2017

INDIAN INSTITUTE OF TECHNOLOGY TIRUPATI
TIRUPATI - 517 506, CHITTOOR DIST., A.P.

Public Tender Notification

Sealed tenders in TWO PART BID system are invited from reputed suppliers/dealers for the following equipments:

1) PT No.IITT/MECH/08/2017/09
Due date:26-12-2017 @ 15.30 hrs.
Name of supply : Air-conditioning trainer module, Rheometer, Refrigeration trainer, thermostatic baths and other items as per tender document.

2) PT No.IITT/MECH/08/2017/10
Due date:28-12-2017 @ 15.30 hrs.
Name of supply : Particle Image Velocimetry (PIV) set up, Laser safety Goggles, optical table for PIV setup.

Eligible and interested bidders may download the tender document from http://iittp.ac.in/tenders on after 06-12-2017

The Registrar
IIT Tirupati

ఇ-టెండర్లు కోరుతూ ప్రకటన

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, BSNL డివిజన్, విజయవాడ-520010 (ఫోన్ నం.9490119145, 0866- 2483595) వారు కృష్ణాజిల్లాలో (1) ఇనపూరు & (2) చాగంటిపాడు వద్ద 40M GB టవర్ ఫౌండేషన్ స్థాపన మరియు Hగ్యాల్వీ DG ప్లింత్ మొ॥నిర్మాణ పనుల కొరకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణలోని **తగిన కేటగిరీలో ఆమోదిత మరియు అర్హత గల కాంట్రాక్టర్ల** నుండి బటం రేట్ ఇ-టెండర్లు కోరుచున్నారు. NIT No.46&47/2017-18, ప్రతి పని కొరకు EC: రూ.8,58,632/-, బయానా: రూ.17,173/- పూర్తి చేయు కాలం: 2 (రెండు) నెలలు. 3) గుంటూరు జిల్లాలో నిరుకొండ వద్ద SRM యూనివర్సిటీలో 40M GB టవర్ ఫౌండేషన్ స్థాపన మరియు ఫెన్సింగ్‌తో సహా BTS రూమ్ నిర్మాణము NIT No.48/2017-18, EC:రూ.16,29,789/-, బయానా: రూ.32,596/-, పూర్తిచేయు కాలం : 4 (నాలుగు) నెలలు. బిడ్ ఆన్‌లైన్ దాఖలు కొరకు ఆఖరి తేది & సమయం: **15.12.2017న 18.00గం.వరకు.** తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ www.ap.bsnl.co.in లేదా www.tenderwizard.com/BSNL దర్శించండి లేదా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను సంప్రదించండి.
నామినేటెడ్ & కార్పొరేట్ కార్యాలయం: భారత్ సంచార్ భవన్, HC మాథుర్ లేన్, జన్‌పథ్, న్యూఢిల్లీ-510001
(CIN):U74899DL2000G01107739 www.bsnl.co.in

CENTRAL INSTITUTE OF PLASTICS ENGINEERING & TECHNOLOGY (CIPET)
(Department of Chemicals & Petrochemicals)
Ministry of Chemicals & Fertilizers Govt. of India
VACDC Campus, Block-12, CR-15, New Auto Nagar, Kanuru, Vijayawada-520007.
Ph. 0866 - 6546777, 8977833374, 0866 - 2971488, E-Mail:cipetvijayawada@gmail.com , website: www.cipet.gov.in

EXPRESSION OF INTEREST FOR GUEST HOUSE AT VIJAYAWADA

CIPET intends to take on lease a 3 bed room fully furnished flat/House with minimum carpet area of 1500 – 2000 sq .ft having essential amenities like 4 wheeler parking and Inverter for Guest House purpose at Vijayawada. The premises should be built on or after 2012. The interested owners may apply to Principal Director & Head with all the details to the above address on or before 13th December, 2017.
Principal Director & Head reserves right to accept or reject any/ all tenders without assigning any reasons thereof.

Principal Director & Head

తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు హైదరాబాద్ వద్ద ఉన్నత న్యాయస్థానం

ఉన్నత న్యాయస్థానం హైదరాబాద్ వద్ద వినియోగించుటకు ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మ్యానుఫాక్చరర్ (O.E.M)చే వరుసగా 05 (ఐదు) మరియు 07(ఏడు) సంవత్సరాల ఆన్-సైట్ సమగ్ర వారంటీతో i) కలర్ ప్రింటర్లు 06 నంబర్లు, ii) స్కానర్ సౌకర్యంతో హై-ఎండ్ మల్టీ ఫంక్షనల్ ప్రింటర్-కమ్-కాపియర్ మెషిన్లు 02 నంబర్లు, iii) 600VA UPS సిస్టమ్స్ 70 నంబర్ల సరఫరా మరియు స్థాపన కొరకు సీల్డ్ కొటేషన్లు కోరబడుతున్నవి. మరిన్ని వివరాల కొరకు ఉన్నత న్యాయస్థానం వెబ్‌సైట్ http://hc.tap.nic.inను **"టెండర్స్"** క్యాప్షన్ క్రింద దర్శించగలరు. **సంప్రదించాల్సిన ఫోన్ నం.040-23446362.**

సం/- రిజిస్ట్రార్ (IT-కమ్-సెంట్రల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్)
DIPR RO No.2502/CL/ADVT/1/1/2017-18, తేది: 05.12.17

ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ
రీజనల్ ఆఫీస్:"భవిష్యనిధి భవన్" 3వలైను, కృష్ణనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్
ఫోన్: 0863-2344128, ఫ్యాక్స్:0863-2255164, E-Mail: ro.guntur@epfindia.gov.in

ముఖ్య ప్రకటన

మెస్సర్స్ మాగ్మా కన్సల్టెన్సీ, # 5-18-3ఎ, 1/17, బ్రాడీపేట, గుంటూరు -522 002 అను సంస్థ వివిధ కార్యాలయాలకు (ప్రభుత్వ లేదా ఇతర) పొరుగు సేవల నిబ్బందిని సరఫరా చేయు ఒక సంస్థ. ఈ సంస్థ ది.16-06-2014 నుండి ఉద్యోగుల భవిష్యనిధి చట్టం, 1952 క్రింద GR/GNT/1049616 అను కోడ్ నెంబర్‌తో, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు వారిచే నమోదయివున్నది.

ఈ కార్యాలయమునకు భవిష్యనిధి చందాలు చెల్లించటం లేదంటూ వివిధ ఫిర్యాదులు అందిన కారణంగా ఉద్యోగుల భవిష్యనిధి చట్టం, 1952 సెక్షను (ఎ) క్రింద సదరు సంస్థ మీద చెల్లించవలసిన బకాయిలు నిర్ధారించుటకు విచారణ ప్రారంభించబడినది. జారీ చేయబడిన సమన్లు/నోటీసులకు సంస్థ యజమాని ప్రతిస్పందించుట లేదు.

కావున, సదరు సంస్థ ద్వారా పొరుగు సేవల నిబ్బందిని నియమించుకున్న అన్ని కార్యాలయాలు (ప్రభుత్వ లేదా ఇతర) లేదా బాధిత సభ్యులు, ఇతరులు ది.15-12-2017 న గానీ ఆ లోపున గానీ పైన గల ఈ కార్యాలయ విరునామాయందు హాజరై క్రింది నంతకందారుకు తమ వద్ద గల సమాచారాన్ని లభ్యమయిన తగిన ఆధారాలతో సహా తెలియచేయవలసినదిగా ఇందు మూలముగా కోరడమైనది.

సం/- (వై.డి.శ్రీనివాస్)
సహాయ భవిష్యనిధి కమీషనరు (కాంప్లయన్స్-II)
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు



దేశం పన్ను మార్కెట్ జి.యస్.టి (GST)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖ - విస్తృత్తం మరియు సేవల పన్ను చట్టం

వ్యాపారస్తులకి ముఖ్య సూచనలు

- జి.యస్.టి చట్టంలో నమోదు కాబడిన వ్యాపారస్తులందరూ, వారి ప్రధాన మరియు అదనపు వ్యాపార స్థలాలలో...
  (అ) వారికి జారీ చేయబడిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌ను,
  (ఆ) వారికి కేటాయించబడిన గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ ఐడెంటిఫికేషన్ నెంబర్ [GSTIN] ను నేమ్ బోర్డుల నందు విధిగా ప్రదర్శించాలని చట్టం నిర్దేశిస్తోంది.
- అమ్మకానికి సంబంధించి, నరుకు విలువ రూ. 200 పై బడిన ప్రతి సందర్భంలోనూ వినియోగదారులందరికీ బిల్/ఇన్వాయిస్ జారీ చేయడం తప్పనిసరి. వినియోగదారుడు కోరినట్లయితే, రూ. 200 లోబడి చేసిన అమ్మకానికి కూడా బిల్/ఇన్వాయిస్ ఇవ్వవలసి ఉంటుంది. ఈ బిల్/ఇన్వాయిస్ లో
  (అ) ముద్రింపబడిన క్రమసంఖ్య (అంకెలు, చిహ్నాలతో గరిష్టంగా 16 వరకూ ఉండవచ్చును)
  (ఆ) 15 అంకెలు మరియు అక్షరాలతో కూడిన "GSTIN" నెంబర్
  (ఇ) తేది
  (ఈ) కొన్న సరుకుల వివరాలు
  (ఉ) పన్ను శాతాలు
  (ఊ) పన్ను మొత్తం వివరాలు ఉండాలి. పైగా, వస్తువులపై ముద్రింపబడిన గరిష్ట చిల్లర ధర [MRP] కి మించి వసూలు చేయరాదు.
- నంవిధాన పధకంలో (కంపోజిషన్) వ్యాపారస్తులు, వినియోగదారులు కొన్న వస్తువులపై ప్రత్యేకంగా పన్ను వసూలు చేయరాదు.
- ఆంధ్రప్రదేశ్ జి.యస్.టి. చట్టం, 2017 నరుకుల రవాణాలో, వ్యాపారస్తులు, జతచేయవలసిన కనీస పత్రాలను నిర్దేశించింది. ఇందులో భాగంగా, నమోదు కాబడిన (లేదా) నమోదు కాని (లేదా) చట్ట ప్రకారం నమోదు చేసుకోవాల్సిన వ్యక్తులందరూ, నరుకు విలువ రూ. 50,000 పై బడిన ప్రతీ సందర్భాలో, ఇన్వాయిస్ (లేదా) బిల్ ఆఫ్ సప్లయ్ (లేదా) డెలివరీ చలానాతో పాటు, "ఫారం GST వేబిల్_1" రూపంలో e-వేబిల్ తీయడం తప్పనిసరి.
- ఈ e-వేబిల్, వ్యాపారస్తులు ఇతర రాష్ట్రాల నుంచి నరుకులు దిగుమతి/కొనుగోలు చేసుకున్నా (అడ్వాన్స్‌డ్ e-వేబిల్) (లేదా) ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నా (లేదా) రాష్ట్ర పరిధిలోనే సరఫరా చేస్తున్న ప్రతీ సందర్భంలోనూ వినియోగించవలసి ఉంటుంది.
- పైన తెలిపిన సూచనలన్ని వ్యాపారస్తులు తప్పనిసరిగా పాటించవలసి ఉంటుంది. లేని యెడల, చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి.

మీరిన్ని వివరాలకు మీ దగ్గరలో ఉన్న వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాన్ని సంప్రదించండి (లేదా) సందర్శించండి www.apct.gov.in (లేదా) www.gst.gov.in. అనుసరించండి www.twitter.com/gst_apctd

చీఫ్ కమీషనర్ (రాష్ట్ర పన్నులు)
వాణిజ్య పన్నుల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఆదేశయిచారు: కమిషనరు, సచివాలయ, ఫోర్ సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

www.dsresearchcentre.com

కేన్సర్ జీవితానికి ముగింపు కాదు


శ్రీమతి జ్యోతిరావు
(ఒవేరియన్ కేన్సర్)
గత 6 సంవత్సరాలుగా సాధారణ మరియు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు


సుధీర్ కుమార్ బాల
(యూరినరీ బ్లాడర్ కేన్సర్)
గత 17 సంవత్సరాలుగా సాధారణ మరియు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు

మానవతా స్ఫూర్తి ఎన్నో అవరోధాలను దాటింది. మరెన్నో విజయాలను సాధించింది. ఆశ అనేది అపజయాల వెల్లువలో కూడా మనల్ని బతికిస్తుంది. కేన్సర్ మనకు పూర్తిగా ఆ ఆశను దూరం చేస్తుంది. వారి కళ్లలో మరణాన్ని మనం చూస్తాం, దాని నుండి వారు బయటపడలేరు.

ఈ నిరాశావాదం అనేది ఇప్పుడు గతం. కేన్సర్‌ను ఇప్పుడు జయించవచ్చు. పురాతన ఆయుర్వేద ఆధారిత చికిత్సకు కృతజ్ఞతలు.

కర్నూలుకు చెందిన వై. ప్రమీలమ్మ, జి. ఇందిరమ్మ, హైదరాబాద్‌కు చెందిన ఎల్. అమర్‌జ్యోతి, కె.విమల, చికలంకు చెందిన ఎన్. అన్నపూర్ణ, ఖమ్మంకు చెందిన మండవ కృష్ణ, వరంగల్‌కు చెందిన అభిషేక్ వీరందరూ ఈ భయంకరమైన వ్యాధిని ఎదుర్కొన్నవారే, వారి ఆఖరి దశలో రోజులు లెక్కించుకునే స్థితికి చేరారు, కానీ నేడు వారు ఓడించలేని వ్యాధిపై పోరాడి గెలిచి, చాలా సాధారణమైన జీవితాన్ని గడుపుతున్నారు.

50 సంవత్సరాలుగా, D.S. రీసెర్చ్ సెంటర్ నిపుణులైన మెడికల్ టీమ్ న్యూమరస్ కేన్సర్ రోగికి కొత్త జీవితాన్ని ఇచ్చారు. వారి విస్తృత పరిశోధన పురాతన ఆయుర్వేద ఆధారిత చికిత్స శరీరానికి మరియు మనస్సుకు కేన్సర్‌పై పోరాడే శక్తిని ఇస్తుందని నిరూపించారు. D.S.రీసెర్చ్ సెంటర్ కేన్సర్‌పై భయాన్ని సమూలంగా నాశనం చేయుటకు తన అన్ని సేవలతో అంకితం అయ్యింది. అందరికీ ఇదే మా సందేశం. "రండి, మనం కేన్సర్ నుండి ప్రపంచాన్ని రక్షించుకుందాం"

D.S. రీసెర్చ్ సెంటర్, డెల్టా సీకాన్ (బి104),
రోడ్ నం. 11.(కేర్ ఆసుపత్రి ఎదురు లేన్), బంజారాహిల్స్,
హైదరాబాద్ -500034, తెలంగాణ.
కాల్: 91009 43142
లేదా- 040 4666 4141
Email: hyderabad@dsresearchcentre.org

D.S. Research Centre
LET US SAVE OUR WORLD FROM CANCER
An "ISO 9001:2015" Organization

మా క్లినిక్స్ : Bengaluru | Guwahati | Hyderabad | Kolkata | Mumbai | Varanasi

Find us on:

*In collaboration with Clinical Research Organization (CRO) Jadavpur University, Kolkata *Result can vary from patient to patient

నేరాల లెక్కలు

రానురాను దేశం హింసాత్మకంగా మారుతోంది. జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్‌సీఆర్‌బీ) తన కొత్త నివేదికలో నేరాలూ ఘోరాలూ వేగంగా పెరుగుతున్న వాస్తవాన్ని తెలియచెప్పింది. గత ఏడాది నేరాలను విశ్లేషిస్తూ నాలుగు నెలల క్రితమే విడుదల కావాల్సిన ఈ నివేదిక, ఆలస్యంగా వచ్చినా అనేక కొత్త సమస్యలను కూడా ఎత్తిచూపింది. పాశ్చాత్యదేశాల్లో ఇటువంటి నివేదికలు ప్రజల కంటే పాలకులకు ఎక్కువ ఆందోళన కలిగిస్తాయి. తమ ఏలుబడిలో పరిస్థితి దిగజారినందుకు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సిగ్గుపడతాయి. వీటి ఆధారంగా జనం తమ పనితీరు బేరీజు వేస్తారని భయపడతాయి. కానీ, భారతదేశంలో ప్రజలకూ, ప్రభుత్వాలకూ ఇటువంటి నివేదికలు పెద్దగా పట్టవు. వీటి ఆధారంగా జనం రోడ్లమీదకు రారు, ఎన్నికలమీద వీటి ప్రభావం ఉండదు కనుక పాలకులు కూడా ఖాతరుచేయరు.

ఈ నివేదిక ప్రధానంగా మహిళలు, పిల్లలపై శరవేగంగా పెరుగుతున్న దారుణాలను ఎత్తిచూపింది. కులవివక్ష పల్లెల్లో మాత్రమే అమలు జరుగుతుందన్న భ్రమలో ఉన్నవారికి ఇది పట్టణాల్లోనూ ఉన్నదని చెప్పింది. దేశంలో రోజూ వందకుపైగా జరుగుతున్న అత్యాచారాల్లో దేశరాజధాని ఢిల్లీ తొలిస్థానంలో ఉన్నది. మహిళల రక్షణ విషయంలో తెలుగు రాష్ట్రాలు విఫలమయ్యాయి. ఈ నివేదికలో వివిధ రాష్ట్రాలు, నగరాలకు ఏయే వైఫల్యాల ఆధారంగా ర్యాంకులు దక్కాయన్నది ఆటుంచితే, ఈ నివేదిక మొత్తంగా చెప్పినది ఒక్కటే. నిర్భయ వంటి చట్టాలు వచ్చినా, మహిళల రక్షణ కోసం ప్రత్యేక మహిళా దళాలంటూ ఏర్పడినా వారిపై దాడులు, దారుణాల నియంత్రణలో పెద్దగా సాధించిందేమీ లేదని. మహిళలపైనా, పిల్లలపైనా పెరిగిన ఈ దారుణాలకు కారకులు వారి బంధువులో, పరిచయస్తులోనన్న వాస్తవం మరింత కఠినమైనది. 95 శాతం కేసుల్లో రక్షకులే భక్షకులన్నప్పుడు అరెస్టులు, శిక్షలు మరింత సులభంగా జరిగిపోవాలి. కానీ, కేసులు వీగిపోవడం, నిందితులు తప్పించుకుపోవడం ఎక్కువగా జరుగుతున్నది. చాలా సందర్భాల్లో పోలీసుల వైఖరి కారణంగా బంధువుల ఒత్తిడి మేరకు బాధితులే రాజీపడవలసి వస్తున్నది. నిందితుల అరెస్టు నుంచి విచారణ వరకూ గొలుసుకట్టు చర్యలన్నీ వేగంగా సాగినప్పుడు మాత్రమే లొసుగులకు తావు లేకుండా ఉంటుంది. పిల్లలపై అత్యాచారాలు ఏడాది కాలంలో 80 శాతం పెరిగాయన్నది సమాజం అవమానపడాల్సిన అంశం. చివరకు పసిపిల్లలను కూడా వదిలిపెట్టనంత రాక్షసత్వం సమాజంలో హెచ్చడానికి కారణం చౌకగా అందరి గుప్పిట్లోకీ వచ్చిచేరుతున్న హైస్పీడ్ ఇంటర్నెట్ మొబైల్స్ కూడా కావచ్చు. మహిళలు, పిల్లల తరువాత నేరాలు అధికంగా చవిచూసే దళితుల విషయంలోనూ పరిస్థితి బాగా దిగజారిందని ఎన్‌సీఆర్‌బీ నివేదిక చెబుతున్నది. తొలిసారిగా ప్రధానగరాల్లో వివక్షను కూడా ఇది లెక్కగట్టినందువల్ల గ్రామీణ ప్రాంతాలకు నగరాలు ఏమీ తీసిపోవని అర్థమవుతున్నది. దళితులపై జరిగే నేరాల్లో మహిళలే ప్రధాన బాధితులు కావడం ఈ సమాజం ఆలోచనాతీరుకు అద్దం పడుతున్నది.

ఎన్‌సీఆర్‌బీ నివేదికలోని లెక్కలన్నీ ఠాణాల్లో నమోదైన కేసుల ఆధారంగా జరిగినవే కనుక, అసలు పరిస్థితి ఇంతకు ఎన్నో రెట్లు ఉంటుందన్నది వాస్తవం. నమోదు కాని నేరాలకు, ఘోరాలకు ఈ దేశంలో కొదువలేదు. పోలీసుల వైఖరి కారణంగానో, న్యాయం జరగదన్న నమ్మకం వల్లనో కేసులు పెట్టే లక్షణం ఈ దేశంలో తక్కువ. కేసులుపెట్టిన వారిని మరిన్ని కష్టాలపాల్జేసే దారులు ఇక్కడ అనేకం. నిర్భయ ఘటన తరువాత అన్ని పోలీసు స్టేషన్లు కచ్చితంగా తమ వద్దకు వచ్చేవారినుంచి ఫిర్యాదులు స్వీకరించాలనీ, నమోదుచేయాలనీ కేంద్రప్రభుత్వం నుంచి విస్పష్టమైన ఆదేశాలు వెలువడ్డాయి. దీనిని రాష్ట్రాలు పాటిస్తున్న దాఖలాలేమీ లేవు. అదే జరిగివుంటే నివేదిక లెక్కలు పదులూ వందలకు పరిమితమయ్యేవి కావు. పాలకులకు కావాల్సింది కూడా ఈ పరిమిత ప్రమాణాలే. క్షేత్రస్థాయి వాస్తవాలతో వారికి నిమిత్తం లేదు. వారు వాటిని చూడదల్చుకోవడం లేదు. దేశరాజధాని ఢిల్లీ నేరాల్లో అగ్రస్థానంలో ఉన్నదని ఈ నివేదిక చెబుతున్నది. అక్కడ గత ఏడాది వరకూ మూడేళ్ళపాటు కమిషనర్‌గా పనిచేసిన ఓ అధికారి చొరవవల్ల ప్రతి పోలీసుస్టేషన్ తమ వద్దకు వచ్చిన ఫిర్యాదును నమోదు చేయడమే ఈ పెరుగుదలకు కారణమని ఓ విశ్లేషణ. ఒక్కముక్కలో చెప్పాలంటే, అంతకుముందు నాలుగేళ్ళకాలంలో నేరాలు ఐదోవంతు తగ్గినట్టుగా కనిపించడానికీ, ఇప్పుడు హెచ్చడానికీ కారకులు పోలీసులే. పోలీసులు ప్రతి ఫిర్యాదునీ స్వీకరించవలసిందేననీ, అదే న్యాయానికి తొలిమెట్టు అని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ చాలా రాష్ట్రాల్లో ఈ పని జరగడం లేదు. పోలీసుల పనితీరుకు ఇవి ప్రాతిపదికలు కనుక వాస్తవాలను దాచిపెట్టడమే అధికంగా జరుగుతున్నది. శాంతిభద్రతల పరిరక్షణలో తాము నెంబర్‌వన్ అని చెప్పుకోవడానికి పాలకులకు వీలుకలుగుతున్నది. దొంగతనాలు సరేసరి, దాడులను, అత్యాచారాలను ఫిర్యాదు చేయడానికి కూడా సామాన్యులు ధైర్యంగా ముందుకు రాలేని వాతావరణం దేశంలో కొనసాగుతున్నంత కాలం ఎన్‌సీఆర్‌బీ లెక్కలు సముద్రంలో కాకిరెట్ట.

దూరం నుండి తెలుగు మహాసభలు

పొట్ట కూటి కొరకు బయటకు అందునా మన భాష కాని ప్రాంతానికి వెళ్ళినప్పుడు ఒక్క మాతృభాషే కాదు క్రమేణా సంస్కృతి, అస్తిత్వాన్ని కూడా కోల్పోవడం జరుగుతుంది. అందుకే గత మూడు తరాల్లో సుమారు 200 భాషలు ప్రపంచం నుండి కనుమరుగవగా ప్రస్తుతం వాడుకలో ఉన్న 6000 భాషల్లో సగం వరకు ఉనికి కోల్పోయే ప్రమాదం ఉంది. బతుకుదెరువు కొరకు పనికివచ్చే పరాయి భాష ఆ తర్వాత మనలను మన తరాలను మన భాషతో పూర్తిగా పరాయిగా చేస్తుంది. దీనికితోడు ప్రపంచీకరణ, ఉపాధి వలసలు పెరిగిపోతున్న ప్రస్తుత తరుణంలో ప్రాంతీయ భాషలు, ప్రత్యేకించి తెలుగు మనుగడ ప్రశ్నార్థకం కానుంది.



దేశంబైట పెద్ద సంఖ్యలో భారతీయులు నివసిస్తున్న, పనిచేస్తున్న ప్రాంతం గల్ఫ్. ఇక్కడ మొత్తం 75లక్షల మందికి పైగా భారతీయులు, అందులో ద్రావిడ భాష మూలాలు కల్గిన దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారు అత్యధికులు ఉన్నారు. గల్ఫ్ దేశాలలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీబీఎస్‌ఈకి అనుబంధంగా 123 భారతీయ పాఠశాలలు ఉండగా ఇందులో అత్యధిక పాఠశాలల్లో మలయాళం ఒక బోధన భాషగా ఉండడం విశేషం. ఉపాధి, వ్యాపార రీత్యా తాము ఎడారి దేశంలో ఉన్నప్పటికీ మలయాళం బోధించడం ద్వారా తమ భావి తరాలను తమ భాష, సంస్కృతితో అనుసంధానం చేయడం జరిగింది. గల్ఫ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో మలయాళీల తర్వాతి స్థానంలో తెలుగు ప్రవాసులు, అందునా ప్రత్యేకించి హైదరాబాద్, తెలంగాణకు చెందిన వారు ఉన్నప్పటికీ మన వాళ్ళు మాత్రం తెలుగును చదవడానికి అనాసక్తి ప్రదర్శిస్తారు. మన సంఖ్యకు తగినట్లుగా తెలుగు భాషను ఎంచుకొంటున్న విద్యార్థుల సంఖ్య లేకపోవడం దురదృష్టకరం. తెలుగు వలన ప్రయోజనం ఏముంది అంటూ తల్లిదండ్రులు కూడా ఈ విషయమై చొరవ తీసుకోరు. దీంతో మనం మన భాష, సంస్కృతులకు దూరంగా వెళ్ళిపోతున్నాం. జెద్దాలో సుమారు 7వేల మంది విద్యార్థులు చదివే ఒక పాఠశాలలో ప్రయత్నం చేసి నేను తెలుగు భాషను ప్రవేశపెడితే కొందరు నన్ను 'కాఫీర్' అని హేళన చేసినా ఈ రోజు కొన్ని వందల మంది తెలుగును అభ్యసిస్తుండం నాకు గర్వంగా ఉంది. సౌదీ అరేబియా గడ్డపై సీబీఎస్‌ఈలో తెలుగును సబ్జెక్టుగా చదివిన నా పిల్లలకు నా సొంత గడ్డలో మాత్రం తెలుగు చదివే ఆవకాశం లేకపోవడం బాధగా ఉంది.

రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును ఒక సబ్జెక్టుగా బోధించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. అందులో స్వదేశానికి తిరిగి వచ్చే ప్రవాసుల పిల్లలు తెలుగును ఎంచుకొనే విధంగా ప్రోత్సాహకర చర్యల గురించి కూడా ఆలోచిస్తే బాగుంటుంది. దమ్మాం, కువైత్, అబుధాబిలలో కొందరు ఔత్సాహిక తెలంగాణ రచయితలు ఉన్నారు. ప్రస్తుత బీసీ కమిషన్ అధ్యక్షులు బి.యస్. రాములు ప్రోత్సాహంతో కొందరు యువ రచయితలు తమ ఎడారి గాథలకు అక్షర రూపం ఇవ్వడం జరిగింది. ఈ రకమైన తెలుగు సాహితీ కార్యక్రమాలకు చేయూతనివ్వాలి. కంప్యూటర్ల వాడకం మొదలైన కొత్తలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చే విధంగా బలీప్ అనే తెలుగు సాఫ్ట్‌వేర్‌ను ఉచితంగా డౌన్ లోడ్ చేసుకొనే సౌకర్యం కల్పించి విదేశాల్లో తెలుగుకు ప్రాణం పోసారు. ఇప్పుడు పెరిగిపోయిన సోషల్ మీడియా ద్వారా కూడా తెలుగు భాష యాప్ మొదలగు చర్యలకు శ్రీకారం చుట్టాలి. ఇప్పటికీ తెలుగు టైపింగ్ అనేక మందికి ఒక సమస్యగా ఉంది. దీన్ని అధిగమించే దిశగా కూడా యువత నెటిజన్లకు సహకరించాలి.

ఇక తెలుగు మహాసభల విషయాని వస్తే, పది లక్షల మంది తెలంగాణ ప్రవాసులు ఉంటున్న గల్ఫ్ దేశాలను కాదని సంఖ్యాపరంగా స్వల్ప సంఖ్యలో ఉన్న యూరోపియన్ నగరాల్లో ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహక సదస్సులను నిర్వహించారు. చివరకు మొక్కుబడిగా దుబాయిలో కూడ ఒక సన్నాహక సమావేశం జరిపామన్నట్లుగా చేసారు. స్థానికంగా ఉన్న ఒకరిద్దరు తెలంగాణ రచయితలకు, లేదా తెలుగు సాహితీవేత్తలకు దీని గురించి సమాచారం లేదు. సీబీఎస్‌ఈ పాఠశాలలో మలయాళం తరహాలో తెలుగును పాఠ్యాంశంగా విస్తరించాల్సిన ఆవశ్యకత, భావి తరాలకు భాష అందించడం తదితరాల గురించి ఏ రకమైన ఆరోగ్యవంతమైన చర్చ జరుగలేదు. సమయలేమి కారణాన విదేశాల్లో అందర్నీ ఆహ్వానించలేక పోయామని, అయినా భాషాభిమానులు అందరూ రావాలని నిర్వాహకులు చెబుతున్నారు.

అయిదు రోజులు జరిగే తెలుగు మహాసభల్లో మరుగునపడ్డ తెలంగాణ కవులు, రచయితలు, సాహిత్య స్రష్టలను వెలుగులోకి తేవడంతో పాటు భావితరాల్లో తెలుగును ఏ విధంగా వ్యాపింపజేయాలనే అంశంపై కూడా సమగ్ర చర్చ జరగాలి.

■ మొహమ్మద్ ఇర్ఫాన్
ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి

ఇప్పుడు రోజులు జరిగే తెలుగు మహాసభలలో మరుగునపడ్డ తెలంగాణ కవులు, రచయితలు, సాహిత్య స్రష్టలను వెలుగులోనికి తేవడంతో పాటు భావి తరాలలో తెలుగును ఏ విధంగా వ్యాపింపజేయాలనే అంశంపై కూడా సమగ్ర చర్చ జరగాలి.



మహిళా పక్షపాతి...

భారతీయ స్త్రీల కోసం అంబేడ్కర్ పడిన తపన, కష్టం చేసిన త్యాగం ఆదర్శనీయం. దళిత మహిళ వివిధ రూపాల్లో అంబేడ్కర్‌లో కనిపిస్తుంది. ఆయన ఉద్దేశంలో తల్లులు ఎలా ఉంటారో పిల్లలూ అలానే ఉంటారు. కాబట్టే, 'విద్య' పురుషులకు ఎంత ముఖ్యమో స్త్రీలకూ అంతే ముఖ్యమని బోధించాడు. 1942లో జరిగిన డిప్రెస్డ్ క్లాసుల మహిళా సదస్సులో అంబేడ్కర్ మాట్లాడుతూ 'ఒక జాతి యొక్క అభివృద్ధిని ఆ జాతిలోని స్త్రీ సాధించిన అభివృద్ధితోనే పోల్చగలమని అన్నారు. ప్రతీ వివాహితురాలు తన భర్తకు సేవకురాలిననే భావంతో విభేదించి, స్నేహితురాలిగా, భర్తకు తోడుగా సమ స్థాయిలో నిలవా'లన్నారు. అందులో భాగంగానే సమాన పనికి సమాన వేతనంతో కూడిన ప్రసూతి సెలవు వంటివి ప్రతిపాదించారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే స్త్రీ ప్రసూతి సెలవులను జాతి ప్రయోజనాలు, నిర్మాణ దృక్పథంతో చూడాలని సూచించారు.

అంబేడ్కర్ దృష్టిలో 'మహిళల తోడులేని ఐక్యతకు అర్థం లేదు', 'స్త్రీకి విద్య లేకపోతే విద్యకు ఫలితం లేదు', 'స్త్రీ శక్తి జతకాని ఉద్యమం సంపూర్ణం కాదు'. భారత సమాజ స్థాయి దళిత మహిళపై ఆధారపడి ఉంది. ఆ స్థాయి రూపాంతరం కేవలం విద్య ద్వారానే జరుగుతుందన్న సత్యాన్ని మనం గ్రహించాలి. విద్యావంతురాలైన దళిత స్త్రీ సమాజ అంతరాలను తొలగించడానికి ముఖ్య పాత్ర పోషించగలుగుతుందన్న విషయం తెలుసుకోవాలి. వారితో కలసి సామాజిక ఉద్యమంలో పాలుపంచుకోవాలని అన్నారు. అంబేడ్కర్ జోగినీలను వ్యభిచార కూపం నుండి బయటికి రమ్మన్నారు. ఆర్థిక ఇబ్బంది కలిగినా ఆత్మగౌరవంతో బతకడం ముఖ్యమన్నారు. ఆయన అక్కడితో ఆగలేదు. జోగినీలను పెళ్లిచేసుకోమని యువకులను కోరారు. అంబేడ్కర్ తన మహద్ ప్రసంగంలో 'దళిత స్త్రీలందరూ తమ దీన స్థితిని తెలియజేసే దుస్తులు, ఆభరణాలు వదిలేసి, ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే దుస్తులే ధరించాలని' పిలుపునిచ్చారు. ఆయన దృష్టిలో అది విముక్తికి సూచిక. దళిత స్త్రీలు ఆత్మగౌరవం నిండిన వారిగా, బహిరంగంగా మాట్లాడే ధైర్యం కలవారిగా, అభిప్రాయాలను స్పష్టంగా చెప్పగలిగే వారిగా ఉండాలి. దళిత మహిళలు చెప్పే విషయాలను సవినయంగా వినాలనుకునేవారు. ఎందుకంటే అవి మరింత లోతైన అంశాలు తెలియజేస్తాయి. ఒక ఉదాహరణ.. 1945 మే 6 న జరిగిన అంటరాని మహిళల ఫెడరేషన్ సమావేశంలో మీనంబాయి శివరాజ్ "అంటరాని కులాలలో స్త్రీకి విడాకులకు, పునర్వివాహానికి అవకాశాలు ఉన్నవి. హిందూ ధర్మాన్ని చొప్పించడం వలన పరిస్థితి దిగజారుతుంది. కాబట్టి హిందూ ధర్మాన్ని మాకు వర్తింపజేయవద్దు' అని కోరారు. ఈ పునర్వివాహాల చర్చ హిందూకోడ్‌లో చేర్చడం సమాజాన్ని దళితీకరించడమని అర్థంచేసుకోవాలి. కులాంతర వివాహాలు ప్రోత్సహించడమంటే సమాజంలో మానవ విలువలు పెంచడమే! అంబేడ్కర్ పూలేకు అసలైన వారసుడు, నిజమైన మహిళా పక్షపాతి. ఆయనది ప్రాపంచిక దృక్పథం. 'దళితుల సమస్య మానవహక్కుల సమస్య. స్త్రీల సమస్య జాతి సమస్య. ఒక దేశ భవిష్యత్తు అణగారిన వర్గాల అభివృద్ధిపై, అణగారిన వర్గాల అభివృద్ధి, ఆ వర్గాల మహిళల అభివృద్ధిపై ఆధారపడి ఉంది' అన్న ఆయన మాటలు అక్షర సత్యాలు.

■ డాక్టర్ సురేష్ కుమార్ దిగుమర్తి
(నేడు అంబేడ్కర్ వర్ధంతి)

మతోన్మాద వ్యతిరేక దినం

డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ వర్ధంతి (డిసెంబర్ 6)ని 'హిందూ మతోన్మాద వ్యతిరేక దినం'గా పాటిద్దాం అనే నినాదంతో నేడు ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం ప్రెస్‌క్లబ్‌లో బహిరంగ సభ జరుగుతుంది. మిస్కు కృష్ణయ్య, యం. చంద్రయ్య, ప్రొ. కె.పి. సుబ్బారావు, పి. చంద్రపతి, వి. చిట్టిబాబు, కె. ధర్మారావు, బి. జగన్నాథం, కె. వేణుగోపాల్, జె. కోటి, మురళి కుమార్, దుడ్డు ప్రభాకర్ వక్తలు. ఆత్మగౌరవాన్ని ప్రకటించుకోవడం ద్వారా ఎదురవుతున్న దాడులను ప్రతిఘటించే చైతన్యాన్ని తప్పుదారి పట్టించడానికి దళిత ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, ఉద్యమకారులుగా కొనసాగుతున్న దళారీలు సర్వశక్తులూ ఒడ్డుతూ అగ్రకుల పాలకవర్గాలకు సహకరిస్తున్నారు. ఈ ప్రత్యేక పరిస్థితుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజల ఐక్యతను భగ్నం చేస్తూ నిచ్చెనమెట్ల కులవ్యవస్థను పెంచి పోషిస్తున్న హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో దళితులు ముందు వరుసలో వుండాలి. అందులో భాగంగా డాక్టర్ అంబేడ్కర్ వర్ధంతి రోజును హిందూ మతోన్మాద వ్యతిరేక దినంగా జరుపుకుందాం. అదే మనం ఆయనకు అందించే ఘనమైన నివాళి.

- హిందూ మతోన్మాద వ్యతిరేక వేదిక (ఏపీ)

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్:
editpage@andhrajyothy.com


బాబ్రీ మసీదు విధ్వంసానికి గురైన పాతికేళ్ల తర్వాత దాని వల్ల బీజేపీకి ఏ ప్రయోజనం కలిగింది అని ప్రశ్నించుకుంటే పెద్దగా లేదనే చెప్పాలి. కాంగ్రెస్, సంకీర్ణ ప్రభుత్వాల వైఫల్యం వల్లే బీజేపీ అధికారంలోకి రాగలిగింది. మోదీకి ఆ విషయం తెలుసు కనుకనే భావోద్వేగాలను ఉపయోగించుకుంటూనే అభివృద్ధి, అవినీతి నిర్మూలనకు అధిక ప్రచారం కల్పించారు. కానీ ప్రచారాలు, ఉపన్యాసాలు ఎప్పుడూ వాస్తవాలను కప్పిపుచ్చలేవు. గుజరాత్‌లో ఇవాళ ఆయన ప్రజల కాకను ఎదుర్కోవడానికి కారణం అదే.

ఇండియాగేట్



■ ఎ. కృష్ణారావు

చరిత్ర చెప్పినా ఎక్కని గుణపాఠం



సరిగ్గా పాతిక సంవత్సరాల క్రితం దేశ రాజధానిలో ఒక ఉద్విగ్నభరిత వాతావరణం నెలకొంది. పి.వి. నరసింహారావు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతి రోజులవి. అయోధ్యలో బాబ్రీ మసీదు స్థానంలో రామ మందిరం ఉండేదా లేదా అన్న విషయంలో పీఎంవోకు చెందిన నరేశ్ చంద్ర ఆధ్వర్యంలోని సెల్ చాలా తీవ్రంగా చర్చలు జరిపేది. పురావస్తు శాఖకు చెందిన సంఘ్ పరివార్ భావజాలం గల పూర్వ అధికారులు ఈ చర్చల్లో పాల్గొనేవారు. అప్పుడు భారతీయ జనతా పార్టీ, సంఘ్ పరివార్ వేర్వేరు అనుకునే పరిస్థితి అసలు లేనే లేదు. సంఘ్ పరివారే లేకపోతే ఆడ్వాణీ రథయాత్రే లేదు. ములాయం సింగ్ ప్రభుత్వ హయాంలో అయోధ్యలో ఎందరో కరసేవకులు దెబ్బలు తిన్నారు. ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో అయోధ్యపై రామమందిరం ఉనికి గురించి సాక్ష్యాధారాలపై చర్చలకు ప్రాముఖ్యత లభించేది. కేంద్రంలో బీజేపీ అధికారంలో లేకపోయినా ఉత్తరాదిన ఆ పార్టీ ప్రభుత్వాలు ఏర్పడడంతో అశోకా రోడ్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల్లో ఉత్సాహం కొట్టొచ్చినట్లు కనిపించేది. ఆ సమయంలో ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్కడున్నారో తెలియదు. బహుశా గుజరాత్‌లో కొంతకాలం పార్టీలో పనిచేసి శంకర్ సింగ్ వాఘేలాతో పడక అహ్మదాబాద్ పోలీ మేరల్లో ఒక స్కూలు నడుపుకుంటూ ఉండేవారనుకుంటాను. బాబ్రీ మసీదు కూలిపోయిన తర్వాతే ఆడ్వాణీ మోదీని ఢిల్లీకి పిలిచి పార్టీ పనులు అప్పగించారు.

ఒక దశలో పి.వి. నరసింహారావు ఈ చర్చలను ఒక కొలిక్కి తీసుకురావాలని భావిస్తున్నట్లు కనపడేది. ఇలాంటి చర్చలకు గడువు అంటూ ఏముంటుంది? కానీ పి.వి. నరసింహారావు సర్కార్ ఏడాది పూర్తయిందో లేదో ఆడ్వాణీ మరింత అత్యుత్సాహం ప్రదర్శించారు. చర్చల్లో ప్రతిష్టంభన కనిపించింది. అయోధ్యలో కర సేవకు తేదీలను ప్రకటించారు. ఈ కరసేవకు దేశ వ్యాప్తంగా జన సమీకరణ చేసింది కూడా సంఘ్ పరివారే. దేశం నలుమూలల నుంచీ కరసేవకులు పెద్ద సంఖ్యలో అయోధ్యకు చేరుకున్నారు. కరసేవకులతో కిక్కిరిసిన ఒక రైలులోనే వారి భజనలు, జై శ్రీరామ్ అంటూ నినాదాలు వింటూ నేను కూడా ఢిల్లీ నుంచి అయోధ్యకు చేరుకున్నాను. పురావస్తుకు చెందిన పూర్వ అధికారే నాకు అయోధ్యలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అక్కడ సంఘ్ పరివార్ తరఫున బాధ్యతలు నిర్వహిస్తున్న రమాశంకర్ అగ్నిహోత్రికి పాళీ భాషలో లేఖ రాసి ఇచ్చారు. నేను వెళ్లినప్పుడు ఆయన, భజరంగ్ దళ్ నుంచి బీజేపీకి మారిన వినయ్ కతియార్ మాట్లాడుకుంటూ కనిపించారు. తిరిగి వచ్చేటప్పుడు ఆంధ్రప్రదేశ్‌తో సహా ప్రతి రాష్ట్రానికి చెందిన శిబిరాలు దారి పొడవునా కనిపించాయి. మరుసటి రోజు అయోధ్యలో అంత ఉద్రిక్తత మధ్యా బాబ్రీ మసీదు గుమ్మటాలు ఒకదాని తర్వాత మరొకటి కూలిపోతుండడం కళ్లారా చూడగలిగాను. పోలీసు బలగాలు కానీ, దగ్గర్లోనే మోహరించి ఉన్న సీఆర్‌పీఎఫ్ బలగాలు కానీ ఏమీ జోక్యం చేసుకోలేదు. అదొక మరిచిపోలేని విధ్వంసక దృశ్యం. సాయంత్రానికి కల్యాణ్ సింగ్ ప్రభుత్వంతో పాటు మరో రెండు బీజేపీ పాలిత ప్రభుత్వాలను రద్దు చేశారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో సమాజ్ వాదీ-బీఎస్‌పీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. కల్యాణ్ సింగ్ తర్వాత దాదాపు 26 ఏళ్లకు కానీ బీజేపీ పూర్తి మెజారిటీతో అధికారంలోకి రాలేకపోయింది.

ఒకవైపు పురావస్తు ఆధారాలపై చర్చలు జరుగుతుండగానే బాబ్రీ మసీదును కూల్చివేసేందుకు ఎందుకు పూనుకున్నారు? బాబ్రీని సురక్షితంగా ఉంచుతామని కల్యాణ్ సింగ్ సుప్రీం కోర్టుకు, జాతీయ సమగ్రతా మండలికి హామీ ఇచ్చిన తర్వాత కూడా మాట ఎందుకు తప్పారు? బహుశా పి.వి. నరసింహారావు బలహీనుడని, ఆయన ప్రభుత్వం పడిపోతే బీజేపీ పూర్తి మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని ఆడ్వాణీ భావించి ఉండాలి. ఆ రోజుల్లో ఆడ్వాణీ బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు మేరునగధీర సమానుడు. భారతదేశంలో పూర్తిగా భావోద్వేగాల ఆధారంగా అధికారంలోకి రాగలమని నమ్మినవాడు. కానీ ఆయన నమ్మకాలు వమ్ము అయ్యాయి. బీజేపీ నేతల్ని నమ్మినందుకు పి.వి. పై బాబ్రీ మచ్చ పడి ఉండవచ్చు కానీ ఆ తర్వాత ఆడ్వాణీ మళ్లీ ప్రధాని కాలేకపోయారు. ఆ అవకాశం పి.వి. స్నేహితుడైన వాజపేయికే దక్కింది. నిజానికి పి.వి. హయాంలో బాబ్రీమసీదుపై లోక్‌సభలో బీజేపీ నేతలు గందరగోళం సృష్టిస్తున్నప్పుడు దాన్ని నివారించాలని ప్రతిపక్ష నేతగా వాజపేయి ఎంతో ప్రయత్నించారు. కానీ వాజపేయి లేని సమయం చూసి ఆడ్వాణీ సభ్యులను రెచ్చగొట్టేవారు. బాబ్రీ మసీదు విధ్వంస సమయంలో అక్కడికి వెళ్లని నేత వాజపేయి ఒక్కరే. ఆయనకే మళ్లీ ప్రధాని అయ్యే ఆమోదయోగ్యత లభించింది. ఆయన మాదిరి ప్రధాని అయ్యే ఆమోదయోగ్యత సంపాదించేందుకు ఆడ్వాణీ నానా తంటాలు పడ్డారు. పాకిస్థాన్ వెళ్లి జిన్నాను ప్రశంసించారు. తన వెనుక అండదండగా ఉన్న ఆర్ఎస్ఎస్‌నే పార్టీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదని చెప్పారు. అయినా ఆడ్వాణీకి రెండు సార్లు ప్రధాని అభ్యర్థిగా ముందుండేందుకు ఆర్ఎస్ఎస్ అయిష్టంగా అంగీకరించింది. ఆయన విఫలం చెందడంతో నరేంద్ర మోదీని రంగంలోకి దించాల్సి వచ్చింది. మోదీ కూడా భావోద్వేగాలపై పూర్తిగా ఆధారపడకుండా అభివృద్ధి, అవినీతి నిర్మూలన ఎజెండాగా ముందుకు రావడం, అప్పటికి యూపీఏ ప్రభుత్వం పూర్తిగా కుంభకోణాల్లో చిక్కుకుపోవడంతో ప్రజల ఆమోదం లభించింది.

నిజానికి ఈ దేశంలో నూటికి 90 శాతం పైగా ఏదో ఒక శక్తిని నమ్ముకునేవారే. తిరుపతికి ఏటా 12 కోట్ల మంది వెళతారు. ఇక ఇతర దేవాలయాలు, తీర్థయాత్రలకు వెళ్లేవారు ఎన్నో కోట్లమంది. ప్రతి ఏటా శ్రావణ మాసంలో ఉత్తరాదిన లక్షలాది మంది హరిద్వార్, గోముఖ్, గంగోత్రికి కావళ్లు మోసుకుంటూ వందలాది కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి గంగా జలాలను ఆ కావళ్లలో నింపుకుని తమతమ ప్రాంతాలకు వచ్చి శివుడికి అభిషేకం చేస్తారు. ఛత్ పూజ పేరుతో లక్షలాది మంది నవంబర్ నెలలో నదులకు వెళ్లి నీళ్లలో నిలబడి సూర్యుడికి అర్ఘ్యం సమర్పిస్తారు. కార్తీక మాసంలో గోవర్ధన పూజ పేరుతో గుట్టలు గుట్టలుగా ఆహార పదార్థాలను నైవేద్యంగా పెడతారు. మధుర దగ్గర ఉన్న గోవర్ధన గిరి చుట్టూ 23 కిలోమీటర్ల వేలాది మంది నిలువు దండాలు పెడుతూ కనపడతారు. ఆ యాత్ర పూర్తయ్యే సరికి అయిదారు రోజులు పడుతుంది. మహారాష్ట్రలో కొల్హాపూర్ దేవిని సందర్శించడానికి మైళ్లకు మైళ్ల నడిచి వెళతారు. అనేక చోట్ల ప్రజలు మొక్కుల్ని తీర్చుకునేందుకు కొండలు, గుట్టలూ ఎక్కుతారు. చెట్లకు దారాలు కడుతారు. ఇలా ఈ దేశంలో ప్రజలు భక్తిప్రపత్తులు ప్రదర్శించుకునే మార్గాలు, పడే కష్టాలు ఎన్నో రకాలుగా ఉంటాయి. వారిలో అన్ని కులాలు, జాతులు, తెగలకు చెందిన వారుంటారు. వీరికి ఒక రాజకీయ పార్టీతో ప్రమేయం లేదు. వీరిని భావోద్వేగాలకు గురిచేసి రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలనుకుంటే ఎవరైనా తాత్కాలికంగా విజయం సాధించగలరేమో కానీ శాశ్వతంగా సాధించలేరు. బీజేపీకి ఇష్టమైన అయోధ్య సోమనాథ్‌లలోనే ఆ పార్టీ ఓడిపోయిందని తెలుసుకోవాలి.

బాబ్రీ మసీదు విధ్వంసానికి గురైన పాతికేళ్ల తర్వాత చూసుకుంటే, దాని వల్ల బీజేపీకి ఏ ప్రయోజనం కలిగింది అని ప్రశ్నించుకుంటే పెద్దగా లేదనే చెప్పాలి. కాంగ్రెస్, సంకీర్ణ ప్రభుత్వాల వైఫల్యం వల్లే ప్రత్యామ్నాయం లేక బీజేపీ అధికారంలోకి రాగలిగింది. మోదీకి ఆ విషయం తెలుసు కనుకనే భావోద్వేగాలను ఉపయోగించుకుంటూనే అభివృద్ధి, అవినీతి నిర్మూలనకు అధిక ప్రచారం కల్పించారు. కానీ ప్రచారాలు, ఉపన్యాసాలు ఎప్పుడూ వాస





మంత్రి లోకేశ్‌తో సమావేశమైన 'నా ఇండియా' సభ్యులు, లోకేశ్‌కు సమస్యలు చెప్పుకుంటున్న వృద్ధులు

నాణ్యతతో భూగర్భ డ్రైనేజీ

3 ఏళ్ల నిర్వహణ కంపెనీలదే: లోకేశ్

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): భూగర్భ డ్రైనేజీ నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేశ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుపై సచివాలయంలో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. దేశ వ్యాప్తంగా బెస్ట్ ప్రాక్టీస్‌లో ఉన్న ఉదాహరణలు అనుసరించాలన్నారు. జనాభా 5 వేల కన్నా ఎక్కువ ఉన్న 1,340 గ్రామాల్లో 10 వేల కిలో మీటర్ల భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయనున్నారు. తొలి దశలో 157 గ్రామాల్లో ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. టెండర్లు, ఇతర ప్రక్రియలను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సూచించారు. భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుతో పాటు మూడేళ్ల పాటు వాటి నిర్వహణ బాధ్యత కూడా ఆ కంపెనీలే చూసుకునేలా నిబంధన పెట్టాలని, కనీసం 30 ఏళ్ల ఎలాంటి సమస్యలూ రాకుండా ఉండేలా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. అదేవిధంగా అంటువ్యాధులు, ఓవర్‌హెడ్ ట్యాంక్స్ క్లోరినేషన్‌పై మంత్రి అధికారులతో చర్చించారు. క్లోరినేషన్ ప్రతి రోజూ జరగాలని, క్రమం తప్పకుండా ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను శుభ్రం చేయాలన్నారు. రోడ్ల పక్కన కలుపు మొక్కలు తొలగించాలన్నారు. స్కూళ్లు, కాలేజీలు, హాస్టళ్లలో మరుగుదొడ్లను శుభ్రం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామస్థాయిలో విలేజ్ హెల్త్ అండ్ శానిటేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

సచివాలయం సందర్శించిన 'నా ఇండియా' బృందం

భారత సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'నా ఇండియా'(know india) కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌ను భాగస్వామ్య రాష్ట్రంగా ఎంచుకున్నారు. విదేశాల్లో స్థిరపడిన భారతీయ తల్లిదండ్రుల పిల్లలకు సొంత దేశం గురించి తెలియజెప్పే కార్యక్రమం ఇది. ఇందులో భాగంగా ఎన్నారైల పిల్లలు అమరావతి సచివాలయానికి వచ్చారు. పంచాయత్‌రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. ఈ బృందం రాష్ట్రంలో ఐదు రోజులు పర్యటించనుంది. మంగళవారంనాడు కనకదుర్గమ్మ గుడి, అమరావతి దేవాలయం, సచివాలయాన్ని సందర్శించారు.

ఆపన్నులకు లోకేశ్ భరోసా

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యలతో వచ్చిన వారికి మంత్రి నారా లోకేశ్ భరోసా కల్పించారు. సచివాలయంలో మంగళవారం పలువురు వృద్ధులు, దివ్యాంగులు లోకేశ్‌ను కలిసి సమస్యలను చెప్పుకున్నారు. వారి సమస్యలను సావధానంగా విన్న మంత్రి.. పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

గ్యాస్ సిలిండర్లను తనిఖీ చేయడం లేదు

పిల్‌పై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): వాహనాల్లో అమర్చిన గ్యాస్ సిలిండర్ల పనితీరును తనిఖీ చేయడం లేదంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టు స్పందించింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, జీఏపీ, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, కేంద్ర పెట్రోలియం శాఖలకు నోటీసులు జారీచేసింది. వినియోగదారుల హక్కుల సంస్థ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్.హరిబాబు ఈ వ్యాజ్యం దాఖలు చేశారు.


తీసేద్దాం.. ఉంచేద్దాం!

'రద్దు' చట్టాలపై వివిధ శాఖలు

129 చట్టాల రద్దు కోరిన న్యాయశాఖ

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పరిపాలనా సంస్కరణల వేగవంతమైన అమలుకు అడ్డం పడుతూ, ప్రస్తుత పరిస్థితులకు పనికిరాని చట్టాలు రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 491 చట్టాలు అమల్లో ఉన్నాయి. ఇందులో 21 శాఖలకు సంబంధించిన 129 చట్టాలను పనికిరానివిగా న్యాయశాఖ గుర్తించింది. వాటి రద్దుకు సిఫారసు చేసింది. అయితే, వివిధ శాఖలు మాత్రం.. ఇన్ని చట్టాలను రద్దు చేయాల్సిన అవసరం లేదని భావిస్తున్నాయి. న్యాయశాఖ రద్దుకు ప్రతిపాదించిన చట్టాల జాబితాను సాధారణ పరిపాలనా శాఖ.. అన్ని శాఖలకు పంపించింది. దీనిపై కొన్ని శాఖలు అభిప్రాయం తెలిపాయి. 129 చట్టాల్లో 65 రెవెన్యూ చట్టాలే ఉన్నాయి. మిగిలిన శాఖల్లో పనికిరాని చట్టాలు సింగిల్ డిజిటల్‌లో పరిమితమయ్యాయి. వ్యవసాయం, సహకార శాఖలో తొమ్మిది, పశుసంవర్ధకం, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్యశాఖలో మూడు, విద్యుత్ శాఖలో ఒకటి, ఆర్థిక శాఖలో పాత అప్రాప్రియేషన్ చట్టాలు మొత్తం జీఏడీలో నాలుగు, ఉన్నత విద్యాశాఖలో ఒకటి, హోం శాఖలో నాలుగు, గృహ నిర్మాణ శాఖలో ఒకటి, పరిశ్రమల శాఖలో ఒకటి, జలవనరుల శాఖలో నాలుగు, కార్మిక శాఖలో ఒకటి, వైద్యఆరోగ్య శాఖలో ఒకటి, మైనారిటీల సంక్షేమ శాఖలో నాలుగు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో ఆరు, పంచాయత్‌రాజ్ శాఖలో నాలుగు, పాఠశాల విద్యాశాఖలో మూడు, సాంఘిక సంక్షేమ శాఖలో ఒకటి, రవాణా, రోడ్లు, భవనాల శాఖలో మూడు, గిరిజన సంక్షేమ శాఖలో ఎనిమిది, మహిళా శిశు సంక్షేమ శాఖలో ఐదు ఉన్నాయి. తాము పంపిన జాబితాలో ఏమైనా మార్పుచేర్పులుంటే తమకు తెలియజేసి, తక్షణమే చట్టాల రద్దు ప్రక్రియ మొదలుపెట్టాలని జీఏడీ సూచించింది. ఈ అంశంపై అన్ని శాఖలతో సమావేశాలు నిర్వహించింది. కానీ, కేవలం కొన్ని శాఖల నుంచి మాత్రమే జీఏడీకి సమాధానం వచ్చింది. పశుసంవర్ధక, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్యశాఖల్లో మూడు చట్టాలు రద్దు చేయాలని న్యాయశాఖ సూచించగా, రెండు చాలని ఆ శాఖ అంగీకారం తెలిపింది. ఇంధనశాఖలో ఒక చట్టం రద్దు చేయాలని న్యాయశాఖ సూచించగా, రద్దు చేయాల్సిన చట్టాలేవీ తమ వద్ద లేవని ఆ శాఖ చెప్పింది. జీఏడీ.. నాలుగు చట్టాలకు గాను మూడు రద్దుకు అంగీకరించింది. ఉన్నత విద్యాశాఖ.. న్యాయశాఖ సూచించిన ఒక్క చట్టాన్ని రద్దు చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. న్యాయశాఖ సూచించిన విధంగా హోం శాఖ నాలుగు చట్టాల రద్దుకు, గిరిజన సంక్షేమ శాఖ ఎనిమిది చట్టాల రద్దు చేసేందుకు అంగీకారం తెలిపాయి. మైనారిటీల సంక్షేమ శాఖలో నాలుగు చట్టాలు రద్దు చేయాలని న్యాయశాఖ సూచించగా, ఒక్క చట్టం కూడా రద్దు చేసే అవసరం లేదని ఆ శాఖ పేర్కొంది. న్యాయశాఖ సూచించిన నాలుగు చట్టాలు రద్దు చేసేందుకు జలవనరుల శాఖ అంగీకరించింది. రెవెన్యూ కూడా న్యాయశాఖ సూచించినవిధంగా 65 చట్టాలూ రద్దు చేయాలని నిర్ణయించింది.

వైద్య విద్యార్థినికి 8 బంగారు పతకాలు



పతకాలతో అపర్ణ

సూర్యాపేట, డిసెంబరు 5: సూర్యాపేటకు చెందిన వైద్య విద్యార్థిని సత్తా చాటారు. మెడిసిన్ చివరి సంవత్సరంలో అద్భుత ప్రదర్శనకు గాను మతకాల అపర్ణ 8 బంగారు పతకాలు సాధించారు. మంగళవారం ఆగ్రాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ చేతుల మీదుగా ఆమె బంగారు పతకాలు అందుకున్నారు. సర్జరీ, మెడిసిన్ విభాగాల్లో ఈ పతకాలు వచ్చాయి. ఫైనల్ ప్రొఫెషనల్ పార్ట్-2లో 900ల మార్కులకు గాను 656 సాధించి యూనివర్సిటీ టాపర్‌గా నిలిచారు. ఒకేసారి ఇన్ని పతకాలు రావడం దేశ చరిత్రలోనే ఒక రికార్డుగా పేర్కొంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
నీటి వనరుల శాఖ
ఇ-ప్రాక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

No.606/SE/IC/Elr/DB/ATO.1/2017-18 తేది: 01.12.2017.
పని పేరు: MGWDDS- పశ్చిమగోదావరి జిల్లాలో నరసాపురం సమీపాన కి.మీ. 0.00 నుండి కి.మీ. 12.600 వరకు నల్లికీక్-అభివృద్ధి. అంచనా విలువ: రూ.1766.00 లక్షలు. టెండర్ల స్వీకరణకు ఆఖరి తేది: 11.12.2017న మ.3 గం.వరకు. వివరాలకు ఇ-ప్రాక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in వద్ద చూడగలరు. ఫోన్ నం.9440814836
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు
DIPR Ro No.2507/CL/ADVT/1/1/2017-18, Dt: 05.12.2017

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
నీటి వనరుల శాఖ
ఇ-ప్రాక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఈ కార్యాలయ టెండరు ప్రకటన నం.లు 611/2017-18 నుండి 622/2017-18, తేది 01.12.2017 (2 వ పిలుపు), డ్రెయిన్స్ 11 పనులు, వ్యయం రూ 348.80 లక్షలు, టెండర్ల స్వీకరణకు ఆఖరి తేది : 11.12.2017 న మ.3.00 గం. వరకు, తదుపరి వివరాలకు www.apeprocurement.gov.in ను చూడగలరు. ఫోన్ నం: 08812-220108/9440814836
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, నీటిపారుదల సర్కిల్, ఏలూరు.
DIPR RO No.2508/CL/ADVT/1/1/2017-18 Dt: 05.12.2017

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రాక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

NIT No.243/TO/2017-18, తేది:30.11.2017
కృష్ణా జిల్లాలో వివిధ గ్రాంట్ల క్రింద అంచనా వ్యయం రూ.150 లక్షలకు 1 బిల్డింగ్ పని కొరకు అర్హత గల కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది : 11.12.2017 నుండి, బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 26.12.2017 న మ.3.00 గం.వరకు, బిడ్ దాఖలు ముగింపు తేది: 26.12.2017 న సా.5 గం.వరకు, టెక్నికల్ బిడ్ తెరుచు తేది : 27.12.2017 న ఉ.11 గం.కు, ధర బిడ్ తెరుచు తేది : 29.12.2017 న ఉ.11 గం.కు, వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.inలో చూడవచ్చును. ఫోన్ నం : 9490964625.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, పంచాయతీరాజ్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
DIPR RO No. 2521/CL/ADVT/1/1/2017-18, తేది:05.12.2017

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
సవరణ ప్రకటన

పరిపాలనా కారణాలు & సాంకేతిక కారణాలపై ఈ కార్యాలయ ఇ-ప్రాక్యూర్‌మెంట్ NIT నం.లు141 నుండి 149/To/2017-18 తేది: 05.09.2017కు సవరణ నం.2 తేది :01.12.2017. NIT నం.143 దిగువ విధంగా వాయిదా వేయబడింది. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది:08.12.2017నుండి, బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 22.12.2017 మ.3.00గం. వరకు. బిడ్ దాఖలు ముగింపు తేది: 22.12.2017న సా.5.00గం. వరకు. సాంకేతిక బిడ్ తెరుచు తేది: 23.12.2017న ఉ.11.00గం.కు. ధర బిడ్ తెరుచు తేది: 26.12.2017న ఉ.11గం.కు. టెండరు డాక్యుమెంట్ల మిగిలిన టెండరు నిబంధనలలో ఎట్టి మార్పులేదు.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, PR సర్కిల్ మచిలీపట్నం ఎట్ విజయవాడ,కృష్ణాజిల్లా.
DIPR Ro.No.2524/CL/ADVT/1/1/2017-18,Dt.05.12.2017

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
O/o స్పెషల్ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం
ఆర్.ఓ.సి.నెం: C1/391/17 తేది: 04.12.2017
ఫారం నెం.VII

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్-19 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 125, సబ్‌రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనములకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి మండలం వెంకటాపురం గ్రామంకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరం, 30వ చట్టంలోని 15వ విభాగంనుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించారు. మరియు భూసేకరణ కోసం సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2016-17నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంనుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూ.సే) , పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంనుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం �య.4.42 సెంట్లులను ప్రజా ప్రయోజనములకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

మండలం : చింతలపూడి — షెడ్యూలు — గ్రామం : వెంకటాపురం

క్రమ సంఖ్య	సర్వేనెం	మొత్తం విస్తీర్ణం	భూసేకరణ నందు విస్తీర్ణం	తరగతి	భూ ఆసామి పేరు	సరిహద్దులు: తూర్పు	దక్షిణం	పడమర	ఉత్తరం	చెట్లు, కట్టడములు, మరియు ఇతరములు
1	78/1ఏ	2.27	0.10	పుంజ	తాడిగడప వెంకటేశ్వరరావు తండ్రి నారాయణరావు	178/2	Kantham palem Village	178/1ఎ	Rs. No.135	వరి, పైప్‌లైన్
2	113/1ఎ 1ఎ	4.88	0.01	పుంజ	గోలి సుజాత	113/ఇ1 బి	113/ఇ1 ఎ2	113/1ఎ	113/ఎ4 ఎ2	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
3	113/ఎ4 ఎ2	0.18	0.09	పుంజ	అది ఆంజనేయస్వామి తండ్రి నర్సయ్య	113/ఇ1 బి	113/1ఎ 1ఎ	113/ఎ4 1ఎ	113/సి6 ఎ2	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
4	113/ఇ1 ఎ2	1.89	0.32	పుంజ	అది ఆంజనేయస్వామి తండ్రి నర్సయ్య	113/ఇ1 బి	125	113/ఇ1 ఎ1	113/1ఎ 1ఎ	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్, బోరు-1, సింగరు-1, టీకు, వేప-1
5	113/సి3ఎ 2	1.78	0.03	పుంజ	అది ఆంజనేయస్వామి తండ్రి నర్సయ్య	113/ఇ1 బి	113/సి4 ఎ2	113/సి3 ఎ1	Village No.30	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
6	113/సి4ఎ 2	0.61	0.19	పుంజ	అది ఆంజనేయస్వామి తండ్రి నర్సయ్య	113/ఇ1 బి	113/సి5 ఎ2	113/సి4 ఎ1	113/సి3 ఎ2	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్, టీకు
7	113/సి5ఎ 2	0.82	0.08	పుంజ	అది ఆంజనేయస్వామి తండ్రి నర్సయ్య	113/ఇ1 బి	113/సి6 ఎ2	113/సి5 ఎ1	113/సి4 ఎ2	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
8	113/సి6ఎ 2	0.59	0.16	పుంజ	అది ఆంజనేయస్వామి తండ్రి నర్సయ్య	113/ఇ1బి 1	113/ఎ4 ఎ2	113/సి6 ఎ1	113/సి5 ఎ2	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
9	113/సి9ఇ 2	0.54	0.17	పుంజ	చల్లా వెంకట రామమ్మ భర్త అప్పిరెడ్డి	113/సి9 ఇ1	113/సి10 ఇ2	113/ఇ1 బి	Village No.30	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
10	113/సి10 ఇ1	2.04	0.38	పుంజ	చల్లా వాణిశ్రీ భర్త వెంకటరామిరెడ్డి	113/సి10 ఇ2	113/సి12	113/ఇ1 బి	113/సి9 ఇ2	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
11					చల్లా అప్పిరెడ్డి తండ్రి సీతారామిరెడ్డి					పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
12	113/సి12	0.01	0.01	పుంజ	సుంకర వేణుగోపాలరావు	113/సి 13 ఇ2	125	113/ఇ1 ఇ1	113/సి 10 ఇ2	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
13	113/సి13ఎ	0.37	0.03	పుంజ	చల్లా అప్పిరెడ్డి	113/సి 13 ఇ	125	113/ సి12	113/సి 10 ఇ2	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
14	119/1ఎ2	0.97	0.04	పుంజ	సుంకర వేణుగోపాలరావు	125	119/5ఎ2	119/1ఎ1	119/1ఎ1	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
15	119/4ఎ2	0.73	0.03	పుంజ	సుంకర వేణుగోపాలరావు	119/1ఇ	119/5ఎ2	119/4ఎ1	119/5ఎ2	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
16	119/5ఎ2	0.34	0.10	పుంజ	సుంకర వేణుగోపాలరావు	119/1ఇ	119/1ఎ2	119/5ఎ1	119/1ఎ2	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
17	125/1ఎ1ఇ	0.49	0.06	పుంజ	గోలి తేజస్వి	125/1ఎ2	125/1ఓ1ఇ	125/1ఎ1ఎ	Rs No.113	పామాయిల్, పైప్‌లైన్, డ్రిప్
18	125/1ఓ1ఇ	0.43	0.15	పుంజ	గోలి తేజస్వి	125/1ఎ2	125/1ఎ5	125/1ఓ1ఎ	125/1ఎ1ఇ	
19	125/1ఎ5	0.04	0.04	పుంజ	రామిరెడ్డి వైకుంఠాద్ర శాంతి ప్రియ	125/1ఎ2	Rs No.119	Rs No.119	125/1ఓ1ఎ	వరి, పైప్‌లైన్
20					గోలి తేజస్వి					
21	125/1ఇ2	0.11	0.11	పుంజ	రామిరెడ్డి వైకుంఠాద్ర శాంతి ప్రియ	125/1ఎ5	125/1ఇ3	125/1ఎ2	Rs No.113	వరి, పైప్‌లైన్
22	125/1ఇ2ఎ	0.62	0.18	పుంజ	గోలి తేజస్వి	125/1ఇ2ఇ	125/1ఓ1ఓ1	125/1ఎ2	125/1ఇ2	పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్
23	125/3ఎ1ఇ	0.03	0.03	పుంజ	పుల్లా సుబ్బారావు	125/3ఓ1ఇ	125/3ఓ2ఎ	125/1ఎ2	125/3ఓ1ఓ1	పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్
24	125/2ఓ1ఎ2	0.21	0.04	పుంజ	సుంకర వేణుగోపాలరావు	125/1ఎ2	125/2ఓ2	125/2ఓ1	199	పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్
25	125/3ఓ1ఓ1	1.71	0.26	పుంజ	రావిపాటి ఉమానాగేశ్వరి	125/3ఓ1ఓ2	125/3ఓ1ఓ	125/1ఎ2	125/1ఇ2ఎ	పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్, వరి
26	125/3ఓ4ఓ1	1.09	0.20	పుంజ	శ్రీరాముల శ్రీ స్వామి దుర్గేష్	125/3ఓ4ఓ2	125/3ఓ4ఓ1	125/1ఎ2	125/3ఓ2ఎ	పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్
27	125/3ఎ5ఓ1	1.61	0.24	పుంజ	శ్రీరాముల శ్రీ స్వామి దుర్గేష్	125/3ఎ5ఓ2	127	125/1ఎ2	125/3ఓ4ఓ1	పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్
28	125/3ఎ5ఓ2	0.43	0.02	పుంజ	పుల్ల నాగేశ్వరరావు	125/1ఎ2	125/3ఎ5ఓ1	125/3ఎ5ఓ1	125/2ఓ2	పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్
29	125/3ఎ5ఓ2	0.10	0.02	పుంజ	పుల్ల నాగేశ్వరరావు	125/1ఎ2	125/3ఇ1ఓ	125/3ఎ5ఓ1	125/3ఎ5ఓ2	పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్
30	125/3ఇ1ఓ	0.48	0.03	పుంజ	పుల్ల నాగేశ్వరరావు	125/1ఎ2	125/3ఇ1ఓ	125/3ఎ5ఓ1	125/3ఎ5ఓ2	పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్
31	127/1ఓ1	0.11	0.08	పుంజ	పుల్ల సుబ్బారావు తండ్రి నాగేశ్వరరావు	127/1ఓ2	127/2ఓ1	127/1ఎ	Rs No.125	పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్
32					అపరాల రామశర్మ					పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్
33	127/2ఓ1	0.55	0.02	పుంజ	పుల్ల సుబ్బారావు తండ్రి నాగేశ్వరరావు	127/2ఓ2	127/3ఓ1	127/1ఎ	127/1ఓ1	పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్
34	127/3ఓ1	1.83	0.02	పుంజ	లింగంశెట్టి దుర్గ	127/3ఓ2	Rs No.128	Rs No.127/1A	127/2ఓ1	వరి, పైప్‌లైన్
35	128/1ఓ2ఎ	0.11	0.04	పుంజ	మాదాసు కృష్ణారావు	128/1ఓ2ఓ	Rs No.130	128/1ఎ	128/2ఓ1	వేరుశెనగ, పైప్‌లైన్
36	128/2ఓ1	1.00	0.07	పుంజ	మాటూరి వెంకట రామారావు తండ్రి విశ్వనాధం	128/2ఓ2	128/1ఓ2ఎ	128/1ఎ	Rs No.127	వరి, పైప్‌లైన్
37	130/1ఎ2ఎ	0.18	0.05	పుంజ	మాటూరి వెంకట రామారావు తండ్రి విశ్వనాధం	130/1ఎ2ఓ	130/1ఓ2ఎ	130/1ఎ1	130/2ఓ1	వరి, పైప్‌లైన్
38	130/1ఓ2	1.18	0.06	పుంజ	మాటూరి వెంకట రామారావు తండ్రి విశ్వనాధం	130/1ఓ2ఓ	Rs No.130	130/1ఎ1	130/2ఎ	వరి, పైప్‌లైన్
39	130/2ఓ1	0.98	0.04	పుంజ	చిట్టూరి వీరయ్య భర్త ముక్తేశ్వరరావు	130/2ఓ2	130/1ఎ2ఎ	130/1ఎ1	130/3ఎ2ఎ	వరి, పైప్‌లైన్
40	130/3ఎ2ఎ	3.46	0.05	పుంజ	మాదాసు కృష్ణారావు	130/3ఎ2ఎ	130/2ఓ1	130/1ఎ1	Rs No.128	వేరుశెనగ, పైప్‌లైన్
41	131/1ఎ2	1.00	0.03	పుంజ	చక్క సత్యవతి భర్త వీరభద్రరావు	131/1ఇ	131/2ఎ2	131/1ఎ1	Rs No.132	వేరుశెనగ, పైప్‌లైన్
42	131/2ఎ2	0.72	0.04	పుంజ	మాటూరి నారాయణరావు తండ్రి వెంకటరత్నం	131/1ఇ	136	131/2ఎ1	131/1ఎ2	వేరుశెనగ, పైప్‌లైన్
43	132/1ఎ2	5.34	0.02	పుంజ	మాదాసు రాంబాబు తండ్రి కృష్ణారావు	132/1ఇ	131/1ఎ2	131/ఇ1	131/2ఎ2	పామాయిల్,పైప్‌లైన్, డ్రిప్
44	132/2ఎ2	1.76	0.24	పుంజ	పైలపర్తి వెంకటేశ్వరరావు (0.12)	132/1ఇ	132/1ఎ2	132/2ఎ1	Rs No.125	వేరుశెనగ, పైప్‌లైన్, స్ప్రింక్లర్. కొబ్బరి-3
45					పైలపర్తి రామారావు (0.12)					వేరుశెనగ, పైప్‌లైన్, స్ప్రింక్లర్. కొబ్బరి-2
46	132/3ఎ2	0.60	0.04	పుంజ	చక్క సత్యవతి భర్త వీరభద్రరావు	132/1ఇ	Rs No.131	132/ఇ1	132/1ఎ2	వేరుశెనగ, పైప్‌లైన్
47	135/2ఎ2	2.95	0.03	పుంజ	కొల్ల సుజాత భర్త రత్తయ్య	135/2ఇ	Rs No.78	135/2ఎ1	135/3ఓ1ఇ	పామాయిల్,పైప్‌లైన్
48	135/3ఎ1ఇ	1.23	0.05	పుంజ	కొత్తెళ్ల వీరవెంకట్రావు తండ్రి రామారావు	135/2ఇ	135/2ఎ2	135/2ఎ1	135/3ఓ1ఇ	వేరుశెనగ, పైప్‌లైన్
49	135/3ఓ1ఇ	0.41	0.07	పుంజ	కోళ్ళ నాగేశ్వరమ్మ భర్త వెంకయ్య	135/2ఇ	135/3ఓ1ఇ	135/3ఓ1ఎ	135/3ఎ1ఇ	వేరుశెనగ, పైప్‌లైన్
50	135/3ఓ1ఇ	0.14	0.04	పుంజ	గగనం వీరాంజనేయ తండ్రి నాగయ్య	135/2ఇ	135/2ఎ2	135/2ఎ1	135/3ఓ1ఇ	వేరుశెనగ, పైప్‌లైన్
51	136/1ఎ2	0.24	0.05	పుంజ	చక్క సత్యవతి భర్త వీరభద్రరావు	136/1ఇ	Rs No.135	136/1ఎ1	Rs No.131	వేరుశెనగ, పైప్‌లైన్
52	136/2ఇ1	0.09	0.03	పుంజ	కొప్పోలి నాచేయమ్మ సత్యనారాయణ	136/2ఓ2	Rs No.137	136/1ఇ	Rs No.130	వరి, పైప్‌లైన్, కొబ్బరి
53	137/1ఇ	0.02	0.02	పుంజ	కొప్పోలి నాచేయమ్మ సత్యనారాయణ	137/2ఓ3	137/2ఓ1	137/1ఎ	Rs No.136	
54	137/1సి	0.09	0.09	పుంజ	కొప్పోలి నాచేయమ్మ సత్యనారాయణ	137/2ఓ3	137/3ఓ2	137/1ఎ	137/2ఓ2	
55	137/2ఓ1	1.12	0.05	పుంజ	కొప్పోలి నాచేయమ్మ సత్యనారాయణ	137/

● ఆకుపచ్చ అమరావతికి నాంది

అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సీడ్ యాక్సిస్ రోడ్ వెంబడి మొక్కలు నాటుతున్న సిబ్బంది వీరు. వెంకటపాలెం నుంచి మందడం వరకూ మొత్తం 12 కిలోమీటర్ల మేర మూడు వరుసలలో కిలోమీటరుకు 600 చొప్పున నాటుతున్నారు. పొడుగ్గా ఉన్న మొక్కలు ఒరిగిపోకుండా వాటికి కర్రలను దన్నుగా కడుతున్నారు. ప్రస్తుతం రెండు వరుసల్లో మొక్కలు నాటే పని శరవేగంగా పూర్తవుతోంది.

గోతులు తవ్వి..



ప్రతి మొక్కకు మధ్య సమాన దూరం ఉండేలా ఒక క్రమ పద్ధతిలో ట్రాక్టర్‌తో గోతులు తవ్వుతున్న దృశ్యం..

మొక్కలు తెచ్చి..



కర్రలు పాతి..



బారులు తీర్చి..





నో డౌట్..

లక్ష్యం ప్రకారం పోలవరం!

- చంద్రబాబుకు గడ్కరీ హామీ
- కొరియా నుంచే సీఎం ఫోన్

అమరావతి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పోలవరం సాగునీటి ప్రాజెక్టును 2018 డిసెంబరులోగా పూర్తి చేసేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని .. ఇందులో ఎలాంటి సందేహం లేదని సీఎం చంద్రబాబుకు కేంద్ర జల వనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వివరించారు. పోలవరం ప్రాజెక్టు అంశంపై ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర జల వనరులశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో మంగళవారం దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. మంత్రి దేవినేని ఉమా, ఇతర అధికారుల బృందంతో చర్చలకు ముందే గడ్కరీతో సీఎం చర్చించారు. పోలవరంపై ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు రాష్ట్ర ప్రజల్లో ఒకింత అసంతృప్తికి కారణమయ్యాయని వివరించారు. నిర్వాసితుల సహాయ పునరావాస కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.2800 కోట్లు రాష్ట్రానికి ఇవ్వాల్సిందిగా గడ్కరీని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. పోలవరం విషయంలో ఎలాంటి ఆందోళన అవసరంలేదని... లక్ష్యం ప్రకారం పనులు పూర్తి చేయిస్తామని గడ్కరీ హామీ ఇచ్చారు.

పోల'వరమే'!

(మొదటి పేజీ తరువాయి)

తదితర సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం...

స్పిల్ వే, స్పిల్ ఛానల్ పనులకు టెండర్లను పిలవడంపై ముందుగా చర్చ జరిగింది. ప్రధాన కాంట్రాక్టు సంస్థకు మరో రెండు నెలలు సమయం ఇచ్చి, ఆ తర్వాత అవసరమైతే కొత్త సంస్థకు బాధ్యతలు అప్పగిద్దామని గడ్కరీ సూచించారు. దీనిపై జలవనరుల శాఖ అధికారులు స్పందిస్తూ... "ప్రస్తుత సమయం చాలా విలువైనది. కాంక్రీట్ పనుల్లో జాప్యం జరిగితే ఒక సంవత్సరం వృథా అవుతుంది. అందువల్లే ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త సంస్థకు పనులు అప్పగించి స్పిల్‌వే, స్పిల్ చానల్ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నారు" అని తెలిపారు. అయితే... కాంట్రాక్టరును మార్చితే అంచనా వ్యయాలు పెద్ద ఎత్తున పెరుగుతాయని, ఈ దశలో మంచిది కాదని గడ్కరీ అభిప్రాయపడ్డట్లు తెలిసింది. టెండర్లపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడాక ఒక నిర్ణయం తీసుకుందామని గడ్కరీ అన్నారు. ఇదే సమయంలో అప్పర్ కాఫర్ డ్యామ్ పనులపై చర్చ జరిగింది. దీనిపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యమెందుకు జరిగిందని కేంద్ర జల సంఘం ఉన్నతాధికారులను గడ్కరీ ప్రశ్నించారు. ప్రధాన డ్యామ్‌తో కలపి అప్పర్ కాఫర్ డ్యామ్ పనులు చేయాలన్న ఆలోచన కూడా ఉందని.. నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ నిపుణులకు అధ్యయన బాధ్యతను అప్పగించినట్లు సీడబ్ల్యూసీ అధికారులు వివరించారు. దీనిపై గడ్కరీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంతో అనుభవం కలిగిన సీడబ్ల్యూసీని కాదని మరొకరికి ఆ బాధ్యత అప్పగించడమేమిటని ప్రశ్నించారు. త్వరలోనే కాఫర్ డ్యామ్‌పై నిర్ణయాన్ని ప్రకటించాలంటూ డెడ్‌లైన్ విధించారు.



ఢిల్లీలో జరిగిన సమావేశంలో గడ్కరీ, దేవినేని, జలవనరుల శాఖ అధికారులు

ముగిసేదాకా వదలను...

ఇకపై తాను కూడా పోలవరంపై నిరంతరం సమీక్షిస్తానని గడ్కరీ వెల్లడించారు. ఏదైనా పని మొదలు పెడితే పూర్తి చేసేదాకా వదలనని స్పష్టం చేశారు. ఈనెల 22న పోలవరం పర్యటనకు వస్తానన్నారు. అవసరమైతే ప్రతీ 15 రోజులకు ఒకసారి స్వయంగా ప్రాజెక్టు వద్దకు వచ్చి పనులు పరిశీలిస్తానని తెలిపారు. ప్రధాన కాంట్రాక్టు సంస్థ ట్రాన్స్‌స్ట్రాయ్ లేవనెత్తిన సమస్యలపై కమిటీని వేసి రెండు నెలల్లో వాటిని పరిష్కరించాలన్నారు. ఉప కాంట్రాక్టు సంస్థలు కెల్లర్, బావర్, ఎల్ అండ్ టీ లేవనెత్తిన సమస్యలను సావధానంగా విన్నారు. త్రివేణి సంస్థ పనులు నిలిపివేయడం పట్ల గడ్కరీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ఎవరు డబ్బులు ఇస్తారో అర్థంకావడంలేదని.. అందువల్లే పనులు నిలిపివేశామని త్రివేణీ సంస్థ పేర్కొంది. కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఇతర సబ్ కాంట్రాక్టర్లు గడ్కరీకి తెలిపారు. దీనిపై గడ్కరీ స్పందిస్తూ... "ఏడు లక్షల కోట్ల రూపాయలతో పనులు చేయించాను. ఇది నాకో లెక్క కాదు. మీకు డబ్బుల విషయంలో ఎటువంటి ఇబ్బంది రాదు. ఇది నా భరోసా!" అని స్పష్టం చేశారు. అలాగే... "ఆశించిన లక్ష్యంతో, వేగంతో పనులు చేయకపోతే ఊరుకోబోను. సబ్ కాంట్రాక్టర్లు కూడా వేగంగా పనులు చేయాలి. కాంట్రాక్టరు మీకు డబ్బులు ఇవ్వకపోతే నేనిస్తాను. పనుల్లో మాత్రం వేగం తగ్గొద్దు. ఈ విషయంలో ఊరుకునేది లేదు" అని కాంట్రాక్టర్‌కు, ఉప కాంట్రాక్టర్లకు తేల్చి చెప్పారు. 'మీ పని తీరు సరిగ్గా లేదని మాకు సమాచారం ఉంది. దీనిని మెరుగు పరుచుకోండి' అని ట్రాన్స్‌ట్రాయ్‌కి సూచించారు. తాము చేస్తున్న పనులను వేరొకరికి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దాని కోసం టెండర్లు కూడా పిలిచిందని ట్రాన్స్‌ట్రాయ్ ప్రతినిధి పేర్కొనగా... గడ్కరీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. "టెండర్ల వ్యవహారంతో మీకు సంబంధం లేదు. వాటి గురించి మీరు మాట్లాడవద్దు. మీరు చేయాల్సిన పని మీరు చేయండి" అని సూచించారు.

అధికారుల మధ్య నెలకొన్న సమన్వయ సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని అధికారులకు కేంద్ర మంత్రి సీరియస్‌గా చెప్పారు. అంచనా వ్యయాల పెంపుపై సీఎం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటి నివేదికను త్వరగా సమర్పించాలని ఆదేశించారు. మరోవైపు, పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు రూ. 3300 కోట్లు రావాల్సి ఉంది. అందులో రూ. 318 కోట్లు విడుదల చేస్తూ కేంద్రం మంగళవారం ఉత్తర్వులిచ్చింది. మిగితా రూ. 2900 కోట్లను విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని గడ్కరీ హామీ ఇచ్చారు. అలాగే... పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయాన్ని రాజమండ్రిలో ఏర్పాటు చేయాలన్న అభ్యర్థనకు కూడా సరే అన్నారు.

సానుకూలం: మంత్రి ఉమా

ఈ నెల 22వ తేదిన గడ్కరీ పోలవరంకు వస్తున్నారని, సీఎంతో కలిసి డ్యామ్ సైట్‌ను సందర్శిస్తారని మంత్రి దేవినేని ఉమా మీడియాకు తెలిపారు. అసమర్థులు, చేతకానివాళ్లు రాళ్లేస్తున్నారని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా 2018 చివరి నాటికి పోలవరం నుంచి గ్రావిటీ ద్వారా నీళ్లందిస్తామని పునరుద్ఘాటించారు. వైఎస్ హయాంలో రూ. 128 కోట్లు, తర్వాత ఇద్దరు సీఎంల హయాంలో రూ. 70 కోట్ల పనులు జరిగాయని, కాలువల్లో మట్టిని తీసి నెత్తిన వేసుకొనిపోయారని విమర్శించారు.

గుమస్తాల మాటలు పట్టించుకుంటారా?

- లెక్కల్లో తప్పొప్పులు చూడడమే వారి పని
- పోలవరం పూర్తి బాధ్యత మాదే
- విభజన హామీలన్నీ నెరవేరుస్తాం
- టీడీపీ ఆందోళన చెందాల్సిన పనేలేదు
- బీజేపీ నాయకుడు మురళీధరరావు భరోసా



కాకినాడ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ప్రభుత్వ గుమస్తాలు చేస్తున్న కామెంట్లను ప్రభుత్వంలో ఉన్న పెద్దలు పట్టించుకుంటే ఎలా అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధరరావు ప్రశ్నించారు. ఏపీకి కేంద్రం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. పోలవరం బాధ్యత తమదేనని, ఈ విషయంలో టీడీపీ ఆందోళన చెందాల్సిన పనే లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఏపీలో శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, అరకు, కాకినాడ లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న ఆయన... మంగళవారం తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరిగిన లోక్‌సభ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. 'ఎక్కడ చూసినా, ఏ మీడియాలో నైనా తరచూ పోలవరం నిర్మాణంపై చర్చ జరుగుతోంది. పోలవరం నిర్మాణ బాధ్యత మాదేనని మేం ముందే చెప్పాం. ఇంకా కొందరికి సందేహమెందుకో అర్థం కావట్లేదు. మోదీ దీనిపై దృష్టిసారించాకే ప్రాజెక్టుకు ఓ రూపు ఏర్పడింది. పూర్తి నిర్మాణ బాధ్యత మాది. ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచించనవసరమే లేదు. వస్తున్న నిధుల లెక్కలు చూడడం గుమస్తాల పని. లెక్కల్లో తప్పులుంటే వారు ప్రశ్నించడం సాధారణమే. ఒకవేళ ఏమైనా తేడా ఉంటే నిర్మాణ పనులు ఆపమంటారు. నోటీసులు కూడా పంపుతారు. ఇవన్నీ వారి విధి నిర్వహణలో భాగం. అందువల్ల అపోహలకు గురికావడం సమంజసం కాదు' అని మురళీధరరావు అన్నారు. ఈ ప్రాజెక్టుపై మోదీకి శ్రద్ధ లేకపోతే... తెలంగాణ ప్రభుత్వం అడ్డు చెప్పినా ఆ రాష్ట్రంలోని ఏడు మండలాలను ఉభయగోదావరి జిల్లాల్లో ఎందుకు విలీనం చేస్తారో ఆలోచించాలన్నారు. కానీ టీడీపీ నాయకుల్లో కొందరు ఏవేవో ఊహించుకుని ఎందుకు ఆందోళన చెందుతున్నారో అర్థం కావట్లేదన్నారు.

రండి.. చూడండి!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న అవకాశాలపై బూసన్ వైస్ మేయర్ కిమ్ యాంగ్‌వాన్‌తో సీఎం చర్చించారు. మత్స్య రంగంలో ఏపీతో కలిసి పనిచేసేలా పుక్యాంగ్ నేషనల్ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌తో సంప్రదింపులు జరుపుతామని ముఖ్యమంత్రికి బూసన్ వైస్ మేయర్ హామీ ఇచ్చారు.



బూసన్ పోర్టు వద్ద చంద్రబాబు, పోర్ట్ అథారిటీ వైస్ ప్రెసిడెంట్ కాంగ్ బూ యూ

ఇదీ మా ప్రత్యేకత...

దక్షిణ భారత దేశంలో రహదారులు, రైలు మార్గాలు, ఓడరేవులు, విమానాశ్రయాలు, ఇతర మౌలిక సదుపాయాలతో అన్ని ప్రాంతాలతో అనుసంధానం కలిగిన రాష్ట్రం ఏపీ ఒక్కటే అని బూసన్ బిజినెస్ సెమినార్‌లో చంద్రబాబు ఉద్ఘాటించారు. "ఇరవై ఏళ్లక్రితం నేను ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాను. జంట నగరాలకు సైబరాబాద్ అన మరొక నగరాన్ని చేర్చాను. ఆనాటి ఫలాలను ఇప్పుడు హైదరాబాద్ అనుభవిస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత మళ్లీ జీరో నుంచి నాపని మొదలైంది" అని చంద్రబాబు తెలిపారు. కొరియా ఇలాంటి కష్టాలను దీటుగా ఎదుర్కొందని... దీని స్ఫూర్తితో తాము ముందడుగు వేస్తున్నామని చెప్పారు. నవ్యాంధ్ర నిర్మాణంలోనూ కొరియన్‌లు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల స్థాపనలో దక్షిణ కొరియాకే అగ్రప్రాధాన్యమిస్తామని చంద్రబాబు పిలుపునిచ్చారు. దక్షిణ కొరియా ఏపీకి నమ్మకమైన వ్యాపార భాగస్వామి అవుతుందనే నమ్మకం నాకుంది. ప్రతీ ఒక్కరూ ఒక్కో ప్రాజెక్టుతో మా దగ్గరకు రండి. పెట్టుబడులు పెట్టండి. "మేం ఎంత సమర్థులమో... మా రాష్ట్రంలో వ్యాపారం ఎంత సులభతరమో మీరే వచ్చి ప్రత్యక్షంగా చూడండి" అని సీఎం విజ్ఞప్తి చేశారు.

అంతా అనుకూలం...

నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో అత్యంత జవాబుదారీగల పరిపాలన కొనసాగుతోందని, అంతర్జాతీయ పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకోసం ఓపెన్ డోర్ పాలసీని అమలు చేస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. ఒక్క ఫోన్ కాల్, మెసేజ్‌కు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు వచ్చేవారికి 21 రోజుల్లో సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతులు ఇస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కడా ఇబ్బందులు ఉండవని, ఇప్పటి వరకు 23,414 అనుమతులు ఇచ్చామన్నారు. ఏపీలో ఎప్పుడూ పెట్టుబడులకు స్నేహపూర్వక వాతావరణం ఉంటుందని, అందుకు సీఎన్‌బీసీ తమ రాష్ట్రానికి 'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం ఇచ్చిందని తెలిపారు. ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అగ్రస్థానం తమదేనన్నారు. విద్యుత్ రంగంలో ఏ అవార్డు ఉన్నా... అది ఏపీనే వరిస్తోందని, ఈ మూడేళ్లలో అలా 26 పురస్కారాలు అందుకున్నామన్నారు. పారదర్శక పరిపాలన, జవాబుదారీతనానికి భారతదేశానికి ఏపీ ఓ రోల్ మెడల్‌గా నిలిచిందని తెలిపారు. పౌరులు ప్రభుత్వంతో నేరుగా మాట్లాడే వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు.

అన్యోంగ్ హోసెయో!

బూసన్ బిజినెస్ సెమినార్‌లో పాల్గొన్న చంద్రబాబు... 'అన్యోంగ్ హోసెయో!' (శుభోదయం) అంటూ కొరియన్ భాషలో వారికి అభివాదం తెలిపారు. దీంతో ప్రతినిధులంతా హర్షధ్వానాలు చేశారు. మళ్లీ కొరియాకు వచ్చినప్పుడు కొరియన్ భాషలో ఇంతకంటే మెరుగ్గా మాట్లాడతానని ముఖ్యమంత్రి చెప్పడంతో వారంతా చప్పట్లు కొట్టారు. నవ్యాంధ్ర విశేషాలతో కొరియన్ భాషలోనే ఒక ప్రజెంటేషన్‌ను కూడా రూపొందించి, ప్రదర్శించారు.

మీరు డైనమిక్: వైస్ మేయర్

బిజినెస్ సెమినార్‌లో బూసన్ వైస్ మేయర్ కిమ్ యంగ్ వాన్ ప్రసంగిస్తూ... చంద్రబాబును డైనమిక్ లీడర్‌గా ప్రశంసించారు. కొరియా, ఏపీ మధ్య సారుప్యతలున్నాయని చెప్పారు. ఓడరేవులు, నగరాల అభివృద్ధిలాంటి అనేక అంశాల్లో పరస్పర సహకారం అవసరమన్నారు. చంద్రబాబు పర్యటనపట్ల భారత రాయబారి డొరైస్వామి హర్షం వ్యక్తం చేశారు. భారత్‌లో వ్యాపారం చేయాలనుకుంటే ఏపీని మించిన మరోప్రాంతం లేదని ఆయన స్పష్టం చేశారు. "కియకు ఇచ్చిన భూమి చదును చేయడానికే ఏడాది పడుతుందని భావించాం. కానీ... కేవలం 3 నెలల్లోనే ప్రభుత్వం దాన్ని సిద్ధం చేసింది" అని తెలిపారు.

బూసన్ మేయర్‌తో చర్చలు...

లోట్టే హోటల్‌లో బూసన్ మేయర్ సుహ్‌బ్యూంగ్ సూతో చంద్రబాబు సమావేశమయ్యారు. తాను గతంలో చైన్నై, ముంబయి నగరాలను సందర్శించానని, ఏపీకి రాకున్నా ఆ రాష్ట్రం గురించి, చంద్రబాబు డైనమిక్ నాయకత్వం గురించి విన్నానని మేయర్ అన్నారు. అమరావతి, బూసన్‌ల మధ్య కొత్త స్నేహం ఉభయ తారకంగా ఉంటుందన్నారు. తమ పర్యటనకు చక్కటి ఏర్పాట్లు చేశారంటూ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీకి అతిథిగా రావాలని బూసన్ మేయర్‌ను ఆహ్వానించారు. సీఎం ప్రతిపాదన మేరకు సిస్టర్‌స్టేట్‌రిలేషన్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని మేయర్ చెప్పారు. తమకు భారత్ అంటే ప్రత్యేకమైన అభిమానమని, ఏపీని సోదర రాష్ట్రంగా భావిస్తున్నామని మేయర్ చెప్పారు. ఫిబ్రవరిలో విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ప్రత్యేక ప్రతినిధులను పంపిస్తామన్నారు.

బూసన్ న్యూపోర్టు సందర్శన...

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర ప్రతినిధులు బూసన్ న్యూపోర్టును సందర్శించారు. 2006లో ఈ రేవు ప్రారంభమైంది. పోర్టు అథారిటీ వైస్ ప్రెసిడెంట్ కాంగ్ బూయూ ఏపీ ముఖ్యమంత్రి బృందానికి స్వయంగా పోర్టును చూపించారు. ఏపీలోని ఓడరేవులతో కలిసి పనిచేయాలని చంద్రబాబు ఆయనను కోరారు.

రోడ్‌షో.. స్పీడ్‌ట్రైన్‌లో ప్రయాణం

దక్షిణ కొరియా పర్యటనలో రెండోరోజున సీఎం తెల్లవారుజామున 4.30కే కార్యకలాపాలు ప్రారంభించారు. సియోల్ నుంచి బూసన్‌కు స్పీడ్ ట్రైన్‌లో ప్రయాణించారు. బూసన్‌లో భారత ఎంబసీతో కలిసి ఏపీ ప్రభుత్వం నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. భారత కాన్సులేట్ నిర్వహిస్తున్న సాంస్కృతిక కేంద్రాన్ని సందర్శించారు.



మోదీ ఫ్లెక్సీ దహనం చేస్తున్న ఆందోళనకారులు

లాభాల్లో ఉన్నా.. చిన్నచూపు!

- కేంద్రం కారుచౌక బేరం
- డ్రెడ్జింగ్‌లో డీసీఐదే కీలకపాత్ర
- ఆశ్చర్యపరుస్తున్న ప్రైవేటీకరణ నిర్ణయం
- అంతర్వేది ప్రాజెక్టుకు మంగళం!

విశాఖపట్నం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐ) ఆషామాషీ సంస్థ కాదు. 1976లో విశాఖపట్నం కేంద్రంగా మొదలైంది. 40 ఏళ్ల చరిత్రలో నష్టాలను చూసింది లేదు. ఏపీలో వున్న కేంద్రప్రభుత్వ సంస్థల్లో కీలకమైంది. దేశంలో ఏ పోర్టులో డ్రెడ్జింగ్ చేయాలన్నా డీసీఐ అవసరం. అతి తక్కువ ధరతో నమ్మకంగా పనులు చేసి పెడుతుంది. అదే ప్రైవేటు సంస్థ అయితే అంతకు రెండు, మూడు రెట్ల ఆర్థిక భారం పడతుంది. పైగా ఉగ్రవాదుల భయం. పోర్టులకే కాకుండా డీసీఐ భారత నౌకదళానికి కూడా అత్యంత విశ్వసనీయమైన సేవలు అందిస్తోంది. మొత్తం 17 డ్రెడ్జర్లతో, 1,500 మంది ఉద్యోగులతో విస్తృతమైన సేవలందిస్తోంది. ఇటీవలే డీసీఐ రూ.1,800 కోట్ల విలువైన యంత్ర సామగ్రిని సమకూర్చుకుంటే..కేవలం రూ.1,400 కోట్లకే మొత్తం సంస్థను వదిలించుకోవాలని కేంద్రం చూడటం గమనార్హం. ఏ ప్రాతిపదికన విలువను మదింపు చేశారో చెప్పాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 2014-15లో రూ.150 కోట్ల నికర లాభం రాగా, 2015-16లో రూ.80 కోట్ల లాభం ఆర్జించింది. ఆ తరువాత ఆర్థిక సంవత్సరంలో రూ.7 కోట్లు తగ్గిపోయింది. ఈ సంస్థలో తొలుత 1.44% వాటాను 1991-91లో అమ్మేశారు. 2003-04లో 20%, 2015-16లో 5%, 2016-17లో ఉద్యోగులకు 0.09% విక్రయించారు. మిగిలిన 73.47% వాటాను రూ.1,400 కోట్లకు ఇచ్చేయాలని నిర్ణయించారు. ఏపీ ప్రభుత్వం తూర్పు గోదావరిజిల్లా అంతర్వేదిలో డ్రెడ్జింగ్‌లో శిక్షణ సంస్థను, డ్రైడాక్‌ను ఏర్పాటు చేయడానికి 2016లో డీసీఐతో ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు సంస్థను ప్రైవేటీకరించడంతో ఆ ప్రాజెక్టు ఆగిపోయేనట్టే. కాగా, డీసీఐ ప్రైవేటీకరణపై ఉద్యోగులు, కార్మిక సంఘాలు చేపట్టిన ఆందోళన తారస్థాయికి చేరింది. ఉద్యోగి వెంకటేష్ సోమవారం విజయనగరంలో ఆత్మహత్య చేసుకోవడం, దానికి ఆర్థిక ఇబ్బందులు, డీసీఐ ప్రైవేటీకరణే కారణమని లేఖ రాయడంతో కార్మికవర్గాల్లో ఆందోళన పెరిగింది. ఉద్యోగ సంఘాలు నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చాయి. బుధవారం నుంచి విశాఖ పోర్టు ఆవరణలోని డీసీఐ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని ప్రకటించాయి. వీరి సమ్మెకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ మద్దతు ప్రకటించారు.

నేటి నుంచి పవన్ కల్యాణ్

'చలోరే చలోరే చల్'

- విశాఖ నుంచి మొదలు..
- మూడు విడతలుగా ఏపీ, తెలంగాణల్లో పర్యటన
- రేపు పోలవరానికి జనసేనాని
- బీజేపీ ప్రభుత్వం వల్లే.. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఉద్యోగి ఆత్మహత్య
- ఇందులో నా బాధ్యత కూడా ఉంది: పవన్
- ఫాతిమా విద్యార్థులకు సంఘీభావం



అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి):జనసేనాని జనంలోకి వస్తున్నారు. ఒకవైపు విపక్షనేత జగన్ ప్రజల మద్దతు కోసం పాదయాత్ర చేస్తుంటే.. సమస్యల పరిశీలన, అధ్యయనం, అవగాహన కోసం 'చలోరే చలోరే చల్' పేరుతో పవన్‌కల్యాణ్ యాత్ర చేపడుతున్నారు. పలు అంశాలపై మంగళవారం ప్రకటన విడుదల చేసిన ఆయన తెలుగు రాష్ట్రాల్లో 3 విడతలుగా పర్యటించనున్నట్లు తెలిపారు. లేఖలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. తొలివిడత యాత్రలో సమస్యల పరిశీలన, అధ్యయనం, అవగాహన చేసుకుంటానని, రెండోవిడతలో ఆయా సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సరి.. లేనిపక్షంలో ప్రభుత్వ బాధ్యతను గుర్తు చేస్తామన్నారు. అప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే మూడో విడత పర్యటనను పోరాట వేదికగా మారుస్తానని హెచ్చరించారు. ఒకదేశపు సంపద ఖనిజాలు, నదులు, అడవులు కాదని, కలల ఖనిజాలతో చేసిన యువత అని పేర్కొన్నారు. యువతే మన దేశ భవిష్యత్‌కు నావికులుగా అభివర్ణించారు. మహాకవి శేషేంద్ర శర్మ చెప్పినట్లుగా ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో యువత నిరాశా నిస్పృహలతో ఉన్నారన్నారు. ఇది దేశానికి క్షేమకరం కాదన్నారు. బాసర ఐఐటీ, ఉస్మానియా, కడప ఫాతిమా మెడికల్ కాలేజీ విద్యార్థులు ఆవేదనలో ఉన్నారని పవన్ చెప్పారు. కృష్ణా నదిలో జరిగిన పడవ ప్రమాదం తనను అంతర్మథనంలో పడేసిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రైవేటీకరణ నిర్ణయంతో ఆ సంస్థ ఉద్యోగి వెంకటేశ్ ఆత్మహత్యకు తన వంతు బాధ్యత కూడా ఉందని అంగీకరిస్తున్నానని పవన్ వెల్లడించారు. తాను వెంకటేశ్ కుటుంబాన్ని పరామర్శించేందుకు బుధవారం విశాఖ వెళ్తున్నట్లు ప్రకటించారు. తాను ఇటీవల జరిపిన లండన్ పర్యటనలో కృష్ణాలో జరిగిన పడవ ప్రమాదాన్ని ఒక విద్యార్థి ప్రస్తావించాడన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీకి మద్దతు ఇచ్చినందున, పడవ ప్రమాదంలో 21 మంది మృతి చెందితే ఎందుకు బాధ్యత వహించలేదంటూ ప్రశ్నించారన్నారు. ఏడో తేదీన రాజమండ్రిలో జనసేన కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. ఆ తర్వాత పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తారు. 8న ఉదయం విజయవాడలో ఫాతిమా మెడికల్ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడతారు. 9న ఉదయం మంగళగిరిలో పార్టీ కార్యాలయం ఏర్పాటుచేయనున్న స్థలాన్ని పరిశీలిస్తారు.

బాబు ముఖం చూసి ఎవరొస్తారు?

- విశ్రాంతి కోసమే విదేశీ పర్యటనలు
- అధికారమిస్తే, ఏ రాష్ట్రంలో చికిత్స పొందినా ఆరోగ్యశ్రీ వర్తింపచేస్తాను
- అనంత 'ప్రజాసంకల్ప యాత్ర'లో జగన్



పాదయాత్రలో మహిళలతో మాట్లాడుతున్న జగన్

అనంతపురం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): "ముఖ్యమంత్రి చంద్రబాబు దక్షిణ కొరియాలో ఉన్నారు. సెలవు తీసుకోవాలనుకున్నప్పుడల్లా ప్రైవేట్ విమానంలో ఆయన ఇష్టమొచ్చిన దేశానికి వెళతారు. అక్కడివారిని పెట్టుబడులు పెట్టండంటారు. అమరావతి రెండో దేశ రాజధాని అని చెప్తారు. ఆయన ముఖం చూసి ఎవరొస్తారు?" అని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. పరిశ్రమల పేరుతో విదేశాలకు వెళ్లి వస్తున్నారని ఆరోపించారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా మంగళవారం జగన్ అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో పాదయాత్ర చేశారు. గుత్తి అనంతపురం నుంచి మొదలై.. ఆవలంపల్లి, విరుపాపురం, పెద్దవడుగూరు, చిన్నవడుగూరు మీదుగా కొట్టాలపల్లి వరకు పాదయాత్ర సాగింది. 27వ రోజు పాదయాత్రలో 15 కిలోమీటర్లు నడిచారు. పాదయాత్ర పెద్దవడుగూరు మండల కేంద్రం చేరుకొన్నప్పుడు.. అక్కడ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు చేసేవన్నీ వెధవ పనులు. దిక్కుమాలిన వ్యవహారాలు. రాష్ట్రంలో రేషన్‌షాపులను నిర్వీర్యం చేశారు. చౌక దుకాణాల్లో బియ్యం తప్ప ఏ సరుకూ అందడం లేదు. గతంలో ఇవే షాపుల్లో 9 రకాల వస్తువులు లభించేవి. వాటిని అభివృద్ధి చేయడం మాని గ్రామాలలో రిలయన్స్ ద్వారా మాల్స్ పెట్టిస్తామనడం దారుణం. మాల్స్‌ను చివరకు హెరిటేజ్‌కు అప్పగిస్తారేమో. ఫ్యూచర్ సంస్థ కింద మాల్స్ నడుస్తాయేమో"నని అన్నారు. బాబు దుష్పరిపాలన పోవాలంటే తనకు ఆశీస్సులందించి అధికారమివ్వాలని కోరారు. 'నేను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీకి జీవం పోస్తాను. రూ.1000 ఖర్చు దాటితే ఏ వైద్యానికైనా ఆరోగ్యశ్రీ వర్తించేలా చేస్తాను. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో వైద్యం చేయించుకొన్నా, లబ్ధి పొందేలా ఆరోగ్యశ్రీని విస్తరిస్తాను" అని హామీ ఇచ్చారు.



నిండు కాల్వలో.. నెత్తిన బరువుతో!

నారు పోసి.. నీరు పెట్టి.. ఎరువులు, మందులు వేసి.. పంటలను రక్షించుకోవడమే కాదు.. పండిన పంటను ఇంటికి తెచ్చుకోవాలన్నా రైతులు శ్రమించాల్సిందే. గుండెలోతున ఉన్న నీళ్లలో... ధాన్యం బస్తాలను మోసుకొస్తున్న వీరిని చూస్తే.. రైతుల కష్టం తెలుస్తుంది. పశ్చిమగోదావరి జిల్లా చెరుకుమిల్లిలో వెంకయ్యవయ్యేరు కాలువ ఆవతలి వైపు భూములు ఉన్న రైతుల కష్టాలు ఇవి. వీరు పంటను ఇంటికి తెచ్చుకునేందుకు కాలువలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటే పడవలను ఉపయోగిస్తారు. నీరు తక్కువగా ఉంటే కాలువలోనే మోసుకొస్తారు. అనేక ఏళ్లుగా ఇదే పరిస్థితి. కాలిబాట వంతెన నిర్మిస్తే తమ కష్టాలు తీరతాయని రైతులు కోరుతున్నారు.

- ఆకివీడు రూరల్

సరుకు ఉండీ.. కదలని బండి!

- సిబ్బంది లేక ఎగుమతులకు గండి
- విశాఖ ఎయిర్‌పోర్టుకు చెందాల్సిన వేల కోట్ల ఆదాయం పక్క రాష్ట్రాలకు..
- తనిఖీ, రక్షణ, భరోసా వ్యవస్థల కరువు
- నెలలోపే కార్గో టెర్మినల్‌కు కష్టాలు


ఎయిర్‌కార్గో టెర్మినల్

విశాఖపట్నం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): వేల కోట్ల విలువైన ఉత్పత్తులు! విదేశాల్లో మంచి మార్కెట్! అవన్నీ ఇక్కడ పండి, తయారయి పక్క రాష్ట్రాలకు కాసులు పోసి.. ఎగుమతి అయిపోతున్నాయి! ఈ పరిస్థితిని తప్పించి, 'ఇక్కడి ఉత్పత్తులను, ఇక్కడి నుంచే ఎగుమతి చేద్దాం' అనే ఆలోచనతో విశాఖ విమానాశ్రయంలో కార్గో టెర్మినల్‌ను నెలకొల్పారు. తద్వారా వేల కోట్ల రూపాయల బిజినెస్ జరుగుతుందని అంచనా వేశారు. అయితే, సిబ్బందిని ఇవ్వడం మరిచిపోయారు. దీంతో, 'అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్నట్టుగా విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం పరిస్థితి తయారయింది. ఇక్కడ సరుకు రవాణాకు అవకాశం కల్పిస్తూ గత నెల 21న ఏర్పాటుచేసిన కార్గో టెర్మినల్‌కు, నెల గడవక ముందే కష్టాలు మొదలయ్యాయి. సేవలు విస్తరిస్తున్న కొద్దీ.. సిబ్బందిని తగ్గిస్తూపోతున్న విచిత్ర పరిస్థితే దీనికి కారణమని వ్యాపారులు వాపోతున్నారు. ఉదాహరణకు, ఐదేళ్ల క్రితం దుబాయ్‌కి అంతర్జాతీయ విమానం ప్రారంభించారు. అప్పుడు 145 మందితో కేంద్ర పారిశ్రామిక భద్రత దళం ఉండేది. నైట్ సర్వీసులకు మరింత మంది అవసరమనే కారణంతో తూర్పు నౌకాదళం అధికారులు చాలాకాలం అనుమతి ఇవ్వలేదు. అప్పటి విశాఖ ఎంపీ, కేంద్ర మంత్రి దగ్గుబాటు పురందేశ్వరి చొరవతో అదనంగా 380 మంది భద్రతా సిబ్బందిని ఇవ్వడానికి కేంద్రం అంగీకరించింది. వారు ఈనాటికీ అందుబాటులోకి రాలేదు. అనంతరం సింగపూర్, మలేసియా దేశాలకు అంతర్జాతీయ సర్వీసులు ప్రారంభమయ్యాయి. చూస్తే.. అదనం మాట అలా ఉంచితే, ఉన్నవారిలోనే పదిమందిని వేరే సేవలకు తరలించారు. దీంతో 135 మంది భద్రతా సిబ్బందే ఇప్పుడు విధుల్లో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనే కార్గో టెర్మినల్‌ను ప్రారంభించారు. ఏ సరకులు వస్తున్నాయో చూసుకోవడం, భద్రత కల్పించడం, ఎగుమతి, దిగుమతులప్పుడు రక్షణ కల్పించడానికి రక్షణ సిబ్బంది అవసరం ఎక్కువ ఉంటుంది. దీని కోసం అదనంగా మరో 45 మందిని ఇవ్వాలని లేఖ రాసినా స్పందన లేదు.

చేసేది లేక..

ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఫార్మా ఉత్పత్తులు విదేశాలకు ఎక్కువగా వెళుతున్నాయి. అందుబాటులో విశాఖ విమానాశ్రయం, కార్గో టెర్మినల్ ఉన్నా.. కంపెనీలు అటువైపు చూడటం లేదు. ఇసాయి, రెడ్డి ల్యాబ్స్, లారస్ తదితర కంపెనీలు తమ మందుల్ని హైదరాబాద్, చెన్నైలకు రోడ్డు మార్గాన పంపించి, అక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. కారణం.. మందులను తనిఖీ చేసి, అనుమతి ఇవ్వాల్సిన అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ అధికారి లేకపోవడమేనని చెబుతున్నారు. ఈ పోస్టును మంజూరుచేసినా, ఎవరూ చేరడం లేదని అంటున్నారు. దీంతో కోట్ల విలువైన ఫార్మా ఎగుమతులకు ఉన్న అవకాశం చేజారిపోతోంది. కోస్తా జిల్లాల్లో రొయ్యల సాగు అధికం. ఇక్కడ ఉత్పత్తి చేసిన వనామీ రొయ్యలను విదేశాలకు పంపడం వల్లే భారీగా విదేశీ మారక ద్రవ్యం లభిస్తోంది. అయితే ఇక్కడ రొయ్య పిల్లలను పెంచాలంటే, విదేశాల నుంచి తల్లిరొయ్యల (బ్రూడ్ స్టాక్)ను దిగుమతి చేసుకోవాలి. అలా వచ్చిన వాటిని విమానాశ్రయంలో యానిమల్ క్వారెంటైల్ అధికారి తనిఖీ చేసి, అవి ఆరోగ్యంగా ఉన్నాయని, జబ్బులేమీ లేవని ధ్రువీకరించాకే అనుమతించాలి. విశాఖ విమానాశ్రయంలో యానిమల్ క్వారెంటైల్ అధికారి పోస్టు ఖాళీగా ఉంది. దీంతో ఎప్పటిలాగే చెన్నై నుంచి బ్రూడ్ స్టాకు తెచ్చుకోవలసి వస్తోంది. కార్గో సంస్థ 24 గంటలూ సర్వీసు అందించాల్సి వస్తుంది. సరుకు ఎప్పుడు వచ్చినా దాన్ని ప్యాకింగ్ చేసే ముందు కస్టమ్స్ అధికారులతో సర్టిఫై చేయించాలి. ఆ పని చేయాలంటే.. తగినంతమంది కస్టమ్స్ అధికారులు ఉండాలి. ఇక్కడ సరకులు ఎగుమతికి సిద్ధంగా ఉన్నా, సర్టిఫై చేయాల్సిన కస్టమ్స్ అధికారులకు కొరత ఉండటం, ఉన్నవారూ సమయపాలన పాటించకపోవడం వల్ల బిజినెస్ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతోంది. నిజానికి, అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు సామర్థ్యం విశాఖ విమానాశ్రయం కన్నా తక్కువ. అలాంటిది అక్కడనుంచి ఏడాదికి 40 వేల టన్నుల విలువైన సరుకు ఎగుమతి అవుతోంది. విశాఖ నుంచి రోజుకు ఐదు నుంచి పదిటన్నుల చొప్పున ఏడాదికి 3 వేలటన్నులు పోతే చాలా ఎక్కువ!

ఆర్టీసీ కార్మికులకు తీపికబురు

- 20న నగదు రూపంలో లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సేవలో 24 గంటలపాటు నిమగ్నమైన ఆర్టీసీ కార్మికులకు యాజమాన్యం తీపి కబురు అందించింది. ఇటీవలే ఖరీదైన రేమండ్స్ యానిఫామ్ పంపిణీ చేసిన సంస్థ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌ను బాండ్ల రూపంలో కాకుండా నగదు రూపంలో ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ నెల 20వ తేదీన నగదు రూపంలో 2015 వరకూ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లించేందుకు సమ్మతిస్తూ ఆర్టీసీ ఎండీ మాలకొండయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గుర్తింపు యూనియన్ ఎన్ఎంయూ ఆగస్టు 30న ఇచ్చిన వినతిపై రాష్ట్ర నాయకులు చల్లా చంద్రయ్య, శ్రీనివాసరావు బృందంతో ఆర్టీసీ యాజమాన్యం పలు దఫాలు చర్చలు జరిపింది. 2013, 2014 బాండ్లు ఇస్తున్నామని, ఈ ఏడాదీ బాండ్లే తీసుకోవాలని యాజమాన్యం స్పష్టం చేసింది. అయితే 15 రోజుల జీతానికి బాండ్లు వద్దని, నగదు రూపంలో చెల్లించాలని ఎన్ఎంయూ నేతలు కోరారు. బాండ్లు తీసుకుని ఏళ్ల తరబడి కార్మికుడు వేచి చూడలేడని తెలిపారు. ప్రస్తుతం కార్మికుల దగ్గరున్న రెండేళ్ల బాండ్లు కూడా తీసుకుని మొత్తం నగదు రూపంలో చెల్లించాలని మెలిక పెట్టారు. దీంతో ఒక ఏడాది ఇవ్వడమే మేలని భావించిన ఆర్టీసీ యాజమాన్యం 2015 వరకూ నగదు రూపంలో చెల్లించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మూడేళ్ల తర్వాత నగదు రూపంలో యాజమాన్యం లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ ఇస్తుండటం 55 వేల మంది కార్మికుల విజయమని ఎన్ఎంయూ రాష్ట్ర నేతలు పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు వారు పనిచేసే యూనిట్ల(డిపో)లో వెంటనే లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌కు అప్లై చేసుకోవాలని సూచించారు. కార్మికులు సంతోషించేలా నిర్ణయం తీసుకున్న యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

బీసీలకు బాబు అన్యాయం జరగనివ్వరు

- బోయల్ని ఎస్టీల్లో చేర్చడాన్ని స్వాగతిస్తున్నా: పితాని

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీకి వెన్నెముక లాంటి వెనుకబడిన వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్యాయం జరగనివ్వరని కార్మికశాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏపీ కేబినెట్ ఆమోదించినప్పుడు ఆయన విదేశీ పర్యటనలో ఉన్నారు. ఆతర్వాత అసెంబ్లీలో తీర్మానం చేసిన సమయంలోనూ పితాని సభలో లేరు. ప్రభుత్వ నిర్ణయంపై మంగళవారం అమెరికా నుంచి ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కాపులకు దక్కబోయే రిజర్వేషన్ అదనమే తప్ప బీసీల కోటాలో నుంచి కాదని స్పష్టం చేశారు. ఈ నెల 12న స్వదేశానికి రాగానే.. బీసీ సంఘాలతో చర్చించి వారి ఆందోళనను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పూర్తి వివరణ ఇస్తామన్నారు. కాపు రిజర్వేషన్ విషయంలో వెనుకబడిన వర్గాలు సంయమనంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అశాంతి నెలకొల్పి అలజడి సృష్టించేందుకు ప్రతిపక్ష పార్టీలు యత్నిస్తున్నాయని, వారి ఉచ్చులో బీసీలెవ్వరూ పడొద్దని కోరారు. వాల్మీకి, బోయల్ని ఎస్టీల్లో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అసెంబ్లీ ఆమోదించడంపై పితాని హర్షం వ్యక్తం చేశారు.

తిరుమల హోటళ్లపై నివేదిక ఏదీ?

- వాణిజ్య పన్నులశాఖపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): తిరుమలలో అధిక ధరలకు ఆహార పదార్థాలు విక్రయించే హోటళ్ల ఖాతా పుస్తకాలను ఆడిట్ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించినా.. ఎందుకు స్పందించలేదని ఏపీ వాణిజ్యపన్నుల శాఖ అధికారులను హైకోర్టు నిలదీసింది. నవంబరు 14న కోర్టు ఆదేశాలు ఇచ్చినా ఇంత వరకు కౌంటర్ వేయకపోవడాన్ని తప్పుపట్టింది. ఈ నెల 19న జరిగే విచారణకు వాణిజ్యపన్నుల శాఖ ఉప కమిషనర్(తిరుపతి) స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈమేరకు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్‌రంగనాథన్, జస్టిస్ జి. శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. తిరుమలలోని రెస్టారెంట్లలో ఆహార పదార్థాలను 300% నుంచి 500% అధిక ధరలకు విక్రయిస్తున్నారని, అనుమతిలేని ఆహార పదార్థాలను సైతం అమ్ముతున్నారని, వాటి నాణ్యత కూడా సరిగాలేదంటూ.. చిత్తూరుకు చెందిన పరిహార సేవాసమితి గత ఏడాది హైకోర్టులో పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యం మంగళవారం మరోసారి విచారణకు వచ్చింది. టీటీడీ తరఫున న్యాయవాది శివరాజ్ శ్రీనివాస్ వాదిస్తూ.. అధిక ధరలకు విక్రయించే వారిపై నిఘా పెట్టామని తెలిపారు. పిటిషనర్ తరఫు న్యాయవాది చంద్రమౌళి వాదిస్తూ.. ఈరోజు(మంగళవారం) కూడా కొన్ని హోటళ్లలో అధిక ధరలకు ఆహార పదార్థాలు విక్రయించారని వివరిస్తూ ఒక అఫిడవిట్‌ను కోర్టుకు ఇచ్చారు. అనుమతి లేకుండానే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. కాగా, ధర్మాసనం జోక్యం చేసుకుని అధిక ధరలకు ఆహార పదార్థాలు విక్రయించే హోటళ్లను నియంత్రించడానికి ఒక పద్ధతి ఉండాలని, ఒకరిద్దరు అధికారులపై వేటు వేస్తేకానీ మిగిలిన వారు దారిలోకి రారని అభిప్రాయపడింది. రూ.25కు లభించే దోసెను రూ.100 విక్రయించి రూ.25కే బిల్లు ఇస్తామంటే ఎలా అని నిలదీసింది.



అగనంపూడి 'టోల్' ఇంకానా?

- ఎన్‌హెచ్ఏఐకి హైకోర్టు ప్రశ్న

హైదరాబాద్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): విశాఖలోని అగనంపూడి టోల్ ప్లాజాను ఎన్‌హెచ్-16 పరిధి నుంచి తొలగిస్తూ.. 2015లో నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత కూడా టోల్‌ను ఎందుకు కొనసాగిస్తున్నారని జాతీయ రహదారుల సంస్థ(ఎన్‌హెచ్ఏఐ)ను హైకోర్టు ప్రశ్నించింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ఎన్‌హెచ్ఏఐను ఆదేశించింది. విశాఖపట్నం, గాజువాక సమీపంలోని అగనంపూడి వద్ద టోల్‌ప్లాజాను కొనసాగిస్తూ రుసుము వసూలు చేస్తున్నారని, దీంతో ఇక్కడ ఉదయం సాయంత్రం వేళల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అవుతోందని.. గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ఈశ్వరరావు హైకోర్టులో దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు స్పందించింది. తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్, జస్టిస్ శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది.

డిపాజిటర్ల నుంచి ఒత్తిడి..

గుండెపోటుతో అగ్రిగోల్డ్ ఏజెంట్ మృతి

రాజమహేంద్రవరంరూరల్, డిసెంబరు 5: డిపాజిటర్ల నుంచి డబ్బు కోసం ఒత్తిడి ఎక్కువవడంతో అగ్రిగోల్డ్ ఏజెంట్ గుండెపోటుకు గురై మరణించిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం పిడింగొయ్యి పంచాయతీలోని బుచ్చియ్యనగర్‌లో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఎస్.లక్ష్మణరావు (64) అగ్రిగోల్డ్ ఏజెంటుగా పనిచేశారు. 100 మందితో సుమారు రూ.15 లక్షల అగ్రిగోల్డ్ బాండ్లు కట్టించారు. సొమ్ము కోసం వారంతా కొంతకాలంగా ఒత్తిడి చేస్తున్నారని, ఒత్తిడి తట్టుకోలేకే లక్ష్మణరావు గుండెపోటుతో మృతి చెందాడని కుటుంబసభ్యులు తెలిపారు. లక్ష్మణరావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఒక కుమార్తెకు పెళ్లి చేయాల్సి ఉంది. భార్య గ్రామ జన్మభూమి కమిటీ సభ్యురాలు.


ఎస్.లక్ష్మణరావు(ఫైల్)

ఉపగ్రహ చిత్రాలతో వరి దిగుబడి అంచనా

- ఇకపై దీనినే అనుసరించాలని నిర్ణయం

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉపగ్రహ ఛాయా చిత్రాలతో వరి దిగుబడులను అంచనా వేయనున్నారు. వరి సాగు, దిగుబడుల అంచనాకు ఫిలిప్పీన్స్‌లోని అంతర్జాతీయ వరి పరిశోధన స్థానం, లాంలోని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగింది. దీనిలో భాగంగా ఉపగ్రహ ఆధారిత వరి పర్యవేక్షణ వ్యవస్థపై రంగా వ్యవసాయ వర్సిటీలో మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. రంగా వర్సిటీ వీసీ డాక్టర్ దామోదర నాయుడు, వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ రాజశేఖర్, కమిషనర్ హరిజవహర్‌లాల్, దక్షిణాసియా అంతర్జాతీయ వరి పరిశోధన స్థానం ప్రతినిధి డాక్టర్ నఫీజ్, ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్ వైస్‌చైర్మన్ డాక్టర్ కేవీరమణ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ప్రతినిధి సీఎస్ మూర్తి, అగ్రి వర్సిటీ డీఆర్ ఎన్‌వీ నాయుడు హాజరయ్యారు. రాష్ట్రంలో వరి పండించే ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వరి సాగు, దిగుబడుల అంచనాపై ఉపగ్రహ ఛాయా చిత్రాలను పరిశీలించారు. గత రబీ సీజన్‌లో నెల్లూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో, ఈ ఏడాది సార్వా వరి పంట విస్తీర్ణం, దిగుబడులపై వాస్తవిక సర్వే ఆధారంగా ధ్రువీకరించారు. ఈ విధానాన్ని కొనసాగించాలని నిర్ణయించారు.

నీటి లెక్కలు పంపండి: కృష్ణా బోర్డు

హైదరాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నీటి ప్రవాహ లెక్కలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంపించాలని ఏపీ ప్రభుత్వానికి కృష్ణా బోర్డు సూచించింది. ఈ మేరకు బోర్డు సభ్య కార్యదర్శి మంగళవారం ఏపీకి లేఖ రాశారు. కృష్ణా నది ప్రవాహానికి సంబంధించిన వివరాలను ఏపీ ప్రభుత్వం పంపించట్లేదని బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిన నేపథ్యంలో బోర్డు ఈ లేఖ రాసింది. ఏపీ ఫ్లడ్ కంట్రోల్ సెంటర్‌ను విజయవాడకు తరలించారు. అప్పటి నుంచి ఏపీ పరిధిలోని ప్రవాహ వివరాలను తెలంగాణకు చేరడం లేదు. ఇదే విషయాన్ని తెలంగాణ అధికారులు బోర్డు దృష్టికి తీసుకువచ్చారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ మెయిన్స్‌కు.. 51% మంది హాజరు

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సివిల్ అసిస్టెంట్ సర్జన్(సీఏఎస్) పోస్టులకు సోమ, మంగళవారాల్లో జరిగిన మెయిన్స్ పరీక్షకు 51.08% మంది అభ్యర్థులు హాజరయ్యారు. 8 సబ్జెక్టుల్లోని పోస్టుల కోసం మొత్తం 276 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా.. 141 మంది పరీక్ష రాశారు. ఈ మేరకు ఏపీపీఎస్సీ సెక్రెటరీ శాయి మంగళవారం తెలిపారు.

హజ్‌యాత్రకు 690 దరఖాస్తులే!

- రేపే ఆఖరు తేదీ : హజ్ కమిటీ

అమరావతి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): 2018 హజ్ యాత్రకు దరఖాస్తులు చాలా తక్కువగా వచ్చాయని ఏపీ హజ్ కమిటీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. 3వేల మందికి అవకాశం ఉండగా, ఇప్పటి వరకూ 690 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని వివరించింది. హజ్ యాత్ర దరఖాస్తులకు గురువారమే ఆఖరు అని, గడువు పొడిగించబోమని తెలిపింది. గతేడాది 2816 మందికి అవకాశం ఉండగా, 3800 దరఖాస్తులు వచ్చాయి. కోటా కంటే తక్కువ దరఖాస్తులు వస్తే డ్రా అవసరం లేకుండానే దరఖాస్తుదారులను యాత్రకు ఎంపిక చేస్తారు. ఒకవేళ ఎక్కువ వస్తే జనవరి మొదటి వారంలో డ్రా విధానం ద్వారా ఎంపిక ప్రక్రియ చేపడతారు.

'జాబ్ సోర్సింగ్'కు ఎంత?

- అంతుచిక్కని జీతాల లెక్క
- బడ్జెట్ పద్దుల్లో భారీ తేడా

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఏడాదికేడాది పెరుగుతున్న జాబ్‌సోర్సింగ్ వేతనాల ఖర్చులు ఆర్థికశాఖ అధికారులకు అంతు బట్టడం లేదు. కాంట్రాక్టు ఉద్యోగుల మాదిరిగా ఈ ఏడాది జాబ్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతన పెంపు లేదు. కానీ, గత ఏడాది జాబ్‌సోర్సింగ్ వేతనాల ఖర్చుకూ, ఈ ఏడాది ఆయా శాఖలు పంపిన జాబ్‌సోర్సింగ్ వేతనఖర్చుల ప్రతిపాదనలకూ మధ్య భారీ వ్యత్యాసం ఉందని ఆర్థిక శాఖ అధికారులు గుర్తించారు. కొన్ని శాఖల్లో నైతే గత ఏడాదికి ఈ ఏడాదికి జాబ్‌సోర్సింగ్ వేతన ఖర్చులు రెట్టింపు స్థాయిలో పెరిగాయి. ఒక శాఖలో గత ఏడాది జాబ్‌సోర్సింగ్ వేతనాల ఖర్చు రూ.29 లక్షలుగా చూపించారు. ఈ ఏడాది దాన్ని 73 లక్షలుగా పేర్కొన్నారు. ఆర్థిక శాఖ అధికారులు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత శాఖను సంప్రదించి భారీవ్యత్యాసం ఎందుకు వచ్చిందో కనుక్కోండి అంటూ ఉన్నతాధికారులు.. కిందిస్థాయి అధికారులకు సూచించారు. ఈ మేరకు ఆ సంబంధిత శాఖను అడగ్గా.. కొత్త నియామకాలు చేపట్టామన్న సమాధానం వచ్చింది. అయితే, ఆ నియామకాలకు సంబంధించిన ఆర్డరు కాపీలు పంపించమంటూ ఆర్థిక శాఖ అధికారులు కోరారు. అప్పటి నుంచి ఆ శాఖ నుంచి స్పందన కరువైంది. మరో శాఖలో గత ఏడాది రూ.66 లక్షలుగా ఉన్న ఖర్చు ఈ ఏడాది 70 లక్షలకు చేరింది. జాబ్‌సోర్సింగ్ ఉద్యోగులు అధికంగా ఉన్న ప్రతి శాఖ నుంచి ఇలాంటి గణాంకాలే వస్తున్నాయని ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు. దీంతో వచ్చే బడ్జెట్‌లో జాబ్‌సోర్సింగ్ వేతనాల ఖర్చు పద్దులో ఎంత మొత్తం వేయాలనే దానిపై అధికారులు సందిగ్ధంలో ఉన్నారు. రిక్రూట్‌మెంట్లు భారీగా జరిగితేనే వేతనాల ఖర్చులు భారీగా పెరుగుతాయి. కానీ, ఈ మధ్యకాలంలో అంతస్థాయిలో నియామకాలు జరిగిన దాఖలాలు లేవని అధికారులు పేర్కొన్నారు. ట్రెజరీ కంట్రోల్ లేకపోవడం వల్లనే జాబ్‌సోర్సింగ్ వేతన ఖర్చుల్లో అవకతవకలు జరిగాయన్న అనుమానాలు వారు వ్యక్తం చేశారు. జాబ్‌సోర్సింగ్ వేతనాలను ట్రెజరీలు ఒక ఏజెన్సీకి చెల్లిస్తాయి. కాబట్టి, వాటిపై కచ్చితంగా ట్రెజరీ కంట్రోల్ ఉండాలని అభిప్రాయపడ్డారు. లేని ఉద్యోగాలను కూడా ఉన్నట్టుగా చూపించి ఏజెన్సీలు ఎక్కువ మొత్తాన్ని ట్రెజరీ నుంచి డ్రా చేసే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

పనిచేయకుంటే ఇంటికే!

- ఎస్ఎస్ఏ సిబ్బందికి ఎస్పీడీ శ్రీనివాస్ హెచ్చరిక

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సర్వశిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ)కు సంబంధించి పలు జిల్లాల్లో ప్రాజెక్ట్ ఆఫీసర్ల(పీవో) నుంచి సెక్టోరియల్ ఆఫీసర్ల వరకు పనితీరు సరిగా లేదని రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్(ఎస్పీడీ) శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పెర్ఫార్మెన్స్ బాగోకుంటే కాంట్రాక్టు ఉద్యోగులను రెన్యువల్ చేసేది లేదన్నారు. ఉద్యోగుల కోసం చిన్నారుల ప్రయోజనాలను ఫణంగా పెట్టబోమని హెచ్చరించారు. మంగళవారం ఆయన అన్ని జిల్లాల పీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు జిల్లాల్లో పనులు సక్రమంగా జరగకపోవడం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, విద్యాశాఖామంత్రి సూచనలతో ప్రారంభించిన 'మన బడికి పోదాం' యాప్, యూడైస్ అంశాలను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. కొంతమంది సెక్టోరియల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు(పీఏబీ)కి పూర్తి సమాచారం చేరక, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదన్నారు. ప్రతి అంశంలోనూ పూర్తి సమాచారంతో సంసిద్ధంగా ఉండాలని, తప్పులు జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. శానిటేషన్, టాయ్‌లెట్ల విషయంలో సీఎం డాష్ బోర్డుకు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. జిల్లాల్లోని పాఠశాలల్లో తనిఖీలు సరిగా చేయడం లేదని పీవోలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

నెలాఖరుకు 45 వేల ఇళ్లు

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): పక్కా ఇళ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని గ్రామీణ గృహ నిర్మాణశాఖ ఎండీ కాంతిలాల్ దండే అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ఆయన ప్రాజెక్టు డైరెక్టర్ల సమావేశం నిర్వహించారు. నవంబరులో రాష్ట్రవ్యాప్తంగా 40 వేల ఇళ్లు పూర్తిచేశారని, డిసెంబరులో మరో 5 వేలు పెంచి 45 వేలు చేయాలన్నారు. సంక్రాంతి నాటికి మొత్తం రెండున్నర లక్షల ఇళ్లు పూర్తి చేయాలనే లక్ష్యంగా పనిచేయాలన్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన ఇళ్ల గురించి లబ్ధిదారులతో మాట్లాడి వెంటనే ప్రారంభించాలన్నారు. 2017-18లో ఇప్పటి వరకు 44% ఇళ్లు ప్రారంభమయ్యాయని, నెలాఖరుకు దాన్ని 60%కి పెంచాలని ఆదేశించారు.

నిరుద్యోగ భృతికి 500 కోట్లు: మంత్రి కొల్లు

కాళ్ళ, డిసెంబరు 5: నిరుద్యోగ భృతికి రూ.500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ళ మండలం జక్కరంలో మంగళవారం టీడీపీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.10వేల కోట్లు బీసీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించామన్నారు. బీసీలకు అన్యాయం జరగకుండా కాపులకు 5శాతం రిజర్వేషన్ కల్పించి 9వ షెడ్యూల్ మార్పు చేయాలని కేంద్రానికి సూచిస్తామన్నారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన 120 మందికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉండి, భీమవరం ఎమ్మెల్యేలు వేటుకూరి వెంకటశివరామరాజు, పుల పర్తి రామాంజనేయులు, ఎమ్మెల్సీ పాండువ్ర శ్రీను పాల్గొన్నారు.

అమరావతిలో.. రామకృష్ణా టెక్నో టవర్స్

- ఫస్ట్‌క్లాస్-ఏ-బిజినెస్ స్కైటవర్స్

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి సమీపంలో 'రామకృష్ణా టెక్నో టవర్స్' కొలువుదీరనుంది. జాతీయ రహదారి-16కు దగ్గరలో ఉన్న కాజా సమీపంలో అత్యాధునిక వసతులతో అలరారబోయే ఈ స్కై టవర్స్ ఐటీ కంపెనీల ఏర్పాటుకు అద్భుత అవకాశం. మొత్తం 25 అంతస్థుల్లో జంట భవంతులలో చిన్న, మధ్య, భారీ సంస్థల ఏర్పాటుకు అవసరమైన కార్యాలయ స్థలాలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో పెట్టుబడికి భద్రత, వినియోగదారులకు సంతృప్తి లభించడం ఖాయం! ఆత్యాధునిక ఫర్నిచర్, మిరుమిట్లు గొలిపే లైటింగ్, కంటికింపైన ఔట్‌డోర్ పరిసరాలు, హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ ఈ స్కై టవర్స్ ప్రత్యేకతలు. 500 చదరపు అడుగుల నుంచి 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణం వరకు అందుబాటులో ఉన్నాయి. కన్‌స్ట్రక్షన్ లింక్డ్ పేమెంట్ ప్లాన్‌తో పాటు 2019 జనవరి 1 నుంచి రెంటల్ ఇన్‌కంకు అవకాశం. మొత్తం 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ స్కై టవర్స్‌కి 5 స్థాయిల్లో పార్కింగ్ స

బలి పశువులు!

యువకులపై ఔషధ ప్రయోగాల పడగ



ఔషధప్రయోగాలకు బలైన నాగరాజు

- వందల సంఖ్యలో బాధితులు
- ఏజెంట్ల పాత్రలో వాట్సాప్
- దాంట్లోనే సమస్త సమాచారం
- కాగితాలపైనే నిబంధనలు
- బీమా లేదు.. పరిహారం లేదు
- కంపెనీలపై కేసులూ లేవు

పేదరికం.. చాలీచాలని కూలీ.. సరిపోని వేతనం.. కుటుంబ భారం.. కారణం ఏమైనా వందల సంఖ్యలోనే పేదలు ఔషధ కంపెనీలకు తమ జీవితాలను పణంగా పెడుతున్నారు. కరీంనగర్ జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో ప్రజలు బలి పశువులుగా మారుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జమ్మికుంట, చెల్పూర్, కమలాపూర్, సిరిసేడు, కొత్తపల్లి, హుజూరాబాద్, హుస్నాబాద్, చొప్పదండి, గంగాధర, రామగుండం, గోదావరిఖని, పెద్దపల్లి, కరీంనగర్ ప్రాంతాల్లో ఔషధ ప్రయోగాలకు తమ శరీరాలను అప్పగించినవారు వందల సంఖ్యలో ఉన్నారని తెలుస్తోంది.



ఒకటికి మించి ప్రయోగాలకు వెళుతున్న బాధితులు

కరీంనగర్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఔషధ ప్రయోగాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. కంపెనీల వలలో చిక్కి వేలాది మంది పేదలు విలవిల్లాడుతున్నారు. సుమారు వెయ్యి మందికిపైగా ఒప్పందాలు కుదుర్చుకొని మరీ క్లినికల్ ట్రయల్స్‌కు వెళ్తున్నారని సమాచారం. 5-10వేలలోపు సంపాదించేవారు.. ఒక్క ప్రయోగానికి వెళ్తే 15 నుంచి 20 వేలు సంపాదించవచ్చనే ఆశతో ఇందుకు అంగీకరిస్తున్నారు. తొలుత, ఫార్మా కంపెనీలు ఏజెంట్లను నియమించుకొని, వారి ద్వారా పేదలను ప్రలోభపెట్టి ప్రయోగాలకు ఒప్పించేవి. ఒకసారి వెళ్లిన వ్యక్తి ఆ తర్వాత తన బంధువులనో, మిత్రులనో తీసుకొని వెళ్తూ ఫార్మా కంపెనీలకు పరిచయం చేసేవారు. ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. దీంతో వారు ఏకంగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకొని.. ఎప్పుడు ఏ కంపెనీలో ఔషధ ప్రయోగాలున్నాయి? ప్రయోగాలకు వెళ్లే వారిని ఎక్కడి నుంచి ఆ కంపెనీ బస్సులు తీసుకువెళతాయి? ఎవరిని సంప్రదించాలి? వారి ఫోన్ నంబర్లు.. పేర్ల వంటి వివరాలను షేర్ చేసుకుంటున్నారు. ఇలా ప్రతిచోట నుంచి వందల మంది ఔషధ ప్రయోగాలకు వెళ్తున్నారు. జిల్లా నుంచి హైదరాబాద్, బెంగళూరు మాత్రమే కాకుండా ముంబై, కోయంబత్తూరు, చెన్నై తదితర ప్రాంతాలకు చెందిన ఫార్మా కంపెనీల్లో జరిగే పరీక్షలకు కూడా వెళుతున్నారు. ఔషధాల తయారీ దశలో జంతువులపై వివిధ రకాల ప్రయోగాలు నిర్వహించి, మూడో దశలో మనుషులపై వాటి ప్రభావాలను పరీక్షిస్తారు. ఇవన్నీ డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), డ్రగ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (డీసీవో) సంస్థలు విధించిన నిబంధనల మేరకు జరగాలి. ఈ తతంగమంతా తూతూమంత్రంగానే జరుగుతుంది. ఒప్పందం చేసుకున్న వారు ఒక్కో ప్రయోగానికి నాలుగు సార్లు ల్యాబ్‌కు వెళ్లాలి. వెళ్లిన ప్రతిసారీ ఒప్పందం కుదుర్చుకున్న మొత్తంలో నాలుగోవంతు ముట్టజెప్తారు. ఔషధ ప్రయోగం నిర్వహించిన తర్వాత మూడు నెలలపాటు ఎలాంటి ఇతర ప్రయోగాలకు అంగీకరించవద్దని చెబుతారు. కానీ, పేదరికం, దళారుల ప్రమేయంతో యువకులు వేర్వేరు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

నిబంధనలకు విరుద్ధంగా ఒకటికి మించి ప్రయోగాలు జరిపిన కంపెనీలపైనా కేసులు నమోదు చేసే పరిస్థితి లేదు. గత జూన్‌లో నాగరాజు మృతితో ఔషధ ప్రయోగాల అంశం తెరపైకి వచ్చింది. వారం రోజుల వ్యవధిలో నలుగురు బాధితులు వెలుగులోకి రావడంతో మళ్లీ ఈ అంశం తెరపైకి తెచ్చింది. జమ్మికుంట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బోగ సురేశ్ నెత్తుటి వాంతులు చేసుకోగా ఆయనను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించారు. ఆయన తమ్ముడు బోగ రాజేశ్ కూడా అన్నతోపాటు ఔషధ పరీక్షలకు వెళ్లి తనకు న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించాడు. హుజూరాబాద్ పట్టణంలో ఎర్రం దేవిప్రసాద్ విలేకరులను ఆశ్రయించి, తనపై 20 సార్లు ఔషధ ప్రయోగాలు జరిగాయని, ఏడాది కాలంగా తాను రక్తవాంతులు చేసుకుంటూ తరచూ స్పృహతప్పి పోతున్నానని, తన ఆరోగ్యం దెబ్బతిన్నందున తనకు న్యాయం చేయాలని కోరారు.

ఔషధ ప్రయోగాలు నిజమే

- వారి అంగీకారంతోనే చేశాం.. నిబంధనలు పాటించాం
- నాగరాజుపై మిలటోనియా నిద్ర మాత్ర ప్రయోగం చేశాం
- లోటస్ ల్యాబ్స్ వెల్లడి.. ఆర్నెల్లైనా రాని ఫోరెన్సిక్ నివేదిక

కరీంనగర్, డిసెంబరు 5: మనుషులపై ఔషధ ప్రయోగాలు జరుపుతున్నట్లు బెంగళూరుకు చెందిన లోటస్ ల్యాబ్స్ అంగీకరించింది. అయితే, ఇందుకు బాధితులు అంగీకార పత్రం ఇచ్చారని, వారికి కౌన్సెలింగ్ కూడా ఇచ్చామని పేర్కొంటూ అందుకు సంబంధించిన వీడియోను కూడా సమర్పించింది. ఈ మేరకు జమ్మికుంట మండలం నాగంపేటకు చెందిన వంగర నాగరాజు మృతి ఘటనపై లోటస్ ల్యాబ్స్ ప్రతినిధులు సోమవారం కరీంనగర్ పోలీసు కమిషనర్ కమలాసన రెడ్డి ఎదుట విచారణకు హాజరయ్యారు. డీసీజీఐ నిబంధనల ప్రకారమే ట్రయల్స్ నిర్వహించామని చెప్పారు. అనంతరం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. క్లినికల్ ట్రయల్స్‌కు అంగీకరిస్తూ నాగరాజు తెలుగులోనే అంగీకార పత్రం ఇచ్చాడని తెలిపారు. నాగరాజుతో వెళ్లిన మిగతా 59 మందిలో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తలేదని కంపెనీ ప్రతినిధులు వెల్లడించినట్లు తెలిపారు. ట్రయల్స్‌కు ముందు బీమా చేయాలని, చనిపోతే డీసీజీఐ, ఎథిక్స్ కమిటీకి సమాచారం అందించాలని తెలిపారు. ఈ నిబంధనలు లోటస్ ల్యాబ్స్ పాటించినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. కాగా, గత జూన్ 2న నాగరాజు మరణించాడు. జూన్ 19న అతని గుండె, కిడ్నీ, లివర్, ఊపిరితిత్తుల భాగాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. అయితే ఇప్పటికీ రిపోర్టు రాలేదు.



ఔషధ కంపెనీలపై తనిఖీలు

- రాష్ట్రానికి సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ బృందాలు

రాష్ట్రంలో వరుసగా చోటు చేసుకుంటున్న ఔషధ మరణాలపై కేంద్రం స్పందించింది. క్లినికల్ ట్రయల్స్ నిర్వహించే కంపెనీలపై తనిఖీలు చేపట్టేందుకు సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ప్రత్యేక బృందాలను రాష్ట్రానికి పంపుతోంది. ఈ బృందాలు ప్రయోగాలు జరిపే సంస్థలతోపాటు బాధితులను కూడా పరీక్షించనున్నాయి.



మహానందీశ్వరుడికి తొడిగిన వెండి కవచం

సుజల శివం!

స్వచ్ఛమైన నీటితో లింగాలకు అభిషేకం

పంచామృతాలతో ముప్పుపై సందేహం.. ఉజ్జయినిపై సుప్రీం కమిటీ సిఫారసు

శ్రీశైలంలో నాలుగేళ్లుగా ఇదే అమలు.. మహానందీశ్వరుడికి వెండి కవచం

నంద్యాల/శ్రీశైలం, డిసెంబరు 5: శివుడు భోళా శంకరుడు! నీటితో అభిషేకిస్తే చాలు... సంతోషిస్తాడు! నాలుగు బిల్వ దళాలతో పూజిస్తే చాలు...పరవశిస్తాడు! మరి...శివయ్యను పంచామృతాలతో అభిషేకిస్తేనే మంచిదా? ఇదో ఆధ్యాత్మిక చర్చ! దీనిని పక్కనపెడితే... పంచామృతాల్లో భాగమైన పాలు, పెరుగు, చక్కెర, నెయ్యి, తేనెతో అభిషేకాల వల్ల శివలింగానికి హాని జరుగుతోందని సుప్రీంకోర్టు నియమించిన కమిటీ అభిప్రాయపడింది. ఉజ్జయిని మహాకాళేశ్వరుడికి స్వచ్ఛమైన జలాలతో... అది కూడా, నిర్దేశిత పరిమాణంతోనే అభిషేకించాలని స్పష్టం చేసింది. నిజానికి, మన రాష్ట్రంలోని ప్రముఖ జ్యోతిర్లింగం శ్రీశైల మల్లికార్జునుడి విషయంలో ఇలాంటి చర్చ జరిగింది.

జ్యోతిర్లింగం యథాతథం...

శ్రీశైలంలోని జ్యోతిర్లింగం కూడా అరుగుతోందనే ప్రచారం ఒక దశలో బలంగా జరిగింది. కానీ... మూలవిరాట్టు పరిమాణంలో ఎలాంటి తేడా లేదని ఆలయంలో కొన్ని దశాబ్దాలుగా అర్చక విధులు నిర్వహిస్తున్న వారు ధ్రువీకరించారు. అయినప్పటికీ... స్వామి వారికి బంగారు కవచం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన 2013లో తెరపైకి వచ్చింది. అయితే... దీని వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయంటూ వీరశైవ, జంగమ సమాజాల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై కాశీ, శ్రీశైలం, ఉజ్జయిని జగద్గురు పీఠాధిపతుల సమక్షంలో అటు దేవస్థానం, ఇటు వీరశైవ, జంగమ సమాజ పెద్దల మధ్య ప్రత్యేక చర్చలు జరిగాయి. చివరికి... భక్తుల మనోభావాలను గౌరవించాలని నిర్ణయించారు. అదే సమయంలో... జ్యోతిర్లింగానికి, పానవటానికి మధ్య అంతరాన్ని నియంత్రించేందుకు అష్టబంధనం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. స్వామి వారికి శుద్ధ జలంతోనే అభిషేకించేందుకు అనుమతించాలని పీఠాధిపతులు తీర్మానించారు. అప్పటినుంచి అర్చకులు చేసే అభిషేకాల్లో మాత్రమే పంచామృతాలను వినియోగిస్తున్నారు. భక్తులు చేసే అభిషేకాల్లో శుద్ధమైన జలాలను మాత్రమే వినియోగిస్తున్నారు.

మహానందిలో ఇలా...

కర్నూలు మహానందీశ్వర క్షేత్రానికి ఓ విశిష్టత ఉంది. మూల విరాట్టు...ఇతర శివలింగాలపలె నునుపుగా కాక, ఆవు కాలిగిట్ట పెట్టడంతో ముక్కలుగా మారినట్లు దర్శనమిస్తుంది. ఎనిమిదేళ్ల క్రితం దాకా పంచామృతాభిషేకం జరిపేవారు. దీనివల్ల ఏర్పడే జిగటని శుభ్రం చేయడానికి శుద్ధ జలాన్ని వేస్తూ, బలంకొద్దీ రుద్దాల్సి వచ్చేది. ఇది లింగ స్వరూపానికి మంచిది కాదని భావించి.. పంచామృతాల వినియోగం తగ్గించారు. శివలింగంపై వెండి తొడుగు చేయించారు.



శ్రీశైలంలోని జ్యోతిర్లింగ చిత్రం

ఉపాధిలో 7 రిజిస్టర్ల

ఊసేదీ?

కేంద్రబృందం రాకతో ఇప్పుడు హడావుడి

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఉపాధి పథకంలో రిజిస్టర్ల ఏర్పాటు విషయాన్ని రాష్ట్ర అధికారులు విస్మరించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన వివరాలను నమోదు చేసే ఏడు రకాల రిజిస్టర్లను ప్రతి గ్రామ పంచాయతీలో విధిగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా చెబుతూనే ఉంది. అయితే రాష్ట్రాలు వేర్వేరు సంఖ్యలో రిజిస్టర్లను తయారుచేస్తుండటంతో కేంద్రం దీన్ని కుదించి ఏడు రిజిస్టర్లు తయారుచేసుకోవాలని సూచించింది. దీనిపై కేంద్ర అధికారులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని ఏపీ ఉపాధి అధికారులు వెబ్‌సైట్‌లో అన్ని వివరాలున్నాయని ధీమాగా ఉన్నారు. ఇటీవల పనుల పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం ఏ గ్రామానికెళ్లినా రిజిస్టర్ల గురించే అడగటంతో వారిప్పుడు క్షేత్రస్థాయి సిబ్బందిని హడావుడి చేస్తున్నారు.

కొరవడిన పర్యవేక్షణ

ఉపాధి పథకం పకడ్బందీగా నిర్వహించాలంటే మండలస్థాయిలో ఎంపీడీవో, ఈవోపీఆర్‌డీ తదితర సిబ్బందితో పాటు గ్రామ పంచాయతీ స్థాయిలో పంచాయతీ సెక్రటరీ సహకారం అవసరమని ప్రభుత్వం భావించింది. దీంతో మూడేళ్ల కిందట ఎంపీడీవోను ఉపాధి పథకానికి ప్రాజెక్టు అధికారిగా నియమిస్తూ జీవో 139 విడుదల చేసింది. ఇందులో ఈవో అండ్ పీఆర్‌డీలకు బాధ్యత కల్పించారు. మండల ప్రణాళిక తయారుచేయడం, మస్టర్లు తనిఖీ చేయడం, పని ప్రదేశాల్లో వసతులు కల్పించడం, ఏపీవో, ఈసీ, టీఏల క్షేత్రస్థాయి పని తీరును పర్యవేక్షించాలని వారికి జాబ్‌చార్ట్ ఇచ్చారు. ఇదే రీతిలో అప్పగించిన పనులను మండల ఇంజనీర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఉపాధి ఎస్టాబ్లిష్‌మెంట్ వ్యవహారాలు, అకౌంట్స్, పేమెంట్స్ వాచ్ రిజిస్టర్లు, చెల్లింపు పర్యవేక్షణతో పాటు కంప్యూటర్ ఆపరేటర్ పనితీరును సూపరింటెండెంట్ పర్యవేక్షించాల్సి ఉంది. కానీ, మొత్తంగా పర్యవేక్షణ కొరవడింది.

రిజిస్టర్ల వివరాలు...

రిజిస్టర్-1: జాబ్‌కార్డు దరఖాస్తు, రిజిస్ట్రేషన్, జాబ్‌కార్డు సమాచారం, ఆ కుటుంబ ఉపాధి వివరాలు

రిజిస్టర్-2: గ్రామ సభ(మీటింగ్) మినిట్స్, తీర్మానాలు, ప్రాధాన్యతా క్రమంలో పనుల జాబితా, సోషల్ ఆడిట్ గ్రామసభ సమావేశం మినిట్స్, తీర్మానాలు, తీసుకున్న చర్యల నివేదిక

రిజిస్టర్-3: పనుల కోసం డిమాండ్, కేటాయించిన పనులు, చెల్లించిన వేతనాల వివరాలు ఉండాలి.

రిజిస్టర్-4: పనులకు సంబంధించి వివరాలను పేర్కొనాలి.

రిజిస్టర్-5: స్థిరాస్తికి సంబంధించిన సమాచారం నమోదు చేయాలి.

రిజిస్టర్-6: ఫిర్యాదుల కోసం కేటాయించారు

రిజిస్టర్-7: మెటీరియల్ పనులు ఎంత మేర చేపట్టారో రాయాలి.

పరిశ్రమ రాదు..

పంట పడదు



- నాలుగేళ్లుగా అనంతపురంలో సారవంత భూములు..నిస్సారం
- పరిశ్రమల కోసం కల్యాణదుర్గంలో 3,500ఎకరాలు సేకరణ
- రవాణా సౌకర్యం లేకపోవడంతో వెనుకడుగు వేస్తున్న కంపెనీలు
- పరిహారం డబ్బులు అయిపోయి.. పనులు దొరక్క రైతుల అవస్థలు

అనంతపురం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): కరువుతో అల్లాడే నేలలో పరిశ్రమల ఆశ చూపారు. ఉపాధి కలల్లో తేల్చారు. రైతులు నమ్మారు. తమ బతుకులు బాగుపడతాయని సంతోషించారు. అధికారులు చెప్పిన ధరలకు భూములు త్యాగం చేశారు. కానీ పరిశ్రమలు రాలేదు. ఉపాధి మాట అలా ఉంచి, ఖాళీగా ఉన్న భూముల్లో పంట వేసుకోవడానికీ అంగీకరించలేదు. ఒకవేళ పంట వేసుకొన్నా, అవి ప్రభుత్వ భూములు కాబట్టి, ఇన్‌పుట్ సబ్సిడీ సహా ఏ రాయితీ అందదు. అనంతపురం జిల్లా కల్యాణదుర్గం ప్రాంతంలో నాలుగేళ్ల క్రితం, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మొదలయిన రైతుల వ్యథ ఇది! ప్రస్తుతం ఈ భూములు కంపలు, పిచ్చిమొక్కలతో చిట్టడవిని తలపిస్తున్నాయి. అనాలోచితంగా కొంత, అవినీతికి, కమీషన్లకు ఆశపడి మరికొంత అప్పట్లో అధికారులు చేసిన పొరపాటుకి, తాము బలయిపోయామని కల్యాణదుర్గం రైతులు వాపోతున్నారు.

రహదారి లేకపోయినా..

ఒక పరిశ్రమ రావాలంటే మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండాలి. చేరువలో నీరు ఉండాలి. అందుబాటులో కరెంటు ఉండాలి. పరిశ్రమల నిర్మాణానికి అవసరమైన వస్తువులు, పరికరాల తరలింపునకు ఆ ప్రాంతానికి సమీపంలోనే మంచి రోడ్డు ఉండాలి. ఉత్పత్తుల తరలింపు, ఉద్యోగుల రాకపోకలకు వీలుగా దగ్గర్లో హైవే, విమానాశ్రయం వంటి రవాణా వ్యవస్థ ఉండాలి. అయితే, ఇవేవీ పట్టించుకోకుండానే అనంతపురం జిల్లాలో 2012-14 మధ్యకాలంలో అధికారులు పెద్దఎత్తున భూసేకరణ జరిపారు. వేల మందికి ఉపాధి కల్పిస్తామంటూ సుమారు 3500 ఎకరాలకు పైగా పండే భూములను రైతుల నుంచి తీసుకొన్నారు. ఇందులో కల్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం గ్రామంలో 1,120 ఎకరాలు, డి.హీరేహాళ్ మండలం ఓబులాపురంలో 2,450 ఎకరాల భూమిని సేకరించారు. ఈ భూముల్లో పరిశ్రమలు వస్తాయని, వాటి వెంట ఉపాధి అవకాశాలూ వెతుక్కొంటూ వచ్చేస్తాయని అప్పట్లో అధికారులను రైతులను ఒప్పించారు. తిమ్మసముద్రం రైతులకు ఎకరాకు రూ.లక్ష చొప్పున, ఓబులాపురం 4 లక్షల నుంచి 5 లక్షలు ఇచ్చి.. భూములను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సంస్థకు రెవెన్యూ అధికారులు అప్పగించారు. ఇంతవరకు బాగానే ఉంది. భూములు సేకరించిన అధికారులు.. అక్కడ పరిశ్రమలు పెట్టేవారి రవాణా వెసులుబాట్లను మాత్రం మరిచారు. ఉదాహరణకు.. కల్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రానికి ప్రభుత్వం సేకరించిన భూములు 26 కిలోమీటర్ల లోతట్టులో ఉన్నాయి. అక్కడినుంచి బెంగళూరు హైవే 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక, అనంతపురం జిల్లా కేంద్రానికి చేర్చే ప్రధాన రహదారిని చేరుకోవాలంటే 30 కిలోమీటర్ల ప్రయాణించాలి. ఇలా ప్రధాన పట్టణాలు, నగరాలకు వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం వల్లే.. కంపెనీలు ఏర్పాటు చేయడానికి పారిశ్రామిక వేత్తలు వెనుకగ్గు చూపడం లేదని అధికారవర్గాలు చెబుతున్నాయి. దీంతో, కంపెనీల ప్రతినిధులు రెండు, మూడు నెలలకోసారి వచ్చిపోవడం తప్ప.. అడుగు ముందుకు పడటం లేదు.

అడవిని తలపిస్తూ..

అటు కంపెనీలు ఏర్పాటుకాక, ఇటు భూములు సాగు చేసుకొనే పరిస్థితి లేకపోవడంతో, ఒకనాడు పంటలతో నిండిన ప్రాంతం అడవిని తలపిస్తోంది. పరిశ్రమలు నెలకొల్పితే నిరుద్యోగ సమస్య తీరుతుందని, వలస వెళ్లే బాధ తప్పుతుందని ఆశించిన కల్యాణదుర్గం యువకులకు, ఇప్పుడు ఉపాధి హామీ పనులే దిక్కు అవుతున్నాయి. తాము సారంచేసిన భూములు నిస్సారంగా కళ్ల ముందు కనిపిస్తుండటంతో రైతులు తట్టుకోలేకపోతున్నారు. తమ భూములను అలా చూడలేరు.. అలాగని పొలంలోకి దిగి సాగు చేయలేరు. ప్రభుత్వానికి ఇచ్చేసినందున, వాటిపై వారికి హక్కులు పోయాయి. కాబట్టి, పంటలు వేయడానికి బ్యాంకులు రుణాలు ఇవ్వవు. ప్రభుత్వ రాయితీలకు వారు అర్హులు కారు. సాగుకు పెట్టే ప్రతి రూపాయినీ సమకూర్చుకోవాల్సి ఉంటుంది. దీంతో, రైతులు తమ భూముల వైపు చూడటం మానేశారు.

కొందరొచ్చి సర్వే చేశారు

కల్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం రైతులకు పరిహారం చెల్లించి, 1120ఎకరాలు భూమికి పారిశ్రామిక సంస్థకు అప్పగించాం. కొన్ని కంపెనీల ప్రతినిధులు ఇటీవల సర్వే చేసుకొని పోయాం. సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడమే పరిశ్రమల ఏర్పాటుకు అడ్డంకిగా మారింది.

- శ్రీనివాసులు, తహసీల్దార్, కల్యాణదుర్గం

చేసుకొన్న రోజే తిండి...

4.15 ఎకరాల భూమి ఉండేది. అవి తీసుకొని అధికారులిచ్చిన డబ్బులు.. కుటుంబ ఖర్చులకు అయిపోయాయి. పరిశ్రమలొస్తే ఉద్యోగావకాశాలు వస్తాయని ఆశపడ్డాం. అవి రాలేదు. పని దొరికిన రోజు, చేసుకొన్న రోజు తింటున్నాం. మిగతా రోజుల్లో అవస్థలు పడుతున్నాం.

- చాకలి నాగేంద్ర, నూతిమడుగు, కంబదూరు

పర్యావరణహిత ఇటుకలు, టైల్స్..

జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ కొత్త సృష్టి



ఆర్‌టీపీపీలో కొత్తరకం మట్టి ఇటుకలతో నిర్మించిన ఇల్లు, మట్టితో తయారుచేసిన ఇటుక

హైదరాబాద్, డిసెంబరు 5: తక్కువ ఖర్చులో గృహాలు నిర్మించడానికి నడుం బిగించిన జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ అధికారులు మట్టితో పర్యావరణ హిత ఇటుకలు, టైల్స్‌ను తయారుచేశారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఆ సంస్థ (ఎన్ఐఆర్‌డీపీఆర్) ఆవరణలోని రూరల్ టెక్నాలజీ పార్కు(ఆర్టీపీ)లో ఏర్పాటు చేసిన 15వ జాతీయ గ్రామీణ సాంకేతిక మేళాలో మట్టి టైల్స్, ఇటుకలు, వాటితో చేపట్టిన నిర్మాణాలను ప్రదర్శనకు పెట్టారు. స్థానికంగా లభించే ఎర్రమట్టి, స్టోన్‌పౌడర్, సిమెంట్, నీటి మిశ్రమంతో 'ఆరం ప్రెస్' అనే యంత్రం సహాయంతో ఈ కొత్తరకం ఇటుకలు, టైల్స్‌ను తయారు చేస్తున్నారు. ఈ విధానాన్ని 'కంప్రెస్ స్టెబిలైజ్డ్ ఎర్త్ బ్లాక్'గా పిలుస్తారు. సాధారణ ఇటుకల్లాగా వీటిని కాల్చాల్సిన అవసరం లేదు. దీంతో వాయు కాలుష్యాన్ని తగ్గించే పర్యావరణహిత ఇటుకలుగా రూపకర్తలు వీటిని పేర్కొంటున్నారు. ఈ కొత్తరకం మట్టి బ్రిక్స్‌తో నిర్మించే ఇండ్లు చల్లదనాన్ని కూడా ఇస్తాయి. ఈ ఇటుకలతో రూట్ ట్రూప్ బాండ్ అనే విధానం ద్వారా మధ్యమధ్యలో గ్యాప్‌లు ఇచ్చి నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో థర్మల్ ఇన్సులేషన్‌గా ఇవి పనిచేస్తాయి. ఎన్ఐఆర్‌డీపీఆర్ ద్వారా ఆర్టీపీలో గ్రామీణ యువతకు ఇళ్ల నిర్మాణంలో ఉచితంగా శిక్షణనిస్తున్నారు. ఉచిత భోజన, వసతి సౌకర్యాలను ఎన్ఐఆర్‌డీపీఆర్ కల్పిస్తోంది. శిక్షణలో స్థానిక వనరులతో గృహ నిర్మాణాలు ఎలా చేపట్టవచ్చో ప్రాక్టికల్‌గా నేర్పిస్తారు. ఇతర వివరాలకు 9848780156 లేదా rtpnird@gmail.comలో సంప్రదించవచ్చు.

హెచ్‌సీఎల్‌కు 20 ఎకరాలు

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఏపీ రాజధాని ప్రాంతం అమరావతిని ఐటీ హబ్‌గా అభివృద్ధి పరచాలని గట్టిపట్టుదలపై ఉన్న రాష్ట్ర ప్రభుత్వం దీనిలో భాగంగా ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీ లిమిటెడ్(హెచ్‌సీఎల్)కు అమరావతిలోని ఐనవోలు, శాఖమూరు ప్రాంతాల్లో 20 ఎకరాలను కేటాయించింది. ఎకరం రూ.50 లక్షల చొప్పున ఈ భూములను ఇవ్వనున్నట్లు మంగళవారం ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, కొద్ది రోజుల కిందటే విజయవాడకు సమీపంలోని గన్నవరంలో జాతీయ రహదారి పక్కన సుమారు 27 ఎకరాలను ప్రభుత్వం హెచ్‌సీఎల్‌కు కేటాయించిన సంగతి విదితమే. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తం 7500కి ఉపాధి లభించనుంది.

ఇంటర్‌లో సబ్జెక్టుల వారీ గ్రేడ్లు

అమరావతి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 2017-18 విద్యా సంవత్సరం నుంచే సబ్జెక్టుల వారీగా మార్కుల విధానం బదులు గ్రేడింగ్ విధానాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియెట్ విద్య బోర్డు నిర్ణయించింది. 2018 మార్చిలో నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల(ఐపీఈ) ఫలితాలను సబ్జెక్టుల వారీగా గ్రేడ్‌లలోనే ప్రకటించనున్నట్లు సోమవారం సర్క్యులర్ జారీ చేసింది.

నవ్య

కుటుంబ కదంబం

'మేక్‌యాప్'

మేకప్ ముసుగు తీసేస్తుంది!



అమ్మాయిలు మేకప్ లేకుండా ఎలా ఉంటారో చూపించే యాప్ అందుబాటులోకి వస్తే ' ఖచ్చితంగా ఇది అబ్బాయిల పనే' అనుకుంటారు కదా. నిజమే. రష్యాకు చెందిన అషోట్ యాబ్రామోల్ అనే యాప్ డెవలపర్ 'మేక్ యాప్' అనే సరి కొత్త యాప్‌ను రూపొందించాడు. అయితే అతను ఏదో సర దాకో, అమ్మాయిలను ఆట పట్టించటానికో దీన్ని తయారు చేయలేదు. అక్రమ రవాణాకు గురవుతున్న అమ్మాయిలను గుర్తించి స్వస్థలాలకు తరలించటంలో పోలీసులకు ఉప యోగపడేందుకు ఈ యాప్‌ను అభివృద్ధి చేశాడు. అమ్మా యిలు మేకప్ ఎక్కువగా వేసుకోవటం వల్ల వారి తల్లిదం డ్రులే ఫోటోలను చూసి గుర్తు పట్టలేకపోతున్నారు. దీంతో ఫోటోను అప్‌లోడ్ చేస్తే చాలు.. మేకప్ లేకుండా ఉండేలా ఆ అమ్మాయి ఫోటోను చూపుతుంది. అలా అమ్మాయిలను కాపాడేందుకు తయారు చేసిన యాప్ ఇది.

హెల్త్ వెల్త్

భోజనం తర్వాత ఇవి వద్దు!



మంచి పోషకాహారం తీసుకున్నాం ఆరోగ్యానికి ఢోకా లేదని మురిసిపోతే తగదు. భోజనం తరువాత అలవాటులో పొరపాటుగా చేసే కొన్ని పనులు ఆరోగ్యానికి హానికరం! అంటే చేయకూడనివి. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలంటే వాటికి వీడ్కోలు పలకాల్సిందే.

పండ్లతో పొట్ట ముందుకు!

భోజనం చేసేముందు కానీ, చేశాక కానీ, ఆబగా పండ్లు తినకూడదు. పొట్ట పెరుగుతుంది. రెండింటికీ మధ్య రెండు మూడు గంటల వ్యవధి ఉండాలి.

టీకి టాటా చెప్పండి!

వెంటనే టీ తాగితే భోజనం జీర్ణమవదు. తేయాకులో ఉండే ఆమ్లాలు ఆహారంలో ఉండే మాంసకృత్తులను శరీరం వినియోగించుకోకుండా అడ్డుకుంటాయి.

తిన్నాక స్నానం వద్దు!

తినగానే స్నానం చేయవద్దు. కాళ్లు, చేతుల్లోకి రక్త ప్రసరణ పెరుగుతుంది. దీనివల్ల పొట్ట చుట్టూ రక్తప్రసరణ తగ్గి జీర్ణవ్యవస్థ పనితీరు మందగిస్తుంది.

గంట తరువాతే!

భోజనం చేసి పదడుగులు వేస్తే నిండు నూరేళ్ల జీవిస్తారని చెపుతుంటారు. కానీ భోజనం చేయగానే నడిస్తే పోషకాలను గ్రహించటంలో జీర్ణవ్యవస్థ విఫలమవుతుంది. తప్పదనుకుంటే గంట తరువాత నడవండి.

భోజనానికీ నిద్రకు మధ్య వ్యవధి!

తినగానే వెంటనే పక్కమీద కు చేరొద్దు. అలా నిద్రలోకి జారుకుంటే తిన్న ఆహారం జీర్ణమవ్వక ఇబ్బందులు తలెత్తుతాయి.

ఇది ఐస్‌క్రీమ్ బర్గర్!



చికెన్, స్టీక్, ప్యాటీ, చీజ్, హ్యాం, రైస్, వెజ్జీ... ఈ లిస్ట్ ఏంటి అనుకుంటున్నారా? ఇవి బర్గర్‌లలో లభించే కొన్ని వెరైటీలు. వీటిలో ఏదో ఒక రకం బర్గర్‌ను, ఎక్కడో ఒక దగ్గర రుచి చూసే ఉంటారు. కానీ.. ఎప్పుడైనా ఐస్‌క్రీమ్ బర్గర్ టేస్ట్ చేశారా? ఇది కానీ తిన్నారంటే... మిగతా బర్గర్ లందు ఐస్‌క్రీం బర్గర్ వేరయా! అనడం ఖాయం.

డెసర్ట్ బర్గర్ కేటగిరీకి చెందిన ఐస్‌క్రీం బర్గర్‌ను చాకొలెట్ బన్‌తో తయారు చేస్తారు. లెట్యూస్, చాకొలెట్ చీజ్‌లతో పాటు చాకొలెట్ ఐస్‌క్రీమ్‌ను ప్యాటీలా వాడతారు. చివరగా పైన స్ట్రాబెర్రీ సాస్ అలా అలా చిలకరించి... వెనిల్లా ఫ్లైస్‌తో కలిపి తింటుంటే... 'ఈ టేస్టే వేరు... టేస్టే వేరు' అంటూ పాడుకోవడం ఖాయం. ఎప్పుడెప్పుడు ఐస్‌క్రీం బర్గర్ తినేద్దామా... అనిపిస్తుంది కదూ. అయితే ముంబయి లోని రోలింగ్ పిన్ డెసర్ట్ షాప్‌కు వెళ్లా ల్సిందే. ఈ డెసర్ట్ బర్గర్ ధర 365 రూపా యలు. విదేశాల్లో పాపులరైన ఈ ఐస్ బర్గర్ ట్రెండ్ ఇటీవలే మన దేశంలోకి అడుగుపెట్టింది. వీటిని చూస్తుంటేనే నోరూరుతోంది కదూ!



కొత్తగా...

కాలిపోయిన మాను చిగురించినట్టే... కొన్ని జీవితాలు మరణం అంచుకి వెళ్లి కొత్తగా మొదలవుతాయి. ఆత్మహత్యతో జీవితం ముగించాలనుకున్న మండలి నీలిమది అలాంటి కథే! నెల రోజుల కొత్త కాపురం నరకాన్ని చూపిస్తే, చావుతో జీవితానికి చర మగీతం పాడాలనుకుందామె. అయితే అదృష్టవశాత్తు ఆమె ప్రయత్నం విఫలమై, నేడు తనలాంటి 'బర్న్ విక్టిమ్స్'కి ఆసరాగా నిలిచే స్థాయికి చేరుకుంది. 'కాలింది శరీరమేగానీ మనసు కాదుగా!' అంటున్న నీలిమ ఇప్పటిదాకా 30 ప్లాస్టిక్ సర్జరీలను ఉచితంగా జరిపించి, కాలిన జీవితాల్లో కొత్త వెలుగు నింపుతోంది.

కాలిన జీవితాల్లో కొత్త వెలుగు



మంచి సంబంధం, కాదనటానికి కారణం కనిపించ లేదు. తల్లిదండ్రుల కోరిక మేరకు 2009 ఫిబ్రవరిలో తల వంచి తాళి కట్టించుకున్నాను. కానీ అత్తింట్లోకి అడుగుపె ట్టాక తెలిసింది భర్త రూపంలో ఉన్నది మానవ మృగమని, నేను పులి నోట్లో తల పెట్టానని. 'చిన్నా చితకా ఇబ్బందు లుంటే సర్దుకుపోమ్మా! కడుపున ఓ కాయ కాస్తే తనలో మార్పొస్తుందిలే! అప్పటిదాకా ఓపిక పట్టు!' అని సర్దిచె ప్పటం తప్ప 20 ఏళ్ల వయసులో నేను పడుతున్న క్షోభను అర్థం చేసుకోలేకపోయారు నా తల్లిదండ్రులు.

కృష్ణా జిల్లాలోని పులిగడ్డ అనే పల్లెటూర్లో ఇంటర్ చదివి హైదరాబాద్‌లోని అత్తారింటికొచ్చి నేను కాపురం చేసింది 45 రోజులే! ఆ కొద్ది రోజుల్లోనే జీవితానికి సరిపడా నరకాన్ని చూశాను. భర్త బాధలు తట్టుకోలేక పుట్టింటికి చేరాను. అప్పటికే గర్భవతిని. మూడు నెలలు గడిచాయి. మధ్య తర గతి కుటుంబం మాది. రేషన్ షాపు మీదొచ్చే ఆదాయమే జీవనాధారం. పెళ్లి చేసి గుండెల మీద భారం దించుకున్నా మని ఊపిరి పీల్చుకున్న అమ్మానాన్నలకు నెల తిరిగేసరి కల్లా గర్భవతిగా, ఏడుస్తూ ఇంటికి తిరిగొచ్చిన నా పరిస్థితికి ఎలా స్పందించాలో అర్థం కాలేదు. కన్న కూతురి జీవితం కంటే నలుగురిలోనూ నగుబాటు వాళ్లను మరింత భయపె ట్టింది. ఎలాగో నచ్చజెప్పి అత్తారింటికి పంపాలని నాన్న తాపత్రయం. ప్రాణాలు పోయినా అత్తింట్లో అడుగు పెట్ట కూడదనేది నా పంతం. ఓవైపు తల్లితండ్రుల ఒత్తిడి, మరో వైపు రోజురోజుకీ పెరుగుతున్న కడుపులోని పిండం. ఏం చేయాలి? ఎటు వెళ్లాలి?

వెలిగిన 40వ అగ్గిపుల్ల ...

అర్ధరాత్రి ఒంటి గంట! చేతిలోని కిరాసనాయిలు డబ్బాను ఒళ్లంతా కుమ్మరించుకున్నాను! తడి చేతులతో అగ్గి పుల్ల గీయబోతే పుటుక్కున విరిగిపోయింది. ఈలోగా వాసన గుప్పుమనటంతో నాన్న వచ్చి 'ఏం పని ఇది? ఇలాంటివేమీ చేయొద్దు. ఇప్పుడసలు నువ్వు ఒట్టి మనిషివి కూడా కాదు. వెళ్లి స్నానం చేసిరా...పో!' అని మందలించారు. 'నిజమే! నాకు చనిపోయే హక్కు ఉంది. కానీ కడుపులోని బిడ్డను చంపే హక్కు నాకెక్కడిది?'. నాన్న కంటే ఎక్కువే ఆలోచించాను. కానీ ఎంత ఆలోచించినా చివరకు ఆత్మ హత్యే నా సమస్యకు పరిష్కారంగా కనిపించింది. అందుకే బాత్రూమ్‌లోకి వెళ్లి స్నానం చేయకుండా అగ్గిపెట్టెకు పని చెప్పాను. ఒకటి, రెండు, మూడు....చివరికి 40వ అగ్గిపుల్ల కాస్త బలంగా ఉందేమో బుస్సు మంటూ వెలిగి భగ్గున కాల్చేసింది.

తమ్ముడే అన్నీ తానై!

కళ్లు తెరిచి చూసేసరికి విజయవాడలోని ఆస్పత్రిలో ఉన్నాను.. 55% కాలిన గాయాలతో ఒళ్లంతా భరించలేని మంట. మాటల్లో చెప్పలేనంత బాధ. అత్తింటివారు వచ్చారు, చూశారు, వెళ్లారు. కడు పులో బిడ్డ కూడా దక్కలేదు. రోజులు గడిచాయి, కాలంతోపాటు కాలిన గాయాలు మాని ఇంటికి చేరాను. ఇంటికి వచ్చిన వెంటనే అద్దంలో నన్ను నేను చూసుకుని 'ఎందుకు బ్రతికించావురా! భగవం తుడా!' అని కుమిలిపోయాను. ఫిజియోథెరపీ చేయకపోవటం వల్ల అవయవాలు అంటుకుపోయాయి. ఏ పనీ స్వయంగా చేసుకోలేని స్థితి. ఆ సమయంలో 8 ఏళ్ల తమ్ముడే అన్నీ అయి సేవలు చేశాడు. విజయవాడలో ప్లాస్టిక్ సర్జన్ లక్ష్మీ సలీమ్ నా స్థితి చూసి స్వచ్ఛం దంగా ప్లాస్టిక్ సర్జరీ చేయటానికి ముందుకొచ్చింది. అలా 6 సర్జరీల



అనంతరం నా పరిస్థితి మెరుగయింది. కానీ మనసు మరింత కుంగి పోయింది. భవిష్యత్తు ఏంటి? ఇప్పుడు నేనేం చేయాలి? అసలు ఏం చేయగలను? అని లోపల్లోపల కుమిలిపోతున్న సమయంలో డాక్టర్ లక్ష్మీ సలీమ్ ధైర్యం చెప్పి, తన ఆస్పత్రిలోనే ప్లాస్టిక్ సర్జరీలో కొన్ని పనులు నేర్పించింది. అలాగే కాలిన గాయాల బాధితులకు ఇచ్చే కౌన్సెలింగ్‌లో మెలకువలనూ అలవరించుకున్నాను.

మలుపు తిప్పిన జర్మనీ ప్రయాణం

డాక్టర్ లక్ష్మీ సలీమ్ దగ్గర పని చేస్తున్నప్పుడు జర్మనీ నుంచి వచ్చిన ఓ ఫొటోగ్రాఫర్ ఆన్ క్రిస్టీన్‌కు నాతో పరిచయం ఏర్పడింది. జర్మనీ వెళ్లిన తర్వాత అక్కడ జరిగే తన బుక్ రిలీజ్‌కు ఆహ్వానించిం దామె. అలా జర్మనీకి వెళ్లిన నాకు అక్కడ కోల్‌కతా ఎమ్మెల్యేతో పరి చయమైంది. ఆయన ఆహ్వానం మేరకు ఇండియా తిరిగొచ్చిన తర్వాత కోల్‌కతా వెళ్లాను. అక్కడ ఐఎమ్ఐ హాస్పిటల్ సహాయంతో కాలిన గాయాలు, యాసిడ్ దాడుల బాధితులు 30 మందికి ఉచి తంగా ప్లాస్టిక్ సర్జరీలు జరిపించాను. తిరిగి విజయవాడ వచ్చాక అలా ఉచితంగా సర్జరీల అవసరం ఉన్న మన తెలుగు రాష్ట్రాల్లోని బాధితుల పరిస్థితేమిటి అనే ఆలోచన మొదలైంది నాలో. వాళ్లని ఆదుకోవటం కోసం ఏదో చేయాలి? ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి వారందర్నీ ఒక వేదిక మీదకు చేర్చాలని 'బర్న్ విక్టిమ్స్ మిషన్ సర్వైవర్ (బిఎస్ఎమ్ఎస్)ను స్థాపించాను. ఆ క్రమంలో హైదరాబా ద్‌లోని రీ డిఫైన్ ఆస్పత్రిలో ప్లాస్టిక్ సర్జన్ అయిన డాక్టర్ హరికిరణ్ చేకూరి చేదోడుగా నిలిచారు. తన ఆస్పత్రిలోనే ఉద్యోగమిచ్చి ఆదుకు న్నారు. అంతటితో ఆగిపోకుండా నా ద్వారా కాలిన గాయాలు లేదా యాసిడ్ బాధితులెవరొచ్చినా వాళ్లకు మందులు, అనస్థీషియా ఖర్చులు మినహా సర్జరీకయ్యే ఖర్చంతా ఉచితంగా అందించాలని నిర్ణయించుకున్నారాయన. ఆయన తోడ్పాటు, చేయూత ఎంతో బలా న్నిచ్చాయి. తెలుగు రాష్ట్రాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి, బాధి తులకు సర్జరీలు చేయించి వాళ్లకు కొత్త జీవితం ఇవ్వాలనే ప్రయ త్నంలో ఉన్నాను.



బాధితులు ముందుకు రావాలి

కాల్చుకుని ఆత్మహత్య చేసుకోవటం, యాసిడ్ దాడిలో గాయపడటం... ప్రమాదం ఎలాంటిదైనా గాయాలు వికా రంగా మార్చేస్తాయి. దాంతో సమాజం కంట పడకుండా ఇంట్లోనే మగ్గిపోతుంటారు బాధితులు. మరీ ముఖ్యంగా మహిళల విషయంలో ఇలాంటి గాయాలు వాళ్ల జీవితాన్ని పూర్తిగా కుంగదీస్తున్నాయి. గాయం శరీరానికే కానీ, మన సుకు కాదుగా! ఎంతో జీవితం ముందుంది. కాబట్టి గతాన్ని తలుచుకుని కుమిలిపోతూ, సమాజానికి భయపడి ఇంట్లో మగ్గిపోకుండా, ప్లాస్టిక్ సర్జరీతో కొత్త జీవితాన్ని సొంతం చేసుకోమని సాటి బాధితులకు పిలుపునిస్తోంది నీలిమ.

• గోగుమళ్ల కవిత, ఫొటోలు: లవ కుమార్

గెలుపు బాణం

దీపికాకుమారి ఆర్చరీ క్రీడలో భారత ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయికి చేర్చిన క్రీడాకారిణి. ఇటీవలే బ్యాంకాక్‌లో జరిగిన 'ఇండోర్ ఆర్చరీ వరల్డ్‌కప్' (స్టేజ్2)లో కాంస్య పతకం గెలుపొందింది. ఈ పోటీల్లో ఒక్క పురుష ఆర్చర్ కూడా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోలేదు! జార్ఖండ్ వాసి అయిన దీపిక తండ్రి ఆటోరిక్షా డ్రైవర్. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే దీపిక ఈ క్రీడలో అంతర్జాతీయస్థాయికి ఎదిగింది. అదెలా సాధ్యమైందంటే



తనలోని ఆత్మవిశ్వాసం, తల్లిదండ్రులందించిన తోడ్పాటే కారణ మంటుంది. మరిన్ని విశేషాలు ఆమె మాటల్లోనే...

'మాది జార్ఖండ్‌లోని రాంచి. మా నాన్న శివ్‌నారాయణ్ మహతో ఆటోరిక్షా డ్రైవర్. తల్లి గీత మహతో నర్సు. చిన్నప్పటి నుంచి ఆర్చరీ అంటే నాకు చాలా ఇష్టం. కానీ మా ఇంటి ఆర్థిక పరిస్థితులు నా కలను నిజం చేసుకోవడానికి అనుకూలంగా ఉండేవి కావు. అందుకే ఆర్చరీపై నాకున్న ఇష్టాన్ని అమ్మానాన్నలకు ఎన్నడూ చెప్పలేదు. అలా అని నా మనసులోని కోరికను చంపుకోలేకపోయాను. అందుకే సమయం దొరికితే చాలు వెదురు కర్రతో బాణం తయారుచేసుకుని పుల్లల్ని బాణాల్లా మలచుకుని ఆడుకునేదాన్ని. నా బాణాలకు టార్గెట్ ఏమిటో తెలుసా... చెట్టు మీద వేలాడే మామిడిపళ్లు. వాటిని గురిపెట్టి కొట్టేదాన్ని. నాలోని ఆసక్తిని అమ్మానాన్నలు గమనించారు. ఆర్చరీ సాధన చేయడంలో నాకు ప్రోత్సాహాన్ని ఇచ్చారు. కానీ మా ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో విలువిద్య సాధనకు అవసరమైన అధునాతన ఎక్విప్‌మెంట్ కొనలేని స్థితి. అందుకని ఇంట్లో ఉండే వెదురునే కోసి బాణంలా చేసుకుని వాటితోనే సాధన చేసేదాన్ని.

ఎన్నో ప్రయాసలు పడి ఎట్టకేలకు 2005లో ఖార్సవాన్‌లోని అర్జున్ ఆర్చరీ అకాడమీలో చేరాను. జార్ఖండ్ ముఖ్యమంత్రి అర్జున్ ముండా భార్య మీరా ముండా దీన్ని స్థాపించారు. అందులో చేరడమే నా జీవితంలో ఒక ముఖ్యమైన మలుపు. ప్రొఫెషనల్‌గా నా ఆర్చరీ ప్రయాణం ప్రారంభమైంది మటుకు నేను 'టాటా ఆర్చరీ అకాడమీ'లో చేరిప్పుడే. అందులో చేరిన కొన్నాళ్లకే జూనియర్ ఆర్చరీ వరల్డ్ కప్ సాధించాను. అంతేకాదు ఈ టైటిల్ సాధించిన రెండవ భారతీయురాలిని నేనే.

2010లో ఢిల్లీలో జరిగిన కామన్‌వెల్త్ క్రీడల్లో కూడా నా విజయపరంపర కొనసాగింది. 2012లో ఆర్చరీ వరల్డ్ కప్ సాధించి ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబడ్డాను. ప్రస్తుతం ప్రపంచ ఆర్చరీలో ఐదవ స్థానంలో ఉన్నాను. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ టైటిల్స్‌ను సొంతం చేసుకున్నాను. నేనిప్పుడు ఈ స్థాయిలో ఉన్నానంటే అది 'టాటా ఆర్చరీ అకాడమీ' వల్లే. నేను ఈ క్రీడలో పైకి రావడానికి ఫిట్‌నెస్ కూడా ప్రధాన కారణం. సరైన ఫిట్‌నెస్ లేనిదే ఆర్చరీలో రాణించలేం. రానున్న కాలంలో ఈ క్రీడలో భారత్‌కు మరిన్ని పతకాలు తీసుకురావాలనుకుంటున్నా. ప్రస్తుతం నా దృష్టంతా ఆర్చరీ మీదే' అంటోంది దీపికా.

• 2012 లో 'అర్జున' అవార్డు • 2016లో 'పద్మశ్రీ' పురస్కారం



సర్వే సారం

'సోలో లైఫే సో బెటరు!

'బ్యాచిలర్ లైఫ్ బెస్ట్' గురూ అనే సూక్తి ఎక్కువగా అబ్బాయిలను ఉద్దేశించి చెప్పుకుంటారు. సింగిలీగా ఉంటే జీవితంలో సంతోషాన్ని, జాక్రుకోవచ్చని హిత బోధ చేస్తుంటారు. కానీ సింగిల్ స్టేటస్‌ను అబ్బాయిల కన్నా అమ్మాయిలే ఎక్కువగా ఎంజాయ్ చేస్తున్నారని ఓ సర్వేలో తేలింది. ప్రేమ, వివాహం లాంటి బాదరబంది లేకుండా సింగిలీగా ఉండే అబ్బాయితో పోల్చితే సింగిలీగా ఉండే అమ్మాయిలే సోలో లైఫ్‌ను దున్నేస్తున్నారు.

సింగిలీగా ఉండే అమ్మాయిలు ఒంటరితనం వల్ల కుంగుబాటుకు గురవుతారని భావిస్తారు. కానీ సర్వేలో మాత్రం సింగిలీగా ఉండే అమ్మాయిల్లో 61 శాతం మంది తాము సంతోషంగా ఉన్నామని చెప్పారు. అదే అబ్బాయిల్లో ఆ సంఖ్య 49 శాతం మాత్రమే.

నో డేటింగ్!

సింగిలీగా ఉండే అబ్బాయిల్లో డేటింగ్‌కు ఆసక్తి చూపని వారి శాతం 65 కాగా అదే అమ్మాయిల్లో 75 శాతం మంది 'నో' చెప్తుతున్నారు. రిలేషన్ షిప్‌లో కన్నా సింగిల్‌గా ఉంటేనే ఎదుక సంఖ్యలో అమ్మాయిలు ఇష్టపడుతున్నారు.

మనకు మనమే బెస్ట్!

ప్రతి నలుగురు అమ్మాయిల్లో ముగ్గురు సింగిల్ లైఫ్‌ను ఇష్టపడుతున్నారు. పెళ్లే ప్రేమో.. ఏదో ఒక బంధంలో బందిలయ్యేకన్నా సింగిల్‌గా ఉంటే స్వేచ్ఛగా ఉండొచ్చని భావిస్తున్నారు.

యూత్‌లోనే ఒంటరితనం!

సర్వేలో పాల్గొన్నవారిలో 38 శాతం మంది ఒంటరితనం ఫీలవుతున్నారు. 18-24 ఏళ్ల మధ్య వయస్సుల్లో మాత్రం 54 శాతం మంది ఒంటరితనం ఫీలవుతున్నారు. రిలేషన్‌షిప్‌లో ఇబ్బందుల కన్నా ఒంటరిగా ఉండటమే మేలని యువత భావిస్తోంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మనసుకు నచ్చినట్లు బ్రతకటానికే నిజే ప్రాధాన్యం ఇస్తున్నారు.



ప్రతిభ

జనరంజక బాణీ

అతడి పాట పల్లె పదమై పాడుకుంది. అతడి బాణీ తెలుగు సంస్కృతిని అవిచ్ఛిన్నంచేసింది. 'వీరులెట్లారా వందనం...' అంటూ తెలంగాణ ఉద్యమానికీ ఊపిరిలూదినా... 'పాడు తిరుగుడు పుష్పోలే...' అని జానపదం కట్టినా... జనసామాన్యాన్ని ఊపేసిన ఘనత అతడిది. సినిమా బడ్జెట్‌లకు తగ్గకుండా పైసేలు ఆల్బమ్‌ల స్థాయిని పెంచిన యువ సంగీత దర్శకుడు రవి కిలారు. మ్యూజిక్ మాస్టర్ జయరాజా మెలోడీ గారందీ... తన ఈరు నుంచే పెళ్లిన చక్రి సినీ నేపథ్యం... తనలో మ్యూజిక్ డైరెక్టర్ కావాలన్న కాంక్ష రగిలించిందంటున్న కల్యాణ్ కెర్‌ లైన్ నేటి 'యంగ్' కోసం...

జీవితంలో ఏదైనా సాధించాలన్న తపన అందరిలో ఉంటుంది. కానీ ఆ లక్ష్యం కోసమే కృషి చేసేవారు అరుదుగా ఉంటారు. రవి కల్యాణ్‌లోని కష్టసకే తత్వం, అంకితభావమే చిన్నప్పటి నుంచి సంగీత దర్శకుడు కావాలన్న తపనే నిజం చేసింది. పుట్టింది పాత వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్‌కు పక్క కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లెళ్లగూడెం. చిన్న వ్యవసాయ కుటుంబం. నేటికీ ఆ గ్రామానికి బస్సు సౌకర్యం లేదు. అమ్మ నాన్నలిద్దరూ తైలిలే. నలుగురు సంతానంలో ఆఖరివాడు రవి. సిని కుటుంబ నేపథ్యం, పరిచయాలూ లేవు. ఊళ్లోనే కీబోర్డులో ఓనమాలు నేర్చుకున్నాడు. చదివింది ఇంటర్ వరకే. ఆ తరువాత ఏడాదికి (2001) హైదరాబాద్‌కు వచ్చాడు. కార్తీయ సంగీతంపై ఆపారమైన ఏపంచుకున్నాడు. 2002లో సంగీత దర్శకుడిగా ప్రయత్నాలు మొదలుపెట్టాడు. వందేమాతరం శ్రీనివాస్, యాళ్ కృష్ణ తదితర ఇరవై మందికి పైగా సంగీత దర్శకుల వద్ద కీబోర్డు ప్లేయర్‌గా పనిచేసిన రవి వందలాది ప్రైవేట్ ఆల్బమ్‌లకు అద్భుతమైన బాణీలు సమకూర్చాడు.

'బతుకమ్మ'కు సరికొత్త స్వరాలు

సంబరాలకు సరికొత్త బాణీలు సమకూర్చాడు. ఆతడు ఏ పాట కట్టినా అది పల్లెల్లో అందరి నోటా వినబడుతుంది. ఇటీవల ఓ చానల్‌కు సమకూర్చిన 'ఏదుపాక తొలకరి... పొంగిపొర్లె మత్తడి..' పాట దుమ్ము రేపింది. అలాగే.. 'వాకిళ్లె నవ్వంగా ఇల్లిల్లా మెరువంగా..' సినిమా టీజిలను తలపిస్తోంది. ఇంటింది. బతుకమ్మ పాటల్లో కొత్త ఒరవడిని తెచ్చిన స్వరాలివి. ప్రైవేటు ఆల్బమ్‌లలోని 'ఓ పిల్లే మామిక..' జానపదం ఇప్పటి యూట్యూబ్ హిట్. కోటి మందికి పైగా దీన్ని వీక్షించారంటే రవి బాణీలోని దమ్మెంటో అర్థమవుతుంది. ఇక ఆపద్లో సంచలనం రేపిన 'ఇనిథా ఓ ఇనిథా' పాట ఎంత సూపర్ హిట్ అయిందో చెప్పక్కర్లేదు. 'పాన ఓ మాట పాను. చిటా చిటా చిటకెల దరువెయ్' వల్లెవేరు మరో బంపర్ హిట్. వేరు పాటలు ఆతడి స్వరాల్లో అలవోకగా అల్లుకుపోయాయి. కోట్లామందికి ఆభిమాను గుండెల్లు తాకాయి. 'రేమీ చేసే సాంగల్లో మ్యూజిక్ డైరెక్టర్ టాలెంట్ కనిపించడు' అంటున్న రవి మాటలు ఆక్షర సత్యం.

ఉద్యమానికి ఊపు...

తెలంగాణ ఉద్యమ సమయంలో రవి కల్యాణ్ కట్టిన బాణీలు యావతరంలో ఊపు తెచ్చాయి. 'వీరులెట్లారా వందనం.. వీణ్లెట్లా ఆపరుతురూ వందనం' పాట ఇన సామాన్యంలోకి చొచ్చుకుపోయింది. 'ఉస్కొనుపో కాంచనపల్లోనే..' దిమ్మ్రాక్ లోకాన్ని తట్టి లేపింది. 'ఆగోయిందురా సోరరా.. కాళ్ళ గజ్జెల గమ్మతి' ఉద్యమ కాంక్షను రగిలించింది. ఆరుతోయ మిలయళ్ళ కానిన ఎందుకు రాలిపోతావో.. సమైందుకు కూలిపోతావో' పాట రచి ట్యూన్‌కట్టి ప్రతి ఒక్కరినీ కదిలించి, ఆలా ఎన్నో బాణీలు ప్రతి పాటలో ఏదో ఒక సందేశం, సంస్కృతి, సమాజ శ్రేయస్సు ఉంటాయి. 2004-10 ప్రాంతంలలో ఇతడి సంగీతం తెలంగాణ జిల్లాల్లో సినిమా పాటలకు మించి ఆదరణ పొందింది. 'ఆరంభంలో నెలకు 10-15 ఆల్బమ్స్ చేసేవాడిని. అందువాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ మ్యూజిక్ కంపోజింగ్‌లో కూడా క్వాలిటీ పెంచుతూ వచ్చాను. ఇప్పుడు అత్యున్నత స్థాయి సంగీతం అందించడమైనే ఎక్కువ శ్రద్ధ పెట్టా. రాసే కంటే వాసే ముఖ్యం కదా సో.. నెలకు ఒకటో రెండు ఆల్బమ్స్ మించి చేయడం లేదు' అంటున్న రవిలో ఇంకా ఏదో సాధించాలనే తపన, పట్టుదల కనిపిస్తుంది.

సినిమా చాన్స్...

ఇండస్ట్రీలోకి వచ్చిన తరువాత ఆవకాశాల కోసం రవి పెద్దగా శ్రమించలేదు. ఆతడి స్నేహితే బిజీ ఆర్టిస్టును శేకాయి. సినిమా ఆవకాశాలు వచ్చాయి. 'శరణం గచ్ఛామి', 'గుడ్‌మార్నింగ్' సినిమాలు సీని సంగీత దర్శకుడిగా ఆతడికి మంచి గుర్తింపును తెచ్చాయి. ఇటీవల రిలీజైన 'శరణం గచ్ఛామి'లో 'దాడి దూసే మేడ్‌ఇల్లు ఖాల్లు కిఖా ఛటాగ్లు.. రూపొందె మానవాకృతి అంబేద్కర్' పాటకు సంగీత దర్శకుడిగా మంచి ప్రశంసలు వచ్చాయి. ప్రేమదాడి దర్శకుడు. ఈ పాట విని బాలీవుడ్ నుంచి పిలుపు వచ్చింది. విశాల్‌ఏ మండిడి హీరో.



ఈరులో పని ప్రారంభమవుతుంది. 2012లో వచ్చిన 'గుడ్‌మార్నింగ్' సినిమాలో నేను బాణీ కట్టిన 'యవలో నలిలగా..' పాటకు గీతామాధురికి మంచి అవార్డు వచ్చింది. ఇదే నా తొలి సినిమా. మురళీ గంధర్వ్ దర్శకుడు. 'చేతిలో నాలుగైదు సినిమాలున్నాయి' అని రవి చెప్పాడు. కన్నడలో కూడా రెండు సినిమాలు 'మధుర స్వప్న', 'రాధ' చిత్రాలు చేశాడు రవి. వాటికి మంచి బాణీ వచ్చింది. అయితే అక్కడ నిమాసం ఉండకపోవడంతో అవకాశాలు ఎక్కువగా రావడం లేదంటాడు ఆతడు. ఇక దాదాపు లెజ్ పార్టీలన్నింటికీ ఇతడే పాటలు కడతాడు. రవి ఆల్బమ్స్‌లో ఐటీ ఎక్కువగానే ఉన్నాయి.

ఆ ముగ్గురూ ఫేవరెట్

ఇళయరాజా, రెహమాన్, మణిశర్మ రవి ఆభిమాన సంగీత దర్శకులు. ఇళయరాజా మెలోడీలు.. రెహమాన్ సౌండ్, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే తీరు, పాటను కొత్తగా ప్రజెంట్ చేయడం.. మణిశర్మ కమర్షియల్ మ్యూజిక్ రవి కల్యాణ్‌కు బాగా నచ్చే అంశాలు. హైదరాబాద్‌లో చిన్నా చితక అంతా కలిపి చెయ్యి మంచికి హైగా సంగీత దర్శకులు ఉన్నారు. అయితే అనుకున్న, ఆనుకోని లేకుండా ఆకస్మిక సంగీత దర్శకుడిగా పరిచయమైన రవి వందలాది ప్రైవేట్ ఆల్బమ్‌లకు సంగీతం అందించాడు. ఇలా అన్నీ ఉంటాయి పాల్కాంకాల్లో. కోర్సు పూర్తయ్యాక సెట్ఫ్ ఫాట్ సెపన్ కూడా ఉంటుంది. అంత దాకా... ముందోగే వచ్చ కోచింగ్ తీసుకున్న వారిలో 90 శాతం మంది ఇబ్బందుల కారణంగా కోర్సు మధ్యలోనే ఆపేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు, ఆసక్తి లేకపోవడం, ఆవకాశాలు రాకపోవడం వంటి కారణాలు ఇందుకు ఉన్నాయి. ఆలాంటి వారికి ఈ కోర్సు ఎంతో ఉపయోగపడుతుంది. ఆలాంటి వారి కోసమే ఈ ప్రత్యేక కథనం.



యూరప్‌లో పదికేను రోజులు!


ఎన్టీఆర్

ఎన్టీఆర్ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. షూటింగ్ నిమిత్తం కాదు,, ఫ్యామిలీలో సరదాగా గడపటానికి. 'జై లవ కుశ' చిత్రం తర్వాత ఆయన రెండు చిత్రాల్లో నటించడానికి అంగీకరించారు. ఒకటి త్రివిక్రమ్ దర్శకత్వంలో తయారయ్యే చిత్రం. మరొకటి రాజమౌళి దర్శకత్వంలో రామ్‌చరణ్‌తో కలసి నటించే మల్టీస్టారర్ మూవీ. అయితే ఈ రెండు చిత్రాలూ వచ్చే ఏడాది ప్రారంభమవుతాయి. ముఖ్యంగా త్రివిక్రమ్ దర్శకత్వంలో నటించే సినిమా షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభంకానుంది. ఆ చిత్రంలో ఫిజిక్ పరంగా, లుక్ పరంగా కొత్తగా కనిపించడం కోసం ఎన్టీఆర్ ఇప్పటినుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. అందుకే రెండూ కలిసొస్తాయని యూరప్ ట్రిప్ పెట్టుకొన్నారు. నిజానికి ఫ్యామిలీతో ఆయన యూరప్ ట్రిప్ ఎప్పుడో ప్రారంభం కావాల్సి ఉన్నా తనయుడు అభయ్‌కు వీసా రాకపోవడంతో ట్రిప్ వాయిదా పడింది. ఆ సమస్య పరిష్కారం కావడంతో కొన్ని రోజుల క్రితం ఆయన భార్య ప్రణతి, తనయుడు అభయ్ రామ్‌తో కలసి యూరప్ వెళ్లారు. మరో వారం రోజులు అక్కడే ఉంటారు. షూటింగ్ టెన్షనేమీ లేకపోవడంతో ఆయన అక్కడ హ్యాపీగా ఫ్యామిలీతో ఎంజాయ్ చేస్తున్నారు.

'అమ్మోరు'లా ఆకట్టుకుంటుంది

- రమ్యకృష్ణ



'బాహుబలి'లో శివగామిగా ఆకట్టుకున్న రమ్యకృష్ణ ఇప్పుడు 'మాతంగి'గా అలరించనున్నారు. కన్నన్ తమరాక్కుళం దర్శకత్వంలో మలయాళంలో రూపొందిన ఈ చిత్రాన్ని రమ్యకృష్ణ సోదరి వినయ కృష్ణన్ తెలుగులోకి అనువదిస్తున్నారు. రమ్యకృష్ణ టైటిల్ పాత్ర పోషించగా, జయరాం కీలక పాత్రలో కనిపిస్తారు. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. సోమవారం ప్రసాద్ ప్రివ్యూ థియేటర్‌లో నందినీరెడ్డి ట్రైలర్‌ను విడుదల చేశారు. రమ్యకృష్ణ మాట్లాడుతూ "అమ్మోరు' తరహా కథతోపాటు, హారర్, కామెడీ, ఎమోషన్స్ కూడా ఉన్న చిత్రమిది. మొదటిసారి నా సోదరితో కలిసి చిన్న ప్రయత్నంగా ఈ సినిమాను తెలుగులో విడుదల చేస్తున్నాం. తెలుగు ప్రేక్షకులకు నచ్చేలా కృష్ణ వంశీగారే ఎడిట్ చేశారు" అని చెప్పారు. "వినయకృష్ణన్‌ను మెప్పించడం అంత సులభంకాదు. 'మాతంగి' చిత్రాన్ని స్వయంగా ఆమే తెలుగులో రిలీజ్ చేస్తున్నారంటే దమ్మున్న సినిమా అని తెలుస్తుంది. 'అమ్మోరు', 'ఆహ్వానం', నీలాంబరి, శివగామి వంటి పాత్రలకు రమ్యకృష్ణ గారిని తప్ప మరొకరిని ఊహించలేం. 'అమ్మోరు' చూసినప్పుడు అమ్మవారంటే ఇలాగే ఉంటారేమో అనిపించింది. 'మాతంగి' లుక్ కూడా అలాగే అనిపిస్తోంది" అని నందినీరెడ్డి అన్నారు.

యాత్రకు రెడీ!


విష్ణు మంచు


విష్ణు మంచు హీరోగా జి. నాగేశ్వరరెడ్డి దర్శకత్వంలో పద్మజ పిక్చర్స్ సంస్థ నిర్మించిన 'ఆచారి అమెరికా యాత్ర' చిత్రం రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న విడుదల కానుంది. దర్శకుడు నాగేశ్వర రెడ్డి జన్మదినం సందర్భంగా విడుదల తేదీని ప్రకటించారు. ప్రజ్ఞ జైస్వాల్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బ్రహ్మానందం కీలక పాత్ర పోషిస్తున్నారు. అమెరికా, మలేషియా, హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకొన్న ఈ చిత్రాన్ని ఎం.ఎల్.కుమార్ చౌదరి సమర్పణలో కీర్తి చౌదరి, కిట్టు నిర్మిస్తున్నారు. ధమన్ సంగీత దర్శకుడు. మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన నవల ఆధారంగా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది.

పది నిమిషాల్లో చెప్పేశా!

- శ్రీవిష్ణు



"కథ వినేటప్పుడే అది నాకు సూట్ అవుతుందో, లేదో తెలిసిపోతుంది. ఎంతమంచి కథ అయినా నాకు సరిపోదు అనిపిస్తే ఆ కథ జోలికి వెళ్లను" అని శ్రీవిష్ణు అన్నారు. ఆయన కథానాయకుడిగా రాజ్ కందుకూరి నిర్మాణంలో వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించిన 'మెంటల్ మదిలో' చిత్రం ఇటీవల విడుదలై విజయవంతంగా ఆడుతోంది. సినిమాకు వస్తోన్న స్పందన గురించి శ్రీవిష్ణు మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. "కన్‌ఫ్యూజన్ అనే కామన్ పాయింట్‌తో తెరకెక్కిన చిత్రమిది. కథ విన్నప్పుడే కొత్తగా అనిపించింది. ఓ కథ వినగానే 'ఎస్ ఆర్ నో' చెప్పడానికి వారం సమయం తీసుకుంటా. కానీ ఈ సినిమాను 10 నిమిషాల్లో అంగీకరించా. చేసే ప్రతి పాత్ర కొత్తగా ఉండాలనుకుంటా. అందులో భాగమే ఈ సినిమా. ప్రశంసలతోపాటు రెవెన్యూ కూడా బావుంది. నా సినిమాల్లో ఎక్కువ వసూళ్లు రాబట్టిన చిత్రమిదే. నారా రోహిత్ గెస్ట్‌రోల్ చేస్తే బావుంటుందన్న ఐడియా రాజ్ కందుకూరి గారిది. ఆయన్ను అడగ్గానే ఓకే అన్నారు. ప్రస్తుతం 'నీది నాది ఒకటే ప్రేమ' సినిమా విడుదల సిద్ధంగా ఉంది. 'వీరభోగ వసంతరాయలు' సెట్స్ మీదుంది. 'తిప్పరా మీసం' త్వరలో ప్రారంభంకానుంది" అని శ్రీవిష్ణు చెప్పారు.



గుర్తుండిపోయే పాత్రలు చేస్తా

- మేఘనా లోకేశ్



"టీవీ సీరియల్, సినిమాకు తేడా ఏంటి అంటే... దేని కష్టాలు దానికుంటాయి! దేని సుఖాలు దానికుంటాయి. నాది సీరియల్స్ నేపథ్యం కాబట్టి ఎప్పటికీ వాటిని మరచిపోను. సినిమా అవకాశాలు వచ్చినా మంచి సీరియల్ వస్తే మాత్రం వదులుకోను" అని మేఘనా లోకేశ్ అన్నారు. ఆమె కథానాయికగా యాంకర్ రవి కథానాయకుడిగా అయోధ్య కార్తీక్ దర్శకత్వం వహించిన చిత్రం 'ఇది మా ప్రేమకథ'. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రం గురించి మేఘన లోకేశ్ మాట్లాడుతూ "ప్రేమించడానికి ఏ వయసు కరెక్ట్, అసలు ప్రేమించుకున్నవాళ్లు ఎందుకు విడిపోతున్నారు' అన్న కథాంశంతో తెరకెక్కిన సినిమా ఇది. ఇందులో నా క్యారెక్టర్ పేరు సంధ్య. సహజంగా ఉండే పాత్ర అది. 'శశిరేఖా పరిణయం' సీరియల్ చూసి దర్శకుడు నాకీ అవకాశం ఇచ్చారు. కథ బావుండి నటనకు స్కోపున్న ఏ సినిమాలో అయినా యాక్ట్ చేస్తా. పేరు తలచుకోగానే ఫలానా పాత్ర బాగా చేసింది అని గుర్తుంచుకునే సినిమాల్లోనే నటించాలనుకుంటున్నాను" అని చెప్పారు.

చూసీ చూడంగానే నచ్చేశావే!


రష్మిక, నాగశౌర్య

నాగశౌర్య, రష్మికా మండన జంటగా నటించిన చిత్రం 'ఛలో'. వెంకీ కుడుముల దర్శకత్వంలో ఐరా క్రియేషన్స్ పతాకంపై ఉషా మల్పూరి నిర్మించారు. భాస్కరభట్ల రచించిన 'చూసి చూడంగానే నచ్చేశావె... అడిగి అడగంగానే వచ్చేశావె..' అంటూ సాగే పాటను సోమవారం హైదరాబాద్‌లో ప్రదర్శించారు. నాగశౌర్య మాట్లాడుతూ "సొంత బ్యానర్‌లో తీసే మొదటి సినిమాకు మంచి కథ కుదిరింది. సాగర్ మహతి ట్యూన్స్ ఆకట్టుకుంటాయి. 'ఈ సినిమాకు నిర్మాతలుగా వ్యవహరించండి' అని నా తల్లిదండ్రులను అడగలేదు. నాలాగే వాళ్లూ ఈ కథకు బాగా కనెక్ట్ అయ్యి నిర్మాతలుగా బాధ్యతలు తీసుకున్నారు" అని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "ఆంధ్రా, తమిళనాడు సరిహద్దులో కాలేజీ నేపథ్యంలో సాగే ప్రేమకథ ఇది. ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఈ చిత్రంలో ఉన్నాయి" అని తెలిపారు. "టీజర్‌కు, వీడియో సాంగ్‌కు స్పందన బావుంది. ఈ నెల 29న సినిమాను విడుదల చేస్తున్నాం" అని చిత్ర సమర్పకుడు శంకర్ ప్రసాద్ తెలిపారు.





ఆర్‌అండ్‌బీ భవనంలో ఎన్‌హెచ్‌ఏ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): విజయవాడ ఎంజీ రోడ్డులో కొత్తగా నిర్మించిన ఆర్‌అండ్‌బీ భవనంలో నేషనల్ హైవేస్ అథారిటీ రీజినల్ కార్యాలయానికి 1500 చదరపు అడుగుల స్థలం కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించిన ఈ కార్యాలయంలోని రెండో ఫ్లోర్‌లో రాష్ట్ర వినియోగదారుల ఫోరం కార్యాలయానికి కేటాయించిన స్థలాన్ని ఎలాంటి అద్దె లేకుండా ఎన్‌హెచ్ అథారిటీ ప్రాంతీయ కార్యాలయానికి కేటాయించారు. ఈ భవనంలో ఆర్ అండ్ బీ ప్రధాన కార్యాలయంతోపాటు ఐటీ శాఖ, ఏపీపీఎస్సీ కార్యాలయాలకు ప్రభుత్వం ఇప్పటికే స్థలం కేటాయించింది.

భారత ప్రభుత్వము

రోడ్డు రవాణా మరియు రాజమార్గాల మంత్రిత్వశాఖ

ప్రకటన

న్యూఢిల్లీ 1 డిసెంబర్ 2017

S.O.3800 (E) – కేంద్ర ప్రభుత్వం, జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956) (ఇక మీదట సదరు చట్టంగా రిఫర్ చేయబడును)లోని సెక్షన్-3ఎ యొక్క సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ప్రజోపయోగార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడపజిల్లా కి.మీ. 0/0 నుండి 24/7 వరకు (రాయచోటి నుండి కురబాలకోట సెక్షన్) భూమి స్ట్రెచ్‌లో జాతీయ రహదారి నెం. 340 నిర్మాణం (వెడల్పు చేయుట / నాలుగు లేన్లు వగైరా) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్‌కు దిగువ షెడ్యూలులో ఇచ్చినటువంటి సంక్షిప్త వివరణలో భూమి అవసరమై ఉన్నదని, సదరు భూమి సేకరణకు ఉద్దేశ్యాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది. సదరు చట్టంలోని సెక్షన్-3సి యొక్క సబ్ సెక్షన్ (1) క్రింద పై సదరు ఉపయోగానికి సదరు భూమి వినియోగానికి ఆక్షేపణగాను అధికారిక రాజపత్రంలో ఈ ప్రకటన ప్రచురణ తేదీనుండి ఇరవై ఒక్కటి (21)లోగా సదరు భూమిపై ప్రయోజనం గల ఎవరేని వ్యక్తి తెలియజేయవలెను. అట్టి ప్రతి ఆక్షేపణను సమర్థ ప్రాధికారి అనగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, కడపజిల్లా వారికి కారణాలతో ప్రాతపూర్వకంగా తెలియజేయవలెను. సమర్థప్రాధికారి ఆక్షేపణదారు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని విచారణకు అవకాశం ఇస్తారు మరియు అట్టి అన్ని ఆక్షేపణలు విన్న తర్వాత తదుపరి విచారణను చేపడతారు. అవసరమని భావించినచో ఉత్తర్వు ద్వారా ఆక్షేపణలను అనుమతించుట గానీ, నిరాకరించుగాని చేస్తారు. సదరు చట్టంలోని సెక్షన్ 3సిలోని సబ్-సెక్షన్ (2) క్రింద సమర్థ ప్రాధికారిచే చేసిన ఉత్తర్వు అంతిమంగా ఉంటుంది. ఈ ప్రకటన క్రింద కవర్ చేయబడిన భూమి ప్లానులు మరియు భూమి ఇతర వివరాలు లభిస్తాయి మరియు పైన చెప్పబడిన సమర్థ ప్రాధికారి కార్యాలయంలో ప్రయోజనంగల వ్యక్తి వాటిని తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడపజిల్లాలో NH-340 యొక్క కి.మీ. 0/0 నుండి 24/7 (రాయచోటి-అంగల్లు సెక్షన్) వరకు భూమి స్ట్రెచ్‌లోగల కట్టడాలు లేదా కట్టడాలు లేకుండా సేకరించనున్న భూమి సంక్షిప్త వివరణ.

క్ర. సం.	డివిజన్ పేరు	మండలం పేరు	గ్రామం పేరు	సర్వే నెం.	భూమి రకం	భూమి స్వభావం	ఎకరాలలో విస్తీర్ణం
1	2	3	4	5	6	7	8
1.	కడప	రాయచోటి	రాయచోటి	473/5	పట్టా	డ్రై	0.04
2.				473/8	పట్టా	డ్రై	0.16
3.				475/1	పట్టా	డ్రై	0.07
4.				475/2	పట్టా	డ్రై	0.13
5.				513	దికెటి	డ్రై	0.50
6.				593/3	దికెటి	డ్రై	0.50
7.				594/1ఎ	పట్టా	డ్రై	1.97
8.				594/1సి	పట్టా	డ్రై	0.29
9.				594/2	పట్టా	డ్రై	0.27
10.				595	పట్టా	డ్రై	0.38
11.				596	పట్టా	డ్రై	0.05
12.				610/1	పట్టా	డ్రై	0.01
13.				610/2ఎ	పట్టా	డ్రై	0.14
14.				610/2బి	పట్టా	డ్రై	0.08
15.				611	పట్టా	డ్రై	0.15
16.				612/1	పట్టా	డ్రై	0.05
17.				612/2	పట్టా	డ్రై	0.07
18.				614	పట్టా	డ్రై	0.15
19.				615/2	పట్టా	డ్రై	0.06
20.				615/3	పట్టా	డ్రై	0.08
21.				759/1	పట్టా	డ్రై	0.07
22.				760	పట్టా	డ్రై	0.09
23.				761	పట్టా	డ్రై	0.15
24.				763	పట్టా	డ్రై	0.02
25.				764	పట్టా	డ్రై	0.12
26.				765	పట్టా	డ్రై	0.14
27.				992/1	దికెటి	డ్రై	0.05
28.				992/2ఎ	దికెటి	డ్రై	0.30
29.				992/2బి	దికెటి	డ్రై	0.20
30.				992/3	దికెటి	డ్రై	0.12
31				992/4	దికెటి	డ్రై	0.37
				మొత్తము		**6.78**	
1	కడప	చిన్నమండెం	చిన్నమండెం	311	పట్టా	డ్రై	0.06
2.				309/1	గయలు	యుఏడబ్ల్యు	0.27
3.				284	వాగు	పొరంబోకు	0.02
4.				283	దికెటి	డ్రై	0.05
5.				282	పట్టా	డ్రై	0.28
6.				281	పట్టా	డ్రై	0.28
7.				99	రస్తా	పొరంబోకు	0.07
8.				102	ఇనాము	డ్రై	0.66
9.				312	పట్టా	డ్రై	0.06
10.				313	గయలు	డ్రై	0.03
11.				314	పట్టా	డ్రై	0.03
12.				316	పట్టా	డ్రై	0.08
13.				321	రోడ్	పొరంబోకు	0.04
14.				361/2	వాగు	పొరంబోకు	0.04
15.				278/1	పట్టా	డ్రై	0.20
16				278/3	పట్టా	డ్రై	0.25
17.				274/1	రోడ్	పొరంబోకు	0.03
18.				273/1	పట్టా	డ్రై	0.04
19.				272	చానల్	పొరంబోకు	0.03
20.				271/1	పట్టా	డ్రై	0.08
21.				271/3	పట్టా	డ్రై	0.06
22.				271/4	పట్టా	డ్రై	0.07
23.				271/5	పట్టా	డ్రై	0.12
24.				100/ఎ	ఇనాము	డ్రై	0.30
				మొత్తము		**3.15**	
25.			వందాడి	84	దికెటి	డ్రై	1.50
26				8	ఎడబ్ల్యు	డ్రై	0.15
27.	కడప			9	గయలు	డ్రై	0.05
28.				78/1ఎ	దికెటి	డ్రై	0.20
29.				78/2	దికెటి	డ్రై	0.60
30.				70	ఇనాము	డ్రై	0.30
				మొత్తము		**2.80**	
31.			దేవగుడిపల్లి	155	పట్టా	డ్రై	0.13
32				157/2ఎ	పట్టా	డ్రై	0.05
33.	కడప			157/2బి	పట్టా	డ్రై	0.05
34.				157/3	పట్టా	డ్రై	0.03
				మొత్తము		**0.26**	
				వెరశిమొత్తము		**12.99**	

(F.No.RW/NH-12011/08/2014-AP/P-7) **రాజేష్‌గుప్త**, Dy. Secy.

వారికి సముద్రమే జీవనాధారం. చేపల వేటతో జీవన నావను నడిపిస్తున్న వీరందరికీ నలబై ఏళ్ల వయసొచ్చేసరికి కంటి చూపు మసకబారుతోంది. సముద్ర అలలపై పరావర్తనం చెందిన సూర్యకిరణాలు వీరి కళ్లల్లోకి వెళ్లి కార్నియాను పాడుచేస్తుండటమే దీనికి కారణం. దీంతో కంటి చూపు స్పష్టంగా ఆనక మత్స్యకారులు యాభైపళ్లకే మరే పనిచేయలేక ఇంటికే పరిమితమైపోతున్నారు.



సముద్ర అలల నుంచి మత్స్యకారుల కళ్లలోకి పరావర్తనం చెందుతున్న అతి నీలలోహిత కిరణాలు

నలబై ఏళ్లకే మసక

- మత్స్యకారుల చూపును కబళిస్తున్న కెరటోపతి
- శ్రీకాకుళం జిల్లాలో 2500 మంది బాధితులు
- తీరంలోని అన్ని జిల్లాల్లోనూ ఇదే దుస్థితి

శ్రీకాకుళం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం, ఎచ్చెర్ల, శ్రీకాకుళం, పలాస, నరసన్నపేట, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో 190 కిలో మీటర్లపైబడి తీరప్రాంతముంది. నియోజకవర్గంలో 2 లక్షల పైబడి మత్స్యకారులున్నారు. వీరిలో తొంభైశాతం మంది సముద్రంపై చేపలవేటతోనే జీవనం సాగిస్తున్నారు. నిత్యం వేకువజాము అయ్యేసరికి సముద్రంలో పది కిలోమీటర్ల వరకు బోట్లపై తూర్పు దిక్కుకు చేపలవేటకు వెళ్తుంటారు. సూర్యుడి అతినీలలోహిత కిరణాలు నీటిపై పరావర్తనం చెంది వీరి కళ్లల్లో పడుతుంటాయి. దీనికి తోడు ఉప్పునీటిగాలి వల్ల కళ్లలో తడి ఆరిపోయి వీరంతా 'కెరటోపతి' సమస్యకు గురవుతున్నారు. కెరటోపతి అంటే కంటిలో ఉండే నల్ల గుడ్డు(కృష్ణపటలం/కార్నియా)పాడవ్వడం. ముందుగా కంటిచూపు మసకబారిపోయి స్పష్టంగా ఏదీ గుర్తించలేరు. క్రమంగా కంటిపై పెరే జియం అనే పొర ఏర్పడి చూపు కోల్పోతున్నారు. చేపల వేట తప్ప మరో వృత్తి నేర్వని వీరంతా యాభై ఏళ్లు వచ్చేసరికి ఏ పనీ చేయలేక ఇంటికే పరిమితమవ్వాల్సిన పరిస్థితి దాపురించింది. శ్రీకాకుళం జిల్లాలో ఏకంగా 2,500 మంది మత్స్యకారులు 'కెరటోపతి' సమస్యతో బాధపడుతున్నారు. సముద్ర తీరప్రాంతమైన మన రాష్ట్రంలోని మిగిలిన తొమ్మిది జిల్లాల్లోనూ మత్స్యకారుల పరిస్థితి ఇలాగే ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 35,000 మంది 'కెరటోపతి' సమస్యతో బాధపడుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఎన్నికల ముందు పాదయాత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ విషయంపై స్పందించారు. యాభైఏళ్లకే మత్స్యకారులకు పింఛన్ పర్తించేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆ మేరకు ప్రస్తుతం పింఛన్ అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

కెరటోపతికి గురైన మత్స్యకారుల కళ్లు

చూపు మందగించింది

యాభై ఏళ్ల వచ్చే వరకు సముద్రంలో వేటకు వెళ్ల గలిగాను. ఇప్పుడు చూపు పూర్తిగా మందగించింది. ఏ పనీ చేయలేక కుమారుల వద్దే భారంగా ఉన్నాను. 65 ఏళ్ల రాలేదని పింఛన్ మంజూరు కాలేదు.

-గుంటు గుర్రయ్య, ఎన్.మత్స్యలేశం, శ్రీకాకుళం

చూపు స్పష్టంగా లేదు

సముద్రంలో వేటకు వెళ్లినపుడు బోటు బోల్తాపడి నా ఇద్దరు కొడుకులు, అల్లుడు మృతిచెందారు. కెరటోపతి వల్ల నాకు చూపు స్పష్టంగా లేదు. వేటకు వెళ్లలేకపోతున్నాను. కుటుంబం గడవడం భారంగా ఉంది. మాలాంటి వారిపై ప్రభుత్వం శ్రద్ధచూపాలి.

-మైలపల్లి గాంధీ, ఎన్.మత్స్యలేశం, శ్రీకాకుళం

రక్షణ చర్యలు అవసరం

వేటకు వెళ్లే మత్స్యకారులకు ఉప్పు నీటి గాలుల వల్ల కళ్లలో తడి ఆరిపోతోంది. అతినీలలోహిత కిరణాలు కళ్లలోకి పరావర్తనం చెందితే కార్నియా దెబ్బతింటుంది. కళ్లకు రక్షణగా అతి నీలలోహిత కిరణాలను(యూవీ రేస్) నిరోధించే అద్దాలను వీరు వాడుకోవాలి.

-జీవీ రమణకుమార్, అంధత్వ నివారణ సంస్థ, శ్రీకాకుళం

సీడ్ పార్క్‌లో ప్రాసెసింగ్ ప్రారంభం: సోమిరెడ్డి

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా తంగడంచలోని మెగా సీడ్ పార్కులో సీడ్ ప్రాసెసింగ్ జరుగుతోందని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి చెప్పారు. సీడ్ పార్కు నిర్వహణపై మంగళవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ అమెరికాలోని ఐయోవా యూనివర్సిటీ సాంకేతిత సహకారంతో వ్యవసాయ, ఉద్యాన వర్సిటీలతో మెగా సీడ్ పార్క్‌లోని 350 ఎకరాల్లో సీడ్ ప్రాసెసింగ్ చేపట్టామన్నారు. విత్తన పరిశోధన స్థానం, పరిపాలన భవనం నిర్మించాల్సి ఉందన్నారు. డిసెంబరులోగా విత్తన పరిశోధనలో అందరినీ భాగస్వామ్యం చేసి, జాతీయ స్థాయిలో దీనికి గుర్తింపు తేవాలన్నారు. సీడ్ పార్కు సీఈవో నియామకంపై చర్చించారు.

ప్రైవేటు ఆస్పత్రిలోనే ఉచితంగా...!



- అత్యవసర డెలివరీ కేసులు ఇక అక్కడికే..
- ప్రైవేటుతో ప్రభుత్వాసుపత్రి ఒప్పందం

రాజమహేంద్రవరం అర్బన్, డిసెంబరు 5: సాధారణంగా ఒక ప్రభుత్వాసుపత్రికి వచ్చే క్లిష్టమైన కేసులను మరో ప్రభుత్వాసుపత్రికే బదిలీ (రిఫర్) చేస్తారు. అయితే అత్యవసర కేసులను ప్రైవేటు ఆస్పత్రికి రిఫర్ చేసే అవకాశం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి లభించింది. ఈ ఆస్పత్రికి వచ్చే అత్యవసర డెలివరీ కేసులను ఇకపై రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ ఆసుపత్రికి రిఫర్ చేయవచ్చు. ఈమేరకు మంగళవారం సాయంత్రం సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ సమక్షంలో జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ టి.రమేశ్ కిశోర్, జీఎస్ఎల్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మూర్తి మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఎంఓయూ ఏడాదిపాటు అమలులో ఉంటుంది. ఇలా ఒక ప్రైవేట్ ఆసుపత్రితో ప్రభుత్వాసుపత్రి ఎంఓయూ కుదుర్చుకోవడం రాష్ట్రంలోనే ఇదే ప్రథమంగా పేర్కొంటున్నారు. ఈ ఒప్పందం ప్రకారం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి నుంచి రోజుకు ఐదు డెలివరీ కేసులను ప్రైవేట్ ఆసుపత్రికి రిఫర్ చేయవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రిలో గర్భిణులకు శస్త్ర చికిత్సలతోపాటు ఉచితంగా వైద్య సేవలు అందజేయడంతోపాటు మాతా, శిశువులకు అవసరమైన మందులు, ఇతర సౌకర్యాలు ఉచితంగానే కల్పిస్తారు. ప్రభుత్వపరంగా అంతవే రాయితీలూ వర్తింపజేస్తారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి నుంచి అత్యవసర డెలివరీ కేసులను ఇప్పటివరకూ కాకినాడ రిఫర్ చేసేవారు. సుమారు 70 కిలోమీటర్ల దూరంలోని కాకినాడకు గర్భిణులను తరలించే సమయంలో అనేక ఇబ్బందులు తలెత్తేవి. జీఎస్ఎల్ ఆసుపత్రి రాజమహేంద్రవరానికి 18 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ప్రభుత్వాసుపత్రికి ఇటీవల డెలివరీ కేసులు పెరిగిన నేపథ్యంలో సబ్‌కలెక్టర్ ఈమేరకు చొరవ తీసుకున్నారు.

సామర్లకోట పురపాలక సంఘం

ఇంజనీరింగ్ విభాగము

ఆర్.ఓ.సి.నెం.179/2017-ఇ1 తేది.05-12-2017

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

సామర్లకోట పురపాలక సంఘం జనరల్ ఫండ్ నిధులు మరియు స్టేట్ ఫైనాన్స్ కమీషన్ నిధులతో ఎస్టిమేట్ కాంట్రాక్ట్ విలువ రూ.45.71 లక్షలతో 1 పనిని చేయుటకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిని ఆన్‌లైన్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

1. షెడ్యూల్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : ది. 05-12-2017
   సమయం : మధ్యాహ్నం గం॥ 01.00ల నుండి
2. షెడ్యూల్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది : ది. 21-12-2017
   సమయం : సాయంత్రం గం॥ 4.00ల వరకు
3. టెండర్లు స్వీకరణ తేది : ది. 21-12-2017
   ముగింపు సమయం : సాయంత్రం గం॥ 5.00ల వరకు

తదుపరి వివరాల కొరకు www.eprocurement.gov.in నందు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ వెబ్‌సైట్ నందు పొందవచ్చు.

కమీషనరు
సామర్లకోట పురపాలక సంఘం

"సర్వ భూత హితే రతాః"

మరియు "నిష్కామ్ సేవా"

నినాదంతో స్ఫూర్తి పొందిన

సివిల్ డిఫెన్స్ అండ్ హోమ్‌గార్డ్

55వ రెయిజింగ్ డే

6 డిసెంబర్, 2017న

భారతీయుల భద్రత మరియు సంక్షేమానికి పునరంకితమవుతోంది

సివిల్ డిఫెన్స్ & హోమ్‌గార్డ్స్ ఆర్గనైజేషన్‌లో చేరండి

భారతీయునిగా సగర్వంగా దేశానికి సేవ చేయండి

నమోదు కొరకు, జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయమును సంప్రదించండి



విపత్తు నిర్వహణ కార్యక్రమంలో సేవలందించండి



పాఠశాలలో & కమ్యూనిటీలో మాక్ డ్రిల్/ట్రైనింగ్ క్యాంప్స్‌లో పాల్గొనండి

భారత ప్రభుత్వం
దేశీయ వ్యవహారాల శాఖ
డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్
సివిల్ డిఫెన్స్ అండ్ హోమ్ గార్డ్స్

ఫైర్ సర్వీస్ | సివిల్ డిఫెన్స్ | హోమ్‌గార్డ్స్

davp 19127/13/0003/1718



ఇంటర్వ్యూ ప్రశ్నలు

మీ గురించి చెప్పండి!

ఉద్యోగ సాధనలో ఇంటర్వ్యూ పాత్ర కీలకం. ఈ దశను దాటేందుకు చాలా మంది ఇబ్బందులు పడుతుంటారు. ఇంటర్వ్యూ ప్రక్రియ ఎలా సాగుతుంది.. రిక్రూటర్లు ఎలాంటి ప్రశ్నలు అడుగుతారు అనేది అర్థం చేసుకోవడం ఉద్యోగార్థులకు పెద్ద సవాలు. కొత్తగా ఉద్యోగ ప్రయత్నాలు మొదలుపెట్టినవారిలో ఈ ఆందోళన మరీ ఎక్కువ. ఆ ప్రయత్నంలో వారు ఎదుర్కొనే తొలి ప్రశ్న 'టెల్ మి ఎబౌట్ యువర్ సెల్ఫ్'. వినడానికి సులువైన ప్రశ్నలా అనిపించినా, అభ్యర్థి భవిష్యత్తును నిర్ణయించే ప్రశ్న. కొద్దిపాటి అవగాహన, అనుభవజ్ఞుల సలహాలు పాటిస్తే ఈ తరహా ప్రశ్నలతోపాటు మౌఖిక ప్రక్రియను విజయవంతంగా ముగించుకొని కలల కొలువును కొట్టేయవచ్చు.

మనల్ని మనం ఆవిష్కరించుకొనేలా..

నీ గురించి చెప్పు అనగానే అసలు రిక్రూటర్ ఏమి కోరుకుంటున్నారో అర్థం కాదు. ఏం చెప్పాలో తెలియదు. అదే ఒకింత ఆందోళన కలుగజేస్తుంది. దరిమిలా ఈ ప్రశ్న అంటేనే ఎక్కువ మంది అభ్యర్థులకు ఒక రకమైన భయం ఏర్పడటం సహజం. అయితే కొద్దిగా ప్రిపేరైతే దీనికి చాలా జాగ్రత్తగా జవాబు చెప్పవచ్చని అనుభవజ్ఞుల అభిప్రాయం. వాస్తవానికి ఇది మనల్ని మనమే ఆవిష్కరించుకొనేందుకు అవకాశం కలుగజేసే ప్రశ్న. ఇంటర్వ్యూ ప్రక్రియ మరింత ముందు సాగడమనేది ఈ ప్రశ్నపైనే ఆధారపడి ఉంటుందని చెప్పొచ్చు. రెజ్యూమె మన గురించిన సమాచారాన్ని పరోక్షంగా తెలియజేస్తుంది. అందులోనే అంతా తెలుసుకొన్నప్పుడు అడిగేందుకు ఇంకేముందన్న సందేహం రావచ్చు. అక్కడే ఉంది అసలు తిరకాసు. సావధానంగా ఆలోచిస్తే విషయం అర్థమవుతుంది. రెజ్యూమెలో ఉన్నది తెలుసుకుని, మిమ్మల్ని ఇంటర్వ్యూకి పిలిచారు. దాదాపుగా అదే అర్థం కలిగే రీతిలో ప్రశ్న అడుగుతున్నారు. అంటే అందులో లేనిది, ఇంకా ఏదైనా ఉంటే చెప్పండని అర్థం. 'టెల్ మి ఎబౌట్ యువర్‌సెల్ఫ్' అన్న ప్రశ్నకు రెజ్యూమెలో ఉన్న అంశాలు ఒకటి రెండు పేర్కొన్నప్పటికీ, ఇతర అంశాల ద్వారా మనల్ని మనం ఆవిష్కరించుకొనేలా చెప్పాలన్న మాట. మన నేపథ్యం.. లేదంటే అర్హతలు ఇంకా కాదంటే అనుభవం..నైపుణ్యాలు ప్రస్తుతం చేయాలని అనుకుంటున్న ఉద్యోగానికి ఎలా ఉపయోగపడతాయో చెప్పగలగాలి. మనం కంపెనీకి ఎలా బెని'ఫిట్' అవుతామో నిరూపించుకునే ప్రయత్నం చేయాలి.

రెజ్యూమె వల్లె వేయవద్దు..

ఎంప్లాయర్ మన నుంచి ఏమి ఆశిస్తున్నారో అంచనా వేయగలిగితే చాలు, సులువుగా ఈ ప్రశ్నను ఎదుర్కోవచ్చు. ఇక్కడ ఒక తప్పు మాత్రం చేయవద్దు. రెజ్యూమెలో ఉన్న విషయాలనే వల్లె వేయవద్దు. అమూల్యమైన సమయాన్ని వృథా చేయవద్దు, చేసుకోవద్దు. ప్రత్యేకంగా అడిగితే తప్ప హాబీలు, వ్యక్తిగత ప్రాధాన్యాలను చెప్పవద్దు. ఆశిస్తున్న జాబ్‌కు అవసరమైన అనుభవం లేదంటే సాధించిన లక్ష్యాలను చెప్పవచ్చు.

ఇంటర్వ్యూ చేస్తున్న వ్యక్తి దృక్పథం నుంచి ఆలోచిస్తే 'టెల్ మి ఎబౌట్ యువర్‌సెల్ఫ్' అనేది అభ్యర్థితో మాటలు కలపడానికి వీలు కల్పించే మొదటి ప్రశ్న. ఉద్యోగానికి సరిపోయే వ్యక్తిని ఎంపిక చేయాలన్నది రిక్రూటర్ లక్ష్యం. సదరు జడ్జిమెంట్‌లో ఫెయిల్ అయితే తనకే ఇబ్బంది. నిజానికి ఈ ప్రశ్న అడగడం ద్వారా మాట్లాడటానికి మీకు అవకాశం కల్పించానన్న భావనలో రిక్రూటర్ ఉంటారు. అతనికి మంచి ఇంప్రెషన్ కలిగించేందుకు వీలు కల్పించే ప్రశ్న కూడా ఇదే. ఒక రకంగా ఈ ప్రశ్నను 'ఎలివేటర్ పిచ్'గా కూడా అభివర్ణించవచ్చు. అంటే మిమ్మల్ని సూక్ష్మంగా ఆవిష్కరించుకోవడంగా చెప్పొచ్చు. ఒక నిమిషం నుంచి రెండు నిమిషాల్లోపు వివరించగలగాలి. అందుకోసం ముందుగానే ప్రిపేర్ అయి ఉంటే మంచిది.

సమాధానాలు ఇలా ఉంటే బెస్ట్

- ఆ ఉద్యోగానికి సరిపోయే అర్హతలు ఉంటే వాటిని పేర్కొనండి. అంతకంటే ఎక్కువ ఉన్నా ఇబ్బంది లేదు. సదరు ఉద్యోగానికి ఎలా మీరు సరైన అభ్యర్థో తెలియజేస్తూనే ఆ రంగంలో అనుభవం గురించి చెప్పొచ్చు.
- మీ సాంకేతిక నైపుణ్యాలు, పొందిన ప్రత్యేకమైన శిక్షణ తదితరాలను ప్రత్యేకంగా వివరించవచ్చు. అలాగే ఆ ఉద్యోగానికి మీరు ఎందుకు ఆసక్తి చూపిస్తున్నారో కూడా తెలియజేయాలి.

జాబ్ సైట్స్ ఏమి చెబుతున్నాయంటే...

- మీరు ఎవరో వారికి వివరించాలి. అలాగే మీ బలాలను తెలపాలి.
- ఇంటర్వ్యూ చేసే వ్యక్తి ఇప్పటికే మీ రెజ్యూమెని క్షుణ్ణంగా పరిశీలించి ఉంటాడు. అయినప్పటికీ మిగిలిన వారికి మీకు తేడా చూపించే 2, 3 పాయింట్లను అయినా ప్రత్యేకంగా చెప్పండి.
- ఇంటర్వ్యూకు ఎందుకు వచ్చారో వివరించాలి.
- ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం ఇష్టమే అయినప్పటికీ జాబ్ అనేది మరింత చాలెంజింగ్‌గా ఉండాలను కుంటున్నట్లు పేర్కొనాలి. అందుకే ఈ ఉద్యోగంలో చేరడానికి ఉత్సాహంగా ఎదురు చూస్తున్నానని లాంటి సమాధానాలు బెటర్.
- అంతేకాని ఆ సంస్థ ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది, మా బాస్‌తో నాకు పడడం లేదు, ఉద్యోగంలో స్థిరత్వం లేదు అందుకే కొత్త ఉద్యోగం వెతుక్కుంటున్నాను వంటివి చెప్పడం ఏమాత్రం సరికాదు.
- గుర్తుంచుకోవాల్సిన మరో విషయం ఏమంటే ఇంటర్వ్యూ అనేది ఎప్పుడూ డైలాగ్‌ల రూపంలో జరగాలి. ఏకపాత్రాభినయం తరహాలో ఒక్కరే మాట్లాడుతూ పోతే అది మంచి ఇంటర్వ్యూ కాదు.

ఈస్ట్రన్ రైల్వే

మొత్తం ఖాళీలు 863

ఈస్ట్రన్ రైల్వే - లిలూహా వర్క్‌షాప్, హౌరా డివిజన్లలో అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- డివిజన్ వారీ ఖాళీలు: లిలూహా వర్క్‌షాప్ 204, హౌరా డివిజన్ 659
- అభ్యర్థులు ఏదైనా ఒక డివిజన్‌కు మాత్రమే అప్లయ్ చేసుకోవాలి.
- లిలూహా వర్క్ షాప్‌లో ఖాళీలు: ఫిట్టర్ 80, మెషినిస్ట్ 23, టర్నర్ 11, వెల్డర్ 50, పెయింటర్ జనరల్ 5, ఎలక్ట్రీషియన్ 15, వైర్‌మన్ 15, రిఫ్రిజిరేషన్ & ఎయిర్ కండిషనింగ్ 5.

గవర్నమెంట్ జాబ్స్

- హౌరా డివిజన్‌లో ఖాళీలు: ఫిట్టర్ 281, వెల్డర్ 61, ఎంవి మెకానిక్ 9, డీజిల్ మెకానిక్ 17, బ్లాక్ స్మిత్ 9, మెషినిస్ట్ 9, కార్పెంటర్ 9, పెయింటర్ జనరల్ 9, లైన్‌మెన్ జనరల్ 9, వైర్‌మన్ 9, రిఫ్రిజిరేషన్ & ఎయిర్ కండిషన్డ్ మెకానిక్ 8, ఎలక్ట్రీషియన్ 220, మెకానిక్ మెషిన్ టూల్ మెయింటెనెన్స్ 9
- వయసు: జూలై 1 నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
- అర్హత: కనీసం 50 శాతం మార్కులతో పదో తరగతి/ మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణతతో పాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ పొంది ఉండాలి.
- దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 7
- వెబ్‌సైట్: www.indianrailways.gov.in

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

మొత్తం ఖాళీలు 132

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: ఎల్‌డిసి 3, స్టోర్ కీపర్ 4, సఫాయివాలా 18, ఎంటి ఎస్ 32, మెస్ స్టాఫ్ 65, కుక్ 5, కార్పెంటర్ 4, దోభి 2, వార్డ్ సహాయక/ ఆయా 1, పెయింటర్ 2, వల్కనైజర్ 2
- అర్హత: పోస్టును అనుసరించి పదో తరగతి/ ఇంటర్/ ఐటిఐ డిప్లొమా
- వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
- ఎంపిక: రాత పరీక్ష/ స్కిల్ టెస్ట్/ ఫిజికల్ టెస్ట్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 11
- వెబ్‌సైట్: indianairforce.nic.in

బామర్ లారై

మొత్తం ఖాళీలు 55

బామర్ లారై & కంపెనీ లిమిటెడ్ (బిఎల్‌సిఎల్)- కింది పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: జూనియర్ ఆఫీసర్ 49, సెక్రటరీ 1, డిప్యూటీ మేనేజర్ 2, హెడ్ 1, అసిస్టెంట్ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్ 1, అసిస్టెంట్ మేనేజర్ 1
- అర్హత: పోస్టును అనుసరించి ఇంజనీరింగ్/ డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
- వయసు: 30 నుంచి 46 ఏళ్ల మధ్య ఉండాలి
- ఎంపిక: రాత పరీక్ష/ ఆన్‌లైన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు ఫీజు: రూ.500
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: డిసెంబరు 9
- వెబ్‌సైట్: www.balmerlawrie.com

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్

మొత్తం ఖాళీలు 80

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్(బిఎంఆర్‌సిఎల్) - గ్రాడ్యుయేట్ ఇంజనీర్ (సివిల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: కనీసం 50 శాతం మార్కులతో బిఇ(సివిల్) పూర్తి చేసి ఉండాలి. కన్నడ భాష పరిజ్ఞానం తప్పనిసరి
- వయసు: దరఖాస్తు నాటికి 35 ఏళ్ల మించరాదు
- వేతనం: నెలకు రూ.25,000
- ఆన్‌లైన్ దర ఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 15
- వెబ్‌సైట్: www.bmrc.co.in

టెక్నికల్..

మొత్తం ఖాళీలు 65

నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్‌ఎఫ్‌ఎల్) - టెక్నికల్ పర్సనల్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: ఇంజనీర్ (కెమికల్ 25, మెకానికల్ 15, ఎలక్ట్రికల్ 6, ఇన్‌స్ట్రు మెంటేషన్ 4, సివిల్ 4), మేనేజర్ (ఎలక్ట్రికల్ 8), సీనియర్ మేనేజర్ (మెటీరియల్స్) 3
- అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్/ ఎఎంఐఇ/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.
- దరఖాస్తు ఫీజు: ఇంజనీర్ పోస్టులకు రూ.700, మిగిలిన పోస్టులకు రూ.1000
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 15
- వెబ్‌సైట్: www.nationalfertilizers.com

చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్

మొత్తం ఖాళీలు 91

చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు - ఖాళీలు: ట్రైనీ ఇంజనీర్(సివిల్ 17, ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 11, ఐటి 4, ఇ అండ్ సి 3), ట్రైనీ ఆఫీసర్(హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 5, జియాలజీ 2, లా 1), జూనియర్ ఇంజనీర్(సివిల్ 16, ఎలక్ట్రికల్ 9, మెకానికల్ 8)
- వయసు: నవంబరు 1 నాటికి 30 ఏళ్ల మించకూడదు
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 15
- వెబ్‌సైట్: www.cvppindia.com

ప్రైవేట్ జాబ్స్

కాంతర్

- ఉద్యోగం: ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ అనాలిసిస్ట్
- అర్హత: 50 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 7
- వెబ్‌సైట్: http://www.kantar.com

వింగ్స్ ఇన్ఫోనెట్

- ఉద్యోగం: సేల్స్ అండ్ సపోర్ట్ మేనేజర్ అండ్ ఎగ్జిక్యూటివ్/ అడ్మిన్ ఎగ్జిక్యూటివ్
- అర్హత: ఎంబిఏ
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- ఈ-మెయిల్: jobs@wingsinfo.net
- వెబ్‌సైట్: www.wingsinfo.net

ఇక్ఫాయ్ లా స్కూల్

- ఉద్యోగం: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- అర్హత: నిబంధనల మేరకు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 9
- ఈ-మెయిల్: facultyoflaw@ifheindia.org

ఇన్ఫోగెయిన్

- ఉద్యోగం: సాఫ్ట్‌వేర్ డెవలపర్
- అర్హత: ఏదైనా డిగ్రీ
- అనుభవం: 2 - 7 సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: https://www.infogain.com/job-detail/?THID=TH11017_1903

డెల్

- ఉద్యోగం: సాఫ్ట్‌వేర్ క్వాలిటీ ఇంజనీర్
- అర్హత: ఏదైనా డిగ్రీ
- అనుభవం: కనీసం 2 సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: https://jobs.dell.com/job/-/-/375/6347131

దిక్సూచి

అసమానతల నివారణ

దేశంలో ప్రాంతీయ అసమానతలను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయి. అయినప్పటికీ ఇవి పెరుగుతూనే ఉన్నాయని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.



కేంద్ర ప్రభుత్వ మూలధన పెట్టుబడి

- ఒడిషా, బీహార్, మధ్యప్రదేశ్ లాంటి వెనకబడిన రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం భారీ పరిశ్రమలను స్థాపించడానికి పెద్దస్థాయిలో పెట్టుబడులు పెట్టింది. రూర్కేలా, భిలాయి మొదలైన ప్రాంతాల్లో ఇనుము, ఉక్కు పరిశ్రమల స్థాపన, వాటి అనుబంధ పరిశ్రమలు, అవస్థాపన ఇతర రంగాల మధ్య ఏర్పడే బంధాలు పటిష్టమైన ప్రాంతీయాభివృద్ధికి తోడ్పడతాయని భావించారు. మూలధన సాంద్రతమైన ఈ పరిశ్రమలు ఆ దిశలో ఆశించిన ఫలితాలను అందించలేదు.

ప్రాంతీయ ప్రభుత్వాల పాత్ర

- స్వాతంత్ర్యానంతరం పంజాబ్, హర్యానా, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు పారిశ్రామికాభివృద్ధికి తీవ్రంగా కృషిచేశాయి. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడానికి వివిధ రాయితీలు, ప్రోత్సాహకాలను అందించే విధానాలను అమలు చేశాయి.
- మిగిలిన రాష్ట్రాల్లో రాజకీయ పార్టీల మధ్య విభేదాలు, అంతర్గత పోటీ, ఓట్లను ఆకర్షించే ప్రజాకర్షణ విధానాలతో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి చేసిన ప్రయత్నాలు రాష్ట్రాభివృద్ధికి నిరోధకంగా మారి ప్రాంతీయ అసమానతలను పెంచాయి.
- ప్రాంతీయాభివృద్ధిని ప్రభావితం చేసే ఇతర అంశాలు సుస్థిర ప్రభుత్వం, పటిష్ట పాలనా వ్యవస్థ, అధికారులు శ్రద్ధ తీసుకోవడం, శాంతిభద్రతలు.

సంస్కరణల తరవాత పెట్టుబడులు

- ఆర్థిక సంస్కరణల అమలు తరవాత భారీ పరిశ్రమల స్థాపనకు అవసరమైన అవరోధాలు తగ్గడంతో పారి శ్రామిక కుటుంబాలు, విదేశీ సంస్థలు, బహుళజాతి కంపెనీలు పెద్ద ఎత్తున పెట్టుబడులను సమీకరిం చాయి. అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఈ పెట్టుబడుల అవస్థాపన లభ్యత దృష్ట్యా వెనుకబడిన ప్రాంతాలకు సంస్కరణల లబ్ధి చేకూరలేదు.

పోటీ పరీక్షల ప్రత్యేకం ఎకానమీ

వనరుల పరిరక్షణ

- వనరులు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కావడం వలన ఆ ప్రాంతంలో లభించే ముడి పదార్థాలపై ఒత్తిడి పెరుగుతుంది. అన్ని ప్రాంతాల్లో లభించే వనరులను అభిలషణీయంగా ఉపయోగించి పర్యావరణ సంతులనాన్ని కాపాడటమే వనరుల పరిరక్షణ.

సంతులిత ప్రాంతీయాభివృద్ధి

- వివిధ ప్రాంతాల్లో లభించే వనరుల వినియోగానికి తగిన ప్రణాళికలు రూపొందించడం ద్వారా వృథా నివారణకు, సమగ్ర ఆర్థికాభివృద్ధి సాధనకు, దేశ సౌభాగ్యానికి పరిపూర్ణత చేకూర్చడమే సంతులిత ప్రాంతీయాభివృద్ధి. దీని ద్వారా అన్ని ప్రాంతాల శ్రామికులకు ఉపాధి కల్పనలో సమాన న్యాయం చేకూర్చి ఆందోళనలు, తిరుగుబాట్లు లేకుండా జాతి సమైక్యతను కాపాడటం సాధ్యమవుతుంది.

అభిలషణీయ పారిశ్రామిక సంచలనం

- సహజవనరులు, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ పారిశ్రామికాభివృద్ధిని సాధించడమే అభిలషణీయ పారిశ్రామిక విధానం. సముచిత పారి శ్రామిక సంతులనం ద్వారా అవకాశాలు, అభివృద్ధి ఫలాల పంపిణీలో సమానత్వాన్ని సాధించడం.

వస్తువుల పంపిణీ సౌలభ్యం

- దేశంలో అన్ని ప్రాంతాలకు పరిశ్రమలను విస్తరింపజేసి ముడిపదార్థాలు, ఉత్పాదకత వస్తువులు, ఉత్పత్తి చేసిన వస్తువుల రవాణా, పంపిణీ వ్యయాలను ఆదా చేయడం ద్వారా లాభాలను ఆర్జించడం.

సాంఘిక లక్ష్యాలు

- పారిశ్రామిక కేంద్రాల్లో ఏర్పడే బాక్ వాష్ ప్రభావాల వలన గృహాలు, తాగు నీరు, రవాణా సౌకర్యాల కొరత, రద్దీ, మురికివాడల కాలుష్యం వంటి సమస్యలు ఏర్పడతాయి.
- ఉపాధి అవకాశాల దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల నుంచి వలస వచ్చే ప్రజల జీవనశైలిని దెబ్బతీసి ఒత్తిడిని పెంచి నైతిక విలువలను దిగజార్చడం వంటి సమస్యలను సంతులన పరచి ప్రాంతీయాభివృద్ధి ద్వారా నివారించడం.

- లక్ష్మీజ్యోతి ఆర్. అల్లె

గణనకు గిని సూచిక

- ఆర్థిక అసమానతలను గణించడానికి అర్థ శాస్త్రవేత్తలు గిని సూచికను ఉపయోగిస్తారు.
- ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాంటిక్ సింగ్ అహ్లువాలియా 2000లో గిని సూచికను ఉపయోగించి మన దేశంలోని ప్రాంతీయ అసమానతలను పరిశీలించారు.
- ఇది మన దేశంలో ప్రాంతీయ అసమా నతలు పెరిగాయని నిర్ధారించింది.
- సంపన్న రాష్ట్రాలు మరింత సంపన్నమయ్యాయని, పేద రాష్ట్రాలు మరింత పేదవయ్యాయని తెలిపింది.
- 1990 దశకంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాల జిఎస్‌డిపి వృద్ధి రేటు తగ్గిందని వెనుకబడిన రాష్ట్రాలైన బీహార్, యూపి, ఒరిస్సా వృద్ధి రేటు తగ్గుముఖం పట్టిందని పేర్కొంది.
- 1980-90లో రాష్ట్ర తలసరి దేశీయ ఉత్పత్తి విచలిని గుణకం 0.25 శాతం ఉండగా 1990 - 2003లో 0.41 శాతానికి పెరిగిందని భట్టాచార్య, శక్తివేల్ అధ్యయనం (2005) తెలిపింది.

జై 'మాహి'ష్మతి!



జక్కూరు ఫ్లైయింగ్ స్కూల్ వద్ద మీడియాతో మాట్లాడుతున్న తల్లీకూతుళ్లు

తల్లీ కూతుళ్ల ప్రపంచ యాత్ర

మినీ విమానంలో 80 రోజులు.. రోజుకు 1200 కిలోమీటర్లు

బెంగళూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): కలలు అందరూ కంటారు.. కానీ సాకారం చేసుకునే దిశగా ప్రయత్నించేది కొందరే.! అందులోనూ అరుదైన అంశమైతే ఆ ప్రత్యేకతే వేరు. అలాంటి ఘనత సాధించబోతున్నారు దీపిక, ఆమీ మెహతా. మినీ విమానంలో.. అదీ ఈ ఇద్దరే.. ఏకంగా ప్రపంచయాత్ర చేయబోతుండడం విశేషం కాగా, వీరిద్దరూ తల్లీకూతుళ్లు కావడం మరో విశేషం. వైమానిక రంగంవైపు యువతులను మరింతగా ఆకర్షించాలని కర్ణాటకలోని రాచనగరి మైసూరుకు చెందిన తల్లీ కూతుళ్లు దీపిక, ఆమీ మెహతా కంకణం కట్టుకున్నారు. అంతేకాదు.. మహిళా సాధికారతే లక్ష్యంగా తమ ఉద్దేశాన్ని వివరిస్తూ కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖను సంప్రదించగా, అందుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. 2018 ఫిబ్రవరి మొదటి వారంలో 'మాహి' అనే తేలికపాటి మినీ విమానంలో వీరి ప్రపంచ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్ర విశేషాలేమిటో తల్లి, మహిళా పైలెట్ ఆడ్రే దీపికా మబెన్ మాటల్లోనే... చిన్నప్పటి నుంచే నాకు పైలెట్ కావాలన్న ఆకాంక్ష ఉండేది. అమ్మానాన్నల ప్రోత్సాహంతో ఆ స్వప్నం నెరవేరింది. పాతికేళ్లుగా పైలెట్‌గా పనిచేస్తూ అపార అనుభవం గడించాను.

ఇదీ లక్ష్యం...

ప్రపంచవ్యాప్తంగా మహిళలపై లైంగిక దాడులు కూడా పెరిగిపోతున్నాయి. ఇలాంటి వాటిని ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలి. ఇందుకు మా వంతుగా ఏదో ఒకటి చేయాలన్న ఆలోచనలోనిదే ఈ యాత్ర. అలా ఆలోచించేవారికి ఉత్సాహాన్ని నైతిక ధైర్యాన్ని నింపాల్సిన అవసరం ఉంది. ప్రతి మహిళా స్వావలంబన సాధించాలి. ఇదే విషయాన్ని తెలియచేస్తాం. ప్రపంచ పర్యటన లక్ష్యం కూడా ఇదే. ఇక, మా అమ్మాయి ఆమి మెహ్తాకు ఫోటోగ్రఫీ అంటే ఎంతో ఇష్టం. ప్రపంచ పర్యటన ప్రస్తావన ఆమె వద్ద తెచ్చినప్పుడు ఎంతో సంతోషంగా అంగీకరించింది. 'అమ్మా ప్రపంచవ్యాప్తంగా యువతులు, నిరక్ష్యరాస్యులైన మహిళల్లో జాగృతి రేకెత్తిద్దాం' అని చెప్పింది. ఇంకేం శరవేగంగా మా పర్యటన రూపురేఖలు సిద్ధమయ్యాయి.

వచ్చే ఏడాదే యాత్ర...

2018 ఫిబ్రవరి మొదటి వారంలో మా ప్రపంచ పర్యటన మాహి అనే తేలికపాటి మినీ విమానంలో ప్రారంభం కానుంది. 80 రోజుల పాటు పర్యటన సాగుతుంది. మన దేశంలోని అన్ని ప్రముఖ నగరాలు, పట్టణాలతో పాటు, జపాన్, అమెరికా, రష్యా, ఐరోపా, పాకిస్థాన్ తదితర 21 దేశాల్లో పర్యటన ఉంటుంది. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన భద్రతా ఏర్పాట్లు కూడా చేసుకున్నాం. ఇందుకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖామంత్రి సుష్మా స్వరాజ్ కూడా మాకు ఎంతో సహకారం అందిస్తున్నారు. రోజూ 600 నుంచి 1200 కిలోమీటర్ల మేరకు సంచరించాలని ఆలోచిస్తున్నాం.' అంటూ తమ ఇంటర్వ్యూను దీపికా ముగించారు. మినీ విమానంలో ప్రపంచం చుట్టేందుకు వెళుతున్న దీపికాకు ఆమె కుమార్తె ఆమికి బెస్టాఫ్‌లక్ చెప్పేద్దాం.

అక్రమాల 'ట్రెజరీ'లు

రూ.100కోట్ల కుంభకోణాలు.. అయినా చర్యలు శూన్యం

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ట్రెజరీ, సబ్‌ట్రెజరీ కార్యాలయాల్లో జరుగుతున్న వందల కోట్ల విలువైన కుంభకోణాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. విశాఖపట్నం జిల్లా సీతమ్మధార, చింతపల్లి, కృష్ణా జిల్లా ఉయ్యూరు, ప్రకాశం జిల్లా దర్శి, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని సబ్‌ట్రెజరీ కార్యాలయాల్లో సుమారు రూ.100కోట్ల అక్రమాలు జరిగాయి. పింఛనుదారులు చనిపోయినా బతికే ఉన్నట్లు ధ్రువపత్రం ఇచ్చి సీతమ్మధార సబ్‌ట్రెజరీలో పదేళ్లకు పైగా పింఛన్లు డ్రా చేశారు. ఈ కుంభకోణం విలువ రూ.30 కోట్లు. చింతపల్లి పీహెచ్‌సీలో ఒక్క ఉద్యోగే ఉంటే.. 10 మంది ఉద్యోగులున్నట్లు చూపించి జీతాలు డ్రా చేశారు. ఈ అక్రమం విలువ సుమారు రూ.10కోట్లు. కృష్ణా జిల్లా ఉయ్యూరులో అసలు ఉద్యోగమే చేయనివారికి పింఛన్ల పేరిట రూ.8 కోట్లు కాజేశారు. గుంటూరు జిల్లాలో ఒప్పంద కార్మికులకు జీతం మాత్రమే ఇవ్వాల్సి ఉన్నా, పీఆర్‌సీ పెరుగుదల, డీఏ పెంపు తదితరాల పేరిట రూ.3.5 కోట్లు కాజేశారు. రేపల్లె దగ్గర విశ్వేశ్వరం పీహెచ్‌సీలో ఒక్క ఉద్యోగి పనిచేస్తే పదిమంది పనిచేసినట్లు చూపించి జీతాలిచ్చేశారు. ఈ ఘటనలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకోవడంలో మాత్రం శాఖాధిపతులు మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. గుంటూరు జిల్లాలో విచారణ చేయించి ప్రాథమికంగా అక్రమాలు జరిగాయని నిర్ధారించారు. ఈవిధంగా ప్రాథమిక ఆధారాలున్నచోట్ల ఆ అక్రమాలకు బాధ్యులైన ట్రెజరీ అధికారులను సస్పెండ్, కనీసం బదిలీ చేయకపోవడంవల్ల అక్రమాలకు మరింత ఊతమిచ్చినట్లు అవుతోంది. అక్రమార్కులపై ప్రాథమికంగా ఏదో ఒక చర్య తీసుకున్నాక...తుది నివేదిక అనంతరం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటారు. కానీ అసలు ప్రాథమిక చర్యలే లేకుండా పోయాయన్న విమర్శలు వస్తున్నాయి. సబ్‌ట్రెజరీల్లో జరిగిన కుంభకోణాల విషయంలో సిబ్బందిని కూడా బాధ్యులను చేయాలని గుంటూరు జిల్లాకు చెందిన ఒక వ్యక్తి కోర్టుకెళ్లారు. కోర్టు కూడా సిబ్బందిపైనా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కానీ ఇంతవరకూ చర్యలు శూన్యం. మరోవైపు సబ్‌ట్రెజరీల్లో అక్రమాలకు కర్ణాటక ముఠాలు రాష్ట్రంలోకి వచ్చాయని సమాచారం. చనిపోయిన పింఛనుదారుల వేలిముద్రలతో రబ్బరు వేలిని ఈ ముఠాలు తయారుచేస్తున్నాయని, ఆ రబ్బరు వేలితో బయోమెట్రిక్ వేస్తే పింఛను తీసుకోవడానికి యాక్సెస్ జనరేట్ అయిపోతోందని చెప్తున్నారు. కర్ణాటక ముఠాలు ఈ పని చేసిపెడతామంటూ రాష్ట్రంలో మకాం వేశాయని ట్రెజరీ శాఖ ఉద్యోగులే చెప్తున్నారు.

ఇలా చేస్తే చెక్!

పింఛన్లు, జీతాల చెల్లింపు తదితరాల్లో అక్రమాలను అరికట్టేందుకు నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. సబ్‌ట్రెజరీ కార్యాలయాల్లో ప్రతి మూడేళ్లకోసారి ఉద్యోగులను బదిలీ చేయాలి. తద్వారా అక్రమాలు దశాబ్దాలకు పైబడి కొనసాగవు. ట్రెజరీల్లో జరుగుతున్న కుంభకోణాలపై ఎప్పటికప్పుడు ప్రాథమిక చర్యలు తీసుకోవాలి. సంబంధిత అధికారులను సస్పెండ్, బదిలీ చేస్తే...అక్రమాలు చేయాలంటే భయం ఏర్పడుతుంది. ప్రభుత్వంలోని విభాగాలు, శాఖల్లో జరుగుతున్న విషయాలపై స్థూల సమాచారం కోసం ముఖ్యమంత్రి డ్యాష్‌బోర్డు ఉన్నట్టే...ఆర్థికశాఖ కార్యదర్శి ట్రెజరీ డైరెక్టర్‌ల వద్ద ట్రెజరీ శాఖ డ్యాష్‌బోర్డు ఏర్పాటుచేయాలని సూచిస్తున్నారు. డ్యాష్‌బోర్డుకు అన్ని ట్రెజరీలు, సబ్‌ట్రెజరీలను అనుసంధానం చేయడం వల్ల ఎక్కడేం జరుగుతోందో పైస్థాయిలో పర్యవేక్షించేందుకు, అక్రమాలు అరికట్టేందుకు ఉపకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

కాలేజీ నుంచి కొలువుకే!

నిరుద్యోగం అడ్రస్ గల్లంతు చేసే పనిలో ఐటీ శాఖ.. అపిటా ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాలు

- మంత్రి నారా లోకేశ్ సరికొత్త ఆలోచన
- విజయవాడలో విజయవంతంగా నిర్వహణ
- రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని ఆదేశాలు

అమరావతి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 'నిరుద్యోగం' అడ్రస్‌నే గల్లంతు చేసే పనిలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తలమునకలుగా ఉంది. ప్రతిభ ఆధారంగా అందరికీ ఉద్యోగం కల్పించాలన్న లక్ష్యంతో వడివడిగా అడుగులు వేస్తోంది. ఇంజనీరింగ్, బీఎస్సీ విద్యార్థులను చివరి సంవత్సరం పరీక్షలకు ముందుగానే ప్రముఖ కంపెనీలు కళాశాలలకు వెళ్లి తమ సంస్థలకు సరిపడే వారిని ఎంపిక చేసుకోవడం ఇప్పటివరకూ జరుగుతున్న వ్యవహారమే. తమ కాలేజీల్లో క్యాంపస్ ఇంటర్వ్యూలు జరుగుతాయని, విద్యార్థులకు 100 శాతం ఉపాధి కల్పిస్తున్నామంటూ ఆయా కళాశాలల యాజమాన్యాలు గొప్పగా ప్రకటించుకునేవి. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్‌కు వచ్చిన ఒక ఆలోచన రాష్ట్రంలో చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కల్పించే అవకాశం కల్పిస్తోంది. క్యాంపస్ ఇంటర్వ్యూల సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే.. వాటికి హాజరుకాని యువతలోని నైపుణ్యాలను గుర్తించేలా చర్యలు తీసుకోనున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ సంస్థలకు, నిరుద్యోగ యువతకు మధ్య వారధిలా నిలిచే బాధ్యతను ఐటీశాఖ పరిధిలోని ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ(ఆపిటా)కు అప్పగించారు. దీనిద్వారా జాబ్‌మేళాలను నిర్వహించాలని నిర్ణయించారు. వీటిని విజయవంతం చేసే బాధ్యతను ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్‌కు అప్పగించారు. వీటి నిర్వహణతో 2015-2017 మధ్యకాలంలో డిగ్రీ, ఇంజనీరింగ్ పట్టాలను అందుకున్న విద్యార్థులకు వారి ప్రతిభ ఆధారంగా ఉద్యోగం కల్పించనున్నారు.

7729మంది అభ్యర్థులు.. 47సంస్థలు..

విజయవాడలోని 5కళాశాలల సహకారంతో ఇటీవల మెగా జాబ్‌మేళాను నిర్వహించారు. ఏ రికమెండేషన్లూ లేకుండా ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలిస్తామంటూ అపిటా ప్రకటించడంతో యువత ఉత్సాహంగా తరలివచ్చింది. గతనెల 25నుంచి ఈనెల 1వరకూ కొనసాగిన ఈ జాబ్‌మేళాకు అనూహ్య స్పందన వచ్చింది. ప్రతిభ కలిగిన యువతను గుర్తించేందుకు ప్రఖ్యాతి గాంచిన 47 సంస్థలు దీనికి హాజరయ్యాయి. ఐటీ, ఐటీ ఆధారిత సంస్థలతో సహా ఇతర కంపెనీలూ ఇందులో ఉన్నాయి. ఏజిస్ గ్లోబల్, బిగ్ సీ, కట్టయిన్, క్లౌడ్ మెల్లో, డాక్టర్ రెడ్డీస్, ఎఫక్ట్రానిక్స్, యురేకా ఫోర్బ్స్, హిందూజా గ్లోబల్ సొల్యూషన్స్, ఐసీఐసీఐ, ఐటీసీ అగ్రికల్చర్, కల్లమ్ గ్రూప్, కార్వే, మెడ్‌ప్లస్ ఇండియా, మిరకల్ సాఫ్ట్‌వేర్, నలంద ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్, ఒయో, పేటీఎం, పిక్సెంటియ సొల్యూషన్స్, రెయిన్‌బో హాస్పిటల్స్, వరుణ్ మారుతి వంటి ప్రముఖ సంస్థలు ఈ జాబ్‌మేళాలో అభ్యర్థులను ఎంచుకున్నాయి. విద్యార్థుల అర్హతలను బట్టి ఇంజనీర్లు, సేల్స్, మార్కెటింగ్, కస్టమర్ రిలేషన్‌షిప్, టెస్టర్స్, కంటెంట్ రైటర్లు, డిజిటల్ మార్కెటింగ్, బ్యాకింగ్ సర్వేసులు, ఐటీ, హెల్త్‌కేర్, కంప్యూటర్ టీచింగ్ విభాగం, హాస్పిటాలిటీ, లాజిస్టిక్, టెలికాలర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా ఉద్యోగాలను కల్పించాయి. ఈ జాబ్‌మేళాలో 7,729మంది విద్యార్థులు పాల్గొనగా, 1,087 మందికి ఉద్యోగాలు దక్కాయి. మరో 1,032 మంది పరిశీలనలో ఉన్నారు.



విజయవాడలో అపిట నిర్వహించిన మెగా జాబ్‌మేళా విజయవంతం కావడంతో ఇదే స్ఫూర్తిని రాష్ట్రమంతటికీ విస్తరించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. దీంతో ఈనెల 18, 19 తేదీల్లో కాకినాడలో, జనవరి 22-28 తేదీల మధ్య తిరుపతిలో, ఫిబ్రవరి 12-18 తేదీల మధ్య విశాఖపట్నంలో, మార్చి 26 నుంచి ఏప్రిల్ 1 వరకూ అనంతపురం జిల్లాలోనూ మెగా జాబ్ మేళాలను నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేశారు. ఇవి విజయవంతమైతే భవిష్యత్తులో జాబ్‌మేళాలకు ఒక క్యాలెండర్‌ను రూపొందించి క్రమం తప్పకుండా నిర్వహించే యోచన ఉంది. దీనివల్ల జిల్లాల వారీగా కళాశాల విద్యను పూర్తిచేసిన యువతను కాలేజీ నుంచి ఉద్యోగాలతో బయటకు అడుగుపెట్టేలా చేస్తామన్న ధీమాను ఐటీశాఖ ప్రదర్శిస్తోంది.

జాబ్‌మేళా వివరాలు

హాజరైన అభ్యర్థులు	7,729
జరిగిన ఇంటర్వ్యూలు	10,652
ఉద్యోగాలు పొందినవారు	1,087
ఇంకా పరిశీలనలో ఉన్నవారు	1,032
పాల్గొన్న మొత్తం కంపెనీలు	47
స్టూడెంట్ ఫెసిలిటేడర్లు, వాలంటీర్లు	247
ఆతిథ్యం ఇచ్చిన కాలేజీలు	5

ఇదీ.. జలయజ్ఞం!



నెర్రెలు తీసిన సిమెంట్ లైనింగ్.. సంపులో కంప చెట్లు మొలిచిన దృశ్యం



దిష్టిబొమ్మలా మిగిలిన ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభం

80 కోట్లు తినేసిన పులివెందుల సూక్ష్మ సేద్య పథకం
పగిలిన సంపులు..
శిథిల విద్యుత్ స్తంభాలే నిదర్శనం!

కడప, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): జల యజ్ఞం.. ధన యజ్ఞంగా మారిందడానికి చక్కని నిదర్శనం ఈ పథకం. సాక్షాత్తూ నాటి పాలకుల సొంత నియోజకవర్గం పులివెందులలో.. ప్రతి పొలానికీ నీరందించేందుకు 780 కోట్లతో చేపట్టిన ఈ పథకంలో రూ.80 కోట్ల విలువైన పనులు చేశారు. నిధులైతే ఖర్చయ్యాయి కానీ.. అందుకు తగ్గ పనులేవీ ఇక్కడ కనిపించడం లేదు. సూక్ష్మ సేద్యం పేరుతో చేపట్టిన ఈ పథకాన్ని చూస్తే.. పగిలిపోయిన పైపులు, సంపులు కనిపిస్తున్నాయి. విద్యుత్ తీగలు మాయం కాగా.. స్తంభాలు మాత్రమే దిష్టిబొమ్మల్లా మిగిలాయి. ట్రాన్స్‌ఫార్మర్లు కూడా మాయంకాగా.. వాటిని నిర్మించిన దిమ్మెలు మాత్రమే మిగిలాయి. ఈ పథకం పూర్తిస్థాయిలో అమలులోకి వస్తే పులివెందుల ప్రాంతం సస్యశ్యామలం అయ్యేదే. కానీ అధికారులు, కాంట్రాక్టర్ల పుణ్యమా అని నిధులు ఖర్చయిపోయి.. పథకానికి జ్ఞాపకాలుగా శిథిలాలు మిగిలాయి.

ఇదీ పథకం..

పులివెందుల నియోజకవర్గంలో సూక్ష్మనీటి సేద్యం అమలు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు అప్పటి పాలకులు ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలోని 2.32 లక్షల ఎకరాలకు నీరందించేందుకు 2008-09లో రూ.780 కోట్లతో చేపట్టారు. ఈ పథకంలో భాగంగా కాల్వల్లో ప్రవహించే సాగునీటిని పొలాలకు మళ్లించేందుకు వంద ఎకరాలకు ఒక సంపు (ఫారంపాండ్) నిర్మిస్తారు. ఈ సంపులో 10 ఎకరాలకు ఒక మోటార్ అమరుస్తారు. ఆ సంపు నుంచి వంద ఎకరాలకు నీరందేవిధంగా పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తారు. ఆ పైపులైన్ల నుంచి ఆయా పొలాల్లో ఏర్పాటు చేసే డ్రిప్ లేదా స్ప్రింక్లర్ల ద్వారా పంటలకు తడులు అందిస్తారు. మొదటి విడతలో లింగాల కుడికాల్వ పరిధిలో 5 వేలు, పులివెందుల బ్రాంచ్ కెనాల్ (పీబీసీ) కింద 10 వేలు, పైడిపాళెం ప్రాజెక్టు కింద 10 వేల ఎకరాలకు నీరందించాలనుకున్నారు.

పనులు చేశారిలా!

జైన్, నంది డ్రిప్ ఇరిగేషన్ సంస్థలు ఈ పనులు చేపట్టాయి. రూ.80 కోట్లతో చేపట్టిన ఈ పనులన్నీ అత్యంత నాసిరకంగా చేశారు. సంపుల వద్ద లక్షలు ఖర్చు చేసి 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు, 11 కేవీ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. ఇవి ఇప్పుడు ఎక్కడ కనిపించడం లేదు. విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ తీగలను దొంగలు ఎత్తుకుపోగా పథకాన్ని గుర్తు చేసే ఖాళీ స్తంభాలు మిగిలాయి. సంపుల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ల విడిభాగాలు పడిఉన్నాయి. ఇక సంపుల నిర్మించిన పద్ధతి చూస్తే.. ఏ సంపులోనూ నీరు నిలిచే పరిస్థితి లేదు. సిమెంట్ లైనింగ్‌లో నాణ్యత లేక సంపులు పగిలిపోయాయి. కొన్నిచోట్ల సిమెంట్ లైనింగ్ పెచ్చులు లేచిపోయాయి. పైపులన్నీ నాసిరకంవి ఏర్పాటు చేశారు. ఓ కాంట్రాక్టు సంస్థ గ్రామాల్లో ఉన్న చోటా మోటా నాయకులకు సంపుల నిర్మాణం, పైప్‌లైన్ ఏర్పాటు పనులను అప్పగించింది. ఆ నాయకులు దొరికినకాడికి దోచుకోవడమే లక్ష్యంగా పనులు చేశారు.

సంపులు నిర్మిస్తే ఉపయోగించుకుంటాం

ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు అప్పటి ప్రభుత్వం చేపట్టిన పథకం బాగానే ఉన్నా.. ప్రస్తుతం ఎవరూ పట్టించుకోకపోవడంతో సంపులన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. వర్షం నీరు కూడా నిలవడం లేదు. ప్రభుత్వం చర్యలు తీసుకొని సంపులను ఆధునీకరిస్తే నీటిని నిల్వ చేసుకోడానికి సౌకర్యంగా ఉంటుంది.

- లక్ష్మిరెడ్డి, రైతు, అగ్రహారం.

కలియుగ శ్రావణుడు సూర్యనారాయణ

ఒంగోలు కల్చరల్, డిసెంబరు 5: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ప్రత్యక్ష దైవాలుగా భావించి కావడిలో మోసిన శ్రావణుడి చరిత్రను పురాణాల్లో చదువుకున్నాం. వృద్ధాప్యంలో మతిస్థిమితం సరిగా లేని తల్లిని వారంలో రెండుసార్లు ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు మోపెడ్‌పైనే కుర్చీని వెల్డింగ్ చేయించాడు ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన ఆలోకం సూర్యనారాయణ . ఆయన ఒంగోలు తూర్పు కమ్మపాలెంలోని ఒక అపార్ట్‌మెంటులో భార్య, ఇద్దరు కుమారులతో నివసిస్తూ గ్రామంలో వ్యవసాయం చేస్తున్నాడు. తల్లి లక్ష్మమ్మ(90)కు మతిస్థిమితం లేక కేకలు వేస్తుండటంతో చుట్టుపక్కల వారితో నిత్యం గొడవలు. ఆమెను దూరంగా ఏదైనా ఆశ్రమంలో ఉంచాలని గ్రామస్థులు ఒత్తిడి తేవడంతో అడుకు మనసు అంగీకరించని సూర్యనారాయణ ఒంగోలు పక్కనున్న సర్వేరెడ్డిపాలెం గ్రామంలో ఒక ఇల్లు తీసుకుని ఆమెను అక్కడ ఉంచి సపర్యలు చేస్తున్నాడు. వారంలో రెండుసార్లు ఒంగోలులోని వైద్యుడి వద్దకు తీసుకెళ్లి బీపీ, షుగర్ పరీక్షలు చేయించేందుకు మోపెడ్‌కు ఇలా ఏర్పాట్లు చేశాడు. వృద్ధాప్యం లోనూ అమ్మను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.





గూడెం నాడిపట్టిన డాక్టర్



వర్షంలో తడుస్తూ వాగుదాటుకుని వెళుతున్న డాక్టర్ చిన్నిబిల్లి బృందం

(సర్వవరం జంక్షన్- కాకినాడ)

- 195 గిరిజన గ్రామాలను తిరిగి.. 58,550మందికి ఉచిత చికిత్స
- 17 ఏళ్లుగా ఏజెన్సీ కేంద్రంగా డాక్టర్ చిన్నిబిల్లి సేవా ప్రస్థానం
- కాకినాడలో పేదలకు రూ.50కే జీవితకాలంపాటు వైద్యం



ఒకే ఒక్కడు

ఏమవుతావు అంటే, చాలామంది 'డాక్టర్..' అని ఠక్కున సమాధానం చెబుతారు. ఎందుకని అడిగితే, తలా ఒక కోరిక ముందు పెడతారు. ఆయన కూడా వైద్యుడిని అవుతాననే చెప్పారు. అంతే గట్టిగా.. సేవ చేయడం కోసమని స్పష్టంగా చెప్పారు. అన్నట్టుగానే 17 ఏళ్లుగా తూర్పు గోదావరి ఏజెన్సీకి వైద్యం చేస్తున్నారు. ఆదివారం వస్తే చాలు..తన బృందాన్ని వెంట పెట్టుకొని గూడెం గూడెం తిరుగుతున్నారు. వాన రానీ, వరద ముంచెత్తనీ.. చెప్పిన సమయానికి ఎంచుకొన్న గూడెంకు చేరుకొని.. నాడి చూసి మందులు ఇస్తున్నారు. కాకినాడ రూరల్ మండలం సర్వవరం జంక్షన్‌లో సొంత ప్రాక్టీసు చేస్తూ, క్లినిక్‌కు వచ్చేవారిలో పేదలకు మటుకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. వైద్యం అంటేనే రెండు చేతులా కాసులు సంపాదించే వృత్తి అనే అభిప్రాయం ఉన్న రోజుల్లో.. చిన్నిబిల్లి సత్యనారాయణ అందిస్తున్న సేవలు వైద్యోనారాయణుల పట్ల గౌరవం పెంచుతున్నాయి.

ఇలా మొదలై...

గొల్లప్రోలు గ్రామానికి చెందిన డాక్టర్ చిన్నిబిల్లి సత్యనారాయణ కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో 1969లో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. తండ్రి సూర్యారావు సీపీఐ(ఎంఎల్) లిబరేషన్‌లో చురుకైన నేత. తండ్రి ఆశయాన్ని నిలబెట్టడం కోసం సూర్య ప్రజా వైద్యశాలను చిన్నిబిల్లి ఏర్పాటు చేశారు. సర్వవరం జంక్షన్‌లో ప్రజా వైద్యశాలను నిస్వార్థంగా నడుపుతున్నారు. ఈ ఆస్పత్రికి అనుబంధంగా డాక్టర్ కోట్నీస్ ప్రజావైద్యశాల, డాక్టర్ నార్మన్ బెతూన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్లను ఏర్పాటుచేశారు. ఈ సంస్థల సహకారంతో 1980ల నుంచీ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఏజెన్సీ ప్రాంతానికి వైద్య చికిత్సను అందించాలనే ఆలోచన ముందుకొచ్చింది. చిన్నిబిల్లి తన బృందంతో ఏజెన్సీలో అడుగుపెట్టినప్పుడు.. గిరిజనులకు ఆకుపసరు, కాల్చిన వాతల వైద్యం తప్ప మందు బిళ్ల గురించి తెలియదు. అటువంటి వారికి ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. జ్వరం నుంచి కాళ్లవాపు, అతిసారం, డెంగీ, చికున్‌గన్యా తదితర సీజనల్, రెగ్యులర్ రోగాలకు సంబంధించిన సమస్త మందులు, టీకాలతో చిన్నిబిల్లి బృందం గూడేల్లో ఉచిత వైద్య శిబిరాలు నడుపుతోంది. ఇప్పటిదాకా 58,550 మందికి చికిత్స అందించారు.

వారానికి ఒక ఊరికి..

డాక్టర్ చిన్నిబిల్లి బృందంలో 15 మంది ఉన్నారు. ప్రతి ఆదివారం ఏజెన్సీలోని ఒక ఊరును ఎంచుకొంటారు. ఉదయమే అక్కడికి చేరుకొని వైద్య శిబిరం ఏర్పాటు చేస్తారు. రక్త నమూనాలు సేకరిస్తారు. గిరిజనులకు ఖరీదైన మందులను ఉచితంగా ఇస్తారు. తాము సేకరించిన పాత దుస్తులను గిరిజనులకు ఇస్తున్నారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతపరిచేందుకు వీలుగా ప్రత్యేక వెబ్‌సైట్ narmanbethunemedicalservices.com ఏర్పాటు చేశారు. రాజమౌళ్మంగి, అడ్డతీగల మండలాల్లో చిన్నిబిల్లికి తెలియని ఊరు లేదు. ఇక.. తాను నిర్వహిస్తున్న సూర్య ప్రజా వైద్యశాలలో నిరుపేదలకు అమ్మ ఫ్రీ కార్డులు అందిస్తున్నారు. రూ.50తో ఈ కార్డు తీసుకొని, జీవితాంతం వైద్యం పొందే వీలు కల్పించారు. "నిన్ను డాక్టర్ చదివిస్తోంది డబ్బులు సంపాదించడం కోసం కాదు.. నిరుపేదలకు ఉచిత వైద్యసేవలందించడానికేనేది మరవొద్దు" అన్న మా తండ్రి మాటలు మరవలేను. ఆయన ఆశయ సాధన కోసమే పనిచేస్తున్నా." అని చిన్నిబిల్లి చెప్పారు.

వీడియో కంటెంట్ నియంత్రణ సిబ్బంది పెంపు: యూట్యూబ్

న్యూఢిల్లీ: సంస్థ వెబ్‌సైట్‌లోని వీడియో కంటెంట్‌ను నియంత్రించేందుకు అవసరమైన సిబ్బంది సంఖ్యను వచ్చే ఏడాదిలో 10వేలకు పెంచుకుంటామని యూట్యూబ్ తెలిపింది. తన నెట్‌వర్క్‌లో అసంగతమైన వీడియోల నుంచి అడ్వర్టైజర్లు, క్రియేటర్ల ప్రయోజనాలను రక్షించేందుకు అదనపు చర్యలు చేపట్టనున్నట్లు సంస్థ వెల్లడించింది. చిన్న పిల్లల కోసం రూపొందించిన వీడియోలు, చిన్న పిల్లల వీడియోలపై అసభ్య వ్యాఖ్యలు, భయపెట్టే శోధన సూచనలు.. ఇలా పలు అంశాలకు సంబంధించి ఇప్పటికే వరుస వివాదాల్లో ఇరుకున్న నేపథ్యంలో యూట్యూబ్ ఈ ప్రకటన చేసింది.

ఎగుమతులకు ఎఫ్‌టిపి ఉద్దీపన

జిఎస్‌టి గాయాలకు లేపనం.. మధ్యంతర సమీక్షలో పోత్సాహకాలు

- టెక్స్‌టైల్స్, అగ్రి, లెదర్ ఉత్పత్తులపై ఫోకస్
- ఎంఎస్‌ఎంఇ రంగానికి మరింత దన్ను
- కొత్త మార్కెట్లపై ఫోకస్, ప్రస్తుత మార్కెట్లలో వాటా పెంపునకు చర్యలు

న్యూఢిల్లీ: జిఎస్‌టి కారణంగా చతికిలబడిన సరుకులు, సర్వీసుల ఎగుమతుల వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తాజాగా మరిన్ని ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఎగుమతుల్లో పెరుగుదల సంకేతాలు కనిపిస్తున్న నేపథ్యంలో ఈ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకొని దేశీయంగా ఉపాధి కల్పన అవకాశాలను పెంచే లక్ష్యంతో విదేశీ వాణిజ్య విధానం (ఎఫ్‌టిపి) 2015-20 మధ్యంతర సమీక్షలో పలు చర్యలను ప్రతిపాదించారు. ముఖ్యంగా జిఎస్‌టి అమలు వల్ల కుదేలైన లెదర్, అగ్రి ఎగుమతులకు ఉత్తేజాన్ని ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఈ వివరాలను వాణిజ్య, పరిశ్రమల మంత్రి సురేష్ ప్రభు మంగళవారం నాడిక్కడ వెల్లడించారు. విధి, విధానాలను సరళతరం చేయడం ద్వారా ఎగుమతి సంస్థలకు మరింత వెసులుబాటు కల్పించడం, పెద్దఎత్తున ఉపాధి కల్పిస్తున్న రంగాలకు దన్నుగా నిలబడటం, జిఎస్‌టి వల్ల సమకూరే లాభాలను వినియోగించుకోవడం, సర్వీసుల ఎగుమతులను ప్రోత్సహించడం, అత్యాధునికమైన ఎనలైటిక్స్ విభాగం ద్వారా ఎగుమతుల తీరుతెన్నులను నిరంతరం పర్యవేక్షించడం.. స్థూల లక్ష్యాలుగా విదేశీ వాణిజ్య విధాన సమీక్ష జరిపినట్టు సురుష్ ప్రభు చెప్పారు.

సంప్రదాయ మార్కెట్లలో వాటాను పెంచుకోవడంతో పాటు కొత్త మార్కెట్లలోకి చొచ్చుకుపోవడంపై వాణిజ్య విధానం దృష్టి సారిస్తుందని వివరించారు. రకరకాల సరుకులను దిగుమతి చేసుకొని వాటికి అదనపు విలువజోడించి ఎగుమతి చేసేందుకు దేశీయ సంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఆయన అన్నారు. గత 14 నెలల కాలంలో 13 నెలల్లో ఎగుమతుల్లో స్వల్పంగానైనా వృద్ధి కనిపిస్తోందని ప్రభు చెప్పారు. సమీప భవిష్యత్తులో ఎగుమతులు పుంజుకునే అవకాశాలున్న నేపథ్యంలో పరిశ్రమ సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం 2015లో ఐదేళ్ల కాలానికి విదేశీ వాణిజ్య విధానాన్ని ప్రకటించింది. ప్రస్తుతం అంతర్జాతీయ వాణిజ్యంలో 2 శాతం ఉన్న భారత్ వాటాను 3.5 శాతానికి పెంచాలని, ఎగుమతుల మొత్తాన్ని 2020 నాటికి 90,000 కోట్ల డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశీయ ఆర్థిక రంగంలో విదేశీ వాణిజ్యం వాటా చాలా ఎక్కువ 2.5 లక్షల కోట్ల డాలర్ల జిడిపిలో విదేశీ వాణిజ్యం వాటా 45 శాతం ఉంటుంది.

ఏడాది పాటు సవ్యంగానే ఉన్న ఎగుమతుల రంగంలో జిఎస్‌టితో కష్టాలు మొదలయ్యాయి. రిఫండ్స్‌లో అసాధారణ జాప్యం వల్ల లిక్విడిటీ కష్టాలు మొదలుకావడంతో ఎగుమతి సంస్థలు చేతులెత్తేశాయి. దీంతో అక్టోబరులో ఎగుమతుల వృద్ధి తిరోగమనం చూపింది. తాజా ఎఫ్‌టిపి సమీక్షలో ప్రభుత్వం ప్రతిపాదించిన చర్యల విశేషాలు..

- సరుకులు, సర్వీసుల ఎగుమతులకు సంబంధించిన రెండు స్కీమ్‌లు.. ఎంఇఐఎస్, ఎస్ఇఐఎస్ పరిధిని విస్తరించారు.
- టెక్స్‌టైల్స్ రంగంలోని రెండు ప్రధాన విభాగాలు రెడీమేడ్ దుస్తులు, వినియోగానికి అనుగుణంగా తయారు వివిధ రకాల ఉత్పత్తుల (మేడప్స్)కు ఎంఇఐఎస్ కింద ప్రోత్సాహకాలు మరో 2 శాతం పెంచారు. ప్రస్తుతం ఇస్తున్న 2 శాతం ప్రోత్సాహకాలతో కలిసి ఇది 4 శాతానికి చేరుతుంది. తాజా నిర్ణయంతో సర్కారుపై అదనంగా ఏటా 2,743 కోట్ల రూపాయల భారం పడుతుంది.
- చిన్న, మధ్య తరహా, సూక్ష్మ పరిశ్రమలు, కార్మికులు అధికంగా ఉండే పరిశ్రమలు తయారు చేసే అన్ని ఉత్పత్తుల ఎగుమతుల పైనా మరో 2 శాతం ప్రోత్సాహకాలు ప్రకటించారు.
- ఎంఇఐఎస్ ప్రోత్సాహకాల పెంపు భారం మొత్తం 34 శాతం పెరుగుదలతో 8,450 కోట్ల రూపాయలకు చేరుతుంది. దీనివల్ల లెదర్, హస్తకళలు, తివాచీలు, క్రీడాసామాగ్రి, వ్యవసాయ ఉత్పత్తులు, పీచు, జనుము, చేపలు, రొయ్యలతో సహా మెరైన్ ప్రొడక్ట్స్, ఎలక్ట్రానిక్ విడిభాగాలు, ప్రాజెక్ట్ ఎగుమతుల రంగానికి లాభం కలుగుతుంది.
- జిఎస్‌టి కారణంగా మరింత వెసులుబాటునిచ్చేందుకు డ్యూటీ క్రెడిట్ స్క్రిప్స్ చెల్లుబాటయ్యే కాలాన్ని 18 నెలల నుంచి 24 నెలలకు పెంచారు.
- రవాణా చిక్కులను అధిగమించేందుకు లాజిస్టిక్స్ అభివృద్ధి కోసం ప్రత్యేక డివిజన్ ఏర్పాటు
- సర్వీసుల ఎగుమతులకు కూడా ప్రోత్సాహకాలను 2 శాతం పెంచారు. అదనపు భారం 1,140 కోట్ల రూపాయలు. సర్వీసుల రంగం కోసం ఎప్పటికప్పుడు ఎగ్జిమ్ విధానాల సమీక్ష కోసం డిజిఎఫ్‌టిలో కొత్త సర్వీసుల విభాగం



- ఎగుమతి, దిగుమతి లావాదేవీలను సరళతరం చేసే చర్యలపై దృష్టి పెట్టడంతో పాటు కొత్త మార్కెట్లలో ప్రవేశం, రెగ్యులేటరీ అవరోధాలను అధిగమించడం.. విషయంలో పరిశ్రమలకు నిపుణుల మార్గదర్శకత్వం, సహాయ సహకారాల కోసం చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.
- పరిస్థితులను బట్టి విధానాల్లో మార్పుచేర్పుల కోసం డిజిఎఫ్‌టిలో సమగ్రమైన డేటాతో ప్రత్యేక ఎనలైటిక్స్ విభాగం ఏర్పాటు
- విలువను జోడించిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి కోసం త్వరలోనే కొత్త వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విధానం
- సెజ్‌లకు సప్లయ్ చేసే సరుకులు, సర్వీసులను జిఎస్‌టి కింద జీరో రేటెడ్‌గా పరిగణించాలని నిర్ణయం.
- రిపేర్, రీఇంజినీరింగ్, రీఫర్బిషింగ్ కోసం దిగుమతి చేసుకునే సెకండ్ హ్యాండ్ వస్తువులపై సుంకాల ఎత్తివేత



స్వీట్ మ్యాజిక్ నుంచి వీట్ రస్క్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): బేకరీ ఉత్పత్తులు, స్వీట్స్, హాస్పిటాలిటీ రంగంలోని స్వీట్ మ్యాజిక్ ఫుడ్స్.. స్వీట్ మ్యాజిక్ వీట్ రస్క్‌తో ప్యాకేజ్డ్ ఫుడ్ విభాగంలోకి ప్రవేశించింది. స్వీట్ మ్యాజిక్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రముఖ బ్రాండ్‌గా ఉందని, వినియోగదారులకు మరింత చేరువయ్యే లక్ష్యంతో రస్క్ విభాగంలోకి అడుగుపెట్టినట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఎవిఎస్ వరప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో నెలకు 600 ఎంటిల సామర్థ్యం గల రస్క్ యూనిట్‌ను నెలకొల్పామని చెప్పారు. ప్రస్తుతం గ్రూప్ టర్నోవర్ 30 కోట్ల రూపాయలుగా ఉందని, వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి వీట్ రస్క్ వ్యాపారంతో రాబడి 100 కోట్ల రూపాయలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రస్క్ మార్కెట్ ఏటా 25 శాతం వృద్ధితో దూసుకుపోతోందని, సమీప భవిష్యత్‌లో రస్క్ మార్కెట్లో 5 నుంచి 10 శాతం వాటాను చేజిక్కించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు కార్యకలాపాలను విస్తరించనున్నట్లు తెలిపారు. కాగా ఎవిఎస్ హోటల్స్ పేరుతో విజయవాడలో ఒకటి, హైదరాబాద్‌లో రెండు హోటల్స్‌ను నిర్వహిస్తున్నట్లు వరప్రసాద్ తెలిపారు.

మాల్యా మోసానికి ఆధారాలే లేవు: డిఫెన్స్ లాయర్

లండన్: లిక్కర్ కింగ్ విజయ్ మాల్యాను మళ్లీ భారత్ రప్పించడం అంత తేలిగ్గా కనిపించడం లేదు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ ద్వారా దేశీయ బ్యాంకులకు రూ.9,000 కోట్ల వరకు టోపి పెట్టి గుట్టు చప్పుడు కాకుండా బ్రిటన్ చెక్కేసిన మాల్యా, అప్పగింత కేసును బలంగానే వినిపిస్తున్నారు. మోసపూరితంగా అప్పులు తీసుకున్నారనేందుకుగానీ, అప్పులు ఎగవేసేందుకు ముందే మోసపూరిత విధానాలు అవలంబించారనేందుకుగానీ ఎలాంటి ఆధారాలు లేవని మాల్యా తరపున వాదించిన డిఫెన్స్ లాయర్ క్లేర్ మౌంట్‌గోమరీ లండన్‌లోని వెస్ట్‌మెనిస్టర్ మెజిస్ట్రేట్ కోర్టుకు తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మాల్యాని అప్పగించాలన్న భారత ప్రభుత్వ అభ్యర్థనని కొట్టివేయాలని కోరారు. వ్యాపారంలో సహజంగా ఎదురయ్యే రిస్కులతోనే కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ దివాలా తీసిందన్నారు.

మా డెంగ్యూ వ్యాక్సిన్‌తో సమస్యలు నిజమే: సనోఫి

న్యూఢిల్లీ: గతంలో ఎన్నడూ డెంగ్యూ వైరస్ సోకని వ్యక్తులు తమ కంపెనీ ఉత్పత్తి చేసే డెంగ్యూ వ్యాక్సిన్ తీసుకుంటే తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్న విషయం నిజమేనని ఫ్రాన్స్‌కు చెందిన ఔషధ సంస్థ సనోఫి అంగీకరించింది. ఫిలిప్పీన్స్, బ్రెజిల్ దేశాల్లో ఈ సంస్థ డెంగ్యూ వ్యాక్సిన్ తీసుకున్న వ్యక్తుల్లో ఈ సమస్యలు కనిపించాయి. భారత్‌లో ఈ వ్యాక్సిన్‌కు ఇంకా ప్రభుత్వం నుంచి అనుమతి లభించాల్సి ఉంది. దీంతో ఇందుకు సంబంధించిన తాజా వివరాలను కేంద్ర ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వ శాఖ నిర్వహణలోని సంబంధిత కమిటీలకు తెలిపినట్టు సనోఫి తెలిపింది.



ప్రీమియం స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ వివో.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మార్కెట్లోకి వి7 స్మార్ట్‌ఫోన్‌ను తీసుకువచ్చింది. మంగళవారం నాడు హైదరాబాద్‌లో వివో ఎపి, తెలంగాణ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జారూ సున్ ఈ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేశారు. 24 మెగాపిక్సల్ సెల్ఫీ కెమెరా, 16 ఎంపి రియర్ కెమెరా, 4జి రామ్‌తో కూడి వి 7 ధర రూ.18,990.

వచ్చే ఏడాదికల్లా టి-వర్క్స్ ఇంక్యుబేటర్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హార్డ్‌వేర్ స్టార్టప్‌ల కోసం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే టి-వర్క్స్ ఇంక్యుబేటర్ వచ్చే ఏడాది డిసెంబరు నాటి కల్లా పూర్తి కానుంది. సిఐఐ నిర్వహించిన ఇండియా డిజైన్ సదస్సులో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి కె తారక రామారావు ఈ విషయం చెప్పారు. దాదాపు 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఈ ఇంక్యుబేటర్‌కు రెండు కోట్ల డాలర్ల విలువైన యంత్రాలు సమకూర్చేందుకు ఇప్పటికే మూడు సంస్థలు ముందుకొచ్చినట్టు చెప్పారు. మరిన్ని కంపెనీలు ఈ ఇంక్యుబేటర్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్నట్టు కెటిఆర్ తెలిపారు. హార్డ్‌వేర్ స్టార్టప్‌లకు సంబంధించి టి-వర్క్స్ ప్రపంచంలోనే అతి పెద్ద ఇంక్యుబేటర్ కానుందన్నారు. 'ఆయా రంగాల్లో సహకరించుకోవడం ద్వారా కొత్త పరికరాల నవకల్పనకు టి-వర్క్స్ అనువైన వేదిక అవుతుంది' అన్నారు. డిజైనింగ్ సెంటర్ కూడా టి-వర్క్స్‌లో భాగంగా ఉంటుందన్నారు. హైదరాబాద్‌లోనూ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడి) ఏర్పాటు చేయాలని కెటిఆర్ కోరారు.

2022లో హైదరాబాద్‌లో వరల్డ్ డిజైన్ క్యాపిటల్ సిటీ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. డిజైన్ బాగున్నవుడే ఏ వస్తువైనా మార్కెట్లో ముందుకు పోతుందని మంత్రి చెప్పారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో డిజైన్ కీలకంగా మారిందన్నారు. ఈ రంగంలో మన దేశం ఇతర దేశాలను అనుసరించడం కాకుండా, ప్రముఖ దేశంగా అవతరించాలని కోరారు. ఇప్పటికే మూడు పారిశ్రామిక విప్లవాలను కోల్పోయిన మన దేశం ఎట్టి పరిస్థితుల్లోనూ నాలుగో పారిశ్రామిక విప్లవాన్ని మిస్ కాకూడదన్నారు. ఈ సందర్భంగా మొత్తం 28 సంస్థలకు సిఐఐ డిజైన్ ఎక్సలెన్స్ అవార్డులను ప్రధానం చేశారు. ఇంజినీరింగ్‌తో పోలిస్తే డిజైనింగ్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు పెద్దగా దొరకడం లేదని సదస్సులో ప్రసంగించిన సిఐఐ మాజీ అధ్యక్షుడు నౌషద్ ఫోర్బ్స్ విచారం వ్యక్తం చేశారు. చైనా ఏటా మూడు లక్షల మంది డిజైనర్లను తయారు చేస్తుంటే మన దేశంలో కేవలం 5,000 మంది డిజైనర్లు మాత్రమే కాలేజీల నుంచి బయటికి వస్తున్నట్టు చెప్పారు. మన జనాభాలో మూడు శాతం కూడా లేని దక్షిణ కొరియా కూడా ఏటా 15,000 మంది డిజైనర్లను తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు.

పేటీఎం బ్యాంక్ నుంచి వినూత్న ఎటిఎం సేవలు

- మూడేళ్లలో రూ.3,000 కోట్లతో విస్తరణ
- త్వరలో లక్ష ఎటిఎంల ఏర్పాటుకు సన్నాహాలు



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): దేశంలోని అతి పెద్ద డిజిటల్ బ్యాంక్ పేటీఎం పేమెంట్ బ్యాంక్ సరికొత్త ఎటిఎం సేవలు ప్రారంభించింది. సంప్రదాయ ఎటిఎం సేవలకు భిన్నంగా పేటీఎం పేమెంట్ బ్యాంక్‌తో ఒప్పందం ఉన్న చిన్న చిన్న షాపులే ఇక్కడ ఎటిఎంలుగా వ్యవహరిస్తాయి. అంటే ప్రస్తుతం మనం చూస్తున్న బ్యాంకుల ఎటిఎంలకు పూర్తిగా భిన్నం. ఇక్కడ ఎలాంటి ఎటిఎం యంత్రాలుండవు. మన పొరుగున ఉన్న ఏ చిల్లర దుకాణమో, హోటల్ లేదా ఇతర రిటైల్ షాపులు ఇక్కడ పేటీఎం కా ఎటిఎం గా వ్యవహరిస్తాయి. పేటీఎం పేమెంట్ బ్యాంకులో పొదుపు ఖాతా ఉంటే చాలు. చక్కగా ఈ రిటైల్ ఔట్‌లెట్‌కు వెళ్లి డబ్బులు డిపాజిట్ చేయవచ్చు. కావాలంటే విత్‌డ్రా చేసుకోవచ్చు. ఆధార్ కార్డు వివరాలతో అప్పటికపుడు పొదుపు ఖాతా కూడా ఓపెన్ చేయవచ్చు. 'పేటీఎం కా ఎటిఎం' పేరుతో ఢిల్లీ, కాన్పూర్, అలహాబాద్, వారణాసి, అలీగఢ్ వంటి ప్రధాన నగరాల్లో బ్యాంక్ ఈ ఎటిఎం సేవలు ప్రారంభించింది.

ఈ షాపుల ద్వారా ఎవరైనా పేటీఎం పేమెంట్ బ్యాంకులో సులభంగా పొదుపు ఖాతాలు తెరవొచ్చు. అందులో నగదు డిపాజిట్ చేయడంతో పాటు, వెనక్కి కూడా తీసుకోవచ్చు. ప్రస్తుతం 3,000 'పేటీఎం కా ఎటిఎం'లు ఏర్పాటుకు బ్యాంకుకు అనుమతి ఉంది. ముందు ముందు ఇలాంటి ఎటిఎంల సంఖ్యను 1,00,000కు విస్తరించాలని పేటీఎం పేమెంట్ బ్యాంక్ భావిస్తోంది. ఇందుకోసం వచ్చే మూడేళ్లలో రూ.3,000 కోట్ల వరకు ఖర్చు చేయనుంది.

ఇదీ ప్రత్యేకత

పేటీఎం పేమెంట్ బ్యాంక్ వినూత్న ఎటిఎంలతో చిన్న నగరాలు, పట్టణ ప్రాంతాల్లోని అనేక మందికి బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఎలాంటి కనీస బ్యాలెన్స్ లేకుండానే పొదుపు ఖాతా ప్రారంభించేందుకు పేటీఎం పేమెంట్ బ్యాంక్ అనుమతిస్తోంది. ఆన్‌లైన్ లావాదేవీలపైనా ఎలాంటి చార్జీలు లేవు. దీంతో అల్పాదాయ వర్గాలను ఇది బాగా ఆకర్షించే అవకాశం ఉంది. పొదుపు ఖాతా ప్రారంభించేటపుడు పూర్తి చేయాల్సిన ఆధార్ నంబర్ ఆధారిత వివరాలనూ ఈ ఎటిఎం ద్వారానే పూర్తి చేయవచ్చు. 'ప్రతి భారతీయుడికి బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తేవాలన్న మా లక్ష్యంలో ఇది తొలి చర్య' అని పేటీఎం బ్యాంక్ ఎండి, సిఇఒ రేణు సత్తి చెప్పారు.

హలో కర్రీ, ఫుడ్ అడ్వైజర్ ఒప్పందం

- జనవరిలో ఫుడ్ యాప్ విడుదల



రాజు భూపతి, కెరెన్ లీస్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్‌కు చెందిన ఫాస్ట్‌ఫుడ్ చెయిన్ హలో కర్రీ, యుకెకు చెందిన ఫుడ్ అడ్వైజర్ వ్యూహాత్మకంగా జట్టు కట్టాయి. మంగళవారం నాడిక్కడ హలోకర్రీ ఫౌండర్, సిఇఒ రాజు భూపతి, ఫుడ్ అడ్వైజర్ సిఇఒ కెరెన్ లీస్ మాట్లాడుతూ.. ఇందులో భాగంగా వచ్చే జనవరిలో ప్రత్యేకమైన ఫుడ్ యాప్‌ను విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈ యాప్ అభివృద్ధి కోసం ఇప్పటికే ఫుడ్ అడ్వైజర్ 5 లక్షల పౌండ్లను వెచ్చించగా వచ్చేరెండేళ్ల కాలంలో మరో 20 లక్షల పౌండ్లు ఇరు సంస్థలు పెట్టుబడులుగా పెట్టనున్నాయని రాజు భూపతి తెలిపారు. ఈ యాప్‌లో ఫుడ్, రెస్టారెంట్ల పూర్తి సమాచారంతో పాటు వంటకాలు అందుబాటులో ఉండటమే కాకుండా అభిరుచికి తగ్గట్టుగా ఏది బెస్ట్ అనేది వెల్లడిస్తుందని చెప్పారు. భారత్‌లో ఈ తరహా యాప్ అభివృద్ధి చేయటం ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. తొలుత ఈ యాప్‌ను భారత్, ఇంగ్లాడ్ మార్కెట్లో అందుబాటులోకి తీసుకురానున్నామని, తర్వాతి దశలో కెనడా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలకు విస్తరించనున్నట్లు ఫుడ్ అడ్వైజర్ సిఇఒ కెరెన్ లీస్ వెల్లడించారు. కంపెనీ ఇప్పటికే హైదరాబాద్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నెలకొల్పినట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ సెంటర్‌లో 20 మంది సిబ్బంది ఉండగా రానున్న రోజుల్లో ఈ సంఖ్యను వందకు చేర్చనున్నట్లు ఆయన తెలిపారు. ఆటోమేషన్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌పై ఈ సెంటర్ ప్రధానంగా దృష్టి సారించనుందని చెప్పారు. కాగా హలో కర్రీ ప్రస్తుతం హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరుల్లో కార్యకలాపాలు సాగిస్తోందని, విస్తరణలో భాగంగా పశ్చిమాసియా, అమెరికాలకు కార్యకలాపాలను విస్తరించనున్నట్లు సంస్థ ఫౌండర్ రాజు భూపతి వెల్లడించారు.

రూ.65.65 లక్షల కోట్లకు ప్రభుత్వ రుణభారం

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్) చివరినాటికి కేంద్ర ప్రభుత్వ రుణభారం రూ.65,65,652 కోట్లకు చేరుకుంది. జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో నమోదైన రూ.64,03,138 కోట్లతో పోలిస్తే 2.53 శాతం పెరిగింది. రెండో క్వార్టర్‌లో కేంద్రం రూ.1.89 లక్షల కోట్ల విలువైన సెక్యూరిటీలను జారీ చేసింది.

సోలార్ ప్యానల్స్ ఉత్పత్తిలోకి బాబా రాందేవ్

- రెండు నెలల్లో నోయిడాలో ఉత్పత్తి ప్రారంభం



న్యూఢిల్లీ: పతంజలి ఆయుర్వేద్ కంపెనీ ద్వారా వినియోగ వస్తువుల (ఎఫ్‌ఎంసిజి) మార్కెట్‌ను షేక్ చేసిన యోగా గురువు బాబా రాందేవ్, మరో సరికొత్త ఉత్పత్తి రంగంలోకి ప్రవేశిస్తున్నారు. ఈసారి ఏకంగా సౌర విద్యుదుత్పత్తికి అవసరమైన ఫలకల (ప్యానెల్స్) తయారీకి సిద్ధమయ్యారు. ఇందుకోసం గ్రేటర్ నోయిడాలో అడ్వాన్స్ నేవిగేషన్ అండ్ సోలార్ టెక్నాలజీస్ అనే కంపెనీని కొనుగోలు చేసింది. దాదాపు రూ.100 కోట్ల పెట్టుబడితో ఏటా 120 మెగావాట్ల సౌర విద్యుత్ పరికరాలు ఉత్పత్తి చేసేలా ఈ కంపెనీని అత్యాధునికంగా తీర్చిదిద్దుతోంది. మరో రెండు నెలల్లో ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభమవుతుందని అంచనా. 'స్వదేశీ ఉద్యమంలో భాగంగానే సౌర విద్యుదుత్పత్తి పరికరాల రంగంలోకి ప్రవేశిస్తున్నాం. దీంతో దేశంలోని ప్రతి ఇల్లు తనకు అవసరమైన విద్యుత్‌ను తానే ఉత్పత్తి చేసుకోగలుగుతుంది. మేము దాన్ని సాధ్యం చేయబోతున్నాం' అని పతంజలి ఆయుర్వేద్ కంపెనీ ఎండి ఆచార్య బాలకృష్ణ చెప్పారు.

చైనాకు చెక్

ఇప్పటి వరకు ఈ మార్కెట్లో చైనా కంపెనీలదే హవా. అమెరికా, ఇయు దేశాల్లో తిరస్కరించిన సోలార్ ఫలకాలను చైనా కంపెనీలు భారత్‌లోకి చౌకగా డంప్ చేస్తున్నట్టు ఎప్పటి నుంచో ఆరోపణలు వినిపిస్తున్నాయి. చైనా, తైవాన్, మలేషియా దేశాల డంపింగ్‌తో దేశీయ పరిశ్రమ మనుగడకు ప్రమాదం ఏర్పడిందని ఇండియన్ సోలార్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐఎస్ఎంఎ) ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ ఏడాది జూలైలో కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన యాంటీ డంపింగ్ అండ్ అలైడ్ డ్యూటీస్ డైరెక్టర్ జనరల్ (డిజిఎడి) దర్యాప్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో పతంజలి ఆయుర్వేద్ సోలార్ ప్యానెల్స్ ఉత్పత్తికి సిద్ధమవడం విశేషం. ఎఫ్ఎంసిజి ఉత్పత్తుల్లానే ఈ విషయంలోనే బాబా రాందేవ్ పేరు తన ఉత్పత్తులకు మంచి పేరు, మార్కెట్ తెచ్చిపెడుతుందని పతంజలి ఆయుర్వేద్ భావిస్తోంది.



బ్రాండ్ ఇండియా కోసం వ్యూహాత్మకమైన నవకల్పనలను ప్రవేశపెట్టినందుకు ఎన్‌సిసి లిమిటెడ్.. ఇండివుడ్ బిల్డ్ ఇన్ ఇండియా ఎక్సలెన్స్ అవార్డును గెలుచుకుంది. సౌదీ ఆరామ్‌కో సీనియర్ అడ్వైజర్ మహమ్మద్ ఇబ్రహీం అల్ ఖతానీ నుంచి ఎన్‌సిసి కార్పొరేట్ కమ్యూనికేషన్ ప్రతినిధులు పిఎల్ మురారి, ఫిలిప్ జాషువా, కంపెనీ హెడ్ హెచ్ఆర్ నారాయణ రావు ఈ అవార్డును అందుకున్నారు.

ప్రభుత్వాలూ జాగ్రత్త!

విమానాశ్రయాల ప్రైవేటీకరణపై ఐఎటిఎ చీఫ్ అలెగ్జాండర్ జునియాక్ హెచ్చరిక



జెనీవా (స్విట్జర్లాండ్): ప్రపంచవ్యాప్తంగా విమాన రంగంలో మౌలిక వసతుల లేమిపై హెచ్చరించిన ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఎటిఎ) చీఫ్ అలెగ్జాండర్ డి జునియాక్.. విమానాశ్రయాల ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వాలు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఎందుకంటే, ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణ ఆశించిన ప్రయోజనాలు కల్పించలేకపోతున్నదని అన్నారు. భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా పలు ఎయిర్‌పోర్టులు విమాన సంస్థలకు స్లాట్స్ కేటాయింపు సమస్యలతో సతమతమవుతున్నాయని జునైయాక్ అన్నారు. విమానాశ్రయాల నిబంధనల విషయంలో దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యమివ్వాలన్నారు. ఐఎటిఎ 275 ఎయిర్‌లైన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నది. ప్రపంచవ్యాప్త ఎయిర్ ట్రాఫిక్‌లో ఈ సంస్థలదే 83 శాతం వాటా.

ఐఎటిఎ గ్లోబల్ మీడియా డే సందర్భంగా జునియాక్ మాట్లాడుతూ.. విమాన రంగ వృద్ధికి అనుగుణంగా మౌలిక వసతుల నిర్మాణం జరగడం లేదని, దాంతో విమానాశ్రయాల్లో స్లాట్ల కేటాయింపు సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. విమానాశ్రయాలను సమర్థవంతంగా నిర్వహించడంలో స్లాట్ల కేటాయింపే కీలకమన్నారు. తీవ్ర కొరత ఉన్నందున స్లాట్ల కేటాయింపు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా జరగాలని ఐఎటిఎ డైరెక్టర్ జనరల్, సిఇఒ అయిన జునియాక్ సూచించారు. భారత్ విషయానికొస్తే.. అత్యంత రద్దీగా ఉండే ఢిల్లీ, ముంబై విమానాశ్రయాలు స్లాట్ల సమస్యను ఎదుర్కొంటున్నాయి.

ఈ ఏడాదిలో ప్రపంచవ్యాప్తంగా విమాన సంస్థలు 400 కోట్లకు పైగా ప్రయాణికులను గమ్యాలకు చేర్చవచ్చని, 6 కోట్ల టన్నులకు పైగా సరుకును సరఫరా చేయవచ్చని అంచనా. విమాన సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఎయిర్‌పోర్టుల సామర్థ్యం పెరగాలనే మేము కోరుకుంటున్నామని జునియాక్ పేర్కొన్నారు. నాణ్యత, సాంకేతికత పరంగా వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగా విమానాశ్రయాల సామర్థ్యం పెంచాలని, అయితే సేవలు అందుబాటు ధరల్లో ఉండటం ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

రూ.2.5 లక్

	సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం		వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
	32802.44	10118.25	29245	30	37710	64.38	62.21
	67.28	9.50	ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)		20		

యమహా సూపర్‌బైక్ సరికొత్తగా...



ధర రూ.20.7 లక్షలు

న్యూఢిల్లీ: ఇండియా యమహా మోటార్ తాజాగా సూపర్‌బైక్ మోడల్ వైజెడ్ఎఫ్-ఆర్1'లో అప్‌డేటెడ్ వెర్షన్‌ను లాంచ్ చేసింది. ఈ బైక్ ధర రూ.20.73 లక్షలు (డిల్లీ ఎక్స్‌షోరూమ్) ఈ బైక్‌ను దిగుమతి చేసుకొని భారత మార్కెట్లో విక్రయిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఈ బైక్‌లోని 998 సిసి సామర్థ్యంతో కూడిన ఇంజన్ గరిష్ఠంగా 200 హార్స్‌పవర్‌ను సృష్టించగలదు. దేశీయ సూపర్‌బైక్‌ల మార్కెట్లో సంస్థను మరింత బలోపేతం చేసేందుకు ఈ మోడల్ దోహదపడనుందని యమహా మోటార్ ఇండియా సేల్స్ విభాగ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాయ్ కురియన్ అభిప్రాయపడ్డారు. సూపర్‌స్పోర్ట్ సెగ్మెంట్‌లో మార్కెట్ వాటాను మరింత పెంచుకోవాలని అనుకుంటున్నట్లు రాయ్ చెప్పారు.

ఎక్స్‌యువి500లో పెట్రోల్ వేరియెంట్

ధర రూ.15.49 లక్షలు



న్యూఢిల్లీ: దేశీయ వాహన సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా.. స్పోర్ట్స్ యుటిలిటి వెహికిల్ (ఎస్‌యువి) 'ఎక్స్‌యువి500'లో పెట్రోల్ వేరియెంట్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ వాహన ధరను రూ.15.49 లక్షలుగా (డిల్లీ షోరూం) నిర్ణయించారు. ఈ వేరియెంట్ 6 స్పీడ్ ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్ ఫీచర్‌తో మాత్రమే అందుబాటులో ఉండనుంది. దీనిలోని 2.2 లీటర్ ఎంహాక్ పెట్రోల్ ఇంజిన్ 140 హార్స్‌పవర్‌ను సృష్టించగలదు. ఎక్స్‌యువిలో పెట్రోల్ వేరియంట్‌లో స్టాటిక్ బెండింగ్ హెడ్‌లైట్స్, క్రూయిజ్ కంట్రోల్, పుష్ బటన్ స్టార్ట్‌తోపాటు పలు అధునాతన ఫీచర్లను పొందుపర్చినట్లు మహీంద్రా వెల్లడించింది.

హోండా గోల్డ్ వింగ్ బుకింగ్స్ షురూ..

ధర రూ.26.85 లక్షలు



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి 7జినెస్): హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా లిమిటెడ్.. సరికొత్త బైక్ ఆల్ న్యూ గోల్డ్ వింగ్ 2018 బుకింగ్‌లను ప్రారంభించింది. ఈ టూరింగ్ బైక్ ధర రూ.26.85 లక్షలు (డిల్లీ ఎక్స్‌షోరూమ్). డ్యూయల్ క్లచ్ ట్రాన్స్‌మిషన్ (డిసిటి) టెక్నాలజీతో గోల్డ్ వింగ్‌ను తీసుకువచ్చినట్లు హోండా తెలిపింది. 4 రైడర్ మోడ్స్, హోండా సెలక్ట్ బుల్ టార్క్యూ కంట్రోల్ (హెచ్ఎస్‌టిని), హిల్ స్టార్ట్ అసిస్ట్ (హెచ్ఎస్ఎ), సింగిల్ షాక్‌తో డబుల్ వాష్‌బోన్ ఫ్రంట్ సస్పెన్షన్ ఈ బైక్ ప్రత్యేకతలు.

నష్టాల్లో సెన్సెక్స్



67 పాయింట్లు డౌన్

ముంబై : ఆర్7ఐ విధాన సమీక్ష సమావేశాల నేపథ్యంలో మార్కెట్లో హడవుడి పెద్దగా కనిపించలేదు. ఇన్వెస్టర్లు వేచిచూసే ధోరణిలో పడ్డారు. గురువారం ఆర్7ఐ వడ్డీ రేట్లపై తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది. ఆర్7ఐ వడ్డీ రేట్లను ప్రస్తుతానికి యథాతథంగానే కొనసాగించే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. సెన్సెక్స్ ఉదయం ట్రేడింగ్ ప్రారంభంతోనే నష్టాల్లోకి వెళ్లింది. దాదాపు అన్ని విభాగాల్లోనూ షేర్లు అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకోవడంతో సెన్సెక్స్ ఒక దశలో 32682 పాయింట్ల కనిష్ఠ స్థాయిని తాకింది. ఆఖరులో ఎంపిక చేసిన షేర్లలో జరిగిన కొనుగోళ్ల వల్ల సెన్సెక్స్ కోలుకొని 67 పాయింట్ల నికర నష్టంతో 32802 వద్ద ముగిసింది. నిఫ్టీ 9.5 పాయింట్ల నష్టంతో 10118 వద్ద ముగిసింది. ఇటీవల కాలంలో మెరుపులా దూసుకుపోయి కరెక్షన్ కారణంగా భారీగా పడిపోయిన పిఎస్‌యు బ్యాంకు షేర్లపై ఇన్వెస్టర్లలో ఆసక్తి కనిపించింది. ఈ ఒక్క పాజిటివ్ అంశం మినహా మార్కెట్‌ను పూర్తిగా ప్రతికూల వాతావరణమే కమ్మేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధి రేటు 6.7 శాతం మాత్రమే ఉంటుందని అంతర్జాతీయ రేటింగ్ సంస్థ ఫిచ్ వేసిన అంచనాలు కూడా మార్కెట్‌లో హుషారును దెబ్బతీశాయి. గతంలో ఫిచ్ జిడిపి వృద్ధి రేటును 6.9 శాతంగా అంచనా వేసింది. మరోవైపు జిఎస్‌టి అమలు తర్వాత సర్వీసుల రంగంలో మందగమనం ఉన్నట్టుగా వెలువడిన అంచనాలు కూడా మార్కెట్‌ను అప్రమత్తం చేశాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో గురువారం నాడు ఆర్7ఐ వెల్లడించే పరపతి విధానం, గుజరాత్ ఎన్నికల ఫలితాలు.. మధ్యకాలికంగా మార్కెట్ గమనాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది. ప్రస్తుతానికైతే మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు నికర విక్రేతలుగా, దేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు నికర కొనుగోలుదార్లుగా ఉన్నారు.

- సెన్సెక్స్ షేర్లలో హీరోహోండా, విప్రో, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, డాక్టర్ రెడ్డీస్, ఒఎన్‌జిసి, పవర్‌గ్రిడ్, బజాజ్ ఆటో, ఎల్‌అండ్‌టి భారీగా నష్టపోయాయి.
- ఎస్7ఐ మాత్రం ఏటికి ఎదురీది 2 శాతం లాభపడింది. భారతి ఎయిర్‌టెల్ కూడా లాభాలతో ముగిసింది.
- మార్కెట్ స్థూలంగా నష్టాల్లోనే ఉన్నప్పటికీ ఎన్ఎస్ఇలో మంగళవారం నాడు 40 షేర్లు ఇంట్రాడేలో 52 వారాల గరిష్ఠ స్థాయిని తాకాయి.

ఎక్కడి రేట్లు అక్కడేనా!

మొదలైన ఆర్‌బిఐ పరపతి విధాన సమీక్ష సమావేశం.. వడ్డీ రేట్లపై నేడు ప్రకటన



ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు ఐదో ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష మొదలైంది. కీలక వడ్డీ (రెపో) రేట్లపై నిర్ణయం తీసుకునేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్7ఐ) గవర్నర్ ఉర్జిత్ పటేల్ అధ్యక్షతన మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి) మంగళవారం నాడు భేటీ అయింది. బుధవారం ఉదయం మధ్యాహ్నానికి ఆర్7ఐ పరపతి సమీక్ష నిర్ణయాలను ప్రకటించనుంది. ఈసారి సమీక్షలోనూ ఎంపిసి వడ్డీ రేట్లను యథాతథంగానే కొనసాగించవచ్చని, ద్రవ్యోల్బణం నియంత్రణపైనే ప్రధానంగా దృష్టి సారించవచ్చని విశ్లేషకులు అంటున్నారు. ద్రవ్యోల్బణం పెరుగుదల ఆందోళనలతో అక్టోబరులో నిర్వహించిన పరపతి సమీక్షలోనూ ఆర్7ఐ వడ్డీ రేట్లను యాథాతథంగా కొనసాగించింది. పైగా ఈ ఆర్థిక సంవత్సరానికి వృద్ధి అంచనాను 6.7 శాతానికి తగ్గించింది. ఆగస్టు సమీక్షలో మాత్రం రెపో రేటును 0.25 శాతం తగ్గించి 6 శాతానికి పరిమితం చేసింది. దాంతో రెపో రేటు ఆరేళ్ల కనిష్ఠానికి జారుకున్నట్లయింది.

ముమ్ముందు నెలల్లో రిటైల్ ధరాఘాతం మరింత పెరిగే అవకాశాలున్నందున ఆర్7ఐ ఈసారి కూడా రెపో రేట్లను మార్చకపోవచ్చని బ్యాంకర్లు, ఆర్థిక నిపుణులు అభిప్రాయపడారు. వాణిజ్య మండళ్లు మాత్రం వడ్డీ రేట్లను మరిం త తగ్గించేందుకు ఇదే మంచి తరుణమని అంటున్నాయి. "ఇన్వెస్టర్లలో భారత్‌పై విశ్వాసాన్ని మరింత పెంచేందుకు ఇదే మంచి అవకాశం. వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా సెంటిమెంట్‌ను మెరుగుపర్చేందుకు సరైన సమయం" అని ఫిక్కీ ప్రెసిడెంట్ పంకజ్ పటేల్ అభిప్రాయపడ్డారు.

అక్టోబరులో టోకు ధరల ద్రవ్యోల్బణం ఆరు నెలల గరిష్ఠ స్థాయి 3.59 శాతానికి ఎగబాకగా.. రిటైల్ ధరల ఆధారిత ద్రవ్యోల్బణం ఏడు నెలల గరిష్ఠమైన 3.58 శాతానికి చేరుకుంది. గరిష్ఠ స్థాయి ఆహార ధరల కారణంగా నవంబర్ నెలకు రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్7ఐ నియంత్రణ లక్ష్యమైన 4 శాతం ఎగువకు చేరుకోవచ్చని జపాన్ బ్రోకరేజీ సంస్థ నోమురా అభిప్రాయపడింది. "ఈసారి సమీక్షలోనూ ఆర్7ఐ వడ్డీ రేట్ల విషయంలో కఠినంగానే వ్యవహరించవచ్చు. ఈ ఆర్థిక సంవత్సరం చివరివరకు రేట్లను యథాతథంగానే కొనసాగించవచ్చు" అని తాజా నివేదికలో పేర్కొంది. వచ్చే ఏడాది బేస్ ఎఫెక్ట్ ప్రభావంతో ద్రవ్యోల్బణం క్రమంగా ఎగబాకుతూ జూన్‌కల్లా 5.3 శాతానికి చేరుకోవచ్చని అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజం మోర్గాన్ స్టాన్లీ అంచనా వేస్తున్నది.

ఈ ఏడాదిలో బ్రెంట్ క్రూడ్ 60 డాలర్ల స్థాయిలో ఉంటే ద్రవ్యోల్బణం పెరిగినప్పటికీ వడ్డీ రేట్లపై ప్రభావం చూపకపోవచ్చని, 70-75 డాలర్లకు చేరితే మాత్రం ఆర్7ఐ వడ్డీ రేట్లను మళ్లీ పెంచాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చని యు7ఎస్ అభిప్రాయపడింది. నవంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.2-4.4 శాతంగా, టోకు ద్రవ్యోల్బణం 3.6-3.7 శాతంగా ఉండవచ్చని డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ (డి అండ్ 7) అంచనా వేస్తున్నది.

■ సెంచురీ టెక్స్‌టైల్స్ అండ్ ఇండస్ట్రీస్‌లో 231 కోట్ల రూపాయల విలువైన 18 లక్షల షేర్లను కామ్‌డెన్ ఇండస్ట్రీస్ విక్రయించింది. ఓపెన్ మార్కెట్ లావాదేవీల ద్వారా ఈ షేర్లను కామ్‌డెన్ విక్రయించినట్లు 7ఎస్ఇ బల్క్ డీల్ డేటా వెల్లడించింది. 1.59 శాతం వాటాలకు సమానమైన 17.85 లక్షల సెంచురీ షేర్లను కామ్‌డెన్ విక్రయించిందని తెలిపింది. ఒక్కో షేరును సగటున 1,295.50 రూపాయలకు విక్రయించిందని 7ఎస్ఇ గణాంకాలు వెల్లడించాయి.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	30,070	30,130	30,070	30,150	29,180
క్రితం ముగింపు	30,100	30,120	30,080	30,150	29,170
22 క్యారెట్లు	28,840	28,000	27,660	27,900	27,790
క్రితం ముగింపు	28,870	28,000	27,670	27,970	27,780
వెండి (కిలో)	38,800	39,200	38,700	38,900	40,500
క్రితం ముగింపు	38,900	39,200	38,900	39,000	40,600

లిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.70 — **నెక్ (100 గుడ్లు)**

హైదరాబాద్	410.00	చిత్తూరు	428.00
వరంగల్	410.00	చెన్నై	435.00
విజయవాడ	388.00	నమక్కల్	425.00
గోదావరి	388.00	బెంగళూరు	435.00
విశాఖపట్నం	388.00	ముంబై	455.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — **వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్**

హైదరాబాద్	78.00	విజయవాడ	78.00
కరీంనగర్	79.00	గుంటూరు	79.00
వరంగల్	78.00	ఒంగోలు	80.00
మహబూబ్‌నగర్	78.00	చిత్తూరు	72.00
కర్నూలు	78.00	నెల్లూరు	82.00
విశాఖపట్నం	76.00	అనంతపురం	77.00
గోదావరి	77.00		

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.46	67.79
పౌండ్	78.71	91.30
యూరో	69.41	80.51
ఆస్ట్రేలియా డాలర్	44.65	51.67
బహ్రెయిన్ దినార్	158.33	181.44
కువైట్ దినార్	175.80	218.84
ఒమని రియాల్	155.16	177.38
సౌదీ రియాల్	15.54	18.43
సింగపూర్ డాలర్	43.44	51.45
యుఎఇ దిరమ్	15.91	18.60

మద్దతు స్థాయిల వద్ద రికవరీ

నిఫ్టీ ప్రారంభంలోనే బలహీనతను ప్రదర్శించి తదుపరి మద్దతు స్థాయిలైన 10080 తాకి రికవరీ కనబరిచింది. ఈ స్థాయిల వద్ద మద్దతు లభించినప్పటికీ డే గరిష్ఠ, కనిష్ఠ స్థాయిల మధ్య మార్కెట్ కదలాడి అనిశ్చితిగా క్లోజైంది.

మార్కెట్ ప్రస్తుతం 50 రోజుల చలన సగటుకు దిగువన ఉంది. స్వల్పకాలిక అప్‌ట్రెండ్ కోసం రానున్న రోజుల్లో ఈ స్థాయిలకు ఎగువన బౌన్స్ బ్యాక్ అయ్యే సంకేతాలను సూచిస్తోంది. 100 రోజుల చలన సగటు వద్ద మద్దతు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

బుధవారం స్థాయిలివే...
నిరోధం: 10200 మద్దతు: 10080

- తదుపరి రికవరీ సాధిస్తే 10200 వద్ద నిరోధ స్థాయిలుంటాయి. ఈ స్థాయిలకు ఎగువన క్లోజయితే స్వల్పకాలిక అప్‌ట్రెండ్‌ను సూచిస్తుంది.

టెక్ వ్యూ

- తదుపరి ప్రధాన నిరోధం 10350
- ఒకవేళ ఏదేనీ కరెక్షన్‌ను లోనయితే మద్దతు స్థాయిలకు దిగువన రక్షణకోసం రికవరీ కావాల్సి ఉంటుంది.
- మద్దతు స్థాయిల దిగువకు చేరితే స్వల్పకాలిక బలహీనతను సూచిస్తుంది. తదుపరి మద్దతు స్థాయి 9950

■ వి.సుందర్ రాజా

ప్రారంభ, మిడ్ సెషన్ బెటర్

ఆస్ట్రో వ్యూ

తిథి: మార్గశిర కృష్ణ తదియ **నక్షత్రం:** పునర్వసు

అశ్విని, మఖ, మూల నక్షత్ర జాతకులు, కర్కాటకం, వృశ్చిక రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

టెండ్ మార్పు వేళలు: 11.07

ధోరణి: గ్రహగతులను బట్టి బెటర్‌గా ప్రారంభమై 10 గంటల వరకు అదే ధోరణిలో ట్రేడవుతూ ఆ తర్వాత 11.50 వరకు నిలకడ/నిస్తేజంగా సాగుతుంది. 1.25 నుంచి మళ్లీ బెటర్‌గా సాగుతూ 3 గంటల వరకు మళ్లీ నిస్తేజంగా మారే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం: నిఫ్టీ ఫ్యూచర్స్ 9.20 గంటలకు ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్ లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 10 గంటల కల్లా క్లోజ్ చేసుకోవాలి. 10.15 తర్వాత ఎటిపి కన్నా ఎగువన ట్రేడవుతుంటే షార్ట్ పొజిషన్లు తీసుకుని వాటిని 11.45 గంటలకు ముగించుకోవాలి. ఒకవేళ 12 గంటలకు ఎటిపి కన్నా ఎగువన ట్రేడవుతుంటే సరైన స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 1.15 కల్లా క్లోజ్ చేసుకోవాలి. 1.30 తర్వాత ఎటిపి కన్నా దిగువన ట్రేడవుతుంటే సరైన స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 3 గంటల కల్లా వాటిని ముగించుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు: 10160, 10195, మద్దతు స్థాయిలు: 10080, 10045

గమనిక: ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి www.thefinanciala strologer.blogspot.in

ACI INFOCOM 8.05(8.05)871719
ADITYA SPIN. 8.51(8.9)880
AGRO TECH FO 590.15(595.45)11965
AISHWARYA TE 5.84(5.81)2630
ALPHAGEO (I) 928.85(963.65)24680
ALU FLUORIDE 130.45(124.6)30893
AMAR RAJA BA 776.3(764.2)21499
ANDHRA BANK 61.85(61.75)157110
ANDHRA CEMEN 11.54(11.7)15270
ANDHRA PETRO 53.05(53.9)69882
ANJANI PORTL 235.05(241.45)1045
ASTRA MICRO 111.9(113.45)50105
AUROB.PHARMA 669.7(673.9)80972
AVANTEL LTD 364.4(371.95)8687
AVANTI FEEDS 2578.15(2563.9)9153
B.N.RATHI SE 41.35(41.15)42212
BALAJI AMINE 642.75(632.6)115562
BAMBINO AGRO 227(229.15)618
BARTRONICSIN 14.82(15.32)26159
BHAGIRA.CHEM 300(302)1460
BHAGYA INL 55.6(55.35)338563
BHARATFIN 994.75(982.85)259135
BNR UDYOG 25.4(25.1)908
CAMBRIDGE 73.05(73.15)1990
CAT TECHN. .67(.64)8766
CCHHL 15.14(15.29)261205
CCL PRODUCTS 312.45(313.95)1875
CELESTIAL 20.25(20.85)20738
CIL SECURITS 31.8(30.8)2369
COROM INTER 504.2(514.9)5658
CUBEX TUBING 29.8(31.35)3811
CYBERMATE 4(4.03)93478
CYIENT 580.8(577.25)8077
DANLAW TECH. 82.6(86.4)9674
DHAN ROTO SP 26.4(26.3)5250
DIAMONPOWER 17.35(17.45)37950
DIVI'S LAB. 1023.95(1032.55)27886
DIVYA.GRANIT 95.15(99.7)608
DQ ENT 20(22)96746
DR.REDDY'S 2210.35(2241.05)25001
EMPEE SUGARS 4(3.95)2428
EVEREST ORG. 135.1(135.65)949
FACOR ALLOYS 3.61(3.69)251632
FIRSTOBJ 15.5(15.3)2233
GATI LTD. 131.45(133.25)257307
GAYATRI PROJ 217.5(209.7)21326
GENNEX LAB 4.38(4.41)145386
GMR INFRASTR 17.2(17.3)1222907
GODAVARI DRU 35.3(36.55)1114
GOLDST INFRA 190.85(195.1)51367
GRANULES (I) 125.2(125.35)76204
GVK POWERINF 14.9(14.9)400147
HBL P SYS 62(63.25)147587
HERITGFOOD 763.9(759.3)2775
I.C.S.A. IND 2.5(2.55)1280
INCAP LTD. 82(82.6)1004
IPAPPM 288.05(289.95)1552
IVRCL LTD 4.26(4.29)68238
KAKATIYA CEM 390.85(401.85)7178
KAKATIYA TEX 3.23(3.23)69
KALLAM SPG. 22.55(23.2)13131
KAVERI SEED 522.8(531.65)23973

7ఎస్‌ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు BSE

KCP LTD 121.55(119.7)566163
KERNEX MICRO 45.85(47.25)4464
KNR CONST 275.45(271.8)13772
KREBS BIOCHM 111.85(107.55)1430
LANCO INFRA .89(.92)1801221
LOKESH MACH 69.1(69.8)8998
MADHUCON PRJ 33.9(31.85)114506
MOLD-TEK TEC 70.15(72.3)39085
MOSCHIP SEMI 37.05(37.05)46468
MSR INDIA 37.7(37.2)309024
N C L IND. 239.5(241.2)12944
NACLIND 43.65(44.4)9799
NATCO PHARM 945.5(942.15)13531
NCC 118.35(119.45)415299
NEHA INTER. 7.32(7.58)23816
NETTLINX LTD 66.95(69.85)24453
NEULAND LAB. 882.1(912.85)8129
NIHAR INFO 13.78(14.5)546
NILE LTD. 859.2(858.2)2479
NTL 4.41(4.42)2200
OIL COUNTRY 47.05(46.9)3290
PADMALAYA TE 6.14(6.13)19953
PALRED 98.45(96)625
PANYAM CEMEN 64.35(64.4)9670
PENNAR STEEL 63.8(63.9)51755
PFL INFOTECH 6.5(6.8)1470
PHYTOCHEM I. 53(53.7)255
PITTI LAMIN. 84.8(80.95)111263
POKARNA LTD 223.65(226.9)3062
PRAJAY ENGS. 10.27(10.66)9452
PREMIER EXPL 382.7(381.5)4228
PRISM CEMENT 112.45(110.4)17880
RAIN 348.65(347.2)573647
RAJ PACKAGIN 40.5(39.5)1131
REG.CERAMIC 4.62(4.61)300
RESTILE CER. 7.09(6.8)13892
SAGAR CEM. 819.8(849.55)2875
SAMKRG PIST. 337.05(343.7)8043
SAMPRE NUTRI 48.5(48)2194
SANGHI IND. 111.65(115.65)60773
SATVAH.ISPAT 34.7(35.35)7357
SAVEN TECHNO 22.2(22.4)506
SMPL 1.47(1.49)6776
SMS PHARMACE 109.3(107.8)22531
SREE RAYALA 227.5(232.3)4399
STEEL EXCH 60.85(67.6)4367
SUJANA INDUS .92(.92)74604
SURANATP 5.84(5.74)8413
SURYACHAKRA .85(.84)6756
SURYAMBA SP 67.5(67.15)650
SURYAVA SPIN 8.25(7.86)14
SURYLAK.COTT 89.2(90)5393
SUVEN LIFE S 190.55(191.65)17624
TAJ GVK HOTL 167.8(172.7)3114
TANLA 32.85(33.9)132385
TRANSCORP IN 36.9(36.85)5530
TRANSGENE BI 2.11(2.19)3642
TRANSPORT CO 295.35(297.7)3603
USHER AGRO 7.93(8.06)21522
VICEROY HOTE 16.8(16.95)42072
VIJAY TEXTIL 43.7(44.5)1714
VIMTA LABS 161.8(159.55)142916
VIRAT CRANE 46(47.65)2614
VIRINCHI 121.3(115.55)67090
VISAKA IND. 611.75(627.05)4570
VISTA PHARMA 44.45(44.85)27003
VIVIMED LABS 113.9(114.9)31518
VST INDUS. 3150(3215.35)67
WATERBASE 169.65(163.4)194893
XLENERGY 2.62(2.5)1226
YBRANTDIGI 5.35(5.47)2720994
ZEN TECH 104(101.4)113516
ZENOTECH 48.45(50.05)29962

ఎన్ఎస్ఇ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా NSE

AARTIDRUGS 558(557.5)5536
AARTIIND 883.1(890.65)11400
ABAN 194(197.45)497889
ABB 1367.7(1383.9)23607
ABFRL 163.05(166.2)349989
ABGSHIP 14.1(14)28152
ACC 1698.2(1694.05)511893
ADANIENT 145.75(142.6)4720284
ADANIPORTS 388.85(388.15)5100915
ADANIPOWER 33.5(33.75)9699469
ADANITRANS 191.55(182.95)1363769
AEGISCHEM 245.8(232.85)431274
AHLUCONT 376.3(375.05)6043
AIAENG 1491.25(1480)22279
AJANTPHARM 1338.2(1339.5)117012
AKZOINDIA 1781.1(1791.9)3822
ALBK 74.85(74.6)1918816
ALLCARGO 176.95(180.3)361772
ALOKTEXT 3.35(3.5)1320037
AMARAJABAT 775.9(762.35)436303
AMBUJACEM 260.45(261.1)2016019
AMTEKAUTO 26.85(25.6)439352
ANANTRAJ 59.45(60.35)2470462
ANDHRABANK 61.55(61.9)2213925
APARINDS 760.65(772.5)18068
APLLTD 515.35(511.9)10158
APOLLOHOSP 1166.1(1156.45)860512
APOLLOTYRE 239.6(242.95)2816961
ARVIND 424.2(426.35)888402
ASHIANA 172.2(173.1)41182
ASHOKA 248.4(249.8)130889
ASHOKLEY 114.05(116.35)15039479
ASIANPAINT 1115(1121)702853
ASTRAL 834.2(833.3)39298
ASTRAZEN 1112.2(1113.1)6864
ATUL 2535.6(2545.2)4834
AUROPHARMA 668.95(673.4)1579351
AVANTIFEED 2578.75(2562.25)90121
AXISBANK 533.15(534.95)6167602
BAJAJ-AUTO 3163.9(3198.7)272147
BAJAJCORP 467.9(473.8)83891
BAJAJELEC 448.05(453.9)157055
BAJAJFINSV 5003.65(5056.8)154886
BAJAJHIND 15.15(15.15)2812916
BAJAJHLDNG 2896.6(2901.5)10380
BALKRISIND 2186.55(2096.85)284476
BALLARPUR 13.4(13.4)1120775
BALMLAWRIE 262.85(269.1)98155
BALRAMCHIN 157.7(152.8)2370935
BANKBARODA 170(170.1)10343172
BANKINDIA 184(185.3)4111276
BASF 1993.85(2021.9)9683
BATAINDIA 723.65(716.55)801283
BBTC 1489.4(1514.5)83146
BEML 1564.55(1606.6)574595
BERGEPAINT 251(251.5)1535764
BFUTILITIE 469.05(480.7)567303
BGRENERGY 130.7(131.7)65602
BHARATFIN 993.15(982.55)657607
BHARATFORG 696.8(675.3)2669145
BHARTIARTL 490.65(484.3)3843203
BHEL 90.15(90.75)4947369
BHUSANSTL 67.05(67.45)818556
BIOCON 512.85(512.75)14877514
BIRLACORPN 1127(1146.7)103272
BLISSGVS 191.15(190.6)178348
BLUEDART 4137.85(4154.3)3520
BLUESTARCO 750.75(742.45)43768
BOMDYEING 202.2(201.35)2881295
BOSCHLTD 19894.2(20103.4)51143
BPCL 500.9(496.2)2398200
BRFL 177.75(175.05)621197
BRIGADE 297.35(299.7)106774
BRITANNIA 4761.85(4763.25)100160
CADILAHC 424.55(424.15)605531
CANBK 373.85(367.25)2561139
CAPF 695.55(689.1)642959
CARERATING 1365.5(1357.2)97734
CASTEXTECH 5.3(5.15)910899
CASTROLIND 393.25(395.55)1324078
CCL 313.25(314.4)23661
CEATLTD 1720.05(1732.25)265791
CENTRALBK 77.8(78.25)182594
CENTURYPLY 305.55(309.35)217486
CENTURYTEX 1293.25(1288.9)655759
CERA 3716.8(3757.9)2673
CESC 989.75(981.75)324843
CHAMBLFERT 143.4(145)196597
CHENNPETRO 412.85(411.3)333706
CHOLAFIN 1305.55(1293.9)240597
CIPLA 596.45(596.7)979009
CLNINDIA 568.45(574.4)11024
COALINDIA 265.25(265.9)1277351
COLPAL 1032.65(1033.15)196195
CONCOR 1290.05(1296.35)121011
COROMANDEL 505.7(516.4)124592
CORPBANK 42.2(42.1)118992
COX&KINGS 250.8(254.45)116288
CRISIL 1803.65(1813.35)11413
CUB 179.8(175.75)923718
CUMMINSIND 869.85(858.95)368478
CYIENT 581.45(579.15)72217
DABUR 344.05(341.45)793096
DALMIABHA 3057.9(3079.9)99426
DBCORP 352.35(361.25)59385
DBREALTY 36(36.45)165128
DCBBANK 185.1(183.95)1248643
DCMSHRIRAM 564.7(559.1)193075
DEEPAKFERT 380.55(378.7)222998
DELTACORP 244.1(253.25)2177793
DEN 105.35(95.4)2550655
DENABANK 24.4(24.5)1138558
DHANUKA 690.15(696.35)12336
DHFL 596.65(590.65)3780450
DISHTV 80.55(79.35)3343522
DIVISLAB 1023.65(1034.45)389829
DLF 230.3(229)7958613
DREDGECORP 637.65(636.5)200332
DRREDDY 2209.35(2242.4)285781
DYNAMATECH 2027.3(2020.95)1026
ECLERX 1366.2(1384.15)5193
EDELWEISS 281.55(283.15)1881752
EICHERMOT 28928.8(29403.7)76113
EIDPARRY 355.55(364.1)110422
EIHOTEL 145.5(146.25)120469
ELECTCAST 33(33.1)443677
ELGIEQUIP 262.45(263.1)18626
EMAMILTD 1283.15(1294.55)41424
ENGINERSIN 183.85(181.85)1586982
EROSMEDIA 206.6(207.45)755304
ESCORTS 662.35(660.25)1459902
ESSDEE 51.45(49)253588
ESSELPACK 278.5(280.65)109859
EVEREADY 435.35(434.95)181957
EXIDEIND 202.55(203.8)1368002
FCONSUMER 57.8(57.85)2494260
FDC 211.8(212.4)35326
FEDERALBNK 108.05(106.4)9138509
FINCABLES 668.6(672.85)13555
FINPIPE 636.75(639.25)17719
FLFL 341.55(346.7)15354
FORTIS 150(148.35)4986710
FSL 40.45(39.95)3660799
GAIL 462.15(463.15)1878646
GATI 131.6(133.1)1012214
GDL 245.6(247.85)39154
GEPIL 687.15(676.4)10263
GESHIP 397.85(397.5)162594
GET&D 408.2(405.1)469840
GILLETTE 6696.8(6689.5)12690
GLAXO 2483.55(2464.25)7183
GLENMARK 544.75(541.2)1062651
GLOBOFFS 34.6(35.15)3482
GMDCLTD 161(163.65)101479
GMRINFRA 17.2(17.25)21597195
GODFRYPHLP 986.45(990.4)64157
GODREJCP 976.45(978.5)297149
GODREJIND 572.95(570.15)605444
GODREJPROP 709.15(718.6)68025
GPPL 139.05(138.85)161767
GRANULES 125.3(125.5)1282496
GREAVESCOT 118.35(119.1)222325
GREENPLY 330.2(310.15)106867
GRINDWELL 521.45(508.1)17012
GRUH 504.55(514.5)101650
GSFC 135.1(137.65)1531370
GSKCONS 6097.4(6096.9)2202
GSPL 204(204.5)248152
GUJFLUORO 900.1(907.05)76317
GUJGASLTD 846.05(859.85)34090
GULFOILLUB 1007.65(1025.65)5794
GVKPIL 15.1(15.05)1287473
HATHWAY 44.6(38.65)2179307
HAVELLS 506.35(511.9)714585
HCC 36.5(36.8)4438787
HCL-INSYS 53(52.25)7505859
HCLTECH 848(847.95)990049
HDFC 1679.5(1680.4)2444540
HDFCBANK 1820.45(1834.1)973340
HDIL 57.55(58.05)9977187
HEIDELBERG 154.7(154.1)118152
HEROMOTOCO 3520.55(3601.4)242868
HE



మెరీనా బీచ్‌లో అన్నాడీఎంకే మౌన ప్రదర్శన

అమ్మకు ఘన నివాళి

జనసంద్రమైన మెరీనా బీచ్.. వర్ధంతి సభకు పోటెత్తిన అభిమానులు

చెన్నై, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): తమిళనాడు మాజీ సీఎం జయలలిత ప్రథమవర్ధం సందర్భంగా అన్నాడీఎంకే నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మంగళవారం ఆమెకు ఘన నివాళి అర్పించారు. అన్నాసాలైలోని అన్నాదురై విగ్రహం నుంచి మెరీనాబీచ్‌లోని జయ సమాధి వరకు పార్టీ ఆధ్వర్యంలో భారీ మౌన ప్రదర్శన నిర్వహించారు. సీఎం పళనిస్వామి, డిప్యూటీ సీఎం పన్నీర్‌సెల్వం, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివ చ్చారు.నల్లదుస్తులతో ర్యాలీలో పాల్గొన్న నేతలు సమాధి వద్ద పుష్పాంజలి ఘటిం చారు. ఐక్యంగా నడచుకుంటామని, అన్నాడీఎంకే పాలనకు అండగా ఉంటామని, పార్టీ అభివృద్ధికి పాటుపడతామంటూ కార్యకర్తలతో పన్నీర్‌సెల్వం ప్రతిజ్ఞ చేయిం చారు. పార్టీకి అమ్మే శాశ్వత ప్రధాన కార్యదర్శి అన్నారు. పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎం.జి.రామచంద్రన్‌కూ నేతలు నివాళులర్పించారు. అన్నాడీఎంకే అసమ్మతి నేత టీటీవీ దినకరన్ కూడా అనుయాయులతో ర్యాలీగా వచ్చి జయకు అంజలి ఘటించారు. ప్రజలు కూడా వేలాదిగా తరలి వచ్చి కన్నీటి నివాళులర్పిం చారు.


'అమృత' వెనుక శశికళ!?

నెచ్చెలి ఆస్తుల కోసం శశికళ కొత్త ఎత్తుగడ?



చెన్నై, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత తన తల్లి అంటూ మీడియా ముందుకు వచ్చిన బెంగళూరు యువతి చెబుతున్న మాటల్లో వాస్తవముందా? ఈ విషయంపై మీడియా తల బద్దలు కొట్టుకుంటుంటే...తాజాగా మరో విషయం వెలుగు లోకి వచ్చింది. అమృత జయ కుతురా కాదా అన్నది పక్క నబెడితే, ఆమెను బయటకు తీసుకొచ్చింది మాత్రం అన్నాడీఎంకే మాజీ ప్రధాన కార్యదర్శి వీకే శశికళనని తేలిపోయింది. జయ ఆస్తుల కోసమే ఆమెను బయటకు తెచ్చారా? లేక నిజంగానే జయ కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేయాలను కున్నారా అనేది తేలాల్సి వుంది. జయ కుమార్తెను తానేనని, అవసరమైతే డీఎన్ ఏ పరీక్షలకు కూడా సిద్ధమంటూ అమృత గతంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రులకు లేఖ రాశారు. అటు నుంచి స్పందన లేకపోవడంతో ఆమె సుప్రీంకోర్టును ఆశ్ర యించారు. తనకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాలని కూడా ఆమె అభ్యర్థించారు. అయితే కర్ణాటక హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీం ఆదేశించడంతో ఆమె ఆ ప్రయత్నాల్లో వున్నారు. కాగా, సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌లో ఆమె మాటల్ని బలపరుస్తూ ఆమె బంధువులైన లలిత, రంజని సంతకాలు చేశారు. గతంలో లలిత మీడియాతో మాట్లాడేటప్పుడు...జయకు ఆడపిల్లకు జన్మనిచ్చిన మాట వాస్తవమేనని, జయ ప్రసవం సమయంలో ఆమె పక్కనే తమ దూరపు బంధు వైన రంజని వుందని చెప్పారు. అంతేగాక మూడునెలల క్రితం ఆమే అమృతను తీసుకొచ్చి జయ కుమార్తె అని తనకు పరిచయం చేశారని పేర్కొన్న లలిత..డీఎన్ ఏ పరీక్షలు నిర్వహిస్తే అసలు నిజాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. అయితే రంజని అనే మహిళ గతంలో పరప్పన అగ్రహారం జైల్లో శశికళతో భేటీ అయి నట్లు ఓ తమిళ పత్రిక రికార్డులను బయటపెట్టింది. ఈ రంజని జయలలిత తల్లి సంధ్యకు సమీప బంధువు. గతంలోనూ ఈమె పలుమార్లు పోయెస్‌గార్డెన్‌కు వచ్చివెళ్లేవారు. అంతేగాక శశికళకూ ఈమె పరిచయమే. వీరిద్దరూ పరప్పన అగ్ర హారం జైల్లో కలుసుకున్న తరువాత అమృత తెరవైకి రావడం చర్చనీయాంశ మైంది. ఇప్పుడెందుకు వీరు అమృతను ప్రపంచానికి పరిచయం చేయాలనుకు టున్నారనే దానిపై అనుమానాలు రేగుతున్నాయి. ఒకవేళ శశికళ నిజంగానే అమృతను బయటకు తీసుకురావాలంటే ఆమె ఖచ్చితంగా జయ కుమార్తె అయి వుంటుందని అన్నాడీఎంకేలోని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎందుకంటే జయ అంతరంగిక విషయాలు శశికళకు బాగా తెలుసు. అందువల్ల జయ కుమార్తె ఎవరన్నదానిపై ఆమెకే స్పష్టత ఎక్కువ. సికింద్రాబాద్ వెస్ట్‌మారేడుపల్లి రాధికా కాలనీలో వున్న 'శశికళ నటరాజన్ నిలయం'లో జయ కుమార్తె పేరుతో ఒక యువతి సుదీర్ఘకాలం జీవించినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ ఇల్లు శశికళ పేరుపైనే వుంది. అంటే జయ కుమార్తె ఎవరన్నది ఆమెకు బాగా తెలుసు. అయితే ఆమె సదుద్దేశంతో ఈ పనికి పూనుకున్నారా లేక జయ ఆస్తుల కోసమే ఈ పాచిక వేశారా అన్నది తేలాల్సి వుంది.

త్వరలో 'తేజ్'లో బిల్ పేమెంట్లు



న్యూఢిల్లీ, డిసెంబరు 5: గూగుల్ పేమెంట్ యాప్ 'తేజ్' మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటి దాకా బ్యాంకుల మధ్య లావాదేవీలు జరుపుకొనే వీలుండ గా త్వరలో విద్యుత్తు, వాటర్ బిల్ పేమెంట్లు, మొబైల్, డీటీహెచ్ రీచార్జ్‌లు కూడా చేసుకునే సౌలభ్యాన్ని కల్పించనున్నట్లు గూగుల్ ఇండియా ప్రకటించింది. ఈ యాప్ ద్వారా ఇప్పటి వరకు 14కోట్ల లావాదేవీలు జరిగినట్లు తెలిపింది.

పాక్‌లో ఓ గోడపై 'హిందూస్థాన్ జిందాబాద్'

పెషావర్, డిసెంబరు 5: పాకిస్థాన్‌లోని ఖ్యాబర్-పఖ్తుంఖ్వ ప్రావిన్స్‌లో సాజిద్ షా అనే యువకుడు తన ఇంటి బయట గోడలపై 'హిందూస్థాన్ జిందాబాద్' అని పెద్ద అక్షరాలతో రాశాడు. దేశాభిమానాన్ని దెబ్బతీసేలా ఉన్న ఆ నినాదాలను తొలగించాలని స్థానికులు కోరినా అతడు వినిపిం చుకోలేదు. దీంతో సదరు యువకుడిపై సోమవారం దేశద్రోహం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మా యాప్‌లు మంచివే: షేర్‌ఇట్, ట్రూకాలర్

న్యూఢిల్లీ, డిసెంబరు 5: షేర్‌ఇట్, ట్రూకాలర్ యాప్‌లు అత్యంత ప్రమాదకరమైనవని,మొబైల్‌లోని సమాచారాన్ని చైనా చేరవేస్తున్నాయనే వార్తలను ఆ కంపెనీలు ఖండించాయి. తమ యాప్‌లో వినియోగదారుల గోప్యతకే ప్రాధాన్యత ఇస్తామన్నాయి. చైనాకు చెందిన 40యాప్‌లతో భారత భద్రతా వ్యవస్థకు ప్రమాదం పొంచి ఉందని ఇటీవల నిఘావ ర్గాలు హెచ్చరించిన సంగతి తెలిసిందే.

ట్రంప్ 'బ్యాన్'కు అమెరికా సుప్రీంకోర్టు ఓకే!

వాషింగ్టన్, డిసెంబరు 5: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకు న్న అతిపెద్ద వివాదాస్పద నిర్ణయాన్ని ఆ దేశ సుప్రీంకోర్టు సమర్థించింది. 6ముస్లిం దేశాల నుంచి అమెరికాకు ప్రయాణాలను నిషేధిస్తూ(ట్రావెల్ బ్యాన్) జారీ చేసిన ఆదేశాల అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఏడాది జనవరిలో అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తొలివారంలోనే ట్రంప్ ఈ ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్, లిబియా, సిరియా, యెమన్, సోమా లియా, చాద్ దేశాల నుంచి అమెరికాకు రాకలను అడ్డుకున్నారు.

స్మార్ట్‌ఫోన్‌తో భూసార పరీక్షలు!


న్యూఢిల్లీ, డిసెంబరు 5: రైతులకు మేలుచేసేలా భూసార పరీక్షల కోసం కేంద్రం ప్రత్యేక మొబైల్ అప్లికేషన్‌ను రూపొందించింది. ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవం సందర్భంగా హరియాణాలోని జాజ్జర్‌లో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రాధామోహన్ సింగ్ "సాయిల్ హెల్త్" యాప్‌ను ఆవిష్కరించారు. భౌగోళిక సమాచార వ్యవస్థ ద్వారా భూసార వివరాలను ఈ యాప్‌లో పొందుపరిచారు.

వెయ్యి బీఎడ్, డీఎడ్ కళాశాలల మూత

న్యూఢిల్లీ, డిసెంబరు 5: దేశవ్యాప్తంగా వెయ్యి ఉపాధ్యాయ శిక్షణా సంస్థలను తక్షణమే మూసేయాలని ఉపాధ్యాయ విద్య జాతీయ మండలి (ఎన్‌సీటీఈ) ఆదేశించింది. మరో 3 వేల సంస్థలను పరిశీలనలో పెట్టిం ది. వాటికి కూడా మార్చిలో మూసివేత ఆదేశాలు ఇవ్వనున్నట్లు చెబుతు న్నారు. పలు మార్లు గుర్తు చేసినా తమ కార్యకలాపాల వివరాలు వెల్ల డిస్తూ అఫిడవిట్ సమర్పించనందుకు వాటిపైచర్యలు తీసుకున్నారు. దేశ వ్యాప్తంగా 16 వేల టీచర్ ఎడ్యుకేషన్ సంస్థలుండగా, 7 వేల సంస్థలు అన్ని నిబంధనలు పాటిస్తున్నాయి.

విద్యార్థులను దెబ్బతీసిన ట్రంప్

అమెరికా టాక్స్ బిల్‌తో పెరగనున్న ఫీజులు?.. మినహాయించిన ట్యూషన్ ఫీజుపై పన్ను



హైదరాబాద్, డిసెంబరు 5: అమెరికన్ సెనెట్ ఆమో దించిన పన్నుల సంస్కరణ బిల్లు- టాక్స్ కట్స్ అండ్ జాబ్స్ ఏక్ట్- అక్కడి విద్యారంగంపైనే గాక- అక్కడ చదువుకోడానికి వెళ్ళే ఇతర దేశాల విద్యార్థులపై కూడా కొంతమేర ప్రభావం చూపనుంది. కొత్త పన్నుల వ్యవ స్థలో- విద్యార్థులకు ఇచ్చే ఫీజు మినహాయింపుల మీద పన్ను వేశారు. మినహాయించిన ఫీజు మీద ఇన్నాళ్లూ పన్ను ఉండేది కాదు. ఇపుడు దాన్ని కూడా పన్ను పరి ధిలో చేర్చారు. దీని అర్థం- యూనివర్సిటీలు ఫీజులను పెంచే అవకాశాలున్నాయి. విద్యారంగ నిపుణులు కూడా కొత్త రూల్స్- ట్యూషన్ ఫీజుల పెంపుకు దారి తీస్తాయం టున్నారు. ముఖ్యంగా మాస్టర్స్ డిగ్రీ అభ్యసించేవారికి, రిసెర్చ్ స్కాలర్స్‌కు ఇది కొంత దెబ్బే. దాదాపు 1.65 లక్షల మంది విద్యార్థులపై దీని ప్రభావం పడుతుంది అమెరి కాలో చదువు కోసంచేరే విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఉంటుంది.. ట్యూషన్ ఫీజు కూడా ఉంటుంది. ట్యూషన్ ఫీజు కట్టేందుకు వారు కొత్తగా లోన్లు తీసుకోనే అవ సరం లేకుండా- లేబరేటరీల్లోనో లేక ఇతర విభాగాల్లోనో పార్ట్ టైమ్ పనిచేయడానికి అవకాశం ఇస్తారు. కొంద రిని టీచింగ్ పనిలోనూ పెడతారు. వీరు వారానికి 20 నుంచి 40 గంటల వరకూ పనిచేసే అవకాశముం టుంది. పని చేసినందుకు విద్యార్థులకు గంటకు 7 నుంచి 10 డాలర్ల వరకూ చెల్లిస్తారు. కొన్ని సార్లు ఓవర్ టైమ్ చేసే అవకాశం కూడా ఉంటుంది. ఉదాహరణకు ఒక విద్యార్థి వారానికి 40 గంటలు పనిచేస్తే- నెలకు 1600 డాలర్లు సంపాదించే అవకాశముంటుంది. నిజా నికి వీరు చేసేపని పెద్దగా ఏమీ ఉండదు. ఆఖరికి టీచింగ్ జాబ్‌లో నియమించిన వారికి కూడా- పాఠాలు చెప్పే పని నిరంతరం ఉండదు. కేవలం ఆ పని కోసం నియుక్తం చేస్తారంతే. విద్యార్థులు పార్ట్ టైం జాబ్ ద్వారా సంపాదించే (స్టైపెండ్) మొత్తాన్ని ట్యూషన్ ఫీజు కింద మినహాయించుకుంటారు. సింహభాగాన్ని విశ్వవిద్యాలయం వారే తిరిగి తీసుకుంటారు. అంటే ఓ స్టూడెంట్ సంపాదించే డబ్బు ప్రత్యక్షంగా ఏమీ కనబ డదు. ఒక అకౌంటు పుస్తకంలో నుంచి మరో అకౌంటు పుస్తకంలోకి జమ అయిపోతుంది. ఇన్నాళ్ళూ ఈ జమ అయిపోయిన మొత్తం మీద టాక్స్ ఉండేది కాదు. ఇపుడు పన్ను విధించడంతో యూనివర్సిటీలకు పిడుగు పాటు అయ్యింది. పన్నుల సంస్కరణల్లో ఈ అంశం ఉందని తెలిసిన నాటి నుంచి చాలా వర్సిటీలు తమ విద్యార్థి విభాగాల్ని అర్థించి- ఈ పన్ను విధింపుకు వ్యతి రేకంగా ఉద్యమిద్దాం కలిసి రండని ఒత్తిడి తెచ్చాయి. అయితే అదంత ఫలితాన్ని ఇవ్వలేదు.

స్టైపెండ్ కూడా గ్రాంట్ మాదిరే!

నిజానికి పెద్ద పెద్ద వర్సిటీలకు నాసా, ఎన్ఐహెచ్ లాంటి అగ్రశ్రేణి సంస్థలు ఏటా వందల కోట్ల డాలర్ల మేర గ్రాంట్లు ఇస్తూ రిసెర్చిని ప్రోత్సహిస్తాయి. ఈ స్టైపెండ్ కూడా ఓ రకంగా గ్రాంట్ లాంటిదే. తాము విద్యార్థులకు స్టైపెండ్ చెల్లిస్తున్నామని బయటకు ప్రచారం చేసుకోడానికే చాలా వర్సిటీలు దీన్ని వాడు కుంటాయి. తద్వారా ఆ డబ్బు మిగుల్చుకుంటాయి. ఇపుడు వీటిని పన్ను పరిధిలో చేర్చినందున- ఆ భారం తాము మోయకుండా విద్యార్థులపై మోపడా నికి గాను- ఫీజులను పెంచే అవకాశం ఉందని అంటున్నారు.

పదివేల డాలర్ల దాకా పెరుగుదల?

ఒక అంచనా ప్రకారం- ఫీజులు దాదాపు పదివేల డాలర్ల దాకా పెరగొచ్చు. " వర్సిటీల ల్యాబ్‌ల్లో, ఇతర విభాగాల్లో ఏడాది మొత్తం ఎవరూ పనిచేయరు. కానీ ఏడా దికి 10 వేల డాలర్ల వరకూ సంపాదించే విద్యార్థులు కూడా ఉన్నారు.." అంటారు కాలి ఫోర్నియా విశ్వవిద్యాల యంలో ఎంఎస్ చేస్తున్న రాగ. "పన్ను విధింపు ప్రభావం ప్రత్య క్షంగా కనిపించదు. కానీ విద్యార్థులకు ఇచ్చే రాయితీలపై పన్ను విధిస్తే- విశ్వవిద్యాలయాలు ఫీజులను పెంచుతాయి. దీని వల్ల ప్రతి విద్యార్థి ఫీజు పది వేల డాలర్ల వరకూ పెరిగే అవకాశం ఉంది. అని రాగ వివరించారు. అయితే విదేశీ విద్యార్థుల కంటే అమెరికన్ విద్యా ర్థులే ఎక్కువగా నష్టపోతారని ఓ అంచనా.

మన దగ్గర లేదు..

మన దేశంలో ఆదాయ పు పన్ను చట్టాలప్రకారం విద్య కోసం ఇచ్చే స్కాలర్‌షిప్‌ను ఒక ఆదా యంగా పరిగణించి దానిపై ఆదాయపుపన్ను విధించరు. "విద్యార్థులు చదువును కొనసాగించటా నికి వీలు గా స్కాలర్ షిప్‌లను అందిస్తారు. అందువల్ల వాటిపై పన్ను విధించరు. దీనిని కూడా ఆదాయంగా పరిగ ణించి పన్నులు వేయటం వల్ల విద్యార్థులకు చాలా అన్యాయం జరుగుతుంది.." అని చార్టెడ్ అకౌంటెంట్ బాలా వెంకటేశ్వ రరావు వివరించారు.

ఉద్యోగాలన్నీ రోబోలకే!



2030కల్లా 80 కోట్ల కొలువులు వాటికే.. ఆఫీసేదైనా.. భవిష్యత్‌లో 'చిట్టి'దే హవా!

ఆటోమేషన్ ప్రభావంపై మెకిన్సే నివేదిక.. ఆందోళన వద్దు: బిల్‌గేట్స్

న్యూఢిల్లీ, డిసెంబరు 5: మరో పుష్కరకాలంలో.. అంటే 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 80 కోట్ల ఉద్యో గాలను రోబోలు భర్తీ చేయనున్నాయని అంతర్జాతీయ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సేవల దిగ్గజం మెకిన్సే అండ్ కంపెనీ తాజా నివే దిక అంచనా వేసింది. ఆధునిక యాంత్రీకరణ పరిజ్ఞానాలు ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ ఉద్యోగా లపై భారీ ప్రభావం చూపనున్నాయని హెచ్చరించింది. మెకిన్సే రిపోర్టులోని మరిన్ని ముఖ్యాం శాలు..

- ప్రపంచ వ్యాప్తంగా వేతన జీవులు నిర్వహి స్తున్న విధుల్లో 50 శాతం యాంత్రీకరించవచ్చట.
- 5% ఉద్యోగాలకు చెందిన విధు లనైతే పూర్తిగా యాంత్రీకరించే అవకాశాలున్నాయి.
- అమెరికా, జర్మనీ వంటి దేశాల్లో 2030 నాటికి ప్రతి ముగ్గురిలో ఒకరు ఉద్యోగం కోసం ఆధునిక సాంకేతి కతల్లో నైపుణ్యం సాధించడంతోపాటు కొత్త పనివెతుక్కోవాల్సి వస్తుంది.
- చైనాలో 12 శాతం మంది వృత్తి మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు.
- 2030 కల్లా 7.5-37.5 కోట్ల మంది ఉద్యోగం మారాల్సి వస్తుంది. లేదా కొత్త నైపు ణ్యాలు నేర్చుకోవాల్సి వస్తుంది.
- మానవ వనరుల నిర్వహణ, ప్రావీణ్యం ఉపయోగించాల్సిన పనులు, సామాజిక సంప్రదింపులతో కూడిన ఉద్యో గాలపై ఆటోమేషన్ ప్రభావం అంతగా ఉండకపో యినప్పటికీ.. విధుల నిర్వహణలో మాత్రం మార్పులు రావచ్చు.
- శరవేగంగా వృద్ధి చెందుతున్న భారత్‌లోనూ ఆటో మేషన్‌గ గణనీయమైన ప్రభావం చూపనుంది. అయితే, భారత్‌లో శ్రామిక శక్తి 2030నాటికి మరో 13.8 కోట్ల మేర పెరగవచ్చని అంచనా. ఆటోమేషన్ ప్రభావాన్ని తగ్గించేందుకు భారత్ పలు కొత్త ఉద్యో గాలను సృష్టించే అవకాశం ఉంది.

మనదేశంలో 5.7 కోట్ల ఉద్యోగాలు పోతాయ్!

ఆటోమేషన్ కార ణంగా 2030 నాటికి మనదేశంలో 9% పనిగంటలు.. 5.7 కోట్ల ఉద్యోగాలు రోబోలపాలయ్యే అవకాశం ఉందని మెకిన్సే తన నివేదికలో పేర్కొంది. మరీ ముఖ్యంగా మిగతా అన్ని రంగాలకన్నా ఐటీ, టెక్నాలజీ రంగాలపై ఈ ప్రభావం బాగా ఉంటుందని.. 2030నాటికి వెబ్ డెవలపర్స్‌లాంటి ఉద్యోగాలు పోతాయని అభిప్రాయప డింది. అదేసమయంలో.. బిల్డర్లు, నిర్మాణ కార్మికుల సంఖ్య 18% పెరుగుతుందని తెలిపింది. ప్రస్తుతం దేశ జనా భాల్లో 5 శాతం ఉన్న వృద్ధుల సంఖ్య (65 ఏళ్లకు పైబడినవారు).. 2030 నాటికి 8 శాతానికి చేరుతుందని వెల్లడించింది.

భిన్నాభిప్రాయాలు..

ఆటోమేషన్‌పై టెక్నాలజీ రంగ ప్రముఖుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సాంకేతికత లతో అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు బిల్‌గేట్స్ అంటున్నారు. ఎల క్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా అధినేత ఎలాన్ మస్క్, అలీబాబా డాట్‌కామ్ ఫౌండర్ జాక్‌మా మాత్రం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) శక్తిని తక్కువ అంచనా వేయొద్దని హెచ్చరిస్తున్నారు.



ఎన్‌కౌంటర్ అనంతరం తనిఖీలు చేస్తున్న జవాన్లు

'అమర్‌నాథ్' దాడి నిందితుల హతం

దక్షిణ కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

ముగ్గురు లష్కరే ఉగ్రవాదుల కాల్చివేత

శ్రీనగర్, డిసెంబరు 5: అమర్‌నాథ్ యాత్రికులపై ఈ ఏడాది జూలై 10న దాడి చేసిన ముగ్గురు లష్కరే తాయిబా ఉగ్రవాదులను హతమార్చినట్లు పోలీసులు మంగళవారం వెల్లడించారు. వీరిలో ఇద్దరు పాకిస్థానీ యులు అని చెప్పారు. దక్షిణ కశ్మీర్‌లో సోమవారం సాయంత్రం జమ్మూ-శ్రీనగర్ జాతీయ హైవేపై వెళ్తున్న ఆర్మీ కాన్వాయ్‌పైకి ఖాజీగుండ్ వద్ద ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో ఒక సైనికుడు మృతి చెందాడు. మరొకరు గాయపడ్డారు. దీంతో భద్రతాదళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి గాలింపు చేపట్టగా రాత్రి 2 గంటల పరకూ ఎదురుకాల్పులు కొనసాగాయి. మృతి చెందిన ఉగ్రవాదుల్లో ఒకరిని కుల్గామ్‌లోని హబియాష్ ప్రాంతానికి చెందిన యావర్ బసీర్‌గా గుర్తించారు. మిగిలిన ఇద్దరిని పాకిస్థాన్‌కు చెందిన అబూ ఫుర్ఖాన్, అబూ మావియాగా గుర్తించారు. అమర్‌నాథ్ యాత్రికు లపై దాడికి నేతృత్వం వహించిన అబూ ఇస్మాయిల్ మరణించిన తర్వాత దక్షిణ కశ్మీర్‌లో లష్కరే తాయిబా అధ్యక్ష బాధ్యతలను ఫుర్ఖాన్ చేపట్టాడు. ఈ ముగ్గురూ జూలైలో అమర్‌నాథ్ యాత్రికులపై జరిపిన దాడిలో పాల్గొన్నారని పోలీసులు చెప్పారు. అమర్‌నాథ్ యాత్రపై ఉగ్ర దాడిలో ఎనిమిది మంది యాత్రికులు మరణించగా, 19 మంది గాయపడ్డారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి తప్పించుకొని అనంతనాగ్ జిల్లాలోని మెటర్నిటీ ఆస్పత్రిలో దాక్కున్న మరో ఉగ్రవాదిని పోలీ సులు అరెస్టు చేశారు. అతనిని హంజాపొర సంగం బిజిబెహరా ప్రాంతానికి చెందిన రషీద్ అహ్మద్ అలైగా గుర్తించారు. అతని నుంచి ఒక చైనా పిస్టల్‌ను, లైవ్ క్యాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు కశ్మీ ర్‌లో ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్లు కొనసాగుతా యని ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ స్పష్టం చేశారు. సూరత్‌గఢ్ మిలటరీ స్టేషన్‌లో మంగళవారం నిర్వ హించిన కార్యక్రమంలో 3 దశాబ్దాలకు పైగా సేవలంది స్తున్న 87, 47, 10 ఆర్మ్‌డ్ రెజిమెంట్‌లకు రాష్ట్రపతి మెడల్స్‌ను ఆయన ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కశ్మీర్‌లో ఆపరేషన్లు నిరం తరం కొనసాగుతాయన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఈ ఏడాది 200 మంది ఉగ్రవాదులను భద్రతాదళాలు హతమార్చాయని చెప్పారు. ఉగ్రవాద సంస్థల పట్ల పొరుగుదేశం ఎలా వ్యవహరిస్తుందన్నదే ముఖ్యమైన విషయమని పాకిస్థాన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

ప్రాంగణ నియామకాలు నిల్లు

(మొదటి పేజీ తరువాయి)

ఓ బడా ఇంజనీరింగ్ కాలేజీలో తన కుమారుడిని చేర్పించడానికి వెళ్లిన ఓ తండ్రికి యాజమాన్యం చెప్పిన మాటలివి! నాలుగేళ్లు గిర్రున తిరిగాయి. ఆ అబ్బాయి ఇంజనీరింగ్ కూడా పూర్తయిందిగానీ.. ఉద్యోగం మాత్రం రాలేదు. అప్పు చేసి మరీ ఆ 7 లక్షల డొనేషన్ చెల్లించిన తల్లిదండ్రుల ఆశలు అడియాసల య్యాయి. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. తెలుగు రాష్ట్రాల్లో ఇలా ఎందరో విద్యార్థులు, తల్లిదండ్రులు బడా కాలేజీలకు లక్షల్లో డొనేషన్లు సమర్పించుకుని ఇప్పుడు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

పేరు గొప్ప..

ఏపీలో 303 ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా..వీటిలో 287 ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు. వీటిలో పేరున్న సంస్థలు కూడా కొన్నే. విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్ మెంట్స్ కల్పించే స్థాయిని బట్టి బడా కాలేజీ, చిన్న కాలే జీగా విభజిస్తే.. ఇవి మాత్రమే అగ్రస్థాయిలో ఉన్నాయి. అయితే కొన్నేళ్లుగా క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో హవా చూపి న పేరున్న కాలేజీలన్నీ ఈ ఏడాది బొక్కబోర్లా పడ్డాయి. గత ఏడాది ఆయా కాలేజీల నుంచి సుమారు 500-600 మందికి ఉద్యోగాలు రాగా ఈ ఏడాది ఆ సంఖ్య 100-150కి పడిపోయింది. అంటే గతంతో పోల్చితే 20-25 శాతమే. ఏపీ, తెలంగాణలోని అన్ని బడా కాలేజీల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. ఏటా క్యాంపస్ ప్లేస్ మెంట్స్ కోసం కాలేజీల గడపతొక్కే బడా సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఈసారి ముఖం చాటేశాయి. అమెరికా అధ్య క్షుడు ట్రంప్ సంస్కరణలు, ఆటోమేషన్, విదేశీ ప్రాజెక్టు లు రాకపోవడం వంటి కారణాలతో కంపెనీలు క్యాంపస్ ప్లేస్‌మెంట్లకు దూరంగా ఉన్నాయి. ఏపీలో "ఏటా 800 నుంచి 1000 మందిని తీసుకునే ప్రముఖ కంపెనీలు ఈ ఏడాది 100-200 మందికి మించి తీసుకోలేదు" అని విజ యవాడ సమీపంలోని ఒక ప్రముఖ ఇంజనీరింగ్ కాలే జీకి చెందిన ప్లేస్‌మెంట్ అధికారి తెలిపారు.

నియామకాలతో వ్యాపారం

ప్రాంగణ నియామకాలను అడ్డుగా పెట్టుకుని విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులతో బడా కాలేజీలు విద్యా వ్యాపారం చేస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తూ.. విద్యార్థులకు కనీసం నాణ్యమైన చదువును అందించడంలో కూడా టాప్ కాలేజీలు విఫలమవుతున్నాయని పలువురు తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్లకు సంబంధించి వచ్చే ఏడాది కూడా ఇదే పరిస్థితి ఉండే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.

కొత్త టెక్నాలజీలతో కొలువు పక్కా!

గతంతో పోలిస్తే ఆచితూచి నియామకాలు చేప డుతున్న ఐటీ కంపెనీలు.. కొత్త తరం టెక్నాలజీల పై అవగాహన ఉన్నవారికి పిలిచి అవకా శం ఇస్తు న్నాయి. ఈ ఏడాది ఎంపిక ప్రక్రియ సైతం కఠి నంగా ఉంది. గతంలో.. విద్యార్థుల బావప్రకటన నైపుణ్యాలను, సబ్జెక్టుల్లో పరిజ్ఞానం ఆధారంగా ఉద్యోగాలు ఇచ్చేవి. ఈ ఏడాది.. ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా ఎనలిటిక్స్, మెషీన్ లెర్నింగ్ టెక్నాలజీలపై పూర్తి అవగాహన ఉన్నవా రికి, నెట్‌వర్క్ సెక్యూరిటీ ప్రాధాన్యమిస్తున్నాయి.

చట్టం వారికి చుట్టమేనా?

నిబంధనల ప్రకారం ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవే శాల కోసం విద్యార్థుల నుంచి డొనేషన్లు వసూలు చేయకూడదు. కానీ కొన్ని కళాశాలల యాజమాన్యాలు నిబంధనలన్నింటినీ తుంగలో తొక్కి... బ్రోకర్లను, పీఆర్ వోలను పెట్టుకుని మరీ అడ్మిషన్లు చేసుకుంటున్నాయి. దీంతో చట్టం వీరికి చుట్టమేమో..! అని విద్యార్థుల తల్లి దండ్రులు వాపోతున్నారు.

అటు కిల్లర్..ఇటు హంటర్

తీరాన అద్భుత మ్యూజియం.. టీయూ-142ని మలిచిన వైనం

రేపు ప్రారంభించనున్న రాష్ట్రపతి.. విశాఖలో శరవేగంగా పనులు





ఆర్కే బీచ్ వద్ద సిద్ధమైన టీయూ-142 విమాన మ్యూజియం. (ఇన్‌సెట్) విశాఖ తీరంలో కురుసుర సబ్‌మెరైన్

విశాఖపట్నం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): అరుదైన సబ్‌మెరైన్ మ్యూజియం 'కురుసుర'! దానికి ఎదురుగా 'టీయూ-142' నిఘా యుద్ధవి మానం! ఒకటి కిల్లర్ అయితే, మరొకటి హంటర్! ఈరెండూ మ్యూజియంగా..తీరానికి మరింత హుందాతనాన్ని తీసుకురానున్నాయి. గురువారం రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ మ్యూజి యం అందుబాటులోకి రానుంది. నిజానికి, నౌకా దళంలో కీలక పాత్ర పోషించే సబ్‌మెరైన్, నిఘా విమా నాలు, ఇలా ఎదురెదురుగా కొలువుదీరడం ప్రపంచంలో నే ప్రథమం. ఆకాశంలో 5 వేల అడుగుల ఎత్తులో ఎగు రుతూ, సముద్రం లోపల సంచరిస్తున్న సబ్‌మెరైన్లను టీయూ-142 నిఘా విమానం పసిగట్టి దాడిచేస్తుంది. ఇక కురుసుర.. సముద్ర అంతర్భాగంలో ప్రయాణిస్తూ, శత్రు నౌకలను టార్పెడోలతో

వరల్డ్ హాకీ లీగ్‌లో నేడు | క్వార్టర్ ఫైనల్స్

స్పెయిన్ X ఆస్ట్రేలియా
సా. 5:15 నుంచి

STAR SPORTS 1

భారత్ X బెల్జియం
రా. 7:30 నుంచి

గుప్పిట్లో ఢిల్లీ..

- విజయానికి 7 వికెట్ల దూరంలో భారత్
- శ్రీలంక లక్ష్యం 410... ప్రస్తుతం 31/3
- సత్తా చాటిన జడేజా
- కోహ్లీ, ధవన్, రోహిత్ హాఫ్ సెంచరీలు
- టీమిండియా రెండో ఇన్నింగ్స్ 246/5 డిక్లేర్డ్



వరుసగా తొమ్మిదో సిరీస్‌ను హస్తగతం చేసుకొని రికార్డు సృష్టించేందుకు కోహ్లీసేన ఏడు వికెట్ల దూరంలో నిలిచింది. కోట్లాలో సోమవారం మొత్తం నిలిచిన లంకేయులు మంగళవారం అదే ధాటిని కొనసాగించడంలో విఫలమయ్యారు. నాలుగోరోజు ఆట మొదలైందో లేదో.. కెప్టెన్ చాందిమల్‌ను అవుట్ చేసి ప్రత్యర్థి ఇన్నింగ్స్‌ను చుట్టేసిన భారత్ తర్వాత బ్యాటుతో బంతితో మెరుగైన ప్రదర్శన చేసింది! తొలుత బర్త్‌డే బాయ్ ధవన్, కోహ్లీ, రోహిత్, పుజారా మెరుపు బ్యాటింగ్‌తో ప్రత్యర్థి ముందు 410 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది ఆతిథ్య జట్టు!! ఆపై ఛేదనలో జడేజా, షమి పర్యాటక జట్టును దెబ్బకొట్టారు. వారి ధాటికి 31 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన లంక ఓటమికి ఎదురీదుతోంది!!! తొలి ఇన్నింగ్స్‌లో శతక్కొట్టిన మాథ్యూస్, చాందిమల్ మరోసారి అలాంటి అసాధారణ పోరాటాన్ని ప్రదర్శిస్తేనో.. పాగ మంచు ఆటకు అడ్డొస్తేనో తప్ప కోహ్లీసేన విజయం సాధించడం తథ్యం...!

1

ఈ మ్యాచ్‌లో మొత్తం 293 పరుగులతో (243+50) ఒక టెస్టులో అత్యధిక రన్స్ చేసిన భారత కెప్టెన్‌గా కోహ్లీ రికార్డుకెక్కాడు. గవాస్కర్ కోల్‌కతాలో చేసిన 289 పరుగులను అతను అధిగమించాడు.

1140

ఈ ఏడాది టెస్టుల్లో పుజారా చేసిన పరుగులివి. దీంతో ఈ కేలండర్ ఇయర్‌లో అత్యధిక రన్స్ చేసిన ఆటగాడిగా సౌతాఫ్రికా ప్లేయర్ డీన్ ఎల్గర్ (1097)ను వెనక్కునెట్టాడు.

న్యూఢిల్లీ: టీమిండియా ఖాతాలో మరో విజయం ఖాయమైనట్టే. అద్భు తం జరిగితే తప్ప శ్రీలంక మరో ఓటమికి సిద్ధమైపోవాల్సిందే. కోహ్లీసేన నిర్దేశించిన 410పరుగుల భారీ లక్ష్యఛేదనలో నాలుగోరోజైన మంగళవారం లంక 16ఓవర్లలో 31పరుగులకే 3వికెట్లు కోల్పోయి ఓటమి ముగింట నిలి చింది. ఓపెనర్లు కరుణరత్నె(13), సమరవిక్రమ(5)తోపాటు నైట్ వాచ్‌మన్ గా వచ్చిన సురంగ లక్మల్(0) ఆతిథ్యబౌలర్ల దెబ్బకు పెవిలియన్ బాట ప ట్టారు. ప్రస్తుతం ధనంజయ డిసిల్వ (13 బ్యాటింగ్), మాథ్యూస్ (0 బ్యా టింగ్) క్రీజులో ఉన్నారు. లంక విజయానికి మరో 379 రన్స్ కావాలి. ఇంకో 7 వికెట్లు తీస్తే భారత్‌దే గెలుపు. వికెట్ పెద్దగా మారకపోయినా.. స్పిన్నర్ల స్టైయిట్‌బాల్స్ బ్యాట్స్‌మెన్‌కు పరీక్ష పెడుతున్నాయి. ఈనేపథ్యంలో భారత్ పదునైన బౌలింగ్‌ను ఎదుర్కొని రోజంతా నిలవడం లంకేయులకు పిచ్‌మీద సామే అనొచ్చు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 356/9తో ఆట కొనసాగించిన లంక మరో 17పరుగులు మాత్రమే జోడించి 373 స్కోరు వద్ద చివరివికెట్ కోల్పోయింది. 163పరుగుల ఆధిక్యంతో తొలి ఇన్నింగ్స్ ఆరం భించిన భారత్.. ధవన్(67), కోహ్లీ(50), రోహిత్(50) హాఫ్ సెంచరీలు చేయడంతో 246/5 స్కోరువద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేసి ప్రత్యర్థి ముంగిట కొండంత లక్ష్యాన్ని ఉంచింది. పుజారా (49) కూడా సత్తా చాటాడు.

వన్డే వేగంతో బ్యాటింగ్.. : మూడోరోజు కాస్త వెనుకంజ వేసిన కోహ్లీ సేన మంగళవారం అన్ని విభాగాల్లోనూ మెరుగ్గా ఆడింది. ముందురోజు ఆజే యంగా నిలిచిన కెప్టెన్ చాందిమల్ (164) వికెట్ తీసేందుకు భారత్‌కు ఎక్కువ సమయం పట్టలేదు. కెరీర్ బెస్ట్‌స్కోరు చేసిన అతణ్ణి ఐదో ఓవర్లోనే ఇషాంత్ బుట్టలోవేసుకోవడంతో లంక పోరాటం ముగిసిం ది. అయితే, భారీఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. రెండు ఫోర్లు కొట్టి ఊపు మీద కనిపించిన విజయ్(9).. లక్మల్ వేసిన మూడోఓవర్లో నిర్లక్ష్యమైన షాట్ ఆడి కీపర్‌కు క్యాచ్ ఇచ్చాడు. రహానె(10) తన పేలవ ఫామ్‌ను కొనసాగించాడు. పెరీర బౌలింగ్‌లో సందకన్‌కు క్యాచ్‌కు ఇచ్చాడు. వెంటవెంటనే రెండు వికెట్లు కోల్పోయినా భారత్ ఏ మాత్రం వెన క్కితగ్గలేదు. క్రీజులో కుదురుకున్న లోకల్ బాయ్ ధవన్‌కు పుజారా తోడయ్యాడు. ఈఇద్దరూ ధాటిగా ఆడారు. ముఖ్యంగా పుజారా తన స్వభావానికి విరుద్ధంగా వేగంగా బ్యాటింగ్ చేశాడు. ఇద్దరూ ఆఫ్ స్పిన్నర్ పెరీరాను లక్ష్యంగా చేసుకొని షాట్లు కొట్టారు. ఐదు బౌం డ్రీలు కొట్టిన పుజారా చివరకు దనంజయ బౌలింగ్‌లో అవుటై పరుగు తేడాతో హాఫ్‌సెంచరీ చేజార్చుకున్నాడు. అయినా.. కోహ్లీతో కలిసి దూకుడు కొనసాగించిన ధవన్ 82 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్కు దాటాడు. సందకన్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ కొట్టిన అతను మరో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో స్టంపౌటయ్యాడు. ఆ తర్వాత సారథి విరాట్‌కు రోహిత్ జతకలిశాడు. రోహిత్ చకచకా బౌండ్రీలు కొట్టి స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. కోహ్లీ మూడు ఫోర్లే రాబట్టినా.. వికెట్ల మధ్య వేగంగా పరుగెత్తాడు. భారత్ 192/4 స్కోరుతో టీ బ్రేక్‌కు వెళ్లింది. అప్పటికే 355 పరుగుల ఆధిక్యంలో ఉన్నా.. టీ తర్వాత మరో పదో ఓవర్లు ఆట కొనసాగించింది. ఈ క్రమంలో 55 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న వెంటనే అవుటైన విరాట్.. కాసేపటికే రోహిత్ హాఫ్ సెంచరీ (49 బంతుల్లో) మార్కు దాటగానే డిక్లరేషన్ ఇచ్చాడు. కోహ్లీ-రోహిత్ కేవలం 15.2 ఓవర్లలో 90 పరుగులు జోడించారు. ఓవరాల్‌గా వన్డేను తలపడించిన స్పీడుతో భారత్ రెండో ఇన్నింగ్స్ 4.70 రన్‌రేట్‌తో దూసుకెళ్లడం విశేషం.

వికెట్లు టపటపా..: నాలుగొందల పైచిలుకు లక్ష్యాన్ని ఛేదించడం ఎటూ సా ధ్యం కాదని తెలిసిన పర్యాటక జట్టు డ్రా లక్ష్యంగా బ్యాటింగ్ చేసింది. అయితే, ఆది నుంచే పూర్తి రక్షణాత్మకంగా ఆడినా.. పేసర్ షమి కొత్త బంతితో మరోసారి ప్రత్యర్థి ని వణికించాడు. మూడు ఓవర్లే బౌలింగ్ చేసినా.. షార్ట్‌పిచ్ బంతులు, బాడీలైన్ బౌ న్సర్లతో హడలెత్తించాడు. వాటిని ఎదుర్కోలేక సమరవిక్రమ తీవ్రంగా ఇబ్బంది పడ్డ డు. ఆరోఓవర్లో షమి సంధించిన ఓ బౌన్సర్‌ను వదిలేసే ప్రయత్నంలో కింద పడిపో యాడు. ఆవెంటనే మరో ప్రమాదకర బౌన్సర్‌కు బిత్తరపోయిన అతను గల్లీలో రహా నెకు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత షమి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడడంతో కో హ్లీ రెండు ఎండ్‌ల నుంచి స్పిన్నర్లను ప్రయోగించాడు. కరుణరత్నె, ధనంజయ జిడ్డు బ్యాటింగ్‌తో 9 ఓవర్ల పాటు వారికి పరీక్ష పెట్టారు. దాంతో, మరో వికెట్ పడకుండా లంక రోజు ముగించేలా కనిపించింది. అయితే, కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన జడేజా చివరి ఓవర్లో తెలివైన బంతితో కరుణరత్నెను బుట్టలో వేసుకున్నాడు. సురంగ లక్మల్‌ను నైట్‌వాచ్‌మన్‌గా దింపిన లంక ఎత్తుగడ్డ బెడిసికొట్టింది. అదే ఓవర్‌లో అతణ్ణి బౌల్డ్ చేసిన జడ్డూ నాలుగో రోజు ఆటకు మంచి ముగింపునిచ్చాడు.

లక్మల్, షమి వ్యాక్ వ్యాక్..





దేశ రాజధానిలో వాయు కాలుష్యం శ్రీలంక ఆటగాళ్లతోపాటు ఆతిథ్య క్రికెటర్ల పైనా ప్రభావం చూపిస్తోంది. నాలుగోరోజు ఆటలో లంక పేసర్ సురంగ లక్మల్‌తో పాటు భారత పేసర్ షమి మైదానంలో వాంతులు చేసుకున్నారు. ఉద యం భారత రెండోఇన్నింగ్స్ మొదలైన కాసేపటికే లక్మల్ ఇబ్బందిగా కనిపించాడు. తొలిస్పెల్ వేసిన తర్వాత వాంతి కావడంతో అతను మైదానం వీడాడు. ఇక, లంక ఛేదనలో అద్భుతమైన స్పెల్ వేసిన షమి చివర్లో అస్వస్థత కు గురయ్యాడు. ఆరోఓవర్‌లో సమరవిక్రమను ఔట్‌చేసిన అత ను.. చివరిబంతి వేసేముందు ఛాతిని పట్టుకొని వెంటనే వాం తి చేసుకున్నాడు. ఒకఓవర్ తర్వాత అతను కూడా మైదానం వీడాడు. కాలుష్యం ఉన్నా లంక ఆటగాళ్లు చెబుతున్నంతగా ఇబ్బందిలేదని షమి ఆదివారం వాదించడం గమనార్హం. కా గా, లంకఆటగాళ్లు మరోసారి మాస్కులతో కనిపించగా కలుషితగాలితో ఊపిరితిత్తులపై ప్రభావం పడకుండా ఉండేందుకు ఈసారి ఎన్95 యాంటీ పొల్యూషన్ మాస్కులు ధరించారు.

భారత్ తొలి ఇన్నింగ్స్: 536/7 డిక్లేర్డ్; శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 373 ఆలౌట్;

భారత్ రెండో ఇన్నింగ్స్: విజయ్ (సి) డిక్‌వెలా (బి) లక్మల్ 9, ధవన్ (స్టంప్డ్) డిక్‌వెలా (బి) సందకన్ 67, రహానె (సి) సందకన్ (బి) పెరీర 10, పుజారా (సి) మాథ్యూస్ (బి) డి సిల్వ 49, కోహ్లీ (సి) లక్మల్ (బి) గమగె 50, రోహిత్ (నాటౌట్) 50, జడేజా (నాటౌట్) 4; **ఎక్స్‌ట్రాలు: 7; మొత్తం: 52.2 ఓవర్లలో 246/5 డిక్లేర్డ్; వికెట్ల పతనం:** 1-10, 2-29, 3-106, 4-144, 5-234; **బౌలింగ్:** లక్మల్ 14-3-60-1, గమగె 12.2-1-48-1, పెరీర 11-0-54-1, డిసిల్వ 5-0-31-1, సందకన్ 10-0-50-1.

శ్రీలంక రెండో ఇన్నింగ్స్ (లక్ష్యం 410): కరుణరత్నె (సి) సాహా (బి) జడేజా 13, సమరవిక్రమ (సి) రహానె (బి) షమి 5, డిసిల్వ (నాటౌట్) 13, లక్మల్ (బి) జడేజా 0, మాథ్యూస్ (నాటౌట్) 0; **ఎక్స్‌ట్రాలు: 0; మొత్తం: 16 ఓవర్లలో 31/3; వికెట్ల పతనం:** 1-14, 2-31, 3-31. **బౌలింగ్:** ఇషాంత్ 3-0-6-0, షమి 3-1-8-1, అశ్విన్ 5-2-12-0, జడేజా 5-2-5-2.

స్కోర్‌బోర్డు

2020 వరకు ఢిల్లీలో నో మ్యాచ్

న్యూఢిల్లీ: వాయు కాలుష్యం కారణంగా భారత్‌తో జరుగుతున్న ఢిల్లీ టెస్టులో శ్రీలంక ఆటగాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. శ్వాస తీసుకోవడంలో సమస్య ఏర్పడుతుండడంతో ముఖా లకు మాస్కులు ధరించే ఫీల్డింగ్ చేస్తున్నారు. ఇక నాలుగో రోజు ఆటలో భారత పేసర్ షమి కూడా మైదానంలోనే వాంతులు చేసుకున్నాడు. దీంతో ఢిల్లీకి మ్యాచ్‌లను కేటాయించే ముందు వాయు కాలుష్యా న్ని కూడా పరిగణలోకి తీసుకుంటామని బీసీసీఐ స్పష్టం చేసింది. అయితే స్టేడియం రొటేషన్ పాలసీ ప్రకారం 2020 వరకు ఇక్కడ ఎలాంటి అంతర్జాతీయ మ్యాచ్‌లు జరిగే అవకాశం లేదు. 'ప్రస్తుతం రొటేషన్ ప్రకారమే ఫిరోజ్ షా కోట్లలో టెస్టు మ్యాచ్ జరుగు తోంది. నవంబర్‌లో వన్డే జరిగింది. 2019లో నూతన భవిష్యత్ టూర్ కార్యక్రమం (ఎఫ్‌టీపీ) ప్రారంభమ వుతుంది. దీంతో 2020 వరకు ఇక్కడ మ్యాచ్‌లు ఉండకపోవచ్చు'ని బీసీసీఐ అధికారి ఒకరు పేర్కొన్నా రు. ప్రతీ ఏడాది ఫిబ్రవరి-మార్చిలో స్వదేశంలో సిరీస్‌ల కోసం ఐసీసీపై బీసీసీఐ ఒత్తిడి చే స్తోందని, 2020లోనే ఇది సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

ఫుట్‌బాలర్లకూ కాలుష్యం సెగ



న్యూఢిల్లీ: దేశ రాజధానిలో వాయు కాలుష్యం సెగ క్రికెటర్లకే కాదు ఫుట్‌బాలర్లనూ తాకింది. ఇండి యన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో పోటీపడుతున్న ఫుట్‌బాలర్లు మంగళవారం ముఖానికి మాస్కులు ధరించి ప్రాక్టీస్ చేశారు. ఐఎస్ఎల్‌లో భాగంగా ఇక్కడి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం ఢిల్లీ డైనమోస్, జెంషెడ్‌పూర్ ఎఫ్‌సీ జట్ల మధ్య మ్యాచ్ జరుగనుంది. ఇందుకోసం ఇరుజట్లలోని కొందరు ఆటగాళ్లు మంగళవారం స్టేడియంలో ప్రాక్టీస్ కోసం వచ్చారు. కాలుష్యం కారణంగా ఫుట్‌బాలర్లు మాస్కులు ధరించి ప్రాక్టీస్‌లో పాల్గొన్నారు. కాగా, ప్రాక్టీస్‌లో మా ఆటగాళ్లు మాస్కులు ధరించినా, బుధవారం జరిగే మ్యాచ్‌లో మాత్రం అవి లేకుండానే బరిలోకి దిగుతారని ఢిల్లీ డైనమోస్ కోచ్ మిగుల్ ఏంజెల్ తెలిపాడు.

చాందిమల్‌కు ఉద్వాసన

- భారత్‌తో సిరీస్‌కు శ్రీలంక వన్డే జట్టు



న్యూఢిల్లీ: భారత్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్ కోసం శ్రీలంక జట్టును ప్రకటించారు. అయితే టెస్టు సిరీస్‌లో నిలకడగా రాణిస్తున్న కెప్టెన్ చాందిమల్‌కు మాత్రం ఈ జట్టులో చోటు దక్కలేదు. తిసార పెరీరా నేతృత్వంలోని లంక వన్డే జట్టుకు ఆ దేశ క్రీడల మంత్రి ఆమోదం లభించడంతో నేడు (బుధవారం) భారత్‌కు రానుంది. ఆల్‌రౌండర్ గుణరత్నె, ఓపెనర్ గుణతిలక జట్టులోకొచ్చారు. ఈనెల 10 నుంచి వన్డే సిరీస్ ఆరంభమవుతుంది.

శ్రీలంక జట్టు: పెరీరా (కెప్టెన్), గుణతిలక, తిరిమన్నె, మాథ్యూస్, గుణరత్నె, డిక్‌వెలా, చతురంగ, ధనంజయ, లక్మల్, ప్రదీప్, సమరవిక్రమ, ధనంజయ డి సిల్వ, చమీర, పతిరన, కుశాల్ పెరీరా.



సాయివిష్ణు

సెమీస్‌లో పుల్లెల విష్ణు

తెనాలి: జాతీయ సబ్ జూనియర్ చాంపియన్‌షిప్స్‌లో బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ కుమా రుడు సాయివిష్ణు సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. తెనాలి వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో మంగళ వారం జరిగిన అండర్-15 బాలుర డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో టాప్‌సీడ్ సాయివిష్ణు-ప్రణవ్ రావు జోడీ 21-17, 23-21తో ఆయుష్ రాజ్-పన్‌షిబా ద్వయంపై పోరాడి గెలిచింది. కాగా.. సోమవారం జరిగిన అండర్-15 బాలుర సింగిల్స్‌లో సాయి విష్ణు 10-21, 8-21తో నాలుగో సీడ్ సిద్ధార్థ్ గుప్తా చేతిలో ఓటమి పాలయ్యాడు.

నితీష్ 178 నాటౌట్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): విజయ్ మర్చంట్ ట్రోఫీ అండర్-16 టోర్నమెంట్‌లో ఆంధ్రా కుర్రాడు కె. నితీష్ కుమార్ రెడ్డి చెలరేగిపోతున్నాడు. గత మ్యాచ్‌లో తమిళనాడుపై అజేయంగా ట్రిపుల్ సెంచరీ చేసిన అతను.. కర్ణాటకతో మంగళవారం మొదలైన రెండో రౌండ్ పోరులో భారీ శతకం బాదాడు. డబుల్ సెంచరీ దిశగా దూసుకెళ్తున్న నితీష్ (178 బ్యాటింగ్) ధాటికి ఆంధ్ర తొలి రోజు చివరకు రెండు వికెట్ల నష్టానికి 293 పరుగులు చేసింది. ఇక, హైదరాబాద్‌తో మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌కు దిగిన గోవా ఆట చివరకు 205/7 స్కోరుతో నిలిచింది.

విజయం ఊరిస్తోంది!

ఇంగ్లండ్‌కు 178 రన్స్.. ఆసీస్‌కు 6 వికెట్లు

అడిలైడ్: ఆస్ట్రేలియా-ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్టు రసవత్తరంగా మారింది. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇక్కడ జరుగుతున్న డే/నైట్ టెస్టులో విజయం ఇరుజట్లనూ ఊరి స్తోంది. ఆతిథ్య ఆసీస్ నిర్దేశించిన 354 పరుగుల లక్ష్య ఛేదన కు దిగిన ఇంగ్లండ్ నాలుగోరోజైన మంగళవారం ఆట ముగిసేసరికి 4వికెట్లు కోల్పోయి 176 రన్స్ చేసింది. కెప్టెన్ జో రూట్ (67 బ్యాటింగ్) పోరాడుతున్నాడు. అతనికి తోడుగా క్రిస్ వోక్స్(5 బ్యాటింగ్) క్రీజులో ఉ న్నాడు. మిచెల్ స్టార్క్ రెండు వికెట్లు పడ గొట్టాడు.. మరొక్కరోజు మాత్రమే మిగిలున్న ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే రూట్ సేన ఇంకా 178 పరుగులు చేయాలి. 6వికెట్లు పడగొడితే కంగారూలను గెలుపు వరిస్తుంది. అయితే రూట్‌తోపాటు మొయిన్ అలీ, బెయి ర్‌స్టోలను నమ్ముకున్న ఇంగ్లండ్ ఆఖరి రోజు ఆసీస్ బౌలర్లను ఎదురొడ్డి ఏ మేరకు పోరాడుతుందో చూడాలి. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 53/4తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆసీస్ మరో 85 పరుగులు జోడించి 138 వద్ద ఆలౌటైంది. జేమ్స్ అండర్సన్ (5/43) కంగారూ గడ్డపై తొలిసారిగా ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. క్రిస్ వోక్స్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 442/8 డిక్లేర్డ్, ఇంగ్లండ్ 227 చేశాయి.



ఆండర్సన్ సాధించెన్!

ఇంగ్లండ్ ఏస్ పేసర్‌కు 130 టెస్టుల అనుభవం ఉంది. టెస్టు క్రికెట్‌లో 500 వికెట్ల క్లబ్‌లోనూ చేరాడు. నాలుగు సార్లు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాడు. ఆసీస్ గడ్డపై 15 టెస్టులాడాడు. కానీ.. ఐదు వికెట్ల ప్రదర్శన ఒక్కసారైనా చేయలేదు. కెరీర్ చరమాంకంలో ఉన్న ఆండర్సన్‌కు ఇప్పుడు ఆ వెలితి కూడా తీరింది. అడిలైడ్ టెస్టులో ఐదు వికెట్లు పడగొట్టిన అతడు ఆసీస్ గడ్డపై తొలిసారిగా ఈ ఘనత సాధించాడు.

ఎల్జీబీటీకి మద్దతుగా ఆసీస్ ప్లేయర్ల నగ్న కేలండర్



భువనేశ్వర్: క్రీడల్లో ఎల్జీబీటీ (స్వలింగ సంపర్కులు)లకు మద్దతుగా ఆస్ట్రేలియా హాకీ ప్లేయర్ డైలన్ వోథర్‌స్పూన్ పిలుపునిచ్చాడు. తన సందేశాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి సహచరులతో కలసి నగ్నంగా కేలెండర్‌కు ఫోజులిచ్చినట్టు తెలిపాడు. ఆటల్లో హోమోఫోబియా (స్వలింగ సంప ర్కులపై ఉండే ఓ రకమైన దురభిప్రాయం)ను దూరం చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని డైలన్ చెప్పాడు. భువనేశ్వర్‌లో జరుగుతున్న వరల్డ్ హాకీ లీగ్ ఫైనల్లో ఆసీస్ తరఫున డైలన్ ఆడుతున్నాడు. ఎల్జీబీటీ హాకీ క్లబ్ 'పెర్త్ పైథాన్స్'లో తన సహచరులతో కలసి బీచ్‌లో నూడ్ కేలండర్ షూట్‌లో పాల్గొన్నట్టు అతడు తెలిపాడు. ఇందులో ఆసీస్ ప్లేయర్లతోపాటు మహిళా ప్లేయర్ గాబీ నాన్స్ కూడా సహకారం అందించిందన్నాడు. ఆడ, మగ, స్వలింగ సంపర్కులు, ట్రాన్స్ జెండర్లు అనే భేదం లేకుండా స్పోర్ట్స్ అంద రికీ అనే నినాదాన్ని ప్రజల్లో తీసుకెళ్లాలనేదే తమ ఉద్దేశమని డైలన్ చెప్పాడు.

చెన్నై, రాజస్థాన్‌లకు ఆ చాన్స్ లేనట్లేనా?

న్యూఢిల్లీ: ఐపీఎల్‌కు పదేళ్ల కాలం ముగియడంతో వచ్చే ఏడాది జరిగే వేలానికి అన్ని జట్ల ఆటగాళ్లు అందుబాటులో ఉండాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పటిదాకా తమ జట్ల తరఫున కొన సాగిన స్టార్ ప్లేయర్లను అట్టిపెట్టుకోవాలనే ఆలోచనలో ఆయా జట్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఐపీఎల్ పాల కమండలి, పరిపాలక కమిటీ (సీఓఏ) సమావేశం జరగనుంది. రెండేళ్ల నిషేధం తర్వాత ఐపీఎల్‌లో భాగస్వామ్యం కాబోతున్న చెన్నై, రాజస్థాన్ జట్లపై ప్రధానంగా చర్చ జరగనుంది. అయితే ఈ జట్లకు ఆటగాళ్ల రిటెన్షన్ పాలసీ వర్తించకూడదని ఓ ఫ్రాంచైజీ వాదిస్తోంది. నిషేధం సమయంలో వేరే జట్లకు ఆడిన ఆటగాళ్లు ఇంకా చెన్నై, రాజస్థాన్ జట్లకు చెందిన వారెలా అవుతారని ఓ ఫ్రాంచైజీ అధికారి తేల్చి చెప్పారు. దీంతో బీసీసీఐ వైఖరి ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది.

భారత్‌దే దక్షిణాసియా బ్యాడ్మింటన్ టైటిల్

గువాహటి: తొలి దక్షిణాసియా రీజినల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఆతిథ్య భారత్ విజేతగా నిలిచింది. మంగళవారం జరిగిన ఫైనల్లో భారత్ 3-0తో నేపాల్‌ను చిత్తు చేసింది. బాలుర సింగిల్స్‌లో ఆర్యమన్ టాండన్ 21-19, 21-15తో దిపేష్ ధామినిని ఓడించాడు. బాలికల సింగిల్స్‌లో అష్మితా చాలియ 21-19, 21-6తో రషిలా మహాజన్‌పై గెలు పొందగా.. పురుషుల డబుల్స్‌లో జి. కృష్ణ ప్రసాద్-అరింతప్ దాస్ గుప్తా జోడీ 19-21, 21-14, 21-11తో దీపేష్ ధామి-నాబిన్ శ్రేష్ఠను ఓడించి జట్టును విజేతగా నిలిపింది.

ఆ మూడో కెప్టెన్ ఏవరు?


న్యూఢిల్లీ: అంతర్జాతీయ క్రికెట్ నుంచి మ్యాచ్ ఫిక్సింగ్ జాడ్యాన్ని దూరం చేసేందుకు ఐసీసీ ఎంతగా ప్రయత్నిస్తున్నా ఫలితం కనిపిం చడం లేదు. తాజాగా గత ఆరు వారాల నుంచి ముగ్గురు కెప్టెన్లను బుకీలు సంప్రదించినట్టుగా బ్రిటిష్ మీడి యా పేర్కొనడం సంచలనం రేపింది. ఇందులో పాకిస్తాన్ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ ఉన్నారని ఆ మీడియా తెలిపింది. ఆ మీడియా కథనం ప్రకారం శ్రీలంకతో వన్డే సిరీస్‌కు ముందు ఓ ఫిక్సర్ మ్యాచ్‌లను ఫిక్స్ చేయాల్సిందిగా సర్ఫరాజ్‌ను కోరాడు. వెంటనే పాక్ కెప్టెన్ ఈ విషయాన్ని ఐసీసీ ఏసీయూ అధికారులకు తెలిపాడు. అలాగే అక్టోబర్‌లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు మ్యాచ్ సందర్భంగా జింబాబ్వే కెప్టెన్ గ్రేమ్ కీమర్‌ను కూడా ఓ బుకీ సంప్ర దించాడని సమాచారం. అయితే మిగతా మూడో కెప్టెన్ ఎవరనేది ఆ మీడియా వెల్లడించలేదు. ఇక ఫిక్సింగ్ చేసేం దుకు గాను 5వేల డాలర్ల నుంచి లక్షా 50 వేల డాలర్లను కెప్టెన్లకు ఫిక్సర్లు ఇవ్వజూపినట్టు గార్డియన్ పత్రిక పేర్కొం ది. ముఖ్యంగా అండర్-17, 19 ఆటగాళ్లపై బుకీలు ఎక్కువగా దృష్టిపెట్టి ఆటను కలుషితం చేస్తున్నట్టు ఆ మీడియా రానుకొచ్చింది. కాగా, ఈ కథనాలపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఇప్పటిదాకా స్పందించలేదు.



స్టార్ షట్లర్ల పాత జ్ఞాపకాలు..!

హైదరాబాద్: భారత ఏస్ షట్లర్లు పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్ ట్విటర్ వేదికగా గత జ్ఞాపకాలు నెమరవేసుకున్నారు. తన చిన్ననాటి ఫొటోను పోస్ట్ చేసిన సింధు..'నా ఎనిమిదేళ్లనాటి ఫొటో. షట్లర్‌గా ఎదగడం నుంచి ఒలింపిక్ రజత పతకం సాధించే వరకు సాగిన ప్రయాణం ఎంతో అద్భుతం. కిడాంబి నీకేమైనా స్టోరీ ఉందా..' అంటూ ట్వీట్ చేసింది. దీనిని సమాధానంగా శ్రీకాంత్.. గోపీచంద్‌తో ఉన్న ఫొటోను షేర్ చేశాడు. 'ఇదిగో చూడు..! నేను పదహారేళ్లప్పుడు అకాడమీలో చేరినా.. ఈ సందర్భాన్ని మాత్రం మర్చిపోలేన'ని రాశాడు. ఓ సన్మాన కార్యక్రమంలో గోపీతో చిన్నారి శ్రీకాంత్ షేక్ హ్యాండిస్తున్నప్పుడు తీసిన ఫొటో అది. అయితే యాదృచ్ఛికంగా శ్రీకాంత్.. గోపీ శిక్షణలో దేశం గర్వించదగ్గ షట్లర్‌గా ఎదిగాడు.





అత్యధిక ఫాలోయర్లు మోదీకే..!

ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న 3.75కోట్ల మంది

విరాట్ కోహ్లీకి 61 శాతం పెరిగారు

న్యూఢిల్లీ, డిసెంబరు 5: ప్రధాని మోదీ చరిష్మా ఏ మాత్రం తగ్గలేదు. ట్విటర్‌లో అత్యధిక మంది ఫాలో అవుతున్న భారతీయ నేతల్లో ఆయనే అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఈ ఏడాది ఆయన ఫాలోయర్లు 52శాతం పెరగడం విశేషం. భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లీకి మోదీ కంటే ఎక్కువగా 61 శాతం మంది ఫాలోయర్లు పెరిగారు. ఈ ఏడాది డిసెంబరు 4నాటికి మోదీని 3.75 కోట్ల మంది ఫాలో అవుతుండగా.. గతేడాది ఇదే సమయానికి 2.46 కోట్ల మంది ఉన్నారు. కోహ్లీకి గతేడాది 1.29 కోట్ల మంది ఫాలోయర్లు ఉండగా.. ఈ సంఖ్య 2.08 కోట్లకు చేరినట్లు ట్విటర్ నివేదిక వెల్లడించింది. భారత్‌లో అత్యధిక ఫాలోయర్లున్న టాప్ 10 వ్యక్తుల జాబితాలో తొలిసారి కోహ్లీ, టెండూల్కర్‌లు చోటు సంపాదించినట్లు తెలిపింది. ఈ ఏడాది షారుక్ ఖాన్‌కు కూడా 40 శాతం ఫాలోయర్లు పెరిగి 3.09 కోట్లకు చేరినట్లు వివరించింది.

రాహుల్ 'పప్పు'లో కాలేశారు



న్యూఢిల్లీ, డిసెంబరు 5: కాంగ్రెస్ యువరాజు, ఆ పార్టీకి కాబోయే అధ్యక్షుడు రాహుల్ గాంధీ లెక్క తప్పారు. ధరల పెరుగుదలపై అధికార బీజేపీని ప్రశ్నించబోయి చేసిన పొరపాటుతో నెటిజన్లకు చిక్కారు. బీజేపీపై ప్రశ్నల యుద్ధంలో తన ఏడో ప్రశ్నను రాహుల్ నిత్యవసరాల ధరల పెరుగుదలపై మంగళవారం ట్విటర్‌లో సంధించారు. అయితే, ధరల పెరుగుదల శాతం లెక్కింపులో ఆయన పొరపాటుపడ్డారు. పప్పు ధర 2014లో రూ. 45 ఉండగా 2017 నాటికి రూ. 80కి పెరిగిందని పేర్కొన్న రాహుల్.. పెరుగుదల శాతాన్ని 77కు బదులు 177గా పేర్కొన్నారు. ఇలా తన టేబుల్ ఆసాంతం శాతాల్లో తప్పులు దొర్లాయి. దీంతో, కాబోయే కాంగ్రెస్ అధ్యక్షునికి లెక్కలు కూడా రావా..? అంటూ నెటిజన్లు కామెంట్లు చేశారు. ఆ తర్వాత రాహుల్ దానిని తొలగించి సవరించిన టేబుల్‌ను పోస్టు చేశారు. గత ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన హామీల అమలుపై సమాధానం కోరుతూ గత వారం రోజులుగా '22 ఏళ్ల పాలనపై గుజరాత్ సమాధానం కోరుతోంది' అనే ట్యాగ్ లైన్‌తో ట్విటర్‌లో రాహుల్ రోజుకో ప్రశ్న సంధిస్తున్న సంగతి తెలిసిందే.

'పందెం కోడి'కి షాక్!

(మొదటి పేజీ తరువాయి)

ఉప ఎన్నికలో ఇండిపెండెంట్‌గా విశాల్ దాఖలు చేసిన నామినేషన్‌పై రోజంతా హైడ్రామా చోటుచేసుకుంది. నామినేషన్‌లో అభ్యర్థిని ప్రతిపాదిస్తూ ఆ నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు సంతకాలు చేయాల్సి ఉంటుంది. విశాల్‌కు సంబంధించిన ఆ పదిమందిలో సుమతి, దీపన్ అనే ఇద్దరు ఓటర్లు ఉన్నారు. అయితే... వీరు ఉన్నట్టుండి ప్లేటు ఫిరాయించారు. "ఆ సంతకాలు మావి కావు. ఎవరో ఫోర్జరీ చేశారు' అని రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో విశాల్ నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్లు అధికారి ప్రకటించారు. దీంతో విశాల్ ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. తమకు అన్యాయం జరిగిందంటూ విశాల్, అతని మద్దతుదారులు రిటర్నింగ్ అధికారి కార్యాలయం ముందు బైఠాయించారు. పోలీసులు రంగంలోకి దిగినా, ఇతరులు సర్దిచెప్పినా... విశాల్ వెనక్కి తగ్గలేదు. అదే సమయంలో... ఎందుకిలా జరిగిందో తాను స్వయంగా ఆరా తీశారు.

ఫోన్‌కాల్‌తో గుట్టురట్టు

సుమతి సమీప బంధువైన వేలు అనే వ్యక్తికి విశాల్ రిటర్నింగ్ అధికారి ఆఫీసు ఆవరణ నుంచి స్వయంగా ఫోన్ చేశారు. 'ఎందుకిలా జరిగింది?' అని ఆరా తీశారు. అన్నాడీఎంకే అభ్యర్థి మధుసూదన్, ఆయన అనుయాయుడు రాజేశ్ తమ ఇంట్లో మహిళల్ని బెదిరించారని, కొంత డబ్బు ఇచ్చేందుకు కూడా ప్రయత్నించారని, అందుకే తమ కుటుంబీకులు రిటర్నింగ్ అధికారికి అలా లేఖ ఇవ్వాల్సి వచ్చిందంటూ వేలు పేర్కొన్నారు. ఈ ఆడియో టేప్‌ను విశాల్ మీడియాకు విడుదల చేశారు. దీంతో... వివాదం మరో పెద్ద మలుపు తిరిగింది. ఆడియో క్లిప్‌ను విశాల్ రిటర్నింగ్ అధికారికి అందించారు. చీఫ్ ఎన్నికల కమిషనర్ ఏకే జ్యోతితోనూ హీరో విశాల్ మాట్లాడారు. జరిగిన విషయాన్ని వివరించి, తనకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. ఈసీ ఆదేశాల మేరకు... విశాల్ నామినేషన్ పరిగణనలోకి తీసుకుంటున్నట్లు రాత్రి 8.30 గంటల సమయంలో రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. ఈ విషయాన్ని విశాల్ స్వయంగా పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.

మళ్లీ మొదటికి...

తన నామినేషన్ వివాదంలో ఎట్టకేలకు న్యాయం గెలిచిందని హీరో విశాల్ తీవ్ర భావోద్వేగాల మధ్య ప్రకటించారు. తనకు మద్దతు ఇచ్చిన ఇరువురి కుటుంబీకులను అన్నాడీఎంకే అభ్యర్థి మధుసూదన్ వర్గీయులు బెదిరిస్తున్నట్లు తాను విడుదల చేసిన ఆడియో ఆధారాలు నూటికి నూరుపాళ్లు వాస్తవమని చెప్పారు. అయితే... మంగళవారం రాత్రి 11 గంటలకు పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. "ఆ సంతకాలు తమవి కావని సుమతి, దీపన్ స్వయంగా వచ్చి చెప్పారు. అయితే.... సుమతి తరఫున మరెవరో మాట్లాడుతున్న సంభాషణల టేపులను పరిగణనలోకి తీసుకోలేం. విశాల్ నామినేషన్ తిరస్కరిస్తున్నాం" అని రిటర్నింగ్ అధికారి అధికారిక ప్రకటన జారీ చేశారు.

అయోధ్య... సయోధ్య?

ఏడు దశాబ్దాలుగా తెగని వివాదం.. అభివృద్ధి కోరుకుంటున్న స్థానికులు

నేటితో బాబ్రీ కూల్చివేతకు 25 ఏళ్లు



శాంతి.. అభివృద్ధి

న్యూఢిల్లీ,డిసెంబరు 5: అది.. 2.77 ఎకరాల స్థలం! ఏడు దశాబ్దాల వివాదం! స్వతంత్ర భారత చరిత్రలోనే అతిసున్నితమైన అంశం! పట్టు విడుపులకు కొందరు సిద్ధంగా ఉన్నా తెగని వివాదం! సుప్రీం నీజే మధ్యవర్తిత్వానికి సిద్ధమైన అరుదైన అంశం! అదే అయోధ్య అంశం! అక్కడ బాబ్రీ మసీదు నేలమట్టమై నేటికి పాతికేళ్లు! దేశ రాజకీయాలను కొత్తమలుపు తిప్పిన సంఘటన!ఇప్పటికీ ఇది రాజకీయాల మధ్య నలుగుతోంది!

అసలు వారు లేకుండానే!

సుప్రీంకోర్టులో నడుస్తున్న అయోధ్య కేసుతో ప్రత్యక్షంగా సంబంధం ఉన్నవారెవరూ ఇప్పుడు జీవించిలేరు. బాబ్రీమసీదు నుంచి బాలరాముడి విగ్రహాలను తొలగించాలని 1949లో హసీంఅన్సారీ అనే వ్యక్తి ఫైజాబాద్ కోర్టులో దావావేశారు. ఆ ఏడాది డిసెంబరు 22న బాల రాముడి విగ్రహాన్ని అక్కడకు తీసుకొచ్చారనేది ఆయన ఆరోపణ. మసీదును హిందూ మహాసభ ఆక్రమించుకుందని అన్సారీ ఆరోపించారు. రాముడే బాలరాముడిగా వెలిశాడనేది హిందూ సంస్థల వాదన. గతంలో ఆ స్థలంలో ఆలయంఉండేదని, అదే రామజన్మభూమి అని వీరు చెబుతారు. బాలరాముడి విగ్రహానికి పూజలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మహంత్ రామచంద్రదాస్ పరమహంస ఫైజాబాద్ కోర్టులో 1949లోనే దావావేశారు. పూజలకు 1987లో ఫైజాబాద్ కోర్టు అనుమతి ఇవ్వడంతో తలుపులు తెరుచుకున్నాయి. అప్పటినుంచి 1992లో వివాదాస్పద కట్టడం కూల్చివేతదాకా అయోధ్య వివాదంపై అనేక మంది కోర్టు గడప తొక్కారు. నిర్మోహీ అఖాఢాకు చెందిన మహంత్ రఘునాథ్ దాస్ 1959లో రామజన్మభూమి స్థలంపై హక్కులు తమకే చెందుతాయని పిటిషన్ వేశారు. అలహాబాద్ హైకోర్టు తీర్పు తర్వాత ఆ స్థలం 'రాముడికే దక్కాలంటూ 2011లో సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన వారిలో అఖాఢా ప్రధాన పూజారి మహంత్ భాస్కర్‌దాస్ కూడా ఉన్నారు. అన్సారీ 2016 జూలైలో, మహంత్ భాస్కర్‌దాస్ ఈ ఏడాది సెప్టెంబరులో, వీహెచ్‌పీ నేత అశోక్‌సింఘాల్ 2015లో చనిపోయారు.

అప్పుడేం జరిగింది?

1528లో బాబ్రీమసీదును నిర్మించారు. రాముడి గుడి కూల్చివేసి, మసీదు నిర్మించారని హిందూ సంఘాలు అంటున్నాయి. 1853లో దీనిపై అయోధ్యలో ఇరువర్గాల మధ్య తొలిసారి ఘర్షణ జరిగింది. 1885లో బ్రిటిష్ పాలకుల హయాంలో తొలి కేసు దాఖలైంది. 1984లో బీజేపీ అగ్రనేత ఎల్‌కే అడ్వాణీ ఆధ్వర్యంలో 'రామ జన్మభూమి' ఉద్యమం మొదలు కావడంతో వివాదం కీలక మలుపు తిరిగింది.

ప్రస్తుత వివాదాస్పద స్థలానికి దూరంగా... ముస్లిం జనాభా అధికంగా ఉన్న చోట మసీదు నిర్మించుకుంటామని షియా వక్ఫ్ బోర్డు ఇప్పటికే తెలిపింది. సుప్రీం కోర్టులో దీనిపై అఫిడవిట్ కూడా దాఖలు చేసింది. అయితే... 2.77 ఎకరాల స్థలంపై ప్రధాన వివాదం సున్నీ వక్ఫ్‌బోర్డు, నిర్మోహీ అఖాఢా, బాల రాముడు (హిందూ మహాసభ) మధ్య నెలకొంది. వివాదాస్పద స్థలాన్ని మూడు పార్టీలకు సమానంగా పంచాలని గతంలో అలహాబాద్ హైకోర్టు (లఖ్‌నవ్ బెంచ్) తీర్పు చెప్పింది. ఇదేం కుదరదంటూ మళ్లీ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే... సమస్య ఏదైనా శాంతియుతంగా పరిష్కారం కావాలని, తమ ప్రాంతం పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలని అయోధ్య వాసులు కోరుకుంటున్నారు. ఈ పరిష్కారం కూడా కోర్టు ద్వారా జరిగితేనే అంతా కట్టుబడి ఉంటారన్నది వారి అభిప్రాయం.

ఎన్నికలయ్యాక చూద్దాం!

- విచారణను 2019 జూలైకి వాయిదా వేయండి
- 'అయోధ్య'పై కపిల్ సిబల్ పట్టు
- నిరాకరించిన సుప్రీం ధర్మాసనం
- విచారణ ఫిబ్రవరి 8కి వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబరు 5: అయోధ్య వివాదంపై విచారణను సుప్రీంకోర్టు వచ్చే ఏడాది ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది. ఈ కేసుకున్న ప్రాధాన్యత దృష్ట్యా విచారణను వచ్చే లోక్‌సభ ఎన్నికల తర్వాత.. అంటే 2019 జూలైలో చేపట్టాలని సున్నీ వక్ఫ్‌బోర్డు తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ గట్టిగా కోరారు. చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎస్ఏ నజీబ్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ అభ్యర్థనను తోసిపుచ్చింది. అయితే ఈ పిటిషన్లలో అడ్వకేట్ ఆన్ రికార్డ్‌గా ఉన్నవారంతా కలిసి కోర్టు రిజిస్ట్రీ దగ్గర కూర్చొని కేసుకు చెందిన అన్ని డాక్యుమెంట్లు దాఖలు చేశారా లేదా? అనువాదం అయ్యాయా లేదా? నంబర్లు వేశారా లేదా? పరిశీలించాలని ధర్మాసనం ఆదేశించింది. అయోధ్యలోని 2.77ఎకరాల వివాదాస్పద స్థలాన్ని సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డుకు, నిర్మోహీ అఖాఢాకు, ఆ స్థలంలో పూజలందుకుంటున్న బాలరాముడికి మూడు భాగాలుగా విభజిస్తూ 2010, సెప్టెంబరు 30న అలహాబాదు హైకోర్టు తీర్పు చెప్పింది. దీనిపై అప్పీలు దాఖలు చేయడంతో 2011 మే 9న సుప్రీంకోర్టు అలహాబాదు హైకోర్టు తీర్పు అమలుపై స్టే ఇచ్చింది. అప్పటి నుంచీ ఈ పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. అయితే... లోక్‌సభ ఎన్నికల తర్వాత విచారణ జరపాలన్న సిబల్ అభిప్రాయం సున్నీ వక్ఫ్‌బోర్డుదా? లేక... కాంగ్రెస్ పార్టీదా? అని బీజేపీ ప్రశ్నించింది. 'డిసెంబరు 6'ను ముస్లిం సంస్థలు 'బ్లాక్‌డే'గా నిర్వహిస్తుండగా... హిందూ సంస్థలు 'శౌర్య దివస్'గా పాటిస్తున్నాయి.

గుజరాత్‌లో హోరాహోరీ

(మొదటిపేజీ తరువాయి)

పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అహ్మదాబాద్‌లో ఎవర్ని అడిగినా 'ఈసారి గట్టిపోటీ నడుస్తోంది' అంటున్నారు. కొందరైతే 'బీజేపీ కో మార్ పడేగా(దెబ్బతగులుతుంది)' అంటున్నారు. అందరూ ముక్తకంఠంతో అంటున్న మాట.. ధరలు బాగా పెరిగాయని. "టమాటాలు రూ.50కి కొంటున్నాం సార్. గ్యాస్ ధర రూ.700 దాటింది. కరెంట్ బిల్లు బాగా పెరిగిపోయింది. పిల్లలకు పుస్తకాలు కొందామనుకున్నా డబ్బులు మిగలట్లేదు" అని చాలామంది చెబుతున్నారు.

కేంద్రంలో మోదీ సర్కారు వచ్చాక..

'ఎంత కష్టపడ్డా ఏమీ మిగలడం లేదు. ఈ మోదీ సర్కార్ వచ్చిన తర్వాత వచ్చింది వచ్చినట్లు ఖర్చవుతోంది" అని అహ్మదాబాద్‌లో ఒక ఆటోడ్రైవర్ వాపోయాడు. "నోట్ల రద్దు తర్వాత చాలా కష్టపడ్డాం. రోజుల తరబడి క్యూల్లో నిలుచున్నాము. ఒక్క సంపన్నుడైనా క్యూలో నిలుచోగా చూడలేదు" అని ఒక పాన్ డబ్బా యజమాని చెప్పాడు. "పక్కాగా ఇది అమీరోంకా సర్కార్ సార్, ధనికులకు ఏ కష్టమూ కలగలేదు. వాళ్లు మరింత సంపన్నులవుతున్నారు" అని ఓ చాయ్ వాలా చెప్పాడు.

అర్థం కావట్లేదు..

"ఆధార్ తీసుకురా, ఓటరు గుర్తింపు కార్డు తీసుకురా.. ఆన్‌లైన్‌లో దరఖాస్తు పెట్టు, డిజిటల్ చెల్లింపులు చేయి.. డెబిట్ కార్డు తీసుకో.." ఈ మాటలన్నీ చాలా మంది పేదప్రజలకు అర్థం కావట్లేదు. వారు అధికారుల చుట్టూ తిరగలేకపోతున్నారు. సబ్సిడీలు వారికి చేరడం లేదు. ఇది కూడా అసంతృప్తికి దారితీస్తోంది" అని ఓ యువకుడు చెప్పారు.

అలాగే.. కేంద్రంలో మోదీ వచ్చాక తీసుకున్న చర్యలతో తమ వ్యాపారం చాలావరకూ పడిపోయిందని ఆశ్రమ్‌రోడ్డులో ఉన్న ఖాదీభాండార్ల యజమానులు చెబుతున్నారు. "మా వ్యాపారం చాలా పడిపోయింది. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నాము. మాకు రావాల్సిన సబ్సిడీ రావట్లేదు. తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోంది" అని వారు అంటున్నారు. ఆశ్రమ్ రోడ్డు, ఢోక్లా, విరాంగం, మెయిన్ బజార్, దండూకా, సనద్ ప్రాంతాల్లో వ్యాపారులు, చిన్న దుకాణదారులు, రోజు కూలీలు, పాన్ డబ్బా యజమానులు, ఆటో డ్రైవర్లు మాటల్లో అంతర్లీనంగా ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత వినిపిస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా నిరుద్యోగం పెరిగిపోయిందని.. చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని, మారుతి, టాటా, హోండా వంటి కంపెనీలు వచ్చినా 80 శాతం స్థానికేతరులకే ఉద్యోగాలు దక్కుతున్నాయని ఒక యువకుడు చెప్పాడు.

చాప కింద నీరులా..

22 ఏళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వం పట్ల సహజంగా ఉన్న వ్యతిరేకతకు తోడు.. జీఎస్టీతో వ్యాపారాలు దెబ్బతినడం, నిరుద్యోగ సమస్య, ధరల పెరుగుదల, మోదీ ప్రభుత్వం పేదలకు ఏమీ చేయడం లేదనే అభిప్రాయం పెరగడం చాపకింద నీరులాగా బీజేపీకి వ్యతిరేకంగా పరిణమిస్తోంది. ముఖ్యంగా దళితులు, ముస్లింలు, చిన్న వ్యాపారులు, ఆటో డ్రైవర్లు బహిరంగంగా తమ వ్యతిరేకతను, అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అయితే నాణేనికి రెండోవైపు ఉన్నట్లు.. మోదీకి మద్దతునిచ్చే వారు అత్యధికంగా కాలనీల్లో కనపడుతున్నారు. "విధానాల అమలులో మోదీ కొన్ని తప్పులు చేసి ఉండవచ్చుగానీ.. దేశాన్ని అభివృద్ధి చేసేందుకు ఆయన కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. వాటి ఫలితాలు ప్రజలకు తప్పక చేరుతాయి" అని రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఒకరు అభిప్రాయపడ్డారు. మోదీ, అమిత్ షాను తక్కువ అంచనా వేయలేమని, వారు ఎన్నికల రాజకీయాల్లో ఆరితేరిన వారని. ఎన్ని కల్లో గెలవడం తప్ప వారికి వేరే లక్ష్యం ఏమీ లేదని ఒక రాజకీయ పరిశీలకుడు అభిప్రాయపడ్డారు. మొత్తం మీద అందరూ కూడా.. బీజేపీకి కంచుకోట అయిన అహ్మదాబాద్‌లో కూడా చాలా చోట్ల మెజారిటీ తగ్గిపోతుందని. కాంగ్రెస్ సీట్ల సంఖ్యను పెంచుకుంటుందని చెబుతున్నారు. ఎన్ని సీట్లు తగ్గిపోతాయి, బీజేపీ అధికారాన్ని కోల్పోతుందా అనే విషయాన్ని మాత్రం ఎవరూ ధైర్యంగా చెప్పలేకపోతున్నారు. మోదీ, అమిత్ షాలు తమ పూర్తి శక్తియుక్తుల్ని గుజరాత్‌పై కేంద్రీకరించడమే ఇందుకు కారణం. బీజేపీ అహ్మదాబాద్‌లోనే దెబ్బతింటే సూరత్, బరోడా లాంటి చోట్ల ఇంకా దెబ్బతింటుందని, ఫలితాలు తారు మారవుతాయని గుజరాతీ పత్రిక సంపాదకుడొకరు విశ్లేషించారు.

కాంగ్రెస్-బీజేపీ రెండింటికీ 43 శాతం ఓట్లు



న్యూఢిల్లీ, డిసెంబరు 5: గుజరాత్ రణాంగం అమాంతం వేడెక్కింది. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య నువ్వా నేనా అన్నట్లు పోటీ మారిపోయింది. లోక్ నీతి-సీఎస్‌డీఎస్-ఏబీపీ కలిసి సంయుక్తంగా నిర్వహించిన ఓ ఒపీనియన్ పోల్‌లో రెండు పార్టీల మధ్య అంతరం 10 సీట్ల లోపే. 182 మంది సభ్యులున్న అసెంబ్లీలో బీజేపీకి 91-99 సీట్లు లభించవచ్చని, కాంగ్రెస్‌కు 78-86 సీట్లు వస్తాయని సర్వే పేర్కొంది. రెండింటికీ 43% ఓట్లు లభించవచ్చని సర్వే అంచనావేస్తోంది. ఇదే బృందం 4 నెలల కిందట జరిపిన సర్వేలో బీజేపీకి 150 సీట్లు రావొచ్చని, కాంగ్రెస్‌కు 30 మించి వచ్చే చాన్స్ లేదని అంచనావేసింది. నరేంద్ర మోదీ ప్రభావం ఇప్పటికీ ఉన్నప్పటికీ స్థానిక నాయకత్వం అందుకు తగ్గ స్థాయిలో పైకి లేవలేకపోవడం బీజేపీకి మైనస్ అవుతోంది. పోలింగ్ ఈ నెల 9, 14 తేదీల్లో రెండు దశల్లో జరగనుంది. ఓట్ల లెక్కింపు ఈనెల 18న జరుగుతుంది. రాహుల్ గాంధీ పర్యటన కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. సర్వే వివరాల ప్రకారం కాంగ్రెస్ అనేకచోట్ల గణనీయంగా పుంజుకొంది. 4 నెలల్లో బీజేపీ ఓటింగ్ షేరు 16% పాయింట్ల మేర పడిపోయింది. ఉత్తర, దక్షిణ గుజరాత్‌ల్లో కాంగ్రెస్, సౌరాష్ట్ర, మధ్య గుజరాత్‌ల్లో బీజేపీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవచ్చు. ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో గుజరాతీలతో పాటు విభిన్న రాష్ట్రాలవారు, వయో తేడాలున్నవారు, కులాల వారీగా, మతాల వారీగా సమ్మిళితమైనవారు ఎక్కువగా ఉన్నారని, వారంతా కాంగ్రెస్ పాలన కోరుకుంటున్నారని సర్వే వెల్లడించింది. సెంట్రల్ గుజరాత్‌లో కాంగ్రెస్ 38%ఓట్లు సాధిస్తుందని, బీజేపీకి 54% రావొచ్చని పేర్కొంది. ఉత్తర గుజరాత్‌లో హస్తం పార్టీకి 49%, బీజేపీకి 44% ఓట్లు పడొచ్చని అంచనావేసింది. ఇక పటీదార్ నేత హార్దిక్ పటేల్ పాపులారిటీ నానాటికీ తగ్గిపోతోందని సర్వే తెలిపింది.

సౌదీ, యూఏఈ కొత్త కూటమి

సంక్షోభంలో గల్ఫ్ సమ్మిట్

కువైట్ సిటీ, డిసెంబరు 5: అరబ్ దేశాల కూటమి 'గల్ఫ్ సహకార కౌన్సిల్(జీసీసీ) సంక్షోభంలో పడింది. ఆరు సభ్య దేశాల ఈ కూటమి నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ), సౌదీ అరేబియా వైదొలిగే సూచనలు కనిపిస్తున్నాయి. సౌదీతో కలిసి కొత్త ఆర్థిక, సహకార గ్రూపును ఏర్పాటు చేస్తున్నట్లు యూఏఈ ప్రకటించింది. సైనిక, రాజకీయ, ఆర్థిక, వ్యాపార, సాంస్కృతిక రంగాల్లో 2 దేశాలు పరస్పరం సహకరించుకుంటాయని తెలిపింది. కతార్ సమస్య వల్ల గల్ఫ్ సహకార కౌన్సిల్(జీసీసీ) నుంచి విడిపోతున్నట్లు పేర్కొన్నది. కువైట్‌లో జరిగే జీసీసీ సమావేశానికి కొన్ని గంటల ముందు యూఏఈ విదేశీ మంత్రిత్వ శాఖ ఈ ప్రకటన చేసింది. సంయుక్త సహకార కమిటీని యూఏఈ రాజు ఆమోదించారని పేర్కొన్నది. అయితే, కొత్త గ్రూపుపై సౌదీ అరేబియా స్పందించలేదు. 6 సభ్య దేశాల జీసీసీ సమావేశంపై ఈ ప్రభావం ఎంతవరకు ఉంటుందనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. జీసీసీ సమావేశంలో ప్రధానంగా కతార్ సమస్యపైనే చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. అరేబియా ద్వీపకల్పంపై సమస్య వల్ల కతార్ రాజధాని దోహాలో గతంలో జరిగిన జీసీసీ సమావేశాన్ని సగం సభ్య దేశాలు బహిష్కరించాయి. ఆ భేటీకి సౌదీఅరేబియా రాజు వెళ్లకుండా విదేశాంగ మంత్రిని పంపించి కతార్‌ను అవమానించారు. జీసీసీలో బెహ్రెయిన్, కువైట్, ఒమన్, కతార్, సౌదీఅరేబియా, యూఏఈ సభ్య దేశాలు. ఇటీవల యూఏఈ, సౌదీ మరింత దగ్గరయ్యాయి. యెమెన్‌లో సౌదీ నేతృత్వంలో జరిగిన యుద్ధంలో ఎమిరేట్ సైనికులు భారీగా పాల్గొన్నారు. సౌదీ యువ రాజుతో అబుదాబి రాజుకు మంచి సంబంధాలున్నాయి.



రాహుల్‌కు అభినందనలు తెలుపుతున్న మన్మోహన్, టీఎస్ఆర్ తదితరులు

రాహుల్‌కు టీఎస్ఆర్ అభినందనలు

న్యూఢిల్లీ, డిసెంబరు 5: ఏఐసీసీ అధ్యక్షుడిగా ఎన్నిక కానున్న రాహుల్‌గాంధీకి కాంగ్రెస్ నేత టి.సుబ్బరామిరెడ్డి అభినందనలు తెలిపారు. రాహుల్ తరఫున సోమవారం 80కిపైగా నామినేషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. వేరెవరూ నామినేషన్ వేయకపోవడంతో రాహుల్ ఎన్నిక లాంఛనప్రాయం కానుంది. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, కర్ణాటక సీఎం సిద్దరామయ్య, సుశీల్‌కుమార్ షిండే, ఆనంద్‌శర్మ, టి.సుబ్బరామిరెడ్డి సహా పలువురు నేతలు రాహుల్‌కు అభినందనలు తెలిపారు.

అధ్యక్ష పదవికి ఒకే ఒక్కడు..!

కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికకు రాహుల్ ఒక్కరే నామినేషన్ వేయడంతో అధ్యక్షుడిగా రాహుల్ పేరును ప్రకటించడమే మిగిలింది. సోమవారం దాఖలైన 89 నామినేషన్లను పరిశీలించామని, అందరూ రాహుల్‌నే ప్రతిపాదించారని ఆ పార్టీ రిటర్నింగ్ అధికారి ముళ్లపల్లి రామచంద్రన్ వెల్లడించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారికంగా స్ట్రూటినీ నివేదికను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ఏ క్షణమైనా రాహుల్ గాంధీని ఏఐసీసీ అధ్యక్షుడిగా ప్రకటించే అవకాశముంది.

గుజరాత్... అలర్ట్!

పొంచి ఉన్న ఓఖీ ముప్పు

- సూరత్ వైపు కదులుతున్న తుఫాను
- ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం
- అమిత్ షా, రాహుల్ ప్రచారం రద్దు



అహ్మదాబాద్, డిసెంబరు 5: తమిళనాడు, కేరళల్లో విధ్వంసం సృష్టించిన ఓఖీ తుఫాను.. గుజరాత్ వైపు మళ్లింది. మంగళవారమే ముంబయిని దాటిన ఓఖీ... బుధవారం తెల్లవారుజామున గంటకు 70 కిలోమీటర్ల వేగంతో సూరత్ వద్ద తీరం దాటే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో, గుజరాత్ ప్రభుత్వం అప్రమత్తమైంది. మంగళవారం ఉదయం నుంచే జల్లులు పడుతుండడంతో అమిత్‌షా, రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. బుధవారం జరగాల్సిన ప్రధాని మోదీ పర్యటన కూడా వాయిదా పడింది. వచ్చే 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించడంతో... సహాయక చర్యల్లో

యోగి విరాళం 5 కోట్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 5: ఓఖీ తుఫాన్ బాధితుల సహాయార్థం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధికి రూ. 5 కోట్ల విరాళాన్ని ఇచ్చారు. ఈ మేరకు, సీఎం సహాయ నిధి నుంచి రూ. 5 కోట్ల చెక్కును మోదీకి యోగి మంగళవారం అంజేసినట్టు ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఈ సందర్భంగా రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ యోగిని ట్విటర్‌లో ప్రశంసించారు.

పాల్గొనాలని బీజేపీ కార్యకర్తలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ఓఖీ ప్రభావాన్ని క్రమంగా పరిశీలిస్తున్నానని, సంబంధిత అధికారులతో మాట్లాడానని ట్వీట్ చేశారు. కేంద్రం తరఫున అన్ని విధాలా సహాయం చేస్తామని ప్రభావిత రాష్ట్రాలకు హామీ ఇచ్చారు. ఇదిలావుండగా, ముందు జాగ్రత్త చర్యగా ముంబయి, సబర్బన్ ప్రాంతాల్లోని స్కూళ్లు, కాలేజీలకు మంగళవారం సెలవు ఇచ్చారు. ఓఖీ వల్ల తమిళనాడు, కేరళల్లో కనీసం 39 మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 167 మంది ఆచూకీ లభించలేదని కేంద్రం ప్రకటించింది. తప్పిపోయిన మత్స్యకారుల కోసం గాలింపు చర్యలను ఉధృతం చేసింది. వాయు, నౌకా, తీరప్రాంత భద్రతా దళాలు సంయుక్తంగా 'ఆపరేషన్ సినర్జీ' పేరుతో గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటి వరకూ వెయ్యి మందికిపైగా మత్స్యకారులను కాపాడారు. కాగా, తుఫాను వల్ల పలువురు ప్రాణాలు కోల్పోవడంతో... ఈ నెల 8 నుంచి రాష్ట్రంలో ప్రారంభం కావాల్సిన అంతర్జాతీయ కేరళ ఫిలిమ్ ఫెస్టివల్(ఐఎఫ్ఎఫ్‌కే)కు ఎలాంటి అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమాలూ నిర్వహించరాదని కేరళ ప్రభుత్వం నిర్ణయించింది.

మీ వైవాహిక జీవితాన్ని విజయవంతం చేసుకోండి
మీ అంగం చిన్నదిగా, సన్నగా, వంకరగా ఉంటే మీ ఇష్టానుసారం 8-9 అంగుళాలు పొడవుగా, లావుగా, దృఢంగా చేసుకోండి. లైంగిక సమయం 30-45 నిముషాలు పెంచుకోండి. నపుంసకత్వము,



ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

విజయవాడ 6-12-2017 బుధవారం సిటీ సంపుటి 44 . సంచిక 116

రూ. 5-00 పేజీలు 16+20

www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Anantapur, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi





ఇంటర్ మొదటి ఏడాదికి

ఇక గ్రేడ్‌లే

- మార్కుల స్థానంలో పాయింట్లు కేటాయింపు
- ఉత్తర్వులు విడుదల

2లో



ఎక్కడి పనులు అక్కడే

గప్‌చుప్!

- రాజధానిలో మొదలుకాని ప్రైవేటు ప్రాజెక్టులు
- భూములు తీసుకుని మరీ జాప్యం

16లో



విశాల్ నామినేషన్‌పై

హైడ్రామా

- తిరస్కరణ.. ఆమోదం.. తిరస్కరణ
- దీపకూ చుక్కెదురు

15లో

కేంద్రం భరోసా

- 15 రోజులకోసారి పోలవరానికి వస్తానన్న గడ్కరీ
- పని ఆపాద్దని ప్రస్తుత గుత్తేదారులకు ఆదేశం
- కొత్త టెండర్లపై సీఎంతో మాట్లాడి నిర్ణయం
- గుత్తేదారుకు ఆర్థిక వెసులుబాటుపై త్రిసభ్య కమిటీ తక్షణ నివేదిక
- 22న కేంద్ర మంత్రి రాక



కేంద్ర రోడ్డు, రవాణా, జలవనరుల మంత్రి నితిన్ గడ్కరీకి శాలువా కప్పి, తిరుపతి క్యాలెండర్‌ను బహూకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల మంత్రి దేవినేని ఉమా తదితరులు

ఈనాడు – దిల్లీ, అమరావతి

పోలవరం ప్రాజెక్టు ద్వారా 2018 కల్లా నీళ్లు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం ఇక పూర్తి స్థాయిలో దృష్టి సారించనుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి తాను వచ్చి స్వయంగా పనుల ప్రగతిని పరిశీలిస్తానని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. దేశమంతటా 7.2 లక్షల కోట్ల పనులు చేయిస్తున్న తనకు దీనిని నిర్దేశించిన సమయంలోగా ఎలా పూర్తి చేయించాలో తెలుసునన్నారు. పనుల వేగం ఎందుకు మందగించిందంటూ ప్రధాన గుత్తేదారును, ఉపగుత్తేదారును నిలదీశారు. వెంటనే పనుల వేగం పెంచాలని, డిసెంబర్ 22న తాను వస్తానని వెల్లడించారు. వేగం పెరగకపోతే ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో కూడా తెలుసన్నారు. కొత్తగా టెండర్లు పిలిచినందున పనులు చేయాలో లేదో అర్థం కాక నిలిపివేసినట్లు ఉపగుత్తేదారు త్రివేణి సంస్థ పేర్కొనగా... " వెళ్లి పనులు చేపట్టండి... బిల్లులు చెల్లించే బాధ్యత నాదని..." కేంద్ర మంత్రి భరోసా ఇచ్చారు. 'రాష్ట్ర ప్రభుత్వం 60 సి కింద కొంత పని తొలగించి వేరే వారికి ఇస్తామంటోంది. ఈ విషయంలో నాకు వేరే అభిప్రాయం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే ఈ విషయం మాట్లాడతా...' అని గడ్కరీ స్పష్టం చేశారు. గుత్తేదారు ఆర్థిక సమస్యలు, పోలవరంలో ఇతర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ మూడు రోజుల్లో కూర్చుని నివేదిక పంపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పిలిచిన టెండర్ ప్రక్రియపై ముందుకెళ్లవద్దంటూ కేంద్ర జలవనరుల శాఖ మాజీ కార్యదర్శి అమర్‌జిత్‌సింగ్ రాసిన లేఖ వివాదాస్పదమైన నేపథ్యంలో సమస్యల పరిష్కారానికి గడ్కరీ మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. దిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో సుమారు మూడు గంటల పాటు జరిగిన సమావేశంలో రాష్ట్ర జలవనరుల మంత్రి దేవినేని ఉమ, కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు, కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి యూపీ సింగ్, (మిగతా 2లో)



దక్షిణ కొరియా బుసాన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు

"ఆన్ యోంగ్ హా సే (కొరియాలో అందరికీ నమస్కారం). ఇప్పటికింతే కొరియన్ భాష తెలుసు. మళ్లీ వచ్చినప్పుడు ఇంతకంటే మెరుగ్గా మాట్లాడతాను. మా సమర్థత ఏంటో తెలుసుకోవాలంటే కియా ప్రతినిధులను అడగండి. పౌరులు నేరుగా ప్రభుత్వంతో మాట్లాడే వ్యవస్థ ఏర్పాటు చేశాం. అవినీతికి తావు లేదు. మీకు ఒక్క ఫోన్ కాల్, మెసేజ్ దూరంలోనే అందుబాటులో ఉంటా. ఆంధ్రాకు దక్షిణకొరియా నమ్మకమైన వ్యాపార భాగస్వామి అవుతుందని భావిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఒక్కో ప్రాజెక్టుతో మా రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టండి. ఏపీలో వ్యాపారం చేయడం ఎంత సులభతరమో ప్రత్యక్షంగా మీరే చూడండి."

– ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

రాష్ట్రంలో కొరియా పారిశ్రామిక మండలి

- కుదిరిన అవగాహన ఒప్పందం
- ఫోన్ చేస్తే చాలు పలుకుతా
- పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ

2లో

మందులు మింగేస్తున్నాయ్



దేశంలో 3.16 శాతం ఔషధాల్లో దిగజారిన ప్రమాణాలు

- ఆంధ్రప్రదేశ్‌లోప్రభుత్వ వైద్యంలో 10.64 శాతం ఇదే తీరు
- చిల్లర వర్తకంలోనూ మోసపూరితమే
- జాతీయ ఔషధ సర్వే వెల్లడి

ఈనాడు – హైదరాబాద్

రోగమొచ్చిందని మందుగోలీ మింగితే.. తగ్గితే అదృష్టం.. తగ్గకపోతే ఖర్మ! ఎందుకంటే ఆ గోలీలో ఔషధ గుణముందో లేదో.. రాసిచ్చిన వైద్యుడికి తెలియదు. మందు లిచ్చిన ఫార్మసిస్టుకూ తెలియదు.. మింగిన రోగికి అస్సలు తెలియని పరిస్థితి. ప్రాణాధారమైన ఔషధాల పరిస్థితి ఇది. ఇలాంటి ఔషధాలతో ప్రజల ఆరోగ్యం అంతకంతకూ హరించుకుపోతోంది. దేశ విపణిలో నాసిరకం ఔషధాలు విచ్చలవిడిగా చెలామణి అవుతున్నాయి. ముఖ్యంగా సర్కారు సరఫరా చేసే మందుల్లోనూ నాణ్యత ప్రమాణాలు కరవవుతున్నాయి. ఏది నాసిరకమో.. ఏది పనిచేస్తుందో గుర్తించే నియంత్రణ వ్యవస్థ దేశంలోనే బలహీనంగా ఉంది. జీర్ణ సమస్యలు, మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, బీ విటమిన్, మూర్ఛ, వాంతులు, తదితర జబ్బులకు ఉపయోగించే అతి ముఖ్యమైన ఔషధాల్లోనూ నాణ్యత ప్రమాణాలు అడుగంటుతుండడం ఆందోళన కలిగించేదే. దేశంలో 3.16 శాతం ఔషధాలు నాసిరకమనీ, 0.02 శాతం మందులు పూర్తిగా నకిలీవని ఇటీవల నిర్వహించిన జాతీయ ఔషధ సర్వేల్లో వెల్లడైంది. తెలంగాణలోని సర్కారు దవాఖానాల్లో (మిగతా 2లో)





రాష్ట్రంలో కొరియా పారిశ్రామిక మండలి

ఈనాడు – అమరావతి

రాష్ట్రంలో కొరియా పారిశ్రామికమండలి (ఇండస్ట్రియల్ కాంప్లెక్స్) ఏర్పాటు కానుంది. ఈ మేరకు 'మేకిన్ ఇండియా కొరియా సెంటర్' (ఎంఐసీ), ఏపీకి మధ్య కీలకమైన అవగాహన ఒప్పందం కుదిరింది. పారిశ్రామిక మహానగరం బుసాన్‌లో ఏపీ ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రెండోరోజు మంగళవారం ఇక్కడ రోడ్ షో నిర్వహించింది. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో 'శుభోదయం... అందరికీ నమస్కారం'... అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొరియన్ భాషలో పలకరించడంతో పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు పులకించారు. పెట్టుబడిదారులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ నగర మేయర్ సుహ్ బ్యూంగ్ సూతో భేటీ అయ్యారు. తాను గతంలో చెన్నై, ముంబయి నగరాలకు వచ్చానని, ఆంధ్రాకు రాలేదని, చంద్రబాబు నాయకత్వం గురించి తనకు తెలుసని మేయర్ పేర్కొన్నారు. ఏపీ, బుసాన్‌ల మధ్య కొత్త స్నేహం ఉభయతారకంగా ఉండగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. కొరియా మత్స్యవిశ్వవిద్యాలయం, ఏపీలు పరస్పర సహకారం అందించుకునే అవకాశాలపై వైస్ మేయర్ కిమ్ యంగ్‌వాన్‌తో చంద్రబాబు చర్చించారు. ఏపీతో కలిసి పనిచేసేలా తమ జాతీయవర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని కిమ్ హామీ ఇచ్చారు. "పరిశ్రమలు నెలకొల్పడానికి వచ్చే వారికి 21 రోజుల్లో అన్ని అనుమతులు ఏకగవాక్ష విధానంలో ఇస్తున్నాం. 24 గంటలు విద్యుత్తు సరఫరా చేస్తున్నాం. ఈ రంగంలో ఏ అవార్డు ఉన్నా అది ఏపీకే వస్తోంది. ప్రశాంత వాతావరణం ఉంది. కార్మికుల సమ్మెలు ఉండవు. పారదర్శకపాలన అందిస్తున్నాం. ఇక్కడున్న ప్రతి పారిశ్రామికవేత్త ఒక్కో ప్రాజెక్టుతో మా రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టండి. మీకు కావాల్సిన సంపూర్ణ సహకారం అందిస్తాం..." అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

కొరియా భాషలో దృశ్యరూప ప్రదర్శన

బుసాన్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, అధికారుల బృందం దృశ్యరూప ప్రదర్శన లన్నీ కొరియన్ భాషలో ఇవ్వడం అక్కడ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది. సీఎం సియోల్ నుంచి ఇక్కడకు స్పీడు ట్రైన్‌లో వచ్చారు. వైస్ మేయర్ కిమ్ యంగ్‌వాన్ ఘన స్వాగతం పలుకుతూ... 'మీరు డైనమిక్ లీడర్, కొరియా, ఏపీ మధ్య అనేక సారూప్యతలున్నాయి, పలు రంగాల్లో పరస్పర సహకారం అందించుకుందాం..' అని పేర్కొన్నారు. దక్షిణకొరియాలో భారత రాయబారి దొరైస్వామి మాట్లాడుతూ భారత్‌లో కొరియా సంస్థలు వ్యాపారం చేయాలనుకుంటే ఆంధ్రప్రదేశ్‌ను మించిన ప్రాంతం మరొకటి లేదన్నారు. ఓడరేవును సీఎం, రాష్ట్ర ప్రతినిధుల బృందం సందర్శించింది. పోర్టు అథారిటీ ఉపాధ్యక్షులు కాంగ్ బూ వో దీని ప్రత్యేకతలను వివరించారు. తమ రాష్ట్రంలో 14 ఓడరేవులను అభివృద్ధిచేస్తున్నామని, సహకారం అందించాలని సీఎం కోరారు. ఈ పర్యటనలో రాష్ట్ర మంత్రులు, ఇతర అధికారుల బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.



బుసాన్‌లో మేకిన్ ఇండియా కొరియా సెంటర్, ఆంధ్రప్రదేశ్‌కు మధ్య ఒప్పందంపై పత్రాలను ముఖ్యమంత్రి సమక్షంలో మార్చుకుంటున్న దక్షిణ కొరియా, ఏపీ అధికారులు

ఇంటర్ మొదటి ఏడాదికి
గ్రేడింగ్ విధానం

మార్కుల స్థానంలో పాయింట్లు
కేటాయింపు: ఉత్తర్వులు విడుదల

ఈనాడు, అమరావతి: ఇంటర్ మొదటి ఏడాదిలో గ్రేడింగ్ విధానం అమలుపై అధికారిక ఉత్తర్వులు మంగళవారం వెలువడ్డాయి. విద్యార్థుల వరుస ఆత్మహత్యల నేపథ్యంలో పిల్లలపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రథమ సంవత్సరం చదువుతూ ఫిబ్రవరి 28నుంచి పరీక్షలు రాయబోయే వారికి మాత్రమే ఈ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. మార్కుల స్థానంలో మెమోలో సబ్జెక్టు వారీగా గ్రేడ్ పాయింట్లు ఇస్తారు. సైన్సు గ్రూపుల వారికి సైతం 100 మార్కులు ప్రాతిపదికగా తీసుకొని, విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా ఈ గ్రేడ్‌లు ఇవ్వనున్నారు.


మార్కులు	గ్రేడ్	గ్రేడ్ పాయింట్లు
91-100	ఏ1	10.0
81-90	ఏ2	9.0
71-80	బీ1	8.0
61-70	బీ2	7.0
51-60	సీ1	6.0
41-50	సీ2	5.0
35-40	డీ1	4.0
00-34	ఎఫ్	ఫెయిల్

● ఇంటర్ మొదటి ఏడాదిలో మిగతా అన్ని సబ్జెక్టుల్లోనూ 35శాతం మార్కులు వచ్చి ఒక్క సబ్జెక్టులో 30శాతం మార్కులు వచ్చి ఉత్తీర్ణులైన వారికి..

మార్కులు	గ్రేడ్	గ్రేడ్‌పాయింట్లు
30-34	డీ2	3.0
00-29	ఎఫ్	ఫెయిల్

● అంధులు, చెవుడు, మూగ విద్యార్థులకు ఉత్తీర్ణతకు 25శాతం మార్కులుగా నిర్ణయించారు.

మార్కులు	గ్రేడ్	గ్రేడ్‌పాయింట్లు
25-34	ఈ	2.5
00-24	ఎఫ్	ఫెయిల్



కేంద్రం భరోసా

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ ఓరా, ఇతర ఉన్నతాధికారులు, గుత్తేదారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందు దక్షిణకొరియా నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రి గడ్కరీతో సుమారు 15 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం పనులు జరుగుతున్న తీరు, సమస్యాత్మకంగా మారిన అంశాలు, వేగం మందగించిన పనులను కొత్త గుత్తేదారుడికి అప్పగించాలనుకోవడానికి దారి తీసిన కారణాలను వివరించారు. వాటన్నింటిపైనా కొరియా నుంచి తిరిగి వచ్చిన తర్వాత కూలంకషంగా మాట్లాడుకొని పరిష్కరించుకుందామని గడ్కరీ ఆయనకు చెప్పారు. రూ.318 కోట్ల బిల్లులకు నిధులు విడుదల చేయగా... ఏఐబీపీ కింద చేపట్టిన ఏడు ప్రాజెక్టులకు మరో రూ.300 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబుతో సంభాషణ ముగిసిన అనంతరం గడ్కరీ ఉన్నతస్థాయి భేటీకి హాజరయ్యారు. తొలుత ఏపీ జలవనరులశాఖ కార్యదర్శి శశిభూషణ్ ఈ పనులు జరుగుతున్న వివరాలను వెల్లడించారు. తర్వాత ట్రాన్స్‌టాయ్ గుత్తేదారు మాట్లాడారు. 60సీ కింద కొత్త టెండర్ పిలవడంతో తమకు బ్యాంకులు సహకరించడం లేదని, రుణం రాక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. దీనిపై గడ్కరీ స్పందిస్తూ... "దాంతో మీకేం సంబంధం, మీ పని మీరు చేసుకుంటూ వెళ్లండని.." ఆదేశించారు. 15 రోజుల్లో పనితీరులో వేగం చూపకపోతే అప్పుడు మీ సంగతి ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. ప్రాజెక్టును అపమన్నామంటూ మీడియా అపోహలు సృష్టించిందని, ఆ నెపాన్ని తమపై నెట్టేయడానికి ఏపీ ప్రభుత్వం సమాయత్తమవుతోందని నవ్వుతూ అన్నారు. ఇప్పటివరకూ జరిగిన వాటికి కొలతలు వేసి లెక్కలు తేలిస్తే తదుపరి పనులు ప్రారంభిస్తామని త్రివేణి ప్రతినిధులు చెప్పగా.. చీఫ్ ఇంజనీర్ స్పందిస్తూ ఒక రోజులోపు కొలతలు పూర్తి చేస్తామని చెప్పారు. గడ్కరీ మిగతా ఉపగుత్తేదారుల సమస్యలనూ ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు.

● ఆర్థిక సమస్యలపై త్రిసభ్య కమిటీ పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని గడ్కరీ చెప్పగా... గుత్తేదారుతో కుదిరిన ఒప్పందం ప్రకారం అది సాధ్యం కాదని ఈఎన్‌సీ చెప్పారు. సమస్య పరిష్కారానికి మార్గాలు అన్వేషించాలే తప్ప కఠినంగా ఉండకూడదన్నారు. సలహాదారు భార్గవ అభిప్రాయాన్ని కూడా తీసుకున్నారు.

● కేంద్ర జలసంఘం, పోలవరం అథారిటీ వద్ద పెండింగులో ఉన్న ఆకృతుల ఆమోదాన్ని తక్షణమే వేగవంతం చేయాలి.

● పునరావాస పెండింగు నిధులు తక్షణమే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పోలవరం అథారిటీ తనిఖీ తర్వాత తమకు పంపితే చెల్లిస్తామని కేంద్ర అధికారులు చెప్పారు. గతంలో పునరావాస నిధులపై తర్వాత చూద్దామన్న కేంద్ర మంత్రి గడ్కరీ ఇప్పుడు సానుకూలంగా స్పందించడం విశేషమని అధికారులు చెబుతున్నారు.

● 2018 కల్లా గ్రావిటీతో నీళ్లు ఇవ్వాలి. ఆ లక్ష్యానికి అనుగుణంగా అందరూ పనిచేయాలి.

● ఎగువ కాఫర్ డ్యాం ఆలస్యం కావడానికి వీల్లేదు. ఈ అంశంలో ఎన్‌హెచ్‌పీసీ నెలరోజులు ఆలస్యం చేయడం సమంజసం కాదు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకూడదు. సమన్వయం చేసుకోవాలని కేంద్ర అధికారులను ఆదేశించారు.

● పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయాన్ని తక్షణం రాజమండ్రికి తరలించాలి. అవసరమైన వసతులు కల్పిస్తామని జలవనరుల మంత్రి దేవినేని ఉమా స్పష్టం చేశారు.

● టెండర్ కొనసాగించాలా వద్దా? అన్నది ముఖ్యమంత్రితో జరిగే సమావేశంలో నిర్ణయిస్తాం.

కేంద్రమూ కలిసి అడుగు...

తాజాగా కేంద్ర మంత్రి సమావేశం నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణ బాధ్యతను కొనసాగిస్తూనే కేంద్రమూ పూర్తి స్థాయి పర్యవేక్షణ, ప్రగతి పరిశీలనకు నిరంతరం దృష్టి సారించేలా వెళ్లబోతోందని అవగతమవుతోంది. 2018 జూన్‌లోపు గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వాలని కేంద్ర మంత్రి ఆదేశించడం, ఎగువ కాఫర్ డ్యాంపై కమిటీ రాక ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేయడం...15 రోజులకోసారి స్వయంగా వస్తానని ప్రకటించడం ద్వారా దీనిని సంయుక్తంగా నిర్మిస్తున్నారనే భావన రాష్ట్ర ప్రజల్లో కలిగించడంతో పాటు కేంద్ర రాష్ట్రాలు ఆ ఫలాలు పొందేలా వ్యూహరచన జరిగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గుత్తేదారుల సమస్యలు ఎలా పరిష్కరించాలో, ప్రాజెక్టు ఎలా నిర్మించాలో తనకు తెలుసునని గడ్కరీ వ్యాఖ్యానించడం ద్వారా కేంద్రం దీనిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించినట్లుగా భావిస్తున్నారు.

కాంగ్రెస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదు: దేవినేని ఉమ

పదేళ్లు అధికారంలో ఉండి పోలవరం ప్రాజెక్టు పరిధిలో కనీసం ఏడు ముంపు గ్రామాలను కూడా ఖాళీ చేయించలేని కాంగ్రెస్ నాయకులకు ఈ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత లేదని జలవనరుల మంత్రి దేవినేని ఉమా పేర్కొన్నారు. వైఎస్ అధికారంలో ఉన్న అయిదున్నరేళ్లకాలంలో రూ.128 కోట్ల పనులు... రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి అధికారంలో ఉన్న కాలంలో రూ.70 కోట్ల పనులు మాత్రమే చేశారన్నారు. కాలువల్లో మట్టి తీసి డబ్బులు దండుకున్న వారికి ఏం అర్హత ఉందని గడ్కరీని కలుస్తారని ధ్వజమెత్తారు. వీళ్లు ఎన్ని రాళ్లు వేసినా 2018కల్లా గ్రావిటీతో నీరిస్తాం అని స్పష్టం చేశారు. ఇందుకోసం చంద్రబాబు, మోదీ ప్రభుత్వాల కృతనిశ్చయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

రైతుల డిమాండ్లు నెరవేర్చేదాకా కదలను: యశ్వంత్ సిన్హా

అకోలా: మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలోని రైతుల డిమాండ్లు నెరవేర్చేదాకా కదిలేది లేదని భాజపా సీనియర్ నాయకుడు యశ్వంత్‌సిన్హా భీష్మించుకుని కూర్చున్నారు. సోమవారం ఆయన్ను పోలీసులు ఎక్కడైతే అదుపులోకి తీసుకున్నారో, అదే అకోలా ప్రాంతంలోని పోలీసు గ్రౌండ్‌లోనే రైతులతో కలసి మంగళవారం కూడా నిరసనకు దిగారు. విదర్భ రైతుల పట్ల మహారాష్ట్ర ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. సోమవారంరాత్రి తమతో సంప్రదింపులు జరిపిన జిల్లాయంత్రాంగం.. రైతులకు న్యాయం చేయడానికి ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు. తమ డిమాండ్లు నెరవేరేదాకా కదిలేది లేదని ఆయన స్పష్టం చేశారు.

చలి - పులి

ప్రాంతం	కనిష్ఠ	గరిష్ఠ
ఆదిలాబాద్	10.4	30.5
శ్రీకాకుళం	15.5	29.5
విశాఖపట్నం	16.0	28.6
గుంటూరు	17.0	30.0
రాజమహేంద్రవరం	18.5	31.5
హైదరాబాద్	18.6	28.6
నరసాపురం	19.4	20.7
తాడేపల్లిగూడెం	19.5	29.0
కర్నూలు	19.5	30.4
కడప	20.0	30.0
అనంతపురం	20.3	30.6
తిరుపతి	21.2	29.8
ఒంగోలు	21.5	29.0
విజయవాడ	22.1	29.5
నెల్లూరు	23.3	29.5

గ్రహం అనుగ్రహం

6-12-2017 బుధవారం

శ్రీ హేవళంబి నామ సం॥రం॥ దక్షిణాయనం హేమంత రుతువు; మార్గశిర మాసం; బహుళ పక్షం
తదియ: మ. 3-11 తదుపరి చవితి
పునర్వసు నక్షత్రం: తె. 3-36 తదుపరి పుష్యమి
అమృత ఘడియలు: రా. 1-22 నుంచి 2-51 వరకు
వర్జ్యం: సా. 4-31 నుంచి 5-59 వరకు
దుర్ముహూర్తం: ఉ. 11-28 నుంచి 12-12 వరకు
రాహుకాలం: మ. 12-00 నుంచి 1-30 వరకు
సూర్యోదయం: ఉ.6-20; సూర్యాస్తమయం: సా.5-21

ఇదీ సంగతి!



సభకు హాజరయిన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, పటేల్, ఠాకూర్, యాదవ్, నాయీ, దళిత, ధోబీ, కుర్మీ, లోహ, భిల్, పలాద్ కులాల సోదర సోదరీమణులారా..

కోస్తాకు వాయుగండం

ఈనాడు, విశాఖపట్నం, అమరావతి: బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం బుధవారం తెల్ల వారుజామున వాయుగుండంగా మారే అవకాశం ఉందని విశాఖలోని వాతావరణ కేంద్రం తెలియజేసింది. గురువారంలోగా అది తీవ్ర వాయుగుండంగా మారి ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు దిశగా కదులుతుందని వెల్లడించింది. వివిధ అంతర్జాతీయ వాతావరణ వెబ్‌సైట్ల అంచనా ప్రకారం అది ఈ నెల 9వ తేదీకి వాయుగుండంగా బలహీనపడి అదే రోజు యానాం, కాకినాడ మధ్య తీరం దాటే అవకాశాలున్నట్లుగా తెలియజేస్తున్నాయి. దీనిమీద వాతావరణ శాఖ మరింత స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఈ తీవ్రవాయుగుండం ప్రభావంతో 7వ తేదీ నుంచి కోస్తాంధ్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. 7, 8 తేదీల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, గోదావరి జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలకు అవకాశం ఉందని చెబుతున్నారు. 8, 9 తేదీల్లో కోస్తాంధ్రలోని అన్ని జిల్లాల్లోనూ ఉరుములతో కూడిన తేలికపాటి, మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కోస్తాలో ఈ నెల 12 వరకు వర్ష ప్రభావం ఉండొచ్చని పలు వాతావరణ వెబ్‌సైట్‌లు వివరిస్తున్నాయి. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి కార్యాలయ అదనపు కార్యదర్శి రాజమౌళి, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖల ముఖ్య కార్యదర్శులు రాజశేఖర్, జవహర్‌రెడ్డి సూచించారు. నీరు-ప్రగతి, వ్యవసాయాభివృద్ధిపై నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో వారు పలు సూచనలు చేశారు. ఇప్పటికే 70శాతం పంట నూర్చిళ్లు పూర్తయ్యాయన్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు అదనంగా 15వేల టార్పాలిన్లు మంజూరు చేస్తున్నామన్నారు.

దిల్లీ: కేవలం పంచాయతీ కార్యదర్శి లేదా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు పౌరసత్వాన్ని నిరూపించబోవని సుప్రీంకోర్టు మంగళవారం అభిప్రాయపడింది. భారత పౌరసత్వం ఉన్న వ్యక్తితో కుటుంబపరమైన సంబంధాలను తెలియజేసేలా ఉంటేనే.. ఆ పత్రాలను పౌరసత్వానికి రుజువుగా పరిగణిస్తామని వెల్లడించింది. పంచాయతీ కార్యదర్శులు జారీ చేసే పత్రాలు.. పెళ్లైన స్త్రీల నివాసం ఓ గ్రామం నుంచి మరో గ్రామానికి మారడాన్ని మాత్రమే తెలియజేస్తాయని వ్యాఖ్యానించింది. పంచాయతీ కార్యదర్శి, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు పౌరసత్వ నమోదుకు చెల్లవంటూ గువాహటి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను జస్టిస్ రంజన్ గొగొయ్, జస్టిస్ ఆర్.ఎఫ్.నారీమణ్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తాజాగా కొట్టివేసింది.


పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరణ పత్రం పౌరసత్వాన్ని నిరూపించదు

ఉమ్మడి పౌరస్మృతి సాధ్యం కాకుంటే కుటుంబ చట్టాలకు చిన్న సవరణలు
లా కమిషన్ వెల్లడి

దిల్లీ: సమగ్ర ఉమ్మడి పౌర స్మృతిని తీసుకురావడంలో ఇబ్బందులు తలెత్తితే.. కుటుంబ చట్టాలకు మతాలవారీగా చిన్నచిన్న సవరణలను సిఫార్సు చేస్తామని లా కమిషన్ ఛైర్మన్ జస్టిస్ బి.ఎస్.చౌహాన్ తెలిపారు. పౌరస్మృతి అనేది రాజ్యాంగంలోని ఏ నిబంధనకూ విరుద్ధం కారాదన్నారు.

ఉమ్మడి పౌర స్మృతిపై కమిషన్ ఇచ్చిన ప్రశ్నావళికి దాదాపు 45వేల సూచనలు వచ్చాయి. వాటిని క్రోడీకరించే పనిలో కమిషన్ నిమగ్నమైంది. జనవరి నుంచి ఈ అంశంపై దృష్టి సారిస్తామని చౌహాన్ తెలిపారు. ఇప్పటివరకూ కమిషన్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. "ప్రభుత్వానికి మేం ఎలాంటి సిఫార్సు చేసినా.. అది రాజ్యాంగానికి లోబడి ఉండాలి. ఏ మతానికి చెందిన వ్యక్తి ప్రాథమిక హక్కులు ఉల్లంఘన కారాదు" అని తెలిపారు. ఉమ్మడి పౌర స్మృతి అంశాన్ని పరిశీలించే అంశంలో రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ వంటి అంశాలను గమనంలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈశాన్య రాష్ట్రాల ఆచారాలకు కొన్ని మినహాయింపులు ఇచ్చే నిబంధనలు రాజ్యాంగంలో ఉన్నాయని చెప్పారు.

మందులు మింగేస్తున్నాయ్



(మొదటి పేజీ తరువాయి)

న్నాయి. వీటిల్లో అతి ముఖ్యమైన 'ఎరిథ్రోమైసిన్ ఎస్టోలేట్' ఔషధ నమూనాలు 28.68శాతం, జెంటామైసిన్ 21.17శాతం, అమికాసిన్ 19.51శాతం నాణ్యత లోపించినట్లు సర్వే వెల్లడించింది. వాంతులు, విరేచనాలతో ఒంట్లో ద్రావణాల శాతం తగ్గినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే 'ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్' నమూనాలు కూడా 11.8శాతం, కంటిచుక్కలు 11.90శాతం నాసిరకమని గుర్తించారు. నాసిరకం ఔషధాల ఉత్పత్తి కేంద్రాల్లో అత్యధికం హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్, దిల్లీ, సిక్కిం, డామన్ డయ్యూ, హరియాణాల్లో ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లోని ఉత్పత్తుల నమూనాల్లో నాణ్యత ప్రమాణాలు లోపించినవి కనీసం 50 కంటే ఎక్కువే ఉండడం గమనార్హం. ఈ కోవలో తెలంగాణ నుంచి ఒక ఉత్పత్తి సంస్థ తేలింది. అందులో 8 నమూనాలు నాసిరకంగా గుర్తించారు.

ప్రభుత్వ వైద్యంలో..

● ప్రభుత్వ ఆసుపత్రుల్లో 11.03శాతం, రాష్ట్ర ప్రభుత్వ గోదాముల్లో 10.44శాతం, ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో 9.01శాతం, సీజీహెచ్ఎస్ డిస్పెన్సరీల్లో 4.11శాతం నాసిరకం.

● జాతీయ సగటు నాసిరక శాతం కంటే ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు మేఘాలయ, మిజోరాం, అరుణాచలప్రదేశ్, నాగాలాండ్, తెలంగాణ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్.

● 0-7.39శాతం (తక్కువ శాతం) ఔషధ నాణ్యత ప్రమాణాలున్న రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, దిల్లీ, ఒడిశా, తమిళనాడు, పశ్చిమబెంగాల్.

చిల్లర వర్తకంలో..

● ఔషధాల నాణ్యత ప్రమాణాల్లో చిల్లర వర్తకంలో జాతీయ నాసిరక సగటు శాతం కంటే ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు.. మిజోరాం, నాగాలాండ్, మేఘాలయ, మణిపూర్, త్రిపుర, పుదుచ్చేరి, గుజరాత్, పంజాబ్.

● తక్కువ శాతం నాసిరక ఔషధాలున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు.. అండమాన్ నికోబార్ దీవులు, దాద్రానగర్ హవేలీ, గోవా, పశ్చిమబెంగాల్, దిల్లీ, ఝార్ఖండ్, కేరళ.

సర్వే సిఫార్సులు

● ప్రభుత్వ, చిల్లర వర్తక వ్యవస్థలో ఔషధాలను నిల్వ చేసే గోదాములను నిబంధనలకు అనుగుణంగా నిర్మించాలి.

● ఔషధాల కొనుగోలుకు ముందే ఉత్పత్తి సంస్థల్లో నాణ్యత ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించాలి.

● నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు నిర్ధరణ జరిగిన తర్వాతే.. ఔషధ ప్రచారానికి అనుమతివ్వాలి.

● ఔషధాలను ఎప్పటికప్పుడు జాతీయ గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లో పరీక్షించాలి.

● ఫార్మసిస్టులకూ ఔషధాలను నిల్వ చేయడంపై శిక్షణ ఇప్పించాలి.

● ఔషధ సరఫరా వ్యవస్థను సమగ్రంగా ఆన్‌లైన్‌లో పర్యవేక్షించాలి.

● ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రయోగశాలల సంఖ్యను పెంచాలి.

● నాణ్యత ప్రమాణాల తనిఖీ వ్యవస్థను పటిష్ఠం చేయాలి.

● ప్రజల్లో ఔషధాలపై అవగాహన పెంచడానికి పౌరసంస్థల భాగస్వామ్యాన్ని పెంచాలి.

సర్వే సాగిందిలా..

● ప్రభుత్వ ఆసుపత్రులు, ఈఎస్ఐ, సీజీహెచ్ఎస్, తదితర ప్రభుత్వ రంగ సంస్థలు(17.8శాతం), చిల్లర ఔషధ వ్యాపారం(71.6శాతం), విమానాశ్రయాలు, ఓడరేవుల్లోనూ(10.6శాతం) ఔషధ నమూనాలను సేకరించారు.


● 572 జిల్లాల్లో తాలుకా, మండల కేంద్రాలు సహా 32,978 ఔషధ కేంద్రాల నుంచి 945 మంది ఔషధ నియంత్రణాధికారుల సేకరణ.

● నమూనాలుగా తీసుకున్న ఔషధాల్లో గడువు ముగిసే కాలం ఏడాదికిపైగానే ఉన్నవి 70శాతం.

● దేశంవ్యాప్తంగా మొత్తం నమూనాలు.. 47012

● నాసిరకం.. 1850

● నకిలీవి.. 13



DSC-SGT SA (All)
SA-Telugu, Hindi, Social, Maths Biology & PS
New Batch 7-12-2017
శ్రీ వర్ధని
9440214612
9701869277
2017 - SI & కానిస్టేబుల్స్ న్యూ బ్యాచ్
Seperate Batches for TM & EM
శ్యామ
0884 - 2362744
98482 56254
98481 36254



సదస్సును ప్రారంభిస్తున్న ఇస్రో ఛైర్మన్ కిరణ్‌కుమార్.. చిత్రంలో శ్రీశ్రీ రవిశంకర్, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఎం.ఎన్.వెంకటాచలయ్య, హెచ్ఏఎల్ ఛైర్మన్ సువర్ణ రాజు తదితరులు

నదుల పునరుద్ధరణకు ఇస్రో సాయం

ఆర్ట్ ఆఫ్ లివింగ్ నేతృత్వంలో సదస్సు

ఈనాడు, బెంగళూరు: ఉపరితల జలాల లభ్యత పరిమాణాన్ని ఇకపై ప్రతి ఐదు రోజులకోసారి అందించనున్నట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్ కిరణ్‌కుమార్ తెలిపారు. బెంగళూరు నగర శివార్లలోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నదుల పునరుజ్జీవ సదస్సులో ఆయన ప్రసంగించారు. ఉపగ్రహ సమాచారాన్ని విశ్లేషించి సంబంధిత సంస్థలకు ప్రస్తుతం ప్రతి పది రోజులకోమారు ఉపరితల జలాల లభ్యత పరిమాణాలను అందిస్తున్నామని వివరించారు. ఈ వ్యవధిని సగానికిపైగా తగ్గించనున్నట్లు చెప్పారు. దీనివల్ల గిరిజనుల జీవనోపాధి మెరుగుపడుతుందని చెప్పారు. సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎన్.వెంకటాచలయ్య మాట్లాడుతూ.. జలవనరుల పునరుద్ధరణ, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్ట్‌ఆఫ్ లివింగ్ స్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ మాట్లాడుతూ.. నదుల పునరుజ్జీవానికి తక్కువ వ్యవధిలో, తక్కువ వ్యయంతో ఉత్తమ ఫలితాలనిచ్చే సాంకేతికతను ఆవిష్కరించాలని నిపుణులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. నదుల పునరుజ్జీవంలో ప్రభుత్వం, ప్రజలూ చేయి కలిపినపుడే సత్వర ఫలితాలు సాధ్యమని ఉదాహరణలతో వివరించారు.

ఏపీ క్యాడర్‌కు జమ్మూకశ్మీర్ ఐపీఎస్ అధికారి

ఈనాడు, అమరావతి: జమ్మూకశ్మీర్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి ఉదయ్‌భాస్కర్ బిల్లా ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు డిప్యూటేషన్‌పై వచ్చారు. మూడేళ్ల పాటు ఆయన ఇక్కడ కొనసాగుతారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయ్‌భాస్కర్ బిల్లాకు పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది.

దేవాదాయశాఖ అధికారి సస్పెన్షన్

ప్రకాశం జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వి.శ్రీనివాసరెడ్డిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. తనకు లేని అధికారాన్ని ఉపయోగించి ఇంకొల్లు గ్రూపు దేవాలయాల పరిధిలో ఒకరిని అటెండరు నుంచి జూనియర్ అసిస్టెంట్‌గా అక్రమ పదోన్నతి కల్పించిన కారణంగా ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు.

తనిఖీలు మీరే ఎందుకు చేయడం లేదు?

- పురోగతిపై వివరాలు సమర్పించండి
- కార్బైడ్‌తో కాయల్ని మాగబెట్టడంపై.. తెలుగు ప్రభుత్వాలకు హైకోర్టు ఆదేశం
- 'ఈనాడు' కథనం ఆధారంగా ధర్మాసనం విచారణ

ఈనాడు - హైదరాబాద్



కొల్షియం కార్బైడ్‌తో కాయల్ని మాగబెడుతున్న పండ్ల దుకాణాలపై మీఅంతట మీరే తనిఖీలు ఎందుకు నిర్వహించడంలేదని తెలుగు రాష్ట్రప్రభుత్వాల్ని హైకోర్టు ప్రశ్నించింది. మేము ఆదేశిస్తేనే తనిఖీలు నిర్వహిస్తారా? అంటూ అసహనం వ్యక్తం చేసింది. ప్రత్యేక యంత్రాంగంతో ఎప్పటికప్పుడు అకస్మిక తనిఖీలు నిర్వహిస్తే ఈవ్య వహారం దారికి వస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆహార భద్రత అధికారులు(ఎఫ్ఎస్ఓ) ఎందరిని నియమించారు, ఇప్పటివరకూ ఎన్ని తనిఖీలు నిర్వహించారో వివరాల్ని సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను వచ్చేవారానికి వాయిదా వేసింది. కార్బైడ్‌తో మాగబెట్టిన పండ్లను పిల్లలు తింటే వారి పరిస్థితి ఏమిటంది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌ల ధర్మాసనం మంగళవారం ఈమేరకు ఆదేశాలు జారీచేసింది.

కృత్రిమ రసాయనాలతో కాయల్ని మాగబెట్టి పండ్లుగా మార్చుతున్న వైనంపై 2015 ఆగస్టు 10న 'ఈనాడు' ప్రధాన పత్రికలో 'పండు.. పండు.. పండు.. ఆరోగ్యం పుండు' శీర్షికన ప్రచురితమైన కథనాన్ని హైకోర్టు తనకుతానుగా విచారణకు స్వీకరించిన విషయం తెలిసిందే. మంగళవారం ఈవ్యాజ్యం హైకోర్టులో విచారణకు రాగా..కోర్టుకు సహాయకులుగా నియమితులైన అమికస్‌క్యూరీ/న్యాయవాది ఎస్. నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. పాలు, ఉప్పు, చక్కెర, బియ్యం తదితరాలన్నీ కల్తీకి గురవుతున్నాయని చెప్పారు. కార్బైడ్‌తో పండించిన పండ్లను ఆహారంగా తీసుకోవడం వల్ల వివిధ రకాల జబ్బులకు గురవుతారన్నారు. కల్తీలను కట్టడి చేయాలంటే తగినంత మంది ఆహార భద్రత అధికారులుండాలని చెప్పారు. తమిళనాడులో ఎఫ్ఎస్ఓల సంఖ్య 554 మంది, అండమాన్‌లో 28 మంది ఉన్నారని ఉదహరించారు. ఏపీలో 28 మంది, తెలంగాణలో 20 మాత్రమే ఉన్నారన్నారు. ఇప్పటికిప్పుడు తనిఖీలు నిర్వహించినా పండ్ల దుకాణాల్లో కార్బైడ్ లభ్యమవుతుందన్నారు. బాధ్యులైన దుకాణ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం లేదని వారు పేర్కొన్నారు. వీరి వాదనలతో తాము ఏకీభవిస్తున్నామని ధర్మాసనం పేర్కొంది.

సాగుతో 'ఉపాధి' అనుసంధానానికి కమిటీ..

బడ్జెట్‌పై చర్చలో యలమంచిలి శివాజీ సూచన

ఈనాడు, దిల్లీ: వ్యవసాయంతో ఉపాధి హామీ పథకం అనుసంధానంపై అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ ఆర్థికశాఖకు సూచించారు. 2018-19 బడ్జెట్‌పై మంగళవారం ప్రారంభమైన చర్చల్లో ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. పంటలకు కనీస మద్దతు ధర దక్కేలా పర్యవేక్షించడానికి ఒక సంస్థను, ధరలు దారుణంగా పడిపోయినప్పుడు రైతులను ఆదుకోవడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, బ్యాంకులు పరిశ్రమలకు వన్‌టైం సెటిల్‌మెంట్ ఇస్తున్నట్లుగానే రైతులకూ ఇవ్వాలని, రైతు రుణవిముక్తిపై ఒక జాతీయ విధానం రూపొందించాలని, సామాజిక భద్రతా పింఛన్లు ఇవ్వాలని, మూడు నాలుగు గ్రామాలను క్లస్టర్‌గా చేసుకొని ఐటీఐలు ఏర్పాటు చేసి యువతకు నైపుణ్యశిక్షణ ఇవ్వాలని కోరారు.

హజ్ యాత్రకు తగ్గిన దరఖాస్తులు

ఈనాడు అమరావతి: హజ్ యాత్ర దరఖాస్తుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. 2018లో హజ్‌కు వెళ్లాలనుకునేవారు.. దరఖాస్తు చేసుకునేందుకు గురువారం(ఈనెల7)తో గడువు ముగియనుంది. మంగళవారం సాయంత్రం వరకు 690 దరఖాస్తులే హజ్ కమిటీకి అందాయి. ఈ ఏడాది సుమారు 9వేల మంది వరకు హజ్‌కు వెళ్లేందుకు అవకాశం ఉన్నట్లు సమాచారం. హజ్ యాత్రకు వెళ్లానుకునే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి, ఆ ప్రతిని ఈ నెల 7లోగా రాష్ట్ర హజ్ కమిటీకి పంపాలని కమిటీ కార్యనిర్వాణాధికారి మహ్మద్ లియాఖత్ సూచించారు.

టార్పాలిన్లకు రైతుల ఉరుకులు

- తుపాను హెచ్చరికలతో ఆందోళన
- రాయితీపై సరఫరాకు నిధుల్లేవంటున్న వ్యవసాయశాఖ

ఈనాడు, అమరావతి: వరి కోతలు.. నూర్పిళ్ల సమయంలో వాతావరణశాఖ నుంచి వర్షాలు, తుపాను హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట నీటి పాలు కాకుండా కాపాడుకునేందుకు టార్పాలిన్ల కోసం పరుగులు తీస్తున్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రాష్ట్రీయ కృషి వికాస యోజన కింద ఈ ఏడాది వ్యవసాయశాఖ రాయితీపై జిల్లాకు 7 వేల చొప్పున ఈ పట్టాలను కేటాయించింది. ఒక్కో టార్పాలిన్ ధర రూ. 2,500 కాగా.. 50 శాతం రాయితీతో రూ.1,250కే వీటిని అందజేస్తోంది. వీటిలో అధిక శాతం ఇప్పటికే పంపిణీ అయ్యాయి. ప్రస్తుత డిమాండ్ నేపథ్యంలో ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాకు అదనంగా 50 వేల టార్పాలిన్లు అవసరమని అక్కడి వ్యవసాయ అధికారులు కోరుతున్నారు. వరి సాగు అధికంగా ఉండే.. ఉత్తరాంధ్ర, తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు ఇతర జిల్లాల నుంచీ ఇదే డిమాండ్ ఉంది. ప్రస్తుతం యంత్రాల ద్వారా పంట నూర్పిళ్లు మొదలయ్యాయి. కొంత పైరు కోత కోసి పొలాల్లో ఉంది. మరికొంత కోత దశలో ఉంది. ఈ పరిస్థితిలో ఒక్కో జిల్లాకు కనీసం 20 వేల టార్పాలిన్లనైనా కేటాయిస్తే డిమాండు కొంతవరకైనా తీర్చినట్లవుతుందని అధికారులు సూచిస్తున్నారు. అయితే రాయితీపై అదనంగా పంపిణీ చేసేందుకు తమ వద్ద బడ్జెట్ నిండుకుందని వ్యవసాయశాఖ చెబుతోంది.

తాగునీటి పనులు పూర్తిచేయాలి: ఆర్పీ సిసోడియా

ఈనాడు, అమరావతి: గిరిజన ప్రాంతాల్లో తాగునీటి పనులు నెలాఖరులోగా పూర్తి చేయాలని గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా అధికారులను ఆదేశించారు. విజయవాడలో మంగళవారం రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షేమ సమావేశంలో ఆయన మాట్లాడుతూరూ.104.99 కోట్ల అంచనాతో మరో 699 గిరిజన ఆవాసాల్లో చేపట్టిన తాగునీటి పనులు వేగవంతం చేయాలని చెప్పారు. 2017-18 నుంచి ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

రూ.2కోట్లతో క్రిస్టియన్ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం: తూ.గో. జిల్లా మండపేట నియోజకవర్గ పరిధిలో మూడు క్రిస్టియన్ కమ్యూనిటీ హాళ్లను నిర్మించేందుకు రూ.2కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. మండపేటలో హాల్‌కు రూ.కోటి, రాయవరం, కపిలేశ్వరపురం హాళ్లకు రూ.50లక్షలు చొప్పున ఇచ్చేందుకు పరిపాలనా అనుమతులను ప్రభుత్వం ఇచ్చినట్లు మంగళవారం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఏవోబీలో మందుపాతర పేల్చిన మావోయిస్టులు

పెదబయలు, పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: విశాఖ మన్యం పెదబయలు మండలం ఇంజరి పంచాయతీ పరిధిలో మావోయిస్టులు అమర్చిన మందుపాతరలో ఒకటి మంగళవారం పేలింది. పోలీసు బలగాలు త్రుటిలో తప్పించుకున్నాయి. గతేడాది రాంగుడ ఎన్‌కౌంటర్ తర్వాత చిన్న ఘటనలు మినహా మన్యం ప్రశాంతంగా ఉంది. ఈ నెల 2 నుంచి 8వరకు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాల నిర్వహణకు మావోయిస్టులు పిలుపునిచ్చారు. సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులపై పైచేయి సాధించడానికి మావోయిస్టులు వ్యూహం పన్నినట్లు సమాచారం. మంగళవారం ఆంధ్ర, ఒడిశా సరిహద్దు లోని ఇంజరిపంచాయతీ జక్కం,ననబరి మధ్య పోలీసులు గాలిస్తుండగా మావోలు మందుపాతర పేల్చారు.

గుత్తేదారుడి అరెస్టు

- ఇంజినీరుపై దాడిని నిరసిస్తూ ఆందోళనలు

అనంతపురం, న్యూస్‌టుడే: అనంతపురం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న డీఈ కిష్టప్పపై దాడి ఘటనలో గుత్తేదారుడు నరసింహారెడ్డిని మంగళవారం ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అతడిని కోర్టులో హాజరు పరుస్తున్నామని డీఎస్పీ వెంకట్రావు, సీఐ కృష్ణమోహన్ పేర్కొన్నారు. ప్రభుత్వాధికారి విధులకు ఆటంకం కలిగిస్తూ దాడికి దిగడనే నేరంపై ఐపీసీ 332, 341, 323, 353, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, అనంతపురం నగరపాలక సంస్థ (ఏఎంసీ) ఉద్యోగులసంఘం ఆధ్వర్యంలో ఏఎంసీలో బంద్ నిర్వహించారు. కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టగా ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, మేయర్ స్వరూప హాజరై సంఘీభావం తెలిపారు. వైకాపా, సీపీఐ, సీపీఎం కూడా మద్దతు తెలిపాయి. తర్వాత ఉద్యోగులు, పార్టీల ప్రతినిధులు ప్రదర్శన, సప్తగిరికూడలిలో మానవహారంతో నిరసన తెలిపారు. ఎస్పీ ఆశోక్‌కుమార్‌ను కలసి వినతిపత్రం అందజేశారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకట్రావు, చిత్రంలో నిందితుడు నరసింహారెడ్డి

హిందూపురం, గుత్తి, గుంతకల్లు, పామిడి, ధర్మవరం, రాయదుర్గం పురపాలికల్లోనూ ఉద్యోగులు పెన్‌డౌన్ చేపట్టారు.

ఖండించిన అమరావతి జేఏసీ: అనంతపురంలో ఉద్యోగులపై వరుస దాడులను ఖండిస్తున్నట్లు అమరావతి జేఏసీ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, కలెక్టరు చొరవ తీసుకుని అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

దాడికి నిరశనగా విధులు బహిష్కరించిన ఇంజినీర్లు

ఈనాడు, అమరావతి: అనంతపురం నగరపాలక సంస్థ ఉప ఇంజినీర్ (డీఈ) కిష్టప్పపై గుత్తేదారు నర్శింహారెడ్డి దాడి చేయడాన్ని నిరశిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగ ఇంజినీర్లు మంగళవారం విధులు బహిష్కరించారు. అన్ని పురపాలక సంఘాల, నగరపాలక సంస్థల్లోని ఇంజినీర్లంతా దాడులకు వ్యతిరేకంగా నినాదాలిస్తూ ఉన్నతాధికారులకు వినతులిచ్చారు. విజయవాడలోని ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగ కార్యాలయ ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) ఇంజినీర్లు విధులు బహిష్కరించారు. అనంతరం ప్రజారోగ్య, పురపాలక ఇంజినీర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పి.సాంబశివరావు చౌదరి ఆధ్వర్యంలో ఇతర ప్రతినిధులు ఉప ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ వీఆర్‌కే రాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఇంజినీర్లపై దాడులను ఖండిస్తూ గుత్తేదారు నర్శింహారెడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

సహాయ సర్జన్ల రాత పరీక్షలకు 51% మందే హాజరు

ఈనాడు, అమరావతి: సివిల్ అసిస్టెంట్ సర్జన్ల నియామక రాత పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. గైనకాలజీ, అనస్తిషియా, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, ఈఎన్‌టీ, పెథాలజీ పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ జారీ చేసిన ప్రకటనకు 276 మంది దరఖాస్తు చేశారు. సోమ, మంగళవారాల్లో జరిగిన రాత పరీక్షలకు వీరిలో 141 (51.08%) మంది మాత్రమే హాజరయ్యారు. జవాబుల 'కీ'ని ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. ఆ తరువాత ఏడు రోజుల్లోగా అభ్యంతరాలు స్వీకరిస్తారు.

బీసీ ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలి

17న విజయవాడలో బీసీ సంఘాల సమావేశం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: కాపులను బీసీల్లోకి చేర్చడాన్ని నిరసిస్తూ ఈ నెల 17న రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాల ప్రతినిధులతో విజయవాడ సీతారామపురంలో ఉన్న టింబర్ డిపో అసోసియేషన్ కార్యాలయంలో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.గంగాధర్ తెలిపారు. మంగళవారం మొగల్రాజపురంలోని తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ బీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ మంజునాథ్ నివేదిక ఇవ్వకుండా కేవలం సభ్యులను మాత్రమే మభ్యపెట్టి నివేదికలను తీసుకుని బీసీల్లోకి కాపులను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. బీసీలకు నమ్మక ద్రోహం చేసినందుకు బాధ్యత వహిస్తూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులు తమ పదవులకు రాజీనామా చేసి జరగబోయే ఉద్యమంలో పాల్గొనకపోతే రోడ్డుపై తిరగనివ్వబోమని జనసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ కృష్ణమూర్తి హెచ్చరించారు.

బీసీల హక్కులకు భంగం కలిగించబోం: పితాని

ఈనాడు, అమరావతి: కాపులకు రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించే క్రమంలో వెనుకబడిన తరగతుల వారి హక్కులకు భంగం వాటిల్లే ప్రసక్తే లేదని కార్మిక మంత్రి పితాని సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో చంద్రబాబు అమెరికా పర్యటన అనంతరం అవసరమయితే బీసీ నాయకులతోను, ముఖ్యమంత్రితోను ఈ విషయం మాట్లాడతానని చెప్పారు. వెనుకబడిన తరగతుల నాయకులతో ముందుగానే సంప్రదింపులు జరిపి ఉంటే ఈ గందరగోళం తలెత్తేది కాదన్న వాదనతో తాను ఏకీభవిస్తున్నానని పితాని అన్నారు. తనకు కూడా బీసీల ప్రయోజనమే ముఖ్యమని, వెనుకబడిన వర్గాలు ఈ విషయంలో సంయమనంతో వ్యవహరించాలని అన్నారు.

దేశం పన్ను మార్కెట్ GST

జి.యస్.టి (GST)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వాణిజ్య పన్నుల శాఖ - పన్నులు మరియు సేవల పన్ను చట్టం

వ్యాపారస్తులకి ముఖ్య సూచనలు

- జి.యస్.టి చట్టంలో నమోదు కాబడిన వ్యాపారస్తులందరూ, వారి ప్రధాన మరియు అదనపు వ్యాపార స్థలాలలో...
  (అ) వారికి జారీ చేయబడిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌ను,
  (ఆ) వారికి కేటాయించబడిన గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ ఐడెంటిఫికేషన్ నెంబర్ [GSTIN] ను నేమ్ బోర్డుల నందు విధిగా ప్రదర్శించాలని చట్టం నిర్దేశిస్తోంది.
- అమ్మకానికి సంబంధించి, సరుకు విలువ రూ. 200 పై బడిన ప్రతి సందర్భంలోనూ వినియోగదారులందరికీ బిల్/ఇన్వాయిస్ జారీ చేయడం తప్పనిసరి. వినియోగదారుడు కోరినట్లయితే, రూ. 200 లోబడి చేసిన అమ్మకానికి కూడా బిల్/ఇన్వాయిస్ ఇవ్వవలసి ఉంటుంది. ఈ బిల్/ఇన్వాయిస్ లో
  (అ) ముద్రింపబడిన క్రమసంఖ్య (అంకెలు, చిహ్నాలతో గరిష్టంగా 16 వరకూ ఉండవచ్చును)
  (ఆ) 15 అంకెలు మరియు అక్షరాలతో కూడిన "GSTIN" నెంబర్
  (ఇ) తేది
  (ఈ) కొన్న సరుకుల వివరాలు
  (ఉ) పన్ను శాతాలు
  (ఊ) పన్ను మొత్తం వివరాలు ఉండాలి. పైగా, వస్తువులపై ముద్రింపబడిన గరిష్ట చిల్లర ధర [MRP] కి మించి వసూలు చేయరాదు.
- సంవిధాన పథకంలో (కంపోజిషన్) వ్యాపారస్తులు, వినియోగదారులు కొన్న వస్తువులపై ప్రత్యేకంగా పన్ను వసూలు చేయరాదు.
- ఆంధ్రప్రదేశ్ జి.యస్.టి. చట్టం, 2017 సరుకుల రవాణాలో, వ్యాపారస్తులు, జతచేయవలసిన కనీస పత్రాలను నిర్దేశించింది. ఇందులో భాగంగా, నమోదు కాబడిన (లేదా) నమోదు కాని (లేదా) చట్ట ప్రకారం నమోదు చేసుకోవాల్సిన వ్యక్తులందరూ, సరుకు విలువ రూ. 50,000 పై బడిన ప్రతీ సందర్భాలో, ఇన్వాయిస్ (లేదా) బిల్ ఆఫ్ సప్లయ్ (లేదా) డెలివరీ చలానాతో పాటు, "ఫారం GST వేబిల్_1" రూపంలో e-వేబిల్ తీయడం తప్పనిసరి.
- ఈ e-వేబిల్, వ్యాపారస్తులు ఇతర రాష్ట్రాల నుంచి సరుకులు దిగుమతి/కొనుగోలు చేసుకున్నా (అడ్వాన్స్‌e-వేబిల్) (లేదా) ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నా (లేదా) రాష్ట్ర పరిధిలోనే సరఫరా చేస్తున్న ప్రతీ సందర్భంలోనూ వినియోగించవలసి ఉంటుంది.
- పైన తెలిపిన సూచనలన్ని వ్యాపారస్తులు తప్పనిసరిగా పాటించవలసి ఉంటుంది. లేని యెడల, చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి.

మరిన్ని వివరాలకు మీ దగ్గరలో ఉన్న వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాన్ని సంప్రదించండి లేదా) సందర్శించండి www.apct.gov.in లేదా) www.gst.gov.in. అనుసరించండి www.twitter.com/gst_apctd

చీఫ్ కమీషనర్ (రాష్ట్ర పన్నులు)
వాణిజ్య పన్నుల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

జారీచేయువారు: కమీషనరు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఈనాడు

పౌష్టిక వ్యూహం

ఆరోగ్యమే జాతి సౌభాగ్యం. దాన్ని సాకారం చేయడం కోసం మాతాశిశువులను, తల్లికడుపులో బిడ్డల్ని కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రజాప్రభుత్వాల విధ్యుక్తధర్మం. వాస్తవానికి, ఆ కర్తవ్య నిర్వహణలో దేశవ్యాప్తంగా వరస వైఫల్యాలను పలు అధ్యయనాలు, విశ్లేషణలు ప్రస్ఫుటీకరిస్తున్నాయి. నెల్లాళ్ల క్రితం వెలుగు చూసిన అంతర్జాతీయ పోషకాహార నివేదిక ఇండియాలోని 15-49 ఏళ్ల స్త్రీలలో 51 శాతం రక్తహీనతతో సతమతమవుతున్నారని, వారి సంఖ్య ప్రపంచంలోనే అత్యధికమని స్పష్టీకరించింది. దేశవ్యాప్తంగా 38 శాతానికిపైగా పిల్లలు మానసిక శారీరక ఎదుగుదల సరిగ్గా లేక గిడసబారిపోతున్నట్లు ఇటీవలే వెల్లడించిన నీతి ఆయోగ్, ప్రతి ఇద్దరు చిన్నారుల్లో ఒకరు రక్తలేమితో కృశిస్తున్నారని నిగ్గుతేల్చింది. దిద్దుబాటు చర్యల్లో భాగంగా దేశంలో పోషకాహార లోపాల్ని నియంత్రించే లక్ష్యంతో జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్ఎన్ఎమ్) ఏర్పాటుకు మోదీ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. తొలి సంవత్సరం 315, రెండో ఏడాది 235, మూడో సంవత్సరం తక్కిన జిల్లాలన్నింటా అమలుపరచే ప్రత్యేక పథకానికి సగం కేటాయింపులు కేంద్ర బడ్జెట్ ప్రసాదించనుందంటున్నారు. తనవంతుగా మూడేళ్లకు సుమారు తొమ్మిది వేలకోట్ల రూపాయలు కేటాయించిన కేంద్రం, ఈ నిర్ణయం ఏటా సుమారు పదికోట్ల మందికి లబ్ధి చేకూర్చగలదంటోంది. గర్భిణులు, పాలిచ్చే తల్లులు, ఆరేళ్లలోపు పిల్లల ప్రయోజనార్థం వేర్వేరు పేర్లతో అమలవుతున్న అనేక పథకాలను సమ్మిళితం చేసి ఉమ్మడిగా ఈ మిషన్‌ను పట్టాలకు ఎక్కించాలని కేంద్రం అభిలషిస్తోంది. ఎదుగుదల లోపాలను, రక్తహీనతను ఎప్పటికి ఎంత శాతం మేర తగ్గించాలో ఇదమిత్థంగా లక్ష్యాలు నిర్దేశించి పౌష్టికాహార మిషన్‌కు చురుకు పుట్టిస్తామంటున్నా- గతానుభవాలు ఎన్నో శంకలు రేకెత్తిస్తున్నాయి.

సుమారు రెండున్నర దశాబ్దాల కాలావధిలో సరైన పౌష్టికాహారం కొరవడి, రక్తహీనత ముమ్మరించిన దుష్పరిణామాల తీవ్రతను కేంద్ర ఆరోగ్య పరిశోధన నివేదిక మొన్నీమధ్యే విశదీకరించింది. మొత్తం వ్యాధుల భారంలో అంటురోగాలు, కాన్పు సమయంలో ఇన్‌ఫెక్షన్లు, రోజుల శిశువులకు సోకే జబ్బులు తదితరాలు 28 శాతం మేర విస్తరించడానికి మూలకారణాలేమిటో కళ్లకు కట్టింది. అంతకుమించి దిగ్భ్రాంతపరచే మరో పార్శ్వం- జాతీయ పౌష్టికాహార సంస్థ (ఎన్ఐఎన్), సామాజిక అధ్యయన కేంద్రం (సెస్), యునిసెఫ్‌ల సంయుక్త నివేదికలో తాజాగా ఆవిష్కృతమైంది. తెలుగు రాష్ట్రాల్లో గర్భిణులు, బాలింతల ఒక పూట భోజనం లోపభూయిష్ఠమని, అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం గుడ్లూ బియ్యం సరఫరా అవుతున్నాయన్న నిజనిర్ధారణ- సమున్నతాశయం ఎలా నీరుకారుతోందో చాటుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద శిశు పోషకాహార పథకం (ఐసీడీఎస్) దశాబ్దాల తరబడి అమలవుతున్నచోట- కౌమార గర్భం, రక్తహీనత, పోషకాహార లోపాలు నేటికీ అకాల మరణాలను ప్రజ్వరిల్లజేస్తూనే ఉండటం సిగ్గుచేటు. అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, నిర్వహణలకు సంబంధించి క్షేత్రస్థాయి సమస్యలు, పర్యవేక్షణ లోపాలు, గుత్తేదారుల చేతివాటం, నల్లబజారుకు తరలుతున్న సరఫరాలు... రాష్ట్రాలవారీగా అసంఖ్యాక పిల్లలు, తల్లుల కడుపు కొడుతున్నాయి. తర తమ భేదాలతో ఎక్కడికక్కడ ఈ తరహా నేరాలు పెచ్చరిల్లుతుండబట్టే- నిరుడు అంతర్జాతీయ క్షుద్బాధా సూచిలో తొంభై ఏడో స్థానానికి పరిమితమైన భారత్, ఈ సంవత్సరం ఇంకో మూడు ర్యాంకులు దిగజారింది. సామాజిక ఆడిట్ నిర్వహణ రూపేణా, పౌష్టికాహార లోపాల నియంత్రణలో సరికొత్త జాతీయ మిషన్ ఏ మేరకు కృతకృత్యమవుతుందో ఇకమీదట చూడాలి!

బాలల వికాసాన్ని, అభ్యున్నతిని కాంక్షించి సక్రమంగా వెచ్చించే ప్రతి రూపాయీ భిన్నరీతుల్లో పదహారింతల ప్రతిఫలం అందిస్తుందన్న నీతి ఆయోగ్- రాష్ట్రాలవారీగా ప్రణాళికలను, గ్రామాలూ మండలాల్లో క్రమానుగత కార్యాచరణ వ్యూహాల ఆవశ్యకతను మూడు నెలల క్రితం ప్రస్తావించింది. రక్షిత మంచినీరు కరవై పిల్లలు డయేరియా, నులి పురుగుల బారినపడి పోషకాహార లోపాలు పెచ్చరిల్లుతున్నాయనీ అది పెచ్చరించింది. పేదరికం కారణంగా గర్భిణులు బలవర్ధక ఆహారం తీసుకొనకపోవడం, లెక్కకు మిక్కిలి పథకాలూ ఆచరణలో చతికిలపడటం వల్ల- ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో గిడసబారిపోయిన బాలలకు భారతావని నెలవవుతోంది. ముప్పై శాతం పిల్లలు పోషకాహార లోపాలతోనే జన్మిస్తున్నారని, ఆపై జాగ్రత్తలెన్ని తీసుకున్నా వయసుకు తగ్గ బరువు, ఎత్తు అందుకోలేకపోతున్నారని భాగ్యనగరంలో పది రోజులనాటి ఎన్ఐఎన్ అంతర్జాతీయ సదస్సు ద్రువీకరించింది. అటువంటి లోటుపాట్లన్నింటినీ సాకల్యంగా పరిహరించడం ఎలాగన్నదానిపై జాతీయ పోషకాహార మిషన్ దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. గోధుమ, మొక్కజొన్న, శనగలు, మసాలా దినుసులతో రుచికరంగా తయారయ్యే 'బాలామృతం' తెలుగు గడ్డపై ఎందరో పిల్లల ఆకలి తీర్చాల్సింది పోయి, పెద్దయెత్తున వృథా అవుతున్న ఉదంతాలు- పర్యవేక్షణ లోపాల ఉద్ధృతిని తెలియజెబుతున్నాయి! ఘనా, టోగో వంటి ఆఫ్రికా దేశాలూ బాలల సంక్షేమ పథకాల అమలులో ఎంతో మెరుగ్గా రాణిస్తున్నాయి. సార్వత్రిక టీకాల విషయంలో క్యూబా అగ్రరాజ్యం అమెరికానే తలదన్నుతోంది. మాతా శిశు సంక్షేమం జాతినిర్మాణంలో అంతర్భాగమన్న వాస్తవిక అవగాహనకు గొడుగుపట్టి పథకాల్లో లుకలుకల్ని నివారించి, నిధుల కొరత తలెత్తకుండా ప్రభుత్వాలు సమర్థంగా కాచుకొంటేనే- ఇక్కడా గుణాత్మక పరివర్తన మొదలవుతుంది. స్వస్థ భారతావని ఆవిష్కరణకు మేలుబాటలు పడతాయి!

'సరస్వతి'కి దక్కని లక్ష్మీ కటాక్షం!



ఆచార్య కోదాటి వియ్యన్నరావు

ప్రపంచంలో ఉత్తమ విశ్వవిద్యాలయాల జాబితా విడుదలైన ప్రతిసారీ మనదేశంలో విద్యాసంస్థల వెనకబాటు గురించి విస్తృత చర్చ జరుగుతూ ఉంటుంది. ఉన్నత విద్యాసంస్థల్లో నాణ్యత ప్రమాణాల గురించి చర్చలు ఏళ్ల తరబడి సాగుతున్నా ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగా ఉంటున్నాయి. నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరవాత ఈ అంశంపై దృష్టి సారించింది. సరికొత్త జాతీయ విద్యావిధానం రూపకల్పన దిశగా 2015లో చర్యలకు ఉపక్రమించింది. ఎంపిక చేసిన 20 ఉన్నత విద్యాసంస్థలను అంతర్జాతీయ ప్రమాణాలతో అలరారే విధంగా తీర్చిదిద్దాలని నిరుడు సంకల్పించింది. ప్రభుత్వరంగం నుంచి పది, మిగిలినవి ప్రైవేటు రంగం నుంచి ఎంపిక చేయాలని నిర్ణయించింది. భారీగా ఆర్థికసాయం అందజేయడం ద్వారా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను అందిపుచ్చుకొనేలా వాటిని తీర్చిదిద్దాలనేది కేంద్ర సర్కారు ఆశయం. ఈ మేరకు మొన్న ఆగస్టులో కేంద్రం ఉత్తర్వులు జారీచేసింది. ఎంపిక కాగోరే సంస్థలకు ఉండాల్సిన లక్షణాలను, అవి సాధించాల్సిన లక్ష్యాలను అందులో పొందుపరచింది. దీనిపై విద్యావేత్తల నుంచి విమర్శలు వెలువెత్తడంతో విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి వివరణలు అందజేసింది. ఇప్పటికీ ప్రాథమ్య సంస్థల ఎంపిక విధానంపై తర్జనభర్జనలు కొనసాగుతూనే ఉన్నాయి.

అహేతుక నిబంధనలు

ప్రాథమ్య సంస్థలుగా ఎంపిక కావడానికి బరిలో నిలవాలనుకున్న విద్యాసంస్థలు తొలుత యూజీసీకి దరఖాస్తు చేసుకోవాలి. అందుకు అవసరమైన అర్హత ప్రమాణాలను యూజీసీ తన అధికారిక వెబ్‌సైట్లో సెప్టెంబరులోనే పొందుపరచింది. వాస్తవానికి యూజీసీ నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలుగల సంస్థలకు ఉండాల్సిన లక్షణాలను అందులో పొందుపరచడమే విడ్డూరం. దరఖాస్తు రుసుమునే ఏకంగా కోటి రూపాయలుగా యూజీసీ నిర్ణయించింది. అనేక విద్యాసంస్థలకు నిబంధనల సారాంశం అర్థం కాకపోవడంతో అక్టోబరులో యూజీసీ ఓ సమీక్షా సమావేశం ఏర్పాటు చేసింది. ఎవరికీ అందనంత ఎత్తులో నిబంధనలు ఉన్నాయని అనేక విద్యాసంస్థలు వాపోయాయి. సమీక్షా సమావేశం అనంతరం తన వివరణలను యూజీసీ వెబ్‌సైట్లో ఉంచింది. నేటికీ గందరగోళం కొనసాగుతూనే ఉంది. విషయాన్ని ఇంత సంక్లిష్టం చేసే బదులు, మానవ వనరుల మంత్రిత్వ శాఖ తన వద్ద ఉన్న సమాచారం ప్రాతిపదికన అర్హత కలిగిన సంస్థలను ఎంపిక చేయవచ్చు. జాతీయ విద్యాసంస్థల ర్యాంకింగులనూ ఆ శాఖ ఏటా ప్రకటిస్తోంది. స్పష్టమైన సమాచారం దగ్గరే ఉన్నప్పుడు కొత్తగా ఎంపిక కోసం ఇంత సుదీర్ఘ ప్రక్రియ చేపట్టడం వృథాప్రయాస అనక తప్పదు. ప్రపంచ ర్యాంకింగుల్లో మన విద్యాసంస్థల స్థాయిని ఎంపికకు ఓ ప్రమాణంగా తీసుకోవచ్చు. ఆ ర్యాంకింగులను ప్రకటించే టీహెచ్ఈ, క్యూఎస్‌ల సంస్థల నుంచి అదనపు సమాచారం రాబట్టవచ్చు. జాతీయ ప్రాధాన్య సంస్థ గుర్తింపు కోసం కొత్త విద్యాసంస్థల నుంచీ దరఖాస్తులు కోరడం ఇంకో విచిత్రం. ఒకవైపు విద్యారంగంలో విశేష అనుభవం ఉండాలని చెబుతూనే కొత్త సంస్థలూ పోటీ పడవచ్చుననడం అనేక సందేహాలకు తావిస్తోంది. దేశంలో ఎనిమిది వందలకు పైగా విశ్వవిద్యాలయాలు, 38 వేలకు పైగా కళాశాలు ఉన్నాయి. కేవలం 20 సంస్థలనే ప్రాధాన్యంగల వాటిగా గుర్తిస్తామని కేంద్రం చెబుతోంది. దీనివల్ల మిగిలిన సంస్థలు కొరగానివన్న అభిప్రాయం జనావళిలో ప్రబలే ప్రమాదం ఉంది. మనది సమాఖ్య వ్యవస్థ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ మనదేశంలో విశ్వవిద్యాలయాలను స్థాపించి నిర్వహించవచ్చు. 90 శాతానికి పైగా కళాశాలలు రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి పరిధిలోనే ఉన్నాయి. ఇక కేంద్ర విద్యాసంస్థలకు ఆర్థికంగా దన్ను అధికం. కేంద్రం తన పరిధిలో ఓ వర్సిటీని ఏర్పాటు చేస్తే ఆరంభంలోనే కనీస మాత్రంగానైనా రూ.100 కోట్లు సమకూరుస్తుంది. ఆపై ఏటా రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు కేటాయిస్తుంది. రాష్ట్రాలు మాత్రం తమ వర్సిటీలకు అయిదు కోట్ల రూపాయలనైనా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నాయి. కనీసం రూ.20కోట్ల రూపాయల నైనా రాష్ట్ర వర్సిటీలు సమకూర్చుకోలేక యూజీసీ గుర్తింపునకూ దూరమవుతున్నాయి.

నిరుడు నవంబరులో యూజీసీ విడుదల చేసిన ఆర్థిక గణాంకాలు కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యాలయాల మధ్య అంతరాన్ని వెల్లడిస్తున్నాయి. దాని ప్రకారం పన్నెండో పంచవర్ష ప్రణాళికలో 2013-14 నుంచి 2016-17 వరకు నాలుగేళ్లలో 40 కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు భారీయెత్తున రూ.6,406 కోట్లు కేంద్రం నుంచి మంజూరయ్యాయి. మరోవైపు 159 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు అన్నింటికీ కలిపి కేవలం రూ.911 కోట్లే దఖలుపడ్డాయి. సగటున ప్రతి కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏటా రూ.160 కోట్లు పొందగా, రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు జమపడింది రూ.5.7 కోట్లు మాత్రమే! ఇంతటి దీనావస్థలో కునారిల్లుతున్న రాష్ట్ర విద్యాసంస్థల విషయానికొస్తే, పథకం మొత్తం డీమ్డ్ లేదా ప్రైవేటు విశ్వవిద్యాలయాల చుట్టూ పరిభ్రమించే విధంగా ఉంది. నిజానికి డీమ్డ్ విశ్వవిద్యాలయాల భావన, అమలు ఈ శతాబ్దం ప్రారంభం నుంచే ఊపందుకుంది. వీటికి సంబంధించి యూజీసీ నిబంధనలూ 2000 సంవత్సరం తరవాత వెలుగులోకి వచ్చినవే. అంటే, కేవలం పదిహేనేళ్ల క్రితం ఉనికిలోకి వచ్చిన ఈ విద్యాసంస్థలు శతాబ్దాల చరిత్ర గల ఆక్స్‌ఫర్డ్ (1096), స్టాన్‌ఫర్డ్ (1885), ఎంఐటీ (1861) వంటి సంస్థలతో పోటీపడాలనడం సహేతుకంగా లేదు. బరిలో నిలబడాలంటే అందుకు తగిన సాధన సంపత్తిని మన విద్యాసంస్థలకు సమకూర్చగలగాలి. కాబట్టి, కేంద్రం ప్రతిపాదిస్తున్న పథకం ఉద్దేశాలు, అర్హత నిబంధనలను పునస్సమీక్షించాలి. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల నుంచి పదేసి సంస్థల ఎంపిక అన్నదే సహేతుకంగా లేదు. ఈ సంఖ్యను వందకు పెంచాలి. అప్పుడే మరిన్ని సంస్థలకు అవకాశం దక్కుతుంది. కొద్దిపాటి ఆర్థిక సహాయం అందజేస్తే మెరుగైన ఫలితాలు రాబట్టగల విద్యాసంస్థలూ అనేకం ఉన్నాయి. ఈ పథకం ద్వారా వాటిని వెలుగులోకి తీసుకురావాలంటే గుర్తించాల్సిన సంస్థల సంఖ్యను పెంచాలి. ఇప్పటికే ఐఐఎస్సీ, ఎన్ఐఎన్, సీసీఎంబీ సహా ఇతర కేంద్రరంగ పరిశోధక సంస్థలు; ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఎమ్‌లు అన్నీ ప్రముఖ విద్యాసంస్థలుగా గుర్తింపు కలిగి ఉన్నాయి. నిధుల అందుబాటుకూ లోటు లేదు. వీటికే కొత్త పథకం కింద మళ్లీ నిధులు ధారపోస్తే ఒనగూడే ప్రయోజనం ఏమిటి? ఈ సంస్థలను బలోపేతం చేస్తూనే, మట్టిలో మాణిక్యాలుగా ఉన్న ప్రభుత్వరంగంలోని విద్యాసంస్థలను కొన్నింటిని ఎంపిక చేసి, ప్రత్యేక ఆర్థిక సహాయం అందజేయడమే అన్ని విధాలా సబబుగా ఉంటుంది.

ప్రాతిపదిక మారాలి

అరకొర నిధులతో నెట్టుకొస్తున్నప్పటికీ, అనేక రాష్ట్ర ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రమాణాలపరంగా మంచి గుర్తింపునే పొందుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని ఆంధ్రా, ఉస్మానియా విశ్వవిద్యాలయాలు జాతీయస్థాయిలో మంచి పేరు పొందాయి. తమిళనాడులోని అలగప్ప విశ్వవిద్యాలయం 3.64 స్కోరుతో 'ఎ+' గ్రేడు సాధించింది. ఒడిశాలోని ఉత్కళ్ విశ్వవిద్యాలయం, కర్ణాటకలోని మైసూరు వర్సిటీ గొప్ప ప్రగతి సాధించాయి. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వాల పరిమిత నిధులతో మనుగడ సాగిస్తున్నవే. కాబట్టి 'జాతీయ ప్రాధాన్య సంస్థలు'గా గుర్తింపు పొందడానికి వేరే కొలమానాల జోలికి పోకుండా జాతీయ మదింపు-గుర్తింపు మండలి (నాక్) ప్రకటించే గ్రేడ్‌లను ప్రాతిపదికగా తీసుకోవాలి. మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్(నిర్ఫ్) ర్యాంకింగులనూ కొద్దిపాటి మార్పులతో పరిగణనలోకి తీసుకోవచ్చు. 'ఇనిస్టిట్యూషన్స్ ఆఫ్ ఎమినెన్స్' (ఐఓఈ) అనే ఈ పథకాన్ని మరింత లోతుగా కేంద్రం పరిశీలించాలి. వాస్తవిక దృక్పథంతో తగిన మార్పులు చేసి సరికొత్త నిబంధనలు తీసుకురావాలి. అప్పుడే ప్రభుత్వం నుంచి ఆర్థిక పరమైన దన్ను అందుకుని మేలిమి విద్యాలయాలు నాణ్యత ప్రమాణాల విషయంలో ప్రపంచ సంస్థలతో పోటీపడగలుగుతాయి!

(రచయిత- పూర్వ ఉపకులపతి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం)



నాణ్యత ప్రమాణాల ర్యాంకుల్లో మనమెక్కడ?

టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్ఈ) ప్రకటించిన తాజా విశ్వవిద్యాలయాల ప్రపంచ ర్యాంకింగుల్లో మనదేశ విద్యాసంస్థల వెనకబాటు ప్రస్ఫుటంగా కనబడుతోంది. బెంగళూరులోని ఐఐఎస్‌సీ 251 నుంచి 300 మధ్యలో ర్యాంకును దక్కించుకుని దేశంలో అగ్రస్థానంలో ఉంది. మొత్తం వెయ్యి ప్రకటిత ర్యాంకుల్లో 801 నుంచి 1000 స్థానాల మధ్య శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ నిలిచింది. మానవ వనరుల మంత్రిత్వ శాఖ ప్రకటించే విశ్వవిద్యాలయాల జాతీయ ర్యాంకుల్లో తెలుగు రాష్ట్రాల నుంచి హైదరాబాద్ యూనివర్సిటీ 14, ఉస్మానియా 38, శ్రీవెంకటేశ్వర 68, ఆంధ్ర విశ్వవిద్యాలయం 69 స్థానాల్లో నిలిచాయి.

ప్రపంచంలోనే అగ్రస్థానంలో...

ర్యాంకు 2018	2017	
1	1	ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ
2	4	కేంబ్రిడ్జి యూనివర్సిటీ
3	2	క్యాలిఫోర్నియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
3	3	స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ
5	5	మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ

భారత్‌లో ఉత్తమమైనవి...

2018	2017	
251–300	201–250	ఐఐఎస్‌సీ, బెంగళూరు
351–400	351–400	ఐఐటీ, ముంబయి
501–600	401–500	ఐఐటీ, దిల్లీ
501–600	401–500	ఐఐటీ, కాన్పూర్
501–600	401–500	ఐఐటీ, ఖరగ్‌పూర్

● రెండు వందల స్థానాల తరవాత ర్యాంకులను గ్రూపుల వారీగా ప్రకటించారు.

విశ్వవిద్యాలయాల ఎదుగుదలకు విఘాతం

నేపాల్‌కు పరీక్షా సమయం

అధికారమే పరమావధిగా నేపాల్ నాయకులు పనిచేస్తుండగా- సుస్థిర ప్రభుత్వం కోసం, తమ కడగండ్లు తీర్చే పాలకుల కోసం అక్కడి ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. అందుకే గత నెల 26న జరిగిన మొదటిదశ ఎన్నికల్లో ప్రజలు పెద్దయెత్తున పాల్గొన్నారు. 65 శాతానికి పైగా ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. రేపు జరగనున్న మలిదశకు సైతం ఓటర్లు పెద్దసంఖ్యలో తరలివచ్చే అవకాశం ప్రస్ఫుటంగా కనబడుతోంది. 2015 సెప్టెంబరులో నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరవాత జరుగుతున్న చరిత్రాత్మక ఎన్నికలివి. నేపాల్ భవిష్యత్తుకు, పార్టీల భవితవ్యానికీ అత్యంత కీలకమైనవి. 275 స్థానాలు గల దిగువసభకు, ఏడు రాష్ట్రాల చట్టసభలకు ఏకకాలంలో జరుగుతున్న ఎన్నికల ద్వారా భావి ప్రధానమంత్రితోపాటు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఎవరో తేలిపోతుంది. అదే సమయంలో ఎగువసభ, త్వరలో దేశాధ్యక్ష పదవికి జరగనున్న ఎన్నికల్లో ఎవరిది పైచేయి కానుందో కూడా స్పష్టమవుతుంది.

కూటముల ముఖాముఖి పోరు

కొన్నేళ్లుగా రాజకీయ అస్థిరత నెలకొన్న నేపథ్యంలో అధికారం చేపట్టడమే లక్ష్యంగా నేపాల్ రాజకీయ పక్షాల నాయకులు పావులు కదుపుతూ వచ్చారు. దీంతో దేశాభివృద్ధిపై ఎవరూ పెద్దగా దృష్టి కేంద్రీకరించనే లేదు. గత మూడు దశాబ్దాల్లో ఏ ప్రభుత్వమూ పూర్తి అయిదేళ్ల అధికారంలో కొనసాగలేదు. సగటున ఏడాదికి ఓ ప్రభుత్వం మారుతూ వచ్చింది. నేపాలీ కాంగ్రెస్, వామపక్ష పార్టీలైన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్- యూనిఫైడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్), కమ్యూనిస్ పార్టీ ఆఫ్ నేపాల్ (మావోయిస్ట్ సెంటర్) ఎత్తులు పైయెత్తుల కారణంగా ప్రభుత్వాల ఏర్పాటు, పతనం ప్రహసనప్రాయంగా మారాయి. తాజా ఎన్నికల్లోనూ రెండు ప్రధాన కూటముల మధ్య పోరు నడుస్తోంది. నేపాలీ కాంగ్రెస్ అధినేత, ప్రధాని షేర్ బహదుర్ దేవ్‌బా నేతృత్వంలోని ప్రజాస్వామ్య కూటమి మళ్లీ అధికారం దక్కించుకోవడానికి పోరాడుతోంది. మాజీ ప్రధాని, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్) అధినేత కేపీ ఓలి, మాజీ ప్రధాని ప్రచండ సారథ్యంలోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (మావోయిస్ట్) కూటమిగా ఏర్పడ్డాయి. భారత సంతతికి చెందిన మధేశీ పార్టీలు మరో కూటమిగా పోటీ చేస్తున్నాయి. ఫలితాల వెల్లడి అనంతరం మధేశీ పార్టీలు నేపాలీ కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. రెండుసార్లు ప్రధానిగా పనిచేసిన పుష్ప కమల్ దహాల్ అలియాస్ ప్రచండ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార నేపాలీ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారు. ఆ ఎన్నికల్లో ఆయన పార్టీ మూడోస్థానానికే పరిమితమైంది. యూఎంఎల్, నేపాలీ కాంగ్రెస్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. ఫలితాలను గమనించిన ప్రచండ వెంటనే నేపాలీ కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచుకుని యూఎమ్ఎల్‌లో చేరడం అవకాశవాద రాజకీయానికి నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో మూడోస్థానానికే పరిమితమయ్యే ప్రచండ- ఈ తరహా పోకడలతోనే రెండుసార్లు ప్రధాని పదవిని చేజిక్కించుకున్నారు. మావోయిస్టుగా అజ్ఞాత జీవితం గడుపుతున్న ప్రచండను 2006లో జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చేందుకు భారత్ తెరవెనక గట్టి కృషి చేసింది. అలాంటి నాయకుడు కాల క్రమంలో భారత వ్యతిరేక విధానాన్ని అవలంబించడమే రాజకీయ వైచిత్రి!

హిమాలయ పర్వత రాజ్యమైన నేపాల్ అత్యంత నిరుపేద దేశాల్లో ఒకటి. దక్షిణాసియాలో అది వెనకబడిన దేశం. విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు వంటి మౌలిక వసతులు నేటికీ కలగానే మిగిలాయి. దేశంలో పేదరికం తాండవిస్తోంది. ధరలు చుక్కలను తాకుతున్నాయి. అటు వ్యవసాయం, ఇటు పారిశ్రామిక రంగాల్లో పురోగతి పూజ్యం. దాదాపు 15 శాతం నేపాలీలు బతుకుతెరువు కోసం భారత్ తదితర దేశాలకు వెళ్తుంటారు. గూర్ఖాలుగా, కూలీలుగా జీవనం సాగిస్తుంటారు. చదువుకున్న యువత విదేశాలకు వెళ్తోంది. రాచరికం అంతరించి ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించినప్పటికీ ప్రజల జీవన ప్రమాణాల్లో పెద్దగా మార్పు రాలేదు. ప్రస్తుత ఎన్నికల్లో ప్రభుత్వాలు మాత్రం బీజింగ్‌కు బహిరంగంగా మద్దతు పలికేవి. ప్రస్తుతం అధికారంలో ఉన్న నేపాలీ కాంగ్రెస్ ప్రభుత్వం గండకీ నదిపై 1200 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి చైనాతో చేసుకున్న ఒప్పందాన్ని గత నెలలో రద్దు చేసింది. నిరుడు జూన్‌లో అప్పటి ప్రధాని ప్రచండ ఈ ప్రాజెక్టును చైనాకు చెందిన బహుళజాతి సంస్థకు కట్టబెట్టారు. వందల కోట్ల వ్యయం కాగల ఈ జలవిద్యుత్ కేంద్రం నేపాల్ విద్యుత్ అవసరాలను తీర్చడంలో కీలకపాత్ర పోషించగలుగుతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టును దక్కించుకునేందుకు భారతీయ సంస్థలు ప్రయత్నాలు చేస్తున్నాయి. భారత్ తమ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటోందంటూ వామపక్ష కూటమి సారథి కేపీ ఓలి ఎన్నికల ప్రచారంలో ధ్వజమెత్తుతున్నారు. భౌగోళికంగా నేపాల్‌కు దక్షిణాన మనదేశంలోని బిహార్, పశ్చిమ బంగ, ఉత్తర్ ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఉన్నాయి. నేపాల్‌లోని మధేశీలు భారతీయ మూలాలు గలవారు. బిహార్, యూపీలకు చెందిన ఎంతోమంది దశాబ్దాల క్రితమే నేపాల్‌కు వెళ్లి అక్కడ స్థిరపడినవారు. యూపీ, బిహార్‌లతో నేటికీ అనుబంధం కొనసాగిస్తున్నారు. నేపాల్ అధికార వ్యవస్థలో తమకు తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని, కొండ ప్రాంతాలవారిదే ఆధిపత్యమన్నది వారి ఆవేదన. రాజకీయంగా తాము బలపడకుండా వ్యూహాత్మకంగా తమ ప్రాంతాన్ని విడగొట్టారని ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై 2015లో ఉద్రిక్తతలూ చెలరేగాయి. ఉభయ దేశాల మధ్య అపోహలూ ఏర్పడ్డాయి. ఈ విషయంలోనే భారత్ పాత్రను వామపక్ష ప్రభుత్వాలు తప్పుపడుతున్నాయి.



ప్రధాని షేర్ బహదుర్ దేవ్‌బా



కేపీ ఓలి



ప్రచండ

రాజకీయ పరిణతి నేటి అవసరం

నేపాల్‌కు ఉత్తరానగల చైనా మొదట్లో ఈ హిమాలయ రాజ్యం పట్ల అంతగా ఆసక్తి ప్రదర్శించేది కాదు. అంతర్జాతీయ శక్తిగా ఎదగాలన్న వ్యూహం, దక్షిణాసియాలో భారత్‌ను దెబ్బతీయాలన్న లక్ష్యంలో భాగంగా నేపాల్‌ను మచ్చిక చేసుకునేందుకు అది కొన్నేళ్లుగా ప్రయత్నిస్తోంది. ఆర్థిక సాయం, మౌలిక ప్రాజెక్టుల పేరిట కోటలో పాగా వేయజూస్తోంది. భౌగోళికంగా భారత్, చైనాలను విస్మరించడం నేపాల్‌కు అసాధ్యం. నాలుగు వైపులా భూభాగం గల ఈ పేదదేశం పలు అవసరాల కోసం రెండు దేశాలపై ఆధారపడటం అనివార్యం. భారత్, నేపాలీ ప్రజల మధ్య గల అనుబంధం, ఆత్మీయత ప్రత్యేకమైనవి. ఎంతోమంది నేపాలీలు భారత్‌లో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడివారితో బంధుత్వాలు కలిగి ఉన్నారు. వీసా, పాస్‌పోర్టు వంటి అడ్డంకులు లేకుండా ఉభయ దేశాల ప్రజలు స్వేచ్ఛగా సంచరించే అవకాశం ఉంది. భారతీయ కరెన్సీ నేపాల్‌లో చెల్లుబాటవుతుంది. నేపాల్‌లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా దేశ ప్రయోజనాలరీత్యా ఇటు భారత్, అటు చైనాతో సత్సంబంధాలు కొనసాగించక తప్పదు. ఒకరితో స్నేహం, మరొకరితో శత్రుత్వానికి దారితీయకూడదు. అలాంటి పరిణతి, వివేచన ప్రదర్శించడం నేపాల్ నేతల విహిత కర్తవ్యం కావాలి. ఎన్నికల్లో ఎవరు గెలిచినా, రాజకీయ స్థిరత్వం సాధించడానికి అన్ని పక్షాలూ పాటుపడాలి. దేశాన్ని ప్రగతిబాట పట్టించాలి!

– గోపరాజు మల

ఆరోగ్య రక్షకు విస్తృత ప్రచారం

జిల్లాల వారీగా ప్రత్యేక సంస్థల నియామకాలు

ఈనాడు అమరావతి: ఆరోగ్య రక్ష పథకానికి విస్తృత ప్రచారాన్ని కల్పించి సభ్యత్వాన్ని పెంచేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక సంస్థల నియామకాలు జరుగుతున్నాయి. ఈ పథకం కింద రూ.1200 ప్రీమియంతో రూ.2 లక్షల వరకు వ్యక్తిగత ఆరోగ్య బీమా పొందే అవకాశం ఉంది. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అనుమతి పొందిన 410 ఆస్పత్రుల్లో 1044 వ్యాధులకు సెమి ప్రైవేట్ వార్డు (ఏసీ)లో వైద్య సేవల్ని పొందవచ్చు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు, వైద్యంతోపాటు భోజనం, చికిత్స అనంతరం ఇంటికి వెళ్లే సమయంలో 11రోజులపాటు సరిపడా మందులు కూడా ఇస్తారు. ఇంటికెళ్లాక కూడా 138 రకాల వ్యాధులకు సంవత్సరం పాటు మందులు అందజేస్తారు. కానీ సభ్యత్వ నమోదు ఆశాజనకంగా లేదు. దీంతో జిల్లా కలెక్టర్లు టెండర్ల ద్వారా ఎంపికచేసిన సంస్థలతో సభ్యత్వాన్ని భారీగా పెంచేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. ఒక్కో సభ్యత్వానికి రూ.8 నుంచి 10 వరకు ప్రభుత్వం అందజేయనుంది. శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కర్నూలు, కడప, అనంతపురం, నెల్లూరు, విజయనగరం జిల్లాల్లో సంస్థల ఎంపిక జరిగింది. ఎంపికైన సంస్థల్లో ప్రైవేట్ రంగానికి చెందిన వాటితోపాటు జిల్లా సమాఖ్యలు, డీఆర్‌డీఏ, మెప్మా వంటి సంస్థలు ఉన్నాయి. కాలపరిమితి మూడు లేదా ఆరు నెలల వరకు విధించే అవకాశం ఉంది. ఈ సంస్థలకు త్వరలో శిక్షణ కార్యక్రమాలుంటాయి. ఈ ఏడాది ఏప్రిల్ 4వ తేదీ నుంచి ఈ పథకం అమల్లోకి రాగా తాజా సమాచారం ప్రకారం 48,043 కుటుంబాలకు చెందిన 1,03,568 మంది సభ్యులు సభ్యత్వాన్ని పొందారు. తొలుత సభ్యత్వాన్ని పొందిన వెంటనే వైద్యం పొందే అవకాశాన్ని కల్పించారు. ఇప్పుడు 15 రోజుల తర్వాత బీమా వర్తిస్తుంది.

పాత ఇళ్లకు ని'బంధనాలు'!

- ఎమ్మెల్యేలకు మింగుడుపడని మార్గదర్శకాలు
- బిల్లుల చెల్లింపులపై గృహనిర్మాణశాఖ ఝలక్
- వివిధ దశల్లో పరిశీలన తరువాతే చెల్లింపులు

ఈనాడు - అమరావతి



అనుమతుల్లేకుండా చేపట్టిన 1.63 లక్షల ఇళ్లకు బిల్లుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించిన మంత్రుల, ఎమ్మెల్యేలకు గృహనిర్మాణశాఖ తాజా నిబంధనలు తారెత్తిస్తున్నాయి. ప్రభుత్వం అంగీకరించడంతో ప్రతిపాదించిన అన్ని ఇళ్లకూ బిల్లులు చేయించుకోవచ్చని భావించిన ప్రజాప్రతినిధులకు ఆశాఖ మార్గదర్శకాలు మింగుడుపడటం లేదు. వీటిని సరళతరం చేసేలా మరోసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల దృష్టికి తీసుకొస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలపై గృహనిర్మాణశాఖ బిల్లుల చెల్లింపులపై మార్గదర్శకాలు రూపొందించింది.

మార్గదర్శకాలివి ....

★ 2014 జూన్ 6 తరువాత పూర్తయిన, నిర్మాణంలో ఉన్న (పునాదుల, గుమ్మాల ఎత్తు, శ్లాబ్ వేసే దశ) ఇళ్లకు నిధులు కేటాయించనున్నారు.

★ నిర్దేశించిన తేదీ తరువాత అసలు పనులే ప్రారంభం కానివి, పునాదుల పనులూ పూర్తవ్వని ఇళ్లకు బిల్లులు మంజూరు చేసే అవకాశం లేదు.

★ ఇళ్లు నిర్మించుకున్న వారు స్థానికులై ఉండాలి. ఆధార్, తెలుపు రేషన్‌కార్డు తప్పనిసరి.

★ సొంతిళ్లు కలిగి ఉన్నా, ఇది వరకే ప్రభుత్వ సాయంతో నిర్మించుకున్నా అనర్హులుగా పరిగణిస్తారు.

★ సేవా సంస్థల సాయంతో, వ్యక్తిగత హామీపై బ్యాంకు రుణాలతో, ఇతర ప్రభుత్వ పథకాల సాయంతో నిర్మించే ఇళ్లకు వర్తించదు.

లబ్ధిదారుల ఎంపిక ఇలా....

★ ఇళ్ల నిర్మాణ సమాచార సేకరణ కోసం నమూనా దరఖాస్తులను గృహనిర్మాణశాఖ రూపొందించి జిల్లాలకు పంపింది. లబ్ధిదారులు తమ ఫొటోలు, నిర్మాణం పూర్తయిన, నిర్మాణంలో ఉన్న ఇళ్ల ఫొటోలు, ఆధార్, తెలుపు రేషన్‌కార్డు నకలు కాపీల తోపాటు దరఖాస్తులో పేర్కొన్న సమాచారంపై స్వీయధ్రువీకరణ తప్పనిసరి.

★ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పంచాయతీల్లో కార్యదర్శులు, పురపాలక సంఘాల్లో బిల్ కలెక్టర్లు/ రెవెన్యూ అధికారులు పునఃపరిశీలించాలి.

★ క్షేత్రస్థాయి పరిశీలన తరువాత మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓ), పురపాలక సంఘాల పరిధిలో కమిషనర్‌లు మరోసారి పరిశీలించి లబ్ధిదారుల జాబితాలను పంచాయతీ, పురపాలక కార్యాలయాల్లో పెట్టి ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించాలి. గ్రామ/వార్డు సభల్లోనూ లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించాలి.

★ కలెక్టర్ ఆమోదం కోసం పంపే ముందు మళ్లీ గ్రామీణ ప్రాంతాల్లో తహశీల్దార్, ఎంపీడీఓ, గృహనిర్మాణశాఖ సహాయ ఇంజినీర్ల బృందం, పట్టణ ప్రాంతాల్లో కమిషనర్/ఆయన తరపు అధికారి, తహశీల్దార్, గృహనిర్మాణశాఖ సహాయ ఇంజినీర్ల బృందం తుది పరిశీలన చేయాలి.

★ గృహనిర్మాణశాఖ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు (డీఈఈ) తమ పరిధిలోని ఇళ్లలో 25 శాతం, పథక సంచాలకులు (పీడీ) 5 శాతం ఇళ్లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. ఈ ప్రక్రియను 2018 జనవరి 18 లోగా పూర్తి చేసి లబ్ధిదారుల తుది జాబితాలను కలెక్టర్ల ఆమోదంతో ప్రభుత్వానికి పంపాలి.

చెల్లించాల్సిన బిల్లులపై గృహనిర్మాణశాఖ అధికారుల అంచనా...

ప్రాంతం	ఇళ్లు	నిధులు (రూ.కోట్లలో)
గ్రామీణ	1,54,875	2,323.13
పట్టణ	7,910	197.75
మొత్తం	1,62,785	2520.88



జయ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి పళనిస్వామి, పన్నీరుసెల్వం తదితరులు

అశ్రునయనాల మధ్య జయ తొలి వర్ధంతి

- వేలాదిగా తరలివచ్చిన అభిమానగణం

ఈనాడు డిజిటల్, చెన్నై: తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత తొలి వర్ధంతి సందర్భంగా అభిమాన గణం మంగళవారం అశ్రునయనాలతో ఘననివాళులర్పించింది. ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ నాయకులు, అభిమానులు కన్నీటిపర్యంతమయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి మౌనముద్రతో ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతో సహా ఉపముఖ్యమంత్రి పన్నీరుసెల్వం, ప్రజాప్రతినిధులు, నాయకులంతా నల్ల దుస్తులు ధరించి మెరీనా తీరంలోని జయలలిత సమాధి వద్ద నివాళులర్పించారు. వేలాదిగా తరలివచ్చిన అభిమానులతో మెరీనా తీరం జనసంద్రమైంది.

అవినీతికి పాల్పడితే ఫిర్యాదు చేయండి

- తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదు
- ఏసీబీ డీజీపీ ఆర్.పి.ఠాకూర్

ఈనాడు, అమరావతి: అవినీతి నిరోధక విభాగం(ఏసీబీ)లో పనిచేసే అధికారులు, ఉద్యోగులు ఎవరైనా అవినీతికి పాల్పడినా, లంచాలు డిమాండు చేసినా ఆ సమాచారాన్ని తనకు నేరుగా తెలియజేయాలని ఏసీబీ డీజీపీ ఆర్.పి.ఠాకూర్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ శాఖ పరిధిలో కూడా అంతర్గత నిఘా ఉంచామని తప్పు చేసే వారిని ఉపేక్షించేది లేదని వివరించారు. రహస్య విభాగం మేనేజర్ డి.శోభన్‌బాబు పలువురు అవినీతి అధికారులతో ఫోన్ సంభాషణలు జరుపుతున్నట్లు గుర్తించిన వెంటనే అతన్ని ఆ విభాగం నుంచి మరో చోటకు మార్చేశామని, పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కేసులో ఇతరుల పాత్రపైన ఆధారాలు లభిస్తే వారిపైన చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదు చేయదలుచుకున్న వారు ఈ నెంబర్లలో సంప్రదించాలన్నారు. ★ వాట్సాప్ నెంబరు: 8333995858 ★ టోల్‌ఫ్రీ నెంబరు: 1064 ★ మెయిల్ ఐడీ: dg_acb@ap.gov.in

రూ.14,500 పలికిన డబ్బీ బాడిగ మిర్చి

ఈనాడు, అమరావతి: కర్ణాటకలో ఎక్కువగా పండే డబ్బీ బాడిగ రకం మిర్చి రికార్డుస్థాయిలో క్వింటాకు రూ.14,500 ధర పలికింది. కర్నూలు జిల్లా అవుకు మండలం సింగన్నపల్లెకు చెందిన సుబ్బారాయుడు అనే రైతు 8 క్వింటాళ్ల మిర్చిని మంగళవారం గుంటూరు మిర్చి యార్డులో విక్రయానికి పెట్టగా ఈ ధర లభించింది. గత నెలలో నరసింహారెడ్డి అనే రైతు ఇదే రకం మిర్చిని రూ.14,000కు విక్రయించారు.

తెలుగు మాధ్యమం కొనసాగింపునకు ఉత్తర్వులు

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలోని పురపాలక పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమానికి సమాంతరంగా తెలుగు మాధ్యమ తరగతులు కొనసాగించేందుకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థుల సమస్య దృష్ట్యా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇటీవల శాసనమండలి సమావేశాల్లో పురపాలక పాఠశాలల్లో తెలుగు మాధ్యమ కొనసాగింపుపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇచ్చిన హామీ మేరకు ఈ ఉత్తర్వులు వచ్చాయని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తెలిపారు.

విశ్వసనీయత లేని రాజకీయాలకు తెరదించండి

- ప్రజాసంకల్ప యాత్రలో వైఎస్ జగన్

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యంలో విశ్వసనీయత లేని రాజకీయాలకు తెరదించాలనీ, అసత్యాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరాన్ని ప్రజలు గుర్తించాలని వైకాపా అధ్యక్షుడు జగన్ పేర్కొన్నారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మంగళవారం అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలో పర్యటించారు. పెద్దవడుగూరులోని బహిరంగ సభలో ప్రసంగించారు. నాయకులు ఎన్నికల హామీలు నెరవేర్చకపోతే పదవి నుంచి తొలగిపోయేలా వ్యవస్థలో మార్పులు తేవాలన్నారు. నాలుగేళ్ల కిందటి వరకు చౌకదుకాణాల్లో తొమ్మిది రకాల నిత్యావసర సరకులు అందేవనీ.. తెదేపా ప్రభుత్వం వచ్చిన తర్వాత బియ్యం తప్ప ఏ వస్తువులు అందడం లేదని విమర్శించారు. గతంలో జాబు రావాలంటే చంద్రబాబు రావాలన్నారు.. కానీ ప్రస్తుతం జాబు రావాలంటే బాబు ప్రభుత్వం పోవాలన్నారు. చంద్రబాబు అసంబద్ధ విధానాలతో రాష్ట్రంలో ఉన్న కంపెనీలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. గ్రామ స్థాయిలో మాఫియాగా మారిన జన్మభూమి కమిటీలు సంక్షేమ పథకాలను సామాన్యులకు అందకుండా చేస్తున్నాయని ధ్వజమెత్తారు. హంద్రీ-నీవా, చాగళ్లు, పెండేకల్లు జలాశయాలకు నీటి కేటాయింపుల



అనంతపురం జిల్లా పెద్దవడుగూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న జగన్

విషయంలో చంద్రబాబు నిర్లక్ష్యం వహిస్తూ రైతుల పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందనీ...ఇక తాడిపత్రి లోనైతే వేరే చెప్పక్కర్లేదనీ.. ఇందుకు అప్పేచెర్ల ఘటనలే నిదర్శనమన్నారు. ఇక్కడ వైకాపా నాయకుడిని కిరాతకంగా హత్యచేసి, ఆ కేసులో సాక్షులను భయపెట్టడానికి బరితెగించి ప్రవర్తిస్తున్నారన్నారు. మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, నియోజకవర్గ బాధ్యులు పెద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బియ్యానికి పోషకాల జోడింపు!

- ప్రక్రియకు టాటా ట్రస్ట్ సహకారం
- వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి

ఈనాడు, అమరావతి: బియ్యానికి పోషక విలువలను జోడించే(రైస్ ఫోర్టిఫికేషన్) ప్రక్రియలో రాష్ట్రానికి సహకరించేందుకు టాటా ట్రస్ట్ ముందుకొచ్చిందని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన ట్రస్ట్ ప్రతినిధులతో కలిసి సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి లోకేశ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ పౌష్టికాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న వారందరికీ రైస్ ఫోర్టిఫికేషన్ ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ ప్రక్రియ రూపేణా ప్రజలకు విటమిన్ ఎ, డి సమృద్ధిగా లభించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాకారమవుతుందన్నారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ పోషకాహార లేమితో సతమతమయ్యే గిరిజన ప్రాంతాలకు పోషకాలతో కూడిన బియ్యాన్ని అందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. అంగన్‌వాడీల్లో చిన్నారులకు, పాఠశాలల్లో విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి ఆ బియ్యాన్ని సమకూర్చే విషయాన్నీ పరిశీలించాలని సూచించారు. రేషన్ దుకాణాల్లోనూ దశల వారీగా ఇలాంటి బియ్యం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

యూజీడీ టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

గ్రామాల్లో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ(యూజీడీ) పనుల కోసం టెండర్లు పిలవడం, ఇతర ప్రక్రియలను సాధ్యమైనంత వేగంగా పూర్తిచేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ యూజీడీ ఏర్పాటుకు దేశవ్యాప్తంగా ఉత్తమ విధానాన్ని పరిశీలించి, రాష్ట్రంలో అమలుచేసేలా చూడాలన్నారు. మలేరియా, డెంగీ అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను విధిగా శుభ్రం చేయాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లోనూ పరిశుభ్రత కార్యక్రమాలకు పెద్దపీట వేయాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖల ముఖ్య కార్యదర్శులు జవహర్‌రెడ్డి, పూనం మాలకొండయ్య, కమిషనర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల్లో సీడీపీ నిధులపై ఆడిట్ చేయండి: హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమం(సీడీపీ) కింద విడుదలైన నిధుల వినియోగానికి సంబంధించి ఆరు నెలల్లో ఆడిట్‌ను పూర్తిచేయాలని అకౌంటెంట్ జనరల్‌ను ఉమ్మడి హైకోర్టు ఆదేశించింది. ఆడిట్ వ్యవహారంలో తమపాత్ర లేదని తెలంగాణ అడ్వొకేట్ జనరల్ చెప్పగా దాన్ని రికార్డు చేసుకుంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీడీపీ, ప్రత్యేకాభివృద్ధి నిధి కింద ప్రభుత్వం ఖర్చు చేసిన దాదాపు రూ.700కోట్లకు ఆడిటింగ్ జరగకపోవడంపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం.పద్మనాభరెడ్డి వ్యాజ్యం దాఖలుచేశారు. దీనిపై తాత్కాలిక ప్రధానన్యాయమూర్తి జస్టిస్ రమేశ్‌రంగనాథన్, జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ ఈ నిధుల వినియోగానికి సంబంధించి ఆడిటింగ్‌లో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర లేదన్నారు. ఓ నిర్దిష్ట కాలవ్యవధి ప్రకారం అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి చెందినవారు ఆడిటింగ్ నిర్వహిస్తుంటారని చెప్పారు. వాదనలను విన్న ధర్మాసనం ఆరు నెలల్లో ఆడిటింగ్ పూర్తి చేయాలంటూ అకౌంటెంట్ జనరల్‌ను ఆదేశిస్తూ, పిటిషన్‌పై విచారణను ముగించింది.

విద్యుత్తు ఒప్పంద ఉద్యోగుల భారీ ప్రదర్శన

- విజయవాడలో 'కరంటోళ్ల సమరభేరి'

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే: ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న విద్యుత్తు ఒప్పంద కార్మికుల సర్వీసును వెంటనే క్రమబద్ధీకరించి, వారి సమస్యలు పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు డిమాండ్ చేశారు. ఒప్పంద విధానంలో నెలకు రూ.13వేల వేతనం చెల్లిస్తూ 20ఏళ్ల నుంచి వారితో చాకిరీ చేయించడం తగదన్నారు. మంగళవారం విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి గాంధీనగర్‌లోని జింఖానా మైదానం వరకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన 'కరంటోళ్ల సమరభేరి' సభలో పి.మధు మాట్లాడుతూ.. ఎంపీలు, ఎమ్మెల్యేలకు రూ.లక్షల్లో జీతాలిస్తూ కార్మికులకు నామమాత్రపు వేతనాలతో చాకిరీ చేయించటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి జింఖానా మైదానానికి విద్యుత్తు ఒప్పంద కార్మికుల ర్యాలీ

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా ఇక్కడ అమలుకు నోచుకోలేదన్నారు. కేబినెట్ సబ్‌కమిటీ, కమిటీల పేరిట ఒప్పంద కార్మికుల సర్వీసు క్రమబద్ధీకరణతోపాటు వారి సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఈనెల 10 లోగా విద్యుత్తు ఒప్పంద కార్మికులతో సంప్రదింపులు జరపకపోతే విస్తృత ఆందోళన తప్పదన్నారు.

మహాసభకు ముందు పలు జిల్లాల నుంచి విజయవాడకు వచ్చిన విద్యుత్తు ఒప్పంద కార్మికులు రైల్వే స్టేషన్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. రైల్వేస్టేషన్, ఏలూరులాకులు కూడలి, తహసీల్దారు కార్యాలయం, అలంకార్ కూడలి మీదుగా ప్రదర్శన జింఖానా మైదానానికి చేరుకుంది. పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్మికుల మహాసభలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు కొలుసు పార్థసారథి, పోతిన వెంకట మహేష్, జల్లి విల్సన్, విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఐక్యవేదిక నాయకులు కాశీరఘునాథ్, బాలకాశీ, శేఖర్, బ్రహ్మయ్య, బాలస్య, రమణమూర్తి, సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు ఎం.ఎ.గఫూర్, ఓబులేసు తదితరులున్నారు.





బంగారు పతకాలతో వైద్య విద్యార్థి అపర్ణ

అపర్ణ 'బంగారు' కొండ

వైద్య విద్యలో 8 స్వర్ణ పతకాలు సాధించిన సూర్యాపేట వాసి

సూర్యాపేట, న్యూస్‌టుడే: తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన మతకాల అపర్ణ వైద్యవిద్యలో 8 బంగారు పతకాలు సాధించినట్లు ఆమె తండ్రి, భవాని నర్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అధినేత మతకాల చలపతిరావు ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆగ్రాలోని డా.భీమ్‌రావ్ అంబేడ్కర్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఆమె ఈ పతకాలు అందుకున్నట్లు పేర్కొన్నారు. అపర్ణ ఉత్తర్‌ప్రదేశ్ కాన్పూర్‌లోని రమా వైద్య కళాశాలలో ఈ ఏడాది ఎంబీబీఎస్ పూర్తి చేశారు. సర్జరీ, మెడిసిన్‌లో రెండు చొప్పున, సబ్జెక్టులలో టాపర్‌గా నిలిచినందుకు నాలుగు, మొత్తం 8 బంగారు పతకాలు సాధించినట్లు వివరించారు. ప్రస్తుతం అపర్ణ గాంధీ ఆసుపత్రిలో హౌస్ సర్జన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

హాలుడి నుంచి అంజయ్య దాకా..!

- తెలుగు కవులు, రచయితల పేర్లతో హైదరాబాద్‌లో 62 స్వాగత తోరణాలు

ఈనాడు, హైదరాబాద్: ప్రపంచ తెలుగు మహాసభలకు వేదికవనున్న భాగ్యనగరం.. పలువురు సుప్రసిద్ధ కవులు, రచయితలను సందర్శకులకు స్ఫురణకు తేనుంది. హైదరాబాద్ నలువైపులా ఏర్పాటు చేసే 62 స్వాగత తోరణాలకు ప్రముఖకవులు, రచయితలపేర్లను పెట్టాలని తెలంగాణ సర్కారు నిర్ణయించింది. స్వాగత ద్వారాన్ని చూసినంతనే చక్రవర్తి హాలుడు మొదలుకొని గూడ అంజయ్య వరకు.. ఒక్కసారిగా మదిలో మెదలనున్నారు.

హాలుడు, పంప మహాకవి, మల్లియ రేచన, విద్యానాథుడు, ప్రతాపరుద్రుడు, పాల్కురికి సోమన, బమ్మెర పోతన, గోన బుద్దారెడ్డి, కుప్పాంబిక, గౌరన, మారన, మడికి సింగన, కొరవి గోపరాజు, కామినేని మల్లారెడ్డి, సింహగిరి కృష్ణమాచార్యులు, సర్వజ్ఞసింగభూపాలుడు, సరుభి మాధవరాయలు, గడ్డం రామదాసు, సురవరం ప్రతాపరెడ్డి, వట్టికోట ఆళ్వారుస్వామి, కాళోజీ, ఒద్దిరాజు సోదరులు, బూర్గుల రామకృష్ణారావు, పీవీ నర్సింహారావు, దాశరథి కృష్ణమాచార్య, దాశరథి రంగాచార్య, సి.నారాయణరెడ్డి, కవిత్రయం (నన్నయ, తిక్కన, ఎర్రాప్రగడ), శ్రీనాథుడు, అల్లసాని పెద్దన, వేమన, తిరుపతి వేంకటకవులు, అన్నమాచార్య, గురజాడ అప్పారావు, శ్రీశ్రీ, గుర్రం జాషువా, గంగుల శాయిరెడ్డి, పల్లా దుర్గయ్య, వానమామలై వరదాచార్యులు, అరిగె రామస్వామి, దైదవేములపల్లి దేవేందర్, అలిశెట్టి ప్రభాకర్, మల్కిభ రాముడు, గూడ అంజయ్య తదితరుల పేర్లు తోరణాలకు పెట్టనున్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

Ref. C1/387/17 Dt. 5-12-2017

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం. VII

(2013వ సంవత్సరం 30వ చట్టం సెక్షన్ 21(1) మరియు ఆంధ్రప్రదేశ్ నిబంధనావళి 2014లో రూల్ 125, సబ్ రూల్ (1) సెక్షన్ 19(1) సవరణ ప్రకారం)

రుణ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన భూములు మరియు వాటి దృష్టములను ప్రజా ప్రయోజనముకై బహు దిండంపూడి ఎత్తిపోతల పథకం నిమిత్తమై భూ సేకరణ చట్టం 2013 వ్యవస్థ ద్వా. దిండంపూడి మండలం దిండంపూడి గ్రామంలో సంబంధించిన భూములు అవసరమవుతాయని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి తెలియచేయడమైనది. 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) మేరకు ఈ భూములు అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ చట్టం 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 21(1) మేరకు ఈ క్రింది భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించారని. మరియు భూసేకరణ కోసం సంబంధిత వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఖర్చు చేయడానికి 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 31(1) మేరకు సమకూర్చునారు. ఈ క్రింది భూములకు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) మేరకు ప్రకటన చేయడమైనది.

రుణ ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) మేరకుగాను ఈ దిగువ పేర్కొనబడిన షెడ్యూలు లోని భూములు మరియు సంబంధిత వాటి దృష్టములు యు. 94.49 సెంట్లు అను ప్రజా ప్రయోజనముకై బహు దిండంపూడి ఎత్తిపోతల పథకం కొరకు అవసరమైనవని అంతిమంగా ప్రకటన చేయుచున్నారు.

షెడ్యూల్

మండలం: దిండంపూడి గ్రామము: దిండంపూడి

క్ర. సం.	సర్వే నెం	మొత్తం విస్తీర్ణం	భూసేకరణ కింద వస్తుంది	తరగతి	ఈ భూమి పేరు	సరిహద్దులు: తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	గమనిక మరియు ఇతరములు
1	55/1B1	2.10	0.47	Dry	పల్లాటి వెంకటేశ్వరరావు తండ్రి గంగిపేరు మరియు ఇతరులు	68	2.3	56	55/1A	మా. ఫైవ్‌ఫైవ్
2	56/1B1	1.98	0.30	Dry	పల్లాటి రాజాలు మరియు ఇతరులు	55	56/2B5B	57	56/1A,4	మా. ఫైవ్‌ఫైవ్
3	56/2B1	1.75	0.35	Dry	పల్లాటి పట్టాభిరాము తండ్రి రామయ్య మరియు ఇతరులు	55	56/5B	56/3A	56/4	మా. ఫైవ్‌ఫైవ్
4	57/2A	6.26	0.43	Dry	అంగిరెడ్డి రామచంద్రు తండ్రి సూర్యన్న	59	57/2B	60	57/1	మా. ఫైవ్‌ఫైవ్
5	58/2A1	1.75	0.45	Dry	పల్లాటి బుజ్జి పెద్దిరెడ్డి భర్త రాజాలు మరియు ఇతరులు	61	58/2B	గుంతసాని	58/2A1	మా. ఫైవ్‌ఫైవ్
6	61/1B	7.06	0.08	Dry	సుంకర భూపతిరాజు మరియు ఇతరులు	55	61/2	56,58	61/1A	మా. ఫైవ్‌ఫైవ్
7	67/3A2	4.58	0.55	Dry	ఉప్పుల సీతామాలక్ష్మి భర్త గోపన్న	68	67/3B	55	67/3A1	మా. ఫైవ్‌ఫైవ్
8	68/1B1	0.96	0.15	Dry	పెద్దపరపు విశ్వనాథన్న తండ్రి లక్ష్మి నరసింహ శర్మ	70	68/1B2	65	68/1A	మా. ఫైవ్‌ఫైవ్
9	70/1B	0.30	0.12	Dry	పెద్దపరపు విశ్వనాథన్న తండ్రి లక్ష్మి నరసింహ శర్మ	71	70/1B2	68	70/1A	మా. ఫైవ్‌ఫైవ్
10	70/2A1	1.23	0.19	Dry	ఉయ్యూరు తండ్రి సీతారామయ్య	76	70/2A2	71	70/2B	మా. ఫైవ్‌ఫైవ్
11	71/1B	0.48	0.16	Dry	పెద్దపరపు విశ్వనాథన్న తండ్రి లక్ష్మి నరసింహ శర్మ	72	71/2	68	71/1A	మా. ఫైవ్‌ఫైవ్
12	72/1B	0.58	0.15	Dry	కట్టిం వీరన్న భర్త వీరన్న	73	72/2	71	72/1A	మా. ఫైవ్‌ఫైవ్
13	73/1A2	1.44	0.24	Dry	కట్టిం వీరన్న భర్త వీరన్న	76	73/1B	72	73/1A1	మా. ఫైవ్‌ఫైవ్
14	75/2B2B	0.74	0.11	Dry	గొట్టాపు చిన రామారావు	112	75/2B1	76	75/2B2A	మా. ఫైవ్‌ఫైవ్
15	76/1B1	1.86	0.34	Dry	అడపా అబ్బాజి భర్త గోవిందరాజు	78	76/1B2	70	76/1A	మా. ఫైవ్‌ఫైవ్
16	76/2B2	1.14	0.17	Dry	జల్లి రామారావు తండ్రి రవయ్య	76/2A1	76/2A	73	76/2B1	మా. ఫైవ్‌ఫైవ్
17	76/3A2B	0.34	0.14	Dry	అడపా అబ్బాజి భర్త గోవిందరాజు	76/3B2	76/2A1	76/2B2	76/3A2A	మా. ఫైవ్‌ఫైవ్
18	76/3B2	0.03	0.03	Dry	గొట్టాపు చిన రామారావు	75	76/3B1	76/3A1	0	మా. ఫైవ్‌ఫైవ్
19	78/1A2	1.38	0.17	Dry	చక్క చినపోలి తండ్రి రాజారావు	78/1B	78/2A2	78/1A1	76	మా. ఫైవ్‌ఫైవ్
20	78/2A2	1.29	0.13	Dry	చిటూరి క్రిష్ణారావు తండ్రి పాపారావు	78/2B	78/3A2	78/3A1	78/3A2	మా. ఫైవ్‌ఫైవ్
21					మడుపు నాగమణి భర్త టి మెయిల్ కోట్					మా. ఫైవ్‌ఫైవ్
22	78/3A2	1.46	0.13	Dry	మస్కాక్ పెదిరెడ్డిపై దేరు	78/4A2	78/4B	78/3A2	78/3B	మా. ఫైవ్‌ఫైవ్
23					చిటూరి వెంకటరాయుడు తండ్రి రామయ్య (లావాలి)					మా. ఫైవ్‌ఫైవ్
24	78/4A2	1.68	0.16	Dry	చిటూరి క్రిష్ణారావు తండ్రి పాపారావు	78/4B	79	78/4A2	78/3A2	మా. ఫైవ్‌ఫైవ్
25	91/1B	2.40	0.20	Dry	అరుం బోగి భర్త అంగిరావు	91/2	95	91/1A	92	మా. ఫైవ్‌ఫైవ్
26					క్రీమాయి సత్యవతి భర్త కృష్ణ					మా. ఫైవ్‌ఫైవ్
27	92/1B	1.66	0.29	Dry	గొట్టాపు రాజాలు తండ్రి లక్ష్మణరావు	92/2	91	92/1A	93	మా. ఫైవ్‌ఫైవ్
28					గొట్టాపు వరహారావు					మా. ఫైవ్‌ఫైవ్
29	93/1B	1.65	0.23	Dry	గొట్టాపు వరహారావు	93/2	92	93/1A	110	మా. ఫైవ్‌ఫైవ్
30	94/1B1	1.90	0.25	Dry	మేడ వెంకటేశ్వరరావు తండ్రి కృష్ణారావు	94/1B2	94/2A1	94/1A	109	మా. ఫైవ్‌ఫైవ్
31	94/2A2	3.33	0.23	Dry	మేడ వెంకటేశ్వరరావు తండ్రి కృష్ణారావు	94/2A1	94/2C2	94/2B	94/1B1	మా. ఫైవ్‌ఫైవ్
32	94/1C1	0.64	0.13	Dry	మేడ వెంకటేశ్వరరావు తండ్రి కృష్ణారావు	94/1C2	95	94/1C1	94/2A2	మా. ఫైవ్‌ఫైవ్
33	109/1B	1.01	0.01	Dry	కుమారి క్రిష్ణారావు తండ్రి సీతారామయ్య	109/1A	109/2A2	110	0	మా. ఫైవ్‌ఫైవ్
34	109/2A2	1.48	0.21	Dry	సుంకర గురవారెడ్డి భర్త సుబ్బారావు	109/2A1	94	109/2B	109/1B	మా. ఫైవ్‌ఫైవ్
35	110/1A2	0.78	0.28	Dry	గొట్టాపల్లి రాజారావు మరియు ఇతరులు	110/1B	110/2A2	110/1A1	79	మా. ఫైవ్‌ఫైవ్
36	110/1C1	1.78	0.30	Dry	గొట్టాపల్లి రాజారావు మరియు ఇతరులు	110/1C2	110/2C1	110/1B	111	మా. ఫైవ్‌ఫైవ్
37	110/2A2	2.93	0.38	Dry	రావుపల్లి వెంకట మురారెడ్డి భర్త వెంక కాటమ్మ మరియు ఇతరులు	110/2B	93	110/2A1	110/2A2	మా. ఫైవ్‌ఫైవ్
38	110/2C1	0.31	0.14	Dry	అనుపల్లి వెంకట మురారెడ్డి భర్త వెంకట రావమ్మ మరియు ఇతరులు	110/2C2	109	110/2B	110/1C1	మా. ఫైవ్‌ఫైవ్
39	111/2A	3.23	0.28	Dry	పల్లాటి వరలక్ష్మి మరియు ఇతరులు	111/2B	110	1	112	మా. ఫైవ్‌ఫైవ్
40	112/3A2	0.57	0.16	Dry	పాటూరి రామిరెడ్డి తండ్రి క్రిష్ణారావు	112/3A2	112/4B1	112/3B	75	మా. ఫైవ్‌ఫైవ్
41	112/4B1	0.25	0.12	Dry	పాటూరి క్రిష్ణారావు తండ్రి మహదేశ్వరరావు	112/4B2	111	112/4A	112/3A1	మా. ఫైవ్‌ఫైవ్
42	264/1A2	0.40	0.17	Dry	అయిలు నారాయణి తండ్రి అంగిరావు	264/1B	266	264/1A1	95	మా. ఫైవ్‌ఫైవ్
43	264/3B	0.16	0.16	Dry	గని మాణిక్యమ్మ భర్త ఛట్టుపల్లి	263	0	264/1B	95	మా. ఫైవ్‌ఫైవ్
44	266/1B	0.76	0.21	Dry	చిట్టూరి అబ్బిరాజు తండ్రి వీరమ్మ	266/2	275	266/1A	264	మా. ఫైవ్‌ఫైవ్
45	267/2A	1.83	0.21	Dry	బీరంగి కామరాజు తండ్రి వెంకటరాజు	267/2B	270	267/1	263	మా. ఫైవ్‌ఫైవ్
46	270/2A	2.32	0.22	Dry	కుంచాల లక్ష్మణరావు తండ్రి సత్యనారాయణ	270/2B	271	270/1	267	మా. ఫైవ్‌ఫైవ్
47	271/2A1B	0.28	0.06	Dry	కొనకళ్ల నారాయణరావు	271/2B1B	272	271/3A1A	271/2B1A	మా. ఫైవ్‌ఫైవ్
48	271/2A2	0.03	0.03	Dry	కొనకళ్ల నారాయణరావు తండ్రి వెంకయ్య	270	272	271/2B1B	271/2B1B	మా. ఫైవ్‌ఫైవ్
49	271/2B1B	0.09	0.07	Dry	కొనకళ్ల నారాయణరావు తండ్రి వెంకయ్య	271/2B1B2	271/2B1B2	271/2B1A	275	మా. ఫైవ్‌ఫైవ్
50	272/1A1B	0.53	0.04	Dry	కొనకళ్ల నారాయణరావు	272/1A2	272/1A2	272/2B	271	మా. ఫైవ్‌ఫైవ్
51	272/1B1	0.30	0.10	Dry	కొనకళ్ల నారాయణరావు	272/1B2	272/1B2	272/1B1	272/2A1B	మా. ఫైవ్‌ఫైవ్
52	272/A1B	0.06	0.05	Dry	కొనకళ్ల నారాయణరావు	272/1A2	272/1A2	272/A1A	271	మా. ఫైవ్‌ఫైవ్
53	272/2B2A	0.96	0.28	Dry	కొనకళ్ల నారాయణరావు	272/2B2B	401	272/1A2	270	మా. ఫైవ్‌ఫైవ్
54	273/1B	1.97	0.02	Dry	గుర్రమేని అంబ భర్త ప్రభాకరరావు	273/2	397	273/1A	0	మా. ఫైవ్‌ఫైవ్
55	349/3A2	1.45	0.32	Dry	గుజ్జు సత్యనారాయణ మరియు ఇతరులు	349/3B	349/4A2	349/3A1	350	మా. ఫైవ్‌ఫైవ్
56	349/4A2	0.91	0.73	Dry	మందపాటి దృష్ణ మరియు ఇతరులు	349/3B	349/6B	349/4A	349/3A2	మా. ఫైవ్‌ఫైవ్
57	349/6B	0.84	0.17	Dry	పరిగల వీరభద్రం భర్త అప్పయమ్మ	349/4A2	531	64/6B	0	మా. ఫైవ్‌ఫైవ్
58	350/1A2	3.53	0.23	Dry	బీరపోలి వెంకయ్య రాజు భర్త సుబ్బారావు	349/4A2	531	64/6A	0	మా. ఫైవ్‌ఫైవ్
59	350/2A2	1.45	0.13	Dry	ఆవపోలి రంగమ్మ	349/4A2	531	64/6A	0	మా. ఫైవ్‌ఫైవ్
60	350/3A2	1.19	0.15	Dry	బోయిన మడు	349/4A2	531	64/6A	0	మా. ఫైవ్‌ఫైవ్
61	350/5A2	3.52	0.56	Dry	మద్దుమేని సత్యవోలి భర్త రాజన్న కొత్త మడుపులో సర్వ భర్త పాలి ప్రోల్ (కొత్త)	350/1A	350/7A2B	350/5B	350/3B2	జాయింట్
62	350/7A1B	1.67	0.28	Dry	ఆవ బోయిన్నారు పల్లారావు పాపు ఆయం	350/1A	350/3B/6	350/7A2A	350/5B2	మా.ఫైవ్‌ఫైవ్
63	350/7B1B	1.40	0.23	Dry	బోయిన్నపల్లి వెంకటేశ్వరరావు మరియు ఇతరులు	350/1A	350/9B2	350/7B2A	350/7A2B	మా. ఫైవ్‌ఫైవ్
64	350/9A2	1.01	0.20	Dry	అంగిరేపల్లి క్రిష్ణారావు మరియు ఇతరులు	350/1A	349	350/3B1	350/7B2B	మా. ఫైవ్‌ఫైవ్
65	350/5C	0.56	0.55	Dry	మద్దుమేని వ్యవహారాలు	495	350/7A3	350/1A	492	మా. ఫైవ్‌ఫైవ్
66				Dry	మద్దుపోలి మల్లిక					మా. ఫైవ్‌ఫైవ్
67	350/7A3	0.06	0.06	Dry	గుమా తమ్మారావు	495	0	350/1A	350/5C	మా. ఫైవ్‌ఫైవ్
68	352/1A2	1.18	0.06	Dry	బీరపోలి సుబ్బయమ్మ భర్త సుబ్బారావు	491	352/1B	352/1A2	352/2A1	మా. ఫైవ్‌ఫైవ్
69	352/2A2	0.77	0.06	Dry	బీరపోలి మల్లయమ్మ భర్త కొండ	352/2A2	352/1B	350	350/1A2	మా. ఫైవ్‌ఫైవ్
70	357/3A2	0.39	0.05	Dry	గుర్రపోలి సీతమహాలక్ష్మి	357/1B	357/3A2	357/3A1	357/4	మా. ఫైవ్‌ఫైవ్
71	357/5A2	0.09	0.04	Dry	గుర్రపోలి సీతమహాలక్ష్మి	357/1B	357/3A1	357/5A1	357/4	మా. ఫైవ్‌ఫైవ్
72	358/1A2	0.24	0.13	Dry	గుర్రపోలి సీతమహాలక్ష్మి	357/1B	357/3A1	357/5A1	357/4	మా. ఫైవ్‌ఫైవ్
73	359/1B1	0.77	0.06	Dry	గుర్రపోలి సీతమహాలక్ష్మి	359/1B2	359/2B1	359/1A	366	మా. ఫైవ్‌ఫైవ్
74	359/2B1	1.34	0.08	Dry	కొనకళ్ల ఆదిలక్ష్మి	359/2B2	360	359/2A	359/1B2	మా. ఫైవ్‌ఫైవ్
75	360/3B1	1.34	0.06	Dry	ఆవపోలి ఆదిలక్ష్మి	360/3B2	361	360/3A	359	మా. ఫైవ్‌ఫైవ్
76	361/1B1	1.80	0.07	Dry	తాడు రామకృష్ణారావు	361/1B2	358	361/1A	360	మా. ఫైవ్‌ఫైవ్
77	366/1B1	1.16	0.17	Dry	గుర్రమేని శ్యాం మెయిల్ సత్యనారాయణ మరియు ఇతరులు	366/1B2	366/2B1	366/1A	373	మా. ఫైవ్‌ఫైవ్
78	366/2B1	0.49	0.05	Dry	కొనకళ్ల దుర్గ తండ్రి సదయ్య	366/2B2	366/3B1	366/1A	366/1B1	జాయింట్
79	366/3B1	1.46	0.12	Dry	గుర్రమేని కృష్ణమూర్తి భర్త గురవారావు	366/3B2	359	366/1A	366/2B1	మా. ఫైవ్‌ఫైవ్
80	369/2	1.68	1.68	I.Wet	గుర్రపోలి సీతమహాలక్ష్మి	369/2	0	370	73	జాయింట్
81	370/4B	0.33	0.01	Dry	ఛట్టుపల్లి చక్రిరాజు	366/3B2	359	366/1A	366/2B1	మా. ఫైవ్‌ఫైవ్
82	370/5A2	0.29	0.01	Dry	కొండ కేవీపి	370/5B	370/6A2	370/3A1	370/4B	సాగుబాటు
83	370/6A2	0.28	0.01	Dry	బోడ మోహనరు	370/5B	370/7	370/6A1	370/5A2	సాగుబాటు
84	386/1A1B	0.61	0.04	I.Wet	పాలపర్తిపల్లి వెంకటేశ్వరరావు	386/1A2	387	386/1A1	394	మా. ఫైవ్‌ఫైవ్
85	386/2B1	0.09	0.02	Dry	తాళ్లూరి భరణి	386/2B2	387	386/1A2	0	మా. ఫైవ్‌ఫైవ్
86	387/1A2	0.25	0.02	Wet	మజారా పేరయ్య భర్త రామచిన్నయ్య	387/1B	387/1A1B	387/1A1	386	మా. ఫైవ్‌ఫైవ్
87	387/2A1B	0.24	0.02	Wet	చిట్టూరి నారాయణి కోల ఆనారాయణ	387/1B	387/2B	387/2A1A	387/1A2	మా. ఫైవ్‌ఫైవ్
88										మా. ఫైవ్‌ఫైవ్
89	387/1C1	0.26	0.03	Wet	మజారా పేరయ్య	387/1C2	387/2A3A	387/1C1	386	మా. ఫైవ్‌ఫైవ్
90	387/2A3A	0.32	0.02	Wet	చిట్టూరి నారాయణి కోల ఆనారాయణ	387/2A3B	387/2B	387/3A	387/1C1	మా. ఫైవ్‌ఫైవ్
91										మా. ఫైవ్‌ఫైవ్
92	389/2A	2.28	0.02	I.Wet	గుర్రమేని బుజ్జి	389/2B	386	389/1	391	మా. ఫైవ్‌ఫైవ్
93	391/1B1	2.72	0.05	Wet	ముప్పిని సుధాకరరావి మరియు ఇతరులు	391/1B2	389	391/1A	400	జాయింట్
94										జాయింట్
95	393/1A2	0.38	0.06	Wet	కొనకళ్ల సత్యనారాయణ మేడ కొ. సర్వ	393/1B	394	393/1A1	396	మా. ఫైవ్‌ఫైవ్
96										మా. ఫైవ్‌ఫైవ్
97	394/1B	1.09	0.05	Wet	చిట్టూరి నారాయణి (I.W)	394/2	396	394/1A	393	మా. ఫైవ్‌ఫైవ్
98					మస్కాక్ ఇమామ్‌సాబ్ (I.W)					మా. ఫైవ్‌ఫైవ్
99	397/1B	1.80	0.06	Wet	కొనకళ్ల కృష్ణమూర్తి	397/2	398	397/1A	273	మా. ఫైవ్‌ఫైవ్
100	398/1B	0.52	0.06	Wet	కొనకళ్ల కృష్ణమూర్తి	398/2	393	398/1A	397	మా. ఫైవ్‌ఫైవ్
101	400/2A	0.55	0.05	I.Wet	గుర్రమేని శ్రీనివాసులు (I)	400/2B	391	400/1	401	మా.ఫైవ్‌ఫైవ్
102					గుర్రమేని వెంకటసుబ్బారెడ్డి (I)					మా. ఫైవ్‌ఫైవ్
103	401/2B1	0.62	0.05	Wet	గుర్రమేని శ్రీనివాసరావు	401/2B2	401/3B1	401/1	272	మా. ఫైవ్‌ఫైవ్
104	401/3B1	0.78	0.03	Wet	గుర్రమేని శ్రీనివాసరావు	401/3B2	401/3B1	401/1	401/3B1	మా. ఫైవ్‌ఫైవ్
105	401/4B1	1.29	0.06	Wet	గుర్రమేని శ్రీనివాసరావు	401/4B2	400	401/4B1	401/3B1	మా. ఫైవ్‌ఫైవ్
106	490/1B1	2.22	0.26	Dry	ఛట్టుపల్లి క్రీంచమూర్తి తండ్రి సత్యనారాయణ	490/1B2	490/6B	490/1A	358	మా. ఫైవ్‌ఫైవ్
107	490/6A	0.09	0.01	Dry	ఆవపోలి ఛట్టయ్య	490/1B2	490/6B	490/1A	358	మా. ఫైవ్‌ఫైవ్
108	491/1A2B	0.17	0.07	Dry	ఛట్టుపల్లి శ్రీరామమూర్తి	490/1B2	490/6B	490/1A	358	మా. ఫైవ్‌ఫైవ్
109	491/1B2B	0.21	0.03	Dry	ఛట్టుపల్లి శ్రీరామమూర్తి	491/1B	491/2A2	491/1B2A	353	మా. ఫైవ్‌ఫైవ్
110	491/2A2	0.16	0.06	Dry	మజ్జారి వెంకటేశ్వరరావు	491/1B1	352	491/1A1	491/1B2B	మా. ఫైవ్‌ఫైవ్
111					ఆవపోలి శ్రీనివాసరావు					జాయింట్
112	491/2C1	0.46	0.11	Dry	మజ్జారి వెంకటేశ్వరరావు	491/2C2	491/1B1	491/2C1	490	జాయింట్
113	491/3B1	0.98	0.15	Dry	ఆవపోలి శ్రీపతి తండ్రి రామారావు మరియు ఇతరులు	491/2B2	491/4B1	491/1B1	491/2C1	మా. ఫైవ్‌ఫైవ్
114	491/4B1	0.87	0.10	Dry	ఆవపోలి శ్రీపతి తండ్రి రామారావు	491/4B2	492/4B3	491/1B1	491/3B1	మా. ఫైవ్‌ఫైవ్
115					పీర మెయిల్ రాజారావు					మా. ఫైవ్‌ఫైవ్
116	492/3B1	0.34	0.09	Dry	బోయిన మడు	492/3B2	495	492/3B1	493	మా. ఫైవ్‌ఫైవ్
117	493/1	2.85	0.11	Dry	ఆవపోలి శ్రీపతి మరియు ఇతరులు	493/2	492	492	491	మా. ఫైవ్‌ఫైవ్
118	495/2A1	1.05	0.08	Dry	పోలవరపల్లి సీతమ్మ చిన్న	495/2A2	495/3B2B	350	0	మా. ఫైవ్‌ఫైవ్
119	495/2B2A	1.38	0.20	Dry	పోలవరపల్లి వెంకటేశ్వరరావు	495/2B2B	495/3B1	495/2B2A	495/2A1	మా. ఫైవ్‌ఫైవ్
120	495/3B1	1.81	0.09	Dry	గుజ్జు వెంకటేశ్వరరావు	495/3B2	518	495/2B1	495/2B2B	మా. ఫైవ్‌ఫైవ్
121	518/1B1	0.58	0.18	Dry	గోపాలు శ్రీనివాసరావు మరియు ఇతరులు	518/1B2	518/2A	518/1A	495	మా. ఫైవ్‌ఫైవ్
122	531/1B	1.12	0.18	Dry	సుంకర ఆదిమ చక్రం భర్త అప్పయమ్మ	518/1B2	518/2A	518/1A	495	మా. ఫైవ్‌ఫైవ్
123	531/6B	0.82	0.22	Dry	సుంకర బోగి భర్త బాలక్రిష్ణ	518/1B2	518/2A	518/1A	495	మా. ఫైవ్‌ఫైవ్
124	531/7	0.89	0.89	Dry	సుంకర బోగి భర్త బాలక్రిష్ణ (I.S) గోపాలు చూడి భర్త శ్రీనివాసరావు (I.S)	518/1B2	518/2A	518/1A	495	మా. ఫైవ్‌ఫైవ్
125	531/8A	0.09	0.09	Dry	చిట్టూరి అంజమ్మ	531/1B	0	531/1A	349	మా. ఫైవ్‌ఫైవ్
126	531/9A2	2.51	2.42	Dry	పీరాల చిరంజీవి తండ్రి కోటేశ్వరరావు మరియు ఇతరులు	531/1B	0	531/1A	349	జాయింట్
127	531/10A	2.14	1.57	Dry	కొనకళ్ల రామకృష్ణ	531/10B	531/11A	531/10A	531/9A2	మా. ఫైవ్‌ఫైవ్
128					అనుమళ్ల వెంకమ్మ					మా. ఫైవ్‌ఫైవ్
129	531/11A	1.79	1.02	Dry	ఆ భూమిలో ఆ చెట్లన్నీ మరియు ఇతరులు	531/11B	531/13A	531/12B	531/10A	మా. ఫైవ్‌ఫైవ్
130	531/12B	1.04	0.65	Dry	కొనకళ్ల వెంకన్నదొర తండ్రి సత్యనారాయణ	531/11B	531/13A	531/12B	531/10A	మా. ఫైవ్‌ఫైవ్
131					కొనకళ్ల రామకృష్ణ తండ్రి వెంకన్నదొర	531/11B	531/13A	531/12B	531/10A	
132					కొనకళ్ల కృష్ణమూర్తి తండ్రి వెంకన్నదొర	531/11B	531/13A	531/12B	531/10A	
133	531/13A	2.14	0.10	Dry	ఆవ చిన్నపరెడ్డి మరియు ఇతరులు	531/11B	531/13A	531/12B	531/10A	మా. ఫైవ్‌ఫైవ్
134	532/2	9.35	4.27	Dry	కొనకళ్ల వెంకన్నదొర తండ్రి సత్యనారాయణ	531/1B	0	531/1A	349	మా. ఫైవ్‌ఫైవ్
135					కొనకళ్ల రామకృష్ణ తండ్రి వెంకన్నదొర	531/1B	0	531/1A	349	
136					కొనకళ్ల కృష్ణమూర్తి తండ్రి వెంకన్నదొర	531/1B	0	531/1A	349	
137	534/1	1.74	1.34	Dry	కొనకళ్ల వెంకన్నదొర తండ్రి సత్యనారాయణ	531/11B	531/13A	531/12B	531/10A	జాయింట్, ఆర్-II
138					కొనకళ్ల రామకృష్ణ తండ్రి వెంకన్నదొర	531/11B	531/13A	531/12B	531/10A	
139					కొనకళ్ల కృష్ణమూర్తి తండ్రి వెంకన్నదొర	531/11B	531/13A	531/12B	531/10A	
140	535/7A	2.80	1.17	Dry	కొనకళ్ల వెంకన్నదొర తండ్రి సత్యనారాయణ	531/11B	531/13A	531/12B	531/10A	ప్రైవేట్ ప్రైవేట్, ఆర్-III
141					కొనకళ్ల రామకృష్ణ తండ్రి వెంకన్నదొర	518/1B2	518/2A	518/1A	495	
142					కొనకళ్ల కృష్ణమూర్తి తండ్రి వెంకన్నదొర	518/1B2	518/2A	518/1A	495	
143	537/2	8.21	2.00	Dry	కొనకళ్ల వెంకన్నదొర తండ్రి సత్యనారాయణ	518/1B2	518/2A	518/1A	495	మా. ఫైవ్‌ఫైవ్(సేవ-I
144					కొనకళ్ల రామకృష్ణ తండ్రి వెంకన్నదొర	491/1B	491/2A2	491/1B2A	353	
145					కొనకళ్ల కృష్ణమూర్తి తండ్రి వెంకన్నదొర	491/1B	491/2A2	491/1B2A	353	
146	539/2	8.98	0.29	Dry	కొనకళ్ల వెంకన్నదొర తండ్రి సత్యనారాయణ	491/1B	491/2A2	491/1B2A	353	ప్రైవ్ ప్రైవేట్, ఆర్-III, సేవ
147					కొనకళ్ల రామకృష్ణ తండ్రి వెంకన్నదొర	531/11B	531/13A	531/12B	531/10A	
148					కొనకళ్ల కృష్ణమూర్తి తండ్రి వెంకన్నదొర	531/11B	531/13A	531/12B	531/10A	
		179.71	34.48							


ఈ భూములు స్పెషల్ కలెక్టర్ కొత్తపట్టి ఆఫీసు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ప్రకటన కాపీ చూసుకోవడానికి, ఎవరైనా వారి కార్యాలయము నందు ఉంచబడినది. ఈ భూములకు సంబంధించి ఏ సమస్యలున్నా తమరి దృష్టికి తీసుకోవచ్చు. ఈ భూములకు వేరే స్పెషల్ ప్రజలకు కలుగుచుండు కాని సర్వేకులకు వారి గాని ఎవ్వరూ కాని, దొగ్గరుగుడు, తనఖాలు, మెకానిజం లేదా ఇతర ఖనిజ సంపద వీరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక వారులో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజె

ఈనాడు
its@eenadu.in

కెమెరా కార్నర్

కెమెరా... యాక్షన్!

వచ్చేదంతా పండగల సీజన్... మంచు తెరల మాటున విహారయాత్రలు మొదలు... ఎన్నో ఆనందాలు... మరెన్నో జ్ఞాపకాలు... మరి, వాటిని చేతిలోని స్మార్ట్‌ఫోన్‌లో ఉన్న బుజ్జి కెమెరాతోనో మాత్రమే బంధించి సరిపెట్టుకోవాల్సిందేనా? అంతకుమించి ఏం చేయలేమా? ఈ యాక్షన్ కెమెరాలు, డిజిటల్ కెమెరాలుంటే ఏమైనా చేయవచ్చు. సందర్భం ఏదైనా... ఎక్కడున్నా... పగలైనా... రాత్రైనా... ఓ సినిమా వీడియోలా హెచ్‌డీ క్వాలిటీతో వైడ్‌స్క్రీన్ హెచ్‌డీ వీడియోలు చిత్రీకరించొచ్చు. అదీ 4కే రిజల్యూషన్‌లో..! ఇక స్టిల్ ఫొటోల స్టైల్స్ అయితే అదరాల్సిందే! మరి, వీటిలో మురిపించే ముచ్చట్లేంటో చూద్దాం!



పిలిస్తే పలుకుతుంది

మోడల్: గోప్రో హీరో6బ్లాక్

అత్యున్నతమైన 4కే వీడియో రిజల్యూషన్‌తో వీడియోలు చిత్రీకరించొచ్చు. సెకెన్‌కి 60 ఫ్రేమ్‌లను బంధిస్తుంది. తక్కువ వెలుతురులోనూ నాణ్యమైన వీడియోలు తీయొచ్చు. నీళ్లలోనూ కెమెరా పాడవుతుందనే భయం లేకుండా వీడియోలు తీసుకోవచ్చు. ఉదాహరణకు 10 మీటర్ల లోతుకు వెళ్లి దీంతో వీడియోలు చిత్రీకరించొచ్చు. వెనక భాగంలో రెండు అంగుళాల తాకేతెరని కూడా నిక్షిప్తం చేశారు. అంతేనా... పిలిస్తే పలుకుతుంది. 'వాయిస్ కమాండ్స్'తోనే చిత్రీకరణలో సులభంగా వాడొచ్చు. 'గోప్రో ఆప్'తో కెమెరాలోని వీడియోలను ఫోన్‌లో ఇట్టే వీక్షించొచ్చు. వెంటనే ఇతరులతో పంచుకునే వీలుంది. ఎక్కడైనా సులువుగా అమర్చుకుని వాడుకోవచ్చు. **బ్యాటరీ ఛార్జింగ్:** సుమారు రెండు నుంచి మూడు గంటలు

తట్టుకునేలా దృఢంగా...

మోడల్: టఫ్ టీజీ-ట్రాకర్



మంచు కొండల్లో... పర్వతాలపై... చేసే సాహసయాత్రల్ని సహజంగా చిత్రీకరిస్తుంది. వైడ్ యాంగిల్ 204-డిగ్రీ లెన్స్‌ని వాడారు. ఆల్ట్రా హెచ్‌డీ 4కే వీడియోలను తీయొచ్చు. వాటర్‌ప్రూఫ్, షాక్‌ప్రూఫ్, క్రష్‌ప్రూఫ్, ఫ్రీజ్‌ప్రూఫ్... రక్షణ కవచాలతో ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా వాడుకునేలా దృఢంగా తయారు చేశారు. 1.5 అంగుళాల ఎస్‌సీడీ డిస్‌ప్లే ఉంది. కేవలం చిత్రీకరణే కాకుండా ప్రత్యేక సెన్సర్లతో కెమెరా జీపీఎస్, ఈ-కంపాస్ డివైజ్‌లా పని చేస్తుంది. వాతావరణ వివరాల్ని ట్రాక్ చేసి అందిస్తుంది. బ్యాటరీ ఛార్జింగ్: మూడు గంటలు



నాజూకుగా ఒదిగిపోయి

మోడల్: నికాన్ కూల్‌పిక్స్ ఏ900

మొబైల్ మాదిరిగా తక్కువ పరిమాణంలో చేతిలో ఒదిగిపోయి ఫొటోలు క్లిక్‌మనిపిస్తుంది. స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే... 20.3 మెగాపిక్సల్ సీఎమ్ఓఎస్ సెన్సర్. ఆటోఫోకస్. 35ఎక్స్ ఆప్టికల్ జూమ్‌తో నికార్ లెన్స్. ఫోకల్ లెన్త్ 4.3 నుంచి 151ఎంఎం. 'ఫేస్ టిటెక్షన్' టెక్నాలజీ సపోర్ట్ ఉంది. ధర రూ.22,450

ఇతర వివరాలకు https://goo.gl/mmbp2J

తక్కువ పరిమాణంలో...

మోడల్: సోనీ సైబర్‌షాట్ డీఎస్‌సీ-హెచ్ఎక్స్60వీ

సులువుగా ఎక్కడికైనా తీసుకెళ్లేలా తక్కువ సైజులో తీర్చిదిద్దారు. 21.1 మెగాపిక్సల్ ఎక్స్‌మార్ ఆర్ సీఎంఓఎస్ సెన్సర్. ఆటోఫోకస్. ఎలాంటి వెలుతురులోనైనా ఫొటోలు ఆకట్టుకుంటాయి. 30ఎక్స్ ఆప్టికల్ జూమ్. ఫోకల్ లెన్త్ 4.3 నుంచి 129ఎంఎం. ధర రూ.24,990

ఇతర వివరాలకు https://goo.gl/4rNLFJ

మరిన్ని కెమెరా మోడళ్లకు www.eenadu.net చూడండి.

మనిషి చేసిన దేవుడు.. మానవ రూపంలోనే ఎందుకున్నాడు?

ఎందుకంటే మనిషి తన ఊహకి అతీతమైన శక్తిని తనలాగే ఉంటాడని ఊహిస్తాడు కాబట్టి!! ఒక్క దేవుడి విషయంలోనే కాదు.. గ్రహాంతరవాసుల విషయంలోనూ మనిషి ఇదే చేస్తూ వస్తున్నాడు. స్టీవెన్‌స్పీల్‌బర్గ్ హాలీవుడ్ సినిమా 'ఈటీ' నుంచి మన అమీర్‌ఖాన్ 'పీకే' దాకా ఇదే సూత్రం! ఇదిగో ఇక్కడే.. మనం పొరబాటు చేస్తున్నామంటున్నారు శాస్త్రవేత్తలు. వాళ్ల రూపం వేరేగా ఉందని.. 'దుమ్మూధూళీ రేగేంతగా' బల్లగుద్ది చెబుతున్నారు. ఇంతకీ వాళ్లు చూసిన ఆ గ్రహాంతరవాసులు ఎలా ఉన్నారు?

తొలి సారి.. ఇలా!

1976. అమెరికాలోని 'నాసా' అంగారక గ్రహంలోకి వైకింగ్ 1, 2 అనే వ్యోమనౌకని పంపించింది. గ్రహాంతర వాసుల అన్వేషణ కోసం మనం చేసిన తొలి శాస్త్రీయ ప్రయత్నం ఇది! ఆ నౌకలో ఎల్ఆర్ అనే ఓ పరికరం కూడా ఉంది. అందులో కాస్త గ్లూకోజ్ నీళ్లు. అవెందుకు? అక్కడెవరైనా గ్రహాంతరవాసులు కనిపిస్తే వాళ్లకి ఇవి తాపించి.. 'హాయ్.. వీ ఆర్ ఫ్రెండ్స్!' అని స్నేహం చేసుకుందామనా? కాస్త అటూఇటూగా అలాంటి ప్రయత్నమే! ఎల్ఆర్ అంగారకుడిపైకి వెళ్లి అందులోని మట్టికాస్త తీసి ఈ గ్లూకోజ్ నీళ్లలో ముంచింది. ఆ మట్టిలో ఏవైనా సూక్ష్మజీవులు ఉండుంటే.. అవి ఈ హెల్త్ డ్రింక్‌కి తగ్గట్టు స్పందిస్తాయి. వాటి నుంచి కార్బన్ డైయాక్సైడ్ లేదా మీధేన్ వాయువుల్ని వదులుతాయి.. అన్నది శాస్త్రవేత్తల అంచనా. ఆశ్చర్యకరంగా.. ఆ నీటిలో కొన్ని మార్పులు కనిపించాయి! కానీ దానికి బలం చేకూర్చే ఇతర ఆధారాలు దొరక్కపోవడంతో అంగారకుడిలో ఏ జీవీ లేదు అని తేల్చేశారు!!


కానీ.. : సరిగ్గా.. 30 ఏళ్ల తర్వాత, 2006లో ఆ మట్టినీ, ఆ నీటినీ తిరిగి పరిశోధించారు. ఒకప్పుడు అందుబాటులోలేని అత్యాధునిక పరికరాలు ఇందుకు ఉపయోగపడ్డాయి. సూక్ష్మజీవుల ఉనికి స్పష్టంగా తెలిసిందట! మార్స్ నుంచి తెచ్చిన మట్టి 24.66 నిమిషాలకి వేర్వేరు రియాక్షన్స్ చూపిస్తోందట! దాన్నిబట్టి ఆ మట్టిలో సూక్ష్మజీవులు ఉన్నాయనే నిర్ణయానికి పస్తున్నారు పరిశోధకులు! అదెలా? మన శరీరంలోని నిద్రా, ఆకలీ, చురుకుదనాన్ని నిర్ణయించే జీవగడియారం గురించి మీరు వినే ఉంటారు! అది 24 గంటలకోసారి మారుతుంది. అంటే.. మన భూమి తన చుట్టూ తాను తిరిగే 24 గంటలు(కొన్ని క్షణాల తేడా ఉంటుంది) మన జీవగడియారాన్ని నిర్ణయిస్తాయన్నమాట. మరి 24.66 నిమిషాలు ఏమిటో తెలుసా? అంగారకుడు తన చుట్టూ తాను తిరిగేందుకు తీసుకునే సమయం! దీని అర్థమేంటి? 'భూమిపై ఉన్న మన శరీరగడియారం 24 గంటలకోసారి మారుతున్నట్టే.. అంగారకుడిలోని జీవుల్లోనూ ఆ మార్పు 24.66 నిమిషాలకి ఓ సారి కనిపిస్తోంది. జీవగడియారం కనిపిస్తే.. లోపల జీవులున్నట్టే లెక్క' అని.

అవి ఎలా ఉన్నాయి?

మరి ఆ మట్టిలో ఉన్న జీవుల్ని శాస్త్రవేత్తలు చూశారా? లేదు. మనదగ్గరున్న అతి సూక్ష్మాతి సూక్ష్మదర్శినికి కూడా వాటి రూపం దొరకడంలేదు. కేవలం వాటి ఉనికి.. కంటికి కనిపించకుండా మినుకుమినుకుమంటోంది అంతే!

నిజం...గా!

పీకే మీ పక్కనే ఉండొచ్చు



ఈ మధ్య..

ఎండవేళ సూర్యుడి నుంచి కిరణాలు ఇంట్లోకి పడటం ఎప్పుడైనా గమనించారా? చిన్నపాటి దుమ్ముకూడా ఉంటుంది అందులో! దాన్నే విశ్వధూళి అంటున్నారు శాస్త్రవేత్తలు. నిజానికి.. ఆ ధూళికణాలే వ్యోమనౌకల్లాంటివట. వాటిపై ఎక్కి అతి సూక్ష్మ గ్రహాంతరవాసులు వచ్చేస్తున్నారని అంటున్నారు ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు! మన చుట్టూ ఇలాంటి భూమికి సంబంధించని బ్యాక్టీరియాలూ, సూక్ష్మజీవులు ఉన్నాయనే విషయం దాదాపు అందరూ నమ్ముతారు. 1970లలోనే అవి ఇక్కడున్న బ్యాక్టీరియాల్లాగే ఉన్నాయని తేల్చారు. కానీ దానికి సంబంధించిన నిర్దిష్ట ఆధారం ఈ మధ్యే దొరికింది. ఆయన పేరు యాంటాన్ స్కప్లరేవ్. అంతర్జాతీయ అంతరక్ష కేంద్రం(ఐఎస్ఎస్)కి రెండుసార్లు వెళ్లొచ్చారు. రెండోసారే.. ఆయన తన వ్యోమనౌక అడుగుభాగంలో కొన్ని సూక్ష్మజీవుల్ని గమనించారు! అవి భూమి నుంచి అక్కడికి వెళ్లే అవకాశాలు చాలా తక్కువ. సూర్యుడి వేడి తట్టుకుని వ్యోమనౌకని అంటిపెట్టుకుని వెళ్లే అవకాశాలు తక్కువ. ఒకవేళ వెళ్లాయని అనుకున్నా.. యాంటాన్ చూసిన సూక్ష్మజీవుల రూపం ఇక్కడున్న వాటికంటే వేరుగా ఉన్నాయని చెబుతున్నారు. అంటే.. తొలిసారి గ్రహాంతరజీవుల రూపం బయటపడుతోంది.. అనేగా?!

చివరిగా ఓ సిగ్నల్..

గత యాభైఏళ్లుగా మనం అంతరిక్షవాసులకి ఎన్నెన్నో సంకేతాలు పంపిస్తున్నాం! ఈ ప్రయత్నాలని ఉమ్మడిగా సెర్చ్ ఫర్ ఎక్స్‌ట్రా టెరిస్ట్రియల్ ఇంటెలిజెన్స్(సేటి) అంటున్నారు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలోని బ్రేక్‌త్రో లిజన్ ప్రాజెక్టు ఇందులో ఒకటి. ఇది.. శూన్యంలోకి రేడియో తరంగాలని పంపుతోంది. చాలా ఏళ్లదాకా జవాబు రాలేదు. ఈ మధ్యే వచ్చింది? ఎలా..? పదిహేను రేడియో తరంగాలుగా! కేవలం కనురెప్పపాటులో.. అంటే మిల్లీ సెకన్లలో!!

ఇవన్నీ ఏం చెబుతున్నాయి?

విశ్వంలో ఎక్కడో ఎవరో ఉన్నారు. మనల్ని వింటున్నారు. రమ్మంటున్నారు.. ఇక్కడికీ వస్తున్నారు. బహుశా.. వాళ్ల రూపమంతా రష్యన్ వ్యోమగామి యాంటాన్ చూసిన సూక్ష్మరూపంలోనే కావొచ్చు. అమీర్‌ఖాన్ నటించిన మిస్టర్ పీకేలా కాకుండా.. మన ఇంటిచుట్టూ ఉండే దుమ్మూధూళ్లోనే ఆ జీవులు ఉండొచ్చు. ఇదిగో ఇప్పుడు కూడా మిమ్మల్ని గమనిస్తూ ఉండొచ్చు..!

మీకు తెలుసా?

చేయి చూస్తుంది

స్మార్ట్‌ఫోన్‌ని అన్‌లాక్ చేయాలంటే? పేట్రన్‌లాక్, పిన్ నెంబరు కాకుండా బయోమెట్రిక్ విధానంతో వేలిముద్ర వేస్తే చాలు. ఫోన్ అన్‌లాక్ అవడం చూశాం. ఇంకాస్త అత్యాధునికంగా అంటే... కను గుడ్డుని చూసి అన్‌లాక్ అయ్యే ఫోన్లు... ముఖాన్ని చూసి గుర్తుపట్టాకే తెరచుకునే ఫోన్‌లు మార్కెట్‌లో తెగ సందడి చేస్తున్నాయి. మీకు తెలుసా? భవిష్యత్‌లో అరచేతి గీతల్ని గుర్తిస్తూ వ్యక్తిగత వివరాల్ని భద్రం చేసే వ్యవస్థని శామ్‌సంగ్ కంపెనీ సిద్ధం చేస్తోంది. అంటే.. వాడుతున్న ఫోన్ మీ చేతిని చూసి సమాచారాన్ని కోరుతున్నది మీరేనని ఓ నిర్ధారణకు వస్తుందట. ఉదాహరణకు ఆన్‌లైన్ వ్యవహారాల్లో వాడుతున్న లాగిన్ వివరాలను పొరబాటున మరిచిపోయారు. తిరిగి వాటిని పొందాలంటే? సెక్యూరిటీ ప్రశ్నలు... వాటికి జవాబులు గుర్తుంచుకోవాల్సిన పని లేదు. ఫోన్ కెమెరాకి మీ అరచేతిని చూపితే చాలు. స్కాన్ చేసి మీరే అని నిర్ధారించుకున్నాక కొన్ని సెక్యూరిటీ 'క్లూస్'ని అందిస్తుంది. దాంతో మరచిన లాగిన్ వివరాల్ని తిరిగి పొందొచ్చు. మీరు పాస్‌వర్డ్ మర్చిపోయినట్లే అరచేతి గీతల్ని గుర్తించి పాస్‌వర్డ్‌లోని ఏవైనా కొన్ని లెటర్స్‌ని చూపిస్తుంది. దీంతో యూజర్ పెట్టుకున్న పాస్‌వర్డ్ గుర్తొస్తే ఎంటర్ చేయడమే. ఈ టెక్నాలజీకి పేటెంట్ హక్కుల్ని పొందేపనిలో శామ్‌సంగ్ కంపెనీ ఉంది.



SAMSUNG

సోషల్ లైఫ్‌లో 'కృత్రిమ' నిఘా

ఎక్కడ చూసినా కృత్రిమ మేధ కబుర్లే! 'ఏఐ' మనకి మేకై కూర్చుంటుందా? మన మేధస్సుతో పుట్టి మననే శాసిస్తుందా? అని భయపడే వర్గం ఒకవైపు అయితే...మరో వైపు మనిషి జీవనశైలి అత్యున్నతంగా మారుతుందనీ... మేకై కాదు.. మెత్తని పరుపై శ్రామిక శ్రమని తగ్గిస్తుందనీ.. శాసించడం కాదు... శక్తిని నింపే యంత్రాంగం అని భరోసా వ్యక్తం చేస్తున్నారు.

'ఏఐ' ముచ్చట


ఈ నేపథ్యంలో ఫేస్‌బుక్ సోషల్ లైఫ్‌లో ఏఐ ప్రమేయంతో చేస్తున్న హల్‌చల్ మరింత పెరిగింది. ఈ మధ్యే ఫేస్‌బుక్ 'ఏఐ అల్గరిథమ్'ని అప్‌డేట్ చేస్తూ నెట్‌వర్క్ సభ్యుల ఒత్తిడి తాలుకూ సంజ్ఞల్ని... ఆత్మహత్యలకు ప్రేరేపితమయ్యే సంభాషణల్ని గుర్తించే పనిని కృత్రిమ మేధస్సుకి అప్పగించే పనిలో నిమగ్నమయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకున్న ఆత్మహత్యలు, ఆన్‌లైన్ మోసాలకు తావు లేకుండా చేయాలనే లక్ష్యంగా ఫేస్‌బుక్ పని చేస్తోంది.

ఇట్టే పసిగడుతుంది

యువత మాత్రమే కాదు. వయసుతో ప్రమేయం లేకుండా బాహ్య ప్రపంచంలో కంటే ఎక్కువగా 'సోషల్ లైఫ్'లోనే భావాల్ని పంచుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అందుకు ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ శాతం వాడుతున్న సోషల్ ప్లాట్‌ఫామ్ ఫేస్‌బుక్కే. ప్రైవసీ పక్కన పట్టేసి అన్నీ పంచుకునే వాళ్లూ అనేకం. బాధ... సంతోషం... సందేహం... ఇలా ఏదైనా స్టేటస్‌లుగా పెట్టేస్తున్నారు. ఈ రకమైన ప్రవర్తనని అదునుగా చేసుకుని సైబర్ బుల్లీయింగ్‌కి పాల్పడుతున్న సంఘటనలు అనేకం. ఈ క్రమంలోనే ఫేస్‌బుక్ కృత్రిమ మేధస్సుని సిద్ధం చేసి మానసిక ప్రవర్తన సరిగా లేని వారిని ముందే గుర్తించేందుకు నడుం బిగించింది. ఎఫ్‌బీ వాల్స్‌పై ఎక్కడైనా 'ఫీలింగ్ శాడ్', 'సెల్ఫ్‌హార్మ్', ఫీలింగ్ లోన్లీ, 'వాంట్ టు డై'... లాంటివి కనిపించే వెంటనే ఆయా ఫ్రొఫైల్స్‌ని పట్టేస్తుంది. వెంటనే సంబంధిత విభాగాన్ని ఎలర్ట్ చేస్తుంది. అంతేకాదు... సంబంధిత వ్యక్తి నెట్‌వర్క్‌లో ఎవరైనా ప్రియమైన వ్యక్తులు ఉన్నారో పసిగట్టి వారికి విషయాన్ని తెలియజేసేలా సూచిస్తుంది. వ్యక్తి తీవ్రత ఆధారంగా అనివార్యమైతే బృందం వెంటనే విషయాన్ని ప్రాంతీయ అధికారుల దృష్టికి తీసుకెళ్తారు. ప్రస్తుతం ఈ నిఘా వ్యవస్థని అమెరికా పరిసర ప్రాంతాల్లో పరీక్షించి చూశారు కూడా. ఆశించిన స్థాయిలో ఫలితాల్ని రాబట్టగలిగారు.

ఓ టూల్ మాత్రమే..

ఈ ఏఐ నిఘాపై నిపుణులు భిన్నమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. టెక్నాలజీ కేవలం ఓ టూల్ మాత్రమేనని, దాన్ని వ్యక్తి లేదా సంస్థ ఏ తీరుగా రూపొందిస్తే అలానే పని చేస్తుందంటున్నారు. టెక్నాలజీ మనిషి హావభావాల్ని గుర్తించే స్థాయి వచ్చేసిందని... కేవలం టెక్స్ట్ చూసి మాత్రమే కాకుండా... స్వర తీవ్రతనూ పసిగడుతుందనీ, ఇంకా చెప్పాలంటే ముఖకవళికలు, కూర్చున్న భంగిమ ఆధారంగా కూడా మనిషిలోని ఫీలింగ్స్‌ని పసిగట్టే స్థాయికి వచ్చేశాయంటున్నారు. అంతేనా... వ్యక్తి ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ అనుకోకుండా ఎలాంటి అప్‌డేట్ లేకుండా మాయం అయినా వెంటనే గుర్తించి ఆరా తీసేలా ఏఐ పని చేస్తుందట. సభ్యుడు టైప్ చేస్తున్న సమయంలోనే టెక్స్ట్‌పై ఏఐ కన్ను లైవ్‌లో ఉంటుందంటే ఏ మాత్రం అతిశయోక్తిగా అనుకోవక్కర్లేదు. కేవలం మానసిక సమస్యలతో బాధపడే వ్యక్తుల్నే కాదు. సైబర్ బుల్లీయింగ్‌కి పాల్పడేవారినీ వెతికి పట్టేస్తుందట. దీంతో సైబర్ మోసాల్ని తగ్గించొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరో అడుగు ముందుకేసి ప్రత్యేక టూల్స్‌తో మొబైల్ ఫోన్ సంభాషణలపైనా ఏఐ నిఘా సాధ్యమే అంటున్నారు. చూస్తుంటే ఇదేదో మహేష్‌బాబు స్పైడర్ సినిమాని నిజ జీవితంలోనూ చూసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయనిపిస్తోంది కదూ!!



ప్రశ్నజవాబులు

● శామ్‌సంగ్ గెలాక్సీ జె7 మోడల్ ఫోన్ వాడుతున్నాను. గ్యాలరీలోని వీడియోలను ఎస్‌డీకార్డ్‌లోకి కాపీ చేశాక ఫోన్ స్టోరేజ్‌ని నుంచి డిలీట్ చేశాను. తర్వాత ఎస్‌డీకార్డ్‌లో చూస్తే వీడియోలు కనిపించడం లేదు. మొబైల్ గ్యాలరీ, ఎస్‌కార్డ్‌లో ఎంత వెతికినా వీడియోలు దొరకలేదు. తిరిగి వీడియోలను ఎలా పొందాలి? – రిజ్వానా

ఏ స్టోరేజ్ డివైజ్ నుంచైనా ఫైల్స్ డిలీట్ చేస్తే వెంటనే తొలగిపోవు. ఆ డిలీట్ చేసి స్టోరేజ్ లొకేషన్‌లో వేరే ఫైల్స్‌ని కాపీ చేసినప్పుడు మాత్రమే పాతవి తొలగిపోతాయి. స్టోరేజ్‌లో కొత్తవి కాపీ కాకుండా ఉంటే మీ డేటాని తిరిగి పొందే అవకాశాలు ఉన్నాయి. ఆండ్రాయిడ్ రికవరీ సాఫ్ట్‌వేర్‌ను https://goo.gl/E99Eqf లింక్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని రికవరీ చేసేందుకు ప్రయత్నించొచ్చు. డౌన్‌లోడ్ చేసిన సాఫ్ట్‌వేర్‌ని పీసీ లేదా మ్యాక్‌లో ఇన్‌స్టాల్ చేయాలి. ఫోన్‌కి యూఎస్‌బీ ద్వారా సిస్టంకి కనెక్ట్ చేసి స్టోరేజ్ లొకేషన్‌ని యాక్సెస్ చేసి స్కానింగ్ చేసి రికవరీకి సాధ్యం ఉన్న ఫైల్స్‌ని పొందొచ్చు. కనిపించిన ఫైల్స్‌ని తిరిగిపొందేందుకు అవకాశం ఉంటుంది. ఒకవేళ మీ ఫోన్ యూఎస్‌బీ డీబగ్గింగ్‌లో లేకపోతే ఫోన్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి డీబగ్గింగ్‌కి ఎనేబుల్ చేయాలి.

వైట్ హ్యాకర్ అవ్వాలంటే?



● బీఎన్‌సీ (ఎంపీఎన్) చివరి సంవత్సరంలో ఉన్నా. నా లక్ష్యం వైట్ హ్యాకర్ అవ్వాలని. ప్రాథమికంగా కొంత సమాచారం సేకరించాను. వైట్ హ్యాకర్ అయ్యేందుకు అవసరమైన ముఖ్యమైన సోర్సులు ఉంటే తెలుపగలరు? – హేమంత్

వైట్ హ్యాకరైనా... బ్లాక్ హ్యాకరైనా ఒకే విధమైన పరిజ్ఞానం కావాలి. వైట్ హ్యాకర్ చెప్పి హ్యాక్ చేస్తే... బ్లాక్ హ్యాకర్ చెప్పకుండా హ్యాక్ చేసి సిస్టమ్స్‌ని తన కంట్రోల్ పెట్టుకోవాలనుకుంటాడు. ఏ సిస్టమ్‌నైతే హ్యాక్ చేయాలనుకుంటున్నారో ఆ సిస్టమ్‌పై పూర్తిగా అవగాహనకి రావాలి. అంటే... సిస్టంలోని లోపాలతో పాటు సిస్టమ్ కనెక్టివిటీ, కమ్యూనికేషన్ టెక్నాలజీల మీద పరిజ్ఞానం ఉండాలి. అలాగే, కింది అంశాల్లో ప్రావీణ్యత సాధిస్తే వైట్ హ్యాకర్ అవ్వొచ్చు.

- నెట్‌వర్క్, కమ్యూనికేషన్ ప్రోటోకాల్స్
- విండోస్, లినక్స్ ఆపరేటింగ్ సిస్టమ్స్‌పై పరిజ్ఞానం
- ఏదైనా ప్రోగ్రామింగ్‌లో ప్రావీణ్యత.

ఈ లింక్‌ల్లోని సమాచారం మీకు ఉపయుక్తం...

- https://goo.gl/ifePtQ
- https://goo.gl/U1XLFR
- https://goo.gl/oBuWe6
- https://goo.gl/BNjbFH



వీహెచ్ఏఎస్ మూర్తి
సీ-డాక్, జాయింట్ డైరెక్టర్

టెక్నాలజీ వాడకంలో సందేహం ఏదైనా మాకు పంపండి. నిపుణులతో సూచనలు అందిస్తాం. మా ఈ-మెయిల్ its@eenadu.in

---

ఈ-కబుర్లు మీవే


ఫైల్స్ పంపాలా?

ఎక్కువ మెమొరీ కూడిన ఫైల్స్‌ని పంపాలంటే? మెయిల్ ఎటాచ్‌మెంట్స్‌గా పంపడం అయితే సాధ్యం కాదు. మరి, సులభమైన పద్ధతిలో ఫైల్స్‌ని సురక్షితంగా పంచుకోవాలంటే? అందుకు 'ఫైర్‌ఫాక్స్ సెండ్' సర్వీసు సిద్ధంగా ఉంది. ఉచిత సాఫ్ట్‌వేర్ కమ్యూనిటీ ఫైర్‌ఫాక్స్ నుంచి అందుబాటులోకి వచ్చిన సర్వీసు ఇది. దీంట్లో 1 జీబీ వరకూ డేటాని అప్‌లోడ్ చేసి ఇతరులతో పంచుకోవచ్చు. ఎందుకాలస్యం... https://send.firefox.com/ సైట్‌లోకి వెళ్లాలి. అప్‌లోడ్ చేసిన ఫైల్స్ ఎన్‌క్రిప్ట్ అయ్యి ప్రత్యేక యూఆర్ఎల్ లింక్ జనరేట్ అవుతుంది. ఆ లింక్‌ని షేర్ చేయడం ద్వారా ఫైల్‌ని ఇతరులు డౌన్‌లోడ్ చేసుకోగలరు. ● టిక్కెట్లు బుక్ చేయడం దగ్గర్నుంచి... పీఎన్ఆర్ స్టేటస్... రైలు రూటు... ఇతర స్టేటస్ వివరాల్ని ఎప్పటికప్పుడు ఫోన్‌లోనే చెక్ చేసేస్తుంటాం. మరి, ఫోన్‌లో డేటా ప్యాక్ లేకుంటే ఏంటి పరిస్థితి? నెట్ కనెక్షన్ లేకున్నా సెల్యులర్ నెట్‌వర్క్‌తోనే లోషన్‌ని గుర్తిస్తూ లైవ్‌లోనే 'ట్రైన్ స్టేటస్' తెలుసుకోవచ్చు. Where is my Train అందుకు ప్రత్యేకం. 8 ప్రాంతీయ భాషల్లో ఆప్‌ని వాడుకోవచ్చు. ఆప్ డౌన్‌లోడ్ లింక్: https://goo.gl/47N66h

- సాయి కిరణ్, బెర్లిన్, జర్మనీ



వాడుతున్న గ్యాడ్జెట్ ఏదైనా దాంట్లోనీ ఫీచర్లు, వెబ్ విహారంలో విలువైన సమాచారాన్ని మాతో పంచుకోండి. ప్రచురిస్తాం! ఈ-మెయిల్: its@eenadu.in



ఈనాడు సినిమా

రామోజీ ఫిలింసిటీలో ఆట... పాట... ముచ్చట


కల్యాణ్‌రామ్


రామ్‌చరణ్

రామోజీ ఫిలింసిటీలో వాతావరణం అంతా సినీ తారలతో సందడిగా ఉంది. ఓ పక్క విష్ణు, శ్రియ పాటేసుకుంటుంటే మరో పక్క రామ్‌చరణ్ బైక్‌పై దూసుకుపోతున్నాడు. వీళ్ల మధ్యలో తమన్నా, కల్యాణ్‌రామ్ రైలు ప్రయాణంలో కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. మరి ఆ హంగామా ఏంటో ఓ సారి చూద్దాం.


శ్రియ

కల్యాణ్‌రామ్ కబుర్లు

కల్యాణ్‌రామ్, తమన్నా రైల్లో వెళుతున్నారు. ఎందుకు? ఏంటి? అని అడగొద్దు. వాళ్ల రైలు ప్రయాణం వెనకున్న కథేంటో తెలియాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే అంటున్నారు మహేష్ కోనేరు. ఆయన సమర్పకుడిగా కల్యాణ్‌రామ్, తమన్నా జంటగా ఓ చిత్రం తెరకెక్కుతోంది. జయేంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. కిరణ్ ముప్పవరపు, విజయ్‌కుమార్ వట్టికూటి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలోని రైలు నేపథ్యంలో వచ్చే సన్నివేశాలతో పాటు, కాఫీ షాపునకు సంబంధించిన సన్నివేశాల్ని రామోజీ ఫిలిసిటీలోని రైల్వే స్టేషన్, కాఫీడేల్లో తెరకెక్కిస్తున్నారు. కల్యాణ్‌రామ్, తమన్నాతో పాటు నిఖితా అనిల్ తదితరులపై ఈ సన్నివేశాల్ని చిత్రీకరించారు. ఈ రోజు నుంచి దేవాలయం నేపథ్యంగా వచ్చే సన్నివేశాల్ని తెరకెక్కించనున్నారు.

రామ్‌చరణ్ రయ్...రయ్

రామ్‌చరణ్ చాలా దూకుడుగా ఉన్నాడు. రయ్ రయ్ అంటూ బైక్ సవారీ చేస్తున్నాడు. ఈ హంగామా అంతా రామోజీ ఫిలింసిటీలోని స్మాల్ టౌన్ విలేజ్ రోడ్డులో జరుగుతోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'రంగస్థలం'. సమంత కథానాయిక. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీస్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సినిమాలో రామ్‌చరణ్ బైక్ ఛేజ్‌కు సంబంధించిన సన్నివేశాల్ని ఫిలింసిటీలో తెరకెక్కించారు.

విష్ణుతో సరదాగా

మంచు విష్ణు, శ్రియ పాటల పల్లకిలో ఊరేగుతున్నారు. మరో పక్క ఇంట్లో కూర్చొని సరదాగా కబుర్లు చెప్పుకుంటున్నారు. ఆ పాటేంటి? ఆ కబుర్లేంటో తెలియాలంటే 'గాయత్రి' చూడాల్సిందే. మోహన్‌బాబు కథానాయకుడిగా నటిస్తూ, నిర్మిస్తున్న చిత్రమిది. మదన్ దర్శకుడు. ఇందులో మంచు విష్ణు, శ్రియ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరిపై వచ్చే సన్నివేశాల్ని ఫిలింసిటీలోని ఎమ్‌సిటీ బిల్డింగ్‌లోనూ, ఓ పాటను పాలసముద్రం ఫీల్డ్ ఏరియాలోనూ చిత్రీకరిస్తున్నారు.

అమెరికా యాత్రలో


మంచు విష్ణు

మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'ఆచారి అమెరికా యాత్ర'. ప్రజ్ఞా జైస్వాల్ కథానాయిక. బ్రహ్మానందం కీలక పాత్రధారి. నాగేశ్వరరెడ్డి దర్శకుడు. కీర్తి చౌదరి, కిట్టు నిర్మాతలు. జనవరి 26న ఈ చిత్రాన్ని విడుదల చేస్తారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ "విష్ణు - నాగేశ్వరరెడ్డిలది విజయవంతమైన జోడీ. వీరిద్దరి నుంచి వచ్చిన 'దేనికైనా రెడీ', 'ఈడోరకం ఆడోరకం' మంచి విజయాల్ని అందుకున్నాయి. ఈ సినిమాతో హ్యాట్రిక్ కొట్టడం ఖాయం. సంపూర్ణ వినోదాత్మక చిత్రం ఇది. బ్రహ్మానందం పాత్ర గుర్తుండిపోయేలా తీర్చిదిద్దాము"న్నారు. తనికెళ్ల భరణి, కోట శ్రీనివాసరావు, పోసాని కృష్ణ మురళి, పృథ్వీ, ప్రవీణ్, విద్యుల్లేఖ రామన్ తదితరులు నటిస్తున్నారు. సంగీతం: తమన్

ట్విట్టర్ కూతలతో మోతెక్కిపోయింది


'బాహుబలి 2'


'మెర్సల్'

ట్వీట్లు, రీట్వీట్లు, హ్యాష్‌ట్యాగ్‌లు... ఇలా ఈ ఏడాది ట్విట్టర్ సందడంతా ఆ రెండు సినిమాల గురించేనట. ఇండియాలో ఆ మూల నుంచి ఈ మూల వరకు ఆ రెండు చిత్రాల గురించే చర్చట. అవి ఏ బాలీవుడ్ ఖాన్‌ల సినిమాలో అనుకోకండి. రెండూ దక్షిణాది చిత్రాలే. ఒకటి తెలుగు సినిమా స్థాయిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన 'బాహుబలి' కాగా, మరొకటి వివాదాలతో చర్చనీయాంశమయిన తమిళ చిత్రం 'మెర్సల్'. ఈ ఏడాది ప్రథమార్ధమంతా ట్విట్టర్‌లో 'బాహుబలి 2' హవా కొనసాగగా, ద్వితీయార్ధంలో 'మెర్సల్' మెరిసింది. రూ.వెయ్యి కోట్లకు పైగా వసూళ్లతో 'బాహుబలి 2' బద్దలుకొడుతున్న రికార్డుల గురించిన ట్వీట్లతో ట్విట్టర్ మోతెక్కిపోయింది. ఇక విజయ్ కథానాయకుడిగా నటించిన 'మెర్సల్'ను అభిమానుల హంగామా, జీఎస్‌టీ వివాదం కలిసి ట్రెండింగ్‌లో నిలిపాయి. ఈ సినిమా కోసం ట్విట్టర్ ప్రత్యేక ఎమోజీని విడుదల చేయడం గమనార్హం. 'మెర్సల్' హ్యాష్‌ట్యాగ్‌తో మూడురోజుల్లోనే 17 లక్షలకు పైగా ట్వీట్లు నమోదయ్యాయి. ఈ విషయంలో ఈ ఏడాదికి ఇండియాలో ఇదే టాప్. సూర్య తన కొత్త చిత్రం 'తాన సెర్నద కూటం' సినిమా గురించి చేసిన ట్వీట్ 68,856 రీట్వీట్లతో ప్రథమ స్థానంలో నిలిచింది. బాలీవుడ్ సినిమాలను కాదని దక్షిణాది చిత్రాలు ట్విట్టర్‌లో సత్తా చాటడం గమనార్హం.

వైషమ్యాల కంచెను దాటి 'ఛలో'


శంకర్ ప్రసాద్, నాగశౌర్య, గౌతమ్, వెంకీ

నాగశౌర్య, రష్మిక మండన్న జంటగా నటించిన చిత్రం 'ఛలో'. వెంకీ కుడుముల దర్శకత్వం వహించారు. ఉషా ముల్పూరి నిర్మాత. శంకర్ ప్రసాద్ ముల్పూరి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దర్శకుడు మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సరిహద్దులోని ఓ కళాశాలలో జరిగే ప్రేమకథ. భాస్కరభట్ల రాసిన పాటని గుంటూరులోని ఓ కాలేజీలో చిత్రించాం. రష్ము కొరియోగ్రఫీ అందించారు. విశాఖలో విడుదలైన ఈ పాటకి ప్రేక్షకుల నుంచి చక్కటి స్పందన లభిస్తోంద"న్నారు. నాగశౌర్య మాట్లాడుతూ "కళాశాల నేపథ్యంలో చాలా సినిమాలొచ్చాయి. వాటిలో 'ఛలో' కొత్తగా ఉంటుంది. వైషమ్యాల కంచెను దాటి తన ప్రేమను సాధించుకోడానికి కథానాయకుడు ముందుకు సాగిన విధానాన్ని దర్శకుడు ఆసక్తికరంగా చూపారు. సాయిశ్రీరామ్ ఛాయాగ్రహణం, మహతి సంగీతం ప్రత్యేకాకర్షణ. కమర్షియల్ అంశాలతో అందర్నీ ఆకట్టుకునేలా ఉంటుంద"న్నారు. "మా ఐరా క్రియేషన్స్‌పై తీస్తున్న తొలి చిత్రమిది. కథా, కథనాలకు ప్రాధాన్యం ఇచ్చాం. మా సంస్థకు శుభారంభం అందుతుందన్న నమ్మకం ఉంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాము"న్నారు నిర్మాత. ఈ కార్యక్రమంలో గౌతమ్, బుజ్జి, చంటి, తమ్మిరాజు, హరి తదితరులు పాల్గొన్నారు.

'మాతంగి'గా మారిన శివగామి


నందినీరెడ్డి, రిత్విక్, రమ్యకృష్ణ, వినయ్‌కృష్ణన్

రమ్యకృష్ణ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'మాతంగి'. కన్నన్ తామరక్కులం దర్శకుడు. వినయ కృష్ణన్ నిర్మాత. ఈ నెల 15న విడుదల కానుంది. హైదరాబాద్‌లో ప్రచార చిత్రాన్ని రమ్యకృష్ణ విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "దేవుడు, కుటుంబ బంధాలు, భావోద్వేగాలు, కామెడీ, హారర్... ఇవన్నీ ఉన్నాయి. 'బాహుబలి'లో శివగామిగా నన్ను ఆదరించారు. మాతంగి కూడా మీ మనసుల్ని గెలుచుకుంటుందన్న నమ్మకం ఉంది" అన్నారు. దర్శకురాలు నందినీ రెడ్డి మాట్లాడుతూ "అమ్మోరు, నీలాంబరి, శివగామిగా రమ్యకృష్ణ ప్రేక్షకుల మెప్పు పొందారు. ఈ తరహా పాత్రలు ఆమెకు మాత్రమే సాధ్యం. 'మాతంగి' రమ్యకృష్ణ కెరీర్‌లోనే మరో విజయవంతమైన చిత్రమవుతుంద"న్నారు. రమ్యకృష్ణ తనయుడు రిత్విక్ మాట్లాడుతూ "ఇంట్లో చేయకూడని పనిచేస్తే అమ్మ కోపంగా చూస్తుంది. అప్పుడంతగా భయపడేవాడ్ని కాదు. కానీ 'మాతంగి'గా అమ్మని చూశాక నాకు చాలా భయమేసింద"న్నాడు. జయరామ్, సంపత్, కళాభవన్ మణి, వీనా నాయర్, బేబి అక్షర కిషోర్ తదితరులు నటించారు. సంగీతం: రతీష్ వేగ

ఎలాంటి పాత్రయినా చేస్తా!



"మెంటల్ మదిలో' ఇంతవరకూ నేను చేసిన సినిమాల్లోనే వాణిజ్య పరంగా మంచి విజయం అందుకున్న చిత్రం. అందుకే మరింత ఆనందంగా ఉంద"న్నారు శ్రీవిష్ణు. ఆయన కథా నాయకుడిగా నటించిన 'మెంటల్ మదిలో' ఇటీవలే విడుదలైంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు విష్ణు.

✦ "అప్పట్లో ఒకడుండేవాడు' కథానాయకుడుగా పేరు తెచ్చింది. ఇప్పుడు 'మెంటల్ మదిలో..' చిత్రం కమర్షియల్‌గా విజయాన్ని అందుకుంటోంది. నా శైలికి తగ్గట్టుగానే సినిమాల్ని ఒప్పుకుంటున్నా. కథ విన్న పదినిమిషాల్లోనే 'ఓకే' చెప్పిన సినిమా ఇది. నారా రోహిత్ వాయిస్ ఓవర్ అందించడమే కాదు, చివర్లో అతిథి పాత్రలో కనిపించడం కలిసొచ్చింది"

✦ "ఒకసారి చేసిన పాత్ర మళ్లీ చేయను. కొత్తబాటలో నా ప్రయాణాన్ని సాగించాలన్నదే నా ప్రయత్నం. కేవలం కథానాయకుడిగానే కనిపించాలనేం లేదు. ఎలాంటి పాత్రయినా సరే... నచ్చితే చేస్తా. నారా రోహిత్, సుధీర్‌బాబులతో 'వీరభోగ వసంతరాయలు' చేస్తున్నాను."

✦ "నీది నాది ఒకే కథ' జనవరిలో విడుదల అవుతుంది. కొత్తగా 'తిప్పరా మీసం' చిత్రం చేయనున్నాను. కథానాయకుడుగా నేను చేయకూడని సినిమా ఒకటి చేశా. దెబ్బ తిన్నా. ఇప్పుడలా కాదు. నా దగ్గరకు ఎక్కువ కథలు వస్తున్నాయి. వాటిలో మంచివి ఎంచుకునే సౌలభ్యం ఉంది".


చరణ్ లక్కాకుల, రవికిరణ్, సప్తగిరి, కశిష్ ఎోరా, సాయికుమార్

చివరి 45 నిమిషాలూ

సప్తగిరి కథానాయకుడిగా నటించిన చిత్రం 'సప్తగిరి ఎల్‌ఎల్‌బీ'. కశిష్ వోరా కథానాయిక. బాలీవుడ్‌లో విజయాన్ని అందుకున్న 'జాలీ ఎల్‌ఎల్‌బీ'కి రీమేక్ ఇది. చరణ్ లక్కాకుల దర్శకుడు. రవికిరణ్ నిర్మాత. ఈనెల 7న ఈ చిత్రం విడుదల అవుతోంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో ముందస్తు విడుదల వేడుక నిర్వహించారు. సప్తగిరి మాట్లాడుతూ "పరుచూరి బ్రదర్స్ అగ్ర కథానాయకుల చిత్రాలకు పని చేశారు. నా సినిమాకి వాళ్లు మాటలు అందించడం ఆనందంగా ఉంది. సాయికుమార్, శివప్రసాద్ కీలకమైన పాత్రల్లో కనిపిస్తారు. వాళ్లే ఈ సినిమాకి అసలైన కథానాయకులు. రవికిరణ్‌లాంటి నిర్మాత దొరకడం నా అదృష్టమ"న్నారు. "నేను పరుచూరి శిష్యుడ్ని. నన్ను సొంత మనిషిలా చూసుకున్నారు. నా తొలి చిత్రానికి వాళ్లు మాటలు అందించడం మర్చిపోలేని విషయమ"న్నారు దర్శకుడు. "మా తొలి సినిమాకి పనిచేస్తున్నప్పుడు ఎంత సంతోషించామో, ఈ చిత్రానికి మాటలు రాస్తున్నప్పుడూ అంతే ఆనందించాం. ఈ సినిమా విడుదలయ్యాక రచయితలు సప్తగిరిని దృష్టిలో ఉంచుకుని కథలు రాస్తారు. చివరి 45 నిమిషాలూ ఈ కథకు కీలకం. సంభాషణలన్నీ ఆకట్టుకుంటాయ"న్నారు పరుచూరి సోదరులు. "మా తొలి ప్రయత్నం 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్' విజయవంతమైంది. ఈ చిత్రాన్నీ ఆదరిస్తారన్న నమ్మకం ఉంద"న్నారు నిర్మాత.

సౌందర్య అంటే ఇష్టం


మేఘన

"కథ, పాత్ర పరిధి మేరకు గ్లామరస్‌గా కనిపించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు" అంటోంది మేఘన లోకేష్. ధారావాహికలలో మెప్పించిన మేఘన 'ఇది మా ప్రేమకథ'తో కథానాయికగా పరిచయం అవుతోంది. ఈనెల 8న ఈ చిత్రం విడుదల అవుతోంది. ఈసందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో మేఘన మాట్లాడుతూ "సున్నితమైన భావాలు కలిగిన అమ్మాయిగా నటించాను. సంధ్యగా నా పాత్ర యువతరానికి నచ్చుతుంది. ప్రేమ ఎందుకు కలుగుతుంది? ప్రేమికులు ఎందుకు విడిపోతారు? అనే అంశాల్ని దర్శకుడు వాస్తవిక కోణంలో చూపించార"న్నారు. తన గురించి చెబుతూ "నేను మైసూర్‌లో పుట్టి పెరిగా. ఎనిమిదో యేట నుంచే థియేటర్ ఆర్ట్స్‌లో ప్రవేశించా. నాటకాలలో వేషాలు వేశాను. డిగ్రీ పూర్తిచేశా. నటిగా ఎదగాలనే నృత్యంలోనూ శిక్షణ పొందా. బుల్లితెర ధారావాహికల్లో నటించా. అవి చూసే దర్శకుడు అయోధ్య కార్తిక్ నాయికగా నాకే అవకాశాన్ని కల్పించారు. నాయికగా స్థిరపడాలని ఉంది. ఇటు ధారావాహికల్లో, అటు సినిమాల్లోనూ కొనసాగాలనుంది. కథానాయకుల్లో నాగార్జున, నాయికల్లో సౌందర్య అంటే నాకు ఇష్టమ"ని అంటోంది మేఘన.

రూ.7 కోట్లతో వరదలు పుట్టిస్తున్నారు


సుశాంత్ సింగ్ రాజ్‌పుత్, అభిషేక్ కపూర్, సారా అలీఖాన్

సినిమా అంటేనే ఓ సాంకేతిక మాయా ప్రపంచం. మునిగిపోయిన టైటానిక్ ఓడను మళ్లీ సృష్టించాలన్నా, ఆ ఇంద్రలోక వైభవాన్ని భువిపైనే కళ్లకు కట్టాలన్నా సినిమాల్లో సాధ్యమే. దర్శకుడు ఎలాంటి దృశ్యాలను కోరుకున్నా సరే అబ్రకదబ్ర అంటూ మేజిక్ చేసినట్లు సెట్లు, విజువల్ ఎఫెక్ట్స్ సాయంతో ఇట్టే ఆవిష్కరిస్తుంటారు కళాదర్శకులు, సీజీ నిపుణులు. ఇప్పుడు ఓ సినిమా కోసం ఏకంగా భారీ వరదలే పుట్టించబోతున్నారు. కొన్నేళ్ల క్రితం ఉత్తరాఖండ్‌ను అతలాకుతలం చేసిన వరద బీభత్సం గుర్తుంది కదా. ఆ దుర్ఘటన నేపథ్యంలో బాలీవుడ్‌లో 'కేదార్‌నాథ్' అనే ప్రేమకథా చిత్రం తెరకెక్కబోతోంది. యువకథానాయకుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. అతని సరసన సైఫ్ అలీఖాన్ గారాలపట్టి సారా అలీఖాన్ నాయికగా పరిచయమవుతోంది. అభిషేక్ కపూర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం కోసం వరద ప్రమాద దృశ్యాలను త్వరలో చిత్రీకరించబోతున్నారు. ఇందుకోసం ముంబయిలోని ఓ స్టూడియోలోనే కేదార్‌నాథ్ పట్టణాన్ని సృష్టించేశారు. పట్టణంలోని వీధులతో పాటు ప్రధాన ఆలయం సెట్లను రూపొందించారట. ఇక వదరలు పుట్టించడమే తరువాయి. దీని కోసం భారీ ఎత్తున వాటర్ ట్యాంకర్లను, వందలమంది ఆర్టిస్టులను వినియోగించనున్నారట. ఈ సన్నివేశాల కోసం ఏకంగా రూ.7 కోట్లు ఖర్చు పెడుతుండటం గమనార్హం.

చేసే పనికీ, చదువుకీ సంబంధం ఉండక్కర్లేదు. చక్కని లక్ష్యం ఉంటే చాలు గడ్డిపరక నుంచి కూడా అద్భుతాలు చేయొచ్చు. ఇదేదో మాటల్లో చెప్పేస్తున్న విషయం కాదు...అచ్చంగా అలాంటి అద్భుతమే చేశారు హైదరాబాద్‌కి చెందిన లక్ష్మి మంగిపూడి. తీరికవేళలో ఏం చేయాలి అని ఆలోచించి పదివేల రూపాయల పెట్టుబడితో ప్రారంభించిన ఆమె వ్యాపారం మూడేళ్లలో రెండు కోట్ల రూపాయల టర్నోవర్‌కి చేరుకుంది. అదెలా సాధ్యమయ్యిందో వసుంధరతో చెబుతున్నారు.



పదివేల పెట్టుబడి... రెండు కోట్ల టర్నోవర్

అవకాశాలు అపారంగా ఉంటాయి...వాటిని అందిపుచ్చుకోగలిగితేనే మన సత్తా ఏంటో తెలిసేది. మా పాప పాఠశాలకు వెళ్లాక మిగిలిన మూడున్నర గంటల సమయాన్ని సద్వినియోగపరుచుకోవాలనుకున్నాను. ఆ ఆలోచనల్లో ఉన్నప్పుడే ఓ సారి ఒడిశా వెళ్లా. అక్కడ పర్యావరణహిత, హస్తకళా నైపుణ్యంతో తయారు చేసిన కొన్ని వస్తువుల్ని చూశా. వాటికి మార్కెటింగ్ కల్పిస్తే నాకు చక్కటి వ్యాపారం, ఆ గ్రామీణులకు చేయూతతో పాటూ పర్యావరణ పరిరక్షణ కూడా ఒకేసారి సాధ్యం అవుతుందనిపించింది. అదే నన్ను ఇటువైపునకు వచ్చేలా చేసింది. ఆ తరువాత ఏం జరిగిందో చెప్పడానికి ముందు నా గురించి కొంత చెబుతాను. నేను పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ మైక్రోబయాలజీ పూర్తిచేశాను. తరువాత ఓ కాలేజీలో అధ్యాపకురాలిగా పనిచేస్తూనే పీహెచ్‌డీలో చేరా. ఈలోగా పెళ్లవ్వడం పిల్లలు పుట్టడంతో పరిశోధనకూ, ఉద్యోగానికీ కూడా కొంత విరామం తీసుకున్నా. బాబు తరువాత పాప పాఠశాలకు వెళ్లడం మొదలుపెట్టాక కొంత సమయం మిగిలేది. అప్పుడే మళ్లీ ఉద్యోగానికి వెళ్లడం కంటే ఇంట్లోనే ఉంటూ సొంతంగా ఏదైనా వ్యాపారం చేయాలనుకున్నా. అలా చాలా ఆలోచనలే చేశా. చివరికి పైన చెప్పినట్లు మూడేళ్ల క్రితం జూపిటర్ క్రాఫ్ట్స్ అండ్ ఆర్ట్స్ పేరుతో సంస్థను ప్రారంభించా.

అసలెలా మొదలుపెట్టానంటే...

వ్యాపారం చేద్దామనుకున్నప్పుడు విహారయాత్ర కోసం ఒడిశా వెళ్లాం. అప్పుడే ఓ మారుమూల గ్రామంలో గడ్డితో అల్లుతున్న బుట్టలూ, బ్యాగుల్ని చూశాం. నాకవి భలే నచ్చేశాయి. ఎలా తయారు చేయొచ్చో ముడి సరకు ఎక్కడ దొరుకుతుందో వివరాలు తెలుసుకున్నా. అచ్చంగా గడ్డినుంచి వాటిని తయారు చేశారని తెలిసి ఆశ్చర్యపోయా. ఇక అప్పటి నుంచి మనసంతా వాటిమీదకే మళ్లింది. అలాంటి ఉత్పత్తులు మన దగ్గర ఏమైనా దొరుకుతాయేమో అని చాలా చోట్లే వెతికా. కానీ ఎక్కడా దొరకలేదు. దాంతో సుమారు ఆరునెలల పాటు నేనూ మా వారు కలిసి వాటిపై పరిశోధన మొదలుపెట్టాం. ఒక్కో నదీ తీరంలో ఒక్కో రకమైన గడ్డి లభిస్తుందని అప్పుడే తెలిసింది. అలా సేకరించిన గడ్డితో చాలా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో వివిధరకాల గృహోత్పత్తులూ, అలంకరణ వస్తువులు తయారు చేస్తారని తెలుసుకున్నా. అలానే కేవలం గడ్డితోనే కాదు ఆకులతోనూ, వెదురూ, ఇతర కలపతోనూ కూడా రకరకాల వస్తువులు రూపొందిస్తారని తెలిసింది. వాటిని సేకరించే మార్గం ఆలోచిస్తే....ఉత్తరాదికి చెందిన కొన్ని సంస్థలు ఈ గడ్డినీ, వెదురునీ సరఫరా చేస్తున్నాయని తెలిసింది. వాటిని తెప్పించుకున్నా. ఆ గడ్డిని నారగా చేసి వివిధ బహుమతులూ, అలంకరణ వస్తువులూ తయారుచేయడం మొదలుపెట్టా. వాటిని స్నేహితులూ, బంధువులతో పాటూ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్ వంటి ఈ కామర్స్ వెబ్‌సైట్లలోనూ అమ్మడం మొదలుపెట్టా.

స్పందన భలే ఉంది...

అస్సలు ఊహించలేదు కానీ పెట్టిన కొద్ది గంటల్లోనే నా ఉత్పత్తులు అమ్ముడుపోయాయి. వాటిని తయారు చేయడానికి చాలా సమయం పట్టేది. డిమాండ్ మాత్రం ఎక్కువగా ఉండేది. అందుకే అసలు అవి ఎక్కడెక్కడ తయారు చేస్తారో తెలుసుకునే ప్రయత్నం చేశా. కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ చాలా గ్రామీణ, పర్వత ప్రాంతాల్లో ఇలాంటి హస్తకళలూ, చేతివృత్తులూ ఉన్నాయనీ, కేవలం కొనేవారు లేక మానేశారనీ తెలిసింది. అందుకే వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తూ అండగా నిలబడాలనుకున్నా. సంప్రదాయ చేతి పనితనానికి కాస్త ఆధునిక హంగులూ జత చేయాల్సి ఉంది. ముందు ఆ పనిలో నైపుణ్యం ఉన్న మహిళలను ఆయా ప్రాంతాల్లో బృందాలుగా ఏర్పాటు చేశా. కానీ ఇదేమీ అంత సులువేం కాదు. స్థానికేతరురాలినైన నన్ను నమ్మాలి కదా! నెమ్మదిగా ఒకరిద్దరితో ప్రారంభించా. వారు ఆదాయం కళ్లచూడటంతో మొదట్లో ఆసక్తి చూపని వారు కూడా వీరికి తోడయ్యారు. అలా దేశవ్యాప్తంగా కశ్మీర్, రాజస్థాన్, హరియాణ, మిజోరాం, త్రిపుర, అసోం, ఒడిశా, కోల్‌కతా...గోవా తదితర ప్రాంతాల్లో సుమారు వంద వరకూ మహిళా క్లస్టర్లను ఏర్పాటు చేశాం.



ఏమేం చేస్తామంటే...

మేం సేకరించే ముడిసరకు ఒక్కో ప్రాంతంలో ఒక్కో ప్రత్యేకత, నాణ్యతతో లభిస్తుంది. సుమారు పదకొండు రకాల ఆకులూ, వివిధరకాల గడ్డినీ సేకరిస్తాం. వాటిల్లో అరటి, కొబ్బరి, తాటాకు, వెదురు వంటివే కాకుండా సబైగ్రాస్, మిజోరంలో లభించే వాటర్ గ్రాస్(కౌనగడ్డి), బ్రెజిల్‌లో నాణ్యంగా దొరికే గోల్డ్‌న్ గ్రాస్ వంటివన్నీ ఉంటాయి. ఈ గడ్డి మన దగ్గర ఒడిశాలోని జాజ్‌పూర్ ప్రాంతంలోనూ లభిస్తుంది. దీన్ని చేతితోనే తుంపి అల్లుతారు. బ్రెజిల్‌లో దీన్ని నగల తయారీలో మాత్రమే ఉపయోగిస్తారు. వీటిల్లో కొన్నింటిని నేరుగానూ, మరికొన్నింటిని నారగానూ తీసి ఉత్పత్తులను తయారు చేస్తాం. అలా వాటితో సంచులూ, బుట్టలూ, అలంకరణ వస్తువులతో పాటూ శుభకార్యాల్లో ఇచ్చే రిటర్న్‌గిఫ్ట్సునూ కస్టమైజ్ చేసి అందిస్తున్నాం.మా ఉత్పత్తులు ఎన్నాళ్లైనా పాడవకుండా ఉంటాయి. అయితే తేమ తగలకుండా ఉంచుకోవాలి. ఆయా ఉత్పత్తులను ఈ-కామర్స్ వెబ్‌సైట్లతో పాటు ఎగ్జిబిషన్లలోనూ ఏర్పాటు చేస్తున్నాం. ఆన్‌లైన్ వెబ్‌సైట్‌తో పాటు జూపిటర్ పేరుతో దుకాణమూ ఏర్పాటు చేశాం. వీటి ద్వారా ఒక్కో కార్యక్రమానికి మూడు వందల నుంచి మూడువేల వస్తువుల వరకూ తయారు చేసి అమ్ముతున్నాం. దేశవ్యాప్తంగా మాకు పదకొండు మంది రీసెల్లర్‌లూ ఉన్నారు. ప్రస్తుతం రెండు కోట్ల టర్నోవర్ ను అందుకుంటున్నాం. అమెరికా దౌత్య కార్యాలయంలో జరిగే ప్రతివేడుకలోనూ మా ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాటుకి ఆహ్వానం అందుకుంటున్నాం. అలానే సినీతారలూ, రాజకీయ నాయకులూ, పలువురు ప్రముఖుల కుటుంబాల్లో జరిగిన పెళ్లిళ్లూ ఇతర శుభకార్యాలకు అవసరమైన రిటర్న్ గిఫ్ట్‌లూ, పెళ్లివస్తువులను మేం అందిస్తున్నాం. విదేశాలకూ మా ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నాం. భవిష్యత్తులో మరింత మంది మహిళలకు ఉపాధి కల్పించడమే కాకుండా మరిన్ని హస్తకళలకు మా ఉత్పత్తుల్లో చోటివ్వాలనేది నా లక్ష్యం.

– స్వాతి కొరపాటి

ప్రేమతో చెప్పండి..!



పెళ్లయిన కొత్తలో భార్యాభర్తలకు ఎదుటివాళ్ల మాటే మంత్రం. రోజులు గడుస్తున్న కొద్దీ.... 'నా మాట అస్సలు పట్టించుకోవడం లేదు మీరు' అంటూ భార్య అలక. 'నేను ఏదీ చెప్పినా నువ్వే వినడం లేదు' ఆయన గారి ఫిర్యాదు. భార్యభర్తల చిరు కోపతాపాలూ, చిన్న పాటి యుద్ధాలూ మామూలే. ఇద్దరి మధ్య ఆ మాటల దూరం తగ్గాలంటే ఏం చేయాలి?

◆ ఆఫీస్ నుంచి ఇంటికి రాగానే ప్రశ్నల తుపాను కాకుండా పలకరింపుల చిరుజల్లులు కురిపించండి. మీరు చెప్పేది మాత్రమే కాకుండా ఆయనకూ మాట్లాడే అవకాశం ఇవ్వండి. ఓపిగ్గా వినండి.

◆ ఏదైనా విషయం మాట్లాడుకోవాలని కూర్చున్నప్పుడు ఆ విషయం గురించే చర్చించండి. పాత విషయాలు తవ్వకండి. ఇద్దరి అభిప్రాయాలూ వచ్చేలా చర్చకు వచ్చేలా చూడండి. అలాగే ఒక విషయాన్ని బాగా లాగొద్దు. ఇందువల్ల ఇద్దరికీ విసుగొస్తుంది.

◆ ఆయన ఏదో మాట్లాడాలని పిలిచినప్పుడు మీరు బిజీగా ఉంటే ఆ విషయం సూటిగా చెప్పండి. అంతేకానీ.. ఏమనుకుంటారోనని చర్చల్లోకి దిగకండి. అందువల్ల తొందరగా తేల్చేద్దామనే చూస్తారు కానీ.. సమస్యపై దృష్టిసారించలేరు. ఎదుటివాళ్లు బిజీగా ఉన్నప్పుడూ ఇదే అవగాహన మీకు ఉండాలి.

◆ మీరేం చెప్పాలని అనుకున్నా... చిరునవ్వుతో మొదలుపెట్టండి. తన చేతులను మీ చేతుల్లోకి తీసుకుని ప్రేమగా, ఆపాయ్యంగా ఆయనకి మీరెంత దూరమవుతున్నారో అర్థమయ్యేలా చెప్పండి. మీరు తనతో కాసేపు ఏకాంతంగా మాట్లాడాలనుకుంటున్నారనే విషయం మాటల్లో కన్నా చేతల్లో చూపించండి.



ఎంబ్రాయిడరీలా అల్లేద్దాం..!

మీరు వేసుకునే దుస్తులకు మ్యాచింగ్‌గా జడ కూడా ఉంటే.. కొత్త అందం మీ సొంతం. మరి డ్రెస్‌లపై ఉన్నట్టే ఎంబ్రాయిడరీని జడలోనూ అల్లేస్తే.?! ప్రత్యేకత అంతా మీదే అవుతుంది. ఆలస్యం ఎందుకు.. అల్లేయండి.

సిగ సింగారం



తల ముందు భాగంలో ఎడమ వైపు నుంచి మూడు సన్నటి పాయలను తీసుకోవాలి. వీటితో జడను కొంతవరకు అల్లి, కుడివైపు నుంచి ఓ అయిదు సన్నటి పాయలను వరసగా తీస్తూ, ఎడమవైపున అల్లిన జడలో కలుపుతూ అల్లుకోవాలి. చిత్రంలో చూపించినట్టు జడను పూర్తి చేసి, రబ్బరుబ్యాండు పెట్టుకోవాలి.



ఇప్పుడు ఈ జడను గుండ్రంగా జుట్టు మధ్యలోకి పువ్వులా చుట్టుకోవాలి. జారిపోకుండా పిన్నులు పెట్టుకోవాలి.



పైన చెప్పినట్టే కుడివైపు నుంచి కూడా మూడు పాయలను తీసుకుని సగం వరకు జడలా అల్లుకోవాలి. ఎడమ వైపు పాయల్ని దానిలో కలుపుకుంటూ మధ్యలోకి పువ్వులా అమర్చుకుని పిన్నులు పెడితే చాలు. జుట్టులో ఎంబ్రాయిడరీ చేసినట్టే ఉంటుంది!

ఈ అలంకరణకి సంబంధించిన వీడియోను www.eenadu.netలోని వసుంధర విభాగంలో చూడొచ్చు.



కేతా శోభారాణి
కేశాలంకరణ నిపుణురాలు

అందంగా.. ఆరోగ్యంగా!

నాజూగ్గా కనిపించాలని ఎవరికి మాత్రం ఉండదు చెప్పండి? కానీ ఉద్యోగినులకు వ్యాయామం చేసే తీరిక ఉండదు. సమయానికి తగిన ఆహారం తీసుకోరు. వీటికి ఒత్తిడీ తోడై అధికబరువూ, అనారోగ్యాలనూ పెంచేస్తుంది. దీన్ని నివారించాలంటే..



● ఉద్యోగినుల ప్రధాన సమస్య... సమయానికి ఆహారం తీసుకోకపోవడం, తీసుకున్న ఆహారం పోషకాలతో లేకపోవడం. అందుకే నీరసం, రక్తహీనత, అధికబరువూ, నెలసరి సమస్యల వంటివి వీరిని పీడిస్తూ ఉంటాయి. దాంతోపాటూ నాజూగ్గా ఉండాలనే ఆశా ఉంటుంది. అందుకే తప్పనిసరిగా.. రోజూ ఉదయాన్నే తృణధాన్యాలతో చేసిన అల్పాహారం, ఓ గుడ్డూ, గ్లాసు పాలూ తప్పనిసరిగా తీసుకోండి. కూరగాయలూ, ఆకుకూరల్నీ మధ్యాహ్న భోజనంలో భాగం చేసుకోండి. అప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతారు. అధికబరువు అదుపులో ఉంటుంది.

● రోజులో కనీసం ఓ ఇరవై నిమిషాల పాటు శారీరక శ్రమ ఉండేలా చూసుకోండి. ఉదయం లేవగానే రెండు నిమిషాలు శరీరాన్ని స్ట్రెచ్ చేయండి. ఆఫీసుకు వెళ్లేప్పుడు నేరుగా ఇంటినుంచే ఆటోల్లో కాకుండా ఓ పావుగంట ముందే బయలుదేరి బస్టాపు వరకూ నాలుగడుగులు వేయండి. కొన్ని గంటల పాటు కదలకుండా చేసే ఉద్యోగం అయినప్పటికీ మంచినీళ్లు తాగడానికో, బాత్రూమ్‌కి వెళ్లడానికో తరచూ లేచి అటూ ఇటూ నడవండి. ఇవన్నీ మీ జీవక్రియలు దెబ్బతినకుండా చూస్తాయి.

● ఇక మీ శరీరాకృతినీ, మానసిక ఆరోగ్యాన్నీ కూడా దెబ్బతీయడంలో ప్రధాన పాత్ర ఒత్తిడిదే. అందుకే మీరు చేసే ప్రతిపనీ ప్రణాళికాబద్ధంగా ఉండేలా చూసుకోండి. ఒకరోజు ముందుగానే మీరు చేయాల్సిన పనుల్ని పూర్తిచేసుకోండి. నిర్విరామంగా చేయకుండా ప్రతి గంటకూ ఓ ఐదునిమిషాలు విరామం తీసుకోండి. ఆ సమయంలో అటూ, ఇటూ నడవడం, చేస్తున్న పనినుంచి దృష్టిమరల్చడం వల్ల దాన్నుంచి బయటపడగలుగుతారు. సులువుగా మీ పనీ పూర్తవుతుంది.

బంగారం వెండి

5న ముగింపు–క్రితం



	హైదరాబాద్		విజయవాడ	
బంగారం(24క్యా)	30,090	30,050	30,130	30,350
ఆర్నమెంట్	28,070	28,070	28,000	28,250
వెండి (కిలో)	38,820	38,848	39,500	39,600
	ప్రొద్దుటూరు		రాజమండ్రి	
బంగారం(24క్యా)	30,150	30,200	29,720	29,760
ఆర్నమెంట్	27,300	27,970	27,790	27,820
వెండి (కిలో)	38,900	39,000	37,900	38,000
	విశాఖపట్నం		తమిళనాడు	
బంగారం(24క్యా)	29,840	29,940	-------	-------
ఆర్నమెంట్	27,750	27,840	2,779	2,778 గ్రా
వెండి (కిలో)	39,900	40,700	40.50	40.60 గ్రా

నజరానా

ఉడికే అన్నంలో కాస్త వాము కలిపి తీసుకుంటే అజీర్తి తగ్గుతుంది. అన్నం మొత్తం అలా తినడం ఇష్టంలేకపోతే.. వామును వేయించి పొడి చేసి కాస్త ఉప్పు కలిపి వేడి వేడి అన్నంలో తిని చూడండి!





చదువు

పెరుగుతున్న ఉత్తీర్ణత శాతం!

చాలామంది విద్యార్థులు కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ (సీఎంఏ) కోర్సులో కూడా సీఏలోలాగా ఉత్తీర్ణత శాతం తక్కువ ఉంటుందని భావిస్తుంటారు. కానీ 2017 జూన్‌లో జరిగిన పరీక్ష ఫలితాల్లో.. సీఎంఏ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతా శాతం 32.36గా నమోదైంది. సీఎంఏ ఫైనల్‌లో 25.12% నమోదైంది.




ఈనాడు
విజయవాడ
బుధవారం, డిసెంబరు 6, 2017

మా చిరునామా: చదువు
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
edc@eenadu.net

సీఎంఏలో దూసుకుపోదాం!

ఒకప్పటి ఐసీడబ్ల్యూఏ, నేటి కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ (సీఎంఏ) చదవడం అంటే విద్యార్థులు కొంత ఆందోళనకు గురయ్యేవారు. కానీ సాధారణ పరిజ్ఞానం ఉన్న విద్యార్థి కూడా సిలబస్‌ను, ప్రశ్నపత్రాలను శాస్త్రీయంగా విశ్లేషించుకొని తగిన అధ్యయన ప్రణాళికను రూపొందించుకుంటే ఉత్తీర్ణత సులభసాధ్యమే అంటున్నారు నిపుణులు.



- వెయిటేజీ ప్రకారమే ప్రశ్నలు
- అన్ని అంశాల పునశ్చరణ అవసరం

సైన్స్ విభాగంలోని ప్రొఫెషనల్ కోర్సులతో సమానంగా ఆదరణ ఉన్న సీఎంఏ పరీక్షలు వచ్చే వారం జరగనున్నాయి. వీటికి జాతీయ స్థాయిలో అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. ఈ దశలో వారు ఎలాంటి మెలకువలు పాటించాలి? ఏయే ముఖ్యాంశాలపై దృష్టి సారించాలి.. తెలుసుకుందాం!

సీఎంఏ ఇంటర్మీడియట్

(ప్రతి పేపర్ 100 మార్కులకు)

పేపర్-5:
ఫైనాన్సియల్ అకౌంటింగ్

- ఈ పేపర్‌లో అకౌంటింగ్ స్టాండర్డ్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలి.
- స్టడీ మెటీరియల్, స్కానర్‌లోని అన్ని లెక్కలు సాధన చేస్తే మంచిది. కొన్ని సందర్భాల్లో అలాంటివో, అవే రకమైనవో పరీక్షల్లో ఇచ్చే అవకాశముంది.
- ఈ పేపర్లో విద్యార్థి పరీక్ష రాసే విధానాన్ని బట్టి మార్కులు వచ్చే అవకాశముంది. పరీక్షలో తుది జవాబుకు మాత్రమే కాకుండా ప్రశ్నలోని అన్ని దశలకూ మార్కులుంటాయి. అందుకే వీలైనంత వివరంగా సమాధానాన్ని రాస్తే మంచిది.



MSN మోహన్, మాస్టర్‌మైండ్స్

పేపర్-6:
లాస్, ఎథిక్స్ అండ్ గవర్నెన్స్

- యాక్ట్‌లో ఉండే నిబంధనలను క్షుణ్ణంగా చదవాలి.
- పరీక్ష రాసేటపుడు నిబంధనలు, ఉదాహరణలు, లాండ్ మార్క్ కేసులను కూడా మిళితం చేస్తే బాగుంటుంది. ఇలా చేస్తే పరీక్ష రాసే మిగతావారితో పోలిస్తే విద్యార్థి పేపర్ ప్రత్యేకంగా ఉంటుంది. దాని వల్ల మంచి మార్కులు వచ్చే అవకాశం ఉంటుంది.
- కంపెనీ లా 2013కి సంబంధించిన నిబంధనలను కూడా జాగ్రత్తగా చదవాలి. పరీక్షలకు ముందు ఆరు నెలల వరకు చేసిన సవరణలు పరీక్షల్లో వస్తాయి. వాటిపై విద్యార్థులు ఎక్కువ దృష్టిపెట్టాలి.

పేపర్-7:
డైరెక్ట్ టాక్సేషన్

- అసెస్‌మెంట్ ప్రొసీజర్స్, ఇంటర్‌ప్రెటేషన్‌ల టాక్సేషన్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తే 25 మార్కులను సులువుగా సాధించవచ్చు.
- డిసెంబరు 2017 పరీక్షలకు 'ఫైనాన్స్ యాక్ట్ 2016' వర్తిస్తుంది (సవరణల పూర్తి సమాచారానికి icmai.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు).

పేపర్-8:
కాస్ట్ అకౌంటింగ్ అండ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్

- కాస్ట్ అకౌంటింగ్ అండ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ రెండు విభాగాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వవలసి ఉంటుంది.
- కాస్ట్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌కు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి. పరీక్షల్లో వీటిపై ప్రశ్నలు అడిగే అవకాశముంది. ఈ పేపర్‌లో థియరీకి కూడా ప్రాధాన్యమివ్వాలి.
- ముఖ్యమైన సూత్రాలు, సైడ్ హెడ్డింగ్‌లను ముందుగానే రాసి ఉంచుకుంటే పరీక్ష ముందురోజు సబ్జెక్టు మొత్తాన్ని సులువుగా పునశ్చరణ చేసుకోవడానికి వీలుంటుంది.

పేపర్-9:
ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్

సెక్షన్-ఎ: ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి.. థియరీ, ప్రాబ్లమ్స్‌కు సమాన ప్రాధాన్యమివ్వాలి. ప్రాబ్లమ్స్‌కు సంబంధించి పబ్లిక్ పరీక్షల్లో తరచుగా అడిగిన మోడళ్లను అధ్యయనం చేయాలి.

- సమస్యలకు సరైన, ఆమోదయోగ్యమైన పద్ధతుల్లో సమాధానం రాయాల్సి ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో ప్రత్యామ్నాయ సమాధానాలు, వర్కింగ్ నోట్స్‌ను సమాధానంలో భాగంగా రాయాలి.



సెక్షన్-బి: ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌కు సంబంధించిన నిర్వచనాలు, సైడ్ హెడ్డింగ్‌లకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి.

- సైడ్ హెడ్డింగ్‌లను గుర్తుంచుకోవడానికి నిమోనిక్ కోడ్స్ (ధారణానుకూలాలు) తయారు చేసుకుంటే సాయపడతాయి.

పేపర్-10:
కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ

- స్టడీ మెటీరియల్‌లో ఉండే ఉదాహరణలను తప్పనిసరిగా అధ్యయనం చేయాలి.
- కాస్ట్ రికార్డ్ & కాస్ట్ ఆడిట్ విభాగంపై అశ్రద్ధ తగదు. దాని నుంచి 20 మార్కులను సులువుగా సాధించవచ్చు.
- గత 3 పరీక్షలకు సంబంధించిన ఎంఆర్‌టీపీస్, ఆర్‌టీపీస్ చదివితే మంచిది.
- కాస్ట్ అకౌంట్ రికార్డ్స్, కాస్ట్ ఆడిట్ వంటి అంశాల పట్ల జాగ్రత్త వహించాలి.

విశ్లేషణ

పేపర్-11:
ఇన్‌డైరెక్ట్ టాక్సేషన్

- భావనలు, విధానాలను అర్థం చేసుకోవాలి. స్టడీమెటీరియల్‌లోని ప్రశ్నలను సాధన చేయాలి.
- సమస్యాపూరితమైన ప్రశ్నలను సూచించిన/ వర్తించిన చట్టప్రకారం సమాధానం ఇవ్వాలి.
- డిసెంబరు 2017 పరీక్షలకు ఫైనాన్స్ యాక్ట్ 2016 వర్తిస్తుంది (సవరణల పూర్తి సమాచారానికి icmai.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు).
- సమాధానం మొదలుపెట్టే ముందు ప్రశ్నను ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా చదవాలి.
- విద్యార్థులు మంచి మార్కుల కోసం సర్వీస్ టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ విభాగాలపై ఎక్కువ దృష్టిపెట్టాలి.
- వాల్యుయేషన్ రూల్స్, ఇంటర్‌ప్రెటేషన్ టాక్షేషన్, ట్రాన్స్‌ఫర్ ప్రైజింగ్ విషయాలను చూసుకోవాలి.

పేపర్-12:
కంపెనీ అకౌంట్స్ అండ్ ఆడిట్

- ఈ పేపర్‌లో అకౌంటింగ్ స్టాండర్డ్స్‌కి ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలి.
- షెడ్యూల్ 3 (ఫార్మాట్ ఆఫ్ బాలెన్స్‌షీట్ అండ్ ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్)పై దృష్టిపెట్టాలి, ప్రాబ్లమ్స్‌ను సాధన చేయాలి.
- ఆడిటింగ్ థియరీ సబ్జెక్టులో నేరుగా వచ్చే ప్రశ్నలను ముందుగానే ఊహించవచ్చు. స్కానర్‌లో ఉండే ప్రశ్నలను పరీక్షల్లో నేరుగా ఇచ్చే అవకాశం ఉంది. నిబంధనలు, వర్తించే చట్టాలు, అకౌంటింగ్ స్టాండర్డ్స్, స్టాండర్డ్స్ ఆన్ ఆడిటింగ్, విధానాలు, ప్రక్రియలపై దృష్టిసారించాలి.

వెయిటేజీని అనుసరిస్తే మేలు

- సిలబస్‌లోని అన్ని అంశాల గురించి పూర్తి అవగాహన కల్పించుకుని, చాప్టర్ వెయిటేజీని చూసుకోవాలి. ప్రతి చాప్టర్ మొదటి పేజీలో ఈ వెయిటేజీ తాలూకు వివరాలున్నాయి. సీఎంఏ ఇన్‌స్టిట్యూట్ వారు ప్రశ్నపత్రాన్ని తయారు చేసేటప్పుడు కచ్చితంగా ఈ వెయిటేజీని అనుసరిస్తారు. ప్రతి విద్యార్థీ ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలి. అలా తయారు చేసుకునేప్పుడు ఆ చాప్టర్‌కున్న వెయిటేజీని పరిగణలోకి తీసుకోవాలి.
- ఇంతకు ముందులా ప్రతి పేపర్‌లోనూ అంశాలవారీగా కాకుండా విభాగాలవారీగా వెయిటేజీ ఉండేలా మార్పు చేశారు. కాబట్టి ప్రతి విద్యార్థీ ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశించిన సబ్జెక్టుల్లోనే సన్నద్ధమవడం మానుకోవాలి. ప్రతి అంశంపై వారికి అవగాహన తప్పనిసరి.
- విద్యార్థి గడిచిన రెండు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కూలంకషంగా విశ్లేషించుకోవాలి. ప్రతి పరీక్షలో ఎలాంటి ప్రశ్నలను అడుగుతున్నారో (అబ్జెక్టివ్/ డిస్క్రిప్టివ్/ ప్రాక్టికల్...) విశ్లేషించుకుని తదనుగుణంగా సన్నద్ధం కావాలి. ఈవిధంగా చేయడం వల్ల ప్రశ్నపత్రాల తీరును ముందుగానే విశ్లేషించుకోవచ్చు.
- స్కానర్‌ను (గత ప్రశ్నపత్రాలు) విశ్లేషించుకోవడానికి తగిన సమయాన్ని కేటాయించుకోవాలి.
- ఆర్‌టీపీ (రివిజన్ టెస్ట్ పేపర్)-2 అటెంప్ట్స్, ఎంటీపీస్ (మోడల్ టెస్ట్ పేపర్స్), పీటీపీస్ (ప్రాక్టీస్ టెస్ట్ పేపర్స్)ను తప్పకుండా పునశ్చరణ చేసుకోవాలి. కచ్చితంగా ఇలా చేస్తే కనీసం 60% మార్కులను పొందవచ్చు (వీటిని వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు).
- సన్నద్ధత సమయంలో తప్పకుండా ప్రతి అంశానికీ ప్రాముఖ్యమివ్వాలి. అన్ని అంశాలూ పునశ్చరణ సమయంలో చేయగలిగారో లేదో చూసుకోవాలి.
- పరీక్షకు ముందు సీఎంఏ ఇన్‌స్టిట్యూట్ వారి మెటీరియల్ ప్రశ్నలు, కంపోడియం, గత 3 పరీక్షల ఆర్‌టీపీస్, ఎంటీపీస్‌లను కనీసం ఒక్కసారైనా చదవడం మంచిది.

సాఫ్ట్‌వేర్, లెక్చరర్ ఉద్యోగాలు మినహా..



? ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్) పూర్తిచేశాను. సాఫ్ట్‌వేర్, లెక్చరర్ ఉద్యోగాలు మినహా నాకున్న అవకాశాలేంటి? - టి. శిరీష

జ: మీ ప్రశ్నను చూస్తే మీకు ఇష్టంలేని రంగంలో చదువు కొనసాగించారేమో అనిపిస్తోంది. సాధారణంగా కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు సాఫ్ట్‌వేర్ రంగంలోనే స్థిరపడాలని కోరుకుంటారు. వేరే వాటి గురించి అడుగుతున్నారు కాబట్టి, మీరు బ్యాంకింగ్ రంగాన్ని ప్రయత్నించవచ్చు. అలాగే, ఎస్ఎస్‌సీ పరీక్ష ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీపడవచ్చు. నేర పరిశోధనపై ఆసక్తి, చాకచక్యం, సమయస్ఫూర్తి ఉంటే సీబీఐ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవచ్చు. సమాజసేవ పట్ల ఆసక్తి ఉంటే యూపీఎస్‌సీ పరీక్షలు రాసి, సివిల్స్ సాధించవచ్చు. వ్యాపారం పట్ల ఆసక్తి ఉంటే.. నలుగురికి ఉపాధిని కల్పించినవారూ అవుతారు. ముందుగా మీకు ఆసక్తి దేనిలో ఉందో ఆ రంగాన్ని ఎంచుకుని దానిలో నైపుణ్యాన్ని సాధించండి. ఉద్యోగావకాశాలు వాటంతటవే కనిపిస్తాయి.

అదనంగా ఏ కోర్సులు?

? ఫైనాన్స్, మార్కెటింగ్ స్పెషలైజేషన్లలో ఎంబీఏ పూర్తిచేశాను. అదనంగా కోర్సులు చేద్దామనుకుంటున్నాను. ఏవి మేలు? - కె. అశ్విని

జ: ముందుగా ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకోండి. మీకు ఫైనాన్స్ రంగంలోని స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీవైపు మొగ్గు ఉంటే నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) వారు అందిస్తున్న ఎన్‌సీఎఫ్ఎం కోర్సులను ఎంచుకుని, పూర్తిచేయవచ్చు. బ్యాంకింగ్ రంగంలో ఆసక్తి ఉంటే డిప్లొమా లేదా పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ కోర్సులను ఎంచుకోవచ్చు.



మార్కెటింగ్‌లో అయితే.. డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మార్కెటింగ్, ఎస్ఈఓ, బ్రాండ్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులను ఎంచుకోవచ్చు. అంకెలు, సమస్య సాధన, మేథమేటిక్స్‌లో చురుకుదనం ఉంటే అనలిటిక్స్ కోర్సులను ఎంచుకుని ఆర్ ప్రైథాన్ వంటి సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను ఎంచుకోవచ్చు.

మీకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని, తరువాత మీకు ఆసక్తి ఉన్న కోర్సులను ఎంచుకోండి. వివిధ MOOC's (మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్) కోసం edx.org, courseera.com వెబ్‌సైట్లను సందర్శించండి.

● ప్రా. బి. రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

తాజా ఇంటర్న్‌షిప్స్

రిసెర్చ్ అనలిస్ట్‌గా...

రిసెర్చ్ ఇవాంజెలిజమ్
సంస్థ: Sciensation Society
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.6000- రూ.10,000
లింకు: internshala.com/i/7346
గడువు: డిసెంబరు 14, 2017
అర్హత: సంబంధిత నైపుణ్యాలున్న విద్యార్థులూ, ఇటీవలి గ్రాడ్యుయేట్లూ.

హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్ఆర్)
సంస్థ: Next Education India
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.7500- రూ.8500
లింకు: internshala.com/i/7347
గడువు: డిసెంబరు 13, 2017
అర్హత: ఎంఎస్ ఆఫీస్ నైపుణ్యాలు ఉన్నవారు.

మొబైల్ ఆప్ డెవలప్‌మెంట్
సంస్థ: Acre2feet
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.20,000
లింకు: internshala.com/i/7348
గడువు: డిసెంబరు 13, 2017
అర్హత: జావా, లైనక్స్, సీ, సీ++ ప్రోగ్రామింగ్,



ఆండ్రాయిడ్ నైపుణ్యాలు ఉన్నవారు.

ఆపరేషన్స్
సంస్థ: HungerBox
ప్రదేశం: హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.14,000
లింకు: internshala.com/i/7349
గడువు: డిసెంబరు 12, 2017
అర్హత: సంబంధిత నైపుణ్యాలున్న విద్యార్థులూ, ఇటీవలి గ్రాడ్యుయేట్లూ.

రిసెర్చ్ అనలిస్ట్
సంస్థ: Cogniz Capital
ప్రదేశం: సికింద్రాబాద్, హైదరాబాద్
స్టైపెండ్: నెలకు రూ.7000
లింకు: internshala.com/i/7350
గడువు: డిసెంబరు 12, 2017
అర్హత: ఎంఎస్ ఆఫీస్, ఎంఎస్ ఎక్సెల్, ఆంగ్ల భాషా నైపుణ్యాలు ఉన్నవారు.

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)
సంస్థ: Atco Interiors
ప్రదేశం: హైదరాబాద్, బెంగళూరు
స్టైపెండ్: నెలకు రూ.8000- రూ.15,000
లింకు: internshala.com/i/7351
గడువు: డిసెంబరు 13, 2017
అర్హత: సంబంధిత నైపుణ్యాలున్న విద్యార్థులూ, ఇటీవలి గ్రాడ్యుయేట్లూ.

గ్రాఫిక్ డిజైన్
సంస్థ: PDA TradeFairs
ప్రదేశం: బెంగళూరు
స్టైపెండ్: నెలకు రూ.15,000
లింకు: internshala.com/i/7352
గడువు: డిసెంబరు 14, 2017
అర్హత: హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్ నైపుణ్యాలు ఉన్నవారు.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం
దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు: 13
జూనియర్ అసిస్టెంట్: 01 | టైపిస్ట్: 03 | మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్: 01 | ఫిషర్‌మెన్: 01 | ఆఫీస్ సబార్డినేట్: 07
అర్హత: పోస్టుల వారీగా డిగ్రీ, 10వ తరగతి, 7వ తరగతి.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
చివరి తేదీ: 20.12.2017
వెబ్‌సైట్: http://kmnrdw.cgg.gov.in

రాయలసీమ యూనివర్సిటీ
అసిస్టెంట్ ప్రొఫెసర్: 39 పోస్టులు అర్హత: నిబంధనల ప్రకారం.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
చివరితేదీ: 26.12.2017
వెబ్‌సైట్: http://ruk.ac.in

నిట్ వరంగల్
పోస్టు: అడ్‌హక్ ఫ్యాకల్టీ | అడ్‌హక్ ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్స్
అర్హత: నిబంధనల ప్రకారం.
దరఖాస్తు విధానం: ఈమెయిల్ ద్వారా దరఖాస్తు స్కానింగ్ కాపీని పంపాలి.
చివరితేదీ: 10.12.2017
ఇంటర్వ్యూ తేదీ: 14, 15.12.2017
వెబ్‌సైట్: https://www.nitw.ac.in

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ఈఎస్ఐ కార్పొరేషన్, దిల్లీ
సీనియర్ రెసిడెంట్స్: 13 | ఫుల్/ పార్ట్ టైమ్ స్పెషలిస్ట్: 02
అర్హత: ఎంబీబీఎస్‌తో పాటు సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా ఉండాలి.
వాక్‌ఇన్ తేదీ: 12.12.2017
వెబ్‌సైట్: http://www.esic.nic.in

పీజేఎస్‌పయూ, హైదరాబాద్
సీనియర్ రిసెర్చ్‌ఫెలో: 01
అర్హత: ఎంఎస్సీ (అగ్రి) ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ, బయోటెక్నాలజీ (లేదా) మాస్టర్ డిగ్రీ, నెట్ అర్హత ఉండాలి.
వాక్‌ఇన్ తేదీ: 11.12.2017
వెబ్‌సైట్: http://www.pjtsau.ac.in

ఆంధ్రా యూనివర్సిటీ
పోస్టు: ప్రాజెక్ట్‌ఫెలో: 01
అర్హత: 55 శాతం మార్కులతో ఎంఈ/ ఎంటెక్
దరఖాస్తు విధానం: ఈమెయిల్ ద్వారా వాక్‌ఇన్ తేదీ: 08.12.2017
www.andhrauniversity.edu.in

కొంకణ్ రైల్వే
సీనియర్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్
పోస్టుల సంఖ్య: 14
పోస్టులు: సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్: 08
జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్: 06
అర్హత: ఇంజినీరింగ్ డిగ్రీ (సివిల్). వాక్‌ఇన్ తేదీ: 13.12.2017
వెబ్‌సైట్: http://www.konkanrailway.com

ప్రవేశాలు

సంబల్‌పూర్ యూనివర్సిటీ
పీహెచ్‌డీ ప్రోగ్రామ్
అర్హత: మాస్టర్స్ డిగ్రీ
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరితేదీ: 10.12.2017
వెబ్‌సైట్: http://www.suniv.ac.in

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం **www.eenadupratibha.net** చూడవచ్చు.

మోదీ ప్రభుత్వం ధనికుల కోసమేనా?

- రాహుల్ గాంధీ విమర్శ

దిల్లీ: "నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేవలం ధనికుల కోసమే పని చేస్తుందా?" అంటూ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ధరల పెరుగుదల కారణంగా దేశంలోని పేద ప్రజలు తీవ్రకష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 'రోజుకో ప్రశ్న' పేరుతో ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రచారం నిర్వహిస్తున్న రాహుల్.. మంగళవారం ధరల పెరుగుదల అంశాన్ని ప్రస్తావించారు. ధరలు పెరిగిన కొన్ని వస్తువులకు సంబంధించిన సమాచారంతో ఉన్న ఓ పట్టికను ట్విటర్‌లో ఆయన పోస్ట్ చేశారు. ఇటు ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్‌పై, తనపై విమర్శలు గుప్పిస్తూనే మోదీ ప్రసంగాలు సాగుతున్నాయని రాహుల్ అన్నారు. గుజరాత్ కోసం మోదీ పద్ద ప్రణాళికలేవీ లేవని విమర్శించారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే ప్రజల అభిప్రాయాలు విన్నాకే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని.. జీఎస్‌టీ, నోట్లరద్దు వంటివి చోటుచేసుకోవని అన్నారు.

గుజరాత్‌కు చేరువైన ఓఖి తుపాను

అహ్మదాబాద్: ఓఖి తుపాను.. మంగళవారం గుజరాత్‌కు చేరువైంది. సూరత్ వద్ద తీరాన్నిదాటే అవకాశముంది. దీంతో రాష్ట్రంలో అప్రమత్తత ప్రకటించారు. ప్రజలకు సాయం అందించాలని భాజపా కార్యకర్తలకు ప్రధాని మోదీ సూచించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో తుపాను పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. బాధితులకు సాయం అందిస్తామన్నారు. తుపాను ప్రభావంతో పలువురు అగ్రనాయకులు ఎన్నికల ర్యాలీలను రద్దు చేసుకున్నారు. అంతకుముందు ఓఖి.. కేరళ, తమిళనాడు, లక్షదీవుల్లో బీభత్సం సృష్టించింది.

2జి కేసులో 21న తీర్పు

దిల్లీ: 2జి స్పెక్ట్రం కేటాయింపులో కుంభకోణానికి సంబంధించి ఈ నెల 21న తీర్పును వెలువరించనున్నట్లు ప్రత్యేక న్యాయస్థానం మంగళవారం ప్రకటించింది. సీబీఐ అభియోగ పత్రాన్ని దాఖలు చేశాక ఆరేళ్ల క్రితం కేసు విచారణ మొదలయింది. తీర్పు వెలువరించేరోజు నిందితులంతా హాజరుకావాలని ప్రత్యేక న్యాయమూర్తి ఒ.పి. సైనీ ఆదేశించారు. టెలికాం శాఖ మాజీ మంత్రి రాజా, డీఎంకే ఎంపీ కణిమొళి సహా అనేకమంది ఈ కేసులో నిందితులు.



నాడు రాళ్లు విసిరింది.. నేడు సంరక్షకురాలైంది..

ఒకప్పుడు భద్రతా సిబ్బందిపై రాళ్లు విసిరిన యువతి, ప్రస్తుతం ఫుట్‌బాల్ టీమ్ సంరక్షకురాలిగా వ్యవహరిస్తున్న విచిత్రమిది. చిత్రంలో బాణం గుర్తు గల యువతి పేరు అఫ్సన్ ఆషిక్. ఏప్రిల్ 24, 2017న శ్రీనగర్‌లో భద్రతా సిబ్బందిపై రాళ్లు విసిరింది. ప్రస్తుతం జమ్ముకశ్మీరు అఖిల మహిళా ఫుట్‌బాల్ టీమ్ సంరక్షకురాలిగా కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలసి దిల్లీలో బృందఫొటోకు ఫోజు ఇచ్చింది.

కమల వికాసమా.. హస్తగతమా!

- గుజరాత్‌లో హోరాహోరీ
- ఆసక్తి రేకెత్తిస్తున్న సర్వేల ఫలితాలు



దిల్లీ: పేరుకు అవి గుజరాత్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలే అయినా ఇప్పుడు దేశవ్యాప్తంగా అందరి దృష్టీ అక్కడే ఉంది. దానికి కారణం అది ప్రధానమంత్రి నరేంద్రమోదీ సొంత రాష్ట్రం కావడమే కాకుండా చాలా ఏళ్లుగా భాజపా కంచుకోటగా కొనసాగుతూ రావడమే. పెద్దనోట్ల రద్దు, వస్తు-సేవల పన్ను (జీఎస్‌టీ) అమలు తర్వాత ప్రజల్లో భాజపా పట్ల ఎలాంటి భావన ఉందో తెలుసుకునేందుకు ఈ ఎన్నికలను ఒక కొలమానంగా రాజకీయ విశ్లేషకులు తీసుకుంటున్నారు. దీనికి తోడు ప్రజానాడి తెలుసుకునేందుకు వివిధ మాధ్యమాలు చేస్తున్న ప్రయత్నంలో ఒక్కోసారి ఒక్కో విధమైన ఫలితాలు వెలువడుతూ ఉత్కంఠను మరింత పెంచుతున్నాయి. మొదట్లో భాజపా సులభంగా గట్టెక్కేస్తుందని చెబుతూ వచ్చిన 'లోక్‌నీతి- సీఎస్‌డీఎస్- ఏబీపీ న్యూస్' సర్వే ఇప్పుడు తాజాగా భాజపా 100 లోపు స్థానాలకే పరిమితమవుతుందనీ, కాంగ్రెస్ కూడా దగ్గరదగ్గరగా వస్తుందనీ అంచనా వేయడం విశేషం. కాంగ్రెస్ మెరుగుదల ఏకంగా విజయం సాధించడానికి అవసరమైన స్థాయిలో ఉందా, లేదా గట్టిపోటీ వరకే పరిమితమవుతుందా అనేది ఈ నెల 18న తేలిపోనుంది.

3 విడతలుగా లోక్‌నీతి-సీఎస్‌డీఎస్-ఏబీపీ అంచనాలు..

పార్టీ	ఆగస్టు	సెప్టెంబరు	అక్టోబరు	తాజాఅంచనాలు
భాజపా	144–152	148	113–121	91–99
కాంగ్రెస్	26–32	29	58–64	78–86
ఇతరులు	3–7	–	1–7	3–7

ఏ సర్వే ఏం చెబుతోంది?

పార్టీ	టైమ్స్‌నౌ–వీఎంఆర్ అక్టోబరు	ఇండియాటుడే–యాక్సిస్ అక్టోబరు	ఇండియాటుడే–యాక్సిస్ నవంబరు
భాజపా	126	118	115–125
కాంగ్రెస్	55	61	57–65

ఓట్ల శాతాల్లో సమానమే: లోక్‌నీతి– సీఎస్‌డీఎస్– ఏబీపీ న్యూస్ సర్వే

గుజరాత్ శాసనసభ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన భాజపా, కాంగ్రెస్‌ల మధ్య పోటీ నువ్వా-నేనా అన్నట్లుగా ఉందని 'లోక్‌నీతి-సీఎస్‌డీఎస్-ఏబీపీ న్యూస్' తాజా అంచనాలు చెబుతున్నాయి. ఇంతవరకు మూడు విడతలుగా ఈ సంస్థలు ఓటర్ల నుంచి అభిప్రాయాలు తీసుకున్నాయి. రెండు పార్టీలకూ సమానంగా 43% వంతున ఓట్లు పడతాయని ప్రస్తుత అంచనాలు రావడంతో పరిస్థితి మరింత ఆసక్తికరంగా మారింది. అయితే గెలుచుకునే స్థానాల విషయంలో భాజపా కొంతమెరుగ్గా ఉంది. 182 అసెంబ్లీ స్థానాలకు గాను భాజపా 91-99, కాంగ్రెస్ 78-86 సాధించవచ్చని అంచనా వేసింది. ఇవే సంస్థలు ఆగస్టులో చేపట్టిన సర్వేలో భాజపా 150కి పైగా.. కాంగ్రెస్ 30 వరకు స్థానాలు సాధిస్తాయని అంచనావేశాయి. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీల ప్రతికూల ప్రభావం భాజపాపై ఉన్నట్లు సర్వే అభిప్రాయపడింది. గత నెలలో జీఎస్టీ రేట్లలో మార్పులు చేసినప్పటికీ ఎక్కువ మందిలో అసంతృప్తి ఉన్నట్లు వెల్లడించింది. రైతుల్లో నెలకొన్న అసంతృప్తి కూడా కాంగ్రెస్ పుంజుకోవడానికి దోహదపడినట్లు పేర్కొంది. తాజా అంచనాల్లో- ఉత్తర, దక్షిణ గుజరాత్ ప్రాంతాల్లో కాంగ్రెస్ మెరుగ్గా ఉంది. సౌరాష్ట్ర, మధ్య గుజరాత్ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. సంప్రదాయ పట్టణ-గ్రామీణ ప్రాంతాల్లో రెండు పార్టీలకూ మిశ్రమ ఫలితాలు కనిపిస్తుండగా.. పట్టణాల్లో భాజపాదే పైచేయిగా ఉంది. పల్లెల్లో కాంగ్రెస్ కొంత ముందంజలో ఉంది.

'యువ' కమలం..

ఓటర్ల వయసుల పరంగా విశ్లేషిస్తే 18-29 ఏళ్ల యువ ఓటర్లు భాజపా పట్ల ఆసక్తి చూపుతుండగా.. 30-39, 40-59 వయసుల ఓటర్లలో స్వల్పంగా కాంగ్రెస్ వైపు మొగ్గు కనిపిస్తోందని 'లోక్‌నీతి- సీఎస్‌డీఎస్- ఏబీపీ న్యూస్' సర్వే తెలిపింది. వయోధికులు అటూ-ఇటుగా ఉన్నారు. పోల్ సర్వే అంచనాల మేరకు 2014 లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు ఓటేసిన వారిలో 54% మంది ఇంకా 'మంచి రోజులు' (అచ్చే దిన్) రాలేదని భావిస్తున్నారు. 2012 ఎన్నికల్లో భాజపా 115, కాంగ్రెస్ 61 స్థానాలను సాధించాయి. టైమ్స్ నౌ-వీఎంఆర్ ఇటీవల నిర్వహించిన సర్వేలో భాజపా 52%, కాంగ్రెస్ 37% ఓట్లు సాధిస్తాయని తేలింది.

మాఫియా వలలో మహాత్ముని నేల

- పోర్‌బందర్‌లో గూండాలదే రాజ్యం

అహ్మదాబాద్ నుంచి ఈనాడు ప్రత్యేక ప్రతినిధి

పోర్‌బందర్.. ఆ మాట వింటే చాలు మేను పులకరిస్తుంది. మహాత్మాగాంధీ జీవితం కళ్లముందు కదులుతుంది. అక్కడికి వెళ్లి చూస్తే మాత్రం ఒళ్లు జలదరిస్తుంది. ఇప్పుడది మాఫియా ముఠాల యుద్ధభూమిగా మారింది. శాంతికి నిలయంగా ఉండాల్సిన ప్రదేశంలో హింస రాజ్యమేలుతోంది. ప్రస్తుత ఎన్నికల్లో మాఫియా నాయకులే పోటీలో ఉన్నారు. పార్టీలు కేవలం వారికి కేవలం ముసుగు మాత్రమే. గనులు, రవాణా రంగాలపై ఆధిపత్యం సంపాదించడం, పోర్‌బందర్ నౌకాశ్రయానికి వచ్చే నౌకల నుంచి డబ్బులు గుంజడమే ఈ మాఫియాల కుటుంబ వ్యాపారం. పోర్‌బందర్ జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీరి మాటే వేదంగా మారింది.

మాఫియాకు కులం తోడు..

పోర్‌బందర్‌లో మాఫియా ముఠాలకు 1950లోనే బీజం పడింది. తన మిల్లులో కార్మికులు చేసిన సమ్మెను అణచివేయడానికి నానాజీ మెహతా అనే వ్యాపారి దేవు వఘేల అనే గూండాను నియమించుకున్నాడు. కార్మికుల తరపున పోరాడుతున్న శర్మన్ జడేజా అతన్ని జీపుతో తొక్కించి చంపించాడు. వఘేలది కోలీ కులం, జడేజాది మెహర్ కులం కావడంతో అనంతరం కాలంలో ఇది కుల ఘర్షణకు దారి తీసింది. 1987లో కోలీ కులానికి చెందిన గ్యాంగ్‌స్టర్ జీవా కంభాట్ ముఠా చేతిలో శర్మన్ జడేజా హత్యకు గురయ్యాడు. మెహర్ ముఠా బాధ్యతలను జడేజా భార్య సంతోక్‌బెన్ స్వీకరించింది. తన భర్త హత్యకు బాధ్యులైన 14 మందిని చంపించింది. ఆమె కథ ఆధారంగా షబానా ఆజ్మీ ప్రధాన నటిగా 'గాడ్ మదర్' అనే సినిమా తీశారు. 2011లో సంతోక్‌బెన్ మరణించడంతో పెద్ద కుమారుడు కంధాల్ జడేజా ముఠా బాధ్యతలు చేపట్టాడు.



సంతోక్‌బెన్

120 మంది సాయుధులతో ప్రచారం



కంధాల్ జడేజా

కంధాల్ జడేజా గత ఎన్నికల్లో పోర్‌బందర్ జిల్లాలోని కుటియానా నియోజకవర్గం నుంచి ఎన్‌సీపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అదే నియోజకవర్గం నుంచి అదే పార్టీ తరపున పోటీలో ఉన్నారు. ఆయనకు కిళ్లీ నమలడం తప్ప మరో దురలవాటు లేదు. మీడియా ముందు రావాలంటే మహా సిగ్గు. కానీ అతనిపై 525 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ప్రత్యర్థులూ తక్కువ తినలేదు. కోలీ వర్గానికి చెందిన ముఠాకు భాజపా ఎంపీ విఠల్ రాదాడియా మద్దతు ఉంది. కుటియానాలో భాజపా అభ్యర్థిగా గ్యాంగ్‌స్టర్ భీమా ఓడెద్రా కుమారుడు లక్ష్మణ్ ఓడెద్రా పోటీ చేస్తున్నారు.



బాబు బొఖారియా

మహాత్ముని జన్మస్థలిలో..

పోర్‌బందర్‌లో భాజపా అభ్యర్థిగా బాబు బొఖారియా రంగంలో ఉన్నారు. అక్రమంగా సున్నపురాయి గనులను తవ్వుతున్నారన్న కేసులు ఆయనపై ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా అర్జున్ మోద్వాడియా పోటీ చేస్తున్నారు. ఆయనకు మాఫియాతో ప్రత్యక్ష సంబంధాలు లేకున్నా ఆయన అన్నయ్య నకుల్ 2001లో మాఫియా చేతిలో హతమవడం గమనార్హం.

ఇక్కడ పుట్టడమే తప్పయింది!

మహాత్ముని జన్మస్థానంలో ఇలా చేయొచ్చా అని భాజపా అభ్యర్థి లక్ష్మణ్ ఓడెద్రా అనుచరుడు మౌలిక్ దస్వాల్‌ను ప్రశ్నించినప్పుడు ఇక్కడ పుట్టడం తప్పయింది. వేరే చోటయితే విస్కీ, బీరు సులువుగా తాగగలిగేవారం. పేకాట ఆడేవారం' అని అన్నాడు. పుట్టిన గడ్డపై మహాత్ముని సిద్ధాంతాలకు దక్కుతున్న గౌరవం ఇదీ!

ఆలయాల చుట్టూ రాజకీయాలు!

- పాటిదార్ల రాజకీయ కంచుకోటలు ఆ మందిరాలు

రాజ్‌కోట్: గుజరాత్ శాసనసభ ఎన్నికల్లో ప్రస్తుతం రెండు ప్రముఖ ఆలయాలపై అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. పాటిదార్ వర్గాల సంఖ్యాబలానికి.. దీక్షాదక్షతలకు ప్రతీకలుగా భావించే రాజ్‌కోట్‌లోని ఖోదల్‌ధామ్, మెహసనా జిల్లాలోని ఉమియా ధామ్ ఆలయాలను రాజకీయ అధికార కేంద్రాలుగా పేర్కొనవచ్చు. వీటిని పాటిదార్‌లలోని ల్యూవా... కడవా వర్గం వారు నెలకొల్పారు. ఈ ఆలయాల ద్వారా రెండు పాటిదార్ వర్గాలు కూడా భాజపా ప్రభావానికి వెలుపల తమదైన అధికార కేంద్రాన్ని నిర్మించుకున్నాయి. ఏర్పాటై కొంతకాలమే అయినప్పటికీ... పాటిదార్లలోని ఆ రెండు వర్గాలకూ అధికార కేంద్రాలుగా ఎదిగాయి. ఖోదల్‌ధామ్ ఆలయ ట్రస్టీలిద్దరు కాంగ్రెస్ టిక్కెట్లపైన... మరో వ్యక్తి భాజపా అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. ప్రచారానికి వచ్చిన వివిధ పార్టీల రాజకీయనాయకులు ఆయా ఆలయాల ట్రస్టీలను, ఛైర్మన్‌లను కలవడం గమనార్హం. సంచలన ఆందోళననే నిర్వహించిన హార్దిక్ పటేల్... ఇప్పుడు రాజకీయ గెలుపుద్వారానే తన లక్ష్యాన్ని సాధించాలనుకుంటూ ఉన్నారు.

వారసుడు.. పెరిగిన దూకుడు

- 11న రాహుల్ పట్టాభిషేక ప్రకటన

దిల్లీ: ఎట్టకేలకు కాంగ్రెస్ పగ్గాలను రాహుల్ గాంధీ చేపట్టడానికి రంగం సిద్ధమవుతోంది. అయిదేళ్ల క్రితం జయపురలో జరిగిన సమావేశంలో 'అధికారమంటే విషం సుమా' అని చెబుతూనే పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఆయనకు ఉపాధ్యక్ష పదవిని కట్టబెట్టారు. భావోద్వేగం నడుమ ఆ బాధ్యతలు చేపట్టిన యువనేత ఇప్పుడా విషపాత్రను తీసుకునేందుకు సిద్ధపడాల్సి రావడం విశేషం..! ఇంతకాలం తల్లి నిర్వర్తించిన బాధ్యతల్ని వచ్చేవారం తనయుడు చేపట్టబోతున్నారు. పెద్ద బాధ్యతల్ని తీసుకునేందుకు ముందుకు రాకపోవడంతో రాహుల్‌ను గతంలో పప్పూ అంటూ విమర్శకులు ఎద్దేవా చేస్తూ వచ్చారు.

నెహ్రూ–గాంధీ కుటుంబంలో ఆరో వ్యక్తి

మోతీలాల్ నెహ్రూ మొదలుకొని కాంగ్రెస్ పగ్గాలను చేపట్టిన గాంధీ-నెహ్రూ వంశస్థుల్లో రాహుల్ ఆరోవ్యక్తి అవుతారు. అదే కుటుంబంలో ఒకరి తర్వాత ఒకరు చొప్పున పార్టీ సారథ్య బాధ్యతల్ని నిర్వహిస్తున్నందువల్ల ఆ పదవిని యువనేత చేపట్టబోవడం ఆశ్చర్యపరిచే పరిణామమైతే కాదు. దిల్లీ, ఫ్లోరిడా, కేంబ్రిడ్జిలలో రాహుల్ చదువుకున్నారు. లండన్‌లో మూడేళ్లపాటు పనిచేశారు. స్వదేశానికి తిరిగి వచ్చాక రాజకీయాలపై దృష్టి సారించారు. 2004లో మొదటిసారిగా అమేఠీ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజకీయ పదకేళిలో పైకి వచ్చేందుకు మొదటి నుంచీ ఆయన కొంత తటపటాయింపు ధోరణినే కనపరుస్తూ వచ్చారు. ఎటూ తేల్చుకోలేకపోతున్నట్లే కనిపించేవారు. మధ్యమధ్యలో రైతుల సమస్యలు వంటి అంశాలను తీసుకున్నా, విరామం కోసమంటూ అకస్మాత్తుగా విదేశాలకు వెళ్లిపోవడం ద్వారా విమర్శల్ని ఎదుర్కొన్నారు. 2015లో ఏకంగా 56 రోజులు ప్రవాసంలో గడిపారు. జూన్‌లో వచ్చే తన పుట్టినరోజు సమయంలో, మళ్లీ ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా కూడా ఆయన పర్యటనలకు వెళ్తూ ఉంటారు. ఇంత కాలం ఇది కొనసాగినా, అధ్యక్ష బాధ్యతల్ని చేపట్టాక మాత్రం సాధ్యం కాకపోవచ్చు.



కచ్ జిల్లా అంజర్ వద్ద నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న బాలికలతో సరదాగా ఫొటో దిగిన రాహుల్‌గాంధీ

రాష్ట్రాల ఎన్నికలే తొలి పరీక్ష

గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు రాహుల్‌కు తొలిపరీక్ష కానున్నాయి. ఈ ఈ నెల 18న వెలువడనున్న ఫలితాలపై ఆయన మునుపటికంటే ఎక్కువ విశ్వాసంతోనే ఉన్నారు. గుజరాత్‌లో విజయం సాధించినా, కనీసం చెప్పుకోదగ్గ సంఖ్యలో సీట్లు తెచ్చుకోగలిగినా పార్టీపై ఆయన ముద్ర గట్టిగానే పడనుంది. ఆయన ఉపాధ్యక్షుడయ్యాక జరిగిన ఎన్నికల్లో ఎక్కడా పార్టీకి అనుకూలంగా ఫలితాలు రాలేదనే చెప్పాలి. ప్రస్తుతం పంజాబ్, పుదుచ్చేరి, మేఘాలయా, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలో మాత్రమే కాంగ్రెస్ అధికారంలో ఉంది. మునుపటితో పోలిస్తే రాహుల్ ఇప్పుడు చొరవగా కనిపిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో దూకుడు పెంచారు. తరచూ ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. గబ్బర్‌సింగ్ టాక్స్ వంటి ఆకట్టుకునే నినాదాలను అందుకుంటున్నారు. తాను శివభక్తుడినని చెప్పుకొంటున్నారు. కాంగ్రెస్ అంటే మైనార్టీలకు అనుకూల పార్టీ అనే ముద్రను కొంత సరిచేసే ప్రయత్నంలో పడ్డారు. రాహుల్ మాటల్ని భాజపా తీవ్రంగానే తీసుకొంటోంది. తనను రుజువు చేసుకోవాల్సిన బాధ్యత ఇప్పుడాయనపై పడింది.

బరిలో ఒకరే

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీలోఉన్న ఏకైక వ్యక్తి రాహులేనని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముళ్లపల్లి రామచంద్రన్ మంగళవారం వెల్లడించారు. రాహుల్‌ను అధ్యక్షుడిగా ప్రతిపాదిస్తూ 89 సెట్ల నామినేషన్లు వచ్చాయని.. అవన్నీ చెల్లుబాటయ్యేవేనని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 11 చివరి తేదీ కావడంతో అధ్యక్షుడిగా రాహుల్ ఎన్నికను అదేరోజు లాంఛనప్రాయంగా ప్రకటించే అవకాశముంది.

ఇదేం విజ్ఞప్తి!

- 2019 జులై వరకూ విచారణ చేయకూడదా?
- అయోధ్య కేసులో సిబల్ అభ్యర్థనపై సుప్రీం స్పందన
- వచ్చే ఏడాది ఫిబ్రవరి 8కి కేసు వాయిదా

దిల్లీ: రామ జన్మభూమి-బాబ్రీ మసీదు వివాదంపై దాఖలైన పిటిషన్లను విచారణ సందర్భంగా మంగళవారం సుప్రీంకోర్టులో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికలయ్యే వరకూ వాయిదా వేయాలన్న సున్నీ వక్ఫ్ బోర్డు తదితరుల విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. తదుపరి విచారణను వచ్చే ఏడాది ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది. అయోధ్యలో వివాదాస్పద భూమిని సున్నీ వక్ఫ్‌బోర్డు, నిర్మోహీ అఖాడా, రామ్ లల్లాలు సమానంగా పంచుకోవాలంటూ 2010లో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 14 అప్పీళ్లు దాఖలయ్యాయి. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్ర నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. రామమందిర మూలవిరాట్టు రామ్‌లల్లా విరాజ్‌మాన్ తరపు న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్‌ను వాదనలు వినిపించాలని ధర్మాసనం సూచించింది. వెంటనే నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సున్నీ వక్ఫ్‌బోర్డు, బాబ్రీ మసీదు కార్యాచరణ కమిటీ తరపు న్యాయవాదులు.. విచారణ ప్రక్రియ నుంచి వాకౌట్ చేస్తామని స్పష్టంచేశారు. ఈ కేసు సున్నితత్వం, దేశ లౌకికత్వం, రాజకీయాలపై పడే ప్రభావాన్ని దృష్టిలోపెట్టుకొని విచారణను ఐదుగురు లేదా ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి నివేదించాలని కపిల్ సిబల్, రాజీవ్ ధావన్ వంటి సీనియర్ న్యాయవాదుల విజ్ఞప్తి చేశారు. దీన్ని ప్రధాన న్యాయమూర్తి తిరస్కరించారు. వక్ఫ్‌బోర్డు తరపున వాదనలు వినిపించిన సిబల్ స్పందిస్తూ.. "కనీసం విచారణను 2019 జులైకి వాయిదా వేయండి. ఆ తర్వాత మేం ఎలాంటి వాయిదాలు కోరబోం. న్యాయం జరగడమే కాదు.. జరిగినట్లుగా కూడా కనిపించాలి" అని విజ్ఞప్తి చేశారు. ఇదేం అభ్యర్థనంటూ ధర్మాసనం దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. మరో పిటిషనర్ తరపు న్యాయవాది దుష్యంత్ దవే మాట్లాడుతూ.. ఈ కేసులో విచారణకు ఎందుకంత హడావుడి అని ప్రశ్నించారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. "గత ఏడేళ్లుగా ఈ కేసుపై విచారణ జరగలేదు కాబట్టి.. అసలు విచారణే జరగకూడదన్నదే మీ ఉద్దేశమా" అని వ్యాఖ్యానించింది. అంతకుముందు సిబల్ మాట్లాడుతూ.. ఈ కేసులో రికార్డులు 19వేల పేజీలతో కూడుకొని ఉన్నాయని చెప్పారు. అందువల్ల వాదనల సమర్పణ పూర్తికాలేదన్నారు. తమకు సమయం కావాలని కోరారు.

'రామజన్మభూమి'పై కాంగ్రెస్ వైఖరి చెప్పాలి

అహ్మదాబాద్: రామజన్మభూమి వివాదంపై కాంగ్రెస్ వైఖరి స్పష్టం చేయాలని భాజపా అధ్యక్షుడు అమిత్‌షా మంగళవారం డిమాండ్‌చేశారు. ఆ పార్టీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్నారు.

ఆలోచనాపరుల జాబితాలో కమలా హ్యారిస్‌కు అగ్రస్థానం



వాషింగ్టన్: 'ప్రపంచ అత్యుత్తమ ఆలోచనాపరుల జాబితా'లో.. భారతీయ అమెరికన్ కమలా హ్యారిస్ అగ్రస్థానం సాధించారు. ప్రఖ్యాత 'ఫారిన్ పాలసీ' మ్యాగజైన్ 2017కు 50 మంది పేర్లతో ఈ జాబితాను ప్రకటించింది. అమెరికాలో ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీకి కమలా ఆశాజ్యోతిగా నిలిచారంటూ మ్యాగజైన్ వర్ణించింది. ప్రస్తుతం కమలా కాలిఫోర్నియా రాష్ట్రానికి సెనేటర్‌గా ఉన్నారు. భారత సంతతికి చెందిన హాస్యకారుడు హసన్ మిన్హాజ్, రాజకీయ నాయకురాలు నిక్కీ హేలీలు ఈ జాబితాలో చోటు సంపాదించారు. అంతర్జాతీయ వ్యవహారాల పట్ల అమెరికా సంప్రదాయ దార్శనికతను హేలీ కాపాడుతున్నారని 'ఫారిన్ పాలసీ' కొనియాడింది. ఐరాసకు అమెరికా రాయబారిగా నియమితురాలైన హేలీ.. అధ్యక్ష కేబినెట్‌లో సభ్యత్వం దక్కించుకున్న తొలి భారతీయ అమెరికన్‌గా ఘనత సాధించారు.

అనర్హత పిటిషన్లపై 3 నెలల్లో నిర్ణయించాలి

- జేడీయూ ఎంపీలపై వేటు కేసులో వెంకయ్యనాయుడు

ఈనాడు, దిల్లీ: చట్టసభల సభ్యుల పార్టీ ఫిరాయింపు కేసుల్లో సభాపతులు మూడు నెలల్లో నిర్ణయం వెలువరించాలని రాజ్యసభాధ్యక్షుడు ఎం. వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. జేడీ(యు) సభ్యులు శరద్‌యాదవ్, అలీ అన్వర్ అన్సారీలను పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హులుగా ప్రకటిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీచేసిన ఆయన ఇలాంటి ఉదంతాల్లో సభాపతులు వ్యవహరించాల్సిన తీరును నిర్దేశించేలా అభిప్రాయాలు వెల్లడించారు. 'రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ కింద సభ్యుల అనర్హతలపై దాఖలు చేసిన పిటిషన్లపై సకాలంలో నిర్ణయం తీసుకోవడం లేదని కొందరు సభాపతుల తీరుపై విస్తృతస్థాయి విమర్శలున్నాయి. వారు అనవసరంగా కాలయాపన చేస్తున్నట్లు సుప్రీంకోర్టు కూడా అభిప్రాయపడింది. సభాపతులు ఇలాంటివాటిని ఎంతోకాలం నానబెట్టడం మంచిదికాదు. అనర్హత వేటుకు అర్హత ఉన్న వ్యక్తుల సభ్యత్వాన్ని కాపాడటానికో, అలాంటి వ్యక్తుల మద్దతుతో ప్రభుత్వాలను నిలబెట్టడానికో ప్రయత్నించడం సబబుకాదు. చట్టప్రకారం వాదన చెప్పుకొనే అవకాశం సభ్యులకు ఇచ్చి మూడునెలల్లో నిర్ణయం తీసుకోవాలన్నది నా అభిప్రాయం. దాని వల్ల రాజకీయ ఫిరాయింపుల జాడ్యాన్ని సమర్థవంతంగా అరికట్టడానికి వీలవుతుంది. ఈ రెండు కేసుల్లో వాద, ప్రతివాదుల వాదనలను పరిగణలోకి తీసుకున్న తర్వాతే ఇద్దరిపై అనర్హత వేటు వేస్తున్నా' అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఇలాంటి కేసులను సభా హక్కుల కమిటీకి ప్రతిపాదిస్తే అది ప్రాథమిక విచారణ జరిపి తుది నివేదిక సమర్పించడానికి సమయం పడుతుందన్నారు.

సభాహక్కుల సంఘానికి నివేదించాల్సింది: ఏచూరి

జేడీయూ సభ్యులు శరద్‌యాదవ్, అన్వర్ అలీలపై అనర్హతవేటు వేస్తూ రాజ్యసభాధ్యక్షుడు వెంకయ్యనాయుడు తీసుకున్న నిర్ణయం దురదృష్టకరమని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వ్యాఖ్యానించారు. ఈ అంశాలను సభా హక్కుల సంఘానికి నివేదించి ఉండాల్సిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయ రాజకీయ వ్యవస్థలో శరద్‌యాదవ్ అత్యంత సీనియర్ సభ్యుడనీ, దానిని పరిగణనలో తీసుకొని నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని వెంకయ్యనాయుడికి విజ్ఞప్తి చేశారు.

ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలి: ఉపరాష్ట్రపతి

దేహ్రాదూన్: ప్రాథమిక విద్య తప్పనిసరిగా మాతృభాషలోనే ఉండాలని ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు మంగళవారం నాడిక్కడ పేర్కొన్నారు. చిన్నారుల్లో తమ అమ్మభాష పట్ల ఓ రకమైన గౌరవాన్ని పెంపొందించేందుకు ఈ చర్య అవసరమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మాతృభూమిని... తల్లిభాషను ఎట్టిపరిస్థితుల్లోనూ మరువ రాదన్నారు. ఇక్కడి స్వామి రామ హిమాలయన్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి మాట్లాడారు. రకరకాల భాషలను నేర్చుకోవడంలో తప్పేమీ లేదనీ... అయితే, మాతృభాషను గౌరవించుకోవాలనీ అన్నారు.

'ప్రయాణ నిషేధాని'కి అమెరికా సుప్రీం పచ్చజెండా

- విచారణ పెండింగ్‌లో ఉండగా అమలుకు అనుమతి

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆ దేశ సుప్రీంకోర్టులో పెద్ద విజయం దక్కింది. తుదితీర్పు వెలువడేలోగా.. ఆరు ముస్లిం మెజార్టీ దేశాలపై ట్రంప్ జారీచేసిన 'ప్రయాణ నిషేధాన్ని' పూర్తిస్థాయిలో అమలు చేసుకోవచ్చని న్యాయస్థానం పేర్కొంది. 7-2 మెజార్టీతో న్యాయమూర్

సెన్సెక్స్	నిఫ్టీ	రూపాయి	బంగారం	వెండి	ముడి చమురు
32802 ▼ 67	10118 ▼ 09	64.38 ▼ 01 పైసలు (ఒక అమెరికా డాలరుకు)	29245 ▲ 30 రూ.లలో (ముంబయిలో 10 గ్రా. 99.9 స్వచ్ఛత)	37710 ▼ 20 రూ.లలో (ముంబయిలో కిలో)	63.07 ▲ (బ్రెంట్ ధర డాలర్లలో)



ప్రధాన ప్రపంచ మార్కెట్లు

సూచీ	ముగింపు	లాభం-/నష్టం-
డోజోన్స్	24,241	−49
నాస్‌డాక్	6,796	+20
నిక్కీ 225 (జపాన్)	22,622	−85
హాంగ్‌సెంగ్ (హాంకాంగ్)	28,843	−295
స్ట్రెయిట్స్ టైమ్స్ (సింగపూర్)	3,438	−00
షాంఘై(చైనా)	3,304	−07
ఎఫ్‌టీఎస్‌ఈ (బ్రిటన్)	7,327	−11
డాక్స్ (జర్మనీ)	13,049	−10


డోజోన్స్, నాస్‌డాక్ సూచీలు అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు).

విదేశీ మారకపు రేట్లు

(థామస్ కుక్) (రూ.లలో)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలరు	58.46	67.79
పౌండ్ స్టెర్లింగ్	78.71	91.30
యూరో	69.41	80.51
జపనీస్ యెన్/100	51.94	60.24
ఆస్ట్రేలియా డాలరు	44.65	51.67
సింగపూర్ డాలరు	43.44	51.45
థాయ్ బాత్/100	179.51	214.68
బహ్రెయిన్ దీనార్	158.33	181.44
కువైట్ దీనార్	175.80	218.84
ఒమన్ రియాల్	155.16	177.38
సౌదీ రియాల్	15.54	18.43
యూఏఈ దిర్హమ్	15.91	18.60
మలేషియా రింగిట్	14.12	17.36





రిలయన్స్ పవర్‌కు 583 మి. డాలర్ల రుణం

దిల్లీ: బంగ్లాదేశ్‌లో కంపెనీకి చెందిన 750 మెగావాట్ల విద్యుత్ ప్లాంటు, ఎల్ఎన్‌జీ టర్మినల్ ప్లాంటును అభివృద్ధి చేయడం కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్(ఏడీబీ) నుంచి 583 మిలియన్ డాలర్ల(రూ.3748 కోట్లు) విలువైన రుణం, పాక్షిక నష్టభయ హామీని పొందినట్లు రిలయన్స్ పవర్ తెలిపింది. ఆ మేరకు ఏడీబీ బోర్డు అంగీకరించినట్లు కంపెనీ బీఎస్‌ఈకిచ్చిన సమాచారంలో వెల్లడించింది. ఢాకాకు సమీపంలోని మేఘ్నాఘాట్‌లో ఒక విద్యుదుత్పత్తి ప్లాంటు, చిట్ట గాంగ్‌లోని కుతుబ్దియా ఐలాండ్ సమీపంలో ఒక ఎల్ఎన్‌జీ టర్మినల్‌ల వల్ల బంగ్లాదేశ్‌లో ఇంధన మౌలిక వసతులు మెరుగవుతాయని ఏడీబీ పేర్కొంది. ఏడీబీ అందించిన ఆర్థిక ప్యాకేజీలో విద్యుదుత్పత్తి ప్లాంటుకు, ఎల్ఎన్‌జీ టర్మినల్‌లకు రుణాలతో పాటు పాక్షిక నష్టభయ హామీలు కలిసి ఉన్నాయి. మొత్తం ప్రాజెక్టు వ్యయం 1 బిలియన్ డాలర్లు(రూ.6500 కోట్లు)గా ఉండొచ్చని అంచనా.

రాణే హోల్డింగ్స్ లాభం రూ.37 కోట్లు

చెన్నై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రాణే గ్రూప్ సంస్థ రాణే హోల్డింగ్స్ ఏకీకృత ప్రాతిపదికన రూ.37.50 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ రూ.97.95 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇక మొత్తం ఏకీకృత ఆదాయం రూ.567.31 కోట్ల నుంచి రూ.562.03 కోట్లకు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబరు)లో కంపెనీ నికర లాభం రూ.116.94 కోట్ల నుంచి రూ.73.48 కోట్లకు తగ్గింది. ఇక మొత్తం ఆదాయం రూ.1,104.26 కోట్ల నుంచి రూ.1,100.64 కోట్లకు చేరింది. 'మార్కెట్ పరిస్థితులను రాణే గ్రూప్ సంస్థలు సద్వినియోగం చేసుకుని మెరుగైన ఆదాయ వృద్ధి సాధించాయి. బలమైన నిర్వహణ పనితీరుతో లాభదాయకతను మెరుగుపరుచుకున్నాయి' అని రాణే హోల్డింగ్స్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.గణేశ్ తెలిపారు.

బీఎస్‌ఈలో షేరు 7.49 శాతం లాభంతో రూ.1917.50 వద్ద ముగిసింది.

నిరాశపరచిన డిష్ టీవీ

దిల్లీ: సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికంలో డైరెక్ట్ టూ హోమ్ సేవలందించే సంస్థ డిష్ టీవీ ఏకీకృత ప్రాతిపదికన రూ.17.87 కోట్ల నికర నష్టాన్ని చవిచూసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ రూ.68.96 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇక మొత్తం కార్యకలాపాల ఆదాయం రూ.779.28 కోట్ల నుంచి 3.93 శాతం తగ్గి రూ.748.58 కోట్లకు పరిమితమైంది. మొత్తం వ్యయాలు రూ.739.31 కోట్ల నుంచి 5.97 శాతం వృద్ధి చెంది రూ.783.47 కోట్లకు చేరాయి. సమీక్షిస్తున్న త్రైమాసికంలో వినియోగదారు నుంచి వచ్చే సగటు ఆదాయం (ఆర్పు) రూ.149కు బలపడిందని కంపెనీ తెలిపింది. ఆపరేటింగ్ మార్జిన్ 34.09% నుంచి 28.87 శాతానికి తగ్గింది.

బీఎస్‌ఈలో షేరు 1.58 శాతం లాభంతో రూ.80.45 వద్ద ముగిసింది.

కొంటూ.. అమ్మేస్తూ...

- ఆర్‌బీఐ సమీక్ష నేపథ్యంలో మదుపర్ల అప్రమత్తత
- సూచీలకు నష్టాలు



నేడు ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన నిర్ణయాలు వెలువడ నుండటంతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. కీలక రేట్లు యథాతథంగా ఉంచుతుందనే అంచనాలు ఉన్నప్పటికీ.. ద్రవ్యోల్బణం, వృద్ధి తదితరాలపై ఎలాంటి ప్రకటన వస్తుందోనని ముందు జాగ్రత్తతో కొనుగోళ్లకు దూరంగా ఉన్నారు. భారత వృద్ధి రేటు అంచనాను ఫిచ్ రేటింగ్స్ తగ్గించడం కూడా లాభాల స్వీకరణకు దారి తీసింది. నవంబరులో సేవా రంగ వృద్ధి క్షీణించడంతోనూ సెంటిమెంటుపై ప్రతికూల ప్రభావం చూపింది. వీటన్నింటి రీత్యా అమ్మకాల ఒత్తిడి ఎదురుకావడంతో సూచీలకు నష్టాలు తప్పలేదు.

ఆఖర్లో కోలుకొని..

ఉదయం సెన్సెక్స్ 32814.03 పాయింట్ల వద్ద నష్టాలతోనే ప్రారంభమైంది. ఆ తర్వాత కూడా అదే ధోరణిలో చలించి 32682.52 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని చేరింది. రోజులో ఒకటి రెండు సార్లు మినహా మిగిలిన భాగమంతా సూచీ బలహీనంగానే చలించింది. అయితే ఆఖర్లో ప్రధాన షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడంతో నష్టాలు పరిమితమయ్యాయి. చివరకు 67.28 పాయింట్లు కోల్పోయి 32,802.44 వద్ద సెన్సెక్స్ ముగిసింది. నిఫ్టీ కూడా స్వల్పంగా 9.5 పాయింట్లు పోగొట్టుకొని 10,118.25 వద్ద స్థిరపడింది. నిక్కీ (జపాన్), హాంగ్‌సెంగ్ (హాంకాగ్), షాంఘై (చైనా) మార్కెట్లు ప్రతికూలంగా కదలాడటం, యూరోపియన్ మార్కెట్లు బలహీనంగా ప్రారంభమవ్వడం కూడా మన మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది.

హీరో.. విప్రో.. డీలా

సెన్సెక్స్ 30 షేర్లలో 8 మినహా మిగిలినవన్నీ ప్రతికూలంగానే ముగిశాయి. అత్యధికంగా హీరో మోటోకార్ప్ 2.31 శాతం నష్టాన్ని చవిచూసింది. విప్రో (2.29%), టాటా స్టీల్ (1.71%), ఎన్‌టీపీసీ (1.52%), ఓఎన్‌జీసీ (1.52%), డాక్టర్ రెడ్డీస్ (1.37%), పవర్ గ్రిడ్ (1.36%) మేర డీలాపడ్డాయి. బజాజ్ ఆటో, ఎల్‌అండ్‌టీ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌యూఎల్, లుపిన్, కోల్ ఇండియా షేర్లు కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు ఎస్‌బీఐ 1.92%, భారతీ ఎయిర్‌టెల్ 1.18%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.11%, సన్ ఫార్మా 0.52% చొప్పున లాభపడ్డాయి. సెన్సెక్స్ సూచీలు వీటికి అత్యధిక వాటా ఉండటంతో నష్టాలు పరిమితమవ్వడానికి తోడ్పడింది. రంగాల్లో విద్యుత్ సూచీ 1.06% క్షీణించగా.. లోహ (0.85%), భారీ యంత్రపరికరాలు (0.62%), వినియోగ వస్తువులు (0.61%), మౌలిక (0.56%), వాహన (0.52%) ఇదే బాటలో నడిచాయి. మధ్య తరహా కంపెనీల సూచీ 0.41% పెరిగింది. చిన్న తరహా కంపెనీల సూచీ డీలాపడింది.

మార్కెట్ కబుర్లు

- హైదరాబాద్‌కు సమీపంలోని జడ్చర్ల వద్ద ఉన్న **శిల్పా మెడికేర్** ఫార్ములేషన్ల తయారీ యూనిట్లలో తనిఖీలు నిర్వహించిన యూఎస్ఎఫ్‌డీఏ, లోపాలను గుర్తించి 483 ఫారమ్‌ను జారీ చేసింది.
- దాదాపు 75 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు సంప్రదాయేతర విద్యుదుత్పత్తి కేంద్రాలను విక్రయించాలని **ల్యాంకో ఇన్‌ఫ్రాటెక్** యోచిస్తోంది. ఇందుకు బిడ్లను ఆహ్వానించినట్లు తెలుస్తోంది.
- ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో అనుబంధ సంస్థ పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్‌లో వాటా విక్రయించడం ద్వారా **పంజాబ్ నేషనల్ బ్యాంక్** రూ.1,315 కోట్లు సమీకరించింది.
- బిహార్‌లోని కహల్‌గావ్ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఈఎస్‌పీల పునరుద్ధరణ, ఆధునికీకరణ పనుల నిమిత్తం రూ.215 కోట్ల ఆర్డరు దక్కించుకున్నట్లు ప్రభుత్వ రంగ సంస్థ **భెల్** ప్రకటించింది.
- న్యూయార్క్‌లో టెక్నాలజీ పరిశోధన, కే-12 డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాల విస్తరణ కోసం కార్నెల్ టెక్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు **టీసీఎస్** తెలిపింది.

రస్కుల విపణిలోకి స్వీట్ మ్యాజిక్

ఈనాడు, హైదరాబాద్: మిఠాయిలు, బేకరీ ఉత్పత్తులను విక్రయిస్తున్న 'స్వీట్ మ్యాజిక్ ఫుడ్స్' గోధుమలతో తయారు చేసే రస్కుల విక్రయంలోకి అడుగు పెట్టింది. దేశంలో అనేక ప్రాంతాల్లో టీ, కాఫీ పానీయాలతో రస్కులను తినే అలవాటు బాగా పెరుగుతోందని, కొన్ని ప్రధాన బిస్కెట్ కంపెనీలతోపాటు అసంఘటిత రంగంలో ఎక్కువగా విక్రయాలు జరుగుతున్నాయని స్వీట్ మ్యాజిక్ ఫుడ్స్ ఎండీ ఏవీఎస్ వర ప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం దేశీయ రస్కుల మార్కెట్ పరిమాణం రూ.2,500 కోట్ల వరకూ ఉండొచ్చని, ఈ మార్కెట్ ఏడాదికి 25 శాతం చొప్పున వృద్ధి చెందుతోందన్నారు. 2020 నాటికి రస్కుల విపణిలో 10 శాతం వాటాను సొంతం చేసుకోవాలని భావిస్తున్నామని ప్రసాద్ చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ తెలంగాణాల్లో స్వీట్ మ్యాజిక్ రస్కులను విక్రయిస్తున్నామని, మూడు నెలల్లో దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరించనున్నామని లెమన్ సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఎండీ వి.వి.రంగారావు తెలిపారు. స్వీట్ మ్యాజిక్ రస్కుల మార్కెటింగ్, బ్రాండింగ్‌ను ఈ కంపెనీ చేపట్టింది.



స్వీట్ మ్యాజిక్ రస్కులను విడుదల చేస్తున్న దర్శకులు వి.వి.వినాయక్, క్రిష్, వంశీ పైడిపల్లి, స్వీట్ మ్యాజిక్ ఎండీ ఏవీఎస్ వర ప్రసాద్ తదితరులు

ఇష్టమైన వంటకాలను గుర్తించే యాప్

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన భారతీయ వంటకాల (ఫాస్ట్ ఫుడ్) అంకుర కంపెనీ హలో కర్రీ బ్రిటన్‌కు చెందిన ఫుడ్‌అడ్వైజర్ కంపెనీతో చేతులు కలిపి ఒక యాప్‌ను అభివృద్ధి చేస్తోంది. 'కర్రీ అడ్వైజర్' పేరుతో వినియోగదారుల యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని, వినియోగదారుడు తనకు ఇష్టమైన, కేలరీ స్థాయిలు, మధుమేహం, ఆహారపు అలవాట్లను ఇందులో ఉంచితే.. అతనికి కచ్చితంగా సరిపోయే వంటకాలను యాప్ సూచిస్తుందని హలో కర్రీ వ్యవస్థాపకుడు, సీఈఓ రాజు భూపతి తెలిపారు. యాప్‌లో వంటకాలతోపాటు, ఆ వంటకాలను అందించే రెస్టారెంట్లను కూడా గుర్తించవచ్చన్నారు. ఈ యాప్‌ను అభివృద్ధి చేయడానికి ఇప్పటి వరకూ 0.5 మిలియన్ పౌండ్లు ఖర్చు చేశామని, వచ్చే రెండేళ్లలో మరో 1.5 మిలియన్ పౌండ్లు ఖర్చు చేయనున్నామని చెప్పారు. కృత్రిమ మేధ, డేటా ఆధారంగా వినియోగదారులకు ఇష్టమైన వంటకాలను యాప్ గుర్తిస్తుందని, త్వరలో హైటెక్ సిటీలో ప్రత్యేక అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించనున్నామని ఫుడ్ అడ్వైజర్ సీఈఓ కెరాన్ లెస్ తెలిపారు.

నేటి మార్కెట్

నేడు సూచీలు స్వల్ప శ్రేణిలో కదలాడొచ్చు. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షలో కీలక రేట్లను యథాతథంగా కొనసాగించొచ్చని అంచనాలు ఉన్నప్పటికీ.. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. నేడు మధ్యాహ్నం 2.30కు ఆర్‌బీఐ ప్రకటన వెలువడనుంది. ప్రారంభ ట్రేడింగ్‌లో మార్కెట్లు.. అంతర్జాతీయ పరిణామాల నుంచి సంకేతాలు అందిపుచ్చుకోవచ్చు. నేడు నిఫ్టీకి 10080 పాయింట్ల వద్ద బలమైన మద్దతు లభించొచ్చని, 10210 పాయింట్ల దగ్గర నిరోధం ఎదురుకావొచ్చని సాంకేతిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రాబోయే రోజుల్లో ద్రవ్యోల్బణ గణాంకాలు, గుజరాత్ ఎన్నికలు, అమెరికా ఫెడ్ విధాన సమీక్ష సమావేశాలు మార్కెట్లపై ప్రభావం చూపొచ్చని అభిప్రాయపడుతున్నారు. అమెరికా పన్ను సంస్కరణల బిల్లు పురోగతిపై సైతం మదుపర్లు దృష్టి పెట్టొచ్చు. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో నిరాశపరచడంతో డిష్ టీవీ షేర్లు డీలాపడొచ్చు. జడ్చర్లలోని ఫార్ములేషన్ల తయారీ యూనిట్లలో నిర్వహించిన తనిఖీలలో యూఎస్ఎఫ్‌డీఏ 10 లోపాలను గుర్తించడంతో శిల్పా మెడికేర్ షేరు బలహీనపడొచ్చు.

ఎన్ఎస్ఈ

మంగళవారం ముగింపు, క్రితం ముగింపు, ట్రేడింగ్ పరిమాణం (వరుసగా)

నిఫ్టీ 50

ADANI PORT & 388.85 (388.15) 5100915
AMBUJA CEMEN 260.45 (261.10) 2016019
ASIAN PAINTS 1115.00 (1121.00) 702853
AUROBIND PHA 668.95 (673.40) 1579351
AXIS BANK LT 533.15 (534.95) 6167602
BAJAJ AUTO L 3163.90 (3198.70) 272147
BAJAJ FINANC 1707.40 (1675.95) 1109920
BHARTI AIRTE 490.65 (484.30) 3843203
BHARTI INFRA 378.55 (376.50) 2141034
BOSCH LTD 19894.20 (20103.40) 51143
BPCL 500.90 (496.20) 2398200
CIPLA 596.45 (596.70) 979009
COAL INDIA L 265.25 (265.90) 1277351
DR. REDDYS 2209.35 (2242.40) 285781
EICHER MOTOR 28928.80 (29403.70) 76113
GAIL 462.15 (463.15) 1878646
HCL TECH 848.00 (847.95) 990049
HDFC 1679.50 (1680.40) 2444540
HDFC BANK 1820.45 (1834.10) 973340
HERO MOTOCOR 3520.55 (3601.40) 242868
HINDALCO IND 240.05 (239.55) 6775195
HINDUSTAN UN 1261.00 (1268.60) 862459
HPCL 412.00 (412.40) 2792815
ICICI BANK 305.25 (304.25) 8219441
INDIABULLS H 1189.15 (1175.45) 1074991
INDIAN OIL 390.50 (390.55) 1479964
INDUSINDBANK 1665.40 (1650.10) 1217660
INFOSYS LTD 984.35 (985.35) 4988369
ITC 253.85 (255.10) 8991412
KOTAK MAHIND 999.85 (997.95) 1823641
LARSEN & TOU 1209.90 (1217.50) 2139688
LUPIN 808.95 (814.45) 1034003
M&M 1388.20 (1401.00) 1299621
MARUTI SUZIK 8500.40 (8500.80) 213998
NTPC LTD 177.10 (180.20) 7952928
ONGC 178.40 (181.60) 4550575
POWER GRID C 200.30 (202.75) 9835372
RELIANCE IND 913.70 (901.60) 8369174
SBI 319.10 (313.60) 15130931
SUN PHARMA 523.15 (520.75) 3479216
TATA CONSULT 2635.55 (2632.35) 583957
TATA MOTORS 402.25 (403.65) 7144542
TATA STEEL L 675.70 (687.80) 3329151
TECH MAHINDR 465.40 (472.80) 2977968
ULTRATECH 4108.30 (4110.05) 123027
UPL LIMITED 698.75 (711.05) 1783487
VEDANTA LIMI 288.45 (290.05) 6822921
WIPRO 283.45 (289.95) 1858587
YES BANK LTD 308.70 (303.20) 7558058
ZEE ENTERTAI 568.45 (566.20) 1309807

నిఫ్టీ నెక్స్ట్ 50

ABB 1367.70 (1383.90) 23607
ACC 1698.20 (1694.05) 511893
ASHOK LEYLAN 114.05 (116.35) 15039479
AVENUE SUPER 1133.35 (1150.70) 466932
BAJAJ FINSER 5003.65 (5056.80) 154886
BANK OFBAROD 170.00 (170.10) 10343172
BEL 182.10 (180.25) 3813081
BHEL 90.15 (90.75) 4947369
BRITANNIA 4761.85 (4763.25) 100160
CADILA HEALT 424.55 (424.15) 605531
COLGATE PALM 1032.65 (1033.15) 196195
CONTAINER 1290.05 (1296.35) 121011
CUMMINS INDI 869.85 (858.95) 368478
DABUR INDIA 344.05 (341.45) 793096
DLF LIMITED 230.30 (229.00) 7958613
EMAMI LIMITE 1283.15 (1294.55) 41424
GLAXOSMI CON 6097.40 (6096.90) 2202
GLAXOSMI PHA 2483.55 (2464.25) 7183
GLENMARK PHA 544.75 (541.20) 1062651
GODREJ CONSU 976.45 (978.50) 297149
HAVELLS INDI 506.35 (511.90) 714585
HINDUSTAN ZI 295.90 (299.70) 605956
ICICI PRU LI 372.55 (367.95) 669221
IDEA CELLULR 93.60 (93.10) 5477024
INTERGLOBE A 1154.75 (1144.70) 259488
JSW STEEL LT 247.70 (251.85) 2253438
LIC HOUS.FIN 572.75 (570.35) 1222999
MARICO LIMIT 309.75 (312.10) 817017
MCDOWELL 3396.75 (3310.40) 445072
MOTHERSON 361.90 (362.90) 1255230
MRF 66842.75 (66333.10) 9024
NHPC LTD 28.15 (28.40) 2835022
NMDC LTD 132.00 (132.95) 3681394
OIL INDIA 354.40 (360.95) 294685
ORACLE FIN S 3753.55 (3737.00) 36208
P&G HYG&HEAL 9801.60 (9863.45) 2849
PETRONET LNG 249.50 (242.45) 2803832
PIDILITE IND 833.25 (838.80) 259832
PIRAMAL ENTE 2759.40 (2731.00) 139472
PNB 175.95 (173.20) 17498518
POWER FIN CO 119.30 (120.75) 5341144
RURAL ELEC C 152.20 (152.45) 3178754
SAIL 78.25 (77.70) 11077464
SHREE CEMENT 17018.45 (16933.60) 12892
SHRIRAM TRAN 1372.65 (1293.90) 1278062
SIEMENS 1162.00 (1171.55) 123673
SUN TV LTD 857.80 (851.70) 759829
TATA POWER 88.90 (89.85) 4046457
TITAN IND 792.60 (804.55) 1136767
TORRENT PHAR 1285.05 (1295.35) 50766



కోడిగుడ్లు

5వ తేదీకి ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

హైదరాబాద్	410	పరంగల్	410
చిల్లరగా(ఒక గుడ్డు)	4.70	విశాఖపట్నం	388
బెంగళూరు	435	చెన్నై	435
6న		చిత్తూరు	428
విజయవాడ/గోదావరి	388	నమక్కల్	425

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

Ref. C1/392/2017 Dt. 5-12-2017

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం. VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 125, సబ్ రూల్ (1) పనుపరింది)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో వర్ణింపబడిన భూమిలు మరియు వాటి దిక్కులలోని ప్రజా ప్రయోజనార్థమై అవసరమైన ఇతర వివరాలు పరిశీలించిన మీదట, వివరాలు ముద్రణాంకితమై గ్రామము నందుంచిన భూమిలు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు ఆర్.టి.నెం. 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 26వ నిబంధన మరియు నందుంచి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములను పరిశీలన జరిపిన మీదట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి సంతృప్తి మేరకు ఈ క్రింది షెడ్యూలు భూములను ప్రజా ప్రయోజనార్థం వినియోగించుటకు భూసేకరణ నిబంధనలకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోసం నష్ట వారి అవసరమగు ఖర్చుల నిమిత్తం 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 21(1) నిబంధనలనుసరించి చెల్లించుటకు ఆర్థిక సంవత్సరం 2017-18వ సంవత్సరాన్ని కేటాయించినారు. ఈ క్రింది భూమి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) నిబంధనలనుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) నిబంధనలనుసరించి ఈ దిగువ వివరించిన షెడ్యూలులో పొందిన షెడ్యూలు భూములు మరియు సమీపంగా వారి దిక్కులు యు. 11.05 సెంట్లు ఇతర ప్రజా ప్రయోజనార్థమై అవసరమైనవని అందుమూలముగా ప్రకటన చేయుచున్నారు.

షెడ్యూల్

మండలం: చింతలపూడి — గ్రామము: యర్రగుంటపల్లి

క్ర.సం.	పట్టా నెం.	మొత్తం విస్తీర్ణం	భూసేకరణ నుండి విస్తీర్ణం. ఎకరం		ఆ ఖాతా నెం.	పరిహరములు				రెవెన్యు అధికారుల పరిశీలన వివరములు
						తూర్పు	పడమర	పడమర	ఉత్తరం	
1	76/2A2	4.47	0.07	పుంజ	పాదుంపాటి కేశవరెడ్డి తండ్రి వీరారెడ్డి	99	76/2B	76/2B	76/2A1	వర. ఫైర్డ్రాట్
2				పుంజ	పాదుంపాటి పెద్ద చర్ల కేశవరెడ్డి					వర. ఫైర్డ్రాట్
3	77/1B	2.39	0.14	పుంజ	పాదుంపాటి కేశవరెడ్డి తండ్రి వీరారెడ్డి మరియు ఇతరులు	99	77/2	76/2B	77/1A	వర. ఫైర్డ్రాట్
4	78/1B	6.70	0.10	పుంజ	కాదుమడి అండ్రి చర్ల ఆనోపనాయుడు	77	78/2	78	78/1A	వర. ఫైర్డ్రాట్
5	79/1B	0.09	0.03	పుంజ	బీడు చర్లమ్మ పాడు గుగు	79/2	80	79	78	వర. ఫైర్డ్రాట్
6	80/1B	0.50	0.08	పుంజ	బీడు చర్లమ్మ మరియు ఇతరులు	80/2	82	80/1A	79	వర. ఫైర్డ్రాట్
7	81/5A	1.64	0.26	పుంజ	బీడు కాదులు మరియు ఇతరులు	81/5B	85	81/1	99	వర. ఫైర్డ్రాట్
8	82/1B	0.32	0.06	పుంజ	బీడు కాదులు మరియు ఇతరులు	82/2	82/2	83	82/1A	వర. ఫైర్డ్రాట్
9	83/A2A2	0.73	0.03	పుంజ	బోరు బద్దాలు తండ్రి చర్లమ్మ	83/B1A	83/A3A1	93	83/A1	వర. ఫైర్డ్రాట్
10	83/A3A2	0.13	0.03	పుంజ	బోరు బద్దాలు తండ్రి చర్లమ్మ	83/A2	83/C3	83/C2A2	83/A3A1	వర. ఫైర్డ్రాట్
11	83/B1B	5.76	0.14	పుంజ	బావుల పాపమ్మలారి మరియు ఇతరులు	82	83/2B	84	83/B1A	వర. ఫైర్డ్రాట్
12	83/B1C		0.17	పుంజ	బావుల బాధ్యాత మరియు ఇతరులు	82	83/2B	84	83/B1A	వర. ఫైర్డ్రాట్
13	83/C3A	0.04	0.04	పుంజ	బోరు బద్దాలు తండ్రి చర్లమ్మ	83/A2	83/C2A2	83/1C	83/A3A1	వర. ఫైర్డ్రాట్
14	83/C2A2	2.08	0.12	పుంజ	బీడు బద్ద తండ్రి సుబ్బు మరియు ఇతరులు	83/A2	90	83/C2A1	83/C3A	వర. ఫైర్డ్రాట్
15	84/3A	3.89	0.19	పుంజ	బావుల బాధ్యాత బావుల పాపమ్మలారి మరియు ఇతరులు	84/3B	88	84/2	85	వర. ఫైర్డ్రాట్
16	85/1B1	0.51	0.03	పుంజ	బావుల పాపమ్మలారి తండ్రి మంగా	85/1B2	84	85/1A	85/1A	వర. ఫైర్డ్రాట్
17	88/2A	6.23	0.27	పుంజ	వివిధ రాయపరి మరియు ఇతరులు	88/2B	90	88/1	84	వర. ఫైర్డ్రాట్
18	90/1B	7.77	0.69	పుంజ	వివిధ భర్తలిస్తాయి మరియు ఇతరులు	90/2	92	90/1A	83	వర. ఫైర్డ్రాట్
19	90/7A	3.11	0.40	పుంజ	వివిధ భర్తలిస్తాయి మరియు ఇతరులు	90/7B	92	90/2	88	వర. ఫైర్డ్రాట్
20	92/2A2	1.69	0.55	పుంజ	వివిధ భర్తలిస్తాయి మరియు ఇతరులు	92/2B	భూదానం సెక్రటరీ	92/2A1	90	వేలంపాట, ఫైర్డ్రాట్ వీరాంజనీ, ఫైర్డ్రాట్
21	92/2C1	51.29	0.43	పుంజ	వివిధ భర్తలిస్తాయి మరియు ఇతరులు	92/2C2	భూదానం సెక్రటరీ	92/2A2	90	
22	146/2A	5.94	0.20	పుంజ	కొయిరి పట్టాదారుల్లో	576	146/2B	147	146/1	వర. ఫైర్డ్రాట్
23	147/1A2A	0.90	0.17	పుంజ	గోరి చర్లమ్మ భర్త సుబ్బారాయుడుకి	147/1B2A	147/1A2B	149	147/1A1	వర. ఫైర్డ్రాట్
24	147/1B1B	0.96	0.29	పుంజ	గోరి చర్లమ్మ భర్త సుబ్బారాయుడుకి	408	147/1B2	147/1B2	147/1B1A	వర. ఫైర్డ్రాట్
25	147/1B3A	3.82	0.33	పుంజ	మాధుల ప్రసిదాలి	146	147/1B3B	147/1A2A	147/1B2	వీరాంజనీ, ఫైర్డ్రాట్, ప్రీ. స్కూల్
26				పుంజ	రోడ్ గోవర్ధన తుమ్మల					వీరాంజనీ, ఫైర్డ్రాట్ ప్రీ
27	148/1B	6.86	0.18	పుంజ	మునుల సాంబశివుడు	147	148/2	385	148/1A	వర. ఫైర్డ్రాట్
28	148/A2A	4.14	0.31	పుంజ	ఎల్లపాల వెంకటలి	147	148/A2B	186	149/A1	వర. ఫైర్డ్రాట్
29			

ఎయిరిండియాకు నూతనోత్తేజం: అశోక్ గజపతి రాజు

కోల్‌కతా: ఎయిరిండియాకు నూతనోత్తేజం కలిగించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రత్యామ్నాయ ప్రణాళికకు కార్యాచరణ రూపొందిస్తున్నామని పౌర విమానయాన మంత్రి పి.అశోక్‌గజపతి రాజు తెలిపారు. అప్పుల్లో కూరుకుపోయిన ఎయిరిండియాను ఇప్పుడు వడ్డీభారం మరింత కుంగదీస్తున్న సంగతి విదితమే. 'ఉత్సాహపూరిత సంస్థగా ఎయిరిండియాను తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యం. సంస్థ ఆర్థిక పరిస్థితి బాగోని మాట నిజమే. అయినా సరే మరో కింగ్‌ఫిషర్‌లా దెబ్బతినకుండా జాగ్రత్త వహించి, కార్యకలాపాలు సాగేలా చూస్తాం' అని మంత్రి వివరించారు. ఎయిరిండియా విదేశీ కార్యకలాపాల విభాగాన్ని కొనుగోలు చేసేందుకు ప్రైవేటు సంస్థ ఇండిగో ఆసక్తి చూపిందని మంత్రి పేర్కొన్నారు. టాటాలు ఇప్పటివరకు రాతపూర్వంగా ఎటువంటి దరఖాస్తూ చేయలేదని స్పష్టం చేశారు. ఇదిలాఉంటే ఆర్థిక శాఖ పరిధిలోని పెట్టుబడులు, ప్రజాఆస్తుల నిర్వహణ విభాగం (దీపమ్) ఎయిరిండియాలో వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ మార్గాన్ని సిద్ధం చేస్తోంది. ఇందుకోసం సలహాదారులను నియమించినట్లు మంత్రి తెలిపారు.



ఆర్‌బీఐ సమీక్ష నిర్ణయాలు నేడే

అందరి మాట అదే

- యథాతథంగానే కీలక రేట్లు!
- ద్రవ్యోల్బణం, వృద్ధి అంచనాలపైనే దృష్టి

ముంబయి: ద్రవ్యోల్బణం పెరిగిన దృష్ట్యా ఈసారి కీలక రేట్ల జోలికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెళ్లకపోవచ్చు. యథాతథంగా ఉంచేందుకే మొగ్గు చూపొచ్చని ఎక్కువ మంది భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ద్రవ్యోల్బణం, వృద్ధిపై వెల్లడించే అంచనాలపైనే పరిశ్రమ సంఘాలు, మార్కెట్ వర్గాలు దృష్టి సారించనున్నాయి. ప్రస్తుత సంవత్సరంలో ఆఖరి, ఈ ఆర్థిక సంవత్సరంలో ఐదో ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష నిమిత్తం పరపతి విధాన కమిటీ సమావేశం (ఎంపీసీ) మంగళవారం ప్రారంభమైన సంగతి తెలిసిందే. సమావేశ నిర్ణయాలు నేడు వెల్లడవుతాయి. ద్రవ్యోల్బణంపై ఆందోళనతో అక్టోబరు సమావేశంలోనూ కీలక రేట్లను ఎంపీసీ యథాతథంగా ఉంచింది. ఇక చివరిసారి ఆగస్టులో పావు శాతం కోత విధించింది. దీంతో కీలక రేట్లు ఆరేళ్ల కనిష్ఠానికి చేరాయి.

అందరి మాట అదే..

వరుసగా రెండో సారి కూడా కీలక రేట్లలో ఎంపీసీ మార్పులు చేయకపోవచ్చని బ్యాంకర్లు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యత తగ్గింది. డిపాజిట్ రేట్లు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణంపై ఆందోళన నెలకొంది. వీటన్నింటి వల్ల కీలక రేట్లు యథాతథంగానే ఆర్‌బీఐ ఉంచే అవకాశం ఉంద'ని యూనియన్ బ్యాంక్ ఎండీ, సీఈఓ రాజ్‌కిరణ్ రాయ్ అన్నారు. రానున్న నెలల్లో ద్రవ్యోల్బణం పెరగొచ్చనే భావనతో కీలక రేట్లతో ఆర్‌బీఐ మార్పులు చేయకపోవచ్చని ఇక్రా అభిప్రాయపడింది. అక్టోబరులో టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణ సూచీ ఆరు నెలల గరిష్ఠానికి చేరగా.. రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు నెలల గరిష్ఠానికి ఎగబాకింది. ఇలాంటి తరుణంలో ద్రవ్యోల్బణం అదుపు దిశగా ఆర్‌బీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుదన్నదే కీలకంగా మారనుంది. మరో వైపు జులై- సెప్టెంబరులో వృద్ధి రేటు తిరిగి గాడిన పడినందున రానున్న త్రైమాసికాలపై ఆర్‌బీఐ ఎలాంటి అంచనా వెలువరిస్తుందనే విషయాన్ని కూడా పరిశ్రమ, మార్కెట్ వర్గాలు గమనిస్తాయి.



ఇక కీలక రేట్లు పైకే(నా)

ఆర్‌బీఐ ఈసారి కీలక రేట్లను యథాతథంగా ఉంచొచ్చమే కాని.. వచ్చే ఏడాది నుంచి అవి పెరుగుతాయనే అభిప్రాయాన్ని కొందరు ఆర్థిక వేత్తలు వెలిబుచ్చుతున్నారు. భారత్‌లో కీలక రేట్లను తగ్గించడం ముగింపు దశకు చేరుకుందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయనే భావనను వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది అక్టోబరు- డిసెంబరుతో పాటు 2019 ఏప్రిల్- జూన్, అక్టోబరు- డిసెంబరులో పాతిక బేసిస్ పాయింట్లు చొప్పున రెపో రేటును ఎంపీసీ పెంచొచ్చని మోర్గాన్ స్టాన్లీకి చెందిన ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. ఒక్క మోర్గాన్ స్టాన్లీయే కాదు ఇదే విషయంపై కోజెన్సిస్ వార్తా సంస్థ 40 సంస్థల అభిప్రాయాన్ని కోరగా 6 సంస్థలు రేట్ల పెంపునకు అవకాశం ఉందనే చెప్పాయి. 2018 జులై- సెప్టెంబరు నుంచి ఆ ఏడాదిలో రెండు సార్లు రేట్ల పెంపు ఉండొచ్చని గోల్డ్‌మన్ సాక్స్ అభిప్రాయపడుతోంది. అలాగే 2019 ఏప్రిల్- జూన్‌లో మూడో సారి పెంచే అవకాశం ఉందని వెల్లడించింది.

ఆ పరిస్థితి ఉండకపోవచ్చు ..:2015 జనవరి నుంచి రెపో రేటును ఆర్‌బీఐ 200 బేసిస్ పాయింట్లు తగ్గించింది. రేట్ల కోత ప్రయోజనాలు త్వరితగతంగా వినియోగదారులకు బదిలీ చేయాలని పదేపదే బ్యాంకులకు ఆర్‌బీఐ సూచిస్తూనే వచ్చింది. అయితే వచ్చే ఏడాది నుంచి ఈ పరిస్థితిలో మార్పు రావొచ్చనే మాట వినిపిస్తోంది.

రండి.. శిక్షణ పొందండి

- ఎగుమతి-దిగుమతి వ్యాపారావకాశాలపై 8 నుంచి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వర్క్‌షాప్
- ఈనాడు-ఈతరం క్లబ్ ఆధ్వర్యం

హైదరాబాద్: అంకుర సంస్థలు ఏర్పాటు చేసి, ఎగుమతి, దిగుమతి వ్యాపారం చేయాలనుకునే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో బిజినెస్ వర్క్‌షాప్ (వ్యాపార కార్యశాల) నిర్వహించనున్నారు. డిసెంబరు 8 నుంచి 10వ తేదీ వరకు ఈ వర్క్‌షాప్ విజయవాడ బెంజ్‌సర్కిల్‌లోని హోటల్ ఐరలో జరగనుంది. మూడు రోజుల పాటు, రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారు. అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలతో పాటు అంతర్జాతీయ వాణిజ్య పరిస్థితులు ఏ వ్యాపారాలకు అనుకూలంగా ఉన్నాయో తెలుపుతారు. కొత్త సంస్థ ఏర్పాటుకు అనుసరించాల్సిన విధానాలు, లైసెన్సులు పొందడం ఎలానో విశదీకరిస్తారు. ఏ ఉత్పత్తికి సంబంధించి వ్యాపారం చేస్తామో, దాని విశ్వసనీయ ఖాతాదారులు, సమాచారం పొందడం ఎలానో నేర్పుతారు. ఎగుమతులు/ దిగుమతుల ధరలు, కాంట్రాక్టులు ఎలా చేసుకోవాలి, అంతర్జాతీయ చెల్లింపులు- లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌సీ), రుణం పొందడం ఎలా, సురక్షితంగా చెల్లింపులు ఏ విధంగా పొందొచ్చు, కస్టమ్ అనుమతులు పొందడం, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను తమ వ్యాపారాలకు ఎలా వేదికగా చేసుకోవచ్చో వివరిస్తారు. ఈ శిక్షణకు రుసుము రూ. 9500. మరిన్ని వివరాలకు 9100024089, 8008500280 నెంబర్లలో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చు.

ఎగుమతిదార్లకు పంట పండింది

- అదనంగా రూ.8450 కోట్ల ప్రోత్సాహకాలు
- తోలు, వ్యవసాయ రంగాలకు ఊతం
- వాణిజ్య, పరిశ్రమల మంత్రి సురేశ్ ప్రభు
- హర్షం వ్యక్తం చేసిన ఎగుమతిదార్ల సమాఖ్య

విదేశీ వాణిజ్య విధానం మధ్యంతర సమీక్ష ఆవిష్కరణ

దిల్లీ

ఎగుమతిదార్లకు అదనంగా రూ.8450 కోట్ల ప్రోత్సాహకాలను ప్రభుత్వం ప్రకటించింది. జీఎస్‌టీ అమలు వల్ల ఎగుమతులకు అంతరాయం కలిగిన నేపథ్యంలో తోలు, వ్యవసాయం వంటి రంగాల్లోని ఎగుమతిదార్లకు చేదోడు నందించడం దీని ఉద్దేశం. మంగళవారమిక్కడ 'విదేశీ వాణిజ్య విధానం 2015-20 మధ్యంతర సమీక్ష'ను వాణిజ్య, పరిశ్రమల మంత్రి సురేశ్ ప్రభు ఆవిష్కరించారు. ఇందులో భాగంగానే ఈ ప్రోత్సాహకాల ప్రకటన చేశారు. దీనిపై భారత ఎగుమతి దార్ల సమాఖ్య(ఫియో) హర్షం వ్యక్తం చేసింది. ఎమ్‌ఈఐఎస్‌ను ఇతర రంగాలకూ పొడిగించాలని ఈ సందర్భంగా కోరింది.

జీఎస్‌టీ విధానం కింద పన్ను రీఫండ్‌లలో ఆలస్యం కావడంతో ఎగుమతిదార్లు పడుతున్న ఇబ్బందులను దృష్టి పెట్టుకునే ఈ ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు ప్రభు వివరించారు. దాదాపు ఏడాది కాలం తర్వాత అక్టోబరు నుంచి ఎగుమతులు ప్రతికూల వృద్ధి(-1.12%)లోకి వెళ్లాయి. ఇందుకు కారణం జీఎస్‌టీ అమలు తర్వాత ఎగుమతులకు ఎదురైన ద్రవ్యలభ్యత సమస్యే.

> ఎగుమతిదార్ల విషయంలో ప్రభుత్వం చాలా సునిశితంగా ఆలోచిస్తోందని, జీఎస్‌టీ మండలి అనుమతించిన ఎగుమతుల ప్యాకేజీ ద్వారా వారి మూల ధన సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంది. జీఎస్‌టీ అనేది పన్ను సంస్కరణల్లోనే పెను మార్పును తీసుకొచ్చేది. దీర్ఘకాలంలో ఎగుమతిదార్లకు జీఎస్‌టీ ప్రయోజనాలను తీసుకువస్తుంది.
>
> **- ఆర్థిక కార్యదర్శి హస్ముఖ్ అధియా**



విదేశీ వాణిజ్య విధానం మధ్యంతర సమీక్షను ఆవిష్కరిస్తున్న వాణిజ్య, పరిశ్రమల మంత్రి సురేశ్ ప్రభు

ఇదీ లెక్క..

కార్మికులు ఎక్కువగా ఉండే/ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈ రంగాల నిమిత్తం మర్చండైజ్ ఎక్స్‌పోర్ట్స్ ఫ్రమ్ ఇండియా స్కీమ్(ఎమ్‌ఈఐఎస్) కింద ప్రోత్సాహక రేటును 2 శాతం (రూ.4567 కోట్లు) పెంచినట్లు మంత్రి తెలిపారు. అదే సమయంలో సర్వీస్ ఎక్స్‌పోర్ట్స్ ఫ్రం ఇండియా స్కీమ్(ఎస్‌ఈఐఎస్) కింద ప్రోత్సాహక రేటును 2 శాతం (రూ.1140 కోట్లు) పెంచింది. గత నెలలో దుస్తులపై 2% అదనపు ప్రోత్సాహకాలను (రూ.2743 కోట్లు) ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో మొత్తం మీద రెండు పథకాల(ఎమ్‌ఈఐఎస్, ఎస్‌ఈఐఎస్) కింద ప్రస్తుత రూ.25,000 కోట్ల ప్రోత్సాహకాలను మరో 33.8%(రూ.8450 కోట్లు) పెంచినట్లయిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

కాగా, 2016-17 వార్షిక విదేశీ వాణిజ్య మదింపు స్థానంలో ఈ ఏడాది ప్రభుత్వం మధ్యంతర సమీక్షను ప్రవేశపెట్టింది. దీని ద్వారా తోలు, హస్తకళలు, కార్పెట్లు, క్రీడా వస్తువులు, వ్యవసాయం, ఎలక్ట్రానిక్ విడిభాగాలు, ప్రాజెక్టు ఎగుమతులు తదితరాలకు ప్రయోజనం పొందుతాయని ఒక ట్వీట్‌లో సురేశ్ ప్రభు తెలిపారు. 'ఎగుమతుల ప్రక్రియలను సరళీకరించడం, అధిక ఉపాధినిచ్చే రంగాలకు మద్దతునివ్వడం, జీఎస్‌టీ ప్రయోజనాలను అందిపుచ్చుకోవడం, సేవా ఎగుమతులను ప్రోత్సాహించడం, ఎగుమతుల పనితీరును పర్యవేక్షించడం ద్వారా ఎగుమతులను ప్రోత్సహించడమే ఈ మధ్యంతర సమీక్ష ఉద్దేశమ'ని ఆయన అన్నారు. కొత్త మార్కెట్లు, ఉత్పత్తులను శోధించడంతో పాటు.. సంప్రదాయ మార్కెట్లు, ఉత్పత్తుల్లో భారత వాటాను పెంచడంపైనే ఎఫ్‌టీపీ దృష్టి సారించిందని ఆయన అన్నారు.

ఏ రంగానికి ఎంత?

తోలు రంగానికి రూ.749 కోట్లు; ఉన్ని, పీచు, జనపనారలతో చేసే చేనేత కార్పెట్లపై రూ.921 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులపై రూ.1354 కోట్లు; టెలికాం, ఎలక్ట్రానిక్ విడిభాగాలపై రూ.369 కోట్లు; వైద్య సామగ్రిపై రూ.193 కోట్లు చొప్పున అదనపు వార్షిక ప్రోత్సాహకాలను ఎఫ్‌టీపీ ద్వారా అందించనున్నట్లు మంత్రి ట్వీట్ చేశారు. వ్యవసాయ ఎగుమతులపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా రైతుల ఆదాయం పెంచడమే ఈ ఎఫ్‌టీపీ లక్ష్యమని ప్రభు అన్నారు. ఎగుమతుల రంగ వృద్ధికి మరింత ఊతమిచ్చే ఉత్ప్రేరకంగా జీఎస్‌టీ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

ఇతర ముఖ్యాంశాలు..

- మర్చండైజ్ ఎక్స్‌పోర్ట్స్ ఫ్రం ఇండియా స్కీమ్(ఎమ్ ఈఐఎస్), సర్వీస్ ఎక్స్‌పోర్ట్స్ ఫ్రం ఇండియా స్కీమ్(ఎస్‌ఈఐఎస్)లను విస్తృతపరచారు.
- ఎగుమతిదార్లు, దిగుమతిదార్లకు సులువుగా వాణిజ్యం చేసుకునే పరిస్థితులను మెరుగుపరచడంపై దృష్టి సారించారు.
- విలువ జోడించిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల పెంపు కోసం కొత్త వ్యవసాయ ఎగుమతుల విధానంపై దృష్టి.
- అదే సమయంలో లాజిస్టిక్స్ రంగ అభివృద్ధి కోసం ఏకీకృత అభివృద్ధిని ప్రోత్సహించే నిమిత్తం కొత్త లాజిస్టిక్స్ కేంద్రం ఏర్పాటు.
- ఎస్‌ఈజెడ్‌లకు సరఫరా చేసే వస్తువులు, సేవలపై జీఎస్‌టీ కింద సున్నా రేటును అమలు చేస్తారు.

ఐటీ కంపెనీలకు రూపాయి దడ

2019-20 వరకు ఒక అంకె వృద్ధే: ఇక్రా

ముంబయి

రూపాయి మారకం విలువ మళ్లీ పెరగడం, దేశీయ ఐటీ కంపెనీల ఇబ్బందులను తీవ్రతరం చేస్తోందని దేశీయ రేటింగ్స్ సంస్థ ఇక్రా పేర్కొంది. ఇప్పటికే ఆదాయాల్లో వృద్ధి తగ్గడంతో పాటు మార్కెట్ తీరు మారడం వల్ల ఐటీ కంపెనీలు అవస్థలు పడుతున్నాయని ఇక్రా తెలిపింది. స్థూల ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి, డిజిటల్ సాంకేతికతలకు సంబంధించి కాంట్రాక్టుల పరిమాణం తగ్గడం, క్లౌడ్ వినియోగం అధికం కావడం, రంగంలో పోటీ వల్ల ధరల్లో క్షీణత వంటి అంశాలు ఐటీ కంపెనీలను కుంగదీస్తున్నాయని వివరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో అమెరికా డాలర్ల పరంగా చూస్తే, ఐటీ సంస్థల ఆదాయం 8.1 శాతం వృద్ధి చెందినా, రూపాయి మారకం విలువ 4 శాతం పెరగడం వల్ల రూపాయల్లో సంస్థల ఆదాయం 3-4 శాతమే పెరిగిందని విశ్లేషించింది.



రెండంకెల వృద్ధి కష్టమే

కరెన్సీ కష్టాల వల్ల 160 బిలియన్ డాలర్ల (సుమారు రూ.10.40 లక్షల కోట్ల) స్థాయికి చేరిన దేశీయ ఐటీ రంగం 2019-20 వరకు రెండంకెల వృద్ధి సాధించడం కష్టమని ఇక్రా అంచనా వేస్తోంది. ఒక అంకెలోనే మధ్య స్థాయి నుంచి అధికం వరకు (5-9 శాతం) వృద్ధి లభించవచ్చన్నది సంస్థ భావన. తీవ్ర పోటీ వల్ల ప్రాజెక్టు/ కాంట్రాక్టు ధరలు తగ్గుతున్నాయని, ఈ పరిస్థితుల్లో మార్జిన్లపైనా వ్యతిరేకే ప్రభావం పడుతుందని వివరించింది. అమెరికా డాలర్, బ్రిటన్ పౌండ్, యూరోలతో పోలిస్తే రూపాయి మారకం విలువ పెరుగుతుందా, తగ్గుతుందా అనేది ఐటీ సేవా సంస్థల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని నివేదిక వివరించింది.

డిజిటల్ టెక్నాలజీలపై వినియోగదారుల వ్యయమే ఆదుకుంటుంది: కొత్త కాంట్రాక్టుల మంజూరు, డిజిటల్ టెక్నాలజీపై వినియోగదారులు చేసే అధిక వ్యయం ఆధారంగా ఐటీ రంగం భవిష్యత్తు వృద్ధి ఆధారపడి ఉంటుందని ఇక్రా ఉపాధ్యక్షుడు గౌరవ్ జైన్ పేర్కొన్నారు. పొదుపు కోసం పొరుగు సేవల ఆధారంగా జారీచేసే కాంట్రాక్టులే దేశీయ ఐటీ రంగం వాటా పెరిగేందుకు కారణమవుతుందని వివరించారు. కంపెనీలు డిజిటల్ టెక్నాలజీల కోసం వెచ్చిస్తున్నా, ఐటీ కోసం కేటాయిస్తున్న బడ్జెట్లు ఒక మాదిరిగా ఉంటున్నాయని, కొత్తగా కేటాయింపులు తక్కువేనని అన్నారు. అంతర్జాతీయ ఐటీ విపణిలో 2012లో దేశీయ వాటా 60 శాతం కాగా, 2016లో 67 శాతానికి చేరిందని, అయితే వ్యాపార విధానాలు మార్చుకోకుండా ఐటీ కన్సల్టింగ్, డిజిటల్‌పై దృష్టి పెట్టడం వల్ల భవిష్యత్తులో పోటీని తట్టుకోలేరని పేర్కొన్నారు. దేశీయ దిగ్గజ ఐటీ కంపెనీలు డిజిటల్ సేవల రంగంలో అధిక వాటా చేజిక్కించుకోగలవనే అంచనాను వ్యక్తం చేశారు.

రంగాల వారీగా చూస్తే తయారీ రంగం 5.8 శాతం వృద్ధిని సాధిస్తోందని, అయితే స్థూల ఆర్థిక పరిస్థితులు నెమ్మదించినందున అత్యధిక ఆదాయాన్ని తెచ్చే బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎఫ్‌ఎస్‌ఐ) రంగంలో వృద్ధి కొన్ని త్రైమాసికాలుగా మందకొడిగా ఉందని పేర్కొన్నారు. మార్జిన్ ఒత్తిళ్ల వల్ల, వచ్చే దశాబ్ద కాలంలో ఏకీకరణ చోటుచేసుకోవచ్చని అంచనా వేశారు. అయితే ఐటీ రంగ రుణ చరిత్ర మాత్రం స్థిరంగా ఉంటుందన్నారు.

బిట్‌కాయిన్‌తో జాగ్రత్త: ఆర్‌బీఐ

- శరవేగంగా పెరుగుతున్న విలువ
- అధీకృతం కాదు కనుక నష్టపోయే ప్రమాదం

ముంబయి: బిట్‌కాయిన్ విలువ శరవేగంగా పెరుగుతుండటంతో, దానిపై మదుపర్లలో ఆసక్తి అధికమవుతోంది. అయితే ఇలాంటి ఊహాజనిత నగదు (వర్చువల్ కరెన్సీ - వీసీ) వల్ల నష్టపోయే ప్రమాదాలు అధికం కనుక, జాగ్రత్తగా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) హెచ్చరిస్తోంది. ఏ నియంత్రణ సంస్థ పర్యవేక్షణ లేని ఊహాజనిత కరెన్సీ అయిన బిట్‌కాయిన్ విలువ గతవారంలో 11,000 అమెరికా డాలర్లకు చేరింది. ఇది పరిశీలకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 'ఇలాంటి వీసీలకు విలువ గట్టేందుకు ఎలాంటి ఆస్తులు పరిగణనలో లేవు. అందువల్ల వీటికి ఇంత విలువ అని లెక్కించడం అనేది పూర్తిగా ఊహాజనితమే. ఇటీవలి కాలంలోనే వీసీల విలువలో అధిక హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయని గమనిస్తున్నాం. అందువల్ల వీసీలపై పెట్టుబడులు పెట్టేవారు భారీగా నష్టపోయే అవకాశం ఉంది' అని ఆర్‌బీఐ పేర్కొంది. వాణిజ్య లావాదేవీల కోసం బిట్‌కాయిన్ లేదా ఇతర ఊహాజనిత నగదును ఆమోదించడం లేదు. బ్లాక్‌చెయిన్ సాంకేతికత ఆధారంగా సాగే కొన్ని గణాంకాల (అల్గారిథమ్స్) ఆధారంగా వీటిని ముద్రిస్తున్నారు. అయితే దీనికి సంబంధించిన కోడ్‌ను ఇప్పటివరకు ఎవరూ ఛేదించలేకపోయారని, భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థకు ఇవే కీలకమవుతాయని వీటిని సమర్థించే వారు వాదిస్తున్నారు. అయితే ఆర్‌బీఐ మాత్రం 2013 నుంచి వీసీలపై అప్రమత్తంగా ఉండాలనే సూచిస్తోంది. వీసీల వల్ల ఆర్థిక, నిర్వాహక, న్యాయ, వినియోగదారు రక్షణ, భద్రతా పరమైన సమస్యలు వస్తాయని పేర్కొంటోంది. ఇలాంటి కరెన్సీలు మనకు తగినవి కావని ఆర్‌బీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుదర్శన్ సేన్ పేర్కొన్నారు. 'బిట్‌కాయిన్ సహా ఇతర ఊహాజనిత నగదు రూపకల్పన, వాణిజ్యం, వినియోగాన్ని ఏ దేశ కేంద్ర బ్యాంక్ లేదా పరపతి విధాన కమిటీలు ధ్రువీకరించడం లేదు. ఎటువంటి నియంత్రణా నిబంధనలూ లేవు. ఎక్కడా వీటి నమోదు జరగలేదు' అని ఆర్‌బీఐ వివరించింది. ఎలక్ట్రానిక్ వాలెట్లలో నిల్వ చేసుకునే వీటికి హ్యాకింగ్, పాస్‌వర్డ్ చోరీ, వ్యక్తిగత వివరాలు ఇతరులకు తెలిసినా, మాల్‌వేర్ దాడుల వల్ల నష్టం జరిగే అవకాశం ఉంది. వీటి మార్పిడికి, ట్రేడింగ్‌కు వేదికలుగా ఉన్న న్యాయపరిధుల చట్టబద్ధతపైనే స్పష్టత లేదని ఆర్‌బీఐ వివరించింది.



డ్రోన్ రిక్షాలు రావాలి: సిన్హా

- అంకురాలు వాటిపై దృష్టిపెట్టాలి
- 10 లక్షల కోట్ల డాలర్లకు ఆర్థిక వ్యవస్థ
- సాంకేతిక కంపెనీల అండతో వచ్చే పదేళ్లలో సాధ్యం

బెంగళూరు

వచ్చే దశాబ్దంలో ఆర్థిక వ్యవస్థ పరిమాణం 10 లక్షల కోట్ల డాలర్లకు చేరాలంటే సాంకేతికత కంపెనీలదే కీలక పాత్ర అని కేంద్ర పౌర విమానయాన సహాయ మంత్రి జయంత్ సిన్హా అన్నారు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ ఏర్పాటు చేసిన టెక్ కాన్‌క్లేవ్- 2017లో ఆయన ప్రసంగిస్తూ.. సాంకేతికత దిగ్గజ కంపెనీలు సాంకేతికతపై కనీసం లక్షల కోట్ల డాలర్లను పెట్టుబడిగా పెట్టాలని తెలిపారు. 'ఆర్థిక వ్యవస్థ 5-10 లక్షల డాలర్లకు చేరాలనే లక్ష్యం సాధ్యం కావాలంటే అత్యుత్తమ కంపెనీలు ఏర్పాటు కావాలి. అవి దేశ సమస్యలు పరిష్కరించాలి. అప్పుడు ప్రపంచ సమస్యలు కూడా పరిష్కారమవుతా'యని అన్నారు. 100 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ స్థాయి ఉండే గొప్ప కంపెనీల నిర్మాణంపై యోచన చేయాలని తెలిపారు. దేశంలో గాలి కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు డ్రోన్ రిక్షాలు, ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాల సాంకేతికత అభివృద్ధిపై దృష్టి సారించాలని కంపెనీలకు సూచించారు. 'భారత జీడీపీ, కేపిటల్ మార్కెట్ల వృద్ధిలో ఇప్పటికే సాంకేతికత కంపెనీలు కీలక పాత్ర పోషించాయి. దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని ప్రస్తుతమున్న 3 లక్షల ట్రిలియన్ డాలర్ల నుంచి 5 లక్షల ట్రిలియన్ డాలర్లకు, ఆ తర్వాత వచ్చే దశాబ్దంలో 10 లక్షల కోట్ల డాలర్లకు చేర్చేందుకు ఈ కంపెనీలకు ప్రభుత్వం సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంద'ని సిన్హా చెప్పారు. 'గత కొన్నేళ్లలో భారత్‌లో సృష్టి జరిగిన సంపద సరైన మార్గాల్లో వినియోగం జరగలేదు. పైగా విదేశాలకు తరలివెళ్లింది. అలా వెళ్లిన నిధులను అంతర్జాతీయ వెంచర్ కంపెనీల మూలధన సాయం రూపంలో భారత స్టార్టప్‌లకు అందిస్తున్నాయి. ఈ పరిస్థితికి ముగింపు పలకాల'ని ఆయన అన్నారు.





మహీంద్రా ఎక్స్‌యూవీ 500 పెట్రోల్ రకం

ధర రూ.15.49 లక్షలు

దిల్లీ: మహీంద్రా అండ్ మహీంద్రా తమ స్పోర్ట్స్ వినియోగ వాహనం (ఎస్‌యూవీ) ఎక్స్‌యూవీ 500లో పెట్రోల్ వేరియంట్‌ను విపణిలో ప్రవేశపెట్టింది. దీని ధర రూ.15.49 లక్షలు (ఎక్స్-షోరూమ్ దిల్లీ)గా కంపెనీ నిర్ణయించింది. జపాన్‌కు చెందిన ఏఐఎస్ఐఎన్ నుంచి తీసుకున్న 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఈ కొత్త మోడల్‌తో లభించనుందని కంపెనీ తెలిపింది. దేశీయంగా అభివృద్ధి చేసిన 2.2 లీటర్ ఎంహాక్ పెట్రోల్ ఇంజిన్‌ను ఇందులో అమర్చారు. ఇది గరిష్ఠంగా 140 హెచ్‌పీ శక్తిని అందిస్తుంది. 'ఎక్స్‌యూవీ 500 పెట్రోల్ వేరియంట్ కోసం ఎదురుచూస్తున్న వినియోగదారులకు మెచ్చేలా కొత్త మోడల్ ఉంటుంద'ని కంపెనీ చీఫ్ (అమ్మకాలు, మార్కెటింగ్- వాహన విభాగం) వీజే రామ్ నక్రా తెలిపారు. స్టాటిక్ బెండింగ్ హెడ్‌లైట్స్, క్రూయిజ్ కంట్రోల్, పుష్ బటన్ స్టార్ట్ వంటి అధునాతన ఫీచర్లు కొత్త మోడల్‌లో ఉన్నాయని కంపెనీ తెలిపింది.



యమహా కొత్త వైజెడ్ఎఫ్-ఆర్1

ధర రూ.20.73 లక్షలు

దిల్లీ: సూపర్‌బైకు మోడల్ వైజెడ్ఎఫ్-ఆర్1కు మెరుగులు దిద్దుతూ.. కొత్త వెర్షన్‌ను ఇండియా యమహా మోటార్ విపణిలోకి విడుదల చేసింది. రెండు రంగుల్లో లభించనున్న ఈ మోడల్ ధరను రూ.20.73 లక్షలు (ఎక్స్-షోరూమ్ దిల్లీ)గా కంపెనీ నిర్ణయించింది. ఈ కొత్త మోడల్‌ను కంపెనీ పూర్తిగా దిగుమతి చేసుకొనున్నట్లు తెలిపింది. 998 సీసీ ఇంజిన్ కలిగిన వైజెడ్ఎఫ్-ఆర్1.. గరిష్ఠంగా 200హెచ్‌పీ వేగాన్ని అందించగలదు. 'కొత్త వైజెడ్ఎఫ్-ఆర్1 విడుదలతో.. భారత్‌లోని సూపర్‌బైకుల విభాగంలో యమహా స్థానం మరింత బలోపేతం కానుంది' అని కంపెనీ సీనియర్ ఉపాధ్యక్షుడు (అమ్మకాలు, మార్కెటింగ్) రాయ్ కురియన్ పేర్కొన్నారు.

4జీ డేటా వేగంలో జియో రికార్డు: ట్రాయ్

దిల్లీ: సెప్టెంబరులో 4జీ డేటా వేగానికి సంబంధించి రిలయన్స్ జియో కొత్త రికార్డు సృష్టించింది. జియో నెట్‌వర్క్‌పై 4జీ డౌన్‌లోడ్ సగటు వేగం 21.9 ఎంబీపీఎస్‌గా నమోదు అయినట్లు ట్రాయ్ గణాంకాలు తెలిపాయి. ప్రత్యర్థి సంస్థ వొడాఫోన్ నెట్‌వర్క్‌తో పోలిస్తే ఇది 2.5 రెట్లు అధికమని వెల్లడించింది. ఇదే నెలలో వొడాఫోన్ 4జీ డౌన్‌లోడ్ స్పీడ్ సగటు వేగం 8.7 ఎంబీపీఎస్‌గా నమోదైంది. టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ రూపొందించిన మైస్పీడ్ యాప్ గణాంకాల ప్రకారం.. ఆగస్టులో జియో సగటు వేగం 19.3 ఎంబీపీఎస్ కాగా.. సెప్టెంబరులో రికార్డు స్థాయిలో 21.9 ఎంబీపీఎస్‌కు పెరిగింది. ఐడియా, ఎయిర్‌టెల్‌లు వరుసగా 8.6 ఎంబీపీఎస్, 7.5 ఎంబీపీఎస్‌ల సగటు వేగాన్ని నమోదు చేశాయి. అప్‌లోడ్ స్పీడ్‌లో మాత్రం 6.4 ఎంబీపీఎస్‌తో ఐడియా అగ్రస్థానంలో నిలిచింది. వొడాఫోన్ (5.8 ఎంబీపీఎస్), జియో (4.3 ఎంబీపీఎస్), ఎయిర్‌టెల్ (4 ఎంబీపీఎస్) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

నెలకు 11 జీబీ మొబైల్ డేటా వినియోగం!

- నాలుగేళ్లలో భార



ప్రపంచ హాకీ లీగ్ ఫైనల్ టోర్నీ

భారత్‌కు కఠిన సవాల్

బెల్జియంతో నేడు క్వార్టర్‌ఫైనల్

రాత్రి 7.30 నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో

భువనేశ్వర్: ప్రపంచ హాకీ లీగ్ ఫైనల్ టోర్నీ గ్రూప్ దశలో పేలవ ప్రదర్శన చేసిన ఆతిథ్య భారత్‌కు క్వార్టర్‌ఫైనల్లో కఠిన ప్రత్యర్థి ఎదురయ్యింది. బుధవారం జరిగే రెండో క్వార్టర్స్‌లో భారత జట్టు ప్రపంచ నం.2 బెల్జియంను ఢీకొననుంది. మంగళవారం గ్రూప్ దశకు తెరపడింది. దీంతో క్వార్టర్‌ఫైనల్లో ప్రత్యర్థులు ఎవరన్నది తేలింది. పూల్-ఎలో బెల్జియం అజేయంగా, అగ్రస్థానంతో నాకౌట్‌కు చేరింది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఆ జట్టు విజయాన్ని అందుకుంది. చివరి లీగ్ మ్యాచ్‌లో బెల్జియం 3-0తో నెదర్లాండ్స్‌ను చిత్తు చేసింది. మరోవైపు పూల్-బిలో భారత జట్టు ఒక డ్రా, రెండు ఓటములతో ఆఖరి స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను నిలువరించి టోర్నీలో శుభారంభం చేసిన మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత బృందం ఆ తర్వాత ఇంగ్లాండ్, జర్మనీ చేతిలో పరాజయంపాలైంది. ఆసియా కప్ గెలిచి జోరుమీదున్న భారత జట్టు టోర్నీలో పేలవ డిఫెన్స్‌తో నిరాశపరిచింది. టోర్నీలో ఎనిమిది జట్లే ఉండటంతో గ్రూప్ దశలో గెలుపోటములతో సంబంధం లేకుండా అన్ని జట్లు క్వార్టర్స్‌కు చేరాయి. ఇక ఓడితే ఇంటికే. మరి ఇప్పుడైనా భారత ఆటగాళ్లు మేలుకుంటారో లేదో చూడాలి. పూల్-బిలో జర్మనీ అగ్రస్థానం సాధించగా.. ఇంగ్లాండ్ రెండు, ఆస్ట్రేలియా మూడో స్థానంలో నిలిచాయి.

క్వార్టర్స్‌లో ఎవరితో ఎవరు

బుధవారం
ఆస్ట్రేలియా × స్పెయిన్ సా॥5.15కు
భారత్ × బెల్జియం రా॥ 7.30కు

గురువారం
ఇంగ్లాండ్ × అర్జెంటీనా సా॥5.15కు
జర్మనీ × నెదర్లాండ్స్ రా॥7.30కు

బ్యాడ్మింటన్ కొత్తగా..!



దిల్లీ: బ్యాడ్మింటన్‌లో సూపర్ సిరీస్, సూపర్ సిరీస్ ప్రిమియర్ టోర్నీల గురించి తెలుసుగా..! వచ్చే ఏడాది ఇవేవి కనిపించవ్! ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) టోర్నీల నిర్మాణాన్ని సమూలంగా మార్చింది. టోర్నీలన్నింటినీ మూడు గ్రేడ్‌లుగా విభజించింది. గ్రేడ్-1లో మేజర్ టోర్నీలుంటాయి. ఒలింపిక్స్, ప్రపంచ ఛాంపియన్‌షిప్, థామస్ ఉబర్ కప్ ఫైనల్స్, సుదీర్మన్ కప్ టోర్నీలు ఈ విభాగం కిందకు వస్తాయి. సూపర్ సిరీస్ టోర్నీలన్నింటినీ గ్రేడ్-2లో చేర్చింది. ఈ గ్రేడ్‌ను మళ్లీ చాలా స్థాయిలుగా విభజించింది. గ్రేడ్-3లో కాంటినెంటల్, ఫ్యూచర్ సిరీస్‌లుంటాయి. కొత్త ఫార్మాట్ కారణంగా అగ్రశ్రేణి ఆటగాళ్లకు తిప్పలు తప్పవ్. ర్యాంకింగ్స్‌లో టాప్-32లోపు ఉన్నవాళ్లంతా గ్రేడ్-2లో కనీసం 12 టోర్నీలు ఆడాల్సివుంటుంది. ఇది వారిపై భారం పెంచేదే. అదీగాక దేశం తరపున గ్రేడ్-1 టోర్నీల్లో ఆడాలి కాబట్టి.. మొత్తంమీద వారు ఏడాదిలో 13 నుంచి 14 టోర్నీల వరకు పోటీపడాల్సిరావొచ్చు. ప్రధాన టోర్నీలకు షట్లర్లు గైర్హాజరైతే చర్యలు తీసుకోవాలని బీడబ్ల్యూఎఫ్ భావిస్తోంది. కొత్త ఫార్మాట్‌పై ఇప్పటికే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరి బీడబ్ల్యూఎఫ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో!

రెండో టెస్టుకు హోల్డర్‌పై వేటు

వెల్లింగ్టన్: వెస్టిండీస్ కెప్టెన్ జాసన్ హోల్డర్‌పై వేటు పడింది. న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో విండీస్ బౌలర్లు నిర్ణీత సమయంలో ఓవర్లు వేయలేకపోవడంతో రిఫరీ.. హోల్డర్‌పై ఒక మ్యాచ్ సస్పెన్షన్ విధించాడు. దీంతో అతను ఈనెల 9న హామిల్టన్‌లో ప్రారంభమయ్యే రెండో టెస్టుకు దూరం కానున్నాడు. గత 12 నెలల కాలంలో అతను రెండోసారి స్లో ఓవర్ రేట్ నిబంధనను అతిక్రమించడంతో ఒక మ్యాచ్ సస్పెన్షన్‌తో పాటు హోల్డర్ మ్యాచ్ ఫీజులో 60 శాతం కోత పడింది. విండీస్ జట్టులో ప్రతి సభ్యుడి మ్యాచ్ ఫీజులో 30 శాతం కోత విధించనున్నారు. తొలి టెస్టులో కివీస్.. ఇన్నింగ్స్ 67 పరుగుల తేడాతో విండీస్‌ను ఓడించి రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచిన సంగతి తెలిసిందే.

రష్యాపై ఐఓసీ నిషేధం

వింటర్ ఒలింపిక్స్‌కు దూరం

లుసానె (స్విట్జర్లాండ్): డోపింగ్ పాపం రష్యాను వదలట్లేదు. వచ్చే ఏడాది దక్షిణ కొరియాలో జరిగే వింటర్ ఒలింపిక్స్‌లో పోటీపడకుండా ఆ దేశ సమాఖ్యపై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) నిషేధం విధించింది. 2014లో స్వదేశంలో జరిగిన టోర్నీలో తమ అథ్లెట్లు నిషేధిత ఉత్ప్రేరకాలు తీసుకునేందుకు రష్యా అధికారులే సహకరించారని తేలడంతో.. నిరుడు ఆ దేశంపై ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఐతే ఐఓసీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రియో ఒలింపిక్స్‌లో పోటీపడే అవకాశం రష్యాకు లభించింది. అథ్లెటిక్స్‌లో నిషేధం పడినా 19 స్వర్ణాలతో రష్యా నాలుగో స్థానంలో నిలిచింది. ఇప్పుడు వింటర్ ఒలింపిక్స్‌లో రష్యా అథ్లెట్లు ఎవరూ పోటీపడేందుకు వీల్లేదు. తాము డోపింగ్‌కు పాల్పడలేదని నిరూపించుకునే అథ్లెట్లు.. ఐఓసీ జెండా కింద పోటీపడాల్సివుంటుంది.



ఇంగ్లాండ్ గెలుపు రూట్ పట్టేనా..!

రసవత్తరంగా రెండో టెస్టు ● 138కే కుప్పకూలిన కంగారూలు ● ఇంగ్లాండ్ లక్ష్యం 354; ప్రస్తుతం 176/4

అడిలైడ్: అడిలైడ్ టెస్టులో ఇంగ్లాండ్ విజయావకాశాలు సృష్టించుకుంటుందని ఎవరైనా అనుకున్నారా..? తొలి ఇన్నింగ్స్‌ను 442/8కే డిక్లేర్ చేసి.. తర్వాత ఇంగ్లాండ్‌ను ఫాలోఆన్‌లో పడేసినా బ్యాటింగ్ అప్పగించిన ఆస్ట్రేలియా ఓటమి ప్రమాదంలో చిక్కుకుంటుందని ఎవరైనా భావించారా..? యాషెస్ సిరీస్‌లో రెండో టెస్టు అనూహ్య మలుపు తిరిగింది. నాలుగో రోజు అద్భుతంగా పుంజుకున్న ఇంగ్లాండ్ ప్రస్తుతం విజయానికి 178 పరుగుల దూరంలో ఉంది. 354 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన ఆ జట్టు నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 176/4తో నిలిచింది. మ్యాచ్‌లో ఇప్పటికీ ఆస్ట్రేలియానే మెరుగైన స్థితిలో ఉన్నా.. ఇంగ్లాండ్‌కూ అవకాశముంది. ప్రస్తుతం ఆ జట్టు ఆశలన్నీ కెప్టెన్ జో రూట్‌పైనే. 67 పరుగులతో అజేయంగా ఉన్న అతడు వోక్స్ (5)తో కలిసి క్రీజులో ఉన్నాడు. మూడో రోజు ముగిసేసరికి 268 పరుగుల ఆధిక్యంలో మ్యాచ్‌ను శాసించే స్థితికి చేరుకుంటున్నట్లు కనిపించిన కంగారూల జట్టు నాలుగో రోజు మంగళవారం రెండో ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. ఓవర్‌నైట్ స్కోరు 53/4తో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆ జట్టు ఆండర్సన్ (5/53) ధాటికి విలవిల్లాడింది. అతడికి వోక్స్ (4/36) కూడా జత కలవడంతో ఆస్ట్రేలియా 150లోపే ఆలౌటైంది. మొత్తానికి ఇంగ్లాండ్ ముందు 354 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. టెస్టుల్లో ఇంత భారీ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ మునుపెన్నడూ ఛేదించలేదు. ఐతే తొలి ఇన్నింగ్స్‌లో 227 పరుగులకే కుప్పకూలిన రూట్ సేన రెండో ఇన్నింగ్స్‌లో గట్టిగానే పోరాడుతోంది. అలిస్టర్ కుక్ (16), స్టోన్‌మన్ (36) తొలి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యం జోడించి శుభారంభాన్నివ్వగా జో రూట్ (67) ఇంగ్లాండ్ ఆశలను మోస్తున్నాడు. స్టార్క్ (2/65), కమిన్స్ (1/29) దెబ్బకు 91/3తో కష్టాల్లో పడిన ఇంగ్లాండ్‌ను రూట్ ఆదుకున్నాడు. మలన్ (29)తో కలిసి అతడు ఇన్నింగ్స్ నిర్మించాడు. ఆఖరి రోజు అతడు ఎంతసేపు నిలబడతాడన్నదానిపైనే ఇంగ్లాండ్ విజయ అవకాశాలుంటాయి. మరి రూట్ ఇంగ్లాండ్‌ను గెలుపు దారి పట్టిస్తాడా..?

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 442/8 డిక్లేర్డ్; ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్: 227
ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: 138 (ఖవాజా 20, స్టార్క్ 20, షాన్ మార్ష్ 19; ఆండర్సన్ 5/43, వోక్స్ 4/36); **ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్: 176/4** (రూట్ 67 బ్యాటింగ్, స్టోన్‌మన్ 36, మలన్ 29, స్టార్క్ 2/65)

భంపియన

3

ఒక టెస్ట్ సిరీస్‌లో 600పై స్కోరు చేయడం కోహ్లికి ఇది మూడోసారి. భారత్ తరఫున ఇది రికార్డు. ఇంతకుముందు గావస్కర్, ద్రవిడ్‌లు చెరో రెండు సార్లు ఈ ఘనత సాధించారు

దిల్లీలో ఆఖరి పంచ్‌కు టీమ్ ఇండియా సిద్ధమైపోయింది. మూడో టెస్టును గెలవడం దాదాపుగా లాంఛనమే. లంకేయులు అద్భుతం చేస్తే తప్ప.. రికార్డు స్థాయిలో వరుసగా తొమ్మిదో సిరీస్ భారత్ సొంతమైనట్లే! 410... కోహ్లి, రోహిత్, ధావన్ ధాటిగా ఆడడంతో భారత్.. లంక ముందుంచిన లక్ష్యమిది. కనీసం పోరాటానికే కష్టపడుతున్న ఈ పరిస్థితుల్లో శ్రీలంకకు ఈ కొండంత స్కోరును అందుకోవడం అసంభవమే. కనీసం డ్రా కూడా కష్టమేనని నాలుగో రోజు ఆట చివరికి తేలిపోయింది. తేలాల్సింది గెలుపు అంతరమే! విజయానికి భారత్‌కు కావాల్సింది ఏడు వికెట్లే కాగా.. లంక చేయాల్సింది 379 పరుగులు. జడేజా విజృంభిస్తున్న వేళ.. అస్థిరంగా బౌన్స్ అవుతున్న పిచ్ లంకేయలను మరింత కలినంగా పరీక్షించనుంది.

అదిగో విజయం!

- తిరుగులేని స్థితిలో భారత్
- శ్రీలంక లక్ష్యం 410..
  ప్రస్తుతం 31/3



దిల్లీ

తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక పోరాటం భారత్‌కు సవాల్ విసిరేందుకు ఏమాత్రం సరిపోలేదు. జోరు కొనసాగించిన కోహ్లీసేన ఆఖరి టెస్టులో ఘనవిజయం దిశగా దూసుకెళ్తోంది. నాలుగోరోజు, మంగళవారం 410 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక.. ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 31 పరుగులకే మూడు వికెట్లు చేజార్చుకుంది. రోహిత్ శర్మ (50 నాటౌట్; 49 బంతుల్లో 5×4), విరాట్ కోహ్లి (50; 58 బంతుల్లో 3×4), శిఖర్ ధావన్ (67; 91 బంతుల్లో 5×4, 1×6) ధాటిగా ఆడడంతో అంతకుముందు భారత్ 246/5 వద్ద రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఉదయం 356/9తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన లంకను 373 పరుగులకు ఆలౌట్ చేసిన టీమ్ ఇండియా.. 163 పరుగుల భారీ ఆధిక్యం సంపాదించింది. చండిమాల్ (164) ఓవర్‌నైట్ వ్యక్తిగత స్కోరుకు 17 పరుగులు జోడించి ఔటయ్యాడు.

లంక ఆఖర్లో..: నాలుగో రోజు ఆటలో అది ఆఖరి ఓవర్. తొలి బంతికి జడేజా టాప్ స్పిన్నర్‌ను కరుణరత్నె (13) డిఫెండ్ చేయబోయాడు. అది కాస్తా అతడి బ్యాటు అంచును ముద్దాడుతూ వెళ్లింది. వికెట్‌కీపర్ సాహా అందుకున్న చక్కని క్యాచ్‌కు కరుణ కథ ముగిసింది. నాలుగో బంతికి.. నైట్‌వాచ్‌మన్ లక్మల్ పెవిలియన్ చేరాడు. లక్మల్ బ్యాటు అడ్డుపెట్టినా.. తోసుకుంటూ ముందుకెళ్లిన బంతి వికెట్‌ను పడగొట్టింది. అంతే! అప్పటిదాకా డ్రాపై ఏ మూలో ఉన్న శ్రీలంక ఆశలపై ఈ రెండు వికెట్లతో నీళ్లు చల్లినట్లయింది. ఆ ఓవర్ ముందు వరకు 31/1తో ఉన్న.. 31/3కు చేరుకుంది. షమి కూడా హడలెత్తిస్తున్న నేపథ్యంలో ఆఖరి రోజు లంకకు మరిన్ని తిప్పలు తప్పవు. నిజానికి అంత భారీ లక్ష్యఛేదనలో శ్రీలంక బ్యాటింగ్ చేసిన తీరే ఆ జట్టుకు ప్రతికూలమైంది. ఆడిన 16 ఓవర్లపాటు నిలిస్తే చాలన్నట్లు ఆడింది తప్ప.. సానుకూల క్రికెట్ ఆడాలన్న ఉద్దేశంతో కనపడలేదు. ఆ ఎత్తుగడ ఫలించలేదు. పిచ్ పెద్దగా క్షీణించకున్నా స్పిన్నర్ల స్ట్రెయిట్ డెలివరీలు లంకను దెబ్బతీశాయి. ఐతే ఛేదనలో లంకను తొలి దెబ్బతీసింది షమినే. తొలి స్పెల్‌లో మూడు ఓవర్లలో నిప్పులు చెరిగిన అతడు.. బౌన్సర్లతో ఓపెనర్ సమరవిక్రమ (5) హడలెత్తించాడు. ఓ కచ్చితమైన బౌన్సర్‌తో అతణ్ని వెనక్కి పంపాడు. తప్పించుకోవడానికి వీలులేని బంతిని ఆడబోయిన సమరవిక్రమ స్లిప్‌లో రహానెకు తేలికైన క్యాచ్ ఇచ్చాడు. ఆట ఆఖరుకు డిసిల్వా (13), మాథ్యూస్ (0) క్రీజులో ఉన్నారు. మాథ్యూస్‌తో పాటు తొలి ఇన్నింగ్స్‌లో అదరగొట్టిన కెప్టెన్ చండిమాల్ ఇంకా బ్యాటింగ్‌కు రావాల్సివుంది. వీళ్లు ఏ మేరకు భారత బౌలర్లను ప్రతిఘటిస్తారో చూడాలి. వెలుతురులేమి కారణంగా నాలుగో రోజు ఆట 14 ఓవర్ల ముందే ముగిసింది.

ఫటాఫట్..: ఉదయం భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్.. చాలా దూకుడుగా ఆడింది. వేగంగా పరుగులు చేయాలన్న ఉద్దేశం బ్యాట్స్‌మెన్‌లో స్పష్టంగా కనిపించింది. మొత్తం 52.2 ఓవర్లు ఆడిన టీమ్ ఇండియా 4.70 రన్‌రేట్‌తో స్కోర్ చేసింది. రోహిత్, కోహ్లిల భాగస్వామ్యమే ఈ ఇన్నింగ్స్‌లో హైలైట్. అలవోకగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ దాదాపు బంతికో పరుగు చొప్పున ఐదో వికెట్‌కు 90 పరుగులు జోడించింది. ఈ భాగస్వామ్యంలో నమోదైంది కేవలం ఎనిమిది ఫోర్లే. కోహ్లి కొట్టింది మూడే. ఐతే రోహిత్‌తో కలిసి అతడు చకచకా, క్రమం తప్పకుండా సింగిల్స్, డబుల్స్ తీశాడు. రోహిత్ సొగసైన షాట్లతో అలరించాడు. ముఖ్యంగా ఓ పుల్ షాట్ బౌండరీ మరీ ఆకట్టుకుంది. ఓ భారీ షాట్ ఆడే ప్రయత్నంలో కోహ్లి సరిగ్గా అర్ధశతకం వద్ద ఔటయ్యాడు. కాసేపటి తర్వాత రోహిత్ టెస్టుల్లో వరుసగా ఆరో అర్ధశతకం పూర్తిగానే కోహ్లి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు. కోహ్లి-రోహిత్‌ల కన్నా ముందు ధావన్, పుజారా కూడా విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 29 పరుగులకే విజయ్ (9), రహానె (10)ల వికెట్లు చేజారిన స్థితిలో మూడో వికెట్‌కు 77 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఫామ్‌లో లేని రహానె.. పుజారా (49; 66 బంతుల్లో 5×4,) బదులు మూడో స్థానంలో పచ్చినా ఫలితం లేకపోయింది. ఉన్నంతసేపు ఇబ్బందిపడ్డ అతడు చివరికి లాంగాన్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఇక సహజ స్వభావానికి భిన్నంగా ఆడిన పుజారా.. ధావన్ కన్నా కూడా ఎక్కువగా బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. భాగస్వామ్యంలో 49 పరుగులు అతడివే కావడం విశేషం. ముఖ్యంగా స్పిన్నర్ల బౌలింగ్‌లో పుజారా మరింత దూకుడు ప్రదర్శించాడు. తరచుగా ముందొకొచ్చి ఆడాడు. దిల్రువాన్ బౌలింగ్‌లో ఆఫ్‌డ్రైవ్, స్క్వేర్ కట్‌తో వరుసగా రెండు ఫోర్లు కొట్టాడు. పుజారా.. లంచ్ తర్వాత ధనంజయ డిసిల్వ బౌలింగ్‌లో ఔటయ్యాడు. మరోవైపు ఎదుర్కొన్న 63 బంతికి గాని తొలి ఫోర్ సాధించని ధావన్.. ఆ తర్వాత గేర్ మార్చాడు. చకచకా బౌండరీలు బాదాడు. సెంచరీ చేసేలా కనిపించిన అతడు.. సండకన్ బౌలింగ్‌లో ముందుకొచ్చి భారీ షాట్ ఆడబోయి స్టంపౌటయ్యాడు.



భారత్ తొలి ఇన్నింగ్స్: 536/7 డిక్లేర్డ్
శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 373
భారత్ రెండో ఇన్నింగ్స్: విజయ్ (సి) డిక్వెలా (బి) లక్మల్ 9; ధావన్ (స్టంప్డ్) డిక్వెలా (బి) సండకన్ 67; రహానె (సి) సండకన్ (బి) దిల్రువాన్ 10; పుజారా (సి) మాథ్యూస్ (బి) డిసిల్వా 49; కోహ్లి (సి) లక్మల్ (బి) గమగె 50; రోహిత్ శర్మ నాటౌట్ 50; జడేజా నాటౌట్ 4; ఎక్స్‌ట్రాలు 7 **మొత్తం:** (52.2 ఓవర్లలో 5 వికెట్లకు) **246 డిక్లేర్డ్; వికెట్ల పతనం:** 1-10, 2-29, 3-106, 4-144, 5-234; **బౌలింగ్:** లక్మల్ 14-3-60-1; గమగె 12.2-1-48-1; దిల్రువాన్ 11-0-54-1; డిసిల్వా 5-0-31-1; సండకన్ 10-0-50-1
శ్రీలంక రెండో ఇన్నింగ్స్: కరుణరత్నె (సి) సాహా (బి) జడేజా 13; సమరవిక్రమ (సి) రహానె (బి) షమి 5; ధనంజయ డిసిల్వా బ్యాటింగ్ 13; లక్మల్ (బి) జడేజా 0; మాథ్యూస్ బ్యాటింగ్ 0; ఎక్స్‌ట్రాలు 0 **మొత్తం:** (16 ఓవర్లలో 3 వికెట్లకు) **31; వికెట్ల పతనం:** 1-14, 2-32, 3-31; **బౌలింగ్:** ఇషాంత్ 3-0-6-0; షమి 3-1-8-1; అశ్విన్ 5-2-12-0; జడేజా 5-2-5-2





610

ఈ టెస్ట్ సిరీస్‌లో కోహ్లి చేసిన పరుగులు. మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మన్ అతడే

షమి కూడా..

కాలుష్యపు పొగ మంచు బాధితుల్లో మహ్మద్ షమి కూడా చేరినట్లే కనిపిస్తున్నాడు. ఫిరోజ్ షా కోట్లాలో టెస్టు మ్యాచ్ నాలుగో రోజు బౌలింగ్ సందర్భంగా అతడు వాంతి చేసుకున్నాడు. వెంటనే అతడు మైదానాన్ని వీడాడు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్ పూర్తికాగానే అతడు ఇబ్బంది పడుతూ కనిపించాడు. ఆ తర్వాత షమి స్థానంలో జడేజా బౌలింగ్ చేశాడు. ఐతే అతడు వాంతి చేసుకోవడానికి కారణం కాలుష్యమే కారణమా అన్నది తెలియలేదు. షమి మాత్రమే కాదు.. శ్రీలంక పేసర్లూ మంగళవారం మైదానంలో ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా సురంగ లక్మల్. వాంతులు చేసుకున్న అతడు మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ఆ జట్టు ఫీల్డర్లు మాస్కులు ధరించి ఫీల్డింగ్ చేశారు. కోహ్లి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాక శ్రీలంక బ్యాట్స్‌మన్ మాస్కులు లేకుండానే బ్యాటింగ్ చేయడం విశేషం.

మంత్రా.. మజాకా!

వెనక్కి రావాలంటూ లంక క్రికెటర్లకు ఆదేశాలు



దయాసిరి జయశేఖర

కొలంబో: భారత క్రికెట్ జట్టు ఎంపికలో ప్రభుత్వ పాత్ర ఉండదు. కానీ లంక క్రికెట్లో పరిస్థితి వేరు. అక్కడ జట్టును సెలక్టర్లు ఎంపిక చేసినా, తుది ఆమోదం తెలపాల్సింది మాత్రం ఆ దేశ క్రీడల మంత్రిత్వశాఖే. అయితే అలా ఆమోదం పొందకుండానే భారత్‌తో వన్డే సిరీస్‌కు ఎంపికైన తొమ్మిది మంది లంక ఆటగాళ్లు విమానాశ్రయానికి బయల్దేరారు. మరి క్రీడల మంత్రి ఊరుకుంటాడా..? వెంటనే వెనక్కి వచ్చేయమంటూ ఆదేశాలు జారీ చేశాడు. చేసేదేమీ లేక పెరీరా సహా ఎంపికైన 9 మంది ఆటగాళ్లు మంత్రి ఆదేశాలు శిరసావహించారు. "ఆటగాళ్ల జాబితాను మూడు నాలుగు గంటల ముందు పంపారు. ఎలా అనుమతిస్తాను. కనీసం మూడు వారాలు ముందైనా పంపాలి. విమానాశ్రయానికి వెళుతున్నామని పెరీరా ఫోన్‌లో చెప్పాడు. అయినా నేను ఒప్పుకోలేదు. ఒకసారి ఇలా అనుమతిస్తే.. తర్వాత కూడా ఇలానే చేస్తారు. అందుకే కఠినంగా వ్యవహరించాను" అని లంక క్రీడల మంత్రి దయాసిరి జయశేఖర చెప్పాడు. ఈ సంఘటన తర్వాత లంక క్రికెట్ అధికారులు.. క్రీడల మంత్రి ఆమోదం తీసుకొని 16 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. దినేశ్ చండిమాల్‌పై వేటు వేసి.. తిసారా పెరీరాకు లంక బోర్డు జట్టు పగ్గాలు అప్పగించింది. మూడు వన్డేల సిరీస్‌లో తొలి వన్డే ఈ నెల 10న ధర్మశాలలో, రెండో వన్డే 13న మొహాలీలో, మూడో వన్డే 17న విశాఖ పట్టణంలో జరగనున్నాయి.

'సామాజిక వ్యయం' పెంచిన రాష్ట్రాలు

- కేంద్ర పన్నుల వాటా పెరిగిన నేపథ్యంలో పరిణామం
- ఏపీ, తమిళనాడుల్లో మాత్రం ఆరోగ్యం, విద్యపై తక్కువ ఖర్చు
- నీతి ఆయోగ్ విశ్లేషణ

ఈనాడు - హైదరాబాద్

కేంద్ర పన్నుల వాటా పెరిగిన నేపథ్యంలో సామాజిక రంగంపై రాష్ట్రాలు వ్యయం చేస్తున్న మొత్తం పెరిగింది. మరోవైపు నిధుల వ్యయం పెరిగినా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మణిపూర్‌లలో.. రాష్ట్రాల స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ)లో ఆరోగ్యం, విద్యపై వ్యయం చేస్తున్న వాటా శాతం తగ్గింది. 2014-15, 2015-16 లలో సామాజిక రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యయంపై నీతి ఆయోగ్ ఈ మేరకు ప్రత్యేక విశ్లేషణ చేసింది. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రాలకు పన్నుల వాటా 32 నుంచి 42 శాతానికి పెరిగిన నేపథ్యంలో రాష్ట్రాలు సామాజిక రంగంలో ఖర్చును పెంచినట్లు వివరించింది. కీలకమైన మానవాభివృద్ధి సూచికలు.. ఆరోగ్యం, విద్యపై చేసే వ్యయంపైనే ఆధారపడి ఉంటాయని పేర్కొంది.



- రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వైద్య, ఆరోగ్యంపై గరిష్ఠంగా వ్యయం పెరుగుదల 0.55 శాతం ఝార్ఖండ్‌లో ఉంది.
- విద్యపై వ్యయంలో అత్యధిక పెరుగుదల 1.14 శాతం బిహార్‌లో నమోదైంది.
- సామాజిక రంగంపై 2014-15, 2015-16లలో వరసగా రాష్ట్రాలు జీఎస్డీపీలో 5.62 శాతం, 6.58 శాతం సగటు వ్యయం చేయగా కేంద్రం జీడీపీలో 1.62 శాతం, 1.67 శాతం వ్యయం చేసింది.
- 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల అనంతరం 2015-16లో రాష్ట్రాలకు 21.19 శాతం నిధులు పెరిగాయి. రాష్ట్రాలకు 2014-15లో రూ.6.78 లక్షల కోట్లు రాగా 2015-16లో రూ.8.22 లక్షల కోట్లు వచ్చాయి.
- కేంద్ర నిధుల వాటా తెలంగాణకి 25.25 శాతం పెరగగా ఆంధ్రప్రదేశ్‌కు 17.05 శాతం పెరిగింది. 2014-15లో తెలంగాణకు రూ.17047 కోట్లు రాగా తర్వాత సంవత్సరం రూ.21351 కోట్లు వచ్చాయి. ఏపీకి 2014-15లో రూ.35933 కోట్లు రాగా తర్వాత ఏడాది రూ.42059 కోట్లు వచ్చాయి.

జీడీపీలో విద్య, ఆరోగ్యంపై వివిధ దేశాల వ్యయం 2015 మానవాభివృద్ధి సూచిక..

దేశం	విద్యపై	ఆరోగ్యంపై..	స్థానం
భారతదేశం	3.8	1.4	130
సింగపూర్	3.1	2.1	11
శ్రీలంక	1.5	2.0	73
చైనా	--	3.1	90
బ్రెజిల్	5.9	3.8	75
అమెరికా	5.2	8.3	8
జపాన్	3.8	8.6	20
స్వీడన్	7.7	10.0	14
కెనడా	5.3	7.4	9
ప్రపంచ సగటు	4.4	6.0	--

తెలుగు రాష్ట్రాల్లో సామాజిక రంగంలో వ్యయం

	జీఎస్డీపీలో శాతం		రాష్ట్రం మొత్తం వ్యయంలో శాతం	
రాష్ట్రం	2014-15	2015-16	2014-15	2015-16
తెలంగాణ	3.77	6.26	33.29	38.36
ఆంధ్రప్రదేశ్	8.40	7.51	38.90	31.06
రాష్ట్రాల సగటు	5.87	6.68	32.04	33.78

జీఎస్డీపీలో ఆరోగ్యం, విద్యపై వ్యయం

	జీఎస్డీపీలో శాతం		రాష్ట్రం మొత్తం వ్యయంలో శాతం	
రాష్ట్రం	2014-15	2015-16	2014-15	2015-16
ఆంధ్రప్రదేశ్	1.04	0.80	3.16	2.77
తెలంగాణ	0.49	0.75	1.34	1.75
రాష్ట్రాలసగటు	0.77	0.87	2.71	2.90



ప్రవాస భారత యువకులతో సమావేశమైన మంత్రి లోకేశ్

అవరోధాలు ఎదురైనా అభివృద్ధి దిశగా..

ప్రవాస భారత యువతతో మంత్రి లోకేశ్

ఈనాడు, అమరావతి: విభజన సమస్యలను అధిగమిస్తూ వివిధ రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. 'భారతావనిని తెలుసుకోండి' (నో ఇండియా) కార్యక్రమంలో భాగంగా మలేషియా, మయన్మార్, దక్షిణాఫ్రికా తదితర తొమ్మిది దేశాల నుంచి 40మంది ప్రవాస భారత యువ బృందం మంగళవారం విజయవాడ చేరుకొంది. కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ ఆధ్వర్యంలో ఇక్కడికొచ్చిన ఈ బృందానికి ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి ఎన్ ఎల్‌పీ చౌదరి, సాంస్కృతిక వ్యవహారాలశాఖ సంచాలకులు విజయభాస్కర్ నేతృత్వం వహించారు. అక్కడి నుంచి బృందం అమరావతి వెళ్లి సచివాలయంలో మంత్రి లోకేశ్‌ను కలిసింది. ఈ సందర్భంగా లోకేశ్ వారికి రాష్ట్ర విభజన తరువాతి పరిణామాలు, అభివృద్ధి చేస్తున్న విధానం, రియల్ టైం గవర్నెన్స్‌ల గురించి వివరించారు. బృంద సభ్యులంతా విజయవాడ, విశాఖపట్నంలోని సందర్శనీయ ప్రాంతాలను పరిశీలించి, కృష్ణా జిల్లాలో పర్యటిస్తారని అధికారులు తెలిపారు.

అమరావతిలో హెచ్‌సీఎల్‌కు 20 ఎకరాలు

ఈనాడు అమరావతి: ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కి రాజధాని అమరావతిలో 20 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎకరం రూ.50 లక్షలు చొప్పున కేటాయిస్తూ సీఆర్‌డీఏ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ ఉత్తర్వులిచ్చారు. ఈ సంస్థకు గన్నవరం విమానాశ్రయం సమీపంలో ప్రభుత్వం ఇప్పటికే 28 ఎకరాలు కేటాయించింది. ఈ రెండు చోట్ల ఏర్పాటు చేసే ఐటీ కేంద్రాల్లో హెచ్‌సీఎల్ సంస్థ 7500 మందికి ఉపాధి కల్పించనుంది.

సత్యసాయి విశ్వవిద్యాలయం ప్రవేశాలకు దరఖాస్తులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి విశ్వవిద్యాలయంలో 2018-19 సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనట్లు మంగళవారం వర్సిటీ వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులు అందజేస్తామని.. మార్చి 15లోపు విశ్వవిద్యాలయంలో అందజేయాలన్నారు. ఏప్రిల్ 17 నుంచి 30 వరకు ప్రవేశ పరీక్షలు, మౌఖిక పరీక్షలు నిర్వహిస్తారు. మే 1న ఫలితాలను విడుదల చేస్తారు. జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. దరఖాస్తులు, మరిన్ని వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ sssihl.edu.in ను చూడాలని అధికారులు సూచించారు.

మల్లావల్లి ఆహారశుద్ధి పార్క్ పనులు ప్రారంభించండి

- టమోటా నిల్వకు కోల్డ్‌చైన్ ఏర్పాటు చేయండి
- ఆహారశుద్ధి పరిశ్రమల సమీక్షలో సీఎస్ దినేశ్‌కుమార్ ఆదేశం

ఈనాడు, అమరావతి: కృష్ణా జిల్లా మల్లావల్లి వద్ద ఆహారశుద్ధి పార్క్ ఏర్పాటు పనులు త్వరితగతిన ప్రారంభించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ ఆదేశించారు. రాష్ట్రంలో ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటుపై మంగళవారం ఆయన సచివాలయంలో సమీక్షించారు. ఇప్పటివరకు జరిగిన ఒప్పందాలు, పెట్టుబడులపై అధికారులతో మాట్లాడారు. అనుమతులతో సరిపెట్టకుండా వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని స్పష్టంచేశారు. 57 ఎకరాల్లో ఏర్పాటు చేసే మల్లావల్లి పార్క్ విషయమై ఏపీఐఐసీ ఛైర్మన్‌తో మాట్లాడాలని ముఖ్య కార్యదర్శి గిరిజాశంకర్‌కు సూచించారు. టమోటా ఒక దఫా కిలో రూ.50 ఉంటే మరోసారి కిలో 50పైసలకు పడిపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. మంచి ధర వచ్చే వరకు నిల్వచేసుకునే విధంగా కోల్డ్‌చైన్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.

గత ఏడాది 48 మంది జర్నలిస్టుల హత్య

ఆమ్నెస్టీ అంతర్జాతీయ నివేదిక

దిల్లీ: ప్రపంచవ్యాప్తంగా 2016లో 48మంది జర్నలిస్టులు హత్యకు గురైనట్లు ఆమ్నెస్టీ అంతర్జాతీయ స్వచ్ఛందసంస్థ వెల్లడించింది. జర్నలిస్టులతో పాటు పర్యావరణ, భూ తదితర హక్కుల కోసం పోరాడేవారికి ముప్పుఉన్న దేశాల్లో భారత్ ఒకటిగా పేర్కొంది. ఈమేరకు మానవహక్కుల కార్యకర్తలపై దాడులు, ప్రమాదకర పరిస్థితులకు సంబంధించి ప్రపంచ నివేదికను విడుదల చేసింది. భారత్‌లో మైనారిటీలు, దళితులు, ఆదివాసీల హక్కులకు కృషి చేసే వారికి కూడా దాడుల ముప్పు ఉన్నట్లు పేర్కొంది. బ్రెజిల్, కొలంబియా, ఫిలిప్పీన్స్, హోండరస్‌లలోనూ ఇదే పరిస్థితి ఉన్నట్లు నివేదికలో పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 1998 నుంచి 3,500 మంది మానవ హక్కుల కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. 2014 నుంచి మూడేళ్లలో వరుసగా 136, 156, 281 మంది మృతిచెందినట్లు వెల్లడించింది. వివిధ దేశాల్లో సమాచారాన్ని సేకరించింది.

ఆర్టీసీ కార్మికులకు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్

ఈనాడు, అమరావతి: 2015 సంవత్సరానికి సంబంధించి లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌ను ఈ నెల 20వ తేదీన నగదు రూపంలో చెల్లించేందుకు ఆర్టీసీ ఎండీ ఎం.మాలకొండయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారని నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీలో పనిచేసే 55 వేల మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ లీవు ఎన్‌క్యాష్‌మెంటు పొందేందుకు ఉద్యోగులు తాము పనిచేసే యూనిట్లలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆన్‌లైన్ నమోదు తర్వాతే మందులిచ్చేది!

- ఔషధాల తయారీ నుంచి కొనుగోలు వరకు వివరాలు నిక్షిప్తం
- నకిలీల నియంత్రణకు సమగ్ర వ్యవస్థ
- ఎట్టకేలకు 'సీడీఎంఎస్' అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

ఈనాడు - అమరావతి

నకిలీ ఔషధాలు, మందు బిళ్లల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇటువంటి ఉత్పత్తులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేకంగా సమగ్ర ఔషధ నియంత్రణ వ్యవస్థ (సీడీఎంఎస్)ను తీసుకొస్తుంది. వాస్తవానికి ఈ విధానంపై గతంలోనే పలుమార్లు చర్చ జరిగినా అమలులో జాప్యం జరిగింది. రాష్ట్రంలో ఇటీవల పెద్దఎత్తున నకిలీ మందులు బయటపడటంతో సీడీఎంఎస్ అమలుచేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నకిలీ మందుల నియంత్రణే లక్ష్యంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందిస్తున్నట్లు మంత్రి కామినేని శ్రీనివాస్ వెల్లడించారు. ఈ విధానం అమల్లోకి వస్తే ఉత్పత్తిదారుడి నుంచి వినియోగదారుడికి చేరే వరకు సమగ్ర సమాచారం ఆన్‌లైన్‌లో నిక్షిప్తమవుతుంది. ముఖ్యంగా వైద్యుడు రాసిన మందుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేస్తేనే రోగులకు అందజేయడానికి వీలవుతుంది. దీనివల్ల నకిలీ మందుల అమ్మకాలకు అడ్డుకట్ట వేయొచ్చని అధికారులు చెబుతున్నారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలో అమలుచేశాక దేశవ్యాప్తంగా విస్తరించాలని భావిస్తున్నారు.

కొత్త వ్యవస్థ ఇలా..

- రాష్ట్రంలో మందులు విక్రయించాలంటే సీడీఎంఎస్‌లో కచ్చితంగా నమోదు చేసుకోవాలి. తయారీదారులు, నిల్వదారులు, పంపిణీదారులు, దుకాణదారులు, వైద్యులు తమ వివరాలను అందజేయాలి.
- రోగులు ఆసుపత్రులకు వెళ్లినప్పుడు వైద్యుడు రాసిన మందుల వివరాలు కూడా ఈ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయాలి. అనంతరం రోగి మొబైల్‌కు ఓటీపీ వస్తుంది. ఆధార్‌ను కూడా చెప్పాల్సి ఉంటుంది. ఈ వివరాలతో మందుల దుకాణానికి వెళ్లి మందులు తీసుకోవాలి.
- ఉత్పత్తిదారుడు తమ ఔషధానికి సంబంధించిన వివరాలను ఇందులో పొందుపర్చాలి. అనుమతి వచ్చిన తర్వాతే అమ్మకాలు సాగించాలి.
- రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రియల్ టైం గవర్నెన్స్ ప్రాజెక్టు కింద దీనిని చేపట్టబోతున్నారు. ఇందుకోసం రూ. 1.5 కోట్లు వ్యయమవుతుందని ఔషధ నియంత్రణ అధికారులు అంచనా వేశారు.
- ఓ ప్రాంతంలో ఏయే రకాల మందులు ఎంత పరిమాణంలో అమ్ముడవుతాయో దీని వల్ల తెలుస్తుంది. ఒకవేళ నకిలీ మందులను దుకాణంలో ఉంచితే.. అసలు మందుల అమ్మకాలు తగ్గుతాయి. దీని వల్ల నకిలీల గుట్టు ఇట్టే తెలిసిపోతుంది.
- ఈ విధానంలో నమోదు అయిన అందరికీ ప్రత్యేకంగా ఓ డాంగిల్ ఇస్తారు. దీన్ని ఉపయోగించి అన్ని వ్యవహారాలు సాగించాలి.

సత్ఫలితాలు వస్తాయి : రవిశంకర్ అయ్యన్నార్

సీడీఎంఎస్ విధానంపై డ్రగ్స్ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ మాట్లాడుతూ 'ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం ప్రతి 200 దుకాణాలకు ఓ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉండాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 600 దుకాణాలకు ఒక అధికారి ఉన్నారు. దీనివల్ల పూర్తిస్థాయి తనిఖీలకు వీలు పడటం లేదు. కొత్త విధానం అమల్లోకి వస్తే అధికారుల కొరతను అధిగమించడానికి, సమగ్ర పర్యవేక్షణకు ఉపయోగపడుతుంది. యాంటీ బయోటిక్స్ విచ్చిలవిడి వినియోగం కూడా తగ్గుతుంది' అని వివరించారు.

కందిపై 'మహా' బంధం!

- చంద్రన్న సంక్రాంతి కానుకలో కథలెన్నో
- మార్కెట్‌లో కొంటే కిలో రూ.50 లోపే
- తాజాగా వెచ్చిస్తున్నది రూ.80 దాకా
- నాగ్‌పూర్, వినుకొండ మిల్లర్ల మధ్య అధికారుల సయోధ్య!

ఈనాడు అమరావతి: చంద్రన్న సంక్రాంతి కానుక పప్పు మిల్లుల వారికి, అధికారులకు పెద్ద వరంగా మారినట్టు కనిపిస్తోంది. ఈ కానుక కింద తెలుపు రంగు కార్డుదారులకు ఆరు సరకులు ఉచితంగా ఇస్తారు. ఇందులో ప్రధానంగా సరఫరా చేసే కందిపప్పులో పర్సంటేజీలు చక్రం తిప్పుతున్నాయి. ఏటా ఇదే పరిస్థితి నెలకొంది. గత నెలలో టెండర్లు పిలవగా అవకతవకలు చోటుచేసుకున్నాయని వినుకొండకు చెందిన ఒక మిల్లరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. టెండర్ల ప్రక్రియపై న్యాయస్థానం స్టే విధించింది. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కౌంటర్ దాఖలు చేయకుండానే హడావిడిగా షార్ట్ టెండరు ప్రకటన జారీ చేసింది. మంగళవారం వేలం నిర్వహించారు. రాష్ట్రంలోని మొత్తం నాలుగు జోన్లకుగాను రెండు జోన్లకు టెండర్లు ఖరారైనట్లు తెలిసింది. అధికారికంగా వెల్లడించలేదు.

మహా మిల్లుల వారికి అనుకూలంగా నిబంధనలు!

నాగ్‌పూర్‌కు చెందిన దాల్ మిల్లర్లలో కొందరికి టెండర్లు దక్కేలా టెండరు ప్రకటనలో నిబంధనలు రూపొందించారని స్థానిక పప్పు మిల్లర్లు కొందరు ఆరోపిస్తున్నారు. సొంత మిల్లు ఉండాలి, కనీసం మూడేళ్లు ప్రభుత్వానికి కందిపప్పు సరఫరా చేసి ఉండాలి, టర్నోవర్ రూ.10కోట్ల పైన ఉండాలి వంటి నిబంధనలు పెట్టారని తెలిసింది. మార్క్‌ఫెడ్ నుంచి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ సుమారు 12వేల టన్నుల కందులను టన్ను రూ.5,050కి కొంది. వీటిని మర ఆడించి కందిపప్పును సరఫరా చేసేందుకే టెండర్లు ఆహ్వానించారు. వాస్తవానికి క్వింటా కందులు మర ఆడిస్తే 74 కేజీల కందిపప్పు తిరిగివ్వాలనేది కేంద్ర ప్రభుత్వ నిబంధన. గత నెలలో ఖరారు చేసిన టెండర్లలో కేవలం 64కేజీలు ఇస్తే చాలని పేర్కొన్నారు. పైగా కందిపప్పు ప్యాకెట్లలో ఇచ్చేందుకు కేజీకి ప్యాకింగ్ కోసం రూ.5, రవాణాకు రూ.3చొప్పున అదనంగా చెల్లించేందుకు నిర్ణయించారు. నాగ్‌పూర్ మిల్లర్లు టెండర్లు దక్కించుకుని ఇక్కడ నుంచి కందులను తీసుకెళ్లకుండా వారి వద్దనున్న నాసిరకం(మూడోరకం) కందిపప్పును సరఫరా చేసి, ఇక్కడ కందులను ఇక్కడి మిల్లర్లకే అమ్మేసుకుని వెళుతున్నారు. మొదటి నుంచి వినుకొండ, మాచర్ల, దుర్గి తదితర ప్రాంతాల్లోని కొందరు మిల్లర్లతో వీరికి ముందస్తు ఒప్పందాలున్నాయని, వారి మధ్య పౌర సరఫరాల సంస్థ అధికారులే కొందరు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి.

బహిరంగ మార్కెట్‌లో చాలా తక్కువ ధర

ప్రస్తుతం రాష్ట్రంలో టోకు కందిపప్పు క్వింటా ధర రూ.5,300 పలుకుతోంది. నాగ్‌పూర్‌కు చెందిన నాణ్యమైన రకమైతే క్వింటా ధర రూ.6వేల నుంచి రూ.6400 వరకు ఉంటోంది. కానీ గత నెలలో ఖరారు చేసిన టెండర్ల ప్రకారం కేజీ రూ.84 వరకు రాగా తాజాగా మంగళవారం ఖరారు చేసిన టెండర్ల ప్రకారం రూ.80 వరకు వచ్చినట్టు తెలియవచ్చింది.ఈ ప్రక్రియ బదులు బహిరంగ మార్కెట్‌లో కందిపప్పును కొనుగోలు చేస్తే కేజీ ధర రూ.50లోపే వచ్చేదన్న వాదన ఉంది. కానుక కింద 6500 మెట్రిక్ టన్నుల మేర కందిపప్పు అవసరం ఉన్నందున అంత పెద్దమొత్తంలో కొన్నపుడు సహజంగా ధర భారీగా తగ్గే అవకాశం ఉంటుంది.

'పర్సంటేజీ' రుసుము అనైతికం

- న్యాయవాదుల ఫీజులను నియంత్రించాలి
- ఇందుకు ప్రభుత్వం చొరవ చూపాలి: సుప్రీం

ఈనాడు, దిల్లీ: తీర్పు ఫలితంగా కక్షిదారులకు అందే మొత్తం నుంచి కొంత భాగాన్ని రుసుముగా చెల్లించాలని న్యాయవాదులు కోరడం 'వృత్తిపరమైన దుష్ప్రవర్తన' అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయవాద వృత్తిలో అనైతిక కార్యకలాపాల నియంత్రణకూ; అందరికీ న్యాయసేవలను అందించేందుకు వీలుగా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలంది. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చట్టపర చర్యలు చేపట్టాలని కోరింది. జస్టిస్ ఆదర్శ్‌కుమార్ గోయెల్, జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్‌ల ధర్మాసనం... మంగళవారం 'బి.సునితా పర్సెస్ స్టేట్ ఆఫ్ తెలంగాణా' కేసు తీర్పులో ఈ విషయాలను స్పష్టం చేసింది. సునీత భర్త రోడ్డు ప్రమాదంలో మరణించగా, పరిహారం కోసం ఆమె వాహన ప్రమాద పరిహార న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అక్కడ సేవలందించిన న్యాయవాది... ఆమె నుంచి దశలవారీగా రూ.10 లక్షల ఫీజు తీసుకున్నారు. పరిహారంగా అందిన మొత్తంలోనూ పర్సంటేజీ ఇవ్వాలంటూ, ఆ మొత్తానికి చెక్కు తీసుకున్నారు. తన దగ్గర అంత డబ్బులేదని బాధితురాలు వాపోయినా, ఆయన వినిపించుకోలేదు! పైగా, చెక్కు చెల్లలేదని ఆమెపై న్యాయపరమైన చర్యలకు ఉపక్రమించారు. దీనిని సవాలు చేస్తూ సునీత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తానిచ్చిన చెక్కుకు చట్టబద్ధమైన రుణబాధ్యతేమీ లేదన్నారు. న్యాయస్థానం ఆమె వాదనను సమర్థించింది. తీర్పు ఫలితంగా అందే మొత్తంలో కొంతభాగాన్ని ఫీజుగా చెల్లించాలని న్యాయవాది నిబంధన విధించడం అనైతికమంది. బాధ్యులపై సంబంధిత వేదిక చర్యలు తీసుకోవాలంది. బార్లు చేస్తున్న సమ్మెల వల్ల పెండింగ్ కేసులు పెరిగిపోయి, కక్షిదారుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని వ్యాఖ్యానించింది. న్యాయవాదుల ఫీజుల నియంత్రణకూ; పేదలకు ఉచిత న్యాయసేవలు అందించడానికి వీలుగా ప్రత్యేక చట్టం తేవాలని 131వ నివేదికలో లాకమిషన్ సిఫారసు చేసినా... నేటికీ ఆ చట్టం రాలేదని అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇకనైనా ప్రభుత్వం 'నియంత్రణ యంత్రాంగం'ను ఏర్పాటుచేస్తూ చట్టం తీసుకొస్తుందని కోర్టు ఆశాభావం వ్యక్తం చేసింది.





మొక్కలకు బదులు చెట్లు..

రోడ్డు కిరువైపులా మొక్కలు నాటడం చూశాం. అయితే అమరావతి నగరంలో తయారైన 12 కి.మీ. సీడ్‌యాక్సిస్ రోడ్డ కిరువైపులా ఏకంగా పెద్ద చెట్లనే నాటుతున్నారు. మూడు సంవత్సరాలు పెరిగిన కదంబ చెట్లను దారిపొడవునా కిలోమీటరుకు 600 చొప్పున సుమారు 7200 చెట్లను నాటుతున్నారు. మొక్కలు చిన్నవిగా ఉన్నపుడు మేకలు తినేయడం, పెరుగుతున్న క్రమంలో చాలా మొక్కలు చనిపోవడం.. వంటి సమస్యలు అధిగమించేందుకు పెద్దచెట్ల పెంపకం దోహదం చేస్తుందని అధికారులు చెబుతున్నారు. రాజమహేంద్రవరం నుంచి తీసుకువచ్చిన ఈ చెట్లు తొందరగా పెరిగి, ఎక్కువ నీడనిస్తాయని తెలిపారు.

– ఈనాడు, అమరావతి

విశాల్ నామినేషన్‌పై హైడ్రామా

- తిరస్కరణ.. ఆమోదం.. తిరస్కరణ
- దీప జయకుమార్‌కూ చుక్కెదురు
- పలువురు స్వతంత్ర అభ్యర్థులవి కూడా..
- ఎన్నికల అధికారి ప్రకటన

ఈనాడు డిజిటల్, చెన్నై: ఆర్కేనగర్ ఉప ఎన్నికల బరిలోకి దిగిన నటుడు విశాల్, జయలలిత మేనకోడలు దీప జయకుమార్‌ల నామినేషన్లను ఎన్నికల సంఘం తిరస్కరించింది. వీటితోపాటు పలువురు స్వతంత్రుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అయితే విశాల్ నామినేషన్ తిరస్కరించాక ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిరసనల నేపథ్యంలో ఆయన నామినేషన్ మళ్లీ ఆమోదించినట్లు వార్తలొచ్చాయి. 'సత్యం గెలిచింది. . ఎన్నికల అధికారి నా నామినేషన్ ఆమోదించారంటూ' విశాల్ ట్వీట్ చేయడంతో ఆ విషయం ప్రసార మాధ్యమాల్లో పెద్దఎత్తున ప్రచారమైంది. చివరకు మంగళవారం రాత్రి 11.30 గంటల సమయంలో విశాల్ నామినేషన్‌ను కూడా తిరస్కరిస్తున్నట్లు ఎన్నికల అధికారి అధికారికంగా ప్రకటించారు. సాంకేతిక కారణాలతో దీప నామినేషన్‌ను తిరస్కరించినట్లు అధికారులు తెలిపారు. నామినేషన్ పత్రంలో దీపన్, సుమతి అనే ఇద్దరి సంతకాలను ఫోర్జరీ చేయడంతో విశాల్ నామినేషన్ తిరస్కరిస్తున్నట్లు ఎన్నికల అధికారి పేర్కొన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 7వ తేదీ వరకు గడువు ఉంది. అప్పుడే అభ్యర్థుల గుర్తులపై కూడా ఒక స్పష్టత వస్తుంది. తిరస్కరణపై అప్పీల్ చేయనున్నట్లు విశాల్ తండ్రి జీకే రెడ్డి తెలిపారు.

సీపీఈసీలోని 3 ప్రాజెక్టులకు నిధులు నిలిపేసిన చైనా

ఇస్లామాబాద్: 'చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా(సీపీఈసీ)' అభివృద్ధిలో భాగంగా పాకిస్థాన్‌లో చేపడుతున్న మూడు కీలక ప్రాజెక్టులకు నిధుల విడుదలను చైనా తాత్కాలికంగా నిలిపివేసింది. ప్రాజెక్టులకు నిధుల కేటాయింపునకు సంబంధించి నూతన మార్గదర్శకాలు జారీ అయ్యేంతవరకు ఈ ప్రాజెక్టులకు నిధుల విడుదల ఉండబోదని చైనా సమాచారమందించినట్లు పాక్ అధికారవర్గాలు వెల్లడించాయి.

709 క్యారెట్ల వజ్రం రూ.42 కోట్లకు వేలం

ఫ్రీటౌన్: సియెర్రాలియోన్‌లో దొరికిన 709 క్యారెట్ల వజ్రాన్ని సుమారు రూ.42 కోట్లకు వేలం వేసినట్లు రపపోర్ట్ గ్రూప్ అనే వేలం సంస్థ వెల్లడించింది. ప్రపంచంలోనే 14వ అతి పెద్దదైన ఈ వజ్రాన్ని సియెర్రాలియోన్ ప్రభుత్వం ఆదేశాల మేరకు న్యూయార్క్‌లో వేలం వేసినట్లు తెలిపింది. వేలం ద్వారా వచ్చిన ధనంలో 59 శాతం ప్రభుత్వానికి, 26 శాతం తవ్వకం జరిపిన కూలీలకు వెళ్తుందని పేర్కొంది.



ఆ ఉద్యోగం బీపీఓ

అమెరికాలోని ఒక బ్యాంకు ఖాతాదారుడు తన లావాదేవీలకు సంబంధించిన సందేహాన్ని తీర్చుకోవటానికి కాల్ సెంటర్‌కు ఫోన్ చేశాడు. ఆ ఫోన్ హైదరాబాద్‌లో ఆ బ్యాంకుకు బీపీఓ (బిజినెస్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్) సేవలందిస్తున్న కాల్‌సెంటర్‌లో మోగింది. కాల్‌సెంటర్‌లోని ఒక మహిళా ఉద్యోగి ఆ కాల్‌ను తీసుకున్నారు. ఖాతాదారునికి సంబంధించిన వివరాలు నిర్ధారించుకునేందుకు ఒక్కో ప్రశ్న అడిగి, తర్వాత అతడి సందేహానికి సమాధానం చెబుతున్న సమయంలో... ఆకస్మికంగా అతను, నీవు భారతీయురాలివా... అని అడిగాడు. ఏం సమాధానం చెప్పాలో తేల్చుకోలేక తట పటాయిస్తున్న సమయంలో, ఆ వినియోగదారుడు తిట్ల దండకం అందుకున్నాడు. మీ భారతీయులు మా ఉద్యోగాలన్నీ కొల్లగొడుతున్నారు. మీరంతా... అదీ, ఇదీ... అంటూ ఏవేవో మాట్లాడాడు. ఆ మాటలకు దుఃఖం ముంచుకొచ్చింది. గొంతు బొంగురుపోయింది. అయినప్పటికీ తమాయించుకొని ఆ కాల్ ముగించింది ఆ బీపీఓ ఉద్యోగి...!?

ట్రంప్ ఎన్నిక, బ్రెగ్జిట్...

హైదరాబాద్, బెంగళూరు, పుణె తదితర భారతీయ నగరాల్లో విస్తరించిన బీపీఓ పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇటువంటి అనుభవాలు కొత్త కాదు. కానీ ఇటీవల కాలంలో ఇటువంటి వేధింపులు మరీ ఎక్కువ య్యాయి. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నిక కావటం, ఐరోపా యూనియన్ నుంచి బ్రిటన్ బయటకు వెళ్లేందుకు సిద్ధపడటం (బ్రెగ్జిట్)తో అక్కడ జాతీయతావాదం పెరిగిపోయింది. అప్పటి నుంచి భారతీయ బీపీఓ కేంద్రాల్లోని సిబ్బందికి వేధింపులు అధికమయ్యాయి. అమెరికా, బ్రిటన్ నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు వారు భయం... భయంగానే సమాధానం చెప్పాల్సి వస్తోంది. యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ కెంట్‌కు చెందిన శ్వేతా రాజన్ ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం నిర్ధారణ అయింది.

పేరు మార్చుకోవాలి...!

మనదేశంలోని కాల్ సెంటర్ ఉద్యోగులపై పశ్చిమదేశాలకు చెందిన వారు విద్వేషం వెలిబుచ్చుతున్న నేపథ్యంలో బీపీఓ సంస్థల ఉద్యోగులు ఎన్నో జాగ్రత్తలు పాటించాల్సి వస్తోంది. తనది భారతదేశమని చెప్పకుండా ఉండటంతో పాటు తమ సొంత పేర్లకు బదులు అమెరికన్ లేదా బ్రిటీషు దేశస్థులకు ఉండే పేర్లు చెప్పుకోవలసిన దుస్థితి ఉంది. అమెరికన్లు లేదా బ్రిటీషర్లు మాట్లాడే విధంగా ఆంగ్ల భాష మాట్లాడాల్సి రావటంతో అందుకు తగినంత శిక్షణ తీసుకోవటం తప్పనిసరి



కాల్‌సెంటర్ ఉద్యోగినులకు తొలగని వేధింపులు

అయింది. వారి సంప్రదాయాలు, తరచుగా ఉపయోగించే పదాలు, సంస్కృతికి సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించుకోవలసి వస్తోంది. కొన్ని సంస్థలైతే తమ ఉద్యోగులను కొంతకాలం పాటు అమెరికా పంపి అక్కడ అన్నిరకాలుగా సిద్ధమయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఉద్యోగులకు ఎన్నో సందర్భాల్లో తిట్లు, శాపనార్థాలు తప్పటం లేదు.

అయినా తప్పదు...

ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ దేశీయంగా బీపీఓ పరిశ్రమ విస్తరణ పథంలో కొనసాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా బీపీఓ పరిశ్రమ పరిమాణం 186 బిలియన్ డాలర్లు (1 బిలియన్= రూ.6,500 కోట్లు) ఉన్నట్లు పరిశ్రమ వర్గాల అంచనా. అందులో మనదేశం వాటా దాదాపు 36 శాతం ఉంటుంది. పరిస్థితులకు తగ్గట్లు పదునుతేలుతూ, సమస్యలను అధిగమిస్తూ దేశీయంగా బీపీఓ పరిశ్రమ మనుగడ సాగిస్తోంది.

అతిపెద్ద బీపీఓ పరిశ్రమ

- ఐటీ పరిశ్రమకు అనుబంధంగా మనదేశంలో 2007 నుంచి బీపీఓ పరిశ్రమ విస్తరించింది.
- ప్రధానంగా కాల్ సెంటర్ల స్థాపనతో మొదలైనప్పటికీ తదుపరి పలు రకాలైన ఇతర సేవలకు బీపీఓ విస్తరించింది.
- ఆంగ్ల భాషా ప్రావీణ్యానికి తోడు పశ్చిమ దేశాలతో పోల్చితే వ్యయాలు ఎంతో తక్కువగా ఉండటంతో అమెరికా, ఐరోపా దేశాలకు చెందిన కంపెనీలు కాల్ సెంటర్ సేవలను భారతదేశంలో నెలకొల్పిన బీపీఓ సంస్థల నుంచి 'అవుట్‌సోర్స్' చేయటం మొదలుపెట్టాయి.
- దేశీయంగా బీపీఓ పరిశ్రమలో దాదాపు 3.3 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.
- ఆంగ్ల భాషలో ప్రావీణ్యం ఉన్న ఫిలిప్పీన్స్‌లోనూ ఇటీవల కాలంలో బీపీఓ పరిశ్రమ విస్తరించింది. దీనికి తోడు మనదేశంతో పోల్చితే వ్యయాలు తక్కువ. అక్కడ ఈ విభాగంలో 3.5 లక్షల మంది ఉద్యోగులున్నారు.
- మలేషియా, ఇండోనేషియా, చైనా, బ్రెజిల్ దేశాలు సైతం ఇటీవల కాలంలో బీపీఓ పరిశ్రమలో భారత్, ఫిలిప్పీన్స్‌తో పోటీపడుతున్నాయి.

ఆరోగ్య సమస్యలు

- బీపీఓ ఉద్యోగులు అమెరికా, ఐరోపా దేశాల వేళల ప్రకారం పనిచేయాలి. అక్కడ పగలు ఇక్కడ రాత్రి అవుతుంది. బీపీఓ ఉద్యోగులు అందుకే ఎక్కువగా రాత్రివేళల్లో పనిచేయాల్సి వస్తుంది.
- దీనికి తోడు ఇతర దేశాల నుంచి కాల్ చేసిన వారు రకరకాలుగా వంక పెట్టి..., తిట్ల దండకం అందుకోవటంతో బీపీఓ సిబ్బందిపై ఒత్తిడి పెరిగిపోతోంది. రోజుకు ఒకరిద్దరు కాలర్లు అయినా ఈ విధంగా ఇబ్బంది పెడుతూ ఉంటారని ఉద్యోగులంటున్నారు.
- ఈ పరిస్థితుల్లో బీపీఓ సంస్థల్లో పనిచేసే వారికి ఒత్తిడి పెరిగిపోయి పలు రకాలైన ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి.
- వారికి నిద్ర లేమి, తలనొప్పి, ఒత్తిడి, నీరసం... సర్వసాధారణమైన సమస్యలు.

- ఈనాడు ప్రత్యేక విభాగం

భవిష్యత్తులోకీ తొంగిచూసే రోబో!



వాషింగ్టన్: తమ చర్యల పర్యవసనాలు భవిష్యత్తులో ఎలా ఉంటాయో రోబోలు ముందుగానే ఊహించేందుకు తోడ్పడే పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఊహించని పరిణామాలు ఎదురయ్యే సమయంలో డ్రైవర్ రహిత కార్లు తెలివిగా నిర్ణయాలు తీసుకోవడానికీ ఈ యంత్ర అభ్యాస సాంకేతికత ఉపయోగపడే వీలుంది. దీనికి 'విజువల్ ఫోర్‌సైట్'గా అమెరికాలోని కాలిఫోర్నియా వర్సిటీ (యూసీ) నిపుణులు నామకరణం చేశారు. దీని సాయంతో ప్రస్తుతానికి కొన్ని సెకన్ల భవిష్యత్తులోకి రోబోలు తొంగిచూడగలుగుతున్నాయి. ప్రమాదాలను నిలువరించడానికి ప్రస్తుతానికి ఇది సరిపోతుందని పరిశోధకులు చెబుతున్నారు. 'మన చర్యల వల్ల చుట్టుపక్కల వస్తువులు ఎలా కదులుతాయో మనం ఊహించినట్టే.. రోబోలూ ఆలోచిస్తాయి. దీంతో భిన్నరకాల వస్తువుల చర్యలపై వాటికి లోతైన అవగాహన వస్తుంది'అని పరిశోధకులు సెర్జీ లెవైన్ తెలిపారు. క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు అత్యంత నైపుణ్యంతో రోబోలు వ్యవహరించడానికి విజువల్ ఫోర్‌సైట్ ఉపకరిస్తుందని వివరించారు.

మరణానికి 14ఏళ్ల ముందునుంచే..
రక్తపోటు తగ్గుముఖం!



వాషింగ్టన్: వృద్ధుల్లో మరణానికి 14ఏళ్ల ముందునుంచే రక్తపోటు క్రమంగా పడిపోతూ వస్తుందని తాజా అధ్యయనంలో తెలింది. అమెరికాలోని కనెక్టికట్ వర్సిటీ, బ్రిటన్‌లోని ఎక్సెటర్ మెడికల్ స్కూల్ నిపుణులు దీన్ని సంయుక్తంగా చేపట్టారు. 46,634 మంది హృద్రోగులు, డిమెన్షియా బాధితులు, ఆరోగ్యవంతుల సమాచారాన్ని వారు విశ్లేషించారు. దీంతో డిమెన్షియా, గుండె సమస్యల బాధితులు, వృద్ధాప్యంలో బరువు తగ్గిపోయే వారిలో రక్తపోటు వేగంగా తగ్గుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. అయితే ఈ వ్యాధులేవీ లేనివారిలో సైతం దీర్ఘకాలంలో క్రమంగా రక్తపోటు తగ్గుతున్నట్లు తేలింది. 60ఏళ్ల వయసులో మరణిస్తున్న వారిలో ఈ పరిణామాలు స్పష్టంగా కనిపిస్తున్నట్లు బయటపడింది. రక్తపోటు క్రమంగా తగ్గిపోవడానికి గల కారణాలపై లోతైన పరిశోధన జరగాల్సిన అవసరముందని పరిశోధకులు జార్జీ కుచెల్ తెలిపారు. సాధారణంగా రక్తపోటు బాల్యం నుంచి నడి వయసు వరకు క్రమంగా పెరుగుతుందని ఇదివరకటి పరిశోధనల్లోనే రుజువైంది.

ఐదు రెట్లు వేగంగా ఛార్జింగ్

★ కొత్త బ్యాటరీ అభివృద్ధి



సియోల్: ఐదు రెట్లు వేగంగా ఛార్జింగ్ ఎక్కిపోయే కొత్తరకం బ్యాటరీలను పరిశోధకులు తయారుచేశారు. విద్యుత్ వాహనాలు, చరవాణుల్లో వీటిని ఉపయోగించే వీలుంది. ప్రస్తుత లిథియం అయాన్ బ్యాటరీలు పూర్తిగా ఛార్జింగ్ ఎక్కేందుకు గంట కంటే ఎక్కువ సమయమే పడుతుంది. వేగంగా ఛార్జింగ్ అయ్యేందుకు అందుబాటులోకి వస్తున్న కొత్త సాంకేతికతలు బ్యాటరీ సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. దీంతో వేగంగా ఛార్జింగ్ అయ్యే బ్యాటరీనే లక్ష్యంగా దక్షిణ కొరియాలోని శామ్‌సంగ్ అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఏఐటీ) నిపుణులు తాజా పరిశోధన చేపట్టారు. గ్రాఫీన్‌ను సిలికాతో కలిపి వారు ప్రత్యేక పాప్‌కార్న్ లాంటి సూక్ష్మ 3డీ గోళాలను తయారుచేశారు. వీటిని ఆనోడ్, కాథోడ్‌లపై పూతగావేశారు. దీంతో కేవలం 12 నిమిషాల్లోనే ఛార్జింగ్ పూర్తవుతున్నట్లు గుర్తించారు. ఈ విధానంలో బ్యాటరీ సామర్థ్యమూ మెరుగు పడుతుందని పరిశోధనకు నేతృత్వం వహించిన సన్ ఇన్‌హ్యూక్ తెలిపారు.

ప్రభుత్వానికి చేరని జస్టిస్ మంజునాథ్ నివేదిక

ఈనాడు, అమరావతి: కమిషన్ సభ్య కార్యదర్శి కృష్ణ మోహన్ సెలవుతో బీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ మంజునాథ్ నివేదిక ప్రభుత్వానికి చేరలేదు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు రిజర్వేషన్లపై ఏర్పాటు చేసిన కమిషన్‌కు ఛైర్మన్‌గా ఉన్న జస్టిస్ మంజునాథ్ ఈనెల 2న సాయంత్రం కమిషన్ సభ్య కార్యదర్శికి నివేదిక అందజేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి అందుబాటులో లేనందున సభ్య కార్యదర్శి సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదిక అందిస్తారని జస్టిస్ మంజునాథ్ శుక్రవారం సాయంత్రం విజయవాడలో విలేకరులతో మాట్లాడినపుడు వెల్లడించారు. వ్యక్తిగత కారణాలతో సభ్య కార్యదర్శి కృష్ణమోహన్ సెలవు పెట్టడంతో మంగళవారం రాత్రి 10 గంటల వరకు జస్టిస్ మంజునాథ్ నివేదిక ప్రభుత్వానికి చేరలేదు.

'నెలాఖరులోగా 45 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి'

ఈనాడు,అమరావతి: ఈ నెలాఖరులోగా రాష్ట్రంలో 45 వేల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని గృహనిర్మాణశాఖ కార్యదర్శి కాంతిలాల్‌దండే అధికారులను ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం ఆయన 13 జిల్లాల గృహనిర్మాణ పథక సంచాలకులు, ఇతర ఇంజినీర్లతో గ్రామీణ గృహనిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. సంక్రాంతి రోజున రాష్ట్రంలో జరగనున్న 1.25 లక్షల ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. గత నెలలో 45 వేల ఇళ్లను పూర్తి చేశారని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను ఇంజినీర్లు ప్రస్తావించగా పరిష్కారానికి కార్యదర్శి హామీ ఇచ్చారు.

ఎక్కడి పనులు అక్కడే గప్‌చుప్!

- రాజధానిలో మొదలు కాని ప్రైవేటు ప్రాజెక్టులు
- భూములు తీసుకుని జాప్యం చేస్తున్న సంస్థలు

ఈనాడు అమరావతి: రాజధాని అమరావతిలో ప్రభుత్వ ప్రాజెక్టులతో పాటు, ప్రైవేటు ప్రాజెక్టుల్లో కూడా చాలా జాప్యం జరుగుతోంది. భూములు తీసుకున్న సంస్థలు పనులు ప్రారంభించడంలో తాత్సారం చేస్తున్నాయి. బీఆర్ షెట్టి, ఇండో యూకే ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్, అమృత యూనివర్సిటీలు రాజధానిలో ఇప్పటికే భూములు తీసుకున్నాయి. బీఆర్ షెట్టి, ఇండో యూకే ప్రాజెక్టులకు, స్టార్టప్ ప్రాంత అభివృద్ధి పనులకు శంకుస్థాపన కూడా జరిగింది. కానీ ఇంత వరకు పనులు ప్రారంభించలేదు.

బీఆర్ షెట్టి మెడిసిటీ: అబుదాబికి చెందిన బీఆర్ షెట్టి సంస్థ రాజధానిలో మెడిసిటీ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. రాజధానికి వస్తామని ఆ సంస్థ చెప్పి ఏడాదిన్నర దాటింది. ప్రతిపాదన దశలోనే చాలా జాప్యం జరిగింది. ఎట్టకేలకు ఆ సంస్థకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) 100 ఎకరాలు కేటాయించింది. బీఆర్ షెట్టి మెడిసిటీ ప్రాజెక్టుకు ఆగస్టు రెండో వారంలో శంకుస్థాపన జరిగింది. తొలి దశలో రూ.6,500 కోట్లు పెట్టుబడి పెడతామని బీఆర్ షెట్టి ప్రకటించారు.

ప్రస్తుత పరిస్థితి: సీఆర్‌డీఏ భూమి అప్పగించింది. అమ్మకపు ఒప్పందం జరగాల్సి ఉంది. తమ పెట్టుబడులకు



బీఆర్ షెట్టి సంస్థకు భూ కేటాయింపు ఒప్పందంపై జరుగుతున్న సంతకాలు (పాతచిత్రం)

రిజర్వ్ బ్యాంకు నుంచి కొన్ని అనుమతులు కావలసి ఉందని, ఈ ప్రాజెక్టు కోసం అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు చేసుకోవడానికి సమయం పడుతోందని బీఆర్ షెట్టి సంస్థ చెబుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల అబుదాబీలో పర్యటించినప్పుడు బీఆర్ షెట్టితో రాజధానిలో మెడిసిటీ ప్రాజెక్టు ప్రస్తావనా వచ్చింది. ఒక గుత్తేదారు సంస్థను ఎంపిక చేశామని, ప్రణాళిక సిద్ధమవుతోందని షెట్టి చెప్పారు. ఇప్పుడు గుత్తేదారు ఎంపిక కోసం మళ్లీ టెండర్లు పిలవనున్నట్లు ఆ సంస్థ చెబుతోందని సీఆర్‌డీఏ వర్గాలు తెలిపాయి. మరో నెలా, రెండు నెలల్లో పనులు మొదలు కావొచ్చునని భావిస్తున్నారు.

ఐయూఐహెచ్: బ్రిటన్‌కు చెందిన ఇండో-యూకే ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సంస్థ లండన్‌లోని ప్రతిష్ఠాత్మక కింగ్స్ కాలేజీ హాస్పిటల్ భాగస్వామ్యంతో మెడిసిటీ ప్రాజెక్టు చేపడుతోంది. ఆ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం తొలి దశలో 50 ఎకరాలు కేటాయించింది. రెండో దశలో మరో 100 ఎకరాలు ఇవ్వాలన్నది ఒప్పందం. ఈ ప్రాజెక్టుకు ఆగస్టు మూడో వారంలో శంకుస్థాపన జరిగింది.

ప్రస్తుత పరిస్థితి: సీఆర్‌డీఏ భూమి అప్పగించింది. అమ్మకపు ఒప్పందం ఇంకా జరగలేదు. ఇండో-యూకే సంస్థ నుంచి కూడా పెద్దగా స్పందన లేదు. ఇటీవల సీఎం చంద్రబాబు లండన్‌కు వెళ్లినప్పుడు ఆ సంస్థ సీఈఓ అజయ్ రాజన్‌గుప్తా ఆయనతో సమావేశమయ్యారు. ప్రాజెక్టు పనులు వేగంగా చేపడతామని హామీ ఇచ్చారు. ఇంతవరకు ఎలాంటి ప్రయత్నాలు మొదలవలేదు.

అమృత యూనివర్సిటీ: అమృత యూనివర్సిటీకి సీఆర్‌డీఏ తొలి దశలో 150 ఎకరాలు కేటాయించింది. రెండో దశలో మరో 50 ఎకరాలు ఇస్తుంది.

ప్రస్తుత పరిస్థితి: ఆ సంస్థకు చాలా రోజుల క్రితమే సీఆర్‌డీఏ భూమి అప్పగించింది. కానీ ఇంత వరకు శంకుస్థాపన జరగలేదు. మంచి రోజుల కోసం చూస్తున్నారని, సంక్రాంతి తర్వాత శంకుస్థాన కార్యక్రమం ఉండొచ్చని సీఆర్‌డీఏ వర్గాలు చెబుతున్నాయి. నేల చదును చేయడం, విద్యుత్, నీటి సరఫరా లైన్లు ఏర్పాటు, అప్రోచ్ రోడ్ నిర్మాణం వంటి ప్రాథమిక పనుల దశలోనే ఉంది.

స్టార్టప్ ప్రాంతం: అమరావతిలో 1,691 ఎకరాల్లో స్టార్టప్ ప్రాంత అభివృద్ధికి సింగపూర్ సంస్థల కన్సార్షియం ఎంపికైంది. 2017 మేలో శంకుస్థాపన జరిగింది.

ప్రస్తుత పరిస్థితి: ఇంత వరకు ఒక్క ఇటుకరాయి కూడా పడలేదు. పనులు మొదలు పెట్టాలని ముఖ్యమంత్రే తొందర పెడుతున్నారు. జనవరి నుంచి పనులు ప్రారంభిస్తామని కన్సార్షియం చెబుతోందిగానీ, ఆ దిశగా ఇంకా పూర్తిస్థాయిలో సన్నాహాలు కనిపించడం లేదు.

ప్రభుత్వ లాంఛనాలతో శశికపూర్ అంత్యక్రియలు పూర్తి

ముంబయి: ప్రసిద్ధ నటుడు శశికపూర్ అంత్యక్రియలు మంగళవారం నాడిక్కడ ప్రభుత్వ లాంఛనాలతో పూర్తయినాయి. ఆయన పిల్లలు, కుటుంబసభ్యులు, బాలీవుడ్ నటీనటులు, రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖులతో శాంతాక్రజ్ హిందూ స్మశానవాటిక ప్రాంగణం కిక్కిరిసిపోయింది. పెద్ద సంఖ్యలో ప్రజలు ఆయన అంత్యక్రియలకు హాజరైనారు. జుహూ నివాసం నుంచి స్మశానవాటిక వరకూ భారీ ఊరేగింపుగా శశికపూర్ అంతిమయాత్ర సాగింది.

ఆపదలో కాపాడే పాదరక్షలు!

- వీటితో కొడితే ఆగంతకులకు విద్యుదాఘాతం
- పోలీసులు, కుటుంబ సభ్యులకు క్షణాల్లో సమాచారం
- హైదరాబాద్ కుర్రాడి ఆవిష్కరణ

ఈనాడు - హైదరాబాద్

నాలుగేళ్ల చిన్నారిపై లైంగికదాడి. కళాశాలకు వెళ్తున్న విద్యార్థినిపై సామూహిక అత్యాచారం. చుట్టూ ఇలాంటి అఘాయిత్యాలెన్నో! అందరిలానే... ఆవేదనకూ, ఆవేశానికీ గురయ్యాడీ కుర్రాడు. ఆపదలో ఉన్న అమ్మలకు అండగా నిలవాలకున్నాడు. లక్ష్యానికి అడ్డుకాకూడదని చదువును పక్కనపెట్టి, ప్రయోగాలకు శ్రీకారం చుట్టాడు. నాలుగేళ్లు కష్టపడి అగంతకుల నుంచి మహిళలను కాపాడే పాదరక్షలను రూపొందించాడు. ఆ కుర్రాడే... హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌కు చెందిన సిద్ధార్థ మండల!

ఎందుకీ ఆలోచన?: అప్పుడు సిద్ధార్థకు పన్నెండేళ్లు. బుద్ధిగా బడికెళ్లే వయసు. ఆ సమయంలో... దిల్లీలో నడుస్తున్న బస్సులో యువతిపై జరిగిన ఘోరం అతడిని కలచివేసింది. మహిళలపై దాడులకు నిరసనగా అందరూ నినాదాలు చేస్తుంటే...తానుమాత్రం సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టాడు. ఆపదవేళ రక్షణగా నిలిచే పాదరక్షలను సృష్టించాలనుకున్నాడు. నాన్న శ్రీరాములు, అమ్మ శశికళ ప్రోత్సాహంతో సంకల్పానికి వాస్తవ రూపం ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు.

చదువును పక్కనబెట్టి...: ఇంటర్ పూర్తయ్యాక... తన ఆలోచనను ఆవిష్కరణగా మార్చేందుకు నాలుగేళ్లు శ్రమించాడు సిద్ధార్థ. ప్రయోగం విఫలమైన ప్రతిసారీ కొత్తగా ఆలోచించేవాడు. సోషల్ నెట్‌వర్కింగ్ వెబ్‌సైట్స్ ద్వారా శాస్త్రీయ అంశాలను నేర్చుకున్నాడు. సామాజిక మాధ్యమాల ద్వారా సాంకేతిక నిపుణుల సలహాలు తీసుకున్నాడు. స్నేహితుడి సాయంతో చివరకు బ్యాటరీతో పనిచేసే పాదరక్షలకు రూపమిచ్చాడు.



బ్యాటరీతో రూపొందించిన చెప్పులు

ఎలా పనిచేస్తాయి?



బూట్లు, చెప్పుల్లో చిన్నపాటి బ్యాటరీలను అమర్చాడు. 'పిజో-ఎలక్ట్రిక్-ఎఫెక్ట్' సూత్రం ఆధారంగా ఈ జోళ్లు పనిచేస్తాయి. ఈ పాదరక్షలను ధరించి, నడిచినంతసేపూ బ్యాటరీలు రీఛార్జి అవుతుండటం విశేషం. ఆగంతకుడిని ఈ చెప్పుతో కొట్టగానే... ఆ వ్యక్తి స్వల్ప విద్యుదాఘాతానికి గురవుతాడు. మరోవైపు... సెన్సర్ల ఆధారంగా ఆపదలో చిక్కుకున్న విషయం కుటుంబసభ్యుల, పోలీసుల సెల్‌ఫోన్లకు సందేశంగా వెళ్తుంది. తద్వారా బాధితురాలిని సకాలంలో రక్షించే అవకాశముంటుంది. "పేటెంట్ కోసం దరఖాస్తు చేశా.. కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ చేయాలనుకుంటున్నాను"అని చెప్పాడు సిద్ధార్థ.

'ఆకాశ్' పరీక్ష విజయవంతం

బాలాసోర్: ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే సూపర్‌సోనిక్ క్షిపణి 'ఆకాశ్'ను భారత్ మంగళవారం విజయవంతంగా పరీక్షించింది. 25 కిలోమీటర్ల పరిధి కలిగిన ఈ అస్త్రంలో తొలిసారిగా స్వదేశీ రేడియో ప్రీక్వెన్సీ సీకర్‌ను ఉపయోగించారు. ఒడిశాలోని చాందీపూర్‌లో ఉన్న సమీకృత పరీక్ష వేదిక (ఐటీఆర్) నుంచి ఈ పరీక్ష జరిగింది. ఇందులో మానవరహిత విమానాన్ని ఈ క్షిపణిలక్ష్యంగా చేసుకుంది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను నేలకూల్చే ఎలాంటి అస్త్రాన్నైనా రూపొందించే సామర్థ్యం భారత్ సొంతమైంది. ఆకాశ్ వ్యవస్థ.. యుద్ధవిమానాలు; క్రూయిజ్, బాలిస్టిక్ క్షిపణులను నేలకూల్చగలదు. ఏకకాలంలో బహుళ లక్ష్యాలను నాశనం చేయగలదు. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ దీన్ని రూపొందించింది. రక్షణ మంత్రికి శాస్త్రీయ సలహాదారు జి.సతీశ్‌రెడ్డి తదితరులు తాజా పరీక్షను పర్యవేక్షించారు.



ఒడిశాలోని చాందీపూర్ నుంచి గగనంలోకి దూసుకెళ్తున్న ఆకాశ్ క్షిపణి



Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications; a division of Ushodaya Enterprises Private Limited and Printed at EENADU Press, Gudavalli Village & Panchayat, Vijayawada Rural Mandal, Krishna District, A.P and EENADU Press, Patamatalanka, Vijayawada AND Published at EENADU Press, Patamatalanka, Vijayawada-520 010. Phones: 2494900 (4 Lines), Fax-2470000. Regd. No. VJ/013/2015-17 RNI No. 32238/78. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10-00



సకాలం

జనం కోసం.. అక్షర యజ్ఞం..



AMARAVATHI | TIRUPATI | KURNOOL | TADEPALLIGUDEM | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

అమరావతి | సంపుటి: 2 • సంచిక: 6 • పేజీలు: 8+8 • వెల: రూ.5 | బుధవారం • 6-12-2017 | www.manamnews.com | /manamnews

బీసీ గళం

వ్యతిరేకులంతా ఏకతాటిపైకి.. కాపుల రిజర్వేషన్లపై రాజుకున్న నిప్పు

ధిక్కార స్వరం వినిపించిన పితాని

ముందే బీసీ నేతలకు చెబితే బాగుండేది

తిరిగి వచ్చి సీఎంతో చర్చిస్తానని ప్రకటన

ఉభయ గోదావరి జిల్లాల్లో ఆందోళనలు

రాష్ట్రస్థాయిలో భారీ ఉద్యమానికి రెడీ

భారీ బహిరంగ సభకు బీసీ జేఏసీ సిద్ధం

కదలికలపై ఇంటెలిజెన్స్ వర్గాల నిఘా

అమరావతి, డిసెంబరు 5 (మనం ప్రతినిధి):

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోన్న కాపుల రిజర్వేషన్ల వ్యవహారంపై అధికారపార్టీలోనే ధిక్కార స్వరం ప్రారంభమైంది. అసెంబ్లీ శీతాకాల సమావేశాల ముగింపు రోజు ఆగమేఘాలపై కాపులను బీసీలలో చేర్చడంతో పాటు వారికి 5 శాతం రిజర్వేషన్లు ఇవ్వనున్నట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు శాసనసభ లో ప్రకటించిన విషయం తెలిసిందే. సీఎం

మిగతా 5లో..



గుజరాత్‌లో.. బీజేపీ, కాంగ్రెస్ నువ్వా? నేనా?

రెండు పార్టీల మధ్య గట్టి పోటీ తప్పదు

బీజేపీకి 91-99, కాంగ్రెస్‌కు 78-86 స్థానాలు

లోక్‌నీతి-సీఎస్‌డీఎస్, ఏబీపీ న్యూస్ సర్వేలో వెల్లడి



ఆర్కేనగర్.. హై డ్రామా!

తొలుత విశాల్ నామినేషన్ తిరస్కరణ

ఆర్ఓ కార్యాలయం ఎదుట హీరో ధర్నా

రిటర్నింగ్ అధికారికి నామినేషన్‌పై వివరణ

నామినేషన్ స్వీకరిస్తున్నట్లు అధికారి వెల్లడి

దీపా కరుణాకరన్ నామినేషన్ తిరస్కృతి

ఆర్కేనగర్‌లో రాజకీయ మలుపులు

చెన్నై, డిసెంబరు 5:



తమిళనాడు దివంగత ముఖ్య మంత్రి జయలలిత మరణించిన తర్వాత ఆమె ప్రాతినిధ్యం వహించిన ఆర్కేనగర్ స్థానం చుట్టూ హైడ్రామా నడుస్తోంది. ఆ నియోజకవర్గ ఉప ఎన్నిక హాలీవుడ్ సినిమాను మించిన మలుపులు తిరుగుతోంది. ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన అభ్యర్థులలో ఒకరైన తమిళ హీరో విశాల్ నామినేషన్ పత్రాలు సరిగా లేవంటూ తొలుత ఆయన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. దానిపై విశాల్


మిగతా 5లో..

ట్రంప్ ట్రావెల్ బ్యాన్‌కు ఓకే

6 ముస్లిం దేశాలపై నిషేధాన్ని సమర్థించిన అమెరికా సుప్రీంకోర్టు



ఇదీలోకం!



ఈ నిరుద్యోగి గుండెల్లో మన సారు ముక్కలైపోయారట.. వెంటనే ఆపరేషన్ చేయకపోతే ప్రమాదమంటున్నారు డాక్టర్లు..!

వాతావరణం



తెలుగు రాష్ట్రాల్లో బుధవారం కొంత మేఘావృతమై ఉంటుంది. గాలిలో తేమ పెరుగుతుంది. రాత్రిపూట చలి సాధారణంగా ఉంటుంది. గంటకు 10 నుంచి 15 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.

గరిష్ఠ ఉష్ణోగ్రత: 30 డిగ్రీలు

కనిష్ఠ ఉష్ణోగ్రత: 18 డిగ్రీలు

గాలిలో తేమ: 69 శాతం

ముహూర్తం

శ్రీహేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, బహుళపక్షం, తిథి: తదియ ఉ.10.19 తదుపరి చవితి; నక్షత్రం: పునర్వసు రా.9.57 తదుపరి పుష్యమి; వర్జ్యం: ఉ.11.13-12.39, తె.5.16 నుంచి; దుర్ముహూర్తం: ఉ.11.32-12.16; రాహుకాలం: మ.11.54-1.17; అమృతఘడియలు: సా.7.48-9.14.

సూర్యోదయం: 6.37

సూర్యాస్తమయం: 5.37



బూసన్‌లో ఏపీ సెంటర్

ఏపీలో కొరియా పారిశ్రామిక కాంప్లెక్సు

ఏపీ-ఎంఐసీ మధ్య అవగాహన ఒప్పందం

పెట్టుబడిదారులతో సీఎం ముఖాముఖి భేటీ

బూసన్ నగర వైస్ మేయర్‌తోనూ సమావేశం

న్యూపోర్టు సందర్శించిన చంద్రబాబు బృందం

దక్షిణ కొరియా పర్యటనలో సీఎం బిజీ.. బిజీ

బూసన్, డిసెంబరు 5:

త్వరలోనే దక్షిణ కొరియాలోని బూసన్ నగరంలో ఆంధ్రప్రదేశ్ సెంటర్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. అలాగే ఏపీలో కొరియా పారిశ్రామిక కాంప్లెక్సు కూడా ఏర్పాటు కానుంది. ఈ మేరకు మేకిన్ ఇండియా కొరియా సెంటర్‌కు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం దక్షిణ కొరియా పర్యటన రెండో రోజైన మంగళవారం.. ఒక

మిగతా 5లో..

నివేదిక తూచ్!?

జస్టిస్ మంజునాథ నివేదిక బుట్టదాఖలేనా

ఆయన ఇవ్వకముందే అసెంబ్లీలో తీర్మానం

చట్టబద్ధతపై బీసీ సంఘాల అనుమానం

అసెంబ్లీ సమావేశాల చివరిరోజు హడావుడి

మంజునాథ నివేదికలో అంశాలేమున్నాయో

అవి బయటికొస్తే కష్టమని అనుకున్నారా

అందుకే తీర్మానానికి అంత తొందరపడ్డారా

కూలంకషంగా పరిశీలిస్తున్న బీసీ నేతలు

అమరావతి, డిసెంబరు 5 (మనం ప్రతినిధి):

కాపులను బీసీలలో చేర్చి వారికి విద్యా ఉద్యోగావకాశాలలో రిజర్వేషన్లు కల్పించాలనుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఈ

మిగతా 5లో..

కమింగాకు బెయిల్

డ్రగ్‌ను నిర్ధరించలేకపోయిన ఎఫ్ఎస్ఎల్

మళ్లీ తెరపైకి సెలబ్రిటీల డ్రగ్స్ కేసు

షరతులతో బెయిలిచ్చిన హైకోర్టు న్యాయమూర్తి

కోర్టుకు చెప్పకుండా దేశం వదిలి వెళ్లొద్దని ఆదేశం






హైదరాబాద్, డిసెంబరు 5:

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సెలబ్రిటీ డ్రగ్స్ కేసులో కీలక నిందితుడిగా పేర్కొన్న డచ్ జాతీయుడు మైక్ కమింగాకు షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. తనను తాను సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా చెప్పుకొన్న కమింగాను ఎక్సైజ్ అధికారులు జూలై నెలలో డ్రగ్ పెడలింగ్ కేసులో అరెస్టు చేశారు. గచ్చిబౌలి ప్రాంతంలో డ్రగ్స్ వాడ కందారుల గురించి

మిగతా 5లో..

పవన్ టూర్



నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో పర్యటన

బోటు ప్రమాద బాధితులకు పరామర్శ

ఓయూ మురళి కుటుంబానికీ పరామర్శ

మూడు విడతలుగా జనంలోకి పవన్

తొలి విడతలో సమస్యలపై అవగాహన

రెండో విడతలో ప్రభుత్వంతో చర్చలు

మూడో విడతలో పరిష్కారానికి పోరాటం

లండన్‌లో విద్యార్థి ప్రశ్నతో అంతర్మథనం

హైదరాబాద్, డిసెంబరు 5:

సినిమాలకు గుడ్‌బై చెప్పి పూర్తి స్థాయి రాజకీయాల్లో వస్తానని చెప్పిన పవన్ కల్యాణ్ ఆ దిశగా అడుగులు వేసేందుకు సిద్ధమయ్యారు. జనసేన అధినేత పవన్ త్వరలో రెండు తెలుగు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు 'చలో రే చలో రే చల్' అని జనసేనాని నామకరణం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పర్యటన సాగనున్నట్లు పవన్ తెలిపారు. ముందుగా

మిగతా 5లో..



విశాఖ తీరంలో నౌకా విన్యాసాలు

నౌకాదళ దినోత్సవం సందర్భంగా విశాఖ తీరంలో నౌకాదళ విన్యాసాలు జరిగాయి. యుద్ధ విమానాలు, ట్యాంకర్లు, యుద్ధ నౌకలు, హెలీకాప్టర్లు, జెమినీ బోట్లు, పారా ట్రూపర్లు, వేగంగా పయనించే యుద్ధనౌకలు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రధానంగా మెరైన్ కమాండోల సాహసాలు సందర్శకులను కట్టిపడేశాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు గంటా శ్రీనివాసరావు, భూమా అఖిలప్రియ, తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ కరంబీర్ సింగ్ తదితరులు హాజరయ్యారు.



కంచే చేను మేసెన్..!

అవినీతిపరుల కొమ్ముకాసిన ఏసీబీ అధికారి.. దాడి సమాచారం ముందే లీక్ చేసిన వైనం

- **రహస్య విభాగం మేనేజర్ శోభన్‌బాబు లీలలు**
- **ఫోన్ డేటా ఆధారంగా విచారణ.. సస్పెన్షన్**

విజయవాడ, డిసెంబరు 5: కంచే చేను మేసింది! అవినీతి పరులకు వల వేసి పట్టుకోవలసిన అవినీతి నిరోధక విభాగం (ఏసీబీ) అధికారే అడ్డదారి తొక్కాడు. అవినీతిపరులైన అధికారులతో కుమ్మక్కయ్యాడు. ముందుగానే ఏసీబీ దాడుల గురించి లీక్ చేసి.. వారు ఒడ్డున పడేస్తూ అవినీతి సొమ్ములో వాటాల కోసం పాకులాడాడు. చివరకు అడ్డంగా దొరికిపోయాడు. ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ రహస్య విభాగం మేనేజర్‌గా పనిచేస్తున్న డి. శోభన్‌బాబు అవినీతి లీలలు బయటకు రావడంతో సస్పెండ్ అయ్యాడు. ఏసీబీకి అవినీతిపరులపై వేర్వేరు మార్గాల్లో వచ్చే ఏ విభాగానికి పంపాలనేది నిర్ణయించేది శోభన్ బాబే కావడంతో అవినీతి అధికారుల గుట్టు ఎప్పటికప్పుడు ఆయన వద్దకు చేరేది. ఇదే అదనుగా అక్రమ సంపాదనకు బాటలు వేసుకున్నాడు. ఫిర్యాదులు అందిన వెంటనే అవినీతిపరులకు ఫోన్ కలిపి వారితో డీల్ మాట్లాడుకోవడం మొదలుపెట్టాడు. ఏసీబీ దాడులకు సిద్ధం చేసిన జాబితాలోని 50 మంది అవినీతిపరులకు ఫోన్ చేసి బేరసారాలకు దిగాడు.

ఫోన్ డేటానే పట్టించింది!

మేనేజర్ స్థాయిలో ఉండి అక్రమాలకు దిగిన శోభన్ బాబు ఫోన్ డేటానే ఆయనను పట్టించింది. ఏసీబీ అధికారులు అక్రమార్కులపై దాడులకు వెళ్లగానే మొదట వారి ఫోన్లను స్వాధీనం చేసుకోవడం సర్వసాధారణం. ఇలాగే విశాఖపట్నంలో గాజువాక సబ్ రిజిస్ట్రార్ వెంకయ్యనాయుడు ఇంట్లో సోదాలు చేసిన సమయంలో సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని పరిశీలించగా.. అందులో శోభన్‌బాబు నంబర్ కనిపించింది. దీంతో ఏసీబీకి చెందిన ఇంటెలిజెన్స్ అధికారులకు అనుమానం వచ్చి ఈ విషయాన్ని ఏసీబీ డీజీ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లారు. సొంత శాఖ విషయం కావడంతో రహస్యంగా దర్యాప్తు చేయాలని డీజీ ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు ముందుగా వెంకయ్యను విచారించారు. శోభన్‌బాబు తనకు ముందే తెలుసని, విశాఖలో మునిసిపల్ ఇంజనీర్ కుమార్ రాజు పరిచయం చేశారని వెంకయ్య చెప్పాడు. దీంతో ఆ ఇంజనీర్‌ను ప్రశ్నించగా.. తన పై అధికారి అయిన జీవీఎంసీ మాజీ ఈసీ జైరామ్ రెడ్డి తనను పంపారని, ఓ స్టార్ హోటల్‌లో శోభన్ బాబు దిగినప్పటి బిల్లులకు సంబంధించి రూ.19 వేలు చెల్లించేందుకు వెళ్లానని చెప్పుకొచ్చాడు. దీంతో శోభన్‌బాబుపై అనుమానాలు బలపడ్డాయి. ఆ తర్వాత కొద్దిరోజులకు మాజీ ఈఎన్‌సీ పాము పాండురంగారావు ఇంట్లో సోదాలకు వెళ్లినప్పుడు కూడా అతడి ఫోన్‌లో మరింత సమాచారం లభించింది. వారిద్దరి మధ్య ఫోన్ కాల్స్, మెసేజ్‌ల ద్వారా సంభాషణలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని అధికారులు డీజీ దృష్టికి చేర్చడంతో అవినీతి పరంపరకు అడ్డుకట్టవేసేందుకు శోభన్‌బాబును ఉద్యోగం నుంచి తొలగించారు. ఏసీబీకి సంబంధించిన అంతర్గత విషయాలను అవినీతి పరులకు చేరవేసినట్లు విచారణలో ఆధారాలతో సహా నిరూపణ జరిగింది. దీంతో శోభన్‌బాబుపై కేసు నమోదుచేసి సస్పెండ్ చేశారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డీజీ ఠాకూర్ ఆదేశించారు. దాదాపు రెండేళ్లకు పైగా అతడు ఈ దందా నడిపించినట్లు తెలుస్తోంది.

మృతుడి పేరుతో సిమ్!

శోభన్ బాబు తన చావు తెలివితేటలను సిమ్ కార్డు తీసుకోవడం దగ్గర నుంచే ప్రదర్శించాడు. మూడేళ్ల క్రితం ఏటుకూరి వేణు అనే వ్యక్తి పేరిట సిమ్ తీసుకున్నాడు. సిమ్ డేటా ఆధారంగా విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు వేణు చిరునామా కోసం ప్రయత్నించారు. అయితే ఆ సిమ్ తీసుకోవడానికి ఏడాది ముందే వేణు మరణించినట్లు అతడి బంధువులు ఇచ్చిన సమాచారం ఆధారంగా తెలిసింది.

విశాఖలో టీయూ-142 మ్యూజియం

- **7న ప్రారంభించనున్న రాష్ట్రపతి**

విశాఖపట్నం, డిసెంబరు 5: విశాఖలో ఏర్పాటు చేస్తున్న యుద్ధవిమానం టీయూ-142 ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియాన్ని ఈ నెల 7న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రారంభించబోతున్నారు. దాదాపు మూడు దశాబ్దాలపాటు నేవీకి సేవలందించిన ఈ యుద్ధ విమానం విశాఖ ఆర్కే బీచ్‌లో ఇది కొలువు దీరుతోంది. ఈ నెల 7,8 తేదీల్లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఏపీలో పర్యటించనున్న సందర్భంగా దీన్ని ప్రారంభిస్తారు. 7న మధ్యాహ్నం ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియం ప్రారంభం అనంతరం ఏయూలో ఈ-క్లాస్ రూం కాంప్లెక్స్ భవనానికి, ఇంక్యుబేషన్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తారు. 8న ఉదయం 8 గంటలకు ఐఎన్ఎస్ పరేడ్ గ్రౌండ్‌లో కలర్స్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10.30 గంటలకు రాష్ట్రపతి కోవింద్ తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

మెగా సీడ్ పార్క్

పనులు వేగవంతం: సోమిరెడ్డి

అమరావతి, డిసెంబరు 5(మనం ప్రతినిధి): కర్నూలు జిల్లాలో 350 ఎకరాల్లో ఏర్పాటు చేయతలపెట్టిన మెగాసీడ్ పార్క్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన సచివాలయంలోని అధికారులతో సమావేశం అయ్యారు. పనులు వేగవంతం చేసేందుకు ఎస్పీవీ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఆర్థిక శాఖ సలహాతో మెగాసీడ్ పార్క్‌కు సంబంధించి మూడు ప్రతిపాదనలను రూపొందించాలన్నారు. అదేవిధంగా సీడ్ పార్క్‌లో పనిచేసేందుకు సమాంతరంగా శాస్త్రవేత్తలు, ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు అయోవా యూనివర్సిటీ సహకారంతో నిర్వహించాలని ఆదేశించారు.



ప్రతి పంటకూ మద్దతు ధర

- **జనవరి నుంచి పంచదార: మంత్రి ప్రత్తిపాటి**

పెనుగొండ, డిసెంబరు 5 (మనం ప్రతినిధి): రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసే విషయంలో మధ్యవర్తులు, దళారులకు తావులేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేసారు. మంగళవారం పెనుగొండ మండలంలోని చెరుకువాడలో రైస్‌మిల్లు, సొసైటీ నిర్వహిస్తున్న ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించే ప్రతీ పంటకు కనీస మద్దతు ధర అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో పలు జిల్లాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి చెప్పారు. రేషన్‌బియ్యాన్ని ఎవరైనా కొనుగోలు చేసి రీసైక్లింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. గతంలో తెల్లరేషన్ కార్డుదారులకు ఇచ్చిన మాదిరిగానే జనవరి నుంచి 50 శాతం రాయితీపై పంచదారను రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని మంత్రి చెప్పారు. అదేవిధంగా రజకులకు, మత్స్యకారులకు తదితరులకు కిరోసిన్ కూడా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

విజయవాడలో కాంట్రాక్టు కార్మికుల ర్యాలీ

విజయవాడ, డిసెంబరు 5 (మనం ప్రతినిధి): విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు కదం తొక్కారు. ఉద్యోగాల క్రమబద్ధీకరణ, వేతనాల పెంపు కోరుతూ విజయవాడలో మంగళవారం భారీ ర్యాలీ చేపట్టారు. రాష్ట్రంలోని 13 జిల్లాల ట్రాన్స్‌కో, జెన్ కో, డిస్కమ్‌ల్లో పనిచేస్తున్న వేలాది కార్మికులు విజయవాడ రైల్వే స్టేషన్ నుంచి జింఖానా గ్రౌండ్ వరకు ర్యాలీగా వచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రతిపక్షాలు మద్దతిచ్చాయి. పలువురు నాయకులు వారితో పాటు ర్యాలీగా వచ్చి జింఖానా గ్రౌండ్‌లో జరిగిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నేత కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. వైసీపీ అధ్యక్షుడు జగన్ నాయకత్వంలో విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని, కార్మికుల ఆందోళనకు అన్ని విధాల మద్దతు ఇస్తామని ఆయన ప్రకటించారు. ప్రజలు, కార్మికులకు చంద్రబాబు బాకీ పడ్డారని, వాటిని తీర్చాల్సిన బాధ్యత ఆయనపైనే ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు అన్నారు. కార్మికులతో వెట్టి చాకిరీలు చేయించుకుంటూ వారికి వేతనాలు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఈ నెల పదిలోగా కాంట్రాక్టు కార్మికులను చర్చలకు పిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

కాపులకు బాబే దేవుడు: రామనుజయ

ఏలూరు, డిసెంబరు 5 (మనం న్యూస్): కాపులకు ఇచ్చిన హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబు ఆ సామాజిక వర్గానికి దేవుడని కాపు కార్పొరేషన్ చైర్మన్ రామానుజయ అన్నారు. మంగళవారం ఆయన ఏలూరులో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు చేసిన పాదయాత్ర సందర్భంగా కాపులు పడుతున్న బాధలను చూసి.. అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని గుర్తించారనన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించి హామీ నిలబెట్టుకున్నారని, డిసెంబరు 1వ తేది కాపులకు ఒక పండుగ రోజు అని రామానుజయ చెప్పారు.

పోలవరంపై టీడీపీ, బీజేపీ డ్రామాలు

- **2019నాటికి పోలవరం పూర్తి కాదు: రఘువీరా**

విజయవాడ, డిసెంబరు 5: పోలవరంపై టీడీపీ, బీజేపీ నాటకాలాడుతున్నాయని ఏపీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి మండిపడ్డారు. పంపకాల్లో తేడాలు రావడంతోనే పోలవరంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నాయని ఆయన ఆరోపించారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కాంగ్రెస్ నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం ఏపీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. గడ్కరీ మాటలతో పోలవరం ప్రాజెక్టు 2019నాటికి పూర్తి కాదని తేలిపోయిందని రఘువీరారెడ్డి వ్యాఖ్యానించారు. గడ్కరీ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు.

మూల్యం చెల్లించుకోక తప్పదు





- **హత్యా రాజకీయాలపై జగన్ హెచ్చరిక**
- **బహిరంగ సభలో ప్రభుత్వంపై ధ్వజం**

అనంతపురం, డిసెంబరు 5(మనం బ్యూరో): హత్యా రాజకీయాలను టీడీపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ఈ పాప ఫలం వారు అనుభవించక తప్పదని వైఎస్ జగన్ శాపనార్థాలు పెట్టారు. తప్పు చేశాక మూల్యం చెల్లించుకోవాల్సిందేనని జగన్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మంగళవారం అనంతపురం జిల్లాలో జగన్ రెండవ రోజు పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వైఎస్ జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తప్పుడు వాగ్దానాలతో టీడీపీ అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు. రుణమాఫీ, పొదుపు సంఘాల రుణమాఫీ, 'బాబు వస్తే జాబు వస్తుంది' లాంటి అసత్యపు హామీలతో అధికారం చేపట్టారని జగన్ విమర్శించారు. అధికారం వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ భృతి మాటలకే పరిమితమైందని, రుణమాఫీ గాలివాటుకు కొట్టుకుపోయిందని జగన్ చెప్పారు. కులాల విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కులాల మధ్య చంద్రబాబు చిచ్చుపెడుతున్నారని జగన్ ధ్వజమెత్తారు. రాజధాని భూములలో జరిగిన అవినీతికి హద్దే లేదని, ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని ఆరోపించారు. పారదర్శకత లేని పాలన సాగుతోందని, ఇది దొంగలరాజ్యమని, ఎన్నికలు వస్తే ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లడం ఖాయమని జగన్ చెప్పారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని విమర్శించారు. చౌక దాన్యపు దుకాణాలలో ఒక్క బియ్యం తప్ప ఏ నిత్యావసర వస్తువులు అందకుండా చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందని జగన్ ఎద్దేవా చేశారు. కొరియాకు వెళితే పెట్టుబడులు వస్తాయా అని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు ముఖం చూసి ఎవరూ పెట్టుబడులు పెట్టరని.. పెట్టుబడుల ఆకర్షణ పేరుతో చంద్రబాబు విదేశాలకు వెళ్లొస్తున్నారని ఆయన విమర్శించారు. చంద్రబాబు ఎమ్మెల్యేలను కొంటున్నారని, ఒక్కో ఎమ్మెల్యేకు రూ.25 నుంచి 30 కోట్లు ఇచ్చి చంద్రబాబు కొనేస్తున్నారని జగన్ ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులను చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. తాడిపత్రి నియోజకవర్గంలో స్టోన్ ,గ్రానైట్ పరిశ్రమలున్నా ఉద్యోగాలు రావడం లేదని, ఈ పరిశ్రమ చాల వరకు దెబ్బతిందని జగన్ చెప్పారు. చంద్రబాబు పాలనలో విద్యుత్ యూనిట్ ధర రూ.3-70 నుంచి రూ.8-70కు పెంచారని ఆరోపించారు. చదరపు మీటరు రాయల్టీని రెండింతలు పెంచారని, ఈ కారణాల వల్ల చంద్రబాబు హయాంలో పరిశ్రమలు మూతపడ్డాయని జగన్ చెప్పుకొచ్చారు. కొత్త పరిశ్రమలు మాటేమో గానీ ఉన్నవి మూతు పడుతున్నాయని ఆయన విమర్శించారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికలలో ప్రజలు టీడీపీకి గుణపాఠం చెబుతారనే ఆశాభావంతో, పేదల కష్టాలు తెలుసుకోవాలనే సంకల్పంతో ప్రజాసంకల్ప యాత్రను చేస్తున్నట్లు జగన్ చెప్పారు. యాత్రకు మద్దతు తెలుపుతున్న ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా జగన్ కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు అండగా తానుంటానని, నిండు మనస్సుతో నమ్మి అవకాశమివ్వాలని జగన్ ప్రజలను కోరారు.

తిక్కరేగితే ఆఫీసుపై బాంబులేస్తా!

- **అనంత డీఈకి కాంట్రాక్టర్ బెదిరింపులు**
- **గంటల వ్యవధిలోనే అరెస్టు**

అనంతపురం, డిసెంబరు 5: 'నాతో పెట్టుకోకు.. నాకు తిక్కరేగిందా.. బాంబులు తెచ్చి మీ ఆఫీసుపై వేస్తా' అంటూ ఓ కాంట్రాక్టర్.. అనంతపురం నగర కార్పొరేషన్ డీఈపై బెదిరింపులకు దిగాడు. ఆయనపై భౌతిక దాడికి దిగాడు. ఈ ఘటన అనంతపురంలో సోమవారం రాత్రి కలకలం రేపింది. ఇది జరిగిన కొన్ని గంటల్లోనే ఆ కాంట్రాక్టర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు నరసింహారెడ్డి అనే కాంట్రాక్టర్ చెత్తఊడ్చే యంత్రాలను సరఫరా చేశాడు. ఈ కాంట్రాక్టుపై అనేక ఆరోపణలు రావడంతో బిల్లుల చెల్లింపు నిలిచిపోయింది. రెండు నెలల క్రితం రూ.23 లక్షలు చెల్లించారు. మరో రూ.15 లక్షల వరకూ బిల్లు చెల్లించాల్సి ఉంది. చెల్లింపుల్లో జాప్యం చేస్తున్నారని విమర్శిస్తూ నరసింహారెడ్డి తన మిత్రులతో కలిసి సోమవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చి పలువురు ఇంజనీర్లపై దుర్భాషలాడాడు. దీంతో అక్కడే ఉన్న డిప్యూటీ ఇంజనీర్ కిష్టప్ప జోక్యం చేసుకొని ఆయనను వారించారు. మాట్లాడుతున్న తీరు బాగా లేదని నరసింహారెడ్డికి చెప్పారు. దీంతో అతడు మరింత రెచ్చిపోయి.. నువ్వెవరు చెప్పడానికి అంటూ ఎదురుతిరిగాడు. తీవ్ర పదజాలంతో దూషించాడు. తాను జమ్మలమగుడు వాసినని, తనతో పెట్టుకుంటే ఆఫీసుపైనే బాంబులేస్తానని బెదిరించారు. అతడి తీరును చూసి అక్కడే ఉన్న మరికొందరు అధికారులు బయటకు లాక్కెళ్లారు. ఇది జరిగిన గంట తర్వాత డీఈ కిష్టప్ప ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా రఘువీరా టవర్స్ వద్ద నరసింహారెడ్డి ఆయనను అడ్డుకున్నాడు. రోడ్డుపైనే విచక్షణరహితంగా కొట్టాడు. దీంతో డీఈ.. వన్‌టౌన్ పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు కొద్ది గంటల్లోనే అరెస్టు చేశారు.

అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి పెంపు

అమరావతి, డిసెంబరు 5(మనం ప్రతినిధి): పాత్రికేయుల అక్రిడిటేషన్ కాలపరిమితిని మూడు నెలల పాటు ప్రభుత్వం పొడిగించినట్లు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడేషన్ నిబంధనల్లో మార్పులు చేయటానికి నియమించిన సబ్‌కమిటీ సూచనలపై చర్చించి నూతన అక్రిడేషన్ మార్గదర్శకాలను తీసుకుని రావాల్సి ఉన్నందున కాలపరిమితి పెంచామని తెలిపారు.

దళితులను రోడ్డుపాలు చేసింది గత ప్రభుత్వాలే

- **మంత్రులు ఆనందబాబు, జవహర్**

అమరావతి, డిసెంబరు 5(మనం ప్రతినిధి): దళితుల భూములను బలవంతంగా లాక్కొని కట్టుబట్టలతో వాళ్లని రోడ్డు పాలు చేసిన చరిత్ర గత ప్రభుత్వాలదేనని మంత్రులు నక్కా ఆనందబాబు, కె.ఎస్. జవహర్ మండిపడ్డారు. భూములు లాక్కోవటం తప్ప బలహీన వర్గాల సమస్యల గురించి తల్లి, పిల్ల కాంగ్రెస్‌లు పట్టించుకోలేదని ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగు పర్చటమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.


శాడిస్ట్ భర్తకు లైంగిక పటుత్వ పరీక్ష

- **కోర్టు అనుమతి కోరిన పోలీసులు**

చిత్తూరు, డిసెంబరు 5: చిత్తూరు జిల్లాకు చెందిన శాడిస్ట్ భర్త వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. భార్యను పెళ్లైన రోజు రాత్రే చిత్ర హింసలకు గురి చేసిన శైలజ భర్త రాజేశ్‌కు లైంగిక పటుత్వ పరీక్ష చేయించాలని పోలీసులు నిర్ణయించారు. మూడో అదనపు జిల్లా కోర్టులో ఈ మేరకు పిటిషన్ దాఖలు చేయాలని పోలీసులు భావిస్తున్నారు. కోర్టు అనుమతితో శైలజ భర్త రాజేశ్‌కు ఈ పరీక్ష జరగనుంది. రాజేష్ నపుంసకుడని.. తనకు నరకం చూపించాడని శైలజ చెప్పడంతో.. ఈ పరీక్ష చేయాలని పోలీసులు నిర్ణయించారు. లైంగిక పటుత్వ పరీక్షకు రాజేష్ అంగీకరించకపోతే బాధితురాలు శైలజ వాదనకు బలం చేకూరనుంది. రాజేష్ నపుంసకుడని తేలితే శిక్ష మరింత కఠినంగా ఉంటుంది. ఇదిలా ఉంటే ఈ ఘటనపై ఏపీ ప్రభుత్వం స్పందించింది. ఆమె వైద్య ఖర్చులను భరిస్తామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. గంగాధర నెల్లూరు మండలం మోతరంగపల్లెకు చెందిన రాజేష్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. రాజేష్‌ను విధుల నుంచి తొలగిస్తూ విద్యా శాఖ అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో రాజేశ్ తండ్రిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

బాలికలపై పాసర్ లెంగిక దాడి

- **విజయనగరం జిల్లాలో పైశాచిక పాస్టర్**
- **లైట్‌హౌస్ క్రిస్టియన్ చిల్డ్రన్ హోంలో దారుణాలు**
- **బాధిత విద్యార్థినులంతా గిరిజన బాలికలే**
- **వెల్లువెత్తిన నిరసనలు..కదిలిన యంత్రాంగం**



విజయనగరం, డిసెంబరు 5(మనం ప్రతినిధి): విజయనగరం జిల్లా సాలూరు మండలం మామిడిపల్లి గ్రామంలో గల లైట్ హౌస్ క్రిస్టియన్ చిల్డ్రన్ హోం అనే ఒక స్వచ్ఛంద సేవా సంస్థలో ఉంటున్న విద్యార్థినులపై లైంగిక దాడుల ఘటన వెలుగులోకొచ్చింది. హోం నిర్వాహకులుగా ఉన్న తండ్రీ కొడుకులు ఈ లైంగిక దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించింది. ఎంఎల్‌సీ గుమ్మడి సంధ్యారాణి, ఎఎస్‌పీ అమిత్ బర్ధర్, బాలికా సంరక్షణాధికారి బిహెచ్ లక్ష్మి మంగళవారం మామిడిపల్లికి వెళ్లి విచారణ చేపట్టారు. హోంను పరిశీలించి, అక్కడున్న విద్యార్థినుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు వెళ్లి అక్కడ కూడా విద్యార్థినులపై జరిగిన లైంగిక వేధింపుల గురించి ఉపాధ్యాయులను, విద్యార్థినులను విచారించి వివరాలు సేకరించారు. అనంతరం లైంగిక దాడికి గురైన తోణాం పంచాయితీ మెట్టవలసకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఏం జరిగిందనే విషయమై ఆమెను అడిగి తెలుసుకున్నారు. చిల్డ్రన్ హోం వార్డెన్‌గా ఉన్న పాస్టర్ ప్రసాద్‌రావు తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాలిక వారికి వివరించింది. బాధిత బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు పాస్టర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అదే విధంగా అతడి కుమారుడు షారోన్ పైన కూడా కొంతమంది విద్యార్థినులు ఆరోపణలు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని కూడా అరెస్టు చేస్తామన్నారు. మరో వైపు చిల్డ్రన్ హోంను సీజ్ చేయడానికి అధికారులు చర్యలు చేపట్టారు. అక్కడ వసతి పొందుతూ బయట స్కూల్స్‌లో చదువుకుంటున్న 62 మంది బాల బాలికలను వేరే చోటకు తరలించాలని నిర్ణయించారు. కాగా ఈ ఘటనపై ఎంఎల్‌సీ గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ దురదృష్టకరమైన ఘటనగా పేర్కొన్నారు. విద్యార్థినులపై పాస్టర్, అతడి కొడుకు పైశాచికంగా ప్రవర్తించారని చెప్పారు. నాలుగైదు నెలలుగా విద్యార్థినులు ఎవరికీ చెప్పుకోలేక భరించారన్నారు. ఒక బాలిక ధైర్యం చేసి జరుగుతున్న దారుణాలను తన తల్లికి చెప్పడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చిందన్నారు. మరో వైపు ఈ ఘటనపై జిల్లా కేంద్రం విజయనగరంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.





అణు 'బంధనం'

వీక్షణం

మనం ఇరాక్‌ను చూశాం, లిబియాను చూశాం..., ఇప్పుడిక ఉత్తర కొరియా వంతా? అమెరికా పెత్తందారీతనానికి ఉత్తరకొరియా అడ్డుకట్ట వేస్తుందా? ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌కు నిజంగా అంతటి శక్తిసామర్థ్యాలున్నాయా? అమెరికాను నిలువరించగల ఆయుధ సంపదను ఉత్తరకొరియా అభివృద్ధి చేసుకుందా? డోనాల్డ్ ట్రంప్, కిమ్ జోంగ్ ఉన్‌లలో భయపడుతున్నది ఎవరు, భయపెడుతున్నది ఎవరు? ప్రశ్న వెంట ప్రశ్నగా తరుముకొస్తున్న అమెరికా, ఉత్తరకొరియా విభేదాలు ప్రపంచాన్ని అణుముప్పులోకి నెడుతున్నాయి. ఇప్పటికిప్పుడు ఈ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టే సూచన కనిపించడం లేదు. కమ్ముకుంటున్న అణుయుద్ధ మేఘాలు ప్రపంచాన్ని కలవరపెడుతున్నాయి.

అమెరికా భయపడింది. ఉత్తరకొరియా హాసంగ్ 15 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించిన తరువాత అమెరికా ఒకింత భయపడింది. ఇంతవరకు ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, లిబియాల మీద బలప్రయోగానికి పాల్పడినప్పుడు లేని భయమేదో ఇప్పుడు అగ్రరాజ్యాన్ని ఒక్క కుదుపు కుదిపింది. ఇద్దరు ప్రపంచ నేతల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం, రెండు దేశాల మధ్య నెలకొన్న రాజకీయ, సైనిక సంక్షోభం కేవలం ఆ రెండు దేశాలకు మాత్రమే సంబంధించిన విషయమా? అదే నిజమైతే, కొంతవరకు మనకెందుకులే అని ప్రపంచం మిన్నకుండి పోవచ్చు. కానీ ఇక్కడ సమస్య రెండు దేశాల సైనిక పాటవానికి, రాజకీయ వైషమ్యాలకు సంబంధించింది మాత్రమే కాదు. ఈ ఏడాది జనవరిలో ఉత్తరకొరియా తమ సత్తాని చాటుతూ ప్రయోగించిన హాసంగ్ 15 క్షిపణి అమెరికాను మాత్రమే భయపెడుతుందనుకుంటే అది పొరపాటే. అమెరికా సరిహద్దుల్ని దాటి, ఏకంగా ఆ దేశ ప్రధాన నగరాల్లోకి చొచ్చుకు వెళ్ళగలిగే క్షిపణి తాలూకు ప్రయోగం విజయవంతం కావడం చిన్న విషయమేమీ కాదు. అంతేకాదు, ఒకవేళ ఈ రెండు దేశాల మధ్య పెనుగులాట మరింత తీవ్రతరమైతే, ఇలాంటి అణ్వస్త్రాల అసలు స్వరూపం ప్రపంచం కళ్ళ ముందు వికృతంగా పరచుకుంటుంది. అణ్వస్త్ర ప్రయోగానికి తెరతీసే పరిస్థితి నెలకొనడమన్నది ఏవో రెండు దేశాల రాజకీయ వైషమ్యాలకు సంబంధించిన అంశం కానేకాదు. అది ప్రపంచ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే అంశం. అంతర్జాతీయంగా ఉత్తర కొరియాను ఒంటరిని చేయాలని అమెరికా చేసిన ప్రయత్నాలు పెద్దగా ఫలించడం లేదు. ఉత్తర కొరియా దేశాధినేత కిమ్ జాంగ్ ఉన్ పై అమెరికా అధ్యక్షుడు తీవ్రంగా విరుచుకు పడిన సందర్భాలున్నాయి. ఆయనను, ఆ దేశాన్ని గడ్డిపోచ కింద జమకట్టి మాట్లాడే దూకుడుతనాన్ని కూడా ప్రదర్శించారు ట్రంప్. ఎప్పుడైతే ఉత్తర కొరియా తన అణుపాటవాన్ని హాసంగ్ 15 క్షిపణి ద్వారా ప్రదర్శించిందో, ఇక అప్పటి నుంచి అమెరికా ధోరణికి కొంత అడ్డుకట్ట పడినట్టయింది. ఉత్తర ఆసియా దేశమైన ఉత్తరకొరియా మానవహక్కుల విఘాతానికి పాల్పడుతున్న సంఘటనల గురించి, ఆ దేశ క్షిపణి ప్రయోగాల గురించి చర్చించే నిమిత్తం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి రానున్న డిసెంబర్ 15న సమావేశం కానుంది. ఈ సమావేశానికి భద్రతా మండలిలోని అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, ఇటలీ, జపాన్, సెనెగల్, స్వీడన్, ఉక్రెయిన్, ఉరుగ్వేల మద్దతు ఉంది. నాజీల దుష్కృత్యాల స్థాయిలో ఉత్తర కొరియా మానవహక్కుల్ని పరిమారుస్తున్నదన్న ఫిర్యాదు తెరపైకి వచ్చింది. కానీ ఈ ఆరోపణల్ని ఉత్తరకొరియా నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఎదుట ఉత్తర కొరియాను దోషిగా నిలబెట్టాలని అమెరికా ప్రయత్నిస్తోంది.

ద్వేషచరిత్ర

ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య 1950 నుంచి 1953 వరకు యుద్ధం జరిగింది. ఆ కాలంలోనే అమెరికా, ఉత్తర కొరియాల మధ్య వైషమ్యాలు మొదలయ్యాయి. ఉత్తర కొరియా 1950ల్లో నాటి దేశాధినేత కిమ్ సంగ్ నేతత్వంలో 38వ అక్షాంశాన్ని అతిక్రమించి దక్షిణకొరియాపై దాడికి పాల్పడింది. కమ్యూనిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఉత్తరకొరియాను నిలువరించక పోతే రష్యా క్రమేణా కొరియా అంతటి మీదా అదుపును సాధిస్తుందని అమెరికా భయపడింది. దాంతో అమెరికా దక్షిణ కొరియాకు సహాయంగా అంతర్జాతీయ భద్రతా దళాలతో పాటు తన సైన్యాన్ని పంపింది. ఈ యుద్ధంలో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అమెరికా సామ్రాజ్యవాదానికి ఈ యుద్ధమే నిదర్శనమని ఉత్తరకొరియా అప్పట్లో వ్యాఖ్యానించింది కూడా. దీంతో ఉత్తర కొరియన్లకు అమెరికా మీద ద్వేషం పెరిగింది. దక్షిణ, ఉత్తర కొరియాల మధ్య యుద్ధం మాత్రం ముగింపునకు రాలేదు. ఈ నేపథ్యంలోనే ఉత్తరకొరియా, అమెరికాల మధ్య రావణకాష్టం రగులుతూనే ఉంది.



ఉత్తర కొరియా సామర్థ్యం

వాషింగ్టన్‌ని, ప్యూంగ్యాన్‌ని వేడెక్కిస్తున్న రాజకీయ ఆటుపోట్ల నడుమ ప్రధానంగా ఉత్తరకొరియా అణుపాటవం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఉత్తరకొరియా మొట్టమొదటిసారిగా 2006లో అణ్వాయుధాన్ని పరీక్షించింది. ఈ అణుపరీక్షల్ని అప్పటి నుంచి ఆ దేశం నిరాఘాటంగా కొనసాగిస్తూనే ఉంది. తాజాగా రూపొందించిన అణ్వస్త్రంతో ఉత్తర కొరియా అణుపాటవం తారస్థాయికి చేరింది. ఇప్పుడు ఆ దేశం అణ్వస్త్రాన్ని ప్రయోగించినట్టయితే, అది 1945లో జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిల్లో జరిగిన అణువిధ్వంసానికి రెట్టింపు స్థాయిలో విలయాన్ని సృష్టిస్తుంది. అమెరికా గూఢచారి వర్గాల అంచనా ప్రకారం ఉత్తర కొరియా దగ్గర ఇప్పటికే 60 అణ్వస్త్రాలు ఉన్నాయి. ఆ దేశం 1960ల నాటి నుంచే అణ్వస్త్ర ప్రయోగాల్లో నిమగ్నమై ఉంది. కానీ అప్పటికే ఆ దేశానికి మిత్రదేశమైన రష్యా ఈ అణుప్రయోగాల్ని పెద్దగా సమర్థించలేదు, పైగా అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పిటి)లో ఉత్తరకొరియాను భాగస్వామిని చేసింది. ఉత్తరకొరియా అణువిధానంపై విమర్శలు గుప్పిస్తున్న అమెరికా వరుస ఫిర్యాదులు చేస్తూనే ఉంది. అటు తరువాత 2003లో ఉత్తరకొరియా తాను ఎన్‌పిటి నుంచి నిష్క్రమిస్తున్నట్టు ప్రకటించింది. ఉత్తరకొరియా 2011లో కిమ్ జోంగ్ ఉన్ పాలనలోకి వచ్చిన తరువాత అటు అణ్వాయుధాలు, ఇటు క్షిపణి ప్రయోగాల కోసం ప్రత్యేక నిధుల్ని కేటాయించడం మొదలైంది. లిబియా, ఇరాక్ దేశాల్లో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల్ని దృష్టిలో ఉంచుకుని విదేశీ శక్తులు తమ సార్వభౌమాధిపత్యంపై దాడులు జరపడాన్ని నిరోధించడానికే అణుపాటవాన్ని పెంచుకోవాలని కిమ్ జోంగ్ ఉన్ భావిస్తున్నట్టు తెలుస్తోంది.

- కల్కి

మెరుపు



పథం

ఆయుధ పోటీ అన్నది అణ్వాయుధాలకు, మనుషులకు మధ్య పోటీనే!

- మార్టిన్ అమిస్, ఆంగ్ల నవలాకారుడు

పదం

ఆటమ్స్ ఫర్ పీస్ :

అమెరికా 34వ అధ్యక్షుడు ఐసన్ హోవర్ 8, డిసెంబర్ 1953న ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 'ఆటమ్స్ ఫర్ పీస్' (శాంతికాముక అణువులు) పేరిట ఒక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అణు సంబంధిత పరిజ్ఞానాన్ని, సాంకేతికతను, వస్తుసముదాయాన్ని శాంతియుత ప్రయోజనాల కోసం ఇతర దేశాలతో పంచుకోవడానికి ఉద్దేశించిన అమెరికా కార్యక్రమమిది. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యదేశాలు తాము సేకరించిన అణు సాంకేతికతను శాంతియుత ప్రయోజనాలకే తప్ప, సైనిక ప్రయోజనాలకు ఉపయోగించడం లేదని నిరూపించుకునే నిమిత్తం సంబంధిత తనిఖీలకు అనుమతించాల్సి ఉంటుంది.

'ప్రపంచం ఇంతవరకూ చూడనంతగా మీరు మా అగ్రహావేశాల్ని చవిచూడాల్సి వస్తుంది..'
- ట్రంప్

'అమెరికా సామ్రాజ్యవాదులు అణుయుద్ధ ప్రస్తావన చేయడం అతి పెద్ద తప్పిదం'
- కిమ్ జోంగ్ ఉన్

మీడియా వర్గాలు

భూమ్మీద అత్యంత విషాద ఘటనగా, మానవత్వానికి మచ్చగా మిగిలిన 1945 నాటి హిరోషిమా, నాగసాకి అణుబాంబు దాడి నుంచి ఇటీవలి చెర్నోబిల్, ఫ్యుకుషిమా అణుప్రమాదాల వరకు అణ్వాయుధాలు మానవ మనుగడకు నిరంతరాయంగా సవాలు విసురుతూనే ఉన్నాయి. ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలుగా గుర్తింపు పొందిన అణ్వాయుధాల తయారీ, ఉపయోగాలపై ఇంతవరకు పూర్తిస్థాయి నిషేధమన్నది లేనేలేదు. జీవ, రసాయన ఆయుధాలు, మందుపాతరలు వంటి పలు ఆయుధాల్ని అంతర్జాతీయ చట్టాలు సంపూర్ణంగా నిషేధించాయి. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాల్లో అత్యధిక దేశాలు మానవ నాగరికతకు విఘాతంగా పరిణమించే అణ్వస్త్రాల్ని నిషేధించాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. అణ్వస్త్ర నిషేధం ఐక్యరాజ్యసమితి ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. చట్టబద్ధతని, రాజకీయ ఆమోదాన్ని కోల్పోయిన ఆయుధాల్ని తయారు చేసే వాళ్ళకి ఇదంతా ఇబ్బందికరంగా పరిణమించింది. రక్షణ ముసుగులో అణ్వాయుధాల తయారీ అన్నది ప్రపంచదేశాల నడుమ పరస్పర అపనమ్మకానికి వేదికగా మారింది. ప్రచ్ఛన్నయుద్ధానంతరం వందలాదిగా ఈ అణ్వస్త్రాల వినాశనం జరిగినా ఇంకా ప్రపంచానికి ఈ భయం నుంచి పూర్తిస్థాయి విముక్తి లభించలేదు. ఏవైనా కొన్ని దేశాలు అణ్వస్త్రాల్ని కలిగి ఉండవచ్చునన్న వాదన పూర్తిగా అర్థరహితం. ఒకదేశం తన అణుపాటవాన్ని పెంచుకుంటే, మిగతా దేశాలు కూడా రక్షణ మిషతో అణ్వాయుధాల తయారీకి ఒడిగడతాయి. అణ్వస్త్రాల్ని యుద్ధాల్లో మాత్రమే ఉపయోగిస్తారన్న నమ్మకం కూడా సరైంది కాదు, అణ్వాయుధ ప్రయోగం ఏవిధంగా జరిగినా అంతర్జాతీయ మానవహక్కులకు విఘాతమే. ప్రపంచంలోని జీవకోటిని ఏకమొత్తంగా తుడిచి పెట్టేయగల సామర్థ్యం అణ్వస్త్రాలకు ఉంటుంది. ఇప్పుడు భూమ్మీద ఉన్న అణ్వాయుధాల్లో ఏ ఒక్కశాతం ప్రయోగానికి గురైనా అది వ్యవసాయాన్ని పూర్తిగా తుడిచిపెట్టేసి, సుదీర్ఘకరవు కాటకాలకు కారణమవుతుంది. విద్య, ఆరోగ్యం వంటి ప్రజావసరాలకు ప్రభుత్వాలు నిధుల్ని కేటాయించాల్సి ఉండగా, వాటిని తోసిరాజని ఆయుధపాటవాన్ని పెంచుకోవడానికే ప్రభుత్వాలు పెద్దయెత్తున ఆర్థిక కేటాయింపులు జరుపుతుంటాయి. ప్రస్తుతం ప్రపంచంలో తొమ్మిది అణుపాటవ దేశాలు బిలియన్ల కొద్దీ డాలర్లని అణ్వస్త్ర తయారీకి ఖర్చు పెట్టాయి. మానవ జీవన అవసరాలకు ఈ ధనాన్ని ఉపయోగిస్తే ఎంతటి ప్రయోజనం సిద్ధిస్తుందో విడిగా చెప్పనక్కర్లేదు.

వినాశనం

ట్రంప్‌కు కళ్ళాలు?

ప్రస్తుత అమెరికా చట్టాల ప్రకారం ఒకవేళ ఏ దేశంతోనైనా యుద్ధానికి తలపడాల్సి వచ్చినపుడు, దేశాధ్యక్షుడు చట్టసభల ఆమోదం కోసం ఎదురు చూడకుండా తలచినదే తడవుగా శత్రుదేశంపై అణ్వస్త్రాన్ని ప్రయోగించవచ్చు. ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉత్తర కొరియా అధినాయకుడు కిమ్ జోంగ్ ఉన్‌ల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం ఏ క్షణాన్నైనా అమెరికా, ఉత్తర కొరియాపై అణ్వస్త్రాన్ని ప్రయోగించే అవకాశాల్ని ఎక్కువ చేస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్‌ను నిలువరించేందుకు అమెరికా చట్టసభల ప్రతినిధులు గత జనవరి 24న 'రిస్ట్రిక్టింగ్ ఫస్ట్ యూజ్ ఆఫ్ న్యూక్లియర్ వెపన్స్ యాక్ట్ ఆఫ్ 2017' అనే చట్టానికి (యుద్ధంలో ముందుగా తామే అణ్వస్త్ర ప్రయోగానికి పాల్పడడాన్ని నిరోధించే చట్టం)రూపకల్పన చేసే నిమిత్తం అమెరికా చట్టసభలో ఒక బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ బిల్లుకు మద్దతు పలుకుతున్న వారి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

టెడ్ డబ్ల్యు లీ



ఎడ్ మార్కీ



జెఫ్ కార్టర్



రెక్స్ టిల్లర్సన్

'మనమిప్పుడు అణు విపత్తు గురించిన అవగాహన లేని నాయకుణ్ణి (ట్రంప్) కలిగి ఉండడం శోచనీయం. అమెరికా అణువిధానం గురించి సంమయనం కోల్పోయి అధ్యక్షుడు ట్వీట్లు చేస్తున్నారు. అణ్వాయుధాన్ని ప్రయోగించిన మొదటి దేశంగా అమెరికా చరిత్రకెక్కే విపత్తును నిలువరించాల్సిన అవసరం తలెత్తింది. అణుయుద్ధ నేపథ్యంలో ప్రపంచ మానవాళి మనుగడకు ఏర్పడే ప్రమాదాల్ని ముందుగా గమనించే మన పెద్దలు అనేక జాగ్రత్తలతో ఈ పౌరవ్యవస్థను రూపొందించారు. అంతర్జాతీయంగా స్థిరీకరణ అనేది మన సూత్రం కావాలి. అమెరికానే ముందుగా అణ్వాయుధాన్ని ఉపయోగించే తప్పిదానికి అధ్యక్షుడు ట్రంప్ పాల్పడకుండా అడ్డుపడి తీరాలి'

- అమెరికా కాంగ్రెస్ సభ్యుడు టెడ్ డబ్ల్యు లీ

'భూమ్మీద మానవాళి మనుగడకు పొంచి ఉన్న పెనుముప్పు అణుయుద్ధం. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా తాను అణ్వాయుధాల్ని ప్రయోగిస్తానని అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిస్తున్నారు. ఏదైనా సైనిక సంఘర్షణలో తొలిసారి తానే అణ్వాయుధాన్ని ప్రయోగించేందుకు అధ్యక్షునికి చట్టపరమైన అనుమతి ఉండడమన్నది దురదృష్టకరం. అణుపాటవం కలిగిన మరేదైనా దేశంతో యుద్ధం చేయాల్సి వచ్చినపుడు ఈ అనుమతి తీవ్రమైన ముప్పుకు దోహదపడేదిగా ఉంది. ఒక్క అమెరికా అధ్యక్షుడే కాదు, ప్రపంచంలో ఏ అధ్యక్షుడు కూడా అణ్వాయుధాన్ని ప్రయోగించే అధికారం లేకుండా చేయాలి. ఈ చట్టం ద్వారా అణ్వాయుధాన్ని తానే మొదటిసారిగా ప్రయోగించే అధికారం నుంచి అధ్యక్షుణ్ణి మినహాయించేందుకు ఈ చట్టం ఒక అవకాశాన్ని కల్పిస్తుందని నమ్ముతున్నాను.'

- అమెరికా సెనేటర్ ఎడ్ మార్కీ

'అణ్వాయుధాలు మన జాతీయ భద్రతకు విఘాతాన్ని కలిగిస్తాయి. అణ్వాయుధాల్ని ఏ కాసింత ఉపయోగించినప్పటికీ, అది ప్రపంచవ్యాప్తంగా పర్యావరణానికి పెద్దపెట్టున ప్రమాదాన్ని తెచ్చిపెడుతుంది. ఒక విద్వేషపూరిత వాతావరణంలో అణ్వాయుధాల్ని ప్రయోగించే అధికారాన్ని ఒక వ్యక్తికి (అధ్యక్షునికి) కట్టబెట్టడం మంచిది కాదు. దీన్ని నిలువరించడానికి రాజ్యాంగపరంగా ఒక నియంత్రణగా 'రిస్ట్రిక్టింగ్ ఫస్ట్ యూజ్ ఆఫ్ న్యూక్లియర్ వెపన్స్ యాక్ట్ ఆఫ్ 2017' కోసం బిల్లును రూపొందించడం ముదావహం.'

- జెఫ్ కార్టర్, 'ఫిజీషియన్స్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ' ఉపసంచాలకులు

'యుద్ధ నివారణకు దౌత్యపరమైన ప్రయత్నాల్ని కొనసాగించాలని అధ్యక్షుడు మాకు చెప్పారు. ఇరుదేశాల మధ్య సామరస్యం కోసం ఉత్తర కొరియాపై మొదటి బాంబు పడే క్షణం వరకు మా దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగుతూనే ఉంటాయి'.

- రెక్స్ టిల్లర్సన్, అమెరికా విదేశీ వ్యవహారాల సలహాదారు

మనం

జనం కోసం.. అక్షర యజ్ఞం..

బుధవారం, డిసెంబరు 6

ఛాబహార్ సంధానం

ఇరాన్‌లో మొదటి దశ పూర్తి చేసుకుని ఆదివారం ప్రారంభమైన ఛాబహార్ ఓడరేవు దక్షిణాసియా వాణిజ్య సామర్థ్యం మరింత శక్తిమంతమయ్యేందుకు దోహదం చేస్తుంది. మధ్య ఆసియా, పశ్చిమాసియా, యూరప్‌లతో మన దేశాన్ని అనుసంధానిస్తున్న ఈ ఓడరేవు వాణిజ్య పరంగానే కాదు వ్యూహాత్మకంగా భారత్‌కు అనేక ప్రయోజనాలు చేకూరుస్తుంది. నౌకా వాణిజ్య మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో ఓమన్ గల్ఫ్‌లో అభివృద్ధిపరచిన ఈ ఓడరేవు ఈ ప్రాంత వాణిజ్య అనుసంధానం కోసం భారత్ స్వప్నం సాకారమవుతుంది. కనీసంగా, పాకిస్థాన్‌తో సంబంధం లేకుండా భారత్-ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య భూ మార్గ వాణిజ్యానికి ఈ ఓడరేవు ఉపకరిస్తుంది. ఈ అక్టోబర్‌లో ఛాబహార్ ఓడరేవు ద్వారా ఆఫ్ఘనిస్థాన్‌కు 1.1 లక్షల టన్నుల గోధుమలను భారత్ ఎగుమతి చేసింది. దక్షిణాసియాలో ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్ పునర్నిర్మాణ కార్యక్రమంలో కీలక పాత్ర పోషిస్తున్న భౌగోళికంగా వ్యూహాత్మక స్థానాన్ని వినియోగించుకొని మన దేశాన్ని అడ్డుకునేందుకు చైనా ప్రాపకంలో పాక్ చేసే ప్రయత్నాలు ఇకనెంతమాత్రమూ ఫలించే అవకాశం లేదు. ఆ కోణంలో ఛాబహార్ ఓడరేవుకు వ్యూహాత్మక ప్రాముఖ్యం ఉంది. దాంతో ఆఫ్ఘనిస్థాన్‌పై పాక్ వ్యూహాత్మక పట్టు సడలినట్లవుతుంది.

ఛాబహార్ ఓడరేవు వల్ల ఆఫ్ఘనిస్థాన్‌తోనే కాకుండా యూరేసియా మార్కెట్లతో భారత్ అనుసంధానమయ్యే మహదవకాశం లభించినట్లవుతుంది. రష్యా, మధ్య ఆసియా రిపబ్లిక్‌లు, ఇరాన్ మార్కెట్లను రైలు, రోడ్డు, సముద్ర రవాణా మార్గాల ద్వారా అనుబంధించే ఉత్తర, దక్షిణ రవాణా కారిడార్ (ఎన్ఎస్‌టీసీ) పథకంలో ఈ ఓడరేవు అత్యంత కీలకం. ఈ అనుసంధానం వల్ల భారత్, యూరేసియా దేశాల మధ్య 170 బిలియన్ డాలర్ల వాణిజ్యం ఒక్కసారిగా అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంది. చైనా నిర్మిస్తున్న బెల్ట్ అండ్ రోడ్ అంతర్జాతీయ వాణిజ్య అనుసంధాన ప్రాజెక్టుకు ధీటుగా ఛాబహార్, ఐఎన్ఎస్‌టీసీ ప్రాజెక్టు భారత వ్యూహాత్మక ప్రయోజనాలను ఇనమడింపజేస్తుంది. వాస్తవంలో ఛాబహార్ ఓడరేవు పాకిస్థాన్‌లోని గ్వాడర్ ఓడరేవుకు కేవలం 80 కిలోమీటర్ల దూరంలో ఉంది. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు 2003లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఇరాన్ వైపు నుంచి చొరవ లేకపోవడంతో 14 ఏళ్ళ సమయం పట్టింది. 1980లలో ఇరాన్-ఇరాక్ యుద్ధ నేపథ్యంలో ఇరాన్‌కు ఛాబహార్ ఓడరేవు నిర్మాణ ఆవశ్యకత అర్థమైంది. గత ఎన్డీఏ కాలంలో ఇరు దేశాల మధ్య ఈ ప్రాజెక్టు అభివృద్ధికి సూత్రబద్ధ అంగీకారం కుదిరింది. అమెరికా అధ్యక్షుడు బుష్ హయాంలో ఇరాన్‌పై అమలైన ఆంక్షల కారణంగా ఈ ఓడరేవు నిర్మాణం మందగించింది. అయితే 2015 ఇరాన్ అణు ఒప్పందం అనంతరం ఓడరేవు నిర్మాణ పనులు వేగం పుంజుకున్నప్పటికీ, డోనాల్డ్ ట్రంప్ హయాంలో మళ్లీ ఇరాన్‌పై ఆంక్షల పర్వం మొదలైన కారణంగా ఛాబహార్, దాని అనుబంధిత ప్రాజెక్టులపై ఆ ప్రతికూల ప్రభావం పడే అవకాశం లేకపోలేదు. అయితే ఆఫ్ఘనిస్థాన్‌లో అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా భారత్ వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఇరాన్-భారత్ అనుసంధాన ప్రాజెక్టుల విషయంలో అమెరికా చూసీచూడనట్లు వ్యవహరించక తప్పదు. అదీకాక తన భౌగోళికాధిపత్యానికి పెద్ద సవాలుగా మారిన చైనా సరికొత్త సామ్రాజ్యవాద కార్యకలాపాలను నిలువరించే లక్ష్యంతో ఆసియాలో నమ్మకమైన భాగస్వామిగా భారత్‌ను మలచుకునేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఛాబహార్, దాని అనుబంధిత ప్రాజెక్టులకు అమెరికా అంగీకరించే అవకాశం ఉంది. చైనాకు దీటుగా అంతర్జాతీయ స్థాయిలో పెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు భౌగోళిక రాజకీయ సమీకరణాల్లోని అనుకూల, ప్రతికూల అంశాలను దృష్టిలో పెట్టుకొని భారత్ వ్యవహరించాల్సిన తరుణమిది.

రాహుల్ వెడలె రభసకు

ఎప్పుడో జరిగిపోయిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎంపికకు ఇప్పుడు ఎన్నిక ప్రక్రియ సాగుతుంది. నూటముప్పై రెండేళ్ల వయస్సున్న పార్టీకి సారథిగా 47 ఏళ్ల రాహుల్‌గాంధీని 'ఏకగ్రీవం'గా ఎన్నిక చేసే లాంఛనం ముగింపులో ఉంది. నిన్నటి వరకూ 'డీ ఫ్యాక్టో'గా వెనుక ఉన్న సోనియాగాంధీ తనయుడు అధికారికంగా ఏఐసిసి అధ్యక్షుడుగా పగ్గాలు చేపట్టనున్నారు. 2012లో ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచీ జరిగిన దాదాపు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలవుతూ వస్తోంది. ఇలాంటి పరిస్థితిలో వరుస గెలుపులతో మంచి ఊపుమీదున్న బీజేపీని ఆయన ఢీకొట్టగలడా? ఢిల్లీ పీఠాన్ని సాధించగలడా? అనేదే ప్రశ్న. అయితే నెహ్రూ కుటుంబ పాలనలో కొనసాగుతూ వస్తున్న ఆ పార్టీకి అధికారం కన్నా వారే మిన్న. అందుకే వారు రాహుల్ ఎన్నికను సంబరాలుగా జరుపుకుంటున్నారు. 2019 ఎన్నికల్లో గెలుపు సాధించే వీరుడిగా రాహుల్‌ను కాంగ్రెస్ శ్రేణులు కీర్తిస్తున్నాయి. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ 'ఆధునిక భావాలున్న మా యువనేత అత్యంత శక్తిమంతుడుగా అందివచ్చాడు'అన్న మాటే ఆ పార్టీ వైఖరిగా ఉంది. పార్టీ అభిప్రాయమెలా ఉన్నా... చలాకీగా తుళ్లుతూ తిరుగుతూ పక్కింటి కుర్రాడిలా వయస్సున్నా తక్కువగా కనిపించే ఈ సొట్ట బుగ్గల చిన్నోడు రాజకీయాల్లో అడుగుపెట్టిన రోజు కన్నా అనుభవాలతో రాటుదేలి పరిపక్వత సాధిస్తున్న శక్తిమంతుడుగా తయారయ్యాడనేది వాస్తవమే. కానీ అంతర్గత ప్రజాస్వామ్యం పేరుతో నిత్యం అంతఃకలహాల్లో మునిగితేలే నాయకులు, కార్యకర్తలను ఒక్కతాటిపై నడిపిస్తూ విజయం దిశగా కొని పోగలరా? అన్న సందేహాలకు కాలమే జవాబు చెబుతుంది. అయితే రాహుల్ పార్టీ పగ్గాలు చేపట్టాలని విజ్ఞాపనల వెల్లువను సృష్టిస్తున్న శ్రేణులు ఆయన మాట వినొచ్చు. దాంతో జనాభాలో 65 శాతం మేరకున్న యువతను ఈయన ర్యాలీ చేయగలరని చెప్పొచ్చు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంత వరకూ ఎన్నికల్లో గెలుపోటముల కన్నా జవహర్, ఇందిరాగాంధీ వారసత్వ సమ్మోహక నాయకత్వమే ముఖ్యం. అందుకని గుజరాత్ ఎన్నికల్లో మోడీకి ధీటుగా ప్రచారం కొనసాగిస్తున్న రాహుల్ గుజరాత్ ఎన్నికల్లో షరా మామూలుగా కాంగ్రెస్‌ను ఓటమి పాలు చేసినా ఆయన అధ్యక్షపదవికేమీ ఢోకా లేదు. ఆ పదవి ఆయనకు జన్మతః సంక్రమించిన ఆస్తిగానే భావించాలి.

వారసత్వ రాజకీయాలకు కేరాఫ్ అనీ, రిగ్గింగ్‌తో గెలిచిన నెహ్రూకు వారసుడు రాహుల్ అనీ, ఔరంగజేబులా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాహుల్ ఎన్నికవుతున్నారని ప్రధానమంత్రి మోడీ, ఆయన పార్టీ బీజేపీ విమర్శిస్తున్నాయి. కమ్యూనిస్టు వంటి కొన్ని పార్టీలు కూడా దీనితో శ్రుతి కలుపుతున్నాయి. స్వాతంత్ర్యానికి పూర్వం జాతీయోద్యమం నిర్వహించడానికి పుట్టిన కాంగ్రెస్‌ను భారత్‌కు స్వతంత్రం సిద్ధించిన వెంటనే రద్దు చేయాలంటూ మహాత్మాగాంధీ ప్రతిపాదించాడు. కానీ నెహ్రూ వంటి వారు కొనసాగించారు. దానితో అధికారమే విధానంగా, వారసత్వమే సంప్రదాయంగా కాంగ్రెస్ పార్టీ కొనసాగుతూ వస్తోంది. మన దేశంలో ఇతర పార్టీలు కూడా దీనికి భిన్నంగా ఏమీ లేవు. బీజేపీ కూడా ఆరెస్సెస్ వారసత్వాన్ని కలిగి ఉన్న పార్టీయే. కమ్యూనిస్టు పార్టీల్లో దశాబ్దాల పాటు పదవుల్లో కొనసాగుతున్న దస్రంప్రదాయంతో పాటు, అక్కడక్కడా వారసత్వపరంగా పదవుల పంపిణీ జరుగుతుంది. ఇక ప్రాంతీయ పార్టీలైతే అక్షరాలా కాంగ్రెస్ బాటలోనే నడుస్తున్నాయి. పార్టీ పుట్టుకలోనే వారసత్వానికి కూడా బీజం వేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఆటవిడుపు నుంచి అయిష్టంగానే అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రాహుల్ గాంధీ వారసత్వాన్నే ప్రత్యేకించి ప్రశ్నించ చలేం. అయితే ఎన్నికల యుద్ధంలో ఆయన ఏ మేరకు గెలవగలడనేదే ఆసక్తి కర అంశం.

ఎడిట్ పేజీకి వ్యాసాలు, లేఖలు పంపేవారు పీడీఎఫ్, ఓపెన్ ఫైల్ రెండు ఫార్మాట్‌లలో పంపవలసిందిగా సూచన.
e-mail: manamlekhalu@gmail.com




మంచిమాట



మనలోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనను భయపెట్టలేడు

- గౌతమ బుద్ధుడు

ఆ విధ్వంసానికి పాతికేళ్లు



బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసమే హిందుత్వ ఎజెండాను తారాస్థాయికి తీసుకెళ్లింది.. బాబ్రి మసీదును కూలగొట్టడమంటే, ఏదో ఒక పాత నిర్మాణాన్ని కూలగొట్టడం కాదు. రెండు విశ్వాసాల మధ్య ఉన్న ఒక నమ్మకాన్ని కూలగొట్టడం. రెండు మతాల మధ్య ఉన్న ఒక స్నేహ బంధాన్ని తుంచేయడం.

ఎన్నటికీ మానని గాయం 'బాబ్రీ మసీదు'. రెండు వేల మంది ప్రాణాలు తీసిన సమయాన నా దేశం గుండెకు ఏర్పడిన గాయమది. ఆ గాయం రేగినప్పుడల్లా గుండె దడదడా కొట్టుకుంటూనే ఉంటుంది. అది భగ్గున మండుతూనే ఉంటుంది. బాబ్రీ మసీదును కూలగొట్టి ఈ బుధవారానికి అప్పుడే పాతికేళ్లు గడిచిపోయాయి! అయినా, నిందితులెవరికీ శిక్షలు పడలేదు. నిన్నకాక మొన్న జరిగినట్టే ఉంది! బాబ్రీ మసీదును కూలగొట్టడమంటే, ఏదో ఒక పాత నిర్మాణాన్ని కూలగొట్టడం కాదు. రెండు విశ్వాసాల మధ్య ఉన్న ఒక నమ్మకాన్ని కూలగొట్టడం. రెండు జాతుల మధ్య ఉన్న ప్రేమను చిదిమేయడం. రెండు మతాల మధ్య ఉన్న ఒక స్నేహ బంధాన్ని తుంచేయడం. కాలగమనంలో మాసిపోతున్న కోపతాపాలకు మళ్లీ ఊపిరి పోసి రెచ్చగొట్టడం.

1526లో మీర్ బఖి అనే మొఘల్ సామ్రాజ్య సైన్యాధికారి అయోధ్యలో కట్టించిన నిర్మాణానికి బాబర్ మరణానంతరం 'బాబ్రీ మసీదు' అని పేరు వచ్చింది. ఈ మసీదులో ముస్లింలు ప్రార్థనలు చేసుకునేవారు. ఆ ఆవరణలోనే హిందువులూ భగవదారాధన చేసేవారు. వారి మధ్య ఏ గొడవలూ జరగలేదు. నాలుగు శతాబ్దాల పాటు అంతా ప్రశాంతంగానే ఉంది. ఈ నిర్మాణం మాదంటే మాదని 1859లో రెండు మతాల వారి మధ్య వివాదం తలెత్తింది. నాటి బ్రిటిష్ ప్రభుత్వం ఆ నిర్మాణానికి, దాని ఆవరణకు మధ్య కంచె నిర్మించడంతో తొంభై ఏళ్ల పాటు మళ్లీ ఏ వివాదమూ తలెత్త లేదు. హిందూ మహాసభ వారు 1949లో రాము డి విగ్రహాలను తీసుకొచ్చి బాబ్రీ మసీదులో పెట్టడంతో మళ్లీ గొడవలు మొదలై పాతగాయం రేగింది. ఉభయులూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇది వివాదాస్పద స్థలమని, ఇందులో ఎవరూ ప్రవేశించరాదని న్యాయస్థానం నిషేధం విధించింది.

బాబ్రీ మసీదు కట్టకముందే ఇక్కడ రామాలయం ఉండేదని, దాన్ని కూలగొట్టి మసీదును కట్టారని 1980లో విశ్వహిందూపరిషత్ ప్రచారం మొదలు పెట్టింది. అయోధ్యలో రామాలయాన్ని నిర్మించాలని కోరుతూ 1990లో గుజరాత్‌లోని సోమనాథ దేవాలయం నుంచి ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యవరకు వీరిలో ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్, బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేస్తూ పోలీసు వలయాన్ని ఛేదించుకుని మసీదులోకి చొచ్చుకు పోయారు. గొడ్డళ్లు, గడ్డపారలు, సుత్తులతో మసీదు గుమ్మటాలను నిమిషాల్లో కూల్చివేశారు. కేవలం కొన్ని గంటల్లోపే అయిదున్నర శతాబ్దాల చారిత్రక బాబ్రీ మసీదు నేలమట్టమైంది.

నాటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎల్.కె. అద్వాని 'రామరథయాత్ర' మొదలు పెట్టాడు. కేంద్రంలో వీపీ సింగ్ ప్రభుత్వానికి బీజేపీ మద్దతు ఉప సంహరించుకోవడంతో సార్వత్రిక ఎన్నికలొచ్చాయి. పివి నరసింహారావు నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఉత్తర ప్రదేశ్‌లో కల్యాణ్ సింగ్ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది.

అయోధ్యలో రామాలయ నిర్మాణం చేపట్టాలని కోరుతూ 1992 డిసెంబర్ 6వ తేదీన లక్షన్నర మంది కరసేవకులు అయోధ్యకు ప్రవాహంలా వచ్చిపడ్డారు.

బాబ్రీ మసీదు కూల్చివేతకు బీజేపీ నేతలు అద్వాని, వాజ్‌పాయి, మురళీ మనోహర్ జోషి, విజయరాజె సింధియా, నాటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి కల్యాణ్ సింగ్ తదితరులతో పాటు మొత్తం 68 మంది బాధ్యులని జస్టిస్ మన్మోహన్ సింగ్ లిబరహాన్ కమిషన్ తేల్చింది. బాబ్రీ మసీదు కూల్చివేత అప్పటికప్పుడు ఏదో ఆవేశంలో జరిగిన సంఘటన కాదు. సంఘ్ పరివారం వేసుకున్న ముందస్తు పథకం ప్రకారమే ఈ విధ్వంసం జరిగింది. కొన్ని నెలల ముందుగా సమాచారం తెలిసినా, ఈ విధ్వంసాన్ని ఆపడానికి నాటి ప్రధాని పివి ఎందుకు చర్యలు చేపట్టలేదు?

బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసమే హిందుత్వ ఎజెండాను తారాస్థాయికి తీసుకెళ్లింది. పార్లమెంటులో కేవలం రెండు స్థానాలున్న బీజేపీ, ఈ ఎజెండా వల్ల గణనీయమైన స్థానాలను గెలుచుకుని, కేంద్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకుంది. గుజరాత్‌లోని గోద్రాలో 2002లో జరిగిన కరసేవకుల సజీవ దహనం, అనంతరం జరిగిన అల్లర్లు కూడా బాబ్రీ మసీదు విధ్వంసానంతరం జరిగిన అల్లర్లకు కొనసాగింపే. ఈ అల్లరి మూకలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సహించి రాజ్యాధికారానికి ఎగబాకాలన్న కాషాయి సమూహానికి బాబ్రీ మసీదు మారణహోమం స్ప్రింగ్‌బోర్డులా వాడుకోవడం ఒక చారిత్రక విషాదం.

◆ **ఆలూరు రాఘవశర్మ**
9493226180

కుల, మత దురహంకారాల
ధిక్కార స్ఫూర్తి

'నేను హిందువుగా అస్పృశ్య కులంలో జన్మించాను. అది నాచేతుల్లో లేదు. కానీ అవమానకర పరిస్థితుల్లో బతికే బతుకును తిరస్కరించే శక్తి నాకుంది. నేను హిందువుగా మాత్రం మరణించనని మీ అందరి ముందు శపథం చేస్తున్నాను.'' అంటూ 1935 అక్టోబర్ 13న నాసిక్ జిల్లాలోని ఇయోలా పట్టణంలో వేలాదిమంది ప్రజలు హాజరైన సభలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ప్రకటించి బౌద్ధాన్ని స్వీకరించారు. పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు, దళిత జాతుల వైతాళికుడు అయిన డాక్టర్ అంబేడ్కర్ 1956 డిసెంబర్ 6న మరణించారు. ఆనాటి నుంచి పీడిత కులాల ప్రజలు ప్రతిఏటా డిసెంబర్ 6న బాబా సాహెబ్‌ను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పిస్తున్నారు. అంబేడ్కర్ సంస్మరణ దినాన్ని మరుగు పరచడానికి డిసెంబర్ 6 నాడే బాబ్రీమసీదు విధ్వంసానికి సంఘ్ పరివార్ శక్తులు పథకరచన చేశాయి. అందుకే ఆ రోజు దేశవ్యాప్తంగా ''విజయ్ దివస్''లు జరుపుతున్నారు. ఆ రోజు జరిగింది కేవలం బాబ్రీ మసీదు విధ్వంసం మాత్రమే కాదు. ముస్లింలపైన నరమేధం. దళితులు, పీడిత కులాల ప్రజల ఆకాంక్షలపై దాడి.

మెజారిటీ హిందూ సమాజంలో మతోన్మాదాన్ని నూరిపోసి మైనారిటీ మతాలకు చెందిన ముస్లిం, క్రైస్తవ ప్రజలపై, ప్రార్థనా మందిరాలపై దాడులు చేయించి మెజారిటీ ఓటుబ్యాంకును కొల్లగొట్టి అధికారం దక్కించుకోవడం రాజకీయ విధానంగా బీజేపీ అమలు చేస్తుంది. అందులో భాగంగానే అయోధ్యలో బాబ్రీ మసీదు కూలింది. మతమార్పిడి పేరుతో దేశవ్యాప్తంగా క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయి. గోహత్యలు చేస్తున్నారని, ఆవు మాంసం తింటున్నారని దళితులు, ముస్లింలను బహిరంగంగా హత్యలు చేస్తున్నారు. ప్రతి ఎన్నికల సందర్భంలో ఏదో ఒక అంశాన్ని వివాదాస్పదం చేసి మెజారిటీ హిందువుల ప్రతినిధిగా, వారి సంస్కృతీ సంప్రదాయాలను నిలబెట్టే వారిగా బీజేపీ, దాని అనుబంధ సంస్థలు అగ్రభాగాన నిలుస్తున్నాయి. అనేక రూపాలలో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నాయి. అందుకు దళితుల్ని, ముస్లింలను బీజేపీ టార్గెట్‌గా ఎంచుకుంది.

అంబేడ్కర్‌ను హిందూ శ్రేయోభిలాషిగా, ముస్లిం వ్యతిరేకిగా హిందుత్వ శక్తులు చిత్రీకరిస్తున్నాయి. బీజేపీ కేంద్రంలో అధికారంలో కొచ్చిన తర్వాత అంబేడ్కర్ 125వ జయంతి ఉత్సవాలను సంవత్సర మంతా అధికారికంగా జరుపుతూ దళితులకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తుంది. కేంద్రంలో బీజేపీ, రెండు తెలుగు రాష్ట్రాలలో చంద్రశేఖర్‌రావు, చంద్రబాబు నాయుడు 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని పోటీలు పడి ప్రకటించి దళితుల్ని మభ్యపెడుతున్నారు. దళిత సమూహాన్ని సంహరిస్తూనే


నేడు అంబేడ్కర్ వర్ధంతి

దళితవాడల్లో అంబేడ్కర్ యువజన సంఘాలను 'దళితమోర్చాలు'గా మారుస్తున్నారు. అంబేడ్కర్‌కు కాషాయి తెరలు కప్పుకుంటూ వస్తున్నారు.

అగ్రకుల భూస్వామ్య, హిందూ మతోన్మాద, సామ్రాజ్యవాద శక్తులు పాలకులుగా మారి ప్రజలపై నిరంకుశ ఆర్థిక విధానాలు, దోపిడీ, సామాజిక పీడన అమలు చేస్తున్న నేపథ్యంలో దళితులపై దారుణ మారణకాండలు అమలౌతున్నాయి. గ్రామాలలో దళితులు అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకుంటే అగ్రకుల ఆధిపత్య శక్తులు సహించలేకపోతున్నాయి. అంబేడ్కర్ విగ్రహాలను ధ్వసం చేస్తున్నారు. చెప్పుల దండలేసి అవమానిస్తున్నారు. దేశవ్యాపితంగా ఏదో ఒక మూలన ఆ మహనీయునికి నిత్యం ఇలాంటి అవమానాలు జరుగుతూనే వున్నాయి. ఆయన రాసిన రాజ్యాంగ చట్టాలను తుంగలో తొక్కి దళితుల నెత్తురు ఏరులుగా పారిస్తున్న శక్తులే ఇటీవల అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కుటిల ఎత్తుగడల్ని తిప్పికొట్టాల్సిన కొందరు దళిత ఉద్యోగులు, విద్యావంతులు, బుద్ధిజీవులు ఆ విగ్రహావిష్కరణ సభల్లో పాల్గొని వారిని కీర్తిస్తున్నారు. అగ్రకుల వీధుల్లో అంబేడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయడం గొప్ప పరిణామంగా సంకలు గుద్దుకుంటున్నారు. అంబేడ్కర్ కేవలం విగ్రహం మాత్రమే కాదు. దళితుల ఆత్మగౌరవ ప్రతిఘటనా పోరాటాల పతాక. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల సాధనకు నిలువెత్తు సాక్ష్యం అనే విషయాన్ని గ్రామ స్థాయిలో హక్కుల కోసం పోరాడుతున్న అంటరాని ప్రజలు ఎలుగెత్తి చాటాల్సిన సందర్భమిది. బాబాసాహెబ్ ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగంలో కల్పించిన విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ల వలన అభివృద్ధి చెందిన వర్గం తమ స్వార్థ ప్రయోజనాల కోసం అగ్రకుల భూస్వామ్య పాలకవర్గాల పంచన పడిగాపులు పడుతున్న కారణంగానే దళిత ఆత్మగౌరవ ప్రతిఘటనా పోరాటాలు బలహీన పడుతున్నాయి. ఇటీవల కాలంలో దళితుల్ని పిచ్చికుక్కల్ని కొట్టినట్లు కర్రలతో కొట్టి చంపుతూ ఆ దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఫూలే, పెరియార్, అంబేడ్కర్‌లు గతంలో చేసిన అనేక పోరాటాలలో కొన్నిటిని కూడా చేయలేని పరిస్థితిలో మనమున్నాం.

ఆత్మగౌరవాన్ని ప్రతిఘటించే చైతన్యాన్ని తప్పుదారి పట్టించడానికి దళిత ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, ఉద్యమకారులుగా కొన సాగుతున్న దళారీలు అగ్రకుల పాలకవర్గాలకు సహకరిస్తున్నారు. దళిత చైతన్యాన్ని అంబేడ్కర్ విగ్రహాలకు, వర్ధంతులకు, జయంతులకు పరిమితం చేస్తున్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక దోపిడీకి గురౌతున్న దళిత, మైనారిటీ ప్రజల ఐక్యతను భగ్నంచేస్తూ నిచ్చెనమెట్ల కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్న హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో దళితులు ముందు వరసలో వుండాలి. అందులో భాగంగా అంబేడ్కర్ వర్ధంతి రోజును హిందూ మతోన్మాద వ్యతిరేక దినంగా జరుపుకుందాం. అదే మనం బాబా సాహెబ్‌కు అందించే ఘనమైన నివాళి.

◆ **దుడ్డు ప్రభాకర్**
కులనిర్మూలనా పోరాట సమితి
9959567818

మూలవాసుల అస్తిత్వం?

పాడేరు శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, వైయస్సార్ కాంగ్రెస్‌ను వీడి తెలుగు దేశంలో చేరడానికి చెబుతున్న ప్రధాన కారణం.. స్థానికేతురుడైన గిరిజన తెగకు చెందిన వ్యక్తి కావడం. ఈ సమాధానం కొన్ని ప్రశ్నలు లేవనెత్తుతుంది. 1952 లోక్‌సభ తొలి ఎన్నికలలో విశాఖ స్థానం నుంచి నెగ్గిన స్వతంత్రుడు డాక్టర్ లంక సుందరం, పరవాడ అసెంబ్లీ స్థానం నుంచి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా గెలిచిన ఎం.వి. భద్రం, 1972 శాసనసభ ఎన్నికల్లో విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైన అప్పసాని అప్పన్నదొర, 1967 లోక్‌సభ ఉప ఎన్నికల్లో శ్రీకాకుళం స్థానం నుంచి ఎన్నికైన స్వతంత్ర పార్టీ అగ్రనేత ఆచార్య రంగాజీ, 1962 అసెంబ్లీ ఎన్నికల్లో పాయకరావుపేట రిజర్వుడు స్థానం నుంచి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా ఎన్నికైన మండే పిచ్చయ్యలు స్థానికేతరులు.

1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత, విశాఖ నగరం విజయనగరం (చీపురుపల్లి) శ్రీకాకుళం (ఇచ్ఛాపురం, టెక్కలి, పాతపట్నం) నుంచి స్థానికేతరులు శాసనసభకు, విశాఖ, అనకాపల్లి లోక్‌సభ స్థానాల నుంచి స్థానికేతరులు ఎన్నికైనారు. కానీ 1994, 1999 శాసనసభ ఎన్నికల్లో ఎస్. కోట అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిన స్థానిక గిరిజన తెగకు చెందిన శెట్టి గంగాధర స్వామిని, 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్కన పెట్టేసింది. కుంభా రవిబాబు 2004 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కాంగ్రెస్ ప్రభంజనంలో కుంభా రవిబాబు గెలిచారు. రాజ్యసభ సభ్యులు టి. సుబ్బరామిరెడ్డి అనుచరుడైన శెట్టి గంగాధర స్వామి ఆ దెబ్బతో రాజకీయంగా బాగా దెబ్బతిన్నారు.

2009 అసెంబ్లీ ఎన్నికల్లో, కాంగ్రెస్ అధిష్ఠానం, స్థానిక గిరిజన తెగకు చెందిన, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వంజంగి కాంతమ్మకు అరుకు అసెంబ్లీ స్థానం కేటాయించింది. దానికి వ్యతిరేకంగా, పోటీకి సిద్ధపడిన కుంభా రవిబాబుకు గుర్తు కేటాయించడంతో కాంగ్రెస్ అభ్యర్థిని వంజంగి కాంతమ్మ స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కుంభా రవిబాబుకే అరుకు టికెట్ కేటాయిస్తుందనుకున్నా, చివరి నిమిషంలో సిట్టింగ్ ఎమ్మెల్యే సివేరి సోమకే టిక్కెటిచ్చింది. రవిబాబు రెబల్ అభ్యర్థిగా పోటీలో నిలవడంతో దేశం అభ్యర్థి ఓటమి చెందారు.

ఇటీవల శెట్టి ఫల్గుణను కాదని, కుంభా రవిబాబుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కేటాయిస్తారన్న వార్తలతో, గిడ్డి ఈశ్వరి మనస్తాపం చెందినట్లు చెబుతున్నారు. అదే కనుక నిజమైతే స్థానిక గిరిజన వర్గాలకు చెందిన వారి అస్తిత్వం మాటేమిటి అని స్థానిక ఆదివాసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మైదాన ప్రాంతానికి చెందిన అరకు ఎం.పి. కొత్తపల్లి గీత అనుభవంతోనైనా వైయస్సార్ కాంగ్రెస్ గుణపాఠం నేర్చుకోవాలి. స్థానిక ప్రకృతి వనరుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న గిరిజనం, ప్రజా ప్రతినిధ్యంలోనూ రాజకీయ పార్టీలు ప్రదర్శించే వివక్షకు కూడా తీవ్రంగా స్పందించకుండా చూడడం పార్టీల కనీస ధర్మం.

◆ **బి.వి. అప్పారావు**
విశాఖపట్నం
9347039294

జ్ఞాన ధమరుకం..!

కులవివక్షను శిరచ్ఛేదనం చేసి
జాతి మార్గానికి దిక్సూచి అయినవాడా
కొత్త జన్మలకు పురుడు పోసి
బుద్ధుడి విగ్రహం ముందు
మమ్మల్ని పరిమళించే పువ్వుల్ని చేసిన ధీరుడా..!
నువ్వు మోగించిన జ్ఞాన ధమరుకం
ఇంకా నిశ్శబ్దాన్ని చీలుస్తూనే వుంది
నువ్వు నడవమన్నదే మా చరిత్ర..
యిప్పుడు మేం కలలు కనడం లేదు నీ బోధనలతో
కన్నీళ్లను మండించడం ఎలాగో నేర్చుకుంటున్నాం..!!

- పెరుగు రామకృష్ణ

దుప్పటి కొగిట్లో...



వస్తున్నా నేవొస్తున్నా
దుప్పటి కొగిట్లో నిన్ను బంధిస్తా
ఉక్కిరిబిక్కిరవుతూ తాళలేక
ముసు

కమింగాకు బెయిల్

(మొదటి పేజీ తరువాయి)



తనిఖీలు చేస్తుండగా జూలై 24వ తేదీన కమింగా ఎక్సైజ్ వర్గాలకు దొరికాడు. అయితే, పట్టుకున్న సమయంలో కమింగా వద్ద స్వాధీనం చేసుకున్న పదార్థం (డ్రగ్) ఏంటన్న వి షయాన్ని తాము (ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్) నిర్ధరించలేకపోయినట్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. దాంతో హైదరాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్.. కమింగాకు బెయిల్ మంజూరు చేశారు. కమింగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయితే అతడిని ఎక్సైజ్ వర్గాలు డ్రగ్ పెడలర్‌గా చూపించాలనుకున్నాయని కమింగా తరఫున వాదించిన న్యాయవాది శివరాజ్ శ్రీనివాస్ కోర్టుకు తెలిపారు. అతడి ఇంటినుంచి ఏదో తెలియని 2.6 గ్రాముల పదార్థం స్వాధీనం చేసుకున్నారని.. దాన్ని వాళ్లు డీఎంటీ (డైమీథైల్‌ట్రిప్టామైన్) అని చెబుతున్నారని అన్నారు. అయితే ఇప్పుడు మాత్రం అది డీఎంటీయో కాదో నిర్ధరించే పరికరాలు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ వద్ద లేవంటున్నారని తెలిపారు. కమింగా ఏడేళ్లుగా సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నాడని, పంచనామా సమయంలో సాక్షులుగా చూపించిన వాళ్లు కూడా ఎక్సైజ్ కానిస్టేబుళ్లేనని శ్రీనివాస్ కోర్టు వద్ద వాదించారు. అసలు సాక్షులు లేకుండా ఇలాంటి పని చేయకూడదన్నారు. ఎక్సైజ్ పోలీసుల వద్ద ఇపుడున్న ఏకైక సాక్ష్యం కమింగా వాంగ్మూలమేనని, కానీ అది కూడా పోలీసు కస్టడీలో తీసుకున్నది కావడంతో దాన్ని నమ్మలేమని తెలిపారు. అలాగే స్వాధీనం చేసుకున్న పదార్థం బరువు కూడా 2.6 గ్రాములా కాదా అన్నది అనుమానమేనని, ఎందుకంటే 2 గ్రాముల కంటే తక్కువ ఉంటే దాన్ని వాణిజ్యపరమైన డ్రగ్‌గా భావించలేమని వాదించారు. ఆ పదార్థాన్ని స్వాధీనం చేసుకుని ఇప్పటికి నాలుగున్నర నెలలైనా ఇప్పటికీ అదేంటో నిర్ధరించలేకపోయారని ఆయన చెప్పారు. ఈ వాదనలు విన్న న్యాయమూర్తి.. రూ. 25 వేల చొప్పున రెండు ష్యూరిటీలు సమర్పించాలని, కోర్టు అనుమతి లేకుండా భారత దేశం వదిలి వెళ్లడానికి వీల్లేదని షరతులు విధిస్తూ కమింగాకు బెయిల్ మంజూరు చేశారు.

ఆర్కేనగర్.. హై డ్రామా!

(మొదటి పేజీ తరువాయి)



తీవ్రస్థాయిలో ఆందోళన చేయడం.. మళ్లీ వెళ్లి రిటర్నింగ్ అధికారికి వివరణ ఇవ్వడంతో ఆయన నామినేషన్‌ను ఆమోదిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. విశాల్‌ను ప్రతిపాదించిన పది మందిలో ఇద్దరు వ్యక్తులు ఆ ఫారాల మీద ఉన్నవి తమ సంతకాలు కావని చెప్పడంతో నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు. ఆ తర్వాత ఏమైందో తెలియదు గానీ.. అంతా బాగానే ఉందంటూ నామినేషన్‌ను ఆమోదిసస్తున్నట్లు తెలిపారు. అప్పటివరకు కార్యాలయం వెలుపల ధర్నా చేసి.. పోలీసులు అరెస్టు చేసేవరకు వెళ్లిన విశాల్ కూడా, తన నామినేషన్ ఆమోదం పొందడంతో చల్లబడ్డారు. రెండు సంతకాలు ఫోర్జరీ చేశారన్న విషయం అబద్ధమని తేలిపోయిందని... సరైన నిర్ణయం తీసుకున్నందుకు ఎన్నికల కమిషన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నానని విశాల్ తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా ప్రకటించారు.

అన్నీ షాకులే

నడిగర సంఘం ప్రధాన కార్యదర్శి, తమిళ సినిమా నిర్మాతల మండలి అధ్యక్షుడు కూడా అయిన విశాల్.. ఉన్నట్టుండి రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. నామినేషన్ల దాఖలుకు ఆఖరి రోజైన సోమవారమే ఆయన నామినేషన్ దాఖలుచేశారు. ఇక ఎంతో కాలం తాను చూస్తూ కూర్చోనని, అధికారంలో ఉన్నవాళ్లు కనీసం స్థానిక సంస్థల ఎన్నికలు కూడా నిర్వహించలేదని అంతకుముందు విశాల్ అన్నారు. తీరా బరిలో దూకేందుకు సిద్ధమైన తర్వాత నామినేషన్ తిరస్కరణకు గురి కావడం, అంతలోనే మళ్లీ ఆమోదం పొందడం.. ఇవన్నీ సినిమా ట్విస్టులను మించిపోయాయి.

దీపకు చుక్కెదురు

ఆర్కే నగర్ స్థానంలోనే స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన జయలలిత మేనకోడలు దీపకు మాత్రం చుక్కెదురైంది. ఆమె నామినేషన్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించింది. నామినేషన్ పత్రాల్లో దీప పూర్తి సమాచారం పేర్కొనలేదని, ఆస్తిపాస్తులకు సంబంధించిన వివరాలు ఆమె వెల్లడించలేదని ఈసీ తెలిపింది. అందుకే దీప నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. మొదటి నుంచి జయలలితకు నిజమైన రాజకీయ వారసురాలిని తానేనంటూ చెప్పుకున్న దీప ఈసీ ప్రకటనతో డీలా పడ్డారు. జయలలితపై ప్రజల్లో ఉన్న సానుభూతి తమకు కలిసొస్తుందని భావించిన దీప వర్గం ఈసీ ప్రకటనతో అసంతృప్తిలో కూరుకుపోయింది. దీప తన ఆస్తుల వివరాలను ఎందుకు ప్రకటించలేదనే విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

అమితాబ్‌ను చంపేసిన బీబీసీ!

శశి కపూర్ మరణిస్తే అమితాబ్ బచ్చన్, రిషీ కపూర్ క్లిప్పింగులు చూపిన ఛానెల్
ధ్వజమెత్తిన నెటిజెన్లు, క్షమాపణలు చెప్పిన బీబీసీ



ముంబై, డిసెంబరు 5:

బ్రిటీష్ బ్రాడ్‌కాస్టింగ్ అంటే విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచింది. బాలీవుడ్ లెజెండరీ నటుడు శశి కపూర్ మరణవార్తను టీవీలో ప్రసారం చేస్తున్న సమయంలో అమితాబ్ బచ్చన్, రిషీ కపూర్ క్లిప్పింగ్స్‌ను ప్రసారం చేసిన బీబీసీ నవ్వులపాలైంది. బీబీసీ ఛానెల్‌లో ప్రసారమైన భారీ తప్పును నెటిజెన్లు ఎత్తిచూపడంతో, ఇప్పుడది ఇంటర్నెట్‌లో ట్రాలింగ్‌కు దారి తీసింది. దీంతో తమ తప్పు తెలుసుకున్న బీబీసీ ఇందుకు క్షమాపణలు కూడా చెప్పింది. మరోవైపు ఓ న్యూస్ ఛానెల్‌లో శశి కపూర్‌కు బదులుగా శశి థరూర్ అంటూ వార్తలు ప్రసారమయ్యే క్లిప్ కూడా నెట్‌లో వైరల్ అయింది.

బీసీ గళం..!



(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు కూడా దీనిపై చాలా భావోద్వేగంతో మాట్లాడారు. చాలా జిల్లాల్లో కాపుల వెనకబాటును తాను తన పాదయాత్రలో గుర్తించానని, అందుకే వారికి రిజర్వేషన్లు ఇవ్వాలన్నది తన అభిమతమని ఆయన చెప్పుకొచ్చారు. శాసన సభతో పాటు మండలిలోనూ ఈ మేరకు ఒక తీర్మానం చేసి.. దాన్ని ఉభయ సభలతో ఆమోదింపజేసి కేంద్రానికి పంపారు.

అంతవరకు బాగానే ఉన్నా.. రిజర్వేషన్ల శాతాన్ని పెంచి కాపులను బీసీలలో చేర్చడంపై ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, పరిశ్రమలశాఖామంత్రి పితాని సత్యనారాయణ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన తన కార్యాలయ సిబ్బంది ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. కాపులకు రిజర్వేషన్ కల్పించే విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెల్లడించడానికి ముందే బీసీ ప్రజాప్రతినిధులతో చర్చించి.. వారి అభిప్రాయాన్ని కూడా తెలుసుకొని ఉంటే ప్రస్తుత ఆందోళన పరిస్థితులకు దారితీసేది కాదన్నారు. బీసీ వర్గాల నేతల అభిప్రాయాన్ని తాను కూడా సమర్థిస్తున్నట్లు మంత్రి పితాని తే ల్చి చెప్పారు. కాపు రిజర్వేషన్ అంశంపై వెనుకబడిన వర్గాలు సంయమనంతో వ్యవహరించాలని, సమస్య జటిలం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్న నమ్మకం తనకు ఉందని మంత్రి అన్నారు. ఇలాంటి సమయంలో బీసీ నేతలు ఎవరి ఉచ్చులోనూ పడొద్దని తాను స్వయంగా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

నిఘా నేత్రం

బీసీ సంక్షేమ సంఘాల నేతలంతా ఒక్క తాటి మీదకు వస్తున్నట్లు తెలుసుకున్న ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ఆయా నేతల కదలికలపై ఇంటెలిజెన్స్ విభాగం అధికారులు నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. ఎవరెవరు ఎక్కడెక్కడికి వెళ్తున్నారు.. ఎవరితో చర్చల్లో పాల్గొంటున్నారనే విషయంలో ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

తాను అమెరికా నుంచి తిరిగి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్వయంగా చర్చిస్తానని, బీసీలలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయడానికి కృషిచేస్తానని వెల్లడించారు. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించిన తర్వాత.. బీసీ వర్గాల నేతలతో కూడా సమావేశమై పరిస్థితిని వారికి వివరించే ప్రయత్నం చేస్తానన్నారు.

ఆయన వెంటే మరింత మంది?

రాష్ట్ర శాసనసభ, శాసనమండలిలో కాపుల రిజర్వేషన్ తీర్మానం ఏకగ్రీవ ఆమోదం పొందిన తర్వాత ఈ అంశంపై వ్యతిరేక గళాన్ని వినిపించిన మంత్రుల్లో తొలి వ్యక్తి పితాని సత్యనారాయణ. ఇదే సమయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో బీసీ వర్గాలకు చెందిన నేతలు ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ఇప్పటికే ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో మంత్రి పితాని తిరిగి రాగానే ఆయనతో చర్చించాలని భావిస్తున్నట్లు తెలిసింది. బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రోజే తూర్పుగోదావరి జిల్లాలో ఆందోళనలు తారస్థాయికి చేరాయి. ఏకంగా కలెక్టరేట్‌ను కూడా ముట్టడించారు. మంత్రి పితాని పశ్చిమగోదావరి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యంలో బిల్లును వ్యతిరేకిస్తున్న ఉభయ గోదావరి నాయకులంతా తమ భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిసింది. అవసరమైతే కాపు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా రాష్ట్రస్థాయిలో భారీ ఉద్యమాన్ని చేపట్టాలని కూడా బీసీ నేతలు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారని సమాచారం. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ బీసీ వర్గాల నేతలు ముందుగా జిల్లా స్థాయి సభలు, సమావేశాలు నిర్వహించుకుని.. ముఖ్యమంత్రి విదేశీ పర్యటన నుంచి తిరిగి రాగానే రాష్ట్రస్థాయిలో భారీ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంటున్నట్లు తెలిసింది. వీలును బట్టి ఇతర రాష్ట్రాలకు చెందిన బీసీ సంఘాల నేతలు, నాయకులను కూడా ఆహ్వానించి తమ వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియజేయాని రాష్ట్ర బీసీ సంఘాల నేతలు సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ఇప్పటికే జిల్లా స్థాయి బీసీ నేతలతో రాష్ట్ర బీసీ సంఘం నేతలు రహస్య చర్చలు జరిపి కార్యచరణను రూపొందించే పనిలోపడ్డట్లు సమాచారం. మరో వైపు రాష్ట్రప్రభుత్వంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు చెందిన బీసీ నేతలతోనూ గత రెండు రోజులుగా విస్తృతమైన చర్చలు జరిపినట్లు సమాచారం. కాపులను బీసీల్లో కలపడం వల్ల ప్రస్తుతం బీసీలుగా ఉన్న వారికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితితులు ఉన్న నేపథ్యంలో దీన్ని ఎలాగైనా అడ్డుకోవాలని పలువురు నేతలు చర్చించుకుంటున్నారు. ఇదే సందర్భంలో బీసీ నేతలు పార్టీలకు అతీతంగా ఏకమవుతున్నట్లు సమాచారం.

ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయం

రాజ్యసభ నుంచి బహిష్కరణపై శరద్‌యాదవ్
శరద్.. అన్వర్‌పైనా సభాపతి వెంకయ్య వేటు
జేడీయూ అభ్యర్థన మీద ఉప రాష్ట్రపతి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 5:



రాజ్యసభ సభ్యత్వం నుంచి బహిష్కరించినప్పటికీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తానని జేడీయూ తిరుగుబాటు నేత శరద్‌యాదవ్ మంగళవారం చెప్పారు. ఆయనతోపాటు అలీ అన్వర్‌పైనా సభాపతి హోదాలో వెంకయ్యనాయుడు సోమవారం అనర్హత వేటు వేసిన నేపథ్యంలో విలేకరులతో మాట్లాడారు. పార్టీ అధిష్ఠానం అభ్యర్థన మేరకు ఉప రాష్ట్రపతి ఈ మేరకు ప్రకటించారని సభలో పార్టీ పక్ష నేత ఆర్సీపీ సింగ్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో తెలిపారు. శరద్, అన్వర్ చాలాకాలం నుంచీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున వేటు వేయాలని అభ్యర్థన అందజేసినట్లు అందులో పేర్కొన్నారు. కాగా, పార్టీ నాయకత్వ అప్రజాస్వామిక ధోరణిని ప్రశ్నించినందుకే తాను, అన్వర్ అనర్హత రూపంలో మూల్యం చెల్లించాల్సి వచ్చిందని శరద్‌యాదవ్ చెప్పారు. పార్టీ అధ్యక్షుడు నితీష్‌కుమార్ జూలై నెలలో ఆర్జేడీ నాయకత్వంలోని మహాకూటమితో తెగదెంపులు చేసుకుని బీజేపీతో జట్టుకట్టడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకించామని గుర్తు చేశారు. అంతేగాక ఆ పార్టీతో కలసి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఏకపక్ష నిర్ణయమని పేర్కొన్నారు. అది ఆయన సొంత పార్టీ కాదని, జేడీయూ నిర్మాణం లో తన శ్రమ కూడా ఉందని వ్యాఖ్యానించారు. ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంద్వారా 11 కోట్ల మంది రాష్ట్ర ప్రజలను నితీష్ వంచించారని అప్పట్లోనే శరద్ విమర్శించారు. అనంతరం ఆగస్టులో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ నిర్వహించిన బీజేపీ వ్యతిరేక నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పరిణామాలతో విసుగెత్తిన నితీష్‌కుమార్ రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడును కలిసి శరద్, అన్వర్‌లపై బహిష్కరణ వేటు వేయా లిందిగా విజ్ఞప్తి చేశారు. ఇక తన నేతృత్వంలోని జేడీయూనే అసలైన పార్టీగా పరిగణించాలంటూ కొన్ని ప్రతిపక్షాల మద్దతుతో శరద్‌యాదవ్ ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించారు. పార్టీ జెండా, అధికార చిహ్నాన్ని తమకే కేటాయించాలని కోరారు. అయితే, వారికి గుర్తింపు ఇచ్చేందుకు కమిషన్ నిరాకరించింది. దీంతో నితీష్‌వర్గానికే పార్టీపై సర్వ హక్కులూ దఖలుపడటంతో చివరకు శరద్ తాను స్థాపించిన పార్టీసహా ఎంపీ పదవిని కూడా కోల్పోవాల్సి వచ్చింది.

పవన్ టూర్

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయాన్నే పవన్ విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి విజయనగరం జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉద్యోగి వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లనున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు విడతలుగా పర్యటన సాగనుంది. తొలి విడతలో సమస్యలపై అవగాహన, రెండో విడతలో సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలతో చర్చించనున్నట్లు పవన్ తెలిపారు. అప్పటికీ సమస్య పరిష్కారం కాకుంటే మూడో విడత పర్యటనను పోరాట వేదికగా మారుస్తామని ఆయన చెప్పారు. కృష్ణా నదిలో జరిగిన పడవ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను ఒంగోలుకు వెళ్లి పరామర్శించనున్నట్లు పవన్ ప్రకటించారు.

ఇటీవల ఇంగ్లండ్‌లో పర్యటించిన తనను అంతర్మథనంలో పడవేసిన సంఘటన ఒకటి జరిగిందని పవన్ చెప్పుకొచ్చారు. అక్కడ విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఓ విద్యార్థి కృష్ణా నదిలో జరిగిన పడవ ప్రమాదం గురించి ప్రస్తావించాడని ఆయన చెప్పారు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పడవ ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోయారని, అలాంటి పార్టీకి మద్దతిచ్చిన మీరు ప్రమాదానికి బాధ్యులు కారా అని తనను విద్యార్థి ప్రశ్నించాడని పవన్ తెలిపారు. ఆ యువకుడు అడిగిన ప్రశ్నలో సహేతుకత ఉందనిపించిందని పవన్ చెప్పారు. దీంతో పాటు బీజేపీ ప్రభుత్వం డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రైవేటీకరణ కారణంగా ఆ సంస్థ ఉద్యోగి వెంకటేశ్ ఆత్మహత్య చేసుకున్నాడని.. ఈ రెండు ఉదంతాల్లో తన వంతు బాధ్యత కూడా ఉందని పవన్ అంగీకరించారు. అందుకే పడవ ప్రమాదంలో మరణించిన బాధితుల కుటుంబాలను, వెంకటేశ్ కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాదు ఉస్మానియాలో ఆత్మహత్య చేసుకున్న మురళి కుటుంబాన్ని కూడా కలవనున్నట్లు పవన్ చెప్పారు.

అయితే మురళి కుటుంబాన్ని ప్రత్యక్షంగా పరామర్శించడానికి పోలీస్ ఆంక్షలు అడ్డంకిగా ఉన్నందున, ఆంక్షలు సడలిన అనంతరం పరామర్శిస్తానని జనసేనాని స్పష్టం చేశారు. బాసర ఐటీఐ, ఉస్మానియా విద్యార్థులు, కడపలోని ఫాతిమా విద్యార్థులు నిరాశా నిస్పృహలతో ఉన్నారని చెప్పారు. యువతలో నిర్వేదం, నిరాశ చోటుచేసుకోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పవన్ చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రభుత్వాల విధి అని, ఆ బాధ్యత నుంచి ప్రభుత్వాలు తప్పించుకోకూడదని ఆయన హితవు పలికారు. యువత నిరాశకు లోను కావద్దని, తాను అండగా ఉంటానని పవన్ భరోసా ఇచ్చారు.

బూసన్‌లో ఏపీ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

బిజినెస్ సెమినార్‌లో పాల్గొన్నారు. అలాగే మధ్యాహ్న భోజన సమావేశంలో పెట్టుబడిదారులతో ముఖాముఖి భేటీ అయ్యారు. కొరియాలోని చిన్న పిల్లలతో కూడా కలిసి ఫొటోలు తీయించుకున్న బాబు.. వాటిని తన ట్విట్టర్‌లో సైతం పోస్ట్ చేసి తన 'చిన్నారి స్నేహితులతో' అంటూ దానికి కేప్షన్ కూడా పెట్టారు. దక్షిణ కొరియాలోని మత్స్య వర్శిటీ, ప్రభుత్వం కాశాలపై బూసన్ వైస్ మేయర్ కిమ్ యంగ్వాన్‌తో సీఎం చర్చించారు. మత్స్య రంగంలో ఏపీతో కలిసి పనిచేసేలా పుక్యాంగ్ నేషనల్ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌తో సంప్రదింపులు జరుపుతామని ముఖ్యమంత్రికి కిమ్ యంగ్వాన్ హామీ ఇచ్చారు.

బూసన్ న్యూపోర్టు సందర్శన

ముఖ్యమంత్రి బృందం దక్షిణ కొరియాలో ప్రఖ్యాతి గాంచిన బూసన్ న్యూపోర్టును సందర్శించింది. 2006లో ప్రారంభమైన బూసన్ పోర్టు విశిష్టతలు, సామర్థ్యం వివరాలను పోర్టు వర్గాలు ముఖ్యమంత్రి బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రస్తుతం 30 బెర్తులుగా ఉన్న పోర్టు సామర్థ్యాన్ని త్వరలో 45 బెర్తులకు పెంచుతున్నామని, ప్రస్తుతం వంద దేశాల్లోని 500 పోర్టులకు తమ కార్యకలాపాలు సాగిస్తున్నామని తెలిపారు. బూసన్ పోర్ట్ అథారిటీ వైస్ ప్రెసిడెంట్ కాంగ్ బూవో సీఎం బృందాన్ని తీసుకెళ్లి పోర్టు కార్యకలాపాలను వెల్లడించారు. ఏపీలోని ఓడరేవులతో కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కాంగ్ బూవోను కోరారు.

కొరియా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి బృందంలో ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, వాణిజ్యం, పరిశ్రమలు, ఆహారభద్రి శాఖల మంత్రి అమరనాథరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి జి. సాయిప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోకియా రాజ్, ఈడీబీ సీఈవో జాస్తి కృష్ణకిశోర్, ఏపీఐఐసీ ఎండీ అహ్మద్ బాబు ఉన్నారు.

నివేదిక తూచ్!?

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారం మొత్తం తలబొప్పి కట్టించేలా కనిపిస్తోంది. అసెంబ్లీ, మండలిలో ప్రభుత్వం తీర్మానం పెట్టిన రోజు సాయంత్రమే బీసీల స్థితిగతులపై ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిషన్ చైర్మన్ జస్టిస్ మంజునాథ పెద్ద బాంబు పేల్చారు. అసలు తాను కమిషన్ నివేదికనే ఇంతవరకు ప్రభుత్వానికి సమర్పించలేదని ఆయన కుండ బద్దలు కొట్టారు. దాంతో రిజర్వేషన్ల తీర్మానాన్ని వ్యతిరేకించేవారికి మరింత బలం చేకూరినట్లయింది.

న్యాయపరంగా కష్టమే

కమిషన్ చైర్మన్ హోదాలో జస్టిస్ మంజునాథ తన నివేదికను ప్రభుత్వానికి ఇవ్వకుండా.. నేరుగా సర్కారు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం న్యాయపరంగా చెల్లుతుందా అనే విషయాన్ని బీసీ సంఘాలు కూలంకషంగా పరిశీలిస్తున్నాయి. ప్రభుత్వం నియమించిన కమిషన్‌లోని సభ్యుల అభిప్రాయాలతో కూడిన అసంపూర్ణ నివేదికను ఆధారంగా చేసుకొని చట్టసభలో తీర్మానాన్ని ఆమోదింపజేసుకోడానికి ప్రభుత్వం ప్రయత్నించడం ఏమేరకు సబబు అని నేతలు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా ఒక అంశంపై నియమించిన కమిషన్ తన నివేదికను అధికారికంగా ప్రభుత్వానికి అందజేసిన తరువాత దానిని పరిశీలించి, న్యాయపరమైన అడ్డంకులు ఏమైనా ఉంటాయా అన్న విషయంలో న్యాయశాఖ నిపుణుల అభిప్రాయాన్ని స్వీకరించిన తరువాతనే అసెంబ్లీలో తీర్మానం లేదా బిల్లు ప్రవేశపెట్టడం ఆనవాయితీ. కానీ ఈసారి మాత్రం ప్రభుత్వం హడావుడిగా.. అసెంబ్లీ సమావేశాలు ముగిసిపోతాయనగా చిట్టచివరి రోజున, అదికూడా ప్రతిపక్షం లేని సమయంలో తీర్మానం ప్రవేశపెట్టడం, దాన్ని వెనువెంటనే ఆమోదించి కేంద్రం పరిశీలనార్థం పంపడం.. ఇదంతా ఏంటని విమర్శలు వస్తున్నాయి. మరోవైపు కమిషన్‌లోని సభ్యులు కూడా తమ అభ్యంతరాలు, అభిప్రాయాలను కమిషన్ నివేదికలోనే పొందుపరచాలే తప్ప నేరుగా ప్రభుత్వానికి ఎలా నివేదిక ఇస్తారని కూడా న్యాయ నిపుణులు ప్రశ్నిస్తున్నారు.

జస్టిస్ మంజునాథ తన నివేదికలో రాష్ట్రంలోని కాపు, తెలగ, బలిజ, ఒంటి కులాల వారి స్థితిగతులను మాత్రమే ప్రస్తావిస్తున్నారా.. అలాగే కాపులు మినహా మిగతా వారికి రిజర్వేషన్ సదుపాయాలు ఇవ్వాల్సిన అవసం లేదని ఏమైనా సంకేతాలిస్తారా అనేది కూడా అనుమానంగానే ఉంది. కాపులను బీసీలుగా గుర్తించడం వల్ల ఇప్పటివరకు వెనుకబడిన వర్గాలుగా ఉన్నవారికి దీనివల్ల నష్టం వాటిల్లే అవకాశాలున్నాయన్న విషయాన్ని జస్టిస్ మంజునాథ స్పష్టం చేసి ఉంటారని.. బహుశా అందుకే ప్రభుత్వం ఈ నివేదిక వచ్చేవరకు వేచి ఉండకుండా, కేవలం కమిషన్‌లోని సభ్యుల అభిప్రాయాల ప్రకారం నివేదికను పరిగణనలోకి తీసుకుందా అనే విషయంపై జోరుగా చర్చ జరుగుతోంది.

కమిషన్‌లో 'కోవర్టులు'..?

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ మంజునాథ కమిషన్‌లో తమకు అనుకూలంగా నివేదిక ఇచ్చేందుకు వీలుగా కోవర్టులను నియమించిందా అనే అనుమానాలు తమకు కలుగుతున్నాయని రాష్ట్ర వెనుకబడిన వర్గాల నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాపులను బీసీలలో చేర్చడంపై రాష్ట్రప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నివేదిక అందిన తర్వాత బీసీ వర్గాలకు చెందిన నేతలు, నాయకులతో చర్చించి అందరి ఆమోదం పొంది... అప్పుడే అసెంబ్లీలో బిల్లు/ తీర్మానం ప్రవేశపెడితే బాగుండేదని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంలోని కొంతమంది పెద్దలు, కొంతమంది మంత్రులు, సభ్యులకు మాత్రమే సూచనప్రాయంగా తెలియజేసి హడావిడిగా తీర్మానం ప్రవేశపెట్టడం సరైంది కాదని వారు వాదిస్తున్నారు. అవసరమైతే ఈ విషయంలో సుప్రీం కోర్టుకు వెళ్లడానికి కూడా తాము వెనుకాడేది లేదని తేల్చి చెబుతున్నారు. కమిషన్ చైర్మన్ జస్టిస్ మంజునాథ తాను సిద్ధం చేసిన నివేదికను ప్రభుత్వానికి ఇవ్వలేదని ఆయనంతట ఆయనే స్పష్టం చేసిన నేపథ్యంలో.. ఆ ప్రకటన ఆధారంగానే సుప్రీం కోర్టులో కేసు వేయాలని బీసీ వర్గాల నేతలు భావిస్తున్నట్లు తెలిసింది. కమిషన్‌లోని ముగ్గురు సభ్యుల సంతకాలతో కూడిన నివేదికకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నా.. అసలు కమిషన్ చైర్మన్ సంతకం లేకుండా ఆ నివేదిక ఎలా చెల్లుతుందో అర్థం కావడం లేదంటున్నారు. వాస్తవానికి జస్టిస్ మంజునాథ తన నివేదికను సోమవారం (డిసెంబరు 4వ తేదీన) ప్రభుత్వానికి అందజేయాలని నిర్ణయించుకున్నారు. అయితే ప్రభుత్వం దానికి రెండు రోజుల ముందే (డిసెంబరు 2న) నేరుగా కాపు రిజర్వేషన్ తీర్మానాన్ని ఉభయసభల ఆమోదానికి పెట్టింది. ఇలాంటి ముఖ్యమైన అంశాలలో బిల్లు లేదా తీర్మానం రూపొందించాలంటే కనీసం మూడు రోజులు పడుతుందని న్యాయశాఖ నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి విషయాల్లో తప్పకుండా న్యాయపరమైన అడ్డంకులు వచ్చే అవకాశాలు ఉన్నాయని వారు చెబుతున్నారు. కానీ చట్టసభలు ఆమోదించిన తీర్మానాన్ని న్యాయపరంగా నిలిపి వేయలేని పరిస్థితుల్లో దానిని చట్టసభల ద్వారానే నిలిపివేసే అధికారం ఉంటుందని వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన పొలిటికల్ మైలేజీ కోసం కాపు రిజర్వేషన్ తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదించి పంపినా.. కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి అడ్డుకునే అవకాశాలు కూడా ఎక్కువగానే ఉన్నాయని మరికొంతమంది చెబుతున్నారు.

'అయోధ్య'పై ఫిబ్రవరి 8న విచారణ

న్యూఢిల్లీ/అయోధ్య, డిసెంబరు 5:

రామజన్మ భూమి -బాబ్రీ మసీదు వివాదంలో 2010నాటి అల హాబాద్ హైకోర్టు తీర్పుపై అప్పీళ్లమీద వచ్చే ఏడాది ఫిబ్రవరి 8న తుది విచారణ చేపడతామని సుప్రీం కోర్టు ప్రకటించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ దీపక్‌మిశ్రా, జస్టిస్ అశోకభూషణ్, జస్టిస్ ఎస్.ఎ.నజీబ్‌లతో కూడిన త్రిసభ ధర్మాసనం మంగళవారంనాడు స్పష్టం చేసింది. దీనికి సంబంధించిన రికార్డుల తర్జుమా, వాటి దాఖలు, రిజిస్ట్రీ వద్ద నంబర్లు వేయడం వంటి ఇతర ప్రక్రియలను సమష్టిగా పూర్తిచేయాలని అన్నిపక్షాల న్యాయవాదులకూ సూచించింది. ఏవైనా సందేహాలుంటే రిజిస్ట్రీని సంప్రదించాలని తెలిపింది. కాగా, ప్రస్తుత వాతావరణం అంతగా అనుకూలం కాదని ఓ కక్షిదారు తరప

మనం సినిమా
బుధవారం, 6 డిసెంబరు 2017
www.manamnews.com

మెహబూబా యాక్షన్


పూరి జగన్నాథ్

పూరి జగన్నాథ్ దర్శక నిర్మాణంలో ..ఆకాష్ పూరి హీరోగా రూపొందుతోన్న చిత్రం 'మెహబూబా'. నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తుంది. ఇటీవలే హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్ ప్రాంతాల్లో సినిమా ఓ లాంగ్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. ఇప్పుడు తదుపరి షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగనుంది. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తారు. అందులో భాగంగా ఛేజింగ్ సన్నివేశాలను పూరి ప్లాన్ చేస్తున్నారు. 1971లో జరిగిన ఇండో పాకిస్థాన్ యుద్ధ నేపథ్యంలో సాగే ప్రేమకథగా పూరి సినిమాను తీరిదిద్దుతున్నారు. ఈ చిత్రానికి సందీప్ చౌతా సంగీతం అందిస్తున్నారు. సినిమా చిత్రీకరణతో పాటు పూరి సినిమాకు సంబంధించిన గ్రాఫిక్ వర్క్‌ను కూడా ప్లాన్ చేసి రూపొందిస్తుండటం విశేషం.


ఆకాష్ పూరి



ఆ టైమ్‌లో సినిమా చేస్తానన్నారు

నాగశౌర్య, రష్మిక మండన్నా హీరో హీరోయిన్లుగా ఐరా క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న చిత్రం 'ఛలో'. శంకర్ ప్రసాద్ ముప్పలూరి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. వెంకీ కుడుముల దర్శకుడు. ఉషా ముప్పలూరి నిర్మాత. ఈ సినిమా ఫస్ట్ సాంగ్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు వెంకీ కుడుముల మాట్లాడుతూ ''సాంగ్ రెస్పాన్స్, కామెంట్స్ అన్ని బావున్నాయి. సినిమా బాగా వచ్చింది. సినిమాను ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు. సాంగ్‌ను గుంటూరు ఏసీ కాలేజ్‌లో చిత్రీకరించాం. డీ మానిటైజేషన్ టైమ్‌లో నా సినిమా చేస్తాననడంతో ఆనందమేసింది. అడిగిన దాని కంటే నాకు ఎక్కువగానే ఇచ్చారు'' అన్నారు. నాగశౌర్య మాట్లాడుతూ ''ఓ పాటను విడుదల చేశాం. పాటకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అలెడి విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సాయిశ్రీరామ్ సినిమాకు బ్యాక్‌బోన్‌లా నిలబడి, ప్రతి సీన్‌ను అందంగా చూపించారు. కన్నడంలో హిట్ అయిన 'కిరిక్ పార్టీ'లో నటించిన రష్మిక ఈ సినిమాలో హీరోయిన్. తను చక్కగా నటించింది. పాటలన్నీ బావుంటాయి. సాగర్ మహతి చక్కటి మ్యూజిక్ ఇచ్చారు. మా అమ్మా నాన్నలే నిర్మాతలు. నా కోసం సినిమా చేస్తున్నారు. నేను నమ్మిన స్క్రిప్ట్‌ను నమ్మి వారు నమ్మడంతోనే సినిమా చేశారు'' అన్నారు.



ఎంజాయ్ చేస్తున్నాను

-మేఘనా లోకేష్

మత్స్య క్రియేషన్స్, పిఎల్‌కె ప్రొడక్షన్స్ సంయుక్తంగా రూపొందిస్తోన్న చిత్రం 'ఇది మా ప్రేమకథ' రవి, మేఘనా లోకేష్ జంటగా నటించారు. అయోధ్య కార్తీక్ దర్శకుడు. ఈ సినిమా గురించి హీరోయిన్ మేఘనా లోకేష్ మాట్లాడుతూ ''నేను యాక్షన్, థ్రిల్లర్ సినిమాలను ఎక్కువగా ఇష్టపడతాను . నాకు దర్శకుడు కార్తీక్‌గారు వచ్చి ప్రేమ కథ చెప్పగానే ఎందుచేయాలా? అని ఆలోచనలో పడ్డాను. కానీ డైరెక్టర్ గారు నన్ను ఒప్పించారు. నేను ఎనిమిదేళ్ల నుండే స్టేజ్ షోస్‌లో నటిస్తూ వస్తున్నాను. డిగ్రీ పూర్తి కాగానే కన్నడ సీరియల్స్‌లో నటించాను. అదే సమయంలో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో శశిరేఖా పరిణయం సీరియల్ చేసే అవకాశం వచ్చింది. ఆ సమయంలోనే ఈ సినిమా అవకాశం వచ్చింది. అయితే శశిరేఖా పరిణయం సీరియల్ పూర్తి అయిన తర్వాత ఈ సినిమాలో యాక్ట్ చేశాను. ఈ సినిమా మధ్యలో జీ తెలుగులో కల్యాణ వైభోగం సీరియల్ ఒప్పుకున్నాను. అయితే డేట్స్ ప్రాబ్లమ్ రాకుండా జీ తెలుగు టీం ఈ సినిమా పూర్తి కావడానికి బాగా సపోర్ట్ చేశారు. ఇక సినిమా విషయానికి వస్తే ఇద్దరు ప్రేమికులు ఎందుకు విడిపోతారు? అసలు ప్రేమించడానికి కరెక్ట్ వయసేంటి? అసలు ప్రేమికులు ఎందుకు విడిపోతారు? ఓ సమస్యను అబ్బాయి ఒకలా ఆలోచిస్తే, అమ్మాయి ఒకలా ఆలోచిస్తుంది. అలాంటిది ఇద్దరు ఒకేలా ఆలోచిస్తే సమస్య ఉండదు కదా! అనేదే సినిమా . సినిమాలో నా పాత్ర పేరు సంధ్య, తులసీగారు, వైజాగ్ ప్రసాద్‌గారు నా తల్లిదండ్రులుగా నటించారు. సీరియల్స్, సినిమాలు..రెండిటిలో నటించడాన్ని ఎంజాయ్ చేస్తున్నాను'' అన్నారు.


వెంకటేష్

వెంకీ మొదలెట్టేశాడు..

ఈ ఏడాది ప్రారంభంలో 'గురు' సినిమాతో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు విక్టరీ వెంకటేష్. తర్వాత మరో సినిమా కమిట్ కాలేదు. కొన్ని రోజులుగా వెంకటేష్, తేజ సినిమా ప్రారంభం అవుతుందని వార్తలు వినపడ్డాయి. ముఖ్యంగా వెంకటేష్ పుట్టినరోజు డిసెంబర్ 13న ఈ సినిమా ప్రారంభం అవుతుందన్నారు. కానీ ఈ వార్తలకు భిన్నంగా వెంకటేష్, తేజ కాంబినేషన్‌లో సినిమా సోమవారమే ప్రారంభం కావడం విశేషం. పరిమిత సంఖ్యలో వచ్చిన సినీ అతిథులతో రామానాయుడు స్టూడియోలో వెంకీ, తేజ తమ కొత్త సినిమాకు కొబ్బరి కాయ కొట్టేశారు. వెంకీ ఇందులో రెండు షేడ్స్ ఉన్న పాత్రల్లో కనపడబోతున్నారు. 'ఆటా నాదే వేటా నాదే' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఈ సినిమా రెగ్యులర్ చిత్రీకరణను జనవరి నుండి ప్రారంభిస్తారని టాక్.



రెహమాన్ కొత్త ప్రయోగం

సినిమా కథను బట్టి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఆధారపడి ఉంటుంది. కాని బ్యాక్ గ్రౌండ్ స్కోరుని బట్టి సినిమా రూపొందితే.. ఆలోచనే కొత్తగా ఉంది కదూ. ఈ ఆలోచనతోనే ఓ తమిళ చిత్రం రాబోతోంది. ఆ సినిమాయే 'సర్వం తాళ మాయం'. మొదటిసారిగా ఇటువంటి ప్రయోగానికి తెర తీస్తుంది మరెవరో కాదు.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎ.ఆర్. రెహ్మాన్. ఈ చిత్రానికి సంబంధించి తొమ్మిది పాటలకు రెహమాన్ స్వరాలు సమకూర్చారు. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. చిత్రీకరణకు ముందే ఈ సినిమాకు సంబంధించి 40 శాతం బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ని పూర్తి చేసేశారు మ్యూజిక్ డైరెక్టర్ రెహమాన్. ప్రముఖ దర్శకుడు రాజీవ్ మీనన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాలో జి.వి.ప్రకాష్ లీడ్ రోల్ పోషిస్తున్నారు. 'ప్రియురాలు పిలిచింది' చిత్రం విడుదలైన 17 సంవత్సరాల తర్వాత.. మళ్ళీ ఈ సినిమా కోసమే మెగా ఫోన్ పట్టుకున్నారు రాజీవ్. స్క్రిప్ట్ డిమాండ్ చేయబట్టే ముందుగా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేయాల్సి వస్తోందని టాక్.

చెర్రీ జతగా...

రామ్‌చరణ్ హీరోగా బోయపాటి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి విదితమే. ఇటీవల సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. డి.వి.వి.దానయ్య సినిమాను నిర్మిస్తున్నారు. జనవరి రెండో వారం నుండి సినిమా రెగ్యులర్ చిత్రీకరణను జరుపుకోనుంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. సమాచారం ప్రకారం రామ్‌చరణ్ సరసన అను ఇమాన్యుయేల్ హీరోయిన్‌గా నటించే అవకాశాలున్నాయంటున్నారు. ఇప్పటికే మెగా ఫ్యామిలీ హీరోల్లో పవన్‌కల్యాణ్‌తో 'అజ్ఞాతవాసి' సినిమాలో అను నటించింది. ఇప్పుడు అల్లు అర్జున్‌తో 'నా పేరు సూర్య' సినిమాలో నటిస్తుంది. అలాగే నాగచైతన్య, మారుతి సినిమాలో కూడా అను ఇమాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తుంది.


అను ఇమాన్యుయేల్

కామెడీతో మెప్పించే

ఆచారి


మంచు విష్ణు

'దేనికైనా రెడీ', 'ఈడో రకం ఆడో రకం' చిత్రాల తర్వాత మంచు విష్ణు, జి.నాగేశ్వర్ రెడ్డి కలయికలో వస్తోన్న చిత్రం 'ఆచారి అమెరికా యాత్ర'. ఈ సినిమాను జనవరి 26న విడుదల చేస్తున్నారు. విష్ణు సరసన ప్రగ్యా జైశ్వాల్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఎం.ఎల్.కుమార్ చౌదరి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. కీర్తి చౌదరి మరియు కిట్టు 'పద్మజ పిక్చర్స్' బ్యానర్ పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇందులో బ్రహ్మానందం కీలకపాత్రలో నటించారు. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ సినిమా అమెరికా, మలేషియా, హైదరాబాద్‌లలో షూటింగ్ జరుపుకుంది.

రమ్యకృష్ణ మాతంగి



రమ్యకృష్ణ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'మాతంగి'. మలయాళంలో రూపొందిన ఈ చిత్రాన్ని శ్రీనివాస విజువల్స్ పై.లి. పతాకంపై రమ్యకృష్ణ సోదరి విజయ కృష్ణన్ తెలుగులో విడుదల చేస్తున్నారు. రమ్యకృష్ణ, జయరాం, సంపత్, కళాభవన్ మణి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం డిసెంబర్ 15న గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ని సోమవారం హైదరాబాద్ ప్రసాద్ ప్రివ్యూ థియేటర్‌లో రిలీజ్ చేశారు. రమ్యకృష్ణ మాట్లాడుతూ ''శ్రీనివాస విజువల్స్ బేనర్‌లో కొన్ని సీరియల్స్ చేసాం. తొలిసారి ఒక చిన్న ప్రయత్నంగా సినిమా చేస్తున్నాం. హర్రర్, కామెడీ, ఎమోషన్స్ అన్నీ ఈ చిత్రంలో వున్నాయి. ఈ చిత్రంలో రెండు డిఫరెంట్ షేడ్స్‌లో నటించాను. ముఖ్యంగా 'అమ్మోరు' షేడ్స్ వున్న క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంటుంది. తెలుగు ప్రేక్షకులందరికీ ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది. ఈ చిన్న ప్రయత్నాన్ని ఆదరించాలని కోరుకుంటున్నాను. డిసెంబర్ 15న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది'' అని తెలిపారు. నందినిరెడ్డి మాట్లాడుతూ ''వినయ పెద్ద విమర్శకురాలు. తనకు ఏ కథలు చెప్పినా అంత త్వరగా నచ్చవు. అలాంటిది ఈ సినిమా కథ నచ్చి తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. రమ్యకృష్ణగారు ఏ క్యారెక్టర్ చేసినా తను తప్ప ఇంకెవరూ చెయ్యలేరు అనేంతగా ఆ క్యారెక్టర్‌లో ఇన్‌వాల్వ్ అయ్యి చేస్తారు. ఈ సినిమా పెద్ద హిట్ అయ్యి నిర్మాతగా వినయ సక్సెస్ కావాలి'' అన్నారు.

డిసెంబర్ 15న

'జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్'

నవీన్ చంద్ర, నివేదా థామస్ జంటగా నటించిన సినిమా 'జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్'. అనురాగ్ ప్రొడక్షన్స్ పతాకంపై రఘు బాబు చౌదరి మరియు కె.బి చౌదరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అజయ్ వోదిరాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 15 విడుదలవుతుంది. 'ఇప్పటికే మ్యూజికల్‌గా కూడా భారీ హిట్ అందుకున్న ఈ సినిమాపై అభిమానుల్లోనూ మంచి అంచనాలే నెలకొన్నాయి. ఆలీ అభిమన్యు సింగ్, తాగుబోతు రమేష్, జీవా, సుప్రీత్, గిరి, దేవన్, శ్రవణ్, రోహిణి వంటి భారీ తారాగణంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా నిర్మించిన ఈ సినిమాను డిసెంబర్ 15న విడుదల చేస్తున్నాం. నవీన్‌చంద్ర, నివేదా థామస్ జంట ప్రేక్షకులను అలరిస్తుంది' అని నిర్మాతలు అన్నారు.

నవీన్‌చంద్ర, నివేదా థామస్



నా సినిమాల్లో ఇదే పెద్ద కమర్షియల్ హిట్

- శ్రీవిష్ణు

'సాధారణంగా కథ విన్న తర్వాత నేను ఓ వారం గ్యాప్ తీసుకుని, నాకు సెట్ అవుతుందా? నేను చేయగలుగుతానా? అని ముందుగా ఆలోచిస్తాను. అంతా ఓకే అనుకున్న తర్వాతే సినిమా చేయడానికి ఒప్పుకుంటాను. కానీ 'మెంటల్ మదిలో' కథ విన్న పది నిమిషాలకే సినిమా చేస్తానని చెప్పేసి పూర్తి కథ విన్నాను' అని అన్నారు హీరో శ్రీవిష్ణు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'మెంటల్ మదిలో'. డి.సురేష్ బాబు సమర్పణలో దర్శపథ క్రియేషన్స్ పతాకంపై రూపొందిన చిత్రం 'మెంటల్ మదిలో'. రాజ్ కందుకూరి నిర్మాత. వివేక్ ఆత్రేయ దర్శకుడు.సినిమా నవంబర్ 24న విడుదలైన సందర్భంగా సినిమా గురించి శ్రీవిష్ణు మాట్లాడుతూ ''ఓ చిన్న సినిమా బావుందని ఒక వైపు.. మరోవైపు కమర్షియల్‌గా కూడా ఈ సినిమా విజయవంతం కావడం రెట్టింపు ఆనందానిస్తుంది. నేను చేసిన సినిమాల్లో ఈ సినిమా పెద్ద కమర్షియల్ సక్సెస్ అయ్యింది. ప్రతి ఒక్కరికీ ప్రతి విషయంలో చిన్నపాటి కన్‌ఫ్యూజన్ అనేది కామన్‌గా ఉంటుంది. అలాంటి పాయింట్‌పైనే సినిమా అంతా రన్ అవుతుందని తెలియగానే సినిమా కచ్చితంగా ప్రేక్షకుడికి నచ్చుతుందనిపించింది. ఓ కథ వినేటప్పుడు నాకు ఏదీ సెట్ అవుతుందో నాకు తెలుసు. ఎంత మంచి కథ అయినా, నాకు సెట్ అవదనిపిస్తే, కచ్చితంగా చేయను. తదుపరి 'నీది నాది ఒకే కథ' అనే సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. అలాగే 'వీరభోగ వసంతరాయులు' షూటింగ్‌లో పాల్గొనాలి. ఇవి కాక 'తిప్పరా మీసం' అనే కొత్త సినిమాను స్టార్ట్ చేయబోతున్నాను'' అన్నారు.



అమెరికాలోని ఉత్తర కరోలినాలో ఓ రైల్వే ట్రాక్ మీదుగా ఎగురుతున్న వలస పక్షులు. ఓ గ్రామం మధ్య నుంచి రైల్వే ట్రాక్ వెళ్తుం డగా.. చుట్టుపక్కల ఉన్న చెట్లపై ఆవాసముండే పక్షులు రైలు రాకతో ఒక్కసారిగా ఇలా ఎగిరి కనువిందు చేశాయి.



యెమెన్ మాజీ అధ్యక్షుడు అలీ అబ్దుల్లా సలేహ్‌ను హతమార్చిన అనంతరం దేశ రాజధాని సనాలో విజయోత్సవాలు జరుపుకుంటున్న హితి షియా ఫైటర్స్.

రాహుల్ ప్రశ్నలో తప్పు దొర్లింది

న్యూఢిల్లీ, డిసెంబరు 5: కాంగ్రెస్‌కు కాబోయే అధ్యక్షుడు రాహుల్ గాంధీ పొరబడ్డారు. ఈ తప్పిదంపై బీజేపీ నేతలు రాహుల్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. అసలు విషయమేంటంటే.. గుజరాత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ ప్రభుత్వంపై ట్విట్టర్ వేదికగా రోజుకో ప్రశ్న సంధిస్తున్న రాహుల్ గాంధీ పొరబడ్డారు. ప్రధాని మోదీని తప్పుబట్టాలన్న తొందరలో తప్పిదం చేసి విమర్శల పాలయ్యారు. నిత్యావసర వస్తువుల ధరలు యూపీఏ హయాంతో పోలిస్తే బీజేపీ ప్రభుత్వ పాలనలో విపరీతంగా పెరిగాయని వివరిస్తూ రాహుల్ గాంధీ అధికారిక ఖాతాలో ట్వీట్ చేశారు. అప్పటి ధరలను, ఇప్పటి ధరలను పోలుస్తూ ఓ ధరల పట్టికను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. 2014లో వంటగ్యాస్ ధర 414రూపాయలు ఉంటే.. 2017లో 742రూపాయలకు పెరిగిందని పట్టికలో వివరించారు. 79శాతం పెరిగిందని ఉండటానికి బదులు 179శాతం పెరిగిందని పట్టికలో ఉంది. కందిపప్పు ధర కూడా 77శాతం పెరిగిందని చూపడానికి బదులుగా 177శాతం ఉందని పట్టికలో పేర్కొన్నారు. టమాటాలు 185శాతానికి బదులు 285శాతం, ఉల్లిపాయలు 100శాతానికి బదులుగా 200శాతం, పాలు 31శాతానికి బదులు 131 శాతం పెరిగినట్లు పట్టికలో చూపారు. అయితే ఆ పట్టిక తప్పుల తడకగా ఉండటంతో రాహుల్ గాంధీకి బీజేపీ నేతలు చురకలంటించారు. పట్టికలో తప్పులు దొర్లినట్లు గ్రహించిన రాహుల్ ట్వీట్‌ను తొలగించారు. తప్పు సరిదిద్ది మరో ట్వీట్‌ను పోస్ట్ చేశారు.



ఈవీఎంలు ఉపయోగిస్తే
ఎన్నికలు బహిష్కరణ

- కర్ణాటకలో విపక్షాల నిర్ణయం?

బెంగళూరు, డిసెంబరు 5: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం (ఈవీఎం)లను ఉపయోగిస్తే ఆ ఎన్నికలను బహిష్కరించాలనే యోచనలో ప్రతిపక్షాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రతిపక్ష పార్టీలన్ని ఐక్యంగా ఎలక్షన్ కమిషన్‌పై ఒత్తడి తేవాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ దేశంలో జరిగిన అన్ని ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే గెలిచిందని ఆరోపించాయి. ఆమ్‌ఆద్మీ నేత అరవింద్ కేజ్రీవాల్, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్, బీఎస్పీ నేత మాయవతి, తృణమల్ కాంగ్రెస్ నేత మమతా బెనర్జీ, ఆర్జేడీ నేత లాలు యాదవ్, లెఫ్ట్ పార్టీ నుంచి సీతారం ఏచూరి ఈ మేరకు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ నిర్ణయంపై ఇంకా స్పందించలేదని సమాచారం. ఇక కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపడుతున్న రాహుల్ గాంధీకి మోదీని ఎదుర్కునేందుకు కర్ణాటక ఎన్నికలు మంచి అవకాశం అని రాజకీయ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల యూపీలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈవీఎంల ఉపయోగంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. బీజేపీ ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే గెలిచిందని మాయవతి బాహాటంగానే ఆరోపించగా.. మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ ట్విట్టర్‌లో విమర్శించారు.

గుజరాత్‌లో.. బీజేపీ, కాంగ్రెస్
నువ్వా? నేనా?

- రెండు పార్టీల మధ్య గట్టి పోటీ తప్పదు
- బీజేపీకి 91-99, కాంగ్రెస్‌కు 78-86 స్థానాలు
- లోక్‌నీతి-సీఎస్‌డీఎస్, ఏబీపీ న్యూస్ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 5: గుజరాత్ ఎన్నికలపై లోక్‌నీతి-సీఎస్‌డీఎస్, ఏబీపీ న్యూస్ సంస్థ సంయుక్తంగా ఒపీనియన్ పోల్ నిర్వహించింది. ఈ ఒపీనియన్ పోల్ ఫలితాలను ఏబీపీ న్యూస్ సంస్థ ప్రకటించింది. గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ నువ్వా-నేనా అన్నట్టుగా తలపడనున్నట్లు పోల్ వెల్లడించింది. గుజరాత్‌లో బీజేపీ గెలిచే అవకాశముంది కానీ గతంలో వచ్చినన్ని సీట్లు రావని సర్వే చెప్పుకొచ్చింది. 182 శాసన సభ స్థానాలకు గానూ బీజేపీ 91 నుంచి 99 స్థానాలను, కాంగ్రెస్ 78 నుంచి 86 స్థానాలను గెలుచుకునే అవకాశం ఉందని సర్వే అంచనా వేసింది. ఇరు పార్టీలు చెరో 43శాతం ఓట్లను పొందే అవకాశం ఉందని పోల్ ఫలితాలు చెబుతున్నాయి. లోక్‌నీతి-సీఎస్‌డీఎస్ పోల్ ప్రకారం కేంద్రం అమలు చేసిన నోట్ల రద్దు, జీఎస్‌టీ గుజరాత్ ఎన్నికల్లో బీజేపీపై ప్రభావం చూపనుందని అంచనా. రైతుల్లో అసంతృప్తి నెలకొందని, ఆ అసంతృప్తి కాంగ్రెస్‌కు కలిసొస్తుందని పోల్ ఫలితాలు చెప్పుకొచ్చాయి. దక్షిణ గుజరాత్, ఉత్తర గుజరాత్‌లో కాంగ్రెస్ బలపడిందని పోల్ అంచనా వేసింది. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు, పట్టణ ప్రాంతాల్లో బీజేపీకి సానుకూల ఓటర్లున్నారని పోల్ ఏజెన్సీ వెల్లడించింది.

యువత బీజేపీవైపే..

గుజరాత్ యువత బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారని చెప్పుకొచ్చింది. సాంప్రదాయ ఓటర్లయిన నడి వయస్కులు, వృద్ధులు హస్తం పార్టీకి అండగా నిలవనున్నారని పోల్ పేర్కొంది. మొత్తం మీద చూసుకుంటే, గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య తీవ్రమైన పోటీ ఉంటుందని లోక్‌నీతి-సీఎస్‌డీఎస్, ఏబీపీ న్యూస్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఒపీనియన్ పోల్ చెబుతున్న మాట. ఇక్కడ ఆసక్తికర పరిణామమేంటంటే.. ఇదే సంస్థ ఆగస్ట్‌లో వెల్లడించిన పోల్ ఫలితాలకు, ప్రస్తుతం ప్రకటించిన ఫలితాలకు భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఆగస్ట్‌లో పోల్ ఫలితాలను ఒక్కసారి గమనిస్తే.. బీజేపీ 182 స్థానాల్లో 150కి పైగా కైవసం చేసుకునే అవకాశం ఉందని, కాంగ్రెస్‌కు 30 స్థానాలకు మించి రావని ఈ సంస్థ అంచనా వేసింది. తాజాగా వెల్లడించిన పోల్ ఫలితాలు మాత్రం ఇరు పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొనే పరిస్థితి ఉందని చెబుతున్నాయి. గత ఎన్నికల ఫలితాలను ఒక్కసారి గమనిస్తే.. 2012లో గుజరాత్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీజేపీకి 115 స్థానాలు, కాంగ్రెస్‌కు 61 స్థానాలు దక్కాయి. ఈసారి ఎన్నికల్లో మరిన్ని స్థానాలను కైవసం చేసుకుని సత్తా చాటాలని బీజేపీ భావిస్తుంటే, ఎలాగైనా గెలిచి మోదీ స్వరాష్ట్రంలో పాగా వేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. డిసెంబర్ 9న గుజరాత్ మొదటి దశ, డిసెంబర్ 18న రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి.



2వ తరగతి చిన్నారిపై అత్యాచారం

- నిందితులు 4, 5 తరగతి విద్యార్థులు!
- స్కూల్ బాత్‌రూంలో సాగిన ఘోరం

ఘజియాబాద్, డిసెంబరు 5: వాళ్లంతా ముక్కుపచ్చలారని చిన్నారులు. చదువుతున్నది ప్రాథమిక పాఠశాలలోనే, కానీ ఓ చిన్నారిపై అఘాయిత్యం జరిగింది.. ఈ ఘాతుకానికి పాల్పడింది ఎవరా అని ఆరా తీస్తే వెలుగులోకి వచ్చిందో కఠోర సత్యం! తనతోపాటు అదే స్కూల్‌లో 4,5 తరగతుల్లో ఉన్న సాటి బాలలే ఈ తంతులో నిందితులు కావడం అందరికీ షాక్ ఇస్తోంది. ఢిల్లీ సమీపంలోని ఘజియాబాద్‌లోని ఓ ప్రైవేటు స్కూల్ బాత్‌రూమ్‌లో చిన్నారిపై జరిగిన ఘోరంపై విచారణ జరుపుతున్న స్థానిక పోలీసులు ఇద్దరు మైనర్ బాలురపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నవంబరు 8న బాలికను చిత్రహింసలు పెట్టిన బాలురపై కేసులు నమోదు చేసినట్టు, అయితే తమతోపాటు అదే పాఠశాలలో చదువుతున్న చిన్నారిపై ఈ బాలురు ఇద్దరూ ఎందుకు అత్యాచారానికి పాల్పడ్డారన్న విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

12 ఏళ్లలోపు బాలికలపై..
అత్యాచారానికి ఉరిశిక్షే !

- బిల్లును ఆమోదించిన మధ్యప్రదేశ్ అసెంబ్లీ

భోపాల్, డిసెంబరు 5: పసికందులపై అఘాయిత్యాలు పెరిగిపోతున్న వేళ మధ్యప్రదేశ్ అసెంబ్లీ చరిత్రాత్మక బిల్లును ఆమోదించింది. అభం శుభం తెలియని చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే మృగాళ్లకు ఉరిశిక్షే సరైనదంటూ మధ్యప్రదేశ్ శాసన సభ్యులు ముక్తకంఠంతో తేల్చిచెప్పారు. పన్నెండేళ్ల లోపు బాలికలపై అత్యాచారం చేసిన నిందితులకు ఉరిశిక్ష విధించాలంటూ అసెంబ్లీలో ఓ బిల్లు పాస్ చేశారు. దేశంలోనే తొలిసారిగా మృగాళ్ల పట్ల కఠినమైన చట్టాన్ని అమలు చేయనున్న రాష్ట్రంగా మధ్యప్రదేశ్ రికార్డు నెలకొల్పింది. ఈమేరకు బిల్లును ఏకగ్రీవంగా పాస్ చేసింది. మహిళలపై వేధింపుల విషయంలో చట్టాలు కఠినంగా ఉండాలంటూ తేల్చిచెప్పింది. ది పెనాల్ లా(మధ్యప్రదేశ్ సవరణ) బిల్-2017ను న్యాయశాఖ మంత్రి రాంపాల్ సింగ్ సభలో ప్రవేశపెట్టారు. బిల్లుపై సభలో కొంతసేపు చర్చ జరిగిన తర్వాత సభ్యులంతా ముక్తకంఠంతో బిల్లుకు అనుకూలంగా తమ ఓటు వేశారు. దీంతోపాటు మహిళలపై వేధింపులకు పాల్పడే వారికీ అత్యంత కఠినమైన శిక్ష విధించేలా చట్టాలను సరవించాల్సిన అవసరం ఉందంటూ కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు. కాగా, భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 376(ఏ)(ఏ) ప్రకారం.. పన్నెండేళ్ల లోపు బాలికలపై అత్యాచారం చేసిన నిందితులకు ఉరిశిక్ష లేదా జీవిత ఖైదు లేదా 14 ఏళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించాలని చెబుతోంది. అదేవిధంగా.. పన్నెండేళ్లలోపు బాలికలపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా జీవిత ఖైదు లేదా కనీసం 20 ఏళ్ల పాటు జైలుశిక్షతో పాటు జరిమానా విధించవచ్చని సెక్షన్ 376(డీ)(ఏ) చెబుతోంది. ఈ రెండు సెక్షన్ల ప్రకారం నిందితుడు జీవితకాలం అనగా.. తన తుదిశ్వాస వరకూ జైల్‌లోనే ఉండాల్సిందే! ఐపీసీ సెక్షన్ 493(ఏ)కు ఈ బిల్లు సవరణను ప్రతిపాదించింది. దీని ప్రకారం.. పెళ్లి చేసుకుంటానని చెప్పి లైంగిక సంబంధం పెట్టుకుని, తర్వాత మోసం చేస్తే.. గరిష్ఠంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించేలా మార్పులు సూచించింది. ఇక మహిళలను వేధింపులకు గురిచేస్తూ రెండోసారి పట్టుబడ్డ నిందితులకు ప్రస్తుతం(సెక్షన్ 354 డి ప్రకారం) గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష విధిస్తున్నారు. దీనిని ఏడేళ్లకు పెంచుతూ బిల్లులో సవరణ ప్రతిపాదించారు. ఈ శిక్షను పదేళ్ల వరకు పెంచే అవకాశాన్ని కల్పించింది. దీంతోపాటు లక్ష రూపాయల జరిమానా కూడా కట్టాల్సిందే! మొదటిసారిగా ఈ నేరానికి పాల్పడిన వారికి మూడు నుంచి ఏడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించేలా సవరణ చేసింది. ఈ సెక్షన్ కింద తొలిసారిగా నేరానికి పాల్పడ్డ వారికి మినహా మిగతా కేసుల్లో బెయిల్ కూడా(నాన్ బెయిలబుల్) ఇచ్చే అవకాశం లేదు. ఈ బిల్లుకు సంబంధించి సభలో చర్చిస్తూ.. వ్యక్తిగత లబ్ధి కోసం కొంతమంది మహిళలు తప్పుడు కేసులు పెట్టే ప్రమాదం ఉందని కాంగ్రెస్ సభ్యులు రానివాస్ రావత్, గోవింద్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అఘాయిత్యం తర్వాత బాధితురాలు బతికే ఉంటే తను పట్టుబడిపోతాననే ఆలోచనతో నిందితులు హత్యకు తెగబడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.


అమర్‌నాథ్ యాత్రికులపై దాడి చేసిన
ముగ్గురు ఉగ్రవాదుల హతం

శ్రీనగర్, డిసెంబరు 5:దక్షిణ కశ్మీర్‌లో ఉగ్రవాదులకు, భద్రతాబలగాలకు మధ్య మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు లష్కరే తోయిబా ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో ఇద్దరు పాకిస్థాన్‌కు చెందినవారు ఉన్నారు. వీరు గతంలో అమర్‌నాథ్ యాత్రికులను లక్ష్యంగా చేసుకుని దాడికి పాల్పడిన ముఠాలోని సభ్యులని భద్రతాసిబ్బంది తెలిపారు. మృతి చెందిన ఉగ్రవాదుల్లో యావర్ బషీర్ అనే వ్యక్తి స్థానిక మిలిటెంట్ కాగా.. అబూ ఫుర్కాన్, అబూ మావియా పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులని జమ్ముకశ్మీర్ డీజీపీ శేషపాల్ వెయిడ్ తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో ఉగ్రవాది ప్రాణాలతో పట్టుకున్నట్లు చెప్పారు. ఈ ఘటనతో అమర్‌నాథ్ యాత్రికులపై దాడికి పాల్పడిన నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారని వెల్లడించారు. గతంలో అమర్‌నాథ్ యాత్రికులపై దాడికి పాల్పడిన అబు ఇస్మాయిల్‌ను హతమార్చగా.. ఇప్పుడు ఆ దాడిలో పాల్గొన్న మరో ముగ్గురిని మట్టుబెట్టినట్లు పేర్కొన్నారు.సోమవారం మధ్యాహ్నం జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారిపై వెళ్తున్న ఆర్మీ వాహన శ్రేణిపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడ్డారు.

బీపీ మందుతో కేన్సర్?

- చర్మ.. పెదవుల కేన్సర్ వచ్చే ప్రమాదం
- హైడ్రోక్లోరోతియజైడ్ వాడితే కష్టమే
- అమెరికాలో ఇప్పటికే విస్త ృతంగా వాడకం
- డెన్మార్క్ చర్మ కేన్సర్ బాధితుల్లో వీళ్లే ఎక్కువ
- యూనివర్సిటీ పరిశోధనలలో వెల్లడి

లండన్, డిసెంబరు 5: రక్తపోటు.. అదే బీపీ ఈ రోజుల్లో చాలామందికి సర్వసాధారణం. కానీ దీన్ని అదుపులో ఉంచడానికి ఉపయోగించే ఒక మందు వల్ల చర్మ కేన్సర్ వచ్చే ముప్పు చాలా ఎక్కువగా ఉంటుందని పరిశోధనలలో తేలింది. యూనివర్సిటీ ఆఫ్ సదరన్ డెన్మార్క్‌కు చెందిన కొంతమంది పరిశోధకులు దీనిపై విస్తృతంగా పరిశోధనలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా బీపీని అదుపులో ఉంచడానికి ఎక్కువగా ఉపయోగించే హైడ్రోక్లోరోతియజైడ్ అనే మందు వాడితే చర్మ కేన్సర్ వచ్చే సంభావ్యత బాగా పెరుగుతుందని, ముఖ్యంగా దీనివల్ల పెదవుల కేన్సర్ వసతోదని చెబుతున్నారు. బీపీ మందు వాడటానికి, కేన్సర్ రావడానికి మధ్య సంబంధాలను ఒక కొత్త పరిశోధనలో కనుగొన్నారు. ఇవి ప్రధానంగా హైడ్రోక్లోరోతియజైడ్ మందుకు, స్క్వామస్ సెల్ కార్సినోమాకు మధ్య సంబంధాన్ని చెబుతాయంటున్నారు. బీపీ నియంత్రణకు వాడే ఇతర మందుల వల్ల పెద్దగా కేన్సర్ ముప్పు లేదట. దీనికి కారణాన్ని కూడా వివరించారు. హైడ్రోక్లోరోతియజైడ్ వాడటం వల్ల సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మం మీద మరింత ఎక్కువగా పడుతుందని ఎప్పటినుంచో చెబుతున్నారు. అయితే.. దీర్ఘకాలం పాటు ఈ బీపీ మందు వాడటం వల్ల చర్మ కేన్సర్ ముప్పు మరింత ఎక్కువగా పెరుగుతోందని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ డెన్మార్క్‌కు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ ఆంటోన్ పోట్‌గార్డ్ తెలిపారు. డెన్మార్క్‌లో చర్మకేన్సర్ వచ్చిన 80 వేల మంది మీద పరిశోధనలు చేసి.. వాళ్లు ఎన్నాళ్ల నుంచి హైడ్రోక్లోరోతియజైడ్ మందు ఉపయోగిస్తున్నారో చూసి ఈ వివరాలు చెప్పారు. చర్మ కేన్సర్‌లో చాలరకాలున్నాయి. వాటిలో ఒకటి స్క్వామస్ సెల్ కార్సినోమా. ఈ రకానికి మాత్రం చాలా విజయవంతంగా చికిత్స చేయొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ కేన్సర్‌లో మరణాల రేటు కూడా చాలా తక్కువట. కానీ చర్మ కేన్సర్‌కు, పెదవుల కేన్సర్‌కు చేసే శస్త్ర చికిత్సలో మాత్రం కొంత ముప్పు ఉందని.. ఒకోసారి దానివల్ల శాశ్వత వైకల్యం ఏర్పడొచ్చని అంటున్నారు. ఇక స్క్వామస్ సెల్ కార్సినోమా చాలా సులభంగా వ్యాపిస్తుందని పాట్‌గార్డ్ చెప్పారు. అమెరికాలో హైడ్రోక్లోరోతియజైడ్ మందును బీపీ నియంత్రణకు చాలా ఎక్కువగా వాడుతారు. ప్రతి ఏటా అక్కడ సుమారు కోటిమంది ఈ మందు వాడతారని పరిశోధకులు చెబుతున్నారు. డెన్మార్క్‌లోని చర్మకేన్సర్ పీడితుల్లో పది శాతం మంది హైడ్రోక్లోరోతియజైడ్ వాడుతున్నట్లు స్పష్టంగా తేలింది.



‘అమ్మ’కు ఘనంగా నివాళులు

చెన్నై, డిసెంబరు 5: దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే అధినేత్రి జే జయలలిత తొలి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నివాళి అర్పించింది. ముఖ్యమంత్రి పళనిస్వామి, డిప్యుటీ సీఎం పన్నీర్‌సెల్వంతోపాటు లక్షలాదిమంది అమ్మ అభిమానులు చెన్నై మెరీనా బీచ్‌లోని సమాధికి పోటెత్తారు. పళని, పన్నీర్ ఆధ్వర్యంలో అన్నాడీఎంకే పార్టీ కార్యకర్తలు, అభిమానులు నల్ల దుస్తులతో మౌన ప్రదర్శన చేపట్టారు. అన్నాశాలైలోని అన్నాడీఎంకే పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి సమాధి వరకూ సాగిన ఈ ప్రదర్శనలో అన్నాడీఎంకే పార్టీకి చెందిన ఎంపీలు, ఎంఎల్ఏలు పాల్గొన్నారు.

ముంబైని ముంచెత్తిన ‘ఓఖీ’

- అనేక ప్రాంతాల్లో భారీగా వర్షం
- పాఠశాలలకు సెలవు ప్రకటన
- గుజరాత్‌లోనూ అప్రమత్తం

ముంబై, డిసెంబరు 5: ఓఖీ తుపాను ప్రభావంతో ముంబైని వర్షం ముంచెత్తింది. మంగళవారం తెల్లవారు జామున కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. భారీ వర్షం నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా ప్రభుత్వం స్కూళ్లకు సెలవు ప్రకటించింది. తుపాను తీవ్రత తగ్గినా గుజరాత్‌లోని సూరత్ సమీపంలో తీరం దాటనున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమ య్యారు. మంగళవారం మధ్యాహ్నానికి సూరత్‌కు 390 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న ఓఖీ తుపాను అర్ధరాత్రి ప్రాంతంలో తీరాన్ని తాకనుందని వాతావరణ శాఖ అధికారుల అంచనా! ప్రధాని నరేంద్ర మోదీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావం ఉన్న ప్రాంతాల్లో బాధితులకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలంటూ గుజరాత్‌లోని పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. బాధితులను ఆదుకునేందుకు అన్నిరకాలుగా సిద్ధంగా ఉండాలంటూ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో సూరత్‌లో సహాయక బృందాలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు వివరించారు. కాగా, కేరళ, తమిళనాడు, లక్షద్వీప్‌లను అతలాకుతలం చేసిన ఓఖీ తుపాను కారణంగా 20 మంది ప్రాణా లు కోల్పోయారు. ఓఖీ తుపాను ప్రభావంతో గుజరాత్‌ను వర్షాలు ముంచెత్తనున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఈ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. రాత్రిపూట బయటికి వెళ్లకూడదంటూ ప్రజలకు సూచించింది. తుపాను కారణంగా పెనుగాలులు వీచే ప్రమాదం ఉన్న నేపథ్యంలో.. పక్కా గృహాలు లేని కుటుంబాలకు పునరావసం కల్పించే ఏర్పాట్లు చేసింది. సూరత్‌తో పాటు సౌరాష్ట్ర తీరం వెంబడి జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సిబ్బందిని ఏర్పాటు చేసింది. వల్సాద్, సూరత్, నవసారి, భారుచ్, దంగ్, తాపి, అమ్రేలి, గిర్-సోనాథ్‌తో పాటు భావ్‌నగర్ జిల్లాల్లో మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.



అన్నా హజారే ‘మరో ఉద్యమం’

- మార్చి 23న ముహూర్తం
- మోదీ మాటలకు చేతలకు పోలికే లేదు:హజారే



న్యూఢిల్లీ, డిసెంబరు 5: లోక్‌పాల్‌ను ఏర్పాటు చేయకపోవడంపై విసుగు చెందిన సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే మరోమారు ఉద్యమానికి సై అంటున్నారు. మార్చి 23, అమరవీరుల దినోత్సవంనాడు ప్రజాందోళనను తెరపైకి తెస్తున్నట్లు ప్రకటించారు. అవినీతికి అడ్డుకట్ట వేయడంపై కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టుందని హజారే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసేవకులు తమ ఆస్తుల చిట్టాను వెల్లడించడం తప్పనిసరికాదంటూ లోక్‌పాల్ చట్టానికి చేసిన సవరణల ద్వారా అవినీతిపై కేంద్రం చిత్తశుద్ధి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తుందని హజారే నిప్పులు చెరిగారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత లేనందున లోక్‌పాల్‌ను నియమించలేకపోతున్నట్టు కేంద్రం సాకులు చెబుతోందని, కనీసం బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనైనా లోకాయుక్తలను ఎందుకు నియమించడం లేదని ఆయన ప్రశ్నించారు. దీనిపై తాను కనీసం 30 లేఖల ను ఎన్డీఏ ప్రభుత్వానికి రాసినా, స్పందన మాత్రం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను కూడా కేంద్రం పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆరోపించారు.

ట్రంప్ ట్రావెల్ బ్యాన్‌కు ఓకే

ఆరు ముస్లిం దేశాలపై నిషేధాన్ని సమర్థించిన అమెరికా సుప్రీంకోర్టు

- పూర్తిస్థాయిలో అమలుకు ఆదేశాలు
- ఇది మా సంపూర్ణ విజయం: ట్రంప్

వాషింగ్టన్, డిసెంబరు 5: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తయారు చేసిన కీలక విధానానికి ఆ దేశ అత్యున్నత న్యాయస్థాన ఆమోదం దక్కింది. ఆరు ముస్లిం దేశాల నుంచి వలస వస్తున్న వారిపై నిషేధం విధించాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయానికి సుప్రీంకోర్టు పూర్తి మద్దతు తెలిపింది. పూర్తి స్థాయిలో ఆ నిషేధాన్ని అమలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. ఆ అంశంపై వివిధ కోర్టుల్లో ఉన్న సవాళ్లను కూడా అత్యున్నత న్యాయస్థానం పక్కనపెట్టింది. సుప్రీం తీర్పుతో ట్రంప్‌కు భారీ ఊరట లభించింది. ముస్లింల ఎంట్రీపై నిషేధం విధించడం వల్ల ట్రంప్ వైఖరిపై ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయి. అయితే తాజాగా సుప్రీం తీర్పుతో ట్రంప్‌కు మళ్లీ బలం వచ్చినట్లు అయ్యింది. చాద్, ఇరాన్, లిబియా, సొమాలియా, సిరియా, యెమెన్ దేశాలకు చెందిన ముస్లింలను నిషేధిస్తూ ట్రంప్ ప్రభుత్వం గతంలో ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం కోర్టులో ఉన్న తొమ్మిది మంది న్యాయమూర్తుల్లో ఏడు మంది ట్రావెల్ బ్యాన్‌కు అనుకూలంగా తీర్పును వెల్లడించారు. ఈ అంశంలో దిగువ కోర్టులు జారీ చేసిన ఆదేశాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ రూత్ బాదర్ గిన్స్‌బర్గ్, జస్టిస్ సోనియా సోటోమేయర్ జడ్జీలు మాత్రమే ట్రంప్ విధానాన్ని వ్యతిరేకించారు. కాగా, శాన్ ఫ్రాన్సిస్కో, కాలిఫోర్నియా, రిచ్‌మండ్ వర్జీనియా రాష్ట్రాలు ఈ అంశంపై మళ్లీ విచారణ చేపట్టే అవకాశాలున్నాయి.

మరిన్ని ఆదేశాలు జారీ..

ట్రావెల్ బ్యాన్ విషయంలో సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వటంతో.. అమెరికా ప్రభుత్వం ఆరు ముస్లిం దేశాల పౌరుల విషయంలో కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. అమెరికాలోని వ్యాపారాలు లేదా కుటుంబాలతో సంబంధమున్న శరణార్థులందరికి.. మరీ ముఖ్యంగా ఆరు ముస్లిం దేశాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిబంధనలు తీసుకొచ్చినట్టు ట్రంప్ కార్యాలయం స్పష్టం చేసింది. కొత్త నిబంధనల ప్రకారం ఇప్పటికే జారీచేసిన వీసాలను మాత్రం రద్దు చేయమని తెలిపింది. సిరియా, సుడాన్, సోమాలియా, లిబియా, ఇరాన్, యెమెన్ నుంచి దరఖాస్తు చేసుకునే వారికే మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయని వెల్లడించింది. ఈ నిబంధనలు గురువారం నుంచే అమలులోకి రానున్నాయి. జర్నలిస్టులు, విద్యార్థులు, వర్కర్లు, లెక్చరర్లు సరైన ఆహ్వానంతో వస్తే, లేదా ఎంప్లాయిమెంట్ కాంట్రాక్ట్ తో అమెరికాను సందర్శించాల్సి వస్తే వారికి ట్రావెల్ బ్యాన్ నుంచి మినహాయింపు ఇవ్వనున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ట్రంప్ ఆరు ముస్లిం దేశాలపై ట్రావెల్‌బ్యాన్ విధించారు. దీనిపై అమెరికాలో వ్యతిరేకత వచ్చింది. ఈ అంశం కోర్టుల వరకు వెళ్లింది. కింది కోర్టులు దీనిపై అభ్యంతరం తెలుపగా సుప్రీంకోర్టు మాత్రం ఓకే చెప్పింది. దీంతో అమెరికా భద్రత కోణంలో తాము తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించడం తమ ప్రభుత్వం సాధించిన సంపూర్ణ నిర్ణయమని అన్నారు.



మనం స్పోర్ట్స్
బుధవారం, 6 డిసెంబరు, 2017
www.manamnews.com

గురుప్రీత్‌పై 2 మ్యాచ్‌ల నిషేధం



న్యూఢిల్లీ: బెంగళూరు ఎఫ్‌సీ గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ సంధుపై 2 మ్యాచ్‌ల నిషేధంతో పాటు రూ. 3 లక్షల జరిమానా పడింది. ఇండియన్ సూపర్ లీగ్‌లో (ఐఎస్‌ఎల్) భాగంగా ఎఫ్‌సీ గోవాతో గత వారంలో జరిగిన మ్యాచ్‌లో సంధు హింసాత్మకంగా ప్రవర్తించాడు. ఎఫ్‌సీ గోవా ఆటగాడు మాన్యుయెల్ లాంజరొటె బ్రునోను వెనకనుంచి తల పట్టుకుని బలంగా తోశాడు. దీంతో రెఫరీ గుర్‌ప్రీత్‌ను బయటికి పంపడమే కాకుండా ఎఫ్‌సీ గోవాకు పెనాల్టీ స్ట్రోక్ ఇచ్చారు. నవంబర్ 30వ తేదీన మార్గోవాలోని నెహ్రూ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో గోవా ఎఫ్‌సీ 4-3తో బెంగళూరు ఎఫ్‌సీపై గెలిచింది. 'ఐఎస్‌ఎల్‌లో భాగంగాఇ 2017 నవంబర్ 30వ తేదీన బెంగళూరు ఎఫ్‌సీ, గోవా ఎఫ్‌సీల మధ్య జరిగిన మ్యాచ్‌లో గుర్‌ప్రీత్ సింగ్ సంధు హింసాత్మకంగా ప్రవర్తించాడని రెఫరీ నివేదిక ఆధారంగా అతను ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్‌ఎఫ్) క్రమశిక్షణ నిబంధన కోడ్ ఆర్టికల్ 49ను ఉల్లంఘించినట్టు ఏఐఎఫ్‌ఎఫ్ క్రమశిక్షణ కమిటీ భావిస్తోంది' అని ఏఐఎఫ్‌ఎఫ్ ఒక ప్రకటనలో పేర్కొంది. జరిమానాను 10 రోజుల్లోగా ఏఐఎఫ్‌ఎఫ్‌కు కట్టాలని లేదంటే 2 రోజుల నిషేధం జరిమానా కట్టే వరకు కొనసాగుతుందని ఐఎస్‌ఎల్ పేర్కొంది.

పోడియం చేరడమే లక్ష్యం

పారా షాట్‌పుట్టర్ దీపా మాలిక్



భోపాల్: రియో పారాలింపిక్స్ రజత పతక విజేత, భారత మహిళా షాట్ పుట్టర్ దీపా మాలిక్ వచ్చే ఏడాది జకార్తాలో జరగనున్న ఆసియన్ గేమ్స్‌లో పోడియం చేరడమే లక్ష్యంగా పెట్టుకుంది. 'నన్ను టార్గెట్ ఒలింపిక్ పోడియం (టాప్)కు ఎంపిక చేశారు. తగిన శిక్షణ తీసుకోవడం నా విధి. ఇప్పుడు అదే చేస్తున్నాను. వచ్చే ఏడాది దేశానికి మరో పతకం అందిస్తానని ఆశిస్తున్నాను' అని క్రీడాకారుల కోసం మధ్యప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్న మాలిక్ చెప్పింది. పారాలింపిక్స్‌లో పతకం గెలిచిన భారత తొలి మహిళా అథ్లెట్‌గా మాలిక్ ఘనత సాధించిన సంగతి తెలిసిందే. 'ఆరోగ్యం బాగుండాలని మీరందరూ నా కోసం ప్రార్థించండి. కణితితో బాధపడుతున్నాను. అయినప్పటికీ పతకం గెలిచేందుకు కఠోర శిక్షణ తీసుకుంటున్నాను' అని ఆమె తెలిపింది. రియో పారాలింపిక్స్ మహిళల షాట్‌పుట్ ఈవెంట్‌లో మాలిక్ రజతం గెలిచింది.



వన్డే సిరీస్‌పై అనుమానపు మేఘాలు

2020 వరకు ఢిల్లీలో మ్యాచ్‌లు లేవు

ఇదిలావుంటే 2020 వరకు ఢిల్లీలో మ్యాచ్‌లు జరిగే అవకాశం లేదు. ఎందుకంటే బీసీసీఐ రొటేషన్ పాలసీ ప్రకారం ఈ ఏడాది ఒక వన్డే, ఒక టెస్టు మ్యాచ్‌కు ఢిల్లీ ఫిరోజ్ షా కోట్ల మైదానం ఆతిథ్యమిచ్చింది. దీంతో రాబోయే సంవత్సరాల్లో మిగిలిన వేదికలకు అవకాశమివ్వాలి కాబట్టి మళ్లీ 2020లోనే ఢిల్లీకి అవకాశం ఉంటుంది.

టిక్కెట్లు కొనే ముందు ఓసారి ఇది చదవండి

న్యూఢిల్లీ: ఇండియా, శ్రీలంక మధ్య జరుగుతున్న సిరీస్‌లో వివాదం రోజు రోజుకు పెరుగుతోంది. కానీ అధికారులు మాత్రం ఎవరికి తోచిన వ్యాఖ్యలు వాళ్లు చేస్తున్నారు. ఆదివారం ఫిరోజ్ కోట్ల మైదానంలో కెప్టెన్ దినేష్ చండీమల్, ఏంజెలో మాథ్యూస్‌తో పాటు జట్టు సభ్యులందరూ కాలుష్యం పేరుతో మాస్కులు ధరించిన తర్వాత త్వరలో జరగనున్న వన్డే సిరీస్ కోసం భారత్‌కు రావాల్సిన ఆటగాళ్లను శ్రీలంక క్రీడల మంత్రి చివరి నిమిషంలో నిలిపివేశారు. ఇండియాతో వన్డే సిరీస్ కోసం ఎంపికైన క్రికెటర్లందరూ కొలంబో విమానాశ్రయం నుంచి వెనక్కి రావాల్సిందిగా క్రీడల మంత్రి ఆదేశించినట్టు తెలుస్తోంది. ఈ నెల 10వ తేదీన ప్రారంభం కావాలసిన ఆ వన్డే సిరీస్‌కు శ్రీలంక క్రికెట్ బోర్డు సీఈఓ, కార్యదర్శి ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వనట్టు సమాచారం. ఇంతకుముందు ఢిల్లీ టెస్టు మ్యాచ్‌లో శ్రీలంక క్రికెటర్లు మాస్కులు ధరించి మునుపెన్నడూ లేని సీన్స్‌ను క్రియేట్ చేశారు. గాలిలో నాణ్యత లేదని మూడుసార్లు ఆటకు ఆటంకం కలిగించారు. లంక ఆటగాళ్ల ఈ అనుచిత ప్రవర్తనకు టీమిండియా 7 వికెట్ల నష్టానికి 536 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను బలవంతంగా డిక్లేర్ చేసింది. భోజన విరామం తర్వాత జరిగిన ఈ హై డ్రామా వల్ల 26 నిమిషాలు అటకు అంతరాయం ఏర్పడింది.

టెస్టు సిరీస్ తర్వాత ఇండియా, శ్రీలంక జట్లు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనున్నాయి. తొలి వన్డే ధర్మశాలలో, రెండో వన్డే మొహాలీలో, మూడో వన్డే విశాఖపట్నంలో జరగనున్నాయి. ఆ తర్వాత ద్వైపాక్షిక టీ20 సిరీస్ ఈ నెల 20, 22, 24 తేదీల్లో కటక్, ఇండోర్, ముంబై వేదికల్లో జరగనుంది. ఢిల్లీలో జరుగుతున్న చివరి, మూడో టెస్టులో ఆడుతున్న కెప్టెన్ విరాట్ కోహ్లీ వన్డే, టీ20 సిరీస్‌ల్లో విశ్రాంతి తీసుకోనున్నాడు. దీంతో ఈ సిరీస్‌ల్లో రోహిత్ శర్మ జట్టుకు నేతృత్వం వహించనున్నాడు.

చలికాలంలో ఢిల్లీలో మ్యాచ్‌లు డౌటే

ఢిల్లీలో తీవ్రమైన కాలుష్యపు పొగ వల్ల శ్రీలంక పేస్ బౌలర్ సురంగ లక్మల్ మంగళవారం నాలుగో రోజు ఆటలో మైదానంలోనే వాంతికి చేసుకోవడం రాజధాని వాతావరణంపై ఆందోళన వ్యక్తమవుతోంది. టీమిండియా రెండో ఇన్నింగ్స్ ఆరో ఓవర్లో లక్మల్ మోకాళ్లపై వంగి వాంతికి చేసుకోవడం కనిపించింది. శ్రీలంక ఫిజియో వెంటనే లక్మల్ వద్దకు వెళ్లి అతడిని బయటికి తీసుకెళ్లారు. 'గత రెండు మూడు రోజులుగా జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఢిల్లీలో ముఖ్యంగా ఈ సీజన్‌లో మ్యాచ్‌ల నిర్వహణపై ఆలోచించాల్సిన అవసరముంది. ఈ కాలుష్యపు పొగ గురించి చాలా ఏళ్లుగా చర్చించుకుంటున్నాం. మార్నింగ్ వాక్ చేసే వాళ్లపై ఎటువంటి ప్రభావం చూపలేదు. ఈ కాలుష్యపు పొగపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి' అని బీసీసీఐ తాత్కాలిక కార్యదర్శి అమితాబ్ చౌదరి అన్నారు. నగరంలో కాలుష్యం అత్యధికంగా 500కు చేరుకోవడంతో ఢిల్లీ ప్రభుత్వం తాత్కాలికంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. గవర్నమెంట్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రకారం గాలిలో ప్రమాదకరమైన రీతిలో విషపూరిత రేణువులు ఉన్నాయి. గతేడాది కూడా ఇలాంటి పరిస్థితే ఉండడంతో రంజీ ట్రోఫీలోని రెండు మ్యాచ్‌లను రద్దు చేశారు. ఈ కాలుష్యపు పొగ వల్ల ఢిల్లీలో జరగాల్సిన దేశవాళీ మ్యాచ్‌లను మరో చోటికి తరలించిన విషయం మీకందరికీ తెలుసని చౌదరి అన్నారు. మంగళవారం కూడా శ్రీలంక జట్టులోని కొంత మంది ఆటగాళ్లు మాస్కులు ధరించారు. అయితే శ్రీలంక కోచ్ నిక్ పొటాస్ మాత్రం ఢిల్లీ వాయు కాలుష్యాన్ని 'యునీక్', 'వెల్-డాక్యుమెంటెడ్'గా అభివర్ణించారు. కానీ భారత పర్యటన ఖరారైనప్పుడు శ్రీలంక క్రికెట్ బోర్డు ఈ అంశాన్ని లేవనెత్తలేదని చౌదరి అన్నారు.



ఢిల్లీలో దారుణంగా పడిపోయిన గాలి నాణ్యత

ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ చాలా దారుణంగా ఉంది. దీంతో మూడో టెస్టు మంగళవారం నాటి నాలుగో రోజు ఆటలో సురంగ లక్మల్ మైదానంలో వాంతికి చేసుకోవడంతో శ్రీలంక క్రికెటర్లు మైదానాన్ని విడిచి వెళ్లారు. ది సిస్టం ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రీసర్చ్ (సఫర్) రికార్డుల ప్రకారం ఓవరాల్ ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 372 చూపిస్తోంది. అంటే గాలి నాణ్యత చాలా దారుణంగా ఉంది. మొత్తంగా పర్టిక్యులర్ మాట్టర్ 2.5 (పీఎం 2.5)గా నమోదైంది. ఇది కూడా దారుణమే. గాలిలో ఉండే రేణువుల కారణంగా ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్, ఇతర శ్వాసకోశ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశముంది. నగరంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోని అన్ని సఫర్ స్టేషన్లలో పీఎం 2.5గా నమోదైంది. శ్రీలంక పేసర్ లక్మల్ మూడు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేయగలిగాడు. లక్మల్ మైదానంలో వాంతికి చేసుకోవడంతో ఫిజియో థెరపిస్ట్ పరుగులు తీశాడు. తర్వాత అతను మైదానాన్ని విడిచి వెళ్లాడు. గత ఆదివారం కూడా శ్రీలంక ఆటగాళ్లు ఇదే రకమైన ఫిర్యాదులు చేశారు. రెండో రోజు ఆట భోజన విరామం తర్వాత లంక క్రికెటర్లు మాస్కులు ధరించి ఫీల్డింగ్ చేశారు.

గెలుపు ముంగిట టీమిండియా

కోహ్లీ, రోహిత్, ధావన్ అర్ధ సెంచరీలు • రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 246/5 డిక్లేర్డ్ • శ్రీలంక లక్ష్యం 410 • ప్రస్తుతం 31/3


స్కోరుబోర్డు

ఇండియా తొలి ఇన్నింగ్స్: 536/7 డిక్లేర్డ్
శ్రీలంక తొలి ఇన్నింగ్స్ (ఓవర్‌నైట్ స్కోరు 356/9): చండీమల్ (సి) ధావన్ (బి) ఇషాంత్ 164; సండకన్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు: 16; **మొత్తం 135.3 ఓవర్లలో 373 ఆలౌట్;** వికెట్ పతనం: 10-373; బౌలింగ్: షమీ: 26-6-85-2, ఇషాంత్: 29.3-7-98-3, జడేజా: 45-13-86-2, అశ్విన్: 35-8-90-3.

ఇండియా రెండో ఇన్నింగ్స్: విజయ్ (సి) డిక్‌వెల్లా (బి) లక్మల్ 9, ధావన్ (స్టంప్డ్) డిక్‌వెల్లా (బి) సండకన్ 67, రహానే (సి) సండకన్ (బి) పెరెరా 10, పుజారా (సి) మాథ్యూస్ (బి) డి సిల్వా 49, కోహ్లీ (సి) లక్మల్ (బి) గమగె 50, రోహిత్ శర్మ నాటౌట్ 50, జడేజా నాటౌట్ 4; ఎక్స్‌ట్రాలు:7; **మొత్తం 52.2 ఓవర్లలో 246/5 డిక్లేర్;** వికెట్ల పతనం: 1-10, 2-29, 3-106, 4-144, 5-234; బౌలింగ్: లక్మల్: 14-3-60-1, గమగె: 12.2-1-48-1, పెరెరా: 11-0-54-1, డి సిల్వా: 5-0-31-1, సండకన్: 10-0-50-1.

శ్రీలంక రెండో ఇన్నింగ్స్: కరుణరత్నే (సి) సాహా (బి) జడేజా 13, సమరవిక్రమ (సి) రహానే (బి) షమీ 5, డి సిల్వా నాటౌట్ 13, లక్మల్ (బి) జడేజా 0, మాథ్యూస్ నాటౌట్ 0; **మొత్తం 16 ఓవర్లలో 31/3;** వికెట్ల పతనం: 1-14, 2-31, 3-31; బౌలింగ్: ఇషాంత్: 3-0-6-0, షమీ: 3-1-8-1, అశ్విన్: 5-2-12-0, జడేజా: 5-2-5-2.

న్యూఢిల్లీ: కెప్టెన్ విరాట్ కోహ్లీ, ఓపెనర్ శిఖర్ ధావన్, మిడిలార్డర్ బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ అర్ధ సెంచరీలు చేయడంతో శ్రీలంకతో ఇక్కడ జరుగుతున్న చివరి మూడో టెస్టులో టీమిండియా రికార్డు విజయానికి చేరువైంది. చెటేశ్వర్ పుజారా 66 బంతుల్లో 49 పరుగులు చేసి జట్టుకు తనవంతు సహకారం అందించాడు. దీంతో టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 246 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. సిరీస్‌ను సమం చేసేందుకు 410 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక మంగళవారం నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 31 పరుగులకు 3 వికెట్లు కోల్పో యింది. ఇంకా 379 పరుగులు చేయాల్సివుంది. చేతిలో 7 వికెట్లు ఉన్నాయి. నాలుగో రోజు ఆట చివరి నిమిషాల్లో దిముత్ కరుణరత్నే, నైట్ వాచ్‌మన్ సురంగ లక్మల్‌లను రవీంద్ర జడేజా ఆవుట్ చేయడంతో ధనంజయ డిసిల్వా, ఏంజెలో మాథ్యూస్ క్రీజులో ఉన్నారు. వెంట్రుక వాసిలో కరుణరత్నే బ్యాట్ అంచును తాకిన బంతిని వృద్ధిమాన్ సాహా పట్టుకున్నాడు. అంతకుముందు సమరవిక్రమను షమీ పెవిలియన్ పంపాడు. తర్వాత నైట్ వాచ్‌మన్‌గా వచ్చిన లక్మల్‌ను జడేజా క్లీన్ బౌల్డ్ చేశాడు. అంతకుముందు 9 వికెట్ల నష్టానికి 356 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో మంగళవారం తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన శ్రీలంక 6 ఓవర్ల మాత్రమే ఆడింది. కెప్టెన్ దినేష్ చండీమల్‌ను ఇషాంత్ అవుట్ చేయడంతో శ్రీలంక తొలి ఇన్నింగ్స్ 373 పరుగుల వద్ద ముగిసింది.



163 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆడిన టీమిండియాకు బర్త్ డే బాయ్ ధావన్ తొలుత నిదానంగా ఆడాడు.. మురళీ విజయ్ బౌండరీలు బాదాడు. అయితే లక్మల్ బౌలింగ్‌లో విజయ్ తక్కువ పరుగులకే అవుట య్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో పుజారాను కాదని రహానేను ముందుగా పంపారు. అయినప్పటికీ రహానే తక్కువ పరుగులకే వెనుదిరి గాడు. తర్వాత వచ్చిన పుజా రా ఆరంభం నుంచి దూకుడుగా ఆడాడు. ధావన్, పుజారా కలిసి లంక బౌలింగ్‌ను చితక్కొట్టారు. కానీ ధనంజయ బౌలింగ్‌లో పుజారా అవుట్ కావడంతో వీరి భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత కోహ్లీ బ్యాటింగ్‌కు దిగడంతో ధావన్ కూడా దూకుడు పెంచాడు. అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న ధావన్.. సండకన్ బౌలింగ్‌లో కీపర్ డిక్‌వెల్లాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తర్వాత కోహ్లీతో రోహిత్ కలిశాడు. ఒకరి తర్వాత ఒకరుగా కోహ్లీ, రోహిత్ షాట్స్ కొడుతూ పరుగులు సాధించారు. దీంతో లంక బౌలర్లు వికెట్ తీయడం బదులు ఎప్పుడు డిక్లేర్ చేస్తారా అని ఎదురు చూశారు. అర్ధ సెంచరీ తర్వాత కోహ్లీ కూడా అవుటయ్యాడు. రోహిత్ అర్ధ సెంచరీ చేయడం, ఆధిక్యం 400 దాటడంతో కెప్టెన్ కోహ్లీ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు.

పీబీఎల్ సందిగ్ధతపై..


ఫ్రాంచైజీల ఓనర్స్‌కు బాయ్ లేఖ

న్యూఢిల్లీ: ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ (పీబీఎల్)కు ముందు స్పోర్టీ సొల్యూషన్స్‌తో గవర్నింగ్ బాడీకి ఢిల్లీ హై కోర్టులో ఉన్న పెండింగ్ కేసు నేపథ్యంలో తలెత్తుతున్న అనేక అనుమానాలపై స్పష్టతనిస్తూ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) ఫ్రాంచైజీ ఓనర్లకు లేఖ రాసింది. ఢిల్లీ హై కోర్టులో ఉన్న లీగల్ కేసులపై ఫ్రాంచైజీ ఓనర్లందరికీ బాయ్ అధ్యక్షుడు హిమాంత బిస్వ శర్మ లేఖ రాశారు. 'గత కొన్ని రోజులుగా ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ నిర్వహణపై అనేక పుకార్లు వస్తున్నాయి. నేను మిమ్మల్ని కోరేదేంటంటే.. వాటిల్లో నిజం లేదు. ముందుగా ప్రకటించిన తేదీల ప్రకారమే పీబీఎల్ జరుగుతుంది. పీబీఎల్ జరగడం అనుమానమే అని వస్తున్న పుకార్లన్నీ అసత్యాలే' అని బాయ్ అధ్యక్షుడు తన లేఖలో పేర్కొన్నారు. 2013 తొలి ఎడిషన్ ఇండియన్ బ్యాడ్మింటన్ లీగ్‌కు స్పోర్టీ సొల్యూషన్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని దివంగత మాజీ అధ్యక్షుడు అఖిలేష్ దాస్ గుప్త రద్దు చేశారు. ఆ తర్వాత కొత్త పేరు 'ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్'తో బాయ్ స్పోర్ట్‌జ్‌లైవ్‌తో 2016లో చేతులు కలిపింది. దీంతో బాయ్ కాంట్రాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిందని, నష్టపరిహారం కావాలని స్పోర్టీ సొల్యూషన్స్ ఢిల్లీ హై కోర్టులో వేసిన కేసు ఇంకా విచారణలో ఉంది.

బాలికల హాకీ జట్టు నిరసనలపై...

విచారణకు సాయ్ ఆదేశం

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలో జరిగిన పసిఫిక్ స్కూల్ గేమ్స్‌లో ఏమాత్రం సదుపాయాలు కల్పించక పోవడంతో భారత అధికారులకు వ్యతిరేకంగా బాలికల హాకీ జట్టు నిరసనలు వ్యక్తం చేసిన వీడియో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. విషయం తెలుసుకున్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) ఆ ఘటనపై విచారణకు ఆదేశించింది. ఇటు సాయ్ కానీ, అటు హాకీ ఇండియా కానీ ఈ టూర్‌కు అనుమతించలేదు, ఆమోదించలేదు. దీంతో క్రీడల మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ కూడా ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. సోమవారం ఉదయం సోషల్ మీడియాలో కనిపించిన ఈ వీడియోలో గేమ్ జరుగుతున్న చోట హాకీ జట్టు బాలికలు భారత అధికారులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. మ్యాచ్‌ల షెడ్యూల్ తమకు తెలియక పోవడంతో ఒక మ్యాచ్ ఆడలేకపోయామని ఓ అమ్మాయి చెప్పింది. అంతేకాదు మ్యాచ్ జరిగే వేదికకు ఎటువంటి ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడంతో తామే సొంత డబ్బులో వేదిక



వద్దకు వెళ్లామని ఆ అమ్మాయి తెలిపింది. అయితే తాము ఎవ్వరినీ ఆస్ట్రేలియా పర్యటనకు పంపలేదని, సాయ్‌కి కూడా ఇందులో పాత్ర లేదని హాకీ ఇండియా సోమవారం సాయంత్రం ట్వీట్ చేసింది. అయితే ఇండియన్-ఆస్ట్రేలియన్ కమ్యునిటీ సామాజిక సమస్యలపై పనిచేసే ఫోరమ్ ఫర్ ఇడియన్ ఆస్ట్రేలియన్ (ఎఫ్ఐఏ) ఎట్టకేలకు కోచ్ ప్రదీప్ కుమార్ వద్దకు వెళ్లింది. చిన్నారులు స్కూల్ స్పోర్ట్స్ మీట్ (పసిఫిక్ స్కూల్ గేమ్స్) కోసం తాము ఇక్కడికి వచ్చామని కోచ్ చెప్పినట్టు తెలిసింది.

భోపాల్‌లోని మధ్యప్రదేశ్ బాక్సింగ్ అకాడమీని మంగళవారం సందర్శించిన కేంద్ర క్రీడల మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at M/s JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press D.no.5-625, Atamkur village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh and Published at H.No. 23-03-46, 1st Floor, Katamaraju vari veedhi, Amaravathi road, Naidupet, Guntur-522002, Andhra Pradesh, Editor : VUPPARI RAMESH KUMAR, RNI Title Code No. APTEL/2016/73939, Phone No. 040-46519999, 9900 - 9999 e-mail Address manamtelugudaily1@gmail.com, Web Edition www.manamnews.com

బుధవారం
6•12•2017

హైదరాబాద్

• వెల.5 రూ.

• సంపుటి 7 • సంచిక 179

• పేజీలు : 16 + (24/16) + 8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం


నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD





భూమి పత్రాల కొత్త చరిత్ర

కొద్ది రోజుల్లో ముగియనున్న చరిత్రాత్మక ప్రక్రియ
చరిత్ర తిరుగరాస్తున్న తెలంగాణ ప్రభుత్వం
రైతులకు భూ యజమాన్య హక్కులు
ట్యాంపరింగ్ కానివిధంగా పక్కా పాస్‌పుస్తకాలు
షరామామూలుగా అడ్డంపడుతున్న విపక్షాలు
రాష్ట్రంలో నేటి రికార్డుల దుస్థితికి కారకులెవరు?
రెవెన్యూ వ్యవస్థను భ్రష్టుపట్టించిందెవరు?
రైతుకు మేలుచేసే ప్రయత్నాలపై ఎందుకంత అక్కసు?

నాడు శిస్తు వసూళ్లు.. నేడు రైతుకే పెట్టుబడులు

నాడు పన్ను వసూళ్ల కోసమే భూమి రికార్డులు.. నేడు రైతు ప్రయోజనానికే రికార్డుల ప్రక్షాళనలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

భూమి! రైతు కష్టంచేస్తే పండిన పంటలతో ప్రజలకు అన్నం పెట్టేది! ఆ భూమిని రాజులు, నవాబుల కాలం నుంచి పాలకులంతా ఆదాయవనరుగానే చూసేవారు! ఆ కష్టంనుంచి వచ్చే ఆదాయం శిస్తుల రూపంలో ఖజానాకే తరలిపోయేది! ఆరుగాలం చెమటోడ్చినందుకుగాను పిడికెడు గింజలే రైతుకు మిగిలేవి! మార్యులు, గుప్తులు, మొఘలులు మొదలు.. నిజాం నవాబుల దాకా నడిచిన చరిత్ర ఇదే! స్వాతంత్ర్యానికి పూర్వం, స్వేచ్ఛాగాలులు పీల్చిన తర్వాత కొంత మార్పులు జరిగాయే గానీ.. రైతును దోపిడీ చేసే విధానాలు మాత్రం మారలేదు! ఇక్కడ పూర్వపు హైదరాబాద్ సంస్థానంలోనూ భూస్వాముల ఆటే సాగింది! ఇది నా భూమి అని.. దీనిలో తాను పండించిన పంట తన సొంతమని రైతు చాటుకోలేని దుస్థితి! వచ్చిన పంటకు ఏ దళారో, పంటసాగుకు పెట్టుబడి ఇచ్చిన షావుకారో, వడ్డీ వ్యాపారో ధర నిర్ణయించిన దిక్కుమాలిన కాలం! గిట్టుబాటుకాక ఆత్మహత్యలు చేసుకున్న దయనీయ ఉదంతాలు! కానీ.. ఇప్పుడు చరిత్ర మారుతున్నది! ఒకప్పటి పాలకులు రైతుల భూమిని ప్రభుత్వానికి ఆదాయ వనరుగానే చూస్తే.. అదే భూమిని రైతుకే ఆదాయ వనరుగా నిలిపేలా కొత్త చరిత్ర లిఖితమవుతున్నది! పంట పండించుకునేందుకు చేతిలో సొమ్ము లేక నిస్సహాయ స్థితిలో ఉన్న రైతుకు అండగా నిలిచి.. వారు పండించిన పంటకు వారే ధర నిర్ణయించుకునేలా చేసే

మిగతా 11వ పేజీలో

సీఎం ప్రాజెక్టుల బాట

కాళేశ్వరం పనులు పరిశీలించనున్న కేసీఆర్.. నేటి సాయంత్రం కరీంనగర్‌కు
రేపు, ఎల్లుండి పనుల పరిశీలన.. రామడుగు పంపుహౌజ్ వద్ద సమీక్ష.. ఏర్పాట్లు చేస్తున్న జిల్లా అధికారులు

హైదరాబాద్/కరీంనగర్, పెద్దపల్లి ప్రతినిధులు, నమస్తే తెలంగాణ:

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రాజెక్టులబాట పట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనులను స్వయంగా పరిశీలించనున్నారు. వచ్చే ఏడాది వానకాలం సీజన్ లోగానే గోదావరి జలాలను ఎత్తిపోయాలనే దృఢ నిశ్చయంతో ప్రభుత్వం ఉన్నందున పనులుకూడా శరవేగంగా కొనసాగుతున్నాయి. మరోవైపు ప్రాజెక్టుకు కావాల్సిన పలురకాల అనుమతులు కూడా కొన్నిరోజులుగా వరుసగా వస్తున్నాయి. ప్రాజెక్టు పనులను మొదటినుంచి సీసీ కెమెరాల ద్వారా ప్రగతిభవన్ నుంచి పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి.. తాజాగా రెండ్రోజులపాటు క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వెళుతున్నారు. ఈ మేరకు సీఎం పర్యటన షెడ్యూల్ ఖరారైంది. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి తుపాకుల గూడెం బరాజ్‌తోపాటు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు, పంపుహౌజ్‌లు, ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరుకు జలాల తరలింపుకోసం చేపడుతున్న పనులను పరిశీలించనున్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి, కరీంనగర్ చేరుకోనున్న సీఎం.. తీగలగుట్టపల్లిలో బసచేయనున్నారు. గురువారం, శుక్రవారం రెండ్రోజులపాటు పూర్తిగా ప్రాజెక్టు పనులను పరిశీలించనున్నారు. ప్యాకేజీ-8లో భాగంగా చేపడుతున్న రామడుగు పంపుహౌజ్

మిగతా 2వ పేజీలో



నిర్మాణంలో ఉన్న సుందిళ్ల బరాజ్ పనులు

భూరికార్డుల ప్రక్షాళనలో
రాజన్న సిరిసిల్ల నంబర్ వన్

ఫలించిన మంత్రి కేటీఆర్ కృషి
రాత్రింబవళ్లు శ్రమించిన యంత్రాంగం
13 మండలాలు, 171 గ్రామాల్లో కార్యక్రమం పూర్తి
సంబురాలు జరుపుకొన్న జిల్లా అధికారులు
ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్ అభినందనలు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తే తెలంగాణ:

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని గడువుకు ముందే పూర్తిచేసి రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలోనే మొట్టమొదటి జిల్లాగా నిలిచింది. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర పట్టణాభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి కే తారకరామారావు ప్రత్యేక చొరవతో ప్రతి ప్రభుత్వ కార్యక్రమం అమలులో రాష్ట్రవ్యాప్త గుర్తింపును తెచ్చుకుంటున్న జిల్లా.. రికార్డుల ప్రక్షాళనలోనూ రికార్డు సృష్టించింది. ఈ కార్యక్రమాన్ని డిసెంబర్ నెలాఖరులోగా పూర్తిచేయాల్సి ఉన్నా.. 26 రోజులకు ముందే 171 గ్రామాల్లో 1,00,164 సర్వే నంబర్లకుగాను 96,718 నంబర్లలో సర్వే పూర్తయ్యింది. ఇందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్, ఆయన సిబ్బందిని మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో అభినందించారు.

గడువుకు ముందే పూర్తి

రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించడంతోపాటు భూముల లెక్కలు పక్కాగా తేల్చేందుకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం సెప్టెంబర్ 15న భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. మూడునెలల్లో కార్యక్రమాన్ని పూర్తిచేసి, రైతులకు పకడ్బందీ భద్రతా ఫీచర్లతో పట్టాదార్ పాస్‌పుస్తకాలు జారీచేయాలని

మిగతా 11వ పేజీలో



మంగళవారం బేగంపేట క్యాంపు కార్యాలయంలో చింతకింది మల్లేశంకు రాష్ట్ర ప్రభుత్వం తరపున కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న మంత్రి కేటీఆర్

బరిలో రాహుల్ ఒక్కరే!

ఆయన తరపున
89 సెట్ల నామినేషన్ పత్రాలు
11వ తేదీన కాంగ్రెస్ అధ్యక్షుడిగా
లాంఛన ప్రకటన

5



వచ్చే ఏడాది చివరికి
టీ వర్క్స్

దేశంలో ప్రప్రథమ ప్రొటోటైప్ డిజైన్ సెంటర్
ప్రపంచంలోనే రెండో అతిపెద్దది
20 మిలియన్ డాలర్లతో ఏర్పాటు
2.5 లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణం
ఇండియా డిజైన్ సమ్మిట్‌లో మంత్రి కేటీఆర్

2

చేనేత బిడ్డకు
చేయూత

ఆసుయంత్రాల ఆవిష్కర్త మల్లేశానికి కోటి ఆర్థిక సహాయం
అందించిన మంత్రి కేటీఆర్.. చేనేత కార్మికుల హర్షాతిరేకాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ, ఆలేరు రూరల్:

చేనేత బిడ్డకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. తాను తయారుచేసిన లక్ష్మీ ఆసు యంత్రం ద్వారా చేనేత కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపిన పద్మశ్రీ గ్రహీత చింతకింది మల్లేశానికి చేనేత, జౌళిశాఖ మంత్రి కే తారక రామారావు కోటి రూపాయల ప్రోత్సాహకాన్ని మంగళవారం హైదరాబాద్‌లోని బేగంపేట క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సహాయంతో చేనేత కార్మికులకు సరిపడేలా ఆసు యంత్రాల ఉత్పత్తిని పెంచాలని కోరారు. కొత్త ఆవిష్కరణలు చేసి చేనేత రంగాన్ని కాపాడాలని సూచించారు. ప్రస్తుతం మల్లేశం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని తన సొంత ఇంటి నుంచి ఆసు యంత్రాలను తయారుచేస్తున్నారు. ఒక ఎకరం భూమిలో షెడ్డుతోపాటు, కార్యాలయం, రవాణా వాహనం, మిషనరీ తయారీకి కావాల్సిన పెట్టుబడివంటివాటి కోసం ఈ మొత్తాన్ని వినియోగించుకోవాలని మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి నిరంతరం అండగా నిలుస్తుందని తెలిపారు. గ్రామీణ శాస్త్రవేత్తలకు ప్రభుత్వం చేయూతనిస్తున్నదని, అందులోభాగంగానే అద్భుతమైన మిషన్‌ను ఆవిష్కరించిన మల్లేశానికి ఈ సహాయాన్ని అందించామని

మిగతా 2వ పేజీలో

బీసీ ప్రగతి ప్రణాళిక వినూత్న ఆలోచన

రాష్ట్రంలో కొత్త ఒరవడికి సీఎం కేసీఆర్ నాంది
60 కొత్త బీసీ గురుకుల డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు ప్రణాళిక
బిక్కీ పేరుతో పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం
బీసీ ప్రజాప్రతినిధుల ముగింపు భేటీలో మంత్రులు ఈటల, జోగు రామన్న

2







రాష్ట్రంలో గజగజ!

రానున్న మూడురోజులు మరింత చలి

కోస్తాంధ్ర తీరం వైపు కదులుతున్న అల్పపీడనం



హైదరాబాద్‌లో చలిమంట కాగుతున్న ప్రజలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో చలిపులి పంజా విసురుతున్నది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రానున్న మూడురోజుల్లో చలితీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. అల్పపీడనం మరో 12 గంటల్లో తీవ్ర అల్పపీడనంగా మారి కోస్తాతీరం వైపు కదిలే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కోస్తాంధ్ర నుంచి తెలంగాణ వైపు తీవ్ర చలిగాలులు వీస్తున్నాయి. వీటి తీవ్రతతో రానున్న మూడురోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం ఉన్నట్టు వాతావరణం కేంద్రం అధికారులు తెలిపారు. మంగళవారంనాడు రాష్ట్ర వ్యాప్తంగా అత్యల్పంగా ఆదిలాబాద్‌లో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. భద్రాచలంలో 13 డిగ్రీలు, మెదక్‌లో 14 డిగ్రీలు, ఖమ్మంలో 15 డిగ్రీలు, రామగుండం, హకీంపేటల్లో 16 డిగ్రీలు, నల్లగొండ, నిజామాబాద్‌ల్లో 17 డిగ్రీలు, హైదరాబాద్‌లో 19 డిగ్రీల చొప్పున కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శం

- రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనతో రైతులకు మేలు
- ఏక్తా దివస్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ రమేశ్‌చంద్రవర్మ



జగిత్యాల జిల్లా రాంపూర్‌కు ఎడ్లబండిపై వెళ్తున్న గుజరాత్‌కు చెందిన ఏక్తా దివస్ స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ రమేశ్‌చంద్రవర్మ, అధికారులు

జగిత్యాల/మల్యాల, నమస్తే తెలంగాణ: రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన వల్ల రైతులకు చాలా మేలు జరిగిందని గుజరాత్‌కు చెందిన ఏక్తా దివస్ స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ రమేశ్‌చంద్రవర్మ పేర్కొన్నారు. ఇలాంటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టి తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాంపూర్‌లో మంగళవారం నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళనను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి అధికారులు డోర్ టు డోర్ సర్వేచేసి.. కొన్నేండ్లుగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కరించడం గొప్పవిషయమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసి రికార్డుల ప్రక్షాళనకు కృషిచేయడం అభినందనీయమని కొనియాడారు. కాగితంతో అవసరం లేకుండా భూసమస్యలు పరిష్కరించడం నిజమైన స్వచ్ఛభారత్ అభియాన్ అని కొనియాడారు. ప్రధానమంత్రిని గాని, కేంద్రమంత్రులను గాని కలిసినప్పుడు జగిత్యాల జిల్లా ప్రగతిని తప్పకుండా వివరిస్తానని చెప్పారు. రాంపూర్ గ్రామానికి అధికారులు వస్తున్నారంటే ఎడ్లబండ్లను ఏర్పాటుచేసి, మంగళవాయిద్యాల మధ్య ఊరేగింపుగా తోడ్కొనివెళ్లి, సన్మానించటం తాను ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు. సాధారణంగా ప్రభుత్వ అధికారులు సభను ఏర్పాటు చేస్తే ఏదో చెట్టు కింద, 10 నుంచి 20 మంది ఉంటారని, ఇలా పచ్చనితోరణాల మధ్య సమావేశం ఏర్పాటుచేసి, వందలమంది హాజరు కావడం తాను ఎక్కడా చూడలేదని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బీ రాజేశం, మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, జగిత్యాల ఆర్డీవో డాక్టర్ గంటా నరేందర్ పాల్గొన్నారు.

వచ్చే ఏడాది చివరికి టీ వర్క్స్

- దేశంలో ప్రప్రథమ ప్రొటోటైప్ డిజైన్ సెంటర్
- ప్రపంచంలోనే రెండో అతిపెద్దది
- 20 మిలియన్ డాలర్లతో ఏర్పాటు
- 2.5 లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణం
- ఇండియా డిజైన్ సమ్మిట్‌లో మంత్రి కేటీఆర్



మంగళ వారం హైటెక్స్‌లోని హెచ్‌ఐసీసీలో జరిగిన ఇండియా డిజైన్ సమ్మిట్ సందర్భంగా వివిధ విభాగాల్లో విజేతలకు అవార్డులు అందిస్తున్న మంత్రి కేటీఆర్

నమస్తే తెలంగాణ, హైదరాబాద్:

ప్రపంచంలోనే రెండో అతిపెద్దది.. దేశంలోనే ప్రప్రథమ డిజైన్ సెంటర్ 'టీ వర్క్స్'ను వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు హైదరాబాద్‌లో ప్రారంభిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వెల్లడించారు. హెచ్‌ఐసీసీలో మంగళవారం సీఐఐ-ఎన్‌ఐడీ ఇండియా డిజైన్ సమ్మిట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుమారు 20 మిలియన్ డాలర్ల వ్యయంతో.. 2.5 లక్షల చదరపు అడుగుల్లో టీ వర్క్స్ ఏర్పాటుచేస్తామన్నారు. 90వ దశకంలో సాఫ్ట్‌వేర్‌రంగం ఉన్నట్లే.. ప్రస్తుతం హార్డ్‌వేర్ పరిశ్రమ ఉన్నదని చెప్పారు. ఈ గొప్ప అవకాశాన్ని జారవిడుచుకోవద్దని దేశంలోనే మొదటి ప్రొటోటైప్ డిజైన్ సెంటర్ అయిన టీ వర్క్స్‌కు రూపకల్పనచేశామని వివరించారు. ప్రపంచంనుంచి స్ఫూర్తిపొంది, స్థానిక అవసరాలకు తగ్గట్టుగా ఇది ఉంటుందన్నారు. స్కూలు, కాలేజీ స్టూడెంట్స్, ఔత్సాహిక పారిశ్రామికవేత్త.. ఇలా ఎవరైనా సృజనాత్మక ఉంటే టీ వర్క్స్ ద్వారా తప్పకుండా ప్రోత్సహిస్తామన్నారు. ఏదో ఒక్క రంగానికే టీ వర్క్స్ పరిమితం కాదని, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, డిఫెన్స్, కన్స్యూమర్‌గూడ్స్, గ్యాడ్జెట్లు, సెమీ కండక్టర్స్‌వంటి రంగాలకు అన్నివిధాల డిజైన్లను అందించేలా ఉంటుందని తెలిపారు. ఐవోటీ, ఏవియానిక్స్, డ్రోన్స్, టెలికం, మొబైల్, సెన్సర్లు వంటి వాటిలో సరికొత్త డిజైన్ల ఆవిష్కరణకు అవకాశం కల్పిస్తామని చెప్పారు.

ఆకట్టుకునే డిజైన్లకు ఆదరణ..

ప్రపంచాన్ని శాసించడంలో ఇండస్ట్రీ 4.0 భారత్‌కు లభించిన గొప్ప అవకాశంగా మంత్రి కేటీఆర్ అభివర్ణించారు. మంచి డిజైన్లు ప్రజల ఆర్థిక వ్యవహారాల్లో గొప్ప మార్పు తీసుకొస్తాయని తెలిపారు. నాణ్యమైన జీవనవిధానాన్ని, వాతావరణంలో గొప్ప మార్పులను అందిస్తాయన్నారు. తేనెటీగ, సాలీడులు స్ఫూర్తిగా రూపొందించిన సరికొత్త డిజైన్లకు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభించిందనే విషయాన్ని గుర్తు చేశారు. అందుకే, స్పైడర్‌మ్యాన్ అంటే నేటికీ ప్రపంచంలో ఎక్కడలేని ఆదరణ ఉందన్నారు. హైదరాబాద్‌లోని చార్మినార్, మక్కా మసీదులు దక్కన్ జీవన శైలికి ప్రతిబింబంగా నిలిచాయని చెప్పారు. పారిశ్రామిక విప్లవంలో ఆధునిక ఆవిష్కరణల కారణంగా ఇంగ్లండ్, జపాన్, అమెరికావంటివి ప్రపంచ ఆర్థికశక్తులుగా స్థిరపడ్డాయని అన్నారు. సరికొత్త డిజైన్ల రూపకల్పనవల్లే అక్కడి ప్రజల జీవితాల్లో పెను మార్పులొచ్చాయని చెప్పారు. మన ముందు ఆవిష్కృతమైన గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుని లీడర్‌గా అవతరించాలని పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో అనుసరించేవారిగా ఉండకూడదని అన్నారు.

కలిసికట్టుగా కృషి

హెచ్‌టీఎంఎల్, మైసీక్వెల్ వంటివి ఓపెన్ సోర్సులో లభించేవని కేటీఆర్ అన్నారు. వాటిసాయంతో.. సరికొత్త శక్తి, ప్రతిభతో ఈ-కామర్స్ వంటి వినూత్న వ్యాపారాలకు శ్రీకారం చుట్టడంవల్ల కొత్త ఉద్యోగాలు పుట్టుకొచ్చాయని చెప్పారు. హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, వివిధ వస్తుసామగ్రి.. ఇవన్నీ ఒకప్పుడు ఖర్చుతో కూడుకున్నవేనని, కానీ, వినూత్నంగా ఆలోచించి, కలిసికట్టుగా కృషిచేసి, సరికొత్త ఆవిష్కరణల కారణంగా వీటి ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయన్నారు. కోట్ల రూపాయల విలువ గల అసెంబ్లింగ్ పరికరాల రేట్లు ప్రస్తుతం తగ్గాయని చెప్పారు. రంగం ఏదైనా కలిసికట్టుగా పనిచేస్తే అద్భుత ఫలితాలను సాధించవచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం హార్డ్‌వేర్ పనిముట్లు చౌకగా మారాయని.. ఒకప్పుడు అధిక ధరగల సాఫ్ట్‌వేర్లు ప్రస్తుతం తక్కువ రేటుకే లభిస్తున్నాయని తెలిపారు. వినూత్న ఐడియాలతో సరికొత్త వస్తువులను ఆవిష్కరించే అవకాశం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు లభిస్తుందని చెప్పారు. ఇండియన్ డిజైన్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ నౌషద్ ఫోర్బ్స్ మాట్లాడుతూ.. భారత్‌లోని మూడో శాతం జనాభా గల దక్షిణ కొరియానుంచి ఏటా 25వేల మంది డిజైనర్లు ఉంటే.. భారత్‌నుంచి 5వేల మంది మాత్రమే వస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇండియన్ డిజైన్ కౌన్సిల్ సభ్యకార్యదర్శి ప్రొఫెసర్ ప్రద్యుమ్న వ్యాస్ మాట్లాడుతూ.. భారతీలో నాణ్యమైన డిజైన్ విద్యను పెంపొందించడానికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ విశేషంగా కృషి చేస్తున్నదన్నారు. తెలంగాణ సీఐఐ చైర్మన్ వీ రాజన్న మాట్లాడుతూ.. ఇండియా డిజైన్ సమ్మిట్ సరికొత్త డిజైనింగ్ వ్యవస్థకు అంకురార్పణ చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్, వరల్డ్ డిజైన్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ శ్రీనీ శ్రీనివాసన్, ఐఐటీ డైరెక్టర్ ఉదయ్ బీ దేశాయ్, సీఐఐ మాజీ చైర్‌పర్సన్ రాజశ్రీ పతి, సీఐఐ నేషనల్ కమిటీ చైర్‌పర్సన్ ప్రియాపాల్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా జ్యూరీ సభ్యులకు మంత్రి కేటీఆర్ మెమెంటోలను బహూకరించి సత్కరించారు. సీఐఐ-ఎన్‌ఈడీ సమ్మిట్‌లో విజువల్ కమ్యునికేషన్, ఇండస్ట్రియల్ డిజైన్, ఇంటరాక్షన్ డిజైన్, మొబిలిటీ డిజైన్ విభాగాల్లో విజేతలుగా నిలిచిన వారికి మంత్రి కేటీఆర్ అవార్డులను అందించారు.

ఆపిల్-5 ఫోనే ఎందుకు వాడుతానంటే..!!

సీఐఐ- ఎన్‌ఐడీ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ అనగానే సభ నవ్వులతో నిండిపోయింది. ఆద్యంతం ఉత్సాహంగా పాల్గొన్నారు.పలు సందర్భాల్లో సభను నవ్వులమయం చేశారు. బెంగళూరు, పుణె, ముంబై, లక్నో డిజైనర్లకు అవార్డులను అందించినతర్వాత.. తెలంగాణకు అవార్డు రాలేదని అంటూనే పోచంపల్లి నేత చీర కట్టినందుకు ప్రియ అనే వ్యాపారవేత్తకు ధన్యవాదాలు తెలిపారు. పలుసార్లు కలిగిన విద్యుత్ అంతరాయాన్నికూడా కేటీఆర్ చమత్కరించారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని, ఇటీవలి జీఈఎస్‌కు విద్యుత్ అంతరాయం కలుగలేదని చెప్తూ.. అలాంటిది, సీఐఐ ఎన్‌ఐడీ డిజైన్ కార్యక్రమంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందంటే.. అదంతా డిజైన్‌లో భాగమేనని మార్కెట్లో ప్రస్తుతం ఆపిల్ 10 వెర్షన్ లభిస్తున్నా.. ఆపిల్ 5 వాడుతున్నావెందుకు? అని తన భార్య అంటుందని, అయితే, ఆ డిజైన్, ఫీచర్లు నచ్చడంవల్లే యాపిల్ 5 వాడుతున్నానని చెప్తుంటానని తెలిపారు. 2018 లోపు అంతర్జాతీయ స్థాయిలో టీ వర్క్స్ హైదరాబాద్‌లో ప్రారంభం కానుండటంతో.. ప్రస్తుతం అవార్డులు గెలుచుకున్న బెంగళూరు, పుణె, ముంబై, లక్నోకు చెందిన డిజైనర్లు త్వరగా హైదరాబాద్‌కు తరలి రావాలన్నారు. ఎన్‌ఐడీ కేంద్రం ఇక్కడే ఏర్పాటుకావాల్సి ఉండేదని.. కానీ, రాష్ట్ర విభజనతో విజయవాడకు వెళ్లిందన్నారు. దీన్ని ఇక్కడ ఏర్పాటుచేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.



సీఎం ప్రాజెక్టుల బాట

మొదటిపేజీ తరువాయి...

వద్దనే అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ పంపుహౌజ్‌లోనే 139 మెగావాట్ల సామర్థ్యం ఉన్న మోటరుకు ఈ నెల 15న ట్రైరన్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లుచేస్తున్నారు. సీఎం వెంట నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు కూడా ఉంటారు.

సీఎం పర్యటనకు అధికారుల ఏర్పాట్లు

కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత పెద్దపల్లి జిల్లాకు ముఖ్య మంత్రి తొలిసారి వస్తుండటంతో ఇంచార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. జిల్లా ఏర్పడిన తర్వాత సాధించిన ప్రగతి, జిల్లాలో సంక్షేమ పథకాల అమలుతీరు, ప్రాజెక్ట్‌ల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు చెల్లించిన పరిహారంలాంటి పూర్తి సమాచారంతోపాటు జిల్లాలో భూరికార్డుల ప్రక్షాళన వివరాలను కూడా సీఎంకు అందజేయడానికి సిద్ధంగా ఉన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఇంచార్జి కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ధర్మారం మండల కేంద్రంలో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్‌తోపాటు పెద్దపల్లి డీసీపీ విజేందర్‌రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ సింధూశర్మ, కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎస్‌ఈ వెంకటేశ్వర్లు కూడా హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికేందుకు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

కాళేశ్వరానికి త్వరలోనే పర్యావరణ అనుమతి?

ముగిసిన ఈఏసీ భేటీ.. ఆశాభావంతో ఇంజినీర్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టుకు త్వరలోనే కీలకమైన పర్యావరణ అనుమతి రానుందనే ఆశాభావం వ్యక్తమవుతున్నది. కాళేశ్వరం పథకానికి పర్యావరణ అనుమతికి సంబంధించి మంగళవారం పర్యావరణ మదింపు కమిటీ (ఈఏసీ) భేటీ అయింది. పదో ఈఏసీ సమావేశంలో భాగంగా ప్రాజెక్టు పరిధిలో జాతీయ పర్యావరణ, పరిరక్షణ, శిక్షణ పరిశోధన సంస్థ (ఈపీటీఆర్‌ఐ) రూపొందించిన పర్యావరణ ప్రభావిత అంచనా నివేదికను పరిశీలించారు. ప్రాజెక్టు పనుల వల్ల పర్యావరణంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? ఒకవేళ ప్రతికూల పరిస్థితులు ఉంటే వాటి నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు? అనే అంశాలతో పాటు అసలు ప్రాజెక్టువల్ల ప్రయోజనం ఎలా ఉందనే సంపూర్ణ వివరాలను నివేదికలో పొందుపరిచినట్లు తెలిసింది. వీటిని పరిశీలించిన తర్వాత కమిటీ సభ్యులు పలు వివరాలు కోరగా.. సంబంధిత ప్రాజెక్టు అధికారులు వాటిని వెంటనే ఇచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరంపై జరిగిన కమిటీ సమావేశంలో పూర్తిగా అనుకూల వాతావరణం ఉన్నట్లు సమాచారం. ఈ కమిటీకి సంబంధించిన మినిట్స్, నిర్ణయాలు రోజుల వ్యవధిలో వెల్లడి కానున్నాయి.

ఇదీ సీఎం పర్యటన షెడ్యూల్

బుధవారం
- మధ్యాహ్నం 3.50గంటలకు ప్రగతిభవన్ నుంచి బయలుదేరి బేగంపేట ఎయిర్‌పోర్టుకు 3.55 గంటలకు చేరుకుంటారు.
- 4.35 గంటలకు హెలికాప్టర్ ద్వారా కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లికి చేరుకుంటారు.
- 4.40కి తీగలగుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణ భవన్‌కు చేరుకుని, రాత్రి బస చేస్తారు.

గురువారం ఉదయం
- 9 గంటలకు తీగలగుట్టపల్లి నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరుతారు.
- 9.50 గంటలకు తుపాకులపల్లి బరాజ్ వద్దకు చేరుకుంటారు.
- 10.20 వరకు బరాజ్ పనులను పరిశీలిస్తారు.
- 10.40కి మేడిగడ్డ బరాజ్ వద్దకు చేరుకుంటారు.
- 11.00 గం. వరకు మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలిస్తారు.
- 11.15 గంటలకు కన్నెపల్లి పంప్‌హౌస్‌కు చేరుకుంటారు.
- 11.45 వరకు పంపుహౌస్‌ను పరిశీలిస్తారు.

మధ్యాహ్నం
- 12.00 గంటలకు అన్నారం బరాజ్ వద్దకు చేరుకుంటారు.
- 12.20 వరకు బరాజ్‌ను పరిశీలిస్తారు.
- 12.40కి శ్రీపురం పంపుహౌస్ వద్దకు చేరుకుంటారు. అనంతరం భోజనం చేస్తారు.
- 1.30 వరకు పంపుహౌస్‌ను పరిశీలిస్తారు.
- 2.00కు సుందిళ్ల బరాజ్ వద్దకు చేరుకుంటారు.
- 2.20 వరకు సుందిళ్ల బరాజ్‌ను పరిశీలిస్తారు.
- 2.45కి గోలివాడ పంపుహౌస్ వద్దకు చేరుకుంటారు.
- 3.30 వరకు పంపుహౌస్ వద్ద పరిశీలిస్తారు.
- సాయంత్రం 4.15 గంటలకు రామగుండంలోని ఎన్టీపీసీకి చేరుకుంటారు. రాత్రి అక్కడే బస.

శుక్రవారం ఉదయం
- 9.00 గంటలకు రామగుండం నుంచి బయలుదేరుతారు.
- 9.20 గంటలకు మేడారం పంపుహౌస్ వద్దకు చేరుకుంటారు.
- మధ్యాహ్నం 12.00 గంటల వరకు పంపు హౌస్‌ను పరిశీలిస్తారు.
- 12.20గంటలకు రామడుగు మండలంలోని పంపుహౌస్ పనులను పరిశీలిస్తారు. అనంతరం అక్కడే భోజనం చేసి, అధికారులతో సమీక్షిస్తారు.
- 2.45 గంటలకు మల్యాల మండలం రాంపూర్‌లోని పంపుహౌస్ పనుల వద్దకు వెళ్తారు.
- 3.15వరకు పంపుహౌస్ పనులను పరిశీలిస్తారు.
- 3.40 కు మధ్య మానేరుకు చేరుకుంటారు.
- 3.45 వరకు మధ్యమానేరును పరిశీలిస్తారు.
- సాయంత్రం 4.30 గంటలకు హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు.

ముహూర్తం

సూర్యోదయం: 6.37 గంటలకు

సూర్యాస్తమయం: 5.38 గంటలకు

హేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, కృష్ణపక్షం, తదియ ఉదయం 10.21 వరకు, తదుపరి చతుర్థి, నక్షత్రం: ఆరుద్ర 12.29 వరకు, తదుపరి పునర్వసు, అమృతఘడియలు: రాత్రి 7.49 నుంచి 9.25 వరకు, రాహుకాలం: మధ్యాహ్నం 12.07 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 11.45 నుంచి మధ్యాహ్నం 12.29 వరకు, వర్జ్యం: ఉదయం 11.13 నుంచి మధ్యాహ్నం 12.49 వరకు.

లోకం పోకడ



బీసీ ప్రగతి ప్రణాళిక వినూత్న ఆలోచన

- రాష్ట్రంలో కొత్త ఒరవడికి సీఎం కేసీఆర్ నాంది
- 60 బీసీ గురుకుల డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు ప్రణాళిక
- స్థానిక సంస్థల్లో 34నుంచి 50శాతానికి రిజర్వేషన్లు
- బీసీ రీసెర్చ్‌సెంటర్, సివిల్స్ కోచింగ్ సెంటర్లు
- బీసీ కాంట్రాక్టర్లకు ఈఎండీ మినహాయింపు
- బిక్కీ పేరుతో పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం
- రెండురోజుల్లో సీఎంకు నివేదిక అందజేస్తాం
- బీసీ ప్రజాప్రతినిధుల ముగింపు సమావేశంలో మంత్రులు ఈటల రాజేందర్, జోగు రామన్న



మంగళ వారం అసెంబ్లీ కమిటీ హాలులో బీసీ ప్రజాప్రతినిధుల సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్. చిత్రంలో మంత్రి జోగురామన్న, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సీఎం కేసీఆర్ రాష్ట్రంలో కొత్త ఒరవడికి నాందిపలికారని ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్, బీసీ సంక్షేమశాఖమంత్రి జోగురామన్న తెలిపారు. బీసీల ప్రగతి కోసం పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి.. ప్రణాళికలు రూపొందించడం వినూత్నవిధానమన్నారు. సమావేశంలో సమగ్రంగా చర్చించి, రూపొందించిన ప్రణాళికలను ఆర్థిక అంశాలతో బేరీజు వేసుకుని రెండురోజుల్లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు తుది నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు. తుది ప్రణాళికను సీఎం ప్రకటిస్తారని వెల్లడించారు. అసెంబ్లీ కమిటీహాల్‌లో మూడురోజులుగా నిర్వహించిన బీసీ ప్రజాప్రతినిధుల సమావేశం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా మంత్రి ఈటల మాట్లాడుతూ తెలంగాణ కొత్త రాష్ట్రమైనా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం, ఇతర అనేక విషయాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. రూ.వెయ్యి పింఛను, రేషన్‌షాపుల ద్వారా ప్రతి వ్యక్తికి ఆరుకిలోల బియ్యం, రూ.40వేల కోట్లతో మిషన్ భగీరథ నిర్మాణం వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. అణగారినవర్గాల తలరాతలు మార్చడానికి రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలా కృషి చేస్తున్నదని చెప్పారు. ఇందులో భాగంగానే బీసీ ప్రజాప్రతినిధులతో సమావేశమై మూడురోజులపాటు అనేక అంశాలపై చర్చలు జరిపామన్నారు. విద్యాప్రగతిలో భాగంగా మరో 123 రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. 2018 నుంచి 60 బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని తీర్మానించినట్టు వెల్లడించారు. 46వేల చెరువుల ద్వారా రూ.5 వేల కోట్ల మత్స్య సంపద త్వరలోనే రానున్నట్టు చెప్పారు. సర్వీస్ ఓరియంటెడ్ వృత్తులను ప్రోత్సహించేందుకు బ్యాంకుల ద్వారా సహకారం అందించనున్నట్టు తెలిపారు. సంచారజాతులకు బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలని, బీసీ కాంట్రాక్టర్లకు ఈఎండీ లేకుండా ప్రోత్సాహకం అందించాలనే అంశాలను ప్రణాళికలో చేర్చామని వివరించారు. రాజకీయశక్తిగా ఎదుగడానికి స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లను 34 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. మార్కెట్ కమిటీల్లో, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకువెళ్లాలని.. బీసీ వర్గాలు పెద్దన్నపాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించినట్టు పేర్కొన్నారు. ఆయావృత్తులకు బీమా పథకాలు, అత్యాధునిక యంత్రాలు, సాంకేతిక సహాయం కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. బీసీ రీసెర్చ్ సెంటర్ (ఆత్మగౌరవ సెంటర్) కోసం స్థలం కేటాయించి, భవనాలు నిర్మించాలని, గ్రూప్-1, సివిల్స్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటుచేయాలని ప్రతిపాదించనున్నట్టు ఈటల వెల్లడించారు.

విద్య ద్వారానే ప్రగతి: మంత్రి జోగు రామన్న

విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలో 119 మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకులాలు ఏర్పాటు చేశామని అటవీ, బీసీ సంక్షేమశాఖల మంత్రి జోగురామన్న తెలిపారు. వీటిలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు ఒక్కో విద్యార్థిపై రూ.1.20 లక్షలు ఖర్చుచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్టు మంత్రి చెప్పారు. ఎక్కువ మంది విద్యార్థులున్న స్కూళ్లలో ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. డిక్కీ మాదిరిగా బిక్కీ పేరుతో పరిశ్రమల ఏర్పాటులో బీసీలకు ప్రోత్సాహం అందించనున్నామని తెలిపారు. కేసీఆర్‌లాంటి సీఎం ఉండటం బీసీ, ఎంబీసీ, సంచారజాతుల అదృష్టమని మంత్రి జోగురామన్న పేర్కొన్నారు. శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండలి చైర్మన్ స్వామిగౌడ్, మంత్రులు పద్మారావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీలు కే కేశవరావు, బూర నర్సయ్యగౌడ్, బీబీ పాటిల్, డీ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు సోమారపు సత్యనారాయణ, బాజిరెడ్డి గోవర్దన్, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్, ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్సీలు బోడకుంటి వెంకటేశ్వర్లు, వీజీగౌడ్, ఆకుల లలిత తదితరులు హాజరయ్యారు.

బీసీల నివేదిక ఆదర్శంగా ఉండాలి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం బీసీల ప్రగతికోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం అదృష్టంగా భావిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. బీసీల సమస్యల పట్ల సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపడం హర్షణీయమన్నారు. బీసీల్లోని అన్నికులాలకు సమన్యాయం జరిగేలా, అన్ని రంగాల్లో సగంవాటా కల్పించేలా ప్రణాళికలు ఉండాలని కోరారు. ఈ మేరకు మంగళవారం అసెంబ్లీలో మంత్రులు ఈటల రాజేందర్, జోగురామన్నకు ఆయన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కుందారం గణేశ్‌చారి, బండ ప్రకాశ్, ఎస్ దుర్గయ్య, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

చేనేత బిడ్డకు చేయూత

మొదటిపేజీ తరువాయి...

పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని, వారిచ్చిన

ఈ నెల 12లోపు అభిప్రాయాలు చెప్పండి

తెలంగాణ అభ్యంతరాలపై ఏపీకి కృష్ణాబోర్డు లేఖ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కృష్ణానదీ యాజమాన్య బోర్డు వర్కింగ్ మాన్యువల్ విషయంలో తెలంగాణ వ్యక్తంచేసిన అభ్యంతరాలపై అభిప్రాయాలు చెప్పాలని బోర్డు మరోసారి ఏపీని కోరింది. ఈ మేరకు మంగళవారం బోర్డు సభ్యకార్యదర్శి పరమేశం ఏపీకి లేఖ రాశారు. మీ అభిప్రాయాలు ఈ నెల 12లోపు పంపించాలని కోరారు. కాగా, కృష్ణాపై ప్రధాన రిజర్వాయర్లకు సంబంధించిన వరద జలాల వివరాలను ఇవ్వడం లేదనే ఏపీ జల వనరులశాఖ ఫిర్యాదులో వాస్తవాలు లేవని ఈఎన్సీ మురళీధర్‌రావు స్పష్టంచేశారు.

నీటిపారుదలశాఖలో ఐదుగురు ఇంజినీర్లపై వేటు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మూసీ కాల్వల ఆధునీకరణ పనులకు సంబంధించిన అంచనాల్లో అవకతవకలకు పాల్పడినందుకు ఐదుగురు ఇంజినీర్లపై వేటుపడింది. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుందర్, డీఈలు పరమేశం, శ్రీధర్‌రావు, జేఈలు ప్రవీణ్‌రెడ్డి, నాగ హన్మంతును సస్పెండ్‌చేస్తూ మంగళవారం నీటిపారుదలశాఖ ఉత్తర్వులు జారీచేసింది. మూసీ మిగులు జలాల సద్వినియోగంలో భాగంగా యాదాద్రి-భువనగిరి జిల్లాలోని 80 గ్రామాలకు సాగునీరు అందించేందుకు మూసీకి అనుసంధానంగా బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వల నిర్మాణం చేపట్టారు. భూసేకరణ సర్వే, టెండర్ల ప్రక్రియను అధికారులు నిర్వహిస్తున్నారు. అవసరానికి మించి భూములను సేకరించినట్టు మంత్రి హరీశ్‌రావుకు సమాచారం అందింది. దీంతో ఆయన విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించారు. రూ.50 కోట్ల మేర అంచనా వ్యయాన్ని పెంచి అవకతవకలకు పాల్పడినట్టు విచారణలో బయటపడింది.

5,703 చెరువులు పునరుద్ధరిస్తాం

మిషన్ కాకతీయలో రైతు సమన్వయ సమితులకు భాగస్వామ్యం కల్పించాలి

నాలుగోదశకు పదిరోజుల్లో ప్రతిపాదనలు పంపాలి • జనవరి తొలివారంలో పనులు: మంత్రి హరీశ్‌రావు



మిషన్ కాకతీయ నాలుగోదశపై మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయలో రైతు సమన్వయ సమితులను భాగస్వాములను చేయాలని, ప్రజల భాగస్వామ్యం ఇంకా పెంచాలని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి టీ హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. మిషన్ కాకతీయ నాలుగోదశపై ఆయన మంగళవారం సచివాలయంలో సమీక్షించారు. మిషన్ కాకతీయ నాలుగోదశ కింద 5,703 చెరువుల పునరుద్ధరణ చేపట్టనున్నట్టు మంత్రి తెలిపారు. ఇకపై పదిరోజులకొకసారి మిషన్ కాకతీయపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని చెప్పారు. వివిధ కారణాల వల్ల ఒకసారి తిరస్కరించిన పనులను మరోసారి పంపించే అధికారులపై తీవ్ర చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. నాలుగోదశ కింద చేపడుతున్న పనులకు ఈ నెలాఖరులోగా పరిపాలనాపరమైన అనుమతి పొందాలని స్పష్టంచేశారు. ఇంతవరకు ప్రభుత్వానికి 2,308 పనుల ప్రతిపాదనలు అందాయని తెలిపారు. మిషన్ కాకతీయ కింద చేపడుతున్న పనుల్లో సంబంధిత సాగునీటి వనరుల ఆయకట్టు స్థిరీకరణకు, అదనపు ఆయకట్టుకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టంచేశారు. ఎస్ఈ, ఈఈలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించి, పర్యవేక్షించాలని సూచించారు. నాలుగోదశ కింద ఎంపికచేసిన చెరువుల జాబితాను ముందుగానే అందిస్తున్నందున పూడికమట్టిని రైతులు వాడుకొనేముందు తప్పనిసరిగా పరీక్షించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పూడికమట్టిలో ఉండే పోషకాలపై రైతుల్లో అవగాహన పెంచాలని సూచించారు.

పదిరోజుల్లో ప్రతిపాదనలు చేరాలి

మిషన్ కాకతీయ నాలుగోదశ టైంలైన్లను విధిగా పాటించాలని మంత్రి స్పష్టంచేశారు. ఈ నెల 15కల్లా చీఫ్ ఇంజినీర్ కార్యాలయానికి పాలనా అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపాలని, 31 వరకు అనుమతుల ప్రక్రియ పూర్తి చేయనున్నట్టు తెలిపారు. జనవరి మొదటివారంలోనే ప్రారంభించాలని ఆదేశించారు. నాలుగోదశ కార్యక్రమ జయప్రదానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని సూచించారు. సమీక్షలో నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి వికాస్‌రాజ్, వ్యవసాయశాఖ కమిషనర్ డాక్టర్ జగన్మోహన్, కాడా కమిషనర్ డాక్టర్ మల్సూర్, ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే, మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్లు శ్యాంసుందర్, సురేష్, ఇతర సీఈలు పాల్గొన్నారు.



చెరువుల పునరుద్ధరణ, సిద్దిపేట పట్టణాభివృద్ధి పనుల కోసం మంగళవారం మంత్రి హరీశ్‌రావుకు రూ.50 లక్షల చెక్కు అందజేస్తున్న గ్లాండ్ ఫార్మా చైర్మన్ పీవీఎన్ రాజు

చెరువుల పునరుద్ధరణకు రూ.162 కోట్లు మంజూరుచేసిన కేంద్రం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ట్రిపుల్ ఆర్ (పునరుద్ధరణ, పునర్నిర్మాణం, మరమ్మతులు) పథకం కింద రూ.162 కోట్ల నిధులను కేంద్రం మంజూరుచేసినట్టు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి టీ హరీశ్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులతో 147 చెరువుల పునరుద్ధరణ చేపట్టనున్నారు. పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మిషన్ కాకతీయ నాలుగోదశ కింద ఖమ్మం జిల్లాలో సుమారు రూ.4.97 కోట్లతో 28 చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టేందుకుగాను ప్రభుత్వం పాలనాపరమైన అనుమతినిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది.

విషం కక్కేందుకే 'కొలువుల కొట్లాట'



- కోదండరాం ముఠాను నిరుద్యోగులు నమ్మలేదు
- అందుకే కొలువుల కొట్లాట అట్టర్‌ఫ్లాప్
- మురళి ఆత్మహత్యను రాజకీయం చేయడం సిగ్గుచేటు
- ధ్వజమెత్తిన ప్రభుత్వ విప్ రాజేశ్వర్‌రెడ్డి
- అది టీ జాక్ కాదు.. కే జాక్..
- కాంగ్రెస్ కబంధ హస్తాల్లో చిక్కుకున్నారు..
- ఎంపీ బాల్క సుమన్ ఫైర్..

టీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి. చిత్రంలో ఎంపీ బాల్క సుమన్, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని విపక్షాలు.. కోదండరాంను అడ్డుపెట్టుకొని ప్రభుత్వంపైనా, కేసీఆర్.. ఆయన కుటుంబంపైనా విషం చిమ్మడానికే కొలువుల కొట్లాట పేరుతో సరికొత్త డ్రామాకు తెరతీశారని ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ బాల్క సుమన్ ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో వీరు మాట్లాడుతూ కోదండరాం ముఠాను నిరుద్యోగులు నమ్మకపోవడం వల్లే కొలువుల కొట్లాట ఘోరంగా విఫలమైందని చెప్పారు. సభలో ఆద్యంతం కేసీఆర్ కుటుంబంపై అసభ్యంగా మాట్లాడటాన్ని ప్రజలు గమనించారని తెలిపారు. కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్, కవితలు కాంగ్రెస్ పార్టీలో మాదిరిగా నామినేట్ అయిన నాయకులు కాదని, ఉద్యమంలో అందరిలాగే పోరాడి, కేసులను ఎదుర్కొని, జైళ్లకు వెళ్లి వచ్చి, పలు ఎన్నికలలో గెలిచి ప్రజాదరణ చూరగొన్న నేతలని రాజేశ్వర్‌రెడ్డి స్పష్టంచేశారు. 'అసలు నిరుద్యోగుల గురించి మాట్లాడే అర్హత విపక్షాలకుకానీ, కోదండరాం ముఠాకు కానీ లేదు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తే దానిపై కోర్టులో కేసులు వేసింది కోదండరాం మనుషులు కాదా? విద్యుత్‌శాఖలో ఔట్‌సోర్సింగ్ రెగ్యులరైజ్ జీవో, సింగరేణిలో వారసత్వ ఉద్యోగ జీవోకు వ్యతిరేకంగా కేసులు వేసింది కోదండరాం ముఠా కాదా? ఈ కుట్ర చర్యలను గమనించారు కాబట్టే సింగరేణి కార్మికులంతా గుర్తింపు ఎన్నికల్లో కేసీఆర్‌ను ఆశీర్వదించారు. కోదండరాం ముఠా ఎన్ని కుట్రలు చేసినా ఛేదిస్తాం. 2018 ఆగస్ట్‌లోగా 1.12 లక్షలకు పైగా ఉద్యోగ నియామకాలు పూర్తిచేస్తాం. కోదండరాం ముఠా కేసీఆర్ ఎక్కడున్నారు అని కొలువుల కొట్లాట సభలో అడిగింద్రు. కేసీఆర్.. కట్టిన ప్రాజెక్టుల్లో, నిండిన మిషన్‌కాకతీయ చెరువుల్లో, రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థుల హృదయాలలో, నిర్మాణం పూర్తిచేసుకున్న డబుల్‌బెడ్ రూం ఇండ్లలో, మత్స్యకారులు, యాదవుల గుండెల్లో, ఉన్నారు' అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు.

బీఈడీ, డీఈడీ చేయకుండా డీఎస్సీ ఎలా రాస్తారు!

ఉస్మానియా యూనివర్సిటీలో రెండురోజుల క్రితం జరిగిన మురళి ఆత్మహత్య ఘటనపైనా కోదండరాం ముఠా కుట్ర రాజకీయం చేయడం సిగ్గుచేటని రాజేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. మెదక్ జిల్లాకు చెందిన మురళి బీఎస్సీ పూర్తి చేసుకొని ఎంఎస్సీలో చేరాడని, మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయన రాసిన సూసైడ్‌నోటులో కూడా అదే ఉందని స్పష్టంచేశారు. అయితే డీఎస్సీ పరీక్ష వాయిదా పడిందన్న మనస్తాపంతో మురళి ఆత్మహత్య చేసుకున్నాడని కోదండరాం అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. డీఈడీ, బీఈడీ చేయకుండా, కనీసం తన పేరు కూడా ఎన్‌రోల్ చేసుకోకుండా మురళి ఎలా డీఎస్సీ పరీక్ష రాయగలడో కోదండరాం చెప్పాలని రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మురళి గదిలోకి పోలీసులు, విద్యార్థులు కలిసి మీడియా సమక్షంలో ఒకేసారి వెళ్లి సూసైడ్‌నోట్‌ను స్వాధీనం చేసుకున్నారని, హ్యాండ్‌రైటింగ్ మురళీదేనని తోటి విద్యార్థులే స్పష్టంచేశారని ఆయన తెలిపారు. పరామర్శ పేరుతో వెళ్లిన టీడీపీ నేత వంటేరు ప్రతాప్‌రెడ్డి బయటి నుంచి గూండాలను దింపి యూనివర్సిటీలో విధ్వంసం సృష్టించాడని, ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మురళి కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

టీజాక్ కాదు.. కేజాక్ : ఎంపీ బాల్క సుమన్

కోదండరాం కాంగ్రెస్ కబంధ హస్తాలలో కోయిల మాదిరిగా బందీ అయ్యారని పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ ఆరోపించారు. ప్రాజెక్టులకు వ్యతిరేకంగా కేసులు వేసిన ఈ ముఠాయే సున్నితమైన నిరుద్యోగుల సమస్యను వాడుకుంటూ విద్యార్థుల భవిష్యత్‌ను దెబ్బతీస్తూ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. 1,12,532 ఉద్యోగాలను భర్తీ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ స్వయంగా చెప్పిన తర్వాత కూడా కోదండరాం ముఠా ఎందుకు లొల్లి చేస్తున్నదో అర్థం కావడం లేదన్నారు. కోదండరాంది టీజేఏసీ కాదని, కేజేఏసీ (కోదండరాంజేఏసీ) అని ఆయన వ్యాఖ్యానించారు.

తెలంగాణలో చెరువుల పునరుద్ధరణ భేష్

మిషన్ కాకతీయకు 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' రవిశంకర్ ప్రశంసలు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పథకాన్ని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ గురూజీ ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 45వేల చెరువుల పునరుద్ధరణ పథకం చాలా మంచి కార్యక్రమం అని కితాబిచ్చారు. మంగళవారం బెంగళూరులో నదుల పునరుజ్జీవనంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. సమాజంలోని అన్ని రంగాలవారు భాగస్వాములైనప్పుడే నదుల పునరుజ్జీవనంపై దేశవ్యాప్తంగా మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. నీటి కొరత కారణంగానే రాష్ట్రాల మధ్య జల వివాదాలు నెలకొంటున్నాయని, వీటిని పరిష్కరించేందుకు అవసరమైతే మధ్యవర్తిత్వానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. నదుల పునరుజ్జీవనానికి ప్రజలందరూ కలిసి రావాలని సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ వెంకటాచలయ్య పిలుపునిచ్చారు. అభివృద్ధి పేరుతో నదులు, ప్రవాహాలను అడ్డుకుంటున్నామని.. ధ్వసం చేస్తున్నామని ఇస్రో చైర్మన్ కిరణ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. నదుల పునరుజ్జీవనానికి కావాల్సిన సాంకేతిక సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రకృతిని కాపాడేందుకు, నదుల పునరుజ్జీవనానికి, భవిష్యత్తు తరాలకు నీటిని అందించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉన్నదని హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ చైర్మన్ సువర్ణరాజన్ తెలిపారు. కార్డిఫ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రోగల్ ఫాల్కనర్, కేంద్ర వ్యవసాయశాఖ అదనపు కార్యదర్శి అశోక్ దాల్వాయి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి సంయుక్త కార్యదర్శి అపరాజిత సారంగి, తదితరులతోపాటు పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నారు

రాజకీయ వేదికగా మార్చుకొన్నారు

నోటిఫికేషన్లను ఎవరూ అడ్డుకోలేరు: పిడమర్తి రవి



తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కోదండరాం డైరెక్షన్‌లో జరిగిన కొలువుల కొట్లాట సభ దారుణంగా ఫెయిలయిందని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి విమర్శించారు. కొట్లాట సభను కోదండరాం రాజకీయ వేదికగా మార్చుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మంగళవారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కొట్లాట సభకు కనీసం 5వేల మంది కూడా హాజరుకాలేదని, కోదండరాంకు ఏపాటి ప్రజాదరణ ఉన్నదో దీంతో స్పష్టమైందని తెలిపారు. కోదండరాం వ్యవహారం చూస్తుంటే ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నట్లుగా ఉన్నదన్నారు. విద్యార్థులు నిరాశ చెందవద్దని, అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భరీ జరుగుతుందని స్పష్టంచేశారు. తెలంగాణ సాధించుకొన్నదే బంగారు తెలంగాణ కోసమని, ఫలాలు అందుతున్న సమయంలో నిరాశకు గురికావద్దని రవి హితవు చెప్పారు.

పేలని బుల్లెట్ కోదండరాం

టీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు

ఉస్మానియా యూనివర్సిటీ: విద్యార్థులు, నిరుద్యోగులను అడ్డంపెట్టుకుని ప్రొఫెసర్ కోదండరాం నిర్వహించిన కొలువుల కొట్లాట కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని టీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరు నాయకులు ఆడిస్తున్న ఆటబొమ్మ కోదండరాం అని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన ఎద్దేవా చేశారు. ఉద్యమంలో విద్యార్థులతో మాట్లాడుతూ మీకు ఉద్యోగాలు రావని, మీ పిల్లలకు వస్తాయని చెప్పిన కోదండరాం.. నేడు విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన పుటి నుంచి 27,744 ఉద్యోగాలు భర్తీ చేసిందని, 35,408 ఉద్యోగాల భర్తీ వివిధ దశల్లో ఉన్నదని, భర్తీ చేపట్టాల్సినవి 45 వేల వరకు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం ఇంత స్పష్టమైన వైఖరితో ఉంటే.. కోదండరాం తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

తల్లీబిడ్డల సంరక్షణలో తెలంగాణ భేష్

- కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీవాత్సవ కితాబు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తల్లీబిడ్డల సంరక్షణలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని కేంద్ర మహిళా, శిశుసంక్షేమశాఖ కార్యదర్శి రాకేశ్ శ్రీవాత్సవ కితాబిచ్చారు. ఆరోగ్యలక్ష్మి, కేసీఆర్ కిట్ పథకాలను పోషకాహార లోపం అధికంగా ఉన్న రాష్ట్రాల్లో జాతీయ పోషకాహార మిషన్ ద్వారా అమలుచేయనున్నట్టు చెప్పారు.'ఆరోగ్యవంతమైన స్త్రీ, ఆరోగ్యవంతమైన గర్భం' అనే నినాదంతో దేశంలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు చేపట్టనున్న చర్యలపై యునిసెఫ్, తెలంగాణ మహిళా, శిశు సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో సమావేశం జరిగింది. దీనికి తెలంగాణ మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ విజయేంద్రబోయి, కార్యదర్శి ఎం జగదీశ్‌తోపాటు, ఏపీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాల డైరెక్టర్లు కూడా హాజరయ్యారు. దేశంలో పోషకాహార సమస్య ఎక్కువగా ఉందని, దీనిని అధిగమించేందుకు కేంద్రం'జాతీయ పోషకాహార మిషన్'ను ఏర్పాటుచేసిందని ఆయన చెప్పారు. తల్లీబిడ్డల సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ తెలిపారు. తల్లిగర్భంలో ఉన్నప్పుడే సగం మంది పిల్లలు పోషకాహార లోపంతో కురుచ లక్షణాలు వస్తున్నాయని యునిసెఫ్ న్యూట్రీషన్ రాబోర్ట్ జాన్‌స్టన్ వెల్లడించారు. ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సమర్థంగా అమలుచేస్తున్న శంషాబాద్ మండలం మదనపల్లితండా, ఇబ్రహీంపట్నం మండలం నాగన్‌పల్లి ఐసీడీఎస్ కేంద్రాలను యునిసెఫ్, 13 రాష్ట్రాలకు చెందిన మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారుల బృందం బుధవారం పరిశీలించనున్నది.









మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు రైతులకు కనీస మద్దతు ధరపై 50శాతం అదనంగా ఇస్తామన్నారు. అధికారం చేపట్టిన తర్వాత మర్చిపోయారు. రైతులు సమస్యల కోసం ధర్నా చేస్తామంటే అరెస్టులు చేస్తున్నారు. రైతుల సహనాన్ని ఇలా పరీక్షిస్తే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. మన సైనికులు ఎలానైతే లక్ష్యదాడులు చేశారో, అలాగే రైతులు చేసే పరిస్థితి వస్తుంది.

యశ్వంత్ సిన్హా, బీజేపీ సీనియర్ నేత



బాబ్రీ మసీద్ ఘటన జరిగి 25ఏండ్లు గడుస్తున్నది. హిందువుల మనోభావాలకు ప్రతీకగా అయోధ్య ఘటన జరిగింది. ఈ దేశం ఆవు, గంగ, రాముడిది. నేను వాటి రక్షణ, గౌరవం కోసం పోరాడుతాను. అందుకు నేనెందుకు పశ్చాత్తాపపడాలి?.

ఉమాభారతి, కేంద్రమంత్రి

చరిత్రలో నేడు



1929

టర్కీలో మహిళలకు ఓటుహక్కు.

1978

రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న స్పెయిన్.





1998

వెనిజులా అధ్యక్షుడిగా హ్యూగో చావెజ్ ఎన్నిక.

జేజియాంగ్ రాష్ట్రం వూజెన్‌లో ప్రపంచ నాలుగవ ఇంటర్‌నెట్ మహాసభ జరిగినప్పుడు, పాశ్చాత్య మీడియా చైనాను అదే పనిగా విమర్శించాయి. చైనా మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్న ఇంటర్‌నెట్ కంపెనీలను ఆహ్వానిస్తున్నాం. కానీ అవి చైనా చట్టానికి తలొగ్గి ఉండాలె. చైనాలో ప్రవేశించాలా వద్దా అనేది ఆ కంపెనీలే నిర్ణయించుకోవాలె. ఇంటర్‌నెట్ బడా కంపెనీలు ప్రపంచానికి ప్రాతినిధ్యం వహించవు. వాటికి ఇంటర్‌నెట్ వ్యాపారంలో ఎంత మార్కెట్ అయినా ఉండవచ్చు. సైబర్ స్పేస్‌లో అమెరికా పెత్తనాన్ని ఎదిరించాలనేది చైనా ఉద్దేశం కాదు. కానీ చైనా తన జాతీయ భద్రతకు ప్రాధాన్యమిస్తుంది.

గ్లోబల్ టైమ్స్

వ్యవస్థల మధ్య వైరం, అయోమయం దేశాన్ని నిష్క్రియాపరంగా మార్చాయి. పార్లమెంటు ఈ విషయంపై చర్చించి ఆయా వ్యవస్థల అధికారాలపై స్పష్టత ఇవ్వాలె. ఇటీవల ఒక పుస్తకావిష్కరణ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు రాజకీయ వ్యవస్థలోకి ఇతర వ్యవస్థలు చొరబడటంపై ఆందోళన వెలిబుచ్చారు. రాజకీయ పార్టీల మధ్య విభేదాలు కూడా ప్రజాస్వామ్యం దెబ్బ తినడానికి కారణమే. అధికార కేంద్రం దృఢంగా లేకపోతే, ఏ దేశమూ స్థిరంగా ఉండక పోవడమే కాదు ప్రగతి సాధించలేదు. పాకిస్థాన్ ప్రజాస్వామ్య దేశం. పార్టీలకు అతీతంగా పార్లమెంటు అంతా ఒక్కటయి, దేశం ఏకతాటిపై నిలిచి ఉండాలనే సందేశాన్ని ఇవ్వాలె.

డాన్

అభివృద్ధికి రాచబాట

ప్రజల మెరుగైన జీవనంలో రవాణా సదుపాయాలది కీలక స్థానం. ఆధునికాభివృద్ధికి రవాణా వ్యవస్థను, అందులో రోడ్డు సదుపాయాన్ని ప్రామాణికంగా చూస్తారు. ఈ నేపథ్యం లోంచే తెలంగాణ రాష్ట్రం కూడా రహదారుల విస్తరణకు పెద్దపీట వేస్తున్నది. రోడ్డు అభివృద్ధి సంస్థ (ఆర్డీసీ) ద్వారా రాష్ట్రంలో450 కోట్లతో రహదారుల నిర్మాణానికి పూనుకున్నది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలవారీగా అవసరాల ప్రాధాన్యక్రమంలో రోడ్ల నిర్మాణం చేపట్టడానికి సమాయత్తమవుతున్నది. దీనికిగాను ఆయా జిల్లాల్లో రోడ్ల నిర్మాణం కోసం ఒక్కో మంత్రికి 30 కోట్ల రూపాయలను కేటాయిస్తున్నది. ఈ విధంగా ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయటం ద్వారా ఆయా ప్రాంతాల అవసరాలు, ప్రాధాన్యక్రమాలననుసరించి రోడ్ల నిర్మాణం జరుగుతుంది. ఏదో మొక్కుబడికి నిధులు ఖర్చు చేశామన్నట్టు గాకుండా ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకొని నిర్మాణాలు చేపడుతారు. దీంతో గ్రామాలు, నగరాలకు మధ్య దూరం తగ్గటమే కాదు, అంతరం కూడా మటు మాయమవుతుంది. స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి రాష్ట్రం లో రోడ్డు రవాణా వ్యవస్థను విస్తృత పరిచేందుకు ప్రయత్నాలు జరిగినా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరుగలేదు. అలాగే పట్టణాలు, నగరాల్లో రోడ్ల నిర్మాణానికి ఇచ్చిన ప్రాముఖ్యం గ్రామీణ ప్రాంతాల్లో ఇవ్వలేదు. దీంతో ఈ డెబ్భై ఏండ్లలో ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్న గ్రామాలున్నాయన్నది చేదు నిజం.

అభివృద్ధికి సంకేతంగా రహదారులను పరిగణిస్తూ రోడ్ల నిర్మాణానికి ఆది నుంచీ అధిక ప్రాధాన్యమిస్తున్నారు. 1947-69 మధ్య జాతీయ రహదారులు 24వేల కిలోమీటర్లు మాత్ర మే ఉంటే, అవి 2014నాటికి 92,851 కిలోమీటర్లకు చేరుకున్నది. మోదీ నేతృత్వంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డు రవాణా వ్యవస్థ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నది. దీనిలో భాగంగానే కేంద్రప్రభుత్వం 'భారత్ మాల' పేరుతో దేశవ్యాప్తంగా రోడ్డు రవాణా వ్యవస్థను విస్తృత పర్చటం, అభివృద్ధి చేయటానికి పూనుకున్నది. ఈ పథకం తొలి దశలో భాగంగా 20 వేల కిలోమీటర్ల పొడవునా ఆధునిక రహదారులను, 14వేల కిలోమీటర్ల పొడవున ఉపమార్గాలను నిర్మించేందుకు తలపెట్టింది. మొత్తం మీద దేశవ్యాప్తంగా 51వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించాలన్నది నిర్దేశిత లక్ష్యం. రోజుకు 22 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం సాగుతున్నది. కానీ ఆశించిన లక్ష్యం మాత్రం రోజుకు 41 కిలోమీటర్ల రోడ్డు నిర్మించడం. ఏదేమైనా ఆధునికాభివృద్ధిలో రహదారులకు ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తించిన కేంద్రం రోడ్లను యుద్ధ ప్రాతిపదికన నిర్మించేందుకు పూనుకున్నది. 2022 నాటికి భారత్‌మాలను పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నది. ఇందుకు నిధుల కొరత వేధిస్తున్నా, ఏటా రెండు లక్షల కోట్ల రూపాయల మేర ఖర్చు చేయాల్సి ఉన్నది. దేశంలో ప్రస్తుతం 96,260.72 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారులు ఉన్నాయి. అయితే మొత్తం రహదారుల పొడవులో ఇవి 1.7శాతం మాత్రమే. కానీ దేశ వ్యాప్తంగా 40 శాతానికి పైగా రవాణా ఈ రహదారుల మీదుగానే జరుగుతున్నది. దీన్నిబట్టి ఆధునికాభివృద్ధిలో రోడ్డురవాణాకున్న ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకోవచ్చు.

ఉమ్మడి రాష్ట్రంలో వివక్ష, విస్మరణలు, అణచివేతలను అనుభవించిన తెలంగాణ సుదీర్ఘ ఉద్యమం వల్ల విముక్తి సాధించింది. రాష్ట్రం ఏర్పడి బంగారు తెలంగాణ నిర్మాణం దిశగా వడి వడిగా అడుగులు పడుతున్న వేళ రోడ్డు రవాణా వ్యవస్థ విస్తరణ, అభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యం ఏర్పడింది. ఈ క్రమంలోనే అన్నివిధాలుగా రవాణా వ్యవస్థను పెంపొందించటం కోసం తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకుపోతున్నది. రోడ్డు నిర్మాణాలతో పాటు, రైలు, ఆకాశ, జలమార్గాల వైపు దృష్టి సారించింది.

ఉమ్మడి రాష్ట్రంలో వివక్ష, విస్మరణలు, అణచివేతలను అనుభవించిన తెలంగాణ సుదీర్ఘ ఉద్యమం వల్ల విముక్తి సాధించింది. రాష్ట్రం ఏర్పడి బంగారు తెలంగాణ నిర్మాణం దిశగా వడి వడిగా అడుగులు పడుతున్న వేళ రోడ్డు రవాణా వ్యవస్థ విస్తరణ, అభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యం ఏర్పడింది. ఈ క్రమంలోనే అన్ని విధాలుగా రవాణా వ్యవస్థను పెంపొందించటం కోసం తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకుపోతున్నది. రోడ్డు నిర్మాణాలతో పాటు, రైలు, ఆకాశ, జలమార్గాల వైపు దృష్టి సారించింది. తెలంగాణలో రోడ్డు మార్గాల అభివృద్ధి, విస్తరణకు తప్పితే వాయు మార్గాలకు అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయి. ఎందుకంటే వాయు మార్గాల విస్తరణలో భాగంగా విమానాలు నడుపాలంటే కనీస దూరం 600 కిలోమీటర్లు ఉండాలి. కాబట్టి విమానయాన విస్తరణకు పోకుండా ఉన్నవాటినే ఆధునీకరిండానికి ప్రాధాన్యమిస్తున్నది. నిజాం కాలంలోనే పునాదులు పడ్డ వరంగల్ విమానాశ్రయాన్ని పునరుజ్జీవింపజేసే దిశగా ఆలోచిస్తున్నది. అలాగే ప్రస్తుత ఆధునికాభివృద్ధికి అనుగుణంగా రామగుండం, కొత్త గూడెంలలో విమానాశ్రయాల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తున్నది. సరిగ్గా ఈ సందర్భంలోనే కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జల రవాణాబిల్లు-2015లో 101 నూతన జలమార్గాలను గుర్తించటం జరిగింది. కేంద్రం గుర్తించిన కొత్త జలమార్గాల్లో గోదావరి నదిపై జల మార్గం కూడా ఉండటం హర్షణీయం. ఈ మార్గం తెలంగాణ మణిహారంగా చెప్పుకోవచ్చు. గోదావరిపై కాళేశ్వరం నుంచి భద్రాచలం వరకు జల మార్గానికి కేంద్రం సుముఖత వ్యక్తం చేయటం ముదావహం. దీంతో పాటు రెండు డ్రై పోర్టులు కూడా రానున్నాయి. వీటితో సరుకుల రవాణాలో వేగం పెరుగుతుంది, వ్యయం తగ్గుతుంది. ఈ రవాణా వ్యవస్థలు తెలంగాణ అభివృద్ధికి రాచబాటలుగా చెప్పుకోవచ్చు.

చరిత్ర



డాక్టర్ గంగాపురం హరిహరనాథ్

మన చరిత్రను నిర్మించుకుందాం

ప్రభువు ఆజ్ఞకు శాసనమని పేరు. ఇటువంటి ఆజ్ఞలు, ప్రకటనలు శాశ్వతంగా నిలిచి ఉండేందుకు, ప్రజలందరికి సులభంగా తెలిసేందుకు, గండ శిలలపైన, శిలాఫలకాలపైన,తామ్ర పత్రాలపైన ఈ ప్రకటనలు చెక్కింపబడేవి. ఈ శాసనాలను రాజన్యులు, మండలాధీశులు, దాతలు, ఉపాసకులు, ధనికులు, సామాన్య ప్రజలు శిల్పమండితమైన దేవాలయాలను, చైత్యాలయాలను,విహారాలను నిర్మించి, వాటి వివరాలను శాసనాలపై చెక్కించేవారు. అనేక ధార్మిక, సామాజిక కార్యాలను నిర్వహించి, ఆ సందర్భంగా వేద శాస్త్ర కోవిదులకు, శిల్పులకు, కళాకారులకు, శ్రేణులకు, ఆలయాలకు గో, భూ హిరణ్యాది దానాలు కావించి, శిలా, తామ్ర శాసనాలను వేయించేవారు. వాపీ, కూపతటాకాదులు, ఉప వనాలు నిర్మించినప్పుడు కూడా ఇటువంటి శాసనాలు, ప్రకటనలు వెలువడేవి.

ప్రాచీనకాలంలో మనదేశంలో ఇతిహాసాలు, పురాణాలు, తరంగిణి వంటి గ్రంథాలు వచ్చినా, ఆధునిక పద్ధతిలో భారత వర్షేతిహాసం రాసే ఒరవడి లేకుండినది. ఆ లోటును తీర్చేందుకు ఆధునిక చారిత్రికులు భారతదేశ చరిత్రను పునర్నిర్మించుకునేందుకు పూనుకున్నారు. అయితే అశోక చక్రవర్తి ధర్మలిపి శాసనాలు మొదలుకొని తర్వాతి శాసనాలన్నీ బ్రాహ్మీ లిపిలోనే ఉండి, ఎవరికి అర్థం గాని స్థితి ఏర్పడ్డది. పండితపరిశోధకులెందరో శ్రమించి, బ్రాహ్మీ లిపిని విశ్లేషించి అర్థం చేసుకోవడంతో ప్రాచీన శాసనాలన్నింటినీ అవగతం చేసుకోవడానికి మార్గం సుగమమైంది. మన తెలుగు లిపితో సహా దేశంలోని లిపులన్నీ బ్రాహ్మీ లిపి నుంచి పరిణమించినవే. ఆంగ్లేయ ప్రభుత్వ కాలంలోనే ఎపిగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థ స్థాపించబడి, దాని పక్షాన దేశపు నలుమూలల గల వేల కొలది శాసనాలు సంపాదించి, అనేక బృహత్సంపుటాలలో భద్ర పరుచబడినవి. ఆయా కాలాలలో పరిణతి పొందుతూ వచ్చిన లిపులకు ఆయా రాజుల పేర శాతవాహన లిపి, ఇక్ష్వాకు లిపి, పల్లవలిపి, వేంగీ లిపి, చాళుక్య లిపి, కాకతీయ లిపి అని సౌలభ్యం కోసం శాసన పరిశోధకులు పేర్లు పెట్టుకొన్నారు. వీటికి కారణం ఆయా కాలాల్లో లిపులలో వచ్చిన మార్పులు. ఈ లిపులు గల శాసనాలన్నీ సంస్కృతం, ప్రాకృతం, కన్నడ, తెలుగు, తమిళం మొదలైన భాషలలో ఉన్నవి. వీటిని చదివి చారిత్రక రాజకీయ, ఆర్థిక, సామాజికాది అంశాలను సమన్వయం చేసి ప్రామాణికమైన భారతదేశ చరిత్రను నిర్మించారు చరిత్ర శోధకులు. దక్షిణ భారత చరిత్ర కూడా ఈ బృహత్ప్రయత్నం ద్వారానే వెలువడ్డది.

తెలంగాణలో శాతవాహనులు మొదలు ఇక్ష్వాకులు, విష్ణుకుండినులు, బాదామి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, కల్యాణి చాళుక్యులు, కాకతీయులు మొదలైన రాజవంశీయుల కాలంలో వేయించిన వందల కొలది శాసనాలు లభిస్తున్నవి. స్వాతంత్ర్యం రాకపూర్వమే శతావధాని దూపాటి వేంకటరమణాచార్యులు తెలంగాణ అంతటా సంచరించి, వందలకొలది శాసనాలను సేకరించి మన చరిత్రకు ఎనలేని సేవ చేశారు. తెలంగాణ శాసనాలు అన్న పేరుతో రెండు శాసన సంపుటాలు వెలువడ్డవి. రెండవ సంపుటానికి శాసన పరిశోధకులు శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు సంపాదకత్వం నిర్వహించగా లక్ష్మణరాయ పరిశోధక మండలి ప్రచురించింది. స్వాతంత్ర్యానంతరం హైదరాబాద్ పురావస్తు శాఖలో డాక్టర్ నేలటూరి వేంకటరమణయ్యగారు, డాక్టర్ వాసుదేవపర బ్రహ్మ శాస్త్రి గారు శాసన పరిశోధకులుగా చేరి, మారుమూల గ్రామాల్లో దాగియున్న శాసనాలెన్నింటినో వెలికి తెచ్చినారు. వరంగల్లు, కరీంనగర్, నల్లగొండ జిల్లాల ప్రామాణిక శాసన సంపుటాలను ప్రకటించారు. వీటివల్ల చరిత్ర శోధకులకు ఎంతో మేలు చేకూరుతున్నది. అట్లే మహాబూబ్‌నగర్ జిల్లాలో లభించిన 300 శాసనాలతో రెండు శాసన సంపుటాలు 2003లో ప్రకటింపబడినవి. వీటికి ఇద్దరు డిప్యూటీ డైరెక్టర్లు సంపాదకత్వం వహించినా, తప్పులతో నిండి ఉన్నది. కృషి అంతా వ్యర్థమైంది. ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ సంపుటాలను శుద్ధరూపంలో పునర్ముద్రణ కావిస్తే చరిత్ర పరిశోధకులకు మేలు కలుగుతుంది.

రాష్ట్ర కూటులు, కల్యాణి చాళుక్యులు దక్షిణాపథాన్నంతా పాలించినా కర్ణాటకలోని తమ రాజధానుల నుంచి పరిపాలన సాగిస్తూ, తమ శాసనాలను చాలావరకు తెలుగు, కన్నడ లిపిలో హళగన్నడ భాషలో ప్రకటించారు. ఈ హళగన్నడ శాసనాలే వందలకొద్ది తెలంగాణ అంతటా వ్యాపించి ఉన్నవి. ఈ మూల శాసనాలను సామాన్యులు చదివి అర్థం చేసుకోవడం కష్టం. మొదలు వెలువడ్డ రెండు తెలంగాణ శాసన సంపుటాలు, పురాతత్వ శాఖ ప్రకటించిన శాసన సంపుటాలు తెలుగు లిపిలో రావడం వల్ల కొంత సౌకర్యం కలిగింది. కాకతీయుల కాలంలో కన్నడ లిపి నుంచి విడివడి స్వతంత్రంగా తెలుగు లిపి ఆవిర్భవించింది. కాకతీయ శాసనాలన్ని నేటి తెలుగు లిపిలో, తెలుగు, సంస్కృత భాషలలో ఉండటం వల్ల పరిశోధకులకు మేలు జరిగింది. ఇదివరకు చరిత్ర గ్రంథాలెన్నో వెలువడ్డ అవి మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు చెందినవి. ఈ గ్రంథాల తర్వాత తెలంగాణలో ఎన్నో కొత్త శాసన సంపుటాలు వచ్చాయి.

పూర్వపు శాసనాలను, కొత్తగా వెలువడ్డ శాసనాలను మళ్లీ సూక్ష్మంగా పరిశీలిస్తే తెలంగాణ అమూల్య చారిత్రక సంపద లభిస్తుంది. మన కొత్త రాష్ట్రంలో తెలుగు, కన్నడ, సంస్కృత భాషలలో కలిసి 2500 శాసనాలకు పైగా దొరుకుతున్నవి. వీటన్నింటిని సూక్ష్మంగా శోధిస్తే అబ్బురం గొలిపే ఎన్నో చారిత్రక సత్యాలు బహిర్గతమవుతాయి. కొత్త విషయాలను కొందరు పరిశోధకులు వ్యాసాల రూపంలో ప్రకటించినా, వాటిలో సమన్వయం లేక పాఠకులకు అందుబాటులో లేవు.

> పూర్వపు శాసనాలను, కొత్తగా వెలువడ్డ శాసనాలను మళ్లీ సూక్ష్మంగా పరిశీలిస్తే తెలంగాణ అమూల్య చారిత్రక సంపద లభిస్తుంది. మన కొత్త రాష్ట్రంలో తెలుగు, కన్నడ, సంస్కృత భాషలలో కలిసి 2500 శాసనాలకు పైగా దొరుకుతున్నవి. వీటన్నింటిని సూక్ష్మంగా శోధిస్తే అబ్బురం గొలిపే ఎన్నో చారిత్రక సత్యాలు బహిర్గతమవుతాయి. కొత్త విషయాలను కొందరు పరిశోధకులు వ్యాసాల రూపంలో ప్రకటించినా, వాటిలో సమన్వయం లేక పాఠకులకు అందుబాటులో లేవు.

ఈ శాసనాల ఆధారంగా, కనుగొన్న విషయాలను విశ్లేషించి, పూర్వం వెలువడ్డ చరిత్రలోని ఒడిదొడుకులను సవరిస్తూ, రెండింటిని సమన్వయిస్తూ తెలంగాణ ప్రామాణిక చరిత్రను రాయాలి.

కొత్తగా కనుగొన్న చారిత్రక సన్నివేశాలు మచ్చుకు కొన్ని-

కదంబ రాజవంశం: (క్రీ.శ. 3వ శతాబ్ది)

ఇప్పటి వనపర్తి జిల్లాకు చెందిన కందూరు పూర్వం కందూరు నాడుకు రాజధానిగా ఉండేది. ఏరువ భీమ చోళుడు, కళ్యాణి చాళుక్య చక్రవర్తియైన త్రిభువనమల్ల విక్రమాదిత్యునికి యుద్ధాలలో తోడ్పడి, అతనివల్ల కందూరునాడుకు ఏలికగా నియుక్తుడైనాడు. అప్పటినుంచి ఏరువ చోళులు కందూరు చోళులుగా పిలువబడ్డారు. అంతకు ముందే కందూరు అనెమరసు మొదలైన వారి కుటుంబాలు అక్కడ ఉన్నట్టు శాసనాలవల్ల తెలుస్తున్నది. దీనివల్ల కందూరుకు గల రాజకీయ ప్రాధాన్యం ఎట్టిదో తెలుసుకునేందుకు వీలు కలుగుతున్నది.

కదంబ రాజవంశానికి మూల పురుషుడైన మయూరశర్మ వేదశాస్త్ర విదులైన విప్రుల ఇంట జన్మించాడు. కందూరు ఇప్పటికీ కదంబ వృక్షాలకు నిలయం. వారి ఇంటిలో అందమైన పూలు పూసే కదంబ వృక్షం ఉండటం వల్ల ఆ వంశీయులకు కదంబులని పేరు వచ్చింది. మయూరశర్మ తండ్రివద్ద వేద విద్యను అభ్యసించి, చతుర్వేదాల్లో పారంగతుడగుటకు మిత్రునితో కలిసి పల్లవుల రాజధాని, సకల విద్యలకు నిలయమైన కాంచీనగరంలో ఒక ఘటిక అనే విద్యా పీఠంలో ప్రవేశించాడు. ఒక నాడు ఆ నగరంలో తిరుగుతుండగా, ఒక అశ్వికునితో ఘర్షణకు దిగవలసి వచ్చింది. అశ్వికునితో తలపడి, అతనిని ఓడించి బ్రహ్మ తేజో విరాజితుడైన బ్రాహ్మణుడు క్షత్రియ శక్తికి లొంగి ఉండటమేమిటని తలచి, శౌర్యము మీర చేత ఖడ్గం ధరించి, శ్రీ శైలారణ్యాలకు చేరుకొని, సైన్యాన్ని సమీకరించి, పల్లవులతో విజృంభించి పోరాడి పశ్చిమ సముద్రతీరంలో పనవాసి ప్రాంతాన్ని ఆక్రమించి, వైజయంతిపురాన్ని రాజధానిగా చేసుకొని పరిపాలన సాగించాడు. శ్రీశైలం వరకు అతని సామ్రాజ్యం విస్తరించి యున్నట్టు శాసనాలు తెలుపుతున్నవి. కందూరికి సమీపంలో కోడూరు అనే ప్రసిద్ధ గ్రామం ఇప్పటికీ ఉన్నది. కోడూరునే రాజధానిగా చేసుకొని త్రిభువనమల్ల చక్రవర్తి కొడుకు కుమార తైలపుడు కందూరు నాడుకు రాజ ప్రతినిధిగా వచ్చి పాలన సాగించాడు.

కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ తమ కడిమిచెట్టు చారిత్రక నవలలో ఏదో ఒక తీవ్రమైన సంఘటన కోడూరు స్థానాలో జరిగినట్లు చెప్పినా ఆంధ్రాప్రాంతానిదనే భావన కలుగజేశాడు. మయూర శర్మతో సంబంధం కలిగి, మొదటి నుంచి రాజకీయ ప్రాధాన్యం గల ఈ కోడూరే అది అని మనం నిర్ణయించవచ్చు.

పూర్వం కందూరు, దాని పరిసర గ్రామాల్లోని మయూర శర్మ చరిత్రలో కోవిదులైన వృద్ధులు ఈ విషయాలను కథలుగా చెప్పుకునేవారు. కదంబుల చరిత్రను ఇంకా తీవ్రంగా పరిశోధించవలసి ఉన్నది.

విష్ణుకుండిన వంశం (క్రీ.శ.358-624)

విష్ణుకుండినులు తెలుగు దేశాన్ని సమగ్రంగా పాలించడమే కాక క్రమంగా ఉత్తర, దక్షిణ దేశాలలో చాలా భాగాలు జయించి రాజ్య విస్తరణ కావించారు. వీరు త్రికూట మలయాధిపతులుగా శ్రీ పర్వతస్వామి పాదానుధ్యాతలుగా శాసనాల్లో పేర్కొనబడ్డారు. విష్ణుకుండిన శాసనాలు మొదలు బెజవాడ మొదలైన చోట్లలో దొరుకడం వల్ల చారిత్రకులు వారిని ఆంధ్ర ప్రాంతం వారిగనే మొదట నిర్ణయించారు. కాని గోవిందవర్మ (క్రీ.శ. 398-435) ప్రాకృత శిలాశాసనం హైదరాబాద్‌లోని చైతన్య పురిలోగల నృసింహాలయం వద్ద దొరుకడం వల్లను, నల్లగొండ జిల్లాలో గల తుమ్మలగూడెం ఇంద్రపాల నగరంలో దొరికిన విక్రమేంద్ర భట్టారక వర్మ, ఇంకా పూర్వమైన గోవిందవర్మ వేయించిన శాసనాల వల్ల నల్లగొండ జిల్లా నుంచే ఆంధ్ర ప్రాంతానికి వారు విస్తరించినట్లు తెలుస్తున్నది. ఎక్కడ తమ రాజధానులను స్థాపించినా విష్ణుకుండినులు దేవతల రాజధానియైన అమరావతి అని గాని, దాని నామాంతరాలైన ఇంద్రపాలనగరం, ఇంద్రపురి, శక్రపురి అనిగాని పేరు పెట్టడం కనిపిస్తుంది. నాగర్‌కర్నూలు జిల్లాలోని అమరావతిని (నేటి అమరాబాదును) మొదట రాజధానిగా చేసుకొని మహారాజేంద్రవర్మ (క్రీ.శ.358-370) పరిపాలన సాగిస్తూ, నల్లగొండ జిల్లాకు రాజ్యాన్ని విస్తరించినట్లు నిశ్చయించవచ్చు.

(ఇంకా ఉంది..)

ఉద్యోగులకు నైతిక బోధ

విశ్లేషణ



వనం జ్వాలా నరసింహారావు

దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల అనైతిక-అవినీతి కార్యకలాపాల గురించి మీడియాలో వార్తలు రావడం తెలిసిన విషయమే. ఇవన్నీ విశ్లేషణ చేసి చూస్తే, పునశ్చరణ శిక్షణా కార్యక్రమాల ద్వారా సిబ్బందిలో మానసిక పరివర్తన తేవాల్సిన అవసరం ఉన్నదనాలి. సుపరిపాలన కావాలన్నా, అవినీతిని అరికట్టాలన్నా, పాలనలో నైతిక విలువలు పెంపొందించడం అవశ్యం. అవినీతిని అరికట్టడం ద్వారానే, ఆర్థికాభివృద్ధి, అట్టడుగువర్గాల వారి అభివృద్ధి, జాతీయాభివృద్ధి జరిగే వీలున్నది. ప్రభుత్వ సిబ్బందికి కనీసం ఒక వారం రోజులపాటు పాలనలో నైతిక విలువలు అనే అంశం మీద శిక్షణ నిర్వహించాలి. దీనివల్ల పరిస్థితిలో కొంత మార్పువచ్చే అవకాశం ఉంది.

శిక్షణ అంటే మూడురకాలుగా సిబ్బందిలో మార్పు తేవడం. ఒకటి.. సంబంధిత అంశంలో విజ్ఞానాన్ని కలిగించడం. రెండోది.. నేర్చుకున్న దాన్ని అమలు చేసే నైపుణ్యం కలిగించడం. మూడోది.. మానసిక పరివర్తన తేవడం. మొదటి రెండు తేలికైనవే కానీ మూడోది మాత్రం కష్టతరం. జాతీయ శిక్షణావిధానం కూడా మానసిక పరివర్తన తేవడానికి ప్రాధాన్యం ఇచ్చింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రభుత్వ సిబ్బందికి పౌరుడిపట్ల, పౌరుల హక్కుల పట్ల గౌరవం ఉండాలి. దీనికోసం నిరంతరం నైతిక విలువల పరిరక్షణకు మానసిక పరివర్తన తెచ్చేలా శిక్షణా కార్యక్రమాలు రూపొందించాలి. వృత్తి నిర్వహణలో చిత్తశుద్ధి, సౌశీల్యం, నిబద్ధత, నీతి నిజాయితీ అలవడటానికి శిక్షణ దోహదపడాలి.

వ్యక్తిగతంగా, సామాజికంగా ప్రవర్తనా నియమావళి పాటించడమే నైతిక విలువలని అర్థం చెప్పుకోవాలి. ఏ సమాజమైనా ఇవిలేకుండా అభివృద్ధి చెందలేదు. సంస్థలకు, వ్యవస్థలకు ఐదురకాల నైతిక మౌలిక సూత్రాలుండాలని మాజీ కేంద్ర విజిలెన్స్ కమిషనర్ ఎన్.విట్టల్ చెప్పారు. అవి.. సంకల్పం, అభిమానం, సహనం, పట్టుదల, దృష్టికోణం. సమాజ సంస్కృతిని బట్టి కూడా నైతిక విలువల పరిస్థితి మారుతుంటుంది. భారత దేశంలో అనాదిగా నెలకొన్న ఒక సంస్కృతి ఉన్నది. పాలనలో నైతిక విలువలకు మనం అనాదిగా ఆచరిస్తున్న ధర్మం ప్రాతిపదిక. తక్కువస్థాయి, వ్యక్తిగత ఆసక్తుల కంటే, ఉన్నతమైన అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే ధర్మాన్ని మించింది ఏదీ లేదు.

ప్రభుత్వ పరిపాలనలో నీతిశాస్త్రం మూలాల్లోకి పోతే, మనకొక మహత్తరమైన సంప్రదాయం-ఆచారం ఉండేదని అవగతమవుతున్నది. మన సాహిత్యం-వాంగ్మయంలోకి తొంగి చూస్తే, సంప్రదాయిక సమాజపరమైన లక్ష్యాలకు, వ్యక్తులకూ మధ్య చక్కటి సామరస్యం ఉన్నదని అర్థమవుతుంది. వాస్తవానికి ఆ సామరస్యమే ప్రభుత్వ పాలనలో అర్థవంతమైన నైతిక విలువలకు మూలం. సమాజంలోని ప్రతి వ్యక్తీ అందరి క్షేమాన్ని కాంక్షించాలి. వేల-లక్షల సంవత్సరాల పూర్వం నుంచి ఆచరణలో ఉన్న మన సంస్కృతీ-సంప్రదాయాల పరంపరలో భాగమైన ధర్మం ఆధారంగానే సమాజంలోని వ్యక్తుల జీవన లక్ష్యం నిర్దేశించడం జరిగింది. ప్రతి వ్యక్తీ ధర్మాన్ని ఆచరిస్తే, అదే స్వీయ క్రమశిక్షణకు దారితీస్తుంది. స్వీయ క్రమశిక్షణ ఉన్న సమాజంలో శాంతి-సౌభాగ్యం సహజంగానే ఉంటాయి. దురదృష్టవశాత్తు, ఈ ప్రపంచంలో నూటికి-నూరు పాళ్లు స్వచ్ఛమైన ప్రవర్తన కలవాళ్లు అరుదనే అనాలి. ప్రభుత్వ పాలనకు ధర్మమే పునాది అనేది సుస్పష్టం.

నైతిక విలువలను ప్రభుత్వ పాలనలో పాటించకపోతే సుపరిపాలనకు అవకాశం లేదని అంటారు మాజీ కేంద్ర విజిలెన్స్ కమిషనర్ ఎన్.విట్టల్. చట్టం ముందర-న్యాయపాలన ముందర అందరూ సమానమనే విషయం, ప్రతి వ్యక్తినీ గౌరవించాలనే విషయం, పరిమితంగా ఉన్న మన దేశ వనరుల వినియోగంలో వ్యర్థం కాకుండా జాగ్రత్తపడే విషయం, సుపరిపాలనకు గీటురాళ్లు. చట్టాలను పటిష్టంగా అమలుచేయడంలో విఫలమైతే సుపరిపాలనకు బదులు దుష్పరిపాలన చోటుచేసుకుంటుంది. అవినీతి బాగా ఉన్నచోట నైతికవిలువలు ధ్వంసమవుతాయి. నీతి, నిజాయితీలకు తావుండదు. మేధోపరమైన అవినీతి, ఆర్థిక సంబంధమైన అవినీతి, నైతిక విలువలకు తిలోదకాలు, సంకుచిత మనస్తత్వం అవినీతి చర్యలే. అవినీతికి పాల్పడిన వారిని జాతి వ్యతిరేకిగా, ఆర్థికాభివృద్ధి వ్యతిరేకిగా, పేదవారికి వ్యతిరేకిగా భావించాలి.

అవినీతిని అరికట్టడానికి, ప్రభుత్వ పాలనలో నైతిక విలువల ప్రోత్సాహానికి శిక్షణ అవసరం. శిక్షణలో సాధారణంగా ఇచ్చే వృత్తి నైపుణ్యపరమైన అంశమే కాకుండా, నైతిక విలువల పరమైన అంశాలు కూడా ఉంటే, సిబ్బంది మానసిక పరివర్తనకు అవకాశం ఉంటుంది. ఒక వ్యక్తి గొప్పతనాన్ని నిర్ణయించేది, ఆ వ్యక్తి ఎంతమేరకు మానవ విలువలను, నైతిక విలువలను పాటిస్తున్నాడనేది మాత్రమే. డబ్బు సంపాదించాలన్న వ్యామోహం, అధికారం మీద మోజు, గుర్తింపు రావాలన్న తహతహ, పనిచేయకుండా ఉండే అనైతిక మనస్త

ఉమ్మడి పౌరస్మృతి సాధ్యం కాకపోతే..

కుటుంబ చట్టాలకు సవరణలు సూచిస్తాం

లా కమిషన్ చైర్మన్ జస్టిస్ బల్బీర్‌సింగ్ చౌహాన్



న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ఉమ్మడి పౌరస్మృతి (యూనిఫాం సివిల్ కోడ్) సాధ్యం కాకపోతే కుటుంబ చట్టాలకు సవరణలు సూచిస్తామని 21వ లా కమిషన్ చైర్మన్ జస్టిస్ బల్బీర్‌సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. రాజ్యాంగ నిబంధనలకు ఉల్లంఘనలు జరుగకుండా పౌరస్మృతిని రూపొందించాల్సి ఉంటుందని మంగళవారం ఆయన పీటీఐ వార్తా సంస్థతో చెప్పారు. 'ఉమ్మడి పౌరస్మృతి గురించి గత అక్టోబర్‌లో ప్రజాభిప్రాయాన్ని కోరగా దాదాపు 50 వేల సూచనలు వచ్చాయి. వాటి పరిశీలన జనవరిలో ప్రారంభిస్తాం. ఒకవేళ ఉమ్మడి పౌరస్మృతి సాధ్యం కాకపోతే.. మతపరమైన కుటుంబ చట్టాలకు సవరణలు సూచిస్తాం. అవసరమైన మేరకు హిందూ, ముస్లిం, క్రిస్టియన్, పార్సీ చట్టాల్లో మార్పులను సూచించడమే ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం' అని జస్టిస్ చౌహాన్ తెలిపారు. ఇప్పటివరకు ఏ నిర్ణయం తీసుకోలేదని, రాజ్యాంగ నిబంధనలకు లోబడే ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తామని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాల్లోని పలు తెగలతోపాటు దేశంలోని వివిధ తరగతులకు రాజ్యాంగం మినహాయింపులు ఇచ్చిందని, సివిల్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లలో కూడా మినహాయింపులు ఉన్నందువల్ల.. వాటిని పక్కనపెట్టలేమన ఆయన వివరించారు. ట్రిపుల్ తలాఖ్ అంశం సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున ఆ అంశంలో తాము కల్పించుకోలేమని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాను ఎప్పుడు ఇవ్వాలనేది తన ఇష్టమని, 30 ఆగస్టు 2018ను గడువుగా తనకు తాను నిర్దేశించుకున్నానని ఆయన చెప్పారు.

ట్విట్టర్‌లో దూసుకెళ్తున్న కోహ్లీ

ఫాలోవర్స్ పెరుగుదలలో మోదీని అధిగమించిన విరాట్



న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ట్విట్టర్‌లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లీ దూసుకెళ్తున్నాడు. 2017 ఏడాదికి సంబంధించి ట్విట్టర్‌లో ప్రధాని నరేంద్రమోదీని అనుసరించే వారిలో పెరుగుదలను కోహ్లీ అధిగమించారని ఒక వెబ్‌సైట్ పేర్కొంది. ప్రధానిని అనుసరిస్తున్నవారి సంఖ్య 2016లో 2.46 కోట్లు ఉండగా.. 2017 డిసెంబర్ 4 నాటికి 52 శాతం పెరిగి 3.75 కోట్లకు చేరుకున్నది. అదేవిధంగా కోహ్లీని అనుసరిస్తున్నవారి సంఖ్య గతేడాది చివరినాటికి 1.29 కోట్లు కాగా, 61 శాతం పెరిగి ప్రస్తుతం 2.08 కోట్లకు చేరుకున్నది. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను అనుసరిస్తున్నవారిలో పెరుగుదల 56 శాతం ఉన్నది. సచిన్, కోహ్లీలు భారతీయ ఖాతాల్లో టాప్ 10లో చేరడం ఇదే తొలిసారి. ఈ జాబితాలో బాలీవుడ్ నటులు వెనుకబడిపోయారు. 2017 ఏడాదికి సంబంధించి.. ఇండియా-పాకిస్థాన్ ఐసీసీ చాంపియన్ ట్రోఫీ-2017 ఫైనల్ మ్యాచ్‌పై అత్యధికంగా 10.8 లక్షల ట్వీట్లు పోస్ట్ కాగా, తర్వాతి స్థానాల్లో జీఎస్టీ, ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు తీర్పులపై ఎక్కువ ట్వీట్లు నమోదయ్యాయి.

విశాల్ నామినేషన్ తిరస్కృతి.. ఆమోదం!



చెన్నై, డిసెంబర్ 5: తమిళనాడులోని ఆర్కేనగర్ ఉప ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో మంగళవారం పలు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్నికల బరిలోకి దిగిన నటుడు విశాల్ నామినేషన్ పత్రాలను తిరస్కరిస్తున్నట్టు తొలుత ప్రకటించిన ఎన్నికల కమిషన్ కొద్దిసేపటికి ఆమోదించినట్టు తెలిపింది. మరో అభ్యర్థి, మాజీ ముఖ్యమంత్రి జయలలిత మేనకోడలు దీపా జయకుమార్ నామినేషన్‌ను ఈసీ తిరస్కరించింది. జయలలిత మృతితో ఖాళీ అయిన ఈ స్థానానికి ఈ నెల 21న ఎన్నిక జరుగనుంది. విశాల్ పేరును ప్రతిపాదించిన ఒక మహిళ తన ప్రమేయం లేకుండానే తన పేరును నామినేషన్ పత్రాలపై రాశారని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో విశాల్ నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్టు రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. కొద్దిసేపటికి ఒక వ్యక్తితో విశాల్ జరిపిన ఫోన్ సంభాషణ రికార్డింగ్‌ను ఎన్నికల అధికారికి వినిపించడంతో తిరిగి ఆయన నామినేషన్‌ను ఆమోదిస్తున్నట్టు తెలిపారు. తన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన సదరు మహిళకు చెందిన బంధువుతో మాట్లాడిన ఫోన్ సంభాషణను విశాల్ వినిపించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆ మహిళ వద్దకు వెళ్లి విశాల్ నామినేషన్ పత్రాలపై సంతకం చేయలేదని పేర్కొంటూ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయాలని బెదిరించారని ఆమె బంధువు తెలిపారు. ఈ ఫోన్ సంభాషణ అంతా నిజమేనని విశాల్ మీడియాకు చెప్పారు. ఇది విన్న తరువాతనే ఈసీ తన నామినేషన్‌ను అనుమతించిందని తెలిపారు. ఇక దీపా జయకుమార్ తన నామినేషన్ పత్రాలతోపాటు దాఖలు చేసిన తన ఆస్తులకు సంబంధించిన అఫిడవిట్ అసమగ్రంగా ఉందని ఎన్నికల కమిషన్ తెలిపింది. అనేకచోట్ల ఖాళీలు ఉండటంతో ఆమె నామినేషన్‌ను తిరస్కరించామని పేర్కొంది. మొత్తం 145 మంది ప్రస్తుతం నామినేషన్లు వేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈ నెల 7తో ముగుస్తుంది.

2జీ స్పెక్ట్రం కుంభకోణంపై

21న కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: 2జీ స్పెక్ట్రమ్ లైసెన్స్‌ల కేటాయింపు కుంభకోణానికి సంబంధించిన కేసు తీర్పును ఈ నెల 21న ఉదయం 10.30 గంటలకు వెల్లడించనున్నట్టు పాటియాలా హౌస్ కోర్టు మంగళవారం ప్రకటించింది. ఈ కేసులో టెలికంశాఖ మాజీ మంత్రి ఏ రాజా, డీఎంకే ఎంపీ కనిమొళి, రిలయన్స్ అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ (ఆర్‌ఏడీఏజీ) అధికారులు, యునీటెక్ లిమిటెడ్, డీబీ రియాలిటీతోపాటు మరికొందరు నిందితులుగా ఉన్నారు. ప్రత్యేక న్యాయమూర్తి ఓపీ సైనీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన విచారణకు రాజా, కనిమొళితోపాటు నిందితులంతా హాజరయ్యారు. ఈ కేసులో కోర్టు తీర్పు ఎలా వస్తుందని మీడియా ప్రతినిధులు రాజాను ప్రశ్నించగా.. తనకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉన్నదన్నారు. 'వేచిచూద్దాం. నేను జడ్జిని కాదు. చట్టాన్ని గౌరవించే పౌరుణ్ణి. విచారణను ఎదుర్కొంటున్నాను. నాకు న్యాయవ్యవస్థ మీద నమ్మకం ఉన్నది' అని నవ్వుతూ చెప్పారు. తాను ఏమి ఊహించుకుంటున్నానో అదే డిసెంబర్ 21న జరుగనున్నదని కోర్టు బయట కనిమొళి మీడియాతో తెలిపారు. 'నా ముఖం చూసి చెప్పండి.. నేను విచారంగా కనిపిస్తున్నానా?' అని మీడియా ప్రతినిధులను ఆమె అడిగారు. 2జీ లైసెన్సులను టెలికం ఆపరేటర్లకు అడ్డగోలుగా కేటాయించడంవల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.1.76 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని కాగ్ మాజీ అధిపతి వినోద్‌రాయ్ స్పష్టం చేశారు. నేపథ్యం ఇదీ.. 2జీ స్పెక్ట్రం కేటాయింపులపై మొత్తం మూడు కేసులు నమోదయ్యాయి. ఇందులో రెండు సీబీఐ నమోదు చేయగా.. మూడోది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదు చేసింది. ఆరేండ్ల కిందట సీబీఐ మొదటి చార్జిషీట్ దాఖలు చేయడంతో ఈ కేసు విచారణ ప్రారంభమైంది. మొదటి కేసులో రాజా, కనిమొళితోపాటు నాటి టెలికంశాఖ కార్యదర్శి సిద్ధార్థ బెహుర, రాజా ప్రైవేటు సెక్రటరీ ఆర్కే చందోలియా, స్వాన్ టెలికాం ప్రమోటర్స్ షాహిద్ ఉస్మాన్ బల్వా, వినోద్ గోయెంకా, యునీటెక్ లిమిటెడ్ ఎండీ సంజీవ్ చంద్ర, ఆర్‌ఏడీఏజీకు చెందిన గౌతమ్ దోషి, సురేంద్ర పిపర, హరి నాయర్, కుసెగావ్ ఫ్రూట్స్ అండ్ వెజిటెబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఆసిఫ్ బల్వా,




2జీ స్పెక్ట్రం కేసు నిందితులు కనిమొళి, ఏ రాజా

రాజీవ్ అగర్వాల్, కలైంజ్ఞర్ టీవీ డైరెక్టర్ శరత్‌కుమార్, బాలీవుడ్ నిర్మాత కరీం మొరానీ నిందితులుగా ఉన్నారు. ఈ 14 మంది వ్యక్తులతోపాటు స్వాన్ టెలికాం ప్రైవేట్ లిమిటెడ్(ఎస్టీపీఎల్), రిలయన్స్ టెలికమ్ లిమిటెడ్, యునీటెక్ వైర్‌లెస్ (తమిళనాడు) లిమిటెడ్ కంపెనీలపై సీబీఐ అభియోగాలు మోపింది. 122 లైసెన్సులను ఇవ్వడం ద్వారా రూ.30,984 కోట్ల నష్టం వాటిల్లినట్టు సీబీఐ చార్జిషీట్‌లో తెలిపింది. అనంతరం ఆర్‌ఏడీఏజీ చైర్మన్ అనిల్ అంబానీ, ఆయన సతీమణి టీనా అంబానీ, కార్పొరెట్ లాబీయిస్ట్ నీరా రాడియాతోపాటు 154 మంది సాక్షుల వాంగ్మూలాలను సుప్రీంకోర్టు రికార్డు చేసింది. ఈ కేసులో నిందితులకు కోర్టు ఆరు నెలల నుంచి జీవితఖైదు విధించే అవకాశాలు ఉన్నాయి. సీబీఐ రెండో కేసులో.. ఎస్సార్ గ్రూప్ ప్రమోటర్లు రవి రూయా, అన్షుమన్ రూయా, లూప్ టెలికమ్ ప్రమోటర్లు కిరణ్ ఖైతాన్, ఆమె భర్త ఐపీ ఖైతాన్, ఎస్సార్ గ్రూప్ డైరెక్టర్ (స్ట్రాటజీ అండ్ ప్లానింగ్) వికాస్ సరఫ్‌తోపాటు లూప్ టెలికం లిమిటెడ్, లూప్ మొబైల్ ఇండియా లిమిటెడ్, ఎస్సార్ టెలీ హోల్డింగ్ లిమిటెడ్ (ఈటీహెచ్‌ఎల్) కంపెనీలను నిందితుల జాబితాలో చేర్చారు. మూడో కేసు విషయానికి వస్తే.. ఏప్రిల్ 2014న 19 మందిపై ఈడీ చార్జిషీట్ నమోదు చేసింది. డీఎంకే పార్టీకి చెందిన కలైంజ్ఞర్ టీవీలో ఎస్టీపీఎల్ కంపెనీ రూ.200 కోట్ల పెట్టుబడులు పెట్టిన కేసులో డీఎంకే అధినేత కరుణానిధి భార్య దయాళు అమ్మాళ్ పేరును ఈడీ చార్జిషీట్‌లో చేర్చింది. మనీలాండరింగ్ ప్రివెన్షన్ యాక్టు కింద ఈడీ తన తుది నివేదికలో మొత్తం 10మంది వ్యక్తులను, 9 కంపెనీలను నిందితుల జాబితాలో చేర్చింది.

2019 వరకూ వాయిదా కుదురదు

- అయోధ్య కేసుపై సుప్రీం కోర్టులో హైడ్రామా
- వచ్చే లోక్‌సభ ఎన్నికలు జరిగే వరకూ విచారణ వాయిదా వేయాలన్న న్యాయవాదులు
- ఈలోపే తీర్పు వస్తే తీవ్ర పరిణామాలుంటాయని వెల్లడి
- విస్తృత ధర్మాసనానికి కేసును అప్పగించాలని విజ్ఞప్తి
- ససేమిరా అన్న ధర్మాసనం
- ఫిబ్రవరి 8న విచారణ జరుగుతుందని స్పష్టీకరణ



న్యూఢిల్లీ, డిసెంబర్ 5: అయోధ్య వివాదంపై సుప్రీంకోర్టులో మంగళవారం హైడ్రామా నడిచింది. కేసు విచారణను 2019 లోక్‌సభ ఎన్నికలు ముగిసేంత వరకూ వాయిదా వేయాలని, ఐదుగురు లేదా ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి విచారణ బాధ్యతను అప్పగించాలని పలువురు సీనియర్ న్యాయవాదులు తీవ్ర ఒత్తిడి చేశారు. వారు వ్యవహరించిన తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర దిగ్భ్రాంతిని, ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. ఈ కేసుపై విచారణ వచ్చే ఫిబ్రవరి 8న జరుగుతుందని స్పష్టం చేసింది. అయోధ్యలోని వివాదాస్పద స్థలంలో ఉన్న బాబ్రీ మసీదును కూల్చివేసి 25 ఏండ్లు గడుస్తున్న నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా దాఖలపైన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ కేసు ఎంతో సున్నితమైనదని, దేశ రాజకీయ, సెక్యులర్ జీవనంపై ప్రభావం చూపుతుందని, అందువల్ల విచారణను ఐదుగురు లేదా ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి అప్పగించాలని కపిల్ సిబల్, రాజీవ్ ధవన్‌తో పాటు పలువురు న్యాయవాదులు చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన ధర్మాసనం కేసు విచారణను ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది.

14 పిటిషన్లు: అయోధ్య అంశంలో అలహాబాద్ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మొత్తం 14 పిటిషన్లు దాఖలయ్యాయి. అయోధ్యలోని వివాదాస్పద స్థలాన్ని సున్నీ వక్ఫ్‌బోర్డు, నిర్మోహి అఖాడా, రామ్ లల్లా సంస్థలకు సమానంగా విభజించాలని అలహాబాద్ హైకోర్టు 2010లో తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టులో మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా ధర్మాసనం రామ్‌లల్లా సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్‌ను తన వాదనలు వినిపించాలని పేర్కొంది. అయితే సున్నీ వక్ఫ్ బోర్డు, బాబ్రీ మసీదు కార్యాచరణ కమిటీకి చెందిన న్యాయవాదులు తాము కేసు విచారణ నుండి వాకౌట్ చేస్తామన్నారు. కేసు విచారణను విస్తృత ధర్మాసనానికి నివేదించాలన్న వారి విజ్ఞప్తిని చీఫ్ జస్టిస్ 'నో.. నో..' అంటూ తిరస్కరించారు. ఈ కేసులో ఏ నిర్ణయం తీసుకున్నా అనేక తీవ్రమైన పరిణామాలు ఉత్పన్నమవుతాయని, అందువల్ల కేసును రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని సున్నీ వక్ఫ్‌బోర్డుకు ప్రాతినిధ్యం వహించిన కపిల్ సిబల్ కోరారు. 'నో.. నో.. అనకండి.. దయచేసి రాబోయే పరిణామాలను దృష్టిలో ఉంచుకోండి' అని సిబల్ విజ్ఞప్తిచేశారు. 'కేసును 2019 జూలైకి వాయిదా వేయండి, తర్వాత ఎలాంటి వాయిదాలనూ కోరబోము. న్యాయం జరుగడమే కాదు. అది అమలు కావాలి' అని సిబల్ చెప్పారు. దీనిపై తీవ్ర దిగ్భ్రాంతిని, ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసిన ధర్మాసనం 'ఇదేం విజ్ఞప్తి? 2019 జూలైకి ముందు విచారణ జరుగొద్దా? అని ప్రశ్నించింది. దీనిపై మరో న్యాయవాది దుష్యంత్ దవే స్పందిస్తూ ఈ కేసు విచారణకు అంత తొందరేమొచ్చిందని ప్రశ్నించారు. రామ మందిరం అంశం బీజేపీ ఎన్నికల ప్రణాళికలో భాగమని చెప్పారు. ఈ వాదనను ధర్మాసనం తిప్పికొడుతూ 'గత ఏడేండ్లలో విచారణ జరుగలేదు కాబట్టి ఇక ఎప్పుడూ జరుగొద్దని చెప్తున్నారా?' అని ప్రశ్నించింది. దీనికి సిబల్ సమాధానమిస్తూ, ఈ కేసుకు సంబంధించిన పత్రాలు 19వేలకు పైగా ఉన్నాయని, వాటిని కోర్టు రిజిస్ట్రీ తమకు రెండు డిస్క్‌లుగా అందించిందని చెప్పారు. అలహాబాద్ హైకోర్టు 781 తీర్పుల ఆధారంగా తన తీర్పును వెల్లడించిందని, వాటన్నింటినీ సంకలనం చేయాల్సి ఉందని చెప్పారు. ఈ వాదనను అదనపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ వ్యతిరేకించారు. విజ్ఞప్తులు సంపూర్ణంగా లేకుండా కేసులను ఎలా సిద్ధంచేస్తారని, తమకు మరికొంత సమయం కావాలని సిబల్ కోరారు. ఈ కేసు విచారణకు విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని న్యాయవాది దుష్యంత్ దవే కోరారు. మసీదులు ఇస్లాం మతంలో భాగమని ఒక తీర్పు ఉన్న నేపథ్యంలో ప్రస్తుత కేసు కూడా ఒకమసీదుకు సంబంధించినదైనందున ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ కేసును విచారించరాదని వివరించారు. అయినప్పటికీ ధర్మాసనం ససేమిరా అంటూ విచారణను వచ్చే ఫిబ్రవరి 8వ తేదీకి వాయిదా వేసింది.

రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలి

నేడు బాబ్రీ ఘటన దినం నేపథ్యంలో కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: బాబ్రీ మసీదు కూల్చివేత జరిగి 25 ఏండ్లు అయిన సందర్భంగా బుధవారం దేశంలో ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కేంద్రం హెచ్చరించింది. 1992 డిసెంబర్ 6 తేదీన ఉత్తరప్రదేశ్‌లో బాబ్రీ మసీదు కూల్చివేత జరిగిన తరువాత దేశంలో పలు చోట్ల అల్లర్లు చెలరేగి వందల మంది మరణించారు. అప్పటినుంచి ప్రతి ఏడాది ఈ రోజున కొన్ని వర్గాలు ప్రదర్శనలు, నిరసనలు, ఆందోళనలకు దిగుతుండటంతో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రభుత్వం జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నది. అదేవిధంగా ఈసారి కూడా సమస్యాత్మక ప్రాంతాలతోపాటు, మత ప్రదేశాలు, మార్కెట్లు, రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లల్లో అదనపు భద్రతాదళాలను వినియోగించి పెద్ద ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేయాలని, మత సామరస్యం దెబ్బతినకుండా చూడాలని కేంద్ర హోంశాఖ సూచించింది.

పంచాయతీ ధ్రువపత్రాలు పౌరసత్వాన్ని రుజువు చేయలేవు: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: సరైన ఆధారాలు లేకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జారీచేసే ధ్రువపత్రాలనే పౌరసత్వానికి ఆధారంగా పరిగణించలేమని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టంచేసింది. జస్టిస్ రాజన్ గొగోయ్, జస్టిస్ ఆర్‌ఎఫ్ నారిమన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది. పౌరసత్వం కోసం పంచాయతీ జారీచేసిన ధ్రువపత్రాలు చెల్లవని అంతకుముందు గౌహతి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారణ జరిపింది. సదరు వ్యక్తి కుటుంబ సంబంధాల గురించి పూర్తి ఆధారాలు ఉన్నప్పుడే పంచాయతీ ధ్రువపత్రాలు చెల్లుతాయని స్పష్టంచేసింది. అక్రమ వలసదారులను గుర్తించడానికి అసోంలో జాతీయ పౌరసత్వ రిజిస్టర్ (ఎన్‌ఆర్‌సీ) నవీకరణ చేపడుతున్నారు. మొత్తం 3.29 కోట్ల దరఖాస్తుల్లో 48లక్షల దరఖాస్తులు పంచాయతీ ధ్రువపత్రాల ఆధారంగా వచ్చినవే.




జయ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న సీఎం పళనిస్వామి, డిప్యూటీ సీఎం ఓపీఎస్

జయకు ఘన నివాళి

సమాధి వరకు మౌన ప్రదర్శన నిర్వహించిన ఓపీఎస్, ఈపీఎస్

చెన్నై: తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత మొదటి వర్ధంతి సందర్భంగా ఏఐఏడీఎంకే నాయకులు ఆమెకు ఘన నివాళులు అర్పించారు. పార్టీ సమన్వయకర్త, ఉపముఖ్యమంత్రి ఓ పన్నీర్‌సెల్వం (ఓపీఎస్), సహ సమన్వయకర్త, ముఖ్యమంత్రి ఇ పళనిస్వామి (ఈపీఎస్) చెన్నై మెరీనా బీచ్‌లోని జయ సమాధి వరకు వేల మంది కార్యకర్తలతో కలిసి మౌన ప్రదర్శనను నిర్వహించారు. నల్లని చొక్కాలు ధరించిన ఓపీఎస్, ఈపీఎస్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. ఓపీఎస్, ఈపీఎస్‌లు జయ సమాధి వద్ద నివాళులు అర్పించారు. తర్వాత పన్నీర్‌సెల్వం కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఏఐఏడీఎంకే బహిష్కృత నేత టీటీవీ దినకరన్.. తన వర్గం నాయకులతో కలిసి జయ సమాధి వద్ద అంజలి ఘటించారు.

'ప్రశ్నించినందుకే అనర్హత వేటు'



న్యూఢిల్లీ: తన రాజ్యసభ సభ్యత్వంపై చైర్మన్ ఎం వెంకయ్య నాయుడు అనర్హత వేటు వేయడంపట్ల జేడీయూ చీలిక నేత శరద్‌యాదవ్ మంగళవారం స్పందించారు. నితీశ్‌కుమార్, బీజేపీల అప్రజాస్వామిక పోకడలను ప్రశ్నించినందుకు తనకు లభించిన ప్రతిఫలమని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తన పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టంచేశారు. మహాకూటమి నుంచి వైదొలిగి, ఎన్డీయేలో చేరాలనే నిర్ణయాన్ని నితీశ్‌కుమార్ ఏకపక్షంగా తీసుకున్నారని, జేడీయూ కేవలం నితీశ్ పార్టీ మాత్రమే కాదని తనది కూడా అని యాదవ్ చెప్పారు. ఈ విషయంపై సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్పందిస్తూ.. అనర్హత పిటిషన్‌పై ఇంత వేగంగా చర్యలు తీసుకోవడం సందేహంగా ఉందన్నారు.

మహారాష్ట్రలో యశ్వంత్‌సిన్హా నిరసన

విడుదల చేసినా పోలీసుగ్రౌండ్ వీడని బీజేపీ సీనియర్ నేత

ముంబై: రైతుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని మహారాష్ట్రలోని అకోలాలో నిరసన చేపట్టిన బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా.. మంగళవారం కూడా దానిని కొనసాగించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న 250 మంది రైతులతో సహా సిన్హాను అరెస్టు చేసి పోలీసు గ్రౌండ్‌కు తరలించారు. సోమవారం రాత్రే వారిని విడుదల చేసినప్పటికీ సిన్హా సహా రైతులందరూ అక్కడే బస చేశారు. ఈ సందర్భంగా సిన్హా మాట్లాడుతూ రైతుల డిమాండ్లు నెరవేర్చే వరకు నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాగా సిన్హాను అరెస్టును ఖండించిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఆయనకు తమ మద్దతు తెలుపుతున్నట్లు వేర్వేరుగా ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

ఓఖీ కలకలం

- అనూహ్యంగా దిశ మార్చుకున్న తుఫాన్
- సూరత్‌లో తీరాన్ని తాకే అవకాశం
- ముంబైని ముంచెత్తుతున్న భారీ వర్షాలు
- అప్రమత్తమైన ప్రభుత్వం.. రంగంలోకి ఆర్మీ, నేవీ
- 39కి చేరిన మృతుల సంఖ్య.. 167మంది గల్లంతు



ఓఖీ కారణంగా ముంబైలో భీతావహంగా మారిన సముద్రం



ముంబై, డిసెంబర్ 5: ఓఖీ తుఫాన్ అనూహ్యంగా మారింది. తన దిశను మార్చుకుని గుజరాత్ తీరం వైపు దూసుకెళ్తున్నది. ప్రస్తుతం సూరత్‌కు 390 కిలోమీటర్ల దూరంలో తుఫాన్ కేంద్రీకృతమై ఉన్నది. ఉత్తర దిశగా అది కదులుతున్నదని, మంగళవారం అర్ధరాత్రి సూరత్ సమీపంలో తీరాన్ని దాటవచ్చని వాతావరణశాఖ అంచనా వేస్తున్నది. నవంబర్ 30న బంగాళాఖాతంలో వాయుగుండంగా మొదలైన ఓఖీ తుఫాన్ అరేబియా సముద్రంలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో తమిళనాడు, కేరళ రాష్ట్రాలను కుదిపేసింది. డిసెంబర్ 2న లక్షద్వీప్ వద్ద తుఫాన్ తీరం దాటుతుందని భావించినా ఎప్పటికప్పుడు తన దిశను మార్చుకుంటూ ఓఖీ పలు రాష్ట్రాలను వణికిస్తున్నది. దీని కారణంగా ముంబై, గోవాలను వర్షాలు ముంచెత్తాయి. తుఫాన్ హెచ్చరికలపై అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం, గుజరాత్ తీరంలో సైన్యాన్ని, నౌకాదళాన్ని రంగంలోకి దింపింది. తుఫాన్ కారణంగా పలు రాష్ట్రాల్లో మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ట్విట్టర్‌లో తెలిపారు. ప్రభుత్వ విభాగాలతో కలిసి ప్రజలకు సహాయపడాల్సిందిగా బీజేపీ కార్యకర్తల్ని మోదీ కోరారు. ఓఖీ తుఫాన్ కారణంగా ఇప్పటివరకు తమిళనాడులో 10మంది, కేరళలో 29మంది మృతిచెందినట్లు కేంద్రం ప్రకటించింది. పలు రాష్ట్రాల్లో 167మంది మత్స్యకారులు గల్లంతయ్యారని తెలిపింది.

ముంబైని ముంచెత్తిన వర్షాలు

ఓఖీ తుఫాన్ కారణంగా ముంబై నగరాన్ని వర్షాలు ముంచెత్తాయి. సోమవారం రాత్రి నుంచే వర్షాలు మొదలవడంతో పలు జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. భారీ వర్షాలతో ముంబై-పుణె రహదారిపై రాకపోకలు మందగించాయి. రానున్న 48 గంటల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. గోవా ఉత్తర ప్రాంతంపై ఓఖీ తీవ్ర ప్రభావం చూపింది. ప్రాణనష్టం ఏదీ సంభవించనప్పటికీ, మోర్జిం, అరంబోల్, కండోలిం, కలంగూట్ బీచ్‌లలోని దుకాణాలు, రెస్టారెంట్లు దెబ్బతిన్నాయి. 250కి పైగా కుటీరాలు ధ్వంసమయ్యాయని అధికారులు నిర్ధారించారు.

గుజరాత్ ఎన్నికల ప్రచారంపై నీళ్లు

గుజరాత్ ఎన్నికల ప్రచారంపై ఓఖీ తుఫాన్ నీళ్లుచల్లింది. గుజరాత్ తీరంలో కేంద్రీకృతమైన తుఫాన్ కారణంగా సూరత్, సౌరాష్ట్ర ప్రాంతాలతోపాటు వల్సాడ్, నవసారి, భరూచ్, దాంగ్, తాపి, అమ్రేలి, గిర్‌సోనత్, భావనగర్ జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. దీని కారణంగా పలుచోట్ల ఎన్నికల ప్రచార ర్యాలీలు, బహిరంగ సభల్ని అధికారులు రద్దు చేశారు. మోర్బీ, ధ్రాంగధ్ర,సురేంద్రనగర్‌లో కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ పర్యటన రద్దవగా, సౌరాష్ట్రలోని రాజులా, మహువా, సిహోర్‌లో జరుగాల్సిన బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా ప్రచార సభల్ని కూడా నేతలు వాయిదా వేశారు. మరోవైపు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనే కార్యకర్తలు పార్టీ గుర్తులేవీ ధరించవద్దని బీజేపీ సూచించింది.

మత్స్యకారుల కోసం 'ఆపరేషన్ సినర్జీ'

ఓఖీ తుఫాన్ కారణంగా ప్రమాదంలో చిక్కుకున్న మత్స్యకారుల్ని రక్షించేందుకు నౌకదళం, వాయుసేన బృందాలు, ఆయా రాష్ట్రాల మత్స్యశాఖలు సంయుక్తంగా 'ఆపరేషన్ సినర్జీ' చేపట్టాయి. దీని ద్వారా కన్యాకుమారి తీరం నుంచి గుజరాత్ తీరం వరకు 556మంది మత్స్యకారుల్ని సురక్షితంగా తీరానికి తీసుకువచ్చారు. కేరళలోని తిరువనంతపురం సమీపంలో నవంబర్ 29న సముద్రంలోకి వెళ్లిన 292మంది మత్స్యకారుల్లో 200మందిని అధికారులు రక్షించారు. మిగిలిన 92మంది ఆచూకీ ఇప్పటివరకు లభ్యంకాలేదు. గాలింపును మరింత త

మెట్రోకు ప్రజాదరణ సూపర్

స్టేషన్లలో అన్ని సౌకర్యాలు కల్పించాలి
జూన్1 నాటికి ఐటీ కారిడార్‌లో పనులు పూర్తిచేయాలి
అమీర్‌పేట-హైటెక్‌సిటీ మార్గంపై ప్రత్యేక శ్రద్ధ ■ మెట్రోరైలుపై సమీక్షలో మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

మెట్రో రైలును ప్రజలు ఆదరించిన తీరు ప్రోత్సాహక రంగా ఉన్నదని, ప్రయాణికులు క్రమశిక్షణ ప్రదర్శిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఐటీ, పురపాలకశాఖల మంత్రి కే తారకరామారావు పేర్కొన్నారు. జూన్1వ తేదీని డెడ్‌లైన్‌గా విధించుకొని ఐటీ కారిడార్‌లో మెట్రో నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికశాతం మందికి ఉపయోగపడే అమీర్‌పేట-హైటెక్ సిటీ మార్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మెట్రోరైలు ప్రారంభమై వారం రోజులు పూర్తయిన సందర్భంగా మంగళవారం బేగంపేట క్యాంపు కార్యాలయంలో హెచ్‌ఎంఆర్‌ఎల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పార్కింగ్ సౌకర్యాలు, ఫుట్‌పాత్‌ల నిర్మాణం, ఇతర సౌకర్యాల ఏర్పాటుపై చర్చించారు. స్టేషన్ల వద్ద పార్కింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, వాటి గురించి ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. మెట్రోకు భారీ స్పందన వస్తున్న నేపథ్యంలో రైళ్ల సంఖ్యను పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. స్మార్ట్‌కార్డుల వినియోగం, ప్రయోజనాల గురించి ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, ఈ మేరకు ప్రచారం చేయాలని సూచించారు. మెట్రో ఫీడర్ల రూట్లలో మరిన్ని బస్సులను ఏర్పాటు చేసేలా ఆర్టీసీ అధికారులతో చర్చించాలన్నారు. కట్టుదిట్టమైన భద్రతలో భాగంగా అవసరమైన మేరకు పోలీస్ శాఖ సహకారం తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వస్తున్న ఫీడ్‌బ్యాక్ మేరకు తక్షణమే మెట్రో స్టేషన్లలో తాగునీరు, టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలన్నారు. అంచనాలకు మించి మెట్రోను ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. హెచ్‌ఎంఆర్‌ఎల్ అధికారులు మాట్లాడుతూ.. ఫిబ్రవరి నాటికి ప్రయాణికుల సంఖ్యను బట్టి రైళ్ల సంఖ్యను పెంచుతామని మంత్రికి తెలియజేశారు. కార్యక్రమంలో మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బేగంపేట క్యాంపు కార్యాలయంలో మెట్రోరైలుపై సమీక్షిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి తదితరులు

మెట్రోతో జతకట్టిన ఉబర్

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: నగరంలో కారు ప్రయాణాన్ని సులభతరం చేసిన ఉబర్ సంస్థ.. హైదరాబాద్ మెట్రో రైలుతో జత కట్టింది. మెట్రోరైలు ప్రయాణికులను గమ్యస్థానం వరకు చేర్చేందుకు అంగీకరించింది. ఈ మేరకు మంగళవారం ఉబర్ సంస్థ ఓ పత్రికా ప్రకటన విడుదల చేసింది. మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి తొలి సేవలను అందిస్తామని, దశలవారీగా నగరంలోని ఇతర ప్రాంతాలకు ఈ సౌకర్యాన్ని విస్తరిస్తామని ప్రకటించింది. మొదటి, చివరి మైలును అనుసంధానం చేయడం వల్ల మెట్రో ప్రయాణికుల రవాణా సమయం తగ్గుతుందని ఉబర్ తెలిపింది. పార్కింగ్‌కు డిమాండ్, నగరంలో రద్దీ తగ్గుముఖం పడుతుందని వెల్లడించింది. ఉబర్ తెలుగు రాష్ట్రాల జీఎం దీపక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులను మొదటి, చివరి గమ్యస్థానాలకు చేర్చడానికి తీసుకున్న నిర్ణయం వల్ల.. మెట్రో వంటి ప్రజారవాణా వ్యవస్థను వినియోగించే వారి సంఖ్య పెరుగుతుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. నగరాల్లో లభించే రవాణా వ్యవస్థకు మంచి భాగస్వామిగా ఉండాలన్నదే ఉబర్ ప్రధాన లక్ష్యమన్నారు. ఫలితంగా రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ సమస్య తగ్గుతుందన్నారు. ప్రైవేట్ కార్ల వినియోగం గణనీయంగా తగ్గిపోతుందని తెలిపారు. ప్రయాణికులను బృందంగా తీసుకెళ్లే ఉబర్ పూల్, సమాయాన్ని ఆదా చేసే ఉబర్ మోటో వంటివి పట్టణాల్లో మారుతున్న రవాణా వ్యవస్థకు నిదర్శనమన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి విధానాలకే అధిక ఆదరణ ఉంటుందని అభిప్రాయపడ్డారు.

చదువుతో సతమతమవుతున్నాం.. బాల్యాన్ని కాపాడండి

మంత్రి కేటీఆర్‌కు తొమ్మిదో తరగతి విద్యార్థి ట్వీట్.. వెంటనే విద్యాశాఖమంత్రికి విన్నవించిన కేటీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: విద్యావ్యవస్థలోని పరిణామాలపై మంత్రి కేటీఆర్ మరోమారు స్పందించారు. గతంలో ఓ చిన్నారి రొట్టెముక్కతో స్కూళ్లో నిలబడిన ఫొటోను ట్వీట్‌చేసిన కేటీఆర్ ఇప్పుడు తొమ్మిదోతరగతి విద్యార్థి ట్వీట్‌కు అదేరీతిలో స్పందించారు. అభిజిత్ అనే విద్యార్థి 'చదువుతో సతమతమవుతున్నాం.. మా బాల్యాన్ని కాపాడండి' అంటూ మంత్రి కేటీఆర్‌కు ట్వీట్ చేశారు. 'సర్.. నాపేరు అభి. కేపీహెచ్‌బీలోని నారాయణ టెక్నో స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్నా. స్కూల్ టైమింగ్ ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు. దీనికి తోడుగా ఐఐటీ తల నొప్పి ఒకటి. సోమవారం ఉన్న ఐఐటీ ఓరియంటేషన్ క్లాసులు ఆదివారం ఆనందాన్ని చంపేస్తున్నాయి. మా బాల్యాన్ని కాపాడండి' అంటూ ట్వీట్ చేశారు. స్పందించిన మంత్రి కేటీఆర్.. 'ఈ విషయం చాలాకఠినమైనది అభి. ఈ అంశం నన్ను బాధిస్తున్నది. విషయాన్ని డిప్యూ టీ సీఎం శ్రీహరి గారి దృష్టికి తీసుకువెళ్తున్నా. త్వరితగతిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను' అని ట్వీట్ చేశారు.

1.50 లక్షల మెట్రో స్మార్ట్‌కార్డుల విక్రయం

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: అమ్మకాలు ప్రారంభించిన నాటి నుంచి మంగళవారం వరకు 1.50 లక్షల స్మార్ట్‌కార్డులు విక్రయించినట్టు మెట్రోరైలు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం 1.02 లక్షల మంది మెట్రోలో ప్రయాణించినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి, పూర్తి చేసిన మెట్రోరైలుకు నగరవాసుల తాకిడి పెరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఎల్బీనగర్ నుంచి జూబ్లీహిల్స్ వరకు మెట్రో రైలు పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని వివరించారు.

నగరంలో తగ్గిన విద్యుత్ వినియోగం

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: చలి తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో హైదరాబాద్‌లో విద్యుత్ వాడకం తగ్గినట్టు అధికారిక లెక్కలు చెప్తున్నాయి. సాధారణ రోజుల్లో నిత్యం సుమారు 2,150-2,300 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. మూడు రోజుల నుంచి తెల్లవారుజామున 2నుంచి 3 గంటల మధ్యలో 1,120 మెగావాట్లు, ఉదయం 9 నుంచి 11 గంటల వరకు 1,820 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తున్నారు. సాధరణ సమయంతో ప్రస్తుత పరిస్థితి పోలిస్తే విద్యుత్ డిమాండ్ తగ్గింది. వాతావరణంలో మార్పుతో విద్యుత్ వాడకాన్ని తగ్గిస్తున్నట్టు తెలుస్తున్నది. దీంతో విద్యుత్ సంస్థపై భారం తగ్గిందని అధికారులు పేర్కొంటున్నారు. జనవరి మొదటి వారం వరకు ఇదే పరిస్థితి ఉంటుందని విద్యుత్‌శాఖాధికారులు స్పష్టం చేస్తున్నారు. నాలుగు రోజులగా వరుసగా సరాసరి నిత్యం 41.86, 38.7, 37.2, 37.7 శాతం మిలియన్ యూనిట్ల చొప్పున విద్యుత్ వాడకం తగ్గుముఖం పట్టిందని అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.



వివరాలు వెల్లడిస్తున్న భరోసా ఇంచార్జి స్వాతిలక్రా

భరోసా కేంద్రంలో చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు

- అనుమతించిన హైకోర్టు
- పోక్సో యాక్ట్ మేరకు సౌకర్యాలు
- మరో నెలరోజుల్లో అందుబాటులోకి: భరోసా ఇంచార్జి స్వాతిలక్రా

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: అఘాయిత్యాలకు గురయ్యే పిల్లల కోసం భరోసా కేంద్రంలోనే ప్రత్యేక చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టును ఏర్పాటు చేస్తున్నట్టు హైదరాబాద్ నగర అదనపు పోలీస్ కమిషనర్, షీటీమ్స్, భరోసా ఇంచార్జి స్వాతి లక్రా తెలిపారు. మంగళవారం బషీర్‌బాగ్‌లోని పోలీస్ కంట్రోల్ రూంలో విలేకరులతో మాట్లాడారు. అఘాయిత్యాలకు గురయ్యే మహిళలు, పిల్లల కోసం 2016 మే 7న హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భరోసా కేంద్రం ఏర్పాటు చేశామని, బాధితులు నేరుగా వచ్చి ఫిర్యాదు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు 2,900 కేసులు నమోదయ్యాయని, బాధితులకు కౌన్సెలింగ్, న్యాయ, వైద్యసేవలు అందిస్తూ అవసరమైనవారికి వసతి, పరిహారం ఇస్తూ నైపుణ్య శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. పిల్లలకు సంబంధించి పోక్సో చట్టం కింద 270 కేసులు వచ్చాయని, బాధితుల్లో 261 మంది బాలికలు కాగా, 9 మంది బాలురు ఉన్నారన్నారు. భరోసా కేంద్రం నిర్వహిస్తున్న హకా భవన్‌లోనే పోక్సో చట్టం-2012 నిబంధనల మేరకు కోర్టు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. కోర్టు ఏర్పాటు కోసం హైకోర్టుకు విన్నవించగా అంగీకరించి అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టును ఏర్పాటుచేసేందుకు అనుమతి ఇచ్చిందన్నారు. దీంతో పోక్సోచట్టం కింద నమోదయ్యే కేసుల్లో త్వరగా తీర్పులు వెలువడుతాయని చెప్పారు. ఈ కోర్టు చైల్డ్‌ఫ్రెండ్లీగా ఉంటుందన్నారు. కోర్టుహాల్‌తోపాటు న్యాయమూర్తికి ఒక గది, బాధిత పిల్లలు, వారి కుటుంబ సభ్యుల కోసం ఒక గది ఉంటాయన్నారు. మరో ప్రత్యేక గదిలో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు. అవసరమైతే బాధితులు కోర్టు హాల్‌లోకి రాకుండానే న్యాయమూర్తి వీడియో కన్ఫరెన్స్ ద్వారా స్టేట్‌మెంట్ తీసుకుంటారన్నారు. మరో నెల రోజుల్లో అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఇందుకు అయ్యే ఖర్చును హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ నుంచి చెల్లిస్తున్నామన్నారు. ఇలాంటి కోర్టు ఢిల్లీలో ఉన్నదని, అయితే అది కోర్టు ప్రాంగణంలో ఉన్నదని చెప్పారు. సౌకర్యాల కల్పనకు దేశ, విదేశాల్లో ఏర్పాటైన చిల్డ్రన్స్ కోర్టులను పరిశీలిస్తున్నామన్నారు. పిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని తెలిసినా పోలీసులకు ఫిర్యాదు చేయకుండా దాచిపెట్టే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం ఏర్పాటు చేస్తామని, బాధితులను గుర్తించి అండగా నిలిచేలా శిక్షణ ఇస్తామని చెప్పారు. భరోసా కేంద్రంలో నైపుణ్య శిక్షణను ఏర్పాటు చేస్తున్నామని, అందుకు ఎన్‌డీపీ ఏతో అవగాహన ఒప్పందం జరిగిందన్నారు. ఈ శిక్షణకు బాధితులతోపాటు ప్రభుత్వ సంస్థల్లో పని చేసే వారు కూడా రావచ్చన్నారు. కార్యక్రమంలో సీసీఎస్ డీసీపీ అవినాశ్ మహంతి, అదనపు డీసీపీ బారీ, షీటీమ్స్ ఏసీపీ కవిత, భరోసా సెంటర్ ఇంచార్జి కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఔన్నత్యం చాటుతాం

- తెలంగాణపై ప్రత్యేక డాక్యుమెంటరీ రూపకల్పన
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి
- మహాసభల ఏర్పాట్లను సమీక్షించిన మంత్రివర్గ ఉపసంఘం

మహాసభల నిర్వహణకు రూ.50 కోట్ల కేటాయింపు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: తెలుగు మహాసభలను యావత్ ప్రపంచం మెచ్చేలా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని డిప్యూ టీ సీఎం కడియం శ్రీహరి తెలిపారు. మహాసభలకోసం రూ.50 కోట్లు కేటాయించామని చెప్పారు. తెలంగాణ ఔన్నత్యాన్ని, ప్రజల జీవన సౌందర్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ మహాసభలను నిర్వహిస్తున్నామని వివరించారు. తెలంగాణ ఔన్నత్యంపై ఒక డాక్యుమెంటరీని రూపొందించాలని నిర్ణయించామని, ఇందుకు అవసరమైన నిధులను కేటాయించామని తెలిపారు. మహాసభల నిర్వహణకోసం ఏర్పాటుచేసిన మంత్రి వర్గ ఉపసంఘం మంగళవారం ఎల్బీ స్టేడియంలో సమావేశమైంది. కడియం శ్రీహరి, రోడ్లు-భవనాలు, శిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, తెలుగు మహాసభల కోర్ కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీల బాధ్యతలను ఈ సమావేశంలో చర్చించారు. ఆయా కమిటీలకు కేటాయించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించడంకోసం రూపొందించిన జాబ్‌జార్ట్‌ను మంత్రివర్గ ఉపసంఘం సమీక్షించిందని కడియం మీడియాతో చెప్పారు. మహాసభల వేదికల నిర్మాణం, ఏర్పాట్లను సమీక్షించామని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి, తెలుగు వర్సిటీ వీసీ ఎస్వీ సత్యనారాయణ, సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి బీ వెంకటేశం, సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, సాట్స్ చైర్మన్ ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, సాంస్కృతిక, పర్యాటకశాఖ కార్యదర్శి బీ వెంకటేశం తదితరులు

నిరంతర అధ్యయనం అవశ్యం

- తెలుగు యూనివర్సిటీ వీసీ ఎస్వీ సత్యనారాయణ
- ఆర్ట్స్‌కళాశాలలో ఓయూ సాహిత్యవేదిక ఆవిర్భావ సదస్సు



ఓయూలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ

ఉస్మానియా యూనివర్సిటీ: విద్యార్థులు నిరంతరం అధ్యయనాన్ని కొనసాగించాలని.. తద్వారానే నిర్విరామంగా సాహిత్య సృజన సాగుతుందని తెలుగు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ తెలిపారు. ఓయూ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఓయూ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ఆవిర్భావ సభతో పాటు 'వంద కలాలు, వంద గళాలకు స్వాగతం' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలని, 'హలో విద్యార్థి - చలో క్లాస్‌రూం' అనే నినాదానికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఓయూ తెలుగు శాఖాధ్యక్షుడు ప్రొఫెసర్ సూర్యధనుంజయ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, రచయిత అంపశయ్య నవీన్, కవి, గాయకుడు గోరటి వెంకన్న, అక్కిరాజు రమాపతిరావు, నిఖిలేశ్వర్, కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, పత్తిపాక మోహన్, జే చెన్నయ్య, సంగిశెట్టి శ్రీనివాస్, వేదిక కన్వీనర్ శివరాత్రి సుధాకర్, కోఆర్డినేటర్ బర్ల మహేందర్, కో కన్వీనర్లు ప్రతాప్, అమలశ్రీ, బత్తుల లింగయ్య, బోళ్ల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రతినిధుల రిజిస్ట్రేషన్ గడువు

- ప్రతినిధుల వసతి సదుపాయాలకు అన్ని ఏర్పాట్లు
- వివిధ సాహిత్య ప్రక్రియలపై కమిటీలు
- 62 మంది సాహిత్య ప్రముఖుల తోరణాలు ఏర్పాటు

హైదరాబాద్,నమస్తేతెలంగాణ: ప్రపంచ తెలుగు మహాసభల తేదీలు దగ్గర పడుతుండడంతో ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు వేగం పుంజుకొన్నాయి. ప్రతినిధుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మంగళవారం ముగిసింది. గడువు ముగిసే సమయానికి ఆన్‌లైన్ ద్వారా 2,611 మంది, రవీంద్రభారతి ప్రధాన కార్యాలయం ద్వారా 4293 మంది ప్రతినిధులు తమ పేర్లను నమోదు చేసుకొన్నారు. విదేశాల నుంచి 115మంది భాషాభిమానులు పేర్లను నమోదు చేసుకొన్నారు.

సాహిత్య కమిటీల ఏర్పాటు: తెలుగు మహాసభల్లో వివిధ సాహిత్య ప్రక్రియల కమిటీలను సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి ఏర్పాటు చేశారు.

పద్య కవిత కమిటీ: కోవెల సుప్రసన్నాచార్య, ఎల్లూరి శివారెడ్డి, అమరేశం రాజేశ్వర శర్మ, మసన చెన్నప్ప, అనుమాండ్ల భూమయ్య, ఎస్ శ్రీరంగాచార్యులు, గిరిజామనోహర్ బాబు, అయాచితం నటేశ్వరశర్మ, సంగనభట్ల నర్సయ్య, తిరునగిరి,

వచన కవిత కమిటీ: ఎన్ గోపి, అమ్మంగి వేణుగోపాల్, జూలూరు గౌరీశంకర్, ఎస్ రఘు, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, అనిశెట్టి రజిత, నెల్లుట్ల రమాదేవి, దాస్యం సేనాధిపతి, కందుకూరి శ్రీరాములు, నాళేశ్వరం శంకరం

కథాసాహిత్య కమిటీ: ముదిగంటి సుజాతారెడ్డి, బీఎస్ రాములు, కాలువ మల్లయ్య, సంగిశెట్టి శ్రీనివాస్, ఆడెపు లక్ష్మీపతి, దేవరాజు మహారాజు, సదానందశారద, అయోధ్యరెడ్డి, కేవీ నరేందర్, బీ మురళీధర్

నవలా సాహిత్య కమిటీ: అంపశయ్య నవీన్, పోల్కంపల్లి శాంతాదేవి, వసంతరావు దేశ్‌పాండే, కాసుల ప్రతాపరెడ్డి, రామా చంద్రమౌళి, దేవులపల్లి కృష్ణమూర్తి, శిరంశెట్టి కాంతారావు, పెద్దింటి అశోక్‌కుమార్

సాహిత్య విమర్శ కమిటీ: ఎస్వీ రామారావు, బన్న ఐలయ్య, గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తి, లక్ష్మణ చక్రవర్తి, వెలిదండ నిత్యానందరావు, జే చెన్నయ్య, తంగెడ కిషన్‌రావు, సూర్యధనుంజయ్, తూర్పు మల్లారెడ్డి, ఎం నారాయణశర్మ

62 మంది ప్రముఖుల తోరణాలు ఖరారు: మహాసభల సందర్భంగా తెలంగాణతోపాటు తెలుగు సాహిత్యంపైన చెరగని ముద్రవేసిన వారి పేర్లతో స్వాగత తోరణాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆ ప్రముఖుల జాబితా..

హాల చక్రవరి, పంప మహాకవి, మల్లియ రేచన, విద్యానాథుడు, ప్రతాపరుద్రుడు, పాల్కురికి సోమనాథుడు, బమ్మెర పోతన, గోన బుద్ధారెడ్డి, కవయిత్రి కుప్పాంబిక, గౌరన, మారన, మడికి సింగన, కొఱవి గోపరాజు, కామినేని మల్లారెడ్డి, సింహగిరి కృష్ణమాచార్యులు, సర్వజ్ఞ సింగభూపాలుడు, మరింగంటి సింగరాచార్యులు, అద్దంకి గంగాధర కవి, పొన్నగంటి తెలగన, చరిగొండ ధర్మన్న, ఏకామ్రనాథుడు, సారంగు తమ్మయ, సురభి మాధవరాయలు, ఎలకూచి బాలసరస్వతి, భక్త కవి రామదాసు, శేషప్ప కవి, వరకవి సిద్ధప్ప, రాకమచర్ల వేంకటదాసు, దున్నఈద్దాసు, గడ్డం రామదాసు, సురవరం ప్రతాపరెడ్డి, వట్టికోట ఆళ్వార్‌స్వామి, రావిచెట్టు రంగారావు, ప్రజాకవి కాళోజీ, ఒద్దిరాజు సోదరులు, బండారు అచ్చమాంబ, బూర్గుల రామకృష్ణారావు, పీవీ నరసింహారావు, దాశరథి కృష్ణమాచార్య, నెల్లూరు కేశవస్వామి, భాగ్యరెడ్డివర్మ, దాశరథి రంగాచార్య, మహాకవి సీ నారాయణరెడ్డి, బిరుదురాజు రామరాజు, పాకాల యశోదారెడ్డి, కవిత్రయం (నన్నయ్య, తిక్కన్న, ఎఱన్న), శ్రీనాథ మహాకవి, అల్లసాని పెద్దన, ప్రజాకవి వేమన, తిరుపతి వేంకటకవులు, అన్నమాచార్య, మహాకవి గురజాడ అప్పారావు, మహాకవి శ్రీశ్రీ, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా, గంగుల శాయిరెడ్డి, పల్లా దుర్గయ్య, వానమామలై వరదాచార్యులు, అరిగ రామస్వామి, దైదవేములపల్లి దేవేందర్, అలిశెట్టి ప్రభాకర్, మల్కిభరాముడు, గూడ అంజయ్య.

సున్నిత ప్రాంతాల్లో పటిష్ఠ నిఘా

- బాబ్రీ ఘటనకు నేటితో 25 ఏండ్లు
- అలర్ట్‌గా ఉండాలని కేంద్రంహెచ్చరిక
- అప్రమత్తమైన రాష్ట్ర పోలీసులు

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: బాబ్రీ ఘటనకు బుధవారంతో 25 ఏండ్లు పూర్తికావడంతో (డిసెంబర్ 6న) మరింత అప్రమత్తంగా ఉండాలని మంగళవారం కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. గత ఏడాది కంటే పడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభావిత జిల్లాల పోలీస్ అధికారులకు ప్రత్యేకంగా పలు సూచనలు చేశారు. హైదరాబాద్‌లో రెండు వర్గాల ప్రజలు తమ పద్ధతుల్లో ముమ్మరంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాలపై నిఘా పెట్టి, శాంతి భద్రతలకు విఘాతం కలుగుకండా చర్యలు తీసుకుంటున్నట్టు సీనియర్ పోలీస్ అధికారులు తెలిపారు. నిఘా వర్గాలు అందించిన సమాచారంతో ముఖ్యంగా హైదరాబాద్ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు పకడ్బందీగా చర్యలు చేపట్టారు. అన్నిప్రాంతాల్లో పోలీస్ బృందాలను మోహరించారు. అన్ని బస్తీల్లో గస్తీ నిర్వహిస్తున్నారు. పాతబస్తీలో ప్రభావం ఎక్కువగా ఉండడంతో మరింత నిఘా పెట్టారు. 60 సున్నిత ప్రాంతాలు, 15 అత్యంత సున్నిత ప్రాంతాలు ఉన్నట్టు గుర్తించిన పోలీసులు, భద్రతాపరంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, రెండు వర్గాల ప్రజలు నిర్వహించే కార్యక్రమాలపై నిఘా పెట్టారు. పాతబస్తీలో అదనపు డీసీపీ పర్యవేక్షణంలో ఎనిమిది మంది ఏసీపీలు, 30 మంది ఇన్‌స్పెక్టర్లు, 75 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లతోపాటు ప్రత్యేక పోలీస్ బలగాలను కూడా దింపినట్టు దక్షిణ మండలం డీసీపీ సత్యనారాయణ తెలిపారు.

వాణిజ్యబోర్డులపై తెలుగు తప్పనిసరి

- మిగతా భాషలతోపాటు తెలుగులోనూ పేరుండాలి
- ఒకట్రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రపంచ తెలుగు మహాసభలను పురస్కరించుకొని హైదరాబాద్ మహానగరంలో తెలుగుదనం ఉట్టిపడేలా అన్నిరకాల ఏర్పాట్లను చేస్తున్నారు.ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉన్న కమర్షియల్ బోర్డులన్నింటినీ తెలుగులోనే రాసేలా వ్యాపార, వాణిజ్యసంస్థలను ఆదేశించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్మికశాఖ ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఒకట్రెండు రోజుల్లో వెలువరించనున్నది. ప్రపంచ తెలుగు మహాసభలకు ఆతిథ్యం ఇస్తున్న హైదరాబాద్‌లో ఎక్కడచూసినా తెలుగు కనిపించేలా చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ మేరకు వ్యాపార సంస్థలు, దుకాణాల సముదాయాలు, వాణిజ్య సంస్థలన్నీ కూడా ఏ భాషలో బోర్డు రాసినప్పటికీ విధిగా తెలుగులో కూడా ప్రముఖంగా సదరు సంస్థ పేరు కనిపించేలా బోర్డులు రాయించాలని నిర్ణయించారు.

సినీప్రముఖులతో ప్రత్యేక కార్యక్రమం

ప్రపంచ తెలుగు మహాసభల్లో సినీరంగానికీ ప్రాముఖ్యమిస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సినిమారంగంలో తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వాన్ని ప్రతిబింబించే సినిమాలు రావటం గమనించదగ్గ విషయం. ఈ నేపథ్యంలోనే సినీ ప్రముఖులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని కోర్‌కమిటీ నిర్ణయించినట్టు సమాచారం.

పార్కింగ్ ఫీజు అక్రమ వసూళ్లపై వివరణ ఇవ్వండి

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పార్కింగ్ ఫీజులను అక్రమంగా వసూలు చేస్తున్నవారిపై చట్టపరంగా చేపడుతున్న చర్యలను వివరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉమ్మడి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. నిబంధనలకు విరుద్ధంగా దవాఖానలు, కోర్టు హాళ్లు, వ్యాపారసముదాయాల్లో పార్కింగ్ ఫీజుల వసూళ్లపై దాఖలైన వ్యాజ్యంలో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం స్పందించింది. వివరణ ఇవ్వాలని సీఎస్, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ కమిషనర్లకు ఆదేశాలు జారీచేసింది. అక్రమంగా పార్కింగ్ ఫీజులను వసూలు చేయడంపై నల్లగొండకు చెందిన న్యాయవాది గిరికుమార్ పిటిషన్ దాఖలు చేశారు. పలు ఆధారాలను సమర్పించారు.

ఫుట్‌పాత్ ఆక్రమణలపై ఏ చర్యలు తీసుకున్నారు?

నగరంలో ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై తాము ఆగ్రహం వ్యక్తంచేసిన తెల్లారి అధికారులు హడావుడ

జిందగీ పేజీ పై మీ అభిప్రాయాలు, సలహాలు తెలియజేయండి.
zindagi@ntdaily.news
www.ntzindagi.com
/nt.zindagi

హైదరాబాద్
బుధవారం 6 డిసెంబర్ 2017

WWW.NTNEWS.COM



దేవుడు ఇచ్చిన మనసులు..

'దేవుడు చేసిన మనుషులుంటారు గానీ.. దేవుడు ఇచ్చిన మనసులేంటి?' అనుకుంటున్నారా? నిజమే తను సృష్టించిన మనుషులందరికీ దేవుడు మంచి మనసు ఇవ్వడు. అందుకే చాలామంది మానవత్వాన్ని మరిచి ప్రవర్తిస్తుంటారు. కానీ కొంతమంది ఉంటారు. పక్కవారికి ఏం జరిగినా తమకే జరిగినట్టు బాధపడిపోతుంటారు. ముక్కూ మొహం తెలియకపోయినా సరే..ఎదుటివారు కష్టాల్లో ఉన్నారని తెలిస్తే తమవంతు సాయం చేయడానికి వెనుకాడరు. ఆ కోవలో కొత్త కృష్ణవేణి కూడా ఒకరు. ఎవరో తెలియకపోయినా ఎవరైనా కష్టాల్లో ఉన్నారంటే చేయందించి నేనున్నా అంటారామె. ఇంట్లో పనిచేసేవారిని సైతం వరుస పెట్టి పిలుస్తూ.. పనివారు కాదు.. మనవారు అంటూ పలువురిచే ప్రశంసలందుకుంటున్న ఆమె పరిచయం ఇది.

ఏదైనా చేసేముందు కొత్తగా ఉండేలా ఆలోచించాలి. ఆ పని పదిమందికి ఉపయోగపడుతుందా? లేదా? చూసుకోవాలి. చాలామంది ఇళ్లలో పనిచేసే పనిమనుషులను చాలా తక్కువ చేసి చూస్తారు. కనీస మర్యాద కూడా ఇవ్వకుండా మాట్లాడుతారు. పిలుపు కూడా కఠినంగానే ఉంటుంది. కానీ కృష్ణవేణి అలా కాదు. పని మనుషులను కూడా గౌరవిస్తూ, కుటుంబ సభ్యులతో సమానంగా ట్రీట్ చేస్తుంది. డబ్బులిస్తున్నాం కదా అని అడ్డమైన చాకిరీ అంతా చేయించుకునే టైప్ కాదు. 'మన ఇంట్లో పనిచేసినంత మాత్రాన వారు మనుషులు కాకుండా పోతారా? వాళ్లు కూడా మనుషులే.. పని మనుషులు కాదు.. మన మనుషులు.. మన కోసం మన పనులు చేసి పెడుతున్న మనుషులు. అందుకే వారిని గౌరవించాలి' అంటున్నది కృష్ణవేణి.

'కొత్త' ఆలోచన

సాధారణంగా కొన్ని సందర్భాలను బట్టి పలు స్వచ్ఛంధ సంస్థలు, సేవా సంస్థలు చలివేంద్రాలు, అంబలి కేంద్రాలు, మజ్జిగ పంపిణీ, అన్నదానం వంటి కార్యక్రమాలు చేస్తుంటారు, కానీ క్రిష్ణవేణి అలా కాదు. ఆమె ఆలోచన మిగతా వారికంటే భిన్నం. పేద, మధ్య తరగతి వారు నివసించే బస్తీలు, వాడల్లోకి వెళ్లి వారికి కావాల్సిన అవసరాలు తీరుస్తుంది. ఇళ్లలో పనిచేసే వారి బస్తీల్లోకి వెళ్లి వాళ్ల సమస్యలు అడిగి తెలుసుకుంటున్నది. అప్పటికప్పుడు పరిష్కారం చేసే సమస్యలేమైనా ఉంటే తన సొంత ఖర్చులతో ఆ పని చేసేస్తున్నది. పేదింటి పిల్లల బడి ఫీజులు, పుస్తకాలు కొని ఇస్తున్నారు. వర్షాకాలంలో ప్లాస్టిక్ కవర్లు, రైన్‌సూట్లు, దోమ తెరలు, మస్కిటో కాయిల్స్ పంపిణీ చేస్తున్నది. హిమాయత్ నగర్, నారాయణగూడ, హైటెక్ సిటీ, మాదాపూర్, సికింద్రాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, మహబూబ్‌నగర్.. ఇలా ఏ ప్రాంతమైనా సమస్యల్లో ఎవరైనా ఉన్నారంటే అక్కడికి వెళ్లి పోతున్నది. హంగూ ఆర్భాటాలు లేకుండా తనకు తోచిన సాయమేదో చేస్తూ ఎంతోమందికి మార్గదర్శిగా నిలుస్తున్నది. తోటివారికి సేవ చేయాలన్న ఆలోచన కలిగిస్తూ మార్పు కోసం తన వంతు ప్రయత్నం చేస్తున్నది.

వేడుకలు కూడా భిన్నంగానే..

చాలామంది పుట్టినరోజు వేడుకలు, ఇతర శుభకార్యాలు, పండుగలు బంధుమిత్రులతో జరుపుకొంటారు. కానీ కృష్ణవేణి ఇందుకు భిన్నం. పనివారు, రోడ్లు ఊడ్చే కార్మికులను ఇంటికి ఆహ్వానించి తనే స్వయంగా వంట చేసి పెడుతుంది. అంత ఆప్యాయంగా ఇంటికి పిలిచి వంట చేసి అన్నం పెట్టడం చూసి వారంతా ఎంతో ఆనందపడ్డారు. పుట్టినరోజు, పెళ్లి రోజులాంటి ప్రత్యేక సందర్భాల్లో వారి సమక్షంలో ఇంట్లోనే కేక్ కోసి వారితోనే సంతోషంగా జరుపుకొంటుంది. ఇవన్నీ చేయడానికి కృష్ణవేణికి ఎక్కడి నుంచి ఫండ్ రాదు. తన ఖర్చులు, ఇంటి ఖర్చులు, అనవసర దుబారా తగ్గించుకుని అలా మిగిలిన డబ్బులను ఇలాంటి కార్యక్రమాలకు వాడుతున్నది.

సేవకు గౌరవం..

నిస్వార్థంగా, ఎలాంటి లాభం ఆశించకుండా సమాజ సేవ చేస్తున్న కృష్ణవేణిని పలు సంస్థలు గౌరవించి సత్కరించాయి. అవార్డులు, రివార్డులు ఇచ్చాయి. సామాజిక సేవా కోణంలో మానవత్వంతో కృష్ణవేణి చేస్తున్న పనికి నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు, పీవీ నరసింహారావు ప్రతిభా పురస్కారం, తెలంగాణ శక్తి అవార్డు, అమ్మ అవార్డు, ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డు, సేవామూర్తి అవార్డు, ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు, ఈ మధ్యే దుబాయ్‌కి చెందిన ఇండియన్ పీస్ యూనివర్సిటీ వారు కృష్ణవేణి సమాజ సేవను గౌరవిస్తూ డాక్టరేట్ ప్రధానం చేశారు.

చిన్నప్పటి నుంచే..

కృష్ణవేణి తండ్రి టీచర్. ఆయన కోసం నిత్యం ఎవరో ఒకరు ఇంటికి వస్తుండేవారు. కొంతమంది సలహా కోసం, కొంతమంది సాయం కోసం వచ్చేవారు. వారందరికీ ఓపికగా చెప్తూ ఆయన చేయగల సాయం చేస్తుండేవాడు. ఎదుటివారికి సాయం చేయడం మనిషిగా మన బాధ్యత అని చిన్నప్పుడు తండ్రి పదే పదే చెప్తుండేవాడు. కేవలం మాటల వరకే కాకుండా ఆయన కూడా ఆచరించి చూపేవాడు. అలా తల్లిదండ్రులను చూసి తను కూడా ఎవరైనా ఏదైనా సాయం కావాలంటే కాదనకుండా చేయడం మొదలుపెట్టింది. దీనికి తోడు పెళ్లై అత్తగారింటికి వచ్చాక అక్కడ అత్తామామలు కూడా తల్లిదండ్రుల్లాగే ఎవరు సాయం అడిగినా చేసేవారు. అలా కృష్ణవేణి ఎటు చూసినా సేవా కార్యక్రమాలు ఆమె చుట్టూ జరుగుతుండడం చూసి స్ఫూర్తిగా తీసుకుంది.



అందరూ బాగుండాలి..

సమాజం మనిషి రూపాన్ని చూస్తుంది. నేను మనిషి హృదయాన్ని చూస్తున్నాను. ప్రపంచం స్వప్నంలో విహరిస్తుంటే.. నేను వాస్తవంలో పయనించడానికి ప్రయత్నిస్తున్నాను. తేడా ఏంటంటే.. లోకులు మంచివారితో మాత్రమే కలిసి మెలసి ఉండాలనుకుంటారు. నేను అందరూ మంచిగ ఉండాలని కోరుకుంటాను. అందుకే ఎవరైన ఆపదలో ఉన్నారంటే.. వారికి సాయం అవసరం ఉన్నదంటే.. వెంటనే వెళ్లిపోతా. నాకు తోచిన సాయం చేస్తా.

కొత్త కృష్ణవేణి

సాధికారత కోసం పర్వతారోహణ



అతను ఓ ప్రముఖ కంపెనీలో హెచ్ఆర్‌గా పనిచేస్తున్నాడు. నిరుపేద మహిళలను ఆర్థికంగా ఆదుకునేందుకు, వారి సాధికారత కోసం ఉద్యోగం వదిలి ఏం చేస్తున్నాడో తెలుసా?

డెహ్రాడూన్‌కు చెందిన రచిత్ అరోరాకు చిన్నప్పటి నుంచి ట్రెక్కింగ్ అంటే చాలా ఇష్టం. ఉన్నత చదువులు చదివి ఓ ప్రముఖ కంపెనీలో హెచ్ఆర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. అయితే గ్రామాల్లో, పట్టణాల్లో ఆర్థికంగా ఇబ్బందులు పడే స్త్రీల కోసం ఏదైనా చేయాలని.. పర్వతారోహణను మొదలు పెట్టాడు. పేదరికంతో, చదువు, ఉపాధికి దూరమవుతున్న మహిళలకు సహాయపడేందుకు పర్వతాలను అధిరోహించి ఆన్‌లైన్‌లో ఫండ్ కలెక్షన్ చేస్తున్నాడు. అలా వచ్చిన నిధులతో ముంబైలోని దాదాపు 22 మంది మహిళలతో చిరు వ్యాపారాలు పెట్టించారు రచిత్. వచ్చే ఏడాదిలో మరో వంద మందికి సహాయపడడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెబుతున్నాడు. ఈ ఏడాది రష్యాలోని మౌంట్ ఎలబ్రస్‌ను అధిరోహించాడు రచిత్. మరో ఏడు పర్వతాలను కూడా ఎక్కనున్నట్లు చెబుతున్నాడు. రచిత్ చేస్తున్న మంచి పనిని చాలామంది అభినందించడమే కాకుండా తమకు తోచిన సహాయం చేస్తున్నారు.

పెళ్లి చేసుకోవాల్సిందే!



పెళ్లంటే ఆమడదూరంలో పరిగెడుతున్నారా ? సంసార సాగరం ఈదడంకంటే ఒంటరి ప్రయాణమే మంచిదని అనుకుంటున్నారా? అయితే జ్ఞాపకశక్తి కోల్పోయే ప్రమాదం ఉంది. పెళ్లికి, జ్ఞాపకశక్తికి లింకేంటి అనుకుంటున్నారా?

ఇది నిజమే. యుక్తవయసులో పెళ్లి చేసుకోకుండా ఒంటరిగా మిగిలిపోతే మీకు జ్ఞాపకశక్తి తగ్గిపోయే ప్రమాదం ఉందని ఓ అధ్యయం చెబుతున్నది. దాదాపు 8 లక్షల మందిపై జరిపిన ఈ సర్వేలో చాలా ఆసక్తికర విషయాలు తెలిశాయి. జీవితాంతం ఒంటరిగా ఉండేవారు అల్జీమర్స్ బారిన పడుతున్నారట. అంతేకాకుండా ఎక్కువగా జ్ఞాపకశక్తిని కోల్పోతున్నారట. భర్త చనిపోయాక ఒంటరిగా మిగిలిపోయే మహిళల్లో కూడా ఇలాంటి అవకాశాలు దాదాపు 20 శాతం ఉన్నట్లు తెలిసింది. పెళ్లి చేసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలున్నాయని అధ్యయం చేపట్టిన లండన్ యూనివర్సిటీ సైకాలజిస్ట్ ఆండ్రూ సమ్మెర్లాడ్ చెబుతున్నారు. ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, అమెరికా, బ్రెజిల్ దేశాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్లు సర్వే సారాంశం. న్యూరాలజీ, న్యూరోసర్జరీ, సైకియాట్రీ జర్నల్‌లో ఈ అధ్యయన వివరాలు ప్రచురించారు. బాధ్యతలు, భవిష్యత్‌పై ఆలోచన, ఆర్థిక భద్రత తదితరాలు పెళ్లైన వారిని చురుగ్గా ఉంచుతాయని ఆండ్రూ చెబుతున్నారు.అందుకే ఒంటరిగా ఉండాలనే ఆలోచన వదిలేసి పెళ్లికి సిద్ధమవండి.

ఈ వయసులో ఆర్థరైటిసా?



నా వయసు 27. ఒక ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాను. కొంతకాలంగా చేతులు, కాలివేళ్లు, కీళ్లలో వాపు వస్తున్నది. కొన్ని సార్లు బిగుసుకుపోతున్నాయి. ఉదయం వేళలో నొప్పి భరించలేనంతగా ఉంటున్నది. విపరీతమైన అలసట కలుగుతున్నది. నోరు తడి ఆరిపోయినట్టు అనిపిస్తున్నది. మా పెదనాన్న వయసు 63 సంవత్సరాలు. ఆయన రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారు. మొదట్లో తనకు కూడా ఈ లక్షణాలే ఉండేవని చెబుతున్నారు. నాలో కనిపించే లక్షణాలు కూడా రుమటాయిడ్ ఆర్థరైటిస్ లక్షణాలేనా? చిన్న వయసులో కూడా ఈ వ్యాధి వస్తుందా? చికిత్స ఏమిటి? దయచేసి వివరంగా చెప్పగలరు.

అనిత, వరంగల్

మీ లక్షణాలను గమనిస్తే రుమటాయిడ్ ఆర్థరైటిస్ కావడానికే ఎక్కువ ఆస్కారం ఉంది. ఇది సాధారణంగా 40-60 సంవత్సరాల మధ్య వయసుకు వచ్చిన తర్వాత మొదలవుతుంది. కొన్ని సార్లు చిన్న వయసు వారిలో కూడా రావచ్చు. ఉదయం పూట కీళ్లు ఎక్కువ సమయం పాటు బిగుసుకపోతుండడం, రుమటాయిడ్ ఆర్థరైటిస్ ప్రధాన వ్యాధి లక్షణంగా గుర్తించాలి. దానితో పాటు నీరసం, జ్వరం, ఆకలి మందగించడం, నోరు ఎండిపోయనట్లు అనిపించడం వంటి లక్షణాలు కూడా ఉండొచ్చు. మొదట్లో కాళ్లు, చేతుల వేళలోని కీళ్లవంటి చిన్న కీళ్లు ఎక్కువగా దీని బారిన పడుతుంటారు.

ఈ రకమైన నొప్పులను ప్రారంభంలో అందరూ కీళ్లనొప్పులుగా భావించి చికిత్స తీసుకుంటూ ఉంటారు. కానీ ఇది సాధారణ కీళ్ల నొప్పులు అంటే ఆస్టియో ఆర్థరైటిస్ కాదు. దీనికి వెంటనే రుమటాలజిస్ట్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవడం ద్వారా నిర్ధారించుకోవచ్చు. ఇది ఆటో ఇమ్యూన్ డిసీజ్. శరీరంలోని నిరోధక వ్యవస్థ విపరీతంగా ప్రవర్తించి శరీరంలోని అవయవాల మీద దాడి చెయ్యడాన్ని ఆటో ఇమ్యూన్ డిసీజ్ అంటారు. అలాంటి వ్యాధుల్లో ఇదొకటి. ఇది వంశపారంపర్యంగా కూడా రావచ్చు. మీ పెదనాన్నకు ఈ వ్యాధి ఉన్నట్లు మీరు చెబుతున్నారు కాబట్టి వెంటనే మీరు రుమటాలజిస్ట్‌ను సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేయించుకోవడం అవసరం. త్వరగా చికిత్స మొదలు పెడితే వ్యాధి లక్షణాలను అదుపు చెయ్యడం సులభం అవుతుంది. చాలా మందికి మందులు మంచి ఫలితాలను ఇస్తాయి.

వీటి వల్ల ఆశించిన ఫలితం కనిపించని కేసులలో దెబ్బతిన్న కీళ్లను సరిచెయ్యడానికి సర్జరీని సూచిస్తారు. వ్యాధి లక్షణాల నుంచి ఉపశమనానికి వీలైనంత త్వరగా రుమాటాలజిస్ట్‌ను సంప్రదించి చికిత్స ప్రారంభించడం అవసరం.



డాక్టర్ రాజేంద్ర వరప్రసాద్
సీనియర్ రుమటాలజిస్ట్
యశోద హాస్పిటల్స్
హైదరాబాద్

ఆ సమయంలో అందంగా..

ప్రతి నెలా మహిళలకు ఎదురయ్యే సమస్య రుతు సమస్య. కొందరికి ఆ సమయంలో మొటిమలు కూడా బాధిస్తుంటాయి. అప్పుడు స్కిన్ కేర్ చాలా అవసరం. అందుకే ఈ చిన్న చిట్కాలు పాటించి ముఖం తాజాగా మెరిసిపోయేలా చేసుకోండి..



- చర్మంలో బ్లడ్ సర్క్యులేషన్ పెరుగడానికి స్కిన్ మసాజ్ బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి ఆ సమయంలో స్కిన్ మసాజ్ తప్పనిసరి.
- బ్లాక్ అయిన చర్మ రంధ్రాలు ఆ సమయంలో బ్రేక్ అవుట్స్‌కు దారితీస్తాయి. కాబట్టి ఆ సమయంలో ఓట్‌మీల్, నిమ్మరసం, చక్కెర కలిపి ముఖం మీద స్క్రబ్ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.
- ఆ సమయంలో చర్మం డీహైడ్రేషన్‌కి గురువుతుంది. కాబట్టి అది నివారించాలంటే.. ఎక్కువ నీళ్లు తాగాలి. స్కిన్ టోనర్ ఉపయోగించాలి.
- కీరదోస, అలోవెరాని కలిపి ఫేషియల్ మాస్క్ తయారు చేసుకోవాలి. ఇది ముఖానికి వేసి కాసేపటి తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. దీనివల్ల చర్మం కాంతివంతంగా మెరిసిపోతుంది.
- రాత్రి పడుకునే ముందు రోజ్ వాటర్‌తో ముఖం తుడిచి ఉంచుకోవాలి. ఉదయం లేచాక ముఖం కడిగితే చాలు.

మొదటి మహిళా సెక్రటరీ జనరల్



మొట్ట మొదటిసారిగా లోక్‌సభలో ఓ మహిళను సెక్రటరీ జనరల్ పదవి వరించింది. ఇన్నాళ్లూ పురుషులే ఉన్న ఈ పదవిలో తాజాగా మధ్యప్రదేశ్‌కు చెందిన స్నేహలత శ్రీవాత్సవ నియమితులయ్యారు.

మధ్యప్రదేశ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి స్నేహలత శ్రీవాత్సవకు అరుదైన గౌరవం దక్కింది. లోక్‌సభలో ఎంతో కీలకమైన సెక్రటరీ జనరల్ పదవిని అందుకున్న మొట్టమొదటి మహిళాగా ఆమె రికార్డుకెక్కారు. 1982 ఐఏఎస్ బ్యాచ్ ఆఫీసర్ అయిన స్నేహలతను లోక్‌సభ స్పీకర్ సుమిత్ర మహాజన్ సెక్రటరీ జనరల్‌గా నియమించారు. గతంలో పనిచేసిన అనూప్ మిశ్రా రిటైర్డ్ అవడంతో స్నేహలత ఈ పదవిలో నియమించబడ్డారు. సీనియర్ ఐఏఎస్‌గా దాదాపు 35 ఏళ్ల పాటు సేవలు అందించారు స్నేహలత. ఈ క్రమంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో ఎన్నో కీలక పదవుల్లో కొనసాగారు. గ్రామీణాభివృద్ధిలో కీలకమైన నాబార్డ్‌లో స్నేహలత బోర్డ్ డైరెక్టర్లలో ఒకరు. ప్రభుత్వ పాలన సజావుగా సాగేందుకు ఈ-గవర్నెన్స్‌ను బాగా ప్రోత్సహించారు.

వ్యవసాయంలో మేటి!



ఇంట్లో ఉంటూ వండిపెట్టడం తప్పిస్తే మహిళలకేం తెలుసు వ్యవసాయం కష్టాలు అనే వాళ్లు చాలామందే ఉన్నారు. లేదు మహిళలు కూడా వ్యవసాయంపై ఆసక్తి కనబరుస్తున్నారని చెప్పినా చులకనగా తీసుకునే వాళ్లు ఉన్నారు. కర్నాటకలో ఇలాంటి ఈసడింపులు ఎక్కువట. ఇప్పుడు అలాంటి మాటలన్నింటికీ ఒక అవార్డుతో సమాధానం చెప్పింది ఓ మహిళారైతు.

కర్నాటకలోని చిక్కబల్లాపూర్. ఇక్కడ రైతులు అధికంగా ఉంటారు. లాభసాటి వ్యవసాయం చేస్తూ ఎంతో కొంత సంతృప్తికరంగానే ఉన్నారు వారు. అయితే ఇక్కడి రైతుల్లో మహిళలెవరూ కనిపించరు. పైగా మహిళలకేం తెలుసు వ్యవసాయం పనులు అంటుంటారట. అలాంటి పరిస్థితుల్ని ఛేదించుకుని ధైర్యంగా వ్యవసాయం చేస్తున్నది 50 ఏండ్ల శారదమ్మ. తాజాగా కర్నాటక ప్రభుత్వం ఆమెకు కృషి మేళా అవార్డును ఇచ్చింది. ఈ అవార్డు తీసుకున్న మొదటి మహిళారైతు కావడం విశేషం. తనకున్న ఐదు ఎకరాల్లో పది రకాల పంటలు వేస్తూ.. ఆవులు.. మేకలు.. పందుల పెంపకంతో ఉత్తమ ఫలితాలు చూస్తున్నది శారదమ్మ. నిరుపయోగంగా ఉన్న వాటర్‌బాటిల్స్‌ను బిందుసేద్యపు పరికరాలుగా ఉపయోగించి నీటిని ఆదా చేసే సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టి భేష్ అనిపించుకున్నది. మల్బరీ సాగు కూడా చేస్తున్న ఈమె గుడిబేండ్ తాలుకాలోని మిల్క్ కోఆపరేటివ్ సొసైటీకి డైరక్టర్‌గా కూడా చేసింది. మహిళలు వ్యవసాయానికి పనికిరారు అన్నవారు... శారదమ్మ ప్రగతిని చూసి ఆశ్చర్యపోతున్నారట.

నమస్తే తెలంగాణ
సంకేత
టెక్నాలెడ్జీ 2.0
[హైదరాబాద్]
బుధవారం 6 డిసెంబర్ 2017

డ్యూయల్ సెల్ఫీ కెమెరా!

ఇంటెక్స్ కొత్త స్మార్ట్‌ఫోన్‌ని విడుదల చేసింది. తక్కువ ధరలో డ్యూయల్ సెల్ఫీ కెమెరాతో ఫొటోలను చక్కగా తీయొచ్చు.
రెడ్ మీ వై1, కార్బన్ కె9లకు ఈ ఫోన్ గట్టి పోటీనివ్వనున్నది.



ఫోన్ : ఇంటెక్స్ ఎలైట్ డ్యూయల్
సిమ్ : డ్యూయల్ సిమ్ (మైక్రో సిమ్స్)
డిస్‌ప్లే : 5 ఇంచ్ హెచ్‌డీ ఐపీఎస్ డిస్‌ప్లే
రిజల్యూషన్ : 720 X 1280 పిక్సెల్స్
ఓఎస్ : ఆండ్రాయిడ్ 7.0 (నౌగట్)
ప్రాసెసర్ : 1.3 గిగాహెడ్జ్ క్వాడ్ కోర్
ర్యామ్ : 2 జీబీ ర్యామ్
స్టోరేజ్ : 16 జీబీ స్టోరేజ్, 128 జీబీ వరకు మెమరీ విస్తరణ
బరువు : 149.60 గ్రా.
ధర : రూ. 6, 999

బ్యాటరీ : 2400 ఎంఏహెచ్
కెమెరా : 8 ఎంపీ రియర్ కెమెరా, ఫ్రంట్ 2 ఎంపీ, 8 ఎంపీ కెమెరాలు

పాతికేళ్ల సందేశం!

వాట్సప్‌లు, ఫేస్‌బుక్‌లు వచ్చాక మెసేజ్‌లు పంపడం మరింత ఈజీ అయిపోయింది. కానీ ఇంటర్నెట్ కాలం రాకముందు ఎసెమ్మెస్‌లే రాజ్యమేలాయి. ఇప్పుడు ఆ ఎసెమ్మెస్ 25 వసంతాలు పూర్తి చేసుకుంది.



మొదటిసారి 1992 డిసెంబర్ 3న నెయిల్ పాప్ వర్త్ అనే ఇంజినీర్ తొలి ఎస్‌ఎమ్మెస్‌ను పంపించారట. ఆయన వొడాఫోన్ నెట్‌వర్క్ ద్వారా కంప్యూటర్ నుంచి మెర్రీ క్రిస్మస్ అని పంపాడు. దాన్ని అందుకున్న మొదటి వ్యక్తి వొడాఫోన్ డైరెక్టర్‌గా ఉన్న రిచర్డ్ జార్విస్. అంటే ఎసెమ్మెస్‌కి ఈ మధ్యే పాతికేళ్లు నిండిపోయాయన్నమాట. ఆ తరువాత ఏడాది నోకియా ఎసెమ్మెస్‌లు పంపించే మొబైల్స్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. 1999లో ఇతర నెట్‌వర్క్ యూజర్లకు కూడా సందేశాలు పంపడం సాధ్యమైంది. కొంతకాలానికి జపాన్ వాళ్లు ఎమోజీలను క్రియేట్ చేశారు. అప్పట్లో అదొక సంచలనమనే చెప్పాలి. ఇక ఇంటర్నెట్ వాడకం వచ్చాక సందేశాలు పంపడం మరింత సులువైపోయింది.



ఇవి యాపిల్ కాన్సెప్టులు కావు

ఆలోచనలు, ఊహల నుంచి మొదలైన అన్వేషణ అనేక ఆవిష్కరణలకు దారితీస్తుంది. యాపిల్ కూడా అలా పుట్టిందే. 'వినియోగదారునికి ఏం కావాలో తనకు తెలియదు. మనమే కొత్తది పరిచయం చేయాలి' అంటారు యాపిల్ సృష్టికర్త స్టీవ్ జాబ్స్. అలాంటి ఎన్నో ఆవిష్కరణలు యాపిల్ చేసింది కూడా. ఇవి అలాంటి కాన్సెప్టులే. కానీ యాపిల్‌వి కావు. యాపిల్ ప్రేమికులు సృష్టించినవి. ఏమో.. రేపు ఇవే ఫీచర్లను యాపిల్ అందుబాటులోకి తేవొచ్చు.



ఐ లైట్

ఈ కాన్సెప్ట్‌లో సున్నితమైన ప్యానెల్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. టార్చ్‌ను కంట్రోల్ చేసేందుకు ఉపయోగపడుతుంది. ఒక టచ్‌తో ఆన్ చేయగలిగితే, మరో టచ్‌తో టర్న్ ఆఫ్ చేయొచ్చు. చేతి వేలిని పైన ఉంచి ముందుకూ, వెనుకకూ తిప్పడం ద్వారా టార్చ్‌ను కంట్రోల్ చేయవచ్చు. డబుల్ క్లిక్‌తో టచ్ ప్యానెల్‌ను లాక్ చేసుకోవచ్చు.




యాపిల్ ఐవ్యూ

యాపిల్ ఐ వ్యూ
ఇది మ్యాక్ డిజైన్ కాన్సెప్ట్. వంపు కలిగిన డిస్‌ప్లే ఉంటుంది. మనిషి కంటి చూపునకు అనుగుణంగా రూపొందించినదట. డిస్‌ప్లేకు రెండువైపులా రెండు వెబ్‌కెమెరాలు ఉండడం మరో విశేషం.

ఐపాడ్ షఫెల్

చూడ్డానికి చేతికి పెట్టుకొనే స్టైలిష్ వాచీలా కనిపిస్తున్నదా! అలాగే ఉంటుంది. కాన్సెప్ట్ మాత్రం వహ్వా అనిపిస్తుంది. ఎందుకంటే ఐపాడ్ షఫెల్ బ్రిస్ట్ వ్రాప్‌లో ఎంపీత్రీ బ్రేస్‌లెట్‌తో పాటు వైర్‌లెస్ ఇయర్ పీస్ ఉంటుంది. అవి అందమైన అమ్మాయిల చేతుల్లాగా ప్రెటీగా కనిపిస్తూ ఆకర్షణీయంగా ఉంటుంది.



వీడ్స్ - కీబోర్డు

ఇదొక ఇంట్రిస్టింగ్ కాన్సెప్ట్‌గా చెప్పొచ్చు. లేజర్ కీబోర్డుతో చేసే మాయాజాలం. లేజర్ కిరణాల ద్వారా ప్రొజెక్ట్ అవుతున్న కీబోర్డుతో టైప్ చేయడం సరికొత్త అనుభూతినిస్తుంది. అప్పటి కప్పుడు ప్రొజెక్టయ్యే లేజర్ కీబోర్డుతో స్క్రీన్ పై టైపింగ్ చేసుకోవడం నిజమైతే భలే ఉంటుంది.

ఐ ఐ

సూపర్బ్ అనిపించేలా ఫొటోలు తీసేందుకు అనువైన కాన్సెప్ట్ మొబైల్ ఫోన్ ఇది. అద్భుతమైన ఫీచర్స్ కలిగి ఉంటది. 720 పిక్సెల్ హెడ్‌డీ వీడియోస్, 5.1 మెగాపిక్సెల్ స్టిల్స్, 12జీబీ ఫ్లాష్ మెమరీతో పాటు ఇన్ బిల్ట్ లిథియం ఇయాన్ బ్యాటరీ దీనిలో ఉంటుంది.



యాపిల్ ట్రైబుక్

పేరుకు తగ్గట్టే ఇదొక పుస్తకాన్ని తలపిస్తుంది. బొమ్మలో కనిపిస్తున్న విధంగానే ఇది మూడు స్క్రీన్స్‌ను కలిగి ఉంటుంది. అందులో ఒకటి మధ్యలో ల్యాపీ స్క్రీన్ మాదిరిగా ఉంటుంది. మిగితా రెండు స్క్రీన్స్ దానికి చెరో పక్కన ఉంటాయి. అవ సరం లేనప్పుడు, స్థలం సరిపోయేంతగా లేనప్పుడు వాటిని ఫోల్డ్ చేసుకొనే వెసులుబాటు కూడా ఉంటుంది. ట్రాన్స్‌పరెంట్ స్క్రీన్ టెక్నాలజీ కారణంగా పక్కన ఉండే ఈ రెండు స్క్రీన్స్ , ఫోల్డ్ చేసి ఉన్నప్పుడు కూడా మామూలు మ్యాక్‌బుక్‌లా ఉప యోగకరంగా ఉంటుందట.



ఐఫోన్ ఎలైట్

మామూలుగా స్మార్ట్ ఫోన్ అనగానే స్క్రీన్‌లోనే కీప్యాడ్ ఉంటుంది. ఐఫోన్‌లో ఈ రకమైన టెక్నాలజీ మరింత అప్‌డేటెడ్‌గా ఉంటుంది. అయితే ఐఫోన్ ఎలైట్ మాత్రం.. డ్యూయల్ స్లైడర్ మెకానిజం కలిగిఉన్నది. పెద్ద కెమెరాతో పాటు ఒక స్లైడింగ్ కీబోర్డునూ కలిగి ఉండడం దీని స్పెషాలిటీ. యాపిల్ ఐఫోన్‌ను లాంచ్ చేసే సమయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కీబోర్డుకు సంబంధించిన ప్రశ్నకు జవాబుగా స్టీవ్ బాల్మర్ నవ్వుతూ వివరించిన కాన్సెప్ట్ ఇదే.

మీరు మెట్రో రైలులో ప్రయాణించేందుకు స్మార్ట్‌కార్డ్ తీసుకున్నారా? అయితే దాన్ని ఎలా రీచార్జ్ చేసుకోవచ్చు తెలుసా? దానికి ఈ సింపుల్ ట్రిక్స్ ఫాలో అవ్వండి.

మెట్రో స్మార్ట్‌కార్డు రీచార్జ్ ఇలా!


- మీ స్మార్ట్ ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి Hyderabad Metro Rail Smart Card app డౌన్‌లోడ్ చేసుకోండి. ఇది ఆండ్రాయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఐఫోన్ యూజర్లు కొంత కాలం వేచి చూడాల్సిందే.



- గో ఆన్‌లైన్ రీచార్జ్ అప్లికేషన్ ఇన్‌స్టాల్ అయిన తరువాత అక్కడ గో ఆన్‌లైన్ రీఛార్జ్ అప్షన్ ఉంటుంది. దాని మీద క్లిక్ చేయాలి. అక్కడ మిమ్మల్ని 8 డిజిట్ నంబర్ అడుగుతుంది. మీ మెట్రో కార్డు వెనుక వైపు ఉన్న నంబర్స్‌ని అక్కడ ఎంటర్ చేయాలి.
- డెబిట్ లేదా క్రెడిట్ కార్డు వివరాలు, ఆ తరువాత అమౌంట్ ఎంటర్ చేస్తే మీ కార్డుకి సంబంధించిన పర్సనల్ వివరాలు, నేమ్, అడ్రస్, ఈమెయిల్ ఐడీ, ఫోన్ నంబర్, ఆధార్ కార్డు నంబర్ అడుగుతుంది. ఇవన్నీ ఎంటర్ చేసిన తరువాత మీ Hyderabad Metro Rail Smart Card వివరాలు ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఇది పూర్తయితే మీ రీచార్జ్ పూర్తయినట్లు మెసేజ్ వస్తుంది.
- కార్డు ఉంది కదాని మెట్రో స్టేషన్లో ఎక్కువ సమయం గడిపితే మీ కార్డులోంచి డబ్బులు కట్ అయ్యే ప్రమాదం ఉంది. పెయిడ్ ఏరియా నుంచి అరగంటలోపు బయటకు రాకుంటే మీ కార్డు నుంచి డబ్బులు పోతాయి.

మీ బాధ వినే రోబో!

మనసులో బాధ ఎవరికైనా చెబితే పోతుందంటారు. కానీ మన బాధను వినేవారెవరు? ఇదిగో ఈ రోబోకు చెప్పుకోండి. వింటుంది!



శాన్‌ఫ్రాన్సిస్కోకి చెందిన వీబోట్స్ ల్యాబ్స్ ఫౌండర్ డాక్టర్ అలిసన్ డార్సీ ఒక రోబో థెరపిస్ట్‌ని తయారు చేశాడు. అది కేవలం మనతో ఫేస్‌బుక్ మెసేంజర్‌లో చాట్ చేస్తుంది. ముందుగా మనం ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నామో కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకుంటుంది. అవన్నీ విని మనసు ఊరట పడేలా మాటలు చెబుతుంది. మనల్ని బుజ్జగిస్తుంది. డిప్రెషన్‌లో నుంచి సాధ్యమైనంత వరకు బయటపడేలా చేస్తుంది. చాట్ చేస్తున్నప్పుడు ఎక్కడా ఒక మరమనిషితో చాట్ చేస్తున్నామనే భావనే కలుగదు. డాక్టర్లేమో కానీ ఈ వీబోట్ 24 గంటలు మన కోసం అందుబాటులో ఉంటుంది. రెండు వారాల పాటు ఫ్రీగా మనకు థెరపీ అందిస్తుంది. ఆ తర్వాత నుంచి వారం, నెల, సంవత్సరం అంటూ థెరపీ కోసం కొంత మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. మన సమస్యకు తగ్గట్టుగా ఈ ప్లాన్ తీసుకోవాలి. జూన్‌లో ప్రారంభమైన ఈ వీబోట్‌తో వారంలో 2 మిలియన్ల మంది చాట్ చేస్తున్నారట. చాలామంది ఈ డాక్టరు ఇంకొన్ని రోజుల్లో మరింత బిజీ కానున్నాడంటున్నారు.

బెస్ట్ ఆఫ్ ద ఇయర్

అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో ఎన్నో ఆవిష్కరణలు వస్తున్నాయి. కొత్తవి వచ్చే కొద్ది పాతవి కొట్టుకుపోతున్నాయి. కొన్ని మాత్రం అలా ఒక బ్రాండ్‌లా నిలుస్తున్నాయి. కొత్త ఏడాది రాబోతున్నది. ఇంకా నెల రోజులు కూడా లేదు. గూగుల్ 2017 సంవత్సరానికి గానూ బెస్ట్ ఆఫ్ ది ఇయర్ పేరుతో బెస్ట్ ఆండ్రాయిడ్ యాప్, బెస్ట్ గేమ్‌ని ప్రకటించింది.

బెస్ట్ గేమ్

గూగుల్ 2017 బెస్ట్ గేమ్ ఆఫ్ ద ఇయర్‌గా క్రాష్ అరెనా టర్బో స్టార్స్(సీఏటీఎస్) నిలిచింది. కలర్‌ఫుల్ రిచ్ గ్రాఫిక్స్‌తో రూపొందిన ఈ గేమ్ గేమర్స్‌ను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ ఆటలో ముఖ్యంగా నచ్చినట్టు రోబోలను తయారు చేసుకొని వాటితో యుద్ధం చేయించవచ్చు. ఇవిలా ఉండగా పోకెమాన్ గో ఆటకు తయారు చేసిన వాళ్లు ఈ సారి సూపర్ మారియోను రూపొందించారు. ఈ ఆట కూడా గూగుల్ ప్లే స్టోర్ నుంచి అత్యంత ఆదరణ పొందిన ఆటగా నిలిచింది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి అత్యధిక డౌన్‌లోడ్‌లు పొందిన గేమ్ కూడా ఇదే.



బెస్ట్ ఆండ్రాయిడ్ యాప్



గూగుల్ 2017 బెస్ట్ ఆండ్రాయిడ్ యాప్ ఆఫ్ ద ఇయర్‌గా సోక్రటిక్ నిలిచింది. సోక్రటిక్ ఎడ్యుకేషన్ టెక్ సంస్థ దీన్ని తయారు చేసింది. ఈ మొబైల్ యాప్ విద్యార్థుల కోసం. ఈ యాప్‌లో విద్యార్థులకు కావాల్సిన సమాధానాలు, హోమ్‌వర్క్‌కు సంబంధించిన సమాచారం, వీడియోలు, నిర్వచనాలు అందుబాటులో ఉంచారు. విద్యార్థుల సబ్జెక్టుల సమస్యలన్నింటికి పరిష్కారం ఈ యాప్‌లో లభిస్తుంది. గూగుల్ ప్లే స్టోర్‌లో ఈ యాప్‌ను ఎక్కువ మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. అంతేకాదు.. ఎక్కువమంది మంచి రేటింగ్ కూడా ఇచ్చారు.

ఈ ఫోన్ కడుగొచ్చు.. నానబెట్టొచ్చు!

మీరెప్పుడైనా మీ మొబైల్‌ని సబ్బుతో కడిగారా? మీరు చేసినప్పుడు మీ ఫోన్‌కి సబ్బు పెట్టి స్నానం చేయించారా? ఫోన్‌కి స్నానం చేయించడమేంటి? నీటిలో పడితే పాడైపోతుంది కదా! అంటారా? అనకండి. ఎందుకంటే.. ఇప్పుడు మీరు చదువబోయేది అలాంటి ఫోన్ గురించే..

ఈ ఫొటోలో కనిపిస్తున్న ఫోన్ పేరు డిగ్నో రఫ్రీ. జపాన్‌కు చెందిన కైడీడీఐ అనే టెలికాం కంపెనీ ఈ మొబైల్ తయారు చేసింది. ఈ ఫోన్ పూర్తిగా వాటర్‌ప్రూఫ్. ఎంత వాటర్ ప్రూఫ్ అంటే ఎంచక్కా.. బకెట్‌లో నానబెట్టి, సబ్బుతో స్నానం చేయించొచ్చు. దుమ్ము, ధూళి తొలిగిపోయేలా శుభ్రంగా కడిగేసుకోవచ్చు. అదేంటీ.. నీళ్లలో పెడితే మొబైల్ పాడైపోదా? అనే సందేహాలు రానీయ్యకండి. ఈ ఫోన్ ఎంతసేపు నీళ్లలో నానబెట్టినా పాడవదు. చెక్కు చెదరదు. ఇంతకీ దీని ధరెంతో తెలుసా.. రూ.11,690 రూపాయలు మాత్రమే. ప్రస్తుతానికైతే జపాన్‌లో మాత్రమే



అందుబాటులో ఉంది. ఇంకా ఇండియన్ మార్కెట్లోకి రాలేదు. విడుదలకు ముందే ఈ ఫోన్‌ని దాదాపు 700 సార్లు సబ్బు పెట్టి శుభ్రంగా కడిగారట. అయినా ఫోన్‌కి ఏం కాలేదు. ఫీచర్ల విషయానికొస్తే.. 5 ఇంచుల డిస్‌ప్లే, 13ఎంపీ రియర్ కెమెరా, 5 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 3,000 ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం, 2 జీబీ రామ్, 16 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్, మెమరీ కార్డుతో 200 జీబీ వరకు మెమరీ స్టోరేజ్ పెంచుకునే అవకాశం ఉంది. 4జీ సిమ్‌కార్డు కూడా సపోర్ట్ చేస్తుంది. లైట్ పింక్, వైట్, లైట్ బ్లూ రంగుల్లో ప్రస్తుతానికి అందుబాటులో ఉంది.

మనకు ఏ సమాచారం కావాలన్నా గూగుల్‌లో సెర్చ్ చేస్తాం. మన అవసరాలను అర్థం చేసుకొని గూగుల్ కూడా అడిగిన తర్వాత అర సెకను కూడా ఆలస్యం చేయకుండా కావాల్సిన సమాచారాన్ని మన కళ్ల ముందుంచుతుంది. ఆ సేవలను మరింత పెంచుతూ ఓ కొత్త ఫీచర్‌ను ప్రవేశపెడుతున్నది.

ఇప్పటి వరకు మనం ఏదైనా వీడియో చూడాలంటే యూట్యూబ్‌ని ఆశ్రయించేవాళ్లం కదా! ఇకపై గూగుల్ క్రోమ్ బ్రౌజర్‌లో కూడా హెచ్‌డీఆర్ వీడియోలు చూసుకోవచ్చు. ప్లేబ్యాక్ సపోర్ట్ ఫీచర్‌ను క్రోమ్‌కి జోడించే పనిలో గూగుల్ టెక్నికల్ డిపార్ట్‌మెంట్ ఇప్పుడు బిజిబిజీగా ఉంది. ప్రయోగస్థాయిలో ఉన్న ఈ ఫీచర్ త్వరలో అందుబాటులోకి రానుంది. ఈ ఫీచర్ ద్వారా ఏ వెబ్‌సైట్‌కి చెందిన వీడియో అయినా సరే.. హెచ్‌డీ క్వాలిటీతో చూడొచ్చన్నమాట. అయితే.. ఈ ఫీచర్ అన్ని ఫోన్లలో సపోర్ట్ చేయదు. కేవలం హెచ్‌డీ సపోర్ట్ టెక్నాలజీ ఉన్న ఫోన్లలో మాత్రమే పనిచేస్తుంది.

Google
కొత్త ఫీచర్

నమస్తే తెలంగాణ
యువ
[హైదరాబాద్]
బుధవారం 6 డిసెంబర్ 2017

ఆదర్శ యువతగా తీర్చిదిద్దుతూ..



యువతగా ఉన్నప్పుడే జీవితాన్ని పట్టాలెక్కించాలి. జీవితంపై ఓ లక్ష్యం ఏర్పరచుకోవాలి. అనుకున్నది సాధించాలి.. సమాజానికి ఉపయోగపడాలి. ఇవన్నీ చేయాలంటే ముందు జీవితంపై ఓ అవగాహన ఉండాలి. ఆ అవగాహనే కల్పిస్తున్నాడు కాసాల జైపాల్‌రెడ్డి.

జైపాల్‌రెడ్డిది నిజామాబాద్ జిల్లా పిట్లం మండలం అల్లాపూర్. నిరుపేద వ్యవసాయ కుటుంబంలో పుట్టాడు. ఆర్థిక కారణాల వల్ల చదువుకు ఆటంకం ఏర్పడింది. 'ఇక నేను చదువుకోలేనేమో' అనే ఆత్మన్యూనతా భావానికి గురయ్యాడు. బాసరలోని గోదావరి నదిలో దూకి చనిపోవాలని నిర్ణయించుకున్నాడు. అక్కడో దినపత్రిక ఉండటంతో కాసేపు చదివాడు. 'ఆత్మహత్య మహాపాపం.. అది తల్లిదండ్రులకు శాపం' అనే సందేశం పేపర్లో చదివాడు. ఆలోచన మారింది. తనలాగా ఆత్మన్యూనతా భావంతో ఉన్నవాళ్లకు జీవితం పట్ల అవగాహన కల్పించాలని సంకల్పించి 'మన దేశం.. మనసేవా' సంస్థను ఏర్పాటు చేశాడు. యువతలో చైతన్యం రగిలించి.. సామాజికాంశాల పట్ల ప్రేరేపించి.. స్ఫూర్తిని పెంపొందించి ఏదైనా సాధించాలనే ధైర్యం నింపుతున్నాడు.

నీకు నువ్వు పోటీ: హైదరాబాద్‌లో రెండు సంవత్సరాల పాటు పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై ట్రైనింగ్ తీసుకున్నాడు. 6 వేల పుస్తకాలను చదివాడు. రోజుకు రెండు ప్రసంగాలు ఇస్తేనే ఆ రోజు భోజనం చేయాలి.. లేకపోతే ఉపవాసం ఉండాలని నిర్ణయం తీసుకున్నాడు. 38 అంశాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నారు. నీతో నువ్వే పోటీ పడితే.. రేపటి గెలుపే నీదై రాదా. నీపై నీకే నమ్మకం ఉంటే ఓటమి కూడా నిచ్చెన కాదా' అని రామకృష్ణ పరమహంస.. స్వామి వివేకానందలను స్ఫూర్తిగా తీసుకుని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

అవకాశాలు వెతుకు..

'అవరోధాలను చూస్తూ కుంగిపోయే కంటే అవకాశాలను వెతుక్కుంటూ సాగిపోతే అద్భుతాలు సృష్టించవచ్చు' ఇలాంటి ఎన్నో ఆణిముత్యాలను అలవోకగా సంధిస్తూ తన వాగ్ధాటితో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతున్నాడు జైపాల్‌రెడ్డి. వక్తగా.. వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా రాణిస్తున్న ఈయన ఇప్పటివరకు 5160కు పైగా ప్రసంగాలతో యువతకు ఆత్మస్థైర్యం నింపాడు. తన మాటలతో విద్యార్థుల్లో నూతనోత్తేజాన్ని కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. 2022లోగా ఐక్యరాజ్యసమితిలో కనీసం రెండు నిమిషాలపైనా ప్రసంగించడమే తన సంకల్పమని అంటున్నాడు.



గెలిచినప్పుడు కలిగే ఆనందం కంటే గెలిపించడంలో ఉన్న ఆనందం వెలకట్టలేనిది. తన ప్రసంగాల ద్వారా.. సందేశం ద్వారా అవగాహన పొందిన వందలాది మంది ప్రయోజకులై ఉన్నత స్థాయిలో నిలబడ్డారని జైపాల్‌రెడ్డి అంటున్నాడు. బతకడం కోసం ఎల్లారెడ్డిగూడలో ఇంటర్నెట్ సెంటర్ పెట్టాడు. ఇంకా స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు.. శిక్షణ తరగతులు నిర్వహిస్తాడు. అతని దగ్గర నలుగురు యువకులు పనిచేస్తారు. ఇలా వచ్చిన సంపాదనలో 25 శాతం సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నాడు.

గెలవాలనే ఆరాటం ఆపకు: ఒక వ్యక్తి జీవితంలో పరిపూర్ణంగా ఎదగడానికి సమున్నతమైన వికాసం కావాలి. వ్యక్తిగత.. సామాజికంగా ఇబ్బందులు పడుతూ ఆత్మన్యూనతా భావంతో ఉండే యువతను చైతన్యం పంచి ఉన్నత ఆశయాలవైపు మళ్లించేలా సంకల్పించాడు జైపాల్. స్వీయ స్వేచ్ఛ ఉంటేనే తన వజ్ర సంకల్పం సాధ్యమవుతుందని భావించి 10వేల ప్రసంగాలను చేసి కనీసం 10వేల మందినైనా మార్చాలని తపిస్తున్నాడు. 2019 జనవరి 12 నాటికి 10వేల ప్రసంగాలను పూర్తి చేయాలని కాలపట్టిక పెట్టుకున్నాడు. 'ఓ నేస్తమా నీతో నువ్వే పోటీ పడితే.. రేపటి గెలుపే నీదై రాదా నీపై నీకే నమ్మకం ఉంటే ఓటమి కూడా నిచ్చెన కాదా' అనే నినాదంతో వ్యక్తిత్వ వికాస అనుబంధ అంశాలపై నేస్తం అనే కలంతో 14 పుస్తకాలను రాశాడు.



రయ్ రయ్..య్..

ఎండాకాలం తాటిముంజల్లా.. శీతాకాలం దోమల్లా.. కుర్రకాదుది.. బైకులది.. విడదీయరాని బంధం. ప్రతి ఏడాది ఎన్నో కొత్త కొత్త బండ్లు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ అందులో యూత్‌ని ఆకట్టుకునేవి మాత్రం కొన్నే ఉంటాయి. అలా ఈ ఏడాది కుర్రకారు.. రయ్ రయ్.. అంటూ షికారు చేసిన బైకులివి. కొత్తగా వచ్చిన బైక్స్ వివరాలు కూడా ఉన్నాయి బాస్!



సీబీ హార్నెట్

160 సీసీ విభాగంలో హోండా సీబీ హార్నెట్ 160 ఆర్ యూత్‌ను బాగా ఆకట్టుకుంటున్నది. ఇది నాలుగు కలర్స్‌లలో మార్కెట్‌లో ఉన్నది. 162.7 సీసీ ఇంజిన్ కెపాసిటీతో 62 కి.మీ.లీ మైలేజ్ ఇస్తున్నది. సెల్ఫ్, కిక్‌స్టార్ట్ రెండు వెసులుబాటు కల్పించారు. ఫైవ్ స్పీడ్ ట్రాన్స్‌మిషన్ ఉన్నది.



అపాచీ

యూత్‌ను బాగా ఆకట్టుకునే బైక్స్‌లో అపాచీ ఒకటి. 250 సీసీ విభాగంలో టీవీఎస్ అపాచీ ఆర్‌టీఆర్ 200 4వీ సూపర్ మోడల్. 197.8 సీసీ కెపాసిటీతో మార్కెట్‌లో ఏడు రంగుల్లో అందుబాటులో ఉన్నది. 32 కి.మీ.లీ మైలేజ్‌తో ఫైవ్ స్పీడ్ ట్రాన్స్‌మిషన్.



రాయల్ ఎన్‌ఫీల్డ్

రాయల్ ఎన్‌ఫీల్డ్ కాంటినెంటల్ జీటీ 650 కూడా బాగా హల్‌చల్ చేస్తున్నది. ఆరుగేర్లున్న ఈ బండి ఇంజిన్ కెపాసిటీ 648సీసీ. 12 లీటర్లు పట్టేంత పెట్రోల్ ట్యాంకును డిజైన్ చేశారు. మూడు రంగుల్లో ఉన్నది. భిన్నమైన శైలిలో దీన్ని తయారు చేశారు. యువతను ఆకట్టుకునేలా ఉన్నది. తక్కువ బరువు ఉంటుంది. మెయింటెనెన్స్ కూడా తక్కువ.



డుకాటి

1000 సీసీ కన్నా పెద్ద ఇంజిన్ల విభాగంలో డుకాటి మల్టీస్ట్రాడ 1200 ఎండురో మోడల్ ఉంది. 1198.4సీసీ ఇంజిన్ కెపాసిటీ. 9500 మ్యాక్స్‌పవర్. రెండు రకాల కలర్స్‌లో మాత్రమే అందుబాటులో ఉంది.

ఎన్‌ఫీల్డ్ ఇంటర్‌సెప్టర్

రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇంటర్‌సెప్టర్ 650 మూడు రంగుల్లో ఉంటుంది. చూడగానే ఆకట్టుకునే మోడల్ బైక్ ఇది. ఎలాంటి రోడ్లమీద అయినా హైస్పీడ్‌తో దూసుకుపోతుంది. బరువు కూడా తక్కువ ఉంటుంది.



టీవీఎస్ విక్టర్



ఈ ఏడాది మోటర్‌సైకిల్ ఆఫ్ ద ఇయర్ 110సీసీ విభాగంలో టీవీఎస్ విక్టర్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నది. ఆరు రంగులు అందుబాటులో ఉన్నాయి. మూడు రకాల వేరియంట్స్.. డ్రమ్, డిస్క్, ప్రీమియర్ ఎడిషన్లుగా పెట్టారు.



స్కూటర్ ఆఫ్ ద ఇయర్‌గా అప్రిల్లె నిలిచింది. 154.8సీసీ ఇంజిన్ కెపాసిటీ. రెండు రంగుల్లో ఉన్నది.

ఎన్‌ఫీల్డ్ హిమాలయన్

500సీసీ విభాగంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ హిమాలయన్ ఉంది. 411 సీసీ ఇంజిన్ కెపాసిటీతో పాటు మ్యాక్స్‌పవర్ ఇంజిన్. రెండు రంగులు మాత్రమే ఉంటుంది. ఎలక్ట్రానిక్ ఫ్యూల్ ఇంజెక్షన్, ఫైవ్ స్పీడ్ ట్రాన్స్‌మిషన్.



హోండా నేవీ

హోండా నేవీలో మూడు రకాలున్నాయి. అడ్వెంచర్, క్రోమ్, స్టాండర్డ్. 110సీసీ ఇంజిన్ కెపాసిటీతో పాటు అన్ని ఫీచర్స్ ఇందులో ఉన్నాయి. దీనిలో హోండా ఎకో టెక్నాలజీ వాడారు. ట్యూబ్‌లెస్ టైర్లు.





వాట్సప్‌లో మీదెలాంటి వ్యక్తిత్వం?

వాట్సప్ వాడుతున్నారా? అయితే మీరు ఏదో గ్రూపులో ఉండే ఉంటారు. మరి ఆ గ్రూపులో మీరు ఎలాంటి వాళ్లో మీకు తెలుసా? వాట్సప్ గ్రూపుల్లో ఆరు రకాల వ్యక్తిత్వంగల వారుంటారు. వాట్సప్, ఫేస్‌బుక్‌లో పోస్టులను బట్టి కూడా వారి వ్యక్తిత్వాన్ని అంచనా వేస్తున్నది ఈతరం. అందులో మీరు ఎలాంటి వారో తెలుసుకోండి మరి.

నిశాచరులు :

రోజంతా ఉద్యోగం చేసినవాళ్లు రాత్రి ఇంటికెళ్లాక పడుకుంటారు. వీళ్లు మాత్రం అలా కాదు.. రోజంతా ఉద్యోగం చేస్తారు. రాత్రంతా వాట్సప్‌లో ఉద్యోగంలో మునుగుతారు. ఆఫీస్ పని అయిపోగానే ఆన్‌లైన్‌కి వచ్చి అర్ధరాత్రి, తెల్లవారు జాము తర్వాత ఆఫ్‌లైన్‌కి వెళ్తారు. వీరే నిశాచరులు.

మెరుపు వీరులు :

ఎప్పటికీ ఆన్‌లైన్‌లో ఉండి ప్రతి పోస్టుకు రెస్పాండ్ అవుతుంటారు. తినడం అయినా మానేస్తారు. పనులను పక్కన పెడతారు కానీ ఆన్‌లైన్‌లో నుంచి మాత్రం బయటికి వెళ్లరు. అంతేకాదు.. సోషల్‌మీడియాలో జరిగే న్యూస్ అంతా తెలుసుకుంటారు. వీరే మెరుపు వీరులు.

ఏజెంట్ 007 :

వీరు ప్రతి గ్రూపులో ఉంటారు. వీరున్న విషయం ఆ గ్రూపు సభ్యులు కూడా మరిచిపోయి ఉంటారు. ఎందుకంటే వీళ్లు ఏ పోస్టుకు స్పందించరు. ఎలాంటి పోస్ట్ పెట్టరు. కానీ ప్రతి పోస్టును చదువుతారు. వీళ్లే సోషల్‌మీడియా గూడాఛారులు. ఏజెంట్007లు.

మీడియాలకే మీడియా :

అడగకున్నా వార్తలు చెప్పే రకాలు వీళ్లు. ఒకటే పని.. వార్తలను, వీడియోలను షేర్ చేయడం. గంటకోసారి ఆన్‌లైన్‌లోకి వచ్చి గంపగుత్తగా కొన్ని పోస్టులను పడేసి వెళ్లిపోతారు. ఎవరైనా చదివారాడా? లేదా అనే విషయాలు వీళ్లకు అనవసరం. వాళ్ల పని వాళ్లు చేసుకుంటూ పోతుంటారు.

అమాయక చక్రవర్తులు :

అమాయక చక్రవర్తులు అని అనుకుంటాం కానీ అస్సలు కాదు. చూడడానికి అలా ఉంటారు. అక్కడి పోస్టులు ఇక్కడికి.. ఇక్కడిపోస్టులు అక్కడికి చేరవేయడంలో వీళ్లు దిట్టలు. దొరికిపోయినప్పుడల్లా అమాయకంగా ఒక ఫోజు పెడతారు. మళ్లీ వారి పని వారు కానిచ్చేస్తారు.

వ్యాసమహర్షులు :

ఏ విషయాన్నైనా సాగదీసి, మూడు గంటల సినిమాను మూడు వందల ఎపిసోడ్ల సీరియల్ చేస్తారు. ఎంతపెద్ద వ్యాసాన్ని అయినా వాట్సప్‌లో పెడితే చదువుతారు. వీళ్లు మిగితావారిలా లైట్ తీసుకోరు. అవసరమైతే వాటిని కాపీ చేసి ఇంకాస్త కలిసి వేరే గ్రూపులకు ఫార్వర్డ్ చేస్తారు. వీళ్ల వల్ల కొంత చికాకు కూడా ఉంటుంది. వ్యాసమహర్షులను దూరం పెడితే మంచిది.

ప్యాషన్

అరె మామా.. టాటూ తియ్!



టాటూస్‌కి ఎంత క్రేజ్ ఉందో తెలిసిందే. కానీ ఆ ప్యాషన్‌లో ఇప్పుడు ట్రెండ్ మారింది. టాటూ వేయడంకాదు.. తీయడమూ ప్యాషనే.

పచ్చబొట్లనే ఫ్యాషన్‌గా మార్చుకుని సరికొత్త బ్యూటీ ప్రపంచాన్ని తీర్చిదిద్దుతున్న యువత ఇండియాలో అత్యధికంగా ఉందంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. అయితే ఎంత ఆసక్తితో టాటూస్ వేయించుకుంటున్నారో.. అంతే ఆసక్తితో టాటూస్ తొలగించుకుంటున్నారట. అంతెందుకు టాటూస్‌ను తొలగించేందుకు శస్త్రచికిత్సలు చేయించుకుంటున్నవారిలోనూ ఇండియా మొదటిస్థానంలో ఉన్నదట. లవ్‌లో ఉన్నప్పుడు లవర్ పేరు.. ఏదైనా సరికొత్త ట్రెండ్ ఉన్నప్పుడు వాటికి సంబంధించిన టాటూస్ వేసుకోవడంలో మన యువత ముందుంటుందట. అయితే లవర్స్‌గానీ.. ఫ్రెండ్స్‌గానీ విభేదాల కారణంగా మారిపోవడం.. ట్రెండ్స్ తరుచూ మారిపోవడంతో వేరే టాటూస్ వేసుకోవడానికి యువత ఇష్టపడుతుంటుంది. దీనిస్థానంలో కొత్తవాటిని వేసుకోవడానికి టాటూ రిమూవ్‌ను ఆశ్రయిస్తుంటుంది. 2016వ సంవత్సరంలో టాటూస్ రిమూవ్ చేసుకున్న దేశాల వివరాలు ఇలా ఉన్నాయి. ఇండియాలో 22860 మంది టాటూస్‌ను తొలగించగా.. జపాన్‌లో 20159 మంది.. అమెరికాలో 14124 మంది.. ఇటలీలో 11356 మంది.. తైవాన్‌లో 5759.. ఈజిప్ట్‌లో 2715 మంది గత సంవత్సరంలో టాటూస్‌ను తొలగించుకున్నారని లెక్కలు చెప్తున్నాయి.

ట్రెండ్

బిర్యానీ యోగా!

యోగాలో ఎన్నో రకాలు ఉన్నాయి. ఇది వెరైటీ యోగా. పేరు బిర్యానీ యోగా.



ఇంట్లో.. సెంటర్లలో ఎక్కడైనా యోగా నేర్చుకోవచ్చు. ప్రజల్లో ఉన్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. వివిధ భంగిమల్లో చేసే యోగా అతి పురాతనమైన వ్యాయామంగా పేర్కొంటున్నారు నిపుణులు. అది నేటితరం బుర్రలోకి త్వరగా ఎక్కాలనో లేక.. ఆధునికత జోడిస్తే ఆదరణ ఎక్కువవుతుందో అనేమోగానీ యోగాను ట్రెండీగా చేస్తున్నారు కొంతమంది. అలా ఇటీవల వచ్చిన యోగా బీర్ యోగా. బీర్ తాగరు కానీ.. సీసా ముందర పెట్టుకుని ఒళ్లొంచుతూ రకరకాల యోగా విన్యాసాలు చేస్తారన్నమాట. అలాంటిదే ఇప్పుడు ఇంకొకటి వచ్చేసింది. దానిపేరే బిర్యానీ యోగా. సేమ్ బీర్ యోగా లెక్కనే ఇది కూడా. బిర్యానీ ఆరగించరు కానీ.. దాన్ని అటూ ఇటూ మారుస్తూ అందుకునేలా విన్యాసాలు చేస్తుంటారు. ఏదో ఫన్నీగా స్టార్ట్ చేసిన ఈ యోగా ఇప్పుడు యూత్‌లో కొత్త ట్రెండ్ సెట్టర్ అవుతున్నది. యువత పిచ్చపిచ్చగా ఫాలో అవుతున్నారు. ప్రత్యేకంగా యూట్యూబ్‌లో వీడియోలు కూడా పెడుతున్నారు.

సుడోకు

డైలీ సుడోకు 63 సమాధానం

2	3	7	1	4	8	9	5	6
6	1	5	3	9	2	7	4	8
8	4	9	5	7	6	1	2	3
1	5	3	7	8	9	2	6	4
9	6	2	4	1	3	5	8	7
4	7	8	2	6	5	3	9	1
5	8	6	9	3	7	4	1	2
3	2	1	8	5	4	6	7	9
7	9	4	6	2	1	8	3	5

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

డైలీ సుడోకు -64

1			4			6		
	8	7		6	2	1	9	
	5	4		1		2	8	7
	6	2			9	5		
		5	8			3	6	
5	9	3		2		7	1	
	1	8	3	9		4	2	
		6			8			5

ట్వీట్



గో గోవా గాన్! నా పేరు సూర్య సినిమా షూటింగ్‌కు వచ్చాను. గోవా చాలా బాగుంది. ఇంత చక్కని ప్రదేశంలో సినిమాలో నటించడం ఇంకా బాగుంది.

ఠాకూర్ అనూప్‌సింగ్
@theindianthakur



అనూప్‌సింగ్‌ను ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న వారి సంఖ్య

101,825

కామన్‌మ్యాన్ వాయిస్

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కోదండరాం అన్ని పార్టీల ములాఖత్ అవుతున్నాడు. రేపు అవసరం అనుకుంటే అల్‌ఖైదా, ఐఎస్ఐ, లష్కరే తోయిబా, ఐఎస్‌లాంటివి టెర్రరిస్ట్ సంస్థలతో కలిసి చేసినా చేస్తాడు.

-Sandeep Thakur

ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్ అయి ఎవరైనా మిమ్మల్ని ఇన్‌బాక్స్‌లో కానీ ఫోన్‌లో కానీ డబ్బులడిగితే నిర్మొహమాటంగా సారీ అని చెప్పండి. అనుభవంతో చెప్తున్నా. అనాథాశ్రమానికి ఇద్దాం అదేదో వీలైతే!

-Vamshi Kariveda

వైరల్ వీడియో



ప్రఖ్యాత యూట్యూబర్ ఎథిక్స్ టెక్నాలజీకి సంబంధించిన ప్రశ్నలకు వాటికి సంబంధించిన పరిష్కారాలను ఈ వీడియో ద్వారా వివరించాడు.

A Question of Tech YouTuber Ethics
Total views : 15,380+
Published on Dec 4, 2017

ఆ సర్‌ప్రైజ్ తెరపై చూస్తేనే బాగుంటుంది!


డా॥ రవికిరణ్

'డబ్బు కోసం చిత్రసీమలోకి రాలేదు. ప్రజల్ని ప్రభావితం చేసే అత్యంత బలమైన మాధ్యమం సినిమా. సమాజానికి మంచి చెప్పడానికి, మరచిపోయిన విలువల్ని గుర్తుచేయడానికి సినిమా మంచి సాధనంగా ఉపకరిస్తుంది' అని అన్నారు డా॥రవికిరణ్. చిత్రసీమపై మక్కువతో వైద్యుడిగా ఉన్న ఆయన నిర్మాతగా మారారు. తన అభిరుచులకు అనుగుణంగా సామాజిక ఇతివృత్తాలతో కూడిన వినోదభరిత కథాంశాలకు పట్టం కడుతూ సినిమాల్ని చేస్తున్నారు. 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్'తో తొలి ప్రయత్నంలోనే ప్రేక్షకుల మెప్పును పొందారు రవికిరణ్. సాయి సెల్యులాయిడ్ సినిమాటిక్ పతాకంపై ఆయన నిర్మించిన తాజా చిత్రం 'సప్తగిరి ఎల్‌ఎల్‌బీ'. సప్తగిరి కథానాయకుడిగా నటిస్తున్నారు. చరణ్ లక్కాకుల దర్శకుడు. ఈ నెల 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా మంగళ వారం నిర్మాత రవికిరణ్ 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆ విశేషాలివి...

హిందీ చిత్రం 'జాలీ ఎల్‌ఎల్‌బీ' ఆధారంగా 'సప్తగిరి ఎల్‌ఎల్‌బీ' చిత్రాన్ని రూపొందించాం. బాలీవుడ్‌లో పెద్ద విజయాన్ని సాధించడంతో పాటు జాతీయ అవార్డును సొంతం చేసుకున్న చిత్రమిది. ఇలాంటి మంచి కథాబలమున్న సందేశాత్మక చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తే బాగుంటుందనే సంకల్పంతో బాధ్యతగా భావించి ఈ సినిమా చేశాను. శక్తివంతమైన కథ, కథనాలకు వాణిజ్య హంగులను మేళవించి తీర్చిదిద్దాం. బాలీవుడ్ తరహాలోనే మంచి సినిమాగా తెలుగు ప్రేక్షకుల్ని అలరిస్తుందనే నమ్మకం వుంది.

• **సందేశంతో..**

ప్రజా ప్రయోజన వ్యాజ్యం వల్ల సామాన్యులకు ఉండే లాభాలు, అందులోని లోపాలను ఆవిష్కరిస్తూ తెరకెక్కిన పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఇది. వృత్తి నిర్వహణలో న్యాయవాదుల జీవితాల్ని, ప్రజలకు న్యాయం చేయడం కోసం వారు పడే తపనను యదార్థ కోణంలో ఈ సినిమాలో చూపించబోతున్నాం. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలులో సామాన్యులు, ధనికుల మధ్య అంతరాలున్నాయి. చట్టం ముందు అందరూ సమానమేనని ప్రభుత్వాలు చెబుతున్నాయి. కానీ ఆచరణలో మాత్రం అది అమలు కావడం లేదు. అందరికి సమన్యాయం జరిగిప్పుడే సమాజం బాగుపడుతుందనే సందేశంతో ఈ సినిమా సాగుతుంది. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి ఎదురయ్యే సమస్యల్ని చర్చిస్తూ తెరకెక్కించిన సినిమా కావడంలో అందరికి కనెక్ట్ అవుతుందనే నమ్మకం వుంది. వినోదం, యాక్షన్, ప్రేమతో పాటు వాణిజ్య హంగులన్ని పుష్కలంగా ఉంటాయి.

• **పతాక ఘట్టాలు కీలకం**

మాతృకను యథాతథంగా రీమేక్ చేయడం కాకుండా తెలుగు నేటివిటీకి అనుగుణంగా కథలో కొన్ని మార్పులు చేర్పులు చేశాం. మూలకథలోని ఆత్మకు సప్తగిరి శైలి వినోదాన్ని జోడించి సినిమాను రూపొందించాం. పతాక ఘట్టాల్లో ప్రేక్షకులకు ఓ సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నాం. అదేమిటనేది తెరపై చూస్తేనే కిక్ ఉంటుంది. ఆ మలుపు మా సినిమాను మరో మెట్టు ఎక్కిస్తుందనే నమ్మకం వుంది. ఈ కథ ద్వారా మేము చెప్పదలచుకున్న సందేశాన్ని స్పష్టంగా అందరికి అర్థమయ్యేవిధంగా చెప్పడంలో సక్సెస్ అయ్యామని అనుకుంటున్నాం.

• **చిత్ర పరిశ్రమపై గౌరవం**

మార్కెట్ లెక్కలను పట్టించుకోకుండా కథపై నమ్మకంతో ధైర్యంగా ఈ సినిమా చేశాను. తప్పకుండా గెలుస్తామనే నమ్మకం వుంది. పేరు, డబ్బు కోసం చిత్రసీమలోకి రాలేదు. ఇండస్ట్రీ పట్ల నాకు గౌరవభావముంది. కెరీర్‌లో ఐదు సినిమాలు చేసినా మంచి కథాంశాలతో చేయాలన్నదే నా అభిమతం. ఆ ఆలోచనతోనే తొలి సినిమా 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్'లో తండ్రీకొడుకుల మధ్య ఉండే అనుబంధాన్ని, వృత్తి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లను చూపించాం. 'సప్తగిరి ఎల్‌ఎల్‌బీ'లో భారతీయ న్యాయవ్యవస్త గొప్పతనాన్ని చాటిచెబుతున్నాం.

• **కథే ముఖ్యం**

కథే నాకు ముఖ్యం. ఆ తర్వాత స్టార్స్, వారి ఇమేజ్‌ల గురించి ఆలోచిస్తాను. కథబాగుంటే హీరోహీరోయిన్లు ఎవరైనా విజయాల్ని అందుకోగలరని నేను నమ్ముతాను. భవిష్యత్తులో కథలను నమ్మే నా ప్రయాణాన్ని కొనసాగిస్తాను. దర్శకుడు చరణ్‌కు ఇది తొలి సినిమా అయినా ఎంతో అనుభవజ్ఞుడిలా తెరకెక్కించారు. ప్రచార చిత్రానికి, విజయ్ బుల్గానిన్ బాణీలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నది. దాదాపు 500 థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం.

'మాతంగి' ప్రతీకారం

రమ్యకృష్ణ ప్రధాన పాత్రలో నటించిన ఓ మలయాళ చిత్రం తెలుగులో 'మాతంగి' పేరుతో విడుదల అవుతున్నది. శ్రీనివాస విజువల్స్ పతాకంపై కన్నన్ తామరక్కుళం దర్శకత్వంలో రమ్యకృష్ణ సోదరి వినయ కృష్ణన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఎస్.వేణుగోపాల్, సజ్జు తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రమ్యకృష్ణ మాట్లాడుతూ 'హారర్‌తో పాటు వినోదం, భావోద్వేగాలు మేళవించిన వినూత్న కథాంశమిది. ఓ ఇంటి నేపథ్యంలో కథ జరుగుతుంది. తన మరణానికి కారణమైన వారిపై అతీతశక్తి రూపంలో ప్రతీకారం తీర్చుకునే యువతి కథ ఇది. ఆద్యంత ఉత్కంఠభరితంగా సాగుతుంది. గ్రాఫిక్స్ కూడా ప్రాధాన్యత వుంటుంది. దర్శకుడు ప్రతి సన్నివేశాన్ని ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. తెలుగు ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది' అన్నారు. నందినిరెడ్డి మాట్లాడుతూ 'మాతంగి పాత్రను రమ్యకృష్ణ తప్ప మరెవ్వరూ చేయలేరు. పాత్రలో ఆమె పరకాయప్రవేశం చేశారు. ఈ సినిమా చూస్తున్నప్పుడు రమ్యకృష్ణ నటించిన 'అమ్మోరు' గుర్తుకువచ్చింది. ఆ సినిమా స్థాయిలోనే ప్రేక్షకుల్ని మెప్పించే చిత్రమవుతుంది' అన్నారు. అనుక్షణం సస్పెన్స్ ప్రధానంగా సాగే కథాంశమిది, తెలుగు తెరపై ఇప్పటివరకు రానటువంటి ఇతివృత్తమని చిత్ర నిర్మాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమ్యకృష్ణ తనయుడు రుత్విక్ అందరి దృష్టిని ఆకర్షించాడు. జయరాం, సంపత్, కళాభవన్‌మణి, వీణానాయర్, బేబి అక్షర, కిషోర్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: రతీష్ వేగ, ఆర్ట్: సాహస్‌బాల.


తనయుడు రుత్విక్‌తో రమ్యకృష్ణ



ప్రేమ యాత్రకు ఛలో..


తండ్రి శంకరప్రసాద్‌తో నాగశౌర్య

నాగశౌర్య కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ఛలో'. వెంకి కుడుముల దర్శకుడు. శంకరప్రసాద్ మల్పూరి సమర్పణలో ఐరా క్రియేషన్స్ పతాకంపై ఉషా మల్పూరి నిర్మిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లో చిత్రంలోని 'చూసి చూడంగానే' అనే వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మహతిస్వరసాగర్ సంగీతాన్నందించాడు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'నాగశౌర్య, రష్మిక మండన్న జోడీ ఈ గీతంలో చూడముచ్చటగా కనిపిస్తారు. గుంటూరు ఏసి కాలేజ్‌లో ఈ పాటను చిత్రీకరించాం. ఆంధ్ర-తమిళనాడు సరిహద్దులోని ఓ కాలేజీ నేపథ్యంలో నడిచే ప్రేమకథా చిత్రమిది. అందమైన ప్రేమ ప్రయాణానికి దృశ్యరూపంగా వుంటుంది' అన్నారు. నాగశౌర్య మాట్లాడుతూ 'ఇటీవల విడుదల చేసిన టీజర్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నది. కథలోని నవ్యతను నమ్మి అమ్మానాన్న ఈ సినిమా నిర్మిస్తున్నారు. వినోదంతో పాటు హృదయాన్ని స్పృశించే భావోద్వేగాలున్న ప్రేమకథా చిత్రమిది. యువతతో పాటు కుటుంబ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది' అన్నారు. ప్రేక్షకుల్ని ఓ హృద్యమైన ప్రేమకథను అందించడం ఆనందంగా వుందని సమర్పకుడు శంకరప్రసాద్ చెప్పారు. నరేష్, పోసాని, రఘుబాబు, వెన్నెల కిషోర్, మైమ్ గోపి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాయిశ్రీరామ్.



గీతకార్మికుల ఎక్స్‌గ్రేషియా నిధుల విడుదల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కల్లు గీతకార్మికులకు 2017-18 సంవత్సరానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించేందుకు ప్రభుత్వం రూ.10.97 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు ఎక్సైజ్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సోమేశ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు, శాశ్వతంగా వైకల్యానికి గురైన కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం చెల్లిస్తున్నది. స్వల్పంగా గాయపడినవారికి రూ. 10 వేలు అందజేస్తున్నది.

సీతారామ ప్రాజెక్టుకు అనుమతులివ్వండి

సమగ్ర ప్రతిపాదనలతో కేంద్ర అటవీశాఖకు ప్రభుత్వం లేఖ

ప్రత్యేకప్రతినిధి, నమస్తే తెలంగాణ: సాగునీటి ప్రాజెక్టు నిర్మాణాలకు కేంద్ర అటవీ, పర్యావరణ అనుమతులను సాధించేందుకు అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన నివేదికలను తయారుచేస్తున్నది. ప్రతిష్ఠాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు మొదటిదశ, రెండోదశ అనుమతులను రికార్డు సమయంలో సాధించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్ తొలిదశ అనుమతుల కోసం నివేదిక తయారుచేసింది. సాగునీటిశాఖ నుంచి ప్రాజెక్ట్ నివేదిక అందిన కేవలం 20 రోజుల వ్యవధిలోనే అటవీశాఖ నుంచి అనుమతులను పొందాలన్న లక్ష్యంతో సమగ్ర నివేదికను రూపొందించారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల పరిధిలోని పాల్వంచ, మణుగూరు, కొత్తగూడెం, ఖమ్మం, సత్తుపల్లి మండలాల్లో దాదాపు 1,531హెక్టార్ల భూమిని వినియోగించుకోవటానికి రాష్ట్ర అటవీశాఖ అనుమతి కోరుతూ సాగునీటిశాఖ నివేదిక సమర్పించింది. ప్రత్యామ్నాయంగా పాల్వంచ, సత్తుపల్లి, జగిత్యాల, ఖమ్మం, ఇల్లందు, మణుగూరు ప్రాంతాలలో దాదాపు 1,648హెక్టార్ల భూమిని ఇవ్వటానికి అంగీకరించింది. ఈ భూములను అటవీశాఖకు బదిలీ చేయటానికి ఆయా జిల్లాల కలెక్టర్లు లిఖితపూర్వకంగా అంగీకరించారు. నాలుగుచోట్ల వన్యప్రాణుల సంచారానికి వీలుగా 20 మీటర్ల వెడల్పుతో ఎకో బ్రిడ్జీలను ప్రతిపాదించారు. 91 ప్రాంతాలలో కాల్వల కింద నుంచి జంతువులు తిరగటానికి అవసరమైన దారిని ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఈ మొత్తం నివేదిక ఆధారంగా ప్రాజెక్ట్ పనులను చేపట్టడానికి వెంటనే తొలిదశ అటవీ అనుమతులివ్వాలని కోరుతూ కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖకు రాష్ట్ర అటవీశాఖ ముఖ్య కార్యదర్శి రజత్‌కుమార్ లేఖరాశారు.



గిరిజన సలహామండలి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి చందూలాల్

ఏజెన్సీ మండలాలకు అంబులెన్స్‌లు

- గిరిజనులకు అత్యవసర వైద్యం అందిస్తాం: చందూలాల్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గిరిజనులకు అత్యవసర వైద్య సదుపాయాలను అందించేందుకు వీలుగా ఏజెన్సీప్రాంతాల్లోని మండల కేంద్రాలన్నింటికీ ప్రత్యేకంగా అంబులెన్సులను సమకూర్చనున్నట్టు రాష్ట్ర గిరిజనాభివృద్ధిశాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ చెప్పారు. ఆయన అధ్యక్షతన మంగళవారం సంక్షేమభవన్‌లోని గిరిజనాభివృద్ధిశాఖ కార్యాలయంలో గిరిజన సలహామండలి సమావేశం నిర్వహించారు. ఏజెన్సీప్రాంతాల్లోని మెడికల్, పారా మెడికల్ పోస్టులన్నింటినీ భర్తీ చేయనున్నట్టు మంత్రి తెలిపారు. భద్రాచలం, ఉట్నూరు, ఏటూరునాగారం, మన్ననూరు ఐటీడీఏల్లో గిరిజన బాలికలకు ప్రత్యేక నర్సింగ్ కళాశాలలు ఏర్పాటుచేస్తామన్నారు. అనాథలు, నిరాశ్రయ మహిళల కోసం ఐటీడీఏ కేంద్రాల్లో స్టేట్‌హోంలను త్వరలో ఏర్పాటుచేస్తామని చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేస్తూ రూ.517 కోట్లతో తండాలు, గూడేలకు రోడ్లను నిర్మించనున్నట్టు తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీచేయాలని ఆయా శాఖల కార్యదర్శులను మంత్రి ఆదేశించారు. సమావేశానికి పలుశాఖల అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకాలేదు. జనవరి 24న మరోసారి సమావేశం నిర్వహించనున్నట్టు మంత్రి తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు రామలక్ష్మణ్, ఎంపీ సీతారాంనాయక్, ఎమ్మెల్సీ రాములునాయక్, ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, అజ్మీరా రేఖానాయక్, శంకర్‌నాయక్, రెడ్యానాయక్, సున్నంరాజయ్య అధికారులు పాల్గొన్నారు.



టీఎస్‌ఐపార్డ్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

పకడ్బందీగా పంచాయతీరాజ్ చట్టం

- దేశానికి ఆదర్శంగా ఉండేలా రూపకల్పన చేయాలి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం దేశానికే ఆదర్శంగా ఉండాలని, పకడ్బందీగా చట్టానికి రూపకల్పన జరుగాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నూతన పంచాయతీరాజ్ చట్ట రూపకల్పనపై ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ కసరత్తు తుదిదశకు చేరిన నేపథ్యంలో.. దీనిపై టీఎస్‌ఐపార్డ్‌లో మంగళవారం మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. చట్టంలో పొందుపర్చేందుకు సిద్ధం చేసిన పలు అంశాలపై కూలంకషంగా చర్చించారు. పలు సూచనలు చేశారు. సీఎం కేసీఆర్ ఆలోచన విధానాలకు అనుగుణంగా స్థానిక సంస్థలను బలోపేతంచేసేలా చట్టం ఉండాలని సూచించారు. ఈ చట్టం స్థానిక పాలనలో ఒక మైలురాయిగా నిలువాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందాలని జూపల్లి ఆకాంక్షించారు. సమావేశంలో ఆశాఖ ముఖ్యకార్యదర్శి వికాస్‌రాజ్, కమిషనర్ నీతూ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ మృత్తికా దినోత్సవం సందర్భంగా తెలుగు యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో స్టాళ్లను పరిశీలిస్తున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

భూసార పరీక్ష రైతుకు గుండెకాయ

- ఎరువుల వినియోగంతో క్షీణిస్తున్న భూసారం
- ప్రపంచ మృత్తికా దినోత్సవంలో మంత్రి పోచారం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భూసార పరీక్షలను తేలిగ్గా తీసుకోవద్దని, వాటి ఆధారంగానే ఎరువులను వినియోగించాలని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవం సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. మనిషికి గుండె ఎంత ముఖ్యమో రైతుకు భూసార పరీక్ష అంతే ముఖ్యమన్నారు. భూమిలో ఏ పంటలు వేయాలి, ఎంత మోతాదులో ఎరువులు వాడాలి అనే విషయాలు తెలియక రైతులు సతమతమవుతున్నారన్నారు. ప్రతిరైతు భూసార పరీక్షలు చేయించుకుని దానికనుగుణంగా ఎరువులు వాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఎకరంలో భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు భూసారకార్డులు పంపిణీ చేస్తామని పోచారం వెల్లడించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు భూసార పరీక్షల అవసరాన్ని, తమ అనుభవాలను వివరించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సి.పార్థసారథి, వ్యవసాయ కమిషనర్ డాక్టర్ ఎం జగన్మోహన్, వ్యవసాయ పరిశోధనా సంచాలకుడు ప్రదీప్‌కుమార్, వ్యవసాయ శాస్త్రవేత్త బీ సురేంద్రబాబు, ప్రతినిధి ఎం రామ్మోహన్ పాల్గొన్నారు.

సామాజిక ఇంజినీర్లు.. మీసేవ ఆపరేటర్లు

మీసేవ ఆపరేటర్లకు టీ ఫైబర్ ద్వారా ఉచిత నెట్ ■ ఇసుక అమ్మకాల అనుమతి కూడా మీసేవ ద్వారానే

డిజిటల్ అక్షరాస్యతలో మీసేవ ఆపరేటర్ల పాత్ర కీలకం

జీఎస్టీ శ్లాబ్ మార్చేందుకు కృషి ■ మీసేవ పదికోట్ల లావాదేవీల సంబురాల్లో మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:



మంగళవారం రవీంద్రభారతిలో తెలంగాణ మీసేవ ఆపరేటర్ల అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ తదితరులు

జననం నుంచి మరణం వరకు అన్ని అవసరాలకు సంబంధించిన సేవలను అందిస్తున్న మీసేవ ఆపరేటర్లు సామాజిక ఇంజినీర్ల వంటివారిని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు ప్రశంసించారు. మీసేవ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదికోట్ల లావాదేవీలు జరిపిన నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీసేవ ఆపరేటర్ల అధికారిక వెబ్ సైట్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 10 కోట్ల లావాదేవీలు పూర్తి చేసినందుకు ఆపరేటర్లకు అభినందనలు తెలిపారు. 40 శాఖలకు సంబంధించి 600 సర్వీస్‌లు అందిస్తున్నారని తెలిపారు. మీసేవ ఆపరేటర్ల సంక్షేమం కోసం టీఫైబర్ ద్వారా ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. దీంతోపాటుగా ఇసుక అమ్మకాలను మీసేవా ద్వారా అనుమతించేలా ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. మీసేవ కేంద్రాలకు విధిస్తున్న జీఎస్టీని 18% శాతం స్లాబ్ నుంచి మార్చి అనుకూలమైన స్లాబ్‌లో చేర్చేవిధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఉపయోగపడే లా సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పదేపదే చెప్తుంటారని.. ఈ స్ఫూర్తితో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ లంచాల బారినుంచి కాపాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని ప్రశంసించారు. భూరికార్డుల విషయంలో 100శాతం రాజన్న సిరిసిల్ల మొదటి స్థానంలో నిలిచిందని మంత్రి చెప్పారు. మిషన్ భగీరథ ద్వారా నీళ్లే కాదు ఫైబర్ కనెక్షన్‌తో ఇంటింటికీ ఐటీ సేవలు సైతం అందిస్తామని మంత్రి వివరించారు. రాబోయే రోజుల్లో టీఫైబర్ ద్వారా ఇంటింటికీ విద్య వైద్య సేవలు అందిస్తామని మంత్రి ప్రకటించారు. మీసేవ ఆపరేటర్ల డిమాండ్లన్నింటినీ ప్రభుత్వం పరిష్కరిస్తున్నదని.. డిజిటల్ అక్షరాస్యత విషయంలో మీసేవ ఆపరేటర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. గతంలో వాహనం బయటకు తీస్తే.. సంబంధిత పత్రాలన్నీ వెంటపెట్టుకొని పోవాల్సిన పరిస్థితి ఉండేదని ఇప్పుడు కేవలం ఆర్టీఏ ఎంవాలెట్ ఉంటే సరిపోతుందని మంత్రి వివరించారు. పెద్దనోట్ల రద్దు తర్వాత ఆర్థిక లావాదేవీలు ఊపందుకునేలా చేసేందుకు టీవాలెట్ పేరుతో ప్రత్యేకంగా వ్యాలెట్‌ను తీసుకువచ్చామన్నారు. భారీ స్థాయిలో డౌన్‌లోడ్లతో దాదాపు రూ.70 కోట్ల లావాదేవీలు చేశామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 150 మీసేవ కేంద్రాలు మూతపడ్డాయని వాటిని తెరిపించేందుకు ప్రయత్నం చేస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఏ ప్రభుత్వం అయినా అన్ని ఉద్యోగాలు భర్తీ చేసినా... అందరికీ కొలువులు దక్కవన్నారు. మీసేవా ఆపరేట్లరు తాము ఉన్నచోటే ఉపాధిని పొందుతున్నారని పేర్కొంటూ వారి డిమాండ్లను సానుకూలంగా పరిష్కరిస్తామన్నారు. ఎవరి పొట్టకొట్టే పనిని తెలంగాణ ప్రభుత్వం ఎన్నడూ చేయబోదని తెలిపారు. 10 కోట్ల లావాదేవీలలో పాలుపంచుకున్న మీసేవ ఆపరేటర్లను మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, మీసేవ కమిషనర్ జీటీ వెంకటేశ్వర్‌రావు, టీఎస్ టీఎస్ చైర్మన్ రాకేశ్, మీసేవ సంఘాల ప్రతినిధులు, 31 జిల్లాల మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల నంబర్ వన్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లిలో రైతులకు హక్కుదారు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న మంత్రి కేటీఆర్ (ఫైల్)



మంగళవారం సంబురాలు జరుపుకుంటున్న కలెక్టర్ కృష్ణభాస్కర్, ఉద్యోగులు

మొదటిపేజీ తరువాయి...

నిర్ణయించింది. డిసెంబర్ 31 నాటికి ప్రక్షాళన పూర్తిచేయాల్సి ఉండగా, రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారులు ఈ నెల 4 నాటికే పూర్తిచేసి, రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటిసారి పూర్తిచేసిన జిల్లాగా నిలిపారు. జిల్లాలోని 13 మండలాల్లో 171 రెవెన్యూ గ్రామాలున్నాయి. భూముల సర్వే కోసం జిల్లాలో 13 మంది తహసీల్దార్ల ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందితో 32 బృందాలను ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షించారు. జిల్లాలోని 1,00,164 సర్వే నంబర్లలో 96,714 సర్వే నంబర్లు పూర్తిస్థాయిలో ఎలాంటి తగాదాలు లేకుండా సర్వేచేశారు. మొత్తం 4,66,729.22 ఎకరాల భూమి ఉండగా, 4,53,942.31 ఎకరాలను వివాదరహితంగా చేశారు. 1(బీ) రికార్డులను, పహాణీలను సరిచేశారు. 2,75,696 ఎకరాల (60.73%) వ్యవసాయ భూముల సమస్యలు పరిష్కరించారు. 1,52,421 ఖాతాల్లో 1,38,561 ఖాతాలను క్లియర్‌చేసి, రైతుల ఇబ్బందులు తీర్చారు. కోర్టులో కేసులున్నవాటినిసైతం అక్కడికక్కడే ఇరువర్గాలను సమన్వయపరిచి పరిష్కరించారు. భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమాలను మంత్రి కేటీఆర్ స్వయంగా పరిశీలించి అధికారుల పనితీరును ప్రశంసించారు. ఏండ్ల తరబడి వివాదంగా ఉన్న తమ భూములు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పరిష్కారం అయ్యాయంటూ రైతులంతా మంత్రితో చెప్పుకొంటూ సంతోషం వ్యక్తంచేశారు.

మంత్రి కేటీఆర్ చొరవతోనే...

మంత్రి కేటీఆర్ మార్గదర్శనంలోనే జిల్లాకు రాష్ట్ర, జాతీయస్థాయి గుర్తింపు వస్తున్నది. ప్రతి కార్యక్రమంలో మంత్రి సూచనలు, సలహాలు పాటిస్తూ ముందుకు నడుస్తున్నాం. జిల్లాను అగ్రభాగాన నిలిపిన యంత్రాంగానికి, ప్రజలకు కృతజ్ఞతలు.
- కృష్ణభాస్కర్, కలెక్టర్

అధికారులకు కేటీఆర్ అభినందనలు

భూ రికార్డుల ప్రక్షాళన పూర్తిచేసిన తొలి జిల్లాగా రాజన్న సిరిసిల్ల జిల్లా నిలువడంపై జిల్లా కలెక్టర్, ఆయన సిబ్బందిని మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో అభినందించారు. 97.26శాతం భూములను, 96.26% సర్వే నంబర్లను అప్‌డేట్‌చేయడం రైతులకు పెద్ద ఉపశమనంగా పేర్కొన్నారు. ఓడీఎఫ్‌లో తొలి జిల్లాగా సిరిసిల్ల నిలిచిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు.

అధికారుల సంబురాలు

రికార్డుల ప్రక్షాళనలో రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలువడంతో జిల్లా అధికారులు సంబురాలు జరుపుకొన్నారు. ఇప్పటికే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో దేశంలోనే మొదటిస్థానంలో నిలిచి 'స్వచ్ఛ దర్పణ్' జాతీయ అవార్డును జిల్లా అందుకున్నది. గ్రామాల్లో వంద శాతం ఆస్తి పన్నులు వసూలుచేసి జాతీయస్థాయిలో రికార్డులకెక్కింది. రికార్డుల ప్రక్షాళన సైతం నిర్దేశిత గడువుకు ముందే పూర్తిచేసి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచింది. ఈ నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ కృష్ణ భాస్కర్ ఆధ్వర్యంలో జేసీ యాస్మిన్‌బాషా, డీఆర్‌వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగ, తహసీల్దార్లు కేక్ కట్‌చేసి, పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఉద్యోగులంతా సంతోషంతో నృత్యాలు చేశారు.

భూమి పత్రాల కొత్త చరిత్ర

మొదటిపేజీ తరువాయి...

కొత్త అధ్యాయం ప్రారంభమవుతున్నది! స్వయాన రైతు.. రైతు కష్టం తెలిసిన నాటి ఉద్యమనేత.. తెలంగాణ స్వీయపాలనలో వారి కష్టాలను దూరం చేయాలని నిర్ణయించుకున్న నేటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆలోచనల నుంచి మెరిసిన అద్భుత పథకం.. అదే పంటల పెట్టుబడి! వచ్చే వానకాలం సీజన్ నుంచి ప్రారంభం కానున్న పంటల పెట్టుబడి పథకం పకడ్బందీగా అమలయ్యేందుకు భూరికార్డుల ప్రక్షాళన చేపట్టింది రాష్ట్ర ప్రభుత్వం! నిజమైన రైతుకే పంట పెట్టుబడి అందే లక్ష్యంతో సాగుతున్న ఈ కార్యక్రమం చిక్కుముళ్లన్నీ విప్పుకొంటూ.. మరికొద్ది రోజుల్లో విజయవంతంగా ముగియనుంది! విషాదమేంటంటే.. ప్రభుత్వం ఒక మంచిపనిని చేసినా, చేపట్టినా లక్ష్యశుద్ధి చూడకుండా ఆరోపణలు గుప్పించడమే అలవాటుగా మారిన ప్రతిపక్షాలు.. భూ రికార్డుల ప్రక్షాళనను సైతం తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకే వాడుకుంటున్నాయి. వాస్తవానికి తెలంగాణలో భూమి రికార్డుల విషయంలో ఉన్నంత గందరగోళం మరెక్కడా కనిపించదు! ఆంధ్ర ప్రాంతంలో కాస్తంత మెరుగ్గానే ఉన్నా.. తెలంగాణ ప్రాంతంలో ఇంత దారుణమైన పరిస్థితులకు కారకులెవరు? ఎందుకు తెలంగాణలోని భూములపై సవాలక్ష కేసులు? గడిచిన ఇన్నేండ్లలో ఉమ్మడి రాష్ట్రాన్ని మూకుమ్మడిగా పాలించుకున్న సీమాంధ్ర పాలకులు తెలంగాణ భూ రికార్డులను క్రమపద్ధతిలో సవరించేందుకు ఎందుకు పూనుకోలేదు? దళితులకు ఇచ్చిన భూములను అన్యాయంగా కొల్లగొట్టుకుపోతున్నా అధికారపీఠాలపై ఆనాడు కూర్చున్న ఎవ్వరూ ఎందుకు నోరుమెదపలేదు? వీటన్నింటికీ సమాధానం చెప్పాల్సిన విపక్షం.. గగ్గోలు పెడుతున్నది. రైతుల భూముల గుంజుకుపోతున్నారన్న కపట దృశ్యాన్ని చిత్రీకరిస్తున్నది. ఈ నేపథ్యంలో అసలు రాష్ట్రంలో భూముల పరిస్థితేంటి? ఎవరి మూలాన ఈ పరిస్థితి నెలకొంది? అసలు పూర్వకాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు భూ యాజమాన్య హక్కులలో మారుతూ వస్తున్న క్రమం.. ఎదురైన అడ్డంకులు.. అప్పుడప్పుడు బడుగు రైతుకు మద్దతుగా తళుక్కుమన్న విజయాలు.. వాటినీ బొందబెట్టేందుకు పెత్తందార్లు సాగించిన కుట్రలు.. ఆ కుతంత్రాల పీచమణిచేందుకు ప్రస్తుతం జరుగుతున్న ప్రయత్నాలపై నమస్తే తెలంగాణ అందిస్తున్న విశ్లేషణాత్మక కథనాలు.. నేటి నుంచి..

పది రోజుల్లో రికార్డుల ప్రక్షాళన పూర్తి

డిప్యూటీ సీఎం మహమూద్ అలీ వెల్లడి



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భూ రికార్డుల ప్రక్షాళన ఈ నెల 15నాటికి అన్ని గ్రామాల్లో పూర్తవుతుందని డిప్యూటీ సీఎం మహమూద్ అలీ స్పష్టంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 90% వరకు భూరికార్డులు సరిగ్గా ఉన్నాయని, నిజామాబాద్ జిల్లాలో 94శాతం రికార్డులు సరిగ్గా ఉన్నాయని మంగళవారం సచివాలయంలో మీడియాకు చెప్పారు. భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పరిశీలించటానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో కలిసి ఈ వారంలో నాలుగైదు జిల్లాలు పర్యటిస్తానని చెప్పారు. నిజామాబాద్ జిల్లాలో స్వయంగా సమీక్ష నిర్వహించినట్టు పేర్కొన్నారు. 15 తర్వాత రికార్డుల నిలింటిని పక్కాగా ఒకటికి రెండుసార్లు సరి చూసుకొని గ్రామసభల ఆమోదంతో వాటికి తుదిరూపం ఇస్తారని పేర్కొన్నారు. భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయిన తర్వాత వాటిని కంప్యూటరీకరించటం కోసం 1,000 మంది ఐటీ నిపుణులను నియమిస్తామని వెల్లడించారు. భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయిన తర్వాత హైదరాబాద్‌తోసహా పట్టణ ప్రాంతాలలో కూడా రికార్డుల ప్రక్షాళన కొనసాగుతుందని వివరించారు.

రాష్ట్రంలో విప్లవాత్మక సంస్కరణలు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత.. సమైక్య రాష్ట్రంలో జరిగిన నష్టాన్ని పూడ్చడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం విశ్వప్రయత్నం చేస్తున్నది. భూ ఆక్రమణలను నిరోధించే చర్యలు చేపట్టింది. ఇప్పటికే న్యాయవాదులతో ప్రత్యేకంగా సమావేశమైన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు.. కోర్టు కేసులలో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడే దిశగా వాదించాలని కోరారు.

- పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్న ఆవాసాలను జీవో 58 ద్వారా ఎలాంటి ఫీజులు తీసుకోకుండా ఉచితంగా క్రమబద్ధీకరించారు.
- ఈ జీవో కింద దాదాపు 1.25 లక్షల ఇండ్లను క్రమబద్ధీకరించారు.
- జీవో 59 కింద నామమాత్రపు ఫీజు తీసుకొని, 125 గజాల పైబడి స్థలంలో నిర్మించిన ఇండ్లను క్రమబద్ధీకరించారు.
- జీవో 92 ప్రకారం యూఎల్సీ భూములను క్రమబద్ధీకరిస్తున్నారు.

పేద రైతుల క్షేమం కోసం సాదాబైనామాల క్రమబద్ధీకరణ

గత ప్రభుత్వాలు భూములను రిజిస్టర్ చేయించుకోలేకపోయిన చిన్న, సన్నకారు రైతులకు సాదాబైనామా పేరుతో రిజిస్ట్రేషన్ ఫీజులు వసూలు చేశాయి. వాటికి కటాఫ్ తేదీలు పెట్టాయి. సీమాంధ్ర సర్కారుపై నమ్మకం లేక తెలంగాణ రైతులు చాలామంది సాదాబైనామాకు దరఖాస్తు చేసుకోలేదు. రైతుల ఆర్థిక స్థితిని గమనించిన సీఎం కేసీఆర్.. పేద రైతులు తెల్లకాగితంపై కొనుగోలుచేసిన భూములను ఉచితంగా క్రమబద్ధీకరించారు. పెద్ద రైతులకు నామమాత్రపు ఫీజు వసూలుచేశారు. కేసీఆర్ పిలుపుతో దాదాపు 15 లక్షలమంది రైతులు సాదాబైనామాలతో క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఏనాడో భూములు కొనుగోలు చేసినప్పటికీ వాటికి కాగితాలు కూడా లేని పరిస్థితి ఉన్నది. కొంతమంది రైతులు మాట, ముచ్చట మీదనే క్రయవిక్రయాలు చేశారు. ఇలాంటి వాటన్నింటినీ పరిష్కరించడంకోసం ఆర్వోఆర్ చట్టానికి ప్రధాన సవరణ కూడాచేశారు. అనుభవంలో ఉంటే గ్రామంలో విచారణ చేసి, ఎవరు భూమిని కొనుగోలుచేస్తారో వారి పేరున పట్టా ఇచ్చే అవకాశాన్ని కలిగించారు. ఈ మేరకు ఆర్వోఆర్ చట్టంలోని సెక్షన్ 5కు 'బీ' సవరణ తీసుకువచ్చారు.

రైతులకు పెట్టుబడి ఇచ్చేందుకే ప్రక్షాళన

రైతును రాజును చేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. గ్రామాలు ఆర్థికంగా, సామాజికంగా వృద్ధిలో ఉంటేనే తెలంగాణ అభివృద్ధి అవుతుందని భావించారు. చరిత్రలో ప్రతి రాజు, ప్రతి పాలకుడు భూమి నుంచే ఖజానాకు ఆదాయం రావాలని భావిస్తే.. మొదటిసారిగా తెలంగాణ సీఎం ఖజానా నుంచి రైతులకు పెట్టుబడి సమకూర్చుతున్నారు. ఈ మేరకు వచ్చే వానాకాలం నుంచి ఎకరానికి ఏడాదికి రూ.8 వేలు పెట్టుబడి ఇవ్వాలని నిర్ణయించారు. ఈ దిశగానే గతంలో సీమాంధ్ర పాలకుల ఏలుబడిలో ధ్వంసమైన భూ రికార్డులకు ప్రాణం పోస్తున్నారు. రెవెన్యూ అధికారులకు వంద రోజుల టార్గెట్ ఇచ్చి భూ రికార్డుల ప్రక్షాళన చేయిస్తున్నారు. ఇప్పటికే సగానికిపైగా గ్రామాల్లో రికార్డులు సరిచేశారు. మరికొద్దిరోజుల్లో రికార్డుల ప్రక్షాళన పూర్తికానున్నది. అమెరికాలో ఉన్నా, లేదా దేశంలో మరెక్కడ ఉన్నా తన ఊర్లో తనకున్న భూమికి పక్కా రక్షణ ఉండేలా రికార్డులను రూపొందిస్తున్నారు. మొదటిసారిగా 1971లో పట్టాదార్ పాస్‌పుస్తకం ఇవ్వడంకోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చారు. ఆనాడు భూమి అనుభవంలో ఉన్నవారికి కూడా పహాణీ ఇచ్చారు. ఆ తర్వాత 1989లో దీనికి సవరణచేస్తూ ఆర్వోఆర్ చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టం ప్రకారమే ప్రస్తుత పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఇచ్చారు. అయితే అత్యంత భద్రతా ఫీచర్లతో ఉండే విధంగా, కేవలం భూ యజమానులకు మాత్రమే హక్కులు కల్పిస్తూ కొత్తగా పట్టాదార్ పాస్‌పుస్తకం చట్టానికి సవరణ తీసుకువచ్చారు. దీని ప్రకారంగా నూతన పాస్‌పుస్తకాలు రానున్నాయి.



మంగళవారం సచివాలయంలో వికలాంగుల పిలుపు చైతన్య మాసపత్రిక సంచికను ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు

దివ్యాంగుల సంక్షేమానికి పటిష్ఠచర్యలు

దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టిందని మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. ఇందుకోసం గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. మంగళవారం సచివాలయంలో వికలాంగుల పిలుపు చైతన్య మాసపత్రిక డిసెంబర్ సంచికను మంత్రి విడుదల చేశారు. దివ్యాంగుల కోసం ఐటీ పార్క్ రానుండటం సంతోషకరమని పేర్కొన్నారు. కృత్రిమ అవయవాలను అందించేందుకు ప్రత్యేకంగా బ

ముస్లింల సంక్షేమానికి ప్రాధాన్యం

- సిడ్నీలో ముస్లిం ఎన్నారైల మీట్ అండ్ గ్రీట్‌లో హోంమంత్రి నాయిని

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేశంలో ఎక్కడా లేనివిధంగా ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి చెప్పారు. ముస్లింల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ వివిధ సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో మంగళవారం హైదరాబాద్ ఎన్నారై ముస్లిం వింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి నాయిని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దీనికి పెద్దసంఖ్యలో ముస్లింలతోపాటు తెలంగాణ వ్యాపార కౌన్సిల్ ఫోరం, ఆస్ట్రేలియా సంస్థల ప్రతినిధులు, ఎన్నారైలు హాజరయ్యారు. రాష్ట్రం ఎంతోవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, బంగారు తెలంగాణ నిర్మాణంలో ఆస్ట్రేలియాలోని తెలంగాణ బిడ్డలందరూ తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని నాయిని పిలుపునిచ్చారు. పర్యటనలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వీ శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ అజం అలీ తదితరులు ఉన్నారు.



సిడ్నీలో హైదరాబాద్ ఎన్నారై ముస్లిం వింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'మీట్ అండ్ గ్రీట్'లో పాల్గొన్న తెలంగాణ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD
SCHOOL OF INFORMATION TECHNOLOGY
Kukatpally, Hyderabad - 500 085, Telangana, INDIA

Tender Notification No. JNTUH/SIT/Wi-Fi facility for Boys Hostel in Hyderabad Campus of JNTUH /2017. Dt: 06/12/2017

SHORT TENDER NOTICE

Sealed Tenders are invited for **Wi-Fi facility items**. The detailed specifications, terms and conditions can be obtained in the Tender Document from the undersigned from **06/12/2017** between **11.00 am to 5.00 pm** on payment of **Rs. 2,000/- (Non- Refundable)** in the form of Demand Draft payable at Hyderabad in favor of Director, SIT, JNTUH, Hyderabad drawn from any nationalized bank not earlier than **06-12-2017**. The sealed tenders should reach the undersigned on or before **12.30 pm on 22/12/2017**.

Sd/- DIRECTOR

TELANGANA STATE BOARD OF INTERMEDIATE EDUCATION
NAMPALLY, HYDERABAD

Tender No. : 11/D4/TS/2017-18 Dated: 04-12-2017.

NOTIFICATION

Secretary, TSBIE desires to select an agency for printing & supply of Plain/Pre-printed computer stationery for the year 2017-18 Printers willing to participate in this tender may visit e-procurement portal. **https://tender.telengana.gov.in**

PARTICULARS	DETAILS
Date of commencement of Downloading	06-12-2017
Last Date of Submit bids on e-portal	20-12-2017, 3.00 PM

Sd/- Dr. A. Ashok, I.A.S, Secretary

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై వీక్షించండి.

సవరణ నెం. 03/2017
తేది: 05-12-2017

1. 22-12-17 తేదీన తెరుచుటకు షెడ్యూలు కలిగిన ఇ-టెండరు ప్రకటన నం. 279/DRM/W/GNT కొరకు దిగువ మార్పులు చేయబడినవి:

ప్రస్తుతం ఉన్నది: 21 రోజుల సంక్షిప్త ఇ-టెండరు ప్రకటన

మార్పు చేసినది: 30 రోజుల టెండరు ప్రకటన కాలంతో సాధారణ ఇ-టెండరు ప్రకటన

తదుపరి ఇ-టెండరు ID 1963 మరియు 1964 కొరకు నిర్దేశించిన ప్రదేశాలు రైల్వేల ఆవశ్యకతలను బట్టి మారవచ్చును.

2. టెండరు ప్రకటన నం. 281/DRM/W/GNT తేది 25-11-2017 క్రింద ఆహ్వానించిన ఇ-టెండరు ID 1970 కొరకు దిగువ మార్పులు చేయబడినవి:

ప్రస్తుతం ఉన్న ప్రకటించిన టెండరు విలువ: రూ. 3,22,84,675/-

మార్చువేసి ప్రకటించిన టెండరు విలువ: రూ. 3,22,84,586/-

అన్ని ఇతర నియమ మరియు నిబంధనలలో ఎట్టి మార్పులూ లేవు.

డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు/ గుంటూరు

PUB/1286

టెండరు నం : C-SG-P-T-Repl-STM-11
తేది: 04.12.2017

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికామ్ ఇంజినీర్ (ప్రాజెక్ట్/టెలీ) ద.మ. రైల్వే సికింద్రాబాద్ వారు క్రింది పనులకు (బహిరంగ) ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్లుప్తంగా పని వివరణ: దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ యొక్క వాడి-సికింద్రాబాద్ మరియు విజయవాడ డివిజన్ యొక్క విజయవాడ-విశాఖపట్నం సెక్షన్‌లో పాతదైన STM ఎక్విప్‌మెంట్ రీప్లేస్‌మెంట్.
సుమారు విలువ: రూ 6,30,52,692.82
బయానా: రూ. 4,65,2707-
పూర్తిచేయు కాలం: 6 నెలలు.

టెండరు డాక్యుమెంట్ ధర: రూ 10,000/-
ఆఫర్ చెల్లుబాటు: రూ. 90 రోజులు
ముగింపు తేదీ మరియు సమయం: 12-01-2018 తేది 15.00 గంటలు

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజినీర్ (ప్రాజెక్ట్/టెలి), సికింద్రాబాద్

PUB/1287

టెండరు ప్రకటన

టెండరు నం. 62-Rev-17-18, 63-Rev-17-18, 64-WS-17-18 మరియు 65- HRD-17-18-Sr DEE-M-HYB కొరకు భారత రాష్ట్రపతి తరపున Sr. DEE/M/HYB వారు ఇ-టెండర్లు కోరుచున్నారు. ముగింపు తేది: 09-01-2018 15.00 గం. బిడ్డర్లు ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే తమ ఒరిజినల్/ సవరించిన బిడ్డను దాఖలు చేయవచ్చు. ఈ టెండరు కొరకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏదైనా అందిన అటువంటి ఆఫరు తిరస్కరించబడుతుంది.

1) పని వివరణ: టెండరు నం. 62-Rev-17-18-Sr.DEE-M-HYB హైదరాబాద్ డివిజన్: రెండు సంవత్సరాల కాలానికి SSE/TRD/KCG పరిధిలో రైల్వే మెటీరియల్ రవాణా చేయుటకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన 4.0 టన్నుల డీజిల్ పికప్ వ్యాన్ (LCV) అద్దెకు తీసుకొనుట. **సుమారు వ్యయం:** రూ. 6,86,400/-, **బయానా:** రూ. 13,730/-, **పూర్తి చేయు కాలము:** 24 నెలలు, **ముగింపు తేది:** 09-01-2018.

2) పని వివరణ: టెండరు నం. 63-Rev-17-18-Sr.DEE-M-HYB హైదరాబాద్ డివిజన్: HQs ఏరియా- విద్యుత్ అరేంజ్‌మెంట్స్‌కు సకలవిధ మరమ్మతులు/ మార్పులు. **సుమారు వ్యయం:** రూ. 35,15,665/-, **బయానా:** రూ. 70,320/-, **పూర్తి చేయు కాలము:** 12 నెలలు, **ముగింపు తేది:** 09-01-2018.

3) పని వివరణ: టెండరు నం. 64-WS-17-18-Sr.DEE-M-HYB కాచీగూడ: డీకాన్జెస్టింగ్ కోచింగ్ కాంప్లెక్స్ కొరకు IOH షెడ్ రీలొకేషన్-విద్యుత్ ఏర్పాట్లు. **సుమారు వ్యయం:** రూ. 77,10,258/-, **బయానా:** రూ. 1,54,210/-, **పూర్తి చేయు కాలము:** 180 రోజులు, **ముగింపు తేది:** 09-01-2018.

4) పని వివరణ: టెండరు నం. 65-HRD-17-18-Sr.DEE-M-HYB హైదరాబాద్ (IRISET): సూపర్‌వైజర్ హాస్టల్-1 & హాస్టల్-3 B బ్లాక్‌కు ప్రాథమిక వసతుల స్థాయి పెంపుదల-విద్యుత్ ఏర్పాట్లు. **సుమారు వ్యయం:** రూ. 67,96,007/-, **బయానా:** రూ. 1,35,930/-, **పూర్తి చేయు కాలము:** 180 రోజులు, **ముగింపు తేది:** 09-01-2018.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండరు పూర్తి వివరాలు చూచుటకు నోటీసు బోర్డు ప్రదేశం: Sr.DEE/M/HYB కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, హైదరాబాద్.

ఇ-టెండరు ప్రకటన నం : 20&21

PUB/1290

దిగువ పనుల కొరకు 08-01-2018న 15.30 గం।। వరకు చెల్లుబాటుగు 'B' గ్రేడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ లైసెన్స్ కలిగిన కాంట్రాక్టర్ల నుండి దిగువ సంతకందారు ఇ-టెండర్లు కోరుచున్నారు.

1. **టెండరు టైటిల్ :** గుంటూరు డివిజన్ : కాపలాలేని లెవెల్ క్రాసింగ్స్ (46 నం.లు) కు కాపలా కల్పించుట-విద్యుత్ సరఫరా & విద్యుత్ ఏర్పాట్లు.
టెండరు రిఫరెన్స్ నం : GNT/E.20/2017-18
తేది : 04-12-2017
సుమారు విలువ : రూ. 8107478.52
బయానా : రూ. 162150/-
టెండరు ఫారం ధర (వాపసు రాదు) : రూ. 5000.00

2. **టెండరు టైటిల్ :** గుంటూరు డివిజన్ : గుంటూరు రైల్వే స్టేషన్ న్యూ ఫుట్ ఓవర్ బ్రిడ్జి కొరకు ఎస్కలేటర్లు - 2 నం.లు ఏర్పాటు చేయుట - విద్యుత్ ఏర్పాట్లు.
టెండరు రిఫరెన్స్ నం : GNT/E.21/2017-18
తేది : 04-12-2017
సుమారు విలువ : రూ. 1235950.40
బయానా : రూ. 24720/-
టెండరు ఫారం ధర (వాపసు రాదు) : రూ. 2000.00

ఆన్‌లైన్‌లో ఇ- బిడ్ల దాఖలుకు ఆఖరి తేది, సమయం : 08-01-2018న 15.30 గం।। వరకు

ఏదేని వివరమైన సమాచారం కొరకు 08-01-2018న 15.30 గం।। వరకు వెబ్‌సైట్ www.ireps.gov.inకు లాగిన్ అవండి. ఏదేని తదుపరి సమాచారం/సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడును.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, గుంటూరు

BEFORE RECOVERY OFFICER-2 DEBTS RECOVERY TRIBUNAL-2 AT HYDERABAD
1st Floor,Triveni Complex, Abids, Hyderabad-500 001

In the matter before the Recovery Officer-II R.P.No.156/17 (OLD RP 273/17) IN O.A. No.573/13
Between:Indian Overseas Bank,MLA Colony Branch,Hyderabad. ....Certificate Holder
And
M/s.Bharat Varsh Mines Pvt. Ltd.& Others. ....Certificate Debtors

NOTICE OF DEMAND TO DEFENDANTS / CERTIFICATE DEBTORS

To,
1)**M/s.Thatimakula Jyotshna,**D/o.T. Sankar Reddy, D.No. 15/557/2, Upstairs, Panduranga Swamy Temple, Produtur, Kadapa-516 360. ....Certificate Debtor No.2
2)**M/s.Nambi Geetha,**D/o Jangaiah Nambi, H.No. 6-46/11/1, Chanda Nagar, Serilingampally, Hyderabad-50. ....Certificate Debtor No.4

Take notice that **R.P.No.156/2017 (Old RP No.173/2017) In O.A. No. 573/2013 has been forwarded by the Honourable Presiding Officer, Debts Recovery Tribunal-1, Hyderabad** for recovery of an amount of **Rs.44,18,105/- (Rupees Forty four lakhs eighteen thousand one hundred and five only) plus interest and costs** from you.You,the Defendants are hereby required to pay the amount of this notice by way of Demand Draft to be drawn in favour of **"Debts Recovery Tribunal-2, Hyderabad"** within **15 days** from the date of publication of this notice. In case of default, steps will be taken under Rule 4 and 5 of the second schedule of Income Tax Act, 1961 and section 25 to 29 of Recovery of Debts Due to Banks & Financial Institutions Act, 1993.

(P.C.THOMAS) Recovery Officer-I, DRT-2, Hyderabad.
Date:28.11.2017 Place:Hyderabad

టెండర్ నోటీసు నం. LGD/L/13/2017-18/OT
తేది: 30.11.2017.

PUB/1288

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తూ Dy.CEE/LGDS వారు టెండరు నెం.LGD/L/13/2017-2018/OT-E- Tender-2017-18, ముగింపు తేది 22-01-2018న 11.00 గం.వరకు కలిగిన దాని కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు. ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే బిడ్డర్లు తమ ఒరిజినల్/మార్పు చేయబడిన బిడ్లు దాఖలు చేయగలరు. ఈ టెండరు కొరకు మాన్యువల్ ఆఫరు అనుమతించబడవు మరియు ఏవేని అట్టి మాన్యువల్ ఆఫరు స్వీకరించినసూ అది పదలివేయబడును.

కాంట్రాక్టర్లు నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ వంటి IREPS పోర్టల్‌లో లభించే ఆన్‌లైన్ చెల్లింపు విధానాల ద్వారా మాత్రమే టెండరు డాక్యుమెంటు ధర మరియు బయానా నిమిత్తం ఈ టెండరుపై చెల్లింపులు చేసేందుకు అనుమతించబడతారు. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రీసీప్ట్‌లు, FDR మొదలగు వాటి ద్వారా మాన్యువల్ చెల్లింపులు అనుమతించబడవు.

టెండరు నం. LGD/L/13/2017-18/OT.
పని వివరణ: క్యారేజ్ వర్క్‌షాప్స్/లాలాగూడ వద్ద 25 KW ఆల్టర్‌నేటర్లు-30 నంబర్ల యొక్క రీవైండింగ్ మరియు రీకండీషనింగ్.
సుమారు వ్యయము: రూ.27,19,290/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల పంతొమ్మిది వేల రెండు వందల తొంభై మాత్రమే)
బయానా: రూ. 54,390/- (రూపాయలు యాభై నాలుగు వేల మూడు వందల తొంభై మాత్రమే)
పూర్తిచేయు కాలము: అంగీకార లేఖ జారీ తేదీ నుండి ఇరవై నాలుగు నెలలు.
ముగింపు తేది: 22-01-2018న 11.00 గం.వరకు

వెబ్‌సైట్ వివరాలు : www.ireps.gov.in
టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీస్ బోర్డ్ ఉంచు ప్రదేశం: డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ వారి కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్-500017.

తదుపరి టెండరు నిబంధనలు/వివరాలు (టెండరు డాక్యుమెంట్లలో లభించును) కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్, సవరణ కొరకు మా వెబ్‌సైట్ https://www.ireps.gov.inని దర్శించగలరు.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, CWS, లాలాగూడ, సికింద్రాబాద్

భారత ప్రభుత్వం
రైల్వేల మంత్రిత్వ శాఖ
ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజినీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్, సికింద్రాబాద్.

PUB/1290

IRISET/SC వద్ద డెస్క్‌టాప్ కంప్యూటర్స్, ప్రింటర్స్, స్కానర్స్, సర్వర్స్, నెట్‌వర్క్ డివైజెస్ మరియు UPS కొరకు CAMC

భారత రాష్ట్రపతి తరపున డైరెక్టర్, ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజినీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్ (IRISET), సికింద్రాబాద్ వారు దిగువ పని కొరకు పేరొందిన కాంట్రాక్టర్ల నుండి నిర్ణీత రూపంలో సీల్డు కవర్‌లో బహిరంగ టెండరు కోరుచున్నారు.

టెండరు ప్రకటన నం./తేది: S/CAMC/DC/3, తేది: 29-11-2017
పని పేరు: 2 (రెండు) సంవత్సరాల కాలానికి IRISET, సికింద్రాబాద్ వద్ద డెస్క్‌టాప్ కంప్యూటర్స్, ప్రింటర్స్, స్కానర్స్, సర్వర్స్, నెట్‌వర్క్ డివైజెస్ మరియు UPS కొరకు సమగ్ర వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్.
అంచనా విలువ: రూ.4,67,174/-
డిపాజిట్ చేయాల్సిన బయానా (BC/DD/CASH): రూ.9,350/-,
టెండరు డాక్యుమెంటు ధర: స్వయంగా **రూ.500/-**, తపాలా ద్వారా **రూ.1000/-**

(i) తపాలా ద్వారా టెండరు డాక్యుమెంటు జారీకి చివరి తేది: 28-12-2017న 13.00 గంటల వరకు.

(ii) స్వయంగా టెండరు డాక్యుమెంటు జారీకి చివరి తేది: 04-01-2018న 13.00 గంటల వరకు.

(iii) టెండరు బాక్సు మూసివేయు తేది: 04-01-2018న 15.00 గంటలకు.

(iv) టెండరు బాక్స్ తెరుచు తేది: 04-01-2018న 15.30 గంటలకు.

తదుపరి టెండరు నిబంధనలు/వివరాలు (టెండరు డాక్యుమెంటులో లభిస్తాయి) కొరకు మరియు టెండరు డాక్యుమెంటు డౌన్‌లోడింగ్ కొరకు మా వెబ్‌సైట్ www.tenders.gov.in లేదా www.iriset.indian-railways.gov.inలను దర్శించగలరు.

డైరెక్టర్/IRISET/ సికింద్రాబాద్

A1798/17

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

తెలంగాణ ప్రభుత్వం
ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కార్యాలయం, T.S., హైదరాబాద్

Rc.No. 10/B-1/2017 **టెండర్ ప్రకటన** తేది: 04-12-2017

మొదటి/రెండవ నాణ్యత గల జనపనార సంచులు మరియు కంట్రీట్వైన్ (సుతిలి) సరఫరా కొరకు నమోదిత సంస్థల నుండి అత్యల్ప యూనిట్ రేట్లతో రీ-టెండర్లు కోరబడుచున్నవి. అంచనా వ్యయం: సుమారు రూ. 5,00,000/-, బయానా: రూ.50,000/-, సెక్రటరీ టు ది కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్, తెలంగాణ స్టేట్, హైదరాబాద్ పేరున SBI, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ వద్ద చెల్లించబడేలా ఏదైనా SBI బ్యాంక్ పై తీసిన బ్యాంకర్స్ చెక్కు. టెండరు షెడ్యూళ్ళ విక్రయం: 07-12-2017 నుండి 14-12-2017. సీల్డు టెండర్ల స్వీకరణకు ఆఖరి తేది: 15-12-2017, మ. 1.00 గం.వరకు. సీల్డు టెండర్లు తెరుచుట: 15-12-2017న మ. 3. గం.కు, ఫోన్ 23230942 (O), 23230941 (O).

DIPR R.O.No.2283/CL/Advt/1/1/2017-18, Dt:05-12-2017 **సం/డైరెక్టర్**

తెలంగాణ ప్రభుత్వం
ప్రభుత్వ ఆధునిక ప్రసూతి ఆసుపత్రి, హైదరాబాద్

Rc.No. SS/MGMH/2017/5824 **లీ- టెండరు ప్రకటన** తేది: 01-12-2017

ఈ ఆసుపత్రి యొక్క పాడయిపోయిన సర్జికల్ & సాధారణ ఐటంలను తొలగించుటకు టెండరుదారుల నుండి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. సీల్డు టెండరు ఫారాల విక్రయం ప్రారంభం: **తేది:08-12-2017** నుండి అన్ని పని రోజుల్లో **ఉ.11.00గం. నుండి మ.3.00గం. మధ్య.** టెండరు ఫారాల విక్రయానికి చివరి **తేది: 12-12-2017**న **మ.3.00గం.వరకు.** టెండరు ఫారాల వ్యయం: **రూ. 500+75=575** (అమ్ముకం పన్ను నిమిత్తం) HDS, ప్రభుత్వ ఆధునిక ప్రసూతి ఆసుపత్రి, పేట్లబుర్జ్, హైదరాబాద్ పేరున బయానా రూపంలో **రూ. 50.000/- (రూపాయలు యాభై వేలు మాత్రమే).** సీల్డు టెండర్లు దాఖలు చేయు **తేది: 13-12-2017**న **మ.3.00గం.వరకు.** సీల్డు టెండర్లు తేది: **14-12-2017**న **మ.1.00గం.**కు సూపరింటెండెంట్ ఛాంబర్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, పేట్లబుర్జ్, హైదరాబాద్ వారి ఛాంబర్ నందు టెండరుదారుల సమక్షమున తెరువబడతాయి.

సం/- సూపరింటెండెంట్, ప్రభుత్వ ఆధునిక ప్రసూతి ఆసుపత్రి, పేట్లబుర్జ్, హైదరాబాద్

DIPR RO No.2279/CL/Advt/1/1/2017-18, Dt: 05/12/2017

తెలంగాణ ప్రభుత్వం
పంచాయతి రాజ్ శాఖ, రంగారెడ్డి
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

NIT No. RO/PRED/RR/318-351/2017-18 తేది: 01-12-2017

రంగారెడ్డి, PR రీజన్‌లో 2BHK ఇండ్లు నిర్మించుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ షాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడినవి (1వ పిలుపు). మొత్తం రూ. 7444.68 లక్షలు. NIT నం.లు కలిగిన వాటిని 07-12-2017 నుండి టెండరుదారు టెండరు షెడ్యూళ్ళను ఇ-మార్కెట్ ప్లేసు నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు మరియు చివరి తేది: 14-12-2017. Email: se_pr_rr@telangana.gov.in అన్ని తదుపరి వివరాలను నెట్‌లో ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసు, అనగా www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- లీజనల్ అధికారి, P.R.E.D, రంగారెడ్డి

DIPR RO No.2275/CL/Advt/1/1/2017-18, Dt: 05/12/2017

సాలార్ జంగ్ మ్యూజియం, హైదరాబాద్
ఇ-ప్రచురణ ప్రకటన

సాలార్ జంగ్ మ్యూజియంలో, గ్రౌండు ఫ్లోర్ సెంట్రల్ బ్లాక్ ఇండియన్ బ్రాంజ్ గ్యాలరీ ప్రతిపాదిత పునరుద్ధరణకు వాల్ ప్యానెలింగ్ కార్పెంటర్ పనులకు (లేబర్ ఖర్చు మాత్రమే) ఇదే తరహా పనిలో 5 సంవత్సరాల అనుభవము కలిగిన టెండరుదార్ల నుండి ఆఫ్‌లైన్‌లో సీల్డు పర్సంటేజి రేటు టెండర్లు కోరబడినవి. వాటిని సాలార్‌జంగ్ మ్యూజియం వద్ద స్వయంగా లేదా తపాలాద్వారా 13-12-2017 తేదీ మ. 3.00 గం. లేక అంతకు లోపుగా చేరు విధంగా పంపవలెను. అనుభవంగల టెండరుదార్లు/ఏజెన్సీలు వివరాలను ప్రొక్యూర్‌మెంట్ సైటు అనగా www.eprocure.gov.in/cppp నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు స్థలమును కూడా చూడవచ్చును/తనిఖీ చేయవచ్చును మరియు డ్రాయింగ్, డిజైన్‌లను చూడవచ్చును. ఆఫర్లను డైరెక్టర్, సాలార్‌జంగ్ మ్యూజియం, హైదరాబాద్ వారికి 13-12-2017 తేదీన (మ.3.00 గం.) లేదా ఆలోపుగా దాఖలు చేయవలెను.

ప్రకటన ప్రచురణ తేది	06-12-2017, 10.00 గం.
టెండరు దాఖలు ముగింపు తేది	13-12-2017, 15.00 గం.
ఆఫర్లు తెరుచు తేది మరియు సమయం	13-12-2017, 15.30 గం.

తదుపరి వివరాలను **www.eprocure.gov.in/cppp**లో చూడవచ్చును.

Tender ID No. 2017_SJM_271062_1 **సం/- డైరెక్టర్**

సాలార్ జంగ్ మ్యూజియం, హైదరాబాద్
ఇ-ప్రచురణ ప్రకటన

సాలార్ జంగ్ మ్యూజియంలో, గ్రౌండు ఫ్లోర్ సెంట్రల్ బ్లాక్ ఇండియన్ స్కల్ప్చర్ గ్యాలరీ ప్రతిపాదిత పునరుద్ధరణకు వాల్ ప్యానెలింగ్ కార్పెంటర్ పనులకు (లేబర్ ఖర్చు మాత్రమే) ఇదే తరహా పనిలో 5 సంవత్సరాల అనుభవము కలిగిన టెండరుదార్ల నుండి ఆఫ్‌లైన్‌లో సీల్డు పర్సంటేజి రేటు టెండర్లు కోరబడినవి. వాటిని సాలార్‌జంగ్ మ్యూజియం వద్ద స్వయంగా లేదా తపాలాద్వారా 14-12-2017 తేదీ మ. 3.00 గం. లేక అంతకు లోపుగా చేరు విధంగా పంపవలెను. అనుభవంగల టెండరుదార్లు/ఏజెన్సీలు వివరాలను ప్రొక్యూర్‌మెంట్ సైటు అనగా www.eprocure.gov.in/cppp నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు స్థలమును కూడా చూడవచ్చును/తనిఖీ చేయవచ్చును మరియు డ్రాయింగ్, డిజైన్‌లను చూడవచ్చును. ఆఫర్లను డైరెక్టర్, సాలార్‌జంగ్ మ్యూజియం, హైదరాబాద్ వారికి 14-12-2017 తేదీన (మ.3.00 గం.) లేదా ఆలోపుగా దాఖలు చేయవలెను.

ప్రకటన ప్రచురణ తేది	05-12-2017, 10.00 గం.
టెండరు దాఖలు ముగింపు తేది	14-12-2017, 15.00 గం.
ఆఫర్లు తెరుచు తేది మరియు సమయం	14-12-2017, 15.30 గం.

తదుపరి వివరాలను **www.eprocure.gov.in/cppp**లో చూడవచ్చును.

Tender ID No. 2017_SJM_271070_1 **సం/- డైరెక్టర్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయము : పోర్ట నెం. 4-150, ప్రసాదంపాడు, రాడురపాడు పోస్ట్, విజయవాడ-521108

నెం. SSDC/QC/e-Auction/2017-18 తేది: 05.12.2017

ఇ-వేలం ప్రకటన

NCDEX e-Markets లిమిటెడ్‌చే ఇ-వేలం ద్వారా వివిధ ఏజెన్సీల వద్ద మిగిలిన వేరు శనగ విత్తనములు విక్రయించాలని **APSSDC Ltd., AP Oilfed Ltd.** మరియు **AP Markfed Ltd.** విజయవాడ వారు ఉద్దేశిస్తున్నారు.

క్రమ సంఖ్య	వివరం	ఏజెన్సీ	రకం / పరిమాణం క్వింటాళ్ళలో			వేలం తేది
			K6	Narayani	Total	
1.	వేరు శనగ	APSSDC Ltd.	35,204	1,611	36,815	18.12.2017
2.	వేరు శనగ	AP Oilfed Ltd.	42,532	730	43,262	19.12.2017
3.	వేరు శనగ	AP Markfed Ltd.	33,300	-	33,300	20.12.2017

ఆసక్తిగల బిడ్డర్లు / వారి ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం, కర్నూలు, కడప మరియు శ్రీకాకుళం యూనిట్లలో నిల్వ చేయబడిన స్టాకులను **తేది 06-12-2017 నుండి 17-12-2017** వరకు ఉ॥ **10.30** గంటల నుండి సా॥ **5.00** గంటల వరకు తనిఖీ చేసుకోవచ్చును. వివరాల స్పెసిఫికేషన్లు, నియమ నిబంధనలు, స్టాకులున్న ప్రదేశం వగైరా కొరకు వెబ్‌సైట్‌లు: **www.apseeds.in, www.apoilfed.com, www.apmarkfed.in, http://www.neml.in** నందు చూడవచ్చును. ఎటువంటి కారణాలు తెలియజేయకుండా పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పైన తెలిపిన ఏజెన్సీ వారు సర్వహక్కులు కలిగియున్నారు. సంప్రదించవలసిన నెం.లు: **09642332994, 09000005316, 09100797319 & 09849913092.**

సం/- (V.C. & మేనేజింగ్ డైరెక్టర్)

TELANGANA STATE MINERAL DEVELOPMENT CORPORATION LTD.
(A Telangana State Government Undertaking)
Regd. Office: #6-2-915, HMWSSB Premises, Rear Block, 3rd Floor, Khairatabad, Hyderabad - 500 004.
Ph: 040-23393814, Fax: 23373155, e-mail: tsmdc.telangana.gov.in

Expression of Interest (EoI)

Telangana State Mineral Development Corporation Ltd. (TSMDC) invites Request for Expression of Interest (EoI) from interested bidders for Design, Development, Implementation & Maintenance of Software Solution for 'Sand Sales Management and Monitoring System'.

The EoI Document may be purchased by paying a non-refundable Bid Document fee of INR 5,000 (Five Thousand Only) in the form of Demand Draft of any nationalized / scheduled / bank located in India, payable at Hyderabad, drawn in favour of "Telangana State Mineral Development Corporation Ltd.", payable at Hyderabad, India.

EoI calling date	06.12.2017
Bid Closing date and time	14.12.2017 at 3.00 P.M
Bid opening date & Time	14.12.2017 at 4.00 P.M.
Bid Document Price	Rs. 5,000/-
Contact person	1. Mr. P Pandu Ranga Rao, GM (IT), TSMDC, mdcitd@telangana.gov.in 2. Mr. Akhilesh Meghwal, ITE&C Dept., akhilesh_meghwal@semt.gov.in 3. Mr. Sudheer Jindam, ITE&C Dept., sudheer.jindam@semt.gov.in
Reference No.	TSMDC/IT/2668/2017

For full details regarding EoI Notification please visit http://tsmdc.telangana.gov.in/TSMDC/tendersView.mdc

Sd/- (Dr. G. MALSUR)
Vice Chairman & Managing Director
TSMDC LTD

Date: 05 -12- 2017

మున్సిపాలిటీల్లో ఓటర్లు 91.6 లక్షలు

- 24.20 లక్షల ఓట్లు తొలిగింపు
- కొత్తగా 5.82 లక్షల ఓటర్ల నమోదు
- నెలాఖరు వరకు అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు
- జనవరి 20న తుదిజాబితా ప్రకటన



రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి అనూప్‌సింగ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని 36 అసెంబ్లీ నియోజకవర్గాల మున్సిపాలిటీల్లో ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించి ఇంటింటి సర్వే పూర్తయింది. దీనిద్వారా తాజాగా తయారుచేసిన డ్రాఫ్ట్‌జాబితా ప్రకారం 91,06,862 మంది ఓటర్లు నమోదైనట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి అనూప్‌సింగ్ ప్రకటించారు. మ

సెన్సెక్స్ 32,802 ↘ 67

నిఫ్టీ 10,118 ↘ 9

ముడి చమురు (బ్రెంట్) 62.73 డాలర్లు

బంగారం ధరలు

ముంబై (రూ.లలో)

24 క్యారెట్లు	29,245
22 క్యారెట్లు	29,095
వెండి (కిలో)	37,710

విదేశీ మారకం

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలర్	58.46	67.79
బహ్రెయిన్ దినార్	158.33	181.44
కువైట్ దినార్	175.80	218.84
సౌదీ రియాల్	15.54	18.43
యూఏఈ దిర్హామ్	15.91	18.60

చికెన్ ధరలు

	(రూ.లలో)
ఫారం ధర	78.00
రిటైల్ లైవ్	92.00
డ్రెస్డ్	129.00
స్కిన్‌లెస్	152.00

నెక్ (వంద గుడ్లకు)

	(రూ.లలో)
హైదరాబాద్	410-00
రంగారెడ్డి	410-00
మెదక్	410-00
కరీంనగర్	410-00
వరంగల్	410-00
రిటైల్ ప్రైస్	4-70

యమహా నుంచి సరికొత్త బైకు



న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ దారు యమహా..దేశీయ మార్కెట్లోకి మరో సరికొత్త బైకును ప్రవేశపెట్టింది. వైజెడ్ఎఫ్-ఆర్1ను అప్‌గ్రేడ్ చేసి మళ్లీ ప్రవేశపెట్టిన ఈ బైకు ధరను రూ.20.73 లక్షలుగా నిర్ణయించింది. 998 సీసీ ఇంజిన్‌తో రూపొందించిన ఈ బైకు 200 హెచ్‌పీల శక్తినివ్వనున్నది. దేశీయ సూపర్‌బైకుల సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో వైజెడ్ఎఫ్-ఆర్1ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాయ్ కురియన్ తెలిపారు. గత బైకులతో పోలిస్తే ఈ మోడల్ ఏరోడైనమిక్‌ను మరింత ఆధునీకరించినట్లు చెప్పారు. యువతను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ బైకుతో మార్కెట్ వాటా మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.



లిమిటెడ్ ఎడిషన్‌గా రేంజ్ రోవర్

ప్రారంభ ధర రూ.2.8 కోట్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: టాటా మోటార్స్‌కు చెందిన విలాసవంతమైన కార్ల తయారీ సంస్ జేఎల్ఆర్..లిమిటెడ్ ఎడిషన్‌గా రేంజ్ రోవర్‌ను దేశీయ మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ కారు ప్రారంభ ధరను రూ.2.8 కోట్లుగా నిర్ణయించింది. ఈ విభాగంలో విడుదల చేసిన వాటిలో ఇదే అతి పొడవైనదని కంపెనీ ఎండీ, ప్రెసిడెంట్ రోహిత్ సూరీ తెలిపారు. వినియోగదారుల నుంచి సేకరించిన సమాచారం మేరకు ఈ నూతన వెర్షన్‌ను డిజైనింగ్ పరంగా పలు మార్పులు చేసింది.

మహీంద్రా ఎక్స్‌యువీ500లో పెట్రోల్ వెర్షన్



న్యూఢిల్లీ, డిసెంబర్ 5: దేశంలో ప్రజాదరణ పొందిన ఎస్‌యూవీ కారైన ఎక్స్‌యూవీ 500లో పెట్రోల్ వెర్షన్ మార్కెట్లోకి విడుదల చేసినట్లు మహీంద్రా అండ్ మహీంద్రా ప్రకటించింది. ఢిల్లీ షోరూంలో ఈ కారు రూ.15.49 లక్షలకు లభించనున్నది. 2.2 లీటర్ల ఎంహాక్ పెట్రోల్ ఇంజిన్‌తో తయారైన ఈ వాహనం 140 హెచ్‌పీల శక్తిని, ఆరు ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఉన్నాయని కంపెనీ వెల్లడించింది. పెట్రోల్ రకంకోసం వేచి చూస్తున్న వినియోగదారులకు ఇది సరైన వాహనమని కంపెనీ మార్కెటింగ్ అధిపతి విజయ్ రామ్ నక్రా తెలిపారు. నూతన టెక్నాలజీతో రూపొందించిన ఈ వాహనంలో బటన్‌తో స్టార్ట్ చేయవచ్చును, అలాగే హెడ్‌లైట్లను వంపుకోవచ్చునని చెప్పారు.

అన్నదాతకు ఆదాయ భద్రత

కేంద్రానికి వ్యవసాయ నిపుణుల సూచన



న్యూఢిల్లీ, డిసెంబర్ 5: దేశంలో రైతులకు ఆదాయ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని వ్యవసాయ నిపుణులు ఉద్ఘాటించారు. సార్వత్రిక బడ్జెట్‌కు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీతో జరిపిన సంప్రదింపుల్లో వారు ఈ విషయాన్ని స్పష్టం చేశారు. దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో వ్యవసాయ రంగం వాటా 20 శాతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ దేశంలోని మొత్తం శ్రామిక శక్తిలో 48.9 శాతం మందికి ఈ రంగమే ఉపాధి కల్పిస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులతో పాటు కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు ఆదాయ భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఐఎఫ్ఏ (కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫార్మర్స్ అసోసియేషన్) ప్రధాన కార్యదర్శి దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. జైట్లీతో సంప్రదింపులు ముగిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2012లో రైతుల నెలవారీ సగటు ఆదాయం రూ.1,600 మాత్రమేనని, జీవనానికి ఇది ఏమాత్రం సరిపోనందునే వారు ఆదాయ భద్రతా చట్టం కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.

మాల్యా అప్పగింతకు కారణాల్లేవ్

లండన్ కోర్టులో స్వరం పెంచిన డిఫెన్స్ లాయర్లు

సీబీఐ, ఈడీ పనితీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు

లండన్, డిసెంబర్ 5: భారత్‌కు మాల్యా అప్పగింత కేసులో బుధవారం డిఫెన్స్ న్యాయవాదులు స్వరం పెంచారు. ప్రాసిక్యూషన్ వాదనలకు దీటుగా స్పందించారు. మాల్యాను అప్పగించాలంటూ భారత ప్రభుత్వం చేస్తున్న వాదనలో అసలు పస లేదని, అప్పగింతకు గల కారణాలేవీ కనిపించడం లేదని ఆయన తరపు న్యాయవాదులు మంగళవారం ఇక్కడ ఈ కేసు విచారణ జరుగుతున్న వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్స్ కోర్టులో బలంగా వాదించారు. కేవలం రాజకీయ ఒత్తిళ్లతోనే సీబీఐ, ఈడీలు మాల్యాను టార్గెట్ చేశాయని ఆరోపించారు. భారత్‌లోని జైళ్లు దారుణంగా ఉన్నాయని, వీటితో పోల్చితే రష్యా జైళ్లు మెరుగ్గా ఉన్నాయని వ్యాఖ్యానించారు. రూ.9,000 కోట్ల రుణాల ఎగవేత కేసులో మాల్యా.. మోసం, మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. నిరుడు మార్చిలో లండన్‌కు పారిపోయిన మాల్యాను భారత్‌కు రప్పించేందుకు విశ్వ ప్రయత్నాలు జరుగుతుండగా, తాజా విచారణతో ఈ ప్రయత్నాల్లో పురోగతి కనిపించినట్లైంది.


2.53% పెరిగిన కేంద్ర రుణభారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ప్రస్తుత ఆర్థిక సంవత్సర రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో కేంద్ర ప్రభుత్వ రుణ భారం రూ.65.65 లక్షల కోట్లకు పెరిగింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.64.04 లక్షల కోట్లగా ఉన్న రుణ భారం (ప్రభుత్వ ఖాతా కింద ఉన్న అప్పులు మినహా)తో పోలిస్తే ఇది 2.53 శాతం ఎక్కువ. ఈ ఏడాది సెప్టెంబర్ చివరి నాటికి ప్రభుత్వ రుణ భారం మొత్తంలో అంతర్గత అప్పుల వాటా 93 శాతంగానూ, మార్కెట్ ఆధారిత సెక్యూరిటీల వాటా 82.6 శాతంగానూ ఉన్నట్లు రెండో త్రైమాసిక నివేదిక స్పష్టం చేసింది. మొత్తం రుణాల్లో 27.8 శాతం రుణాలు సెప్టెంబర్ చివరి నాటికి ఐదేళ్ల మెచ్యూరిటీని సాధించాయని, దీని ప్రకారం రానున్న ఐదేళ్ల కాలంలో ప్రభుత్వం మొత్తం రుణాల్లో దాదాపు 5.56 శాతం రుణాలను తిరిగి చెల్లించాల్సి ఉంటుందని ఆ నివేదిక పేర్కొంది.

రెండేండ్లలో 150 కోట్ల టర్నోవర్ లక్ష్యం

స్వీట్ మ్యాజిక్ ఫుడ్స్ ఎండీ వర ప్రసాద్

హైదరాబాద్, డిసెంబర్ 5: రాష్ట్రానికి చెందిన ప్రముఖ స్వీట్స్, బేకరీ ఉత్పత్తుల సంస్థ స్వీట్ మ్యాజిక్..తాజాగా ప్యాకేజింగ్ ఆహార పదార్థాల వ్యాపారంలోకి అడుగుపెట్టింది. వీట్ రస్క్ పేరుతో విడుదల చేసిన ఈ ఉత్పత్తుల మంగళవారం నుంచి దక్షిణాది మార్కెట్లో లభించనున్నాయని కంపెనీ ఎండీ ఏవీఎస్ వర ప్రసాద్ తెలిపారు. గతేడాది రూ.30 కోట్లుగా నమోదైన గ్రూపు టర్నోవర్ 2020-21 నాటికి రూ.150 కోట్లకు చేరుకునే అవకాశం ఉందన్నారు. వీటిలో రస్క్‌ను విక్రయించడం ద్వారా రూ.100 కోట్ల రావచ్చునని ఆయన అంచనా వేస్తున్నారు. రెండు ప్యాకెట్లలో లభించే వీటి ధర రూ.10, 30గా నిర్ణయించింది.



బాలికల విద్యాభ్యాసంపై అవగాహన, విరాళాలను ప్రోత్సహించడంలో భాగంగా జరుగుతున్న ఉమీద్ 1000 సైక్లోథాన్ 2017 ఎడిషన్‌ను ప్రారంభించేందుకు మంగళవారం ఐఎంటీ హైదరాబాద్ క్యాంపస్‌లో నిర్వహించిన ఛారిటీ మీట్

ఎగుమతులకు కొత్త ఊపిరి

విదేశీ వాణిజ్య విధానం 2015-20 మధ్యంతర సమీక్ష

మరిన్ని ప్రోత్సాహకాలను ప్రకటించిన కేంద్రం.. ఉపాధి కల్పన, సులభతర వాణిజ్యంపై ప్రధాన దృష్టి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ఎగుమతులకు ఊతమిస్తూ మరిన్ని ప్రోత్సాహకాలను ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. విదేశీ వాణిజ్య విధానం (ఎఫ్‌టీపీ) 2015-20 మధ్యంతర సమీక్షను మంగళవారం ఇక్కడ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేశ్ ప్రభు విడుదల చేశారు. వార్షిక ప్రోత్సాహకాలను 34 శాతం పెంచామని, దీనివల్ల తోలు, చేతివృత్తులు, కార్పెట్లు, క్రీడా ఉత్పత్తులు, వ్యవసాయం, సముద్ర ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ప్రాజెక్ట్ ఎగుమతులకు లబ్ధి చేకూరగలదని వివరించారు. తోలు పరిశ్రమలకు రూ.749 కోట్లు, చేతితో తయారుచేసే సిల్క్ కార్పెట్లకు, హ్యాండ్లూమ్, కొయిర్, జూట్ ఆధారిత ఉత్పత్తులకు రూ.921 కోట్లు, వ్యవసాయోత్పత్తులకు రూ.1,354 కోట్లు, సముద్ర ఉత్పత్తులకు రూ.759 కోట్లు, టెలికం, ఎలక్ట్రానిక్ పరికరాలకు రూ.369 కోట్లు, మెడికల్ సాంకేతికతకు రూ.193 కోట్ల మేర అదనంగా వార్షిక ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచేలా వ్యవసాయోత్పత్తుల ఎగుమతికి పెద్దపీట వేశామన్నారు. మొత్తంగా అత్యధిక ఉపాధినిస్తున్న రంగాలకు మద్దతు పెంచడం, వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ప్రయోజనాలను అందివ్వడం, ఎగుమతుల ప్రక్రియను సులభతరం చేయడం, ముఖ్యంగా సేవల ఎగుమతులను ప్రోత్సహించడం, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ విశ్లేషణల ద్వారా ఎగుమతుల తీరును పరిశీలించడం లక్ష్యంగా ఈ మధ్యంతర సమీక్ష సాగినట్లు ప్రభు తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు, కార్మిక ఆధారిత రంగాల కోసం మర్చెండైజ్ ఎక్స్‌పోర్ట్స్ ఫ్రమ్ ఇండియా స్కీం ప్రోత్సాహక రేటును 2 శాతం పెంచినట్లు చెప్పారు. దీనివల్ల రూ.4,567 కోట్ల ప్రయోజనం కలుగుతుందన్నారు. రెడీమేడ్ దుస్తుల పరిశ్రమ కోసం కూడా రూ.2,743 కోట్ల ప్రోత్సాహకాలను ఇస్తున్నామన్న ఆయన సంప్రదాయ మార్కెట్లు, ఉత్పత్తుల్లో భారత్ వాటా పెరుగడానికి నూతన మార్కెట్లను అన్వేషింపజేస్తామని తెలిపారు. కొత్త మార్కెట్లలో వ్యాపార విస్తరణకు అనువుగా ఎగుమతిదారులకు నిపుణుల సలహాలు, సూచనలను అందిస్తామన్నారు. ఇందులో భాగంగానే అంతర్జాతీయ, ప్రాంతీయంగా కూడా దేశీయ పరిశ్రమ ఉనికిని పెంచుతామని పేర్కొన్నారు. అలాగే సర్వీస్ ఎక్స్‌పోర్ట్స్ ఫ్రమ్ ఇండియా స్కీం ప్రోత్సాహకాలను 2 శాతం పెంచామని, ఈ నిర్ణయంతో రూ.1,140 కోట్ల లబ్ధి చేకూరగలదన్నారు. ఇక జీఎస్టీ కింద దిగుమతి సుంకాల్లో పన్ను మినహాయింపును అందుకునే వస్తువుల కాలపరిమితిని 18 నెలల నుంచి 24 నెలలకు పెంచారు. అలాగే డాటా ఆధారిత విధాన నిర్ణయాల కోసం డీజీఎఫ్‌టీలో అత్యాధునిక వాణిజ్య విశ్లేషక విభాగాన్ని తెస్తున్నామన్నారు. ఐదేండ్ల ఈ ఎఫ్‌టీపీ 2015 ఏప్రిల్ 1న ప్రకటించిన విషయం తెలిసిందే. 2020 నాటికి 900 బిలియన్ డాలర్ల వస్తు, సేవా ఎగుమతులే లక్ష్యంగా దీన్ని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇదిలావుంటే ప్రభుత్వ ప్రోత్సాహకాలపై ఎగుమతిదారులు హర్షం వ్యక్తంచేశారు.



విదేశీ వాణిజ్య విధానాన్ని విడుదల చేస్తున్న కేంద్ర మంత్రులు సీఆర్ చౌదరీ, సురేశ్ ప్రభు, ఆర్థిక శాఖ కార్యదర్శి హస్ముఖ్ అధియా

మధ్యంతర సమీక్ష ముఖ్యాంశాలు

- ఎంఈఐఎస్, ఎస్ఈఐఎస్‌లకు మరింత ప్రాధాన్యత
- రూ.8,450 కోట్లు పెరిగిన వార్షిక ప్రోత్సాహకాలు
- ఎగుమతి, దిగుమతిదారుల కోసం సరిహద్దు వాణిజ్యం మరింత సులభతరం
- యువతకు ఉద్యోగావకాశాలను పెంచేలా ఎంఎస్ఎంఈ, కార్మిక ఆధారిత రంగాల ఎగుమతుల ప్రగతికి ప్రత్యేక శ్రద్ధ
- లాజిస్టిక్స్ రంగం సమగ్రాభివృద్ధికి సరికొత్త డివిజన్
- విలువ ఆధారిత వ్యవసాయోత్పత్తుల ఎగుమతి వృద్ధికి కొత్త వ్యవసాయ ఎగుమతుల విధానం
- సేవల ఎగుమతుల పెంపునకు వీలుగా ఎగ్జిమ్ విధానాల పరిశీలనకు డీజీఎఫ్‌టీలో కొత్త సర్వీసెస్ డివిజన్ ఏర్పాటు
- జీఎస్టీ నుంచి సెజ్‌ల ఉత్పత్తులు, సేవల సరఫరాలపై పన్ను మినహాయింపు
- రిపేర్/రీ-కండీషనింగ్/రీ-ఇంజినీరింగ్‌ల కోసం సెకండ్ హ్యాండ్ ఉత్పత్తుల దిగుమతి ఉచితం
- నూతన మార్కెట్ల అన్వేషణ, అంతర్జాతీయంగా భారతీయ సంస్థల భాగస్వామ్యం పెరుగుదలకు చర్యలు

కీలక వడ్డీరేట్లు తగ్గకపోవచ్చు

ద్రవ్యోల్బణం పెరుగవచ్చన్న భయాలే కారణం.. నేడే ఆర్బీఐ ద్రవ్య పరపతి సమీక్ష


ముంబై, డిసెంబర్ 5: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్యసమీక్ష సమావేశం మొదలైంది. ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నాయకత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) రెండు రోజులపాటు జరిపే ఈ సమీక్ష బుధవారం ముగియనుండగా, ఫలితం కోసం బ్యాంకింగ్, పారిశ్రామిక, రియల్టీ రంగాలతోపాటు స్టాక్ మార్కెట్ మదుపరులూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈసారి కూడా కీలక వడ్డీరేట్లు యథాతథంగా ఉండొచ్చన్న అభిప్రాయాలు నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ద్రవ్యోల్బణం అదుపే లక్ష్యంగా ద్రవ్యపరపతి విధానాన్ని ఆర్బీఐ ప్రకటించవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. రాబోయే నెలల్లో ద్రవ్యోల్బణం ఎగబాకే వీలుందన్న సంకేతాలు కలిగిన ఆర్బీఐ.. రెపో, రివర్స్ రెపో వడ్డీరేట్ల జోలికి వెళ్లకుండానే సమీక్షను ముగించవచ్చంటున్నారు. అక్టోబర్‌లో టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 3.59 శాతంగా, వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 7 నెలల గరిష్ఠ స్థాయికి చేరి 3.58 శాతంగా నమోదైన సంగతి తెలిసిందే. మరోవైపు ద్రవ్యోల్బణంపై ఆర్బీఐ అనవసరంగా భయపడుతున్నదని, రెపో రేటు ఇంకా ఒక శాతం తగ్గవచ్చన్న ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి వ్యాఖ్యల మధ్య కోతలకు అవకాశం లేకపోలేదన్న ఊహాగానాలూ ఉన్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల, ఈ ఆర్థిక సంవత్సరం (2017-18) జీడీపీ 6.7 శాతానికే పరిమితం కాగలదన్న అంచనాల మధ్య అక్టోబర్‌లో నిర్వహించిన గత సమీక్షలో వడ్డీరేట్ల తగ్గింపునకు ఆర్బీఐ విరామమిచ్చిన విషయం తెలిసిందే. అయితే అంతకుముందు ఆగస్టులో జరిగిన ద్రవ్యసమీక్షలో మాత్రం రెపో రేటును పావు శాతం తగ్గించి ఆరేండ్ల కనిష్ఠానికి చేర్చుతూ 6 శాతం వద్ద ఉంచింది. కాగా, ఈ జూలై-సెప్టెంబర్‌లో వృద్ధిరేటు 6.3 శాతానికి పెరిగిన క్రమంలో దీన్ని పరిగణనలోకి తీసుకుంటే మాత్రం ఈసారి 0.25 శాతం మేర వడ్డీరేట్లు తగ్గవచ్చన్న అంచనాలూ వ్యక్తమవుతున్నాయి. ఏప్రిల్-జూన్‌లో మూడేండ్ల కనిష్ఠానికి పతనమై 5.7 శాతానికే పరిమితమైన విషయం విదితమే.

ఎరువుల సబ్సిడీ ఇక డీబీటీపైనే

ఏప్రిల్ 1 నుంచి అమలులోకి..

కేంద్రమంత్రి అనంత్ కుమార్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ఎరువుల సబ్సిడీని తగ్గించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ప్రస్తుత సంవత్సరం ఇప్పటి వరకు ఎరువులపై సబ్సిడీ చెల్లింపులు రూ.23 వేల కోట్లకు తగ్గాయని కేంద్ర ఎరువుల శాఖ మంత్రి అనంత్ కుమార్ తెలిపారు. ఇప్పటికే పలు రాష్ట్రాలు ఎరువుల విక్రయంపై ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) పథకాన్ని అమలు చేయగా, వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలులోకి రానున్నట్లు ఆయన చెప్పారు. ఢిల్లీలో ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సులో మంత్రి మాట్లాడుతూ.. 2014లో ఎరువుల సబ్సిడీ చెల్లింపులు రూ.44 వేల కోట్ల స్థాయిలో ఉండగా, ప్రస్తుతం ఇది రూ.23 వేల కోట్లకు తగ్గిందన్నారు. ఈ సబ్సిడీలను పూర్తి స్థాయిలో చెల్లింపులు జరుపాలని ఆర్థిక మంత్రిత్వ శాఖను కోరుతున్నట్లు చెప్పారు. నష్టాలతో కొనసాగుతున్న యూరియా ప్లాంట్లపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని ఆయన ప్రకటించారు. గడిచిన పదిహేను సంవత్సరాలుగా యూరియా ధరల్లో ఎలాంటి మార్పులు చేయకపోవడంతో కంపెనీలు భారీగా నష్టపోయాయన్నారు. ఎరువులపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించాలని ఇండస్ట్రీ వర్గాలు డిమాండ్‌పై మంత్రి స్పందిస్తూ..ఈ విషయాన్ని ఆర్థిక మంత్రిత్వ శాఖకు సూచించనున్నట్లు చెప్పారు. అమోనియా, పాస్ఫరిక్ యాసిడ్ వంటి ఎరువులను 18 శాతం శ్లాబుల నుంచి తగ్గించాలని కోరారు.



ఆల్‌టైమ్ హైకి జియో డౌన్‌లోడ్ వేగం

సెప్టెంబర్‌లో 21.9 ఎంబీపీఎస్: ట్రాయ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ముకేశ్ అంబానీ నేతృత్వంలోని సంచలన 4జీ టెలికం సంస్థ రిలయన్స్ జియో డౌన్‌లోడ్ వేగం సెప్టెంబర్‌లో ఆల్‌టైమ్ హైని తాకింది. మునుపెన్నడూ లేనివిధంగా సగటున 4జీ డౌన్‌లోడ్ స్పీడ్ సెకన్‌కు 21.9 మెగాబైట్లుగా నమోదైందని టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ తెలిపింది. మంగళవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం జియో తన సమీప ప్రత్యర్థి వొడాఫోన్ కంటే 2.5 రెట్లకుపైగా డౌన్‌లోడ్ వేగాన్ని తమ వినియోగదారులకు అందించింది. సెప్టెంబర్‌లో వొడాఫోన్ 4జీ నెట్‌వర్క్ డౌన్‌లోడ్ సగటు వేగం సెకన్‌కు 8.7 మెగాబైట్లుగానే ఉన్నట్లు వినియోగదారుల నుంచి 'మైస్పీడ్ యాప్' ద్వారా ట్రాయ్ సేకరించిన వివరాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, ఆగస్టు చివరికల్లా జియో డౌన్‌లోడ్ స్పీడ్ సెకన్‌కు 19.3 ఎంబీపీఎస్‌గా ఉన్నది. దీన్ని మించి సెప్టెంబర్‌లో నమోదవగా, ఐడియా సెల్యులార్, భారతీ ఎయిర్‌టెల్ డౌన్‌లోడ్ వేగం వరుసగా 8.6 ఎంబీపీఎస్, 7.5 ఎంబీపీఎస్‌గా ఉంది.

శిల్పా మెడికేర్‌కు యూఎస్ఎఫ్‌డీఏ షాక్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: మందుల తయారీలో నాణ్యతా, ప్రమాణాలను మెరుగుపర్చుకోవాలని అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (యూఎస్ఎఫ్‌డీఏ) ప్రముఖ ఫార్మా కంపెనీ శిల్పా మెడికేర్‌కు స్పష్టం చేసింది. ఈ విషయమై జడ్చర్లలోని తమ యూనిట్‌కు యూఎస్ఎఫ్‌డీఏ నుంచి 10 సూచనలు వచ్చినట్లు శిల్పా మెడికేర్ వెల్లడించింది. కంపెనీ యూనిట్‌లో పాటిస్తున్న పద్ధతులు ఔషధ కల్తీకి ఆస్కారమిస్తూ ఆరోగ్యానికి హాని కలిగించేవిగా ఉన్నాయని దర్యాప్తు అధికారులు అభిప్రాయపడటంతో యూఎస్ఎఫ్‌డీఏ ఫామ్-483లో ఈ సూచనలు చేసింది.

అమెజాన్ ఆధ్వర్యంలో స్టార్టప్‌లకు పోటీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వినూత్నమైన, చురుకైన స్టార్టప్‌ల మధ్య స్టార్టప్ సీ క్యూబ్ పేరుతో ప్రత్యేక పోటీ నిర్వహిస్తున్నట్లు అమెజాన్ వెల్లడించింది. ప్రపంచంలో అతిపెద్ద హార్డ్‌వేర్ యాక్సిలరేటర్‌గా పేరొందిన హెచ్ఏక్స్ సంస్థ, ప్రముఖ ఫండింగ్ వేదిక అయిన కిక్‌స్టార్టర్‌తో కలిసి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు సంస్థ వివరించింది. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందించనున్నది. ఇందుకు సంబంధించి జనవరి 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. మరిన్ని వివరాలకోసం https://hax.co/C-CUBE వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపింది.

బీఎస్ఈలో తెలంగాణ షేర్లు

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు, వాణిజ్య పరిణామం వరుసగా..

A P Paper 288.05(289.95)1552
Ace Software Exports 23.55(24.75)100
Aditya Spin 8.51(8.9)880
Agro Foods 590.15(595.45)11965
Aishwarya Telcom 5.84(5.81)2630
Alphageo 928.85(963.65)24680
Alufluoride 130.45(124.6)30893
Amara Raja 776.3(764.2)21499
Andhra Bank 61.85(61.75)157110
Andhra Cements 11.54(11.7)15270
Andhra Petroch 53.05(53.9)69882
Andhra Sugars 546.55(543.05)3529
Astra Micro 111.9(113.45)50105
Aurobindo Phar 669.7(673.9)80972
Avanti Feeds 2578.15(2563.9)9153
Avon Organics 14.25(14.25)1050
B N Rathi Secu41.35(41.15)42212
B2b Software 10.48(10.97)11441
Balaji Amines 642.75(632.6)115562
Bambino Agro 227.0(229.15)618
Bartronics India 14.82(15.32)26159
Bgr Energy 130.5(132.1)14626
Bhagiradha Chem 300.0(302.0)1460
Bhagyaind 55.6(55.35)338563
Bhagyanagar W. 28.8(28.6)3308
Bnr Udyog 25.4(25.1)908
Brilliant Secu6.85(6.53)222243
Cambridge Technology Enterprises 73.05(73.15)1990
Cat Tech 0.67(0.64)8766
Ccl Products 312.45(313.95)1875
Cil Securities 31.8(30.8)2369
Color Chips 42.2(42.2)614
Coromandel Fert 504.2(514.9)5658
Country Club 15.14(15.29)261205
Cubex Tubings 29.8(31.35)3811
Cybermate Inf. 4.0(4.03)93478
Danlaw Tech. 82.6(86.4)9674
Denisons Hyd 1097.15(1079.0)223
Dhan Roto Sp 26.4(26.3)5250
Diamond Power Infra17.35(17.45)37950
Divi's Lab 1023.95(1032.55)27886
Divyashakti Gr 95.15(99.7)608
Dolphin Med 1.09(1.08)3135
Dr Reddy`s 2210.35(2241.05)25001
Empee Sugars 4.0(3.95)2428
Everest Org 135.1(135.65)949
Facor Alloys 3.61(3.69)251632
Firstobj 15.5(15.3)2233
Fortune Info 83.4(83.75)13850
Four Soft 98.45(96.0)625
Frontier Info. 1.32(1.26)3030
Gayatri 9.68(9.9)63243
Gayatri Projects 217.5(209.7)21326
Gennex 4.38(4.41)145386
Gmr Infra 17.2(17.3)1222907
Godavari Drugs 35.3(36.55)1114
Goldinfra 190.85(195.1)51367
Gowra Leasing & Finance 25.6(25.05)468
Granules Ind 125.2(125.35)76204
Gss America Info 26.05(26.5)8315
Gulf Oil Corp 502.7(512.1)1649
Gvk Pwr 14.9(14.9)400147
Hbl Power 62.0(63.25)147587
Heritage Food 763.9(759.3)2775
Hifco Marwel 32.2(32.2)99
Hyderabad Ind 1267.75(1252.1)1427
I V R Cons 4.26(4.29)68238
I.c.s.a. 2.5(2.55)1280
Incap 82.0(82.6)1004
Incon Engineers 6.06(6.37)255
Infotech Ent 580.8(577.25)8077
Invinex Lab 119.1(125.35)25
Ivrcl Infrastruc 4.26(4.29)68238
K C P 121.55(119.7)566163
Kabsons Ind 7.59(7.23)2100
Kakatiya Cem390.85(401.85)7178
Kakatiya Texs 3.23(3.23)69
Kallam Spinning 22.55(23.2)13131
Kaveri Seed Com 522.8(531.65)23973
Kernex Mic. 45.85(47.25)4464
Knr Const 275.45(271.8)13772
Krebsbio 111.85(107.55)1430
Lanco Ind 392.05(395.95)36876
Lanco Infratech 0.89(0.92)1801221
Livewell Home Fin 72.9(71.0)4971
Lokesh Mach 69.1(69.8)8998
Madhucon Projects 33.9(31.85)114506
Maytas Infra 53.6(53.8)690813
Mhril 340.35(338.9)1154
Mic Electronics 9.96(11.06)489884
Moldtek 70.15(72.3)39085
Moschip Semi 37.05(37.05)46468
Msr India Ltd 37.7(37.2)309024
N C L Ind 239.5(241.2)12944
Nagarjuna Agri 43.65(44.4)9799
Nagarjuna Agri Tech 5.75(5.48)1600
Nagarjuna Con 118.35(119.45)415299
Natco Pharma 945.5(942.15)13531
National Min 132.05(132.8)368215
Nbventure 134.7(135.7)33315
Neha International 7.32(7.58)23816
Neha Inter 7.32(7.58)23816
Neocure Thera 4.24(4.27)29725
Nettlinx 66.95(69.85)24453
Neuland Lab 882.1(912.85)8129
Niharinf 13.78(14.5)546
Nile 859.2(858.2)2479
Oil Country 47.05(46.9)3290
Online Media Solu 0.44(0.45)100
P.m. Telelinnks 3.78(3.78)999
Padmalaya Tel 6.14(6.13)19953
Pankaj Polymers 13.22(12.97)5109
Panyam Cem 64.35(64.4)9670
Peeti Securities 7.44(7.83)70
Pennar Ind 63.8(63.9)51755
Pflinfotc 6.5(6.8)1470
Phaarmasia 31.25(30.7)413
Pharmaids Pharma 2.6(2.55)113
Phyto Chem 53.0(53.7)255
Pitti Lamin 84.8(80.95)111263
Pokarna 223.65(226.9)3062
Prajay Eng 10.27(10.66)9452
Premier Expl 382.7(381.5)4228
Prism Cement 112.45(110.4)17880
Rain 348.65(347.2)573647
Raj Packaging 40.5(39.5)1131
Ram Informatics 38.0(39.0)70
Regency Ceramic 4.62(4.61)300
Restile Ceramics 7.09

ఘనంగా 'పంప కవి యాదిలో..'

పంపన సాహితీ సృజనతోనే తెలుగు భాషకు ప్రాచీన హోదా



నిజామాబాద్ జిల్లా బోధన్‌లో 'పంప కవి యాదిలో..' ర్యాలీ

బోధన్, నమస్తే తెలంగాణ: ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో మంగళవారం 'పంప కవి యాదిలో...' పేరిట జిల్లా అధికార యంత్రాంగం నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. పంప కవి సమాధి అవశేషాల సందర్శన, పట్టణంలో ర్యాలీ, అనంతరం జరిగిన సభలో తెలుగుదనం ఉట్టిపడేలా భాషాభిమానులు, చరిత్ర పరిశోధకులు, కవులు, రచయితలు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు నినాదాలు చేశారు. ముందుగా పాత బోధన్‌లోని పంప సమాధి అవశేషాలను సందర్శించిన ఇంచార్జి డీఆర్వో వినోద్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ గంగాధర్‌రావు పట్వారీ, బోధన్ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, తెలుగు ప్రపంచ మహాసభల జిల్లా సమన్వయ అధికారి సుధాకర్‌రావు తదితరులు జిల్లా చరిత్ర పరిశోధకుడు సిద్ధ సాయరెడ్డి, పంప సాహితీ పీఠం అధ్యక్షుడు పురాణే అజయ్‌కుమార్, కార్యదర్శి పబ్బ మురళి తదితరులతో కలిసి పంప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఇంచార్జి డీఆర్వో వినోద్‌కుమార్ మాట్లాడుతూ 10వ శతాబ్దంలోనే పంప కవి తెలుగులో రచనలు చేయడం గొప్ప విషయమన్నారు. డీసీసీబీ చైర్మన్ గంగాధర్‌రావు పట్వారీ మాట్లాడుతూ బోధన్‌లో పంప స్మారక మందిరం ఏర్పాటుచేయాలన్నారు. చరిత్ర పరిశోధకుడు సిద్ధ సాయరెడ్డి మాట్లాడుతూ పంప కవి రచనల వల్లే తెలుగుకు ప్రాచీన హోదా లభించిందన్నారు. పంప తర్వాతే ఆంధ్రాకు చెందిన నన్నయ్య రచన చేశాడని, అది కూడా సంస్కృత మహాభారతానికి అనువాదం మాత్రమే చేశారన్నారు.

క్లినికల్ ట్రయల్స్ బాధితుడు పరార్



బోగ సురేశ్

ఎంజీఎం (వరంగల్)/జమ్మికుంట: ఔషధ ప్రయోగానికి గురైన జమ్మికుంట మండలం కొత్తపల్లికి చెందిన బోగ సురేశ్ దవాఖాన నుంచి పారిపోయాడు. ఈ ఘటన కలకలం రేపింది. అప్రమత్తమైన సిబ్బంది అతని కోసం గాలించినా ఆచూకీ దొరుకలేదు. కాగా వార్డు సిబ్బంది అతను కనిపించకపోవడంతో కేషీట్‌లో పరారైనట్లు నమోదు చేశారు. ఔషధ ప్రయోగాల వల్ల ఆరోగ్యం క్షీణించడంతో అతన్ని ఎంజీఎం దవాఖానకు తరలించారు. మంగళవారం బాధితుడు సురేశ్ ఎవరికీ చెప్పకుండా కనీసం అనుమతి కూడా తీసుకోకుండా పారిపోవడం ఖావాఖన వర్గాల్లో ఆందోళన కలిగించింది. సురేశ్ ఆరోగ్య పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉందని, మరి కొద్దిరోజులు చికిత్స తీసుకోవాల్సి ఉన్న తరుణంలో హఠాత్తుగా వెళ్లిపోవడం అనుమానాలకు తావిస్తున్నది. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు డీసీజీఐ(డ్రగ్స్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా) అధికారులు రంగంలోకి దిగినట్టు సమాచారం. వారు సురేశ్‌ను కలిసేందుకు ప్రయత్నించగా లేడని తెలియడంతో వెనుదిరిగారు. ఇదిలా ఉండగా సురేశ్‌ను ఎవరైనా తప్పించారా.. లేదా అతడే వెళ్లిపోయాడా..? తెలియాల్సి ఉంది.

రెండునెలల నిరీక్షణకు తెర

- **త్వరలోనే టీబీజీకేఎస్‌కు గుర్తింపు పత్రం**
- **కాలపరిమితిని రెండేండ్లకు కుదించిన కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ**

గోదావరిఖని, నమస్తే తెలంగాణ: సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నిక ధ్రువీకరణపై రెండు నెలల నిరీక్షణకు తెరపడింది. సింగరేణిలో అక్టోబర్ 5న జరిగిన ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) 23,848 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. అధికారులు గుర్తింపు పత్రం ఇవ్వకుండా తాత్సారం చేస్తూ వస్తున్నారు. అయితే టీబీజీకేఎస్ ఎన్నికైనట్టు గుర్తిస్తూ కేంద్ర కార్మిక,ఉపాధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్కే అగర్వాల్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలోనే గుర్తింపు పత్రం అందజేసే అవకాశాలున్నాయి. గుర్తింపు సంఘం కాలపరిమితిని నాలుగేండ్ల నుంచి రెండేండ్లకు కుదించారు. గత 12 ఏండ్లుగా నాలుగేండ్ల కాలపరిమితి కొనసాగుతున్న విషయం తెలిసిందే. అంతకుముందు ఉన్నట్టుగానే రెండేండ్ల కాలపరిమితిని కొనసాగించాలని డీడీ అగర్వాల్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ విషయంపై టీబీజీకేఎస్ భగ్గమంటున్నది. అవసరమైతే కోర్టుకెళ్లే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తున్నది. కాలపరిమితిపై ఎన్నికల సమయంలో సింగరేణి సంస్థలో రిజిస్టర్ అయి ఉన్న కార్మిక సంఘాల అభిప్రాయాలు తీసుకున్న అధికారులు నిర్ణయాన్ని గోప్యంగానే ఉంచి, ఎన్నికల అనంతరం రెండేండ్ల కాలపరిమితిగా పేర్కొనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని టీబీజీకేఎస్ నాయకులు పేర్కొంటున్నారు. నాలుగేండ్ల కాలపరిమితి ఉండాలని టీబీజీకేఎస్‌తోపాటు ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎన్‌టీయూసీ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్లు స్పష్టంగా పేర్కొన్నాయి. బీఎంఎస్, సీఐటీయూ, విప్లవ కార్మిక సంఘాలు, చిన్నాచితక సంఘాలు రెండేండ్ల కాలపరిమితి ఉండాలని సూచించాయి. సంఖ్యాపరంగా రెండేండ్ల కాలపరిమితికి ఎక్కువ సంఘాలు మొగ్గు చూపిన క్రమంలోనే ఈ నిర్ణయం తీసుకొని ఉంటారని భావిస్తున్నారు.



నల్లగొండలో విద్యార్థుల ర్యాలీ.. సభలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి. చిత్రంలో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల, ఎమ్మెల్సీ పూల రవీందర్ తదితరులు

మాతృభాషను మరువొద్దు

విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నల్లగొండకల్వరల్/చిట్యాల/నీలగిరి:పరభాష మోజులో మాతృ భాషను మరువొద్దని విద్యుత్ శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహక సమావేశంలో మంత్రి ప్రసంగించారు. మాతృ భాషను మర్చిపోతే సర్వం కోల్పోయినట్టేనని, చివరకు ఆ ప్రాంత సంస్కృతి కూడా కనుమరుగవుతుందన్నారు. తెలంగాణ భాషా ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకే ప్రపంచ తెలుగు మహాసభలను సీఎం కేసీఆర్ ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. అంతకు ముందు చిన్నారులు, కళాకారులు నృత్యాలు, పాటల ద్వారా తెలుగు విశిష్టతను చాటారు. క్లాక్‌టవర్ వద్ద అక్షరహారం పేరుతో మానవహారాన్ని నిర్మించారు. కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ నేనావత్ బాలూనాయక్, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ పూల రవీందర్, మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా ఆర్గనైజర్ మాలే శరణ్యారెడ్డి, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రేఖల భద్రాద్రి, విశ్రాంత ఐఏఎస్ చొల్లేటి ప్రభాకరాచారి పాల్గొన్నారు. అంతకుముందు మంత్రి జగదీశ్‌రెడ్డి చిట్యాలలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యేలు వేముల వీరేశం, ఎన్ భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ పూల రవీందర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. నల్లగొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన సదస్సులోనూ మంత్రి పాల్గొన్నారు.

పంటల బీమాపై కేంద్రం వైఖరి మారాలి

- **రైతును యూనిట్‌గా పరిహారం ఇవ్వాలి**
- **ఉపాధి హామీ నిధుల్లో కోత తగదు**
- **నిజామాబాద్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ కవిత**



నిజామాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన అభినందన సభలో మాట్లాడుతున్న ఎంపీ కవిత

నిజామాబాద్, నమస్తే తెలంగాణ ప్రతినిధి: పంటల బీమా విషయంలో కేంద్రం వైఖరి సరిగా లేదని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. పంటల బీమాలో గ్రామం యూనిట్ కాకుండా, రైతును యూనిట్‌గా తీసుకుని నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా పరిగణిస్తే రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ నిధుల్లో కోత కారణంగా కూలీలు నష్టపోయారని ఎంపీ విమర్శించారు. కేంద్రం విడుదల చేయాల్సిన నిధులను కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. అంతకుముందు ఎంపీ కవిత నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకించారు. నిజామాబాద్‌ను బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా ప్రకటించిన సందర్భంగా స్థానిక రాజీవ్‌గాంధీ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన అభినందన సభకు ఎంపీ కవిత ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు నిర్మించుకున్న మరుగుదొడ్డిని తప్పనిసరిగా వాడుకునేలా చూసే బాధ్యత సర్పంచులదేనని స్పష్టం చేశారు. బహిరంగ మలవిసర్జన రహిత ప్రాంతం (ఓడీఎఫ్)లో నిజామాబాద్ రాష్ట్రంలో నాల్గోస్థానం, దేశంలో 110వ స్థానం సాధించిందన్నారు. ఇంటింటికీ చెత్త సేకరణ, ప్లాస్టిక్ వాడకం తగ్గించడంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వాన కాలం (ఖరీఫ్)లో దోమపోటుతో దెబ్బతిన్న వరి పంట నష్టం అంచనాలు వెంటనే ప్రభుత్వానికి పంపాలని సాయంత్రం ప్రగతిభవన్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ కవిత సూచించారు.కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ భూపతిరెడ్డి, జెడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు, మేయర్ ఆకుల సుజాత, బోధన్, అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు షకీల్, బిగాల గణేశ్ గుప్తా, జీవన్‌రెడ్డి, నెడ్‌క్యాప్ చైర్మన్ ఎస్ఏ అలీం, కలెక్టర్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



గద్వాలలో నిర్వహించిన సాగునీటి సలహాబోర్డు సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

ఉద్యమంతోనే పాలమూరుకు ప్రాజెక్టులు

జోగుళాంబ గద్వాల, నమస్తే తెలంగాణ ప్రతినిధి: కేసీఆర్ చేపట్టిన మలిదశ ఉద్యమం కారణంగానే సీమాంధ్ర ముఖ్యమంత్రులు పాలమూరులో ప్రాజెక్టులను ప్రారంభించారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తుచేశారు. మంగళవారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో నిర్వహించిన సాగునీటి సలహా బోర్డు సమావేశంలో మాట్లాడారు. జూరాల ద్వారా ఈ ఏడాది యాసంగికి 50 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామన్నారు. ఈనెల 15 నుంచి వచ్చే ఏడాది మార్చి 15 వరకు ఎడుమ కాల్వ ద్వారా 34,824 ఎకరాల ఆయకట్టుకు, కుడి కాల్వ ద్వారా 15,176 ఎకరాలకు నీటిని అందిస్తామని తెలిపారు. తుమ్మిళ్ల ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయని వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. రెండేండ్ల కిందట ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నెట్టెంపాడు నిర్వాసితులు మంత్రి జూపల్లిని కోరగా వీలైనంత త్వరలోనే వారందరికీ అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో జెడ్పీ చైర్మన్ బీ భాస్కర్, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిన్నారెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ జిల్లా కావేరమ్మపేటలో భవన నిర్మాణ కార్మికులకు పార్టీ కండువాలు కప్పుతున్న మంత్రి లక్ష్మారెడ్డి



వికారాబాద్ జిల్లా కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, టీడీపీ నాయకులకు కండువాలు కప్పుతున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి



జనగామ జిల్లా పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, టీడీపీ నాయకులు

టీఆర్ఎస్‌లోకి జోరుగా వలసలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:

టీఆర్ఎస్‌లోకి వలసల జోరు కొనసాగుతున్నది. సీఎం కేసీఆర్ సర్కార్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ గూటికి చేరుతున్నారు. మంగళవారం కూడా చాలాచోట్ల టీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, సీపీఎం సానుభూతిపరులు టీఆర్ఎస్‌లో చేరారు. వీరు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మంత్రి తుమ్మల, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బేగ్ సమక్షంలో పార్టీలో చేరారు. మహబూబ్‌నగర్ జిల్లా కావేరమ్మపేటలో 50 మంది భవన నిర్మాణ కార్మికులు మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్, బొంరాస్‌పేట మండలాల టీడీపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాదాపు 650 మంది రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డిల సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతాపురం తొర్రూరు గ్రామాలకు చెందిన కాంగ్రెస్, టీడీపీ నాయకులు కృష్ణమూర్తి, తోడెటి ఎల్లయ్య ఆధ్వర్యంలో 100 మంది ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల మండలం మైసిగండి గ్రామ పంచాయతీలోని వెలుగురాళ్ల, గడ్డమీదితండాలోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన దాదాపు 100 మందికిపైగా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం రాజీవ్‌నగర్ గిరిజన తండాలోని సీపీఐకి చెందిన 80 కుటుంబాల వారు టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొడియం నరేందర్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో టీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలకు కండువాలు కప్పుతున్న ఎమ్మెల్సీ కశిరెడ్డి



ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల సీపీఐ కార్యకర్తలు



కేంద్రమంత్రి బీరేంద్రసింగ్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న ఎంపీ పొంగులేటి, ఎమ్మెల్యే జలగం

ఉక్కుకర్మాగారం ఏర్పాటు చేయండి

కేంద్ర మంత్రికి విన్నవించిన ఎంపీ పొంగులేటి, ఎమ్మెల్యే జలగం

కొత్తగూడెం ప్రతినిధి, నమస్తే తెలంగాణ: సమీకృత ఉక్కు కర్మాగారాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఏర్పాటు చేయాలని మంగళవారం ఢిల్లీలో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి బీరేంద్రసింగ్‌ను ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు కోరారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. త్వరలోనే పాల్వంచలోని ఎన్ఎండీసీ స్పాంజి ఐరన్ యూనిట్‌ను సమీకృత ఉక్కు కర్మాగారంగా మార్పు చేసి అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్టు ఎంపీ పొంగులేటి, ఎమ్మెల్యే జలగం తెలిపారు. ఈ అంశంపై ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ కేటీఆర్ ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రితో చర్చించిన విషయం తెలిసిందే. అదేవిధంగా రహదారి భద్రతా ప్రమాణాలను పెంచేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీదుగా వెళ్లే 30వ నంబర్‌జాతీయ రహదారిని మరో 42 కిలోమీటర్ల పొడవునా నాలుగు లేన్లుగా విస్తరించాలని ఎంపీ పొంగులేటి, ఎమ్మెల్యే జలగం కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరిని కలిసి కోరారు.



వైఫై సేవలు ప్రారంభిస్తున్న ఎంపీ వినోద్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

కోదండరాం.. కాంగ్రెస్‌ను ప్రశ్నించాలి

కరీంనగర్ ఎంపీ బీ వినోద్‌కుమార్

టవర్‌సర్కిల్(కరీంనగర్): 60 ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ యువతకు ఏం చేసిందో కోదండరాం ప్రశ్నించాలని, నాలుగేండ్ల పాలనలోనే వేలాది ఉద్యోగాలిచ్చిన తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన విమర్శించడం సరికాదని కరీంనగర్ ఎంపీ బీ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉచిత వైఫై సేవలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రొఫెసర్ కోదండరాం కొలువుల కోసం కొట్లాట పేరిట బహిరంగ సభ ఏర్పాటు చేయడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత విభజన సమస్యలతోనే రెండేండ్ల కాలం గడిచిపోయిందని, మిగతా కాలంలోనే వేలాది నోటిఫికేషన్లు ఇచ్చినా.. కాంగ్రెస్ పార్టీ కోర్టు కేసుల ద్వారా అడ్డుకుంటున్నదన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అడుగడుగునా అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీతో కోదండరాం చేతులు కలుపడం ద్రోహమేనని పేర్కొన్నారు. ఆయన వెంట జెడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో కోటి విలువైన గంజాయి పట్టివేత

ఖమ్మంక్రైం: ఖమ్మం మీదుగా రవాణా అవుతున్న గంజాయి వాహనాలను సోమవారం రాత్రి ఖమ్మం టాస్క్‌ఫోర్స్, కారేపల్లి పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖ జిల్లా నుంచి మహారాష్ట్రకు తరలుతున్న ఈ గంజాయి విలువ సుమారు రూ.కోటి వరకు ఉంటుందని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్‌ఇక్బాల్ తెలిపారు. ఏపీలోని విశాఖపట్నం జిల్లా తుని మండలంలోని దారలమ్మ టెంపుల్ అటవీ ప్రాంతం నుంచి గుగులోత్ బాబులాల్, నెటావత్ నాగేశ్వరరావు, పానుగోతు సురేశ్‌లు మరికొందరితో కలిసి డీసీఎం వాహనం పైభాగంలో సీలింగ్ తరహాలో ఏర్పాటు చేసుకుని అందులో ప్రత్యేక ప్యాకింగ్‌లో గంజాయి బస్తాలను వేసి టార్పాలిన్‌తో కప్పివేశారు. కింద మాత్రం డీసీఎం ఖాళీగా ఉన్నట్టు ఏర్పాట్లు చేశారు. గంజాయిని మహారాష్ట్ర తరలించేందుకు స్కార్పియోను ఎస్కార్ట్ వాహనంగా ఉపయోగించారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి సింగరేణి మండలం కారేపల్లి ఓపెన్ కాస్ట్ వద్ద డీసీఎం వాహనాన్ని తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్టు తేలిందని సీపీ తెలిపారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని వీరి నుంచి సుమారు రూ.కోటి విలువైన గంజాయితోపాటు రూ.30వేల నగదు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

మరింత పకడ్బందీగా నిఘా

రాష్ట్ర వ్యాప్తంగా అప్రమత్తంగా పోలీసులు

ప్రాణహిత తీరం వెంట కూంబింగ్

హైదరాబాద్, నమస్తేతెలంగాణ/దహెగాం: రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు నిఘాను మరింత పెంచారు. ఈ నెల 2 నుంచి 8 వరకు పీఎల్‌జీఏ వారోత్సవాలు ఉన్నందున పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. డీజీపీ మహేందర్‌రెడ్డి మొదట అన్ని జిల్లాల పోలీసు అధికారులతో సమావేశమై శాంతి భద్రతలపై ఆరా తీశారు. ఏయే జిల్లాల్లో ఏ తరహా నేరాలు జరుగుతున్నాయి?, నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి?, విజిబుల్ పోలీసు కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి? వంటి అంశాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సరిహద్దుల్లో భద్రత, నేరాల అదుపు, నేరగాళ్లకు సంబంధించిన విషయంలో నాలుగు రాష్ట్రాల పోలీసులతో చర్చలు జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ఇదిలా ఉండగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని ప్రాణహిత సరిహద్దు అటవీ ప్రాంతంలో సోమవారం రాత్రి ఎస్సై దీకొండ రమేశ్ ఆధ్వర్యంలో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. అటవీప్రాంత గ్రామాలైన మొట్లగూడ, రావులపల్లి, రాంపూర్, దిగిడ తదితర గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు.

మన్యంలో ప్రెషర్ బాంబు నిర్వీర్యం

వెంకటాపురం(నూగూరు): తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో పోలీసులు ప్రెషర్ బాంబును నిర్వీర్యం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం (నూగూరు) మండలం విజయపురి కాలనీ సమీపంలోని కొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబును మంగళవారం పోలీసులు గుర్తించారు. బాంబ్ స్క్వాడ్, పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాల సాయంతో బాంబును నిర్వీర్యం చేశారు.



కుమ్రంభీం జిల్లా దహెగాం మండలంలోని ప్రాణహిత తీరాన సోదాలు చేస్తున్న పోలీసులు



బోర్లం క్యాంపులో డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పరిశీలిస్తున్న మంత్రి పోచారం

సర్కారు దవాఖానలకు కార్పొరేట్ హంగులు

కామారెడ్డి / నమస్తే తెలంగాణ : ప్రభుత్వ దవాఖానలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామని మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. కామారెడ్డి కలెక్టర్ చాంబర్‌లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, కలెక్టర్ సత్యనారాయణతో కలిసి పలు ప్రభుత్వ పథకాలపై మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కామారెడ్డి ప్రభుత్వ ఏరియా దవాఖానకు సంబంధించి 50 లక్షలతో ఇంటీరియర్ డెకోరేషన్, అవుట్ పేషెంట్ల బ్లాక్, ఎమర్జెన్సీ ఏరియా, ఓపెన్ ఏరియాల్లో విజిటర్స్ కూర్చునే స్థలం, తదితర పనులు చేపడుతామన్నారు. డబుల్ బెడ్‌రూం పథకానికి సంబంధించి జిల్లాలో 6,436 ఇండ్లు మంజూరయ్యాయని, వీటిలో 3,868 టెండర్ దశలో ఉన్నాయని, 1,837 ప్రారంభమయ్యాయని, 40 ఇండ్లు పూర్తి అయ్యాయని, పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా మూడో స్థానంలో ఉందన్నారు.



మందమర్రిలో డబుల్ బెడ్‌రూం ఇండ్లకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి అల్లోల

పేదలు ఆత్మగౌరవంతో బతకాలి..

బెల్లంపల్లి, నమస్తే తెలంగాణ : పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా సీఎం కేసీఆర్ కోట్లు ఖర్చు చేసి ఇండ్ల నిర్మాణాలను చేపడుతున్నారని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మళ్లీ కేసీఆర్ సీఎం అయితేనే తెలంగాణలో పూర్తిగా పేదరికం పోతుందని పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కన్నాల శివారులో నూతనంగా నిర్మాణమవుతున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మంగళవారం మంత్రి ఐకేరెడ్డి పరిశీలించి మాట్లాడారు. బంగారు తెలంగాణ దిశగా వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయన్నారు. అనంతరం బెల్లంపల్లిలో జిల్లా వైజ్ఞానిక సదస్సును ప్రారంభించారు. మందమర్రిలో మొదటి విడత కింద 160 ఇండ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం బెల్లంపల్లిలో టీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఇక్కడ ప్రభుత్వ సలహాదారు వివేక్, ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, ఎమ్మెల్సీ పురాణం సతీశ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు.

సర్కారు బడ

నాడు రాళ్లు రువ్వింది.. నేడు సాకర్ కెప్టెన్ అయ్యింది


అషీక్

న్యూఢిల్లీ: పక్క ఫొటోలో ఉన్న ఈ అమ్మాయిని గుర్తుపట్టారా. సరిగ్గా కొన్ని రోజుల క్రితం శ్రీనగర్ వీధుల్లో పోలీసుల పైకి రాళ్లు రువ్వి జాతీయ మీడియాలో సంచలనమైన ఆఫ్షాన్ అషీక్. పోలీసుల వైఖరిని నిరసిస్తూ ఆఫ్షాన్ రాళ్లతో పోలీసులపైకి దాడికి దిగిన సంగతి అప్పట్లో పతాక శీర్షికల్లో ఎక్కిన సంగతి తెలిసిందే. అలాంటి అమ్మాయి అనూహ్యంగా ఇప్పుడు జమ్ము కశ్మీర్ ఫుట్‌బాల్ జట్టుకు కెప్టెన్ అయ్యింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో ఫుట్‌బాల్‌పై ఉన్న మక్కువతో అంచలంచెలుగా ఎదిగింది. మంగళవారం కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సమావేశమైన 21 మందితో కూడిన జమ్ము సాకర్ జట్టులో అషీక్ కూడా ఉన్నది. రాళ్లు రువ్విన స్థాయి నుంచి జట్టుకు కెప్టెన్‌గా ఎదిగిన వైనాన్ని ఆమె మీడియాతో పంచుకున్నది. 'నా జీవితం పూర్తిగా మారింది. ఏదైనా సాధించాలన్న కసితో ఉన్న నేను రాష్ట్రం, దేశం గర్వపడేలా ఆడేందుకు సిద్ధంగా ఉన్నాను. రాష్ట్రంలో ఫుట్‌బాల్ క్రీడను ప్రోత్సహిస్తున్నందుకు సంతోషంగా ఉంది. దీంతో మరెంతో మంది ప్రతిభ కల్గిన క్రీడాకారులు వెలుగులోకి వస్తారు' అని ఆషీక్ అంది.


మంగళవారం కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన జమ్ముకాశ్మీర్ ఫుట్‌బాల్ జట్టు

సన్నీని అధిగమించిన విరాట్



న్యూఢిల్లీ: భారత కెప్టెన్ విరాట్ కోహ్లీకి మరో రికార్డు దాసోహమైంది. అలుపన్నదే లేకుండా పరుగుల ప్రవాహం సృష్టిస్తున్న కోహ్లీ..భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ రికార్డును అధిగమించాడు. శ్రీలంకతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 293 పరుగులు చేయడం ద్వారా..39 ఏండ్ల రికార్డును బద్దలు కొట్టాడు. దీంతో 1978లో వెస్టిండీస్‌పై గవాస్కర్ రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 289 పరుగులు చేసిన ఫీట్ కోహ్లీ బ్యాటింగ్‌తో తుడిచిపెట్టుకుపోయింది. కెప్టెన్‌గా కోహ్లీ మరో ఘనతను సొంతం చేసుకున్నాడు. ఒకే మ్యాచ్‌లో డబుల్ సెంచరీతో పాటు అర్ధసెంచరీ సాధించిన ఏడో కెప్టెన్‌గా విరాట్ నిలిచాడు. మార్క్ టేలర్, గూచ్, గ్రేమ్ స్మిత్, ఫ్లెమింగ్, పాంటింగ్, గవాస్కర్..కోహ్లీ కంటే ముందున్నారు.

ఆసీస్‌కు 6 వికెట్లే.. విజయానికి ఇక ఏడు వికెట్లే..

ఇంగ్లండ్ లక్ష్యం 354 ■ ప్రస్తుతం 176/4



అడిలైడ్: యాషెస్ రెండో టెస్టు మంచి రసకందాయంలో పడింది. బౌలర్ల పోరాట స్ఫూర్తి, బ్యాట్స్‌మెన్ నిలకడతో రేసులోకి దూసుకొచ్చిన ఇంగ్లండ్ విజయానికి 178 పరుగుల దూరంలో నిలువగా... కంగారూలు 6 వికెట్ల దూరంలో ఉన్నారు. ఆసీస్ నిర్దేశించిన 354 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు మంగళవారం నాలుగో రోజు బరిలోకి దిగిన ఇంగ్లండ్ ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 62 ఓవర్లలో 4 వికెట్లకు 176 పరుగులు చేసింది. కెప్టెన్ రూట్ (67 బ్యాటింగ్), వోక్స్ (5 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. 1902లో ఇంగ్లండ్‌పై ఆసీస్ 315 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడమే ఇప్పటివరకు అత్యుత్తమం. ఇక ఈ మైదానంలో 1912లో ఇంగ్లండ్ అత్యధికంగా 109 పరుగులు మాత్రమే ఛేదించింది. అంతకుముందు 53/4 ఓవర్‌నైట్ స్కోరుతో ఆట కొనసాగించిన ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 58 ఓవర్లలో 138 పరుగులకే కుప్పకూలింది. ఖవాజ (20), స్టార్క్ (20) టాప్ స్కోరర్లు. నైట్ వాచ్‌మన్ లియోన్ (14), హ్యాండ్స్‌కోంబ్ (12) ఒకటి, రెండు ఫోర్లతో కాస్త అలజడి సృష్టించినా.. ఇంగ్లండ్ పేసర్ జేమ్స్ అండర్సన్ (5/43) పెట్టిన ఒత్తిడికి తేలిపోయారు. వరుస ఓవర్లలో ఈ ఇద్దర్ని అండర్సన్ ఔట్ చేయడంతో వికెట్లపతనం మొదలైంది. చివర్లో మార్ష్ (19), స్టార్క్ ఎనిమిదో వికెట్‌కు 32 పరుగులు జోడించడంతో ఆసీస్ 300ల పైచిలుకు టార్గెట్‌కు చేరుకుంది.

స్టార్క్ దెబ్బ

డిన్నర్‌కు కొద్ది ముందు రికార్డు లక్ష్యాన్ని ఛేదించేందుకు వచ్చిన ఇంగ్లీష్ జట్టుకు లియోన్ ఆరంభంలోనే షాకిచ్చాడు. ఇన్నింగ్స్ 20వ ఓవర్‌లో కుక్ (16)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. దీంతో తొలి వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక రెండో ఎండ్‌లో కుదురుకున్నట్లు కనిపించిన స్టోన్‌మన్ (36)ను మరో నాలుగు ఓవర్ల తర్వాత స్టార్క్ దెబ్బతీశాడు. విన్సీ (15)తో కలిసి ఫైనల్ సెషన్ ఆడేందుకు వచ్చిన రూట్.. అతిథ్య బౌలర్లపై ఆధిపత్యం చూపెట్టాడు. మాలన్ (29) ఉన్నంతసేపు ఫర్వాలేదనిపించినా.. ఆట ముగింపు దశలో వికెట్ సమర్పించుకున్నాడు. రూట్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 78 పరుగులు జత చేశాడు.

నాటకీయ మలుపులు.. ఆటగాళ్ల పోరాటాలు.. వ్యక్తిగత రికార్డులు నమోదైన రెండు టెస్టు మ్యాచ్‌ల్లో ఫలితం తేలేందుకు సమయం ఆసన్నమైంది. ఒకటేమో భారత్ గడ్డపై.. మరోటి కంగారూల అడ్డపై..! భారీ లక్ష్యాలను ఛేదించే క్రమంలో అటు ఇంగ్లండ్.. ఇటు శ్రీలంక.. భీకరంగా పోరాటం చేస్తున్నాయి. లంక సీనియర్ మాథ్యూస్ పోరాట పటిమను చూపెడుతుండగా, ఇంగ్లీష్ కెప్టెన్ రూట్ సాధికారిక ఇన్నింగ్స్‌తో ముందుకెళ్తున్నాడు. మరి ఐదో రోజు ఈ ఇద్దరు ఎంత మేరకు ప్రభావం చూపుతారన్నది ఆసక్తికరం. వరుసగా 9వ సిరీస్ విజయంపై దృష్టిపెట్టిన టీమ్‌ఇండియాను చండిమల్ బృందం అడ్డుకుంటుందా..? అద్భుతం జరిగితే తప్ప ఇది సాధ్యం కాకపోవచ్చు..! 'రికార్డు' లక్ష్యాన్ని ఛేదించి యాషెస్ సిరీస్‌ను రూట్ సమం చేస్తాడా..? ఇంగ్లండ్ విజయానికి కావాల్సింది 178 పరుగులే కాబట్టి ఇందులో ఫలితం అటైనా.. ఇటైనా మొగ్గే అవకాశాలున్నాయి.

అండర్సన్ @ 800



ఇంగ్లండ్ పేసర్ అండర్సన్ మరో అరుదైన రికార్డును నెలకొల్పాడు. తమ దేశం తరపున టెస్టుల్లో ఐదు వందల వికెట్లు తీసిన ఏకైక బౌలర్‌గా రికార్డు సృష్టించిన అండర్సన్.. అన్ని ఫార్మాట్లలో కలిపి 800ల వికెట్లు తీసిన ఘనతను సొంతంచేసుకున్నాడు. నాలుగో రోజు మ్యాచ్‌లో హ్యాండ్స్‌కోంబ్‌ను ఔట్ చేయడం ద్వారా అతను ఈ ఫీట్‌ను అందుకున్నాడు. టెస్టుల్లో 513, వన్డేల్లో 269, టీ20ల్లో 18 వికెట్లను అండర్సన్ పడగొట్టాడు. టెస్టు కెరీర్‌లో అండర్సన్ 25సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఇప్పుడు ఆసీస్ గడ్డపై కూడా ఐదు వికెట్ల ఫీట్‌ను సాధించి కెరీర్‌ను పరిపూర్ణం చేసుకున్నాడు.

మూడో టెస్టులో గెలుపునకు చేరువలో భారత్ | శ్రీలంక లక్ష్యం 410, రెండో ఇన్నింగ్స్ 31/3



న్యూఢిల్లీ:

మూడో టెస్ట్‌లో భారత్ గెలుపు ఇక లాంఛనమే. అద్భుతాలు జరిగితే తప్పా..మన విజయాన్ని అడ్డుకోవడం ఎవరికీ సాధ్యం కాకపోవచ్చు. ఆది నుంచి పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తూ వస్తున్న టీమ్‌ఇండియా ఢిల్లీ టెస్ట్‌పై మరింత పట్టు బిగించింది. రికార్డు స్థాయిలో వరుసగా తొమ్మిదో సిరీస్ విజయానికి మరో ఏడు వికెట్ల దూరంలో ఉన్నది. టీమ్‌ఇండియా నిర్దేశించిన 410 పరుగుల భారీ లక్ష్యఛేదనలో లంక 3 వికెట్లు కోల్పోయి 31 పరుగులు చేసింది. చేతిలో ఏడు వికెట్లు ఉన్న లంక ప్రస్తుతం 379 పరుగుల వెనుకంజలో ఉన్నది. డిసిల్వా(13), మాథ్యూస్(0) క్రీజులో ఉన్నారు. జడేజా(2/5) రెండు వికెట్లతో రాణించగా, షమీ(1/8) వికెట్ దక్కింది. అంతకుముందు 356/9 ఓవర్‌నైట్ స్కోరుతో నాలుగో రోజు తొలి ఇన్నింగ్స్‌కు దిగిన లంక 373 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ చండిమల్(164)ను ఔట్ చేసి లంక ఇన్నింగ్స్‌కు ఇషాంత్(3/98) ముగింపు పలికాడు. అశ్విన్(3/90), జడేజా(2/86), షమీ(2/85) ఆకట్టుకున్నారు. లంకకు లక్ష్యాన్ని నిర్దేశించేందుకు బ్యాటింగ్‌కు దిగిన భారత్..ధవన్(67), కోహ్లీ(50), రోహిత్‌శర్మ(50) అర్ధసెంచరీలతో 246/5 స్కోరు వద్ద రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. లక్మల్, గమగే, పెరెర, డిసిల్వా, సందకన్ ఒక్కో వికెట్ దక్కింది.

5.3 ఓవర్లలోనే:

నాలుగో రోజు ఆటలో 356/9 ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన లంక తొలి ఇన్నింగ్స్ 5.3 ఓవర్లలోనే ముగిసింది. కెప్టెన్ చండిమల్(361 బంతుల్లో 164, 21 ఫోర్లు, సిక్స్) తన టెస్ట్ కెరీర్‌లో అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు నమోదు చేసుకున్నాడు. ఓవర్‌నైట్ స్కోరుకు 17 పరుగులు జోడించిన చండిమల్..ఇషాంత్ బౌలింగ్‌లో ధవన్ క్యాచ్‌తో ఔటయ్యాడు.

భారత్ దూకుడుగా:

లంక ఇన్నింగ్స్‌ను ఆదిలోనే ముగించిన భారత్.. దూకుడు ప్రదర్శించింది. 163 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్‌కు దిగిన భారత్..ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించే క్రమంలో జోరు కనబర్చింది. ఇన్నింగ్స్ మూడో ఓవర్ లక్మల్ బౌలింగ్‌లో షాట్ ఆడబోయిన విజయ్(9)..కీపర్ డిక్వెల్లాకు దొరికిపోయాడు. రహానే(10) మరోమారు నిరాశపరిచాడు. ఆ తర్వాత క్రీజులోకొచ్చిన పుజార(49) తన సహజసిద్ధమైన ఆటతీరుకు భిన్నంగా బ్యాటింగ్ కొనసాగించాడు. వచ్చి రావడంతోనే లంక బౌలర్లు లక్ష్యంగా బౌండరీలతో విరుచుకుపడ్డాడు. తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లతో ఆకట్టుకున్న పుజార..డిసిల్వా బౌలింగ్‌లో నిష్క్రమించాడు. దీంతో మూడో వికెట్‌కు ధవన్ జతగా 77 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఈ క్రమంలో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న పుజార..కోహ్లీ జతగా దూకుడుగా ఆడే ప్రయత్నంలో సందకన్ బౌలింగ్‌లో స్టంప్ ఔటయ్యాడు. ఆ తర్వాత కెప్టెన్ కోహ్లీ(50), రోహిత్ శర్మ(50 నాటౌట్) ధనాధన్ ఆటతీరుతో స్కోరుబోర్డును పరిగెత్తించారు. వీరిద్దరు కలిసి 15.2 ఓవర్లలోనే 90 పరుగులు జోడించారు. సూపర్ ఫామ్‌మీదున్న కోహ్లీ అర్ధసెంచరీ పూర్తి కాగానే భారీ షాట్ ఆడబోయి గమగేకు వికెట్ సమర్పించుకున్నాడు. మరోవైపు వరుసగా రోహిత్ అర్ధసెంచరీ మార్క్ అందుకోగానే కోహ్లీ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు.

జడ్డూ డబుల్ ధమాకా:

భారీ లక్ష్యఛేదనకు బరిలోకి దిగిన లంకకు ఆదిలోనే కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నింగ్స్ ఆరో ఓవర్లో షమీ వేసిన బౌన్సర్‌కు ఓపెనర్ సమరవిక్రమ(5) తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. బుల్లెట్‌లా దూసుకొచ్చిన బంతిని ఆడే ప్రయత్నంలో స్లిప్‌లో రహానేకు క్యాచ్ ఇచ్చాడు. కరుణరత్నే(13), డిసిల్వా(13 నాటౌట్) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేసినా లాభం లేకపోయింది. జడేజా ఒకే ఓవర్లో కరుణరత్నే, నైట్ వాచ్‌మన్ లక్మల్(0)ను ఔట్ చేసి లంక మరింత కష్టాల్లోకి నెట్టాడు. డిసిల్వా, మాథ్యూస్(0) క్రీజులో ఉన్నారు. చేతిలో 7 వికెట్లు ఉన్న లంక ఓటమి నుంచి తప్పించుకోవాలంటే ఇంకా 379 పరుగులు చేయాల్సి ఉంది.

స్కోరుబోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: 536/7 డిక్లేర్డ్;
శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 373 ఆలౌట్;
భారత్ రెండో ఇన్నింగ్స్: విజయ్(సి)డిక్వెల్లా(బి) లక్మల్ 9, ధవన్(స్టంప్/డిక్వెల్లా)(బి)సందకన్ 67, రహానే(సి)సందకన్(బి)పెరెర 10, పుజార(సి)పుజార(బి)డిసిల్వా(49), కోహ్లీ(సి)లక్మల్(బి)గమగే 50, రోహిత్‌శర్మ 50 నాటౌట్, జడేజా 4 నాటౌట్; **ఎక్స్‌ట్రాలు:** 7; **మొత్తం:** 52.2 ఓవర్లలో 246/5 డిక్లేర్డ్; **వికెట్ల పతనం:** 1-10, 2-29, 3-106, 4-144, 5-234;
బౌలింగ్: లక్మల్ 14-3-60-1, గమగే 12.2-1-48-1, పెరెర 11-0-54-1, డిసిల్వా 5-0-31-1, సందకన్ 10-0-50-1.
శ్రీలంక రెండో ఇన్నింగ్స్: కరుణరత్నే (సి)సాహా(బి)జడేజా 13, సమరవిక్రమ (సి)రహానే(బి)షమీ 5, డిసిల్వా 13 నాటౌట్, లక్మల్(బి)జడేజా 0, మాథ్యూస్ 0 నాటౌట్; **ఎక్స్‌ట్రాలు:**0; **మొత్తం:** 31/3. **వికెట్ల పతనం:** 1-14, 2-31, 3-31; బౌలింగ్: ఇషాంత్ 3-0-6-0, షమీ 3-1-8-1, అశ్విన్ 5-2-12-0, జడేజా 5-2-5-2.

తండ్రి గ్లౌస్ అందుకున్న వేళ..



అడిలైడ్: ఆస్ట్రేలియా క్రికెట్ అభిమాని నుంచి అందిన ఆ బహుమానంతో ఇంగ్లండ్ వికెట్ కీపర్ జానీ బెయిర్‌స్టో ఉద్వేగానికి గురయ్యాడు. తన తండ్రి, ఇంగ్లండ్ దివంగత వికెట్ కీపర్ డేవిడ్ బెయిర్‌స్టో అప్పట్లో వాడిన గ్లౌవ్స్‌ను అందుకోవడమే ఇందుకు కారణం. దాదాపు 40 ఏండ్లకు ముందు డేవిడ్ తన గ్లౌస్‌ను.. ఆండ్రూ జాన్స్ అనే అభిమానికి ఇచ్చాడు. అయితే అడిలైడ్‌లో జరుగుతున్న రెండో టెస్టు మూడోరోజు సోమవారం జానీ బెయిర్‌స్టోను కలిసిన ఆండ్రూ ఆ గ్లౌవ్స్‌ను బెయిర్‌స్టోకు ఇచ్చాడు. '40 ఏండ్ల కిందట మా తల్లితండ్రులతో కలిసి షాపింగ్ కాంప్లెక్స్‌కు వెళ్లాను. అప్పట్లో ఆస్ట్రేలియా జట్టుతో యాషెస్‌లో తలపడుతున్న ఇంగ్లండ్ క్రికెటర్లు ఆ మాల్‌లో చిన్న క్విజ్ నిర్వహించారు. ఇంగ్లండ్ రిజర్వ్ కీపర్ ఎవరు అన్న ప్రశ్నకు నేను డేవిడ్ బెయిర్‌స్టో అని సమాధానం ఇచ్చాను. దీంతో ఆయన తన సంతకంతో కూడిన గ్లౌవ్స్ నాకు బహుమానంగా ఇచ్చాడు' అని ఆండ్రూ అన్నాడు. అతని తండ్రి గ్లౌవ్స్ ఇచ్చేందుకు బెయిర్‌స్టోను సంప్రదించాను. గ్లౌవ్స్ తీసుకుని నేను వచ్చానంటూ సందేశం పంపాను. 'అతను రెండు నిమిషాల అనంతరం వచ్చాడు. నాతో అరగంట మాట్లాడాడు. చాలా అద్భుతమైన సమావేశం. ఇప్పటివరకు మా తండ్రికి సంబంధించిన విషయాలను విన్నాను. కానీ నా తండ్రి ఉపయోగించిన వస్తువును అందుకోవడం నాకు ఉద్వేగాన్ని కలిగిస్తున్నది' అని బెయిర్‌స్టో అన్నాడు.

2020లోపు ఢిల్లీలో మ్యాచ్‌లేవు!

రానున్న రెండేండ్లలోపు దేశ రాజధాని ఢిల్లీలో క్రికెట్ మ్యాచ్‌లు జరుగకపోవచ్చు. అవును ప్రస్తుతం నెలకొన్న వాతావరణ కాలుష్యం పరిస్థితులు చూస్తే అలాగే అనిపిస్తున్నది. ఈ నేపథ్యంతో పాటు బీసీసీఐ రోటేషన్ పాలసీ ప్రకారం 2020 లోపు ఢిల్లీ అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే ఆస్కారం కనిపించడం లేదు. 'ప్రతి ఏడాది ఫిబ్రవరి-మార్చిలో బీసీసీఐ స్వదేశీ సీజన్‌కు సంబంధించి షెడ్యూల్‌ను ప్రకటిస్తుంది. కొత్త భవిష్యత్ పర్యటనల కార్యక్రమం(ఎఫ్‌టీపీ) ప్రకారం ఎంపిక చేసే వేదికల్లో ఢిల్లీకి అవకాశం దక్కుతుందా లేదా అన్నది తెలియదు. దేశంలోని మిగతా వేదికలు కూడా ఆతిథ్యం కోసం ఎదురుచూస్తున్నాయి. కావున రెండేండ్లలోపు ఢిల్లీలో మ్యాచ్‌లు జరుగకపోవచ్చు' అని బీసీసీఐ అధికారి అన్నాడు.

చండిమల్‌కు మొండిచెయ్యి



లంక క్రీడల మంత్రి దయాసిరి జయశేఖర ఆమోదంతో ఎట్టకేలకు భారత్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు లంక జట్టును ఎట్టకేలకు ప్రకటించారు. మూడో టెస్టులో విశేషంగా రాణిస్తున్న కెప్టెన్ చండిమల్‌పై వేటు వేశారు. మార్పులు చేర్పుల తర్వాత లంక సెలెక్షన్ కమిటీ 16 మందిని ఎంపిక చేసింది. తిసారా పెరీరా సారథ్యం వహించనున్నాడు. వాస్తవానికి వన్డే సిరీస్ కోసం లంక జట్టు మంగళవారం భారత్‌కు చేరుకోవాల్సి ఉంది. సోమవారం రాత్రి విమానాశ్రయానికి చేరుకున్న 9 మంది సభ్యులను ఉన్న ఫలంగా వెనక్కి పంపించడంతో గందరగోళం తలెత్తింది. **వన్డే జట్టు:** పెరీరా (కెప్టెన్), తరంగ, గుణతిలక, తిరిమన్నే, మాథ్యూస్, గుణరత్నే, డిక్వెల్లా, డిసిల్వా, ధనంజయ, లక్మల్, ప్రదీప్, సమరవిక్రమ, ధనంజయ డిసిల్వా, చమీరా, సచిత్, కుశాల్ పెరీరా.

క్రీడలతో మానసికోల్లాసం

■ జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహా

హైతెతెతెడ్, నమస్తేతెలంగాణ: పని ఒత్తిడితో సతమతమవుతున్న సిబ్బంది మానసికోల్లాసానికి వరంగల్ అర్బన్ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నారు. నేటినుంచి ప్రారంభం కానున్న క్రీడలు ఈ నెల 8న వరకు మూడురోజులపాటు నిర్వహించనున్నారు. ఈ క్రీడలను నేడు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఎస్‌పీ సింగ్ ప్రారంభిస్తారని జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహా తెలిపారు. 2014 నుంచి నాలుగేళ్లుగా క్రీడలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నిత్యం డ్యూటీలతో సతమతమవుతున్న సిబ్బంది, అధికారులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు.

దక్షిణాసియా బ్యాడ్మింటన్ విజేత భారత్

గువాహటి: దక్షిణాసియా బ్యాడ్మింటన్ టైటిల్‌ను భారత్.. సొంతం చేసుకుంది. మంగళవారం జరిగిన ఫైనల్లో భారత్ 3-0తో నేపాల్‌పై గెలిచింది. బాలుర సింగిల్స్‌లో ఆర్యమన్ 21-9, 21-15తో దిపేశ్ దామిపై, అమ్మిత చాల్హి 21-9, 21-6తో రాషిలా మహరాజన్‌ను ఓడించాడు. బాలుర డబుల్స్‌లో అరింతాప్ దాస్‌గుప్తా-కృష్ణప్రసాద్ 19-21, 21-14, 21-11తో దిపేశ్ దామి-నబీన్ శ్రేష్ఠపై నెగ్గారు.

భారత్‌కు కఠిన పరీక్ష



భువనేశ్వర్: రెండు వరుస పరాజయాలతో ఇబ్బందులుపడుతున్న భారత్‌కు.. హాకీ వరల్డ్ లీగ్ ఫైనల్స్ (హెచ్‌డబ్ల్యూఎల్)లో కఠిన పరీక్ష ఎదురుకానుంది. బుధవారం జరిగే క్వార్టర్‌ఫైనల్లో ప్రపంచ రెండో ర్యాంకర్ బెల్జియంతో అమీతుమీ తేల్చుకోనుంది. లీగ్ దశలో ఏమాత్రం సత్తా చాటలేకపోయినా టీమ్‌ఇండియా ఈ మ్యాచ్‌లో సంచలనం చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. అయితే పెనాల్టీ కార్నర్లను గోల్స్‌గా మల్చడంలో సిద్ధహస్తులైన బెల్జియంను అడ్డుకోవడం భారత్‌కు అంత సులువుకాదు. ముఖాముఖి రికార్డులో బెల్జియంతో ఆడిన 71 మ్యాచ్‌ల్లో భారత్ 45 గెలువగా, 17 మ్యాచ్‌ల్లో ఓడింది. 10 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. కానీ ఇటీవల ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా మూడింటిలో ఓడటం ప్రతికూలాంశం.ఫార్వర్డ్స్ మన్‌దీప్, ఆకాశ్‌దీప్, సునీల్, లలిత్ ఉపాధ్యాయ సత్తా చాటితే తిరుగుండదు. పెనాల్టీ కార్నర్లను గోల్స్‌గా మలిస్తే భారత్‌కు తిరుగుండదు.

ఆస్ట్రేలియాలో చిక్కుకుపోయిన జూనియర్ హాకీ జట్టు

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలో భారత మహిళల జూనియర్ హాకీ జట్టు చిక్కుకుపోయింది. అడిలైడ్‌లో టోర్నీ ఆడేందుకు వచ్చిన అమ్మాయిలు షెడ్యూల్ ప్రకారం జరిగే మ్యాచ్‌ల్లో ఆడలేకపోయారు. దీంతో జట్టుకు కల్పించే తిండి, రవాణా సదుపాయాలను కోల్పోయారు. వీరి పరిస్థితిని గమనించిన ప్రవాస భారతీయుడు వీడియో తీసి ట్విట్టర్‌లో పోస్ట్ చేయడంతో వెలుగులోకి వచ్చింది. తమకు సహాయం చేయాలంటూ అమ్మాయిలు బోరున విలపించడం వీడియోలో కనిపించింది. దీన్ని ఢిల్లీ ఎమ్మెల్యే మణ్‌జిందర్ సిర్సా..కేంద్ర విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్, క్రీడా మంత్రికి ట్విట్టర్ ద్వారా దృష్టికి తీసుకెళ్లారు.

తుది దశకు క్రీడాబిల్లు: రాథోర్



భోపాల్: జాతీయ క్రీడాబిల్లు తుది దశకు చేరుకుందని కేంద్ర క్రీడల మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్ అన్నారు. క్రీడా సమాఖ్యల్లో పారదర్శక పాలన తీసుకొచ్చే లక్ష్యంగా దీన్ని రూపొందిస్తున్నామన్నారు. 'క్రీడల్లో ప్రతి పిల్లవాడి ప్రాతినిధ్యం ఉండాలన్నదే మా లక్ష్యం. దీనిపైనే ఎక్కువగా దృష్టికేంద్రీకరించాం. ఇప్పటికే ఖేలో ఇండియా కార్యక్రమాన్ని మొదలు పెట్టాం. రకరకాల పథకాల కింద నిధులు కూడా విడుదల చేస్తున్నాం' అని క్రీడా అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న రాథోర్ పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో వారానికి ఐదు స్పోర్ట్స్ క్లాసులు ఉండేలా చూడాలని ఇప్పటికే మానవ వనరుల శాఖకు ప్రతిపాదనలు పంపామన్నారు.

నాకెరీర్ ఉన్నతికి నాన్న, కోచ్‌లే కారణం


సుందర్

చెన్నై: వాషింగ్టన్ సుందర్..18 ఏండ్ల ఈ తమిళనాడు యువ ఆల్‌రౌండర్ ఈ ఏడాది తన సంచలన ప్రదర్శనతో ఏకంగా టీమ్ ఇండియాలో స్థానం దక్కించుకున్నాడు. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్‌గా..కుడిచేతి ఆఫ్‌స్పిన్నర్‌గా ఈ ఏడాది ఐపీఎల్‌తోపాటు తమిళనాడు జట్టుతరపున దేశవాళీ క్రికెట్ ఆడుతూ అద్భుతంగా రాణించాడు. ఐపీఎల్-10 సీజన్‌లో పుణె జట్టుకు ఆడుతున్న భారత ఆఫ్‌స్పిన్నర్ అశ్విన్ స్థానంలో అనూహ్యంగా చోటు దక్కించుకున్న వాషింగ్టన్ మళ్లీ వెనుదిరిగి చూడలేదు. టోర్నీ ముగిసేసరికి స్టార్‌గా మారిపోయాడు. ప్రతి క్రికెటర్ కలలు కనే భారత జట్టులో స్థానాన్ని 18 ఏండ్లకే సొంతం చేసుకుని బౌరా అనిపించాడు.తన కెరీర్ అత్యున్నతంగా కొనసాగడానికి తండ్రి సుందర్‌తోపాటు కోచ్‌లే కారణమని.. వారి కృషితోనే తాను ఈ స్థాయికి చేరానని వాషింగ్టన్ వెల్లడించాడు. 'భారత జట్టులో చేరడం అనేది ఒ కల. ఈ స్థాయి చేరేందుకు నా తండ్రితోపాటు చిన్ననాటి కోచ్‌లు, ఎం సెంథిల్‌నాథన్ ఎంతో శ్రమించారు. నేను క్రికెటర్‌గా ఎదుగడం వారి చలువే' అని వాషింగ్టన్ అన్నాడు. గతంలో యోయో టెస్టు విఫలం కావడంతో ఎంతో కష్టపడి ఈ పరీక్ష గట్టెక్కినట్లు చెప్పాడు. దీంతో జట్టులోకి చేరేందుకు చివరి అడ్డంకి తొలిగిందని.. తనకు ఎంతో ఉపశమనం లభించిందన్నాడు. వాషింగ్టన్ ఎంతో పొదుపుగా బౌలింగ్ చేయడమే కాదు..ఏస్థానంలోనైనా బ్యాటింగ్ చేయగల సత్తా ఉందని అతని తండ్రి సుందర్ తెలిపాడు.



ఆకాశగంగ కాదు.. విధ్వంసక టోర్నడో

రోమ్, డిసెంబర్ 5: నిశ్చలమైన కడలి.. ఆకాశంలో నీలిరంగు పులుముకున్న దట్టమైన మేఘాలు.. వాటిమధ్య నుంచి ఆకాశగంగలా సముద్రంలోకి దూకుతున్న నీరు.. అందరూ ఆ సుందర దృశ్యానికి ముగ్ధులయ్యారు. తీరంవైపు కదులుతుంటే సంబురపడ్డారు. దగ్గరిదాకా వచ్చిన తర్వాతగానీ తెలియలేదు అది ఆకాశగంగ కాదు.. కొంపలు ముంచే టోర్నడో అని.. జాగ్రత్తపడేలోపే నగరంపై విరుచుకుపడి విధ్వంసం సృష్టించింది. ఈ ఘటన ఇటలీలోని తీరప్రాంతనగరమైన సాన్‌రెమో సమీపంలో శుక్రవారం జరిగింది. ఆకాశగంగలా మొదలై నగరంపై విరుచుకుపడే వరకు టోర్నడో ప్రయాణాన్ని ఓ ప్రత్యక్ష సాక్షి వీడియో తీసి సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేశారు. ఇప్పుడు ఈ వీడియో వైరల్‌గా మారింది. టోర్నడో ప్రభావంతో నగరంలోని పలు ఇండ్ల కప్పులు ఎగిరిపోయాయి. వాహనాలు ధ్వంసం అయ్యాయి. పలువురు గాయపడ్డారు.

ఆకాశ్ క్షిపణి పరీక్ష విజయవంతం

బాలాసోర్(ఒడిశా): భూతలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే ఆకాశ్ క్షిపణి పరీక్ష విజయవంతమైంది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన క్షిపణిని ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్)లోని కాంప్లెక్స్-3 నుంచి ప్రయోగించగా.. మానవరహిత విమానం (యూఏవీ) బాన్నీపై ఏర్పాటు చేసిన లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించింది. 25 కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించగలిగే ఈ క్షిపణి.. 55 కిలోల పేలుడు పదార్థాలను మోసుకెళ్లగలదు. డీఆర్డీవో రూపొందించిన ఆకాశ్ ఫైటర్ జెట్స్, క్రూయిజ్ క్షిపణులు, గగనతలం నుంచి భూతలానికి ప్రయోగించే క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణులను నిలువరిస్తుంది. వేరువేరు గగనతల లక్ష్యాలను ఒకేసారి ఆకాశ్ ఛేదించగలదు.

కమలాహ్యారిస్ నెంబర్ 1

'లీడింగ్ గ్లోబల్ థింకర్ 2017' జాబితాలో స్థానం



వాషింగ్టన్: భారతీయ మూలాలున్న కాలిఫోర్నియా సెనేటర్ కమలాహ్యారిస్‌కు మరో గౌరవం దక్కింది. ఫారిన్ పాలసీ మ్యాగజైన్ రూపొందించిన 'లీడింగ్ గ్లోబల్ థింకర్స్' 2017 జాబితాలో ఆమెకు ప్రథమ స్థానం దక్కింది. అమెరికా సెనేట్‌కు ఎన్నికైన తొలి ఇండో అమెరికన్‌గా కమల ఇప్పటికే రికార్డు సృష్టించారు. దాదాపు రెండు దశాబ్దాలపాటు ప్రాసిక్యూటర్‌గా సాధించిన విజయాలు, సెనేటర్‌గా ఎన్నికైన తర్వాత తొలి ఏడాదికాలంలో సామాజిక న్యాయం కోసం ఆమె సాగించిన కృషిని మ్యాగజైన్ ప్రశంసించింది. దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ ఈ జాబితాలో రెండోస్థానంలో నిలిచారు. భారతీయ సంతతికి చెందిన 32 ఏండ్ల ప్రసిద్ధ కమెడియన్ హసన్ మిన్హాజ్‌కు మూడోస్థానం దక్కటం విశేషం. ఇండో అమెరికన్ సంతతికే చెందిన ఐరాసలో అమెరికా రాయబారి నిక్కీ హేలీకి కూడా ఈ జాబితాలో చోటు లభించింది.

పాకిస్థాన్‌కు చైనా షాక్

ఇస్లామాబాద్ 'చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్'(సీపీఈసీ)కు చైనా నిధులను నిలిపివేసింది. నిధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణలు రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. చైనా, పాకిస్థాన్ మధ్య వాణిజ్య సంబంధాల కోసం చైనా ఈ రోడ్డు మార్గాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ భారీ ప్రాజెక్టులో భాగంగా పాకిస్థాన్‌లో నిర్మిస్తున్న మూడు రోడ్డు మార్గాలకు చైనా తాత్కాలికంగా నిధులను నిలిపివేసినట్లు డాన్ పత్రిక తెలిపింది.

మోదీ X మోదీ!

సీఎంగా ఆయన పాలనను ఇప్పటికీ మెచ్చుకుంటున్న గుజరాతీలు
ప్రధానిగా తీసుకుంటున్న నిర్ణయాలపై మాత్రం అసంతృప్తి



అహ్మదాబాద్, డిసెంబర్ 5: గుజరాత్‌ను ముఖ్యమంత్రిగా 17 ఏండ్ల పాటు పాలించి తమ ఆదరణ చూరగొన్న నరేంద్రమోదీ.. ప్రధాని అయిన తరువాత తీసుకున్న నిర్ణయాలతో తమను అసంతృప్తికి గురి చేస్తున్నారని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు. తన ఆధ్వర్యంలో జరిగిన గుజరాత్ అభివృద్ధిని దేశ ప్రజలకు ఒక మోడల్‌గా చూపించి మోదీ ప్రధాని పదవిని చేపట్టిన సంగతి తెలిసిందే. గుజరాత్ సీఎంగా మోదీకి పూర్తి మార్కులు వేస్తున్న రాష్ట్ర ఓటర్లు ప్రధానిగా ఆయనను సమర్థించడంలో మాత్రం ఒక్కతాటిపై లేరు. గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో మోదీని ముందు పెట్టి గెలిచిన బీజేపీ ఈసారి కూడా ఆయనపైనే పూర్తిగా ఆధారపడింది. అయితే కేంద్రంలోని మోదీ సర్కార్ తీసుకున్న నోట్ల రద్దు, జీఎస్టీ నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమైన ఓటర్లు ఆయనపై అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తున్నది. మోదీ గుజరాత్ నుండి ఢిల్లీ వెళ్లి మూడున్నరేండ్లు అవుతున్నది. ఇప్పటి వరకూ బీజేపీకి గుజరాత్‌లో ఆ స్థాయిగల మరో నేత దొరుకలేదు. క్షేత్రస్థాయిలో ప్రజలకు బీజేపీ పట్ల వ్యతిరేకత ఉన్నా, వారు మోదీ పట్ల కొంత సానుకూలంగానే ఉన్నారని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు నీరజ చౌదరి అన్నారు. అయితే ఈ అసంతృప్తిని ఓట్లుగా మార్చుకొనే శక్తి కాంగ్రెస్‌కు లేదని చెప్పారు. ఒకవేళ రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకున్నా మోదీ అంతటివాడు తమకు సీఎంగా రావాలని భావిస్తారని, అటువంటి 'ముఖం' కాంగ్రెస్‌లో లేదని అన్నారు. మోదీపై బీజేపీ అధికంగా ఆధారపడే వైఖరి కారణంగా తరువాత సీఎంలుగా వచ్చిన ఆనందిబెన్ పటేల్, విజయ్ రూపాని కూడా ఆయన నీడలో కనుమరుగయ్యారు. అయితే ఒకప్పుడు ఓటర్లను విశేషంగా ఆకట్టుకున్న మోదీ ప్రతిష్ఠ మసకబారడం ప్రారంభమైందని సీనియర్ పాత్రికేయుడు నీలాంజన్ ముఖోపాధ్యాయ అభిప్రాయపడ్డారు. మొదటిసారిగా మోదీ గుజరాత్‌లో ప్రశ్నలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఒకవేళ రాహుల్‌గాంధీకి ఈసారి అవకాశం ఇచ్చినా, ఆయన జీఎస్టీని ఎలా మారుస్తాడని సూరత్‌కు చెందిన ఓ వ్యాపారి ప్రశ్నించారు. అదే సమయంలో ఆయన మోదీ ప్రభుత్వాన్ని కూడా విమర్శించారు. జీఎస్టీ ద్వారా ప్రజానుకూల పాలనను అందిస్తామని చెప్తున్న ప్రభుత్వం తమను నెలలో మూడుసార్లు రిటర్న్స్ ఫైల్ చేయాలని చెప్పడంలో అర్థమేమిటని నిలదీశారు.

కీలక పాత్ర పోషించనున్న కులం కార్డు

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి కులాలు కీలకపాత్ర పోషించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ అంశాన్ని దృష్టిలో పెటుకొనే అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌లు టికెట్లు పంపిణీ చేశాయి. రెండు పార్టీలు పాటీదార్లు, ఓబీసీలకు గరిష్ఠంగా టికెట్లు ఇచ్చాయి. బీజేపీ 50 మంది పాటిదార్లను బరిలోకి దించగా, కాంగ్రెస్ 41 మందికి టికెట్లు ఇచ్చింది. అలాగే బీజేపీ 58 మంది ఓబీసీలను పోటీకి నిలుపగా, కాంగ్రెస్ 62 మందిని బరిలోకి దించింది. ఇక దళితులకు కాంగ్రెస్ 14 టికెట్లు ఇవ్వగా, బీజేపీ 13 మందిని పోటీకి నిలిపింది. ఈ ఎన్నికల్లో కేవలం ఐదు శాతం ఓట్ల తేడా పార్టీల తలరాతలు మారుస్తుందని పరిశీలకులు అంటున్నారు. ఆ ఐదు శాతం ఓట్లపైనే రెండు పార్టీలు ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 40 శాతం, బీజేపీకి 49 శాతం ఓట్లు వచ్చాయి. బీజేపీ పొందిన ఓట్ల నుంచి ఒక ఐదు శాతం తమవైపు తిప్పుకోగలిగితే అధికారం తమదేనని కాంగ్రెస్ భావిస్తున్నది. ఆ దృష్టితోనే కుల నాయకులైన హార్దిక్ పటేల్, అల్పేశ్ ఠాకూర్, జిగ్నేశ్ మేవానిలతో చేతులు కలిపింది. ఈ సమీకరణల నేపథ్యంలో ప్రస్తుతం కాంగ్రెస్‌ది పైచేయిగానే కనిపిస్తున్నదని అయితే పాటిదార్లు, ఓబీసీలు అందరూ మూకుమ్మడిగా ఆ పార్టీకి ఓటు వేస్తారనుకోవడం అత్యాశే అవుతుందని రాజకీయ విశ్లేషకులు ఘన్‌శ్యాం షా అన్నారు.

కాంగ్రెస్, బీజేపీ హోరాహోరీ!

గుజరాత్‌లో మూడు నెలల్లో మారిన ట్రెండ్.. తాజా సర్వేలో వెల్లడి



న్యూఢిల్లీ, డిసెంబర్ 5: గుజరాత్‌లో వరుసగా ఐదోసారి అధికారాన్ని చేజిక్కించుకోవడం బీజేపీకి అంత సులభం కాదని తెలుస్తున్నది. మూడు నెలల క్రితం వరకూ ప్రధాని మోదీ సొంత రాష్ట్రంలో బీజేపీకి ఎదురేలేదని భావించిన పరిశీలకులు ఇప్పుడు తమ అభిప్రాయాన్ని మార్చుకుంటున్నారు. నోట్ల రద్దు, జీఎస్టీ ఈ ఎన్నికల్లో బీజేపీకి శరాఘాతంగా మారవచ్చని అంటున్నారు. తాజాగా విడుదలైన ఓ అభిప్రాయ సేకరణ ప్రకారం గుజరాత్‌లో బీజేపీకి కాంగ్రెస్‌కు మధ్య పోటీ హోరాహోరీగా ఉన్నట్టు వెల్లడైంది. లోక్‌నీతి-సీఎస్‌డీఎస్ నిర్వహించిన సర్వే ప్రకారం, రెండు పార్టీలకూ సమానంగా 43 శాతం ఓట్లు లభించనుండగా, బీజేపీ 91 నుంచి 99 సీట్ల వరకు గెలుచుకోవచ్చు. 182 మంది సభ్యులున్న అసెంబ్లీలో కాంగ్రెస్‌కు 78 నుంచి 86 వరకు సీట్లు లభించవచ్చని ఆ సర్వే తెలిపింది. ఇదే సంస్థ ఆగస్టులో నిర్వహించిన సర్వేకు, తాజా సర్వేకు మధ్య 30 పాయింట్ల తేడా ఉన్నట్టు వెల్లడైంది. మూడు నెలల క్రితం బీజేపీ 150 సీట్లు దాటవచ్చని, కాంగ్రెస్ 30 స్థానాలు గెలుచుకొనేందుకు చాలా కష్టపడాల్సి వస్తుందని ఆ సర్వే తెలిపింది. ఎన్నికల ప్రచారం జోరందుకుంటున్న నేపథ్యంలో ఓటర్ల వైఖరిలో మార్పు ప్రారంభమైనట్టు తెలుస్తున్నదని పేర్కొంది. ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గడానికి కారణం నోట్ల రద్దు, జీఎస్టీ అని, రైతుల అసంతృప్తి కూడా వాటికి తోడైందని ఆ సర్వే వెల్లడించింది. గత నెలలో జీఎస్టీ రేట్లను సవరించినప్పటికీ కొన్ని వర్గాల వారు మరింత అసంతృప్తికి లోనైనట్లు తెలిపింది.

ఎవరెవరు ఎక్కడెక్కడ?

కాంగ్రెస్ గుజరాత్‌లోని ఉత్తర, దక్షిణ భాగాల్లో ఆధిపత్యం చూపుతుండగా, సౌరాష్ట్రలో బీజేపీతో సమానస్థాయిలో ఉంది. ఇక పట్టణ ప్రాంతాల ఓటర్లు బీజేపీ వైపు, గ్రామీణులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం ఈ ఎన్నికల్లో కూడా కొనసాగుతున్నదని ఆ సర్వే తెలిపింది. వయస్సుల వారీగా చూసినప్పుడు, 18 నుంచి 29 ఏండ్ల మధ్య ఉన్న వారు బీజేపీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. 30-39, 40-59 ఏండ్ల మధ్య ఉన్నవారు కొద్దిగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. వయోవృద్ధులు సమానంగా రెండు పార్టీల వైపు ఉన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసిన వారిలో అత్యధికులు 'అచ్చే దిన్' రాలేదని అంగీకరిస్తున్నారు. ఆ ఎన్నికల్లో బీజేపీకి ఓటువేసిన వారిలో 54 శాతం మంది ఇప్పుడు తమ వైఖరిని మార్చుకున్నట్టు ఆ సర్వే వెల్లడించింది. ఆగస్టులో కాంగ్రెస్‌కు లభించనున్న ఓట్ల శాతం 29 ఉండగా, అది నవంబర్ చివరి నాటికి 43 శాతానికి పెరిగింది. ఆగస్టులో ప్రధాని మోదీ ప్రజాదరణ శాతం 82 ఉండగా, అది ఇప్పుడు 64 శాతానికి పడిపోయింది. ఇదే కాలంలో రాహుల్ పాపులారిటీ 40 నుంచి 48 శాతానికి పెరగడం విశేషం.

సర్వేలలో మారిన ఓటర్ల ధోరణి

పార్టీ	ఆగస్టు (సీట్లు)	అక్టోబర్(సీట్లు)	నవంబర్(సీట్లు)
బీజేపీ	144-152	113-121	91-99
కాంగ్రెస్	26-32	58-64	78-86
ఇతరులు	3-7	1-7	3-7

మోదీకి అభివృద్ధి ఆలోచన లేదు

అందుకే గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ గురించి మాట్లాడుతున్నారు: రాహుల్



న్యూఢిల్లీ, డిసెంబర్ 4: గుజరాత్ అభివృద్ధికి సంబంధించిన ఆలోచనలేవీ ప్రధాని మోదీకి లేవని, అందుకే ఎన్నికల సభల్లో ప్రతిపక్షం గురించే మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శించారు. గుజరాత్‌కు బంగారు భవిష్యత్ ఉందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గబ్బర్‌సింగ్ ట్యాక్స్ (జీఎస్టీ), పెద్దనోట్ల రద్దు వంటి నిర్ణయాలేవీ ఉండబోవని ఆయన చెప్పారు. గుజరాత్‌లోని కచ్ జిల్లా అంజార్‌లో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ పాల్గొన్నారు. శనివారం కాంగ్రెస్‌పై మోదీ చేసిన విమర్శలను ఆయన తిప్పికొట్టారు. 'నేను మోదీ ప్రసంగం విన్నాను. అందులో 60శాతం కాంగ్రెస్ అంటే ఇదీ, అదీ అంటూ ఏదేదో చెబుతూ వచ్చారు. కానీ, ఎన్నికలంటే కాంగ్రెస్, బీజేపీలు కావు. ఎన్నికలంటే మోదీ, రాహుల్ కారు. అవి ఈ రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించేవి. గుజరాత్ అభివృద్ధి మోడల్ అనేది భ్రమ అని తేలిపోయింది. మరి భవిష్యత్‌లోనైనా గుజరాత్‌ను ఏం చేయనుందో బీజేపీ చెప్పాలి. అలాంటి ఆలోచనేదీ బీజేపీకి లేదు కాబట్టే, వాటిగురించి కాకుండా కాంగ్రెస్ గురించే మాట్లాడుతున్నారు' అని రాహుల్ అన్నారు.









నోటిఫికేషన్స్

కరీంనగర్‌లో బ్యాక్‌లాగ్ పోస్టులు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ ప్రభుత్వశాఖల్లో వికలాంగులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.



- మొత్తం ఖాళీల సంఖ్య- 13. విభాగాల వారీగా ఖాళీలు..

గ్రూప్- 4 పోస్టులు:
- జూనియర్ అసిస్టెంట్- 1. ఈ పోస్టు వీహెచ్ (మహిళ) కేటగిరీలో ఉంది.
- **అర్హతలు:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత.
- టైపిస్ట్- 3. వీహెచ్ (మహిళలు)- 2, హెచ్‌హెచ్ (జనరల్)- 1 ఖాళీ ఉన్నాయి.
- **అర్హతలు:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. రాష్ట్రసాంకేతిక విద్యాశాఖ నిర్వహించిన పరీక్షలో టైప్‌రైటింగ్ హయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణత. టైప్‌రైటింగ్ తెలుగు లోయర్/హయ్యర్ లేని పక్షంలో టైప్‌రైటింగ్ ఇంగ్లిష్ లోయర్ అభ్యర్థులను పరిశీలిస్తారు.

ఓబీఎస్సీ పరిధిలో ఖాళీలు:
- ఎంపీహెచ్ఏ (ఎం)- 1. ఇది హెచ్‌హెచ్ (జనరల్) కేటగిరీలో ఉంది.
- **అర్హతలు:** పదోతరగతి ఉత్తీర్ణులై, ఎంపీహెచ్ఏ (మేల్) శిక్షణ ఉత్తీర్ణులై ఉండాలి.
- ఫిషర్‌మెన్- 1. ఈ పోస్టు వీహెచ్ (మహిళ)కు కేటాయించారు.
- **అర్హతలు:** 7వ తరగతి ఉత్తీర్ణులై, ఐఎఫ్‌టీసీ వరంగల్‌లో మూడునెలల శిక్షణ పొంది ఉండాలి.
- ఆఫీస్ సబార్డినేట్- 7. వీటిలో వీహెచ్ (మహిళ)- 3, వీహెచ్ (జనరల్)- 1, హెచ్‌హెచ్ (మహిళ)-1, ఓహెచ్ (జనరల్)- 2 ఖాళీలు ఉన్నాయి.
- **అర్హతలు:** ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

నోట్: వీహెచ్ (మహిళ) అభ్యర్థులు దొరకని పక్షంలో అంధ పురుష అభ్యర్థులతో ఆ పోస్టులను భర్తీ చేస్తారు.
- **వయస్సు:** 2017, జూలై 1 నాటికి 18 - 54 ఏండ్ల మధ్య ఉండాలి.
- ప్రతి పోస్టుకు విడివిడిగా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** 2017, డిసెంబర్ 20 (రాత్రి 11.59లోపు).
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన కాపీ ప్రింట్ తీసుకొని దానిపై సంతకం చేసి, సంబంధిత సర్టిఫికెట్లను జతచేసి రిజిస్టర్ పోస్టులో/స్వయంగాగానీ కింది చిరునామాకు పంపాలి.
జిల్లా సంక్షేమ అధికారి,
మహిళలు, పిల్లలు, వికలాంగులు,
వయోవృద్ధులశాఖ, బ్లాక్-ఇ, కలెక్టరేట్,
కరీంనగర్- 505001
- **చివరితేదీ:** 2018, జనవరి 5
- **వెబ్‌సైట్:** http://kmnrdw.cgg.gov.in

ప్రాజెక్ట్ సైంటిస్టులు

బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏపీ) ప్రాజెక్ట్ సైంటిస్ట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

వివరాలు:

ఐఐఏపీ భారత ప్రభుత్వ రంగ సంస్థ. ఇది సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ పరిధిలోని స్వతంత్ర సంస్థ.
- **పోస్టులు:** ప్రాజెక్ట్ సైంటిస్ట్ (సైన్స్) - 1
- **అర్హత:** పీహెచ్‌డీ (అబ్జర్వేషనల్ ఆస్ట్రానమీ (ఆప్టికల్ అండ్ ఇన్‌ఫ్రారెడ్)
- **జీతం:** నెలకు రూ. 70,000/-
- ప్రాజెక్ట్ సైంటిస్ట్ (ఆప్టిక్స్) - 1
- **అర్హత:** పీహెచ్‌డీ (ఆప్టిక్స్/ఆస్ట్రోనామికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్)
- **జీతం:** నెలకు రూ. 70,000/-

నోట్: ఈ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన 30 మీటర్ టెలిస్కోప్ ప్రాజెక్ట్ కోసం నియామకం చేస్తున్నారు.



- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** 2017, డిసెంబర్ 18
- **వెబ్‌సైట్:** www.iiap.res.in

వెస్టర్న్ నేవల్ కమాండ్‌లో 99 చార్జ్‌మెన్లు

- బీఎస్సీ (ఎంపీసీ), డిప్లొమా అభ్యర్థులకు అవకాశం
- రక్షణశాఖలో ఉద్యోగం, మంచి జీతాలు
- రాతపరీక్ష ద్వారా ఎంపిక
- ఇంటర్వ్యూ లేదు
- దరఖాస్తులకు చివరితేదీ డిసెంబర్ 26

ముంబైలోని వెస్టర్న్ నేవల్ కమాండ్ (హెడ్ క్వార్టర్స్) సివిలియన్ పర్సనల్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా ఖాళీగా ఉన్న చార్జ్‌మెన్ (నాన్ గెజిటెడ్) ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.



వివరాలు:

ఇది భారత రక్షణ శాఖ పరిధిలో పనిచేస్తుంది.
- **పోస్టు పేరు:** చార్జ్‌మెన్ (గ్రేడ్-2)
- **పనిచేసే ప్రదేశం:** హెడ్ క్వార్టర్స్ పశ్చిమ నేవల్ కమాండ్ లోపల ఉన్న మెకానిక్, మందుగుండు అండ్ పేలుడు యూనిట్‌లో పనిచేయాల్సి ఉంటుంది.
- **మొత్తం ఖాళీల సంఖ్య:** 99

విభాగాల వారీగా ఖాళీలు:
- మెకానిక్- 58 పోస్టులు (జనరల్-36, ఓబీసీ-15, ఎస్సీ-5, ఎస్టీ-2)
- **అర్హత:** ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ/బోర్డ్ నుంచి సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ (ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్)లో ఉత్తీర్ణత లేదా ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ప్రొడక్షన్ ఇంజినీరింగ్‌లో మూడేండ్ల డిప్లొమా ఉత్తీర్ణత.
- అమ్యూనేషన్ అండ్ ఎక్స్‌ప్లోజివ్- 41 పోస్టులు (జనరల్-15, ఓబీసీ- 6, ఎస్సీ- 14, ఎస్టీ- 6)
- **అర్హత:** ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ/బోర్డ్ నుంచి సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ (ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్)లో ఉత్తీర్ణత లేదా కెమికల్ ఇంజినీరింగ్‌లో మూడేండ్ల డిప్లొమా ఉత్తీర్ణత.
- **వయస్సు:** 18 నుంచి 25 ఏండ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేండ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేండ్లు, పీహెచ్‌సీ అభ్యర్థులకు పదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **పే స్కేల్:** రూ. 35,400-81,200/- . సంస్థ నిబంధనల ప్రకారం ఇతర అలవెన్సులు కూడా ఉంటాయి.
- **ఎంపిక:** రాత పరీక్ష ద్వారా.
- పూర్తి వివరాలతోపాటు మొబైల్ నంబర్, వినియోగంలోన్న ఈ-మెయిల్ ఐడీ ఎంటర్ చేయాలి. నిర్దేశిత నమూనాలో ఫొటో, సంతకాన్ని అప్‌లోడ్ చేయాలి.

రాత పరీక్ష సిలబస్:
- రాత పరీక్ష 100 మార్కులకు ఉంటుంది.
- ఈ పరీక్షలో జనరల్ ఇంగ్లిష్-10, న్యూమరికల్ ఎబిలిటీ/లాజికల్ రీజనింగ్-10, సైన్స్ అండ్ టెక్నాలజీ-70, జనరల్ నాలెడ్జ్-10 మార్కుల చొప్పున ప్రశ్నలను ఇస్తారు. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ లాంగ్వేజీలో మాత్రమే ఉంటుంది.
- రాత పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగానే ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్ ద్వారా
- **దరఖాస్తులు ప్రారంభం:** డిసెంబర్ 6 నుంచి
- **చివరితేదీ:** డిసెంబర్ 26
- **వెబ్‌సైట్:** www.hqwncrecruitment.com లేదా www.indiannavy.nic.in

లోక్‌సభ రిసెర్చ్ ఫెలోషిప్స్

న్యూఢిల్లీలోని లోక్‌సభ సచివాలయం 2018-19 సంవత్సరానికి పార్లమెంటరీ ఇతివృత్తాలపై అత్యున్నత ప్రమాణాలతో పరిశోధన చేయడానికి రిసెర్చ్ ఫెలోషిప్స్ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

స్కీకర్ పరిశోధన కార్యక్రమం కింద ఈ ఫెలోషిప్‌లను ప్రతి ఏడాది అందజేస్తారు.
- **కోర్సు పేరు:** రిసెర్చ్ ఫెలోషిప్స్
- **మొత్తం ఫెలోషిప్‌ల సంఖ్య:** 25
- **ఫెలోషిప్ వ్యవధి:** రెండేండ్లు
- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి సోషల్ సైన్సెస్‌లో మాస్టర్ డిగ్రీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత. దరఖాస్తు చేసేనాటికి రిసెర్చ్ పబ్లికేషన్స్ ప్రచురితమై ఉండాలి. పీజీ వరకు మంచి అకడమిక్ బ్యాగ్రౌండ్ ఉండాలి.
- భారత పార్లమెంట్‌కు సంబంధించిన సబ్జెక్టులపై మౌలిక అధ్యయనాలను ప్రోత్సహించి, సహాయం చేసేందుకు గరిష్ఠంగా రూ. 10 లక్షలు + కంటింజెన్సీ అలవెన్స్ కింద రూ. 50,000 ఇస్తారు.
- **ఎంపిక విధానం :** ఫెలోషిప్ కమిటీ/ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్ లేదా ఈ -మెయిల్ (sricell-lss@sansad.nic) ద్వారా సంబంధిత పూర్తి వివరాలతో పర్సనల్ అధికారికి పంపాలి. మార్గదర్శక సూత్రాలు, నియమాలు తదితర వివరాలకు సంస్థ వెబ్‌సైట్ చూడవచ్చు.

చిరునామా: The Director, Lok sabha Secretariat, Room No. F-121,



Parliamentary Library Building, New Delhi-110001
- **దరఖాస్తులకు చివరితేదీ:** 2018 జనవరి 10
- **వెబ్‌సైట్:**http//loksabha.nic.in లేదా http//sri.nic.in

రెపో హోమ్ ఫైనాన్స్‌లో క్లర్క్‌లు

తమిళ నాడులోని రెపో హోమ్ ఫైనాన్స్ దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న క్లరికల్, బ్రాంచీ మేనేజర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతుంది.

వివరాలు:
- పనిచేసే ప్రదేశం: మహారాష్ట్రలోని కొల్హాపూర్ అండ్ బొరివాలి.
- పోస్టు పేరు: క్లరికల్ క్యాడర్
- **అర్హత:** ఏదైనా డిగ్రీలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత. బీకాం అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తారు. ఇంగ్లిష్/హిందీతో పాటు సంబంధిత ప్రాంతీయ భాషలో ప్రావీణ్యం కలిగి ఉండాలి.
- పోస్టు పేరు: బ్రాంచీ మేనేజర్
- **అర్హత:** ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత. కంప్యూటర్ స్కిల్స్ ఉండాలి. హౌసింగ్ ఫైనాన్స్, రిటైల్ లెండింగ్, మార్కెంటింగ్ విభాగంలో మూడేండ్ల అనుభవం అవసరం. హిందీ, ఇంగ్లిష్‌తోపాటు సంబంధిత ప్రాంతీయ భాషలో ప్రావీణ్యం ఉండాలి.



- **వయస్సు:** 2017 నవంబర్ 1 నాటికి 25 ఏండ్లు (మేనేజర్‌కు 28 ఏండ్లు) మించరాదు. సంబంధిత విభాగంలో ఎక్స్‌పీరియన్స్ ఉన్న అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **పే స్కేల్:** ఆన్‌రోల్ క్లరికల్ క్యాడర్- ఏడాదికి రూ. 3.5 లక్షలు (ఆఫ్‌రోల

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 6-12-2017

సంపుటి : 3 సంచిక : 338 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar, Mahaboobnagar, Warangal | W O W | 12+16 పేజీలు వెల: 5.00



ఎవడబ్బసొమ్ము



బ్యాంకులకు రుణాల ఎగవేతలో ఆరితేరిన కార్పొరేట్లు

జనం పైసా..పైసా కూడబెట్టుకుని బ్యాంకుల్లో జమ చేస్తుంటే.. ఆ డబ్బును కార్పొరేట్లకు ఇవ్వటానికి బ్యాంకులు తెగబడుతున్నాయి. కాగితాల మీదనే కంపెనీలు పుడుతుంటే..కోట్లాది రూపాయలు రుణంగా స్వీకరించటానికి బడా పారిశ్రామికవేత్తలు పోటీపడుతున్నారు. అంతిమంగా బ్యాంకులకు పంగనామాలు పెడితే..బీజేపీ ప్రభుత్వం నజరానాలను ప్రకటిస్తోంది. స్వయంప్రతిపత్తిగల సంస్థ అయిన ఆర్బీఐ కూడా వంతపాడే పరిస్థితికి చేరుకున్నది. ప్రజాధనం దుర్వినియోగమైపోతుందని ఆర్థిక నిపుణులు నెత్తీనోరు బాదుకుంటుంటే.. బ్యాంకులు ఎవడబ్బ సొమ్మని బడా బాబులకు కట్టబెడుతున్నా యంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

న్యూఢిల్లీ: ఈ ఏడాది ఆరు నెలల్లోనే ప్రభుత్వరంగ బ్యాంకులు రైట్ ఆఫ్ చేసిన రుణాలు రూ.55,356 కోట్లకు చేరుకున్నట్టు క్రెడిట్ రేటింగ్ ఏజేన్సీ ఆఫ్ ఇండియా(ఇక్రా) తెలిపింది. 2017-18 ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి ఇవి రూ.లక్ష కోట్లకు చేరుకోనున్నట్టు అంచనా. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో రూ.25,573 కోట్లు, జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.29,783 కోట్లు రైట్ ఆఫ్ అయ్యాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రైట్ ఆఫ్ అయిన రుణాల విలువ రూ.35,985 కోట్లు. అంటే గతేడాది ఆరు నెలలతో పోలిస్తే ఇది 54 శాతం అధికం. రుణాలను రైట్ ఆఫ్ చేయడమంటే బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్ల నుంచి వాటిని తొలగించడం. మొండి బకాయిలు లేదా నిరర్థక ఆస్తులు(ఎన్పీఏ)గా పేరుకుపోయిన రుణాల నుంచి ఇక తిరిగి రాబట్టుకోవడం వీలు కాదని భావించినవాటిని బ్యాంకులు రైట్ ఆఫ్ చేస్తాయి. కార్పొరేట్ సంస్థలు రుణాలను ఎగవేయడం అధికం కావడంతో ఏటేటా మొండి బకాయిల జాబితా నుంచి బ్యాంకులు వాటిని తొలగించుకుంటూ వస్తున్నాయి. బ్యాలెన్స్ షీట్లను ఎప్పటికపుడు క్లీన్ చేయడంలో భాగంగా బ్యాంకులు ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. 2007 నుంచి ఇప్పటివరకూ రైట్ ఆఫ్ చేసిన ...9లో

- ఏటేటా పెరుగుతున్న మొండి బకాయిలు
- బ్యాలెన్స్ షీట్ల నుంచి తొలగిస్తున్న బ్యాంకర్లు
- ఈ ఏడాది ఆరు నెలల్లోనే రూ.55 వేల కోట్ల రైటాఫ్
- పదేండ్లలో రూ.3.60 లక్షల కోట్ల తొలగింపు

రైట్ ఆఫ్ రుణాలు(రూ.కోట్లలో)

సంవత్సరం	మొత్తం
2007-08	8,019
2008-09	7,461
2009-10	11,185
2010-11	17,794
2011-12	15,551
2012-13	27,231
2013-14	34,409
2014-15	49,018
2015-16	57,585
2016-17	77,123
2017-18	55,356
మొత్తం	3,60,912

నోట్: 2017-18 (ఆరు నెలలకే)

సబ్‌ప్లాన్ లేనట్టే!

బీసీ సమావేశంలో చర్చకు విముఖత


- ముగిసిన బీసీ ప్రజా ప్రతినిధుల సమావేశం
- నేడు సీఎం ముందుకు రిపోర్టు
- విద్యా, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగాలకు ప్రాధాన్యత
- సంచార జాతులకు ప్రత్యేక కార్పొరేషన్ : మంత్రి ఈటల


మాట్లాడుతున్న ఈటల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నో ఏండ్లుగా బీసీలు ఎదురు చూస్తున్న బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు ఒక కలగానే మిగిలిపోనుంది. మూడు రోజుల పాటు బీసీల అభివృద్ధి.. సంక్షేమంపై నిర్వహించిన సమావేశంలో బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటుపై చర్చకు వచ్చినా.. ఆ అంశాన్ని పక్కన పెట్టాలని సర్కారు సూచించినట్టు తెలిసింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన బీసీ ...9లో

గిరిజన సలహామండలి సమావేశం రసాభాస 9లో





రవీంద్రభారతిలో పుస్తకావిష్కరణ చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి.చిత్రంలో జీవీ రాఘవులు, కాకి మాధవరావు, కెఎస్ చలం, మల్లెపల్లి లక్ష్మయ్య, రామచంద్రమూర్తి, చెన్న బసవయ్య, రాజశేఖర్ వుండ్రు, వైబి. సత్యనారాయణ

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

అంబేద్కర్, గాంధీ, పటేల్ ద మేకింగ్ ఆఫ్ ఇండియాస్ ఎలక్టోరల్ సిస్టం పుస్తకావిష్కరణలో వక్తలు 9లో

పంతుళ్లు బళ్లకు పోరు... వైద్యులూ పోనంటున్నారు

విద్యా, వైద్యరంగాలు ఎలా బాగుపడుతాయ్?

ఖాళీలన్నీ భర్తీచేసినా నిరుద్యోగ సమస్య తీరదు

స్వయం ఉపాధిపై యువత దృష్టిసారించాలి : కేటీఆర్



నవతెలంగాణ - కల్చరల్ రిపోర్టర్

'ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాలలకు సరిగా పోకుండా ఎగనామం పెడుతున్నారు. గ్రామాల్లో సేవలు అందించేందుకు వైద్యులు అనాసక్తి చూపుతున్నారు. ఇక విద్యా వైద్య రంగాలు ఏవిధంగా బాగుపడతాయి' అంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులపై, వైద్యులపై మంత్రి కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంలోని ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీరదన్నారు. స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని యువతకు సలహానిచ్చారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మీసేవ కేంద్రాల ద్వారా రూ.10 కోట్ల లావాదేవీలు నిర్వహిం చినందుకు మీసేవ ఆపరేటర్లకు మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ..కార్పొరేట్ విద్యాసంస్థల్లో బోధనపై ...9లో

పంటల బీమాపై కేంద్రం
వైఖరి సరికాదు

- గ్రామాన్ని కాదు.. రైతును యూనిట్‌గా తీసుకోవాలి: ఎంపీ కవిత



వివరాలు 9లో

నిరసన హక్కుకు
హామీ ఇవ్వాలి

- పౌరులకు అసౌకర్యం కలిగించొద్దు
- మార్గదర్శకాలు రూపొందించాలి: కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీస్

వివరాలు 2లో

పునరాలోచించాలి

- శరద్‌యాదవ్ అనర్హతపై..
- ఈ అంశాన్ని ప్రివిలైజ్ కమిటీకి ప్రతిపాదించాల్సింది: సీతారాం ఏచూరి



నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో

రాజ్యసభ సీనియర్ సభ్యులు శరద్‌యాదవ్, అలీ అన్వర్‌ల సభ్యత్వంపై అనర్హత వేటు వేస్తూ రాజ్యసభ చైర్మెన్ వెంకయ్యనాయుడు తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కోరారు. శరద్ యాదవ్ సీనియార్టీని దృష్టిలో పెట్టుకుని ఆయన విజ్ఞాపనలపై అధ్యయనం చేయాలని ...9లో



తెలుగు పుష్పం..
తెలంగాణ గుబాళింపు

- ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో గ్రంథాలయాల కీలకపాత్ర: గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్



10లో

ఎందుకీ మాటలు..?

- మూడు వేలకు మించి ఉద్యోగాలివ్వలేదు
- ఎంపీ వినోద్‌కుమార్‌ను నిలదీసిన నిరుద్యోగి
- దాడి చేసేందుకు టీఆర్ఎస్ కార్యకర్తల యత్నం..
- వ్యవసాయం చేసుకోండని ఎంపీ సలహా



3లో



మనది ధనిక రాష్ట్రం.. ఫుల్ పైసలున్నాయి.. పనులుగాక ఎక్కడికి పోవు... మీరేం.. ఫికర్ జెయ్యకుండ్రి...!!

భారత్ మోస్ట్ డేంజర్

మానవ హక్కుల కార్యకర్తల ప్రాణాలకు ముప్పు...

మోడీ సర్కారు అధికారంలోకి వచ్చాక..నేరాలు..ఘోరాలు పెరిగాయని నేషనల్ క్రైం బ్యూరో(ఎన్సీఆర్బీ) రిపోర్టులు ధ్రువీకరిస్తుంటే.. తాజాగా ఆమ్నెస్టీ ఇంటర్నేషన్ సంస్థ కూడా మానవహక్కుల కార్యకర్తలకు భారత్ అత్యంత ప్రమాదకరమైన దేశమంటూ హెచ్చరిక చేసింది. తాము చెప్పిందే వేదం..హద్దుదాటితే ప్రాణాలుండవు జాగ్రత్త అనేలా కేంద్రంలోని బీజేపీ పాలన కొనసాగుతోంద నటానికి ఈ నివేదికలు అద్దంపడుతున్నాయి.

- నిన్న ఎన్సీఆర్బీ, నేడు ఆమ్నెస్టీ
- మోడీ పాలనలో పెరుగుతున్న నేరాలు

AMNESTY INTERNATIONAL

వివరాలు 2లో



గౌరీ లంకేశ్ హత్య కేసును వేగవంతం చేయాలని బెంగళూరులో నిరసన ప్రదర్శన

తృణమూల్, బీజేపీలకు వ్యతిరేకంగా పోరాడే రాజకీయ శక్తులకు మద్దతు

- పశ్చిమ బెంగాల్ స్థానిక ఎన్నికలపై సూర్యకాంత్ మిశ్రా

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో రానున్న స్థానిక ఎన్నికల్లో తృణమూల్, బీజేపీలు అనుసరిస్తున్న అధికార, బెదిరింపు రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడే రాజకీయ శక్తులకు సీపీఐ(ఎం) మద్దతిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూర్యకాంత్ మిశ్రా చెప్పారు. సీపీఐ(ఎం) పశ్చిమ బెంగాల్‌రాష్ట్ర కమిటీ సమావేశాలు రెండురోజుల పాటు ఇక్కడ జరిగాయి. ఈ సమావేశాలు ముగిసిన తరువాత సూర్యకాంత్ మిశ్రా విలేకరుల తో మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర కమిటీ సమావేశం ప్రధానంగా చర్చించిందని చెప్పారు. తృణమూల్, బీజేపీ వ్యతిరేకఓట్లలో విభజన రాకుండా చూడాలని నిర్ణయించు కున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అధికార పార్టీ కొనసాగిస్తున్న దౌర్జన్యాల పట్ల ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. దీనిని తగిన రీతిలో మలుచు కోగలిగితే సానుకూల ప్రతిస్పందన వస్తుందని పార్టీ అభిప్రాయ పడుతు న్నట్లు చెప్పారు.

గుజరాత్ వద్ద నేడు తీరం దాటనున్న ఓఖి తుపాను

- మహారాష్ట్ర, గుజరాత్‌ల్లో భారీ వర్షాలు

అహ్మదాబాద్ : బుధవారం ఉదయం నాటికి ఓఖి తుపాను గుజరాత్ వద్ద తీరం దాటే అవకాశం వుందని వాతావరణ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో గుజరాత్ తీర ప్రాంత జిల్లాలను అప్రమత్తం చేశారు. తమిళనాడు, కేరళలో ప్రభావాన్ని చూపించిన ఓఖి తుపాను మంగళవారం మహారాష్ట్రను తాకింది. దీని ప్రభావంతో ఉత్తర, సెంట్రల్ మహారాష్ట్రలో, ఉత్తర కొంకణ్ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశ ముందని వాతావరణ విభాగం హెచ్చరించింది. అత్యంత తీవ్రమైన కేటగిరీకి చెందినదిగా ఓఖి తుపానును భారత వాతావరణ శాఖ ప్రకటించింది. అయితే గుజరాత్ తీరాన్ని తాకేటప్పటికీ తుపాను బలహీనపడే అవకాశాలు వున్నాయి. గుజరాత్, మహారాష్ట్ర తీర ప్రాంతాల్లో బలమైన గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా వుంటుందని, జాలర్లు ఎవరూ సముద్రంలోకి వెళ్ళవద్దని అధికారులు సూచించారు.

రైతు వ్యతిరేక బీజేపీని ఓడించండి

- గుజరాత్ ప్రజలకు బీఏఏ పిలుపు

న్యూఢిల్లీ : రైతు వ్యతిరేక విధానాలు ఆవలంభిస్తున్న బీజేపీని ఓడించాలని ప్రజలకు, ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న గుజరాత్ ప్రజలకు భూమి అధికార్ ఆందోళన్ (బీఏఏ) పిలుపు ఇచ్చింది. రైతు వ్యతిరేక విధానాలు, నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తున్న బీజేపీకి గుణపాఠం చెప్పాలని రైతులతో పాటు ఆదివాసీలు, దళితులు, మైనార్టీలు, మృత్సకారులు, గిరిజనులకు తెలిపింది. బీజేపీ మూడున్నరేండ్ల పాలనలో రైతుల పరిస్థితి మరింత దిగజారిందని విమర్శించింది. రైతుల ఆత్మహత్యలు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయని విమర్శించింది.

'అయోధ్య'పై తుది వాదనలు ప్రారంభం

- తదుపరి విచారణ ఫిబ్రవరి 8కి వాయిదా

న్యూఢిల్లీ: అయోధ్యలో రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదంపై భారత సర్వోన్నత న్యాయస్థానంలో మంగళవారం తుది వాదనలు ప్రారంభమయ్యాయి. అయోధ్యలోని 2.77 ఎకరాల వివాదాస్పద స్థలాన్ని మూడు భాగాలుగా విడగొడుతూ 2010లో అలహాబాద్ హైకోర్టు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రామ్‌లాలా, సున్నీ వక్ఫ్ బోర్డు, నిర్మోహి అఖారాకు ఒక్కో భాగాన్ని కేటాయిస్తూ తీర్పు వెలువరించింది. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 13 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈపిటిషన్లపై చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, న్యాయమూర్తులు అశోక్ భూషణ్, అబ్దుల్ నజీర్‌లతో కూడిన ధర్మాసనం తుది విచారణను చేపట్టింది. కాగా.. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సున్నీ వక్ఫ్ బోర్డు తరపున కపిల్ సిబల్, రాజీవ్ ధావన్, దుశ్యాంత్ దవే, షియా వక్ఫ్ బోర్డు తరపున ఎం డింగ్రా, రామజన్మభూమి న్యాస్ తరపున హరీశ్ సాల్వే వాదనలు వినిపిం చారు. కేసులో మరిన్ని వాదనలు వినాలని నిర్ణయించిన ధర్మాసనం తదుపరి విచారణను వచ్చే యేడాది ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది.

2019 ఎన్నికల తర్వాతే విచారణ చేపట్టాలి: కపిల్ సిబల్

సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్.. సున్నీ వక్ఫ్ బోర్డు తరపున కీలక వాదనలు వినిపించారు. అయోధ్యలో రామమందిరం నిర్మిస్తామంటూ బీజేపీ.. 2014 లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నదని, కోర్టు ఈ ఉచ్చులో పడొద్దని ఆయన అభ్యర్థించారు. కేసుకు సంబంధించిన డాక్యుమెంట్లు తనకు, ఇతర పిటిషనర్లకు పంపిణీ చేయలేదని కోర్టుకు తెలిపారు. అలహాబాద్ హైకోర్టుకు డిఫెండెంట్లు సమర్పించిన డాక్యుమెంట్ల లోని అంశాలను ధర్మాసనానికి విన్నవించారు. అడిషనల్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఇంత తక్కువ సమయంలో 19 వేలకు పైగా పేజీల డాక్యుమెంట్లను ఎలా ఫైల్ చేశారో అర్థం కావడం లేదన్నారు. 2019లో జరిగే లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాతే కేసు విచారణ చేపట్టాలని అభ్యర్థించారు. లేదంటే ఈ తీర్పు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దీంతోపాటు ఐదుగురు లేదా ఏడుగురు సభ్యులతో కూడిన విస్తృత రాజ్యాంగ ధర్మాసనం కేసు విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామికి కేసులో ఎలాంటి ప్రమేయం లేనందున ఆయన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోరాదని సిబల్ కోరారు. కేసు విచారణను విస్తృత రాజ్యాంగ ధర్మాసనం చేపట్టాలన్న వాదనను రామజన్మభూమి న్యాస్ తరపు న్యాయవాది హరీశ్ సాల్వే వ్యతిరేకించారు. ఇదిలా ఉంటే 2019 ఎన్నికల తర్వాతే కేసు విచారణ చేపట్టాలన్న కపిల్ సిబల్ వాదనను సుప్రీంకోర్టు ధర్మాసనం తోసి పుచ్చింది. అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేసి నేటికి(బుధవారం) 25 ఏండ్లు పూర్తయ్యింది. మసీదు కూల్చి వేసిన తర్వాత దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున మత ఘర్షణలు చెలరేగాయి.

రైతుల డిమాండ్ నెరవేరేవరకూ...

దీక్ష కొనసాగిస్తా : యశ్వంత్ సిన్హా

ముంబయి : మహారాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంబంధించిన తన అన్ని డిమాండ్లను నెరవేర్చేవరకూ దీక్ష కొనసాగిస్తానని బీజేపీ సీనియర్ నేత, ఆర్థిక శాఖ మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా స్పష్టంచేశారు. రైతుల డిమాండ్లను పరిష్కరించాలంటూ యశ్వంత్ సిన్హా అకోలాలోని ఓ రోడ్డుపై సోమవారం దీక్ష చేపట్టారు. విదర్భలో పురుగుల మందుల కారణంగా నష్టపోయిన పంటకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆయన ఈ ఆందోళనకు దిగారు. కాగా, జిల్లా యంత్రాంగం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఆయన ఏడు డిమాండ్లలో ఆరింటిని పరిష్కరించేందు అంగీకరించామని, ఆందోళన విరమించాల్సిందిగా ఆయనకు విజ్ఞప్తి చేశామని జిల్లా కలెక్టర్ అస్తిక్ పాండేయ చెప్పారు. ఏడవ డిమాండ్‌పైనా ఆయన పట్టుబడితే, మొదటి ఆరు డిమాండ్లను కూడా ఆలోచించాల్సి ఉంది' అని ఆయన అన్నారు. పురుగుల మందుల కారణంగా నష్టపోయిన పత్తి, సోయాబీన్ రైతులకు కూడా పరిహారం ఇవ్వాలని, బోగస్ బీటీ విత్తనాలను తయారుచేస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలన్నవి ఆయన డిమాండ్లు కాగా, నాఫెడ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తులన్నింటినీ కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నది ఆయన ఏడో డిమాండ్. 'అన్ని డిమాండ్లు నెరవేరేవరకూ నేను దీక్ష కొనసాగించాల ని నిర్ణయించుకున్నాను. మధ్యప్రదేశ్, గుజరాత్ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ సేకరణ వ్యవస్థల ద్వారా రైతుల ఉత్పత్తిని కొనుగోలు చేస్తున్నాయనీ, మహారాష్ట్ర ప్రభుత్వానికి అది ఎందుకు సాధ్యం కాదని?' ఆయన ప్రశ్నించారు.

యాత్రికుల బస్సుపై దాడి చేసిన ముగ్గురు లష్కరే ఉగ్రవాదులు హతం

శ్రీనగర్: జమ్మూకాశ్మీర్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో లష్కరేతోయిబాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. జులైలో అమర్‌నాథ్ యాత్రికుల బస్సుపై జరిగిన ఉగ్రదాడిలో వీరి ప్రమేయం ఉన్నదని పోలీసులు వెల్లడించారు. ఎన్‌కౌంటర్ ఘటనకు ముందు పోలీ సుల కాన్వాయ్‌పై ఉగ్రవాదులు దాడి చేశారు. సోమవారం శ్రీనగర్ కు వెళ్తున్న ఆర్మీ కాన్వాయ్‌పై క్వాజిగండ్ ప్రాంతంలో ఉగ్రవాదులు కాల్పు లు జరిపి పరారయ్యారు. ఈ ఘటనలో ఒక జవాను ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అయితే.. తప్పించుకున్న ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు సెర్చింగ్ ఆపరేషన్ చేపట్టి ముగ్గురిని మట్టుబెట్టాయి.

'గేమ్ ఆఫ్ అయోధ్య' డైరెక్టర్ ఇంటిపై..

హిందూత్వ మూకల దాడి

చంపేస్తామంటూ బెదిరింపులు



న్యూఢిల్లీ : గేమ్ ఆఫ్ అయోధ్య' సినిమా డైరెక్టర్ నివాసంపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ), హిందూ జాగరణ్ మంచ్ (హెచ్‌జేఎం) కార్యకర్తలు దాడికి తెగబడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో ఈయన ఇంటి గోడపై బురదచల్లడమే కాదు, అక్కడ ఉద్రిక్త వాతావరణం సృష్టించారు. నిర్మాత సునీల్ సింగ్‌ను చంపేస్తామంటూ బెదిరింపు లకు పాల్పడ్డారు. ఈనెల 8న సినిమా విడుదల కావాల్సి ఉంది. సినిమా విడుదలకు నిరసనగా డైరెక్టర్ సునీల్ సింగ్ ఇంటికి తాళం కూడా వేశారు. రామ జన్మభూమి కోసం జరిగిన ఆందోళన, బాబ్రీమసీదు కూల్చివేత నేపథ్యంలో ఈ సినిమాను చిత్రీకరించారు. అయోధ్యలో 'మోసపూరితంగా' రాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్టు ఈ సినిమాలో చూపించారని హిందూత్వ మూకలు ఆరోపిస్తున్నాయి. దాడి నేపథ్యంలో సినీ నిర్మాత నివాసంపై పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. సునీల్ సింగ్ చేతులు విరగ్గొడితే రూ.లక్ష బహుమానం ఇస్తానంటూ ఏబీవీపీ కార్యకర్త అమిత్ గోస్వామి ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. సినిమా విడుదల చేస్తే థియేటర్లను కూడా తగులబెడతామని హిందూత్వ కార్యకర్తలు గతంలో హెచ్చరికలు కూడా చేశారు. 'ఆందోళనలు, దాడుల చేస్తున్నది మతం పేరుతో మధ్యవర్తులుగా రంగంలోకి వచ్చినవారే. వారు ఇలాంటి దాడులకు తెగబడకుండా పోలీసులు వారిని అడ్డుకోవాలి. సెన్సార్ బోర్డు సినిమాకు ఆమోదం తెలిపితే అడ్డుకోవడానికి వారెవరు? నన్ను చంపేస్తామంటున్నారు. ఇంటిని తగులబెడతామంటున్నారు. పోలీసులు మౌనంగా ఉండటంలో అర్థమేమిటి?' అని సినీ నిర్మాత సునీల్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

'సినిమా ప్రదర్శనను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించం'

గేమ్ ఆఫ్ అయోధ్య సినిమా ప్రదర్శనను ఎట్టి పరిస్థితుల్లోనూ తాము అనుమతించబోమని ఏబీవీపీ, హెచ్‌జేఎం కార్యకర్తలు మీడియా సమావేశం పెట్టిమరీ ప్రకటించారు. పరిపాలనా యంత్రాంగం సినిమా విడుదలకు అనుమతిస్తే, తరువాత జరిగే పరిణామాలకు వారే బాధ్యతవహించాలంటూ హెచ్చరించారు. అలిగఢ్‌లో హెచ్‌జేఎం అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూ సింగ్ ఇంటి గోడపై ఈ రోజు బురద చల్లాము. వెనక్కు తగ్గకపోతే.. ఆయన్ని చంపేస్తాం' అంటూ హెచ్చరికలు జారీచేశాడు.



భారత్ మోస్ట్ డేంజర్

మానవ హక్కుల కార్యకర్తల పాణాలకు ముప్పు...

- నిన్న ఎన్సీఆర్బీ, నేడు ఆమ్నెస్టీ
- మోడీ పాలనలో పెరుగుతున్న క్రైం రేటు



న్యూఢిల్లీ: బీజేపీ అధికారంలోకి వస్తే.. దారుణ.. మారణకాండలనేవి అస్సలు ఉండవని ప్రధాని అభ్యర్థి మోడీ ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కానీ ఏం జరిగింది..? ఏం జరుగుతోంది..? దేశ చరిత్రలో ఎన్నడూలేని విధంగా హిందూత్వ శక్తులు హంతక చరిత్ర రాస్తున్నాయి. ఆమ్నెస్టీ నివేదిక కూడా ఇది కరెక్టె అంటోంది. జాతి హక్కులు, మైనార్టీల హక్కుల కోసం పోరాడుతున్న జర్నలిస్టులు, భూ హక్కుల కార్యకర్తలు, న్యాయవాదులకు భారతదేశం అత్యంత ప్రమాదకరమైనదిగా ఆమ్నెస్టీ ఇంటర్నేషన్ పేర్కొంది. ఈ నివేదికను రెండు పార్శాలుగా చేసింది. అందులో మొదట ప్రపంచవ్యాప్తంగా మాన వ హక్కుల కార్యకర్తలు దాడులు, వేధింపులు, బెదిరింపులకు గురవు తుండగా, రెండో పార్శంగా.. భూ హక్కులు, పర్యావ రణానికి సంబంధించిన హక్కుల కోసం పోరాడుతు న్న వారి ప్రాణాలకు ముప్పు ఉన్న దేశాల్లో భారత్ ఒకటని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తాజా నివేదిక పేర్కొంది. 'ప్రాణాంతకమే.. కానీ, నివారించవచ్చు' అనే అంశంపై ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నిర్వహించిన అధ్యయనంలో పై అంశాలు వెలుగులోకి వచ్చా యి. భారత్, అర్జెంటీనా, బ్రెజిల్, కంబోడియా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, హోండూరస్, ఇండోనేషియా, కెన్యా, మెక్సికో, రష్యా, దక్షిణాఫ్రికా, దక్షిణసుడాన్, సిరియా తదితర దేశాల్లో మానవహక్కుల కార్యకర్త లు, చనిపోయిన వారి బంధువులు, సహచరుల నుంచి సేకరించిన సాక్ష్యాల ఆధారంగా ఈఅధ్యయ నాన్ని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నిర్వహించింది. వివిధ దేశాల వారు చెప్పిన విషయాల్లో భద్రత కోసం బాధి తులు పదేపదే చేస్తున్న అభ్యర్థనను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనీ, అలానే చట్టం నుంచి నిందితులు తప్పించుకుంటున్నారన్న అంశం కామన్‌గా ఉన్నది. పాత్రికేయులు, భూ హక్కుల కార్యకర్తలు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీల హక్కుల కోసం పోరాడుతున్న వారు భారతదేశంలో అత్యధికంగా ప్రాణహానిని ఎదుర్కొంటున్నారు.

ఈ ఏడాది సెప్టెంబరులో బెంగళూరులో జర్నలిస్టు గౌరీ లంకేశ్ హత్య, ఛత్తీస్‌గఢ్‌లో భూ సేకరణకు వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీ నాయకుడు జైల్లాల్ రథియా హత్యతో సహా గత ఐదేండ్లలో దేశంలో జరిగిన అనేక హత్యలను ఈ నివేదికలో ఉదహరించింది. మహారాష్ట్రలో 2013లో దళిత మానవ హక్కుల నేత చంద్రకాంత్ గైక్వాడ్‌ను కాల్చి చంపిన ఘటనను కూడా ఈ నివేదిక ప్రస్తావించింది. 'పలు కేసుల్లో ముందు నుంచి బెదిరింపులు ఎదు ర్కొంటున్న వారు దారుణహత్యలకు గురయ్యారు. వారికి వస్తున్న బెదిరింపుల పై అధికారులు చూసీచూ డనట్టు వ్యవహరించారు' అని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా ప్రోగ్రామ్స్ డైరెక్టర్ అస్మితా బసు తెలిపారు. మానవహక్కులకోసం పోరాడుతున్న వారు బెదిరింపులు ఎదుర్కొంటున్నప్పుడు ప్రభుత్వాలు తగిన విధంగా గట్టి చర్యలు తీసుకుని ఉంటే, వారి ప్రాణాలను కాపాడి ఉండేవారు' అని అభిప్రాయపడ్డారు. 'నిందితులను గుర్తించడం, బాధితులను రక్షించడానికి బదులు, 'నేరస్తులు', 'విదేశీ ప్రతి నిధులు', 'జాతి వ్యతిరేకులు', 'తీవ్రవాదులు' అభి వృద్ధి, సంప్రదాయ విలువలకు ముప్పుగా వారిని చిత్రీకరించారు' అని ఆయన చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా చూస్తే, మానవ హక్కుల కార్యకర్తలకు అమెరికా కూడా ప్రాణాంతక ప్రాంతంగా గుర్తించబడినట్టు అమ్నెస్టీ నివేదిక పేర్కొంది. కొలంబియాలో 2017 మొదటి అర్ధభాగంలో 51 మంది మానవ హక్కుల కార్యకర్తలు హత్యకు గురయ్యారు. బ్రెజిల్‌లో 2016లో 66 మంది మరణించినట్టు తెలిపింది. 2016లో ప్రపంచవ్యాప్తంగా 281 మంది మానవ హక్కుల కార్మికులు హత్యకు గురయ్యారు. 2015లో 156, 2014లో 136 మంది హత్యకు చేయబడినట్టు తెలిపింది. 2016లో ప్రపంచవ్యాప్తంగా 48 మంది జర్నలిస్టులు హత్యకు గురైనట్టు ఆమ్నెస్టీ నివేదిక పేర్కొంది. కాగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మానవ హక్కులకోసం పోరాడే కార్యకర్తలను అంతమొందిస్తున్న ఘటనలు పెరుగుతుంటే..ఆ వివరాలను వెల్లడించకుండా అక్కడి పాలకులు నొక్కిపెడుతున్నారని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కంపెనీని కాపాడే యత్నాలకు మోకాలడ్డు

- మూతపడబోయే పీఎస్‌యూను నడిపించే బాధ్యతను తీసుకున్న కేరళ ప్రభుత్వం
- అడ్డంకులు సృష్టిస్తున్న ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ

తిరువనంతపురం: మూతపడే ప్రమాదంలో ఉన్న పబ్లిక్ సెక్టార్ యూనిట్(పీఎస్‌యూ)ను కాపాడే గొప్ప బాధ్యతను కేరళ ప్రభుత్వం తీసుకున్నది. కానీ, ప్రభుత్వం చర్యలకు ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) ఆటంకం కల్పిస్తోంది.

బీఎంఎస్ అనుసరిస్తున్న మోసపూరిత విధానాలను ఎండగట్టేందుకు ఇప్పుడు పలు కార్మిక సంఘాలు నడుం బిగించాయి. ఈ క్రమంలోనే వ్యవహారాన్ని కోర్టులో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నాయి. కేరళలోని పాలక్కడ్‌లో 'ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్' యూనిట్ 1974లో ప్రారంభమయ్యింది. కంపెనీ ప్రారంభం నుంచి లాభాల్లోనే నడుస్తున్నది. గడిచిన 20ఏండ్లలో కంపెనీ రూ.163కోట్ల లాభాలను ఆర్జించింది. ఇలాంటి పబ్లిక్ సెక్టార్ యూనిట్‌ను మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. రాజస్థాన్‌లోని కోటాలో ఉన్న ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్ మాతృ కంపెనీ నష్టాల్లో ఉన్నదన్న సాకు చూపిస్తూ పాలక్కడ్ యూనిట్‌ను మూసేయాలని యోచించింది.

కేంద్రం వెల్లడించిన నిర్ణయంతో పాలక్కడ్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులు దిక్కు తోచని స్థితిలో పడిపోయారు. ఈ క్రమంలో కంపెనీని నడిపే బాధ్యతను స్వీకరించి, కార్మికులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) నేతృత్వంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చొరవ చూపింది. చేసుకున్న ఒప్పందంలో భాగంగా కంపెనీని మార్కెట్ ధరకు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. కాగా.. దీన్ని వ్యతిరేకిస్తూ బీఎంఎస్ కోర్టుకెళ్లింది. కార్మికుల బకాయిలు మొత్తం చెల్లించిన తర్వాతే ప్రభుత్వం.. కంపెనీని నిర్వహించే బాధ్యతను చేపట్టాలంటూ మెలిక పెట్టింది. దీంతో కంపెనీ స్వాధీనంపై కోర్టు స్టే విధించింది.

బకాయిలను చెల్లించేందుకు కేంద్రం విముఖత

కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించేందుకు అటు కేంద్రం, ఇటు కంపెనీ యాజమాన్యం వ్యతిరేకత చూపుతున్నాయని సీపీఐ(ఎం) ఎంపీ ఎంబి రాజేశ్ అన్నారు. కోటాలో మాతృ కంపెనీ మూతబడిన సందర్భంగా కార్మికులకు రూ.742కోట్ల బకాయిలు కేంద్రం చెల్లించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ, పాలక్కడ్ యూనిట్‌లో కార్మికులకు రూ.40కోట్ల బకాయిలు చెల్లించకపోవడం దారుణమని తెలిపారు. అంతేకాక కంపెనీ విషయంలో కార్మిక సంఘాలతో ఎలాంటి చర్చలూ జరపొద్దన్న వైఖరితో కేంద్రం ఉన్నదని విమర్శిం చారు. కార్మికుల సంక్షేమానికి వ్యతిరేకంగా, కంపెనీని ప్రయివేటు పరం చేయాలన్న దురుద్దేశంతో బీఎంస్.. కోర్టుకెళ్లిందని రాజేశ్ ఆరోపించారు. మరోవైపు.. బీఎంఎస్ కుట్రలకు వ్యతిరేకంగా సంయుక్త ఆందోళనలు నిర్వహించాలని పలు కార్మిక సంఘాలు నిర్ణయం తీసుకున్నాయి. ఈనేపథ్యంలోనే కంపెనీ స్వాధీనంపై విధించిన స్టే ఎత్తివేత కోసం కోర్టును ఆశ్రయించాలని సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ యోచిస్తున్నాయి.

కార్మిక సంఘాల డిమాండ్లపై చర్చలు కొనసాగాలి

- ప్రీ బడ్జెట్ సమావేశంలో సీఐటీయూ అధ్యక్షులు హేమలత
- బడ్జెట్‌లో చేర్చాల్సిన అంశాలపై ఆర్థిక మంత్రికి వినతి పత్రం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలు లేవనెత్తిన డిమాండ్లపై చర్చలను కొనసాగించి, వాటిని పరిష్కరించాలని ఆర్థిక మంత్రి అధ్యక్షతన 2015లో ఏర్పడిన మంత్రుల బృందానికి సీఐటీయూ అధ్యక్షులు హేమలత మంగళవారం విజ్ఞప్తి చేశారు. దేశంలోని కార్మిక సంఘాల ప్రతినిధులతో మంగళవారం ఆర్థిక మంత్రి ప్రీ బడ్జెట్-2018 చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల ప్రతినిధులు రానున్న 2018-19 బడ్జెట్ రూపకల్పనలో దృష్టి పెట్టాల్సిన అంశాలతో పాటు తమ అభిప్రాయాలను ఉమ్మడిగా ఆర్థిక మంత్రికి లిఖిత పూర్వకంగా సమర్పించారు. కార్పొరేట్ల ప్రయోజనం కోసం 'సులువైన వాణిజ్యం' అనే భావనను మెరుగుపరచడంపై దృష్టి పెట్టడానికి బదులు 'అంతర్జాతీయ ఆకలి సూచి'లో భారత్ స్థానాన్ని మెరుగుపరిచేందుకు కృషిచేయాలని, లింగ సమానత్వాన్ని పెంపొందించాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరారు. బడ్జెట్‌లో సామాజిక రంగానికి జరిపే కేటాయింపులను పెంచడం ద్వారా ఇది సాధ్యమవుతుందన్నారు.

సామాజిక రంగంలో పేదలకు, ప్రత్యేకించి మహిళలకు, పిల్లలకు సేవలందించే ఆరోగ్యం, విద్య, ఐసీడీఎస్, జాతీయ ఆరోగ్య మిషన్, మధ్యాహ్న భోజన పథకం తదితర పథకాలకు కేటాయింపులు పెంచాలని కోరారు. స్కీంవర్కర్లను, వర్కర్లుగా గుర్తించడం, వారికి కనీస వేతనాలు చెల్లించడం వంటి అంశాలపై అంతర్జాతీయ న్యాయ కమిషన్ (ఐఎల్‌సీ) సిఫార్సులను అమలు చేయాలన్నారు. పన్నులు ఎగ్గొట్టే కార్పొరేట్లు, బడా వ్యాపారస్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. రైల్వేలతో సహా వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను తాజాగా నియామకాలు జరిపి భర్తీ చేయాలన్నారు. 2015 ఆగస్టులో దేశంలోని కార్మికులు సమర్పించిన 12డిమాండ్లతో కూడిన వినతి పత్రంపై పూర్తి కాకుండా ఆగిపోయిన చర్చలను కొనసాగించేందుకు మంత్రుల బృందంతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరారు. కార్మిక సంఘాలు ఎన్ని మార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ మంత్రుల బృందం చర్చలు పునరుద్ధరించలేదని పేర్కొన్నారు. కార్మిక శాఖమంత్రి ఈ ఏడాది నవంబరు 7న కార్మిక సంఘాలతో నిర్వహించిన చర్చలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వలేదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇప్పుడైనా తమ అభిప్రాయాలను సానుకూలంగా పరిశీలించి 2018-19 బడ్జెట్‌లో ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు.

జునైడ్ ఖాన్ హత్య కేసు

కింది కోర్టు విచారణపై హైకోర్టు స్టే

చండీగఢ్ : హర్యానాలో గత జూన్‌లో రైలులో ప్రయాణిస్తున్న 17ఏండ్ల జునైద్ ఖాన్ హత్య కేసుపై ఫరీదాబాద్ స్థానిక కోర్టు చేపట్టిన విచారణను నిలిపివేస్తూ పంజాబ్, హర్యానా ఉమ్మడి హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. రైలులో ప్రయాణిస్తున్న జునైద్‌ను దుండగులు కత్తితో పొడవడమే కాక కిందికి తోసివేయటంతో ఆతడు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు కోరుతూ జునైద్ కుటుంబం హైకోర్టును ఆశ్రయించింది. ఈ అభ్యర్థన పరిశీలనలో రాష్ట్ర ప్రభుత్వానికి, సీబీఐకి నోటీసులు జారీచేసింది. ఈ విషయాన్ని జునైద్ కుటుంబం తరపున వాదిస్తున్న అర్షదీప్ సింగ్ చీమా తెలిపారు. ఇంతకుముందు జునైద్ తండ్రి ఇదే విషయంపై దిగువ కోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన కోరిన విధంగా సీబీఐ దర్యాప్తు ఆదేశించేందుకు ఆ కోర్టు నిరాకరించడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. జునైద్ హత్య ఘటనలో దుండగులు కుట్రపూరితంగా వ్యవహరించారనడానికి ఆధారాలు లేవని కింది కోర్టు అభిప్రాయపడింది.

జునైద్ కుటుంబానికి ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చండి
హర్యానా సీఎంకు బృందాకరత్ లేఖ

కదులుతున్న రైలులో జూన్ 22న క్రూర హత్యకు గురైన హర్యానావాసి జునైద్ ఖాన్ కుటుంబానికి ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు మంగళవారం ఆమె లేఖ రాశారు. ఫరీదాబాద్‌లోని కటౌలి గ్రామవాసి జలాలుద్దీన్ కుమారుడు జునైద్‌ను కదులుతున్న రైలులో హత్యకు గురైన విషయం తెలిసిందే.

ఈ ఘటనలో జునైద్ సోదరులు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. దాడిని తీవ్రంగా ఖండించిన మనోహర్‌లాల్

ఆదివాసీలు వద్దు... కాంట్రాక్టర్లే ముద్దు

ఇసుక తవ్వకాల్లో సర్కారు వింత పోకడ

- రూ. 1,000 కోట్ల ఆదాయం కోసం అడ్డదారులు
- మేడిగడ్డ అన్నారం వద్ద భారీగా తవ్వకాలు
- వరదల తర్వాత భారీ దందా
- జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు బేఖాతర్

కొండూరి రమేశ్‌బాబు


(ఫైల్)

గోదావరి నదిపై కోట్లాది రూపాయల ఇసుక తవ్వకాలను కాంట్రాక్టర్లకు అప్పగించిన ప్రభుత్వం ఆదివాసీ సహకార సంఘాలను పూర్తిగా పక్కన పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇసుక తవ్వకాల ద్వారా రూ. 1,000 కోట్లు ఆర్జించటమే ధ్యేయంగా సర్కారు ముందుకు పోతున్నది. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల నిర్మాణ ప్రాంతంలోని 13 ప్రదేశాల్లో తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ భారీగా ఇసుక తవ్వకాలకు ఇటీవల తెరలేపింది. గోదావరి నదికి వరదలు వచ్చి తగ్గిన తర్వాత గత నెల రోజులగా భారీగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో కేవలం నాలుగు జిల్లాల్లో 18 ప్రదేశాల్లో ఇసుక తవ్వకాలు జరుగుతుండగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో ఉన్న మేడిగడ్డ, అన్నారం వద్ద 14 ఇసుక రీచ్‌లు కొనసాగుతున్నాయి. ఈ రీచ్‌లను గత సంవత్సరం టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఈ రీచ్‌ల నుంచి రోజుకు 1,400 లారీల ఇసుక నేరుగా హైదరాబాద్‌కు వస్తున్నాయి. యంత్రపరికరాలతో ఇసుక తవ్వకాలు చేపట్టవద్దని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం బేఖాతర్ చేసింది. మేడిగడ్డ, అన్నారం వద్ద తాము వాణిజ్య అవసరాల కోసం ఇసుక తవ్వటం లేదని కేవలం ఆ ప్రదేశాల్లో నీటి నిల్వ పెంచటానికి పూడిక తీస్తున్నామని ఎన్జీటీని నమ్మబలికింది. మరోవైపు 5.70 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వటానికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేసింది. మేడిగడ్డ, అన్నారం వద్ద తీసిన ఇసుకను ఆన్‌లైన్ ద్వారా వినియోగదారులకు విక్రయించటం ద్వారా గత సంవత్సరం రూ. 600 కోట్లు ఆదయం పెరిగింది. బ్యారేజీల వద్ద జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) కేంద్ర ప్రభుత్వ కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఒక కమిటీని నియమించింది. ఇటీవల ఈ కమిటీ ఇసుక తవ్వకాలు జరుగుతున్న ప్రదేశాల్లో పర్యటించిన కమిటీ ఎన్జీటీకి నివేదిక అందచేసింది. మేడిగడ్డ, అన్నారం వద్ద జరుగుతున్న ఇసుక తవ్వకాలు పూడిక కింద పరిగణించలేమని, కేవలం వాణిజ్యపరమైన అవసరాల కోసమే ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని ఆ నివేదికలో పేర్కొన్నది. పర్యావరణ అనుమతులు తీసుకోకుండా చేస్తున్న ఈ అక్రమ తవ్వకాలను కమిటీ తప్పుపట్టింది. ఎన్జీటీ ఆదేశాలకు విరుద్ధంగా భారీ యంత్రపరికరాలతో ఇసుక తవ్వకాలను కొనసాగిస్తున్నది. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై జనవరి 27న పూర్తిస్థాయి విచారణ జరపటానికి ఎన్జీటీ నిర్ణయించింది. ఈ లోగానే మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల వద్ద ఇసుక తవ్వకాలను పూర్తి చేయాలని నిర్ణయించిన టీఎస్ఎండీసీ రాత్రింబవళ్లు ఇసుక తవ్వకాలను కొనసాగిస్తున్నది.

ఆదివాసీ సొసైటీలకు మొండి చెయ్యి...

గోదావరి నదిపై ఇసుక తవ్వకాలను ఆదివాసీ సహకార సంఘాలకు అప్పగించామని, తొమ్మిది వేల కుటుంబాలు ఇసుక తవ్వకాల ద్వారా లబ్ధి పొందుతున్నాయని ప్రభుత్వం ప్రచారం చేసింది. కానీ అమల్లో పరిస్థితి దీనికి భిన్నంగా ఉన్నది. మేడిగడ్డ, అన్నారంతో పాటూ సిరిసిల్ల ప్రాంతంలో ఇసుక తవ్వకాలు చేస్తున్న కాంట్రాక్టర్లు అధికార పార్టీ నేతలకు సన్నిహితులు కావటంతో వారికి లబ్ధి చేకూర్చటం కోసం ఆదివాసీ సహకార సంఘాలను పక్కన పెట్టింది. భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో 27 ఆదివాసీ ఇసుక సొసైటీలుండగా వీటిలో ప్రస్తుతం మూడు సహకార సంఘాలు మాత్రమే పనిచేస్తున్నాయి. వీటిలోవారం రోజుల క్రితం వరకూ ఒక సహకార సంఘానికి మాత్రమే అనుమతులు ఇవ్వగా ఇటీవల మరో రెండు సంఘాలకు అనుమతులనిచ్చారు. వీటిలో కూడా బినామీ కాంట్రాక్టర్లే ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 12 ఆదివాసీ సహకార సంఘాలుండగా వీటిలో చర్ల మండలంలోని పెద్దిపల్లి సహకార సంఘం మాత్రమే పనిచేస్తున్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 15 సహకార సంఘాలుండగా ఏటూరునాగారం, మంగపేట మండలంలోని అన్ని సహకార సంఘాలను సాంకేతిక సాకులతో ప్రభుత్వం మూసివేసింది. వాజేడు మండలంలో ఆరు ఇసుక రీచ్‌ల కోసం ఆదివాసీ సహకార సంఘాలను ఏర్పాటు చేయగా వీటిలో ఒక్కటి కూడా పనిచేయటం లేదు.వెంకటాపురం మండలంలోని రెండు సహకార సంఘాలు మాత్రమే పనిచేస్తున్నాయి.

పర్యావరణ అనుమతులు లేకున్నా

ఆదివాసీ సహకార సంఘాలు నిర్వహిస్తున్న ఇసుక రీచ్‌లకు సకాలంలో అనుమతులు ఇప్పించటంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ విఫలమైందని ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో నడిచే కొన్ని ఇసుకరీచ్‌ల కోసం 2015లో పర్యావరణ అనుమతులు తీసుకోగా ఒక సంవత్సర కాలం మాత్రమే వీటి కాలపరిమితి పూర్తయింది. తర్వాత మళ్లీ అనుమతులు తీసుకోవాలని నిబంధనలు చెప్తున్నా అధికారులు పట్టించుకోలేదు. ప్రతి సంవత్సరం పర్యావరణ అనుమతులు తీసుకోవాలని రాష్ట్ర పర్యావరణ సాధికార సంస్థ (ఎస్ఈఐఏ) ఇటీవల జరిగిన సమావేశంలో నిర్ణయించటంతో అధికారులు ఖంగుతిన్నారు. తాజా ఉత్తర్వులతో అనుమతుల కాలపరిమితి ముగిసిన పది ఇసుక రీచ్‌ల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పర్యావరణ అనుమతుల కాలపరిమితి ముగిసిన వెంకటాపురం మండలంలోని మొర్రవానిగూడెం, కొండాపురం ఇసుక రీచ్‌లకు జిల్లా కలెక్టర్లు అనుమతి ఇవ్వటం కూడా వివాదాస్పదమైంది. వీటిని మూసివేయాలని పర్యావరణ పర్యావరణ సంస్థల సభ్యులంటున్నారు.

అధికార పార్టీ నేతల చేతివాటం



జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఆదివాసీల ఇసుక సొసైటీలపై అధికార పార్టీ నేతల పెత్తనం పెరిగిపోవటంతో ఆదివాసీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంకటాపురం మండలంలోని ఆలుబాక ఇసుక సొసైటీకి ఎన్నికలు నిర్వహించకుండా అధికార పార్టీ నేతలు అడ్డుపడు తున్నారు. ఈ ఇసుకరీచ్ ఇప్పిస్తామంటూ ఒక కాంట్రాక్టర్ వద్ద కొందరు నాయకులు రూ. 17 లక్షలు తీసుకోవటం పట్ల ఆదివాసీలు అభ్యంతరం తెలిపారు. ఈ విష యంపై ఆ కాంట్రాక్టర్ ఒక మంత్రి వద్ద ఇటీవల మొర పెట్టుకున్నాడు. మొర్రవానిగూడెం ఇసుక రీచ్ కోసం కాంట్రాక్టర్ల వద్ద కొందరు దళారులు భారీగా ముడుపులు తీసుకోవటం కూడా వివాదాస్ప దమైంది. 2012లో ఈ రీచ్‌లో ఇసుక తవ్వకాలు జరిగినప్పుడు కోటి రూపా యల కుంభకోణం జరిగింది. ఈ మొత్తాన్ని సహకారం సంఘం కార్యవర్గం నుంచి వసూలు చేయాలని ఆడిట్ నివేదికలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో కాంట్రాక్టర్ తప్పించుకోగా సహకారం సంఘం డబ్బు కట్టాల్సి ఉన్నది.


మాట్లాడుతున్న నవతెలంగాణ ఎడిటర్ ఎస్.వీరయ్య, చిత్రంలో చంద్రమోహన్,తదితరులు

అక్షరాయుధంతోనే సామాజిక మార్పు

'నవతెలంగాణ' ఎడిటర్ ఎస్.వీరయ్య

నవతెలంగాణ, కరీంనగర్ టౌన్

అక్షరాయుధంతోనే సామాజిక మార్పు సాధ్యమని 'నవతెలంగాణ' దినపత్రిక ఎడిటర్ ఎస్.వీరయ్య అభిప్రాయపడ్డారు. కరీంనగర్ జిల్లా కేంద్రం లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు పుస్తకాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..భాష, లిపి ఏర్పడ్డాక రచన, అక్షరాయుధం లేకుండా విశ్వంలో ఏ ఉద్యమమూ విజయం సాధించలేదని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం, తదితర ఉద్యమాల వెనుక అక్షరం గొప్పదనం దాగి ఉందని వివ రించారు. ఆధునిక సమాజంలో సామాజిక, మహిళా వివక్ష, దాడులు, ధరల వ్యత్యాసాలు..ఇలా అనేక సమస్యలపై గొంతెత్తి పోరా డేందుకు కదిలించేది అక్షరమేనన్నారు. చైత న్యం కలిగించే పుస్తకాభిమానులు ఈ ప్రదర్శనలో విలువైన పుస్తకాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆయన వెంట హైదరాబాద్ బుక్‌ఫెయిర్ కార్యదర్శి చంద్రమోహన్, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి జయంత్, 'నవతెలంగాణ' సిబ్బంది, టీమాస్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. సంపత్, బుక్‌ఫెయిర్ సమన్వయకర్త సతీష్ పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్
సైనిక్‌పురి బ్రాంచ్, సికింద్రాబాద్

స్వాధీనతా ప్రకటన

ఎవరైనే, క్రింది సంతకంచారు కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తం **రూ.55,22,572/-** (రూపాయలు యాభైఐదు లక్షల ఇరవై రెండు వేల ఐదువందల డెబ్భై రెండు మాత్రమే) ప్లస్ లెక్కింపరని వడ్డీ & చార్జీలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు **శ్రీమతి ఎం.రమాదేవిను** కోరుతూ **12.09.2017**తేదినాటి డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత మొత్తంను తిరిగిచెల్లించులలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకంచారు సదరు రూల్స్ యొక్క రూల్ 8 & 9తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికిఅమలు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తులను **04-12-2017**న స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవిని లావాదేవీలు జరుపరాదని వారు **కెనరా బ్యాంక్, సైనిక్‌పురి బ్రాంచ్** వారికి **రూ.55,22,572/-** (రూపాయలు యాభైఐదులక్షల ఇరవై రెండు వేల ఐదువందల డెబ్భై రెండు మాత్రమే) మరియు దానిపై వడ్డీని చెల్లించవలసి ఉంటుంది.

స్థిరాస్తుల వివరణ:

1. శ్రీ ఎం.రామారావు తండ్రి ఎం.బసివాపూ చేరుగుల ఎస్.ఆర్.ఓ. ఘట్కేసర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, చెంగిచెర్ల గ్రామం & గ్రామపంచాయతీ, శ్రీ మహేంద్ర కాలనీ వద్దగల 976చ.గ.ల లేదా 816చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.27ఎఎ లోని ఖాళీ స్థలం యొక్కసమస్తరూప భాగం మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.1, 2ఎ & 4, దక్షిణం: ఖాళీస్థలం యొక్క దక్షిణ భాగం, తూర్పు:పొరుగువారి స్థలం, పడమర: 30' వెడల్పు రోడ్డు.
2. ఎస్.ఆర్.ఓ. ఘట్కేసర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, చెంగిచెర్ల గ్రామం & గ్రామపంచాయతీ, శ్రీ మహేంద్ర కాలనీ వద్దగల 165చ.గ.ల లేదా 137.94చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.27ఎఎ లోని ప్లాట్‌నం.45 యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్‌నం.44, దక్షిణం: ప్లాట్ నం.46, తూర్పు:30' వెడల్పురోడ్డు, పడమర: ప్లాట్ నం.54.
3. ఎస్.ఆర్.ఓ. ఘట్కేసర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, చెంగిచెర్ల గ్రామం & గ్రామ పంచాయతీ వద్దగల (ఉమ్మడి దారిసొమేత) 106.60చ.గ.ల లేదా 89.11చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.10/పార్ట్ మరియు సర్వే నం.11/పార్ట్‌లోని ప్లాటునం.264ఎ యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.264 బి, తూర్పు: ప్లాట్ నం.259, పడమర: ఆటవీ స్థలం.

తేదీ: 04-12-2017, సం/- అధీకృత అధికారి
ప్రదేశం: సైనిక్‌పురి, సికింద్రాబాద్ కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్
సైనిక్‌పురి బ్రాంచ్, సికింద్రాబాద్

స్వాధీనతా ప్రకటన

ఎవరైనే, క్రింది సంతకంచారు కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తం **రూ. 79,68,724.62/-** (రూపాయలు డెబ్భై తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల ఇరవై నాలుగు మరియు అరవై రెండు పైసలు మాత్రమే) ప్లస్ లెక్కింపరని వడ్డీ & చార్జీలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు శ్రీ మదార రామారావును కోరుతూ **12.09.2017**తేదినాటి డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత మొత్తంను తిరిగిచెల్లించులలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకంచారు సదరు రూల్స్ యొక్క రూల్ 8 & 9తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికిఅమలు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తులను **04-12-2017**న స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవిని లావాదేవీలు జరుపరాదని వారు **కెనరా బ్యాంక్, సైనిక్‌పురి బ్రాంచ్** వారికి **రూ. 79,68,724.62/-** (రూపాయలు డెబ్భై తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల అరవై నాలుగు మరియు అరవై రెండు పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీని చెల్లించవలసి ఉంటుంది.

స్థిరాస్తుల వివరణ:

1. శ్రీ ఎం.రామారావు తండ్రి ఎం.బసివాపూ చేరుగుల ఎస్.ఆర్.ఓ. ఘట్కేసర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, చెంగిచెర్ల గ్రామం & గ్రామపంచాయతీ వద్దగల 275.5చ.గ.ల లేదా 230.31చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.10/పార్ట్‌లోని ప్లాట్ నం.ఆ 265బి మరియు 266బి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.264ఎ, దక్షిణం: ప్లాట్ నం.265ఎ & 266ఎ, తూర్పు: ప్లాట్ నం.256, పడమర: ఆటవీ స్థలం.
2. ఎస్.ఆర్.ఓ. ఘట్కేసర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, చెంగిచెర్ల గ్రామం & గ్రామ పంచాయతీ వద్దగల (ఉమ్మడి దారిసొమేత) 217.7చ.గ.ల లేదా 181.99చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.10/పార్ట్‌లోని ప్లాటునం.264ఎ మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.264బి, దక్షిణం: ప్లాట్ నం.265బి & 266బి, తూర్పు: ప్లాట్ నం.257, పడమర: ఆటవీస్థలం.
3. ఎస్.ఆర్.ఓ. ఘట్కేసర్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మండలం, చెంగిచెర్ల గ్రామం & గ్రామ పంచాయతీ వద్దగల 222చ.గ.ల లేదా 185.99చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.10/పార్ట్‌లోని ప్లాటునం.260 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.261, దక్షిణం: 40' వెడల్పురోడ్డు, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ఆటవీస్థలం.
4. నల్లగొండ జిల్లా, దేవీనగర్ మండలం, ఘ్రహ్మణపల్లి గ్రామం & గ్రామపంచాయతీ వద్దగల సర్వే నం.90 వద్ద 0.12గుంటలలో కొత్త బాయిలర్ షెడ్/ నిర్మాణాలతోపాటుగా స్థలం మరియు సరిహద్దులు: ఉత్తరం: బోడ ఆనత యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: ఎ..మనెమ్మ యొక్క వ్యవసాయ భూమి, తూర్పు: ఆర్సుల పీర్య యొక్క వ్యవసాయభూమి, పడమర: ఎ.మనెమ్మ యొక్క వ్యవసాయ భూమి.
5. నల్లగొండ జిల్లా, దేవీనగర్ మండలం, ఘ్రహ్మణపల్లి గ్రామం & గ్రామపంచాయతీ వద్దగల సర్వే నం.90 వద్ద 0.24గుంటలలో కొత్త బాయిలర్ షెడ్/ నిర్మాణాలతోపాటుగా స్థలం మరియు సరిహద్దులు: ఉత్తరం: వెంకీస్ వ్యవసాయ భూమి మరియు బోడ ఆనత యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: బొజ్జాపురి చంద్రశేఖర్ గుప్త యొక్క వ్యవసాయ భూమి, తూర్పు: పీర సత్తయ్య & పీర నర్సింహా యొక్క వ్యవసాయ భూమి, పడమర: సూరకంటి నర్సింహా రెడ్డి యొక్క వ్యవసాయ భూమి.

తేదీ: 04-12-2017, సం/- అధీకృత అధికారి
ప్రదేశం: సైనిక్‌పురి, సికింద్రాబాద్ కెనరా బ్యాంక్



బయ్యారంపై యంత్రాంగంలో కదలిక

కేంద్రమంత్రితో టీఆర్ఎస్ ఎంపీ పొంగులేటి భేటీ

- 'స్టీల్‌ప్లాంట్ ఉత్తిదే' అంటూ ఇటీవల 'నవతెలంగాణ' కథనం

నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో


బయ్యారం స్టీల్‌ప్లాంట్‌పై ప్రభుత్వ శ్రేణుల్లో కదలిక మొదలయ్యింది. ఖమ్మం జిల్లాలోని బయ్యారంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ బదులు హైదరాబాద్ పరిసరాల్లో ఉక్కు ఆధారిత యూనిట్‌ను కేంద్రం ప్రకటించనున్నట్టు ఇటీవల నవతెలంగాణ ఓ కథనం ప్రచురించింది. ఈ నేపథ్యంలో ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం కేంద్ర ఉక్కు, కర్మాగార శాఖ మంత్రి చౌదరీ బీరేందర్‌సింగ్‌ను ఢిల్లీలో కలిశారు. బయ్యారంలోనే స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఖమ్మం జిల్లా పాల్వంచలోని ఎన్ఎండీసీకి సంబంధించి 450 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్తు, నీరు తదితర మౌలిక వసతులతో ఈ స్థలం ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు ఉపయోగపడుతుందని వివరించారు. కేంద్రమంత్రితో సమావేశనంతరం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. గతంలో జరిగిన సమావేశంలో బయ్యారం స్టీల్‌ప్లాంట్‌పై స్పష్టత రాలేదని, అయితే తాజా భేటీలో ఫలవంతమైన చర్చలు జరిగాయని చెప్పారు. ఈ నెల 8న కేంద్రమంత్రి తెలంగాణ పర్యటనకు రానున్నారని, ఆ సమయంలో ఎన్ఎండీసీ స్థలాన్ని పరిశీలించి తక్షణమే నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి చౌదరి బీరేందర్‌సింగ్ హామీనిచ్చినట్టు పొంగులేటి చెప్పారు. ఎంపీతో కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు ఉన్నారు.

గొర్రె కాపర్ల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు : ఉడుత రవీందర్

నవతెలంగాణ-ఖమ్మం

రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల, మేకల పెంపకందారుల సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్‌లో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలంగాణ గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ హెచ్చరించారు. ఖమ్మంలోని పెవిలియన్ మైదానంలో జీఎంపీఎస్ రాష్ట్ర మహాసభల సందర్భంగా జరిగిన ముగింపు సభలో ఆయన మాట్లాడారు. గొర్రెల పంపిణీ పథకం పెంపకందారుల కంటే దళారులకే ఎక్కువ లాభం చేకూరుతోందని విమర్శించారు. ప్రకృతి సిద్ధ వనరులున్నప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జీవాలకు మేత, నీరు అందుబాటులో లేకుండా పోతోందన్నారు. అధికారులు అటవీ భూముల్లోకి గొర్రెలను రానివ్వకుండా ఆంక్షలు విధిస్తున్నట్టు వాపోయారు. ఇప్పటికైనా అటవీ, పశు సంవర్ధకశాఖ, పంచాయతీ రాజ్, రెవెన్యూ, ఉద్యానవన శాఖ అధికారులతో కో-ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. 559, 1016 జీవోలను పటిష్టంగా అమలు చేయాలని, జీవాలకు మేత వనరులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెలు అమ్ముకోవడానికి మార్కెట్ సౌకర్యం కల్పించాలని, గొర్రెల కాపర్లకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా రూ.6లక్షలకు పెంచాలన్నారు. డీడీలు తీసిన వారికి వెంటనే గొర్రెల పంపిణీ చేపట్టాలని, చనిపోతున్న గొర్రెలకు బీమా పరిహారం వెంటనే అందజేయాలని కోరారు. ఖాళీగా ఉన్న వెటర్నరీ డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలని తెలిపారు. 50ఏండ్లు నిండిన గొర్రెల కాపరులకు నెలకు రూ.3వేలు పింఛన్, ఉచిత గుర్తింపు కార్డులు ఇచ్చి సొసైటీ ఎన్నికలు నిర్వహించాలన్నారు. సభలు, సమావేశాలకు కంచ ఐలయ్య వెళ్లొచ్చని కోర్టు అనుమతిచ్చినా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి బహిరంగ సభకు రాకుండా అడ్డుకుని, అరెస్ట్ చేశారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.

జీఎంపీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె.నాగరాజు, ఉడుత రవీందర్


కె.నాగరాజు రవీందర్

జీఎంపీఎస్ అధ్యక్షులుగా కొంటి గొర్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఉడుత రవీందర్, ఉపాధ్యక్షులుగా దయ్యాల నరసింహ, సాదం రమేష్, లింగయ్య, రావుల జంగయ్య, మేకల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా బొల్లం అశోక్, బి.శ్రీనివాస్, మోతూరి కార్తీక్, వీరబోయిన రవి, బండారు వెంకటేశ్వర్లుతో పాటు 39మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా గోపాల్ కొనసాగుతారు.

ఎందుకీ మాటలు..?

- మూడు వేలకు మించి ఉద్యోగాలివ్వలేదు : ఎంపీ వినోద్‌కుమార్‌ను నిలదీసిన నిరుద్యోగి
- దాడి చేసేందుకు టీఆర్ఎస్ కార్యకర్తల యత్నం..

నవతెలంగాణ- కరీంనగర్ టౌన్

'ఎందుకీ మాటలు సార్.. మూడేండ్లలో ఇచ్చినవి మూడువేలకు మించి లేవు. అవి కూడా ఇంజినీరింగ్, వ్యవసాయ శాఖలో మాత్రమే. గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4లో భర్తీ చేస్తే వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి. ఉద్యోగాల కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నం' అని యోగి అనే నిరుద్యోగి మంగళవారం కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్‌ను ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీ ప్రసంగించారు. కోదండరామ్ మతిభ్రమించి 'కొలువుల కొట్లాట' కార్యక్రమం చేపట్టి అభాసుపాలవుతున్నారన్నారు. దానికి అక్కడే ఉన్న నిరుద్యోగి యోగి ఒక్కసారిగా లేచి నిలదీశాడు. ఎవరెవరికి, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశాడు. గ్యాడ్యుయేట్స్ జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. కంగుతిన్న ఎంపీ దాటవేసే ధోరణిలో.. 'ప్రతి నిరుద్యోగికీ ఉద్యోగాలివ్వలేం. వ్యవసాయం చేసుకుని బతకాలి' అని ఉచిత సలహా ఇచ్చారు. దాంతో సదరు నిరుద్యోగి మరింత ఆవేదనకు గురయ్యాడు. ఆరుగాలం కష్టపడిన రైతుల పంటలకు గిట్టుబాటు ధర కాదు కదా.. కనీసం మద్దతు ధర కూడా ఇవ్వడం లేదని, ఎందుకీ పనికిరాని మాటలు చెబుతున్నారని ఎదురు ప్రశ్నించాడు. దీంతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి నిరుద్యోగిని బెదిరిస్తూ హెచ్చరికలు జారీ చేశారు. టీఆర్ఎస్ కార్యకర్తలు నిరుద్యోగిపై దాడి చేసేందుకు యత్నించారు. పరస్పర వాగ్వివాదం మధ్య ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. చివరకు మీడియా ఉందని భావించిన ఎంపీ, గ్రంథాలయ చైర్మన్ కొంత వెనక్కి తగ్గారు.

ఎంపీగారూ న్యాయం చేయలేదు..!

కవిత ఎదుటే గల్ఫ్ బాధితుడి ఆత్మహత్యాయత్నం

- నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఘటన
- న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ఎంపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్



ఉపాధి కోసం ఏజెంట్‌ను ఆశ్రయిస్తే డబ్బులు తీసుకుని మోసం చేశాడని, డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నాడని నిజామాబాద్ ఎంపీ కవితకు విన్నవించినా న్యాయం జరగడం లేదని గల్ఫ్ బాధితుడు ఆమె ఎదుటే ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన మంగళవార

కొలువుల బలిదానం

తెలంగాణలో డిసెంబర్ 4వ తేదీ ఓ ప్రాముఖ్యతా.. ఓ ప్రత్యేకత సంతరించుకుంది. భగత్‌సింగ్ బలిదానం యువకులను ఉత్తేజపరిచింది. అందరినీ ఆకర్షించింది. ఆదర్శమైంది. భగత్‌సింగ్ బాట పట్టిన యువకులు నిజాం రాజు నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని భావించారు. అందుకు 1947 డిసెంబర్ నాలుగును ఎంచుకున్నారు. కింగ్‌కోఠిలో నిజాం కూర్చున్న కారుపై బాంబేసారు. వారే నారాయణరావు పవార్, జగదీష్ ఆర్య్యా, గుండయ్య. ఒకవేళ తాము ఉరికంబం ఎక్కితే, వీరమరణం పొందితే, లోకానికి తెలియాలని ముందురోజే ఆ ముగ్గురు మిత్రులూ ఫొటో తీయించుకున్నారు. పత్రికా కార్యాలయాలకు పంపారు. అదో చారిత్రక ఘట్టం. ఇప్పుడు నూతన రాష్ట్రమొచ్చింది. పాలనా తీరు మాత్రం మారలేదు. ప్రజాస్వామ్యం అపహాస్యమౌతున్నది. గొర్రెల మేకల సంఘం మహాసభలో మాట్లాడటానికి వెళ్లిన ప్రొఫెసర్ కంచ ఐలయ్యను ఖమ్మంలో ఖాకీలు కట్టడి చేశారు. కొలువుల కొట్లాటకు రాకుండా రహదారుల్ని ముట్టడిచేశారు. అడ్డుకున్నారు. నిరుద్యోగులను అరెస్టులు చేశారు. యాధృచ్ఛికంగానో కోర్టు కోరికవల్లనో పాలకుల పన్నాగం వల్లనో డిసెంబర్ 4న ఆంక్షలూ ఆకాంక్షల నడుమ కొలువుల కొట్లాట సభ సాగింది. నిరంతరం మండే నిరుద్యోగ కొలిమిని ఎవరు ఆర్పగలరు..?

బరిగీసి నిలబడి పాలకుల పంతం పట్టాలి. ఉపాధి కోసం ఉద్యమించాలి. నిరుద్యోగుల జీవితాలకు బంగారు బాట వేసినా, వారి భవిష్యత్‌కు సమాధి కట్టినా దాని బాధ్యత పాలకులదే. ప్రభుత్వమే తేల్చుకోవాలి తన పయనం ఎటువైపో ఆలోచించుకోవాలి.

కొలువుల కొట్లాటకు ప్రజాస్వామ్య పద్ధతిన అనుమతి కోరితే తిరస్కరించారు. చివరకు కోర్టు మెట్లెక్కిన తర్వాతే కొలువుల కొట్లాట సభకు అనుమతి వచ్చింది. సభ సజావుగా సాగకుండా చూడటం సాధ్యం కాలేదు. పాలకొచ్చి పిల్లి కూత మార్చినట్టు.. సభకు స్పందన లేదని ప్రతిస్పందించారు. సభ విజయం సాధించిందా లేదా అనేది ఎలా నిర్ణయించాలి? సభికులు ఎంతమంది వచ్చారు అనే దాననిబట్టి జయాపజయాలు నిర్ణయించలేము. టీఆర్ఎస్ ఫ్లీనరీ సందర్భంగా వరంగల్ బహిరంగ సభకు అనుకున్నంత మంది జనం రాలేదు. అన్నిరకాల ఏర్పాట్లు చేసినా ఎందుకు రాలేదు? ఏలికలకు తెలియంది కాదు. ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వాసం పలచబడింది. కానీ కొలువుల కొట్లాట విజయం సాధించింది. సభకు అనుమతి రావటం తొలి విజయం. నిరుద్యోగ సమస్యల పట్ల పాలక పార్టీ పెద్దలు స్పందించటం మలి విజయం. ఉద్యోగ నియామకాల పట్ల సంజాయిషీ ఇచ్చుకోవల్సి రావడమంటేనే సమస్య తీవ్రత గుర్తించడమని అర్థం. పట్టింపులకు పోకుండా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలి. నిరుద్యోగ సమస్యకు నీళ్లొదిలితే పాలకుల మనుగడ ప్రశ్నార్థకమే.



నీళ్లూ నిధులూ నియామకాల నినాదాలతో తెలంగాణ తెచ్చుకున్నాం. రాష్ట్ర సాధనలో నిరుద్యోగులూ విద్యార్థులూ విజృంభించారు. విశ్వవిద్యాలయాలు పోరాట కేంద్రాలుగా మారాయి. రాష్ట్రమొచ్చింది. ఉద్యమపార్టీకి ఊపిరిపోసి ఓట్లేసి అధికారం అప్పగించారు. కొలువులు రాక నిరుద్యోగులు నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు. ఒకప్పుడు రాష్ట్రం కోసం ప్రాణాలు బలిదానం చేసిన యువత, నేడు కొలువుల కోసం ఆత్మహత్య చేసుకుంటున్నారు. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ సర్వే రిపోర్టు ప్రకారం రాష్ట్రంలో 15-29 ఏండ్ల వయస్సుగల ప్రతి వెయ్యిమందిలో 659 మంది పనికోసం సిద్ధపడుతున్నారు. అందరికీ ఉపాధి అందడం లేదు. నిరుద్యోగ సైన్యం పెరుగుతోంది. తెలంగాణలో 8.44శాతం నిరుద్యోగం ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 18.4శాతం ఉంది. ఉద్యోగుల విభజన కాగానే పోస్టుల భర్తీ చేస్తామన్నారు. 1.08 లక్షలు ఖాళీలున్నట్టుగా ప్రకటించారు. నియామకాలు ఎలా జరపాలి అనేదానికి కమిటీ వేసి కాలయాపన చేశారు. చివరకు టీఎస్‌పీఎస్‌సీ ఏర్పాటు చేశారు. ఆర్థికశాఖ అన్నిటికీ అనుమతినివ్వలేదు. కొన్నిటికి మాత్రమే అనుమతినిచ్చారు. వీటిలో కొన్నిటికి నోటిఫికేషన్స్ ఇచ్చారు. ఆదిలోనే హంసపాదులా ముందు న్యాయనిపుణుల సలహాలు తీసుకోకపోవడం వలన వివాదాస్పదం అయ్యాయా? లేక సర్కారే వివాదాస్పదం చేసిందా అనేది ఏలికలకే తెలియాలి. ప్రభుత్వ ఉద్యోగాలు రెండు లక్షలకు పైగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఈకాలంలో కొన్ని ఖాళీలు పెరిగాయని ఏలికలు చెబుతున్నారు. సర్కార్ సందుగలో ఎన్ని కొలువులున్నాయో శ్వేతపత్రం ప్రకటిస్తేనే అసలు సంగతి అర్థమవుతుంది.

ప్రభుత్వం ప్రాజెక్టులకు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి పథకాలకు కాలవ్యవధి లక్ష్యంగా నిర్ణయించింది. ఉద్యోగుల నియామకాల్లో కాలవ్యవధి నిర్దేశించుకొని నియామకాలు చేపట్టాలనడంలో ఎవరికీ అభ్యంతరం అవసరం లేదు. లేకుంటే పాలకులకు ఖాళీలను భర్తీ చేయాలనే చిత్తశుద్ధి కొరవడినట్టు భావించాల్సి వస్తుంది. నిరుద్యోగులలో అపార్థాలూ అనర్థాలూ పెరుగుతాయి. అలజడులూ ఆందోళనలూ మొదలవుతాయి. ఈ పరిస్థితికి పాలకులదే బాధ్యతన్నది మరువరాదు. వెంటనే ఖాళీలను భర్తీచేయాలి. ప్రభుత్వ ప్రయివేటు రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే విధానాలను చేపట్టాలి. అది సాధ్యం కాకపోతే ప్రత్యామ్నాయంగా నిరుద్యోగభృతి కల్పించి ఆదుకోవాలి.

ప్రభుత్వం పని కల్పించే బాధ్యత నుండి తప్పుకుంటే నిరుద్యోగులు తెగబడి కలబడాలి. అంతేకానీ నిండు నూరేండ్ల జీవితాన్ని బలిపెట్టుకోవద్దు. నిరుద్యోగ రాచపుండుకు కారణమైన వ్యవస్థను భూస్థాపితం చేయాలి. బరిగీసి నిలబడి పాలకుల పంతం పట్టాలి. ఉపాధి కోసం ఉద్యమించాలి. నిరుద్యోగుల జీవితాలకు బంగారు బాట వేసినా, వారి భవిష్యత్‌కు సమాధి కట్టినా దాని బాధ్యత పాలకులదే. ప్రభుత్వమే తేల్చుకోవాలి తన పయనం ఎటువైపో ఆలోచించుకోవాలి.

సంపాదకీయం

ఉద్యోగ కల్పన వద్దు, అబద్ధాలూ ఎదురుప్రశ్నలూ ముద్దు



ఎన్ వేణుగోపాల్

యుద్ధంలో మొదట మరణించేది సత్యం అని ఒక నానుడి ఉంది. అంటే యుద్ధంలోని ఇరుపక్షాల చర్యల వల్ల సత్యం సహజంగా మరణిస్తుందని కాదు. ఒక పక్షం చేతిలో మితిమీరిన అధికారమూ అహంకారమూ ఉన్నప్పుడు అది సత్యాన్ని సహజంగా మరణించనివ్వదు, బలప్రయోగంతో హత్య చేయడానికి ప్రయత్నిస్తుంది. సత్యాన్ని హత్య చేసి అసత్యాన్నే సత్యంగా ఊరేగిస్తుంది. ఊరేగుతున్నది సత్యం కాదని వాస్తవం చెప్పబోయినవాళ్ల మీద ద్రోహులు, అబద్ధాలకోర్లు, స్వప్రయోజనపరులు అని బురద జల్లుతుంది. ప్రపంచ చరిత్రలో ఎన్నోసార్లు కనబడిన ఈ దృశ్యం ఇవాళ తెలంగాణలో నిరుద్యోగ సమస్య మీద మరొకసారి ఆవిష్కృతమవుతున్నది.

అన్ని ప్రచార సాధనాలనూ గుప్పిట్లో పట్టుకుని గుత్తాధికారం నెరపుతున్న తెలంగాణ ప్రభుత్వమూ, దాని తరపున వందిమాగధులూ, భజన బృందాలూ అసలు సమస్యను పక్కనపెట్టి, దాన్ని తక్కువచేసి చూపుతూ, అసలు సమస్యే లేదన్నట్టు నటిస్తూ సమస్య లేవనెత్తేవారిమీద విరుచుకుపడుతున్నారు. ఈ క్రమంలో వాళ్లు చేస్తున్న ప్రచారాలన్నిటినీ వాదన కోసం అంగీకరిద్దాం. కొలువుల కొట్లాట సభ పెట్టినవాళ్లు తమ కొలువుల కోసమే పెట్టారనుకుందాం. వాళ్లందరూ రాజకీయ నిరుద్యోగులే అందాం. ఆ సభ ఫ్లాప్ షో అయిందని కూడ ఒప్పుకుందాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి వ్యతిరేకంగా, ఆ ఉద్యమ నాయకత్వానికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ పాలకులు కూడ సరిగ్గా ఇటువంటి వాదనలే చేస్తుండేవారని అవసరం కొద్దీ మరచిపోదాం. కాని అసలు తెలంగాణలో నిరుద్యోగ సమస్య ఉందా లేదా? ఉంటే ఎంత ఉంది? ఈ మూడున్నరేండ్లలో ఎంత పరిష్కారమయింది? పాలకులు వాగ్దానం చేసినంత పరిష్కారమయిందా లేదా? వాగ్దానం చేసినంత పరిష్కారం కాకపోతే కారణమేమిటి? అసలు జవాబు చెప్పవలసిన ప్రశ్నలివి. కాని పాలకులు ఈ అసలు ప్రశ్నల్ని ముందుకు రానివ్వదలచుకోలేదు. వచ్చిన ప్రశ్నను అణచివేసి ప్రశ్నే లేదని అనదలచుకున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రంలో జటిలంగా ఉన్న నిరుద్యోగ సమస్యను గుర్తించి ప్రభుత్వోద్యోగాల ఖాళీలు నింపడం, ప్రయివేట్ రంగంతో చర్చలలో ఉద్యోగకల్పనను ప్రధానాంశం చేయడం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి బహుముఖ పరిష్కారాలను చేపడితే తప్ప ఈ సమస్య తగ్గదు. అది తగ్గనంతవరకూ కొలువుల కోసం కొట్లాటలూ తప్పవు. అబద్ధాలూ ఎదురుసవాళ్లూ నిర్భంధాలూ నిందలూ సమస్యను మూసిపెట్టజాలవు.

అసలు ప్రశ్నలకు జవాబులు చెప్పకుండా దాటవేయడం, ప్రశ్నించినవారి మీద దాడి చేయడం ఒక ఎత్తుగడ అయితే, తెలంగాణలో ప్రభుత్వ పక్షం మరొక కొత్త ఎత్తుగడ కూడ నేర్చుకున్నది. దాన్ని ఒక కళగా అభివృద్ధి చేస్తున్నది. అది నిరంతర అబద్ధ రచన, ఎదురుప్రశ్నల కల్పన. జవాబు చెపుతున్నట్టే కనిపిస్తూ అబద్ధాలు చెప్పడం, అనవసర, అసంబద్ధ విషయాలు చెప్పడం, ఒక ప్రశ్న అడిగితే మరొక జవాబు చెప్పడం. ప్రశ్న అడిగినవారినే ఎదురు ప్రశ్న అడగడం. ప్రశ్న అడిగినవారి వ్యక్తిత్వ హననానికి పూనుకుని, బట్టకాల్చి మీద వేయడం, బురదజల్లడం. ఆ రణగొణ ధ్వనిలో అసలు ప్రశ్నలు వినబడకుండా చేశానని ఆత్మసంతృప్తి చెందడం.

ప్రభుత్వోద్యోగాలలో ఖాళీలు ఎందుకు నింపడం లేదు అనే న్యాయమైన ప్రశ్న ఒకటి గత మూడున్నరేండ్లుగా పదేపదే వస్తున్నది. అది ఊరికే ప్రశ్నకోసం ప్రశ్నగా కూడ కాదు, ఉద్యమ కాలంలో తెలంగాణ వాసులకు రావలసిన ఉద్యోగాల గురించి తెలంగాణ రాష్ట్ర సమితితో సహా ఉద్యమ నాయకులందరూ చెప్పిన అంకెను ఉటంకిస్తున్నది. ఒకవేళ ఆ అంకె ఉద్యమ కాలపు అతిశయోక్తి అనుకుంటే, తెలంగాణ ఏర్పడిన తర్వాత, 2014 నవంబర్ 24న శాసనసభా వేదిక మీద ముఖ్యమంత్రి చేసిన వాగ్దానం ఉంది గదా అని ఆ ప్రశ్న గుర్తు చేస్తున్నది. "రానున్న రెండు సంవత్సరాలలో 1,07,744 ప్రభుత్వోద్యోగాల ఖాళీలు నింపుతాము" అని ముఖ్యమంత్రి ఆరోజు అన్నారు. ఆ మాట అని మూడు సంవత్సరాలు గడిచాయి. స్వయంగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారిక ప్రకటన ప్రకారమే కమిషన్ ద్వారా జరిగిన నియామకాలు 5,932. ఇవి కాక స్వతంత్రంగా వివిధ కార్పొరేషన్లలో జరిగిన నియామకాలు 19,633 (విద్యుత్ 2,681, పోలీసు 10,499, సింగరేణి 6,453). అలాగే సర్వీస్ కమిషన్ ద్వారా మరొక 23,701 ఉద్యోగాలు, కార్పొరేషన్ల ద్వారా మరొక 25,000 ఉద్యోగాలు నింపే అవకాశం ఉంది. కాని అవి ఎప్పటికి నింపుతారో తెలియదు. నింపబోయే ఉద్యోగాల గురించి మాట్లాడడమంటే బర్రెను చెరువులో నిలబెట్టి దాని కొమ్ములు చూపి ఎన్ని పాలిస్తుందో అంచనాలు వేసి అమ్మజూపడమే అవుతుంది. చెరువులో మునిగి ఉన్నప్పుడు అది అసలు బర్రెనేనా మరొకటా కూడ చెప్పడానికి వీలు లేదు. కనుక నికరంగా వచ్చిన ఉద్యోగాల సంగతే మాట్లాడుకోవాలి. వాగ్దానంలో ఇచ్చిన గడువు దాటిన ఏడాది తర్వాత, వాగ్దానం చేసిన ఒక లక్షా ఏడు వేల ఉద్యోగాలకు గాను కల్పించినవి ఇరవై నాలుగు వేల ఉద్యోగాలు మాత్రమే. అంటే వాగ్దానంలో పావు వంతు కూడ నెరవేర లేదు. అసలు ఈ ప్రభుత్వ ప్రకటనల్లోని అంకెలను ఎంత నమ్మవచ్చునో కూడ అనుమానాస్పదమే.

ఒకవైపు లక్షలాది విద్యాధిక నిరుద్యోగులు, గ్రామీణ నిరుద్యోగులు, ప్రచ్ఛన్న నిరుద్యోగులు ఉండగా, కనీసం విద్యాధిక నిరుద్యోగుల్లో అతి చిన్న భాగానికి ఉపశమనం కలిగించగల ప్రభుత్వోద్యోగాలను నింపడానికి, తామే ఇదివరకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవడానికి పాలకులు కనీస ప్రయత్నాలు చేయడం లేదనేది కఠోర వాస్తవం. ఈ కఠోర వాస్తవాన్ని అంగీకరించి, పరిష్కరించడానికి ఏ ప్రయత్నాలు చేస్తున్నామో, పరిష్కరించాలనే తమ చిత్తశుద్ధి తమ పనుల్లో ఎంతవరకు ప్రతిఫలిస్తున్నదో ప్రభుత్వం చెప్పుకోవలసి ఉంటుంది. కాని, ప్రభుత్వ పెద్దలు ఆ వాస్తవ సమాచారం మీద కేంద్రీకరించే బదులు ఎదురు ప్రశ్నలు వేయడం మీద, అబద్ధాలు సృష్టించడం మీద ఎక్కువ పని చేస్తున్నారు. తానె తందానా అనే భజనపరులు అంతకన్న ఎక్కువగా ఆ ఎదురు ప్రశ్నలనూ అబద్ధాలనూ పునరుక్తం చేస్తున్నారు. అందరూ ప్రభుత్వోద్యోగాలు కోరుకుంటే ఎలా అని ఎదురు ప్రశ్నిస్తున్నారు. అందరూ ప్రభుత్వోద్యోగాలేమీ కోరుకోవడం లేదు. ఉన్న ప్రభుత్వోద్యోగాల ఖాళీలను, ప్రభుత్వమే అంగీకరించిన ఖాళీలను నింపమని కోరుతున్నారు. ఇప్పటికే ఉన్న ఖాళీలను ఎందుకు నింపడం లేదని ప్రశ్నిస్తుంటే, ఏడాదికి పది వేల ప్రభుత్వోద్యోగాలే ఖాళీ అవుతాయనీ, వాటిని ఎందరికి సర్దుతామనీ ఎదురుప్రశ్న వేస్తున్నారు. నిజానికిక్కడ సమస్య పదవీ విరమణ వల్ల ఖాళీ అవుతున్న ప్రభుత్వోద్యోగాల సంఖ్య మాత్రమే కాదు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు దక్కవలసి, ఇతర ప్రాంతీయులు కొల్లగొట్టారని చెప్పుకున్న ఉద్యోగాలలో ఎన్ని రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు వచ్చాయి? కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వంటి తప్పుడు పద్ధతులను రద్దు చేస్తామని చేసిన వాగ్దానాన్ని అమలు చేస్తే ఎన్ని ఉద్యోగాలు వస్తాయి? రాష్ట్ర పునర్నిర్మాణ ప్రయత్నాల వల్ల, కొత్త పథకాల వల్ల, జిల్లాల విభజన వల్ల ఎన్ని ఉద్యోగాలు వస్తాయి? ఉమ్మడి రాష్ట్రంలో నిరాదరణకు గురైన, ఉద్యోగ కల్పన మీద నిషేధం విధించిన రంగాల మీద శ్రద్ధ పెడితే ఎన్ని ఉద్యోగాలు వస్తాయి? ఉమ్మడి రాష్ట్ర పాలకులు ఉద్దేశపూర్వకంగా మూసివేశారని, తెలంగాణ ఇతర రాష్ట్రాలలో నిరుద్యోగం ఎక్కువగా ఉంది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకుల ఉద్యోగకల్పన చాల తక్కువగా ఉంది అని వాదన కోసం అంగీకరిద్దాం. కాని వారు తొడ కోసుకున్నారని, తెలంగాణ మెడ కోసుకోవలసిందేనా? అసలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలలో కీలకమైనదే నియామకాల సమస్య అయినప్పుడు, స్వరాష్ట్రం ఏర్పడితే తమ కొలువులు తమకు దక్కుతాయనే విశ్వాసం తోనే లక్షలాది నిరుద్యోగ యువకులు, విద్యార్థులు ఉద్యమంలో పాల్గొన్నప్పుడు, ఆ ఉద్యమ కెరటాల నురుగు మీద అధికారానికి వచ్చిన ప్రభుత్వం పాత ప్రభుత్వాలతో, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలతో పోల్చి చూపి తన ఘనత చెప్పుకోవడం హాస్యాస్పదం.

ప్రభుత్వమూ వందిమాగధులూ ఈ విషయంలో కల్పిస్తున్న అబద్ధాలలో మరొక ముఖ్యమైనది ఎన్నో లక్షల ప్రయివేట్ ఉద్యోగాలు వచ్చాయనే కాకి లెక్క. ఉద్యోగ కల్పన పునాదిగా ప్రయివేట్ పారిశ్రామిక, వ్యాపార రంగాలను ఆకర్షించడం, తద్వారా తాను కల్పించగలిగిన ఉద్యోగాల కన్న ఎక్కువ ఉద్యోగావకాశాలను కల్పించడం కచ్చితంగా ప్రభుత్వ బాధ్యతే. అది జరిగి ఉంటే ఆ కీర్తి పొందే అర్హత ప్రభుత్వానికే ఉంటుంది. కాని అది జరిగిందా అనేది అసలు ప్రశ్న. ఎప్పుడైనా ప్రయివేట్ పరిశ్రమలను, వ్యాపారాలను ఆహ్వానించేటప్పుడు ప్రభుత్వాలకు ఉద్యోగ కల్పన, పన్ను ఆదాయం, ఆర్థిక కార్యకలాపాల విస్తరణ ద్వారా ఆర్థిక వ్యవస్థకు పుష్టి చేకూరడం, మౌలిక సౌకర్యాలు పెరిగి ఇతర పరిశ్రమలూ వ్యాపారాలూ రావడానికి అవకాశం ఏర్పడడం అనే కోణాలు ఉంటాయి. తమకు చౌక వనరులు దొరకడం, చౌక శ్రమశక్తి దొరకడం, లాభాల రేటు పెరగడం, అవసరమైన వనరులు సమకూరడం వంటి కోణాలను ఆ పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు చూస్తారు. ఈ మూడున్నర సంవత్సరాలలో పచ్చాయని చెప్పుకుంటున్న పరిశ్రమలూ వ్యాపారాలూ అన్నీ కూడ పారిశ్రామిక, వ్యాపారవేత్తల కోణాలకే ప్రాధాన్యతనిచ్చాయి. ప్రభుత్వం తన కోణాల మీద పట్టు పట్టినట్టు ఎక్కడా కనబడలేదు. ఉద్యోగ కల్పన ప్రాధాన్యతాంశమే కాలేదు. పన్ను మినహాయింపుల ద్వారా ప్రభుత్వమే తన ఆదాయాన్ని వదులుకోవడానికి సిద్ధపడింది. అంటే జరిగిన పారిశ్రామికీకరణ, వ్యాపారాభివృద్ధి ఏమన్నా ఉన్నా కూడ అవి స్థానిక నిరుద్యోగ సమస్యను తీర్చడం మీద దృష్టి పెట్టలేదు. పైగా అదే సమయంలో కనీసం అరడజను పెద్ద, మధ్యతరహా పరిశ్రమలు, వందలాది చిన్న పరిశ్రమలు మూతపడి కొత్త నిరుద్యోగులు తయారయ్యారు. అయినా, ఇన్ని లక్షల ఉద్యోగాలు. అన్ని లక్షల ఉద్యోగాలు అని ప్రభుత్వం ధైర్యంగా అబద్ధాలు చెపుతున్నది. తప్పిజారి ఆ అబద్ధాలలో కొంత నిజం ఉన్నప్పటికీ, ప్రయివేట్ ఉద్యోగం అనేది భద్రత ఉన్న ఉద్యోగం కాదు, ఎప్పుడు ఊడిపోతుందో తెలియనిది గనుక నిత్య నిరుద్యోగం వంటిదే. ఆ ప్రయివేట్ ఉద్యోగాలు కూడ వచ్చిన రంగాలను బట్టి చూస్తే అవి తెలంగాణలోని నిరుద్యోగులకన్న తెలంగాణేతరులకే ఎక్కువగా వచ్చి ఉండడానికి అవకాశం ఉంది.

ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రంలో జటిలంగా ఉన్న నిరుద్యోగ సమస్యను గుర్తించి ప్రభుత్వోద్యోగాల ఖాళీలు నింపడం, ప్రయివేట్ రంగంతో చర్చలలో ఉద్యోగకల్పనను ప్రధానాంశం చేయడం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి బహుముఖ పరిష్కారాలను చేపడితే తప్ప ఈ సమస్య తగ్గదు. అది తగ్గనంతవరకూ కొలువుల కోసం కొట్లాటలూ తప్పవు. అబద్ధాలూ ఎదురుసవాళ్లూ నిర్భంధాలూ నిందలూ సమస్యను మూసిపెట్టజాలవు.

సెల్: 9848577028



ఎం. విప్లవకుమార్


ఓయూపై ఎందుకీ ఉక్కుపాదం?

తెలంగాణ వస్తే వస్తయనుకున్న కొలువుల నోటిఫికేషన్లు రాక.. కోచింగ్‌ల భారం భరించలేక.. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిళ్లు తాళలేక... డీఎస్సీ కోసం ఎదురు చూస్తూ ఓయూలో పీజీ చేస్తున్న మురళి నిరాశతో తాను ఉంటున్న మానేరు హాస్టల్ గదిలోనే ఆత్మహత్య చేసుకున్నాడు. ఉరితాడుకు వేలాడుతున్న మురళిని చూసిన ఓయూ విద్యార్థులు ఆగ్రహంతో ఆందోళనకు దిగారు. న్యాయం చేసేంత వరకూ మృతదేహాన్ని కదలనివ్వబోమని కూర్చున్నారు. అంతే తెల్లారేలోపే ఉద్యమగడ్డ నెత్తురోడింది.

రాష్ట్రం కొత్తది. యూనివర్సిటీ మాత్రం పాతదే. పోలీసు యంత్రాంగం కొత్తది. పోకడ మాత్రం పాతదే. తెలంగాణ ఉద్యమ సందర్భంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంత కర్కశంగా ప్రవర్తించిందో అంతకన్నా ఘోరంగా తెలంగాణ సర్కారు ఓయూని హింసిస్తున్నది. నిరంకుశంగా వ్యవహరించడంలో గత ప్రభుత్వాల కంటే తెలంగాణ ప్రభుత్వం రెండు ఆకులు ఎక్కువే చదివిందని తేటతెల్లమవుతున్నది. హంతకముఠాలకు ఆశ్రయమిచ్చి అభ్యర్థులుగా టికెట్లు ఇచ్చి అందలాలు ఎక్కించి వారితో రాజకీయ రక్షణ పొందుతున్నవాళ్లు అగ్గిరవ్వల్లాంటి ఉస్మానియా విద్యార్థి ఉద్యమకారుల మీద ఉక్కుపాదం మోపుతున్నారు ఎందుకు? తమ నెత్తుటి దారులమీద తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన ఓయూపై నేడు పోలీసు ఇనుపడెక్కల సప్పుడెందుకు? తెలంగాణలో ఈ మూడున్నరేండ్ల కాలంలో దొరల అరాచకత్వం, అహంభావం మళ్లీ రెక్కలు విచ్చుకున్నది. నియంతృత్వపోకడలు నిత్యకృత్య మయ్యాయి. ఉమ్మడిరాష్ట్రంలో తెలంగాణ వస్తే కొలువులొస్తాయని ఆత్మహత్య చేసుకుంటే, స్వరాష్ట్రంలో మాత్రం ఉద్యోగాలు రావటం లేదు మొర్రో అని జరుగుతున్న ఈ ఆత్మహత్యల పరంపర చూస్తే భావి తెలంగాణ గురించి భయం కలుగుతున్నది. ఉస్మానియా యూనివర్సిటీలో ఫ్యూడలిజం పురులువిప్పి బుసలుగొడుతున్న తీరును చూస్తే ఒళ్లు గగుర్పొడుస్తున్నది. వందేండ్ల చరిత్ర కలిగిన ఓయూ విద్యార్థుల పట్ల ఏలికలు ఎంతో ప్రేమగా ఉండాలి. వారి త్యాగ చరిత్రకు విలువనిచ్చి మేధస్సును గౌరవించి మసులుకోవాలి. ఏడాది నార్దానికి ఒక్కనాడైనా విశ్వవిద్యాలయ విద్యార్థులను పిలిపిచ్చుకుని నూతన ఆకాంక్షలు, అభిప్రాయాలు, భిన్న దృక్పథాలు తీరుతెన్నుల గురించి మాట్లాడితే తప్పేముంది. గద్దెమీద కూర్చున్నవారి కంటే మలిదశ ఉద్యమకాలమంతా ఇంటర్ నుంచి యూనివర్సిటీ వరకు ఏండ్లతరబడి పోరాడినవారు ఎక్కువ కేసులు, జైళ్లు అనుభవించి ఏ స్వార్థం లేని నిఖార్సయిన ఉద్యమవీరులు ఓయూలో ఉన్నారన్న విషయాన్ని మర్చిపోరాదు.

రాష్ట్ర సాధన తర్వాత ఉద్యమపార్టీ ఉద్యమ ద్రోహులకు అడ్డాగా ఏవిధంగా మారిందో తెలంగాణ సమాజానికి విప్పిచెప్పే ప్రయత్నంచేసింది ఓయూ. 'తెలంగాణ అంటే హైదరాబాద్ నుంచి తన్ని తరిమేస్తాం. తెలంగాణ లేదు గిలంగాణ లేదు' అంటూ వందలాది మంది ప్రాణాలు కోల్పోవటానికి కారణమైన వారిని, విద్యార్థులను రాళ్లతో కొట్టించిన వారిని తమతో చేర్చుకుని మంత్రిపదవులు కట్టబెట్టడాన్ని ఓయూ ప్రశ్నించింది. ఈ క్రమంలోనే ఓయూ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్రపతి హాజరైన సభలో ముఖ్యమంత్రి మాట్లాడితే ఖబడ్దార్ అనే పరిస్థితిని విద్యార్థులు సృష్టించారు. సీఎం డౌన్ డౌన్' అంటూ నినదించారు. ప్రభావశీలమైన నేతగా ప్రచారంగావింపబడ్డ సీఎం కేసీఆర్ మాట్లాడకుండానే వెనుదిరగటాన్ని విద్యార్థుల విజయంగా తెలంగాణ గడ్డ చర్చించుకుంది. జాతీయ మీడియా సైతం ప్రధానంగా ప్రస్తావించింది. ఇలాంటి ఘటనల పరంపర మూలంగానే తెలంగాణ దొర గడి ఓయూపై కక్షగట్టింది. ఫ్యూడల్ పాలకులకు ప్రశ్నిస్తే సహించలేని తనం, ఎదిరింపును భరించలేని గుణం ఉంటుంది. తమను ఎదిరించినవారిని అనుమానించి, అవమానించి, అణచివేసి, తిట్టి, కొట్టి, చంపడం ఫ్యూడలిజం సహజ లక్షణం. తమను కాదన్నవారిపై పగ సాధించే ప్రక్రియే పనిగా పెట్టుకుంటున్నది. అప్రజాస్వామికంగా వ్యవహ రించడమే కాకుండా ఆ లక్షణాలను తమ వందిమాగధుల్లో సైతం పెంపొందిస్తున్నది. ప్రజలు ఓపిక పడుతున్నకొద్దీ దాని విశ్వరూపం ప్రదర్శి స్తున్నది. పాలకుల మోసాలను పసిగడుతూ.. దురాగతాలను ఎండ గడుతూ... ప్రశ్నలకు పదునుపెడుతూ... ఎప్పటిలాగే ప్రజలను చైతన్య పరుస్తూ తిరుగుబాటుబావుటా ఎగురవేస్తున్నందుకే ఉస్మానియా యూనివర్సిటీపై తెలంగాణ దొర పగబట్టిండు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ మానవ హక్కులను ఉల్లంఘిస్తూ యూనివర్సిటీని యుద్ధక్షేత్రంగా మలిచి విద్యార్థులపై విరుచుకుపడిన తీరు విద్యావ్యవస్థకే కాదు యావత్ తెలంగాణ సమాజానికే ప్రమాదం. **సెల్: 9030546896**

నిరుద్యోగంతో సామాజిక అలజడి



డాక్టర్ చుక్కా రామయ్య

నేడు తెలంగాణను కుదిపేస్తోన్న సమస్య నిరుద్యోగం. ఉన్నత విద్య పూర్తి చేసుకొని డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్న విద్యార్థులకు ఉపాధి కరువైంది. దీంతో యువత దిక్కుతోచని పరిస్థితుల్లో పడింది. ఇది హఠాత్తుగా వచ్చిన సమస్యేమీ కాదు. అయితే నీళ్ళు, నిధులు, ఉద్యోగాల సాధనే ఏకైక లక్ష్యంగా తెలంగాణ ప్రజలు కదన రంగంలోకి దూకి కేంద్రంతో కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారు. చదువుకున్న ప్రతీ యువకుడూ తనకు ఏదో ఒక కొలువు దొరుకుతుందని, తమ కుటుంబం సంతోషంగా ఉంటుందని కలలు గన్నాడు. ప్రభుత్వం ఆనాడు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని ఎవ్వరూ మరిచిపోలేదు. ఇప్పటికీ సామాజిక విప్లవాత్మకమైన మార్పుల కోసమే తెలంగాణ యువతరమంతా ఉత్కంఠతో ఎదురుచూస్తోంది. ఇప్పటికే మూడేండ్లు గడిచిపోయాయి. సగం ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేకపోవడంతో యువతలో అలజడి మొదలైంది. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని పాలకులు రోజుకో ప్రకటన చేస్తున్నప్పటికీ యువతరం ముఖాల్లో మాత్రం వెలుగు కరవవుతోంది. ఈ నిరుద్యోగ సమస్య కేవలం యువతరాన్నే కాదు.. పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల భవిష్యత్తును తీవ్ర ప్రశ్నార్థకం చేస్తోంది. తద్వారా ఇదో పౌర సమాజ సమస్యగా తీవ్ర రూపం దాలుస్తోంది. నైపుణ్యం కల్గిన యువతకు ఉపాధి లేనప్పుడు వారి నైపుణ్యం ఆర్థిక పురోభివృద్ధికి ఉపయోగపడకపోవడమే కాకుండా సామాజిక అలజడికి కారణమవుతుంది. ఫలితంగా సామాజిక

హాస్యం... మనసును ఉత్తేజ పరిచేది. ఒత్తిడిని మరిపించి మనిషిని కాస్త కుదుట పరిచేది. కానీ నేడు హాస్యం అనే పదానికే అర్థం మార్చేస్తున్నారు. వెగటుపుట్టిస్తున్నారు. హాస్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. కామెడీ పేరుతో కుళ్ళు జోకులు, వెకిలి మాటలు. స్త్రీ శరీరం, రంగుపై జుగుప్సాకరమైన డైలాగులు. పిల్లలు, అనాథలు, ట్రాన్స్‌జెండర్స్ వారి స్కిట్‌లకు బలి పశువులు. కొన్ని ఛానల్స్, జడ్జ్‌లు, యాంకర్లు, ఆర్టిస్టులు అందరూ కలిసి హాస్యం పేరిట చెత్త కార్యక్రమాన్ని జనంలోకి వదులుతున్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారు. మానవ సంబంధాల్ని అవహేళన చేస్తున్నారు. ఇటీవల ఓ కామెడీ షోలో అనాథపిల్లల్ని అవహేళన చేస్తూ డైలాగులు ఉన్నాయి. దాంతో తమను, తమ తల్లిదండ్రులను అవమానించారని కొందరు అనాథ పిల్లలు కేసుపెట్టారు. ఈ నేపథ్యంలో మహిళల, పిల్లల మనోభావాలను దెబ్బతీస్తున్న అలాంటి కామెడీ షోల అసలు రంగు గురించి ...



హాస్యం కాదు అపహాస్యం



పూర్తిగా నిషేధించాలి

ఇలాంటి షోలను పూర్తిగా నిషేధించాలి. ఒక్క కామెడీ షోలే కాదు కొన్ని ప్రోగ్రామ్స్ ద్వారా పిల్లల హక్కులను కాలరాస్తున్నారు. 'టాలెంట్‌ను బయటకు తీసుకొస్తున్నాం' అని చెప్పుకుంటూ వారి వయసుకు మించి భావాలను వ్యక్తపరచాల్సిందిగా పిల్లల్ని ఇబ్బంది పెడుతున్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు పోతున్న నేటి తరుణంలో స్త్రీని ఈ విధంగా కించపరచడం వల్ల ఈ సమాజానికి కార్పొరేట్ మీడియా ఏం చెప్పదలుచుకుంది. సెన్సార్ సినిమాలకే కాదు, టీవీకి కూడా ఏర్పాటు చేయాలి. సమాజానికి ఉపయోగపడే ప్రోగ్రామ్స్ మాత్రమే టీవీల్లో వచ్చే విధంగా చూడాలి.

- మల్లు లక్ష్మి, విద్యా రాష్ట్ర కార్యదర్శి



బంధాలను భ్రష్టు పట్టిస్తున్నారు

కచ్చితంగా చెప్పాలంటే పురుషాధిక్యతను పెంచిపోషిస్తున్న షోలు ఇవి. లైంగిక హింసను ప్రోత్సహిస్తున్నాయి. పురుషులకు స్త్రీ వేషధారణ వేసి అపహాస్యం చేస్తున్నారు. లైంగిక సంబంధాల గురించి అసభ్యంగా, వెకిలిగా మాట్లాడుతున్నారు. వ్యక్తిగత బంధాలను, వాటిలోని మాధుర్యాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు. మొత్తం మీద చెప్పాలంటే ఈ షోలు స్త్రీల హక్కుల మీద దాడి చేస్తున్నాయి. సమానత్వం కోసం, హక్కుల కోసం స్త్రీలు చేస్తున్న పోరాటాలను వెక్కిరిస్తున్నారు. గృహహింసను నేరుగా ప్రోత్సహిస్తున్నారు. చట్టాలను ఉల్లంఘిస్తున్నారు.

సభ్య సమాజంలో, నాగరిక సమాజంలో ఏ ధోరణులైతే ఉండకూడదో వాటిని ఈ షోల ద్వారా ప్రోత్సహిస్తున్నారు. వాటిని మనం వ్యతిరేకించాలి.

- దేవి, సామాజిక కార్యకర్త



హాస్యాన్ని వికృతం చేస్తున్నారు

ఈ ప్రోగ్రామ్స్‌లో జెండర్ సెన్సిటివిటీ లేకుండా చూపిస్తున్నారు. అందరికీ వినోదం కావాలి. కానీ వినోదం పేరుతో వికృతమైన హాస్యాన్ని చూపిస్తున్నారు. మనుషులను కించపరుస్తున్నారు. పిల్లల్ని, మహిళల్ని, దళితుల్ని, ట్రాన్స్‌జెండర్స్... ఇలా అణగారిన వర్గాలను సరుకుగా వినియోగించుకుంటున్నారు. లాభాలే వారికి కావాలి. లాభం రావాలంటే రేటింగ్ కావాలి. ప్రస్తుతం ప్రజలకు వినోదం కోసం మరో ప్రత్యామ్నాయం లేదు. దాంతో అనివార్యంగా ఇలాంటి షోలకు అలవాటు పడుతున్నారు. వీటికి వ్యతిరేకంగా ఇప్పుడే పోరాటం మొదలయింది. ఇలాంటి షోలను వెంటనే ఆపేయాలి. లేదంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తాం.

- కొండవీటి సత్యవతి, భూమిక ఎడిటర్



"ఉప్పుకప్పురమ్ము.. వొక్కలు చూర చూర నుండు... చూడగాచూడగా కడుపంతా తిప్పుతా ఉండూ... స్త్రీల యందు ఈ స్త్రీ వేరయా.. విశ్వదాభి రామ ఇది అమ్మాయో కాదో అని డౌటురా మామా",

"అబ్బాయిలు అమ్మాయిల కోసం కొవ్వొత్తిలా కరిగిపోతుంటే.. అమ్మాయిలు ఆ వెలుగులో మరొకరిని వెదుక్కుంటూ పోతారు" ఇవి ఓ కామెడీ షోలోని డైలాగులు.

స్త్రీలంటే వీరికి ఎంతటి చిన్న చూపు..? ప్రతి షోలో మహిళలను కించ పరిచే పదజాలమే. ఇప్పటికే సమాజంలో బలంగా నాటుకుపోయిన పురుషాధిక్యతను మరింతగా పెంచి పోషిస్తున్నారు. భార్యను కొట్టడం, ఆమె శరీరాకృతిని కించపరచడం, హింసించడం తప్పుకాదంటూ ముద్ర వేస్తున్నారు.

సెక్సువాలిటీని అపహాస్యం చేస్తున్నారు

ఇలాంటి కామెడీ షోల్లో మనకు కనిపించే కామన్ పాయింట్... మగవాళ్ళు ఆడవాళ్ళ వేషధారణలో కనిపించడం. ఎందుకలా? ఒకానొక దశలో మహిళలను స్టేజ్‌మీదకు రానిచ్చే వారు కాదు. అందుకే మగవాళ్ళే ఆడవాళ్ళలా నటించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. అయినా మగవాళ్ళే ఇలా ఎందుకు నటిస్తున్నారు? దీని ద్వారా ఏం చెప్పదలుచుకున్నారు? మగ శరీరానికి చీర కట్టి స్త్రీ శరీరాన్ని కించపరుస్తున్నారు. మహిళల సెక్సువాలిటీని అపహాస్యం చేస్తున్నారు. ఈ స్కిట్‌లలో భార్యను భర్త కొడతాడు, నోటికొచ్చినట్టు తిడతాడు. ఒక పక్క స్త్రీల పట్ల వివక్ష, హింస చూపిస్తూనే 'నేను కొట్టేది, ఎక్కిరించేది, అశ్లీలంగా చూపించేది మగవాడినే ఆడదాన్ని కాదు' అంటూ తమని తాము కాపాడుకోడానికే వీరి ప్రయత్నం. కానీ చూసే ప్రేక్షకులకు ఎలా అర్థమవుతుంది. భార్యను కొట్టినా, ఎగతాళి చేసినా, తప్పులేదనే అనుకుంటారు. ఇలాంటి వెకిలి కామెడీని చూస్తూ ఎంజాయ్ చేసే హీన స్థితికి ప్రేక్షకులను దిగజార్చుస్తున్నారు.

బజార్లో పెట్టారు

నేటి ఒత్తిడి యుగంలో హాస్యం, ఆహ్లాదం మనిషికి చాలా అవసరం. అయితే హాస్యం అనే ఎర వేసి ప్రేక్షకులను మెల్లమెల్లగా మత్తులోకి దింపుతున్నారు. హాస్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. బూతు స్కిట్‌లు చూపించి ప్రేక్షకుల అభిరుచిని దిగజార్చి ఇదే సరైనదని మన మెదడుకి ఎక్కిస్తున్నారు. ముఖ్యంగా వివాహేతర సంబంధాలను నిరంతరం చర్చకు తెస్తున్నారు. సున్నితమైన లైంగిక సంబంధాలను బజార్లో పెడుతున్నారు. మగవాడు ఎంత మందితోనైనా సంబంధాలు పెట్టుకోవచ్చు. అది మగవాడి హక్కు అనే రీతిలో కార్యక్రమాల్ని రూపొందించటం హేయం.

ఎదురుదాడి చేస్తున్నారు

ఇటీవల "అతిగా ఆవేశపడే ఆడది, అతిగా ఆశపడే మగవాడు కలిస్తే పుట్టిన వాళ్ళే అనాథలు" అంటూ అనాథ పిల్లల గురించి హైపర్ ఆది ఎంత ఘోరంగా మాట్లాడాడు. ఈ డైలాగులకు యాంకర్లు, జడ్జ్‌లు పగలబడి నవ్వుకున్నారు. ఒక్కరంటే ఒక్కరు కూడా వ్యతిరేకించలేదు. అనాథ పిల్లల్నే కాదు వారి తల్లిదండ్రులను కూడా కించపరుస్తూ మాట్లాడాడు. పైగా ఓ టీవీ ఛానల్ ద్వారా ఈ వ్యాఖ్యలపై స్పందించిన సామాజిక కార్యకర్త దేవిపై ఆది రివర్స్ దాడి చేసే ప్రయత్నం చేశాడు. తెలుగు ఆర్టిస్టుల క్రియేటివిటీని కించపరుస్తున్నారంటూ చర్చను పక్కదోవ పట్టించాలని చూశాడు. సృజనాత్మకత అంటే ఆడవాళ్ళని అవమానించడమా? స్త్రీ పురుష సంబంధాల్ని వెకిలితనంతో అవహేళన చేయడమా? ఇదే క్రియేటివిటీ అంటే తెలుగు ప్రేక్షకులు సహించరు. అందుకే కించపరుస్తూ మాట్లాడిన వారిపై కేసు పెట్టారు. మహిళా సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఈ చెత్త షోలకు వ్యతిరేకంగా గళమెత్తారు. ఆది అన్న మాటలు యూట్యూబ్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. కానీ కేసు పెట్టి పన్నెండు రోజులు గడిచినా ఇంకా ఎంక్వైరీ పేరుతో సాగదీస్తున్నారు.

రేటింగ్‌ల కోసం ఏమైనా చేస్తారా?

ఆర్టిస్టులు పేరు, డబ్బు, జీవనోపాధి కోసం నటిస్తుంటారు. అయితే ఏం చెబుతున్నాం, ఏం మాట్లాడుతున్నాం అనే సంగతి మర్చిపోతే ఎలా? ఆర్టిస్టులంటే పొట్ట కోసం నటిస్తున్నారు. కానీ జడ్జీల స్థానంలో ఉన్న వారికి అవసరం లేదు. అలాంటప్పుడు దిక్కుమాలిన, దిగజారిన ఇలాంటి ఎక్కిరింతలను ఎందుకు సపోర్ట్ చేస్తున్నారు. డబ్బు కోసం అంత దిగజారాల్సిన అవసరం వారికేముంది. ఇదంతా కేవలం కార్పొరేట్ మీడియా రేటింగ్ కోసమే.

సీరియల్స్ పరిస్థితి ఏమిటి?

ఇక సీరియల్స్ పరిస్థితి మరీ ఘోరం. ఆడవాళ్ళకు ఆడవాళ్ళే శత్రువులనే విష ప్రచారం చేస్తున్నారు. తమకు నచ్చని వారిపై కక్షలు పెంచుకోవడం, వారిని అడ్డుతొలగించుకోడానికి ఎంత దూరమైనా వెళ్ళడం. చివరకు కుట్రలు పన్ని మనిషి ప్రాణం తీయించడం. ఎంత ఘోరంగా మానవ విలువలను దిగజారుస్తున్నారు? ఒక్క మగాడి కోసం ఇద్దరు, ముగ్గురు స్త్రీలు కొట్టుకోవడం. ఇంతేనా.. ఇంటిపని చేసేవారిని, ట్రాన్స్ జెండర్లను హీనంగా చూపిస్తున్నారు. ఇలాంటి నీచమైన కార్యక్రమాల ద్వారా హింస, అశ్లీలత, మహిళల పట్ల వివక్షను ప్రేక్షకులతో అంగీకరింపజేసే ప్రయత్నం చేస్తున్నారు.

స్పందించాలి, ప్రశ్నించాలి?

ప్రస్తుతం ఛానల్స్ నిండా లెక్కకు మించిన ప్రోగ్రామ్స్... మహిళల మనోభావాలను దెబ్బతీయడంలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి.ఇప్పటికైనా వీటిపై నియంత్రణ లేకపోతే మహిళల మనుగడే కష్టమవుతుంది. ఎన్నో ఏండ్ల పోరాడి సాధించుకున్న హక్కులు కాలగర్భంలో కలిసిపోతాయి. అందుకే మహిళలు, మహిళా సంఘాలు, సామాజిక కార్యకర్తలు, మొత్తం సమాజమే స్పందించాలి. ఏది హాస్యమో, ఏది అపహాస్యమో కండ్లు మూసుకుపోయిన ఈ కార్పొరేట్ మీడియాకు అర్థం చేయించాలి.

✍ సలీమ

దోస్తులు ఉంటే...

హైస్కూల్, కాలేజీ వయసులో ఉన్నవారు ఇంట్లో వాళ్లతో కంటే స్నేహితులతోనే ఎక్కువ సమయం గడిపేందుకు ఇష్టపడతారు. ఈ స్నేహాల వల్ల మా వాళ్ళు చెడిపోతున్నాడని ఒక్కోసారి అమ్మానాన్న బాధ పడుతుంటారు. కానీ చెడిపోవడం సంగతి అటుంచి టీనేజీలో ఎంత ఎక్కుమంది దోస్తులు ఉంటే అంత మంచిదని ఓ పరిశోధనలో వెల్లడైంది. యవ్వనంలో ఎంత బలమైన స్నేహం ఉంటే ఫ్రెండ్స్‌తో అనుబంధం ఎంత ఎక్కువగా ఉండి మానసికంగా అంత ఆరోగ్యంగా ఉంటారు.

స్నేహితులతో సమయం గడపటం వల్ల ప్రతి చిన్న విషయానికి ఆందోళన చెందడం లాంటి సమస్యలు ఉండవు. మనపై మనకు నమ్మకం పెరుగుతుంది. డిప్రెషన్‌కు లోనవడం అనే సమస్యే ఉండదు. చక్కటి ఫ్రెండ్‌షిప్ ఉన్నవారికి దీర్ఘకాలంలో మానసిక ఆరోగ్యం బాగుంటున్నట్టు, భావో ద్వేగాల పరంగా బ్యాలెన్స్‌డ్‌గా ఉంటున్నట్టు పరిశోధనలో తేలింది.

హైస్కూల్ దశలో చక్కటి స్నేహితులను పొందిన వారు, వివిధ అంశాల్లో మెరుగ్గా ఉంటున్నారు. తోటివారితో గడపడం వల్ల టీనేజర్లలో ఆందోళన ప్రభావం తక్కువగా ఉంటోంది. స్నేహితుల తో చక్కటి అనుబంధం ఉన్న టీనేజర్లు రోజువారీ జీవితంలో ఎదురవుతున్న సమస్యలను చక్కగా ఎదుర్కొంటున్నారని ఈ పరిశోధనలో తేలింది. ❄

సినీపరిశ్రమలో అత్యున్నత స్థానం ఆమెది.నటనలో ఆమెకు నాడునేడు పోటీయే లేరు.ఆమె జీవితం సినీకళాకారులకు ఒక గ్రంథం. ఆమె ఉంటే చాలు సినిమా హాలు నిండిపోయేది. ఆమే..మహానటిగా ప్రేక్షకుల చేత నీరాజనాలందుకున్న సావిత్రి. ముఖకవళికలతోనే మంత్రముగ్ధులను చేసే అభినేత్రి.



వెండితెర సామ్రాజ్ఞి



ఎన్నో వైవిధ్యమైన పాత్రలను తనకే సాధ్యమైన రీతిలో పోషించి తెలుగు, తమిళ సినీరంగంలో తిరుగులేని అభినేత్రిగా విరాజిల్లారు. తమిళంలో మహానటి (నడిగెయర్ తిలగం) బిరుదు పొందారు.

నటిగానే కాకుండా నిర్మాత, దర్శకత్వ బాధ్యతలను తీసుకున్నారు. 1968లో 'చిన్నారి పాపలు' సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా దాదాపు పూర్తిగా మహిళలచే నిర్మింపబడిన చిత్రం. ఆ తర్వాత చిరంజీవి, మాతృ దేవత, వింత సంసారం తదితర సినిమాలకు దర్శకత్వం వహించారు. అందరినీ అభిమానించే సావిత్రికి మల్లెపూలులన్నా.. వర్షం అన్న చాలా ఇష్టం. నవ్వుతూ, నవిస్తూ ఉండే ఆమె క్రికెట్, చదరంగం ఆటలను బాగా ఇష్టపడేవారు. ఆమెది ఎడమ చేతివాటం. దానధర్మాల విషయంలో ఆమెది ఎముకలేని చెయ్యి. 1956లో తమిళ నటుడు జెమినీ గణేశ్‌తో పెండ్లి ఆమె జీవితాన్ని అధోగతి పాలు చేసింది. అగ్రస్థానంలో ఉన్న ఆమె ఆస్తిపాస్తులు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులకు, అనారోగ్యానికి గురై మరణించారు. ఆమె జీవితకథతో త్వరలో సినిమా రానుంది. ❄

ఆరెంజ్‌తో ఆరోగ్యం

చూడగానే తినేయాలని... జ్యూస్ తాగేయాలని అనిపించే పండు కమలాపండు. ఇవి చలికాలంలో ఎక్కువగా దొరుకుతాయి. ఆరోగ్యాన్ని, అందాన్ని పెంచే సుగుణాలను తనలో నింపుకున్న ఈ పండు శరీరానికి బలం, ఉత్తేజం ఇస్తుంది.

నారింజలో సోడియం, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, కాపర్ వంటి సూక్ష్మపోషకాలున్నాయి. జ్వరం బారిన పడి జీర్ణశక్తి తగ్గినప్పుడు నారింజ తింటే అజీర్తి సమస్యల నుండి బయటపడవచ్చు. ఇందులోని బెటా కెరోటిన్ యాంటీ ఆక్సిడెంట్ శరీరంలోని కణజాలాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. నారింజలో అధికంగా లభించే కాల్షియం.. ఎముకలు, దంతాల దృఢత్వానికి ఎంతగానో సహకరిస్తుంది. రక్తాన్ని శుద్ధి చేయటంలోనూ, రక్త ప్రసరణ సక్రమంగా జరగడంలోనూ సహాయపడుతుంది. దీనివల్ల గుండె పనితీరు మెరుగుపడుతుంది.

విటమిన్ సి శాతం ఎక్కువగా ఉన్న నారింజను రోజు ఒకటి తీసుకుంటే.. చర్మం మంచి నిగారింపును సంతరించుకుంటుంది. జలుబు, దగ్గు లాంటి ఆరోగ్య సమస్యలు కూడా దరి చేరవు. రోజూ పరగడుపున ఒక గ్లాస్ నారింజ జ్యూస్ తాగితే, మార్నింగ్ సిక్‌నెస్‌నుండి సులభంగా బయటపడవచ్చు. గర్భతులు రోజూ ఒక గ్లాస్ నారింజ జ్యూస్ తాగినట్లయితే.. ఫోలిక్‌యాసిడ్ సంప్లిమెంట్ తీసుకోవాల్సిన అవసరం ఉండదు.

ముఖంపై ఏర్పడే మొటిమలను తగ్గించి చర్మాన్ని కాంతివంతంగా తయారు చేయడంలో కమలా రసం బాగా ఉపయోగపడుతుంది. తరచూ జలుబు తో బాధపడేవారిలో ఇది రోగనిరోధక శక్తి పెంచుతుంది.

100 గ్రాముల నారింజలో ఉండే పోషకాలు...

శక్తి: 48 క్యాలరీల శక్తి, 12 గ్రాముల పిండి పదార్థాలు, 0.9 గ్రాముల ప్రొటీన్లు, 53,2 మిల్లీగ్రాముల విటమిన్ సి, 2.4 గ్రాముల ఫైబర్, 40మిల్లీ గ్రాముల కాల్షియం, 0.12మిల్లీ గ్రాముల ఐరన్, 4.5 మిల్లీగ్రాముల సోడియం, 181 మిల్లీగ్రాముల పొటాషియం, 10మిల్లీగ్రాముల మెగ్నీషియం ఉంటాయి.

నారింజ పండులోనే కాదు తొక్కతోనూ ఎన్నో ప్రయోజనాలున్నాయి.

నారింజ తొక్కను ఎండబెట్టి, పొడి చేసి స్నానానికి ముందు ఒంటికి రాసుకుని రబ్ చేస్తే చర్మంపై ఉండే మ తకణాలన్నీ సులభంగా తొలగిపోతాయి. చర్మం మృదువుగా అవటమే కాకుండా, కొత్త మెరుపును సంతరించుకుంటుంది. ❄



కూర్చున్న చోటే తింటున్నారా?

చాలామంది ఉద్యోగినులు ఇంట్లో చకచకా పనులు చేసి ఆఫీస్‌లకు వెళ్తారు. ఆరేడు గంటలు కదలకుండానే కూర్చుంటారు. మధ్యాహ్నం భోజనం కూడా కూర్చున్నచోటే తినేస్తూ, పనిచేసేస్తుంటారు. దానివల్ల శారీరక, మానసిక విశ్రాంతి ఉండదు. ఒత్తిడితో పాటూ అలసటా తప్పదు. ఆ ప్రభావం పనిపైనా పడుతుంది. మరేలా అంటారా?

- రోజు ప్రారంభించే ముందే ఓ ప్రణాళిక తయారు చేసుకోవడం మంచిది. అందులో మీ భోజనానికీ కొంత సమయం కేటాయించుకోవడం మరవకండి.
- మీ కుర్చీలోనే కూర్చోని తినకుండా.. క్యాంటీన్‌కి వెళ్లి సహోద్యోగులతో కలిసి సరదాగా భోజనం చేయడం అలవాటు చేసుకోఈడి. దానివల్ల సహోద్యోగుల మధ్య సత్సంబంధాలు పెరగడంతో పాటు పని ప్రభావం నుంచి బయట పడగలుగుతారు.
- ఎంత పని ఉన్నా సరే.. ప్రతి గంటకోసారి లేచి కనీసం రెండు మూడు నిమిషాలు నడవడం మంచిది. దానివల్ల శరీరానికి కాస్త వ్యాయామం అందినట్టు అవుతుంది.
- కూర్చీలో కూర్చున్నా సరే.. పాదాల్ని గుండ్రంగా సవ్య, అపసవ్య దిశలో తిప్పాలి. దానివల్ల కాళ్ల కండరాలు పట్టేసే సమస్య ఎదురుకాదు. అదేవిధంగా చేతుల్ని పైకెత్తడం, మెడను కుడి, ఎడమలవైపునకు తిప్పడం మంచిది.
- కూర్చున్నా, నిల్చున్నా వెన్ను నిటారుగా ఉండేలా చూసుకోవాలి. ❄

ఇట్లు చేద్దాం

చపాతీ పిండి మిగిలిపోతే.. దానికి నూనేనూ పట్టించాలి. తర్వాత మూత బిగ్గరగా ఉన్న ఒక డబ్బాలో పెట్టి ఫ్రిజ్‌లో పెట్టేయండి. పిండి గట్టిపడకుండా మృదువుగా ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్

కదంతొక్కిన కరెంటోళ్లు



విజయవాడలో..

అమరావతి: విద్యుత్ శాఖలో కాంట్రాక్ట కార్మికులు కదం తొక్కారు. ట్రాన్స్‌కో, డిస్కమ్‌లలో పనిచేస్తున్న 24 వేలమంది కార్మికులు తమను సంస్థలో విలీనం చేయాలని నినదించారు. ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న తమ పట్ల చిన్న చూపు చూడటం సరికాదని పేర్కొంటూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి కార్మికులు పెద్దఎత్తున విజయవాడకు చేరుకున్నారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న పది కార్మిక సంఘాల ఆధ్వర్యాన జరిగిన కరెంటోళ్ల సమరభేరిలో భాగంగా రైల్వేస్టేషన్, బస్టాండుకు చేరుకున్న వేలమంది కార్మికులు వేర్వేరు ప్రదర్శనలుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దకు వచ్చారు. అక్కడ నుండి ఏకమై జింఖానా గ్రౌండు వరకూ భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సభజరిగింది.

ప్రజల్లోకి పవన్

హైదరాబాద్ : తెలుగురాష్ట్రాల్లో మూడు విడతలుగా ప్రజాసమస్యలే ఎజెండాగా పర్యటించనున్నట్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు.విజయనగరంలోనిడీసీఐ ఉద్యోగి వెంకటేష్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి మురళిల ఆత్మహత్యలు ఎంతో బాధించా యన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఎంపిక చేసిన ఉత్తమ జర్నలిస్టులకు అవార్డుల ప్రదానం



అల్లం నారాయణ, నవీన్‌మిట్టల్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న రమేశ్‌బాబు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి రాష్ట్రంలో వివిధ విభాగాల కింద ఎంపిక చేసిన ఉత్తమ జర్నలిస్టులకు సమాచార పౌర సంబంధాల శాఖ మంగళవారం అవార్డులు అందచేసింది. మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ అవార్డులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, చెక్కులు అందచేశారు. 2008, 2009, 2010 సంవత్సరాలకు అవార్డులకు ఎంపికైన జర్నలిస్టుల్లో రాష్ట్ర విభజన చట్టం నిష్పత్తితో పాటూ స్థానికత ఆధారంగా రెండు రాష్ట్రాలకు ఇటీవల కేటాయించారు. నవంబర్ నెలలో ఏపీలో అవార్డుల ప్రదానం పూర్తయింది. తెలంగాణలో మూడు సంవత్సరాలకు వివిధ విభాగాలకు 15 మంది జర్నలిస్టులు ఎంపికయ్యారు. 2010 సంవత్సరానికి బి, నాగేశ్వరరావు ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఎంపికైన ప్రస్తుత నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి, అప్పటి వార్త ప్రత్యేక ప్రతినిధి కొండూరి రమేశ్‌బాబుకు రూ. 2 లక్షల నగదు బహుమతి, ధ్రువీకరణ పత్రం అందచేశారు. 2010 సంవత్సరానికి ఉత్తమ మహిళా జర్నలిస్టుగా రత్న చోత్రాణి (సియాసత్), చిన్న పత్రికల విభాగంలో ప్రజాపోరాటం ఎడిటర్ జగన్మోహన్‌రావు, ఉత్తమ ఉర్దూ జర్నలిస్టుగా ఎంఏ రహీమ్ (రాష్ట్రీయ సహారా), ఉత్తమ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుగా దొంతు రమేశ్ (టీవీ 9), ఉత్తమ వీడియో గ్రాఫర్‌గా సీహెచ్ రంగా (టీవీ 9) అవార్డులు అందుకున్నారు. 2009 సంవత్సరానికి బి. నాగేశ్వరరావు ఉత్తమ జర్నలిస్టుగా సీఆర్ గౌరీశంకర్ (డెక్కన్ క్రానికల్), ఉత్తమ గ్రామీణ జర్నలిస్టుగా బి. శ్రీనివాస్ (సాక్షి), ఉత్తమ మహిళా జర్నలిస్టుగా ఎ. బాను (రాష్ట్రీయ సహారా), ఉత్తమ ఉర్దూ జర్నలిస్టుగా రసియా నయీం హష్మి (సియాసత్ ఆన్‌లైన్ ఎడిటర్) ఉత్తమ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుగా ఎన్ కవిత అవార్డులను అందుకున్నారు. 2008 సంవత్సరానికి ఉత్తమ గ్రామీణ జర్నలిస్టుగా వనం వెంకటేశ్వర్లు (సూర్య), పి. నరేందర్ (డెక్కన్ క్రానికల్), ఉత్తమ ఉర్దూ జర్నలిస్టుగా బాసిత్ మోహియుద్దీన్ ఆలీ (ఇత్తేమాద్), ఉత్తమ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుగా రెహానా బేగం (ఎన్టీవీ) అవార్డులను అందుకున్నారు. జర్నలిస్టు యూనియన్ నాయకులు బసవపున్నయ్య, పల్లె రవి, విరాహత్ అలీ, సమాచార శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టుకు1,531 ఎకరాల అటవీ భూమి

- కేంద్ర అటవీ పర్యావరణ శాఖకు ప్రతిపాదనలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు కోసం జిల్లాలోని 1,531 ఎకరాల అటవీ భూమిని తీసుకోవటానికి నీటిపారుదల శాఖ ప్రతిపాదనలు పంపింది. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లోని దాదాపు 6 లక్షల ఎకరాలకు సాగునీరందించే ఈ ప్రాజెక్టు పనులు అటవీ భూముల్లో చేపట్టాల్సి ఉన్నది. దీనికోసం తొలిదశ అటవీ అనుమతులు అవసరం. కేంద్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చు, దాని వల్ల సమకూరే ప్రయోజనాల నివేదిక (కాస్ట్ బెనిఫిట్ రేషియో) ఆధారంగా అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపించిన తొలి ప్రాజెక్టుగా సీతారామ ఎత్తిపోతల పథకాన్ని ఇంజినీర్లు అభివర్ణించారు. ప్రాజెక్టు పనుల కోసం సేకరిస్తున్న భూమికి ప్రత్యామ్నాయంగా 1,640 హెక్టార్ల భూమిని గుర్తించి ఆ భూమిని అటవీ శాఖకు బదలాయించేందుకు జిల్లా కలెక్టర్ అంగీకార పత్రం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ అటవీ శాఖాధికారులు భూమిని పరిశీలించారు. అటవీ భూమిలో 2.6 లక్షల మొక్కలు, క్షీణించిన అటవీ భూముల్లో 12.89 లక్షల మొక్కలు పెంచటానికి అటవీ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. 94 కిలోమీటర్ల కాల్వల వెంట కూడా మొక్కలు పెంచేందుకు కూడా నీటిపారుదల అధికారులు ప్రణాళిక తయారు చేశారు. సీతారామ ప్రాజెక్టు కాల్వల ప్రాంతంలో వన్య ప్రాణుల సంచారానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వానికి తెలిపారు. కాల్వల కింద నుంచి జంతువులు ప్రయా ణం చేసేలా 91 ప్రదేశాల్లో క్రాసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తమ నివేదికలో పేర్కొన్నారు. 20 మీటర్ల వెడల్పుతో నాలుగు ప్రదేశాల్లో ఎకో బ్రిడ్జిలను నిర్మించటానికి ప్రతిపాదించారు. అటవీ ప్రాంతంలో ఉన్న దాదాపు పదివేల వృక్షాలను మరో చోట నాటడానికి (ట్రాన్స్‌లొకేట్) ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సాగునీటి శాఖ నుంచి ప్రతిపాదనలు వచ్చిన 20 రోజుల్లోనే నివేదికలు తయారు చేసి అటవీ అధికారులు కేంద్రానికి నివేదిక పంపారు. ఈ నివేదిక ఆధారంగా ఈ ప్రాజెక్టుకు తొలిదశ అటవీ అనుమతులు ఇవ్వాల్సిందిగా రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి రజిత్ కుమార్ సోమవారం కేంద్రానికి లేఖ రాశారు.

నేడు సీఎం కరీంనగర్ పర్యటన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం సాయంత్రం కరీంనగర్ పర్యటనకు బయల్దేరి వెళ్లనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీఎం పర్యటన మూడురోజుల పాటు కొనసాగనున్నట్లు సమాచారం. పర్యటన సందర్భంగా జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను సీఎం పరిశీలించనున్నారు. కాంట్రాక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

వికలాంగుల సంరక్షణకు చర్యలు : తుమ్మల

మానసిక వికలాంగుల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇందుకోసం గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు సష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ఓ పత్రిక ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా జిల్లాల్లోని మానసిక వికలాంగులకు వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. వికలాంగుల కోసం ఐటీ పార్క్ రానున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ప్రపంచం తన బాధ్యత మరిచిందా ?

గత 33 నెలలుగా సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ బలగాల దాడులతో యెమెన్ ప్రజల బతుకు చిన్నాభిన్నమైంది. ఒకప్పుడు దేశంలో రాజకీయ అస్థిరత మాత్రమే ఉండేది. ఎప్పుడైతే సౌదీ అరేబియా సైనిక జోక్యం మొదలైందో...అప్పట్నుంచీ మొత్తం దేశం యావత్తు సంక్షోభంలో కూరుకుపోయింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఆయుధ బలం, ఇంటెలిజెన్స్ సహకారంతో యెమెన్‌లో సౌదీ సంకీర్ణ బలగాలు విచక్షణారహితంగా దాడులకు తెగబడుతున్నాయి. మూడు సంవత్సరాలు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. సరికదా, ఆకలితో అలమటిస్తూ యెమెన్ ప్రజలు నేల రాలిపోతున్నారని స్వయంగా ఐక్యరాజ్యసమితే ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనికి అంతమెప్పుడో తెలియదుగానీ, ఆరంభం ఎలా జరిగిందో తెలియజేసే కథనమిది..



యెమెన్ అంతర్యుద్ధాన్ని పట్టించుకోని అంతర్జాతీయ సమాజం

- సౌదీ వైమానిక దాడులతో ఛిద్రమైన యెమెన్ ప్రజా జీవితం
- ప్రజావైద్యం, పాలన దెబ్బతినటతో ప్రబలిన కలరా, ఆహార కొరత
- ఆందోళనకరంగా రెండు కోట్లమంది పరిస్థితి

అంతర్యుద్ధంతో ఓ దేశం ఎంతగా దెబ్బతింటుందో చెప్పడానికి ఉదాహరణ యెమెన్. ఆ దేశాన్ని 33 సంవత్సరాలపాటు పాలించిన 'అలీ అబ్దుల్లా సలేహ్'(75) రెండు రోజుల క్రితమే 'హుతీ' తిరుగుబాటు దళాల చేతిలో మరణించాడన్న వార్తలు వెలువడ్డాయి. ఈ దేశంలో అనేక గిరిజన తెగలు, వేరు వేరు జాతులు ఉన్నాయి. ఇలాంటి దేశంలో పాలన అంటే..అది పాముల తలలపై నృత్యాలు చేయడం లాంటిదని బతికున్న రోజుల్లో సలేహ్ చెప్పేవాడు. సలేహ్ వివిధ రాజకీయ గిమ్మిక్కులతో 33 ఏండ్లు దేశాన్ని పాలించాడు. 'అరబ్ విప్లవం' తీసుకొచ్చిన నిరసనల హోరుతో 2012లో దేశాధ్యక్ష పదవికి సలేహ్ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇక్కడ్నుంచే అసలు కథ మొదలైంది.

అంతర్యుద్ధం ఎలా మొదలైంది ?

గల్ఫ్ సహకార కూటమి (జీసీసీ) మధ్యవర్తిత్వంతో కుదిరిన ఒప్పందం మేరకు యెమన్ అధ్యక్ష పదవికి సలేహ్ 2012లో రాజీనామా చేశారు. సౌదీ అరేబియా మద్దతుతో 'అబెద్ రబ్బూ మన్సూర్ హడీ' అధికారాన్ని చేపట్టాడు. కానీ దేశంలో రాజకీయ అస్థిరత అలాగే ఉండిపోయింది. దీనికితోడు దేశంలో పెద్ద ఎత్తున ఆకలికేకలు, నిరుద్యోగం పెచ్చుమీరాయి. దక్షిణ యెమన్ ప్రాంతంలో కొన్ని గ్రూపులు వేర్పాటు ఉద్యమాన్ని లేవనెత్తారు. హుతీ తిరుగుబాటుదారులు, వేర్పాటు ఉద్యమ గ్రూపులు, సలేహ్ నాయకత్వంలోని మద్దతుదారులు వీరంతా కలిసిపోయి, మన్సూర్ హడీకి వ్యతిరేకంగా పోరాడటం మొదలుపెట్టాయి. 2015లో



తిరుగుబాటుదారుల కూటమి రాజధాని సనాతో సహా అనేక నగరాల్ని స్వాధీనం చేసుకోగా, అధ్యక్షుడు హడీ దేశం విడిచి సౌదీకి పారిపోయాడు. తమ అండదండలతో గద్దెనెక్కిన నేతను (హడీ) వెళ్లగొడతారా ? హుతీ తిరుగుబాటు, సలేహ్ గ్రూప్‌కు ఇరాన్ మద్దతు ఇస్తోందని అంటూ సౌదీ అరేబియా ఆరోపించింది. సౌదీ నేతృత్వంలో 10 అరబ్ దేశాలన్నీ ఒక్కటై యెమన్‌లో యుద్ధానికి దిగాయి. హుతీ, ఇతర తిరుగుబాటు గ్రూపులపై విచక్షారహితంగా వైమానిక దాడులకు తెగబడింది. సౌదీ సంకీర్ణ బలగాలకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఆయుధాల్ని అందజేసింది. అలాగే అమెరికా ఇంటెలిజెన్స్ సీఐఏ సహకారమూ అందుతోంది.

అంతర్యుద్ధంతో అంతా వినాశనమే...

గత 33 నెలలుగా యెమెన్‌లో (2015 ప్రారంభం నుంచి 2017 వరకు) సౌదీ సంకీర్ణ బలగాలు హుతీ తిరుగుబాటుదారుల్ని, ఇతర గ్రూపుల్ని లక్ష్యంగా చేసుకొని దాడులు జరుపుతున్నాయి. దేశంలో హింస పెచ్చుమీరటం, అస్థిరత అల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) తీవ్రవాద గ్రూపులు చెలరేగడానికి అవకాశం కల్పించింది. గిరిజన ప్రాంతాల్ని, చిన్న పట్టణాల్ని తీవ్రవాద గ్రూపులు తమ ఆధీనంలోకి తెచ్చుకున్నాయి. దీంతో అంతర్యుద్ధం మరింత సంక్లిష్టంగా మారింది.

సౌదీ, ఒమన్ దేశ సరిహద్దుల్లో 2.7 కోట్ల జనాభా ఉన్న చిన్న దేశం యెమెన్. పేద దేశం కూడా. యుద్ధం పేరుతో యెమెన్‌కు ఉన్న సరుకు రవాణా మార్గాలన్నింటినీ సౌదీ మూసేయించింది.దీంతో దేశంలో తీవ్రమైన ఆహార కొరత ఏర్పడింది. కోటి 41 లక్షల మందికి ఆహార భద్రత కరువైంది. ప్రభుత్వ పాలనా వ్యవస్థ దెబ్బతినటం వల్ల తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రజావైద్యం కుప్పకూలిపోయాయి. 2 కోట్లమందికి తాగునీరు దొరకటం లేదు. వివిధ నగరాల్లో కలరా ప్రబలి 2196 మంది చనిపోయారు. 9 లక్షల మందిలో కలరా బారిన పడ్డారని తేలింది.

పాశ్చాత్య దేశాలకు ప్రయోజనమేంటి ?

యెమెన్‌లో షియా ఆధిపత్యం గల ప్రభుత్వం ఏర్పడితే, మధ్యప్రాచ్యంలో ఇరాన్ ప్రాబల్యం పెరిగిపోతుందని అమెరికా, దాని మిత్రదేశాలు, సౌదీ భయపడుతున్నాయి. కాబట్టి ఆయుధ, అర్థ బలంతో యెమెన్‌లో సున్నీ వర్గాన్ని పాలక ప్రభుత్వంగా ఏర్పాటుచేయాలన్నదే సౌదీ లక్ష్యం. ఇరాన్ ప్రాబల్యాన్ని దెబ్బతీయటం కోసం అమెరికా దాని మిత్రదేశాలు సౌదీకి మద్దతు ఇస్తున్నాయి. భౌగోళికంగా యెమెన్‌కు ఇటు ఎర్రసముద్రం, దక్షిణంలో గల్ఫ్ ఆఫ్ ఎడెన్...రెండు సముద్ర జలాలపై నుండే యూరప్‌కు పెద్ద ఎత్తున చమురు నౌకలు వెళతాయి. పాశ్చాత్య దేశాలకు చమురు వ్యాపార ప్రయోజనాలు ఈ ప్రాంతంతో ముడిపడి ఉన్నాయి. అందుకే అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లు సౌదీ సంకీర్ణ బలగాలకు అన్ని రకాల అండదండలు అందిస్తున్నాయి.

హుతీ తిరుగుబాటుదారులు, సలేహ్ గ్రూపులకు వ్యతిరేకంగా యెమెన్‌లో సున్నీ తెగలతో సౌదీ కొన్ని గ్రూపుల్ని తయారుచేసింది. ఈ గ్రూపులకు ఆయుధాల్ని, ఆర్థిక బలాన్ని అందజేస్తున్నది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇంటెలిజెన్స్ ఇస్తున్న సమాచారంతో హుతీ గ్రూపు స్థావరాలపై సౌదీ వైమానిక దాడులకు దిగుతున్నది. 33 నెలలు అవుతున్నా యెమెన్ రాజధాని సనా ఇంకా హుతీ గ్రూప్ ఆధీనంలోనే ఉంది. ఇంత తీవ్రమైన యుద్ధంతో సౌదీ అరేబియా సాధిస్తున్నది ఏమీ లేదు. ఒకదేశం యావత్తూ ఇలా యుద్ధ మంటల్లో చిక్కుకుంటే, అంతర్జాతీయ సమాజం పట్టించుకోవటం లేదు. ఇక్కడి అన్ని పక్షాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపై ఉంది. సౌదీతో కాల్పుల విరమణ ప్రకటించి, చర్చల జరిగేట్టు అంతర్జాతీయ సమాజం కృషి చేయాలి.

'నాలుగవ దశ 'మిషన్' లో 5,703 చెరువులు

- జనవరి మొదటి వారంలో పనులు ప్రారంభం : మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

మిషన్ కాకతీయ నాలుగవ దశలో రాష్ట్రంలో 5,703 చెరువులు పునరుద్ధరించనున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. చెరువుల పూడిక పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయం నుంచి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ కారణాల వల్ల ఒకసారి తిరస్కరించిన పనుల ప్రతిపాదనలను మళ్లీ పంపించే అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నాలుగవ దశలో చేపట్టిన చెరువుల పునరుద్ధరణ పనులకు ఈ నెలాఖరులోగా పాలనాపరమైన అనుమతులు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకూ 2,308 పనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందాయని చెప్పారు. నాలుగవ దశ మిషన్ పనులను ప్రారంభించేందుకు ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇకపై ప్రతి పది రోజులకొకసారి మిషన్ పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని తెలిపారు. చెరువుల పునరుద్ధరణలో భాగంగా పాత ఆయకట్టు స్థిరీకరణతో పాటూ కొత్త ఆయకట్టుకు కూడా ప్రాధాన్యతనివ్వాలని మంత్రి సూచించారు. ఎస్ఈ, ఈఈ స్థాయి అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి పనులు పరిశీలించాలన్నారు. చెరువుల జాబితాను ముందుగానే వ్యవసాయాధికారులకు



అందచేస్తున్నందువల్ల పూడిక మట్టిని రైతులు వాడుకునే ముందు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించాలని ఆదేశించారు. తెలంగాణలో గతంలో కేవలం 9 భూసార పరీక్షా కేంద్రాలు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం ప్రతి మూడు గ్రామసంచాయితీలకు ఒక కేంద్రం ఉన్నదని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తం 2,500 ప్రయోగశాలలు ఉన్నట్లు చెప్పారు. పూడిక మట్టిలో ఉండే పోషకాల గురించి రైతులకు అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామపంచాయితీ వద్ద పోస్టర్లు అంటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మిషన్ కాకతీయ అమలు కోసం అధికారులు మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు.

నాన్ కెడ్డుల్ గ్రామాల లిస్టును కేంద్రానికి పంపాలి : సున్నం రాజయ్య



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ ప్రాంతాల పరిధిలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ (ఎం) శాసనసభాపక్ష నేత సున్నం రాజయ్య ప్రభుత్వాన్ని కోరారు. నాన్ షెడ్యూల్ ఏరియాలోని గిరిజన గ్రామాల లిస్టును వెంటనే కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గిరిజన సలహా మండలి (టీఏసీ) చైర్మెన్‌కు మంగళవారం లేఖ రాశారు. రాష్ట్రంలోని పాత ఐటీడీఏలకు రెగ్యులర్ ప్రాజెక్టు అధికారులు లేరని, కొత్త వాటికి అధికారులను నియమించలేదని తెలిపారు. ఆయా ప్రాజెక్టులకు సివిల్ సర్వీస్ అధికారులను వెంటనే పీవోలుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతాల్లో అన్ని ప్రభుత్వ శాఖల్లోని వివిధ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఎలాంటి జాప్యం లేకుండా వాటన్నింటినీ భర్తీ చేయాలని కోరారు. నియామకాల్లో స్థానిక గిరిజన యువతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. యూపీఏ సర్కారులో కేసీఆర్ భాగస్వామిగా ఉన్న సమయం (2006)లోనే.. అటవీ హక్కుల గుర్తింపు చట్టం వచ్చిందని తెలిపారు. ఆ చట్టం ప్రకారం తెలంగాణాలో గిరిజనుల సాగులో ఉన్న భూములన్నింటికీ హక్కు పత్రాలు జారీ చేయాలని కోరారు. 2016, 2017కు సంబంధించిన తునికాకు బోనస్‌ను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. ఎకరాకు రూ.4 వేల చొప్పున ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సహాయాన్ని హక్కు పత్రాలున్న భూములకు, పొజిషన్‌లో ఉన్న వాస్తవ సాగుదార్లందరికీ అందజేయాలని కోరారు. ఎస్టీ జాబితాలో కొత్తగా ఎవరినీ చేర్చకుండా ఇప్పుడున్న వారికి 10 శాతం రిజర్వేషన్లను పెంచి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రయివేటు రంగంలోనూ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సీని వేసి, విద్యాసంస్థల్లో ఉన్న ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రతిపాదనలన్నింటినీ టీఏసీలో ఆమోదించి, తీర్మానించాలని చైర్మెన్‌కు విజ్ఞప్తి చేశారు. తద్వారా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రాజయ్య కోరారు.

మేడ్చల్‌లో భారీ అగ్నిప్రమాదం

సుమారు రూ.3 కోట్ల ఆస్తినష్టం ..విద్యుద్ఘాతంతోనే ఘటన

నవతెలంగాణ - మేడ్చల్

మేడ్చల్ పారిశ్రామికవాడలోని పేపర్ కంపెనీలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో సుమారు రూ.3 కోట్ల ఆస్తినష్టం వాటిల్లింది. పోలీసుల వివరాల ప్రకారం...మేడ్చల్‌లోని పారిశ్రామికవాడలో ప్రాంప్ట్ పల్ప్, ఫైబర్స్ ప్రయివేట్ లిమిటెడ్ పేరుతో పేపర్ కంపెనీ నడుస్తోంది. రోజులాగే పని అయిపోయిన తర్వాత కంపెనీని మూసేసి సిబ్బంది ఇంటికెళ్లారు. కంపెనీలోనుంచి మంగళవారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇది చూసిన స్థానికులు భయాందోళనకు గురై యాజమాన్యానికి, పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారమందించారు. రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. అప్పటికే తీవ్ర నష్టం జరిగింది. పేపర్ కంపెనీ కావడంతో తక్కువ సమయంలో మంటలు పూర్తిగా వ్యాపించాయని, ఈ ఘటనలో సుమారు రూ.3 కోట్ల ఆస్తినష్టం వాటిల్లిందని యాజమాన్యం తెలిపింది. విద్యుద్ఘాతంతోనే ప్రమాదం జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

36 నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా సవరణ : సీఈవో అనూప్‌సింగ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జీహెచ్ఎంసీ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాలు సహా తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 36 నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా సవరణ చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి అనూప్‌సింగ్ వెల్లడించారు. ఇప్పటికే ముసాయిదా జాబితా ప్రకటించామని, జాబితాపై అభ్యంతరాలు, వినతుల నమోదుకు ఈ నెలాఖరు వరకు గడువున్నట్లు చెప్పారు. మంగళవారం ఆయన సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. జనవరి 1తో 18 ఏండ్లు నిండేవారు ఓటు హక్కుకు దరఖాస్తు చేయవచ్చన్నారు. ఓటర్ కార్డుల జారీకి సంబంధించి సాంకేతిక సమస్యలున్నాయని.. మీ-సేవ అధికారులు ఇబ్బందులను పరిష్కరిస్తారని వెల్లడించారు.

జూన్‌నాటికి మెట్రో పనుల పూర్తవ్వాలి : కేటీఆర్

నవతెలంగాణ - సిటీబ్యూరో

జూన్ ఒకటో తేదీకి ఐటీ కారిడార్‌లో మెట్రో పనులు పూర్తిచేయాలని, అమీర్‌పేట నుంచి హైటెక్ సిటీ మార్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మంత్రి కేటీఆర్ మెట్రో అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లోని బేగంపేట క్యాంపు కార్యాలయంలో హైదరాబాద్ మెట్రో రైలుపై అధికారులతో మంత్రి సమీక్షించి పలు ఆదేశాలిచ్చారు. పార్కింగ్ సౌకర్యాలపై, ప్రయాణికుల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్‌పై, మెట్రో కారిడార్లలో చేపట్టిన ఫుట్‌పాత్ పనులపై మంత్రి ప్రధానంగా చర్చించారు. మెట్రోరైలుకు వస్తున్న భారీస్పందన నేపథ్యంలో రైళ్ల సంఖ్యను పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. కాగా చేనేత నిపుణుడు చింతకింది మల్లేశానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఆర్థికసాయం చేసింది. ఇందుకు సంబంధించిన పరిపాలనా ఉత్తర్వులను చేనేత, జౌళిశాఖ మంత్రి కేటీఆర్ మంగళవారం మల్లేశానికి అందజేశారు.

మురళి, భూమేష్‌లవి

ప్రభుత్వ హత్యలే : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొలువులివ్వలేదనే కారణంతోనే ఓయూలో మురళి, నిర్మల్‌లో భూమేష్ ఆత్మహత్యలకు పాల్పడ్డారని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు ఎం విష్ణువకుమార్, కార్యదర్శి ఎ విజయ్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారిద్దరివీ ప్రభుత్వ హత్యలేనని పేర్కొన్నారు. వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జీని ఖండించారు. నిరసనగా బుధవారం రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఓయూలో పోలీసుల కర్కశత్వం : కేవీపీఎస్

ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో విద్యార్థులపై పోలీసులు కర్కశత్వంగా లాఠీచార్జీ చేశారని, అక్రమంగా అరెస్టు చేయడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కె భాస్కర్, కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగం రాదనే ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడిన మురళి మృతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే అరెస్టు చేస్తున్నారని తెలిపారు. అద్దంకి దయాకర్‌ను విడుదల చేయాలని కోరారు.

ఇది సర్కారీ హత్యే: ఎస్ఎఫ్ఐ

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి మురళిది ఆత్మహత్య కాదనీ, ఇది సర్కారీ హత్య అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈమేరకు మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం నాగేశ్వర్‌రావు, కోట రమేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఉద్యోగాల కోసం లక్షలాది మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారనీ, కానీ ప్రభుత్వం నోటిఫికేషన్ల

ట్రంప్ ట్రావెల్ బ్యాన్‌కు ఓకే....

ఆరు దేశాల ప్రయాణాలపై ఆంక్షలను సమర్థించిన సుప్రీంకోర్టు



వాషింగ్టన్: ముస్లింల జనాభా అధికంగా ఉండే ఆరు దేశాల ప్రయాణికులపై ట్రంప్ సర్కార్ విధించిన ప్రయాణ ఆంక్షలను యూఎస్ సుప్రీంకోర్టు సమర్థించింది. చాద్, ఇరాన్, లిబియా, సోమాలియా, సిరియా, యెమెన్ దేశాల ప్రజలపై ట్రావెల్ బ్యాన్ అమలు చేయాలని ఆదేశించింది. ముస్లింల జనాభా అధికంగా ఉన్న ఏడు దేశాల ప్రజలను అమెరికాలో నిషేధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జనవరి27న కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. శరణార్థుల అక్రమ ప్రవేశాలను అరికట్టేందుకే తామీ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. మార్చి15న ట్రావెల్ బ్యాన్ నుంచి ఇరాక్‌ను తొలగించారు. సెప్టెంబర్24న ఉత్తరకొరియా, వెనిజులా దేశాలనూ జాబితాలో చేర్చారు. ఈ ఉత్తర్వులను అమెరికన్ల సహా ఇతర దేశాలకు చెందిన ప్రజలు వ్యతిరేకించి యూఎస్ కోర్టుల్లో సవాల్ చేసి స్టే ఉత్తర్వులు పొందారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని తొమ్మిదో యూఎస్ సర్క్యూట్ కోర్టు, వర్జీనియాలోని నాలుగో సర్క్యూట్ కోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులపై అమెరికా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ వ్యాజ్యాలను తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన స్పెషల్ బెంచ్ విచారించింది. ఏడుగురు జడ్జీలు ట్రంప్ ట్రావెల్ బ్యాన్‌ను సమర్థించగా, ఇద్దరు న్యాయమూర్తులు తప్పుపట్టారు. ఈ కేసులను విచారించిన యూఎస్ సుప్రీంకోర్టు పై ఆదేశాలు జారీ చేసింది. ఆరు ముస్లిం దేశాలతో పాటు ఉత్తరకొరియా, వెనిజులా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై పూర్తి స్థాయిలో ప్రయాణ ఆంక్షలు అమలు చేయాలని ట్రంప్ సర్కార్‌ని సుప్రీంకోర్టు ఆదేశించింది.

ట్రావెల్ బ్యాన్‌పై దిగువ కోర్టుల్లో స్టే ఉత్తర్వులు :

ట్రంప్ విధించిన ట్రావెల్ బ్యాన్‌పై గతంలో కింది కోర్టు పాక్షికంగా సవరణలు చేసింది. ప్రధానంగా అమెరికాలో స్థిరపడ్డ పౌరులతో రక్తసంబంధమున్నవారిని ఇందుకు మిన హాయింపులు ఇచ్చింది.

అయితే ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ మాత్రం ట్రావెల్ బ్యాన్ అనేది దేశ భద్రకు సంబంధించిన విషయమంటూ కోర్టులో వాదించింది. ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ వాదనతో సుప్రీంకోర్టు పూర్తిగా ఏకీభవించింది. అందులో భాగంగా కిందికోర్టు ఇచ్చిన మినహాయింపులను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ట్రావెల్‌బ్యాన్ పూర్తి స్థాయిలో అమలు చేయాలంటూనే..

న్యాయపరమైన అంశాలను పరిగణ లోకి తీసుకోవాలని ప్రభుత్వానికి సు ప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

తీర్పుపై మిశ్రమ స్పందన..

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు యూఎస్ అటార్నీ జనరల్ జెఫ్ సెషన్స్ తెలిపారు. ఈకేసులో సుప్రీంకోర్టులో తాము కచ్చితంగా గెలు పొందుతామని ముందే ఊహించామని అన్నారు. ప్రజల ప్రయోజనాలు, భద్రతా ప్రమాణాల దృష్ట్యా ట్రంప్ ట్రావెల్ బ్యాన్ ఆదేశాలను జారీ చేసినట్లు వైట్‌హౌస్ అధికార ప్రతినిధి హోగన్ గిడ్లీ పేర్కొన్నారు. కాగా, యూఎస్ సుప్రీంకోర్టు తీర్పుపై అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ముస్లిం దేశాలకు చెందిన ప్రజలను అమెరికాలో నిషేధించడం అన్యాయమని పేర్కొన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత యాంటీ ముస్లిం భావాలు పెరిగిపోయాయని విమర్శించారు. ఒక వర్గానికి చెందిన ప్రజలను లక్ష్యంగా చేసుకుని ప్రయాణ ఆంక్షలు విధించడం అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలను ఉల్లంఘించడమేనని అన్నారు.

దేశాభివృద్ధి కోసం శాంతి వజ్రం సేల్

- రూ. 40 కోట్లకు అమ్మిన ఆఫ్రికా



లండన్: వివిధ అభి వృద్ధి పథకాల అమలు కోసం తమ దేశంలో లభించిన మొదటి వజ్రాన్ని ఆఫ్రికా దేశమైన సియెర్రా లియోన్ అమ్మేసింది. దీన్ని అమ్మడం ద్వారా 6.5 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 40 కోట్లు) రాబట్టింది. ప్రపంచం లోని అతిపెద్ద వజ్రాల్లో ఒకటైన పీస్ డైమండ్ (శాంతి వజ్రం)ని బ్రిటన్‌కి చెందిన ధనవంతుడు లారెన్స్ గ్రాఫ్ సొంతం చేసుకున్నారు.709 క్యారెట్ల ఈ వజ్రాన్ని ప్రముఖ ఇంటర్నేషనల్ డైమండ్ ట్రేడింగ్ నెట్‌వర్క్ రాపపోర్ట్ గ్రూప్ న్యూయార్క్‌లో వేలం వేసింది. అధికారికంగా ఓ వజ్రాన్ని వేలం వేయడం సియెర్రా లియోన్ చరిత్రలో ఇదే మొదటిసారి. ఇలా చేయడం ద్వారా అక్రమంగా జరిగే వజ్రాల ట్రేడింగ్‌ని అరికట్టవచ్చని సియెర్రా లియోన్ ప్రభుత్వం అభిప్రాయపడింది.

SOUTHERN ONLINE BIO TECHNOLOGIES LIMITED
Regd.Office: Flat No. A3, 3rd Floor, Office Block, Samrat Complex, Saifabad, Hyderabad – 500 004.
CIN: L72900TG1998PLC030463

NOTICE

Pursuant to Regulations 29(1)(a) and 47(1)(a) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations 2015, Notice is hereby given that meeting of the Board of Directors of the Company is scheduled to be held on **Thursday, the 14th day of December, 2017**, inter alia to consider and approve the Un-audited Financial Results for the quarter ended 30th September, 2017.

This notice is also available on the website of the Company www.sol.net.in, and also on the website of stock exchange www.bseindia.com.

By order of the Board
for Southern Online Bio Technologies Limited
Sd/-
K Radha Krishna
Director & CFO

Place: Hyderabad
Date : 05.12.2017

Anjani Foods Limited
(Formerly known as Raasi Enterprises Limited)
CIN: L65910AP1983PLC004005
రిజిస్టర్డ ఆఫీస్: విష్ణుపూర్‌డుర్గాపూర్, గనగావ్రు రోడ్, భీమవరం, ఆంధ్రప్రదేశ్-534 202

పోస్టల్ బ్యాలెట్ & ఇ-ఓటింగ్ యొక్క ప్రకటన

(సెక్యూరిటీస్ & ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ) (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("సెబీ ఎల్ఓడిఆర్ రెగ్యులేషన్స్") మరియు సెబీ సర్యులర్ నం.సిఐఆర్/సిఎఫ్‌డి/సిఎండి/16/2015 తేది.30 నవంబర్, 2015 ("సెబీ సర్యులర్స్") యొక్క రెగ్యులేషన్ 44తో తదుపరి చదువగల సమయానుసారం సవరించినట్లుగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదువబడు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 110 మరియు కంపెనీల చట్టం యొక్క ఇతర వర్తించు నియమాలను అనుసరించి (ప్రకటన)

ప్రత్యేక వ్యాపారం

ఐటం నం.1: ప్రత్యేక తీర్మానంగా దిగువ తీర్మానంను ఒకవేళ ఆలోచన సరిపోతే, మార్పు చేర్పులతో లేదా లేకుండానే పరిగణించుటకు.

స్థలము అనగా., ఫేయిర్ వ్యాల్యూ వద్ద మోదవలస గ్రామం, దెంకడ మండలం, విజయనగరం వద్దగల సర్వే నం.127 & 128 యొక్క భాగం అమ్మటకు కంపెనీ యొక్క మెమొరండం & ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌లో ప్రొవిజన్స్ చేపట్టుటకు, సభ్యుల ఆమోదం మరియు అనుమతి మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్ల మంజూరు ఇందుమూలంగా కోరబడుచున్నది మరియు సమయానుసారం (ఏదేని చట్టబద్ద ఆధునీకరణ లేదా సమయానుసారం రిఇన్‌స్టిమెంట్‌లోసహా) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 180(1)(ఎ) మరియు ఏవేని ఇతర వర్తించు ప్రొవిజన్స్ అనుసరించి **రిసొల్వ్‌డ్ చేయబడినది.**

"రిసొల్వ్‌డ్ తదుపరిగా "శ్రీ రవించంద్రన్ రాజ్‌గోపాల్, పూర్తికాలపు డైరెక్టరు, శ్రీ వి. రాజశేఖర్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, మిస్ అర్.కె.పూజా, కంపెనీ సెక్రటరీను ఈ తీర్మానానికి ప్రభావం ఇవ్వడానికి అట్టి చర్యలు, డీడ్స్, విషయాలు, అవసరమైనట్లు, కావలిసినట్లు, పరిగణించుటకు, " **కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 102(1) అనుసరించి ఎక్స్‌ప్లెనెటరీ స్టేట్‌మెంట్ ఐటం నం.1**

కంపెనీ యొక్క సభ్యులను తదుపరి కోరునది ఏమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 180(1)(ఎ) ప్రత్యేక తీర్మానం రూపంలో సభ్యుల ఆమోదంతో మాత్రమే కంపెనీ ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతర రూపాలలోని పూర్తి లేదా సబ్‌స్టాన్షియల్లి డిస్పోస్ అధికారాల చేపట్టుట కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లకు తప్పనిసరి. కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 180(1)(ఎ)నకు ఎక్స్‌ప్లెనేషన్(1) గత ఆర్థిక సంవత్సరం కాలవ్యవధిలో కంపెనీ యొక్క పూర్తి ఆదాయంలో ఇరువై శాతం ఉత్పత్తి ఏదైతే చేపట్టబడును లేదా గత ఆర్థిక సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్ ప్రకారం నికర విలువలో ఇరువై శాతం మించి కంపెనీ వెచ్చించినది ఏదేని ఈ సెక్షన్ అవసరార్థం "చేపట్టబడినది." ఎక్స్‌ప్లెనేషన్ (2) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 180(1) (ఎ)కు తెలియజేయునది "సబ్‌స్టాన్షియల్లీ" అర్థం గత ఆర్థిక సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్ ప్రకారం చేపట్టబడు విలువలో ఇరువై శాతం లేదా మించిన ఈ సెక్షన్ నిమిత్తం మొత్తం చేపట్టబడినది.

ఆ విధంగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 180(1)(ఎ) యొక్క నియమాలనుసరించి, కంపెనీ యొక్క సభ్యులు తదుపరి కోరునది ఏమనగా, ఫేయిర్ వ్యాల్యూతో మోదవలస గ్రామం, దెంకాడ మండలం, విజయనగరం వద్దగల సర్వే నం.127 & 128 వద్ద స్థలము అమ్మకంనకు ప్రత్యేక తీర్మానం రూపంలో బోర్డునకు వారి అనుమతి చూపిందని గమనించగలరు".

డైరెక్టర్లలో ఎవరు కూడాను, కంపెనీ యొక్క ప్రధాన మేనేజిరియల్ వ్యక్తులు లేదా వారి బంధువులు తీర్మానంలో అనుమతి లేదా ఆసక్తి రూపంలో ఏదేని కలిగిలేరు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆదేశాలతో
సం/-
ఆర్.కె.పూజా
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 30.11.2017

NETTLINX LIMITED
5-9-22, ఫ్లాట్ నం.303, 3వ అంతస్తు, పై హెచ్‌పీ పెట్రోల్ పంప్, సెక్రటేరియట్ రోడ్, సైఫాబాద్, హైదరాబాద్-500 063, తెలంగాణ, ఇండియా.
Tel: +91-40-23232200, Fax: +91-40-23231610
E-mail: secretarial@nettlinx.com | URL : www.nettlinx.com |
CIN Number : L67120TG1994PLC016930

ప్రకటన

సెక్యూరిటీస్& ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువగల రెగ్యులేషన్ 29 అనుసరించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 30 సెప్టెంబర్, 2017 తో ముగిసిన రెండవ త్రైమాసికం మరియు అర్ధవార్షికానికి కంపెనీ యొక్క ఆడిటేచేయని ఆర్థిక ఫలితాలు పరిగణించుట, ఆమోదించుటకు 13 డిసెంబర్, 2017 బుధవారం రోజున సా.04.00గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును. ఈ సమాచారం www.nettlinx.com వద్ద కంపెనీ యొక్క వెబ్‌సైట్ పై మరియు స్టాక్ ఎక్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ పై, www.bseindia.com వద్ద బిఎస్‌ఇ లిమిటెడ్, www.msei.in వద్ద ఎంఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్‌లం పై కూడా అందుబాటులో ఉంటాయి.

For NETTLINX LIMITED
సం/-
సాయిరామ్ గంటిపోల
కంపెనీ సెక్రటరీ & కంప్లైన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 05.12.2017

SPRING FIELDS INFRAVENTURES LIMITED
1-4-879/62, గాంధీనగర్, బ్యాంక్ కాలనీ, హైదరాబాద్- 500020, తెలంగాణ

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47 (1)(ఎ) అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 30.09.2017తో ముగిసిన త్రైమాసికానికి ఆడిటేచేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు కంపెనీ యొక్క రిజిస్టర్డ ఆఫీస వద్ద 13.12.2017 బుధవారం రోజున మ.2.30గం.లకు మెనర్స్ ట్రైడెంట్ హీట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

సదరు నోటీసు www.springfieldsinfra.com వద్ద కంపెనీ యొక్క వెబ్‌సైట్ పై మరియు www.bseindia.com వద్ద బిఎస్‌ఇ వెబ్‌సైట్ పై కూడా అక్సెస్ చేయబడును.

సం/-
డి. తిరుప్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01999844

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 06.12.2017

ABHISHEK INFRAVENTURES LIMITED
అర్జానికి ఆఫీస్: ఇ.నం.3-6-672/ఎ, ఫ్లాట్ నం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029
Email: abhiinfraventures@gmail.com, Website: www.abhishekinfra.co.in, (CIN) L45204DL1984PLC018802

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువగల రెగ్యులేషన్ 29 అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 30.09.2017తో ముగిసిన త్రైమాసికానికి ఆడిటేచేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు& ఆమోదించుటకు కంపెనీ యొక్క రిజిస్టర్డ ఆఫీస వద్ద 13 డిసెంబర్, 2017 బుధవారం రోజున మ.2.00గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

సదరు ప్రకటన కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.abhishekinfra.co.in వద్ద మరియు బిఎస్ఇ వెబ్‌సైట్ www.bseindia.com పై కూడా అక్సెస్‌చేయబడును.

అభిషేక్ ఇన్‌ఫ్రావెంచర్స్ లిమిటెడ్ తరపున
Sd/-
సం/- కె. ఓంప్రకాష్
పూర్తికాలపు డైరెక్టరు
DIN: 03125398

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 05.12.2017

SoftSol India Limited
(Corporate Identity Number: L72200TG1990PLC011771)
రిజిస్టర్డ ఆఫీస్: ఫ్లాట్ నం.4, సాఫ్ట్‌పేర్ యూనిట్స్ లేఔట్, సైబరాబాద్, హైదరాబాద్-500081
Ph. No. : 040-42568500, Fax : 040-42568600

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సెబీ సర్యులర్ నం.సిఐఆర్/సిఎఫ్‌డి/ఎఫ్‌ఎసి/62/2016 తేది.5 జులై 2016ను అనుగుణంగా మొదటి సారిగా కంపెనీ యొక్క ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్‌కు ఐఎన్‌డి-ఏఎస్ యొక్క అమలు కొరకు 30 సెప్టెంబర్, 2017తో ముగిసిన రెండవ త్రైమాసికం మరియు అర్ధవార్షికానికి కంపెనీ యొక్క ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాలను ప్రధానంగా పరిగణించుటకు మరియు ఆమోదించుటకు మరియు ఇతర చట్టబద్ద సమస్యలు& ఫిర్యాదులు పరిగణించుటకు సంబంధించి కూడా కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్ వద్ద గురువారం, 14 డిసెంబర్, 2017న మ .11.00గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

For SoftSol India Limited
సం/-
భాస్కర్ రావు మూలా
పూర్తికాలపు డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 04-12-2017

STEEL EXCHANGE INDIA LTD
CIN: L74100AP1999PLC031191
రిజిస్టర్డ ఆఫీస్: 303, పై ఫ్లోర్, లక్ష్మీ నివాస్, గ్రీన్‌ల్యాండ్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500 016

ప్రకటన

సెబీ (ఎల్ఓడిఆర్), 2015 యొక్క రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 30 సెప్టెంబర్, 2017తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిటేచేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుట, ఆమోదించుటకు మరియు రికార్డుపై తీసుకొనుటకు మరియు మరియు బోర్డు పరిగణలోకి తీసుకోలు ఇతర విషయాలకు సంబంధించి **14 డిసెంబర్, 2017** గురువారం రోజున కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

బోర్డు ఆదేశానుసారం
For **Steel Exchange India Limited**
సం/-
బి. నరేష్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేదీ: 04.12.2017

Priyadarsini Limited
CIN: L18100TG1981PLC003031
రిజిస్టర్డ ఆఫీస్: సర్వే నం.726& 744, సదాశివపేట్, సదాశివపేట్ మండలం, సంగారెడ్డి- 502291.

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదవబడు రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 30 సెప్టెంబర్, 2017తో ముగిసిన 2వ త్రైమాసికం మరియు అర్ధ వార్షికానికి కంపెనీ యొక్క ఆడిటేచేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు, రికార్డుపై చేర్చుటకు మరియు ఆమోదించుటకు సంబంధించి కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం ఇ.నం.12-13-422, స్ట్రీట్ నం.1 (బ్యాంక్ ఆఫ్ బరోడా లేన్ ఎదురుగా) తార్నాక, సికింద్రాబాద్-502291 వద్ద 14 డిసెంబర్, 2017 గురువారంరోజున మ.2.30 గం.లకు నిర్వహించబడును.

For Priyadarsini Limited
సం/-
వెరుకూరి కొమలేంద్ర రావు
ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్
DIN: 00018525

తేదీ: 04.12.2017
ప్రదేశం: హైదరాబాద్

B N R UDYOG LIMITED
BNR UDYOG LIMITED
రిజిస్టర్డ్ ఆఫీస్: 6-3-650, 218, 2వ అంతస్తు, మహేశ్వరి చాంబర్స్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082
CIN : L67120AP1994PLC018841 Website : bnrul.com
30 సెప్టెంబర్, 2017తో ముగిసిన త్రైమాసికానికి ఆడిటేచేయని ఆర్థిక ఫలితాల సారాంశం
(రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికానికి			ముగిసిన అర్ధసంవత్సరానికి	
	30.09.2017	30.06.2017	30.09.2016	30.09.2017	30.09.2016
	ఆడిటేచేయనివి			ఆడిటేచేయనివి	
1. ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం & ఇతర ఆదాయం	31.99	76.03	46.46	108.01	117.38
2. కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	8.43	9.74	4.45	18.17	20.51
3. పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	8.43	9.74	4.45	18.17	20.51
4. పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	8.43	9.74	4.45	18.17	20.51
5. కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కలిగివున్న లాభం/నష్టం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	6.35	13.16	(0.20)	19.50	22.23
6. ఈక్విటీ వాటా మూలధనం	300.00	300.00	300.00	300.00	300.00
7. రిజర్వులు (గత సంవత్సరపు యొక్క ఆడిటేయిన బ్యాలెన్స్ షీటులో చూపినట్లు రివల్యూవేషన్ రిజర్వు మినహా)	–	–	–	–	–
8. వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (ఇంటిన్యూడ్ మరియు డిలూటెడ్‌వి ఉపయోగ్ కొరకు)					
1. బేసిక్:	0.28	0.32	0.15	0.61	0.68
2. డిల్యూటెడ్:	0.28	0.32	0.15	0.61	0.68

గమనిక:
1. SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్ తో రాళువ చేయబడిన ఆడిటేచేయని ఆర్థిక ఫలితాల యొక్క స్టాండలోన్‌లో యొక్క వివరణాత్మక సమాచారం పై పేర్కొన్నది సారంశం. వివరణాత్మక ఆర్థిక ఫలితాలు మరియు వాటి సారాంశం ఆడిట్ కమిటీ చాలా సమీక్షించబడినవి మరియు 5 డిసెంబర్ 2017న నిర్వహించబడిన సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల చే ఆమోదించబడినవి. ఆడిటేచేయని ఆర్థిక ఫలితాల స్టాండలోన్ వివరణ యొక్క పూర్తి ఫార్మెట్ కంపెనీ యొక్క వెబ్‌సైట్(www.bnrul.com) మరియు బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com) పై లభించును.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33తో సంబంధించిన ఏదైతే పై ఫలితాలు ప్రదర్శించబడినవి. ఇండియన్ ఆకౌంటింగ్ స్టాండర్డ్స్(ఇండ్ ఎఎస్)తో సంబంధించి కంపెనీస(ఇండియన్ ఆకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 & కంపెనీల (ఇండియన్ ఆకౌంటింగ్ స్టాండర్డ్స్) సవరణ రూల్స్, 2016 మరియు కంపెనీల (ఇండియన్ ఆకౌంటింగ్ స్టాండర్డ్స్) సవరణ రూల్స్, 2017 యొక్క రూల్‌తో చదువగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద సిఫారసుచేసిన ఇండ్ ఎఎస్ 34, ఇంటెర్మ్ ఆర్థిక ఫలితాల రిపోర్టింగ్‌లో ఇచ్చిన గుర్తింపిన మరియు ప్రమాణాల అంశాలతో సంబంధించి తయారుచేయబడినవి. పోల్చబడు గత కాలవ్యవధి కొరకు ఆర్థిక ఫలితాలు ఇండ్ ఎఎస్ 34లో ఇచ్చిన గుర్తింపు& ప్రమాణాల అంశాలతో సంబంధించి కూడా సిఫారసుచేయబడినవి.
3) సదరు ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 04 డిసెంబర్, 2017న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
4) సెబీ (లిస్టింగ్& అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద అవసరమైనట్లు పరిమిత సమీక్షను బిఎస్ఇ లిమిటెడ్‌తో రాళువచేసిన 30 సెప్టెంబర్, 2017తో ముగిసిన త్రైమాసికానికి వివరణాత్మక ఆర్థిక ఫలితాలు పూర్తిచేయబడినవి. ఈ రిపోర్టు 30 సెప్టెంబర్, 2017తో ముగిసిన త్రైమాసిక ఫలితాలకు సూచనలపై ఏవేని ప్రభావంచూపదు.
5) గత కాలవ్యవధి యొక్క అంకెలు అవసరమైనచోట రిగ్రూప్‌సిస్టెమైజ్ చేయబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున
BNR UDYOG LIMITED
సం/- కమల్ నారాయణ్ రథి
మేనేజింగ్ డైరెక్టర్
(DIN:00011549)

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 05.12.2017

ALPHA GEO (INDIA) LIMITED
Regd Office: 802, Babukhan Estate, Basheerbagh, Hyderabad – 500 001. (CIN: L74210TG1987PLC007580)
Corporate Office: Plot No. 1, Sagar Society, Road No. 2, Banjara Hills, Hyderabad - 500034. Tel: 040-23550502/ 503, Fax: 040-23550238, Email: info@alphageoindia.comWebsite: www.alphageoindia.com

EXTRACT OF THE CONSOLIDATED UN-AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND SIX MONTHS ENDED 30th SEPTEMBER 2017

(Rs. In Lakhs)

Sl No.	Particulars	For the Quarter ended 30.09.2017	For the Six Months ended 30.09.2017	For the Quarter ended 30.09.2016
1.	Total Income from Operations	2130.04	13624.52	614.50
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(456.79)	1865.53	(490.75)
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	(456.79)	1865.53	(490.75)
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	(337.15)	1209.91	(357.65)
5.	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(295.03)	1247.86	(430.09)
6.	Equity Share Capital (Paid Up)	636.48	636.48	565.98
7.	Reserves (excluding Revaluation Reserve)	16462.90 (As on 31.03.2017)	16462.90 (As on 31.03.2017)	9075.20 (As on 31.03.2016)
8.	Earnings Per Share of Rs. 10/- each (for continuing and discontinued operations)			
	Basic:	(5.32)	19.11	(6.33)
	Diluted:	(5.32)	19.11	(6.33)

NOTE: (1) The above is an extract of the detailed Statement of Consolidated Unaudited Financial Results for the Quarter and Six Months ended 30th September 2017 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 and the above said detailed format of the Consolidated Unaudited Financial Results for the quarter and six months ended 30th Septemebr, 2017 is available on the Stock Exchange Websites- www.nseindia.com; www.bseindia.com and also at Company's website: www.alphageoindia.com

(2) The abstract of the Standalone Unaudited Financial Resutls for the Quarter and Six Months ended 30th September, 2017 is as given below:

(Rs. In Lakhs)

PARTICULARS	For the Quarter ended 30.09.2017	For the Six Months ended 30.09.2017	For the Quarter ended 30.09.2016
Total income from operations	2109.10	13527.94	519.96
Profit/(Loss) from ordinary activities before tax	(463.49)	1747.64	(351.64)
Profit/(Loss) from ordinary activities after tax	(334.95)	1111.99	(217.28)

The detailed Statement of Standalone Unaudited Financial Results for the quarter and six months ended 30th September, 2017 is available on the Stock Exchange Websites: www.nseindia.com; www.bseindia.com and also at the Company's website: www.alphageoindia.com

Place: HYDERABAD
Date: 04.12.2017

For **ALPHAGEO (INDIA) LIMITED**
DINESH ALLA
Managing Director

VIRINCHI LIMITED
CIN: L72200TG1990PLC011104
రిజిస్టర్డ ఆఫీస్: 8-2-672/5&6, 4వ అంతస్తు, ఇల్యాస్ మహ్మద్ ఖాన్ ఎస్టేట్, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ,
040-48199999. Email: investors@virinchi.com, www.virinchi.com

**30 సెప్టెంబర్, 2017తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధవార

నవచిత్రం

వైభవంగా మళ్ళీరావా ప్రీ రిలీజ్ వేడుక



సుమంత్, ఆకాంక్ష సింగ్, అఖిల్, మంచు లక్ష్మి, రకుల్ ప్రీత్ సింగ్

సుమంత్, ఆకాంక్ష సింగ్ జంటగా గౌతమ్ తిననూరి దర్శకత్వంలో స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్క నిర్మిస్తున్న చిత్రం 'మళ్ళీరావా'. ఈ నెల 8న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ వేడుక జరిగింది. అతిథిగా విచ్చేసిన హీరో అఖిల్ మాట్లాడుతూ, 'చిన్నప్పుడు నన్ను సమంత్ అన్న చాలా పాంపర్ చేసేవారు. ఆన్ స్క్రీన్‌లో పెయిన్‌తో ఆయన చాలా బాగున్నారు. సినిమా ఆయనకు పెద్ద హిట్ కావాలి. శ్రావణ్ సంగీతం చాలా బాగుంది. చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

'శ్రావణ్ అందించిన పాటలు అఖిల్‌కి బాగా నచ్చాయి. దర్శకుడు గౌతమ్ నాకు ఈ మెయిల్ చేస్తూనే ఉండేవాడు. మూడు, నాలుగు నెలలు అయ్యాక నేను రమ్మని పిలిస్తే కథ చెప్పాడు. సినిమాలో కిడ్స్ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. ఇప్పటి వరకు 22 సినిమాలు చేశాను. వాటిలో 'గోదావరి', 'గోల్కొండ హైస్కూల్' సినిమాలకు ఇది దగ్గరగా ఉంటుంది. సినిమాను 30 రోజుల్లో చేశాం. కానీ చుట్టేయలేదు. నిర్మాత రాహుల్ క్వాలిటీగా నిర్మించాడు. ఆకాంక్ష చాలా బాగా నటించింది. ట్రైలర్‌కి మంచి స్పందన వస్తోంది. సినిమాలో కామెడీ బాగుంటుంది. అవి ట్రైలర్‌లో పెట్టలేదు. అయినప్పటికీ ట్రైలర్ అన్ని వర్గాలకు బాగా రీచ్ అవుతోంది. 'గోదావరి' తర్వాత నేను చేసిన నిజాయితీ ఉన్న సినిమా ఇది' అని సుమంత్ తెలిపారు.

రకుల్ ప్రీత్ సింగ్ చెబుతూ, 'నాకు రొమాంటిక్, లవ్ సినిమాలంటే ఇష్టం. ఎప్పుడోగానీ అలాంటి మనసుకు నచ్చే సినిమాలు రావు. ఇది అలాంటి చిత్రమవుతుందనే నమ్మకం ఉంది' అని చెప్పింది. 'ఈ కథను రెండేండ్ల క్రితం రాసుకున్నా. చాలా మంది నిర్మాతలకు కథ చెప్పా. అందరికీ నచ్చింది, కానీ నేను కొత్త కావడంతో నమ్మి చేసేందుకు ముందుకు రాలేకపోయారు. రాహుల్ యాదవ్ సినిమా చేయడంతో ఇక్కడి వరకు వచ్చా. ఇది సహజమైన ప్రేమ కథ. ఇందులో సన్నివేశాలు, డైలాగులు, పాత్రలు అన్నింటినీ చాలా సహజంగా తీయడానికి ప్రయత్నించా. సతీష్ ముత్యాల కెమెరా పనితనం గురించి అందరూ గొప్పగా చెప్పుకుంటారు. ఆయన వల్లనే ఈ సినిమాను 30 రోజుల్లో తీయగలిగాం. సంగీతం బాగా కుదిరింది. కథను ముందుకు తీసుకెళ్లేలా పాటలను పెట్టాం. సీన్‌లో డైలాగ్స్ ఎంత కీలకమో, పాటలో సాహిత్యం అంతే ముఖ్యం. సుమంత్ ఇచ్చిన నమ్మకంతోనే సినిమాను ఇంత బాగా తీయగలిగాను. సపోర్ట్ చేసిన టీమ్‌కు ధన్యవాదాలు' అని దర్శకుడు గౌతమ్ తెలిపారు. 'మంచి కథ ఇది. చదవగానే నచ్చేసింది. సిన్సియర్‌గా, నిజాయితీగా టీమ్ అంతా కష్టపడి, ఇష్టపడి చేశాం. పది నెలలు ప్రీ ప్రొడక్షన్ చేశాం. అందుకే రిజల్ట్ బాగా వచ్చింది. ఈ శుక్రవారం విడుదల కానున్న సినిమాను హిట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని నిర్మాత రాహుల్ యాదవ్ తెలిపారు.

ప్రేక్షకుల్ని మెప్పించే నవ్య కథ..



నవీన్‌చంద్ర, నివేదా థామస్

నవీన్ చంద్ర, నివేదా థామస్ హీరోహీరోయిన్లుగా అజయ్ వోదిరాల దర్శకత్వంలో అనురాగ్ ప్రొడక్షన్స్ పతాకంపై రఘుబాబు చౌదరి, కే.బి.చౌదరిలు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్'. సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రం గురించి యూనిట్ మాట్లాడుతూ, 'సుకుమార్ వద్ద పలు సినిమాలకు అసోసియేట్‌గా పనిచేసిన దర్శకుడు అజయ్ వోదిరాల ఈ చిత్రాన్ని నవ్యమైన కథాంశంతో తెరకెక్కిస్తున్నారు. వరుస హిట్లతో మంచి ఫామ్‌లో ఉన్న నివేదా థామస్ నటన, తన క్రేజ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్‌లు సినిమాపై అంచనాలను పెంచాయి. అలాగే మ్యూజికల్‌గా కూడా ఆకట్టుకుంటోంది. మలయాళ సంగీత దర్శకుడు రతీష్ వేగ వినసొంపైన బాణీలను అందించారు. భారీ తారాగణంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని ఈ నెల 15న గ్రాండ్‌గా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం' అని తెలిపింది. అలీ, అభిమాన్యు సింగ్, తాగుబోతు రమేష్, జీవా, సుప్రీత్, గిరి, దేవన్, శ్రావణ్, రోహిణి తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

సరికొత్త సరిహద్దు ప్రేమకథ..



శంకర ప్రసాద్, నాగశౌర్య, వెంకీ కుడుముల తదితరులు

'అమ్మ, నాన్న చిన్నప్పట్నుంచి నాకు అడక్కుండానే అన్ని ఇచ్చారు. సినిమా తీయమని నేను అడగలేదు. అడక్కుండానే సినిమా నిర్మిస్తుండటం చాలా హ్యాపీగా ఉంది' అని అంటున్నారు హీరో నాగశౌర్య. వెంకీ కుడుముల దర్శకత్వంలో నాగశౌర్య హీరోగా నటిస్తున్న చిత్రం 'ఛలో'. రష్మిక మండన్న కథానాయిక. శంకర ప్రసాద్ ముల్పూరి సమర్పణలో ఐరా క్రియేషన్స్ పతాకంపై ఉషా ముల్పూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లో మహతి స్వర సాగర్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'చూసి చూడంగానే' అనే పాటను విడుదల చేశారు.

ఈ సందర్భంగా హీరో నాగశౌర్య మాట్లాడుతూ, 'నన్ను ఇంతగా ఆదరిస్తున్న మీడియా మిత్రులకు ధన్యవాదాలు. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కు మంచి స్పందన లభించింది. సినిమాకు బ్యాక్ బోన్ కెమెరామెన్ సాయి శ్రీరామ్. ఆయన లేకుంటే సినిమా చేయకూడదు అనుకున్నాం. మేం అంతగా ఆయన్ని నమ్మాం. మమ్మల్ని కూడా అంతే బాగా చూపించారు. హీరోయిన్ రష్మిక మండన్న చాలా బాగా నటించింది. 'చూసి చూడంగానే..' పాట మణిశర్మ తనయుడు మహతి స్వర సాగర్ అద్భుతంగా కంపోజ్ చేశారు. మణిశర్మకి మ్యూజిక్ బ్రహ్మ అనే పేరుంది. నేను మాత్రం మహతిని మ్యూజిక్ ప్రిన్స్‌గా పిలుస్తున్నాను. ఈ చిత్రాన్ని మా మమ్మీ, డాడీ నిర్మించడం చాలా సంతోషంగా ఉంది. అందుకు వారికి థ్యాంక్ చెప్పుకుంటున్నా. నేను నమ్మిన స్క్రిప్ట్‌నే వాళ్ళు కూడా నమ్మారు. మా దర్శకుడు సినిమాను చాలా బాగా తీర్చిదిద్దారు. కచ్చితంగా అందరినీ అలరిస్తుంది' అని అన్నారు.

'ఐరా క్రియేషన్స్ సంస్థను ఇంతగా ఆదరిస్తున్నారంటే దానికి కారణం మీడియానే. వారికి థ్యాంక్స్. సినిమాను ఆదరించాలని ప్రేక్షకులను కోరుకుంటున్నా' అని సమర్పకులు శంకర ప్రసాద్ తెలిపారు. దర్శకుడు వెంకీ కుడుముల చెబుతూ, 'చూసి చూడంగానే ' పాటను మహతి అత్యద్భుతంగా కంపోజ్ చేశారు. దీనికి రఘు మాస్టర్ కొరియోగ్రఫీ, భాస్కరభట్ల సాహిత్యం ప్లస్ అవుతాయి. నాగశౌర్య, రష్మిక మండన్న ఈ పాటలో చాలా అందంగా కనిపిస్తున్నారు. పాటకు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. యూట్యూబ్‌లో రిలీజ్ చేసిన కొద్ది గంటల్లోనే పాజిటివ్ కామెంట్స్ రావడం చాలా హ్యాపీగా ఉంది. గుంటూరు ఏసీ కాలేజ్‌లో ఈ సాంగ్‌ను షూట్ చేశాం. సినిమా బాగా వచ్చింది. డీ మానిటైజేషన్ టైమ్‌లో ఇండస్ట్రీలో అసలు సినిమాలే తీయరని చాలా భయపెట్టారు. డిప్రెషన్‌లోకి వెళ్ళాను. కానీ అదే టైమ్‌లో ఈ కథ ఈ నిర్మాతలకు చెప్పాను. నా కథ నచ్చి ఎన్ని సమస్యలున్నా ఈ సినిమా చేస్తామని హామీ ఇచ్చారు. హామీని నిలబెట్టుకున్న నిర్మాతలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. అడిగిన దానికంటే ఎక్కువే ఇచ్చారు. అందుకు చాలా సంతోషంగా ఉంది. ఆంధ్రా, తమిళనాడు బార్డర్‌లో జరిగే ప్రేమ కథ చిత్రమిది, కొత్తగా ఉంటూ అందరినీ ఆకట్టుకుంటుంది' అని చెప్పారు.

ప్రియాంక చోప్రా



వాట్.. ఏ కూల్ ఐడియా..!

'ఫిల్మ్ మేకర్స్ చూపించే నవ్యత, సినిమా కథల విషయంలో వారి కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు చూస్తుంటే చాలా ముచ్చటేస్తుంది' అని చెబుతోంది ప్రియాంక చోప్రా. నవాజుద్దీన్ సిద్ధిఖీ, తనిష్టా ఛటర్జీ, నీరజ్ కబీ ప్రధాన పాత్రధారులుగా అమిత్ కుమార్ దర్శకత్వంలో థ్రిల్లర్‌గా రూపొందుతున్న 'మాన్‌సూన్ షూటౌట్' చిత్ర ట్రైలర్‌ను ప్రియాంక సోమవారం ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ, 'ఈ ట్రైలర్‌లో నెక్ట్స్ ఏం జరుగుతుందనేది మీరే నిర్ణయించుకోవాలి. వాట్ ఏ కూల్ ఐడియా ఇది. ఫిల్మ్ మేకర్స్‌లోని నవ్యత, బౌండరీలను దాటుకుని సినిమాలు చేసే విధానం చూస్తుంటే నాకు ఆనందంగా ఉంది. సినిమాలో గొప్ప కంటెంట్ ఉంది' అని తెలిపింది. జీవితానికి సంబంధించి ఆల్టర్‌నేటివ్ ఛాయిస్(ప్రత్యామ్నాయ అవకాశం) నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం చాలా బాగుందని దర్శక,నిర్మాతలను ప్రియాంక ప్రశంసించారు. వినోద రంగంలో అత్యంత ప్రభావవంతమైన నటిగా నిలిచిన ప్రియాంక ప్రస్తుతం హాలీవుడ్‌లో 'ఏ కిడ్ లైక్ జేక్', 'ఈజ్ నాట్ ఇట్ రొమాంటిక్?' చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

ఆ విషయంలో స్వేచ్ఛ దొరికింది

'ఒకప్పుడు నా దగ్గరికొచ్చిన సినిమాలన్నీ చేశాను. ఇప్పుడు నచ్చిన సినిమాలు సెలక్టీవ్‌గా చేస్తున్నాను' అని అన్నారు హీరో శ్రీవిష్ణు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో శ్రీవిష్ణు, నివేతా పేతురాజ్ జంటగా నటించిన 'మెంటల్ మదిలో' చిత్రం ఇటీవల విడుదలై విజయవంతంగా రన్ అవుతున్న నేపథ్యంలో మంగళవారం శ్రీవిష్ణు మీడియాతో ముచ్చటించారు.



శ్రీవిష్ణు

శ్రీ విష్ణు మాట్లాడుతూ, 'కెరీర్‌లో కమర్షియల్‌గా మంచి విజయం సాధించిన చిత్రమిది. ఈ సక్సెస్ చాలా ఆనందాన్నిచ్చింది. ఇండస్ట్రీ వర్గాల నుంచి, ఆడియెన్స్ నుంచి మంచి స్పందన లభిస్తోంది. చిన్న సినిమాకు థియేటర్లే దొరకడం కష్టమవుతున్న సమయంలో మా సినిమాకు మంచి కలెక్షన్లు రావడం, అలాగే చేసిన వర్క్‌కు ప్రశంసలు దక్కడం చాలా సంతోషంగా ఉంది. 'అప్పట్లో ఒకడుండేవాడు' విడుదల టైమ్‌లో నెక్ట్స్ ఏ సినిమా చేయాలనుకుంటున్నప్పుడు రాజ్ కందుకూరి దర్శకుడు వివేక్‌ను నా దగ్గరకు పంపించారు. కథ నెరేట్ చేసేటప్పుడు కొత్త పదాలు వినిపించాయి. రాసుకున్న తీరు కూడా భిన్నంగా, కొత్తగా ఉంది. ఇదేదో బాగా ఆడే సినిమాలా అనిపించింది. విన్న పది నిమిషాలకే ఓకే చెప్పా. ఇందులో నాది కన్ఫ్యూజన్ ఉన్న కుర్రాడి పాత్ర. కన్ఫ్యూజన్‌లో నుంచి కామెడీ పుడుతుందని నమ్మాం. దీనికి తోడు దర్శకుడు వివేక్ ఆత్రేయ చాలా క్లారిటీగా ఉన్నాడు. దీంతో వెంటనే సినిమా పట్టాలెక్కించాం. నిర్మాత రాజ్‌కందుకూరి ఎలాంటి ఇబ్బంది లేకుండా టీమ్ అందరికీ బాగా సపోర్ట్ చేస్తూ సినిమాను రూపొందించారు. కథాపరంగా ఇది సింపుల్‌గానే ఉన్నప్పటికీ కొత్తగా ఉంటుందని ముందు నుంచీ నమ్మాం. ప్రేక్షకులు కూడా అదే ఫీలయ్యారు. సినిమాను విజయపథాన నడిపించారు. అయితే కన్ఫ్యూజన్ అనేది ప్రతి మనిషిలోనూ ఉంటుంది. మనం నిద్ర లేచినప్పట్నుంచి ఏ డ్రెస్ వేసుకోవాలి?, ఏ రూట్‌లో వెళ్ళాలని ప్రతి విషయంలోనూ కన్ఫ్యూజన్‌కి గురవుతాం. అది ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే అంశం. కన్ఫ్యూజన్ అనేది జబ్బు కాదు. సమస్య చిన్నదే, దాన్ని ఎలా డీల్ చేశామనేది ముఖ్యం. సినిమాకు నారా రోహిత్ సపోర్ట్ మరువలేనిది. ప్రస్తుతం నేను నటించిన 'నీది నాది ఒకే కథ' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. అలాగే విజయ్ దర్శకత్వంలో 'తిప్పరమీసం', నారా రోహిత్‌తో కలిసి 'వీరభోగ వసంత రాయలు' చిత్రంలో నటిస్తున్నా. ఇందులో సమాజంలో చెడు చేసే వ్యక్తులను ఏరివేసే పాత్రలో కనిపిస్తా. పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఇటీవల రామ్‌తో కలిసి నటించిన 'ఉన్నది ఒకటే జిందగీ' ఆశించిన ఫలితాన్నివ్వలేదు. ముందు అందరూ సినిమా బాగుందని చెప్పారు. మేం కూడా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. కానీ ఫలితం తారుమారైంది. అయితే ఆ చిత్రం విడుదలైన తక్కువ టైమ్‌లోనే 'మెంటల్ మదిలో' రిలీజ్ కావడం, విజయం సాధించడంతో దాన్ని మర్చిపోయాం. అదొక మెమరీలాగా ఉంది. కెరీర్ పరంగా సంతృప్తిగా ఉన్నా. ఒకప్పటితో పోల్చితే కథల ఎంపికలో చాలా మార్పు వచ్చింది. వచ్చిన కొత్తలో వచ్చిన ఏ సినిమానైనా చేసే వాడిని, ఇప్పుడు కథల ఎంపికలో ఆప్షన్ దొరుకుతుంది. నచ్చిన సినిమాలు, నచ్చిన పాత్రలు చేస్తున్నా. ఒక్క మాటలో చెప్పాలంటే స్వేచ్ఛ దొరికింది' అని అన్నారు.

అమ్మోరును తలపించే మాతంగి



నందినిరెడ్డి, రుత్విక్, రమ్యకృష్ణ, వినయకృష్ణన్

రమ్యకృష్ణ, జయరాం, సంపత్, కళాభవన్ మణి ప్రధాన పాత్రధారులుగా, కన్నన్ తామరక్కుళం దర్శకత్వంలో మలయాళంలో రూపొంది ఘన విజయం సాధించిన చిత్రాన్ని 'మాతంగి' పేరుతో శ్రీనివాస విజువల్స్ ప్రై.లి పతాకంపై రమ్యకృష్ణ సోదరి వినయ కృష్ణన్ తెలుగులో అందిస్తున్నారు. ఎస్.వేణుగోపాల్, సజ్జు విడుదల చేస్తున్నారు. ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లో జరిగింది. అతిథిగా విచ్చేసిన రమ్యకృష్ణ మాట్లాడుతూ, 'శ్రీనివాస విజువల్స్ బ్యానర్‌లో కొన్ని సీరియల్స్ చేశాం. మొదటి సారి ఓ చిన్న ప్రయత్నంగా సినిమా చేస్తున్నాం. హార్రర్, కామెడీ ఎమోషన్స్ ఇలా అన్ని అంశాల మేళవింపుగా ఉంటుంది. ఈ చిత్రంలో రెండు డిఫరెంట్ షేడ్స్‌లో నటించాను. ముఖ్యంగా 'అమ్మోరు' షేడ్స్ ఉన్న క్యారెక్టర్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. తెలుగు ప్రేక్షకులందరికీ ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది. మా ప్రయత్నాన్ని ఆదరించాలని కోరుకుంటున్నా. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 15న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాం. అన్ని ఏరియాల నుంచి సినిమాకు మంచి బిజినెస్ అవుతుంది. విడుదల విషయంలో సపోర్ట్ చేస్తున్న వేణుగోపాల్, సజ్జుకి కృతజ్ఞతలు' అని అన్నారు. 'వినయ పెద్ద విమర్శకురాలు. ఆమెకి ఏ కథలు చెప్పినా త్వరగా నచ్చవు. అలాంటిది ఈ సినిమా కథ నచ్చి తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. రమ్యకృష్ణ ఏ పాత్ర చేసినా తను తప్ప ఇంకెవరూ చేయలేరనేంతగా ఆ పాత్రలో ఇన్‌వాల్వ్ అయి నటిస్తారు. ఈ సినిమా పెద్ద హిట్ అయి నిర్మాతగా వినయ సక్సెస్ కావాలి' నందిని రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో వినయ కృష్ణన్, రమ్యకృష్ణ తనయుడు రుత్విక్ పాల్గొన్నారు.

'గ్లామర్ పాత్రలకు నేను వ్యతిరేకంగా కాదు. అలాగని హద్దులు మీరని విధంగా, ప్రాధాన్యత కలిగిన గ్లామర్ రోల్స్ పోషించేందుకు సిద్ధమే' అని అంటోంది మేఘనా లోకేష్. యాంకర్ రవి, మేఘనా లోకేష్ జంటగా అయోధ్య కార్తీక్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఇది మా ప్రేమ కథ'. ఈ నెల 8న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మేఘనా లోకేష్ మంగళవారం మీడియాలో ముచ్చటించింది.ఆ విశేషాలు ఆమె మాటల్లోనే..



మేఘనా లోకేష్

- మైసూర్‌లో పుట్టి, పెరిగిన నేను ఎనిమిదవ ఏటనే నాటకాల్లోకి అడుగుపెట్టాను. కల్చరల్ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా మైసూర్ ప్రాంతంలో నాటకాలు వేసేవాళ్ళం. అలా నటనపై ఆసక్తి పెరిగడంతోపాటు ఇష్టం పెరిగింది. దాదాపు 270 స్టేజ్ షోస్ వేశాం. మా ఇంట్లో వాళ్ళంతా ఇంజనీర్లు, డాక్టర్లే. కానీ నాకు చదువు పెద్దగా అబ్బలేదు. దీంతో బి.ఏలో డిగ్రీ చేసి నటనపై దృష్టి పెట్టాను. కన్నడలో పలు సీరియల్స్‌లో నటించాను. ఆ సీరియల్స్ చూసి అన్నపూర్ణ స్టూడియోకు చెందిన క్రియేటివ్ హెడ్ ఒకరు తెలుగులో 'శశిరేఖా పరిణయం' సీరియల్ కోసం సంప్రదించారు. తెలుగు భాష రాకపోవడంతో మొదట ఆసక్తి చూపలేదు. వాళ్ళు బాగా ఒత్తిడి తేవడంతో ఒప్పుకున్నా. ప్రస్తుతం 'కళ్యాణ వైభోగమే' సీరియల్‌లో నటిస్తున్నాను. సీరియల్స్ నాకు మంచి గుర్తింపు తెచ్చాయి.

నటనలో సౌందర్య స్ఫూర్తి..

- సీరియల్స్‌లో నన్ను చూసి ఈ చిత్ర దర్శకుడు అయోధ్య కార్తీక్ 'ఇది మా ప్రేమ కథ' సినిమా కోసం అడిగారు. పాత్ర బాగా నచ్చడంతో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాను. అంతకు ముందు రవితో నాకు పరిచయం లేదు. కానీ సెట్‌లో మంచి ఫ్రెండ్స్ అయ్యాం. దర్శకుడు అయోధ్య సినిమాను చాలా బాగా తెరకెక్కించారు. ప్రతి ప్రేమలో గొడవలుంటాయి. ఇగో కారణంగా వచ్చే గొడవలతో ప్రేమ జంట విడిపోతుంది. మళ్ళీ కలిసేందుకు ఆ ప్రేమికులు ఏం చేశారనేది ఈ సినిమాలో ఆసక్తికరం. ప్రేమ కథలో కొత్తగా ఉండే చిత్రమిది. ఎమోషనల్‌గా ఉంటుంది. చాలా సహజసిద్ధమైన ప్రేమ కథ. ఇందులో నేను సంధ్య అనే ఇంజనీరింగ్ చదివే అమ్మాయి పాత్రలో నటించాను. పక్కింటి అమ్మాయిలా కనిపిస్తాను. నటిగా నాకిది తొలి చిత్రం. బేసిక్‌గా నాకు లవ్ స్టోరీస్, యాక్షన్ సినిమాలంటే ఇష్టం.
- మా నాటక సంస్థకు చెందిన మాండ్య రమేష్ నటన పరంగా నాకు ఆదర్శం. కథానాయికల్లో సౌందర్య అంటే ఇన్స్‌పిరేషన్. అన్నపూర్ణ స్టూడియోలో పనిచేయడంతో నాగార్జున సినిమాలు బాగా చూశాను. దీంతో ఆయన నాకిష్టమైన హీరో అయిపోయారు. సీరియల్స్ నాకు లైఫ్ ఇచ్చాయి. వాటిని వదులుకోలేను. సీరియల్స్ చేస్తూనే మంచి పాత్రలు వస్తే సినిమాలు చేస్తాను.

హాస్యభరితంగా సోగ్గాడే శోభన్‌కృష్ణ



కవిత, ఆర్.కె.గౌడ్, శోభన్ కృష్ణ, ఝాన్సీ తదితరులు

శోభన్ కృష్ణ, ఝాన్సీ హీరో,హీరోయిన్లుగా జింక.హరిబాబు దర్శకత్వంలో శ్రీ శ్రీ నాగలక్ష్మి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రాగిర్ ఉమాపతి గౌడ్ నిర్మిస్తున్న చిత్రం 'సోగ్గాడే.. శోభన్‌కృష్ణ'. విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా గురించి తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మెన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, 'మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రమిది. హాస్య ప్రధానంగా సాగే ఈ చిత్రం అన్ని వర్గాల వారిని అలరించేలా ఉంటుంది. శోభన్ కృష్ణ ఈ చిత్రం ద్వారా హీరోగా పరిచయమవుతున్నారు. తన పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. సినిమా విజయం సాధించి శోభన్‌కు మంచి పేరుతోపాటు అవకాశాలను తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నాను. ప్రస్తుతం పరిశ్రమలో చిన్న చిత్రాలు బాగా ఆడాల్సిన అవసరం ఉంది. చిన్న సినిమాలు మరిన్ని రావడానికి, వచ్చిన సినిమాలకు మరిన్ని థియేటర్లు అందుబాటులో ఉండేలా అనుక్షణం చర్యలు తీసుకుంటున్నాం' అని అన్నారు. 'దర్శకుడిగా అవకాశం ఇచ్చిన నిర్మాతకు రుణ పడి ఉంటాను. ఇటీవల సినిమా సెన్సార్ పూర్తి చేసుకుని సింగిల్ కట్ లేకుండా 'యు/ఎ' సర్టిఫికెట్ పొందింది. లహరి మ్యూజిక్ ద్వారా ఆడియో రిలీజ్ అయ్యింది. ఆడియోకి మంచి స్పందన లభించింది. ఫ్యామిలీ ఆడియెన్స్‌కు బాగా కనెక్ట్ అవుతుంది. దర్శకుడిగా ఈ సినిమా నాకు మంచి పేరుతోపాటు మరిన్ని మంచి అవకాశాలు తీసుకొస్తుందని ఆశిస్తున్నాను. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని అతి త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తాం' అని దర్శకుడు జింక.హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నటి కవిత, మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొని సినిమా విజయాన్ని ఆకాంక్షించారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

70 ఏండ్ల భారతంలో ఎప్పుడూ ఈస్థాయిలో లేదు

- అధికారంలో గాంధీ, అంబేద్కర్‌ల వ్యతిరేకులు
- మతం రంగుతో వస్తున్న పెట్టుబడిదారులు
- రాజకీయ ప్రాతినిధ్యంతోపాటు ఆర్థిక సమానత్వం కావాలి
- సోషలిస్టు వ్యవస్థ కోసం పనిచేయాలి: కేంద్ర మాజీ మంత్రి ఎస్ జైపాల్‌రెడ్డి
- ప్రత్యేక ప్రాతినిధ్యంపై వ్యతిరేకత లేదు : బివి రాఘవులు
- అంబేద్కర్,గాంధీ,పటేల్ ద మేకింగ్ ఆఫ్ ఇండియాస్ ఎలక్టోరల్ సిస్టం పుస్తకావిష్కరణ



మాట్లాడుతున్న బివి రాఘవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'భారత ప్రజాస్వామ్యం 70 ఏండ్ల చరిత్రలో ఇంత ప్రమాదాన్ని ఎప్పుడూ ఎదుర్కోలేదు. అంబేద్కర్, గాంధీ వ్యతిరేకులు నేడు అధికారంలో ఉన్నారు. గాంధేయవాదులు, అంబేద్కర్‌వాదులు, నెహ్రూవాదులు, ద్రవిడవాదులు దీన్ని ఎదుర్కోవాలి. హిందూమతం విచ్ఛిన్నం కాకూడదని ప్రత్యేక ఎన్నికలొద్దని గాంధీ చెప్తే, అగ్రకులాలను రక్షించడం కోసం అంబేద్కర్ పూణే ఒడంబడిక మీద సంతకం చేశారు. హిందూమతానికి చెందిన అగ్రకులాలే గాంధీ ప్రాణాలు తీశాయి. ఎన్నికల వ్యవస్థపై పెట్టుబడిదారులు ఎక్కువ ప్రభావం చూపుతున్నారు. మతం రంగు పులుముకొని పెట్టుబడిదారులు వస్తున్నారు. బీదవారిని మోసం చేస్తున్నారు. పెట్టుబడిదారులనూ ఎదుర్కోవాలి.'అని కేంద్ర మాజీ మంత్రి ఎస్ జైపాల్‌రెడ్డి చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాజశేఖర్ వుండ్రు రచించిన 'అంబేద్కర్, గాంధీ, పటేల్ ద మేకింగ్ ఆఫ్ ఇండియాస్ ఎలక్టోరల్ సిస్టం'అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతమ బుద్ధుని వీరాభిమానినని చెప్పారు. తాను ఎంత నెహ్రూ వాదినో... అంతే అంబేద్కర్‌వాదినని అన్నారు. ఆదర్శాలు, అంతిమ లక్ష్యాల విషయంలో గాంధీ, నెహ్రూ, పటేల్‌కు బేధాభిప్రాయం లేదన్నారు. స్వాతంత్ర్య సాధించడమే ప్రథమ ప్రాధాన్యమని వివరించారు. కానీ అంబేద్కర్‌కు కుల సమస్య పరిష్కారం కావడమే ముఖ్యమన్నారు. గాంధీ, నెహ్రూ కంటే అంబేద్కర్ ఏ విషయంలోనూ తక్కువ కాదని చెప్పారు. ఆలోచనలు ఒకటే ఎత్తుగడలే వేరని అన్నారు. అన్ని వర్గాలనూ గాంధీ ప్రభావితం చేస్తే, గాంధీని అంబేద్కర్ ప్రభావితం చేశారని చెప్పారు. చారిత్రక దృక్కోణంలో చూడాలని, నాటి పరిస్థితులను మాత్రమే పరిశీలించొద్దని కోరారు. మూడు వేల ఏండ్ల నుంచి వేళ్లూనుకుని ఉన్న కులవ్యవస్థ అంత తొందరగా పోతుందా?అని ప్రశ్నించారు. అంబేద్కర్ సోషలిస్టుగా ఎంత ప్రచారం కావాలో, అది కానందుకు కోపమొస్తుందన్నారు. వ్యక్తి స్వేచ్ఛ, సమాన అవకాశాలు అన్నింటికంటే ముఖ్యమని భావించారని చెప్పారు. ఎస్సీ ఎమ్మెల్యేలు, ఎంపీలు సరైన ప్రాతినిధ్యం వహించడం లేదన్నారు. అగ్రవర్ణాల ఎంపీలూ వారి పాత్ర సరిగ్గా నిర్వహించడం లేదని అన్నారు. రైతుల గురించి మాట్లాడ్డం లేదని, పారిశ్రామికవేత్తల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. ధనవంతులే ఎన్నికలను ప్రభావితం చేస్తున్నారని చెప్పారు. కులంతోపాటు డబ్బు ప్రభావం చూపుతోందని అన్నారు. రాజకీయ ప్రాతినిధ్యంతోపాటు ఆర్థిక సమానత్వం, సామాజిక న్యాయం కావాలన్నారు. దామాషా పద్ధతికి వ్యతిరేకమని చెప్పారు. స్థిరమైన ప్రభుత్వం ఏర్పడబోదని అన్నారు. ఎవరికీ సరైన మెజార్టీ రాదని చెప్పారు.

ప్రత్యేక ఎన్నికలతో సామాజిక తరగతులకు న్యాయం : రాఘవులు

సామాజిక తరగతులకు న్యాయం జరగాలంటే ప్రత్యేక ఎన్నికలు సహాయపడతాయని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ఉమ్మడి ఎన్నికలు అమల్లోకి వచ్చాయన్నారు. దళితులకు జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలు కేటాయిస్తున్నారని చెప్పారు. కానీ ఆ సమూహానికి ప్రాతినిధ్యం వహించడం లేదన్నారు. ప్రత్యేక ఎన్నికల ద్వారా ఆ సమూహానికి కొంత మేలు జరిగే అవకాశముందని చెప్పారు. పూర్తిగా దాంతోనే కాదన్నారు. గిరిజన ప్రాంతాల్లో 80 శాతం వారే ఉంటారని, అయినా ఆ ప్రజాప్రతినిధులు వారికి ప్రాతినిధ్యం వహించడం లేదన్నారు. డబ్బు, కార్పొరేట్, అగ్రకులాల ప్రభావం తీవ్రంగా ఉందని చెప్పారు. కులవ్యవస్థ నాశనం కావాలని అంబేద్కర్, ఉండాలని గాంధీ భావించారని అన్నారు. దామాషా ప్రాతిపదికన ఎన్నిక విధానం ఉండాలన్నారు. పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయో దాన్ని బట్టి ప్రాతినిధ్యం ఉంటాయని చెప్పారు. ఉమ్మడి ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు మాట్లాడుతూ ప్రత్యేక ఎన్నికల అవసరమని అంబేద్కర్ చెప్పినా గాంధీ, హిందూమహాసభ అంగీకరించలేదని అన్నారు. యూపీఎస్సీ మాజీ సభ్యుడు కెఎస్ చలం మాట్లాడుతూ ఆర్టికల్ 15,16 ప్రకారం రాజకీయ పార్టీల్లోనూ రిజర్వేషన్లు ఉండాలని సూచించారు. రామ్‌మనోహర్ లోహియా సోషలిస్టు పార్టీలో రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. ఐసీఎస్-ఎస్ఆర్ దక్షిణాది ప్రాంతీయ సంచాలకులు ఎం చెన్నబసవయ్య మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ నిజమైన ప్రాతినిధ్యాన్ని చట్టసభలకు పంపడం లేదన్నారు. తెలంగాణలో 7 శాతం ఉన్న ఓ అగ్రకులానికి 35 శాతం ప్రాతినిధ్యం ఉందని చెప్పారు. 80 శాతం ఉన్న సామాజిక తరగతులకు, 50 శాతం ఉన్న మహిళలకు సరైన ప్రాతినిధ్యం లేదని ఉదహరించారు. సీనియర్ జర్నలిస్టు కె రామచంద్రమూర్తి మాట్లాడుతూ ఎన్నికల పద్ధతిలో లోపాలున్నాయని, వాటిని సవరించాలని సూచించారు. రిజర్వేషన్లు లేకపోతే దళితులకు ఇన్ని సీట్లు ఉండేవి కాదన్నారు. సీడీఎస్ చైర్మెన్ మల్లేపల్లి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రచయిత రాజశేఖర్ వుండ్రు, సీడీఎస్ డైరెక్టర్ వైబి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు తీసుకెళ్లకుండా జైలుకెలా తరలిస్తారు?

సర్కారుకు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రశ్న

- మానవ హక్కుల ఉల్లంఘనపై కోర్టుకు పోతాం
- జైల్లో నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సాధారణంగా పోలీసులు అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరు పరిచి, న్యాయమూర్తి తీర్పు ప్రకారం జైలుకు తరలిస్తారని, టీఆర్ఎస్ పాలనలో అరెస్టు చేసి పోలీసుస్టేషన్ నుండి నేరుగా జైలుకు తరలిస్తున్నారని టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఓయూ విద్యార్థి మురళి ముదిరాజ్ ఆత్మహత్య కుపాల్పడితే నివాళులర్పించేందుకు ఓయూకు వెళ్లిన నాయకులను పోలీసులు కొట్టి అక్రమంగా అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారని చెప్పారు. అరెస్టు చేసిన వారిని కోర్టుకు తీసుకెళ్లకుండా జైలు తీసుకపోవడం మానవ హక్కుల ఉల్లంఘన అని, దీనిపై కోర్టుకు పోతామని చెప్పారు. మంగళవారం చంచల్‌గూడ జైల్లో ఉన్న కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, మానవతారాయ్, టీడీపీ నేత ఒంటేరు ప్రతాపరెడ్డితోపాటు 25 మంది విద్యార్థి నాయకులను పరామర్శించారు. ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, గీతారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఆకుల లలిత, సంతోషకుమార్, న్యాయవాదులు సునీతారావు, దామోదర్‌రెడ్డి, విద్యార్థి నేత బాల లక్ష్మి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ములాఖత్‌లో వారిని పరామర్శించారు. అనంతరం ఉత్తమ్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు భరోసా కల్పించకపోవడంతో వారు నిరాశకు గురౌతున్నారని చెప్పారు. ఉద్యోగం వస్తుందో రాదోననే అభద్రతాభావంతో విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని చెప్పారు. ఆత్మహత్యకు పాల్పడిన మురళికి నివాళ లర్పించేందుకు పోయిన నాయకుల పట్ల పోలీసులు క్రూరంగా ప్రవర్తించారని చెప్పారు. చివరకు మురళి సూసైడ్ నోట్‌ను కూడా తారుమారు దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. పోలీసులు కూడా తగిన మూల్యం చెల్లించకతప్పదని ఆయన హెచ్చరించారు. ఉద్యోగాలు ఇవ్వలేని కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలవంచుకోవాలన్నారు.

పంటల బీమాపై కేంద్రం వైఖరి సరికాదు

- గ్రామాన్ని కాదు..రైతును యూనిట్‌గా తీసుకోవాలి: నిజామాబాద్ ఎంపీ కవిత

నవతెలంగాణ-నిజామాబాద్

పంటల బీమాపై కేంద్ర ప్రభుత్వ వైఖరి సరిగా లేదని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్ ప్రగతిభవన్‌లో జరిగింది. కేంద్రం నిధులతో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎంపీ కవిత సమీక్షించారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. పంటల బీమాకు గ్రామాన్ని యూనిట్‌గా కాకుండా రైతును యూనిట్‌గా తీసుకుని నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ఓ పక్క మహిళా సాధికారత అంటూనే కేజీబీవీలను ఎత్తివేసిందని విమర్శించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల్లో కోత పెట్టారని, ఫలితంగా కూలీలు నష్టపోయారని అన్నారు. కేంద్రం విడుదల చేయాల్సిన నిధులను విడుదల చేయడం లేదన్నారు. సమావేశంలో జడ్పీచైర్మన్ దఫేదార్ రాజు, మేయర్ ఆకుల సుజాత, ఎమ్మెల్సీ భూపతిరెడ్డి, ఎమ్మెల్యేలు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, షకీల్ అమీర్, బిగాల గణేష్ గుప్తా, జడ్పీవైస్ చైర్మన్ సుమనారెడ్డి, డీసీసీబీ చైర్మన్ గంగాధర్ పట్వారీ, ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గిరిజన సలహామండలి సమావేశం రసాభాస

- జీఓ నెంబర్ 3 పున:పరిశీలించాలి: సీపీఐ(ఎం) ఎమ్మెల్యే సున్నం రాజయ్య
- సమావేశం వాయిదా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన సలహామండలి సమావేశం రసాభాస ముగిసింది. జీవో నెంబర్ 3 ను పున:పరిశీలించేందుకు సలహామండలి నిర్ణయం తీసుకుంది. దీనిపై సీపీఐ (ఎం) ఎమ్మెల్యే సున్నం రాజయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న వారికే ఉద్యోగాలు కల్పించేందుకు 1950లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి జీవో నెంబర్ 3ను తీసుకువచ్చిందని, ఆ జీవోను పున:పరిశీలించాలనుకోవడం సముచితం కాదని, ఇప్పటికే గిరిజనుల మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. జీవో నెంబర్ 3ను రద్దు చేస్తే గిరిజనుల మధ్య మరింత ఘర్షణ వాతావరణం నెలకొంటుందని తెలిపారు. సున్నం రాజయ్య అభిప్రాయాన్ని అధికార పార్టీ ఎమ్మెల్యేలు విభేదించారు. జీఓ నెంబర్ 3ను రద్దు చేస్తే సహించబోమని సున్నం రాజయ్య హెచ్చరించారు. దీంతో సమావేశాన్ని జనవరి 24కు వాయిదా వేస్తున్నట్టు సలహామండలి చైర్మెన్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి చందులాల్ ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గిరిజనాభివృద్ధి శాఖ కార్యాలయంలో గిరిజన సలహామండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మినిట్స్‌లో పొందుపర్చకుండానే జీవోనెంబర్ 3ని పున:పరిశీలిస్తామంటూ చైర్మెన్ ప్రకటించారు. దీన్ని సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకించింది.

ఏజెన్సీ ప్రాంతాల్లో పోస్టుల భర్తీ

ఏజెన్సీ ప్రాంతంలోని మెడికల్, పారా మెడికల్ పోస్టులన్నిటినీ భర్తీ చేయబోతున్నట్టు చైర్మెన్ వివరించారు. భద్రాచలం, ఉట్నూరు, ఏటూరు, నాగారం, మన్ననూరు ఐటీడీఏల్లో గిరిజన బాల బాలికలకు ప్రత్యేక నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. పసి పిల్లల విక్రయాలు, మహిళల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు నిఘా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

ఎవడబ్బసొమ్ము

(మొదటిపేజీ తరువాయి)

రుణాల విలువ రూ.3 లక్షల 60 వేల కోట్లు. ఇక్రాతోపాటు ఆర్‌బీఐ నుంచి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తీసుకున్న సమాచారం మేరకు ప్రభుత్వరంగ బ్యాంకులు రైట్ ఆఫ్ చేసిన(బ్యాలెన్స్ షీట్ల నుంచి తొలగించిన) రుణాలు ఈ విధంగా ఉన్నాయి..ప్రభుత్వరంగ బ్యాంకులకు రీ క్యాపిటలైజేషన్‌లో భాగంగా రూ.2.11 లక్షల కోట్ల మూల ధనాన్ని సమకూర్చనున్నట్టు కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది అక్టోబర్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. తిరిగి కొత్త రుణాలు మంజూరు చేయడానికి పీఎస్‌బీలకు వీలు కల్పించేందుకే పునర్‌ధనీకరణకు సంకల్పించినట్టు కేంద్రం తెలిపింది. అయితే, ఉద్దేశపూర్వకంగానే రుణాల ఎగవేతకు పాల్పడుతున్న కార్పొరేట్ సంస్థలకు ముకుతాడు వేయకుండా కేంద్రం సాచివేత ధోరణి అవలంభించడాన్ని ఆర్థిక నిపుణులు జీర్ణించుకోలేకపోతున్నారు. మరోసారి కార్పొరేట్ కంపెనీలకు పెద్ద మొత్తాల్లో రుణాలు మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఈ ఉద్దీపనను ఉద్దేశించిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది జూన్‌లో 12 బడా ఎగవేత కంపెనీలను ఆర్‌బీఐ గుర్తించింది. వాటిలో ఎస్సార్ స్టీల్, మాన్నెట్ ఇస్పాట్,భూషణ్ స్టీల్, భూషణ్ స్టీల్ అండ్ పవర్ ఉన్నాయి, వీటిపై పీఎస్‌బీలు నేషనల్ లా ట్రిబ్యునల్‌లో కేసులు వేయడంతో విచారణ జరుగుతోంది. ఎగవేత కంపెనీల యజమానులపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలకు పదును పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. రైటాఫ్స్ విషయంలో పారదర్శకత లోపించిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని వారంటున్నారు. త్రైమాసికానికీ, ఏడాదికోసారి రైటాఫ్ చేయడం సరైంది కాదని వారు తెలిపారు. గత 20 ఏండ్లుగా ఐదు లేదా పదేండ్లకోసారి రైటాఫ్ జరిగేదని ఆర్‌బీఐ మాజీ అధికారి ఒకరు తెలిపారు. రాబట్టడం కష్టమైన రుణాలనే రైటాఫ్ చేయాలి. సాంకేతికంగా రైటాఫ్ పారదర్శకమైనది కాదని ఆయన అన్నారు. పరపతి విధాన నిర్వహణను దెబ్బతీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైటాఫ్‌నకు తాను వ్యతిరేకం కాదని, అయితే..అది అరుదుగా జరగాలని ఆయన స్పష్టం చేశారు. 2017,మార్చి 31 వరకూ రూ.7,65,000 కోట్లుగా ఉన్న నిరర్థక ఆస్తులు(ఎన్‌పీఏ) 2018 మార్చి 31 వరకల్లా రూ.8,80,000 నుంచి రూ.9 లక్షల కోట్ల వరకూ చేరుకోనున్నట్టు ఇక్రా చీఫ్ కార్తీక్ శ్రీనివాసన్ అంచనా వేశారు.



సీఎంది వన్‌మే షో

- విపక్షాలకు విలువనివ్వని కేసీఆర్..
- ఆయన కుటుంబం డెమోక్రసీని ఖూనీ చేస్తోంది
- ధర్నాచౌక్ ఉద్యమాన్ని తిరిగి కొనసాగిస్తాం : సీపీఐ మహాసభల ఆహ్వానసంఘం సన్నాహక సమావేశంలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ విపక్షాలకు కొంచెం కూడా విలువనివ్వటం లేదని సీపీఐ నేతలు విమర్శించారు. ప్రతి విషయంలోనూ ఆయన వన్ మేన్ షో చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సీఎం, ఆయన కుటుంబ సభ్యులు కలిసి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో డెమోక్రసీని బతికించుకునేందుకోసం ఉధృత ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు వరకు హైదరాబాద్‌లో జరగనున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ రాజ్యసభ మాజీ సభ్యులు అజీజ్‌పాషా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలోను, ఆ తర్వాత ఎన్నికలప్పుడు కేసీఆర్.. ప్రజలకు అనేక వాగ్దానాలిచ్చారని గుర్తుచేశారు. వీటిలో కనీసం ఐదు శాతం కూడా అమలు కాలేదని విమర్శించారు. కేవలం హైదరాబాద్‌లోని ఐదీహెచ్ కాలనీలో కొన్ని డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించటం ద్వారా జీహెచ్ఎంసీలో ఓట్లు దండుకున్నారని తెలిపారు. ఇప్పుడు అదే తరహాలో మరోసారి ప్రజలను భ్రమలకు గురి చేయటం ద్వారా రానున్న సాధారణ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చాలా చైతన్యవంతులని.. అందువల్ల కేసీఆర్ ఆటలు ఇంకెన్నాళ్లో సాగవని హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ... రెండ్నెల్లపాటు నిర్వహించిన పోరుబాట యాత్ర ద్వారా అనేక ప్రజా సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచామని తెలిపారు. వీటిలో ఏ ఒక్క దానిక్కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పలేదని అన్నారు. పోరుబాట నేపథ్యంలో ధర్నాచౌక్ ఉద్యమానికి కొంత గ్యాప్ వచ్చిందని తెలిపారు. దాన్ని మళ్లీ కొనసాగిస్తామని వివరించారు. మహాసభల నేపథ్యంలో రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు సమస్యలను గుర్తించి.. ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గుండ మల్లేశ్, కూనంనేని సాంబశివరావులు పాల్గొన్నారు.

పునరాలోచించాలి

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. శరద్ యాదవ్ దేశంలోనే సీనియర్ రాజకీయ నాయకులని, ఉభయసభలకు మొత్తం 11 సార్లు ఎన్నికయ్యారని గుర్తు చేశారు. పార్టీ ఫిరాయింపుల కింద శరద్‌యాదవ్, అలీ అన్వర్‌పై అనర్హత వేటు వేయాలని జేడీ(యూ) సెప్టెంబర్ 2న రాజ్యసభ చైర్మెన్ వెంకయ్యనాయుడుకి ఓ ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదుకనుగుణంగా సోమవారం రాత్రి ఇరువురిపై అనర్హత వేటు వేస్తూ చైర్మెన్ నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్టీ ఫిరాయింపుల కింద లోక్‌సభ స్పీకర్ వద్ద పలు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, కానీ ఈ అంశంలోనే హడావుడిగా చర్యలు చేపట్టడంలో ఆంతర్యమేంటని ఏచూరి మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ప్రశ్నించారు. రాజ్యసభ నుంచి శరద్‌యాదవ్‌ను, అలీ అన్వర్‌ను తొలగించడం దురదృష్టకరంగా పేర్కొన్నారు. సభ నిర్వహణపై చెర్మెన్ విశేష అధికారాలపై ఎలాంటి సందేహాలు లేవనెత్తకుండా నిబంధనలను పొందుపరిచారని పేర్కొన్న ఏచూరి... అనర్హత ప్రక్రియ గురించి రాజ్యసభ నిర్వహణ నిబంధనల్లోని క్లాజ్-7లో వివరించారని తెలిపారు. క్లాజ్-7 సబ్‌క్లాజ్-4 ప్రకారం ఫిరాయింపు పిటిషన్‌పై ప్రాథమిక విచారణ కోసం చైర్మెన్ ప్రివిలైజ్ కమిటీకి ప్రతిపాదించి నివేదిక కోరవచ్చని తెలిపారు. శరద్‌యాదవ్ కేసు పరిణామాలను పరిశీలిస్తే ఈ వ్యవహారాన్ని ప్రివిలైజ్ కమిటీకి ప్రతిపాదించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ప్రివిలైజ్ కమిటీలో దశాబ్దం కాలం పాటు సభ్యునిగా వ్యవహరించానని గుర్తు చేసిన ఏచూరి... శరద్‌యాదవ్ లాంటి వివాదాస్పద వ్యవహారాలను తప్పకుండా కమిటీకి నివేదించాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. కమిటీ నివేదిక అనంతరం చైర్మెన్ తన అధికారాలతో నిర్ణయం తీసుకోవచ్చని వివరించారు.

అప్రజాస్వామిక పాలన

పోలీస్‌రాజ్యం నడిపిస్తున్న సీఎం కేసీఆర్

- దళితులపై పెరుగుతున్న దాడులు
- ఓయూలో పోలీసుల ఓవర్‌యాక్షన్
- ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలి
- జనవరి నుంచి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు: టీమాస్



మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన నడుస్తోందని తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక (టీమాస్ ఫోరం) విమర్శించింది. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పోలీస్‌రాజ్యాన్ని నడిపిస్తూ, ప్రజల్ని భయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో టీమాస్ ఫోరం కన్వీనర్ జాన్‌వెస్లీ, స్టీరింగ్ కమిటీ సభ్యులు గద్దర్, రాష్ట్ర నాయకులు కె చంద్రన్న, ఆర్ శ్రీరాంనాయక్, పి ఆశయ్య, ఎమ్ శోభన్‌నాయక్, మేధావుల ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాసమస్యలపై శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న ప్రజాసంఘాలు, నాయకులపై దాడులు చేస్తూ, కేసులు పెడుతున్నారని చెప్పారు. ప్రజాందోళనలకు అనుమతులు ఇచ్చి కూడా కేసులు పెడుతున్నారని 'కొలువుల కొట్లాట' బహిరంగసభ ఉదంతాన్ని ప్రస్తావించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి మురళి ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వట్లేదనే ఆందోళనతో నిర్మల్ జిల్లాకు చెందిన మరో నిరుద్యోగ బి భూమేష్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఓయూలో విద్యార్థులు, విద్యార్థిసంఘ నాయకులు టీమాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యులు అద్దంకి దయాకర్‌తో పాటు జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉద్యోగాలు భర్తీ చేస్తామని టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొందని, అదే విషయాన్ని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారని తెలిపారు. 1.07 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని పేర్కొని, మూడున్నరేండ్లలో కనీసం వేలల్లో కూడా ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీమాస్ ఆధ్వర్యంలో జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని చెప్పారు.

మంత్రి లక్ష్మారెడ్డిని బర్తరఫ్ చేయాలి

మహబూబ్‌నగర్ జిల్లాలో దళితవాడకు చెందిన తిరుపతి, రాములుపై దాడి చేసిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డిని బర్తరఫ్ చేయాలని టీమాస్ ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. తమ ఊరిలో వారం రోజులుగా మంచినీళ్లు రావట్లేదని అడిగినందుకు బహిరంగంగా మంత్రి వారి చెంప పగుల గొట్టారని తెలిపారు. ఎస్సీఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద మంత్రిపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెత్తందారీ పోకడలు పెరిగిపోయి, దళితులపై దాడులు విస్తృతమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.

అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయండి

సామాజికోద్యమనేత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈనెల 6వతేదీ రాష్ట్రవ్యాప్తంగా 'సామాజిక న్యాయం-పాలకుల విధానాలు-మన కర్తవ్యం' అనే అంశాలపై సదస్సులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని చెప్పారు. దానిలో భాగంగా బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

సబ్‌ప్లాన్ లేనట్టే

(మొదటిపేజీ తరువాయి)

ప్రజా ప్రతినిధుల సమావేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగం, ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపైనే చర్చ జరిగింది. బీసీలకు సబ్‌ప్లాన్ ఉండాలని ప్రజా ప్రతినిధులు నుంచి వచ్చిన సూచనకు సర్కారు విముఖత చూపింది. సబ్‌ప్లాన్ మినహా మిగతా అంశాలపైనే ప్రజా ప్రతినిధుల కమిటీ ప్రతిపాదనలను రూపొందించింది. ఈ ప్రతిపాదనలను కూడా ఆర్థిక పరిస్థితులకు లోబడే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని బీసీ ప్రజా ప్రతినిధుల సమావేశం అనంతరం ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. ఒక్క రోజులో బీసీల సమస్యలకు పరిష్కారం లభించదు. వారి అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుందో మూడు, నాలుగు రోజుల పాటు బీసీ ప్రజా ప్రతినిధులంతా లోతుగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తే వెంటనే జీఓలు విడుదల చేసి సిఫార్సులను అమలు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం నిర్వహించిన బీసీ సమావేశంలో వెల్లడించిన విషయం తెలిసిందే. ద

సెన్సెక్స్ ▼67	నిఫ్టీ ▼10	డాలరుకు రూపాయి విలువ	బంగారం(10.గ్రా)	ఎండ్రి (కేజీ)
32,802	10,118	64.38	రూ. 29,679	రూ. 40,500

కోడిగుడ్లు

హైదరాబాద్	410	విజయవాడ	412
ఒక్కగుడ్డుకు	4.70	చెన్నై	460
వరంగల్	410	ముంబయి	455

ఎగుమతిదారులకు ఊరట..!

కొత్తగా రూ.8,000 కోట్ల ప్రోత్సాహకాలు

- 2015-20పై మధ్యంతర సమీక్ష
- వస్తు రంగానికి 4,567 కోట్లు
- రెడీమేడ్ వస్త్ర విభాగానికి 1,140 కోట్లు



న్యూఢిల్లీ: అంతర్జాతీయ మార్కెట్లో వరుసగా పడిపోతున్న భారత ఎగుమతులకు మద్దతునివ్వడానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహక చర్యలు ప్రకటించింది. విదేశీ వాణిజ్య విధానం (ఎఫ్‌టీపీ) 2015-20 పాలసీపై మంగళవారం కేంద్ర ప్రభుత్వం మధ్యంతర సమీక్ష చేపట్టింది. ఇందులో పలు నిర్ణయాలు తీసుకున్నారు. వస్తు, సేవల రంగం ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు తెలిపింది. అదే విధంగా ఈ రంగంలో ఉపాధి కల్పన పెంచి, దేశానికి అదనపు విలువ సమకూర్చాలని నిర్ణయించింది. వాస్తవానికి ఈ విధానాన్ని జులై ఒక్కటో తేదినే ప్రకటించాలి. కానీ వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అమలు నేపథ్యంలో ఎఫ్‌టీపీ సమీక్షను వాయిదా వేశారు. మధ్యంతర సమీక్ష నిర్ణయాలను ఫారిన్ ట్రేడ్ డైరెక్టర్ జనరల్ అలోక్ చతుర్వేది వెల్లడించారు. అందులోని ముఖ్యాంశాలు..

తాజా సమీక్షలో భాగంగా ఎగుమతిదారులకు కొత్తగా రూ.8,000 కోట్ల ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై ఎఫ్‌టీపీ దృష్టి పెట్టింది. వీటిల్లో పనిచేసే కార్మికులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. కాగా వస్తు ఎగుమతులకు రూ.4,567 కోట్ల ప్రోత్సాహకాలు అందించనున్నారు. సర్వీసు సెక్టార్‌కు రూ.1,140 కోట్లు అందించనున్నారు. రెడీమేడ్ వస్త్ర రంగానికి ఇంతక్రితం ప్రకటించిన ప్రోత్సాహకాలకు అదనంగా ఈ కేటాయింపులు జరిగాయి. వ్యక్తిగత సర్టిఫికెట్ పథకంలో భాగంగా దిగుమతులకు ఉచిత డ్యూటీ అందిస్తారు. ఎఫ్‌టీపీ ఒక డైనమిక్ డాక్యూమెంట్, ఇందులో రెగ్యూలర్‌గా మార్పులు జరుగుతాయి. దేశానికి కొత్త విలువ జోడించడానికి కృషి చేస్తుంది. మరింత ఉపాధి కల్పన కల్పించడంతో పాటు ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వనుంది. ఇండియా స్కీమ్ అండ్ సర్వీసు ఎక్స్‌పోర్టు పథకంలో భాగంగా మర్చండైజ్ ఎగుమతిదారులకు 2 శాతం అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు.

మొత్తం భారత జీడీపీలో ట్రేడ్ వాటా 45 శాతంగా ఉంది. ప్రస్తుత ఎగుమతి వస్తువుల్లో ఉన్న 12000 ఉత్పాదనల్లో 8,000 ఉత్పాదనలకు నూతన విధానంలో ప్రోత్సాహకాలు లభించనున్నాయి. తాజాగా ప్రకటించిన ప్రోత్సాహకాల్లో తోలు, పాదరక్షల రంగానికి రూ.749 కోట్లు, వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగానికి రూ.1,354 కోట్లు, సముద్ర ఉత్పత్తుల ఎగుమతులకు రూ.759 కోట్లు, టెలికం, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల రంగానికి రూ.369 కోట్లు, చేతి వృత్తుల కార్పేట్లకు రూ.921 కోట్లు, మెడికల్, సర్జికల్ పరికరాలకు రూ.193 కోట్లు, రెడీమేడ్ టెక్స్‌టైల్ రంగానికి రూ.1,140 కోట్ల చొప్పున ప్రోత్సాహకాలు అందించనున్నారు.

ప్రస్తుత ఏడాది అక్టోబర్‌లో దేశ స్థూల ఎగుమతులు 1.12 శాతం తగ్గి 23 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని కేంద్ర గణంకాల శాఖ గత రెండు వారాల క్రితం వెల్లడించింది. ఇదే సమయంలో దిగుమతులు 7.6 శాతం పెరిగి 37.11 బిలియన్ డాలర్లకు చేరాయి. ఎగుమతులు తగ్గడం, దిగుమతులు పెరగడంతో గత అక్టోబర్‌లో వాణిజ్య లోటు 14 బిలియన్ డాలర్లకు ఎగిసింది. దీంతో లోటు మూడేండ్ల గరిష్ట స్థాయికి చేరినట్టయ్యింది. జీఎస్టీ వల్ల ఎగుమతిదార్లకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి రూ.50వేల కోట్ల బకాయిలు (రిఫండ్స్) రావాల్సి ఉంది. దీంతో ఎగుమతిదార్ల వద్ద నగదు లభ్యత తగ్గడంతో ఉత్పత్తి, ఎగుమతులపై ప్రభావం పడుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

ప్రీ బడ్జెట్ సమావేశం..

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ ముందస్తు బడ్జెట్ మీటింగ్ కసరత్తులో భాగంగా మంగళవారం వ్యవసాయ రంగ స్టేక్ హోల్డర్స్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు అరవింద్ సబ్రమణ్యన్‌తో పాటు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల మార్కెట్లోకి వివో7



నవతెలంగాణ, బిజినెస్ డెస్క్: ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ కంపెనీ వివో తెలుగు రాష్ట్రాల మార్కెట్లోకి వీ7 స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ, ఏపీ సీవోవో జేరుసెన్ 'వివో7'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేరుసెన్ మాట్లాడుతు తెలుగు రాష్ట్రాల మార్కెట్లు తమకు అత్యంత కీలకమైనవని తెలిపారు. వీ7 ధర రూ.18,990గా నిర్ణయించామన్నారు. 5.7 అంగుళాల డిస్‌ప్లే కలిగిన ఈ ఫోన్ ముందు వైపు 24 మెగాఫిక్సల్ కెమేరా, వెనుక వైపు 16 మెగాఫిక్సల్ కెమెరా, 4జీబీ ర్యామ్, 32జీబీ రోమ్, 3000 ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం తదితర ప్రత్యేక ఫీచర్లు కలిగి ఉందన్నారు. యాక్సెస్‌తో మొబైల్ అన్‌లాక్ చేసే సౌకర్యం కూడా ఉందని కంపెనీ పేర్కొంది.

యూకే సంస్థతో హలో కర్రీ జట్టు



నవతెలంగాణ, బిజినెస్ డెస్క్: ఇండియన్ ఫాస్ట్‌ఫుడ్ గొలుసుకట్టు సంస్థ హలో కర్రీ, బ్రిటన్‌కు చెందిన ఫుడ్ అడ్వైజర్‌తో ఒక వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఈవో రాజు భూపతి, ఫుడ్ అడ్వైజర్ సీఈవో కెయిర్న్ లీస్‌తో కలిసి మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఆహార పరిశ్రమను ఆధునీకత వైపు తీసుకెళ్లనున్నామన్నారు. ఈ రెండు సంస్థలు తమ ఉమ్మడి పెట్టుబడి ద్వారా కార్యకలాపాలను విస్తరించనున్నాయన్నారు. ఫుడ్ అడ్వైజర్ అనేది వినియోగదారులు ఉపయోగించుకునే యాప్ అన్నారు. ఈ యాప్ ద్వారా ప్రజలకు ఇష్టమైన, సరిపోయే ఆహారాన్ని అందించనున్నామన్నారు. హలో కర్రీ కస్టమర్ల యొక్క ఫుడ్ అలెర్జీకి అనుగుణంగా వారికి తగినంత వైవిధ్యం కలిగిన ఆహారాన్ని అందించేందుకై ఫుడ్ అడ్వైజర్‌తో భాగస్వామ్యం కుదురుకున్నామన్నారు.

కోటిపైగా చేరిన గూగుల్ 'తేజ్' యూజర్లు!

న్యూఢిల్లీ: ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ ఇటీవల తీసుకొచ్చిన మొబైల్ వ్యాలెట్ యాప్ 'గూగుల్ తేజ్'లో 1.2 కోట్ల యాక్టివ్ యూజర్లను కలిగిఉన్నట్టు మంగళవారం ప్రకటించింది. ఇది కూడా కేవలం పదివారాల్లోనే నమోదైనట్టుగా వెల్లడించింది. కాగా ఆన్‌లైన్‌లో బ్యాంక్ ఖాతా నుంచి సొమ్మును సులభంగా బదిలీ చేసేందుకు వీలుగా ఈ ఏడాది సెప్టెంబర్‌లో గూగుల్ 'తేజ్' యాప్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుత్తం దీంట్లో కీలక మార్పులు చేసే యోచనలో గూగుల్ ఉంది. ఇప్పటి వరకు కేవలం ఇతరులకు డబ్బు పంపించేందుకు మాత్రమే ఉపయోగపడుతున్న ఈ యాప్‌లో ఇకనుంచి రీచార్జులు, బిల్‌పేమెంట్స్ కూడా చేసుకునే సౌలభ్యం తీసుకురానుంది. రానున్న కొన్ని వారాల్లో ఈ సదుపాయం అందరికీ దశలవారీగా అందుబాటులోకి తేనుంది.

మార్కెట్లకు 'ఆర్‌బీఐ' భయాలు



ముంబయి : రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నేపథ్యంలో మంగళవారం భారత మార్కెట్లు స్వల్ప ఒత్తిడికి గురి అయ్యాయి. ఈ సమీక్షలో ఆర్‌బీఐ పడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చన్న అంచనాలు మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. దీంతో బీఎస్‌ఈ సెన్సెక్స్ 67.28 పాయింట్లు తగ్గి 32,802.44కు పడిపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 9.5 పాయింట్లు తగ్గి 10,118 వద్ద ముగిసింది. బీఎస్ఈలో రంగాల వారీగా విద్యుత్ సూచీ 1.06 శాతం, లోహ 0.85 శాతం, క్యాపిటల్ గూడ్స్ 0.62 శాతం, కన్సూమర్ డ్యూరెబుల్స్ 0.61 శాతం చొప్పున పడిపోయి మార్కెట్లను ఒత్తిడికి గురి చేశాయి. బ్యాంకింగ్ సూచీ 0.38శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 0.16 శాతం, వైద్య సూచీ 0.09 శాతం చొప్పున పెరిగాయి. సెన్సెక్స్‌లో ఎస్‌బీఐ 1.92శాతం, భారతీ ఎయిర్‌టెల్ 1.18శాతం, రిలయన్స్ 1.11శాతం, సన్‌ఫార్మా 0.52శాతం, ఐసీఐసీఐ బ్యాంకు 0.38శాతం చొప్పున అత్యధిక లాభాలు అర్జించిన వాటిలో నిలిచాయి. మరోవైపు హీరో మోటోకార్ప్ 2.31శాతం, ఎన్‌టీపీసీ1.7శాతం, డాక్టర్ రెడ్డీస్ 1.61శాతం చొప్పున అధిక నష్టాలు చవి చూసిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి.

ప్యాకేజ్డ్ ఫుడ్ విభాగంలోకి స్వీట్ మ్యాజిక్

- 'రస్క్' వ్యాపారంలోనూ రాణిస్తాం: ఎండీ వరప్రసాద్



నవతెలంగాణ, బిజినెస్ డెస్క్: స్వీట్ మ్యాజిక్ వీట్ రస్క్ ఆవిష్కరణతో ప్యాకేజ్డ్ ఫుడ్ విభాగంలోకి ప్రవేశిస్తున్నట్టు స్వీట్ మ్యాజిక్ ఫుడ్స్ సంస్థ ప్రకటించింది. ముందుగా వీట్ రస్క్ వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నామని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఏవీఎస్ వరప్రసాద్ వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లెమన్ సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఎండీ వివి రంగారావుతో కలిసి వర ప్రసాద్ మాట్లాడుతూ తమకు ఇప్పటికే తెలంగాణ, ఏపీలో మూడు హోటళ్లతో పాటు స్వీట్ హౌజ్, బేకరీలు ఉన్నాయని తెలిపారు. తమకు ఈ రంగంలో 25 ఏండ్ల అనుభవం ఉందన్నారు. ప్రస్తుతం తమ గ్రూపు రూ.30 కోట్ల టర్నోవర్ కలిగి ఉందన్నారు. తాజాగా దక్షిణాది రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుని వీట్ రస్క్ వ్యాపారంలోకి ప్రవేశించామన్నారు. సెప్టెంబర్ 9 నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి రస్క్ వ్యాపారం ప్రారంభిస్తున్నామన్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో 35వేల అవుట్‌లెట్లలో తమ ఉత్పత్తులు లభించనున్నాయన్నారు.కేవలం రస్క్ వ్యాపారంలోనే 2019 మార్చి కల్లా రూ.100 కోట్ల టర్నోవర్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

సోలార్ పవర్‌లోకి బాబా రామ్‌దేవ్

న్యూఢిల్లీ : ఇప్పటి వరకు ఆయుర్వేద ఉత్పత్తులను విక్రయించిన యోగా గురు రామ్‌దేవ్ బాబా తన వ్యాపారాన్ని ఇతర రంగాల వైపు విస్తరించే యోచనలో ఉన్నారు. పతాంజలి ఆయుర్వేద లిమిటెడ్ అధిపతి బాబా రామ్‌దేవ్ తాజాగా సోలార్ విద్యుత్ పరికరాల వ్యాపారంలోకి వస్తున్నారని పతాంజలి గ్రూపు సీఈవో ఆచార్య బాలకృష్ణ తెలిపారు. 2006లో పతాంజలిని ప్రారంభించిన రామ్‌దేవ్ ప్రస్తుతం రూ.10,561 కోట్ల టర్నోవర్‌కు చేరారు. 2018 మార్చి నాటికి రూ.20,000-25,000 కోట్ల రెవెన్యూను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ముగిసిన ప్రపంచ తెలుగు మహాసభల రిజిస్ట్రేషన్

- పేర్లు నమోదు చేసుకున్న 6,904 మంది



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన గడువు ముగిసింది. మంగళవారం సాయంత్రం ఐదుగంటల వరకు అందిన సమాచారం మేరకు మొత్తం 6,904 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా 4,293 మంది, ఆఫ్‌లైన్ ద్వారా 2,611 మంది తెలుగు భాషాభిమానులు పేర్లు నమోదు చేసుకున్నారు. రాత్రి వరకు కూడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగడంతో ప్రతినిధుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీ చేస్తారు. వారికి ప్రపంచ మహాసభలను వీక్షించేందుకు ప్రాంగణాల వద్ద ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేస్తారు. మధ్యాహ్నా భోజనం, రవాణా సౌకర్యం ఉచితంగా అందిస్తారు. బస చేసేందుకు కోరిన వారికి తక్కువ ధరల్లో హోటల్ గదులు అందుబాటులో ఉంటాయి. ప్రతినిధులందరికీ తగిన సౌకర్యాల కల్పన కోసం ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ నందినీ సిధారెడ్డి తెలిపారు. తెలుగు భాషాభిమానులందరికీ ప్రపంచ మహాసభల కోసం ఆహ్వానం పలుకుతున్నామని, ప్రతి ఒక్కరూ సాహిత్య కార్యక్రమాలను వీక్షించవచ్చని అన్నారు.

స్వాగత తోరణాలకు 62 పేర్లు ఖరారు..

ప్రపంచ మహాసభల సందర్భంగా హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసే స్వాగత తోరణాలకు 62 మంది సుప్రసిద్ధ కవులు, రచయితల పేర్లను తెలంగాణ సాహిత్య అకాడమీ ఖరారు చేసింది. వారి పేర్లను మంగళవారం ప్రకటించింది. హాలచక్రవర్తి, పంప మహాకవి, మల్లియ రేచన, విద్యానాథుడు, ప్రతాపరుద్రుడు, పాల్కూరికి సోమన, బమ్మెర పోతన, గోన బుద్ధారెడ్డి, కుప్పాంబిక, గౌరన, మారన, మాడికి సింగన, గోరివి గోపరాజు, కామినేని మల్లారెడ్డి, భక్తకవి రామదాసు, వట్టికోట ఆళ్వారుస్వామి, కాళోజి, సురవరం ప్రతాపరెడ్డి, పెద్దన, వేమన, మహాకవి శ్రీశ్రీ, సి నారాయణరెడ్డి, భాగ్యరెడ్డివర్మ, గూడ అంజన్న తదితర పేర్లతో తోరణాలను ఏర్పాటు చేయనున్నారు.

నిర్వహణ కోసం ఐదు కమిటీలు

ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఐదు కమిటీలను ఏర్పాటు చేసినట్టు తెలంగాణ సాహితీ అకాడమీ చైర్మెన్ నందినీ సిధారెడ్డి తెలిపారు. పద్య కవితా కమిటీ పది మందితో, వచన కమిటీ పది మందితో, కథా సాహిత్య కమిటీ పదిమందితో, నవలా సాహిత్య కమిటీ 8మందితో, సాహిత్య విమర్శ కమిటీ పది మందితో ప్రకటించారు.


తెలంగాణ ఔన్నత్యాన్ని చాటేలా తెలుగు మహాసభలు : కడియం

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

తెలంగాణ ఔన్నత్యాన్ని చాటేవిధంగా ప్రపంచ తెలుగు మహాసభలు ఉంటాయని డిప్యూటీసీఎం కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ జీవన సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేసేలా రెండున్నర కోట్ల రూపాయలతో డాక్యుమెంటరీని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటైన సబ్ కమిటీ మంగళవారం ఎల్‌బీస్టేడియంలో సమీక్ష నిర్వహించింది. ఈ సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, సాహిత్య అకాడమీ చైర్మెన్ నందినీ సిధారెడ్డి, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, ప్రభుత్వ గ్రంథాలయ సంస్థల చైర్మెన్ శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం చైర్మెన్ ప్రభాకర్‌రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

తెలుగు పుష్పం.. తెలంగాణ గుబాళింపు

- ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో గ్రంథాలయాల కీలకపాత్ర
- మహాసభల సన్నాహక కేంద్రాలుగా గ్రంథాలయాలు
- కొత్త పుస్తకాల కొనుగోలుకు నోటిఫికేషన్
- రచయితలు వారి రచనలను నమోదు చేసుకోవాలి
- 'నవతెలంగాణ'తో తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్



తెలుగు భాషా పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ఈనెల 15నుంచి 19వరకు హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలచింది. ఈ మహాసభల నిర్వహణలో గ్రంథాలయాలు కీలక భూమిక పోషిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచే నిరాధరణకు గురవుతున్న గ్రంథాలయాలు, ఈ మధ్యకాలంలోనే కాస్త గాడిన పడుతున్నాయి. ప్రపంచ తెలుగు మహాసభల నేపథ్యంలో ప్రభుత్వం వాటిపై ప్రత్యేకదృష్టి సారించింది. మహాసభల నిర్వహణలో తెలుగుపుష్పం..తెలంగాణ గుబాలింపు నినాదంతో ముందుకుపోతున్నామంటున్న తెలంగాణ గ్రంథాలయ సంస్థల చైర్మెన్ ఆయాచితం శ్రీధర్‌తో 'నవతెలంగాణ' ప్రతినిధి గంద్ర నవీన్ మాటామంతి మీ కోసం..

మహాసభల నిర్వహణలో గ్రంథాలయాల పాత్ర.?

రాష్ట్రంలో ఉన్న గ్రంథాలయాలు ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణకు సన్నాహక కేంద్రాలుగా మారిపోయాయి. నవంబర్ 14నుంచి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రపంచ మహాసభల నేపథ్యంలో వాటిని మాసోత్సవాలుగా మార్చి, ఈనెల 14 వరకు నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం గ్రంథాలయాలు తెలుగు మహాసభల కార్యక్షేత్రాలుగా మార్చాం. ప్రపంచ మహాసభల విజయవంతం కోసం ప్రభుత్వం జిల్లాకు రూ.70వేల చొప్పున, జిల్లా కలెక్టర్లకు రూ.5లక్షల చొప్పున నిధులు విడుదల చేసింది. తెలంగాణ సాహితీ అకాడమీ చైర్మెన్ నందినీ సిధారెడ్డి నేతృత్వంలో మహాసభల విజయవంతానికి అందరం కృషి చేస్తున్నాం. ఢిల్లీ, ముంబాయి, బెంగళూర్, చెన్నై, విజయవాడలో కోర్ కమిటీ సభ్యులం తెలుగు వారున్న ప్రాంతాల్లో పర్యటించి, తెలుగు మహాసభల్లో పాల్గొనాలని ఆహ్వానించాం.

సభలకు తెలుగువారు కాక ఇంకెవరెవరిని ఆహ్వానిస్తున్నారు..?

ప్రపంచ తెలుగు మహాసభలైనా..భారతీయ భాషల్లోని గొప్పవారందరినీ ఆహ్వానిస్తున్నాం. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, జ్ఞానపీఠ అవార్డు, కాలిదాస్, కబీర్ సమ్మాల్ పురస్కారాలు పొందిన వారందరినీ పిలుస్తున్నాం. లలిత కళల్లో సుప్రసిద్ధులైన వారందరినీ



ఆహ్వానించాం. హైదరాబాద్ నగరంలో ఐదు రోజుల పాటు జరిగే ఈ ప్రపంచ తెలుగు మహాసభలను పండుగగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ఇప్పటికే రూ.50కోట్లు విడుదల చేసింది.

గ్రంథాలయాల్లో సిబ్బంది లేదు.. కార్యక్రమాల నిర్వహణ ఎలా..?

నాగర్‌కర్నూల్, నిజామాబాద్ మినహా మిగిలిన 29 జిల్లాల్లో గ్రంథాలయాల అధ్యక్షులతో పాటు పాలకవర్గాలను రెండు నెలల క్రితమే ప్రభుత్వం ప్రకటించింది. ఆ రెండు జిల్లాల్లోనూ త్వరలోనే కమిటీలను ప్రభుత్వం నియమించనున్నది. గ్రంథాలయాల్లో సిబ్బంది కొరత వాస్తవమే. అయితే సిబ్బంది, అధికారులు సమన్వయంతో అదనపు బాధ్యతలు తీసుకుని మరీ తెలుగు మహాసభల విజయవంతానికి కృషి చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో గ్రంథాలయాల్లోనే కలెక్టర్లు సమన్వయ సమావేశాలు నిర్వహించారు.

మూడేండ్లుగా గ్రంథాలయాల్లో పుస్తకాలను కొనుగోలు చేయలేనట్టుంది..?

వాస్తవమే..గత పాలకులు గ్రంథాలయాలను పూర్తిగా విస్మరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటయ్యాక విభజన సమస్యలు, నిధుల పంపిణీ, కేటాయింపు సమస్యలతో పుస్తకాలను కొనుగోలు చేయలేదు. ఈ మధ్యకాలంలో గ్రంథాలయాల అభివృద్ధికి మంచి కృషి జరుగుతున్నది. పుస్తకాల కొనుగోలు కోసం నవంబర్ 29న నోటిఫికేషన్ ఇచ్చాం. ఇక నుంచి రచయితల పుస్తకాలను సక్రమంగా కొనుగోలు చేస్తాం. తెలుగు మహాసభలకు వస్తున్న రచయితలు వారివారి రచనలను హైదరాబాద్‌లోని గ్రంథాలయాల సంస్థ రాష్ట్ర కార్యాలయంలో నమోదు చేయించుకోవాలి.

రాష్ట్ర చైర్మెన్‌గా మీరు నియమితులైనా, సభ్యుల నియామకం జరగలేదు. సంస్థ నిర్వహణ భారంగా లేదా..?

గ్రంథాలయ సంస్థ రాష్ట్ర పాలకమండలి సభ్యుల నియామకం ప్రభుత్వ పరిధిలోనిది. జిల్లాల్లో అయితే ప్రస్తుతం చైర్మెన్లతో పాటు పాలక మండలిని నియామకం జరిగింది. నిర్వహణలో కొంత భారమైనా, ఇష్టంతో పనిచేస్తుంటే అదిపెద్దగా కనిపించదు. సహచరులుంటే కొత్త భారం పంచుకుంటారు. అయితే గ్రంథాలయాలు 23 ఏండ్లనుంచి నిరాదరణకు గురయ్యాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఇప్పుడిప్పుడే అవి గాడిలో పడుతున్నాయి. ఏపీలో ఇంకా రాష్ట్ర, జిల్లా సంస్థల్లో చైర్మెన్లతో పాటు పాలకమండళ్లనూ నియమించలేదు.


సంస్థకు నిధులు, భవనాల కొరత ఉందికదా..?

కొత్త జిల్లా కేంద్రాల్లో గ్రంథాలయాల భవనాల నిర్మాణాలకు రూ.1.50కోట్ల చొప్పున మంజూరు చేస్తామని ఇటీవల డిప్యూటీసీఎం కడియం శ్రీహరి ప్రకటించారు. కొత్త జిల్లాలకు ట్రెజరీ అకౌంట్లు వచ్చాయి. దీంతో సెస్ నిధులు కూడా ఎప్పటికప్పుడు వచ్చే అవకాశముంది. హైదరాబాద్‌లోని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.9కోట్లు విడుదల చేసింది. రూ.3కోట్లతో చిక్కడపల్లి కేంద్ర గ్రంథాలయాన్ని విస్తరిస్తున్నాం. సికింద్రాబాద్‌లోని ఆదయ్యనగర్‌లోని శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయం స్థానంలో రూ.3కోట్లతో అధునాతన భవనాన్ని నిర్మిస్తున్నాం. ఈవార్షిక సంపత్సరంలో రూ.62కోట్ల పనులకు పరిపాలన అనుమతులొచ్చాయి.

గ్రంథాలయాలకు యువతను రప్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?



ప్రస్తుతం యువత అభిరుచికి, అవసరాలకు అనుగుణంగా పుస్తకాలను ఏర్పాటు చేసేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం. పాత పది జిల్లా కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో కంప్యూటర్లు, ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించాం. కంప్యూటర్ ఆపరేటింగ్‌పై సిబ్బంది శిక్షణ ఇస్తున్నాం. హైదరాబాద్‌లో 20 గ్రంథాలయాలతో పాటు జిల్లా కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో ఉచిత వైఫై సౌకర్యం త్వరలో కల్పిస్తున్నాం. హైదరాబాద్‌లోని రాష్ట్ర సిటీ సెంట్రల్ లైబ్రరీల్లో రూ.ఐదు భోజన సౌకర్యం ఏర్పాటు చేశాం. పాత పది జిల్లాల్లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వారు టీసాట్ కార్యక్రమాలు చూసేందుకు టీవీలను ఏర్పాటు చేశాం. గ్రంథాలయాల్లో సౌకర్యాలపై దృష్టిసారించాం.


గోబి ఎడారి

గోబి... ఓ మరుపురాని అనుభవం

అన్ని రైలు ప్రయాణాలతో పోలిస్తే ఈ ప్రయాణం చాలా భిన్నంగా, మధురమైన జ్ఞాపకంగా ఉండిపోయింది మా జీవితంలో. నేను మావారు సైబీరియన్ ట్రెయిన్‌లో ఏడు రోజులు అంటే దాదాపుగా వారం పాటు సుదీర్ఘ ప్రయాణం చేసాం. సైబీరియన్ రైలు ఎక్కాలనే మా కోరిక ఇన్ని రోజులకు నెరవేరింది. ఎందుకంటే ప్రపంచంలో అతి పొడవైన రైలు మార్గం కూడా ఇదే. మేం ఆగస్టు 27.2017 న మంగోలియాకి సైబీరియన్ ట్రెయిన్‌లో బయలు దేరాం. ఈ రైలు రష్యాలోని మాస్కో నుండి బయలు దేరి బీజింగ్ వరకు వెళ్తుంది. అయితే మేం మంగోలియా క్యాపిటల్ సిటీ అయిన ఉలాన్‌బాటూర్ స్టేషన్‌లో దిగాం. అక్కడ అందరు మంగోలియా భాషలోనే మాట్లాడుతున్నారు. మంగోలియాలోని ముఖ్యమైన ప్రదేశాలను చూసినట్లైతే గోబి ఎడారి, మార్కోపాలో 17 సంవత్సరాలు కుబ్లైకాన్ దగ్గర నివసించిన స్థలం, ఎడారి గుడారంలో (గేర్) గడపడం, ఒంటెలపై ఎక్కి ఎడారి ప్రాంతాన్ని సందర్శించటం, ఎడారి జంతువులను చూడటం, డైనోసార్ మ్యూజియంలో వాటి అస్థిపంజరాలు, గుడ్లు చూడటం, గుర్రపు బండీలపై స్వారీ చేయడం వంటివి ఎప్పటికీ మరిచిపోలేని మధురమైన జ్ఞాపకాలు...


సైబీరియన్ ట్రైన్



ముగ్గు లేసినట్టుగా కనిపిస్తుంది. కొండపైన అందరూ జారుతూ కేరింతలు కొడుతూ ఆనందిస్తున్నారు. బైక్ రేస్‌లో పాల్గొనడానికి వివిధ దేశాల నుండి చాలా మంది వచ్చారు. కనువిందు చేసిన సూర్యాస్తమయం, బంగారు వర్ణంతో మెరుస్తున్న ఇసుక తిన్నెలు, బంగారు కొండల్లాగా మెరుస్తుండే ఆ అందమైన దృశ్యకావ్యం వర్ణనాతీతం.

ఎర్రటి మట్టి దిబ్బల మీద...

2, 846 మీటర్ల ఎత్తు ఉన్న ఇసుక దిన్నెల పై నుంచి ఓ చక్కటి అమ్మాయి వెంట్రుకలు గాలికి ఎగిరెగిరి పడుతున్నట్లు కనిపించే ఇసుక దిన్నెలను చూసి... 'ఏ దివిలో విరిసిన పారిజాతమో ఏ కవిలో విరిసిన ప్రేమ గీతమో' అని పాడుకుంటూ కిందకి దిగాం. మంగోలియాలో వున్న మూడు అందమైన పర్వతాలలో ఒకటి గోబి అట్లాయి శ్రేణి, డండ్ సికన్. ఇది అతి ఎత్తయిన, సుందరమైన ప్రాంతం.


డైనోసార్ మ్యూజియం

150 సంవత్సరాల కిందట డైనోసార్ అస్థిపంజరాలు దొరికాయి. ఈ అస్థిపంజరాల మీద 1990 లో జురాసిక్ పార్క్ సినిమా కూడా తీశారు. చైనా వారు మంగోలియా వాళ్ళను "బార్‌బరిక్ బ్స్" లేదా "డొంగు" అని పిలుస్తారు. ఇక్కడి గిరిజనులను "చైనీస్ జిజువేన్స్" అని పిలుస్తారు. మంగోలియా, హన్ను, టోబాఉమ్, ఉలిఘర్, ఛంఘీజ్ ఖాన్ సామ్రాజ్యాన్ని 66 సంవత్సరాలు 2,50,000 మంది సైనికులతో ఛంఘీజ్ ఖాన్ పరిపాలించారు. అలాగే రష్యా, చైనాలోని కొద్ది భాగం కాస్పియన్, కాస్ కసస్ యూరప్ మౌంటెన్స్ వరకు అన్నీ ప్రాంతాల్ని గెలిచి మంగోలియన్స్‌కి ఎన్నో సదుపాయాల్ని సమకూర్చారు. ఛంఘీజ్ అంటే పర్షియన్ భాషలో సముద్రం అని అర్థం. ఛంఘీజ్‌ఖాన్ మనుమడు కుబ్లాయిఖాన్ మార్కోపోలో లో 17 సంవత్సరాలు ఉన్నారు. చైనాలోని కొంత భాగాన్ని 34 సంవత్సరాలు పరిపాలించారు. 1294లో కుబ్లాయిఖాన్ చనిపోయారు. 1368లో చైనా వారు మింగ్ రాజు పరిపాలనలో తిరుగుబాటుతో మంగోలియా వారు తిరిగి వారి దేశానికి వెళ్ళిపోయారు.

మరువలేని అనుభూతి...

సాహస యాత్రికుడైన మార్కోపోలో వెనిస్ నగరంలో పుట్టారు. తాతగారితో కలిసి వ్యాపారం నిమిత్తం మంగోలియాకు వచ్చారు. అతను రాసిన రాతల్ని ఆ కాలంలో ఎవరు నమ్మలేదు. అతను చనిపోయిన తర్వాత ఆ రాతలన్నీ ఎన్నో అమూల్యమైనవిగా ప్రజలు గుర్తించారు. మార్కోపోలో 1254–1324 వరకు జీవించారు. యువాన్ డైనాస్టీలో ఎన్నో సంవత్సరాలు పనిచేశారు. మార్కోపోలో జీవించిన మంగోలియా, యువాన్ డైనాస్టీ అనే రెండు ప్రదేశాలకు వెళ్ళాం. మార్కోపో లో సంతకం, సిల్క్ క్లాత్ పై రాసిన ఒక లేఖ ఇప్పటికీ తైవాన్‌లో వుంది. మార్కోపోలో సిల్క్ రూట్ ప్రయాణం కూడా పూర్తి చేసినందుకు ఆనందంతో పరవశించిపోయాం. అంతా ఒక్కసారిగా కాళిదాసు కావ్యాలు వినిపిస్తుంటే నదీమ సరస్సులు నాలోన ఎగిసిపడుతున్నట్లు, ఓహో! నా భావాలను ఎన్ని విధాలుగా వ్యక్తపరిచినా తక్కువే అనిపిస్తుంది. మార్కోపోలో సంచరించిన సిల్క్‌రూట్‌లో ప్రయాణించటం మరువలేని అనుభూతి.

సింగింగ్ దిబ్బలు...

మంగోలియాలో లక్షల కొలది ఒంటెలు ఉన్నాయి. ఒమ్నోగోబిలో 80,000 ఒంటెలు వున్నాయి. ఇక్కడ ఒంటెలు రెండు మూపురాలను కలిగి ఉంటాయి. అక్కడ నుండి దలాన్ జాద్‌గాడ్ అనే ప్రదేశానికి హన్ను ఎయిరో ప్లేన్‌లో వెళ్ళాం. ప్లేన్‌లో ఒక కొరియన్ అమ్మాయి పరిచయమయింది. ఆమెతో పాటు ట్రావెల్ ఏజెంట్‌ను పరిచయం చేసుకున్నాం. ఆ తర్వాత జీపులో నాలుగు రోజులు ఒక ప్యాకేజీలాగ మాట్లాడుకొని ఒమ్నోగోబి, కంగారు దిబ్బలు, ప్లేమింగ్ క్లిఫ్, వాలీ ఆఫ్ యోల్ ప్రదేశాలను సందర్శించాం. కంగారు దిబ్బలు గురువాన్ సైకాన్ నేషనల్ పార్క్ లో ఉన్నాయి. ఇవి 180 మీటర్ల పొడవు, 27 కి.మీ వెడల్పుతో వున్నాయి. అక్కడి గాలి ఒక విధమైన శబ్దంతో పెద్దగా వస్తుంది. అందుకే వాటిని "సింగింగ్ దిబ్బలు" అంటారు. గోబి ఎడారి నుంచి సాయంత్రం ఐదు గంటలకు ఇసుక తిన్నెలు చూడడానికి వెళ్ళాం. అక్కడ 620 మొక్కల జాతులు వున్నాయి. అక్కడి నుండి బయలుదేరే ముందు పెద్ద పెద్ద శబ్దాలు చేసుకుంటూ గాలి గింగుర్లు తిరుగుతూ ఒక పది మీటర్ల ఎత్తువరకు లేచిన ఇసుకను చూసి ఆశ్చర్యానికి లోనయ్యాం. ఇసుక తిన్నెల మీద నడుస్తూ ఉంటే పాదాలు దాంట్లో కూరుకుపోతూ ఉన్నాయి. అక్కడి నుంచి ఒక కొండపైకి ఎక్కాం. కొండపై నుంచి చూస్తే ఎడారి ఒయాసిస్, కనుచూపుమేర వరకు కనిపించే ఇసుక మీద గాలితో ఎవరో గీతలు గీసినట్లుగా,


వ్యాసకర్త


డైనోసార్ గుడ్లు

మొత్తంగా మంగోలియన్స్‌తో పాటలు పాడాం. గుడారంలో రెండు గంటలు వారితో మాట్లాడి రాత్రి 10.30 కి మా గుడారం (గేర్) కు వెళ్లాం. అక్కడి నుండి ఫ్లేమింగ్ క్లిఫ్‌కి బయలు దేరాం. ఆ ప్రాంతానికి మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకున్నాం. ఆ దారి పొడవునా గుంతలు, గుట్టలు ఎక్కువగా ఉంటాయి. మార్గమధ్యంలో ఒక గుడారాల యజమాని (అమ్మాయి) దగ్గరకు వెళ్ళాం. ఆ గుడారాల అమ్మాయి వయసు 32 సంవత్సరాలు. ఆమె 40 గుడారాలకు, 30 ఒంటెలకు యాజమాని. ఆ ఒంటెలను చూసుకుంటూ, గుడారాలను అద్దెకిస్తూ ఆ ఎడారిలో జీవిస్తుంది. ఆ అమ్మాయి ధైర్యానికి ఆశ్చర్యపోయాం. బి.బి.సి న్యూస్‌లో కూడా స్టోరీ ఇచ్చారట. ఆ ప్రదేశంలోనే పర్వతాల్లాగా చాలా ఎత్తుగా ఉన్న ఎర్రటి మట్టి దిబ్బల మీద మూడు గంటలు ట్రెక్కింగ్ చేసి ఫొటోలు దిగాం. అక్కడి నుండి గేర్ గుడారానికి వెళ్ళాం. అక్కడే డైనోసార్ అస్థిపంజరాలను చూసాం.

అతి పెద్ద ఎడారి...

మంగోలియన్ గోబి అంటే నీళ్ళు లేనిదని అర్థం. మొత్తం ఏసియాలోనే అతి పెద్ద ఎడారి. అక్కడ స్నో లియోపార్డ్ గొర్రెలు, ఒంటెలు, ఇతర జంతువులు వారం వరకు నీళ్ళు, ఆహారం లేకుండా బతుకుతాయి. ఒంటె మీద మూపురము బలంగా వుంటే ఆరోగ్యం బాగున్నట్లు, కొద్దిగా వంగివుంటే దానికి నీరు, ఆహారం అవసరం అని అర్థం. ఒక్కొక్క ఒంటె 250 కేజీల వరకు బరువు మోయగలవు. ఇక్కడి నుండి మేం వాలీ ఆఫ్ యోల్ కి బయలు దేరాం. పచ్చటి కొండలు కార్పెట్ పరిచినట్లుగా రెండు వైపులా ఎంతో అందమైన అడవి పూలతో రంగవల్లికలులాగ ఎంతో అందంగా వుంది. అలా లోపలికి వెళ్ళిన తర్వాత నేషనల్ పార్క్ బోర్డు వుంది. అక్కడ టిక్కెట్స్ తీసుకొని వ్యాలీలో నడక ప్రారంభించాం. అక్కడికి ట్రెక్కింగ్ చేయడానికి గుర్రాలు వున్నాయి. చుట్టూ ఎత్తైన గ్రానైట్ పర్వతాలు. అక్కడ దారి పొడవునా సెలయేర్లు, ఎటుచూసినా కొండలు పక్షుల కిల కిలరావాలు, నీలాకాశం, జడల బర్రెలు, మేకలు, గుర్రాలు అన్నింటి మధ్య నడిచాం. అయితే జడల బర్రెల్ని చూడగానే భయమేసింది. మొత్తం 50 వరకు వున్నాయి. అవి ఎక్కడ పొడుస్తాయోనని బిక్కు బిక్కుమంటూ నడిచాం.

డైనోసార్ మ్యూజియం...

ఆ కొండల మధ్య ఒక ఆయన చెక్కతో, రాళ్ళతో చేసిన బొమ్మలు అమ్ముతున్నాడు. మూడు బొమ్మలు కొని ఒక ఫొటో దిగి ముందుకు నడిచాం. చివరగా ఒక వాటర్ ఫాల్ చూసి వెనుదిరిగాం. అక్కడి నుండి డైనోసార్ మ్యూజియం కు వెళ్ళాం. అక్కడ డైనోసార్ గుడ్లు చూసి ఆశ్చర్యపోయాను. ఆ గుడ్లన్నీ మీడియం సైజ్ బాల్ లాగా వున్నాయి. మ్యూజియంలో జెడ్ పిల్లనగ్రోవి, అప్పట్లో వాడిన బాణాలు అన్నీ వున్నాయి. అవన్నీ చూసి దలాన్ జాద్‌గాడ్ అనే ప్లేస్‌కి తిరుగు ప్రయాణం సాగించాం. గోబి ఎడారి, రష్యా, సైబీరియా, గోబి ఎడారి, చైనాలోని క్సియాన్ హువాన్‌ష్యాంగ్, మార్కోపోలో నివసించిన స్థలాలు, మంగోలియా ఆహారం, ఎడారిలో గేర్ గుడారంలో నివాసం, జడల బర్రెల మధ్య నడక మరిచిపోలేని జ్ఞాపకాలు. ఇక సైబీరియన్ ట్రెయిన్ పర్యటనతో మా ప్రయాణం ముగించుకున్నాం.

- నర్మదరెడ్డి
✆ 9849018510



ఎన్నో మజిలీలను దాటుకుంటూ...

చాలా రోజుల నుంచి కుటుంబంతో సహా టూర్‌కు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నాం. ఆ కోరిక అక్టోబర్ 27.2017 న నెరవేరింది. మా టూర్ లో భాగంగా మహారాష్ట్రలోని షిరిడి, శనిసింగనాపూర్, నాసిక్, అజంతా లను ఎంచుకున్నాం. అక్కడికి చాలామంది దైవ దర్శనానికి వెళ్తారు. అలా మా కుటుంబంలో పెద్దవారు దైవ దర్శనం చేస్తే నేను, అమ్మనాన్న మాత్రం కాస్త భిన్నంగా అక్కడి ఆచారవ్యవహారాలు, సంస్కృతీ, ప్రజల జీవన విధానం గమనించుకుంటూ విదేశీ పర్యాటకులతో కలిసి తిరిగాం. అక్కడ భక్తుల కంటే ఎక్కువ పర్యాటకులే ఉంటారని అక్కడికి వెళ్లాక తెలిసింది. 27 సాయంత్రం సికింద్రాబాద్ నుంచి సాయంత్రం 6:10 గంటలకు అజంతా ఎక్స్‌ప్రెస్ కదిలింది. మా పర్యటనకు 15 రోజుల ముందే రిజర్వేషన్ చేయించుకున్నాం కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంది. మాతో పాటు ఉన్న ప్రయాణికులు చాలా చక్కగా పాటలు పాడుతూ... జోక్స్ వేసుకుంటూ ఆనందిస్తున్నారు. చలికి వేడి వేడి చాయ్.. సమోసాలు.. చిప్స్ ఇలా చాలా తినుబండరాలు వస్తూ ఉన్నాయి. మా బోగిలో అందరం మాట్లాడుకుంటూ టీ తాగాం. కొన్ని గంటలు క్షణాల్లా గడిచిపోయాయి. ఇక ఉదయం 6:30 గంటలకు నాగ్‌సోల్ రైల్వే స్టేషన్‌లో దిగాం. అదే స్టేషన్‌లో మాతో పాటు ఎక్కిన పర్యాటకులు కూడా దిగారు.





నాగ్‌సోల్ నుంచి ప్రయివేట్ వాహనం ద్వారా షిరిడి వెళ్లాం. షిరిడి వెళ్లడానికి గంటన్నర సమయం పట్టింది. షిరిడికి వెళ్లే దారిలో చుట్టూ ఎన్నో గ్రామాలు.. ఆ గ్రామాల్లో కనిపించే వాతావరణం, పంట పొలాలు చూడ ముచ్చటగా ఉన్నాయి. యాంత్రిక జీవితానికి అలవాటు పడ్డ నేను ఇలా పచ్చటి పొలాల మధ్య ప్రయాణం చేయడం కొత్త అనుభూతిని అందించింది. మాతో పాటు వాహనంలో ఒక విదేశీ పర్యాటకుడు, కాలేజీ పిల్లలు ఎక్కారు. కాలేజీ పిల్లలు ఒకరిమీద మరొకరు హిందీలో జోక్స్ వేసుకొని నవ్వుకుంటున్నారు. విదేశీ పర్యాటకుడు వారిని ఇంగ్లీష్ లో కొన్ని ప్రశ్నలు అడిగితే సమాధానం ఇవ్వలేకపోయారు. వారికి అంతగా ఇంగ్లీష్ రాదని అర్థం అయింది. ఆ తర్వాత అతనితో పాటు మేం అక్కడికే వెళ్తున్నామని చెప్పి మాట్లాడుకుంటూ షిరిడికి వెళ్లాం. ఇక అక్కడి ప్రజల వేషధారణ, సంస్కృతి, ఆచారాలు మనకన్నా చాలా భిన్నంగా ఉన్నాయి. ఆహారం విషయానికొస్తే చెరకు రసం ఫేమస్. మిషన్స్ ద్వారా తీసిన చెరకు రసం కన్నా ఎడ్ల మిషన్ ద్వారా తీసిన చెరకు రసం చాలా తిపిగా, టేస్టీగా అనిపించింది.

షిరిడి నుంచి శనిసింగనాపూర్‌కు ప్రయివేట్ వాహనాల ద్వారా వెళ్లాడానికి అవకాశం ఉంటుంది. చాలా తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణం. శనిసింగనాపూర్‌లో ఇండ్లకు తలుపు ఉండవని విన్నాను. ఇప్పుడు కండ్లార చూస్తున్నాం. ఎటువంటి దొంగతనాలు, ఆరాచకాలకు చోటు లేనిది శనిసింగనాపూర్. కాబట్టి అక్కడి ప్రజలు కూడా భయాందోళనలు లేకుండా ధైర్యంగా, ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిసింది. అలాగే శనిసింగనాపూర్‌లో ప్రజల కట్టుబొట్టు బాగుంటుంది. అబ్బాయిలు పంచకట్టుతో టోపి పెట్టుకుంటే, అమ్మాయిలు కుడికొంగు వేసుకొని గోచి కట్టుకుంటారు. పాత సినిమాల్లో చూడటం తప్ప ఇలాంటి ఆచారవ్యవహారాలను ఇప్పుడే ప్రత్యేక్షంగా చూసాం. వాళ్ళ డ్రస్సింగ్‌ను చూసి మా అమ్మ "స్వాతంత్యం రాకముందు దేశంలో వాతావరణం, ఆచారం ఇలాగే ఉంది" అని చెప్పింది. మొత్తంగా శనిసింగనాపూర్ పచ్చటి పంట పొలాలతో కళకళలాడుతూ, ప్రశాంతంగా ఉంది. కొంతమంది భక్తులు శనీశ్వరుడిని దర్శించుకోవడానికి పర్యాటక ప్రియులు మాత్రం అక్కడి ఇండ్లను, సంస్కృతిని తెలుసుకోవడానికి వస్తారు.

శనిసింగనపూర్ నుంచి సాయంత్రం షిరిడికి బయలు దేరాం. షిరిడిలో బస చేసి రాత్రి హోటల్‌లో విశ్రాంతి తీసుకొని మర్నాడు ఉదయం నాసిక్ బయలు దేరాం. నాసిక్ వెళ్లే దారి పొడవునా ఆహ్లాదరకమైన వాతావరణం. కాలుష్యం అనేదే ఏ మాత్రం అక్కడ కనిపించదు. నాసిక్ చేరుకొనే సరికి గంటన్నర సమయం పట్టింది. నాసిక్ నుంచి త్రయంబకేశ్వరం బయలు దేరాం. అక్కడ గంగ జన్మస్థానం ఉంటుంది. అది చూడానికి వచ్చే భక్తులు, విదేశీ పర్యాటకులతో నిరంతరం కిటకిటలాడు ఉంది. అదే రోజు రాత్రి విశ్రాంతి తీసుకొని హైదరాబాద్‌కు బయలు దేరాం. ఇది మాకు చాలా ఆనందాన్నికలిగించిన ప్రయాణం. ఈ ప్రయాణంలో మేం ఎన్నో మజిలీలను దాటుకుంటూ ముందుకెళ్లాం. ప్రతి మజిలీ (ప్రదేశం) మాకు భిన్న సంస్కృతులను పరిచయం చేసింది.

- యస్. వివేక్, హైదరాబాద్



పర్యాటక కార్యక్రమాలు యాంత్రికంగా ఉండకూడదు. రోజువారీ జీవితంలో కన్నా కాస్త వైవిధ్యాన్ని చూపించేవిగా ఉండాలి
- మాసన్ కూలే
సామాజిక విశ్లేషకులు

సహ్యాద్రి పర్వత శ్రేణుల మధ్య విడిది

ప్రకృతికి దగ్గరగా, ఎత్తయిన హిల్ స్టేషన్స్ మధ్య, లోయలు, జలపాతాలతో సహ్యాద్రి పర్వత శ్రేణుల మధ్య విడిది చేయడం ఎంత మధురమైన అనుభూతి. అలాంటి అద్భుతమైన ప్రదేశాలు మీ కోసం...

మాల్‌షేజ్ ఘాట్: సహ్యాద్రి పర్వతశ్రేణిలో ఉన్న ఈ హిల్ స్టేషన్ ఆకుపచ్చని లోయలు, ఎత్తయిన జలపాతాలతో పర్యాటకులను ఆకర్షిస్తుంటాయి. ఇక్కడి పర్వత ప్రాంత అందాలు మనోహరంగా ఉంటాయి. మాల్‌షేజ్ ఘాట్ పూనె నుంచి 130 కిలోమీటర్ల దూరంలో థానే, అహ్మద్ నగర్ సరిహద్దులో ఉంటుంది. ఇక్కడ రిసార్టులు కూడా ఉన్నాయి.



లోనావాలా, ఖాండ్లా: ఇది ముంబైకి చాలా దగ్గరగా ఉంటుంది. ఇక్కడ నేల, నీరు అద్భుత సమన్వయం కనిపిస్తుంది. మాన్‌సూన్‌లో ఈ ప్రదేశం ప్రకృతి సౌందర్యంతో మెరిసిపోతుంది. ఇక్కడ విమానా శ్రయం లేదు. అందుకే ముంబై లేదా పుణె నుంచి రోడ్డు లేదా రైలు ద్వారా వెళ్లాలి. ముంబై నుంచి 83 కిలోమీటర్లు ప్రయాణం కోసం రైలు లేదా లగ్జరీ బస్సు సౌకర్యాలు ఉన్నాయి. భూసీ డ్యామ్, రాజ్‌మాచి వ్యూ పాయింట్, సెలబ్రిటీ వ్యాక్స్ మ్యూజియం మొదలైనవి. ఖాండ్లాలో దర్శ నీయ స్థలాలు. ఇక్కడ విడిది కోసం మహారాష్ట్ర టూరిజం శాఖ హోటళ్లతో పాటు ఇతర హాలిడే రిసార్టులు, ప్రైయివేట్ హోటళ్లు కూడా ఉన్నాయి.

ముల్షీ డ్యామ్: మూలా నదిపై కట్టిన ఈ డ్యామ్ వరకు ముంబై నుంచి కేవలం మూడు గంటల ప్రయాణంతో చేరుకోవచ్చు. ఈ డ్యామ్ మహారాష్ట్ర అంతటికీ విద్యుత్ ఉత్పత్తికి ప్రముఖ వనరుగా నిలుస్తోంది. వర్షాకాలంలో నీరు వేగంగా ప్రవహించడం వల్ల ఎగిసిపడే నీటి తుంపర్ల పర్యాటకులకు మేఘాల్లో తేలుతున్న అనుభూతి కలిగిస్తాయి. ఇది కొత్త పర్యాటక స్థలం. దీనికి సమీపంలో విడిది కోసం అనేక సదుపాయాలు ఉన్నాయి.

కల్‌సుబాయి పీక్: సహ్యాద్రి పర్వతశ్రేణిలోని అత్యంత ఎత్తయిన కల్ సుబాయి పర్వతాన్ని మహారాష్ట్ర ఎవరెస్ట్ అంటారు. ఇక్కడున్న కల్‌సుబాయి హరిశ్చంద్ర గఢ్ వైల్డ్ లైఫ్ శాంక్చురీ చాలా ప్రసిద్ధి చెందినది. ఏడాదంతా ఇక్కడికి ట్రెక్కర్స్ వస్తుంటారు. కానీ మాన్‌సూన్‌లో దీని అందం రెట్టింపు అవుతుంది. ముంబై కి ఇది 152.8 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడ నివాసం కోసం హోటల్స్, రిసార్టులు ఉన్నాయి. వీటిలో హోటల్ పరిచయ్, హోటల్ రాజ్ ప్యాలెస్ యశ్ రిసార్ట్, ఆదిత్య లాంజ్ అండ్ విస్టా రూమ్స్ మొదలైనవి ముఖ్యమైనవి.

అడ్డంకులు ఉండవు

- పీబీఎల్ నిర్వహణపై ఫ్రాంచైజీలకు బాయ్ లేఖ

న్యూఢిల్లీ : పీబీఎల్ (ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్) నిర్వహణకు ఎలాంటి అడ్డంకులు ఉండబోవని బాయ్ అధ్యక్షుడు హిమంత బిస్వా శర్మ తెలిపారు. ఈ మేరకు ఫ్రాంచైజీ యజమానులకు ఆయన లేఖ రాశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న పీబీఎల్ నాల్గో సీజన్ ఈ నెల 23 నుంచి ఆరంభం కానున్నది. 2013లో ఇండియన్ బ్యాడ్మింటన్ లీగ్ పేరుతో నిర్వహించిన టోర్నీకి స్పోర్ట్టీ సొల్యూషన్స్‌తో ఉన్న కాంట్రాక్టును అప్పటి బాయ్ అధ్యక్షుడు అఖిలేశ్ దాస్ గుప్తా రద్దు చేశారు. మూడేండ్ల తర్వాత స్పోర్ట్స్ లైవ్‌తో ఒప్పందం కుదర్చుకుని పీబీఎల్‌ను ఆరంభించింది బాయ్. దీంతో కాంట్రాక్టు నియమాల ఉల్లంఘన కింద పరిహారం కోరుతూ స్పోర్ట్టీ సొల్యూషన్స్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. రూ 2.5 కోట్ల నష్ట పరిహారం ఇవ్వాల్సిందిగా కోర్టు బాయ్‌ను ఆదేశించినా తృప్తి చెందని స్పోర్ట్టీ.. పీబీఎల్ నిర్వహణపై స్టే విధించాలని న్యాయ స్థానాన్ని కోరింది. తదుపరి విచారణ ఈ నెల 11న జరుగనుండగా..పీబీఎల్ నిర్వహణపై బెంగళూర్ బ్లాస్టర్స్ బాయ్‌కు లేఖ రాసింది. ఎటువంటి ఆటంకాలు ఉండబోవని బాయ్ వివరణ ఇచ్చింది.

శ్రీలంక బాధ నిజమే!

న్యూఢిల్లీ : ఢిల్లీలో వాయు కాలుష్యంతో శ్రీలంక రెండో రోజు మైదానంలో మాస్క్‌లు ధరించింది. ఆటగాళ్ల అసౌకర్యంతో మ్యాచ్‌కు పలు మార్లు అంతరాయం కల్గింది. ఫీల్డింగ్‌లో మాస్క్‌లు ధరించిన లంకేయులు, బ్యాటింగ్ చేస్తున్నప్పుడు సాధారణంగానే కనిపించారు. దీనిపై ఇప్పటికే పలు విమర్శలు వినిపిస్తున్నాయి. బీసీసీఐ సైతం శ్రీలంక క్రికెట్ బోర్డును ఈ విషయంపై ఆరా తీసినట్టు సమాచారం!. అయితే, నాల్గో రోజు ఆటలో భారత పేసర్ మహ్మద్ షమి వాంతి చేసుకున్నాడు. దీంతో లంకేయులు సైతం నిజంగానే కాలుష్యంతో ఇబ్బంది పడినట్టున్నారని శిఖర్ ధావన్ అభిప్రాయపడ్డాడు. ' శ్రీలంక ఇబ్బంది పడటం వాస్తవమే కావొచ్చు. ఢిల్లీలో కాలుష్యం లేదని కాదు, నిజానికి శ్రీలంకలో చాలా బీచ్‌లు ఉన్నాయి కాబట్టి సహజంగానే కాలుష్యం స్థాయి తక్కువగా ఉంటుంది. మహ్మద్ షమి ప్రస్తుతం బాగానే ఉన్నాడు. నేడు బౌలింగ్ చేస్తాడు' అని ధావన్ తెలిపాడు.



2818

ఏడాది విరాట్ కోహ్లి మూడు ఫార్మాట్లలో సాధించిన పరుగులు 2818 (11 సెంచరీలు). ఓ ఏడాది అత్యధిక పరుగులు చేసిన జాబితాలో కుమార సంగక్కర (2868), రికీ పాంటింగ్ (2833) కోహ్లి కంటే ముందున్నారు.

610

మూడు మ్యాచుల టెస్టు సిరీస్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు కోహ్లి. శ్రీలంకతో తాజా సిరీస్‌లో విరాట్ 152.50 సగటుతో 610 పరుగులు బాదాడు.



2-0 లాంఛనమే!

విజయానికి ఏడు వికెట్ల దూరంలో భారత్

అంపైర్ వెలుతురు స్థాయిని అంచనా వేస్తున్నాడు, బహుశా ఆటను నిలిపేసే అవకాశం!. అప్పటికీ 410 పరుగుల ఛేదనలో శ్రీలంక 31/1. ఆఖరి రోజు తొమ్మిది వికెట్లతో డ్రా చేసుకునే ఆశలు లంకలో కనిపిస్తున్నాయి. కానీ అంపైర్ మరో ఓవర్ ఆడేందుకు సిగ్నల్ ఇచ్చేశాడు. బంతి జడేజా చేతిలో.. తొలి బంతికే కరుణరత్నె (13)ను అద్భుతరీతిలో అవుట్ చేశాడు. నాల్గో బంతికి నైట్‌వాచ్‌మెన్ లక్మల్ (0)నూ సాగనంపాడు. 31/3తో లంక పతనం వేగవంతం కాగా, ఆఖర్లో మూడు వికెట్లు కూల్చిన కోహ్లిసేన గెలుపు లాంఛనం చేసుకున్నది. ధావన్, రోహిత్, కోహ్లి అర్ధ సెంచరీలు సహా పుజారా రాణించటంతో రెండో ఇన్నింగ్స్‌లో టీమ్ ఇండియా వేగంగా 246 పరుగులు చేసి డిక్లరేషన్ ప్రకటించింది. 163 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో కలుపుకుని శ్రీలంకకు 410 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. నేడు మరో ఏడు వికెట్లు కూల్చితే కోహ్లిసేన 2-0తో టెస్టు సిరీస్ సాధించనున్నది.

నవతెలంగాణ-న్యూఢిల్లీ

- ఆఖరి ఓవర్లో జడేజా డబుల్ మ్యాజిక్
- శ్రీలంక లక్ష్యం 410, ప్రస్తుతం 31/3
- రాణించిన రోహిత్, ధావన్, కోహ్లి

ఢిల్లీ టెస్టులో టీమ్ ఇండియా గెలుపు దిశగా దూసుకెళ్తోంది. శ్రీలంకు 410 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన కోహ్లిసేన.. అప్పుడే మూడు వికెట్లు కూలగొట్టింది. నాల్గో రోజు ఆఖరి సెషన్లో 16 ఓవర్ల పాటు ఆడిన లంకేయులు 31 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయారు. లెఫ్టార్మ్ స్పిన్నర్ రవీంద్ర జడేజా (2/5) నాల్గో రోజు ఆట ఆఖరు ఓవర్లో రెండు వికెట్లతో శ్రీలంక మానసిక స్థైర్యాన్ని దారుణంగా దెబ్బకొట్టాడు. మహ్మద్ షమి చూడచక్కని బౌన్సర్‌తో ఓపెనర్ సమరవిక్రమ (5)ను కంగుతినిపించాడు. శ్రీలంక నెగ్గాలంటే ఇంకా 379 పరుగులు చేయాల్సి ఉండగా, కోహ్లిసేన ఏడు వికెట్లు కూల్చితే సరిపోతుంది. ఓపెనర్ శిఖర్ ధావన్ (67, 91 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), రోహిత్ శర్మ (50 నాటౌట్, 49 బంతుల్లో 5 ఫోర్లు), విరాట్ కోహ్లి (50, 58 బంతుల్లో 3 ఫోర్లు) అర్ధ సెంచరీలకు తోడు పుజారా (49, 66 బంతుల్లో 5 ఫోర్లు) రాణించగా రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 246/5 వద్ద డిక్లరేషన్ ఇచ్చింది. ఢిల్లీ టెస్టులో నేడు ఆఖరు రోజు.

జడేజా డబుల్ మ్యాజిక్ : రవీంద్ర జడేజా వరుస వికెట్ల మాయాజాలం శ్రీలంకను కష్టాల్లోకి నెట్టింది!. ఆఖరు రోజు ఆటలో తొమ్మిది వికెట్లతో బరిలోకి దిగాలనుకున్న లంకేయుల ఆశలపై జడేజా నీళ్ల చల్లాడు. వెలుతురు లేమితో ఆటను నిలిపివేయడానికి అనుమతించిన ఆరు బంతుల్లోనే రెండు వికెట్లు కూల్చాడు. కరుణరత్నె ఎల్బ్‌తో వికెట్ కీపర్‌కు దొరికిపోగా, నైట్ వాచ్‌మెన్ లక్మల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అంతకముందు మహ్మద్ షమి వేసిన మెరుపు బౌన్సర్‌ను తప్పించుకోజూసిన సమరవిక్రమ (5) అనూహ్యంగా బ్యాట్ ఎడ్జ్ తీసుకోవటంతో గల్లీలో రహానె చేతికి చిక్కాడు. నాల్గో రోజు ఆట ముగిసే సమయానికి ఎంజెలో మాథ్యూస్ (0), డిసిల్వ (13) అజేయంగా క్రీజులో కొనసాగుతున్నారు. నేడు మాథ్యూస్‌కు తోడు చండిమాల్, పెరీరా, రోషన్ సిల్వలను త్వరగా సాగనంపితే తొలి రెండు సెషన్లలోపే కోహ్లిసేన లాంఛనం ముగించే అవకాశం కనిపిస్తోంది!. అంతకముందు ఓవర్‌నైట్ స్కోరు 356/9తో వచ్చిన శ్రీలంక మరో 17 పరుగులు జోడించింది. కెప్టెన్ దినేశ్ చండిమాల్ (164, 361 బంతుల్లో 21 ఫోర్లు, 1 సిక్స్) కెరీర్ అత్యధిక స్కోరు సాధించాడు. మూడు బౌండరీలు బాదిన చండిమాల్.. వీలైనన్ని పరుగులు చేయాలని ఆడాడు. ఇషాంత్ శర్మ లంక సారథి సుదీర్ఘ ఇన్నింగ్స్‌కు ముగింపు పలికాడు. సందకన్ (4) మరో ఎండ్‌లో అజేయంగా నిలిచాడు. శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 373 పరుగులకు ఆలౌట్ కాగా కోహ్లిసేన 163 పరుగుల భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించింది.

అందరూ ఆడేశారు : వేగంగా పరుగులు చేసి, శ్రీలంకను భారీ ఛేదనకు పిలువటమే లక్ష్యంగా మరోసారి బ్యాట్ పట్టిన టీమ్ ఇండియా అదరగొట్టింది. మురళీ విజయ్ (9), అజింక్య రహానె (10) త్వరగా నిష్క్రమించినా పరుగుల వేగం ఆగలేదు. ఆరంభంలో నెమ్మదిగా ఆడినా కుదురుకున్నాక శిఖర్ ధావన్ (67) మెరిపించాడు. టెస్టు స్పెషలిస్ట్ పుజారా (49) విచిత్రంగా వచ్చీ రాగానే దూకుడుగా ఆడాడు. మరో ఎండ్‌లో ధావన్ ఇబ్బంది పడుతున్న వేళ.. పుజారా వరుస బౌండరీలతో హోరెత్తించాడు. ఐదు ఫోర్లతో మెరిసిన పుజారా అర్ధ సెంచరీకి ఒక్క పరుగు ముంగిట వికెట్ కోల్పోయాడు. ఓ సిక్సర్ సహా ఐదు ఫోర్లతో ధావన్ రెచ్చిపోయాడు. తర్వాత వచ్చిన కెప్టెన్ కోహ్లి (50) సైతం ఆరంభం నుంచీ పరుగుల వేటలో నిమగ్నమయ్యాడు. విరాట్‌కు రోహిత్ తోడయ్యాడు. దీంతో భారత్ వేగంగా పరుగులు రాబట్టింది. 58 బంతుల్లో 3 ఫోర్లు బాదిన కోహ్లి.. 50 మార్క్ అందుకున్నాక వెంటనే వికెట్ కోల్పోయాడు. రోహిత్ అర్ధ సెంచరీ సాధించగానే కోహ్లి ఇన్నింగ్స్ డిక్లరేషన్ ప్రకటించాడు. అప్పటికే భారత్ 4.70 రన్‌రేట్‌తో 246 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో కలిపి భారత్ 409 పరుగుల ముందంజలో నిలిచింది.



భారత్ తొలి ఇన్నింగ్స్ : 536/7 డిక్లేర్డ్
శ్రీలంక తొలి ఇన్నింగ్స్ : 373 ఆలౌట్

భారత్ రెండో ఇన్నింగ్స్ : విజయ్ (సి) డిక్‌వెల్లా (బి) లక్మల్ 9, ధావన్ (స్టంప్) డిక్‌వెల్లా (బి) సందకన్ 67, రహానె (సి) సందకన్ (బి) పెరీరా 10, పుజారా (సి) మాథ్యూస్ (బి) డిసిల్వ 49, కోహ్లి (సి) లక్మల్ (బి) గమగె 50, రోహిత్ నాటౌట్ 50, జడేజా నాటౌట్ 4, ఎక్స్‌ట్రాలు : 07, **మొత్తం : (52.2 ఓవర్లలో 5 వికెట్లకు) 246 డిక్లేర్డ్.**
వికెట్ల పతనం : 1-10, 2-29, 3-106, 4-144, 5-234. **బౌలింగ్ :** లక్మల్ 14-3-60-1, గమగె 12.2-1-48-1, పెరీరా 11-0-54-1, డిసిల్వ 5-0-31-1, సందకన్ 10-0-50-1.

శ్రీలంక రెండో ఇన్నింగ్స్ : కరుణరత్నె (సి) సాహ (బి) జడేజా 13, సమరవిక్రమ (సి) రహానె (బి) మహ్మద్ షమి 5, డిసిల్వ నాటౌట్ 13, లక్మల్ (బి) జడేజా 0, మాథ్యూస్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 0, **మొత్తం : (16 ఓవర్లలో 3 వికెట్లకు) 31.**
వికెట్ల పతనం : 1-14, 2-31, 3-31.
బౌలింగ్ : ఇషాంత్ శర్మ 3-0-6-0, మహ్మద్ షమి 3-1-8-1, అశ్విన్ 5-2-12-0, జడేజా 5-2-5-2.



6 వికెట్లా? 178 పరుగులా?

- రసపట్టులో యాషెస్ గులాబీ టెస్టు

అడిలైడ్ : యాషెస్ రెండో టెస్టు రసకందాయంలో పడింది. తొలి రెండు రోజులు ఏకపక్షంగా సాగిపోయిన ఆడిలైడ్ టెస్టు.. ఇంగ్లాండ్ బౌలర్ల మెరుపులతో కీలక మలుపు తీసుకున్నది. నేడు ఆఖరి రోజు ఆటకు ముందు ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాలు విజయానికి సమదూరంలో నిలిచాయి. 354 లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ నాల్గు వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. కెప్టెన్ జోయ్ రూట్ (67 బ్యాటింగ్, 114 బంతుల్లో 9 ఫోర్లు) అజేయ అర్ధ సెంచరీతో ఆడుతున్నాడు. క్రిస్ వోక్స్ (5) కెప్టెన్‌కు అండగా క్రీజులో ఉన్నాడు. కుక్ (16), స్టోన్‌మన్ (36), విన్సె (15), మలన్ (29)లు వికెట్ చేజార్చుకున్నారు. విజయానికి ఇంగ్లాండ్ మరో 178 పరుగులు చేయాల్సి ఉండగా, ఆస్ట్రేలియా 6 వికెట్ల దూరంలో నిలిచింది. మోయిన్ అలీ, బెయిర్‌స్టోలు ఆడాల్సి ఉన్నది. కెప్టెన్ రూట్ క్రీజులో నిలిచి పరుగులు చేయటంపైనే ఇంగ్లాండ్ గెలుపు ఆశలు ఆధారపడి ఉన్నాయి. ఇక అండర్సన్ (5/43), వోక్స్ (4/36) చెలరేగటంతో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. కానీ తొలి ఇన్నింగ్స్‌లో 442 పరుగులు చేసిన ఆస్ట్రేలియా ఇంగ్లాండ్‌పై పైచేయి సాధించగల్గింది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 227 పరుగులకే పరిమితమైన విషయం తెలిసిందే. యాషెస్ చరిత్రలో తొలిసారి ఫ్లడ్‌లైట్ వెలుగుల నడుమ (డేనైట్), గులాబీ బంతితో ఆడుతున్న టెస్టు కావటంతో ఆడిలైడ్‌పై అమిత ఆసక్తి నెలకొన్నది. చాన్నాండ్ల తర్వాత యాషెస్‌లో ఇరు జట్లనూ విజయం ఊరిస్తోన్న వేళ.. నేటి ఆట కోసం అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

బెల్జియం జోరు

- అర్జెంటీనాపై 2-1తో స్పెయిన్ గెలుపు
- హాకీ వరల్డ్ లీగ్ ఫైనల్

3-0తో నెదర్లాండ్స్‌పై సునాయస విజయం

భువనేశ్వర్ : ఓటమన్నదే ఎరుగకుండా వరల్డ్ లీగ్ ఫైనల్‌లో బెల్జియం హాకీ జట్టు దూసుకుపోతున్నది. మంగళవారం జరిగిన ఫుల్ ఏ పోరులో నెదర్లాండ్స్‌ను 3-0తో ఓడించింది. తొలి క్వార్టర్‌లో గట్టి పోటీనిచ్చిన నెదర్లాండ్స్, ఆపై రక్షణాత్మకంగా ఆడటంలో విఫలమైంది. పెనాల్టీ కార్నర్‌ల ద్వారా ప్రత్యర్థికి గోల్స్ సమర్పించుకుని లీగ్‌లో రెండో ఓటమి మూట గట్టుకున్నది. మరో పక్క వచ్చిన అవకాశాలను చక్కగా వినియోగించుకున్నారు బెల్జియం ఆటగాళ్లు. డిఫెన్సివ్‌గా ఆడుతూనే మూడు పెనాల్టీ గోల్స్‌తో విజయం సాధించారు. లీగ్ దశ రెండో పోరులో స్పెయిన్‌ను 5-0తో ఓడించటంలో మూడు గోల్స్ కొట్టి ముఖ్య పాత్ర పోషించిన లూపేర్ట్ లోయిక్ నెదర్లాండ్స్‌పై రెండు గోల్స్‌తో చెలరేగాడు. 19వ నిమిషంలో లోయిక్ పెనాల్టీ గోల్‌తో బెల్జియం గోల్ ఖాతాను తెరిచాడు. విరామానంతరం మైదానంలో దిగగానే మరో పెనాల్టీ కార్నర్ అవకాశం లభించింది. దాన్ని ఒడుపుగా గోల్‌గా మార్చిన లోయిక్ బెల్జియం ఆధిక్యాన్ని రెండుకు పెంచాడు. రెండు నిమిషాల వ్యవధిలో లభించిన మరో పెనాల్టీ కార్నర్ అవకాశాన్ని గోల్‌గా మార్చటంలో బూన్ టామ్ సఫలమయ్యాడు. నెదర్లాండ్ గోల్ కీపర్ వాండర్ వేన్ శామ్ పేలవ ప్రదర్శనకు ఆటగాళ్లు మైదానంలో చురుకుగా కదలకపోవటంతో ఒక్క గోల్ కూడా చేయని నెదర్లాండ్ ఓడింది. మూడు విజయాలు సాధించిన బెల్జియం తొమ్మిది పాయింట్లతో పూల్ ఏ పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతుండగా నెదర్లాండ్స్ ఒకే ఒక్క పాయింట్‌తో గ్రూప్ అడుగున నిలిచింది. నేడు క్వార్టర్స్‌లో భారత్‌తో బెల్జియం తలపడనున్నది. స్పెయిన్‌తో అర్జెంటీనా హాకీ పోరు రసవత్తరంగా జరిగింది. ప్రథమార్ధం సహా ద్వితీయార్ధం లో సింహ భాగం గోల్స్ చేయలేక చేష్టలుడిగి చూస్తుండి పోయిన స్పెయిన్, 0-1తో వెనుకంజలో ఉన్నది. అయితే మరో పది నిమిషాల్లో ఆట ముగుస్తుందనగా గోల్ చేసి పోటీలోకొచ్చింది. చివరి నిమిషంలో మరో గోల్ కొట్టి అద్భుత విజయాన్ని అందుకున్నది. అర్జెంటీనా తరఫున 21వ నిమిషంలో పారెడెస్ మేటియాస్ ఫీల్డ్ గోల్ చేయగా, స్పెయిన్ తరఫున క్యుమడ పావు (50వ నిమిషం), రోమేయు జోసెప్ (59వ నిమిషంలో) గోల్స్ కొట్టారు.



బెల్జియం గోల్ ప్రయత్నాన్ని అడ్డుకోడానికి నెదర్లాండ్ గోల్ కీపర్ వాండర్ వేన్ విఫల ప్రయత్నం

దురుసుతనానికి ఫలితం

- గుర్‌ప్రీత్‌పై రెండు మ్యాచుల సస్పెన్షన్



బెంగళూరు : బెంగళూరు ఎఫ్‌సీ గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ సంధు సస్పెన్షన్‌కు గురయ్యాడు. గోవా ఎఫ్‌సీతో నవంబర్ 30న జరిగిన ఐఎస్ఎల్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో గుర్‌ప్రీత్ దురుసు ప్రవర్తనపై రిఫరీ ఫిర్యాదు చేయటంతో.. ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్) డిసిప్లినరీ కమిటీ క్రమశిక్షణా చర్యలు చేపట్టింది. అతనిపై రెండు మ్యాచుల సస్పెన్షన్ సహా రూ. 3 లక్షల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని జరిమానా విధించిన పది రోజుల్లోగా ఏఐఎఫ్ఎఫ్‌కు కట్టాలని ఆదేశించింది. అప్పటిదాకా నిషేధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. దీంతో నార్త్ ఈస్ట్ యునైటెడ్, పుణె ఎఫ్‌సీలతో జరుగనున్న మ్యాచులకు గుర్‌ప్రీత్ దూరం కానున్నాడు.

బాలికల హాకీ టీమ్ లొల్లి

వివాదంపై విచారణకు సాయ్ ఆదేశం

న్యూఢిల్లీ : భారత బాలికల హాకీ జట్టు వివాదంపై స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా విచారణకు ఆదేశించింది. భారత్ నుంచి పసిఫిక్ స్కూల్ గేమ్స్‌లో పాల్గొనేందుకు ఆస్ట్రేలియా వెళ్లిన (వివిధ పాఠశాలలకు చెందిన) బాలికల జట్టు, భారత ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి సహకారం అందలేదని ఆరోపిస్తున్నట్టుగా ఉన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆ జట్టు, కోచ్‌లు తమను సంప్రదించలేదనే విషయాన్ని సాయ్ ఇదివరకే ట్విటర్ వేదికగా తెలియ జేసింది. అయితే క్రీడా శాఖ మంత్రి రాథోర్ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. విదేశంలో భారత్ పరువు తీసే చర్యగా పలువురు పేర్కొంటున్న ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు.



పాలనలో ఫెయిల్ అయితే పంచ్ పడుద్ది!

భోపాల్‌లోని బాక్సింగ్ అకాడమీలో కేంద్ర క్రీడాశాఖ మంత్రి, మాజీ ఒలింపియన్ రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్‌తో ఔత్సాహిక యువ బాక్సర్ పంచ్ పవర్ (సరదాగా)

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State Editor : S.Veeraiah.Tel Tel/2014/59462.



యూపీలో కొత్తగా ఎన్నికైన 14 మంది మేయర్లతో న్యూఢిల్లీలో మంగళవారం సమావేశమైన ప్రధాని మోడీ

Estd. 1938

ఆంధ్రప్రభ

www.prabhanews.com

Journalism first!



సంపుటి: 60 • సంచిక: 331 • బుధవారం 6 డిసెంబర్ 2017 • విజయవాడ ❊ పేజీలు: 14 • వెల: 5.00 • Published from: Vijayawada | Kurnool | Hyderabad | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Suryapet | Anantapur | Nellore | Nizamabad

ముహూర్తం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయణం, హేమంతఋతువు, మార్గశిర మాసం, తిథి: బహుళ తదియ మ. 3.11 వరకు, అనంతరం చవితి; నక్షత్రం: పునర్వసు తె. 3.36 వరకు, అనంతరం పుష్యమి; అమృతకాలం: రా. 1.15 నుండి 2.45 వరకు; వర్జ్యం: సా. 4.31 నుండి 6.00 వరకు; దుర్ముహూర్తం: ఉ. 11.26 నుండి 12.12 వరకు; రాహుకాలం: మ. 12.00 నుండి 1.30 వరకు; యమగండం: ఉ.7.30 నుండి 9.00 వరకు

పెట్టుబడులతో రండి.. ఇబ్బంది వస్తే..

పిలిస్తే... పలుకుతా!



- మా రాష్ట్రంలో వ్యాపారం ఎంతో సులభతరం
- కొరియాకు అధిక ప్రాధాన్యత
- పరిశ్రమల స్థాపనకు ఓపెన్ డోర్ పాలసీ
- సింగిల్ డెస్క్ విధానంతో అనుమతులు
- ఇంధన రంగంలో మేమే నెంబర్ వన్
- బూసన్ బిజినెస్ సెమినార్‌లో చంద్రబాబు



కొరియా పారిశ్రామిక సముదాయానికి సంబంధించి చంద్రబాబు సమక్షంలో ఒప్పందం

అమరావతి, ఆంధ్రప్రభ : రండి .. ఆంధ్ర ప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టండి. మా రాష్ట్రంలో వ్యాపారం ఎంతో సులభతరమనిఒక్కొక్కరు ఒక్కొక్క ప్రాజెక్టుతో వచ్చి ప్రత్యక్షంగా తెలుసుకోండి అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దక్షిణ కొరియా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకారం అందిస్తున్న దక్షిణ కొరియాకు అగ్ర ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఒక నమ్మకమైన వ్యాపార భాగస్వామిగా ➪ 2వ పేజీలో...

ఏపీలో కొరియా ఇండస్ట్రియల్ కాంప్లెక్స్

- రాష్ట్ర ప్రభుత్వం, కొరియా సెంటర్ మధ్య ఎంఓయూ 2 లో

పోలవరంపై నేరుగా రంగంలోకి కేంద్రం!

- 22న పోలవరానికి నితిన్ గడ్కరీ
- టెండర్లపై బాబుతో కలిసి నిర్ణయం
- గుత్తేదార్ల సమస్యపై త్రిసభ్య కమిటీ
- కాఫర్ డ్యాంపై త్వరితగతిన నిర్ణయం
- రాజమండ్రికి పోలవరం ప్రాజెక్టు అథారిటీ
- 2018 నాటికి గ్రావిటీతో నీళ్లు ఇస్తాం: ఉమ



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : పోలవరంపై వరుస వివాదాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వమే నేరుగా రంగంలోకి దిగాలని నిర్ణయించింది. ఈ నెల 22న కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, జలవనరుల శాఖ కార్యదర్శి ఉపేంద్రసింగ్, పోలవరం సిఇవో హల్దార్, మెంబర్ సెక్రటరీ ఆర్‌కె.గుప్తాతో కలిసి సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో అక్కడేసమావేశమై కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోనున్నారు. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన పోలవరం పనులపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ, కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లు, ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్లు ట్రాన్స్‌ట్రాయ్, ఎల్ అండ్‌టి, బావర్, త్రివేణి, కెల్లర్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై కాంట్రాక్టర్లు, అధికారులతో సుదీర్ఘంగా రెండున్నర గంటలపాటు సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పనుల జరుగుతున్న తీరును తెలుసుకునేందుకు స్వయంగా పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతాన్ని పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 22న పోలవరం ప్రాజెక్టు సందర్శించాలని నిర్ణయించారు. ఈ మొత్తం సమావేశం వివరాలను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మీడియాకు వెల్లడించారు. 2018 డిసెంబర్‌కల్లా గ్రావిటీతో పోలవరం నీళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. పోలవరానికి సంబంధించి రూ. 318 కోట్ల బిల్లులు విడుదల చేస్తున్నట్లు మంత్రి గడ్కరీ తెలిపారని చెప్పారు. ఏఐబిపి కింద ఏడు ప్రాజెక్టులకు 300 కోట్ల రూపాయలు ➪ 7వ పేజీలో...

గడ్కరీకి బాబు ఫోన్

- రూ. 2800 కోట్లు ఖర్చుపెట్టాం, వెంటనే ఇవ్వమని వినతి 7 లో
- త్వరలోనే నిర్ణయిస్తామన్న గడ్కరీ

గుజరాత్‌లో నువ్వా? నేనా?!

పరివార్‌తో కాంగిరేస్!





- భారీగా పుంజుకున్న హస్తం పార్టీ
- గణనీయంగా తగ్గిన కమలం ఓట్ల శాతం
- అగ్రనేతల దూకుడు శైలితో ఇబ్బందుల్లో బీజేపీ
- తాజా సర్వేలో వెల్లడైన గణాంకాలు

(న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

గతలోక్‌సభ ఎన్నికల తర్వాత దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికలు జరిగాయి. దేశంలోనే అతి పెద్దదైన ఉత్తర్‌ప్రదేశ్‌తో పాటు మరో పెద్ద రాష్ట్రం బీహార్‌కు ఎన్నికలొచ్చాయి. అలాగే ఈశాన్య రాష్ట్రాల్లోనూ, దక్షిణాదినున్న తమిళనాడులో కూడా ఎన్నికలు జరిగాయి. కానీ వీటన్నింటి కంటే భిన్నమైన వాతావరణం గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టమౌతోంది. గుజరాత్ ఒక చిన్ని రాష్ట్రం. కానీ ఇక్కడి ప్రజల తీర్పు వచ్చే సార్వత్రిక ఎన్నికల్ని ఖచ్చితంగా ప్రభావితం చేస్తుంది. ఇందుక్కారణం అధికార పార్టీ ప్రతినిధులు మోడి, అమిత్‌షాలిద్దరూ ఈ రాష్ట్రానికిచెందిన నాయకులు కావడం. గతెన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్న కాంగ్రెస్ ఇన్నాళ్ళూ తిరిగి బతికిబట్టకట్టలేక పోయింది. ఇప్పట్లో ఆ పార్టీకది సాధ్యంకాదని పరిశీలకులు అంచనాలేశారు. సోనియా స్థానంలోకి రాహుల్‌ను తెచ్చినా ప్రయోజనం ఉండదని గతంలోనే వ్యాఖ్యలు చేశారు. కనీసం పదేళ్ళ పాటు కాంగ్రెస్ ఈ దుస్థితిని అనుభవించక తప్పదని కూడా తేల్చేశారు. అయితే కేవలం రెండుమూడు మాసాల్లోనే పరిస్థితుల్లో స్పష్టమైన మార్పు గోచరిస్తోంది. గుజరాత్ ఎన్నికల ప్రచారం ప్రారంభం నాటి పరిస్థితులు అంచెలంచెలుగా తలక్రిందులౌతున్నాయి. ఈ రాష్ట్రం బిజెపికి పెట్టనికోట. గత రెండు దశాబ్దాలుగా బిజెపి ఇక్కడ పాగావేసుక్కూర్చుంది. అలాంటిచోట మరో పార్టీ.. అదికూడా కాంగ్రెస్. కాలుమోపడం కనా కష్టమేమనన్న భావన అంచెలంచెలుగా తొలగిపోతోంది. పదో పరకో సీట్లతో సరిపెట్టుకుంటుందన్న కాంగ్రెస్ ఇప్పటికే బిజెపితో సరిసమానంగా తరుముకొచ్చేస్తోంది. గత రెండుమాసాలుగా ఈ రాష్ట్రంలో ప్రచారం జోరందుకుంది. అటు మోడి.. ఇటు రాహుల్ ఇద్దరూ ఈ ఎన్నికల్ని వ్యక్తిగత ప్రతిష్టగా భావిస్తున్నారు. గుజరాత్‌లో ➪ 3వ పేజీలో...

నేటి నుంచి జనంలోకి

జనసేనాని!


- మూడు విడతలుగా తెలుగు రాష్ట్రాల్లో పర్యటన
- నేడు విశాఖలో పర్యటన
- చలోరే చలోరే చల్ శీర్షికతో చైతన్య గీతిక
- బలిదానాలు బాధాకరం
- హామీల అమలు ప్రభుత్వాలదే



అమరావతి, ఆంధ్రప్రభ : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజాక్షేత్రంలోకి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. మూడు విడతలుగా తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి ప్రజాదరణ పొందేందుకు షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. బుధవారం నుంచి ఆంధ్రప్రదేశ్‌లో 'చలోరే.. చలోరే.. చల్' యాత్ర పేరుతో పర్యటనను ప్రారంభించబోతున్నారు. తొలి విడత పర్యటనలో ప్రజా సమస్యలను అంచనా వేసిన ఆయన ప్రస్తుతం వాటిపై అధ్యయనం చేసి అవగాహన కల్పించుకునేందుకు రెండవ విడత పర్యటనకు సిద్ధమయ్యారు. సంక్షేమ రంగానికి సంబంధించి ప్రభుత్వ బాధ్యతలను గుర్తుచేస్తూ మొత్తం మూడు దశల్లో ప్రజలను, ముఖ్యంగా యువతను జాగృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకోసం చలోరే.. చలోరే.. చల్ శీర్షికతో ఒక చైతన్య గీతాన్ని జనసేన పార్టీ రూపొందించింది. ఈ పర్యటనకు సంబంధించి జనసేన కేంద్ర కార్యాలయం తెలిపిన సమాచారం మేరకు ఉదయం 8 గంటలకు పవన్ కళ్యాణ్ విశాఖపట్నం విమానాశ్రయానికి ➪ 7వ పేజీలో...

కాపు కార్పొరేషన్ ఎండీగా శివశంకరరావు

3



వాయుగండం



- భారీ వర్ష సూచన
- ముందస్తు హెచ్చరికలు
- రేపటి నుంచి 10 వరకు భారీ వర్షాలు పడే అవకాశం

విశాఖపట్నం, కెఎన్ఎన్ బ్యూరో: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారనుంది. 7వ తేదీ నాటికి ఈ అల్పపీడనం మధ్య ఉత్తర కోస్తాల దిశగా ముందుకు సాగనున్నదని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ఇందుకు సంబంధించి ఇస్రో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. ఇస్రో నిపుణులు అంచనా ప్రకారం 7వ తేదీ నుంచి వర్షాలు ప్రారంభం కానున్నాయి. వాయుగుండం ప్రభావంతో తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో ఈనెల 8న భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తాజాగా వాతావరణశాఖ అంచనా వేసింది. ఇదే సమయంలో శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, కృష్ణ గుంటూరు జిల్లాల్లో ఒక మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలియజేసింది. 7వ తేదీ సాయంత్రం నుంచి 10వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. ప్రధానంగా విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల్లో తీరం వెంబడి బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. అయితే తీరం సమీపంలోకి వచ్చేసరికి తీవ్ర వాయుగుండం బలహీనపడి తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ చెబుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రప్రభుత్వం అప్రమత్తమైంది. అన్ని జిల్లాల అధికార యంత్రాంగాలను ➪ 7వ పేజీలో...

రైల్వేజోన్ దక్కేనా?!



- మూడు దశాబ్దాలుగా తెగని వివాదం
- రైల్వే పోలీసులకు సవాల్‌గా ఆందోళనలు
- మోకాలడ్డుతున్న ఒడిశా రాజకీయపార్టీలు
- రెండేళ్లు దాటినా వెలుగు చూడని హైలెవల్ కమిటీ నివేదిక

అమరావతి, ఆంధ్రప్రభ: గత మూడున్నర సంవత్సరాలుగా విశాఖ రైల్వే జోన్ కోసం కృషి చేసిన రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు మళ్ళీ ఆ దిశగా ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. ఎన్నికలకు ముందే రైల్వే జోన్‌ను సాధించాలనే గట్టి పట్టుదలతో టీడీపీ ఎం.పీలున్నారు. పార్లమెంట్ సభ్యుల సమన్వయ కమిటీ భేటీలలోనూ పలుమార్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ఎం.పీలకు దిశానిర్దేశం చేశారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో అమీతుమీ తేల్చుకోవాలనే యోచనలో వున్నారు. గత మూడు దశాబ్దాలుగా రైల్వే జోన్ వ్యవహారంపై వివాదం కొనసాగుతోంది. యుపీఏ, ఎన్‌డీఏ ప్రభుత్వాలకు ఈ ➪ 7వ పేజీలో...

ప్రైవేట్ బిల్లుకు ఓకే

- లోక్‌సభ సెక్రటేరియట్ అంగీకారం 7

విశాల్ నామినేషన్‌పై

హైడ్రామా!



- తొలుత తిరస్కరణ
- వివరణ ఇచ్చాక ఆమోదం
- చివరకు మళ్లీ పెండింగ్!
- జయ మేనకోడలు దీప నామ పత్రానికి నో

5 లో



అమరావతి సచివాలయంలో ఐటీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రభ మేనేజింగ్ డైరెక్టర్ ముత్తా గౌతమ్, జనరల్ మేనేజర్ పి.భాస్కర్, అడ్వర్టైజ్‌మెంట్ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, బ్యూరో చీఫ్‌లు మారం శ్రీనివాస్, చందు జనార్దన్

యువనేత రాహుల్‌కు మార్గదర్శకులుగా కాంగ్రెస్ సీనియర్లు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి రాహుల్‌గాంధీ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ సీనియర్ నేతలు సుశీల్ కుమార్ షిండే, ఆనంద్ శర్మ, డాక్టర్ టి.సుబ్బిరామిరెడ్డి తదితరులు ఆయనతో పాటు ఉన్నారు. నిన్నటివరకు పార్టీకి మార్గదర్శకులైన నేతలంతా యువనేతకు బాధ్యతలు అప్పగించే సందర్భంలో వెన్నంటే ఉండడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



ఏపీలో కొరియా ఇండస్ట్రియల్ కాంప్లెక్స్

- రాష్ట్ర ప్రభుత్వం, ఎంఐసీ మధ్య ఎంఓయు

అమరావతి, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్‌లో కొరియా ఇండస్ట్రీయల్ కాంప్లెక్స్ త్వరలో ఏర్పాటు కానుంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం - మేక్ ఇన్ ఇండియా కొరియా సెంటర్(ఎంఐసీ) మధ్య ఒక అవగాహన ఒప్పందం జరిగింది. మంగళవారం బూసన్ బిజినెస్ సెమినార్‌లో జరిగిన ఈ ఒప్పందంలో భాగంగా బూసన్‌లో ఆంధ్రప్రదేశ్ సెంటర్‌ను కూడా నెలకొల్పనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 17న భారత రాయభార కార్యాలయం, రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సులేట్ జనరల్ ఆధ్వర్యంలో మేక్ ఇన్ ఇండియా, కొరియా సెంటర్ ఏర్పాటైంది.

పెట్టుబడిదారులతో సీఎం ముఖాముఖి

ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా రెండో రోజున బిజినెస్ సెమినార్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన సమావేశంలో పలువురు పెట్టుబడిదారులతో ఆయన ముఖాముఖి సమావేశమయ్యారు. దక్షిణ కొరియాలోని మత్స్య విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరస్పరం సహకరించుకునేందుకు ఉన్న అవకాశాలపై బూసన్ వైస్ మేయర్ కిమ్ యంగ్ వాన్‌తో ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు పుక్యాంగ్ నేషనల్ వర్సిటీ ప్రెసిడెంట్‌తో మాట్లాడుతామని కిమ్‌యంగ్‌వాన్ హామీ ఇచ్చారు.

సీఎం బృందం బూసన్ న్యూ పోర్టు సందర్శన

దక్షిణ కొరియాలో ప్రసిద్ధి చెందిన బూసన్ న్యూపోర్టును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బృందం సందర్శించింది. పోర్టు అథారిటీ వైస్ ప్రెసిడెంట్ కాంగ్ బూ వో స్వయంగా పోర్టు కార్యకలాపాలను ముఖ్యమంత్రి బృందానికి వివరించారు. 2006లో ప్రారంభమైన ఈ పోర్టు విశిష్టతలు, సామార్థ్యాలను అక్కడ సిబ్బంది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి బృందానికి వెల్లడించారు. ప్రస్తుతం 30 బెర్త్‌లు ఉన్న పోర్టు సామర్థ్యాన్ని త్వరలో 45కు పెంచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వంద దేశాల్లోని 500 పోర్టుల్లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని సిబ్బంది ముఖ్యమంత్రి బృందానికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌లోని ఓడరేవులతో కలిసి పనిచేయాలని వైస్ ప్రెసిడెంట్ కాంగ్ బూ వోను కోరారు. ఈ పర్యటనలో రాష్ట్ర మంత్రులు యనమల రామకృష్ణుడు, అమరనాథ్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఆరోఖ్య రాజ్, ఈడీబీ సీఈవో జాస్తి కృష్ణకిషోర్, ఏపీ ఐఐసీ ఎండీ బాబు.ఎ పాల్గొన్నారు.



రేపటిలోగా భూగర్భ డ్రైనేజీలకు ప్రణాళిక

- వెంటనే టెండర్ల ప్రక్రియ
- 1,340 గ్రామాల్లో 10 వేల కి.మీ.లు
- ప్రతిరోజూ క్లోరినేషన్
- సమీక్షా సమావేశంలో మంత్రి లోకేష్



భూగర్భ డ్రైనేజీ, అంటువ్యాధులపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి లోకేష్

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో భూగర్భ డ్రైనేజీ టెండర్లు, కావాల్సిన ఇతర ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, అంటు వ్యాధులపై సమీక్ష నిర్వహించిన మంత్రి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు దేశ వ్యాప్తంగా ఉన్న ఉన్నతమైన విధానాలు, ఉత్తమ కంపెనీలు, వివిధ కంపెనీల ఉత్పత్తి సామర్థ్యం, పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలు తదితర అంశాలపై చర్చ జరిపారు. భూగర్భ డ్రైనేజీకి సంబంధించి 7వతేదీలోపు అన్ని అనుమతులు, పూర్తిస్థాయి ప్రణాళికను పూర్తిచేయాలన్నారు. 5వేల జనాభాకంటే ఎక్కువ ఉన్న గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, 1340 గ్రామాల్లో 10వేల కిలోమీటర్ల మేరకు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి దశగా 157 గ్రామాల్లో పనులు త్వరగతిన పూర్తిచేయాలని, నాణ్యతా ప్రమాణాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. దీన్ని ఏర్పాటు చేసే కంపెనీలు మూడేళ్లపాటు వాటి నిర్వహణ బాధ్యత కూడా ఆ కంపెనీలే చూసుకునే విధంగా, కనీసం 30 సంవత్సరాలు ఎటువంటి సమస్యలు రాకుండా ఉండేలా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.

అదేవిధంగా గ్రామాల్లో అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండాచర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మలేరియా డెంగ్యూలాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేయాలన్నారు. క్లోరినేషన్ ప్రతిరోజూ జరగాలని, క్రమం తప్పకుండా ఓవర్ హెడ్ ట్యాంక్స్‌ను శుభ్రం చేయాలన్నారు. రోడ్ల పక్కన పెరిగే కలుపు మొక్కలను తొలగించాలని, డ్రైన్లో నీళ్లు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమ లార్వా వృద్ధి చెందకుండా మందుల పిచికారి చేయాలన్నారు. స్కూళ్లు, కాలేజీలు, హాస్టళ్లలో మరుగుదొడ్లను శుభ్రం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలని, ఈకార్యక్రమానికి అవసరమయ్యే పరికరాలను తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. అదే విధంగా ఏజెన్సీ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, గ్రామాల్లో అంటువ్యాధులు వ్యాప్తిని అరికట్టేందుకు వైద్య, ఆరోగ్యశాఖ, పంచాయితీరాజ్ శాఖ సిబ్బంది భాగస్వామ్యంతో గ్రామ స్థాయిలో విలేజ్ హెల్త్ అండ్ శానిటేషన్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఈసమీక్షా సమావేశంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ జవహర్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, పంచాయితీరాజ్ కమిషనర్ రామాంజనేయులు, పంచాయితీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

దక్షిణ కొరియాను సీఎం అభివర్ణించారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు వచ్చే వారికి 21 రోజుల్లో సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతులు ఇస్తున్నామని చెప్పారు. పెట్టుబడులు పెట్టేవారికి అనుమతుల జారీలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఒక్క ఫోన్ కాల్, మేసేజ్‌తో తానే అందుబాటులోకి వస్తానని పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి భరోసానిచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులకు స్నేహపూర్వక వాతావరణం ఉందని, దీనికి నిదర్శనం సీఎన్‌బిసి ఇచ్చిన స్టేట్ ఆఫ్ ది ఇయర్ పురస్కారమేనని స్పష్టం చేశారు. ఎఫ్‌డీఐ కూడా మూడు అగ్రశ్రేణి రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌ను ఒకటిగా గుర్తించిందని అదే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అగ్రస్థానంలో ఉన్నామని తెలిపారు. ఓడరేవులు, వాటి ఆధారిత పరిశ్రమల్లో కొరియాను తాము ఆదర్శంగా తీసుకున్నామని రాష్ట్రంలోని 14 ఓడరేవులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే 6 ఓడరేవులు విస్తృతమైన కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.

మంగళవారం బూసన్ నగరంలో జరిగిన బిజినెస్ సెమినార్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ దేశ జనాభాలో నాల్గవ వంతు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నారని, విస్తీర్ణంలో 8వ అతిపెద్ద రాష్ట్రమన్నారు. భారతదేశ తీర ప్రాంతాల్లో 13 శాతం కలిగి ఉన్నట్లుగా ఆయన చెప్పారు. అంతేకాకుండా భారతదేశంలో వ్యవసాయరంగం ఎప్పుడూ ఒక సవాలేనని అలాంటి ఈ రంగంలో సైతం ఆంధ్రప్రదేశ్ రెండంకెల వృద్ధి రేటును నమోదు చేస్తుందని వివరించారు. ఏ రాష్ట్రానికి సాధ్యం కాని విధంగా 25.6 శాతం వృద్ధి సాధించి రికార్డు నెలకొల్పామన్నారు.

రాష్ట్రాభివృద్ధికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని కొరియన్ పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను 2022 నాటికి దేశంలోని మూడు అగ్ర రాష్ట్రాలలో ఒకటిగా 2029కి అత్యుత్తమ రాష్ట్రంగా 2050కు ప్రపంచంలోని 5 అగ్ర నగరాల సరసన చేరాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. 15 ఏళ్ళ పాటు 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్నదే తమ సంకల్పమని ఆ దిశగా అన్ని చర్యలు చేపట్టామని చెప్పారు. 80 శాతం ప్రజా సంతృప్తి, కుటుంబ వికాసం, సమాజ వికాసం, ఇండికేటర్లుగా తీసుకున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని ఇప్పుడు ఈ రంగంలో ఏ అవార్డు అయినా ఆంధ్రప్రదేశ్‌నే వరిస్తుందని పేర్కొన్నారు. ఈ మూడేళ్ళలో విద్యుత్ రంగంలో 26 పురస్కారాలు సాధించామని ముఖ్యమంత్రి బిజినెస్ సెమినార్ ప్రతినిధులకు వివరించారు.

పిలిస్తే... పలుకుతా!

ఏపీ సమర్థత గురించి 'కియో'ను అడగండి

పెట్టుబడులకు, వ్యాపారాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, స్నేహపూర్వక వాతావరణాన్ని ప్రభుత్వ సామార్థ్యాన్ని 'కియో' గుర్తించిందని ఈ అంశాలను కియో ప్రతినిధులను అడిగి తెలుసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రహదారులు, రైలు మార్గాలు, ఓడరేవులు, విమానాశ్రయాలు, ఇతర మౌలిక సదుపాయాలతో అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ కలిగిన దక్షిణాది రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఇప్పటికే ఇసుజి, కియో, హీరో, భారత్ బెంజ్, అమరరాజా, అపోలో లాంటి ప్రముఖ పరిశ్రమలు వచ్చాయని బిజినెస్ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వ్యవసాయ ఆధారిత, ఆహార శుద్ధి పరిశ్రమలు కూడా రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. గుడ్లు, పండ్లు, ఉద్యాన ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉండడమే కలిసి వచ్చిన అంశమన్నారు. వస్త్ర, మొబైల్ పరిశ్రమ కూడా పెద్ద ఎత్తున వచ్చాయన్నారు. ఫాక్స్‌కాన్, ఎంఐ, జియోని సంస్థలు ఉత్పత్తులు కూడా ప్రారంభించాయని వెల్లడించారు.

సంక్షోభం నుంచి అభివృద్ధి వైపు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన వలన సంక్షోభంలో పడిపోయామని అయితే దానిని ఒక అవకాశంగా మలుచుకోని అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 20 ఏళ్ళ క్రితం తాను ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానని బిజినెస్ ప్రతినిధులకు వివరించారు. సికింద్రాబాద్, హైదరాబాద్ జంట నగరాలకు సైబరాబాద్ అనే మరొక నగరాన్ని చేర్చానని చెప్పారు. ఆనాడు తాను తీసుకువచ్చిన సంస్కరణల ఫలాలను హైదరాబాద్ నగరం అనుభవిస్తుందని పేర్కొన్నారు. దక్షిణ కొరియా కూడా ఇదే రకమైన కష్టాలను ఎదుర్కొన్నప్పటికి అనూహ్యమైన అభివృద్ధిని సాధించిందన్నారు. ఇదంతా పాలకులు, అభివృద్ధిలో భాగస్వాములైన వీరందరి వల్లే సాధ్యమైందని బిజినెస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి అన్నారు. నవ్యాంధ్ర నిర్మాణ క్రతువులో భాగస్వాములు కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు, దక్షిణ కొరియాకు అనేక అంశాల్లో సానుకూలత ఉందని చెప్పారు. 974 కి.మీల సుదీర్ఘ తీర ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా ఉందని అంతే కాకుండా రాష్ట్రంలో శాంతి, భద్రతల ఇబ్బంది, కార్మిక అశాంతి లేనే లేదని స్పష్టం చేశారు.

ప్రజా విశ్వాసానికి రాజధాని భూసేకరణే నిదర్శనం

అనంతరం రాజధాని నిర్మాణం తమ ప్రభుత్వానికి ఒక సవాలుగా మారిందని, ఆ పరిస్థితుల్లో భూసేకరణకు నిధులు లేక సంక్షోభం ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో తానిచ్చిన పిలుపుకు రైతులు స్పందించి 33 వేల ఎకరాలను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ విజయమే తమ ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అని చెప్పారు. ప్రపంచంలోని అత్యాధునిక 5 నగరాల్లో ఒకటిగా అమరావతిని నిర్మిస్తున్నామని ప్రపంచమంతా ఎంతో ఆసక్తిగా గమనిస్తుందని చెప్పారు.



ఆయన ముఖం చూసి ఎవరొస్తారు?

- విద్యుత్ యూనిట్ ధర రూ.8.50కి పెంచారు
- ప్రైవేటు విమానంలో చంద్రబాబు షికార్లు
- బహిరంగ సభలో వైకాపా అధినేత జగన్



బహిరంగసభలో ప్రసంగిస్తున్న వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి

అనంతపురం, కె ఎన్ ఎన్ బ్యూరో: ''ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉత్తర కొరియా పర్యటనకు వెళ్లారు. ఆయన ప్రైవేట్ విమానంలో ఇష్టమొచ్చిన దేశంలో తిరుగుతున్నారు. కొరియాకు వెళ్తే ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలొస్తాయా..? విద్యుత్ యూనిట్ ధర రూ. 3.70 నుండి రూ. 8.50కి పెంచారు. చదరపు మీటర్ రాయల్టీని రెండింతలు చేసిన ఆయన స్థానికపరిశ్రమలను మూతపడేలా చేస్తున్నారు. తమ దేశానికి రెండవ రాజధానిని కూడా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుకోవాలని విదేశీయులను ఆహ్వానిస్తున్నారు. ఆయన ముఖం చూసి ఎవరైనా పరిశ్రమలు పెట్టేందుకు వస్తారా..?'' అంటూవైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పై ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లాలో ప్రజా సంకల్పయాత్ర 2వ రోజు చేపట్టిన ఆయన తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని పెద్దవడుగూరు మండల కేంద్రంలో మంగళవారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు.

నాలుగు సంవత్సరాల చంద్రబాబు పాలన చూశారు. ఆంధ్రప్రదేశ్‌లో న్యాయం లేదు.. ధర్మం అంతకంటే లేదన్నారు. ఇసుక, మట్టి, మద్యం, కాంట్రాక్టర్లు, బొగ్గు, రాజధాని, చివరకు దేవాలయ భూములను కూడా వదలడం లేదు. ప్రతి గ్రామాన్ని జన్మభూమి కమిటీ చేతుల్లో పెట్టి లంచాల పుట్టగా మార్చారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు. ఎమ్మెల్యేలను రూ. 25 - రూ. 30 కోట్లకు బేరం ఆడి కొంటున్నారు. వారితో రాజీనామా చేయించకుండా కొందరికి మంత్రి పదవులు కూడా కట్టబెడుతున్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నా.. ఎవ్వరూ ప్రశ్నించడం లేదు. ఎవరైనా ప్రశ్నిస్తే.. దానికి విలువ లేకుండా పోతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికలప్పుడు ఆధారాలతో దొరికినా.. సీఎం పదవికి రాజీనామా చేయలేదు. తప్పుకోనూ లేదు. ఆయన పై ఎటువంటి చర్యా తీసుకోలేదు. ఇంతకంటే దారుణమైన పాలన ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. బేతంచర్ల, తాడిపత్రిలో వేలాది గ్రానైట్, కడప స్టోన్ పరిశ్రమలు మూతపడ్డాయి. ఆయన ఉన్నంత వరకు కొత్త పరిశ్రమలు వచ్చే మాట దేవుడెరుగు. ఉన్నవి మూతపడకుంటే చాలు. ఇలా అనేక పరిశ్రమలు మూతపడుతున్నా.. ఆయనకు జ్ఞానం కలగడం లేదు. అప్పేచర్లలో సింగిల్ విండో అధ్యక్షున్ని కార్యాలయంలోనే చంపారు. తాడిపత్రిలో ప్రజాస్వామ్యం మంటగలిసింది. సాక్షులను కూడా బెదిరిస్తున్నారు. వారి ఇంటిని కూల్చేసి పొలాల్లో చెట్లు తొలగించి, బోర్లు పూడ్చేశారు. మిగిలిన పండ్ల మొక్కలను రక్షించుకునేందుకు బోరు వేసుకునేందుకు తహసీల్దార్‌ను కోరగా.. ఎమ్మెల్యేతో మాట్లాడాలని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ఉల్లి, మిరప, వేరుశనగ, జొన్న, పొగాకు తదితర ఏ పంటకూ గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలిసికట్టుగా తనకు తోడుగా నిలవాలని కోరారు. వైఎస్ఆర్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని చంద్రబాబు నీరుగార్చుతున్నారు.

పేద ప్రజల కోసం చేపట్టిన ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాం. దేవుని దయ మీ ఆశీస్సులతో రాబోయే ఎన్నికలలో అధికారంలోకి వస్తే.. పొరుగు రాష్ట్రాలైన హైదరాబాద్, చెన్నై, బెంగళూర్ వైద్య శాలల్లో ఆపరేషన్లు చేయిస్తామన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ. పది వేల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారు. క్యాన్సర్ సోకిన వ్యాధి గ్రస్తులకు రెండుమూడు సార్లు కిమో థెరపి చేయించుకునేందుకు ఈ ప్రభుత్వం డబ్బు ఇస్తోందన్నారు. తాము అధికారంలోకి వస్తే పూర్తి స్థాయి వైద్యాన్ని అందిస్తామన్నారు.

ఐటీ, ఐవోటీతో పారదర్శక పాలన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారదర్శక పాలన, జవాబుదారీ తనానికి దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఐటీ, ఐవోటీ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పారదర్శక పాలన సాగిస్తున్నామన్నారు. ఈ ఆఫీసు, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, డ్రోన్‌ల వినియోగం, రియల్ టైమ్ గవర్నెన్స్ అమలు చేస్తున్నామని తెలిపారు.

ప్రజలు ప్రభుత్వంతో నేరుగా మాట్లాడే వ్యవస్థను ఏర్పాటు చేయడమే కాకుండా అవినీతికి తావు లేకుండా చేశామన్నారు. ప్రతి అంశాన్ని ప్రజలకు తెలిసేలా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు యనమల రామకృష్ణుడు, అమరనాథ్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఆరోఖ్య రాజ్, ఈడిబి సీఈవో జాస్తి కృష్ణ కిషోర్, ఏపీ ఐఐసీ ఎండీ బాబు.ఎ పాల్గొన్నారు.



పోలవరంపై టీడీపీ, బీజేపీ డ్రామాలు

- నితిన్ గడ్కరీని కలిసిన ఏపీ కాంగ్రెస్ బృందం
- ప్రాజెక్టు వ్యయమంతా కేంద్రమే భరించాలని వినతి
- గడ్కరీ మాటలతో 2018కి ప్రాజెక్టు పూర్తికాదని తేలిపోయిందన్న రఘువీరా

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: పోలవరంపై తెలుగుదేశం పార్టీ, బీజేపీలు డ్రామాలాడుతున్నాయని ఏపీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి అన్నారు. ఇద్దరి మధ్య పంపకాల్లో తేడా వచ్చి పోలవరం పనులను గాలికొదిలేశారని విమర్శించారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జలవనరుల శాఖమంత్రి నితిన్ గడ్కరీని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, ఎంపీ కేవీపీ రామచంద్రరావు, నేతలు పల్లంరాజు, పనబాక లక్ష్మి, కనుమూరి బాపిరాజు, బాలరాజు, నాదెండ్ల మనోహర్, శైలజానాథ్, గిడుగు రుద్రరాజు కలిశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాలని వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రస్తుత పనులు జరుగుతున్న తీరును పరిశీలిస్తే షెడ్యూల్ ప్రకారం జరగడం లేదని తెలుస్తోందని ఏపీ పీసీసీ చీఫ్ రఘువీరా అన్నారు. పెరిగిన ఖర్చునంతా కేంద్ర ప్రభుత్వమే భరించి 2018 కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలని కోరారు. అయితే కేంద్రమంత్రి వ్యవహారశైలి పోలవరంపై తమకేమి పట్టనట్లుగా ఉందన్నారు. ఆయన మాటలను బట్టి ప్రాజెక్టు 2018 కల్లా పూర్తికాదని తేలిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కేవలం డ్యాం పనులను గాలికొదిలేశారని చెప్పారు. పోలవరం పనులు నత్తనడక కంటే తక్కువగా నడుస్తున్నామని విమర్శించారు. దీనిపై పార్లమెంటులో తమ సభ్యులు పోరాడతారని అన్నారు. పోలవరం పూర్తికి అన్ని పార్టీలతో కలిసి పోరాటం చేస్తామని అన్నారు.

వరకే తమ పని, భూసేకరణ, పరిహారంపై ఏమీ మాట్లాడడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో పర్యావరణ అనుమతులను ప్రస్తావించడమేమిటని ప్రశ్నించారు. గడ్కరీ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. టీడీపీ, బీజేపీల మధ్య పోలవరం పంపకాల్లో తేడా వచ్చి ప్రాజెక్టు

గుజరాత్‌లో నువ్వా? నేనా?!

పరివార్‌తో కాంగిరేస్!

(మొదటిపేజీ తరువాయి)

ఘన విజయం సాధించి తీరాలన్నది బిజెపి ఆకాంక్ష. ఒకవేళ ఒకట్రెండు సీట్లతో మెజార్టీ సాధించి గట్టెక్కినప్పటికీ ఆ పార్టీ స్థైర్యం సడలడం తథ్యం. ఏ కాస్త బరాబరిలో సీట్లు కాంగ్రెస్‌కు దక్కినా జాతీయస్థాయిలో ఆ పార్టీ తిరిగి హుంకరించగలిగే ధైర్యాన్ని సముపార్జించుకుంటుందని గతంలోనే అంచనాలేశారు. అయితే అప్పట్లో కాంగ్రెస్ పుంజుకోవడం జరిగే పనికాదని తేల్చేసిన పరిశీలకులే ఇప్పుడు రెండు మాసాల క్రితంతో పోలిస్తే కాంగ్రెస్ అనూహ్యంగా పరుగులు తీస్తోందని పేర్కొంటున్నారు.

లోక్‌నీతి, సిఎస్‌టిఎస్, ఎబిపిలు కలిపి సంయుక్తంగా ఇప్పటికే మూడు సర్వేలు చేశాయి. తొలిసారిగా ఆగస్టు, రెండోది అక్టోబర్, మూడోది నవంబర్‌లో నిర్వహించాయి. మూడోసర్వే ఫలితాల్ని తాజాగా వెలువరించాయి. గుజరాత్‌లో మొత్తం 182స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. డిసెంబర్ 9న తొలివిడత 89సీట్లకు పోలింగ్ నిర్వహిస్తారు. రెండోవిడత డిసెంబర్ 14న 14జిల్లాల్లోని 93సీట్లకు పోలింగ్ జరుగుతుంది. ఆగస్టులో జరిపిన సర్వేలో బిజెపికి 144 నుంచి 152స్థానాలొస్తాయని అంచనాలేశారు. కాంగ్రెస్‌కు 26నుంచి 32స్థానాలు దక్కితే ఇతరులు 3నుంచి 7స్థానాలకు పరిమితమౌతారని ఈ నివేదిక తేల్చింది. రెండో మాసాల అనంతరం అక్టోబర్ చివర్లో జరిపిన సర్వేలో బిజెపికి 113నుంచి 121సీట్లొస్తాయని తేలిస్తే కాంగ్రెస్‌కు 58నుంచి 64సీట్లొస్తాయని అంచనాలేశారు. ఇతరులకు 1నుంచి 7లోపు సీట్లు దక్కుతాయని ఈ నివేదికలో తేల్చారు. మరో నెలరోజుల్లోపే జరిపిన మూడో విడత అధ్యయనంలో కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకుంది. బిజెపికి 91 నుంచి 99సీట్లొస్తే కాంగ్రెస్‌కు 78నుంచి 86సీట్లొస్తాయని అంచనాకట్టారు. ఇతరులకు 3నుంచి 7సీట్లు రావొచ్చనితేల్చారు. అన్నింటికి మించి మూడోవిడతలో వెల్లడైన ఆశ్చర్యకరమైన విషయం ఇరుపార్టీలకు చెరో 43శాతం చొప్పున ఓట్లు లభిస్తాయన్న అధ్యయన నివేదిక. కేవలం మూడు మాసాల్లోనే కాంగ్రెస్ 38నుంచి 86స్థానాలు సాధించే స్థాయికి ఎగబాకితే అదే సమయంలో బిజెపి 152నుంచి 99స్థానాలకు పడిపోయే పరిస్థితుందని ఈ నివేదిక తేల్చింది. 2012ఎన్నికల్లో బిజెపి 115స్థానాల్లో విజయం సాధిస్తే కాంగ్రెస్ 61స్థానాల్ని పొందింది. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టిలు ఓటర్లను తీవ్రంగా ప్రభావితం చేసినట్లు పలు అధ్యయనాలు గుర్తించాయి. జిఎస్‌టిని తగ్గించినా ఆ ప్రయోజనాల్ని ప్రజలు పొందలేకపోవడం కూడా ఇందుకోకారణంగా ఇవి గుర్తించాయి.

2014లోక్‌సభ ఎన్నికల్లో గుజరాత్‌లోని మొత్తం 26ఎంపి స్థానాల్ని బిజెపి తన ఖాతాలో వేసుకుంది. అయితే ఆ తర్వాతే ఈ రాష్ట్రంలో అసలు సమస్య మొదలైంది. 2015లో పటేదార్లు విద్యా, ఉపాధిలలో తమకు రిజర్వేషన్లు కల్పించాలంటూ ఉద్యమం మొదలెట్టారు. వీరికి వ్యతిరేకంగా ఒబిసి, ఎస్‌సి, ఎస్‌టిలు యాక్తామంచ్ పేరిట ఒకే వేదికపైకొచ్చి పటేదార్లకు రిజర్వేషన్ ఇవ్వకూడదంటూ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. బిజెపి ఎటూ తేల్చుకోలేకపోయింది. దీంతో ఈ రెండువర్గాలు ఆ పార్టీకి దూరమయ్యాయి. ఈ ప్రభావం 2015డిసెంబర్లో జరిగిన స్థానిక ఎన్నికల ఫలితాల్లో కనిపించింది. 2014లో మొత్తం 26లోక్‌సభస్థానాల్ని పొందిన బిజెపి ఏడాదిన్నర తర్వాత జరిగిన స్థానిక ఎన్నికల్లో మొత్తం 31జిల్లా పంచాయతీలకుగాను ఎనిమిదింటిలో మాత్రమే గెలుపొందింది. కాంగ్రెస్ 23జిల్లా పంచాయతీల్ని కైవసం చేసుకుంది అలాగే 193 తాలూకా పంచాయతీలకుగ్గాను 113స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇక 2016లో ఉనా జిల్లాలో దళితుల ఊచకోతపై ఎగసిన నిరసనలు రాష్ట్రంలో బిజెపి ప్రతిష్టను మరింతగా దిగజార్చాయి.

అయితే నాయకత్వలేమితో సతమతమౌతున్న కాంగ్రెస్ ఈ రాష్ట్రంలో బిజెపిని ఢీ కొట్టే అవకాశాల్లేవని భావించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్‌రూపానికి ప్రజల్లో ఉన్న మద్దతు కూడా బిజెపికి కలిసొస్తుందని అంచనాలేశారు. కానీ ఇటీవల రాహుల్‌ను లక్ష్యంగా చేసుకుని బిజెపి నేతలు సంధిస్తున్న విమర్శలు జనామోదం పొందడంలేదు. రాహుల్ కులం, మతం, ఆచారాలు, వ్యక్తిగత అలవాట్లతో పాటు ఆయన ముత్తా జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీలపై బిజెపి అగ్రనేతలు చేస్తున్న విమర్శలు కూడా జనాన్ని మెప్పించలేకపోతున్నాయి. గతంలో సిద్ధాంతాల ఆధారంగా ఎన్నికలు జరిగేవి. కాగా ఇప్పుడు వ్యక్తిగత విమర్శలపై బిజెపి దృష్టిపైట్టింది. ఇది ఆ పార్టీకే ఇబ్బందిగా పరిణమిస్తోంది. బిజెపి అగ్రనేతల దూకుడు, వ్యవహారశైలే ఇప్పుడు ఆ పార్టీని ఇబ్బందుల్లోకి నెడుతోంది. అంచెలంచెలుగా ఇక్కడ రాహుల్‌కు సానుకూలత పెరుగుతోంది. ఇదే కొనసాగితే ఎన్నికల నాటికి కాంగ్రెస్ బొటాబొటి మెజార్టీ సాధించినా ఆశ్చర్యపోనక్కర్లేదని నిపుణులు అంచనాలేస్తున్నారు.

రేపు విశాఖలో

రాష్ట్రపతి పర్యటన

● రెండు రోజుల్లో పలు కార్యక్రమాలకు హాజరు ● నేవీ జలాంతర్గామి విభాగం స్వర్ణోత్సవాలకు గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు రాక



విశాఖపట్నం, కెఎన్‌ఎన్ బ్యూరో: భారత రాష్ట్రప తి రామ్‌నాథ్‌కోవింద్ ఈనెల 7,8 తేదీల్లో విశాఖలో పర్యటించనున్నారు. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా విశాఖనగరానికి రానున్న ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ప్రధానంగా నావికాదళ వర్గాలు జలాంత ర్గామి విభాగం స్వర్ణోత్సవ సంబరాల్లో రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దీంతోపాటు ఈనెల 7న టియు-142 యుద్ధ విమాన మ్యూజియంను ప్రారంభిస్తారు. తదుపరి ఆంధ్రా యూనివర్సిటీ ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆపై అంబేద్కర్ ఆడిటోరియంలో జరగనున్న సమావేశానికి రాష్ట్రపతి హాజరుకానున్నారు.

8న రక్షణ రంగం ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలకు హాజరై అక్కడ నుంచి నేరుగా ఢిల్లీ కి బయలుదేరి వెళ్లనున్నారు. రాష్ట్రపతి విశాఖ పర్యటన ఖరారు కావడంతో ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నరసింహన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయా తేదీల్లో రాష్ట్రపతితో కలిసి ఆయా కార్యక్రమాలకు హాజరు కానున్నారు. ఇందుకు సంబంధించి గవర్నర్, ముఖ్యమంత్రి పర్యటనలు ఇప్పటికే ఖరారయ్యాయి.

9,10 తేదీల్లో ఉపరాష్ట్రపతి పర్యటన



భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఈనెల 9,10 తేదీల్లో విశాఖలో పర్యటించనున్నారు. ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం సమావేశంలో పాల్గొనడంతో పాటు ఏయూ నూత నంగా ఏర్పాటు చేసిన కాన్వొకేషన్ భవనాన్ని ఉపరాష్ట్రపతి ప్రారంభిస్తారు. దీంతో పాటు స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లోనూ వెంకయ్య పాల్గొంటారు. వరు సుగా నాలుగు రోజుల పాటు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇతర మంత్రులు నగరానికి తరలిరానుండడంతో జిల్లా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో సంబంధిత విభాగాల అధికారులు అప్రమత్తమై ఏర్పాట్లు శరవేగంగా పూర్తి చేస్తున్నారు.



బూసన్, ఏపీ భాయి భాయి

● కొరియాలో సీఎం రెండో రోజు పర్యటన ● చంద్రబాబు డైనమిక్ లీడర్ : బైసన్ సిటీ వైస్ మేయర్ కిమ్ యంగ్‌వాన్ ప్రశంస

అమరావతి, ఆంధ్రప్రభ: దక్షిణకొరియాతో పరస్పర సహకారాన్ని కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. రెండోరోజు పర్యటనలో భాగంగా ఆయన బూసన్ నగరంలో యువ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలు, ప్రభుత్వం వారికి కల్పిస్తున్న ప్రోత్సాహకాలపై ముఖ్యమంత్రి సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించేముందు కొరియన్ భాషలో అందరికీ నమస్కారం అంటూ మాట్లాడారు. దక్షిణ కొరియా, ఆంధ్రప్రదేశ్ రెండూ భాయి-భాయిగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ రెండింటికీ సారూప్యత ఉందన్నారు. విభజనానంతరం రెండూ అనేక కష్టాలు, ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడ్డవేనని చెప్పారు. అందుకే దక్షణి కొరియా, ఆంధ్రప్రదేశ్ భాయి-భాయిగా ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. విభజనవల్ల పడ్డ కష్టం అనుభవించినవారికే తెలుస్తుందన్నారు. దక్షిణ కొరియా మాదిరిగానే తాము కూడా ఎన్నో కష్టనష్టాలకోర్చి ఇప్పుడిప్పుడే సమర్థవంతమైన పాలన, అభివృద్ధి, సంక్షేమంతో ముందుకెళ్తున్నట్లు వివరించారు. ఇరు ప్రాంతాల మధ్య పరస్పర అవగాహతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. బూసన్ నగరంలో ఉన్న అన్ని కంపెనీలు ఒకేసారి ఏపీకి వచ్చినప్పటికీ వారందరికీ అవసరమైన స్థలం, నీరు, విద్యుత్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇరు ప్రాంతాలకు వరంగా ఉన్న సుదీర్ఘ సముద్ర తీరాన్ని ఆదాయ వనరుగా మార్చుకుందామని పిలుపునిచ్చారు.

రెండో రోజు పర్యటన సాగిందిలా..

నవ్యాంధ్రలో పెట్టుబడులు ఆకర్షణే ధ్యేయంగా, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే లక్ష్యంగా ప్రారంభమైన ముఖ్యమంత్రి చంద్రబాబు కొరియా పర్యటన మంగళవారం రెండో రోజుకు చేరింది. దక్షిణ కొరియాలో ఏడున్నరకు (భారత కాలమానం ప్రకారం తెల్లవారు జామున నాలుగు గంటలకు) ముఖ్యమంత్రి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దక్షిణ కొరియా పారిశ్రామిక నగరం బూసన్ సందర్శనకు సియోల్‌లో ఎంబసీతో కలిసి ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన రోడ్ షో/బిజినెస్ సెమినార్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. బూసన్ మెట్రోపాలిటన్ సిటీ వైస్ మేయర్ కిమ్ యంగ్‌వాన్ ప్రసంగిస్తూ ఏపీ ముఖ్యమంత్రి 'డైనమిక్ లీడర్' అని ప్రశంసించారు. కొరియా, ఏపీ మధ్య అనేక సారూప్యతలు ఉన్నాయని చెప్పారు. వైద్య-ఆరోగ్య రంగం, వ్యవసాయం, పురుత్పాదక విద్యుత్, ఓడరేవులు, నగరాల అభివృద్ధి వంటి అనేక అంశాల్లో పరస్పర సహకారం, ఆవశ్యకతను ఆయన వివరించారు.

బూసన్, ఏపీ మధ్య పరస్పర అనుబంధం ఉభయులకూ ఉపయుక్తంగా ఉండేలా ప్రయత్నిద్దామన్న కిమ్ మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. దక్షిణ కొరియాలో భారత రాయబారి దొరైస్వామి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్షిణ కొరియాలోని క్రియాశీలక నగరమైన బూసన్‌ను సందర్శించడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. క్రియాశీలత, సాంకేతికత, బాహ్య ప్రపంచంతో సంబంధాలు, ఓడరేవుల అభివృద్ధి తదితర అంశాల్లో బూసన్ సిటీకి, ఏపీకి సారూప్యత ఉన్నదని దొరైస్వామి వివరించారు. భారత్‌లో వ్యాపారం చేయాలనుకుంటే ఏపీని మించిన ప్రాంతం మరొకటి లేదని కొరియన్ పారిశ్రామికవేత్తలకు దొరైస్వామి స్పష్టంచేశారు. కియో మోటార్స్‌కు ఇచ్చిన ఎగుడు దిగుడుగా ఉన్న ప్రాంతాన్ని చదును చేయడానికి కనీసం ఏడాదైనా పడుతుందని భావిస్తే, చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం కేవలం 3 నెలల్లోనే ఆ పని పూర్తిచేయడం విశేషమని, ఆయన క్రియాశాలతకు, వేగవంతమైన పని విధానానికి ఇదే నిదర్శనమని దొరైస్వామి ప్రశంసించారు. కియో మోటార్స్‌కు కేటాయించిన అభివృద్ధి పనుల విశేషాలపై బిజినెస్ సెమినార్‌లో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక సదుపాలయాల సంస్థ లఘుచిత్రాన్ని ప్రదర్శించింది.

కొరియన్ భాషలో పలుకరించిన చంద్రబాబు

బిజినెస్ సెమినార్‌కు హాజరైన వారిని కొరియన్ భాషలో 'ఆన్ యోంగ్ హో సే' అంటూ ముఖ్యమంత్రి పలుకరిండచంతో వారు హర్షద్వానాలు చేశారు. మళ్ళీ కొరియా వచ్చేప్పుడు కొరియ భాషలో ఇంతకంటే మెరుగ్గా మాట్లాడుతానని ముఖ్యమంత్రి చెప్పడంతో కరతాళ ధ్వనులతో స్వాగతించారు. ఇదిలా ఉంటే తర్జుమా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రెజెంటేషన్‌ను బిజినెస్ సెమినార్‌కు హాజరైన పారిశ్రామికవేత్తలకు కొరియన్ భాషలో అందజేయడం విశేషం. కొరియన్ పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకోవడానికి వారి భాషలోనే ఏపీ సానుకూలాంశాలను వివరించడం ద్వారా పెట్టుబడుల ఆకర్షణకు ముఖ్యమంత్రి తనదైన శైలిలో ప్రయత్నించారు. బిజినెస్ సెమినార్‌లో ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబును కౌన్సిల్ జనరల్ జియోంగ్ డియోక్ మిన్ సాదరంగా స్వాగతించారు.

వెంకయ్య స్ఫూర్తితో

ఆ ఎమ్మెల్యేలపై వేటు వేయండి

● వైసీపీ అధికార ప్రతినిధి పార్థసారథి



అమరావతి, ఆంధ్రప్రభ: జాతీయ స్థాయిలో ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఫిరాయింపుదారులైన శరద్ యాదవ్, అక్బర్ అలీపై వేటు వేసి రాజ్యాంగ ప్రతిష్టను, తెలుగువాడి గౌరవాన్ని ఇనుమడింపచేశారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి అన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై జనతాదళ్ యు పార్టీ నుండి వచ్చిన ఫిర్యాదుపైనే కేవలం రెండు నెలల కాలంలో నిర్ణయం తీసుకుని వెంకయ్య అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం స్పీకర్ కోడెల, ముఖ్యమంత్రి చంద్రబాబు రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విజయవాడలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్థసారథి మాట్లాడుతూ, బుధవారం అంబేద్కర్ వర్ధంతిని జరుపుకోవాలంటే ముందుగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపే అనర్హత వేటు వేసి రాజ్యాంగ విలువలను కాపాడాలని పార్థసారథి డిమాండ్‌చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మన రాష్ట్రం అమలు చేస్తుందా..వ్యతిరేకిస్తుందా అనే అంశాన్ని దేశ, రాష్ట్రప్రజలకు స్పీకర్ కోడెల, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేయాలని డిమాండ్‌చేశారు. ఎందుకంటే దేశంలోని అన్ని రాష్ట్రాలు రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నాయని, కేవలం మన రాష్ట్రంలో మాత్రం అవకాశం వచ్చినప్పుడల్లా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. ఒక పార్టీ తరపున గెలిచి వేరే పార్టీకి బహిరంగంగా మద్దతు ప్రకటించినా, నాయత్వాన్ని ఎదిరించి వేరే పార్టీకి ఓటు వేసినా వారు అనర్హతకు గురవుతారని స్పష్టీకరించారని తెలిపారు. ఇదే అంశంలో శరద్ యాదవ్, అక్బర్ ఆలీలపై వెంకయ్య నాయుడు అనర్హత వేటు వేశారని తెలిపారు. మన రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ తరపున గెలిచి టీడీపీలోకి వెళ్తున్నట్లు పలువరు ఎమ్మెల్యేలు బహిరంగంగా ప్రకటించారని తెలిపారు. మరికొందర్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ఆహ్వానించి టీడీపీ కండువాలు కప్పి మరీ తమ పార్టీలో చేర్చుకుంటున్నారని అన్నారు. ఈ విషయాలపై అధారాలతో సహస్పీకర్‌కు ఫిర్యాదుచేసి అనర్హత వేటు వేయమని కోరామని అన్నారు. స్పీకర్ కనీసం వారిపై చర్య తీసుకోబోతున్నామని కానీ, వేటు వేయబోతున్నామనే ఉద్యేశ్యాన్ని కూడా వెల్లడించలేదన్నారు. కనీసం వెంకయ్య నాయుడు తీసుకున్ననిర్ణయం తరువాత అయినా పరివర్తన తెచ్చుకుని రాజ్యాంగం ప్రకారం వ్యవహరిస్తారా అనేది తేలాల్సి ఉందన్నారు. దాంతో వారిద్దరికి రాజ్యాంగంపై గౌరవం ఉందా లేదా అనేది తేలిపోతుందని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నగర అధ్యక్షుడు వెల్లంపల్లి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లాది విష్ణు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ వైద్యులను

రెగ్యులర్ చేసేది లేదు : మంత్రి కామినేని



కణేకల్లు, కెఎన్‌ఎన్: రాష్ట్రంలోని కాంట్రాక్ట్‌పద్ధతిలో ఉన్న వైద్యులను ప్రస్తుతానికి రెగ్యులర్ చేసేది లేదని ఆరోగ్యశాఖమంత్రి కామినేని శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం అనంతపురం జిల్లా కణేకల్లు పట్టణంలో ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న వైద్యులను రెగ్యులర్ చేయడం కుదరదని అవసరమైతే ఉన్న జీతాలను పెంచుతామని ఎపీపీఎస్ ద్వారా పోస్టులకు ఆహ్వానం పలుకుతామని తెలిపారు. మిగత వైద్యపోస్టులకు కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకుంటామని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు.

మునిసిపల్ పాఠశాలల్లో

తెలుగు మీడియం కొనసాగింపు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగిస్తూ ప్రభుత్వం కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ఆర్. కరికాల వలవన్ ఉత్తర్వులు విడుదల చేశారు. గతంలో రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ పాఠశాలల్లో ఒకటి నుండి పదవ తరగతి వరకు కేవలం ఇంగ్లీష్ మీడియం ఉండేలా ప్రభుత్వం జీవో 14ను విడుదల చేసింది. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా బాషోపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సైతం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగుమీడియాన్ని కొనసాగించాలని పట్టుబట్టారు. దీనిపై స్పందించిన మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ వారం రోజుల్లో ప్రస్తుతం అమలులో ఉన్న జీవో 14ను రద్దు చేసి కొత్త ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా జీవో 421ని విడుదల చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం ఇక రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్ పాఠశాలల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియంలు కొనసాగనున్నాయి.

ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన బాషోపాధ్యాయులు

రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగు మీడియంను కొనసాగించేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో రాష్ట్ర బాషోపాధ్యాయుల సంస్థ గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర గౌరవ సలహాదారుడు కె. శివశంకర్ రెడ్డి, అంకాల్ కొండయ్యలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

రేపు రాష్ట్రానికి ఎన్‌హెచ్‌పీసీ నిపుణుల బృందం

అమరావతి,ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి పలితంగా పోలవరం ప్రాజెక్టు వ్యవహారం ఒక కొలిక్కి వచ్చిన నేపథ్యంలో ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఉద్దేశించిన నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ) నిపుణుల బృందం ఈనెల 7న రాష్ట్రానికి రానున్నది. ఈ నిపుణుల బృందం పోలవరం ప్రాజెక్టును సందర్శించి, హెడ్ వర్స్‌లో భాగంగా నిర్మించతల పెట్టిన ఎగువ కాఫర్ డ్యామ్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్లను పరిశీలిస్తుంది. ఎగువ కాఫర్ డ్యామ్ ఆవశ్యకతపై సమీక్షించి, కేంద్రానికి నివేదిక అందజేస్తుంది. అనంతరం కేంద్రం ఇచ్చే ఆదేశాల మేరకు కాఫర్ డ్యామ్ భవిష్యత్ ఆధారపడి ఉంటుందంటున్నారు.ఏడు, ఎనిమిది, తొమ్మిది తేదీల్లో మూడు రోజుల పాటు నిపుణుల బృందం రాష్ట్రంలో పర్యటించి,పోలవరం పనులను సమీక్షిస్తుందంటున్నారు. 9న విజయవాడలో మంత్రి దేవినేని ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో కూడా నిపుణుల బృందం పాల్గొంటుందని అధికారులు పేర్కొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం తప్పనిసరి

● రైస్ ఫోర్టిఫికేషన్ ద్వారా ఏ, డీ విటమిన్లు

● ఫోర్టిఫికేషన్ రైస్‌తో ప్రజల ఆరోగ్యం మెరుగు

● అనారోగ్యం బారిన పడే అవకాశం తక్కువ

● టాటాట్రస్ట్ ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులతో మంత్రి లోకేష్



అమరావతి, ఆంధ్రప్రభ: రైస్ ఫోర్టిఫికేషన్ ద్వారా విటమిన్ ఏ,డీలు అందించే అవకాశం ఉందని, మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫోర్టిఫైడ్ రైస్ అందించడం ద్వారా పౌష్టిక విలువలు పెరుగుతాయని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మత్రి నారా లోకేష్ అన్నారు. మంగళవారం వ్యవసాయ అధికారులు, టాటాట్రస్ట్‌ప్రతినిధులతో రైస్ ఫోర్టిఫికేషన్‌పై మంత్రులు లోకేష్, సోమిరెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ పిల్లలలో పౌష్టికాహారం లోపం వలన రక్తహీనత ఏర్పడుతుందని, మన రాష్ట్రంలో కొంతమేర పౌష్టికాహార లోపం ఉన్నట్లు కొన్ని అధ్యయనాల్లో తేలిందన్నారు.పిల్లల్లో మానసికఎదుగుదల, శారీరక ఎదుగుదలకు పౌష్టికాహారం తప్పనిసరి అని రైస్ ఫోర్టిఫికేషన్ ద్వారా విటమిన్ ఏ, డీ విటమిన్లు అందిచే అవకాశం ఉందన్నారు. రైస్ ఫోర్టిఫికేషన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందించడానికి టాటాట్రస్ట్ముందుకు వచ్చిందన్నారు. బిడ్డ పుట్టిన నాటి నుండి మొదటి వెయ్యి రోజుల్లో అందించే పౌష్టికాహారాన్ని బట్టే పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల ఉంటుందన్నారు. అధునాతన టెక్నాలజీతో రైస్ ఫోర్టిఫికేషన్ చేసి ప్రజలకు అందించే అవకాశం ఉందని, దీనివల్ల ప్రజల ఆరోగ్యం మెరుగయ్యే అవకాశం ఉందని, తద్వారా అనారోగ్యం బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు.

దశలవారీగా రేషన్ బియ్యం బదులు ఫోర్టిఫైడ్ రైస్

..రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

రాష్ట్రంలో దశలవారీగా రేషన్ ద్వారా ఇచ్చే బియ్యం బదులు ఫోర్టిఫైడ్ రైస్ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం వ్యవసాయశాఖ అధికారులు, టాటా ట్రస్ట్ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ పౌష్టికాహార లోపం వలన అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ముందు మధ్యాహ్నభోజన పథకం, అంగన్ వాడీ కేంద్రాల్లో ఫోర్టిఫైడ్ రైస్ అందిస్తామన్నారు. పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉన్న ట్రైబల్ ప్రాంతాల్లో ప్రజలకు ఫోర్టిఫైడ్ రైస్ అందిస్తామని, దశలవారీగా రాష్ట్రం మొత్తం అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్‌తోపాటు వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

రైతులకు లబ్ధి చేకూర్చడమే

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల లక్ష్యం

● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్



అమరావతి,ఆంధ్రప్రభ: రైతులకు మేలు కలుగజేయడమే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దినేష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులకు అనుమతితోనే సరిపెట్టకుండా, వాటి నిర్వహణా తీరు, నిబంధనల ప్రకారం ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాలు అమలవుతున్నాయా.. లేదా..? అని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ (ఏపీఎఫ్‌పీఎస్) ఆధ్వర్యంలో అమలవుతున్న ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 2015-20పై మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ఏపీఎఫ్ పీఎస్ అధికారులు రాష్ట్రంలో ఎన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పారు..ఎంతమేర పెట్టుబడులు పెట్టారు..ఎంత మందికి ఉపాధి కల్పించారు. అనేవిషయాలపై సీఎస్ దిన

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్

ఆంధ్రప్రభ

బుధవారం 6 డిసెంబర్ 2017

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అ: క ఖ గ ఘ చ ఛ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర

సామల సదాశివ



(1928-2012)

తెలంగాణ కవుల్లో సామల సదాశివ బహుముఖ ప్రజ్ఞావంతుడు. తెలుగులో ఆయనకు ఎంత ప్రావీణ్యం ఉందో,ఉర్దూ,మరాటీ,తదితర భాషల్లోనూఅంత ప్రావీణ్యంఉంది. తెలుగువానిగా పుట్టినందుకు తెలుగునే జీవితాంతం ప్రేమించేవాడు.తెలంగాణ సాహితీ భీష్మునిగా ఆయన పేరొందారు. ఈ యాది (జ్ఞాపకం)లో ముచ్చట్లు చెప్పుతాతా అని మనవడు అడిగినప్పుడు చెప్పినట్టుగా ఆయన తన జ్ఞాపకాల దొంతరలను పాఠకుల ముందుంచారు. ఆయన సూఫీ కవుల వేదాంత ధోరణులను మన భారతీయ వేదాంతంతో అన్వయిస్తూ రచనలు సాగించారు. ఆయన సంగీత ప్రియుడు.అలనాటి గాయకుడు సైగల్ గురించి చెబుతూ, ఎవరి దగ్గరా నేర్చుకోకున్నా దైవదత్తమైన గానంతో మరపురానిపాటలుపాడారంటారు సదాశివ. ఆయనను తెలంగాణ సంస్కృతినిధిగా అభివర్ణిస్తారు. 1998లోఆయన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంనుంచి డాక్టరేట్‌ను అందుకున్నారు.ఆయన తెలుగులో రాసిన పుస్తకాల్లో సాంబశివ శతకం,నిరీక్షణం, ప్రభాతం, సఖినామాల వంటివి ఎన్నో ఉన్నాయి. ఉర్దూ రుబాయ్‌లు, హిందూస్తానీ గజల్స్ ఆయన పేరెన్నికగన్న రచనలు.హిందీ,మరాటీ,పార్శీ,సంస్కృతంతదితర భాషలనుంచి ఎన్నో అనువాదాలు చేశారు. తెలుగు,ఉర్దూ భాషల వారధిగా ఆయన పేరొందారు.



అంబేద్కర్ స్ఫూర్తి చేతలతో సాగాలి

రాజ్యాంగ నిర్మాతగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా డాక్టర్ అంబేద్కర్‌ని పొగడటం తప్ప ఆయన ఆశయాలనూ, బోధనలనూ మనం ఏం ఆచరిస్తున్నాం? ఊరూరా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలతో పాటు అంబేద్కర్ విగ్రహాలు కూడాఏటా వారి జయంతులు, వర్ధంతుల రోజున పూలమాలలతో అలంకరింపబడి నివాళులందుకుంటున్నాయి. సమాజంలో అంటరానితనం ఉన్నంత వరకూ సమసమాజం వచ్చినట్టు కాదని అంబేద్కర్ అన్నారు. గాంధీజీ చెప్పిందీ అదే. వారిద్దరినీ పెద్దలుగా మాత్రం చేశాం గాని వారి బోధనలను మాత్రం విస్మరిస్తున్నాం. అధికారం కోసం ఎన్నివాగ్దానాలైనా చేసే నేటి తరం రాజకీయ నాయకులు అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం కోసం తొలి ప్రధాని పండిట్ నెహ్రూతో విభేదించి మంత్రి పదవిని తృణప్రాయంగా తిరస్కరించినట్టుగా పదవీ త్యాగం చేయగలరా? అంబేద్కర్ సమాజంలో అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేశారు. అణగారిన వర్గాల వాణి అన్ని స్థాయిల్లో వినిపించాలన్నారు. షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి చట్టసభల్లో రిజర్వేషన్లు ఆయన పుణ్యమే. అయితే, వాటితోనే అంటరానితనం నిర్మూలన, సామాజిక సమతుల్యత సాధ్యం అవుతుందని ఆయన భ్రమపడలేదు. అందుకే, అట్టడుగు వర్గాలు విద్యావంతులై చట్టసభల్లో ప్రవేశించాలని కోరారు. అలాగే, అధికార వికేంద్రీకరణ మీద కూడా ఆయన నిశ్చితమైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం కబళించే ధోరణిని ఆయన ఆనాడే వ్యతిరేకించారు. రాష్ట్రాలను కేంద్రం బ్రాంచి ఆఫీసులుగా పరిగణిస్తోందంటూ తెలుగుదేశం వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ఆనాటి కేంద్ర ప్రభుత్వంపై ఎలుగెత్తడానికి అంబేద్కరే స్ఫూర్తి. రాష్ట్రాలకు కేంద్రం తాయిలాలు ఇచ్చినట్టుగా కాకుండా, చట్టబద్ధంగా వాటి వాటాను ఇవ్వాలన్న డిమాండ్‌కు కూడా అంబేద్కరే ప్రేరణ. అంబేద్కర్ అభిప్రాయాలను లేదా సలహాలను ఆనాడు ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అంగీకరించి ఉంటే, కాశ్మీర్ సమస్య కాష్ఠంలా ఈనాటికీ కొనసాగి ఉండేది కాదు. అలాగే, ఉమ్మడి పౌరస్మృతి, హిందూ కోడ్ బిల్లుల విషయంలో తన సూచనలను పరిగణనలోకి తీసుకోనందుకు అంబేద్కర్ కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. లింగ వివక్ష లేని సమాజమే హిందూ కోడ్ బిల్లు సారాంశం. మహిళలకు ఆస్తుల్లో సమాన హక్కు, విద్యా, ఉద్యోగ రంగాల్లో, చట్టసభల్లో సమానమైన అవకాశాల కోసం ఆయన ఆనాడే పోరాడారు. ఏడు దశాబ్దాల తర్వాత కూడా అవే సమస్యలు దేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. ఆనాటి కన్నా ఎక్కువగా దేశాన్ని కుదిపేస్తున్నాయి. దళితులకు రాజ్యాధికారమే లక్ష్యం కావాలని బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ అన్నా, మహిళలకు తల్లితండ్రుల ఆస్తిలో ఎన్టీఆర్ హక్కు కల్పించినా అవన్నీ అంబేద్కర్ బోధనల ప్రేరణలే. ఆనాడు లేని సామాజిక న్యాయం అనే కొత్త పదం నేటి రాజకీయ నాయకుల నోటంట వినిపిస్తోంది. అంబేద్కర్ బోధనల మించిన సామాజిక న్యాయం లేదు. ఆయనను దళితవర్గాల నాయకునిగా చూడటం హ్రస్వదృష్టే అవుతుంది. అలాగే, అంబేద్కర్ బోధనల్లో తమకు అనుకూలమైన వాటిని ఈనాటి రాజకీయ నాయకులు పదే పదే వల్లె వేస్తుంటారు. వాటిలో చిన్న రాష్ట్రాల అంశం ముఖ్యమైనది. అవిభక్త ఆంధ్రప్రదేశ్ విభజన కోసం అంబేద్కర్ చిన్న రాష్ట్రాల నినాదాన్ని తలకెత్తుకున్న పార్టీలూ, నాయకులూ, అధికార వికేంద్రీకరణ విషయంలో జనాభా దామాషాను పాటించాలన్న సూచనను ఉద్దేశ్య పూర్వకంగానే విస్మరిస్తున్నారు. రాష్ట్రాలకు కేంద్రం నుంచి న్యాయసమ్మతంగా రావల్సిన వాటా కోసం ఎన్నో సార్లు ఢిల్లీ చుట్టూప్రదక్షిణలూ, ప్రాధేయ పడటాలూ తప్పని నేటి వాతావరణంలో అంబేద్కర్ పేరు స్మరించేందుకైనా మనకు అర్హత ఉందా అని ఎవరికైనా అనిపిస్తుంది. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రాల హక్కులు కాలరాయబడ్డాయనీ, తాము సమాఖ్య స్ఫూర్తిని తుచ తప్పకుండా పాటిస్తున్నామని ప్రధాని నరేంద్రమోడీ పదే పదే స్పష్టం చేస్తున్నారు. అయితే, పెద్ద నోట్లరద్దు, జిఎస్‌టి వంటి కీలకమైన నిర్ణయాలను వ్యతిరేకించినందువల్లనే తమ రాష్ట్రం పట్ల కేంద్రం పక్షపాతంచూపుతోందంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పటికే పలు సార్లు ఆరోపించారు. బీహార్‌లో జనతాదళ్(యు)ను ఎన్‌డీయేలోకి రప్పించుకోవడానికి ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కి ఎన్ని హామీలు ఇచ్చారో, ఆయనపై ఎన్ని విధాల ఒత్తిడి తెచ్చారో కళ్ళారా చూశాం. అధికార కేంద్రీకరణ కోరుకునే వారు సమైక్య స్ఫూర్తికి తూట్లు పొడవడానికి మార్గాలు వెదుకుతారు. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో ముఖ్యమైన వాటిని ఏదో ఒక కారణం చెప్పి విస్మరించేందుకే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యం నుంచి చూస్తే అంబేద్కర్ బోధనలను ఈనాటి పాలకులు ఆకళింపు చేసుకోలేదన్నది స్పష్టం అవుతోంది. అలాగే, దళితులపై దాడులను అరికట్టలేకపోవడానికి కారణం కూడా అదే.

మోడీ దృష్టి ఇక అయోధ్యపై..



విశ్లేషణ


అనితా సలూజా
సీనియర్ పాత్రికేయురాలు

ఇటీవల ఉత్తరప్రదేశ్ స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యుత్తమ విజయాన్ని సాధించడం, అయోధ్య కేసు సుప్రీం కోర్టుకు చేరడం.. వెరసి రామ మందిరం అంశాన్ని వేడెక్కిస్తున్నాయి. బాబ్రీ మసీదును కూలగొట్టిన 25 ఏళ్ళకు తిరిగి ఇది తెరపైకి వస్తుండడం విశేషం. 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదును కరసేవకులు నేల మట్టం చేసిన సంగతి తెలిసిందే. అయోధ్య కేసును పరిష్కరించడానికి పాలక బీజేపీ మూడు అవకాశాలను గుర్తించింది. ఈ అంశాన్ని కేసు బయట పరిష్కరించుకునేలా ముస్లిములకు నచ్చ చెప్పడం, రెండోది న్యాయ పరమైన అవకాశం.. ఇప్పటికే ఆ ప్రయత్నం సాగుతోంది. అయోధ్య వివాదాన్ని తేల్చేందుకు సుప్రీం కోర్టు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేసింది. రోజూ విచారించాలని నిర్ణయించింది. ఇది ఫలించకపోతే, వివాదాస్పద స్థలంలో రామ మందిరం నిర్మించేందుకు వీలుగా పార్లమెంటులో చట్టం చేసే అవకాశాన్ని కూడా కేంద్రం పరిశీలిస్తోంది. ఏళ్ళుగా నానుతున్న ఈ సమస్య పరిష్కారానికి చర్చలను ఆశ్రయించాలని అత్యున్నత న్యాయస్థానం మాజీ ప్రధాన న్యాయమూర్తి జెఎస్ ఖేహర్ సలహా ఇచ్చారు. ఇందులో ఎన్నో సమస్యలున్నాయి.. అందరూ కలిసి కూర్చుని, చర్చించుకుని పరిష్కరించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలోని వివిధ ముస్లిం వర్గాలను సమావేశపరిచి, చర్చల ద్వారా సత్వర పరిష్కారాన్ని సాధించాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ అంశంలో ముస్లింలను అంగీకరింపజేసి, ఎంతోకాలంగా వినిగిస్తున్న అయోధ్య సమస్యకు ముగింపు పలకాలని తీవ్రంగా యోచిస్తున్నారు. 2019 సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆయన చకచకా పావులు కదుపుతున్నారు. అయోధ్య రామ మందిర సమస్య పరిష్కారానికి ఒక మార్గాన్ని వెతుకుతున్నారు.

సమస్య పరిష్కారానికి చర్చలే సరైనవన్న లక్ష్యంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తోంది. ముస్లిములతో చర్చించాలన్న ప్రభుత్వ యోచన ఆహ్వానించదగిన పరిణామం. దేశంపై అయోధ్య సమస్య ఎంతో కాలంగా నీడలా వెన్నాడుతోంది. విసుగు తెప్పిస్తున్న ఈ సమస్యకు సత్వరం స్వస్తి చెపితేనే దేశం ప్రగతి పథంలో పయనించగలదు. చర్చలలో ఇచ్చిపుచ్చుకునే ధోరణిని కనబరిచే అవకాశమున్నందున, అయోధ్య పరిష్కారానంతరం ఏ సంస్థా కూడా మధుర, కాశీలాంటి అంశాలను భవిష్యత్తులో లేవనెత్తకుండా వారి నుంచి తప్పనిసరిగా హామీ తీసుకోవాల్సి ఉంది. తాజ్ మహల్ వంటి వారసత్వ కట్టడాలపై ఏ సంస్థ తాజాగా ఉద్యమాలను చేపట్టడానికి అనుమతించకూడదు. దేశంలో మత సామరస్యం, శాంతి పరిఢవిల్లడానికి ఇదొక్కటే మార్గం.

షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ తాజాగా చేసిన ప్రకటన అయోధ్య ఒక కొలిక్కి వస్తుందనడానికి సంకేతాలు పంపుతోంది. మర్యాద పురుషోత్తముడు శ్రీరాముడు అయోధ్యలో జన్మించిన ప్రాంతానికి సమంజసమైనంత దూరంలో ముస్లిముల ఆధిపత్యమున్న ప్రాంతంలో మసీదును నిర్మించుకుంటామని ప్రకటించడానికి బోర్డు సంసిద్ధత వ్యక్తం చేసింది. అయోధ్య వివాదంలో సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డు కీలకమైన భాగస్వామి. షియాల మనసు గెలుచుకునేలా మోడీ ప్రయత్నించడం ప్రభుత్వానికి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారానికి బాటలు వేసింది. వివాదానికి ముగింపు పలికేందుకు వీలుగా మోడీ ముస్లిములను ఒప్పించడానికి తీవ్రంగా కృషి చేయడం ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన అంశం. వాజ్‌పేయి ప్రభుత్వం కంచి శంకరాచార్య స్వామి జయేంద్ర సరస్వతి, అప్పటి కేంద్ర రక్షణ శాఖ మంత్రి జార్జి ఫెర్నాండెజ్ చేసిన అత్యుత్తమ ప్రయత్నాలు చేసినప్పటికీ అయోధ్యకు పరిష్కారం లభించలేదు. ఇటీవలే శ్రీశ్రీ రవిశంకర్ కూడా కోర్టు బయట పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. అందరు భాగస్వాములతో చర్చలకు శ్రీకారం చుట్టారు. 1992 డిసెంబర్ 6న కూలగొట్టడానికి ముందు బాబ్రీ మసీదు ప్రాంతమే వివాదానికి కేంద్ర బిందువైంది.

ఈ స్థలంలోనే శ్రీరాముడు జన్మించాడని చెబుతున్నారు. అందుకే ఈ ప్రాంతాన్ని హిందువులు పవిత్రంగా పరిగణిస్తారు. 2.77 ఎకరాలున్న ఈ స్థలంపై అలహాబాద్ హైకోర్టుకు చెందిన లక్నో బెంచ్ 2010లో వివారణ చేపట్టింది. స్థలాన్ని మూడు భాగాలు చేయాలని రూలింగ్ ఇచ్చింది. అలహాబాద్ హైకోర్టు సైతం 2-1 మెజారిటీతో స్థలంపై పిటిషన్ వేసిన ముగ్గురికీ సమానంగా పంచాలని ఆదేశించింది. సున్నీ వక్ఫ్ బోర్డు, నిర్మోహి అఖర, రామ్ లల్లా సంస్థలు ఈ పిటిషన్‌ను వేశాయి. వెంటనే ఈ అంశంపై అందిన వినతుల కారణంగా కేసు అత్యున్నత న్యాయ స్థానానికి చేరింది. అలహాబాద్ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ అందిన వినతులపై వాదనలు వినేందుకు సుప్రీం కోర్టు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటుచేసింది. ఒకే పౌర స్మృతి ఉండాలన్న



నేటికి 25 ఏళ్లు

వైఖరికి అనుగుణంగా వచ్చిన ట్రిపుల్ తలాఖ్ తీర్పు మైనారిటీ మహిళలలో బీజేపీకి మంచి పేరు తెచ్చిపెట్టింది. ట్రిపుల్ తలాఖ్ అంశాన్ని ఇప్పుడు పార్లమెంటులో బిల్లు రూపంలో ప్రవేశపెట్టాలని మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ శీతాకాల సమావేశాల్లోనే బహుశా ఇది వాస్తవ రూపం దాల్చవచ్చు.

అయోధ్య తరవాత ఆర్టికల్ 370ని బీజేపీ అజెండాగా చేపట్టనుంది. ఈ ఆర్టికల్ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తినికల్పిస్తోంది. బయటి వ్యక్తులు కాశ్మీర్‌లో ఆస్తులు కొనుగోలు చేయడాన్ని నిరోధించే ఆర్టికల్ 35ఎ దిశగా బీజేపీ ప్రస్తుతం అడుగులేస్తోంది. అన్యులు కాశ్మీర్లో ఆస్తులు కొనుగోలు చేయడాన్ని సుప్రీం కోర్టు ఇప్పటికే కొట్టివేసింది. ఆర్టికల్ 370కి చెక్ చెప్పడానికి ఇదే అత్యుత్తమ మార్గమని భావిస్తోంది. ఆర్టికల్ 35ఎ ను సవాలు చేస్తూ ఇప్పటికే సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ట్రిపుల్ తలాఖ్ అంశంలో మాదిరిగా ఆర్టికల్ 35ఎను కూడా సుప్రీం తిరస్కరిస్తే.. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మరో మైలు రాయిని చేరినట్లవుతుంది. 1954లో అప్పటిరాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ ఉత్తర్వుల మేరకు ఆర్టికల్ 35ఎను రాజ్యాంగంలో చేర్చారు. అప్పటిప్రధాన మంత్రిజవహర్‌లాల్ నెహ్రూ సలహా మేరకు రాజేంద్ర ప్రసాద్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఆర్టికల్ 370(1)(డి) ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు విడుదల చేశారు. ఆర్టికల్ 35ఎను ప్రత్యేక అనుమతితో ఒక సాక్ష్యంగా చేర్చారు. జమ్మూ-కాశ్మీర్‌లో స్థిర నివాసమేర్పరచుకున్న వారికి కేంద్రం ఈ అవకాశాన్ని కల్పించింది. ఈ ఏర్పాటు వల్ల జమ్మూ కాశ్మీర్ నివాసులకు ప్రయోజనం కల్పించేలా రాష్ట్రపతికి రాజ్యాంగంలో మార్పులు, చేర్పులు చేయడానికి వీలు కల్పిస్తుంది.

ఎట్టకేలకూ కాషాయ పార్టీ అయోధ్య సమస్యను పరిష్కరించే దిశగా అడుగులేస్తోంది. ఆర్టికల్ 370 అయినా, ఉమ్మడి పౌర స్మృతి అయినా, అయోధ్య అయినా బీజేపీ మానస పుత్రికలు. వీటిని ఇప్పుడే చేపట్టడంలో మూల ఉద్దేశం 2019లో రానున్న సాధారణ ఎన్నికలు. వాస్తవానికి ఈ మూడు అంశాలనూ చేపట్టింది వాజ్‌పేయి ప్రభుత్వం. 1998-2004 మధ్య ప్రధాన మంత్రిగా ఉన్న ఆయనకు హిందుత్వ అజెండా పెద్ద తలనొప్పే అయ్యింది. వాజ్‌పేయి ప్రభుత్వానికి పార్లమెంటులో ఆధిక్యత లేకపోవడం ఆయన ముందడుగు వేయలేకపోవడానికి కారణం.

పార్లమెంటులో పూర్తి మెజారిటీ సాధించడంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సంఘ్ పరివార్ అజెండాలోని ముఖ్యాంశాల విషయమై ధీమాగా ముందుకు వెళ్ళవచ్చు. తమ అజెండాలోని అంశాల అమలు లో చెప్పుకోదగిన పురోగతి సాధించాలని కమలనాథులు కోరుకుంటున్నారు. ప్రధానమంత్రి కూడా హిందుత్వ అంశాల విషయంలో మంచి ఫలితాల కోసం దృష్టిని కేంద్రీకరించవచ్చు. మిత్ర పక్షాలపై ఆధారపడకుండా బీజేపీ సొంతంగా మెజారిటీ సాధించిన దృష్ట్యా, ప్రధానమంత్రి ఈ విషయమై దృఢంగా వ్యవహరించవచ్చు.ఇదే ఊపు కొనసాగితే,2019 ఎన్నికల్లో కూడా ఇదే స్థాయిలో విజయాన్ని సాధించగలమన్న ఆశతో కమలనాథులు ఉన్నారు.

భూమిని జాతీయం చేయాలన్న అంబేద్కర్

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాజ్యం - స్టేట్ - వ్యవస్థల ద్వారా సోషలిజం స్థాపన జరగాలనేది బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయం. ఈ సైద్ధాంతిక భావజాలాన్ని అనుసరిస్తున్న అంబేద్కర్ అనుయాయుల్ని దళిత బూర్జువా మేధావులుగా చిత్రిస్తున్నారు. ఇది సమంజసం కాదు.

కుల ప్రాతిపదికన నిర్మితమైన భారత సమాజ వ్యవస్థలో కమ్యూనిజం స్థాపన సాధ్యం కాదనేది అంబేద్కర్ దృఢ నిశ్చయం. భారత సమాజ వ్యవస్థలో వర్గ శత్రువు ఏ రూపంలో ఉన్నాడు? భారత సమాజంలో కులం, వర్గం, జటిలంగా ముడిపడున్నాయి. ఇక్కడే అంబేద్కర్ కమ్యూనిస్టులతో విభేదించాడు. ఇతర దేశాలలో ఉన్న సమాజ గ్రూపులు - జాతిపరమైన గ్రూపులు - భావజాలం, దైనందిన వ్యవహారశైలి, తదితరాలలో ఏకత్వం ఉంటుంది. మన సమాజంలో ఏకత్వం కనిపించదు. భారత దేశంలో శ్రామికవర్గం రాజకీయ విప్లవానికి సిద్ధమౌతుందా? విప్లవం తరువాత, సమాజంలో కులం, మతం, అనే అసమానతలకు తావులేకుండా, అందరూ సమాన హోదాతో జీవించే అవకాశాలు ఉంటేనే, ప్రజలు విప్లవానికి సిద్ధమౌతారు. భారత దేశంలో, శ్రామిక వర్గం, ధనికులు, బీద ప్రజలు అనే వ్యత్యాసం గుర్తిస్తారా? లేక కుల ప్రాతిపదికన ఏర్పడిన అసమానతలను గుర్తిస్తారా? శ్రామికవర్గం, సమాజంలో వ్యవస్థీకృతమైన అసమానతలను పక్కనపెట్టి, ఒకేఒక వర్గంగా నిలబడి, పోరాటం చేయగలరా? శ్రామికులు, ఒకేఒక వర్గంగా నిలబడి పోరాటం చేయలేకపోతే, విప్లవం ఎలా సాధ్యమౌతుంది? భారత సమాజంలో కుల వ్యవస్థ ప్రభావంతో, శ్రమే కాదు శ్రామికులు కూడా విభజనకు గురయ్యారు. ఇతర దేశాలలో ఎక్కడా కూడా అసమానతల ప్రాతిపదిక మీద శ్రామికుల విభజన చోటుచేసుకోలేదు. భారత సమాజంలో వర్గపోరాటం తద్వారా విప్లవం సాధ్యాసాధ్యాలను వివరిస్తూ అంబేద్కర్ చెప్పిందిదే. ఈ కారణంగానే అంబేద్కర్ విప్లవ పంథాని ఎంచుకోలేదు.

ఫ్రెంచి విప్లవం బూర్జువా విప్లవం.. మిడిల్‌క్లాస్ బూర్జువా నాయకత్వంలో చెలరేగిన విప్లవం. శ్రామిక, రైతాంగ, ప్రజల మద్దతు సమీకరించుకున్నారు. ఆ వర్గ ప్రజలను గన్‌పౌడరుగా వాడుకున్నారు. తరువాత ఏమైంది? విప్లవం తరువాత సమావేశపరచిన నేషనల్ అసెంబ్లీలో సామాన్య ప్రజలకూ - శ్రామిక రైతాంగవర్గానికీ ప్రాతినిధ్యం లేదు. యజమాని మారినా యాజమాన్య వ్యవస్థలో మార్పురాలేదని సామాన్య ప్రజలు నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. పాత యజమాని స్థానంలో, కొత్త యజమాని ప్రవేశించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ కార్మికులారా ఏకంకావాలి అన్న కార్ల్‌మార్క్స్ నినాదాన్ని భారత సమాజానికి అన్వయించలేమనేది అంబేద్కర్ వాదం.

మార్క్సిజం ప్రాశస్త్యాన్ని అంబేద్కర్ ఎప్పుడూ, ఎక్కడా ప్రశ్నించలేదు. భారత దేశంలో ఉన్న కమ్యూనిస్టులందరికన్నా నేనే కమ్యూనిజం గురించి ఎక్కువగా అధ్యయనం చేశానని అంబేద్కర్ అన్నారు. నియంతృత్వ వ్యవస్థను మీరు స్వాగతిస్తారా? అని కమ్యూనిస్టు మిత్రులను ప్రశ్నించాను. లేదు. ఆ వ్యవస్థ మీద మాకు నమ్మకం లేదని వారు సమాధానమిచ్చారు. శ్రామికవర్గ నియంతృత్వ దశ తరువాత మీరు ఏర్పాటు చేసే ప్రభుత్వ స్వరూపమేమిటి ని కమ్యూనిస్టు మిత్రులను ప్రశ్నించాను. దీనికి వారి నుండి సమాధానం లేదని అంబేద్కర్ వివరించారు. కమ్యూనిజం గురించి అన్ని కోణాల నుండి అంబేద్కర్ ఆలోచించి మరీ చర్చించారు. వ్యక్తి స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛకు అవకాశం కల్పించే, రాజకీయ వ్యవస్థను అంబేద్కర్ ఎంచుకున్నారు. వ్యక్తికి అంబేద్కర్ ప్రాధాన్యతనిచ్చారు.



అంబేద్కర్ సిద్ధాంతాన్ని అనుసరించే దళితులను, బూర్జువాలుగా పరిగణించటం సమంజసం కాదు. క్యాపిటలిజం, బ్రాహ్మణిజం ఈ రెండు నాకు శత్రువులు. బ్రాహ్మణిజం అంటే గుత్తాధిపత్యమని నా భావన. బ్రాహ్మణులు నాకు శత్రువులు కారని అంబేద్కర్ తన సిద్ధాంత మూలాల్ని వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థ, సామాజిక ఆధిపత్యంతో అంబేద్కర్ ఎప్పుడూ రాజీ పడలేదు. బ్రాహ్మణిజాన్ని ప్రశ్నిస్తూ యూరప్‌లో మార్టిన్ లూథర్ తిరుగుబాటు, ప్యూరిటన్ ఉద్యమం, ఫ్రెంచి విప్లవాలు లేచాయి.

మన దేశం ప్రధానంగా వ్యవసాయక దేశం. భూమి ఆర్థిక శక్తికి మూలాధారం. భూమిని జాతీయం చేయాలని అంబేద్కర్ ప్రతిపాదించారు. ఇది సాధ్యం కాకపోతే, భూసంస్కరణలు త్వరితగతిన అమలు చేయాలని కోరుకున్నారు. భూస్వామ్యవర్గం కులం రూపంలో కనిపిస్తారు. భూమిని జాతీయం చేయుటగానీ, భూసంస్కరణలు అమలుచేయటం వల్ల గానీ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించగలుగుతామనీ, దీనివల్లకులం అనేక సామాజికహోదాలతో ముడిపడిన ఆధిపత్య వ్యవస్థను ఛేదించగలుగుతామని అంబేద్కర్ చెప్పేవారు. ఈ మార్పును రాజ్యం - స్టేట్ - వ్యవస్థ ద్వారా సాధించగలమనేది అంబేద్కర్ అనుసరించిన సిద్ధాంతం. ఈ సిద్ధాంతంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు స్థానం లేదు గదా! మార్క్సిజం లక్ష్యాన్ని పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా, సాధించగలుగుతామనేది అంబేద్కర్ ధృఢ విశ్వాసం.

విశాలాంధ్రలో ప్రజాస్వామ్యం ఏర్పడలేదు. భూస్వాముల పాలన కొనసాగింది. భూస్వామ్య వర్గం బలపడింది. కమ్యూనిస్టులు బలహీనమైనారు. సోషలిస్టు ఉద్యమం నీరుగారింది. భూస్వామ్యవర్గం ఏరూపంలో ఉన్నారు? కమ్యూనిస్టులు గుర్తించారా? బలీయమైన సోషలిస్టు ఉద్యమం ప్రత్యామ్నాయంగా ఉండుంటే, బహుశా రాష్ట్ర విభజన జరిగేది కాదేమో! ఏ ఉద్యమాలకు తావుండేది కాదేమో.

పంతొమ్మిదో శతాబ్దపు యూరోప్‌లో చర్చి వ్యవస్థ రాజ్యాధికారం నుండి దూరం చేశారు. సామ్రాజ్యం - ఎంపైర్ - అనే సిద్ధాంతానికి ముగింపు పలికారు. ఆ సమయంలో రాజ్యం - స్టేట్ - వ్యవస్థ గుర్తింపు పొందింది. రాజ్యం వ్యవస్థలో ప్రభుత్వం, ప్రజలు సమాన భాగస్వాములుగా ఉంటారని గ్రాంట్, బెంపర్లే అనే చరిత్రకారులు యూరోపు చరిత్రలో పేర్కొన్నారు. శ్రామికవర్గానికి శ్రామికుల ద్వారానే విముక్తి లభించాలని కమ్యూనిస్టు మ్యానిఫెస్టో ఉపోద్ఘాతం పేర్కొంది. ప్రైవేట్ ఆస్తి వ్యవస్థ శాంతియుత పద్ధతుల ద్వారా నిర్మూలించటం సాధ్యమా? అని మార్క్స్, ఏంజిల్స్, ప్రిన్సిపుల్స్ ఆఫ్ కమ్యూనిజం అనే పత్రంలో ప్రశ్నించుకున్నారు. ఇది సాధ్యమేనని కమ్యూనిస్టులు ఆశించాలి. ఈ మార్పును కమ్యూనిస్టులు ప్రతిఘటించడం సమంజసం కాదని వారు సమాధానం చెప్పారు. విప్లవాలు పరిస్థితుల నేపథ్యంలో ఆవిర్భవిస్తాయి తప్ప ప్రత్యేకంగా సిద్ధం చేసేవి కావని పేర్కొన్నారు.

భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం శ్రామిక వర్గనాయకత్వంలో జరుగుతోందా? అగ్రకులాలుగా పరిగణిస్తున్న వారి నాయకత్వంలోనే తొంభై సంవత్సరాల నుండి కమ్యూనిస్టు ఉద్యమం నడుస్తోంది. మన సమాజంలో, అగ్రకులాలవారు సోషల్ బూర్జువాలనేది నిర్వివాదాంశం. భారతదేశంలో సోషలిస్టులు సోషల్ బూర్జువా ప్రభావాన్ని ఛేదించలేక పోయారు.

రాజ్యం - స్టేట్ - వ్యవస్థలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా, సోషలిజాన్ని స్థాపించవచని అంబేద్కర్ ఆశించారు. ఈ ఆశయ సాధనతోనే మన రాజ్యాంగం రూపొందింది. భారతదేశంలో అసలైన కమ్యూనిస్టులు, దళితులు, గిరిజనులు, ఉత్పత్తికులాలవారే. ఆ ప్రజలే అనాది నుండి శ్రామిక ప్రజలు, కులం ఇనుపగోడలు నిర్మించింది. ఆ ఇనుపగోడలు ఛేదించగలిగితేనే, ఏ వ్యవస్థలోనైనా సోషలిజం స్థాపన సాధ్యమౌతుంది.

❑ గంజి వెంకటాద్రిరావు, 8019766130

నేడు అంబేద్కర్ వర్ధంతి

తెలుగువారికి ఆత్మీయ నేత

రాజ్యాంగ నిర్మాత, సమసమాజ దార్శనికుడు, ఆధునిక సామాజిక చైతన్య దీప్తి, బహుజన బంధువు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు తెలుగువారన్నా, తెలుగు నేలన్నా ఎంతో ఇష్టం. ప్రస్తుతం వేరుపడిన తెలుగునేలలు రెండూ కూడా అంబేద్కర్ అంటే ఇష్టపడినవే. ఆయనకు కూడా అవంటే ఇష్టమైనవే. భారత దేశంలో అంబేద్కర్ ఇష్టపడిన అతికొద్ది నగరాల్లో హైదరాబాద్ ఒకటి. ఆయన అభివృద్ధిలో ఈ నగరం ఎంతో అండగా నిలిచింది.అందుకే, ఆయన ముంబాయి, ఢిల్లీ తర్వాత అత్యధికంగా పర్యటించి, గడిపిన నగరాల్లో హైదరాబాద్ కూడా ఉంది. భాగ్యనగరంలోని పార్కులన్నింటిలోనూ సరదా జ్ఞాపకాలు, చర్చలు ఎన్నో అంబేద్కర్ జీవితంలో తారసపడతాయి. ఆయన పుట్టిన మహారాష్ట్ర తర్వాత అత్యధిక సంఖ్యలో అంబేద్కర్‌కు అత్యధిక సంఖ్యలో అభిమానులు, అనుచరులు ఉన్నది ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాల్లోనే. ఆయన పుట్టిన రాష్ట్రానికి కాకుండా, హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధాని చేయమని అంబేద్కర్ పదేపదే ప్రస్

ఆర్కే నగర్ బరిలో
విశాల్ నామినేషన్‌పై హైడ్రామా

●తొలుత తిరస్కరణ ●వివరణ ఇచ్చాక ఆమోదం ●చివరకు మళ్లీ పెండింగ్! ●జయ మేనకోడలు దీప నామినేషన్‌కు నో



చెన్నయ్: ఆర్కేనగర్ నామినేషన్ పరిశీలన ప్రక్రియలో అత్యంత నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. అఫిడవిట్లు సరిగ్గా లేవన్న కారణంతో సినీ నటుడు విశాల్ కృష్ణన్, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జె.జయలలిత మేనకోడలు దీపా జయకుమార్ నామినేషన్ పత్రాలను తొలుత తిరస్కరించిన ఎన్నికల కమిషన్ చివరకు విశాల్ నామినేషన్ పత్రాలను ఆమోదించింది. ఇదే విషయాన్ని విశాల్ ట్వీట్ చేశారు. ఎంతగానో పోరాటం చేసిన తర్వాత ఆర్కే నగర్‌కు నా నామినేషన్ ఎట్టకేలకు ఆమోదించబడింది. సత్యం ఎల్లప్పుడూ గెలుస్తుంది అని ఆయన తన ట్వీటర్ ఖాతాలో పోస్ట్ చేశారు. అయితే ఆతర్వాత కొద్దిసేపటికే రిటర్నింగ్ అధికారి మళ్లీ మెలిక పెట్టారు. విశాల్ నామినేషన్‌ను పెండింగ్‌లో ఉంచినట్టు చెప్పారు. మొత్తం 145 నామినేషన్లలో 72 తిరస్కరణకు గురికాగా, 72 ఆమోదం పొందాయని చెప్పారు.

ఇదిలా ఉండగా తన నామినేషన్ తిరస్కారానికి గురి కావడంపై దీపా జయకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఓ తమిళ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ నేను అఫిడవిట్ దాఖలు చేయకుండా వారు అనేక అడ్డంకులు సృష్టించారు. నేను నా నామినేషన్ దాఖలు చేయకూడదని, వెనక్కి తీసుకోవాలంటూ ప్రభుత్వంలో పెద్దలు నాకు ఫోన్లు చేశారు. వారి పేర్లను నేను వెల్లడించను. నా నామినేషన్ తిరస్కారానికి గురవుతుందని వారు తెలిపారు. వారు మరే ఇతర అభ్యర్థులను అడ్డుకోలేదు. కానీ నన్ను ఆపడానికి ప్రయత్నించారు. పోయిన సారి కూడా నన్ను నామినేషన్ దాఖలు చేయవద్దంటూ కొందరు బెదిరించారు. కానీ అప్పట్లో దాన్ని నేను పెద్దగా పట్టించుకోలేదు అని తెలిపారు.

రిటర్నింగ్ అధికారి సమక్షంలో చోటు చేసుకున్న అత్యంత నాటకీయ పరిణామాల్లోకి వెళితే.. ఆర్కే నగర్ ఉపఎన్నిక ఈ నెల 21న నిర్వహించి తలపెట్టిన ఎన్నికల కమిషన్ నామినేషన్ పత్రాల పరిశీలనలో భాగంగా విశాల్, దీపా జయకుమార్ నామినేషన్లను తిరస్కరించింది. విశాల్ పేరు ప్రతిపాదించిన ఇద్దరు వ్యక్తుల పేర్లు సరిగ్గా లేకపోవడానికి తోడు వారు ఆర్కే నగర్ వాసులు కాకపోవడంతో విశాల్ నామినేషన్ తిరస్కారానికి గురైందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విషయం తెలుసుకున్న విశాల్, ఆయన మద్దతుదారులు ఆర్కే నగర్‌లో తిరువత్తియూర్ హై రోడ్డుపై ఆందోళనకు దిగారు. వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. పోలీసులు విశాల్‌ను, ఆయనతో పాటుగా 50 మంది మద్దతుదారులను అక్కడినుంచి తొలగించి తొండయార్ పేట పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. అనంతరం పోలీసులు రిటర్నింగ్ అధికారిని కలవడానికి విశాల్‌ను అనుమతించారు. ఈ సందర్భంగా ఆయన ఒక వినతి పత్రాన్ని అధికారికి సమర్పించారు.

దీపా సమర్పించిన అఫిడవిట్ సరిగ్గా లేదని, కొన్ని భాగాలను ఆమె నింపలేదని, మరీ ముఖ్యంగా ఆస్తుల విలువకు సంబంధించి సమాచారాన్ని ఆమె ఇవ్వలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే తాకట్టు పెట్టి తీసుకున్న రుణం తాలూకు వివరాలను విశాల్ తన అఫిడవిట్‌లో సరిగ్గా సమర్పించలేదని చెప్పాయి. ఇదిలా ఉండగా అత్యంత పోరాటం చేసిన తర్వాత ఎట్టకేలకు ఆర్కే నగర్ ఎన్నికకు తన నామినేషన్ ఆమోదం పొందిందని ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని విశాల్ మంగళవారం రాత్రి ట్వీట్ చేశారు.

ఇదిలా ఉండగా సోమ వారం దాఖలైన అన్ని నామినేషన్లను మంగళవారం పరిశీలించిన ఎన్నికల కమిషన్ సరిగ్గా లేని 54 నామినేషన్లను తిరస్కరించింది. ఇదే సమయంలో సాంకేతిక అంశాలు ప్రాతిపదికగా విశాల్ నామినేషన్ వేయడాన్ని డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు వ్యతిరేకించాయి. దీంతో ఆయన నామినేషన్ పరిశీలన ప్రక్రియ కొద్దిసేపు నిలిచిపోయింది. ఎట్టకేలకు దానిని స్వీకరించిన ఎన్నికల కమిషన్ విశాల్ నామినేషన్‌ను తిరస్కరించాలని నిర్ణయించింది. కానీ తన నామినేషన్ ఆమోదం పొందిందని విశాల్ స్వయంగా ట్వీట్ చేశారు. పలువులు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. కానీ డీఎంకే, అన్నాడీఎంకే, బీజేపీ అభ్యర్థుల పత్రాలు ఆమోదం పొందాయి. పార్టీ పక్కకు పెట్టిన టీటీవీ దినకరన్ లాంటి స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను సైతం ఎన్నికల కమిషన్ ఆమోదించింది.

రాహుల్ వాగ్బాణాల వెనుక
రిటైర్డ్ ఐపీఎస్

●గుజరాత్‌లో కొత్తప్రశాంత్ కిషోర్ ●చిన్నటీంతో క్షేత్ర స్థాయి పరిస్థితుల అధ్యయనం ●రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల బూత్ లెవెల్ వర్కర్స్ ●ఎప్పటికప్పుడు రాహుల్‌కు ఫీడ్ బ్యాక్



అహ్మదాబాద్ : గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇటీవల రాహుల్ దూకుడు చూస్తుంటే ఆయన వెనక పెద్ద టీమ్ పనిచేస్తోందని అర్థమౌతోంది. . బీజేపీ 22 ఏళ్ల పాలనపై రోజుకో ప్రశ్నను సంధిస్తూ కమలనాథులను ఇరుకున పెడుతున్న రాహుల్ కు ఓ రిటైర్ ఐపీఎస్ వెన్నదన్నుగా నిలుస్తున్నారు. కొత్త ప్రశాంత్ కిషోర్ గా పేరుగాంచిన కుల్దీప్ శర్మ గుజరాత్ కాంగ్రెస్ కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారు. రెండేళ్ల క్రితమే కాంగ్రెస్ పార్టీ తీర్థంపుచ్చుకున్న శర్మ ఈ ఏడాది మే నుంచే తన వ్యూహాలకు పదునుపెంచారు. బీజేపీని వ్యూహాత్మకంగా ఇరుకునపెట్టేందుకు నెట్ వర్క్ ను ప్రారంభించారు.లో ప్రొఫైల్ టీంతో క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేస్తూ ఎప్పటికప్పుడు రాహుల్ కు ఫీడ్ బ్యాక్ అందిస్తున్నారు.

అహ్మదాబాద్ లోని రాజీవ్ గాంధీ భవన్ కేంద్రంగా ఎన్నికల వ్యూహాలు రచిస్తున్నకుల్దీప్ గుజరాత్ కాంగ్రెస్ ఎలక్షన్ కో- ఆర్డినేషన్ కమిటీ చీఫ్ గా వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయి నివేదికలు తెప్పించు కుంటున్న కుల్దీప్.. చిన్నస్థాయి ఇంటెలిజెన్స్ లా వ్యవహరిస్తున్నారు. కుల్దీప్ టీమ్ సేకరించిన సమాచారంతోనే రాహుల్ గాంధీ .. ప్రతీరోజు ప్రజాకర్షణ ప్రసంగాలు చేస్తూ బీజేపీకి వాగ్బాణాలు సంధిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా సేకరించాల్సిన సమాచారం కోసం మేము చాలా కృషి చేస్తున్నాం. బూత్ లెవల్ వర్కర్స్‌ను గుర్తించి, వారికి కొన్ని ప్రత్యేక ప్రాంతాలకు సంబంధించిన టాస్క్ లు అప్పగించాం. అని కుల్దీప్ శర్మ తెలిపారు. కుల్దీప్ శర్మ ఐపీఎస్ నుంచి రిటైరై రెండేళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీలోచేరారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆయనపై తీవ్ర స్థాయి విమర్శలు చేసిన కుల్దీప్ ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు.

క్షేత్ర స్థాయి పరిస్థితులను ఎనాలిసిస్ చేసేందుకు తమిళనాడు, బీహార్,ఉత్తర్ ప్రదేశ్ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలపై పరిశోధన చేసిన గుర్గామ్ మహిళ కుల్దీప్ వెంకట రమణి ని నియమించుకున్నారు. గుజరాత్ లోని మొత్తం 182 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 28, బీజేపీ 22 స్థానాల్లో ఖచ్చితంగా విజయం సాధిస్తుందని. . ఆ స్థానాలు మినహా మిగతా 132 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టామనితెలిపారు. 132 నియోజకవర్గాలను ఆరు ప్రాంతాలుగా విడగొట్టామన్నారు. అహ్మదాబాద్ (11), వడోదర (27), రాజ్‌కోట్ (24), సూరత్ (20),మేసనా (26), జనాగఢ్ (23) ప్రాంతాల వారీగా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటున్నామని శర్మ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల మంది స్థిరమైన బూత్ లెవల్ కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారని చెప్పారు.

త్వరలోనే బయ్యారం
స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

●కేంద్రప్రభుత్వ సానుకూల స్పందన ●టీఆర్ఎస్ ఎంపీ పొంగులేటి ఆశాభావం



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఏళ్ల తరబడి నానుతున్న బయ్యారం ఇంటింగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ వ్యవహారం ఓ కొలిక్కి వచ్చింది. బయ్యారంలో ప్లాంట్ ఏర్పాటుపై త్వరలోనే శుభవార్త వింటారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాసనసభ్యులు జలగం వెంకట్రావుతో కలిసిన ఆయన మంగళవారం ఢిల్లీలో కేంద్ర ఉక్కు, కర్మాగార శాఖా మంత్రి బీరేందర్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బయ్యారంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై వారిద్దరూ కేంద్ర మంత్రితో చర్చలు జరిపారు. అనంతరం వారు తెలంగాణా భవన్‌లోని గురజాడ కాన్ఫరెన్స్ హాలులో విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి చౌదరి బీరేంద్ర సింగ్‌తో స్టీల్ ప్లాంట్ గురించి చర్చించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు. ప్లాంట్ విషయంలో తెలంగాణా సర్కార్ చేస్తున్న విజ్ఞప్తులపై కేంద్రం స్పందించినట్లు చెప్పారు. కొద్దిరోజుల కిందట జరిగిన సమావేశంలో ఓ స్పష్టత రాలేదని, ప్రస్తుతం జరిగిన భేటీలో సానుకూల స్పందన లభించిందని అన్నారు. ఖమ్మం జిల్లా, పాల్వంచలో ఎన్ఎండీసీకి 450 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. విద్యుత్, నీళ్లు వంటి మౌలిక వసతులున్న ఈ స్థలం ప్లాంట్ ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని పొంగులేటి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆయన ఈనెల 8న ఎన్ఎమ్‌డీసీ వార్షికోత్సవానికి హాజరు కానున్నారు. ఇందులో భాగంగా ఎన్ఎండీసీ స్థలాన్ని పరిశీలించి తక్షణమే నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని పొంగులేటి వివరించారు. ఏపీ విభజన చట్టంలోని ఓ హామీని త్వరలోనే నెరవేర్చుకోబోతున్నందుకు సంతోషంగా ఉందన్న ఆయన ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.

శరద్‌యాదవ్ రాజ్యసభ సభ్యత్వం రద్దు
జేడీయూ ఫిర్యాదు మేరకు తొలగింపు



న్యూఢిల్లీ: జనతాదళ్ మాజీ అధినేత శరద్ యాదవ్ రాజ్యసభ సభ్యత్వం రద్దయింది. ఈ మేరకు రాజ్యసభ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ అధికారక ప్రకటనకు సంబంధించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. జనతాదళ్ (యూ) తిరుగుబాటు ఎంపీలు శరద్ యాదవ్, అలీ అన్వర్‌ల రాజ్యసభ సభ్యత్వం రద్దయింది. బీహార్ సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూనే అసలైన జేడీయూగా ఎన్నికల సంఘం గుర్తింపు పొందింది. దీంతో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న శరద్ యాదవ్, అలీ అన్వర్ రాజ్యసభ సభ్యత్వం రద్దు చేయాలని ఇటీవల జేడీయూ రాజ్యసభను కోరింది.

ఈ మేరకు రాజ్యసభ చైర్మన్, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు శరద్ యాదవ్ సభ్యత్వంతోపాటు మరో నేత అలీ అన్వర్ రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేశామని ఆ ప్రకటనలో తెలిపారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ బీజేపీతో పొత్తుకు శరద్ యాదవ్ నిరాకరించటంతో జనతాదళ్(యూ) అధినేతల మధ్య పొరపొచ్చాలు మొదలయ్యాయి. నితీశ్ కుమార్‌తో విభేదించిన శరద్ యాదవ్ తనదే అసలైన జేడీయూగా ప్రకటించారు. గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీచేస్తానని అప్పట్లో ఆయన ప్రకటించారు. అనంతరం పార్టీ గుర్తుపై కొంత వివాదం చెలరేగినా ఎన్నికల సంఘం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూకే పార్టీ గుర్తు బాణం కేటాయించింది. జేడీయూ వ్యవస్థాపక సభ్యుడైన శరద్ యాదవ్ తొలుత పార్టీ సభ్యత్వాన్ని. అనంతరం పార్టీ గుర్తును కోల్పోయారు. తాజాగా ఆయన జేడీయూ ఫిర్యాదు మేరకు తన రాజ్యసభ సభ్యత్వాన్ని కోల్పోయారు.

తెలుగు రాష్ట్రాల్లోని ఫిరాయింపుదారుల మాటేంటి..?

●వారి సంగతి తేల్చకపోవడం పక్షపాత వైఖరి కాదా..? : వెంకయ్యకు సీపీఐ నారాయణ ప్రశ్న

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఫిరాయింపు చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. జేడీయూ తిరుగుబాటు ఎంపీలు శరద్ యాదవ్, అలీ అన్వర్‌పై వేటు వేయడం, రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయడంపై ఢిల్లీలో ఆయన స్పందించారు. నితీష్ కుమార్ ప్రోద్బలంతోనే అనర్హత వేటు వేశారని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో బహిరంగంగా ఒక పార్టీ నుంచి మరో పార్టీలో చేరి మంత్రి పదవులు అనుభవిస్తున్న వారున్నారు, వారు నూటికి నూట యాభై శాతం అనర్హుల్ల కిందికే వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లోని ఫిరాయింపుదారుల మాటేంటి..? వారి సంగతి తేల్చకపోవడం పక్షపాత వైఖరి కాదా..? అని నారాయణ ప్రశ్నించారు. రాజ్యసభాధ్యక్షుడి హోదాలో శరద్ యాదవ్, అన్వర్ అలీపై చర్యలు తీసుకున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వారి విషయాన్ని కూడా పరిశీలించాలని కోరారు.

అయోధ్య కేసు
ఫిబ్రవరి 8కి వాయిదా

●13 పిటిషన్లపై సుప్రీం కోర్టులో వాదనలు ●2019లో విచారణ జరపాలన్న కపిల్ సిబల్ విజ్ఞప్తిని తోసిపుచ్చిన కేంద్రం



న్యూఢిల్లీ: అయోధ్యలోని రామ జన్మభూమి - బాబ్రీ మసీదు వివాదంపై విచారణను సుప్రీంకోర్టు వచ్చే ఏడాది ఫిబ్రవరి 8వ తేదీకి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ అశోక్ భూషన్, జస్టిస్ అబ్దుల్ నజీర్‌లతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ముందు తుదివాదనలు మంగళవారం ప్రారంభమయ్యాయి. నాలుగు పౌర దావాలపై 2010లో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన 13 పిటిషన్లపై ప్రత్యేక ధర్మాసనం వాదనలు విన్నది. అన్ని పిటిషన్లకు సంబంధించిన పత్రాలపై కూలంకుశంగా పరిశీలించాల్సిన అసవరముందని పిటిషన్ల తరపు న్యాయవాదులకు సుప్రీంకోర్టు సూచనలు చేసింది.అయితే కొందరు పిటిషనర్లు అలహాబాద్ హైకోర్టు ముందు దాఖలైన సాక్షాలు, పత్రాలు అనువదించేందుకు కొంత సమయం కావాలని న్యాయ స్థానానికి విజ్ఞప్తి చేశారు. సున్ని వక్ఫ్ బోర్డు తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రామమందిర నిర్మాణం ఎన్డీఏ 2014 మ్యానిఫెస్టో లోని అంశం కాబట్టి.. 2019 ఎన్నికల తర్వాత ఐదుగురు లేదా ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనంతో విచారణ జరపాలని కోరారు. అయితే సిబల్ విజ్ఞప్తిని తోసిపుచ్చిన సర్వోన్నత న్యాయస్థానం.. విచారణను 2018 ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది. అలహాబాద్ హైకోర్టు తన తీర్పులో వివాదాస్పదమైన 2.77 ఎకరాల భూమిని సున్ని వక్ఫ్ బోర్డు, నిర్మోహి అఖారా, డేయిటీ రామ్ లల్లా మధ్య పంపిణీ చేయాలని పేర్కొంది. దీంతో పిటిషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు పలు సూచనలు చేసింది. బుధవారం బాబ్రీమసీదు కూల్చివేత చేసిన రోజు సందర్భంగా శాంతిని పెంపొందించేలా కృషి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. రామ జన్మభూమి న్యాస్ తరపున హరీష్ సాల్వే,సున్ని వక్ఫ్ బోర్డు తరపున కపిల్ సిబల్, రాజీవ్ ధావన్, దుష్యంత్ దవ్‌లు వాదనలువి నిపించారు. వివాదాస్పద రామాలయ నిర్మాణానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని షియా వక్ఫ్ బోర్డు తరపు న్యాయవాది ఎం. థింగ్రా కోర్టుకు విన్నవించారు.

'అమ్మ' జయలలితకు ఘననివాళి
జనసంద్రమైన మెరీనా బీచ్



చెన్నై : అమ్మ జయలలిత ప్రథమవర్ధంతి సందర్భంగా నివాళి అర్పించేందుకు పోటెత్తిన జనంతో మెరీనాబీచ్ జనసంద్రంగా మారింది. త్వరలో ఆర్కేనగర్ ఉప ఎన్నిక జరగనున్న నేపథ్యంలో నేతలు కూడా అమ్మసమాధి ముందు ఆశీస్సులు కోసం బారులు తీరారు. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. సుమారు లక్షకుపైగా అమ్మ సమాధిని సందర్శించి నివాళి అర్పించారని అధికారులు తెలిపారు. అన్నాడీఎంకె కార్యకర్తలు, నాయకులు నల్లచొక్కాలు, తెల్లధోవతి ధరించి తమ అధినేత్రి దివంగత జయలలితకు సమాధి వద్దకు చేరుకుని నివాళి అర్పించారు. తమిళనాడు సిఎం పళనిస్వామి కూడా అమ్మ సమాధివద్దకు కాలినడకన చేరుకుని నివాళి అర్పించారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత ప్రథమ వర్ధంతి సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు ఆమెకు ఘనంగా నివాళి అర్పించారు. చెన్నైలోని మెరినా బీచ్‌వద్దగల జయలలిత సమాధివద్దకు మంగళవారం ఉదయం నుంచే జనం బారులు తీరారు. ఈ సందర్భంగా అభిమానులు, అన్నాడిఎంకె కార్యకర్తలు 'అమ్మ'తో తమ అనుబంధాన్ని తలుచుకుని కన్నీటితో నివాళి అర్పించారు. గతేడాది డిసెంబర్ 5న జయలలిత అస్వస్థతతో అపోలోలో చికిత్సపొందుతూ కన్నుమూశారు. అప్పటినుంచి తమిళనాడులో రాజకీయాలు పలు మలుపులు తిరిగాయి. ప్రస్తుతం ఆమెకు అత్యంత సన్నిహితులైన శశికళ, పన్నీర్‌సెల్వం కత్తులు దూసుకుని చెరొక వర్గంగా స్థిరపడిపోయారు. అయినా వీరిద్దరు సీఎం కుర్చీకి దూరమైపోవటం గమనార్హం. జయ ప్రియ స్నేహితురాలు శశికళ అక్రమ ఆస్తులు కేసులో బెంగళూరు జైల్లో ఉండగా ఆమె నమ్మినబంటు పన్నీర్ సెల్వం ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇకపోతే ఈ ఉప ముఖ్యమంత్రి ఆరోవేలులాంటిది ఉన్నా లేకున్నా ఒనగూరే ప్రయోజనం అంతంత మాత్రమేనని రాజకీయ విజ్ఞుల మాట. ఇప్పటికీ అమ్మ వారసులపై అనిశ్చితి కొనసాగుతోంది. మేనకోడలు దీప, జయ తనయనంటూ తెరపైకి వచ్చిన అమృత, ప్రియనెచ్చెలి శశికళ, నమ్మినబంటు పన్నీర్ సెల్వం వీరిమధ్య వారసత్వపోరు జరుగుతున్నా ప్రస్తుతం పన్నీర్‌వర్గానిదే పైచేయిగా ఉంది. ఈ ఆధిపత్యం ఎంతవరకు అనేది ఆర్కేనగర్ ఉప ఎన్నిక ఫలితం నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. వీరిని కాదని ఎన్నికల బరిలోకి దూకిన సినీనటుడు విశాల్‌కు జనం పట్టంకడితే అన్నాడిఎంకె పరిస్థితి ఎక్కడివేసిన గొంగడి అక్కడే అన్నట్టుగానే ఉంటుంది. పోనీ సెంటిమెంటు పేరుతోనో లేక అమ్మతో ఉన్న అనుబంధంతోనో పన్నీర్‌సెల్వం వర్గానికో, శశికళ వర్గం దినకరన్‌నో ఓటర్లు గెలిపిస్తే అన్నాడిఎంకె వారసత్వ సమస్యకు పరిష్కారం లభిస్తుందనుకుంటే పొరపాటే..ఎందుకంటే ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవన్నట్టు ఒకవేళ దినకరన్ గెలిస్తే అన్నాడిఎంకె పార్టీ రెండాకులు గుర్తు పన్నీర్, పళని చేతిలో ఉంది కనుక అధికారవర్గం ఇరకాటంలో పడిపోతుంది. ఏది ఏమైనా అమ్మ జయలలితకు వారసులం అంటూ గర్వంగా చెప్పుకునేలా ప్రజలకు మధ్యకు వెళ్లాలంటే పన్నీర్, పళనివర్గానికి ఆర్కేనగర్ విజయం అత్యవసరం. ఒకవేళ అన్నాడిఎంకె ఆర్కేనగర్లో గెలిచినా ఇదే గెలుపు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ పునరావృత్తం అవుతుందనుకుంటే అతిశయోక్తే. ఆర్కేనగర్‌లో ప్రధాన అభ్యర్థులుగా అన్నాడిఎంకె పన్నీర్, పళని వర్గం తరపున మదుసూదన్ ఎన్నికల బరిలో ఉండగా, శశికళవర్గం తరపున దినకరన్, డిఎంకె తరపున మరుదు గణేశ్, బిజెపి తరపున కరు నాగరాజన్ ఆయా పార్టీల అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. ఇదిలా ఉండగా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేసేందుకు సిద్ధమైన జయలలిత మేనకోడలు దీపా జయకుమార్, సినీహీరో విశాల్ నామినేషన్లను రిటర్నింగ్ ఆఫీసర్ సాంకేతిక కారణాలతో తిరస్కరించటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

శశికపూర్‌కు తుది వీడ్కోలు

●ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు ●వర్షాన్ని కాదని హాజరైన అమితాబ్, షారూఖ్



ముంబాయి: హిందీ సినీ దిగ్గజం శశికపూర్‌కు అశేష అభిమాన జనం, బాలీవుడ్ ప్రపంచం కన్నీటి వీడ్కోలు పలికింది. కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖుల సమక్షంలో శశికపూర్ అంత్యక్రియలు మంగళవారం ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. గాలిలోకి మూడు సార్లు తుపాకులు పేల్చడం ద్వారా ముంబయి పోలీసులు ఆయనను గౌరవించుకున్నారు. దాదాపు డజనుమంది పోలీసులు శశికపూర్ భౌతిక కాయంపై త్రివర్ణ పతాకాన్ని కప్పారు. అనంతరం అంత్యక్రియల సందర్భంగా పతాకాన్ని తొలగించారు. సినీ నటుడు, నిర్మాత మృతదేహాన్ని ఉదయం 11.45 గంటలకు జుహూలోని ఆయన నివాసం నుంచి శ్మశాన వాటికకు అంబులెన్స్‌లో తరలించారు. భారీ వర్షం, తుపాను హెచ్చరికలను

మంచి, చెడుల మధ్య దీవార్..!

దివంగత శశికపూర్‌కు ముంబాయి పోలీసులు ట్వీటర్ ద్వారా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు అధికారి రవివర్మగా నటించిన దీవార్ చిత్రాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. మంచి, చెడుల మధ్య దీవార్ (గోడ) తరతరాలుగా నిత్యం నిలిచిపోతుంది. వెండితెరపై పోలీసు అధికారి పాత్రకు నిదర్శనంగా నిలిచిన రవి వర్మను స్మరించుకుంటూ అని ట్వీట్ చేశారు.

సైతం కాదని వందలాదిగా అభిమానులు గొడుగులు, రెయిన్ కోట్లతో శ్మశాన వాటిక చేరుకున్నారు. బాలీవుడ్ సినీ ప్రముఖులు అమితాబ్ బచ్చన్, సలీమ్ ఖాన్, షారూఖ్ ఖాన్, అనిల్ కపూర్, రిషి కపూర్, రణధీర్ కపూర్, సంజయ్ దత్, రణబీర్ కపూర్, నసిరుద్దీన్ షా, నవాజుద్దీన్ సిద్ధిఖీ, సుప్రియా పాథక్, శక్తికపూర్, సయీఫ్ అలీ ఖాన్, సురేష్ ఒబెరాయ్, తదితరులు అంత్య క్రియలకు హాజరయ్యారు.

ట్రంప్ ట్రావెల్ బ్యాన్‌కు సుప్రీం సమర్థన

సమీక్ష జరపాలని దిగువ కోర్టుకు సూచన

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఘన విజయాన్ని కట్టబెడుతున్నట్టుగా ఆయన తీసుకువచ్చిన వివాదాస్పద ట్రావెల్ బ్యాన్‌ను సుప్రీంకోర్టు సమర్థించింది. దాని సత్వర అమలు పూర్తి స్థాయిలో ఉంటుందని స్పష్టం చేసింది. ట్రంప్ జనవరిలో అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన వారం రోజుల్లో ఆయన తీసుకువచ్చిన మూడవ వివాదాస్పద విధానంగా ట్రావెల్ బ్యాన్ ప్రాచుర్యం పొందింది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా అమెరికాతో ఎలాంటి ప్రామాణిక సంబంధాలు లేని ఇరాన్, లిబియా, సిరియా, యెమెన్, సోమాలియా, ఛద్ దేశాలకు చెందిన ప్రజలు అమెరికా దేశానికి ప్రయాణించలేరు. అయితే ట్రావెల్ బ్యాన్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై విచారణ ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుంది. అంతకుమునుపు ట్రావెల్ బ్యాన్‌పై ఇతర కోర్టులు విధించిన ఆంక్షలను తొమ్మిది మంది జడ్జీలలో ఏడుగురు ఎత్తివేశారు. జస్టిస్ రూత్ బడెర్ గిన్స్‌బర్గ్, జస్టిస్ సోనియా సొటొమేయర్ ప్రభుత్వ అభ్యర్థనను తాము తిరస్కరిస్తున్నట్టు తెలిపారు. తాను తీసుకున్న నిర్ణయం వెనక ఎలాంటి కారణాన్ని కోర్టు ఇవ్వలేదు. త్వరితగతిన విచారణ పూర్తి చేయడానికి దిగువ కోర్టు కార్యనిర్వాహక ఉత్తర్వులను సమీక్షిస్తుందని తాను ఆశిస్తున్నట్టు తెలిపింది. అమెరికా దేశంలోకి ప్రవేశించాలనుకునేవారిని ఆశాంతం తనిఖీ చేయడానికి ఉపకరించేలా విదేశీ ప్రభుత్వాలు ఇచ్చిన సమాచారంపై అనేక ప్రభుత్వ ఏజెన్సీలు ఒక సమగ్రమైన, ప్రపంచవ్యాప్త సమీక్ష జరిపాయని అమెరికా సొలిసిటర్ జనరల్ నోయెల్ ఫ్రాన్సిస్కో వాదించారు.ఉగ్రవాద ముప్పు అధికంగా ఉన్న దేశాల నుంచి ప్రయాణికులను పరిమితం చేస్తూ రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వు తక్షణం అమల్లోకి వచ్చేలా అనుమతిస్తూ సుప్రీం కోర్టు నేడు తీసుకున్న నిర్ణయం మమ్మల్ని ఆశ్చర్యపరచలేదని వైట్‌హౌస్ అధికారప్రతినిధి హోగన్ హిడ్లే తెలిపారు. ట్రంప్ విధించిన ట్రావెల్ బ్యాన్‌ను హవాయి మరియు అమెరికా పౌర హక్కుల యూనియన్ వేర్వేరు లా సూట్లలో సవాల్ చేశాయి. అలాంటి ఒక బ్యాన్ ముస్లిముల పట్ల వివక్ష చూపుతుందని వారు వాదించారు. జాతీయత కార

కార్ల డిస్కౌంట్ మేళా!





- ఆడి, మారుతి, హోండా, టాటామోటార్స్‌ల నుంచి ఆఫర్స్
- సంవత్సరాంతం డిస్కౌంట్లు

హైదరాబాద్ : కార్లు కొనుగోలు చేయాలనుకునే వారికి ఇదే మంచి తరుణం. పెద్ద పెద్ద కార్ల కంపెనీలు ఏడాది ముగుస్తుండటం.. కొత్త సంవత్సరంలోకి వెళుతున్న నేపథ్యంలో అమ్ముడు కాకుండా నిలబడిపోయిన పాతసరకును పెద్దెత్తున డిస్కౌంట్‌కు ప్రకటించి అమ్ముకొని చేతులు దులుపుకోవాలని ప్రతి ఏడాది ఆటో కంపెనీలు చూస్తుంటాయి. కాబట్టి కార్లును కొనుగోలు చేయాలనుకునే వారికి మాత్రం ఇదే మంచి బేరం! అయితే ఇక్కడ గమనించాల్సిం ది... తరచూ కార్లు కొనుగోలు చేసి ఏడాది లేదా రెండేళ్ల తర్వాత విక్రయించుకోవా లనుకునే వారికి మాత్రం ఇది అంత మంచి బేరం కాదు.. దీర్ఘకాలంగా ఉంచుకో వా లనుకునే వారికి ఇది మంచి బేరమని చెప్పవచ్చు. మారుతి నుంచి లగ్జరీ కార్ల వరకు కంపెనీలు పెద్దమొత్తంలో డిస్కౌంట్లు ఆఫర్ చేస్తున్నాయి. రూ.25వేల నుంచి రూ.8.85 లక్షల వరకు ఈ డిస్కౌంట్లు ఉన్నాయి. ఇక్కడ ఆశ్చర్యం కలిగిం చే అంశం ఏమిటంటే అత్యధి కంగా అమ్ముడు పోయే కార్లపై కూడా కంపెనీలు పెద్దెత్తున డిస్కౌంట్లు ప్రకటిస్తున్నాయి. ఎందుకంటే ఈ కార్లు కూడా కంపెనీల వద్ద ఏడాది చివర్లో పెద్దెత్తున మిగిలిపోతాయన్న అంచనా తో డిస్కౌంట్లు ప్రకటిస్తున్నాయి. కార్ల కంపెనీల ఆఫర్ల విషయానికి వస్తే ఉచిత ఇన్స్యూరెన్స్, ఎక్స్టెండ్ బోనస్, అతి తక్కువ వడ్డీరేట్లు, ఉచిత యాక్సెస రీస్, డిస్కౌంటెడ్ వార్షిక మెయింటెనెన్స్ కాంట్రాక్టు, బంగా రం నాణెంతో పాటు ఉచిత ఈఎంఐ హాలీడేతో పాటు అదనం గా నగదు డిస్కౌంట్లు ప్రకటిస్తున్నాయి. అయితే ఈ డిస్కౌం ట్లు దేశవ్యాప్తంగా ఒకే విధంగా లేవు. ఒక్కో డీలర్ల వద్ద ఒక్కో రకంగా ఉంటుంది. బేరసారాల సత్తాను బట్టి అదే స్థాయిలో డిస్కౌంట్లు గిట్టుబాటు అవుతాయి.

ఆడి

జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ కంపెనీ ఆడి శనివారం నాడు నాలుగు మోడల్స్ కార్ల ధరలను తగ్గించింది. ఏ3, ఏ4, ఏ6, క్యూ3 రేంజీ కార్లపై రూ.3 లక్షల నుంచి రూ.8.85 లక్షల వరకు ధరలు తగ్గిం చింది. దీంతో పాటు ఆడి రష్ స్కీం కింద ఆడికారు కొనుగోలు చేయాలనే వారికి 2019 నుంచి కేవలం ఈఎంఏ చెల్లించి కారును సొంతం చేసుకునే సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తెచ్చింది.

హ్యుందాయ్

కొరియా బ్రాండ్ హ్యుం దాయ్ 'డిసెంబర్ డిలైట్' పేరుతో డిస్కౌంట్లను ఆఫర్ చేస్తోంది. ఎస్‌యూవీ క్రెటా తప్పించి మిగిలిన మోడల్స్‌పై డిస్కౌంట్లు ఇస్తోంది. గ్రాండ్ ఐ10 డిజిల్‌పై రూ.90వేలవరకు, ఎలైట్ ఐ20పై రూ.55,000 వరకు ఇన్ఫోటెయిన్‌మెంట్ సిస్టమ్ రూ.10వేల వరకు ఆఫర్‌లిస్తోం ది. ఈ ఆఫర్లు డిసెంబర్ 25 వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయి.

రెనో

ఫ్రెంచికార్ల తయారీ కంపెనీ రెనో కూడా రూ.10 వేల వరకు యాక్సెసరీస్‌పై ఆఫర్ చేస్తోంది. డస్టర్ ఎఎంటీపై రూ.90వేల వరకు నగదు డిస్కౌంట్, రూ.30వేల ఎక్స్టెండ్ బోనస్‌తో పాటు ఒక సంవత్సరం ఇన్స్యూరెన్స్ ఉచితం. క్విడ్‌పై 7.99 శాతం వడ్డీరేటుపై రుణం ఇప్పిస్తోంది.

హోండాకార్స్ ఇండియా

హోండా సిటిపైఒకసంవత్సరం ఇన్స్యూరెన్స్ ఉచిత మ ని ప్రకటించింది. సీఆర్-వీపై రూ.1.5 లక్షడిస్కౌంట్, జాజ్‌పై నగదు డిస్కౌంట్ రూ.30 వేలతోపాటు 1సంవత్సరంఇన్స్యూ రెన్స్ ఉచితం.హోండాకు చెందిన డబ్ల్యుఆర్‌వీకి మంచి డిమాండ్ ఉంది. కాబట్టి దీనిపైఎలాంటి డిస్కౌంట్లు లేవు.

టాటామోటార్స్

దేశీయ ఆటో దిగ్గజం టాటామోటార్స్ రూ.26వేల నుంచి రూ.1.87 లక్షల వరకు కార్ల నుంచి ఎస్‌యూవీలకు వరకు ఆఫర్ చేస్తోంది. ప్రారంభ ధర టియాగో రూ.3.27లక్షల నుంచి హెక్సా రూ.11.9 లక్షల వరకు ఉంది. రూ.78 వేల వరకు డిస్కౌంట్లు ఆఫర్ చేస్తోంది. కొత్తగా టాటా మోటార్స్ తాజా ప్రచారం ఏమిటంటే రూ.1 డౌన్‌పేమెంట్ చెల్లించి టాటాకారు ఇంటికి తీసుకెళ్లండి. అత్యధికంగా రూ.1.87 లక్షల డిస్కౌంట్ టాటా ఇండిగో ఈ-సీఎస్‌పై ఇస్తుంది. ప్రస్తు తం ఈ కారు ధర రూ.315,000, కొనుగోలు దారు పేటీ యం ద్వారా చెల్లించాలనుకుంటే మరో రూ.10వేల వరకు ఆదా చేసుకోవచ్చు..దీంతో కారు ధర రూ.3.05 లక్షలకు దిగివస్తుంది.

మారుతి

దేశంలో అత్యధికంగా అమ్ముడుపోయే కార్ల విషయానికి వస్తే మారుతి సుజుకి అగ్రస్థానంలో ఉంది. పెద్ద ఎత్తున డిస్కౌంట్లను ప్రకటించింది. ఆల్టో, వ్యాగన్‌ఆర్, స్విఫ్ట్, సియాజ్, సెలేరియో, ఇగ్నిస్, ఎర్టిగాలపై రూ.35వేలు స్విఫ్ట్ నుంచి సియాజ్ డిజిల్‌పై రూ.90వేల వరకు డిస్కౌంట్ ఆఫర్ చేస్తోంది. అయితే బలెనో, బ్రెజ్జా, డిజైర్‌లపై మాత్రం డిస్కౌంట్లు ఆఫర్ చేయడం లేదు.

యమహా నుంచి అప్‌డేటెడ్

వైజెడ్ఎఫ్-ఆర్1 బైక్

ధర రూ.20.7 లక్షలు



న్యూఢిల్లీ : ఇండియా యమహా మోటార్ మంగళవారం నాడు అప్‌డెటెడ్ వెర్షన్ సూపర్ బైక్ వైజెఎఫ్-ఆర్1ను మార్కెట్లో విడుదల చేసింది. దీని ధర రూ.20.73 లక్షలు (ఎక్స్ షో రూం ఢిల్లీ). కాగా కంపెనీ ఈ మోడల్ బైక్‌ను కంప్లీట్ బిల్ట్ యూనిట్ (సీబీయు) దిగుమతి చేసుకొని భారత్ మార్కెట్లో విక్రయిస్తుందని కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఫీచర్ల విషయానికి వస్తే 998 సీసీ ఇంజిన్, 200 హెచ్‌పీ పవర్ ఉత్పత్తి చేస్తుందని తెలిపింది. దీంతో భారత్ మార్కెట్లో సూపర్‌బైక్ విభాగంలో యమహా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుం దని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాయ కురియన్ తెలిపారు. కొత్త బైక్‌తో దేశంలోని యువతకు గాలం వేసి మార్కెట్ వాటాను పెంచుకోవాలనుకుంటోంది.

ఆర్‌బీఐ పరపతి సమీక్ష మొదలు

కీలక వడ్డీరేట్లపై నేడు నిర్ణయం



ముంబై : రిజర్వుబ్యాంకు గవర్నర్ ఉర్జిత్ పటేల్ నేతృత్వంలో రెండు రోజుల పాటు జరిగే మానిటరీ పాలసీ కమిటీ సమావేశం మంగళవారం నాడు మొదలైంది. ఈ సమావేశంలో కీలక వడ్డీరేట్లు తగ్గించాలా.. యథాతథంగా ఉంచాలాఅనేది బుధవారం నాడు తేలిపోతుంది. వడ్డీరేట్ల తగ్గింపు కోసం పరిశ్రమవర్గాలు, స్టాక్ మార్కెట్లు భాగస్వాములు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కాగా అక్టోబర్‌లో జరిగిన ఎంపీసీ సమావేశంలో ఆర్‌బీఐ వడ్డీరేట్లను యథాతథం గా కొనసాగించడానికి నిర్ణయించింది. ద్రవ్యోల్బణం క్రమంగా పుంజుకొనే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆర్‌బీఐ వడ్డీరేట్ల తగ్గింపు జోలికి పోలేదు. ఈ ఆర్థిక సంవత్సరం జీడీపీ వృద్ధిరేటును కూడా 6.7శాతానికి కుదించింది. చివరగా ఆగస్టులో 0.25 శాతం వడ్డీరేట్లు తగ్గించి 6 శాతానికి సవరించింది. దీంతో వడ్డీరేట్లు ఆరు సంవత్సరాల కనిష్టానికి దిగివచ్చినట్లయింది. బ్యాంకర్లతో పాటు ఆర్థిక వేత్తలు కూడా ఈసారి కూడా రిజర్వుబ్యాంకు వడ్డీరేట్లు యథాతథంగా కొనసాగించడానికే మొగ్గుచూపుతుందని, రిటైల్ ద్రవ్యోల్బణం క్రమంగా పుంజుకుంటోందని వారు కారణం చెబుతున్నారు. మరో కారణం బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు బాగా తగ్గిపోయిందని.. అందుకే బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై వడ్డీరేట్లు పెంచుతున్నట్లు ప్రకటించాయని యూనియన్ బ్యాంకు ఎండీ సీఈవో రాజ్‌కిరణ్‌రాయ్ జీ చెప్పారు. క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా కూడా ఆర్‌బీఐ వడ్డీరేట్ల తగ్గింపు జోలికిపోదని అంచనా వేస్తోంది. రాబోయే నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం పుంజుకొనే అవకాశాలున్నాయని పేర్కొంది. ప్రస్తుతం టోకు ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో ఆరు నెలల గరిష్ఠానికి 3.59 శాతం, రిటైల్ ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో ఏడు నెలల గరిష్ఠానికి 3.58 శాతానికి ఎగబాకిన సమయంలో ఆర్‌బీఐ మానిటరీసమీక్ష జరుగుతోంది.

యూకే 'ఫుడ్ అడ్వైజర్'తో 'హలో కర్రీ' ఎంవోయూ

సంస్థ సీఈవో భూపతి రాజు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఇండియన్ ఫాస్ట్ ఫుడ్ గొలుసుకట్టు సంస్థ 'హలోకర్రీ' యూకేకు చెందిన 'ఫుడ్ అడ్వైజర్' ఆన్‌లైన్ వ్యాపార సంస్థతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం దేశ వ్యాప్తంగా ఇంటింటికీ నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలను పంపిణీ చేసేందుకు దోహదపడుతుందని సంస్థ సీఈవో రాజు భూపతి తెలిపారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఫుడ్ అడ్వైజర్ సీఈవో కెయిర్న్ లీస్‌తో కలిసి మాట్లాడారు. ఉమ్మడి పెట్టుబడి ద్వారా లక్ష్యాలను చేరుకునేందుకు మార్గం సుగమమవుతుందన్నారు. ఇక నుంచి దేశ వ్యాప్తంగా వ్యాపార లావాదేవీలు విస్తరిస్తామన్నారు. 'ఫుడ్ అడ్వైజర్' ముబైల్ యాప్ ద్వారా వినియోగదారులు అతమకు అవసరమైన ఆహారాన్ని ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు.

హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై లాంటి ప్రధాన నగరాల్లో ఉన్న పేరుగాంచిన రెస్టారెంట్లతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుని తక్షణ సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా మా వేదికను ఉపయోగించుకుంటూ అనేక సంస్థలు వ్యాపార లావాదేవీలు చేస్తున్నాయని ఈ సందర్భంగా 'ఫుడ్‌అడ్వైజర్' సీఈవో కెయిర్న్‌లీస్ అన్నారు.

మహీంద్రా పెట్రోల్ ఎక్స్‌యూవీ 500

ధర రూ.15.49 లక్షలు



న్యూఢిల్లీ : మహీంద్రా అండ్ మహీంద్రా మంగళవారం నాడు పెట్రోల్ వెరియెంట్ ఎస్‌యూవీ 500ను మార్కెట్లో విడుదల చేసింది. దీని ధర రూ.15.49 లక్షలు (ఎక్స్ షోరూం ఢిల్లీ). ఫీచర్ల విషయానికి వస్తే 6 స్పీడ్ ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్ కలిగి ఉందని తెలిపింది. ఇంజిన్ విషయానికి వస్తే దేశీయంగా 2.2 లీటర్ ఎంహాక్ పెట్రోల్ ఇంజిన్ బిగించారు దీంతో 140 హెచ్‌పీ పవర్ ఉత్పత్తి చేస్తుంది. పెట్రోల్ వెరియంట్ కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది అందుబాటు లోకి వస్తుందని ఎంఅండ్ఎం చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆటోమెటివ్ డివిజన్ రామ నక్రా ఒకప్రకటనలో తెలిపారు. ఎస్‌యూవీకి స్టాటిక్ బెండింగ్ హెడ్‌లైట్స్, క్రూయిస్ కంట్రోల్, ఫుష్‌బటన్ స్టార్‌లతో పాటు ఇతర ప్రత్యేకఫీచర్లను అందుబాటులో ఉంచామని ఎంఅండ్ఎం ఒకప్రకటనలో వివరించింది.

MANAPPURAM FINANCE LTD.

వేలం నోటీసు

CIN-L65910KL1992PLC006827
IV/470A (old) W638A(New), Manappuram House, Valapad, Thrissur, Kerala - 680 567

ప్రజలకు సాధారణంగా మరియు కుదువపెట్టినవారికి ప్రత్యేకంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ కింది తెలియజేయబడిన బ్రాంచ్‌లలో తాకట్టు పెట్టిన బంగారం ఆభరణాలు 30.12.2017 న ఈ స్థలం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బహిరంగ వేలం వెర్రిపాటలో అమ్మబడును. రిజిస్టర్డ్ లీఫల ద్వారా కోరవచ్చుటకై రుణం చెల్లించవలసిన మొత్తం బంగారం ఆభరణాలను మేము వేలంచేస్తున్నాము. వేలంచేయబడ్డ మొత్తంలు మిగిలి నోటీసు ఇవ్వకుండానే మరొక తేదీన వేలం చేయడం జరుగుతుంది. వేరొక లేదా తేదీలో (పైన్నా ఉంటే) మార్పులు ఉంటే మిగిలి నోటీసు ఇవ్వకుండానే వేలం కేంద్రంలో మార్పులు చెల్లింపులో ప్రదర్శించడం జరుగుతుంది.

తాకట్టుదారు వివరాలు:

కంఠేరు 1153307000206541, 6880, 6725, 6870, 6981, 7013, 7015, 7052, 7065, 7267, 7320, 7486, 7510, 7551, 7611, 7666, 7862, 7921, 8359, 8696, 8728, 8885, 8935, 9092, 9290, 9305, 9309, 9316, 9360, 9384, 9385, 9392, 9397, 9402, 9408, 9415, 9420, 9424, 9436, 9439, 9440, 9456, 9460, 9465, 9466, 9472, 9479, 9487, 9488, 9489, 9500, 9501, 9502, 9503, 9514, 9530, 9539, 9549, 9566, 9572, 9577, 9584, 9590, 9591, 9597, 9601, 9604, 9614, 9619, 9620, 9626, 9637, 9650, 9658, 9662, 9663, 9664, 9665, 9672, 9676, 9679, 9681, 9684, 9689, 9697, 9704, 9706, 9710, 9717, 9724, 9726, 9731, 9738, 9739, 9740, 9741, 9747, 9751, 9754, 9759, 9764, 9768, 9777, 9779, 9780, 9787, 9789, 9792, 9809, 9811, 9821, 9824, 9825, 9827, 9833, 9844, 9847, 9858, 9864, 9867, 9868, 9869, 9880, 9882, 9884, 9890, 9891, 9892, 9893, 9894, 9895, 9897, 9907, 9911, 9912, 9913, 9914, 9917, 9921, 9924, 9926, 9928, 9929, 9933, 9937, 9955, 9959, కొండపల్లి, కృష్ణ 1217407000034568, 5049, 5171, 5309, 5596, 5601, 5714, 5717, 5740, 5874, 5914, 6097, 6102, 6136, 6160, 6293, 6311, 6351, 6362, 6406, 6420, 6479, 6506, 6508, 6509, 6531, 6572, 6593, 6698, 6750, 6797, 6902, 6923, 6959, 6918, 6930, 7009, 7165, 7192, 7216, 7362, 7387, 7459, 6528, 6580, 6609, 6700, 6742, 6764, 6870, 8891, 8935, 8986, 8995, 9054, 9055, 9074, 9081, 9097, 9099, 9101, 9117, 9121, 9122, 9124, 9127, 9134, 9137, 9140, 9148, 9153, 9161, 9163, 9168, 9171, 9178, 9180, 9182, 9188, 9189, 9192, 9196, 9203, 9205, 9206, 9212, 9222, 9227, 9228, 9233, 9240, 9242, 9256, 9261, 9263, 9297, 9302, 9303, 9305, 9307, 9313, 9323, 9324, 9328, 9331, 9333, 9349, 9361, 9367, 9368, 9386, 9394, 9395, 9406, 9411, 9415, 9429, 9431, 9437, 9447, 9448, 9454, 9455, 9456, 9457, 9460, 9463, 9466, 9470, 9478, 9481, 9482, 9489, 9501, 9505, 9507, 9516, 9517, 9518, 9548, 9559, 9561, 9562, 9563, 9574, 9586, 9595, 9596, 9617, 9636, 9640, 9662, 9672, 9673, 9674, 9701, 9708, 9717, 9718, 9729, 9733, 9734, 9739, 9740, 9742, 9753, 9755, 9760, 9764, 9765, 9772, 9779, 9777, 9784, 9790, 9792, 9797, 3800, 3802, 3806, 3818, 3821, 3825, 3857, 3869, 3879, 3880, 3881, 3900, 3902, 3906, 3913, 1217407000040030, 1217407300000095, 0098, కొత్తపల్లి సెంటరు 1145807000022164, 4313, 4445, 4685, 4745, 4748, 4793, 4864, 4868, 4884, 5030, 5065, 5123, 5145, 5165, 5202, 5208, 5227, 5258, 5265, 5274, 5290, 5343, 5356, 5424, 5500, 5591, 6229, 6360, 6364, 6410, 6415, 6422, 6453, 6494, 6495, 6496, 6501, 6502, 6507, 6517, 6520, 6526, 6530, 6532, 6534, 6538, 6541, 6544, 6545, 6547, 6551, 6553, 6557, 6558, 6559, 6561, 6571, 6572, 6581, 6584, 6588, 6593, 6609, 6617, 6622, 6624, 6626, 6627, 6635, 6639, 6643, 6648, 6651, 6656, 6666, 6676, 6679, 6680, 6681, 6684, 6685, 6687, 6710, 6739, 6740, 6749, 6753, 6755, 6759, 6760, 6762, 6763, 6775, 6776, 6778, 6783, 6789, 6798, 6803, 7284, 1145807300000094, 0130, మావిదర 1178007000018367, 8625, 8671, 8722, 8984, 8989, 9000, 9343, 1178007000020317, 0321, 0372, 0375, 0394, 0403, 0404, 0412, 0424, 0433, 0435, 0451, 0458, 0461, 0468, 0476, 0492, 0495, 0496, 0502, 0536, 0538, 0553, 0556, 0564, 0566, 0592, 0585, 0588, 0596, 0598, 0605, 0617, 0623, 0624, 0625, 0626, 0630, 0635, 0637, 0636, 0640, 0642, 0643, 0645, 0647, 0660, 0668, 0674, 0677, 0678, 0686, 0710, 0713, 0714, 0715, 0717, 0721, 0723, 0724, 0728, 0731, 0736, 0742, 0755, 0758, 0764, 0771, 0779, 0787, 0788, మావిదరం సెంటర్ 102868700755504, 5578, 5786, 5792, 5947, 5948, 6080, 6437, 6568, 7818, 7742, 7767, 7798, 7804, 7813, 7825, 7828, 7832, 7840, 7851, 7853, 7863, 7871, 7876, 7889, 7899, 7906, 7924, 7929, 7941, 7953, 7954, 7957, 7962, 7983, 7986, 7994, 7995, 7996, 8002, 8004, 8006, 8007, 8020, 8021, 8023, 8026, 8034, 8043, 8059, 8070, 8110, 8126, 8134, 8135, 8136, 8144, 8150, 8154, 8159, 8167, 8170, 8182, 8183, 8196, 8200, 8206, 8211, 8213, 8224, 8235, 8240, 8243, 8244, 8245, 8256, 8258, 8262, 8264, 8283, 8284, 8292, 8293, 8319, 8328, 1026607300000100, మందేపల్లం 1123507000193958, 9423, 9541, 9544, 9787, 9857, 9971, 1123507000200487, 0585, 0686, 0718, 0757, 0841, 0846, 0849, 0863, 0871, 0875, 0878, 0884, 0902, 0915, 0933, 0936, 0940, 0954, 0958, 0964, 0971, 0973, 0985, 0986, 0987, 0990, 0997, 1002, 1020, 1021, 1040, 1041, 1045, 1052, 1055, 1064, 1072, 1079, 1080, 1088, 1106, 1108, 1123507300000212, 0214, 0221, 0222, 0238, 0240, 0244, 0250, 0256, 0260, 0262, 0264, 0265, 0269, 0274, 0277, 0278, 0282, మెయిన్ రోడ్డు, మందేపల్లం 1240607000012444, 2469, 2498, 2613, 2773, 2790, 2877, 2923, 2925, 2927, 2964, 2965, 2966, 2971, 2984, 3010, 3068, 3136, 3272, 3409, 4038, 4064, 4102, 4155, 4160, 4189, 4172, 4174, 4175, 4177, 4191, 4198, 4203, 4207, 4216, 4221, 4228, 4229, 4230, 4241, 4242, 4243, 4248, 4249, 4250, 4263, 4264, 4269, 4276, 4300, 4301, 4302, 4310, 4312, 4313, 4320, 4326, 4327, 4328, 4331, 4337, 4341, 4349, 4351, 4352, 4353, 4371, 4381, 4388, 4400, 4408, 4409, 4414, 4416, 4421, 4436, 4437, 4438, 1240607300000128, 0133, మొగలికాపురం 1112607000029267, 1112607000303431, 0898, 0736, 0783, 0789, 0878, 0902, 1055, 1192, 1201, 1204, 1225, 1230, 1330, 1332, 1444, 1463, 1479, 1520, 1521, 1562, 1688, 1753, 1798, 2595, 2642, 2665, 2939, 3024, 3037, 3091, 3105, 3141, 3154, 3188, 3200, 3201, 3202, 3206, 3209, 3210, 3212, 3215, 3216, 3217, 3228, 3229, 3233, 3234, 3247, 3252, 3253, 3259, 3265, 3274, 3277, 3282, 3293, 3296, 3316, 3317, 3321, 3325, 3328, 3329, 3330, 3337, 3341, 3342, 3343, 3353, 3354, 3355, 3356, 3358, 3366, 3367, 3372, 3390, 3391, 3394, 3396, 3403, 3410, 3417, 3429, 3442, 3447, 3459, 3460, 3461, 3462, 3466, 3473, 3482, 3486, 3491, 3493, 3501, 3508, 3513, 3517, 3519, 3544, 3549, 3553, 3554, 3559, 3561, 3564, 3575, 3576, 3578, 3580, 3581, 3586, 3592, 3597, 3599, 3606, 3609, 3614, 3623, 3632, 3634, 3636, 3644, 3645, 3646, 3647, 3651, 3653, 3658, 3665, 3668, 3670, 3681, 3686, 3688, 3690, 3702, 3716, 3722, 3737, 3745, 3746, 3747, 3749, 3759, 3755, 3763, 3766, 3795, 3789, 3791, 3793, 3797, 3799, 3802, 3812, 3973, 1112607300000126, 0141, నాగాయలంక 1212007000014055, 4086, 4088, 4089, 4137, 4149, 4167, 4193, 4213, 4439, 4453, 4531, 4672, 4791, 4829, 4836, 4839, 4856, 4883, 5046, 5047, 5061, 5107, 5134, 5150, 5164, 5243, 5790, 5906, 6080, 6104, 6129, 6137, 6138, 6142, 6146, 6147, 6148, 6153, 6169, 6177, 6165, 6186, 6191, 6202, 6205, 6212, 6213, 6220, 6227, 6236, 6254, 6255, 6259, 6305, 6314, 6324, 6325, 6326, 6327, 6329, 6337, 6339, 6341, 6344, 6345, 6351, 6353, 6355, 6356, 6357, 6359, 6360, 6361, 6362, 6364, 6365, 6366, 6367, 6368, 6392, 6394, 6402, నందిగాం, కృష్ణ 1193607000032402, 2650, 2768, 3085, 3280, 3378, 3445, 3465, 4226, 4527, 4542, 5028, 5525, 5674, 6252, 6394, 6411, 6413, 6414, 6420, 6422, 6423, 6429, 6435, 6441, 6446, 6447, 6466, 6475, 6477, 6479, 6489, 6490, 6492, 6512, 6513, 6517, 6530, 6537, 6541, 6547, 6559, 6564, 6592, 6593, 6599, 6610, 6611, 6619, 6633, 6634, 6643, 6644, 6651, 6660, 6674, 6684, 6690, 6714, 6715, 6726, 6736, 6742, 6748, 6752, 6753, 6756, 6769, 6771, 6781, 6784, 6785, 6791, 6793, 6805, 6811, 6815, 6824, 6832, 6833, 6836, 6839, 6847, 6848, 6867, 6868, 6876, 6877, 6880, 6885, 6887, 6889, 6892, 6896, 6897, 6907, 6909, 6910, 6912, 6920, 6921, 6935, 6942, 6947, 6955, 6958, 6967, 6990, 6997, 7003, 7007, 7009, 7018, 7021, 7022, 7026, 7034, 7041, 7044, 7045, 7054, 7064, 7066, 7075, 7076, 7094, సూజీదు 1041507007393338, 8459, 8460, 8529, 8542, 8661, 8707, 8726, 8741, 8747, 8772, 8844, 8852, 8869, 8921, 8923, 8985, 9014, 9075, 9168, 9961, 1041507007401162, 0204, 0205, 0210, 0214, 0218, 0239, 0246, 0256, 0261, 0266, 0275, 0291, 0296, 0319, 0323, 0326, 0333, 0338, 0340, 0344, 0347, 0352, 0354, 0355, 0357, 0361, 0367, 0368, 0370, 0371, 0376, 0383, 0390, 0399, 0400, 0403, 0405, 0406, 0412, 0422, 0424, 0426, 0427, 0428, 0436, 0443, 0451, 0459, 0460, 0461, 0464, 0467, 0470, 0471, 0480, 0481, 0485, 0488, 0492, 0504, 0506, 0509, 0518, 0523, 0527, 0529, 0535, 0540, 0541, 0542, 0544, 0546, ఓల్ 1067907000017681, 8980, 9003, 9217, 9372, 9378, 9829, 9974, 1067907000020612, 0628, 0640, 0650, 0669, 0670, 0692, 0694, 0697, 0698, 0700, 0704, 0712, 0732, 0735, 0738, 0750, 0752, 0755, 0758, 0759, 0761, 0762, 0773, 0776, 0780, 0787, 0788, 0799, 0802, 0818, 0820, 0835, 0837, 0841, 0842, 0844, 0856, 0859, 0860, 0869, 0877, 0884, 0885, 0889, 0891, 0895, 0896, 0914, 0918, 0920, 0923, 0929, 0930, 0941, 0942, 0944, 0949, 0952, 0958, 0961, 0962, పెదపులు 1298207000063325, 8329, 8374, 8391, 8405, 8409, 8425, 8451, 8473, 8474, 8486, 8489, 8490, 8535, 8666, 8669, 8685, 8721, 8732, 9714, 9732, 9750, 9772, 9781, 9793, 9806, 9816, 9819, 9821, 9829, 9835, 9837, 9838, 9851, 9857, 9859, 9867, 9868, 9870, 9875, 9881, 9886, 9889, 9896, 9903, 9909, 9947, 9948, 9949, 9950, 9952, ఎంజాలుండ్ 1014507007385153, 6370, 6503, 6510, 6705, 6717, 6836, 6867, 6901, 6968, 7112, 7298, 7428, 8137, 8146, 8148, 8155, 8157, 8159, 8160, 8166, 8171, 8173, 8177, 8179, 8180, 8183, 8187, 8193, 8194, 8195, 8198, 8199, 8201, 8209, 8210, 8211, 8215, 8216, 8217, 8224, 8227, 8228, 8230, 8233, 8243, 8244, 8246, 8247, 8248, 8252, 8258, 8263, 8264, 8272, 8277, 8278, 8280, 8283, 8296, 8301, 8306, 8308, 8310, 8319, 8324, 8330, 8334, 8345, 8348, 8351, 8354, 8355, 8363, 8364, 8365, 8369, 8380, 8384, 8388, 8389, 8406, 8408, 8409, 8410, 8411, 8414, 8416, 8431, 8434, 8439, 8444, 8454, 8471, 8476, 8478, 8481, 8485, 8494, 8497, 8512, ఎదుపు సెంటర్ 1112207000027459, 7461, 7467, 7468, 7469, 7539, 7571, 7592, 7602, 7653, 7679, 7684, 7870, 7893, 7897, 7909, 7919, 7937, 7947, 7949, 8034, 8039, 8073, 8082, 8089, 8090, 8108, 8119, 8120, 8148, 8151, 8152, 8176, 8187, 8201, 8295, 8297, 8302, 8310, 8314, 8371, 8385, 8412, 8418, 8443, 8466, 8490, 8500, 8530, 8559, 8563, 8564, 8567, 8584, 9390, 9712, 9783, 9832, 9851, 9865, 9871, 9884, 9961, 9982, 9983, 9990, 1112207000030047, 0048, 0049, 0053, 0054, 0063, 0064, 0065, 0066, 0069, 0082, 0086, 0096, 0090, 0097, 0100, 0103, 0107, 0111, 0122, 0123, 0124, 0129, 0130, 0133, 0135, 0136, 0145, 0147, 0159, 0171, 0179, 0202, 0205, 0211, 0217, 0233, 0239, 0240, 0273, 0286, 0289, 0297, 0308, 0320, 0322, 0326, 0330, 0332, 0340, 0349, 0350, 0363, 0368, 0369, 0371, 0376, 0377, 0380, 0391, 0407, 0417, 0419, 0429, 0435, 0449, 0455, 0465, 0466, 0467, 0468, 0479, 0481, 0488, 0491, 0492, 0496, 0497, 0506, 0507, 0508, 0510, 0520, 0523, 0524, 0525, 0534, 0538, 0540, 0546, 0547, 0552, 0553, 0556, 0565, 0574, 0576, పెదప 1172507000018308, 8455, 8545, 8549, 8573, 8574, 8750, 8752, 8756, 8757, 8765, 8801, 8816, 8873, 8891, 8894, 8895, 8911, 9000, 9013, 9230, 9257, 9267, 9268, 9979, 1172507000020123, 0213, 0219, 0222, 0230, 0233, 0235, 0237, 0245, 0247, 0249, 0255, 0256, 0261, 0266, 0268, 0273, 0286, 0287, 0293, 0906, 0914, 0919, 0920, 0947, 0948, 0953, 0957, 0970, 0974, 0994, 0995, 0404, 0408, 0414, 0415, 0416, 0417, 0422, 0427, 0434, 0438, 0445, 0461, 0469, 0491, 0497, 0500, 0501, 0524, 0533, 0539, 0547, 0552, చుప్పా సోలంకి సెంటరు, విజయవాడ 1175907000018602, 1175907000020047, 0057, 0101, 0102, 0120, 0170, 0258, 0350, 0421, 0495, 0791, 0905, 0960, 0992, 1030, 1035, 1845, 2071, 2075, 2102, 2113, 2134, 2135, 2140, 2148, 2152, 2154, 2155, 2156, 2171, 2183, 2201, 2214, 2218, 2233, 2234, 2238, 2241, 2242, 2246, 2253, 2255, 2259, 2262, 2265, 2281, 2282, 2298, 2299, 2302, 2309, 2311, 2328, 2331, 2359, 2366, 2373, 2376, 2391, 2401, 2403, 2410, 2413, 2418, 2420, 2424, 2430, 2440, 2441, 2443, 2444, 2451, 2452, 2456, 2470, 2474, 2477, 2478, 2482, 2484, 2494, 2499, 2501, 2526, 2532, 2540, 2545, 2546, 2548, 2549, 2550, 2564, 2555, 2560, 1175907300001170, 0179, దావరంపాడు సెంటర్ 1145007000031056, 1607, 1639, 1640, 1641, 1738, 1881, 1956, 2076, 2077, 2078, 2143, 2267, 2378, 2475, 2571, 2791, 3004, 3521, 3866, 4178, 4227, 4244, 4394, 4395, 4441, 4456, 4460, 4461, 4491, 4497, 4569, 4574, 4607, 4608, 4609, 4611, 4616, 4618, 4620, 4622, 4625, 4626, 4627, 4629, 4630, 4631, 4636, 4645, 4646, 4648, 4661, 4666, 4675, 4685, 4692, 4696, 4699, 4708, 4710, 4711, 4715, 4721, 4722, 4723, 4724, 4743, 4744, 4745, 4747, 4749, 4750, 4751, 4761, 4762, 4773, 4774, 4776, 4778, 4782, 4785, 4795, 4801, 4808, 4821, 4827, 4829, 4838, 4842, 4844, 4845, 4862, 4866, 4869, 4870, 4872, 4873, 4875, 4886, 4887, 4892, 4900, 4901, 4909, 4916, 4926, 4930, 4932, 4942, 4950, 4961, 4963



పోలవరంపై నేరుగా రంగంలోకి కేంద్రం!

(మొదటిపేజీ తరువాయి)

రిలీజ్ చేయనున్నట్లు చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు ఈ నెల 22న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రితో కలిసి వస్తారని చెప్పారు. గడ్కరీతో పాటు నూతన సెక్రటరీ యూపి సింగ్, సిఇవో హల్దార్ , మెంబర్ సెక్రటరీ ఆర్‌కె.గుప్తాతో కలిసి వస్తారని చెప్పారు. పోలవరం పనులుమేగవంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కాంట్రాక్టర్ల బిల్లులు, పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఇఎన్‌సి, సిఇవో, మెంబర్ సెక్రటరీలతో కూడిన త్రీమెన్ కమిటీ వేస్తున్నట్లు చెప్పారు. ఈ కమిటీ పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. భూసేకరణ, పునరావాస బిల్లులు త్వరితగతిన పెండింగ్ బిల్లులను వారం రోజుల్లో విడుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రితో మాట్లాడతామన్నారు. కాఫర్ డ్యామ్ డిజైన్ సూచనలు, డ్రాయింగ్స్ పై రెండు వారాల్లో పూర్తి చేయాలని ఆదేశించారని తెలిపిఆరు. 2018కల్లా గ్రావిటీతో నీళ్లుఇవ్వాలన్న చంద్రబాబు మహాసంకల్పాన్ని నెరవేరుస్తామన్నారు. ఈ సమావేశంలోనే నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రితో 15 నిమిషాల పాటు వివరంగా మాట్లాడామని తెలిపారు. అప్పర్ కాపర్ డ్యాం పై అలసత్వం వహించొద్దనిచెప్పారన్నారు. ఈనెల 7నరాజమండ్రిలో సమీక్ష జరిపి, 8వ తేదీన పోలవరం ప్రాజెక్టు స్థలాన్ని ఎన్‌హెచ్‌పిసి సభ్యులు సందర్శిస్తారని తెలిపారు. అనంతరం కమిటీ డ్యాం డిజైన్ రివ్యూ కమిటీతో చర్చిస్తుం దన్నారు. త్వరితగతిన అప్పర్ కాపర్ డ్యాంపై ఓ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారన్నారు. పోలవరం అథారిటీ ప్రాజెక్టు ఆఫీసును రాజమండ్రికి తరలించాలని ఆదేశాలిచ్చారని చెప్పారు.

గడ్కరీ,సీఎం జాయింట్ మీటింగ్

పెండింగ్ అంశాలపై నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడిగా సమావేశమై నిర్ణయాలు తీసుకుంటారని చెప్పారు. స్పిల్ వే పనులకు కొత్త టెండర్లు పిలవాలన్న నిర్ణయంపై ఉమ్మడిగా సమావేశమై చర్చించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. పనులను వేగవంతం చేసేందుకే తాము కొత్త టెండర్లు ఆహ్వానించామని ఓ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ఆర్ అండ్ ఆర్ బిల్లులు పంపమన్నారు...

పోలవరంలో పనులేవీ ఆగలేదని రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి దేవినేని ఉమ స్పష్టం చేశారు. ఏ పనులు కూడా ఆపలేదని తెలిపారు. పునరావాసానికి సంబంధించిన బిల్లులను వారంలో క్లియర్ చేస్తామని గడ్కరీ హామీ ఇచ్చారన్నారు. ఈ మేరకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి బిల్లులు పంపాలని రెసిడెంట్ కమిషనర్‌ను కోరామమన్నారు. పునరావాస ప్యాకేజీలో 3200 కోట్లరూపాయలకు గాను రూ. 318 కోట్ల ఇచ్చారని తెలిపారు. మిగిలిన మొత్తాన్ని త్వరలోనే విడుదల చేస్తామని చెప్పారు.

ఏడుమండలాలను కాంగ్రెస్ గాలికొదిలేసింది...

ఏడుమండలాలను కాంగ్రెస్ గాలికివదిలేసిందని కనీసం ఆర్డినెన్స్‌ను తీసుకురాలేకపోయిందని దేవినేని ఉమ, కాంగ్రెస్ నేతలపై విమర్శలు గుప్పించారు. పోలవరం గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. ప్రధానమంత్రి మోడీ, గడ్కరీ, సీఎం చంద్రబాబు 2018 కల్లా పోలవరం పూర్తి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నారని చెప్పారు. 2018 డిసెంబర్‌కల్లా గ్రావిటీతో నీళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. సోమవారాన్ని పోలవరంగా మార్చి వర్చువల్ పరిశీలన చేసి52 శాతం పూర్తి చేశామని చెప్పారు. 2004-14 మధ్య కాంగ్రెస్ పాలనలో డ్యాం సైట్‌లో ఏడు గ్రామాలు ఖాళీ చేయించలేకపోయారని ఎద్దేవా చేశారు. కాలువల్లో మట్టి తీయడం తప్ప కాంగ్రెస్ ఏమి చేయలేదన్నారు. కాలువల్లో నిర్మాణాలు చేసి పట్టిసీమ, పురుషోత్తమపట్నం నుంచి రైతులకు నీళ్లు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా 2018 కల్లా గ్రావిటీతో నీళ్లు ఇస్తామని చెప్పారు. పట్టిసీమను వట్టిసీమ అని ప్రతిపక్షాలు అభివర్ణించారని, పట్టి సీమతో వరుసగా 280 కోట్ల పంటలు, 8వేల పంటలు, 10వేల కోట్ల రూపాయల విలువైన పంటలను కాపాడామని చెప్పారు. చంద్రబాబు పక్షా న కేంద్రప్రభుత్వం ఉందని కాంగ్రెస్ నేతలకు తెగేసి చెప్పారని తెలిపారు. కేంద్రప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం ఉమ్మడిగా పోలవరం పూర్తిచేస్తామని చెప్పారన్నారు.



గడ్కరీకి బాబు ఫోన్

- రూ.2,800 కోట్లు ఖర్చుపెట్టాం, వెంటనే ఇవ్వమని వినతి
- త్వరలో నిర్ణయిస్తామన్న గడ్కరీ
- రూ.381 కోట్లు విడుదలకు ఉత్తర్వులు ఇచ్చాం
- పూర్తిగా సహకరిస్తామన్న కేంద్రమంత్రి

అమరావతి,ఆంధ్రప్రభ: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పునరావాసం కోసం రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకూ ఖర్చు చేసిన రూ. 2,800 కోట్లు రాష్ట్రానికి తిరిగి చెల్లించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్ర జలవనరుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు అంశంపై ఇటీవల జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం జలవనరుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీకి దక్షిణ కొరియాలోని బూసన్ నగరం నుండి ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులతో గడ్కరీ ఢిల్లీలో మంగళవారం సమావేశాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసినదే. ఈ విషయమై గడ్కరీతో ముఖ్యమంత్రి తన కొరియా పర్యటనకు ముందు సంప్రదించడానికి ప్రయత్నించగా కేంద్రమంత్రి లండన్‌లో ఉండటంతో వీలు పడలేదు. ఈ నేపథ్యంలో మంగళవారం కొరియా నుండి ఫోన్ చేసిన ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి గడ్కరీ పోలవరం ప్రాజెక్టు విషయంలో తప్పకుండా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టును 2019 నాటికి పూర్తిచేసేలా తమ సహాయ సహకారాలు ఉంటాయనీ, ఈ విషయంలో ఎటువంటి సందేహాలకు తావు లేదని గడ్కరీ తెలిపారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం తనను కొంత మంది కాంగ్రెస్ నాయకులు పోలవరం విషయమై కలిసారని, వారితో కూడా ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పానని కేంద్ర మంత్రి తెలియజేశారు. ఈ ప్రాజెక్టుకు రూ.381 కోట్లు విడుదలచేయడానికి ఉత్తర్వులు ఇచ్చామని గడ్కరీ ముఖ్యమంత్రికి వివరించారు. పునరావాసం కోసం రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసిన మొత్తంపై కూడా త్వరలోనే కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి తెలిపారు.

విదేశీ యువతీ, యువకులతో

మంత్రి లోకేష్ సమావేశం

- నోవ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఏపీకి 40 మంది
- విజయవాడ, రాజమండ్రి, విశాఖలో పర్యటించనున్న బృందం



అమరావతి,ఆంధ్రప్రభ: కేంద్ర ప్రభుత్వ నోవ్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా మలేషియా, సౌత్ ఆఫ్రికాతో సహా 9దేశాలనుండి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన 40మంది భారత దేశ మూలాలు కలిగిన యువతీ, యువకులను మంగళవారం సచివాలయంలో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి యువతి, యువకులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానం చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర విభజన తర్వాత ఎదుర్కొన్న సమస్యలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, పారిశ్రామిక రంగం సింగిల్ విండో ద్వారా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, రియల్ టైం గవర్నెన్స్ ఫైబర్ గ్రిడ్ తదితర అంశాల గురించి బృందానికి వివరించారు. అనంతరం రియల్ టైం గవర్నెన్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ని విదేశీ విద్యార్థుల బృందం సందర్శించింది. నోవ్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్టణాల్లో ఈబృందం పర్యటించనుంది.

ప్రజలనుండి వినతులు స్వీకరించిన మంత్రి

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి తనని కలవడానికి వచ్చిన ప్రజలను సచివాలయంలోని తన చాంబర్‌లో కలిసిన మంత్రి లోకేష్ కలిశారు. వారి నుండి వినతులు స్వీకరించి సంబధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

ఆత్మహత్య రహిత రాష్ట్రంగా ఏపీ

- విద్యార్థులకోసం ప్రత్యేక పాలసీ రూపొందించే యోచనలో సర్కారు

అమరావతి,ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ప్రధాన సమస్యగా పరిణమించిన విద్యార్థుల ఆత్మహత్యలకు సంబంధించి ఒక విధానాన్ని రూపొందించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. ఇటీవలి కాలంలో రాష్ట్రాన్ని కుదిపేస్తున్న ఈ అంశంపై సర్కారుపరంగా నివేదికను తయారు చేసి త్వరలోనే ఆయా విద్యా సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయనుంది. ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా ఎ.పీని దేశ చిత్రపటంలో నిలిపేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ మేరకు అధికారయంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న ఆత్మహత్యల రేటు ప్రభుత్వాలను ఆందోళనకు గురిచేస్తోంది.ఇలాంటి సంఘటనల సందర్భంలో విద్యా సంస్థల పాత్ర వున్న చోట వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్కారు సంకల్పించింది. అదే విధంగా రాష్ట్రంలోనూ విద్యారంగంలో కట్ థ్రోట్ కాంపిటిషన్ పేరుతో సాగుతున్న విధానానికి అడ్డుకట్ట వేయాలనేది ప్రభుత్వలక్ష్యంగా మారింది. మానసికఒత్తిడిని జయించే మార్గాలను విద్యార్థులకు అధ్యాపకులు, విద్యా సంస్థలు, మానసిక వైద్యులు, ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, మీడియా సంస్థలు బోధించే విధంగా చర్యలు తీసుకోవాలనే అభిప్రాయంతో రాష్ట్ర ప్రభుత్వం వుంది. మానసిక ఒత్తిడికి ధైర్యం చెప్పేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఆత్మహత్యలపై అవగాహన కల్పించడం కూడా కొత్త పాలసీలో భాగంగా భావిస్తున్నారు. క్రీడలకు ఇతోధికమైన ప్రాధాన్యం కల్పించాలని, సెలవులు, స్టడీ అవర్స్ విషయంలో ప్రభుత్వ నిబంధనలను పాటించడం ఒత్తిడిని జయించే విధంగా తల్లిదండ్రులు ధైర్యం చెప్పడాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని ప్రభుత్వంనిర్ణయించింది. దేశంలోని అన్ని రాష్ట్రాలలో, కార్పోరేట్ విద్యా సంస్థలలో ఆత్మహత్యలు జరుగడం పరిపాటిగా మారింది. అయితే రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆత్మహత్యలు రేటు తగ్గినప్పటికీ, మరిన్ని నివారణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రపంచం గ్లోబల్ విలేజ్ అయిన నేపథ్యంలో అన్ని రంగాలలో పోటీతత్వం పెరిగిందనే అభిప్రాయం వుంది. కాగా 2016లో ఆంధ్రప్రదేశ్‌లో 136 మంది ఆత్మహత్య చేసుకున్నారు. గత నవంబర్ 27వ తేదీ నాటికి 110 వరకు తగ్గింది. వీరిలో వివిధ విద్యా సంస్థలకు చెందినవారు వున్నారు. ఫెయిల్ కావడం, పరీక్షలంటే భయం చెందడం, మంచి మార్కులు రాలేదనే కారణంగా 61 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అదే విధంగా ఆరోగ్య కారణాలతో 15 మంది, ప్రేమ విఫలమై 13 మంది, బైక్, సెల్‌ఫోన్ కొనివ్వలేదనే కారణంగా తల్లిదండ్రులు, అధ్యాపకులపై కోపంతో 21 మంది ఆత్మహత్యకు పాల్పడ్డారు. కాగా దక్షిణాది రాష్ట్రాలన్నింటిలోనూ ఆంధ్ర ప్రదేశ్‌లోనే తక్కువే అయినప్పటికీ, పూర్తిగా నివారించడమే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని సంకల్పించారు. సర్కారు గణాంక వివరాల ప్రకారమే శ్రీకాకుళం జిల్లాలో 6 గురు విద్యార్థులు మృతి చెందారు. అదే విధంగా విజయనగరంలో ఒక్కరు, విశాఖపట్నం అర్బన్‌లో 9, రూరల్‌లో 4, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఒకరు చొప్పున, కృష్ణాలో 4, విజయవాడలో 2, గుంటూరులో 3, ప్రకాశంలో 2, చిత్తూరులో 11, కడపలో 11, అనంతపురంలో 38, కర్నూలులో 17 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరిలో విద్యార్థులు 44 మంది, విద్యార్థినులు 66 మంది వున్నారు. 15 సంవత్సరాలకు లోపు వారు 33 మంది, పైబడినవారు 77 మంది వున్నారు.

నేటి నుంచి జనంలోకి జనసేనాని!



(మొదటిపేజీ తరువాయి)

చేరుకుంటారు. అక్కడి నుంచి ఊరేగింపుగా విశాఖ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయం వద్దకు చేరుకుంటారు. ఆత్మహత్య చేసుకున్న వెంకటేశ్ తల్లిదండ్రులను పరామర్శిస్తారు. అక్కడే డీసీఐ ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరం వద్దకు వెళ్ళి ఉద్యోగులతో చర్చిస్తారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతారు. సాయంత్రం విశాఖ వేదికగా ఏర్పాటు చేసిన జన సైనికుల సమావేశంలో పాల్గొంటారు. 7న ఉదయం రాజమండ్రికి చేరుకుంటారు. స్థానిక కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరుతారు. ప్రాజెక్టును పరిశీలించిన తర్వాత విజయవాడకు చేరుకుంటారు. 8న ఉదయం విజయవాడలోని ఫాతిమా మెడికల్ కళాశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశమవుతారు. కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు అధ్యాపకులతోనూ పవన్ సమావేశమవుతారు. అనంతరం స్థానికంగా జరిగే జన సైనికుల సమావేశంలో పాల్గొంటారు. 9వ తేదీ ఉదయం మంగళగిరిలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలిస్తారు. అక్కడి నుంచి ఒంగోలు బయలుదేరి వెళతారు. కృష్ణా నది పడవ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శిస్తారు. ఆపై హైదరాబాద్‌కి పయనం.

బలిదానాలు బాధాకరం

తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థుల బలిదానాలు బాధాకరమని పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తంచేశారు. విజయనగరం, ఉస్మానియా యూనివర్సిటీల్లో ఆత్మహత్యలకు పాల్పడిన వెంకటేశ్, మురళీ కుటుంబాలను పరామర్శిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు, రాజకీయ పక్షాలు యువతలో ఆసక్తిని రేకెత్తించి చేతులెత్తేయడం బాధాకరమన్నారు. వాగ్దానాలు అమలు చేయకుంటే తలెత్తే దుష్పరిణామాలకు ఈ ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యలే నిదర్శనమని పవన్ పేర్కొన్నారు.

అంబేద్కర్‌కు నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 61వ వర్ధంతి సందర్భంగా పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. ఆయన ఆశలు, ఆశయాల సాధన దిశగా జనసేన ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అంబేద్కర్ బతికి ఉంటే రాజ్యాంగంలో ఒక అధ్యయనాన్ని యువత భవిష్యత్తు కోసం రాసి ఉండేవారని ఆయన అన్నారు.

సభ్యుల అనర్హతను 3 నెలల్లో తేల్చాలి: ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ: రాజకీయ ఫిరాయింపులను నివారించే నిమిత్తం చట్టసభ సభ్యుని అనర్హతను ప్రిసైడింగ్ అధికారి మూడు నెలల్లోగా నిర్ణయించాలని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సూచించారు. జేడీ(యూ) తిరుగుబాటు ఎంపీలు శరద్‌యాదవ్, అలీ అన్వర్ అన్సారీలను రాజ్యసభ నుంచి అనర్హులను చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులో ఆయన పై విధంగా పేర్కొన్నారు. రాజ్యసభ ఛైర్మన్ పదవీ బాధ్యతలను నిర్వహిస్తున్న వెంకయ్య నాయుడు ఈ మేరకు ఒక అభ్యర్థన దాఖలు కావడంతో జేడీ(యూ) తిరుగుబాటు ఎంపీలను సభాహక్కుల సంఘానికి సిఫార్సు చేయకుండానే అనర్హులను చేశారు.

ఒక చట్టసభ సభ్యుని సభలో కూర్చోనివ్వాలా వద్దా అనే అంశంపై వచ్చిన పిటిషన్లను అపరిష్కృతంగా ఉంచరాదని ఉపరాష్ట్రపతి అన్నారు. ప్రిసైడింగ్ అధికారి దానిని సాగదీయరాదని ఆయన అన్నా రు. అలా చేయడం వలన ఫిరాయింపు నిరోధక చట్టం తాలూకు పరమార్థం దెబ్బతింటుందని రాజ్యసభ ఛైర్మన్ తన ఉత్తర్వులో పేర్కొన్నారు.



వాయుగండం

(మొదటిపేజీ తరువాయి)

ముందస్తుగా హెచ్చరించారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయ అదనపు కార్యదర్శి రాజమౌళి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అండమాన్ సమీపాన ఏర్పడిన ఉపరితల ఆవర్తనం వాయుగుండంగా మారనున్న నేపథ్యంలో ఈనెల 7న తమిళనాడు, పుదుచ్చేరిలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. బంగాళాఖాతంలో అండమాన్ సమీపాన ఏర్పడిన అల్పపీడనం ఉపరితల ఆవర్తనంగా మారి దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో ఉత్తర సుమిత్ర దీపం వరకు కేంద్రీకృతమై ఉంది. ఇది వాయుగుండంగా మారి తమిళనాడు, దక్షిణ ఆంధ్రా, కోస్తా జిల్లాలు వైపు కదలనుందని చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ పరిశోధన కేంద్రం తెలియజేసింది. దీంతో సముద్రం అల్లకల్లోలంగా మారనుందని కాబట్టి తమిళనాడు పుదిచ్చేరిలో మత్స్యకారులు మంగళ వారం రాత్రి నుంచి సముద్రంలో ేనికి వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.

రైల్వేజోన్ దక్కేనా?!

(మొదటిపేజీ తరువాయి)

సమస్య క్లిష్టమైనదిగా పరిణమించింది. ఒడిశా లాబీయింగ్ బలంగా వున్న నేపథ్యంలోనే సమస్య ఒక కొలిక్కి రావడంలో జాప్యం జరుగుతున్నదనే విమర్శలున్నాయి. ఒడిశా ప్రభుత్వం రైల్వే జోన్‌కు సంబంధించి చేస్తున్న ఒత్తిడిని కేంద్రం వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎదుర్కొనడంలో వైఫల్యం చెందడం కూడా జాప్యానికి కారణమనే అభిప్రాయం లేకపోలేదు. వాల్తేరు డివిజన్ వ్యవహారం చిక్కుముడిగా మారిన నేపథ్యంలోనే జోన్ ఏర్పాటులో ఆలస్యమవుతోందని భావిస్తున్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఈ డిమాండ్ అధికంగా వినవస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, విజయవాడ, వాల్తేరు, గుంతకల్లు డివిజన్లు వున్నాయి. రాష్ట్రం ఒక యూనిట్‌గా విశాఖ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయాలనే డిమాండ్ గత మూడు దశాబ్దాలుగా వున్నప్పటికీ, రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అంశాన్ని ప్రాధాన్యతా ప్రాదికన సాధించాలని నిర్ణయించింది. ఫలితంగానే మూడున్నరేళ్ళుగా గట్టి ప్రయత్నాలు చేస్తోంది. జోన్‌కు సంబంధించి ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు. పాలకపక్షమైన తెలుగుదేశం, ప్రధాన ప్రతిపక్ష పార్టీ వైఎస్సార్‌సీపీ, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, ఉభయ కమ్యునిస్టు పార్టీలు అన్నీ ఒక్కటయ్యాయి. కేంద్రంపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోవడంతో, పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమవుతున్న తరుణంలో మళ్ళీ చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత సమావేశాలలోనే దీనికి సంబంధించి స్పష్టత రావడంలో కృషి చేయాలని టీడీపీ ఎం.పీలు నిర్ణయించారు. కాగా ఒడిశాకు చెందిన రాజకీయ పార్టీలు మాత్రం రైల్వే జోన్ ఏర్పాటుకు విముఖంగా వుండటం చెప్పుకోదగ్గ పరిణామంగా మారింది. బీజేడీతో పాటు బీజేపీ, కాంగ్రెస్‌లు కూడా పార్టీలకు అతీతంగా రైల్వే జోన్‌కు వ్యతిరేకిస్తూ సంఘటితమయ్యాయి.

అటకెక్కిన కమిటీ రిపోర్టు

కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఆరు నెలలలోగా విశాఖ ప్రధాన కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు కావాల్సి వుంది. ఆ క్రమంలోనే రైల్వే మంత్రిత్వ శాఖ ఒక హైలెవల్ కమిటీని 2015లోనే ఏర్పాటు చేసింది. రెండేళ్ళు గడిచినా దీనికి సంబంధించిన నివేదిక అందకపోవడంతో సమస్య పరిష్కారం కాకుండా పోతోంది. విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని, వాల్తేరు, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు డివిజన్లను కలపాలని ప్రతిపాదించడం జరిగింది. ప్రస్తుతం వాల్తేరు డివిజన్ భువనేశ్వర్ కేంద్రంగా పనిచేస్తున్న ఈస్ట్‌కోస్ట్‌రైల్వే పరిధిలో వుంది. అదే విధంగా విజయవాడ, గుంతకల్లు, గుంటూరు డివిజన్లు సికింద్రాబాద్ కేంద్రంగా వున్న దక్షిణ మధ్య రైల్వే పరిధిలో వున్నాయి. రాష్ట్ర విభజన అనంతరం కూడా ప్రత్యేకించి ఉత్తరాంధ్ర ప్రజలు సికింద్రాబాద్ లేదా, ఒడిశాలోని బరంపురం వెళ్ళాల్సి వస్తోందని పార్లమెంట్ సభ్యులు పలుమార్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం శూన్యం.

పెరిగిన కేసులు

కాగా కొన్ని సంవత్సరాలుగా ఈ వివాదం రగులుతున్న నేపథ్యంలో రైల్వే, ప్రభుత్వ పోలీసులకు సవాల్‌గా మారింది. 2015లో రైల్వేప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు 51,076 కేసులను, 2016లో 69,689 కేసులను నమోదు చేశారు. నిబంధలన అతిక్రమణ, చైన్ పుల్లింగ్, రూఫ్ టాప్, ఫుట్‌బోర్డు, టికెట్ ఫ్రాడ్, ధూమపానం, సీట్స్ కార్నర్ వంటి నేరాలు అధికమయ్యాయి. కొన్ని సందర్భాలలో భువనేశ్వర్ వెళ్ళిన ఆంధ్రా ప్రజలు మళ్ళీ విశాఖపట్నం వైపు రావాలంటే తరచుగా ఘర్షణ వాతావరణం నెలకొనడం నిత్యకృత్యంగా మారింది. అదే విధంగా గవర్నమెంట్ రైల్వే పోలీసుల పరిధిలోనూ నేరాల సంఖ్య పెరిగింది. శాంతి భద్రతలను బాధ్యత వహించే జిఆర్‌పి పోలీసులు గత సంవత్సరం 1,817 కేసులను నమోదు చేయడం విశేషంగా పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రతి సంవత్సరం వాల్తేరుడివిజన్ పరిధిలో కేసుల సంఖ్య పెరుగుతూ వస్తోందని రైల్వే అధికారి ఒకరు తెలియజేశారు.



ప్రైవేట్ బిల్లుకు ఓకే

- లోక్‌సభ సెక్రటేరియట్ అంగీకారం

తెలుగుదేశం ఎం.పీలు పలువురు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడిపెంచేందుకు తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించారు. ఇటీవలే అనకాపల్లి ఎం.పీ ముత్తంశెట్టి శ్రీనివాసరావునాలుగుడివిజన్లుకలిపి విభజనచట్టం ప్రకారం విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా కోరారు. అదే విధంగా శ్రీకాకుళం ఎం.పీకి రాంమోహన్ నాయుడు ఏకంగా ప్రైవేటు బిల్లు పెట్టేందుకు ఉపక్రమించారు. ప్రైవేటు బిల్లుకు లోక్‌సభ సెక్రెటేరియట్ అంగీకరించింది. ప్రైవేటు బిల్లుకు ఆయన అనుమతి కోరడంతో సానుకూల స్పందన లభించింది. కాగా ప్రైవేటు బిల్లు ఆమోదం పొందితే మూడు నెలల కాలంలో రైల్వే జోన్ ఏర్పాటయ్యే అవకాశాలున్నాయి. పార్టీలకు అతీతంగా ఎం.పీలు శీతాకాల సమావేశాలలోనే చిరకాల డిమాండ్‌ను సాధించడానికి కలిసి రావాలని రాంమోహన్ నాయుడు కోరారు.

ఓఖీ విలయం... 39 మంది దుర్మరణం

- 167 మంది మత్స్యకారుల గల్లంతు
- నెమ్మదిస్తున్న తుపాను
- గుజరాత్‌కు ముప్పులేదు
- కేంద్ర హోమ్‌శాఖ వెల్లడి



న్యూఢిల్లీ: ఓఖీ తుపాను తమిళనాడు, కేరళ తీరాలను తాకడంతో 39 మంది మరణించగా 167 మంది మత్స్యకారులు గల్లంతు అయ్యారని కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ సోమవారం తెలిపారు. అంతేకాక 809 మంది మహారాష్ట్ర నుంచి కొట్టుకుపోయారని చెప్పారు. తుపాను నెమ్మదిస్తున్నదని, మరో నాలుగు రోజుల్లో ఎన్నికలు జరుగనున్న గుజరాత్‌పై ఎలాంటి ప్రభావం చూపదని తెలిపారు. ఇప్పటివరకైతే తమిళనాడులో 10 మంది కేరళలో 29 మంది మరణించారు. గల్లంతైన వారి సంఖ్యకు సంబంధించిన సమాచారం కచ్చితంగా తెలియరాలేదని, అదే సమయంలో తమిళనాడులో 74 మంది, కేరళలో 93 మంది మత్స్యకారుల ఆచూకీ ఇప్పటివరకు తెలియలేదని జిందాల్ విలేకరులతో అన్నారు.

సముద్రంలో మొత్తంగా 556 మంది మత్స్య కారులను సహాయక బృందాలు రక్షించాయని తెలిపారు. లక్షద్వీప్‌లో దేశ,విదేశీ పర్యాటకులను కలుపుకొని మొత్తంగా 33 మంది పర్యాటకులు సురక్షితంగా ఉన్నారు. 250 మంది మత్స్యకారులు సురక్షితంగా దీవులకు చేరుకున్నారు. నావిక, తీర ప్రాంత గస్తీ బృందాలు చెరి ఎనిమిది మంది నావికులతో కూడిన రెండు వాణిజ్య నౌకలను రక్షించి లక్షద్వీప్‌కు చేర్చారని జిందాల్ తెలిపారు.

ఆంధ్రప్రభ

దక్షిణ మధ్య రైల్వే - ఐబీఎస్ మధ్య

సామర్థ్య వృద్ధి - పరిశోధనలకై ఎంఓయూ



హైదరాబాద్, ఆంధ్రప్రభ : దక్షిణ మధ్య రైల్వే - ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐబిఎస్)సంస్థలు సామర్థ్య వృద్ధి - పరిశోధనలకై సంయుక్తంగా సహకరించుకోవాలని భావించాయి. ఈ మేరకు అవగాహన పత్రం పై సంతకాలు చేశాయి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్, బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజేంద్ర శ్రీవాత్సవలు రైల్ నిలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అవగాహన పత్రాలపైన సంతకాలు చేశారు. అంతకంటే ముందు బిజినెస్ స్కూల్ డీన్, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఎన్.వి.రమణారెడ్డి అవగాహన పత్రాలపైన సంతకాలు చేశారు. అవగాహన పత్రంలోని ముఖ్యాంశాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

1. నాయకత్వం, వ్యూహాత్మక నిర్వహణ, సంప్రదింపుల నైపుణ్యం, మార్పు నిర్వహణ మొదలైన రైల్వే అధికారులకు క్లిష్టతరమైన విషయాల్లో బిజినెస్ స్కూల్ బోధకుల ఉపన్యాసాలకు ఆహ్వానించడం.

2. నిర్వహణ పనితీరు, వ్యూహాత్మక నిర్వహణ, మార్పు నిర్వహణ వంటి విషయాల్లోనే గాక మౌళిక సదుపాయాలు ప్రాజెక్టు మేనేజ్‌మెంట్, వినియోగదారులతో సంబంధాలు, కార్యనిర్వహణ, రెవెన్యూ మేనేజ్‌మెంట్, నూతన అవిష్కరణలు వంటి అనేక విషయాల్లో విషయ పరిజ్ఞానంపై దక్షిణ మధ్య రైల్వే అధికారులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా తాజా జమాచారాజ్ఞులుగా తీర్చిదిద్దడానికి వర్కుషానులు చేపట్టడం.

3. రైల్వే సంస్థ నైపుణ్యం, సేవలపై ప్రభావం చూపే బ్రాండ్ క్యాపిటలైజేషన్, వినియోగదారుల సంతృప్తి, కార్యనిర్వాహక సామర్థ్యం, వ్యాపారంలో నవ్యత మొదలైన విషయాల్లో రెండు సంస్థలు కలిసి పరిశోధన చేయడానికి అంగీకారం.

ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్ మాట్లాడారు. ఐఎస్‌బి - దక్షిణ మధ్య రైల్వే మధ్య కుదిరిన ఈ ఒప్పందం నిర్ణయాధికారుల కార్యనిర్వహణ, కార్యాచరణ నైపుణ్యాలలో అభివృద్ధి కోసం ప్రస్తుత మార్కెట్ సవాళ్లను అధిగమించే దశలో గొప్ప అంకురార్పణ అని అభివర్ణించారు. ఈ మధ్య కాలంలోనే దక్షిణ మధ్య రైల్వే జాతీయ స్థాయిలో ఐదు కార్యాచరణ సామర్థ్య షీల్డులను సాధించిందని గుర్తు చేశారు. రైల్వే ఉద్యోగుల అంకితభావం, పని సంస్కృతి, ఐక్యతా స్ఫూర్తిని ప్రశంసించారు. ప్రొఫెసర్ రాజేంద్ర శ్రీవాస్తవ మాట్లాడుతూ, పరిశోధన, కార్యనిర్వహన సామర్థ్యం అనే ఈ రెండు సంస్థ నిర్మాణంలో బహుముఖ ఆలోచనలకు కీలకమన్నారు. చరిత్రలోని సంఘటనలతో సమకాలీన సమస్యలకు గల సారూప్యతను వివరిస్తూ ఆయన మహాత్మాగాంధీ, అబ్దుల్ కలామ్‌లతో సత్యా నాదెళ్ల, బిల్‌గేట్స్‌లను పోల్చారు. ఇతరులకు ప్రేరణ ఇవ్వడం నాయకత్వ లక్షణమని అన్నారు. విజయం సాధించిన అనేక బిజినెస్ మోడళ్లను పేర్కొంటూ వినియోగదారులతో వ్యాపారం చేసే వారికి పోటీ ఉంటుందని, దానిని కార్యనిర్వాహణాసామర్థ్యంతోనే గెలవగలమన్నారు. వస్తువులను సృష్టించడంలో బ్రాండు ముఖ్యమని, రైల్వే వినియోగదారుల అవసరాలను గుర్తించి తదనుగుణంగా ప్రణాళికలు రచించాలని సూచించారు. కార్యక్రమంలో రైల్వే అధికారులతో పాటు దక్షిణ మధ్య రైల్వే అడిషనల్ జనరల్ మేనేజర్ జాన్ థామస్, ఐఎస్‌బి సంచాలకులు కుమార గురు, సీనియర్ ఆసోసియేట్ డైరెక్టర్ మమతారెడ్డి, సీనియర్ మేనేజర్ సందీప్ పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజాసంబంధాల అధికారి ఎం. ఉమా శంకర్ కుమార్ స్వాగతోపన్యాసం చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు.

రాయలసీమలో అమిత్ షా పర్యటన!

- గుజరాత్ ఎన్నికలు ముగిసిన వెంటనే..
- కడపలో బహిరంగ సభ

అమరావతి, ఆంధ్రప్రభ: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ నెల 14న గుజరాత్ ఎన్నికలు ముగిసిన వెంటనే రాయలసీమలో అమిత్ షా పర్యటించనున్నారు. కడపలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ నేతలు సూచనప్రాయంగా నిర్ణయించినప్పటికీ.. పరిస్థితులను బట్టి ఇతర ప్రాంతానికి మార్చే అవకాశం కూడా లేకపోలేదని చెపుతున్నారు. రాష్ట్ర కమిటీ నియామకం, రాష్ట్రంలో పార్టీ బలోపేతం, వలసల ప్రోత్సహించేందుకు నిర్ణయించిన నేపథ్యంలో అమిత్ షా పర్యటన కీలకం కానుంది. మూడు నెలల కిందటే రాష్ట్ర పర్యటనకు అమిత్ షా రావల్సి ఉన్నప్పటికీ వేర్వేరు కారణాల వలన వాయిదా పడింది. ఈ క్రమంలోనే గుజరాత్ ఎన్నికల అనంతరం రాయలసీమ పర్యటనకు రానున్నట్లు రాష్ట్ర పార్టీ నేతలకు వర్తమానం అందింది. అమిత్ షా పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ ముఖ్యులు రాయలసీమపై దృష్టిసారించి, అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. 2014 ఎన్నికల తర్వాత రాష్ట్రంలో పార్టీ పట్ల అనేకమంది ఆకర్షితులయ్యారు. పలువురు ముఖ్యులు పార్టీలో చేరడమే కాకుండా కేడర్‌లో జోష్ నింపారు. అమిత్ షా కూడా ఆంధ్రప్రదేశ్‌పై ప్రత్యేక దృష్టిసారించి రాజమహేంద్రవరం, తాడేపల్లిగూడెం, విజయవాడలో పర్యటించారు. అనేక సందర్భాల్లో రాష్ట్రపార్టీ ఇన్‌చార్జి అధ్యక్షుడిగా ఉన్న పార్లమెంటు సభ్యుడు డాక్టర్ కంభంపాటి హరిబాబును మార్చి పూర్తిస్థాయి అధ్యక్షుడు, కమిటీని నియమిస్తారనే ప్రచారం జరిగినా అధిష్ఠానం మాత్రం దీనిపై పెద్దగా దృష్టిసారించలేదు. ఇదే సమయంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా ఉన్న సిద్ధార్థనాథ్ సింగ్ ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో గెలిచి ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి ఆయన కూడా రాష్ట్ర వ్యవహారాలపై పెద్దగా దృష్టిసారించకపోవడంతో పార్టీ కేడర్‌లో నిస్తేజం అలుముకుంది. ఒక విధంగా పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు కేడర్ నుంచి పెద్దగా స్పందన ఉండటం లేదు. ఇందుకు గత నెల 11న తిరుపతిలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్‌మాధవ్ పాల్గొన్న సభ విజయవంతం కాకపోవడమే నిదర్శనం. కేడర్ నిస్తేజం, ఉన్న కేడర్‌లో వైరుధ్యాలు వెరసి రామ్‌మాధవ్ కార్యక్రమం విజయవంతం కాకపోవడానికి కారణాలుగా పార్టీ నేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమిత్ షా పాల్గొననున్న సభను విజయవంతం చేసేందుకు పార్టీ నేతలు దృష్టిసారించారు. గత నెల 30, ఈ నెల 1న మహారాష్ట్రమంత్రి వినోద్ భావ్డే రాయలసీమలో పర్యటించారు. రామ్‌మాధవ్ పాల్గొన్న కార్యక్రమం వైఫల్యంపై చిత్తూరు జిల్లాలో పర్యటించి ఆయన వివరాలు సేకరించినట్లు తెలిసింది. గత ఆరు రోజులుగా పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి రవీంద్ర రాజు రాయలసీమలో మకాం వేసి నేతలతో సంప్రదింపులు నిర్వహిస్తున్నారు. అమిత్ షా పాల్గొనే కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఆయా నేతలతో సమీక్షిస్తూ కేడర్‌లో ఉత్సాహం నింపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అమిత్ షా పర్యటన విజయవంతం చేసేందుకు నేతలందరితో ఆయన చర్చిస్తున్నారు. అమిత్ షా రాష్ట్ర పర్యటన నేపథ్యంలో పార్టీ పగ్గాలు దక్కించుకునేం దుకు ఆశావహులు మరోసారి తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.



చేరికలకు పచ్చజెండా

రాష్ట్రంలోని ఇతర పార్టీలకు చెందిన నేతలను చేర్చుకునేందుకు బీజేపీ అధిష్ఠానం ఆమోదం తెలిపింది. వైఎస్సార్‌సీపీ, కాంగ్రెస్ పార్టీతోపాటు మిత్రపక్ష తెలుగుదేశం పార్టీ నేతలు వచ్చినా చేర్చుకోవాలంటూ అధిష్ఠానం రాష్ట్ర నేతలకు సలహా ఇచ్చినట్లు తెలిసింది. మరీ ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించినట్లు చెపుతున్నారు. పార్టీలో చేరేందుకు వచ్చే వారు తమ ప్రాధాన్యత, అవకాశాలపై అడిగితే అధిష్ఠానం చూసుకుంటుందనే భరోసా ఇవ్వాలని రాష్ట్ర నేతలకు సూచించారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఓ పేరొందిన వైసీపీ నేత కూడా ఇటీవల బీజేపీ అధిష్ఠానంతో పార్టీలో చేరేందుకు సంప్రదింపులు జరిపారు. స్పష్టమైన హామీ వచ్చిన వెంటనే బీజేపీలో చేరేందుకు ఆయన రంగం సిద్ధం చేసుకుంటున్నారు. వైసీపీ నుంచి బయటకు రావాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీలో చేరడం ఇష్టం లేని నేతలు బీజేపీ అధిష్ఠానంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. బీజేపీ అధిష్ఠానం నుంచి పూర్తి స్థాయి భరోసా వస్తే వేర్వేరు పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయి. అమిత్ షా రాష్ట్ర పర్యటన ద్వారా దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఏపీ

- సీఎం చంద్రబాబు చొరవతో అవార్డుల పంట
- 9.7 శాతానికి తగ్గిన ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నష్టాలు • రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్‌కు కసరత్తు

అమరావతి, ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవిరళ కృషి, పట్టుదల, అకుంఠిత దీక్ష, చొరవ వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నేడు విద్యుత్ సంక్షోభం నుంచి బయట పడి, విద్యుత్ పొదుపులో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా కీర్తించే స్థాయికి చేరుకుంది. ఒకప్పుడు రాష్ట్రంలో గంటల తరబడి విద్యుత్ కోతలు, పవర్ హాలీడేలతో రాష్ట్రప్రజలు అతలాకుతలమయ్యారు. గంటల తరబడి కరెంట్ లేక అంధకారంలో ప్రజలు పడిన పాట్లు అన్నీ ఇన్నీ కావు. వ్యవసాయానికి కనీసం 3 నుంచి 4 గంటలు కూడా కరెంట్ సరఫరా లేక రైతులు చాలా అవస్థలు పడ్డారు. మోటారు దగ్గర భార్య, స్టార్టర్ దగ్గర భర్త పడుకునే దుస్థితి నుంచి నేడు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విద్యుత్‌లో మిగులు రాష్ట్రంగా విలసిల్లుతోందంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు చలువేనని చెప్పకతప్పదు. గతంలో నెలకు 15 రోజులు పవర్ హాలీడేలతో పరిశ్రమలు పెద్ద ఎత్తున మూతపడడం, వందలాది యూనిట్లను లాకౌట్ ప్రకటించడంతో ఎంతో మంది ఉపాధి కోల్పోయి వీధిన పడిన పరిస్థితి ఇంకా ఎవరూ మర్చిపోలేదు. ఇక గ్రామాల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. గంటల తరబడి కోతల వల్ల గ్రామీణ జీవనం మరింత దుర్భరంగా ఉండేది. విద్యార్థుల కష్టాలు మరింత చెప్పనవికాకుండా ఉండేవి. ఈక్రమంలో చంద్రబాబు అధికారాన్ని చేపట్టడం, అనంతరం విద్యుత్ రంగంలో తెచ్చిన సంస్కరణల వల్ల విద్యుత్ రంగం రూపురేఖలే మారిపోయాయంటున్నారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నిరంతర విద్యుత్‌సరఫరా రాష్ట్రంగా మార్చడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సంస్కరణలు ప్రవేశపెట్టి, పట్టణ, గ్రామాల్లో ఎల్‌ఈడీ బల్బులతో వెలుగులు నింపారు. మరోవైపు డిస్ట్రిబ్యూషన్ లైన్లను మరింత బలోపేతం చేయడంతో గణనీయంగా నష్టాలు తగ్గాయంటున్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చేత కూడా ప్రశంసలందుకున్నారు. గత రెండేళ్లలో ఏపీ విద్యుత్ రంగం 26 అవార్డులు సాధించింది. బెస్ట్ నోడల్ ఏజెన్సీ, సోలార్ . విండ్ పవర్‌లో బెస్ట్ పాలసీస్, వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంట్ల ద్వారా గరిష్ట అదనపు సామర్థ్యం , సోలార్ సెక్టార్‌లో ఎమర్జింగ్ స్టేట్, నేషనల్ బయోగ్యాస్ అండ్ మాన్యూర్ మేనేజిమెంట్ ఇంప్లిమెంటేషన్ తదితరాల్లో అవార్డులుపొందారు. విద్యుత్ రంగంలో ఇంధన సామర్థ్య పరిరక్షణకు గాను ఇంధనరంగంలో వరుసగా 5 జాతీయ అవార్డులను ఏపీ సాధించింది. ఎల్‌ఈడీ బల్బుల వినియోగం, ఎల్‌ఈడీ వీధి దీపాల ఏర్పాటు, విద్యుత్ పొదుపు అమలులో ఉత్తమ సంస్థగా ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్, ఇంధన పొదుపు -పరిరక్షణ, దేశంలోనే ఏపీకి ప్రపంచబ్యాంక్ మొదటి ర్యాంకును ఇవ్వడం రాష్ట్రానికే గర్వకారణంగా భావిస్తున్నారు. ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నష్టాలను 9.7 శాతానికి తగ్గించడం గమనార్హం. రైతులకు 7 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారు. అన్ని ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకున్నారు. దేశంలో వంద శాతం ఎలక్ట్రిఫికేషన్ సాధించిన మూడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా నిలవడం గమనార్హం. రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్‌ను క్రమ దశల్లో 9 గంటలకు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గత మూడున్నరేళ్లలో విద్యుత్ స్థాపిత సామర్థ్యం రెట్టింపు అయ్యింది. 2014 జూన్ నుంచి 3038 మెగావాట్ల పవన విద్యుత్, 2,052 మెగావాట్ల సౌర విద్యుత్ అందుబాటులోకి తెచ్చినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. తలసరి విద్యుత్ వినియోగం 957 యూనిట్ల నుంచి 1101 యూనిట్లకు పెరిగింది. 16.95 లక్షల వ్యవసాయ పంపు సెట్లను విద్యుద్దీకరించడం జరిగింది. ట్రాన్స్‌మిషన్ , డిస్ట్రిబ్యూషన్ రంగాలపై 2014 జూన్ నుంచి ఇప్పటివరకు దాదాపు రూ.10వేల కోట్లు పెట్టుబడిగా పెట్టడడం జరిగింది. 33/11కెవి. సబ్‌స్టేషన్లు 2,453 నుంచి 2,811కు పెంచారు. ఈహెచ్‌టి సబ్‌స్టేషన్లను 243 నుంచి 291కు పెంచారు. రాష్ట్రవ్యాప్తంగా 17,759 సోలార్‌పంపుసెట్లను ఏర్పాటు చేశారు. గత 30 నెలల్లో 1000 మెగావాట్ల సౌర విద్యుత్ సాధించగా, 1400 మెగావాట్ల పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించింది రాయలసీమ జిల్లాలైన అనంతపురం, కర్నూలు, కడపలో 4 సోలార్ పార్కుల పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయి. ఒక్కొక్కటి 1000 మెగావాట్ల సామర్థ్యంతో వీటిని నిర్మిస్తున్నారు. కర్నూలు జిల్లాలోని పాణ్యం మండలం గని, శకునాల గ్రామాల వద్ద 6వేల ఎకరాల విస్తీర్ణంలో రూ.7వేల కోట్లతో 1000 మెగావాట్ల సామర్థ్యంతో ఆసియాలోనే అతి పెద్దదైన, ప్రపంచంలోనే 3వ పెద్దదైన సోలార్‌పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నారు.కడపలో గాలివీడు వద్ద మరో సోలార్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. కాగా అనంతపురంలోని సోలార్ పార్క్ పూర్తి కావొచ్చింది. సౌర విద్యుత్, పవన విద్యుత్ వల్ల భవిష్యత్‌లో కరెంట్ చార్జీలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందంటున్నారు.అందుకే రాబోయే రోజుల్లో విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని ప్రభుత్వం తాజాగా అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. కేంద్ర విద్యుత్ శాఖ నుంచి ఇంధన పొదుపు (ఎనర్జీ కన్జర్వేషన్)లో బెస్ట్ స్టేట్ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం పొందడం విశేషం.

హైదరాబాద్ - తిరుపతి ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పెరిగిన ప్రయాణికుల రద్దీ దృష్యా హైదరాబాద్ నుండి తిరుపతికి ప్రత్యేక రైళ్లను నడిపించబోతున్నామని దక్షిణ మధ్య రైల్వే తెలియచేసింది. 8వ తేదీన 18.50 గంటలకు ప్రత్యేక రైళు హైదరాబాద్ నుండి బయలుదేరి మరుసటి రోజు 08.10 గంటలకు తిరుపతి చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణంలో ఈ ప్రత్యేక రైళు తిరుపతిలో 10వ తేదీన 17.00 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 06.20 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుందని పేర్కొన్నారు. మార్గ మధ్యలో ఈ ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాలహస్తీ రేణిగుంట స్టేషన్లలో నిలుపుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

మరో మూడు నెలలు అక్రిడిటేషన్‌ల పొడిగింపు

సమాచార శాఖ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్

అమరావతి, ఆంధ్రప్రభ: జర్నలిస్ట్ అక్రిడిటేషన్‌ల కాలపరిమితిని మరో 3నెలలపాటు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ ఎస్. వెంటేశ్వర్ తెలిపారు. మంగళవారం విజయవాడలోని సమాచార శాఖ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న అక్రిడిటేషన్ నిబంధనల్లో మార్పులు చేయాలని సబ్ కమిటీ సూచనలు, కొత్త మార్గదర్శకాలు తీసుకురావడంలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలను పునరుద్ధన చేయాల్సి ఉన్నందున మీడియా అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని 31 డిసెంబర్ 2017 నుంచి 31 మార్చి 2018 పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు.

ఎడ్ల బలప్రదర్శనలో

గుంటూరు జిల్లాకు మొదటి స్థానం



ప్రథమ బహుమతి పొందిన ఎడ్ల జత

గురజాల, కెఎన్ఎన్: గుంటూరు జిల్లా గురజాల పట్టణంలో శ్రీపాతపాటేశ్వరీ అమ్మవారి 419వ తిరునాళ్ల సందర్భంగా రైతు సంఘం ఆధ్వర్యంలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని లక్ష్మీటాకీస్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన సబ్ జూనియర్ విభాగంలో గుంటూరు జిల్లాకు మొదటి స్థానం దక్కింది. తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు యెనుముల మురళీధరరెడ్డి రెండవ రోజు ఎద్దుల పందేలను ప్రారంభించారు. ఎడ్ల బలప్రదర్శనలో 20 నిమిషాలు నిర్ణిత సమయాన్ని కేటాయించారు. ఈ పోటీల్లో గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లి గ్రామానికి చెందిన నెల్లూరి రామకోటయ్య 3416.7 అడుగులు బండను లాగి మొదటి స్థానం కైవసం చేసుకోగా బహుమతి రూ. 50వేలు, షీల్డును సాయిప్రగతి టౌన్ షిప్ మేనేజింగ్ డైరెక్టర్ మందలపు హనుమంతరావు, గురజాల అందజేశారు. అలాగే కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరు గ్రామానికి చెందిన జీవీఆర్ మెమోరియల్, దేవబత్తుని సుబ్బారావు ఎడ్ల జత 3201 అడుగులు లాగి రెండవ స్థానంలో నిలవగా బహుమతి రూ. 40వేలు , షీల్డును యెనుముల మురళీధరరెడ్డి, షేక్ బడేజానీలు అందజేశారు. కృష్ణాజిల్లా గన్నవరం మండలం కాసరనేని పావన చౌదరి, గగన్ చౌదరి, కడప జిల్లా మార్తుల చంద్ర ఓబుల్‌రెడ్డిల ఎడ్ల జత 3000 అడుగులు లాగి మూడవస్థానంలో నిలవగా బహుమతి రూ. 30వేలు , షీల్డును కోరమాండల్ ఇంటర్నేషనల్ ప్రైవేటు లిమిటెడ్, స్వాల్ కార్పోరేషన్ లిమిటెడ్ డిస్ట్రిబ్యూటర్ నవులూరి పుల్లయ్య అందజేశారు. కడప జిల్లా పాయసంపల్లికి చెందిన కందుల రామసుబ్బారెడ్డి ఎడ్ల జత 2904.11 అడుగులు లాగి నాల్గవ స్థానంలో నిలవగా బహుమతి రూ. 20వేలు, షీల్డు పాటూరు అగ్రి బయోటెక్ ప్రైవేటు లిమిటెడ్ డిస్ట్రిబ్యూటర్ బొప్పూరి చిన్న నరసింహారావు అందజేశారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కోయా జగన్మోహనరావు ఎడ్ల జత 2800 అడుగులు లాగి ఐదవస్థానంలో నిలవగా బహుమతి రూ.10వేలు, షీల్డును యెకో క్రాప్‌సైన్స్ ప్రొప్రైటర్ గోరంట్ల రాము అందజేశారు. కృష్ణాజిల్లా, గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామానికి చెందిన చిలకపాటి రాజు ఎడ్ల జత 2651.6 అడుగులు లాగి ఆరవ స్థానంలో నిలవగా బహుమతి రూ .8వేలు, షీల్డును వాగ్దేవి విద్యాసంస్థలు, నవులూరి పుల్లయ్య, పోటు వీరస్వామి, గురజాల అందజేశారు.

గంజాయి స్మగ్లర్ల అరెస్టు



పట్టుబడ్డ గంజాయి స్మగ్లర్లను చూపిస్తున్న సిపి

ఖమ్మం క్రైం, కెఎన్ఎన్ : విశాఖపట్నం అటవీ ప్రాంతంలో పండిస్తున్న గంజాయిని అక్రమార్గం గుండా మహారాష్ట్రకు రవాణా చేస్తున్న ముఠాను ఖమ్మం టాస్క్‌ఫోర్స్, కారేపల్లిపోలీసులు పక్కా సమాచారంతో దాడి చేసి కోటి రూపాయల విలువగల గంజాయిని పట్టుకున్నట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. మంగళవారం సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్టణం జిల్లా, తుని మండలం దారలమ్మ టెంపుల అటవీ ప్రాంతంలో పండించిన గంజాయిని ఖమ్మం మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాను సోమవారం రాత్రి టాస్క్‌ఫోర్స్, కారేపల్లి పోలీసులు సింగరేణి ఓపెన్‌కాస్ట్ 5 పోలీసులే సైతం అనుమానాలు వ్యక్తం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. సరిహద్దులోని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని మిలీషియా బృందాలు ఈ ప్రాంతంలో అలజడి సృష్టిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

కోటి రూపాయల గంజాయి స్వాధీనం

సమీపంలోని శాంతినగర్ వద్ద అనుమానాస్పదంగా ఆగివున్న డీసీఎంను తనిఖీ చేయగా అందులో సుమారు కోటి రూపాయల విలువ చేసే గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నట్లు వారు గుర్తించారు. డీసీఎం వాహనానికి ఎస్కార్ట్‌గా వ్యవహరిస్తున్న స్కార్పియో వాహనాన్ని కారేపల్లి పోలీసులు సీజ్ చేశారు. నిందితులు మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాకు చెందిన సెటావత్ నాగేశ్వరరావు, పానుగోతు సురేష్, గుగులోత్ బాబులాల్‌లను అదుపులోకి తీసుకుని వీరి వద్ద నుంచి 30వేల నగదు, 3సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

'గీతం' ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

విశాఖ ఎడ్యుకేషన్, కెఎన్ఎన్: గీతం విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్‌తోపాటు బెంగళూరు క్యాంపస్‌లో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్‌లో 10 బి.టెక్ కోర్సులకు, ఇసిఇ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో 6 సంవత్సరాల డ్యూయల్ డిగ్రీ కోర్సులు (బి.టెక్ ప్లస్ ఎమ్.టెక్ 17 ఎమ్. టెక్ కోర్సులకు, బీ ఫార్మసీ, ఎమ్. ఫార్మసీ కోర్సులకు ఐదేళ్ల బి. ఆర్క్ కోర్సుకు, రెండేళ్ల ఎమ్. ఆర్క్ కోర్సులకు గ్యాట్ -2018, ప్రవేశ పరీక్షను అఖిల భారత స్థాయిలో దేశంలోని 48 పట్టణాలలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య కె. నరేంద్ర తెలియజేశారు. ఈ కోర్సులలో ప్రవేశాలకు గ్యాట్ -2018 రాయవలసి ఉంటుందని, గ్యాట్ 2018 ప్రవేశ పరీక్షకు సంబంధించిన దరఖాస్తులు దేశ వ్యాప్తంగా అన్ని యూనియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ కరూర్ వైశ్యా బ్యాంక్ శాఖలలో లభిస్తాయని నరేంద్ర తెలియజేశారు. గీతం ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్‌లో గీతం వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని,. పూర్తి చేసిన దరఖాస్తులను 2018వ సంవత్సరం మార్చి 26లోగా అంజేయవలసి ఉంటుందన్నారు. ఏప్రిల్ 5 నుంచి గీతం వెబ్‌సైట్‌లో హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్నారు. ఏప్రిల్ 11 నుంచి 26 వరకు ఈ ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష పూర్తి అయిన వారం రోజులలో అంటే ఏప్రిల్ 30న ఫలితాలను వెల్లడిస్తామని అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు.

గీతంలో భారత్ ఏసియన్ దేశాల సంబంధాలపై సదస్సు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) ఆధ్వర్యంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 10న భారత్, ఏసియన్ దేశాల సంబంధాలపై గీతం సదస్సు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు జిఎస్ఐబి సంయుక్త సంచాలకులు ఆచార్య కె.కె. నారాయణన్ తెలిపారు. ముంబయి ప్రధాన కేంద్రంగా గల కేంద్ర ప్రభుత్వ ఎగుమతి, దిగుమతుల బ్యాంక్ ఎగ్జిమ్ బ్యాంకు సహకారంతో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ఏసియన్ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏసియన్ నేషన్స్ సభ్యదేశాలనుంచి ఆర్థిక నిపుణులు, పారిశ్రామికవేత్తలు, రాయబారులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనదలచిన వారుసదస్సు డైరెక్టర్ డాక్టర్ రఘురామపాత్రుని సంప్రదించాల్సిందిగా సూచించారు. పూర్తి సమాచారం కోసం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎడ్యుకేషన్ పరిశీలించాలని కోరారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఇన్‌స్పెక్టర్లను నియమించారో చెప్పండి?

తెలుగు రాష్ట్రాలకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కాయలను త

సచివాలయంలో పాము కలకలం



అమరావతి, ఆంధ్రప్రభ : సచివాలయంలో మంగళవారం ఉదయం పాము కలకలం సృష్టించింది. రెండో బ్లాకులో ఉదయం సుమారు 9 గంటల సమయంలో పాము సంచరిస్తుండటంతో ఉద్యోగులు భయంతో పరుగులు తీశారు. పరిశ్రమలశాఖ కార్యాలయంలోని సహాయ కార్యదర్శి సురేష్ చాంబర్‌లో పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రం చేస్తుండగా, పాము కనిపించింది. దీంతో సిబ్బంది కేకలువేసి పరుగులు తీశారు. రెండో బ్లాక్‌లో ఉన్న పామును అక్కడి సిబ్బంది మహేష్, వినయ్ చంపడంతో కలకలం సద్దుమణిగింది.

11న పోలవరానికి సీపీఐ బృందం

అమరావతి, ఆంధ్రప్రభ : భారత కమ్యూనిస్టు ప్రతినిధి బృందం ఈ నెల 11వ తేదీన పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించనుంది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పై పలురకాల వివాదాలు చోటుచేసుకున్న తరుణంలో ప్రాజెక్టు నిర్మాణ పరిస్థితులను గురించి తెలుసుకునేందుకుగాను బృందం పర్యటిస్తుందన్నారు. తన నేతృత్వంలో పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్న సీపీఐ ప్రతినిధి బృందంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి, సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల వెంకయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రామచంద్రయ్య, కెవివి ప్రసాద్, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పార్టీ కార్యదర్శులు టి.మధు,డేగా ప్రభాకర్ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.

గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు

● గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సిసోడియా

అమరావతి,ఆంధ్రప్రభ : గిరిజన ప్రాంతాలలోని విద్యార్థి వసతి గృహాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచడంతోపాటు అన్ని గిరిజన ప్రాంతాలలో మౌలిక వసతులు, రవాణా మెరుగుపర్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీసిసోడియా పేర్కొన్నారు. స్థానిక మెట్రో పాలిటన్ హోటల్‌లో మంగళవారం రాష్ట్రస్థాయి గిరిజన సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో ఆయన సంచాలకుడు గంధం చంద్రుడుతో కలిసి వివిధ సంక్షేమ పథకాలను సమీక్షించారు. విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు తప్పక నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గిరిజన సంక్షేమ పథకాలు వంద శాతం వారికే చెందేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద సమీకృత గిరిజనాభివృద్ధి పరిధిలో రోడ్డు కనెక్టివిటీ లేని గిరిజన వాసాలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.శ్రీకాకుళం, విజ యనగరం, విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల్లో రూ. 864.32 కోట్ల అంచనా వ్యయం తో 1536 రోడ్ల పనులను 2871 కిలో మీటర్ల పొడవునా చేపట్టడం జరి గిందన్నారు. వీటికి పరిపాలనపరమైన అనుమతులు కూడా వచ్చాయన్నారు. రూ.607.95 కోట్ల అంచనా వ్యయంతో 2084 కిలో మీటర్ల పొడవునా 1104 పనులు చేపట్టామన్నారు. రూ.120 కోట్ల అంచనాతో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. జనవరి మొదటి వారంలో ఇఎంఆర్‌ఎస్ పాఠశాలలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. డిసెంబర్ 26 నుంచి జనవరి 4వ తేదీలోగా ఈ తరహా పాఠశాలల్లో ఆరో తరగతిలో అడ్మిషన్లు ప్రారంభించనున్న ట్లు తెలిపారు. ఏడు ఈఎంఆర్‌ఎస్ భవనాల నిర్మాణాలకు టెండర్లు పూర్తి చేసి, పనులను త్వరితగతిన ప్రారంభించ మని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామ న్నారు. 12,168 గిరిజన వాసాలకు 5,625 గిరిజన వాసాల్లో తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. ఇప్పటి వరకు అమలు చేసిన పథకాలు,అమలు చేయాల్సిన విధానాలపై చర్చించి, పలు సూచనలు చేయడంతో పాటు మొత్తం 9 అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇంజనీరింగ్,హెల్త్,ఎడ్యుకేషన్,ట్రైకార్, రవాణా, పరిపాలనా, ఎకౌంట్స్, ఆర్‌వైఎఫ్‌ఆర్, వివిధ పెండింగ్ అంశాలపై సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశం లో గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు బి.వి.బాలయోగి, డీడీలు, ఐటీడీఏలు, తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీలో అంతర్గత భద్రత కట్టుదిట్టం!

● ఉద్యోగుల కార్యకలాపాలపై నిఘా ● ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు ● అనుమానం ఉంటే సమాచారం ఇవ్వండి: ఠాకూర్



అమరావతి, ఆంధ్రప్రభ : అవినీతి నిరోధక శాఖలో అంతర్గత భద్రతను కట్టుదిట్టం చేశారు. ఉద్యోగుల కార్యకలాపా లపై నిఘాను ముమ్మరం చేయడంతో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై విచారణ జరుపుతున్నారు. అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ప్రధాన కార్యాలయంలోని కీలకమైన స్పెషల్ బ్రాంచి(రహస్య విభాగం) మేనేజర్(సూప రింటెండెంట్) డి.శోభన్ బాబు రహస్య సమాచారం బయటకు చేరవేసి భారీగా లబ్ది పొందినట్లు రూఢీ కావడంతో ఆ శాఖ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. గతంలో ఈ తరహా ఆరోపణలు వచ్చినప్పుడు సాధారణ ఆరోపణలుగానే కొట్టిపారేసిన అధికారులు..ఆయా ఆరోపణలపై ప్రత్యేకంగా దృష్టిసారించిన ట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఏసీబీ ప్రధాన కార్యాలయంలో సూపరింటెండ్ హోదాలో పని చేస్తున్న ఎస్‌బీ మేనేజర్ డి.శోభన్‌బాబు అవినీతి అధికారులకు సమాచారం చేరవేస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేయడంతో పాటు విధుల నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. విశాఖప ట్టణంలోని గాజువాక సబ్ రిజిస్ట్రార్ డి.వెంకయ్య నాయుడుపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తనిఖీలకు వెళ్లిన సీఐయు(సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్) డీఎస్పీ ఆర్.రమాదేవి విషయాన్ని పసిగట్టారు. విచారణలో భాగంగా వెంకయ్య నాయుడు మొబైల్‌ను పరిశీలించిన అధికారులకు శోభన్ బాబుతో ఉన్న సంబంధాలు వెలుగు చూశాయి. రోజుల వ్యవధిలోనే ప్రజారోగ్య శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ పాము పాండురంగారావు ఆస్తులపై నిర్వహించిన తనిఖీల్లో కూడా ఈ విషయం మరోసారి స్పష్టమైంది. ఉద్దేశపూర్వకంగానే రహస్య సమాచారం బయటకు వస్తున్నట్లు గుర్తించిన ఏసీబీ సీఐయు అధికారులు వెంటనే డైరెక్టర్ జనరల్ ఆర్.పి.ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన విచారణకు ఆదేశించగా మరికొం దరు అవినీతి అధికారులకు కూడా రహస్య సమాచారం వెళ్లినట్లు గుర్తించారు. ఏసీబీకి వచ్చే ఫిర్యాదులు, విచారణలను రహస్య విభాగాన్ని పర్యవేక్షిస్తున్న శోభన్‌బాబు సంబంధిత వ్యక్తులకు చేరవేసి పెద్ద మొత్తంలో ఆర్థికంగా లబ్ధిపొందినట్లు విచారణలో రూఢీ అయ్యింది. కుటుంబ సభ్యులతో హోటల్ గదుల్లో బస చేయడం, ఇందుకు విశాఖపట్టణం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు బిల్లులు చెల్లించడం తదితర అంశాలన్నీ కూడా విచారణ సందర్భంగా బయటపడ్డాయి. రహస్య సమాచారం బయటకు చేర వేసేందుకు మూడేళ్ల కిందట చనిపోయి న ఏటుకూరి వేణు అనే వ్యక్తి పేరిట ఉన్న మొబైల్ నంబర్ ను వినియోగిస్తున్నాడు. అన్ని రకాల ఆధారాలు సేకరించిన మీద ట ఏసీబీ డీజీ ఆర్.పి.ఠాకూర్ అధికార దుర్వినియోగానికి పాల్పడిన శోభన్ బాబుపై కేసు నమోదుకు ఆదేశించడంతో పాటు విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ ఘటన ఏసీబీ వర్గాల్లో కలకలం రేపింది. ఎంతో కష్టపడి తీసుకొస్తున్న సమాచారం బయటకు పొక్కడం అధికారులకు మింగుడుపడటం లేదు. ఇప్పటి వరకు శోభన్‌బాబు సమాచారం అందించిన అధికారు ల వివరాలు సేకరించగా..ఎక్కువ మంది అధికారులు విశాఖపట్టణానికి చెందిన వారే ఉన్నట్లు గుర్తించారు. వీరితో పాటు మరికొందరు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వారున్నా రు. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఇతను సమాచారం చేరవేయలేదని అధికారులు భావిస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా ఏసీబీలోని అంతర్గత భద్రతను కట్టుదిట్టం చేశారు. గోప్యత పాటించాల్సిన కేసుల బాధ్యతలను అధికారులకు అప్పగించనున్నారు. గతంలో మాదిరి కార్యాలయం సిబ్బంది ద్వారా అధికారులకు ఫైళ్లు పంపే విధానాన్ని సమీక్షిస్తున్నట్లు తెలిసింది. ఆయా ఫైల్స్‌ను దర్యాప్తు అధికారుల వద్దకు నేరుగా చేరే విధంగా మార్పులు, చర్యలు చేపడుతున్నారు. విచారణలు, ఫిర్యాదులు కూడా ఇదే విధంగా కట్టుదిట్టం చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇదే సమయంలో గతంలో ఆరోపణలు వచ్చిన అధికారులపై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిసింది. ఏసీబీలోని కొందరిపై పలుమార్లు ఆరోపణలు వచ్చినప్పటికీ ఉన్నతాధికారులు పెద్దగా పట్టించుకోలేదు. శోభన్ బాబు ఉదంతంతో మరోసారి ఆయా ఫిర్యాదులపై అధికారులు విచారణకు నిర్ణయించారు. రానున్న రోజుల్లో ఏసీబీకి సమాచారం ఇస్తే బయటకు పొక్కడం అసాధ్యమనే రీతిలో అధికారులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

సమాచారం ఇవ్వండి

ఏసీబీ అధికారుల వ్యవహార శైలిపై అనుమానం వస్తే నేరుగా తనకు సమాచారం ఇవ్వాలని డైరెక్టర్ జనరల్ ఆర్.పి.ఠాకూర్ ప్రజలకు సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా ఏసీబీకి సమాచా రం ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోను బయటకు పొక్కదన్నారు. ఒకవేళ ఈ తరహా అనుమానాలు ఉంటే తన దృష్టికి తీసుకొచ్చినట్ల యితే నిఘా పెట్టనున్నట్లు చెప్పారు. శోభన్‌బాబు వ్యవహారం ఉత్తరాంధ్రకే పరిమితమైందన్నారు. ఇతరులకు సమాచారం వెళ్లలేదని తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతిని నిలువరించి అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు ముందు మాదిరిగానే సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.

రేపటితో హజ్ యాత్రకు గడువు ముగింపు

● 5వ తేదీ సాయంత్రం వరకూ అందిన దరఖాస్తులు 690 ● ఈ ఏడాది గడువు పొడిగింపు ఉండదంటున్న సెంట్రల్ హజ్ కమిటీ

అమరావతి, ఆంధ్రప్రభ : ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్ళేందుకు ముస్లిం సోదరులనుండి ఏపీ స్టేట్ హజ్ కమిటీకి దరఖాస్తులు చాలా తక్కువగా అందాయి. గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య కేవలం వందల్లోనే ఉండటం గమనార్హం. 2018 హజ్ యాత్రక ు వెళ్ళే వారు ఈనెల 7వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీగా ఏపీ హజ్ కమిటీ నిర్ణయించి ప్రకటించింది. అయితే, 5వ తేదీ సాయంత్రం వరకు కేవలం 690 దరఖాస్తులు మాత్రమే అందాయి. అతి కొద్ది సమయం మాత్రమే ఉండటంతో బుధ, గురువారాల్లో ఈ సంఖ్య మరికొంత మేర మాత్రమే పెరిగే అవకాశం ఉంది. గతేడాది (2017)లో హజ్ యాత్రకోసం 3800 మంది దరఖాస్తులు చేసుకుంటే, వారిలో 2816 మందికి మాత్రమే హజ్ యాత్ర చేసుకునే అవకాశం దొరికింది. ఈ ఏడాది (2018)లో ఆంధ్రప్రదేశ్ హజ్ కోటా కింద సుమారు 3 వేల మంది హజ్ యాత్రకు వెళ్ళేందుకు అవకాశం ఉన్నప్పటికీ దరఖాస్తులు కేవలం వందల్లో మాత్రమే అందినట్లు ఏపీ స్టేట్ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహ్మద్ లియాఖత్ ఆలీ తెలిపారు.

శ్రీకాకుళం నుండి ఒక్క దరఖాస్తూ లేదు :

కాగా, హజ్ యాత్రకు వెళ్ళేందుకు శ్రీకాకుళం జిల్లా నుండి ఒక్క దరఖాస్తుకూడా అందలేదు. అనంతపురం 98, చిత్తూరు 90, తూర్పు గోదావరి 12, గుంటూరు 88, కడప 82, కృష్ణా 80, కర్నూలు 143, నెల్లూరు 3, ప్రకాశం 40, విశాఖపట్టణం 31, విజయ నగరం 16, పశ్చిమగోదావరి 7 వంతున మొత్తం 690 మంది 5వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకున్నారు. ఉన్న కోటా కంటే తక్కువ దరఖాస్తులు వస్తే డ్రా అవసరం లేకుండా దరఖాస్తు చేసుకున్నవారం దరికీ హజ్ యాత్రకు వెళ్ళే అవకాశం ఉంటుంది. కోటా కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే జనవరి మొదటి వారంలో డ్రా జరుగుతుందని మహ్మద్ లియాఖత్ ఆలీ తెలిపారు. హజ్ కమిటీ ద్వారా కేవలం ఒకసారి మాత్రమే హజ్ చేయడానికి అవకాశం ఉందన్నారు. దరఖాస్తు చేసుకునే వారి పాస్‌పోర్టు వ్యాలి డిటీఫిబ్రవరి 14, 2019 వరకు విధిగా ఉండాలన్నారు. 70 ఏళ్ళు పైబడిన వారు రిజర్వ్ క్యాటగిరి కిందకు వస్తారనీ, వీరు నేరుగా హజ్ యాత్రకు వెళ్ళవచ్చని ఆయన తెలిపారు. మిగతావారిని డ్రా ద్వారా ఎంపిక చేస్తామని చెప్పారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే భర్తీ చేయాల్సి ఉంటుందన్నారు. హజ్ దరఖాస్తు ఫారం ఆన్ లైన్‌లో భర్తీచేసి ప్రింట్ తీసిన కాపీని డిసెంబరు 7వ తేదీలోపు ఏపీ హజ్ కమిటీకి పంపాలని మహ్మద్ లియాఖత్ ఆలీ తెలిపారు.

దరఖాస్తు చేయండిలా..

2018 హజ్ యాత్రకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు నింపడానికి, 13 జిల్లాల్లో ఏపీ స్టేట్ హజ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా హజ్ సొసైటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. ఉర్దూ అకాడమీ కంప్యూటర్ సెంటర్‌లలో ఉచితంగా హజ్ దరఖాస్తులు నింపేలా ఇంటర్‌నెట్ తోపాటు అన్ని సదుపాయాలు ఏర్పాటుచేశారు. హజ్ కమిటీ ద్వారా ఒక సారి హజ్ యాత్ర చేసిన వారు అవాస్తవాలతో దరఖాస్తు ఫారం నింపి, రెండోసారి హజ్ యాత్రచేయడానికి ప్రయత్నిస్తే డబ్బు జప్తు అవుతుంది.

జనవరి 27 నుంచి విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మె



అమరావతి, ఆంధ్రప్రభ : ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించకపోతే జనవరి 27 నుంచి నిరవధికసమ్మెలోకి వెళ్ళాలని కరంటోళ్ల సమరభేరి మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో కరంటోళ్ల సమరభేరి నిర్వహించింది. ఈ పోరాటానికి వామపక్షాలు, ప్రధాన రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు, విద్యుత్ సంస్థలోని రెగ్యులర్ ఉద్యోగ సంఘాలు మద్దతుగా సంఘీభావం తెలిపాయి. రాష్ట్రం నలుమూలలనుంచి వచ్చిన విద్యుత్‌కార్మికులు రైల్వేస్టేషన్ నుంచిజింఖాన గ్రౌండ్స్ వరకు ప్రదర్శనగా చేరుకున్నారు. అనంతరం జరిగిన సభలో సీపీయం రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తరువాత కాంట్రాక్టు కార్మికుల క్రమబద్దీకరణ కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం కార్మికుల ఆశలపై నీళ్ల చల్లిందన్నారు. మంత్రి వర్గ ఉపసంఘం పేరుతో మూడున్నర ఏళ్ళు, యాజమాన్యం నియమించిన కమిటీ పేరుతో మరో మూడు నెలలు కాలయాపన చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని మండి పడ్డారు. ప్రభుత్వం, యాజమాన్యం తోడు దొంగల్లా వ్యవహరిస్తూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను మోసం చేసే ప్రణాళికబద్దంగా చేస్తున్నారని ఆరోపించారు. ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న కాంట్రాక్టు కార్మికులందర్నీ ప్రభుత్వం కమిటీల పేరుతో దగా చేస్తోందన్నారు. రాష్ట్రంలోని కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరరైజ్ చేయాలంటే కోర్టు తీర్పులు అడ్డంకిగా ఉన్నాయని పదేపదే చెబుతున్న ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు అనుకూలంగా ఉన్న సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనేసుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకపోడం అత్యంత దుర్మార్గం అన్నారు. సీఐటీయు రాష్ట్ర నాయకులు గఫూర్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థను సంస్కరణ పేరుతో ముక్కలు చేసిన తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడు సంస్థను మొత్తం బడా కార్పోరేట్లకు, కాంట్రాక్టర్లకు కట్టబెట్టేందుకు ఉవ్విళ్లూరుతోందన్నారు. మొత్తం సర్వీసు ఔట్ సోర్సింగ్ విధానం ముందుకు తీసుకురావడంలో అధికార పార్టీకి చెందిన కొంత మంది పెద్దల హస్తం ఉందన్నారు. కార్మికుల రెగ్యులరైజేషన్, సంస్థలో విలీనం వంటి డిమాండ్స్ కోసం పోరాటం చేయడంతో పాటు సంస్థను పరిరక్షించుకునేందుకు కార్మికులు, సంఘాలు, యూనియన్లు, అసోసియేషన్లు ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ బహిరంగ సభలో ఐక్యవేదిక చైర్మన్ కాశి మధుబాబు, బాలకాశి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు కె.పార్థసారధి, సీపీఐ నాయకులు జెల్లి విల్సన్, జనసేన నాయకులు పోతిన మహేష్ తదితరులు ప్రసంగించారు.

డీసీఐ ప్రయివేటీకరణకు రంగం సిద్ధం

● ఆందోళనలో ఉద్యోగులు ● కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు ● ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడటంతో ఆందోళన

విశాఖపట్నం, కెఎన్ఎన్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వరంగ సంస్థగా లాభాల బాటలో పయనిస్తున్న డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను ప్రయివేటీకరణ చేసేందుకు రంగం సిద్ధమైం ది. ఒక వైపు ప్రయివేటీకరణపై స్పష్టత లేదంటూ కేంద్రం గోప్యం పాటిస్తూ వస్తుంది. మరో వైపు ప్రయివేటీకరణకు అవసరమైన చర్యలను వేగవంతం చేసింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థను తొలుత ప్రయివేటు కంపెనీగా మార్చి 1976లో ఏర్పాటు చేశారు. తదుపరి ఇండియన్ కంపెనీస్ యాక్ట్ 1956కు అనుగుణంగా మార్చి 10, 1992లో ప్రభుత్వరంగ సంస్థగా కేంద్రం ఆధీనంలోకి తీసుకుంది. తదుపరి ఈ సంస్థను అక్టోబర్ 1992లో కెనడియన్ సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్, ఢాకాస్టాక్ ఎక్స్చేంజ్ జాబితాలో చేర్చడం జరిగింది. తదుపరి ఫిబ్రవరి 28 , 2000 సంవత్సరంలో ముంబాయి స్టాక్ ఎక్స్చేంజ్ జాబితాలో చేర్చారు. ప్రధానంగా భారత నౌకాశ్రయాల్లో డ్రెడ్జింగ్ పనులు చేయడా నికి దీనిని ఏర్పాటు చేశారు. విశాఖతో పాటు శ్రీలంక, తైవాన్, దుబాయ్‌తో పాటు అనేక విదేశీ నౌకాశ్రయాల వద్ద డీసీఐ డ్రెడ్జిం గ్ పనులు నిర్వహిస్తుంది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దేశలో ఉండే అన్ని నౌకాశ్రయాల్లో డీసీఐ తవ్వకాల పనులు చేపడుతుంది. తవ్వకం, నది తీరాల పోషణ, భూమి పునరుద్ధ రణ (ఇసుక డంపింగ్) వంటి పనుల్లో పాలుపంచుకుంటుంది. డీసీఐ కార్యకలాపాలు నిర్వహించే ప్రధాన ఓడరేవుల్లో విశాఖపట్నం పోర్టును ప్రధాన కేంద్రంగా చేసుకొని నిర్వహణ చేపడుతుంది. ఈ పోర్టుతో పాటు హల్దియా, కాండ్లా, కొచ్చిన్, ఎన్నూర్ వంటిపోర్టుల్లో కూడా డీసీఐ తరచూ డ్రెడ్జింగ్ పనులు చేపడుతుంది.

రూ. 28 కోట్ల నుంచి 5వేలు కోట్లు లాభాలు

ఈ సంస్థను రూ.28 కోట్లతో ప్రారంభించగా ప్రస్తుతం సుమారు రూ.5వేలు కోట్లు వరకు లాభాలు ఆర్జించింది. 1580 మంది ఉద్యోగులు ప్రత్యక్షంగా ఉపాది పొందుతుండగా మరో ఐదువేల మంది ఉద్యోగులు పరోక్షంగా ఉపాధి పొందుతున్నా రు. ఇటువంటి సంస్థను కేంద్రం ప్రయివేటుపరం చేయడానికి నిర్ణయం తీసుకోవడంతో ఉద్యోగుల పరిస్థితి దిక్కుతోచని విధంగా మారింది. దేశంలోనే మేజర్ పోర్టులు, ఇండియన్ నేవీకి అవసరమైన డ్రెడ్జింగ్ పనులు చేపడుతు డీసీఐ కీలకంగా వ్యవహరిస్తుంది. ఇటువంటి సంస్థను ప్రయి వేటుపరం చేస్తే అత్యంత కీలక విషయాలు



వెలుగుచూసే అవకాశాలున్నాయని ఉద్యోగులు ఆరోపిస్తున్నా రు. ప్రపంచంలోనే పది డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌లలో డీసీఐ ఒకటిగా ఉన్నత స్థానంలో ముందుకు కొనసాగుతుంది. దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా పోటీ పడి టెండర్లు ద్వారా వర్క్ ఆర్డర్లు సంపాదిస్తుంది. ఇంత కీలకమైన సంస్థను ప్రయివేటుపరం చేయడానికి కేంద్రం నిర్ణయం తీసుకోవడంతో ఉద్యోగులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. తాజాగా డీసీఐలో అడ్మిన్ విభాగం లో అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వెంకటేష్(25) అనే ఉద్యోగి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సంస్థను ప్రయివేటుపరం చేస్తే తనకున్న అప్పులు తీర్చుకోలేనని అందువల్లే మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు తెలియజేసి విజయనగరం జిల్లా నెలిమర్లలో రైలు కింద పడి వెంకటేష్ ఆత్మహత్య చేసుకున్నాడు.

ప్రధాని మోడీ చిత్రపటం దగ్ధం

డీసీఐ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఉద్యోగులంతా గత కొద్ది రోజులుగా రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. విశాఖ పోర్టు ట్రస్టులో ఉన్న ఆ పరిపాలన విభాగం కార్యాలయం ఎదురుగా ఈ ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యం లోనే డీసీఐ ప్రయివేటీకరణ నిర్ణయం పట్ల ఉద్యోగి వెంకటేష్ ఆత్మహత్య చేసుకోవడంతో ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు తగ్గట్లుగా ప్రధాని మోది చిత్రపటాన్ని ఉద్యోగులు దగ్ధం చేశారు. డీసీఐ ఉద్యోగులకు ఇప్పటికే జనసేన కార్యకర్తలు మద్దతు పలికారు.

ఈ నేపథ్యంలోనే డీసీఐ ప్రయివేటీకరణ పట్ల జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ తీవ్రంగా విభేదిస్తున్నారు. లాభా ల బాటలో ఉన్న డీసీఐను ప్రయివేటీకరణ చేయడం తగదని ఇప్పటికే ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే బుధవారం ఉదయం పవన్‌కళ్యాణ్ విశాఖలోని డీసీఐ కార్యాలయానికి రానున్నారు. అక్కడ ఆత్మహత్య చేసుకున్న వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. తదుపరి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రిలేనిరాహార దీక్షలు చేస్తున్న ఉద్యోగులను కలిసి ఆయన మాట్లాడనున్నారు.

బీసీలకు తీవ్ర అన్యాయం

● మంజునాథ్ రిపోర్టును బహిరంగపర్చాలి ● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశవ్ శంకర్‌రావు

అమరావతి,ఆంధ్రప్రభ : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కాపులను బీసీల్లో చేరుస్తూ తీసుకున్న ఏకపక్షనిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమసంఘం తీవ్రంగా ఖండిస్తుం దని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశవ శంకర్‌రావు పేర్కొన్నారు. బుధవారం ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమించిన మంజునాథ్ కమిటీ నివేదికను వెంటనే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ద హోదా కలిగిన చైర్మన్ రిపోర్టును తీసుకోకుండా కేవలం సభ్యుల రిపోర్టునే పరిగణలోకి తీసుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఇప్పటికైనా మంజునాథ్ రిపోర్టును బహిరంగపర్చాలని కోరారు. తెలుగుదేశం పార్టీ బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులు కాపులను బీసీలలో చేర్చడం వల్ల ఏ విధమైన నష్టం జరగదో బీసీ జాతికి వివరించాలని డిమాండ్ చేశారు. న్యాయవాది వైకే మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని, ఏ,బి.సి,డి.ఇ గ్రూపులు ఉన్నాయని, కానీ ఈ వర్గీకరణకు చట్టబద్ధత లేదన్నారు. దీని వల్ల కాపులకు ఎఫ్ అనే గ్రూపు పెట్టి 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వారు 5 శాతంలోనే పోటీ చేస్తారనే గ్యారంటీ లేదన్నారు. మొత్తం 34 శాతం పోటీలోకి వస్తే బీసీల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బీసీలు రాష్ట్రంలో ఎక్కడ సర్పంచ్, ఎఎంటీసీ, జెడ్‌పీటీసీలుగా పోటీ చేసే పరిస్థితి ఉండదన్నారు. రాష్ట్ర యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ కాపు లకు కేవలం విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు అని చెప్పడం 100 శాతం బీసీలను మోసం చేయడమేనని ,దీనికి భారీ మూల్యం భవిష్యత్‌లో చెల్లించు కోవాల్సివస్తుందన్నారు. 2019 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ భారీ మూల్యం చెల్లించుకోవడ తథ్యమని విమర్శించారు. కాపులను బీసీల్లో చేర్చడం వల్ల బీసీలకు ఏమాత్రం నష్టం కలగదని బీసీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతున్నారని, ఏ విధంగా నష్టం జరగదో వివరించాలని అన్నారు.

పార్టీ ప్లీనరీ కోసం టీ. మంత్రుల వసూళ్లపై హైకోర్టులో రేవంత్ రెడ్డి పిటిషన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెరాస ప్లీనరీ ఖర్చుల నిమిత్తం గులాబీ కూలీ పేరుతో రాష్ట్ర మంత్రులు డబ్బులు వసూలు చేయడాన్ని సవాలు చేస్తూ కొడంగల్ ఎమ్మెల్యే ఎ.రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం మంత్రులు బహిరంగంగా లంచాలు పుచ్చుకోవడం కిందికే వస్తుందని పిటిషనర్ తెలిపారు. అందువల్ల అవినీతి నిరోధక చట్టం,1988 లోనిసెక

క్రీడాప్రభ

విజయానికి 7 వికెట్లు



- జో రూట్ అర్ధసెంచరీతో పుంజుకున్న ఇంగ్లండ్
- విజయానికి 6 వికెట్ల దూరంలో ఆసీస్

అడిలైడ్‌లో.. నువ్వా.. నేనా?

అడిలైడ్: ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య రెండో యాషెస్ టెస్ట్ ఆసక్తికరంగా మారింది. 354 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్, నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్లకు 176 పరుగులు చేసింది. కెప్టెన్ జో రూట్ (67 నాటౌట్), నైట్ వాచ్‌మన్ క్రిస్ వోక్స్ (5 నాటౌట్) క్రీజులో ఉన్నారు. చివరి రోజు ఇంగ్లండ్ గెలవాలంటే 178 పరుగులు అవసరం ఉండగా.. ఆస్ట్రేలియా ఆరు వికెట్ల దూరంలో నిలిచింది. భారీ టార్గెట్‌తో బరిలోకి ఇంగ్లండ్‌కు ఓపెనర్లు కుక్(16), స్టోన్‌మాన్(36) మంచి ఆరంభాన్నిచ్చారు. ఈ ఇద్దరూ తొలి వికెట్‌కు 53 పరుగులు జోడించారు. అయితే ఈ ఇద్దరూ ఒక్క పరుగు తేడాలో ఔటవడంతో ఇంగ్లండ్ కష్టాల్లోపడింది. అక్కడి నుంచి కెప్టెన్ రూట్ భారాన్ని తనపై వేసుకున్నాడు. తొలుత విన్స్ (15)తో కలిసి మూడో వికెట్‌కు 37 పరుగులు, మలాన్ (29)తో కలిసి నాలుగో వికెట్‌కు 78 పరుగులు జోడించాడు. ఈ మ్యాచ్ నెగ్గితే, చారిత్రక సిరీస్‌ను 1-1తో సమం చేసే అవకాశం ఇంగ్లండ్‌కు లభిస్తుంది. తొలిటెస్టులో ఆతిథ్య జట్టు 10 వికెట్ల తేడాతో ఘోరంగా ఓడిన సంగతి తెలిసిందే. అడిలైడ్‌లో నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన ఘనత ఆస్ట్రేలియా పేరిటే ఉంది. 1902లో ఈజట్టు ఇంగ్లండ్‌పైనే ఈ రికార్డు సాధించింది.

అంతకుముందు ఆస్ట్రేలియా తమ రెండో ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. వాళ్ల ఇన్నింగ్స్ కేవలం 58 ఓవర్లకే ముగిసింది. 4 వికెట్లకు 53 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఆసీస్, వరుసగా వికెట్లు కోల్పోతూనే ఉన్నది. టీమ్‌లో ఖవాజా, స్టార్క్ చేసిన 20 పరుగులే అత్యధిక వ్యక్తిగత స్కోర్లు కావడం విశేషం. ఆండర్సన్ 5, వోక్స్ 4 వికెట్లు తీసుకున్నారు. ఇప్పటికే తొలి టెస్ట్ గెలిచి 1-0 ఆధిక్యంలో ఉన్న ఆస్ట్రేలియా,ఈ మ్యాచ్‌లోనూ విజయంపై కన్నేసింది. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో పోలిస్తే ఆస్ట్రేలియాకే కాస్త విజయావకాశాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. కెప్టెన్ రూట్ ఇంకా క్రీజులో ఉండటమే ఇంగ్లండ్‌కు సానుకూలాంశం.

- కోహ్లీ, ధావన్, రోహిత్ అర్ధశతకాలు
- 246/5 పరుగుల వద్ద ఇండియా డిక్లేర్
- ప్రత్యర్థి ముందు 410 పరుగుల భారీ లక్ష్యం
- కష్టాల్లో లంక.. రెండో ఇన్నింగ్స్‌లో 31/3
- మరో చారిత్రక విజయానికి చేరువలో విరాట్ సేన

న్యూఢిల్లీ: శ్రీలంకతో జరుగుతున్న చివరి, మూడవ టెస్టుపై టీమిండియా పట్టుబిగించింది. రెండో ఇన్నింగ్స్‌ను 246/5 పరుగులకు డిక్లేర్ చేయడం ద్వారా, అతిథ్య జట్టుకు 410 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. బర్త్‌డే బాయ్ శిఖర్ ధావన్, కెప్టెన్ విరాట్ కోహ్లీతోపాటు రోహిత్ శర్మ అర్ధశతకాలతో రాణించారు. 66 బంతుల్లో 49 పరుగులు చేసిన చతేశ్వర్ పుజారా కొద్దిలో అర్ధశతకాన్ని చేజార్చుకున్నాడు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లంకేయులను మన బౌలర్లు బెంబేలెత్తించారు. నాలుగోరోజు ఆట ముగిసే సమయానికి 31 పరుగులకే 3 వికెట్లను పడగొట్టారు. అంతకు ముందు మంగళవారం ఉదయం 356 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో శ్రీలంక బ్యాటింగ్ ప్రారంభించింది. భారత బౌలర్లను ప్రతిఘటించాలన్న వారి వ్యూహం ఎంతోసేపు నిలవలేదు. కెప్టెన్ దినేశ్ చండీమాల్ టెస్టు కెరీర్ బెస్ట్ స్కోరు (164) సాధించాడు. ఈ దశలో చండీమాల్ ఇన్నింగ్స్‌కు ఇషాంత్ ముగింపు పలికాడు. 373 పరుగుల వద్ద లంక ఇన్నింగ్స్‌కు తెరదించిన టీమిండియా, తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల ఆధిక్యాన్ని దక్కించుకుంది.

చివరి టెస్టులోనూ విజయమే లక్ష్యంగా కోహ్లీసేన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. వేగంగా పరుగులు చేసి, ప్రత్యర్థిని బ్యాటింగ్‌కు దించాలనే వ్యూహాన్ని అమలుచేసింది. కేవలం 52.2 ఓవర్లే బ్యాటింగ్ చేసిన ఇండియా, 4.7 పరుగుల సగటుతో 246 పరుగులు సాధించింది. మూడో వికెట్‌కు పుజారా, ధావన్‌లు కలిసి 17.2 ఓవర్లలో 77 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించారు. సందకన్ బౌలింగ్‌లో సింగిల్ తీయడం ద్వారా 82 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తిచేసుకున్న ధావన్, చినమాన్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి లాంగ్‌ఆన్‌లో డిక్‌వెల్లా చేతికి చిక్కాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన రహానే, మరోసారి నిరాశపరిచాడు. పది పరుగులకే పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన మురళీ విజయ్ (9) కూడా విఫలమయ్యాడు. ఆఫ్‌సైడ్‌కు దూరంగా వెళ్తున్న బంతిని నిర్లక్ష్యంగా ఆడి మూల్యం చెల్లించుకున్నాడు. సురంగ లక్మల్ బౌలింగ్‌లో వికెట్ల వెనుక కీపర్ డిక్‌వెల్లాకు దొరికిపోయాడు. పుజారా, ధావన్ వేసిన బలమైన పునాదులతో, భోజన విరామం తర్వాత కోహ్లీ, రోహిత్ బ్యాట్ ఝుళిపించేందుకు వీలుకలిగింది. వీరిద్దరు 15.2 ఓవర్లలో 90 పరుగులు రాబట్టారు. కోహ్లీ స్కోరులో కేవలం మూడు బౌండరీలో ఉన్నప్పటికీ, సింగిల్స్, డబుల్స్ రూపంలో వీలైనన్ని పరుగులు చేశాడు. స్ట్రయిక్‌ను రొటేట్ చేస్తూ, రోహిత్ శర్మ అవకాశం ఇచ్చాడు. 50పరుగుల వ్యక్తిగత స్కోరుకు చేరుకోగానే ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేస్తున్నట్లు ప్రకటించాడు.

కష్టాల్లో శ్రీలంక..

భారీ లక్ష్య ఛేదనకు మైదానంలోకి అడుగుపెట్టిన లంక బ్యాట్స్‌మన్‌ను భారత బౌలర్లు ప్రారంభం కట్టడి చేశారు.

మహ్మద్ షమి (1/8) ఆదిలోనే లంకను షార్ట్‌పిచ్ బంతులతో బెంబేలెత్తించాడు. ఇన్నింగ్స్ 5.5వ ఓవర్‌లో బంతిని మహ్మద్ షమి భయంకరమైన బౌన్సర్‌గా విసిరాడు. ఆడేందుకు తడబడ్డ సమరవిక్రమ (5) గ్లవ్స్‌కు తాకిన బంతి స్లిప్‌లో రహానె చేతికి చిక్కింది. మరొకవైపు రవీంద్ర జడేజా లంకేయులకు షాక్ ఇచ్చాడు. ఒకే ఓవర్లో 2 వికెట్లతో ఇప్పటికే డేంజర్ సిగ్నల్స్ పంపించాడు. ఐదు ఓవర్లు బౌలింగ్ చేసిన జడేజా కరుణరత్నెను 5 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద ఔట్ చేశాడు. ఆ వెంటనే సురంగ లక్మల్‌ను డకౌట్ చేసి లంకను దెబ్బతీశాడు. ధనంజయ డిసిల్వా (13), ఏంజెలో మాథ్యూస్ (0) క్రీజులో ఉన్నారు. జడేజా 2, షమి ఒక వికెట్ తీసుకున్నారు.

చివరి రోజు పిచ్ బౌలర్లకే అనుకూలించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ క్రమంలో నాలుగు వందల పరుగుల లక్ష్యాన్ని ఛేదించడం లంకకు కష్టసాధ్యమేనని, భారత్‌కు విజయం ఖాయమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. నాలుగో రోజు నిజానికి శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో కనీసం 29 ఓవర్లు వేయాల్సి ఉన్నా.. వెలుతురు సరిగా లేక 16 ఓవర్ల తర్వాత అంపైర్లు ఆటను నిలిపేశారు. అయితే చివరి రోజంతా ఉండటం, స్పిన్నర్లు వికెట్ల వేట మొదలుపెట్టడంతో శ్రీలంక ఈ మ్యాచ్‌ను డ్రా చేసుకోవడం కష్టమే. ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిచినా, మ్యాచ్ డ్రా చేసుకున్నా, వరుసగా 9వ టెస్ట్ సిరీస్ విజయం విరాట్ సేన ఖాతాలోకి చేరుతుంది.

స్కోరుబోర్డు

ఇండియా తొలి ఇన్నింగ్స్: 536/7 డిక్లేర్ (127.5ఓవర్లు)
రెండో ఇన్నింగ్స్: 246/5 డిక్లేర్ (52.2 ఓవర్లు)

శ్రీలంక తొలి ఇన్నింగ్స్: కరుణరత్నె - సి సాహా, బి షమి 0, పెరీరా - ఎల్‌బీడబ్ల్యూ బి జడేజా 42, డిసిల్వా - ఎల్‌బీడబ్ల్యూ బి ఇషాంత్ 1, మాథ్యూస్ - సి సాహా, బి అశ్విన్ 111, చండీమాల్ - సి ధావన్, బి ఇషాంత్ 164, సమరవిక్రమ - సి సాహా, ఇషాంత్ 33, రోహన్ సిల్వ - సి ధావన్, బి అశ్విన్ 0, డిక్‌వెల్లా - బి అశ్విన్ 0, లక్మల - సి సాహా, బి షమి 5, గమాగె - ఎల్‌బీడబ్ల్యూ బి జడేజా 1
సందకన్ - నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు - 16

బౌలింగ్: మహ్మద్ షమి 26-6-85-2, ఇషాంత్ శర్మ 29.3-7-98-3, రవీంద్ర జడేజా 45-13-86-2, అశ్విన్ 35-8-90-3

శ్రీలంక రెండో ఇన్నింగ్స్: 31/3, కరుణరత్నె - సి సాహా, బి జడేజా 13, సమరవిక్రమ సి రహానే, బి షమి 5, సురంగ లక్మల్ బి జడేజా 0, మాథ్యూస్ బ్యాటింగ్ 0

బౌలింగ్: ఇషాంత్ 3-0-6-0, షమి 3-1-8-1, అశ్విన్ 5-2-12-0, జడేజా 5-2-5-2

పొల్యూషన్ పరేషాన్...




కోట్లా మైదానంలో వాయు కాలుష్యం క్రికెటర్లను ఇబ్బందులకు గురిచేసింది. ఇరు జట్ల బౌలర్లు శ్వాస తీసుకోవడం సమస్యగా మారింది. బ్యాటింగ్ చేస్తున్నంత సేపు పొల్యూషన్‌పై ఎలాంటి ఫిర్యాదులు చేయని శ్రీలంక, ఫీల్డింగ్‌కు వచ్చేసరికి మాస్కులు ధరించింది. లంక పేస్ బౌలర్ సురంగ లక్మల్ గ్రౌండ్‌లోనే వాంతి చేసుకున్నాడు. ఆ వెంటనే ఫిజియో సాయంతో బయటకు వెళ్లిపోయాడు. తిరిగి 11వ ఓవర్లో మైదానంలోకి వచ్చాడు. కాలుష్య పొగ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురైన భారత బౌలర్ మహమ్మద్ షమి మైదానంలో వాంతి చేసుకున్నాడు. లంక రెండో ఇన్నింగ్స్‌లో ఆరో ఓవర్ వేసేందుకు షమి బంతిని అందుకున్నాడు. 5.5 వద్ద షమి వేసిన బంతిని ఎదుర్కొన్న సమరవిక్రమ(5).. రహానెకి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాటపట్టాడు. ఆ తర్వాత షమి బౌలింగ్ వేసేందుకు వచ్చే క్రమంలో కాస్త ఇబ్బంది పడ్డాడు. మైదానంలోనే వాంతి చేసుకున్నాడు. కాసేపటి తర్వాత మిగిలిన ఒక్క బంతిని వేశాడు. 7వ ఓవర్ తర్వాత మైదానాన్ని వీడాడు. ఇదిలావుండగా, కాలుష్యం దెబ్బతో బీసీసీఐ పరువు పోయినంత పనైంది.

దీంతో ఇకపై శీతాకాలంలో ఢిల్లీలో టెస్ట్ మ్యాచ్‌లు నిర్వహించకూడదని భావిస్తున్నది. 2020 దాకా శీతాకాలంలో ఢిల్లీ మ్యాచ్‌లకు షెడ్యూల్‌లో చేర్చకూడదని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అటు డాక్టర్లు కూడా ప్రస్తుతం ఢిల్లీ ఎలాంటి స్పోర్ట్స్ నిర్వహణైనా అనుకూలంగా లేదని తేల్చి చెబుతున్నారు. ఎన్జీటీ కూడా క్రికెట్ మ్యాచ్ నిర్వహణపై ఆగ్రహించిన విషయం తెలిసిందే.

యునిసెఫ్ క్రీడా ప్రచారానికి యువీ శ్రీకారం

కొలంబొ: ఐసీసీ ప్రోత్సాహంతో యునిసెఫ్ చేపట్టిన యువక్రికెటర్ల ప్రచార కార్యక్రమాన్ని భారత క్రికెటర్ యువరాజ్‌సింగ్ ప్రారంభించారు. దక్షిణాసియాలో యువక్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో యునిసెఫ్ ఈ ప్రచారాన్ని నిర్వహిస్తోంది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంకకు చెందిన అండర్ -19 ఆటగాళ్లు పాల్గొన్నారు. వచ్చేయేడాది జనవరిలో న్యూజీలాండ్‌లో జరగనున్న అండర్-19 ప్రపంచకప్ క్రికెట్ టోర్నీలో ఈ జట్లు తలపడనున్నాయి. ఈ సందర్భంగా యునిసెఫ్, ఐసీసీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో యువకులు, అండర్-19 ఆటగాళ్లు స్నేహపూర్వక మ్యాచ్ ఆడారు. ఐసీసీ సీఈవో మాట్లాడుతూ, అంతర్జాతీయ క్రికెట్‌లోకి రంగప్రవేశం చేసేందుకు అండర్-19 ప్రపంచకప్ యువ ఆటగాళ్లకు గొప్ప అవకాశమని చెప్పారు. యునిసెఫ్‌తో కలిసి పనిచేయడం సదవకాశంగా భావిస్తున్నామని అన్నారు.





గుర్‌ప్రీత్‌పై 2 మ్యాచ్‌ల నిషేధం

న్యూఢిల్లీ: ఇండియా నంబర్ వన్ గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ పై రెండు మ్యాచ్‌ల నిషేధం విధించారు. దీంతోపాటు మూడు లక్షల రూపాయల జరిమానాకు గురయ్యాడు. ఇండియన్ సూపర్ లీగ్‌లో దూకుడుగా వ్యవహరించి, హింసకు పాల్పడినందుకు అతడిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు ఐఎస్ఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొంది. మంగళవారం సమావేశమైన ఏఐఎఫ్ఎఫ్ క్రమశిక్షణ కమిటీ, ఆర్టికల్ 49లో పేర్కొన్న క్రమశిక్షణ నిబంధనలను గుర్‌ప్రీత్ ఉల్లంఘించినట్లు నిర్ధారించింది. జరిమానా సొమ్మును ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్‌కు పది రోజుల్లోగా చెల్లించాలని కమిటీ ఐఎస్ఎల్ ఆదేశించింది.

ఎఫ్‌సీ బెంగళూరు తరపున ఆడుతున్న గుర్‌ప్రీత్ గతవారం ఎఫ్‌సీ గోవాతో జరిగిన మ్యాచ్‌లో ఉద్దేశపూర్వక దాడికి పాల్పడ్డాడు. ప్రత్యర్థి జట్టులోని ఆటగాడు మాన్యూల్ లాంజరోట్ బ్రూనోను వెనుక వైపునుంచి తలతో ఢీకొట్టాడు. దీంతో మ్యాచ్ రిఫరీ మార్చింగ్ ఆర్డర్ జారీచేశాడు.

తొలి హాఫ్‌లో ఎఫ్‌సీ గోవా జట్టుకు పెనాల్టీ పాయింట్ ఇచ్చాడు. నవంబర్ 30న జరిగిన ఈ మ్యాచ్‌లో బెంగళూరు 3-4 తేడాతో ఓటమి పాలైంది. తాజా నిర్ణయం బెంగళూరు జట్టుకు అశనిపాతమైంది. రేపు నార్త్‌ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సీతో గుర్‌ప్రీత్ లేకుండానే తలపడాల్సి రావడం బెంగళూరుకు ఇబ్బందికరమే.



Printed & Published by **MOOTHA GOUTAM** on behalf of Andhra Prabha Publications Ltd., and Printed at Andhra Prabha Publications Ltd., Part no 75, Opp: Time Hospital, Ashok Nagar, Vijayawada - 520010.
Editor: Mootha Goutam, Responsible for News selection under PRB ACT. RNI Regd No. 3464/59.

ఆంధ్రప్రభ
lifepage2012@gmail.com
లైఫ్
బుధవారం 6
డిసెంబర్ 2017
I
అటెన్షన్

ఇప్పుడున్న టెక్నాలజీ ప్రపంచంలో ఎలాంటి వస్తువులు పగిలి ముక్కలయినా వాటిని తిరిగి అతికించే మార్గాలున్నాయి. కానీ ఒక్క మనసు విషయంలో మాత్రం...ఇంతవరకు ఏ పరిశోధకులూ అలాంటి మార్గాలను కనిపెట్టలేకపోయారు. అందుకే ఇప్పుడు మానవ సంబంధాల నిర్వహణ మహా కష్టంగా మారిపోయింది. ముఖ్యంగా భార్యాభర్తల బంధానికి ఇది మరింతగా వర్తిస్తుంది. ఎన్ని పాళ్లలో ఉప్పుకారాలు, మసాలాలు వేస్తే...వంట ఎంత రుచిగా వస్తుందో తెలిసినట్టుగా...ఒక రిలేషన్ సవ్యంగా సాగాలంటే...ఎన్నిపాళ్లలో మన భావోద్వేగాలను ప్రదర్శించాలి...అని తెలిపే లెక్కలు మనకు లేవు. మానసిక శాస్త్రవేత్తలు అందుకు మార్గాలు చెబుతారు కానీ...అవి కూడా అందరికీ ఒకేలా పనిచేస్తాయని చెప్పలేము. అయినా రిలేషన్‌ని పటిష్టంగా ఉంచే కొన్ని ప్రాథమిక సూత్రాలు ఉన్నాయి. వీటిని ఆచరిస్తే...అనుబంధం దెబ్బతినకుండా ఆపవచ్చు-



తీయని బంధం... చేదెక్కకుండా ఉండాలంటే!

వివాహ బంధం పదికాలాలు నిలబడాలంటే కౌన్సెలింగ్‌లు, కోర్టులు, చట్టాలు, తీర్పులు, పోలీస్ స్టేషన్లు...ఇవేవీ పూర్తిగా పనిచేయవు. ఇద్దరిలో కాస్త సహృదయత, సంయమనం, ముఖ్యంగా తమ బంధం పట్ల గౌరవం...ఇవన్నీ ఉండాలి. వ్యక్తిగా ఉన్నత దృక్పథం ఉన్న మనుషుల మధ్య అభిప్రాయ భేదాలు వచ్చినా...వారి మధ్య హింస ఉండదు. అవగాహనతో విడిపోవటం జరుగుతుంది. అలాకాకుండా నిత్యం గొడవపడుతూ...అదే అనుబంధం అనుకుంటేనే సమస్య. అలాంటి వారికి ఈ సూచనలు పనిచేస్తాయి. వివిధ అధ్యయనాల ద్వారా నిపుణులు తేల్చిన నిజాలు ఇవి.



మధుర స్మృతితో మళ్లీ ప్రేమ చిగురించవచ్చు

శిరీష, సతీష్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వారి పెళ్లయి అయిదేళ్లవుతోంది. ఇప్పుడు వారి వివాహ బంధంలో నాటి ప్రేమ లేదు. నిత్యం ఎవో ఒక గొడవలతోనే తెల్లారుతోంది. శిరీష ఆశించినట్టుగా సతీష్ సంపాదించలేకపోతున్నాడు. ఆమె చిన్ననాటి జీవితానికి ఇప్పటి జీవితానికి చాలా తేడా వచ్చేసింది. దాంతో ఆ అసంతృప్తిని ఏదో ఒక రూపంలో వెళ్లగక్కుతూనే ఉంది. అది సతీష్‌కి నచ్చడం లేదు. ఆమె అసంతృప్తి అతని అహాన్ని దెబ్బతీస్తోంది. తనని ఆమె తక్కువగా చూడటం...అతను తట్టుకోలేకపోతున్నాడు. ఇద్దరి మనసుల్లోనూ...ఇక తమ బంధం ముగిసిపోతుందేమో...అనే భావన కలుగుతోంది. వారిద్దరు విడిపోతే వారి ఇద్దరు చిన్నారులు ఏమైపోతారోనని ఇరువురి తరపువారు భయపడుతున్నారు. ఇద్దరి దృష్టి...తమ బంధం ఎంతగా వీగిపోతున్నది...అనే విషయంమీదే ఉంది కానీ...ఒకప్పుడు తమ మధ్య ఉన్న ప్రేమ వారికి గుర్తు రావటం లేదు. ఏ అనుబంధమైనా మొదట్లో చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. తరువాత కాలంలో మొదటిసారి కలుసుకున్నపుడు ఉన్న ఆకర్షణ, ఉద్వేగాలు తగ్గిపోతాయి. అవి పూర్తిగా మరపు పొరల్లోకి వెళ్లిపోయి...అసలు... ఓ పదిజన్మలను నుండి తాము ఇలాగే కొట్టుకుంటున్నామేమో...అనే ఫీలింగ్ కలిగే స్థితి కి చేరతారు. ఇలాం టప్పుడు... తొలిసారి తాము కలుసుకున్నప్పటి సంఘటనలను గుర్తు చేసుకోవటం వలన ఫలితం ఉంటుందంటున్నారు పరిశోధకులు. సరిగ్గా అలాంటి భావోద్వేగాలను తిరిగి సృష్టించుకుంటే మంచి ఫలితం ఉంటుందని...ఆనాటి ఇష్టం మళ్లీ మొలకెత్తవచ్చని వారు చెబుతున్నారు.



విషయాన్ని దాటిపోవద్దు

ఏ ఇద్దరు మనుషుల మధ్య గొడవ వచ్చినా ఇలాగే జరుగుతుంది. ఆ సంఘటనని వదిలేసి..ఎప్పటి విషయాలనో తవ్వుకుంటూ ఉంటారు. ఇది సరికాదు. ఒకరినొకరు ఎగతాళి చేసుకోవటం, కించపరచుకోవటం అసలు చేయకూడదు. ఇలా చేయడమంటే...బంధాన్ని తిరిగి పునరుద్ధరించుకోవటం కాకుండా దాన్ని మరికాస్త బలహీనపరచుకోవటమే అవుతుంది.

వయసు మీరుతున్నా...మరింత మానసిక బంధం

కొన్ని జంటల్లో వయసు పైబడుతున్న కొద్దీ..ఒకరినొకరు విమర్శించుకోవటం పెరిగిపోతుంది. కొంతమంది మాత్రం మరింత ఆనందంగా స్నేహపూర్వకంగా ఒకరి సాన్నిహిత్యాన్ని మరొక ఆస్వాదిస్తుంటారు. వయసు పెరుగుతున్నపుడు రకరకాల భయాలు కూడా వేధిస్తుంటాయి. అనారోగ్యాలు, ఆర్థిక బాధలు, పిల్లలు దూరంగా ఉండటం లాంటి సమస్యలు భయపెడుతుంటాయి. ఇలాంటప్పుడు కాస్త గతంలోకి తొంగి చూసుకోవటం మంచిది. ఎన్ని కష్టనష్టాలను దాటి వచ్చారో, ఎన్ని ఆనంద క్షణాలను పంచుకున్నారో, ఎన్ని విజయాలు చవిచూశారో...ఇలాంటివాటిని గుర్తుచేసుకోవటం వలన...తమ బంధం విలువ మరొకసారి తెలిసివస్తుంది. అంతేకాదు...తమ జీవితాల్లో నవ్వుల పువ్వులు పూయించిన సంఘటనలను గుర్తుచేసుకుని తిరిగి నవ్వుకోవటం మానసిక ఆరోగ్యానికి చాలామంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇద్దరు వ్యక్తులు కలిసి...ఆనందంగా నవ్వుకోగలిగితే వారి మధ్య మానసిక బంధం బాగున్నదనే అర్థం. ఎంతగా నవ్వులు పంచుకుంటే అంతగా బంధం బలపడటమే కాకుండా...పరస్పర ఆకర్షణ సైతం అంతగా పెరుగుతుంది.

మాట్లాడండి...మాట్లాడనివ్వండి

భార్యాభర్తల మధ్య వచ్చే చాలా గొడవలకు కారణం..ఒకరి మాటలు ఒకరు వినకపోవటం. ఎంతగా మాట్లాడితే అంతగా సమస్య తీవ్రత తగ్గుతుంది. ఒకరిమాటలు ఒకరు వినకపోతే...ఇతరుల గురించి తామే ఒక అభిప్రాయానికి వచ్చేసి..అదే నిజమని నమ్ముతుంటారు. అలాకాకుండా ఇద్దరు... ఒకరు చెబుతున్నది ఒకరు విని అర్థం చేసుకుంటే..అవతలి వారి మనసులోని భయాలు అపోహలు అపార్థాలు సైతం అర్థమవుతాయి. పిల్లలు ఉన్నవారు.. వారు లేని సమయంలో ఇలా మనసువిప్పి మాట్లాడుకుంటే మంచిది. రిలేషన్ దెబ్బతిన్నవారే కాదు...ప్రతి జంటా వారానికి ఒక్కసారయినా...ఇలా తమలోని భావాలను బయటకు వెల్లడించడానికి సమయాన్ని కేటాయించుకోవాలని మానసిక నిపుణులు సలహా ఇస్తున్నారు.

అటువైపు వారితో అనుకూలంగా...

ఇది చాలామంది పాటిస్తుంటారు. భార్య తరపువారితో భర్త, భర్త తరపువారితో భార్య కలిసిపోయి స్నేహపూర్వకంగా ఉండటం అనేది...భార్యాభర్తల బంధానికి ఒక బలమైన పునాది. కొంతమందయితే ఇలా చేయకపోగా..ఒకరితరపువారిని మరొకరు విమర్శించుకుంటూ ఉంటారు. ఇది అనవసరంగా తెచ్చిపెట్టుకునే సమస్య. మనిషి దేన్నయినా భరిస్తాడు కానీ...తన పుట్టుకను, పెంపకాన్ని, తన ఉనికిని విమర్శిస్తే తట్టుకోలేడు. అందుకే ఇలాంటి విమర్శలు భార్యాభర్తల బంధానికి బీటలు పడేలా చేస్తాయి.

నిఘా మనస్తత్వం వద్దు...

భార్య తాలూకా లేదా భర్త తాలూకా మెయిల్స్‌ని కానీ, ఆన్‌లైన్ హిస్టరీని కానీ రహస్యంగా చూడాలనే ఆలోచన వస్తే...దాన్ని తుంచేయమంటున్నారు మానసిక నిపుణులు. అలా చెక్‌చేసే ముందు..'అంటే ఇప్పటివరకు నాకు అతనిమీద, లేదా ఆమెమీద నమ్మకం లేదా' అనే ప్రశ్నని వేసుకోమని చెబుతున్నారు. ఇలాంటప్పుడు రుజువులకోసం చెక్‌చేయటం కంటే...కేవలం మనసులో ఉన్నదాన్ని బయటపెట్టి మాట్లాడుకోవటం మంచిదని వారు సలహా ఇస్తున్నారు.

మీతో మీ అనుబంధాన్ని పెంచుకోండి...

అనుబంధాల విషయంలో ఒక అంశాన్ని మనం గుర్తుంచుకోవాలి. తమపై తమకు నమ్మకం, సొంత వ్యక్తిత్వం ఉన్నవారు ఇతరులను సైతం అలాగే చూడగలుగుతారు. గొప్ప బంధమంటే...గంటలకొద్దీ ఫోన్లలో మాట్లాడుకోవటం, ఒకరిపై ఒకరు బాగా ఆధారపడిపోయి బతకటం కాదు. ఎవరి జీవితాన్ని వారు నిర్మించుకునే తెలివితేటలు ఉండాలి. ఇద్దరికీ ఎవరికి వారికి అభిరుచులు, లక్ష్యాలు, స్నేహాలు లాంటివి ఉండవచ్చు. ఒక మనిషి ఎప్పుడూ నిత్యనూతనంగా తాజా ఆలోచలతో ఉన్నపుడు అతను లేదా ఆమె తన జీవితభాగస్వామికి సైతం ఆకర్షణీయంగా కనిపించవచ్చు.

క్రూరత్వాన్ని వదిలేయండి..

ఇది పరిశోధకులు మరీమరీ హెచ్చరిస్తున్న విషయం. విజయవంతమైన వైవాహిక బంధంలో ఉన్నవారు ఒకరిపట్ల ఒకరు క్రూరంగా ప్రవర్తించరు. ఒకరిని ఒకరు ఏ విధంగానూ బాధపెట్టాలని అనుకోరు. అలాంటి సందర్భమే వస్తే...ముందుగా ... అలా మాట్లాడటం వలన ఎలాంటి ప్రయోజనం ఉంటుంది...అసలు ఏం జరిగింది...అనే విషయాన్ని ఆలోచించాలని నిపుణులు చెబుతున్నారు. భాగస్వామిలో తమకు నచ్చని విషయం ఉంటే...ఆ అంశంపై దాడిచేయటం కాకుండా...ఆ విషయం మీకు ఎంత బాధని కలిగిస్తున్నదో చెప్పాలి. ఒక బద్ధకస్తుడైన భర్తని మార్చాలని అనుకున్న భార్య...అతని గుణాన్ని ఎత్తి చూపి రోజూ తిట్టటం వలన లాభం ఉండదు. అలా కాకుండా అతని గుణం వలన తన మనసుకి కలుగుతున్న బాధని, తన ఫీలింగ్స్‌ని నిజాయితీగా చెప్పటం వలన ప్రయోజనం ఉంటుంది.

మూడు కాలాలుగా ఊహిస్తే మంచిది

గొడవలు పడుతున్న దంపతులు చాలామంది తమ బంధాన్ని మూడుభాగాలుగా విడగొట్టి చూసుకుంటారు. చాలా గొప్పగా, ఆనందంగా గడిపిన మొదటిరోజులు అయిపోయాయని...తరువాత ఆ అనుబంధం మధ్యస్థితికి వచ్చి..ఆపై ముగిసిపోవడానికి సిద్ధంగా ఉన్నదని అనుకుంటారు. కానీ మానసిక నిపుణులు ఇది తప్పంటున్నారు. ఇలా కాకుండా అనుబంధాన్ని కాలాలుగా రుతువులుగా చూడాలని...అలా చూస్తే...తిరిగి మళ్లీ చిగురులు వేసే వసంతరుతువు వచ్చినట్టుగానే మంచి రోజులు వస్తాయనే భావన కలుగుతుందని వారు సలహా ఇస్తున్నారు.



వాల్ డెకరేషన్ ఐడియాస్

గదిలో... మదిదోచే చిత్రాలు!

ఇల్లంటే అనుబంధాల నిలయమే కాదు...అందులో మన అభిరుచులు సైతం ప్రతిబింబిస్తుంటాయి. ముఖ్యంగా ఇంటి అలంకరణ విషయంలో తమదైన ప్రత్యేక ముద్ర ఉండాలని చాలామంది కోరుకుంటారు. గోడలకు వేసే పెయింట్స్ రంగుల నుండి...ఇంటిముందు వాడే డోర్‌మ్యాట్ వరకు తమకు నచ్చినవే ఉండాలని ఆశిస్తారు. ఈ క్రమంలో గోడలపై అలంకరించే పెయింటింగ్స్‌కి చాలా ప్రాధాన్యత ఉంది. కనులకింపైన, మనసుకి హాయినిచ్చే చిత్రాలను గోడలపై వేయించుకునే అవకాశం ఉంది. వాల్ డెకాల్, వాల్ స్టికర్, వాల్ టాటూ, వాల్ వినిల్...ఇలా రకరకాల పేర్లతో పిలుస్తున్న ఈ వాల్ ఆర్ట్... చిత్రాల్లోని భిన్నత్వం...మనల్ని అశ్చర్యానందాల్లో ముంచెత్తుతుంది. పిల్లలు స్టిక్కర్ల ద్వారా చేతులపై ఎలా బొమ్మలు వేసుకుంటారో అలాగే ప్లాస్టిక్ షీట్ల మీద వేసిన డిజైన్లు... గోడలపై అతుక్కునేలా వీటిని రూపొందిస్తున్నారు. ఈ ఆర్ట్ ద్వారా చెట్లు, పూలు, జలపాతాలు.. లాంటి ప్రకృతిని గోడలపైకి బొమ్మలుగా తెచ్చుకోవచ్చు. ఇక్కడ ఫొటోల్లో కనబడుతున్న వాల్ అలంకరణలో అందమైన త్రీడీ డిజైన్లు ఉన్న వాల్‌పేపర్లను సైతం చూడవచ్చు.
సువాసనలకు బదులు..సౌందర్యాన్ని వెదజల్లుతున్న పూల చిత్రాలను ప్రతిరోజు చూసి సంతోషించాలనుకునేవారు...
ఇంటి అలంకరణలో ఇలాంటి వాల్ ఆర్ట్‌ని ప్రయత్నించవచ్చు.

ఆ పిల్లలు..పొగమానరు!



తల్లిదండ్రులు... తాము సిగరెట్ తాగుతూ.. తమ పిల్లలకు ఆ అలవాటు రాకూడదంటే కుదరదని... ఒక సర్వే తాలూకూ వివరాలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్ అలవాటున్న టీనేజి పిల్లల్లో 89 శాతం మందికి అది తప్పుగా కనిపించడం లేదు. ఎందుకంటే..మా తల్లిదండ్రులు కూడా అదే పనిచేస్తున్నారు కదా అంటున్నారు వారు. సిగరెట్ అలవాటు తమని ఆందోళనచెందని, కూల్ మనస్తత్వం ఉన్న మనిషిగా చూపిస్తుందని వారు నమ్ముతున్నారు. మనదేశంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రి ఆరు నగరాల్లో 1900మంది టీనేజి పిల్లలను ప్రశ్నించి ఈ వివరాలు వెల్లడించింది

- 87శాతం మంది టీనేజి పిల్లలు...సినిమాల్లో సెలబ్రిటీలు సిగరెట్ తాగుతూ..ఈ అలవాటుని పెంచుతున్నారని అభిప్రాయపడ్డారు.
- 78శాతం మంది పిల్లలు సెలబ్రిటీలు పొగ మానేయమని సలహా ఇస్తూ ప్రకటనల్లో కనిపిస్తే ఫలితం ఉంటుందని చెప్పారు.
- 75శాతం మంది...స్నేహితులు తాము తాగుతూ...తమకు ఇచ్చినప్పుడు తీసుకోకుండా ఉండలేమన్నారు.
- 53శాతం మంది టీనేజి పిల్లలు..సిగరెట్ తమకు ఒత్తిడిని వదిలించే సాధనంగా ఉపయోగపడుతోందని, దాని వలన తమ ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు.
- 90శాతం మంది పిల్లలు 19ఏళ్లు రాకముందే సిగరెట్‌కి అలవాటు పడుతున్నారు.
- 30శాతం మంది టీనేజి పిల్లలు తమ అలవాటుని కొనసాగిస్తూ...జీవితకాలాన్ని తగ్గించుకుంటున్నారు.

చింతన

దినఫలాలు

మేష రాశి: ప్రయాణాల విషయంలో అనుకూలత ఉంటుంది. పనులలో శ్రమ తగ్గుతుంది. ఆరోగ్యంలో అనుకూలత ఉంటుంది. ఆర్థిక చిక్కులు పరిష్కరింప బడతాయి. శత్రుభీతి పోతుంది.

వృషభ రాశి: అనుకూల పరిస్థితులు ఆర్థికంగా కొనసాగుతాయి. ప్రయాణాల ద్వారా అనుకూలత ఉంటుంది. ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు పొందుతారు. కుటుంబ వ్యవహారాల్లో సమస్యలు పరిష్కరింపబడతాయి. ఆదాయ మార్గాలు అన్వేషించగలుగుతారు.

మిథున రాశి: గృహకార్యాలు, కార్యక్రమాలు కలసి వస్తాయి. మానసిక ధైర్యం తగ్గుతుంది. ఆర్థిక అవమాన పరిస్థితులు కొనసాగుతాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలి. గతంలోని ఒప్పులు ఇప్పుడు తప్పులుగా మారతాయి. అధిక ప్రయత్నాలతో ఆదాయపరంగా అనుకూల పరిస్థితులు ఉంటాయి.

కర్కాటక రాశి: దూరప్రయాణాలు కలసి వస్తాయి. అభివృద్ధి కుటుంబ రీత్యా ఆనందాన్ని కలిగిస్తుంది. పిల్లల విషయంలో శ్రద్ధ తప్పనిసరి. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. ఆలోచన దోషాల ద్వారా సమస్యలు, అవమానాలు ఉంటాయి. కాబట్టి జాగ్రత్తలు పాటించాలి. ఆదాయ మార్గాలు అనుకూలం.

సింహ రాశి: ఆర్థిక ప్రయత్నాలు అనుకూలం. వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పర్వాలేదు. ఆర్థిక విషయాల్లో సులువుగా అవకాశాలు లభిస్తాయి. ఆదాయంలో ఆశాజనకమైన వాతావరణం ఉంటుంది.

కన్యా రాశి: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలం. ఆహ్లాద పరిస్థితులు గృహ రీత్యా ఉంటాయి. సంబంధ, బాంధవ్యాల విషయంలో మనస్పర్థలు చోటుచేసుకొంటాయి. కాబట్టి జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. స్థిరాస్తి విషయాల్లో చిరాకులు కొనసాగుతాయి. ఆదాయ మార్గాలు సులభతరమవుతాయి.

తులా రాశి: విదేశీ లావాదేవీలు లాభిస్తాయి. కళారంగంలో ప్రతిభ గుర్తించబడుతుంది. ముఖ్యమైన పనులలో జాప్యాలు కొనసాగుతాయి. ఆరోగ్యంలో అనుకూలత ఉంటుంది. ఆదాయంలో ప్రోత్సాహ పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.

వృశ్చిక రాశి: వ్యాపార ఒప్పందాలు అనుకూలం. ఉద్యోగ వ్యవహారాల్లో ఆశించిన ఫలితాలు లభిస్తాయి. మానసిక చిరాకులు తగ్గుతాయి. ఆరోగ్య ఖర్చులు పెరుగుతాయి. చేపట్టే కార్యాలలో వేగం తగ్గుతుంది. ఆదాయంలో అనుకూల/ప్రతికూలతలు ఉంటాయి.

ధనూ రాశి: ఉద్యోగ వ్యవహారాల్లో జాగ్రత్తలు పాటించాలి. ఆదాయంలో ప్రతికూలత ఉంటుంది. వేగంగా నిర్ణయాలు తీసుకోలేకపోతారు. ఆరోగ్య ఖర్చులు పెరుగుతాయి. గతంలోని పొరపాట్లు సరిదిద్దుకోగలుగుతారు. కుటుంబ వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

మకర రాశి: ఆరోగ్య రీత్యా అనుకూలత ఉంటుంది. విదేశీ లావాదేవీలు లాభిస్తాయి. ఆదాయానికి అనుకూల పరిస్థితులు ఉంటాయి. సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. ఆర్థిక వ్యవహారాలు అనుకూలం.

కుంభ రాశి: సంబంధ బాంధవ్యాల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. గృహకార్యాలు, కార్యక్రమాలు ఉపకరిస్తాయి. ఆరోగ్య క్రమశిక్షణ తప్పనిసరి. ఆరోగ్య ఖర్చులు పెరుగుతాయి. వ్యాపార అనుకూలత ఉంటుంది.

మీన రాశి: విద్యాప్రయత్నాలు అనుకూలం. నూతన స్నేహాలు అనుకూలిస్తాయి. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. ఆరోగ్య ఖర్చులు తగ్గుతాయి. కోర్టు వ్యవహారాల్లో అనుకూలత ఉంటుంది. ఆదాయంలో అనుకూల మార్పులు గోచరిస్తాయి.

7.12.17 గురువారం

మేష రాశి: గృహవిషయాలు అనుకూలం. విద్యా ప్రయత్నాలు అనుకూలం. రుణ ఒత్తిడులు తగ్గుతాయి. ఆరోగ్యంలో అనుకూల మార్పులు ఉంటాయి. ఆదాయంలో నూతన అవకాశాలు ఏర్పడతాయి.

వృషభ రాశి: మానసిక చిరాకులు పెరుగుతాయి. విద్యా ప్రయత్నాలు అనుకూలం. వాహన కొనుగోళ్ళు ఉపకరిస్తాయి. గృహకార్యాలు, కార్యక్రమాలు ఉపకరిస్తాయి. ప్రయాణాలు సుఖవంతం. ఆర్థిక ఇబ్బందులు పరిష్కరింపబడతాయి. ఆరోగ్యంలో జాగ్రత్తలు పాటించాలి. వేగవంతమైన నిర్ణయాలు పనికిరావు. ఆదాయంలో అభివృద్ధి ఉంటుంది.

మిథున రాశి: ఆరోగ్య అనుకూలత పెరుగుతుంది. విదేశీ లావాదేవీలు లాభిస్తాయి. స్థిరాస్తి విషయాల్లో ఆదాయం పెరుగుతుంది. పనులను అనుకొన్న సమయానికి పూర్తిచేయగలుగుతారు. అధిక ప్రయత్నాలతో అనుకూల పరిస్థితులు ఆదాయపరంగా ఉంటాయి.

కర్కాటక రాశి: ఆర్థిక లావాదేవీలు అనుకూలం. ఆరోగ్య విషయంలో క్రమశిక్షణ తప్పనిసరి. శత్రుభీతి పోతుంది. ఆదాయంలో అనుకూలత గట్టి ప్రయత్నాలతో సాధ్యం.

సింహ రాశి: ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్య రక్షణ తప్పనిసరి. వృత్తిలో గుర్తింపు లభిస్తుంది. ఒత్తిడులు అన్నిరకాలుగా పెరుగుతాయి. ఆరోగ్య ఖర్చులు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఆదాయ మార్గాలు మూసుకుపోతాయి. కాబట్టి జాగ్రత్తలు వహించాలి. ఆదాయంలో అసహన పరిస్థితులు ఉన్నా నెట్టుకు రాగలుగుతారు.

కన్యా రాశి: వాహన కొనుగోళ్లు ఉపకరిస్తాయి. దూరప్రయాణాలు లాభిస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలం. ఆర్థిక ప్రోత్సాహం ఉంటుంది. ఆరోగ్యంలో అనుకూల మార్పులు ఉంటాయి. ప్రత్యర్థులు బలపడతారు. ఆదాయంలో అనుకూల మార్పులు ఉంటాయి.

తులా రాశి: నూతన కార్యాలు, కార్యక్రమాలు లాభిస్తాయి. విద్యా ప్రయత్నాలు కలసి వస్తాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. విదేశీలావాదేవీలు లాభిస్తాయి. సినీరంగంలో ప్రతిభ గుర్తించబడుతుంది. ముఖ్యమైన పనులలో జాప్యాలు ఉన్నా అంతిమ విజయాలు కొనసాగుతాయి. ఆరోగ్యంలో అనుకూలత ఉంటుంది. సమాచారాలని సమయానికి సమర్పించలేకపోతారు. ఆదాయంలో ప్రోత్సాహ పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.


వృశ్చిక రాశి: గృహకార్యాలు, కార్యక్రమాలలో ప్రోత్సాహం ఉంటుంది. ఉద్యోగ యత్నాలు అనుకూలం. శుభవార్తలు వింటారు. మానసిక రుగ్మతలు కొనసాగుతాయి. ఆరోగ్యంలో ఖర్చులు పెరుగుతాయి. చేపట్టే కార్యాలలో వేగం తగ్గుతుంది. ఆదాయం పర్వాలేదు.

ధనూ రాశి: శారీరక శ్రమ తగ్గుతుంది. వ్యాపార ఒప్పందాలు లాభిస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలు లాభిస్తాయి. విదేశీలావాదేవీలు ఉపకరిస్తాయి. శ్రమ తగ్గుతుంది. పనులు వేగవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆరోగ్యం అనుకూలత పెరుగుతుంది. ఆదాయంలో మెరుగైన అవకాశాలు దగ్గరవుతాయి.

మకర రాశి: కోర్టు వ్యవహారాల్లో ఊరట లభిస్తుంది. ఆరోగ్య రక్షణ తప్పనిసరి. వ్యాపార ఒప్పందాలు లాభిస్తాయి. ఆరోగ్య ఖర్చులు పెరుగుతాయి. ఆకస్మిక విస్మయాలు ఆర్థికంగా ఉంటాయి. ఆదాయంలో అనుకూల వాతావరణం ఉంటుంది.

కుంభ రాశి: వ్యాపార విస్తరణలు కలసి వస్తాయి. ఆర్థిక ప్రోత్సాహం ఉంటుంది. ఆర్థికప్రయత్నాలు కలసి వస్తాయి. ఉద్యోగప్రయత్నాలు అనుకూలం. ఆకస్మిక ఖర్చులు లేకపోలేదు. ఆరోగ్యం ప్రతికూలత తగ్గుతుంది. స్థిరాస్తి విషయాల్లో జాగ్రత్తలు పాటించాలి. ప్రయాణాల విషయంలో కూడా సరైన అవగాహనతో కూడిన నిర్ణయాలు మాత్రమే విజయాలను కలిగిస్తాయి. ఆదాయంలో ప్రోత్సాహ పరిస్థితులు మాత్రం ఆనందాన్ని కలిగిస్తాయి.

మీన రాశి: ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయి. విధులను సక్రమంగా నిర్వహించగలుగుతారు. ఆరోగ్య రక్షణ ఉంటుంది. ముఖ్యమైన పనులలో వేగం పెరుగుతుంది. ఆదాయంలో జాగ్రత్తతో కూడిన నిర్ణయాలు ఉపకరిస్తాయి.



శ్రీ నూకల సూర్యనారాయణ
nookalasuryanarayana@gmail.com

అహంకార శిఖరం నుంచి
కైలాసశిఖరం వైపు...



శాపగ్రస్తుడైన నత్కీరుడు నడవలేని స్థితిలో ఉండగా కుమార స్వామి ప్రత్యక్షమై శివుడు కైలాసాన్ని దర్శించమన్నాడు కాని ఉత్తరకైలాసాన్ని అనలేదు కద, నీవు దక్షిణ కైలాసాన్ని దర్శించు, ఈ చెరువులో మునుగు అని తరుణోపాయం చెప్పాడు. చెరువులో మునిగి తేలగానే శ్రీకాళహస్తి, స్వర్ణముఖి నది కనిపించాయి. దానితో అతని కుష్ఠు వ్యాధి పోయింది. అప్పుడు నత్కీరుడు శ్రీకాళహస్తీశ్వరునిమీద, జ్ఞాన ప్రసూనాంబ మీద వంద పద్యాలు చెప్పాడు. అతనికి సాయుజ్యమిచ్చాడు శివుడు.

కవి ధూర్జటి శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యంలో నత్కీరుని పాత్రను తీర్చిదిద్దిన విధం అద్భుతం. అనుపమానం. నత్కీరుడు లౌకిక దురభిమానానికి లోనైనవాడు. కవితాభిమాన దురంధరుడు. పాండ్యరాజు కొలువులో కవులకు నాయకుడు. అందుకే అతను అహంకార శిఖరం వంటివాడు. దాని నుంచి కైలాస శిఖరానికి ప్రయాణించిన మార్గం క్లిష్టమైనది. దక్షిణ కైలాసమైన కాళహస్తిలో ముక్తి మార్గం ఉండగా ఆయన ప్రయాణం ఉత్తరంగా సాగింది. చివరకు దక్షిణ కైలాస శిఖర దర్శనంతో రోగ విముక్తితో పాటు ముక్తి మార్గం కూడా తెరుచుకుంది. పాండ్యరాజు కొలువులో ఒక శంఖాకార పీఠం ఉండేది. అది అగస్త్యుడిచ్చిన సాక్షాత్తు సరస్వతీ దేవి పీఠం. ఆ ముఖ్యాసనాన్ని అధిష్ఠించినవాడు నత్కీరుడు. ఆ సభలో అందరూ మెచ్చే విధంగా కవిత్వం చెప్పిన వానికి పాండ్యరాజు వేయి మాడలు బహుమానంగా ఇచ్చేవాడు.

ఆ రాజ్యంలోని ఒక మహా శివాలయంలో హరిధ్వజుడనే ఒక శివబ్రాహ్మణుడు అనుదినం శివునికి నివేదన పెట్టేవాడు. ఆ రాజ్యంలో ఆ సమయంలో తీవ్ర కరవు కాటకాలు ఏర్పడ్డాయి. తుంగముస్తి, ఈతగుజ్జు వంటివి తిని ప్రాణం నిలుపుకునే రోజులొచ్చాయి. ఆ పరిస్థితుల్లో ఆకలితో ప్రజలు మరణించసాగారు. ఆహారం కోసం అందరూ వలస వెళ్లిపోసాగారు. మనిషిని మనిషి తినే రోజులొచ్చాయి. హరిధ్వజుడు కూడా వలసపోదలిచాడు.

ఆ సమయంలో అతడు రోజూ అర్పించే శివుడు అతని ఎదుట ప్రత్యక్షమై తమిళ భాషలో శృంగార రసంతో రాసిన పద్యం ఒకటి ఇచ్చి ఇది రాజ సభలో చదివితే నీకు రాజు వేయి మాడలు ఇస్తాడు. దానితో సుఖంగా బ్రతుకుతూ ఉండు. ఈలోగా వర్షాలు వస్తాయి. పంటలు పండుతాయి అని చెప్పి పద్యం హరిధ్వజునికి చెప్పాడు. అతను ఆ పద్యాన్ని తీసికెళ్లి రాజు ముందు చదివాడు. 'సిందూర రాజగమనా ధమిల్ల బంధంబు సహజ గంధంబు' అనేది తమిళ పద్యానికి భావం. సిందూరం అంటే ఏనుగు. 'గజరాజు గమనం కలిగిన ఆ స్త్రీ జుట్టు ముడి సహజ సువాసనలతో అల రారుతోంది' అని దాని భావం. దానిని నత్కీరుడు ఆక్షేపించాడు. నవ్వుతూ 'జడకి సహజగంధం ఉందని వర్ణిస్తే లోకం నవ్వుతుంది' అన్నాడు. 'తప్పిది చెప్పరాదు కవితా సమయంబున కొప్పుగాదు. నీవు ఈ విధంగా రచించవచ్చే' అనగానే హరిధ్వజుడు బిత్తరపోయి, 'అయ్యా! నాకు ఈ పద్యాన్ని పరమేశ్వరుడు రాసి ఇచ్చాడు. తప్పొప్పుల గురించి నాకు తెలియదు' అన్నాడు.

అవమానభారంతో దేవాలయానికి తిరిగివచ్చి, 'నిండు సభలో అవమానించబడ్డాను, నా సిగ్గు, పౌరుషం పోయింది. ఎవరైనా తమకు వచ్చిన విద్యనే రాజుల వద్ద ప్రదర్శించి మెప్పు పొందాలి. ఇతరుల మీద ఆధారపడితే ఇలాగే జరుగుతుంది. నీ మాట నమ్మి వెళ్లాను. ఆ నత్కీరుని మాటలు నాకు అమిత దుఃఖాన్ని, వ్యధను కలిగిస్తున్నాయి. నా భాగ్యం ఇంతే అనుకుంటూ ఏదైనా అడుక్కుని ఈ పొట్టకు ఇంత తింటాను. నాకు సెలవిప్పించు' అన్నాడు శివుడితో.

శివుడికి కోపం వచ్చింది. ఆ నిటాలక్షుడు మారు రూపంతో సభలో ప్రవేశించి 'కటకట! యన్నత్కీరుండట! కవితము దప్పుపట్టెనటయటు పదమా యెటు తలెనో తెలిపెద' అన్నాడు. 'నేనెంతో మధురమైన పద్యం చెబితే ఈర్ష్యతో నత్కీరుడనేవాడు తప్పు పట్టాడట. లక్షణమో, అలంకారమో, పదబంధమో, రసమో ఏది తప్పు చెప్పండిక్కడే' అన్నాడు. ఆ పద్యం ముమ్మాటికీ తప్పే అన్నాడు నత్కీరుడు శివునితో. 'గిరి తనయాఘనకచభారంబు సహజ సుగంధం' అన్నాడు శివుడు. ఆ వచ్చినది శివుడని గ్రహించినా నత్కీరుడు అహంకారంతో 'అమ్మ విషయంలో (కేశాలకు సహజ సుగంధం ఉండడం) నిజం కావచ్చు. నువ్వు శివుడివి కాబట్టి ఆ విషయం నీకు తెలుసు. లోకానికి తెలియదు కదా' అన్నాడు. శివుడికి కోపం వచ్చింది 'తాలామాలపు మాటలు చాలు' అని తన నిజరూపంతో మూడో నేత్రం చూపాడు. దానికి నత్కీరుడు తల చుట్టువాడు గన్నులు గలిగిన బద్యంబు తప్పు! గాదన వసమే' (అయ్యా నువ్వు తలచుట్టూ కన్నులతో చూసినా పద్యం మాత్రం తప్పు తప్పే) అన్నాడు.

కుపితుడైన రుద్రుడు 'కుష్ఠు వ్యాధికి గురౌదువుగాక' అని శపించాడు. అప్పటికి అహంకారం తగ్గిన నత్కీరుడు శివుని కాళ్ళపై పడ్డాడు. తప్పులు క్షమించమన్నాడు. (అయితే శివుడు తప్పు రాయటమేమిటని సందేహం రావచ్చు. తన పాండిత్య ప్రకర్ష అంత గొప్పదని, శివుడొచ్చినా వెరవననే అతని గట్టి అహంకారం అణచడానికే శివుడు ఈ సన్నివేశాన్నంతటినీ సృష్టించాడని వ్యాఖ్యాతల మాట). 'కైలాస పర్వతాన్ని తిలకించు నీ వ్యాధి నయమవుతుందని శాపవిమోచనమిచ్చాడు శివుడు. అప్పటికి నత్కీరునిలో ముక్తి కాంతనందుకునేందుకు అన్వేషణ మొదలైంది. కైవల్యాన్ని సాధించాలంటే వయసులో ఉండగానే సాధించాలి.

వివిధ వ్యాధులతో వార్ధక్యంలో భగవంతుని దర్శించాలంటే ఎలా అని చింత పడ్డాడు. ముందు తన వ్యాధి నయం చేసుకోవాలని బయలుదేరి దారిలో అటుఇటుగా ఉన్న జంబునాధం దర్శించాడు. కావేరి, గోదావరి, పెన్నా, కృష్ణా నదుల్లో స్నానం చేశాడు. అరుణ గిరి, అన్నామలై, తిరువత్తూరు, నెల్లూరు, పిఠాపురం, సింహాచలం, గోకర్ణం, గయ గంగానది, కాశీ వంటి అన్ని తీర్థ క్షేత్రాలు దర్శించి శివుణ్ని సేవించాడు. అప్పటికి దేహమంతా పొడలు పట్టి చీము నెత్తురు కారుతూ ఈగలు మునురుతుంటే తన ఇష్టదైవమైన కుమారస్వామిని ప్రార్థించాడు. కుమార స్వామి ప్రత్యక్షమై శివుడు కైలాసాన్ని దర్శించమన్నాడు కాని ఉత్తరకైలాసాన్ని అనలేదు కద, నీవు దక్షిణ కైలాసాన్ని దర్శించు, ఈ చెరువులో మునుగు అని తరుణోపాయం చెప్పాడు. చెరువులో మునిగి తేలగానే శ్రీకాళహస్తి, స్వర్ణముఖి నది కనిపించాయి. దానితో అతని కుష్ఠు వ్యాధి పోయింది. అప్పుడు నత్కీరుడు శ్రీకాళహస్తీశ్వరునిమీద, జ్ఞాన ప్రసూనాంబ మీద వంద పద్యాలు చెప్పాడు. అతనికి సాయుజ్యమిచ్చాడు శివుడు.

కవి సుఖదుఃఖాలకు వశుడై పొంగిపొరలే హృదయ వేదనను శివునితో మొర పెట్టుకోవడం, ప్రవృత్తి నుంచి నివృత్తికి పయనిస్తూ, రాగ ద్వేషాలకు అతీతుడై అశ్రునయనాలతో ఈశ్వరుని శరణు వేడడాన్ని కవి ధూర్జటి ఎంతో హృద్యంగా వర్ణించాడు.

డాక్టర్ గాది శ్రీనివాస్
9989079742

అహింసా పరమో ధర్మః



యోయజేతాశ్వమేధేన మాసిమాసిఽవ్రతే స్థితః
వర్జయేన్మధుమాంసంచ సుమేతద్యుధిష్ఠిరః

ప్రతినెల అశ్వమేధ యాగం చేసిన వారికి ఏ గొప్పపుణ్యం కలుగుతుందో అంత పుణ్యం మాంసాహారం, మద్యపానం త్యజించిన వారికి కలుగుతుంది. ఇదే కాకుండా అంతఃకరణ శుద్ధి కలిగి ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. జన్మధన్యమవుతుంది.

- అంకం రాములు

మానవ జన్మ ముఖ్య కర్తవ్యాల్లో ఒకటి తనను తాను తెలుసుకోవడం. దీనినే స్వస్వరూపాన్ని తెలుసుకోవడంగా భావించవచ్చు. దీనినే పరమ పురుషార్థమైన మోక్షమంటారు. ధర్మార్థ కామ మోక్షములనే నాలుగు పురుషార్థాలలో మోక్షం ఒకటి. ఆత్మానాత్మ విచారణ వల్ల మోక్షం లభిస్తుంది. ఆత్మ జ్ఞానాన్నే మోక్షమంటారు. ఆత్మ జ్ఞానం శుద్ధమైన బుద్ధి కలవారికే లభిస్తుంది. వేదవిహిత కర్మలను ఆచరిస్తూ, నియమబద్ధమైన జీవితాన్ని గడిపేవారికే త్వరగా అంతఃకరణ శుద్ధమవుతుంది. ఇటువంటి వారికే ఆత్మానాత్మ విచారణ ధీశక్తి కలిగి, ఆత్మ నిష్ఠలో బుద్ధి స్థిరమవుతుంది. నియమబద్ధ జీవితంలో అహింస ఒకటి. అహింసా పరమో ధర్మః అని స్మృతులు, బుద్ధ మహాపురుషులు చెప్పారు. మనస్సు, వాక్కు, శరీరాలలో వేటితోనూ ఇతర ప్రాణులను హింసించరాదనేది దీని ఉద్దేశం.

భగవంతునికి ప్రీతికరమైన అష్ట విధ పుష్పాలలో ప్రప్రథమమైనదీ, అగ్ర స్థానంలో ఉన్నదీ ఈ అహింసే. అందువల్లనే అహింసా ప్రథమం పుష్పం అని పేర్కొన్నారు. మాంసాహారం తినడం హింసే అవుతుంది. (అయితే కొన్ని వర్గాల వారికి అది నిషిద్ధం కాదని విజ్ఞుల మాట).

దేవానామమృతం నృణాం ఋషీణాంచాన్న మోషధీ:
దైత్య రక్ష పిశాచాదేర్దత్తమద్యా మిషాదిచ

అనేది శాస్త్ర వచనం. సృష్టిప్రారంభంలో దేవతలకు అమృతాన్ని, మానవులకు అన్నాన్ని, ఋషులకు కందమూల ఫలాదులు, పిశాచాలకు, రాక్షసులకు మంసాహారం, మద్యపానం దైవం ప్రసాదించినట్లు శాస్త్ర వచనం.

మాంసః భక్ష మితా అముత్ర యస్యమాంసమిహాద్మ్యహం
ఏతన్మాంసస్యమాంసత్వం ప్రవదంతి మనీషిణ:
అనేది కూడా మాంసాహారాన్ని వ్యతిరేకిస్తోంది.

ధర్మం-మర్మం
మేరు మధ్య భాగం
గురువాక్కు

మేరు పర్వతానికి మధ్య భాగంలో పద్మానికి కేసరాల మాదిరి కురంగ, కురర, కుసుంబ, వైకంక, త్రికూట, శిశిర, పతంగ, రుచక, నిషధ, సినీవాల, కపిల, శంఖ, వైఢూర్య, జారుధి, హంస, ఋషభ, నాగ, కాల, అంజర, నారద మొదలైన ఇరువది పర్వతములు మేరు పర్వత మూలభాగాన్ని ప్రకాశింపచేయుచుండగా జఠర, దేవకూట పర్వతములు మేరు పర్వతమునకు పూర్వ(తూర్పు) భాగమున అష్టాదశ సహస్ర (18000)యోజనముల ఉత్తరమున వ్యాపించి రెండువేల యోజనముల విశాలమైన ఔనత్యం కలిగి ఉంటాయి.


ఇదేవిధంగా పశ్చిమ దిక్కున పవనపారియాత్రములు అను పర్వతములు దక్షిణ దిక్కున కైలాస, కరవీర పర్వతములు, ఉత్తరమున త్రిశృంగ, మకర పర్వతములు ఈ విధంగా నాలుగు దిక్కులుగా ఎనిమిది పర్వతములతో ఈ బంగారు పర్వతము అంతటా ప్రకాశిస్తుంటుంది. మేరు పర్వత శిరోభాగమున ఆత్మయోని అయిన బ్రహ్మ యొక్క పురము పదివేలయోజ నముల సమచతురస్రాకారంగా ప్రకాశిస్తుంటుంది. ఈ నగరం పేరు శాతకౌంభీ. ఈ పురము చుట్టూ అష్ట దిక్పాలకుల పురాలు, ఆయా దిక్కులలో బ్రహ్మ పురంలో నాలుగో భాగంగా ఎనిమిది పురాలు నివేశించి ఉంటాయి.



- డా॥ కందాడై రామానుజాచార్య



భగవద్గీత
నిరంతర భక్తమగ్నుడు ముక్తుడే



అధ్యాయం 6

శ్లోకం 31:

సర్వభూతస్థితం యో మాం
భజత్యేకత్వమాస్థితః।
సర్వథా వర్తమానోపి
స యోగీ మయి వర్తతే॥

తాత్పర్యము : నేను మరియు హృదయస్థ పరమాత్మ ఇరువును ఏకమేనని ఎరిగి పరమాత్మ భజన యందు నియుక్తుడైన యోగి అన్ని పరిస్థితుల యందును నా యందే నిలిచి యుండును.

భాష్యము : యోగి యొక్క పరిపూర్ణత ఏమిటంటే శ్రీకృష్ణుడే చతు ర్భుజ విష్ణువు రూపములో పరమాత్మ తన హృదయ ములోను మరియు ఇతరుల హృదయములోనూ నివసిస్తూ ఉన్నాడని గుర్తించుట. అనగా కృష్ణుని దివ్యసేవలో సదా నిమగ్నుడైన భక్తునికి అటువంటి పరిపూర్ణ యోగికి మధ్య తేడా లేనట్టే లెక్క.. ఇరువురూ ముక్త స్థితిలోనే నిలిచి యుంటారు. కాబట్టి కృష్ణ చైతన్యము అనునది యోగాభ్యాసములో ఉన్నతస్థితి అనబడు తుంది. ఈ అవగాహనను శ్రీ నారదముని, శ్రీల రూపగోస్వామి మరియు స్మృతి శాస్త్రములు సమర్థించుచున్నవి.

అంతర్జాతీయ కృష్ణ చైతన్యసంఘ సంస్థాపకాచార్యులు కృష్ణ కృపామూర్తి శ్రీశ్రీల ఎసి భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు రచించిన 'భగవద్గీత' యధాతథము ఆధారంగా సమర్పిస్తున్నాము.

Google play | iOS iTunes



ఆంధ్రప్రభ నాయిక

కళ్లు సరిగ్గా కనపడకపోతే ఎంత బాధగా ఉంటుందో చిన్నప్పుడే ఆమె స్వయంగా అనుభవించింది. ఆ బాధ ఇతరులు పడకూడదనే మంచి ఉద్దేశ్యంతో ఆప్తమాలజీ డిగ్రీ పొందింది. డబ్బు సంపాదన కోసం కాకుండా సేవాభావంతో చీకటి జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలనే సదుద్దేశ్యంతో ఆమె నేత్రమ్ ఐ ఫౌండేషన్ స్థాపించి తన సేవలను అందిస్తోంది. ఆ వివరాలు మీకోసం..

పేదల కళ్లల్లో 'ఆంచల్' వెలుగు

నేత్రమ్ ఐ ఫౌండేషన్ ఇప్పటి వరకు 150 క్యాంపులను నిర్వహించింది. ఈ ఫౌండేషన్ వారు ప్రతిసారి క్యాంపులో కనీసం 200 నుండి 250వరకు పేషెంట్లను పరీక్షిస్తారు. అలా ఇప్పటివరకు 60వేల మంది బాధితులును పరిశీలించడం జరిగిందని, 5000కేటరాక్ట్‌సర్జరీలు చేయడం జరిగిందని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఆంచల్ తెలిపింది.

ఆమె నివాసం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వారణాశి. తండ్రి ఆర్థోపీడియక్ సర్జన్, ఆమె చిన్నప్పటి నుంచే చాలా మందమైన గ్లాసులను ధరించేది. దీనివల్ల వచ్చే బాధ ఏమిటో ఆమెకు తెలుసు. ఇలాంటి బాధలు ఇంకెవరూ పడకూడదనే ఉద్దేశ్యంతో ఈ వృత్తిని ఎంచుకున్నాను అని చెప్పింది.

ఆమె కింగ్‌జార్జ్ మెడికల్ కాలేజ్ లక్నోఅండ్ మౌలానా అజాద్ మెడికల్ కాలేజీ ఢిల్లీలో విద్యాభ్యాసం పూర్తిచేసింది. కార్పొరేట్ లైఫ్‌స్టైల్‌కి ఆప్తమాలజిస్ట్‌గా వృత్తి చేపట్టడం ఎంతో సుగమం. ఆమార్గంలో వెళితే ఆమె ఎంతో ధనాన్ని ఆర్జించి మంచి జీవితాన్ని ఎంజాయ్ చేసేది. కాని ఆమె అలా ఎంచుకోలేదు. అటువంటి మార్గాలలో పయనించడం ఆమెకు ఇష్టం లేదు.

''ఒక్కొక్కసారి మేము నిర్వహించే క్యాంపులు చాలా వెనకబడిన ప్రాంతాలలో ఏర్పాటు చేసినప్పుడు అక్కడవారిలో ఎక్కువగా గ్లుకోమాను గుర్తించేవారం. దీనిగురించి చెప్పినప్పుడు వారికి అర్థమయ్యేది కాదు. దీనివల్ల క్రమేణా గుడ్డివారవుతారని వివరించిచెప్పినప్పుడు చాలా బాధపడేవారు. ఆపరేషన్ చేయించుకోవడానికి కావలసిన ఆర్థికస్థోమత తమకు లేదని బాధపడేవారు. అలాంటివారికి నేను ఆపరేషన్ చేయించే దాన్ని. కొద్దిరోజుల తర్వాత తమ కళ్లతో వారు లోకాన్ని చూస్తుంటే ఆ ఆనందం అనిర్వచనీయం. నేను కూడా అలాంటి సంతోషాన్నే వెదుకుతూ ఉండేదాన్ని'' అని ఆమె చెప్పింది.

''ఉపనిషత్తుల్లోని తమసోమా జ్యోతిర్గమయ స్ఫూర్తితోనే చీకటి జీవితాల్లో వెలుగు ప్రసాదించాలని నిర్ణయించుకున్నాను'' అని ఆంచల్ చెప్పింది. ఆమె మొదట్లో మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ పంచశీల్ ఆస్పత్రిలో పనిచేసేది. 2009సం.లో గుర్‌గావ్‌లోని ఫార్టిస్ మెమోరియల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, కార్నియా సేవల అధికారిగా తనమెడికల్ కెరియర్‌ను ప్రారంభించింది. ఆ తరువాత ఆమె వృత్తిలో చవిచూసిన కొన్ని పరిస్థితులతో మనసు కకావికలమై 2012 సం.లో నేత్రమ్ ఐ కేర్ ఫౌండేషన్‌ను స్థాపించింది.

నేను వేసిన చిన్న పునాది ఈరోజు పెరిగి పెద్దదై ఎంతోమందికి వెలుగును ప్రసాదిస్తున్నదని ఆమె ఎంతో సంతోషంగా చెప్పింది. తన లక్ష్యం పట్ల ఎంతో అంకితమై ఉన్నదామె. కాని ప్రాక్టికల్‌గా కావలసిన వారికి కళ్లు తెప్పించాలంటే ఎంతో కొంత ధనం అవసరమయ్యేది. దానికోసమని ఆమె మోడల్‌గా షోలలో పాల్గొనేది. దీనితో వచ్చిన డబ్బులను నేత్రమ్ ఐకేర్ సెంటర్ నిర్వహించే క్యాంపులకోసం వాడేది. కేవలం పరీక్షలే కాకుండా అవసరమైనవారికి సర్జరీలు కూడా చేసేది. శిబిరాల్లో రోగులను పరిశీలించినప్పుడు ఎవరికైతే సత్వర కంటి ఆపరేషన్ అవసరమో వారిని తన అంబులెన్స్‌లోనే తీసుకువెళ్లి ఆపరేషన్‌ను వెంటనే నిర్వహించేది.

ప్రతి క్యాంపులోనూ దాదాపు వందమంది వరకూ బాధితులకు సేవలను అందిస్తున్నారు. ఈ క్యాంపులలో 2000రూపాయల గ్లాసెస్ కేవలం 50రూపాయిలకే అందజేస్తున్నారు. తనకు అనుమానంగా ఉన్న ఆరోగ్య సమస్యలపై వాట్సప్‌లలో తనతోటి డాక్టర్లను అడిగి ఆమె తెలుసుకుంటుంది. ఆమె చేస్తున్న ఈసేవాకార్యక్రమం పట్ల ఆసక్తితో ఆప్టికల్స్‌లో 35రకాలబ్రాండ్ల వారు తమసేవలను అందిస్తున్నారు. ఆంచల్ టీమ్ ఆరు సెంటర్లను ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో నిర్వహిస్తోంది. ఎవరైతే అంకిత భావంతో ఈ క్యాంపులలో పనిచేస్తారో వారినే వాలంటీర్లుగా తీసుకుంటుంది.

నేత్రమ్ ఐ ఫౌండేషన్ వారంలో రెండు రోజులు సేవకే అంకితం చేసింది. ఆమె దగ్గర చికిత్స తీసుకునేవారు ఎక్కువగా వెనకబడిన వర్గాలకు చెందినవారే. సెక్యూరిటీ గార్డులు, హౌస్ హెల్పర్స్, ఆటో డ్రైవర్స్, వీధిలో ఉండే వృద్ధులు, ఫుట్‌పాత్ మీద ఉండే అనాథలవంటి వారికి ఉచితంగానే నేత్ర ఆపరేషన్ చేసేది. ఇప్పటి వరకు ఆమె 150 క్యాంపులను నిర్వహించింది. ప్రతిసారి 200-250మంది తప్పకుండా పాల్గొనేవారు. అది ఇప్పటికి అరవై వేలకు చేరింది. అంతే కాదు 5000ప్రో బోనో లేదా కేటరాక్ట్‌సర్జరీలను నిర్వహించింది. ఈరోజు నేత్రం టీమ్‌లో ఐదుగురు డాక్టర్లు పనిచేస్తున్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతిపేషెంట్ మంచి ఫలితంతో తిరిగి వెళతామనే నమ్మకంవారి కళ్లల్లో స్పష్టంగా కనబడుతుంది.

తాను ప్రారంభించిన ఈ ఫౌండేషన్ అభివృద్ధిపథంలో నడవడాన్ని చూసి ఆమె ఎంతో ఆనందపడింది.'' నేను నా మార్గంలో కేవలం 1/10వంతు ప్రయాణమే సాగించానని చెప్పింది. చాలామంది డాక్టర్లు మెకానికల్, మెటీరియలిస్టిక్‌గా తయారవుతున్నారు. ఎవరూ కూడా బాధితులకు సేవలు చేద్దామని అనుకోవట్లేదు. ప్రతి ఒక్కరూ కూడా తమ జీవితంలో సేవకోసం ఎంతో కొంత సమయాన్ని కేటాయించాలని ఆమె అభిప్రాయపడింది. ఈ ఇనిస్టిట్యూట్‌లో ప్రతి కంటి జబ్బుకు పరిష్కారం దొరుకుతుంది. దేని గురించి మీరు భయపడకుండా మీరు నేత్రమ్ ఐ కేర్ ఫౌండేషన్‌కి రావచ్చు'' అని ఆమె పిలుపునిచ్చారు.





ఆమె 'కలం' నిండా కన్నీళ్లే!

75 సంవత్సరాల వయసులో ఎవరైనా కృష్ణా,రామా అను కుంటూ భక్తి మార్గంవైపు దృష్టిని పెడతారు. కాని ఆమె అలా చేయ లేదు. ఎప్పటినుంచో తన మదిలో ఉన్న ఆశను నెరవేర్చు కోవాలనుకున్నది. అందుకే రాయడం వైపు దృష్టి పెట్టింది. అలా ఆమె కలం నుంచి జాలువారిన ''నంబూద్రి అంతర్జానమ్'' అంశంమీద రాసిన నవల ''మెమొ యిర్స్ ఆఫ్ ఎ నంబూద్రి ఉమెన్'' పెనుసంచల నాలను సృష్టిస్తుంది.

ఆమెకు ఇప్పుడు 90 సంవత్సరాలు. రచయిత/ రచయిత్రులు ఎక్కువమంది ముప్పయి సంవత్సరాల వయసులో ఉండగానే రాయడం మొదలుపెడతారు. చాలామంది పేరు సంపాదించాలనో, డబ్బు సంపాదించాలనో దృష్టితో చేస్తారు. ఈ రచనలతో చాలామంది పెద్దపెద్ద యూనివర్శిటీల నుండి డిగ్రీలు కూడా పొందుతారు. ఈ రచనలలో చాలా రకాలుంటాయి. కొంతమంది ప్రపంచమంతా తిరుగుతూ తమ అనుభవాలను అక్షరీకరిస్తారు. కాని దేవకి నిలయన్‌గోడ్ రచనలు స్త్రీ కష్టాల చుట్టే తిరిగాయి. ఆమె చదువుకున్నది తక్కువే అయినా ఆమె రచనలు ఎంతోమందిని ఆకట్టుకున్నాయి.

ఆ కాలంలో ఆమెకు ఇంటి నుండి బయటకు వెళ్లే పరిస్థితి కూడా లేదు. ఆమె కుటుంబంలో పన్నెండవ సంతానం. వారిది నంబూద్రి బ్రాహ్మణ కుటుంబం. వాళ్ల సంప్రదాయ కుటుంబంలో చాలామంది పెద్ద వయసువారే ఉంటారు. పెద్దవయసు వచ్చినా పద్ధతులన్నింటిని పాటిస్తారు. మహిళలను ఇంటి నుండి కాలు బయటకు పెట్టనిచ్చేవారు కాదు. ఆ కుటుంబంలో మహిళల జీవితం నాలుగుగోడల మధ్య అలా సాగిపోవలసిందే. ఆకాలంలో వితంతువులను అంతర్జానమ్ అని పిలిచేవారు.

దేవకి మొదటి పుస్తకం నష్టభోధాంగలితే, 2003లో ముద్రితమైంది. దీనిని మళయాళం నుంచి అనువదించడం జరిగింది. ఈ పుస్తకంలో ఆమె తన బాధనుగాని, కష్టాలను గాని వ్యక్తీకరించలేదు. జీవితమంటేనే కష్టాలతో కూడుకున్నదని చెప్పారు.

''నేను దేవకి, నా వయసు 75సంవత్సరాలు. ప్రఖ్యాత కుటుంబమైన నంబూద్రి వంశానికి చెందినదాన్ని. మా కుటుంబంలో ఆచార వ్యవహారాలు చాలా నిష్టగా ఉంటాయి. చదివించడం తక్కువ. చిన్న వయసులోనే వృద్ధులతో పెళ్లి చేసేస్తారు. బాల్యవివాహాల వల్ల ఎంతోమంది వాళ్ల భర్త ఇంటికి చేరకుండానే వితంతువులు అవుతున్నారు. వితంతువులతో మిగతా కుటుంబసభ్యులు చాలా నీచంగా వ్యవహరిస్తారు. పెళ్లిళ్లకు, కులంలో జరిగే ఇతర ఉత్సవాలకు రావడానికి అనుమతి ఇవ్వరు. చాలా కుటుంబాలలో ఒక వ్యక్తికి ఇద్దరు ముగ్గురు భార్యలుండడం సహజంగానే ఇక్కడ కనబడుతుంది. దీనివల్ల అక్కడ ఉండే వారిలో కోపం, అసూయ, ద్వేషం వంటివి కనబడుతూనే ఉంటాయి.

ఆమె నాలుగు పుస్తకాలు రాసి ముద్రించడం వల్ల ఆమె ఎంతో ధనాన్ని ఆర్జించగలిగింది. ఇప్పుడు ఆమె జీవితం ధనికంగా మారింది. ఆమె రచనా శైలి ఆమె జీవితంలాగే సాధారణంగా ఇద్దరు మాట్లా డుకుంటున్నట్టుగా ఉంటుంది.



ఆమె నంబూద్రి కులంలో ఆడవారి గురించి చెబుతూ...

''ఆడపిల్ల పుట్టకమందు నుంచే వివక్షను ఎదుర్కొంటుంది. ఏ కుటుంబంలోనైనా స్త్రీ గర్భవతైతే మొదటగా అందరూ కోరుకునేది అబ్బాయి పుట్టాలనే. అబ్బాయి పుడితే సంతోషంతో, ఉత్సవాలు చేసుకుం టారు. ప్రపంచానికి వినబడేట్టు అబ్బాయి పుట్టాడని గట్టిగా అరుస్తారు. అదే ఆడ పిల్ల అయితే వంట ఇంటిదొరు నెమ్మదిగా తడుతూ ఆడపిల్ల పుట్టిందని చెబుతారు''అని చెప్పిందామె.

ఇలాంటి వివక్ష నంబూద్రి గృహాలలో ఎన్నింటినో ఆమె కళ్లారా చూసింది. ఆడపిల్లలను, అబ్బాయిలను ఎంత వివక్షతతో చూస్తారనేది ఇల్లామ్స్‌లో రాశారు. పురాణాలు చదువుకునేవరకు ఆడపిల్లలను చదివించేవారు. అవి తప్పులు లేకుండా చదివేతే చాలు అనుకుంటారు. అబ్బాయిలు వాళ్లకు నచ్చినంతకాలం నచ్చిన చదువులు చదువుకోవచ్చు. అన్నాతమ్ముళ్లు వాళ్ల అక్కాచెల్లెలను చూడడానికి వీలులేదు. ఆడపిల్లల జీవితం చీకటితో మొదలై చీకటి మూలల్లో దాగి ఉంటుందని ఆమె చెప్పింది. ఇక్కడ నానమ్మను ఇరిక్కనమ్మ అంటారు. నానమ్మ పిల్లల సంరక్షణను చూసుకుంటుంది. నంబూద్రి మహిళలు కేవలం ఒక సంవత్సరం మాత్రమే ఆడపిల్లలకు పాలను ఇస్తారు. అదే మగపిల్లలు అయితే అయిదుసంవత్సరాల వరకు ఇస్తారు. ఆడపిల్లలను ఎక్కువగా సాకేది ఆయాలే. వాళ్లే గుడులకు తీసుకెళ్లడం, పార్కులలో ఆడించడం, స్విమ్మింగ్ నేర్పించడం, కథలు చెప్పడం వంటివి చేస్తారు. ఆడ పిల్లలకు యుక్తవయస్సు వచ్చిందంటే ఆయమ్మలను ముట్టుకోకూడదు. ఎందుకంటే వాళ్లు తక్కువ కులం నుంచి వచ్చిన వారు కాబట్టి వారిని ముట్టుకోకూడదు.

''నేటి మహిళ ఎంత అదృష్టవంతురాలు. ఆమె ఏది కావాలంటే అది చేయగలుగుతుంది. చదువుతుంది, పనిచేస్తుంది, విహారయాత్రలకు వెళ్తుంది, తన గళాన్ని ఎత్తి వ్యతిరేక తను ప్రదర్శిస్తుంది. నా యుక్తవయస్సులో ఉన్నప్పుడు ఎవరూ కూడా మున్ముందు ఇలాంటి పరిస్థితులు మహిళలకు వస్తాయని ఎవరూ కూడా ఊహించి ఉండరు'' అని ఆమె చెప్పింది.

మేముండేది త్రిస్సూర్. నా చెల్లెలు నా దగ్గర ఉంటుంది. మాకు సమయం దొరికినపుడల్లా మేమిద్దరం మా చిన్న నాటి విషయాలను చర్చించుకుంటాం. మా నానమ్మ నుంచి చాలా కథలను విన్నాను. నా మనుమడు తథాగతన్ ఆ కథలన్నింటిని రాయమని అడిగాడు.


ఆమె కొత్తగా నంబూద్రి అంతర్జానమ్ మీద **''మెమొ యిర్స్ ఆఫ్ ఎ నంబూద్రి ఉమెన్''** అనే పుస్తకాన్ని మళయాళంలో రాశారు. ఈ సంకలనాన్ని ఇంగ్లీషులోకి రాధికా మీనన్, ఇందిరా మీనన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్‌లో ముద్రించారు. చిన్నప్పుడు నవలలను వారు రహస్యంగా చదివేవారు. పుస్తకాలను కూడా వాళ్ల అన్నలతో తెప్పించుకునేవారు. బెంగాలీ నవలలంటే ఆమెకెంతో ఇష్టం. వాళ్ల చెల్లెలు ఎక్కువగా కవితలను చదివేది. ఆమె తను చదివిన విషయాలపై ఆమె తన భావాలను వ్యక్తీకరించేది. అవి ఆమె రచనలకెంతో ఉపయోగపడేది. ఆమె వివాహం నిలయన్‌గోడ్‌తో పదిహేను సంవత్సరాల వయసులో జరిగింది. మహిళగా తనను పుస్తకాలు చదువుకోవడానికి అవకాశమిస్తారని సంతోషపడింది. కాని ఆమె భర్త రవి ఆమె మెడలో ఎరుపు దండలను వేస్తూ ఇంక్విలాజ్ జిందాబాద్ అంటూ స్వాగతించాడు. నిలయన్‌గోడ్స్ అనేది ఉన్నత కుటుంబం. అక్కడ సాంప్రదాయాలు వేరేగా ఉండేవి. ప్రతిరోజూ ఒక ట్యూటర్ ఇంటికి వచ్చి ఆమెకు ఇంగ్లీషును ఇంటి దగ్గరే నేర్పించేవారు. ఆయన మహిళల స్వయం ఉపాధి, ఉద్యమాలు, మీద ఎక్కువగా దృష్టిపెట్టి వారికి ఆ విషయాల పట్ల ఆసక్తి కలిగించేవాడు. ఆమె తన రచనలలో వరకట్నం, అంట రానితనం, డ్రెస్‌కోడ్స్, ఆహారపులవాట్లు, గురించి చాలా బాగా వ్యక్తీకరించారు. అలా ఆమె తను చెప్పాల్సిన విషయాలను చాలా సున్నితమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా పుస్తకంలో వివరించింది. ఆ పుస్తకం చదివిన వారు ఎ వరైనా కన్నీటి పర్యంతం కావల్సిందే.

పేదరికం ముందు ఈ బరువో లెక్కా...?

చరిత్ర సృష్టించిన మీరాబాయి చాను

ఆడవాళ్లు చాలా బలహీనులు, సున్నిత మనస్కులు అనే భావం మగవారిలో ఏర్పడడంతో ప్రతి రంగంలో వారిపట్ల ఒక చిన్నచూపు ఏర్పడుతూనే ఉంది. అలాంటి పరిస్థితుల్లో కూడా వివక్షకు ఎదురీదుతూ తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు కొంతమంది.క్రికెట్‌లో మిథాలీరాజ్, జులాన్ గోస్వామి, బాడ్మింటన్‌లో సైనా నెహ్వాల్,పి.వి. సింధు, బాక్సింగ్‌లో మేరీకోమ్, సరితాదేవి వంటివారు పురుషాధిక్యతను ఛేదించి చరిత్రసృష్టించారు. అలా చరిత్ర సృష్టించిన వారి జాబితాలో కొత్తగా మీరాబాయి కూడా చేరారు. ఆ వివరాలు మీకోసం...

సైఖోమ్ మీరాబాయి చాను ఆగస్టు8, 1994లో ఇంఫాల్‌ఈస్ట్ మణిపూర్‌లో జన్మించారు. ఆమెకు ఊహ తెలిసినప్పటి నుంచి వాళ్ల గ్రామంలో వెయిట్ లిఫ్టింగ్ సెంటర్ ఉండేది కాదు. కాని ఆమెకు వెయిట్ లిఫ్టింగ్ అంటే ఎంతో ఇష్టం. ఆటమీద ఉన్న ఆసక్తితో రోజుకు 60 కిలోమీటర్లు ట్రైన్‌లో ప్రయాణించి వేరే ప్రాంతానికి 2007లో ఇంఫాల్‌లోని ఖుమాన్ లంపక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన పోటీలలో ఆమె తొలిసారిగా తన ప్రతిభను నిరూపించుకున్నారు.



ఆమె చిన్నతనం నుంచే ఎంతో శ్రద్ధతో, ఆసక్తితో శిక్షణను తీసుకునేవారు. ఆమె పాల్గొన్న ప్రతి పోటీలో తప్పకుండా విజయం సాధించేది. 2013లో గువాహతిలో జరిగిన పోటీలో జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ సాధించారు. 2011సంవత్సరంలో ఇంటర్నేషనల్ యూత్ ఛాంపియన్‌షిప్ లో గోల్డ్ మెడల్‌ను సంపాదించారు. అలాగే సౌత్ ఏషియన్ జూనియర్ గేమ్స్‌లో కూడా మెడల్‌ను పొందారు. ఈ పోటీలలో ఆమె కనబరచిన అసాధారణ ప్రతిభను పోటీలో పాల్గొన్న ప్రతి అధికారి గుర్తించడమే కాదు మీరాబాయి చాను తప్పకుండా భవిష్యత్తులో మంచి అథ్లెట్ అవుతుందని అన్నారు. గోల్డ్‌మెడల్ సంపాదించిన తరుణంలో విలేకరులతో మాట్లాడుతూ- '' నా చిన్నతనం నుంచి 2013 వరకు ఈ పోటీ చాలా సులభంగా ఉండేది. కాని ఇప్పుడు సీనియర్లతో పోటీ చాలా కష్టతరమైంది'' అని అన్నారు.

గ్లాస్గోలో జరిగిన2014 కామన్‌వెల్త్ గేమ్స్‌లో ఆమె భారతదేశ ప్రతినిధిగా పాల్గొని విజయం సాధించారు. అక్కడ ఆమె చూపించిన ప్రతిభ అసాధారణమైనది. 48 కేజీల విభాగంలో ఆమె రజతపతకం సాధించారు. మొత్తం 170కేజీల బరువును విజయవంతంగా ఎత్తారు. మీరు ఈ రంగంలో ప్రవేశించడానికి స్ఫూర్తిగా నిలిచింది ఎవరు అని విలేకరుల అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ- ''నాకు స్ఫూర్తిగా నిలిచింది కుంజరాణి దేవి. ఆమెను మొదటిసారిగా నేను చూసినప్పుడే ఆమెలా నేను కూడా ఈరంగంలో శిక్షణను పొందాలని నిర్ణయించుకున్నాను'' అని తెలిపారు. ''నా చిన్న తనంలో మొదటిసారిగా కుంజరాణి దేవిని చూశాను. ఆమెను అందరూ ఎంతో ఆకర్షణీయంగా చూస్తున్నారు. కాని నాకు మదిలో అనుమానాలు మొదలయ్యాయి. అంత బరువైన వాటిని ఆమె ఎలా ఎత్తగలుగుతుందని. నేను ఈవిషయాన్నే మా అమ్మానాన్నలతో అన్నాను. నేను కూడా అలా బరువులు ఎత్తాలని ఉందని చెప్పాను. నేను చెప్పినదానికి వారు ఎంతో ఉత్సాహంతో తమ అంగీకారాన్ని తెలిపారు. మా రాష్ట్రంలో కుంజరాణి విజయాన్ని తిలకించిన ప్రతి మహిళ కూడా ఆమెనే స్ఫూర్తిగా తీసుకుని ఆమెలా తయారవ్వాల నుకుంటారు'' అని అన్నారు. రియో ఒలింపిక్స్‌లో ఆమె మొదటి రన్నర్‌గా వచ్చారు. ఒలింపిక్ రిహార్సల్స్‌లో ఆమె 85కేజీల విభాగంలో సునాయాసంగా బరువును ఎత్తి అందరినీ సమ్మోహపరిచారు. అలాగే 107కేజీలను కూడా ఎటువంటి తత్తరబాటు లేకుండా ఎత్తారు. మొత్తం 192కేజీల బరువును ఎత్తి ఒలింపిక్స్ గేమ్స్‌కి ఎంపికయ్యారు. మీరాబాయి చాను, కుంజరాణి దేవి రికార్డును అధిగమించారు. 107కేజీల బరువును సునాయాసంగా ఎత్తివేశారు. దృఢసంకల్పం ఉంటే దేనినైనా సాధించగలమని నిరూపించారు మీరాబాయి చాను.

వరుణ్‌తేజ్ తొలి ప్రేమ





నాగశౌర్య, ఉషా ముల్పూరి, శంకర్‌ప్రసాద్ ముల్పూరి, గౌతమ్

స్క్రిప్ట్‌పై నమ్మకంతోనే ఛలో చేశాం

- నాగశౌర్య


చిన్నప్పట్నుంచి ఏమీ అడక్కుండానే నాకు కావాల్సినవన్నీ అమ్మానాన్న సమకూర్చారు. ఇప్పుడు నేను అడక్కుండానే నన్ను హీరోగా పెట్టి ఛలో సినిమాను నిర్మిస్తున్నారు. నేను నమ్మిన స్క్రిప్ట్‌నే వాళ్లు నమ్మారు. మా చిత్రబృందానికంతటికీ ఈ చిత్రం స్క్రిప్ట్‌పై ఎంతో నమ్మకం ఉంది అని హీరో నాగశౌర్య చెప్పుకొచ్చారు. లోగడ ఊహలు గుసగుసలాడే, దిక్కులు చూడకు రామయ్య, లక్ష్మీరావే మా ఇంటికి, కల్యాణవైభోగం, జ్యోఅచ్యుతానంద వంటి చిత్రాలలో నటించిన నాగశౌర్య తాజాగా నటించిన చిత్రం ఛలో. త్రివిక్రమ్ దగ్గర సహాయ దర్శకుడిగా పనిచేసిన వెంకీ కుడుముల దర్శకత్వంలో ఐరా క్రియేషన్స్ పతాకంపై శంకర్‌ప్రసాద్ ముల్పూరి సమర్పణలో ఉషా ముల్పూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలోని చూసి చూడంగానే అనే పాటను విడుదలచేసిన సందర్భంగా నాగశౌర్య మాట్లాడుతూ, ఈ చిత్రం టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. ఈ సినిమాకు వెన్నెముకగా నిలిచినవారిలో ఛాయాగ్రాహకుడు సాయిశ్రీరామ్ ఒకరు. ఆయన లేకుంటే ఈ సినిమా చేయకూడదని అనుకున్నాం. మేము అంతగా నమ్మాం. మమ్మల్ని చాలాబాగా చూపించారు. కన్నడంలో కిరిక్‌పార్టీలో హీరోయిన్‌గా నటించిన రష్మిక మండన్న ఈ చిత్రంలో చాలాబాగా నటించింది. మహతి స్వరసాగర్ సంగీతం అలరిస్తుంది అని చెప్పారు. దర్శకుడు వెంకీ కుడుముల మాట్లాడుతూ, చూసి చూడంగానే పాటకు విడుదలైన కొద్దిసేపట్లోనే విశేషమైన స్పందన లభిస్తోంది. ఈ పాటను గుంటూరు ఏసీ కాలేజీలో చిత్రీకరించాం. సినిమా చాలాబాగా వచ్చింది. నోట్ల రద్దు సమయంలో పరిశ్రమలో సినిమాలే నిర్మాణం కావని కొందరు భయపెట్టారు. దాంతో చాలా వత్తిడికి గురయ్యాను. కానీ అదే సమయంలో నేను ఈ చిత్రకథ చెప్పాను. నా కథ నచ్చి, ఎన్ని సమస్యలున్నా సినిమా చేస్తామని హామీ ఇచ్చి, నిలబెట్టుకున్న నిర్మాతలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అని అన్నారు. చిత్ర సమర్పకుడు శంకర్‌ప్రసాద్ మాట్లాడుతూ, తొలి ప్రయత్నంలోనే మా సంస్థకు ఇంత ఆదరణ లభిస్తుండటం ఆనందంగా ఉంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులను అలరింపజేస్తుందన్న నమ్మకం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ఉషా ముల్పూరి, గౌతమ్, సినిమాటోగ్రాఫర్ సాయిశ్రీరామ్, ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు, సంగీత దర్శకుడు మహతి స్వరసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అదే నా ప్రత్యేకత



కాజల్

మూడు పదుల తర్వాత భవిష్యత్ జీవితాన్ని నిర్దేశించేది వివాహమే. బతికుంటే రానున్న ఏడు దశాబ్దాలు ఎలా ఉండాలో నిర్ణయిస్తుంది. పెళ్లి కొందరికి జీవితాంతం గుర్తుంచుకునే మధుర జ్ఞాపకమైతే..మరికొందరికి పీడకలను మిగుల్చుతుంది. అందుకే మూడు ముళ్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలంటారు. ఇక మన నాయికలైతే ఇంకాస్త ముందుచూపుతో ఉంటారు. పెళ్లి విషయం ప్రస్తావిస్తే మండిపడుతుంటారు. ఏ భాషలోనైనా తమకు నచ్చని ఒకే ఒక పదం పెళ్లి అంటుంటారు. కాజల్ అగర్వాల్ కూడా ఇదే మాట చెబుతోంది. 'పెళ్లెప్పుడు చేసుకుంటారు..?' అని అడిగే ప్రశ్న చిరాకు తెప్పిస్తుందని అంటోంది. కోరుకున్న వ్యక్తి దొరికినప్పుడు ఆ విషయం ఆలోచిస్తానని చెప్పింది. ఈ మధ్య సామాజిక మాధ్యమంలో తన అభిమానులతో కాజల్ కాసేపు ముచ్చటించింది. ఈ మాటల్లో తన ఇష్టాలు, అభిరుచులు, నమ్మే సిద్ధాంతాలు అన్నీ చెప్పేసింది. అవన్నీ ఆమె మాటల్లో....'వ్యోమగామి కావాలన్నది నా చిన్నప్పటి కల. కానీ హీరోయిన్ అయ్యాక నా డ్రీమ్స్ అన్నీ తీర్చుకున్నాను. సంతోషంగా ఉండటం, ఆరోగ్యంగా జీవించడం నా అందానికి కారణం. నేను కలిసే ప్రతి ఒక్కరిలో అందమైన విషయాలను గమనిస్తాను. చూసిన అనుభవాలను సానుకూలంగా తీసుకుని మిగతా వారిని ప్రభావితం చేయాలనుకుంటాను. ఒత్తిడిలోనూ ప్రతిభ చూపించడం నా ప్రత్యేకతగా భావిస్తా. రొమాంటిక్ కామెడీ, హారర్ సినిమాలు చూడటం ఇష్టం. హారర్ సినిమాలు చూశాక ఇక ఆ రాత్రి నిద్రపట్టదు. అవార్డు సినిమాల కంటే బాక్సాఫీస్ రికార్డులు తెచ్చే సినిమాలకే ప్రాధాన్యత ఇస్తాను. అదృష్టాన్ని కొద్దిగానే నమ్ముతాను. కష్టపడితేనే విజయం దక్కేది. నా నటనకు తొలి విమర్శకురాలిని నేనే. జీవితమంటేనే రిస్కులు తీసుకోవడం, చేసిన తప్పుల నుంచి నేర్చుకోవడం..నేను ఎప్పుడూ పశ్చాతాపంలో మునిగిపోలేదు.' అని చెప్పింది.



నందినిరెడ్డి, రుత్విక్, రమ్యకృష్ణ, వినయకృష్ణన్

సహజత్వానికి దగ్గరగా ఉండే సంధ్య పాత్రలో నటించా

- మేఘనాలోకేష్



సంధ్య పాత్రలో ఆకట్టుకుంటా

ఇది నా మొదటి చిత్రం. ఈ అవకాశం నేను ఇంతకుముందు చేసిన శశిరేఖపరిణయం అనే సీరియల్‌ను చూసి, దర్శకుడు నన్ను ఎంపిక చేసుకున్నారు. ఈ చిత్రంలో కథానాయిక పాత్రను నేను చేస్తేనే బావుంటుందని దర్శకుడు భావించారు. అలా ఈ చిత్రంలో నటించాను. సినిమా చాలాబాగా వచ్చింది. తక్కువ బడ్జెట్‌లో చాలా చక్కగా తీశారు. సింపుల్‌గా, సహజత్వానికి దగ్గరగా ఉండే సంగీతభరిత చిత్రమిది. ఇందులో నా పాత్ర పేరు సంధ్య. చాలా నార్మల్‌గా ఉండే ఈ పాత్ర ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకుంటా. పెద్దగా కమర్షియల్ ఎలిమెంట్స్ వాడలేదు. రవి, ఇతర నటీనటులు నాకు బాగా సపోర్ట్ చేశారు.

రెండింటినీ ఎంజాయ్ చేస్తున్నా

అటు సీరియల్స్ చేశాను. ఇప్పుడు సినిమాలు కూడా చేస్తున్నాను. రెండింటిలో తేడా ఏంటని అడుగుతున్నారు. అయితే నా మటుకు నేను రెండింటినీ ఎంజాయ్ చేస్తున్నాను. వేటి కష్టాలు వాటికి, వేటి సుఖాలు వాటికి ఉండనే ఉంటాయి. కానీ నేను వచ్చింది సీరియల్స్ నుంచే కాబట్టి ఎప్పటికీ వాటిని మరచిపోను. హీరోయిన్ అయినా మంచికథలు వస్తే తప్పకుండా భవిష్యత్‌లో సీరియల్స్ చేస్తూనే ఉంటాను.

అక్కడ అవకాశాలొస్తే చేస్తా

నా మాతృభాష కన్నడ సినిమారంగంలో ఒక అవకాశం వచ్చింది. కానీ వాళ్లు కంటిన్యూస్‌గా మూడు నెలలు డేట్స్ అడిగారు. అప్పుడు సీరియల్స్‌లో బిజీగా ఉండటం వల్ల ఒప్పుకోలేదు. ఇప్పుడేమైనా అవకాశాలు వస్తే తప్పకుండా చేస్తాను.

ప్రాధాన్యం ఉంటే ఒప్పుకుంటా

కథలో ప్రాధాన్యం ఉండి, నటనకు అవకాశం ఉంటే ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్ర ఏదైనా చేస్తాను అంటూ ముగించారు.

మాతంగిలో రెండు కోణాలున్న పాత్రలో అలరిస్తా

- రమ్యకృష్ణ

సీనియర్ నటి రమ్యకృష్ణ తాజాగా నటించిన చిత్రం మాతంగి. శ్రీనివాస విజువల్స్ ప్రై.లి. పతాకంపై కన్నన్ తామరక్కుళం దర్శకత్వంలో రమ్యకృష్ణ సోదరి వినయకృష్ణన్ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. రమ్యకృష్ణ జయరాం, సంపత్, కళాభవన్ మణి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం మలయాళంలో విజయవంతంగా ప్రదర్శింపబడింది. ఈ చిత్రాన్ని తెలుగులో ఎస్.వేణుగోపాల్, సజ్జు విడుదల చేస్తున్నారు. ఈ నెల 15న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో విడుదలచేశారు. ఈ సందర్భంగా రమ్యకృష్ణ మాట్లాడుతూ, శ్రీనివాస విజువల్స్ బేనర్‌లో కొన్ని సీరియల్స్ చేశాం. మొదటిసారి ఓ చిన్న ప్రయత్నంగా ఈ సినిమా చేస్తున్నాం. హారర్, కామెడీ, ఎమోషన్స్ వంటివన్నీ ఈ చిత్రంలో ఉన్నాయి. ఇందులో రెండు విభిన్నమైన కోణాల్లో నటించాను. ముఖ్యంగా అమ్మోరు షేడ్స్ ఉన్న పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుంది. తెలుగు ప్రేక్షకులందరికీ ఈ చిత్రం తప్పకుండా నచ్చుతుంది. ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

అతిథిగా పాల్గొన్న నందినిరెడ్డి మాట్లాడుతూ, వినయ మంచి క్రిటిక్. తనకు ఏ కథలు చెప్పినా త్వరగా నచ్చవు. అలాంటిది ఈ సినిమా కథ నచ్చి, తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. రమ్యకృష్ణగారు ఏ క్యారెక్టర్ చేసినా తను తప్ప ఇంకెవ్వరూ చెయ్యలేరు అన్నంతగా ఆ పాత్రలో లీనమవుతారు. మాతంగి చిత్రం ట్రైలర్ చూస్తుంటే అమ్మోరు షేడ్స్ కనిపిస్తున్నాయి. అమ్మవారి పాత్రలో రమ్యకృష్ణ అభినయం చూస్తుంటే నిజంగా దేవతను చూసిన అనుభూతి కలిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత వినయకృష్ణన్, రమ్యకృష్ణ తనయుడు రుత్విక్ తదితరులు పాల్గొన్నారు.

ఆ అవకాశం ఇప్పుడు లభించింది

- హీరో శ్రీవిష్ణు

కథలను ఎంచుకునే అవకాశం ఇప్పుడు తనకు లభించిందని వర్ధమాన కథానాయకుడు శ్రీవిష్ణు చెప్పుకొచ్చారు. శ్రీవిష్ణు, నివేదా పెతురాజ్ నాయకానాయికలుగా వివేక ఆత్రేయ దర్శకత్వంలో రాజ్ కందుకూరి నిర్మించిన తాజా చిత్రం మెంటల్ మదిలో ఇటీవల విడుదలైంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని పాత్రికేయులతో శ్రీవిష్ణు కొద్దిసేపు ముచ్చటించారు. ఆ వివరాలేమిటో ఆయన మాటల్లో....



థియేటర్లలో ఉండగానే ఎక్కువ కలెక్షన్లు వచ్చాయి

మెంటల్ మదిలో చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలను తెలియజేస్తున్నా. ఒక నటుడికి చేసిన పనికి ప్రోత్సాహం లభిస్తే అంతకంటే కావల్సింది ఇంకేముంటుంది. నేను ఇంతవరకు చేసిన అన్ని సినిమాల్లోకి థియేటర్లో ఉండగానే ఈ సినిమాకు ఎక్కువ కలెక్షన్లు వచ్చాయి.

పది నిమిషాల్లోనే ఈ కథను ఒప్పుకున్నా

అప్పట్లో ఒకడుండేవాడు విడుదల సమయంలో రాజ్ కందుకూరి దర్శకుడు వివేక్‌ను నాదగ్గరకు పంపారు. ఆయన చెప్పిన ఈ చిత్రకథను మొదటి పది నిమిషాలు వినగానే వెంటనే ఒప్పేసుకున్నాను.

నాకు సరిపోయిందే ఎంచుకుంటా

జీవితంలో కచ్చితమైన నిర్ణయాలే తీసుకుంటాను. నాకు ఏది సరిపోతుందో దాన్నే ఎంచుకుంటాను. ఒకవేళ స్క్రిప్ట్ బావుండి, నాకు లేదా నా బాడీలాంగ్వేజ్‌కు సరిపోదని అనుకుంటే ఆ ప్రాజెక్ట్ చేయను. అది నా పాలసీ. ఏదైనా నాకు నచ్చి, సరిపోతుందని అనుకుంటేనే చేస్తాను.

సెలబ్రిటీస్ బావుందన్నారు

మెంటల్‌మదిలో చిత్రాన్ని చూసిన సెలబ్రిటీలు అంతా బావుందన్నారు. తొలుత చూసింది నారా రోహితే. ఆయనకు ఈ చిత్రం చాలాబాగా నచ్చింది. అంతేకాదు ఈ చిత్రం కోసం అతిథి పాత్ర అడగ్గానే చేసేశారు. ఈ చిత్రాన్ని చూసినవాళ్లు మెచ్చుకోవడానికి కారణం ఇది రెగ్యులర్ కథ కాదు. స్క్రీన్‌ప్లేలో చిన్న మ్యాజిక్ ఉంటుంది. నచ్చదు అనడానికి ఏమీ ఉండదు. ఇక ప్రీమియర్స్ దగ్గర్నుంచి ప్రేక్షకులతో కలిసి సినిమా చూస్తూనే ఉన్నాను. వాళ్ల స్పందన మొదట్నుంచి బాగానే ఉంది. ముఖ్యంగా నాకు, శివాజీరాజాకు మధ్య వచ్చే సన్నివేశాలు, హీరోయిన్లతో నా లవ్‌ట్రాక్ వాళ్లను బాగాఆకర్షించాయి.

నేను హీరోయిన్లతో తక్కువగా మాట్లాడతా

నేను హీరోయిన్లతో తక్కువ మాట్లాడతాను. ఇంతకుముందు ఉత్తరాది హీరోయిన్లతో నటించాను కాబట్టి పెద్దగా సింక్ కుదరలేదు. అయితే ఇప్పుడు చేసింది దక్షిణాది హీరోయిన్లతో కాబట్టి చాలా సులువుగా అనిపించింది. వాళ్ల వలనే బాగా నటించగలిగాను.

ఫలానా స్క్రిప్ట్ చేయాలన్న రూలేం లేదు

ఫలానా స్క్రిప్ట్ మాత్రమే చేయాలనేం రూలేం పెట్టుకోలేదు. డైరెక్టర్స్ చెప్పేటప్పుడు నాకు నచ్చితే ఏ కథైనా వెంటనే ఓకే చేస్తాను.

తదుపరి చిత్రాలు

నీది నాది ఒకే కథ అనే సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. అలాగే అసుర దర్శకుడు విజయ్‌తో తిప్పరా మీసం అనే సినిమా చేస్తున్నాను. వీరభోగ వసంతరాయలు చిత్రం షూటింగ్‌లో ఉందంటూ ముగించారు.

గోదావరి తర్వాత.. మళ్లీరావా



సుమంత్, సుమంత్, ఆకాంక్షసింగ్, అఖిల్, మంచులక్ష్మి, రకుల్‌ప్రీత్‌సింగ్

సుమంత్, ఆకాంక్షసింగ్ నాయకానాయికలుగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం మళ్లీ రావా. స్వధర్మ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రాహుల్ నక్క నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. కాగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. అతిథిగా విచ్చేసిన అఖిల్ అక్కినేని మాట్లాడుతూ, సుమంత్ అన్నకు ఈ సినిమా పెద్ద హిట్ కావాలి. శ్రవణ్ సంగీతం వీనులవిందుగా ఉంది అని పేర్కొనగా, మరో అతిథిగా పాల్గొన్న రకుల్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ, రొమాంటిక్ ప్రేమకథాచిత్రాలంటే నాకు చాలా ఇష్టం. అయితే ఈ తరహా సినిమాల్లో మనసుకు నచ్చే సినిమాలు ఎప్పుడో కానీ రావు. ఇది అలాంటి సినిమా అవుతుందనే నమ్మకం ఉంది. పాటలు చాలా బావున్నాయి అని అన్నారు. ఇంకో అతిథి మంచు లక్ష్మి మాట్లాడుతూ, సుమంత్ ఈ సినిమా గురించి నాకు చెబుతూనే ఉన్నారు. పాటలు అలరింపజేస్తున్నాయి అని అన్నారు.

హీరో సుమంత్ మాట్లాడుతూ, అఖిల్‌కు ఈ చిత్రం పాటలు వినగానే నచ్చాయి. ఇందులో కిడ్స్ ఎపిసోడ్ చాలా బావుంటుంది. సినిమాను త్వరగా చుట్టేయలేదు. అయినా 30 రోజుల్లో షూటింగ్ పూర్తిచేశాం. సినిమాలో మంచి వినోదం ఉంటుంది. గోదావరి తర్వాత నేను చేసిన నిజాయితీ ఉన్న సినిమా ఇది అన్నారు.

నిర్మాత రాహుల్ యాదవ్ మాట్లాడుతూ, ఈ చిత్రకథ వినగానే ఎంతగానో నచ్చేసింది. మా టీమ్ అంతా కష్టపడి, ఇష్టపడి చేశారు. అందుకే చిత్రం ఎంతోబాగా వచ్చింది. పది నెలలు ప్రీ ప్రొడక్షన్ చేశాం. సుమంత్‌గారు మాకెంతో సపోర్ట్ చేశారు అని అన్నారు. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి మాట్లాడుతూ, ఇది నా మొదటి సినిమా. రెండేళ్ల క్రితం ఈ కథను తయారుచేసుకున్నా. చాలామంది నిర్మాతలను కలిశా. అయితే అందరికీ కథ నచ్చింది కానీ నేను కొత్త కనుక నన్ను నమ్మి, ఎవరూ అవకాశం ఇవ్వలేదు. ఫైనల్‌గా రాహుల్‌గారు ముందుకొచ్చారు. ఇది సహజత్వానికి దగ్గరగా ఉండే చిత్రం. సన్నివేశాలు, డైలాగులు, పాత్రలు అన్నీ సహజంగా కనిపించేలా ప్రయత్నించాం అని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజ్ కందుకూరి, మధుర శ్రీధర్‌రెడ్డి, కథానాయిక ఆకాంక్ష, సంగీత దర్శకుడు శ్రవణ్, రచయిత కె.కె., నటుడు మిర్చి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

Vaccum Therapy లింగవర్ధక యంత్రం
లింగం చిన్నదని నిరాశ ఎందుకు?
అమెరికా ఏజెన్సీ FDA వారి అభిప్రాయం ప్రకారం Vaccum Therapy లింగవర్ధక యంత్రం మరియు ఔషధాల ద్వారా పురుషుడు తన చిన్న లింగాన్ని 75 రోజులలో 7 నుండి 8 అంగుళాల పొడవు, లావు, గట్టిగా, శక్తివంతంగా మరియు దృఢంగా చేసుకొనవచ్చును. మరియు తన ఇష్టానుసారం శృంగార సమయాన్ని పొడిగించుకోవచ్చును. శీఘ్రస్కలనం, నపుంసకత్వం, లింగము వదులుగా ఉండుట, చిన్నగా ఉండుట, సన్నగా ఉండుటను తొలగించుకోవడంకోసం 30 రోజుల ఔషధం.
ఇంటి దగ్గరకే ఔషధం తెప్పించుకోండి
08943212076

fb/prajasakti, www.prajasakti.com

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajamahendravaram, Srikakulam, ongole and Ananthapuramu

సంపుటి : 37 సంచిక : 337 | విజయవాడ, బుధవారం 6 డిసెంబర్ 2017 | 12 + 12 పేజీలు వెల : 4.00

ఓడిన వాడే రాజు


సాధారణంగా విజేతలే రాజులుగా ఉంటారు. ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడి రాజ్యాన్ని ఏలతారు. ఎన్నికల్లో గెలుపొందిన వారే రాజులాంటి వారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఓడిన వారు, ప్రజల తిరస్కారానికి గురైన వారు రాజులుగా చెలామణి అవుతున్నారు. అదేలా సాధ్యమో 3వ పేజీలో చూడండి



విశాల్ నామినేషన్ తిరస్కృతి, ఆమోదం

న్యూఢిల్లీ/చెన్నయ్ : మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణంతో ఖాళీ అయిన ఆర్‌కె నగర్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా సినీ నటుడు విశాల్ దాఖలు చేసిన నామినేషన్‌ను ఎట్టకేలకు మంగళవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆమోదించింది. తొలుత ఆయన నామినేషన్‌ను తిరస్కరించిన ఎన్నికల కమిషన్ రోజంతా చోటు చేసుకున్న నాటకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన నామినేషన్‌కు ఆమోదం మిగతా 8లో













బాబ్రీ విధ్వంసానికి పాతికేళ్లు

నేడు దేశ వ్యాప్త నిరసనలకు పిలుపు

న్యూఢిల్లీ : 1992 డిసెంబర్ 6... దేశ చరిత్రలో చీకటిదినంగా నిలిచిపోయిన రోజు. ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్రలకు బాబ్రీ మసీదు విధ్వంసమైన రోజు. దేశ ప్రజలను మత ప్రాతిపదికన రెండుగా చీల్చి నెత్తుటి ఏరులను పారించిన రోజు. 25 సంవత్సరాలు గడుస్తున్నా ఆ దుర్ఘటన ప్రభావం నుండి దేశం ఇంకా బయటపడకపోవడమే దాని తీవ్రతకు నిదర్శనం. బాబ్రీ మసీదు విధ్వంసం జరిగిన వెంటనే దేశ వ్యాప్తంగా చోటుచేసుకున్న అల్లర్లలో దాదాపుగా రెండు వేల మంది మృతిచెందారు. అంతకు రెట్టింపు సంఖ్యలో సాధారణ ప్రజానీకం బాధితులుగా మిగిలిపోయారు. ఇప్పటికీ బాబ్రీ ప్రకంపనలు కొనసాగుతూనే ఉన్నాయి. బాబ్రీ విధ్వంసంపై నేడు దేశ వ్యాప్తంగా నిరసన తెలపాలని వామపక్షాలు పిలుపునిచ్చాయి. పలు లౌకిక, ప్రజాతంత్ర శక్తులు సైతం ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొననున్నాయి.

1992కు కొన్ని సంవత్సరాల ముందునుండే సంఘ్‌పరివార్ శక్తులు దేశ ప్రజల ఐక్యతనే విచ్ఛనం చేయడంపై దృష్టి సారించాయి. ఒక వ్యూహం ప్రకారం దేశ వ్యాప్తంగా వివిధ యాత్రలు సాగించాయి. అయోధ్యలో రామమందిరం నిర్మాణం నినాదంతో మైనార్టీ మిగతా 8లో

మాకు సంబంధం లేదు

పోలవరం పునరావాస ప్యాకేజీపై గడ్కరీ

కొత్త టెండర్లు ఆపాల్సిందే
పెరిగిన అంచనాలూ ఇవ్వలేం
అయినా 22న ప్రాజెక్టును సందర్శిస్తా
చంద్రబాబుతో మాట్లాడుతా!



ఢిల్లీలో పోలవరంపై సమీక్షా సమావేశంలో నితిన్ గడ్కరీ, దేవినేని ఉమా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పోలవరం ప్రాజెక్టు పునరావాస ప్యాకేజికి కేంద్ర సర్కారు మొండిచేయి చూపింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మంగళవారం ఈ విషయాన్ని స్పష్టం చేశారు. 'పోలవరం ప్రాజెక్టు పునరావాస ప్యాకేజికి కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదు. దాని విషయం రాష్ట్ర ప్రభుత్వమే చూసుకోవాలి' అని ఆయన అన్నట్లు సమాచారం. పోలవరంపై ఢిల్లీలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం లోనూ, అంతకుముందు తనను కలిసిన కాంగ్రెస్ నేతలతోనూ ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు తెలిసింది. ప్రాజెక్టు పనులలో పెరిగిన అంచనా విలువను కూడా కేంద్రం ఇవ్వదని, నిబంధనలకు విరుద్ధంగా పిలిచిన కొత్త టెండర్లు ఆపివేయాల్సిందేనని ఆయన తేల్చిచెప్పినట్లు సమాచారం. నిబంధనలకు వ్యతిరేకంగా టెండర్లు ఎలా పిలుస్తారని, కాంట్రాక్టర్లను ఎలా మారుస్తారని ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. కాంట్రాక్టర్లను మార్చడానికి ఎటువంటి పరిస్థితుల్లోనూ అంగీకరించమని కూడా అయన అన్నట్లు సమాచారం. ఈ సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు, కేంద్రం తరపున కేంద్ర జలవనరులశాఖ కార్యదర్శి యు.పి.సింగ్, ప్రాజెక్టుల కార్యదర్శి మిగతా 9లో

రాజకీయాస్త్రంగా 'ఎసిబి'

మసక బారుతున్న ప్రతిష్ట
ప్రభుత్వ పెద్దల జోక్యం
రాజకీయ, సామాజిక కోణాల్లో దాడులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అక్రమార్కులు, లంచగొండుల పాలిట సింహస్వప్నంగా నిలవాల్సిన అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) ప్రతిష్ట మసకబారు తోంది. ప్రభుత్వ, ప్రైవేటు శాఖల్లోని అవినీతి పరుల భరతం పట్టడానికి ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ప్రస్తుతం రాజకీయాస్త్రంగా మారుతోందన్న విమర్శలొస్తున్నాయి. ప్రభుత్వంలోని కొందరు పెద్దలు ఎసిబి పనిలో నేరుగా జోక్యం చేసుకుని స్వలాభం పొందుతున్నట్లు తెలుస్తోంది. లంచం కేసుల్ని మినహాయిస్తే ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అవినీతి నిరోధక శాఖ ముందుకెళ్లాలంటే ప్రభుత్వ అనుమతి తప్పని సరి. ఇక్కడే కొందరు 'పెద్దలు' అవకాశాల్ని తమకు అనుకూలంగా మలచుకుంటున్నట్లు తెలుస్తోంది. రాజకీయ, సామాజిక అంశాల ప్రాతిపదికనే ఎసిబి దాడుల్ని నిర్వహిస్తుందనే మిగతా 9లో

కదంతొక్కిన కరెంటోళ్లు

వేలాదిగా తరలివచ్చిన కార్మికులు
చంద్రబాబుకు షాకే
ప్రభుత్వంతో తాడోపేడో
'సమరభేరి'లో వక్తలు
జనవరి 27 నుండి నిరవధిక సమ్మె



ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరుతూ విజయవాడలో భారీ ర్యాలీ నిర్వహించిన విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, ఇన్‌సెట్లో రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

విద్యుత్ శాఖలో కాంట్రాక్టు కార్మికులు కదం తొక్కారు. ట్రాన్స్‌కో, డిస్కమ్‌లలో పనిచేస్తున్న 24 వేలమంది కార్మికులు తమను సంస్థలో విలీనం చేయాలని నినదించారు. ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న తమ పట్ల చిన్న చూపు చూడటం సరికాదని పేర్కొంటూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి కార్మికులు పెద్దఎత్తున విజయవాడకు చేరుకున్నారు. విద్యుత్ సంస్థలో మిగతా 9లో



ప్రజల్లోకి పవన్

తెలుగు రాష్ట్రాల్లో మూడు విడతలుగా పర్యటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మంగళవారం నుంచి తెలుగురాష్ట్రాల్లో పర్యటించనున్నట్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. మూడు విడతలుగా పర్యటించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పర్యటనలుంటాయని తేల్చి చెప్పారు. ప్రజా సమస్యల పరిశీలన, అధ్యయనం, అవగాహన కోసం తొలిపర్యటన చేపడతున్నట్లు చెప్పారు. రెండో విడత పర్యటనలో ఆయా సమస్యలపై ప్రభుత్వాల బాధ్యతను గుర్తు చేస్తామన్నారు. అప్పటికీ సమస్య పరిష్కారం కాకుంటే మూడో విడత పర్యటనను పోరాట వేదికగా మారుస్తామన్నారు. విజయనగరంలోని డిసిఐ (డ్రెడ్జింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) ఉద్యోగి వెంకటేష్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి మురళిల ఆత్మహత్యలు ఎంతో బాధించాయన్నారు. కృష్ణానది పడవ మిగతా 9లో

మోడీ తీరుపై అన్నా ఆగ్రహం

మార్చి 23న నిరసన
లోక్‌పాల్ నియమించాలని డిమాండ్



న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమరుల దినోత్సవమైన వచ్చే ఏడాది మార్చి 23న పెద్ద ఎత్తున నిరసన ఆందోళన చేపట్టనున్నట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే మంగళవారం ప్రకటించారు. గత నాలుగేళ్ళుగా లోక్‌పాల్‌ను నియమించకపోవడంపై ఆయన అసంతృప్తితో ఉన్నారు. ఢిల్లీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవినీతిపై ఉధృత పోరాటం జరపడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ ఆస్తుల వివరాలను తప్పనిసరిగా వెల్లడించాలన్న నిబంధనను ఇటీవల తొలగించడాన్ని ప్రస్తావిస్తూ, ఈ నిబంధన తొలగింపుతో అవినీతిపై ప్రభుత్వ వైఖరి వ్యక్తమవుతోందన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష మిగతా 9లో

అనుమతులు సులభతరం

ఏపిలో ఓపెన్ డోర్ పాలసీ
పెట్టుబడులు పెట్టేందుకు తరలిరండి
ఐటి, ఐఒటితో జవాబుదారీ పరిపాలన
బూసన్ బిజినెస్ సెమినార్‌లో సిఎం చంద్రబాబు



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల్ని నెలకొల్పేందుకు ఓపెన్ డోర్ పాలసీ విధానం ద్వారా అనుమతులు సులభతరం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు కొరియా పారిశ్రామిక వేత్తలకు తెలిపారు. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా రెండోరోజు బూసన్ ఎంబసీతో కలిసి ఏపి ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన రోడ్ షోలో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం ఆయన బిజినెస్ సెమినార్‌లో ప్రసంగిస్తూ సింగిల్ డెస్క్ పోర్టల్‌తో 21 రోజుల్లో అన్ని అనుమతులూ ఇస్తున్నామన్నారు. ఇప్పటివరకు 23,414 అనుమతులిచ్చామన్నారు. సిఎన్‌బిసి ఏపికి ' స్టేట్ ఆఫ్ ద ఇయర్' పురస్కారం ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎఫ్‌డిఐ మొదటి 3 అగ్రశ్రేణి రాష్ట్రాల్లో ఒకటిగా గుర్తించిందని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అగ్రస్థానం తమదేనన్నారు. ఏపిలో పెట్టుబడులకు ఉన్న స్నేహపూర్వక వాతావరణం కియో మోటార్స్ గుర్తించిందని, అన్ని రకాల రవాణా సదుపాయాలు కల్పించడంలో అగ్రస్థానంలో ఉన్నామన్నారు. 'ఏపి సమర్థత తెలుసుకోవాలంటే కియా మోటార్స్‌ను అడగండి' అని కొరియా పారిశ్రామికవేత్తలతో అన్నారు. ఆటోమొబైల్ రంగంలో ఇసుజు, కియా, హీరో, భారత్ బెంజ్, అమరరాజా, అపోలో తదితర దిగ్గజ ఆటో కంపెనీలు ఏపికి వచ్చాయన్నారు. వస్త్ర పరిశ్రమ, మొబైల్ పరిశ్రమలు కూడా వచ్చాయని, ఇప్పటికే ఫాక్స్‌కాన్, ఎమ్ఐ, జియోనీ తదితర సంస్థలు వచ్చాయని ఆయన వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అక్కడి పారిశ్రామికవేత్తల్ని కోరారు. సంక్షోభాన్ని అవకాశంగా తీసుకుని కొరియా స్ఫూర్తితో అభివృద్ధి బాటలో ఉన్నామన్నారు. ఐటి, ఐఒటి పరిజ్ఞానంతో పారదర్శక పరిపాలనకు, జవాబుదారీతనానికి భారత్‌కు ఏపి రోల్ మోడల్‌గా నిలిచిందనన్నారు. ఇ-ఆఫీస్, డిజిటల్ క్లాస్ రూమ్స్, డ్రోన్లు ఉపయోగించి రియల్‌టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నామని సిఎం వివరించారు. ఒక్క ఫోన్ కాల్, మెసేజ్‌తో అందుబాటులో ఉంటానని, ప్రతి ఒక్కరూ ఒక్కో ప్రాజెక్టుతో ఏపిలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. పెట్టుబడులకు సానుకూలాంశాలను వారి భాషలోనే వివరించడం ద్వారా అక్కడి పారిశ్రామికవేత్తల్ని మిగతా 9లో

బిసిలకు నష్టాన్ని కలిగించం

మంత్రి పితాని సత్యనారాయణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిసిలకు నష్టం కలిగించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, ఎన్నికల హామీలు నెరవేర్చే క్రమంలోనే కాపులకు రిజర్వేషన్లు కల్పించామని కార్మిక, ఉపాధి కల్పనశాఖ మంత్రి పితాని సత్యనారాయణ స్పష్టం చేశారు. బిసిల్లో నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో సిఎం చంద్రబాబుతో చర్చించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయంపై అవసరమైతే బిసి సంఘ ప్రతినిధులతోనూ చర్చిస్తానన్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి అండగా ఉన్న బిసిలకు నష్టం కలిగే విధంగా సిఎం వ్యవహరించరన్నారు. కాపు రిజర్వేషన్ అంశంపై వెనుకబడిన వర్గాలు సంయమనంతో ఉండాలన్నారు.



చలి పులి

రాష్ట్రమంతటా చలిగాలులు

ప్రజాశక్తి- విశాఖపట్నం ప్రతినిధి/ చింతపల్లి

రాష్ట్రంలో చలి గాలులు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. విశాఖ ఏజెన్సీ లంబసింగి, చింతపల్లి, మినుగులూరులో రాత్రి పూట ఉష్ణోగ్రతలు 5 నుంచి 6 డిగ్రీలకు పడిపోయాయి. కళింగపట్నం 15.8, నందిగామలో 18.6, నర్సాపూర్‌లో 18.4, రెంటచింతలలో 18.0, తునిలో 17.6, విశాఖపట్నం ఎయిర్‌పోర్టు వద్ద 16 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కోస్తాలో పగటి పూట 27 నుంచి 31.7 డిగ్రీలు, రాయలసీమలో 26 నుంచి 33 డిగ్రీల చొప్పున మంగళవారం నమోదయ్యాయి. దక్షిణ బంగళాఖాతంలో అల్పపీడనాలు, వాయుగుండాలు ఏర్పడటంతో ఉత్తరం నుంచి చలి గాలులు బాగా వీస్తున్నాయని విశాఖ వాతావరణ కేంద్రం విశ్రాంత డైరెక్టర్ రాళ్లపల్లి మురళీకృష్ణ వివరించారు. ప్రస్తుతం ఆకాశంలో మేఘాలు లేకపోవడంతోనూ మంచు కురుస్తోందన్నారు. దీనివల్ల పగలు ఎండకు వేడెక్కినా సాయంత్రం అయ్యేసరికి వేగంగా వాతవరణం చల్లబడిపోతోందన్నారు. దీన్నే 'రేడియేషన్' చల్లదనం అంటారని తెలిపారు.

వణుకుతున్న మన్యం

లంబసింగిలో ఆదివారం 7 డిగ్రీలు కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా, చింతపల్లిలో 9 డిగ్రీలు నమోదైంది. నవంబర్ 29న లంబసింగిలో కనిష్టంగా 5 డిగ్రీలు నమోదైంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ ఇదే కనిష్టం. పాడేరు, మినుములూరు కాఫీ ఎస్టేట్ వంటి ప్రాంతాల్లో 8 నుంచి 10 డిగ్రీల వరకూ నమోదవుతుంది. చలి తీవ్రత బాగా పెరగడంతో మధ్యాహ్నం మూడు గంటలకే చలి గాలులు వీస్తున్నాయి. ఉదయం వేళల్లో ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో గిరిజనులు వ్యవసాయ పనులు చేసుకోవాలన్నా, తాము పండించిన దినుసులు ఉదయం పూట సంతకు తీసుకెళ్లి విక్రయించాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వసతి గృహాల్లోని విద్యార్థులకు సరైన సదుపాయాలు లేక నానా అవస్థలు పడుతున్నారు



కోస్తా అంతటా వర్షాలు

- ఉత్తర కోస్తాకూ రానున్న వాయుగుండం
- 7, 8 తేదీల్లో దక్షిణ కోస్తాలోనూ, 9న ఉత్తరాంధ్రలోనూ భారీవర్షాలు

ప్రజాశక్తి- విశాఖపట్నం ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడనున్న వాయుగుండం కోస్తాంధ్ర అంతటా ప్రభావం చూపిస్తుందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 7, 8 తేదీల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా, చిత్తూరు జిల్లాలో భారీగా వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ వాతావరణ కేంద్ర విశ్రాంత డైరెక్టర్ రాళ్లపల్లి మురళీకృష్ణ వివరించారు. 9న ఉత్తర కోస్తాలోనూ వర్షాలు కురుస్తాయన్నారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోందని, దీనికి అనుబంధంగా 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇది బుధవారం ఉదయానికి వాయుగుండంగా మారుతుందని పేర్కొంది. 48 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారుతుందని, ఇది ఉత్తర తమిళనాడు- దక్షిణ కోస్తాంధ్ర తీరం సమీపానికి ఈ నెల 7వ తేదీకి చేరుకుంటుందని తెలిపింది. అక్కడ నుంచి కోస్తాకు సమాంతరంగా పయనించి ఉత్తర కోస్తావైపు వస్తుందని పేర్కొంది.

'ఓక్కీ' మాదిరిగానే దిశమారుతుంది..

శ్రీలంక తీరంలో ఏర్పడిన ఓక్కీ తుపాను పశ్చిమ దిశగా వెళ్లి అక్కడ నుంచి అర్ధ వలయాకారంలో దిశను మార్చుకుని ఉత్తర దిశగా వెళ్లి గుజరాత్ తీరానికి చేరుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం వాయుగుండంగా మారింది. ఆగ్నేయ బంగాళాఖాతం లో ఏర్పడనున్న వాయుగుండం కూడా వాయవ్య దిశలో పయనించి తర్వాత దిశ మార్చుకుని ఉత్తర దిశగా పయినిస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. ఓక్కీ తుపాను బలహీనపడినందున బంగాళాఖాతంలోని వాయుగుండం కూడా పైకి పయనిస్తోందని రాళ్లపల్లి తెలిపారు.

అన్‌రాక్ చుట్టూ ఉచ్చు

- రుణం చెల్లించాలని బ్యాంకుల ఒత్తిడి
- జప్తుల నుంచి తప్పించుకునే ఎత్తుగడే ఐపి పిటిషన్
- అంతర్జాతీయ న్యాయస్థానంలో చుక్కెదురు!

ప్రజాశక్తి-విశాఖపట్నం ప్రతినిధి

అన్‌రాక్ అల్యూమినా కంపెనీ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోంది. బాక్సైట్ సరఫరా చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుయుక్తులు క్షేత్రస్థాయిలో ఇటు సాగడం లేదు. మరోవైపు ఒప్పందం ప్రకారం బాక్సైట్ సరఫరా చేయాలని అంతర్జాతీయ న్యాయస్థానంలో అన్‌రాక్ వేసిన కేసు బెడిసికొట్టేలా కన్పిస్తోంది. విశాఖ జిల్లా మాకవరపాలెం మండలం రాచపల్లిలో అన్‌రాక్ అల్యూమినా కంపెనీకి 2,300 ఎకరాలు ప్రభుత్వం కేటాయించింది. ఏజెన్సీలో 1162 ఎకరాల అటవీ భూమిలో ఉన్న బాక్సైట్‌ను సరఫరా చేసేందుకు 2008 అక్టోబర్ 30 ఎపిఎండిసి ఒప్పందం చేసుకుంది. ఒప్పందం ప్రకారం రస్‌ఆల్‌ఖైమా రూ. 9వేల కోట్లు పెట్టుబడి పెడతామని అంగీకరించినప్పటికీ మొత్తం కంపెనీ నిర్మాణ వ్యయంలో దాని వాటా నామమాత్రంగావుంది. 2010లో కేవలం రూ.190 కోట్లు ఖర్చుచేసి చేతులుదులుపుకుంది. అల్యూమినా కంపెనీ నిర్మాణానికయ్యే దాదాపు రూ.4,600 కోట్లలో రూ.3,800 కోట్లు బ్యాంకుల నుంచి రుణం తెచ్చినట్లు సమాచారం. బ్యాంకులకు తెచ్చిన రుణం చెల్లించకపోవడంతో అవి యాజమాన్యంపై ఒత్తిడి తేవడంతో చెల్లించని అన్‌రాక్ కంపెనీ యాజమాన్యం ఈ ఏడాది ఆగస్టు 7న హైదరాబాద్ బ్రాంచ్‌లోని కంపెనీ లా ట్రిబ్యునల్‌లో వాలంటరీ ఇన్‌సాల్వెంట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను ఆగస్టు 31న తిరస్కరించడంతో బ్యాంకుల ఒత్తిడి నుంచి బయట పడే మార్గాలను అన్వేషిస్తోంది. కంపెనీ ఆస్తులను జప్తు చేయకుండా వుండేందుకు వాలంటరీ ఇన్‌సాల్వెంట్ పిటిషన్ వేసి తప్పించుకోవాలని చూసింది. ఆ ప్రయత్నాలు బెడిసికొట్టడంతో చేసేదిలేక ఇతర ప్రాంతాల నుంచి బాక్సైట్‌ను దిగుమతిచేసుకొని కంపెనీ ఉత్పత్తిని ప్రారంభిస్తామని నమ్మబలుకుతోంది.

విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి బాక్సైట్ సరఫరా చేసే అవకాశంలేదని గ్రహించిన అన్‌రాక్ యాజమాన్యం నాన్‌షెడ్యూల్ ప్రాంతమైన నాతవరం మండలంలోని లేటరైట్‌ను ఉపయోగించుకొని కంపెనీ ప్రారంభించాలని భావించింది. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎండిసి) అన్‌రాక్ కంపెనీకి ముడిసరుకు సరఫరా చేసేందుకు తగిన ప్రయత్నాలన్నీ చేపట్టింది. నాతవరం మండలంలో లేటరైట్ నిల్వలు ఎక్కువగా వుండడంతో వాటిని వినియోగించుకోవాలనుకున్నప్పటికీ లేటరైట్‌లో సిలికా ఐదు శాతానికి మించి వుండడంతో వెనక్కుతగ్గింది. ఇతర రాష్ట్రాల నుంచి ముడిసరుకు దిగుమతి చేసుకొని కంపెనీ ఉత్పత్తిని ప్రారంభించనున్నట్లు బ్యాంకులను నమ్మించే ప్రయత్నం యాజమాన్యం చేస్తోంది. సముద్రమార్గం గుండా గుజరాత్ నుంచి బాక్సైట్‌ను దిగుమతి చేసుకుంటే టన్నుకు సరాసరి రూ.2,500 ఖర్చవుతుందని అంచనా. రవాణాకు ఇంత మొత్తంలో ఖర్చు చేయడానికి యాజమాన్యం సుముఖంగాలేనట్లు సమాచారం. లాంజిఘడ్ నుంచి బాక్సైట్‌ను దిగుమతి చేసుకొని కొంతకాలం నడిపిన వేదాంత ఆ భారాన్ని భరించలేక చివరకు ఉత్పత్తిని నిలిపివేసింది. ఒడిశా నుంచి బాక్సైట్‌ను దిగుమతి చేసుకొనే అవకాశం కూడా అన్‌రాక్ యాజమాన్యానికి లేదు. ఇప్పటికే ఉత్కల్ అల్యూమినియా కంపెనీకి ఒడిశా మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఒఎస్‌ఎండిసి) బాక్సైట్‌ను సరఫరా చేయడంతో అన్‌రాక్‌కు కేటాయించే అవకాశంలేదు. కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు అన్‌రాక్ కంపెనీకి బాక్సైట్ సరఫరా చేసేందుకు పన్నిన కుయుక్తులను గిరిజన సంఘం, సిపిఎం వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో 2015 నవంబరు 5న బాక్సైట్ సరఫరాను ఎపిఎండిసికి కేటాయిస్తూ చంద్రబాబు ప్రభుత్వం జారీ చేసిన జిఒ 97ను తాత్కాలికంగా నిలిపివేసింది.

బాక్సైట్ సరఫరా ఒప్పందం ప్రకారం రస్‌ఆల్‌ఖైమా పెట్టుబడులు కంపెనీలో లేవు. మొత్తం వ్యయంలో రస్‌ఆల్ ఖైమా ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ 11.52 వాటాలను కల్గివుంది. దీంతో అంతర్జాతీయ న్యాయస్థానంలో చుక్కెదురుకానుంది. బోర్డు ఆఫ్ డైరెక్టర్లలో కూడా ఆల్‌ఖైమా నుంచి ఒక్కరు కూడా లేరు.

అన్‌రాక్ కంపెనీలో ఎవరి వాటా ఎంత	కోట్లలో..
పిసిఐఎల్ పవర్ అండ్ హోల్డింగ్స్‌కు	29.63
పయనీర్ జెన్‌కో	11.87
పయనీర్ పవర్ కార్పొరేషన్	2.81
పి.ప్రతాప్‌రెడ్డి	1.5
రస్‌ఆల్‌ఖైమా ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ	11.52
పెన్నా గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్	12.2
పిఆర్ సిమెంట్ హోల్డింగ్స్	.07
పయనీర్ బిల్డర్స్	3.01
పయనీర్ పవర్ కార్పొరేషన్	12.28
పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్	.88
ఐఎఫ్‌సిఐ లిమిటెడ్	6.74
ఎల్‌అండ్‌టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్	7.49

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సిసోడియా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని విద్యా సంస్థల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సిసోడియా అధికారుల్ని ఆదేశించారు. విజయవాడలోని ఒక ప్రైవేటు హోటల్‌లో మంగళవారం ఆయన ఆ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ విద్యా సంస్థల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికీ తరచుగా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రస్తుతం అమలు చేస్తున్న పలు పథకాలతో పాటు అమలు చేయాల్సిన పథకాల పై ఈ సందర్భంగా చర్చించారు. గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు, ట్రైకార్ ద్వారా అందిస్తున్న రుణాలు, ఆర్‌వోఎఫ్‌ఆర్ తదితర అంశాలపై చర్చించారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలకు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. డిసెంబర్ నెలాఖరుకి రక్షిత మంచినీటి సదుపాయం కల్పించాలన్నారు. రోడ్డు లేని గ్రామాలకు ఎన్‌ఆర్‌ఇజిఎస్ కింద డబ్యూబిఎం లెవల్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టినట్టు ఈ సందర్భంగా అధికారులు వివరించారు.

7న విశాఖలో రాష్ట్రపతి పర్యటన

ప్రజాశక్తి- విశాఖపట్నం ప్రతినిధి

భారత దేశ ప్రథమ పౌరుడు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈనెల 7, 8 తేదీల్లో విశాఖపట్నంలో పర్యటించనున్నారు. సిఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ ఆయన పాల్గొనే కార్యక్రమాల్లో ఆయన వెంట ఉంటారు. 7న మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖలోని నౌకాదళ ఎయిర్‌ఫోర్స్ కార్యాలయం ఐఎన్ఎస్ డేగాకు విచ్చేస్తారు. సాయంత్రం 5గంటలకు ఆంధ్రయూనివర్సిటీలోని రూ.9కోట్లతో స్టార్టప్ కంపెనీ భవన సముదాయానికి ఆయన శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం విశాఖ నగరంలోని బుల్లయ్యకళాశాల సమీపాన గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ మెమోరియల్ పాఠశాలలో జరిగే కార్యక్రమం, పిల్లలతో ఇంటరాక్షన్‌లో రాష్ట్రపతి పాల్గొంటారు. అనంతరం సాయంత్రం తూర్పునౌకాదళంలోని గెస్ట్‌హౌస్‌కు వెళ్తారు. తూర్పునౌకాదళ సబ్‌మెరైన్ అధికారుల బృందం ఏర్పాటు చేసేన నేవీ స్టాంపును విడుదల చేస్తారు. జలాంతర్గామి విభాగం ఏర్పాటై 50 సంవత్సరాలైన సందర్భంగా ఈ స్టాంపులను విడుదల చేయనున్నారు. రాత్రి నౌకాదళంలోని రాజ్‌పుథ్‌లో విందుకు హాజరవుతారు. ఈ విందులో సిఎం, గవర్నర్ పాల్గొననున్నారు. రాత్రి ఇఎన్‌సిలోనే రాష్ట్రపతి బస చేస్తారు.

రేపు పోలవరానికి కేంద్ర బృందం

కాఫర్ డ్యాంపై అధ్యయనం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టులో కీలకమైన ఎగువ కాఫర్ డ్యాం నిర్మాణంపై అధ్యయనం చేసేందుకు నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పిసి) బృందం గురువారం రాష్ట్రానికి రానుంది. ఈ బృందం పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించి ప్రాజెక్టు హెడ్ వర్క్స్ నిర్మాణంలో ప్రధానమైన ఎగువ కాఫర్ డ్యాం డిజైన్లపై అధ్యయనం చేయనుంది. కాఫర్ డ్యాంకు సంబంధించి 42 మీటర్ల ఎత్తులో నిర్మాణం చేపట్టేందుకు గత నెల 6న ప్రధాన కాంట్రాక్ట్ సంస్థ ట్రాన్స్‌ట్రాయ్ సిద్ధమయ్యింది. అయితే కాఫర్ డ్యాం పనుల్ని ప్రారంభించవద్దని కేంద్రం ఆదేశించింది. అదే సమయంలో కాఫర్ డ్యాం పనులల్ని అధ్యయనం చేయాలంటూ ఎన్‌హెచ్‌పిసిని కేంద్రం కోరింది. దీంతో ముగ్గురు సభ్యులతో కూడిన బృందం బుధవారం రాష్ట్రానికి రానుంది. ఈ బృందం 7న రాజమండ్రిలో పోలవరం ప్రాజెక్టుపై అధికారులతో భేటీ అవుతుంది. 8న పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించి ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ డ్యాం, ఎగువ కాఫర్ డ్యాం నిర్మాణాలపై అధ్యయనం చేయనుంది. 9న విజయవాడలో రాష్ట్ర జలవనరులశాఖ ఉన్నతాధికారులతో భేటీ అవుతుంది. ఈ బృందం ప్రధానంగా కాఫర్ డ్యాంను నిర్మించాలా వద్దా, కాఫర్ డ్యాంను నిర్మించకుండానే ప్రాజెక్టును పూర్తి చేయవచ్చా, కాఫర్‌డ్యాం ఇసిఆర్‌ఎఫ్ డ్యాంలను కలిపి నిర్మించేందుకు వీలుంటుందా అనే అంశాలపై అధ్యయనం చేస్తుంది.

కాపు కార్పొరేషన్ ఎండిగా శివశంకరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కాపు కార్పొరేషన్ ఎండిగా కె శివశంకరరావును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి బి ఉదయలక్ష్మి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేశాక డాక్టర్ అమరేంద్ర కుమార్‌ను ఎండిగా ప్రభుత్వం నియమించింది. అయితే కార్పొరేషన్‌లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు రావడంతో అతనిని ఇటీవలే ఆ పదవి నుంచి తొలగించారు. అప్పటి నుంచి బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి బి ఉదయలక్ష్మి కాపు కార్పొరేషన్ ఇన్ చార్జ్ ఎండిగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో శివశంకరరావును కాపు కార్పొరేషన్ ఎండిగా నియమించింది.



అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనంలో ఫోర్టిఫైడ్ బియ్యం

మంత్రులు లోకేశ్, సోమిరెడ్డి వెల్లడి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకంలో పైలెట్ ప్రాజెక్టుగా ఫోర్టిఫైడ్ బియ్యాన్ని అందించనున్నట్లు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్, వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. టాటా ట్రస్ట్ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులతో సచివాలయంలో మంగళవారం మంత్రులు భేటీ అయ్యారు. రైస్ ఫోర్టిఫికేషన్‌పై చర్చించారు. రాష్ట్రంలో పౌష్టికాహార లోపం కొంత మేర ఉన్నట్లు కొన్ని అధ్యయనాల్లో తేలిందన్నారు. రైస్ ఫోర్టిఫికేషన్ ద్వారా విటమిన్ ఎ, విటమిన డి అందించే అవకాశం ఉందన్నారు. రైస్ ఫోర్టిఫికేషన్‌లో రాష్ట్రానికి సహకరించేందుకు టాటా ట్రస్టు ముందుకొచ్చిందన్నారు. పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉన్న గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ఫోర్టిఫైడ్ బియ్యాన్ని అందిస్తామన్నారు. దశల వారీగా రేషన్ బియ్యానికి బదులు ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి

- పరిసరాల శుభ్రతకు ప్రత్యేక ప్రణాళిక
- గ్రామాల్లో శానిటేషన్ కమిటీలు
- అధికారులకు మంత్రి నారా లోకేశ్ ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

భూగర్భ డ్రైనేజీ పనుల్ని త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్ ఆ శాఖ అధికారుల్ని ఆదేశించారు. గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుపై పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో సచివాలయంలో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. టెండర్లు, ఇతర ప్రక్రియల్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని సూచించారు. భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుతో పాటు, మూడేళ్ల పాటు వాటి నిర్వహణ కూడా ఆ కంపెనీలే చూసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కనీసం 30 ఏళ్ల పాటు ఎటువంటి సమస్యలూ రాకుండా ఉండేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు దేశ వ్యాప్తంగా ఉన్న మంచి ఉదాహరణలు, ఉత్తమ కంపెనీలు, వివిధ కంపెనీల ఉత్పత్తి సామర్థ్యం, పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలు తదితర అంశాలపై చర్చించారు.

అంటు వ్యాధులు, ఓవర్ హెడ్ ట్యాంకుల క్లోరినేషన్‌పై చర్చించారు. ప్రతి రోజూ క్లోరినేషన్ జరగాలని, క్రమం తప్పకుండా ఓవర్ హెడ్ ట్యాంకుల్ని శుభ్రం చేయాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ లాంటివి వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో పరిసరాల్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. స్కూళ్లు, కాలేజీలు, హాస్టళ్లలో మరుగుదొడ్లు శుభ్రం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలనన్నారు. ఏజెన్సీ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వైద్య, ఆరోగ్య, పంచాయ తీరాజ్ శాఖల సిబ్బంది భాగస్వామ్యంతో గ్రామ స్థాయిలో విలేజ్ హెల్త్, శానిటేషన్ కమిటీల్ని ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో పంచాయ తీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజ్ఞ

1. 6వ అంతర్జాతీయ పర్యాటక మార్ట్ 2017 ఎక్కడ జరుగుతుంది?
2. ఉత్తరప్రదేశ్‌లోని ఏ జిల్లాను జాతీయ రాజధాని ప్రాంతం(ఎన్‌సిఆర్)లో చేర్చారు?
3. దేశంలో అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ (నీటిలో తేలియాడే) ఎక్కడ వుంది?
4. ప్రపంచ మృతికా దినోత్సవాన్ని ఏ రోజు నిర్వహిస్తారు?
5. ఇటీవల మృతి చెందిన శశికపూర్ ఏ రంగానికి చెందినవారు?

సమాధానాలు 7లో

ప్రత్యేకం

129 చట్టాల రద్దు

- నివేదిక సిద్ధం చేసిన న్యాయశాఖ
- 65 చట్టాలు బ్రిటిష్ కాలం నాటివే!
- 28 చట్టాలు 19వ శతాబ్దానివే
- అత్యంత పురాతనమైనది రుణ పరిమితి చట్టం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 21 శాఖల్లో 129 చట్టాల్ని రద్దు చేయాలని గుర్తించారు. రాష్ట్రంలో ఇంకా కొన్ని చట్టాలు చట్టబండలుగానే కనిపిస్తున్నాయి. కాలం చెల్లిపోయినప్పటికీ, ఇంకా రికార్డు పుటల్లో దర్శనమిస్తున్నాయి. వీటిల్లో అనేక చట్టాలకు పదుల సంఖ్యలో సవరణలు చేసినప్పటికీ, పాత వాటిని రద్దు చేయకపోవడంతో ఒకే రంగానికి అనేక చట్టాలు ఉన్న పరిస్థితి నెలకొంది. ఇటువంటి వాటిలో అనేక చట్టాలు స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ కాలంలో ఉండగా, వాటిల్లో కొన్ని 19వ శతాబ్దంలోనివి కూడా ఉండడం విశేషం. అందుకే వాటిని ఎలాగైనా రద్దు చేయాలన్న నిర్ణయానికొచ్చిన ప్రభుత్వం కీలక కసరత్తు పూర్తి చేసింది. మొత్తం 491 చట్టాలు రాష్ట్రంలో ఉండగా, వాటిల్లో కాలం తీరిన ఈ చట్టాలు కూడా ఉన్నట్లు నిర్ధారించారు. రద్దు చేయాల్సిన 129 చట్టాల్లో 1900 సంవత్సరం నుంచి స్వాతంత్ర్యం వచ్చిన 1947 మధ్య కాలంలో ఉన్న చట్టాలే 37 ఉన్నాయి. వాటిల్లో వ్యవసాయదారుల రుణ చట్టం, వ్యవసాయ రిలీఫ్ చట్టం, మత్స్యకారుల చట్టం, ఆంధ్రా ప్రాంత వికేంద్రీకరణ చట్టం, నీటిపారుదల వాలంటరీ సెస్ చట్టం, హాక్నీ క్యారేజ్ చట్టం, ఇంపార్టిబుల్ చట్టంతోపాటు 1934లో బ్రిటిష్ హయాంలోనే రూపొందించిన రుణగ్రస్తుల రక్షణ చట్టం కూడా ఉన్నాయి. అలాగే ఎస్టేట్ ల్యాండ్ చట్టం, కరవు సహాయ చట్టం, మీర్జాపురం, పొడగొన్నూరు ఎస్టేట్ చట్టం, నంబూద్రి చట్టం, వడ్డీ రుణాల చట్టం వంటివి కీలకంగా ఉన్నాయి. ఆంధ్రా ప్రాంత పోర్టు చట్టం కూడా రద్దు చేయాల్సిన చట్టాల జాబితాలో ఉంది.

200 ఏళ్ల క్రితానివీ...

ఇక 19వ శతాబ్దంలో తయారు చేసిన అనేక చట్టాలు కూడా ఇప్పటికీ ఉన్నాయి. ఇవి ఆచరణలో లేకపోయినప్పటికీ, రికార్డులకు భారంగా ఉన్నాయి. వాటిల్లో అత్యంత పురాతనమైన చట్టంగా 1802లో ఆమోదించిన ఆంధ్రా ప్రాంత పాలన-ఎస్టేట్ నియంత్రణ చట్టం కూడా ఉంది. అదే ఏడాదిలో ఇండియన్ సివిల్ సర్వీస్ రుణ నిషేధ చట్టం చేశారు. వాటిని కూడా తాజాగా రద్దు చేయాల్సి ఉంది. అలాగే 1803లో కలెక్టర్ల నియంత్రణ చట్టం, రెవెన్యూ రెగ్యులేషన్ బోర్డు చట్టం వంటివి ఉన్నాయి. ఆ తరువాత కాలంలో కూడా 1866లో పశువుల వ్యాధి చట్టం, 1867లో జనరల్ క్లాజెస్ చట్టం, 1878లో తయారుచేసిన మున్సిపల్ పోలీసు చట్టం, 1888లోని గ్రామీణ న్యాయస్థానాల చట్టం, 1865లోని నీటిపారుదల సెస్ చట్టం, 1958లో తయారుచేసిన తప్పనిసరి కార్మిక చట్టం, 1883లోని సెంట్రల్ ప్రావిన్సెస్ లోకల్ స్వయం ఉపాధి చట్టం, 1816లోని గ్రామీణ భూ వివాదాల క్రమబద్ధీకరణ చట్టం, 1898లోని సెంట్రల్ ప్రావిన్సెస్ అద్దె చట్టం, 1862, 1866, 1869 సంవత్సరాల్లో తయారుచేసిన ఇనాం చట్టాలు, 1837లో తయారుచేసిన ప్రజా ఆస్తుల నమ్మకద్రోహం చట్టం, 1849లోని రెవెన్యూ కమిషనర్ చట్టం, 1817లోని రెవెన్యూ రికవరీ (మిలటరీ ఆస్తులు) చట్టం, 1830లో సతి నియంత్రణ చట్టం కూడా ప్రముఖంగా ఉన్నాయి. అప్పట్లోని ఈ చట్టాలు పనికిరానివిగా గుర్తించినప్పటికీ, తాజా పరిస్థితుల నేపథ్యంలో కొత్తగా మార్పులతో అమలు చేయాల్సినవికూడా కొన్ని ఉంటాయని సీనియర్ అధికారులు అంటున్నారు.

సంక్షిప్తం

11న పోలవంకు సిపిఐ బృందం

అమరావతిబ్యూరో : పోలవరం ప్రాజెక్టుపై పలు రకాల వివాదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ప్రాజెక్టు నిర్మాణాన్ని పరిశీలించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రతినిధి బృందం ఈ నెల 11న పోలవరం ప్రాజెక్టును సందర్శించనుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణ మూర్తి, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. వెంకయ్య, ఎపి రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రామచం ద్రయ్య

గుండెపోటుతో అగ్రిగోల్డ్ ఏజెంట్ మృతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం పిడింగొయ్యిలోని బుచ్చయ్యనగర్‌కు చెందిన అగ్రిగోల్డ్ ఏజెంట్ సియాద్రి లక్ష్మణరావు(60) మంగళవారం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన అగ్రిగోల్డ్ ఏజెంట్‌గా ఉంటూ 20 మందికి పైగా ఖాతాదారులను చేర్చారు. అగ్రిగోల్డ్ బోర్డు తిప్పేయడంతో ఖాతాదారులందరూ డబ్బుల కోసం లక్ష్మణరావుపై ఒత్తిడి తెచ్చారు. ఇటీవల సిబిఐ బాధితుల వివరాలను సేకరించింది. అప్పటి నుంచి ఖాతాదారులు డబ్బుల కోసం అతనిపై ఒత్తిడి తెచ్చారని బంధువులు తెలిపారు. ఒత్తిడి తట్టుకోలేక మంగళవారం గుండెపోటుకు గురై కుప్పకూలాడని పేర్కొన్నారు.



తప్పిన ప్రమాదం

గుంటూరు జిల్లా తాడేపల్లిలోని టిటి యార్డుకు యూరియా బస్తాల లోడుతో వెళ్తున్న గూడ్స్‌రైలు మంగళవారం కృష్ణా కెనాల్ జంక్షన్ వద్ద పట్టాలు తప్పింది.

లైంగిక వేధింపుల నిందితులకు కఠినశిక్ష

రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు, పలు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి- సాలూరు రూరల్ (విజయనగరం జిల్లా)

హాస్టల్ విద్యార్థినులపై లైగింక వేధింపులకు పాల్పడిన విజయనగరం జిల్లా సాలూరు మండలం మామిడిపల్లిలోని లైట్‌హౌస్ క్రిస్టియన్ చిల్డ్రన్ హోమ్ నిర్వాహకుడు, పాస్టర్ కె.వి.ప్రసాద్‌కుమార్‌ను, ఆయన కుమారుడు కె.వి.షారున్‌ను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు, పలు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జెడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువుతూ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థినులపై హాస్టల్ నిర్వాహకులు లైంగిక దాడులకు పాల్పడుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో బాధిత బాలికలను మహిళా కమిషన్ చైర్మన్ కొయ్యాన శ్రీవాణి, ఎమ్మెల్యే జి.సంధ్యారాణి, బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ గంటా హైమావతి, పలువురు సభ్యులు, ఐద్వా నాయకులు పరామర్శించారు. జెడ్‌పి పాఠశాలకు వెళ్లి హాస్టల్ విద్యార్థినులతో మాట్లాడారు. బాధిత బాలిక స్వగ్రామమైన మెట్టవలస వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం శ్రీవాణి మాట్లాడుతూ బాలికలు తమపై జరిగిన అకృత్యాలను తెలియజేస్తుంటే తమకు వినటానికే ఇబ్బందికరంగా ఉందన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి మాట్లాడుతూ లైంగిక దాడులకు పాల్పడిన పాస్టర్ కుమారుడు కె.వి.షారున్ పేరును పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో తప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సాలూరులో ప్రజాసంఘాలు రాస్తారోకో నిర్వహించాయి. ఎఎస్‌పి బర్దర్ ఈ ఘటనపై విచారణ చేపట్టారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు.

డిసిఐ ప్రయివేటీకరణను అడ్డుకుంటాం

- లాభాల్లో ఉన్నా అమ్మకం ఎందుకు?
- కార్మికవర్గాన్ని కలవరపరుస్తున్న కార్మికుని ఆత్మహత్యా నోట్
- నేడు విశాఖలోని కేంద్రప్రభుత్వ రంగ పరిశ్రమల్లో అందోళన
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు



సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి- విశాఖపట్నం ప్రతినిధి

కార్మికవర్గం ఐక్యంగా పోరాడి డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ) ప్రయివేటీకరణను అడ్డుకుని తీరుతుందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు ఉద్ఘాటించారు. నష్టాల్లో ఉన్న వాటిని మాత్రమే అమ్ముతామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం లాభాల్లో ఉన్న డిసిఐని ఎందుకు అమ్ముతుందో సమాధానం చెప్పాలన్నారు. డిసిఐ కార్మికుడు వెంకటేశ్ ఆత్మహత్య చేసుకోవడం, ఆ నోట్‌లో ప్రయివేటీకరణ అయితే తన కుటుంబం వీధిన పడుతుందన్న ఆందోళన వ్యక్తం చేయడం యావత్ కార్మికవర్గాన్ని కలవరపరిచిందన్నారు. ఆత్మహత్యపై విశాఖలోని కార్మికవర్గం స్పందించిందని, ఈ నెల 6న అన్ని ప్రభుత్వరంగ పరిశ్ర మల్లోనూ నిరసనకు అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా కూడా పోరాటాలు చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో నర్సింగరావుతో ప్రజాశక్తి ముఖాముఖి.

ప్రశ్న: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రాధాన్యత ఏమిటి?

నర్సింగరావు : దేశంలో పోర్టుల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక సంస్థ డ్రెడ్జింగ్ కార్పొరేషన్. పోర్టులు, ఛానల్స్ అభివృద్ధికి సముద్రంలో ఇసుక మేటలను తవ్వుతుంది. విదేశీ ఆర్డర్లను పొంది విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తో ంది. ప్రపంచంలోని టాప్ 10 డ్రెడ్జింగ్ కార్పొరేషన్లలో డిసిఐ ఒకటి. 1976 లో విశాఖలో ఏర్పడింది. ఇది దేశ భద్రతకు ఎంతో అవసరం. ప్రభుత్వ రంగంలో ఉండాల్సినవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం దీన్ని ప్రయివేటుపరం చేసేందుకు ప్రయత్నిస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడుతోంది.

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆర్థిక పరిస్థితి మాటేమిటి?

1976 లో రూ. 28 కోట్ల పెట్టుబడితో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ స్థాపించారు. ప్రస్తుతం రూ.6000 కోట్ల ఆస్తులను ఆర్జించింది. రూ.1,855 కోట్ల వర్క్ ఆర్డర్లు ఉన్నాయి. గత 10 ఏళ్లలో రూ.213 కోట్ల పన్నులు, డివిడెండ్ల రూపంలో కేంద్రానికి చెల్లించింది. 17 సొంత డ్రెడ్జర్లు ఉన్నాయి. ఇటీవల అధునాతనమైన 3 డ్రెడ్జర్లు సమకూర్చుకుంది. ఆర్థికంగా సమర్థవంతంగా నడుస్తున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థగా సగర్వంగా చెప్పవచ్చు. ఇందులో వందమంది వరకు అధికారులు, ఉద్యోగులు విశాఖ కేంద్రంగా పని చేస్తున్నారు. మిగిలిన వారు సముద్రంపైనా, పోర్టుల వద్ద, డ్రెడ్జర్లలో అహోరాత్రులు పని చేసి ఈ సంస్థను అభివృద్ధి చేశారు. ఇటీవల బంగ్లాదేశ్, అబుదాబి వర్క్ ఆర్డర్లు సాధించి విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆర్జిస్తోంది. లాభాల్లో ఉన్నప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం 27 శాతం వాటాలను అమ్మగా, మిగిలిన 73 శాతాన్ని బిజెపి ప్రభుత్వం హోల్‌సేల్‌గా అమ్మేందుకు కేంద్ర కేబినెట్ ఇటీవల నిర్ణయించింది. డ్రెడ్జింగ్ విదేశీపరం అయితే మన దేశం విదేశీ డ్రెడ్జర్లపై ఆధారపడాలి. విదేశీ డ్రెడ్జింగ్ కంపెనీలు కుమ్మక్కై టెండర్లు భారీగా పెంచే అవకాశం ఉంది. దీని వల్ల ప్రభుత్వ, ప్రయివేటు పోర్టులపై భారాలు పెరుగుతాయి.

ప్రయివేటు అయితే రాష్ట్రానికి నష్టమొస్తుందా?

ప్రయివేటు అయితే లాభాలు ప్రయివేటు పెట్టుబడిదారులకు, విదేశాలకు పోతాయి. ప్రభుత్వానికి వచ్చే పన్నులు, డివిడెండ్లు తగ్గిపోతాయి. మరి ఆంధ్రప్రదేశ్‌కు నష్టం కాదా? ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖలో 40 ఏళ్లగా ఉన్న ఈ కంపెనీ ప్రయివేటు అయితే ఇతర ప్రాంతాలకు తరలిపోయే ప్రమాదం ఉంది. ఆధునికత పేరుతో ఉన్న ఉద్యోగాలు ఊడిపోతాయి. కార్మికులు, అధికారులను తగ్గిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం నౌకాయానం, పోర్టులను అభివృద్ధి చేస్తామని 2015 లో విధానాన్ని ప్రకటించింది. ఎపిలో 974 కిలోమీటర్లు విస్తారమైన సముద్ర తీరాన్ని రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించాలంటే ఈ పోర్టులను అభివృద్ధి చేయాల్సి ఉంది. ప్రపంచంలో ఏ దేశంలో అయినా సముద్రం పక్కనున్న ప్రాంతాలే అభివృద్ధి చెందాయి.

ప్రయివేటీకరణ నిర్ణయం కేంద్ర ప్రభుత్వానిదే కదా?

కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలు తమ అనుయాయులకు చౌకగా కట్టబెట్టడానికే ప్రయివేటు చేయాలని చూస్తున్నారు. భూములు, సముద్రం, గనులతో పాటు ఎంతో శ్రమించి నిర్మించుకున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటుకు అప్పగించడం దేశద్రోహంతో సమానం. ప్రయివేటు అయితే మన సముద్ర తీరంలో విదేశీ కంపెనీలు పని చేస్తాయి. డ్రెడ్జర్లలో వచ్చే వారిపై మనకు అదుపు ఉండదు. తీవ్రవాదులతో సహా ఎవరైనా వాటి ద్వారా మన తీరానికి చేరే ప్రమాదం ఉంది. ఇది దేశ భద్రతకు ప్రమాదం కాదా?. దేశభక్తులుగా చెప్పుకునే బిజెపి నేతలు తన అనుయాయులైన పెట్టుబడిదారులకు ప్రజల సంపదను దోచిపెడుతున్నారు. ప్రజలు ఈ విధానాలను ఎదురించి పోరాడాలి.

సేతు సముద్రం ప్రాజెక్టు ఎందుకు ఆగిపోయింది?

చెన్నై నుంచి ముంబైకి మన దేశ నౌకలు వెళ్లాలంటే శ్రీలంక చుట్టూ తిరగాల్సి వస్తోంది. శ్రీలంక-భారతదేశం మధ్య ఉన్న సేతు సముద్రంలోని కొండలు, ఇసుక మేటలు తొలగిస్తే నౌకాయాన మార్గం సులభమవుతుంది. దీనివల్ల సగానికి పైగా సమయం, ఇంధనం ఖర్చు ఆదా అవుతాయి. బిజెపి మతతత్వ వాదనతో ఈ ప్రాజెక్టును ఆపేసింది. డిసిఐ ఖర్చు పెట్టిన రూ. 309 కోట్ల వ్యయాన్ని చెల్లించకుండా ఎగవేసింది. ఒక పథకం ప్రకారం డిసిఐని ఇబ్బందుల్లోకి నెట్టింది. అయినా డిసిఐ సమర్థవంతంగా నడుస్తోంది.

కార్మికుని ఆత్మహత్య లేఖ తీవ్ర సంచలనం కలిగించింది కదా!

2017 డిసెంబరు 4న డిసిఐ ఉద్యోగి ఎం.వెంకటేశ్ విజయనగరం వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. అతని జేబులోని సూసైడ్ లేఖ ప్రకారం డిసిఐ ప్రయివేటీకరణ జరిగితే తన కుటుంబం వీధిన పడుతుందన్న ఆందోళన చెందినట్లుగా ఉంది. తమ కుమారుడు డిసిఐ ప్రయివేటీకరణపై నిత్యం ఆందోళన చెందేవాడని వెంకటేష్ తండ్రి కూడా చెప్పడం గమనార్హం. ఇది కార్మిక వర్గాన్ని కలవరపరిచింది. విశాఖలోని కార్మిక వర్గం దీనిపై స్పందించింది. డిసెంబరు 6న అన్ని పరిశ్రమల్లోనూ నిరసనకు అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించడానికి కార్మిక సంఘాలు సిద్ధం అవుతున్నాయి.

ప్రభుత్వరంగ కార్మిక సంఘాలు సంఘీభావం ఎలా ఉంది?

ప్రభుత్వ రంగ కార్మిక సంఘాలన్నీ ఒకే తాటిపై పని చేస్తున్నాయి. దేశంలోని 11 కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడుతున్నాయి. ప్రభుత్వ రంగ కార్మికులే కాకుండా అసంఘటితరంగ కార్మికులు కూడా పోరాటాన్ని సమరిస్తున్నాయి. డిసిఐకి మద్దతుగా ఎపిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం సాగుతోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలను కార్మికవర్గం సవాల్ చేస్తోంది. ఆర్థిక విధానాల పేరుతో ప్రయివేటీకరణ కొనసాగిస్తే పారిశ్రామిక ప్రాంతాలన్నింటా తీవ్ర ప్రతిఘటన ఎదురవ్ ుతుంది. చివరగా కార్మికవర్గం విజయం సాధించడం తథ్యం.

పరిశ్రమలున్నా...ఉద్యోగాలు రావే!

నెల్లూరు జిల్లాలో అన్‌స్కిల్డ్ ఉద్యోగాలకే స్థానికులు పరిమితం

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ ప్రతినిధి

పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి చెందడంతో ఉద్యోగాలొస్తాయని ఆశించిన నిరుద్యోగుల కల చెదురుతోంది. నైపుణ్యం లేదంటూ సాకు చూపించి ఆయా కంపెనీలు స్థానికేతరుల (తమిళనాడు, ఇతర రాష్ట్రాలు)కు పట్టం కడుతున్నాయి. స్థానికులకు అన్‌స్కిల్డ్ ఉద్యోగాలు (క్లాస్-4 ఉద్యోగాలు) కల్పిస్తూ చేతులు దులుపుకుంటున్నాయి. నెల్లూరు జిల్లాలో రూ. 3,053 కోట్లతో స్థాపించిన 21 భారీ పరిశ్రమలు (మెగా) ఉన్నాయి. వాటి ద్వారా 32,402 మందికి ఉపాధి కల్పించారు. ఆ ఉద్యోగాలలో 18,689 మంది స్థానికులకు ఉపాధి లభించింది. అవన్నీ అన్‌స్కిల్డ్ (క్లాస్-4) ఉద్యోగాలే కావడం గమనార్హం. వాటితో పాటుగా జిల్లాలో 46 పెద్ద పరిశ్రమలూ ఉన్నాయి. రూ.1,793 కోట్లతో ఆయా పరిశ్రమలను ప్రారంభించి 10,455 మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు. వారిలో స్థానిక, స్థానికేతరులకు ఎన్నెన్ని ఉద్యోగాలు కల్పించారో వెల్లడించేందుకు సుముఖత చూపడంలేదు.

ప్రతేడాదీ జిల్లాలోని ఇంజినీరింగ్, డిగ్రీ, పిజి, ఫార్మసీ, ఐటిఐ, ఇంటర్ కాలేజీల నుంచి 30 వేల మంది పట్టభద్రులు బయటకొస్తున్నట్లు అంచనా. జిల్లా ఉపాధి కల్పనా కేంద్రంలో 52,242 మంది ఎంప్లాయిమెంట్ చేయించుకున్నారు. ఇతరులు మరో 1.30 లక్షల మంది ఉన్నట్లు అంచనా. మొత్తం చూస్తే 1.80 లక్షల మంది నిరుద్యోగులు జిల్లాలో ఉన్నారు. వారి నైపుణ్యతకు తగిన ఉద్యోగం కోసం పట్టణాలు, గ్రామాల నుంచి నగరాలకు తరలిపోతున్నారు. కొన్ని కళాశాలలు జాబ్ మేళాలు నిర్వహిం చి ప్లేస్‌మెం ట్స్ కల్పించినప్పటికీ ఆయా కంపెనీలు కనీస వేతనాలు అమలు చేయడంలేదు.



నెల్లూరు జిల్లాలో నెలకొల్పిన సెమ్‌కార్ప్ కంపెనీ

డిగ్రీ పూర్తి చేసి రెండేళ్లయింది



డిగ్రీ పూర్తి చేసి రెండేళ్లయింది. ఇప్పటి వరకూ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాను. ఫలితంలేదు. జిల్లాలోని పరిశ్రమల్లో ఉన్నత చదువులు చదివిన వారికి ఉద్యోగాలివ్వడంలేదు. డ్రైవర్లు, సెక్యూరిటీ పోస్టులు ఇస్తాం చేస్తారా? అని అడుగుతున్నారు. చదువుకు తగిన ఉద్యోగం కోసం వేచి చూడాల్సి వస్తోంది.

- కె.వెంకటేష్ నెల్లూరు సిటీ

మిన్నంటిన 'ఫెస్ట్' సంబరాలు

జనసందోహంగా ఎయు మైదానం

ప్రజాశక్తి- మద్దిలపాలెం, విశాఖ

ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న వైజాగ్ ఫెస్ట్-2017 సంబరాలు మిన్నంటాయి. ఐదవ రోజు మంగళవారం నిర్వహించిన వివిధ ప్రదర్శనలు తిలకించడానికి వచ్చిన సందర్శలతో ఎయు మైదానం జనసందోహంగా మారింది. సాహిత్య గోష్ఠిలో 'ఉత్తరాంధ్ర సాహిత్య వికాసం' అనే అంశంపై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రచయితలు ప్రసంగించారు.

ముఖ్యఅతిథిగా విశాఖ పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ ఎంటి.కృష్ణబాబు హాజరయ్యారు. ముందుగా ఆయన ప్రదర్శనలో ఏర్పాటు చేసిన బుక్ ఫెయిర్, ప్రభుత్వరంగ పెవిలియన్, వాణిజ్య స్టాల్స్‌లో కలియతిరిగారు. షార్ట్ ఫిలిం ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. సైన్స్ అండ్ టెక్ ఎగ్జిబిషన్‌లోని విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్‌లను పరిశీలించారు. అనంతరం సాంస్కృతిక కళావేదికలో ప్రముఖ రంగస్థల రచయిత, దర్శకుడు, కళాకారుడు, ప్రజానాట్య మండలి నాయకుడు దండు నాగేశ్వరరావును ఫెస్ట్ తరుపున సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగర వాసులకు వివిధ జానపద, సాంస్కృతిక కళా ప్రదర్శనలను అందిస్తూ చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని నిర్వాహకులను కొనియాడారు. ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, కళా బృందాలు నిర్వహించిన 25 ప్రదర్శనలు అలరించాయి. ప్రజాగాయకుడు వంగపండు ప్రసాదరావు 'ఏం పిల్లో ఎల్దుమొస్తవా' అనే జానపద గీతంతో సందర్శకులను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో వైజాగ్ ఫెస్ట్ కార్యదర్శి ఎ.అజశర్మ, హిమాంసు బుక్ డిపో అధినేత ప్రసాద్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు బాషా తదితరులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు



నృత్యం చేస్తున్న ప్రజాగాయకుడు వంగపండు ప్రసాదరావు

నేటి నుంచి 'అమరావతి బాలోత్సవ్'

ప్రజాశక్తి - సత్యనారాయణపురం (విజయవాడ)

'అమరావతి బాలోత్సవం' బుధవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని, రాష్ట్ర శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ వేడుకలను ప్రారంభిస్తారని అమరావతి బాలోత్సవం నిర్వహణ కమిటీ గౌరవాధ్యక్షులు పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కాలేజీ చైర్మన్ చలువాది మల్లికార్జునరావు తెలిపారు. బెంజ్‌సర్కిల్ సమీపంలో ఉన్న చిగురుపాటి కృష్ణవేణి టాలెంట్ స్కూలులో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్నారుల్లో సృజన, ప్రతిభ, శాస్త్రీయ దృక్పథాన్ని వెలికితీసి సమాజం పట్ల సానుకూలత, సేవాతత్పరత కలిగించేందుకు ఈ బాలోత్సవాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పిల్లల పండుగకు విజయవాడ నగరంతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఉన్న పది మండలాల నుంచి 142 పాఠశాలల విద్యార్థులు హాజరు కానున్నారని చెప్పారు. డిసెంబరు 6, 7, 8 తేదీల్లో మూడురోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవంలో దాదాపు 5 వేల మంది చిన్నారులు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో 10 కల్చరల్ ఈవెంట్స్, 16 అకడమిక్ ప్రోగామ్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

రుణాల కోసం వెతుకులాట

మౌలిక సదుపాయాల కల్పనకు రూ.14వేల కోట్లతో మున్సిపాలిటీల ప్రతిపాదనలు

ప్రజాశక్తి-విశాఖపట్నం ప్రతినిధి

పురపాలక సంఘాల్లో మౌలికసదుపాయాల కల్పనకు సరిపడా నిధుల్లేక రుణం కోసం దేబిరిస్తున్నాయి. వెనుకబడ్డ ఉత్తరాంధ్రకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేకపోవడంతో అప్పులిచ్చే ఆర్థిక సంస్థల కోసం వెతుకుతున్నాయి. విశాఖ జిల్లాలోని జివిఎంసితో పాటు సర్వీపట్నం, యలమంచిలి, విజయనగరం జిల్లాలోని విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, నెల్లిమర్ల, శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం, పాలకొండ, రాజాం, పలాస కాశీబుగ్గ, ఇచ్ఛాపురం, ఆమదాలవలస తదితర మున్సిపాల్టీలు తమ అవసరాలపై నివేదిక తయారు చేశాయి. ఉత్తరాంధ్రలోని ఈ 13 మున్సిపాల్టీల్లోనూ, విశాఖ మహానగరం(భీమిలి, అనకాపల్లి సహా)లోనూ రహదా రులు, కాలువలు, తాగునీరు, వీధిలైట్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు దాదాపు 14వేల కోట్ల రూపాయలు అవసరమని నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాయి. ఐదేళ్ల నుంచి ప్రభుత్వం ఏ సహకారమూ అందించకపోవడంతో హడ్కో, ప్రపంచబ్యాంకులను ఆశ్రయించాలని యోచిస్తున్నాయి. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకొని ఐదేళ్ల కాల పరిమితిలో మున్సిపాల్టీల్లో ప్రజలకు మౌలికసదు పాయాలు కల్పించనున్నామని ఓ ఉన్నతాధికారి ఒకరు ప్రజాశక్తికి చెప్పారు.

'వంశధార' పనులు వేగవంతం

కాంట్రాక్టర్‌ను ఆదేశించిన క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్

ప్రజాశక్తి- హిరమండలం/భామిని (శ్రీకాకుళం జిల్లా)

వంశధార రిజర్వాయర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్ కె.ఎల్.ఎన్.శాస్త్రి ఆదేశించారు. వంశధార రిజర్వాయర్ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. భామిని మండలం కాట్రగడ వద్ద నిర్మిస్తోన్న సైడ్ వియర్, హిరమండలం జలాశయ పనులను పరిశీలించారు. హిరమండలంలో నిర్మిస్తోన్న వంశధార రిజర్వాయర్‌కు అనుసంధానంగా చేపడుతున్న స్పిల్‌వే పనులను తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాటు ఇంకా ఏమైనా కొత్త సాంకేతిక వినియోగించే అవకాశముందా? అనే కోణంలో పరిశీలించామని చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి రిజర్వాయర్‌లో ఎనిమిది టిఎంసిల నీటిని నిల్వ చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మే, జూన్ నాటికి ప్రభుత్వం నిర్దేశించిన 19 టిఎంసిల నీటిని నిల్వ చేస్తామని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్ ఎం.టి.రాజు మాట్లాడుతూ స్పిల్‌వే పనుల్లో మార్పులనుగుణంగా క్వాలటీ కంట్రోల్ సలహాల మేరకు నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన

మంత్రులు గంటా శ్రీనివాసరావు, సుజయ్‌కృష్ణ రంగారావు

ప్రజాశక్తి- కంటోన్మెంట్ (విజయనగరం)

చంద్రన్న రైతు క్షేత్రాల ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర గనుల శాఖ మంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన విజయనగరంలోని ఆనందగజపతి ఆడిటోరియంలో ప్రపంచ నేల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతురథం పథకం కింద విజయనగరం జిల్లాలో 96 మంది రైతులకు ట్రాక్టర్లను మంత్రులు శ్రీనివాసరావు, రంగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.257 కోట్ల వ్యయంతో 10,300 ట్రాక్టర్లను రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అవగాహన లేకపోవడంతో రైతులు అధిక స్థాయిలో రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారని, దీనివల్ల భూసారం దెబ్బతింటోందని అన్నారు. కలెక్టర్ వివేక్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పి చైర్మన్ శోభా స్వాతీరాణి, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ప్రత్యేకం

ఓడిన వాడే రాజు

- ఎస్‌డిఎఫ్ నిధుల మంజూరులో ఇష్టారాజ్యం
- ప్రతిపక్ష ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు మొండిచేయి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు నియోజకవర్గ అభివృద్ధి నిధులు కేటాయించకుండా దొడ్డిదారిన 'ప్రత్యేక అభివృద్ధి నిధి' (ఎస్‌డిఎఫ్) పేరుతో ఎన్నికల్లో ప్రజల తిరస్కారానికి గురైన అధికార పార్టీ నేతలకు ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రూ.కోటి వరకూ నియోజకవర్గ అభివృద్ధి నిధులు కేటాయించారు. ఎమ్మెల్యేలు వారి సొంత నియోజకవర్గంలో, ఎమ్మెల్సీలు ఒక జిల్లాలో అభివృద్ధి పనులకు ఈ నిధులు వెచ్చించేందుకు అవకాశం కల్పించారు. అయితే 2010 నుంచి 2014 మధ్య ఉమ్మడి రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలు జారిపోకుండా ఉండేందుకు అప్పటి సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేలకు 'ప్రత్యేక అభివృద్ధి నిధి' (ఎస్‌డిఎఫ్) పేరుతో పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. ఈ పేరుతో అప్పట్లో సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా అప్పట్లో తన సొంత నియోజకవర్గం పీలేరుకూ రూ.600 కోట్లు కేటాయించుకున్నారు.

ఈ అంశంపై అప్పట్లో టిడిపి పెద్ద రాద్ధాంతం చేసింది. అయితే 2014లో అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం కేటాయించిన 'ప్రత్యేక అభివృద్ధి నిధి' (ఎస్‌డిఎఫ్)ని నిలిపివేశారు. పీలేరుకు ఇంత పెద్ద ఎత్తున నిధుల కేటాయింపును ఇప్పటి సిఎం చంద్రబాబు తప్పుబట్టారు. కానీ రెండేళ్లుగా మళ్లీ కిరణ్‌కుమార్‌రెడ్డి బాటలోనే నిధుల కేటాయింపును పునరుద్ధరించారు. ప్రజల ద్వారా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిధులివ్వకుండా ఓడిన నేతలు చేసిన సిఫార్సులకనుగుణంగా నిధులు కేటాయిస్తున్నారు. వీటికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులనూ జత చేస్తున్నారు.

రాష్ట్రంలోని 13 జిల్లాల పరిధిలో దాదాపు 120 నియోజకవర్గాలకు రూ.275 కోట్ల వరకూ నిధులు కేటాయించారు. వైసిపి నుంచి టిడిపిలో చేరిన 22 మంది ఎమ్మెల్యేలకూ ఎస్‌డిఎఫ్ నిధులు కేటాయిస్తుండడం గమనార్హం. ప్రతి నియోజకవర్గానికి కనీసం రూ.2 కోట్లు గరిష్ఠంగా రూ.4 కోట్ల వరకూ ఇస్తున్నారు. గుంటూరు జిల్లాలో 2016-17లో ఎస్‌డిఎఫ్ కింద 11 నియోజకవర్గాలకు రూ.23.36 కోట్లు కేటాయించారు. 2017-18లో ఇప్పటి వరకూ 9 నియోజకవర్గాలకు రూ.21 కోట్లిచ్చారు. ఈ నిధులకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికీ ఒక జీవో విడుదలవుతోంది. అంతేగాక జాతీయ గ్రామీణ ఉపాధి నిధులను మూడు కేటగిరిల్లో ఈ నిధులకు జత చేస్తున్నారు. 90 శాతం ఎస్‌డిఎఫ్ నిధులు, 10 శాతం ఉపాధి హామీ నిధులు ఒక కేటగిరిలో, రెండో కేటగిరిలో 30 శాతం ఎస్‌డిఎఫ్ నిధులు, 70 శాతం ఉపాధి హామీ నిధులు, మూడో కేటగిరిలో 50 శాతం ఎస్‌డిఎఫ్, మరో 50 శాతం ఉపాధి హామీ నిధులు కేటాయిస్తున్నారు. చిలకలూరిపేటకు ఈ ఆర్థిక సంవత్సరం

సంపాదకీయం

రాహుల్‌కు పగ్గాలు

నూట ముప్పయి రెండేళ్ల చరిత్ర కలిగిన గ్రాండ్ ఓల్డ్ పార్టీకి అధ్యక్షుడిగా రాహుల్ గాంధీ (47) ఎన్నిక వారసత్వ రాజకీయాలను పుణికిపుచ్చుకున్న కాంగ్రెస్ గురించి తెలిసిన వారికెవరికీ ఆశ్చర్యం కలిగించదు. పార్టీని ఐక్యంగా వుంచేందుకు గాంధీ-నెహ్రూ కుటుంబ వారసులే దిక్కు అనే దౌర్భాగ్య పరిస్థితి నుంచి కాంగ్రెస్ ఇప్పటికీ బయటపడలేకపోవడం దాని బలహీనతను తెలియజేస్తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం జాతీయోద్యమ పార్టీగా వున్న కాంగ్రెస్‌లో అధ్యక్ష పదవికి హేమాహేమీలు పోటీపడిన దాఖలాలున్నాయి. 1939లో కాంగ్రెస్ అధ్యక్షపదవికి గాంధీ నిలబెట్టిన అభ్యర్థి భోగరాజు పట్టాభి సీతారామయ్య సుభాష్ చంద్రబోస్ చేతిలో ఓడిపోవడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో తలెత్తిన విభేదాలు నేతాజీ కాంగ్రెస్‌ను వీడి బయటకు వెళ్లిపోయేలా చేశాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీలో వారసత్వ రాజకీయాలు పెరిగిపోయాయి. ఒకే కుటుంబం నుంచి అయిదుగురు అధ్యక్షులు, ముగ్గురు ప్రధానులు ప్రాతినిధ్యం వహించడమే ఇందుకు నిదర్శనం. మధ్యలో నెహ్రూయేతర కుటుంబం నుంచి పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి వారు ప్రధానులైనప్పటికీ వారికి ఉన్న అధికారాలేపాటివో అంతరికీ తెలిసందే. ఈ తరహా వారసత్వ రాజకీయాలకు దూరమని చెప్పకునే బిజెపిలో సైతం అధ్యక్షుణ్ణి నేరుగా ఎన్నుకున్న దాఖలాలు లేవు. ఆ పార్టీకి అధ్యక్షుడిగా ఎవరుండాలో నాగపూర్‌లో నిర్ణయిస్తారు. ఆ పార్టీలో నియామకాలే తప్ప ఎన్నికలుండవు. వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకమని డాంబికంగా ప్రకటించిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు చివరికి ఆ వారసత్వ రాజకీయాలనే ఆశ్రయించారు. కేంద్రీకృత ప్రజాస్వామ్యానికి కట్టుబడివున్న సిపిఐ(ఎం) వంటి కమ్యూనిస్టు పార్టీలు మినహా మిగతా చాలా పార్టీలు చాలా వరకు ఈ వారసత్వ రాజకీయాల చుట్టూనే తిరుగుతున్నాయి.

పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన రాహుల్‌ను 'కాంగ్రెస్ డార్లింగ్', 'కాబోయే ప్రధాని' అంటూ ఆయన మద్దతుదారులు అమాంతంగా ఆకాశానికెత్తేస్తున్నారు. 1998 నుంచి అధ్యక్షురాలిగా కొనసాగుతూ వచ్చిన సోనియా గాంధీ అనారోగ్యం రీత్యా పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకోక తప్పని పరిస్థితుల్లో ఆమెకు వారసుడిగా రాహుల్‌కు వచ్చారు. రాహుల్ రాజకీయ ప్రస్థానాన్ని గనుక ఒక్కసారి పరిశీలిస్తే రాజకీయాల పట్ల ఆయనకు మొదటి నుంచి ఆసక్తి తక్కువేనని చెప్పాలి. 2004లో మొట్టమొదటిసారి అమేథీ నుంచి ఎన్నికై లోక్‌సభలో అడుగుపెట్టిన రాహుల్ ఆ తరువాత ఎఐసిసి ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. 2014 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం 44 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇది ఆ పార్టీ చరిత్రలోనే అత్యంత దారుణమైన పరాజయం. ఆ తరువాత కూడా కాంగ్రెస్ పరాజయపరంపర కొనసాగుతూనే వుంది. ఒక్క పంజాబ్‌లో మినహా ఎన్నికలు జరిగిన ప్రతి రాష్ట్రంలోను ఓటమి చవిచూస్తున్నది. ప్రస్తుతం గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ఆ పార్టీకి ఒక పెద్ద పరీక్షగా నిలిచాయి. 22ఏళ్లుగా ఆ రాష్ట్రంలో అధికారంలో వున్న బిజెపిని గద్దె దించేందుకు విశ్వప్రయత్నంచేస్తున్నది. వచ్చే ఏడాది మరికొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మరీ ముఖ్యంగా 2019 పార్లమెంటు ఎన్నికలు కాంగ్రెస్‌కు పెద్ద పరీక్షగా నిలిచాయి. కుటుంబ రాజకీయ వారసత్వ బలంతో ఎలాగో ఒకలా పార్టీలో అత్యున్నత స్థానానికి ఎగబాకిన రాహుల్ ఇప్పడు తన సొంత ఆలోచన ఉపయోగించాలి. కాంగ్రెస్ పార్టీ జయాపజయాలకు ఆయనే బాధ్యత వహించాలి. పేదలను పణంగా పెట్టి పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూర్చే నయా ఉదారవాద విధానాలను దేశంలో మొట్టమొదట ప్రవేశపెట్టిన కాంగ్రెస్ దానికి భారీ రాజకీయ మూల్యమే చెల్లించుకుంది. 1991లో పివి నరసింహారావు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు రెండు భారత్‌లను సృష్టించాయి. ఒకవైపు సంపద పోగుపడుతుంటే, మరో వైపు పేదరికం రాజ్యమేలుతోంది. అంబానీ, ఆదానీ వంటి బడా పెట్టుబడిదారుల ఆస్తులు వందల రెట్లు పెరగడానికి కారణమైన ఈ విధానాలపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని మతతత్వ బిజెపి సొమ్ము చేసుకుని అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అనుసరించిన విధానాలనే మోడీ ప్రభుత్వం మరింత దూకుడుగా, నిరంకుశంగా అమలు చేస్తోంది. వీటికి ప్రత్యామ్నాయం చూపడంలో కాంగ్రెస్ విఫలమవుతున్నది. లౌకికవాదం విషయంలోనూ కాంగ్రెస్ రికార్డు ఏమంత గొప్పగా లేదు. లౌకికవాద పార్టీ అని చెప్పకుంటే చాలదు. బిజెపి మతతత్వ, విచ్ఛిన్నకర విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి. లౌకిక వాదం పరీక్షకు గురైనప్పడు కాంగ్రెస్ దృఢంగా వ్యవహరించడానికి బదులు అవకాశవాద వైఖరినవలంబించింది. హిందూత్వ శక్తులు బాబ్రీ మసీదు పై డాడి చేసి కూల్చేస్తుంటే కేంద్రంలోని అప్పటి పివి నరసింహారావు ప్రభుత్వం గుడ్లప్పగించి చూసిందే తప్ప మసీదును కాపాడేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. సరళీకరణ ఆర్థిక విధానాలను మార్చుకోకుండా, మతతత్వ శక్తులతో రాజీ పడే ధోరణిని విడనాడకుండా కేవలం నాయకత్వంలో మార్పులు తీసుకొచ్చినంత మాత్రాన ఆ పార్టీ వల్ల దేశానికి ఒనగూరేదేమీ వుండదు.

ఇదీ విషయం



కొట్టంలో కూడా
కార్పొరేట్ ప్రవేశము...
పిజ్జా బర్గర్ లాగా
కొరియరులో గ్రాసము!

గడ్డి కూడా దక్కనివ్వరు
నోరులేని పశువులకు...
గడ్డి తినే నైజమున్న
దళారీలు చివరకు!

- కొల్లూరు వెంకట్

సందర్భం

బాబ్రీ విధ్వంసం : వాస్తవాలు

వాల్మీకి రామాయణంలోను, అదేవిధంగా నేడు అయోధ్యగా పిలవబడుతున్న పట్టణం బ్రిటిష్ కాలానికి ముందు అవధ్‌గా అందరికీ తెలుసు. 'రామచరిత మానస్'లో తులసీదాస్ దీనిని అవధ్-పూరీగా పేర్కొన్నాడు. ఇది ఒక పెద్ద నగరం. 'అవధ్' అనే విశాల ప్రాంతానికి రాజధాని. ఇక్కడ ముస్లిం జనాభా ఎక్కువ. 1526లో భారతదేశంలో బాబరు మొఘల్ సామ్రాజ్యాన్ని స్థాపించినపుడు అవధ్ (అయోధ్య) ఆయన చేతుల్లోకి పోయింది. అతని గవర్నర్ మీర్ బాఖి అక్కడ ఒక పెద్ద మసీదును నిర్మించాడు. అదే బాబ్రీ మసీదుగా ప్రసిద్ధికెక్కింది. దీని నిర్మాణానికి సంబంధించిన వాస్తవాలను పర్షియన్ భాషలో రెండు శాసనాలుగా లిఖించారు. ఒకటి మసీదు పీఠంపైన, ఇంకొకటి గేటుపైన వున్నాయి. ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో కూల్చివేయబడిన దేవాలయం స్థానంలో ఈ మసీదును నిర్మించినట్లుగా వీటిలో ఎక్కడా లేదు. వాస్తవానికి అదే జరిగి వుంటే మీర్ బాఖి ఖచ్చితంగా ప్రకటన చేసి వుండేవాడు.



ఇర్ఫాన్ హబీబ్

వాస్తవానికి రాముడు జన్మించిన స్థలంగా అయోధ్యకు పేరు, ప్రఖ్యాతులు బాబ్రీ మసీదు నిర్మాణం తరువాతనే వచ్చాయి. 1వ శతాబ్దం బిసి నుండి 12వ శతాబ్దం ఎడి వరకు, అయోధ్యలో లిఖించబడిన సంస్కృత శాసనాలకు, రాముడికి ఏ సంబంధం లేదు. ఆ శాసనాలలో రాముడి పేరు కూడా లేదు. కానీ విష్ణు, శివుడు, వాసుదేవుడు (కృష్ణుడు) పేర్లు వున్నాయి. అయోధ్య ప్రాంతంలో రామజన్మ భూమి గురించి మొట్టమొదటిసారిగా సంస్కృత భాషలో పొందుపరచింది స్కంద పురాణంలోనే. దీనికి సంబంధించి కూడా భిన్నమైన కథనాలున్నాయి. కానీ ఇది 1600 ముందు మాత్రం కాదు. అయోధ్యలో 30కి పైగా వున్న పవిత్ర స్థలాలలో, ఒక స్థలాన్ని రామజన్మభూమిగా పేరు పెట్టారు. ఇది కూడా 18వ శతాబ్దంలో రెండవ సగ భాగం తరువాత మాత్రమే. బాబర్ లేదా ఔరంగజేబు ఒక మసీదు నిర్మించడానికి ఒక దేవాలయం కూల్చివేయబడిందన్న ఆరోపణ కూడా వుంది. ఈ రెండు శాసనాలను బాబర్ కాలంలో చేశారు కాబట్టి, బాబర్ మసీదును నిర్మించడమే కాదు (వాస్తవానికి అది మీర్ బాఖి నిర్మించినప్పటికీ) దేవాలయం కూల్చిన అనంతరం మాత్రమే ఆ పని చేశాడని చాలామంది ముస్లింలు కూడా విశ్వసించారు.

ఆ విధంగా 1855లో మత ఘర్షణలకు తావిచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ స్థలం అప్పుడు అవధ్ నవాబు ఆధీనంలో వుంది. అతని అధికారులు ఈ సమస్యను, మసీదు బయట విగ్రహాలను పెట్టుకునేందుకు అనుమతించి పరిష్కరించారు. విగ్రహాలు ప్రతిష్ఠించిన ప్రాంతాన్ని 'సీత వంటిల్లు' అని పిలిచారు. మసీదుకు ఒక ట్రస్ట్ (వక్ఫ్) కూడా ఏర్పడింది. 1884లో ఈ కేసు ఫయిజాబాద్ సబ్‌జడ్జి పండిట్ హరికిషన్, ఆ తరువాత 1885లో అవధ్ జుడిషియల్ కమిషనర్ డబ్ల్యూ యంగ్ ముందుకు వచ్చింది. వీరిరువురూ మసీదు ముస్లింల ఆధీనంలో వుండాలని నిర్ణయించగా, డబ్ల్యూ యంగ్ మాత్రం 'సీత వంటిల్లు' హిందువు లకే చెందాలన్న నిర్ణయం కూడ చేశాడు. ఈ సమస్య పరిష్కారం అయ్యేదే, కానీ 1930లలో మత ఉద్రిక్తతలు మళ్ళీ ఊపిరి పోసుకోవడం వలన, హిందూ మతానికి చెందిన ఒక గుంపు మసీదులోకి జొరబడి మసీదు పీఠాన్ని ధ్వంసం చేసి దానిపైనున్న పర్షియన్ శాసనాలను నాశనం చేసింది. కానీ మసీదును మళ్ళీ ముస్లింలు స్వాధీనపరచుకున్నారు. 1949 డిసెంబర్ వరకు వారు అక్కడే ప్రార్థనలు చేసుకున్నారు.

1948 జనవరి 30న, హిందూ మహాసభ, ఆర్.ఎస్.ఎస్. కార్యకర్త నాథూరాం గాడ్సే... గాంధీజీని హత్య చేసినపుడు, ఆర్.ఎస్.ఎస్.పై నిషేధం విధించారు. కానీ దాని నాయకుడైన గోల్వాల్కర్ మోసపూరిత భరోసాల ఆధారంగా 1949 జూలైలో ఆ నిషేధం ఎత్తివేయబడింది. వెంటనే ఆర్.ఎస్.ఎస్. హిందూ మహాసభలు మత విద్వేషాలను రగిలించడానికి అవసరమయ్యే సమస్య కోసం వెతకగా, బాబ్రీ మసీదు సమస్య వారికి దొరికింది. 1949 డిసెంబర్ 22, 23 రాత్రి సమయంలో మసీదు తాళాలు పగులగొట్టి సీత వంటింటి దగ్గర వున్న విగ్రహాలను మసీదు పీఠం దగ్గర వున్న ప్రధాన స్థానానికి మార్చివేశారు. దాని వలన ముస్లింలు నమాజ్ చేసుకోవడానికి, సమావేశం కావడానికి అవకాశం వుండదు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్వాపరాలను పోలీసు నివేదిక ద్వారా తెలియపరచినప్పటికీ, విగ్రహాలు వాటంతట అవే మసీదులోకి రాలేదు, మనుషులే తీసుకొనివచ్చి పెట్టారన్న విషయం గుర్తించడానికి భారతీయ న్యాయ వ్యవస్థకు 61 సంవత్సరాల సమయం పట్టింది. నాటి ప్రధాని నెహ్రూ, హోంశాఖ మంత్రి సర్దార్ పటేల్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మంత్రి గోవింద వల్లభ్‌పంత్‌లు ఈ విషయం ప్రాధాన్యతను గుర్తించినప్పటికీ, విగ్రహాలు వాటి స్థానాలలోకి తిరిగి చేరాలి, మసీదును ముస్లింలకు అప్పజెప్పాలన్న తీర్పుకు ఏ విధమైన మద్దతు లభించలేదు.

ఈ సమస్యను మూడు దశాబ్దాలపాటు అణచిపెట్టి వుంచారు. మసీదు లోపలే విగ్రహాలను వుంచి, హిందూ, ముస్లింలిరువురు లోపలికి వెళ్ళకుండా మసీదును మూసివేశారు. 1980 సాధారణ ఎన్నికలలో బిజెపిగా ఏర్పడిన జనసంఘ్ ఓటమిపాలైంది. దాని నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి చేపట్టిన నినాదం 'గాంధేయ సోషలిజం' అంతగా ప్రభావం చూపలేదు. కాబట్టి తీవ్రమైన మతతత్వ వైఖరి ప్రధాన ఎజెండాలోకి చేరింది. 1984లో బాబ్రీ మసీదు నిర్మించిన స్థలంలో రామాలయం నిర్మిస్తామన్న నినాదంతో విశ్వహిందూ పరిషత్ స్థాపించబడింది. ఆ విధంగా 1986, ఫిబ్రవరి 1వ తేదీన ఈ సమస్యకు తిరిగి ఊపిరి పోశారు. మసీదులో హిందువులు విగ్రహాలకు పూజలు చేసుకోవడానికి అనుమతిస్తూ, ముస్లింలు మసీదులోకి వెళ్ళకూడదని అనుమతిని నిరాకరిస్తూ, నాటి జిల్లా జడ్జి కె.ఎం. పాండే మసీదును తెరవాలని ఒక ఆజ్ఞను జారీ చేశారు.



బాబ్రీ మసీదు కూల్చివేతకు పాతికేళ్లు

బాబ్రీ మసీదు స్వాధీనంలో వున్న భూమి, దాని ఆవరణంపై వున్న తగాదా వాస్తవంగా ఆస్తి తగాదా. 1949 డిసెంబర్ 22, 23న హింసాత్మకంగా జొరబడడానికి ముందు...12 సంవత్సరాల పాటు ఆ భూమి ఎవరి స్వాధీనంలో వుందనేది ముఖ్యమైన విషయం.

రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ఈ తీర్పును అమలు చేయడంతో బాబ్రీ మసీదు ఒక ఆలయంగా మార్చి వేయబడింది. ముస్లింలు వెలివేతకు గురయ్యారు. ఆ స్థలంలోకి ఇటుకలు తీసుకొచ్చి గుడికి పునాది రాయి వేయాలనే ఉద్దేశ్యంతో 1989, నవంబర్ 9న శిలాన్యాస్ ఉద్యమం ప్రారంభమైంది. ఆ తరువాత సంవత్సరం అంటే 1990 సెప్టెంబర్ - అక్టోబర్ మాసాలలో అద్వానీ రథయాత్ర అనంతరం బాబ్రీ మసీదును కరసేవకులు కూల్చివేశారు. బాబ్రీ మసీదుకు రక్షణ కల్పించాలని 1986 నుండి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), ఇతర ప్రజాతంత్ర లౌకిక శక్తులు డిమాండ్ చేస్తూ వచ్చాయి. కానీ ఎటువంటి చర్యలు లేవు. దాంతో మసీదును కూల్చడానికి మార్గం సుగమం అయింది.


1991లో ఉత్తరప్రదేశ్‌లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు బాబ్రీ మసీదును కూల్చే పథకానికి ఒక సమగ్ర రూపం వచ్చింది. బాబ్రీ మసీదును కూల్చడమే వారి ప్రధాన ఉద్దేశ్యం అని అద్వానీ, బిజెపి నాయకులు, వేలమంది కరసేవ కులు ప్రకటించినప్పటికీ, డిసెంబర్ 6, 1992న వారంతా అయోధ్య దగ్గర గుమిగూడడానికి అనుమతించారు. దీనిలో పోలీసుల జోక్యం లేదు. బాబ్రీ మసీదును కూల్చడానికి, విగ్రహాలను తొలగించి, తిరిగి వాటిని ప్రతిష్ఠించడానికి వారికి పూర్తిగా 24 గంటల సమయం ఇచ్చారు. బాబ్రీ మసీదు కూల్చివేతతో ఏర్పడిన స్థలంలో రామ మందిరాన్ని నిర్మించాలని చేస్తున్న ఉద్యమం తరువాత దశ ప్రారంభమైంది. బాబ్రీ మసీదు స్వాధీనంలో వున్న భూమి, దాని ఆవరణంపై వున్న తగాదా వాస్తవంగా ఆస్తి తగాదా. 1949 డిసెంబర్ 22, 23న హింసాత్మకంగా జొరబడడానికి ముందు...12 సంవత్సరాల పాటు ఆ భూమి ఎవరి స్వాధీనంలో వుందనేది ముఖ్యమైన విషయం. కానీ, అలహాబాద్ హైకోర్టు 2010లో ఈ సమస్యపై తీర్పు చెప్పింది. తప్పుడు పద్ధతులలో చేసిన చరిత్ర, పురావస్తు శాస్త్రాల అధ్యయనం ఆధారంగా ఆ తీర్పు చెప్పింది.

సుప్రీంకోర్టులో ఇప్పుడు ఒక ఫిర్యాదు పెండింగ్‌లో వున్నది. తన కడపటి తీర్పు ఒక విశ్వాసాన్ని కల్పించలేకపోయిందన్న విషయం కోర్టు గమనించాలి. కానీ, మనకు మాత్రం అంతిమంగా మధ్యవర్తులు భారత ప్రజలు మాత్రమే. బాబ్రీ మసీదు కూల్చివేసి 25 సంవత్సరాలు గడచిన సందర్భంలో బాబ్రీ మసీదు సమస్య విషయంలో లౌకికతత్వం పట్ల కామ్రేడ్ జ్యోతిబసుకు వున్న నిబద్ధతను ప్రతి ఒక్కరూ గుర్తుకు తెచ్చుకోవాలి. భారత జాతి ప్రజాతంత్ర విలువలు మరియు గౌరవం గురించి ప్రతి ఒక్కరు తమ శక్తి కొద్దీ ప్రజలకు తెలియచేయాలి.

సంపాదకీయం

అయోధ్య కాండ-అసలైన పాఠాలు

పేరుకు రామ జన్మభూమి అయినా రావణ కాష్ఠంలా కొనసాగుతున్న అయోధ్య వివాదం అందుకు పరాకాష్ఠగా బాబ్రీ మసీదు విధ్వంసం జరిగి ఇప్పటికి పాతికేళ్లు. సరిగ్గా ఈ సమయంలోనే అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపే తీర్పు వెలువరిస్తానంటూ నిత్య విచారణ ప్రక్రియ ప్రారంభించింది. దేశంలోని ప్రగతిశీల లౌకిక మేధావులు అయోధ్యలో వివాదాస్పద స్థలాన్ని ప్రశాంతంగా వుండేలా మతాతీతంగా వుంచాల్సిందిగా కోరుతూ కోర్టుకు ఒక ఉమ్మడి విజ్ఞప్తిని సమర్పించారు. మరో వంకన ఇదే కోర్టు ఆదేశం మేరకు బాగా ఆలస్యంగా పునరుద్ధరించబడిన బాబ్రీ విధ్వంసం కుట్ర కేసులో నిందితుడైన బిజెపి నేత వినయ్ కతియార్ ఇదంతా బూటకంగా చేశామేగాని కుట్ర ఎక్కడని సవాలు చేశారు. ప్రాణాలైనా ఇస్తాగాని అయోధ్యలో రామమందిర నిర్మాణం మానుకోబో నని మరో నిందితురాలైన మాజీ కేంద్ర మంత్రి ఉమా భారతి ప్రకటించారు. ఇక అయోధ్య వివాదానికి కేంద్రమైన ఉత్తరప్రదేశ్‌ను పాలిస్తున్న కాషాయాంబర ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ అక్కడకు వెళ్లి రామ మందిరం తన వ్యక్తిగత విశ్వాసానికి సంబంధించిన అంశమని ప్రకటించారు. అక్కడ రామమందిర నిర్మాణానికి ఇప్పటికన్నా మరెప్పుడూ అనుకూల పరిస్థితి వుండబోదని ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ సృష్టీకరించారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టబోతున్న రాహుల్ గాంధీ కొద్ది రోజుల కిందట అయోధ్యలోని హనుమాన్ ఘరిని సందర్శించి విశ్వాసం ప్రదర్శించుకున్నారు. బాబ్రీ మసీదు విధ్వంసం జరిగి పాతికేళ్లయిన సందర్భంగా దేశమంతటా సభలు జరిపి నిరసనతో పాటు లౌకిక విధానాలను ప్రచారం చేయాలని వామపక్షాలు నిర్ణయించాయి. అయోధ్య వివాదానికి కోర్టు వెలుపల పరిష్కారంపై రకరకాల కథలు వస్తున్నాయి.



తెలకపల్లి రవి

బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం ఆరెస్సెస్ పరివార్ కృత్రిమంగా రగిలించిన అయోధ్య వివాదం చరిత్ర ఏమిటో ఇర్ఫాన్ హబీబ్ మరో వ్యాసంలో వివరించారు. మతతత్వ విధానాలతో అంతకు ముందు నుంచి రకరకాల తంటాలు పడినా పెద్దగా ఫలితం సాధించలేకపోయినా బిజెపికి అయోధ్య వివాదం అందివచ్చిన అవకాశమైంది. షాబానో కేసులో ముస్లిం ఛాందసుల ఒత్తిడికి లొంగిపోయి మహిళా వ్యతిరేక శాసనం తెచ్చిన అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ ఆ ప్రభావం నుంచి బయటపడటానికి యాభై ఏళ్లుగా తాళాలు వేసి వున్న వివాదాస్పద స్థలం తాళాలు తెరిపించారు. ఒక మతతత్వ ఒత్తిడి మరో దానికి ఎలా అవకాశమిస్తుందో ప్రత్యక్షంగా నిరూపించారు. ఆవెంటనే బిజెపి 'శిలాన్యాస్' తదితర తతంగాలు తలపెట్టింది. రాజీవ్ గాంధీ రామరాజ్యం తెస్తానంటూ 1989 ఎన్నికల ప్రచారం అయోధ్యలోనే ప్రారంభించారు. ఆయనను వ్యతిరేకించి జనతాదళ్ స్థాపించిన విపిసింగ్ కూడా యుపి, బీహార్‌లో బిజెపితో సీట్ల సర్దుబాటు చేసుకున్నారు. నాటి కాంగ్రెస్ వ్యతిరేక వాతావరణాన్ని, పొత్తులను ఉపయోగించుకున్న బిజెపి మొదటిసారిగా 86 స్థానాలతో పెద్ద శక్తి కాగలిగింది. అయినా వామపక్షాలు



అడ్డుపడిన కారణంగా వాటిలాగే బిజెపి కూడా విపిసింగ్ ప్రభుత్వాన్ని బయట నుంచి బలపర్చడానికి ఒప్పుకోవలసి వచ్చింది. ఆ సమయంలోనే విపిసింగ్ మండల్ కమిషన్ నివేదిక అమలు ప్రకటించడంతో 'మండల్ వర్సెస్ మందిర్' అన్నట్టు అయోధ్య రథయాత్ర ప్రారంభించారు. దేశ చరిత్రలో మొదటిసారి ఒక సీనియర్ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి ఎసి కారు రథంపై ఒకవైపు రాముడి బొమ్మ మరో వైపు కమలం గుర్తు వేసుకుని వూరేగారు. ఆ యాత్ర వెళ్లిన చాలా చోట్ల మత ఘర్షణలు, దాడులు జరిగాయి. చివరకు అద్వానీని బీహార్‌లో లాలూ ప్రసాద్ ప్రభుత్వం అరెస్టు చేయగా బిజెపి సింగ్‌కు మద్దతు ఉపసంహరించుకుంది. బిజెపి కాంగ్రెస్ రెండూ కలసి ఆ ప్రభుత్వాన్ని కూలదోశాయి. 1991 ఎన్నికల నాటికి బిజెపి బలం మరింత పెరిగినా రాజీవ్ హత్యానంతర సానుభూతి వల్ల పివి నరసింహారావు మైనార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే బిజెపి పరోక్షంగా బలపర్చింది. ఆ అవకాశాన్ని ఉపయోగించి 1992 డిసెంబరులో కరసేన ప్రకటించింది. ఇది భయంకర సేవ అనీ, మందే అడ్డుకోవాలని ప్రతిపక్షాలన్నీ పివికి అధికారం ఇచ్చాయి. అయినా సరే అక్కడికి చేరుతున్న మతతత్వ మూకలను ఆపేందుకు ఆయన చిటికన వేలు కదల్చలేదు. అయోధ్య చుట్టుపక్కల కరసేవకులు విధ్వంసంలో శిక్షణ పొందుతున్నట్టు వార్తలు వచ్చినా నిఘా సంస్థలు నిర్లిప్తంగా వుండి పోయాయి. అయోధ్యలో 20 వేల కేంద్ర బలగాలు వున్నా ఆదేశాలు ఇవ్వకుండా మసీదు కూల్చివేతను పూర్తికానిచ్చారు. ఇదంతా యాదృచ్ఛికమేనని, పివిని మోసం చేశారని ఆయన భక్తులు అనేది అర్థం లేని సమర్థన. కరసేవ అంటే భజనలు మాత్రమేనని సుప్రీంకోర్టుకు మాట ఇచ్చిన నాటి బిజెపి ముఖ్యమంత్రి కళ్యాణ్ సింగ్ అంతా జరగనిచ్చి తర్వాత రాజీనామా చేశారు. జరిగిన దానికి ఆ తర్వాత కోర్టు ఒక రోజు జైలు శిక్ష కూడా విధించింది.

కూల్చివేసిన మసీదును పునర్నిర్మిస్తామని మొదట హామీ ఇచ్చిన పివి ప్రభుత్వం తర్వాత 1993 అయోధ్య చట్టం తీసుకొచ్చి యథాస్థితిని కాపాడతానంటూ కరసేవకులు ఏర్పాటు చేసిన తాత్కాలిక రామాలయానికి చట్టబద్ధత కల్పించింది. అయినా ప్రజలు ఆ రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాలను ఓడించి లౌకిక చైతన్యం చాటారు. కాని రాజకీయ వ్యవస్థలో నిజాయితీ లోపించిన కారణంగా ఆ పార్టీ పెరిగింది. బిజెపి 1996లో 13 రోజులు, 1998లో 13 నెలలు తర్వాత పూర్తికాలం వాజ్‌పేయి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయగల శక్తి పెంచుకుంది. తెలుగుదేశం, సమతా పార్టీ, ఉభయ డిఎంకెలు, ఎల్‌జెఎస్ వంటి ప్రాంతీయ పార్టీలు అధికారం కోసం మతతత్వంతో రాజీ పడటం, వామపక్షాలు కొన్ని ఎదురుదెబ్బలు తినడం ఇందుకు కారణమైంది. కాంగ్రెస్ తరహా ఆర్థిక విధానాలనే బిజెపి కొనసాగిస్తుంది గనక పెట్టుబడిదారులూ దాన్ని సాగనిచ్చారు. ఈ క్రమంలోనే 2002 గుజరాత్ మారణహోమం అయోధ్యకాండను మించిన మతతత్వ కాండగా మిగిలిపోయింది. ఆ విధ్వంసంలో ఎదిగిన ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ దేశానికి ప్రధాని కాగలిగారు. ఈ క్రమంలో దేశంలోనూ ప్రపంచంలోనూ పెరిగిన ఇస్లామిక్ టెర్రరిజం, మత చాందసం వంటివి బిజెపి పూర్తి మెజార్టీ పొందడానికి కూడా కారణమైనాయి. ఈ మొత్తం కాలంలోనూ వామపక్షాలు మినహా ఇతర ప్రధాన పార్టీలు మతతత్వంపై పోరాడేందుకు సిద్ధం కాకపోగా రాజీ పడుతూ లొంగిపోతూ వచ్చాయి. రాముడిని రాజకీయాల్లోకి లాగడంతో మొదలైన మతతత్వం ఇప్పుడు ఆవుల వరకూ పాకింది. లౌకిక తత్వం విషయంలో రాజీ కాస్తా ఇప్పుడు దేశం పేరునే హిందూదేశంగా మార్చాలని, భగవద్గీతను అధికార గ్రంథంగా ప్రకటించాలని వాదించే స్థితికి చేరింది. దళితులు, ముస్లిములపై దాడులు నిత్యకృత్యమైనాయి. ఎవరు ఏది మాట్లాడినా రాసినా, వార్త రాసినా, చెప్పినా, చిత్రం తీసినా మతం పేరుతో వేధించే అసహనం తాండవిస్తున్నది. ఆరెస్సెస్, విహెచ్‌పి, బజరంగదళ్ వంటి వాటికి ప్రతిరూపాల్లాంటి ముస్లిం మతతత్వ వాదనలు కూడా ముందుకొచ్చాయి. చాప కింద నీరులా ఈ మతోన్మాద రాజకీయాలు ప్రజల మధ్య సంబంధాలను విద్వేష పూరితం చేశాయి. స్వాతంత్ర్య పోరాటం, సంఘ సంస్కరణ, సామ్యవాదం, సామాజిక న్యాయం వంటి ఉదాత్తమైన ఉద్యమాలకు వూపిరి పోసిన భారతావని ఇప్పుడు అత్యంత అనర్థదాయకమైన అభివృద్ధి నిరోధక భావజాలానికి నిలయంగా మారుతున్నదంటే పాతికేళ్లనాటి అయోధ్య పరిణామాలలో అందుకు పునాదులున్నాయి.

అయోధ్య సమస్యను ఇన్ని దశాబ్దాలు నానబెట్టిన న్యాయవ్యవస్థ ఏం చెబుతుంది? కేంద్రంలో రాష్ట్రంలో వున్న బిజెపి ప్రభుత్వాలు ఏం చేస్తాయి? రకరకాల మతశక్తుల పాత్ర ఎలా వుంటుంది ఇంకా అస్పష్టమే. కాని ఇప్పటికే అంతులేని విధ్వంసానికి, విషాదానికి, ధన ప్రాణ నష్టాలకు కారణమైన ఈ అయోధ్య క్రీడలో ప్రత్యక్ష పరోక్ష వ్యూహాల పట్ల అప్రమత్తత అత్యవసరం. మొత్తంగా మతతత్వ రాజకీయాలపై అవకాశవాదాలపై పోరాడి ఓడించలేకపోతే ప్రజాస్వామ్యం మనుగడకే ముప్పు తప్పదు. పాతికేళ్ల 'రామ రాజకీయం' చేస్తున్న హెచ్చరిక అదే. రాజకీయ కార్యాచరణతోపాటు ప్రజా బృందాలలో, ఆవాసాలలో, సాంస్కృతిక జీవనంలో చొరబడిన చాందస తిరోగమన పోకడలను తొలగించే వైజ్ఞానిక చైతన్యం, ప్రజాస్వామిక భావజాలం కూడా పెంపొందించడం ముఖ్యం.

సందర్భం

కుల వ్యవస్థ నిర్మూలనతోనే అంబేద్కర్‌కు నిజమైన నివాళి



దేశం గర్వించదగ్గ మహనీయుల్లో డా.బి.ఆర్ అంబేద్కర్ ఒకరు. సామాజిక విప్లవకారుల్లో అగ్రగణ్యుడు. గత కొన్ని శతాబ్దాలుగా భారతదేశ రాజకీయ సాంఘిక, సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో అంబేద్కర్ వేసిన ప్రభావం అసామాన్యమైంది. తరతరాలుగా కుల పీడనకు గురై సమాజం నుండి వెలి వేయబడి బానిస కంటే హీనంగా చూడబడుతున్న అస్పృశ్య అణగారిన ప్రజలకు ఆయన ఆరాధ్యుడయ్యాడు.

డా.బి.ఆర్ అంబేద్కర్ దళితుడిగా జన్మించడమే కాదు. పేదరికం అనుభవిస్తూ భూస్వామ్య విధానపు దుష్ట విధానాన్ని, దాని స్వభావాన్ని గ్రహించ

jeevanapageps@gmail.com



పిల్లల సృజనోత్సవం

అమరావతి బాలోత్సవం

పిల్లల పండగ

**'మెరుపు మెరిస్తే.. వాన కురిస్తే..
ఆకసమున హరివిల్లు విరిస్తే.. అన్నీ మీకే అని ఆనందించే
కూనల్లారా! అచ్చటికిచ్చటి కనుకోకుండా
ఎచ్చటెచ్చటికో ఎగురుతుపోయే.. ఈలలు వేస్తూ
ఎగురుతుపోయే.. పిట్టల్లారా! పిల్లల్లారా!! మీదే మీదే
సమస్త విశ్వం.. మీరే మీరే లోక విధాతలు!!' అన్న
మహాకవి శ్రీశ్రీ మాటలు గుర్తుకు తెచ్చుకునే
సమయం, సందర్భం ఇది. పిల్లల్లోని సృజనాత్మకత,
శాస్త్రీయ దృక్పథాన్ని వెలికి తీసే మహత్తర ప్రయత్నానికి
'అమరావతి బాలోత్సవం' వేదిక కాబోతుంది. రాజధాని
కేంద్రంగా విజయవాడ నగర వాకిట ముచ్చటగా మూడురోజుల పాటు
జరిపే ఈ పిల్లల పండుగలో బాలల వికాసానికి అద్దంపట్టే ఆట..
పాటల సందడి అంతా ఇంతాకాదు. అందుకే మనమూ కాసేపు
పిల్లలమైపోయి.. బాలోత్సవాన సందడి చేద్దాం పదండి!!**



వేదిక : అమరావతి బాలోత్సవం
ప్రాంతం : కృష్ణాజిల్లా విజయవాడ పటమట,
స్థలం : చిగురుపాటి శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రాంగణం, డిసెంబర్ 6,7,8 తేదీలు
నిర్వహణ : మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం
పాల్గొనే చిన్నారులు : అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్, మున్సిపల్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు

బాలోత్సవం ఉద్దేశ్యం

శాస్త్ర విజ్ఞానం పెరుగుతోంది. ఒక్క క్లిక్‌తో కావాల్సిన సమాచారం అరచేతికి అందుతోంది. అదే విజ్ఞానమని భావించే నేటితరం పిల్లలు ఆటపాటలు, వ్యాయామం, శారీరక శ్రమకు దూరమవుతున్నారు. మరోవైపు చదువుల ఒత్తిడిలోపడి బాల్యం బిక్కుబిక్కుమంటోంది. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట విద్యార్థుల ఆత్మహత్యలు చూస్తూనే ఉన్నాం. ఆ ధోరణిలో మార్పు రావాలంటే..? బాలల ప్రతిభాపాటవాలు, శక్తియుక్తులూ పెరగాలంటే..? ఓ వేదిక అవసరం. ఆ వేదికే ఈ 'అమరావతి బాలోత్సవం'. విద్యార్థులలో సేవాదృక్పథం పెరిగి, కులరహిత సమాజం, మతసామరస్యంతో పాటు శ్రమను గౌరవించేలా చేయడం.. 'అమరావతి బాలోత్సవం' ముఖ్య ఉద్దేశం. అంతేకాదు.. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చడంతో పాటు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేలా చేస్తుందనేది నిర్వాహకుల మాట.

ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలు, క్రాఫ్ట్ వంటి విద్యలు క్రమేణా కుంచించుకు పోతున్నాయి. అందుకే ఈ బాలోత్సవంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. వారి నుంచి కూడా మంచి స్పందన వచ్చిందని తెలిపారు నిర్వాహకులు. 140 పాఠశాలల నుంచి ఐదువేల మంది విద్యార్థుల పేర్లు నమోదు అయితే, వారిలో నలభై శాతానికిపైగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే ఉండటం చెప్పుకోదగ్గ విషయం.

పిల్లల వికాసమే లక్ష్యం

బాలోత్సవంలో జరిగే ప్రతి కార్యక్రమానికీ ఓ శాస్త్రీయ దృక్పథం ఉండాలనేది నిర్వాహకుల ఉద్దేశ్యం. ఉదాహరణకు లఘు నాటికల్లో నటించడం కోసం రకరకాల వ్యక్తుల ప్రవర్తన, బాడీలాంగ్వేజ్ (అభినయం)ను అనుకరించాల్సి ఉంటుంది. దాంతో పిల్లల మనసులో తమ వ్యక్తిత్వంతో పాటు ఇతరుల వ్యక్తిత్వాలనూ నింపుకొంటారు. సువిశాలమైన అన్నిరకాల వైరుధ్యాలను స్వీకరించడంలో ఆరి తేరతారు. వారిలో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయి. ఫొటోగ్రఫీ ఇంత అభివృద్ధి అయినప్పటికీ చిత్రలేఖనం స్థాయి ఏమాత్రం తగ్గలేదనే చెప్పాలి. ఇప్పటి వరకూ ప్రపంచం చూడని విషయాలెన్నింటినో చిత్రకారుడు తన కుంచెతో చిత్రీకరించగలడు. చిత్రలేఖనంలో భావ వ్యక్తీకరణకు హద్దులు లేవు. చిత్రలేఖనం పిల్లలు సాధన చేయడం ద్వారా మనుషులు, జంతువులపై పడిన కాంతి ఎలాంటి నీడలను ఏర్పరుస్తుంది? ఏ విధమైన రంగులను వెదజల్లుతుంది?

వంటివి పరిశీలించడం వల్ల సునిశిత దృష్టి అలవడుతుంది. మట్టితో బొమ్మలు చేయడం, ఏకపాత్రాభినయం, ఉపన్యాసం, వ్యాస, కథా, కవితా రచన, కథా విశ్లేషణ ఇలా 'అమరావతి బాలోత్సవం'లో జరిగే ప్రతి అంశం వెనుకా బాలల మనోవికాసం, వారి సృజనకు దోహదపడే విషయాలే ఉన్నాయి.

భవిష్యత్తు ప్రణాళిక

అమరావతి బాలోత్సవం ఇక్కడితో ఆగిపోదు. ఈ కార్యక్రమాన్ని విస్తృతం చేయడంతోపాటు జిల్లా, నియోజకవర్గ, మున్సిపాలిటీ, మండల స్థాయి.. ఇలా వికేంద్రీకరణ పద్ధతిలో అన్ని ప్రాంతాల్లోనూ నిర్వహించాలనేది నిర్వాహకుల సంకల్పం. దీనివల్ల మారుమూలల్లోని గ్రామీణ ప్రాంతపు విద్యార్థినీవిద్యార్థులూ 'అమరావతి బాలోత్సవం'లో పాల్గొనే అవకాశం ఉంటుంది. అలాగే, కొన్ని ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, అక్కడి విద్యార్థులకు వినూత్నమైన సైన్స్ ప్రయోగాలు, గణితంలో మెలకువలు, ఆంగ్లంపై పట్టు సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అనుకుంటున్నారు. మురికివాడల్లోని శ్రామికుల పిల్లలకు ట్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేసి, చదువుపై ఆసక్తిని కలిగించడం ద్వారా డ్రాపౌట్స్‌ను తగ్గించేందుకు ప్రణాళికలు వేస్తున్నారు. పాతికేళ్లుగా కొత్తగూడెంలో నిర్వహించిన బాలోత్సవాలతో పాటు కాకినాడ క్రియ పిల్లల పండగ, నంబూరులో నిర్వహించిన బాలోత్సవాలు మార్గదర్శకంగా నిలుస్తాయని చెబుతున్నారు 'అమరావతి బాలోత్సవం' నిర్వాహకులు.

- చందు తిలారు



దృష్టికోణాన్ని మార్చడమే!

తొలిసారిగా అమరావతి రాజధాని కేంద్రంగా, విజయవాడ వేదికగా చేపట్టిన బాలోత్సవానికి ఎంతోమంది పెద్దలు, అనుభజ్ఞులు అన్నిరకాలుగా సహాయ సహకారాలను అందిస్తున్నారు. నేటి సమాజం, ప్రభుత్వం బాలల విషయంలో చూస్తోన్న దృష్టికోణాన్ని మార్చడమే ఈ బాలోత్సవ కమిటీ ముఖ్య ఉద్దేశం. బాలబాలికలే కాదు.. పిల్లల వికాసాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ మూడు రోజుల పిల్లల పండుగలో భాగస్వాములవ్వాలి. అంతేకాదు, వారి ఆటపాటలకు మనమూ ఓ సాక్ష్యంగా నిలుద్దాం!!

- పిన్నమనేని మురళీకృష్ణ,
కార్యదర్శి, అమరావతి బాలోత్సవం
కార్యనిర్వాహణ కమిటీ



రకరకాల కారం పొడులు దంచడంలో తెలుగువాళ్ల తర్వాతే ఎవరైనా. వేడివేడి అన్నంలో కొద్దిగా కారంపొడి, నెయ్యి వేసుకుని తింటే ఆహా.. ఏమి రుచి.. అనక మానరు. చేసుకునే ఓపిక కొంచెం ఉండాలేగానీ.. ఇంట్లోనే బోల్డన్ని రుచికరమైన కారం పొడులు తయారుచేసుకోవచ్చు. మీరూ ప్రయత్నించండి.

నువ్వులతో

కావల్సిన పదార్థాలు: తెల్లనువ్వులు- 150 గ్రాములు, పచ్చి శనగపప్పు- 75 గ్రాములు, మినప్పప్పు- 75 గ్రాములు, ఎండుమిర్చి- 8, వెల్లుల్లి రేకలు- ఐదు, జీలకర్ర- రెండు టేబుల్ స్పూన్లు, ధనియాలు- టేబుల్ స్పూను, ఎండుకొబ్బరి తురుము- రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు- రుచికి సరిపడా, నూనె- టేబుల్ స్పూను.

తయారుచేసే విధానం: ఎండుమిరప కాయలను నూనె లేకుండా పాన్‌లో వేయించుకోవాలి. తర్వాత జీలకర్ర, ధనియాలను వేయించుకోవాలి. ఆ తర్వాత పాన్‌లో నూనెవేసి పచ్చిశనగపప్పు, మినప్పప్పు, నువ్వులను ఒకదాని తర్వాత మరొకటి వేయించుకోవాలి. అన్నీ చల్లారాక ముందు పప్పులను, తర్వాత ఎండుమిర్చి, ధనియాలు, వెల్లుల్లి, నువ్వులను మిక్సీపట్టి పక్కన పెట్టుకోవాలి. చివరిగా అందులోనే ఉప్పు, ఎండు కొబ్బరి తురుము కలపాలి.



పుదీనాతో

కావల్సిన పదార్థాలు: పుదీనా ఆకులు- కప్పు, ఎండుమిరపకాయలు- రెండు, జీలకర్ర- పావు టీ స్పూను, ఆవాలు- పావు టీ స్పూను, మినప్పప్పు- పావు టీ స్పూను, వెల్లుల్లి రేకలు- మూడు, ఉప్పు-రుచికి సరిపడా, కారం- టీ స్పూను, నూనె- టీ స్పూను, కరివేపాకు- రెబ్బ.

తయారుచేసే విధానం: ముందుగా పాన్‌ని వేడి చెయ్యాలి. పాన్‌లో నూనె వేయకుండా, పుదీనా ఆకులను వేసి తడిపోయేవరకూ వేయించుకోవాలి. తర్వాత కారం, ఉప్పు, వెల్లుల్లి, పుదీనా కలిపి మిక్సీ పట్టాలి. ఆ తర్వాత పాన్‌లో నూనెవేసి మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు వేయించి పుదీనా కారానికి కలపాలి.



మమకారప్పొడులు

కొత్తిమీర-కొబ్బరితో

కావల్సిన పదార్థాలు: కొత్తిమీర తరుగు - రెండు కప్పులు, పచ్చికొబ్బరి (తురుము) - అరకప్పు, చింతపండు - రెండు రెబ్బలు, ఎండుమిర్చి , మినప్పప్పు - మూడు టీ స్పూన్లు, మెంతులు - పావు టీ స్పూను, ఆవాలు - టీ స్పూను, పచ్చిమిర్చి - ఆరు, ఇంగువ - చిటికెడు, పసుపు - పావు టీ స్పూను, ఉప్పు - రుచికి తగినంత, నూనె - రెండున్నర టేబుల్ స్పూన్లు.

తయారుచేసే విధానం: కొంచెం నూనెలో మినప్పప్పు, మెంతులు, ఆవాలు, పచ్చిమిర్చి, ఇంగువ, ఎండుమిర్చి ఒకటి తర్వాత ఒకటి వేయించి పక్కనుంచాలి. మిగిలిన నూనెలో కొత్తిమీర తరుగు వేసి, తడి పోయేవరకూ వేయించాలి. అందులోనే చింతపండు, పసుపు, ఉప్పు కలపాలి. ముందుగా మిక్సీలో చల్లారిన పోపు దినుసులు వేసి బరకగా పొడి చేసుకోవాలి. అందులోనే కొత్తిమీర మిశ్రమం కలిపి రుబ్బాలి. ఈ పేస్టును విడిగా ఉంచిన కొబ్బరి కోరులో కలుపుకోవాలి. ఈ కొత్తిమీర కొబ్బరికారం అన్నంతో పాటు పరోటా, దోశల్లోకి కూడా బాగుంటుంది.



కొలెస్ట్రాల్‌ను కంట్రోలు చేస్తాయి

కూరలు చేసుకునే ఓపిక లేనప్పుడు ఈ కారం పొడులు చాలా చక్కగా ఉపయోగపడతాయి. కొత్తిమీర, కొబ్బరిలో ఫొలిక్‌యాసిడ్ ఉంటుంది. ఇది స్త్రీలకు చాలా మంచిది. ఇది థైరాయిడ్ వ్యాధిగ్రస్తులకు, హీమోగ్లోబిన్ తక్కువగా ఉన్నవారికి మేలు చేస్తుంది. కొబ్బరి, వెల్లుల్లి కొలెస్ట్రాల్‌ను కంట్రోలు చేస్తాయి. మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. పుదీనా జీర్ణశక్తిని పెంచుతుంది. ఇది ఆకలి తక్కువగా ఉన్నవారికి చాలా ఉపయోగపడుతుంది.

- జానకి బడుగు,
పోషకాహార నిపుణులు.



వెల్లుల్లితో

కావాల్సిన పదార్థాలు: ఎండు మిరపకాయలు- అరకప్పు, ధనియాలు- అరకప్పు, జీలకర్ర- చెంచా, వెల్లుల్లి- ఒకటి, నూనె- చెంచా, ఉప్పు-రుచికి తగినంత.

తయారుచేసే విధానం: ముందుగా గ్యాస్ స్టౌ మీద పాన్‌పెట్టి అందులో ఒక చెంచా నూనె వేయాలి. నూనె కాస్త వేడికాగానే ఎండు మిరపకాయలను దోరగా వేయించుకోవాలి. అందులోనే జీలకర్ర, ధనియాలను వేయాలి. అయితే స్టవ్‌ను సిమ్‌లో పెట్టుకుంటే మంచిది. ఇలా వేయించుకున్న పదార్థాలను గ్రైండర్‌లో కాకుండా రోట్లో మెత్తగా నూరుకుంటే రుచి చాలా బాగుంటుంది.



కొబ్బరితో

కావల్సిన పదార్థాలు: ఎండుకొబ్బరి తురుము - కప్పు, ఎండుమిర్చి - ఆరు, ఆమ్‌చూర్ (మామిడి పొడి) - టీ స్పూను, ఉప్పు - రుచికి సరిపడా, వెల్లుల్లి రేకలు - ఆరు.

తయారుచేసే విధానం: ఎండుమిర్చిని పాన్‌లో వేయించుకొని చల్లారనివ్వాలి. మిర్చిని మిక్సీలో వేసి పొడిచేసుకోవాలి. తర్వాత అందులోనే కొబ్బరి తురుము, వెల్లుల్లి రేకలు, ఉప్పువేసి మెత్తగా పొడిచేసి పెట్టుకోవాలి. ఈ పొడి వేడి వేడి అన్నంలోగానీ, ఇడ్లీలోగానీ కాస్త నెయ్యితో పాటు తింటే చాలా రుచిగా ఉంటుంది.

మీ కోసం



ఉన్నట్టుండి స్వీట్లు తినాలనిపించడం లాంటి లక్షణాలు కనిపిస్తే శరీరంలో షుగర్ లెవల్స్ తక్కువగా ఉన్నట్లు గుర్తించాలి. అలాంటి సమయంలో ఎక్కువగా స్వీట్లు తినకూడదు. ఆ సమయంలో తేనెను సేవిస్తే శరీరంలోని షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి.

జీవన సౌరభం

జీవితం అంటే మనల్ని మనం వెతుక్కోవడం కాదు.. మనల్ని మనం సృష్టించుకోవడం.

'జీవన'పై మీ స్పందన

'జీవన' పేజీలు మీకెలా అన్పిస్తున్నాయి? ఇంకా ఏం కావాలని కోరుకుంటున్నారు? మీ కుటుంబసభ్యుల, మిత్రుల, బంధువుల స్పందన ఎలా ఉంది? 'ప్రజాశక్తి' కార్యాలయానికి రాయండి. మీ సూచనలు, సలహాలు మాకు తెలియజేయండి.
మా చిరునామా: జీవన, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం : 7-30-4, ఆకులవారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2, ఇ మెయిల్ jeevanapageps@gmail.com
ఫోన్ నెం. 9490099006 మీ ప్రశ్నలకు 12-6 గంటల వరకు ఫోనులో చెప్పవచ్చు. ఆదివారం సెలవు.

సెన్సెక్స్ ⬇ 67
32,802

నిఫ్టీ ⬇ 10
10,118

రూపాయి ⬇ 01 పై॥
అమెరికా డాలరుకు రూ.
64.38



ప్రీ బడ్జెట్ మీట్..

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ ముందస్తు బడ్జెట్ మీటింగ్ కసరత్తులో భాగంగా మంగళవారం వ్యవసాయ రంగ స్టేక్ హోల్డర్స్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు అర్వింద్ సుబ్రమణ్యన్‌తో పాటు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రసాదిత్య గ్రూపునకు అవార్డు

ప్రసాదిత్యా గ్రూపునకు ప్రముఖ పరిశ్రమల సమాఖ్య అసోచామ్ రెండు అవార్డులు ఇచ్చింది. ఇందులో ఒక్కటి ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది అవార్డు 2017ను కేంద్ర మంత్రి నక్వీ, అసోచామ్ సెక్రటరీ జనరల్ డిఎస్ రావత్ ఆ కంపెనీ డైరెక్టర్ స్మీతా ప్రసాద్‌కు అందజేశారు.



ఎపి మార్కెట్లోకి వివో7



ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ కంపెనీ వివో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లోకి వి7 స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో ఎపి, టిఎస్ సిఒఒ జర్యూ సన్ 'వివో7'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సన్ మాట్లాడుతు తెలుగు రాష్ట్రాల మార్కెట్లు తమకు అత్యంత కీలకమైనవని అన్నారు. వి7 ధర రూ.18,990గా నిర్ణయించామన్నారు. 5.7 అంగుళాల డిస్‌ప్లే కలిగిన ఈ ఫోన్ ముందు వైపు 24 ఎంపి, వెనుక వైపు 16 ఎంపి కెమెరా, 4జిబి ర్యామ్, 32జిబి రోమ్, 3000 ఎంఎహెచ్ బ్యాటరీ తదితర ప్రత్యేక ఫీచర్లు కలిగి ఉందన్నారు.

బ్రిటన్ సంస్థతో హలో కర్రీ భాగస్వామ్యం

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ఇండియన్ ఫాస్ట్‌ఫుడ్ గొలుసుకట్టు సంస్థ హలో కర్రీ, బ్రిటన్‌కు చెందిన చెందిన ఫుడ్ అడ్వైజర్‌తో ఒక వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఇఒ రాజు భూపతి, ఫుడ్ అడ్వైజర్ సిఇఒ కెయిర్న్ లీస్‌తో కలిసి మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఆహార పరిశ్రమను ఆధునీకత వైపు తీసుకెళ్లనున్నామన్నారు. ఈ రెండు సంస్థలు తమ ఉమ్మడి పెట్టుబడి ద్వారా కార్యకలాపాలను విస్తరించనున్నాయన్నారు. ఫుడ్ అడ్వైజర్ అనేది వినియోగదారులు ఉపయోగించుకునే యాప్ అన్నారు. ఈ యాప్ ద్వారా ప్రజలకు ఇష్టమైన, సరిపోయే ఆహారాన్ని అందించనున్నామన్నారు. హలో కర్రీ కస్టమర్ల యొక్క ఫుడ్ అలెర్జీకి అనుగుణంగా వారికి తగినంత వైవిధ్యం కలిగిన ఆహారాన్ని అందించేందుకై ఫుడ్ అడ్వైజర్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నామన్నారు.

పెరిగిన ఎల్ఐసి ఆస్తులు

హైదరాబాద్ : దేశంలోనే అతిపెద్ద బీమా కంపెనీ ఎల్ఐసి 2017-18 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్ధంలో సంస్థ మొత్తం ఆస్తులు 14 శాతం వృద్ధితో రూ.27.25 లక్షల కోట్లకు చేరాయి. ఇదే సమయంలో ఎల్ఐసి మొత్తం ప్రీమియం వసూళ్లు 12 శాతం పెరిగి రూ.1.48 లక్షల కోట్లుగా నమోదయ్యింది. నూతన ప్రీమియం వసూళ్లు ఏకంగా 23.7 శాతం వృద్ధితో రూ.68,224.29 కోట్లకు చేరాయని ఎల్ఐసి ఛైర్మన్ వికె శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాలసీదారులను సంతృప్తి పర్చడంతో పాటు టెక్నలాజీ, కష్టమర్ ఎక్స్‌పీరియన్స్, సంస్థ సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా మెరుగైన ఆర్థిక ఫలితాలు నమోదు చేయగలిగామన్నారు.

ఎగుమతిదార్లకు ప్రోత్సాహకాలు

- కొత్తగా రూ.8,000 కోట్లు
- 2015-20పై మధ్యంతర సమీక్ష
- వస్తు రంగానికి 4,567 కోట్లు
- రెడీమేడ్ వస్త్ర విభాగానికి 1,140 కోట్లు

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్లో వరుసగా పడిపోతున్న భారత ఎగుమతులకు మద్దతునివ్వడానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహక చర్యలు ప్రకటించింది. విదేశీ వాణిజ్య విధానం (ఎఫ్‌టిపి) 2015-20 పాలసీపై మంగళవారం కేంద్ర ప్రభుత్వం మధ్యంతర సమీక్ష చేపట్టింది. ఇందులో పలు నిర్ణయాలు తీసుకున్నారు. వస్తు, సేవల రంగం ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు తెలిపింది. అదే విధంగా ఈ రంగంలో ఉపాధి కల్పన పెంచి, దేశానికి అదనపు విలువ సమకూర్చాలని నిర్ణయించింది. వాస్తవానికి ఈ విధానాన్ని జులై ఒక్కటో తేదినే ప్రకటించాలి. కాని వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) అమలు నేపథ్యంలో ఎఫ్‌టిపి సమీక్షను వాయిదా వేశారు. మధ్యంతర సమీక్ష నిర్ణయాలను ఫారిన్ ట్రేడ్ డైరెక్టర్ జనరల్ అలోక్ చతుర్వేది వెల్లడించారు. అందులోని ముఖ్యాంశాలు..

తాజా సమీక్షలో భాగంగా ఎగుమతిదారులకు కొత్తగా రూ.8,000 కోట్ల ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై ఎఫ్‌టిపి దృష్టి పెట్టింది. వీటిల్లో పని చేసే కార్మికులకు ప్రోత్సాహకాలు



విదేశీ వాణిజ్య విధాన సమీక్ష

ఇవ్వాలని నిర్ణయించారు. కాగా వస్తు ఎగుమతులకు రూ.4,567 కోట్ల ప్రోత్సాహకాలు అందించనున్నారు. సర్వీసు సెక్టార్‌కు రూ.1,140 కోట్లు అందించనున్నారు. రెడీమేడ్ వస్త్ర రంగానికి ఇంతక్రితం ప్రకటించిన ప్రోత్సాహకాలకు అదనంగా ఈ కేటాయింపులు జరిగాయి. వ్యక్తిగత సర్టిఫికెట్ పథకంలో భాగంగా దిగుమతులకు ఉచిత డ్యూటీ అందిస్తారు. ఎఫ్‌టిపి ఒక డైనమిక్ డాక్యూమెంట్, ఇందులో రెగ్యూలర్‌గా మార్పులు జరుగుతాయి. దేశానికి కొత్త విలువ జోడించడానికి కృషి చేస్తుంది. మరింత ఉపాధి కల్పన కల్పించడంతో పాటు ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వనుంది. ఇండియా స్కీమ్ అండ్ సర్వీసు ఎక్స్‌పోర్టు పథకంలో భాగంగా మర్చండైజ్ ఎగుమతిదారులకు 2 శాతం అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు.

మొత్తం భారత జిడిపిలో ట్రేడ్ వాటా 45 శాతంగా ఉంది. ప్రస్తుత ఎగుమతి వస్తువుల్లో ఉన్న 12000 ఉత్పాదనల్లో 8,000 ఉత్పాదనలకు నూతన విధానంలో ప్రోత్సాహకాలు లభించనున్నాయి. తాజాగా ప్రకటించిన ప్రోత్సాహకాల్లో తోలు, పాదరక్షల రంగానికి రూ.749 కోట్లు, వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగానికి రూ.1,354 కోట్లు, సముద్ర ఉత్పత్తుల ఎగుమతులకు రూ.759 కోట్లు, టెలికం, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల రంగానికి రూ.369 కోట్లు, చేతి వృత్తుల కార్పెట్లకు రూ.921 కోట్లు, మెడికల్, సర్జికల్ పరికరాలకు రూ.193 కోట్లు, రెడీమేడ్ టెక్స్‌టైల్ రంగానికి రూ.1,140 కోట్ల చొప్పున ప్రోత్సాహకాలు అందించనున్నారు.

ప్రస్తుత ఏడాది అక్టోబర్‌లో దేశ స్థూల ఎగుమతులు 1.12 శాతం తగ్గి 23 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని కేంద్ర గణంకాల శాఖ గత రెండు వారాల క్రితం వెల్లడించింది. ఇదే సమయంలో దిగుమతులు 7.6 శాతం ఎగిసి 37.11 బిలియన్ డాలర్లకు చేరాయి. ఎగుమతులు తగ్గడం, దిగుమతులు పెరగడంతో గత అక్టోబర్‌లో వాణిజ్య లోటు 14 బిలియన్ డాలర్లకు ఎగిసింది. దీంతో లోటు మూడేళ్ల గరిష్ట స్థాయికి చేరినట్లయ్యింది. జిఎస్‌టి వల్ల ఎగుమతిదార్లకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి రూ.50వేల కోట్ల బకాయిలు (రిఫండ్స్) రావాల్సి ఉంది. దీంతో ఎగుమతిదార్ల వద్ద నగదు లభ్యత తగ్గడంతో ఉత్పత్తి, ఎగుమతులపై ప్రభావం పడుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

'రస్క్' వ్యాపారంలోనూ రాణిస్తాం

- స్వీట్ మ్యాజిక్ ఫుడ్స్ ఎండి వెల్లడి
- రూ.100 కోట్ల రెవెన్యూ లక్ష్యం

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

విజయవాడ కేంద్రంగా పని చేస్తున్న స్వీట్ మ్యాజిక్ ఫుడ్స్ సంస్థ ప్యాకేజ్డ్ ఫుడ్ విభాగంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. ముందుగా వీట్ రస్క్ వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నామని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎవిఎస్ వరప్రసాద్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లెమన్ సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఎండి వివి రంగారావుతో కలిసి వర ప్రసాద్ మాట్లాడుతూ తమకు ఇప్పటికే ఎపి, తెలంగాణలో మూడు హోటళ్లు ఉన్నాయని స్వీట్ హౌజ్, బేకరీలు ఉన్నాయని తెలిపారు. తమకు ఈ రంగంలో 25 సంవత్సరాల అనుభవం ఉందన్నారు. ప్రస్తుతం తమ



స్వీట్ మ్యాజిక్ వీట్ రస్క్‌లను ఆవిష్కరిస్తున్న ప్రముఖ డైరెక్టర్లు క్రిష్, వివి వినాయక్, సుకుమార్, వంశీ పైడిపల్లి, సురేందర్ రెడ్డి, కొరటాల శివ, హరిష్ శంకర్

గ్రూపు రూ.30 కోట్ల టర్నోవర్ కలిగి ఉందన్నారు. తాజాగా దక్షిణాది రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుని వీట్ రస్క్ వ్యాపారంలోకి ప్రవేశించామన్నారు. సెప్టెంబర్ 9 నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి రస్క్ వ్యాపారం ప్రారంభిస్తున్నామన్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో 35వేల అవుట్‌లెట్లలో తమ ఉత్పత్తులు లభించనున్నాయ న్నారు. కేవలం రస్క్ వ్యాపారంలోనే 2019 మార్చి కల్లా రూ.100 కోట్ల టర్నోవర్ సాధించాలని లక్ష్యంగా పెట్టు కున్నామన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన తమ ప్లాంట్ నెలకు 600 మెట్రిక్ టన్నుల రస్క్ ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉందన్నారు.

మార్కెట్లకు 'ఆర్‌బిఐ' భయాలు

ముంబయి : రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నేపథ్యంలో మంగళవారం భారత మార్కెట్లు ఒత్తిడికి గురి అయ్యాయి. ఈ సమీక్షలో ఆర్‌బిఐ వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చన్న అంచనాలు మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 67.28 పాయింట్లు తగ్గి 32,802.44కు పడిపోయింది. ఎస్ఎస్ఇ నిఫ్టీ 9.5 పాయింట్లు తగ్గి 10,118 వద్ద ముగిసింది. బిఎస్ఇలో రంగాల వారిగా విద్యుత్ సూచీ 1.06 శాతం, లోహ 0.85 శాతం, కాపిటల్ గూడ్స్ 0.62 శాతం, కన్సూమర్ డ్యూరెబుల్స్ 0.61 శాతం చొప్పున పడిపోయి మార్కెట్లను ఒత్తిడికి గురి చేశాయి.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

దేశంలో మొదటి సూపర్ కంప్యూటర్?



ఎస్.పి. మనోహర్‌కుమార్,
టీచర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
నున్న, కృష్ణాజిల్లా.
సెల్ : 9490300637

నేటి ఆధునిక ప్రపంచంలో కంప్యూటర్‌లేని జీవనాన్ని ఊహించుకోవడమే కష్టమేమో. కంప్యూటర్ ప్రవేశించని రంగమంటూ లేదు. ఇంతటి అద్భుతమైన సాధనాన్ని కనిపెట్టిన మానవుడే.. నేడు దాని సహాయం లేకుండా రోజు గడవని స్థితికి చేరుకున్నాడు. ఇంతవరకూ మానవుడు ఆవిష్కరించిన మరే యంత్రమూ కంప్యూటర్ చూపినంత ప్రభావాన్ని చూపలేదంటే దీని ప్రాముఖ్యతను మనం అర్థం చేసుకోవచ్చు.

కంప్యూటర్ : ఇది ఒక ఎలక్ట్రానిక్ యంత్రం. కంప్యూటర్ అనే పదం 'Computerac' అనే లాటిన్ పదం నుంచి వచ్చినది. 'Computerac' అనగా 'గణన' అని అర్థం. కంప్యూటర్ అనేది హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌ల కలయిక. మనం భౌతికంగా స్పృశించగల భాగాలను హార్డ్‌వేర్ అనీ, ప్రోగ్రామ్ సెట్ చేసే పద్ధతిని సాఫ్ట్‌వేర్ అనీ అంటారు. అంటే, ఇన్‌ఫర్మేషన్ డేటాను ఒక క్రమపద్ధతిలో, ఒక సూత్రప్రాయంగా అమర్చి ఉపయోగించేది. ఇది ఇన్‌స్ట్రక్షన్స్ ఆధారంగా పనిచేస్తుంది. ఈ ఇన్‌స్ట్రక్షన్స్ సమూహాన్నే 'ప్రోగ్రామ్' అని అంటారు.

కంప్యూటర్ చరిత్ర : 'Abacus'. దీనిని చైనా వారు కనుగొన్నారు. ఇది కూడికలు, తీసివేతలు చేసే గణిత ప్రక్రియలకు ఉపయోగిస్తారు. 'Pascaline'... ఇది మొట్టమొదటి కూడిక యంత్రం. దీనిలో రెండు సంఖ్యలను కూడిక, తీసివేత చేయడానికి ఉపయోగిస్తారు. 'Analytical Engine'. దీనిని ఛార్లెస్ బాబేజి కనుగొన్నారు. దీనిద్వారా బీజగణితం, గణితశాస్త్ర టేబుల్స్‌ను 20 డెసిమల్ వరకూ లెక్కించవచ్చు. ఛార్లెస్ బాబేజిని 'Father of Computer' అని పిలుస్తారు. అలెన్ ట్యూరింగ్‌ను 'Father of Modern Computer'గా పిలుస్తారు. 1948లో జాన్‌వాన్ న్యూమన్ కంప్యూటర్ నిర్మాణాన్ని రూపొందించారు. నిర్మాణ ప్రోగ్రాంలో బైనరీ (ద్వి) సంఖ్యామానాన్ని ఉపయోగించారు.

కంప్యూటర్స్ ఎక్కువ మెమోరీని నిల్వ చేయగలవు. సిలికాన్ కాకుండా ఇతర మూలకాలతో తయారుచేస్తారు. ఇవి మానవుని ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తాయి. తప్పులు జరిగితే వాటికవే సరిదిద్దుకుంటాయి.


కంప్యూటర్లను కంప్యూటేషన్ పద్ధతి ఆధారంగా, పరిమాణం, సామర్థ్యం ఆధారంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

పరిమాణం ఆధారంగా

1. మైక్రో కంప్యూటర్ : ఇది అధునాతనమైనది.
ఉదా : డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్, పామ్‌టాప్స్, స్మార్ట్‌ఫోన్స్.
2. మెయిన్ ఫ్రేమ్ కంప్యూటర్ : అంతర్గత మెమోరీ చాలా ఎక్కువగా ఉంటుంది. దీనిని ఒకే సమయంలో అనేకమంది ఉపయోగించగలుగుతారు. ఇది ప్రపంచ బిజినెస్ రంగానికి వెన్నెముక వంటిది. **ఉదా :** ఐబిఎం-370
3. మినీ కంప్యూటర్స్ : పరిమాణంలో చిన్నగా, వేగంగా పనిచేసేవి. ఇవి తక్కువ ఖర్చును కలిగి ఉంటాయి.
ఉదా : ఐబిఎం-17
4. సూపర్ కంప్యూటర్స్ : సి.మోర్‌క్రే దీనిని మొదటిసారి కనుగొన్నాడు. ఇవి చాలా వేగంగా పనిచేస్తాయి. ఎక్కువ ఖర్చుతో కూడుకొన్నవి. దీని వేగాన్ని 'FLOPS' (floating-point operations per second) లో కొలుస్తారు. సూపర్ కంప్యూటర్స్ న్యూక్లియర్ పరిశోధనలో చాలా ఉపయోగపడతాయి. అలాగే శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉపయోగపడతాయి.

పని ఆధారంగా వర్గీకరణ

1.అనలాగ్ కంప్యూటర్స్ : వీటిద్వారా అంకగణిత, లాజికల్ ప్రక్రియలు జరపవచ్చు.
ఉదా : సిస్మోగ్రాఫ్, స్పీడోమీటర్.
2. డిజిటల్ కంప్యూటర్ : ఇది బైనరీ డిజిట్స్ '0', '1' ల ఆధారంగా పనిచేస్తాయి. దీనిలో గణిత ప్రక్రియలే కాకుండా గ్రాఫిక్స్, సౌండ్స్‌ను ఉత్పత్తి చేయవచ్చు.



ఉదా: మనం ఉపయోగించే డెస్క్‌టాప్ కంప్యూటర్స్.
3. హైబ్రిడ్ కంప్యూటర్స్ : ఇది అన్‌లాగ్, డిజిటల్ కలయిక వల్ల ఏర్పడతాయి. వీటిని ఆస్పత్రుల్లో ఉపయోగిస్తారు.
ఉదా : ఇసిజి, డయాలసిస్ యంత్రాలు.
భారత్‌లో సూపర్ కంప్యూటర్స్ : భారతదేశంలో ఈ కార్యక్రమం 1980వ దశకంలో ప్రారంభమైంది.
1. పరమ్-800 : మనదేశంలో మొదటిగా తయారుచేసిన సూపర్ కంప్యూటర్ ఇది. దీనిని 1990లో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ తయారుచేసింది.
2. పరమ్ పద్మ : మొట్టమొదటి టెరాఫ్లాప్ క్లబ్‌లో చేరిన కంప్యూటర్ ఇది.
3. ఏక : దీనిని టాటా గ్రూప్ వారికోసం హెవిలెట్- పకార్డ్ అనే సంస్థ సాంకేతిక సహకారంతో 'కంప్యూటేషనల్ రీసెర్చ్ లేబోరేటరీస్' అనే సంస్థ తయారుచేసింది.
4. విర్గో : దీనిని చెన్నయ్‌కి చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారు తయారుచేశారు.
5. సాగా- 220 : దీనిని రూ.14 కోట్ల వ్యయంతో ఇస్రో విభాగమైన విక్రమ్‌సారాభాయ్ స్పేస్ సెంటర్, త్రివేండ్రం వారు 2011లో ఏరోనాటికల్ సైన్స్ అభివృద్ధి కోసం తయారుచేశారు.
6. అన్నపూర్ణ : దీనిని చెన్నయ్‌కి చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేథమేటికల్ సైన్సెస్ వారు తయారుచేశారు.

జనరల్ సైన్స్ : కంప్యూటర్స్

కంప్యూటర్‌లో ఉండే భాగాలు :
1.ఇన్‌పుట్ డివైస్/ అవుట్‌పుట్ డివైస్
2. సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్
3. మెమోరీ యూనిట్

ఇన్‌పుట్ డివైస్ : కంప్యూటర్‌లోనికి విశ్లేషణ, నిల్వకోసం డేటాను కంప్యూటర్‌లో ఫీడ్ చేయడానికి ఉపయోగపడే ఎలక్ట్రో మెకానికల్ పరికరాలను ఇన్‌పుట్ డివైస్ అని అంటారు. దీనిని ద్వారా డేటాను కంప్యూటర్‌లోని మెయిన్ మెమోరీలోకి ఎక్కించవచ్చు. ఆ డేటాను స్వీకరించి మెషీన్ లాంగ్వేజ్‌లోకి మారుస్తుంది. ఇందులో కీబోర్డు, పాయింటింగ్ డివైజ్, బార్‌కోడ్ రీడర్, ఆప్టికల్ మార్క్ రీడర్, మాగ్నటిక్ ఇంక్ కారక్టర్ రికగ్నిషన్స్‌ను ఇన్‌పుట్ డివైజెస్‌గా చెప్పవచ్చు.

కీబోర్డ్ : దీనిని అక్షరాలు లేక సంఖ్యల రూపంలో సమాచారాన్ని ఇన్‌పుట్‌గా ఇవ్వడానికి ఉపయోగిస్తారు.
పాయింటింగ్ డివైజ్ : కంప్యూటర్‌పై ఉన్నటువంటి కొన్ని లొకేషన్స్‌ను నేరుగా చూపిస్తూ.. కంప్యూటర్‌లో సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడానికి ఈ పాయింటింగ్ డివైజ్‌ను ఉపయోగిస్తారు.
ఉదా : మౌస్, జాయ్‌స్టిక్, టచ్‌స్క్రీన్
బార్‌కోడ్ రీడర్ : సూపర్ మార్కెట్ వంటి చోట్ల అమ్మకానికి ఉన్న వస్తువులపై ఉండే బార్‌కోడ్‌లను చదవడానికి, గుర్తించడానికి దీనిని ఉపయోగిస్తారు. ఈ బార్‌కోడ్ రీడర్ నుంచి ఒక కాంతికిరణం వెలువడి బార్‌కోడ్‌ను గుర్తిస్తుంది.
ఆప్టికల్ మార్క్‌రీడర్ (ఓఎంఆర్) : పేపర్స్‌పై ఉండే మార్క్‌ని, రేఖలను చుక్కలను చదవడానికి ఉపయోగపడుతుంది. ఆబ్జెక్టివ్ టైప్ పరీక్షల్లో బబ్లింగ్ చేసినపుడు, వాటిని గుర్తించడానికి దీనిని ఉపయోగిస్తారు.
మాగ్నటిక్ ఇంక్ క్యారక్టర్ రికగ్నిషన్ (ఎంఐసిఆర్) : ఇందులో సంకేతాలు ఐరన్ పార్టికల్స్ కలిగి ఉన్నటువంటి ఇంక్ చేత అయస్కాంతీకరణం చెంది, ముద్రణకు తోడ్పడతాయి. ఈ ఎంఐసిఆర్ వాటి ఆకారాలను గుర్తిస్తూ ఆ సమాచారాన్ని చదవగలుగుతుంది. బ్యాంక్ చెక్కుల్లో కిందిభాగంలో ఉండే ఈ ఎంఐసిఆర్ కోడ్‌లను తేలికగా చదవగలుగుతాయి.

అవుట్‌పుట్ డివైజ్

స్పీకర్ : ధ్వనిని ఉత్పత్తి చేసేటువంటి ఔట్‌పుట్ పరికరం. సిపియుతో సౌండ్‌కార్డ్ ద్వారా కనెక్ట్ అయ్యి ఉంటుంది.
ప్లాటర్ : వెక్టార్ గ్రాఫిక్స్ తయారుచేయడం కోసం ఉపయోగపడుతుంది. పెన్ను, పెన్సిల్, మార్కర్ లేక ఇతర ఏదైనా రాసే సాధనాన్ని వినియోగించే అవకాశాల్ని కల్పిస్తుంది.



Basic parts of a Computer

ప్రొజెక్టర్ : ఇవి రెండు రకాలు 1.ఎల్‌సిడి, 2. డిఎల్‌పి ప్రొజెక్టర్. అనేకమంది ప్రేక్షకులు ఒకే సమయంలో దృశ్యాన్ని పెద్దగా చూడడం కోసం కంప్యూటర్‌లో ఉన్న సమాచారాన్ని ప్రొజెక్ట్ చేయడానికి ఉపయోగిస్తారు. తరగతిగది బోధనలో, కాన్ఫెరెన్స్‌లలో వీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు.
మానిటర్ : కంప్యూటర్‌లోని సమాచారాన్ని, దృశ్యాల్ని చూడటానికి ఉపయోగపడే అవుట్‌పుట్ పరికరం. మానిటర్‌లలో సిఆర్‌టి (క్యాథోడ్ రే ట్యూబ్), ఎల్‌సిడి (లిక్విడ్ క్రిస్టల్ డిస్‌ప్లే), ఎల్ఇడి (లైట్ ఎమిటింగ్ డయోడ్), త్రిడీ మానిటర్, టిఎఫ్‌టి (థిన్ ఫల్మ్ ట్రాన్సిస్టర్) అని రకాలు కలవు.
ప్రింటర్లు : కంప్యూటర్‌లోని సమాచారాన్ని పేపర్‌పై ప్రింట్ చేయడానికి ఉపయోగిస్తాం. ప్రింటర్ నాణ్యతను అదితీసే స్పష్టతను బట్టి చెప్పవచ్చు. ప్రింటర్ వేగాన్ని సిపిఎస్ (కేరక్టర్ పర్ సెకెండ్), ఎల్ పిఎం (లైన్స్ పర్ మినిట్) పిపిఎం (పేజెస్ పర్ మినిట్) అంశాల ఆధారంగా నిర్ధారిస్తారు. ★

సీఐఎస్ఎఫ్‌లో 487 ఉద్యోగాలు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్).. 487 ఖాళీల భర్తీకి అర్హులైన పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ప్రకటన విడుదల చేసింది.
పోస్టు పేరు : కానిస్టేబుల్/ ఫైర్.
వేతనం : రూ.21,700-రూ.69,100.
రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల వారీ ఖాళీలు : ఆంధ్రప్రదేశ్-34, అరుణాచల్‌ప్రదేశ్-4, అసోం-28, బీహార్-69, ఛత్తీస్‌గఢ్-16, ఢిల్లీ-4, గుజరాత్-15, హర్యానా-6, హిమాచల్‌ప్రదేశ్-2, జమ్మూకాశ్మీర్-12, జార్ఖండ్-28, కర్ణాటక-16, కేరళ-8, మధ్యప్రదేశ్-19, మహారాష్ట్ర-29, మణిపూర్-3, మేఘాలయ-3, మిజోరం-1, నాగాలాండ్-1, ఒడిశా-29, పంజాబ్-7, రాజస్థాన్-17, తమిళనాడు-17, తెలంగాణ-28, త్రిపుర-4, ఉత్తరప్రదేశ్-53, ఉత్తరాఖండ్-2, పశ్చిమబెంగాల్-32. వీటిలో 155 పోస్టులను ఆయా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లోని నక్సల్స్/ తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలకు ప్రత్యేకంగా కేటాయించారు.
అర్హతలు : సైన్స్ సబ్జెక్టుతో ఇంటర్మీడియెట్/తత్సమాన ఉత్తీర్ణత.
వయసు : దరఖాస్తు గడువు ముగిసేనాటికి 18-23 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీలకు సడలింపు ఉంటుంది.
శారీరక ప్రమాణాలు : ఎత్తు-కనీసం 170 సె.మీ, ఛాతీ-కనీసం 80 సె.మీ. (సాధారణం)-85 సె.మీ. (గాలిపీల్చినపుడు), ఎస్టీ అభ్యర్థులైతే ఎత్తు-కనీసం 162.5 సె.మీ., ఛాతీ-కనీసం 77 సె.మీ. (సాధారణం)-82 సె.మీ. (గాలిపీల్చినపుడు). అన్ని కేటగిరీల అభ్యర్థులకూ ఎత్తు, వయసును బట్టి వైద్య ప్రమాణాలకు అనుగుణంగా బరువు ఉండాలి.
ఆరోగ్య ప్రమాణాలు : నిబంధనల మేర తగిన శారీరక, మానసిక ఆరోగ్యం, దృష్టి సామర్థ్యం ఉండాలి. పచ్చబొట్లు ఉండకూడదు.
ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (దేహ దారుఢ్య పరీక్ష) : ఇందులో ఐదు కిలోమీటర్ల పరుగు నిర్వహిస్తారు. 24 నిమిషాల్లో పూర్తిచేయాలి.
ఎంపిక : ఫిజికల్ స్టాండర్డ్స్ టెస్ట్ (పీఎస్‌టీ), ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ), రాతపరీక్ష, మెడికల్ ఎగ్జామినేషన్.
రాతపరీక్ష : ఫిజికల్ స్టాండర్డ్స్ టెస్ట్ (పీఎస్‌టీ), ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ)లో ఉత్తీర్ణులైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన అనంతరం రాతపరీక్ష (ఓఎంఆర్ ఆధారిత) నిర్వహిస్తారు. ఆబ్జెక్టివ్ విధానంలో 100 మార్కులకు 100 ప్రశ్నలు ఉంటాయి. ప్రశ్నాపత్రంలో జనరల్ అవేర్‌నెస్/జనరల్ నాలెడ్జ్, ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్, అనలిటికల్ ఆప్టిట్యూడ్, ఎబిలిటీ టు అబ్జర్వ్ అండ్ డిస్క్రిమినేటివ్ ప్యాటర్న్స్‌తోపాటు ఇంగ్లీష్/హిందీ సామర్థ్యాన్ని పరీక్షించేలా ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
దరఖాస్తు ఫీజు : రూ.100 (జనరల్/ ఓబీసీ), ఎస్సీ/ ఎస్టీ/ మాజీ సైనికోద్యోగ కేటగిరీలకు ఫీజు లేదు.
దరఖాస్తు విధానం : ఆన్‌లైన్‌లో..
దరఖాస్తుల ప్రారంభం : డిసెంబర్ 11, 2017.
దరఖాస్తుకు చివరి తేదీ : జనవరి 1, 2018.
వెబ్‌సైట్ : www.cisfrectt.in

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఎ, జివిఎంసికి హైకోర్టు నోటీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్

విశాఖలోని గాజువాక వద్ద అగనంపూడి వద్ద టోల్‌ప్లాజా తరలించాలన్న కేసులో జాతీయ రహదారుల సంస్థ, విశాఖ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌లకు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి శ్యాంప్రసాద్‌తో కూడిన డివిజన్ బెంచ్ నోటీసులు జారీ చేసింది. 2015లోనే విశాఖను జాతీయ రహదారి నుంచి తొలగించినందున టోల్‌ప్లాజా వసూలు చేయరాదని గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరరావు దాఖలు చేసిన పిల్‌ను మంగళవారం బెంచ్ విచారించి ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది.



దీక్షలు తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం వద్ద మంగళవారం రిలే నిరాహార దీక్షల శిబిరంలో అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి వీరలక్ష్మి

విదేశీ కంపెనీలకు రెడ్ కార్పెట్

స్థానిక పరిశ్రమల్ని పట్టించుకోరు - ప్రభుత్వాన్ని ఏమనాలో అర్థం కావడంలేదు - ఎపి సర్కారుపై హైకోర్టు వ్యాఖ్య

ప్రజాశక్తి - హైదరాబాద్

పెట్టుబడులకు స్వర్గధామమంటూ విదేశీ కంపెనీలకు రెడ్ కార్పెట్ వేస్తారు.. స్థానికంగా ఉన్న పరిశ్రమల్ని పట్టించుకోరు.. ఏపీ ప్రభుత్వ తీరుపై ఏమనాలో కూడా అర్థం కావడం లేదు.. అని హైకోర్టు న్యాయమూర్తి ఎమ్మెస్ రామచంద్రరావు వ్యాఖ్యానించారు. మలేషియా అంటారు.. సింగపూర్ అంటారు.. చైనా..దుబాయ్.. ఇలా విదేశాల గురించి గొప్పగా చెబుతారేగానీ స్థానికంగా ఉన్న కంపెనీలు, పరిశ్రమల్ని ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. పరిశ్రమ కోసం భూకేటాయింపు జరిగాక ఆ భూముల గురించి రెవెన్యూ రికార్డుల్లో మార్పు చేయకుండా అయిదేళ్లుగా పెండింగ్‌లో పెట్టడంపై న్యాయమూర్తి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలంలోని చెవిరెడ్డిపల్లి గ్రామ సర్వే నెంబర్ 105లో స్పిన్నింగ్ మిల్లును యస్కో కంపెనీకి 1991లో రాష్ట్ర ప్రభుత్వం 30 ఎకరాల భూమిని మార్కెట్ ధరకు కేటాయించింది.స్పిన్నింగ్ మిల్లు కోసం ఆ కంపెనీ ప్రయత్నాలు చేస్తుండగా తర్వాత ఏడాది ప్రభుత్వం భూబదలాయింపును అబియన్స్‌లో పెట్టి 1997లో రద్దు చేసింది. రుణం కోసం ప్రయత్నించిన కంపెనీ ఒరిజినల్ పత్రాలు కావాలని కోరితే భూరికార్డుల్లో పేరు మార్చేందుకు తహశీల్దారు అంగీకరించలేదు. కలెక్టర్ ఆదేశించినా ఫలితం లేకపోయింది. గత ఏడాది కంపెనీ ఏర్పాటు చేయనందుకు భూమిని తిరిగి తీసుకుంటామని రెవెన్యూ శాఖ కంపెనీకి నోటీసులిచ్చింది.

బిసి కులాల నిరసనలు

- భీమవరంలో బంద్
- ఏలూరులో 20 మంది అరెస్టు
- పలుచోట్ల ర్యాలీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

మంజునాథ కమిటీ నివేదికను పరిశీలించకుండానే కాపులను బిసిల్లో చేర్చుతూ అసెంబ్లీలో బిల్లును ఆమోదించడాన్ని నిరసిస్తూ రాష్ట్రంలో పలుచోట్ల నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కొన్నిచోట్ల ఉద్రిక్తత తలెత్తింది. ఏలూరులో 20 మందిని అరెస్టు చేశారు. బిసి హక్కుల పరిరక్షణ సమితి పిలుపుమేరకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో బంద్ జరిగింది. బిసిలు బైక్ ర్యాలీ చేశారు. ప్రకాశం చౌక్ సెంటర్‌కు చేరుకుని ధర్నా చేశారు. కాపులను బిసిల్లో చేర్చడం వల్ల బిసిలకు తీవ్ర నష్టం జరుగుతుందని బిసి చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు అన్నారు. ఏలూరులో కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు బిసి సంక్షేమ సంఘం నేతలు యత్నించారు. పోలీసులు 20 మంది నాయకులను అరెస్టు చేసి త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బిసి సంఘాల ఆధ్వర్యాన తూర్పుగోదావరి జిల్లా కాకినాడ కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఇంద్రపాలెం వంతెన వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కాకినాడ వచ్చిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరరావుకు బిసి సంఘాల జెఎసి రాష్ట్ర కన్వీనర్ చొల్లంగి వేణుగోపాల్ ఆధ్వర్యాన వినతిపత్రం అందించారు. శ్రీకాకుళంలోని ఎన్‌జిఒ హోం నుంచి కలెక్టరేట్ వరకూ బిసి సంఘం ఆధ్వర్యాన ర్యాలీ జరిగింది. మచిలీపట్నం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు.



కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న బిసి నేతలు

బిసిలకు అన్యాయం జరగనివ్వం

మంత్రి గంటా



కాపుల రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నందునే ప్రత్యేక కేటగిరి ద్వారా ఐదు శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. విజయనగరంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మంజునాథన్ కమిషన్ నాలుగు నుంచి ఐదు శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చెప్పిందన్నారు. బిసిలకు అన్యాయం జరగకుండా ఆర్థిక, ఉపాధి, విద్య అంశాల్లో ఆ మేరకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామని తెలిపారు.

అభద్రతా భావంలో బిసిలు

గంగాధర్

కాపులకు వ్యతిరేకంగా కమిషన్ నివేదిక ఉండబోతుండటంతో కమిటీలోని కొందరిని ప్రలోభ పెట్టి హడావుడిగా కాపులకు రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.గంగాధర్ విజయవాడలో అన్నారు. ఈ చర్య వల్ల బిసిలు అభద్రతా భావంలో ఉన్నారని అన్నారు. టిడిపికి మద్దతుగా ఉన్న బిసి సామాజిక తరగతులు ఇక ముందు మద్దతు ఉపసంహరించాలని కోరారు.

12న హనుమాన్ జంక్షన్ బంద్

అఖిలపక్షం, రైతు సంఘాలు

ప్రజాశక్తి - గన్నవరం (కృష్ణా)

డెల్టా సుగర్ ఫ్యాక్టరీ మూసివేసి రైతులు, కార్మికులను రోడ్డున పడేసిన యాజమాన్య మొండివైఖరి, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా అఖిలపక్షం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న హనుమాన్‌జంక్షన్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు నాయకులు తెలిపారు. సిపిఎం గన్నవరం డివిజన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. రైతుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన సుగర్ ఫ్యాక్టరీని యాజమాన్యం అక్రమంగా మూసేస్తే ప్రభుత్వంగానీ, ప్రజాప్రతినిధులుగానీ స్పందించకపోవడం దారుణమన్నారు. 2,500 మంది రైతులు అన్ని విధాలుగానూ నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్మికుల జీవితాలు రోడ్డునపడ్డాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీని యధాతథంగా కొనసాగించాలని, చెరకు క్రషింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ టిడిపి, బిజెపి మినహా అన్ని రాజకీయ పక్షాలు, రైతు సంఘాలు ఆందోళన చేస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి (తూర్పు) ఆర్.రఘు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ సుంకర పద్మశ్రీ, కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరభద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం నియంత్రించాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి - సత్యనారాయణపురం (విజయవాడ)

రాష్ట్రంలో మద్యం షాపులకు విచ్చలవిడిగా లైసెన్సులు ఇవ్వడాన్ని నిలిపివేయాలని కోరుతూ ఐద్వా విజయవాడ సెంట్రల్ సిటీ ఆధ్వర్యంలో మంగళవారం మధురానగర్‌లోని పప్పుల మిల్లు సెంటర్ వద్ద విద్యార్థులు, ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు మాట్లాడుతూ ఎక్కడపడితే అక్కడ మద్యం షాపులు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు మద్యానికి బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల కుటుంబ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో మద్యం నియంత్రించాలని కోరుతూ కోటి సంతకాలు సేకరించి రాష్ట్ర గవర్నర్‌కు పంపించనున్నట్లు తెలిపారు. మద్యం తాగడం వల్ల హింస, అత్యాచారాలు, హత్యలు, ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఐద్వా నాయకులు ఎస్.షకీల, బి.విజయ, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

అమలు కాని పావలా వడ్డీ

ద్వాక్రా మహిళల ఆగ్రహం

ప్రజాశక్తి-ముసునూరు(కృష్ణా)

ద్వాక్రా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలకు పావలా వడ్డీ కాకుండా సుమారు మూడు రూపాయలు వసూలు చేస్తున్నారని కృష్ణాజిల్లా ముసునూరు మండలంలోని పలు సంఘాలకు చెందిన ద్వాక్రా మహిళలు స్థానిక వెలుగు కేంద్రాన్ని మంగళవారం ముట్టడించారు. ఈ సందర్భంగా మండలంలోని గోపవరం శివారు వెంకటాపురం, ఎల్లాపురం గ్రామాలకు చెందిన భవానీ, లక్ష్మీ ద్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలు మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన రుణామాఫీ 15 మందిలో 10 మందికి మాత్రమే నగదు జమయ్యిందన్నారు. ఒక్కొక్క గ్రూపుకు తీసుకున్న అప్పు రూ.1.03 లక్షలు ఎపిఎం, వెలుగు సిబ్బంది చెప్పినట్లు కట్టామన్నారు. తమకు పావలా వడ్డీ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రూ.1.05 లక్షలు చెల్లించిన గ్రూపునకు మాత్రమే పావలా వడ్డీ వర్తిస్తుందని బ్యాంకు అధికారులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెలుగు సిబ్బంది, ఎపిఎంలు తమకు ముందుగా చెప్పలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వంశధార నిర్వాసితుల ఇళ్లు కూల్చివేత దుర్మార్గం

ఎమ్మెల్యే నోరు విప్పకపోవడం ప్రజాద్రోహం : సిపిఎం

ప్రజాశక్తి- కొత్తూరు (శ్రీకాకుళం జిల్లా)

వంశధార నిర్వాసిత గ్రామాల్లో ఇళ్లు కూల్చివేయడం దుర్మార్గమని సిపిఎం సీనియర్ నాయకులు చౌదరి తేజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి భవిరి కృష్ణమూర్తి అన్నారు. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయతీ మహాసింగి గ్రామంలోని వెలుగు స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. నిర్వాసితులకు పునరావాసం కల్పించకుండా ఇళ్లను కూల్చివేయడం అన్యాయమన్నారు. పంటలు చేతికొచ్చే సమయంలో, చలికాలంలో ఉన్న పళంగా గ్రామాలను ఖాళీ చేయించాల్సిన అవసరమేమొచ్చిందని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు మిగతా గ్రామాలను కూల్చొద్దని డిమాండ్ చేశారు. పంచర్తాల్లో ఒకటైన హిరమండలం మండలంలోని గార్లపాడు గ్రామాన్ని నేలమట్టం చేయడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనులతో 21 గ్రామాల ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నా స్థానిక ఎమ్మెల్యే నోరు విప్పకపోవడం ప్రజాద్రోహమని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ పనులు కొనసాగుతున్నందున నిర్వాసితులంతా ఐక్యంగా ఉండి విద్యాసంవత్సరం పూర్తయ్యే వరకూ గడువు కోరేందుకు పోరాడాలన్నారు.

త్యాగాలకు మరో రూపం అనసూయమ్మ

- సంస్మరణ సభలో వక్తలు

ప్రజాశక్తి-ఏలూరు ప్రతినిధి

అనే అనసూయమ్మ త్యాగాలకు మరో రూపం. నమ్మిన సిద్ధాంతం కోసం చివరివరకూ కట్టుబడ్డారు. చిన్నతనంలోనే దేశభక్తిని పుణికిపుచ్చుకుని పేదల కోసం అలుపెరుగని కృషి చేశారు. ఆ బాటలోనే నడిచి ఆమె ఆశయాలను సాధించాలి. అదే ఆమెకు అర్పించే ఘన నివాళి' అని పలువురు వక్తలు పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో మంగళవారం కీర్తిశేషులు అన్నే అనసూయ సంస్మరణ సభ సిపిఎం పశ్చిమ గోదావరి జిల్లా (డెల్టా) కమిటీ కార్యదర్శి బి.బలరాం అధ్యక్షతన జరిగింది. పలు రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. అనసూయమ్మ తాను నమ్మిన సిద్ధాంతానికి చివరి వరకూ కట్టుబడటమే కాకుండా కుటుంబ సభ్యులను సైతం అదే రూపంలో తీర్చిదిద్దారన్నారు. అన్నే వెంకటేశ్వరరావు, అనసూయమ్మ ప్రజాసేవలో ఆదర్శ దంపతులని అన్నారు. ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి రాము సూర్యారావు మాట్లాడుతూ.. కమ్యూనిస్టులు అందరికీ ఆదర్శప్రాయులని అన్నారు. నేటి సమాజంలో అన్నే అనసూయమ్మ వంటి త్యాగధనులు అరుదుగా కనిపిస్తారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మంతెన సీతారాం, పశ్చిమ గోదావరి జిల్లా (అప్‌ల్యాండ్) కమిటీ కార్యదర్శి చింతకాయల బాబూరావు, ఎంసిపిఐ (యు) రాష్ట్ర నాయకులు కాటం నాగభూషణం, సిపిఐ జిల్లా నాయకులు కోనాల భీమారావు, బివిఎస్‌పి జిల్లా అధ్యక్షులు నేతల రమేష్, సిపిఎం నిజామాబాద్ నాయకులు అన్నే నారాయణరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి కల్యాణి మాట్లాడుతూ మహిళల సమానత్వం కోసం అనసూయమ్మ పరితపించారన్నారు. వైసిపి ఎంఎల్‌సి ఆళ్ల నాని అన్నే అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



అనసూయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, దడాల సుబ్బారావు, డి.రమాదేవి, ఇతర నేతలు

'ఉక్కు' ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం

- పుస్తకావిష్కరణలో నారాయణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కడపఅర్బన్

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఉక్కు సాధన కమిటీ జిల్లాలో చేపడుతున్న ఉక్కు ఉద్యమంలో ప్రజలను భాగస్వాములు చేసేందుకు కృషి చేస్తున్నామని ఉక్కు సాధన కమిటీ కన్వీనర్ బి.నారాయణ అన్నారు. మంగళవారం డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో 'ఉక్కు పరిశ్రమ నిర్మాణం-సాధ్యాసాధ్యాల' పేరుతో ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఆరు నెలల్లో సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఉందన్నారు. నిజానికి ఉక్కు పరిశ్రమ జిల్లాలో ఏర్పాటు చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నప్పటికి కేంద్రం వేసిన నిపుణుల కమిటీ తోసిపుచ్చిందన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం సరికాదని అవకాశాలు సరిగాలేవని తప్పుడు రిపోర్టు ఇచ్చిందని విమర్శించారు. దీనిపై రాయలసీమ వాసులు తీవ్రమైన ఆందోళనలు కొనసాగించగా టాస్క్‌ఫోర్స్ కమిటీ వేశారని తెలిపారు. ఈ నెల 13న కడపలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉక్కు ఉద్యమానికి సంఘీభావం తెలియజేయడానికి సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి వస్తున్నారని తెలిపారు. యువకులు, విద్యార్థులు, ప్రజలు పెద్దఎత్తున హాజరై సంఘీభావం తెలియజేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జగదీష్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు.

తెలుగు కొనసాగింపు హర్షణీయం

ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత నెల 27న శాసన మండలిలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంతో పాటు తెలుగు మీడియంను కూడా కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హర్షాన్ని వ్యక్తం చేశారు.

27న మండలిలో తాను అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇచ్చిన హామీ మేరకు ఉత్తర్వులు విడుదల చేయడం వల్ల వేలాది మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. అన్ని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో సైతం తెలుగు మీడియం అమలయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రామచంద్రారెడ్డి అమర్ రహే

వందలాది మంది టీచర్ల మధ్య కన్నీటి వీడ్కోలు

ప్రజాశక్తి - తిరుపతి ప్రతినిధి

'మడమ తిప్పని ఉద్యమకారుడు అమర్‌రహే' అంటూ వందలాది మంది ఉపాధ్యాయుల మధ్య రామచంద్రారెడ్డి అంతిమయాత్ర సాగింది. మంగళవారం చిత్తూరు జిల్లా కరకంబాడి రోడ్డులోని హరిధామం శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంఎల్‌సిలు విఠపు బాలసుబ్రమణ్యం, యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ జిల్లాలో యుటిఎఫ్ బలోపేతానికి విశేష కృషి చేశారన్నారు. తుదిశ్వాస వరకూ ఉపాధ్యాయ ఉద్యమమే ఊపిరిగా బతికారన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శిగానూ, పిడిఎఫ్ ఎంఎల్‌సిల గెలుపు కోసం కీలక పాత్ర పోషించారని చెప్పారు. అంతిమయాత్రలో ఎంఎల్‌సిలు విఠపు బాలసుబ్రమణ్యం, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, మాజీ మంత్రి బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి, బొజ్జల సతీమణి బృందమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి కె.కుమార్‌రెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి, వి.నాగరాజు, రైతుసంఘం నాయకులు చెంగల్‌రెడ్డి, మాంగాటి గోపాల్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర ఆఫీసు సెక్రటరీ జి.మాల్యాద్రి, యుటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సోమచంద్రారెడ్డి, నూతన అధ్యక్ష కార్యదర్శులు ముత్యాలరెడ్డి, జివి రమణ, ఉపాధ్యక్షులు నిర్మల, వరలక్ష్మి, పద్మజ, నాయకులు బండి మధుసూదన్‌రెడ్డి, మోహనమూర్తి, జనార్దన్‌రెడ్డి, మునిరామయ్య, మాజీ యుటిఎఫ్ నాయకులు ఆనందనాయుడు, శ్రీకాళహస్తి ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ పోతుగుంట గురవయ్యనాయుడు, ఎం.పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గుంటూరు జిల్లా తెనాలిలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.సూర్యారావు

మూతపడ్డ 500 పరిశ్రమలు!

గుంటూరు జిల్లాకు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ యాత్ర

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు)

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నవంబరు 24న రాజమండ్రిలో ప్రారంభమైన రాష్ట్ర యువజన యాత్ర మంగళవారం గుంటూరు జిల్లాకు చేరింది. జిల్లాలో ఏడో తేదీ వరకు యాత్ర సాగే క్రమంలో మంగళవారం జిల్లాలోని తెనాలి, భట్టిప్రోలు, కొల్లూరు, చెరుకుపల్లి, దుగ్గిరాల, మంగళగిరి మండలాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా పలు చోట్ల నిర్వహించిన సభల్లో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.సూర్యారావు మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి, విఆర్ఒ పోస్టుల కోసం అభ్యర్థులు ఎదురు చూస్తుంటే వాటిని ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీకి సిఎం చంద్రబాబు నిర్ణయించారని విమర్శించారు. గుంటూరులో అల్యూమినియం, పెడ్రీఎల్లాయిస్, జింక్ వంటి పరిశ్రమలు మూసేసి, ఉద్యోగులను రోడ్డున పడేశారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 500 పైనే పరిశ్రమలు మూతపడ్డాయని చెప్పారు. ఈ క్రమంలో విద్యాసంస్థల్లోని ఖాళీలతోపాటు, ఇతర శాఖల్లోని ఖాళీలనూ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

జవాబులు

1. గౌహతి
2. షామ్లి జిల్లా
3. బాణాసుర సాగర్ డ్యామ్(కేరళ)
4. డిసెంబరు 5
5. సినిమా రంగం

హైకోర్టు ప్రశ్న

ఎనిమిదేళ్లు డుమ్మా కొట్టిన ఉద్యోగిని ఎలా తీసుకుంటారు?

ప్రజాశక్తి - హైదరాబాద్

ఏకంగా ఎనిమిదేళ్ల సర్కారీ నౌకరీకి డుమ్మా కొట్టేశాడు. మతిస్థిమితం లేకో.. మిస్సింగో వంటి సాకులు చెప్పి గౌర్హాజరు కాలేదు. ఎనిమిదేళ్ల ఉద్యోగం వద్దు, సద్యోగమూ వద్దు.. నాకు వ్యాపారమే ముద్దు.. అనుకున్న ప్రబుద్ధుడు తీరుబడిగా తిరిగి ఆఫీసుకు వస్తానంటే పాలక పెద్దలు ఆయనకు సాదరస్వాగతం చెప్పేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిద్ధం అవుతున్నారు. కనీసం సెలవు చీటీ కూడా పెట్టకుండా ఏకంగా ఎనిమిదేళ్లు ఆఫీసు ముఖం చూడని మహానుభావుడ్ని తిరిగి విధుల్లోకి చేర్చుకునేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధపడింది. ఆయనపై అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) పెట్టిన కేసు ఉపసంహరణ చేయాలని నిర్ణయించడం పట్ల తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు విస్తుపోయింది. హంద్రీనీవా ప్రాజెక్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మద్దిలేటిపై ఉన్న ఏసిబి కేసును ఎత్తివేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని నెల్లూరు జిల్లాకు చెందిన మోహన్‌రెడ్డి హైకోర్టులో సవాల్ చేస్తూ ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిని మంగళవారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది.

2016లో మద్దిలేటికి చెందిన మదనపల్లి, కుప్పం, కర్నూలు, బెంగళూరు ఇతర ప్రాంతాల్లో ఏసీబీ దాడులు నిర్వహించి ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు తేల్చింది. రూ.6 కోట్ల విలువైన ఆస్తుల జప్తునకు ప్రభుత్వం అనుమతి కూడా ఇచ్చింది. అయితే అనూహ్యంగా ఏపీ ప్రభుత్వం అదే ఏడాది ఆగస్టు 18న మరో జీవో జారీ చేస్తూ మద్దిలేటిపై క్రమశిక్షణ చర్యలతో సరిపెట్టాలని నిర్ణయించింది. విధుల్లో చేర్చుకునేందుకు సిద్ధపడింది... అని పిటిషనర్ లాయర్ వాదించారు. దీనిపై ఏసీబీ లాయర్ వాదిస్తూ.. మద్దిలేటి ఉద్యోగం ద్వారా ఆదాయానికి మించి ఆస్తుల్ని కూడబెట్టలేదని కితాబిచ్చారు. బెంగళూరులో వ్యాపారాలు చేసి కోట్లు గడించారని చెప్పారు. అందుకే ఏసీబీ కేసు ఉపసంహరిస్తున్నట్లు తెలిపారు. ఎనిమిదేళ్లు ఉద్యోగానికి రాకుండా వ్యాపారం చేసిన ఉద్యోగస్తుడిని తిరిగి విధుల్లోకి ఎలా చేర్చుకుంటారని బెంచ్ నిలదీసింది. ఇదే పద్ధతి కొనసాగిస్తే ఇతర ఉద్యోగులు ఉద్యోగాలను చిత్తశుద్ధితో ఎలా చేస్తారని ప్రశ్నించింది. ఏసీబీ కేసు ఉంచాలని, మూడేళ్లు ఉద్యోగానికి డుమ్మా కొట్టిన వ్యక్తిని తిరిగి ఎలా విధుల్లోకి తీసుకుంటారో చెప్పాలని ఏపీ సర్కార్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణ మూడు వారాలకు వాయిదా పడింది.

ఆదేశిస్తేనే కల్తీ వ్యాపారులపై చర్యలా?

కౌంటర్ దాఖలు చేయాలని తెలుగు రాష్ట్రాలకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్

'కోర్టులు ఆదేశిస్తేనే రసాయనాలతో పండ్లను మాగ పెట్టేవారిపై చర్యలు తీసుకుంటారా.. అధికారులు తమ విధుల్ని నిర్వహించరా.. కాల్షియం కార్బైడ్ రసాయినిక పదార్థంతో కాయల్ని పండ్లుగా చేస్తుంటే జనం ఆరోగ్యం ఏంకావాలి.. ఆకస్మిక తనిఖీలు చేస్తుంటే ఈపాటికి పండ్ల వ్యాపారులు తప్పులు చేయడం అగిపోయేది కదా.. అని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికారుల్ని హైకోర్టు నిలదీసింది. పండ్లే కాకుండా పాలు,పెరుగు,పంచదార,ఉప్పు వంటి నిత్యావసర వస్తువులు కూడా కల్తీ అవుతున్నాయని హైకోర్టుకు న్యాయవాది ఎస్ నిరంజన్‌రెడ్డి చెప్పారు.

రసాయినాలతో కాయల్ని పండ్లు చేయడంపై పత్రికలో వచ్చిన కథనాన్ని సుమోటోగా ప్రజాహిత వ్యాజ్యంగా స్వీకరించిన కేసులో కోర్టుకు సహాయకారిగా నియమితులైన న్యాయవాది నిరంజన్‌రెడ్డి సోమవారం వాదిస్తూ.. కల్తీలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు పెడితేనే సమస్య చాలా వరకు పరిష్కారం అవుతుందని, కల్తీ ఆహారంతో విషాన్ని తింటున్నామన్నారు. తనిఖీలు నిర్వహించే అధికారుల సంఖ్య తెలంగాణలో 20, ఏపీలో 28 మందే ఉన్నారని, అండమాన్‌లో 28 మంది ఉన్నారని చెప్పారు.

సంక్షిప్తం

'పోలవరంపై అనుమానాలన్నీ మీడియా సృష్టే'

కాకినాడ : పోలవరంపై అనుమానాలన్నీ కొన్ని మీడియా సంస్థలు, కాంగ్రెస్ నేతలు సృష్టించినవేనని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధరరావు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ సూర్యకళా మందిరంలో బిజెపి కాకినాడ పార్లమెంట్ బూత్‌కమిటీ సభ్యుల సమావేశం పార్టీ జిల్లా అధ

మహారాష్ట్ర, గుజరాత్‌ల్లో భారీ వర్షాలు

అహ్మదాబాద్ : బుధవారం ఉదయం నాటికి ఓఖి తుపాను గుజరాత్ వద్ద తీరం దాటే అవకాశం వుందని వాతావరణ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో గుజరాత్ తీర ప్రాంత జిల్లాలను అప్రమత్తం చేశారు. గుజరాత్ తీరాన్ని తాకేటప్పటికీ తుపాను బలహీనపడే అవకాశాలు వున్నాయి. గుజరాత్, మహారాష్ట్ర తీర ప్రాంతాల్లో బలమైన గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా వుంటుందని, జాలర్లు ఎవరూ సముద్రంలోకి వెళ్ళవద్దని అధికారులు సూచించారు. అయితే ముందు జాగ్రత్తగా మహారాష్ట్ర ప్రభుత్వం స్కూళ్ళకు సెలవులు ప్రకటించింది.

నివాళి

జయలలిత వర్ధంతి సందర్భంగా నల్లని దుస్తులతో భారీ ర్యాలీలో పాల్గొన్న పళనిస్వామి, పన్నీరుసెల్వం



జయలలితకు ఘన నివాళి

నల్ల దుస్తులతో భారీ ర్యాలీ

అగ్రభాగాన సిఎం, డిప్యూటీ సిఎంలు

ప్రజాశక్తి - చెన్నయ్ ప్రతినిధి

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత మృతిచెంది అపుడే ఏడాదయ్యింది. ఆమె ప్రథమ వర్ధంతిని తమిళనాడు రాష్ట్రంలో అత్యంత ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అన్నదానం, ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. నల్లదుస్తులతో భారీ ర్యాలీలు జరిగాయి. చెన్నయ్‌లో రాయపేటలోని అన్నాడిఎంకె పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీలో అగ్రభాగాన ముఖ్యమంత్రి పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి పన్నీరుసెల్వంలు నల్లని వస్త్రాలతో పాల్గొన్నారు. 'అమ్మా' ఘాట్ వరకు మౌన ప్రదర్శన నిర్వహించి నివాళి అర్పించారు. తమిళనాడు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ సంస్మరణ సభలు జరిగాయి. అభిమానులు, సినీ ప్రముఖులు సైతం స్వచ్ఛందంగా మెరీనాబీచ్ వద్దన ఉన్న ఘాట్ వద్దకు వచ్చి నివాళి అర్పించారు. మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంపిలు ఈ ర్యాలీల్లో పాల్గొన్నారు. అన్నాడిఎంకె బహిష్కృత నేత దినకరన్ సైతం నివాళి అర్పించారు.

భారత్‌లో రక్షణ లేదు

- మానవ హక్కుల కార్యకర్తల ప్రాణాలకు ముప్పు
- ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ హెచ్చరిక

న్యూఢిల్లీ : మోడీ సర్కారు అధికారంలోకి వచ్చాక..నేరాలు..ఘోరాలు పెరిగాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) నివేదికలు ధ్రువీకరిస్తూంటే..తాజాగా ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ కూడా మానవహక్కుల కార్యకర్తలకు భారత్‌లో రక్షణ లేదనీ, అత్యంత ప్రమాదకరమైన దేశమంటూ హెచ్చరిక చేసింది. జాతి హక్కులు, మైనార్టీల హక్కుల కోసం పోరాడుతున్న జర్నలిస్టులు, భూ హక్కుల కార్యకర్తలు, న్యాయ వాదులకు భారతదేశం అత్యంత ప్రమాదకర మైనదిగా ఆమ్నెస్టీ ఇంటర్నేషల్ పేర్కొంది. ఈ నివేదికను రెండు పార్శాలుగా చేసింది. అందులో మొదట ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల కార్యకర్తలు దాడులు, వేధింపులు, బెదిరింపులకు గురవుతుండగా, రెండో పార్శంగా.. భూ హక్కులు, పర్యావరణానికి సంబంధించిన హక్కుల కోసం పోరాడుతున్న వారి ప్రాణాలకు ముప్పు ఉన్న దేశాల్లో భారత్ ఒకటని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తాజా నివేదిక పేర్కొంది. 'ప్రాణాంతకమే.. కానీ, నివారించవచ్చు' అనే అంశంపై ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నిర్వహించిన అధ్యయనంలో పై అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఏడాది సెప్టెంబరులో బెంగ ళూరులో జర్నలిస్టు గౌరీ లంకేశ్ హత్య, ఛత్తీస్‌గఢ్‌లో భూ సేకరణకు వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీ నాయకుడు జైల్లాల్ రథియా హత్యతో సహా గత ఐదేండ్లలో దేశంలో జరిగిన అనేక హత్యలను ఆమ్నెస్టీ నివేదికలో ఉదహరించింది. మహారాష్ట్రలో 2013లో దళిత మానవ హక్కుల నేత చంద్రకాంత్ గైక్వాడ్‌ను కాల్చి చంపిన ఘటనను కూడా ఈ నివేదిక ప్రస్తావించింది.

'పలు కేసుల్లో ముందు నుంచి బెదిరింపులు ఎదుర్కొంటున్న వారు దారుణహత్యలకు గుర య్యారు. వారికి వస్తున్న బెదిరింపులపై అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించారు' అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా ప్రోగ్రామ్స్ డైరెక్టర్ అస్మితా బసు తెలిపారు. 'నిందితులను గుర్తించడం, బాధితులను రక్షించడానికి బదులు, 'నేరస్తులు', 'విదేశీ ప్రతినిధులు', 'జాతి వ్యతిరేకులు', 'తీవ్రవా దులు' అభివృద్ధి, సంప్రదాయ విలువలకు ముప్పు గా వారిని చిత్రీకరించారు' అని ఆయన చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా చూస్తే, మానవ హక్కుల కార్యకర్తలకు అమెరికా కూడా ప్రాణాంతక ప్రాంతంగా గుర్తించబడినట్టు ఆమ్నెస్టీ నివేదిక పేర్కొంది. కొలంబియాలో 2017 మొదటి అర్ధభాగంలో 51 మంది మానవ హక్కుల కార్యకర్తలు హత్యకు గురయ్యారు. బ్రెజిల్‌లో 2016 లో 66 మంది మరణించినట్టు తెలిపింది. 2016లో ప్రపంచవ్యాప్తంగా 281 మంది మానవ హక్కుల కార్మికులు హత్యకు గురయ్యారు. 2015లో 156, 2014లో 136 మంది హత్యకు చేయబడినట్టు తెలిపింది. 2016లో ప్రపంచవ్యాప్తంగా 48 మంది జర్నలిస్టులు హత్యకు గురైనట్టు ఆమ్నెస్టీ నివేదిక పేర్కొంది.

కార్మిక డిమాండ్లపై చర్చలు కొనసాగించాలి

- ప్రీ బడ్జెట్ సమావేశంలో సిఐటియు డిమాండ్
- కార్మిక సంఘాలతో ఆర్థిక మంత్రి భేటీ

ఇండియా న్యూస్ నెట్‌వర్క్ - న్యూఢిల్లీ

దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలు లేవనెత్తిన డిమాండ్లపై చర్చలను కొనసాగించి, వాటిని పరిష్కరించాలని సిఐటియు డిమాండ్ చేసింది. దేశంలోని కార్మిక సంఘాల ప్రతినిధులతో మంగళవారం ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రీ బడ్జెట్ - 2018 చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల ప్రతినిధులు రానున్న 2018-19 బడ్జెట్ రూపకల్పనలో కేంద్రీకరించాల్సిన అంశాలతో పాటు తమ అభిప్రాయాలను సంయుక్తంగా ఆర్థిక మంత్రికి లిఖిత పూర్వకంగా సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో సిఐటియు జాతీయ అధ్యక్షులు హేమలత మాట్లడుతూ కార్మికుల డిమాండ్లపై 2015లో ఆర్థిక మంత్రి అధ్యక్షతన మంత్రుల బృందం ఏర్పాటై చర్చలు జరిపిందనీ, ఆ చర్చలను కొనసాగించి వెంటనే పరిష్కరించాలని కోరారు. గత బడ్జెట్ల సమావేశాలకు ముందు ప్రీ బడ్జెట్ సమావేశాల్లో తాము చేసిన ప్రతిపాదనలను అమల్జేయకపోవడంపై కూడా కార్మిక సంఘాల నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సారైనా తమ సూచనలను, ప్రతిపాదనలను వచ్చే బడ్జెట్‌లో అమల్జేయాలని కోరారు. ఆర్థిక మంత్రికి సమర్పించిన వినతి పత్రంపై సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్ఎమ్ఎస్, ఎఐయుటియుసి, టియుసిసి, ఎల్‌పిఎఫ్, ఎస్ఇడబ్ల్యుఎ, ఎఐసిసిటియు, యుటియుసి తదితర కార్మిక సంఘాలకు చెందిన ప్రతినిధులు సంతకాలు చేశారు.



కార్మిక సంఘాల నాయకులతో భేటీ అయిన అరుణ్‌జైట్లీ

కార్మిక సంఘాల ప్రతిపాదనలు..సూచనలు

- కార్పొరేట్ల ప్రయోజనం కోసం 'సులువైన వాణిజ్యం' అనే భావనను మెరుగుపరచడంపై దృష్టి పెట్టడానికి బదులు "అంతర్జాతీయ ఆకలి సూచి"లో భారత్ స్థానాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేయాలి.
- లింగ సమానత్వాన్ని పెంపొందించాలి. బడ్జెట్‌లో సామాజిక రంగానికి జరిపే కేటాయింపులను పెంచడం ద్వారా ఇది సాధ్యమవుతుంది.
- సామాజిక రంగంలో పేదలకు, ప్రత్యేకించి మహిళలకు, పిల్లలకు సేవలందించే ఆరోగ్యం, విద్య, ఐసిడిఎస్, జాతీయ ఆరోగ్య మిషన్, మధ్యాహ్న భోజన పథకం తదితర పథకాలకు కేటాయింపులు పెంచాలి.
- స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం, వారికి కనీస వేతనాలు చెల్లించడం వంటి అంశాలపై అంతర్జాతీయ న్యాయ కమిషన్ (ఐఎల్‌సి) సిఫార్సులను అమలు చేయాలి.
- పన్నులు ఎగ్గొట్టే కార్పొరేట్లు, బడా వ్యాపారస్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ఉద్యోగాల కల్పన, మౌలిక సౌకర్యాలపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడంపై దృష్టి సారించాలి.
- రైల్వేలతో సహా వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను తాజాగా నియామకాలు జరిపి భర్తీ చేయాలి. చెల్లించగల సామర్థ్యమున్న ధనికులపై పన్ను విధించడం ద్వారా అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలి.
- 2015 ఆగస్టులో దేశంలోని కార్మికులు సమర్పించిన 12 డిమాండ్లతో కూడిన వినతి పత్రంపై పూర్తి కాకుండా ఆగిపోయిన చర్చలను కొనసాగించేందుకు మంత్రుల బృందంతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, సమస్యల పరిష్కరించాలి. తాము సూచించిన ప్రతిపాదనలను, డిమాండ్లను పరిగణలోకి తీసుకొని ఆ మేరకు 2018-19 బడ్జెట్‌లో కేటాయింపులు జరపాలి.

రాహుల్ ఎన్నిక లాంఛనమే

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా రాహుల్ గాంధీ ఎన్నికయ్యే లాంఛనమే కానుంది. పార్టీ అధ్యక్ష పదవికి వివిధ రాష్ట్రాల నుంచి 89 నామినేషన్లు వచ్చాయని, అయితే అవన్నీ కూడా రాహుల్ గాంధీ పేరునే ప్రతిపాదించాయనీ కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల అథారిటీ చైర్మన్ ఎం.రామచంద్రన్ మంగళవారం నామినేషన్ల పరిశీలన అనంతరం ప్రకటించారు.

విశాల్ నామినేషన్ తిరస్కృతి, ఆమోదం

మొదటి పేజీ తరువాయి

తెలిపింది. దీనిపై విశాల్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం "సుదీర్ఘ పోరాటం తరువాత ఆర్‌కె నగర్‌కు నా నామినేషన్ ఆమోదం పొందింది. సత్యమే జయించింది!" అంటూ ట్వీట్ చేశారు.

అంతకుముందు విశాల్ దాఖలు చేసిన నామినేషన్‌ను ఎన్నికల కమిషన్ అధికారులు తిరస్కరించారు. విశాల్ సమర్పించిన నామినేషన్ పత్రాలలోని సంతకాలలో వ్యత్యాసాలున్నాయని పేర్కొంటూ ఆయన నామినేషన్‌ను ఎన్ని కల కమిషన్ అధికారులు తిరస్కరించారు. విశాల్ సమర్పించిన నామినేషన్ పత్రాలలో అనేక అవకతవకలున్నాయని, ఆయన నామినేషన్‌ను తిరస్కరిం చాలని ఎఐఎడిఎంకె, డిఎంకెలతో సహా పలు రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి.

విశాల్ ధర్నా

తన నామినేషన్‌ను తిరస్కరించటంపై నిరసన వ్యక్తం చేస్తూ నటుడు విశాల్ ఆర్‌కెనగర్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అయితే పోలీసులు ఆయన్ను అడ్డుకోవటంతో అక్కడి నుండి వెళ్లిపోయారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై తాను కోర్టును ఆశ్రయించనున్నట్లు చెప్పారు. ఈ స్థానానికి అధికార అన్నాడిఎంకెతో పాటు డిఎంకె, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులుపోటీ పడుతున్నారు.

దీపా నామినేషన్ తిరస్కృతి

జయలలిత బంధువు దీపా జయకుమార్ నామినేషన్‌ను సైతం తిరస్కరిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దీపా జయకుమార్ తన నామినేషన్‌తోపాటు దాఖలుచేసిన అఫిడవిట్‌లోని పలు కాలమ్స్‌ను పూర్తిగా నింపకపోవటంతో ఆమె నామినేషన్‌ను తిరస్కరించామని వివరించారు.

బాబ్రీ విధ్వంసానికి పాతికేళ్లు

మొదటి పేజీ తరువాయి

ప్రజానీకంపై దుష్ప్రచారం సాగించాయి. వీటి కొనసాగింపుగా బిజెపి అగ్రనేత ఎల్‌కె అద్వాని అయోధ్యకు రథయాత్ర చేపట్టి దేశ వ్యాప్తంగా విద్వేష విషాన్ని చిమ్మారు. యాత్రలో భాగంగా రామమందిర నిర్మాణానికి శిలలను సేకరించారు. అనేకప్రాంతాల్లో దగ్గరుండి శిలాన్యాసాలను చేయించారు. లక్షలాది మందిని అయోధ్యకు తరలిరమ్మని పిలుపునిచ్చారు. ఇంత జరుగుతున్నా పివి నరసింహారావు నేతృత్వంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషించింది. కళ్యాణ్‌సింగ్ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వానికే శాంతిభద్రతల విషయాన్ని వదిలివేసింది. ఫలితం... పలుగు, పారలతో సహా అన్ని ముందస్తు ఏర్పాట్లతో అక్కడకు చేరిన కొందరు కరసేవకులు నాలుగు వందల సంవత్సరాల చరిత్ర గల బాబ్రీ గుమ్మటాల పైకి ఎక్కి వాటిని విధ్వంసం చేసిన దృశ్యాలను దేశం చూడాల్సివచ్చింది. ఈ సంఘటనకు కొన్ని నిమిషాల ముందు బిజెపి అగ్రనేతలు అక్కడ గుమికూడిన వారిని రెచ్చగొడుతూ ప్రసంగాలు చేశారు. విధ్వంసం తరువాత కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన లిబర్‌హాన్ కమిషన్ ఈ దారుణానికి వాజ్‌పేయి, ఎల్‌కె అద్వాని, ఉమాభారతి, మురళీమనోహర్ జోషి వంటి బిజెపి అగ్రనేతలను కారకులుగా పేర్కొంటూ 2009లో నివేదిక సమర్పించింది.

'అయోధ్య'పై తదుపరి విచారణ ఫిబ్రవరి 8కి వాయిదా

అయోధ్యలో రామజన్మభూమి - బాబ్రీ మసీదు వివాదంపై సుప్రీం కోర్టులో మంగళవారం తుది వాదనలు ప్రారంభమయ్యాయి. అయోధ్యలోని 2.77 ఎకరాల వివాదాస్పద స్థలాన్ని మూడు భాగాలుగా విడగొడుతూ 2010లో అలహాబాద్ హైకోర్టు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రామ్ లాలా, సున్నీ వక్ఫ్ బోర్డు, నిరోహి అఖాలకు ఒక్కో భాగాన్ని కేటాయిస్తూ తీర్పు వెలువరించింది. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 13 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, న్యాయమూర్తులు అశోక్ భూషణ్, అబ్దుల్ నజీర్‌లతో కూడిన ధర్మాసనం తుది విచారణను చేపట్టింది. కాగా.. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సున్నీ వక్ఫ్ బోర్డు తరపున కపిల్ సిబల్, రాజీవ్ ధావన్, దుశ్యాంత్ దవే, షియా వక్ఫ్ బోర్డు తరపున ఎం డింగ్రా, రామజన్మభూమి న్యాస్ తరపున హరీశ్ సాల్వే వాదనలు వినిపించారు. కేసులో మరిన్ని వాదనలు వినాలని నిర్ణయించిన ధర్మాసనం తదుపరి విచారణను వచ్చే ఏడాది ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది.

మోసం చేశారనడానికి ఆధారాల్లేవ్

- వెంటపడకపోతే 80 శాతం బకాయిలు చెల్లించేవారు
- కోర్టులో మాల్యా తరపు న్యాయవాది



లండన్: భారతీయ బ్యాంకులను విజయ్ మాల్యా తప్పుదోవ పట్టించారంటూ భారత్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని ఆయన తరపు న్యాయవాది వాదించారు. మాల్యా అది చేశాడు, ఇది చేశాడంటూ కథలు చెప్పడం తప్ప నిజమైన సాక్ష్యాలను భారత ప్రభుత్వం చూపించలేకపోతోందన్నారు. బ్యాంకులు, అధికారులు వెంటపడి వేధించకుండా వుండి వుంటే ఈ పాటికే 80 శాతం రుణాల్ని మాల్యా చెల్లించేసేవాడన్నారు. ఎస్‌బిఐ సహా పలు జాతీయ బ్యాంకులకు రూ. 9 వేల కోట్లకుపైగా ఎగవేసిన మాల్యా లండన్‌లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. ఆయన్ని వెనక్కి తెప్పించేందుకు భారత్ వేసిన పిటిషన్‌పై వెస్ట్‌మినిస్టర్ మెజిస్ట్రేట్ కోర్టు మంగళవారం మధ్యాహ్నం విచారణ ప్రారంభించింది. మాల్యా కూడా ఈ విచారణకు హాజరయ్యారు. ఆయన తరపు న్యాయవాది క్లేర్ మాంట్‌గొమరీ తొలుత వాదనలు వినిపించారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్‌ను నష్టాల నుంచి గట్టెక్కించేందుకు తనకు చెందిన ఇతర సంస్థల నుంచి నిధులను ఎయిర్‌లైన్స్ ఖాతాలోకి మళ్లించారని చెప్పారు. ఉద్దేశపూర్వకంగానే ఐడిబిఐ బ్యాంకు నుంచి రుణం తీసుకుని ఎగవేతకు పాల్పడ్డారనడానికి నమ్మకం కలిగించే కారణాలు చెప్పగలరా? అని ప్రశ్నించారు. ఏప్రిల్, 2008లో కింగ్‌ఫిషర్ సంస్థ బ్రాండ్ విలువను రూ.3400 కోట్లు అని గ్రాంట్ థారంటన్ అనే రేటింగ్ సంస్థ ప్రకటించడం వెనుక కుట్ర ఉందంటూ భారత ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాస్తవ విలువను దాచేసి...రుణాలు పొందేందుకే విలువను అమాంతం పెంచినట్లు పేర్కొన్నారు. అయితే ఈ వాదనను సమర్థించే అంశాలేవీ లేవని మాల్యా తరపు న్యాయవాది తోసిపుచ్చారు. బ్యాంకుల వద్ద ఇదివరకే కంపెనీకి సంబంధించిన పూర్తి సమాచారం వుందని చెప్పారు. మరోవైపు కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ నష్టాలకు సంబంధించి మాల్యా తరపున వాంగ్మూలం ఇచ్చేందుకు ఏవియేషన్ నిపుణుడు హంఫరీ కూడా కోర్టుకు హాజరయ్యారు.

శరద్‌యాదవ్‌పై అనర్హత వేటు దురదృష్టకరం

- సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి

ఇండియా న్యూస్‌నెట్‌వర్క్ - న్యూఢిల్లీ

రాజ్యసభ సీనియర్ సభ్యులు శరద్‌యాదవ్, అన్వర్ ఆలీపై డిప్యూటీ ఛైర్మన్ అనర్హత వేటు వేయటం దురదృష్టకరమని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. 1985 నాటి 52వ రాజ్యాంగ సవరణ (పార్టీ ఫిరాయింపుల నిరోధక) చట్ట నిబంధనల మేరకు వీరిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ అందిన ఫిర్యాదు మేరకు ఛైర్మన్ ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే పెద్దల సభలో సభా నిర్వహణకు సంబంధించిన నిబంధనలు ఏ విషయంలోనూ ఛైర్మన్ అధికారాన్ని ప్రశ్నించేందుకు వీలు లేని విధంగా రూపొందించారని, కానీ ఇందులోని ఏడవ నిబంధన ప్రకారం రాజ్యసభ



సభ్యుల (పార్టీ ఫిరాయింపుపై అనర్హత) నిబంధనలు, ఈ అంశంపై ఛైర్మన్‌కు అందిన ఫిర్యాదుల పరిష్కారానికి నిర్దిష్ట విధానాన్ని నిర్వచించాయని గుర్తు చేశారు. ఇందులోని సబ్‌క్లాజ్-4 ప్రకారం 'సభ్యుల ఫిరాయింపుపై అందిన ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం సబ్‌రూల్ (3) ప్రకారం సంబంధిత సభ్యుల నుండి నిర్దిష్ట గడువులోగా వివరణ కోరవచ్చని, వారి వివరణపై ఛైర్మన్ సంతృప్తి చెందకపోతే, ఆ ఫిర్యాదును ప్రాథమిక విచారణ నిమిత్తం సభా హక్కుల సంఘానికి నివేదించాల్సి వుంటుందని, సభా సంఘం దీనిపై ఆయనకు నివేదిక అందచేస్తుంద'ని ఏచూరి వివరించారు. దాదాపు దశాబ్దకాలానికి పైగా రాజ్యసభ సభా హక్కుల సంఘం సభ్యుడిగా వ్యవహరించిన ప్రస్తుత ఛైర్మన్‌కు తనకు అందిన ఫిర్యాదులను సభా హక్కుల సంఘానికి నివేదించి, దాని నివేదికపై తన నిర్ణయాధికారాన్ని ఉపయోగించుకోవాలన్న విషయం తెలియదని తాను భావించటం లేదని ఏచూరి తన లేఖలో పేర్కొన్నారు. దేశంలోని అత్యంత సీనియర్ రాజకీయ వేత్తల్లో ఒకరైన శరద్ యాదవ్ పార్లమెంట్ ఉభయసభల్లో 11 సార్లు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారని వివరించారు. ఆయన సీనియార్టీని దృష్టిలో వుంచుకుని, తనపై అందిన ఫిర్యాదు విషయంలో శరద్‌యాదవ్ ఇచ్చిన వివరణను అధ్యయనం చేసి నిర్ణయాన్ని పున్నపరిశీలించాలని తాను ఛైర్మన్‌ను కోరుతున్నట్లు ఏచూరి తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఒక్క పనస చెట్టు పది లక్షల ఆదాయం



బెంగళూరు : ఎర్రని తొనలు..అహ్లాదకరమైన రుచి..విలువైన ఔషధ గుణాలతో కర్నాటకలో ఓ పనస చెట్టు విశేషంగా ఆకట్టుకుంటోంది. తుమకూరు జిల్లాలోని చేలూరు గ్రామంలో ఎస్ఎస్ పరమేష్ అనే రైతు అరుదైన జన్యు వైవిధ్య లక్షణాలున్న పనస చెట్టును పరిరక్షిస్తున్నారు. 35 ఏళ్ల క్రింత తన తండ్రి ఎస్‌కె సిద్ధప్ప నాటిన ఈ పనస చెట్టు విశేష లక్షణాలు కలిగియుండటంతో భారత ఉద్యానవన పరిశోధక సంస్థ (ఐఐహెచ్ఆర్) ప్రత్యేక ఒప్పందం చేసుకుంది. తన తండ్రికి గుర్తుగా ఈ చెట్టుకు 'సిద్దూ' అని పేరు పెట్టుకున్న పరమేష్ ఐఐహెచ్ఆర్ ఒప్పందం ద్వారా దాదాపు రూ.10 లక్షల వరకు ఆదాయాన్ని ఆర్జించనున్నారు. ఒప్పందం ప్రకారం ఈ చెట్టు విత్తనాలను ఐఐహెచ్ఆర్ విక్రయిస్తుంది. అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తంలో 75 శాతం మొత్తాన్ని రైతుకు అందజేస్తారు. ఇప్పటికే 10 వేల ఆర్డర్లు వచ్చాయని, రెండు నెలల్లో విక్రయాలు ప్రారంభిస్తామని ఐఐహెచ్ఆర్ డైరెక్టర్ ఎంఆర్ దినేష్ తెలిపారు. ఈ 10 వేల ఆర్డర్లతో పరమేష్‌కు రూ.10 లక్షల ఆదాయంతో లభించనుందని దినేష్ చెప్పారు. సాధారణ పనస 10 నుంచి 20 కిలోల బరువుంటే 'సిద్దూ' పనస బరువు మాత్రం కేవలం 2.44 కిలోలే ఉంటుంది.

ప్రత్యేకం

రుణాల ఎగవేతలో కార్పొరేట్లే ఘనం

- ఏటేటా పెరుగుతున్న మొండి బకాయిలు
- బ్యాలెన్స్ షీట్ల నుంచి తొలగిస్తున్న బ్యాంకర్లు
- ఈ ఏడాది ఆరు నెలల్లోనే రూ.55 వేల కోట్ల రైటాఫ్
- పదేళ్లలో రూ.3.60 లక్షల కోట్ల తొలగింపు



రైట్ ఆఫ్ రుణాలు(రూ.కోట్లలో)

సంవత్సరం	మొత్తం
2007-08	8,019
2008-09	7,461
2009-10	11,185
2010-11	17,794
2011-12	15,551
2012-13	27,231
2013-14	34,409
2014-15	49,018
2015-16	57,585
2016-17	77,123
2016-17	55,356
మొత్తం	**3,60,912**

(నోట్: 16-17 ఆరు నెలలకు)

న్యూఢిల్లీ : ఈ ఏడాది ఆరు నెలల్లోనే ప్రభుత్వరంగ బ్యాంకులు రైట్ ఆఫ్ చేసిన రుణాలు రూ.55,356 కోట్లకు చేరుకున్నట్లు క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఆఫ్ ఇండియా(ఇక్రా) తెలిపింది. 2017-18 ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి ఇవి రూ.లక్ష కోట్లకు చేరుకోనున్నట్లు అంచనా. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో రూ.25,573 కోట్లు, జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.29,783 కోట్లు రైట్ ఆఫ్ అయ్యాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రైట్ ఆఫ్ అయిన రుణాల విలువ రూ.35,985 కోట్లు. అంటే గతేడాది ఆరు నెలలతో పోలిస్తే ఇది 54 శాతం అధికం. రుణాలను రైట్ ఆఫ్ చేయడమంటే బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్ల నుంచి వాటిని తొలగించడం. మొండి బకాయిలు లేదా నిరర్థక ఆస్తులు(ఎన్‌పిఏ)గా పేరుకుపోయిన రుణాల నుంచి ఇక తిరిగి రాబట్టుకోవడం వీలు కాదని భావించినవాటిని బ్యాంకులు రైట్ ఆఫ్ చేస్తాయి. కార్పొరేట్ సంస్థలు రుణాలను ఎగవేయడం అధికం కావడంతో ఏటేటా మొండి బకాయిల జాబితా నుంచి బ్యాంకులు వాటిని తొలగించుకుంటూ వస్తు న్నాయి. బ్యాలెన్స్ షీట్లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయ డంలో భాగంగా బ్యాంకులు ఈ విధానాన్ని అనుసరి స్తున్నాయి. 2007 నుంచి ఇప్పటివరకూ రైట్ ఆఫ్ చేసిన రుణాల విలువ రూ.3 లక్షల 60 వేల కోట్లు. ఇక్రాతోపాటు ఆర్‌బీఐ నుంచి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తీసుకున్న సమాచారం మేరకు ప్రభుత్వరంగ బ్యాంకులు రైట్ ఆఫ్ చేసిన(బ్యాలెన్స్ షీట్ల నుంచి తొలగించిన) రుణాలు ఈ విధంగా ఉన్నాయి..

ప్రభుత్వరంగ బ్యాంకులకు రీ క్యాపిటలైజేషన్‌లో భాగంగా రూ.2.11 లక్షల కోట్ల మూల ధనాన్ని సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది అక్టోబర్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. తిరిగి కొత్త రుణాలు మంజూరు చేయడానికి పీఎస్‌బీలకు వీలు కల్పించేందుకే పునర్‌ధనీకరణకు సంకల్పించినట్లు కేంద్రం తెలిపింది. అయితే, ఉద్దేశపూర్వకంగానే రుణాల ఎగవేతకు పాల్పడుతున్న కార్పొరేట్ సంస్థలకు ముకుతాడు వేయకుండా కేంద్రం సాచి వేత ధోరణి అవలంభిం చడాన్ని ఆర్థిక నిపుణులు జీర్ణించుకోలేకపోతున్నారు. మరోసారి కార్పొరేట్ కంపెనీలకు పెద్ద మొత్తాల్లో రుణాలు మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఈ ఉద్దీపనను ఉద్దేశించిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సంక్షిప్తం

భూమి అధికార్ ఆందోళన్ అభినందనలు

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గట్టిగా దెబ్బ తీసినందుకు ప్రజలకు ముఖ్యంగా రైతాంగం, గ్రామీణ కార్మికులు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీలకు భూమి అధికార్ ఆందోళన్ (బిఎఎ) అభినందనలు తెలియచేసింది. గ్రామీణ ప్రాంత పట్టణాల్లోని మున్సిపాల్టీల్లో మెజారిటీ సీట్లలో బిజెపి పరాజయం పాలైంది. అంటే గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగం, కార్మికులు బిజెపికి, మోడీకి, ఆదిత్యనాథ్ ప్రభుత్వాల పట్ల వ్యతిరేకతతో వున్నారని తెలుస్తోందని బిఎఎ పేర్కొంది.

'అమరనాథ్'లో దాడి చేసిన ఉగ్రవాదులు హతం

జమ్మూ : జమ్మూ కాశ్మీర్‌లో ఈ ఏడాది జులై 10న అమరనాథ్ యాత్రికులపై దాడికి పాల్పడిన ముగ్గురు లష్కరే తొయిబా ఉగ్రవాదులు మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వీరిలో ఇద్దరు పాక్ జాతీయులు. కాగా ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి పారిపోయిన మరో ఉగ్రవాదిని అనంతనాగ్ జిల్లాలోని ఒక మెటర్నిటీ ఆసుపత్రి వద్ద అరెస్టు చేశామన్నారు

బ్రెగ్జిట్‌పై 15 నాటికి పురోగతి

బ్రస్సెల్స్ : బ్రెగ్జిట్ చర్చల పురోగతి విషయంలో బ్రిటన్ ప్రధాని థెరిస్సా మేకు స్వల్ప ఊరట లభించింది. ఇయు, బ్రిటన్ మధ్య ఉమ్మడి అంశాలపై సోమవారం జరిగిన చర్చల్లో పూర్తి స్థాయిలో ఒప్పందం కుదుర్చుకోవడం సాధ్యం కాలేదు. అయినా కూడా ఈ నెల 15 నాటికి తగిన పురోగతి సాధిస్తామని యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షులు జేన్ క్లాడ్ జుంకర్ పేర్కొన్నారు. 'ఇదేమీ వైఫల్యం కాదని, ఇదొక ప్రారంభం మాత్రమే'నని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వారం చివరి వరకు తమ చర్చలు కొనసాగుతాయని అంటూ ఇయు గడువును పొడిగించారు. జుంకర్ వెలిబుచ్చిన ఆశాభావాన్నే థెరిస్సా కూడా పునరుద్ఘాటించారు.

ఘన నివాళి

ఫైడల్ కాస్ట్రో స్మారకం వద్ద నివాళులు అర్పిస్తున్న రావుల్ కాస్ట్రో



ఫైడల్ కాస్ట్రోకు రావుల్ ఘన నివాళి

శాంటియాగో డీ క్యూబా/హవానా : క్యూబా విప్లవ యోధుడు ఫైడల్ కాస్ట్రో ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఇక్కడి శాంటా ఇఫిగెనా శ్మశాన వాటికలోని కాస్ట్రో సమాధి వద్ద జరిగిన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు రావుల్ కాస్ట్రో తమ ప్రియతమ నేతకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. క్యూబా జాతీయ యోధుడు జోస్ మార్టి, మాతృభూమి జాతిపిత కార్లోస్ మాన్యుయల్ డీ సెస్పేడ్స్, క్యూబన్లు తమ మాతృదేవతగా భావించే మారియానా గ్రజాల్స్ సమాధుల వద్ద శ్వేత గులాబీలతో పుష్పాంజలి సమర్పించారు. నివాళులర్పించే కార్యక్రమంలో రావుల్ కాస్ట్రోతో పాటు మొదటి ఉపాధ్యక్షుడు మిగ్వెల్ డియాజ్ కేనెల్, క్యూబా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ రెండవ కార్యదర్శి జోస్ రామన్ మకడో వెంటురా తదితర నేతలు పాల్గొన్నారు. గతేడాది నవంబరు 25న ఫైడల్ కాస్ట్రో కన్నుమూసిన సంగతి తెలిసిందే. అయితే ఆయన అస్తికలను సమాధి చేసిన రోజు కూడా క్యూబాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శృంటియాగో నగరంలోని హెరెడియా థియటర్ వద్ద పలువురు కళాకారులు తమ నేతకు ఘనంగా నివాళి అర్పించారు. క్యూబా ఉన్నత అంతర్జాతీయ సంబంధాల సంస్థ (ఐఎస్ఆర్ఐ)కి చెందిన ప్రొఫెసర్లు, విద్యార్థులు పొలిటికల్ ఇంటర్నేషనల్ పత్రిక ప్రత్యేక సంచికను ఫైడల్ కాస్ట్రోకు అంకితమిచ్చారు. ఈ సందర్భంగా హవానా చారిత్రక కార్యాలయం డైరెక్టర్ ఇసెబియో లీల్ మాట్లాడుతూ ఫైడల్‌తో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఫైడల్ ఉదారత, దాతృత్వం, విజ్ఞాన సముపార్జన పట్ల ఆకాంక్ష, ఆయన చర్యలు, వ్యాఖ్యలు ఇలా పలు అంశాలను వారితో పంచుకున్నారు.

యూరో గ్రూపు అధ్యక్షునిగా పోర్చుగల్ ఆర్థిక మంత్రి

బ్రస్సెల్స్ : యూరో గ్రూపు అధ్యక్షులుగా పోర్చుగీస్ ఆర్థిక మంత్రి మారియో సెంటెనో సోమవారం ఎన్నికయ్యారు. వచ్చే ఏడాది జనవరి 13న బాధ్యతలను స్వీకరించనున్నారు. రెండున్నరేళ్ల పాటు ఆయన పదవిలో కొనసాగుతారు. ఈ పదవిని నిర్వహించ బోతున్న మొట్టమొదటి దక్షిణ యూరోజోన్ దేశ మంత్రి ఆయనే కావడం విశేషం. బాధ్యతలు చేపట్టిన అనంతరం సెంటెనో అధ్యక్షతన వచ్చే జనవరి 22న మొదటి యూరో గ్రూపు సమావేశం జరగనుంది.

కతార్ సంక్షోభంపై గల్ఫ్ దేశాల కీలక భేటీ

కువైట్ : కతార్‌తో నాలుగు గల్ఫ్ దేశాలకు ఏర్పడిన వివాద పరిష్కారంపై కీలక భేటీ కోసం గల్ఫ్ దేశాలు సిద్ధమవుతున్నాయి. ఈ వివాదాన్ని పరిష్కరించటానికి కువైట్ అమీర్ షేక్ సబా అల్ అహ్మద్ అల్ సబా గతం చేసిన ప్రయత్నాలు విఫలమైన విషయం తెలిసిందే. దీనితో ఈ వివాదాన్ని ఒక కొలిక్కి తేవాలన్న పట్టుదలతో వున్న కువైట్ ఇతర గల్ఫ్ దేశాలతో భేటీకి ఏర్పాట్లు పూర్తి చేసింది. గల్ఫ్ సహకార మండలి (జిసిసి) వార్షిక శిఖరాగ్ర భేటీకి హాజరయ్యేందుకు ఇతర దేశాలను హామీ పొందినట్లు తెలుస్తోంది. కతార్‌ను ఆరు గల్ఫ్ దేశాలు ఇప్పటికీ వెలివేస్తున్న నేపథ్యంలో మంగళవారం ఇక్కడ ప్రారంభమైన జిసిసి శిఖరాగ్ర సదస్సు కీలకంగా మారింది. వాస్తవానికి జిసిసి సభ్యదేశాలు అసాధారణ రీతిలో పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్న ప్రస్తుత సమయంలో ఈ సదస్సులో ఆయా దేశాలు ఒకే వేదికపైకి రావటం అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది.

యెమెన్ అధ్యక్షుడు అబ్దుల్లా సలేహ్ హత్య

- సనాలో తిరుగుబాటుదారుల పైచేయి
- నిత్య ఘర్షణలతో విలవిల్లాడుతున్న ప్రజలు
- వారంలో 230 మంది మృతి



సనా (యెమెన్): యెమెన్‌లో అంతర్యుద్ధం తీవ్రతరమైంది. హౌతీ తిరుగుబాటుదారులు దేశ మాజీ అధ్యక్షుడైన అలీ అబ్దుల్లా సలేహ్‌ను కాల్చి చంపేశారు. తలకు బుల్లెట్ గాయంతో వున్న సలేహ్ మృతదేహాన్ని ఒక ట్రక్‌లో పడేసి తీసుకెళ్లే దృశ్యాలతో ఉన్న వీడియోను తిరుగుబాటుదారులు విడుదల చేశారు. సలేహ్‌ను చంపివేసినట్లు హౌతీ రెబల్స్ చేసిన ప్రకటనను యెమెన్ ప్రభుత్వ అధికారులు, సలేహ్ సన్నిహితులు ధృవీకరించారు. అయితే సలేహ్ హత్యకు దారి తీసిన పరిస్థితులపై ఇంకా స్పష్టత రాలేదు. మంగళ వారం పొద్దుపోయాక ఆయన అంత్యక్రియలు నిర్వహించేవీలు న్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలు వడ్డాయి. తన తండ్రిని బలిగొన్న సాయుధ హౌతీ తిరుగుబాటుదారులపై ప్రతీకారం తీర్చుకోవాలని సలాహ్ కుమారుడు పిలుపు నిచ్చినట్లు సౌదీకి చెందిన ఓ టివి సంస్థ పేర్కొంది. ఈ నేపథ్యంలో యెమెన్‌లో సంక్షో భం మరిం తగా ముదిరింది. దాదాపు వారం పాటు వీధి ఘర్షణలతో వణికి పోయిన రాజధాని సనాలో 230 మంది పౌరులు మృతి చెందినట్లు రెడ్ క్రాస్ సంస్థ పేర్కొంది. మం గళవారం ఒక్క రోజే సనాలో 25కు పైగా వైమానిక దాడులు జరిగినట్లు తెలిపింది.

సలేహ్ దుర్మరణంతో ప్రస్తుతం కొనసాగుతున్న అంతర్యుద్ధంలో రానున్న రోజుల్లో రెబల్స్‌దే పైచేయి అవుతుందని, సౌదీ మద్దతుతో కొనసాగుతున్న ప్రవాస ప్రభుత్వం యెమెన్‌లో అధికారంపై ఆశలు వదులుకోవాల్సిందేనని విశ్లేషకులు చెబు తున్నారు. సలేహ్ దుర్మరణంతో ఆయన సేనలు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవు తుండటంతో సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ కూటమి యెమెన్ యుద్ధాన్ని తన ప్రయోజ నాలకు ఉపయోగించుకునే అవకాశాలు లేక పోలేదని, అయితే దీనిపై మరికొంత స్పష్టత రావాల్సి వుందని వారు అంటున్నారు.

2012లో హౌతీ రెబల్స్ దెబ్బకు అధికారం నుండి తప్పుకునే వరకూ దాదాపు మూడు దశాబ్దాల పాటు యెమెన్‌ను పరిపాలించిన సలేహ్ జీవితం విషాదాంతం కావటం విశేషం. 2012లో గద్దె దిగిన తరువాత తిరిగి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ఆయన హౌతీ రెబల్స్‌తో జతకట్టేందుకు ప్రయత్నించారు. ఈ ప్రయత్నాలు బెడిసి కొట్టటంతో యెమెన్ గత మూడేళ్లుగా అంతర్యుద్ధంలో కొట్టుమిట్టాడుతోంది. సనా నుండి తన స్వస్థలం సనాన్ వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో సలేహ్‌ను చంపివేసినట్లు హౌతీ నేతలు చెబుతు న్నారు. సోమవారం సాయంత్రం సలేహ్ హత్య జరి గిన కొద్దిసేపటికే ఆయన సేనలు ఆయుధా లను వదిలి వెనుదిరిగాయని కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దీనితో హౌతీ రెబల్స్ పురోగమించి సలేహ్ ఇంటిని చుట్టుముట్టి ఆయన కుటుంబ సభ్యులను నిర్భంధంలోకి తీసుకున్నట్లు వారు వివరించారు. సలేహ్ అంతం సంకీర్ణ కూటమి సేనలకు చీకటి రోజని హౌతీ అగ్రనేత అబ్దుల్ మాలిక్ అల్ హౌతీ వ్యాఖ్యానించారు.

హౌతీ అనే పేరు ఎలా వచ్చింది?

అలీ అబ్దుల్లా సలేహ్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన దళాలకు ఉత్తర ప్రాంతానికి చెందిన ఆదివాసీ నేత అబ్దుల్ మాలిక్ అల్ హౌతీ నేతృత్వం వహించటంతో వారికి హౌతీలన్న పేరు స్థిరపడింది.

హౌతీలు కోరుకుంటున్నదేమిటి?

ఆధునిక హౌతీ తిరుగుబాటు ఉద్యమ నేత బద్రుద్దీన్ హౌతీని 2004లో సలేహ్ ప్రభుత్వ దళాలు కాల్చిచంపాయి. అప్పట్లో సలేహ్ యెమెన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. సలేహ్ గద్దె దిగాలని ఇమాండ్ చేస్తూ ఇతర యెమెనీలో కలిసి 2011లో జరిగిన తిరుగుబాటులో హౌతీలు కూడా భాగస్వాములయ్యారు. కాగా సలేహ్ ప్రభుత్వాన్ని రక్షించి తిరుగుబాటుకు తెరదించేందుకు గల్ఫ్ సహకార మండలి (జిసిసి) ప్రయత్నాలు చేసినప్పటికీ 2012లో ఆయన గద్దె దిగక తప్పలేదు. 2014లో సలేహ్‌తో చేతులు కలిపిన హౌతీలు రాజధాని సనా నగరాన్ని స్వాధీనం చేసుకున్నారు. కొత్త రాజ్యాంగం అమలులో చేయటం ద్వారా ప్రభుత్వంలో తమకు సింహభాగం కావాలని వారు డిమాండ్ చేశారు. దేశాన్ని ఆరు రాష్ట్రాలుగా విభజించాలన్న ప్రతిపాదనను వారు తీవ్రంగా వ్యతిరేకించారు.

జైదిజం అంటే ఏమిటి?

హౌతీలు అనుసరిస్తున్న మత విశ్వాసాన్ని జైదిజం అంటారు. యెమెన్‌లో దాదాపు 35 శాతం మంది ప్రజలు అనుసరిస్తున్న జైదిజం ఇస్లాంలో ఒక తెగ. సున్నీ ఇస్లామ్‌కు దగ్గరగా వుండే షియా తెగ అయినప్పటికీ ఇరాన్‌లో వుండే షియాలకు ఈ తెగకు అసలు పోలికలే వుండవు. జైదీలందరూ హౌతీల తిరుగుబాటును సమర్థించటం లేదు. యెమెన్ అంతర్యుద్ధం మత సంబంధ మైనది కానప్పటికీ, అన్ని వర్గాలు దైవం తమవైపే వున్నా డని చెబుతుండటం విశేషం. ఇస్లామిక్ చరిత్రకు పూర్వం యెమెన్ పర్షియన్ సామ్రాజ్యంలో భాగంగా వుండేది.

ఇప్పుడు యెమెన్ ఎలా వుంది?

అరబ్ ప్రపంచంలోని నిరుపేద దేశం యెమెన్. ఇక్కడి 2.7 కోట్ల మంది ప్రజలు ఈ ప్రాంతంలోనే అతి తక్కువ స్థాయి జీవన ప్రమాణాలతో బతుకులీడుస్తున్నారు. గత మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న అంతర్యుద్ధం ఫలితంగా ఇప్పుడు యెమెన్ అతి పెద్ద మానవ సంక్షోభ ప్రాంతంగా మారిందని ఐరాస ప్రకటించింది.

ఉత్తర కొరియాతో ఐరాస చర్చలు

పాంగ్యాంగ్ : అణుపరీక్షలతో వార్తల్లో నిలుస్తున్న ఉత్తర కొరియాతో చర్చల నిమిత్తం ఐక్యరాజ్యసమితి రాజకీయ వ్యవహారాల ఉప ప్రధాన కార్యదర్శి జెఫ్రీ ఫెల్ట్‌మన్ మంగళవారం పాంగ్యాంగ్ చేరుకున్నారు. సోమవారం నాడు బీజింగ్‌లో చైనా డిప్యూటీ విదేశాంగ మంత్రి లీ బావ్‌డాంగ్‌తో భేటీ అయిన అనంతరం మంగళవారం నాడు నేరుగా ఆయన ఉ.కొరియా బయల్దేరారు. శుక్రవారం వారం వరకూ ఉ.కొరియాలో పర్యటించనున్న ఆయన పరస్పర ప్రయోజనాలపై అధికారులతో విశ్లేషిస్తారని ఐరాస ఉత్తర కొరియా ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ తెలిపారు. గతంలో 2010 ఫిబ్రవరిలో అప్పటి ఐరాస ఉప ప్రధాన కార్యదర్శి లీన్ పాస్కో, 2011లో ఐరాస మానవతా వ్యవహారాల ఉప ప్రధాన కార్యదర్శి వలెరీ అమోస్ పర్యటన తరువాత ఐరాస ఉన్నత స్థాయి అధికారి ఉత్తర కొరియాను సందర్శించటం ఇదే తొలిసారి.మ ఉత్తర కొరియా ప్రభుత్వ ఆహ్వానం మేరకే ఫెల్ట్‌మన్ పాంగ్యాంగ్‌లో పర్యటిస్తున్నారని దుజారిక్ వివరించారు. అయితే ఐరాస ప్రధాన కార్యదర్శి గుటెరస్ ఉ.కొరియా పర్యటనకు సంబంధించిన ప్రతిపాదనలేవీ పరిశీలనలో లేవని ఆయన చెప్పారు.

హోండూరస్ అధ్యక్షునిగా మళ్ళీ హెర్నాండెజ్



తెగుసిగల్ప : హోండూరస్ అధ్యక్షులుగా జువాన్ ఓర్లాండో హెర్నాండెజ్ రెండోసారి ఎన్నికయ్యారంటూ ఆ దేశ ఎన్నికల ట్రిబ్యునల్ ప్రకటించింది. బ్యాలెట్‌లో రిగ్గింగ్ జరిగిందంటూ నిరసనలు వెల్లువెత్తినప్పటికీ వాటితో నిమిత్తం లేకుండా ఎన్నికల సంస్థ ఈ ప్రకటన చేయడం విశేషం. దాదాపు 30 లక్షల ఓట్లు లెక్కించిన అనంతరం హెర్నాండెజ్‌కు ఆయన ప్రత్యర్థి సాల్వడార్ నస్రల్లా కన్నా 52 వేల ఓట్లు అంటే 1.6 శాతం ఓట్లు మెజారిటీ వచ్చినట్లు ఎన్నికల ట్రిబ్యునల్ చీఫ్ డేవిడ్ మటమూర్స్ పేర్కొన్నారు. రిగ్గింగ్, అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చిన ప్రాంతాల్లోని ఎనిమిది బ్యాలెట్ పెట్టెలను ఇంకా తెరవను కూడా లేదని ట్రిబ్యునల్ పేర్కొంది. కాగా మాజీ అధ్యక్షుడు మాన్యుయల్ జెలయాకు మిత్రుడైన నస్రల్లా 8 ఏళ్ల క్రితం అమెరికా తోడ్పాటుతో జరిగిన కుట్రలో పదవీచ్యుతుడయ్యారు. ఈసారి ఎన్నికల బరిలో హెర్నాండెజ్‌తో పోటీ పడినప్పటికీ ట్రిబ్యునల్ చీఫ్ ఆదేశాలతో పునరుద్ధరించబడిన ఓట్ల లెక్కింపును నస్రల్లా బహిష్కరించారు. ఎన్నికల ట్రిబ్యునల్‌ను విశ్వసించలేమని వ్యాఖ్యానించారు. మొత్తం 5,179 బ్యాలెట్ పెట్టెలను లెక్కించాల్సిందేనని లిబరల్ అభ్యర్థి లూయిస్ జెలయా డిమాండ్ చేశారు.

మొదటి పేజీ తరువాయి

మోడి తీరుపై అన్నా ఆగ్రహం

నేత లేని కారణంగా లోక్‌పాల్‌ను నియమించలేకపోయామని ప్రభుత్వం సాకు చూపిస్తున్నదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో కనీసం లోకాయుక్తలనైనా నియమించాల్సిన్నారు. 2011లో కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపిన ఆందోళనలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆ స్ఫూర్తితో వచ్చే ఏడాది రాజధాని నగరంలో నిరసన ఆందోళన చేపట్టనున్నట్లు ప్రకటించారు. అప్పట్లో ఆయన నిరాహార దీక్ష లక్షలాది మంది ప్రజలను కదిలించింది. అవినీతి అభియోగాలను ఎదుర్కొన్న కాంగ్రెస్ పార్టీ 2014 ఎన్నికల్లో ఓడిపోయింది. లోక్‌పాల్ నియమించకపోవడాన్ని ప్రశ్నిస్తూ ఎన్డీయే ప్రభుత్వానికి 30కి పైగా లేఖలు రాశానని, ఒక్కదానికి కూడా సమాధానం లేదని హజారే అన్నారు.

అనుమతులు సులభతరం

ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కొరియా, ఏపి మధ్య అనేక సారూప్యతలున్నాయని సెమినార్‌లో బూసన్ మెట్రోపాలిటన్ సిటీ వైస్ మేయర్ కిమ్ యంగ్‌వాన్ అన్నారు. వైద్యఆరోగ్య రంగం, వ్యవసాయం, విద్యుత్, ఓడరేవులు, నగరాల అభివృద్ధి వంటి అనేక అంశాల్లో పరస్పర సహకారం అవసరమన్నారు. భారత్‌లో వ్యాపారం చేయాలనుకుంటే ఏపి ఉత్తమమని దక్షిణ కొరియాలో భారత రాయబారి దొరైస్వామి అన్నారు. ఈ సందర్భంగా కియా మోటార్స్‌కు కేటాయించిన అభివృద్ధి పనుల విశేషాలపై బిజినెస్ సెమినార్‌లో ఏపి పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాల సంస్థ లఘుచిత్రాన్ని ప్రదర్శించింది.

రాజకీయాస్త్రంగా 'ఎసిబి'

ఆరోపణలొస్తున్నాయి. రాజకీయ ప్రత్యర్థులపైనా, వారి సంబంధీకులపైనా, తమ మాట వినని అధికారుల మీదనో కొందరు నేతలు ఎసిబితో దాడులు చేయిస్తున్నట్లు సమాచారం. ఈ మధ్యకాలంలో జరిగిన కొన్ని దాడుల్ని పరిశీలిస్తే ఇదే విషయం స్పష్టమవుతోందని కొందరు అధికారులే వ్యాఖ్యానిస్తున్నారు. అధికార పార్టీ నేతల్ని ఆదర్శంగా తీసుకున్న కొందరు అధికారులు తమ వద్ద ఉన్న సమాచారాన్ని నిందితులకు ముందే చేరవేసి లబ్ధి పొందుతున్నారు. ఆ విధంగా చేస్తున్న ఎసిబి సీక్రెట్ వింగ్ మేనేజర్ శోభన్‌బాబును సస్పెండ్ చేసి మంగళవారం అరెస్ట్ చేశారు. గత ఏడాదిన్నరగా ఈ తంతు జరుగుతున్నా వాటాల్లో తేడాల వల్లే ప్రస్తుతం శోభన్‌బాబు వ్యవహారం బయటకొచ్చిందని ఆ విభాగానికి చెందిన అధికారులే కొందరు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఇటువంటి వారు మరెందరో ఉన్నట్లు చెబుతున్నారు.

వినకపోతే వేసేయడమే...

తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టాక 2014 జూన్ 1 నుంచి 2017 అక్టోబర్ 24 వరకు సుమారు 118 ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్ని ఎసిబి అధికారులు నమోదు చేశారు. ఇందులో ఎక్కువ భాగం రాజకీయ కోణంలో జరిగినవేనన్న విమర్శలున్నాయి. సామాజిక, రాజకీయ అంశాల్ని పరిగణనలోకి తీసుకునే ఈ దాడుల్ని చేయిస్తున్నట్లు తెలుస్తోంది. ఎసిబి ఉన్నతాధికారులు కొన్నిసార్లు విముఖత వ్యక్తం చేసినా ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి తెచ్చిమరీ ఉద్యోగులపై ఎసిబి దాడులు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. తమ పని చేయని, మాట వినని వారిని దాడులతో పక్కకు తప్పిస్తున్నట్లు సహోద్యోగులే వాపోతున్నారు. మూడేళ్లలో నమోదైన మొత్తం 118 కేసుల్లో అతి ఎక్కువగా బిసి సామాజిక వర్గానికి చెందిన 52 మంది ఉద్యోగులపై వేటు పడింది. తరువాత ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు 22 మంది ఉన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు 17, కాపు సామాజిక వర్గానికి చెందిన వారు 16, కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు 6, వైశ్య సామాజిక వర్గం రెండు, బ్రాహ్మణ సామాజిక వర్గం రెండు, ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వారు ఒక్కరు ఉన్నారు.

'పచ్చ' కళ్లతోనే...

ఎంపిక చేసిన ఉద్యోగులపై జరిగే ఎసిబి దాడులు తదనంతర పరిణామాలు అన్నీ కూడా ఒక పద్ధతి ప్రకారమే అధికార పార్టీ నేతలు మార్కెటింగ్ చేసుకుంటున్నారు. దాడుల అనంతరం అధికారపార్టీకి అనుకూలంగా వున్న మీడియా సంస్థలకు మాత్రమే సమాచారాన్ని ఒక ప్రణాళిక ప్రకారం లీక్ చేస్తున్నారు. సంవత్సరం నుంచి సమాచారాన్ని అమ్ముకుంటున్న ఎసిబి సీక్రెట్ వింగ్ మేనేజర్ శోభన్‌బాబు ఉదంతాన్ని సాక్షాత్తూ ఎసిబి డిజి ఆర్పీ ఠాకూర్ అధికారికంగా ప్రకటించడానికి సుమారు 36 గంటలు ముందే కొందరు సిబ్బంది తమకు అనుకూలమైన కొన్ని మీడియా సంస్థలకు ముందుగానే లీక్ చేయడం అవినీతి నిరోధక శాఖలో పరిస్థితికి అద్దం పడుతోంది. ఈ విషయం మీడియాలో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. దీనిపై ప్రశ్నించేందుకు కొందరు మీడియా ప్రతినిధులు మంగళవారం విజయవాడలోని ఎసిబి ప్రధాన కార్యాలయానికి వెళ్లినా ఉన్నతాధికారులు ఎవరూ స్పందించడానికి ఇష్టపడలేదు.

మొదటి పేజీ తరువాయి

కదంతొక్కిన కరెంటోళ్లు

పనిచేస్తున్న పది కార్మిక సంఘాల ఆధ్వర్యాన జరిగిన కరెంటోళ్ల సమరభేరిలో భాగంగా రైల్వేస్టేషన్, బస్టాండుకు చేరుకున్న వేలమంది కార్మికులు వేర్వేరు ప్రదర్శనలుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దకు వచ్చారు. అక్కడ నుండి ఏకమై జింఖానా గ్రౌండు వరకూ భారీ ప్రదర్శన నిర్వహించారు. పాత ప్రభుత్వాస్పత్రి, ఏలూరు లాకులు, గాంధీనగర్, అలంకార్, ధర్నాచౌక్ మీదుగా జింఖానా గ్రౌండుకు చేరుకున్నారు. ప్రదర్శన యావత్తూ కార్మికుల నినాదాలతో హోరెత్తిపోయింది. తమకు న్యాయం చేయాలని పెద్దఎత్తున నినదించారు. అనంతరం జింఖానా గ్రౌండులో భారీ బహిరంగ సభ జరిగింది. గ్రౌండు నిండిపోయింది. కూర్చునేందుకు ఖాళీలేక వందలమంది కార్మికులు రోడ్లపైనే నిలిచిపోయారు. అనంతరం ట్రాన్స్‌కో సిఎండి విజయానంద్‌ను కలిసి సమ్మె నోటీసు అందించారు. ఈ బృందానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.గఫూర్ అధ్యక్షత వహించారు. జింఖానా గ్రౌండులో జరిగిన సభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కె.పార్థసారథి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెల్లి విల్సన్, జనసేన నాయకులు పోతిన మహేష్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.గఫూర్, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, స్టేట్ గవర్నమెంటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ జెఎసి ఛైర్మన్ ఎ.వి.నాగేశ్వరరావు మాట్లాడారు.

టిడిపి సర్కార్ తీరు దుర్మార్గం
-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు డిమాండ్ చేశారు. ఉద్యోగుల పట్ల టిడిపి సర్కార్ దుర్మార్గంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఐదు కోట్ల మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తమ ప్రాణాల్ని సైతం లెక్క చేయకుండా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జీవితాల్ని ప్రభుత్వం చీకటిమయం చేస్తోందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల్ని సైతం చంద్రబాబు పట్టించుకోవడం లేదన్నారు. కరెంటోళ్లంతా కదిలితే చంద్రబాబు సర్కార్‌కు షాక్ తగలాల్సిందేనని హెచ్చరించారు. కమిటీల పేరుతో కాలయాపన కట్టిపెట్టి విద్యుత్ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. ప్రజా ప్రతినిధుల జీతాలు పెంచడానికి ఆలోచించని ప్రభుత్వం ఉద్యోగులకు కనీస వేతనాలివ్వకపోవటం సిగ్గుచేటన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణ ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు చంద్రబాబుకు కనిపించంటం లేదా అని ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ కార్మికులంతా ప్రభుత్వంపై తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

ఉప సంఘాల పేరుతో కాలయాపన
-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జెల్లి విల్సన్

అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జీవితాలతో టిడిపి సర్కార్ ఆటలాడుకుంటోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రివర్గ ఉపసంఘాల పేరుతో కాలయాపన చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచే వరకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అంగీకరించేది లేదన్నారు. పర్యటనల పేరుతో విదేశీయానం చేస్తున్న ముఖ్యమంత్రికి కాంట్రాక్టు కార్మికులు కనిపించకపోవడం అన్యాయమన్నారు.

నయవంచక విధానాలు
-వైసిపి నాయకులు కె.పార్థసారథి

రాష్ట్రంలో 24 గంటలు కరంటిస్తామని ప్రగల్భాలు పలుకుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు 24 వేలమంది కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు ఎందుకు కనిపించడం లేదని వైసిపి అధికార ప్రతినిధి కె.పార్థసారథి ప్రశ్నించారు. నయవంచక విధానాలకు చంద్రబాబు మారుపేరన్నారు.

పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్య :మహేష్

విద్యుత్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యను త్వరలోనే పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యకర్త పోతిన మహేష్ తెలిపారు. సిబ్బంది సమస్యలు పరిష్కరించకపోతే చంద్రబాబు ఇంటికి పోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

చంద్రబాబు జిమ్మిక్కులు సాగవు
-సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.గఫూర్

కమిటీల పేరుతో ఇంతవరకు కాలయాపన చేసిన చంద్రబాబు జిమ్మిక్కులు ఇక సాగవని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.గఫూర్ అన్నారు. పర్మినెంట్ ఉద్యోగులు కూడా సమ్మెకు మద్దతు తెలపాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగ సంఘాలన్నీ కాంట్రాక్టు ఉద్యోగ సంఘాల ఆందోళనకు మద్దతు తెలపాలని కోరారు.

కార్మికుల ఆక్రందన వినిపించదా
-ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు

కాంట్రాక్ట్ కార్మికుల ఆక్రందన చంద్రబాబుకు వినిపించకపోవడం బాధాకరమని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు అన్నారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటోందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అత్యంత ప్రాణాపాయమైన పనులు చేస్తున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు.

విలీనమా, ఇంటికిపోవడమా తేల్చుకోవాల్సిందే
-ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బాలకాశి

తమను విలీనం చేయడమా, ఇంటికి పోవడమా చంద్రబాబే తేల్చుకోవాలని ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బాల కాశి హెచ్చరించారు. తాము చేస్తున్న ధర్మ యుద్ధానికి ప్రజ లంతా మద్దతు తెలపాలని కోరారు. విద్యుత్ రంగంలో కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు ఉన్న కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయటంతో పాటు అన్ని డిమాండ్లనూ పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక వైస్ ఛైర్మన్ గంగయ్య, కన్వీనర్ ఎస్.వి.రమణమూర్తి, కో కన్వీనర్లు బాబి, బి.వి.సురేష్, చీఫ్ కో ఆర్డినేటర్ హారతి, ట్రెజరర్ సి.శేఖర్ వివిధ ట్రేడ్ యూనియన్ల నాయకులు, 13 జిల్లాల ఐక్యవేదిక నాయకులు, 10 విద్యుత్ సంఘాల నాయకులు, వేలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి పవన్

మొదటి పేజీ తరువాయి

ప్రమాదం ఘ

షూటింగ్ 'సైరా'న్!


చిరంజీవి

చిరంజీవి అభిమానులు ఎంతోగానో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న ఆ రోజు రానే వచ్చింది. అదే 'సైరా నరసింహారెడ్డి' చిత్రీకరణ ప్రారంభం రోజు. 'ఖైదీ నంబర్ 150' తర్వాత చిరంజీవి చేయనున్న సినిమా ఇది. స్వతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభిస్తామని ప్రకటించి ఆరు నెలలు గడిచిపోయినా ఇప్పటి వరకూ రెగ్యులర్ చిత్రీకరణ మాటే లేదు. రేపో మాపో ప్రారంభిస్తారని ప్రచారం జరుగుతూ వచ్చింది. ఎట్టకేలకు బుధవారం నుంచి చిత్రం రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని తెలిసింది. హైదరాబాద్‌లో అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్మించిన భారీ సెట్‌లో ఈ చిత్రీకరణ ప్రారంభమవుతుందట.

ఇటీవల ఈ సినిమా నుంచి సినిమాటోగ్రాఫర్ రవి విక్రమన్, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ బయటకెళ్లిపోవడంతో డిసెంబర్‌లో కూడా చిత్రీకరణ ప్రారంభం కాదేమోనని అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ అనుకున్న తేదీకే షూటింగ్ మొదలు పెట్టబోతున్నారు. రత్నవేలు, రవి విక్రమన్ కలసి కెమెరా బాధ్యతలు చూడాలని అనుకున్నారు. కానీ రత్నవేలు భుజస్కంధాలపైనే కెమెరాను నడపాల్సి ఉంటుంది. బాణీలను సమకూర్చే బాధ్యతలు ఎవరికిచ్చిందీ మాత్రం ఇంకా బయటకు వెళ్లడి కాలేదు. కొణిదెల ప్రొడక్షన్స్‌పై రామ్ చరణ్ నిర్మిస్తున్న ఈ సినిమాలో నయన తార కథానాయికగా చేయనుంది.

చెర్రీకి జోడీ ఎవరు?

ప్రస్తుతం టాలీవుడ్‌లో క్రేజ్ ఉన్న కథానాయికగా అను ఇమ్మాన్యుయేల్ కొనసాగుతోంది. ప్రస్తుతం ఈ అమ్మడు అల్లు అర్జున్ హీరోగా చేస్తోన్న 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా', పవన్ కల్యాణ్‌తో 'అజ్ఞాతవాసి' చిత్రాల్లో చేస్తోంది. ఈ రెండు సినిమాలు చిత్రీకరణ జరుగుతున్నాయి. త్వరలో రామ్ చరణ్, బోయపాటి శ్రీను


అను ఇమ్మన్యుయేల్


రాశీ ఖన్నా

దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాడు. ఆ చిత్రంలో ఎవరిని కథానాయికగా తీసుకోవాలన్న దానిపై చర్చలు జరుగుతున్నాయి. అనుఇమ్మాన్యుయేల్, రాశీ ఖన్నా.. ఈ రెండు పేర్లను పరిశీలిస్తున్నారు. చిత్రబృందం ఎక్కువగా అను వైపే మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. చివరిగా ఎవరిని ఎంపిక చేస్తారో చూడాలి.

'మాతంగి' తెలుగు వారికి నచ్చుతుంది



నందిని రెడ్డి, కొడుకు రుత్విక్‌తో రమ్యకృష్ణ, విజయ్ కృష్ణన్

"శ్రీనివాస విజువల్స్ బేనర్‌లో కొన్ని సీరియల్స్ చేశాం. ఫస్ట్ టైమ్ ఒక చిన్న ప్రయత్నంగా సినిమా చేస్తున్నాం. హారర్, కామెడీ, ఎమోషన్స్ అన్నీ ఈ చిత్రంలో ఉన్నాయి. ఈ చిత్రంలో రెండు డిఫరెంట్ షేడ్స్‌లో నటించాను. ముఖ్యంగా 'అమ్మోరు' షేడ్స్ ఉన్న క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. తెలుగు ప్రేక్షకులందరికీ ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది' అని రమ్యకృష్ణ తెలిపారు.

రమ్యకృష్ణ కీలక పాత్రలో నటించిన సినిమా 'మాతంగి'. శ్రీనివాస విజువల్స్ ప్రై.లి. పతాకంపై రూపొందుతోంది. కన్నన్ తామరక్కుళం దర్శకత్వం వహించారు. రమ్యకృష్ణ సోదరి వినయ కృష్ణన్ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. జయరాం, సంపత్, కళాభవన్ మణి ప్రధాన పాత్రల్లో నటించారు. మలయాళంలో సూపర్‌డూపర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రాన్ని తెలుగులో ఎస్.వేణుగోపాల్, సజ్జు రిలీజ్ చేస్తున్నారు. ఈనెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'మాతంగి' థియేట్రికల్ ట్రైలర్‌ని హైదరాబాద్ ప్రసాద్ ప్రివ్యూ థియేటర్‌లో మంగళవారం రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమ్యకృష్ణ, ప్రముఖ దర్శకురాలు నందినిరెడ్డి, చిత్ర నిర్మాత వినయ కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రమ్యకృష్ణ తనయుడు రుత్విక్ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచాడు.

నందినిరెడ్డి మాట్లాడుతూ 'వినయ్ వెరీ బిగ్ క్రిటిక్. బేసిగ్గా తనకి ఏ కథలు చెప్పినా త్వరగా నచ్చవు. అలాంటిది ఈ సినిమా కథ నచ్చి తెలుగులో 'మాతంగి' రిలీజ్ చేస్తున్నారు. రమ్యకృష్ణ ఏ క్యారెక్టర్ చేసినా ఇంకెవరూ చెయ్యలేరు అనేంతగా ఆ క్యారెక్టర్‌లో ఇన్‌వాల్వ్ అయి చేస్తారు' అని అన్నారు.

రెట్టింపు ఆనందాన్నిచ్చింది


- శ్రీవిష్ణు

"మెంటల్ మదిలో' సినిమా హిట్ పట్ల ఓ నటుడిగా చాలా హ్యాపీగా ఉన్నాను. ఓ చిన్న సినిమా బావుందని అభినందనలు ఒకవైపు వస్తుంటే..కలెక్షన్ల పరంగా కూడా విజయవంతం కావడం రెట్టింపు ఆనందాన్నిస్తుంది' అని శ్రీ విష్ణు అన్నాడు. ఆయన డెబ్యూ హీరోగా చేసిన సినిమా 'మెంటల్ మదిలో'. నివేదా పెతురాజ్ కథానాయిక. డి.సురేష్ బాబు సమర్పణలో ధర్మపథ క్రియేషన్స్ పతాకంపై రూపొందింది. రాజ్ కందుకూరి నిర్మాత. వివేక్ ఆత్రేయ దర్శకుడు. ఈ సినిమా నవంబర్ 24న విడుదలైంది. మంచి టాక్‌తో నడుస్తోంది.ఈ సందర్భంగా హీరో శ్రీవిష్ణు సినిమా సక్సెస్ గురించి మంగళవారం మాట్లాడాడు.

నేను చేసిన సినిమాల్లో ఈ సినిమాకు ఎక్కువగా డబ్బులు వచ్చాయి. 'అప్పట్లో ఒకడుండేవాడు' విడుదలకు వారం ముందుగా రాజ్ కందుకూరి నాకు ఫోన్ చేసి వివేక్‌ను పంపారు. సాధారణంగా కథ విన్న తర్వాత నేను ఓ వారం గ్యాప్ తీసుకుని, నాకు సెట్ అవుతుందా? నేను చేయగలుగుతానా? అని ముందుగా ఆలోచిస్తాను. అంతా ఓకే అనుకున్న తర్వాత సినిమా చేయడానికి యస్ అంటాను. కానీ ఈ సినిమా విన్న పది నిమిషాలకే చేస్తానని చెప్పాను. అంతే కాకుండా సినిమా కొత్తగా ఉందని వివేక్‌తో చెప్పాను. కథ వినే సమయంలో రైటింగ్ నాకు బాగా నచ్చింది. ప్రతి సినిమాలోనూ కాస్త డిఫరెంట్‌గా కనపడాలనే అనుకుంటున్నాను. ఇప్పటి వరకూ సినిమాలను అలాగే సెలక్ట్ చేసుకుంటూ వస్తున్నాను.

సెట్ కాదనుకుంటే చేయను

ప్రతి విషయంలో చిన్నపాటి కన్‌ఫ్యూజన్ అనేది కామన్‌గా ఉంటుంది. అలాంటి పాయింట్‌పైనే సినిమా అంతా రన్ అవుతుందని తెలియగానే కచ్చితంగా ప్రేక్షకుడికి నచ్చుతుందనిపించింది. ఓ కథ వినేటప్పుడు నాకు ఏది సెట్ అవుతుందో తెలుసు. ఎంత మంచి కథ అయినా, నాకు సెట్ అవదనిపిస్తే కచ్చితంగా చేయను. నారా రోహిత్‌తో గెస్ట్ రోల్ చేయించాలనేది రాజ్‌కందుకూరి ఆలోచన. ఆయన నాకు విషయాన్ని చెప్పగానే బావుంటుందనిపించింది. 'రోహిత్‌ను మీరు అడగండి..నేను కూడా అడుగుతాను. తప్పకుండా చేస్తాడ'ని చెప్పాను. తనను అడగ్గానే తను కూడా ఒప్పుకున్నాడు. సినిమా ప్రీమియర్స్ నుండి అందరికీ నచ్చింది. ముఖ్యంగా అందులో శివాజీ రాజా, హీరోయిన్ నివేదాతో జరిగే సంభాషణలు ప్రేక్షకులు అందరికీ నచ్చాయి. టీంకు రాజ్ కందుకూరి చక్కగా సపోర్ట్ చేశారు. ఎక్కడా ఇన్‌వాల్వ్ కాలేదు.

కొత్త సినిమాలు

'నీది నాది ఒకే కథ' అనే సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. 'వీరభోగ వసంతరాయలు' షూటింగ్‌లో పాల్గొనాలి. 'తిప్పరా మీసం' అనే కొత్త సినిమాను స్టార్ట్ చేయబోతున్నాను.

చూసి చూడంగానే నచ్చేసావే..!


ప్రసాద్ ముల్పూరి, నాగ శౌర్య, మహతి, వెంకి కుడుముల

నాగ శౌర్య చేస్తోన్న సినిమా 'ఛలో'. రష్మిక మడన్నా కథానాయిక. త్రివిక్రమ్ దగ్గర సహాయ దర్శకుడిగా పనిచేసిన వెంకి కుడుముల ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. శంకర ప్రసాద్ ముల్పూరి సమర్పణలో నిర్మాత ఉషా ముల్పూరి ఈ చిత్రాన్ని ఐరా క్రియేషన్స్ బ్యానర్లో నిర్మిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఈ చిత్రంలోని 'చూసి చూడంగానే నచ్చేసావే... అనే సాంగ్‌ను లాంచ్ చేశారు. విడుదల చేసిన కొద్ది గంటల్లోనే సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందని చిత్రబృందం పేర్కొంది. మహతి స్వర సాగర్ ఈ చిత్రానికి సంగీతమందించారు.

దర్శకుడు వెంకీ కుడుముల మాట్లాడుతూ 'ఫస్ట్ సాంగ్ లాంచ్ కార్యక్రమం రిసెప్షన్ ఫంక్షన్‌లా అనిపిస్తోంది. చూసి చూడంగానే అనే ఈ సాంగ్‌ని మహతి స్వర సాగర్ కంపోజ్ చేశారు. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ. రఘు మాస్టర్ కొరియోగ్రఫీ. భాస్కర భట్ల సాహిత్యం అందించారు. నాగశౌర్య, రష్మిక మడన్న ఈ సాంగ్‌లో చాలా అందంగా కనిపిస్తారు. ఈ పాటకు చాలా మంచి కామెంట్స్ వస్తున్నాయి. యూట్యూబ్‌లో రిలీజ్ చేసిన కొద్ది గంటల్లోనే పాజిటివ్ కామెంట్స్ రావడం చాలా హ్యాపీగా ఉంది. గుంటూరు ఏసి కాలేజ్‌లో ఈ సాంగ్ షూట్ చేశాం. డీ మానటేషన్ టైంలో అసలు ఇండస్ట్రీలో సినిమాలే తీయరని చాలా మంది భయపెట్టారు. డిప్రెషన్‌లోకి వెళ్లాను. కానీ నేను అదే టైంలో ఛలో కథ చెప్పాను. నా కథ నచ్చి ఎన్ని సమస్యలున్నా ఈ సినిమా చేస్తామని హామీ ఇచ్చి నిలబెట్టుకున్న నిర్మాతలకు నేను రుణపడి ఉంటాను' అని పేర్కొన్నారు.

నాగ శౌర్య మాట్లాడుతూ 'ఈ సినిమాకు బ్యాక్ బోన్ కెమెరామెన్ సాయి శ్రీరామ్. ఆయన లేకుంటే ఈ సినిమా చేయకూడదు అనుకున్నాం. మేము అంతగా నమ్మాం. మమ్మల్ని చాలా బాగా చూపించారు. ఇక మా ప్రొడ్యూసర్స్ మమ్మీ డాడీ. చిన్నప్పటి నుంచి ఏమీ అడక్కుండానే చేశారు. సినిమా తీయమని నేను అడగలేదు. ముఖ్యంగా అమ్మ. తర్వాత నాన్న. ఇప్పుడు కూడా అడక్కుండానే సినిమా చేస్తున్నారు" అని చెప్పారు.

జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్


నవీన్ చంద్ర, నివేదా థామస్

నవీన్ చంద్ర, నివేదా థామస్ జంటగా నటిస్తున్న సినిమా 'జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్'. అనురాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో రఘు బాబు చౌదరి, కేబీ చౌదరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సుకుమార్ దగ్గర పలు సినిమాలు అసోసియేట్‌గా పని చేసిన అజయ్ పోదిరాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను ఈనెల 15న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే మ్యూజికల్‌గా భారీ హిట్ అందుకుందని చిత్రబృందం చెబుతోంది. అలీ, అభిమన్యు సింగ్, తాగుబోతు రమేష్, జీవా, సుప్రీత్, గిరి, దేవన్, శ్రవణ్, రోహిణి వంటి భారీ తారాగణంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా నిర్మించారు. ఈ చిత్రానికి సంగీతం : రతీష్ వేగ, కెమెరా : గిరీష్ గంగాధరన్, ఆథర్ విల్సన్.

శశి కపూర్‌కు ఘన నివాళి

బాలీవుడ్ నటుడు శశి కపూర్ మృతికి సినీ రాజకీయ ప్రముఖులంతా ఘనంగా నివాళులర్పించారు. శశి మృతదేహానికి ముంబాయిలోని శాంట్‌క్రూజ్ హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. గాలిలోకి మూడు రౌండ్లు తుపాకులు పేల్చి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, అమిర్ ఖాన్, అనిల్ కపూర్, రిషీ కపూర్, రణధీర్ కపూర్, సంజయ్ దత్, రణబీర్ కపూర్ నజరుద్దీన్ షా, నవాజుద్దీన్ సిద్ధిఖీ తదితరులు హాజరయ్యారు.



డిగ్రీ వరకూ 275 స్టేజ్ షోలిచ్చా


మేఘనా లోకేష్

యాంకర్ రవి, మేఘనా లోకేష్ జంటగా నటించిన చిత్రం 'ఇది మా ప్రేమకథ'. మత్స్య క్రియేషన్స్, పీఎల్‌కె ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. అయోధ్య కార్తీక్ దర్శకుడు.

మేఘనా లోకేష్ మాట్లాడుతూ 'ఇది నా తొలి చిత్రం. బేసిక్‌గా నాకు యాక్షన్, థ్రిల్లర్ సినిమాలంటే ఇష్టం. మొదట ఈ సినిమా చేయకూడదనుకున్నా దర్శకుడు కార్తీక్ నన్ను కన్విన్స్ చేశారు. మా టీవీలో శశిరేఖా పరిణయం సీరియల్ చేసేదాన్ని. ఆ సీరియల్ పూర్తయి తర్వాత ఈ సినిమాలో యాక్ట్ చేశాను. ఇప్పుడు జీ తెలుగులో కల్యాణ వైభోగం సీరియల్ చేస్తున్నాను. చిన్న బడ్జెట్‌లో సినిమాను ఇంత బాగా చేయవచ్చా? అనిపించింది.

నేను కన్నడ అమ్మాయిని

నేను కన్నడ అమ్మాయిని. ఇక్కడకు వచ్చిన తర్వాత తెలుగు నేర్చుకున్నాను. ఎనిమిదేళ్ల నుండి థియేటర్ ఆర్టిస్ట్‌గా వర్క్ చేశాను. డిగ్రీ వరకూ 275 స్టేజ్ షోలిచ్చాను. తెలుగులో హీరో నాగార్జున, హీరోయిన్స్‌లో సౌందర్య అంటే చాలా ఇష్టం. అసలు నేను ముందు సినిమాల్లో హీరోయిన్‌గా నటించాలని అనుకోలేదు. అవకాశం మాత్రం వెతుక్కుంటూ వచ్చింది.


ఇదే సినిమా కథ

ఈ సినిమా ఒక లవ్ స్టోరీ. ఇద్దరు ప్రేమికులు ఎందుకు విడిపోతారు? ఒకే సమస్యను అబ్బాయి ఒకలా ఆలోచిస్తే, అమ్మాయి ఒకలా ఆలోచిస్తుంది. అలాంటిది ఇద్దరు ఒకేలా ఆలోచిస్తే సమస్య ఉండదు కదా! అనేదే కథ. ఇందులో నా పాత్ర పేరు సంధ్య. తులసీ, వైజాగ్ ప్రసాద్ నా తల్లిదండ్రులుగా నటించారు. సీరియల్స్, సినిమాలు..రెండింటిలో నటించడాన్ని ఎంజాయ్ చేస్తున్నాను. ఇంతకు ముందు కన్నడలో కూడా సినిమాలు చేయమని నన్ను అడిగారు. అయితే డేట్స్ ప్రాబ్లమ్ వల్ల కన్నడ సినిమా చేయలేపోయను. సినిమా ఫస్ట్ కాపీ చూశాను. డీసెంట్‌గా అనిపించింది.

2017 విన్నర్స్

ప్రశ్న: 2017 సంవత్సరానికి గాను విజ్ఞాన శాస్త్ర రంగాలకు ప్రకటించిన నోబెల్ బహుమతి వివరాలు ఇవ్వగలరని మనవి:
- ఎం.జగన్మోహన్‌రెడ్డి, హన్మకొండ

జవాబు : ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో ఆయా సంవత్సరంలో వివిధ రంగాలకు ఎంపిక చేసిన నోబెల్ బహుమతి గ్రహీతల పేర్లను ప్రకటిస్తారు. ఈ నెల అంటే... డిసెంబర్ 10న ఆ బహుమతుల్ని అందజేస్తారు. సర్ సి.వి.రామన్‌కు 'రామన్ ఫలితం' 1928లో కనుగొన్న 2 సంవత్సరాల్లోనే అంటే 1930లో భౌతిక శాస్త్ర నోబెల్ బహుమతిని బహూకరించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ అంటే... సుమారు 90 సంవత్సరా లవుతున్నా భారతీయ పేరులెవరికీ విజ్ఞాన శాస్త్ర రంగాల్లో నోబెల్ బహుమతి రాలేదు. నోబెల్ బహుమతి వస్తేనే గొప్ప అనకోవడానికి లేదు అని మనం మన మన తప్పుల్ని కప్పిపెట్టుకొంటూ పాతకాలపు గొప్పలు చెప్పుకొంటున్న అంతర్జాతీయంగా ఆ బహుమతికి ఉన్న విశిష్టతను తక్కువ చేయలేము. గొప్పగొప్ప శాస్త్రవేత్తలే సైన్సును కేవలం యాంత్రికంగా మాత్రమే నేర్చుకొని దాన్ని ఒక జీవనాధార వృత్తిలో అంశంగా చూస్తూ నిజజీవితంలో సైన్స్ సూత్రాలకు ఏ మాత్రం పొసగని అశాస్త్రీయ పద్ధతుల్ని, ఛాందస విధానాల్ని అవలంభిస్తున్నారు. రంగురాళ్లు ధరించడం, తాయెత్తులు కట్టుకోవడం, దిష్టి అని నమ్మడం, రాశి ఫలాలు, జ్యోతిష్యం వంటి వాటిని బలముగా నమ్మే ఉన్నత విద్యాధురంధరులు మూఢనమ్మకాలతో యథాలాపంగా పనిచేస్తున్నారు. బాల్యం నుంచే ప్రశ్నిస్తే కళ్లుపోతాయనీ, భట్టీపట్టి అయినా మంచి ర్యాంకులు తెచ్చుకోవాలనీ వాంఛించే కుటుంబ నేపథ్యం, శాస్త్రీయ విద్యా విధానం బదులు భయభక్తులకు ప్రాధాన్యతనిచ్చే పాఠశాల విద్యావిధానం వైజ్ఞానిక శాస్త్రాల గొప్పదనం కన్నా వాటిని అపహాస్యం చేసేలా ప్రవచించే బాబాలు, సన్యాసులకు ప్రాధాన్యత నిచ్చే సామాజిక నేపథ్యం, 24 గంటల్లో పట్టుమని 10 నిమిషాలయినా శాస్త్రీయ దృక్పథం గురించి చెప్పడం కన్నా అశాస్త్రీయపుటంశాలకు గంటల తరబడి స్థానాన్ని కల్పించే మీడియా, సినిమాలు, ప్రకటనలు నడుస్తున్న వర్తమానం ఉన్నంత దాకా సమగ్రమైన శాస్త్రీయ భూమిక భారతదేశంలో రావడం కష్టం. దానికితోడు శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిశోధనలకు, సృజనాత్మకతకు బడ్జెట్‌లో తగు మోతాదులో కేటాయింపులు లేవు. భారతదేశంలో నేటికీ ప్రపంచస్థాయి 300 అత్యంత ప్రతిష్టాత్మక విద్యాలయాల్లో ఒకటి కూడా లేదన్న వాస్తవం మరీ చేదుగా వున్నా అది వాస్తవానికి ప్రతిబింబం. కాబట్టి ఇప్పట్లో భారత దేశస్తులకు నోబెల్ బహుమతి వస్తేనే ఆశ్చర్యం గానీ రాకపోతే ఆశ్చర్యం ఏమీ లేదు. ఇక అసలు విషయానికి వస్తాను... 2017 సంవత్సరపు రసాయనిక నోబెల్ బహుమతిని ముగ్గురికి సంయుక్తంగా ప్రకటించారు. జాకీస్ దుబోషెట్ (Jaques Dubochet)- స్విడ్జర్లాండ్, జాషిమ్ ఫ్రాంక్ (Jachim Frank)- అమెరికా, రిచర్డ్ హెండర్సన్ (Richard Henderson)- బ్రిటన్ లకు 2017 సంవత్సరపు రసాయనిక శాస్త్ర నోబెల్‌ను ప్రకటించారు. కంటికి కనిపించని అత్యంత సూక్ష్మస్థాయి వస్తువుల్ని పరికించడానికిగాను యిప్పటికే ఎలక్ట్రాన్ సూక్ష్మ దర్శినులు (Electron Microscopes) వున్నాయి. ఇందులో Scanning Electron Microscope (SEM), Transmission Electron Microscope (TEM), Scanning Tunneling Electron Microscope (STEM) వంటివి ప్రముఖము. ఇవి మిల్లీమీటరులో కోటి భాగం ఉన్న వస్తువులయిన పరమాణువుల్ని కూడా మనకు తెరపై కనిపించేలా చేయగలవు. అయితే కదిలే అణువుల్ని, జీవుల్ని, జీవ కణాల్ని, జీవ కణాంగాల్ని యివి చూపలేవు. ఎందుకంటే వీటి యంత్రాంగమే అలా వుంటుంది. కానీ జీవాణువుల వివిధ ఆకారాల్ని చెక్కుచెదరకుండా, కణాల విన్యాసాల్ని ఉన్నది వున్నట్టుగా కనిపించేలా ఎలక్ట్రాన్ సూక్ష్మ దర్శనుల్ని ఈ సంవత్సరపు రసాయనిక నోబెల్ బహుమతి గ్రహీతలు సాధించారు. ఈ విధానాన్ని శీతల ఎలక్ట్రాన్ సూక్ష్మదర్శిని (Cryo Electron Microscopy) అంటారు.





ఈమధ్య కాలంలో గురుత్వ తరంగాల గురించి ప్రపంచం యావత్తూ చర్చించుతోంది. 1905 సంవత్సరంలో పిన్న వయస్సులోనే సాపేక్షత సిద్ధాంతాన్ని (Theory of Relativity) ప్రపంచం ముందుంచిన అల్బర్ ఐన్‌స్టీన్ గురుత్వాకర్షణకు సంబంధించిన మౌలిక సూత్రాల్ని ప్రవేశపెట్టారు. ఆయన చెప్పిన సిద్ధాంతం ప్రకారం గురుత్వక్షేత్రం, కాలం- క్షేత్రం (Time and Space) అనే చతుర్ముఖీయ సంచయం (Four- Dimensional Matrix) తో పొందుపడి వుంటుంది. ద్రవ్యరాశి ఉన్న వస్తువులు ఉన్న చోటల్లా ఈ సంచయంలో వంపులు (Curves, bends and troughs) ఏర్పడతాయి. ఈ వంపుల్ని నిటారు చేయడానికే వస్తువుల మధ్య గురుత్వాకర్షణ (Gravitational Attraction) వుంటుంది. ఒకవేళ రెండు అత్యంత అధిక మోతాదుతో ద్రవ్యరాశి ఉన్న వస్తువులు గురుత్వాకర్షణ ద్వారా ఢీకొన్నట్లయితే ఆ 4-D సంచయంలో తరంగాలు ఏర్పడతాయి. ఒక అరచేయిని ఎంత వేగంగా కదిలించినా శబ్దం రాదు. కానీ రెండు అరచేతుల్ని బలమైన తాకిడితో కొడితే చప్పట్లు శబ్దం వచ్చినట్లుగానే అత్యంత అధిక మోతాదులో ద్రవ్యరాశి ఉన్న కృష్ణబిలాలు (Black Holes) రెండు పరస్పర గురుత్వాకర్షణతో ఢీకొన్నట్లయితే గురుత్వ క్షేత్రంలో కంపన తరంగాలు ఉద్భవిస్తాయని ఐన్‌స్టీన్ ఊహించాడు. కానీ ఆయన మరణించిన 60 సంవత్సరాలకు గానీ ప్రయోగాల ద్వారా బుజువులు దొరకలేదు. ప్రపంచంలో రెండుచోట్ల ఏర్పడిన LIGO (Laser Interferometric Gravitational wave Observatory) ప్రయోగశాలల్లో 2014, 2015 సంవత్సరాల కాలంలో లభించిన పరిశీలనలు గురుత్వ తరంగాల (Gravitational Waves) ఉనికికి సంబంధించి పూర్తి ఆధారాలతో వెలువడ్డాయి. ఈ పరిశోధనల్లో ప్రముఖ పాత్ర వహించిన జర్మనీ దేశపు రెయినర్ వెయిస్ (Rainer Weiss), అమెరికా దేశస్తులయిన బ్యారీ బరిష్ (Bary C Barish), కిప్‌థార్న్ (Kip S. Thorne) లకు 2017 సంవత్సరపు భౌతికశాస్త్ర నోబెల్ బహుమతి ప్రకటించారు.



రాత్రి 10 గంటలు దాటగానే కొందరికి (నాలాంటి నిశాచరులకు అర్ధరాత్రి దాటాక) నిద్ర ముంచుకొస్తున్నట్లు ఎందుకనిపిస్తుంది. మధ్యాహ్నం 12గంటలు కాగానే ఆకలి ఎందుకు కలుగుతుంది? ఉదయంపూట కన్నా సాయంత్రం ఎందుకు ఉత్సాహంగా వుంటాము? (అందుకే సాయంత్రాలు క్లబ్బులు, పబ్బులు, థియేటర్లు, ఆటలు, పాటలు, సమావేశాలు, చర్చలు) వెలుగు లేకపోవడం వల్లనే గానీ మధ్యాహ్నం 4గంటల నుంచి రాత్రి 9గంటల వరకు మనిషి అత్యంత ఉత్సాహంగా పనిచేయ గలిగి ఉండేవారు. వ్యవసాయం, కర్మాగారాలు, విద్యాలయాలు ఆ సమయంలో నడిస్తే మరింత ఉత్పత్తి ఉంటుంది. అది వేరే విషయం. మన శరీరంలో వివిధ సమయాల్లో వివిధ మోతాదుల్లో పద్ధతుల్లో శరీరం ప్రవర్తించడానికి కారణం మన శరీరంలో ఉన్న జీవ గడియారమే కారణం. గడియారం అంటే పెద్దముల్లు, చిన్నముల్లు లాగా భావించకూడదు. శరీరంలోని జీవ రసాయనాల సమిష్టి యంత్రాంగంతో కాలం (Temporal aspects) అంతర్భాగం. దిరిమిలా బయట ఉన్న వెలుగు, వాతావరణం, రసాయనాలు సంశిష్టత ఆధారంగా శరీరంలోని రసాయనాల మధ్య చర్యలు ఏర్పడతాయి. అందువల్ల వివిధ సమయాల్లో మనం వివిధ రకాలుగా ప్రవర్తిస్తాం. ఈ విధానాలనే కలగలిపి జీవ గడియారం అంటాము. ఈ జీవగడియారపు నేపథ్యానికి సంబంధించిన పూరి అణుస్థాయి వివరణలను యిచ్చిన ముగ్గురికి 2017 సంవత్సరపు వైద్యరంగ నోబెల్‌ను ప్రకటించారు. వారు ముగ్గురూ అమెరికన్లే. జెఫ్రీ హాల్ (Jeffrey C Hall), మైకెల్ రొస్బా (Michael Rosbash), మైకెల్ యంగ్ (Michael W. Young) లు 2017 సంవత్సరపు వైద్యరంగ నోబెల్ గ్రహీతలు. వీరందరికీ మనం శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేద్దాం. వీరి స్ఫూర్తి మన విద్యార్థులకు ఆశిద్దాం.



ప్రొ॥ ఎ. రామచంద్రయ్య
సంపాదకులు,
చెకుముకి, జనవిజ్ఞాన వేదిక.
email: allikayala@gmail.com

తొలి ఎస్సెమ్మెస్‌కు 25 ఏళ్లు



ఉదయం నిద్రలేచింది మొదలు స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు చేసే పని వాట్సప్ సందేశాలు (ఎస్సెమ్మెస్‌లు) చెక్ చేసుకోవడం. కొన్నేళ్ల కిందట ఫేస్‌బుక్‌లోనూ మన స్నేహితులు, బంధువులు, సన్నిహితులకు సందేశాలు పంపేవాళ్లు. కానీ ఇంటర్నెట్ వాడకం మొదలైన తొలిరోజుల్లో ఇంటర్నెట్ వాడకుండా ఫోన్ నుంచే మాములు ఎస్సెమ్మెస్‌లు పంపేవారు. అలా పంపడం మొదలై ఇప్పటికి 25 వసంతాలు నిండాయి.

1992 డిసెంబర్ 2న నెయిల్ పాప్ వర్త్ అనే ఇంజినీర్ మొట్టమొదటి సందేశాన్ని పంపించారు. వోడాఫోన్ నెట్‌వర్క్ ద్వారా కంప్యూటర్ నుంచి ఆ ఇంజినీర్ పంపిన తొలి ఎస్సెమ్మెస్ 'మెర్రీ క్రిస్మస్'. ఆ సమయంలో వోడాఫోన్‌కు డైరెక్టర్‌గా ఉన్న రిచర్డ్ జార్విస్ ఆ మెస్సేజ్ అందుకున్న తొలి వ్యక్తి. ఆ మరుసటి ఏడాది 1993లో నోకియా ఎస్సెమ్మెస్‌లు పంపించే మొబైల్స్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. 1999లో ఇతర నెట్‌వర్క్ వినియోగదార్లకు కూడా సందేశాలు పంపడం సాధ్యమైంది. జపాన్ వారు సృష్టించిన ఎమోజీలను పంపడం కూడా అప్పట్లో పెద్ద సంచలనంగానే వుండేది. ఆ తర్వాతి రోజుల్లో ఇంటర్నెట్ వాడకం పెరగడం, స్మార్ట్‌ఫోన్ల రంగప్రవేశంతో ఎస్సెమ్మెస్‌లు పంపడం, ఫేస్‌బుక్, వాట్సప్‌లలో తమ మిత్రులకు సందేశాలను షేర్ చేసుకోవడం సర్వసాధారణమైంది.

తొలి సందేశాన్ని పంపిన పాప్‌వర్త్ ప్రస్తుత అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేశారు. '1992లో నేను పంపిన సందేశం ఇప్పుడు ఇంత ఫేమస్ అవుతోందని భావించలేదు. తొలి సందేశాన్ని పంపింది నేనేనని నా పిల్లలకు కొన్ని రోజుల కిందట చెప్పగా.. వారు ఎంతో సంతోషించారు. నా తొలి ఎస్సెమ్మెస్ మొబైల్ చరిత్రలోనే ఓ కీలక ఘట్టమని' ఇంజినీర్ పాప్‌వర్త్ తన సంతోషాన్ని మిత్రులతో పంచుకుంటున్నారు.

ఆధునిక ఫీచర్లతో మైక్రోమ్యాక్స్ కొత్త ఫోన్



దేశీయ మొబైల్ తయారీ సంస్థ మైక్రోమ్యాక్స్ తన సరికొత్త స్మార్ట్‌ఫోన్ 'కాన్వాస్ ఇన్ఫినిటీ ప్రో'ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఎడ్జ్-టూ-ఎడ్జ్ డిస్‌ప్లే, డ్యూయల్ సెల్ఫీ కెమెరాలతో రూ.13,999కు ఈ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లోకి వచ్చింది. ఈ స్మార్ట్‌ఫోన్ ఫ్లిప్‌కార్ట్ సైట్‌పై ఈ నెల 6 నుంచి విక్రయానికి రానుంది. ఈ ఫోన్‌లో 5.7 ఇంచ్ భారీ డిస్‌ప్లేను ఏర్పాటు చేశారు. మరోవైపు ఇది బెజెల్ లెస్ డిస్‌ప్లే అయినందున వినియోగదార్లకు ఫోన్ స్క్రీన్‌ను చూసేటప్పుడు ఫుల్ వ్యూ అనుభూతి కలుగుతుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో ప్రధానమైన ఫీచర్లుగా పోర్ట్రెట్ మోడ్, ఫేస్ బ్యూటీ, ఆటో సీన్ డిటెక్షన్, ఫేస్ గ్యాలరీ, టేల్ ఆల్బమ్‌లున్నాయి.

ఫీచర్ల విషయానికొస్తే...
- 5.7 అంగుళాల ఫుల్ విజన్ డిస్‌ప్లే
- 1440 × 720 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్
- 1.5 గిగాహెడ్జ్ ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 430 ప్రాసెసర్
- 4 జీబీ ర్యామ్, 64 జీబీ స్టోరేజ్
- 128 జీబీ ఎక్స్‌పాండబుల్ స్టోరేజ్
- ఆండ్రాయిడ్ 7.1 నోగట్
- డ్యుయల్ సిమ్
- 16 మెగాపిక్సల్ వెనుక కెమెరా
- 20, 8 మెగాపిక్సల్‌తో డ్యుయల్ సెల్ఫీ కెమెరాలు
- ఫింగర్‌ప్రింట్ సెన్సార్, 4జీ వీవోఎల్‌టీఈ, బ్లూటూత్ 4.2
- 3000 ఎంఏహెచ్ బ్యాటరీతో ఆకర్షణీయంగా వుంది.

చిన్నారుల కోసం కిడ్స్‌యాప్



చిన్న పిల్లలు ఛాటింగ్, వీడియో కాల్స్ లాంటివి చేసుకునేందుకు వీలుగా ఫేస్‌బుక్ కొత్తగా కిడ్స్ మెసెంజర్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. దీని ద్వారా పిల్లల సురక్షితమైన చాటింగ్‌కు అవకాశం ఏర్పడుతుంది. అయితే పిల్లలు ఎవరితో మాట్లాడాలి లేదా ఎవరితో ఛాటింగ్ చేయాలనేది తల్లిదండ్రులే నిర్ణయించడం ఈ యాప్ ప్రత్యేకత. 13 సంవత్సరాల కన్నా తక్కువ వయస్సు ఉన్న వారి కోసం ఈ యాప్‌ను ఆవిష్కరించారు. అయితే ఈ యాప్‌ను వాడాలంటే సదరు చిన్నారుల తల్లిదండ్రులు తమ ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా ఈ యాప్‌ను యాక్టివేట్ చేయాల్సివుంటుంది. ఆ తర్వాత ఈ యాప్‌లో డివైస్‌లో ఎంపిక చేసిన కాంటాక్ట్‌లను సింక్ చేయాలి. దీంతో కేవలం ఆ కాంటాక్ట్‌లతోనే చిన్నారులు మాట్లాడేందుకు, ఫొటోలు, వీడియోలు పంపుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ యాప్ వల్ల పిల్లలు ఇతరుల బారిన పడే అవకాశం లేదు. మరోవైపు పిల్లలు ఈ యాప్‌లో ఎవరెవరితో ఏం మాట్లాడుతున్నారు, ఏం సందేశాలు పంపుతున్నారు వంటి విషయాలను కూడా తల్లిదండ్రులు ఓ కంట కనిపెట్టవచ్చు. అందుకు వారి ఫేస్‌బుక్ అకౌంట్‌లో పేరెంట్ టూల్స్ లభిస్తున్నాయి. ఈ ఆప్ సోమవారం అమెరికాలో లాంచ్ అయ్యింది. ప్రస్తుతానికి ఆపిల్ ఫోన్లకు మాత్రమే ఈ వెర్షన్‌ను లాంచ్ చేశారు. త్వరలో మన దేశంలో కూడా అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఫేస్‌బుక్ మెసెంజర్ యాప్ పిల్లలు వాడటానికి సరిపడకపోవడంతో కొన్ని రోజులుగా ఫేస్‌బుక్‌కు అనేక విజ్ఞప్తులు వెళ్తున్నాయి. దాని డిజైనింగ్ తదితర అంశాలను మార్చాలని చాలామంది కోరుతున్న నేపథ్యంలో ఈ కొత్త యాప్ ఆవిష్కరణకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది.


మీ చిట్కాలు పంచండి :

కంప్యూటర్, మొబైల్, యాప్, ఇంటర్నెట్ టెక్నాలజీ వినియోగంలో మీకు మాత్రమే తెలిసిన చిట్కాలను మాకు పంపండి. 'సైటెక్' పేజీలో ప్రచురిద్దాం... మన విజ్ఞానాన్ని అందరితో పంచుకుందాం.

పంపించాల్సిన చిరునామా :
సైటెక్ పేజీ, ప్రజాశక్తి
డోర్ నెం: 27-30-4
ఆకులవారి వీధి, గవర్నర్ పేట
విజయవాడ, కృష్ణాజిల్లా, ఎపి
ఇమెయిల్ :
scitechpage@gmail.com

అతికించండి!

పిల్లలూ! బిగువన డాల్ఫిన్ రేఖాచిత్రం ఉంది. దాని పక్కన కొన్ని ముక్కలు ఉన్నాయి. అవి ఎక్కడెక్కడ సరిపోతాయో గుర్తించి, అతికించండి!





పొడుపు కథ

వేలెడంత ఉండదు,
కానీ మనం బయటకు
వెళ్ళాలన్నా ఇంట్లోకి
రావాలన్నా అది
ఉండాల్సిందే.
ఏమిటది?

ఆధారం : ఊయల


జోక్ :

రాజు : బిట్టూ! ముఖం మీద టవల్ కప్పుకుని తిరుగుతున్నావేం?
బిట్టు : పరీక్షల్లో తప్పితే మా నాన్న.. ముఖం చూపించొద్దన్నారు.. అందుకే!

మనిషి నీటిపై నడవలేడేందుకు?



పిల్లలూ..! ప్రతి పదార్థంలో, స్వేచ్ఛా స్థితిలో ఉండగలిగే అతి చిన్న కణాన్ని అణువు అంటారు. పరమాణువుల సముదాయంవల్ల అణువులు ఏర్పడతాయి. ఒకే పదార్థంలోని అణువుల మధ్య బలాలను 'ససంజన' బలాలని, వేర్వేరు పదార్థాల అణువుల మధ్య బలాలను 'అసంజన' బలాలని అంటారు. 'ససంజన' బలాల కారణంగా, ద్రవాలకు అనగా నీటికి ఒక ప్రత్యేక భౌతికధర్మం ఉంటుంది. దానినే తలతన్యత అంటారు. ఈ తలతన్యత వల్ల నీటి బిందువులు ఎప్పుడూ గుండ్రంగా ఉంటాయి. కానీ పెద్ద మొత్తంలో నీటి ఉపరితలం గురుత్వాకర్షణ బలాల కారణంగా ఒక నున్నని పొర సమతలంగా ఏర్పడుతుంది. ఈ నీటిపై పొర సాగదీసిన రబ్బరు మాదిరిగా 'స్థితిస్థాపక' ధర్మాన్ని కలిగి కొంత భారాన్ని మోయగలిగే గుణం కలిగి ఉంటుంది. ముఖ్యంగా చిన్న చిన్న క్రిమికీటకాలు, దోమలు, పురుగులు నీటిపై స్వేచ్ఛగా నడవ గలగడానికి కారణం నీటి తలతన్యత. అదే మనిషి నీటిపై నడవాలంటే, ఆ భారాన్ని నీటి ఉపరితలం మోయలేదు. అందువల్ల మనిషి మునిగిపోతాడు. మీరు గమనిస్తే ఆరోగ్యశాఖ వారు నిలవనీరున్న గుంటలు, కాలువలలో కిరసనాయిల్‌ని చల్లుతూ ఉంటారు. దీనికి కారణం నీటి ఉపరితలంపై దోమలు గుడ్లను పొదుగుతాయి. ఆ దోమ గుడ్లను నాశనం చేయటానికి నీటికి కిరోసిన్‌ను కలిపితే తలతన్యత తగ్గి, దోమగుడ్లు మునిగిపోతాయి. ఈ విధంగా కొంత మేరకు దోమల సంఖ్యను నియంత్రిస్తారు. ★



పిల్లల్లారా.. రారండి!!



హాయ్ పిల్లలూ!
మీలో చాలా టాలెంట్ ఉంది కదూ! మీకు పాటలొచ్చు. బొమ్మలొచ్చు, బోల్డన్ని ఆటలొచ్చు. మేజిక్కులొచ్చు. అలాగే కథలూ రాస్తారు కదూ?!. మాకెలా తెలుసంటారా? అసలు పిల్లలంటేనే.. క్రియేటివ్ కిడ్స్‌కదా?! చక్కగా చదువుకుంటూనే ఆటలు, పాటలతో మీరంతా అదరగొట్టేస్తారని మాకు తెలుసు. అందుకే మీరు వేసిన బొమ్మలు, కార్టూన్లు, రాసిన బుల్లిబుల్లి కథలు.. వేసిన నాటకాలు.. ఇంకా మీరు కనిపెట్టిన సైన్స్ సంగతులు.. మీరు చూసాచ్చిన కొత్త ప్రదేశాల విశేషాలూ ... 'చిన్నారి' పేజీలో పంచుకోండి. వాటిని మీ పేరుతో, మీ ఫొటోతో ప్రచురిస్తాం. నిజమా?! అని ఆశ్చర్యపోకండి. నిజమే. అందుకే మీలో దాగి ఉన్న ఏ టాలెంట్ గురించి అయినా మాకు రాసి పంపండి. ఇంకెందుకు ఆలస్యం... పెన్ను పెన్సిల్, బ్రష్‌తో రెడీ అయిపోండి.!

చిరునామా

చిన్నారి, జీవన, ప్రజాశక్తి తెలుగు దినపత్రిక,
హౌస్ నెం : 27-30-4, ఆకులవారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.
ఇ మెయిల్ - jeevanapageps@gmail.com

ఏడు వికెట్ల దూరంలో..

- భారత్ రెండో ఇన్నింగ్స్ 246/5 డిక్లేర్
- శ్రీలంక లక్ష్యం-410
- రెండో ఇన్నింగ్స్-31/3



న్యూఢిల్లీ : శ్రీలంకతో జరుగుతున్న మూడో టెస్ట్ నాల్గోరోజు భారత్ పట్టు బిగించింది. మంగళవారం భారత జట్టు రెండో ఇన్నింగ్స్‌ను 5 వికెట్ల నష్టానికి 246 పరుగులకు డిక్లేర్ చేసి 410 పరుగుల భారీ లక్ష్యాన్ని శ్రీలంక ముందుంచింది. నాల్గోరోజు ఆట ముగిసే సమయానికి లంక జట్టు మూడు వికెట్లు కోల్పోయి 31 పరుగులు చేసింది. భారత్ మరో 7 వికెట్లు సాధిస్తే టెస్ట్ సిరిస్‌ను 2-0తో గెలుచుకోవడం ఖాయం.

శ్రీలంక ఓవర్‌నైట్ స్కోర్ 9 వికెట్ల నష్టానికి 356 పరుగులతో మంగళవారం ఆటను నాల్గోరోజు కొనసాగించింది. మరో 26 పరుగులు జోడించి 373 పరుగులకు శ్రీలంకజట్టు ఆలౌట్ అయ్యింది. శ్రీలంక జట్టు సారథి చండీమాల్ 164 (361 బంతుల్లో 24 ఫోర్లు, 1 సిక్సర్ సాయంతో సాధించాడు. 164 పరుగుల వ్యక్తిగత స్కోర్‌వద్ద ఇషాంత్ శర్మ బౌలింగ్‌లో ధావన్‌కు క్యాచ్ ఇచ్చి చివరి బ్యాట్స్‌మన్‌గా అవుటయ్యాడు. చండీమాల్‌కు ఇదే వ్యక్తిగత అత్యధిక పరుగులు. దీంతో భారత జట్టుకు 163 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్ ఆరంభించిన భారత జట్టు నాల్గోరోజు దూకుడుగా ఆడి కేవలం 52.2 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 246 పరుగులకు డిక్లేర్ చేసింది. శ్రీలంక ముందు 410 పరుగుల భారీ లక్ష్యాన్ని ముందుంచింది. రెండో ఇన్నింగ్స్‌లో తొలుత భారత జట్టు తొలి రెండు వికెట్లను కేవలం 30 పరుగులలోపు కోల్పోయింది. మురళి విజయ్ 10 పరుగులు చేసి లక్మల్ బౌలింగ్‌లో డిక్వెల్లాకు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. రెండోవికెట్‌గా క్రీజ్‌లోకి వచ్చిన రహానే సైతం కేవలం 10 పరుగులు మాత్రమే చేసి పెరీరా బౌలింగ్‌లో సందకన్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో భారత జట్టు కేవలం 29 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. మూడో వికెట్‌కు ధావన్, పుజారా కలిసి 77 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నిర్మించారు. వీరిద్దరూ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతున్న క్రమంలో పుజారా (66 బంతుల్లో 5 ఫోర్ల సాయంతో 49 పరుగులు) అర్ధసెంచరీకి ఒక పరుగు దూరంలో ధనుంజయ డిసిల్వా బౌలింగ్‌లో మాథ్యూస్‌కు క్యాచ్‌ఇచ్చి మూడో వికెట్‌గా అవుటయ్యాడు. ధావన్‌కు కోహ్లీ తోడై దూకుడు పెంచారు. భారత ఇన్నింగ్స్ డిక్లేర్ చేసే సమయానికి ధావన్ (67) (91 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్సర్) పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. లంచ్ విరామ అనంతరం ధావన్, కోహ్లీ, రోహిత్ శర్మ వన్డే తరహాలో ఆడి ముగ్గురూ అర్ధసెంచరీలు సాధించారు. కోహ్లీ (58 బంతుల్లో 3 ఫోర్లు) 50 పరుగులు చేసి గామేజ్ బౌలింగ్‌లో లక్మల్‌కు క్యాచ్‌ఔట్ ఇచ్చి అవుటయ్యాడు. రోహిత్ శర్మ సైతం కేవలం (50) 49 బంతుల్లో 5 ఫోర్లు) పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు. భారత జట్టు రెండో ఇన్నింగ్స్ 5 వికెట్ల నష్టానికి 246 పరుగుల వద్ద ఉన్న క్రమంలో కోహ్లీ రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు. డిక్లేర్ చేసే సమయానికి రోహిత్ శర్మ 50 పరుగులతో, జడేజా 4 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు.

410 పరుగుల భారీలక్ష్యంతో టీ విరామ అనంతరం శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించింది. షమి బౌలింగ్‌లో సమరవిక్రమ (5)ను రహానేకు క్యాచ్‌ఇచ్చి తొలి వికెట్ సాధించింది. రెండో వికెట్ రూపంలో కురుణరత్న (13), నైట్‌వాచ్‌మన్‌గా బ్యాటింగ్‌కు దిగిన లక్మల్ (0)లను జడేజా అవుట్ చేశాడు. దీంతో శ్రీలంక జట్టు కేవలం 31 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. నాల్గోరోజు ఆట ముగిసే సమయానికి ధనుంజయ డిసిల్వ (13), మాథ్యూస్ (0) పరుగులతోనూ నాటౌట్‌గా నిలిచారు. ఐదోరోజు ఫిరోజ్‌షా కోట్ల మైదానం స్పిన్నర్లకు అనుకూలించే అవకాశమున్నందువలన భారత్‌కు విజయం నల్లేరుమీద నడకే అవుతుంది.



గెలుపెవరిది?

- ఉత్కంఠగా మారిన యాషెస్ రెండో టెస్టు

అడిలైడ్ : యాషెస్ సిరిస్ రెండో టెస్ట్ మ్యాచ్ రసవత్తరంగా మారింది. తొలి మూడు రోజులు ఆస్ట్రేలియా పైచేయి సాధించగా... నాల్గోరోజు ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్ పైచేయి సాధించింది. ఆస్ట్రేలియాజట్టు ఓవర్‌నైట్ స్కోర్ నాలుగు వికెట్ల నష్టానికి 53 పరుగులతో మంగళవారం ఉదయం ఆటను కొనసాగించింది. ఉదయం బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా క్రీడాకారులను ఇంగ్లండ్ జట్టు బౌలర్లు కట్టడి చేశారు. ఇంగ్లండ్ బౌలర్లు విజృంభించడంతో ఆస్ట్రేలియా జట్టు కేవలం 138 పరుగులకే రెండో ఇన్నింగ్స్ ముగిసింది. జట్టు స్కోర్ 71 పరుగులప్పుడు నాథన్ లియాన్ (14) పరుగులు చేసి ఐదో వికెట్‌గా అవుటయ్యాడు. లయన్ అవుటైన అనంతరం ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్లను క్రీజ్‌లో నిలదొక్కుకుండా ఇంగ్లండ్ బౌలర్లు కట్టడి చేశారు. అండర్సన్ 43 పరుగులిచ్చి 5 వికెట్లు, వోక్స్ 36 పరుగులకు 4 వికెట్లు సాధించారు. దీంతో ఇంగ్లండ్ జట్టు ముందు లక్ష్యం 354 మాత్రమే నిలిచింది. నాల్గోరోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ జట్టు 4 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. కెప్టెన్ రూట్ 67 పరుగులతో, వోక్స్ 5 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.

అండర్సన్ రికార్డ్

ఇంగ్లండ్ పేస్ బౌలర్ జేమ్స్ అండర్సన్ మరో బౌలింగ్ రికార్డు నెలకొల్పాడు. ఇప్పటికే ఇంగ్లండ్ తరపున టెస్టుల్లో నాలుగు వందల వికెట్లతో పాటు ఐదు వందల వికెట్లను సాధించిన ఏకైక బౌలర్‌గా చరిత్ర సృష్టించిన అండర్సన్.. తాజాగా ఆస్ట్రేలియాలో జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో మరో రికార్డును సాధించాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి ఎనిమిది వందల వికెట్లు సాధించిన తొలి ఇంగ్లండ్ బౌలర్‌గా కూడా ఘనత సాధించాడు.

మరో రికార్డు బద్దలు కొట్టిన కోహ్లీ...

న్యూఢిల్లీ: విరాట్ కోహ్లీ మంగళవారం రెండో టెస్ట్ నాల్గోరోజు మరో రికార్డును బ్రద్దలు కొట్టాడు. భారత జట్టు సారథిగా 289 పరుగుల అత్యధిక స్కోర్‌ను అధిగమించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 243 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 50 పరుగులు (293 పరుగులు) సాధించడంతో ఇప్పటివరకు జట్టు సారథిగా ఒక టెస్ట్ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఇప్పటివరకు ఈ రికార్డు సునీల్ గవాస్కర్ పేరుమీద ఉంది. సునీల్ గవాస్కర్ 39 ఏళ్ల క్రితం జట్టు సారథిగా 1978లో వెస్టిండీస్‌తో సొంతగడ్డపై జరిగిన టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 107, రెండో ఇన్నింగ్స్‌లో 182 పరుగులు చేశాడు. ఇప్పుడు ఆ రికార్డును కోహ్లీ బద్దలుకొట్టాడు. రెండో టెస్టు మ్యాచ్‌లో కెప్టెన్ కోహ్లీ రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 293 సాధించాడు. దీంతో మరో రికార్డు కోహ్లీ ఖాతాలో చేరింది.

క్వార్టర్స్‌లో భారత్ ప్రత్యర్థి బెల్జియం

- ప్రపంచలీగ్ హాకీ ఫైనల్

భువనేశ్వర్ : ప్రపంచలీగ్ హాకీ ఫైనల్ టోర్నమెంట్ క్వార్టర్‌ఫైనల్లో నేడు భారత పురుషుల హాకీ జట్టు బెల్జియంతో తలపడనుంది. గ్రూప్-ఎలో అగ్రస్థానంలో నిలిచిన బెల్జియం జట్టుతో గ్రూప్-బిలో చివరిస్థానంలో నిలిచిన భారత జట్టు ఢీకొననుంది. మంగళవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో బెల్జియం జట్టు నెదర్లాండ్‌ను 3-0 గోల్స్ తేడాతో ఓడించి గ్రూప్-ఎలో అగ్రస్థానం కైవసం చేసుకుంది. ఈ గ్రూప్‌లోనే జరిగిన మరో మ్యాచ్‌లో స్పెయిన్‌జట్టు అర్జంటీనాను 2-1 తేడాతో ఓడించి రెండో స్థానంలో నిలిచింది. భారత జట్టుకు గ్రూప్-బి నుండి ఒక్క పాయింట్ మాత్రమే సాధించి చివరి స్థానంలో నిలిచింది. టోర్నీ ఫుల్ దశలో ఆడిన ఎనిమిది జట్లు క్వార్టర్స్‌లో ఆడనున్నాయి. అనంతరం 5 నుండి 8 స్థానాలకు, నేడు భారత్ జట్టు బెల్జియంతో తలపడనుంది.

వన్డే జట్టులో చోటు దక్కని చండీమాల్

శ్రీలంక టెస్ట్ కెప్టెన్ చండీమాల్‌కు వన్డే జట్టులో స్థానం లభించలేదు. డిసెంబర్ 10 నుండి భారత్‌తో మూడు వన్డేలలో శ్రీలంక తలపడనుంది. వన్డే సిరిస్‌కు శ్రీలంక కెప్టెన్‌గా పెరీరాను ఇప్పటికే శ్రీలంక బోర్డు ప్రకటించింది. మంగళవారంనాడు ప్రకటించిన వన్డేజట్టులో చండీమాల్‌కు స్థానం దక్కకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. మూడో టెస్ట్‌లో చండీమాల్ 164 పరుగులతో జట్టు ఫాలోఆన్‌నుండి బయటపడేశాడు. అయినా శ్రీలంకబోర్డు చండీమాల్‌ను ఎంపికచేయకపోవడం గమనార్హం.

నేడు గురుకుల క్రీడల ఫైనల్ పోటీలు



వాలీబాల్‌లో ఆడుతున్న బాలికల జట్టు

ప్రజాశక్తి - తాడికొండ (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా తాడికొండలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు మంగళవారం రెండోరోజుకు చేరుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 500 మంది వరకు పాల్గొంటున్న క్రీడల్లో చెస్, క్యారెమ్స్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, టెన్నీకాయిట్ తదితర క్రీడాంశాల్లో బాల, బాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పలు క్రీడలు సెమీఫైనల్స్, ఫైనల్స్ దశకు చేరాయి. బుధవారం ఫైనల్ పోటీలతోపాటు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించనున్నారు. బాలుర టెన్నీకాయిట్‌లో బొబ్బిలి విజేతగా నిలవగా, నర్సీపట్నం రెండో స్థానంలో నిలిచాయి. బ్యాడ్మింటన్ బాలుర విభాగంలో నర్సీపట్నం విజయం సాధించగా రీజినల్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ తాడికొండ రన్నర్‌గా నిలిచింది. బాలికల విభాగంలో ముసునూరు, కొవ్వూరు జట్లు తొలి రెండు స్థానాలు సాధించాయి.

నేడు ముగియనున్న బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి - తెనాలి

గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ మెమోరియల్ జాతీయ సబ్ జూనియర్ బాడ్మింటన్ పోటీలు తుది దశకు చేరుకున్నాయి. మంగళవారం సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో అండర్-13, అండర్15 విభాగాల్లో బాల, బాలికలకు వేర్వేరుగా క్వార్టర్ ఫైనల్స్, సెమీఫైనల్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. పోటీలను రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి, క్రీడల శాఖ కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం సందర్శించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న పోటీలకు వసతులు, క్రీడాకారులకు రక్షణ కల్పించడం అభినందనీయమన్నారు. మండల కేంద్రంలోనే క్రీడల నిర్వహణను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. రాష్ట్రంలోని 175 ప్రాంతాల్లో ఒక్కో చోట రూ.2 కోట్లతో క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

మైదానంలో షమీ, లక్మల్ వాంతులు



న్యూఢిల్లీలో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌కు కాలుష్యం బెడద వదల్లేదు. మంగళవారం భారత ఫాస్ట్ బౌలర్ బౌలర్ షమీ సైతం మైదానంలోనే వాంతులు చేసుకున్నాడు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన అనంతరం ఐదు ఓవర్లు వేసిన అనంతరం ఆరో ఓవర్ వేసే క్రమంలో షమి 5.5 బంతికి సమర విక్రమ (5)ను అవుట్ చేశాడు. ఆ తర్వాత షమి బౌలింగ్ వేసే క్రమంలో కాస్త ఇబ్బంది పడి మైదానంలోనే వాంతి చేసుకున్నాడు. అనంతరం కాస్త సర్దుకున్నాక ఆ ఓవర్లో మిగిలి ఉన్న ఒక్క బంతిని పూరి తచేశాడు. 7వ ఓవర్ అనంతరం షమి అంపైర్‌కు విషయాన్ని తెలియజేసి మైదానాన్ని వీడాడు. శ్రీలంక క్రీడాకారులు మైదానంలో మాస్క్‌లు వేసుకొని ఫీల్డింగ్‌కు వచ్చారు. లంక బౌలర్ సురంగ లక్మల్ కూడా మైదానంలో వాంతి చేసుకున్నాడు. నాలుగు రోజులుగా నూఢిల్లీలో కాలుష్యం ప్రమాదకరస్థాయికి చేరిన విషయం తెలిసిందే. డ్రెస్సింగ్ రూమ్‌లో సైతం శ్రీలంక క్రీడాకారులు కొంత ఇబ్బందిపడ్డారు. సోమవారం రాత్రి సురంగ లక్మల్, లాహిరు గమగె, ధనంజయ డిసిల్వా వాంతులు చేసుకున్నారని తెలిసింది.

ఇంటర్‌లోనూ గ్రేడ్లు

- ఈ ఏడాది నుంచే నూతన విధానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్‌లో ప్రస్తుతం ఉన్న మార్కుల విధానానికి స్వస్తి పలుకుతూ గ్రేడ్లతో పాటు, గ్రేడ్ పాయింట్ల విధానాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి బి ఉదయలక్ష్మి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విధానం 2017-18 పరీక్షల నుంచే అమలవుతాయని పేర్కొన్నారు. ప్రతి పేపర్లో 35 శాతం మార్కుల్ని పాస్ మార్కులుగా, అంధ, చెవిటి, మూగ విద్యార్థుల పాసు మార్కుల్ని ప్రతి పేపర్లో 25 శాతంగా నిర్ణయించినట్లు తెలిపారు. విద్యార్థులు పొందిన మార్కుల్ని మార్క్స్ షీట్‌లో ముద్రించరని, కేవలం గ్రేడ్ పాయింట్లు మాత్రమే ఉంటాయని పేర్కొన్నారు.

మార్కులుగ్రేడ్‌గ్రేడ్‌పాయింట్91-100ఎ110.081-90ఎ29.071-80బి18.061-70బి27.051-60సి16.041-50సి25.035-40డి14.000-34ఎఫ్‌ఫెయిల్

పాత్రికేయుల అక్రిడిటేషన్ల గడువు పెంపు

- సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పాత్రికేయుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలల వరకు పొడిగించినట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ ఎస్ వెంకటేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న అక్రిడిటేషన్ నిబంధనల్లో మార్పులు చేయడానికి సబ్ కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీ సూచనలు, సలహాలపై నూతన మార్గదర్శకాల్ని రూపొందిస్తామన్నారు. దీంతో పాటు కాలపరిమితి పూర్తి అయిన రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల పునరుద్ధరణ కూడా జరగాల్సి ఉందన్నారు. ఈ కారణాల వల్ల జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంజూరు చేసిన మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మార్చి వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు.

హజ్ యాత్రకు 690 దరఖాస్తులు

- రేపటితో ముగియనున్న గడువు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ ఏడాది హజ్ యాత్రకు దరఖాస్తుల సంఖ్య బాగా తగ్గిందని, ఇప్పటి వరకు 690 దరఖాస్తులొచ్చాయని సెంట్రల్ హజ్ కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నెల 7 వరకు దరఖాస్తులు చేసుకోడానికి గడువు ఉన్నట్టు తెలిపింది. ఈ ఏడాదిలో ఆంధ్రప్రదేశ్ హజ్ కోటా కింద సుమారు 3వేల మంది హజ్ యాత్రకు అవకాశం ఉండగా, మంగళవారం వరకు కేవలం 690 మంది మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారు. అనంతపురం నుంచి 98, చిత్తూరు 90, తూర్పు గోదావరి 12, గుంటూరు 88, కడప 82, కృష్ణా 80, కర్నూలు 143, నెల్లూరు 3, ప్రకాశం 40, విశాఖపట్నం 31, విజయనగరం 16, పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఏడుగురు దరఖాస్తులు చేసుకున్నారు. నిర్ణీత కోటా కంటే ఎక్కువ దరఖాస్తులొస్తే డ్రా తీస్తారు. తక్కువ దరఖాస్తులొస్తే డ్రా లేకుండానే హజ్ యాత్రకు వెళ్లేందుకు అవకాశముంటుంది. ఒక వేళ సంఖ్య పెరిగితే జనవరి మొదటి వారంలో డ్రా ఉంటుందని రాష్ట్ర హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ అధికారి మహ్మద్ లియాఖత్ ఆలీ తెలిపారు. దరఖాస్తుదారుల్లో 70 ఏళ్లకు పై బడిన వారుంటే రిజర్వ్ కేటగిరీ కిందకు వస్తారని, వీరు నేరుగా హజ్ యాత్రకు వెళ్లొచ్చని ఆయన పేర్కొన్నారు.

ఉన్న పరిశ్రమలకే దిక్కులేదు...

- కొత్తవి ఎక్కడ నుంచి వస్తాయి
- బాబువన్నీ దిక్కుమాలిన పనులే
- 'అనంత' పాదయాత్రలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

'ఉన్న పరిశ్రమలకే దిక్కులేదు... కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి వస్తాయట.. ఆ పేర్లతో సెలవు కావాలనుకున్నప్పుడల్లా ప్రత్యేక విమానాల్లో విదేశాలు తిరగడం మినహా రాష్ట్రానికి ఒనగూరిందేమీ లేదు.' అని వైసిపి అధినేత వైఎస్.జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబుని విమర్శించారు. ప్రజాసంకల్ప పాదయాత్ర అనంతపురం జిల్లాలో రెండో రోజు సాగింది. మంగళవారం ఉదయం గుత్తి అనంతపురం నుంచి పెద్దవడుగూరు మీదుగా రాత్రికి చిన్నవడుగూరుకు ఆయన చేరుకున్నారు. పెద్దవడుగూరు మండల కేంద్రంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ చర్యల కారణంగా గ్రానైట్, నాపరాయి పరిశ్రమలు మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

బాబు ముఖ్యమంత్రి కాకముందు పరిశ్రమలకు విద్యుత్ ఛార్జీలు యూనిట్ రూ.3.70 ఉంటే ఇప్పుడు రూ.8.70కు పెంచారని తెలిపారు. రాయితీని రెండింతలు పెంచారని పేర్కొన్నారు. దీంతో నాపరాయి, గ్రానైట్ పరిశ్రమలు దెబ్బతిని కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఈ రకంగా ఉన్న పరిశ్రమలు దెబ్బతింటుంటే వాటిని నిలబెట్టని ముఖ్యమంత్రి కొత్త పరిశ్రమలను ఇక్కడికి తీసుకొస్తానంటూ దక్షిణ కొరియాకు వెళ్లారని చెప్పారు. ఆయన సెలవు కావాలనుకున్నప్పుడు ప్రత్యేక విమానంలో పర్యటనలు చేయడం మినహా ప్రయోజనం ఏమీ లేదని విమర్శించారు. ఆయన మొహం చూసి పరిశ్రమలు వస్తాయా అని ప్రశ్నించారు. చంద్రబాబువన్నీ పనికిమాలిన, దిక్కుమాలిన వెధవ పనులేనని విమర్శించారు.

చౌకధర దుకాణాలను మూసివేసి రిలయన్సు, ఫ్యూచర్ గ్రూపులకు విలేజ్ మాల్స్ పేరుతో కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దీని ద్వారా ప్రజలకు ఇప్పటి వరకు 60 శాతం తక్కువ ధరకు లభించే సరుకులు 20 శాతానికి పడిపోయే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రి సమన్వయకర్త పెద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అనంతపురం జిల్లా పెద్దవడుగూరులో వైఎస్.జగన్‌కు సమస్యలు వివరిస్తున్న మహిళ

ముగిసిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ మెయిన్స్

- 51.08 శాతం హాజరు
- త్వరలో రెస్పాన్స్‌షీట్ల అప్‌లోడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ (స్పెషలిస్ట్) పోస్టుల భర్తీకి సంబంధించి మెయిన్స్ పరీక్షలు ముగిశాయి. ఈ నెల 4, 5 తేదీల్లో జరిగిన పరీక్షలకు 51.08 శాతం హాజరు నమోదు అయ్యింది. మొత్తం 24 పోస్టులకుగాను 276 మంది మెయిన్స్ అర్హత సాధించారు. వీరిలో 141 మంది పరీక్షలకు హాజరయ్యారు. గైనకాలజీ విభాగంలో 66 మందికి 30 మంది పరీక్షకు హాజరుకాగా, అనస్థీషియా విభాగానికి సంబంధించి 48 మందికిగాను 26 మంది పరీక్షకు హాజరయ్యారు. ఫ్రిడియాట్రిక్ విభాగానికి 56 మందికి 34 మంది, జనరల్ మెడిసిన్‌కు 27 మందికి 12 మంది, జనరల్ సర్జన్‌కు 17 మందికిగాను 10 మంది, ఆర్థోపెడిక్స్‌కు 13 మందికి 5 మంది, ఈఎన్‌టీకి 42 మందికిగాను 22 మంది, పాథాలజీ విభాగానికిగాను 7 మందికి ఇద్దరు పరీక్షకు హాజరయ్యారు. మెయిన్స్ పరీక్షకు సంబంధించి ప్రాథమిక "కీ"ని త్వరలో విడుదల చేయనున్నట్లు ఏపీపీఎస్సీ ఒక ప్రకటనలో తెలిపింది. క్వశ్చన్ పేపర్‌తో పాటు అభ్యర్థుల రెస్పాన్స్ షీట్‌లను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయనున్నట్లు పేర్కొంది. అలాగే ప్రాథమిక "కీ" వెలువడిన నాటి నుంచి వారం రోజుల్లో అభ్యర్థులు తమ అభ్యంతరాలను నమోదు చేసుకోవచ్చని సూచించింది. వెబ్‌సైట్‌లో సూచించిన ఫార్మాట్‌లోనే అభ్యంతరాలను తెలపాలని స్పష్టం చేసింది.

ఫుడ్ ప్రాసెసింగ్‌తో రైతులకు లబ్ధి

- రాయలసీమలో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్
- సిఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతులకు మేలు కలగజేయడమే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల లక్ష్యమని సిఎస్ దినేష్‌కుమార్ అధికారులకు స్పష్టంచేశారు. మంచి ధర వచ్చే వరకు కోల్డ్ చైన్‌లో పంట ఉత్పత్తుల్ని నిల్వ చేసుకునే సౌలభ్యం రైతులకు కల్పించాలని, తద్వారా వారికి లబ్ధి చేకూరాలని అధికారులకు సూచించారు. ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ (ఏపిఎఫ్‌పిఎస్) ఆధ్వర్యంలో అమలవుతున్న ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 2015-20 పై మంగళవారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులకు అనుమతులతో సరిపెట్టకుండా, వాటి నిర్వహణ తీరు, ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాల అమలు తీరు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారుల్ని ఆదేశించారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుతో పెట్టుబడిదారుల తోపాటు రైతులకు కూడా ఆర్థికంగా మేలు కలగాలన్నారు. రాష్ట్రంలో టమాటా ధరల్లో చాలా వ్యత్యాసం ఉంటోందన్నారు. వాటి ధరలు ఒక ఏడాది గరిష్ఠంగా కిలో రూ.100కు చేరితే, కనిష్ఠంగా 50 పైసలకు పడిపోతోందన్నారు. ఈ భారీ వ్యత్యాసాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. జీతాల చెల్లింపులోనూ కార్మిక చట్టాలు అమలయ్యేలా చూడాలన్నారు. రాయలసీమలో హార్టీకల్చర్ సాగు విస్తీర్ణం పెరుగుతున్నందున అక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో ఉత్పత్తుల నాణ్యతను పరీక్షించే ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని జిల్లాల్లో స్వయం సహాయక బృందాలకు ఆహార ఉత్పత్తుల తయారీలో శిక్షణ ఇచ్చి, వారు ఆర్థికంగా బలోపేతమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు తగిన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. ఏపిలో నెలకొల్పుతున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వంటి వివరాలపై ఏపిఎఫ్‌పిఎస్ అధికారులు సిఎస్‌కు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏపిఎఫ్‌పిఎస్ కార్యదర్శి గిరిజా శంకర్, సిఇఒ ఎస్. ప్రసాద్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

సైన్స్

12 నిమిషాల్లో ఫుల్ చార్జింగ్

గ్రాఫీన్‌తో బ్యాటరీ రూపొందించిన పరిశోధకులు

న్యూఢిల్లీ: గ్రాఫీన్...ఛార్జింగ్ బ్యాటరీల రూపకల్పనలో అద్భుతాలు సృష్టించే రసాయన పదార్థం. దీనితో తయారుచేసే బ్యాటరీ 12 నిమిషాల్లోనే ఫుల్ ఛార్జింగ్ అవుతుందని దక్షిణ కొరియాలోని శామ్‌సంగ్ అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సెయిట్) పరిశోధకులు తెలిపారు. ప్రస్తుతం మొబైల్స్‌లో లిథియంతో రూపొందిన బ్యాటరీని వినియోగిస్తున్నాం. ఫాస్ట్ ఛార్జింగ్ సాంకేతికతను జోడించినప్పటికీ ఫుల్ ఛార్జింగ్ కావాలంటనే కనీసం గంట సమయం పడుతుంది. కానీ గ్రాఫీన్ బ్యాటరీ ఐదు రెట్ల వేగంతో ఛార్జింగ్ అవుతుందని సెయిట్ తెలిపింది. మొబైల్, ఎలక్ట్రికల్ వాహనాల తయారీలో ఇది మరో విప్లవం తీసుకురానుందని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. బ్యాటరీలో వినియోగించే ఆనోడ్ రక్షణ పూత, కాథోడ్ పదార్థాల్లో ఈ గ్రాఫీన్‌ను వినియోగిస్తామని, దీంతో ఛార్జింగ్ వేగం పెంచడంతోపాటు బ్యాటరీ వేడెక్కడాన్ని తగ్గించొచ్చని పేర్కొన్నారు. తద్వారా కాలిపోవడం, పేలిపోవడం వంటి ప్రమాదాలు కూడా తగ్గుతాయని చెప్పారు.



Published and Printed by Paturu Ramaiah on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governarpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Paturu Ramaiah, Ph : 2577248, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68



‘నా అక్కలూ..చెల్లెళ్లు... తమ్ముళ్ల కళ్లలో వెలుగులు చూసినపుడే నా నిజమైన పుట్టిన రోజు’

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16 వెల: ₹ 5.00

బుధవారం 6-12-2017

సంపుటి: 10 సంచిక: 255



ఎగుమతులకు ప్రోత్సాహకాలు


విదేశీ వాణిజ్య విధాన మధ్యంతర సమీక్షలో కేంద్రం నిర్ణయం – బిజినెస్‌లో



భారత్‌కు గూగుల్ బొనాంజా

చౌక స్మార్ట్‌ఫోన్ల కోసం ‘ఓరియో గో’.. మ్యాప్స్‌లో బైక్ మోడ్ ఫీచర్ – బిజినెస్‌లో

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ఇదేమి పరిపాలన?

ఇక్కడి వ్యవహారాలు చూస్తే గుండె దహించుకుపోతోంది...

రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారశైలిపై తీవ్రంగా స్పందించిన హైకోర్టు

- పాలన మొత్తం గందరగోళం
- ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రానికి అసలు పెట్టుబడులు రావు
- పెట్టుబడుల కోసం ప్రపంచం మొత్తం తిరుగుతూ ఇక్కడి వారిని పట్టించుకోరు
- మా ముందుకు వస్తున్న కేసులు చూస్తుంటే పరిస్థితి అర్థమవుతోంది
- పరిశ్రమకు భూములిచ్చి రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయరా?
- రుణం రానందుకు అలా వదిలేస్తే స్వాధీనం చేసుకుంటారా?
- ఎస్కో కంపెనీకి భూములు తిరిగి స్వాధీనం చేయండి
- మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన న్యాయమూర్తి

సాక్షి, హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవహారాలను గమనిస్తుంటే గుండె దహించుకుపోతోందని ఘాటుగా వ్యాఖ్యానించింది. తమ ముందుకు వస్తున్న అనేక కేసులను విచారిస్తుంటే అక్కడ ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో అవగతమవుతోందని తెలిపింది. పాలన మొత్తం ఒక పద్ధతి లేకుండా గందరగోళంగా తయారైందని వ్యాఖ్యానించింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటూ మలేసియా, సింగపూర్, కొరియా కంపెనీలను ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ఇక్కడి కంపెనీలు, పరిశ్రమల గురించి పట్టదా? అని ప్రశ్నించింది. పరిశ్రమ ఏర్పాటు కోసం భూములు కేటాయించినప్పుడు, రెవెన్యూ రికార్డుల్లో ఆ మేరకు మార్పులు చేయకపోగా, పరిశ్రమ ఏర్పాటు చేయలేదంటూ ఆ భూములు స్వాధీనం చేసుకోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రికార్డుల్లో మార్పులు చేయకపోవడం వల్ల ఆ పరిశ్రమ యాజమాన్యం రుణాలు తీసుకునే అవకాశం లేకుండా పోయిందని, దీంతో ఆ భూములను అలా వదిలేయాల్సి వచ్చిందని తెలిపింది. రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పినా స్థానిక తహసీల్దార్ పట్టించుకోకపోవడం రాష్ట్రంలో పాలన తీరుకు అద్దం పడుతోందని వ్యాఖ్యానించింది. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రానికి ఎటువంటి పెట్టుబడులు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పింది. పరిశ్రమకు కేటాయించిన భూమిని తిరిగి ఆ కంపెనీకి స్వాధీనం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి ఎం.ఎస్.రామచంద్రరావు మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

ఐదేళ్ల పాటు భూ బదలాయింపు నిలుపుదల...

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వెంకటగిరి మండలం, చెవిరెడ్డిపల్లి గ్రామం, సర్వే నంబర్ 105లో స్పిన్నింగ్ మిల్లు ఏర్పాటు నిమిత్తం ఎస్కో కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం 1991లో మార్కెట్ ధరపై 30 ఎకరాల భూమిని బదలాయించింది. దీంతో ఆ కంపెనీ మిల్లు ఏర్పాటుకు అవసరమైన అనుమతుల కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం భూ బదలాయింపును తాత్కాలికంగా నిలిపేస్తూ

మిగతా 2వ పేజీలో ▶

> ప్రభుత్వం విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తోంది. ఇక్కడ ఉన్న కంపెనీలు, పరిశ్రమల గురించి మాత్రం పట్టించుకోదు. పెట్టుబడులు ఊరికే వస్తాయా? అందుకు అనువైన వాతావరణం ఉండాలి కదా.. ప్రస్తుతం ఉన్న వాతావరణం ఇలాగే కొనసాగితే ఒక్క కంపెనీ కూడా రాష్ట్రానికి రాదు. నేను ఈ విషయాలను చాలా బాధతో చెబుతున్నా.
>
> – హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావు



మంగళవారం అనంతపురం జిల్లా పెద్దవడుగూరులో అశేష జనవాహిని మధ్య పాదయాత్ర సాగిస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

రాష్ట్రంలో రాక్షస పాలన

వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆగ్రహం

- న్యాయం, ధర్మం లేదు.. ఇళ్లు కూల్చేస్తున్నారు.. తోటలను నరికేస్తున్నారు..
- హత్యలు చేస్తున్నారు.. సాక్షులను బెదిరిస్తున్నారు..
- ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కొంటున్నా అడిగే నాథుడే లేడు
- పేదలకు ఉపయోగపడే రేషన్ షాపులు మూతేసి బడా మాల్స్ తెస్తున్నారు
- చంద్రబాబునాయుడు దుర్మార్గపు పాలన సాగిస్తున్నారు
- సెలవు తీసుకోవాలనుకుంటే విదేశాలకు వెళుతున్నారు
- ఒక్క పరిశ్రమ వచ్చింది లేదుకానీ ప్రైవేట్ విమానమెక్కి విదేశాల్లో చక్కర్లు
- ఇలాంటి నాయకుడు మనకు అవసరమా?
- పెద్దవడుగూరు సభలో నిప్పులు చెరిగిన ప్రతిపక్ష నేత

ప్రజా సంకల్ప పాదయాత్ర నుంచి
సాక్షి ప్రత్యేక ప్రతినిధి :

‘హత్యలు చేస్తున్నారు.. ఆ కేసుల్లో సాక్షులను బెదిరిస్తున్నారు.. న్యాయం, ధర్మం అనేదే లేకుండా పోయింది.. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంద’ని ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో భాగంగా 27వ రోజు మంగళవారం అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్ద వడుగూరు బహిరంగ సభలో జగన్ ప్రసంగించారు. ‘తాడిపత్రి నియోజకవర్గంలోని అప్పేచర్ల గ్రామంలో ఏం జరిగిందో మీ

మిగతా 6వ పేజీలో ▶

మూడు నెలల్లో తేల్చాల్సిందే

■ చట్టసభల సభ్యుల అనర్హతపై నిర్ణయం ఆలస్యమైతే ఫిరాయింపుల నిరోధక చట్టం లక్ష్యాన్ని దెబ్బతీసినట్లేనని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. సభ్యుల అనర్హతపై అందిన ఫిర్యాదులను ఆయా సభల ప్రిసైడింగ్ అధికారులు పరిశీలించి మూడు నెలలలోగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు.



5 లో

మహానటి


■ నేడు సావిత్రి జయంతి సందర్భంగా ఆమె కుమార్తె విజయ చాముండేశ్వరితో ‘సాక్షి’ సంభాషణ

-ఫ్యామిలీలో



నేడు సాక్షి టీవీలో జగన్ ఇంటర్వ్యూ

- విశ్వసనీయత కోల్పోయిన తర్వాత పదవులకు అర్థం ఉండదు
- చనిపోయిన తర్వాత మన గురించి ఏమనుకుంటున్నారన్నదే జీవితానికి నిజమైన అర్థం
- ఓదార్పు యాత్రకు అనుమతించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు
- ప్రలోభాలను కాదని 40 మంది ఎమ్మెల్యేలు నా వెంటే ఉన్నారంటే దానర్థం ఏమిటి?



ప్రజా సంకల్ప పాదయాత్ర మొదలై నెల రోజులు పూర్తయిన సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కొమ్మినేని శ్రీనివాసరావు ప్రత్యేక ఇంటర్వ్యూ ఈ రోజు రాత్రి 7 గంటలకు







లంచం తీసుకుంటుంటే తీసేశారు.. మళ్లీ ఇచ్చి వచ్చేశాను..!!



మేకిన్ ఇండియా కొరియా సెంటర్, ఏపీ ప్రభుత్వం మధ్య ఎంఓయూ పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

పెట్టుబడుల్లో మీకు అగ్రస్థానం

దక్షిణ కొరియాకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ

- పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్‌కు తరలిరావాలని పిలుపు
- పరిశ్రమలకు సింగిల్ డెస్కు పోర్టల్ ద్వారా అనుమతులు

11 లో

- బుసాన్ నగరం బిజినెస్ సెమినార్‌లో ప్రసంగం

ఇంటర్‌లో ఇక గ్రేడింగ్

మార్కుల విధానానికి స్వస్తి.. గ్రేడింగ్ విధానానికి శ్రీకారం

- 2018 మార్చి ఫస్టియర్ నుంచి వర్తింపు
- పరీక్ష ఫలితాలు గ్రేడ్‌లు, గ్రేడ్ పాయింట్లలోనే ప్రకటన

11 లో

- ఉత్తర్వులు జారీ చేసిన ఇంటర్ బోర్డు






ఆర్కే నగర్‌లో హైడ్రామా

■ ఈనెల 21న నిర్వహించే ఆర్కే నగర్ ఉపఎన్నిక నామినేషన్ల పరిశీలన సందర్భంగా మంగళవారం భారీ హైడ్రామా నడిచింది. సాంకేతిక కారణాలు చూపుతూ ఎన్నికల అధికారులు సినీ నటుడు విశాల్ నామినేషన్‌ను తిరస్కరించారు.

- 5లో



రేపు, ఎల్లుండి భారీ వర్షాలు

- తీవ్ర వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం
- కోస్తా జిల్లాలకు భారీ వర్ష సూచన
- సముద్రంలోకి వేటకు వెళ్లరాదని ఐఎండీ హెచ్చరిక

- 2లో



ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమైన రాష్ట్ర మంత్రి దేవినేని ఉమా తదితరులు

మీ లోపాలు కేంద్రంపై నెట్టొద్దు

పనులు పూర్తి కావడం లేదంటూ రాద్ధాంతం చేయొద్దు

మాకు పోలవరం ఒక లెక్క కాదు.. 2018 కల్లా ప్రాజెక్టు పూర్తి కావాల్సిందే

కేంద్ర జలవనరుల మంత్రి గడ్కరీ స్పష్టీకరణ.. రాష్ట్ర ప్రభుత్వం, కాంట్రాక్టర్లతో భేటీ

22న క్షేత్రస్థాయిలో పనులు పరిశీలిస్తా.. ఆ తర్వాతే తదుపరి చర్యలు, నిర్ణయాలు

సవరించిన అంచనాలు, కాంట్రాక్టర్ మార్పుపై సీఎంతో చర్చిస్తా

2 లో

‘ట్రావెల్ బ్యాన్’కు తొలగిన అడ్డంకి

■ ఆరు ముస్లిం దేశాలు లక్ష్యంగా అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన ప్రయాణ నిషేధ ఉత్తర్వుల అమలుకు అవరోధం తొలగింది. ఇరాన్, లిబియా, సిరియా, యెమెన్, సొమాలియా, చాడ్ దేశాలపై విధించిన ట్రావెల్ బ్యాన్‌కు అమెరికా సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. దీంతోపాటు అధ్యక్షుడి ఉత్తర్వులకు వ్యతిరేకంగా వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ వేగవంతం చేయాలని పేర్కొంది.

- 5లో



షాపులు, హోటళ్ల ఖాతాలను ఎందుకు తనిఖీ చేయలేదు?

డిప్యూటీ కమిషనర్ వ్యక్తిగత హాజరుకు హైకోర్టు ఆదేశం

సాక్షి, హైదరాబాద్: తిరుమలలోని షాపులు, హోటళ్లు తమ ఖాతాలను సక్రమంగా నిర్వహిస్తున్నాయో లేదో తనిఖీ చేయాలన్న తమ ఆదేశాలను అమలు చేయకపోవడంపై ఉమ్మడి హైకోర్టు మంగళవారం చిత్తూరు అమ్మకపు పన్నుశాఖ డిప్యూటీ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎందుకు తనిఖీలు చేయలేదో స్వయంగా కోర్టు ముందు హాజరై వివరణ ఇవ్వాలని డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 19కి వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. తిరుమలలో వ్యాపారులు తినుబండారాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని, దీనిపై ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదంటూ చిత్తూరుకు చెందిన పరిహార సేవా సమితి గతేడాది హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై ఇప్పటికే పలుమార్లు విచారణ జరిపిన ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం మరోసారి విచారణ చేపట్టింది.

ఆర్టీసీ కార్మికుల 'లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్'కు అనుమతి

సాక్షి, అమరావతి: ఏపీఎస్ ఆర్టీసీ కార్మికులకు 2015 ఏడాదికి సంబంధించి లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ (నగదుగా మార్చుకోవడానికి)కి యాజమాన్యం ఆమోదం తెలిపింది. డిసెంబర్ 20వ తేదీన ఈ మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించనున్నట్లు సంస్థ ఎండీ మాలకొండయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం వల్ల 55వేల మంది కార్మికులకు లబ్ధి చేకూరనుందని, కార్మికులంతా వారు పనిచేసే యూనిట్ల వద్ద దరఖాస్తు చేసుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో తాము చేసిన విజ్ఞప్తి మేరకు సంస్థ ఈ నిర్ణయం తీసుకోవడంపై యూనియన్ నాయకులు పీవీ రమణారెడ్డి, ప్రసాద్, డీఎస్‌పీ రావు, వై. శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.

రేపు, ఎల్లుండి భారీ వర్షాలు

- తీవ్ర వాయుగుండంగా మారనున్న అల్పపీడనం
- కోస్తా జిల్లాలకు భారీ వర్ష సూచన
- సముద్రంలోకి వేటకు వెళ్లరాదని ఐఎండీ హెచ్చరిక



సాక్షి, అమరావతి/విశాఖపట్నం: దక్షిణ అండమాన్‌కు ఆనుకొని ఆగ్నేయ బంగాళా ఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 5.8 కిమీ ఎత్తులో ఆవరించి ఉంది. నేటి(బుధవారం) ఉదయానికి ఈ తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారనుంది. అనంతరం రానున్న 48 గంటల్లో బలపడి రెండు రోజులపాటు ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర వైపు పయనిస్తుందని భారత వాతావరణ విభాగం ఐఎండీ మంగళవారం రాత్రి విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. గురు, శుక్రవారాల్లో కోస్తాంధ్ర, రాయలసీమల్లో అనేకచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. రానున్న 3 రోజులు తీరం వెంబడి గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని ఐఎండీ హెచ్చరించింది. మరోవైపు రాయలసీమలో పొడిగాలులతో కూడిన వాతావరణం కొనసాగుతోంది.

పంటను ఇళ్లకు చేర్చుకోండి: అధికారులు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పొలాల్లో కోత కోసిన వరిని నూర్పిళ్ల పూర్తి చేసి ఇళ్లకు చేర్చుకోవాలని, ఇతర వ్యవసాయోత్పత్తులను కూడా తడవకుండా తగు ఏర్పాట్లు చేసుకోవాలని కోస్తాంధ్ర జిల్లాల అధికార యంత్రాంగం రైతులకు సూచించింది. రెవెన్యూ అధికారులు దండోరా ద్వారా ప్రజలకు వాయుగుండం ప్రభావం గురించి ముందుగానే తెలియజేయడంతోపాటు వ్యవసాయ అధికారులను కూడా అప్రమత్తం చేశారు. కోస్తా జిల్లాల్లోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు ఈమేరకు వ్యవసాయ అధికారులతో సమన్వయంతో వ్యవహరిస్తూ రైతులను చైతన్య పరుస్తున్నారు.

చెల్లని క్యాలెండర్!

అతీగతీలేని ఏపీపీఎస్సీ 42 నోటిఫికేషన్లు

సాక్షి, అమరావతి: ఎన్నికల సమయంలో టీడీపీ ఇచ్చిన హామీలు గాలికి కొట్టుకుపోతున్నాయి. 'ఉద్యోగాల భర్తీకి ఏటా క్యాలెండర్' అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేనిఫెస్టోకే పరిమితమైంది. ఈ మూడున్నరేళ్లలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ద్వారా విడుదలైన నోటిఫికేషన్ క్యాలెండర్ ఒక్కటి(2016) మాత్రమే కావటం గమనార్హం. అందులోని పోస్టుల్లో కూడా అత్యధికం భర్తీ కాలేదు. ఆ తర్వాత ఏపీపీఎస్సీ విడుదల చేసిన తాత్కాలిక క్యాలెండర్‌కు కాలం చెల్లుతోంది. దీని ప్రకారం నోటిఫికేషన్ల విడుదలకు అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వం నిరుద్యోగులతో ఆటలాడుతోంది. ఇక కొత్త నోటిఫికేషన్ల ఊసే లేదు.

కొత్త క్యాలెండర్ మేలో విడుదలైనా...

ఏపీపీఎస్సీ ఈ ఏడాది మేలో కొత్త తాత్కాలిక క్యాలెండర్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం జూలై నుంచి నోటిఫికేషన్లు విడుదల చేసి.. 2018 నుంచి పరీక్షలు నిర్వహించాలి. అయితే 7 నెలలు దాటుతున్నా ఒక్క నోటిఫికేషన్ కూడా వెలువడలేదు. వివిధ శాఖల్లో పలు క్యాడర్‌లకు సంబంధించిన పోస్టుల భర్తీకి 42 నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ఏపీపీఎస్సీ పేర్కొన్నా కార్యరూపం దాల్చలేదు. ఆయా విభాగాలకు సంబంధించిన ఖాళీల సమాచారాన్ని కూడా ప్రభుత్వం ఏపీపీఎస్సీకి అందించలేదు.

ఒక్కో పోస్టుకు వేలాది మంది పోటీ

ప్రభుత్వం ఏటా క్యాలెండర్ ప్రకారం పోస్టులు భర్తీచేయకపోవడంతో నిరుద్యోగుల సంఖ్య పెరిగి ఒక్కో పోస్టుకు వేలాది మంది పోటీపడాల్సి వస్తోంది. 2016లో విడుదల చేసిన నోటిఫికేషన్ కింద 1,055 గ్రూప్ 3 పంచాయతీ కార్యదర్శులకు సంబంధించి ఒక్కో పోస్టుకు 550 మంది చొప్పున పోటీ పడ్డారు. అదే గ్రూప్ 2లో 982 పోస్టులు ప్రకటించగా ఒక్కో పోస్టుకు 700 మంది చొప్పున పోటీ పడ్డారు. 2016 డిసెంబర్‌లో ఏపీపీఎస్సీ ద్వారా 4,275 పోస్టుల భర్తీకి 32 నోటిఫికేషన్లు ఇవ్వగా అన్నిటిలోనూ పోటీ తీవ్రంగా ఉంది. వీటిలో గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 1తో సహా పలు పోస్టుల భర్తీ ఇంకా ఎక్కడిదక్కడే ఉంది.

వయోపరిమితి పెంచినా నోటిఫికేషన్లు ఏవి?

వయోపరిమితిని 42 ఏళ్లకు పెంచుతూ గతంలో ఇచ్చిన జీవో 2018 సెప్టెంబర్ వరకు వర్తించేలా సవరణ ఉత్తర్వులు చేసినా నోటిఫికేషన్లు ఎప్పుడు ఇస్తారో చెప్పకపోవటంతో ప్రయోజనం అంతంత మాత్రమే. గత రెండేళ్లలో 42 ఏళ్ల పరిమితిని దాటిపోయిన లక్షలాది మంది నిరుద్యోగులు ఇప్పుడు అనర్హులుగా మారారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచినందున ఇక్కడ కూడా అలాంటి అవకాశం ఇవ్వాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

ఏపీపీఎస్సీ 2017 తాత్కాలిక క్యాలెండర్ (ఇందులో పోస్టులేవీ భర్తీ కాలేదు)

పోస్టు	నోటిఫికేషన్ తేదీ	స్క్రీనింగ్ టెస్టు	మెయిన్ పరీక్ష
ఏఈఈ	జూలై, ఆగస్టు 2017	15.10.2017	2018 ఫిబ్రవరి 3, 4
ఏఎంవీఐ	జూలై, ఆగస్టు 2017	–	29.10.2017
డ్రగ్ ఇన్‌స్పెక్టర్	జులై, ఆగస్టు 2017	–	29.10.2017
లెజిస్లేచర్ ఆఫీసర్	జూలై, ఆగస్టు 2017	–	29.10.2017
టౌన్‌ప్లానింగ్ ఓవర్సీయర్స్	జూలై, ఆగస్టు 2017	12.11.2017	17.3.2018
సహాయ డ్రాఫ్ట్స్‌మెన్	జూలై, ఆగస్టు 2017	--	18.11.2017
సర్వేయర్లు	జూలై, ఆగస్టు 2017	--	18.11.2017
సహాయ లైబ్రేరియన్లు	జూలై, ఆగస్టు 2017	--	18.11.2017
పాలిటెక్నిక్ లెక్చరర్లు	ఆగస్టు, సెప్టెంబర్ 2017	--	10.11.2017
గ్రూప్4 సర్వీసులు	ఆగస్టు, సెప్టెంబర్ 2017	10.12.2017	25.4.2018
ఇంగ్లిష్ రిపోర్టర్లు	ఆగస్టు, సెప్టెంబర్ 2017	--	15.12.2017
సహాయ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్లు	ఆగస్టు, సెప్టెంబర్ 2017	--	15.12.2017
డీఎస్పీలు	ఆగస్టు, సెప్టెంబర్ 2017	--	15.12.2018
జూ.సైంటిఫిక్ ఆఫీసర్	ఆగస్టు, సెప్టెంబర్ 2017	--	15.12.2018
జూనియర్ లెక్చరర్లు	ఆగస్టు, సెప్టెంబర్ 2017	21.01.2018	27.04.2018
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు	సెప్టెంబర్, అక్టోబర్ 2017	25.02.2018	08.06.2018
స్టెనోగ్రాఫర్లు	సెప్టెంబర్, అక్టోబర్ 2017	--	27.01.2018
అసిస్టెంటు ఇంజనీర్లు	సెప్టెంబర్, అక్టోబర్ 2017	07.01.2018	2018 మే 10, 11
గ్రూప్1 సర్వీసులు	అక్టోబర్, నవంబర్ 2017	25.03.2018	2018 జులై 23 నుంచి
గ్రూప్2 సర్వీసులు	నవంబర్, డిసెంబర్ 2017	15.04.2018	2018 సెప్టెంబర్ 1, 2
డిగ్రీ లెక్చరర్లు	నవంబర్, డిసెంబర్ 2017	--	22.02.2018
పంచాయతీ కార్యదర్శులు	డిసెంబర్ 2017	13.05.2018	22.09.2018

మీ లోపాలు కేంద్రంపై నెట్టొద్దు

- 2018 కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాల్సిందే
- కేంద్ర జలవనరుల మంత్రి గడ్కరీ స్పష్టీకరణ

సాక్షి, న్యూఢిల్లీ/అమరావతి: 'మాకు మూడున్నర లక్షల కోట్ల వ్యయంతో జాతీయ రహదారులను నిర్మించిన అనుభవం ఉంది. పోలవరం ప్రాజెక్టు ఒక లెక్క కాదు. ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు ఏం చేయాలో మాకు తెలుసు. మీ లోపాలను కేంద్రంపై నెడుతూ పనులు ముందుకు సాగడం లేదని రాద్ధాంతం చేయడం తగదు. అక్టోబర్‌లో జరిగిన రెండు సమావేశాల్లో నేను, అధికారులు పాల్గొన్నాం. ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు స్పష్టం చేశాం. మీరు పాత సమస్యలనే పదేపదే ప్రస్తావిస్తూ మేం చెప్పిన మార్గదర్శకాలను అమలు చేయకపోతే పనులు ఎలా ముందుకు సాగుతాయి..' అని కేంద్ర జల వనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ నెల 22న తాను పోలవరం ప్రాజెక్టు పురోగతిని పరిశీలిస్తానని, ఆ తర్వాతే తదుపరి చర్యలు, నిర్ణయాలు తీసుకుంటానని చెప్పారు. 2018 డిసెంబర్ కల్లా ప్రాజెక్టు పూర్తి కావాలని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్ మార్పు, సవరించిన అంచనాల ఆమోదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత ఆయనతో చర్చిస్తానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రాజెక్టును నిర్మిస్తున్న కాంట్రాక్టర్లు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులు, సీడబ్ల్యూసీ అధికారులతో మంగళవారం రాత్రి దాదాపు రెండు గంటలపాటు గడ్కరీ ఇక్కడ సమావేశమయ్యారు. ప్రాజెక్టు పనులను సమీక్షించారు.

ఏడు నెలల్లో పనులెలా చేస్తారు..

'2018 ఆఖరు నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి గ్రావిటీ ద్వారా నీళ్విివ్వాలంటే స్పిల్ వే, స్పిల్ ఛానెల్ పనులు పూర్తి కావాలి. కానీ స్పిల్ వే, స్పిల్ ఛానెల్ పనుల్లో 34.06 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను ఇప్పటివరకు 3 లక్షల క్యూబిక్ మీటర్లు కూడా పూర్తి కాలేదు. జూలై నుంచి వరద ప్రారంభం అవుతుంది. ఈ ఏడు నెలల్లో 90 శాతం పనులు ఎలా పూర్తి చేస్తారు..' అని కాంట్రాక్టర్లు, అధికారులను నిలదీశారు. దీనిపై ట్రాన్స్‌ట్రాయ్ ప్రతినిధులు స్పందిస్తూ స్పిల్‌వే, స్పిల్‌ఛానెల్ పనుల్లో కొన్ని పనులకు తాజా ధరలతో ఇటీవల టెండర్ నోటిఫికేషన్ జారీ చేశారని, అవే ధరలు తమకు చెల్లిస్తే ఆ పనులు తామే పూర్తి చేసేవారమని వివరించారు. దీనిపై సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని గడ్కరీ చెప్పారు. ప్రధాన కాంట్రాకర్ తాము చేసిన మట్టి పనులకు గాను రూ.50 కోట్లకు పైగా బకాయి పడ్డారని, బకాయిలు చెల్లించే వరకు పనులు కొనసాగించేది లేదని త్రివేణి సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. దీనిపై గడ్కరీ స్పందిస్తూ.. 'సబ్ కాంట్రాక్టర్లు చేసిన పనులకు నేరుగా బిల్లులు చెల్లించేందుకు ఎస్క్రో అకౌంట్ ఏర్పాటు చేయాల్సిందిగా గత సమావేశంలోనే చెప్పాను. రాష్ట్ర ప్రభుత్వం చేయలేదు. దీనివల్లే పదేపదే సమస్యలు వస్తున్నాయి. తక్షణమే నేరుగా బిల్లులు చెల్లించే ఏర్పాటు చేయండి..' అని ఆదేశించారు. ట్రాన్స్‌ట్రాయ్ ప్రతినిధి జోక్యం చేసుకుంటూ తాము చేస్తున్న పనులకు, ప్రభుత్వం చెల్లిస్తున్న బిల్లులకు పొంతనే లేదని తక్కువ బిల్లులు చెల్లిస్తుండటం వల్ల తాము నష్టపోతున్నామని చెప్పారు. అదనపు బిల్లులు చెల్లింపునకు సంబంధించి క్లెయిమ్‌ల పరిష్కారానికి సీఎం చంద్రబాబు త్రిసభ్య కమిటీ వేశారని, కానీ ఆ కమిటీ ఇప్పటివరకు ఎలాంటి సమావేశం నిర్వహించలేదని ఫిర్యాదు చేశారు. గడ్కరీ మాట్లాడుతూ.. త్రిసభ్య కమిటీ సమావేశమై ట్రాన్స్‌ట్రాయ్ ప్రతిపాదనలు పరిశీలించి ఒప్పందం మేరకు ఉంటే అదనపు బిల్లులు చెల్లించాలని, లేనిపక్షంలో వాటిని తిరస్కరించాలని సూచించారు. ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ నిర్మాణానికి పునాది (డయా ఫ్రమ్ వాల్) పనులే ఇప్పటికీ పూర్తి కాకపోవడాన్ని కూడా గడ్కరీ ఎత్తి చూపారు. ఈ నెల 7,8 తేదీల్లో జాతీయ జలవిద్యుత్ ఉత్పత్తి సంస్థ (ఎన్‌హెచ్‌పీసీ) కమిటీ పోలవరం పనులు పరిశీలించి ఎగువ కాఫర్ డ్యామ్ డిజైన్‌పై స్పష్టత ఇస్తుందని చెప్పారు. ఈ నెల 22న తాను, కేంద్ర జలవనరుల శాఖ, కేంద్ర జల సంఘం, జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ప్రాజెక్టును పరిశీలిస్తానని, ప్రాజెక్టు వేగంగా పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందిస్తానని తెలిపారు. ప్రాజెక్టును వేగవంతంగా అమలు చేయడంలో అనేక సాంకేతిక కారణాలు అడ్డొచ్చాయని, స్థలాన్ని ప్రభుత్వం అప్పగించడంలో 40 నెలల జాప్యం జరిగిందని అంతకుముందు కాంట్రాక్టర్లు తెలిపారు. ఈ పరిస్థితుల్లో 2020 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేయగలమని చెప్పారు.

2019 నాటికి మొత్తం ప్రాజెక్టు పూర్తి చేస్తాం

పోలవరం సమస్యలన్నింటినీ రెండు, మూడు వారాల్లో పరిష్కరించుకొని 2018 నాటికి గ్రావిటీతో నీళ్లు ఇచ్చి, 2019 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని గడ్కరీతో భేటీ అనంతరం మంత్రి ఉమామహేశ్వరరావు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేవరకు తాము మద్దతుగా ఉంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. కొరియా పర్యటనలో ఉన్న సీఎంతో కూడా గడ్కరీ ఫోన్లో మాట్లాడినట్టు తెలిపారు. ప్రాజెక్టు పనులకు సంబంధించిన రూ. 318 కోట్ల పెండింగ్ బిల్లును, ఏఐబీపీ కింద ఏపీలోని ఏడు ప్రాజెక్టులకు రూ. 300 కోట్ల నిధుల విడుదలకు గడ్కరీ అంగీకరించారని తెలిపారు.

ఇదేమి పరిపాలన?

▶ మొదటి పేజీ తరువాయి

1992లో ఉత్తర్వులిచ్చింది. ఐదేళ్ల తర్వాత 1997లో ఆ ఉత్తర్వులను రద్దు చేసింది. దీంతో ఆ కంపెనీ ఏపీఐఐసీ, ఏపీఎస్ఎఫ్‌సీలను ఆశ్రయించి తిరిగి రుణం తీసుకునే ప్రయత్నాలను మొదలు పెట్టింది. అయితే కేటాయించిన భూమి తాలూకు ఒరిజినల్ డాక్యుమెంట్లు తీసుకురావాల్సిందిగా ఏపీఎస్ఎఫ్‌సీ అధికారులు కోరారు. అయితే జిల్లా కలెక్టర్ ఆదేశించినా రికార్డుల్లో కంపెనీ పేరు చేర్చి మార్పులు చేయడానికి ఎమ్మార్వో నిరాకరించారు. రుణం అందకపోవడంతో ఆ కంపెనీ స్పిన్నింగ్ మిల్లు ఏర్పాటు పనులను నిలిపేసింది. 2016లో ఎస్కో కంపెనీకి అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పరిశ్రమ ఏర్పాటు చేయనందున భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోరాదో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కంపెనీ ఇచ్చిన వివరణను పట్టించుకోకుండా ఆ భూమిని వెంకటగిరి మునిసిపాలిటీకి అప్పగించారు. ఇందుకు సంబంధించి ఎస్కో కంపెనీకి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. దీంతో ఎస్కో.. తమకు కేటాయించిన భూమిని తిరిగి తమకు స్వాధీనం చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యాజ్యాన్ని జస్టిస్ రామచంద్రరావు మంగళవారం మరోసారి విచారించారు. అధికారుల తీరు వల్లే కంపెనీ రుణాలు పొందలేకపోయిందని, ఆ కారణంగానే తాము పరిశ్రమ పనులను ప్రారంభించలేకపోయామని పిటిషనర్ తరపు న్యాయవాది జి.జగదీష్ తెలిపారు. ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. పిటిషనర్ ఏళ్ల తరబడి మౌనంగా ఉన్నారని, సంబంధిత అధికారులను కలసి తన ఇబ్బంది గురించి మాట్లాడలేదని అన్నారు.

అధికారులు అన్యాయంగా వ్యవహరిస్తున్నారు..

న్యాయమూర్తి స్పందిస్తూ.. అధికారులను అడుక్కోవాలా? అని ప్రశ్నించారు. 'ఈ కోర్టులో ఓ రోజు మీరు (ఏజీ) కూర్చోండి. అధికారులు ఏం చేస్తున్నారో మీకు తెలుస్తుంది. ఎంత అన్యాయంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుంది. వేధింపులకు సైతం అధికారులు వెనుకాడటం లేదు. ప్రభుత్వం విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తుంది. ఇక్కడ ఉన్న కంపెనీలు, పరిశ్రమల గురించి మాత్రం పట్టించుకోదు. పెట్టుబడులు ఊరికే వస్తాయా? అందుకు అనువైన వాతావరణం ఉండాలి కదా.. ప్రస్తుతం ఉన్న వాతావరణం ఇలాగే కొనసాగితే ఒక్క కంపెనీ కూడా రాష్ట్రానికి రాదు. నేను ఈ విషయాలను చాలా బాధతో చెబుతున్నా. మీరైనా ప్రభుత్వాన్ని గైడ్ చేయండి. కలెక్టర్ ఆదేశిస్తే తహసీల్దార్ చేయరా? ఇదేనా పాలన? దేవుడు వరమిచ్చినా పూజారి పట్టించుకోలేదంటే ఇదే. ఇలాగైతే రాష్ట్రానికి ఎవరొస్తారు?' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎస్కో నుంచి స్వాధీనం చేసుకున్న భూమిని తిరిగి ఆ కంపెనీకి ఇవ్వాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేశారు.

నిబంధనల మేరకే వ్యవహరిస్తాం

- రాజధానిపై సామాజిక కార్యకర్తల లేఖకు ప్రపంచ బ్యాంకు స్పందన
- రైతుల అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాతే ముందడుగు

సాక్షి ప్రతినిధి, అమరావతి బ్యూరో: రైతులను భయపెట్టి తీసుకున్న భూముల్లో నిర్మిస్తున్న రాజధాని వల్ల పర్యావరణానికి పెను ముప్పు ఏర్పడుతుందంటూ దేశంలోని ప్రముఖ సామాజిక కార్యకర్తలు రాసిన లేఖకు ప్రపంచ బ్యాంకు స్పందించింది. రాజధాని నిర్మాణంతో స్థానికుల జీవనోపాధిని కోల్పోతారని, పర్యావరణానికి విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ దేశంలోని 46 మంది ప్రముఖ సామాజిక కార్యకర్తలు, నిపుణులు నవంబర్ 27న ప్రపంచబ్యాంకుకు లేఖ రాసిన విషయం విదితమే. లేఖలో పేర్కొన్న అభ్యంతరాలకు ప్రపంచబ్యాంకు స్పందిస్తూ.. రాజధాని నిర్మాణానికి రుణం మంజూరు చేసే విషయంలో నిబంధనల మేరకు వ్యవహరిస్తామని సమాచారం ఇచ్చింది. సెప్టెంబర్‌లో ప్రపంచ బ్యాంకు తనిఖీ బృందం రాజధానిలో పర్యటించి రూపొందించిన నివేదికను వెబ్‌సైట్‌లో పెట్టి ఆ తర్వాత తొలగించడం పట్ల సామాజిక కార్యకర్తలు లేఖలో అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ తనిఖీ బృందం నివేదికను పరిశీలిస్తున్నామని, ఈనెల 12న బ్యాంకు వెబ్‌సైట్‌లో దానిని అప్‌లోడ్ చేస్తామని ప్రపంచబ్యాంకు తెలిపింది. సామాజిక కార్యకర్తలు లేవనెత్తిన ప్రతి అంశాన్ని పరిశీలిస్తామని, రైతుల అభ్యంతరాలను ప్రభుత్వం పరిష్కరించిన తర్వాతే రుణ మంజూరు విషయంలో తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది.

పరిశీలన కమిటీ ఏర్పాటు యోచన: సామాజిక కార్యకర్తలు లేవనెత్తిన అంశాలను పరిశీలించడానికి వీలుగా ఒక కమిటీ ఏర్పాటు చేసే యోచనలో ప్రపంచ బ్యాంకు ఉన్నట్లు సమాచారం. ప్రతిపాదిత కమిటీలో వివిధ రంగాల నిపుణులను నియమిస్తారని తెలిసింది. సహజ న్యాయసూత్రాలకు, పర్యావరణానికి హాని కలిగించే ప్రాజెక్టులకు సహకారం అందించకూడదనే నిబంధన అమలును పర్యవేక్షించడంలో ప్రతిపాదిత కమిటీ కీలకమని భావిస్తున్నారు.

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు వేయండి

- రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడుని ఆదర్శంగా తీసుకోండి
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి

విజయవాడ సిటీ: ఎంపీలు శరద్‌యాదవ్, అలీ అన్వర్‌లపై రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు అనర్హత వేటు వేసి రాజ్యాంగ ప్రతిష్టను ఇనుమడింప చేశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి అన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై జనతాదళ్ (యు) పార్టీ నుంచి వచ్చిన ఫిర్యాదుపై కేవలం రెండు నెలల్లో వెంకయ్యనాయుడు నిర్ణయం తీసుకుని దేశంలో అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. కానీ, ఏపీలో మాత్రం స్పీకర్ కోడెల, సీఎం చంద్రబాబు రాజ్యాంగానికి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. విజయవాడలోని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం పార్టీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లాది విష్ణుతో కలిసి పార్థసారథి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తుందా? లేక వ్యతిరేకిస్తుందా అనే అంశాన్ని స్పీకర్ కోడెల శివప్రసాద్, సీఎం చంద్రబాబు ప్రజలకు స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం అవకాశం వచ్చినప్పుడల్లా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని ధ్వజమెత్తారు. వాస్తవానికి 1985లో రాజ్యాంగంలోని 52 సవరణ 10వ షెడ్యూల్‌లో ఫిరాయింపులకు సంబంధించి స్పష్టమైన నియమావళిని నిర్దేశించారని తెలిపారు. ఒక పార్టీ తరపున గెలిచి వేరే పార్టీకి బహిరంగంగా మద్దతు ప్రకటించినా, నాయకత్వాన్ని ఎదిరించి వేరే పార్టీకి ఓటు వేసినా వారు అనర్హతకు గురవుతారని స్పష్టీకరించారని తెలిపారు. కానీ, మన రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను టీడీపీలోకి చేర్చుకోవడంపై ఆధారాలతో సహా ఫిర్యాదుచేసి అనర్హత వేటు వేయమని రెండేళ్లుగా కోరుతున్నా స్పీకర్ కోడెల ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. రేపటిలోగా వారిపై స్పీకర్, ముఖ్యమంత్రి చంద్రబాబు అనర్హత వేటువేయకపోతే.. ఇద్దరూ రాజ్యాంగ రచయిత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అనర్హులని తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేత పార్థసారథి. చిత్రంలో మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్

తిరుమల తిరుపతి దేవస్థానములు :: తిరుపతి

వాక్-ఇన్-ఇంటర్వ్యూ

S.V. ఫౌండేషన్ ఫర్ ఇండీజినియస్ క్యాటిల్, పలమనేరు, చిత్తూరు జిల్లా వద్ద ఉపయోగించుటకు ఒక (1) సంవత్సర కాలానికి కాంట్రాక్టు ప్రాతిపదికపై ఒక ప్రాజెక్ట్-ఇన్-చార్జ్ మరియు ఒక టెక్నికల్ మేనేజర్ (వెటరినరీ) ఎంపిక కోసం SVETA బిల్డింగ్, S.V. యూనివర్సిటీ ఎదురుగా, తిరుపతి, చిత్తూరు జిల్లా, ఆం.ప్ర. వద్ద **16-12-2017**న **ఉ. 10:30 గంటలకు** వాక్-ఇన్-ఇంటర్వ్యూ నిర్వహించబడును. వాక్-ఇన్-ఇంటర్వ్యూకు హాజరు కాదలచిన ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాలను SVETA బిల్డింగ్, S.V. యూనివర్సిటీ ఎదురుగా, తిరుపతి, చిత్తూరు జిల్లా వద్ద **16-12-2017**న **ఉ. 9:30 గం॥ నుండి ఉ. 10:30 గం॥ మధ్యన** నమోదు చేయించుకోవలెను.

ఇతర వివరాల కోసం దర్శించండి TTD వెబ్‌సైట్ www.tirumala.org / www.tirupati.org

Roc. No.PR4/11937/Adv.No.324/PRO/2017, Dt: 05.12.2017 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

**తిరుమ

ఎనిమిదేళ్ల పాటు ఉద్యోగానికి హంద్రీ-నీవా డీఈఈ గైర్హాజరు

- బెంగళూరులో రియల్‌ఎస్టేట్ వ్యాపారం
- అతన్ని తిరిగి విధుల్లోకి తీసుకుంటున్న ప్రభుత్వం
- హైకోర్టు విస్మయం.. క్రమశిక్షణ చర్యలకే పరిమితమవడంపై నిలదీత
- ఏసీబీ కేసును ఉపసంహరించుకోవద్దని స్పష్టీకరణ
- పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలుకు ఆదేశం



సాక్షి, హైదరాబాద్: దాదాపు ఎనిమిదేళ్లపాటు ఉద్యోగానికి గైర్హాజరై రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వ్యక్తిని తిరిగి విధుల్లోకి తీసుకోవడంపై ఉమ్మడి హైకోర్టు విస్మయం వెలిబుచ్చింది. ఏళ్ల తరబడి ఉద్యోగానికి రానివ్యక్తిని మళ్లీ ఎలా తీసుకుంటారో చెప్పాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ వ్యక్తిపై ఉన్న ఏసీబీ కేసును ఉపసంహరించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. సెలవు కూడా పెట్టకుండా ఉద్యోగం ఎగ్గొట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోకుంటే మిగిలిన ఉద్యోగులూ ఇదేరీతిలో విధులకు రాకుండా వ్యాపారాలు చేసుకుంటూ ఉంటారని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు మూడు వారాల గడువు ఇచ్చింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి(ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులిచ్చింది.

ఎలా విధుల్లోకి తీసుకుంటారు?

ఎనిమిదేళ్లపాటు ఉద్యోగానికి గైర్హాజరైన హంద్రీ-నీవా ప్రాజెక్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.మద్దిలేటిపై ఉన్న ఏసీబీ కేసును ఉపసంహరించుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలుచేస్తూ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన కె.మోహన్‌రెడ్డి ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 2016లో మద్దిలేటి ఇళ్లపై ఏసీబీ అధికారులు దాడులు చేసి ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు తేల్చడంతో అరెస్ట్ చేశారని, ఆయనకు చెందిన రూ.6 కోట్ల విలువైన ఆస్తుల జప్తునకు అనుమతిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు. తర్వాత ప్రభుత్వం మరో జీవో ఇస్తూ జప్తు ఉత్తర్వుల్ని, ఏసీబీ కేసును ఉపసంహరించుకుంటున్నట్లు పేర్కొందన్నారు. కేవలం క్రమశిక్షణ చర్యలు మాత్రమే తీసుకోవాలని చెప్పిందంటూ.. ఇది అధికార దుర్వినియోగమేనని స్పష్టం చేశారు. ఈ జీవో ఆధారంగా ఏసీబీ కేసులో తుది నివేదిక రూపొందించిందని.. కేసును కోర్టులో ఉపసంహరింపచేసేందుకు ప్రయత్నిస్తోందని, అంతేగాక అతన్ని తిరిగి విధుల్లోకి తీసుకునేందుకూ సిద్ధంగా ఉందని తెలిపారు. ఏసీబీ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. డీఈఈగా మద్దిలేటి ఆస్తుల్ని కూడబెట్టలేదని, బెంగళూరులో వ్యాపారం ద్వారా ఆస్తుల్ని సంపాదించారని చెప్పారు. అందువల్ల అతనిపై ఏసీబీ కేసును ఉపసంహరించుకుని, క్రమశిక్షణ చర్యలకే పరిమితం కావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీంతో ధర్మాసనం స్పందిస్తూ.. గతంలో ఎనిమిదేళ్లపాటు విధులకు హాజరవకుండా సొంత వ్యాపారం చేసుకున్న వ్యక్తిని తిరిగి ఎలా విధుల్లోకి తీసుకుంటారని నిలదీసింది. ఏళ్ల తరబడి గైర్హాజరైన వ్యక్తిపై క్రమశిక్షణ చర్యలు మాత్రమే తీసుకోవడం ఎంతవరకు సబబని ప్రశ్నించింది.









తెచ్చిన అప్పు ఏం చేశారు?

- మూడేళ్ల అప్పుల వివరాలు పంపండి!
- వాటిని పరిశీలించాకే అప్పు అనుమతిపై నిర్ణయం
- ఈ నెల 20లోగా చెప్పండి
- రాష్ట్రానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ లేఖ
- అదుపు తప్పుతున్న రాష్ట్ర అప్పులకు కళ్లెం

Ministry of Finance
Government of India

సాక్షి, అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులు రోజురోజుకూ శృతిమిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వం కళ్లెం వేస్తోంది. ఇష్టానుసారం అప్పులు చేస్తూ ఆ అప్పులను ఆస్తుల కల్పనకు కాకుండా ఇతర దుబారాకు వ్యయం చేస్తున్న విషయాన్ని కేంద్రం పసిగట్టింది. దీంతో గత మూడేళ్లలో చేసిన అప్పులు, వ్యయం వివరాలను పంపాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అంతేకాదు.. పబ్లిక్ ఖాతా నుంచి అంటే ఉద్యోగుల పీఎఫ్, బీమా నిధి నుంచి తీసుకున్న అప్పుల వివరాలనూ పంపించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టంచేసింది.

గతంలో పబ్లిక్ ఖాతా అప్పులను పరిగణనలోకి తీసుకోలేదని, ఇప్పుడు ఆ అప్పులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రం నిర్ణయించిందని రాష్ట్ర ఆర్థిక శాఖ వర్గాలు చెప్పాయి. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో మూడు శాతం మేర అప్పులు చేసుకునేందుకు వీలుగా 14వ ఆర్థిక సంఘం సిఫార్సు చేయగా.. రాష్ట్ర ద్రవ్య జవాబుదారీ బడ్జెట్ నిర్వహణ చట్టం (ఎఫ్‌ఆర్‌బీఎం) నిబంధనలు కూడా అంతే అనుమతించనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి 7,93,138 కోట్ల రూపాయలుగా అంచనా వేస్తూ ఇందులో మూడు శాతం మేర అంటే 23,794 కోట్ల రూపాయలు అప్పు చేసేందుకు కేంద్ర ఆర్థిక శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయితే, ఈ ఏడాది డిసెంబర్ వరకు రూ.18 వేల కోట్ల అప్పు చేసేందుకు కేంద్రం అనుమతించింది. దీంతో మార్కెట్ ద్వారా విదేశీ ప్రాజెక్టులు, నాబార్డు నుంచి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల కోట్లు అప్పు చేసింది. మిగతా రూ.5 వేల కోట్ల రుణానికి అనుమతించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాసింది. దీనిపై కేంద్ర ఆర్థిక శాఖ స్పందిస్తూ.. గత మూడేళ్లలో ఎక్కడ నుంచి ఎంతమేర అప్పు చేశారు.. ఏ రంగానికి ఎంత వ్యయం చేశారో నిర్ధారించిన నమూనా పత్రంలో వివరాలను ఈ నెల 20వ తేదీలోగా పంపాల్సిందిగా రాష్ట్రానికి తిరిగి లేఖ రాసింది. గత మూడేళ్లలో బాండ్ల జారీ ద్వారా మార్కెట్ నుంచి.. విదేశీ ప్రాజెక్టులు, నాబార్డుతో పాటు పబ్లిక్ ఖాతా నుంచి ఎంతెంత రుణాలు తీసుకున్నారో పూర్తి వివరాలను పంపాల్సిందిగా ఆ లేఖలో కేంద్రం స్పష్టం చేసింది. అలాగే, ఆస్తుల కల్పన.. రెవెన్యూ.. ఉద్యోగుల జీతభత్యాలు, అప్పుల అసలు.. వడ్డీల చెల్లింపు, గ్యారెంటీల వివరాలను కూడా తెలియజేయాలని కోరింది. ఈ వివరాలన్నీ పరిశీలించాకే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిగిలిన నాలుగు నెలల కాలానికి ఎంత అప్పునకు అనుమతించాలో నిర్ణయిస్తామని కేంద్రం స్పష్టం చేసింది. పబ్లిక్ ఖాతా నుంచి తీసుకున్న అప్పులను కూడా కేంద్రం పరిగణనలోకి తీసుకుంటే అప్పుల పరిధి దాటిపోతామని, దీంతో అప్పు చేయడానికి పెద్దగా వీలుండదని రాష్ట్ర ఆర్థిక శాఖ వర్గాలు భావిస్తున్నాయి.



అమృత వెనుక శశికళ?

- జైలు నుంచే పావులు కదుపుతున్న చిన్నమ్మ
- దీప, దీపక్‌లకు చెక్‌పెట్టే వ్యూహం



శశికళ అమృత

సాక్షి ప్రతినిధి, చెన్నై: తమిళనాడులో కోల్పోయిన రాజకీయ ప్రాభవాన్ని తిరిగి దక్కించుకునేందుకు అన్నాడీఎంకే (అమ్మ) ప్రధాన కార్యదర్శి శశికళ జైలు నుంచే పావులు కదుపుతున్నారు. దివంగత జయలలిత కుమార్తెనంటూ తెరపైకి వచ్చిన అమృత వెనుక శశికళ ప్రోద్బలం ఉందని అనుమానిస్తున్నారు. జయలలిత కుమార్తె నంటూ బెంగళూరుకు చెందిన అమృత అనే మహిళ ఇటీవల తెరపైకి వచ్చారు. తాను జయలలిత కుమార్తెనంటూ ఇటీవల ఆమె సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, దీన్ని కోర్టు కొట్టివేసింది. కర్ణాటక హైకోర్టులో తేల్చుకోవాలని సూచించింది. దీంతో హైకోర్టులో పిటిషన్ వేసేందుకు అమృత సమాయత్తం అవుతున్నారు. సుప్రీంలో అమృత పిటిషన్ దాఖలు చేసినపుడు మద్దతుగా ఆమె బంధువులు లలిత, రంజనీ సంతకాలు చేశారు. కాగా, అమృత పిటిషన్‌లో సంతకం చేసిన రంజని కొన్ని నెలల కిత్రం జైల్లో శశికళను కలుసుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. అమృత ద్వారా జయలలిత వ్యక్తిగత రహస్యాలను బహిర్గతం చేయాలని రంజనీకి శశికళ సూచించినట్లు తెలుస్తోంది. అయితే అమృతను రంగంలోకి దించడం వల్ల శశికళకు లాభమేంటని కొందరు ప్రశ్నిస్తున్నారు. జయ ఆస్తులకు వారసులుగా నిరూపించుకునేందుకు ఆమె అన్న కుమార్తె దీప, కుమారుడు దీపక్ గట్టి ప్రయత్నం చేస్తున్నారు. జయకు స్వయానా కూతురని అమృత నిరూపించుకుంటే, కాలక్రమేణా పార్టీ, ఆస్తులను చేజిక్కించుకోవచ్చని శశికళ పథకం పన్నినట్లుగా ఆమె అంతరంగికులే చెబుతున్నారు. అమృత బాహ్యప్రపంచంలోకి రావడం మంచిదేనని, తన చేతుల్లో నుంచి జారిపోదని శశికళ విశ్వసిస్తున్నట్లు తెలుస్తోంది. అమృతే జయ వారసురాలు అని ప్రకటించినా పార్టీకి ఎలాంటి నష్టం ఉండదని, ఆస్తుల కోసం పోరాడుతున్న దీప, దీపక్‌లు తమ ప్రయత్నాలు విరమించుకుంటారని శశికళ అంచనా వేసినట్లు సమాచారం. జయలలిత తల్లి సంధ్యకు సమీప బంధువైన రంజనీతో కూడా శశికళకు ముందుగానే పరిచయం ఉంది. 1980లో జయలలిత ప్రసవించినపుడు రంజనీ అక్కడే ఉన్నట్లు లలిత చెప్పిందని సమాచారం. ఈ కారణంగా రంజనీ ద్వారా అమృతను అడ్డుపెట్టుకుని రాజకీయచక్రం తిప్పాలని శశికళ భావిస్తున్నారని తెలుస్తోంది.



ప్రైవేటు కార్యక్రమాలకు ప్రసాదాలందించం

జేఈవో కేఎస్.శ్రీనివాసరాజు



సాక్షి, తిరుమల: టీటీడీ, ఇతర సంస్థలు నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలలో భక్తులకు అందించే అదనపు ప్రసాదాలకు మాత్రమే పెంచిన ధరలు వర్తిస్తాయని తిరుమల జేఈవో కేఎస్.శ్రీనివాసరాజు వెల్లడించారు. టీటీడీ నిర్వహించే శ్రీనివాస కల్యాణాలు, ఇతర ధార్మిక సంస్థలు నిర్వహించే ధార్మిక కార్యక్రమాల కోసం అదనపు ప్రసాదాలు కావాలని నిర్వాహకులు కోరుతున్నారన్నారు. ప్రస్తుతం ధార్మిక కార్యక్రమాలకు 10 పెద్ద లడ్డూలు, 10 వడలు, 200 చిన్న లడ్డూలు, 1,000 మినీ లడ్డూలు అమల్లో ఉన్న ధరలకు మాత్రమే అందిస్తున్నామన్నారు. దీనికి మించి పరిమిత సంఖ్యలో కోరిన ప్రసాదాలకు మాత్రమే పెద్ద లడ్డూ రూ.200, వడ రూ.100, చిన్నలడ్డూ రూ.50, ఉచిత లడ్డూ రూ.7 చొప్పున అందజేస్తామన్నారు. శ్రీవారి ప్రసాదాలు ప్రైవేట్ కార్యక్రమాలకు అందించే ప్రసక్తేలేదని, అలాంటి ఆలోచనే లేదని తెలిపారు.

రైల్వే జోన్‌పై కేంద్రం స్పందించట్లేదు

- ప్రైవేట్ మెంబర్ బిల్లు ద్వారానే పార్లమెంట్‌లో చర్చ
- శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు కోసం అన్ని పార్టీలూ విన్నవించినా కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించలేదని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మంగళవారం శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో రైల్వేజోన్ హామీ ఉన్నా కేంద్రం నుంచి ఇప్పటి వరకు నిర్దిష్టమైన ప్రకటన వెలువడలేదన్నారు. అయితే ప్రైవేట్ మెంబర్ బిల్లు వల్ల జోన్ సాకారం కాకపోయినా కనీసం పార్లమెంట్‌లో చర్చకైనా అవకాశం వస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలతో ముడి పడిన అంశం కాబట్టి పార్టీలకు అతీతంగా ఎంపీలంతా మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్రం, ఒడిశా రాష్ట్రం తమ అభిప్రాయాలేమిటో ఈ చర్చలో నైనా స్పష్టం చేయాలన్నారు. వచ్చే శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశ పెట్టేందుకు లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ తంబిదురై నుంచి అనుమతి రావాల్సి ఉందన్నారు. ఈ శీతాకాల సమావేశాల్లో లేదా తర్వాత బడ్జెట్ సమావేశాల్లోనైనా రైల్వేజోన్ అంశం లేవనెత్తుతామన్నారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని అన్ని పార్టీలు పోరాటం చేస్తున్నాయని, కేంద్రం కూడా దీన్ని సీరియస్‌గా తీసుకోవాలని కోరారు.

జయలలితకు ఘనంగా నివాళి



జయలలిత సమాధి వద్ద నివాళులర్పిస్తున్న తమిళనాడు సీఎం పళనిస్వామి, డిప్యూటీ సీఎం పన్నీర్‌సెల్వం, మంత్రులు, అన్నాడీఎంకే నేతలు

సాక్షి ప్రతినిధి, చెన్నై: అన్నాడీఎంకే అధినేత్రి, దివంగత ముఖ్యమంత్రి జయలలిత తొలి వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. చెన్నై అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జయలలిత కన్నుమూసి మంగళవారానికి ఏడాదైంది. అమ్మ తొలి వర్ధంతి సందర్భంగా సమాధిని పలు రంగుల పూలతో అందంగా అలంకరించారు. అన్నాడీఎంకే కన్వీనర్, ఉప ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం, కో కన్వీనర్, ముఖ్యమంత్రి ఎడపాటి పళనిస్వామి నేతృత్వంలో మంత్రులు, పార్టీ నేతలు చెన్నై అన్నాశాలైలో కలుసుకున్నారు. నల్లచొక్కాలు ధరించిన ఈ నేతలంతా ఉదయం 10 గంటలకు అక్కడి నుంచి మెరీనా బీచ్‌లోని అమ్మ సమాధి వరకు మౌనర్యాలీ నిర్వహించారు. పళనిస్వామి, పన్నీర్ సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు నేతలు జయ సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. జయ చూపిన బాటలో ప్రభుత్వాన్ని నడిపేందుకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం టీటీవీ దినకరన్ సైతం తన అనుచరులతో ర్యాలీగా అక్కడికి చేరుకుని జయలలితకు శ్రద్ధాంజలి ఘటించారు. సమాధి వద్దకు వచ్చి నివాళులర్పించారు. జయలలిత సమాధి పరిసరాలు వేలాదిమంది జనంతో కిక్కిరిసిపోయాయి.

బ్యాంకు ఖాతాల్లో రూ.11కోట్లు స్తంభన: జయలలితకు చెందిన పలు బ్యాంకు ఖాతాల్లో రూ.11 కోట్ల వరకు స్తంభించిపోయాయి. జయలలితకు అనేక బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నాయి. 2016 అసెంబ్లీ ఎన్నికల సమయంలో 11 బ్యాంకుల్లో రూ.10.63 కోట్ల నగదు ఉన్నట్లు నామినేషన్ పత్రాల్లో జయ పేర్కొన్నారు. జయ మరణంతో ఆయా ఖాతాల లావాదేవీలన్నీ స్తంభించిపోయాయి. జయ కన్నుమూసి ఏడాదైనా వీలునామా ఏదీ బ్యాంకులకు చేరలేదు. అలాగే వారసులమంటూ ఎవరూ బ్యాంకుల వద్దకు రాలేదు. జయకు చెందిన 9 ఖాతాలను స్తంభింపజేసినట్లు సమాచారం.

పబ్లిసిటీ కోసం వస్తే రూ.లక్ష జరిమానా

పిటిషనర్లకు మద్రాసు హైకోర్టు హెచ్చరిక

సాక్షి, చెన్నై: పబ్లిసిటీ నిమిత్తం కోర్టుల్ని ఆశ్రయిస్తే రూ.లక్ష జరిమానా విధించాల్సి ఉంటుందని పిటిషనర్లకు మద్రాసు హైకోర్టు హెచ్చరించింది. ఇటీవల ప్రతి చిన్న విషయాన్ని కూడా మద్రాసు హైకోర్టు దృష్టికి తీసుకొస్తూ పిటిషన్లు దాఖలుచేసే వారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. సంబంధిత పోలీసు స్టేషన్లో, సంబంధిత సమస్యలపై ఆయా అధికారుల వద్ద ఫిర్యాదులు చేయాలని కోర్టు సూచిస్తూ వస్తున్నా, ఆ ప్రయత్నం చేయకుండా నేరుగా కోర్టుకు వచ్చే వారి సంఖ్య రానురానూ ఎక్కువవుతోంది అలాగే, తమకు సంబంధం లేని వ్యవహారాల్ని కోర్టు దృష్టికి తెచ్చి పబ్లిసిటీ ప్రయత్నం చేసే వాళ్లు కూడా పెరిగారు. ఇలాంటివారికి కోర్టు సమయాన్ని వృధా చేస్తున్నందుకు గాను రూ.లక్ష జరిమాన విధించాల్సి ఉంటుందని న్యాయమూర్తి జస్టిస్ ఎంఎస్ రమేష్ మంగళవారం హెచ్చరికలు చేశారు. జయలలిత మరణంలో మిస్టరీ అంటూ, సీఎం అధికారాల్ని చిన్నమ్మ శశికళ దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ కాంచీపురానికి చెందిన శరవణన్ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సమయంలో కోర్టు పై విధంగా స్పందించింది. జయలలిత మరణంపై కమిషన్ విచారణ జరుపుతోందని, ఈ పిటిషన్‌ను చూస్తుంటే పబ్లిసిటీ కోసం వేసినట్లు స్పష్టమవుతోందంటూ న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. పిటిషనర్‌కు రూ.లక్ష జరిమానా విధిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో పిటిషనర్ తరపు న్యాయవాది జోక్యంచేసుకుని పిటిషన్‌ను బుధవారం వెనక్కు తీసుకుంటామని, జరిమానా విధించవద్దంటూ విన్నవించారు.

ఖరీదైన ఫోన్ కొన్నావన్నందుకు కత్తితో నరికేశాడు

ఆవేశంతో భార్యను చంపిన భర్త



బాలమురుగన్

అన్నానగర్ (చెన్నై): కష్టాల్లో ఉన్నపుడు ఖరీదైన సెల్‌ఫోన్ ఎందుకు కొన్నావని నిలదీసిన భార్యను కత్తితో నరికి చంపాడు ఓ భర్త. తమిళనాడు కోయంబత్తూరు జిల్లాలో సోమవారం జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కోయంబత్తూరు జిల్లా వేలాయుధమ్‌పాళెంకు చెందిన బాలమురుగన్ (38) రైతు. ఆయనకు భార్య ముత్తులక్ష్మి (37), ఇద్దరు కుమార్తెలు సత్యశ్రీ (3), సజితా (8నెలల) ఉన్నారు. కాగా ముత్తులక్ష్మికి గతంలోనే కాళిముత్తు అనే వ్యక్తితో వివాహమైంది. వారిద్దరికి అరుంధతి (11) అనే కుమార్తె ఉంది. అభిప్రాయ బేధాలతో కాళిముత్తుతో ఆమె విడిపోయి 2011లో బాలమురుగన్‌ను వివాహం చేసుకుంది. ప్రస్తుతం ఆమె మొదటి కుమార్తె అరుంధతి కూడా బాలమురుగన్, ముత్తులక్ష్మిల తోనే కలిసి ఉంటోంది. సోమవారం మధ్యాహ్నం ముత్తులక్ష్మి తమ ఊరికి సమీపంలోని తోటలో పనిచేస్తోంది. బాలమురుగన్ మద్యం మత్తులో అక్కడికి వచ్చి రూ.9 వేలతో కొత్త సెల్‌ఫోన్ కొనుక్కుని వచ్చానని భార్యకు చెప్పాడు. డబ్బుల్లేక ఇబ్బందులు పడుతుంటే అంత ఖరీదైన సెల్‌ఫోన్ ఎందుకని ముత్తులక్ష్మి ప్రశ్నించింది. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఆవేశపడిన బాలమురుగన్ కొమ్ములు కోసే కత్తితో ముత్తులక్ష్మి తలపైన నరికాడు. తీవ్రంగా గాయపడ్డ ఆమె రక్తపు మడుగులో పడి సంఘటన స్థలంలోనే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ముత్తులక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం బాలమురుగన్ కిణత్తుక్కడవు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి


బుధవారం, డిసెంబర్, 6

‘క్లినికల్’ హత్యలు ఆపలేరా?!

తగిన చట్టాలు, వ్యవస్థలు... వాటి పర్యవేక్షణ లేకుండానే ఔషధ పరీక్షలు (క్లినికల్ ట్రయల్స్) యథేచ్ఛగా సాగుతున్నాయని ఈ నెల 3న ‘సాక్షి’ దినపత్రిక వెలువరించిన కథనం బయటపెట్టింది. తెలంగాణలో చడీచప్పుడూ లేకుండా సాగుతున్న ఈ వ్యవహారంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ చెందిన వేలాదిమంది పేద జనం సమిధలవుతున్నారని, వారిలో అనేకులు తీవ్ర అస్వస్థతకు లోనై నరకయాతన అనుభవిస్తుంటే మరికొందరు చనిపోయారని ఆ కథనం చెబుతోంది. ఈ ఔషధ పరీక్షల బారిన పడుతున్నవారంతా నిరుపేదలు మాత్రమే కాదు... నిరక్షరాస్యులు కూడా. వీటిల్లో పాల్గొంటే ఎంతో కొంత డబ్బిస్తారని, అందువల్ల అయినవారికి ఒకటి రెండు రోజులు పట్టెడన్నం పెట్టవచ్చునన్న ఒకే ఒక ఆశ తప్ప వారు ఇంకేమీ ఆలోచించలేని నిస్సహాయులు. వారికి తమ హక్కులేమిటో తెలియదు. ఆ పరీక్షలు వికటిస్తే ఎలాంటి సాయం అందుతుందో, ఔషధ పరీక్షలు నిర్వహించే సంస్థ జవాబుదారీతనం ఎంతో వారికి తెలియదు. అలాంటివారంతా ఔషధ పరీక్షల సాలెగూటిలో చిక్కుకున్నాక రోజువారీ పనులు కూడా చేసుకోలేని దుస్థితికి చేరుకుంటున్నారు. నెత్తుటి వాంతులతో, నిద్రలేమితో, ఒంటి నొప్పులతో నానా యాతనా పడుతున్నారు. చిక్కి శల్యమై అయినవారికి భారంగా మారుతున్నారు. కొందరు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

ఇలాంటి పరీక్షలకు సంబంధించి దేశంలో నిర్దిష్టమైన చట్టం లేదుగానీ డ్రగ్ కంట్రోల్ జనరల్ (డీసీజీఐ), భారతీయ వైద్య పరిశోధనా మండలి(ఐసీఎంఆర్), ఔషధ నియంత్రణ సంస్థ(డీసీఓ)వంటి విభాగాలు రూపొందించిన నిబంధనలు, మార్గదర్శకాలున్నాయి. అడ్డూ ఆపూ లేకుండా సాగుతున్న ఈ ఔషధ ప్రయోగాలపై సమగ్రమైన నిబంధనలతో సవరణ బిల్లు తీసుకొస్తామని కేంద్ర ప్రభుత్వం రెండేళ్లక్రితం ప్రకటించింది. నిబంధనలు ఉల్లంఘించి ప్రయోగాలు నిర్వహించే సంస్థలపై కఠిన చర్యలుండేలా ఈ బిల్లులో ఏర్పాట్లున్నాయని తెలిపింది. కానీ ఇంతవరకూ ఆ బిల్లు చట్టంగా రూపుదిద్దుకోలేదు. ఇప్పటికీ బ్రిటిష్ వలసపాలకుల కాలంలో రూపొందిన డ్రగ్స్ అండ్ కాస్మాటిక్స్ చట్టం నిబంధనలే అమల్లో ఉన్నాయి. ఔషధ ప్రయోగాలకు ఆ చట్ట నిబంధనలు అనువుగా లేవన్న ఉద్దేశంతో 2005లో దాన్ని సవరించారు. ఆ నిబంధనలు సైతం బేఖాతరవుతున్నాయి. ఔషధ పరీక్షలపై 2012లో సర్వోన్నత న్యాయస్థానంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దానిని ప్రస్తుతం రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తోంది. ఆ వ్యాజ్యం దాఖలయ్యాకే ఔషధ పరీక్షల వికృత పోకడ అందరికీ అర్థమైంది. 2005-12 మధ్య దేశవ్యాప్తంగా ఔషధ పరీక్షల అనంతరం 2,828 మంది మరణించారని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అయితే ఇందులో కేవలం 89 మరణాలు మాత్రమే ఔషధ పరీక్షలకు సంబంధించినవని ఆ శాఖ ప్రకటించింది. ఇందులో 82మందికి సంబంధించినవారి వారసులకు నష్టపరిహారం అందిందని వివరించింది. కానీ మరణాల విషయంలో ఆరా తీసిందెవరో, వాటి సహేతుకత ఎంతో ఎవరికీ తెలియదు. అందువల్లే పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈ ఔషధ పరీక్షల్లో డీసీజీఐ, ఐసీఎంఆర్, పరీక్షలు నిర్వహించిన సంస్థలతోపాటు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తప్పు కూడా ఉన్నదని వ్యాఖ్యానించింది. నిజానికి ఈ పరీక్షల ప్రక్రియ ఒక క్రమపద్ధతి ప్రకారం సాగాలి. ఏ ఔషధాన్నయినా దేశంలో పరీక్షలకు అనుమతిస్తూ లైసెన్స్ జారీచేసే ముందు డీసీజీఐ అదెంత సురక్షితమైనదో, సమర్థత కలిగిందో ఆరా తీయాలి. తగిన పరిశోధన నిర్వహించాలి. ఈ లైసెన్సింగ్ విధానం ఎలా ఉంటున్నదో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షించాలి. ఔషధ పరీక్షలకు సంబంధించిన ప్రోటోకాల్స్ పాటిస్తున్నారో లేదో ఐసీఎంఆర్ చూడాలి. వీరిలో అందరికందరూ వాణిజ్య ప్రయోజనాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని, విదేశీ ఔషధ సంస్థల ప్రభావంలో పడుతున్నారని ఆ నివేదిక నిశితంగా విమర్శించింది. దేశంలో అత్యవసర వైద్య సదుపాయాలున్న 330 వైద్య కళాశాలల్లో మాత్రమే ఈ ఔషధ పరీక్షలు సాగాలని కూడా సూచించింది.

ఔషధ పరీక్షలు ఎంత అమానవీయంగా సాగుతాయో 2010లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, గుజరాత్‌లలో బయటపడిన ఉదంతాలే చెబుతాయి. మహిళల్లో వివిధ రకాల కేన్సర్లకు దారితీసే హ్యూమన్ పాపిలోమా వైరస్(హెచ్‌పీవీ)కు విరుగుడుగా కనుగొన్న ఒక ఔషధంపై అప్పట్లో రెండు రాష్ట్రాల్లోని 16,000మంది బాలికలపై పరీక్షలు జరిగాయి. ఆ పరీక్షల పర్యవసానంగా వందలాదిమంది తీవ్ర అస్వస్థతకు లోనుకాగా, వారిలో ఏడుగురు బాలికలు మరణించారు. ఆ తర్వాత ఔషధ నియంత్రణ జనరల్ అప్పటికే అమల్లో ఉన్న మార్గదర్శకాలకు తోడు మరికొన్నిటిని జోడించడం మినహా వేరే చర్యలేమీ తీసుకోలేదు. మృతుల కుటుంబాలకు నామమాత్ర పరిహారం చెల్లించి చేతులు దులుపుకున్నారు. మరణాలకు బాధ్యులెవరో మాత్రం తేలలేదు. నిజానికి 2005లో డ్రగ్స్, కాస్మాటిక్స్ చట్టానికి తీసుకొచ్చిన సవరణ ప్రకారం రెండో దశ పరీక్షలకు మాత్రమే దేశంలో అనుమతి ఉంది. అంటే విదేశాల్లో పరీక్షించి చూసిన ఔషధాన్ని మాత్రమే ఇక్కడ పరీక్షలకు అనుమతించాలి. దానికి ముందు అక్కడి ఫలితాలెలా ఉన్నాయో తెలుసుకోవాలి. కానీ డబ్బుకు కక్కుర్తిపడే వైద్యులు, అధికార గణం, పట్టనట్టు వ్యవహరించే పర్యవేక్షణ సంస్థల తీరు వల్ల నిరుపేద జనం బలిపశువులవుతున్నారు. ఈ పరీక్షల వల్ల ఏటా వందల మరణాలు సంభవిస్తున్నా, వేలాదిమంది అస్వస్థులవుతున్నా దాన్ని నేరంగా పరిగణించడం, కేసు పెట్టడంలాంటివి జరగడం లేదు. బాధితులకు వైద్య సాయంగానీ, వారి కుటుంబాలకు తగిన పరిహారంగానీ దక్కటం లేదు. మనుషుల ప్రాణాలకు కనీస విలువనీయని మనస్తత్వం మన దేశంలో మినహా ప్రపంచంలో మరెక్కడా కనబడదు. తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ ఔషధ పరీక్షలను తక్షణం నిలుపుచేయించాలి. సమగ్ర విచారణ జరిపించి కారకులపై తగిన చర్యలు తీసుకోవాలి. పౌరుల జీవించే హక్కును కాపాడాలి.




వైద్య పరిశోధనల్లో, పరీక్షల్లో తొలి నైతిక అంశం ఏదంటే.. మనుషుల పట్ల కనీస గౌరవం ప్రదర్శించడమే. అది లోపించడమే మొత్తం పరీక్షలను ప్రశ్నార్థకం చేస్తుంది.

– అల్బర్ట్ ష్వెజైర్
జర్మన్ వైద్యుడు, రచయిత

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిర మాసం, తిథి బ.తదియ ప.3.10 వరకు, తదుపరి చవితి, నక్షత్రం పునర్వసు రా.3.35 వరకు, తదుపరి పుష్యమి, వర్జ్యం సా.4.30 నుంచి 5.58 వరకు, దుర్ముహూర్తం ప.11.27 నుంచి 12.11 వరకు, అమృతఘడియలు రా.1.21 నుంచి 2.50 వరకు.

సూర్యోదయం	: 6.20	1.30 వరకు
సూర్యాస్తమయం	: 5.21	యమగండం :
రాహుకాలం :		ఉ.7.30 నుంచి
ప 12.00 నుంచి		9.00 వరకు



నమాజ్ వేళలు

ఫజర్	: 5.16	మగ్రీబ్	: 5.41
జొహర్	: 12.07	ఇషా	: 6.58
అసర్	: 4.05		

పేదలుంటే పెట్టుబడులు రావా?



దేవులపల్లి అమర్

మెట్రో పనులైనా, పోలవరం ప్రాజెక్ట్ పనులైనా డాక్టర్ వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే మొదలయ్యాయన్న వాస్తవం ఎట్లా మరచిపోతారు? రాజకీయ పార్టీలు వస్తాయి, పోతాయి. ప్రభుత్వాలు కొనసాగుతూనే ఉంటాయి. ఒక కల సాకారమైన సమయంలో మేము అధికారంలో ఉన్నాం కాబట్టి అది మా గొప్పే అనుకుంటే ఎట్లా? మరింత ఆలస్యం జరగకుండా ఆ మిగిలిన పనులు సత్వరం పూర్తి అయ్యేటట్టు చూసి మెట్రోను పరుగులు పెట్టిస్తే కార్పొరేషన్‌లో గెలిపించినందుకు వారి రుణం తీర్చుకున్నట్టయినా ఉంటుంది.

ప్రపంచ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల శిఖరాగ్ర సభలు (గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ సమ్మిట్-జీఈఎస్) ముగిశాయి. హైదరాబాద్ సౌందర్యానికీ, తెలంగాణ ప్రభుత్వ ఆతిథ్యానికీ విదేశీ ప్రతినిధులంతా మురిసిపోయారు. ఆ జ్ఞాపకాలను మూటగట్టుకుని తిరిగివెళ్లారు. ఏ మహా నగరానికైనా కొంచెం మరమ్మతు కావాలనుకుంటే అప్పుడప్పుడు ఇటువంటి ప్రపంచ స్థాయి సంబరాలు అవసరమే.

ఇప్పుడు జరిగింది పెట్టుబడులను ఆకర్షించడానికి ఉద్దేశించిన సదస్సు కాదు. దీని కారణంగా నూతన తెలంగాణ రాష్ట్రానికి కొత్తగా పెట్టుబడులు వచ్చిపడవు కూడా. ఆయా దేశాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఒకరి అనుభవాల నుంచి మరొకరు నేర్చుకుని, తాము లాభం పొందేందుకు అవకాశం కలిగించే వేదికగా ఈ సదస్సును నిర్దేశించారు. ఏదయితే ఏమి, ఎనిమిదవ జీఈఎస్‌కు దక్షిణ ఆసియా ఖండంలోనే మొట్టమొదటిసారిగా హైదరాబాద్ వేదిక కావడం తెలంగాణ వాసులందరికీ సంతోషం కలిగించే విషయమే.

ఇది అమెరికన్ ప్రభుత్వం భారత ప్రభుత్వంతో కలసి ఏర్పాటు చేసిన సదస్సు. ఈ మూడురోజుల సదస్సు ఏర్పాట్లకు తెలంగాణ ప్రభుత్వం కూడా కొంత బాధ్యత వహించవలసి రావడం అనివార్యం. అందునా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు, ఆయన కూతురు ఇవాంక ముఖ్య అతిథిగా హాజరైన సభలకు మనం హైదరాబాద్‌ను వీలయినంత అందంగా తయారు చెయ్యడం అవసరమే. ఇవాంక పర్యటించే అవకాశం ఉన్న ప్రాంతాలను మరింత అందంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నమే చేసింది. బిచ్చగాళ్లందరినీ ఆ మూడురోజులూ ఎవరికంటా, ముఖ్యంగా ఇవాంక తదితర విదేశీ అతిథుల కంట పడకుండా దాచెయ్యగలిగాం. నగరాన్ని సుందరంగా అలంకరించాం. ఈ సభలు ఆశించిన ఫలితాలు సాధించాయా లేదా అన్నది ముందు ముందు తెలుస్తుందేమో కానీ తక్షణ ఫలితం, అందునా తెలంగాణ రాష్ట్రానికి ఒనగూడింది మాత్రం మన రాష్ట్ర యువ మంత్రి కేటీ రామారావుకు అమెరికా సందర్శన కోసం స్వయంగా ఇవాంక నుంచి ఆహ్వానం అందడం. సదస్సులో ఒక గోష్ఠికి ఆయన సంధానకర్తగా వ్యవహరించి అందరి చేతా శభాష్ అనిపించుకోవడం. ఐటీ అంటేనే ఇవాంకా ట్రంప్ అని మన యువ ఐటీ మంత్రిగారు కొత్త నిర్వచనం చెప్పిన తరువాత అమెరికా సందర్శనకు ఆయనకు ఆ మాత్రం ఆహ్వానం రాకుండా ఎట్లా ఉంటుంది? ఈ సదస్సు వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఇంతకు మించి ఏమైనా లాభం జరిగి ఉంటే ప్రభుత్వం వారో, ఈ రంగంలో నైపుణ్యం కలవారో చెప్తే అర్థం చేసుకుని రాష్ట్ర ప్రజలు కూడా ఆనందిస్తారు.

చాలాకాలం బ్రిటిష్ వారి ఏలుబడిలో ఉన్నందుకేనేమో మనలో ఇంకా బానిస మనస్తత్వం అంతరించలేదు. అతిథి మర్యాదలకు లోటు చెయ్యని సంస్కారం, సంప్రదాయం మన సొంతమైనా ఆ అతిథి మర్యాదలు అతిగా మారి మన బానిసత్వ లక్షణాలను బయట పెడుతుంటాయి. మొన్న ముగిసిన ఈ అంతర్జాతీయ సదస్సులో అమెరికా అధ్యక్షుడి కూతురికి మనం చేసిన మర్యాదలు ఆ కోవలోకే వస్తాయి.

పేదరికాన్ని దాచగలిగామా!

సరే, సభలు ముగిశాయి. మన పేదరికాన్ని దాచిపెట్టడానికి చేసిన ప్రయత్నంలో భాగంగా మాయమైన బిచ్చగాళ్లు ఎక్కడున్నారో వెతుక్కోవాలి ఇప్పుడు. బహుశా ఇప్పటికే మళ్లీ రోడ్ల మీదకు వచ్చేసి ఉంటారు. విదేశీ అతిథుల ముందు మన పేదరికాన్ని తాత్కాలికంగా దాచిపెట్టుకునే ప్రయత్నానికి బదులు దాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తే ఎవరైనా ప్రభుత్వాన్ని మెచ్చుకుంటారు. అది జరగదు. మన ప్రయత్నాలు బిచ్చగాళ్లను నిర్మూలించడం కాకుండా, భిక్షాటనను నిర్మూలించే దిశగా సాగాలి. చివరి మనిషి కూడా పేదరికం నుంచి బయటపడ్డ నాడు బంగారు తెలంగాణ సాధించామని చెబితే ఆ ప్రభుత్వాలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయి. హైదరాబాద్ నగరంలో భిక్షాటన ఒక వ్యాపారంగా మారిందని, దిక్కూ మొక్కూ లేనివాళ్లను, ఎందరో పసివాళ్లను తెచ్చి రోజంతా రోడ్ల మీద అడుక్కునేటట్టు చేసి, వాళ్లు సంపాదించినదంతా దోచుకుపోతున్న ఒక మాఫియా పని చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదంటే ఆశ్చర్యమే. అద్భుతంగా పని చేసిందని అమెరికా పోలీసుల ప్రశంసలు అందుకున్న హైదరాబాద్ పోలీసుల దృష్టి ఇటువంటి నేర సామ్రాజ్యాల మీద పడకపోవడాన్ని ఎట్లా చూడాలి?

పోలీసులు అత్యుత్సాహం

కొలువుల కొట్లాట కోసం కలిసి మాట్లాడుకుంటామని కోర్టుల అనుమతి కూడా పొందిన వారిని సభలకు పోకుండా అడ్డుకోవడానికి అరెస్టులు చెయ్యడం, తోటి విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటే ఆవేదన చెందుతున్న యువకులను ఉస్మానియా హాస్టల్ గదుల తలుపులు బద్దలు కొట్టుకుని వెళ్లి చావగొట్టి అరెస్టులు చెయ్యడం, కవరేజీకి పోయిన విలేకరులను అరెస్ట్ చేసి ఠాణాలో గంటల తరబడి కూర్చోబెట్టడం వంటి పనుల్లో తీరిక లేకుండా ఉన్న మన పోలీసులకు రోడ్ల మీద అడుక్కునే వాళ్ల వెనుక ఉన్న మాఫియాను పసిగట్టే సమయం ఎక్కడుంది? ఇవాంక పర్యటన తరువాత అయినా మన ప్రభుత్వం, పోలీసు పెద్దలూ ఈ మాఫియాను ఛేదించి, ఆ పేదలకు విముక్తి కలిగించి పునరావాసం కల్పించే ఆలోచన చేస్తే బాగుంటుంది. పేదరికాన్ని పారదోలుతాం, రాష్ట్రాన్ని బంగారం చేస్తామని పదే పదే ప్రకటించుకునే పాలకులు ఈ వైపు ఆలోచించాలి. అదెట్లా కుదురుతుంది? భిక్షాటన నిర్మూలించడం అయ్యే పనేనా అని ఎవరయినా అంటే మన ప్రభుత్వంలోనే ప్రస్తుత కార్యదర్శి స్థాయిలో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం సలహా తీసుకోవచ్చు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెదక్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన రోజుల్లో స్వచ్ఛంద సంస్థలు, దాతల సహాయం తీసుకుని ఎక్కడిక క్కడ షెల్టర్‌లు ఏర్పాటు చేసి రోడ్ల మీద బిచ్చగాళ్లు కనిపించకుండా చేశారు. అన్ని జిల్లాల్లో ఇటువంటి ప్రయత్నం జరగాలి. జిల్లాల అధికారులకు వదిలేయకుండా ప్రభుత్వమే తన పాలనలో భాగంగా గట్టి నిర్ణయాలు చేస్తే తప్ప ఇటువంటివి సాధ్యం కావు. ఒక్క మనిషి ఆకలితో అలమటిస్తున్నా, ఒక్క మనిషికి శరీరం నిండా కప్పుకోడానికి బట్టలు లేకపోయినా అది సంక్షేమ రాజ్యం అనిపించుకోదు. ఈ నెలలోనే భాషను ఉద్ధరించేందుకు ప్రభుత్వం తలపెట్టిన ప్రపంచ తెలుగు మహాసభలకు కూడా చాలామంది విదేశీ ప్రతినిధులు వస్తున్నట్టున్నారు. మన ప్రతిష్ట నిలుపుకోడానికి మళ్లీ మన వీధుల్లో బిచ్చగాళ్లు మాయమవుతారేమో!అంతర్జాతీయ స్థాయిలో మనకు ప్రతిష్ట తెచ్చే సభలు, మన భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పే సమావేశాలు ప్రభుత్వాలు పూనుకుని నిర్వహించడం తప్పుకాదు. మానవీయ కోణం లోపించిన ఇటువంటి కార్యక్రమాలన్నీ సువాసన లేని ప్లాస్టిక్ పువ్వుల వంటివే.

ఇంతకీ మెట్రో ఘనత ఎవరిది?

జీఈఎస్ సభల పుణ్యమా అని హైదరాబాద్ మెట్రో రైల్ 30 కిలోమీటర్ల పరుగుకూడా ప్రారంభం అయింది. అంతర్జాతీయ సభలకు హైదరాబాద్ వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనను ఉపయోగించుకుని తెలంగాణ ప్రభుత్వం మియాపూర్ నుంచి నాగోల్ దాకా మొదటి దశ మెట్రో రైల్ సాకర్యాన్ని ఆయన చేత ప్రారంభింప చేసింది. ఈ ప్రాజెక్ట్ పూర్తి కావడంలో తీవ్రమైన జాప్యానికీ, వేల కోట్ల అదనపు వ్యయానికీ కారణమైన తెలంగాణ రాష్ట్ర సమితి, దాని నాయకుడు చంద్రశేఖరరావు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న కారణంగా ఆ ఘనత తమదేనని చెప్పుకోవడం హాస్యాస్పదం. మెట్రో రైల్ మార్గం శాసనసభ ముందు నుంచి పోతే ఆ భవన సముదాయం అందం పోతుందన్న ఉద్యమకారుడు చంద్రశేఖరరావు ముఖ్యమంత్రిగా ఇప్పుడు మెట్రో రైల్ కల సాకారం చేసిన ఘనత తనకే దక్కాలంటున్నారు. సుల్తాన్‌బజార్ మీదుగా మెట్రో వెళితే రక్తాలు పారుతాయన్న ఉద్యమకారుడు కేసీఆర్ ఇప్పుడు ముఖ్యమంత్రిగా తాము తెలంగాణలో అధికారంలోకి వచ్చినందునే అది సాధ్యపడిందని అంటున్నారు. ఇక్కడ మెట్రో పనులైనా, ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్ట్ పనులైనా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే మొదలయ్యాయన్న వాస్తవం ఎవరైనా ఎట్లా మరచిపోతారు? రాజకీయ పార్టీలు వస్తాయి, పోతాయి. ప్రభుత్వాలు కొనసాగుతూనే ఉంటాయి. ఒక కల సాకారమైన సమయంలో మేము అధికారంలో ఉన్నాం కాబట్టి అది మా గొప్పే అనుకుంటే ఎట్లా? మరింత ఆలస్యం జరగకుండా ఆ మిగిలిన మార్గాల్లో కూడా పనులు సత్వరం పూర్తి అయ్యేటట్టు చూసి మెట్రోను పరుగులు పెట్టిస్తే హైదరాబాద్ నగరవాసులు కార్పొరేషన్‌లో 99 సీట్లలో గెలిపించినందుకు వారి రుణం తీర్చుకున్నట్టయినా ఉంటుంది.

కొంచెం రాజకీయ సందడి

ఈ సందడిలో కొంచెం రాజకీయం కూడా నడిచింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నగర పర్యటన సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో భారతీయ జనతా పార్టీశ్రేణులను ఉద్దేశించి కొద్దిసేపు మాట్లాడారు. అక్కడ ఆయన హైదరాబాద్‌ను విముక్తం చేసినందుకు సర్దార్ పటేల్‌ను, తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులను జ్ఞాపకం చేసుకున్నారు. ఉద్యమ కాలం నుంచి, మొన్నటికి మొన్న శాసనసభ వేదిక మీద మాట్లాడే వరకూ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు నిజాం రాజును కీర్తిస్తున్న తీరుకు జవాబుగా మోదీ అన్న మాటలు చాలా మందికి అర్థమయ్యాయి. ప్రొటోకాల్‌తో సంబంధం లేకుండా బీజేపీ నేతలు లక్ష్మణ్, కిషన్‌రెడ్డిలను ప్రధానమంత్రి తన వెంట తీసుకుపోయిన తీరు కూడా చర్చనీయాంశమైంది. కార్యకర్తల సమావేశంలో మోదీ మాటలు తెలుగు రాష్ట్రాల్లో సమీప భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వచ్చే ఆశలను వదులుకున్నట్టు స్పష్టం చేశాయి.

datelinehyderabad@gmail.com

డేట్‌లైన్ హైదరాబాద్



పోలవరం - వాస్తవాలు

పోలవరాన్ని నిర్మించనని, నిధులు ఇవ్వనని కేంద్రం ఎప్పుడైనా చెప్పిందా? కేంద్రం, బీజేపీ దానికి అడ్డుపడటం లేదు, అడ్డు పడవు. పోలవరం ప్రాజెక్టు అథారిటీలో టెండరు ప్రక్రియపై చర్చకు రాష్ట్ర ప్రభుత్వం భయపడాల్సిన పనేముంది?

విశ్లేషణ



పురిఘళ్ల రఘురాం

ప్రధాని నరేంద్ర మోదీ మాటల మనిషి కాదు, చేతల మనిషి. ప్రమాణ స్వీకారం చేశాక జరిగిన మొట్టమొదటి మంత్రివర్గ సమావేశంలోనే ఆయన ఒక ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపారు. అదే.. పోలవరం ప్రాజెక్టు కోసం కొన్ని తెలంగాణ మండలాలను ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేయటం. రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు. అభివృద్ధి పనులు చేయాలనుకున్నప్పుడు రాజకీయంగా లాభమా? నష్టమా? అని చూడకూడదు. కానీ, పోలవరం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, ప్రజా సంక్షేమం కోసం కాకుండా తమ రాజకీయ లబ్ధి కోసమే నిర్ణయాలు తీసుకున్నట్లు కనిపిస్తోంది.

దేశంలో ఏ జాతీయ ప్రాజెక్టును అయినా కేంద్ర జలవనరుల శాఖే పూర్తి చేస్తుంది. కానీ, పోలవరం ప్రాజెక్టును తామే పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు కేంద్రానికి కూడా విజ్ఞప్తి చేసింది. ఇది వాస్తవం. ‘అలా కాదు.. కేంద్రమే ఈ ప్రాజెక్టును పూర్తి చేయమని రాష్ట్రాన్ని కోరింది’ అని ఎవరైనా నిరూపించేందుకు సిద్ధంగా ఉంటే ముందుకు రావచ్చు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తదుపరి పోలవరంపై అత్యధిక శ్రద్ధ పెట్టింది బీజేపీయే. కాగా, ప్రాజెక్టుకు సంబంధించిన అంచనాలను సమర్పించటంలో, చేసిన ఖర్చులకు సంబంధించిన పత్రాలను అందించటంలో, కేంద్రం అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వటంలో రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచీ తంటాలు పడుతూనే ఉంది.

కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి నవంబర్ 27న రాసిన లేఖను రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పదం చేసింది. కాబట్టి ఆ విషయంలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. పనిగట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానిశ్రీ మోదీని పోలవరానికి, ఏపీకి విలన్లుగా చూపించే కార్యక్రమం అమలవుతున్నట్లు అనిపిస్తోంది. పోలవరం ప్రధాన కాంట్రాక్టరుకు, టీడీపీకి ఉన్న సంబంధాలు, ప్రాజెక్టు నిర్మాణంపై తలెత్తుతున్న అనుమానాలు, అవినీతి ఆరోపణలను పక్కన పెడదాం. ఈ ప్రాజెక్టులో కొన్ని పనుల్ని సబ్ కాంట్రాక్టు కింద వేరే వాళ్లకి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తనకు తానుగా పెట్టుకున్న 2019 గడువును అందుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవటంలో తప్పు లేదు. అయితే, ఈ సబ్ కాంట్రాక్టు టెండరు వల్ల ప్రధాన కాంట్రాక్టరు ఏ విధంగా స్పందిస్తారు? ఇరువురి మధ్య ప్రాజెక్టు పూర్తి చేయటానికి కావల్సిన సమన్వయం ఉంటుందా? అసలు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి సమగ్ర ప్రణాళికను పంపించండి.. అని కేంద్ర జలవనరుల శాఖ అక్టోబర్ 19న రాష్ట్రాన్ని అడిగింది.

కారణాలు ఏవైనా సకాలంలో కేంద్ర జలవనరుల శాఖకు రాష్ట్ర ప్రభుత్వ సమాధానం అందలేదు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయటంపై అక్టోబరు 25న పలు సలహాలు, సూచనలు చేశారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి కూడా హాజరైన ఆ సమావేశంలో, సబ్ కాంట్రాక్టరుకు కొన్ని పనులు అప్పగించే ప్రక్రియపై ఇరు పక్షాలూ ఒక నిర్ణయానికి వచ్చాయి.



అయితే, ఉమ్మడిగా చర్చించిన అంశాలను పక్కనపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 18న సబ్ కాంట్రాక్టుకు సంబంధించి ఒక పత్రికా ప్రకటన చేసింది. దానిలో పేర్కొన్న మొత్తం వ్యయానికి, వెబ్‌సైట్‌లో పొందుపరచిన మొత్తానికి తేడాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయినా పోలవరం నిర్మాణం పూర్తి కావ టమే ప్రధానం కాబట్టి దీన్ని కూడా పక్కన పెట్టేద్దాం. రాష్ట్ర ప్రభుత్వం ఇలా టెండరు ప్రక్రియను ప్రారంభించటంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ నవంబర్ 18నే ప్రధాన కాంట్రాక్టరు ట్రాన్స్‌ట్రాయ్ కేంద్ర జల వనరుల శాఖకు ఒక లేఖ రాసింది. ట్రాన్స్‌ట్రాయ్ రాష్ట్ర ప్రభుత్వానికి, టీడీపీకి అత్యంత సన్నిహిత వ్యక్తులకు చెందిన సంస్థగా గుర్తింపు పొందిన సంస్థ. ఆ లేఖకు స్పందిస్తూ కేంద్ర జలవనరుల శాఖ.. ఈ మొత్తం వ్యవహారాన్ని పోలవరం ప్రాజెక్టు అథారిటీలో సమగ్రంగా చర్చించి, చక్కని పరిష్కారాలను కనుగొనే వరకూ టెండరు ప్రక్రియను నిలుపు చేయండి అని తెలిపింది.

పద్ధతిగా పనులు చేయటంలోనూ, ప్రణాళికలు రచించటంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందివేసిన చెయ్యి. అలాంటప్పుడు పోలవరం ప్రాజెక్టు అథారిటీలో ఈ టెండరు ప్రక్రియకు సంబంధించి సమగ్ర చర్చకు భయపడాల్సిన పనేముంది? కేంద్రం అడిగిన వివరాలు ఇవ్వటానికి వెనకడుగు వేయాల్సిన పరిస్థితి ఏముంది? అసలు విషయం ఇలా ఉంటే.. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం అడ్డుపడుతోందంటూ ప్రచారం చేయటం, ‘కేంద్రం తీసుకుంటానంటే ఇప్పుడే ఒక నమస్కారం పెట్టి ఇచ్చేస్తా’ అంటూ ముఖ్యమంత్రి మాట్లాడటం అవసరమా? జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరాన్ని నిర్మించనని, నిధులు ఇవ్వనని కేంద్రం ఎప్పుడైనా చెప్పిందా? పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం కానీ, బీజేపీ కానీ అడ్డుపడటం లేదు, అడ్డు పడవు. టీడీపీ కంటే ఎక్కువగా పోలవరం కోసం పోరాడిన పార్టీ బీజేపీయేనని ప్రత్యేకంగా ఇప్పుడు చెప్పాల్సిన పనిలేదు. అపోహలు పెంచి, అసత్యాలను ప్రచారం చేయటం వల్ల ఒరిగేది ఏమీ ఉండదని విజ్ఞులు తెలుసుకోవాలి. ‘మేం చేయలేం. మావల్ల కాదు’ అని రాష్ట్ర ప్రభుత్వం విస్పష్టంగా చెబితే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయటానికి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటానికి ప్రధాని మోదీ ఎన్నటికీ వెనకడుగు వేయరు.

వ్యాసకర్త బీజేపీ జాతీయ సమన్వయకర్త
ఈ-మెయిల్: raghuram.delhi@gmail.com



ఒడిశాలోని చాందీపూర్‌లో ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ఆకాశ్ సూపర్‌సోనిక్ క్షిపణిని ప్రయోగించిన దృశ్యం. భూతలం నుంచి ప్రయోగించిన ఈ క్షిపణి విజయవంతంగా గగనతలంలో నిర్దేశిత 'బన్నీ' లక్ష్యాన్ని ఛేదించిందని అధికారులు మంగళవారం వెల్లడించారు. 25 కి.మీ. దూరంలోని లక్ష్యాలను కచ్చితత్వంతో ధ్వంసంచేయగల ఆకాశ్ క్షిపణి 55 కేజీల పేలుడు పదార్థాలను మోసుకెళ్లగలదు.

విశాల్ నామినేషన్‌పై హైడ్రామా

- తొలుత తిరస్కరణ... ఆపై ఆమోదం...మళ్లీ తిరస్కరణ
- దీప నామినేషన్‌కూ దక్కని ఆమోదం

సాక్షి, చెన్నై : ఈనెల 21న నిర్వహించే ఆర్కే నగర్ ఉపఎన్నిక నామినేషన్ల పరిశీలన సందర్భంగా మంగళవారం భారీ హైడ్రామా నడిచింది. సాంకేతిక కారణాలు చూపుతూ తొలుత ఎన్నికల అధికారులు సినీ నటుడు విశాల్ నామినేషన్‌ను తిరస్కరించారు. అయితే ఆయన ఎన్నికల ప్రధాన అధికారిని కలుసుకుని తనను బలపరిచిన వారికి బెదిరింపులు వచ్చాయని నిరూపించడంతో రాత్రి 8.30 గంటలకు ఆయన నామినేషన్ ఆమోదం పొందినట్లు ప్రకటించారు. ఇదిలా ఉండగా విశాల్ ఇచ్చిన వివరణ అవాస్తమని తేలడంతో తిరిగి రాత్రి 11 గంటలకు ఆయన నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మరోవైపు, జయలలిత మేనకోడలు దాఖలుచేసిన నామినేషన్ కూడా తిరస్కరణకు గురైంది.

ఒక్క రోజులో ఎన్ని మలుపులో...

చెన్నై తండయార్ పేటలోని మండల కార్యాలయంలో ఎన్నికల అధికారి వేలుస్వామి పర్యవేక్షణలో ఉదయం నుంచి నామినేషన్ల పరిశీలన జరిగింది. విశాల్ పేరును ప్రతిపాదించిన ఆర్కేనగర్‌కు చెందిన పదిమందిలో ఇద్దరి పేర్లు, వివరాలు తప్పుల తడకగా ఉండటంతో పాటు, అనేకచోట్ల అవును, లేదు అన్న సమాధానాలు కూడా ఇవ్వకుండా ఖాళీగా వదలి పెట్టడంతో ఆయన నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్లు వేలుస్వామి ప్రకటించారు. దీంతో ఆందోళనకు దిగిన విశాల్



విశాల్

దీప

పోలీసులు సర్దిచెప్పడంతో శాంతించారు. అనంతరం ఎన్నికల ప్రధాన అధికారి రాజేష్ లఖానికి చేసిన ఫిర్యాదులో తన పేరును ప్రతిపాదించిన వారికి బెదిరింపులు వచ్చాయని, వాటిని నిరూపించే వీడియో తన వద్ద ఉందని విశాల్ పోరాటానికి దిగారు. దీంతో రాత్రి 8.30 గంటలకు విశాల్ నామినేషన్ ఆమోదించినట్లు అధికారులు చెప్పారు. చివరకు రాత్రి 11 గంటలకు మళ్లీ ఆయన నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మరోవైపు 26ఐ పత్రాన్ని పూర్తిగా నింపకుండానే సమర్పించడంతో దీప నామినేషన్‌ను తిరస్కరించినట్లు అధికారులు వెల్లడించారు. ఆర్కేనగర్ ఉప ఎన్నిక పోరులో మొత్తం 131 మంది నామినేషన్లు వేయగా పరిశీలనలో 54 తిరస్కరణకు గురయ్యాయి.

'ట్రావెల్ బ్యాన్'కు తొలగిన అడ్డంకి



వాషింగ్టన్: ఆరు ముస్లిం దేశాలు లక్ష్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ప్రయాణ నిషేధ ఉత్తర్వుల అమలుకు అవరోధం తొలగింది. ఇరాన్, లిబియా, సిరియా, యెమెన్, సోమాలియా, చాడ్ దేశాలపై విధించిన ట్రావెల్ బ్యాన్‌కు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. దీంతోపాటు అధ్యక్షుడి ఉత్తర్వులకు వ్యతిరేకంగా దేశంలోని వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ వేగవంతం చేయాలని పేర్కొంది. వచ్చే ఏడాది జూన్‌లో ట్రావెల్ బ్యాన్‌కు సంబంధించి అధ్యక్షుడి ఉత్తర్వులపై పూర్తిస్థాయి విచారణ చేపడతామంది. ఈ ఆరు దేశాల ప్రజలు అమెరికాకు రావాలంటే ఇక్కడి వారి దగ్గరి సంబంధీకులమంటూ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. అయితే, ఈ ఉత్తర్వులు ముస్లింలపై వివక్ష చూపేవిగా ఉన్నాయంటూ హవాయి, మేరీల్యాండ్ కోర్టులు స్టే విధించాయి. దీంతో ట్రంప్ ప్రభుత్వం కొన్ని మినహాయింపులను ప్రకటించింది. అయితే, ఈ మినహాయింపుల అనంతరం దేశంలోకి ప్రవేశించిన ఈ దేశాల వారికి తాజా ఉత్తర్వులూ వర్తిస్తాయని అధికారులు తెలిపారు.

భారత్ కన్నా రష్యా జైళ్లే నయం




లండన్: భారత జైళ్ల వ్యవస్థ రష్యాలో కన్నా ఘోరంగా ఉంటుందని విజయ్ మాల్యా తరఫున లండన్ కోర్టులో కేసు వాదిస్తున్న న్యాయవాదుల బృందం మంగళవారం వ్యాఖ్యానించింది. భారత్‌లో బ్యాంకులకు రూ.9 వేల కోట్లు ఎగ్గొట్టి లండన్ పారిపోయిన విజయ్ మాల్యాను తిరిగి అప్పగించే విషయమై అక్కడి కోర్టులో సోమవారం నుంచి విచారణ ప్రారంభమవడం తెలిసిందే. మాల్యా తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది 'జైలులో విజయ్ మాల్యాకు సురక్షిత వాతావరణం కల్పిస్తామని భారత అధికారులు చెబుతున్నా అందుకు అనువైన యంత్రాంగమేదీ అక్కడ లేదు. ఒకవేళ కోర్టు ఆదేశాలు ఉల్లంఘనకు గురైనప్పుడు కూడా పరిస్థితిని అక్కడి ప్రభుత్వం సరిదిద్దడం లేదు. రష్యాలో జైళ్ల భారత్‌లో కన్నా ఎంతో మెరుగ్గా ఉంటాయి' అని న్యాయమూర్తి ఎమ్మా అర్బుత్‌నాట్‌కు తెలిపారు. సాధారణంగా రష్యాలో ఖైదీల అప్పగింత కేసులు అక్కడి జైళ్లలో ఉండే సదుపాయాలపై ఆధారపడి ఉంటాయి. అలాంటి దేశంతో భారత్‌ను ఎలా పోలుస్తారని న్యాయమూర్తి ప్రశ్నించగా... కోర్టు ఆదేశాలు జైలులో ఉల్లంఘనకు గురవుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించేందుకు కనీసం రష్యాలో అయితే అంతర్జాతీయ నిపుణులను అనుమతిస్తారనీ, కానీ భారత్‌లో ఆ అవకాశం కూడా ఉండదని వివరించారు.

కట్నం కావాలా..? పెళ్లే వద్దు..!

కోట (రాజస్తాన్): వరుడి తరఫు వారు భారీగా కట్నం డిమాండ్ చేసినందుకు ఓ వధువు పెళ్లికి నిరాకరించింది. దీంతో పీటల దాకా వచ్చిన పెళ్లి ఆగిపోయింది. కోట మెడికల్ కళాశాల సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ అనిల్ సక్సేనా కూతురు రాశికి ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో ఉన్న ఓ వైద్య కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సక్షమ్ మధోక్ కుమారుడితో వివాహం నిశ్చయమైంది. నిశ్చితార్థం సందర్భంగా వరుడికి కారు, పది గ్రాముల బంగారం బహూకరించారు. పెళ్లి ఏర్పాట్లు, కట్న కానుకల రూపేణా రూ.35లక్షలు ఖర్చు చేశారు. రెండు కుటుంబాల బంధు మిత్రులు వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే, వరుడు మాత్రం రాలేదు. రూ.కోటి విలువ చేసే కానుకలు, నగలు, నగదు కూడా ఇస్తేనే వస్తామంటూ అతడు సమాచారం పంపాడు. ఇది తెలిసిన వధువు డాక్టర్ రాశి వరుడితో ఫోన్‌లో మాట్లాడింది. కట్నం డిమాండ్లపై అతడు వెనక్కి తగ్గకపోవటంతో ఈ పెళ్లి తనకిష్టం లేదని తెలిపింది. పెళ్లి కుమార్తె నిర్ణయాన్ని అంతా మెచ్చుకున్నారు. వధువు కుటుంబ సభ్యులు ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

'భీమ్'తో బుక్ చెయ్... రిఫండ్ కొట్టెయ్



న్యూఢిల్లీ: ప్రజలు భీమ్ యాప్ లేదా యూపీఐ ద్వారా టికెట్లు బుక్ చేసుకునేలా ప్రోత్సహించడానికి రైల్వే శాఖ నెలవారీ లక్కీ డ్రా పథకాన్ని ప్రారంభించింది. ఇందులో విజేతలుగా నిలిచే ఐదుగురికి మొత్తం ప్రయాణ చార్జీలను తిరిగి చెల్లిస్తారు. భీమ్ యాప్ లేదా www.irctc.co.in వెబ్‌సైట్‌లో యూపీఐ ద్వారా రైలు టికెట్లు బుక్ చేసుకునే వారి కోసం రైల్వే కేటరింగ్ విభాగం ఐఆర్‌సీటీసీ ఈ పథకాన్ని గత నెలలో ప్రవేశపెట్టింది. ఇది ఆరు నెలలు అమల్లో ఉంటుంది. ప్రతి నెల మొదటి వారంలో కంప్యూటరైజ్డ్ డ్రా ద్వారా అంతకు ముందు నెలకు సంబంధించిన ఐదుగురు విజేతలను ప్రకటిస్తారు. ప్రయాణికుడు తాను ప్రయాణించిన నెలలోనే ఈ పథకం కింద లక్కీ డ్రాకు అర్హుడని ఐఆర్‌సీటీసీ తెలిపింది. కాగా, రైళ్లలో ప్రయాణికుల భద్రత కోసం కేటాయించే ప్రభుత్వ రైల్వే పోలీసు(జీఆర్పీ), రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్పీఎఫ్) సిబ్బందికి ఇకపై ప్రత్యేకంగా బెర్తు కేటాయించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. స్లీపర్ క్లాస్ రైళ్లలో ఎస్1 బోగీలో లోయర్ బెర్త్(నం 63)ని భద్రతా సిబ్బందికి కేటాయించనున్నట్లు ఓ అధికారి తెలిపారు.

2జీ కేసులో 21న ప్రత్యేక కోర్టు తీర్పులు

న్యూఢిల్లీ: 2జీ స్పెక్ట్రం కేటాయింపుల కుంభకోణానికి సంబంధించిన పలు కేసుల్లో తీర్పులను ప్రత్యేక కోర్టు ఈ నెల 21న వెలువరించనుంది. ప్రత్యేక కోర్టు జడ్జి ఓపీ సైనీ మంగళవారం ఈ విషయం వెల్లడించారు. ఈ కేసుల్లో నాటి కేంద్ర మంత్రి ఎ.రాజా, ఎంపీ కనిమొళి, రిలయన్స్ ధీరుభాయ్ అంబానీ గ్రూప్ అధికారులు సహా మొత్తం 14 మంది నిందితులుగా ఉన్నారు. 21న ఉదయం 10.30 గంటలకు తీర్పు చెబుతామనీ, ఆ సమయానికల్లా నిందితులంతా కోర్టుకు చేరుకోవాలని జడ్జి ఆదేశించారు.

లండన్ రోడ్లపైకి ఎలక్ట్రిక్ బ్లాక్ క్యాబ్స్



లండన్: లండన్‌లో ప్రముఖ క్యాబ్ సంస్థ 'బ్లాక్ క్యాబ్స్' తన వాహనాలను డీజిల్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకుంటోంది. ఇందులో భాగంగా పలు ఎలక్ట్రిక్ కార్లు మంగళవారం లండన్ రోడ్డెక్కాయి. నగరంలో కాలుష్యం పెరుగుతున్నందున ప్రభుత్వం రూపొందించిన నిబంధనలకు అనుగుణంగానే ఈ మార్పులు చేస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. తన వాహన శ్రేణిలోని దాదాపు సగం డీజిల్ వాహనాలను (9వేలకు పైగా) 2021 నాటికి విద్యుత్‌తో నడిచే కార్లుగా మారుస్తున్నట్లు వెల్లడించింది. 'ఈ వాహనాల్లోని అన్ని ఫీచర్లూ కొత్తగా ఉన్నాయి. ప్రయాణికులకు, క్యాబ్ డ్రైవర్‌కూ సౌకర్యవంతంగా ఉండనున్నాయి' అని లండన్ ఎలక్ట్రిక్ వెహికల్ కంపెనీ సీఈవో క్రిస్ గబ్బే తెలిపారు. ఆరుగురు సౌకర్యవంతంగా కూర్చునేందుకు వీలుగా, వైపై, యూఎస్‌బీ చార్జర్లు, ప్లగ్ సాకెట్ వంటి వివిధ వసతులు ఈ కార్లో ఉండనున్నాయి.

ఫిబ్రవరిలో 'అయోధ్య' విచారణ

ఆలోగా అన్ని పత్రాలను తర్జుమా చేసి ఇవ్వండి

- కక్షిదారులకు సుప్రీం కోర్టు ఆదేశం
- 2019 ఎన్నికలయ్యాక విచారణ ప్రారంభించండి: కపిల్ సిబల్
- తిరస్కరించిన సీజేఐ జస్టిస్ దీపక్ మిశ్రా ధర్మాసనం

న్యూఢిల్లీ: అయోధ్య వివాదంపై దాఖలైన పిటిషన్లను వచ్చే ఏడాది ఫిబ్రవరి 8 నుంచి విచారించనున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఆలోపే కక్షిదారుల తరపు న్యాయవాదులు కేసుకు సంబంధించిన అన్ని పత్రాలను పూర్తిగా నింపి, తర్జుమా చేసుకుని సుప్రీం కోర్టు రిజిస్ట్రీకి సమర్పించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం మంగళవారం ఆదేశించింది. ఏవైనా సమస్యలుంటే రిజిస్ట్రీని సంప్రదించాలని సూచించింది. దేశంలో పరిస్థితులు అనుకూలంగా లేనందున ఈ కేసుకు సంబంధించి అప్పీలును వచ్చే సాధారణ ఎన్నికల తర్వాత 2019లో విచారణకు స్వీకరించాలని కక్షిదారుల తరపు న్యాయవాది కపిల్ సిబల్ కోర్టును కోరారు. దీన్ని ధర్మాసనం తిరస్కరించింది.

అప్పటికల్లా తర్జుమా కష్టమే: సిబల్

కేసు విచారణకు పరిస్థితులు అనుకూలంగా లేవని.. 2019 జూలై 15కు ఈ కేసును వాయిదా వేయాలని సిబల్ కోర్టును కోరారు. కేసుకు సంబంధించిన 19వేలకు పైగా పత్రాలను తర్జుమా చేయటం, వివరాలను పూర్తి చేయటం.. ఇంత తక్కువ (వచ్చే ఏడాది ఫిబ్రవరి 8 నాటికి) సమయంలో సాధ్యం కాదని కోర్టుకు తెలిపారు. దీంతోపాటుగా ఈ కేసును త్రిసభ్య ధర్మాసనం నుంచి ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి మార్చాలని విన్నవించారు. అయితే కేసును వాయిదా వేయాలన్న సిబల్ వాదనను సీజేఐ జస్టిస్ మిశ్రాతోపాటు జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎస్ఏ నజీబ్‌లు సభ్యులుగా ఉన్న బెంచ్ తిరస్కరించింది. 2010లో అలహాబాద్ హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం వివాదాస్పద ప్రాంతాన్ని మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని సున్నీ వక్ఫ్ బోర్డుకు, రెండో భాగాన్ని నిర్మోహి అఖాడాకు, మూడో భాగాన్ని రామ్‌లల్లాకు



సుప్రీంకోర్టు వద్ద మహంత్ ధరమ్ దాస్

ఇవ్వాలని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. సున్నీ వక్ఫ్ బోర్డు తరపున కాంగ్రెస్ నేత, సీనియర్ న్యాయవాది సిబల్ వాదిస్తున్నారు.

సిబల్ వ్యాఖ్యలపై మండిపడ్డ బీజేపీ

ఈ కేసు తుది విచారణ 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత జరపాలన్న సిబల్ వ్యాఖ్యలపై బీజేపీ చీఫ్ అమిత్ షా మండిపడ్డారు. సిబల్ వ్యాఖ్యలపై, అయోధ్య కేసుపై కాంగ్రెస్ తన అభిప్రాయాన్ని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. 'రాహుల్ గాంధీ గుజరాత్‌లో గుళ్లలో తిరుగుతున్నారు. అటు సిబల్ మాత్రం రామజన్మభూమి కేసును వాయిదా వేస్తున్నారు. అసలు అయోధ్య కేసులో వాదనలు వినేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందా? లేదా?' అని షా ప్రశ్నించారు. అయితే, సిబల్ కోర్టు లోపలి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగత వ్యవహారమని కాంగ్రెస్ చెప్పింది.

అసలైన కక్షిదారులు లేకుండానే..

కేసుకు సంబంధించిన అసలైన కక్షిదారులు లేకుండానే 25 ఏళ్ల క్రితం నాటి రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదం తుది విచారణ ప్రారంభమైంది. రామమందిరం ఉన్న ప్రాంతంలో పూజ, దర్శనం కోసం అనుమతించాలంటూ 1949లో మహంత్ రామచంద్ర దాస్ పరమహంస కోర్టును ఆశ్రయించారు. మరోవైపు, బాబ్రీ మసీదు నుంచి రాముడి విగ్రహాలు తొలగించాలంటూ హషీమ్ అన్సారీ కోర్టుకెక్కారు. పరమహంస 2003 జూలై 20న కన్నుమూయగా.. గతేడాది జూలైలో అన్సారీ మృతి చెందారు. దీంతో కేసు తుది విచారణలో అసలైన కక్షిదారుల భాగస్వామ్యం లేదు. కాగా, బాబ్రీ మసీదు విధ్వంసానికి నేటితో 25 ఏళ్లు పూర్తయింది.

మూడు నెలల్లో తేల్చాల్సిందే

ఫిరాయింపుల ఫిర్యాదులపై రాజ్యసభ చైర్మన్ వెంకయ్య • శరద్‌యాదవ్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్నందుకే వేటు

సాక్షి ప్రత్యేక ప్రతినిధి, న్యూఢిల్లీ: చట్టసభల సభ్యుల అనర్హతపై నిర్ణయం ఆలస్యమైతే ఫిరాయింపుల నిరోధక చట్టం లక్ష్యాన్ని దెబ్బతీసినట్లేనని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. సభ్యుల అనర్హతపై అందిన ఫిర్యాదులను ఆయా సభల ప్రిసైడింగ్ అధికారులు పరిశీలించి మూడు నెలలలోగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. జనతాదళ్(యు)కు చెందిన శరద్ యాదవ్, అలీ అన్వర్‌లు ఇద్దరూ తమ పార్టీలోని మెజారిటీ సభ్యుల మద్దతు కోల్పోవటంతోపాటు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నందునే వారిని రాజ్యసభ సభ్యత్వానికి అనర్హులుగా ప్రకటించామని రాజ్యసభ చైర్మన్ కూడా వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. అనర్హత ఉత్తర్వులను మంగళవారం ఆయన విడుదల చేశారు. వీరిపై ఫిర్యాదు అందిన నెలలోపే విచారించి నిర్ణయం తీసుకున్నామన్నారు. పిటిషన్లను ప్రివిలేజ్ కమిటీకి పంపితే అక్కడ విచారణ జరిపి నివేదిక ఇచ్చేందుకు సమయం పడుతుందని..ఆపైన అంతిమ నిర్ణయం ప్రకటించేందుకు మరింత జాప్యం అవుతుందని తెలిపారు. ఇలాంటి కాలయాపన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం కాబట్టే పిటిషన్లను ప్రివిలేజ్ కమిటీకి పంపించలేదని తెలిపారు. ప్రజాస్వామ్య మనుగడకు కీలకమైన చట్టసభల సభ్యులపై అందిన



ఫిర్యాదు వెంటనే పరిశీలించినట్లయితే..వారు సభలో కూర్చునేందుకు అర్హులా కాదా అనేది తేలుతుందని.. అలా కాకుండా జాప్యం చేస్తే వారి సభ్యత్వాన్ని కాపాడినట్లవుతుందని తెలిపారు. ఇటువంటి సభ్యుల అండతో ప్రభుత్వాలు కూడా కొనసాగే ప్రమాదం కూడా ఉందని చెప్పారు. ఫిర్యాదు అందిన వెంటనే నిర్ణయం తీసుకోలేకపోతే ఫిరాయింపుతో కలిగే పరిణామాలు తెలియకుండానే ఆ సభ్యుడు కొనసాగే అవకాశముందన్నారు. ఇటువంటి పరిణామాలు ఫిరాయింపుల చట్టం అసలు ఉద్దేశాన్ని మరుగున పరుస్తాయని తెలిపారు. ఎవరైనా సభ్యుడు తమ పార్టీ నిర్ణయంపై బహిరంగంగా విమర్శించినా, వేరే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నా అనర్హులేనని రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌చెబుతోందన్నారు. లెజిస్లేచర్ పార్టీ నాయకత్వంపై వివాదం తలెత్తిన సందర్భాల్లో మెజారిటీ సభ్యులు తీసుకునే నిర్ణయం లేదా అభిప్రాయానికే అంగీకారం ఉంటుందని చెప్పారు. అలాగే, జేడీ(యు)కు చెందిన శరద్‌యాదవ్‌కు మెజారిటీ సభ్యుల మద్దతు లేదని, అందుకే ఆ పార్టీకి నితీష్‌కుమార్‌నే అధ్యక్షుడిగా ఎన్నికల సంఘం కూడా గుర్తించిందని వివరించారు. బిహార్‌లోని సంకీర్ణ ప్రభుత్వం నుంచి వైదొలుగుతున్నట్లు నితీష్‌కుమార్ ప్రకటించినందున జేడీ(యు) సభ్యత్వాన్ని ఆయన స్వచ్ఛందంగా వదులుకున్నట్లేనన్న నితీష్‌కుమార్ వాదనపై ఆయన స్పందిస్తూ... రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో రాజకీయ పార్టీల కూటములకు ఎలాంటి గుర్తింపు లేదన్నారు. కాగా, అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవటంలో జాప్యం చేస్తున్న ప్రిసైడింగ్ అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ప్రిసైడింగ్ అధికారులు చేస్తున్న అనవసర జాప్యంపై సుప్రీంకోర్టు కూడా అభ్యంతరం తెలిపిందని పేర్కొన్నారు.



శ్రీనగర్‌లో భద్రతాబలగాలపైకి రాళ్లు రువ్వుతున్న 21ఏళ్ల అఫ్సాన్ ఆశిక్(ఫైల్). ప్రస్తుతం కశ్మీర్ తొలి మహిళా ఫుట్‌బాల్ జట్టు కెప్టెన్ అయిన ఆశిక్ మంగళవారం ఢిల్లీలో హోంమంత్రి రాజ్‌నాథ్‌ను కలిసింది. తన జీవితం పూర్తిగా మారిందని, క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు తెస్తానని ఆమె వ్యాఖ్యానించింది.

శశికపూర్‌కు కన్నీటి వీడ్కోలు

ముంబై: బాలీవుడ్ దిగ్గజ నటుడు శశికపూర్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో పూర్తయ్యాయి. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న శశికపూర్ సోమవారం మృతిచెందిన విషయం తెలిసిందే. మంగళవారం పార్థివదేహాన్ని ముంబై జుహూలోని ఆయన స్వగృహం నుంచి భారీ భద్రత నడుమ శ్మశానవాటికకు తరలించారు. శశికపూర్ కుమారులు కునాల్, కరణ్, కుమార్తె సంజనతోపాటు బాలీవుడ్ ప్రముఖులు అమితాబ్ బచ్చన్, షారుక్ ఖాన్, సైఫ్ అలీఖాన్, సంజయ్ దత్, రాణీ ముఖర్జీ, లారా దత్తా తదితరులు తరలివచ్చారు.

'ఓక్కి'కి 39 మంది మృతి

- తమిళనాడు, కేరళల్లో 167 మంది మత్స్యకారుల గల్లంతు
- గుజరాత్‌లో రద్దయిన ప్రచార ర్యాలీలు
- సహాయక చర్యల్లో పాల్గొనాలని కార్యకర్తలకు మోదీ పిలుపు

న్యూఢిల్లీ/అహ్మదాబాద్/సాక్షి, ముంబై: పలు రాష్ట్రాల్లో విధ్వంసం సృష్టించిన ఓక్కి తుపాను క్రమంగా బలహీనపడుతోంది. ఐదు రోజుల క్రితం తమిళనాడు, కేరళ, లక్షదీవుల్లో భారీ వర్షాలతో ప్రారంభమైన తుపాను క్రమంగా మహారాష్ట్రకు విస్తరించడంతోపాటు ఇప్పుడు గుజరాత్‌పై కూడా ప్రభావం చూపింది. కేరళ, తమిళనాడుల్లో కలిపి ఇప్పటివరకు ఓక్కి ధాటికి 39 మంది మరణించగా, 167 మంది మత్స్యకారులు గల్లంతయ్యారు. మరోవైపు మూడు రోజుల్లో తొలిదశ శాసనసభ ఎన్నికలు జరగనున్న గుజరాత్‌లో వర్షాల కారణంగా మంగళవారం రాజకీయ నాయకుల ప్రచార కార్యక్రమాలు రద్దయ్యాయి. కేరళ, తమిళనాడు తీరాల్లో చేపల వేటకు వెళ్లిన 809 మంది మత్స్యకారులు వారి పడవలతో సహా మహారాష్ట్ర తీరానికి క్షేమంగా వచ్చారని కేంద్ర హోం శాఖ వెల్లడించింది. అయితే తుపాను క్రమంగా బలహీనపడుతోందనీ, గుజరాత్‌లో ఎన్నికలు జరిగే డిసెంబరు 9 నాటికి దాని ప్రభావం ఉండే అవకాశాలు తక్కువని ఓ అధికారి చెప్పారు. భారీ వర్షాల వల్ల తమిళనాడులో 10 మంది మరణించగా, 74 మందికిపైగా జాలర్లు కనిపించకుండా పోయారు. అలాగే కేరళలో 29 మంది మృతిచెందగా, 93 మంది జాలర్లు గల్లంతయ్యారు. వానల వల్ల ముంబైలో ప్రాణ, ఆస్తి నష్టమేమీ జరగలేదు.



ముంబై సముద్రతీరంలో ఎగసిపడుతున్న భారీ అలలు

నిరంతరం పర్యవేక్షిస్తున్నా: మోదీ

ఓక్కి తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితులను తాను నిరంతరం పర్యవేక్షిస్తున్నానని ప్రధాని మోదీ ట్వీటర్ ద్వారా తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలకు సాయం చేయాలని బీజేపీ కార్యకర్తలను ఆయన కోరారు.

రాహుల్, అమిత్ షా ర్యాలీలు రద్దు

గుజరాత్‌లో పలు జిల్లాల్లో జల్లులు కురవడంతో బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ పాల్గొనాల్సిన పలు ర్యాలీలు రద్దయ్యాయి. ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందనీ, రానున్న రెండ్రోజుల్లో అది మరింత తీవ్రంగా మారొచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ అల్పపీడన ప్రభావం దక్షిణ ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరిలపై ఉండే అవకాశం ఉందంది.

జయ.. అమృత.. ఓ మిస్టరీ!

డీఎన్ఏ పరీక్షకూ సిద్ధమని ప్రకటించిన అమృత





చెన్నై: జయలలిత వారసులమంటూ చాలా మంది కోర్టులను ఆశ్రయించారు. కానీ ఇందులో అమృత అనే యువతి సుప్రీంకోర్టుకు వెళ్లడించిన అంశాలు.. అవసరమైతే డీఎన్ఏ పరీక్షకూ సిద్ధమని ప్రకటించటం ఆసక్తికర చర్చకు తెరలేపింది. అయితే, అసలు జయకు కూతురుందా? ఉంటే ఆమెనెవరు పెంచారు? జయ సన్నిహితులేమంటున్నారు? ఈ అమృత ఎవరు? ఈ అంశాలపై స్పష్టత వస్తేనే కేసులో చిక్కుముడి వీడుతుంది. ఈ నేపథ్యంలో అమృత చెబుతున్న అంశాలను ఓసారి గమనిస్తే..

అమృత చెబుతున్నదేంటి?

జయలలిత సినీ రంగంలో ఓ వెలుగు వెలుగుతున్న రోజుల్లోనే 1980 ఆగస్టు 14న చెన్నై సమీపంలోని మైలాపూర్‌లో జయలలిత నివాసంలో తాను జన్మించినట్లు అమృత తెలిపారు. 'సినిమా కెరీర్ పాడవకుండా బిడ్డపుట్టిన విషయాన్ని బయటకు రానీయకుండా జయ కుటుంబసభ్యులు జాగ్రత్తపడ్డారు. తనను శైలజ, సారథి దంపతులకు అప్పగించటంతో.. అప్పటినుంచి బెంగళూరులోని రామసంద్రలోనే పెరిగాను. రెండేళ్ల క్రితం శైలజ మృతి చెందగా ఈ ఏడాది మార్చిలో సారథి కన్నుమూశారు. చనిపోయే సమయంలో సారథి తనను పిలిచి నేనున వీరి సొంత కూతురిని కాదని.. జయలలిత ఏకై క కుమార్తెను అనే విషయాన్ని చెప్పారు' అని అమృత పేర్కొన్నారు. సారథి చెప్పిన మిగిలిన వివరాలను జయ బంధువులనడిగి నిర్ధారించుకున్నట్లు అమృత తెలిపారు. జయ సన్నిహితులు, బంధువులు, వరుసకు సోదరైన లలిత, మేన కోడలు రంజని కూడా ఈ విషయాన్ని నిర్ధారించారన్నారు.

అమ్మ నన్ను ముద్దుపెట్టుకుంది

1996 జూన్ 6న జయలలిత దగ్గరికి తాను తొలిసారి వెళ్లానని, చూసిన వెంటనే ఆమె తనను దగ్గరికి తీసుకొని ముద్దు పెట్టుకుందని అమృత వెల్లడించారు. తర్వాత కూడా పలుమార్లు జయను కలిసినట్లు తెలిపారు. సచివాలయానికి వెళ్లిన ప్రతిసారీ.. 'నువ్వు ఎక్కడెనా ఉండు. ప్రాణాలతో ఉంటే చాలు' అనేవారని అమృత తెలిపారు. అమృత చెప్పే విషయాలను జయ చిన్ననాటి స్నేహితురాలు గీత సమర్థించారు. శోభన్‌బాబు-జయలలితకు ఓ కుమార్తె పుట్టిందని, ఆమే అమృత అని తెలిపారు. ఈ విషయం శశికళ సహా జయ సన్నిహితులందరికీ తెలుసన్నారు. జయకు కూతురు ఉన్న విషయం వాస్తవమేనని జయ మేనత్త కూతురు ఎల్ఎస్ లలిత కూడా వెల్లడించారు. అయితే.. ఆ కూతురు అమృతేనా కాదా? అనేది నిర్ధారించలేనన్నారు.

ఆరుద్ర భార్య అదే చెప్పారు

శోభన్‌బాబుతో సంబంధాన్ని జయలలిత 1979లోనే బయటపెట్టినట్లు తెలుస్తోంది. తమ సంబంధంపై వార్తలు రాసిన నాటి తమిళ వారపత్రిక 'స్టార్ అండ్ స్టైల్'కు రాసిన లేఖలో 'ఏడేళ్లుగా శోభన్ బాబుతో సహజీవనం చేస్తున్నా. ఈ విషయాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదు' అని జయలలిత చెప్పినట్లు సమాచారం. శోభన్ బాబు వివాహితుడు కావడం వల్లే ఆయన్ను పెళ్లి చేసుకోలేకపోయానని జయ ఆ లేఖలో పేర్కొన్నట్టు చెబుతారు. ఇదే విషయాన్ని ప్రముఖ కవి ఆరుద్ర భార్య రామలక



ఛాయ్ భలే ఉంది భాయ్..

ప్రజాసంకల్ప యాత్ర నుంచి సాక్షి బృందం: ప్రజాసంకల్ప యాత్ర మంగళవారం ఉదయం గుత్తి సరిహద్దు నుంచి ప్రారంభమైంది. పెద్దవడుగూరు మండలానికి వెళ్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గుత్తి పట్టణంలోని గోల్డెన్ కేఫ్ నిర్వాహకులు ఎస్ఎం రఫి, రాజు.. ఛాయ్, కోవాబన్ అందజేశారు. బన్ రుచి చూసిన జగన్ తర్వాత ఛాయ్ తాగి చాలా టేస్ట్‌గా ఉందంటూ వారిని అభినందించారు. వైఎస్ జగన్‌కు తమ ఛాయ్ రుచి చూపించాలని రెండు రోజులుగా చేస్తున్న ప్రయత్నం ఈ రోజు ఫలించిందని వారు ఆనందం వ్యక్తం చేశారు.



జననేత కోసం ఆవులాంపల్లి క్రాస్ వద్ద పూల బాట

గిట్టుబాటు కాక నష్టపోతున్నామయ్యా..

'లక్షలాది రూపాయలు అప్పులు చేసి, ఎన్నో కష్టాలకోర్చి వేరుశనగ పండించి.. గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామయ్యా..' అంటూ గుత్తి అనంతపురం రైతులు రాముడు యాదవ్, సూర్యనారాయణ, మహిళా రైతు వెంకటమ్మ ప్రజాసంకల్ప యాత్రలో మంగళవారం జగన్ ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. పంటను వారం కిందట కర్నూలు మార్కెట్ యార్డుకు తీసుకెళ్తే క్వింటా ధర రూ.3,500 నుంచి రూ.3,800 వరకే ఉందని వాపోయారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తంచేశారు.



రాష్ట్రంలో రాక్షస పాలన

> రిలయన్స్ వంటి ప్రైవేట్ సంస్థలతో రేషన్ షాపుల స్థానంలో బడా మాల్స్ పెట్టిస్తారట. వీటిల్లో ప్రజలకు సరుకులు 20 శాతం తక్కువ ధరకు లభిస్తాయని చెబుతున్నారు. ఇంతకు ముందు రేషన్ షాపుల్లో 20 శాతం కాదయ్యా.. 60 శాతం తక్కువ ధరకు దొరికేవయ్యా.. చంద్రబాబు గారూ.. – వైఎస్ జగన్



పెద్దవడుగూరు బహిరంగ సభలో అశేష జనవాహినినుద్దేశించి ప్రసంగిస్తున్న వైఎస్ జగన్

▶ మొదటి పేజీ తరువాయి

అందరూ చూశారు. సింగిల్ విండో అధ్యక్షుడు విజయభాస్కరరెడ్డిని సింగిల్ విండో కార్యాలయానికే పిలిపించి దారుణంగా హత్య చేశారు. ఈ హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారు తమకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పకుండా చేయడానికి వారి ఇళ్లను కూల్చేస్తున్నారు.. అరటి తోటలను నరికేస్తున్నారు.. నాలుగు బోరు బావులనూ పూడ్చేశారు.. ప్రత్యర్థులు పూడ్చేసిన బోరు బావులను మళ్లీ తవ్వుకుంటామని, ఎండిపోయిన మా పంటలను 25 శాతం మేరకైనా కాపాడుకుంటామని బాధితులు ఎమ్మార్వో వద్దకు వెళ్లి వేడుకుంటే... ఆయన మాత్రం అధికారపక్షం ఎమ్మెల్యే వద్దకు పోండి అని సలహా ఇచ్చారట. ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా? ఈ రాష్ట్రంలో అసలు న్యాయం, ధర్మం ఉందా? ఎక్కడ చూసినా పరిస్థితి దారుణంగా ఉంది.' అన్నారు. ఈ సభలో జగన్ ఇంకా ఏం మాట్లాడారంటే..

రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు..

''ఎమ్మెల్యేకు రూ.25 కోట్లు, రూ.30 కోట్లు ఇచ్చి కొనుగోలు చేస్తున్నా అడిగే నాథుడే లేకుండా పోయారు. అడిగినా పట్టించుకోరు. కొనింది చాలక వారిలో కొంత మందికి మంత్రి పదవులు కూడా ఇచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన పాలకులే తూట్లు పొడుస్తున్నారు. ఓటుకు కోట్లు కేసులో.. అక్రమంగా సంపాదించిన సొమ్మును ఎమ్మెల్యేను కొనుగోలు చేయడానికి ఇస్తూ ఆడియో, వీడియో టేపుల సాక్షిగా దొరికి పోతే దేశంలో ఎక్కడా లేని రీతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పదవికి రాజీనామా చేయని పరిస్థితులున్నాయి. ఇలాంటి వన్నీ మన రాష్ట్రంలోనే జరుగుతున్నాయి. చంద్రబాబుకు సెలవు తీసుకోవాలి అనిపిస్తే ప్రభుత్వ ఖర్చులతో ప్రైవేట్ విమానం ఎక్కి తనకు ఇష్టమొచ్చిన దేశానికి వెళతారు. ఇవ్వడు దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఆయన ఏ దేశానికి వెళితే అక్కడి వారిని తమ (ఏపీని) రాష్ట్రాన్ని మీ రెండో రాజధానిగా తీసుకోండి అని చెబుతున్నారు. ఆ దేశాలకు పోయి పెట్టుబడులు తేవడం మాట దేవుడెరుగు.. సొంత రాష్ట్రంలోని పరిశ్రమలే మూత పడుతున్నాయి. తాడిపత్రిలో ఎన్నో గ్రానైట్ ఫ్యాక్టరీలున్నాయి. టీడీపీ అధికారంలోకి రాక ముందు వాటికి సరఫరా అయ్యే యూనిట్ విద్యుత్ ధర రూ.3.70గా ఉండేది. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే రూ.8.70కి పెంచేయడంతో అవన్నీ సంక్షోభంలో పడ్డాయి. అలాగే నాపరాయిపై చదరపు మీటరుకు రాయల్టీ మొత్తం రెండింతలు చేశారు. దాంతో ఇవాళ తాడిపత్రిలోని ఫ్యాక్టరీలు మూసుకుంటున్నారు. ఉన్నవే మూయిస్తున్న పరిస్థితి చూస్తే అసలు చంద్రబాబుకు బుద్ధి జ్ఞానం ఏమైనా ఉందా? అని అడుగుతున్నాను. కర్నూలు జిల్లా బేతంచెర్ల ప్రాంతంలో కూడా ఇదే పరిస్థితి. ఇలాంటి దిక్కుమాలిన పనులు చేస్తున్న ఈ ముఖ్యమంత్రిని చూసి ఎవరొస్తారు పెట్టుబడులు పెట్టడానికి?

ప్రజలను మోసం చేయడానికే మాల్స్

బాబు రాకముందు వరకు రేషన్ షాపుల్లో తొమ్మిది రకాల సరుకులు ఇచ్చేవారు. ప్రస్తుతం బియ్యం తప్ప మరేమీ ఇవ్వడం లేదు. వేలి ముద్రలు పడటం లేదని వాటిలో కూడా కోత విధిస్తున్నారు. ఇందులో లోపాలను సరిచేసి పేదలను ఆదుకోవాల్సింది పోయి బడా మాల్స్ వారికి వీటిని కట్టబెడతారట. గ్రామాల్లో రేషన్ షాపుల స్థానంలో మాల్స్ పెడతానని చంద్రబాబు ఇటీవలే ప్రకటించారు. బాబు రాకముందు రేషన్ షాపుల్లో ఇచ్చే సరుకుల సబ్సిడీ బిల్లే రూ.2000 కోట్ల నుంచి రూ.3000 కోట్లు ఉండేది. ఇపుడేమో రిలయన్స్ వాళ్ల వచ్చి 20 శాతం తక్కువకు అమ్మే విధంగా మాల్స్ పెడతారంటున్నావు. ఇంకా మీ సంస్థ (హెరిటేజ్)తో భాగస్వామ్యం ఉన్న ఫ్యూచర్ గ్రూపునకూ ఇస్తామంటున్నారు. ప్రజలను మళ్లీ మోసం చేయడానికే ఈ ప్రక్రియను మొదలు పెట్టారని మనవి చేస్తున్నా. ఎన్నికలపుడు జాబు రావాలంటే.. బాబు రావాలన్నారు. జాబు ఇవ్వకపోతే ప్రతి ఇంట్లో నిరుద్యోగికి రూ.2000 భృతి ఇస్తానన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చి 45 నెలలైంది. ఇప్పటి వరకూ రూ.90 వేలు ప్రతి ఇంటికీ బాకీ పడినట్లే కదా? అని అడుగుతున్నా. బ్యాంకుల్లో పెట్టిన బంగారం రావాలన్నా, రూ.87,612 కోట్ల రైతు రుణాలు మాఫీ కావాలన్నా తాను ముఖ్యమంత్రి కావాలన్నాడు. కానీ ఇవాళ బ్యాంకుల్లో పెట్టిన బంగారం ఇంటికి రాక పోగా బ్యాంకులు ఆ బంగారాన్ని వేలం వేస్తున్నట్లు నోటీసులు మాత్రం అందుతున్నాయి. మాఫీ సొమ్ము రైతు రుణాల వడ్డీకి కూడా సరిపోవడం లేదు. పొదుపు సంఘాల మహిళలనూ ఇదే రీతిలో దారుణంగా మోసగించారు. ఇవాళ ఒక్క రూపాయి కూడా మాఫీ కాక పోగా వడ్డీ లేని రుణాలు కూడా కోల్పోయారు. చంద్రబాబు ప్రతి కులాన్నీ మోసం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రూ.5,000 కోట్లతో స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానన్నారు. ఇవాళ మీరు వేస్తున్న ప్రత్తి పంటకు గిట్టుబాటు ధర లేదు. రూ.3,500కు కొనే నాథుడు లేడు. బళ్లారికి తీసుకుపోతే రూ.4,000 వస్తాయట. రవాణా ఖర్చు రూ.500 పెట్టుకుని అక్కడికి వెళ్లాలట. వేరుశనగ రూ.3000కు కూడా కొనేవాడు లేడు. కంది, టమాటా, మిర్చి, ఉల్లి పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.



గుత్తి శివారులో జగన్‌తో తమ సమస్యలు చెప్పుకుంటుంటున్న ఉల్లి రైతులు

ఇలాంటి ముఖ్యమంత్రి అవసరమా ఆలోచించండి..

రాష్ట్రంలో యువకులకు చంద్రబాబు ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదు. కొద్దో గొప్పో ఉద్యోగాలు రావడానికి అవకాశం ఉండే ప్రత్యేక హోదాను అమ్మేశారు. ఎన్నికలపుడు 15 ఏళ్ల హోదా కావాలన్న వారు, ఇపుడు ఏకంగా అమ్మేశారు. ఇవాళ కరెంటు బిల్లులు షాక్ కొడుతున్నాయి. ఇసుక, మట్టి, మద్యం, బొగ్గు, రాజధాని భూములు.. చివరికి దేవాలయ భూములను కూడా వదల్లేదు. అంతా అవినీతి మయమే. ఈ ముఖ్యమంత్రి వల్ల జన్మభూమి కమిటీల మాఫియా ఊరూరా విస్తరించింది. పింఛను కావాలన్నా, బియ్యం కావాలన్నా, మరుగుదొడ్లు మంజూరు కావాలన్నా వారికి లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతి పేదవాడికి మూడు సెంట్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తానని ఎన్నికల ముందు చెప్పారు. ఈ నాలుగేళ్లలో ఒక్క ఇల్లైనా కట్టించారా అని ప్రశ్నిస్తున్నా. ఇన్ని మోసాలు చేసిన ఇలాంటి నాయకుడు మనకు కావాలా? అని మిమ్మల్నందరినీ సూటిగా ప్రశ్నిస్తున్నా. ఇలాంటి నాయకుడిని మనం క్షమిస్తే, రేపు మళ్లీ ఇదే చంద్రబాబు ప్రజల దగ్గరికి వచ్చి ఇంటికొక కేజీ బంగారం, మారుతి కారు.. ఇంకా పెద్ద పెద్దవి కూడా కొనిస్తానని చెబుతాడు. ఇలాంటి రాజకీయాలు మారాలి. ఒక నేత ఏదైనా హామీ ఇచ్చి నిలబెట్టుకోలేకపోతే రాజీనామా చేసి ఇంటికి పోయే పరిస్థితి రావాలి. ఈ రాజకీయ వ్యవస్థ బాగుపడాలంటే అందరూ కలిసి ఒక్కటై నాకు తోడుగా నిలబడాలని విజ్ఞప్తి చేస్తున్నా'' అని వైఎస్ జగన్ అన్నారు.

వైద్యం కోసం పేదలు అప్పుల పాలవ్వకుండా చూస్తాం



ఆరోగ్యశ్రీ పథకం కింద మంచి వైద్యం పొందడానికి ప్రస్తుతం హైదరాబాద్ వెళితే చంద్రబాబునాయుడు డబ్బులు ఇవ్వడం లేదు. దాన్ని ఒక పథకం ప్రకారం నీరు గార్చుతున్నారు. మన రాష్ట్రంలో నేమో మంచి హాస్పిటల్స్ లేవు. అందుకే మనం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు మంచి చికిత్స కోసం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నగరాలకు వెళ్లేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింప జేస్తా. ఎనిమిది నెలలుగా చంద్రబాబు ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ పథకం బకాయిలు చెల్లించడం లేదు. మూగ, చెవిటి పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు 12 ఏళ్ల వరకూ చేసే సౌకర్యం నాన్న గారి హయాంలో ఉండేది. చంద్రబాబు వచ్చీ రాగానే ఏడాది వయసులోపే దాన్ని చేసుకోవాలని కుదించారు. 108కు ఫోన్ చేస్తే ఇది వరకు 20 నిమిషాల్లో వాహనం వచ్చేది. ఇపుడు ఫోన్ చేస్తే ఏదో ఒక సాకు చెబుతున్నారు. ఇపుడు 104 వాహనాలు ఎక్కడా కనిపించడం లేదు. గతంలో ఈ పథకాలన్నీ ప్రవేశ పెట్టి నాన్న గారు ఓ అడుగు ముందుకేశారు. నేను ఆయన కుమారుడిగా రెండడుగులు ముందుకు వేసి మరింత బాగా అమలు చేస్తా. పేదలు వైద్యం కోసం అప్పులపాలయ్యే పరిస్థితి రాకుండా చూస్తా. ఇవాళ డెంగీ జ్వరం వస్తే రూ.30,000 ఖర్చవుతోంది. అందుకే రూ.1000 ఖర్చుకు పైబడిన ప్రతి చికిత్సనూ ఆరోగ్యశ్రీ కింద చేరుస్తా. శస్త్ర చికిత్స అనంతరం రోగి పని చేయలేడు కనుక మూడు నెలల విశ్రాంతి సమయంలో కూడా డబ్బు ఇస్తానని చెబుతున్నా. కిడ్నీ రోగులు, డయాలసిస్ చేయించుకుంటున్న వారికి రూ.10,000 పింఛన్ ఇస్తానని చెబుతున్నా. దేవుడు ఆశీర్వదించి, మీరంతా దీవించి రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్నాలను అమలు చేస్తాం. బీసీ కుటుంబం నుంచి ఒక్కరైనా ఇంజినీరు, డాక్టరు అయితే వారు బాగుపడతారని విప్లవాత్మక రీతిలో నాన్న గారు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తెచ్చారు. అదీ బీసీలపై ప్రేమ అంటే. చంద్రబాబులా నాలుగు ఇస్త్రీ పెట్టెలు, కత్తెర్లు ఇవ్వడం కాదు. మీ పిల్లలను డాక్టర్లు, ఇంజినీర్లుగా, ఇంకా పెద్ద చదువులు చదివించే బాధ్యత నాది. విద్యార్థుల మెస్ చార్జీలు కట్టడానికి ఏడాదికి రూ.20 వేలు ఇస్తా. తల్లులు తమ చిట్టి పిల్లలను స్కూళ్లకు పంపితే ఏటా రూ.15 వేలు ఇస్తా. తమ రుణాలు రద్దు చేయనందుకు అక్క చెల్లెమ్మలు చంద్రబాబును తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారు. అక్క చెల్లెమ్మలకు నేను మాట ఇస్తున్నాను. ఎన్నికల నాటి వరకు వారికి ఎంతైతే అప్పు లుంటాయో అంతే మొత్తాన్ని నాలుగు దఫాలుగా వారి చేతికే ఇస్తానని హామీ ఇస్తున్నా. వారికి సున్నా వడ్డీకి కూడా రుణాలు ఇచ్చే ఏర్పాటు చేస్తామని చెబుతున్నా.

అసలు పని మానేసి..



అనంతపురం: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రపై ప్రభుత్వం డేగ కన్నేసింది. విజిలెన్స్ అధికారులు తమ విధులను వదిలి అధికార పార్టీ సేవలో తరించడంపై ప్రజలు విస్తుపోతున్నారు. జగన్ ఎవరెవరితో మాట్లాడుతున్నారు.. ఏం చెబుతున్నారు అనే వివరాలను ఆరా తీస్తున్నారు. వైఎస్ జగన్ మంగళవారం గుత్తి శివారు నుంచి పెద్దవడుగూరు పాదయాత్రగా వెళ్తున్న సమయంలో వివిధ వర్గాల వారు ఆయనను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. ఆ తర్వాత ఇంటెలిజెన్స్ అధికారులు.. వారు ప్రస్తావించిన వివరాలను ఫోన్‌లో ఉన్నతాధికారులకు చేరవేయడం కనిపించింది.

సర్కార్ కక్ష సాధింపు

బహిరంగ సభల సమయంలో కరెంట్ కోత

అనంతపురం: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రకు విశేష స్పందన వస్తుండటంతో ప్రభుత్వానికి కన్ను కుట్టింది. దీంతో పాదయాత్రకు ఇబ్బంది కలిగించేలా విద్యుత్ కోతలు విధిస్తూ కక్ష సాధింపు చర్యలకు దిగుతోంది. సోమవారం గుత్తిలో జగన్ బహిరంగ సభ సమయంలో విద్యుత్ కోత విధించిన అధికారులు సభ ముగియగానే సరఫరాను పునరుద్ధరించారు. రెండో రోజు మంగళవారం పెద్దవడుగూరులో మధ్యాహ్నం 3.30 గంటలకు బహిరంగ సభ జరగనుండగా.. 2.30 గంటలకే కరెంటు తీసేసి జగన్ బహిరంగ సభ ముగిశాక సాయంత్రం 5.45 గంటలకు ఇచ్చారు. అప్రకటిత కరెంటు కోతలపై సంబంధిత ఏఈ చంద్రశేఖర్‌ను 'సాక్షి' వివరణ కోరగా.. జగన్ ప్రోగ్రాం ఉండటంతో చాలామంది మిద్దెలెక్కుతుంటారని, ఏ ప్రమాదం జరగకుండా ముందు జాగ్రత్తగా కరెంటు కోత విధించినట్లు చెప్పారు.

ప్రజాసంకల్ప యాత్ర
27వ రోజు

ఇప్పటి వరకు నడిచిన దూరం **382.6** కి.మీ

27వ రోజు నడిచిన దూరం **14.5** కి.మీ

ప్రారంభం: ఉ. 8.30 గం.లకు, గుత్తి
ముగింపు: సా. 7.25 గం.లకు
కొట్టాలపల్లి (తాడిపత్రి నియోజకవర్గం)

ముఖ్యాంశాలు:
- జగన్‌కు అడుగడుగునా ఘనస్వాగతం
- దారిపొడవునా సమస్యలు చెప్పుకున్న ప్రజలు
- పెద్దవడుగూరులో బహిరంగ సభ

నేటి పాదయాత్ర షెడ్యూల్ ప్రారంభం: ఉ. 8.00 గం.లకు, కొట్టాలపల్లి

ముఖ్యాంశాలు:
- నాగలాపురం క్రాస్, గంజికుంటపల్లి, చిట్టూరులో జనంతో మమేకం
- తరిమెలలో వైఎస్సార్ విగ్రహావిష్కరణ, బహిరంగ సభ

అన్నొస్తున్నాడు..



గుత్తి అనంతపురం - పెద్దవడుగూరు మధ్యలో జగన్‌ను చూసేందుకు పరుగులుదీస్తున్న గ్రామస్తులు

వావ్.. అన్నా..



గుత్తి అనంతపురం వద్ద ఆర్టీసీ బస్సులోంచి జగన్‌తో కరచాలనం చేస్తూ ఆనందపడిపోతున్న విద్యార్థిని



పెద్దవడుగూరులో జగన్‌తో అడుగులేస్తున్న అయ్యప్ప మాలధారులు

సాక్షి ఫ్యామిలీ

వైఎస్ఆర్ జిల్లా

బుధవారం, 6-12-2017



- కళ్ళు అందంగా, ప్రకాశవంతంగా మెరవాలంటే కళ్ళ అలసట పోగొట్టాలి. అందుకోసం కీరా, లేదా బంగాళదుంప ముక్కలను చక్రాల్లా కోసి కళ్ళపై పెట్టుకుని కొద్దినిముషాల తర్వాత చల్లటి నీటితో కడగాలి. ఇలా రోజుకు ఒకసారి చేస్తే కళ్ల చుట్టూ ఉండే వలయాలు కూడా మాయమవుతాయి.
- రోజ్ వాటర్‌లో దూదిని ముంచి మూసిన కళ్ళపై పెట్టుకున్నా కూడా కళ్ళు ఆరోగ్యంగా తయారువుతాయి.
- ఆముదాన్ని కళ్ళ చుట్టూ ఉండే నల్లటి వలయాలపై రాస్తే క్రమేణా నలుపు వదలి కళ్లు కాంతివంతంగా మారుతాయి.



● జీజీ హాదీద్ బార్బీ ● మోడల్ జీజీ హాదీద్

కొత్త బార్బీ డాడీ!

బార్బీ కొత్త వెర్షన్.. లండన్, ప్యారిస్, న్యూయార్క్ అండ్ ఇంకొన్ని సెలెక్టెడ్ రీటెయిల్ దుకాణాల్లో ప్రపంచమంతా నిన్న సాయంత్రమే విడుదలయింది. ఇంకా కొన్నిచోట్ల ఇవాళ విడుదల అవబోతోంది. ఈ కొత్త బార్బీ పేరు జీజీ హాదీద్. ప్రఖ్యాత అమెరికన్ మోడల్ జీజీ హాదీద్ (22)ను ఈ బార్బీ తయారీకి మోడల్‌గా తీసుకున్నారు. మనదేశంలో కూడా కొన్నేళ్ల క్రితం ఐశ్వర్యారాయ్ లాంటి బార్బీ డాల్‌ని కూడా లాంచ్ చేశారు. ఇలా ఎప్పటికప్పుడు కొన్ని దేశాలల్లో ఉన్న అందగత్తెల ఫాలోయింగ్‌ని బట్టి బార్బీ డాల్ మోడల్స్ ప్రపంచమంతటా విడుదల అవుతుంటాయి. బార్బీ.. అందమైన అమ్మాయి. ఆత్మవిశ్వాసం గల అమ్మాయి. అందుకే ఇంటింటా అమ్మాయిలకు బార్బీ అంటే అంత ఆకర్షణ, ఆరాధన. బార్బీ డాక్టర్, బార్బీ ఆస్ట్రోనాట్, బార్బీ ఫైర్‌ఫైటర్, బార్బీ ఫిల్మ్‌స్టార్, బార్బీ పాప్ సింగర్.. ఇలా మోడళ్లతోనే అమ్మాయిలు ఎక్కువగా తమని తాము పోల్చుకుంటారట! రూత్ హ్యాండ్లర్ (1916–2002) అమెరికన్ మహిళ తొలిసారి 1959లో ఈ బార్బీ కాన్సెప్ట్‌కు పురుడు పోశారు.

పిటిషన్ టెన్షన్



● కంగనా రనౌత్

షబానా అజ్మీ ఒక పిటిషన్ తయారు చేసింది. దీపికా పదుకోన్‌పై 'పద్మావతి' సినిమా గురించి వచ్చిన బెదిరింపులకు వ్యతిరేకంగా 'దీపికా బచావ్' అన్న పిటిషన్ ఇది. బాలీవుడ్‌లో ఉన్న హీరోయిన్‌లందరూ.. అనుష్కా, విద్యాబాలన్, కత్రినా కైఫ్ లాంటి వాళ్ల సహా.. ఈ పిటిషన్‌ని సమర్థిస్తూ సంతకాలు పెట్టారు. కానీ కత్తిలా మాట్లాడే కంగనా రనౌత్ మాత్రం పిటిషన్‌పై సంతకం పెట్టలేదు. అంటే కంగనాకి దీపిక అంటే కోపమా? దీపికకు జరిగిన అన్యాయం అన్యాయంగా అనిపించడం లేదా? దీని వెనకాల వేరే ఏదైనా శత్రుత్వం ఉందా.. అని కనుక్కోవడానికి కంగనా బెస్ట్ ఫ్రెండ్ అనుష్కా శర్మ ఫోన్ చేసి కంగనాను అడిగిందట! క్యా బాత్ హై? వై యు ఆర్ నాట్ సైనింగ్? నువ్వెందుకు సపోర్ట్ చెయ్యడం లేదు? అనడిగితే... ''పిటిషన్ తయారు చేసింది షబానా అజ్మీ కదా! గతంలో ఒకసారి మగాళ్లంతా నా మీద విరుచుకు పడుతున్నప్పుడు అజ్మీ ఏం చేసిందీ? నా క్యారెక్టర్ కరెక్ట్ కాదని చెప్పింది. అలాంటి షబానా అజ్మీ రాసిన పిటిషన్ మీద నేనెలా సంతకం పెట్టాలి? అదీ కాకుండా ఈ దేశంలోని రాజకీయ వ్యవస్థల్లో లెఫ్ట్‌కీ, రైట్‌కి మధ్య బలమైన గీత గీసింది అజ్మీ. ఒక సైడ్ తీసుకుంది అజ్మీ. అవన్నీ ఆవిడ రాజకీయాలు. అలాంటి ఆవిడ తయారుచేసిన పిటిషన్ మీద నేను సంతకం పెట్టడం ఏంటి? నేను ఎవర్ని సపోర్ట్ చేయాలన్నా, ఎవరి కోసం పోరాడాలన్నా, అది నా ఆలోచన అయి ఉండాలి. నా ఆలోచనతో కలవని వారి ఆలోచనను నేనెలా సమర్థించగలను? మై సపోర్ట్ ఈజ్ ఆల్వేస్ దేర్ ఫర్ దీపిక'' అంటూ అనుష్కా శర్మకి ముద్దుగా చెప్పిందట కంగనా.

అమ్మకు.. లాలి



● జయలలిత

జయలలిత మరణంపై వివాదాలు ఎన్ని ఉన్నా, తమిళనాడు మొత్తం నిన్న.. డిసెంబర్ 5న ఆమెకు శ్రద్ధాంజలి ఘటించింది. జయ చనిపోయి ఏడాది అయింది. ఈ సందర్భంగా కొన్ని పత్రికలు జయ విలక్షణమైన వ్యక్తిత్వం గురించి రాశాయి. 30 ఏళ్ల వయసులో జయ 'కుముదం' అనే పత్రికలో బయోగ్రఫీని పోలిన రచనలు చేశారు. 'దేవుడు కనుక నాకు మళ్లీ మనిషిగా పుట్టే వరాన్ని ప్రసాదిస్తే స్కూల్లో చేరి హాయిగా చదువుకుంటాను' అని ఆమె రాసుకున్నారు. జయ చిన్నప్పుడు, తన పక్కనే పడుకుని ఉన్న తల్లి కొంగును చేతికి చుట్టుకుని నిద్రపోయేవారట. తల్లి ఆ కొంగును తప్పించగానే చిన్నారి జయ నిద్ర లేచేదట. అందుకని, ఆమెకు నిద్రాభంగం కలక్కుండా, తన చెల్లిని వచ్చి పడుకోమని చెప్పి, అప్పుడు పైకి లేచేవారట జయ తల్లి. తండ్రి గురించి కూడా జయ కొన్ని విషయాలు చెప్పుకున్నారు. ఆయనకు ఏ పనీ చేతయ్యేది కాదు. సంపాదన లేదు. ఖర్చుమాత్రం ఎక్కువగా పెట్టేవారు. ఆయన చదువుకున్న వారే అయినప్పటికీ ఏనాడూ చిన్న ఉద్యోగం కూడా చేయలేదు. ఆ సంగతిని జయ బహిర్గతం చేశారంటే తండ్రి వైఖరి వల్ల ఆమె ఎంతగా బాధపడి ఉంటారో అర్థం చేసుకోవచ్చు. చదువును వదలడం ఇష్టం లేకుండా సినిమాల్లోకి వచ్చి, ఇష్టం లేకుండానే సినిమాల్లోంచి రాజకీయాల్లోకి వచ్చి తమిళుల ఇష్ట కథానాయికగా ఎదిగిన జయలలిత జీవితంలో ఎన్నో ఆసక్తికరమైన స్ఫూర్తిదాయకమైన అంశాలు ఉన్నాయి.

సమర్పణ: నూరు దడవై

పండు వెన్నెల, నిండు జాబిలి అని మహానటి సావిత్రిని పోల్చడం అంటే.. చెప్పిందే చెప్పడం. కొత్తగా కూడా ఆమె కోసం ఏమీ కవిత్వాన్ని సృష్టించలేం. చిరునవ్వు వెలుగు సావిత్రి. చిరుగాలి అల్లరి సావిత్రి. కళ్లే కాదు, ఆమె మౌనమూ ఒక చక్కటి పలకరింపు. సహజ నటి అంటారు కదా.. అది సహజత్వం మాత్రమే కాదు. నటనలోని సంపూర్ణత్వం కూడా! మంచి మంచి సినిమాలను మన కోసం మిగిల్చి వెళ్లిన సావిత్రి.. జయంతి నేడు. ఆ సందర్భంగా సావిత్రి కూతురు విజయ చాముండేశ్వరితో 'సాక్షి' సంభాషణ.

మహానటి





భర్త గోవిందరావు,
మనవరాలు స్వస్తిక,
మనవడు రిత్విక్‌తో..
విజయ చాముండేశ్వరి

● మీ అమ్మగారి గురించి మాట్లాడగానే మీకు గుర్తొచ్చే విషయాలు?

అందమైన ఆ నవ్వు, చిలిపితనం, ఎప్పుడూ హ్యాపీగా ఉండటం. ఇవే గుర్తొస్తాయి.

● నిజమే.. ఆ నవ్వు, కొన్ని పాత్రల్లో చూపించిన చిలిపితనాన్ని మేమూ మరచిపోలేం..

మీరు సినిమాల్లో చూసినవి. నేను అమ్మను రియల్ లైఫ్‌లో దగ్గరగా చూశాను. 'దేవదాసు' సినిమాలో ఎర్లీ స్టేజెస్‌లో కొంచెం కొంటెగా, హ్యాపీగా కనిపిస్తుంది కదా.. రియల్ లైఫ్‌లోనూ అలానే ఉండేది. అమ్మ 45 ఏళ్ల మాత్రమే బతికింది. నాకు ఊహ తెలిసిన దగ్గర్నుంచి ఆవిడ హ్యాపీగా ఉండటమే నాకు తెలుసు.

● కానీ, సావిత్రిగారిది 'ట్రాజెడీ లైఫ్' అనే ఇమేజ్ మిగిలిపోయింది. అది బాధగా ఉంటుంది కదా...

అవును. జనరల్‌గా సినిమా ఫీల్డ్ అనేటప్పటికి ఏ విషయాన్నయినా ఎక్కువ చేసి చెబుతారు. అసలు ఏమీ జరిగి ఉండదు. ఓ వార్త పుట్టిస్తారు. ఒక మనిషి నుంచి ఇంకో మనిషికి ఆ వార్త చేరేలోపు పెద్దదైపోతుంది. చివరికి బెలూన్‌ని బాంబ్‌లా చూపించేస్తారు. అమ్మ విషయంలో అదే జరిగింది.

● మీ అమ్మగారి చివరి రోజుల్లో మీ నాన్నగారు (నటుడు జెమినీ గణేశన్) పట్టించుకోలేదని, ఆస్పత్రిలో అనామకురాలిలా ఆమె ఉండేవారని కూడా అంటుంటారు...

అమ్మ దగ్గరే ఉండేవారు నాన్న. స్పెషలిస్ట్ అనదగ్గ ఏ డాక్టర్‌నీ ఆయన వదిలిపెట్టలేదు. నేను, నా తమ్ముడు ఆస్పత్రికి వెళ్లి చూస్తుండేవాళ్లం. నిజానికి అమ్మను విదేశాలు తీసుకెళ్లి ట్రీట్‌మెంట్ ఇప్పిద్దామనుకున్నాం. నాన్న డాక్టర్స్‌తో మాట్లాడితే, 'అసలు ప్రయాణం చేసే పరిస్థితి లేదు' అన్నారు. అందుకని ఆగాం. ఇది తెలియనివాళ్లు డబ్బులు ఖర్చు పెట్టడానికి ఇష్టపడలేదని, సరైన చికిత్స చేయించలేదని, విదేశాలు తీసుకెళ్లలేదని అంటుంటారు.

● సావిత్రిగారు కోమాలో ఉన్నప్పుడు మీరు టీనేజ్‌లో ఉండి ఉంటారేమో?

నాకప్పుడు 16 ఏళ్ల. అప్పటికి నా పెళ్లయింది. ఒక బాబు కూడా పుట్టాడు. ఈ వయసులో ఇంటికి పరిమితం కాకూడదని నాన్న చదివించారు. సరిగ్గా ఫైనల్ ఎగ్జామ్స్ టైమ్‌లో అమ్మ కోమాలోకి వెళ్లిపోయింది. అప్పుడు బాబ్జీ పెద్దమ్మ 'నువ్వు ఎగ్జామ్స్ గురించి పట్టించుకో. అమ్మని నాన్న చూసుకుంటారులే' అని, నన్ను దగ్గరుండి తీసుకెళ్లి ఎగ్జామ్స్ రాయించింది. ఎగ్జామ్, ఎగ్జామ్‌కి మధ్య గ్యాప్ వస్తుంది కదా.. అప్పుడు వెళ్లి అమ్మను చూసేదాన్ని. అమ్మ దగ్గరకెళ్లి 'నేనూ, తమ్ముడూ బాగున్నాం. బాగా చదువుకుంటున్నాం' అని బాబ్జీ పెద్దమ్మ చెప్పమనేది. అలానే చెప్పేదాన్ని.



● భర్త జెమినీ గణేశన్‌తో...



● 'శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం' చిత్రంలో....

● కోమాలో ఉండేవారు కాబట్టి, మీరలా చెప్పినప్పుడు సావిత్రిగారిలో చలనం ఉండేది కాదు..

కళ్లు తెరచి అలా చూస్తుండేది. ఒక్కోసారి మాత్రం నా బుగ్గలు గిల్లి ముద్దు పెట్టుకునేది. పిల్లలంటే ఇష్టం కాబట్టి, అప్పుడు చలనం వచ్చేదేమో. డాక్టర్లు ఆమెతో కంటిన్యూస్‌గా మాట్లాడమనే వాళ్లు. మేం ఏదేదో చెబుతుండేవాళ్లం. మరి.. అమ్మకు అవి అర్థమయ్యాయో లేదో తెలియదు. 19 నెలలు కోమాలో ఉండిపోయింది. అందులోంచి బయటకు రాకుండానే తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయింది.

● బాబ్జీ పెద్దమ్మ అంటే సావిత్రిగారి అక్కా?

కాదు. మా నాన్నగారి పెద్ద భార్య. ఆవిడ కూడా అమ్మను బాగానే పట్టించుకునేది.

● ఆవిడకు ఎంతమంది పిల్లలు. రేఖ (నటి) పుష్పవల్లిగారి కూతురు కదా?

అవును. నాన్నగారి ఇంకో భార్య పుష్పవల్లి కూతురు రేఖ. తనకో సిస్టర్ (రాధ) కూడా ఉంది. నేను ఇంతకుముందు చెప్పిన పెద్దమ్మ అసలు పేరు అలమేలు. నాన్నగారు 'బాబ్జీ' అని పిలిచేవారు. మేం కూడా బాబ్జీ పెద్దమ్మా అనేవాళ్లం. ఆవిడకు నలుగురు కూతుళ్లు.

● 'దగ్గరుండి పెద్దమ్మ ఎగ్జామ్స్ రాయించారు' అని చెప్పారంటే.. మీరంతా బాగా ఉండేవారన్న మాట..

అమ్మ, పెద్దమ్మ బాగుండేవాళ్లు. ఎక్కువ రోజులు హాలిడేస్ ఉంటే మేం కొడైకెనాల్ వెళ్లేవాళ్లం. అక్కడ అమ్మకో ఇల్లు. బాబ్జీ పెద్దమ్మకో ఇల్లు ఉండేది. పిల్లలమంతా ఆ ఇంటికీ ఈ ఇంటికీ తిరుగుతూ.. ఆడుకునేవాళ్లం.

● పుష్పవల్లిగారు కూడా మీ బాబ్జీ పెద్దమ్మలా మీతో బాగుండేవారా?

నాన్న అప్పుడప్పుడూ ఆవిడ ఇంటికి తీసుకు వెళ్లేవారు. ఆమె బాగానే మాట్లాడేది కానీ, బాబ్జీ పెద్దమ్మ అంత క్లోజ్ కాదు. అయితే అమ్మ, పుష్పవల్లి ఆంటీ బాగానే ఉండేవారు.

● మరి.. ఆవిడ పిల్లలు రేఖ, రాధతో మీ అనుబంధం?

పిల్లలం బాగానే ఉండేవాళ్లం. రేఖ ముంబైలో ఉండేది. తన మూతి విరుపు, నవ్వు అమ్మలా ఉంటాయని పుష్పవల్లి ఆంటీ అంటుండేది. 'నా కడుపున పుట్టావు. చేష్టలన్నీ ఆవిడవే' అని ఆంటీ అంటే అమ్మ నవ్వేది. చిన్నప్పుడు రేఖ, రాధతో మాకు క్లోజ్‌నెస్ పెద్దగా లేదు. పెద్దయ్యాక మాత్రం క్లోజ్ అయ్యాం. రేఖ అయితే 'నాకు బిడ్డలు లేరు. యు ఆర్ మై బేబీ' అని నన్ను అంటుంటుంది. నా తమ్ముడు (సతీష్) కాలిఫోర్నియాలో ఉంటున్నాడు. రాధ కూడా అక్కడే ఉంటోంది. వాళ్లిద్దరి మధ్య రాకపోకలు ఉన్నాయి.



● జెమినీ గణేశన్‌తో రేఖ



● 'అప్పుచేసి పప్పుకూడు' చిత్రంలో ఎన్టీఆర్, జగ్గయ్యలతో...

● ఎంత లేదన్నా ఒక్క తల్లి కడుపున పుట్టలేదు కాబట్టి, మీ అందరి మధ్యా చిన్నపాటి మిస్ అండర్‌స్టాండింగ్స్ అప్పుడప్పుడూ అయినా రావడం కామనే కదా?

చిన్నప్పుడు లేవు కానీ, కొంచెం పెద్దయ్యాక పొరపొచ్చాలు వచ్చిన మాట వాస్తవమే. ఇటు యంగ్ అటు ఓల్డ్ కాని ఏజ్ ఒకటుంటుంది కదా. అప్పుడు చిన్న చిన్న మిస్ అండర్‌స్టాండింగ్స్ వచ్చాయి. మా పిల్లలు పెద్దయ్యాక వాళ్ల కెరీర్ గురించి, బాగోగుల గురించీ మాట్లాడుకోవడం మొదలుపెట్టాం. మాకు పిల్లల భవిష్యత్తు ప్రధానంగా అనిపించింది. మా మధ్య ఉన్న పొరపొచ్చాలు కూడా మాయమయ్యాయి. మా మధ్య రాకపోకలు బాగానే ఉంటున్నాయి.

● అమ్మానాన్న మధ్య భేదాభిప్రాయాలు వచ్చినప్పుడు పిల్లలందరూ ఎలా ఉండేవాళ్లు?

వాళ్లిద్దరికీ పడలేదని మాకు తెలియదు. ఎందుకంటే మా దగ్గర వాళ్లేమీ చెప్పలేదు. దాంతో మేమంతా బాగానే ఉండేవాళ్లం.

● ఒకవేళ తెలిసి ఉంటే.. ఆ మిస్ అండర్‌స్టాండింగ్స్‌ని పోగొట్టడానికి ఏదైనా చేసేదాన్నని ఇప్పుడు మీకు అనిపిస్తోందా?

ఆ ఫీలింగ్ ఉంది. అయితే అప్పుడు నాది టీనేజ్. ఇప్పుడు పదిహేను పదహారేళ్ల పిల్లలకు ఉన్నంత మెచ్యూరిటీ అప్పట్లో ఉండేది కాదు. పైగా అమ్మ పెంపకంలో మాకు కష్టాలు తెలియలేదు. లైఫ్ హ్యాపీగా గడిచిపోయేది.

- డి.జి.భవాని

మిగతా ఇంటర్వ్యూ, సావిత్రి జీవితం ఆధారంగా వస్తున్న మహానటి సినిమా విశేషాలుసినిమా పేజీలో...

● 'మనుమలు మమతలు' చిత్రంలో అక్కినేనితో...

An ISO 9001 - 2000 Certified

పాజిటివ్ హోమియోపతి

100%

నేచురల్ హోమియోపతి



దాంపత్యసమస్యలకు పాజిటివ్ హోమియోపతి

వారి చక్కని పరిష్కారం 709 700 8844

- అంగస్తంభన
- నపుంశకత్వం
- తీవ్రమైన నడుము నొప్పి
- సెక్సువల్ వీక్నెస్
- వీర్యకణాల లోపం
- అధిక బరువు
- డయాబెటిస్
- పాగతాగడం
- నరాల బలహీనతలు
- శీఘ్ర స్ఖలనం
- సుఖ వ్యాధులు
- మానసిక ఒత్తిడి
- ఆందోళన
- మద్యం సేవించిడం

ఆటిజం | ఫయాటికా | అల్సర్ | మైగ్రెయిన్ | హెపటైటిస్-బి | హెచ్. ఐ. వి. | స్కిందిలైటిస్ | అనీమియా | ఆస్తమా & ఎలర్జీ | థైరాయిడ్ | డయాబెటిస్ | సైనసైటిస్ | పైల్స్ | కిడ్నీ స్టోన్స్ | లైవర్ ప్రాబ్లమ్స్ | రుమటాయిడ్ ఆర్థరైటిస్ | బొల్లి & ఇంకా ఎన్నో...

Email : dr@positivehomeopathy.com | Web : www.positivehomeopathy.com | Follow us on :

ఆంధ్రప్రదేశ్ : నెల్లూరు • విజయవాడ • రాజమండ్రి • వైజాగ్ • తిరుపతి • కర్నూలు • గుంటూరు | కర్ణాటక

పరి పరిశోధన

బధిరత్వానికి త్రీడీ ప్రింటర్‌తో చెక్!



చెవుల్లోపల ఒస్సికల్స్ అని మూడు చిన్న చిన్న ఎముకలుంటాయి. ఇవి శబ్దాల ద్వారా పుట్టే ప్రకంపనలను కర్ణభేరి నుంచి కాక్లియా ఇయర్ డ్రమ్ నుంచి కాక్లియాకు ప్రసారం చేస్తాయి. ఏ కారణం చేతనైనా ఇవి దెబ్బతింటే బధిరత్వం వచ్చేస్తుంది. అయితే త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీ పుణ్యమా అని ఇప్పుడు ఈ పరిస్థితి మారనుంది. ఇప్పటివరకూ ఈ మూడు చిన్న ఎముకల స్థానంలో ఉక్కు లేదా పింగాణి భాగాలను అమర్చడం ద్వారా చికిత్స అందిస్తున్నా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు. ఈ కృత్రిమ భాగాలు తగిన సైజులో లేకపోవడం దీనికి కారణం. ఈ నేపథ్యంలో మేరీల్యాండ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఈ ఒస్సికల్స్‌ను నేరుగా త్రీడీ ప్రింటర్ ద్వారా తయారు చేసేందుకు ప్రయత్నించారు. మృతదేహాల నుంచి సేకరించిన మూడు ఒస్సికల్ ఎముకలను సీటీ స్కాన్ ద్వారా ఫొటో తీశారు. ఆ స్కాన్లను ఓ చౌక త్రీడీ ప్రింటర్ ద్వారా రెజిన్ పదార్థంతో ముద్రించారు. ఎముకలను సేకరించిన మృతదేహాలకు వీటిని కచ్చితంగా అమర్చగలిగారు. దీంతో ఉక్కు, పింగాణి పదార్థాలతో కాకుండా.. మన శరీరానికి సరిపడే ఇతర పదార్థాలతో వీటిని త్రీడీ ప్రింటర్ ద్వారా ముద్రించేందుకు శాస్త్రవేత్తలు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఒక్కో వ్యక్తి శారీరక నిర్మాణానికి అనుగుణంగా కచ్చితమైన ఆకారంలో ముద్రించే వీలు ఉండటం వల్ల సమీప భవిష్యత్తులో ఈ రకమైన బధిరత్వ సమస్యను సులువుగా అధిగమించే వీలేర్పడుతుందని అంచనా.

ఈ కత్తుల్లో ఉన్నది గ్రహాంతరాల పదార్థం!



గ్రహాంతరవాసులు ఉన్నారా? అంటే లేరని ఠకీమని సమాధానం చెబుతాం గానీ.. కొన్ని విషయాలు మనల్ని ఇప్పటికీ ఆశ్చర్యపరుస్తూంటాయి. ఫొటోలో కనిపిస్తున్న కత్తుల్నే ఉదాహరణగా తీసుకుందాం. ఎప్పుడో కొన్ని వేల ఏళ్ల క్రితం ఈజిప్ట రాజు టుటన్‌ఖమూన్ వాడినదట ఇది. గత ఏడాదే దీన్ని ఎక్స్ రేలతో విశ్లేషించారు. దీన్నిబట్టి ఇది ఈ భూమ్మీది లోహమైతే కాదని తేల్చేశారు. అవునా? మరి ఎక్కడి నుంచి వచ్చింది? అని మనమంతా తలలు బద్దలు కొట్టుకుంటూ ఉంటే ఫ్రాన్స్ శాస్త్రవేత్తలు తాజాగా ఇంకో బాంబు పేల్చారు. టుటన్‌ఖమూన్ ఖడ్గం మాత్రమే కాదు.. సుమారు 3300 ఏళ్ల క్రితం నాటి కంచుయుగపు ఈజిప్ట, కొన్ని ఇతర దక్షిణాసియా దేశాల్లో లభించిన చాలా వస్తువులు కూడా ఈ గ్రహానికి చెందినవి కావని అంటున్నారు. కంచుయుగం నాటి ఆయుధాల్లో రాగిని తుత్తునాగం, ఆర్సినిక్ వంటి లోహాలను కలిపితే వచ్చే కంచుతో తయారయ్యేవని మనకు తెలుసు. ఈ కాలంలో ఇనుముతో చేసిన వస్తువులు చాలా అరుదు. ముడి ఇనుమును అత్యధిక ఉష్ణోగ్రతల వద్ద కరిగించాల్సి రావడం దీనికి ఒక కారణం. ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానమూ అప్పట్లో అందుబాటులో లేదు. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్‌కు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సైంటిఫిక్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు టుటున్‌ఖమూన్ ఖడ్గంతోపాటు కొన్ని ఇతర వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. దీనిద్వారా తేలిందేమిటంటే... ఈ పురాతన వస్తువుల్లో వాడిన ఇనుము.. గ్రహాంతరాశాల నుంచి వచ్చిపడిన ఉల్కాశకలాలకు సంబంధించినదీ అని!

వ్యాయామంతో... మేలు చేసే బ్యాక్టీరియా పెరుగుతుంది!



రోజూ ఎక్సర్‌సైజ్ చేస్తే ఏమవుతుంది? ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిజమేగానీ... ఎలా? మిగిలిన వాటి సంగతేమోగానీ రోజువారీ వ్యాయామం వల్ల మన కడుపు, పేవుల్లో ఉండే లాభదాయక బ్యాక్టీరియా రకాల్లో పెరుగుదల కనిపిస్తుందని అంటున్నారు ఇల్లినాయి విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు. ఎలుకలపై జరిపిన రెండు పరిశోధనల ద్వారా తాము కేవలం వ్యాయామం ద్వారా మాత్రమే ఈ మార్పు జరగుతుందని తెలుసుకున్నామని అంటున్నారు జాకబ్ అల్లెన్. మొదటి పరిశోధనలో మూడు రకాల ఎలుకలను ఉపయోగించారు. శారీరక శ్రమ చేసేవి, సుబ్బరంగా తిని కూర్చునేవి మొదటి రెండు రకాలు. పరిశోధనశాలలో ఎలాంటి ఇన్వెక్షన్లూ లేనివి మూడో రకమన్నమాట. మొదటి రెండు రకాల ఎలుకల నుంచి సేకరించిన వ్యర్థాలను మూడో రకంలో ప్రవేశపెట్టారు. కొంతకాలం తరువాత ల్యాబ్ ఎలుకలను పరిశీలించినప్పుడు వాటి పేవుల్లో బ్యుటరైట్ అనే కొవ్వులను విడుదల చేసే బ్యాక్టీరియా ఎక్కువైనట్లు తెలిసింది. ఇది పేవుల ఆరోగ్య పరిరక్షణలో, పేవు కేన్సర్ నుంచి రక్షణ కల్పించేందుకూ పనికొస్తుందని ఇప్పటికే తెలుసు. కొంతమంది ఊబకాయులు, సన్నగా ఉండేవారిపై జరిగిన రెండో పరిశోధనలో వ్యాయామంపై ఎక్కువగా దృష్టి పెట్టారు. రోజుకు గంట చొప్పున వారంలో మూడు రోజులు, మొత్తమ్మీద ఆరువారాలపాటు వ్యాయామం చేసినప్పుడు సన్నగా ఉండేవారి వ్యర్థాల్లో బ్యుటరైట్ విడుదల చేసే బ్యాక్టీరియా ఎక్కువైంది. ఊబకాయుల్లో ఈ పెరుగుదల ఓ మోస్తరుగా మాత్రమే ఉంది. వ్యాయామం మానేసిన ఆరు వారాల్లో ఈ బ్యాక్టీరియా కూడా తగ్గినట్లు స్పష్టమైంది.

కష్టాలు... పంచుకుంటే పెరుగుతాయట!



దగ్గర వారితో కష్టాలను పంచుకుంటేనే కాసింత ఉపశమనం కలుగుతుందనేది ఇప్పటి వరకు అందరూ నమ్మే సంగతి. అయితే, ఒక తాజా పరిశోధన ఇందుకు పూర్తి విరుద్ధమైన వాస్తవాన్ని బయటపెట్టింది. కష్టాలను, సమస్యలను ఇతరులతో పంచుకుంటే ఉపశమనం కలగడం కంటే, మానసిక ఆందోళన, దిగులు పెరిగి పరిస్థితి మరింత జటిలమవుతుందని బ్రిటిష్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ లాంకషైర్‌కు చెందిన మానసిక చికిత్స నిపుణులు ఈ అంశంపై విస్తృత పరిశోధన నిర్వహించారు. సమస్యలకు స్పందించి సహాయానికి, సమస్య నుంచి త్వరగా బయటపెట్టే సలహాలు ఇచ్చేవారికి సమస్యలు వెల్లడించడంలో పొరపాటు లేదని, అయితే, వినడానికి ఎవరో ఒకరు దొరికారు కదా అని అదే పనిగా సమస్యల గురించి చెప్పుకుంటూ పోతే ఎలాంటి ప్రయోజనం ఉండకపోగా, మానసిక ఆందోళన మరింత పెరుగుతుందని వారు హెచ్చరిస్తున్నారు. ఏదైనా సమస్యల ఎదురైనప్పుడు ఆత్మీయులతో చెప్పుకుంటే, వారి నుంచి ఏదో ఒక పరిష్కారం లభిస్తుందని చాలామంది ఆశిస్తారని ఈ పరిశోధనకు నేతృత్వం వహించిన డాక్టర్ రాబిన్ బెయిలీ చెబుతున్నారు. అయితే, సమస్యలను వినేవాళ్లలో చాలా కొద్దిమంది మాత్రమే పరిష్కారానికి సహకరిస్తారని, మిగిలిన వాళ్లు ఊరకే వింటూ జాలి కురిపిస్తారని, దీని వల్ల సమస్యల్లో చిక్కుకున్న వారి పరిస్థితి మరింత దిగజారుతుందని వివరిస్తున్నారు.



నేడు సావిత్రి జయంతి సందర్భంగా 'మహానటి సావిత్రి కళాపీఠం' ఆధ్వర్యంలో విజయవాడలోని 'తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం'లో పలు కార్యక్రమాలు జరగనున్నాయి. "ఈ సందర్భంగా 'మిస్ ఏషియా ఇంటర్నేషనల్ 2016' ఫస్ట్ రన్నరప్ రష్మీ ఠాగూర్‌కి మహానటి సావిత్రి పురస్కారాన్ని అందించనున్నాం" అని కళాపీఠం అధ్యక్షురాలు పరుచూరి విజయలక్ష్మి, గౌరవాధ్యక్షులు పి. శ్రీనివాస్ తెలిపారు.

'ఫ్యామిలీ' మొదటి పేజీ తరువాయి...

మహానటి

ఏమీ తెచ్చుకోలేదు. అమ్మని నాన్న మోసం చేయలేదు కానీ, కొందరు బంధువులు మాత్రం చేశారు.

● మరి.. చివరి రోజుల్లో సావిత్రిగారు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండేవారనే అభిప్రాయం ఎందుకు బలపడింది.. సావిత్రిగారి అంతిమ క్రియలు ఎవరింట్లో జరిగాయి?

కొందరి ఊహలకు అంతు ఉండదు. అమ్మ ఎన్నో సినిమాలు చేసింది. ఆవిడకు ఆర్థిక ఇబ్బందులు ఎలా ఉంటాయి? నాన్న ఆవిష్టి దయనీయ స్థితిలో వదిలేయలేదు. చివరి కార్యక్రమాలన్నీ నాన్న ఇంటి (చెన్నై, నుంగంబాక్కమ్) లోనే జరిగాయి. బాబ్జీ పెద్దమ్మ, పుష్పవల్లి పెద్దమ్మ దగ్గరుండి జరిపించారు.

● అది సరే.. మీరు కూడా మీ అమ్మగారిలా అందంగా ఉంటారు కదా.. మరి ఆవిడలా హీరోయిన్ కావాలనుకోలేదా?

అమ్మ స్టార్ కావడంతో చిన్నప్పుడు మాకంత ఫ్రీడమ్ ఉండేది కాదు. అమ్మతో కలసి ఎక్కడికి వెళ్లినా చుట్టుముట్టేసేవారు. సినిమాకెళ్లినా, హోటల్‌కెళ్లినా... ఎక్కడికెళ్లినా ప్రైవసీ ఉండేది కాదు. దాంతో చాలా మిస్సయినట్లుగా అనిపించేది. అందుకే నేను సినిమాల్లోకి వెళ్లాలనుకోలేదు. అమ్మకి కూడా ఆ ఫీలింగ్ లేదు. నాది పాత పద్ధతి అనిపించవచ్చేమో కానీ, ఇంటి పట్టున ఉండి భర్త-పిల్లలను బాగా చూసుకుంటే చాలు.. వేరే ఏ వ్యాపకం అవసరంలేదనుకున్నా. ఉద్యోగాలు చేసేవాళ్లను తప్పుబట్టడంలేదు. నా ఫీలింగ్ చెప్పానంతే. పిల్లలు పెరిగే టైమ్‌కి తల్లిదండ్రుల అవసరం చాలా ఉంటుంది. ఉదయం ఉరుకుల పరుగులతో బయటికెళ్లి, సాయంత్రం పిల్లలతో గడిపే తీరిక లేకపోతే ఏం లాభం? అమ్మా నాన్నల పరంగా మేం మిస్సయిన విషయం ఒకటుంది. స్కూల్లో 'పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్' అంటే వచ్చే వాళ్లు కాదు. ఫోన్‌లో టీచర్స్‌తో మాట్లాడినా.. మిగతా పిల్లల్లా మన అమ్మానాన్న రాలేదే? అనే ఫీలింగ్ ఉండేది.

● మీ అమ్మగారు అమాయకత్వం నిండిన పాత్రలు కొన్ని చేశారు.. నిజంగా కూడా అలానే ఉండేవారని మా ఇలా రకరకాల కారణాలు చెప్పి, డబ్బులు తీసుకెళ్లిన వాళ్లు చాలామంది ఉన్నారు. ఎవరైనా ఫేస్ డల్‌గా పెట్టుకుంటే చాలు.. వెనకా ముందూ ఆలోచించకుండా హెల్ప్ చేసేది.

● మరి.. అలా ఇవ్వొద్దని మీరు, మీ తమ్ముడూ చెప్పేవాళ్లు కాదా?

అప్పుడు మాకంత వయసు లేదు. నాన్న మాత్రం, 'వాళ్లు చెబుతున్నది నిజమా? కాదా? తెలుసుకుని హెల్ప్ చేస్తే బాగుంటుంది' అనేవారు. అయినా అమ్మ పట్టించుకునేది కాదు. మనకి ఇంత డబ్బుంది కదా.. ఇస్తే ఏం పోతుంది? అనే ధోరణిలో ఉండేది.

● ఇప్పుడు సావిత్రిగారి లైఫ్ ఆధారంగా వైజయంతీ మూవీస్ 'మహానటి' తీస్తున్నారు కదా.. దర్శకుడు నాగ అశ్విన్ మీకు కథ చెప్పారా?

చెప్పారు. కొన్ని విషయాలు అడిగితే చెప్పాను. షూటింగ్ చేస్తున్న టైమ్‌లో కూడా ఏదైనా డౌట్ వస్తే, ఫోన్ చేస్తున్నారు. చెబుతున్నాను.

● దాసరిగారి డైరెక్షన్‌లో మీ అబ్బాయి అభినయ్ 'యంగ్ ఇండియా' మూవీ ద్వారా పరిచయమయ్యారు కదా.. ఆ తర్వాత తెలుగు సినిమాలు చేయకపోవడానికి కారణం?

అమ్మమ్మ బ్యాగ్రౌండ్ చూపించి, అభినయ్ చాన్సులు తెచ్చుకోవాలనుకోలేదు. అప్పుడు దాసరిగారు కూడా ఫొటోషూట్ చేసి, కరెక్ట్‌గా ఉంటాడని తీసుకున్నారు. ఆ తర్వాత చాలా కథలు విన్నాం. కొన్ని నచ్చాయి. అయితే మంచి ప్రొడ్యూసర్ సెట్ కాలేదు. నచ్చని కథలకు మంచి ప్రొడ్యూసర్స్ కుదిరారు. అయినా ఆ సినిమాలు చేసి ఏం లాభం? అన్నీ ప్రాపర్‌గా కుదిరితేనే చేద్దామనుకుంటున్నాం.

● గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ లైఫ్ స్టోరీతో తీసిన తమిళ సినిమా 'రామానుజన్'లో టైటిల్ రోల్ చేశారు అభినయ్. గెటప్ చాలా బాగుంది...

థ్యాంక్స్. ఆ సినిమా చాన్స్ కూడా దానంతటదే వచ్చింది. మంచి క్యారెక్టర్. అభినయ్ చాలా బాగా చేశాడనే పేరు కూడా వచ్చింది.

● జనరల్‌గా మంచి బ్యాగ్రౌండ్ ఉన్నవాళ్లు పిల్లల కోసం సినిమాలు తీస్తున్నారు.. మీకా ఆలోచన?

అభినయ్‌తో ఈ మాటే అన్నాను. 'వారసుల కోసం కొందరు సొంత బేనర్ పెట్టి సినిమాలు తీస్తున్నారు. నేను, నాన్న (గోవింద రావు) నీకోసం సినిమాలు తీయడంలేదనే బాధ ఉంటే చెప్పు. కోట్లు కోట్లు లేకపోయినా సినిమాలు తీసే స్థితి అయితే ఉంది' అన్నాను. అభినయ్ ఒప్పుకోలేదు. 'అమ్మమ్మ ఎంతో కష్టపడి సంపాదించిన ఆస్తి. ఆ మనీతో సినిమాలు వద్దు. నా టాలెంట్ ప్రూవ్ చేసుకుని, అవకాశాలు తెచ్చుకుంటాను' అన్నాడు.

● కాలిఫోర్నియాలో ఉన్న మీ తమ్ముడి గురించి?

తమ్ముడి పిల్లలు కూడా సెటిలయ్యారు. తను హ్యాపీ. మేం అప్పుడప్పుడూ వెళుతుంటాం. అమ్మ మా కోసం కష్టపడింది. మేమంతా ఆనందంగా ఉన్నాం. చిన్నప్పుడు తెలియలేదు కానీ, పెద్దయ్యాక 'ఇంత ఆస్తి సంపాదించడానికి అమ్మ ఎంత కష్టపడి ఉంటుందో' అనిపిస్తుంటుంది. అప్పుడు మాత్రం గుండె కలుక్కుమంటుంది.









సావిత్రిగారు ఫస్ట్ ఇండియన్ సూపర్ స్టార్ - నాగ అశ్విన్



'ఎవడే సుబ్రమణ్యం'తో దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు నాగ అశ్విన్. ప్రస్తుతం సావిత్రి జీవితం ఆధారంగా 'మహానటి' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రవిశేషాలు నాగ అశ్విన్ మాటల్లోనే...

● సావిత్రిగారి జీవిత కథతో సినిమా తీయాలని ఎందుకు అనిపించింది?

ఆమె 'ఫస్ట్ ఇండియన్ సూపర్ స్టార్' అని నా ఒపీనియన్. ఆవిడ జీవితాన్ని ప్రజలు మరచిపోక ముందే చెప్పాలనిపించింది. అందుకే 'మహానటి' మొదలుపెట్టా.

● ఆవిడ జీవితంలో మిమ్మల్ని అంతగా ఇన్‌స్పైర్ చేసిన అంశాలేంటి?

ఫిమేల్ ఆర్టిస్టులకు మేల్ ఆర్టిస్టుల కన్నా తక్కువ పారితోషికం ఉంటుంది. బాలీవుడ్‌లో దీపికా పదుకోన్ వంటి హీరోయిన్లు ఈ విషయం గురించి అప్పుడప్పుడూ చెబుతుంటారు. కానీ, 60 ఏళ్ల క్రితం సావిత్రిగారు తనతో పాటు యాక్ట్ చేసిన హీరోలకంటే ఎక్కువ పారితోషికం తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. హిందీలో మధుబాల వంటి హీరోయిన్లకు కూడా అది సాధ్యం కాలేదు. దీన్నిబట్టి సావిత్రిగారి స్థాయి ఏంటో అర్థం చేసుకోవచ్చు.

● ఈ తరానికి చెందిన మీరు సావిత్రిగారి గురించి వాళ్లూ వీళ్లు చెబితేనో, సినిమాలు చూశో తెలుసుకుని ఉంటారు.. ఆవిడ గురించి సినిమా తీయాలని ఎప్పుడు అనిపించింది?

చిన్నప్పుడు అమ్మమ్మవాళ్లు ఏ సినిమా చూసినా అందులో దాదాపు సావిత్రిగారు ఉండేవారు. మాయాబజార్, గుండమ్మ కథ, మిస్సమ్మ.. ఇలాంటివన్నీ అన్నమాట. అలా నాకు సావిత్రిగారు స్క్రీన్ మీద పరిచయమయ్యారు. ఆవిడ ఎంత గొప్ప నటో తెలిసింది. కొంచెం పెద్దయ్యాక ఆవిడ లైఫ్ గురించి తెలుసుకున్నాను. సీనియర్ డైరెక్టర్స్ కూడా చెప్పారు. అవన్నీ విన్నప్పుడు ఇలాంటి మంచి నటి లైఫ్‌ని స్క్రీన్ మీద సెలబ్రేట్ చేయాల్సిందే అనుకున్నా. ఈ సినిమా ఓ సెలబ్రేషన్‌లా ఉంటుంది.

● సావిత్రిగారి పాత్రకు కీర్తీ సురేశ్ న్యాయం చేస్తున్నారా?


ఓ సినిమా బాగా రావాలంటే కాస్టింగ్, టెక్నికల్ డిపార్ట్‌మెంట్, నేచర్ అన్నీ సహకరించాలి. ఈ సినిమాకి అన్నీ కుదిరాయి. ఓ పదేళ్ల క్రితం కీర్తీ ఈ పాత్రకు సరిపోయి ఉండేది కాదు. మరో పదేళ్ల తర్వాతా సరిపోయి ఉండేది కాదు. రైట్ టైమ్‌లో ఈ రోల్ చేస్తోంది. పర్ఫార్మెన్స్ బాగుంది.



● 'మహానటి' సినిమా పోస్టర్

ఫీలింగ్?

ఎగ్జాక్ట్‌లీ. అమ్మ చాలా ఇన్నోసెంట్. తలుపు తట్టి ఎవరేం అడిగినా కాదనేది కాదు. మా పిల్లలకు బాగాలేదనో.. మా ఆవిడకు బాగాలేదనో..




● నాగచైతన్య

సినీ స్టార్‌కి ఒక హౌస్ నచ్చాలంటే అది ఎలా ఉండాలి? సూపర్బ్ డిజైన్ విత్ ఆల్ ఫెసిలిటీస్ అండ్ ఫర్నిచర్‌తో అదిరిపోవాలి. అలాంటి ఇల్లు కట్టాలంటే ఎట్‌లీస్ట్ వన్ ఇయర్ టైమ్ పడుతుంది. కానీ, యాక్టర్ మాధవన్ ఇంటిని మాత్రం హైదరాబాద్‌లో 25 డేస్‌లో కట్టేశారు. భాగ్యనగరానికి ఆయనెప్పుడు మకాం మార్చారు? అనే డౌట్ క్లారిఫై కావాలంటే మేటర్‌కు బ్రేక్ ఇవ్వకుండా కంటిన్యూ చేయండి. నాగచైతన్య హీరోగా చందు మొండేటి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'సవ్యసాచి'. ఈ సినిమాలో మాధవన్ ఓ కీలక పాత్ర చేస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ స్టూడియోలో ఈ సినిమా షూటింగ్‌ను సిక్స్ డేస్ బ్యాక్ స్టార్ట్ చేసిన షెడ్యూల్‌లో మాధవన్ పాల్గొంటున్నారు. ఈ సినిమాలో మాధవన్ ఉండే ఇంటిని సెట్‌గా వేయించారు నిర్మాతలు. ఇది కాస్ట్‌లీ సెట్ అని, పూర్తవడానికి 25 రోజులు పట్టిందని పేర్కొన్నారు. అంటే.. మాధవన్ రీల్ లైఫ్‌లో కొత్త ఇంట్లోకి గృహప్రవేశం చేశారన్నమాట. అన్నట్లు.. రామ్‌చరణ్ 'రంగస్థలం'లో అసలు సిసలు పల్లెటూరిని తలపించేలా బ్రహ్మాండంగా సెట్స్ వేసిన రామకృష్ణనే 'సవ్యసాచి'కి కూడా ఆర్ట్ డైరెక్టర్. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్, మోహన్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

విద్య.. వైద్యం.. యువతకు సందేశం



● చిత్రా శర్మ



● బి. గోపాల్, అఖిల్ కార్తీక్, ప్రియాంకా శర్మ

'సామాన్యులకు విద్య, వైద్యం అందుబాటులో ఉండాలి. అప్పుడే సమాజం బాగుంటుంది' అనే కథాంశంతో తెరకెక్కుతోన్న చిత్రం 'మేరా భారత్ మహాన్'. అఖిల్ కార్తీక్, ప్రియాంకాశర్మ జంటగా భరత్ దర్శకత్వంలో ప్రథ ప్రొడక్షన్స్ పతాకంపై డా. శ్రీధర్ రాజు ఎర్ర, డా. తాళ్ల రవి, డా. టిపిఆర్ నిర్మిస్తున్న ఈ సినిమా హైదరాబాద్‌లో ప్రారంభమైంది. పాటల రచయిత చంద్రబోస్ కెమెరా స్విచ్చాన్ చేయగా, దర్శకుడు బి.గోపాల్ క్లాప్ ఇచ్చారు. దర్శకుడు సాగర్ గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాతలు మాట్లాడుతూ- ''దేశం బాగుపడాలంటే యువత సంకల్పించాలి. సమాజంలోని సమస్యలను అరికట్టే బాధ్యత వారిదే. యువతను చైతన్యపరిచే విధంగా మా సినిమా ఉంటుంది'' అన్నారు. ''భారతీయుడు, అపరిచితుడు, ఠాగూర్ చిత్రాల తరహాలో ఉండే కథ ఇది. ఈ సినిమా చేయడం నాకు సవాల్. ఇందులో నటించ నున్న ఓ స్టార్ హీరో పేరు త్వరలో చెబుతాం'' అన్నారు దర్శకుడు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సోమర్తి సాంబేష్.

గృహప్రవేశం



● సూర్యనాన్

"నీలో మంచి బ్రదర్ ఉన్నాడని నాకు తెలుసు. కానీ, సొత్ మొత్తం నిన్ను ఇష్టపడుతున్నారు. దానికి కారణం నువ్వు మంచి హ్యూమన్ బీయింగ్. నీతో కలసి సినిమా చేయడం ఆనందంగా ఉంది" అని నాగచైతన్య బర్త్‌డే (నవంబర్ 21) సందర్భంగా మాధవన్ అంటే, "నువ్వు మా సినిమాలోకి వచ్చినందుకు ఎగ్జైటింగ్‌గా ఉంది" అని చైతూ అన్నారు. ఈ మాటలను బట్టి ఈ ఇద్దరూ ఎంతగా కనెక్ట్ అయ్యారో అర్థమవుతోంది. ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చే సీన్స్ బ్రహ్మాండంగా వర్కవుట్ అవుతాయని కూడా ఊహించవచ్చు.

హీరోతో సమానంగా..!

'పెళ్లి చూపులు' సినిమాతో ప్రేక్షకుల చూపులతో పాటు సినీ ఇండస్ట్రీ వర్గాల చూపులను తనవైపు తిప్పుకున్నారు హీరోయిన్ రీతూ వర్మ. ఈ తెలుగు పిల్ల చేతిలో రెండు మూడు తమిళ సినిమాలున్నాయి. వాటిలో 'కన్నమ్ కన్నమ్ కొల్లై అడిత్తాల్' అనే చిత్రం ఒకటి. అంటే... కళ్లూ కళ్లూ కొల్లగొడితే అని అర్థం. దేశింగ్ పెరియసామి దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న చిత్రమిది. నవంబర్‌లో ప్రారంభమైన ఈ సినిమా షూటింగ్ ప్రజెంట్ గోవాలో జరుగుతోంది. ఈ సినిమాలో తన పాత్ర గురించి రీతూ మాట్లాడుతూ- "దర్శకుడు పెరియసామి చెప్పిన కథకు ఇంప్రెస్ అయ్యాను. ఈ సినిమాలో నా పాత్ర హీరో క్యారెక్టర్‌కు సమానంగా ఉంటుంది. దుల్కర్ సల్మాన్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఆనందంగా ఉంది" అన్నారు. ఈ సంగతి ఇలా ఉంచితే గౌతమ్‌మీనన్ దర్శకత్వంలో విక్రమ్ హీరోగా తెరకెక్కుతున్న 'ధృవనక్షత్రం' సినిమాలోనూ రీతూ వర్మ నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆ సినిమా గురించి ఆమె మాట్లాడుతూ- "నా క్యారెక్టర్‌కి సంబంధించి ఇంకా కొన్ని సీన్స్ బ్యాలెన్స్ ఉన్నాయి. విక్రమ్‌గారి యాక్టింగ్ సూపర్. గౌతమ్ మీనన్‌గారి దర్శకత్వంలో నటించాలని ప్రతి హీరోయిన్ కోరుకుంటుంది. ఆ అవకాశం నాకు హీరోయిన్ అయిన తక్కువ టైమ్‌లో రావడం ఆనందంగా ఉంది" అన్నారు.

డబ్బింగ్ క్లాసిక్స్- 4

తొలిప్రేమ రెపరెపలు



సీసాలో బంధించలేని భూతం ఒకటి ఉంది- ప్రేమ.

పది దాటి, పదకొండు దాటి, పన్నెండు దాటి, పదమూడు తగిలాక, పద్నాలుగు నిండాక, పదిహేను పండాక, పదహారు పలకరించాక ఈ భూతం పట్టుకుంటుంది.

ఎప్పుడు ప్రత్యక్షమవుతుందో... ఎవరికి ప్రత్యక్షం చేయిస్తుందో.

సకల లోకం ఈ కథను వినడానికి ఎప్పుడూ రెడీగా ఉంటుంది.

ఒకమ్మాయి.. ఒకబ్బాయి... వాళ్లిద్దరూ కలిశారు. తర్వాత ఏమైంది.

అందరికీ ఇదే ఇంట్రెస్ట్.

మానవజాతి ఉన్నంత వరకు ఈ కథ ఉంటుంది.

* * *

'ఆ అమ్మాయిని నువ్వు ప్రేమించింది నిజమైతే, ఆ అబ్బాయి మీద నీ ప్రేమ అంత స్వచ్ఛమైనదే అయితే ఇద్దరూ ఒక సంవత్సరం పాటు ఒకరినొకరు చూసుకోకుండా దూరంగా ఉండాలి' అని గతంలో కె.బాలచందర్ 'మరో చరిత్ర'లో ఒక చిత్రమైన ప్రేమ పందేన్ని చూపిస్తారు.

'ప్రేమ పావురాల్లో' కూడా ఒక ప్రేమ పందెం ఉంది.

'నువ్వు నా కూతురిని ప్రేమించింది నిజమే అయితే నీ ప్రేమ స్వచ్ఛమైనదే అయితే ఒక నెలలో రెండు వేల రూపాయలు సంపాదించి చూపించు' అంటాడు అమ్మాయి తండ్రి.

అబ్బాయి సరేనంటాడు.

అది ఇవాళ కాదు. 1989లో.

రెండు వేల రూపాయలంటే గెజిటెడ్ ఆఫీసర్‌కు కూడా అంత నెల జీతం లేదు.

కొండ ప్రాంతంలో రాళ్లు కొట్టే పని తప్ప వేరే ఏమీ లేని చోట నెలకు రెండు వేల రూపాయల కష్టార్జితం చూపించి తన ప్రేమను గెలుచుకోవాలనుకుంటాడు అబ్బాయి.

ఆ పని ఎలా చేస్తాడో చూద్దామని ప్రేక్షకులకు కుతూహలం కలిగింది.

ఆ కుతూహలం సక్రమంగా తీరే సరికి సినిమా సూపర్ హిట్ అయ్యింది.

2 కోట్లతో సినిమా తీస్తే 28 కోట్లు వచ్చాయి.

ఇవాళ్టి డబ్బుతో సమానం చేస్తే దాదాపు 450 కోట్లు.

గ్రాఫిక్సు గుర్రాలు ఏళ్ల తరబడి మేకింగ్ లేకుండా ఆరు నెలల్లో తీసి కథతో సాధించిన ప్రేమ బాహుబలి రికార్డు అది.

ఇప్పటికీ చెక్కుచెదరని రికార్డు.

* * *

సాధారణంగా హీరోయిన్ రాజకుమారి అయి ఉంటుంది. హీరో పేదవాడు అయి ఉంటాడు. కాని ఈ సినిమాలో రివర్స్. హీరో రాజకుమారుడు. హీరోయిన్ మామూలు అమ్మాయి. కాని ఆత్మాభిమానం కలిగినది. తండ్రి దుబాయ్ వెళుతూ వెళుతూ ఆమెను స్నేహితుడి ఇంట్లో వదిలి పెడితే ఆ స్నేహితుని కుమారుడి మనసు గెలుచుకుంటుంది. చక్కటి రూపం, మాట తీరు, సంస్కారం... ఇవన్నీ ఉన్న అమ్మాయిని ఎవరు వదలుకుంటారు? కాని ఇందులో తండ్రి కూతుళ్ల కుట్ర ఉందని అబ్బాయి తండ్రి అనుమానిస్తాడు. ఆ మాటే చెప్పి స్నేహితుడని కూడా చూడకుండా అమ్మాయి తండ్రిని గాయపరుస్తాడు. కూటికి పేద కావచ్చు కాని ఆత్మగౌరవానికి కాదు. నీ దగ్గర డబ్బుంటే వెయ్యి సార్లు తిను వందసార్లు ఊరేగు... కాని డబ్బుంది కదా అని అవమానించకు అని అతడు తన కూతురిని తీసుకుని ఊరికి వచ్చేస్తాడు. వెతుక్కుంటూ వచ్చిన అబ్బాయిని 'నీ తండ్రి సంపాదన లేకపోతే నువ్వు నిండు సున్నాతో సమానం' అని రెచ్చ గొడతాడు. నెలకు రెండు వేలు సంపాదించి చూపించు అని సవాలు విసురుతాడు.

ప్రేమ కోసం మనసు పడిన పసివాడు రాచరికాన్ని వదిలి కూలివాడిగా మారతాడు.

రాళ్లు కొడతాడు. నీళ్లల్లో తడుస్తాడు. చివరకు తన ప్రేమ సాధించుకుంటాడు. గెలిచిన ప్రేమకు ఎప్పుడు ప్రజల హర్షం ఉంటుంది. ఆ హర్షం కలెక్షన్ల రూపంలో వచ్చింది.

* * *

కథ పెద్దగా ఏమీ లేకుండా కథా సంవిధానంతో కథ నడపడం ఈ సినిమాతో మొదలైంది.

సినిమా ఫస్ట్ హాఫ్ అంతా అబ్బాయి అమ్మాయి ఒకరినొకరు పలకరించుకోవడమే.

అదీ చాలా కొత్త సీన్లతో. ఫ్రెష్ సీన్లతో. అబ్బాయి అమెరికా నుంచి హడావుడిగా వచ్చి బాత్‌రూమ్‌లో 'సుసూ' చేస్తూ చాలా క్యాజువల్‌గా హీరోయిన్‌ని పలకరిస్తాడు. హీరోయిన్ కూడా ఉలిక్కిపడి పలకరిస్తుంది. ఇలాంటి సీన్ ఇంతకు మునుపు లేదు. హీరోయిన్‌ను హీరో పార్టీకి తీసుకువెళతాడు. అక్కడ హీరోయిన్‌కు అవమానం జరుగుతుంది. హీరో ప్రతాపం చూపి 'నువ్వు నా దానివి' అనే సూచన చేస్తాడు. ఇదీ కొత్త సీనే. అబ్బాయి 'ఐ లవ్ యూ' చెప్పాక అమ్మాయికి 'ఐ లవ్ యూ' చెప్పే వీలు ఉండదు. అది చూసి అబ్బాయి అలుగుతాడు. ఆ అలక చూసి ఏమైతే అదవుతుందని అందరి ముందే ఐ లవ్ యూ చెప్పడానికి అమ్మాయి ముందుకు వస్తుంది. 'అంత్యాక్షరి' ఆడుతూ పాట రూపంలో తన మనసులో మాట చెబుతుంది. ఇది కూడా చాలా కొత్త సీను. వీళ్లకు మీడియేటర్‌గా పావురం ఉండటం కొత్త. అప్పటి దాకా అమ్మలంటే మిషన్ కుడుతూ, లేదంటే కన్నీరు కారుస్తూ, ముసలి విగ్గులతో కనిపించేది. ఈ సినిమాలో హీరో తల్లి చాలా ప్రెండ్లీగా ఉండి ఎంతో క్యాజువల్‌గా కనిపించి నేడు ప్రతి సినిమాలో కనిపిస్తున్న ఆ తరహా తల్లుల పాత్రకు రోల్ మోడల్ అయ్యింది. ఈ పాత్రా కొత్తే.

హీరో కొత్త. హీరోయిన్ కొత్త. దర్శకుడు కొత్త. కాని ప్రేమ మాత్రం కొన్ని యుగాలంత పాత.

అందుకే 'ప్రేమ పావురాలు' కొన్ని దశాబ్దాలు చెప్పుకునేంత పెద్ద హిట్ అయ్యింది.

* * *

ముత్యపుచిప్పలు తీరమంతా పడి ఉంటాయి. అందరూ ఏరుతారు. కాని ఏ ఒక్కరికో లోపల ముత్యం దొరుకుతుంది. ప్రేమ కూడా అంతే. ఎందరో అనుకుంటారు. కాని కొందరే పొందుతారు. పెళ్లి తర్వాత ప్రేమ బాగుంటుంది అని ఎవరైనా అనొచ్చు గాక... కాని పెళ్లికి ముందు ప్రేమ, కనుల పలకరింత, దివారాత్రాల పలవరింత, మొదటిసారి చెప్పుకున్న ఐ లవ్ యూ మాటలు, రాసుకున్న లేఖలు, ప్రేమను ఫలవంతం చేసుకుంటూ పెళ్లి దాకా నడిచిన నడక... ఇవి పొందినవారు ధన్యులు.

సాదాగా నడిచిపోయిన ప్రేమ సాదా దోసె తిన్నట్టుంటుంది.

ఈ కథలోలాగా సవాలు ఎదురైతే అది కట్ మిర్చి.

చాలా కాలం వదలని మధురమైన మిర్చీ ఘాటు- ప్రేమ పావురాలు.

-3

మై నే ప్యార్ కియా



సూరజ్ భరజాత్యా

దర్శకుడు సూరజ్ భరజాత్యా పాతికేళ్ల వయసులో తీసిన 'మైనే ప్యార్ కియా' అతణ్ణి, అతడు పరిచయం చేసిన సల్మాన్‌ఖాన్‌ని జీవితకాలం పాటు సెటిల్ చేసింది. అదే సినిమాతో పెద్ద స్టారైన హీరోయిన్ భాగ్యశ్రీ వెంటనే సినిమాల నుంచి తప్పుకుని ఆ కాలపు కుర్రకారుకి తియ్యని కలగా మిగిలింది. 'మైనే ప్యార్ కియా' తెలుగులో 'ప్రేమ పావురాలు'గా విడుదలై పాతిక వారాలు ఆడటం ఒక ఘనత. ఇందులోని పాటలు చాలా పెద్ద హిట్టు. 'దిల్ దీవానా బిన్ సజ్‌నాకే', 'కబూతర్ జా జా జా', 'ఆజా షామ్ హోనే ఆయీ'.. ఇవి హిందీతో పాటు తెలుగులో కూడా హిట్టయ్యాయి. రాజశ్రీ రచన, రామ్‌లక్ష్మణ్ సంగీతం, ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం గానం మరువం. ఈ సినిమా సెంటిమెంట్‌తో బాలూ కొంత కాలం పాటు సల్మాన్‌ఖాన్ గళంగా మారారు. ఈ సినిమా ఆధారంగా కృష్ణవంశీ 'నిన్నే పెళ్లాడతా' తీశారు. స్నేహితుడి ఇంట్లో అమ్మాయికి బదులు అబ్బాయిని వదలిపెట్టి త్రివిక్రమ్ 'నువ్వు నాకు నచ్చావ్' రాశారు. దీనినే యథాతథంగా 'నువ్వు వస్తానంటే నేను వద్దంటానా'గా తీశారు. ఇంకా పదుల కొద్దీ సినిమాలు దీని ఆధారంగా వచ్చాయి.

గన్ లేదు.. సిస్టమ్ కాదు

● నాగార్జున



అవునా.. నాగార్జున-రామ్ గోపాల్ వర్మ తుపాకీ ఎక్కు పెట్టారా? 'సిస్టమ్'ని ప్రశ్నించబోతున్నారా? .. మంగళవారం ఫిల్మ్‌నగర్‌లో ఇదే చర్చ. దీనికి కారణం లేకపోలేదు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో రూపొందుతోన్న తాజా చిత్రానికి 'గన్', 'సిస్టమ్' అనే టైటిల్స్‌ని పరిశీలిస్తున్నారట. ఈ రెండిటిలో ఏ టైటిల్‌ని ఫిక్స్ చేస్తారబ్బా? అన్నది డిస్కషన్. కొంతమంది 'గన్'కి ఫిక్సయ్యారు. ఎందుకంటే, చేతిలో గన్‌తో సీరియస్‌గా ఉన్న నాగార్జున లుక్‌కి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. కొంతమంది మాత్రం 'సిస్టమ్'కి ఫిక్సయ్యారు. ఎవరేం ఫిక్స్ అయినా వర్మ వేరే ఫిక్స్ అవుతున్నారు. ''ప్రచారంలో ఉన్న ఈ రెండు టైటిల్స్ నిజం కాదు'' అని 'సాక్షి'కి క్లారిటీ ఇచ్చారు రామ్‌గోపాల్ వర్మ. మరి.. ఏం పెట్టాలనుకుంటున్నారు? అంటే.. 'శపథం' అని ఊహించవచ్చు. ఎందుకంటే గాసిప్పురాయుళ్ల కథనాల్లో ఈ టైటిల్ కూడా ఉంది. మరి.. ఈ టీమ్ ఈ టైటిల్‌కే ఫిక్స్ అవుతుందని శపథం చేయొచ్చా? ఏమో.. మరి.. వర్మ ఏం ఫిక్స్ అయ్యారో? వెయిట్ అండ్ సీ. కాగా ఈ సినిమాలో మైరా సరీన్ అనే కొత్తమ్మాయి నాగార్జునతో జోడీ కడుతున్నారు.

అఖిల్ చెప్పలేదు..!

అఖిల్ హీరోగా విక్రమ్ కె. కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'హలో'. ఈ సినిమా ఆడియో గురించి అఖిల్ ట్విట్టర్‌లో ''జస్ట్.. 'హలో' ఫైనల్ ఆడియో మిక్స్ విన్నా. సాంగ్స్‌ను మీ అందరికీ వినిపించాలని చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. వెయిట్ చేయలేను. ఇవాళ (బుధవారం) సమ్‌థింగ్ లాంచ్ చేయబోతున్నాను' అని అఖిల్ పేర్కొన్నారు. '' రేయ్.. అఖిల్ నువ్వు ఇవాళ సాంగ్‌ను లాంచ్ చేస్తున్నావన్న విషయం నాకు చెప్పలేదు? నువ్వు రిలీజ్ చేయబోయే సాంగ్ ఇదేనా? (పాట క్లిప్పింగ్ వీడియోను పోస్ట్ చేశారు). ఐ లవ్ ది సెట్ (పాట సెట్‌ను ఉద్దేశించి) '' అని నాగార్జున సరదాగా ట్వీట్ చేశారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందించిన ఈ చిత్రానికి ఈ నెల 22న విడుదల చేయాలనుకుంటున్నారు.

రియల్ లైఫ్‌లో ఫుల్ క్లారిటీ



● శ్రీ విష్ణు

''అప్పట్లో ఒకడుండేవాడు' రిలీజ్ టైమ్‌లో నిర్మాత రాజ్ కందుకూరి దర్శకుడు వివేక్‌ను నా వద్దకు పంపారు. మొదటి 10 నిముషాల కథ వినగానే 'మెంటల్ మదిలో' చిత్రానికి ఓకే చెప్పేశా'' అని హీరో శ్రీవిష్ణు అన్నారు. శ్రీవిష్ణు, నివేథా పేతురాజ్ జంటగా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో డి.సురేశ్‌బాబు సమర్పణలో రాజ్ కందుకూరి నిర్మించిన 'మెంటల్ మదిలో' ఇటీవల విడుదలైంది. ఈ సందర్భంగా శ్రీవిష్ణు మాట్లాడుతూ...

● ఈ చిత్రంలో ప్రతి విషయానికీ కన్‌ఫ్యూజ్ అయ్యే పాత్ర నాది. కానీ, రియల్ లైఫ్‌లో సరైన నిర్ణయాలు తీసుకుంటా. నాకు ఏది సరిపోతుందో దాన్నే ఎంచుకుంటా. కథ బాగుండి నాకు సెట్టవ్వకపోతే చేయను. అదే నా పాలసీ. మా చిత్రాన్ని ఫస్ట్ చూసింది నారా రోహితే. చాలా బాగుందన్నారు. ఇప్పటివరకూ నేను చేసిన సినిమాల్లో ఎక్కువ డబ్బులు వచ్చింది 'మెంటల్ మదిలో' చిత్రానికే.

● ఇది రెగ్యులర్ స్టోరీ కాదు. స్క్రీన్‌ప్లేలో చిన్న మ్యాజిక్ ఉంటుంది. ఇందులో నచ్చకపోవడానికి ఏమీ ఉండదు. సింపుల్‌గా ఉంటుంది. కొంత మందికి విపరీతంగా నచ్చేసింది. నాకు, శివాజీరాజాగారికి మధ్య వచ్చే సీన్లు, హీరోయిన్లతో నా లవ్ ట్రాక్స్ ప్రేక్షకులను బాగా ఎట్రాక్ట్ చేశాయి.

● కథలో నేను ఒక్కడినే మార్పులు చెప్పను. అందరం చర్చించుకున్నాక అవసరమైన మార్పులు.. చేర్పులు చేసుకుంటుంటాం. దర్శకులు చెప్పిన కథ నచ్చితే వెంటనే ఓకే చెప్పేస్తా.

● నా తాజా సినిమా 'నీది నాది ఒకే కథ' రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. 'సుర' డైరెక్టర్ విజయ్‌తో 'తిప్పరా మీసం' సినిమా చేస్తున్నా. 'వీర భోగ వసంతరాయలు' కూడా చిత్రీకరణలో ఉంది.

పారిపోతున్నా..!



● సోనాక్షి సిన్హా

...అంటున్నారు బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా. ఇంతకీ ఆమె ఎవరితో పారిపోతున్నారని ఎగ్జైటింగ్‌గా ఆలోచించకండి. ఆమె పారిపోవడానికి రెడీ అయ్యింది రీల్ లైఫ్‌లో. ఇంతకీ మేటర్ ఏంటంటే... ముదసర్ అజీజ్ దర్శకత్వంలో డైనా, అభయ్ డియోల్, జిమ్మీ షెర్గిల్, అలీ ఫజల్ ముఖ్య తారలుగా గతేడాది బాలీవుడ్‌లో రూపొందించిన చిత్రం 'హ్యాపీ భాగ్ జాయేగి'. ప్రజెంట్ ఈ సినిమాకు సీక్వెల్‌ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు అజీజ్. 'హ్యాపీ భాగ్ జాయేగి రిటర్న్స్' టైటిల్‌ను ఫిక్స్ చేశారు. అయితే ఇందులో ఫస్ట్ పార్ట్ నటీనటులతోపాటు సోనాక్షి సిన్హా కూడా నటిస్తున్నారు. ఇటీవలే ఫస్ట్ షెడ్యూల్‌ను కంప్లీట్ చేశారు. మంగళవారం రెండో షూట్ షెడ్యూల్‌ను స్టార్ట్ చేశారు. ''హ్యాపీ భాగ్ జాయేగి రిటర్న్స్ సెకండ్ షెడ్యూల్ స్టార్టయ్యింది. ఇట్స్ టైమ్.. రెడీ టు రన్'' అని పేర్కొన్నారు సోనాక్షి సిన్హా. ఫస్ట్ పార్ట్‌లో హ్యాపీ క్యారెక్టర్‌లో నటించిన డైనా ఇష్టం లేని పెళ్లి చేసుకోలేక ప్రేమికుణ్ణి కలవడానికి పాకిస్తాన్ పారిపోతుంది. ఫైనల్‌గా కథ సుఖాంతం అవుతుంది. ఇప్పుడు సోనాక్షి సిన్హా లీడ్ రోల్ చేస్తున్నారు. అంటే.. సోనాక్షి సిన్హా ఎక్కడికి పారిపోతున్నారో తెలుసుకోవాలంటే మాత్రం థియేటర్‌లో బొమ్మ పడేంత వరకు వెయిట్ చేయక తప్పదు.

తండ్రి మ్యూజిక్ బ్రహ్మ.. కొడుకు మ్యూజిక్ ప్రిన్స్ - నాగశౌర్య



● శంకర్ ప్రసాద్ ముప్పలూరి, నాగశౌర్య, సాగర్, వెంకీ కుడుముల

''ఛలో' టీజర్‌కి మంచి స్పందన వచ్చింది. రిలీజ్ చేసిన తొలి పాటకు కూడా చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. సాగర్ మహతి చక్కటి సంగీతం అందించారు. సాగర్ తండ్రి మణిశర్మగారు మ్యూజిక్ బ్రహ్మ అయితే, సాగర్‌కి మ్యూజిక్ ప్రిన్స్ అని పేరు పెట్టాలనుకుంటున్నా'' అన్నారు నాగశౌర్య. ఆయన హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో శంకర్ ప్రసాద్ ముప్పలూరి సమర్పణలో ఉషా ముప్పలూరి నిర్మిస్తున్న సినిమా 'ఛలో'. ఈ చిత్రం తొలి పాటను హైదరాబాద్‌లో విడుదల చేశారు. నాగశౌర్య మాట్లాడుతూ– ''ఈ చిత్రానికి మా అమ్మ, నాన్నలే నిర్మాతలు. నాకు నచ్చిన స్క్రిప్ట్‌ను నమ్మి, వారు ఈ సినిమా చేస్తున్నారు. కన్నడ హిట్ మూవీ 'కిరిక్ పార్టీ' రష్మిక మండన్నా చక్కగా నటించారు. సాయిశ్రీరామ్ ప్రతి సీన్‌ను అందంగా చూపించారు'' అన్నారు. ''పెద్ద నోట్ల రద్దు టైమ్‌లో నా కథ ఓకే చేశారు. బడ్జెట్ విషయంలో రాజీ పడకుండా అడిగిన దాని కంటే ఎక్కువగానే ఇచ్చారు నిర్మాతలు. సినిమా బాగా వచ్చింది. అందరూ ఎంజాయ్ చేస్తారు'' అన్నారు వెంకీ కుడుముల. ''అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా మా సినిమా ఉంటుంది'' అన్నారు శంకర్ ప్రసాద్ ముప్పలూరి.

నాగార్జునగారంటే ఇష్టం

యాంకర్ రవి హీరోగా పరిచయం అవుతోన్న చిత్రం 'ఇది మా ప్రేమకథ'. 'శశిరేఖా పరిణయం' సీరియల్ ఫేమ్ మేఘన లోకేష్ కథానాయిక. అయోధ్య కార్తీక్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ పి.ఎల్.కె. రెడ్డి, దినేష్ నిర్మించిన ఈ చిత్రం ఈ శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా మేఘన లోకేష్ పంచుకున్న చిత్ర విశేషాలు...



● మేఘన లోకేష్

● 'ఇది మా ప్రేమకథ' నా తొలి సినిమా. 'శశిరేఖా పరిణయం' సీరియల్ చూసి కార్తీక్‌గారు నన్ను సెలెక్ట్ చేసుకున్నారు. ఆయన కథ చెప్పినప్పుడు ప్లెయిన్‌గా అనిపించింది. కానీ, నేను చేస్తేనే బాగుంటుందంటూ ఆయన కన్విన్స్ చేయడంతో చేశా. ● ఇదొక లవ్ స్టోరీ. ప్రేమించుకోవడానికి సరైన వయసు ఏది? ప్రేమికులు ఎందుకు విడిపోతున్నారు? ఓ సమస్యను లవర్స్ ఇద్దరూ ఎందుకు వేర్వేరుగా చూస్తున్నారు? ఇద్దరూ ఒకేలా చూస్తే సమస్య ఉండదు కదా? అని చూపించారు. నా పాత్ర పేరు సంధ్య. చాలా నార్మల్‌గా ఉంటుంది. చిన్న బడ్జెట్లో చక్కగా తీశారు. మూవీ సింపుల్‌గా, సహజంగా ఉంటుంది. ● సీరియల్స్, సినిమాలు ఎంజాయ్ చేస్తున్నా. రెండిట్లోనూ కష్టాలు, సుఖాలు ఉన్నాయి. నేను సీరియల్స్ నుంచే వచ్చాను కాబట్టి ఎప్పటికీ వాటిని మర్చిపోను. హీరోయిన్ అయినా మంచి కథలు వస్తే తప్పకుండా సీరియల్స్ చేస్తూనే ఉంటా. ● తెలుగులో హీరో నాగార్జునగారు, హీరోయిన్ సౌందర్యగారంటే ఇష్టం. నా మాతృ భాష కన్నడలో గతంలో ఒక సినిమా ఆఫర్ వచ్చింది. కంటిన్యూస్‌గా మూడు నెలలు డేట్స్ అడిగారు. అప్పుడు సీరియల్స్‌తో బిజీగా ఉండటంతో చేయలేదు. ఇప్పుడు చాన్స్ వచ్చే చేస్తా.

అమ్మోరు గుర్తుకొస్తోంది - నందినీరెడ్డి

'నరసింహ' చిత్రంలో నీలాంబరి, 'బాహుబలి' సినిమాలో శివగామి పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు రమ్యకృష్ణ. తాజాగా 'మాతంగి'గా ప్రేక్షకులను అలరించ



● నందినీరెడ్డి, రిత్విక్, రమ్యకృష్ణ, వినయ కృష్ణన్

బోతున్నారు రమ్య. ఆమె ప్రధాన పాత్రలో కన్నన తమ్మార్కులమ్ దర్శకత్వంలో మలయాళ హిట్ మూవీ 'మాతంగి'ని అదే పేరుతో రమ్యకృష్ణ సోదరి వినయకృష్ణన్ తెలుగులోకి అనువదించారు. ఈ నెల 15న విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు. దర్శకురాలు నందినీరెడ్డి మాట్లాడుతూ– ''రమ్యగారికి వినయ బిగ్గెస్ట్ క్రిటిక్. ఆమెకు ఏదీ త్వరగా నచ్చదు. 'మాతంగి'ని ఆమె తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారంటే ఈ చిత్రంలో ఏదో విషయం ఉంటుంది. రమ్యగారి 'మాతంగి' లుక్ చూస్తుంటే 'అమ్మోరు' సినిమా గుర్తుకొస్తోంది'' అన్నారు. ''తెలుగులో మేం తొలిసారి చేస్తున్న చిన్న ప్రయత్నం 'మాతంగి'. ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు నచ్చేలా ఎడిట్ చేసింది కృష్ణవంశీగారే'' అన్నారు రమ్యకృష్ణ. ఈ వేడుకలో రమ్యకృష్ణవంశీల తనయుడు రిత్విక్ పాల్గొన్నాడు. నటుడు ఓంపురి ముఖ్య పాత్రలో నటించిన ఈ చిత్రానికి రచన: వెన్నెలకంటి, సంగీతం: రతీష్ వేగ.



- పోటీ పరీక్షల ప్రత్యేకం : జాగ్రఫీ
- బ్యాంక్ పీవోస్, క్లర్క్స్: రీజనింగ్
- టెన్త్‌క్లాస్: సోషల్

నేటి విద్యలో..

● ఇంటర్న్‌షిప్ అలర్ట్

ముంబై మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్

మహారాష్ట్రలోని ముంబై మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఎంఆర్‌సీఎల్).. వింటర్-ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో భాగంగా 90 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. విభాగాల వారీ ఖాళీలు- ఫైనాన్స్-5 ; హ్యూమన్ రీసోర్స్-5 ; ప్రాజెక్ట్స్ (సివిల్ ఇంజనీరింగ్)-50 ; అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ (యూటీపీ)/ పబ్లిక్ రిలేషన్స్ (పీఆర్)/ల్యాండ్ అండ్ ఆర్ అండ్ ఆర్/ ఎన్విరాన్‌మెంట్- 20 ; సిస్టమ్స్ (ఎలక్ట్రికల్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)-10. దరఖాస్తు విధానం: ఈ మెయిల్/ ఆఫ్‌లైన్.

దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: డిసెంబర్ 11, 2017. వెబ్‌సైట్: **www.mmrcl.com**


మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా: సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్, సాక్షి దినపత్రిక, రోడ్ నంబర్-1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. ఈ-మెయిల్ sakshieducation@gmail.com

జాబ్ పాయింట్

ఆర్మీ పబ్లిక్ స్కూల్స్ — 1000 ఖాళీలు

దేశవ్యాప్తంగా ఉన్న 137 ఆర్మీ పబ్లిక్ స్కూల్స్ (ఏపీఎస్)లో 1,000 టీచర్ (పీజీటీ/టీజీటీ/పీఆర్‌టీ) పోస్టుల భర్తీకి ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ (ఏడబ్ల్యూఈఎస్) నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **పోస్టుల పేరు:** పీజీటీ, టీజీటీ, పీఆర్‌టీ.
- **అర్హతలు:** పీజీటీ పోస్టులకు సంబంధిత విభాగంలో కనీసం 50 శాతం మార్కులతో పీజీతోపాటు బీఈడీ; టీజీటీ పోస్టులకు కనీసం 50 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్‌తోపాటు బీఈడీ; పీఆర్‌టీ పోస్టులకు కనీసం 50 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్‌తోపాటు బీఈడీ/రెండేళ్ల డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి. అలాగే టీజీటీ/పీఆర్‌టీ పోస్టులకు సీటెట్/టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** 2018, ఏప్రిల్ 1 నాటికి కనీసం ఐదేళ్ల బోధన అనుభవం ఉన్నవారికి 57 ఏళ్లు, మిగిలిన అభ్యర్థులకు 40 ఏళ్లు మించకూడదు. ఢిల్లీ స్కూల్స్‌లోని పీజీటీ పోస్టులకు 36 ఏళ్లు, పీఆర్‌టీ/టీజీటీ పోస్టులకు 29 ఏళ్ల లోపు ఉండాలి.
- **ఎంపిక:** మూడు దశల్లో జరుగుతుంది. మొదటి దశ (స్టేజ్-1)లో స్క్రీనింగ్ ఎగ్జామ్ ఉంటుంది. దీన్ని ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. రెండో దశ (స్టేజ్-2)లో ఇంటర్వ్యూ ఉంటుంది. మూడో దశ (స్టేజ్-3)లో అభ్యర్థుల బోధన నైపుణ్యాలు, కంప్యూటర్ పరిజ్ఞానం(ఎవాల్యుయేషన్ ఆఫ్ టీచింగ్ స్కిల్స్ అండ్ కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ) పరీక్షిస్తారు.
- **స్క్రీనింగ్ ఎగ్జామ్ విధానం:** దీన్ని ఆన్‌లైన్లో నిర్వహిస్తారు. ఇందులో ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. ప్రశ్నపత్రంలో పార్ట్-ఎ కింద జనరల్ అవేర్‌నెస్, మెంటల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్, ఎడ్యుకేషనల్ కాన్సెప్ట్స్ అండ్ మెథడాలజీ నుంచి ప్రశ్నలు ఇస్తారు. పార్ట్-బి (పీజీటీ/టీజీటీ పోస్టులకు మాత్రమే)లో సంబంధిత సబ్జెక్టు నుంచి ప్రశ్నలు ఇస్తారు. పీజీటీ, టీజీటీ పోస్టులకు పార్ట్-ఎ 90 మార్కులకు, పార్ట్-బి 90 మార్కులకు మొత్తం 180 మార్కులకు పరీక్ష ఉంటుంది. పరీక్ష వ్యవధి 3 గంటలు. పీఆర్‌టీ పోస్టులకు పార్ట్-ఎ 90 మార్కులకు ఉంటుంది. పరీక్ష వ్యవధి ఒక గంట 30 నిమిషాలు.
- **పరీక్ష రుసుం:** రూ.500.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబర్ 21, 2017.
- **వెబ్‌సైట్: www.awesindia.com, www.aps-csb.in**



సెంట్రల్ వాటర్ కమిషన్ — 57 ఖాళీలు

కేంద్ర జలవనరుల శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ)- గాంధీనగర్ శాఖ .. గ్రూప్ 'సి' కేటగిరీలోని 57 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన విడుదల చేసింది.

- **పోస్టు పేరు:** స్కిల్డ్ వర్క్ అసిస్టెంట్ (ఎస్‌డబ్ల్యూఏ).
- **మొత్తం ఖాళీలు:** 57 (అన్‌రిజర్వుడ్-18+ ఓబీసీ-23+ఎస్సీ-9+ఎస్టీ-7).
- **వేతనశ్రేణి:** రూ.5,200-రూ.20,200+ జీపీ-రూ.1,800.
- **అర్హతలు:** పదోతరగతి/ఐటీఐ/తత్సమాన విద్యలో ఉత్తీర్ణత.
- **వయసు:** 18-30 ఏళ్ల లోపు ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ అభ్యర్థులకు నిబంధనల మేర వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** అకడమిక్ (పదోతరగతి/ఐటీఐ/తత్సమాన విద్య) మార్కుల ఆధారంగా మెరిట్ జాబితా తయారుచేసి ఫిజికల్ టెస్ట్ (దివ్యాంగ అభ్యర్థులకు మినహా) నిర్వహిస్తారు. ఫిజికల్ టెస్ట్‌ను అర్హత పరీక్షగా పరిగణిస్తారు. తుది ఎంపికకు అకడమిక్ మార్కుల మెరిట్‌నే పరిగణనలోకి తీసుకుంటారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్‌కాపీ ప్రింటవుట్‌కు సంబంధిత ధ్రువపత్రాల నకళ్లు, ఫొటోలు జతచేసి కవరులో ఉంచి 'సూపరింటెండింగ్ ఇంజనీర్, హైడ్రోలాజికల్ అబ్జర్వేషన్ సర్కిల్, సెంట్రల్ వాటర్ కమిషన్, సెకండ్ ఫ్లోర్, నర్మద తపి భవన్, సెక్టార్-10ఏ, గాంధీనగర్-382010' చిరునామాకు గడువులోగా చేరేలా పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబర్ 29, 2017.
- **దరఖాస్తు హార్డ్‌కాపీ చేరడానికి చివరి తేదీ:** జనవరి 8, 2018.
- **వెబ్‌సైట్: www.cwc.gov.in**

పీడీఐఎల్ — 48 ఖాళీలు

నోయిడాలోని ప్రాజెక్ట్స్ అండ్ డెవలప్‌మెంట్ ఇండియా (పీడీఐఎల్) ప్రధాన కార్యాలయం.. 48 ట్రేడ్ అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. పీడీఐఎల్.. మినీరత్న కేటగిరీ-1కు చెందిన పబ్లిక్ సెక్టార్ యూనిట్ (పీఎస్‌యూ).

- **పోస్టు పేరు:** అప్రెంటీస్.
- **శిక్షణ వ్యవధి:** ఏడాది.
- **ట్రేడ్ విభాగాల వారీ ఖాళీలు:** ప్లంబర్-1; ఎలక్ట్రీషియన్-3; మెకానిక్ (రిఫ్రిజిరేషన్ అండ్ ఏసీ)-1; డ్రాట్స్‌మ్యాన్-16 (సివిల్-9+ మెకానికల్-7); బాయిలర్ అటెండెంట్-1; లేబొరేటరీ అసిస్టెంట్ (కెమికల్ ప్లాంట్)-2; కెమికల్ లేబొరేటరీ అసిస్టెంట్-2; కంప్యూటర్ అండ్ పెరిఫెరల్స్ హార్డ్‌వేర్ రిపెయిర్ అండ్ మెయింటెనెన్స్ మెకానిక్-1; కంప్యూటర్ నెట్‌వర్కింగ్ టెక్నీషియన్-1; మెకానిక్ (ఇండస్ట్రియల్ ఆటోమేషన్)- 3 (మెకానికల్ మెయింటెనెన్స్-1+ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్-2); హాస్ కీపర్-5 (ఇన్‌స్టిట్యూషన్-3+కార్పొరేట్-2); సెక్రటేరియల్ అసిస్టెంట్-5; స్టెనోగ్రాఫర్ (ఇంగ్లిష్)-5; లైబ్రరీ అసిస్టెంట్-1; అడ్వాన్స్‌డ్ అటెండెంట్ ఆపరేటర్ (ప్రాసెస్)-1.
- **అర్హతలు:** లైబ్రరీ అసిస్టెంట్‌కు గ్రాడ్యుయేషన్/బీకామ్/బీఎస్సీ; స్టెనోగ్రాఫర్ (ఇంగ్లిష్), సెక్రటేరియల్ అసిస్టెంట్‌కు ఇంటర్మీడియెట్/ఐటీఐ; హాస్‌కీపర్‌కు పదోతరగతి; లేబొరేటరీ అసిస్టెంట్ (కెమికల్ ప్లాంట్), కెమికల్ లేబొరేటరీ అసిస్టెంట్‌కు ఐటీఐ/ బీఎస్సీ; మిగిలిన పోస్టులకు సంబంధిత ట్రేడ్ విభాగంలో ఐటీఐ.
- **వయసు:** 2017, నవంబర్ 30 నాటికి కనీసం 18 ఏళ్ల ఉండాలి.
- **ఎంపిక:** మార్కుల మెరిట్ ఆధారంగా.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబర్ 15, 2017.
- **వెబ్‌సైట్: www.pdilin.com**

ఎయిమ్స్ భువనేశ్వర్ — 193 ఖాళీలు

భువనేశ్వర్‌లోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఏఐఐఎంఎస్: ఎయిమ్స్).. 193 సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు పేరు:** సీనియర్ రెసిడెంట్.
- **వ్యవధి:** మూడేళ్లు.
- **వేతనశ్రేణి:** రూ.15,600-రూ.39,100+గ్రేడ్ పే-రూ.6,600+ఇతర అలవెన్సులు.
- **విభాగాల వారీ ఖాళీలు:** అనస్థీషియాలజీ-15 (ఇందులో 4 క్రిటికల్ కేర్); బర్న్స్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ-8; కార్డియాలజీ-6; ఎండోక్రినాలజీ-7; గ్యాస్ట్రోఎంట్రాలజీ-6; జనరల్ మెడిసిన్-19; జనరల్ సర్జరీ-18; మెడికల్ ఆంకాలజీ/హెమటాలజీ-14; నియోనటాలజీ/పీడియాట్రిక్స్-9; న్యూరాలజీ-7; న్యూరోసర్జరీ-10; న్యూక్లియర్ మెడిసిన్-6; ఓబీజీ-1; ఆప్తాల్మాలజీ-1; ఆర్థోపెడిక్స్-6; పీడియాట్రిక్ సర్జరీ-12; పీఎంఆర్-3; పల్మనరీ మెడిసిన్-1; రేడియోడయాగ్నసిస్-10; సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ-5; సర్జికల్ ఆంకాలజీ-12; ట్రాన్స్‌ప్లాంట్ మెడిసిన్-2; యురాలజీ-7; బయోకెమిస్ట్రీ-3; మైక్రోబయాలజీ-3; పాథాలజీ అండ్ ల్యాబ్‌మెడిసిన్-2.
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ డిగ్రీ (ఎండీ/ఎంఎస్/ డీఎం/ ఎంసీహెచ్). ఈ కోర్సులను 2018, జనవరిలో పూర్తిచేయబోయే అభ్యర్థులూ అర్హులే.
- **వయసు:** డీఎం/ఎంసీహెచ్ అభ్యర్థులకు 35 ఏళ్లు; మిగిలిన కోర్సుల అభ్యర్థులకు 33 ఏళ్ల మించకూడదు. రిజర్వేషన్ కేటగిరీల అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** రాతపరీక్ష (అభ్యర్థుల సంఖ్యను బట్టి), ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు రుసుం:** జనరల్/ ఓబీసీ-రూ.1,000; ఎస్సీ/ ఎస్టీ- రూ.500. దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **దరఖాస్తుల ప్రారంభం:** డిసెంబర్ 8, 2017.
- **చివరి తేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో నోటిఫికేషన్ వెలువడిన 30 రోజుల వరకు.
- **వెబ్‌సైట్: www.aiimsbhubaneswar.edu.in**

ఎన్‌టీపీసీ — 69 ఖాళీలు

రాయ్‌పూర్‌లోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ) లిమిటెడ్.. 69 ట్రైనీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు పేరు-ఖాళీలు:** ఐటీఐ (ఫిట్టర్) ట్రైనీ-30; ఐటీఐ (ఎలక్ట్రికల్) ట్రైనీ-16; ఐటీఐ (ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్) ట్రైనీ-12; అసిస్టెంట్ (మెటీరియల్/స్టోర్ కీపర్) ట్రైనీ-5; ల్యాబ్ అసిస్టెంట్(కెమిస్ట్రీ) ట్రైనీ-6.
- **శిక్షణ వ్యవధి:** ఏడాది.
- **స్టైపెండ్:** రూ.11,500.
- **అర్హతలు:** ఐటీఐ(ఫిట్టర్/ ఎలక్ట్రికల్/ ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్) పోస్టులకు పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ(ఎన్‌సీవీటీ/ఎస్‌సీవీటీ); అసిస్టెంట్(మెటీరియల్/ స్టోర్ కీపర్) పోస్టులకు.. ఎన్‌సీటీవీటీ(స్టోర్‌కీపింగ్)+ టైపింగ్(ఇంగ్లిష్‌లో నిమిషానికి 30 పదాలు)/ నిమిషానికి 150 కీస్ట్రోక్స్ (లేదా) పదోతరగతి+ ఐటీఐ(ఫిట్టర్/ ఎలక్ట్రీషియన్/ఎలక్ట్రానిక్స్/ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్)తోపాటు టైపింగ్ (నిమిషానికి 30 ఇంగ్లిష్ పదాలు)/నిమిషానికి 150 కీస్ట్రోక్స్; ల్యాబ్ అసిస్టెంట్(కెమిస్ట్రీ) పోస్టులకు.. బీఎస్సీ(కెమిస్ట్రీ)/గ్రాడ్యుయేషన్(ఇండస్ట్రియల్/అప్లైడ్ కెమిస్ట్రీ).
- **ఎంపిక:** రాతపరీక్ష, స్కిల్ టెస్ట్.
- **రాతపరీక్ష విధానం:** దీన్ని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. ప్రశ్నపత్రం హిందీ, ఇంగ్లిష్‌ల్లో మాత్రమే ఉంటుంది. పరీక్ష రెండు విభాగాలు (పార్ట్-1, పార్ట్-2)గా ఉంటుంది. పార్ట్-1లో నాలెడ్జ్ టెస్ట్ కింద 70 ప్రశ్నలు ఉంటాయి. పార్ట్-2లో ఆప్టిట్యూడ్ టెస్ట్ కింద 50 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. ప్రతి తప్పు సమాధానానికి 1/4వ వంతు మార్కు కోత ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:** డిసెంబర్ 31, 2017.
- **వెబ్‌సైట్: www.ntpccareers.net , www.ntpc.co.in**

నేవీలో చెఫ్, స్టీవార్డ్, హైజీనిస్ట్ — పోస్టులు

ఇండియన్ నేవీలో ఎంఆర్-2018 బ్యాచ్ ద్వారా చెఫ్, స్టీవార్డ్, హైజీనిస్ట్ పోస్టుల్లో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన వెలువడింది.

- **పోస్టులు:** చెఫ్, స్టీవార్డ్, హైజీనిస్ట్.
- **కోర్సు:** ఎంఆర్-2018.
- **వేతనం:** శిక్షణలో స్టైపెండ్ రూ.14,600, ఉద్యోగంలో నియమితులయ్యాక రూ.21,700-రూ.69,100.
- **అర్హతలు:** పదోతరగతి లేదా తత్సమాన విద్య.
- **వయసు:** 1997, అక్టోబర్ 1-30 సెప్టెంబర్ 2001 మధ్య జన్మించి ఉండాలి.
- **ఎంపిక:** రాతపరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ (పీఎఫ్‌టీ), మెడికల్ ఎగ్జామినేషన్.
- **రాతపరీక్ష విధానం:** దీన్ని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో రెండు విభాగాలు జనరల్ నాలెడ్జ్, సైన్స్ అండ్ మ్యాథమెటిక్స్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష వ్యవధి 30 నిమిషాలు. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీల్లో మాత్రమే ఉంటుంది.
- **దేహ దారుఢ్య పరీక్ష (ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్ష):** ఇందులో 1.6 కి.మీ. పరుగు పందెంను 7 నిమిషాల్లో పూర్తిచేయాలి. అలాగే నిర్దేశిత సమయానికి 20 స్క్వాట్స్ (ఉఠక్ బైఠక్), 10 పుషప్స్ తీయగలగాలి.
- **శారీరక ప్రమాణాలు:** ఎత్తు-కనీసం 157 సెం.మీ. ఉండాలి. ఎత్తుకు తగిన బరువు, ఛాతీ ఉండాలి. గాలి పీల్చినపుడు ఛాతీ కనీసం 5 సెం.మీ. వ్యాకోచించగలగాలి. అలాగే నేవీ నిబంధనల మేరకు తగిన శారీరక, మానసిక ఆరోగ్యం, దృష్టి సామర్థ్యం తప్పనిసరి. టాటూ (పచ్చబొట్లు) ఉండకూడదు.
- **శిక్షణ:** ఎంపికైన అభ్యర్థులకు 2018 అక్టోబర్‌లో ఐఎన్ఎస్ చిల్కాలో 15 వారాల శిక్షణ ప్రారంభమవుతుంది. అనంతరం వేర్వేరు నేవల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల్లో సంబంధిత విభాగంలో మలి దశ శిక్షణ ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబర్ 17, 2017.
- **వెబ్‌సైట్:** www.indiannavy.nic.in, www.joinindiannavy.gov.in

రాయలసీమ యూనివర్సిటీలో — 39 పోస్టులు

కర్నూలులోని రాయలసీమ విశ్వవిద్యాలయం 39 బోధన ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు పేరు:** అసిస్టెంట్ ప్రొఫెసర్.
- **బోధన విభాగాల వారీ ఖాళీలు:** బిజినెస్ మేనేజ్‌మెంట్-4; ఎకనమిక్స్-1; ఎడ్యుకేషన్-4; ఇంగ్లిష్-4; తెలుగు-2; బోటనీ-4; కెమిస్ట్రీ-3; కంప్యూటర్ సైన్స్-4; మ్యాథమెటిక్స్-4; ఓఆర్ అండ్ ఎస్‌క్యూసీ-2; ఫిజిక్స్-3; జువాలజీ-4.
- **అర్హతలు:** సంబంధిత విభాగాలను అనుసరించి కనీసం 55శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ/తత్సమాన విద్యతోపాటు నెట్/స్లెట్/సెట్ ఉత్తీర్ణత. పీహెచ్‌డీ అభ్యర్థులకు నిబంధనల మేర నెట్/స్లెట్/సెట్ నుంచి మినహాయింపు ఉంటుంది. అలాగే ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ(ఎన్‌సీఎల్)/దివ్యాంగ అభ్యర్థులకు మార్కుల శాతంలో 5శాతం సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ.
- **ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్:** దీన్ని రెండు పేపర్లుగా 300 మార్కులకు నిర్వహిస్తారు. పేపర్-1లో టీచింగ్ అండ్ రీసెర్చ్ ఆప్టిట్యూడ్ నుంచి 120 ప్రశ్నలు; పేపర్-2లో సంబంధిత బోధన విభాగం నుంచి 180 ప్రశ్నలు ఇస్తారు. ఆబ్జెక్టివ్ విధానంలో ప్రశ్నలు ఉంటాయి. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు చొప్పున మొత్తం గరిష్ట మార్కులు 300. అలాగే ప్రతి తప్పు సమాధానానికి 1/3 వంతు మార్కు కోత విధిస్తారు. పేపర్-1 పరీక్ష వ్యవధి 2 గంటలు. పేపర్-2 పరీక్ష వ్యవధి 3 గంటలు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్‌కాపీని ప్రింటవుట్ తీసుకొని దానికి రిజిస్ట్రేషన్ ఫీజు రసీట్‌ను జతచేసి కవరులో ఉంచి 'ది రిజిస్ట్రార్, రాయలసీమ యూనివర్సిటీ, కర్నూలు-518007, ఆంధ్రప్రదేశ్' చిరునామాకు గడువులోగా చేరేలా పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబర్ 26, 2017.
- **దరఖాస్తు హార్డ్‌కాపీలు చేరడానికి చివరి తేదీ:** డిసెంబర్ 28, 2017.
- **వెబ్‌సైట్:** www.ruk.ac.in

ఇస్రో-లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ — 17 ఖాళీలు

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఐఎస్ఆర్ఓ: ఇస్రో)కు అనుబంధంగా తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్ (ఎల్‌పీఎస్‌సీ).. 17 ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు పేరు-ఖాళీలు:** టెక్నికల్ అసిస్టెంట్-7 (మెకానికల్-4+ ఫొటోగ్రఫీ-1+ఎలక్ట్రికల్-2); హిందీ టైపిస్ట్-1; టెక్నీషియన్ 'బి'-7 (ఫిట్టర్-5+ఎలక్ట్రానిక్ మెకానిక్-2); ఫైర్‌మ్యాన్ 'ఎ'-1; కేటరింగ్ అటెండెంట్ 'ఎ'-1.
- **వేతనశ్రేణి:** టెక్నికల్ అసిస్టెంట్-రూ.44,900-రూ.1,42,400; హిందీ టైపిస్ట్-రూ.25,500-రూ.81,100; టెక్నీషియన్ 'బి'-రూ.21,700-రూ.69,100; ఫైర్‌మ్యాన్ 'ఎ'-రూ.19,900-రూ.63,200; కేటరింగ్ అటెండెంట్ 'ఎ'-రూ.18,000-రూ.56,900.
- **అర్హతలు:** టెక్నికల్ అసిస్టెంట్‌కు.. డిప్లొమా (మెకానికల్/ఎలక్ట్రికల్/ఫొటోగ్రఫీ/సినిమాటోగ్రఫీ/తత్సమానం); హిందీ టైపిస్ట్‌కు.. గ్రాడ్యుయేషన్ (ఆర్ట్స్/సైన్స్/కామర్స్/మేనేజ్‌మెంట్/కంప్యూటర్ అప్లికేషన్స్) ఉత్తీర్ణత. అలాగే పదోతరగతి/డిగ్రీ హిందీ మాధ్యమంలో చదివి ఉండాలి. లేదా వీటిలో హిందీ ఒక సబ్జెక్టుగా ఉండాలి. వీటితోపాటు కంప్యూటర్‌పై నిమిషానికి 25 హిందీ పదాలు టైప్ చేయగలగాలి; టెక్నీషియన్ 'బి'కి.. పదోతరగతితోపాటు ఐటీఐ (ఫిట్టర్/ఎలక్ట్రానిక్ మెకానిక్); ఫైర్‌మ్యాన్ 'ఎ'కు.. పదోతరగతితోపాటు నిర్దేశిత శారీరక ప్రమాణాలు ఉండాలి; కేటరింగ్ అటెండెంట్‌కు.. పదోతరగతి ఉత్తీర్ణత.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబర్ 18, 2017.
- **వెబ్‌సైట్: www.lpsc.gov.in**

ఈసీఐఎల్ — 66 ఖాళీలు

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్).. 66 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు పేరు:** గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ ట్రైనీ (జీఈటీ). **వేతనం:** ఏడాది శిక్షణలో స్టైపెండ్ నెలకు రూ.38,430; ఉద్యోగంలో చేరాక రూ.47,780. **మొత్తం ఖాళీలు:** 66 (అన్‌రిజర్వుడ్-33+ఓబీసీ-18+ ఎస్సీ-10+ఎస్టీ-5). **విభాగాల వారీ ఖాళీలు:** ఈసీఈ-25; ఈఈఈ-12; ఈ అండ్ ఐ-3; సీఎస్ఈ-10; సివిల్-6; మెకానికల్-7; కెమికల్-3. **అర్హతలు:** కనీసం 65 శాతం మార్కుల (ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 55 శాతం)తో సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ. **వయసు:** 2017, నవంబర్ 30 నాటికి 25 ఏళ్ల మించకూడదు. రిజర్వేషన్ కేటగిరీలకు సడలింపు ఉంటుంది. **ఎంపిక:** కంప్యూటర్ బేస్డ్ రిటన్ టెస్ట్ (సీబీటీ), షార్ట్ లిస్టింగ్, ఇంటర్వ్యూ. **దరఖాస్తు రుసుం:** రూ.500; ఎస్సీ/ఎస్టీ/ దివ్యాంగ/మాజీ సైనికోద్యోగ కేటగిరీ అభ్యర్థులకు ఫీజు లేదు. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్. **చివరి తేదీ:** డిసెంబర్ 22, 2017. **వెబ్‌సైట్:** www.ecil.co.in

బీసీ నాయకుల సంగతి చూడండి!

పోలీసులకు రాష్ట్ర సర్కార్ ఆదేశం

సాక్షి, అమరావతి: కాపు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎలాంటి గొడవలు చెలరేగకుండా చూడాలని పోలీసులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల బీసీలు ఉద్యమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న బీసీలను గుర్తించి.. వారిని దారికి తేవాలని పోలీసులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి.. బీసీ నాయకులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

నేటి నుంచి 'ఛలోరే.. ఛల్'

మూడు విడతలుగా పవన్ కల్యాణ్ పర్యటన

సాక్షి, అమరావతి: జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ 'ఛలోరే.. ఛలోరే.. ఛల్...' పేరుతో బుధవారం నుంచి రాష్ట్ర పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మూడు విడతలుగా పర్యటించాలని నిర్ణయించుకున్నట్లు పవన్‌కల్యాణ్ మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ పర్యటన వివరాలను జనసేన పార్టీ మరో ప్రకటనలో మీడియాకు విడుదల చేసింది. పవన్ కల్యాణ్ బుధవారం ఉదయం విశాఖపట్నం చేరుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐ) ఉద్యోగి వెంకటేష్ తల్లిదండ్రులను పరామర్శిస్తారు. ఈనెల 7వ తేదీన పవన్ రాజమండ్రి చేరుకొని అక్కడ నుంచి పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వెళతారు. అనంతరం విజయవాడ చేరుకుంటారు. 8వ తేదీన విజయవాడలో ఫాతిమా మెడికల్ కాలేజీ విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశమవుతారు. కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు అధ్యాపకులతో సమావేశమవుతారు. అనంతరం అక్కడ నుంచి ఒంగోలు వెళ్లి కృష్ణా పడవ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శిస్తారు. తర్వాత హైదరాబాద్‌కు బయలుదేరి వెళతారు.



ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన రాహుల్ గాంధీతో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్ కుమార్ షిండే, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, జ్యోతిరాదిత్య సింధియా, ఆనంద్ శర్మ, అస్కార్ ఫెర్నాండెజ్, సుబ్బరామిరెడ్డి

మందుపాతర పేల్చిన మావోయిస్టులు

పెదబయలు: పీఎల్‌జీఏ వారోత్సవాల నేపథ్యంలో విశాఖ మన్యంలో మంగళవారం మావోయిస్టులు అలజడి సృష్టించారు. పోలీసులే లక్ష్యంగా అటవీ ప్రాంతంలో మందుపాతరలు అమర్చి మంగళవారం ఉదయం పేల్చారు. విశాఖ ఏజెన్సీ పెదబయలు మండలం ఇంజరి పంచాయతీ ననుబరి-కోండ్రు గ్రామాల మధ్యలో మందు పాతర పేల్చారు. మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో ఒక మందు పాతర పేలడంతో గ్రేహౌండ్స్, ప్రత్యేక పార్టీ పోలీసులు నాలుగు రౌండ్ల కాల్పులు జరిపినట్లు సమాచారం. అయితే దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో మావోయిస్టులు తప్పించుకున్నట్లు తెలిసింది.

కాలువలో పడి విద్యార్థి మృతి

మధ్యాహ్న భోజన సమయంలో ఆడుకుంటుండగా ఘటన

వేటపాలెం: మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఓ విద్యార్థి ఆడుకుంటూ ప్రమాదవశాత్తూ పంట కాలువలో పడి మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం ప్రకాశం జిల్లా వేటపాలెం మండలంలో జరిగింది. కొత్తపేటకు చెందిన డి.సాంబశివరావు, పవిత్రల కుమారుడు పవన్ తేజ(5) సెయింట్‌పాల్ లూథరన్ స్కూల్లో యూకేజీ చదువుతున్నారు. మంగళవారం మధ్యాహ్న భోజన సమయంలో స్కూలు వెనుక గేటు తీసి ఉండటంతో పవన్‌తేజ తోటి విద్యార్థులతో కలసి బయటికి వచ్చాడు. వారితో ఆడుకుంటూ.. ప్రమాదవశాత్తూ కాలుజారి పక్కనే ఉన్న పంట కాలువలో పడ్డాడు. తోటి విద్యార్థులు ఈ విషయాన్ని వెంటనే ఉపాధ్యాయులకు చెప్పగా.. వారు ఘటనాస్థలికి వచ్చి విద్యార్థిని బయటకు తీశారు. అనంతరం ఆస్పత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే పవన్ తేజ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ భక్తవత్సలరెడ్డి తెలిపారు.

కృష్ణా కెనాల్ జంక్షన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్

తాడేపల్లి రూరల్ (మంగళగిరి): గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం, కృష్ణా కెనాల్ జంక్షన్ పరిధిలో మంగళవారం ఒక గూడ్సు రైలు పట్టాలు తప్పడంతో ఓ బోగీ పక్కకు ఒరిగింది. లోకోపైలట్ అప్రమత్తంగా వ్యవహరించి రైలును నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. కేరళ నుంచి యూరియా లోడ్‌తో తాడేపల్లికి వచ్చిన గూడ్సు ట్రైన్ రైల్వే గేటు వద్ద నుంచి గోడౌన్‌కి రివర్స్‌లో వెళుతూ ఉండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విజయవాడ నుంచి వచ్చిన యాక్సిడెంట్ రెస్క్యూ టీమ్ 2 గంటల వ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకుని 6 నిమిషాల వ్యవధిలో రైలును పట్టాల పైకి ఎక్కించారు. ఒక ట్రాక్ నుంచి మరో ట్రాక్ మీదకు వెళ్లేందుకు అమర్చిన జాయింట్లు సరిగ్గా లేకపోవడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు.

గిరిజన విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

గిరిజన సంక్షేమ శాఖ అధికారుల సమీక్షలో సిసోడియా

సాక్షి, అమరావతి: గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థుల వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించడం, గూడేలకు రవాణాను మెరుగుపర్చడం ద్వారా విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా అన్నారు. మంగళవారం విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రోడ్లులేని గిరిజన గూడేలకు గ్రావెల్ రోడ్లును వెంటనే పూర్తిచేయాలన్నారు.

ఇంటర్‌లో ఇక గ్రేడింగ్

- మార్కుల విధానానికి స్వస్తి.. గ్రేడింగ్ విధానానికి శ్రీకారం
- 2018 మార్చి ఫస్టియర్ పరీక్షల నుంచి వర్తింపు
- పరీక్ష ఫలితాలు గ్రేడ్‌లు, గ్రేడ్ పాయింట్లలోనే ప్రకటన
- ఉత్తర్వులు జారీ చేసిన ఇంటర్ బోర్డు

సాక్షి, అమరావతి: ఇంటర్మీడియెట్‌లో ఇప్పటివరకు అమలులో ఉన్న మార్కుల విధానానికి స్వస్తి పలికి గ్రేడింగ్ విధానానికి ఇంటర్ బోర్డు శ్రీకారం చుడుతోంది. 2017-18 విద్యాసంవత్సరంలో ఫస్టియర్(2018 మార్చిలో జరిగే) పరీక్షల నుంచే ఈ విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీనిని అనుసరించి.. పరీక్ష ఫలితాలను గ్రేడ్‌లు, గ్రేడ్ పాయింట్లలోనే ప్రకటిస్తారు. మార్కులను ప్రకటించరు. ఆయా పేపర్లలో గరిష్ట మార్కులు 100 కన్నా తక్కువగా ఉంటే గ్రేడ్ పాయింట్ల కేటాయింపులో వాటిని 100కు పెంచి గణింపు చేస్తారు. ఈ మేరకు ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి బి.ఉదయలక్ష్మి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయం తెలిసిందే. గత మూడేళ్లలో నారాయణ, శ్రీచైతన్య తదితర కాలేజీల్లో 70 మంది వరకు విద్యార్థులు చదువుల ఒత్తిడి భరించలేక, కాలేజీ యాజమాన్యాల వేధింపులు తట్టుకోలేక బలవన్మరణం చెందారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు భారీ ఎత్తున ఆందోళనలు సాగించాయి. అయితే ఆయా కళాశాలపై చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం కేవలం సమీక్షతో సరిపెట్టింది. విద్యార్థుల మరణాలకు చదువుల ఒత్తిడే కారణమని, ర్యాంకులకోసం యాజమాన్యాలు, తల్లిదండ్రులు పరుగులు పెట్టిస్తున్నందున వాటిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తేల్చి ప్రస్తుత విధానంలో మార్పులు తేవాలంటూ ఇంటర్మీడియెట్ బోర్డుకు సూచించింది. ఇప్పటివరకు అమలవుతున్న మార్కుల విధానం స్థానే గ్రేడింగ్ పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియెట్ బోర్డు గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ఏయే మార్కులకు ఏయే గ్రేడులు వస్తాయో వివరించింది.

ఇదిలా ఉండగా ఒక్క అటెంప్ట్‌లో పరీక్ష రాసే అభ్యర్థులు ప్రతి పేపర్లో కనిష్టంగా 30 శాతం మార్కులు తెచ్చుకోవడంతో పాటు మొత్తం పేపర్లకు సంబంధించి సరాసరిన 35 శాతం సాధిస్తే పాసయినట్లుగానే పరిగణిస్తారు. వారి మార్కులు 30-34 మధ్య ఉంటే వారిని డీ2 గ్రేడ్‌గా పరిగణించి 3.0 పాయింట్లు కేటాయిస్తారు. 00-29 మార్కులు వచ్చిన వారిని ఎఫ్ గ్రేడులో ఉంచి ఫెయిల్ అయినట్లుగా ప్రకటిస్తారు.

దివ్యాంగులకు మినహాయింపు

ఈ గ్రేడింగ్ విధానంలో దివ్యాంగులైన అంధ, మూగ, చెవిటి వారికి మినహాయింపులిచ్చారు. వీరు ప్రతి పేపర్‌లో కనిష్టంగా 25 మార్కులు తెచ్చుకుంటే పాస్ కింద పరిగణిస్తారు. వీరు 25-34 మార్కులు సాధిస్తే 'ఇ' గ్రేడ్‌గా పరిగణించి 2.5 గ్రేడ్ పాయింట్లు కేటాయిస్తారు. 00-24 మార్కులు సాధించే వారిని ఎఫ్ గ్రేడ్‌లో చేర్చి ఫెయిల్ కింద ప్రకటిస్తారు.

మున్సిపల్ స్కూళ్లలో తెలుగు మాధ్యమం కొనసాగింపు

రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంతో సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని కొనసాగించేందుకు వీలుగా మున్సిపల్‌శాఖ కార్యదర్శి కరికాలవలవన్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. మున్సిపల్ స్కూళ్లలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం మాత్రమే బోధించాలని గతంలో మున్సిపల్‌శాఖ జీవో 14 జారీ చేసింది. ఇటీవలి శాసనమండలి సమావేశాల్లోనూ దీనిపై సభ్యులు నిలదీశారు. దీంతో ప్రభుత్వం తాజాగా తెలుగు మాధ్యమాన్ని కూడా కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేయించింది.

మార్కుల రేంజ్	గ్రేడ్	గ్రేడ్ పాయింట్లు
91-100	ఏ1	10.0
81-90	ఏ2	9.0
71-80	బీ1	8.0
61-70	బీ2	7.0
51-60	సీ1	6.0
41-50	సీ2	5.0
35-40	డీ1	4.0
00-34	ఫెయిల్	ఫెయిల్

రాధాకృష్ణపై నాన్ బెయిలబుల్ వారెంట్!

కోర్టు ఎదుట హాజరుకాని ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ

- అనారోగ్య కారణాలను సాకుగా చూపుతూ పిటిషన్
- రాధాకృష్ణ పిటిషన్‌ను తోసిపుచ్చిన నాంపల్లి కోర్టు
- ఆయన చర్యను తీవ్రంగా పరిగణిస్తూ నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ
- రాధాకృష్ణ న్యాయవాదుల వాదనను తిరస్కరించిన న్యాయస్థానం
- పబ్లిషర్, ఎడిటర్, నలుగురు ఉద్యోగులు హాజరు



సాక్షి, హైదరాబాద్: మంగళగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పరువు నష్టం కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చే విషయంలో హైకోర్టు సానుకూల ఉత్తర్వులు జారీ చేయనప్పటికీ ఆంధ్రజ్యోతి దిన పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ మంగళవారం నాంపల్లి కోర్టు ఎదుట హాజరుకాలేదు. దీంతో రాధాకృష్ణ చర్యలను తీవ్రంగా పరిగణించిన 17వ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ఆయనకు నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) జారీ చేసింది. అనారోగ్యం వల్ల కోర్టుకు రాలేకపోయారంటూ ఆయన తరపు న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. అంతేకాక ఇది చాలా చిన్న కేసంటూ రాధాకృష్ణ తరపు న్యాయవాదుల వాదనను సైతం కోర్టు తిరస్కరించింది. వ్యక్తిగత హాజరు విషయంలో హైకోర్టు ఎటువంటి స్టే ఉత్తర్వులు ఇవ్వనప్పుడు తామిచ్చిన ఆదేశాలు అమల్లో ఉంటాయని, వాటిని గౌరవించకపోవడం ఎంత మాత్రం సరికాదంటూ వారెంట్ జారీ చేసింది. అయితే పబ్లిషర్, ఎడిటర్‌తో పాటు ఇతర ఉద్యోగులు కోర్టు ఎదుట హాజరయ్యారు. వారి హాజరును నమోదు చేసుకున్న కోర్టు.. ఒక్కొక్కరు రూ.5 వేల పూచీకత్తులు సమర్పించాలని వారిని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, కరువు అంశాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలిస్తే, అసత్యాలతో ఆంధ్రజ్యోతి తప్పుడు కథనం ప్రచురించి, ఆయన పరువుప్రతిష్టలను దెబ్బతీశారని, ఇందుకుగానూ రాధాకృష్ణతో పాటు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే ఆళ్ల నాంపల్లి కోర్టులో పరువు నష్టం కేసు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును విచారిస్తున్న నాంపల్లి కోర్టు ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ, పబ్లిషర్, ఎడిటర్, మరో నలుగురు ఉద్యోగులు స్వయంగా కోర్టు ముందు హాజరై తీరాలంటూ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలపై రాధాకృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే హైకోర్టు వీరి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చే విషయంలో ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదు. దీంతో మంగళవారం నాంపల్లి కోర్టులో విచారణకు రాధాకృష్ణ సహా మిగిలిన వారందరూ తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది.

రాధాకృష్ణ హాజరు కావాల్సిందే..

రాధాకృష్ణ తప్పనిసరిగా కోర్టు ఎదుట హాజరు కావాల్సిందేనని తేల్చిచెబుతూ ఎన్‌బీడబ్ల్యూ జారీ ఉత్తర్వులకు న్యాయమూర్తి సిద్ధమయ్యారు. ఈ సమయంలో మళ్లీ రాధాకృష్ణ న్యాయవాది కల్పించుకుని ఇది చాలా చిన్న కేసని, ఎండీకి సంబంధం లేదంటూ పదేపదే చెప్పారు. ఒక్క నిమిషం ఆగాలని చెప్పిన న్యాయమూర్తి, ఎన్‌బీడబ్ల్యూ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను ఈ నెల 26కి వాయిదా వేశారు. విచారణకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. కాగా, రాధాకృష్ణ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఈ నెల 11న విచారణ జరపనుంది.

డాక్టర్ సర్టిఫికెట్ ఎక్కడ..?

కేసు విచారణకు రాగానే.. రాధాకృష్ణకు అనారోగ్యంగా ఉన్నందున కోర్టుకు హాజరుకాలేకపోతున్నారని ఆయన తరపు న్యాయవాది చెప్పారు. ఈ మేరకు ఓ పిటిషన్‌ను న్యాయమూర్తికి అందజేశారు. దాని ని పరిశీలించిన న్యాయమూర్తి, అందులో డాక్టర్ సర్టిఫికెట్ లేకపోవడంపై ప్రశ్నించారు. ఇది చాలా చిన్న కేసని, ఎండీ హోదా లోని వారికి ఈ కేసు వర్తించదని రాధాకృష్ణ తరపు న్యాయవాది చెప్పగానే.. అవన్నీ కేసు విచారణ సమయంలో చెప్పుకోవాలని న్యా యమూర్తి తేల్చి చెప్పారు. గతంలో ఇచ్చిం ది జ్యుడిషియల్ ఉత్తర్వులనే విషయం మీకు కూడా తెలుసుకదా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. దాంతో న్యాయవాది.. హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశామని చెప్పగానే, ఎమ్మెల్యే ఆళ్ల తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కల్పించుకుని.. హైకోర్టులో స్టే ఉత్తర్వులు రాలేదని గుర్తుచేశారు. దీనిపై న్యాయమూర్తి కల్పించుకుని.. హైకోర్టు స్టే ఉత్తర్వులు లేనప్పుడు గతంలో తామిచ్చిన జ్యుడిషియల్ ఉత్తర్వుల మేరకు నేటి విచారణకు హాజరు కావాలి కదా అని ప్రశ్నించారు. ఈ కేసు దాఖలు చేసే అర్హత ఎమ్మెల్యే ఆళ్లకు లేదని రాధాకృష్ణ న్యాయవాది చెప్పగా, ఆ విషయాలన్నీ కేసు విచారణ సమయంలో చెప్పుకోవాలని స్పష్టం చేశారు.

కాపు కార్పొరేషన్ ఎండీగా శివశంకర్‌రావు

సాక్షి, అమరావతి: కాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా బీసీ సంక్షేమ శాఖలో డిప్యుటేషన్‌పై జేడీగా పనిచేస్తున్న కె.శివశంకర్‌రావును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి సంజయ్‌గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.

వికటించిన విధి

- ప్రొక్లెయినర్ తగిలి ఛిద్రమైన కూలీ
- తల నుంచి మొండెం వేరైన వైనం

పెదకూరపాడు: ప్రొక్లెయినర్‌తో మట్టి తవ్వుతుండగా జరిగిన పొరపాటుతో ఓ వ్యక్తి తల మొండెం నుంచి వేరయింది. ఈ ఘటన గుంటూరు జిల్లా పెదకూరపాడు మండలంలోని బుచ్చయ్యపాలెంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని చేపల చెరువు నుంచి నీటిని బయటకు తీసే క్రమంలో మంగళవారం పొక్లెయిన్ సహాయంతో గుంత పెట్టి తూములు వేస్తున్నారు. ఈ పనుల్లో గ్రామస్తుడు కుటుంబరావు (50), మరో ఇద్దరు వలస కూలీలు పనిచేస్తున్నారు. పనులు జరుగుతున్న సమయంలో పొక్లెయిన్‌తో గుంత లోతుగా తీయడంతో పక్కనే పనిచేస్తున్న కుటుంబరావుపై మట్టి పెళ్లలు విరిగిపడ్డాయి. ఇది గమనించని పొక్లెయిన్ డ్రైవర్ మట్టిని తీసేందుకు గాను పొక్లెయిన్‌తో తవ్వాడు. ఈ ఘటనలో కుటుంబరావు తల మొండెం నుంచి ఊడి వచ్చింది. దీంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. పక్కనే ఉన్న ఇద్దరు వలస కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. ఆర్‌అండ్‌బీ అనుమతులు లేకుండా అధికార పార్టీ నేతలు అక్రమంగా గుంతలు తీయడం వల్లే ప్రమాదం చోటు చేసుకుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై ఎలాంటి కేసూ నమోదు కాలేదు.

పోలవరంలో వేల కోట్ల దోపిడీ

- చంద్రబాబు, ఆయన కోటరీ అవినీతిని గుర్తించే కేంద్రం అడ్డం తిరిగింది
- వైఎస్సార్‌సీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి, పక్కన బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: పోలవరం ప్రాజెక్టులో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కోటరీ వేల కోట్లు దోచుకుంటోందని, ఇది గుర్తించే కేంద్ర ప్రభుత్వం అడ్డం తిరిగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా పరిశీలకుడు సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డితో కలసి స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలవరం పూర్తి చేస్తామని కేంద్రం విభజన సమయంలో హామీ ఇచ్చిందని, ఆర్ అండ్ ఆర్‌తో సహా అన్ని ఖర్చులు తామే భరిస్తామని చెప్పిందని తెలిపారు. ఆ మేరకు పనులు కేంద్రానికి అప్పగించి ఉంటే సజావుగా సాగేవని, కానీ బాబు సర్కారు పైరవీలతో ప్రాజెక్టును సొంతం చేసుకుందని విమర్శించారు. అయితే పోలవరం పనుల్లో తీవ్రమైన అవినీతిని గుర్తించిన కేంద్రం ఇప్పుడు అడ్డం తిరిగేసరికి మీరే పనులు చేసుకోమంటూ బాబు ప్లేట్ ఫిరాయించారని సజ్జల ధ్వజమెత్తారు. మూడున్నరేళ్లుగా చంద్రబాబు దుర్మార్గపు, మాఫియా పాలన సాగిస్తున్నారని, జన్మభూమి కమిటీల పేరుతో క్షేత్ర స్థాయిలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సైతం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు నిరుద్యోగ భృతి ఇస్తామంటున్నారని, అదికూడా అధికార పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేసేందుకు జాబితాలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు.

ప్రజా మద్దతుతో ముందుకు..

ప్రతిపక్ష హోదాలో వైఎస్సార్‌సీపీ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని సజ్జల తెలిపారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని, 13 జిల్లాల్లో పార్టీ నేతలు రచ్చబండ, పల్లెనిద్ర పేరుతో ఇదే పనిలో ఉన్నారని తెలిపారు. తమ పార్టీ ఆచరణాత్మక మేనిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్తుందని, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతుందని సజ్జల స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు జంకె వెంకటరెడ్డి, ఆదిమూలపు సురేష్, పార్టీ సమన్వయకర్తలు చెంచు గరటయ్య, యడం బాలాజీ, గొట్టిపాటి భరత్, సామాన్య కిరణ్, ఐవీ రెడ్డి, బుర్రా మధుసూదనయాదవ్, తూమాటి మాధవరావు, వరికూటి అశోక్‌బాబుతో పాటు పలువురు పార్టీ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. అంతకుముందు పార్టీ సమన్వయకర్తలతో రామకృష్ణారెడ్డి సమీక్ష నిర్వహించారు.

డీఈపై కాంట్రాక్టర్ దాడి దారుణం

కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాల వినతి



డీఈ కిష్టప్పపై దాడి చేస్తున్న కాంట్రాక్టర్ నరసింహారెడ్డి (ఇన్‌సెట్‌లో) నరసింహారెడ్డి (ఫైల్)

సాక్షి, అమరావతి: అనంతపురం మున్సిపల్ డీఈ కిష్టప్పపై కాంట్రాక్టర్ నరసింహారెడ్డి దాడి చేయడాన్ని ఉద్యోగ సంఘాలు మంగళవారం తీవ్రంగా ఖండించాయి. గత కొంత కాలంగా రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న దాడులతో ఉద్యోగులు అభద్రతా భావానికి గురవుతున్నారని ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ జేఏసీ ప్రధాన కార్యదర్శి డి.ఈశ్వర్, ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీ జేసీ కో చైర్మను రామాంజనేయులు యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి పరిణామాల కారణంగా ఉద్యోగులు ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించలేరని పేర్కొన్నారు. దాడులకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కాంట్రాక్టర్ దాష్టీకం చేసిందిలా...


అనంతపురం నగరపాలక సంస్థలో సోమవారం కాంట్రాక్టర్ నరసింహారెడ్డి చేసిన దాష్టీకం సర్వత్రా చర్చనీయాంశమైంది. కర్నూలు జిల్లా కోవెలకుంట్ల మండలం అక్కంపల్లికి చెందిన నరసింహారెడ్డి కొన్నేళ్ల క్రితం అనంతపురం నగరపాలక సంస్థకు స్వీపింగ్ మిషన్ పంపిణీ చేశారు. ఈ బిల్లు కొన్ని కారణాల రీత్యా పెండింగ్‌లో ఉంది. బిల్లు చేయడం లేదని సోమవారం డీఈ కిష్టప్పపై పథకం ప్రకారం దాడికి పాల్పడ్డాడు. మొదట కార్యాలయంలో ఏఈపై దౌర్జన్యం చేసిన నరసింహారెడ్డి తర్వాత ఇంటికి వెళుతున్న డీఈని దారికాచి కొట్టారు. నడిరోడ్డులో పడదోసి కొట్టవద్దని వేడుకుంటున్నా వినకుండా బూటుకాలుతో ఇష్టమొచ్చినట్లు తన్నాడు. అనంతపురం నగరానికి అవసరం లేకున్నా స్వీపింగ్ మిషన్ కొనుగోలు చేశారనే విషయం ఆది నుంచి వివాదాస్పదంగానే ఉంది. 2015లో అప్పటి కమిషనర్ రూ. 33 లక్షలతో స్వీపింగ్ మిషన్‌ను కొనుగోలు చేశారు. 2016లో కమిషనర్‌గా ఉన్న సురేంద్రబాబు ఇది అవసరం లేదంటూ తీవ్రంగా వ్యతిరేకించారు. అది అసెంబుల్ సెట్ అని, జేఎన్‌టీయూ అధికారులతో సర్టిపై చేశాకే బిల్లు చేస్తామని తేల్చి చెప్పారు. అందరూ వ్యతిరేకించినా అధికారపార్టీ అండదండలతో ఇటీవల ఆయనకు మొదటి పేమెంట్ కింద కాంట్రాక్టర్‌కు రూ.24 లక్షలు చెల్లించారు. అదే భరోసాతోనే మిగిలిన మొత్తం కూడా చెల్లించాలంటూ కాంట్రాక్టర్ దౌర్జన్యానికి పాల్పడ్డాడని అధికారులు వాపోతున్నారు.

కాంట్రాక్టర్ నరసింహులు అరెస్ట్

అనంతపురం సెంట్రల్: కిష్టప్పపై దాడికి పాల్పడిన కాంట్రాక్టర్ నరసింహారెడ్డిని వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఐపీసీ 341, 322, 353, 506, 323 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు పంపుతున్నట్లు డీఎస్పీ తెలిపారు.

పూలింగ్ భూముల్లో ఉద్రిక్తత

- ఉలిక్కిపడిన నిడమర్రు
- పూలింగ్ పొలాలు చదును చేసేందుకు అధికారుల యత్నం
- పొక్లెయిన్‌కు అడ్డంగా పడుకుని అన్నదాతల నిరసన



పొక్లెయిన్‌ను అడ్డుకొన్న రైతులు

నిడమర్రు (తాడేపల్లి రూరల్): రాజధాని ప్రాంతంలోని పూలింగ్ భూముల్లోకి అధికారులు యంత్రాలతో రావడంతో నిడమర్రు గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. రైతులు అడ్డుపడడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మంగళవారం సీఆర్‌డీఏ అధికారులు చెప్పాపెట్టకుండా పూలింగ్‌కు ఇచ్చిన పొలాల్లో పంటలు తొలగించేందుకు పొక్లెయిన్‌లతో ప్రత్యక్షమయ్యారు. విషయం తెలుసుకున్న రైతులు ఘటనా స్థలానికి పరుగులు తీశారు. 2 నెలలు గడువు ఇవ్వండంటూ మొదట అధికారులను అన్నదాతలు బ్రతిమిలాడారు. పెట్టుబడులు పెట్టి సాగు చేశామని, దయచేసి పంటలను నాశనం చేయవద్దంటూ కాళ్లావేళ్లాపడ్డారు. అయినా అధికారులు వినలేదు. నిడమర్రు డిప్యూటీ కలెక్టర్ పెద్దిరాజు, డిప్యూటీ తహసీల్దార్ మల్లీశ్వరి రైతులు చెప్పేది వినకుండా కారు ఎక్కడంతో, ఆగ్రహించిన రైతులు కారును అడ్డుకున్నారు. అనంతరం పొలంలో పొక్లెయిన్‌కు అడ్డంగా పడుకొని మమ్మల్ని చంపి పంటల్ని తీసేయండంటూ నినాదాలు చేశారు. వెనక్కు త

సాక్షి బిజినెస్

బుధవారం 6-12-2017

WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు (శ్రీలంక రెండూ రాత్రి 11: 30 కు)

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
67 ▼	9 ▼
32,802	10,118

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు

నాస్‌డాక్	6,815	▲ 39
డోజోన్స్	24,271	▼ 19
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,324	▼ 14
డాక్స్	13,049	▼ 10
షాంఘై	3,304	▲ 6
నికాయ్	22,622	▼ 85

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			• కొనుగోలు	• అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	65.01	65.14
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	87.93	88.10
€	యూరో	ఎస్‌బీఐ	77.52	77.68
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	58.02	58.13
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	49.90	49.99
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	48.42	48.52
SAR	సౌదీ రియాల్	హామన్‌కుక్	15.54	18.43
UAE D	యూఏఈ దిర్హామ్	హామన్‌కుక్	15.91	18.60
¥	చైనా యువాన్	హామన్‌కుక్	6.88	11.15



న్యూఢిల్లీలో విదేశీ వాణిజ్య విధానానికి సంబంధించి మిడ్ టర్మ్ రివ్యూని విడుదల చేస్తున్న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి సురేశ్ ప్రభు(మధ్యలో). ఫొటోలో ఆర్థిక కార్యదర్శిఅధియా(కుడి), వాణిజ్య శాఖ సహాయ మంత్రి సి. ఆర్. చౌధురి ఉన్నారు.

ఎగుమతులకు మరిన్ని ప్రోత్సాహకాలు

- విదేశీ వాణిజ్య విధాన మధ్యంతర సమీక్ష
- వివిధ రంగాలకు ప్రోత్సాహకాలు పెంపు
- రూ.8,450 కోట్ల కేటాయింపులు
- ఉపాధి కల్పించే రంగాలకు వెన్నుదన్ను

న్యూఢిల్లీ: ఎగుమతులు బలోపేతమే లక్ష్యంగా మరిన్ని ప్రోత్సాహకాలతో కేంద్ర ప్రభుత్వం విదేశీ వాణిజ్య విధానానికి (ఎఫ్‌టీపీ) తాజా మెరుగులద్దింది. 2015-20 వాణిజ్య విధానాన్ని మధ్యంతరంగా సమీక్షించి పలు ప్రోత్సాహకాలతో మళ్లీ ఆవిష్కరించింది. సరుకుల ఎగుమతుల పథకం (ఎంఈఐఎస్) ప్రోత్సాహకాన్ని 2 శాతం మేర పెంచినట్టు కేంద్ర వాణిజ్య మంత్రి సురేష్ ప్రభు ఎఫ్‌టీపీ విడుదల సందర్భంగా తెలిపారు. వార్షిక ప్రోత్సాహక బడ్జెట్ 34 శాతం పెంపుతో రూ.8,450 కోట్లకు చేరిందన్నారు. ''దీంతో తోలు, చేతి ఉత్పత్తులు, కార్పెట్లు, క్రీడా వస్తువులు, వ్యవసాయం, మెరైన్, ఎలక్ట్రానిక్ కాంపోనెంట్లకు ప్రయోజనం కలుగుతుంది. వాణిజ్య విధానాన్ని మరింతగా సులభతరం చేసి ఎగుమతులను పెంచాలన్న లక్ష్యంతోనే దీన్ని మధ్యంతరంగా సమీక్షించాం. అధిక ఉపాధి నిచ్చే రంగాలకు మద్దతు పెంచటం, సేవల ఎగుమతులను ప్రోత్సహించడం కూడా మా లక్ష్యాల్లో ఉన్నాయి'' అని మంత్రి వివరించారు. కొత్త మార్కెట్లను, ఉత్పత్తులను గుర్తించడంతో పాటు సంప్రదాయ మార్కెట్లలో, ఉత్పత్తుల్లో భారత వాటాను పెంచడంపై ఎఫ్‌టీపీ దృష్టి సారిస్తుందన్నారు. అంతర్జాతీయంగా భారత పరిశ్రమ ప్రాతినిధ్యాన్ని పెంచుతామన్నారు. ''ఎఫ్‌టీపీ కింద ఏటా అదనంగా తోలు రంగానికి రూ.749 కోట్లు, చేతి తయారీ సిల్క్ కార్పెట్లు, హ్యాండ్లూమ్, జూట్, కాయిర్ ఉత్పత్తులకు రూ.921 కోట్లు, వ్యవసాయోత్పత్తులకు రూ.1,354 కోట్లు, మెరైన్ ఉత్పత్తులకు రూ.759 కోట్లు, టెలికం, ఎలక్ట్రానిక్ కాంపోనెంట్ల ఎగుమతులకు రూ.369 కోట్లు, మెడికల్ ఎక్విప్‌మెంట్‌కు రూ.193 కోట్ల ప్రయోజనాలు లభిస్తాయి'' అని సురేష్ ప్రభు తెలిపారు. జీఎస్టీ ఎగుమతుల వృద్ధికి ప్రేరణగా ఉంటుందన్నారు. ఐదేళ్ల ఎఫ్‌టీపీ కింద 2020 నాటికి కేంద్రం 900 బిలియన్ డాలర్ల వస్తు, సేవల ఎగుమతులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ ఎగుమతుల్లో దేశీయ వాటా 2 శాతం నుంచి 3.5 శాతానికి పెంచాలన్నది కేంద్రం ఆశయం.



ఎఫ్‌టీపీ ప్రధానాంశాలివీ...

- ఎంఈఐఎస్ ప్రోత్సాహకాలను రెడీమేడ్ గార్మెంట్స్‌పై 2 శాతం పెంచడం వల్ల వార్షికంగా ప్రభుత్వంపై రూ.2,743 కోట్ల భారం పడుతుంది.
- ఎంఈఐఎస్ వార్షిక బడ్జెట్ పెంపు 34 శాతం. దీంతో మొత్తం బడ్జెట్ రూ.8,450 కోట్లకు చేరింది.
- సేవల ఎగుమతుల పథకం (ఎస్‌ఈఐఎస్) కింద కూడా ప్రోత్సాహకాలను కేంద్రం 2 శాతం మేర పెంచి రూ.1,140 కోట్లు చేసింది.
- సెజ్‌లకు సరఫరా చేసే వస్తు, సేవలను జీఎస్టీ కింద సున్నా రేటుగా పరిగణిస్తారు.
- డ్యూటీ క్రెడిట్ స్క్రిప్స్ చెల్లుబాటు కాలాన్ని 18 నెలల నుంచి 24 నెలలకు పెంచింది.
- లాజిస్టిక్స్‌ను ప్రోత్సహించేందుకు గాను నూతన విభాగాన్ని ఏర్పాటు చేశారు.
- పారదర్శకత దిశలో డేటా ఆధారిత విధాన చర్యలకు గాను డీజీఎఫ్‌టీ పేరుతో అనలైటిక్స్ డివిజన్ ఏర్పాటవుతుంది.
- నియంత్రణ సంస్థల నిబంధనలను పాటించేందుకు, నూతన మార్కెట్లను చేరుకునేందుకు ఎగుమతిదారులకు కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు నిపుణులతో బృందం ఏర్పాటు అవుతుంది.
- విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు పెంచేందుకు నూతన విధానం.
- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఎగుమతులకు ప్రోత్సాహకం అందించడం ద్వారా ఉపాధి కల్పనపై దృష్టి సారిస్తారు.

రాష్ట్రాలూ ప్రోత్సహించాలి..

ఎగుమతుల ప్రోత్సాహకానికి రాష్ట్రాలు కూడా పాలసీని తీసుకురావాలని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ దక్షిణ ప్రాంత చైర్మన్ ఎ.శక్తివేల్ కోరారు. తద్వారా తయారీకి బూస్ట్ లభిస్తుందని చెప్పారు. కొత్త మార్కెట్లలో ప్రవేశానికి ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని ఆయనొక ప్రకటనలో సూచించారు.

FIEO
FEDERATION OF INDIAN EXPORT ORGANISATIONS

కీలక రేట్లు యథాతథం?

ఆర్‌బీఐ విధాన నిర్ణయ సమావేశం ప్రారంభం • నేడు కీలక ప్రకటన



ముంబై: రిజర్వ్ బ్యాంకు పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) రెండు రోజుల సమావేశం మంగళవారం ప్రారంభమైంది. ఆర్‌బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నేతృత్వంలో జరుగుతున్న ఈ సమావేశం బుధవారం ముగుస్తుంది. అనంతరం రెపో, రివర్స్ రెపో, ఎస్ఎల్ఆర్, సీఆర్ఆర్ వంటి కీలక రేట్లకు సంబంధించిన ప్రకటన విడుదలవుతుంది. బ్యాంకులకు ఆర్‌బీఐ ఇచ్చే రుణాలపై వసూలు చేసే వడ్డీరేటు- రెపో. ప్రస్తుతం ఇది ఆరేళ్ల కనిష్ట స్థాయి 6 శాతం దగ్గరుంది. దీన్ని తగ్గించాలని, తద్వారా వృద్ధికి ఊతమివ్వాలని పారిశ్రామిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం కూడా ఇలాంటి నిర్ణయాన్నే కోరుకుంటోంది. అయితే ఆర్‌బీఐ ఎంపీసీ మాత్రం ఆగస్టు తగ్గింపు నిర్ణయం తరువాత- ద్రవ్యోల్బణం భయాల పేరుతో రెపోరేటును యథాతథంగా కొనసాగిస్తోంది. ఇప్పటికే తగ్గించిన రేటు ప్రయోజనాన్ని కస్టమర్లకు బదలాయించాలని బ్యాంకర్లకూ సూచిస్తోంది.

ఈసారీ మార్పుండదు!!

ఈ దఫా కూడా తన విధానాన్ని యథాతథంగా కొనసాగించే వీలుందని మెజారిటీ విశ్లేషణలు వస్తున్నాయి. టోకు ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో ఆరు నెలల గరిష్ట స్థాయి 3.59 శాతంగా నమోదయిన విషయాన్ని వారు ప్రస్తావిస్తున్నారు. ఇక ఇదే నెల రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు నెలల గరిష్ట స్థాయి 3.58 శాతానికి ఎగిసింది. ఇక జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో జీడీపీ మూడ్నేళ్ల కనిష్ట స్థాయి 5.7 శాతం (ఏప్రిల్-జూన్) నుంచి కొంత మెరుగుపడి 6.3 శాతానికి పెరిగింది. జీడీపీ వృద్ధి ఐదు త్రైమాసికాల దిగువబాటను వీడడం పట్ల ఆర్థిక విశ్లేషకుల్లో కొంత సంతృప్తి వ్యక్తమయింది.

పతంజలి 'సూర్య' మంత్ర

న్యూఢిల్లీ: ఎఫ్ఎంసీజీ రంగంలో బలమైన స్థానాన్ని సృష్టించుకున్న బాబా రాందేవ్ సంస్థ పతంజలి ఆయుర్వేద్ తదుపరి లక్ష్యంగా సోలార్ విద్యుత్ ఎక్విప్‌మెంట్ తయారీని ఎంచుకుంది. గ్రేటర్ నోయిడాలో ఇందుకు సంబంధించిన ఫ్యాక్టరీ వచ్చే కొన్ని నెలల్లో కార్యకలాపాలు ప్రారంభిస్తుందని పతంజలి ఆయుర్వేద్ మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ ప్లాంటుపై రూ.100 కోట్ల పెట్టుబడులు పెట్టే ప్రణాళికతో ఉన్నట్టు చెప్పారు. సోలార్ విద్యుత్ ఎక్విప్‌మెంట్ కోసం అధిక శాతం చైనా దిగుమతులపై ఆధారపడుతున్న నేపథ్యంలో, పతంజలి వ్యూహాత్మకంగా ఈ రంగాన్ని ఎంచుకున్నట్టు కనిపిస్తోంది. సోలార్ ద్వారా దేశంలో ప్రతి ఇల్లు కూడా విద్యుత్ సరఫరాను అందుకుంటుందని, దాన్ని తాము సాధ్యం చేస్తామని ఆచార్య బాలకృష్ణ పేర్కొనడం దీన్ని సూచిస్తోంది.



సోలార్ పరికరాల తయారీపై దృష్టి

కంపెనీ కొనుగోలు..: పతంజలి సోలార్ విద్యుత్ లోకి ప్రవేశించడానికి తొలి అడుగుగా ఈ ఏడాది ఆరంభంలోనే అడ్వాన్స్‌డ్ నేవిగేషన్ అండ్ సోలార్ టెక్నాలజీస్ అనే సంస్థను కొనుగోలు చేసింది. ఈ సంస్థ నేవిగేషన్ ఎక్విప్‌మెంట్ తయారీలో ఉంది. ప్రస్తుతం ఈ సంస్థ ఉత్పాదక సామర్థ్యం 120 మెగావాట్లు. కేంద్రంలోని మోదీ సర్కారు 2022 నాటికి 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని చేరుకోవాలన్న ప్రణాళికలతో ఉండగా, ఈ అవకాశాలు పతంజలికి కలిసిరానున్నాయి. ప్రస్తుతం దేశంలో ఉన్న సామర్థ్యం 60 గిగావాట్లే. మరో ఐదేళ్లలో 175 గిగావాట్లను చేరుకునేందుకు ప్రభుత్వం తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. ప్రస్తుతం దేశీయ సోలార్ మార్కెట్‌లో చైనా ఉత్పత్తులదే ఆధిపత్యం.

ఎల్ఐసీ 'స్టాక్' పెట్టుబడులు రూ.44,000 కోట్లు

- ఈ ఏడాది ఏప్రిల్-నవంబర్ మధ్యే ఈ స్థాయి
- మిగిలిన కాలానికి ఇంత జోరు ఉండదు
- డెట్ సాధనాల్లో నష్టాలు: ఎల్ఐసీ చైర్మన్ శర్మ

ముంబై: ఎల్ఐసీ ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-నవంబర్ కాలానికి స్టాక్ మార్కెట్లో రూ.44,000 కోట్ల పెట్టుబడులు పెట్టింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి పెట్టిన పెట్టుబడులు రూ.29,000 కోట్లతో పోలిస్తే 52 శాతం వృద్ధి నమోదైనట్లు ఎల్ఐసీ చైర్మన్ వి.కె. శర్మ చెప్పారు. ఈ ఏడాది ప్రభుత్వ డిజిన్వెస్ట్‌మెంట్ కార్యక్రమం ఊపందుకుందని, దీర్ఘకాలిక ఇన్వెస్టర్‌గా తమ పెట్టుబడులు పెరిగాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగిలిన కాలానికి ఈక్విటీల్లో ఈ స్థాయిలో జోరుగా పెట్టుబడులు పెట్టలేమని ఆయన అంగీకరించారు. మార్కెట్ గరిష్ట స్థాయిలో ఉందని, అందుకే ఈక్విటీల్లో అధికంగా కొనుగోళ్లు చేయాలనుకోవడం లేదని పేర్కొన్నారు. సాధారణ అమ్మకాలు, కొనుగోళ్లు మాత్రం నిర్వహిస్తామని, జోరుగా ఇన్వెస్ట్ చేయబోమని వివరించారు. గత ఆర్థిక సంవత్సరం పూర్తి కాలానికి రూ.47,000 కోట్ల పెట్టుబడులు పెట్టామని శర్మ తెలియజేశారు.



తక్కువ వడ్డీరేట్లతో 'డెట్'లో నష్టాలు..

వడ్డీ రేట్లు తగ్గుతుండటంతో డెట్ సాధనాల్లో చేసిన ఇన్వెస్ట్‌మెంట్స్‌లో కొంత నష్టాలు వచ్చాయని శర్మ తెలిపారు. ప్రభుత్వ సెక్యూరిటీల్లో మరింతగా ఇన్వెస్ట్ చేయాలనుకుంటున్నామని, దీంతో పాలసీదారులకు, పెన్షనర్లకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. దీర్ఘకాలిక సెక్యూరిటీలను ఆర్‌బీఐ మరింతగా జారీ చేయాలని కోరుకుంటున్నామని, రానున్న నెలల్లో ప్రభుత్వ సెక్యూరిటీల్లో రూ.10,000 నుంచి రూ.20,000 కోట్ల శ్రేణిలో ఇన్వెస్ట్ చేస్తామని వివరించారు.

24 శాతం పెరిగిన తొలి ఏడాది ప్రీమియం

ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబర్ కాలానికి తొలి ఏడాది ప్రీమియం 24 శాతం వృద్ధితో రూ.68,224 కోట్లకు పెరిగిందని శర్మ చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల కాలంలో రూ.1,32,257 కోట్లుగా ఉన్న మొత్తం ప్రీమియం ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరం అదే కాలానికి 12 శాతం వృద్ధితో రూ.1,48,037 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు.

'ఎక్స్‌యూవీ 500'లో పెట్రోల్ వేరియంట్


ధర రూ.15.49 లక్షలు



'మహీంద్రా అండ్ మహీంద్రా' (ఎం అండ్ ఎం) తాజాగా తన ప్రముఖ ఎస్‌యూవీ 'ఎక్స్‌యూవీ 500'లో పెట్రోల్ వేరియంట్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఢిల్లీలో దీని ఎక్స్ షోరూమ్ ధర రూ.15.49 లక్షలు. ఈ కొత్త వేరియంట్ కేవలం 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్‌తో వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది.

యమహా నుంచి అప్‌డేటెడ్ 'వైజడ్ఎఫ్-ఆర్1'

ధర రూ.20.73 లక్షలు



'యమహా మోటార్ ఇండియా' తాజాగా తన సూపర్‌బైక్ 'వైజడ్ఎఫ్-ఆర్1'లో అప్‌డేటెడ్ వెర్షన్‌ను మార్కెట్‌లోకి తెచ్చింది. ఢిల్లీలో దీని ఎక్స్ షోరూమ్ ధర రూ.20.73 లక్షలు. ఈ కొత్త బైక్‌లో 998 సీసీ ఇంజిన్‌ను అమర్చినట్లు కంపెనీ తెలిపింది. 200 హార్స్‌పవర్ (హెచ్‌పీ) దీని సొంతం. కంప్లీట్ బిల్ట్ యూనిట్ (సీబీయూ) రూపంలో కంపెనీ ఈ మోడల్‌ను దిగుమతి చేసుకోనుంది.

సాక్షి బిజినెస్ వెబ్‌సైట్‌లో...

- భారీ కరెక్షన్ రాకపోవచ్చు
- 10094పైన నిలిస్తే షార్ట్ కవరింగ్ ర్యాలీ !
- 60 కంపెనీలు అదరగొట్టాయ్..!
- మాణిక్యాల్లాంటి మిడ్‌క్యాప్‌లు
- పోర్ట్‌ఫోలియో ఇలా ఉండాలి
- డైరీ కంపెనీలు వెరీగుడ్
- కిర్లోస్కర్ ఫెర్రస్ కొనచ్చు..

మరిన్ని ఆసక్తికర కథనాలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం..

WWW.SAKSHIBUSINESS.COM

SAKSHIBUSINESS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

GET IT ON Google Play | Available on the App Store

భారత్‌కు గూగుల్ బొనాంజా!



- చౌక స్మార్ట్‌ఫోన్లకోసం 'ఓరియో గో' ఓఎస్
- మ్యాప్స్‌లో కొత్తగా బైక్ మోడ్ ఫీచర్
- జియో ఫీచర్ ఫోన్లలోనూ వర్చువల్ అసిస్టెంట్

న్యూఢిల్లీ: భారత్ తదితర మార్కెట్లలో ఇంటర్నెట్ వినియోగాన్ని మరింత పెంచే దిశగా టెక్ దిగ్గజం గూగుల్ పలు ఆవిష్కరణలు చేసింది. చౌక స్మార్ట్‌ఫోన్ల కోసం ఆండ్రాయిడ్ 'ఓరియో గో' ఆపరేటింగ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టింది. అలాగే ద్విచక్ర వాహనదారులకూ మరింతగా ఉపయోగపడేలా మ్యాప్స్‌కి సంబంధించి బైక్ మోడ్ ఫీచర్‌ని అందుబాటులోకి తెచ్చింది. అటు రిలయన్స్ జియో స్మార్ట్ ఫీచర్ ఫోన్లలో గూగుల్ అసిస్టెంట్ ఫీచర్ (వర్చువల్ అసిస్టెంట్) కస్టమైజ్డ్ వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. దైనందిన కార్యకలాపాల్లో ఇంటర్నెట్ ఉపయోగంపై మరింతగా అవగాహన కల్పించే దిశగా ప్రత్యేకంగా భారత మార్కెట్‌కి అనువైన ఉత్పత్తులు, ఫీచర్స్‌ని అందుబాటులోకి తెచ్చినట్లు గూగుల్‌లో భాగమైన నెక్స్ట్ బిలియన్ యూజర్స్ విభాగం వైస్ ప్రెసిడెంట్ సీజర్ సేన్‌గుప్తా తెలిపారు. గూగుల్ మ్యాప్స్‌లో బైక్ మోడ్, తేజ్ చెల్లింపుల విధానం మొదలైనవన్నీ పెద్ద సంఖ్యలో భారతీయుల జీవనవిధానాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవేనని తెలియజేశారు. 'ఈ ఉత్పత్తులు, ఫీచర్స్ అన్నీ కూడా ముందుగానే భారత్‌లోనే ప్రవేశపెడుతున్నాం. కాకపోతే, ఇవి ఇక్కడికి మాత్రమే పరిమితం కావు. ఇక్కడి వారికి ఉపయోగపడేంత మెరుగైన ఉత్పత్తులంటే... అవి మిగతా దేశాల్లోని వారికీ అనువైనవనే భావించవచ్చు' అని గూగుల్ ఫర్ ఇండియా-2017 కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన వివరించారు. ఫైల్స్ గో లాంటి యాప్స్ స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చగలవని, డేటా వినియోగం తగ్గించగలవని ఆయన చెప్పారు.

వచ్చే ఏడాది ఓరియో గో హ్యాండ్‌సెట్స్..

ఆండ్రాయిడ్ ఓరియో (గో) ఓఎస్ ఆధారిత స్మార్ట్‌ఫోన్లను హ్యాండ్‌సెట్ తయారీ సంస్థలు వచ్చే ఏడాది తొలినాళ్లలో ప్రవేశపెట్టే అవకాశాలున్నట్లు సేన్‌గుప్తా చెప్పారు. రామ్ సామర్థ్యం 1జీబీ లేదా అంతకన్నా తక్కువున్న హ్యాండ్‌సెట్స్‌కి మాత్రమే ఇది అందుబాటులో ఉంటుంది. ఎంట్రీ స్థాయి ఆండ్రాయిడ్ వన్ స్మార్ట్‌ఫోన్ల కోసం గూగుల్ గతంలో మైక్రోమ్యాక్స్, స్పైస్ వంటి దేశీ హ్యాండ్‌సెట్ తయారీ సంస్థలతో చేతులు కలిపినప్పటికీ.. ఆ ప్రాజెక్టు పెద్దగా ఫలితాలు సాధించలేదు. మరోవైపు తొలిసారి స్మార్ట్‌ఫోన్‌ని ఉపయోగించే వారిని దృష్టిలో ఉంచుకుని మరింత తేలికపాటి యాప్స్‌ని కూడా అందుబాటులోకి తెస్తున్నట్లు సేన్‌గుప్తా తెలిపారు. గూగుల్ గో సెర్చ్ ఇంజిన్, యాట్యూబ్ గో మొదలైనవి ఆ కోవకి చెందినవేనని చెప్పారు. ఇక ఇంగ్లిష్‌తో పాటు హిందీ భాషలోనూ గూగుల్ అసిస్టెంట్‌ను రిలయన్స్ జియో ఫోన్స్ కోసం రూపొందించినట్లు చెప్పారు. ''ఫీచర్ ఫోన్‌లో గూగుల్ వర్చువల్ అసిస్టెంట్‌ను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి. దేశవ్యాప్తంగా 20 నగరాల్లో వాయు కాలుష్య సంబంధ సమాచారాన్ని సైతం త్వరలో మా యాప్స్ ద్వారా అందిస్తాం. ద్విచక్ర వాహనాలకూ ఉపయోగపడే మ్యాప్స్ ఫీచర్ మంగళవారం నుంచి భారత్‌లో అందుబాటులోకి వచ్చింది. రాబోయే నెలల్లో మిగతా దేశాల్లోనూ ప్రవేశపెడతాం. రైల్‌టెల్ భాగస్వామ్యంతో ప్రస్తుతం రైల్వేస్టేషన్లలో అందిస్తున్న వైఫై సదుపాయాన్ని వచ్చే ఏడాది 400 స్టేషన్లకి విస్తరిస్తాం'' అని వివరించారు. వివిధ నగరాల్లో వైఫై హాట్‌స్పాట్స్ ఏర్పాటు చేసే ప్రాజెక్టుపై పనిచేస్తున్నామని, త్వరలో దీన్ని ఇండొనేషియా తదితర మార్కెట్లకు కూడా విస్తరిస్తామని సేన్‌గుప్తా చెప్పారు.

నెలకు 11 జీబీ డేటా వినియోగం..

వచ్చే నాలుగేళ్లలో భారత్‌లో డేటా వినియోగం దాదాపు మూడు రెట్లు ఎగిసి నెలకు సగటున 11 జీబీ స్థాయికి పెరగవచ్చని గూగుల్ ఇండియా విభాగం హెడ్ రాజన్ ఆనందన్ చెప్పారు.

మరిన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సాథీ...

మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత పెంచే క్రమంలో టాటా ట్రస్ట్స్ భాగస్వామ్యంతో ప్రవేశపెట్టిన ఇంటర్నెట్ సాథీ ప్రాజెక్టును మరింతగా విస్తరించనున్నట్లు గూగుల్ మార్కెటింగ్ విభాగం హెడ్ (ఆగ్నేయాసియా, ఇండియా) సప్నా చడ్డా తెలిపారు. 2015 జూలైలో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద ఇప్పటిదాకా 30,000 మంది పైచిలుకు మహిళలకు శిక్షణనిచ్చినట్లు వివరించారు. ఇప్పటిదాకా 1.1 లక్షల గ్రామాల్లో అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని మరికొన్నేళ్లలో 3 లక్షల గ్రామాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

సాగరతీరంలో సొనాలికా ప్లాంట్!

(హోషియార్‌పూర్ నుంచి డి.సాయి ప్రమోద్)



- ఏపీని కూడా పరిశీలిస్తున్నాం
- గుజరాత్ ప్రభుత్వంతో చర్చలు జరిపాం
- 'సొనాలికా ఐటీఎల్' వైస్‌చైర్మన్ ఏఎస్ మిట్టల్

కంపెనీ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా దేశంలో రెండో ప్లాంటును ఏర్పాటు చేయాలన్న యోచనలో ఉన్నట్లు ట్రాక్టర్ల తయారీ సంస్థ సొనాలికా ఇంటర్నేషనల్ వెల్లడించింది. ఎగుమతులకు అనుకూలంగా ఉండేందుకు కొత్త ప్లాంటును సముద్ర తీరంలో ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు సంస్థ వైస్ చైర్మన్ అమృత్‌సాగర్ మిట్టల్ చెప్పారు. ఇందులో భాగంగా అనువైన ప్రాంతం కోసం అన్వేషిస్తున్నామని తెలియజేశారు. పరిస్థితులు అనుకూలించి, ప్రభుత్వం చేయూతనిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనైనా ప్లాంట్ ఏర్పాటు చేయటానికి సిద్ధమని చెప్పారాయన. ఇప్పటికైతే ఈ దిశగా ఏపీ ప్రభుత్వంతో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని, కానీ గుజరాత్ ప్రభుత్వంతో మాత్రం సూత్ర ప్రాయ చర్చలు జరిపామని తెలియజేశారు. పంజాబ్‌లోని హోషియార్‌పూర్ ప్లాంటులో 'సాక్షి' బిజినెస్ బ్యూరో ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇంటర్వ్యూ ముఖ్యాంశాలివీ...

సొనాలికా ట్రాక్టర్స్ అమ్మకాలెలా ఉన్నాయి? మార్కెట్లో మీ వాటా ఎంత?

గతేడాది ట్రాక్టర్ల పరిశ్రమ 17 శాతం వార్షిక వృద్ధి సాధించింది. ఇదే సమయంలో మా కంపెనీ 19 శాతం వృద్ధిని అందుకుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష ట్రాక్టర్లు విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికి దాదాపు 50 వేల యూనిట్లు విక్రయించాం. వచ్చే ఐదేళ్లలో 2.5 లక్షల ట్రాక్టర్ల వార్షిక విక్రయాలను లక్ష్యించాం. దేశీయ ట్రాక్టర్ల మార్కెట్లో మాది మూడో స్థానం. మొత్తం ట్రాక్టర్ల మార్కెట్లో మా వాటా సుమారు 12.3 శాతం. కానీ 45 హెచ్‌పీ విభాగంలో 15 శాతం వాటా ఉంది. ప్రస్తుతం 20- 120 హెచ్‌పీ వరకు వివిధ విభాగాల్లో ట్రాక్టర్లు ఉత్పత్తి చేస్తున్నాం. హోషియార్‌పూర్ ప్లాంటు కొత్తది. ప్రపంచంలోనే అతి పెద్దది. రూ.2 లక్షల నుంచి రూ.18 లక్షల వరకు వివిధ రకాల ఉత్పత్తులు మా పోర్టు ఫోలియోలో ఉన్నాయి.

మరి ఎగుమతుల సంగతో..?

మా వార్షిక విక్రయాల్లో ఎగుమతుల వాటా 15 శాతం పైనే ఉంది. వచ్చే ఐదేళ్లలో ఎగుమతుల వాటా 22 శాతానికి చేర్చాలని లక్ష్యించాం. ప్రస్తుతం 90కి పైగా దేశాలకు 'సొలెస్' బ్రాండ్‌తో మా ట్రాక్టర్లను ఎగుమతి చేస్తున్నాం. ఎగుమతుల పరంగా ఆఫ్రికా మాకు అతిపెద్ద మార్కెట్. ఎగుమతులను మరింత పెంచుకునేందుకు త్వరలో చైనాకు చెందిన ఒక కంపెనీతో జేవీ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాం.

దేశీయంగా విస్తరణ ఎలా ఉంది? ప్రత్యేకించి దక్షిణాదిలో..?

కొన్నాళ్లుగా దక్షిణాదిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో డీలర్‌షిప్ నెట్‌వర్క్‌ను విస్తరించాం. సీఎస్ఆర్ కార్యకలాపాలకు కూడా తెలుగు రాష్ట్రాలనే ఎంచుకున్నాం. దేశీయంగా విస్తరించేందుకు వచ్చే మూడు నాలుగేళ్లలో కొత్తగా మరో ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. ప్రస్తుతానికి తాజా ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం మాకు సరిపడేంత ఉంది. దక్షిణాదిన విస్తరించి డిమాండ్ బాగా పెరిగితే కొత్త ప్లాంట్ ఏర్పాటు ఊపందుకుంటుంది. కొత్తగా ఏర్పాటు చేసే ప్లాంట్‌ను వీలయితే సాగరతీరంలో ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాం. ఇందులో భాగంగా ఏపీని సైతం పరిశీలిస్తున్నాం. అన్ని అనుకూలంగా జరిగితే కొత్త ప్లాంట్‌ను దక్షిణాదిన ఏర్పాటు చేస్తాం.

కంపెనీ లిస్టింగ్‌కు వచ్చే ఆలోచన ఉందా?

సొనాలికాకు ఎలాంటి రుణాలూ లేవు. పైపెచ్చు కంపెనీ వద్ద రూ.2,500 కోట్ల రూపాయల మిగులు నిధులున్నాయి. జపాన్‌కు చెందిన ఆటో ఇంజన్ల ఉత్పత్తి దిగ్గజం యాన్‌మార్‌కు మా సంస్థలో 30 శాతం వాటా ఉంది. గతంలో బ్లాక్‌స్టోన్‌కున్న వాటాను సైతం యాన్‌మార్ కొనుగోలు చేసింది. కంపెనీ మూలాలు బలంగా ఉన్నందున ఇప్పట్లో మార్కెట్లో లిస్టింగ్‌కు రావాలని భావించడం లేదు.

దేశీయంగా ట్రాక్టర్ల పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లు ఏంటి?

భారత్ ప్రధానంగా రుతుపవన ఆధారిత దేశం. దీంతో వ్యవసాయ రంగం బాగా ఒడిదుడుకులకు గురవుతోంది. ట్రాక్టర్ల పరిశ్రమ కూడా ఇబ్బందులు పడుతోంది



పత్తి (వరంగల్, (వ్యాపారస్తులు)
రూ.4,050 (కనిష్టం)
రూ.4,650 (గరిష్టం)



మిర్చి (వరంగల్, తేజ)
రూ.3,200(కనిష్టం)
రూ.7,611 (గరిష్టం)



పసుపు (నిజామాబాద్, కొమ్ము)
రూ.4,006 (కనిష్టం)
రూ.7,919 (గరిష్టం)



ఉల్లి (కర్నూలు)
రూ.1,360 (కనిష్టం)
రూ.3,420 (గరిష్టం)



చక్కెర (చెన్నై)
రూ.3,900



బియ్యం (కరీంనగర్)
రూ.3,800
(హెచ్‌ఎంటీ)



కందిపప్పు (చెన్నై)
రూ.6,900



సుబాబులు (కృష్ణా)
రూ.4,400
(టన్నుకు)



ఆయిల్ పామ్
(పశ్చిమ గోదావరి)
రూ.8,222



బిట్‌కాయిన్స్‌తో జాగ్రత్త: ఆర్‌బీఐ



ముంబై: బిట్‌కాయిన్స్ వంటి వర్చువల్ కరెన్సీలు చాలా రిస్కుతో కూడుకున్న నేపథ్యంలో వీటి ట్రేడింగ్ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని యూజర్లు, ట్రేడర్లను రిజర్వ్ బ్యాంక్ హెచ్చరించింది. వర్చువల్ కరెన్సీలతో ఆర్థికమైన, చట్టపరమైన, వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణ, భద్రత తదితర అంశాలపరంగా రిస్కులు ఉన్నాయని ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. బిట్‌కాయిన్ లేదా ఇతర వర్చువల్ కరెన్సీల (వీసీ) నిర్వహణ, చలామణీకి సంబంధించి ఏ కంపెనీకి కూడా లైసెన్సులు ఇవ్వలేదని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. వీసీలు ఎలక్ట్రానిక్ ఫార్మాట్‌లో ఉంటాయి కనుక హ్యాకింగ్, మాల్‌వేర్ దాడులు మొదలైన వాటి బారిన పడే ముప్పులు పొంచి ఉంటాయని ఆర్‌బీఐ తెలిపింది. వర్చువల్ కరెన్సీ ఏ నియంత్రణ సంస్థ పరిధిలో లేనందున ఈ-వాలెట్ గానీ పోయిందంటే వాటిలో భద్రపర్చుకున్న సొమ్మంతా శాశ్వతంగా కోల్పోవాల్సి వస్తుందని పేర్కొంది.

ఫుడ్ అడ్వైజర్‌తో హలో కర్రీ జట్టు



హైదరాబాద్: ఫాస్ట్ ఫుడ్ చైన్ రెస్టారెంట్లు నిర్వహిస్తున్న హైదరాబాదీ సంస్థ హలోకర్రీ... యూకేకు చెందిన ఫుడ్ అడ్వైజర్ యాప్‌తో జట్టు కట్టింది. మంగళవారమిక్కడ విలేకరులతో హలో కర్రీ సీఈవో రాజు భూపతి ఈ విషయం చెప్పారు. ఫుడ్ అడ్వైజర్స్ సీఈవో కెయిర్న్ లీస్‌తో కలిసి ఆయన మాట్లాడారు. వివిధ ఆహారాల ద్వారా వచ్చే ఫుడ్ ఎలర్జీలను సమగ్రంగా వివరించే ఫుడ్ అడ్వైజర్స్ యాప్‌తో ఒప్పందం చేసుకొని మన దేశంలోనూ ఈ సర్వీసులు ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. కేలరీలు, పోషకాహారం, ఫ్యాట్, షుగర్, కోరుకున్న పోషకాలు లభించే ఆహారంతో సహా వేల వంటకాలు సులభంగా చేసుకునే పద్ధతులను 'కర్రీ అడ్వైజర్' పేరుతో వచ్చే జనవరిలో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అలాగే తమ ఫుడ్ సెంటర్ల విస్తరణ, టెక్నాలజీ ఆధునికీకరణకు వచ్చే రెండేళ్లలో ఇరు సంస్థలు దాదాపు రెండు మిలియన్ పౌండ్లు పెట్టుబడి పెట్టనున్నట్లు చెప్పారు.

మూడేళ్లలో లక్ష పేమెంట్స్ బ్యాంకింగ్ పాయింట్లు

'పేటీఎమ్ కా ఏటీఎమ్' పేరుతో ఏర్పాటు

- రూ.3,000 కోట్ల పెట్టుబడులు: రేణు సత్తి



ముంబై: పేటీఎమ్ పేమెంట్స్ బ్యాంక్ మూడేళ్లలో లక్ష బ్యాంకింగ్ పాయింట్లను ఏర్పాటు చేయనుంది. 'పేటీఎమ్ కా ఏటీఎమ్' పేరుతో లక్ష బ్యాంకింగ్ పాయింట్లను ఏర్పాటు చేయడానికి మూడేళ్లలో రూ.3,000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు పేటీఎమ్ పేమెంట్స్ బ్యాంక్ ఎండీ రేణు సత్తి చెప్పారు. ఈ బ్యాంకింగ్ అవుట్‌లెట్లలో ఖాతాదారులు తమ ఖాతాలను ప్రారంభించవచ్చని, డబ్బులు డిపాజిట్- విత్‌డ్రా చేసుకోవచ్చని, ఆధార్ కార్డ్‌ను అనుసంధానం చేసుకోవచ్చని పేర్కొన్నారు. బ్యాంకింగ్ సేవలు అందని, పొందలేని కోట్లాదిమందికి ఈ విధానంలో బ్యాంకింగ్ సేవలు అందుతాయని వివరించారు. ఇప్పటికే ఢిల్లీ ఎన్‌సీఆర్, లక్నో, కాన్పూర్, అలహాబాద్, వారణాసి, అలీఘర్ నగరాల్లో మూడు వేలకు పైగా పేటీఎమ్ కా ఏటీఎమ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు.

ఆర్‌బీఐ రూపొందించిన కొత్త బ్యాంకింగ్ విధానమే పేమెంట్స్ బ్యాంక్. ఇప్పటికే ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, ఫినో పేమెంట్స్ బ్యాంక్, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్‌లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. పేటీఎమ్ పేమెంట్స్ బ్యాంక్ గత వారమే కార్యకలాపాలు ప్రారంభించింది. త్వరలో జియో పేమెంట్స్ బ్యాంక్ కూడా రానుంది. పోటీని తట్టుకునేందుకు పేటీఎమ్ పేమెంట్స్ బ్యాంక్ తన ఖాతాదారులకు ఉచిత డిజిటల్ డెబిట్‌కార్డ్‌ను, రూ.2 లక్షల వరకూ యాక్సిడెంటల్ బీమాను, ఉచితంగా నిధుల బదిలీ వంటి ఆఫర్లను అందిస్తోంది.



ఆచితూచి.. ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణ

ప్రభుత్వాలకు ఐఏటీఏ సూచన ● విమానాశ్రయాల రక్షణకు పిలుపు

జెనీవా: ప్రైవేటీకరించిన ఎయిర్‌పోర్టులు పనితీరులో అంచనాలను అందుకోలేకపోతున్న నేపథ్యంలో విమానాశ్రయాల ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వాలు ఆచితూచి వ్యవహరించాలని ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) డైరెక్టర్ జనరల్ అలెగ్జాండర్ డె జునియాక్ సూచించారు. దేశ ప్రయోజనాలకు పెద్ద పీట వేసేలా పటిష్టమైన నియంత్రణలతో విమానాశ్రయాలకు రక్షణ కల్పించాలన్నారు. ఐఏటీఏ 'గ్లోబల్ మీడియా డే' కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా అలెగ్జాండర్ ఈ విషయాలు చెప్పారు. 'సూటిగా చెప్పాలంటే.. ప్రైవేటీకరించిన ఏ ఎయిర్ పోర్టు కూడా అంచనాలకు తగ్గ పనితీరు కనబరచటం లేదు. ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణపై లోతుగా ఆలోచించాలి. యూజర్ల అవసరాలు, నాణ్యత, సాంకేతిక అంశాలకు అనుగుణంగా విమానాశ్రయాలుండాలన్నదే మా డిమాండు' అని వ్యాఖ్యానించారు.

ఆర్‌బీఐ పాలసీపై దృష్టి...

- స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులు
- రెండో రోజూ కొనసాగిన పతనం
- 67 పాయింట్లు క్షీణించి 32,683కు సెన్సెక్స్
- 10 పాయింట్ల నష్టంతో 10,118కు నిఫ్టీ



ఆర్‌బీఐ పాలసీ నేపథ్యంలో మంగళవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. రేటింగ్ సంస్థ ఫిచ్..మన ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జీడీపీ అంచనాలను 6.9 శాతం నుంచి 6.7 శాతానికి తగ్గించడం, నవంబర్‌లో సేవల రంగం పనితీరు పేలవంగా ఉండడం, అంతర్జాతీయ సంకేతాలు బలహీనంగా ఉండడం, తదితర అంశాలు ప్రతికూల ప్రభావం చూపించాయి. ఒడిదుడుకులమయంగా సాగిన ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 67 పాయింట్ల నష్టంతో 32,683 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 10 పాయింట్ల నష్టంతో 10,118 పాయింట్ల వద్ద ముగిశాయి.

తగ్గిన నష్టాలు..:రెండు రోజుల పాటు జరిగే ఆర్‌బీఐ పాలసీ సమావేశం మంగళవారం ప్రారంభమైంది. బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఆర్‌బీఐ తన పాలసీని ప్రకటిస్తుంది. కీలక రేట్లలో ఎలాంటి మార్పులూ ఉండవని, ద్రవ్యోల్బణ నియంత్రణపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అక్టోబర్‌లో 51.7 పాయింట్లుగా ఉన్న నికాయ్ మార్కెట్ సర్వీసెస్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) నవంబర్‌లో 48.5 పాయింట్లకు పడిపోవడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతిన్నది. సెన్సెక్స్ నష్టాల్లోనే ప్రారంభమైంది. ఆర్‌బీఐ పాలసీ నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచి, తూచి వ్యవహరించడంతో అమ్మకాలు కొనసాగాయి. దీంతో ఇంట్రాడేలో 32,683 పాయింట్ల కనిష్ట స్థాయిని తాకింది. ట్రేడింగ్ చివర్లో ఇండెక్స్ ప్రధాన షేర్లలో కొనుగోళ్లు జరగడంతో నష్టాలు తగ్గాయి. సెన్సెక్స్ ఒక దశలో 23 పాయింట్లు లాభపడగా, మరో దశలో 187 పాయింట్లు నష్టపోయింది. మొత్తం మీద 210 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది.

మీడియా సూచీని బట్టి రాష్ట్రాలకు ర్యాంకింగ్

నీతి ఆయోగ్ సీఈవో అమితాబ్ కాంత్



న్యూఢిల్లీ: సులభ వ్యాపార విధానాల ప్రాతిపదిక తరహాలోనే మీడియా, వినోదం సూచీ ఆధారంగా రాష్ట్రాలకు ర్యాంకింగ్ ఇవ్వాలని నీతి ఆయోగ్ సీఈవో అమితాబ్ కాంత్ అభిప్రాయపడ్డారు. దీంతో మెరుగైన ర్యాంకింగ్ కోసం రాష్ట్రాలు పోటీపడతాయి కాబట్టి మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగం కూడా వృద్ధి చెందగలదని ఆయన పేర్కొన్నారు. 'యూరప్‌లోని 24 దేశాలకన్నా కూడా భారత్ చాలా పెద్ద దేశం. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విషయంలో మన రాష్ట్రాల్లో విధానాలు మరింత సులభతరంగా ఉండటంపై దృష్టి పెట్టాలి. ఈ రెండింటితో పాటు గేమింగ్, డిజిటైజేషన్ మొదలైన అంశాల సూచీల ప్రాతిపదికగా ర్యాంకింగ్ ఇవ్వాలి' అని సీఐఐ బిగ్ పిక్చర్ సదస్సులో పాల్గొన్న సందర్భంగా కాంత్ పేర్కొన్నారు.

ప్రభుత్వ రుణ భారం 65.65 లక్షల కోట్లు



న్యూఢిల్లీ: ప్రభుత్వ రుణ భారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో 2.53 శాతం పెరిగింది. ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో రూ.64,03,138 కోట్లున్న ప్రభుత్వ రుణ భారం, సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక కాలానికి రూ.65,65,652 కోట్లకు చేరిందని ప్రభుత్వ రుణ నిర్వహణకు సంబంధించి ఒక అధికారిక ప్రకటన వెల్లడించింది. మొత్తం రుణ భారంలో అంతర్గత రుణ వాటా 93 శాతం. ఇందులో మార్కెట్ బాండ్ల వాటా 82.6 శాతం.

జియో డౌన్‌లోడ్ స్పీడ్ @ 21.9 ఎంబీపీఎస్



న్యూఢిల్లీ: రిలయన్స్ జియో డౌన్‌లోడ్ స్పీడ్‌లో కొత్త బెంచ్ మార్క్ అందుకుంది. సెప్టెంబర్ నెలలో జియో 4జీ డౌన్‌లోడ్ స్పీడ్ సగటున 21.9 ఎంబీపీఎస్‌గా నమోదయింది. ఇది జియో నెట్‌వర్క్‌లో ఆల్ టైం గరిష్టం. జియో స్పీడ్.. వొడాఫోన్ స్పీడ్‌తో పోలిస్తే 2.5 రెట్లు ఎక్కువని ట్రాయ్ తెలియజేసింది. ట్రాయ్ గణాంకాల ప్రకారం.. వొడాఫోన్ 4జీ నెట్‌వర్క్ డౌన్‌లోడ్ స్పీడ్ సగటున 8.7 ఎంబీపీఎస్‌గా ఉంది. ఇక రిలయన్స్ జియో డౌన్‌లోడ్ స్పీడ్ ఆగస్టులో 19.3 ఎంబీపీఎస్‌గా నమోదయ్యింది. ఐడియా సెల్యులర్, భారతీ ఎయిర్‌టెల్ డౌన్‌లోడ్ స్పీడ్ వరుసగా 8.6 ఎంబీపీఎస్‌గా, 7.5 ఎంబీపీఎస్‌గా రికార్డయ్యింది.

టాటా ప్రాజెక్ట్స్ జేవీకి రూ.5,612 కోట్ల కాంట్రాక్టు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: నిర్మాణ రంగంలో ఉన్న టాటా ప్రాజెక్ట్స్, దక్షిణ కొరియాకు చెందిన దేవూ ఈఅండ్‌సీ కంపెనీల సంయుక్త సంస్థ రూ.5,612 కోట్ల విలువైన కాంట్రాక్టును దక్కించుకుంది. ఇందులో భాగంగా భారత్‌లో పొడవైన సముద్ర వంతెన ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్ ప్యాకేజ్-2 రూపకల్పన, నిర్మాణం చేపడతాయి. వంతెన పొడవు 7.8 కిలోమీటర్లు.

TATA PROJECTS
Simplify.Create

మార్కెట్లోకి వివో వి-7



హైదరాబాద్: ప్రముఖ మొబైల్ ఫోన్ తయారీ సంస్థ వివో మరో కొత్త ఫోన్‌ను మార్కెట్‌లోకి తెచ్చింది. మంగళవారమిక్కడ 'వివో వి-7' మోడల్‌ను సంస్థ సీవోవో (ఏపీ, తెలంగాణ) జెరూసన్ లాంఛనంగా ఆవిష్కరించారు. 24 మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరా, 16 మెగా పిక్సెల్ బ్యాక్ కెమెరా, 5.7 ఫుల్ హెచ్‌డి డిస్‌ప్లే, 4 జీబీ ర్యామ్, 32 జీబీ మెమోరీ, 300 ఎంఏహెచ్ బ్యాటరీ తదితర ఆకర్షణలతో రూ.18,990కి ఈ ఫోన్ లభిస్తుందని ఆయన చెప్పారు.

ఆఫ్‌లైన్‌లోనూ ఫైల్స్ షేరింగ్

ఫైల్స్ గో యాప్‌ను ఆవిష్కరించిన గూగుల్



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: స్మార్ట్‌ఫోన్లలో స్టోరేజ్ స్పేస్‌ను యాక్సెస్ చేసుకోవటం మరింత వేగవంతంగా అయ్యేందుకు గూగుల్ 'ఫైల్స్ గో' యాప్‌ను ఆవిష్కరించింది. ఈ యాప్ ద్వారా ఆఫ్‌లైన్‌లోనూ ఫైల్స్‌ను వేగవంతంగా, సులువుగా శోధించి.. ఇతరులకు పంపించే వీలుంటుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలియజేసింది. గూగుల్ ప్లే స్టోర్‌లో ఫైల్స్ గో యాప్ అందుబాటులో ఉందని పేర్కొంది.

బులియన్ రూ.లలో

ముంబై

బంగారం (99.9, 10గ్రా)	29,245 ▲	30
బంగారం (99.5, 10గ్రా)	29,095 ▲	30
వెండి (కిలో)	37,710 ▼	20

చెన్నై

బంగారం (24 క్యారెట్లు)	--	
బంగారం (22 క్యారెట్లు)	27,790 ▲	10
వెండి (కిలో)	--	

హైదరాబాద్

బంగారం (24 క్యారెట్లు)	29,680 ▼	90
బంగారం (22 క్యారెట్లు)	27,750 ▼	90
వెండి (కిలో)	37,965 ▼	40

ప్రొద్దుటూరు

బంగారం (24 క్యారెట్లు)	30,150 ▲	30
బంగారం (22 క్యారెట్లు)	27,900 ▼	70
వెండి (కిలో)	38,900 ▼	100

విశాఖపట్నం

బంగారం(24 క్యారెట్లు)	29,840 ▼	100
బంగారం (22 క్యారెట్లు)	27,750 ▼	90
వెండి (కిలో)	39,900	0

విజయవాడ

బంగారం (24 క్యారెట్లు)	30,100 ▼	100
బంగారం (22 క్యారెట్లు)	27,990 ▼	60
వెండి(కిలో)	38,800 ▼	200

ఏపీ బులియన్ అసోసియేషన్

బంగారం (24 క్యారెట్లు)	30,090 ▲	30
బంగారం (22 క్యారెట్లు)	27,860 ▲	30
వెండి (కిలో)	40,900 ▲	100

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య వసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	57.48 రాత్రి 11.00కు	$57.49 సోమవారం ముగింపు
బ్రెంట్	62.65 రాత్రి 11.00కు	$62.45 సోమవారం ముగింపు

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్/100కు రూ.లలో) 06-12-2017

విశాఖ	388-00
చిత్తూరు	428-00
వరంగల్	410-00
ముంబై	455-00
చెన్నై	435-00
విజయవాడ	388-00
గోదావరి	388-00
నమక్కల్	425-00
05-12-2017 ఫామ్ ధర...	
హైదరాబాద్	410-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.70
బెంగళూరు	435-00
ఢిల్లీ	410-00
కోల్‌కతా	425-00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PO	388.85	388.15
AMBUJA C	260.45	261.1
ASIAN PA	1115	1121
AXIS BAN	533.15	534.95
BAJAJ AU	3163.9	3198.7
BAJAJ FI	1707.4	1675.95
BHARTI A	490.65	484.3
BOSCH LI	19894.2	20103.4
BHARAT P	500.9	496.2
CIPLA LT	596.45	596.7
COAL IND	265.25	265.9
EICHER M	28928.8	29403.7
GAIL (IN	462.15	463.15
HCL TECH	848	847.95
HDFC LTD	1679.5	1680.4
HDFC BAN	1820.45	1834.1
HERO MOT	3520.55	3601.4
HINDALCO	240.05	239.55
HIND.PETROLEUM	412	412.4
HIND.UNILEVER	1261	1268.6
INDIABUL	1189.15	1175.45
ICICI BA	305.25	304.25
INDUSIND	1665.4	1650.1
BHARTI I	378.55	376.5
INFOSYS	984.35	985.35
INDIAN O	390.5	390.55
ITC LTD	253.85	255.1
KOTAK MA	999.85	997.95
LARSEN &	1209.9	1217.5
LUPIN LI	808.95	814.45
MAHINDRA	1388.2	1401
MARUTI S	8500.4	8500.8
NTPC LTD	177.1	180.2
OIL AND	178.4	181.6
POWER GR	200.3	202.75
RELIANCE	913.7	901.6
STATE BA	319.1	313.6
SUN PHAR	523.15	520.75
TATA MOT	402.25	403.65
TATA STE	675.7	687.8
TATA CON	2635.55	2632.35
TECH MAH	465.4	472.8
ULTRATEC	4108.3	4110.05
UPL LIMI	698.75	711.05
VEDANTA	288.45	290.05
WIPRO LT	283.45	289.95
YES BANK	308.7	303.2
ZEE ENTE	568.45	566.2

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDI	1367.7	1383.9
ACC LIMI	1698.2	1694.05
ASHOK LE	114.05	116.35
BAJAJ FI	5003.65	5056.8
BANK OF	170	170.1
BHARAT E	182.1	180.25
BHEL	90.15	90.75
BRITANNI	4761.85	4763.25
CADILA H	424.55	424.15
COLGATE	1032.65	1033.15
CONTAINE	1290.05	1296.35
CUMMINS	869.85	858.95
DABUR IN	344.05	341.45
DLF LIMI	230.3	229
AVENUE S	1133.35	1150.7
EMAMI LI	1283.15	1294.55
GLAXOSMI	2483.55	2464.25
GLENMARK	544.75	541.2
GODREJ C	976.45	978.5
GLAXOSMI	6097.4	6096.9
HAVELLS	506.35	511.9
HIND.ZINC	295.9	299.7
ICICI PR	372.55	367.95
IDEA CEL	93.6	93.1
INTERGLO	1154.75	1144.7
JSW STEE	247.7	251.85
LIC HOUS	572.75	570.35
MARICO L	309.75	312.1
UNITED S	3396.75	3310.4
MOTHERSO	361.9	362.9
MRF LTD	66842.75	66333.1
NHPC LTD	28.15	28.4
NMDC LTD	132	132.95
ORACLE F	3753.55	3737
OIL INDI	354.4	360.95
PIRAMAL	2759.4	2731
PETRONET	249.5	242.45
POWER FI	119.3	120.75
P&G HYGI	9801.6	9863.45
PIDILITE	833.25	838.8
PUNJAB N	175.95	173.2
RURAL EL	152.2	152.45
STEEL AU	78.25	77.7
SHREE CE	17018.45	16933.6
SIEMENS	1162	1171.55
SHRIRAM	1372.65	1293.9
SUN TV N	857.8	851.7
TATA POW	88.9	89.85
TITAN CO	792.6	804.55
TORRENT	1285.05	1295.35

A B C D

20 MICRO	54.55	55.8
3M INDIA	15214.85	15396.45
5PAISA C	196.65	187.3
63 MOONS	124.65	131.2
8K MILES	918.35	894.8
AARTI DR	558	557.5
AARTI IN	883.1	890.65
AARVI EN	99.55	103.6
ABAN OFF	194	197.45
ABBOTT I	5545.95	5513.95
ACCELYA	1389.65	1392.45
ACCORD S	59.8	59.5
ACTION C	142.15	129.25
ADANI EN	145.75	142.6
ADANI TR	191.55	182.95
ADF FOOD	311.45	317.8
ADITYA B	77.3	76.85
ADITYA B	163.05	166.2
ADITYA B	190.15	189.65
ADOR WEL	492.55	490.7
ADVANCED	278.35	289
ADVANI H	72.15	71.8
AEGIS LO	245.8	232.85
AGC NETW	108.3	109.3
AGRI-TEC	115.8	119.1
AGRO TEC	587.3	593.2
AHLUWALI	376.3	375.05
AIA ENGI	1491.25	1480
AIRAN LI	198	198.9
AJANTA P	1338.2	1339.5
AJMERA R	343.55	343.25
AKASH IN	72.5	81
AKSHARCH	666.25	660.15
AKZO NOB	1781.1	1791.9
ALBERT D	351.9	331.6
ALEMBIC	515.35	511.9
ALICON C	560.05	555.15
ALKALI M	74.3	76.05
ALKEM LA	2105.5	2020.5
ALKYL AM	587	589.8
ALLAHABA	74.85	74.6
ALLCARGO	176.95	180.3
ALLSEC T	442.5	442.9
ALPHAGEO	930.55	963.7
AMBIKA C	1292.45	1289.9
AMRUTAJA	599.45	603.1
ANANT RA	59.45	60.35
ANI INTE	166.15	175.5
ANIK IND	52.35	51.65
ANJANI P	234.2	238.7
APAR IND	760.65	772.5
APCOTEX	486.65	483.7
APEX FRO	859.15	818.25
APL APOL	1857.85	1874.7
APOLLO H	1166.1	1156.45
APOLLO S	803.3	833.5
APOLLO T	239.6	242.95
APTECH L	364	344.15
ARCHIDPL	96.45	97.7
ARCOTECH	51.4	51.85
ARIHANT	153	159.2
ARMAN FI	263	270.65
ARO GRAN	68.2	68.1
ARROW GR	486.85	485.9
ARSHIYA	99.4	101.25
ARSS INF	62.7	67.4
ARTEM GL	121.05	121.25
ARVIND L	424.2	426.35
ARVIND S	182.35	181.5
ASAHI IN	364.05	367.2
ASAHI SO	343.6	339.45
ASHAPURA	91.25	93
ASHAPURA	522.2	522.05
ASHIANA	172.2	173.1
ASHOKA B	248.4	249.8
ASIAN GR	502.3	496.3
ASIAN HO	140.8	140.25
ASIAN HO	268	269.95
ASPINWAL	400.6	395.95
ASTEC LI	552.25	551.4
ASTRA MI	112.2	113.3
ASTRAL P	834.2	833.3
ASTRAZEN	1112.2	1113.1
ATLANTA	99.5	103.35
ATUL AUT	421.85	425.75
ATUL LTD	2535.6	2545.2
AU SMALL	684.6	687.65
AURIONPR	171.3	174.7
AUSOM EN	59.25	60.45
AUTOLINE	106.1	111.65
AUTOLITE	69.6	71.3
AUTOMOTI	80.85	81.5
AUTOMOTI	1376.65	1378.95
AVADH SU	1048.5	998.8
AVANTI F	2578.75	2562.25
AXISCADE	144.5	149.8
AYM SYNT	59.9	60.2
B.L.KASH	60.3	61.4
BAJAJ CO	467.9	473.8
BAJAJ EL	448.05	453.9
BAJAJ HO	2896.6	2901.5
BAL PHAR	97.2	95.65
BALAJI T	158.2	159.3
BALKRISH	69.95	70.85
BALKRISH	2186.55	2096.85
BALMER L	262.85	269.1
BALRAMPU	157.7	152.8
BANARAS	63.6	65.05
BANCO PR	239.75	243.9
BANK OF	184	185.3
BANNARI	319.9	321.9
BANNARI	2258.35	2300.8
BANSAL M	119.55	120.5
BANSWARA	131.35	132.5
BASF IND	1993.85	2021.9
BATA IND	723.65	716.55
BAYER CR	3946.05	3989.15
BEARDSEL	64.2	65.1
BEML LIM	1564.55	1606.6
BERGER P	251	251.5
BETA DRU	194.15	192
BF INVES	389.15	385.55
BF UTILI	469.05	480.7
BGR ENER	130.7	131.7
BHAGERIA	282.4	282.65
BHAGYANA	55.15	55.6
BHANSALI	165.15	173.8
BHARAT B	1085.85	1100.3
BHARAT F	696.8	675.3
BHARAT F	993.15	982.55
BHARAT G	185.05	188.45
BHARAT R	194.7	199.45
BHARAT R	3662.45	3714.45
BHARAT W	114.35	111.5
BHARTIYA	549.5	552.6
BHUSHAN	67.05	67.45
BIGBLOC	119.8	118.95
BINANI I	92.65	91.15
BIOCON L	512.85	512.75
BIRLA CO	1127	1146.7
BLISS GV	191.15	190.6
BLS INTL	230.4	233.95
BLUE DAR	4137.85	4154.3
BLUE STA	750.75	742.45
BODAL CH	164.5	166.65
BOMBAY B	1489.4	1514.5
BOMBAY D	202.2	201.35
BOMBAY R	177.75	175.05
BPL LTD	76.15	76.1
BRIGADE	297.35	299.7
BROOKS L	105.15	104.05
BSE LIMI	921.95	929.95
BSL LTD	66.95	68.15
CADSYS (	110	112
CAMBRIDG	73.6	73.5
CAMLIN F	104.7	101
CAN FIN	464.15	458.8
CANARA B	373.85	367.

ఇక యూరియా బస్తా 45 కిలోలే!



- ఇప్పటి వరకు బస్తా అంటే 50 కిలోలు
- వినియోగాన్ని తగ్గించేందుకు కొత్త ప్రయోగం
- 30 లక్షల టన్నుల వినియోగాన్ని తగ్గించవచ్చు
- రూ.5 వేల కోట్లు ఆదా చేయవచ్చని అంచనా
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్రం



సాక్షి, అమరావతి

భారీ రాయితీపై రైతులకు సరఫరా చేస్తున్న యూరియా వినియోగాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఉన్న 50 కిలోల బస్తా పరిమాణాన్ని 45 కేజీలకే పరిమితం చేసింది. ఆ మేరకు ధర కూడా బస్తాకు రూ.29.50పై తగ్గుతుంది. ఇలా చేయడం వల్ల దేశవ్యాప్తంగా ఏటా సుమారు 30 లక్షల టన్నుల వినియోగాన్ని తగ్గించవచ్చని అంచనా వేసింది. ఫలితంగా ప్రభుత్వ ఖజానాపై రూ.5 వేల కోట్ల సబ్సిడీ భారం తగ్గుతుందని భావిస్తున్నారు. కేంద్ర రసాయనాల, ఎరువుల మంత్రిత్వ శాఖకు కేంద్రప్రభుత్వం ఈమేరకు అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా అమ్ముడయిన తర్వాత ఈ విధానం అమల్లోకి వస్తుంది. మార్కెట్ వర్గాల అంచనా ప్రకారం ఏప్రిల్ ఒకటి నుంచి ఈ విధానం అమలవుతుంది.

దేశంలో వినియోగం 3 కోట్ల టన్నులు...

ప్రభుత్వం అత్యధిక సబ్సిడీతో సరఫరా చేస్తున్న ఎరువులలో యూరియాది అగ్రస్థానం. ప్రతి ఏటా 3 కోట్ల టన్నులకు పైగా యూరియా వినియోగిస్తున్నారు. ఇందులో 2.20 కోట్ల టన్నులు దేశీయంగా ఉత్పత్తి అవుతుండగా మిగతా 80 లక్షల టన్నులను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. టన్నుకయ్యే ఉత్పత్తి వ్యయాన్ని బట్టి ప్రభుత్వం బస్తాకు 5 వందల నుంచి రూ.8 వందల మధ్య ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. ఉత్పత్తి వ్యయం ఎంత అనే దాంతో నిమిత్తం లేకుండా కేంద్రప్రభుత్వం నిర్ణయించిన రూ.295లకే 50 కిలోల యూరియా బస్తాను రైతులకు విక్రయించాలి. భారీ సబ్సిడీ ఉండడంతో యూరియా ఇటీవలి కాలంలో దారి మళ్లింది. పెద్ద ఎత్తున దుర్వినియోగం అవుతున్నట్టు తేలడంతో వేప పూత వేసిన యూరియానే తయారు చేయాలని కేంద్రం ఆంక్షలు విధించింది. ఫలితంగా యూరియాను ఇతర పారిశ్రామిక అవసరాలకు వినియోగించకుండా కట్టడి చేయగలిగారు.

రైతులు సానుకూలంగా స్వీకరిస్తారా?

ఈ నేపథ్యంలోనే బస్తా సైజును కూడా తగ్గించగలిగితే మరింత ఆదా చేయవచ్చని కేంద్ర రసాయన, ఎరువుల మంత్రిత్వ శాఖ చేసిన సూచనను కేంద్రం ఆమోదించింది. రైతులు సహజంగా బస్తాల లెక్కన పొలానికి యూరియా వేస్తుంటారు. రైతు మనసులో బస్తా అంటే 50 కిలోలే అనేది బాగా నాటుకు పోయింది. ఈ పరిస్థితుల్లో 5 కిలోలు తగ్గించినా ఎటువంటి ఇబ్బంది ఉండదన్నది ఎరువుల మంత్రిత్వ శాఖ యోచన. అయితే ఈ ప్రయోగాన్ని రైతులు ఎంతవరకు స్వీకరిస్తారన్న దానిపై పలు సందేహాలు ఉన్నాయి. రైతు బస్తాల లెక్క కాకుండా కిలోల లెక్క ప్రకారం వాడితే వినియోగం ఎక్కువ అయ్యే అవకాశమూ ఉంది. ప్రస్తుతం పది బస్తాలు వాడే రైతు ముమ్మందు 11 బస్తాలు వాడాల్సి వస్తుంది.

కంపెనీల వాదన ఇలా...

ప్రస్తుతం టన్ను యూరియాను 50 కిలోల చొప్పున 20 బస్తాల్లో నింపి పంపిణీ చేస్తున్నారు. అదే 45 కిలోల లెక్కన అయితే 23 బస్తాల్లో నింపాల్సి ఉంటుంది. దీనివల్ల తమపై అదనపు భారం పడుతుందని ఎరువుల కంపెనీలు వాపోతున్నాయి. ఒక్కో బస్తాకు కనీసం 17 రూపాయల వ్యయం అవుతుంది. మరో మూడు బస్తాలు పెరగడం అంటే టన్నుకు రూ.51 అదనపు వ్యయం అవుతుందని పేర్కొంటున్నాయి. భారతీయ సగటు రైతు మనస్తత్వాన్ని ఆధారం చేసుకుని ఈ నిర్ణయం తీసుకున్నందు వల్ల దేశ వ్యాప్తంగా వినియోగించే 3 కోట్ల టన్నుల యూరియాలో కనీసం పది శాతం తగ్గుతుంది. ఫలితంగా 30 లక్షల టన్నుల యూరియా వినియోగాన్ని తగ్గించవచ్చు. ప్రభుత్వ ఖజానాపై భారాన్నీ తగ్గించుకోవచ్చునని వ్యవసాయాధికారులు విశ్లేషిస్తున్నారు.

10న మల్లన్నకు పుష్పార్చన

శ్రీశైలం: శ్రీశైల మహాక్షేత్రంలో ఈ నెల 10న మార్గశిర మాస పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు విశేష పుష్పార్చన నిర్వహించనున్నట్లు ఈవో భరత్‌గుప్త మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 10వ తేదీ సాయంత్రం ఆలయ పుష్కరిణి వద్ద ఈ పూజా కార్యక్రమం జరిపించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రెండు టన్నులకు పైగా పుష్పాలతో స్వామి అమ్మవార్లను అర్చించనున్నట్లు పేర్కొన్నారు. 21 రకాల పుష్పాలు, మరువం, దవణం, బిల్వం మొదలైన పత్రాలు వినియోగించనున్నట్లు తెలిపారు. పుష్పాలను విరాళంగా అందజేయదలిచిన వారు దేవస్థానం ఉద్యాన విభాగం అధికారులకు 10వ తేదీలోగా చేర్చాల్సి ఉంటుంది. ఇతర వివరాలకు దేవస్థానం ఉద్యాన విభాగం సంచాలకుడిని 9493623087 నంబరు ద్వారా సంప్రదించవచ్చు.

సచివాలయంలో పాము కలకలం

సాక్షి, అమరావతి: వెలగపూడి తాత్కాలిక సచివాలయం రెండో బ్లాక్‌లోని హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో మంగళవారం పాము ప్రత్యక్షమైంది. కార్యాలయం పని వేళలకు ముందు సిబ్బంది శుభ్రం చేసే సమయంలో కప్‌బోర్డు నుంచి పాము బయటకు వచ్చింది. దీంతో సిబ్బంది కంగారు పడి సహచరులను పిలిచారు. తర్వాత దానిని చంపి సచివాలయం బయట పడేశారు.

దేవుడు పిలుస్తున్నాడంటూ ఆత్మహత్య

తాళ్లరేవు (ముమ్మిడివరం): దేవుడు తనను పిలుస్తున్నాడంటూ తూర్పుగోదావరి జిల్లా తాళ్లరేవు మండలం జార్జిపేట గ్రామానికి చెందిన యాళ్ల గాయత్రీదేవి (20) అనే యువతి మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పెళ్లి అయిన 11 రోజులకే నవవధువు తనువు చాలించడం కలకలం రేపింది. యానాంలోని ఒక వస్త్ర దుకాణంలో పని చేస్తున్న గాయత్రీదేవి నాలుగేళ్ల క్రితం ఓ మతాన్ని స్వీకరించింది. అప్పటి నుంచి అమితమైన భక్తిభావనతో నిరంతరం ప్రార్థనలు చేస్తుండేది. గత కొన్ని రోజులుగా ఆమె వైఖరి మారుతూ వచ్చింది. తన జీవితం దైవకుమారుడికి అంకితమని, ఆయనలో ఐక్యమయ్యే రోజు దగ్గర్లో ఉందంటూ కుటుంబ సభ్యులకు చెబుతుండేది. ఈ నేపథ్యంలో ఒక రోజు గొంతు నొక్కుకుని చనిపోయేందుకు ప్రయత్నించగా కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. గాయత్రికి పెళ్లి చేస్తే మార్పు వస్తుందని పెద్దలు చెప్పడంతో నవంబర్ 25వ తేదీన కాకినాడకు చెందిన యాళ్ల సత్యమూర్తికి ఇచ్చి వివాహం చేశారు. ఆటోడ్రైవర్ అయిన సత్యమూర్తి భార్యను బాగానే చూసుకుంటున్నప్పటికీ ప్రార్థనలు చేయలేకపోతున్నానని గాయత్రి దిగులుగా ఉండేదని కుటుంబ సభ్యులు చెప్పారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఏడాది ఆగస్టు 10న కరప మండలంలో ముగ్గురు మహిళలు కూడా ఇదేరీతిలో ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం.

బాబుకు దిమ్మతిరిగేలా ప్రజలు తీర్పివ్వాలి

- అన్ని వ్యవస్థలను మేనేజ్ చేయడంలో బాబు సిద్ధహస్తుడు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి



అగనంపూడి (గాజువాక): వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు దిమ్మతిరిగేలా ప్రజలు తీర్పు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి పిలుపునిచ్చారు. విశాఖ జిల్లా మాడుగుల, భీమిలి నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ బూత్ కన్వీనర్ల శిక్షణ శిబిరం మూడో రోజు కార్యక్రమంలో మంగళవారం ఆమె హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయదుందుభి మోగించడానికి బూత్ కన్వీనర్లు, ఏజెంట్లే కీలకమన్నారు. వైఎస్సార్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో విద్యాదాతగా, ఆరోగ్యశ్రీతో ప్రాణదాతగా కీర్తికెక్కితే, చంద్రబాబు రైతులు, మహిళల ఉసురుతీసిన దగాకోరుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. మీడియా తోపాటు అన్ని వ్యవస్థలను మేనేజ్ చేయడంలో బాబు సిద్ధహస్తుడని ధ్వజమెత్తారు.

క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి

పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విశాఖ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ వేణుంబాక విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి జిల్లాల్లోని 68 అసెంబ్లీ స్థానాల్లో పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. 2004లో అధికారాన్ని చేపట్టిన వైఎస్సార్ మహానాయకునిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నారని తెలిపారు. అటువంటి పాలనను అందివ్వాలనే సంకల్పంతో జగన్ అలుపెరగని పోరాటం చేస్తున్నారని చెప్పారు. పేదరికం లేకుండా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జగన్ ఉన్నారని, వాటిని నెరవేర్చడానికి ప్రతి కార్యకర్త, నాయకుడు పనిచేయాలని కోరారు. ప్రతి కుటుంబం ఉన్నత స్థాయిలో ఉండటానికి జగన్ నవరత్నాలను ప్రకటించారన్నారు. రాష్ట్రంలో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా చంద్రబాబు భర్తీ చేయరని, ఆయన దృష్టిలో ప్రభుత్వ ఉద్యోగం దండగ అనే భావన ఉండడమే దీనికి కారణమన్నారు. అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రూ.లక్షల కోట్లు దోచుకోవడం తప్ప అక్కడ ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. లక్షల ఉద్యోగాలు, రూ.లక్షల కోట్ల పెట్టుబడులు, ప్రపంచదేశాలకే తలమానికంగా అమరావతి నిర్మాణం, రుణమాఫీ ఇవన్నీ కాగితాలకే పరిమితమని ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్ ఈ రెండు సాధిస్తే లక్షల్లో ఉద్యోగాలు, రాయితీలు, పెట్టుబడులు వచ్చేవని, కేవలం ఓటుకు కోట్లు కేసు నుంచి తప్పించుకోవడానికే హైదరాబాద్ నుంచి పారిపోయారని ధ్వజమెత్తారు. మాడుగల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బూత్ ఏజెంట్లు, కన్వీనర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. విశాఖపట్నం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు తైనాల విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, అనకాపల్లి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, పార్టీ విశాఖ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్, అనకాపల్లి పార్లమెంటరీ సమన్వయకర్త వరుదు కల్యాణి, భీమిలి, గాజువాక నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తలు అక్కరమాని విజయనిర్మల, తిప్పల నాగిరెడ్డి తదితరులు మాట్లాడారు.

ఎస్వీబీసీని కొల్లగొట్టేశారు!

- కోట్లల్లోనే నిధుల దుర్వినియోగం
- రూ.4 కోట్ల ఖర్చుపై తేలని లెక్కలు
- నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు
- సీఈవో నరసింహారావు తొలగింపునకు రంగం సిద్ధం
- విజిలెన్స్ విచారణ పూర్తి.. ఈవోకి నివేదిక సమర్పణ



సాక్షి ప్రతినిధి, తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్వీబీసీ)లో కోట్లకొద్దీ నిధుల దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తోంది. రెండేళ్లుగా ఖర్చు చేస్తున్న ఛానల్ నిధులకు లెక్కాపత్రాలు లేవు. బిల్లులను చూసి విజిలెన్స్ అధికారులు నివ్వెరపోయినట్లు సమాచారం. ఛానల్‌లో అక్రమాలపై ఇటీవల ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు విచారణ జరిపారు. తాము గుర్తించిన అవకతవకలపై నివేదికను టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌కి సమర్పించారు. దీన్ని చూసిన ఆయన కొత్త సీఈవో నియామకానికి నోటిఫికేషన్ జారీ చేశారు. 2015 సెప్టెంబరులో ఎస్వీబీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నరసింహారావు బాధ్యతలు చేపట్టారు. మొదట్లో కార్యక్రమాలు బాగానేఉన్నా రానురాను ఉద్యోగుల్లో అంతర్యుద్ధం మొదలైంది. తనకు ఇష్టమైన ఉద్యోగులను సీఈవో ప్రోత్సహించడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు ఇచ్చారన్న ఆరోపణలొచ్చాయి. మహిళా ఉద్యోగులపై వేధింపులు, ఇష్టారాజ్యంగా నిధులు వాడకం, అడ్డగోలుగా నియామకాల వంటివి జరిగాయనీ, వీటన్నింటికీ సీఈవోనే బాధ్యుడని కొంతమంది ఉద్యోగులు ఆరోపణలు చేశారు. వీటితోడు ఛానల్ నిర్వహణ కోసం కేటాయిస్తున్న శ్రీవారి నిధులు దుర్వినియోగం అవుతున్నాయని.. సీఈవో ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నారని పలువురు ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతికి చెందిన రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి రంగంలోకి దిగి ఆందోళనలు చేశారు. సీఈవోపై విచారణకు డిమాండ్ చేశారు. ఈవో విచారణకు విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. చీఫ్ విజిలెన్స్, సెక్యూరిటీ ఆఫీసర్ రవికృష్ణ పర్యవేక్షణలో విచారణ జరిపారు.

అవకతవకలు నిజమే..

- పరికరాల కొనుగోలు, ఇతరత్రా పనులకు టెండర్ల విధానం పాటించకుండా ఇష్టమొచ్చినట్లు పనులు అప్పగించి నిధులు ఖర్చు చేశారు.
- నిబంధనలకు విరుద్ధంగా 58 మంది సిబ్బందిని నియమించుకున్నారు. తమకిష్టమైన వారిని, రాజకీయ నాయకులు సిఫార్సు చేసిన వారిని కెమెరామెన్లు, కాపీ ఎడిటర్లు, ప్రొడ్యూసర్లుగా నియమించారు.
- ఇకపోతే వాహనాల వాడకం, సీసీ కెమెరాల ఏర్పాటు, అన్నమయ్య పాటకు పట్టాభిషేకం వంటి కార్యక్రమాల రూపకల్పనలోనూ పెద్దఎత్తున అవకతవకలు జరిగాయి. అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఎపిసోడ్లు రూపొందించారు. ఒక్కో ఎపిసోడ్‌కు రూ.4.25 లక్షలు చెల్లిస్తున్నారు. కేవలం యాంకర్ పార్టులు మార్చి పాత వాటినే కొత్త వాటిగా చూపుతున్నారన్నది ఆరోపణ. మొత్తం రూ.4 కోట్ల ఖర్చులకు సంబంధించిన బిల్లులు లేవని విజిలెన్స్ గుర్తించినట్లు సమాచారం.
- ఉన్న ఖరీదైన కెమెరాలు మరమ్మతులు చేయించకుండా బ్రహ్మోత్సవాల సమయంలో బయట నుంచి అధిక మొత్తంలో అద్దెకు తీసుకుని ఏటా రూ.10 లక్షలకు పైగా ఖర్చు చేస్తున్నారు.
- ఆఫీసులో అడ్మిన్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్లు లేరు. జూనియర్లతోనే వ్యవహారాలను నడిపిస్తున్నారు.

నివేదిక అందజేశాం: ఎస్వీబీసీ అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఈవో ఆదేశాల మేరకు సమగ్ర విచారణ జరిపాం. ఎనిమిది మంది అధికారులు అన్ని కోణాల్లో విచారణ జరిపారు. మూడు రోజుల కిందటే నివేదికను టీటీడీ ఈవోకి అందజేశాం. నివేదికలోని వివరాలను వెల్లడించకూడదు. – ఆకే రవికృష్ణ, సీవీఎస్వో, టీటీడీ

నివేదికను బయటపెట్టాలి: విజిలెన్స్ విచారణకు సంబంధించిన నివేదికను బయట పెట్టాలి. నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ సీఈవోను కస్టడీలోకి తీసుకుని దుర్వినియోగం చేసిన శ్రీవారి సొమ్ములను రికవరీ చేయాలి. ఈ విషయంలో న్యాయం కోసం హైకోర్టుకు వెళ్తున్నాం.
–నవీన్‌కుమార్‌రెడ్డి, రాయలసీమ పోరాట సమితి కన్వీనర్

శోభన్‌బాబుపై శాఖాపరమైన చర్యలు
ఏసీబీ డీజీ ఆర్పీ ఠాకూర్

సాక్షి, అమరావతి: అవినీతి ప్రభుత్వ అధికారులకు కీలక సమాచారాన్ని ముందే లీకులిస్తున్న రహస్య విభాగం మేనేజర్ శోభన్‌బాబు గుట్టురట్టు కావడంతో ఏసీబీ ప్రతిష్ట మసకబారుతోంది. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల అవినీతిని డేగ కళ్లతో గమనించాల్సిన ఏసీబీ తన కార్యాలయంలోనే ఇంటి దొంగను కనిపెట్టడానికి ఏడాదిన్నర పట్టడం శోచనీయం. ఎట్టకేలకు అతన్ని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేసి శాఖాపరమైన దర్యాప్తు చేపట్టినట్టు ఏసీబీ డీజీ ఆర్పీ ఠాకూర్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున ఏసీబీ దాడులు చేస్తున్నప్పటికీ అవినీతి అధికారులతో శోభన్‌బాబు కుమ్మక్కయి.. ముందుగానే ఏసీబీ దాడుల సమాచారాన్ని వారికి అందవేస్తున్నట్టు తాజాగా గుర్తించారు. 50 మందికిపైగా అవినీతిపరులతో ఆయన సంప్రదింపులు జరిపినట్టు కాల్‌డేటా ఆధారంగా ఏసీబీ ఉన్నతాధికారులు గుర్తించారు. విశాఖపట్నం జిల్లా గాజువాకలో సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేసిన దొడ్డవనేని వెంకయ్యనాయుడుపై ఈ ఏడాది జూన్ 17న ఏసీబీ అధికారులు ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేశారు. ఆ దాడులకు రెండు రోజుల ముందే శోభన్‌బాబు ఆయనకు సమాచారాన్ని లీక్ చేసినట్టు గుర్తించారు. గడిచిన ఏడాదిన్నర కాలంలో ఆయన రాష్ట్రంలోని అవినీతి అధికారులతో 275 సార్లు ఫోన్‌లో మాట్లాడినట్టు నిర్ధారించారు. గుంటూరు జిల్లాలో చనిపోయిన వ్యక్తి పేరుతో తీసుకున్న సిమ్ 8688132957ను తన వ్యక్తిగత నంబర్‌గా తీసుకుని లీకులకు ఉపయోగించినట్టు చెబుతున్నారు.

హోదా కోసం యువతరం ఉద్యమించాలి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి పిలుపు
- ప్రత్యేక హోదా సాధనే మనందరి లక్ష్యం
- దశల వారీగా హోదా సాధన ఉద్యమం
- తిరుపతిలో రెండో దశ ప్రత్యేక యువ సమావేశం



ప్రత్యేక యువ సమావేశానికి హాజరైన యువకులు (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి

సాక్షి ప్రతినిధి, తిరుపతి: ప్రత్యేక హోదా సాధన కోసం రాష్ట్రంలోని యువతరం ఉద్యమించాలని చంద్రగిరి ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సేవాదళ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా వల్లనే రాష్ట్రం త్వరితగతిన పురోగమిస్తుందని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి తిరుపతి సమీపంలోని తుమ్మలగుంట మైదానంలో రెండో దశ ప్రత్యేక యువ సమావేశం జరిగింది. సుమారు వెయ్యి మందికి పైగా విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ప్రత్యేక హోదా ఆవశ్యకతపై ఎమ్మెల్యే చెవిరెడ్డి విద్యార్థులు, యువజనులకు వివరించారు. గతంలో హోదా గుర్తింపు పొందిన రాష్ట్రాలు మూడేళ్ల వ్యవధిలోనే సాధించిన ప్రగతి, అక్కడ పెరిగిన జీడీపీని ఉదహరించారు. ఏపీ విషయంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఉదాసీనంగా వ్యవహరించడం దారుణమన్నారు. హోదా వల్ల పరిశ్రమలకు రాయితీలు లభించడమే కాకుండా దాదాపు రెండున్నర లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించే వీలుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల యువకులూ రాజకీయ పార్టీలకు అతీతంగా హోదా సాధన కోసం ఉద్యమించాలన్నారు. పోరాటాలను దశలవారీగా ఉధృతం చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను త్వరలో రూపొందిస్తామన్నారు. ద్రవిడ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ కంకణాల రత్నయ్య మాట్లాడుతూ, కేంద్రం దిగొచ్చే వరకూ అన్ని స్థాయిల్లోనూ ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా యువకులు పోరాటాన్ని భుజానికెత్తుకోవాలని సూచించారు. సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ రాఘవరెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎస్వీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ శేషారెడ్డి, న్యాయవాది మాసమయ్య, వేద పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బ్రహ్మాజీలు హోదా సాధన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబుల్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దామినేటి కేశవులు, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోదా సాధిస్తామంటూ యువకులు ప్రతినబూనారు.

సర్వరాయసాగర్‌కు నీటి నిలిపివేతపై ఆగ్రహం



నీరు విడుదల చేయాలంటూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

- కలెక్టరేట్ ఎదుట వైఎస్సార్‌సీపీ నేతల ధర్నా
- అధికార పార్టీ నేతల ఆదేశాలతోనే అధికారుల చర్య

కడప సెవెన్‌రోడ్స్: గాలేరు-నగరి ప్రాజెక్టులో అంతర్భాగమైన సర్వరాయ సాగర్‌కు సాగు నీటి విడుదలను అర్ధాంతరంగా నిలిపివేయడాన్ని నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ నేతలు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశైలం నుంచి గండికోట రిజర్వాయర్‌కు నీరు వస్తున్నందున సర్వరాయ సాగర్‌కు 1 టీఎంసీ ఇవ్వాలని కోరుతూ తాను పాదయాత్ర చేపట్టాలని తొలుత నిర్ణయించానన్నారు. నీరు విడుదల చేస్తామని కలెక్టర్ బాబురావు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పాదయాత్రను తాత్కాలికంగా విరమించానన్నారు. సోమవారం సర్వరాయసాగర్‌కు అధికారులు ఐదారు గంటల పాటు నీరు విడుదల చేశారని చెప్పారు. ఇందువల్ల వైఎస్సార్ కాంగ్రెస్‌కు ప్రజల్లో మంచి పేరు వస్తుందని భయపడిన టీడీపీ నేతలు మంత్రి ద్వారా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి నీటి విడుదలను ఆపివేయించారని ఆరోపించారు. ఇందుకు చూపుతున్న సాంకేతిక కారణాలు సహేతుకంగా లేవన్నారు. అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి రైతుల జీవితాలతో చెలగాటమాడడం సరైంది కాదన్నారు. మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రాజెక్టులు 80 శాతం పూర్తయ్యాయన్నారు. ధర్నాలో కడప ఎమ్మెల్యే ఎస్‌బీ అంజద్‌బాషా, మేయర్ కె సురేష్‌బాబు, ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నిత్యం విషం తింటున్నాం


- పండ్లే కాదు ఉప్పు, పప్పు అన్నీ కల్తీయే?
- కల్తీకి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి?: హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: 'నిత్యం విషమే తింటున్నాం. మన పిల్లలు కూడా ఈ విషాన్నే తినాల్సి వస్తోంది. రసాయనాలతో పండించిన, మగ్గబెట్టిన ఫలాలే కాదు.. పాలు, పెరుగు, పంచదార, ఉప్పు, బియ్యం.. ఇలా అన్నీ కల్తీనే. ఈ కల్తీకి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి? ఏం యంత్రాంగాన్ని ఏర్పాటు చేశాయి? తనిఖీలు ఏమైనా చేస్తున్నారా? కోర్టులో కేసు విచారణకు వచ్చినప్పుడు మాత్రం అది చేస్తున్నాం.. ఇది చేస్తున్నాం.. అని చెబుతారు. లేదంటూ దాని గురించే పట్టించుకోరు. అయినా మీ బాధ్యతల గురించి మేం ఎందుకు చెప్పాలి? మీ అంతట మీరు మీ బాధ్యతలను నిర్వర్తించలేరా? మేం చెబితే పాలనలో కోర్టులు జోక్యం చేసుకుంటున్నాయంటారు. చెప్పకపోతే మీరంతట మీరు చేయరు. కాల్షియం కార్బైడ్ ఉపయోగించి పళ్లను మగ్గబెడుతున్న వారికి సంబంధించి ఇటీవలి కాలంలో ఎన్ని తనిఖీలు చేశారు? ఎన్ని కేసులు పెట్టారు? ఎంత మందిని ప్రాసిక్యూట్ చేశారు? ఈ వివరాలన్నీ తదుపరి విచారణ నాటికి కోర్టు ముందుంచండి. లేనిపక్షంలో కోర్టులంటే ఏమిటో తెలుసుకునేందుకు సిద్ధంగా ఉండండి' అని ఉమ్మడి హైకోర్టు ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలకు తేల్చిచెప్పింది. కాల్షియం కార్బైడ్‌ను ఉపయోగించి పండ్ల వ్యాపారులు కాయల్ని మగ్గబెట్టి అమ్మకాలు చేస్తుండటంపై పత్రికల్లో వచ్చిన కథనాన్ని హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా (పిల్) పరిగణించింది. ఈ వ్యాజ్యాన్ని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం మరోసారి విచారణ జరిపింది. ఈ కేసులో కోర్టుకు సహాయకారిగా (అమికస్ క్యూరీ) నియమితులైన సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదిస్తూ.. ప్రతీ ఒక్కటి కల్తీ అవుతున్నాయన్నారు. కల్తీలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. తనిఖీలు నిర్వహించే అధికారుల సంఖ్య కూడా నామమాత్రంగా ఉందని తెలిపారు. ధర్మాసనం స్పందిస్తూ.. ఆకస్మిక తనిఖీలు ఎన్ని చేశారు, ఎంతమందిపై కేసు నమోదు చేశారు, కోర్టుల్లో శిక్షలు పడ్డాయా, లేదా పూర్తి వివరాలతో కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని రెండు రాష్ట్రాలను ధర్మాసనం ఆదేశించింది. విచారణ వచ్చే వారానికి వాయిదా పడింది.

2018కి పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇవ్వలేదు: రఘువీరా

సాక్షి, న్యూఢిల్లీ: పోలవరం ప్ర

సాక్షి స్పోర్ట్స్
బుధవారం 6-12-2017



హోల్డర్‌పై టెస్టు మ్యాచ్ నిషేధం

వెస్టిండీస్ కెప్టెన్ జాసన్ హోల్డర్ ఒక టెస్టు మ్యాచ్ నిషేధానికి గురయ్యాడు. న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లో సోమవారం ముగిసిన మొదటి టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా హోల్డర్‌పై ఐసీసీ టెస్టు నిషేధంతో పాటు 60 శాతం మ్యాచ్ ఫీజు కోత విధించింది. మిగతా జట్టు సభ్యుల మ్యాచ్ ఫీజులో 30 శాతం కోత పెట్టారు. ఏప్రిల్‌లో పాకిస్తాన్‌తో జరిగిన టెస్టులోనూ విండీస్ స్లో ఓవర్ రేట్ నమోదు చేసింది. తాజా టెస్టులోనూ నిర్ణీత సయమానికి మూడు ఓవర్లు తక్కువ వేసింది. ఏడాదిలో రెండుసార్లు ఇలా జరగడంతో హోల్డర్ నస్సెన్షన్ ఎదుర్కోవాల్సి వచ్చింది.



'నవ' చరిత్రకు 'ఏడు' కావాలి

మూడో టెస్టులో విజయం దిశగా భారత్

- శ్రీలంక లక్ష్యం 410, ప్రస్తుతం 31/3
- భారత్ రెండో ఇన్నింగ్స్ 246/5 డిక్లేర్డ్

టీమిండియా బౌలర్లు లంక తొలి ఇన్నింగ్స్‌ను ముగించారు. బ్యాట్స్‌మెన్ ప్రత్యర్థి ముందు కష్టసాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. మళ్లీ ఆఖరి రోజు బౌలర్ల వంతు వచ్చేసింది. ఢిల్లీ టెస్టు గెలిచేందుకు... మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకునేందుకు ఇంకా 7 వికెట్ల దూరంలో ఉంది భారత్. పిచ్ పరిస్థితుల దృష్ట్యా ఐదో రోజు మూడో సెషన్‌కు ముందే లంకను చుట్టేసినా ఆశ్చర్యం లేదు!

న్యూఢిల్లీ: వరుసగా తొమ్మిదో టెస్టు సిరీస్ విజయానికి భారత్ మూడు (3 వికెట్లు) అడుగులు వేసింది. మూడో టెస్టులో ఇక ఒక రోజు ఆటే మిగిలుంది. 7 వికెట్లు అడ్డుగా ఉన్నాయి. కాలుష్యం కాటేయకపోతే... ఆటలో అంతరాయం లేకపోతే... ఆఖరి టెస్టును, 2-0తో సిరీస్‌ను... గెలుచుకునేందుకు బౌలర్లు చెమటోడ్చితే చాలు! సఫారీ పర్యటనకు టీమిండియా కొండంత ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావొచ్చు. ఒకవేళ అనూహ్య పరిస్థితుల నడుమ ఈ మ్యాచ్ 'డ్రా'గా ముగిసినా భారత్ 1-0తో సిరీస్‌ను సొంతం చేసుకుంటుంది. తద్వారా టెస్టు క్రికెట్ చరిత్రలో వరుసగా తొమ్మిది సిరీస్ విజయాలు సాధించిన ఆస్ట్రేలియా రికార్డును సమం చేసి 'నవ' చరిత్రను సృష్టిస్తుంది.

మొదట 356/9 ఓవర్‌నైట్ స్కోరుతో ఆట కొనసాగించిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్ 373 వద్ద ముగిసింది. కెప్టెన్ చండిమాల్ (361 బంతుల్లో 164; 21 ఫోర్లు, 1 సిక్స్) కెరీర్ బెస్ట్ స్కోరు చేశాడు. ఇషాంత్ (3/98) బౌలింగ్‌లో చివరి వికెట్‌గా నిష్క్రమించాడు. తర్వాత భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 52.2 ఓవర్లలో 5 వికెట్లకు 246 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ధావన్ (91 బంతుల్లో 67; 5 ఫోర్లు, 1 సిక్స్), కోహ్లి (58 బంతుల్లో 50; 3 ఫోర్లు), రోహిత్ శర్మ (49 బంతుల్లో 50 నాటౌట్; 5 ఫోర్లు) అర్ధ సెంచరీలు సాధించారు.

వేగంగా... వన్డేలాగా..

భారత ఆటగాళ్లు ఒకే రోజు బంతితో, బ్యాట్‌తో ప్రతాపం చూపారు. ఆఖరి టెస్టులో ఆధిపత్యం చాటారు. తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల ఆధిక్యం దక్కించుకున్న భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఓవర్‌కు 4.7 రన్‌రేట్ చొప్పున పరుగులు చేసింది. లంచ్‌కు ముందే... 29 పరుగులకే విజయ్ (9), రహానే (10) వికెట్లను కోల్పోయినప్పటికీ మ్యాచ్‌లో మరింత పట్టుబిగించేందుకు ధావన్, పుజారా (66 బంతుల్లో 49; 5 ఫోర్లు) వేగం పెంచారు. మరో వికెట్ పడకుండా జట్టు స్కోరును 30వ ఓవర్లో 100 పరుగులు దాటించారు. అనంతరం కాసేపటికే పుజారాను డిసిల్వా అవుట్ చేశాడు. దీంతో క్రీజులో ధావన్‌కు జతయిన కెప్టెన్ కోహ్లి ధాటిగా ఆడాడు. అతని అండతో ధావన్ 83 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ధావన్ నిష్క్రమణ తర్వాత రోహిత్ శర్మ రావడంతో స్కోరు పుంజుకుంది. కోహ్లి, రోహిత్‌లు వన్డే తరహాలో పరుగులు చేశారు. కోహ్లి 55 బంతుల్లో 3 ఫోర్లతో అర్ధసెంచరీ చేసిన వెంటనే గమగే బౌలింగ్‌లో అవుటయ్యాడు. తర్వాత జడేజా క్రీజులోకి వచ్చాడు. రోహిత్ అర్ధ శతకం పూర్తికాగానే కెప్టెన్ కోహ్లి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని భారత్ లంకకు 410 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్: 536/7 డిక్లేర్డ్

శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 373

భారత్ రెండో ఇన్నింగ్స్: మురళీ విజయ్ (సి) డిక్‌వెలా (బి) లక్మల్ 9; ధావన్ (స్టంప్డ్) డిక్‌వెలా (బి) సందకన్ 67; రహానే (సి) సందకన్ (బి) పెరీరా 10; పుజారా (సి) మాథ్యూస్ (బి) డిసిల్వా 49; కోహ్లి (సి) లక్మల్ (బి) గమగే 50; రోహిత్ శర్మ నాటౌట్ 50; జడేజా నాటౌట్ 4; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (52.2 ఓవర్లలో 5 వికెట్లకు డిక్లేర్డ్) 246**

వికెట్ల పతనం: 1-10, 2-29, 3-106, 4-144, 5-234.

బౌలింగ్: లక్మల్ 14-3-60-1, గమగే 12.2-1-48-1, పెరీరా 11-0-54-1, ధనంజయ 5-0-31-1, సందకన్ 10-0-50-1.

శ్రీలంక రెండో ఇన్నింగ్స్: కరుణరత్నే (సి) సాహా (బి) జడేజా 13; సమరవిక్రమ (సి) రహానే (బి) షమీ 5; ధనంజయ బ్యాటింగ్ 13; లక్మల్ (బి) జడేజా 0; మాథ్యూస్ బ్యాటింగ్ 0; ఎక్స్‌ట్రాలు 0; **మొత్తం (16 ఓవర్లలో 3 వికెట్లకు) 31.**

వికెట్ల పతనం: 1-14, 2-31, 3-31.

బౌలింగ్: ఇషాంత్ 3-0-6-0, షమీ 3-1-8-1, అశ్విన్ 5-2-12-0, జడేజా 5-2-5-2.



ధావన్

జడేజా 5-2-5-2

రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన శ్రీలంకను జడేజా దెబ్బమీద దెబ్బ తీశాడు. తన ఐదు ఓవర్ల స్పెల్‌లో ఓపెనర్ కరుణరత్నే (13), నైట్ వాచ్‌మన్ లక్మల్ (0)లను పెవిలియన్ చేర్చాడు. అంతకుముందు షమీ వేసిన అద్భుత బౌన్సర్‌ను ఎదుర్కోలేక సమరవిక్రమ (5) గల్లీలో రహానేకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. జడేజా విజృంభణకు శ్రీలంక ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 31 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

1 మూడు టెస్టుల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మన్‌గా, ఓవరాల్‌గా నాలుగో క్రికెటర్‌గా కోహ్లి (610 పరుగులు) గుర్తింపు పొందాడు. గూచ్ (ఇంగ్లండ్; 752 పరుగులు భారత్‌పై 1990లో), లారా (విండీస్; 688 పరుగులు శ్రీలంకపై 2001లో), మొహమ్మద్ యూసుఫ్ (పాకిస్తాన్; 665 పరుగులు విండీస్‌పై 2006లో) తొలి మూడు స్థానాల్లో ఉన్నారు.

3 మూడు టెస్టుల సిరీస్‌లో ఐదు లేదా అంతకంటే తక్కువ ఇన్నింగ్స్ ఆడి 600 కంటే ఎక్కువ పరుగులు చేసిన మూడో క్రికెటర్ కోహ్లి. బ్రాడ్‌మన్ (806 పరుగులు దక్షిణాఫ్రికాపై 1931లో), యూసుఫ్ (665 పరుగులు విండీస్‌పై 2006లో) మొదటి ఇద్దరు.

1 ఒకే టెస్టులో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్ కోహ్లి. ఈ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 243, రెండో ఇన్నింగ్స్‌లో 50 పరుగులు చేశాడు. గతంలో ఈ రికార్డు గావస్కర్ (289 పరుగులు; 107, 182 నాటౌట్ విండీస్‌పై 1978లో కోల్‌కతాలో) పేరిట ఉంది.

7 ఒకే టెస్టులో డబుల్ సెంచరీ, అర్ధ సెంచరీ చేసిన ఏడో కెప్టెన్ కోహ్లి. గతంలో గావస్కర్, గూచ్, టేలర్ (ఆస్ట్రేలియా), ఫ్లెమింగ్ (న్యూజిలాండ్), గ్రేమ్ స్మిత్ (దక్షిణాఫ్రికా), పాంటింగ్ (ఆస్ట్రేలియా) ఈ ఘనత సాధించారు.

1 భారత్ తరఫున ఓ టెస్టు సిరీస్‌లో మూడుసార్లు 600 అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన తొలి క్రికెటర్ కోహ్లి. 2014-2015 బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో 692 పరుగులు (నాలుగు టెస్టుల్లో), గతేడాది ఇంగ్లండ్‌పై 655 పరుగులు (ఐదు టెస్టుల్లో) చేశాడు. గావస్కర్, ద్రవిడ్ రెండుసార్లు ఇలా చేశారు.

3 క్రికెట్ క్యాలెండర్ ఇయర్‌లో అన్ని ఫార్మాట్‌లు కలిపి అత్యధిక పరుగులు చేసిన మూడో క్రికెటర్ కోహ్లి. ఈ ఏడాది 46 మ్యాచ్‌ల్లో 2,818 పరుగులు చేశాడు. లంకతో వన్డేలు, టి20లకు విశ్రాంతి తీసుకోవడంతో అతను ఈ ఏడాది చివరి మ్యాచ్ ఆడేశాడు. సంగక్కర (2014లో 48 మ్యాచ్‌ల్లో 2,868 పరుగులు), పాంటింగ్ (2005లో 46 మ్యాచ్‌ల్లో 2,833 పరుగులు) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు.

చెప్పినా చేసేదేముంది... ఆడటం తప్ప!

న్యూఢిల్లీ: వాయు కాలుష్యంలో టెస్టు నిర్వహణ పట్ల శ్రీలంక జట్టు కోచ్ నిక్ పొథాస్ అసహనం వ్యక్తం చేశారు. విషతుల్యమైన వాతావరణంపై ఏం చెప్పినా ప్రయోజనం లేదన్నాడు. ఆడటం తప్ప చేసేదేమీ లేదని పెదవి విరిచాడు. నాలుగో రోజు మంగళవారం ఆట ముగిశాక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'మా ఆటగాళ్ల శ్వాస పీల్చడంలో ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడి క్రికెట్ సంఘం స్థానిక డాక్టర్లతో పరీక్షలు చేయిస్తే బాగుండేది' అని అన్నారు. ఎయిమ్స్ వైద్యులు వచ్చి ఆటగాళ్లను పరీక్షించిన విషయాన్ని పొథాస్ దృష్టికి మీడియా తీసుకెళ్లింది. దీనిపై కోచ్ 'అవును కొందరినైతే పరీక్షించారట! కానీ దానిపై (పరీక్షలపై) నాకేం తెలియదు' అని అసహనంగా బదులిచ్చారు.

లంక ఆటగాళ్ల తీరుపై సోషల్ మీడియాలో భారత అభిమాని ఒకరు చలోక్తి విసిరాడు. ఫీల్డింగ్ సమయంలో మాస్కులు కట్టుకుంటున్న లంకేయులు బ్యాటింగ్ అప్పుడు ఎందుకు ధరించడం లేదని చురక అంటించాడు.

ఇబ్బంది నిజమే...

కాలుష్యంతో ఆటగాళ్లు అసౌకర్యంగా ఉన్న సంగతి నిజమేనని ఢిల్లీకి చెందిన భారత ఓపెనర్ ధావన్ అన్నాడు. కానీ ప్రొఫెషనల్ ఆటగాళ్లు ఇలాంటి కారణాలు, సాకులతో ఆడటం నుంచి తప్పించుకోరని చెప్పుకొచ్చాడు. లంక చుట్టూ బీచ్‌లే ఉండటంతో సహజంగానే అక్కడ ఈ సమస్య ఉండదని అందువల్లే వాళ్లు ఎక్కువ ఇబ్బంది పడుతున్నారేమో అని ధావన్ తెలిపాడు.

2020 వరకు ఇక్కడ మ్యాచ్‌లేవ్...

బీసీసీఐ రొటేషన్ పాలసీలో భాగంగా 2020 వరకు ఫిరోజ్ షా కోట్లా మైదానంలో మరో టెస్టు మ్యాచ్ జరిగే అవకాశం లేదని బోర్డు వర్గాలు తెలిపాయి. భవిష్యత్ పర్యటనల కార్యక్రమం (ఎఫ్‌టీపీ)లో భాగంగానే మ్యాచ్‌లేవని... కాలుష్యం వల్ల కాదని బోర్డు అధికారి ఒకరు చెప్పారు.

కాలుష్యం దెబ్బ...

వాయు కాలుష్యం దెబ్బతో ఇరు జట్ల బౌలర్లు విలవిల్లాడారు. నాలుగో రోజు ఉదయం సెషన్ లో శ్రీలంక బౌలర్ సురంగ లక్మల్ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడ్డాడు. దీంతో ఉన్నట్లుండి మైదానంలోనే వాంతి చేసుకున్నాడు. చివరి సెషన్‌లో లంక బ్యాటింగ్ సమయంలో బౌలింగ్‌కు దిగిన భారత బౌలర్ షమీ కూడా శ్వాస సమస్యతోనే వాంతి చేసుకున్నాడు. అప్పటికే ఐదు బంతులు వేసి... సమరవిక్రమను అవుట్ చేసిన షమీ వాంతి చేసుకున్న తర్వాత కష్టం మీద చివరి బంతిని వేసి ఓవర్ పూర్తి చేశాడు. తర్వాత అంపైర్ అనుమతితో మైదానాన్ని వీడాడు.

లక్మల్

గెలుపెవరిదో...?

రసవత్తరంగా యాషెస్ రెండో టెస్టు ● ఇంగ్లండ్ లక్ష్యం 354. ప్రస్తుతం 176/4

అడిలైడ్: చేతిలో ఆరు వికెట్లున్నాయి. చివరి రోజు చేయాల్సిన పరుగులు 178. కెప్టెన్ రూట్ (114 బంతుల్లో 67 బ్యాటింగ్; 9 ఫోర్లు) కుదురుకున్నాడు. ప్రధాన బ్యాట్స్‌మెన్ మొయిన్ అలీ, బెయిర్‌స్టో ఇంకా బ్యాటింగ్‌కు రావాల్సి ఉంది. ఇదీ యాషెస్ రెండో టెస్టులో ఇంగ్లండ్ విజయ సమీకరణం. ఓవర్‌నైట్ స్కోరు 53/4తో నాలుగో రోజు మంగళవారం రెండో ఇన్నింగ్ కొనసాగించిన ఆసీస్... అండర్సన్ (5/43), వోక్స్ (4/36) ధాటికి 138 పరుగులకే కుప్పకూలింది. లోయర్ ఆర్డర్‌లో స్టార్క్ (20; ఒక ఫోర్, సిక్స్) కాస్త బ్యాట్ ఝుళిపించడంతో ఆసీస్ ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. దీంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 215 కలుపుకొని ఇంగ్లండ్ ముందు 354 పరుగుల లక్ష్యం నిలిచింది. ఓపెనర్లు కుక్ (16; 2 ఫోర్లు), స్టోన్‌మన్ (36; 6 ఫోర్లు) పట్టుదల ప్రదర్శించడంతో ఇంగ్లండ్ ఛేదన సాఫీగానే ప్రారంభమైంది. తొలి వికెట్‌కు 53 పరుగులు జోడించాక ఒక్క పరుగు వ్యవధిలో ఈ ఇద్దరు పెవిలియన్‌కు చేరారు. వన్‌డౌన్ బ్యాట్స్‌మన్ విన్స్ (15; ఒక ఫోర్) కూడా విఫలమయ్యాడు. ఈ దశలో మలాన్ (29; 4 ఫోర్లు) సహకారంతో రూట్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. నాలుగో వికెట్‌కు 78 పరుగులు జత చేశాక మలాన్ అవుటయ్యాడు. ఆట ముగిసే సమయానికి రూట్‌తో పాటు వోక్స్ (5 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. ఓవర్టన్, బ్రాడ్ కూడా బ్యాటింగ్ చేయగల సత్తా ఉన్నవారే అయినందున అయిదో రోజు మ్యాచ్ ఎటువైపు తిరుగుతుందోననే ఆసక్తి నెలకొంది.

ఉదయం గం. 9.00 నుంచి సోనీ సిక్స్‌లో ప్రత్యక్ష ప్రసారం



రూట్

చండిమాల్‌కు చోటు దక్కలే...

భారత్‌తో వన్డే సిరీస్‌కు లంక జట్టు ఎంపిక



కొలంబో: తిసారా పెరీరా సారథ్యంలో భారత్‌తో మూడు వన్డేల సిరీస్‌లో తలపడే లంక జట్టును మంగళవారం ప్రకటించారు. ఆశ్చర్యకరంగా టెస్టు కెప్టెన్ చండిమాల్‌కు ఇందులో చోటు దక్కలేదు. చండిమాల్ ప్రస్తుత టెస్టు సిరీస్‌లో నిలకడగా రాణిస్తున్నాడు. ఢిల్లీ టెస్టులో 164 పరుగులతో భారీ శతకం సాధించాడు. అయితే.. ఈ ఏడాది 14 వన్డేలు ఆడి ఒక్క అర్ధ సెంచరీ మాత్రమే చేయడం గమనార్హం. లంక ఈ ఏడాది ఆడిన 25 వన్డేల్లో 21 ఓడిపోయింది.

శ్రీలంక వన్డే జట్టు: పెరీరా (కెప్టెన్), తరంగ, గుణతిలక, డిక్‌వెలా, సమరవిక్రమ, తిరిమన్నె, మాథ్యూస్, గుణరత్నే, చతురంగ డిసిల్వ, సచిత్, ధనంజయ, వాండర్సే, దుష్మంత చమీరా, సురంగ లక్మల్, నువాన్ ప్రదీప్.

సిరీస్ భారత్ 'ఎ' సొంతం

రెండో వన్డేలోనూ బంగ్లాదేశ్‌పై విజయం

హుబ్లీ: బంగ్లాదేశ్ మహిళల 'ఎ' జట్టుతో జరుగుతున్న వన్డే సిరీస్‌ను భారత 'ఎ' జట్టు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సొంతం చేసుకుంది. మంగళవారం రెండో వన్డేలో భారత్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 195 పరుగులు చేసింది. 196 పరుగుల లక్ష్యాన్ని భారత్ 48.1 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఎన్.ఎమ్ చౌదరి (56; 9 ఫోర్లు), వనిత (42; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధాటిగా ఆడగా... ఆర్లే తర్వాత మళ్లీ జట్టులోకి వచ్చిన నేహా తన్వర్ (44; 3 ఫోర్లు) కూడా ఆకట్టుకుంది. రెండు జట్ల మధ్య మూడో వన్డే గురువారం ఇదే స్టేడియంలో జరగనుంది.



నేహా

బెల్జియంతో నేడు భారత్ క్వార్టర్ ఫైనల్ పోరు

భువనేశ్వర్: లీగ్ దశలో నిలకడలేమి ఆటతీరుతో నిరాశపరిచిన భారత హాకీ జట్టుకు బుధవారం అగ్ని పరీక్ష ఎదురుకానుంది. హాకీ వరల్డ్ లీగ్ ఫైనల్స్ టోర్నీలో నేడు జరిగే క్వార్టర్ ఫైనల్లో రియో ఒలింపిక్స్ రజత పతక విజేత బెల్జియంతో భారత్ తలపడనుంది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో ఉన్న బెల్జియం మంగళవారం జరిగిన పూల్ 'ఎ' మ్యాచ్‌లో 3-0తో నెదర్లాండ్స్‌ను చిత్తు చేసింది. జోరు మీదున్న బెల్జియంను ఓడించాలంటే భారత ఆటగాళ్లు తమ అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలి.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 and Printed at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 EDITOR: V. Murali, Phone No. 08562-200076, 77 RNI Regn No. APTEL/2008/23796.

BAJAJ

ధృఢత్వానికి కొత్త గుర్తింపు

శక్తివంతమైన ఇంజిన్ • సాలిడ్ బాడీ • గర్జించే శబ్దం

THE INVINCIBLE





MADE WITH
THE INVINCIBLE METAL OF
INS VIKRANT

₹58,000
నుంచి మొదలు*

2 సంవత్సరాల ఉచిత ఇన్సూరెన్స్
ఆదా ₹2900* వరకు

*Ex showroom price V12 (Drum Variant) Andhra Pradesh, Actual price ₹57,971. *Savings applicable only for Andhra Pradesh. 2 years insurance at no cost to customer. Fixed offer, insurance provided at the discretion of Bajaj dealer. **Call 04033992453** or visit www.bajajauto.com

త్వరపడండి! ఆఫర్ కేవలం 2017 డిసెంబర్ 15 వరకే

Authorised Dealers For Bajaj Auto Ltd.: Cuddapah HAROON BAJAJ 08562-244228, 244284 • Proddatur HAROON BAJAJ 9948060786, 9948089087.



దినపత్రిక
సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 6 డిసెంబర్ 2017 | విజయవాడ



సంపుటి 11 | సంచిక 45

| పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సర, దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిర మాసం, బహులపక్ష తిథి : విదియ సా 5.35, మృగశిర ఉ.6.59, వర్జ్యం మ.2.51 నుంచి 4.20 వరకు
రాహుకాలం: మ.3.00 నుంచి 4.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.31 నుంచి 9.16 వరకు, తిరిగి రా.11.28 నుంచి 12.12 వరకు మార్వేడుమం : ఉ. 6.35 గం; సూర్యాస్తమయం: సా. 5.37 గం.


రాజ్యాధికారమే లక్ష్యం

జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్ కావాల్సిందే



నినదిస్తున్న బడుగులు లేకుంటే పెను ఉద్యమమే

- దామాషా ప్రకరం తెలంగాణలో 59 శాతం, ఏపీలో 54 శాతం రిజర్వేషన్లనుండాలి • స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ సవరణ తప్పనిసరి • ఉద్యోగాల్లో కూడా • బడుగు యువత ఉద్యమ బాట • క్రీమిలేయర్ తొంగిచూపని • పూర్తి ఫీజురీయింబర్స్‌మెంట్ వచ్చిందా • స్థానిక, చట్టసభల్లో రిజర్వేషన్ల కల్పనపై తీక్షణం • జేసీ, సంచాల కాతుకుని ప్రత్యేక కార్పొరేషన్ల ద్వారా గుణాలు • కొత్తగా 119 నియోజకవర్గాల పెంపకాలలు • వచ్చే ఏడాది నుంచి 62 థ్రీ కాలేజీలు • మూలో రోజు జేసీ ప్రజాప్రతినిధులంతో చర్చ • ఇన్‌పుట్‌లో అనేక రంగాల్లో 20.1 • రెండు రోజుల్లో ఏఎంకు సవరేక • మంత్రి తలుల • ఇంకా కదలని ఏపీ




వేలంలో రాజ్యాధికారంలో తమ వంతు వాటా కోసం బీసీలు పోరు బాట పడుతున్నారు. ఏ ఉద్యమానికి అయిన చేయని విధంగా చిత్రం. ఉద్యోగాల్లో బీసీలకు క్రిమిలేయర్ విధానాన్ని పూర్తిగా ఎత్తేయాలని నినదిస్తున్నారు. బీసీల్లో ఉన్న కొన్ని కులాలకు క్రిమిలేయర్ వర్తింపజేయడం ప్రయత్నాలు హింసా బీసీలకు మాత్రమే ఎందుకు క్రిమిలేయర్ అంటూ పాంపకలు ప్రశ్నిస్తున్నారు. అంగా బీసీకులాల్లోని బీసీ-ఏ, బీసీ-బి గ్రూపులోని విద్యార్థులు ఉన్న చదువుకు అమలు చేస్తున్న పూర్తిస్థాయి బీసీలకు వచ్చే వరకు నిలంధనల పెట్టరాదనిమిని బీసీలు ప్రశ్నిస్తున్నారు. స్థానిక సంస్థలలో దామాషా సీంం ఎత్తివాడాలని 33శాతం రిజర్వేషన్లు అమలు చేశారని, నేడు అనాభాలో 59శాతం ఉన్న బీసీలకు 59శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమా ఎద్ వేస్తున్నారు.

ఫిబ్రవరి 8 నుంచి అయోధ్యపై

తుది విచారణ

- 2018 ఫిబ్రవరి 8వ జరుగుతుందన్న సుప్రీం • సార్వత్రిక ఎన్నికలపై ప్రభావం ఉంటుందన్న నిపాల్ • స్వామిది ఈ కేసుతో సంబంధం లేదని వాదనలు • లంకవరకు వేచి చూడలేమన్న ధర్మాసనం • మధ్యవర్తిత్వాయిా విపతిని కొట్టివేస్తున్నట్లు ప్రకటన



సుప్రీంలో రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదం కేసు తదుపరి విచారణను సుప్రీంకోర్టు ప్రత్యేక బెంచ్ 2018 ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది. రాచు జన్మభూమి-బాబ్రీ మసీదు కేసు తుది విచారణ సుప్రీంకోర్టులో మంగ కూలం ప్రారంభమైంది. సుదీర్ఘకాలం రామ జన్మభూమి-బాబ్రీ మసీదు భైటిల్ వివా దానికి మధ్యవర్తిగా యూరం నియామకమైన మసీదును కూల్చివేసిన 25 ఏ ఎళ్లకో తుదివిచారణ ప్రారంభించింది. రామజన్మభూమి న్యాస్ తరపు పరీవ్ పాళ్ళు సుప్రీం చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలో జస్టిస్ ఆశోక్ భూషణ్, అబ్దుల్ నజీర్‌తో కూడిన ధ్రువర్మ బెంచ్ విచారణ ప్రారంభించింది. రామజన్మభూమి న్యాస్ తరపున పరీవ్ పాళ్ళు సుప్రీం చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, రామ్ లల్లా విరాజ్‌మాన్ తరపున సీనియర్ న్యాయవాది కె.పరాశరన్ వాదనలు వినిపించారు. కోర్టు వెలువరు జరిగే రాజకీయపరమైన ఘర్షణలను నుప్రీం కోర్టు పరగడంలోకి తీసుకోవడానికి. కోర్టు సిఫార్సు తర వాదన వినిపిస్తూ, రాచలయం సర్వోన్నత 2014 ఏప్రిల్ మేనెలాఖరులో

మిగతా 6లో



పాక్‌కు చైనా షాక్

- సీపీఈసీ ప్రాజెక్టు గడువు పొడిగింపు • అసాధ్య నిర్ణయం తీసుకున్న చైనా • అదనీ జరిగిందనే ఆరోపణలు
- అయోమయంలో ఎకనమిక్ కారిడార్ • ఇప్పుడు చమ్మలన్నీ తనేకాదంటూ పాక్‌పై ఆరోపణ • ఇక రధుపర్చేం లేదని స్పష్టీకరణ



ఆశ్చరంత నమ్మశక్యమైన మిత్రదేశంగా భావించే పాకిస్థాన్‌కు చైనా ఊహించని షాక్ ఇచ్చింది. చైనా-పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా పాకిస్థాన్‌లో నిర్మించే మూడు రహదారి ప్రాజెక్టుకు సీపీఈసీ నుంచి నిధులివ్వనున్నట్లు చైనా మంగళవారం ప్రకటించింది.

మిగతాలు 5లో

ఇక పూర్తిస్థాయిలో యూఎస్ ట్రావెల్ బ్యాన్



- ట్రంప్ ఆదేశాలకు సుప్రీం సమ్మతం • ఆరు ముస్లిం దేశాలపై విధించిన నిషేధం కొనసాగింపు • ఆ దేశాల ప్రజలు అమెరికా రాకూడదని ఆదేశాలు

1లో



తమిళనాట హై డ్రామా

- అర్కే నగర్ ఉప ఎన్నిక వేడుకలో తమిళనాడులో కొనసాగుతున్న రాజకీయ డ్రామా • తొలత నుంచు విశాల్ నామినేషన్ చెల్లదని ప్రకటించిన ఎన్నిక కమిషన్ • ఆపై నరేరోధ్యని విరసనకు దిగిన విశాల్ • చివరకు నామినేషన్ తిరస్కరించారంటూ వార్తలు • జయా రాని స్వప్నకి • జయలలిత మేనకోడలు దీపా జయకుమార్ నామినేషన్ కూడా తిరస్కరణ • రసకరదాయంలో తమిళ పాలిటిక్స్

మిగతాలు 11లో

కొరియాకు ప్రాధాన్యం

- పరిశ్రమల స్థాపనకు ఏపీ ఫస్ట్ డోర్ పాలసీ • సింగిల్ విన్ విధానంతో 23,414 అనుమతులు • ఐదవ రంగంలో ఏపీ నెంబర్ 1 • కొరియా నుంచి మర్ల త్వరిత అనుమతి • పట్టుబదులు పెట్టేదుకు తరలిరండి • లండ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు



సూర్య ఈ - పేపర్



సూర్య మొబైల్



విజయవాడ నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : కన్నుం ధ్రప్రదేశ్ అభివృద్ధికి పెట్టుబడులతో వచ్చి చిరకవుల స్నేహ నేనే అంటూ దక్షిణ కొరియాకు అధ్యక్షాన్నం తమిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు స్పష్టం చేశారు. ఓదేవ్వు, ఓదేవ్వు ఆధారిత పరిశ్రమల్లో ఆంధ్రప్రదేశ్‌కు కొరియా అద్భు మని, తమ రాష్ట్రంలో 14 ఓదేవ్వులు అభివృద్ధి చేస్తున్నట్లు, వీటిలో ఇప్పటికే 6 ఓదేవ్వులు పనిచేస్తూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నామని చంద్రబాబు వివరించారు. దీశ జనాభాలో నాలుగోశాతం అంధ్ర ప్రదేశ్‌లోనే ఉందని, విస్తృతంలో ఎయిడో పెద్ద రాష్ట్ర మని, భారతదేశ తీర ప్రాంతంలో 13 శాతం తమ రాష్ట్ర రాంతమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. భారతదేశంలో వ్యవసాయరంగం ఎప్పుడూ ఒక సవాలే. అందుకే రంగంలో ప్రతం ఏపీ రెండంకం ని ఎదగేలను యోచనచేస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఈ సాయంత్రం కొరంటగా వ్యవసాయ రంగంలో 25.6 శాతం వృద్ధి సాధించినది. మేము

మిగతా 6లో

పోలవరం బాధ్యత కేంద్రానిదే

- నిధుంచి రాష్ట్ర ప్రభుత్వం అంధించాల్సిందే • నితిన్ గడ్కరీకి కాంగ్రెస్ నాయకుల మొమొరాండం • సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయండి: జేపీ వినతి



అమరావతి, మేఘాద్యాయ: అంధ్రప్రదేశ్‌లో పోలవరం నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలని ఏపీ కాంగ్రెస్ నేతలు దిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీకి లేఖ రాశారు. 2018 నాటికి ప్రాజెక్ట్ పూర్తయ్యే అవకాశం లేదని ఆళ్లీ పోలవరం నిర్మాణాన్ని కేంద్రమే పర్యవేక్షించాలని ఏపీ కాంగ్రెస్ నేతలు దిమాండ్ చేశారు. పోలవరం నిర్మాణ బాధ్యతలు తీసుకుని నిర్వహించిన సమయానికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆ లేఖలో పర్యవేక్షించి, ఏపీ కాంగ్రెస్ నేతలు ధర్మపోరు చెట్టి. కేవీపీ రామచంద్రరావు, తులసిరెడ్డి, శైలజానాథ్, తదితరులు ఆ లేఖపై సంతకాలు చేశారు.

హైదరాబాద్ పరిసరాల్లో 24 లక్షల ఓట్లు తొలగింపు



- జేసీఎంఓస్ ఏపా 36 యాజకవర్గాల్లో ఓట్ల జాబితా సవరణ
- రాష్ట్ర ఎన్‌చార్జ్ ఎన్నికల ప్రధాన అధికారి ఆనుస్ సింగ్

6లో

సకాలంలో నిధులు



- పోలవరం బాధ్యత మాదే
- పారదర్శకంగానే పనులు
- ప్రాజెక్టు పోలవరంపై చంద్రబాబుకు గడ్కరీ ప్రశం

6లో

అంతే ఇంతే!



గుజరాత్ ఎన్నికల్లోగా తగ్గుతుందేమో

ఇక బాబు మాల్స్ అంట

- రేపటి నెలపు స్థానంలో బాబు మార్ట్ తీసుకొస్తాను • అసంత ప్రజా సంకల్ప యాత్రతో వైఎస్.జగన్ ధ్వజం • బాబు పాలనలో గ్రామ గ్రామానికి అవినీతి విస్తరించింది • గుడి భూములను కూడా బాబు వదలలంలేదు • జగాంలో నాయకుడు మళ్లీ మనకు అవసరమా?





సూర్య
హైదరాబాద్
బుధవారం
6 డిసెంబర్ 2017
2

బడుగుల భవిష్యత్తుకు సీఎం కేసీఆర్ బంగారుబాట



శ్రీధర్‌బాబు, మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులు

- శ్రీధర్‌బాబు, మహేశ్వర్‌రెడ్డి : రాష్ట్రంలోని 103 మీటీ కులాల బంగారు భవిష్యత్తుకు ఎనలేని కృషి చేస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. శ్రీధర్‌బాబు, మహేశ్వర్‌రెడ్డి తొలి మళ్లీ కళాలను రూపురూపం ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గొల్లకుర్మలకు 99 లక్షల 50 వేల గొర్లను పంపిణీ చేస్తామని తెలిపారు. వీటి ద్వారా రాష్ట్రంలో గొర్ల సంఖ్య 2 కోట్లకు పెరుగుతుందన్నారు. ఈ పథకం కింద ఇప్పుడు గొర్లను అందిస్తున్నామని వివరించారు. కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా ఉట్టి కొట్టే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న యువకులు ఉట్టిని కొట్టి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజాసింగ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.
- మహేశ్వర్‌రెడ్డి : రాష్ట్రంలోని 103 మీటీ కులాల బంగారు భవిష్యత్తుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. శ్రీధర్‌బాబు, మహేశ్వర్‌రెడ్డి తొలి మళ్లీ కళాలను రూపురూపం ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గొల్లకుర్మలకు 99 లక్షల 50 వేల గొర్లను పంపిణీ చేస్తామని తెలిపారు. వీటి ద్వారా రాష్ట్రంలో గొర్ల సంఖ్య 2 కోట్లకు పెరుగుతుందన్నారు. ఈ పథకం కింద ఇప్పుడు గొర్లను అందిస్తున్నామని వివరించారు. కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా ఉట్టి కొట్టే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న యువకులు ఉట్టిని కొట్టి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజాసింగ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల్ని నిర్లక్ష్యం చేయవద్దు

- నేల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం
- వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకుందాం
- సమయానుకూలంగా నాణ్యమైన అయిపోవాలి
- వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



పోచారం శ్రీనివాస్‌రెడ్డి

శాస్త్రవేత్తలతో మాట్లాడుతున్న మంత్రి

సూర్య
హైదరాబాద్ ఎడిషన్
6 డిసెంబర్ 2017
3



మీ సేవ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు : డిజిటల్ లావాదేవీల్లో రాష్ట్రం నెం1 : కేటీఆర్

హైదరాబాద్, సూర్యప్రభాకరప్రతిభ: మీ సేవ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందుస్తున్నట్లు ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్‌శాఖ మంత్రి కె.తారకరామారావు పేర్కొన్నారు. మీ సేవలో 600 సేవలు అందుస్తున్నామని, వాటిని ఇంకా పెంచాలని కేటీఆర్ అన్నారు. మీ సేవ 10 కోట్ల లావాదేవీలు పూర్తిచేసుకున్న సందర్భంగా యీడబ్ల్యూడబ్ల్యూ తెలంగాణ మీ సేవ ఆపరేటర్ల అసోసియేషన్ సభ్యులతో వేడుకలు జరుపుకొన్న కేటీఆర్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఈ సందర్భగా మీ సేవలో మాట్లాడుతూ దిజిటల్ లావాదేవీల్లో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు. 86 ఏండ్ల వృద్ధుడు భూతగాదా ప్రక్రియ ఆరునుంచి ఏడు నిమిషాల్లో పూర్తయిందని, ఇంత వేగంగా ఎక్కడా జరగదని అన్నారు. ఇంత వేగంగా ఎలా చేస్తున్నారని అడిగితే ఆ వృద్ధుడు ఇంటర్నెట్ ఉందని చెప్పారని, ఇదీ మీ సేవ ఘనత అని కొనియాడారు. మీ సేవ ద్వారా ప్రజలకు ఇంకా ఏమేం సేవలు అందించాలో చెప్పాలని, ఆ దిశగా ముందుకు వెళ్తామని తెలిపారు. మీ సేవ ఆపరేటర్లు ఎప్పటికప్పుడు తమ సామర్థ్యాన్ని పెంచుకోవాలని, ఇందుకోసం ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారమంతా అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చే ఇన్సెంటివ్‌లు ఎప్పటికప్పుడు అందేలా చూస్తామని, ఇందుకోసం ఒక ఆఫీసర్‌ను ప్రత్యేకంగా నియమించామని కేటీఆర్ తెలిపారు. మీ సేవలు ఇంకా మెరుగ్గా పనిచేయాలంటే ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ప్రభుత్వం తరఫున ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తున్నామని కేటీఆర్ చెప్పారు. మీ-సేవ ఆపరేటర్లకు అందరికీ ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరితే మంచి నిర్ణయం తీసుకుంటామని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఇన్సెంటివ్‌లు ఎప్పటికప్పుడు అందేలా చూస్తామని, ఇందుకోసం ఒక ఆఫీసర్‌ను ప్రత్యేకంగా నియమించామని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారమంతా అందిస్తామని కేటీఆర్ అన్నారు.

తమిళనాడుకు మరో వాయు'గండం'

- 7న ఆంధ్రప్రదేశ్‌కేసి భారీ వర్ష సూచన
- కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసి అవకాశం
- ఉప్పుమట్టంగా ఉండాలంటూ ఆదేశాలు
- నీటి ముంచివేసి పంటలకు : జలధారకు తప్పని కష్టాలు

చెన్నై: నంచి నూర్పు ప్రతినిధి (ఇండియా టుడే): ఇప్పటికే ఓఖి తుపాను రాష్ట్రంలోని దక్షిణ జిల్లాలను అతలాకుతలం చేసింది. ఈ నేపథ్యంలో అండమాన్ నికోబార్ దీవులకు ఆగ్నేయ దిశలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం మరింత బలపడిందని, దీని ప్రభావంతో రాగల 72 గంటలలోపు ఇది వాయుగుండంగా మారవచ్చని, ఆ తర్వాత 48 గంటల్లో అది తుపానుగా మారి ఉత్తర దిశగా పయనించి ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకవచ్చని వాతావరణ పరిశోధన కేంద్రం హెచ్చరించింది. 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అల్పపీడనం ప్రభావం ఉంటుందని, ఈ సమయంలో ఉత్తర కోస్తాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ తీరం వెంబడి ఉన్న మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, ఇప్పటికే వేటకు వెళ్లిన వారు వెంటనే తిరిగి రావాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కాంతిలాల్ దండే తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే ఓఖి తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని దక్షిణ జిల్లాలు అతలాకుతలమైన విషయం తెలిసిందే.

“త్రాగాకు చైనా మేరీశాంత్ తో ఆడిపుల్లి ప్రెస్టర్ జనరల్ (అమర పృచ్ఛకులు) చాలా క్లైమెంట్ భారత్ ప్రతిరోధమును గోపనమైనది. ఎదిమి ప్రేమంలో ఇది చేశాలు ఏ ప్రేమంగా సరసమోగాలో ముయుగా కాల్పనుల రహస్యంగా కోలోబిలుపై రాష్ట్రపతి భవన్ ప్రకటించిన


మా పని ఎలా చేయాలో మీరు చెప్పక్కర్లేదు: ఇండిగోపై ఆగ్రహం



సూర్యుడి: ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థపై రెచ్చి విమానాశ్రయ అథారిటీ ఆఫ్ ఇండియా చీఫ్ అశోక్ గజపతి రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విమానాశ్రయంలోని ఒకే బ్రాంచ్‌లో ఎయిర్‌లైన్స్ సిబ్బంది సరిగా పనిచేయడం లేదని ఆయన మండిపడ్డారు. కాని ఎయిర్‌లైన్స్ సంస్థలు విమానాశ్రయాలలో ఏ ఎక్కువ తక్కువ సిబ్బందిని నియమించాలనే విషయంలో ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇండిగో ఫ్లైట్‌లలో ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఏ ఎయిర్‌లైన్ సంస్థ ఎంత మంది సిబ్బందిని నియమించాలనే విషయంలో తమ నిబంధనలు ఏమీ లేవని పేర్కొన్నారు. ఇండిగో సంస్థ ఇటీవల తమ ఫ్లైట్‌లలో ప్రయాణించే ప్రయాణికులకు ఎదురవుతున్న ఇబ్బందులపై ఆ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండిగో

సూర్య
విజయవాడ
బుధవారం
6 డిసెంబర్ 2017
6

నేటి నుంచి ఏపీలో 3 రోజుల పాటు జనసేనాని పర్యటన



రాజధాని ప్రాంతంలో పవన్‌కల్యాణ్ పర్యటన

విజయవాడ, మేఘాన్యూస్: మూడు రోజుల పాటు ఏపీలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. మైలవరం, విజయవాడ పశ్చిమ, తిరుపతిలో పర్యటిస్తారు. ప్రకాశం జిల్లాలో ప్రజాపోరాట యాత్ర నిర్వహించనున్నారు. బుధవారం విశాఖలో మహిళా మోర్చా పర్యటనలో పాల్గొంటారు. విశాఖ ఫ్లైట్ కార్గో సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగిస్తున్న దృశ్యం

హైదరాబాద్ పరిసరాల్లో 24 లక్షల ఓట్లు తొలగింపు




- కూచివీ్ంపన్ సహా 36 నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా సవరణ
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్ 6: హైదరాబాద్ పరిసరాల్లో 24 లక్షల ఓట్లు తొలగించడానికి గుర్తించాయి. కూచివీ్ంపన్ సహా 36 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి రజత్ కుమార్ ఆదేశించారు. మొత్తం 24 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాలని ఆదేశించారు. మొత్తం 5,82,138 ఓటర్ల తొలగింపు ప్రతిపాదనలు వచ్చాయని, వీటిలో 2,42,000 ఓట్ల తొలగింపు ప్రతిపాదనలు ఉన్నాయని, వీటిని పరిశీలించాలని ఆదేశించారు. ప్రయోగాత్మకంగా 36 నియోజకవర్గాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని ఆదేశించారు. ఇందుకోసం 2,000 మంది బీఎల్‌ఓలను నియమించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించే ప్రక్రియను ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను ఈ నెల 15 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఓటర్ల జాబితాలో అవకతవకలు ఉన్నట్లయితే ఫిర్యాదు చేయడానికి ఒక వారం రోజుల సమయం ఇవ్వాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఓటర్ల జాబితాలో అవకతవకలు ఉన్నట్లయితే ఫిర్యాదు చేయడానికి ఒక వారం రోజుల సమయం ఇవ్వాలని ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి

కొరియాకు ప్రాధాన్యం



సృష్టిస్థితిని అర్థాత్మపు నిర్దేశించుకున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను 2022 నాటికి దేశంలోనే మూడు ఆర్థిక రాష్ట్రాల్లో ఒకటిగా, 2029 కల్ల దేశంలోనే అత్యున్నత రాష్ట్రంగా, 2050 నాటికి అత్యున్నత ప్రమాణాలు గల ప్రపంచ స్థాయిలో ఒకటిగా నిలపాలన్న లక్ష్యంతో ముందుకుపోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ లక్ష్య దిశగా 15వాలు ప్రణాళిక పత్రాన్ని రూపొందించామని వివరించారు. 15 ప్రత్యేక రంగాలు, 80 అంశాలు ప్రధాన ఇతివృత్తాలుగా ఈ ప్రణాళిక పత్రాన్ని రూపొందించామని తెలిపారు. ఈ ప్రణాళిక పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రంగాల నిపుణులు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులతో చర్చించి రూపొందించామని తెలిపారు. ఈ ప్రణాళిక పత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఆయన ప్రసంగం ఆయన మాటల్లోనే... ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, ఇతర రంగాల నిపుణులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు, మీడియా మిత్రులు అందరికీ నమస్కారం. ఈ రోజు ఒక మహత్తర కార్యక్రమానికి మనమంతా సాక్షులుగా నిలిచాం. ఈ రోజు ఒక చారిత్రక ఘట్టానికి మనమంతా శ్రీకారం చుట్టా

సూర్య
హైదరాబాద్ ఎడిషన్
6 డిసెంబర్ 2017
7

నాలుగేళ్ల అనంతరం బడుగులు గుర్తుకొచ్చారా?



హైదరాబాద్, మేఘనీవార్తలు అభిరూపతో ఇక్కడ నాలుగేళ్ల అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బడుగు బలగాలు గుర్తొస్తారా? అంటూ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. అప్పు అయినా పోయినా మేము బడుగులు గుర్తొస్తారా? అంటూ ఎల్ రమణ్ ఆరోపించారు. మంగళవారం గాంధీభవన్‌లో అంబేద్కర్‌మహాసభ, నరసింహులు దీక్షకు, ఎమ్మెల్సీ కార్తీకరెడ్డి, కార్పొరేషన్‌ల చైర్మన్‌లు, డైరెక్టర్‌లు హాజరుకావడంతో పాటు టీకాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో వెళ్లి, ఆ దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎల్ రమణ్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమ శాఖలకు 2014 లో 24,000 కోట్ల బడ్జెట్ కేటాయించి నేటికి 18,000 కోట్లు ఖర్చు చేశారని, ఇంకా 6,000 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని, ఈ నిధులు ఖర్చు చేయడం లేదని అన్నారు

మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన టీఎన్‌ఎస్‌ఎఫ్ కాపు విద్యార్థి నాయకులు

విజయవాడ, సూర్య బ్యూరో : కాపునాడు చీఫ్ ఎన్.వీ.వీ.ఎస్ చౌదరి ని తాళ్ళాయపాలెం కలిసిన టీఎన్‌ఎస్‌ఎఫ్ నేతలు కృష్ణా మండలాధ్యక్షుడు దొడ్డా వీరయ్య చౌదరి, రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎస్.ఎన్.చౌదరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.వి.ఎన్.ఎం.ప్రసాద్ (టీఎన్‌ఎస్‌ఎఫ్) లోగో 13 జిల్లాలలో విడుదల చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా చౌదరి వీరయగా రిపబ్లిక్ టీవీ ఛానల్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రులు నారా లోకేష్, కాపునాడు చీఫ్ ఎన్.వీ.వీ.ఎస్ చౌదరి, ఎంపీ తోట నరసింహం, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ పీతల సుజాత లకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి పి.వి.ఎన్.ఎం.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎస్.ఎన్.చౌదరి

పట్టాభిషేకానికి వేళాయె

భారతదేశ రాజకీయాల్లో రాహుల్ మాత్రం భిన్నమైన నాయకుడు! అయన 2004లో త్రీయాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పటి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అప్పుడ అయన నేనే సీఎం అని ఉంటే, పార్టీలోనూ ఎవ్వరూ కాదనే వారు కాదేమో. అన్ని పక్షాలను ఏకం చేసిన సోనియాగాంధీకే తన మిత్రపక్షాలనూ ఒప్పించడం కూడా పెద్దగా కష్టమయ్యేదే కాదు. కానీ 2004లో కానీ 2009లో కానీ యూపీఏ అధికారంలోకి వచ్చినా, పాలనా వ్యవహారాలలో కొంచెమైన పాలుపంచుకోలేని రాహుల్ ప్రధాని పదవి స్వీకరించాలంటూ వచ్చిన ప్రతిపాదనలను తిరస్కరించారు. ఇది రాహుల్ వ్యక్తిగత నిర్ణయాలకి కట్టుబడగల కాంగ్రెస్ శ్రేణులు భావిస్తాయి. ఇదే అయన రాజకీయ వ్యవహారాలపై అనూహ్యమైన వైఖల్య ముద్ర వేసేందుకు అస్త్రాలం అయ్యింది. అయన పరిణితిపై కొందరు సీనియర్లు విమర్శించినా పెద్దగా వివిధాలు. రాహుల్‌తో రాహుల్ ఏకాంగా రాహుల్ అంటూ కార్యకర్తలు కొత్త నినాదం అందుకున్నారు. ని జాగిరి... గత ఎన్నికల తరువాత పార్టీ వ్యవహారాల్లోనే అయన మాస్తున్నారు. తన తల్లి, పార్టీ అధినేత్రి సోనియా అనారోగ్యంతో సీదమ్మాస్ సమానేశాలకూ అయన వస్తున్నారు. యూపీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక నుంచి హిమాచల్ అభ్యర్థుల జాబితాపై సంతకం దాకా అయన వేశారు. ఇప్పుడు గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీని అధికారం వైపు మరుగు తీయించేందుకు తెగ కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి అధినేతగా సోనియాగాంధీ వారుస్తున్నారు అందుకోతున్నారు రాహుల్. ఇప్పటికే తనకుంటూ పార్టీలో ప్రత్యేక కేడరిని, ప్రచారంలో మునుకుపోయేందుకు వారసాంని రూపొందించుకున్న అయన ఇందులో ఏసియర్లన్నా యువకులకు, మాజీ అధికారులకు ప్రాధాన్యత ఇవ్వటం విశేషం. గుజరాత్ ఎన్నికలలో గెలిచి రాహున్న సార్వత్రిక ఎన్నికలకు తన నత్వ ఏమిటో కమలాపాధులకు మాపించాలని చేస్తున్న ప్రయత్నాలకు ఒక్కొక్కటిగా కలసి వస్తుండటంతో కాంగ్రెస్ శ్రేణులలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



గుజరాత్ అసనసభ ఎన్నికల్లో కాంగ్రెసు నేత రాహుల్ గాంధీ &. ప్రకాంత్ కిశోర్ దొరికారు. ఎన్నికల వ్యూహం రూపొందించి విజయాన్ని అందించే వ్యూహకర్తగా ప్రకాంత్ కిశోర్‌కు పేరు పొందారు. అయన ప్రస్తుతం అంధ్రప్రదేశ్ రాష్ట్రం లో వైసిపిసార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోసం పనిచేస్తున్నారు. ప్రకాంత్ కిశోర్ రాంచీ వ్యూహకర్తనే గుజరాత్‌లో కాంగ్రెసు వ్యూహం కోసం పనిచేస్తున్నాడు అయన కాంగ్రెసు నేత కుర్చీని కన్న పట్టణ అభ్యాలం రేపుకుంటూ దిన్న ఖజురో గట్టుగా అయన పనిచేసుకుంటూ పోతున్నారు.


అహ్మదాబాదులోని పట్టి రోడ్డులో గల రాజీవ్ గాంధీ భవన్ నుంచి ఈ ఆట్టు పనిచేస్తుంది.

వచ్చేసింది ప్రోకేషన్తుంది.


మాజీ ఐఏసి అధికారి అయిన కుర్చీని కన్న రెండవ త్రీతం కాంగ్రెసులో రేరాను. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి మోడీపై అయన విమర్శాత్మక వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారు.

తన ఆట్టలోకి గుర్రానికు కాదు జనతిత్రీను ఇవ్వడానికి ఇష్టపడని మోడీ తీరుకున్నారు. వెంకట రమణి కమిటీనుదటిగా వివిధ రాజకీయ పార్టీల కోసం పనిచేశారు. వీటిలోనే కాంగ్రెసు కోసం, ఉత్తర ప్రదేశ్‌లో టిజెపి కోసం పనిచేశారు. గుజరాత్ ఇసన సభలోని 182 సీట్లలో టిజెపి 22 స్థానాల్లో కాంగ్రెసు





అందివచ్చిన మరో సలహా బృందం




22 స్థానాల్లో కర్నాటగా గెలుపొందినప్పటికి కుర్చీద కర్ర అండగా, కర్ర ఆట్టు ఆ 44 సీట్లను వరుసిని మిగతా 132 స్థానాల్లు కర్ర ఆట్టు దృష్టి పట్టింది. ఆ 132 సీట్లను ఆరు ప్రాంతాలుగా విభజించింది. ఆవి అహ్మదాబాద్ (11) బరోడ (37),



కుర్చీద కర్ర రాజకీయ వ్యూహకర్తగా వీర్ శేఖర్‌బాబులోని ఏ ఎలెక్షన్ కో ఆర్డినేషన్ కమిటీ ఇంటిలిజెన్స్, శ్రేత్ర స్థాయి సమానాలపై నీకెని స్తుంది. దాన్ని వచ్చేసింది అనునుకూల పనిచేశాక్ పనిచేస్తున్న నాయకులకు వ్యూహకర్తక వచ్చేమణను అందిస్తుంది. వీరు ఇచ్చే సమాచారాన్ని రాహుల్ గాంధీ తన ప్రసంగాలు ఫాషణ తుద దాకిది వాటి కుంటున్నారు. ప్రతి రోజూ రాత్రులలో టిజెపి ప్రజు వ్యాఖ్యానిలో దాని చేస్తారు. బాత్ స్థాయి కార్యకర్తల నుంచి, కొన్ని ప్రత్యేకమైన అంశాలపై వారి నుంచి సమగ్ర రాయం తీసుకుని కొట్టి కర్ర ఆట్టు



రాజ్‌దీప్ (24), సూరత్ (20), మెహసూన (26), అరవల్లి (3), గత 24 ఏళ్లుగా గుజరాత్‌లో అధికారిని దాదరూ ఉన్న కాంగ్రెసు కొటినిని క్రీత స్థాయి వెళ్లడము అంటున్నారు. కుర్చీద కర్ర ఆట్టు కాంగ్రెసు 20% కన్నా తక్కువ ఓట్లు రిపించ బాత్ ల సు గుర్తించింది. అదే సమయంలో టిజెపి బలోసిన తమను కూడా గుర్తించింది. టిజెపిలో అంతర్గత మమ్ము లాబలు ఉన్నాయని అభిప్రాయమకోసిది. కుర్చీద కర్ర కు, వెంకటరమణలకు స్పష్ట చెరిన సమయపడు తున్నారు.



పెళ్లి సంగతేంటి?

కాంగ్రెసు యువరాజా రాహుల్ గాంధీకి పెళ్లిపెద్దలు..? ఈ ప్రశ్నకు అవాబు మాత్రం చప్పన చెరిపినా దొరకదు. ఇదే ప్రశ్నను రాహుల్ ను అడిగినా, దేవుడైనా సమయం రావాలి అంటూ మేనాత్ ధోరణిలో సమాధానం చెబు తుందాడు. 47 పెళ్లి చనుసులో ఉన్న రాహుల్ కు ఇక ముందు కూడా పెళ్లి అవకం కష్టమే. బహుశా ప్రధానమాత్రి అంటే, మాడీలా ప్రధాని కావచ్చు అవేది రాహుల్ ఆలోచనేమో. అనలు వివాహమోస్తే, రాహుల్ కు ఏతైతే అవకరం కాదు, గర్ల్ ఫ్రెండ్స్ ను మాత్రం బాగానే మెయింటయిన్ చేశారు. అయన కైరోలో చాలామంది అమ్మాయిలు ఉన్నా వారిలో ఇద్దరు మాత్రం రాహుల్ బాగా క్లోజ్ అయ్యారన్న సంగతి మీకు తెలుసా..? కాశ్మీరుదూ దేవీతీయులే. ఒకరు ఆఫ్ర్ యువరాజ్ జవార్ బాగా, మరొకరు పారోజక్ జర్నలిస్ట్. ఇద్దరిలోనూ జవార్‌తో రాహుల్ పీకల్లోకు ప్రేమలో మునిగితేలారు. పెళ్లి చేసుకునే పరకు వ్యవహారం పెళ్లివరకీకే, రాహుల్ కు ఉన్న రాజకీయ అవరోధాల దృష్ట్యా ఆ అంరం పీగపెయింపు కాంగ్రెస్ నాయకులు చెబుతుంటారు. ఇదే విషయాన్ని ఆంగ్ 2012లో రాహుల్ స్వయంగా కే ఓ ఇంటర్వ్యూలో. అందరి నోళ్లలో దయ తున్నప్పుడు రాహుల్‌కి ఇవాళ విరివరుస్తుంది. రాహుల్ కోసం, ఇన్నెం నుంచి ప్రేక్షకానికి కూడా అమె మరం మాలనేయి, ఇటలీలోని సోనియా గాంధీ ఫ్యామిలీకు ఇటలీలో ఉన్న దగ్గర దగ్గరో రాహుల్‌కో కలని ఫ్రెండ్ దేనీనాదు. అయితే, రాహుల్ కు ఉన్న రాజకీయ అరణాల దృష్ట్యా దివరికి ఇవాళ ఉండ్ర యువరాజుగు పెళ్లినుకును నిలిచే అయిపోయింది. అలగే బోయిన్ రాహుల్‌కో కలు ఫ్రెండ్‌లో చదువుకున్న మహిళ. అమె 2004 ఎన్నికల ముందు వరకు రాహుల్ కుటుంబంతో సంబంధాలు వెనకటంలో పాటు ప్రియాంకతో కలిని ఫారిలో చలు మాత్రమే ప్రాంతాలు సంచర్యం చాసు. అయితే వారు నాకు మంచి స్నేహితుల మాత్రమే అంటారు రాహుల్ నేతిక్. ఇదండీ సంగతి.





జ్యోతిరాదిత్య సింధియా

చద్మప్రదేశ్ నుంచి జ్యోతిరాదిత్య సింధియా పార్లమెంటు సద్యుడుగా ఉన్నారు. గ్వాలియర్ రాజ కుటుంబీకులు. మొదటి నుంచి రాహుల్ గాంధీ ప్రత్యేకంగా వారలో ఒకరు. సింధియా వయసు 46 ఏళ్లు. చద్మ ప్రదేశ్ ఎన్నికల్లో అయన సీఎం రేసులోనూ ఉన్నారని అంటున్నారు.



అమరీందర్ సింగ్ రాజా

పంజాబ్ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే అమరీందర్ సింగ్ రాజా. యూత్ కాంగ్రెస్ ద్వీగా రాహుల్ గాంధీని ఆకట్టుకున్నారు. ఈయన వయసు 40 ఏళ్లు.



రమ్య అయియర్ దివ్యస్పందన

కర్ణాటకకు చెందిన మాజీ ఎంపీ. దివ్యస్ నటి కూడా. కాంగ్రెస్ సోషల్ మీడియాను మానుకుంటున్నారు. 2013లో మాండ్య నుంచి లోకసభకు గెలుపొందారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయారు. సోషల్ మీడియా కోసం అమెను స్వయంగా రాహుల్ ఎంపిక చేశారు. అమెకు భాగ్య స్వీస్తున ఇష్టాను. రాహుల్ లీలలో అతి చిన్న వయస్సు రమ్యదే. వయసు 35.

రాజీవ్ సతవ్

మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఏకైక ఎంపీలలో రాజీవ్ సతవ్ ఒకరు. ఎమిసీ కార్పొరేట్ల కూడా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజీవ్ సతవ్. రాహుల్ అతిదాపు పాదుపులంటలో పరిచిస్తుంటారు. ఇప్పటి వరకు 11 ప్రయోజిలు బిల్లులు ప్రవేశ పెట్టారు. ఈయన వయసు 45 ఏళ్లు.

రణదీప్ సుర్జేవాలా


హర్యానా ఎమ్మెల్యే ఏఐసీసీ సమానాల విభాగం ఇంచార్జ్ రణదీప్ సుర్జేవాలా. మంచి వాక్చాతుర్యం కలిగిన నాయకులు. రాహుల్ గాంధీ నిర్వహ లచ్‌లో ఉండే కొన్ని మంది నేతల్లో సుర్జేవాలా ఒకరు. హూమారవరులో ఈయనకు కీలక పాత్ర. సుర్జేవాలా వయసు 50 ఏళ్లు.

నదీమ్ జైలల్

రాజస్థాన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్యక్షులు నదీమ్ జైలల్. రాజస్థాన్ మంచి లోకసభకు ప్రాతినిధ్యం చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఏమ్మెల్ బంటులో ఒకరుగుమన. నదీమ్ జైలల్ వయస్సు 40 ఏళ్లు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
6 సెప్టెంబర్ 2017
10
cinema@suryaa.com
సూర్య సినిమా





అందరూ మెచ్చే మాతంగి

బాహుబలిలో శివగామి క్యారెక్టర్‌లో అత్యద్భుతమైన పెర్ఫార్మెన్స్‌తో ప్రతి ఒక్కరినీ మెప్పించిన రమ్యకృష్ణ తాజాగా 'మాతంగి' చిత్రంలో మరోసారి ప్రత్యేకమైన పాత్రలో మనందరినీ పలకరించబోతున్నారు. ఎస్.ఎస్.ఆర్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్.ఎస్.రాజు సమర్పణలో ఎస్.ఎస్.రాజమౌళి, శివగామి రమ్యకృష్ణ కాంబినేషన్‌లో రూపొందిన మగధీర, బాహుబలి ది బిగినింగ్, బాహుబలి ది కన్‌క్లూజన్ చిత్రాల తర్వాత ఈ కాంబినేషన్‌లో వస్తున్న నాలుగో చిత్రమిది. ఈ చిత్రాన్ని తెలుగులో మల్టీస్టారర్ ఎస్.నీలకంఠ్‌రెడ్డి - రాజ్ తరుణ్ కాంబినేషన్‌లో నిర్మిస్తున్న ఎస్.ఎస్.రాజు సమర్పణలో ఎస్.ఎస్.రాజమౌళి, శివగామి రమ్యకృష్ణ, అదుర్స్, సంపత్, కళ్యాణ్ మరియు ప్రధాన పాత్ర

సార్వత్రిక ఎన్నికల తరువాతే వాదనలు

కపిల్ సిబాల్ వినతి తిరస్కరించిన సుప్రీం

న్యూఢిల్లీ: రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదపు పై సుప్రీం కోర్టు తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ సంచలన వాదన చేశారు. ఈ వివాదపు 2019 ఎన్నికల తర్వాత చేపట్టాలని, బదులు దీనిని ఎదురుకున్న సత్వరంతో కూడిన పద్ధతి ధర్మాసనంతో వివాదం చేపట్టాలని కోర్టుకు విన్నవించారు. రామజన్మభూమి-బాబ్రీ మసీదు కేసు తరఫున వాదిస్తున్న సున్నీ వక్ఫ్ బోర్డు తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ ఈ వాదన వినిపించారు. ఈ కేసులో ఎవరిది న్యాయమైన పరిష్కారం అనే అంశంపై కాకుండా, ఎప్పుడు ఈ కేసును విచారించాలనే అంశంపై మాత్రమే ఈ వాదన జరిగింది

సూర్య
హైదరాబాద్
బుధవారం
6 సెప్టెంబర్ 2017
12



అందుకే యువీని తీసుకోలేదు



సూర్యప్రతినిధి : శ్రీలంకతో టీ20, దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లకు కొనం టీమ్‌కు కోహ్లీసారథ్యం వహించడం సాధారణ ప్రక్రియేనని మాజీ కెప్టెన్ యువరాజ్ సింగ్ అన్నాడు. యువీ ఎంపిక కాకపోవడంపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, అయితే ఇవన్నీ ఊహాగానాలేనని అన్నాడు. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో యువీ ఆడిన తీరు అద్భుతమని, అతడు ఎంపిక కాకపోవడం ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో యువీ 4 మ్యాచ్‌ల్లో 301 పరుగులు చేశాడని, అందులో ఒక సెంచరీ, రెండు అర్ధసెంచరీలున్నాయని గుర్తుచేశాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 10వ సీజన్‌లో యువీ 14 మ్యాచ్‌ల్లో 272 పరుగులు చేశాడని, ఇంత ప్రదర్శన చేసిన ఆటగాడిని ఎంపిక చేయకపోవడం అన్యాయమని అన్నాడు. ఇలాంటి ఆటగాడిని ఎంపిక చేయకపోవడం ఆశ్చర్యం కలిగించిందని, ఏ ఫార్మాట్‌లో ఆడాలో తేల్చుకోవాలని యువీకి సూచించాడు. ఇదిలా ఉండగా ఇటీవల ముగిసిన ఆసియా కప్‌లో యువీ అద్భుతంగా రాణించిన సంగతి తెలిసిందే.

హోం గ్రౌండ్‌లో గబ్బర్ బర్డ్‌డే ఇన్నింగ్స్



ధోనీ : టీమిండియా టీమ్‌ఇండియాలో తన 332వ వన్డే ఆడుతున్న ధోనీ.. తన హోం గ్రౌండ్‌లోనే మ్యాచ్ ఆడాడు. ప్రేక్షకుల కేరింతల మధ్య మంగళకూలం (మిస్ బవ్‌5) సూపర్ ఓవ్‌లోనూ ఆఖరి బంతిని గ్యాలరీలోకి తరలించి మరో అర్ధ శతకం సాధించాడు. శ్రీలంకతో ధోనీ ఆడుతున్న చివరి సిరీస్‌లో భాగంగా... మూడో మ్యాచ్‌లో ధోనీ (73 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకం చేశాడు. తన పుట్టిన రోజు నాడు సొంత గ్రౌండ్‌లో శుభ్‌మన్ సెంచరీ చేయడం మరో విశేషం. అర్ధ శతకం పూర్తయిన తరువాత ధావన్ నాల్గో బౌలింగ్ వికెట్‌గా వెనుదిరిగాడు. ధోనీ ఔటైన తరువాత వచ్చిన బౌలింగ్‌లో చివర్లో బ్యాట్‌ను ఝళిపించాడు. అంతకు ముందు చతేశ్వర పుజారా(49) మరోసారి రాణించి సెంచరీ కోల్పోయాడు.

భారత పవర్ లిఫ్టింగ్ టీమ్ మేనేజర్‌గా నాగరాజ్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర మహిళా లిఫ్టింగ్ జట్టు ఇటీవ సియోన్ సెక్రెటరీగా ఎం. నాగరాజ్ గొప్ప ఖ్యాతి అంతర్జాతీయ పోటీల్లో భారత జట్టుకు ఉమ్మడి మేనేజర్‌గా ఎంపికయ్యారు. కేరళలోని అలెప్పీలో ఈ మెగా లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ ఈనెల 10 నుంచి ఆగుతుంది. భారత్ జట్టుకు సారథ్యం, సరైన ప్రోత్సాహం అందిస్తారు.

ఆండర్సన్ బౌలింగ్ రికార్డు!



ఆరడుగుల బుల్లెట్ భారత పేస్ బౌలర్ జేమ్స్ అండర్సన్ మరో బౌలింగ్ రికార్డు నెలకొల్పాడు. ఇప్పటికే ఇంగ్లండ్ తరపున టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఘనత సాధించిన అండర్సన్.. తాజాగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో మరో వికెట్ పడగొట్టడం ద్వారా ఈ ఘనతను సాధించాడు. ఆస్ట్రేలియాతో ఇప్పటి వరకు 139 టెస్టులు ఆడిన అండర్సన్ 564 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్ తరపున 132 టెస్టులు ఆడిన స్పిన్నర్ గ్రేమ్ స్వాన్ 255 వికెట్లు తీసి రెండో స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన మూడో టెస్టులో అండర్సన్ ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో ఆసీస్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ వికెట్ పడగొట్టడం ద్వారా అండర్సన్ ఈ ఘనత సాధించాడు. ఇక ఈ మ్యాచ్‌లో అండర్సన్ 3 వికెట్లు పడగొట్ట



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త


21 Glorious years

epaper.vaartha.com

WWW.VAARTHA.COM

విజయవాడ

fb.com/vaartha



PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-12-2017 బుధవారం సంపుటి :23 సంచిక : 305 పేజీలు :12 వెల : 5.00



మంగళవారం దక్షిణకొరియాలోని పారిశ్రామిక నగరం బూసన్‌లో పారిశ్రామికవేత్తలతో సిఎం చంద్రబాబు

కొరియాకు పెద్దపీట

సింగిల్‌డెస్క్ విధానంలో 23,414 అనుమతులు

పెట్టుబడిదారులకు సిఎం చంద్రబాబు పిలుపు

అమరావతి, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి : నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెట్టుబడులతో వచ్చి పరిశ్రమలు స్థాపన చేసే అంశంలో దక్షిణకొరియాకు అగ్రప్రాధాన్యతనిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఓడరేవులు, ఓడరేవు ఆధారిత పరిశ్రమల్లో ఏపీకి కొరియా ఆదర్శమని, తమ రాష్ట్రంలో 14 ఓడరేవులను అభివృద్ధి చేస్తున్నామని, వీటిలో ఇప్పటికే 6 ఓడరేవులు విస్తృత కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని చంద్రబాబు వివరించారు. మంగళవారం దక్షిణకొరియా పారిశ్రామిక నగరం బూసన్‌లో ఏర్పాటుచేసిన బిజినెస్ సెమినార్‌లో సిఎం మాట్లాడుతూ దేశ జనాభాలో నాలుగో శాతం, విస్తీర్ణంలో 8వ పెద్ద రాష్ట్రం, తీరప్రాంతంలో 13 శాతం ఆంధ్రప్రదేశ్ సొంతమన్నారు. భారతదేశంలో వ్యవసాయరంగం ఎప్పుడూ సవాలే, అటువంటి రంగంలో కూడా, మరే రాష్ట్రానికి సాధ్యం కానంతగా 25.6 శాతం వృద్ధి రేటు సాధించిందన్నారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేస్తున్నామని ఆంధ్రప్రదేశ్‌ను 2022నాటికి మూడువ అగ్రగామి రాష్ట్రంగా, 2029 నాటికి దేశంలో అత్యుత్తమ రాష్ట్రంగా, 2050 నాటికి అత్యున్నత ప్రమాణాలుగల ప్రపంచ గమ్యస్థా నంగా మలచాలనే ముందు మాపుతో కృషి చేస్తున్నామని వివరించారు. 15 ఏళ్లపాటు 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంగా, 80శాతం ప్రజా సంతృప్తే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సిఎం

≫2

పాత అంచనాల మేరకే
పోలవరం నిధులు

తెగేసి చెప్పిన కేంద్రమంత్రి గడ్కరీ

కొరియా నుండి బాబు సంప్రదింపులు

గడ్కరీ నివాసం ఎదుట కాంగ్రెస్ నేతల ప్రదర్శన



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీని కలిసి జ్ఞాపికను అందచేస్తున్న మంత్రి దేవినేని

అమరావతి, డిసెంబరు 5, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పాత అంచనాల మేరకే నిధులను విడుదల చేస్తామని జలవనరుల శాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి మంగళవారం రాత్రి ఆయనను కలిసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, అధికారులకు తెగేసి చెప్పారు. ఈ నేపథ్యంలో కొరియా పర్యటనలో వున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పోలవరం వివాదంపై కొత్త అంచనాలను సవరణ చేయాలనికేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఫోను ద్వారా ప్రస్తావించగా, పాత అంచనాల మేరకే ప్రాజెక్టునిర్మాణం చేపట్టాలని నితిన్ గడ్కరి తెగేసి చెప్పడంతో రాష్ట్రప్రభుత్వానికి భంగపాటు కలిగింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్రం పూర్తి సహాయ సహకారాలం దిస్తుందని, 2019 నాటికి నిర్మాణం పూర్తి చేయటానికి నిధులను విడుదల చేస్తామని నితిన్ గడ్కరి గట్టి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రాజెక్టుకు పెండింగ్‌లో వున్న రు.3815కోట్లు విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు కూడా ఇస్తున్నట్లు కేంద్రమంత్రి ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పిసిసి అధ్యక్షుడు ఎన్ రఘువీరారెడ్డి, రాజ్యసభ సభ్యుడు కెవిపి రామచంద్రరావు, రాష్ట్ర మాజీ మంత్రి శైలజానాథ్ తదితరులతో పాటు భారీ ఎత్తున కాంగ్రెస్ నేతలు ప్లేకార్డు చేత బట్టుకుని గడ్కరి నివాసానికి వెళ్లి విభజన చట్టంలో పోలవరం నిర్మాణం నిధులన్నీ కేంద్రమే భరించాలని, ఇప్పటివరకు జరిగిన పనుల్లో అవకతవకలు జరిగాయని, వాటిపై విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. వారి డిమాండ్‌ను గడ్కరి పరిశీలిస్తానని, పోలవరం నిర్మాణం గడువులోపలే పూర్తిచేస్తామని తెగేసి చెప్పినట్లు తెలుస్తోంది. పోలవరం కొత్త అంచనాల మేరకు భూసేకరణ, పునరావాసం విషయంలో 2010-11సవరించిన అంచనాల వ్యయాన్నే ఇస్తామని, తాజాగా కొత్త అంచనాలను చెల్లించబోమని, రాష్ట్ర మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావుకు ఖరాఖండిగా చెప్పడం జరిగింది. జలవనరుల శాఖ రాష్ట్ర కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పలువురు ఇంజనీరింగ్ అధికారులు కొత్తగా

≫2

మరో 48 గంటల్లో వాయుగుండం!

దక్షిణ కోస్తాంధ్రలో వర్షాలు

విశాఖపట్నం, డిసెంబరు 5,ప్రభాతవార్త: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడి అల్పపీడనం బలపడుతోంది. రానున్న 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం వుందని వాతవరణ కేంద్ర అధికారులు తెలిపారు. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. పశ్చిమ వాయువ్యదిశగా వాయుగుండం పయనించే అవకాశం ఉంది. మరో మూడురోజుల్లో దక్షిణకోస్తాంధ్ర,ఉత్తర తమిళనాడు తీరాల దిశగా ప్రయనించే అవకాశం వుందని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఒక మోస్తరు వర్షాలు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు.

గ్రామాలకు భూగర్భ డ్రైనేజ్‌లు

5వేల జనాభా ఉంటే డ్రైనేజ్ సౌకర్యం: మంత్రి నారా లోకేష్ వెల్లడి

విజయవాడ సిటి, డిసెంబరు 5, ప్రభాతవార్త: గ్రామాలకు భూగర్భ డ్రైనేజ్ సౌకర్యం కల్పించడానికి రాష్ట్ర ఐటి, పంచాయితీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం ఆయన తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి మాట్లాడుతూ 5వేల జనాభా వున్న గ్రామాలకు భూగర్భ డ్రైనేజ్ సౌకర్యం కల్పించాలని మంత్రి ఆదేశించారు. 1340 గ్రామాల్లో 10వేల కిలోమీటర్ల మేర డ్రైనేజ్‌ల నిర్మాణానికి గాను, మొదటి దశగా 157 గ్రామాల్లో భూగర్భడ్రైనేజ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టెండర్లు, కావాల్సిన ఇతర ప్రక్రియలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. భూగర్భడ్రైన్ ఏర్పాటు చేసే కంపెనీలు 3 సంవత్సరాలు నిర్వహించే బాధ్యత చేపట్టాలనే నిబంధన విధించాలన్నారు. కనీసం 30 సంవత్సరాల పాటు డ్రైనేజ్ వ్యవస్థకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా నిర్మాణాలు చేపట్టాలన్నారు. గురువారం లోపు పూర్తిస్థాయి ప్రణాళికలు, అనుమతులు పూర్తి చేయాలని ఆదేశించారు.

అంటువ్యాధులు, ఓవర్‌హెడ్ ట్యాంక్స్ క్లోరినేషన్: అంటువ్యాధులు, ఓవర్‌హెడ్ ట్యాంక్స్ క్లోరినేషన్‌లపై మంత్రి చర్చిస్తూ ప్రతి రోజూ క్లోరినేషన్ జరగాలని, క్రమం తప్పకుండా ఓవర్‌హెడ్ ట్యాంక్స్‌ను శుభ్రం చేయాలని, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా వుంచేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. రోడ్ల ప్రక్కన పెరిగే కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. డ్రైన్లు, నీళ్లు నిల్వవుండే ప్రాంతాల్లో దోమ లార్వా వృద్ధి చెందకుండా మందుల పిచికారీ చేయాలని, స్కూళ్ళు, కాలేజ్‌లు, హాస్టళ్ళలో మరుగు దొడ్లను శుభ్రం చేయాలన్నారు. ఏజెన్సీప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామాల్లో అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా అరిక ట్టడానికి వైద్యఆరోగ్యశాఖ, పంచాయితీరాజ్‌శాఖ సిబ్బంది భాగ స్వామ్యంతో గ్రామస్థాయిలో విలేజ్ హెల్త్ అండ్ శానిటేషన్ కమిటీ ఏర్పాటు చ చేయాలన్నారు.సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ జవహర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, పంచా యితీరాజ్ కమిషనర్ రామాంజనేయులు పలుశాఖల అధికారులున్నారు.



నేటి నుండి ఉత్తరాంధ్రలో

పవన్ పర్యటన

హైదరాబాద్, డిసెంబరు 5 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో పర్యటన సందర్భంగా ఈనెల 6వ తేదీ ఉదయం 8.30 గంటలకు పవన్‌కల్యాణ్ విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి విశాఖపట్నం లోని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయం వద్దకు చేరుకుని ఆత్మహత్య చేసుకున్న వెంకటేశ్ తల్లిదండ్రులను పరామర్శిస్తారు. డిసిఐ ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు వెళ్లి ఉద్యోగులతో మాట్లాడతారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో ముచ్చటిస్తారు. సాయంత్రం జనసేన కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. 7వ తేదీ ఉదయం రాజమండ్రిలో పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరవుతారు. అనంతరం అక్కడి నుండి పోలవరం ప్రాజెక్టుకు వెళ్లి దాన్ని పరిశీలించిన తదుపరి విజయవాడ చేరుకుంటారు. 8వ తేదీ ఉదయం విజయవాడలో ఫాతిమా మెడికల్ కాలేజీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశమవుతారు కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగులు, అధ్యాపకులతో మాట్లాడతారు. అనంతరం జనసేన

≫2

రాష్ట్రంలో 'కొరియా పారిశ్రామిక కాంప్లెక్స్'

ఎంఐసితో ప్రభుత్వం ఒప్పందం

అమరావతి, డిసెంబరు 5 ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో 'కొరియా పారిశ్రామిక కాంప్లెక్స్' త్వరలో ఏర్పాటుకానుంది. ఈ మేరకు దక్షిణకొరియా దేశంలోని పారిశ్రామిక నగరంలో బూసన్‌లో మంగళవారం జరిగిన బిజినెస్ సెమినార్‌లో ఏపీ ప్రభుత్వం, 'మేకిన్ ఇండియా కొరియా సెంటర్ (ఎంఐసీ)' మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా బూసన్‌లో ఏపీ సెంటర్‌ను కూడా నెలకొల్పుతారు. ఈ ఏడాది ఫిబ్రవరి 17న భారత రాయబార కార్యాలయం, రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సులేట్ జనరల్ ఆధ్వర్యంలో 'మేకిన్ ఇండియా కొరియా సెంటర్' ఏర్పాటైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దక్షిణకొరియా పర్యటనలో రెండోరోజు బిజినెస్

≫2



సమీక్షా సమావేశంలో ప్రసంగిస్తున్న గంధం చంద్రుడు

గిరిజనులకు మౌలిక వసతులు పెంచండి

గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్‌పి సిసోడియా

విజయవాడ సిటి, డిసెంబరు 5, ప్రభాతవార్త: గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థి వసతి గృహాల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచడంతోపాటు అన్ని గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, రవాణా మెరుగుపరచాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అప్పుడే గిరిజన సంక్షేమ పథకాలు వందశాతం వారికే చెందే అవకాశముంటుందని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్‌పి సిసోడియా అధికారులను ఆదేశించారు. మంగళవారం విజయవాడలో మెట్రోపాలిటన్ హోటల్లో రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షేమ శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సిసోడియా, సంచాలకులు గంధం చంద్రుడుతో కలిసి అధికారులతో గిరిజన ప్రాంతాల్లో అమలు చేయాల్సిన, చేస్తున్న ప్రధాన పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్, హెల్త్, ఎడ్యుకేషన్, ట్రైకార్, రవాణా, పరిపాలన, ఎక్కౌంట్స్, ఆర్‌వైఎఫ్‌ఆర్, వివిధ పెండింగ్ అంశాలపై ఎజెండాలో సమీక్షించారు. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం కింద గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని రోడ్లు కనెక్టివిటీలేని గిరిజనావాసాలకు డబ్ల్యుబిఎం లెవెల్ వరకు రోడ్డు సౌకర్యం కల్పించుటకు పనులు చేపట్టామని అధికారులు వివరించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం, చింతూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో రు.864.32కోట్లతో 1536 పనులు, 2871 కిమి మేర రోడ్లు నిర్మించటానికి చర్యలు చేపట్టామని, వీటిలో

≫2

'గంగ' వ్యయం తడిసి మోపెడు

రివైజ్డ్ అంచనాలతో ప్రభుత్వంపై భారం



గంగ కాలువ(ఫైల్)

శ్రీకాళహస్తి, డిసెంబరు 5 ప్రభాతవార్త: తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ ఎన్‌టి రామారావు 1983లో చేపట్టిన తెలుగుగంగ పథకం ఐదేళ్లలో పూర్తి చేయాలనే లక్ష్యంతో చేపట్టగా పథకం చేపట్టి 34 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా పథకం మాత్రం అసంపూర్తిగా సాగుతోంది. అంతకు ముందు మద్రాస్ వాటర్ సప్లై పథకంగా ఉన్న కృష్ణానది జలాల నిర్వహణ సంస్థను ఎన్‌టి రామారావు రూపు మార్చి ఈ పథకం ద్వారా చెన్నైకు మంచినీరు రాయలసీమ నెల్లూరు జిల్లాలో 5.75లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని అప్పటి ఇంజనీర్ శివరామకృష్ణయ్య ద్వారా పథకం రూపకల్పన చేశారు. అప్పటిలో ప్రాజెక్టు వ్యయం రూ.633 కోట్లుగా ప్రతిపాదించారు. ఐదేళ్లలో పూర్తి చేయాల్సిన పథకం నిధుల కొరతతో ఇంకా సాగుతూనే ఉంది. అయితే ఈ పథకానికి సంబంధించి చెన్నైకు మంచినీటిని మాత్రం ప్రతి ఏడాది అందిస్తున్నారు. ఎన్‌టిరామారావు పథకాన్ని ప్రారంభిస్తే 1999లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెన్నైకు మంచినీటిని అందించారు. అప్పటి నుంచి పొట్టి శ్రీరాములు జిల్లాలోని కండలేరు ప్రాజెక్టు నుంచి నీటిని అందిస్తున్నారు.

సాగునీటి కష్టాలు దెవుడెరుగు: కడప, నెల్లూరు,చిత్తూరుజిల్లాలోని రైతులకు నాడు తెలుగుగంగ పథకాన్ని రూపొందించిన ఎన్‌టిరామారావు దేవుడుగా భావించారు. సుమారు 5.75లక్షల ఎకరాలకు సాగునీరందించే మహత్తర పథకాన్ని రూపొందించారు. ఈ నేపథ్యంలో కడప,నెల్లూరు జిల్లాల్లో సుమారు 5.2 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు చిత్తూరుజిల్లాలో 54వేల ఎకరాలకు సాగునీరందించేందుకు పథకం రూపకల్పన చేశారు.కానీ అమలులో ఎన్నో ఒడుదుకులు చోటు చేసుకుంటున్నాయి. ప్రాజెక్టు పనులకు నిధుల గండం పట్టుకుంది. రికార్డుల్లో పథకం పూర్తి అయ్యింది కానీ ఆచరణలో ఇప్పటి వరకు నిధుల కొరత వెంటాడుతూనే ఉంది.

నిధుల కొరత: sతెలుగుగంగ పథకం తీరు తెన్నుల్ని గమనిస్తే 1983 లో ప్రాజెక్టుకు అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంజిరామచంద్రన్‌ను ఆహ్వానించి ఎన్‌టిరామారావు కడప జిల్లాలో శంకుస్థాపన గావించి సీమపట్ల తమ గుర్తింపు ఏమిటో తెలియజేశారు.అయితే ఐదేళ్లలో పూర్తి చేయాలనుకున్న పథకం నిధులకొరత శాపంగా మారింది. 1989 నుంచి 1994వరకు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రుల్లో నేదురుమల్లి జనార్థన్‌రెడ్డి హయాంలో కొంత నిధులు మంజూరు చేయించారు. దీంతో ప్రాజెక్టు పనులు కొంత వరకుసాగాయి. తరువాత అరకొర నిధుల విడుదలతో ప్రాజెక్టు వ్యయం తడిసి మోపెడైంది. నాడు రూ.633కోట్లతో రూపొందించిన అంచనాలు నేడు రూ.7,706.36కోట్లకు పెరిగిందని అధికారులు అంచనాలు రూపొందించారు. దీంతో ఈ అంచనాలు ఆర్థిక శాఖ వద్ద తిరకాసుపడింది.

వైఎస్ఆర్ హయాంలో పనులు : సుదీర్ఘకాలం ఆందోళనలు చేపట్టి ముఖ్యమంత్రి అయిన డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో కొంత వరకు తెలుగుగంగ పథకానికి నిధులు కేటాయించారు. ప్రాజెక్టులో లోటుపాట్లను పరిశీలించారు. అధికారుల దా ్వరా రాయలసీమకు వరప్రసాదిని అయిన తెలుగుగంగ పథకాన్ని ముందుకు సాగించేందుకు చొరవ చూపారు. నిధులు మంజూరు చేయించారు.ఈ నేపథ్యంలో శ్రీశైలం వద్ద పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యూలేటర్ సామర్థ్యాన్ని 11వేల నుంచి 44వేల క్యూసెక్కులకు పెంచి సాగునీటిని అంచనా ప్రతిపాదనల మేరకు అందించుటకు దిశ దెశ నిర్దేశం చేశారు. రూ.4432కోట్లతో సుమారు 408 కిలో మీటర్ల గంగ కాలువల్ని లైనింగ్ చేయించారు. దీనివల్ల కర్నూలు, కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలో 4,37,346 ఎకరాలకు సాగునీరందించినట్లు 2010 నాటికి పూర్తి చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. అంతేకాక డిస్ట్రిబ్యూటరీలు పూర్తి చేసి 1.38లక్షల ఎకరాలకు నీరందించేందుకు ఎకరానికి రూ.10వేల చొప్పు రూ.138కోట్లు మంజూరుకు జిఒ 22 మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే అమలుమాత్రం ప్రశ్నార్థకంగా మారింది.

≫2

ఎఒబిలో ఎదురు కాల్పులు

మన్యంలో రెడ్‌అలర్ట్ పోలీసుబలగాలే లక్ష్యంగా మందుపాతర పేల్చిన మావోయిస్టులు



ముంచంగిపుట్టు,డిసెంబరు 5,ప్రభాతవార్త: రాంగూడా ఎన్‌కౌంటర్‌లో భారి మూల్యాన్ని చెల్లించుకుని కేడర్‌తోపాటు అగ్రనాయకత్వాన్ని కోల్పోయిన మావోయిస్టు పార్టీ ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతూ ఇటీవల కాలంలో ఏవోబిలో తామున్నామంటే అక్కడక్కడా కవ్వింపు చర్యలకు పాలపడుతూ తమ ఉనికిని చాటుకుంటూ వస్తున్నాయి.ఈ తరుణంలో పి.ఎల్.జిఏ వారోత్సవాలు రానే వచ్చాయి.ఈదిసగా ఏవోబిలో మారుమూల దట్టమైన అటవీప్రాంతాల్లో తమకు అనువుగా ఉండే ప్రాంతాల్లో ఇప్పటికే సభాకార్యక్రమాలు నిర్వహి స్తున్నారు.అయితే మావోయిస్టు వారోత్సవాలను ఎలాగైనా అడ్డుకుని మావోలను ఏవోబిలోకి

≫2



మరో 2 రోజుల్లో తెలంగాణలో బిసి డిక్లరేషన్ ఖరారు

ఆర్థిక వెసులుబాటు చూశాకే కెసిఆర్‌కు నివేదిక

6 రంగాల్లో బీసీల అభివృద్ధికి ప్రణాళిక కసరత్తు

బీసీలకు హైదరాబాద్‌లో పరిశోధనా కేంద్రం

2018 నుంచి 62 బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు

స్థానిక సంస్థల్లో 50శాతం వరకు రిజర్వేషన్లు పెంపు

ముగిసిన అఖిల పక్ష బీసీ ప్రజాప్రతినిధుల చర్చ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 5: మరో రెండు రోజుల్లో బీసీ డిక్లరేషన్ ఖరారు కానుంది. తెలంగాణలో బీసీల అభివృద్ధి-సంక్షేమం కోసం మరిన్ని నిర్ణయాలు తీసుకునేందుకు రూపొందించాల్సిన ప్రతిపాదనలపై మూడు రోజులుగా జరిగిన బీసీ ప్రజా ప్రతి నిధుల చర్చ మంగళవారం నాడు సాయంత్రం ముగిసింది. చర్చించిన ప్రతిపాదనలపై ఆర్థిక వెసులుబాటు చూసుకున్నాకే టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు నివేదిక సమర్పిస్తామని ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ తెలిపారు. ఈ మేరకు బుధవారంనాడు సిఎం కెసిఆర్‌కు నివేదిక సమర్పించే అవకాశం ఉంది. అణగారిన వర్గాల తల రాతలు మార్చేందుకు ఈ మూడు రోజుల పాటు చర్చలు జరిగాయన్నారు. ప్రస్తుతానికి ఒక్కో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 119 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2018 నుంచి బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు 60 ఉండాలని నిర్ణయించామని పేర్కొన్నారు. సంచార జాతులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన రూపొందించామన్నారు. సర్వీస్ ఒరియెంటెడ్ వృత్తులకు బ్యాంకుల ద్వారా సహకారం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. బీసీలకు హైదరాబాద్‌లో పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేస్తామని మంత్రి ఈటెల తెలిపారు. రాజీకయ, ఉద్యోగ, ప్రైవేటు,విద్యా రంగాల్లో బీసీల ప్రాతినిధ్యంపై చర్చించినట్లు చెప్పారు. మరో 119 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండాలని ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. బీసీలకు 2018 నుంచి 62 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీల ఏర్పాటుకు తీర్మానం చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థలు, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించా మన్నారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్రమోడీ వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని తీర్మానించామన్నారు. బీసీలకు హైదరాబాద్‌లో పరిశోధన కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బీసీ వృత్తిదారులకు ఉత్తమ సాంకేతికత అందించేలా పరిశోదన కేంద్రం దోహదపడుతుందన్నారు. కేంద్ర,ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిఫార్సు చేస్తామన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రమే అయినా, అనేక రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీసీల్లో ఇతర కులాలకు స్థలం, కేంద్ర, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలకు శిక్షణా కేంద్రాల ఏర్పాటు, గ్రూప్-1,ఐఏఎస్,ఐపిఎస్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు' చేయాలని ముఖ్యమంత్రిని కోరుతామన్నారు. కాగా, ఆరు కోణాల్లో బీసీల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించేందుకు ప్రతిపాదనలను ప్రజాప్రతినిధులు సిద్ధం చేశారు. మూడు రోజుల పాటు కూలంకషంగా చర్చించిన బీసీ ప్రజాప్రతినిధులు బీసీల ఉన్నతికి రాజకీయపరంగా, విద్యాపరంగా, పారిశ్రామికంగా, ఆర్థికంగా, సాంఘీకంగా, పరిపాలనా పరంగా అందిచాల్సిన ప్రతిపాదనల జాబితాను రూపొందించారు. బీసీ ప్రజాప్రతినిధులు ప్రతిపాదించిన అంశాల్లో విద్యాపరంగా బీసీలను అభివృద్ధి చేసేందుకు కొత్త రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలి. హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చాలి. రెసిడెన్షియల్స్ స్కూళ్ల గురించి ఆలస్యం చేయకుండా వెంటనే అందుబాటులో ఉన్న భవనాలను అద్దెకు తీసుకోవాలి. ప్రతి జిల్లాకు ఒక బాలికలు, బాలుర కోసం వేర్వేరుగా బీసీ రెసిడెన్షియల్స్ కాలేజీలను ఏర్పాటు చేయాల్సి పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలి. వృత్తి విద్యా కోర్సుల్లో బీసీ విద్యా ర్థులందరికీ పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పించాలి.ఆర్థికపరంగా బీసీలను అభివృద్ధి చేసేందుకు వారి వృత్తుల్లోనే నైపుణ్యం పెంచేందుకు శిక్షణ ఇవ్వాలని, మేనేజ్‌మెంట్ ఆఫ్ బిజినెస్, ఐటీ, అకౌంటెన్సీలో కూడా శిక్షణ ఇవ్వాలని, స్టార్టప్స్,ఎంట్రప్రెన్యూరియల్ డెవలప్‌మెంట్‌లో కూడా శిక్షణ ఇవ్వాలని చెప్పారు.సాంఘీకంగా అభివృద్ధి కోసం- అగారవంగా ఉన్న కులాల పేర్లను మార్చాలని, డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపుల్లో సంచార జాతులకు కూడా అవకాశం ఇవ్వాలి జానాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి. ఇంకా 21 చిన్నకులాలకు రిజర్వేషన్లు కల్పించాలి. దేవాలయ కమిటీల్లో కూడా రిజర్వేషన్లు కల్పించాలి. పరిపాలనా అంశాలకు సంబంధించి పలు సూచనలు చేశారు. సిబ్బంది కొరత ఉన్న సంస్థల ప్రస్తావన చేశారు. పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లల్లో 211 మంది అదనపు సిబ్బందిని నియమించాలి. బీసీడబ్ల్యుడి,ఎండిసి కార్పొరేషన్, రెసిడెన్షియల్ సొసైటీలు బాగా పనిచేసేందుకు మరింత సిబ్బందిని నియమించాలి' అని సూచించారు.

బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి: ఆర్.కృష్ణయ్యతెలంగాణ సాధించడం చరిత్ర, బీసీల సమస్యలపై చరి ్చంచడం మంచి పరిణామం, బీసీల సమస్యలపై సిఎం కెసిఆర్ అద్భుతంగా స్పందించారని ఆర్. కృష్ణయ్య పేరొ ్కన్నారు. బీసీల సమస్యలపై సిఎం కెసిఆర్ అద్భుతంగా స ్పందించారని, సమస్యలపై రాజకీయాలకు అతీతంగా చర్చించారని తెలిపారు. బీసీలకు ఉప ప్రణాళిక ప్రవేశపెట్టాలని, రాజకీయ,ఆర్థిక, పారిశ్రామిక రంగాలపై చర్చించామని తెలిపారు. రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చ పెట్టి, ప్రధాని వద్దకు తీసుకెళ్లాలని కోరారు. బీసీల రిజర్వేషన్లు జనాభా దామాషా పద్ధతిలో పెంచాలని, పారిశ్రామిక విధానంలో బీసీలకు కోటా ఇవ్వాలన్నారు. సంచార జాతులకు మూడెకరాల భూమి ఇవ్వాలని, తొలగించిన 26 కులాలను బీసీ జాబితాలో కలపాలన్నారు. **తూర్పుకాపు కులాన్ని బీసీ-డీలో చేర్చాలి:** స్పీకర్‌కు వినతి చేసిన తెలంగాణ తూర్పు కాపు అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రంలోని తూర్పుకాపు కులాన్ని బీసీ-డిలో కొనసాగించాలని తెలంగాణ తూర్పు కాపు అసోసియేషన్ డిమాండ్ చేసింది.ఈ మేరకు ఆసోసియేషన్ ప్రతినిధులు ఓ వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర స్పీకర్ మధుసధూనాచారికి అందజేశారు.

గిరిజనులకు మౌలిక వసతులు పెంచండి

రు.834.74 కోట్లతో 1488 పనులు 2745 కిమి రోడ్ల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని, రు.607.95 కోట్లతో చేపట్టిన 2084 కిమి పొడవు గల 1104 పనులు చేపట్టామని, నవంబర్ 29 నాటికి రు.323.8 కోట్ల ఖర్చుతో 72.59% పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ పథకం కింద నవంబర్ 29 నాటికి 18 పనులు, రు.191కోట్ల ఖర్చుతో చేపట్టగ 15.75 కిమి పొడవైన రోడ్లు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు రు.120 కోట్లు అంచనా వ్యయంతో చేపట్టామని, రు.3.48 కోట్ల ఖర్చుతో పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ నీటి సరఫరా పనులు 12,168 గిరిజనావాసాల్లో 5625 గిరిజనావాసాలకు గ్రామీణ నీటి సరఫరా పథకం ద్వారా త్రాగునీరు సరఫరా చేశామన్నారు. రు.104.99 కోట్లతో 699 గిరిజనావాసాలకు త్రాగునీటి పనులు చేపట్టడానికి అడ్మినిస్ట్రేటివ్ మంజూరు చేయడమైందన్నారు. త్రాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య పనుల్లో ప్రగతిపై రాష్ట్రం లోని ఐటిడిఎల్లో రు.31.94 కోట్ల అంచనాతో 407 పనులు మంజూరైనాయని, 399 పనులు చేపట్టి 329 పనులు పూర్తి చేశామన్నారు. ఐటిడిఎ/జిల్లా స్థాయిలో 2017-18 కి విడుదలైన నిధులు అయిన ఖర్చును వివరించారు. ఈ మీటింగ్‌లో గిరిజన శాఖ అదనపు సంచాలకులు బివి బాలయోగి, 13 జిల్లాలకు చెందిన పిఓలు, డిడిలు, ఐటిడిఎలు, డిటిడబ్ల్యుఓలు, ఈఈలు, డిప్యూటి డిఎంహెచ్ఓలు, అదనపు డిఎంహెచ్ఓలు తదితరులు పాల్గొన్నారు.

పవన్ పర్యటన

కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. ఆ సాయంత్రం మీడియా సమావేశాన్ని నిర్వహిస్తారు. 9వ తేదీ ఉదయం మంగళగిరిలో పార్టీ కార్యాలయ ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని పరిశీలిస్తారు. అక్కడ నుండి ఒంగోలు వెళతారు. కృష్ణా నది పడవ ప్రమాదంతో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శిస్తారు. తదుపరి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు.

వారం - వర్జ్యం

6-12-2017 బుధవారం

హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం

మార్గశిరమాసం శుక్లపక్షం

తదియ మ. 3.27

పునర్వసు తె. 3.23

రా. మ. 12.00-1.30

వ. సా. 4.35-6.03

రాష్ట్రంలో 'కొరియా పారిశ్రామిక కాంప్లెక్స్'

సెమినార్‌లో పాల్గొన్నారు. మధ్యాహ్నం భోజన సమావేశంలో పెట్టుబడిదారులతో ముఖాముఖి సమావేశమయ్యారు. దక్షిణకొరియాలోని మత్స్య విశ్వవిద్యాలయం, ఏపీ ప్రభుత్వం పరస్పరం సహకరించుకునేందుకు ఉన్న అవకాశాలపై బూసన్ నగర వైస్ మేయర్ కిమ్ యంగ్‌వాన్‌తో ముఖ్యమంత్రి చర్చించారు. మత్స్య రంగంలో ఏపీతో కలసి పనిచేసేలా పుక్యుంగ్ నేషనల్ యూనివర్శిటీ ప్రెసిడెంట్తఒ సంప్రదింపులు జరుపుతామని ముఖ్యమంత్రికి కిమ్ యంగ్‌వాన్ హామీ ఇచ్చారు.

న్యూపోర్టును సందర్శించిన సిఎం: బూసన్ న్యూపోర్టును సిఎం చంద్రబాబునాయుడు బృందం సందర్శించింది. 2006లో ప్రారంభమైన బూసన్ న్యూపోర్టు విశిష్టతలు, సామర్థ్యం వివరాలను పోర్టు వర్గాలు ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ద్వారా వివరించాయి. ప్రస్తుతం 30 బెర్తులుగా ఉన్న పోర్టు సామర్థ్యాన్ని త్వరలో 45 బెర్తులకు పెంచుతున్నామని, ప్రస్తుతం వంద దేశాల్లోని 500 పోర్టులకు తమ కార్యకలాపాలు సాగిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని పోర్టులతో కలసి పనియేయాలని బూసన్‌పోర్టు అథారిటీ వైఎస్ ప్రెసిడెంట్ కాంగ్ బూ వోను సిఎం చంద్రబాబు కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథ్‌రెడ్డి, ప్రభు త్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సిఎంఒ ముఖ్యకార్యదర్శి జి.సాయిప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోకియారాజ్,ఈడీబీ సిఇఒ జాస్తి కృష్ణకిషోర్, ఏపీఐఐసి ఎండీ అహ్మద్ బాబు ఉన్నారు.



మంగళవారం ఒడిసాలోని చాందిపూర్ నుంచి ఉపరితల వాయుక్షిపణి ఆకాశ్‌ను విజయవంతంగా ప్రయోగించిన దృశ్యం

కొరియాకు పెద్దపీట

వివరించారు. ఇందుకోసం తాము అనుసరిస్తున్న విధానాలను సెమినార్‌లో పాల్గొన్న ప్రతినిధులకు తెలియజేశారు. పరిశ్ర మలు నెలకొల్పేందుకు వచ్చేవారికి 21 రోజుల్లో సింగిల్‌డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని అనుమతులు ఇస్తున్నట్లు వివరించారు. పరిశ్రమలకు అనుమ తిచ్చే ప్రక్రియలో ఎక్కడా ఇబ్బందులు ఉండవని, ఇప్పటి వరకు 23,414 అనుమతులు ఇచ్చా మని, ఆరు నెలల్లో 98.06 శాతం, గడచిన రెండు నెలల్లో నూటి కి నూరుశాతం సాఫీగా అనుమతులు అందించి చరిత్ర సృష్టించామని సిఎం తెలిపారు. ఎపిలో ఎప్పుడూ పెట్టుబడులకు స్నేహపూర్వక వాతావరణం ఉటుందని, అందుకే సీఎన్ఈసీ తమ రాష్ట్రానికి 'స్టేట్ ఆఫ్ ద ఇయర్' పురస్కారం ఇచ్చిం దని, ఎఫ్‌డీఐ 3 అగ్రశ్రేణి రాష్ట్రాల్లో ఒకటిగా గుర్తించిం దని, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో తమరాష్ట్రానిదే అగ్రస్థానమని ముఖ్యమంత్రి చెప్పారు. విద్యుత్ రంగంలో ఏఆవార్డు ఉన్నా అది ఆంధ్రప్రదేశ్‌నే వరిస్తోం దని, గడ చిన మూడుసంవత్సరాల్లో 26పురస్కారాలు వచ్చాయని సిఎం వివరించారు.

'కియో'ను అడగండి చెబుతారు: మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబ డులకు, వ్యాపారాలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించడంలో ఏపీ సామర్థ్యాన్ని కియో మోటార్స్ గుర్తించిందని, తమ గురించి తెలుసుకోవా లంటే కియో ప్రతినిధులను అడిగినా చెబుతారని ముఖ్యమంత్రి తెలిపారు. రహదారులు, రైలుమార్గాలు, ఓడరేవులు, విమానాశ్రయాలు, ఇతర మౌళిక సదుపాయాలతో అన్ని ప్రాంతాలకు అనుసంధానం కలిగిన రాష్ట్రం దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటేనన్నారు. సంక్షోభాన్ని కూడా అవకాశంగా మార్చుకుని అభివృద్ధి వైపు పయనిస్తున్నామన్నారు. ఏపీలో ఉత్తమ పారి శ్రామిక విధానం అమల్లో ఉందని, పెట్టుబడులకు ముందుకొచ్చే పారిశ్రామి కవేత్తలకు అత్యుత్తమ ప్యాకేజీ ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొలువుదీరు తున్న పరిశ్రమల్లో ఆటోమొబైల్ రంగంలో ఇసుజు, కియో, హీరో, భారత్ బెంజ్, అమరరాజా, అపోలో తదితర దిగ్గజ కంపెనీలు ఉన్నాయన్నారు. ఆటోమొబైల్ తర్వాత వ్యవసాయ ఆధారిత, ఆహారశుద్ధి పరిశ్రమలు వస్తున్నా యని, గుడ్లు, పండ్లు, ఉద్యాన ఉత్పత్తుల్లో అగ్రగామిగా ఉండడం ఏపీకి కలిసివచ్చే అంశమన్నారు. వస్త్ర పరిశ్రమ, ఫాక్స్‌కాన్, ఎంఐ, జియోనీ వంటి మొబైల్ పరిశ్రమలు కూడా వచ్చాయని ముఖ్యమంత్రి సెమినార్‌లో చెప్పారు.

ప్రజలు విశ్వాసంతో ఉన్నారు: రాజధాని నిర్మాణానికి ప్రభుత్వం వద్ద తగినంత భూమి లేదని, భూముల సేకరణకు తగిన నిధులు కూడా లేని సంక్షోభ పరిస్థితుల్లో తానిచ్చిన ఒకేఒక్క పిలుపుతో 33 వేల ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. అది తమపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ఉదాహరణ అన్నారు. అమరావతిని ప్రపంచంలోనే అత్యాధునిక 5 నగరాల్లో ఒకటిగా ఉండేలా నిర్మిస్తున్నామని, ప్రపంచం దృష్టిని తమవైపు తిప్పుకోగలుగుతున్నామని సిఎం తెలిపారు.

పెట్టుబడులతో తరలిరండి: పారదర్శక పరిపాలన, పాలనలో జవాబుదారీతనానికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక రోల్‌మోడల్‌గా నిలిచిందని సిఎం చంద్రబాబు చెప్పారు. ఐటీ, ఐవోటీ పరిజ్ఞానాన్ని వినియోగిస్తునానమని, ఈ-ఆఫీస్, డిజిటల్ క్లాస్‌రూమ్స్, డ్రోన్లు ఉపయోగిస్తున్ననానమని, రియల్ టైమ్ గవర్నెన్స్ అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు ప్రభుత్వంతో నేరుగా మాట్లాడే వ్యవస్థ ఏర్పాటు చేశామని, అవినీతికి తావులేకుండా, అత్యంత పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే అన్నీ అందుబాటులో ఉంచుతున్నా మని చెప్పారు.

'దక్షిణకొరియా ఆంధ్రప్రదేశ్‌కు నమ్మకమైన వ్యాపార భాగ స్వామి అవుతుందన్న నమ్మకం నాకు ఉంది, మీకు ఒక్కఫోన్ కాల్‌తో అందుబాటులో ఉంటా, ప్రతి ఒక్కొరు ఒక్కొక్క ప్రాజెక్ట్‌తో మా రాష్ట్రానికి రండి, పెట్టుబడులు పెట్టండి. మేం ఎంత సమర్థులమో, మా రాష్ట్రంలో వ్యాపారం ఎంత సులభమో మీరే వచ్చి ప్రత్యక్షంగా చూడండి' అంటూ బిజినెస్ సెమినార్‌లో పాల్గొన్న ప్రతినిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథ్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సిఎంఒ ముఖ్యకార్యదర్శి జి.సాయిప్రసాద్, పరిశ్రమలశాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోకియారాజ్, ఈడీబీ సిఇఒ జాస్తి కృష్ణకిషోర్, ఏపీఐఐసి ఎండీ అహ్మద్ బాబు ఉన్నారు.

'గంగ' వ్యయం తడిసి మోపెడు

కాలువల నిర్మాణం ఎప్పటికి పూర్తి ?: రాయలసీమ వరప్రసాదిని తెలుగుగంగ పథకం అన్నది నిర్వివాదాంశం.అయితే ఈ పథకం రికార్డుల్లో పూర్తి అయినట్లు చూపుతున్నారు.కానీ చిత్తూరులో 54వేల ఎకరాలకు నెల్లూరు జిల్లాలకు సుమారు 2.75లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు కండలేరు నుంచి పూండి వరకు నిర్మించిన గంగ ప్రధాన కాలువ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.ఈ కాలువ నిర్మాణం 154కిలో మీటర్లు పూర్తి అయ్యింది. కానీ పనుల పరిస్థితి అగమ్యగోచరంగా మాదింది. ఆది నుంచి 'గంగకు గండ్లు'తోనే మనుగడ సాగిస్తోంది. వందల కోట్లు వెచ్చిస్తున్నా పనులు పూర్తి కావటం లేదు. లక్ష్యం నెరవేరటం లేదు.

బాబు సొంత జిల్లాలో ప్రాజెక్టులపై దృష్టి సారించరా? రాష్ట్రంలోని పలు సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ఆహర్నిశలు కృషి చేస్తున్న సిఎం తన సొంత జిల్లాలోనూ రాయలసీమకు వరంగా ఉన్న తెలుగుగంగ పథకానికి సంబంధించి చొరవ చూపటం లేదనే అసంతృప్తి అన్నదాతల్లో చోటు చేసుకుంది. కండలేరు పూండి ప్రధాన కాలువను పూర్తి చేసి సాయి ట్రస్టు రూ.100కోట్లు వెచ్చించి లైనింగ్ పనులు కూడా చేయించారు. కానీ పనుల్ని సబ్ కంట్రాక్టర్లకు (రాజకీయ నాయకులకు) ఇవ్వటంతో నాసిరకంగా సాగా యన్నది నిర్వివాదాంశం.ఇక ఈ కాలువ పొడవునా 9 బ్రాంచి కాలువల్ని, పంటకాలువల్ని రూపొందించారు.ఇవి పూర్తి అయితే తప్ప సాగునీరందదు. కానీ ఎందుకో భూ వివాదాలతో బ్రాంచి కాలువల నిర్మాణం పూర్తి కావటం లేదు. ఇటీవల ఇరిగేషన్ శాఖ రూపొందించిన అంచనాల ప్రకారంఈ పథకంలో కాలువల నిర్మాణానికి రూ.750కోట్లు కావాలని ప్రతిపాదించారు. అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. 2007లో తెలుగుగంగ పథకానికి వైయస్ఆర్ హయాంలో రూ.4472కోట్లు పాలనామోదం పొందింది, అయితే ఈ నిధులు అంతకు ముందే వెచ్చించినట్లు సమాచారం. అయితే ప్రస్తుతం రివైజ్డ్ అంచనాలను రూ.7400 కోట్లకు రూపొందించారు. అయితే ఒకే సారి రూ.3వేల కోట్లు పెంచటాన్ని ఆర్థిక శాఖ అనుమతి లభించటం లేదు. ఇలా ఇరిగేషన్, ఆర్థిక శాఖల మధ్య ఈ ఫైలు నడుస్తోంది. ఇందులో డిస్ట్రీబ్యూటరీల పనులకు ఇంకా రూ.750కోట్లు కావాలని అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. ఈ ప్రతిపాదనల్లో కడపజిల్లాలో డిస్ట్రీబ్యూటరీలు పూర్తి చేస్తే సుమారు లక్ష ఎకరాలకు సాగునీరందించవచ్చునని ఈ ప్రతిపాదనల్లో పొందుపరచారు.కాలువ కాంక్రీట్ లైనింగ్ పనులకు అంచనా ప్రతిపాదనలు రూపొందించారు.

రూ.80కోట్లు బకాయిలు: ఇక పనులు చేసిన కాంట్రాక్టర్లు బకాయిల వసూళ్ళకు ప్రభుత్వ అధికారులపై వత్తిడి తెస్తున్నారు.కానీ అధికారులు మొండి చేయి చూపుతున్నారు. పనులు పూర్తి చేసి ప్రభుత్వం వద్ద రూ.80కోట్ల బిల్లులు ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్నట్లు లబోదిబో మంటున్నారు. కనీసం గంగ కాలువకు పడిన గండ్లు పూడ్చటానికి పిలిచిన టెండర్లలో పాక్షికంగా పనులు చేసిన కాంట్రాక్టర్లకు కూడా చెల్లింపులు చేయలేని దుస్థితి చోటు చేసుకుంది. నిత్యం చిత్తూరు జిల్లాలోని హంద్రీ నీవా పథకానికి సంబంధించి ప్రకటనలు చేసే అధికారులు తెలుగుగంగ దుస్థితి గురించి ఎందుకు స్పందించరని గంగ పరివాహక ప్రాంత రైతులు వాపోతున్నారు. మరి ఈ పథకం ఇప్పటికే పది రెట్లకుపైగా అంచనా వ్యయం దాటింది. ఎప్పటికి పూర్తి చేస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

ఎబిబిలో ఎదురు కాల్పులు

చొరబడకుండా చెయ్యాలనే అక్ష్యంతో పోలీసుబలగాలు వారోత్సవాలకు వారం రోజులముందునుండే ఏ.వో.బిని జల్లెడపడుతున్నాయి.అయితే పోలీసులు అదిసగా వస్తారనే మవోయిస్టులు పలు ప్రాంతాల్లో అత్యంత శక్తివంతమైన ఐ.ఈ.డి.బాంబులతోపాటు మందుపాతరలు ముందుగానే అమర్చారు.ఇదిలా ఉండగా వారోత్సవాల సందర్భంగా పోలీసుబలగాలు పెదబయలు మండలం ఇంజరి పంచాయితీ ననబారి,జక్కం గ్రామాల పరిధిలోగల అటవీ ప్రాంతంలో అదివారం నుండీ కూంబిగ్ నిర్వహిస్తున్నాయి. ఈతరుణంలో సోమవారం సాయంత్రం జక్కం అటవీ ప్రాంతం మీదుగా పోలీసుబలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని గమనించిన పోలీసుబలగాలు వారిని వెంబడించగా అక్కడ రెండు మందుపాతరలు లబ్యమైయ్యాయని తెలిసింది. అయితే పారిపోతున్న వ్యక్తులు మిలీషియా సబ్యులుగా పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే వారిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు విశ్వసనియ్య సమాచారం పోలీసులు మాత్రం దృవీకరించడంలేదు తమఅదుపులో ఎవ్వరూలేరని కేవలం వారు పారిపోవటం గమనించామని చెబుతున్నారు. ఇదిలా ఉండగా రెండు మందుపాతరలు స్వాదీనం చేసుకున్న పోలీసులు మరుసటిరోజు మంగ్లవారం ఉదయం ఎదావిధిగా కూంబింగ్ ప్రారంబించగా మంగ్లవారం ఉదయం 7గంటలసమయంలో పోలీసుబలగాలే లక్ష్యంగా మావోయిస్టులు మందుపార పేల్చారు.అయితే పోలీసుబలగాలకు మందుపాతర పేలుడుకు ఎక్కువ దూరం ఉండటంతో పోలీసుబలగాలకు ప్రాణ నష్టం తప్పింది ఎవ్వరికీ ఎటువంటి గాయాలుకాలేదు.దీంతో ఇరుపార్టీలమధ్యగం టకుపైగా ఎదురు కాల్పులు జరిగినట్లు సమాచారం కాల్పులు విరమణ అనంతరం పోలీసుబలగాలు జాగ్రత్త వహించి మందుపాతరలు కనుగొనే పనిలో పడ్డారు.ఎట్టకేలకు అరు మందుపారలు అమర్చిన ప్రాంతాలను పోలీసుబలగాలు గుర్తించాయి.ఈవిషయం తెలుసుకున్న మీడియా బృందం ఘటణా స్థలానికి వెల్లే ప్రయత్నం చెయ్యగా పోలీసుబలగాలు అడ్డుకున్నాయి. ఆ ప్రాంతంలో అత్యంత శక్తివంతమేన మందుపాతరలు ఉన్నాయని కెమేరా ఫ్లాష్ వెలిగినా పేలిపోఏ ప్రమాదం ఉందనడంతో మీడియా అక్కడకు వెల్లే సహసం చెయ్యలేకపోయింది.అప్రాంతమంతా ఎక్కడ చూసినా సిల్క్‌వైర్లు అమర్చి ఉన్నాయి.పోలీసుబలగాలు సైతం అప్రాంతానికి వెల్లే సహసం చెయ్యలేకపోతున్నాయి.అప్రాంతమంతా పోలీసుబలగాలు తమ అదినంలోకి తీసుకున్నాయి.సమాచారం అందుకున్న పోలీసు యంత్రాంగం బాంబులు నిర్వీర్యం చేసే నిపునులను ఘటణా స్థలానికి పంపింది.అయితే చీకటి పడిపోవటంతో బుదవారం ఉదాయానికి మందుపాతరలను నిర్వీర్యం చేసే సూచణలు కనిపిస్తున్నాయి.దీంతో మన్యం అంతా రెడ్‌అలర్ట్ ప్రకటించి ప్రత్యేక పోలీసుబలగాలను ఏవోబికి పంపి కూంబింగ్‌ను మరింత ఉదృతం చెయ్యడమే కాకుండా పోలీసు తనికీలను ముమ్మరం చేసారు.వారోత్సవాలు మరో మూడురోజుల్లో ముగియనుండటంతో ఈలోపు ఎక్కడైనా భారి విధ్వంసం జరగవచ్చని ఇంటిలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి.

పాత అంచనాల మేరకే పోలవరం నిధులు



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీకి వినతిపత్రం అందచేస్తున్న కాంగ్రెస్ నేతలు

సవరించిన నివేదికను కేంద్రమంత్రికి అందజేసినప్పటికి గడ్కరి మాత్రం పాత అంచనాల మేరకే బిల్లులు చెల్లించడం జరుగుతుందని, అయితే పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన రు.2,800కోట్లు ఇవ్వడానికి కృషిచేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. అలాగే పోలవరం ప్రధాన పనికి రు.42వేల 905 కోట్లను, కుడికాలువకు రు.4,845 కోట్లు, ఎడమ కాలువకు రు.6,362 కోట్లు, విద్యుత్ కేంద్ర నిర్మాణానికి రు.4,205 కోట్లు. భూసేకరణ, పునరావాసానికి కుడి, ఎడమ కాలవల కింద రు.33,358 కోట్లు అంచనాలతో సవరించడం జరిగిందని మంత్రి దేవినేని ఉమా వివరించారు. అయితే 2010-11 సవరించిన అంచనాల మేరకు రు.16,010కోట్లు, 2013-14 నాటి లెక్కల ప్రకారం రు.56 వేల కోట్లకు చేర్చడం జరిగిందని, ఆ అంచనాలను పరిగణనలోకి తీసుకోబోమని గడ్కరి మంత్రితో అన్నట్లు తెలుస్తోంది. ఆ దామాషాలో పోలవరం నిర్మాణానికి రు.58,319 కోట్లు ఖర్చు కాగలదని, పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినందున ప్రాజెక్టు వ్యయాన్ని కేంద్రం పరిశీలించాలని రాష్ట్ర మంత్రి ఉమా, కేంద్ర మంత్రి గడ్కరీకి వివరించారు. అలాగే పోలవరం ప్రాజెక్టు అథారిటీని కేంద్రమే ఏర్పాటు చేసిందని, ఆ అథారిటీ సైతం రు.48,000 కోట్లకు సవరించి కేంద్రానికి నివేదించిందని, మంత్రి దేవినేని ఉమా , గడ్కరితో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. అలాగే ప్రస్తుతం పనులు వేగవంతం చేయడానికి ముఖ్యమైన పనులను ట్రాన్స్‌ట్రాయ్ సంస్థకు కాకుండా ఇతర కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు రు.1395కోట్లతో ఈ టెండర్లు పిలవడం జరిగిందని, ఆ పనులకు అనుమతి ఇవ్వాలని గడ్కరిని కోరినట్లు తెలుస్తోంది. అలాగే పోలవరం ప్రాజెక్టు పనుల వ్యవహారంలో ఇప్పటికే పలు కమిటీలను రాష్ట్రానికి పంపారని, ఆ కమిటీలలో గుప్త, భార్గవలతో పాటు అనేక మంది నిపుణులు పరిశీలించారని

బ్లాక్ డే సందర్భంగా హైదరాబాద్‌లో భారీ బందోబస్తు

పాత బస్తీలో ఫ్లాగ్‌మార్చ్

హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: బాబరీ మసీదు విధ్వంసం పురస్కరించుకుని బుధవారం జరగనున్న బ్లాక్ డే సందర్భంగా జంట నగరాలలోని అన్ని ప్రాంతాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతీయేటా డిసెంబర్ ఆరవ తేదీన జరిగే బ్లాక్ డేను దేశ వ్యాప్తంగా పలు రాజకీయ పార్టీలు, ఇంకొన్ని మత సంస్థలు నిర్వహిస్తుండడం తెలిసిందే. హైదరాబాద్ వరకు వస్తే మజ్లిస్, ఎంబిటి పార్టీలతో పాటు ఇంకొన్ని పార్టీలు, మత సంస్థలు బ్లాక్ డేను నిర్వహిస్తున్నాయి. జంట నగరాల వరకు వస్తే ఒక్క పాతబస్తీతో పాటు పశ్చిమ మండలం, తూర్పు మండలంలోని కొన్ని ప్రాంతాలు మినహా ఇతర చోట్ల దీని ప్రభావం పెద్దగా వుండదు. అయితే అంత రాజ్యాతీయంగా చోటుచేసుకునే కొన్ని అంశాలు ఉన్నట్లుండి పాతబస్తీపై ప్రభావం చూపుతుండడంతో పోలీసులు ముందస్తుగా అన్నిచోట్ల భద్రతను పెంచారు. గతంలో ఇరాక్‌లో సద్దాం హుస్సేన్‌ను గద్దె దించేందుకుగానూ అమెరికా దాడులు చేసినపుడు, ఆఫ్ఘనిస్తాన్‌లో అల్‌ఖైదా స్థావరాలపై నాటో దళాలు దాడికి దిగినపుడు, డెన్మార్క్‌లో ఓ పత్రికలో కార్టున్లు వచ్చినపుడు పాతబస్తీలో హఠాత్తుగా అల్లర్లు చెలరేగడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపాయి. ముఖ్యంగా ఇరాక్‌పై అమెరికా దాడుల సమయంలో పాతబస్తీలో జరిగిన గొడవలు చాలా రోజుల పాటు కొనసాగాయి. డెన్మార్క్‌లో ఓ పత్రికలో వచ్చిన



బ్లాక్ డే పురస్కరించుకుని పాత బస్తీలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న దక్షిణ మండల పోలీసులు

కార్టున్లకు నిరసనగా పాతబస్తీలో రాజకీయం చలాయించే ఒక ప్రముఖ పార్టీ నిర్వహించిన ర్యాలీ తీవ్ర హింసాత్మక ఘటనలకు తావిచ్చింది. అప్పట్లో పోలీసులు వెంటనే స్పందించి అల్లరి మూకలపై ఎదురుదాడి చేయకుండా వుండి వుంటే తీవ్ర నష్టం జరిగి వుండేది. దీని తరువాత కూడా అడపాదడపాగా పాతబస్తీలో అనేకసార్లు గొడవలు, అల్లర్లు జరిగాయి. పండగలు, ఉత్సవాలు, ముఖ్యమైన వేడుకల సమయంలోనే ఇవి జరుగుతుండడం గమనార్హం. పోలీసులు మాత్రం ఎప్పుడు ఏం జరుగుతుందో...? అని లోలోపల కొంత ఆందోళనగానే వున్నారని చెప్పాలి. ఈ నేపథ్యంలోనే బ్లాక్ డే సందర్భంగా మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటు 144 సెక్షన్ విధించారు. ఇది అమలయ్యేందుకు ఆయా ప్రాంతాల పోలీసులు ఇప్పటికే రంగంలో దిగారు. ఇక తాజాగా మంగళవారం నాడు పాతబస్తీలో దక్షిణ మండల పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. డిసిపి సత్యనారాయణ, అదనపు డిసిపి మహమ్మద్ గౌస్ మొహియుద్దీన్‌తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాతబస్తీలోని పలు ప్రాంతాలలో కాలి నడకన పర్యటించి ప్రజలకు తామున్నామని భరోసా కల్పించారు. బ్లాక్ డే సందర్భంగా ఏమీ జరగ దని పోలీసు అధికారులు ప్రజలకు ధైర్యం ఇచ్చారు. ఇదే సమయంలో అవాంఛనీయ ఘటనలకు ఎవరు పాల్పడినే తమకు వెంటనే సమాచారం అందించాలని పోలీసు అధికారులు ప్రజలను కోరారు. పుకార్లను, వదంతులను నమ్మవద్దని పోలీసు అధికారులు కోరారు. కాగా బుధవారం నాటి బ్లాక్ డే కోసం దక్షిణ మండల పోలీసులంతా తమ తమ పోలీసు స్టేషన్లు, కార్యాలయాల్లోనే మకాం వేశారు. బ్లాక్ డే సందర్భంగా పాతబస్తీలో సంపూర్ణ బంద్ జరిగే వీలుండడంతో ఎవరూ ఇష్టానుసారం వ్యవహ రించకుండా అన్ని ప్రాంతాలలో సాయుధ బలగాలను మొహరించారు.

గ్రామ పంచాయతీ అధికారాలపై ప్రభుత్వ జోక్యంతగదు

టిజెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్

హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ అధికారాలపై రాష్ట్ర ప్రభుత్వ జోక్యం తగదని టిజెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సర్పంచ్‌ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పంచాయితీరాజ్ చట్టం-సవరణ అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సర్పంచ్‌ల ఐక్యవేదిక తెలంగాణ అధ్యక్షుడు అందోల్ క్రిష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రొఫెసర్ కోదండరామ్‌తో ఎమ్మెల్సీ రాంచందర్, పలుపురు వివిధ పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సంధర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ వార్డు మెంబర్‌ల ద్వారా పరోక్ష పద్ధతిలో సర్పంచును ఎంపిక చేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల గుర్తులతో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకుండా పాత పద్ధతిలోనే నిర్వహించాలని సూచించారు. అర్టికల్ 73 ప్రకారం 29 అధికారాలను గ్రామ పంచాయతీలకు బదలాయించాలన్నారు. దీనిపై గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు ఇవ్వాలన్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణతో రాష్ట్ర ప్రభుత్వం మరో కుట్రకు తెర లేపిందని మండిపడ్డారు. నాలుగేళ్లపాటు గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఒక్క రూపాయికూడా కేటాయించ లేదని ఆరోపించారు. గ్రామల్లో సర్పంచ్‌లు, ప్రజలు ప్రభుత్వ తీరుపై అసంతృప్తిగా ఉన్నారని అన్నారు. పరోక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలనుకోవడం దారుణమాన్నరు. దీనివల్ల ఎన్నికలు ఉద్రిక్త పరిస్థితులకు దారితీసే అవకాశం ఉందన్నారు. కేరళ తరహా విధానాన్ని అమలుచేస్తామని చెప్పిన అది ఉత్తిమాటగానే అయ్యిందని దుయ్యబట్టారు.

21న 2జి కేసులో తీర్పు!



న్యూఢిల్లీ, డిసెంబరు 5: 2జి కేసు విచారణ చేస్తున్న కొత్త ఢిల్లీలోని న్యాయస్థానం తన తీర్పును ఈనెల 21వ తేదీ వెల్లడిస్తామని ప్రకటించింది. 2జి స్పెక్ట్రమ్ కేటాయింపుల్లో అవినీతి, లంచాల ఎరవేయడం వంటి అవకతవకలున్నట్లు సిబిఐ దర్యాప్తుచేసింది. అప్పటి టెలికాం మంత్రి ఎ.రాజా, డిఎంకె రాజ్యసభ సభ్యురాలు కణిమోజి వంటి వారు ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు. సిబిఐ ప్రత్యేక జడ్జి ఒపి సాహ్ని 2జి స్పెక్ట్రమ్‌కు సంబంధించి రెండుప్రత్యేక కేసులను విచారిస్తున్నారు. ఒకకేసునుసిబిఐ దర్యాప్తుచేస్తే మరో కేసును ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తుచేసింది. గడచిన ఏప్రిల్ 26వ తేదీనే ఈకేసులో తుదివిడత వాదనలు ముగిసాయి. సిబిఐ దర్యాప్తులోకేంద్ర మంత్రి రాజా స్పెక్ట్రమ్ కేటాయింపుల్లో పక్షపాతంగా వ్యవహరించారని, 2జి మొబైల్ వాయుతరంగాలు, టెలికాం సంస్థలకు నిర్వహణ లైసెన్సులజారీలో పక్షపాతం చూపించడం వల్ల కేంద్రానికి రాబడులపరంగా ఎక్కువ నష్టం వాటిల్లిందని వెల్లడించింది. సిబిఐ ఛార్జిషీటులో రూ.200కోట్లు డిబిగ్రూప్‌నుంచి కలైనార్ టివికి కిక్‌బ్యాక్స్‌గా బదిలీ అయ్యాయని అంచనావేసింది. స్వాన్ టెలికాం కంపెనీకి 2జి స్పెక్ట్రమ్ కేటాయించినందువల్ల ఈముడుపులు ముట్టినట్లు తేలింది. ఆ తర్వాత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరో ప్రత్యేక కేసును దాఖలుచేసింది. మనీలాండరింగ్ ఉన్నట్లు అభియోగాలు మోపింది. రాజీ, కణిమోజి, డిఎంకె సుప్రీమో కరుణానిధి భార్య దయాలు అమ్మాల్ ఇతరులు రూ.200 కోట్ల రూపాయలవరకూ ఈ కేసులో మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు అభియోగాలను మోపింది. ఇక ఎస్సార్, లూప్ కంపెనీలకు సంబంధించి ఈనెల 21వ తేదీనే కోర్టు 2జికేసు తీర్పుఇస్తున్నట్లు వెల్లడించింది.ఎస్సార్‌గ్రూప్‌ప్రమోటర్లు స్పెక్ట్రమ్ లైసెన్స్‌ల్లో వాస్తవ లబ్దిదారులని లైసెన్సులు మాత్రం లూప్ టెలికామ్‌కు వచ్చాయని 2008 టెలికాం స్పెక్ట్రమ్‌లను ఎస్సార్‌గ్రూప్‌కు చెందిన ఒక కంపెనీ సేకరించిందని సిబిఐ అభియోగాలుమోపింది. ఎస్సార్ లూప్‌ప్రమోటర్లు ప్రభుత్వ లైసెన్సులు పొందడంలో అవకతవకలు, కుట్రపూరిత అవినీతికి పాల్పడ్డారన్న అంశాలపై విచారణ ఎదుర్కొంటున్నారు. అయితే ఈకేసులో అభియోగాలు మోపిన అందరు నాయకులు ప్రముఖులు కూడా తమపై అభియోగాలు అవాస్తవమని ఖండించారు.

సీతారామ ప్రాజెక్టు నిర్వహణ అనుమతులకు చర్యలు

కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర ఆటవీశాఖ

ప్రత్యామ్నాయ భూములను పరిశీలించిన అధికారుల బృందం

వీలైనంత త్వరలో ప్రాజెక్టుకు అనుమతులు లభించేలా చర్యలు

కేంద్రానికి లేఖ రాసిన రాష్ట్ర ఆటవీశాఖ ముఖ్యకార్యదర్శి

హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీతారామ సాగునీటి ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టును వీలైనంత త్వరగా చేపట్టేందుకు అవసరమైన చర్యలకు సర్కార్ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే ప్రాజెక్టు ను చేపట్టేందుకు ఆటవీశాఖ కేంద్రానికి ప్రతిపాదనలను పంపింది. నివేదిక ఆధారంగా వెంటనే తొలిదశ ఆటవీ అనుమతులు ఇవ్వాలని కోరుతూ కేంద్ర ఆటవీ, పర్యావరణ శాఖకు రాష్ట్ర ఆటవీశాఖ ముఖ్య కార్యదర్శి రజత్‌కుమార్ సోమవారం లేఖ రాశారు. ఈ ప్రాజెక్టు వల్ల ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల పరిధిలో వేల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు తొలిదశ ఆటవీ అనుమతులు కీలకంగా మారాయి. ఇందుకోసం ఐదు ఆటవీ డివిజన్లలోని 1,531 హైక్టార్ల ఆటవీ భూములను ప్రాజెక్టు కోసం వినియోగించుకునేందుకు సాగునీటిశాఖ గతంలోనే అనుమతులను కోరింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఇచ్చిన రివైజ్డ్ కాస్ట్ బెనిఫిట్ ఎనాలసిస్ ఉత్తర్వుల ప్రకారం (సాగునీటి ప్రాజెక్టుకు ఎంత ఖర్చు అవుతుందో, దానివల్ల సమకూరే ఫలితాల వివరాల నివేదిక) అంచనాలతో రూపొందించిన తొలి ప్రాజెక్టుగా కూడా ఇది నిలువనుంది. ప్రతిపాదనలు అందిన తర్వాత రెండు జిల్లాల పరిధిలో ఆటవీశాఖ అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రత్యామ్నాయ భూముల గుర్తింపును స్వయంగా పరిశీంచింది. 1,640 హైక్టార్ల భూమిని గుర్తించడంతో పాటు ఆ భూములను ఆటవీశాఖకు బదలాయించేందుకు కలెక్టర్ నుంచి అంగీకార పత్రాన్ని కూడా తీసుకుంది. ఈ భూముల్లో ఆటవీ ప్రాంతం ఉన్నప్పటికీ కూడా కేంద్ర నిబంధనలను అనుసరించి 2.6లక్షల మొక్కలను ఆటవీ ప్రాంతంలో మరో 12. 89లక్షల మొక్కలను క్షిణించిన ఆటవీ ప్రాంతాల్లో పెంచేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. 94 కిలోమీటర్ల కాలువల వెంట కూడా అదనంగా మొక్కలు పెంచే చర్యలు తీసుకోనుంది. అలాగే ఈ ప్రాంతంలోనే వ న్యప్రాణుల సంచారానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా, అడవుల్లోనే సహజ అవాసాలు దెబ్బ తినకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. 91 ప్రదేశాల్లో కాలువల కింద నుంచి జంతువులు సంచారం జరిగేలా క్రాసింగ్ మెషి నరీని, అలాగే నాలుగు చోట్ల 20 మీటర్ల వెడల్పుతో ఎకో బ్రిడ్జిలను కూడా ప్రతిపాదించారు. దీనితో తోడు ఆటవీ ప్రాంతంలో ఉన్న సుమారు పదివేల వృక్షాలను ట్రాన్స్ లోకేట్ చేసేందుకు కూడా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ మొత్తం ప్రక్రియను కూడా ఆటవీశాఖ రికార్డు సమయంలో పూర్తి చేసింది. సాగునీటి శాఖ నుంచి పూర్తి నివేదిక వచ్చిన ఇరవై రోజుల్లోనే అన్ని రికార్డులను సిద్ధం చేసి సీతారామ ప్రాజెక్టు కోసం తొలిదశ అనుమతులు సాధన కోసం కేంద్రానికి ఆటవీశాఖ ప్రతిపాదనలను పంపింది. కాళేశ్వరం తుది దశ ఆటవీ అనుమతులను రికార్డు సమయంలో సాధించిన ఆటవీశాఖ అధికారులు, సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి సీతారామ ప్రాజెక్టు అనుమ తుల సాధన కోసం కృషి చేస్తుండడం విశేషం.

12 నుంచి తరలిరానున్న ప్రపంచ తెలుగు మహాసభల ప్రతినిధులు

వసతి, రవాణా ఏర్పాట్లుచేస్తున్న ప్రభుత్వం

హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్రపంచ తెలుగు మహాసభలకు 12 నుంచి దేశ, విదేశీ ప్రతినిధులు తరలి రానున్నారు. ఈ మహాసభలు ఈనెల 15 నుంచి 19 వరకు జరుగనున్న విషయం తెలిసిందే. ఇందుకు గాను ఆహ్వాన కమిటీ దేశ, విదేశాలలో నివసిస్తున్న తెలుగు వారిని ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరు కావాలని ఆహ్వానించింది. ఈ మహాసభలకు దాదాపు 6000 మంది ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉందని నిర్వహణ కమిటీ ప్రతినిధులు భావిస్తున్నారు. ఇప్పటికే ప్రపంచ తెలుగు మహాసభల కోసం ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసింది. ఈ వెబ్‌సైట్ ద్వారా మహాసభలకు హాజరయ్యేందుకు ప్రతినిధులకు పేర్లు నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. అంతేకాకుండా రవీంద్రభారతిలో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి అక్కడ కూడా నేరుగా తమ పేర్లను నమోదు చేసుకునేందుకు వీలు కలిగించారు. అయితే, మహాసభల ప్రారంభానికి రెండు మూడు రోజుల ముందు నుంచే ప్రతినిధులు తరలి రానున్నట్లు నిర్వహణ కమిటీకి సమాచారం అందింది. దీంతో కమిటీ బాధ్యులు ప్రతినిధులకు అవసరమైన ఏర్పాట్లను చేయడంలో నిమగ్నమయ్యారు. ప్రతినిధులకు హైదరాబాద్ నగరంలోని పలు స్టార్ హోటళ్లలో వసతి ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ వారికి అవసరమైన అన్ని వసతులు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతినిధుల విభిన్న ఆహార రుచులకు అనుగుణంగా వంటకాలు సిద్ధం చేయాలని హోటల్ నిర్వాహకులకు సూచించారు. అంతేకాకుండా, ప్రతినిధులు బస చేసే హోటళ్లలో ప్రపంచ తెలుగు మహాసభలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. మహాసభలు నిర్వహించే ప్రధాన వేదికైన లాల్‌బహదూర్ స్టేడియంతో పాటు రవీంద్రభారతి, శిల్పకళాతోరణం వంటి ప్రాంతాలకు రవాణా ఏర్పాట్లను సైతం ప్రభుత్వమే చేస్తున్నది. సభల ప్రారంభం, ముగింపు వేడుకలలో పాల్గొనడానికి జాతీయ స్థాయి ప్రముఖులు వస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చే వారందరికీ అతిథి మర్యాదల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటే విధంగా చక్కని ఏర్పాట్లు చేస్తున్నారు. సమావేశాలకు హాజరయ్యే గౌరవ ప్రతినిధులంతా తమ ప్రాంతం నుంచి వచ్చిన సాహిత్యం మీద దృష్టి సారించాలని పేర్కొన్నారు. తమ ప్రాంత సాహిత్యానికి ఉన్న ప్రత్యేకతలను, అజ్ఞాతంగా ఉన్న విశేష రచనలను వెలికి తీసే విధంగా ఈ సభలను నిర్వహిస్తున్నారు. శాసనసభ్యులతో పాటు అధికారులు, ప్రభుత్వ యం త్రాంగమంతా ఈ సభల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న దృష్ట్యా సాహితీ వేత్తలు, సాహిత్యాభిమానులు, భాషా ప్రేమికుల గుండెలు నిండుగా జరుపుకునే ఈ తెలుగు పండుగలో అందరు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ ప్రతినిధులు పేర్కొంటున్నారు.

ఉత్తర కొరియా లక్ష్యంగా జపాన్ క్షిపణి సన్నాహాలు



జపాన్ ప్రధాని షింజో అబే

టోక్యో, డిసెంబరు 5: దాదాపు రెండు నెలలపాటు ఎటు వంటి అణు పరీక్షలు జరపకుండా నిశ్శబ్దంగా ఉన్న ఉత్తర కొరియా గత వారం ఖండాంతర క్షిపణిని జపాన్ మీదుగా ప్రయోగించిన సంగతి తెలిసిందే. దీనితో ఉత్తరకొరియాపై అమెరికా సహా ప్రపంచ దేశాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అయితే ఆ దేశానికి సరైన బుద్ధి చెప్పేందుకు అటు జపాన్ కూడా సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఉత్తరకొరియా క్షిపణి ప్రాంతాన్ని చేరేలా భారీ సామర్థ్యం ఉన్న క్షిపణిని కొనుగోలు చేసేందుకు జపాన్ సన్నాహాలు చేపట్టినట్లు ఆ దేశ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఇందుకోసం కొంత నిధులను కూడా కేటాయించినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది బడ్జెట్‌లో క్షిపణి కొనుగోలు కోసం నిధులు కేటాయించనున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. వెయ్యి కిలోమీటర్ల లక్ష్యాన్ని చేరుకునే క్షిపణి కోసం జపాన్ చూస్తున్నట్లు తెలుస్తోంది. అయితే జపాన్ రక్షణ శాఖ ప్రతిపాదించిన బడ్జెట్‌లో మాత్రం క్షిపణి కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు లేవు. కానీ ఇటీవలి కాలంలో ఉత్తరకొరియా నుంచి ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా జపాన్ తన ప్రణాళికలో మార్పులు చేయనున్నట్లు ఆ దేశ వర్గాలు తెలిపాయి. ఇది ఇలా ఉండగా జపాన్ రాజ్యాంగం ప్రకారం 300 కిలోమీటర్ల కన్నా ఎక్కువ దూరం వెళ్లే క్షిపణులను ఆ దేశం ఉపయోగించకూడదు. దీనితో తాజా కొనుగోళ్ల వ్యవహారం వివాదాస్పదంగా మారే అవకాశముంది. అయితే క్షిపణి కొనుగోళ్ల విషయమై జపాన్ రక్షణ మంత్రి ఇసునోరి ఒనోడెరా స్పందించారు. ప్రస్తుతానికి అలాంటి ఆలోచన లేదని ఆయన చెప్పుకొచ్చారు. ఉత్తరకొరియాకు వ్యతిరేకంగా ప్రస్తుతం తాము అమెరికాతో కలిసి పనిచేస్తామని అంతేకాని వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోమని ఇసునోరి స్పష్టం చేశారు.

వైద్యురాలు ఆత్మహత్య

ఎల్‌బి నగర్, డిసెంబరు 5, ప్రభాతవార్త: ఓ యువ వైద్యురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా జగిత్యాలకు చెందిన గీతాకృష్ణ (26) బిడిఎస్ పూర్తి చేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్ రాజాధాని థియేటర్ వెనుక ఓ హాస్టల్‌లో నివాసం ఉంటుంది. జీవితంపై విరక్తిచెంది మంగళవారం మధ్యాహ్నం సమయంలో హాస్టల్‌లోని తన గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు సంబంధించి విచారణ జరపాలని గీతాకృష్ణ తండ్రి రాజన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

మెట్రోలో లెక్కకుమించి అడ్డంకులు అధిగమించాం: ఎన్‌విఎస్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల అమలులో ఎన్నో సవాళ్లు ఒడిదుడుకులు ఎదురవుతున్నప్పటికీ హైదరాబాద్ మెట్రో రైల్‌లో అత్యాధునిక ప్రాజెక్టులు అమలుచేసామని హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఎండి ఎన్‌విఎస్‌రెడ్డి పేర్కొన్నారు. డా.ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డి సంస్థలో అఖిళ భారత కేంద్ర సర్వీసుల ప్రొబేషనరీలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎన్నో సవాళ్లు ఎదురైన మెట్రో రైల్ ప్రాజెక్టును ఏవిధంగా పూర్తిచేసిందీ సివిల్‌సర్వీస్ ట్రైనీలకువివరించారు. ముందుమాపు, సంప్రదింపులు, ప్రభుత్వంతో చర్చలు వంటి వాటితో అన్నింటినీ ఎదుర్కొన్నామని వెల్లడించారు. మెట్రో రైల్ నిర్మాణంలో ముందు ఆక్రమణల తొలగింపే పెద్ద సవాల్‌గా నిలిచిందని, లెక్కకు మించిన అడ్డంకులను ఎదుర్కొన గలిగామని రెడ్డి పేర్కొన్నారు. వివిధ రకాల రవాణా వ్యవస్థను అమలు చేసామని, స్మార్ట్ టికెటింగ్, నిరంతర ప్రయాణ సౌకర్యం, పాదచారుల సౌకర్యాలు, సైడ్‌వాక్స్,అధునాతన ఫర్నిచర్, కాలుష్యంలేని ఫీడర్లున్న సేవలు, సైకిళ్లు, బ్యాటరీ సాయంతో నడిచే మినిబస్సులను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.అంతకు ముందు ఎంసిహెచ్‌ఆర్‌డి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బిపి ఆచార్య మెట్రో ఎండి ఎన్‌విఎస్‌రెడ్డిని జ్ఞాపిక, శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ అనితా బాలకృష్ణన్, అదనపు డిజి బి.వెంకటేశ్వరరావు, అసోసియేట్ లా ప్రొఫెసర్ డా.మాధవి ఇతర సివిల్ సర్వీస్ ట్రైనీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మెట్రో ఎమ్‌డి ఎన్‌విఎస్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంసిహెచ్‌ఆర్‌డి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బిపి ఆచార్య

అయోధ్య కేసు ఫిబ్రవరి 8కి వాయిదా

13 అప్పీళ్లు-19,590 దస్త్రాలు

న్యాయవాదులు సమష్టిగా పరిశీలించుకోవాలని

సుప్రీం బెంచ్ ఆదేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 5: అయోధ్య, బాబ్రీ మసీదు కేసుకు సంబంధించి అన్ని సివిల్ అప్పీళ్లను వచ్చే ఏడాది ఫిబ్రవరి 8వ తేదీ విచారిస్తామని సుప్రీం ఛీఫ్‌జస్టిస్ దీపక్ మిశ్రా అధ్యక్షతన ఉన్న బెంచ్ ఆదేశాలు జారీచేసింది. మంగళవారం తన తుదివిడత విచారణనుప్రారంబించిన కోర్టు ఆన్‌రికార్డు న్యాయవాదులను సమిష్టిగా కూర్చుని అన్ని దస్త్రాలు దాఖలయ్యాయా వాటిపై నెంబర్లు వేసారా అన్నది పరిశీలించుకోవాలని ఆదేశించింది. సర్వోన్నత న్యాయస్థానం వచ్చే ఫిబ్రవరి 8వ తేదీ అన్ని అప్పీళ్లను విచారిస్తామని, రామజన్మభూమి, బాబ్రిమసీదు వివాదాస్పద కేసు అత్యంత సున్నితమైనదని సుప్రీం అభిప్రాయపడింది. సుప్రీంకోర్టు ముందు అన్ని దస్త్రాలు దాఖలయ్యాయా, ఏమేమి దాఖలు కాలేదన్న అంశాలపై విచారణచేసింది.ఇది సాధారణ వ్యాజ్యం కాదని, అయితే ఎక్కడ ఒకచోట ప్రారంభం కావాలని అభిప్రాయ పడింది. న్యాయవాది కపిల్ సిబాల్ మాట్లాడుతూ అత్యవసర విచారణకు తగు కారణాలు కూడా చెప్పాలని కోరారు. ఎప్పుడు అయోధ్య అంశం విచారణకు వచ్చినా కోర్టు బయట తీవ్రస్థాయిలో ఉద్రిక్తపరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. శాంతి భద్రతలను సైతం పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. 2019 జులై 15వ తేదీ ఈ విచారణను చేపట్టాలని, ఎన్నికల తర్వాత అన్ని అభ్యర్థనలు కూడా పూర్తి అవుతాయని ఆయన అన్నారు.కపిల్‌సిబాల్, రాజీవ్‌ధావన్, దుష్యంత్‌దవే వంటి సీనియర్ న్యాయవాదులు సున్నీ వక్ఫ్‌బోర్డు తరపున వాదిస్తున్నారు. వాకౌట్ చేసేందుకుసైతం హెచ్చరించారు. సీనియర్ న్యాయవాది రాజీవ్‌ధావన్ మాట్లాడుతూ సుప్రీం పెద్ద బెంచ్‌కు ఈకేసును మార్చాలని కోరారు. కపిల్ సిబాల్ మాట్లాడుతూ ఇతర పిటిషనర్లు సరైన డాక్యుమెంట్లు,అభ్యర్థనలు దాకలుచేయలేదన్నారు. అదనపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఉత్తరప్రదేశ్ తరపున హాజరై కపిల్ సిబాల్ వ్యాఖ్యలను వ్యతిరేకించారు. కేసులో అవసరమైన డాక్యుమెంట్లు, తర్జుమా కాపీలుఅన్ని రికార్డుల్లో ఉన్నాయని వివరించారు. తిరిగి కపిల్ సిబాల్ జోక్ వ్యంచేసుకుంటూ 19,590 దస్త్రాలు ఈ కేసులో దాఖలుచేయాల్సి ఉందని వెల్లడించారు. ఎఎస్ఐకు సంబంధించిన అన్ని నివేదికలు దాఖలుచేయలేదని వెల్లడించారు. కపిల్‌సిబాల్ సున్నీ వక్ఫ్‌బోర్డు తరపున హాజరయ్యారు. ఈకేసులో అభ్యర్థనలుఇంకా పూర్తికాలేదని సుప్రీం కోర్టు బెంచ్‌కు స్పష్టంచేశారు. భారతీయ జనతాపార్టీ ఎంపి సుబ్రహ్మణ్యస్వామి, ఆధ్యాత్మిక నేత శ్రీశ్రీ రవిశంకర్, షియా వక్ఫ్ బోర్డు ఛీఫ్ వసీమ్ రిజ్వి వంటివారు ఈ కేసులో కొత్త ముఖాలుగా వచ్చారు. బాబ్రి మసీదు కూల్చివేత జరిగి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ముందురోజు ఈ కేసు విచారణకు రావడం గమనార్హం. బీహార్ మాజీ ముఖ్యమంత్రి ఆర్‌జెడి ఛీఫ్ లల్లూ ప్రసాద్ యాదవ్ 1990లో బిజెపి నేత ఎల్‌కె అద్వానిని అరెస్టుచేయాలని ఆదేశించడం జాతీయస్థాయిలో రాజకీయ ప్రకంపనలు సృష్టించారు. రెండేళ్ల తర్వాత బాబ్రిమసీదుకూల్చివేతనుప్రారంభించారు. అధ్వాని ఆ సమయంలో ఉత్తరభారత్‌లో రథయాత్ర నిర్వహిస్తున్నారు. 25 ఏళ్ల తర్వాత లల్లూప్రసాద్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సాధికారతను నిర్వీర్యం చేసేందుకుగాను ఈ బాబ్రిమసీదు కూల్చివేత ఒక కుట్ర అని అన్నారు. మండల్‌కమిషన్ సిఫారసులు అమలయిన తర్వాతనే ఈ కుట్రజరిగిందని ఆయన ఆరోపించారు. అయితే కర్‌సేవకులు మాత్రం అక్కడ రామమందిరం మాత్రమే ఉందని, మందిరనిర్మాణమే జరగాలని పట్టుబడుతున్నారు. ఈకేసులో మొత్తం 13 అప్పీళ్లు దాఖలయ్యాయి. అలహాబాద్ హైకోర్టు నాలుగు సివిల్ వ్యాజ్యాల్లో 2010లో ఇచ్చిన తీర్పులపై సుప్రీంకు అప్పీళ్లు చేసారు. హైకోర్టు అప్పట్లో మూడు విధాలలుగా విభజించింది. 2.77 ఎకరాల వివాదాస్పద ప్రాంతాన్నిపార్టీలకు అన

వార్త

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాథరింగ్

విస్తరిస్తున్న మాదకద్రవ్యాల వ్యాపారం

మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాల్లో ఒకటి మత్తు, మరొకటి మద్యం అనేవి అందరికీ తెలిసిందే. మద్యపానాన్ని పాలకులు పెంచిపోషిస్తున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దుర దృష్టపురోజులు దాపురించాయి. ఇక మాదకద్రవ్యాల వ్యాపారాన్ని, వినియోగాన్ని నిరోధించేందుకు కట్టుదిట్ట మైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటనల మీద ప్రకట నలు గుప్పిస్తూనేఉన్నారు. అరెస్టులు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. కానీ ఇవేమి ఈ వ్యాపారాన్ని, వినియో గాన్ని నిరోధించలేకపోతున్నాయి. అందుకు చట్టంలో ఉన్న లొసుగులు కొంతకారణం అయితే అధికారుల అవి నీతి, అలక్ష్యం, తదితర కారణాలతో పట్టుబడి కేసులు కూడా వీగిపోతుండడంతో మాదకద్రవ్యాల వ్యాపారులకు భయభక్తులు లేకుండాపోతున్నాయి. బరితెగించిపోతు న్నారు. గతవారం రోజులుగా అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణాలోనూ క్వింటాళ్ల కొద్దీ గంజాయి పట్టు బడింది. శ్రీకాకుళం జిల్లానుంచి హైదరాబాద్‌కు రవాణా అవుతున్న గంజాయిని అధికారులు పట్టుకున్నారు. అరె స్టులు చేశారు. మంగళవారం ఎపి నుంచి మహారాష్ట్రకు రవాణా అవుతున్న 500 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఇలా ఎన్నోసార్లు అధికారులకు పట్టుబ డుతున్నా తిరిగి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు కొన్ని జిల్లాల్లో అటవీ ప్రాంతంలో వందలాది ఎకరాల్లో గంజాయి సాగు జరు గుతున్నదంటే పరిస్థితిఎటువైపుపోతున్నదో చెప్పకనేచెబు తున్నది. ఇటీవల 500 ఎకరాలకు పైగా సాగవుతున్న గంజాయిని అధికారులు గుర్తించి ధ్వంసం చేశారు. అధి కారుల కళ్లుగప్పి వినియోగదారులకు చేరుతున్న మాదక ద్రవ్యాల గూర్చి చెప్పక్కర్లేదు.

ఇటీవల తెలంగాణప్రభుత్వం పక్కావ్యూహంతో మాద కద్రవ్యాల వ్యాపారులను, వినియోగదారులను గుర్తించి ఆకస్మిక దాడులుజరిపి అదుపులోకి తీసుకున్నారు. విచా రణ పేరుతో ప్రముఖ సినీనటులను కూడా తమ కార్యా లయానికి పిలిపించి సమాచారం సేకరించేందుకు ప్రయ త్నించారు. ఇందులో ఎందరు వ్యాపారులో, మరెందరు వినియోగదారులో అధికారులకు కూడా అర్థంకాకుండాపో యింది. కనీసం మాదకద్రవ్యాల వ్యాపారులపైనైనా ఉక్కు పాదం మోపేవిధంగా తిరుగులేని సాక్ష్యాలతో కేసులు పెట్టి జైళ్లకుపంపుతారనుకున్నారు. ఏమైందోఏమోకాని ఇప్పటికీ ఈ కేసులకు సంబంధించిన చార్జిషీట్ దాఖలు కాలేదు. ఎప్పుడు అవుతుందో అధికారవర్గాలే చెప్పలేకపో తు న్నాయి. ఇలాంటి సంఘటనలు నేరస్తుల్లో ధైర్యాన్ని పెంచుతాయి. మళ్లీ, మళ్లీ అలాంటి నేరాలకు పాల్పడేం దుకు తోడ్పడతాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు మాదక ద్రవ్యాల వ్యాపారం ప్రపంచవ్యాప్తంగా విస్తరించిపోతున్న ది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం మూడువం దల యాభైటన్నులకు మించిందని మాదకద్రవ్యాల ప్రపంచ అధ్యయన నివేదిక (వరల్డ్ డ్రగ్ రిపోర్టు) ఏనా డో వెల్లడించింది. భారత్‌సహా అమెరికా, ఆఫ్గాన్, టర్కీ, గ్రీస్, బల్గేరియా దేశాల్లో మాదకద్రవ్యాల వాడకం అంత కంతకుపెరుగుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వీటి బారినపడి యువత పూర్తిగా దారితప్పుతున్నది. ఆత్మహత్యలకు కూడా ఇదొకకారణం అవుతున్నది. మాన సిక, శారీరక రుగ్మతలను అంటగట్టి నేరాలకు, ఘోరా లకు ప్రేరణగా మారుతున్నది.

భారత్‌లో ప్రతి ఇరవై మందిలో ఏదోఒక రూపంగా ఆల్కహాల్, మరో అరవైమందిలోఒకరు ఈ మత్తుపదార్థా లకు అలవాటుపడుతున్నారనే వార్తలు కలవరపరుస్తు న్నాయి. ఇటీవల మద్యంలో ఈ మాదకద్రవ్యాలు కలిపి తీసుకోవడంతో నేరాలు శృతిమించిపోతున్నాయి. దీనితో పాటు మెదడు, గుండె, జీర్ణాశయం, కాలేయం వంటి శరీరభాగాలు వ్యాధిగ్రస్తం అవుతున్నాయి. నల్లమందుతో ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్న యువత పెద్దసంఖ్య లో ఉన్న ఐదు దేశాల్లో భారత దేశం కూడా ఉండటం ఆందోళన కలిగించే అంశం. బంగ్లాదేశ్, పాకిస్థాన్, కజి కిస్థాన్‌వంటి దేశాల్లో నిషేధిత మత్తుమందులను దాదాపు ఇరవైఐదుకోట్ల మందికిపైగా వాడుతున్నట్లు అంచనా. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయా రైంది. మారుతున్న జీవనవిధానం అధికమొత్తాల్లో లభిం చే ఆదాయంయువతను ఆవైపు నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, రెస్టారెంట్లు, విద్యాలయాలు, రైతుబజార్లు, ప్రయాణ ప్రాంగణాల సమీపంలో గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యాపారం విస్తరిస్తున్నది. భారతదేశంలో మాదకద్రవ్యాల మాఫి యా వ్యాపారం ఏటా ముప్ఫైవేల కోట్లకు దాటి ఉంటుందని అంచనా. ఇక హైదరాబాద్‌ను పరిశీలిస్తే వాడకం రోజురోజుకు పెరుగుతున్నది. కిలోల కొద్దీ మాదకద్రవ్యాలు తెప్పిస్తూ తులాల లెక్కన చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి అందిస్తున్నారు. ముఖ్యంగా ఐటి కారిడార్ ప్రాంతంలో ఇది విస్తరిస్తుండటం ఆందోళన కలిగించే అంశం. భారతదేశవ్యాప్తంగా చూస్తే మాదక ద్రవ్యాల వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్టు చెప్పవచ్చు. గతంలో పంజాబ్‌కు చెందిన ఒక వ్యాపారం నుంచి వందకోట్లకుపైగా విలువైన మత్తుమందును పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. అంతర్రాష్ట్ర ముఠాలు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడలతో మార్గాలతో రాష్ట్రాల సరిహద్దులను దాటిస్తూ అవసరమైన చోటుకు అందిస్తు న్నారు. ముఖ్యంగా ఉగాండ, కెన్యా, నైజీరియాలకు చెం దిన కొందరు వ్యక్తులు భారతదేశంలో మాదకద్రవ్యాల వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా కార్యాచరణ రూపొందించి దీనిని నివారించకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లిం చాల్సి వస్తుంది.

> "ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ఆర్‌బిఐ అభిప్రాయం సరైనది కాదు. వడ్డీ రేట్లను అధికస్థాయిలోనే ఉంచడంవల్ల ఉత్పత్తిని త్యాగం చేయాల్సిన పరిస్థితి నెలకొంది."
>
> ■ ప్రధాని ఆర్థికసలహా మండలి సభ్యురాలు ఆషిమా గోయల్



> "ప్రజాస్వామ్యంపై నమ్మకంలేక ఓటింగ్ మెషీన్లను నమ్ముకునే వారు మాకు ప్రజాస్వామ్యం గురించి చెప్పడం పెద్ద జోక్."
>
> ■ కాంగ్రెస్ సీనియర్‌నేత గులాం నబీ ఆజాద్



ప్రజావాక్కు

గుట్టుగా సాగుతున్న ఔషధ ప్రయోగ పరీక్షలు

తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్‌జిల్లాలో యువకులపై ఔష ధ ప్రయోగాల ఉదంతం ఇటీవల కాలంలో సంచలనం సృష్టిం చింది. కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట, హుజూరాబాద్ మండలా లలోని గ్రామాలలో అనేక మంది యువకులపై హైదరాబాద్‌లో ఔషధ ప్రయోగాల పరీక్షలు జరుగుతున్నట్లు నిర్ధారణ అయింది. ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దళారులు ముఠా లుగా ఏర్పడి గ్రామాలలో సంచరిస్తూ లక్షలాది రూపాయల ఆశ చూపిస్తూ బలవంతంగా రాజధాని కేంద్రానికి తరలించి వారిపై ఔషధ ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి హైదరాబాద్ నగ రంలో వందలాది మందుల తయారీకంపెనీలు ఉన్నాయి. అనేక వ్యాధులను నివారించడానికి మందులను తయారు చేస్తున్నారు. తమ కంపెనీలో తయారైన మందులు పనిచేస్తున్నాయో లేదో అని తెలుసుకోవడానికి వాస్తవంగా ఎలుకలు, పందులు, తదిత రాలపై నిర్వహిస్తుంటారు. కానీ నేడు పలు మందుల కంపెనీలు మానవులపై ప్రయోగాలు చేస్తున్నారు. జమ్మికుంట మండలంలో అనేకమంది బాధితులు తమపై ఔషధపరీక్షలు జరిగాయని పోలీ సులనుఆశ్రయించారు. అన్నిజిల్లాల్లో కూడా ఈతతంగం చాపకిం దనీరులా విస్తరించింది. ప్రభుత్వంవెంటనే చర్యలు తీసుకోవాలి.

● కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, జయశంకర్‌జిల్లా

లక్షల్లో అపరిష్కృత కేసులు

మనదేశంలో తగినంత సంఖ్యలో న్యాయమూర్తులు లేకపోవ డంతో లక్షలకొలది కేసులు అపరిష్కృతంగా పడి ఉన్నాయన్నది తెలిసిన వాస్తవం. న్యాయంకోసం న్యాయస్థానాలను ఆశ్రయించి న బాధితులు తీర్పుకోసం ఎన్నో ఏళ్ల వేచి ఉండాల్సిన పరిస్థితి మనది. కడకు తీర్పు వారికి అనుకూలంగా వెలువడినా, జరిగిన జాప్యం వలన ఫలితాన్ని పూర్తిగా వారుపొందలేకపోతున్నారు. దానికి సంబంధించి చట్టసహాయం లభించకపోవడంతో వారు నిరాశతో, నిస్పృహతో అల్లాడిపోతున్నారు. శిక్షలు పడ్డ నేరగాళ్లకు శిక్షలు అమలుపరచడంలో చట్టాలు తమ చిత్తశుద్ధిని చూప డంలో శ్రద్ధవహించడం లేదు. దీనితోనేరగాళ్లలో భయంపోయి నిర్భయంగా, క్రూరంగా సంచరిస్తున్నారు. న్యాయానికి న్యాయం ఎప్పుడుజరుగుతుందా అని వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

● బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

ఆహ్వానించదగ్గ నిర్ణయం

ఇంటర్మీడియేట్ పరీక్షలలోనూ మార్కుల స్థానంలో గ్రేడింగ్ పద్ధతి ప్రవేశపెట్టాలని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం స్వా గతించదగినది. కళాశాలల్లో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఒత్తిడి పెరిగింది. విద్యార్థుల స్థాయిని తెలుసుకోకుండా ఎక్కువ మార్కు లు రావడం లేదని అధ్యాపకులూ ఒత్తిడి చేస్తున్నారు. ఇంట్లో తల్లిదండ్రుల ఒత్తిడి అధికమైంది. ఆత్మహత్యలు పెరుగ ుతున్నాయి. గ్రేడింగ్ విధానం అమలులోకి వస్తే విద్యార్థులపై ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది.

● సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

పనులలో జాప్యమెందుకు?

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక కొత్త రోడ్లు వేస్తున్నారు. ఉన్నరోడ్లను విస్తృతం చేస్తున్నారు. లింక్ రోడ్లు వేస్తున్నారు. రోడ్ల పక్కన మిషన్ భగీరథ పైపు లైన్లు వేస్తున్నారు. అయితే రోడ్ల విస్తరణ తదితర కార్యక్రమాల పేరిట రోడ్లు, భవనాల శాఖ వారు రోడ్ల పక్కన కంకరకుప్పలుపోసి నెలల తరబడి అలాగే వదిలివేస్తు న్నారు. అనేక ప్రమాదాలకు ఈ కంకర కుప్పలు కారణమవుతున్నా యి. అలాగే రోడ్లు వెడల్పు కార్యక్రమాలను దీర్ఘకాలంగా సాగదీస్తు న్నారు. దీంతో రోడ్లపై వెళ్లే వాహనదారులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎప్పుడు రోడ్డువెడల్పు నిర్మాణ పనులు ప్రారం భిస్తారో అప్పటికి రెండు, మూడు రోజులు ముందుగా కంకరను తొలితే సరిపోతుంది. కొన్ని నెలల ముందుగా రోడ్డు పక్కన కంకర, సిమెంట్ మిశ్రమం కుప్పలుపోయడం వలన చీకటిలో నడిచివెళ్లే వారుకూడా వీటివల్ల ప్రమాదాలకు లోనైన సంఘటనలున్నాయి.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

విమానాశ్రయంపై వ్యతిరేకత

విశాఖనగరం నడిబొడ్డులో ఉన్న ఎయిర్‌పోర్టు అన్ని ప్రదేశాల వారికి ఎంతో సౌకర్యంగాఉంది. అలాంటిది భోగాపురంలో ప్రభు త్వం సేకరిస్తున్న 15వేల ఎకరాలలో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు రెండేళ్లలో నిర్మించి, ప్రస్తుత ఎయిర్‌పోర్టును కార్గో ఎయిర్‌పోర్టుగా మాత్రమే వినియోగించాలన్న కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నిర్ణయం అపేతుకం. విశాఖ నుండి భోగాపురానికి సుమారు రెండు గంటల వ్యవధి పడుతుంది. టాక్సీ సర్వీసుల కింద అదనం గా వెయ్యిరూపాయలు ప్రయాణికులకు ఖర్చు అవుతాయి. దానితో పాటు విశాఖనగరం శివార్లలో విపరీతమైన ట్రాఫిక్‌రద్దీ ఏర్పడే అవకాశంఉంది. విశాఖఅంతర్జాతీయ విమానాశ్రయాన్ని భోగాపురా నికి తరలించాలన్న నిర్ణయాన్ని ఇటీవల భారత విమాన ప్రయాణీ కుల సంఘం నిర్వహించిన నెట్‌సర్వేలో 98 శాతం ప్రయాణీకులు వ్యతిరేకించారు. విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయడానికి ఇంకా బోలెడు స్థలం ఉంది.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

పెరుగుతున్న కాలుష్యం

దేశ రాజధాని ఢిల్లీలో గత నెలరోజులుగా ప్రమాదకరస్థాయిలో కాలుష్యం పెరగడంవలన వేలాదిమంది ప్రాణాంతక వ్యాధుల బారి నపడుతున్నారు. ఏరోజుకారోజు కాలుష్యనివారణ మండలి గాలిలో ఉన్న కాలుష్యం స్థాయిని తూకం వేస్తూ ప్రమాద ఘంటికలను మోగిస్తున్నా ప్రభుత్వాలు కాలుష్యాన్ని అరికట్టేందుకు తక్షణచర్య లు తీసుకోవడంలేదు. రోజురోజుకూ వ్యాధుల బారినపడి ఆస్పత్రు లలోచేరేవారి సంఖ్యఅధికమవుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి అవ లంబించడం బాధాకరం. ఈ విషయంలో పరస్పరం సమన్వయం తో పనిచేయాల్సిన కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఘర్షణాపూరితంగా వ్యవహరించడం సమర్థనీయంకాదు. దీని నివారణకు ఢిల్లీ సిఎం నేషనల్ గ్రీన్‌ట్రిబ్యునల్‌కు చేసినసూచలన్నీ బుట్టదాఖలయ్యాయి.

● ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

వైద్యరంగంపై వాణిజ్య ప్రభావం

కె.అమర్

ప్రతి కుటుంబం తనకు ఏ మాత్రం అనారోగ్యం ఏర్ప డినా, డాక్టర్ దగ్గరకు వెళ్లడం, పరీక్షించుకోవడం, డాక్టర్ చెప్పిన మందులు వాడటం కొన్నేళ్లుగా వస్తున్న ఆనవాయితీ. తల్లిదండ్రి, ఉపాధ్యాయుడు, వైద్యుడు వీళ్లందరూ సమాజంలో ఉత్కృష్ట స్థానాన్ని పొందుతున్నవారే. ఎవరైనా వైద్యు ని మాటకు అత్యంత విలువను ఇస్తారు. అటువంటి వైద్యులు ఫలానా వ్యాధికి ఈ మందు పనిచేస్తుందని రాసిన మందుల చీటిని పూర్తిగా విశ్వసిస్తారు. దాదాపు నలభై ఏళ్ల క్రితం గ్రామాల్లో కానీ, పట్టణాల్లో కానీ డాక్టర్లే స్వయంగా ఎర్రటి అరకు మందు తయారు చేసి రోగులకు అందించేవారు. ఆ అరకు మందుతోనే చాలా వరకు వ్యాధి నయం అయ్యేది. కానీ ఇప్పుడు రకరకాల అంతుపట్టని వ్యాధులు విస్తరించడం, వాటికి స్కానింగ్‌లు, ఎక్సరేలు, తదితర పరీక్షలతోపాటు మందులు కూడా అత్యంత ఖరీదైనవి వాడుతుండ డం సామాన్య ప్రజలకు తప్పనిసరి ఖర్చుఅవు తోంది. అయితే వ్యాధి నయం అయినా కాకపోయినా డాక్టర్లు రాసి ఇచ్చే మందుల చీటీ చెప్పుకోవడానికి చిన్నదిగా కన్పించినా, దీనివెనుక ఆయా మందుల కంపెనీల ప్రోత్సాహకాలు, రాయితీలు, ప్యాకేజీలు డాక్టర్లకు పరోక్షం గా అందుతుండడం ఈనాటి ఆనవాయితీగా మారింది. తాము తయారు చేసే మందులు రోగికి సూచించడం కోసం బడా కంపెనీలు చాలా మంది ప్రయివేట్ డాక్టర్లకు భారీగానే నజరానాలు అంది స్తున్న ఉదంతాలు చాలా ఉన్నాయి. ఇతర రాష్ట్రాల్లో కానీ, జాతీయ స్థాయి, అంతర్జాతీయస్థాయిల్లోకాని వైద్య సదస్సులకు ఆ డాక్టర్లను ఎంపిక చేసి పంపించడంలో కూడా ఆయా కంపెనీలు ప్రముఖ పాత్రవహిస్తున్నాయన్న ఆరోపణలు విశేషంగా ఉంటున్నా యి. అందువల్ల ప్రిస్క్రిప్షన్ అన్నది చిన్న విషయం కాదు. దీని వెనుక ఇంత పెద్దకథ నడుస్తోంది. డాక్టర్‌కు అందే బహుమతులు కల్పించే విందులు, వినోదాలు, సదస్సులకు ప్రయాణాలకు దానికి అయ్యే ఖర్చులు అవన్నీ డాక్టర్ల ప్రిస్క్రిప్షన్లను ఆయా మందుల తయారీసంస్థలకు అనుకూలంగా మార్చేస్తాయని డాక్టర్ ఆస్పేవజనా నిర్వహించిన అధ్యయనంలో తేలింది. జనరల్ ఆఫ్ ది అమెరికన్ మెడికల్ అసోసియేషన్‌లో ఈ అధ్యయనం వెలువడింది.

వ్యాధిని నయం చేసే మందు ప్రిస్క్రిప్షన్ రాసేటప్పుడు ఒకే లక్ష ణాలుకలిగిన తక్కువ ఖరీదుకలిగిన మందును ప్రిస్క్రిప్షన్‌లో రాయ డం కన్నా ఎక్కువ ఖరీదు గల మందులనే ప్రిస్క్రిప్షన్‌లో రాయ డం డాక్టర్లకు అలవాటు అయిందని దీని వెనుక ఆయా మందుల తయారీ సంస్థలకు ప్రయోజనాలుకల్పించే లావాదేవీలు సాగుతుం టాయని అధ్యయనంలో తేలింది. ఇటువంటి అధ్యయనాలు మనదే శంలో అరుదుగా జరుగుతున్నాయి. ప్రస్తుత అధ్యయనాలను అమెరికా వైద్యవిద్యార్థులు నిర్వహించారు. ఇతర దేశాల డాక్టర్ల కన్నా భారతదేశంలో డాక్టర్లు చాలా నిజాయితీపరులు, గౌరవ ప్రద మైనవారు, నైతికంగా అవినీతిపరులు కారన్న నమ్మకం ఒకప్పుడు న్నా ఇప్పుడు రానురాను సన్నగిల్లుతున్నట్లు ఆరోపణలు వస్తున్నా యి. డాక్టర్లు బహుమానాలు, ఉచితగ్రాంట్లు ఇవన్నీ అక్రమమని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలు చెప్తున్నాయి. డాక్టర్ వ్యక్తిగత ఆర్థిక ఆకాంక్షలు రోగుల వైద్య ఆసక్తులతో విబేధించరా దని ఎమ్‌సిఐ చెబుతోంది.

ఇతర వృత్తులకన్నా వైద్యవృత్తి ఎక్కువఉన్నత నైతికప్రమాణాలు పొందిన వృత్తిగా మన్ననలు పొందుతోంది. వరల్డ్ మెడికల్ అసోసి యేషన్ 2009 వైద్యనిబంధనల్లో చెప్తున్న ప్రకారం ప్రజలు తమ బాధల నుంచి ఒత్తిడిల నుంచి ఊరట పొందడానికి తిరిగి కోలుకోవడానికి వైద్యపరమన సూచనలు పొందడానికి తగిన వైద వ్యచికిత్స అందుకోవడానికి డాక్టర్ల వద్దకు వస్తుంటారు. తమ శరీరంలో ఏ భాగానైనా స్పర్శించి పరిశీలించే అర్హత ఒక్క డాక్టరుకు మాత్రమే ఉంటుంది. దీని బట్టి ఇతర వృత్తుల కన్నా ఈ వైద్యవృత్తి విశ్వాసంతో కూడుకున్నదని ప్రతి ఒక్కరికి తెలిసిందే. అయితే ఎమ్‌సిఐ నిబంధనలు కొన్ని ఈ మేరకు నైతిక ప్రమాణాల ను కల్పించడంలో విఫలమవుతోంది. వైద్యంలోని అవినీతి, లంచ గొండితనాన్ని నిరోధించాల్సిందిపోయి ఆయా ఫార్మాస్యూటికల్ సంస్థల నుంచి వైద్యపరికరాల పరిశ్రమల నుంచి డాక్టర్లు బహుమా నాలు పొందడాన్ని మినహాయిస్తుంది. ఏడుగురు, అంతకన్నా ఎక్కు వ మంది ఒక సొసైటీగా వ్యవస్థగా ఏర్పాటు కావడానికి చట్టం అనుమతిస్తుంది. ఒక వ్యక్తిగత వైద్యునిగా చిన్నపాటి లంచాన్ని ఆయా పరిశ్రమల నుంచి తీసుకోవడానికి వీలుపడదు. కానీ ఏడు గురి కన్నా ఎక్కువ మంది అసోసియేషన్‌గా ఏర్పడితే ఇటువంటి రాయితీలు, బహుమానాలు పొందడానికి ఎలాంటి నిబంధనలు అడ్డురావు. 2010 నుంచి ఈ విధానాలు అమలులో ఉంటున్నాయే తప్ప వీటిని నైతికంగా ప్రమాణాలు పెంపొందించేలా సవరించడం లేదు. ప్రైవేట్ వాణిజ్యసంస్థల ప్రయోజనాల పెట్టుబడిగా ఎమ్‌సిఐ మారిందని ఆరోపణలు కూడా ఉంటున్నాయి. అయితే చాలా మంది ఈనాటికి నైతిక విలువలకు కట్టుబడి తమ వైద్యవృత్తి బాధ్యతలను పకడ్బందీగా నిర్వహిస్తున్న వాస్తవాలు కూడా ఉన్నా యి. ఏదిఏమైనా నా వైద్యవృత్తి వ్యాపార ప్రవృత్తిగా రోగులకు భరించలేని ఆర్థిక భారంగా మారకూడదన్నదే ప్రజాభిప్రాయం. ఇదిలావుండగా సమర్థులైన అర్హులైన వైద్యులు దేశంలో ఎంతో మంది ఉన్నారన్న అంశంపై ప్రపంచ ఆరోగ్యసంస్థ ది హెల్త్ వర్క్ ఫోర్స్ ఇన్ ఇండియా సాగించిన అధ్యయనం 2016 జూన్‌లో కొన్ని వివరాలను వెల్లడించింది. దీని ప్రకారం అల్లోపతి, ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, విభాగాలకు సంబంధించి జాతీయస్థాయి లో లక్షమంది జనాభాకు ఎనభై మంది వైద్యులే మనదేశంలో ఉన్న ట్టు స్పష్టమవుతోంది. అదే చైనాలో లక్ష మంది జనాభాకు 130 మంది వైద్యులు ఉండటం గమనార్హం. వైద్య అర్హత లేనివారిని విడి చిపెడితే దేశంలో లక్షమంది జనాభాకు 36మంది డాక్టర్లే ఉన్నారని తేలింది. నర్సులు, మంత్రసానులు తదితర వైద్యసిబ్బంది సగటు న లక్ష జనాభాకు 61 మందే ఉన్నారు. చైనాలో ఈసంఖ్య 96 మంది వరకు ఉంది. వైద్యార్హతలున్న ఉన్నవారిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య పది నుంచి ఆరుకి తగ్గుతుంది. రాష్ట్రాల వారీగా చూస్తే వైద్యార్హతలున్న నర్సుల్లో 38.4 శాతం మంది కేరళరాష్ట్రంలో ఉన్నారు. దేశజనాభా మొత్తం మీద 30.6 శాతం మంది హోమియోపతి వైద్యులుండగా పశ్చిమబంగా జనా భాలో 7.8 శాతం మాత్రమే ఉన్నారు. అన్ని రాష్ట్రాల్లో కన్నా ఈ రెండు రాష్ట్రాల్లోనే ఎక్కువ మంది డాక్టర్లు, నర్సులు ఉండటం విశే షం. ఇక దంతవైద్యులకు సంబంధించి పరిస్థితి మరింత దయనీ యంగా ఉంది. లక్ష మంది జనాభాకు 2.4 శాతం మంది మాత్ర మే ఉన్నారు. మొత్తం 593 జిల్లాల్లోని 58 జిల్లాల్లో దంతవైద్యులే లేనేలేరని స్పష్టమవుతోంది. 2005-09 మధ్యకాలంలో మెడిసిన్, నర్సింగ్, వైద్యవిద్యలు విస్తరించాయి. చాలా రాష్ట్రాల్లో అనుబంధ పాఠశాలలు ఏర్పడ్డాయి. అయితే ఎన్ని ఉన్నా అర్హత లేని డాక్టర్లు మాత్రం చెలామణి అవుతుండడం నిత్యం సాగుతోంది. వారిలో కొందరు పట్టుబడినాచట్టాలు పకడ్బందీగా లేకపోవడంతోనే రోజు న వారు బెయిల్‌పై బయటపడుతున్నారు. మళ్లీ తమకు తోచిన వైద్యం చేస్తూ జనాన్ని మభ్యపెడుతున్నారు. పేరుమోసిన డాక్టర్లు అనుభవం ఉన్నవారు కార్పొరేట్ ఆస్పత్రులకు పరిమితమవుతుంటే గ్రామాల్లో వచ్చీరాని వైద్యం చేస్తున్న బినామీ వైద్యులే శరణ్యమవు తున్నారు. ఏదిఏమైనా వైద్యరంగం పకడ్బందీగా నిర్వహించడానికి చట్టాలను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ❐

దళిత జాతి ప్రవక్త బాబాసాహెబ్ అంబేద్కర్

తండ ప్రభాకర్ గౌడ్



నేడు బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

ఆయన దళితజాతి విజ్ఞాన సర్వస్వంలో కేంద్ర బిం దువు. భారతీయ దళితుల జీవన విధానంలో ఆయ న సృశించని పార్శ్వంలేదు. అణగారిన వర్గాలకు ఆయన ప్రవక్త, దైవ సమానుడు. తరతరాల బానిసత్వం, అవమానా లనుండి తన జాతి ఆత్మగౌరవంతో తలెత్తుకొనేలా చేసిన మెసయ్య ఆయన. మేధావులకే మేధావి. బౌద్ధమతంలోని బోధి సత్వులలో ఒక బోధి సత్వుడాయన. ఆయన దళిత జాతిలో జన్మించిన భారత జాతిరత్నం. భారతరత్న బాబాసాహెబ్ భీంరావ్ రాంజీ అంబేద్కర్.

అంబేద్కర్ పట్ల దళితవర్గాలు చూపించే భక్తి, గౌరవాభిమానాల వెనుక గల కారణాలను అర్థం చేసుకోవడం అంత కష్టం కాదు. ఆయన తన జీవితంలోని ప్రతి క్షణాన్ని దళిత జాతి అభ్యున్నతికై వెచ్చించాడు. వేదకాలవర్ణవ్యవస్థ సృష్టించిన కుల అసమానతల, అణచివేతల నుండి దళితులకు విముక్తి కల్పించేందుకు, వారిలో చైతన్యం నింపేందుకు నిర్విరామంగా శ్రమించాడు. ప్రస్తుత మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే గ్రామంలో 1891 ఏప్రిల్ 14న రాంజీ మాలోడి సక్‌పాల్, భీమాభాయిల 14వ సంతానంగా 'మహర్' అనే అంటరాని కులంలో 'భీంరావ్ రాంజీ' జన్మించాడు. మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలోని అంబావాడి అనే గ్రామం వీరి తాత, తండ్రుల స్వస్థలం. ఈస్టిండియా కంపెనీలో సుబేదార్‌గా పనిచేసిన తండ్రి భీంరావ్‌ను స్థానిక పాఠశాలకు పంపాడు. అంటరాని వాడనే పేరుతో బయట కూర్చోబెట్టడం, మంచినీరు పైకెత్తి చేతిలో పోయడం, పలక చెరిపేందుకు వేరే చిప్ప, లాంటి వివక్షతలను చిన్ననాడే అంబేద్కర్ ఎదుర్కొన్నారు. చప్రాసి ఆరోజు రాకపోతే 'నో ప్యూన్, నో వాటర్' అని అంబేద్కర్ రాశారు. బ్రాహ్మణ ఉపాధ్యాయుడైన మహదేవ్ అంబేద్కర్ భీంరావ్‌ను ఇష్టపడి తన పేరును అంబేద కర్‌కు జోడించారు. బొంబాయిలోని ఎల్ఫిన్‌స్టోన్ కళాశాలలో చేరిన దళితుడు అంబేద్కర్. బరోడా గైక్వాడ్ మహారాజిచ్చిన పదకొండున్న ర పౌండ్ల నెలవారి స్కాలర్‌షిప్‌తో న్యూయార్క్‌లోని కొలంబియా విశ్వవిద్యాలయంలో ఎం.ఎ అర్థశాస్త్రంచదివారు. అదే వర్సిటీ నుండి డాక్టరేట్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి అర్థశాస్త్రంలో డాక్టరేట్ సాధించారు. 1906లో వివాహం చేసుకున్న 'రమాభాయి' మరణించాక సవిత అనే బ్రాహ్మణ డాక్టర్‌ను వివాహమాడారు. అంబేద్కర్ ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్‌గా, లాయర్‌గా తన వృత్తి జీవి తాన్ని కొనసాగించారు. న్యాయకోవిదునిగా, రాజనీతి వేత్తగా, సాంఘిక సంస్కర్తగా, దళిత, స్త్రీకార్మిక హ క్కుల ఉద్యమ కారనిగా ఖ్యాతి గడించా రు. భారతదేశంలోని దళిత పీడిత వర్గాల విద్య, ఆర్థిక అభ్యున్న తికికోసం 'బహిష్కృత హితకారిణి సభ'ను 1923లో అంబేద్కర్ స్థాపించారు. బోధించు ఉద్యమించు, సమీక రించుఅన్న నినాదంతో అంటరానితనంలేని సమతా సమాజాన్ని స్థాపించాలని ఆయన పోరాడారు. 1927లో మహారాష్ట్రలోని 'మహద్' గ్రామ 'చావర్' మంచినీటి చెరువును దళితులు వాడుకు నేందుకు నిషేధాన్ని తొల గించాలని ఉద్యమించారు. ఈ సంఘటన ఆయన కుల వ్యతిరేకత ఉద్యమాలకు నాంది. 1930 లో నాసిక్‌లోని కెలారాం గుడిలోకి దళితులను అనుమతించాలని ఆయన చేసిన పోరాటం సమకాలీన మానవ హక్కుల రాజకీయ, సామాజిక ఉద్యమాలలో ఒకమైలు రాయి. దళితులకు రాజకీయ అధికారం సిద్ధించినంత మాత్రాన వారి సమస్యలన్నీ తొలగిపోవు. మరి సామాజిక ఔన్నత్యంతోనే వారిబాధలన్ని నివారించబడతాయి అన్నారు అంబేద్కర్. ఒకవైపు స్వరాజ్య సమర

దళారులను ప్రోత్సహించే అధికారులపై కఠిన చర్యలు

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు విధానం ఉభయతారకం

అధికారులకు ఏదైనా ఉత్సాహం ఉంటే అది రైతు సేవకే పరిమితం కావాలి: మంత్రి సుజయ్

బొబ్బిలి, డిసెంబరు 5, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడు సీజన్ల నుంచి అమలు చేస్తున్న ధాన్యం కొనుగోలు విధానం అటు రైతాంగానికి ఇటు మిల్లర్లకు ఎంతో ఉభయతారకంగా ఉందని, ఇంకా దళారీల వ్యవస్థ ప్రస్తావనే ఉండకూడదని రాష్ట్ర భూగర్భగనులశాఖామాత్యులు ఆర్వి సుజయ్‌కృష్ణరంగారావు అన్నారు. మంగళవారం సాయంత్రం బొబ్బిలి పీఏసీఎస్ పరిధిలో నూతనంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి సుజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మూడు వ్యవస్థలతో సమిష్టిగా ధాన్యం కొనుగోలు జరుగుతోందని, ఇదంతా మధ్య దళారీల బారిన రైతులు పడకూడదన్నదే ప్రభుత్వం లక్ష్యమని, అయితే అక్కడక్కడా కొంతమంది అధికారులు, ఉద్యోగులు దళారీలకు సహకరిస్తున్నట్లు ఆరోపణలున్న నేపథ్యంలో ఈ సీజన్‌లో అలాంటి వాటికి పూర్తిగా స్వస్తి పలకాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకోవాలని జాయింట్‌కలెక్టరును మంత్రి ఆదేశించారు. అధికారులు , సిబ్బంది ఎవరికైనా ఉత్సాహం ఉంటే అది కేవలం రైతు సేవకు మాత్రమే పరిమితం చేయాలని ఆయన తెలిపారు. మూడేళ్ల విధానంలో రైతులు, మిల్లర్లు చాలా సంతోషంగా ఉన్నట్లు రూఢి అయిందన్నారు. గత అనుభవాలతో మరిన్ని నాణ్యమైన సేవలందించాలని మంత్రి అన్నారు. ప్రభుత్వం ఈ ఏడాది మరో అడుగు ముందుకేసి నేరుగా రైతుల పొలాల వద్దకుకూడా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించిందన్నారు. ధాన్యం కొనుగోలు నిర్వహణలో ఉన్నవారంతా ఈ విషయంలో చిత్తశుద్ధితో సేవలందించాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసే మహిళాసంఘాలకు, పీఏసీఎస్‌లకు, అలాగే హమాలీకు తక్షణ చెల్లింపులు జరపాలని మంత్రి ఆదేశించారు. ఒక వేళ ఏదైనా సాంకేతిక సమస్య ఉత్పన్నమైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గత ఏడాది 4.47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, ఈ ఏడాది మరో 20 వేల టన్నుల ధాన్యం సేకరణ



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సుజయ్

లక్ష్యాన్ని సాధించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. వాతావరణంలో ప్రతికూల పరిస్థితులు సంభవించే ముందు ఆ శాఖ వారు ముందస్తుగా అప్రమత్తం చేస్తున్నందున రైతా ంగానికి ఎప్పటికప్పుడు ఆ సమాచారం చేరవేయాల్సి ఉందన్నారు. ధాన్యం నిల్వలకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు అన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కె.జనార్దన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు శ్రీకేశ్‌లఠ్కర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల మంది రైతులు చేసిన ఐదు లక్షల ఎకరాల సాగులో ఐదువేల మంది సిబ్బంది సేవలందించగా, ఏడు వేల కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి పలు రకాల శిక్షణ ఇచ్చామన్నారు. పక్కా ప్రణాళికతో ఈ ప్రక్రియ చేపట్టామన్నారు. ఈ ఏడాది ఫామ్‌గేట్ పద్ధతిలో నేరుగా రైతు పొలంలోనే ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ విధానం విజయవంతం అయిందనడానికి ఏకైక నిదర్శనం 130 ఉండే రైస్‌మిల్లులు ఈ ఏడాదికి 177 కి పెరిగాయన్నారు. త్వరితగతిన చెల్లింపులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా సివిల్‌సప్లయిస్‌సంస్థ మేనేజరు రామచ ంద్రరావు మాట్లాడుతూ మన బియ్యం మనకే అన్న నినాదంతో చేపట్టిన ధాన్యం కొనుగోలు విధానం విజయవంతమైందన్నారు. ఫామ్‌గేట్ నూతన ప్రయోగమని అన్నారు. గత ఏడాది మంత్రిగారి చొరవతో సంక్రాంతి పండుగకు ముందు చెల్లింపులు జరిగాయన్నారు. ఈ ఏడాది కూడా అలాగే చేస్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి, ఎంపీపీ చింతల నీరజ, మున్సిపల్ వైస్ చైర్మన్ పోడిగంజి రమేష్‌నాయుడు మాట్లాడుతూ రైతే రాజు అన్న నానుడిని నిజం చేయాలన్న తపనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయరంగంలో అనేక విధానాలను అమలు చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలుతో పాటు విత్తనాలు, ఎరువుల పంపిణీ, రైతు రథాలు, రుణమాఫీ, ఇరిగేషన్ రంగానికి పెద్ద పీట ఇలా ఎన్నో విప్లవాత్మకమైన చర్యలు చేపట్టడం ద్వారా రైతాంగానికి పెద్ద భరోసాగా నిలుస్తున్నారన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు జనార్దన్ మాట్లాడుతూ తమ సొసైటీలో జరుగతున్న కార్యకలాపాలను, సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఆర్డీఓ సుదర్శనదొర, ఇన్‌చార్జి డీఎస్ఓ శ్రీలత, డీసీసీబీ సీఈఓ జనార్దన్, తెలుగుదేశం నాయకులు అప్పికొండ శ్రీరాములునాయుడు, తూముల భాస్కరరావు, నంబియార్ వేణుగోపాలరావు, తమ్మిరెడ్డి దామోదర్, రాంబార్కి శరత్, రౌతు రామ్మూర్తి, ఏపీసీఎస్ సీఈఓ ఆర్వీ రామకృష్ణరాజు, డైరెక్టర్లు, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం

2019లో ప్రధాని కావడం తథ్యం: డాక్టర్ టిఎస్సార్



విశాఖపట్నం, డిసెంబరు 5, ప్రభాతవార్త: రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం రానుందని, 2019 ఎన్నికల్లో రాహుల్ ప్రధానమంత్రి కావడం తథ్యమని రాజ్యసభ సబార్డినెట్ లెజిస్లేషన్ కమిటీ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి ఆకాంక్షించారు. ఏఐసిసి అధ్యక్షుడిగా రాహుల్‌గాంధీ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఆయన్ని, డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి అప్యాయంగా పలకరించారు. స్వర్గీయ ఇందిరాగాంధీ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కలిగిన టిఎస్సార్, రాహుల్‌గాంధీని ప్రేమతో అలింగనం చేసుకొని, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. నామినేషన్ ప్రక్రియ కార్యక్రమంలో టిఎస్సార్‌తో పాటు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, కర్ణాటక సిఎం సిద్ధ రామయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుశీల్ కుమార్ షిండే, ఆనందశర్మ తదితరులున్నారు.

అవయవదానంతో ఆరుగురి జీవితాల్లో వెలుగులు

గుంటూరు మెడికల్,డిసెంబ రు 5, ప్రభాతవార్త: సమాజంలో మానవత్వం మంటగలుస్తున్న నేటి రోజుల్లో ఓ పేదరైతు తాను మరణించినప్పటికి తన అవయవాలు దానం చేసి ఏడుగురి జీవితాల్లో వెలుగు నింపి చిరస్మరణీయుడయ్యాడు. రోడ్డు ప్రమాదం బారినపడి బ్రెయిన్‌డెడ్ అయిన 32ఏళ్ళ యువకుడు తన అవయవాలు దానం చేసి పలువురికి స్ఫూర్తిప్రధాతగా నిలిచిన సంఘటన గుంటూరులో నెలకొంది. వివరాల్లోకి వెళితే గుంటూరు నగర పరిధిలోని ఏటుకూరులో నివాసముంటున్న నిశ్శంకరరావు భానుచైతన్య(32) అనే పేదరైతు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.అతనికి భార్య నాగజ్యోతితో పాటు ఇద్దరు చిన్న పిల్లలున్నారు. ఈ క్రమంలో ఈ నెల 3వ తేదీన తన స్నేహితుడితో కలిసి ద్విచక్రవాహనంపై గుంటూరు రూరల్ పరిధిలోని నాయుడుపేటలో వ్యక్తి గత పనిపై వెళ్ళి తిరిగి వస్తూ మార్గమధ్యంలో వేరొక వాహనం చైతన్య వాహనాన్ని ఓవర్‌టేక్ చేసింది.ఆ వాహనం వాయువేగంతో వెనుకనుండి రావడంతో కంగారుపడిన చైతన్య తన వాహనాన్ని అదుపుచేయలేక హఠాత్తుగా బ్రేక్ వేయడంతో బైక్ అదుపుతప్పి జారిపడి కొంతదూరం ఈడ్చుకెళ్ళింది. చైతన్య స్నేహితుడికి కొద్దిపాటి గాయాలు కాగా చైతన్య తలకు తీవ్రగాయాలై రక్తస్రావం జరిగింది. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను 108వాహనంలో జీజీహెచ్‌లోని అత్యవసర విభాగానికి తర లించారు.వైద్యులు పరీక్షలు నిర్వహించి తలకు బలమైన గాయాలయ్యి, చైతన్య అపస్మారకస్థితికి చేరుకున్నట్లు పేర్కొన్నారు.చైతన్య కుటుంబ

జిజిహెచ్‌లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు



మీడియాతో మాట్లాడుతున్న సిటీ హాస్పిటల్ వైద్యులు శివరాకృష్ణ,లక్ష్మణరావు,సుజాత తదితరులు

సభ్యులు మెరుగైన వైద్యంకోసం నగరంలోని గుంటూరు సిటి హాస్పి టల్స్‌కు తరలించారు. సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ చిట్టెం లక్ష్మణరావు వేగంగా స్పందించి సిటి,ఎమ్మారై పరీక్షలు నిర్వహించి చైతన్యకు మెరుగైన చికిత్స అందించే ప్రయత్నం చేశారు. చికిత్సకు చైతన్య స్పందించక పోవటంతో న్యూరాలజిస్ట్,న్యూరోసర్జన్ల బృందం పరీక్షించి మరుసటి రోజు బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించి జీవన్‌దాన్ ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంలో డాక్టర్ లక్ష్మణరావు చైతన్య కోలుకునే పరిస్థితులు లేవంటూ ఆయన కుటుంబసభ్యులకు తెలిపారు. అలాగే అవయవదానం ఆవశ్యకత గూర్చి వివరించారు.చైతన్య కుటుంబసభ్యులు కడుబాధలో ఉన్నప్పటికి వేరొకరి జీవితాలకు వెలుగు లభిస్తుందన్న మంచి మనస్సుతో అవయవదానానికి అంగీకరించారు. మంగళవారం తెల్లవారుజామున 3గంటలకు చైతన్య అవయవాలను నిపుణులైన వైద్య బృందం అవయవాల సేకరణ అపరేషన్‌ను ప్రారంభించి 7గంటలకు ముగించారు.అవయవాల తరలింపుకు పోలీస్ యంత్రాంగం గ్రీన్‌కారిడార్ ఏర్పాటు చేసి పూర్తిగా సహకరించిన సహకరించారు. చైతన్య గుండెను గన్నవరం నుండి ప్రత్యేక విమానం ద్వారా చెన్నైలోని ఫోర్టిస్ హాస్పిటల్‌కు,ఒక మూత్రపిండాన్ని అమ్మన్నచౌదరి హాస్పటల్(విజయవాడ),నేత్రాలను అగర్వాల్స్ హాస్పిటల్(గుంటూరు),కాలేయాన్ని ఆయుష్ హాస్పిటల్(విజయవాడ),కు తరలించి మరో మూత్రపిండాన్ని గుంటూరు సిటి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రోగికి విజయవంతంగా అమర్చారు.అవయవాల సేకరణ, తరలింపుకు గుంటూరు సిటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్,సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ చక్కా శివరామకృష్ణ,న్యూరోసర్జన్ డాక్టర్ చిట్టెం లక్ష్మణరావు,ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి,డాక్టర్ సుజాత చొరవ తీసుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఏటుకూరి గ్రామస్తులు భానుచైతన్య కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందని పేర్కొని ప్రభుత్వం వారి కుటుంబానికి ఆర్థిక చేయుతను అందించి ఆదుకోవాలని కోరారు.

బిసిల రాజకీయ రిజర్వేషన్లకు అడ్డుతగలం

చంద్రబాబు హామీ మేరకే కాపులకు రిజర్వేషన్లు: రామానుజయ



ఏలూరు, డిసెంబరు 5, ప్రభాతవార్త: బిసిలకు స్థానిక సంస్థల్లో కల్పించిన 34 శాతం రిజర్వేషన్లకు కాపు సామాజిక వర్గం ఎట్టి పరిస్థితుల్లో అడ్డుతగలదని కాపు కార్పొరేషన్ చైర్మన్ చలమాలశెట్టి రామనుజయ అన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు కాపులను బిసిల్లో చేరుస్తూ 5 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. కాపులకు విద్య, ఉద్యోగం, రుణాల వంటి వాటికే రిజర్వేషన్ వర్తిస్తుందని రాజకీయ లబ్ధికి రిజర్వేషన్ వుండబోదన్నారు. మంగళవారం పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని జిల్లా పరిషత్ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాపులను ఆర్థికంగా ఆదుకునేందుకు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 4.16 లక్షల మందికి లబ్ధి చేకూర్చారన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నిర్వహించిన పాదయాత్ర లో కాపు, తెలగ, ఒంటరి, బలిజ కులస్థుల బాధలను స్వయంగా చూశారన్నారు. కాపులను బిసిల్లో చేర్చడానికి మంజునాథ కమీషన్‌ను ఏర్పాటు చేసి కమీషన్ నివేదిక ఆధారంగా 2017 డిసెంబర్ 1వ తేదీ నుండి కాపులకు 5 శాతం రిజర్వేష్లు కల్పించడంతో పాటుగా బిసిల్లో చేర్చుతామనే నివేదికను రూపొందించినట్లు ప్రకటించారు. దీంతో డిసెంబర్ 1వ తేదీ కాపులకు ఒక పండుగ దినంగా మారిందన్నారు. 1919వ సంవత్సరంలో బ్రిటీష్ ప్రభుత్వం కాపులకు రిజర్వేషన్లు కల్పించిందన్నారు. మరలా 1956వ సంవత్సరంలో కొంత మంది నాయకులు కాపులు అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నారని, వీరిని అణగదొక్కాలనే కుట్ర పూరిత రాజకీయంతో రిజర్వేషన్లను తొలగించారన్నారు. అప్పటి నుండి కాపులు అన్ని రంగాల్లో వెనుకబడి వున్నారన్నారు. ఎన్నో దశాబ్దాలుగా రిజర్వేషన్ల కోసం ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఇన్ని సంవత్సరాల కలను సిఎం చంద్రబాబు నిజం చేశారన్నారు. దీనిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేత జగన్ బిసి కులస్తులను రెచ్చగొడుతున్నారన్నారు. కాపులకు రిజర్వేషన్లు కల్పించడం వల్ల బిసిలకు ఎటువంటి అన్యాయం జరగదని స్పష్టం చేశారు. వైకాపా నేత సుభాష్ చంద్రబోస్ కాపులను బిసిల్లో కలిపేందుకు మద్దతు తెలుపుతున్నామని గతంలో ప్రకటించి ఇప్పుడు బిసిలకు అన్యాయం జరుగుతుందని మాట్లాడటం సరికాదన్నారు. ఇటు వంటి మాటలు బిసిలు నమ్మవదన్నారు. తెలుగుదేశం పార్టీకి బిసిలు, కాపులు రెండు కళ్ళని, ఇద్దరిలో ఎవరికీ అన్యాయం జరగదని ఆయన స్పష్టం చేశారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి కోట రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత, హక్కుగాని జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కే వుందని, మరే ఏ నాయకుడికి లేదని అన్నారు. కాపులను బిసిల్లో కలపడంతో పాటు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటనపై పలువురు ప్రతిపక్ష నాయకులు చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. మ్యానిఫెస్టో హామీని చూసి కూడా కొంత మంది కాపు నాయకులు తెలుగుదేశానికి వ్యతిరేకంగా పనిచేశారన్నారు. వారెవరికీ తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కులేదన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో టిడిపి అభివృద్ధికి ప్రచారం చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు మాత్రమే ఆ హక్కు వుందన్నారు. ఈ సమావేశంలో కాపు సంఘ రాష్ట్ర కార్యదర్శి తంబుబత్తుల సత్యప్రసాద్, అఖిల భారత కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి చలమాలశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో పాము కలకలం

వెలగపూడి సచివాలయం, డిసెంబరు 5, ప్రభాతవార్త: వెలగపూడి సచివాలయం రెండవ భవనంలోని హోంశాఖ విభాగంలో పాము కలకలం.ఆ విభాగాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికుల కంట ఈ పాము పడింది.తక్షణం వారు ఆ పామును చంపేశారు.

రైస్ ఫోర్టిఫికేషన్‌పై చర్చ

వ్యవసాయ శాఖాధికారులు, టాటా ట్రస్ట్ ప్రతినిధులతో మంత్రులు సోమిరెడ్డి, లోకేష్ భేటీ

వెలగపూడి సచివాలయం, డిసెంబరు 5, ప్రభాతవార్త: పిల్లల్లో పౌష్టికాహారం లోపం వలన రక్తహీనత ఏర్పడుతుంది. మన రాష్ట్రంలో కొంతమేర పౌష్టికాహారం లోపం ఉన్నట్లు కొన్ని అధ్యాయనాల్లో తేలింది. పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల ఉండాలింటే పౌష్టికాహారం తప్పనిసరి .రైస్ ఫోర్టిఫికేషన్ ద్వారా విటమిన్ ఎ అండ్ డి అందించే అవకాశం ఉంది.రైస్ ఫోర్టిఫికేషన్ లో ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందించడానికి టాటా ట్రస్ట్ ముందుకొచ్చింది. మధ్యాహ్న భోజన పధకం, అంగన్వాడీ కేంద్రాల్లో ఫోర్టిఫైడ్ రైస్ అందించడంద్వారా పౌష్టిక విలువలు పెరుగుతాయి. బిడ్డ పుట్టిన నాటినుండి మొదటి వెయ్యి రోజుల్లో అందించే పౌష్టికాహారాన్నిబట్టే పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల ఉంటుంది. అధునాతన టెక్నాలజీతో రైస్ ఫోర్టిఫికేషన్ చేసి ప్రజలకు అందించే అవకాశం ఉంది. ఫోర్టిఫైడ్ రైస్‌ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగయ్యే అవకాశం ఉంది. తద్వారా అనారోగ్యం బారిన పడే అవకాశాలు తక్కువుగా ఉంటాయి అని నారా లోకేష్ అన్నారు. పౌష్టికాహార లోపం వలన అనేక సమస్యలు వస్తున్నాయి. పైలెట్ ప్రాజెక్టుగా ముందు మధ్యాహ్న భోజన పధకం, అంగన్వాడీ కేంద్రాల్లో ఫోర్టిఫైడ్ రైస్ అందిస్తాం. పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉన్న గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు ఫోర్టిఫైడ్ రైస్ అందిస్తాం. దశలవారీగా రేషన్‌ద్వారా ఇచ్చే బియ్యాన్ని కూడా ఫోర్టిఫైడ్ రైస్ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్,వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

కట్టలు తెంచుకున్న బిసిల ఆగ్రహం

ఏలూరులో కలెక్టరేట్ ముట్టడికి విఫలయత్నం



మంగళవారం ఏలూరు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పోలీసులు బిసి నాయకుల మధ్య తోపులాట

ఏలూరు, డిసెంబరు 5, ప్రభాతవార్త: కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సిఎం చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు బిసిల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. జనాభాలో 56 శాతం వున్న బిసిలకు న్యాయం చేయకపోగా కాపులను బిసిల్లో చేర్చడమేమిటంటూ బిసిలు కదంతొక్కారు. సిఎం చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ముట్టడికి యత్నించారు. దీంతో పోలీసులు బిసి నాయకుల మధ్య హోరాహోరీగా తోపులాట చోటు చేసుకుంది. సుమారు గంటపాటు కలెక్టరేట్ ప్రాంగణమంతా గందరగోళ వాతావరణం నెలకొంది. కాపుల రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు నగరంలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే ఏలూరు చేరుకున్న బిసిలు కలెక్టరేట్‌లోకి చొచ్చుకుని వెళ్ళేందుకు సిద్ధపడ్డారు. అయితే అప్పటికే కలెక్టరేట్ ప్రాంగణంలో భారీగా మోహరించిన పోలీసులు కలెక్టరేట్ ప్రధాన ద్వారం, రెండవ ద్వారాలను మూసివేశారు. అదే విధంగా కలెక్టరేట్‌కు వచ్చే ప్రధాన మార్గం వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి రోడ్డుకు అడ్డుగా బారికేట్లు, ఇనుప కంచె వేశారు. ఇంతలో అక్కడకు చేరుకున ్న బిసి నాయకులు చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కలెక్టరేట్‌లోకి వెళ్ళేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని నిలువరించారు. దీంతో పోలీసులు, బిసి నాయకుల మధ్య హోరాహోరీగా తోపులాట చోటు చేసుకుంది. సుమారు అర్ధగంట పాటు బిసి నాయకులు ఇనుపకంచెను సైతం లెక్క చేయకుండా బారికేట్లను తోసుకుంటూ ముందుకు సాగే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు బారికేట్లు తోసుకుని ముందుకు వచ్చిన నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

టిడిపి నిర్లక్ష్యంతోనే పడవ ప్రమాదం

సమస్యలపై తెలుగు రాష్ట్రాల్లో పర్యటన మూడో విడత పోరాటమే: పవన్



హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: తెలుగుదేశం ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే కృష్ణా నదిలో జరిగిన పడవ ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోయారని జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. ఈమేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో ఇటీవల జరిగిపిన ఇంగ్లాండ్ పర్యటనలో విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణ నదిలో జరిగిన పడవ ప్రమాదాన్ని ప్రస్తావనకు వచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ప్రచారం చేసిన మీరు కూడా అందుకు బాధ్యులు కదా అని విద్యార్థులు అడిగిన ప్రశ్నలో సహేతుకత ఉందనిపించిందన్నారు. అందువల్ల కృష్ణా నది ప్రమాదం, బిజెపి ప్రభుత్వం తీసుకున్న డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రైవేటీకరణ కారణంగా ఆ సంస్థ ఉద్యోగి వెంకటేష్ ఆత్మహత్య ఉదంతంలో తన వంతు బాధ్యత ఉందని అంగీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సమస్యలపై మూడు విడతలుగా పర్యటించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తొలి విడత పర్యన సమస్యలపై పరిశీలన, అధ్యయనం, అవగాహన కోసం చేస్తున్నానన్నారు. రెండో విడత పర్యటనలో ఆయా సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి చూపితే పరిష్కారం అవుతాయని, లేని పక్షంలో ప్రభుత్వ బాధ్యతను గుర్తు చేస్తామన్నారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోయినట్లయితే మూడో విడత పర్యటనను పోరాట వేదికగా మారుస్తామని చెప్పారు. ఒక దేశపు సంపద ఖనిజాలు, నదులు, అరణ్యాలు కాదని, యువతేనన్నారు. యువతే దేశ భవిష్యత్‌కు నావికులుగా కవి శేషేంద్రశర్మ అన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం రెండు రాష్ట్రాల యువత నిరాశనిస్పృహలతో ఉన్నారని చెప్పారు. ఇది దేశానికి క్షేమకరం కాదన్నారు. ఇటు బాసర ఐటిఐ, ఉస్మానియా విద్యార్థులు, అటు కడపలోని ఫాతిమా వైద్య కళాశాల విద్యార్థులు తీవ్ర ఆవేదనతో ఉన్నారని పేర్కొన్నారు. వారి సమస్యను పరిష్కరించేందుకు తమ పార్టీ ప్రయత్నం చేస్తుందని హామీ ఇచ్చారు. యువతను జాగృతం చేసేందుకు ఛలో రే ఛలో గీతాన్ని ఈ సందర్భంగా సోషల్ మీడియాలో విడుదల చేసినట్లు చెప్పారు.

అంబేద్కర్‌కు నివాళి

భారత రాజ్యంగ నిర్మాత అంబేద్కర్ 61వ వర్థంతి సందర్భంగా జనసేన తరపున శిరస్సు వంచి ప్రమాణాలు అర్పిస్తున్నట్లు పవన్‌కళ్యాణ్ తెలిపారు. ఆయన ఆశయాలు, ఆశలకు అనుగుణంగా తమ పయనం సాగుతుందన్నారు. ప్రస్తుత యువత పరిస్థితిని ఆయన ఊహించి ఉంటే రాజ్యాంగంలో ఒక అధ్యాయాన్ని వారి భవిషత్ కోసం రాసి ఉండేవారని చెప్పారు.

బలిదానాలు బాధాకరం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం నుండి పర్యటన ప్రారంభిస్తున్నట్లు పవన్‌కళ్యాణ్ వెల్లడించారు. ముందుగా విజయనగరం, ఉస్మానియా యూనివర్సిటీల్లో ఆత్మార్పణం చేసుకున్న యువకులు వెంకటేశ్, మురళితోపాటు, కృష్ణా నదిలో జరిగిన పడవ ప్రమాదంలో అశువులు బాసిన వారి కుటుంబాలను పరామర్శించనున్నట్లు తెలిపారు. అయితే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి మురళి కుటుంబాన్ని ప్రత్యక్షంగా పరామర్శించడానికి పోలీస్ ఆంక్షలు అడ్డంకిగా ఉన్నందున ఈసందర్భంగా తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాట్లు చెప్పారు. పోలీసు ఆంక్షలు సడలించిన తరువాత వెళ్లి అతని కుటుంబాన్ని పరామరి ్శస్తానని పేర్కొన్నారు. యువతలో రాజకీయ పక్షాలు, ప్రభుత్వాలు ఆశలు రేకెత్తించి వాటిని అమలు చేయపోతే వచ్చే దుష్ఫరిమాణాలకు వెంకటేశ్, మురళీల ఆత్మహత్యలే నిదర్శనమన్నారు. యువతలో నిర్వేదం, నిరాశపోట చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. బాధ్యతల నుండి ప్రభుత్వాలు తప్పించుకోకూడదని వ్యాఖ్యానించారు. యువత నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దని ఈ సందర్భంగా ఆయన మనవిచేశారు. విలువైనప్రాణాలనుతీసుకుని తల్లిదండ్రులకు శోకాన్ని మిగల్చవద్దని ఉద్బోధించారు. పోరాడి సాధించుకోవాలని, అందుకు జనసేన సైతం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

పోలవరంపై టిడిపి, బిజెపి డ్రామాలు : రఘువీరారెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాటలతో 2018కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తికాదని తేలిపోయిందని ఆంధ్రప్రదేశ్ కా ంగ్రెస్ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఎపికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్రరావు, పల్లంరాజు తదితరులతో కలిసి రఘువీరారెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమైయ్యారు. అనంతరం రఘువీరారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పోలవరం పునరావాసంపై కేంద్రానికి బాధ్యత లేనట్లుగా చెబుతున్నారని మండిపడ్డారు. పోలవ రంపై టిడిపి, బిజెపి డ్రామాలాడుతున్నాయని వ్యాఖ్యానించారు. పంపకాలలో తేడాలు రావడంవల్లే ఈ సమస్య వచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టు కుక్కలు చింపిన విస్తరిగా మారిందని విమర్శంచారు. గడ్కరీ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని, పార్లమెంట్‌లో ఈ అంశాలను లేవనెత్తుతామని రఘువీరారెడ్డి తెలిపారు.

విద్యుత్ ఒప్పంద ఉద్యోగుల నిరసన

క్రమబద్ధీకరించకపోతే సమ్మెకు సిద్ధమని ఆల్టిమేటం

విజయవాడ సిటీ, డిసెంబరు 5, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు తమకు న్యాయం చేయాలని డి మాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మ

పెట్టుబడిదారీ నుండి ఎన్నికల వ్యవస్థను కాపాడుకోవాలి

కేంద్ర మాజీమంత్రి జైపాల్‌రెడ్డి, 'భారతీయ ఎన్నికల వ్యవస్థను తయారు చేయడంలో అంబేద్కర్, గాంధీ, పటేల్‌ల పాత్ర' పుస్తకావిష్కరణ

హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 5, ప్రభాతవార్త: పెట్టుబడిదారీ వ్యవస్థ సమాజాన్ని నాశనం చేయడమేకాక మన ఎన్నికల వ్యవస్థను శాసిస్తుందని కేంద్ర మాజీమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత ఎస్.జైపాల్‌రెడ్డి అన్నారు. ఈ శక్తులు మన దేశంలోనేకాదు, అమెరికావంటి దేశాల్లో కూడా కులంరంగు పులుముకొని వస్తూ బీదవారిని మోసగిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేస్తూ ఆ విషయాన్ని మనమంతా తప్పక గమనించాల న్నారు. సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ (సిడిఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో రాజశేఖర్ ఉంద్రూ రచించిన 'భారతీయ ఎన్నికల వ్యవస్థను తయారు చేయడంలో అంబేద్కర్, గాంధీ, పటేల్‌ల పాత్ర' పుస్తకా విష్కరణ సభ జరిగింది. సిడిఎస్ ఛైర్ పర్సన్ మల్లేపల్లి లక్ష్మయ్య సంధానకర్తగా జరిగిన ఈ సభలో ఎస్.జైపాల్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ఎన్నికల కమిషనర్ కాకి మాధవరావు, సిపిఎం పాలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు, సీనియర్ పాత్రికేయుడు డా. కె.రామచంద్రమూర్తి, యుపి ఎస్‌సి పూర్వ సభ్యుడు ప్రొఫెసర్ కె.ఎస్. చలం, ఐసిఎస్‌ఎస్‌ఆర్ దక్షిణప్రాంత డైరెక్టర్ ప్రొ. ఎం.చెన్న బసవయ్యలు చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి 'భార తీయ ఎన్నికల వ్యవస్థను తయారు చేయడంలో అంబేద్కర్, గాంధీ, పటేల్‌ల పాత్ర' పుస్తకా విష్కరణ గావించి తొలిప్రతిని కాకి మాధవరావు అందించి మాట్లాడుతూ అంబేద్కర్, గాంధీజీ, పటేల్‌లు మన



మంగళవారం హైదరాబాద్‌లో భారతీయ ఎన్నికల వ్యవస్థ తయారు చేయడంలో అంబేద్కర్, గాంధీ, పటేల్ పాత్ర' పుస్తకావిష్కరణ చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి తదితరులు

రాజ్యాంగ నిర్మాణంలోనే అన్ని విషయాలను అన్నికోణాల నుండి నిశితంగా పరిశీలించడం జరిగిందని, అదేవిధంగా భారతదేశ ఎన్నికల వ్యవస్థను తయారు చేయడంలో కూడా ఆదర్శంగా పనిచేశారన్నారు. భారతదేశంలో అంబేద్కర్‌కు మించిన మేధావి లేడని తన అభిప్రాయమని, ఆయనది విశ్లేషాత్మకత, గాంధీజీది అలౌక్యికమైన నైతిక బాధ్యత, ఇద్దరికీ ఒకేరకమైన ఆదర్శాలు, వాళ్ల ఆదర్శాలను వ్యతిరేకించే శక్తులు ముందుకు వస్తున్న తరుణంలో జాగ్రతగా వ్యవహరించాల్సిన అవసరం, బాధ్యత మనపై ఉందన్నారు. గడచిన 70 ఏళ్లలో ఇప్పటిలాంటి దుస్థితిని ఎప్పుడూ ఎదుర్కోలేదన్నారు. తాను అంబేద్కర్ సిద్ధాంతాలతో ఎంతగానో ప్రభావితమయ్యానన్నారు. నేను ఎంత నెహ్రూ వాదినో అంత అంబేద్కర్ వాదిని కూడా అన్నారు. ఆదర్శాల్లో గాంధీజీ, పటేల్, అంబేద్కర్‌లకు భేదాభిప్రాయాలు లేవని, క్రియాత్మకతలో విభేదాలుండొచ్చన్నారు. గాంధీజీ ప్రథమ లక్ష్యం స్వాతంత్ర్యం సాధించడం. భారతదేశంలోని అన్నివర్గాలను గాంధీజీ ప్రభావితం చేస్తే, గాంధీజీని ప్రభావితం చేసింది అంబేద్కర్ అన్నారు. ఈ పుస్తకంలో వీరిగురించి విశ్లేషణాత్మకంగా ఉందని, వీరిని చారిత్రాత్మక దృష్టితో తప్ప విరుద్ధ దిశలో చూడాల్సింది కాదని స్పష్టం చేశారు. దేశంలో 3వేల సంవత్సరాలుగా ఉన్న కలవ్యవస్థ ఎలా పోతుందని ప్రశ్నించారు. నేడు ఎన్నికల వ్యవస్థలో కులంతోపాటు డబ్బు ప్రభావం చాలా ఎక్కువైపోయిందని, క్యాపిటలిజం మళ్లీ పున రుజ్జీవనం పొంది నానాటికీ సమాజంలో వేళ్లూనుకు పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎన్నికల వ్యవస్థల దామాషా పద్ధతిని కచ్చితంగా వ్యతిరేకిస్తున్నారు. సామాజిక న్యాయం, వెనుకబడిన కులాల గురించి, మైనారిటీల గురించి సంఖ్యా పరమైన న్యాయం కల్పించాలన్న విషయంలో ఆలోచించదగ్గదే అయినా దామాషా పద్ధతిలో ఎన్నికల నిర్వహిస్తే ఎవ్వరికీ మెజారిటీరాదు, ప్రభుత్వాలు రద్దవుతాయి, ఏ పనులూ ముందుకు సాగవని జైపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. మనం గాంధీజి అగ్రవర్ణ ప్రతినిధిగా ప్రకటిస్తే, ఆయనను బలితీసుకుంది కూడా అగ్రవర్ణవాదేనని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ 70ఏళ్లలో ఎదుర్కొంటున్న ప్రమాదాలను పరిగణనలోకి తీసుకుని గాంధీయే, అంబేద్కర్, నెహ్రూ అందరివాదులు ఆలోచించాలని సూచించారు. ముఖ్యంగా నూతన క్యాప్టలిస్టు వర్గాన్ని మనం ఎదుర్కోవాలని, మనందరం సమైక్యం కావాలని, ఆ క్రమంలో ఈ కుల సమస్య కూడా పరిష్కారమవుతుందని నమ్ముతుందన్నారు. కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నికలు జరిగే పద్ధతిలో లోపాలున్నాయని, ఎన్నికల కమిషన్‌ను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ ప్రత్యేక ఎన్నికల వ్యవస్థ ఉండాలని కోరుకున్నారని, రిజ ర్వేషన్లు ఉండడం చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. ఈ చర్చలో బి.వి.రాఘవులు, చెన్న బసవయ్య, కాకి మాధవ రావులు పాల్గొని పుస్తక రచయితను ఎంతగానో అభినందించి, ఈ పుస్తకం మనందరికీ ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు.



మంగళవారం ఒయులో ఎబివిపి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

ఒయు బంద్ సంపూర్ణం

ఎబివిపి ర్యాలీని అడ్డుకున్న పోలీసులు, పలువురు విద్యార్థుల అరెస్టు

హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 5, ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ ఎమ్మెస్సీ విద్యార్థి మురళి మృతికి నిరసనగా ఎబివిపి రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీల బంద్‌కు పిలుపు నిచ్చిన నేపథ్యంలో మంగళ వారం ఓ.యూలో బంద్ సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. ముందుగానే ఓ.యూలోని కళాశాలలు, అయా కార్యాలయాలు మూసివేశారు. ఓయూలో నిరసన ర్యాలీ నిర్వహించడానికి ప్రయత్నించిని ఎబివిపి విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. మరి కొందరిని ఓ.యూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు కడియం రాజు. పగిడివల్లి శ్రీహరి, వీరమల్ల శ్రీశైలం, మంగ అంజితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహిస్తున్న ర్యాలీని పోలీసులు అడ్డుకోవడమేమిటని ప్రశ్నించారు. సిఎం కెసిఆర్ నియంత పాలన సాగిస్తూ విద్యార్థి ఉద్యమాలను అణచివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ విద్యార్థుల ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోతామని హెచ్చరించారు. నిరుద్యోగంతో మృతి చెందిన మురళి కుటుంబానికి ప్రభుత్వ రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగా భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఏజెన్సీల్లో ప్రత్యేక అంబులెన్స్‌ల ఏర్పాటు

- మెడికల్, పారా మెడికల్ పోస్టుల భర్తీకి చర్యలు

- ఐటిడిఎ కేంద్రాల్లో స్టేట్ హోంల ఏర్పాటు: మంత్రి చందులాల్ వెల్లడి



హైదరాబాద్, డిసెంబర్ 5, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ఏజన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక అంబులెన్స్‌లను ఏర్పాటు చేయనున్నట్లు గిరిజనశాఖ మంత్రి అజ్మీరా చందులాల్ తెలిపారు. గిరిజనులకు అత్యవసర వైద్య సదుపాయాలను అందించేందుకు వీలుగా ఈ అంబులెన్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో వీటిని ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇందుకోసం ఏజన్సీ ప్రాంతాల్లోని మెడికల్, పారా మెడికల్, పోస్టులన్నింటిని త్వరలోనే భర్తీ చేస్తామన్నారు. రాష్ట్ర గిరిజన సలహా మండలి సమావేశం మంగళవారం జరిగింది. రాష్ట్ర గిరిజనాభివృద్ధిశాఖ కార్యాలయంలో మంత్రి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చందులాల్ మాట్లాడుతూ భద్రాచలం, ఉట్నూరు, ఏటూరు నాగారం, మన్ననూరు ఐటిడిఏల్లోని గిరిజన బాలికలకు ప్రత్యేక నర్సింగ్ కళాశాలలను కూడా ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. గిరిజన అనాథలు, నిరాశ్రయ మహిళలను ఆదుకునేందుకు ఐటిడిఏ కేంద్రాల్లో స్టేట్ హో ంలను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. పసి పిల్లల విక్రయాలు, మహిళల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేకంగా నిఘా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంతో అనుసంధానం చేసుకుంటూ 517 కోట్ల రూపాయల వ్యయంతో తండాలు, గూడాలకు రోడ్లను నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. ఏజన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు గొర్రెలు, చేపల పెంపకం యూనిట్లను అందజేయనున్నామన్నారు. అడవుల్లో సుదూర ప్రాంతాల్లో ఉన్న చెంచు అవాసాలకు బీటీ రోడ్ల సౌకర్యాన్ని కరల్పించనున్నామని చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయా లని ఆయా శాఖల కార్యదర్శులను మంత్రి ఆదేశించారు. గిరిజన విద్యా సంస్థలోని ఉపాధ్యాయ పోస్టులను శాశ్వతంగా భర్తీ చేసే లోగా విద్యా వాలంటీర్లను నియమించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజన తండాలు, గూడాలను అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న రోడ్ల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశిం చారు. గిరిజన సలహా మండలి సమావేశాలకు పలు శాఖల అధికారులు గైర్హాజరయినందున సమావేశాన్ని వాయిదా వేయాలని పలువురు సలహా మండలి సభ్యులు కోరారు. సభ్యుల సలహా మేరకు సమావేశాన్ని కుదిస్తున్నామని మంత్రి తెలిపారు. గిరిజన సలహా మండలి సమావేశానికి వివిధ శాఖల అధికారులు దుమ్మా కొట్టడం పట్ల మంత్రి ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు పునరావృత్తం కావద్దన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు రామలక్ష్మణ్, ప్రభుత్వ కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, కమిషనర్ కె.లక్ష్మణ్, పార్ల మెంట్ సభ్యులు సీతారాం నాయక్, శాసనసభ్యులు పాల్గొన్నారు.

పద్మావతి ఆపారు..అయోధ్య విచారణ 2019లో చేపడితే తప్పేంటి?: ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసి



హైదరాబాద్, డిసెంబర్ 5 ప్రభాతవార్త: వివాదస్పద రామజన్మభూమి-బాబ్రీమసీదుపై విచారణను 2019 ఎన్నికల తరువాత చేపట్టాలంటూ సుప్రీంకోర్టులో సున్నీ వక్ఫ్‌బోర్డు తరుపు న్యాయవాది కపిల్ సిబ్బల్ చేసిన వాదనను ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సమర్థించారు. 2014 ఎన్నికల్లో బిజెపి మేనిఫెస్టోలో అయోధ్య ఆలయ నిర్మాణం ఉందని, బిజెపి ట్రాప్‌లో పడవద్దని, ఎన్నికల తర్వాతే విచారణ చేపట్టడం మంచిదని కపిల్‌సిబ్బల్ మంగళవారం నాడు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనానికి విన్నవించారు. ఆయన వాదనను ఒవైసీ సమర్థించారు. ఎన్నికల సాకుతో పద్మావతి..చిత్రాన్నే ఆపేశారని..అలాంటప్పుడు అయోధ్యలాంటి అతిపెద్ద సమస్యపై విచారణ 2019 ఎన్నికల తర్వాత జరిపితే తప్పేంటని ఒవైసీ ప్రశ్నించారు.

కేంద్ర పాలకులకు 2019లో ప్రజలే సరైన తీర్పునిస్తారని ఒవైసీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటోందని, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోవడం, జీఎస్‌టి, పెద్ద నోట్ల రద్దుతో ప్రజలు ఇక్కట్లు పాలవడం వంటివి ఎన్నికల్లో కీలకాంశాలు అవుతాయన్నారు. విచారణను సార్వత్రిక ఎన్నికల అనంతరం జరుపాలని కపిల్ సిబ్బల్ చేసిన వాదనలో ఏమాత్రం తప్పులేదని ఒవైసీ తేల్చిచెప్పారు.

పద్మశ్రీ చింతకింది మల్లేశంకు ప్రభుత్వం సహాయం

రూ.కోటి రూపాయలను అందించిన మంత్రి కెటిఆర్



మంగళవారం పద్మశ్రీ మల్లేశంకు కోటి రూపాయల చెక్కును అందజేస్తున్న మంత్రి కెటిఆర్

హైదరాబాద్, డిసెంబరు 5 ప్రభాతవార్త: చేనేత రంగానికి గణనీయమైన సేవలు అందిస్తున్న పద్మశ్రీ చింతకింది మల్లేశంకు తెలంగాణ ప్రభుత్వం తరుపున రూ.కోటి రూపాయల ఆర్థిక సమాయాన్ని చేనేత, జౌళి శాఖల మంత్రి కె.తారకరామారావు అందించారు. ప్రభుత్వం తరుపున అందించిన కోటి రూపాయల గ్రాంట్‌తో చింతకింది మల్లేశం తన లక్ష్మి అసు మిషన్ల ఉత్పత్తిని పెంచేందుకు, చేనేత రంగానికి అవసరం అయినా ఇతర ఆవిష్కరణలు చేసేందుకు వినియోగించుకోనున్నారు. ప్రస్తుతం ఆలేరులోని తన సొంత ఇంటి నుంచి అసు మెషిన్లను మల్లేషం తయారు చేస్తున్నారు. సుమారు 650 మిషన్లకు డిమాండ్ ఉందని, ఈ ఆర్థిక సహాయం ద్వారా మెషన్లను తయారు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. వీటిని మొదట పోచంపల్లిలో పాత పద్ధతుల్లో చేనేత పనులు నిర్వహిస్తున్న కార్మికులకు సరఫరా చేసేందుకు వీలుకలుగనుంది. దీంతో పాటు తెలంగాణాలోని చేనేత కార్మికులకు ఉపయోగపడే ఈ మెషిన్లకు భవిష్యత్తులో మరింత డిమాండ్ వస్తుందని, ఈ డిమాండ్‌కు అనుగుణంగా తన ఉత్పత్తిని పెంచేందుకు అవసరమైన ఇంజనీరింగ్, ఇతర సౌకర్యాలు కల్పన కోసం ప్రభుత్వం నుంచి చింతకింద మల్లేశం ఆర్థిక సహాయం కోసం గతంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మల్లేశం విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం ప్రభుత్వ టెక్స్‌టైల్ శాఖ తరుపున రూ.కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈమేరకు మంత్రి కెటిఆర్ బేగంపేట క్యాంపు కార్యాలయంలో ఆర్థిక సహకారానికి సంబంధించి పరిపాలన ఉత్తర్వులను మంత్రిమల్లేశంకు అందించారు.

ఒక ఎకరంతోపాటు షెడ్డుతో పాటు, కార్యాలయం, రవాణ వాహనం, మెషినరీ, వర్కింగ్ క్యాపిటల్ వంటి వాటి కోసం కోటి రూపాయలను వినియోగించనున్నట్లు మల్లేశం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమకు సాధ్యమైనంత ఎక్కువగా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని, ఇప్పటికే టెక్స్‌టైల్ శాఖకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయింపులు చేశామన్నారు. రూరల్ ఇన్వేవేషన్ రంగానికి ప్రభుత్వం చేయూతనందిస్తుందని, అందులో భాగంగానే గ్రామీణ స్థాయి నుంచి అద్భుతమైన ఆవిష్కరణ చేసిన చింతకింద మల్లేశం సేవలను ప్రత్యేకంగా గుర్తించి ఈ ఆర్థిక సహాయం అందించామన్నారు.రానున్న రోజుల్లో మరింత సహాయం అందిస్తామన్నారు. తన విజ ఞప్తి మేరకు ఆర్థికస సహాయం అందించిన తెలంగాణ ప్రభుత్వానికి, మంత్రి కెటిఆర్‌కి మల్లేశం ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు.

సభలకు అనుమతులిస్తూనే...అడ్డంకులు సృష్టిస్తున్న సర్కార్

ప్రశ్నిస్తే అణచివేయడం టిఆర్ఎస్ విధానంగా మారింది: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



హైదరాబాద్, డిసెంబర్ 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు జరపాలని అడిగితే కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం సహించడం లేదని సీపీఎం విమర్శించింది. ఒకవైపు సభలు జరుపుకోవడానికి అనుమతలిస్తూనే మరోవైపు లాఠీఛార్జ్ చేయడం, బెదిరించడం, అరెస్టులు చేయడం, సభలకు రాకుండా అడ్డుకుంటూ నిరంకుశ పోకడలకు రాష్ట్ర ప్రభుత్వం బరితెగిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీర భద్రం మండిపడ్డారు. ప్రశ్నించడాన్ని అణచివేయడం టీఆర్ఎస్ తన విధానంగా మార్చుకుందని ఆరోపించారు. ప్రజాస్వామ్య ఉద్యమాలకు పెట్టనికోటగా ఉన్న తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బతకనిస్తుందానే భయాందోళనలకు రెకెత్తిస్తోందన్నారు. నిజాం నిరంకుశాన్ని గుర్తు చేసేట ట్లుగా ముఖ్యమంత్రి వ్యవహారశైలి ఉందన్నారు. తెలంగాణ సమాజానికి ఈ పోకడలు మంచిది కాదన్నారు. ఇప్పటికైనా టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని భక్షించే నిర్భంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో తోటి విద్యార్థి ఆత్మహత్య బాధలో విద్యార్థులుంటే పోలీసులు అర్ధరాత్రి హాస్టల్ రూములను పగులగొట్టి వారిపై లాఠీలను జులుపించారని మండిపడ్డా రు. ఇందుకు నిరసనగా ప్రదర్శన చేస్తున్న విద్యార్థులపై స్పెషల్ ప్రొటెక్షన్ పోలీసులు విచక్షణారహితంగా కొట్టడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. తెలంగాణ ఉద్యమానికి కేంద్రంగా ఉన్న ఉస్మానియా విద్యార్థులపై టీఆర్ఎస్ ప్ర భుత్వం మొదటి నుంచి కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అన్నింటిలోనూ వివక్షను ప్రదర్శిస్తోందన్నారు. మేధావుల పాత్ర లేకుండా తెలంగాణ అభివృద్ధి లేదనే యధార్థాన్ని ఇప్పటికైనా టీఆర్ఎస్ గుర్తించి విద్యార్థు ల పట్ల సానుకూలంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. హైకోర్టు జోక్యంతో కొలువుల కొట్లాట సభకు అనుమతిచ్చిన ప్రభుత్వం సభకు రాకుండా నాయకులను ఎక్కడికక్కడ నిర్భంధించారనితెలిపారు. ఇన్ని ఆటంకాలు కల్పించినా వేల మంది హాజరైన విషయాన్ని సీఎం గమనించి వెంటనే విద్యార్థులు, యువత భవిష్యత్‌కు భరోసా కల్పించేలా ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించాలని కోరారు. ఖమ్మంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సభకు ప్రముఖ మేధావి, ప్రొఫెసర్ కంచె ఐలయ్య హాజరయితే సభలో పాల్గొనకుండా అరెస్టు చేశారని తెలిపారు. ఐలయ్య సామాజిక తరగతులకు మద్దతుగా ప్రజాస్వామ్య బద్దంగా రచనలు చేయడాన్ని ఉద్యమాల్లో భాగస్వామ్యం కావడం టీఆర్ఎస్ ప్రభు త్వానికి కంటగింపుగా మారిందన్నారు. బీసీల అభివృద్ధిపై సీఎం సమీక్షిస్తున్న రోజునే అదే బీసీల సభకు వెళ్ళిన ఐలయ్యను అరెస్టు చేయడాన్ని బట్టి చూస్తే టీఆర్ఎస్ చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థమవుతుందని వివరించారు. ఐలయ్య పట్ల ప్రభుత్వం కక్ష్యపూరిత వైఖరిని మానుకోవాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అత్యధిక భాగం అమలు జరపకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమతుందన్నారు. ప్రత్యేకించి సామాజిక తరగతులు, విద్యా ర్థి, యువత ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు జరిపేందుకు ప్రభుత్వం కృషి చేయాలని లేకుంటే ప్రభుత్వం తిరుగుబాటు తప్పదని తమ్మినేని హెచ్చరించారు.

ఒయులో 28వ రోజుకు చేరిన కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె

సంఘీభావంగా దీక్షలో కూర్చున్న బిజెపి ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్



మంగళవారం ఒయు కాంట్రాక్టు ఉద్యోగుల ధర్నాలో కూర్చున్న బిజెపి ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్.ప్రభాకర్

హైదరాబాద్ (తార్నాక) డిసెంబరు 5, ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీలో బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగుల నిరవధిక సమ్మె 28వ రోజులలో భాగంగా 16వ రోజుకు రిలే నిరాహారదీక్ష చేరుకుంది. ఉద్యోగులు విధులను బహిష్కరించి పరిపాలనా భవన్ ముందు 24 గంటల మహాధర్నాలో మంగళ వారం బిజేపి ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనూ కాంట్రాక్టు అధ్యాపకుల భ్రుతుకులు మారకపోవడం భాదకరమన్నారు. ప్రభుత్వం, యూని వర్సిటీలు విశ్వ విద్యాలయాలలో పనిచేస్తున్నది అత్యధికంగా పేదమధ్య తరగతి వర్గాల ప్రజలే పనిచేస్తున్నారని వారిపట్ల కనీసం మానవీయకోణంలోనైనా ఆలోచించక పొవడం భాదాకరమన్నారు. చాలి చాలని జీతాలతో కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలు దుర్భరమైన బ్రతుకులు వెల్ల దీస్తున్నారని, ఒకపూట తింటూ మరోపూట పస్తులు ఉంటున్నారని ఆవేధవ్యక్తం చశారు. తక్షణమే ముఖ్య మంత్రి చంద్రశేకర్‌రావు స్పందించి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. 24 గంటల మహాదర్నాకాదు అవసరమయితే 74 గంటల పాటు ఒయూ కాంట్రాక్టు ఉద్యో గులకు పక్షాణ పొరాడుతానని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో కాంట్రాక్టు ఉద్యోగులు శ్రమదోపిడికి గురవుతున్నారని తెలిపారు. సుప్రింకోర్టు తెలిపిన విధంగా సమాన పనికి - సమాన వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు. ఇప్ప టికైనా కాంట్రాక్టు ఉద్యోగులపై ప్రభుత్వం యూనివర్సిటీ దృష్టి సారించాలని తమ సమ స్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమాన్ని ఆపేదిలేదని ఉద్యోగులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఒయూ బోధనేతర ఉద్యోగ సంఘాల అధ్యక్షులు సూర్యచందర్, నాయకులు శ్రీకాంత్, ముత్యాలయ్య, రాజేష్, డా.శ్యామ్, డా. వీరేశం, రాజు, జగదీష్, అజయ్, అరవింద్,కళ్యాణ్, మహేం దర్, బ్రహ్మం, నరేందర్, శేకర్, వెంకటేశ్, రాము, గురు, బాలకృష్ణ మహిళా ఉద్యోగులు రాగిని, సుల్తాని, కల్యాణి, ముస్తాక్, సుచరిత, రాజ్యలక్ష్మి, అనిల్‌తో పాటు ఒయూ క్యాంపస్ కాళాశాలల ఉద్యోగులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంగా మన పంచాయతీరాజ్ చట్టం

పకడ్బందీగా చట్టానికి రూపకల్పన చేయాలి: మంత్రి జూపల్లి



మంగవారం హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి జూపల్లి

హైదరాబాద్, డిసెంబరు 5 ప్రభాతవార్త: దేశానికే ఆదర్శంగా తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం ఉండాలని, ఆ దిశగా పకడ్బందీగా చట్టానికి రూపకల్పన జరగాలని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత కొద్ది రోజులుగా కొత్త పంచాయితీరాజ్ చట్ట రూపకల్పనపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కసరత్తు చేస్తుండగా, తుది దశకు చేరిన చట్టంపై మంగళవారం మంత్రి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఇప్పటి వరకు చట్టంలో పొందపరిచేందుకు సిద్ధం చేసిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్ భంగా పలు సూచనలుచేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణాలో స్థానిక సంస్థలను బలోపేతం చేసేలా చట్టం ఉండాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలు, మండలాలు ఏర్పడ్డాయని, త్వరలోనే తేనున్న పంచాయితీరాజ్ చట్టంతో తెలంగాణాలో స్థానిక సంస్థల పాలన కొత్త పుంతలు తొక్కాలన్నారు. ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న పంచాయితీరాజ్ చట్టాలను అధ్యయనం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తెలంగాణాలో ప్రభుత్వం రూపొందించబోయే చట్టం స్థానిక పాలనలో ఒకమైలురాయిగా నిలువాలని, దీని ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందాలన్నారు. ఈ సమవేశంలో వికాస్‌రాజ్, కమిషనర్ నీతు ప్రసాద్‌లు పాల్గొన్నారు.

కొలువుల కొట్లాట అట్టర్ ప్లాప్!

కోదండరామ్ ముఠాను నిరుద్యోగులు నమ్మడం లేదు!!

సభ ఆద్యంతం కెసిఆర్‌ను తిట్టడమే: విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 5 ప్రభాతవార్త: అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రానికొస్తున్న ఖ్యాతిని, సిఎం కేసిఆర్ నాయకత్వానికి లభిస్తున్న ప్రజామద్దతును చూసి తట్టుకోలేక అక్కసు పెంచుకున్న విపక్షాలు కోదండరామ్‌ను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం, కేసిఆర్, ఆయన కుటుంబంపై విషం కక్కడానికి కొలువుల కొట్లాట పేరుతో సరికొత్త డ్రామా ఆడారని శాసన మండలిలో ప్రభుత్వవిప్ డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. టిఆర్ఎస్ఎల్పీలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఎంపీ బాల్క సుమన్‌తో కలిసి మాట్లాడుతూ కోదండ రామ్‌ను, ఆయన ముఠాను నిరుద్యోగులు నమ్మటం లేదన్నారు. కేవలం కొన్నిపార్టీలు, సంఘాలకు చెందిన రాజకీయ నిరుద్యోగులు మాత్రమే పాల్గొని అసలు నిరుద్యోగుల గురించి ప్రస్తావించకుండా కేవలం కేసిఆర్ కుటుంబంపైనే అసభ్యంగా మాట్లా డటాన్ని ప్రజలు గమనించారన్నారు. కేసిఆర్, హరీష్‌రావు, కేటిఆర్, కవితలు కాంగ్రెస్‌లో మాది రిగా నామినేట్ అయిన నాయకులు కాదన్నారు. ఉద్యమంలో అందరిలాగానే పోరాడి, కేసులు ఎదుర్కొని జైళ్లకు వెళ్లివచిచ పలు ఎన్నికల్లో గెలిచి ప్రజాదరణ చూరగొన్న నేతలని ఆయన పేర్కొ న్నార

బిడియపడకుండా బయటపడండి

'ఒక ఫ్రెండ్‌గా చెబుతున్నా..పంటిబిగువున భరించింది చాలు..ఇకనైనా బయటపడండి..మగాళ్లలోని మురికితనాన్ని ఎండగట్టండి..మీకెదురైన వేధింపుల్ని ప్రపంచం ముందు పెట్టండి' అని నటి అలేసా మిలానో ట్వీట్ చేసిన తర్వాత 'మీ.టూ' (నాకు కూడా) కాన్వాసింగ్ బాగా ఊపందుకుంది. లైంగిక వేధింపుల అభియోగాలు ఎదుర్కొంటున్న హాలీవుడ్ ప్రొడ్యూసర్ హార్వే వేన్‌స్టీన్‌కు వ్యతిరేకంగా ఓపెన్‌కాల్ ఉద్యమం అక్టోబర్ 15న మొదలైంది. ఎప్పుడైనా, ఎక్కడైనా ఆకతాయిల నుంచి ఎదురైన లైంగిక వేధింపులను సవివరంగా రాసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయవచ్చు అన్నదే ఈ ఓపెన్ కాల్ ఉద్దేశం. హాలీవుడ్‌లో హార్వే వేన్‌స్టీన్ అనే ప్రొడ్యూసర్ గురించి న్యూయార్క్ టైమ్స్ పత్రిక చేపట్టిన సీక్రెట్ కథనం పెనుసంచలనాలకే తావిచ్చింది. ఎంతోకొంత స్టార్ హీరోయిన్లు సైతం ఇతని చేతిలో లైంగికంగా వేధించబడ్డారు అంటూ స్టేట్‌మెంట్లు ఇవ్వడం పెద్ద రచ్చకే దారితీసింది. ఒకరా ఇద్దరా పదుల సంఖ్యలో హార్వే బాధిత హీరోయిన్లంతా



మగువ మనసు

దాదాపుగా టాప్‌స్టార్ స్థాయిలో ఉన్నవారు. ఏంజెలానా జోలే, కేట్ విన్స్‌లెట్ వంటి హాలీవుడ్ అగ్రతారలే కాదు ఆఖరికి మన భారతీయ స్టార్ ఐశ్వర్యారాయ్‌ని కూడా పొందాలని ప్రయత్నించాడట సెక్స్ పర్యర్ట్. అయితే ఈ సందర్భంగా బాధింపబడిన చాలామంది సినీ సెలబ్రిటీలు టీవీ నటీమణులు 'మీ టూ' అంటూ ట్విట్టర్లో తమ అనుభవాన్ని పంచుకున్నారు. 'నేను కూడా ఎదుర్కొన్నాను' అంటూ కృతి కర్భందా, దీని గురించి విన్నాను అంటూ రాధికా ఆప్టే ఓపెన అయ్యారు. ఈ విషయంపై అమెరికాలోని ఓ ప్రొగ్రామ్‌లో మాట్లాడాల్సిందిగా హాలీవుడ్ హీరోయిన్‌గా ఎదుగుతున్న ప్రియాంకచోప్రాను అడిగితే, 'ఇలా వేధించే పర్వం ఇండియాలో కూడా ఉంది. మీరు సినిమా ఇండస్ట్రీలోనే ఉందని అనుకోవద్దు. ఏ రంగంలో లేదో చెప్పండి? అన్ని రంగాల్లోనూ కొందరు పురుషులు మహిళలను ఇలా వేధిస్తున్నారు. అయితే వారు కేవలం సెక్స్ కోసం అలా చేయట్లేదు. పవర్ కోసం చేస్తున్నారు. ఒక అమ్మాయిని బానిస చేసుకుంటే అందులో తృప్తిచెందే మగ అహంకారం కోసం అలా చేస్తున్నారు. దీన్ని అరికట్టాలి' అంటూ ప్రియాంక కామెంట్ చేసింది. గ్లామర్ ఫీల్డ్‌లో ఇటువంటి ఉదంతాలు కొత్తేమీ కాదు. వెలుగులోకి వచ్చినప్పుడు హృదయం ద్రవించేలా చేసే ఇటువంటి సంఘటనలు ఎందుకు జరుగుతూనే ఉన్నాయి? ఎందుకు ఆగడం లేదు? సంఘటనలు, బాధతులు నాణేనికి ఒవైపు మాత్రమే. నాణేనికి ఇంకోవైపు కూడా ఉంది. ఓ ఉద్యోగంలో కొత్తగా చేరేటప్పుడు శిక్షణాకాలం ఉంటుంది. మన బాధ్యతలను ఉద్యోగంలో సక్రమంగా నిర్వర్తించడానికి ఆ కాలం చాలా బాగా ఉపకరిస్తుంది. అదేరకంగా సినిమా రంగం కూడా ఓ వృత్తి కదా! స్క్రీన్ మీద ముద్దులు, కౌగిలింతలు, అసభ్యకరమైన సన్నివేశాలు కొనైన్నా లేకుండా వచ్చే సినిమాలే అరుదు. అటువంటప్పుడు ఆ భావాలు స్క్రీన్ మీద ప్రదర్శించేముందు ఫలానా హీరోయిన్ ఎంతవరకు ఆ పాత్రకు నప్పుతుందో అని పరీక్షించడానికి ఓ ప్రొడ్యూసరో, డైరెక్టరో ఎవరో ఒకరు చేయి వేస్తామోననో అలా చేసామనో సమాధానం ఇస్తే.. దాన్ని ఎంతవరకు తప్పు పట్టగలం? నిజాయితీగా..నిజంగా నిజం వ్యక్తీకరించాలంటే 'బాడీ పొలిటిక్స్'తో నడుస్తున్న వ్యక్తి అని తెలిసినప్పటికీ ఆ రంగంలోకి ప్రవేశించేవారు తర్వాత దానిలో తప్పులు ఎంచడానికి ఎంతవరకూ అర్హులు అవుతారు? సంఘటన జరిగినప్పుడు బయటపెట్టేవారు తక్కువ. పరిస్థితులతో సర్దుకుని ఎలాగో సెటిల్ అయిపోదాం అనే భావంతో సాగిపోయేవారే ఎక్కువ. మనకు నచ్చనవి, మన ఆత్మగౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని నాశనం చేసే అంశాలు ఉంటాయని పూర్తిగా తెలుసుకుని వెళ్లేవారంతా అంతా అయిపోయాక కొన్ని సంవత్సరాల వ్యవధి తర్వాత గొంతెత్తితే ప్రయోజనం ఏముంది? ఆరోజు సమస్యగా అనిపించనిది ఈ రోజు ఆ రోజు జరిగిపోయిన, సంఘటన ఎందుకు సమస్యగా పరిణమించింది?' ఈ ప్రపంచంలో ఒకే అంశం అందరికీ సమస్యగా పరిణమించకపోవచ్చు. ఎందుకంటే అది వ్యక్తిగత ప్రాధాన్యతలు, అభిరుచులకు సంబంధించిన అంశం కానుక. 'అడుసు తొక్కనేల కాలు కడగనేల' అన్నది సామెత కావచ్చు. కానీ ఈ పరిస్థితికి ఇది సరిగ్గా నప్పుతుంది. 'ఇది సహజం, 'ఎదగడానికి' ఒక మెట్టు అని అనుకుంటూ ఏదైనా అవకాశం జరిగినప్పుడు మన బాధను బయటపెడదాం అనే మనస్తత్వం ఉన్నంతకాలం ఇలాంటి ఉదంతాలకు ముగింపు అనేది ఉండదు. ఇలాంటి విషయాల్లో 'స్త్రీ సమానత్వం, స్త్రీ సాధికారత' అనే అంశాలు ఎంతమేరకు వర్తిస్తాయి? ఏ కోణంలో వర్తిస్తాయి? సినిమా రంగంలో స్త్రీ ప్రాముఖ్యత ఏమిటి? స్త్రీ నిజమైన భూమిక ఏమిటి? ఆమె పాత్ర నిజంగా నాయిక ధీరత్వానికి తగినట్టు ఉంటుందా? ఏ కోణంలోనైనా కించపరచబడుతుందా? ఈ ప్రశ్నలన్నింటికి స్పష్టమైన సమాధానాలు తెలియకుండా సమాధానాలు రాబట్టకుండా..ఏ సమానత్వం గురించి ప్రశ్నిస్తాం? లైంగిక వేధింపులు ఎందుకు ఎదురవుతాయి? ఓ వ్యక్తిలో సమానపాత్ర పోషించలేకపోవడం వల్లా? అవసరానికి కచ్చితంగా చేసి తీరతారు అనే పైశాచిక ధోరణి ఆ సినీపెద్దల్లో ఎందుకు అలవడుతుంది? వెనుక దాగి ఉన్న ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు స్పష్టం కాకుండా ఉవ్వెత్తున విరుచుకుపడటం పరిష్కారాన్ని చూపదు. 'స్త్రీ పాత్రను మసాలా మార్కెట్‌కి దిగజార్చిన వ్యవస్థను రూపుమాపకుండా ఇలా తాత్కాలిక ఉపశమన చర్యలు ఎన్ని చేపట్టినా ఒరిగేదేముంది? అడగాల్సింది లైంగిక వేధింపుల గురించి మాత్రమే కాదు. స్త్రీ పాత్రను దీనంగా చిత్రీకరిస్తున్న దారుణ పరిస్థితులను కూడా. ప్రతి వృత్తిలో కొన్ని నిబంధనలు, పరిస్థితులు ఉంటాయి. వాటికి ప్రామాణికాలు ఉంటాయి. అవకాశాల కోసం కొంత అతిక్రమించి, అవి అందనపుడు ఉద్యమించడం చివరికి ద్వంద్వ ప్రవృత్తిలోనే మిగిలిపోతుంది. ఇష్టం, మనసు ప్రాధాన్యతలు, విలువలు, వ్యక్తిగత అంశాలే అయినా అవి వ్యవస్థలో మార్పును తీసుకువచ్చేవిగా పరిణమించినప్పుడు సమగ్రచిత్రంగా అంశాన్ని చూసిన తర్వాతే అభిప్రాయభేదాలకు రావడం మంచిది. 'మొక్కై వంగనిది..' అన్న రీతిలో సమస్య మొదలైనప్పుడు స్పందించకపోతే ముదిరాక పరిష్కరించేలోపు ఇంకోవైపు సమస్య పునరావృతం అవుతుంది. 'మాకు కూడా నాయకుడిలా ధీరధాత్తను ప్రదర్శించే పాత్రలు కావాలి' అని అడగడం నిజమైన సమానత్వం అవుతుంది కానీ అశ్లీలతను స్క్రీన్ మీద ప్రదర్శిస్తూ, దానిలో మునిగిపోతూ..దానిపై ఉద్యమించిన దానికి నిజమైన బలం ఉండదు.రియల్ లైఫ్, రీల్‌లైఫ్ ఒకటి కాకపోవచ్చు. కానీ ఆ పాత్రల ప్రభావం పాత్రధారులపై ఉన్నా లేకపోయినా ప్రేక్షకుల మనసుపై కచ్చితంగా ప్రభావం చూపుతుంది అనేది మాత్రం నిజం. పాత్రల ఔచిత్యంలో జాగ్రత్తలు లోపించడం కూడా ఈ వింత ధోరణులకు ఓ కారణం అయి ఉండవచ్చు. ఓ సమస్య ఉద్భవించింది అంటే కచ్చితంగా దాని మూలాలు సమస్య పుట్టిన వ్యవస్థ భావజాలాలలో



ఎక్కడో ఓ మూల ఉంటాయి. ఆ భావజాల సారూప్యాన్ని నిర్మాణాత్మకంగా మార్చుకోగలిగితేనే నిజమైన పరిష్కారం దొరుకుతుంది. రంగస్థలం నుండి సిల్వర్ స్క్రీన్‌కి పరిణామం చెందిన క్రమంలో వచ్చిన మార్పులు ఆహ్వానించదగినవి. కానీ ఆ క్రమంలో 'పాత్రచిత్రణ'లో చోటు చేసుకున్న మార్పులు అనుహ్యంగా సినీజగత్తు రూపురేఖలు మార్చేస్తాయి. ఆ రూపురేఖల మార్పు రంగుల లోకాన్నే మార్చేసింది. ఇన్నాళ్లుగా మౌనంగా ఉన్న గొంతులు ఇప్పుడు వాస్తవాల్ని పకలడం ప్రశంసనీయమే. కానీ ఈ చర్యలు ఎటువంటి నిజమైన, ప్రభావితమైన మార్పులు తీసుకువచ్చాయి? లేకపోతే ఈ అంశం ఎన్ని రోజులకు పాతపడిపోతుంది? 'ఆచరణాత్మక మార్పుతో సాగే స్వరాలు మరిన్ని వెలుగులోకి రావాలని ఆశిద్దాం!

- శృంగవరపు రచన

మెంతి కుడుములు

కావలసినవి: బియ్యం పిండి-మూడు కప్పులు, మెంతికూర-అరకప్పు
ఉల్లిపాయ-1, పచ్చిమిర్చిముద్ద-ఒక టేబుల్‌స్పూన్
వేయించిన నువ్వులపొడి-మూడు టేబుల్‌స్పూన్
అల్లం, వెల్లుల్లిముద్ద-ఒక టేబుల్‌స్పూన్
జీలకర్ర, ఆవాలు-పావు స్పూన్, మినపప్పు-ఒక టేబుల్‌స్పూన్ వడ
కరివేపాకు-రెండు రెబ్బలు, కొత్తిమీర-కొద్దిగా
ఉప్పు-తగినంత, నూనె-మూడు టేబుల్‌స్పూన్లు

తయారుచేసే విధానం : బియ్యం పిండిలో జీలకర్ర, తగినంత ఉప్పు వేసి కలిపి వేడినీళ్లలో రొట్టెలపిండిలా తడిపి ఉంచాలి. పదినిముషాల తర్వాత మెత్తగా అయ్యేలా పిసికి మురుకులు చేసే గొట్టంతో నూనె రాసిన ఇడ్లీప్లేట్లో వత్తుకోవాలి. ఇలా చిన్నసైజులో వత్తుకుని ఆవిరిమీద ఉడికించాలి. చల్లారిన తరువాత ముక్కలు చేసుకోవాలి. కడాయిలో నూనె వేడిచేసి ఆవాలు, జీలకర్ర వేసి చిటపటలాడాక మినపప్పు వేయాలి. తర్వాత సన్నగా తరిగిన ఉల్లిపాయ, మెంతికూర, కరివేపాకు, పచ్చి మిర్చి, అల్లంవెల్లుల్లి ముద్ద వేసి దోరగా వేపాలి. తర్వాత బియ్యం కుడుములు వేసి ఉప్పు సరిచూసుకోవాలి. మొత్తం కలిపి రెండు నిముషాలు వేగిన తర్వాత వేయించిన పొడిచేసిన నువ్వులు, కొత్తిమీర కలిపి దింపేయాలి. ఈ కుడుములు ప్రయాణాలప్పుడు చేసుకుంటే రుచిగా బావుంటాయి. ❐



వార్తాఫలం

మేషం: అనుకోని ఆపదలకు అవకాశం. బంధువుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ వుండడం మంచిది. శుభకార్యానుకూలం. వ్యవహార విజయం. కొనుగోలుకు అధికంగా ఖర్చు చేస్తారు.

వృషభం: ఉద్యోగులకు ధనలాభాలుంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. బంధు సందర్శనాలు చేస్తారు. లాభాలను పొందుతారు. భవిష్య ప్రణాళికల గురించి చర్చించి, అధికంగా లాభం వచ్చే స్వల్పకాలిక వ్యాపారాలలో ధనాన్ని మదుపుచేస్తారు.

మిథునం: అధికార ప్రాపి. సంతానాది సుఖాలను అనుభవిస్తారు. మానసిక బాధలకు అవకాశం. వృత్తివ్యాపారాల్లో లాభాలను పొందుతారు. ముఖ్యమైన సమస్యలు పరిష్కార మవుతాయి.

కర్కాటకం: ఉద్యోగాభివృద్ధి, సౌఖ్యం, ప్రయత్నకార్య సిద్ధి, భార్యాపుత్ర హితోధాలకు అవకాశం. వృత్తియందు ధనలాభాలను పొందుతారు. ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

సింహం: శుభకార్య ప్రాప్తి, వాహనప్రాప్తి, ధనయోగం. ప్రమోషన్స్ పొందే అవకాశం. ఉన్నత పదవులను పొందుతారు. గృహ నుబంధిత ఖర్చులు అధికమవుతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యతఇవ్వండి.

కన్య: శుభకార్య ప్రాప్తి ధనప్రాప్తి, వాహనయోగం. ఉద్యోగులకు ప్రమోషన్స్ పొందే అవకాశం. వ్యాపారంలో రొటేషన్ లాభాలు బాగుంటాయి. విలువైన వస్తువుల భద్రత పట్ల అప్రమత్తత వహించండి.

తుల: ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం. వ్యసనాలచే దుర్వ్యం, దూర ప్రయాణాలు చేస్తారు. మిత్ర ద్రోహంచే నష్టాలకు అవకాశం. అనుకూల ఫలితాలను సాధిస్తారు.

వృశ్చికం: ధార్మిక పనులు నెరవేరుస్తారు. విందు, వినోదాల్లో పాల్గొంటారు. గుమస్తాలతో వైరానికి అవకాశం. ఆరోగ్య సూత్రాలు క్రమబద్ధతిలో అమలు పరచాలని నిర్ణయించుకుంటారు.

ధనుస్సు: సంఘంలో గౌరవ మర్యాదలు అందుకొందురు వ్యవహార సమాగమం. ప్రమోషన్స్ పొందగలరు. బంధువులు శ్రేయోభిలాషులతో ఇష్టాగోష్టి సాగిస్తారు. అనుకూలమైన వాతావరణంలో ఆనందంగా కాలం గడుపుతారు.

మకరం: బంధుమిత్ర కలహాలకు అవకాశం. వృత్తిఉద్యోగాలు సామాన్యం లాభాలు పొందుతారు. సామాన్య లాభాలను కలు గును. సంతాన విద్యా విషయ వ్యవహారాల పట్ల ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారు.

కుంభం: వృత్తియందు వ్యతిరేకత, శత్రుమూలముగా నష్టములు ప్రమోషన్స్‌కు అవకాశం. దబ్బుకోసం అన్వేషణ చేస్తారు. భద్రతకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవడం వెప్పదగిన సూచన. మంచి పేరు సాధిస్తారు.

మీనం: సమస్యలు, అధికారుల ఒత్తిడి, దేశసంచారం ఉద్యోగవృత్తి బాధలు, చర్చలు చేస్తారు. గౌరవ భంగం. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, *విజయపురి కాలనీ, హైదరాబాద్*



పాదాలపై నిర్లక్ష్యం వద్దు

అందమంటే కేవలం ముఖసౌందర్యమే కాదు. చేతులు, పాదాలు కూడా అందంగా ఉండాలి. కాని చాలామంది మహిళలు వాటి అందానికి అంత ప్రాధాన్యత ఇవ్వరు. వారి నిర్లక్ష్యం వల్ల తరువాత చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. అలా కాకుండా కొద్దిపాటి జాగ్రత్తతో పాదాల అందానికి అందం, ఆరోగ్యానికి ఆరోగ్యం ఎలాగో తెలుసుకుందాం. వీటి సంరక్షణ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటంటే...

◆ భోజనం చేసే ముందు, తరువాత, బయట తిరిగి వచ్చిన తరువాత, పడుకోబోయే ముందు పాదాలను చల్లని నీటితో శుభ్రంగా కడగాలి.

◆ ఇంటికి వెళ్లిన వెంటనే పాదరక్షలు తీసివేయాలి.

◆ మరీ ఎక్కువగా కదగడం వలన పాదాలలోని సహజనూనెలు పోతాయి.

◆ ఈతవల్ల, పాదాలకు కాళ్లకు మంచి వ్యాయామం కాలికండరాలు పటిష్టమవుతాయి.

◆ పాదాలు మరీ చల్లగా ఉంటే రక్తప్రసరణ నెమ్మదిగా జరుగుతుంది. అందువలన పాదాలు ఎప్పుడే వెచ్చగా ఉంచడం మంచిది.

◆ అతివేడి, అతిచల్లని, అతికఠిన ప్రదేశాలపై నడవవద్దు.

◆ పొగతాగితే, పాదాలకు రక్తప్రసరణ సరిగా జరగదు.

◆ శరీర బరువు తగ్గించుకుంటే పాదాల శ్రమ తగ్గుతుంది.

◆ పిక్కలను, కాళ్లను చాచడం ద్వారా పాదాల శ్రమ తగ్గుతుంది. కాలి కండరాలు విశ్రాంతిగా ఉంటాయి.

◆ బాగా ఎక్కువగా నడవడం వల్ల పాదాలు అలిసిపోతే కొద్దిగా నూనె, సబ్బుపొడి గోరువెచ్చని నీటిలో వేసి, దానిలో పాదాలను కొద్దిసేపు ఉంచాలి.

◆ రెండు చెంచాల ఆలివ్‌నూనెకి, కొంచెం ఉప్పు కలిసి స్నానానికి ముందు పాదమర్దన చేస్తే మంచిది.

◆ ఎక్కువదూరం నడిచినప్పుడు మధ్యలో కాళ్లు చాచడం, ముడవడం, విదిలించడం, చెప్పులు లేదా షూస్ తీసి పాదాలకు గాలి తగిలేలా చెయ్యడం మంచిది.

◆ బరువులను మోసేటప్పుడు, ఎత్తు పల్లాలలో నడుస్తున్నప్పుడు, ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు మధ్యమధ్యలో ఆగి పాదాలకు విశ్రాంతినివ్వాలి.

◆ కాళ్లు ముడుచుకుని లేక పీఠం వేసుకుని ఎక్కువసేపు కూర్చోకూడదు. అందువలన కాళ్లకు, పాదాలకు రక్తప్రసరణ సరిగా జరగదు. నొప్పి కలిగిస్తాయి.

◆ మడమ లేదా పాదం ముందుభాగంపై మొత్తం శరీర బరువు ఆనకుండా బేలన్స్‌డ్‌గా నడవాలి. నేలపై కూర్చొన్నప్పుడు చెప్పులపై కూర్చోవడం మానుకోవాలి. సాధ్యమైనంతవరకు లిప్ట్ వాడవద్దు. మెట్లు ఎక్కుతూ వెళ్లడం మంచిది. ఇందువలన కాళ్లకు రక్తప్రసరణ సరిగా జరుగుతుంది.

◆ గోరువెచ్చని నీటిలో ఎప్సమ్ సాల్ట్ వేసి దానిలో పాదాలు మునిగేలా ఉంచితే కీళ్లనొప్పులు తగ్గుతాయి.

◆ వెల్లుల్లి నూరి ఆనెల మీద ఉంచితే నొప్పి తగ్గుతుంది.

◆ రాత్రి పడుకోబోయే ముందు మూడు చెంచాల నిమ్మరసం, రెండు చెంచాల గ్లిజరిన్ కలిపి మర్దన చేస్తే పాదాలు మృదువుగా, అందంగా ఉంటాయి.

◆ కాలి పగుళ్లు ఎక్కువగా ఉన్నప్పుడు స్క్రాపర్ ఉపయోగించాలి.

◆ పాదాలు శుభ్రం చేసి మసాజ్ క్రీమ్‌తో రుద్దితే రక్తప్రసరణ బాగా జరిగి పాదాలు హాయిగా ఉంటాయి.

◆ వేపాకు ముద్ద అరికాళ్లకి రాస్తే బాగా నిద్రపడుతుంది.

◆ పాదాలను పదినిముషాలు పాలతో మర్దన చేసి, నిమ్మచెక్కతో తోమి, శుభ్రం చేస్తే నాజూకుగా ఉండే మీ పాదాలు మీకు ఆశ్చర్యం కలిగిస్తాయి.

◆ పాదాలు పగిలితే స్పూన్ మామిడిబంకను నీళ్లతో అరగతీసి రాస్తే పగుళ్లు తగ్గి నాజూకుగా ఉంటాయి.

◆ మూడు గరిటెల తేనెలో స్పూన్ నువ్వుల నూనె కలిపి కొద్దిగా వేడిచేసి, పాదాలకు రాస్తూ పొడిగా ఉండడం, పగుళ్లు తగ్గుతాయి.

◆ ఆముదంలో కొద్దిగా పసుపు కలిపి, ఉదయం, సాయంత్రం పాదాలకు మర్దన చేస్తే పగుళ్లు తగ్గుతాయి.

◆ మూడు గరిటెల తేనెటీగల మైనానికి, 3స్పూన్ల నువ్వులనూనెతో కలపాలి. ఈ మిశ్రమాన్ని పగుళ్లపై రాయాలి.

◆ తరువాత ఆవునెయ్యి విడిచి విడిచి రాయడం వల్ల పొడిగా ఉండే పాదాలు, పగుళ్లు నయమవుతాయి.

◆ శరీరభాగాలకు, అవయవాలకు సంబం ధించిన అరవై అయిదు కేంద్రాలు పాదాల్లో ఉన్నాయి. పాదమర్దన చేయడం వల్ల ఆయా భాగాలన్నీ ఉత్తేజితమవుతాయి. శరీరమంతా ఆరోగ్యంగా ఉంటుంది. పాదాల్లోని ఒక్కో భాగంపై ఒత్తిడి కలిగిస్తే ఆ భాగం ఆరోగ్య వంతమవుతుంది. దీనిని ఆక్యుప్రెజర్ అంటారు. దీనికోసం ప్రత్యేకమయిన జోళ్లు వాడటం మంచిది.

◆ పాదరక్షలు లేకుండా నడవడం చాలా మంచిది. గ్రామాల్లో ఉండే మన పూర్వీకులు చెప్పులు లేకుండా నడిచేవారు. పాద సంబంధమైన వ్యాధులు వారికి వచ్చేవి కావు.

◆ సహజసిద్ధమైన నడకల వల్ల గాలి, నేల మొక్కలు వంటివి తగిలి పాదాల్లోని నరాలు ఉత్తేజితమవుతాయి

◆ చిన్నపిల్లల కాళ్లు ఎదగాలంటే చెప్పులు వాడకపోవడం మంచిది.

◆ మెత్తటి సోల్స్ వల్ల ఎత్తుపల్లాలలోను, ఎగుడు,దిగుళ్లలోను నడిచినా అపాయముండదు.

◆ ఉత్తపాదాలతో నడిస్తే బ్యాక్టీరియా, ఎజ్లెట్స్ ఫుట్ రాదు.

ధోబీస్ ఇచ్: శుభ్రమైన గుడ్డను, త్రిఫలచూర్ణం లేక నీటిలో ముంచి పాదాల్ని శుభ్రం చెయ్యాలి. ఆరనివ్వాలి. దూదితో తుడిస్తే త్వరగా ఆరుతుంది. వెంటనే తేనె, నెయ్యి రాయాలి. వెంటనే నయమవుతుంది.

చెమట కార్చే పాదాలు

ఎక్కువ చెమట పడుతున్నప్పుడు పాదాలను పొడిగుడ్డతో తుడిచి ఆరబెట్టాలి. కారన్ స్టార్చ్ పైన రాయాలి.

దుర్వాసన వెలువరించే పాదాలు

ఒక వెడల్పైన పాత్రలో రెండు చెంచాల షాంపూ వెయ్యాలి. దానిలో గోరువెచ్చని నీరుపోసి, శుభ్రమైన చేతులతో దానిని కలపాలి. ఆ పాత్రలో పాదాల్ని ఐదునిముషాలుంచాలి. పుదీనా ఆకులు వేస్తే సువాసనిస్తాయి. ❐

నిరంతరం గీతాపఠనం చేయాలి

ఆధ్యాత్మికం

దైవసాక్షాత్కారమును కాంక్షించువారు మంచి మార్గము నవలంబించాలి. గీతాపఠనం నిరంతరం చేయాలి. గీతాచార్యులు తెలిపిన దురాచారములను త్యజించాలి. కలి మానవులు తమ నిత్య జీవనయానంలో 'గీత' యను నావనుపయోగించి సంసారతర్పణం చేయాలి. దేహం ధరించిన ప్రతి జీవికి ఇంద్రియాల ప్రభావం ఉంటుంది. మనస్సును నిగ్రహించుకోలేనపుడు ప్రతి చిన్న విషయానికీ క్రోధం అనగా కోపం సంభవిస్తుంది. తద్వారా దుష్ఫలితాలు వస్తాయి. వాటి నివారణకు గీతాచార్యులు పరిష్కారాన్ని గీతలో కొన్ని శ్లోకాలలో పేర్కొన్నారు.

శ్లో॥ క్రోదాద్భవతి సమ్మోహాంః
సమ్మోహాత్ స్మృతి విభ్రమః
స్మృతిభ్రంశాత్-బుద్ధినాశో
బుద్ధినాశాత్ ప్రణశ్యతి॥ అంటూ క్రోధం వలన రకరకాల దుష్ఫలితాలు కల్గుతాయని పేర్కొంటూ కోపం రాకుండా జాగరూకులై యుండాలన్నారు. కోరికలను అదుపులో ఉంచుకోవాలన్నారు. గీతా అనుష్ఠానపరులై ఇంద్రియాలను తమ అధీనంలో ఉంచుకొన్నచో జ్ఞానం స్థిరంగా ఉంటుందని అది స్థితప్రజ్ఞుల లక్షణమనీ తెలిపారు. భోగసముదాయంపై ఆసక్తి కల్గినపుడు, ఈ భోగములు సంసార మహారోగాలు కావున శాంతి కోరువారు భోగాలను త్యజించాలి. **'భోగా దుఃఖయో నయేవతే'** అనగా భోగములు దుఃఖ హేతువులు. **'భోగాభవమహారోగాః'** అని వశిష్ఠుల వారు పలికిరి. కాన భోగాలను వదలి గీతానాశ్రయించాలన్నారు. మరణ భయం కలిగినపుడు గీతావాక్యాలను చదువుకుని స్మరిస్తూ ఉండాలి. మరణం అనగా దేహవియోగం. ఈ భయం చాలా గొప్పది. అందరికీ కంపనం కల్గిస్తుంది. **'దేహినిత్యమవధ్యోయం'** అన్నాడు కృష్ణపరమాత్మ. కామాది వికారములు ప్రకోపించినపుడు, దృశ్యవిషయములను భావన చేయుట మొదలు పెట్టగనే వాని పట్ల కోరిక జనిస్తుంది. అది జీవుని వినాశనమునకు దారితీయును.

గీతలో పదహారవ అధ్యాయంలో 21వశ్లోకంలో పరమాత్మ
శ్లో॥ త్రివిధం నరకస్యేదం
ద్వారం నాశన మాత్మనః
కామః క్రోధస్తథాలోభం
తస్మాదేతత్త్రయం త్యజేత్॥ అనగా కామము, క్రోధము, లోభము, నరకద్వారములుగాన వీటిని త్యజించవలెను. పరులపై అసూయ, ద్వేషములు జనించినపుడు పరమాత్మ శతుమిత్రాదులయందు ఉదాసీనుని యందు, ద్వేషించువాని యందు, బంధు వుల యందు, పుణ్యాత్ముల యందు, పాపాత్ములందు సమబుద్ధి కల్గియుండాలని గీతాబోధన భక్తియోగంలో "అద్వేష్టా సర్వభూతానాం" అన్నారు.ప్రాపంచిక వైభవములచే గర్వం కలిగినపుడు పరమాత్మ అనంత మహావిభూతి ఒకసారి మనసా స్మరించినచో గర్వం, అహంకారం పోతాయని శ్రీకృష్ణులవారు గీత ద్వారా సందేశం ఇచ్చారు. కావున గీతాజ్ఞానమును గంగాతీర్థముగా సేవించి జనన, మరణ రూపమగు భవబంధమును ఛేదించాలి. ఇది జనుల కర్తవ్యంగా భావించాలి. గీతాధ్యయనం నిత్యం చేయాలి. గీతాభావములను ఏకాగ్ర చిత్తముతో చింతిస్తూ ఉండాలి. సంసారయాత్రలో కేవలం నిమిత్త మాత్రులుగా వ్యవహరిస్తూ ఉంటే దుఃఖములకు, బంధములకు తావుండదు. శ్రీకృష్ణుడే మన జీవిత రథమును గమ్యస్థానమునకు గొనిపోవును. గీతాశ్రవణం గీతోక్త భావ అనుష్ఠానము పరమ పవిత్రములైనవి. తాను తరించి ఇతరులను కూడ తరియింప చేయుటయే సనాతన ధర్మము. తాను పొందిన పరమానందమును ఇతరులకు కూడా పంచిపెట్టాలి. **"స్వయం తీర్ణం పరాం స్తారయతి"** సంసార కూపములోబడి దిక్కు తోచక యాతనలనుభవించువారిని జ్ఞాన వృద్ధులే కాపాడగలరు. ఆధ్యాత్మిక తత్వకోవిదులే వారిని దరిజేర్చగలరు. గీతను తాను పఠించి ఇతరులచే పఠింపచేయాలి. ఇదియే జ్ఞానదానం. జ్ఞానయజ్ఞం. ఇవియే గొప్పది. జల-అన్న-గో-భూ-నివాస-సువర్ణ-ఘృతదానములన్నింటి కంటెను జ్ఞానదానము ఉత్తమమైనది. గీతను వ్యాప్తి చేయువాడు తనకు మిక్కిలి ప్రియుడని గీతాంతమున గీతాచార్యులు తెలిపియున్నారు. కాన భగవంతునికి ఇష్టకార్యమును అందరూ చేయాలి. గీతా మురళీ స్వనమును అంతటా వ్యాప్తిచేయాలి. జీవుల గమ్యం, కర్తవ్యం గీతాభ్యాసం- గీతాశ్రవణం. **శ్లో॥ గీతా-గంగాచ గాయత్రీ గోవిందేతి-వ్యాదిస్థితే చతుర్గకార-సంయుక్తే పునర్జన్మ-నవిద్యతే॥** అనగా గకారముతో ప్రారంభమైన గీత-గంగ-గాయత్రీ-గోవిందుడు అనే నాలుగు రూపాలను ఎవరు కలిగియుంటారో అట్టి వారికి పునర్జన్మ లేదని మహాభారతం బోధిస్తున్నది. నిత్యజీవుల హృదయాలలో గీత నిలయమై యుండాలి.


- పి. వి. సీతారామమూర్తి



సాగర తీరాన 'హలో' ఆడియో

అఖిల్, విక్రమ్‌కుమార్ , నాగార్జున కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హలో సినిమా విడుదలకు కౌన్‌డౌన్ స్టార్ట్ అయ్యింది.. హలో సినిమా ఈనెల 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని విషయం తెలిసిందే.. ఇక సినిమా షూటింగ్ పూర్తికావటంతో ఈసినిమాకు సంబంధించిన పబ్లిసిటీ కార్యక్రమాల మీద ఫోకస్ పెట్టింది చిత్రబృందం. ఇప్పటికే హలో టీజర్, ట్రైలర్ విడుదలై ఆకట్టుకుంటున్నాయి.ఇక ఇపుడు హలో పాటల సందడి కూడ మొదలుకాబోతోంది.హలో ఆడియో వేదిక మరియు ఆడియో డేట్ కూడ బయటకు వచ్చింది.. అఖిల్ హలోకి సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, అనూప్ నుంచి వచ్చే పాటలకు మంచి క్రేజ్ ఉందన్న విషయం తెలిసిందే.. ఈనెల 10న ఆడియో విడుదలకు నిర్ణయించారని తెలిసింది.. వైజాగ్‌లోజరపాలని తండ్రి నాగార్జున కూడ నిర్ణయించారనితెలిసింది.. ఇందుకు సంబంధించిన పనులుమొదలుపెట్టారుకూడ.. కాగా చిత్రంలోఒక పాటను అఖిల్ స్వయంగా పాడారని తెలిసింది.. అదే పాటను అఖిల్ ఆడియో విడుదల వేదికపై కూడ పాడతారని తెలిసింది..

'మాతంగి' గ్యారెంటీ హిట్



బాహుబలి లో శివగామి క్యారెక్టర్‌లో అత్యద్భుతమైన పెర్ఫామెన్స్‌తో ప్రతి ఒక్కరినీ మెస్మరైజ్ చేసిన రమ్యకృష్ణ తాజాగా 'మాతంగి' చిత్రంతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. శ్రీనివాస్ విజువల్స్ ప్రై.లి. పతాకంపై కన్నన్ తామరక్కుళం దర్శకత్వంలో రమ్యకృష్ణ వినయ కృష్ణన్ మాతంగి చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు.. రమ్యకృష్ణ సోదరి వినయ కృష్ణన్ మాతంగి చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు.. రమ్యకృష్ణ, జయరాం, సంపత్, కళాభవన్‌మణి ప్రధాన పాత్రలో నటించిన ఈచిత్రం మలయాళంలో సూపర్‌డూపర్ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రాన్ని తెలుగులో ఎస్.వేణుగోపాల్, సుజ్జు రిలీజ్ చేస్తున్నారు.. ఈచిత్రం తెలుగు శాటిలైట్ హక్కులు భారీ మొత్తంలో అమ్ముడై రికార్డుసృష్టించింది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల15న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా చిత్రం ట్రైలర్‌ను ప్రసాద్ ప్రివ్యూథియేటర్‌లో రిలీజ్ చేశారు.. కార్యక్రమంలో రమ్యకృష్ణ దర్శకురాలు నందినిరెడ్డి, చిత్ర నిర్మాత వినయ కృష్ణ పాల్గొన్నారు. రమ్యకృష్ణ తనయుడు రుత్విక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు..



గోవాలో రొమాన్స్ సాంగ్

రైటర్ వక్కంతం వంశీని దర్శకుడిగా పరిచయం చేస్తూ అల్లు అర్జున్ 'నా పేరుసూర్య' అనే సినిమా చేస్తున్నారు.. సినిమా మొదలుపెట్టి కొద్దిగా గ్యాప్ తీసుకున్న అల్లు అర్జున్. నా పేరుసూర్య షూటింగ్‌ను చకచకా కానిచ్చేస్తున్నారు.. ఊటీలో భారీ షెడ్యూల్‌ను పూర్తిచేసుకున్న యూనిట్‌ప్రస్తుతం గోవాలో ప్రారంభమైంది.. ఇక ఈ షెడ్యూల్‌లో హీరోయిన్ అనుఇమ్మాన్యుయేల్, బన్నీమధ్య గోవాబీచ్‌లో ఓరొమాంటిక్ సీన్ తీస్తున్నారు.. మరో వారం రోజులపాటు ఈ షెడ్యూల్ గోవాలోనే కొనసాగనుంది. ఈనెలాఖరుకల్లా సినిమాకు సంబంధించి మేజర్ పార్ట్ టాకీ పూర్తిచేయాలని నిర్ణయించారు.. ఇక ఇప్పటికే ఈసినిమాకు సంబంధించి హైదరాబాద్, ఊటీలో భారీ షెడ్యూల్స్ నిర్వహించారు.. అలాగే గోవా షెడ్యూల్ కంప్లీట్ చేసుకున్న తర్వాత ఉత్తరాదిలో ఓభారీ షెడ్యూల్‌కు ప్లాన్ చేస్తున్నారని సమాచారం.. మరి నా పేరు సూర్యలో అల్లు అర్జున్ లుక్ ఎలా ఉండబోతుందో అనేది ఇప్పటికీ అభిమానుల్లో ఒక ఐడియా ఉంది.. సరైనోడు, డిజె సక్సెస్‌ల తర్వాత బన్నీ చేస్తున్న సినిమా కావటంతో ఈసినిమాపై భారీ అంచనాలున్నాయి.. రామలక్ష్మి క్రియేషన్స్ బ్యానర్‌పై నాగాబాబు సమర్పకునిగా వ్యవహరిస్తున్నారు.. వచ్చే ఏడాది సమ్మర్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్27న ఈసినిమాను రిలీజ్ చేయనున్నారు.

చెర్రీ సరసన...



రామ్‌చరణ్ ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో 'రంగస్థలం 1985' చిత్రంచేస్తున్నారు.. ఏప్రిల్‌లోఈసినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈ మధ్య రామ్‌చరణ్, బోయపాటి శ్రీనుసినిమా పూజతో ప్రారంభమైన సంగతి తెలిసిందే.. జనవరి రెండోవారం నుంచి ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది.. ప్రముఖ నిర్మాత డివివి దానయ్య ఈసినిమాను నిర్మిస్తున్నారు.. తమన్ సంగీతం అందించబోతున్న ఈ ప్రాజెక్టులో చరణ్ ఎసరసన అను ఇమ్మాన్యుయేల్ ఖరారైనట్టు సమాచారం.. అయితే ఈ విషయంపై అధికారికసమాచారం రావాల్సి ఉంది.. ప్రస్తుతం ఈమె పవన్ సినిమాతోపాటు అల్లు అర్జున్ 'నా పేరుసూర్య', నాగచైతన్య ,మారుతి సినిమాలోకూడ నటిస్తోంది.

జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్



నవీన్‌చంద్ర, నివేధ థామస్ జంటగా నటిస్తున్న సినిమా జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్, అనురాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో రఘుబాబు చౌదరి, కెబి చౌదరి సంయుక్తంగా నిర్మిస్తుండగా, సుకుమార్ వద్ద పలుసినిమాలు అసోసియేట్‌గా పనిచేసిన అజయ్ వోదిరాల దర్శకత్వం వహిస్తున ఆనరు. ఫస్ట్‌లుక్, టీజర్‌తోనే తెలుగు ప్రేక్షకులను, ఎంతగానో అలరించిన ఈసినిమా ఈ మధ్యనే సెన్సార్ పూర్తిచేసుకుని అన్ని హంగులతో డిసెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే మ్యూజికల్‌గా కూడ భారీ హిట్ అందుకున్న ఈసినిమాపై అభిమానుల్లో మంచి అంచనాలున్నాయి.. ఆలీ అభిమన్యు సింగ్, తాగుబోతు రమేష్, జీవా, సుప్రీత్, గిరి, దేవన్, శ్రవణ్, రోహిణి వంటి భారీ తారాగణంతోఅత్యంత ప్రతిష్టాత్మకంగా లవ్ అండ్ ఎంటర్‌టైనర్‌గా నిర్మించిన ఈసినిమాకు సంగీతం మలయాళం సూపర్‌హిట్ మ్యూజిక్ డైరెక్టర్ రతీష్ వేగ, కెమెరా గిరీష్ గంగాధరన్ , అధర్ విల్సన్, అందిస్తున్నారు.. ఈచిత్రం ఈనెల 15న విడుదల కానుంది.

రిపబ్లిక్‌డే నాడు 'ఆచారి అమెరికా యాత్ర'



హీరో విష్ణు, దర్శకుడు జి.నాగేశ్వర్‌రెడ్డిల కలయికలో వస్తున్న ఆచారి అమెరికా యాత్ర రిపబ్లిక్ డే సందర్భంఆ జనవరి 26న విడుదల కానుంది.. దర్శకుడు జి.నాగేశ్వర్‌రెడ్డి పుట్టినరోజు సంద ర్భంగా విడుదల తేదీని మంగళవారం ప్రకటించారు నిర్మాతలు. విష్ణు సరసన ప్రజ్ఞు జైస్వాల్ జంటగా నటిస్తున్న ఈచిత్రంలో బ్రహ్మానందం కీలకపాత్ర పోషిస్తున్నారు.. అమెరికా, మలేసియా , హైదరాబాద్ ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకున్న ఈచిత్రాన్ని కీర్తి చౌదరి, కిట్టు పద్మజ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించగా ఎంఎల్ కుమార్ చౌదరి సమర్పిస్తున్నారు.

'పెళ్లిచూపులు' భామ కొత్త చిత్రం

పెళ్లిచూపులు సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న హీరోయిన్ రీతువర్మ.. ఆ సినిమా తర్వాత చాలా సినిమాలు ఆఫర్స్ వస్తున్నా సెలక్టివ్‌గా ప్రాజెక్టును ఓకే చేస్తోంది. ప్రస్తుతం అమ్ముడు దుల్గర్ సల్మాన్‌తో తమిళ్ సినిమాలో నటిస్తోంది.. ఈసినిమా ఫస్ట్ షెడ్యూల్ మంగళవారం పూర్తయింది.. రితువర్మ దుల్గర్‌తో దిగిన సెల్ఫీలను మీడియాలో పోస్ట్ చేసింది.'కన్నుమ్ కన్నుమ్ కోలై' పేరుతో తెరకెక్కుతున్న ఈసినిమాకు దేసింగ్ ప్రియసామి దర్శకత్వం వహిస్తున్న ఈసినిమా లవ్‌స్టోరీతో తెరకెక్కు తుంది.. ఈ దర్శకుడు తీసిన షార్ట్‌ఫిల్మ్‌కు మంచి స్పందన వచ్చిం ది..తమిళ్‌లో తెర కెక్కుతున్న ఈసినిమాను తెలుగులో డబ్‌చేసి విడుదల చేయనున్నారు.. తెలుగు టైటిల్‌ను త్వరలో ప్రకటించ నున్నామని యూనిట్ చెప్పింది.

ఎప్పటికీ వాటిని మర్చిపోను



మీ సినిమా గురించి?

ఇది నా మొదటిసినిమా.. డైరెక్టర్‌గారు కథ చెప్పినపుడు ప్లెస్‌గా అన్పించింది. కానీ దర్శకుడు అయోధ్య కార్తీక్ నేనుచేస్తేనే బాగుంటుందని అన్నారు.. దాంతో కొత్తవారిని ఎంకరేజ్ చేయాలని చేశాను..

మరి అవుట్‌పుట్ ఎలా వచ్చింది?

సినిమా చాలా బాగా వచ్చింది.. అంత చిన్న బడ్జెట్‌లో చాలా చక్కగా చేశారు.. సింపుల్‌గా,నేచురల్‌గా ఉంటుంది.. ఇదొక మ్యూజికల్ మూవీ.

అసలుసినిమా కథేమిటి?

ఇదొక లవ్‌స్టోరీ, ప్రేమకు ఏజైం కరెక్టు, ప్రేమించిన వాళ్లు ఎందుకు విడిపోతున్నారు అంశాల్ని చూపిస్తాం.

ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?

నా కేరెక్టర్ పేరుసంధ్య. చాలా మైల్డ్‌గా , నార్మల్‌గా ఉంటుంది.. పెద్దగా కమర్షియల్ ఎలిమెంట్స్ వాడలేదు..

మీకు ఈసినిమా అవకాశం ఎలా వచ్చింది?

నేను ఇంతకు ముందు చేసి 'శశిరేఖా పరిణయం' అనే సీరియల్ చూసే డైరెక్టర్ కార్తీక్ నన్ను సెలక్ట్‌చేసుకున్నారు.

మాతృభాష కన్నడలో సినిమాలు చేయలేదా?

ఒక సినిమా ఆఫర్ వచ్చింది. కానీ అపుడు సీరియల్స్‌లో బిజీగా ఉండటంతో అందుకు ఒప్పుకోలేదు.ఇపుడేమైనా చాన్సెస్ వస్తే తప్పకుండా చేస్తాను..

మీరు ఎలాంటి రోల్స్ అయితే చేస్తారు?

నటనకు స్కోప్, గుర్తుండిపోయే పాత్ర చేస్తాను.

యాంకర్ రవి హీరోగా మారుతి చేసిన చిత్రం 'ఇది మా ప్రేమ కథ'.. ఈచిత్రం లో రవికి జోడీగా మేఘన లోకేష్ నటిం చింది.. శుక్రవారం రిలీజ్ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు.

చెన్నైలో నిస్సాన్ ఉత్పత్తి నిలిపివేత?

కేంద్రంపై మధ్యవర్తిత్వకోర్టుకు వెళుతున్న కంపెనీ
తమిళనాడు ప్రభుత్వంతో బెడిసిన సంబంధాలు

చెన్నై,డిసెంబరు 5:తమిళనాడు ప్రభుత్వంతో సంబంధాలు బెడిసికొట్టడంతో నిస్సాన్ కంపెనీ తమిళనాడులో ఉత్పత్తిని నిలిపివేసే అవకాశాలు కనిపిస్తు న్నాయి. కంపెనీపై తమిళనాడు ప్రభుత్వానికి విశ్వాసం సన్నగిల్లడమే ఇందుకు కీలకమని కార్పొరేట్ నిపుణుల వాదనగా ఉంది. ఎన్నడూలేని విధంగా తమకు ప్రోత్సాహకాలు శరవేగం గా అందాలని చెన్నై హైకోర్టులో కంపెనీ మధ్యవర్తిత్వ పిటీషన్ దాఖలుచేయడం, చెన్నై ప్రభుత్వం దీనిపై అభ్యంతరాలు స్పష్టంగా తెలియజేయడంతో పెట్టుబడులపై రాబడులు మందగించే ప్రమాదం పొంచి ఉందని భావించిన నిస్సాన్ కంపెనీ తన యూనిట్‌ను నిలిపివేసే ఆలోచనలో ఉన్నట్లు కార్పొరేట్‌వర్గాలు చెపుతున్నాయి. ప్రస్తుత పరిస్థితులు కంపెనీ ఆర్థికకార్యకలాపాలను మందగించేలా చేస్తున్నాయి. కంపెనీ 2012 ఏప్రిల్‌లో బిజినెస్ మోడల్‌ను మార్చింది. దీనివల్ల ఒకే లావాదేవీకి రెండు సార్లు ప్రోత్సాహకాలు చెల్లించాల్సి వస్తోందని తమిళనాడుప్రభుత్వం వాదిస్తోంది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మద్రాసు హైకోర్టులో నిస్సాన్ మధ్యవర్తిత్వ కేసుకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలుచేసింది. కంపెనీ 2012 ఏప్రిల్‌నుంచి 2014 మార్చి 31 తేదీలమధ్య కాలంలో బిజినెస్‌మోడల్ మార్చిందని, ఒకటి ఉత్పత్తి కంపెనీ ఆర్‌ఎన్‌ఎపిఎల్ గాను, రెండు మార్కెటింగ్‌కంపెనీలు రీనాల్ట్ ఇండియా, నిస్సాన్ మోటార్స్ ఇండియాగా మార్పులుచేసిందని అంచనా. దీనివల్ల రాష్ట్రం రెండు చెల్లింపులు చేయాల్సి వస్తోందని, రెండు విభిన్న శాఖలనుంచి ఒకే లావాదేవికి చెల్లింపులు జరుగుతున్నట్లు అభ్యంతరాలు వ్యక్తంచేసింది. కంపెనీపై తన బిజినెస్ మోడల్ కొనసాగించాలన్న ఒత్తిడి ఏమీలేదని, కంపెనీ బిజినెస్‌మోడల్ మార్చిన తర్వాత ఐదారేళ్లలోనే గరిష్టస్థాయి సబ్సిడీ అందుకుంటుందని అయితే ఈచెల్లింపులు 21 ఏళ్లపాటు కొనసాగే అవకాశం ఉందని కంపెనీ వాదించింది. గరిష్ట సబ్సిడీ అత్యధికంగా రూ.4500 కోట్లకు మించకూడదు. ఉత్పత్తి విక్రయాల ఆధారంగా మాత్రమే ట్యాక్స్ రీఫండ్ ఉంటుంది. నిస్సాన్ కంపెనీకి పంపించిన పలుప్రశ్న లపై జవాబులు రాలేదు. ఇందోజపాన్ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కింద తాము మధ్యవర్తిత్వంచేసుకునే అవకాశంఉందని, చివరిప్రయత్నంగా తామీ చర్యకు ఉపక్రమించామని ఒక పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తున్నట్లు నిస్సాన్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. మహీంద్ర అండ్ మహీంద్ర జపాన్ సంస్థ ఫ్రెంచ్ సంస్థ రీనాల్ట్, జపాన్‌సంస్థనిస్సాన్‌ల భాగస్వామ్యంతో ఒరగదమ్‌లో ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుచేసింది. ఎంఒయుపై సంతకం జరిగి ఎనిమిదినెలలు గడిచినా మహీంద్ర అండ్‌మహీంద్ర ఈ ప్రాజెక్టునుంచి వైదొలగాలని, ఈ ఆటోమొబైల్ ప్రాజెక్టుపై తన నిరాసక్తతను వెల్లడించింది. ఈ రెండుసంస్థల కలయికతో వచ్చే ప్రాజెక్టు సమీకత ఆటోమొబైల్‌ప్రాజెక్టుగా ఏడాదికి నాలుగు లక్షల యూనిట్ల ఉత్పత్తిసామర్థ్యంతోను, రూ.4500 కోట్ల పెట్టుబడులతోను వస్తుందని అప్పట్లో ప్రకటించారు. 2008 నుంచి ఏడేళ్లలోపు ఉత్పత్తిని వెలికితీయాల్సి ఉంటుంది. ప్రభుత్వపరంగా ప్రోత్సాహకాలు వ్యాట్, కేంద్ర అమ్మకపు పన్నులను పెట్టుబడుల ప్రోత్సాహక సబ్సిడీగా 21 ఏళ్లపాటు అందుతుంది. అమ్మకాలపై వ్యాట్ 4.5శాతం, కేంద్ర సిఎస్‌టి రెండు శాతం అంతర్‌రాష్ట్ర అమ్మకాలపై విధిస్తారు. మార్చిన బిజినెస్‌మోడల్‌తో కంపెనీ



తన ఉత్పత్తులను రెండు మార్కెటింగ్‌కంపెనీలకు పంపిణీచేస్తోందని, రాష్ట్రంలోను, బయట ఈకంపెనీలు అమ్మకాలుచేస్తున్నాయని ప్రభుత్వం వాదిస్తోంది. తమిళనాడు వ్యాట్‌చట్టం 2006 ప్రకారం భారీమొత్తం ఐటిసి అంటే ఇన్‌పుట్ ట్యాక్స్‌క్రెడిట్ పేరుకుపోయింది. కన్సార్టియం డీలర్లు తమకు అన్ని అర్హతలు న్నందున అన్నిరకాల రీఫండ్‌లు రావాలని, ఐటిసి కూడా వాణిజ్యపన్నులశాఖ నుంచి రావాల్సి ఉందని కంపెనీ వాదించింది. అయితే 2007 జనవరినుంచి అమలయ్యేవిధంగా ప్రభుత్వం చట్టాన్ని సవరించింది. ఐటిసి పొందేందుకు కొన్ని పరిమితులు కూడా విధించింది. ఉత్పత్తిసంస్థగా ఉన్న ఆర్‌ఎన్‌ఎపిఎల్ ముందుజరిగిన ఒప్పందం ఆధారంగా ఒకే నామినేటెడ్ ఏజెన్సీగా ప్రోత్సాహకాలు అందుకోవచ్చని ఉత్తర్వులు కూడా జారీచేసింది. అయితే కంపెనీ మద్రాస్ హైకోర్టులో ఈ ఉత్తర్వులను సవాలోచేసింది. ఈ కూటమి సంస్థలు ఇప్పటికే ఉత్పత్తికంపెనీకి రీఫండ్‌చేసిన పన్ను జమచేసుకునేందుకు ప్రయత్ని స్తున్నట్లు ప్రభుత్వం ఆరోపించింది. కోర్టులో వీటిపై రిట్ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. వ్యాట్ స్థూల జమలను ప్రభుత్వం ఇందుకోసమే విడుదల చేయలేదు. కొత్తబిజినెస్‌మోడల్‌మూపడంతో విపరీతంగాపెరుగుతున్నట్లు అంచనా వేసింది. 2012-13, 2013-14 అసెస్‌మెంట్ సంవత్సరాలకు సంబంధించి కంపెనీ ప్రభుత్వం పారిశ్రామిక తోడ్పాటుకు ఇస్తున్నప్రోత్సాహకాలను దుర్వినియోగం చేస్తోందని, కంపెనీ క్లెయింలు ప్రతి ఏటా రూ.1000 కోట్లకుపైబడి ఉన్నట్లు వాదించింది. ప్రభుత్వపరంగా 2017 ఆగస్టు 31వ తేదీ వాణిజ్యపన్నులశాఖ 3736.45 కోట్ల పన్నుచెల్లింపు సర్టిఫికేట్‌ను జారీచేసింది. అలాగే సబ్సిడీ కూడా 2618.20 కోట్ల రూపాయలకు ఉన్నట్లు తెలిపింది. మిగిలిన 1118.25 కోట్ల మొత్తంచెల్లించాల్సి ఉంది. మరో రూ.412.10 కోట్లకు సంబంధించిన పన్నుల రీఫండ్ వాణిజ్య పన్నుల శాఖ వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ వివాదం చిలికిచిలికి కొత్తస్థాయికి చేరింది. నిస్సాన్ కంపెనీ అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సంస్థక వెళ్లాలని నిర్ణయించింది. భారత్ జపాన్‌ల సంతకాలు చేసిన సెపా ఒప్పందం ఆధారంగా భారత్‌ను మధ్యవర్తిత్వ కోర్టుకు లాగాలని చూస్తోంది. అయితే రాష్ట్రప్రభుత్వం మధ్యవర్తిత్వ ప్రొసీడింగ్స్‌పై స్టే ఉత్తర్వులుజారీచేయాలనిమద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కంపెనీకి కేవలం మద్రాసు హైకోర్టులో మాత్రమే వాదించాల్సి ఉందని, కంపెనీలు ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం ప్రకారంమద్రాసు హైకోర్టులోమాత్రమే పరిష్కరించుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం వాదించడంతో ఈ కేసు కొత్త మలుపులు తిరిగింది.

లాభాలు / నష్టాలు

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
జెట్‌ఎయిర్‌వేస్	678.10	5.28
బాటాఇండియా	724.60	1.19
రిల్‌ఇన్‌ఫ్రా	442.90	1.00
ఇక్రా	3960.00	1.00
ఇండిగో	1152.25	0.80
ఎస్‌బ్యాంకు	308.55	1.76
గ్లాస్కో	2480.35	1.60
డిఎల్‌ఎఫ్	230.30	0.70
గ్లెన్‌మార్క్	546.35	0.65
ఇన్‌ఫ్రాటెల్	378.45	0.72
భారతిఎయిర్‌టెల్	490.50	1.18

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

ఒఎన్‌జిసి	178.40	-1.52
టైటాన్	794.15	-1.42
ఐఒబి	23.25	-1.27
ప్రెస్టీజ్	312.00	-1.27
విప్రో	283.40	-2.29
బజాజ్‌ఆటో	3160.85	-1.22
జిందాల్‌స్టీల్	165.50	-2.04
గ్రాసిమ్	1118.70	-1.87
అపోలోటైర్స్	239.70	-0.93
టెక్‌మహీంద్రా	466.00	-1.59
ఎల్‌అండ్‌టి	1207.30	-0.87

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)
ఫామ్‌గేట్ (Farmgate)	70
డ్రెస్సెడ్ (Dressed)	84
విత్ స్కిన్ (with skin)	118
స్కిన్‌లెస్ (Skinless)	139

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (6 - 12 - 2017) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	500	Hyderabad
(రిటైల్ ధర రూ.5.60	(Retail Price Rs.5.60)	
విజయవాడ	480	Vijayawada
గోదావరి	480	Godavari
విశాఖపట్నం	480	Visakha
వరంగల్	500	Warangal
చిత్తూరు	513	Chittoor
చెన్నై	520	Chennai
ముంబయి	547	Mumbai
న్యూఢిల్లీ	510	New Delhi
కోల్‌కతా	498	Kolkata
బెంగళూరు	520	Bangalore
నమక్కల్	505	Namakkal

బులియన్ ధరలు

	5 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29690	29870
22 క్యారెట్లు (10గ్రా)99.5	27810	27990
వెండి .999 (కేజి)	40631	41847
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29700	29890
22 క్యారెట్లు (10గ్రా)99.5	27820	28010
వెండి .999 (కేజి)	40626	41835
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	29660	29910
22 క్యారెట్లు	27780	28030
వెండి బార్ (కేజి)	40633	41866
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29710	29940
22 క్యారెట్లు (10గ్రా)	27830	28060
వెండి (కేజి)	40657	41872
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29660	29910
22 క్యారెట్లు (10గ్రా)99.5	27780	28030
వెండి .999 (కేజి)	40631	41847
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	29660	29910
22 క్యారెట్లు	27780	28030
వెండి బార్ (కేజి)	40631	41847

పతంజలి నూడిల్స్‌కు సౌరవిద్యుత్



ముంబై, డిసెంబరు 5: ప్రముఖ యోగాగురు బాబా రాందేవ్ మరో కీలకమైన వ్యాపారంలోకి అడుగు పెడుతున్నారు. పతంజలి ఉత్పత్తులతో ఎఫ్‌ఎంసిజి దిగ్గజాలకు సైతం గుండెల్లో పుట్టించిన రాందేవ్ తాజాగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై దృష్టిపెట్టారు. సోలార్ విద్యుత్తు వ్యాపారంలోకి ఎంట్రీ ఇస్తున్నారు. ప్రతీ ఇంటికి సోలార్‌విద్యుత్ లక్ష్యంగా భారీ పెట్టుబడితో సోలార్ కరెంట్‌ను ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించింది. స్వదేశీ ఉద్యమానికి అనుగుణంగా సోలార్‌పవర్ ఉత్పత్తుల రంగంలోకి ప్రవేశిస్తున్నామనిఇ పతంజలి మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణ తెలిపారు. తద్వారా భారతదేశంలో ప్రతి ఇంటికి సోలార్‌విద్యుత్ సరఫరా చేసేలా కృషి చేస్తున్నామన్నారు. నాణ్యతలో రాజీపడకుండా భారత దేశంలో సౌర ఫలకాలను తయారుచేస్తాము. కానీ చైనీస్ సోలార్ ప్యానెల్ ధరల యుద్ధంలోకి రామని ఆయన చెప్పారు. డిమాండ్ కనుగుణంగా వ్యాపార విస్తరణను పరిశీలిస్తామని బాలకృష్ణ చెప్పారు. ఈ మేరకు ఈ ఏడాది ప్రారంభంలో అడ్వాన్స్‌నావిగేషన్ అండ్ సోలార్ టెకాల్నజీస్‌తో ఒప్పందం చేసుకుంది. రూ.100కోట్ల పెట్టుబడితో గ్రేటర్ నోయిడాలోని కర్మాగారాన్ని 20 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంలో నెలకొల్పనుంది. తదుపతి రెండు నెలల వ్యవధిలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది.

కిరాణా స్టోర్లే ఇక ఎటిఎంలు
పేటీఎం కొత్త తరహా నెట్‌వర్క్

ముంబై, డిసెంబరు 5: కిరాణా స్టోర్లే, ఇక ఏటీఎంలు...ఏంటి అదేలా అనుకుంటున్నారా? పేటీఎం పేమెంట్స్ బ్యాంకు ఇది నిజం చేయబోతుంది. తన నెట్‌వర్క్‌ను విస్తరించే క్రమంలో పేటీఎం పేమెంట్స్ బ్యాంకు ఈ వినూత్న ఆలోచనకు తెరతీసింది. వచ్చేనెలల్లో లక్ష కిరాణా స్టోర్లతో పేటీఎం డిజిటల్ బ్యాంకు భాగస్వామ్యం ఏర్పరచుకోబోతుంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో, బీ-టౌన్లలో ఎక్కువ మంది కస్టమర్లను ఆకట్టుకోబోతుంది. పేటీఎం లాంచ్ చేసిన పేమెంట్స్ బ్యాంకుతో జీరో బ్యాలెన్స్ అకౌంట్లను ప్రారంభించుకోవచ్చు. అంతేకాకుండా డిజిటల్ లావాదేవీలకు జీరో ఛార్జీలే. కిరాణా స్టోర్లే ఏటీఎంలుగా పనిచేయనున్నాయి. ఈస్టోర్లను 'పేటీఎం కా ఏటీఎం' అని పిలువనున్నారు. వీటిలోనే కస్టమర్లు సేవింగ్స్ అకౌంట్లు ప్రారంభించుకునేందుకు, నగదును డిపాజిట్ చేసి, విత్‌డ్రా చేసేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ప్రతి భారతీయుడికి బ్యాంకింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో 'పేటీఎం కా ఏటీఎం' బ్యాంకింగ్ అవుట్‌లెట్లను ప్రారంభిస్తున్నా మని పేటీఎం పేమెంట్స్ బ్యాంకు సిఇఒ, ఎండి రేణు సతి చెప్పారు. తమ ఇంటి పక్కనే ఉన్న అవుట్‌లెట్‌ను సందర్శించి, బ్యాంకు అకౌంట్ ప్రారంభించుకోవచ్చని పేర్కొన్నారు. నగదును డిపాజిట్ చేయడం, విత్‌డ్రా చేయడం, అదనంగా ఆధార్ లింక్‌ను చేపట్టడం వంటి లావాదేవీలను చేపట్టుకోవచ్చని చెప్పారు. నాణ్యమైన బ్యాంకింగ్ సర్వీసులను లక్షల కొద్దీ పనిచేసే, పనిచేయని కస్టమర్లకు అందచేయడానికి హైపర్-లోకల్ మోడల్ బా ్యంకింగ్ కీలకపాత్ర పోషిస్తుందని, పనిచేయని కస్టమర్లకు అందచేయడానికి హైపర్-లోకల్ మోడల్ బ్యాంకింగ్ కీలకపాత్ర పోషిస్తుందని తాము నమ్ముతున్నట్లు తెలిపారు. ఢిల్లీ ఎన్‌సిఆర్, లక్నో, కాన్పూర్, అలహాబాద్, వారణాసి, అలిఘర్ వంటిఎంఐకేసిన నగరాల్లో 3000స్టోర్లతోపేటీఎం ఒప్పందం కుదుర్చుకుంది. ఆఫ్‌లైన్ విస్తరణ కోసం దాదాపు రూ.3వేల కోట్లను పెట్టుబడులుగా పెడుతోంది.



షాల్బీ హాస్పిటల్స్ పబ్లిక్ ఇష్యూ
మొదటిరోజు 4శాతం

ముంబై, డిసెంబరు 5: అహ్మదాబాద్ కేంద్రంగా సేవలు అందిస్తున్న షాల్బీ హాస్పిటల్ పబ్లిక్ ఇష్యూ నేడు(డిసెంబరు5)న ప్రారంభమైంది. మూడు రోజులు కొనసాగనున్న ఈ ఐపిఒను 4 శాతం సల్‌స్క్రిప్షన్‌ను సాధించింది. డిసెంబరు 7న ముగియనున్న ఇష్యూ ద్వారా కంపెనీ దాదాపు రూ.505కోట్లను సమీకరించాలని భావిస్తోంది. ఇష్యూలో భాగంగ సోమవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.150కోట్లను సమీకరించింది. యాంకర్ ఇన్వెస్టర్లలో గోల్డ్‌మాన్ శాక్స్, సిటిగ్రూప్, యాక్సిస్ ఎంఎఫ్ తదితరసంస్థలు న్నాయి. ఇష్యూకి కంపెనీ ఇప్పటికే రూ.245-



248ధరల శ్రేణిని ప్రకటించింది. ఆఫర్‌లో భాగంగా సంస్థ రూ.480కోట్ల విలువైన షేర్లను తాజాగా జారీచేయనుంది. వీటితోపాటు ప్రమోటర్ విక్రమ్ షా రూ.25కోట్ల విలువైన షేర్లను విక్రయానికి ఉంచనున్నారు. మధ్యాహ్నానికి 1,45,21,686షేర్లకు గాను 5,80,320షేర్లు బిడ్లు పొందింది. ఈ రంగం సంవత్సరానికి 17-18శాతం పెరుగుతోంది. తాము గత మూడు, నాలుగు సంవత్సరాల్లో మా విస్తరణ ప్రణాళికలను సాధించగలిగామని షాల్బీ సిఇఒ రవి భండారీ పేర్కొన్నారు. ఆర్థిక కొలమానాలు, కార్యాచరణ పారామితుల నేపథ్యంలో తాము గణనీయమైన వృద్ధిని సాధిస్తామనే ధీమా వ్యక్తంచేశారు. కాగా ఐపిఒ నిధులను రుణాల చెల్లింపు, సాధారణ కార్పొరేట్ కార్యకలాపాలను వెచ్చించనున్నట్లు షాల్బీ ప్రాస్పెక్టస్‌లో పేర్కొంది. సంస్థకు రూ.320 కోట్ల మేర రుణభారముంది.

ప్యాకేజింగ్ రంగంలోకి 'స్వీట్ మ్యాజిక్ ఫుడ్స్'



హైదరాబాద్, డిసెంబరు 5: తెలంగాణ, ఎపి వ్యాప్తంగా ఎఫ్‌అండ్‌బి (స్వీట్లు మరియు బేకరీ ఉత్పత్తులు) మరియు హాస్పిటాలిటీ రంగంలో 20 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన స్వీట్ మ్యాజిక్‌ఫుడ్స్, ప్యాకేజ్డ్ ఫుడ్ విభాగంలో స్వీట్ మ్యాజిక్ వీట్‌రస్క్ ఆవిష్కరణతో ప్రవేశించింది. ఈ ఉత్పత్తిని ఎవిఎస్ వరప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్, స్వీట్ మ్యాజిక్ ఫుడ్స్ వివి రంగారావు, మేనేజింగ్ డైరెక్టర్, లెమన్ సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లు సుప్రసిద్ధ తెలుగు సినీరంగ దర్శకులు ఎస్ఎస్‌రాజమౌళి, వివి వినాయక్, సుకుమార్, వంశీ పైడిపల్లి, సురేందర్ రెడ్డి, కోరట్ల శివ, హరీష్ శంకర్, మారుతి క్రిష్ సమక్షంలో ఆవిష్కరించారు. వివి రంగారావు, ఎండి, లెమన్ సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ మాట్లాడుతూ స్వీట్ మ్యాజిక్ ఫుడ్స్‌తో భాగస్వామ్యం చేసుకోవడం పట్ల మేం చాలా సంతోషంగా ఉన్నాం. బ్రాండెడ్, ప్యాకేజ్డ్‌ఫుడ్ విభాగం స్వీట్ మ్యాజిక్‌వీట్ రస్క్ ద్వారా మార్కెట్లోకి ప్రవేశిస్తున్న వీరికి వ్యూహాత్మక మార్కెటింగ్, డిస్ట్రిబ్యూషన్ భాగస్వాఇములుగా మేం నిలిచామన్నారు. 65గ్రాముల ట్రయల్ ప్యాక్‌ను 10రూపాయల ధరలో అందించడం ద్వారా మార్కెట్‌లో మేం విస్తరించాలనుకుంటున్నాం. అలాగే 190 రూపాయల బల్క్‌ప్యాక్‌ను 30రూపాయలకు రెగ్యులర్ యూజర్లకు అందించాలనుకుంటున్నామన్నారు.

యుకె సంస్థతో హాలోకర్రీ ఒప్పందం

హైదరాబాద్, డిసెంబరు 5: హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఫాస్ట్‌ఫుడ్ గొలుసుకట్టు సంస్థ హాలో కర్రీ, యూకెకు చెందిన ఫుడ్ అడ్వైజర్‌తో ఒక వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం ద్వారా భారతీయ ఆహార పరిశ్రమను మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనున్నాయి. ఈ రెండు సంస్థలు తమ ఉమ్మడి పెట్టుబడి ద్వారా కార్యకలాపాలను మరింత ముమ్మరం కావడమే కాకుండా అనుకున్న లక్ష్యాలను చేరుకోవడం జరుగుతుంది. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన విలేకరులతో జరిగిన సమావేశంలో హాలో కర్రీ వ్యవస్థాపకులు, సిఇఒ రాజు భూపతి, యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన ఫుడ్ అడ్వైజర్ సిఇఒ కెయిర్న్ లీస్‌లు ఈవిషయాలను వెల్లడించారు. హాలోకర్రీ ఎప్పుడూ కూడా నూతన ఆవిష్కరణలతోనే విజయాలను సాధించి మార్కెట్లో అందరికంటే ముందు ఉంటూ వస్తుంది. ఈభాగస్వామ్యం ద్వారా,



ఫుడ్ అడ్వైజర్, హాలో కర్రీలు ఆహారం ద్వారా అంటువ్యాధుల స్థాయిని పరిష్కరిస్తాయని, జనాభాలో సుమారు 20శాతం కంటే ఎక్కువ మంది తమ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఆహారంపై అసహనాన్ని కలిగిఉన్నారని, ఊబకాయం, మధుమేహంతో బాధపడే వారి సంఖ్య ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నదని, ఆరోగ్యంపై చేసే ఖర్చులు అటు వినియోగదారులకు, అధికార యంత్రాంగానికి తలకు మంచిన భావమవుతున్నాయని, ఈ భాగస్వామ్యం ద్వారా ప్రజలు ఆహారం తీసుకునే విషయంలో గణనీయమైన మార్పు తీసుకురావడమే కాకుండా తక్షణ వ్యక్తిగత నియంత్రణ మరియు ఎంపికను అందిస్తున్నామన్నారు.

రూ.350నోటు అపోహలు మాత్రమే
ఆర్‌బిఐ వివరణ

ముంబై, డిసెంబరు 5: పెద్దనోట్ల రద్దు తర్వాత రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త కొత్తనోట్లను మార్కెట్లోకి ప్రవేశపెడుతోంది. ఈ క్రమంలో ఆర్‌బిఐ మరో కొత్త నోటు రూ.350 మార్కెట్లోకి విడుదల చేస్తుందని, త్వరలోనే రూ.2000నోటును నిలుపుదల చేస్తుందంటూ సోసల్‌మీడియాలో వార్తలు గుప్పుమంటున్నాయి. అంతేకాక కొత్తగా తీసుకురాబోతున్న రూ.350నోటు ఇలానే ఉండబోతుందంటూ మార్ఫింగ్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టుచేశారు కూడా. ఈ వార్తపై రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా స్పందించింది. ఇదంతా ఇప్పుడు వార్త అంటూ తేల్చిచెప్పింది. అంతేకాక సోషల్ మీడియాలో వచ్చే ఇలాంటి వార్తలను నమ్మొద్దంటూ సూచించింది. మార్ఫింగ్ విడుదల చేసిన రూ.350నోటు ఇమేజ్, వైల్డ్‌రెడ్ కలర్‌లో, ఆశ్చర్యకరమైన నమూనాల్లో ఉన్నాయి. ఈ నోటును కొత్త రూ.200, రూ.50నోట్లను మార్ఫింగ్‌చేసి రూపొందించినట్లు తెలిసింది. ఇది సోసల్ మీడియాలో విపరీతంగా ప్రచారం అయ్యింది. ఈ ఇమేజ్ సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం అవడంతో, నిజంగానే ఆర్‌బిఐ కొత్తగా రూ.350నోటు తీసుకొస్తుందే మోనని ప్రజలు భావించారు. కానీ ఇదంతా తప్పు డు వార్తనేనని ఆర్‌బిఐ కొట్టిపారేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్నది అంతా అబద్ధం అని ఎవరూ నమ్మొద్దని వెల్లడించింది. రూ.350 నోటు విడుదల చేసే ఆలోచన, ఉద్దేశం లేదని తెలిపింది.



స్వల్ప నష్టాల్లో ముగిసిన మార్కెట్లు
మెటల్, ఆటో, ఐటీ షేర్లే కీలకం

ముంబై, డిసెంబరు 5: రిజర్వ్‌బ్యాంకు రెండు రోజుల పరపతి సమీక్ష ప్రారంభమైన నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు బలహీనపడ్డాయి. సోమవారం నాలుగు రోజుల నష్టాలకు చెక్‌పడినప్పటికీ నేటి ట్రేడింగ్‌లో మార్కెట్లు మళ్లీ నష్టాల బాట పట్టాయి. ఇన్వెస్టర్లు తొలి నుంచీ అమ్మకాలకే ప్రాధాన్యం ఇవ్వడంతో చివరివరకూ ప్రతికూలంగానే కదిలాయి. చివరికి సెన్సెక్స్ 67పాయింట్లు క్షీణించి 32,802పాయింట్ల వద్ద నిలువగా, జాతీయ స్టాక్ ఎక్ఛేంజ్ సూచి నిఫ్టీ సైతం 9పాయింట్లు నష్టపోయి 10,118పాయింట్లవద్ద నిలిచింది. ఎన్ఎస్ఇలో మెటల్, ఆటో, ఐటి రియల్టీ రంగాలు 0.8-0.5



శాతం మధ్య బలహీనపడ్డాయి. అయితే పిఎస్‌యు బ్యాంకు ఇండెక్స్ 1.4శాతం పుంచుకోవడం ద్వారా మార్కెట్ల నష్టాలను కొంతమేర అడ్డుకుంది. నిఫ్టీ దిగ్గజాలలో విప్రో, హీరోమోటోకార్ప్, ఒఎన్‌జిసి, టెక్ మహీంద్రా, టాటాస్టీల్, ఐషర్, ఎన్‌టిపిసి, యుపిఎల్, డాక్టర్‌రెడ్డీస్, బజాజ్‌ఆటో 2.4-1.3 శాతం మధ్య వెనకడుగు వేశాయి. కాగా మరోవైపు ఎస్‌బిఐ, బజాజ్‌ఫైనాన్స్, ఎస్‌బ్యాంకు, ఆర్‌ఐఎల్, ఇండస్‌ఇండ్ బ్యాంకు, బిపిసిఎల్, భారతి ఎయిర్‌టెల్, ఐబి హౌసింగ్ 2-1శాతం మధ్య బలపడ్డాయి. సోమవారం నగదు విభాగం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐలు) రూ.333 కోట్లకుపైగా విలువైన స్టాక్స్ విక్రయించారు. దేశీయ ఫండ్స్ (డిఐఐలు) రూ.776కోట్లను ఇన్వెస్ట్ చేశాయి.

ఎగుమతులకోసం ఇతర మార్కెట్లవైపు కేంద్రం చూపు
జిఎస్‌టి ప్రోత్సహకంతో మరింత పెరగాలి
విదేశీ వాణిజ్యం మధ్యంతర సమీక్షలో సురేష్‌ప్రభు

న్యూఢిల్లీ, డిసెంబరు 5: ఎగుమతిదారులు, ఎగుమతి సంస్థల సమాళ్యలు కొత్తగా వచ్చిన జిఎస్‌టిని సానుకూలంచేసుకుని వాటి ప్రయోజనాలను తీసుకుంటూ ఎగుమతులను మరింతగాపెంచేందుకు కృషిజరగాలని వాణిజ్యమంత్రిత్వశాఖ అభిప్రాయపడింది. మంగళవారం విదేశీ వాణిజ్యవిధానంపైమధ్యంతర సమీక్ష చేసిన కేంద్రం లోపాలను వెంటనే సవరించుకుంటూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో విశ్లేషణ చేసుకుని గణాంకాల ఆధారంగా ముందుకు వెళ్లాల్సినఅవసరం ఉందన్నారు. సరిహద్దుల్లో వాణిజ్యం పెరగాల్సి ఉందని భారత వ్యవసాయ ఆధారిత ఎగుమతులు మరింతగాపెరిగి రాబడులు పెరగాలని కేంద్రం భావించింది. భారత్‌ప్రతిపాదించిన వాణిజ్య ఎగుమతుల పథకం ప్రయోజనాలు రెండు నుంచి నాలుగుశాతానికి ప్రోత్సాహకాలను పెంచింది. విదేశీ వాణిజ్యవిధానంలో ఈ పెంపుదల ప్రధానంగా చర్చకువచ్చింది. ఇక సర్వీసెస్ ఎక్స్‌పోర్ట్స్ ఇండియా స్కీం ప్రోత్సాహకాలు రెండుశాతం పెంచారు. స్వీయధృవీకరణ ఎగుమతులకు అవసరమని, డ్యూటీఫ్రీ దిగుమతులు అనుమతించాలని సిఫారసులు వచ్చాయి. ఇక సుంకం క్రెడిట్ రాయితీలు 24నెలలకే పెంచారు. భారత్‌సాంప్రదాయ మార్కెట్లపైనే కాకుండా కొత్త మార్కెట్లు ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలపై ఎగుమతుల దృష్టిపెరగాలని సూచించింది. జిఎస్‌టి అమలువల్ల మన ఎగుమతులు మరింతగా పెరుగుతా యని సమీక్షలో అభిప్రాయపడ్డారు. కేంద్ర వాణిజ్యమంత్రి సురేష్‌ప్రభు తన విదేశీ వాణిజ్యవిధానం 2015-2020కి సంబంధించి మధ్యంతర సమీక్ష నివేదికను విడుదల

ఎన్నికల్లో 'ఒబిసి'కులాల ఓట్లే కీలకం!

గుజరాత్‌లో కుల ఓటు బ్యాంకుపై పార్టీల కన్ను



అహ్మదాబాద్, డిసెంబరు 5: గుజరాత్ ఎన్నికల్లో ఈసారి ఒబిసిల పాత్ర కీలకం అవుతున్నది. సౌరాష్ట్ర ఇతరప్రాంతాల్లో బలంగా ఉన్న పటీదార్లు బిజెపికి ఎంతో విధేయులుగా కొనసాగారు. పటేల్ కులస్తుల శక్తిమంతమైననేతగా ఉన్న అప్పటిక ముఖ్యమంత్రి కేశుభాయ్ పటేల్ పార్టీతో విభేదించి సొంతపార్టీని పెట్టుకోవడంతో మార్పులు జరిగాయి. గుజరాత్ పరివర్తన్ పార్టీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. ఇపుడు తాజా రాజకీయ సమీకరణాల్లో భాగంగా పాస్ నేత హార్దిక్‌పటేల్‌కు బిజెపికి వ్యతిరేకంగాప్రచారం చేస్తున్నా భారీఎత్తున జనం తరలివస్తున్నారు. హార్దిక్‌పటేల్ ర్యాలీల్లో ఎక్కడ చూసినా యువత ఎక్కువమంది కనిపిస్తున్నారు. కొందరు పాతతరం పటేల్‌నేతలు మాత్రం కాంగ్రెస్‌పార్టీతోనే ఉన్నారు. అలాగే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకూడా క్షత్రియ, హరిజన్, ఆదివాసి ముస్లిం(ఖామ్) విధానంతో ఎన్నికల్లో భారీ లబ్ధిపొందేందుకు వ్యూహం అమలుచేస్తోంది. దీనివల్ల పాత పటేళ్ల మాత్రం బిజెపికే ఉంటారని, యువత మాత్రం కాంగ్రెస్‌ను ఎంచుకుంటారన్న విశ్లేషనలున్నాయి. ఇతర వెనుకబడిన తరగతులకు చెందినవారి ఓటుబ్యాంకు ఇపుడు ఎన్నికల్లో కీలకం అయింది. లల్లూప్రసాద్ యాదవ్, ములాయంసింగ్ యాదవ్‌తరహాలో కంటే ముస్లిం యాదవ్ జోడీ ఎక్కువ కాలం నడిచింది. అదేపరిస్థితి ఇపుడు కాంగ్రెస్‌కు ఖామ్‌తో కొనసాగుతుందని అంచనా. పటీదార్లలో కేవలం యువత మాత్రమే కాంగ్రెస్‌వైపు చూస్తారని, పాతతరం మాత్రం బిజెపివైపే ఉంటారని అంచనా. ఒబిసిల్లో ప్రత్యేకించి ఠాకూర్లతో సమానంగా ఉన్న కోలిస్ కులస్తులు కూడా కీలకం అవుతున్నారు. 22నుంచి 24శాతం మంది ఓటర్లు వీరిలో ఉన్నారు. గుజరాత్‌లోమేజర్ కులాలపరంగా ఎస్‌టిలు 15.5శాతం జనాభాతో ఉంటే 27 సీట్లు వీరికోసం రిజర్వుచేసారు. ఒబిసి కులాల్లో కోలి ఠాకూర్లు 20-22శాతం మంది ముస్లిర్‌లు 9.5నుంచి 10శాతంమంది ఉన్నారు. కోలియేతర కులస్తులు, ఠాకూరేతర కులస్తులు 20-22శాతంగా ఉన్నారు. మొత్తం 147 కులాలు ఒబిసి జాబితాలో ఉన్నారు. ఇక షెడ్యూల్డు కులాలపరంగా జనాభాలో 7శాతంమంది ఉన్నారు. 13సీట్లు వారికి కేటాయించారు. ఇక పటీదార్లపరంగా 12-14శాతం మంది ఉన్నారు. హిందూ బనియా, జైన్‌బనియా, రాజ్‌పుత్, లోహానా, బ్రాహ్మిణ్, రాజ్‌పుత్‌లు 13-15శాతంమందివరకూ ఉన్నారు. ఒబిసిల్లో ముస్లింలను మినహాయిస్తే 1931 జనాభా ప్రకారం 35.6మంది జనాబా ఉన్నారు. చేతివృత్తుల కులాలు 6.1 శాతం మంది, భర్వాడ్ గదారియా రెండుశాతం, ఇతర మధ్యతరగతి కులాలు 3.3 శాతం మంది ఉన్నారు. భావనగర్‌జిల్లాల్లో కోలికులస్తులు నిర్ణయాత్మకంగా ఉన్నారు. సౌరాష్ట్ర, రాజ్‌కోట్ పరిసర స్థానాల్లో వీరి ప్రాబల్యమే ఎక్కువ. ముఖ్యమంత్రి రాజ్‌కోట్ వెస్ట్‌స్థానం, పాస్‌నేత లలిత్ వాసోయా పోటీచేస్తున్న ధోరాజీ స్థానాలు వీరి ప్రాబల్యం పైనే ఆధారపడి ఉన్నాయి. బిజెపి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఒబిసి ఓటర్లను రాబట్టేందుకు ప్రయత్నించి లెక్కకు మించిన సీట్లలో ఒబిసిలనే పోటీకి దించింది. ఒబిసి బిల్లును ప్రతిపక్షం పార్లమెంటులో ఎలా స్తంభింపచేసిందీ వాదిస్తోంది. అల్పేష్‌ఠాకూర్ కాంగ్రెస్‌లో చేరినా ఎలాంటి ప్రమాదం లేదని, వీరంతా ఎల్లవేళలా కాంగ్రెస్‌కే ఓటువేస్తారని అంచనా. ఇతర ఒబిసిలను మాత్రమే కాంగ్రెస్, బిజెపిలు ఊరించే పనిలో పడ్డాయి.

గుజరాత్‌లో బిజెపికే కొంతమొగ్గు

సీట్లు పెంచుకుంటున్న కాంగ్రెస్



అహ్మదాబాద్, డిసెంబరు 5: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలో భారతీయ జనతాపార్టీ కాంగ్రెస్ పార్టీ కంటే కొంతమేర విజయావకాశాలు ఎక్కువగానే ఉన్నట్లు సర్వేలు చెపుతున్నాయి. వారి ఓటుషేరు 43శాతం చొప్పున ఉన్నప్పటికీ ఎబిపిన్యూస్, లోక్‌నీతి సెంటర్‌ఫర్ స్టడీస్ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ (సిఎస్ డిఎస్)రెండు సంస్థలు సంయుక్త విశ్లేషణలో ఓట్లవాటా 43శాతం చొప్పున ఉన్నప్పటికీ కొంత మేర బిజెపికే విజయవకాశాలు ఎక్కువ ఉన్నట్లు చెపుతున్నారు. బిజెపి ఈ ఎన్నికల్లో మొత్తం 182 సీట్లకుగాను 91-99 సీట్లు గెలుచుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ 78-86 సీట్లవరకూ గెలుచుకునే అవకాశం ఉందని అంచనావేసింది. గుజరాత్‌లో రెండుదశల్లో ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. ఈనెల 9,14తేదీల్లో పోలింగ్ 18వ తేదీ ఓట్ల లెక్కింపు జరుగుతుంది. నవంబరు నెల 23,30 తేదీల్లో నిర్వహించిన నిశితపరిశీలనలో మొత్తం 3655 మంది ప్రజలను అభిప్రాయాలు తీసుకున్న సిఎస్‌డిఎస్ మొత్తం 50 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభిప్రాయసేకరణనిర్వహించింది. మొదటిసర్వే ఆగస్టులో నిర్వహిస్తే వోట్ల తేడా 30శాతంగా ఉంది. అక్టోబరు నెలలో నిర్వహించిన సర్వేలో ఆరుశాతం పాయింట్లు తగ్గాయి. నవంబరు నెలలో నిర్వహించిన సర్వేలో బిజెపి 113-121 సీట్లు కాంగ్రెస్ 58-64 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేసింది. పటీదార్ సమితి కన్వీనర్ హార్దిక్ పటేల్ ప్రాభవం 64శాతంనుంచి 58శాతానికి తగ్గిందని అంచనావేసింది. మధ్యగుజరాత్, పటీ దార్ల పటిష్ట ప్రాంతం అయిన సౌరాష్ట్రల్లో కూడా కాంగ్రెస్ పార్టీ కంటేబిజెపి ముందంజలో ఉందని అంచనావేసింది. పటీదార్లు, దళితులు కాంగ్రెస్ పార్టీకే ఓట్లు వేస్తారని, బిజెపి ఇతర కులాలకు చెందిన ఓట్లను రాబట్టుకోగలదని అంచనాలు న్నాయి. కోలిస్, అగ్రవర్ణాల ఓట్లు అన్నీ బిజెపికే పడతాయని అంటున్నారు. ఉత్తర గుజరాత్‌లో 53సీట్లు ఉన్నాయి. ఇక్కడ బిజెపికంటే కాంగ్రెస్‌కే ఎక్కువ ఆదరణ ఉన్నట్లు గుర్తించింది. గిరిజనప్రాంతాలు, వ్యాపార వర్గాలున్న ప్రాంతాల్లో పార్టీముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎబిపి టివి గణాంకాలను చూస్తే 43శాతం మంది వ్యాపారులు కాంగ్రెస్‌కు ఓటువేయాలనుకుంటున్నారు. 40శాతం మంది బిజెపిని ఎంచుకుంటున్నారు. వ్యాపార వర్గాలు జిఎస్‌టి అమలుపట్ల అసంతృప్తితో ఉంది. సౌరాష్ట్ర కచ్ ప్రాంతంలో 54 సీట్లు ఉన్నాయి. కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు, బిజెపి 45శాతం ఓట్లు సాధించగలవని అంచనా. 2012 గుజరాత్ ఎన్నికల్లో బిజెపి 47.85శాతం ఓట్లు రాబట్టింది. కాంగ్రెస్ 38.93 ఓట్లను రాబట్టుకోగలిగింది. బిజెపి 115 సీట్లు, కాంగ్రెస్ 71స్థానాల్లో గెలు పొందినట్లు తేలింది. మొత్తం మీద ఇప్పటికిప్పుడు మదింపుచేస్తే కాంగ్రెస్ పార్టీ బిజెపికి ఈ ఎన్నికల్లో గట్టిపోటీ ఇస్తుందని స్పష్టం అవుతున్నది. మరింత కష్టపడితే అధికారానికి చేరువకావడం పెద్ద కష్టమేమీకాదన్న భావన కాంగ్రెస్ పార్టీ నేతల్లో వ్యక్తం మవుతున్నది.

విశాల్ నామినేషన్‌ను తిరస్కరించిన ఇసి

ఉద్దేశపూర్వకంగానే తిరస్కరించారు: విశాల్

నాటకీయ పరిణామాల మధ్య విశాల్ నామినేషన్ ఆమోదం



చెన్నై, డిసెంబరు 5: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత మృతితో ఖాళీ అయిన ఆర్కే నగర్ ఉపఎన్నికకు సంబంధించి ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌ను ఇప్పటికే ఎన్నికల సంఘం (ఈసి) ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ఉప ఎన్నిక నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన సోమవారం సాయంత్రం సినీ హీరో విశాల్ తన మద్దతుదారులతో కలిసి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. మంగళవారం నామినేషన్లను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి విశాల్ నామినేషన్‌ను తిరస్కరించారు. విశాల్ సమర్పించిన నామినేషన్ పత్రాలు అసంపూర్తిగా ఉన్నాయని, అలాగే అందులో ఆయన నామినేషన్‌ను ప్రతిపాదించిన 10 మంది వ్యక్తుల్లో ఇద్దరు ఆర్కే నగర్ వాసులు కాకపోవడంతో ఆయన నామినేషన్‌ను తిరస్కరిం చామని రిటర్నింగ్ అధికారి స్పష్టం చేశారు. తర్వాత విశాల్ ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందిన రిటర్నింగ్ అధికారి ఆయన నామినేషన్‌ను ఆమోదించారు. ఆర్కే నగర్ నియోజకవర్గంలో ఆయన అధికార, ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీ ఇచ్చే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్న నేపథ్యంలో నామినేషన్ తిరస్కరణకు గురికావడం చర్చనీయాంశంగా మారింది. ఇది ఇలా ఉండగా విశాల్ నామినేషన్ తిరస్కర ణతో ఆర్కే నగర్ బరిలో అధికార అన్నాడిఎంకెకు చెందిన మధుసూదన్, ప్రతిపక్ష డిఎంకెకు చెందిన మరుదు గణేష్, శశికళ వర్గం నేత దినకరన్ ప్రధాన పోటీదారులుగా ఉన్నారు. 21న ఆర్కే నగర్ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది.

రోడ్డుపై ధర్నా...అరెస్టు

తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడంతో విశాల్ చెన్నైలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. తనను పోటీకి అనుమతించాలని డిమాండ్ చేస్తూ అనుచరులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని నిరసిస్తూ తన మద్దతుదారులతో కలిసి విశాల్ చేస్తున్న ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. ధర్నాకు అనుమతి లేదంటూ వారు విశాల్‌ను అరెస్టు చేశారు. ఉద్దేశపూర్వకంగానే తన నామినేషన్‌ను తిరస్కరించారని, దీని వెనుక కుట్ర ఉందని విశాల్ ఆరోపించారు. ఈ విషయమై ఆయన కోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

దీప నామినేషన్‌సైతం తిరస్కరణ

ఇది ఇలా ఉండగా జయలలిత మేనకోడలు దీపా జయకుమార్ నామినేషన్‌ను కూడా ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఆమె సమర్పించిన అఫిడవిట్‌లో లోపాల కారణంగా దీపా నామినేషన్‌ను తిరస్కరించామని ఎన్నికల సంఘం ప్రకటించింది. తన నామినేషన్ తిరస్కరణను రాజకీయ కుట్రగా దీపా అభివర్ణించారు.

ట్రంప్ ట్రావెల్ బ్యాన్‌కు సుప్రీంకోర్టు ఆమోదం

వాషింగ్టన్, డిసెంబరు 5: ముస్లిం మెజారిటీ దేశాల నుంచి ప్రజలు అమెరికాలోకి ప్రవేశించకుండా ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకువచ్చిన ట్రావెల్ బ్యాన్‌కు ఆ దేశ సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. ట్రంప్ అధ్యక్షుడైన వెంటనే ఆరు ముస్లిం దేశాలతో పాటు, ఉత్తరకొరియా, వెనిజులాలపై ట్రావెల్ బ్యాన్ విధించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కొందరు వ్యక్తులు ఫెడరల్ కోర్టును ఆశ్రయించారు. ట్రావెల్ బ్యాన్‌పై విచారణ చేసిన కోర్టు ట్రంప్ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పును వెలువరించింది. దీనితో ఇరాన్, సిరియా, సోమాలియా, ఛాద్, యెమన్, ఉత్తరకొరియా, వెనిజులా, లిబియా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ఇక అమెరికా పూర్తి స్థాయిలో ట్రావెల్ బ్యాన్ విధించనుంది. ట్రంప్ విధించిన ట్రావెల్ బ్యాన్‌పై గతంలో ఫెడరల్ కోర్టులు పాక్షికంగా సవరణలు చేశాయి. ప్రధానంగా అమెరికాలో స్థిరపడ్డ పౌరులతో రక్తసంబంధమున్న వారికి ఈ మినహాయింపును ఇచ్చాయి. అయితే అమెరికా ప్రభుత్వం మాత్రం ట్రావెల్ బ్యాన్ అనేది దేశ భద్రతకు సంబంధించిన విషయమంటూ కోర్టులో వాదించింది. ఈ వాదనతో ఏకీభవించిన సుప్రీంకోర్టు ఏకీభవించింది. అందులో భాగంగా ఫెడరల్ కోర్టులు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేసింది. ట్రావెల్ బ్యాన్‌పై పూర్తి స్థాయిలో అమలు చేయాలంటూనే న్యాయపరమైన అంశాలను పరిగణలోకి తీసుకోవాలని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనితో ప్రస్తుతం అధికారులు న్యాయ అంశాలను పరిశీలిస్తున్నారు.

ప్రభుత్వ లాంఛనాలతో శశికపూర్ అంత్యక్రియలు

హాజరైన అమితాబ్, షారుక్, అమిర్, శ్యామ్ బెనెగల్

ముంబయి, డిసెంబరు5: సోమవారం ముంబయిలోని కోకిలా బెన్ ధీరుభాయ్ ఆసుపత్రిలో మృతి చెందిన ప్రముఖ బాలీవుడ్ నటుడు శశి కపూర్ (79) అంత్యక్రియలు మంగళవారం మహారాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా జరిగాయి. జుహులోని స్వగృహం నుంచి ఉదయం 11:45 గంటల ప్రాంతంలో ఆయన పార్థివ దేహాన్ని అంబులెన్స్‌లో శాంటా క్రూజ్ హిందూ శ్మశాన వాటికకు తరలించారు. మృతదేహాన్ని తరలించే ముందు ఆయన దేహంపై త్రివర్ణ పతాకాన్ని ఉంచిన పోలీసులు, దహనానికి ముందు తొలగించారు. తర్వాత ఆయన మృతికి సంతాపంగా గాలిలోకి మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్, షారుక్ ఖాన్, అమిర్ ఖాన్, నసీరుద్దీన్ షా, సంజయ్ దత్, అనిల్ కపూర్, అభిషేక్ బచ్చన్, నందితా దాస్, అయాన్ ముఖర్జీ, హన్సల్ మెహతా, లారా దత్తా, దర్శకుడు శ్యామ్ బెనగాల్, దివార్ సినిమా రచయిత సలీమ్ ఖాన్, జావేద్ అక్తర్, కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలే, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు మహేష్ భూపతి తదితర ప్రముఖులు హాజరయ్యారు. అమితాబ్ బచ్చన్ శశి కపూర్ కుమారులు కునాల్, కరన్, కుమార్తె సంజనాను ఓదార్చారు. అలాగే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వందలాది మంది అభిమానులు శశి కపూర్ అంత్యక్రియలకు హాజరయ్యారు.



శశి కపూర్ పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న ప్రముఖులు



రామ మందిరంపై రాహుల్ వైఖరి ఏమిటి?

గుజరాత్ ఎన్నికల్లో అమిత్‌షా డిమాండ్



అహ్మదాబాద్, డిసెంబరు 5: రామ మందిరం వివాదంలో కాంగ్రెస్‌పార్టీవైఖరిని స్పష్టంచేయాలని బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా కాంగ్రెస్‌పార్టీని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు విచారణలో న్యాయవాది, సీనియర్ కాంగ్రెస్‌నేత రామజన్మభూమి వివాదం కేసు విచారణను 2019 సార్వత్రిక ఎన్నికల యేంతవరకూ వాయిదా వేయాలని ఎన్నికల అనంతరమే విచారణ చేపట్టాలని చేసిన సూచనమేరకు అమిత్‌షా గుజరాత్‌ఎన్నికల్లో రామమందిరనిర్మాణంపై కాంగ్రెస్‌వైఖరి స్పష్టంచేయాలని డిమాండ్‌చేశారు.కాంగ్రెస్ పార్టీ ద్వంద్వప్రమాణాలను అనుసరిస్తున్నదని అన్నారు.భారతీయ జనతాపార్టీ ఈ వివాదానికి సాధ్యమైనంతగా పరిష్కరించి ముగింపు పలకాలని చూస్తుంటే కాంగ్రెస్‌పార్టీ కావాలనే తాత్సారంచేస్తోందని విమర్శించారు. భావికాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ రామమందిర వివాదానికి సంబంధించి తన వైఖరిని తానయినా స్పష్టంచేయాలని పట్టుబట్టారు. ఒకవైపు రాహుల్‌గాంధీ ఎన్నికలు కావడంతో దేవాలయాలు సందర్శిస్తున్నారని అన్నారు. మరెఒవైపు రామజన్మభూమి కేసు విచారణ జాప్యం కావాలని కోరుకుంటున్నారని కాంగ్రెస్‌పార్టీ ఈ అంశంలో ద్వంద్వప్రమాణాలు అనుసరిస్తున్నట్లు వివరించారు. కాంగ్రెస్ వైఖరిని ఇకనైనా స్పష్టంచేయాలన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని కాంగ్రెస్ కోరుకోవడంలేదన్నారు. సుప్రీంకోర్టు సత్వరమే విచారణ పూర్తిచేస్తే అయోధ్యలో గొప్ప రామమందిరాన్ని నిర్మించగలమని అమిత్‌షా వెల్లడించారు. సున్నీవక్ఫ్‌బోర్డు తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ అయోధ్యకేసును 2019 జులై తర్వాత విచారణ చేపట్టాలని కోరిననంగతి తెలిసిందే. అయితే సుప్రీంకోర్టు మాత్రం విచారణ లన్నింటినీ 2019 ఫిబ్రవరి 8వ తేదీ చేపడుతున్నట్లు ప్రకటించింది. అలహాబాద్ కోర్టు తీర్పుపై దాఖలైన 13 అప్పీళ్లను విచారణచేపడతామని వివరించింది. ఈకేసును బాబ్రిమసీదు ప్రాంతాని నిర్మోహ అఖారా, రామజన్మభూమి, సున్నీ వక్ఫ్‌బోర్డులకు చెందిన స్థలంగా అభిప్రాయపడుతూ వీటిని విభజించింది.

గుజరాత్ ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి



హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: బిజెపి తెలంగాణ రాష్ట్ర శాసనసభాపక్ష నాయకుడు జి.కిషన్‌రెడ్డి గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 7వ తేదీ వరకు గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. సోమవారం అహ్మదాబాద్‌లో.. మంగళవారం సూరత్‌లో తెలుగు ప్రజలు ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన సభల్లో ఆయన పాల్గొన్నారు. గుజరాత్ అభివృద్ధిలో తెలుగువారు కూడా కీలకపాత్ర పోషిస్తున్న నేపథ్యంలో తెలుగు ప్రజలందరూ బిజెపికి మద్దతిచ్చేవిధంగా, తద్వారా నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు సహకరించాలని కిషన్‌రెడ్డి తన ప్రచారంలో వారికి విజ్ఞప్తి చేశారు.

సంపన్నులకోసమేనా బిజెపి?

ప్రధాని మోడీకి రాహుల్ రోజువారీ ప్రశ్నలు

అహ్మదాబాద్, డిసెంబరు 5: భారతీయ జనతాపార్టీ ప్రభుత్వాలు కేవలం సంపన్నులకోసంమాత్రమే పనిచేస్తాయా అని కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ మంగళవారం మరో ప్రశ్నను సంధించారు. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి, ద్రవ్యోల్బణం వంటివి పట్టించుకోరా అని ప్రశ్నించారు. పాలు, పప్పుదినుసులు, వంటగ్యాస్, ఉల్లిగడ్డలు, టమోటాలు వంటి వాటిధరలు ఏవిధంగా పెరిగాయో కూడా వాటిధరలతో సహా పట్టికవేసి నరేంద్రమోడీ వీటిపై ఏం జవాబు చెపుతారని ప్రశ్నించారు. మొదట ఈ గణాంకాల్లో కొన్ని తప్పులు దొర్లినా తర్వాత వాటిని సర్దుబాటుచేసి వాస్తవ గణాంకాలను పట్టీలరూపంలో ట్విట్టర్‌లో ప్రశ్నించారు. రాహుల్‌గాంధీప్రతిరోజూ ఒక ప్రశ్నను తన ట్విట్టర్‌ద్వారా నరేంద్రమోడీని ప్రశ్నిస్తున్నారు. గుజరాత్‌లోని భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం కూడా తనప్రశ్నలపై సమాధానాలివ్వాలని డిమాండ్‌చేశారు.యువతలో పెరిగిపోతున్న నిరుద్యోగం, మహిళా భద్రత, విద్య, ప్రైవేటు విద్యుత్ కంపెనీలకు అనుచిత లబ్ధి, రాష్ట్ర రుణం, ప్రధాని ప్రతిష్టాత్మక పథకం అందరికీ పక్కాఇళ్లు వంటి వాటిపై ప్రశ్నలు సంధించారు. ప్రధాని మోడీ సైతం రాహుల్‌ప్రశ్నలపై తనదైనశైలిలో స్పందించారు. ఎఐసిసి అధ్యక్ష ఎన్నికను ఔరంగజేబ్ సింహాసనం అధిష్టించిన తీరుగా ఉందని ఎద్దేవాచేశారు. ప్రభుత్వవిద్యపై కాంగ్రెస్ కాకిలెక్కలు చెపుతోందని, యుపిఎ,ఎన్‌డిఎ హయాంలో గుజరాత్‌లలో పెట్టిన ఖర్చును వివరించారు. రెండుదశల పోలింగ్‌ముగిసేంతవరకూ ఈ ట్విట్టర్ ప్రశ్నల శరసంధానం నిలవదని కాంగ్రెస్ వర్గీయులు చెపుతుంటే ధీటుగా స్పందిస్తామని బిజెపినేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు.

శరద్ యాదవ్, ఆలీ అన్వర్‌లపై అనర్హత వేటు!

రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు ఉత్తర్వులు



న్యూఢిల్లీ, డిసెంబరు 5: రాజ్యసభ సభ్యులుగా జెడియు రెబెల్ వర్గం శరద్ యాదవ్, ఆలిఅన్వర్‌లు అనర్హులని రాజ్యసభ చైర్మన్ ఎం వెంకయ్యనాయుడు ప్రకటించారు. జెడియు నితీష్ వర్గం నాయకుడు ఆర్‌సిపిసింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన రాజ్యసభ చైర్మన్ ఈ పిటిషన్ రాజ్యాంగంలోని పదవ అధికరణం కింద దాఖలయిందని, శరద్ యాదవ్, ఆలి అన్వర్‌అన్సారిలు రాజ్యసభ సభ్యులుగా కొనసాగేందుకు అర్హత కోల్పో యారని ప్రకటించారు. రాజ్యాంగంలోని పదవ అధికరణం రెండోపే రా(1)(ఎ) సెక్షన్‌ప్రకారం వీరిద్దరికీ కొనసాగే అర్హతలేదని ఈ ఉత్తర్వులు వెనువెంటనే అమలులోనికి వస్తాయని అన్నారు. ఆర్‌సిపి సింగ్ ఒక ఫేస్ బుక్ పోస్టులో ఈ వివరాలు వెల్లడిస్తూ రాజ్యసభ చైర్మన్ జారీచేసిన తీర్పు కాపీని కూడా జతచేసారు.జనతాదళ్ జాతీయ అధ్యక్షుడు నితీష్‌కుమార్ తోపాటు సంఘటితంగా నిలిచిన జెడియు కార్యకర్తలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీహర్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వర్గం దాఖలుచేసిన పిటిషన్ ఆధారంగా రాజ్యసభ చైర్మన్ శరద్‌యాదవ్, అన్సారిలను అనర్హులుగా ప్రకటించారు. మహాకూటమిగా ఏర్పడిన తర్వాత సీనియర్ నేత జెడియు అధ్య క్షుడు శరద్‌యాదవ్, అన్సారిలు జెడియులోని ఒక వర్గం నితీష్‌కుమార్‌తో పొడసూపిన అభిప్రాయ బేధాలతో విడిపోయారు. ఆర్‌జెడి, కాంగ్రెస్‌లతో మహాకూటమిగా ఏర్పడి బిజెపిని ఓడించిన తర్వాత తిరిగి అదే బిజెపితో పొత్తులు కుదుర్చుకుని నితీష్‌కుమార్ పదవిని కాపాడుకున్నారని జెడియు యాదవ్ వర్గం ఆరోపించింది. అయితేమెజార్టీ వర్గం నితీష్ వెంట నడవడంతో యాదవ్ వర్గం అన్నివైపులనుండీ సమస్యలు ఎదుర్కొంటున్నది.

9 అమెరికా మీడియా సంస్థలపై విదేశీ ముద్రవేసిన రష్యా



రష్యా అధ్యక్షుడు పుతిన్

మాస్కో, డిసెంబరు 5: అగ్రరాజ్యం అమెరికా, రష్యాల మధ్య ఈమధ్యకాలంలో పలు విభేదాలు తలెత్తాయి. తాజాగా రష్యాకు చెందిన ఓ మీడియా సంస్థను విదేశీ ఏజెంట్‌గా రిజిస్టర్ చేసుకోవాలని అమెరికా బలవంతపెట్టింది. దీనితో ఆ దేశం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన రష్యా అమెరికాకు గట్టి షాకిచ్చింది. తమ దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తొమ్మిది అమెరికా మీడియా సంస్థల ఔట్‌లెట్లపై విదేశీ ముద్ర వేసింది. ఇటీవల రష్యాకు చెందిన ఆర్‌టీ టెలివిజన్ సంస్థ అమెరికా బలవంతంతో అక్కడ విదేశీ ఏజెంట్‌గా రిజిస్టర్ చేసుకుంది. ఈ నేపథ్యంలో రష్యా సంచలన నిర్ణయం తీసుకుంది. వాయిస్ ఆఫ్ అమెరికా, రేడియో ఫ్రీ యూరప్ సహా తొమ్మిది అమెరికన్ మీడియా సంస్థలను విదేశీ సంస్థలుగా రిజిస్టర్ చేసింది. ఈ మేరకు వివరాలను రష్యా న్యాయశాఖ బుధవారం వెల్లడించింది. ఇకపై సదరు తొమ్మిది మీడియా ఔట్‌లెట్లు విదేశీ ఏజెంట్లుగా కార్యకలాపాలు కొనసాగిస్తాయని న్యాయశాఖ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. రష్యా చట్టం ప్రకారం విదేశీ ఏజెంట్లుగా నమోదు చేసుకున్న సంస్థలు తమ సిబ్బంది, ఆర్థిక వ్యవహారాలపై పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంటుంది. దీనివల్ల ఇప్పటికే అనేక ఎన్జీవోలు మూతపడ్డాయి.

టిటిడి అవసరాలకు ఎపి డెయిరీలనుంచి నెయ్యి కొనుగోలుచేయాలి

టిటిడికి శాసనసభహామీల కమిటీ సూచన



మంగళవారం టిటిడి సమావేశంలో మాట్లాడుతున్న జెఇ అశోక్‌సింఘాల్

తిరుపతి,డిసెంబర్ 5 ప్రభాతవార్త: ప్రముఖ ధార్మికసంస్థ టిటిడిలో అవసరాలకు వినియోగించే నెయ్యిని ఆంధ్రప్రదేశ్‌లోని డెయిరీల నుంచి కొనుగోలుచేయాలని,ఇందుకు టిటిడి కూడా ఆదిశగా చర్యలు తీసుకోవాలని శాసనసభ హామీల అమలుకమిటీ సభ్యులు జోగేశ్వర్‌రావు సూచించారు. దీనివల్ల రాష్ట్రంలోని రైతులకు ,డెయిరీలకు మంచి ధరవస్తుందని అన్నారు. టిటిడిలో రోజుకు 12టన్నుల నెయ్యిఅవసరం వుంటుందని,ఈ నెయ్యిని రాష్ట్రంలోని డెయిరీలనుంచే కొనుగోలుచేయాలని సూచించారు. దీనిపై టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ మాట్లాడుతూ పాన్‌ఇండియా టెండర్ విధానంతో 65శాతం ,35శాతం రెండు కంపెనీల నుంచి కోనుగోలుచేస్తున్నామని అన్నారు. 2017 జిఎస్‌టి విధానం వల్ల దేశం అంతా ఒకేరేటు అమలులోవున్నందున ఎవరైనా టెండర్‌లో పాల్గోనవచ్చని వివరించారు. 12టన్నులపెద్దమొత్తం నెయ్యికారణంగా ఏపిలోని బిడ్‌దాఖలుకు ముందుకు రావడంలేదని, మీరు ప్రతిపాదించిన విషయాన్ని బోర్డుసమావేశంలో వుంచడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం తిరుపతిలోని శ్రీపద్మావతిఅతిధిగృహంలో శాసనసభ హామీల అమలుకమిటీ ఛైర్మన్ గొల్లపల్లి సూర్యారావు అధ్యక్షతన టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, తిరుపతి జెఇవో పోలాభాస్కర్ సమక్షంలో టిటిడి అధికారులతో టిఇటడిలో గోవుల సంరక్షణ, నెయ్యికొనుగోళ్ళపై కమిటీ సమీక్షించింది. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ గతంలో తిరుపతి పర్యటన సమయంలో శాసనసభహామీల అమలుకమిటీ సూచనలను టిటిడి పాటించి అమలుచేయడం సంతోషనీయమన్నారు. హిందూధర్మంలో గోవుకు విశిష్టస్థానం వుందని, గోవుల సంరక్షణకు టిటిడి తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని శాసనసభ హామీల అమలుకమిటీ తెలిపింది. ఈ సమీక్షలో కమిటీ సభ్యులైన ఎమ్మెల్యేలు రమేశ్‌బాబు, వీరాంజనేయులు,నారాయణస్వామి, రఘుపతి,టిటిడి సివిఎస్‌వో ఆకే రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం టిటిడి అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న జెఇఒ శ్రీనివాసరాజు

ధార్మిక కార్యక్రమాలలో అదనపుప్రసాదాలకే ధరలు పెంపు

తిరుమల,డిసెంబర్ 5 ప్రభాతవార్త: టిటిడితోబాటు ఇతర సంస్థలు నిర్వహించే ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే **టిటిడి జెఇఒ శ్రీనివాసరాజు** భక్తులకు అందించే శ్రీవారి ప్రసాదాలకు ధరలు పెంచామని, ఈ ధరలు వర్తిస్తాయని తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు వెల్లడించారు. ప్రైవేటు కార్యక్రమాలకు ప్రసాదాలు అందించడంలేదని వివరణ ఇచ్చారు. తిరుపతిలోని పద్మావతిఅతిధిగృహంలో మంగళవారం అధికారులతో సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఇవో శ్రీనివాసరాజు మాట్లాడుతూ టిటిడి నిర్వహించే శ్రీనివాసకల్యాణాలు,ఇతర ధార్మిక సంస్థలు నిర్వహించే ధార్మిక కార్యక్రమాలలో అదనపు లడ్డూలప్రసాదాలు అందించాలని భక్తులు కోరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం తిరుమల వెలుపల నిర్వహించే ధార్మిక కార్యక్రమాలకు 10పెద్ద లడ్డూలు, 10వడలు, 200చిన్న లడ్డూలు, 1000మినీ లడ్డూలు సాధారణ ధరలకు అందిస్తున్నట్లు చెప్పారు. ధార్మిక కార్యక్రమాల నిర్వాహకులు అదనంగా ప్రసాదాలు కోరితే పెంచిన ధరలను వర్తింపజేసి ,పరిమితంగా ప్రసాదాలను అందజేస్తామన్నారు. శ్రీవారి లడ్డూల ఉత్పత్తిని గతంలోకంటే పెంచలేదని, అందుబాటులో నిల్వవున్న ప్రకారం పరిమితంగానే ప్రసాదాలను ధార్మిక కార్యక్రమాలకు అందిస్తామని వివరించారు. ప్రైవేటు కార్యక్రమాలకు లడ్డూప్రసాదాలను అందించేదిలేదని జెఇవో శ్రీనివాసరాజు స్పష్టం చేశారు.

క్షణికావేశాలలో తెల్లారుతున్న బతుకులు

- తాజాగా నరసరావుపేటలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవన్మరణం, సమిధలవుతున్న చిన్నారులు

- మానసిక పరిపక్వతలేకనే బలవన్మరణాలు



బిడ్డలతో సహా రైలుకింద పడి బలవన్మరణానికి పాల్పడిన విజయలక్ష్మి, దిగ్విజయ, గణేష్‌లు (ఫైల్)

నరసరావుపేట,(గుంటూరుజిల్లా), డిసెంబర్ 5 ప్రభాతవార్త: 'అర్థంపర్థం లేని ఆవేశాలు నిండు జీవితాలను బలి తీసుకుంటున్నాయి...ఆలుమగలు మధ్య వచ్చే క్షణికావేశాలు కుటుంబాల బతుకులను తెల్లారుస్తున్నాయి...అనుమానాలతో అంతరాలు పెరిగి అగాదాలను సృష్టిస్తున్నాయి...అబం శుభం ఎరుగని చిన్నారుల జీవితాలను సైతం ఇటువంటి సంఘటనలు బలి తీసుకుంటున్నాయి.' ప్రస్తుత సమాజంలో కుటుంబాలలో రేగుతున్న కలతలు తీవ్రమైనటువంటి పరిణామాలకు దారి తీస్తున్నాయి. సాధారణమైన చిన్న విషయాలకు సైతం ఆందోళన చెందుతున్న భార్యాభర్తలు తమ జీవితాలను అర్థాంతరంగా ముగించేస్తున్నారు. నూరేళ్ళ నిండు జీవితాలను బలిపెట్టడంతో పాటు చిన్నారుల భవిష్యత్తును సైతం చిదిమేస్తున్నారు. ఇందుకు తాజా ఉదాహరణ గుంటూరుజిల్లా నరసరావుపేట పట్టణంలో చోటు చేసుకున్న బలవన్మరణం సంఘటన. ప్రకాశంజిల్లా పంగులూరు మండలం రామకూరుకు చెందిన పెనుబోతు సోమశేఖర్ విజయలక్ష్మికి కొన్నేళ్ళ క్రితం వివాహమైంది. వారికి దిగ్విజయ, గణేష్ అనే ఇరువురు చిన్నారులు ఉన్నారు. ఉమ్మడి కుటుంబం కావడంతో సోమశేఖర్ భార్య విజయలక్ష్మితో కలిసి తండ్రితోనే జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన చిన్నపాటి కుటుంబ సమస్యలు భార్యాభర్తల మధ్య తరచుగా వాగ్వివాదాలకు దారి తీశాయి. క్షణికావేశంలో విజయలక్ష్మి తనువు చాలించాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే ప్రకాశంజిల్లా నుండి తన సొంత గ్రామమైన నాదెండ్ల మండలం అప్పాపురానికి చేరుకుంది. ఆరేళ్ళ వయస్సు ఉన్న కూతురు దిగ్విజయను, నాలుగేళ్ళ వయస్సు ఉన్న కుమారుడు గణేష్‌ను వెంట తీసుకొని నరసరావుపేటకు చేరుకుంది. చిలకలూరిపేటలో కూతురు, కొడుకుతో ఫోటోలను తల్లి విజయలక్ష్మి దిగింది. సాయంత్రం నరసరావుపేటకు చేరుకున్న విజయలక్ష్మి స్థానిక మార్కెట్ సెంటర్‌లోని పట్టాల వద్దకు చేరుకొని గూడ్స్‌రైలు వస్తున్న సమయంలో పిల్లలిద్దరిని చున్నీతో కట్టివేసి పట్టాలపైకి నెట్టివేసింది. తాను సైతం పట్టాలపైకి వెళ్ళింది. ఈ సంఘటనలో రైలు ఢీకొని వారి ముగ్గురు శరీరాలు తునాతునకలయ్యాయి. దీంతో స్థానికులు ఒక్కసారిగా అక్కడకు చేరుకున్నారు. రైల్వే పోలీసులు వారి శరీరాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

రెండు కుటుంబాలలో తీరని విషాదం

గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన రెండు కుటుంబాలలో ఒకే ఒక్క సంఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. గుంటూరుజిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామానికి చెందిన విజయలక్ష్మికి ప్రకాశంజిల్లా పంగులూరు మండలం రామకూరుకు చెందిన పెనుబోతు సోమశేఖర్‌తో వివాహమైంది. సోమవారం విజయలక్ష్మి తన ఇద్దరి పిల్లలతో నరసరావుపేటలో రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడగా విషయం తెలుసుకున్న విజయలక్ష్మి భర్త సోమశేఖర్ ప్రకాశంజిల్లాలో పురుగుమందు సేవించి తనువు చాలించాడు. ఒకే రోజు నలుగురు కుటుంబసభ్యులు మృతిచెందడంతో వారికి చెందిన రెండు కుటుంబాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. ఇరువురి కుటుంబాలకు చెందిన సభ్యులకు ఈ సంఘటన కోలుకోలేని మనోవేదనను కలిగించింది. పెద్దగా ఆర్థిక సమస్యలు లేవని చెప్తున్న వారి కుటుంబాలలో ఈ సంఘటన క్షణికావేశంలోనే జరిగి ఉంటుందని ఆయా గ్రామాలకు చెందిన వారు భావిస్తున్నారు. మొత్తం మీద జీవితంపై కనీస అవగాహన, మానసిక పరిపక్వత లేని కారణంగానే చోటు చేసుకున్నట్లు భావిస్తున్నారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు ఎక్కడ ?

ఎంపి వినోద్‌ను ప్రశ్నించిన నిరుద్యోగులు

కరీంనగర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి: ఉద్యోగాల నియామకాలపై జరుగుతున్న ఆలస్యంపై ఒక నిరుద్యోగి ఎంపి వినోద్‌కుమార్‌తో వాగ్వివాదానికి దిగడం కలకలం రేపింది. మంగళవారం మధ్యాహ్నం స్థానిక గ్రంథాలయంలో వైపై ప్రారంభానికి వచ్చిన ఎంపితో ఉద్యోగ నియామకాల క్యాలండర్ జాప్యం జరుగుతుందని మూడున్నర సంవత్సరాలలో నియామకాలు చేపట్టడం లేదని చేపట్టిన కొన్ని గ్రూప్ 2 వంటి నియామకాలు నిలిపివేసారు. అందులో తప్పులు దొర్లడం నిరుద్యోగులకు విశ్వాసం సన్నగిల్లిందని యోగి అనే నిరుద్యోగి వాదనకు దిగడంతో ఎంపి వినోద్ అసహనానికి గురయ్యారు. అందరికి ఉద్యోగాలు కల్పించడం కష్టతరం విభజన సందర్భంగా సంవత్సరకాలం వృదా అయింది. తెలంగాణ రాష్ట్రం పురిటినొప్పులు పడుతుంది. టిఎస్‌పిఎస్‌సి ని ఏర్పాటుచేసి నిజాయితిపరుడైన ఘంట చక్రపాణిని నియమించారు. నిరుద్యోగులు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయంపై కూడా దృష్టిపెట్టాలని కోరారు. నిరుద్యోగులు ఉద్యోగపరీక్షల కోసం సన్నద్ధమయ్యేందుకు లైబ్రరీని పరిశీలించి పుస్తకాలు, వైపై వంటి సౌకర్యం ఏర్పాటుచేస్తున్నామని వివరించారు. యోగి ఆవేదనతో ఏకీభవిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవీందర్‌రెడ్డి విస్తుపోయి యోగిని ఆయన చాంబర్‌లోకి లాక్కెళ్లి సమాధానం చెప్పే ప్రయత్నం చేసారు. సుమారు 40 నిమిషాలపాటు వాదోపవాదాలు జరిగాయి.

సిఎం కెసిఆర్ ఈనెలాఖరుకు ఫ్యాక్టరీ పునరుద్ధరించకుంటే...?

టిడిపి ఆధ్వర్యంలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తాం...

టిడిపి ప్రభుత్వం వస్తే రైతులకు 20వేల కోట్లు కేటాయిస్తాం

రైతులు కన్నీరు కారిస్తే... ప్రభుత్వ పతనం ఖాయం: టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ



మంగళవారం మెట్‌పల్లిలో చెరుకు రైతుల దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ

మెట్‌పల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త: రాష్ట్రంలోని మూడు షుగర్ ఫ్యాక్టరీలను ఈనెల ఆఖరి లోపు ప్రభుత్వం పునరుద్ధరించకుంటే సిఎం నివాసమైన ప్రగతి భవన్‌ను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రమణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం ఆయన చెరుకు రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటైన పునరుద్ధరణ కమిటి దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసి రైతుల అభివృద్ధి కోసం రూ.20 వేల కోట్లు కేటాయిస్తామన్నారు. షుగర్ ఫ్యాక్టరీలు మూసివేయడంతో... ఫ్యాక్టరీలను నమ్ముకుని లక్షలాది మంది కార్మికులు, కర్షకులు, వ్యాపారస్థులు రోడ్డున పడ్డారని వారికోసమైన మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను సిఎం కెసిఆర్, నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవిత చొరవ చూపి తెరిపించాలన్నారు. రాష్ట్రంలో రైతులు కన్నీరు కారిస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెలఖారున రాష్ట్ర చక్కెర కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడిస్తామన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి సాంబారి ప్రభాకర్ మాట్లాడుతూ...చెరుకు రైతుల కోసం పార్టీ తరుపున ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ తెరిపించే వరకు నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి పోరాడుతామన్నారు. షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం చేస్తున్న చెరుకు రైతులు చేస్తున్న దీక్షలకు తెలుగు దేశం పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు సాగర్‌రావు, మండలాధ్యక్షుడు కొమిరెడ్డి లింగారెడ్డి, పునరుద్ధరణ కమిటి కన్వీనర్ గురిజల రాజిరెడ్డి, చెరుకు రైతు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, దీక్షలో పాల్గొన్న అయిలాపూర్ గ్రామ రైతులు గుర్రాల నర్సారెడ్డి, మల్లారెడ్డి, కారిపెగి అంజిరెడ్డి, లింగంరెడ్డి, భూమరెడ్డి, రాజరెడ్డి, మల్లారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ముత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు టిటిడి సౌకర్యాలు భేష్

తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలి: శ్రీవారిని దర్శించుకున్న అసెంబ్లీ కమిటీ

తిరుమల,డిసెంబర్ 5 ప్రభాతవార్త: తిరుమలకు వస్తున్న శ్రీవారి భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు టిటిడి మరింతగా కృషిచేయడం అభినందనీయమని శాసనసభ హామీల అమలుకమిటీ ఛైర్మన్ గొల్లపల్లి సూర్యారావు అభినందించారు. ఈ కమిటీ సభ్యులు జోగేశ్వర్‌రావు ,ఎమ్మెల్యేలు రమేశ్‌బాబు, వీరాంజనేయులు, నారాయణస్వామి, రఘుపతి, ,అసెంబ్లీ అసిస్టెంట్ కార్యదర్శి కామేశ్వరి తదితరులు మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులతో తెలుగుప్రజలు సుఖసంతోషాలతో వుండాలని ప్రార్థించినట్లు తెలిపారు. వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లచేశారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి రిసెప్షన్ డిప్యూటీ ఇవో పి.హరీంధ్రనాథ్, ఓఎస్‌డి లక్ష్మీనారాయణ యాదవ్ స్వామివారి తీర్థప్రసాదాలు,శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు.

తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ

తిరుమల,డిసెంబర్ 5 ప్రభాతవార్త: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఏడుకొండల్లో భక్తుల రద్దీ మంగళవారం సాయంత్రానికి ఓ మోస్తరుగా వుంది. భక్తులు తక్కువగా వుండటంతో మంగళవారం సాయంత్రానికి స్వామివారి సర్వదర్శనానికి వైకుంఠం-2లో 23 కంపార్టుమెంట్లునిండి భక్తులు సర్వదర్శనానికి 6 గంటలు పడుతోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 43,683వేలమంది భక్తులు స్వామి వారిని మహాలఘుదర్శనంలో దర్శించుకుంటు న్నారు. భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపుల్లో సుమారు 2.52కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. కాగా టిటిడి ట్రస్టులకు 8.57లక్షలు రూపాయలు విరాళాలు అందాయి.

శ్రీవారిని దర్శించుకున్న వానమామలైజీయర్‌స్వామి

తిరుమల,డిసెంబర్ 5 ప్రభాతవార్త: కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి కరుణాకటాక్షాలతో లోకంసుభిక్షంగా వుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తమిళనాడు వంగనేరిలోని వానమామలై మఠాధిపతి శ్రీమత్ పరమ ఇత్యాధి మధురకవి వానమామలై రామానుజజీయర్‌స్వామి తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో దేశప్రజలు సుఖసంతోషాలతో వుండాలని ఆకాంక్షించారు. శ్రీవారి దర్శనార్థం మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న స్వామి,శిష్యులకు టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్, ఆలయ డిప్యూటీ ఇవో కోదండరామారావు ,అర్చకులు ఆలయమర్యాదలతో ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. మహద్వారం నుంచి ఆలయంలోనికి చేరుకున్న స్వామివారు శ్రీవారిని ర్శించుకున్నారు.రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్, ఆలయ డిప్యూటీ ఇవో కోదండరామారావు, పోటుపేష్కార్ అశోక్‌కుమార్, ఆలయపేష్కార్ రమేశ్ ,పారుపత్తేదార్‌రామచంద్ర, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజారావు స్వామివారి తీర్థప్రసాదాలు,శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు. శ్రీవానమామలై మఠానికి 31వ మఠాధిపతిగా కొనసాగుతున్నారు.

విద్య,వైద్య రంగాలలో అభివృద్ధే లక్ష్యం: మంత్రి కామినేని

కణేకల్లు,డిసెంబర్5ప్రభాతవార్త: ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యలక్ష్యంఅని వైద్యఆరోగ్యశాఖమంత్రి కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు.ఎక్కడా లేని విదంగా విద్య,వైద్య రంగానికి ఎక్కువగా ప్రాదాన్యత ఇచ్చి 2014 లో రూ.4వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.తల్లులు పిల్లల మరణాలు చగ్గించేందుకు రాష్ట్రంలో 16వేల ట్యాబ్ లను ఎ.ఎన్.ఎం లకు అందించామని అన్నారు.ట్యాబ్‌లలో బిడ్డపుట్టిన వెంటనే అందులో నమోదు చేసి హెచ్.ఒ..డి లకు సమాచారం అందించడం జరుగుతుందన్నారు.మంగళవారం అనంతపురం జిల్లా ,కణేకల్లు మండల కేంద్రంలో నూతనంగా రూ.2.25కోట్లతో నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని మంత్రులు కామినేనిశ్రీనివాసులు,కాలువశ్రీనివాసులు ,జిల్లా పరిషత్ చైర్మెన్ పూలనాగరాజు,మాజీ ఎమ్మెల్సీ మొట్టుగోవిందరెడ్డి,రాయదుర్గం మార్కెట్ యార్డ్‌చైర్మెన్ చంద్రహాస్,తదితరులు ప్రారంబించారు.

శ్రీకృష్ణదేవరాయ వర్శిటీ 18వ స్నాతకోత్సవం

ఎన్.టి.అర్ పేరు మీద బంగారు పతకం

అనంతపురము నిటి, డిసెంబరు 5 ప్రభాతవార్త: 18వ స్నాతకోత్సవంలో 109 బంగారు పతకాలు,తెలుగుపరిశోదనకు ఎన్.టి.అర్ పేరు మీద బంగారు పతకం, 25,777 మందికి పట్టాలు, అన్ని విభాగాలలో పండుగ వాతావరణంతో స్నాతకొత్సవం సన్నాహాలు జరుగుతున్నాయని ఏస్కేయూ ఉపకులపతి కె.రాజగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎస్కేయూలో విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ... 18వ స్నాతకోత్సవంలో 109 బంగారు పతకాలు, 6నగదు అవార్డులు,18 ప్రత్యేక బహుమతులు, మెమొరియల్ ప్రైజెస్స్ 30 మొత్తం మీద 828 మంది ప్రత్యక్ష ంగాను,పరోక్షంగా 18,917 మంది ఇన్ అడ్వాన్స్ గా 6032 మంది పట్టాలను తీసుకోనున్నారన్నారు. అన్ని విభాగాలలో కలిపి 25,777 మంది పట్టాలను ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు.

పోలవరంపై పెదవి విరుస్తున్న ప్రతిపక్షాలు

- రేపే వైఎస్సార్సీ బస్సుయాత్ర

- అవినీతి ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్‌నేతలు

అమరావతి,డిసెంబర్5,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తలెత్తిన వివాదాన్ని ప్రతిపక్ష పార్టీలు తమకు అనుకూలంగా మార్చుకోవడానికి పోలవరం ప్రాజెక్టు జాప్యంపై పెదవి విస్తున్నారు.వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు గురువారం బస్సుయాత్ర చేపట్టి పోలవరం ప్రాజెక్టును సందర్శించి నిర్మాణ పనులపై ఆరా తీయనున్నారు.అలా కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేతలు ఉండవలి అరుణ్‌కుమార్, కెవివిపి రామచంద్రరావులు భాజపా,తెదేపా ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిసున్నారు.ఈ విమర్శలు చూస్తుంటే తల్లి కాంగ్రెస్,పిల్ల కాంగ్రెస్ ఒక్కటైయ్యారనే ఆరోపణలున్నాయి.గురువారం బస్సుయాత్ర సందర్భంగా పార్లమెంట్ సభ్యులు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలతో సందర్శన చేయాలని ఆపార్టీ అధిష్టానం సూచించింది.ఇదిలా ఉండగా ప్రాజెక్టు నిర్మాణంలోను,రెండవ పర్యాయం పిలిచిన టెండర్ వ్యవహారంలో ప్రభుత్వం కమీషన్ల కోసమేనని,ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి,అక్రమాలు జరిగాయని వైసీపీ,కాంగ్రెస్ పార్టీల నేతలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు.ప్రాజెక్టు నిర్మాణంలో నిన్నామొన్నటి వరకు నోరు మెదపని ప్రతిపక్ష నేతలు కేంద్రం రాష్ట్రానికి తాజాగా ప్రాజెక్టు నిర్మాణం పనుల వ్యయం,జరిగిన పనులను,కొత్త టెండర్ల వ్యవహారంపై లేఖరాయడం స్పిల్‌వే,కాఫర్‌డ్యాంల నిర్మాణాలను నిలిపివేయాలని ఆదేశించడంతో ఇదే అదనుగా భావించిన ప్రతిపక్షాలు ఈ వ్యవహారాన్ని తమ రాజకీయ అనుకూలంగా మార్చుకోవడానికి వేగవంతంగా పావులు కదుపుతున్నారు.దీంతో రాష్ట్రజలవనరుల శాఖమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రతిపక్షాల ఆరోపణలకు ధీటుగా సమాధానం చెబుతూ ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం,వ్యయం పెరగడానికి కాంగ్రెస్ పార్టీనేతలే బాధ్యులని,వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భజనపరుల కారణంగానేనని తిప్పికొట్టారు.ప్రాజెక్టు నిర్మాణాన్ని గడువులోపే పూర్తిచేయడానికి కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణం మొదలైనప్పటినుంచి ప్రతిపక్షాలు పనికట్టుకొని తాము వేగంగా నిర్మించే ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకొంటూ వస్తున్నారని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పాలనలో జలయజ్ఞం పేరుతో దోచుకున్న నేతలు ఆ ప్రాజెక్టు నిర్మాణంపై మాట్లాడే అర్హత లేదని తిప్పికొట్టారు.ఇదిలా ఉండగా వైసీపీ నేతలంతా కేంద్రంపై ఒత్తిడి తీసుకొని వచ్చి రాష్ట్రప్రభుత్వం మెడలు విరిచి ప్రాజెక్టు నిర్మాణం చేయిస్తామని శపథం చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనులను కేంద్రమంత్రులు,అధికారులు పలుమార్లు పరిశీలించేలా చేయడం, పార్ల మెంటరీ కమిటీ రావడం,తెదేపా ఎంపి,ఎమ్మెల్యే,ఎమె ల్సీలు పలుమార్లు ప్రాజెక్టును సందర్శించారు.ప్రస్తుతం కాంగ్రెస్,వైసీపీ నేతలు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న విభేదాలతో తెరపైకి వచ్చారు.

ఎసిబి రహస్య విభాగం మేనేజర్ నిర్వాకం

విశాఖతో లింకులు, అవినీతి అధికారుల నిగ్గు తేల్చే పనిలో ఎసిబి

ప్రభతవార్త / విశాఖపట్నం

కీలక విభాగాల్లో పని చేసే అధికారులకు చిత్త శుద్ధి అవసరం. అందుకనే ఏమో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విభాగాల్లో పని చేసే అధికారులను తీసుకునే ముందు అనేక దర్యాప్తులు చేపడుతుంది. అన్నీ సక్రమంగా ఉంటేనే ఆ విభాగంలో ఆ ఉద్యోగిని నియమిస్తారు. ముఖ్యంగా సీబీఐ, ఏసీబీ వంటి ప్రత్యేక విభాగాలు ప్రభుత్వాలకు అత్యంత ప్రతిష్టాత్మకం. అవినీతి నిరోధకశాఖలో పోస్టింగ్ విషయంలోనే ఆ అధికారిపై ఎటువంటి మచ్చలు లేవని ఇంటిలిజెన్స్ ఇచ్చే నివేదికను ప్రమాణికంగా తీసుకొని పోస్టింగ్‌లు ఇస్తారు. మరి అటువంటి అధికారులే అవినీతికి పాల్పడితే సాధారణ ఉద్యోగుల సంగతి సరే సరి. అవినీతి నిరోధకశాఖలో రహస్య విభాగంలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న శోభన్ బాబు అవినీతికి పాల్పడ్డాడు. ఆయన వద్ద రహస్యంగా ఉండాల్సిన ముందస్తు దాడుల నివేదికలను యధేచ్ఛగా అవినీతి అధికారులకు ముందస్తు సమాచారం అందించేశాడు. దీంతో అవినీతి నిరోధకశాఖ అధికారులు దాడులు చేసే సమయాల్లో కొన్ని కేసులు నీరుగారిపోవడానికి ప్రధాన కారకుడయ్యాడు. ఏపీలో ఎంతో మంది అవినీతి అధికారులతో శోభన్‌బాబు పరిచయాలు పెంచుకున్నాడు. ముఖ్యంగా విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని కార్పొరేషన్, వాణిజ్యపన్నులు, రవాణా, అటవీ, రిజిస్ట్రేషన్లశాఖ అధికారులతో ఫోన్ సంభాషణలు చేశాడు. జూన్ 17వ తేదీన గాజువాక సబ్ రిజిస్ట్రార్‌పై దాడికి ఏసీబీ అధికారులు ఉపక్రమించేందుకు సిద్ధమయ్యారు. 15వ తేదీనే ఈ సమాచారం సదరు అధికారికి తెలిసిపోయింది. ఇలా అనేక మంది అధికారులతో సత్‌సంబంధాలు కొనసాగించిన శోభన్‌బాబు ఆశాఖ ఉన్నతాధికారులు వేసిన వలకు చిక్కాడు. ప్రాథమికంగా లభించిన ఆధారాల అనుగుణంగా ఏసీబీ డీజీపీ ఠాగూర్ విచారణకు ఆదేశించి మేనేజర్‌ను సస్పెండ్ చేశారు. అయితే ఇప్పటికే అవినీతి నిరోధకశాఖ అధికారులు కొంత మందిపై ఆదాయానికి మించిన ఆస్తులపై దాడులు చేసేందుకు రంగం సిద్ధం చేసుకొని ఉండవచ్చు. ఆ సమాచారం కూడా ఆయా అవినీతి అధికారులకు ఉదస్తు సమాచారం అందిఉండవచ్చని ఏసీబీ అధికారులు అనుమానిస్తున్నారు. ఇటీవల విశాఖకు చెందిన ఓ సర్వే ఇన్‌స్పెక్టర్ ఇంటిపై దాడులు నిర్వహించారు. అతని ఫోన్‌లో కూడా శోభన్‌బాబు పలు పర్యాయాలు మాట్లాడినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. అయితే ప్రస్తుతం ఎవరెవరితో శోభన్‌బాబు ఫోన్‌లో మాట్లాడారో ఆ అధికారుల జాబితాను సేకరించిన ఏసీబీ అధికారులు వారిపై దృష్టి పెట్టారు. దీంతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. ముఖ్యంగా విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు సంబంధించి వందల సంఖ్యలోనే ఫోన్ కాల్స్ అవినీతి అధికారులతో మాట్లాడినట్టు తేలడంతో సదరు

ఎసిబిలో వలలో ఎసిబి ఉద్యోగి

విజయవాడ క్రైం, డిసెంబర్ 5, ప్రభాతవార్త: ఏసిబి శాఖలో గుట్టుచప్పుడు కాక

వాయుకాలుష్యంతో క్రికెటర్లకు అస్వస్థత

ఢిల్లీ: గాలిలో ఆక్సిజన్‌శాతం తగ్గి కాలుష్యం మోతాదు పెరగటంతో భారత్ శ్రీలంక జట్ల మధ్య మూడో మ్యాచ్ రెండో రోజు ఆటలో కొంత విరామం ఏర్పడింది.. దీంతో కాసేపటి తర్వాత శ్రీలంక క్రికెటర్లు ముక్కులకు మాస్కులు ధరించి ఫీల్డ్‌లోకి వచ్చారు.. అంతేకాకుండా తాము ఈ పరిస్థితుల్లో ఆడలేమంటూ పట్టుబట్టారు.. ఇదే విషయమై పోఠాన్ మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీలో వాయుకాలుష్యం ఎక్కువగానే ఉందని పేర్కొన్నారు..





వాంతులు చేసుకున్న పలువురు క్రికెటర్లు

ఉదయం మ్యాచ్ జరుగుతుండగానే ఒక దశలో ఫీల్డ్‌లో ఉన్న సభ్యులు చాలా ఇబ్బందులకు లోనయ్యారు. కాగా డ్రెస్సింగ్‌రూమ్‌లోకి వచ్చేసి పలువురు వాంతులు చేసుకున్నారు.. ఈసందర్భంగా శ్రీలంక కెప్టెన్ దినేశ్ చండీమాల్ మాట్లాడుతూ, ఎలాంటి పరిస్థితుల్లో మేం క్రికెట్ ఆడాలి.. అసలు ఆడాలనే ఉంది.. అయితే తమ జట్టు సభ్యులు భద్రత కోల్పోతున్నామన్నారు.. ఫీల్డింగ్ చేయటానికి మైదానం అనుకూ లంగా లేదని పేర్కొన్నారు.. మా దృష్టిలో ఇదో ప్రత్యేక మైన కేసు అంటూ వ్యాఖ్యానించారు.

ఢిల్లీ:భారత్, శ్రీలంక జట్ల సభ్యులకు మంగళవారం ఫీల్డ్‌లోనే శ్వాసతీసుకోవటానికి చాలా ఇబ్బందులు పడ్డారు.. వాయుకాలుష్యం కారణంగా పలువురు అస్వస్థకు లోనవటం విచారకరం.. భారత బౌలర్ మహ్మద్ షమి మైదానంలోనే వాంతులు చేసుకున్నాడు.. 6వ ఓవర్ వేస్తున్న షమీ బౌలింగ్ చేస్తుండగానే ఫీల్డ్‌లోనే వాంతి చేసుకున్నాడు.. కాసేపటికి కుదుటపడి ఆ ఓవర్ పూర్తిచేశాడు.. తన ఓవర్ పూర్తవ్వగానే షమీ అంపైర్‌కు చెప్పి మైదానం నుంచి వెనుదిరిగాడు.



భారీ ఆధిక్యం

మరిన్నిక్రీడా వార్తలకు
vaartha.com
క్లిక్ చేయండి

ఢిల్లీ: ఇక్కడి ఫిరోజ్‌షా కోట్లా మైదానంలో భారత్ శ్రీలంక మూడో టెస్టు నాలుగో రోజు ఆటకు మంగళవారం పలు అవాంతరాలు ఏర్పడ్డాయి.. వాతావరణంలో ఆక్సిజన్ శాతం తగ్గి వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోవటంతో ఆట సజావుగా సాగలేదు.. మైదానంలో వాంతులు చేసుకున్నాడు.. దీంతో లక్మల్ విశ్రాంతి తీసుకోగా అతని స్థానంలో దానున్ శనకను జట్టులోకి తీసుకున్నారు.. ఇదిలా ఉండగా దానున్‌శనక ముఖానికి మాస్క్ ధరించి మైదానంలోకి వచ్చాడు..

డ్రింక్ బ్రేక్ సమయానికి భారత్ 24-1

ప్రస్తుతం 367 పరుగుల ఆధిక్యంలో ఉంది.. అప్పటికే కోహ్లీ (34), రోహిత్ (31) క్రీజ్‌లో ఉన్నారు.. తదుపరి కోహ్లీ అర్ధశతకం పూర్తిచేసి గమెగా బౌలింగ్‌లో లక్మల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారిపట్టాడు. కాగా మధ్యాహ్నం భోజనవిరామ సమయానికి భారత్ రెండు వికెట్ల నష్టానికి 51 పరగులు మాత్రమే చేయగలిగింది.. ధావన్ (15), పుజారా (17) నిలకడగా క్రీజ్‌లో ఉన్నారు.. సాయంత్రం డ్రింగ్ సమయం వచ్చేసరికి భారత్ రెండు వికెట్ల నష్టానికి 102 పరుగులుచేయగలిగింది.. ఇదిలా ఉంటే శ్రీలంక ముందు భారీ లక్ష్యం ఉంచేలా భారత జట్టు తీరు కన్పించింది..

అప్పటికే ధావన్ (35), పుజార (45) పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. స్కోరు 106 వద్ద ఉండగా భారత్ మూడో వికెట్ కోల్పోయింది.. పుజార (49) పరుగులు చేసి సిల్వ బౌలింగ్‌లో మాధ్యూస్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. తదనంతరం భారత్ బ్యాట్స్‌మెన్లు పరుగుల జోరును కొనసాగించారు.. భారీ ఆధిక్యం సాధించేలా మొదటి ఇన్నింగ్స్‌లో 163 పరుగులు కలుపుకుని 300 పరుగులకు పైగా ఆధిక్యం సాధించింది.. ఈ దశలో క్రీజ్‌లో ధావన్ (66), కోహ్లీ (3) నిలకడగా ఆడుతున్నారు. స్కోరు 144 వద్ద ఉండగా భారత్ 4వ వికెట్ కోలోపయింది.. ధావన్ (67) పరుగులు చేసి సందకన్ బౌలింగ్‌లో స్టంప్ ఔట్ అయ్యాడు..కాగా టీ బ్రేక్ సమయానికి భారత్ తన సెకండ్ ఇన్నింగ్స్ స్కోరు 4 వికెట్ల నష్టానికి 192 పరుగులుచేసింది.. దీంతో మొత్తంగా 355 పరుగుల ఆధిక్యంలోభారత్ నిలదొక్కుకుంది.. కోహ్లీ (25), రోహిత్ (28) మైదానంలో ఉన్నారు.

200మార్క్ దాటిన భారత్

ఒక దశలోభారత్ భారీ ఆధిక్యత వైపు దూసుకెళ్లింది.. రెండో ఇన్నింగ్స్‌లో 200 మార్క్‌ను దాటి సత్తాచాటుకుంది.. తొలి ఇన్నింగ్స్ అధిక్యం కలుపుకుని పరుగుల ఆధిక్యతతో భారత్ జోరుగా ఆడుతోంది..

246-5 వద్ద భారత్ డిక్లేర్

టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 246-5 పరుగులకు డిక్లేర్‌చేసింది.. శ్రీలంక విజయలక్ష్యం 410 పరుగులను నిర్దేశించింది.. రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్లు శిఖర్ ధావన్ (67), కెప్టెన్ విరాట్ కోహ్లీ(50), రోహిత్‌శర్మ (50) నాటౌట్‌గా నిలవగా, చటేశ్వర్ పూజారా (49), పరుగులుచేసి ఔటయ్యాడు.. కాగా శ్రీలంక జట్టులో బౌలర్లు లక్మల్, గమగే పెరేరా, డిసిల్వా , సందకన్‌లు ఒక్కొక్కటి చొప్పున వికెట్లు తీసుకున్నారు.. కాగా శ్రీలంక జట్టు విజయం సాధించాలంటే 410 పరుగులు చేయాల్సి వచ్చింది.

410 పరుగుల విజయలక్ష్యంతో శ్రీలంక బ్యాటింగ్

మూడో టెస్టులో భారత్ 246 పరుగులకు డిక్లేర్ ఇవ్వటంతో శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌ను 410 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగింది.. ఓపెన్లు కరుణ తర్నే , సమర విక్రమలు బ్యాటింగ్ క్రీజులోకి దిగారు.. శ్రీలంక స్కోరు 14 పరుగుల వద్ద ఉండగా, ఆ జట్టు తొలి వికెట్‌ను కోల్పోయింది..

సమర విక్రమ (5) పరుగులు చేసి మహ్మద్ షమీ బౌలింగ్‌లో అజింక్య రహానేకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.కాగా స్కోరు 31 వద్ద ఉండగా జట్టు రెండో వికెట్ కోల్పోయింది.. కరుణరత్నె 13 పరుగులు చేసి జడేజా బౌలింగ్‌లోసాహకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. వెంటనే శ్రీలంక మూడో వికెట్‌ను కోల్పోయింది.. లక్మల్ ఖాతా తెరవకముందే జడేజా బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు.

శ్రీలంక 31-3 స్కోరు వద్ద చివరి టెస్టు నాలుగోరోజు ఆట ముగిసింది.. శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు కోల్పోయి కేవలం 31 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ఓవరాల్‌గా భారత్ 410 పరుగుల ఆధిక్యాన్నిసాధించినట్లైంది.. కాగా శ్రీలంక 379 పరుగులువెనుకంజలో ఉంది.

తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 373 ఆలౌట్

శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 373 పరుగులకు ఆలౌట్ అయ్యింది.. ఓవర్‌నైట్ స్కోర్ 356 -9 తో ఆట ప్రారంభించిన శ్రీలంక మరో 17 పరుగులు మాత్రమే చేయగలిగింది.. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగులు ఆధిక్యం సాధించింది.

టెస్ట్ కెరీర్‌లో చండీమల్ అత్యధిక పరుగులు

శ్రీలంక బ్యాట్స్‌మెన్ దినేష్ చండీమల్ టెస్టుల్లో అత్యధిక పరుగులు నమోదు చేసుకున్నాడు.. నాలుగోరోజు ఆటలో 150 పరుగులు పూర్తిచేసి చండిమల్ షమి బౌలింగ్‌లో టెస్టు కెరీర్‌లో తన అత్యధిక స్కోరు 164 ను నమోదుచేసుకున్నాడు.

భారత్ రెండో ఇన్నింగ్స్ ప్రారంభం

లంకేయులతో భారత్ తన రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించింది.. తొలి ఇన్నింగ్స్ 536-7 డిక్లేర్ చేసిన సంగతి విదితమే. .కాగా శ్రీలంక తొలి ఇన్నింగ్స్ 373 ఆలౌట్‌కావటంతో 163 పరుగుల ఆధిక్యాన్ని భారత్ సాధించినట్లైంది..

తొలి వికెట్ కోల్పోయిన భారత్

రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారత్ తొలి వికెట్ కోల్పోయింది.. ఓపెనర్ విజయ్ (9) చేసి లక్మల్ బౌలింగ్‌లో డిక్వెలాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం మ్యాచ్‌కు వాతావరణ కాలుష్యం అడ్డంకిగా మారింది.. శ్రీలంక బౌలర్ లక్మల్ అస్వస్థతకు లోనయ్యాడు.. బౌలింగ్ చేస్తున్న సమయంలో అతను



బర్త్‌డే కానుక

టీమిండియా బ్యాట్స్‌మెన్ శిఖర్ ధావన్ తన 32వ పుట్టినరోజైన మంగళవారం నాడు కెరీర్‌లో 8వేల పరుగులు మార్కుకు చేరుకుని రికార్డు సృష్టించాడు. ధావన్ టెస్టు క్రికెట్‌లో 2000 పరుగులుసాధించిన 38వ భారత్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు.. అయితే ఈ ఘనతను ధావన్ సిక్సర్‌తో సాధించాడు. ఇవాళ జరిగిన మ్యాచ్‌లో ధావన్ 67 పరుగుల వ్యక్తిగత స్కోరు నమోదుచేసుకున్నాడు. కాగా ఫస్ట్‌క్లాస్ కెరీర్‌లో 8వేల పరుగుల క్లబ్‌లోనూ ధావన్ చేరాడు.. పుట్టినరోజున నాడు అర్ధశతకం చేయటం, 2వేల పరుగుల క్లబ్‌లో చేరటం ఎంతో సంతోషంగా ఉందని ధావన్ హర్షం వ్యక్తంచేశాడు. ఇదిలా ఉండగా, పూజార అవుటయ్యాక , వేగంగా పరుగులుచేయాలని ఆదేశాలు వచ్చాయని, కానీ తాను తనకు నచ్చిన విధంగానే ఆడానని, సరైన విధానంలో ఆడలనేదే తన లక్ష్యమని పేర్కొన్నాడు.. ఇందుకోసం తన మనస్సును ఎప్పుడూ పాజిటివ్‌గానే ఉంచుకుంటానని పేర్కొన్నాడు.

-ధావన్‌కు సచిన్ బర్త్‌డే గ్రీటింగ్స్

మీసం తిప్పటం మరువకు





మంగళవారం 32వ పుట్టినరోజు జరుపుకుంటున్న శిఖర్ ధావన్‌కు క్రికెట్ దిగ్గజం సచ్చిన్ శుభాకాంక్షలు తెలిపారు.. పుట్టినరోజు సందర్భంగా శిఖర్‌కు పలువురు క్రికెటర్లు అభినందనలు తెలిపారు.అభిమానులు పెద్దమొత్తంలో సోషల్ మీడియాలో ధావన్‌కు శుభాకాంక్షలు వెల్లడించారు.. ఇదిలా ఉండగా,, మ్యాచ్‌లో సెంచరీ హాఫ్ సెంచరీ చేపినపుడో,సెంచరీ చేసినపుడో ఫీల్డింగ్‌లో క్యాచ్ అందుకున్నప్పుడో ధావన్ మీసం తిప్పటం మనం చాలాసార్లు చూసే ఉంటాం.. ధావన్ చేసే ఆ పనిని ప్రధానంగా తీసుకున్న సచిన్.. హ్యాపీ బర్త్‌డే ధావన్.. నువ్వు ఇలాగే ధైర్యంగా ఆట కొనసాగించాలని కోకుతున్నా.. అలాగే నీ మీసం తిప్పటాన్ని మాత్రం మర్చిపోకు .. అంటూధావన్ మీసం తిప్పుతున్న ఫొటోను పెట్టి సచిన్ ట్వీట చేయటం విశేషం.. కాగా సచిన్‌తో పాటు ఐసిసి, బిసిసిఐ , వీరేందర్ సెహ్వాగ్, రోహిత్ శర్మ, హర్భజన్ సింగ్, హేమంగ్ బడానీ తదితరులు ధావన్‌కు సోషల్ మీడియాలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

భవిష్యత్తులో ఢిల్లీ మ్యాచ్‌లకు

వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటాం

ఢిల్లీ: భవిష్యత్తులో ఢిల్లీలో జరిగే మ్యాచ్‌లన్నింటికీ ముందే వాతావరణ పరిస్థితిని పరిగణలోకి తీసుకుని అనుమతిస్తామని బిసిసిఐ వెల్లడించింది.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఢిల్లీ ఫిరోజ్‌షా కోట్లాలో ఇలాంటి పరిస్థితి ఎదురైం దని పేర్కొంది.. మంగళవారం జరిగిన మ్యాచ్‌కు పలు అంతరాయాలుకల్గియని, పేర్కొంది.. ఇదిలా ఉండగా, వాయు కాలుష్యం విపరీతంగా పెరిగి పోయిన ఢిల్లీ లో అసలు మ్యాచ్‌లుఎందుకు నిర్వహి స్తారని జాతీయ హరిత ట్రిబ్యునల్ బిసిసిఐని ప్రశ్నించిన సంగతి విదితమే.. దీంతో మీడియా ఎదుట బిసిసిఐ తన స్పందన విన్పించింది.. ముమ్ముందు ఇలాంటి సంఘటనలు ఎదురు కాకుండా మ్యాచ్‌ల ప్రారంభానికి ముందే వాతావరణంలో కాలుష్యాన్ని పరిగణలోకి తీసుకుని నిర్ణయం ప్రకటిస్తామని బిసిసిఐ తాత్కాలిక కార్యదర్శి అమితాబ్ చౌదరి వివరణ ఇచ్చారు..



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.

ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం గర్హనీయం



గుంటూరు,డిసెంబర్5,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాపులను బిసిలలో చేరుస్తూ తీసుకున్న ఏకపక్ష నిర్ణయం గర్హనీయమని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశనశంకరరావు పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా బిసి సంఘనేతలు పెద్దఎత్తున కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ బిసి కమీషన్ చైర్మన్ మంజునాథ కమిటి నివేదికను ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధ హోదాకలిగిన ఛైర్మన్ రిపోర్టును తీసుకోకుండా కేవలం సభ్యుల రిపోర్టునే పరిగణలోనికి తీసుకోవడం రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. కాపులను బిసిల్లో చేర్చడంవలన ఎటువంటి నష్టం కలుగదని చెప్తున్న రాష్ట్రప్రభుత్వం ఏవిధంగా నష్టం కలగదో బిసిలకు వివరించాలన్నారు. న్యాయవాది వైకె మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. ఎబిసిడిఈ గ్రూపులున్నాయి కాని ఈ వర్గీకరణకు చట్టబద్ధత లేదని తెలిపారు. కాపులకు ఎఫ్ అనే గ్రూపు పెట్టి 5శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వారు ఆశాతంలోనే పోటీ చేస్తారని గ్యారెంటీ లేదని తెలిపారు. డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు 4శాతం కేవలం విద్యా,ఉద్యోగాలలో మాత్రమే ఇస్తేవారు 34శాతం పోటీ చేస్తున్నారని తెలిపారు. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఒకసారి బిసి రిజర్వేషన్ ఇస్తే బిసిలకు వచ్చే అన్ని ప్రతిఫలాలు అందుతాయని స్పష్టం చేశారు. రాష్ట్ర యువజన సంక్షేమసంఘం అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం బిసిలకు అన్యాయం జరిగేవిధంగా రిజర్వేషన్లు ఇస్తూ ఉంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంగిరేకుల ఆదిశేషు,జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నెబోయిన సుబ్బారావు,అధికార ప్రతినిధి బి.శ్రీను,రాష్ట్ర కార్యదర్శి వై.మురళి,పి.శ్రీనివాసరావు,అర్బన్ గౌడసంఘం అధ్యక్షులు అనుముల ఏడుకొండలు,యాదవసంఘం అధ్యక్షుడు పేరయ్య,మంగళగిరి,వినుకొండ నియోజకవర్గాల కన్వీనర్లు రాము,వేముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం అందజేశారు.

9న అవినీతి వ్యతిరేక సమ్మేళనం

గుంటూరు కల్చరల్,డిసెంబర్5,ప్రభాతవార్త : అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అమరావతి సాహితీమిత్రులు,ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్రశాఖ సంయుక్త నిర్వహణలో బ్రాడీపేట ఎస్‌హెచ్‌వో సమావేశమందిరంలో 9ఉదయం అవినీతి వ్యతిరేక కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ రావి రంగారావు తెలిపారు. చలసాని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ సమ్మేళనంలో వివిధ ప్రాంతాలకు చెందిన కవులు పాల్గొంటారన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన అవినీతి వ్యతిరేక కవితల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు.

ఉద్రిక్తత నడుమ మండల తెదేపా అధ్యక్షుని ఏన్నిక అభిప్రాయ సేకరణ

వట్టిచెరుకూరు,డిశంబర్5,ప్రభాతవార్త:
మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుని ఏన్నిక అభిప్రాయ సేకరణ రెండు వర్గాల మధ్య పోటాపోటిగా కోనసాగింది. వివరాల్లోనికి వెళితే మండల కేంద్రమైన వట్టిచెరుకూరు శివాలయ కళ్యాణ మండపం నందు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుని ఏన్నిక



అభిప్రాయసేకరణ చేస్తున్న పార్టీ పరిశీలకులు

మంగళవారం జరిగింది. ఈ ఏన్నికకు పార్టీ తరుపున పరిశీలకులుగా గుంటూరు తెలుగుదేశం పార్టీ అర్బన్ అధ్యక్షుడు చందు సాంబశివరావు, మాజీ మంత్రి దివి శివరాం, సుఖవాసి శ్రీనివాసరావులు పార్టీ పరిశీలకులుగా పాల్గోన్నారు. గతంలో ఒక వర్గం హాజరుకాకాపోవటంతో ఏన్నిక అనివార్యమైంది. ఈ ఏన్నికకు మండలం నుంచి గతంలో అధ్యక్షునిగా ఉన్న షేక్ హస్సేన్ మాష్టార్(గార పాడు),కోర్నెపాడు గ్రామానికి చెందిన మన్నవ పూర్ణచంద్రరావు పోటీలో ఉన్నారు. మండలంలోని 17 గ్రామల తెదేపా పార్టీ అధ్యక్షులతో పాటు సూమారు 51మంది అభిప్రాయాన్ని పరిశీలకులు తీసుకోన్నట్లు తెలిసింది. రెండు వర్గాలను విడివిడిగా ఒక్కొక్కరిగా అభిప్రాయాలు సేకరించారు. సాయంత్రం వరకు సేకరించిన అభిప్రాయాన్ని పార్టీ అధిష్టానానికి ఇస్తామని పరిశీలకులు తెలిపారు. మండలంలోని రెండు వర్గాల నాయకులు మండలపార్టీ అధ్యక్ష ఏన్నికకోసం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రెండు వర్గాలు భారీగా జనసమీకరణ చేశారు. 2014 అసెంబ్లీ ఏన్నికల నుంచి మండలంలో రెండు ప్రధాన గ్రూపులుగా నాయకులు విడిపోయారు. అప్పటినుంచి వీరిఇద్దరి మధ్య ఆధిపత్యపోరు కోనసాగుతుంది. ఈ ఏన్నికకు చేబ్రోలు సర్కిల్ సిఐ జి.రవికుమార్ ఆధ్వర్యంలో ఇద్దరు యస్‌ఐలు,సూమారు 30మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్కంఠబ రితంగా సాగిన ఈ ఏన్నిక అభిప్రాయ సేకరణ చివరకు ప్రశాంతవాతావరణంలో జరగటంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

GOVERNMENT OF INDIA
MINISTRY OF FINANCE
DEPARTMENT OF FINANCIAL SERVICES
DEBTS RECOVERY TRIBUNAL-1
3rd FLOOR, TRIVENI COMPLEX,
ABIDS, HYDERABAD - 500 001

O.A.No. 1145 of 2016

Between:
BANK of Maharashtra,
Sultan Bazar Branch,
Hyderabad-500 001 ...APPLICANT
AND
M/s Transstroy (India) Ltd,
and others ...DEFENDANTS
To,
Sri Rayapati Sambasiva Rao
...Proposed defendant No.20
Sri Rayapati Ranga Rao
...Proposed defendant No.21
Smt. Marni Devika Rani
...Proposed defendant No.22
Smt. Muttavarupu Lakshmi
...Proposed defendant No.23
(All are residents of 5-91-25, 4th Lane, Laxmipuram, Guntur -522 001, A.P)

NOTICE BY SUBSTITUTED SERVICE ON PROPOSED DEFENDANTS NO. 20 TO 23 IN THE OA

Take notice that the Applicant has filed IA No.1667/17 in the above OA to implead you as defendants 20 to 23 to the above OA as legal heirs of Late Smt.R.Leela Kumari. The above mentioned defendants are, therefore, hereby directed to appear before the Debts Recovery Tribunal, Abids, Hyderabad, in person or through an Advocate or duly authorized agent, in support of their defence to show cause on 22.12.2017 at 10.30 AM as to why the reliefs prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

ASST. REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL - 1
HYDERABAD

GOVERNMENT OF INDIA
MINISTRY OF FINANCE
DEPARTMENT OF FINANCIAL SERVICES
DEBTS RECOVERY TRIBUNAL-1
3rd FLOOR, TRIVENI COMPLEX,
ABIDS, HYDERABAD - 500 001

O.A.No. 1184 of 2016

Between:
BANK of Maharashtra,
Sultan Bazar Branch,
Hyderabad-500 001 ... APPLICANT
AND
M/s Transstroy (India) Ltd,
and others ...DEFENDANTS
To,
Sri Rayapati Sambasiva Rao
...Proposed defendant No.7
Sri Rayapati Ranga Rao
...Proposed defendant No.8
Smt.Marni Devika Rani
...Proposed defendant No.9
Smt.Muttavarupu Lakshmi
...Proposed defendant No.10
(All are residents of 5-91-25, 4th Lane, Laxmipuram, Guntur -522 001, A.P)

NOTICE BY SUBSTITUTED SERVICE ON PROPOSED DEFENDANTs NO. 20 TO 23 IN THE OA

Take notice that the Applicant has filed IA No.1779/17 in the above OA to implead you as defendants 7 to 10 to the above OA as legal heirs of Late Smt.R.Leela Kumari. The above mentioned defendants are, therefore, hereby directed to appear before the Debts Recovery Tribunal, Abids, Hyderabad, in person or through an Advocate or duly authorized agent, in support of their defence to show cause on 22.12.2017 at 10.30 AM as to why the reliefs prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

ASST. REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL - 1
HYDERABAD

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్, రాజమహేంద్రవరం.

రిఫ/సి1/391/2017 **ఫారమ్ నెం.VII** తేది: 04.12.2017

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 125, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముసకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పధకం పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం వెంకటాపురం గ్రామంకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలో 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖాలా భూములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2016-17నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖాలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.4.42 సెంట్లు లను ప్రజా ప్రయోజనాముసకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పధకం కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా:పశ్చిమగోదావరి మండలం: చింతలపూడి గ్రామం: వెంకటపురం

క్రమ సంఖ్య	సర్వేనెం/ స.డి.నెం	మొత్తం విస్తీర్ణం	భూ సేకరణ సందువిస్తీర్ణం	తరగతి	సంబంధిత ఆసామీ పేరు మరియు చిరునామా	సరిహద్దులు తూర్పు	దక్షిణం	పడమర	ఉత్తరం	చెట్లు మరియు కట్టడముల వివరాలు
1	78/1బి	2.27	0.10	పుంజ	తాడిగడప వెంకటేశ్వరరావు తండ్రి నారాయణరావు	178/2	కాంతంపాలెం గ్రామం	178/1ఎ	ఆర్.యస్ నెం.135	వరి,పైప్ లైన్
2	113/1ఎ 1ఎ	4.88	0.01	పుంజ	గోలి సుజాత	113/బి1 బి	113/బి1ఎ 2	113/1ఎ	113/ఎ4 ఎ2	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
3	113/ఎ4 ఎ2	0.18	0.09	పుంజ	ఆది ఆంజనేయ స్వామి తండ్రి నర్సయ్య	113/బి1 బి	113/1ఎ1 ఎ	113/ఎ41 ఎ	113/సి6 ఎ2	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
4	113/బి1 ఎ2	1.89	0.32	పుంజ	ఆది ఆంజనేయ స్వామి తండ్రి నర్సయ్య	113/బి1 బి	125	113/బి1ఎ 1	113/1ఎ 1ఎ	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్,బోరు1,సిందుగ 1,టేకు,వేప1
5	113/సి 3ఎ2	1.78	0.03	పుంజ	ఆది ఆంజనేయ స్వామి తండ్రి నర్సయ్య	113/బి1 బి	113/సి4ఎ 2	113/సి3ఎ 1	విలేజ్ నెం.30	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
6	113/సి4 ఎ2	0.61	0.19	పుంజ	ఆది ఆంజనేయ స్వామి తండ్రి నర్సయ్య	113/బి1 బి	113/సి5ఎ 2	113/సి4 ఎ1	113/సి3 ఎ2	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్,టేకు
7	113/సి5 ఎ2	0.82	0.08	పుంజ	ఆది ఆంజనేయ స్వామి తండ్రి నర్సయ్య	113/బి1 బి	113/సి6ఎ 2	113/సి5 ఎ1	113/సి4 ఎ2	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
8	113/సి6 ఎ2	0.59	0.16	పుంజ	ఆది ఆంజనేయ స్వామి తండ్రి నర్సయ్య	113/బిబి 1	113/ఎ4ఎ 2	113/సి6 ఎ1	113/సి5 ఎ2	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
9	113/సి9 బి2	0.54	0.17	పుంజ	చల్లా వెంకట రావమ్మ భర్త అప్పిరెడ్డి	113/సి9 బి1	113/సి10 బి2	113/బి1 బి	విలేజ్ నెం.30	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
10	113/సి10 బి1	2.04	0.38	పుంజ	చల్లా వాణిశ్రీ భర్త వెంకట రామిరెడ్డి	113/సి10 బి2	113/సి12	113/బి1బి	113/సి9 బి2	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
11					చల్లా అప్పిరెడ్డి తండ్రి సీతారామిరెడ్డి					పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
12	113/సి12	0.01	0.01	పుంజ	సుంకర వేణుగోపాలరావు	113/సి13 బిఎ	125	113/బి1బి 1	113/సి10 బి2	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
13	113/సి13 ఎ	0.37	0.03	పుంజ	చల్లా అప్పిరెడ్డి	113/సి13 బి	125	113/సి12	113/సి10 బి2	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
14	119/1ఎ2	0.97	0.04	పుంజ	సుంకర వేణుగోపాలరావు	125	119/5ఎ2	119/1ఎ1	119/1ఎ1	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
15	119/4ఎ2	0.73	0.03	పుంజ	సుంకర వేణుగోపాలరావు	119/1బి	119/5ఎ2	119/4ఎ1	119/5ఎ2	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
16	119/5ఎ2	0.34	0.10	పుంజ	సుంకర వేణుగోపాలరావు	119/1బి	119/1ఎ2	119/5ఎ1	119/1ఎ2	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
17	125/1ఎ 1బి	0.49	0.06	పుంజ	గోలి తేజస్వి	125/1ఎ2	125/1డి1 బి	125/1ఎ1 ఎ	ఆర్.యస్. నెం.113	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
18	125/1డి 1బి	0.43	0.15	పుంజ	గోలి తేజస్వి	125/1ఎ2	125/1ఎఫ్1	125/1డి1	125/1ఎ1బి	
19	125/1 ఎఫ్1	0.04	0.04	పుంజ	రామిరెడ్డి దైవాశీర్వాద శాంతి ప్రియ	125/1ఎ2	ఆర్.యస్ నెం.11 9	ఆర్.యస్. నెం.119	125/1డి 1ఎ	వరి, పైప్ లైన్
20					గోలి తేజస్వి					
21	125/1ఇ 2	0.11	0.11	పుంజ	రామిరెడ్డి దైవాశీర్వాద శాంతి ప్రియ	125/1 హెచ్	125/1జి 2ఎ	125/1ఎ2	ఆర్.యస్ నెం.11 3	వరి, పైప్ లైన్
22	125/1జి 2ఎ	0.62	0.18	పుంజ	గోలి తేజస్వి	125/1జి 2బి	125/1బి1 బి1	125/2ఎ2	125/1ఇ2	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
23	125/3ఎ 1బి	0.03	0.03	పుంజ	పుల్లా సుబ్బారావు	125/3బి1 బి	125/3బి2 ఎ	125/1ఎ2	125/3బి1బి 1	పామాయిల్,పైప్‌లైన్ డ్రిప్
24	125/2సి 1ఎ2	0.21	0.04	పుంజ	సుంకర వేణుగోపాలరావు	125/3బి 1బి	125/2బి2	125/2బి1	199	పామాయిల్,పైప్ లైన్, డ్రిప్
25	125/3 బి1బి1	1.71	0.26	పుంజ	రావిపాటి ఉమా నాగేశ్వరి	125/3బి 1బి2	125/3బి 1బి	125/1ఎ2	125/1జి 2ఎ	పామాయిల్,పైప్ లైన్, డ్రిప్
26	125/3బి 4బి 1	1.09	0.20	పుంజ	శ్రీరాముల శ్రీస్వామి దుర్గేష్	125/3 బి4బి2	125/3ఎఫ్ 3డి1	125/3బి2ఎ	125/3బి2ఎ	పామాయిల్,పైప్ లైన్, డ్రిప్
27	125/3 ఎఫ్3డి1	1.61	0.24	పుంజ	శ్రీరాముల శ్రీస్వామి దుర్గేష్	125/3ఎఫ్ 3డి2	127	125/1ఎ2	125/3బి4 బి1	పామాయిల్,పైప్ లైన్, డ్రిప్
28	125/3 ఎఫ్2ఎ2	0.43	0.02	పుంజ	పుల్ల నాగేశ్వరరావు	125/1 ఎ2	125/3ఎఫ్ 3ఎ1	125/3ఎఫ్ 2ఎ1	125/2బి2	పామాయిల్,పైప్ లైన్,డ్రిప్
29	125/3 ఎఫ్3ఎ2	0.10	0.02	పుంజ	పుల్ల నాగేశ్వరరావు	125/1 ఎ2	125/3 ఇ1బి	125/3ఎఫ్ 3ఎ1	125/3ఎఫ్ 2ఎ2	పామాయిల్, పైప్ లైన్, డ్రిప్
30	125/3 ఇ1బి	0.48	0.03	పుంజ	పుల్ల నాగేశ్వరరావు	125/1 ఎ2	125/3 ఇ1బి	125/3ఎఫ్ 3ఎ1	125/3ఎఫ్ 2ఎ2	పామాయిల్, పైప్ లైన్, డ్రిప్
31	127/ 1బి1	0.11	0.08	పుంజ	పుల్ల సుబ్బారావు తండ్రి నాగేశ్వరరావు	127/ 1బి2	127/2బి1	127/1ఎ	ఆర్.ఎస్ నెం:125	పామాయిల్,పైప్ లైన్, డ్రిప్
32					అనుపోలు రామశాస్త్రి					పామాయిల్,పైప్ లైన్, డ్రిప్
33	127/ 2బి1	0.55	0.02	పుంజ	పుల్ల సుబ్బారావు తండ్రి నాగేశ్వరరావు	127/ 2బి2	127/3బి1	127/1ఎ	127/1బి1	పామాయిల్,పైప్ లైన్, డ్రిప్
34	127/ 3బి1	1.83	0.02	పుంజ	లింగం శెట్టి దుర్గ	127/ 3బి2	ఆర్ ఎస్ నెం: 128	ఆర్ ఎస్ నెం: 127/1ఎ	127/2బి1	వరి, పైప్‌లైన్
35	128/ 1బి2ఎ	0.11	0.04	పుంజ	మాదాసు కృష్ణారావు	128/ 1బి2బి	ఆర్.ఎస్ 130	128/1ఎ	128/2బి1	వేరుశెనగ,పైప్ లైన్
36	128/ 2బి1	1.00	0.07	పుంజ	మాటూరి వెంకట రామారావు తండ్రి విశ్వనాధం	128/ 2బి2	128/1బి 2ఎ	128/1ఎ	ఆర్.ఎస్ నెం:127	వరి, పైప్‌లైన్
37	130/ 1ఎ2ఎ	0.18	0.06	పుంజ	మాటూరి వెంకట రామారావు తండ్రి విశ్వనాధం	130/1ఎ 2బి	130/1బి 2ఎ	130/1ఎ1	130/2బి1	వరి, పైప్‌లైన్
38	130/ 1బి2	1.18	0.06	పుంజ	మాటూరి వెంకట రామారావు తండ్రి విశ్వనాధం	130/1 బి2బి	ఆర్.ఎస్ నెం:130	130/1ఎ1	130/2ఎ	వరి, పైప్‌లైన్
39	130/ 2బి1	0.98	0.04	పుంజ	చిట్టూరి విజయ భర్త ముత్తేశ్వర రావు	130/2 బి2	130/1ఎ2ఎ	130/1ఎ1	130/3ఎ2ఎ	వరి, పైప్ లైన్
40	130/ 3ఎ	3.46	0.05	పుంజ	మాదాసు కృష్ణారావు	130/3 ఎ2ఎ	130/2బి1	130/1ఎ1	ఆర్.ఎస్ నెం:128	వేరుశెనగ,పైప్‌లైన్
41	131/ 1ఎ2	1.00	0.03	పుంజ	చక్క సత్యవతి భర్త వీర భద్ర రావు	131/1బి	131/2ఎ2	131/1ఎ1	ఆర్.ఎస్ 132	వేరుశెనగ,పైప్‌లైన్
42	131/ 2ఎ2	0.72	0.04	పుంజ	మాటూరి నారాయణరావు తండ్రి వెంకట రత్నం	131/1బి	136	131/2ఎ1	131/1ఎ2	వేరుశెనగ,పైప్‌లైన్
43	132/ 1ఎ2	5.34	0.02	పుంజ	మాదాసు రాంబాబు తండ్రి కృష్ణారావు	132/1బి	131/1ఎ2	131/3ఎ1	131/2ఎ2	పామాయిల్,పైప్ లైన్, డ్రిప్
44	132/2 ఎ2	1.76	0.24	పుంజ	మైలవరపు వెంకటేశ్వరరావు (0.12)	132/1బి	132/1ఎ2	132/2ఎ1	ఆర్.యస్. నెం.125	వేరుశెనగ,పైప్‌లైన్ స్ప్రింక్లర్,కొబ్బరి3
45					మైలవరపు రామారావు (0.12)					వేరుశెనగ,పైప్‌లైన్ స్ప్రింక్లర్,కొబ్బరి2
46	132/3 ఎ2	0.60	0.04	పుంజ	చక్కా సత్యవతి భర్త వీరభద్రరావు	132/1బి	ఆర్.యస్ నెం.131	132/3ఎ1	132/1ఎ2	వేరుశెనగ,పైప్‌లైన్
47	135/2 ఎ2	2.95	0.03	పుంజ	కొల్ల సుజాత భర్త రత్తయ్య	135/2బి	ఆర్.యస్ నెం.78	135/2ఎ1	135/3సి1 బి	పామాయిల్,పైప్‌లైన్
48	135/3 ఎ1బి	1.23	0.05	పుంజ	కొనకొళ్ళ వీరబ్రహ్మ నాగేశ్వ రరావు తండ్రి రామారావు	135/2బి	135/2ఎ2	135/2ఎ1	135/3బి1బి	వేరుశెనగ,పైప్‌లైన్
49	135/3 బి1బి	0.41	0.07	పుంజ	కోళ్ళ నాగేశ్వరమ్మ భర్త వెంకయ్య	135/2బి	135/3సి1 బి	135/3బి1 ఎ	135/3ఎ1బి	వేరుశెనగ,పైప్‌లైన్
50	135/3సి 1బి	0.14	0.04	పుంజ	గోగంట సీతారామయ్య తండ్రి నాగభూషణం	135/2బి	135/2ఎ2	135/2ఎ1	135/3బి1బి	వేరుశెనగ,పైప్‌లైన్
51	136/1ఎ 2	0.24	0.05	పుంజ	చక్క సత్యవతి భర్త వీరభద్రరావు	136/1బి	ఆర్.యస్ నెం.135	136/1ఎ1	ఆర్.యస్. నెం.131	వేరుశెనగ,పైప్‌లైన్
52	136/2బి 1	0.09	0.03	పుంజ	తెన్నేటి నాగ వీర వెంకట సత్యనారాయణ	136/2బి2	ఆర్.యస్ నెం.137	136/1బి	ఆర్.యస్. నెం.130	వరి,పైప్‌లైన్
53	137/1బి	0.02	0.02	పుంజ	తెన్నేటి నాగ వీర వెంకట సత్యనారాయణ	136/2బి3	137/2బి1	137/1ఎ	ఆర్.యస్. నెం.136	
54	137/1సి	0.09	0.09	పుంజ	తెన్నేటి నాగ వీర వెంకట సత్యనారాయణ	137/2బి3	137/3బి2	137/1ఎ	137/2బి2	
55	137/2 బి1	1.12	0.05	పుంజ	తెన్నేటి నాగ వీర వెంకట సత్యనారాయణ	137/2బి3	137/1సి	137/1ఎ	137/1బి	
56	137/2 బి2		0.07	పుంజ	తెన్నేటి నాగ వీర వెంకట సత్యనారాయణ	137/2బి3	విలేజ్ నెం.31 కంతంపాలెం	137/1ఎ	137/1సి	
మొత్తము		**50.48**	**4.42**							

ఈ భూముల ప్లాన్లు ప్రత్యేక ఉప కలక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్.2, ఏలూరు వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన ప్రాజెక్టు ప్రభావిత కుటుంబములు గాని నిర్వాసితులు గాని ఎవ్వరూ లేరు. బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- సి. హెచ్.భానుప్రసాద్, స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్, రాజమహేంద్రవరం.

రిఫ/సి1/390/2017 **ఫారమ్ నెం.VII** తేది: 04.12.2017

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 125, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పధకం పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం కాంతంపాలం గ్రామంకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలో 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖాలా భూములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2016-17 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖాలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.4.08 సెంట్లు లను ప్రజా ప్రయోజనాముసకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పధకం కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా:పశ్చిమగోదావరి మండలం: చింతలపూడి గ్రామం: కాంతంపాలెం

| క్రమ సంఖ్య | సర్వేనెం/ స.డి.నెం | మొత్తం విస్తీర్ణం | సేకరించిన విస్తీర